శ్రీ ర స్తు.

శ్రీరామరాజభూషణ ప్రణీతంబైన

వసుచరిత్రము

తంజనగరము - తేవప్పెరుమాళ్లయ్యగారిచే

అనేకపూర్వవ్యాఖ్యానములను క్రోడీకరించి

వ్రాయఁబడిన వ్యాఖ్యానముతో

DR. B.R AMBEDKAR OPEN UNIVERSITY
UNIVERSITY - LIBRARY
N10126

V.R NARLA MEMORIAL LIBRARY
V.R NARLA
D. P. R. I.
Acc. No.
10126

1910

మద్రాసు:

ఆర్. వేంకటేశ్వర్ అన్డ్ కంపెనీవారిచే

ఆనందముద్రణాలయమున

ముద్రింపించి ప్రకటితమైనది.

PRICE
9-8-0
VENKATESHWAR & CO. MADRAS

Copyright Registered.

894.8271
RAM

AOUH105B116

ప్రకాశకుల విజ్ఞప్తి

ఆంధ్రప్రబంధరాజములలో అగ్రతాంబూలము నొందఁదగినదియు, శ్రీ రామరాజభూషణ ప్రణీతము నగు వసుచరిత్రమును మే మిదివఱకే ప్రకటించియున్నాము. మూలముతోఁ బాటు సుప్రసిద్ధ విద్వాంసులును, మా ముద్రణాలయము పండితులును అగు కీ. శే. శ్రీమాన్ తంజనగరం - తేవప్పెరుమాళ్లయ్యగారు రచించిన విపులవ్యాఖ్యానము కూడఁ బ్రకటింపఁబడినది. ఆ వ్యాఖ్యానముతోఁ గూడిన వసుచరిత్రము పండితుల మన్ననకుఁ బాత్రమగుటచే నిపుడు మఱల ముద్రించి ఆంధ్రలోకమునకు అర్పించుచున్నాము.

ఈ ముద్రణమునకు వ్యాఖ్యాతయే వివిధవిషయ ప్రతిపాదకమగు విపుల పీఠికను వ్రాయ దొరకొనిరి. కాని యయ్యది సమగ్రము కాకమునుపే శ్రీ తేవప్పెరుమాళ్లయ్యగారు కాలధర్మ మొందుటచే అది యట్లే యుండిపోయినది. ఒకప్పుడు - దానిని పూర్తిచేయవలెనని మేము సుప్రసిద్ధ విద్వాంసులగు బ్ర. శ్రీ. వఝ్ఝుల - చిన సీతారామస్వామి శాస్త్రులుగారిని కోరితిమి. కాని, శ్రీ శాస్త్రులుగారు ఆ పనికిఁ బూనుకొననందునను, వేఱొకరు పూర్తిచేయుట ఉచితము కాదని తోఁచుటవలనను ఆ పీఠికను నేఁడును అసమగ్రముగనే ప్రకటింప వలసి వచ్చినందులకుఁ జింతిల్లుచున్నాము.

ఈ ముద్రణమునఁ బయిలోపము వేఱొకరీతిని పూరింపఁబడినది. మదరాసు విశ్వవిద్యాలయ ప్రాచ్య పరిశోధనాలయాంధ్రభాషోపన్యాసకులును, ప్రసిద్ధ పండిత విమర్శకులును అగు శ్రీ నిడుదవ్రోలు - వేంకటరావుగారు (ఎం. ఏ.) అనేక నూతనాంశములతోఁ గూడిన చక్కని పీఠికను వ్రాసియిచ్చి యీ ముద్రణమునకు మెఱుఁగుపెట్టినారు. శ్రీ బులుసు - వేంకటరమణయ్యగారు గద్య పద్యానుక్రమణికను తయారుచేసి, కొంత శ్రోత్రదనమును కూర్చినారు. వారిరువురికిని మా ధన్యవాదములు.

ఆంధ్రవాఙ్మయాభిమానులు మా పరిశ్రమను సఫలమొనర్చి ప్రోత్సాహమును గలిగించినచో ఇతోఽధికముగ వాఙ్మయసేవ నొనర్చుచు వెక్కు గ్రంథములను ప్రకటింపఁగలమని మనవిచేయుచున్నాము.

ఆర్. వేంకటేశ్వర్ అండు కో.

వసుచరిత్రము - పీఠిక

ఆంధ్రవాఙ్మయ ప్రపంచమున వసుచరిత్ర మొక యపూర్వసృష్టి; అత్యద్భుతసృష్టియని చెప్ప నొప్పును. స్వరప్రధానమగు సంగీతమును, వర్ణప్రధానమగు సాహిత్యమును సమ్మేళనముచేసి, చేతనాచేతనములపై, సంగీత సాహిత్యములకు గల ప్రభావమును విశదీకరించుచు, కవితాశిల్పమునకు పరమావధియైన వసుచరిత్రము సాహిత్యప్రపంచమున నవతరించినది మొదలు, ప్రశస్తికెక్కి నేటికిని ఆంధ్రప్రబంధవాఙ్మయమునకు మకుటాయమానమై యున్నది.

ప్రబంధ ప్రత్యేక విశిష్టత మనుచరిత్రతో ప్రారంభమై వసుచరిత్రతో పరిణతి చెందినది. ఒకటి విజయనగర సామ్రాజ్యము మహోన్నతసౌభాగ్య మనుభవించిన కృష్ణరాయయుగమునకు సంబంధించినది. వేరొకటి సామ్రాజ్యపతనానంతరమున తిరుమలరాయని కాలమున వెలసినది. ప్రబంధము లీ రెండింటినడుమ, వెనుకను పుంభానుపుంఖములుగ వెలసినను, మను-వసు చరిత్రములే, తెనుగు వారి బహుమానపాత్రములై, ప్రామాణికములై పంచకావ్య ప్రశస్తిని బడసినవి. ఆంధ్రభాషలో కవిగా, కావ్యనిర్మాణదక్షుఁడుగా పే రొందుటకు మొదట మనుచరిత్రమును, నా వెనుక వసుచరిత్రమును చదువవలెను. దీనితోగూడ సాహిత్య సంస్కారమేగాక, శాస్త్రీయ విజ్ఞానము, సంప్రదాయవివేకముగూడ లభించును. మనువు గట్టిపడిన తరువాతగదా వసువుపై భ్రాంతి!

వసుచరిత్ర రచయిత రామరాజభూషణ మహాకవి తొలుత మూర్తినామధేయుఁడై, కావ్యాలంకారసంగ్రహ మను నరసభూపాలీయమును రచించి, ఆ వెనుక శ్రీ కృష్ణరాయని అల్లుఁడగు నళియ రామరాయని యాస్థానియై రామరాజభూషణుఁ డయ్యెను. వసుచరిత్ర రచనానంతరమున హరిశ్చంద్ర నలోపాఖ్యానమును రచియించెను. వాస్తవికస్థితి యిట్లున్నను, మూర్తి, రామరాజభూషణుఁ డనువారి లిరువురు ప్రత్యేక వ్యక్తులనియు, నొక్కరనియు వాదప్రతివాదములు ప్రబలి, *తుదకు నొక్కరే యను సిద్ధాంత మంగీకృతమయ్యెను. కావ్యాలంకారసంగ్రహ కర్తయగు మూర్తి కవియే, వసుచరిత్రను రచించిన రామరాజ భూషణుఁడని యీ క్రింది వివరణమువలన నిశ్చయముగా నిరూపింపవచ్చును. వసుచరిత్ర రచింపఁబడిన యేఁబదేండ్లలో నా గ్రంథమునకు ప్రతిబింబముగా వెలువడిన సురభి మాధవరాయకవి చంద్రికాపరిణయముఁగూర్చి యీ క్రింది చాటువు గలదు:—

చ. సురభికులామలాబ్ధిఁ బొడసూపిన మాధవరాయచంద్రుఁ డా
సరసపదార్థరంజనము సత్కవిహృద్యముగాఁగ జంద్రికా
పరిణయమున్ రచించె నది భావ్యము నీ వసుచర్య చూడఁగాఁ
బరగె నిగూఢవృత్తి నటు వర్తిలె నీకును మూర్తినామముక్.

మాధవరాయని కాలమునసే రచితమగు నీ చాటువునుబట్టి యప్పటినుండియు మూర్తి, రామరాజభూషణుల నామము లొక్కటియేయై యుండునని చెప్పనొప్పును. క్రీ. శ. 1750 ప్రాంతమున నున్న వసుచరిత్రవ్యాఖ్యాత సోమకవి ను, "కారణజన్ముఁడై కవినికాయము మెచ్చఁగ...భట్టు

---

* భట్టుమూర్తి రామరాజభూషణుఁడా? అను విషయముగూర్చి శ్రీయుతులు గొట్టిపాటి వేంకటసుబ్బయ్యగారొక ప్రత్యేక గ్రంథము రచించియున్నారు.

మూర్తియై" అని రామరాజభూషణుని మూర్తిగా పేర్కొనినాడు. ఆ వెనుక ప్రథమ కవిచరిత్ర కారులగు శ్రీ గురుజాడ శ్రీరామమూర్తిగా రీ భిన్నవాదము నెలకొల్పిరి. శ్రీ పూండ్ల రామ కృష్ణయ్యగారు బలపఱిచిరి. ఈ భిన్నవాదము లన్నింటిని సక్రమముగ శాస్త్రీయముగ సోపపత్తి కముగ ఖండించి కళాప్రపూర్ణ బ్రహ్మశ్రీయుత వజ్ఝుల చిన సీతారామస్వామిశాస్త్రులవారు మూర్తి రామరాజభూషణు లొక్కరే యని సిద్ధాంతీకరించిరి. అదియే నేఁ డంగీకృతమైనది.

వసుచరిత్ర క్రీ. శ. 1569-70 ప్రాంతమున వెనుగొండలో తిరుమలదేవరాయని పట్టాభిషేకా నంతరమున రచితమైనది. హరిశ్చంద్ర నలోపాఖ్యానమున నిది పేర్కొనఁ బడుటచే నిది రామరాజ భూషణుని రెండవకృతి.

వసుచరిత్ర కృతికర్త భట్టుకులజుఁడని యందఱు నైకకంఠ్యముగ నంగీకరించిరి. ఉత్తమ సాహితీపథకమున జాతి మత భేదములు లేవుగదా! వసుచరిత్రము నతిగౌరవముతోడను, పవిత్ర భావముతోను నెంతమందియో యగ్రపర్ణమునకుఁ జెందిన పండితులు, కవులు సంభావించుచు, నిట్టి లోకోత్తరకావ్యరాజమును రచించిన కవియెడల జాతి విషయమై వేఱొక యభిప్రాయము నే మాత్రమును కలిగియుండనట్లు వసుచరిత్రకు గల భాషాంతరీకరణములు, ననుకరణములు విశదము చేయుచున్నవి. నేటి మన విమర్శనములం దిట్టి భేదభావములకుఁ బోటిదూట మన లోపమే యని చెప్పవచ్చును. దాని నెంత త్వరగ లేకుండఁజేసికొనిన నంత మంచిది.

వసుచరిత్ర యవతరించిననాటినుండి ప్రసిద్ధికెక్కిన గ్రంథము కావున నాంధ్రవాఙ్మయ మున నే రెండు మూఁడు గ్రంథములకో గలిగిన యాంధ్రేతరభాషాంతరీకరణభాగ్య మీ గ్రంథ మునకు గలిగినది. అందు మొదటిది:—

(1) సంస్కృతభాషాంతరీకరణము

ఇది సుప్రసిద్ధులగు నప్పయదీక్షితులవారి శిష్యుఁడగు శ్రీ కాళహస్తికవిరచితము. అప్పయ దీక్షితులవారి కాలము క్రీ. శ. 1530-1610 వఱకు నని చెప్పనగును. మఱియు కాళహస్తి కవి తాను తెలుఁగు వసుచరిత్రమునే సంస్కృతీకరించుటచేత నిది క్రీ. శ. 1600 ప్రాంతమునఁ బుట్టి యుండవచ్చును. ఇది యముద్రితము. ఇందలి విషయములను నీ వ్యాసానుబంధమునఁ జూడనగును. దీని ననుసరించి వసుమంగళనాటకము వేరుసూరిచే రచితమైనది. అది యముద్రితము. దానివిషయ మిందు గలదు. (చూ. అనుబంధము 1)

(2) తమిళభాషాంతరీకరణము

ఇది అంబలత్తాడుమయ్యన్ అను కవిచే రచితమైనది. అఱవభాషలోనికి మన తెలుఁగు కావ్య మనూదితమగుట తెనుగువారికి గర్వహేతువుకదా! ఇతడు పిడుపర్తి పాలయ శిష్యుఁడు. ఈ పాలయ పిడుపర్తి బసవన మనుమఁడు. బసవన క్రీ. శ. 1500 ప్రాంతమువాఁడు గావున నీతడు క్రీ. శ. 1600 ప్రాంతమువాఁడు కావలెను. ఈ తమిళభాషాంతరీకరణభాగ మీ వ్యాసానుబంధ మునఁ జూడనగును. (చూ. అనుబంధము 2)

(3) ఆంగ్లభాషాంతరీకరణము

క్రీ. శ. 1829 వ సంవత్సరమున 'దక్కను కవుల చరిత్రము'న కావలి వేంకట రామస్వామి గారు భట్టుమూర్తిఁగూర్చి వ్రాయుచు నంచలి కృత్యాదిపద్యములను గిరికా వసురాజ సమా గమము నాంగ్లములోనికి భాషాంతరీకరించియున్నారు. అదియు 3 వ యనుబంధమున గలదు. ఇందు భట్టుమూర్తిజీవిత మాంగ్లభావలోఁ గలదు.

వ్యాఖ్యలు

ఆంధ్రప్రబంధములలో నాముక్తమాల్యద కఠినమై, తొలినుండి వ్యాఖ్యానము నపేక్షించినది. వసుచరిత్ర కఠినము గాకపోయినను, శ్రుతిమనోహరముగనున్నను, శ్లేషకావ్యము గావునను, సంగీతశాస్త్ర సంప్రదాయ సమ్మిళితము గావునను దీనికి వ్యాఖ్య యవసరమయ్యెను. అందులో మొదటిది—

1. విద్వజ్జనరంజనీ వ్యాఖ్య

ఈ వ్యాఖ్య సోమకవిరచితము. ఈతఁడు వేములవాడ రాజేశ్వరస్వామి భక్తుఁడు. ఈతఁడు వ్యాఖ్యాతయేగాక కవియై (1) చతుర్భుజాభిషేకము (2) ధ్రువచరిత్ర (3) మరుత్సందేశము (4) ముద్రాలాభము (5) గంగావివాహము మున్నగు గ్రంథములను రచించెను. ఈతఁడు క్రీ. శ. 1750 ప్రాంతమువాఁడని, దొరకిన వ్యాఖ్యానములలోనిది పూర్వపుదని ఆంధ్రభాషోద్ధారకులు బ్రౌనుదొరవా రభిప్రాయపడిరి. ఈ వ్యాఖ్యతోఁగూడ నేడు వసుచరిత్ర ముద్రితమైనది గావున నిదియే మిక్కిలి వ్యాప్తిగన్నది.

2. ప్రతిపదార్థ ప్రకాశిక

ఈ వ్యాఖ్య యముద్రితము. బ్రౌనుదొరవారి యాస్థాని ములుపాక బుచ్చయశాస్త్రి దీనిని రచించి బ్రౌనుదొరవారి కంకితము గావించియున్నాఁడు. సోమామాత్యుని వ్యాఖ్య విద్వజ్జనరంజనమేగాని సామాన్యజనరంజకము గాకపోవుటచే బుచ్చయశాస్త్రి ప్రతిపదార్థవ్యాఖ్య వ్రాసెను. ఇందుండి యవతారికా - ఆశ్వాసాంత గద్యపద్యములు నిందు (అనుబంధము 4 లో) ఉదాహరించి యున్నాఁడను. వీనివలన నా కాలమున పండితులకు బ్రౌనుదొరవారియం దెంత గౌరవమో, బ్రౌనుదొరవారి భాషాభిమాన మెంతయో తేటపడుచున్నది.

3. సప్రతిపద టీక

ఇది బ్రౌనుదొరవారి యాస్థానమున పండితులై, మనుచరిత్రము, విజయవిలాసము మున్నగువాని వ్యాఖ్యానములు రచించిన సుప్రసిద్ధులు జూలూరి అప్పయపండితులచే రచితము. ఇది 1844 సం॥న ముద్రితమైనది. దీని ప్రతులిపుడు లభ్యము కాకుండుటచే నీ గ్రంథమునుగూర్చి వివరించుచున్నాఁడను.

సప్రతిపదటీక ఛార్లిసుఫిలిప్ బ్రౌనుదొరవారి అనుమతిని జూలూరి అప్పయపంతులుగారి చేత 1844 సం॥ వ్రాయబడ్డది. ఈ గ్రంథము ప్రాఁతయచ్చుపుస్తకములు పెక్కింటిపలె తోలుబైండు గలిగియున్నది. ఆకృతి (8×12) పీచుకాగితములు. 387 పుటలు. మూలము పెద్దయక్షరములు, వ్యాఖ్య చిన్నయక్షరములు. ఆశ్వాసముల పేరు ప్రథమ ద్వితీయాదినామములుగాక, స్పష్టముగా 'మొదటి-రెండో - మూడో - నాలుగో - అయిదో - ఆరో ఆశ్వాసం' అని పెద్దయక్షరములతో ముద్రింపబడినది. పుటలకు పైని రెండుప్రక్కలను, వసుచరిత్ర Vasucharitra అని తెలుగు, యింగ్లీషు పేర్లు రెండును కలవు. తెలుగునసే ఆశ్వాససంఖ్యయు, పుటలసంఖ్యయు క్రింద నీయబడినది. అచ్చుపొరపాట్లు లేక చదువ ముచ్చటగ నున్నది.

ఈ గ్రంథము "Christian knowledge Society Press" నందు బ్రౌనుదొరవారిచే క్రీ. శ. 1844 లో ముద్రితమైనది. కాని, క్రీ. శ. 1839 వ సంవత్సరమున బ్రౌనుదొరవారు దీనిని ముద్రించుటకు ప్రారంభించినట్లు వారి యీ క్రింది వ్రాతవలన తెలియుచున్నది.

D. 759. Fly leaf 1st Volume Vasucharitra.

Note by Mr. C. P. Brown:

The Vasucharitra

A celebrated Telugu Poem

With an ample verbal Commentary

By the very learned Zuluri Appayya

At the suggestion of C. P. Brown who paid for the work.

'The book is in the handwriting of the learned critic himself while the original text is in the handwriting of his son. Zuluri Appayya has for more than 20 years enjoyed the reputation of being the most learned of Telugu Scholars. His patience, humility and good sense always commanded great respect. In 1839 I printed the work verbatim from this volume but in a few places filled up an omission."

దీనిని బ్రౌనుదొరవారు "American Mission Press" లో ముద్రించినట్లు, దీని ముద్రణ వ్యయమునకు బ్రెస్సువారు పంపిన యుత్తరమొకటి దీనియందు గలదు. కాని పై 1839 వ సంవత్సరముద్రణము నేడు కానరాదు. బహుశః వారు కొంతవఱకు ముద్రించినవెనుక కారణాంతరములచే నాగిపోఁగా క్రీ. శ. 1844 లో ముందు చెప్పబడిన ముద్రాయంత్రమున వారు ముద్రణ పూర్తిగావించియుందురు.

ఈ వ్యాఖ్య నప్పయపండితులు క్రీ. శ. 1834 ఏప్రిల్ 5 వ తేదికి ముగించినట్లు వారే యిట్లు వ్రాసినారు.

"అన ౧౮౩౪ర సం॥ యేప్రెల్ నెల ౫ వ తేదివఱకు మ-రా-శ్రీ చా॥ ఫి॥ బ్రౌన్‌దొరగారి సెలవుప్రకారం ఈ వసుచరిత్ర ఆఱు ఆశ్వాసములకున్న జూలూరి అప్పయ్య ప్రతిపదటీక చెయ్యఁడమైనది." ఈ వ్యాఖ్యానము వ్యావహారికభాషలో వ్రాయబడినను గ్రాంథికములో వ్రాసినవానికంటె చాల సుగమముగ నున్నది. ఉదాహరణము చూడుఁడు. 3 ఆ. 48 పద్యము:—

చ॥ అనుపమకాంతివైభవసమన్వితు నా వసురాజుఁ గాంచు ప
ద్మిని సరసాంతరంగమున మించె వినూతనరాగకందళం
బొనరె నఖండవాసనలు నుత్కలికల్ విలసిల్లె నల్లన
ల్లన నిగిడెం బ్రమోదతరళస్థితులై తమిఁజూపు తుమ్మెదల్.

"ఉత్కలికలనగా తరంగములు గనుక, తరంగ సదృశములైన సంచారీభావములున్నా ఉత్కలిక లనబడుతూన్నవని విచారించవలెను. అటువంటి ఉత్కలిక అనగా ఉద్గతములైన మొగ్గలు విలసిల్లెను. "భవే దుత్కలికోత్కంఠా హేలాసలిలవీచి"ష్వితి విశ్వః. అనగా తరంగముల వలెనే సంచారీభావములు చూడబడుచున్నవి. ఏలాగునంటే సముద్రతరంగములు ఉద్గమించుతున్నా లీనమౌచున్న ఉండినవై, ఆ సముద్రమునకు ఉత్కర్షము చేయుచున్నా, తిరిగి తత్స్వరూపమును పొందుతున్నా ఏప్రకారం వర్తించునో ఆ ప్రకారంగా, స్థాయీభావమైన రీతియందు సంచారీభావములైన శంకాసూయాదులు వర్తించుచున్నా ఆ స్థాయీభావమునున్నా, తమ్మునున్నా పోషించుచున్నవై రసాత్మకము పొందుచున్నవని విచారింపవలెను."

పూర్వవ్యాఖ్యానములరీతి నిది యున్నది. అచ్చులోకూడ, ఆనాటికి చిన్నయసూరి అనుశాసనము లేదు గావున 'రమణీయ్య' 'కమనీయ్య' యిత్యాదిగాను, వ్యవహారరీతిగాను స్పష్టముగానున్నవి.

జూలూరి అప్పయపండితులు బ్రౌనుదొరవారికి చేదోడు వాదోడుగా నున్నవారు. నిజాముపేట వాస్తవ్యులు. వీరి గ్రంథములు (1) రామపంచాశత్కందములు, (2) శ్రీనివాసశతావధి (3) యదువంశభూషణశతకము. మూడింటిని కీర్తిశేషులు పనప్పాకం ఆనందాచార్యులవారు తమ వైజయంతీ పత్రికలోఁ బ్రకటించియున్నారు (క్రీ. శ. 1893).

4. వసుచరిత్ర వ్యాఖ్య

ఉద్దండపండితుఁడును, విద్వత్కవియు, సంగీతసాహితీవేత్తయు నగు శిష్టు కృష్ణమూర్తి వసుచరిత్రమునకు వ్యాఖ్య వ్రాసెను. ఈ వ్యాఖ్యయందు నొక్కొకచోట నెనిమిది యర్థములను గూడ వ్రాసెను. మఱియు నేయే పద్య మేయేరాగముతో చదువవలెనో దానినిగూడ నీతడు తెలిపెను. ఈ వ్యాఖ్యాన మిపుడు లభ్యముకాకున్నను నందలి సంప్రదాయసిద్ధములగు విషయములు తూర్పుగోదావరీమండలమున సాహిత్యవిద్వాంసుల వాడుకలో నున్నవి.

5. తేవప్పెరుమాళ్లయ్యగారి వ్యాఖ్య

ప్రశస్త విద్వాంసులగు తేవప్పెరుమాళ్లయ్యగారు (దేవరాజసుధీమణి) ఆనందముద్రణమునకు పై వ్యాఖ్యలఁ బరిశీలించి సంస్కృతమునవ్యాఖ్యానపద్ధతిని, భాషాసాహిత్యవిషయములఁ దెలుపుచు విపులవ్యాఖ్య రచించిరి. దీనియందలి విశేషములు చదివినవారలకు గోచరించును గాన వేఱుగా వివరింపఁ బనిలేదు.

విమర్శనలు

వసుచరిత్రకు పై వ్యాఖ్యానములేగాక, యధునాతన కాలమున పెక్కు విమర్శనలు కలవు. నవీనవిమర్శన పథకము ననుసరించి వసుచరిత్రముపై "మను వసు ప్రకాశిక"[1] అను విమర్శనము బయలువెడలినది. దానిపై "మను వసు ప్రకాశికా విమర్శన"[2] దాని కనుబంధములురెండు బయలు వెడలినవి. ఈ విమర్శనముల ధోరణి సాహిత్యరంగము విడిచి రత్నశాస్త్రిమువఅకుఁ బోయినది. మనుచరిత్రము "మ" మాణిక్యమువంటిదనియు, "వ" వసుచరిత్రము వజ్రమువంటిదనియు, వీనిలో కాంతిగుణములచే, నొక్కదానికే ప్రాశస్త్యమనియు, నట్టిదృష్టితోనే మను, వసువులను విమర్శించుచు వివాదములు పెరిగినవి. ఈ విమర్శనములలో సాహితీవిమర్శనమొకన్న వ్యక్తిగతవిమర్శనమే హెచ్చు. తరువాతి విమర్శనములలోకెల్ల మకుటమనఁదగినది, శాస్త్రీయమైన విమర్శన పద్ధతులపై వ్రాయబడినది 'వసుచరిత్రవిమర్శనము'; కళాప్రపూర్ణ బ్రహ్మశ్రీయుత వజ్ఝుల చిన సీతారామశాస్త్రి ప్రణీతము; శ్రీ వావిళ్లవారిచేఁ బ్రకటితము (1915, 1927). వసుచరిత్రనుగూర్చి, రామరాజభూషణునిగూర్చి యొఱుఁగఁగోరువారి కిది పెద్దకాణాచి. ఇట్లేశ్రీశాస్త్రిలవారి 'హరిశ్చంద్రనలోపాఖ్యాన'

---

1. వెన్నేటి రామచంద్రరావుగారు.

2. కాశీబట్ల బ్రహ్మయ్యశాస్త్రిగారు (విమర్శకాగ్రేసర).

అను విద్వాంసుల విమర్శనము లా కాలమున "చింతామణి" "సరస్వతి" "మంజువాణి" పత్రికలలోఁ బ్రకటితములు.

పీఠిక (వావిళ్లవారి ముద్రణము) రామరాజభూషణకవి శ్లేష, ద్వ్యర్థికవితాసామర్థ్యము, సాహితీ విశిష్టత తెలిసికొనుటకేగాక నేటి యాంధ్రవాఙ్మయప్రపంచమున నత్యున్నతశ్రేణికిఁ జెందిన విమర్శనములలో నొకటిదై యున్నది.

పిల్ల వసుచరిత్రములు

వసుచరిత్ర తరువాతి ప్రబంధకవులకు, పండితులకు వరపడిదైనది. తమ గ్రంథములను వసుచరిత్రకు ప్రతిబింబముగాఁ జేయలేకపోయినను, పుత్రికగానైన చేయుటకు కవు లభిలషించు చుండిరి. కనుపర్తి అబ్బయామాత్యుని పురూరవశ్చరిత్రము (క్రీ. శ. 1600), అడిదము సూరకవి కవిజనరంజనము (క్రీ. శ. 1760), అకలంకము కృష్ణకవి శకుంతలాపరిణయము (క్రీ. శ. 1800) పిల్లవసుచరిత్ర లనిపించుకొనినవి. తిమ్మకవి రసికజనమనోభిరామమునకును కొంద ఁ బీ బిరుద మిచ్చిరి. ఇవి యున్నియు వసుచరిత్ర కాంధ్రవాఙ్మయమునఁ గలిగిన ప్రాశస్త్యమును చాటుచున్నవని వేఱుగఁ జెప్పనక్కఱలేదు. సురభి మాధవరాయకవి చంద్రికాపరిణయము దీని ప్రతిబింబము.

శ్రీమద్రామాయణమునకు బాలరామాయణముపలె, భారత భాగవతములకు బాలభారత, బాలభాగవతములవలె, వసుచరిత్ర గురుస్థాన మాక్రమించిన పిదప లఘువసుచరిత్రము బయలు వెడలినది. దాని వృత్తాంతము పూర్వోక్త 'వసుచరిత్రవిమర్శనము' అంత భాగమున గలదు.

ఇంతటితో చాలక, వసుచరిత్రమును లింగము వేంకటరాయమంత్రి క్రీ. శ. 1876 లో వసు గిరికాపరిణయ మను యక్షగానమును రచించియున్నాఁడు. అది ముద్రితమైనది. ఇవి యున్నియు రామరాజభూషణుని కీర్తిని దినదినప్రవర్ధమానముగావించునవియే గదా!

వసుచరిత్రమున శబ్దశక్తి సంస్కృతాంధ్రభాషాశ్లేషపరిణతి చెందినతమున ప్రౌఢ విద్వాంసుల పాండితిని పరీక్షించుట కిందలి పద్యములు నికషోపలములైనవి. ఇందు మూఁడవ యాశ్వాసము 101 వ పద్యమగు—

శా. ఆ తన్వంగి యనంగధూంకరణవజ్యాముక్తచూతాస్త్రని
ర్ఘాతం బోర్వక తమ్మిలంచు తటినీగర్భైకసంజాతకం
జాతవ్రాతముమాటుఁ జెంద నవి యేచన్ సాగె మున్నున్నగా
జ్ఞాతి శ్చే దనలేన కిమ్మనెడి వాచారూఢి సత్యంబుగన్.

అనుదానిని తమ్మిలు అను శబ్దములోని స్వారస్యము వచ్చునట్లుగా అనువాదముచేయ బ్రహ్మశ్రీ మండపాక పార్వతీశ్వరకవిగారిని (1833-1897) వావిలవలస జమీనుదారగు శ్రీ యినుగంటి సీతారామప్రభువర్యుఁడు కోరెనఁట. వారిట్లు సంస్కృతీకరించిరి.

శ్లో. సా ఽసహ్యస్మరధుంక్రియాశ్రయగుణోన్మక్తామ్రబాణక్షతిం
తన్వీ సారసజాతి రిత్యవధృతా పద్మాటవీ మాశ్రితా,
సా సింధోదరసంభవాఽపి పురతస్తద్బాధనే చోద్యతా
జ్ఞాతిశ్చే దనలేన కిం త్వితి వచ స్సత్యం యథా స్యా త్తథా.

(అభినవాంధ్రకవితాపితామహుని కవితావినోదములు. భారతి 1932 సం. 9, పుట 462)

ఇదియే, విజయనగరసంస్థానాస్థానపండితులు విద్వద్రాజకంఠీరవులు శ్రీ ముదుంబ నరసింహాచార్యులవారి కొసఁగఁగా వారిట్లు సంస్కృతభాష ననువదించిరి—

శ్లో. తన్వంగీ కుసుమా స్త్రిరూంకరణవజ్ర్యాఘూత చూతాశుగా
భీతా కిం శరణం భవే దిహ మమే త్యాలోచనా ద్యాంజనే,
సా కంజాత మవేక్ష్య పద్మ మభజ త్తద్బాధతే హంత తాం
జ్ఞాతిశ్చే దనలేన కిం వచ ఇదం స్వార్థా త్కథం ప్రస్ఖలేత్.

(శ్రీ ముదుంబ నరసింహాచార్యజీవితము భారతి - 1930. ఏప్రిలు సం. 7. పుట 642.)

వసుచరిత్రమున నీ క్రింది పద్యము, రామరాజభూషణుడు నంది తిమ్మనవద్ద 3 వేల రూప్య ములకుఁ గొని, తన కావ్యమున జేర్చుకొనె నని యొక కథ గలదు. అది కేవలము కల్పితమని, దాని మూల సంస్కృత శ్లోకమునుబట్టి తెలియఁగలదు.

శా. నానాసూనవితానవాసనల నానందించు సారంగ మే
లా న న్నొల్ల దటంచు గంధఫలి బలాత్కారం దపంబంది యో
షానాసాకృతిఁ దాల్చి సర్వసుమనస్సారభ్యసంవాసిదై
పూనెం బ్రేక్షణమాలికామధుకరీపుంజంబు లిర్వంకలన్.

దీని మూలశ్లోకము—

భృంగానవాప్తిప్రతిపన్న ఖేదా కృత్వా వనే గంధఫలీ తపోఽలమ్,
తన్నాసికాఽభూ దనుభూతగంధా స్వపార్శ్వనేత్రీకృతభృంగసేవ్యా.

ఈ శ్లోకము విద్యానాథమహాకవి యని ప్రసిద్ధిగన్న అగస్త్యుని నలకీర్తికౌముదియందుఁ గల దని బ్రహ్మశ్రీయుత పెండ్యాల సుబ్రహ్మణ్యశాస్త్రిగా రా గ్రంథమునందు లభించిన రెండు సర్గల నాంధ్రసాహిత్యపరిషత్పత్రికలో ప్రకటించుచు వ్రాసినారు. రామరాజభూషణుఁడు దీనిని చూచియే పద్యము వ్రాసియుండును. ఇట్లే వసుచరిత్రమున శాకుంతలాదినాటకములలోని శ్లోకములకు భాషాంతరీకరణము కాననగును.

రామరాజభూషణకవి బాల్యమున నల్లసాని పెద్దనామాత్యుని శిష్యుఁడై, రాయల కవితా గోష్ఠీవిలాసములను గ్రహించినాఁడు. తన గురువుగారు కవిత్వ మిట్లుండవలె నని ("పూత మెఱుంగు లున్ ...")ఉత్పలమాలిక 24 చరణములు చెప్పగా, తాను కవిత్వ మిట్లే యుండవలె నని ("లూట్ట యిదేటిమాట...") మాలికను తక్షణము చెప్పెను. అంతకు ముందు ఉత్పలములు పంచపాదులేగాని మాలికారూపమున లేకపోవుటచే నీ మొదటి రెండింటికి ఖ్యాతి వచ్చినది. దీనినిబట్టి రామరాజ భూషణకవి బాల్యమునుండి యసమానమైన కవితాధార గలవాఁడని తెలియుచున్నది. తరువాత దీని ననుసరించి కవులు మాలికలు వ్రాయఁజొచ్చిరి.

కవి, చిత్రకారునికన్న మిన్నయని రామరాజ భూషణుడు మహాసమర్థతతో నిరూపించి నాఁడు. ఈ క్రింది పద్యమున శుక్తిమతీనది స్త్రీవలె సంభ్రమముతో వచ్చుచున్నట్లుగా శ్లేషలో నద్భుతభంగిని చెప్పినాఁడు—

ఉ. వేణి చలింప కంపితనవీనమృణాలభుజాగ్రకంకణ
శ్రేణి నటింప లోలశఫరీవిరీసకటాక్షకాంతి వి
న్నాణము చూప హంసకగణస్వననంబును మీఱ సైకత
శ్రోణి వివర్తితాబ్జముఖశోభితయై కడు సంభ్రమించుచున్ (2 ఆ. 237 ప.)

దీనిని రవివర్మ గంగావతరణముతోఁ బోల్చిన, చిత్రకారుఁ డెట్లు కృతార్థుఁడు కాలేక పోయెనో తెలియవచ్చును.

పద్యమున శ్లేషచే మనకు స్త్రీ మనోనేత్రముల కగపడుచున్నది. ప్రకృతిలో కన్నుల కగు పడునది నదియే. రవివర్మ ఆకాశగంగ యవతరించుట చిత్రించఁబోయి, గంగవచ్చునట్లు కొన్ని గీతల మూలమునఁ దెలిపి, యావెనుక వానిమధ్య నొక స్త్రీచిత్రమును లిఖించినాఁడు. దీనివలన ఆతని యాశయము భగ్నమైనది. ఏలయనగాఁ బ్రకృతిలో గంగ స్త్రీరూపమున లేదుగదా! రామరాజ భూషణుని చిత్రము మనస్సును హత్తుకొని యద్వితీయగనున్నది.

రామరాజభూషణుఁ డే కులజుఁడైన నాంధ్రమహాజనులకెల్ల పూజ్యుఁడు. ఆతని ప్రబంధ మాంధ్రవాఙ్మయము నిలుచునంతవఱకు నిలుచును. నేడు నవీనవిమర్శపథకము ననుసరించి ఇందు జీవకళాసృష్టి లేదనుట సరికాదు. ప్రాచీనాంధ్ర సాహిత్యమును పునరుద్ధరించుటకుఁ బ్రయత్నములు జరుగుచున్న నేటికాలమున బహుముఖములుగా నీగ్రంథమును పరీక్షింపవలసియున్నది. వసుచరిత్రను చదివి, ఆనందించుటకు నొకవిధమగు సంస్కారము, ప్రతిభ యుండవలెను. అవి లేనిచో నా గ్రంథవిమర్శనమునకు మన మధికారులము కానేరము. దీని నెంతపొగడినను తనివితీరదు. ఇంతటినుండియైన నీగ్రంథమును బఠించి, యుత్తమసాహితీపద్ధతుల నేర్చిన, నీ రచన ఫలవంత మగును.

మదరాసు క్రైస్తవ కాలేజీ హైస్కూళ్ళునందు తెలుఁగుపండితులును, మన్మిత్రులునగు ఉభయ భాషాప్రవీణ సాహిత్యవిద్యాప్రవీణ శ్రీ బులుసు వేంకటరమణయ్య (P. O. L.) గారు నన్ను విశేషముగఁ బ్రోత్సహించి, యీ పీఠిక వ్రాయుమని కోరిరి. వారికి నామనఃపూర్వక కృతజ్ఞత. పీఠిక లేకపోయినను దాని నంగీకరించితిని. ఈ నా పీఠికతోడ నీగ్రంథము ప్రకటించుట కుత్సుకులై నా కీయవకాశమిచ్చిన శ్రీ ఆనందముద్రణాలయమునారికి, ముఖ్యముగఁ దదధ్యక్షులగు శ్రీ బి. మాధవ రావుగారికిని నామనఃపూర్వక కృతజ్ఞతఁ దెల్పుచు, వారిని మిక్కిలిగా సంభావించుచున్నాఁడను.

ఇట్లు

నిడుదవోలు వేంకటరావు ఎమ్. ఏ.

అనుబంధము 1

వసుచరిత్ర - సంస్కృతము

ప్రారంభము—

శ్లో. కల్యాణ మావహతు నః కరిరాజవక్త్రో బ్రహ్మాండపాదకటకో బలిసద్మపాదః,
పాథోధిబృందవమథుః పరమేశభాగ్యం తారాసమం హి సుమనస్తబకీకృతేందుః.

గద్యవాక్యాని—

అథ నిరతిశయశైశవయేవ యో మహనీయో రుచిభిః ఫలమోహరుచిభిశ్చ తరుణతరుణీకబలన సమృద్ధిం దర్శయామాస.

సీ. తరుణార్కకబళోన్నద్ధతిఁ జూపె నెవ్వాఁడు
రుచులచే ఫలమోహరుచులచేత.

శ్లో. వాల్మీకి పారాశరి కాళిదాస దండి ప్రహృష్యద్భవభూతి మాఘాఁ,
వల్లన్మయూరం వరభారవిం చ మహాకవీంద్రాఁ మనసా భజే తాఁ.

శ్లో. సంత్యక్తవృత్తిసియమాం సకలాస్తభావా మన్యార్థవంచనపరా మతిమూర్ఛసంద్యామ్,
ఉత్సేకినీం కుకవితా ముపరిప్లవార్థం ధీరోత్తమా న గణయంతి ధృతానభావాఃి.

శా. భావం బొక్కఁడలేక, వృత్తనియమాపాయంబుఁ జింతింప కెం
దే వర్తించి, పరార్థసంచలనచే దీపించి, మూర్ఛాళి సం
భావింపం గుకవిప్రణీతకృతి సామాన్యాకృతిం బూని పై
పై వన్నెల్ పచరింప దానిఁ దిలకింపంబోరు ధీరోత్తముల్.

శ్లో. వాక్ఛాసనప్రథితకుండలివల్లభశ్రీనాదేషు నద్ధజననాస్థితిపాలకేషు,
సోమే చ శోభయతి భాస్కరనామ్ని చాంధ్ర కావ్యప్రపంచమహిమాసహిమాననీయాఃి.

మ. మహిమ్న వాగనుశాసనుండు సృజియింపం గుండలీంద్రుండు తి
న్మహనీయస్థితిమూలమై నిలువ శ్రీనాథుండు ప్రోవఁ మహా
మహులై సోమఁడు భాస్కరుండు వెలయింపఁ సొంపువాటిల్లు నీ
బహుళాంధ్రోక్తిమయప్రపంచమునఁ దత్పాత్రిగల్భ్య మూహించెదఁ.

శ్లో. సవిధసముల్లసావయస్ఫురద్విధమందకలావిధిద్రైవతమ్,
ద్విరదరాజముఖాదృతగౌరవం వరదరాజగురుం వరదం భజే.

శ్లో. శ్రీదక్షిణామూర్త్యపరావతారం శ్రీకంఠభాష్యాంబుధిపూర్ణచంద్రమ్,
అత్యాదరాప్పయదీక్షితేంద్రం విద్యాగురుం మంత్రగురుం భజామి.

శ్లో. వ్యాథోపచార మఖిలం వివిధోపచారలూతాగుణాలిమతిలోలవితానపాలిమ్,
మత్వాదయో రపి దదా మహితాల్పతాం యఃి శ్రీకాళహస్తినిలయం శివ మాశ్రయేతమ్.

శ్లో. కామాక్షీ దేవి కరుణామయి కామకోటికాంచీపురేశ్వరి కదంబవనీనివాసే,
కాన్యైకచూతపతినా కలితావధానా కర్ణామృతం కలయ కావ్య మిదం మదీయమ్.

ఇతి పీఠికాసమాప్తా—

శ్లో. వసుప్రభు ర్వ్యాసవధూతరీత్యా కోలాహలాద్రీశకుమారికాయాః,
గీతోజ్జ్వలాయా గిరిజాభిధాయాః కల్యాణశాలీతి కథాఽస్తు పుణ్యా.

గ్రంథాంతమున—

శ్లో. కామాక్షీ దేవి కరుణామయి కామకోటి కాంచీపురేశ్వరి కదంబవనీనివాసే,
కాంతైర్యకచూతపతినా కలితావధానా కర్ణామృతం కలయ కావ్య మిదం మదీయమ్.
శ్లో. కామాక్షీ దేవి కరుణాం మయి పూరయిత్వా కాంతైర్యకచూతపతినా కవితాసుమోదా,
కాంతం సువర్ణఘనవృత్త మలంకృతీడ్యం కర్ణోచితం కలయ కావ్య మిదం మదీయమ్.

గద్య. ఇతి శ్రీ కామాక్షీదాసకాళహస్తికవికృతౌ వసుచరిత్రచంపూకావ్యే షష్ఠాశ్వాసః వసుచరిత్రచంపూకావ్యం సంపూర్ణమ్.

[వసుచరిత్రసంస్కృత గ్రంథము తంజావూరిలో శరభోజీసరస్వతీభవనభాండారమున గలదు. దీనికి రెండు ప్రతులు గలవు. తెలుగులిపితో తాళపత్రప్రతియు, నాగరలిపితో కాకితపు ప్రతియు గలవు. ఇవి రెండును మంచిస్థితియం దున్నవి. ఈ గ్రంథ మముద్రితము. తంజావూరి పుస్తకాలయగ్రంథసంఖ్య 4146-4147. దీని వివరణము తంజావూరి సంస్కృతగ్రంథముల నూచికా సంపుటములలో 7 వ సంపుటమగు కావ్యసంపుటమున 3150 పుటనుండి 3153 పుటవఱకును గలదు.]

వసుమంగళనాటకము

వసుచరిత్ర చంపువుగనే కాక నాటకముగ గూడ సంస్కృతమున వెలసినది. ఇదియు నముద్రితమే. దీనికి వ్యాఖ్యానముతోగూడ మూఁడు ప్రతులు మదరాసు ప్రాచ్యలిఖితపుస్తకశాలలోఁ గలవు. దీని రచించిన కవి పేరుసూరి. ఈతఁడు శ్రీధరవంశ్యుఁడు. కాశిక గోత్రుఁడు. వేంకటపండితుని పుత్రుఁడు. పేరుసూరి పౌత్రుఁడు. ఈతని తల్లి వేంకమాంబ. గౌతమగోత్రజుఁడైన అన్నాధ్వరి కూతురు. ఈతఁ డీ వసుచరిత్రనాటకమునే కాక సంస్కృతమున రామచంద్రవిజయము, భరతాభ్యుదయము, చకోరసందేశము, వేంకటభూషణము మున్నగునవి రచించెను. ఈతఁడు ఈ వసుమంగళ నాటకమును మధురలో శ్రీ మీనాక్షీ సుందరేశ్వరుల వివాహసందర్భమున రచించి యుండుటచే, నితఁడు దాక్షిణాత్యుఁడైన తెలుగుకవి యని చెప్పనొప్పును. ఈతని శైలిని చూపుటకు నాందీశ్లోకము నుదాహరించుచున్నాను—

శ్లో. అష్టాభిః స్వకలాభి రేవ రమణీరూపాభి రాపాదితా
ముద్యద్రత్నఘటీవినిస్రుతమణీధారాభిషేకక్రియమ్,
కోటీరోపరి మానయన్ ప్రణయినీరాగప్రణాళీమివ
స్తోమా కశ్చి దుమేతు మంగళపరిష్వంగానుషంగాయ నః.

[ప్రాచ్యలిఖిత పుస్తకశాల సంస్కృత గ్రంథసూచి సంపుటము 11. గ్రంథ సంఖ్య 12659-60-61.]

ఈ సంస్కృత నాటకమునకు, తెలుగు నాటకమునకుఁ గల సంబంధమునుగూర్చి కీ. శే. శ్రీ క్రొత్తపల్లి సూర్యారావుగారు 1922 ఆంధ్రపత్రిక సారస్వతానుబంధములో వివరించి యున్నారు.

అనుబంధము 2

1. విరిపుగళ్ శేర్ వసుచరితై తెలుంగై యరుందమిళినాల్ విళంబుదక్కే
యురియ కలైపయి నమళ్వాయ దేవనుక్కరుత్తురై శెయ్దానార్
పెరుమైయుర విదళ్కువియా రామకదై త్తోడైపునిందోర్ పేరక ఞాన
త్తిరుమరువుం వీరశైవప్పాలయ్యుక్ శేయ్పాలయ్య దేవక తానే॥

2. విరిపుగళ్ వసుచరితమెనుం తెలుంగినరుత్తమరై విరిత్తురైత్తా
నిరువర్మాతుల నమళ్వాయయ్యుక్ పాలయ్యనివర్గళివర్గళ్ పూవిర్
చొరుపమిగు తమిళ్శెయ్దూక వీరమిగు తొండమాక ఉరైయిల్వాళుం
పెరుమై తికళ్ న్దిడు గురువంబలత్తాడుమయ్య నెన పేర్ పెట్రోనే॥

(చూ. శా. ఆజాబిల్లి.....)

3. తనివెణ్ణిలవుక్కాట్రూదు తణ్ణంగమల మలర్ ముగత్తిల్
వనమెక కదలిత్తళిరనైయ కలైయిక ఉలైయై వైత్తుమిహ
వినియవెళిల్ వింబైయర్ మగళిర్ యాళినిశైక్కుం కాంబోశి
యెనవక శిలైయుం కరైందురుహవిళమెక కోదై యరుదనళాల్॥

Page 27

(చూ. సీ. మోహోపదేశతమో.....)

4. మరత్తోడు మోహవెక తిమిరం వందదాక
ముయిప్పడు విళిమరైముహిళ్త తాదలి
నిరైత్తిడు తణ్పని నీరై యన్బుపో
లిరైకొక్కణా దెన్రన రినమినార్ శిలర్॥ 1

5. శురుక్కుమిల్ వెయ్రై యందుళియెన్రారహై
పొరుక్కున వుదిత్తలార్పుళుంగు కిన్రమెక
కురుక్కణా నేమియంగురువాక మేర్చశి
తరికొక్కణు దెన్రనర్ తైయలార్ శిలర్॥ 2

6. విశైవెను మంగియాల్ వెంద పొన్నై యాణ్
డళవాయ తళిరిక మేర్కడత్త లాహుమో
నళువలశెయా వియందుణరి నారిమార్
ఎళిల్ పెర విశిరలు మియల్పక అన్రనర్॥ 3

7. కళిప్పుకామవె వ్యళిర్ కాయిన్దిడు
ముళిప్పెరుంగలైయ మీదుట్టనేయమే
యళప్పఅప్పొంగుమిపోదిలారనీర్
తెళిక్కణా దెన్రనర్ తెరివైమార్ శిలర్॥ 4

Page 29

(చూ. సీ॥ వలుదగుబ్బలు.....)

8. ఎడుత్తయాళ్ క్కుడుపార్ కొళియిసై త్తనంగళీందిడప్పదలిహడమక్కుత్
తడుప్పరు మిరాగ మంగులి యుదవత్తాళమాయ్ కావశై యొలిప్ప
అడుత్త చేతనము మచేతన మాహ వచేతనంచేతన మాహ
కొడుత్తిడు మొరుపణ్ణిశై త్తదళ్ పుడైశూళ్ కోడైయర్ వూరైయొన్నురైప్ప॥

(చూ. శా. మహిళామండల.....)

9. తుస్నపైంకొడియిన్ శెన్నిత్తూయపట మలరుదిర్తుం
ఊన్నరుందళిరిక మేయ వురువిసై ప్పిడిత్తలైత్తుం
మన్నకోకనకకణ్ణార్ తోట్టిసై మలైత్తుం తెన్నల్
ఎన్నమామత్తిక వందానిణైయిలా విడినే యాహి॥

Page 29 19 వసంతప్పటలం॥

(చూ. శా. భూనాథాగ్రణి.....)

10. నరపతి తనక్కుం యిన్బనారిక్కుం బోగాంత త్తిల్
విరివురు బ్రమ్మానంద మేవియ తవిశై యిన్రాయ్ప
పెరుదియకరణబంద మిన్నెయూయ్ప్పే శొణాదా
యురైదరి నహావరుత్త మొళిందదాయ్ మిహావిళంగకా మ్మాట్చిప్పటలం॥

[ఈ తమిళవసుచరిత్రవృత్తాంతము తొలుత తెలుగులోకమున కెఱుకపఱచినవారు విద్వద్వర్యులు శ్రీ మా. రామకృష్ణకవిగారు. వీరు 1914 లో దీని నెఱుకపఱచి, 1942 వ సంవత్సరమున శ్రీ వేంకటేశ్వర ప్రాచ్యవిద్యా పత్రికయందు (Journal of Sree Venkateswara Oriental Institute, Tirupati, Vol. III, No. 2. పుటలు 25-30) పూర్తిగ దెలిపి యుండిరి. పైని వివరించిన వందుండియే గ్రహింపఁబడినవి.]

VB

అనుబంధము 3

BHATTU MURTI

This poet was born in a village called Bhattu Palla, in the district of Pulmendala, in Ceded Districts. He was a distinguished orator, and possessed a critical knowledge of the Sanskrit and Telugu dialects. As the poets of his time were greatly patronized by the sovereigns of various provinces, Bhattu Murti chiefly confined his labours to versification in the Vernacular tongue, and the harmony of his numbers were so much admired that he obtained a great many scholars whom he made proficient in prosody. He, in course of time, proceeded to the court of Krishna Raja, who admiring talents, retained him as one of his eight celebrated bards; during the life-time of this monarch he composed an epic poem entitled "*Narasabhupaliyam*", or the History of Narasabhupal, which was a work of great labour and much admired by his contemporaries, and by posterity. After the death of Krishna Rayalu, he wrote another epic poem called "*Vasoocharitra*" subject of which is the love and nuptials of King Vasoo and the beautiful nymph Gerekanica; the work was dedicated to King Tirumala, and the invocation of the poem commences in the following manner:—

"The earth-born Seta viewed with grace replete
Her beauteous form reflected near her feet.
By brilliant gems that each with various shade
And plastic pow'r, a graceful maid portray'd;
She, Rama's consort and betrothed wife
Conceived, a new creation sprung to life,
Touch'd by the dust of her lord's potent foot;
Till he remov'd the Goddess anxious doubt.
Then in the nuptial rites and holy band,
He grasp'd the jewels in his heav'nly hand
May Seta's husband blessings e'er bestow
On Terumala Raya's royal brow
With moonlike face from which each science gleams,
With ruby lips replete with sacchrine streams,

From which the boon of latent wishes flow,
And which rich fruits effectually bestow;
With nectar-vased breasts as pure as truth,
Abundant source of wealth and blooming youth,
With arms like tendrils that in shadowy bow'rs,
Is decked in beauty of unfading flow'rs;
Sri was produced when Rama's efforts tried,
In Janaka's lactious ocean wide,
He, Heris self while fiercely bending low,
Bent the tough string to Iswara's mountain bow,
May that bright Goddess choicest blessings bring
To Terumala Raya, peerless king.

The sister arts that yield harmonious sound,
In music and in poesy are found,
The dulcet component of tunes and verse,
Each with her charms th' enraptur'd soul immerse,
And whirl'd in circling eddies round and clear,
Like Saraswati's fragrant breasts appear;
May he who can (of lawful love the tests)
Grasp with his palms those luscious budding breasts.
And in love's despot mark them as his own
By no ignoble puncture plainly shown
May that Divinity his pow'rs select
And Terumala mighty king protect.

The alphabet that like a rosary seems
By her lute's melody soon melt in streams
And all round reflect fair Vani's face
As God supreme pervading time and space.
May she the gift of eloquence confer
On Terumala king without compeer.

Arria with jealous rage possessed
To her great consort his reproach addressed
Well! well! Thou faithless to my marriage bed
Mandakini, thou keepest on thy head
Whilst I, alas! am dwindl'd half way
The God prostrating then began to pray.
I appease her ire by humbly bending low
But Ganga waxing wrath did clamorous grow
Till Sumbhu tied his hair, this pretext sage

The Goddess silenced and restrained her sage
May that great being in a bounteous show'r
On Terumala all his mercies pour.
On either side with fragrant braided hair
Like dusky clouds that float in ambient air
With or numental symbols on each side
Of full blown shining in their beauties' pride
With flaming eyes that dart her splendors clear,
And snake ring pendants that adorn each ear,
With necklaces whose light illumes each land
And graceful camalas in either hand,
With robes of diverse hues and powder rare
Of Ruthi's Lord, a drug beyond compare
Thus decked the mountain born half of her lord
Does in each essence to her mate accord
May she bestow on Terumala Roy
Victorious battle and triumphant joy.

While he with mighty tusks resistless strook
The mountain huge Ragutasara shook
Then graceful Gowri with inconscious start
Embraced Sri Kuntha to her throbbing heart,
While Ganga o'er great Siva's brow
In falling streams is dashed on earth below;
The mountain-born is pleased with feats now done
By her own elephantine faced son
To that prescient God, whose name I take
With holy awe obeisance I make.

The following lines are taken from the second book of the same poem, and are supposed to be spoken by Manjuvani when she was deputed by her mistrees Gerekanika to Vasoo Rajah.

Oh ruler of the world, thy presence bright
Fills each expanding heart with true delight
And joy; as when propitious fortune pours
Unmeasured treasures down in Golden show'rs
Or when the moon in plenitude array'd
Shoots her bright splendors through the midnight shade
Friend of the world! Oh pow'rful deity !
The effulgence of thy penetrating eye
Dispels the darkness and the gloom profound

Whose sable mantle covers us around
Thy graceful presence this auspicious day
Of King of Kings, exiles each, care away!
With every keen desire and wish possessed

Fill'd to satiety we stand confessed,
Oh! sov'reign of the Earth! thy heav'nly tread
Approaching doth with potent blessing shed
On mortals immortality and grace
And makes our wisdom match th' ethereal race
Pre-eminent in good thy virtue pours
Like fruitful autumn its prolific stores;
Whilst we our homage pay we gain these thrifts
The rural Goddess sheds her choicest gifts
Exuberent to me and to my friends; with joy
In plenty we our happy hours employ,
We can thegrateful voice sufficient raise
Receive the boon and give eternal praise?

The fore going poem of the Vasucharitra was much admired by the contemporaries of Bhattu Murti, and became a model for after poets who composed in the Telugu language. Bhattu Murti was highly rewarded by Terumala Roya for this and other works that he composed at the command of that monarch so that he passed his days in peace and happiness until his death which happened at his residence in the sixtieth year of his age.

[This is an extract from "Biographical Sketches of Deccan Poets" written by Cavelly Venkataramaswami, late Head Translator and Pandit in the literary and Antiquarian Department at Calcutta. Printed in 1829. (Re printed in Madras 1888) N. VENKATA RAO.]

అనుబంధము 4

వసుచరిత్ర - ప్రతిపదార్థప్రకాశికా వ్యాఖ్య

ములుపాక బుచ్చయశాస్త్రి ప్రణీతము

క. శ్రీరమ్యకంఠ కంఠ, స్ఫారశ్వేతశరదశరదరగిరిభి
త్వారదవార నిజోజ్జ్వల, గౌరాకార ద్యుకేశ కాశిపురీశా.

సీ. శ్రీమించు వైభవశ్రీయుతశ్రీదులు, పరమభోగాప్తిసుపర్వవరులు
సత్యభాషాహరిశ్చంద్రులు సాహస, విక్రమార్కులు రణవిజయు లఖిల
విద్యల భోజులు వితరణకర్ణులు, నీతికావ్యులు మతినిర్జరేజ్య
లవనిపాలనరాము లతిధైర్యహేమాద్రు, లతులప్రతాపాగ్ను లన్యకామి

తే. నీధనైకపరాజ్ఞాఖల్ నిఖిలధర్మ, పరులు నై కుంపిణీసార్వభౌము లలఘు
భరతఖండంబు నేకాతపత్రముగను, సరవిఁ బాలింపుచుండు నా సమయమునను.

తే. వారిలో నింగిలీషుసద్వంశవార్ధిఁ, బుట్టె డేవిడు విద్యాభిభూతగీష్ప
తిప్రభావుఁడు సకలదిగ్దేశవిదిత, విమలచరితుఁడు సతతసద్వృత్తిపరుఁడు.

సీ. అతనికిఁ బుట్టె సన్నుతదివ్యశుభమూర్తి, సకలలక్షణశాస్త్రిచక్రవర్తి
ఫారసీముఖమహాభాషాపరిష్కార, కరవాక్యవిస్ఫూర్తి సరసవృత్తి
సర్వతంత్రార్థప్రసంగసంగతబుద్ధి, శబ్దశాసనసూత్రసహితవృత్తి
లక్ష్యలక్షణ గురులఘువర్ణ గణవర్తి, తావృత్తవిద్వన్మతానువర్తి

తే. కల్పకాబ్ధేందుదుగ్ధసాగరదధీచి, కర్ణబలికామధుకల్పఘనవితీర్ణ
కలితకరపంకరుహాహృతఘనజనార్తి, వ్యజినకర్మనివృత్తి సద్వినుతకీర్తి.

క. నూర్లార్లు లెక్కసేయక, పేర్లందిన విబుధజనులఁ బిల్పించుచు వే
మార్లర్థమిచ్చు వితరణి, ఛార్లెసు ఫీలిప్సు బ్రౌనుసాహెబు కరుణన్.

క. ననుఁ బిలిచి పలికె విద్వ, జ్జనములు నుతియింప నీవు సరసోక్తులచే
ఘనమైన వసుచరిత్రకు, మనమారఁగఁ డీకఁజేయుమా మహివెలయన్.

సీ. అది శారదామూర్తియగు మూర్తిచెప్పిన, కావ్యరత్నము జగత్కల్మషఘ్న
మఖిలలక్షణలక్ష్య మతిభావగర్భిత, మలఘుశ్లేషైకవాచ్యార్థమయము
శబ్దార్థచిత్రతచ్ఛక్తిప్రశస్త మ, లంకారపృథ్యనుప్రాసపాక
శయ్యాదికల్పనాశ్లాఘ్య మనేక కో, శాజ్యశబ్దార్థసంయుతంబు

తే. వ్యంగ్యమూలంబు నపరసవ్యంజకంబు, గాన సులభముగా దట్టి కావ్యమునకు
సులభమగు టీక చేసి భూతలమునందు, ఖ్యాతిఁగైకొమ్ము విబుధు లందంద మెచ్చ.

తే. కాశికావిశ్వపతికృపాకలితసూక్తి, మాఘుమాహాత్మ్యముఖ్యసమ్యక్ప్రబంధ
కల్పనానల్పమతివి; యిక్కావ్యటీక, సరవిఁ జేయుము బుచ్చయకాస్త్రివర్య.

క. అని సెలవిచ్చిన విద్వ, జ్జనముల నుతియించి జన్మసాఫల్యముగా
గనినట్టి లోఁచినట్టును, ఘనకృతి కొనరింపఁ డీకఁ గడఁగితి నాత్మన్.

తే. వసుచరిత్ర పదార్థ మివ్వసుధలోన, గని పరిగ్రహా మొనరింతు ననుపమాన
పండితానుగ్రహాంజనప్రతిభ చేత; దానఁ గనరాని యర్థ మెందేని గలదె.

క. సోమామాత్యుఁడు చేసిన, శ్రీమద్వ్యాఖ్యాన మిల నశేషకళావి
ద్ధీమంతులకే కా కే, సామాన్యుల కర్థ మియఁజాలదు గానన్.

క. అందఱి కర్థంబై యా, నందం బొనఁగూర్చఁగా జనంబులు మెచ్చన్
మందారకుసుమమాధ్వీ, కందళితోక్తులను డీక గావింతుఁ దగన్.

వ. అని యిట్లు ప్రతిపదార్థప్రకాశిక యను టీక నేకాయత్తచిత్తంబున నొనరింప నిశ్చయించి.

... ...

గద్య. ఇది శ్రీ మన్నవఖండమండిత ధరామండలాఖండల కుంఠినీసార్వభౌమ సమర్పిత సామ్రాజ్యరాజాధిరాజపూజ్య యింగిలీషువంశపయఃపారావారరాకాసుధాకర వినయాదిగుణ రత్నాకర జేవిడ్డుపసుంధరారమణహృదయకమలదివాకర సకలభాషావిశేషాభిభాషణ విద్యా వినయవితరణాభరణపోషణ సకలకళాసనాథ ఛార్లెసు ఫిలిపు బ్రౌను విపులాధినాథకరుణాకటాక్ష లబ్ధసమస్తవిభవాతిశయ విద్వజ్జనవిధేయ మలుపాక బుచ్చయనామధేయ ప్రణీతంబైన వసు చరిత్ర ప్రతిపదార్థప్రకాశిక యను టీకయందుఁ బంచమాశ్వాసము.

[దీని ప్రతి మదరాసు ప్రభుత్వ ప్రాచ్యలిఖిత పుస్తకాగారమున గలదు. సంఖ్య ది. 760. A Descriptive Catalogue of Telugu Manuscripts. Vol. II. Prabandhas—Sringara Prabandhas. Pages 1009-1113.]

శ్రీరామచన్ద్రాయ పరబ్రహ్మణేనమః.

ఉపోద్ఘాతము.

వసుచరిత్రము.

మనయాంధ్రభారతికి నత్యంతభూషణ ప్రాయములై యున్న కావ్యము లందు వసుచరిత్రయు నొకకన్నాకయి పేరెన్నిక గాంచుట తెలిసిన విషయము. పెక్కువిధములగు శబ్దార్థరచనావైచిత్ర్యములచేతఁ జిత్రితమై యనన్యసాధ్యములు నతిహృదయంగమములునగు శ్లేషభంగికలచేతఁ జమత్కృతిఁ గూర్చుచుఁ బ్రతిపద్యరసాస్పదంబన వాసి కెక్కిన దీకావ్యరత్నము. మనతెనుఁగు భాషయందు శబ్దయోజనలకుం గలశక్తినంతయుఁ బచరించి యింతవఱకు మనకవు లెవరును జూపని వింతవింత ముద్దులు సుద్దులను నతి మృదుమధురబంధమున నీశృంగారప్రబంధము వెలువరించినదయ్యె. ఇందలికథ మహాభారతమునందలి యాదిపర్వములోని యుపరిచరవసుచరిత్రమునుండి కయికొనఁబడినది. ఆకథా ప్రణాళియే, వర్ణనములు రమణీయముగాఁ గూర్చియుఁ గల్పనలురసోచితముగా మార్చియు మృదుకవితాసరణిని హవణింపఁగా నిక్కావ్యమైనదని చెప్పవచ్చును. దీనిని రచించిన

కవి

సాహిత్యరసపోషణుం డగు రామరాజభూషణుఁడు. దీని కృతిపతి యార్వీటిబుక్కశౌరివంశమువాఁడును శ్రీకృష్ణదేవరాయల యల్లుఁడైన యళియరామరాజు తమ్ముఁడునగు తిరుమలదేవరాయలు. దీనికథానాయకుఁ డుపరిచరవసువు. ఈకవికాలము మొదలగు చరిత్రాంశములను గృతిపతికాలమును బట్టియుఁ గవికృత గ్రంథములందలి నిదర్శనములంబట్టియు ముఖ్యముగా నిర్ణయింప వలసియున్నది.

కవికాలము

తెలియుటకై ముందు కృతిపతియగు తిరుమలదేవరాయలకాలమును దెలియవలయును.ఇది,తిరుమలదేవరాయలును నతని యన్న రామరాజును దమ్ముఁడు వేంకటాద్రియును విజయనగరరాజ్యము తరపున బహమనీ నబాబులతోఁ జేసిన యుద్ధములను, విజయనగరరాజ్య క్షీణతకు మూలమైన తల్లికోట యుద్ధమునకుఁ బిదపఁ దిరుమలరాయలును వేంకటాద్రియు వీరిపుత్రులును సదరు బహమనీరాజులతోఁ గావించిన యుద్ధములనును, వీరల దానశాసనములనును, బట్టి రూఢిగాఁ దెలియవచ్చును. మఱియు వసుచరిత్రము, నరసభూపాలీయము, రామరాజీయము,

లక్ష్మీవిలాసము మొదలగు గ్రంథములంబట్టియు, ఫెరిస్టాయను మహమ్మదీయచరిత్ర కారుని వ్రాతలంబట్టియు, స్యూయెల్ (Sewel) దొరవ్రాసిన ఫర్గాటన్ ఎంపైర్ (Forgotten Empire) అనుగ్రంథముంబట్టియు నిశ్చయింపవచ్చును. బహమనీ రాజ్యపు విభాగములను, వానిపాలకుల నామములును గాలములును వివరించినయెడల వారితోఁ బొసఁగిన యుద్ధముల కాలములును దెలియనగును గావునఁ దదాధిక్య విభాగాదుల నిట వ్రాసెదను.

బ హ మ నీ రా జ్య ము

మొదట 'అల్లాయుద్దీహసన్ గంగూ' అనువానిచే 1347-వ సం॥ స్థాపితము. ఇది నాలుగు భాగములుగా విభక్తము, అందు.

1. మొదటిది 'అహమ్మద్' నగరరాజ్యము. దీని'నిజాంషాహి' యనియు, దీని పాలకుని 'నిజాంషా'యనియుఁ జెప్పుదురు. ఈ 'నిజాంషా'ను 'నిజా'మనియు 'నిజాముఁ'డనియు మనకవులు పేర్కొనియున్నారు. ఈరాజ్యమును, 'బురహాన్' అనువాఁడు' క్రీ॥ శ॥ 1553 వఱకును, 'హుస్సేన్' అనువాఁడు 1565 వఱకును, 'మూర్తజా' యనువాఁడు 1586 వఱకును, బాలించిరి.

2. అహమ్మద్ నగరరాజ్యమునకు దక్షిణమున బీజపూరురాజ్యము.ఇదియే 'విజాపుర' రాజ్యమని మన గ్రంథములందుఁ గనుపట్టుచున్నది.ఇది'అదిల్‌షాహి' యనియు దీని పాలకుఁడు ,అదిల్‌షా' యనియుఁ బేర్కొనఁబడును. ,ఇబ్రహిమ్' అనునతఁడు 1557 నఱకును, 'అలీ' అనునతఁడు 1580 వఱకును, దీనిని బాలించిరి. ఈ రాజ్యపుఁబాలకుని మనకవులు 'సవాయి' యనియు 'సపాదుఁ'డనియు వాడిరి.

3. పై రెండు రాజ్యములకుఁ దూర్పునందు బీదరురాజ్యము. దీనికి 'బెరీదుషాహి' యనియు, దీనిపాలకునికి 'బెరీదుషా'యనియుఁ బేరులు. ఈపాలకునే'బరీద్' అనియు నిందలి దుర్గమును 'బెడదకోట' యనియు మనకవులు వాడిరి. దీనిని 'అమీర్' అనునతఁడు 1549 వఱకును, 'అలీ' 1562 వఱకును,'ఇబ్రహిమ్' 1569 వఱకును, 'కాసీమ్' 1572 వఱకును, బాలించిరి.

4. బీదరునకుఁ దూర్పునఁ గోలకొండ రాజ్యము. దీనికి 'కుతుప్‌షాహి' యనియు దీని పాలకునికి 'కుతుప్‌షా' యనియుఁ బేర్లు. ఈపాలకుని 'కుతుపనమల్కన' యని మన కవులు వాడిరి. దీనిని 'జంషీ' యనువాఁడు 1550 వఱకును, 'ఇబ్రహిమ్' 1580 వఱకును, 'మహమ్మద్‌కూలి' 1611 వఱకును బాలించిరి. వీరియందు 'ఇబ్రహి' మ్ము 'ఇభరామ్' అనియు 'మల్కిభరామ్' అనియు మన గ్రంథములందుఁ బేర్కొనఁబడియున్నాఁడు. వీరిరాజ్యకాలములను యుద్ధకాలములను బట్టి కవికాలాదులు నిర్ణయింతము.

తిరుమల దేవరాయలు కవిని జూచి

శా. శ్రీరామక్షితిపుత్ర మదగ్రజు జయశ్రీలోలు నానాకళా
పారీణు బహుసంస్కృతాంధ్రకృతులం బల్మాఱు మెప్పించి త
త్కారుణ్యంబున రత్నహారహయ వేదండాగ్రహారాది స
త్కారం బందితి రామభూషణకవీ ధన్యుండ వీ వన్నిటన్. (వసు-1-16)

అని చెప్పుటంబట్టి కవి కృతిపతి యన్నయగు రామరాజుకాలమునం దున్న వాఁడని తెలియుచున్నది. ఇతఁడు రామరాజసభాభూషణం బగుటవలననే రామ రాజ భూషణుఁడను నామము నొందెనను ప్రతీతియు నిందుల కుపబలముగానున్నది. కనుక రామరాజును నతని క్రిందఁ దిరుమలరాయ వేంకటాద్రులును దత్పుత్రులును బహుమనీనబాబులతోఁ గావించినయుద్ధములను వసుచరిత్రమందున్నవాని నిట నుదాహరించెదను.

రామరాజు బురహా నిజాంషాతోను జంషీద్ కుతుబ్‌షాతోను గూడి బీజపూరు ఇబ్రహిం అదిల్‌షా నోడించి కృష్ణాతుంగ భద్రలనడిమి యంతర్వేదిని *గయికొనెను. పిదప నదిల్‌షా శరణుఁజొరఁగా నతఁ డాయంతర్వేదియందలి రాచూరును ముదిగల్లును గప్పమున కిచ్చి యతనిని నిలిపెను. రామరాజుక్రింద విక్రమించిన వారు తిరుమలరాయవేంకటాద్రి ప్రభృతులు. కావుననే,

క. అబ్ధాశిధీర ధీరచి, తబ్ధాహ్మిధవ వివేక తరుణచరణ భా
గిబ్ధామ శరణ సకలక, కుబ్ధామాభరణకరణగుణసంభరణా. (వసు,4,140)

అని యిందున్నది. పిదప నలీ అదిల్‌షా తన తండ్రి పోఁగొట్టుకొన్న కల్యాణనగరాదులను బురహా నిజాంషా వశమున నున్నవానిని మరలఁ దనకు నిప్పింపవలయునని † రామరాజునాశ్రయించి వేఁడుకొనఁగా నతఁడు హుస్సేనునిజాంషాకు వానిని మరల 'నల్లీ' కిప్పింప నాజ్ఞ చేసెననియు నతఁ డందులకు సమ్మతింపకపోఁగాఁ దాను వానిని జయించి ‡ యాకల్యాణనగరమును గయికొన్నట్లు నిందున్నది.

---

* చూడు 'ఫర్ఘాటసెంపైరు' 184, 190 పుటలు. † 'పదిలుఁడై రాచూరు ముదిగల్లు కప్పంబు సేయఁగాంచి సపాదు సీమనిలిపె...రామవిభుఁడు. (నరస-1-82)

† చూడు 'ఫర్ఘాటసెంపైరు' పుటలు 194, 197.

‡ ఈ యుద్ధమునందుఁ దిరుమలరాయలును వేంకటాద్రియు రామరాజుతరపున విక్రమించిరని రామరాజీయమున 281 వ పద్యము తెలుపుచున్నది.

సీ. హరివిక్రమార్యుఁడగు తిర్మలాధీశ్వరుఁడుఁద, దవరజుండగు వేంకటాద్రిరాజు
భుజయుగంబుగ బలస్ఫురణతోఁ గరిహరి, వరవీరభటులతో దొరలతోడఁ
దనయాజ్ఞ మీఱినఁ గినుక నిజాముపై, దండెత్తి తతిమి యుద్దండవృత్తి
నతఁడేలుచున్నట్టి యాముదానగరంబు, చాలెత్తి ముట్టి యాముదాలుచేసి
సేతుకాశిమధ్య భూతలనుతజయ, శ్రీవరించి వేడ్కఁ జేఁ జెలంగు
రామమూర్తియైనరామరాజేంద్రుఁడు, సాంద్రవిభవజితసురేంద్రుఁ డెలమి.

శా విశ్వామిత్రునిఁ గొల్చి రాముఁడతఁ డుర్విం జెందెఁ గల్యాణముల్
విశ్వామిత్రులు గొల్వ రాముఁ డితఁ డుర్విం జెందెఁగల్యాణముల్
శశ్వత్కీర్తులు రాము లయ్యిరువురుల్ సాధించు కల్యాణలా
భైశ్వర్యంబులు ధర్మనిర్మథనధర్మాలంబన వ్యక్తముల్.

(వసు - 1 -47)

క. ఖల్యాభయకర హరి ఖుర, హల్యాహతజన్య జాంగలాంగణ ఫలసా
కల్యావహ బహుదిగ్జయ, కల్యాణనిజామ గుప్తకల్యాణ హరా.

(వసు - 5 - 127)

రామరాజిట్లు కల్యాణపురమును పశముచేసికొనుటకు సైఁపక హుస్సేన్ నిజాంషా యిబ్రహీంకుతుప్‌షాతోఁగూడి మరలఁ గల్యాణపురమును ముట్టడించి రామరాజునకు నోడి కాందీశీకుఁడాయెను. పిదప నిజాము కుతుప్‌షాపొత్తు నిందించుచు రామరాజును శరణుజొరఁగానతఁడు మరల నిజామును * నహమ్మదు నగర రాజ్యమున నిలిపెను. ఈవిషయ మీకృతియందుఁ జెప్పఁబడియున్నది.

మ. హరిశౌర్యుండగు రామభూవిభుని తీవ్రాటోప వద్వాహినీ
శరవేగంబున నాత్మమూలబలముల్ జూర్ణ దళాడంబరం
బరుగం గొమ్మలు వ్రేవ లావటి నిజామాదుల్ వజీరుల్ భజిం
తురు నవ్రమత్వముఁ గానలో ముసలిమానుల్ గా వితర్కింపఁగన్.

(వసు-1.46)

సీ. ఎదలపైఁబొదలు పయ్యెదలు జాఱఁగఁబాఱు, బిబ్బీలకుమునుంగు లబ్బఁజేసె
ఘనభేరికాధ్వనుల్ విని గుండియలుబ్రీల, వ్రాలుమల్కలకు గోలీలుసేసె
నుడుగనివిభ్రాంతిఁ దడఁబాట్లు వడనిల్చి, ఖానులు డాఁగఁ జీఁకటులుసేసెఁ
గడలేనికాందిశీకతనేఁగు తమ కుర్వి, జడధులెల్లను గాలినడలుసేసె
ననుచుశిరములఁ దాల్తు రెవ్వనిసమగ్ర, సైన్యధుతధూళిఁ జకితులై చనుసపాద
కుతుపశాహినిజామాదికుతలపతుల, తండనృపమాత్రుఁడే రామధరణివిభుఁడు.

(వసు 1-46)

సీ. ప్రబలావలేప విగ్రహజాయ మానాగ్ర, హము డించి బహుధావనాస్థిగాంచుఁ
బురమెల్లఁ బ్రత్యగ్ర భూతిపాలుగఁజేసి, యచలాసనాభ్యాసి యై కృశించు
రతినిభరామాను గతమైత్రిపైరోసి, కలనైనఁ గల్యాణకాంక్షయిడఁడు
సరవిఁ బ్రాణాయామ సంసిద్ధికై సారె, సారెకుఁ గుండలిస్థాన మంటు
మానకనిజాముఁ డపనర్గ మార్గవృత్తి, బెరయుఁ బరబుద్ధి నెవ్వానిపేరు దలఁచి
యతఁడు శ్రీరాముఁ డఖిలసన్నుతికిఁదగఁడె, సేతుకాశీతలాంతరఖ్యాతయశుఁడు.

(వసు-1-48)

---

* చూడు 'ఫర్ఘాట సెంపైర్' పుటలు 196,197.

రామరాజుతోఁగూడఁ దిరుమల వేంకటాద్రులును రామరాజ తిరుమల రాయల పుత్రులును నీ యుద్ధములందు విక్రమముచూపుట నిందుఁ దెలియంబడు చున్నది.

సీ. బహుమహీధరకూటపటలీపాలుగఁజేసె, గంధాంధ సింధురఘటల నెల్ల
శాఖశాఖాశిఖా చయములఁ దగిలించె, నమితకోదండదండముల నెల్ల
శరధికుటుంబిసీర్ఘురులవెంబడిఁ బంచె, రామాకుచాగ్రహారముల నెల్ల
దుర్దమకర్దనుస్తోమంబులో వైచె, విజయమంగళశంఖవితతి నెల్లఁ
దగనరిగదానిజాముఁ డుద్దండజయప, టిష్ఠ * తిరుమలరాయధాటికిఁ జలించి
పఱచునెడ శక్తిమఱచియు మఱవఁడయ్యెఁ, దత్తదుచితప్రదేశసంధానయుక్తి.

(వసు - 1 - 57)

† వేంకటాద్రి విక్రమము నిందు వర్ణింపఁబడినది.

మ. కడిమిఁ వేంకటరాయశౌరి నెదురంగా లేక యత్యాహితం
బడరఁ గౌతమి దాఁటువేళ నిజకాంతాశ్రుప్రవాహాప్తిఁ గా
ల్నడ దప్పఁ జడుఁడై నిజాముఁ డుడుపాలంబంబునఁ దాఁటి యె
క్కడఁగన్నఁ భజియించు నయ్యుడుపరేఖఁ నామమోహంబునన్.

(వసు-1-53)

---

* ఇదే రామరాజీయమునందుఁ జెప్పఁబడినది.

'అతఁడున్నృపమాత్రుఁడే యరయఁగసపాద, కుతుపసాహినిజామాది కుతలపతులఁ
జెండె దోర్గర్వ ఖర్వితాఖండలుండు, రణజయహారి తిరుమల రాయశౌరి.

† రామరాజీయమున వేంకటాద్రి విక్రమము.

సీ. కందుకక్రీడగాఁ గదనరంగస్థలిఁ, గడువజీరులమస్తకములఁ దునిమి
హారులను బొరిగొని కరులనుదునిమి త, దారోహకులఁద్రుంచి వీరభటవి
దళనంబుఁజేసి దుర్భరపతాకలుగూల్చఁ, గనుఁగొని కాందిశీకత వహించి
వీడుఁబట్టనునాస విడిచి నిజాము నే, దులఖాను కుతుపసాహులదళంబు
విచ్చివెన్నిచ్చి కనుకని నిచ్చఁబఱచి, మెచ్చఁగొచ్చిన నభయంబు నిచ్చి విజయ
కాహళులమ్రోయ నియమించె శిష్మజనంబు, లభినుతు లొనర్పఁగా వేంకటాద్రిరాజు.

తిరుమలరాయనిపుత్రుఁడు రంగరాయల విక్రమము.

సీ. కడువిజాపురరాజ్య కామినీగర్భముల్, భేదించునెవ్వని భేరిరవము
దామిడిఁబోయి నిజాముపట్టణముల, ధూళిగాఁజేయు నేదోరబలంబు
గోలకొండవజీరకోటుల కాయముల్, చించునే రాజేంద్రు చేతికత్తి
.....శ్రీరంగరాయమూర్తి.

తిరుమలరాయనిపుత్రుఁడు రామరాజు విక్రమము.

ఉ. రామమహీశ్వరుండు రణరంగమునందు నిజాము సేనలక్
భీమపరాక్రమస్ఫురణఁ బీఁచమణంపఁగ సాటికెన్నుచుక్

ఉ. ఏకసపాదలక్షిత మింద్రజు దోశ్చరితప్రబంధ మ
స్తోకమె యంచుఁ జూపజిత ధూర్జటి వేంకటశౌరి శౌర్యదీ
ప్తాకృతి కర్ణభీష్మజయశ్రీ నసేకసపాదలక్షసం
ఖ్యాకమనీయభూరి విభవాప్తి వహించు నుదంచితోన్నతిన్.

(వసు,1,53)

తిరుమలదేవరాయని పుత్రులును బహామనీనబాబులతోడి యుద్ధములందు విక్రమించుట యిందు వర్ణింపఁబడినది.

శా. యాదోరాశిగభీరమూర్తి రఘునాథాధీశుఁ డుద్దండబా
హాదర్పాంధ సపాగమల్కకనిజామానీకముల్ ద్రుంప జ
న్యాదూరక్షితిఁ బాఱుకృష్ణకును గృష్ణాంకంబు నాఁ డబ్బె బి
బ్బీదివ్యన్నయనాబ్జకజ్జలజలాభీలప్రవాహంబునన్.

(వసు,1,59)

తిరుమల దేవరాయలును వేంకటాద్రియు బీదరురాజ్యముపై నెత్తి బరీదు పాను గెలిచిరి. ఈ విషయ మీ కృతియందే చెప్పఁబడియున్నది.

కవిరాజ విరాజితము.

అనయనిషూదన శశ్వదసాదనయప్రతిపాదన దివ్యఝరీ
వనమదనోదన కీర్తి వినోదన వైరివనాదన మత్తకరీ
ఘనఘననాద నటజ్జయవాదన గాఢనినాదనతేంద్రగిరీ
విసమదసూదన మల్కవినోదన వీరబరీదనరాదహరీ.

(వసు,3,188)

రామురణంబు చంద మిదిరా యితఁడాతఁడె యీ నటించు నా
తామరసోద్భవోచ్చభుఁడు తాళములొత్తను నాట్యమాడుచున్.

రామరాజు కుమారుల విక్రమము.

ఉ. ధ్యేయుఁడు రామరాజు పెద్దతిమ్మవిభుం డని వాజిదోల లో
బాయనిభీతిచేత మొన భగ్నముగా యవనుల్ దొలంగ నా
చాయ నిజాముఁ డడ్డుపడ సామజ యూథముఁ ద్రుంచె జూపరుల్
వాయుజుఁ డంచు నెంచఁగ నవార్యసముజ్వల బాహశౌర్యుఁడై

ఉ. మావులు నేనుఁగుల్ భటసమాజము పీనుఁగు పెంటగాఁగ గం
గావలినుండి కృష్ణదనుకం బొనరించి నిజాముఁ దోలి రా
మావనినాథుకొండ విభుఁ డావవకేళి వరించె జూచి యా
దేవత లెల్ల నీ ఘనుఁడు దేవవరాత్మజుఁడంచు నెంచఁగాక

ఉ. నారదవింటె చిత్రమిది నారకవాసులుగాక దేవతా
వారిజగంధులం గలసివత్తురు నన్గొలువంగ ధేనుసం
హారులు మ్లేచ్ఛులన్న విను మా సురవల్లభ యాజిభూమి రా
చూరిపురీశుతిమ్మవిభు నుగ్రకరాసిని ప్రమ్గఁగాఁజుమీ.

తరలము.

ద్రమిళలాట కుగువకాట దహళఖోటకుంభినీ
రమణజూటతటకిరీట రత్నపాటలప్రభా
కమలఝూట కలితకూట కనకవాట సంభ్రమ
ద్రభమిత ఘోట బెడదకోటపటుకవాటపాటనా.

(వసు-5-128)

*సీ. నిరతంబుదుర్గా నిరతులౌతురకల, నతులసన్నాగసంఘతులఁజేసె
ననియతమోహాంధు లౌపారసీకుల, స్వస్త్రీసుఖైక నిశ్చలులఁజేసె
నతినిర్దయాత్మ లౌయవనుల భూతసం, తానతృప్తిప్రదాత్మకులఁజేసె
ద్విజపక్షపాతంబు దెగడుపాశ్చాత్యుల, ద్విజపక్షపాతభావితులఁజేసె
ననుచుఁ గడుమెచ్చి జయలక్ష్మి యాజిరంగ
క్షాతరబరిదకేతన ఘటితభద్ర
* కలశ మెదురుగఁబూని యేఘనునిఁజెండె
నతఁడు సామాన్యుఁడే వేంకటాద్రివిభుఁడు.

(వసు-1-50)

ఇంతవఱకును రామరాజు కాలమునందు నతఁడును నతని తమ్ములును దత్పుత్రులును బహమనీరాజ్యపాలకులతోఁ గావించిన యుద్ధములు చెప్పఁ బడినవి.

బహమనీ సుబాబులందఱును రామరాజు నుద్ధతిని సైఁపక జాత్యైక్యము వలనను బరస్పరవివాహ సంబంధములను జేసికొనుటవలనను నొక్కటిగాఁ గూడి యతని నతని తమ్ములను దల్లికోటయుద్ధమున మార్కొనుటయు,నందురామరాజు హతుఁడగుటయుఁ దిరుమలరాయాదులు దానిచేఁ బరాజితులగుటయు నీయుద్ధము విజయనగరసామ్రాజ్య నాశకమగుటయుఁ జరిత్రయందు విదితము.తల్లికోట యుద్ధము 1565 సం॥ న జరిగినది. పిదప దిరుమలరాయలు,'జీర్ణకర్ణాణలక్ష్మీ పునస్సృష్టి' యిత్యాదులచేఁ దల్లికోటయుద్ధానంతరమున జీవించి యప్పుడు క్షీణించిన కర్ణాణ రాజ్యమును మరలనుద్ధరించుట తెలియుచున్నది. పిదప ఫెరిస్తావాఁతవల్ల నతఁడు పెనుఁగొండయందు రాజ్యముచేయుచుండినట్లును నప్పుడలీ అదిల్‌షా పెనుఁ

---

* గీ. అనుచు యవనులఁదెగడి తన్నాశ్రయించు, వారిసామ్రాజ్య లక్ష్మికెవ్వాఁడుగొనియె
నాహవోగ్రబరీవ సప్తాంగహరణుఁ, డతఁడు విలసిల్లు శ్రీవేంకటాద్రివిభుఁడు.

(నరస-1-85)

ఆ. అసదృశోరుశౌర్యుఁ డాహవగాండీవి, వేంకటాద్రిరాజ విబుధరాజు
అరి బరీదు గెల్చి యాతనిబిరుదుమే, ళమ్ముగొనియె భూజనమ్ముమోఁగడ.

రామరాజీయము.

గొండను 1577 సం॥న ముట్టడించినట్లును నందు అదిల్‌షా పరాజితుఁడై పోయినట్లును దెలియఁబడుచున్నది. ఇదియే,

చ. తిరుమల రాయశేఖరుని ధీరచమూభటరాజి యూజి భీ
కరయవనేశ్వర ప్రహితఖానబలంబులఁ జక్కఁ జేయ ని
ద్ధరఁ బెనుఁగొండ కొండలు మదద్విప చర్మకపాల మాలికా
పరికరభూషితంబు లయి బల్విడిఁ గాంచె గిరీశభావముక్.

(వసు-1-59)

అని వసుచరిత్రమునందుఁ జెప్పఁబడినది.

రామరాజునకు బహమనీరాజులతో జరిగిన యుద్ధములు నసుచరిత్రమున నుక్తప్రాయములయినవి. జీర్ణకర్ణాటలక్ష్మీ పునస్సృష్టి యిత్యాదులచే కర్ణాటరాజ్య విధ్వంసకమగు తల్లికోటయుద్ధమును సూచితమైనది. పిదప నందిరుమలరాయలు పెనుఁగొండయందుఁ బాలనము సేయునపుడు 1577 వ-సం॥ జరిగిన పెనుఁగొండ యుద్ధమునుజెప్పఁబడినది. పెనుఁగొండయందుఁ దిరుమలదేవరాయని పుత్రుఁడు శ్రీరంగరాయలు పాలనము సేయునపుడు నతఁడు 1580 వ-సంవత్సరము రాజ్యమునకువచ్చిన మహమ్మదుకూనీకుతుప్‌షా యొద్దనుండి * కొండవీడు వినుకొండ మొదలగువానిని మరలఁ గయికొన్నవిషయము వసుచరిత్రమునందు లేదు.

మ. అలఘుప్రాభవభవ్యఁ డాకుతుపశాహామేయ సైన్యంబు న
గ్గలికఁ బాహులచేత గెల్చి బిరుదుల్ గైకొన్నశ్రీరంగరా
యలచిత్తం బిగురింప రాయసము ప్రాయం జాలితౌ నౌ సుధీ
తిలకా యక్కయమంత్రి వేంకటపతీ దీవ్యత్కలావాక్పతీ.

(లక్ష్మీవిలాసము)

కనుక రామరాజభూషణుఁ డించుమించుగా 1580॥వ సంవత్సరమువఱకును, నంతకుమీఁద నున్నచో నతివృద్ధుఁడై స్వల్పకాలమువఱకును జీవించియుండునని తోఁచుచున్నది. ఇతని జీవితకాలము తుదితెలిసినది కాని మొద లింకను దెలుపఁబడదుగదా. ఇతఁడు రామరాజుకాలమున నున్నాఁడనుట తెల్లము. అప్పుడితఁడు రామరాజును 'బహు సంస్కృతాంధ్రకృతులఁ బల్మాఱు మెప్పించి'నవాఁడనుటఁ బట్టి 1540-1550 వ సంవత్సరములందుఁ బ్రసిద్ధిగాంచినవాఁడుగా నున్నాఁడు. అయినను నితఁడే నరసభూపాలీయకర్తయగు భట్టుమూర్తియగునేని పెక్కు ప్రతీతులవలనను జనశ్రుతులను బట్టియు నితఁడు కృష్ణదేవరాయల కాలమువాఁడును గాఁదగి యున్నాఁడు. కనుక నీవిషయము నిర్ణయించుటకై భట్టుమూర్తి రామరాజ భూషణుఁడు నను నిద్దఱు నొక్కరా వేఱా యనువిషయమును గొంత పరామర్శింపవలసి యున్నది. ఇందులకై వసుచరిత్రమునందలి కవినామాది ప్రతిపాదకమగు గద్యపద్యములును నరసభూపాలీయమందలి యట్టి గద్యపద్యములును

బరామర్శింతము. రామరాజభూషణుఁడు "వసుచరిత్రాదికావ్యప్రీత బహునృప ప్రాపితానేకరత్న ప్లవుండ" నని హరిశ్చంద్రనలోపాఖ్యానమునఁ జెప్పికొని యుండుటవలన నతఁడు రచించినదిగాఁ దెలియు హరిశ్చంద్రనలోపాఖ్యానము నుండియు నట్టి గద్యపద్యముల నుదాహరించెదను.

మ. ననుఁ శ్రీరామపదారవిందభజనానందుఁ జగత్ప్రాణనం
దనకారుణ్య కటాక్షలబ్ధకవితా ధారాసుధారాశి సం
జనితైకైక దినప్రబంధ ఘటికాసద్యశ్శత గ్రంథక
ల్పను సంగీతకళారహస్యనిధిఁ బిల్వం బంచి పల్కెం గృపన్.

గద్య. శ్రీరామచంద్రచరణారవిందవందనపవననందన ప్రసాదసమాసాదిత
సంస్కృతాంధ్రభాషాసామ్రాజ్యసర్వంకషచతుర్విధ కవితా
నిర్వాహక సాహిత్యరసపోషణ రామరాజభూషణ
ప్రణీతంబగు వసుచరిత్రము.

(వసుచరిత్ర)

సీ. శతలేఖనీపద్య సంధానధౌరేయు, ఘటికాశత గ్రంథకరణధుర్య
నాశుప్రబంధబంధాభిజ్ఞు నోష్ఠ్యని, రోష్ఠ్యజ్ఞు నచలజిహ్వోక్తినిపుణుఁ
దత్సమభాషావితానజ్ఞు బహుపద్య, సాధితవ్యస్తాక్షరీధురీణు
నేకసంధోచితశ్లోకభాషాకృత్య, చతురు నోష్ఠ్యనిరోష్ఠ్య సంకరజ్ఞు
నమితయమకాశుధీప్రబంధాంకసింగ, రాజసుత తిమ్మరాజపుత్రప్రసిద్ధ
సరసవేంకటరాయభూషణసుపుత్రు, ననుఁ బుధవిధేయు శుభమూర్తినామధేయు.

గద్య. శ్రీహనుమత్ప్రసాదలబ్ధ కవితాసారసారస్వతాలంకార నిరంకుశ
ప్రతిభాబంధురప్రబంధ పఠనరచనా ధురంధరప్రబంధాంక వేంకట
రాయభూషణసుపుత్ర తిమ్మరాజపౌత్ర సకలభాషావిశేష
నిరుపమావధాన శారదామూర్తి మూర్తి ప్రణీతం
బయిన కావ్యాలంకారసంగ్రహము.

(నరసభూపాలీయము)

సీ. వసధిలంఘనకృపా వర్ధితోభయకవి, తాకిళారత్నరత్నాకరుండ
సకలకర్ణాటరహోధురంధర రాము, విభుదత్త శుభచిహ్న విభవయుతుఁడ
వసుచరిత్రాదికావ్యప్రీత బహునృప, ప్రాపితానేకరత్నప్లవుండ
శాశ్వతశ్రీవేంకటేశ్వరానుగ్రహ, నిరుపాధికైశ్వర్య నిత్యయశుఁడ,
శ్రీకరమహాప్రబంధాంక సింగరాజ, తిమ్మరాజప్రియతనూజ ధీరసూర
పాత్మజుఁడ రామనృపభూషణాఖ్యసుకవి, నంకితమొనర్తు నీ కావ్య మనఘభక్తి.

(హరిశ్చంద్రనలోపాఖ్యానము)

ఈ పద్యములంబట్టి మూర్తియు రామరాజభూషణుఁడును బ్రబంధాంక వంశమువారనియు, నిరువురకు ముత్తాత సింగరాజును,దాత తిమ్మరాజును నగుదురని యు, వీరి తండ్రులు మాత్రము వేఱనియుఁ, బేళ్లును భిన్నములనియుఁ దెలియు చున్నది. అనఁగా నిరువురకు వంశమును దాత ముత్తాతలును సములు ; తండ్రులు వేఱు;బేళ్లు వేఱని తాత్పర్యముగదా!మన మిపుడు నామభేద పితృభేదములలో మొద టిదగు నామభేదమును విమర్శింతము. ఒకరు మూర్తియనియు మఱియొకరు రామరాజభూషణుఁడనియు నామభేద మున్నదిగదా. వీరికిఁగల విశేషణములకును గల భేదాభేదములనుబట్టి నామముల భేదాభేదమును నూహింపవచ్చును. 'ఘటికా శతగ్రంథకరణధుర్య' 'ఘటికాసద్యశ్శతగ్రంథకల్పనుఁ'డనుటచే నిరువురును ఘటికాశతగ్రంథకర్తలగుట తేట తెల్లము. 'హనుమత్ప్రసాదలబ్ధకవితాసార' 'వనధి లంఘనకృపావర్ధిత ...కరుండ' 'జగత్ప్రాణనందన ...కవితాధారా' ఇత్యాదులఁ బట్టి యిరువురును హనుమత్ప్రసాదలబ్ధకవిత్వాదిసంపన్నులు. మూర్తికిఁగల 'శత లేఖనీపద్యసంధానధౌరేయు ... ఆశుప్రబంధబంధాభిజ్ఞు ... ఓష్ఠ్యనిరోష్ఠ్య సంకరజ్ఞు' ననెడు వటుకుఁగల ప్రజ్ఞావిశేషములు, రామరాజభూషణుని 'సంస్కృతాంధ్రభాషా సామ్రాజ్యసర్వంకషచతుర్విధ కవితానిర్వాహక సాహిత్యరసపోషణ'యను విశేషణ ములచే గర్భితములై యున్నవి. కనుక నుభయుల విశేషణములు పరస్పరవ్యావర్తకములుగాక పరస్పరైక్య సూచకములుగానే యున్నవి. నరసభూపాలీయమందలి శతలేఖనీపద్య సంధాయకత్వాదులు కేవలధారణా శక్త్యాదిప్రకాశకములే కాన వసుచరిత్రరచనచేఁగలిగిన యనన్యసామాన్యప్రఖ్యాతి వైభవమునకుఁ బిదప నంత విశేషప్రసిద్ధిహేతువులుగాని యీవిశేషణములనుగంోక్తముగాఁజెప్పుకొనుట యన భిమతమును ననావశ్యకము నగుటచే వసుచరిత్రగద్యమందు వానిని గర్భీకరించినాఁ డనుకొనవచ్చును. మఱియు 'శుభ మూర్తినామధేయు' 'రామవిభుదత్త శుభచిహ్న విభవయుతుఁడ' ననియు రెంటనున్న 'శుభ' విశేషణ మిద్దఱొక్కరే యనుటకుఁ బ్రబలసాక్ష్యముగానున్నదని బ్రహ్మశ్రీ వీరేశలింగము పంతులవారు వ్రాసిరి. కాని దీనింబట్టి కవులయైక్య మూహించుటకుఁ జాలిన యుపపత్తి లేదు. మొదట 'శుభ' విశేషణము 'మూర్తి'కి సామాన్యముగా గణసౌకర్యమునకై చేర్పఁబడియుండవచ్చు ను. రెండవది రామరాజేకోయొక శుభచిహ్నము నొసఁగియుండుటకు సూచకముగా నున్నది. రామరాజభూషణమను పదము కవికి నామకరణముచేసినప్పటి పేరైన చో దానిచే 'రామభూషణ'యనియు 'రామనృపభూషణ' యనియుఁ బదలోపము తోను, బర్హ్యాయపదయోజనతోను జెప్పుటపొసఁగదు. కాన రామరాజిచ్చిన శుభ చిహ్నము 'రామరాజభూషణుఁ'డను బిరుదమైనచే యీ యనుపపత్తికిఁ బరిహారము కలుగును. కాఁబట్టి 'మూర్తి' యనుట జన్మనామమును, 'రామరాజభూషణుఁ డనుట బిరుదనామమునుగా గ్రహింపఁదగును. ఇట్లుభయకృతికర్తల విశేషణములు

పరస్పరము విరుద్ధములును, వ్యావర్తకములును గాక పర్యాయములును, బరస్పర సూచకములు నగుటంబట్టియును,నుభయనామములును భిన్నపురుషులకంటె నేకపురుషునికే యన్వయించుట మఱింత యుపపన్నముగా నుండుటంబట్టియు నా యుభయ నామముల యాపాతభేదముచేఁ గవులు భిన్నులు కారనియు నొక్కరే యగుదురనియు నిశ్చయింపఁ దగియున్నది. ఇఁక వారిరువురకుఁగల తండ్రుల నామభేదమును విమర్శింతము.

మూర్తి తండ్రి వేంకటరాయభూషణుఁడు. రామరాజభూషణుని తండ్రి సూరపరాజు. మఱ్ఱాతకును దాతకును, సింగరాజనియుఁ దిమ్మరాజనియుఁ బేరులు కాఁగాఁ దిమ్మరాజుకొడుకులం దొకనికి సూరపరాజనియుండ మఱియొకనికి వేంకట రాజని యుండుట మిక్కిలి క్రమముగా నుండును; కాని వేంకటరాయలనుటకాని వేంకటరాయభూషణుఁ డనుటకాని యసంభావితము కాకున్నను నంతగాఁ గ్రమముగాఁ దోఁపక జన్మకృతనామమునకంటె శక్తిసంపాదిత నామముగా నుండుట మఱింత సంభావ్యముగా నుండునని తోఁచుచున్నది.

గీ. తారచించిన వసుచరిత్రమునఁగన్న, తండ్రి సూరన వెలయించి తలఁపఁడయ్యె
నన్న మన శారదామూర్తి నాఫలంబె, దత్తుఁడగు వానిఁ జేపట్టఁ దరమె నాకు.

అని యొకచాటువుచే సూరప జనకపితయు వేంకటరాయభూషణుఁడుపాలక పితయునని తెలియుచున్నది నిరాధారమైన యీ చాటువు నాశ్రయించుట కంటె వేంకటరాయభూషణుఁడను నామవైఖరీవిశేషము నాశ్రయించి, సూరపరాజే యచ్యుత దేవరాయల పుత్రుఁడగు వేంకటరాయుల సభ కలంకార భూతుఁ డగుటం జేసి వేంకటరాయభూషణుఁ డని రామరాజభూషణ శబ్దమువలెనే యొక బిరుదము నొంది యుండునని యూహించుట తగియున్నది.

ఈ కవివంశము ప్రబంధాంకముచేఁ బ్రసిద్ధమగుటచేఁ గవిత్వాది ప్రఖ్యాతి గలిగినది గావలయును. అట్టిదికావుననే యది యసమానకవితానిధియగు రామరాజభూషణునియుత్పత్తికి గని యైనది. ప్రాయికముగా మహాకవులవంశమునందు వారికిఁ బూర్వులందును బిమ్మటివారికుందును గవితాసూచనములు చూపట్టుచున్నవని యాంగ్లకవిచరిత్రకారులు పెక్కు నిదర్శనము లిచ్చియున్నారు. మఱియు సదాశివరాయలను సింహాసనమునం దునిచి తత్ప్రతినిధిగానుండిన రామరాజు కాలమునను నతని తమ్ముఁడు తిరుమలదేవరాయని కాలమునను రామరాజభూషణుఁ డుండగా సదాశివరాయలకు మునుపటిరాజగు వేంకటరాయల కాలమున రామరాజభూషణునితండ్రి సూరపరాజుండుట కాలమునుబట్టియు సంభావ్యముగానున్నది. ప్రబంధాంకమను వంశనామముం బట్టి సూరపరాజు తద్రాజసభకు భూషణప్రాయుఁడై యుండుననుటయు సంభావ్యముగానే యున్నది. ఇట్లు

వంశమును ముత్తాతయుఁ దాతయునేకాక తండ్రియు నిరువురు కవులకు నొక్కఁడే యనియుఁ గాఁబట్టి భట్టుమూర్తియె రామరాజభూషణుఁ డనియు సిద్ధాంతము చేయఁదగియున్నది.

మఱియుఁ బండితజనప్రతీతినిబట్టియుఁ గవికి దాదాపుకాలమువారి ప్రాఁతలం బట్టియు రామరాజభూషణుఁడే భట్టుమూర్తియనుట దృఢపడుచున్నది. ఇంచుమించు గా రామరాజభూషణునికాలమందు రచియింపఁబడిన లక్షణదీపికలో 'మంజీర' శబ్దమునకు బట్టుమూర్తి వసుచరిత్రము మొదటి పద్యము ప్రథమచరణమున పొల్లునకుఁ బ్రయోగమనియు, నందుల కుదాహరణముగా 'శ్రీభూపుత్రివివాహవేళనిజమంజీరా గ్రరత్న'యనియు వ్రాయఁబడియున్నది. రామరాజభూషణుకాలమునం దుండిన వేం కటపతిరాయల విద్యాగురుఁడు మండరామానుజాచార్యుని మున్మనుమనిమనుమఁ డగు లక్ష్మీనరసింహాచార్యులు తన యాంధ్రకౌముదియందు "ముప్రత్యయాభావస్య అల్లసానివెద్దనార్య శిష్యేణ భట్టుమూర్తి మహాకవినా విరచితే వసుచరిత్రే" యని యిందులకు లక్ష్యముగా 'సీ. రాజహంసులుగాని రాజహంసులుగాఁ బరి సత్కళా సారసారరుచుల' నను వసుచరిత్ర సీసపాదమును జెప్పియున్నాఁడు. మఱి యహో బలపతికిని నప్పటికవికిని నత్యల్పకాలములోనుండిన వసుచరిత్ర వ్యాఖ్యాతయగు సోమనాథకవి వ్యాఖ్యానపీఠికలో,

"శా. ఈరీతిం గవితావితాన వృతగౌరీశానమాళిస్థలీ
దారోద్దేశుఁడ నైన నాకు వెస విద్వాంసులెల్లఁ బనో
హారిప్రక్రియ మూర్తిచేత రచితంబై విశ్రుతంబౌ వసు
క్ష్మారాట్చిత్రచరిత్ర టీకకయి యుత్సాహంబుపుట్టించినఁ.

ఉ. కారణజన్ముఁడై కవినికాయము మెచ్చుఁగఁ గావ్యకర్తయై
భూరికళాకలాపుఁడయి పొల్పువహించిన భట్టుమూర్తిచే
నీరితమై సుఖార్థపదహీనపదాస్పద మైన యీ వసు
క్ష్మారమణ ప్రవృత్తము సుసాధ్యముకాదు తలంచి చూచినఁ."

అని వ్రాసియున్నాఁడు. ఈ యాధారము లించుమించుగా సమకాలీనుల నుండియు సమీపకాలము వారినుండియు మనకంటె మిక్కిలి పూర్వకాలము వారినుండియు గ్రహింపఁబడినవి. కాన విశ్వసనీయములు కావని చెప్పరాదు. వీనిని బట్టియు మూర్తియే రామరాజభూషణుఁ డని తేలుచున్నది.

మఱియు నుభయకావ్య కవిత్వములందలి సాదృశ్యవిశేషములంబట్టియు దానికర్త లిరువురు నొక కవియే యని యేర్పడుచున్నది. తిక్కనాదిమహాకవులును పూర్వరచితగ్రంథములనుండి పద్యములను యథారూపముగానో లేక యతిస్వల్పముగా మార్చియో పిమ్మట రచించినకావ్యములం దుంచియున్నారు. ఒకకవి పద్య

మునుజూచి దానితో సమానమగు భావముగల పద్యమునుగాని దానికిఁ బర్యాయములగు పదములతోడి రచనగాని యనుకరించి మఱియొక కవి రచియించును గాని యాపద్యమునే యా భావమునే యల్లో కొనుటగాని మెఱుఁగుపెట్టుటకై మార్చికొనుటకాని యొక కవికే చెల్లును. ఉదాహరణము తిక్కన,

"చ. గుణమున లస్తకంబునను గోటియుగంబునఁగేలఁ దార భీ
షణముగ నుప్పతిల్లి రభసంబున రేఁగిన మాడ్కిఁ దీవ్రమా
ర్గణనికరంబు లొక్కటి నరాతి బలంబులఁ గప్ప శార్ఙ్గని
క్వణనము రోదసీకుహరకర్పరముం బగిలింప నుగ్రతన్."

అని నిర్వచనోత్తరరామాయణమున రచియించినపద్యమునేకొంతమార్పుతో

"చ. గుణమున లస్తకంబునను గోటియుగంబునఁగేలఁ జాలభీ
షణముగ నుప్పతిల్లి రభసంబునరేఁగిన మాడ్కిఁ దీవ్రమా
ర్గణనికరంబు లొక్కటి నరాతిబలంబులఁ గప్పగాండివ
క్వణనము రోదసీకుహరకర్పరముం బగిలింప నుగ్రత."

అనివిరాటపర్వమున నుంచెను. ఇది యేకకవికేచెల్లునుగాని భిన్నులకుఁ జెల్లదు. ఇట్లే నరసభూపాలీయ వసుచరిత్రములందును నేకకర్తృకము లనఁదగు పద్యముల నిటఁజూపెద.

శా. గంగం దాల్చితి వుత్తమాంగమున నగ్గై కోలు గావించి త
ర్ధాంగీకార మనం బురంధ్రి నిను వామాంగంబునం దాల్పనే
శృంగారోన్నతిఁ జూడు మంచు గిరిజ శీర్షాపగాబింబిత
స్వాంగానందితఁజేయు శంభుఁడు నృసింహాధీశ్వరుం బ్రోవుతన్.

(నరసభూపాలీయము)

శా. ఆ మందాకిని మూళిఁబూని ననుఁ నర్ధాంగీకృతం జేసి తా
నామేల్మి యని యార్య యల్లఁ బ్రణతుం డై తత్పదాంభోజయో
గామర్షంబున గంగయఁ మొరయఁ జూడాభోగసవ్యక్రియా
సామర్థ్యంబున వేఁడు శంభుఁడు కృతిస్వామిం గృపం బ్రోవుతన్.

(వసుచరిత్రము)

శా. ఆమోదంబున శ్రీనృసింహవిభు దానాంభోనిధుల్ సాగరం
స్వామిం జెంద యశంబు మేఘములఁ బర్వం గల్గు వర్షాశ
త్సామాన్యాధికరణ్యలబ్ధి కచటన్ దామోదరుం డొందు ని
ర్దామప్రాదానుగతప్రబోధములు చిత్రం బేక కాలంబునన్.

(నరసభూపాలీయము)

శా. రామక్ష్మావరు దానతోయతటినీప్రాతంబు కల్లోలినీ
స్వామింజెంద యశంబు మేఘములఁబర్వం గల్గు వర్షాశర
త్సామాన్యాధికరణ్యలబ్ధి కచటం జక్రాయుధుం డొందు ని
ద్రాముద్రానుగత ప్రబోధములు చిత్రం బేక కాలంబునన్.

(వసుచరిత్రము)

ఇట్టివి వెక్కుఁలు గలవు. ఇందు నరసభూపాలీయపద్యములనే పిదప వసుచరిత్రమున మతింతమెఱుఁగుగాను బొంకముగాను బ్రౌఢముగాను గవి యల వరించినాఁడు. నరసభూపాలీయమే వసుచరిత్రమునకు ముందు రచింపఁబడినదనుట కాధారముగలదు. నరసభూపాలీయమున రామరాజు 'సకల కర్ణాటదేశంబు నిలిపె'నని కర్ణాటరాజ్యస్థాపనముచేయుట చెప్పఁబడినదే కాని తద్రాజ్యనాశ మెందును సూచింపఁబడలేదు. వసుచరిత్రమునసే 'సాధుకర్ణాటవిభవ సంస్థాపనం' బని రామరాజకృత కర్ణాటరాజ్య విభ: స్థాపనమును 'జీర్ణకర్ణాట లక్ష్మీపునస్సృష్టి' యని, నశించిన కర్ణాటరాజ్యమును దిరుమలదేవరాయలు మరల నుజ్జీవింపఁజేయు టయుఁ జెప్పఁబడినది. కనుక వసుచరిత్రమే పిదప రచింపఁబడినది గావలయును. మతియుఁ గవి నరసభూపాలీయమునఁ దిరుమలరాయవర్ణనమున జీర్ణకర్ణాట పునరుద్ధారి యనుమాట తలపెట్టక పోవుటయేకాక 'ప్రాభవ్యోపేతుఁ డెఱి తిమ్మ పార్థివుం'డని యతనిని సాధారణముగా నెఱి తిమ్మరాజని చెప్పినాఁడు. అతఁడు రాజై పెనుఁగొండయందు రాజ్యమేలుచున్నపుడు 'కర్ణాటకాంధ్రధరణీ పునరుద్ధా రికిఁ దిరుమలదేవమహారాయాగ్రణికి' (వసు) నని తిరుమల దేవరాయలని పేర్కొ న్నాఁడు. దీనినిఁబట్టియు వసుచరిత్ర పెనుక రచింపఁబడినదనియే తేలుచున్నది.

ఇట్లు రామరాజభూషణుఁడే భట్టుమూర్తియని పెక్కుప్రమాణముల వలనఁ దెలియుచున్నది. భట్టుమూర్తి యల్లసానిపెద్దనార్యుని శిష్యుఁడని పండితపరంప రాగతమగు ప్రతీతిగలదు. మండ లక్ష్మీ నరసింహాచార్యుల వారి యాంధ్రకౌముది యందు 'ముప్రత్యయాభావస్య అల్లసాని పెద్దనార్యశిష్యేణ భట్టుమూర్తి మహా కవినా విరచితే వసుచరిత్రే' యను వాక్యమును దీని కుపబలముగా నున్నది. మతియు నల్లసానిపెద్దన తన కుమారుఁడు విద్య లెస్సగా నభ్యసింప కుండుటకు వానిని దండింపఁగా నతని భార్య 'మీ శిష్యుఁడగు బట్టువాని పాటి శ్లేషముక్కలు చెప్పుకొను శక్తిగలుగకపోదు? ఏల యింతకఠినముగా శిక్షించెద'రని చెప్పెననుట యు నిందులకాధారముగా నున్నది. వీనిని బట్టి రామరాజభూషణుఁడు పెద్దనా ర్యుని కాలమందుఁ గేవల ముండుటయే కాక శ్లేషకవనమునఁ బ్రసిద్ధుఁడయ్యు నుండె నని తెలియు చున్నది. పెద్దనార్యుని కాలమునందె ప్రసిద్ధుఁడై యుండుటం బట్టి కృష్ణరాయని కాలమునందును గవియుండవలదా యనితోఁచుచున్నది. కృష్ణరాయల యష్టదిగ్గజములలో భట్టుమూర్తియు నొక్కఁడను ప్రతీతిగలదు. కాని యితనితండ్రి

సూరపరాజు కృష్ణదేవరాయలకును నచ్యుతరాయలకును బిమ్మట రాజ్యమునకు వచ్చిన వేంకటరాయల కాలమునందుఁ బ్రసిద్ధినొందిన వాఁడని మనము నిశ్చయించి యుండఁగా నతనికొడుకు భట్టుమూర్తి కృష్ణరాయల కాలమందుఁ బ్రసిద్ధుఁడై యుండెననుట కాలవ్యవధానమును బట్టి యంతగా విశ్వసనీయము గాకున్నది. కృష్ణరాయలకాలమువాఁడనుట నమ్మఁదగదేని యల్లసాని పెద్దనకాలమువాఁడను జనశ్రుతి యెట్లున్నచోఁ గృష్ణదేవరాయలకుఁ బిదప నల్లసానిపెద్దన జీవించియున్నట్లు,

సీ. ఎరుఁగనచోఁ దన మదకరీంద్రము నిల్పి, కేలూఁతయిచ్చి యెక్కించుకొనియె,
మనుచరిత్రంబందుకొని పురంబేఁగుచోఁ, బల్లకి తాఁజేతఁ బట్టియెత్తె,
... ...
... ...

ఆంధ్రకవితాపితామహ యల్లసాని, పెద్దనార్యుఁడ యని నన్నుఁ బిలుచునట్టి కృష్ణరాయలతోడ ముగించుకొనక, వసుధ బ్రతికితి జీవచ్ఛవంబనంగ.

యను చాటుపద్యమువలనఁ దెలియుచున్నది. మఱియుఁ గృష్ణరాయల నిర్యాణానంతరము గజపతి దండెత్తిరాఁగాఁ బెద్దన యతనిని జూచి,

సీ. రాయరావుతుకొండ రాచయేనుఁగువచ్చి యూరెల్లకోటఁ గోరాడునాఁడు

యని చెప్పి నన్న పద్యము నిందులకు సాధనముగా నున్నది. రాయని పిదపఁ బెద్దన యెంతకాలము జీవించియుండెనో చెప్పవలనుగాదుగాని భట్టుమూర్తి శ్లేషకవితాప్రసిద్ధుఁడగువఱకు నుండియుండవచ్చునని యూహింపఁదగియున్నది. కృష్ణరాయలకాలమందే పెద్దన భట్టుమూర్తి కాచార్యకము చేసియుండవచ్చును గాని యప్పటికే మూర్తి యతని యష్టదిగ్గజములలో నొక్కఁడుగా నుండఁగూడుననుట వేంకటరాయలసభ నలంకరించిన సూరపరాజునుబట్టి నిర్ణయింపరాకున్నది. ఏది యెట్లయినను బెద్దన యంత్యకాలమున రామరాజభూషణుఁడు ప్రసిద్ధుఁడుగా నుండవచ్చును గాన యప్పటికిఁ గౌమారావస్థగా నుండునని యనుమానింపఁదగి యున్నది. దీనినిఁబట్టి యతఁడు క్రీ.శ. 1515-25 సంవత్సరములందుఁ బుట్టినవాఁడు గానోపు ననవచ్చును. పెనుఁగొండయుద్ధము వసుచరిత్రమున వర్ణించుటచేత 1580 సంవత్సరముల ప్రాంతమువఱకు నుండియుండునని ముందే చెప్పియున్నాను. మొత్తమున కీకవి పదియూఁబవశతాబ్ది నట్టనడుమ నున్నవాఁడని నిశ్చయింపవచ్చును.

ఈ ప్రస్తుతియందుఁ బాలవఱకు దేలిన చరిత్రాంశములను దెలిపితిని. వానిని బట్టి కవి కృతిపతివంశమును వర్ణించు ఘట్టములందలి పద్యములందు దేశచరిత్ర ప్రయుక్తములగు విషయములును మఱింత తెలివిడిగాఁ వానియర్థములును మిక్కిలి సూటిగా నిర్ణయింపఁగూడునని నాయభిప్రాయము. అపుడు ప్రస్తుతివశమునఁజెప్పిన చారిత్రకవిషయములే కాక యీ కృతిపతి వంశావతారవర్ణనమును బూర్ణముగా నాలోడనము చేసి తేలెడి చరిత్రాంశములను రూపించుట మఱియు నుద్బోధక

ముగా నుండును. ఇందు ముందుఁ గవి వర్ణించినట్లు కృతిపతి వంశవృత్తమును వ్రాసె దను. ఈ కృతిపతి చంద్రవంశపువాఁడు. 'జనకనేత్రఫలంబయిన పాలపాపఁడు ... ... జాణచంద్రుండు కాంతిని స్తంద్రుఁ డలరు' నని మొదట వంశమునకుఁ గూటస్థుఁ డైన చంద్రుని వర్ణించెను. ఆ చంద్రునకు బుధుఁడు, బుధునకుఁ బురూరవుఁడు, పురూరవునకు నాయువు, ఆయువునకు నహుషుఁడు, నహుషునకు యయాతి, యయాతివంశమున భరతుఁడు, భరతునివంశమున ధర్మపుత్రాదులగు బంచపాండవులును బుట్టిరని చంద్రవంశమునఁ బురాణాది ప్రోక్తభాగమును నాలుగైదు పద్యములచే వర్ణించి, యంత నా ధర్మపుత్రాదుల వంశమునందుఁ దాత పిన్నమరాజు మొదలుగాఁ గృతిపతి తత్పుత్రులవఱకు వర్ణించినాఁడు. ఆ క్రమము నిట్లువాసెద.

ఈ తిరుమల దేవరాయలనే యెఱతిమ్మరా జందురు. తిరుమల దేవరాయలకు ముగ్గురు సోదరీరత్నములు గలరు. అందు లక్కమ్మ నరసభూపాలీయకృతికర్త యగు నహోబిల నరసరాజునకుఁ దల్లి. ఓబమ్మ రామాభ్యుదయ కృతికర్తయగు గొబ్బూరి

నరసరాజునకుఁ దల్లి. కోనమ్మ పరమయోగివిలాసమును రచించిన తిమ్మరాజునకుఁ దల్లి. ఈ విషయ మాయూగ్రంథములందలి కృతిపతి కృతికర్తల వంశావతారముల వలనఁ దెలియుచున్నది. అందుఁ దిరుమలరాయని యన్న యగురామరాజువిషయమై

సీ. పట్టాభిషేక విపర్యయంబునఁ బ్రోలు, వెడలి ప్రియానుజుల్ వెంటఁ గొలువఁ
జిత్రకూటాభిఖ్యఁ జెలఁగు పెన్గొండ సాం,ద్రహరిద్వీపేంద్ర నాదవనిఁజేరి
ఖలజనస్థానవాసులఁ బల్వర వధించి, మహిమసలకఖరస్థ మడంచి
హరి వీరభటమహోద్ధతి నబ్ధిఁగంపింప, దురమునఁగదిసి తద్ద్రోహిఁ దునిమి
యనఘతరపార్థివేందిర నధిగమించి, సాధుకర్ణాటవిభవ సంస్థాపనంబు
పూనిశరణాగతులనెల్లఁ బ్రోచెరాముఁ,డతఁడు నిజచరితంబురామాయణముగ.

నని వర్ణింపఁబడియున్నది. అచ్యుతదేవరాయల పుత్రుఁడగు వేంకట రాయలు రాజ్యమునకువచ్చి కొంతకాలమునకు మరణింపఁగా రామరాజచ్యుత రాయల తమ్ముఁడగు శ్రీరంగరాయల పుత్రుని సదాశివరాయలను బట్టాభిషిక్తునిఁ జేయఁదలంచెను. అపుడచ్యుతరాయల బావయు వేంకటరాయల మేనమామయు నగు సలకయ తిమ్మన యాపట్టాభిషేకమునకుఁ బ్రతిఘటించి వేంకటరాయల యనంతరము తానే రాజ్యమాక్రమించుకొనఁగా రామరాజు తగు ప్రయత్నమున నతనిని జంపి సదాశివరాయలకుఁ బట్టాభిషేకముచేసి కర్ణాటరాజ్యవిభవమును స్థాపించిన వాఁడయ్యెను. ఇది యే క్రిందిపద్యమునందుఁ గాన నగును.

'హరిశౌర్యుండగు రామభూవిభుని తీవ్రాటోపవద్వాహినీ
శరవేగం ... ... నిజామాదుల్ వజీరుల్ భజింతురు నమ్రిత్వము.

అనుచు శిరములఁ దాల్తు రెవ్వనిసమగ్ర
సైన్య ధుత ధూళిచకితులై చనుసపాద
కుతుప శాహి నిజామాది కుతలపతు ల
తండు నృపమాత్రుఁడే రామధరణివిభుఁడు.

విశ్వామిత్రునిఁ గొల్చి రాముఁ డతఁ డుర్వింజెందెఁ గల్యాణముల్
విశ్వామిత్రులు గొల్వరాముఁ డితఁ డుర్వింజెందెఁ గల్యాణముల్

... ...

మానక నిజాముఁడపవర్గమార్గ వృత్తి
బెరయఁ బరబుద్ధి నెవ్వాని పేరు దలఁచి
యతఁడు శ్రీరాముఁ డఖిలసన్నుతికిఁ దగఁడొ.

ఈ పద్యములవలన రామరాజు సపాదుఁడనెడి యదిల్‌షా నోడించి కృష్ణా తుంగ భద్రలనడిమి యంతర్వేదిని గయికొనుటయు అలీఅదిల్‌షా ప్రార్థనమున నిజామునోడించి కల్యాణపట్టనమును గెలుచుటయుఁ దిరుగఁ బయినెత్తిన నిజాం

పాకుతుప్పాల గెలిచి కాందిశీకులను జేయుటయు, నిజాము మఱల శరణుఁ జొరఁగా రాజ్యమునందు నిలుపుటయు మొదలగు చరిత్రాంశములు పూర్వోక్తములు తెలియుచున్నవి. ఇతని తమ్ముఁడు వేంకటాద్రి, రామరాజునకు నిజాము అదిల్‌పాల తోడఁజేసిన యుద్ధమునఁ దోడుపడి పరాక్రమము నెఱపుట మీఁది పద్యముల వలనఁ దెలియునది.

మ. 'కడిమిఁ వేంకటరాయశౌరి నెదురంగా లేక యత్యాహితం
బడరం గౌతమి దాఁటు వేళ నిజకాంతాశ్రుప్రవాహోప్తిఁ గాల్
నడ దప్పఁ జడుఁడై నిజాముఁ డుడుపాలంబంబునఁ దాఁటి యె
క్కఁడుఁ గన్నఁ భజియించు సయ్యుడుపరేఖఁ నామమోహంబునఁ.

ఉ. ఏకసపాదలక్షమిత మింద్రజు దోశ్చరితప్రబంధ మ
స్తోకమె యంచుఁ జూపజితధూర్జటి వేంకటశౌరి శౌర్యదీ
ప్తాకృతి కర్ణభీష్మజయశక్తి ననేకసపాదలక్షసం
ఖ్యాకమనీయ భూరివిభవాప్తి వహించు నుదంచితోన్నతిఁ.'

ఇతఁడు రామరాజు కాలమందే బీదరు నబాబును జయించుట యీపద్యమునఁ దెలియునది.

'అనుచు గడుమెచ్చి జయలక్ష్మి యూజిరంగ
కాతర బరీద కేతన ఘటిత భద్ర
కలశ మెదురుగఁ బూని యేఘసునిఁ జెండె
నతఁడు సామాన్యుఁడే వేంకటాద్రి విభుఁడు.'

ఈ వేంకటాద్రితోఁ గూడఁ దిరుమలరాయలును గూడి బీదరు పాలకుని గెలిచె నని యీపద్యమున నేర్పడుచున్నది.

'వినమద సూదనమల్ల వినోదన వీరబరీద నరాదహారీ,

(ఆ-3-1-88)

'... ... ...కలితకూట కనకవాటసంభ్రమ
ద్భ్రమిత ఘూట బెడదకోట పటుకవాట పాటనా,

(ఆ-5-128)

'కడిమిఁ వేంకటరాయశౌరి నెదురంగాలేక యత్యాహితం బడరఁ గౌతమి దాఁటు వేళ'ననుచో నిజాముని గోదావరి వఱకుఁ బాఱఁదోలుట తెలియునది. ఇది రామరాజు, తిరుమలదేవరాయ వేంకటాద్రుల తోడ్పాటునఁ గావించెనని యీ మీఁదిపద్యము తెలుపుచున్నది.

ఉ. ఆయనుజుల్ విశద్ధహరిదంత మహాకరిదంత కాంతిరే
ఖాయితకీర్తులై కొలువ గౌతమినీట నరాతిఘూతికా

శ్రేయకర కృతుల్ గడిగి శ్రీరమణీవరమూర్తిరామభూ
నాయకుఁ డుర్వినేలె భువ స్తవనీయ జయాభిరాముఁడై.

రామరాజు నిజాము నోడించి పలాయితునిఁ గావించునపుడును దిరుమల దేవరాయలు విక్రమించుట

గీ. తగవరిగదా ని జాముఁ డుద్దండజయప
టిష్ఠ తిరుమలరాయ ధాటికిఁ జలించి
పఱచునెడ శక్తి మఱచియు మఱవఁడయ్యెఁ
దత్తదుచితప్రదేశ సంధాన యుక్తి.

ఇబ్రహీముతోడి యుద్ధమునందుఁ గూడఁ దిరుమలరాయల తోడ్పాటు గలదు.

క. అబ్రాశిధీర ధీరచి తబ్రాహ్మీధవ వివేక తరుణచరణభా
గిబ్రామశరణ సకలక, కుబ్రామాభరణ కరణగుణసంభరణా.
రామరాజునకుఁబిదప

క. 'ఆరామశౌరిపిమ్మట, ధీరామరశాఖి వీరతిరుమలరాయం
డారామ సేతుహిమవ, త్తారమణీ రమణుఁడై జగంబు భరించెఁ'
మ్మ్మ్మ్

అనుటచేఁ దిరుమలరాయలు రాజ్యమునకు వచ్చెను. రామరాజు తల్లికోట యుద్ధమున హతుండగుటవలన కర్ణాటరాజ్యము క్షీణింపఁగా మఱలఁ దిరుమలదేవ రాయలు పట్టాభిషిక్తుఁడై దాని నుద్ధరింపఁజేసెను, ఇదియే కర్ణాటరాజ్య విభవ పునరుద్ధారియనుట తెలుపుచున్నది. తిరుమలదేవరాయలు పిదపఁ బట్టాభిషేకము నొందుట,

గీ. కడిగికొనియెఁ వసుంధరా కమలనయన, యూర వీరప్రతాప రాజాధిరాజ
రాజదేవేంద్ర తిరుమల రాయచంద్ర, సాంద్ర పట్టాభిషేకాంబు సముదయమున.

నను పద్యముచేఁ దెలియుచున్నది. అయిన నితఁడు మఱలఁ బట్టాభిషిక్తుఁడై నది విజయనగరమునఁ గాదు పెనుగొండయందు. ఇది పెనుగొండపై నిజా మెత్తివచ్చిన యుద్ధమువలనఁ దెలియుచున్నది.

చ. తిరుమల రాయశేఖరుని ధీరచమూభటరాజి యాజిభీ
కరయవనేశ్వర ప్రహితఖానబలంబులఁ జక్కఁ జేయ ని
ద్ధరఁ బెనుఁగొండకొండలు మదద్విప చర్మకపాలమాలికా
పరికరభూషితంబు లయి బల్విడిఁ గాంచె గిరీశభావమున్.

తిరుమలదేవరాయలు వేంగళాంబయందు లక్ష్మీరాముఁడు, రఘునాథుఁడు, శ్రీరంగరాయఁడు, రామరాజు, వేంకటరాయఁడని యేవురుపుత్రులను గాంచెను.

వీరును దండ్రితోడ నిజామాదులయుద్ధమునందు విక్రమించుట తెలియు చున్నది.

శా. యాదోరాశి గభీరమూర్తి రఘునాథాధీశుఁ డుద్దండ బా
హాదర్పాంధసపాదమల్కకనిజామానీకముల్ ద్రుంప జ
న్యాదూరక్షితిఁ బాఱుకృష్ణకును గృష్ణాకంబు నాఁ డబ్బె బి
బ్బీదివ్యన్నయనాబ్జకజ్జలజలాభీలప్రవాహంబునన్.

తిరుమల దేవరాయుల పిదపఁ బట్టాభిషిక్తుఁ డైనవాఁడు శ్రీ రంగరాయలు.

చ. హరిపదభక్తశీలుఁ డగునారఘునాథ నృపాలుకూర్మసో
దరుఁడు సిరంగరాయవసుధావరుఁ డాత్మగుణప్రమోదవ
త్తిరుమలరాయశేఖర వితీర్ణమహాయువరాజపట్టబం
ధురుఁడయి సర్వభూభువన ధూర్వహశక్తి వహించునెంతయున్.

ఇతనితమ్ముఁడు రామరా జితనికాలమున

మ. ఘనశౌర్యుండు సిరంగరాయ నరలోకస్వామితోఁబుట్టు రా
మనృపాలాగ్రణి సహ్యజాంబుధిపయోమధ్యోర్వి శ్రీరంగప
ట్టనలంకాసగరంబు పుణ్యజన పీడావార్త లేకుండఁ గై
కొనియెఁ మిత్రభవ్యోపకార నిరపేక్షుండై విచిత్రంబునన్.

అన్నట్లు శ్రీ రంగపట్టణమును సాధించెను. ఇతనితమ్ముఁడు వేంకటరాయలు

మ. 'హరుఁ డాతారకశైలదుర్గమున నధ్యాసీనుఁడై రాజశే
ఖరవిఖ్యాతి వహించుఁ జంద్రగిరి దుర్గంబందు శ్రీవేంకటే
శ్వరుఁ డొప్పెఁ బహురాజశేఖరసదాసంసేవ్యుఁ డై యూర యి
ద్ధర బంచేలికవాసి తద్గిరులకుఁ దద్వల్లభశ్రీలకున్'

అన్నట్లు చంద్రగిరిదుర్గమును బాలించుచుండెను. శ్రీ రంగరాయలకుఁ బిదప వేంకటరాయలు రాజ్యమును బెనుఁగొండనుండి చంద్రగిరికి మాఱ్చు కొన్నట్లు క్రిందిపద్యమువలనఁ దోఁచుచున్నది.

గీ. అంచువారల నిరసించి యవనికాంత
తనభుజాదండమువ నుండఁ దనరుచుండు
భావజనిభుండు వేంకటక్ష్మావరుండు.

ఈ పుత్రులందఱును దిరుమలరాయలకాలమునందును నతనికిఁ జాలఁ దోడ్పడుచుండి యైక్యమునఁ బ్రవర్తించుచుండిరి.

క. ఆతవయులు జగతీ వి,ఖ్యాతనయులు గొలువ శాశ్వతైశ్వర్యకలా
స్వీతుఁడు తిరుమలరాయో,ర్వీతల నాయకుఁడు వెలయు విభవోన్నతుఁడై.

సదాశివరాయలదానశాసనములు తిరుమలదేవరాయలకాలమునందుఁ గనఁబడుచున్నవి కాని తిరుమలరాయలే కర్ణాటరాజ్యమునకుఁ బట్టాభిషిక్తుఁడైనట్లు తెలియుచున్నది.

గీ. అంతకాలము తనయంద యచలయై య
నంతయై రత్నగర్భయై యనని యలర
నలరుఁ గర్ణాటరాజ్య సింహాసనాధి
రాజ్యశుభశాలి తిరుమల రాయమ్మాళి.

దీనినిబట్టి సదాశివరాయల రాజ్యప్రస్తి యేమైనదియుఁ దెలియరాకున్నది. తిరుమల దేవరాయలకుఁ బిదప యువరాజుపట్టమును శ్రీరంగరాయలు 'చ. హరి పద భక్తశీలుఁడగు నారఘునాథ నృపాలు కూర్మిసో, దరుఁడుసిరంగరాయ వసుధా వరుఁ'డను పద్యమువలనఁ బొందెనని దెలియుచున్నది. వేంకటరాయ లపుడు, 'మ. హరుఁడాతారక శైలదుర్గమున నధ్యాసీనుఁడై రాజశేఖరవిఖ్యాతి వహించుఁ జంద్రగిరిదుర్గంబందు శ్రీవేంకటేశ్వరుఁ' డనుపద్యమువలనఁ జంద్రగిరిదుర్గము నేలుచుండెనని తెలియుచున్నది. పెనుఁగొండలో శ్రీరంగరాయలు రాజ్యము చేయుచున్నప్పుడును భామినీపాలకులు పయినెత్తి రాఁగా వారి నతఁడు గెలిచెనని ఫెరిస్తాప్రభృతుల వలనఁ దెలియుచున్నది. శ్రీరంగరాయల కనఁ తరము మహమ్మదీయుల దాడికోర్వకయో మఱి యేకారణముననో పెనుఁగొండ నుండి వేంకటరాయలు పాలించుచుండిన చంద్రగిరికే రాజధాని మార్పఁ బడినట్లు తోఁచుచున్నది. ఇప్పు డీవంశమువారే యానెగొందిసంస్థానపాలకులై యున్నారు.

ఈ తిరుమల దేవరాయలకు వరాహధ్వజము. ఇతఁడు భూవరాహాంకుఁడు 'వసుమతీ భారధూర్వహత నెవ్వని యుర్వరావరాహాంక మర్థమువహించు' నని కవిచెప్పియున్నాఁడు. మఱియు నితనికి 'వీరప్రతాప రాజాధిరాజ' 'రాజపరమేశ్వర' 'అష్టదిగ్రాజకుల మనోభయంకర' 'జయజన్య మన్నెవిభాళ' 'మూరురాయరగండ' 'ఎంతెంబరగం'డాది బిరుదములునుగలవు. ఇతని దార్తేయగోత్రము. ఇదియెల్ల మాఁదిశాసనమునఁ దెలియవచ్చుచున్నది.

'ప్రాజ్య కర్ణాటరాజ్య శ్రీస్థాపనాచార్య విశ్రుతేః
ఆర్తేయ గోత్రపాథోజ మార్తాండస్య మనస్వినఃి
అంతేంబవరగండస్య సింధ్వన్త ర్మితిరక్షిణఃి
వర్ణితయశసో నానా వర్ణశ్రీ మండలీకగండస్య
ఏబిరుదరాయరాహుత వేశ్యైకభుజఙ్గ బిరుదభరితస్య

విఖ్యాత బిరుదమన్నె విభాళాలీలస్య విజయశీలస్య
విశ్వమ్భరాభృతిస్ఫుటవిశ్రుతధరణీ వరాహబిరుదస్య
కల్యాణపురనాథస్య శల్యారి సమతేజసఁ
వేంగీ త్రిభువనీమల్ల లింగస్థిరయశోనిధేఁ
శ్రీమత్తిరుమలక్ష్మాప శేఖరస్య దయామ్బుధేఁ

(ఎపిగ్రాఫికా యిండికా 9వ పుస్తకము. 338వ-పుట.)

తిరుమలరాయలకు చాళుక్యనారాయణుఁడను బిరుదమును గలదు. ఇదియే నరసభూపాలీయమున,

'రాజదేవేంద్రుఁడితఁడనఁ దేజరిల్లు, ననఘు చాళుక్యనారాయ ణాంకవివిధ బిరుదమన్నె విభాళాది బిరుదశాలి, ప్రాభవ్యోపేతుఁ డెఱతిమ్మ పార్థివుండు.

ఈ నారాయణ బిరుదమునుబట్టియె వసుచరిత్రమున,

మ. ధర నెవ్వానికి ప్రాయుపద్మజుఁడు ప్రాఁతల్ వానితోఁనేగు న
స్థిరముల్ శాశ్వతకీర్తి యాతిరుమల శ్రీరాయనారాయణుం
డు రహిఁ ప్రాసిన శాసనాక్షరము లుండుం బుత్కపోతాన్వయ
స్థిరవృత్తిం బృథుకాక్షరంబులు గురుశ్రీవర్ణతుల్యంబులే.

యనుపద్యమున 'తిరుమల శ్రీరాయనారాయణుఁ' డన్నాఁడు. ఇట్లాయా పద్యములందు స్ఫురించుచరిత్రాంశములను దదర్థగ్రహణపోష్కల్యమునకై ప్రాసితిని. ఇంతవఱకుఁ గృతికర్తను గూర్చియుఁ గృతిపతిని గూర్చియు ప్రాసియైనది. ఇంక నీ

కృతి

నిగూర్చి ప్రాసెద. ఇందలి యితివృత్తమున కాకరమగు గథాభాగమును, దాని యందుఁ గవి కవితారసోచితనుఁగాఁ బెంచుచును దగ్గించుచును మార్చుచును వచ్చిన యంగములును, గవితాశైలియు మొదలగువిషయములును ప్రాయుటయావశ్యకము. ఇందలికథ మహాభారతమునుండి కయికొనఁబడినదని మునుపు ప్రాసితినిగదా. ఆకథాంశము నిట నందున్నరీతిని సంగ్రహించి ప్రాసెద.

చేదిదేశమును వసువనురాజేలుచుండెను. అతఁడొకనాఁడు వేఁటకుఁబోయి యొకతపోవనమునఁ దపముచేయుచుండెను. అపుడు దేవేంద్రుఁడతనికడకు వచ్చి యాతని రాజ్యపాలనమునకును దపస్సునకు మెచ్చి మైత్రిచేసికొని, తనలోకమునకు రాకపోకలు చేయుచుండుమని యాతనికిఁజెప్పెను. మఱియునింద్రుఁడాతనికిఁగనక రత్నమయమై కామగమన మగువిమానమును, దేవత్వమును, సకలప్రహరణముల నువారించు నింద్రమూలయును కమలమాలికయు, దుష్టశిక్షణశిష్టరక్షణక్షమంబైన

వేణుయష్టియు ననుగ్రహించెను. వసు వావిమానసమునెక్కి యుపరిలోకముల సంచారము చేయుటంబట్టి,యతనికి నుపరిచరననువను పేరు కలిగెను. అతఁడింద్రమాలికను దాల్చి యావేణుయష్టికిఁ బ్రతిసంవత్సర మింద్రోత్సవముచేయుచునుండెను.అదిమొదలుగ రాజు లేఁటేఁట నింద్రోత్సవముచేయువారైరి.ఆవసురాజున కింద్రునివరమునఁ బుత్రులేవ్వురు పుట్టిరి. అతఁడు రాజ్యముసేయుచుండగాఁ జేదిపట్టనమునకుసమీపమునఁ బాఱు శుక్తిమతి యనునదిని హిమవంతుని పుత్రుఁడగుకోలాహలుఁడు కామించి నిరోధించెను. అపు డానదీ జలములచేఁ జుట్టుప్రక్కలజనపదముల కుపద్రవము గలుగఁగా వసురా జెఱిఁగి తనకాలిగోట నాకోలాహలు నెగమోటి యానది వెల్లువ నాఁపినవాఁడయ్యెను. శుక్తినుతికిఁ గోలాలాలునిసమాగమమువలన వసుపదుఁడను పుత్రుడును గిరిక యను పుత్రికయుఁబుట్టిరి. ఆనది, వసురాజు తనకుఁ గోలాహలునిపలని నిరోధము నుడిపినందులకుఁ గానుకగా నాబిడ్డలనిరువురను నారాజునకు సమర్పించెను. రాజు వసుపదుని సేనాధిపతిగాఁజేసి గిరికనుబెండ్లియాడెను.ఇదియ భారత మందలికథాంశము

వేఱోకచోట నిచ్చియున్న వసుచరిత్ర కథాసారమును జూచినయెడలఁ గవి యామూలకథయందుఁ గవితారసానురూపముగాఁగావించిన మార్పులు తెలియవచ్చును. వసురాజువేఁటకుఁ బోవఁగా నచ్చట గిరికను దలఁచుకొనుటవలన నతనికి రేతస్ఖలనమగుటయు, దానినొకడేగ యమునతంగట్టిపంపుటయు మొదలగునంశములు రసానుగుణ కథాప్రణాళికకు ననుపయుక్తములును ననుచితములు నగుటచేఁగవి విడిచిపెట్టెను. కవి కవితానిబంధమునకు జీవాతువు రసపోషణము. ఆరసపోషణమునకై వంశానుచరితనమునకుఁగా నున్నయైతిహాసికకథను బెంచియుఁ దగ్గించియుఁ గొనుటయె యావశ్యకము. కాళిదాసును దనశాకుంతల కథను భారతమునుండి కయికొన్నను, రసానురూపముగా దానియందుఁ బెక్కుమార్పులు గావించు కొన్నాఁడు. ఇట్టి మార్పులు రసైకజీవికుఁడగు కవికిఁద్రోసిపుచ్చరాని విధియె యున్నవి. భారతమునఁ గోలాహలసమాగమమువలన శుక్తిమతి తాను గన్నగిరికను వసురాజునకు నర్పించెననియు నతఁడాబిడను బెండ్లాడెననియునున్నది. కవి యాముక్కనుగొని మొదట వసంతవర్ణనము చేసి వనపాలకులచే రాజును వనవిలోకమునకు వచ్చునట్లుగావించి, యచ్చటనుండి కిన్నరపక్షిమిథునప్రసంగతిని దెచ్చి కోలాహలపర్వతాగమనమునుగూర్చి యందు మృదుగాన సమాకర్ణనమును బొందుపఱచి, నర్మసచివదూత్యమును బచరించి, మఱికొన్ని మతకములచే నాయికాసందర్శనమునొందించెను.పిదపఁజెలులచేతగిరి కావృత్తాంతకథనమున శుక్తి మతీకోలాహలచరిత్రమును దెలిపినాఁడు. అవ్వల నాయికానాయకవిప్రలంభ శృంగారము. పిదప మంజువాణీ దౌత్యము. అంతట నిరువురకువివాహమునని యింతపెద్దదిగాఁబెంచినాఁడు. ఇచ్చట నాయికాసందర్శనమువఱకునుగల విష

యము, పెద్దనమనుచరిత్రమును జూచి యనుసరింపఁబడినది. మనుచరిత్రమునఁ
బ్రవరుఁడు సిద్ధునిమూలమున హిమవంతమునకుఁబోవుటయుఁదద్వాసిని యగువరూ
థినిని జూచుటయు ఘటింపఁబడినవి. ఇందు గిరికావాసమగు కోలాహలమునకు
రాజును దోడ్తెచ్చుటకై వనపాలుగయూహ్వానమును, నుద్యానసందర్శనమును,
నందలికిన్నర మిథునమునుగూర్చి యాకొండకుఁదెచ్చినాఁడు; నాయికనుజూపినాఁడు.
మనుచరిత్ర మందలికోనయు నిందుఁగలదు. అందు వీటికాగంధమారుతము పొలసి
ప్రవరు నాకర్షించినది. ఇందు మృదుగాన మాకర్షించినది.

క. 'మృగమదసౌరభ విభవ
ద్విగుణితఘనసార సాంద్రవీటీగంధ
స్థగితేతరపరిమళ మై
మగువపొలుపుఁ దెలుపునొక్కమారుత మొలసెఁ (మనుచ)

మ. విశ్రమిం,చిన నందొక్కకలస్వనంబు విన వచ్చెఁ మాధురీధుర్యమై.

క. వీనులవిం దై యమృతపు
సోనలపొం దై యమందసుమచలదళినీ
గానముక్రం దై యారవ
మానందబ్రహ్మ మైన నధిపతి పల్కెన్

(వసుచ)

అచ్యుటికోన

సీ. శేలెల్ల నమృతమరీచినంటున నంటఁ,గరఁగి నిర్మలపయోధురులఁ దొఱఁగి
బలువిడి వెనులో యఁబడిన క్రొన్నెలతాల, చఱులలో నిరుగడఁ దఱచుమెఱచు
పటికంపుఁబణఁకులపజ్జ గొజ్జఁగెనీటి, యేటిక్రికేవలఁ జలియింపుక వెట్టు
నేడాకుటనఁటుల నెలనూవిగుమురుల, సురపొన్నకూటాలఁ జుట్టుకొనిన

బండిగురువెందతీగ చప్పరము లెనసి
ముడిగొనిన ద్రాక్షపందిళ్లనడుమఁ గిన్న
రీనినాదానుకారిశారీశుకాది
ఘోష ఘుమఘుమితం బైనకోన గనియె.

దీనికే మనుచరిత్రమునందు,

సీ. కులిశధారాహతిఁ బొలుపునఁబైనుండి, యడుగుమోవఁగ జేగుఱైనతటులఁ
గనుపట్టులోయ గంగానిర్ఝరమువాఱఁ, జలువ యీనయ్యేటికెలఁకులందు
నిసుకవెట్టిన నేల నేచి యర్కాంశులఁ, జొరనీక దట్టమై యిరులుగవయు
క్రముకపున్నాగనారంగరంభానారి, కేరాదివిటపికాంతారవీథిఁ

• కెరలుపికశారికాకీరకేకిభృంగ
సారసధ్వనిఁ దనలోనిచంద్రకాంత
దరులు ప్రతిశబ్ద మీన గంధర్వయుక్తు
గానఘూర్ణిత మగునొక్కకోన గనియె.

(మనుచరిత్ర)

అందు ''పూవుందీవలనొప్పునొక్కభవనంబుఁ గారుడోత్కీర్ణము'ను జూచినాఁడు. ఇందును ''సిరుపమంబైనదివ్యమందిరము'' గనియెను. ఆభవనమున

సీ. తతనితంభోబాగధవళాంశుకములోని,యంగదట్టపుఁగావిరంగువలనఁ
శశికాంతమణి పీఠిజాజువాఱఁగఁగాయ,లుత్తుంగకుచపాళి నత్తమిల్లఁ
దరుణాంగుళీ ధూతతంత్రీస్వనంబుతో, జిలిబిలిపాటముద్దులు నటింప
నాలాపగతిఁ జొక్కియరమోడ్పుకనుదోయి, రతిపారవశ్యవిభ్రమముఁదెలుపఁ
బ్రౌఢిఁ బలికించుగీతప్రబంధములకుఁ
గప్రకరపంకరు హారత్నకటకఝుణఝు
ణధ్వనిస్ఫూర్తి తాళమానములు గొలుప
నింపు డళుకొత్త వీణ వాయించుచుండె.

ఇందు,

సీ. వలుఁదగుబ్బలు ప్రసేవకవృత్తిఁ దగుగుబ్బ, కాయలకపరంజిచాయ లొసఁగ
లలితాంగుళీదళంబులు సమేళములైన, సారెలవ్వై రాగసంపద లిడఁ
బాణికంకణరుతుల్ ప్రాణానుబంధంబు, గల తాళగతి కనుగ్రహము లీన
నాలాపభంగి యత్యుక్తసంవాదిస,మస్వరంబులకు గ్రామంబు లునుపఁ
బ్రచురతానామృతముల మూర్ఛనలచే న
చేతనంబులు చేతనరీతిఁ దనరఁ
జేతనంబు లచేతనభాతి నొనర
వీణ వాయించునొకయలివేణిఁ గంటి.

అందలి నాయిక యెట్టిది ?

మ. అతఁ డావాతపరంపరాపరిమళవ్యాపారలీలం జనా
న్వీత మిచ్చోటని చేరఁబోయి కనియెఁ విద్యుల్లతావిగ్రహఁ
శతపత్రేక్షణఁ జంచరీకచికురం జంద్రాస్యఁ జక్రస్తనిఁ
నతనాభిఁ నవలాలోకానొకమరున్నారీశిరోరత్నమునఁ.

ఇందో,

చ. తరువులపొంతఁ బొంచి వసుధావరమిత్రుఁడు గాంచె నచ్చటం
దరుణిఁ దమోవినీలకచఁ దామరసోదరసోదరప్రభం

దరళవిలోచనం దతనితంబఁ దటిన్నిభగాత్రివల్లరిక్
దరుణ శశాంకఫాల నొకదన్విఁ దరంగ వళిం దలోదరిక్

దీని కెల్ల మూలము శృంగారనైషధమున,

మ. కమలేందీవర షండ మండిత లసత్కాంతారసేవారతిక్
గమికర్మ్ణ కృత నైకనీవృతుఁడనై కంటిక్ విదర్భంబునక్
రమణిం బల్లవపాణిఁ బద్మనయనక్ రాకేందు బింబాననక్
సమపీన స్తని న స్తినా స్తివిచికిత్సా హేతుశాతోదరిన్.

(ఆ-2-ప-21)

అని యున్నది.

ఇట్లు రెండుకావ్యములందునుగల కథాప్రణాళికయందు రచనల సామ్యమునుజూపుట మనుచరిత్రమును రామరాజభూషణుఁడనుకరించువిధమును దెలుపుటకై, మనుచరిత్రమునందుఁ బెద్దన శ్లిష్టరచనలయలజడిం బడక కేవలము స్వభావలక్షణముల సహజపటుశైలిని జిత్రించి పాత్రమును నత్యంతరసాలంబనమును గావించినాఁడు. వసుచరిత్రమునందో శ్లేషరచనముల చిక్కులు పెక్కులు దవిల్చికొనియు నాయలజడిని దోఁపనీయనిమృదుపదగుంభనమాధురితో మిటారించు సొబగునడతోఁ బాత్రమును లోకోత్తరసౌందర్యపాత్రముగా దిద్దినాఁడు. అందుఁ బరమచ్ఛాందసుని వగలాడి మిన్న కడకుఁ దెచ్చినందున నా యిరువుర నడుమ శృంగారరసము పొంగారినదిగాదు. పిదప నాయిక విప్రలంభశృంగారము. ఆచ్ఛాందసుని వేషము దాల్చిన గంధర్వునకును నాయికకును గడుపులోని చిచ్చువంటి యెడంబడికతో సంభోగ శృంగారము గాన నిదియుఁ బయోముఖవిషకుంభమే. స్వరోచి యా విర్భవించిన పిదప నతనికిని గళావత్యాదులకును ననురూప శృంగారము ఘటించినను హంసమిథున వాక్యాదులవలనఁ దద్రసప్రణాళిక కందంద విచ్ఛేదము. కడపట స్వారోచిషమనువు కేవలశాంతిరసప్రాబల్యముతోఁ బ్రబంధ సమాపనము. దీనింబట్టి మొత్తమునకు మనుచరిత్రము వస్తైక్యముగాన రాదు.మఱియు శృంగారరసము వస్తు వైవిధ్యమువలనను విషమ సమాగమముల వలనను, గడపటి శాంతిరసైక ప్రాచుర్యమువలనను, నొక్కరూపున సాగక యెడదొడుకై వింగడించుచున్నది. వసుచరిత్రమునందో మొదటినుండి కడవఱకు వస్తువున [illegible]కును రసమున కుత్తరోత్తరావిచ్ఛేదమును గానిపించుచున్నది. మొదట నాయికానాయకులిరువురే కడవఱకును శృంగారరసపోషణమునఁ బాలుపడియున్నవారు. అందుఁ బ్రవరవరూథినీ సమాగమమువలె నిందు శుక్తిమతీ కోలాహలసంగమము నున్నది కాని యిది మొదటఁ గన్నాకుగా రాక నడుమ నంగముగా వచ్చుటచే శృంగారరసముతో విరోధింపక దానికి సహకారమైయున్నది.

ఈకవి కవిత్వము శ్లేషైకతానము. అయినను గొన్ని శ్లేషకవనములుంబోలె గటువైయర్థక్లేశము నాపాదింపక మొత్తమునకు మృదుపాకసౌభాగ్యము గలిగి యతిభోగ్యముగా నుండును. ఒక్కయుదాహరణము.

వసంతవర్ణనము.

చ. ఒనర హిమావకుంఠనము లూడ్చి తెమల్చినపత్త్రభంగముల్
సన నసియాడుచుఁ మొగడచన్నులు పల్లవపాణిఁ గప్పు నూ
తనలతికాలతాంగుల నుదారగతిం జలి వాపి నెయ్యపుం
బెనఁకువ నేర్పె దక్షిణసమీరణుఁ డొయ్యనఁ దావులంటుచున్.

మ. అలరుంగైదువుజోదుకూర్మసయిదో డ్డై మాధవశ్రీతపః
ఫలమై యాడుమరుత్కుమారుఁ బ్రియమొప్పం దేనెనీరార్చి లేఁ
దెలిపూజొంపపుఁబొత్తులం బొదిఁగి ధాత్రీజాతముల్ జోల వా
డ లసత్పల్లవడోల నుంచి కలకంఠీగీతనాదంబులన్.

సీ. మను సుమనోరాగమున వసంతము సూపెఁ, గాననేందిర యశోకంపుఁగొమ్మ
కాకొమ్మ నగుచు నెయ్యమునఁ గొన్ననతేనె, మెలఁగెడుసరసాళిమోదఁ జల్లె
నాసరసాళి సోయగపుఁబాటలతోడఁ, జని మాధవిప్రవాళశాటిఁ దుడిచె
నామాధవిపరాగ మతిరాగము మించఁ, బరతెంచు కలకంఠిపై విదిర్చె
నిట్లు లతికలు హితకోటి నెనసి యపుడు
మదనదేవోత్సవక్రీడఁ బొదలు ననిన
వరులుఁ దరుణులు విరులయోవరుల వఱలు
సిరుల వలరాచజాతరుల్ సేయు టరుదె.

ఇందు శ్లేషబంధమును వీడకయె సులలిత పదగుంభనమున నర్థవైభవమెంత గూర్చినాఁడో తెలియుఁడు. మఱి యుద్యానపాలురు రాజునకుఁ గానుకవెట్టు పండ్లు మొదలగువానిని గొని,

సీ. "ఏపారు పొదరిండ్ల నాపాటలాశోక, దీపార్చిఁ గనక కలాపమరసె
సాలావలులు దాఁటి యేలాలతా వార, బాలాతతిపరాగపటల మూడ్చె
నానామధుపనవ్యగానామృతము మెచ్చి, సూనాసవము లెల్లఁ జూఱలిచ్చె
శంకారహితధీరహుంకార శుకభట, హంకారములఫలాహాతి యొనర్చె
ననుచు నాగంధవహునిధార్ష్ట్యములు దెలుపు
లీల విరిసినవిరులు రాలిన రజంబు
లులికిన రసంబు లురిలినఫలము లధిపు
మ్రోలనిడి పల్కు రుద్యానపాలు రపుడు."

అని యతిమనోహరమగు నొకచమత్కారసాధనము గావించినాఁడు. చప్పిడివిషయమైనను మహాకవిచేత నెంతోభోగ్యవస్తువుగా మాఱుచున్నది. మఱియు మనుచరిత్రమునఁ బ్రవరునికి హిమవద్దర్శనోత్సుకత్వంబు పట్టించుటకై సిద్ధుండు గావించినవర్ణనములుంబోలె వనపాలురును రాజుం జూచి యుద్యాన వన వైభవమును,

సీ. ఇమ్ములై మరు హజారమ్ములై పొదలుండఁ, బూఁజవికలు వేఱ పూనవలదు
తెప్పలై నెత్తావిగుప్పలై పుప్పొళ్లు, రుల గందవడి తోఁగ జిలుకవలదు
సారమై హిమజలాసారమై పూఁదేనె, నెఱయఁగేళాకూళి నింపవలదు
మొత్తమై మారుతాయత్తమై గంబూర, మెగయ వితానముల్ బిగియవలదు
స్వామి యీరావమశుభవైభవములు చూడ
నెపుడు విచ్చేయుదురొ యంచు నెదురుసూచు
సహజ సౌభాగ్యములు గూర్చి చైత్ర్యఁ డతఁడు
కూర్మి భవదీయ వనపాలకుండు కాఁడె"

యని యీలోకనోత్సవమును గలిగించిరి. ఈపద్యమునందలి యనుపాస్తి విభవమును నర్థచమత్కారవైఖరియు నద్వితీయములు. రా జుద్యానమునకుఁ బోయిన పిదప నందలి లతికలను స్త్రీలుగా నుత్ప్రేక్షించి శృంగారచేష్టావిశేషములను వానికి నతి మృదుతరవాగ్వైఖరితోఁ గూర్చిన యొప్పు చెప్పనలవిగాదు.

మ. కలకంఠార్భటి నొండొరుం బిలుచుచుఁ గాఢచ్ఛదాచ్ఛాదికల్
వొలయంగా నవగంధబంధుర రజంబుల్ నిండఁగా జాలకం
బులు గాసింబడఁగా నికుంజనిలయంబుల్ మీఱి వాయుత్వరం
దలసూపెం బ్రబతీసతీవితతి గోత్రాకాంతుఁ డేతేరఁగన్.

చ. జనపతి దారసిల్ల నొకసంపెఁగతాపులకొమ్మ రాగ
వద్ధనసుమనోభిరామ యయి కాక వహింపఁగఁ బోలుఁ గానిచో
ననుపమపంచసాయకకరాంచలచంచలచాపశింజినీ
జనితకఠోరఝుంకృతులు సైఁచకయున్నె పరాగపాండువై.

చ. చలితలతాంతకాంతి యనుచందురకావిచెఱంగు దాఁటి స
మ్మిళితవయోవిలాసముల మీటినవిచ్ఛుఫలస్తనాగ్రముల్
వెలువడఁ గప్పెఁ దత్క్షణమ వేల్లితదోహదధూపధూమ కుం
తలములు విప్పి దాడిమలతాలలితాంగి నృపాలుచెంగటన్.

సీ. చిగురుఁగెంగేలు సాఁచె రసాలవల్లరి, తేఁటిచూపులఁజూచె దిలకతిలక
పికగీతిఁ బాడిచూపెఁ బ్రియాళులత పల్కెఁ, గీరభాషలఁ గర్ణికారశాఖ
ముఖరక్తినింపె నింపుగలసంపెఁగకొమ్మ, వన్నెగా నగియె లేఁబొన్నతీఁగ
సురభిళశ్వసనంబు నెరపె సింధుకవల్లి, గ్రుచ్చెఁ దావులు సోఁకఁ గ్రోవిరెమ్మ

యాత్మరుచిరోపచారంబు లధిప కల్పకంబునకుఁ దత్తదామోదగరిమఁబెనుప
సంగనానిత్యకలితదోహదవిశేష, సన్నతాచారముల సడిసన్నకతన.

తర్వాత రాజును గోలాహలమునకుఁ బుచ్చుటకు వలయు సాధనములను నతి
మృదమధురగుంభనముల నలవరించినాఁడు.

తే. నృపునెదుటఁ దేనెవాఁకలో నిబిడవిచల
దతనుపత్రాళిఫలసాంద్ర మగుచు నొక్క-
నగము కైవ్రాలి యేటిలో నాఁటియున్న
నాఁటియున్నతనగరాజు నలువుఁదెలిపె.

ఉ. ఉన్నతి నన్నగాగ్రమున నున్నయొకానొక కిన్నరద్వయం
బన్నిఖిలో క్తివేది కపు డన్యదురాసద మైనయొక్క- యా
సన్నశుభంబుఁ దిన్ననిపసన్ననిజో క్తులఁదెల్పి తోన యేఁ
గె న్నరదేవపాదపవిఖిన్నబృహన్నగకూటవాటికిన్.

క. ఆలోకాద్భుత విహగయు, గాలోకప్రీతివలన నతిలోకవయుఃకో
లాహల కోలాహల, లీలాహలహలికచెంగలించెం బతికిన్.

ఇట్లు తేనెవాఁకలో నాఁటియున్నవృక్షమును, ఆవృక్షాగ్రమందలి కిన్నరమిథున
మును, వానిశుభోదర్క- ప్రస్తావనమును, దన్మూలమున నవి కోలాహలపర్వతమున
కేఁగఁగా దద్దర్శనార్థము చాను నాపర్వతమునకుఁ బోవ నుత్సహించుటయుఁ గల్పిం
చినాఁడు.పక్షిమాటల నెఱుంగుటకై 'యన్నిఖిలో క్తి వేది'యనియుఁ జెప్పినాఁడు.
పిదపఁ గోలాహలమునకుఁబోవుట. అందు విచిత్రకథాసందర్భసంవిధానమునకై
నర్మసచివు నొకనిఁగూర్చి తన్మూలమున వారికిద్దఱకు సంభాషణ ప్రస క్తి గలిగించి
కోలాహలవర్ణన మతివేలమనోహరముగాఁ బచరించినాఁడు.

సీ. ఒకచాయ ననపాయ పికగేయ సముదాయ, మొకసీమ నానామయూరనినద
మొకవంక నకలంక మకరాంక హయహేష, లొకక్రేవ వనదేవ యువతిగీత
మొకచెంత సురకాంతల కరాంత తతనాద, మొకదారి నవశారికోదితంబు
లొకయోరఁ బటుచారణ కుమారఫణితంబు, లొకదండ నలిమండలికలగాన
మొక్క-మొగిమోక్షియుఁ గదళీగృహోపపన్న, కిన్నరీబృందబృందసంగీతరీతి
నమరునతి వేలకోలాహలముల కలిమి,నధిప యీయాద్రికోలాహలాఖ్య మొకొ్క.

అంత గిరికానివాసంబగు నాకోలాహలంబునందు గిరికాసన్నిధి సమాకర్షణ
మునకై యొక కలస్వనసమాకర్ణనము.

క. పీనులవిండై యమృతపు, సోనలపొండై యమందసుమచలదళినీ
గానమ్రకండై యారవ,మానంద బ్రహ్మమైన నధిపతి పల్కెన్.

అన్నట్లు బ్రహ్మానంద సంధాయకమగుటంబట్టి దానిమూలము నెఱుంగవల
యుననికోరిక. ముందుగానే సంతరించియున్న నర్మసచివుఁడు తన్నాదము వచ్చిన

చోటికిఁబోవుట గూర్చినాఁడు. ఆపోవుదారియునందలి మందిరమును నల్లసానిపెద్దన యూచార్యకముపలన సిద్ధించినవే. ప్రవరుఁడు వీటిగంధస్థగితమారుతముచే నాకర్షింపఁబడిపోయినట్లె సచివుఁడు నాగమును విని పోయినాఁడు. అయినను ఛాందసుఁడగు ప్రవరునివలెఁ జకోరంగా 'చేరఁజనిపల్కఁ విభ్రాంతుఁడై' కాదు. నర్మసచివుఁడు రసజ్ఞుఁడు. రసజ్ఞుఁడైన నేమి, యామందిరమున సుందరులుండుట యెట్లు గ్రహింపనగును? అందులకై,

"క. కనుఁగొని మణిమందిరమున, మునుకొని కలధౌతభిత్తిముకురతలబహి
ర్జనితానుబింబనమ్ములు, వనితారత్నములు మెలఁగువల నెఱిఁగింపన్"

అని వనిత లుండుట దెలుపు సాధకము గూర్చినాఁడు. కాఁబట్టి రసజ్ఞుఁడగు సచివుఁడు ప్రవరునివలె విభ్రాంతుఁడై చేరంజనక తరువులపొంతఁ బొంచి కాంచినాఁడు. మరల వసురాజుకడకు వచ్చి తదీయావయవసౌందర్యమును వర్ణించి రాజునకు విరాళిఁ బుట్టించినాఁడు.

తే. మేటిజమ్మేటి యసటఁ గొమ్మిమ్మించుమించుఁ
బొదివి మదనప్రతాపాగ్నిఁ బుటము వెట్టి
తమ్మిగద్దియదాకటఁ గ్రమ్మి యట్టి
కొమ్మఁగావింపఁబోలు నెత్తమ్మి చూలి.

ఈ పద్యమునకు నొరవడి,

తే. నేరెఱేఁటి యసల్ దెచ్చిసీరజాప్తు, సానఁబట్టిన రాపొడి చల్లి మెదిపి
పదను సుధనిడి చేసెనో పద్మభవుఁడు, వీనిఁగాకున్నఁ గలదె యీమేనికాంతి.

(మనుచరిత్రము.)

గిరికావయవవర్ణనమునం దధరవర్ణనమును మచ్చునకై యుదాహరించెదను.

సీ. కొమ్మవాతెఱితో గుణమ్ములకై కొనివచ్చి, కఠినవిద్రుమము చేకట్లఁ బడియెఁ
గోమలి యధరంబుతోఁ మొసల్ పచరించి, యరుచిబింబఫలంబు లవిసిపడియె
మృగనేత్ర వెదవితోఁ సొగసుఁబూనఁ గడంగి, కెంపు నీరసము నెక్కించుకొనియె
సతిమోవితోఁ రసస్థితులు చూపి సుగంధ, వికలబంధూక మూరకయ విరిసె
డాయుపగడంబునకుఁ బగడంబు బింబ
మునకు బింబంబు మెఱయు కెంపునకుఁ గెంపు
బంధుజీవమునకుఁ దగబంధుజీవ
మార యాకుందరదన రదాంశుకంబు.

ఇందలిశ్లేషవైభవమును, ననుప్రాస సౌభాగ్యమును, భావచమత్కారమును నిరతిశయములు. లోకమునందు సామాన్యముగా నేనుఁగులు కదళీ వృక్షములను భంజించుటను, బెల్లము ఖండశర్కర మొదలగు పాకావస్థలనొందుటను, గొ

యతి రంజకముగా గిరికయూరుపులను మృదూక్తిమాధురిని గూర్చి వర్ణనము చేసినాఁడు.

మ. సతియూరుద్యుతిఁ జెందఁ బూని నిజదుశ్చర్యాపనోదక్రియా
రతిఁ బాథోలవపూరితోదరములై రంభే భహస్తంబులు
స్నతఱిక వీడె మరుద్విభూతిఁ గదళిం దగ్గోష మాచంచలో
ద్ధతశుండాతతిఁ బాయదయ్యె నడె పోతద్వైరమూలం బిలన్.

ఉ. ఇంతిమృదూక్తిమాధురికి నిక్షురసం బెనవ్రోలఁ జాల కా
ద్యంతము నోడి మధ్యమగుణాశ్రియమై నెఱకాఁక నెన్నిజ
న్మాంతరముల్ వహించియుఁ దనంతనె ఖండములయ్యెఁ గాని యా
వంతయుఁ బూన దెంతయొడి యయ్యె నఖండతదీయసంపదన్.

అవయవ వర్ణనమును ముగించుచు సర్వావయవసౌందర్యసమష్టిని,

మ. "కమనీయాకృతి యోగ్యకీర్తనములఁ గన్పట్టునాశ్యామ యా
సుమనోవల్లరి యాసుధాసరసి యాసొంపొందు డాల్దీవి యా
సుమబాణాంబక యాయమూల్యమణి యాచొక్కంపుఁబూబంతి యా
కొమరుంబ్రాయపురంభ యాచిగురుటాకుంబోఁడి నీకే తగున్."

అని యొక్క పద్యమున వర్ణించినాఁడు.

దీని ననుసరించి వ్రాసిన పద్యములు రెండొకటిగలవు.

మ. తఱచుల్ వేయు నిఁకేల యాతెఱవ యాదానిమ్మ పూరెమ్మ యా
నెఱిగ్రంపుటనంటి కొమ్మొలక యానిద్దంపులేమావి యా
మెఱుఁగుంబంగరు తీవ యానన జిరామేల్జోదు వాలారునుం
గఱుకుంగైదువ యాకడిందినవలా కన్నాకు నీకే తగున్.

(అచ్చతెనుఁగురామాయణము)

మ. పలుకుల్ వేయు నిఁకేల భూరమణ యాబంగారుకీలొబ్బమ్మ యా
వలిక్రంపుటనంటికొమ్మొలక యా వాల్గంటి యాశ్యామ యా
యలివేణీ ఘనచూళికాభరణ మయ్యంభోజపత్రాక్షి యా
తలిరుంబ్రాయపుఁ గల్కిరాచిలుక యాతన్వంగి నీకే తగున్.

(రసికజనమనోభిరామము)

పిదపరాజును గిరికయున్నచోటికిఁదోడ్కొని పోవ్రుట. అతఁడు

... ప్రాచీనపుం,
జాలుండీవలచాటునన్ నిలిచి వాచాలాళి పక్షీనిలా,
లోలత్పల్లవజాలమార్గముల నాలోలాక్షి'

ని జూచెను. అంత వసురాజు గిరిక 'వినుతాంగ తరంగిత సౌకుమార్యములను'గొనియాడుట. గిరికా విషయమగు నర్మసచివునివర్ణనముపై రాజువర్ణనము

గిరికాసౌందర్యర సానుభావము నున్నస్తకముచేయుటచేతఁ గొంతసూటి మందగిల్లు చున్నది. అయినను గవినిరర్గళశ్లేషకవితాప్రవాహపరీవాహ మనివార్యమగుటచే నిది ఱుంతవ్యము. అంత నర్మసచివుని గిరికయొద్దకు యోగివేషమునఁ బుచ్చెను; ఆవేషమునకుఁ బరికరము నాకొండయండె సమకట్టినాఁడు. ఎట్లు

సీ. కనకవల్లిమ తల్లికలవెంపు జడగుంపు, పుష్పపరాగసంభూతి భూతి
కమనీయశాఖాప్రకాండంబు దండంబు, తరుణపల్లవకోటి ధాతుశాటి
వల్కలధట్టంబు వరయోగపట్టంబు, జాలకవిసరంబు జపసరంబు
ఫలరసాసారంబు పాత్రాంబుపూరంబు, కింజల్కములచాలు మాంజినూలు
సేయఁజాలిన యమ్మహాశిఖరిశిఖర, రుచిరసురభూజరాజిచే నుచితవేష
మెససి నరపాలనిరపాయహితవిహార, హారి గడిదేఱి యొకజడదారి యయ్యె.

దీనికిఁ బ్రతిగా మనుచరిత్రమున గంధర్వుఁడు ప్రవరవేషమును దాల్చిన పద్యమును జూడుఁడు.

సీ. అర్ధచంద్రుని తేట నవఘళించులలాట,పట్టిఁ దీర్చినగంగమట్టితోడఁ
జెక్కుటద్దములందు జిగివెల్లువలుచిందు, రమణీయమణికుండలములతోడ
బసిఁడిప్రావాతచెఱంగు మిసిఁగుదోఁపఁజెలంగు, నరుణాంశుకోత్తరీయంబుతోడ
సరిలేనిరాకట్టు జాళువామొలకట్టు, బెడఁగారునీర్కావి పింజెతోడ
ధవళధవళము లగుజన్నిదములతోడఁ
గాశికాముద్ర యిడినయుంగరముతోడ
శాంతరస మొల్కుబ్రహ్మతేజంబుతోడఁ
బ్రవరుఁడయ్యె వియచ్చరప్రవరుఁ డపుడు.

వసుచరిత్రమునందలి శబ్దాలంకారసముల్లసితంబగు రచనయు మనుచరిత్ర మునందు స్వభావవర్ణనైకవిలసితంబగు రమణీయతయును దెలియునది. ఇందు శబ్దా లంకార డంబరములో వేషస్ఫూర్తి చక్కఁగా మది నచ్చుపడదు. అందు నర్థసంప దలో వేషము కన్నులు ముందుఁగట్టినట్లుండును. వేషమైనది. ఇంక నేమిపని ? నర్మ సచివుఁడు గిరికయొద్దకుఁ బోవలయును. అందులకై కవి యొకయుపశ్రుతిని బొందు పఱిచినాఁడు.

తే. గంధగజయానగీత ప్రబంధకలన
నలరి యతి లీయ్యమై వచ్చు టరిది మగువ
లార కనుఁగొంటిరే యనునాళివాక్య
మొకటి వినినైన నిడె వేళ యొదవె ననుచు.

ఉ. మేలు లతాంగి నీపలుకు మెచ్చితినే యతివచ్చుజాడ యే
లీల నెఱింగితమ్మ బహులీకృతచాతురి మించునీవిపం

చీలలితారవామృతము చిత్తము సోకినవార లీకళా
శాలినిఁ జూచి దీవన లొసంగక పోవరు చుమ్మ నావుడున్.

పిదప సచివుఁడు స్వపరముగాను యోగిపరముగాను నర్థద్వయము గలుగు నట్లు తనవృత్తాంతమును నాకారగోపన కౌశలముతోను యథార్థనివేదన చాతురి తోను నుపన్యసించి తన మాహాత్మ్యము వారికిఁ దోఁచునట్లు,

చ. అనుపమభాగ్యలక్షణసమన్విత యీరమణీలలామ యీ
మనసిజరాజరాజ్యరమ మానసవీథిఁ దలంప సింధునం
దన యచలేంద్రనందన యనం గననయ్యెడి నీలతాంగిపా
వనకులగోత్రభూతి చెలువా చెలువారఁగఁ దెల్పవే యనన్.

జన్మవృత్తాంతమును దెలిసియుఁ దెలియనివానింబోలె నడిగినట్లు, 'సింధునందన' ,అచలేంద్రనందన' ,పావనకులగోత్రభూతి' యను పదములు కవి నిబంధించెను. సచివుఁడేమో సామాన్యముగా నట్లడిగినాఁడు. అందలి యర్థాంతర ఘటనమువలన యోగికావున నాంతరదృష్టిచేఁ దెలిసి యడిగినట్లు చెలులకుఁ దోఁపించినాఁడు. ఈనైపుణి నిరుపమానమని చెప్పక తీఱదు. ఇందుఁ గవికి నాటక కథావైచిత్ర్యి సంవిధాన చాతురియు నవలలు రచించువారి యపూర్వ సందర్భ నిర్వాణ ప్రాగల్భ్యముఁ గూడియున్నవి. పాత్రములను నాయాసందర్భమున నాయా సంధ్యంగములచేఁ దెరచాటుననుండి రంగమునఁ బ్రవేశ పెట్టుటయు, బీజములచేతఁ కథాప్రణాళికను గొనసాగించుటయు ననునాటకలక్షణముల నెన్నియో నిందుఁ జూడనగును. వసురాజుమాటున నుంచుటయు, సచివుని వేషాంతరమునఁ జొనుపు టయుఁ, బరస్పర సంభాషణ సందర్భనాదులకు యాదృచ్ఛికములగు సందర్భములను జిత్రించుటయు, నిం దప్రతిమానములుగా నున్నవి. నెచ్చెలు లా 'వంచనాయతి యాదృచ్ఛికసూక్తి సూటిపడి'నందున 'అన్యోన్యాననాలోకనాయత నానాద్భుత లీలఁ దేలి మునిమాహాత్మ్యంబు వర్ణించిరి' వారిలోమంజువాణి ,నీకియ్యఖిల ప్రపంచకథ లెల్లనెఱుంగు తెఱుంగుచోద్యమే' ,ఈరమణీలలామ ... సింధునందన యచలేంద్రనందన యనం గననయ్యెడు నంచు నిట్లు పే, ర్కొనియును గ్రమ్మఱం దెలియఁగోరుట కూరిమిపెంపునం గదా' యనిచెప్పి యంతగిరికావృత్తాంతప్రస్తావ మునకు దిగి నాయికాజనన మూలమగు శుక్తిమతీకోలాహల సమాగమమును జెప్పించినాఁడు. ఆయిద్దఱిని స్త్రీత్వ పురుషత్వములతోనే కాక నదీత్వపర్వ తత్వములతోను సమాగమము పొందుపఱచుటకై యర్థద్వయము గూర్చినాఁడు. ఇందుఁ జూపిన శ్లేష రచనాకౌశల మత్యంతస్తుతి పాత్రము. శుక్తిమతిని గోలాహ లుఁడు చూచి కామించుటకై దానికి బ్రహ్మలోకగమనమును మూలమందు లేని దానిని గల్పించినాఁడు. ఆ శుక్తిమతి,

'భాగదేయమహిమంబున మిన్నులు ముట్టివచ్చు ధ
న్యుని నతనిఁ భజించి నదియుఁ వినయంబున నోరయ్యెచనుఁ.

ఇందలి 'మిన్నులుముట్టివచ్చు' 'ఓరయ్యెచను' ననుపదములచేఁ బర్వత మాకాశము నంటుటయు నది పర్వతము నోరగిలి పాఱుటయు ననుధర్మములు వ్యంజితము గావించినాఁడు. మఱియుఁ గోలాహలుని విరహవేదనను బర్వతధర్మమును వదలకయె యతి మృదుమధురఫణితిని జోడింపఁబడిన యీయనుడికారము పొంక మీకవికులతిలకునికే తగును.

సీ. తనకూటములఁబ్రోదిఁ దాల్చుచరంభాదులు, సరసభావముదప్పి శిరమువంపఁ
దనలోలతలఁ బెంపుగనుకలకంతులు, చేరి పైర్వాలక చెదరిపలుకఁ
దనవంక నలరుపద్మినులెల్లఁ దమి గాన, కయ వాడి మోము లగ్గలముముడువఁ
దనమహాభోగంబులనెసంగు భోగినుల్, డెరలి నిట్టూరుపుఁదెరలునెఱప

గీ. నకటకట మంచుమలపట్టి యతనుతాప
వహ్నిపాలయ్యె ఱుర బాష్పవారి యగుచు
నిత్యశుక్తిమతీధ్యాననిశ్చలాత్మఁ
డగుచు నంచితగహనరోమాంచుఁ డగుచు.

కోలాహలుఁడు శుక్తిమతికిఁ జెప్పినపద్యమును జూడుఁడు.

ఉ. నావలనం బ్రియం బెటిఁగి న న్నొకమాఱును బల్కరింప కీ
వే వెస నోరచేసికొని యేఁగుదుగాని సరిల్ల లామ ని
న్నేవగఁ జేరవత్తు మది కింపగు నీదునవ్రోది తామృతం
బేవగఁ గ్రోలఁగాంతు నని యే నెపుడుం దలపోయుచుండుదుఁ.

ఇందు నదీపర్వత ధర్మములును గూర్చియున్నాఁడు. కోలాహలుఁడు 'తప్పక యంతరంగమునఁ దాటిచి నన్ను నదీనుఁజేయవే'యన్నచో 'నదీను'నన్న యర్థధ్వని రచనాచమత్క్రియ యనన్యాదృశముకదా! దానికి శుక్తిమతి, చెప్పినవాక్యము

క. పుడమి నచలేంద్రులెచ్చట, జడవాహిను లెచట నెచటి సఖ్యము విసఁజొ
ప్పడదు పొడవడరు మీయెడ, నెడపక మారసము లెచటి కెక్కుమహాత్మా!

ఇందును నదీపర్వత ధర్మములు జోడించుట నిరుపమానము. కోలాహలుఁడు 'నీకమనీయకాంతిధారావళిలో మునింగితిని' 'నన్నుంబ్రోవకసుళ్లఁబెళ్లెదో' 'గ్రుచ్చియెత్తి నిర్వ్యథిఁ దెప్పలఁదేల్చెదో.' యనఁగా శుక్తిమతి. నీపు 'నిజగౌరవ్రోన్నతులు తలఁపవు' 'మాదృశ జడస్థితిఁ దెప్పలఁ దేలుచున్న మీ, కులగిరి కోటిలోఁ గడులఘుత్వము గాదె.' యన్నది. ఇందును నదీ పగ్వతధర్మములు బాగుగాఁ గూర్పఁబడినవి.

మనుచరిత్రమున 'వెలి వెట్టి రే బాడబులు పరాశరుపట్టి దాశకన్యా కేళి తప్పుఁ జేసి' యనుదానివలె నిక్కవియును శ్లేషవిభవముతో 'అతనుభూతి ఫలింపదయ్యే నే చదలేఱు సికఁదాల్చు నింధానచిత్రకునకు' నిత్యాదిపద్యము రచించెను. అం దభిముఖుఁడుగాని ప్రవరునిఁ బై పాటున వరూథిని 'ప్రాంచదభ్భూషణాభాహ మూలరుచితోఁ గాలిండ్లు పొంగారఁ బై, యంచుల్ మోవఁగఁ గౌఁగిలించి యధరం బాసింప' నన్నట్లే యిందుఁ గోలాహలుఁడును,

మ. నిలువెల్లఁ నిరపాయశంబరమయో న్మేషంబునం బొంగుతాఁ
గలకూలంకషగాఢ గర్వనిధులం గాంతానుకూల్యంబుచేఁ
జలమే నిల్పఁగఁ బ్రాతికూల్యపరుషోద్యత్ప్రౌఢిఁ గా కంచున
య్యలఘుం డాస్యము జేవుతీంప నిజరూపాటోపసంరంభి యై.

పట్టి శుక్తిమతిని నిరోధించినాఁడు ఇట 'నిజరూపాటోప సంరంభియై' యనుటచేఁ బర్వతాకారమున నిరోధించుటయుఁ దానిచేఁ బ్రవాహముపొంగి పొరలుటయుఁ బ్రాప్తములు. నదీప్రవాహ విప్లవమును, బ్రజలు వసురాజునకు విన్నవించుకొనుటయు నతఁడు వచ్చి కోలాహలుని కాలిగోట నెగవిూటి నదీనిరోధమును జనోపద్రవమును మాన్పుటయు నతి ప్రౌఢరచనల వర్ణించినాఁడు. ఇందులకై యింద్రుఁడు మెచ్చి వసురాజునకు నొక దివ్యవిమానము నిచ్చెను. ఇది భారతమునందుఁ బూర్వమే యిచ్చినట్లున్నను గథాసందర్భౌచిత్యవిశారదుఁ డైన కవి కోలాహలు నెగఁ జిమ్మిన బలాతిశయమునకు మెచ్చి యిచ్చినట్లుగా నలవరించినాఁడు. విమానవర్ణనము నద్భుతము. ఇంద్రుఁడు,

'... ... ఈశుభవిమానంబెక్కి వేడ్కఁ విని
ర్మలసన్మార్గవిహారహారి వగుచుఁ మావీటికిఁ రాకపో
కలు గావింపు మటంచు నిచ్చిన వసుశ్రేష్ఠుఁ జూచి' ...

యనుటచే వసురాజు 'ఉపరిచరుఁ డై' నాఁడు. అంత శుక్తిమతికిఁ గోలాహల సమాగమమున గర్భము. దీనినిగూడ నదీలక్షణద్యోతనసమన్వితముగానే వర్ణించినాఁడు.

సీ. నాళీకముఖికి నెన్నడుముగానఁగనయ్యెఁ, దనరునెత్తఱుల బిత్తరముదరలె
శఫరాక్షి కున్నతస్థలు లగమ్యములయ్యె, బడిబడి నడలెల్ల జడనుపడియెఁ
జారువేణికి వింతచవుల నింపులుమీఱెఁ, గనుపట్టె విశదమై గండరేఖ
కంబుకంఠికి సాంద్ర కంకణంబులుజాఱె, నాదంబు మందమందత వహించె
గీ. హంసయానకు నలిమేచకాంచలముల, గుబ్బపొందమ్మిమొగ్గలు కొమరుమిగిలెఁ
బ్రకటితావర్తనాభి కేర్పడియె నంత, రుచిరతరశైవలశ్యామరోమరాజి.

అరత శుక్తిమతియందు నొకపుత్రుఁడును బుత్రికయుఁ బుట్టిరి. పుత్రునకు 'శైలావరోధము వారించి తనుఁ ధరించె వసుపాదం బంచు' వసుపదుఁడను

పేరిడెను. కూఁతునకు,'గిరిరాజ తనయకై వడి,సిరిరాజిల వెలయు నీ సుశీల' యనుచు నచటిమానులు 'గిరిక'యను పేరిడిరి, ఆకూఁతు నల్లారుముద్దుగాఁ బెంచుటను జెప్పు పద్య మత్యంతహృద్యము.

సీ. మందయానము నేర్పు నిందిందిరాజీన,రాజీవరాజన్మరాళరాజి
కలికిపల్కులునేర్పు లలితనానావాస, నావాసనికట కాననశుకాళి
గొనబుపాటలునేర్పుఁ గుముద రసామోద, సామోద మధుపశుద్ధాంతసమితి
నటనలీలలు నేర్పుఁ దటరూఢకల్పాగ, కల్పాగ చరనీలకంధవితతి

గీ. యన్నదీకన్య కఖిలభాగ్యములు గలుగ, మునిపురంధ్రీజనంబు దీవన లొసంగ
నతివ సైరంధ్రులై దాదులై వయస్య, లై విపినదేవతలు ప్రోతు రనుదినంబు.

ఇట్లు మంజువాణి పూర్వ వృత్తాంతమునుజెప్పి ప్రకృతాంశమునకు వచ్చి

ఉ. "ఆనగజాత యీతరుణి యీవనదేవత లీవయస్య లీ
మానవనాథపాదనఖ మర్దితభూధర మీనగోత్తమం
బీనగమూళిపై నెనఁగు నీమణిధామము లీకొలంకు లీ
కోనలు నీనికుంజములుఁ గుంజరయాన విహారరంగముల్."

అనిచెప్పి విరమించినది. కపటయతియు నా నాయికకును వసురాజునకును సంగతి కలిగించుటకై దానిని వసురాజు పెండ్లియాడునట్లు దీవించి నెచ్చెలు లట్టి భాగ్యమెప్పుడు కలుగునో యనఁగా నిదిగో నా మంత్రప్రభావమున నతని నిప్పుడే రప్పించెదనని 'మజ్జా'యనుటయు నప్పుడు

'మ. ఇది సంధింపఁగ వేళయంచు వసురాజేంద్రుండు నీరంధ్ర నీ
రదవార ప్రతిసీర వెల్వడినతారాభ ర్తలీల్ల లతా
చ్ఛదసంఛాదికఁ బాసి నిల్చె నెదుటన్ సారంగరాగభ్రమ
న్మదభృంగీయుతి వందిమాగధకథామాధుర్యముం దెల్పఁగన్'

ఇదియె నాయికానాయకుల ప్రథమసందర్శనము. దీనిని గవివరుఁడు నాటకోచితప్రక్రియతోఁ జిత్రసందర్భములు పాత్రపటిచి నిర్వహించినాఁడు. వసురాజును శ్లేషగంధములేక సహజస్వభావశైలితో వర్ణించిన వర్ణనాతీత మగు పద్య మాకర్ణింపుఁడు.

సీ. తలిరుఁబ్రాయమువాని వలరాజు నలరాజు,నలరాజుఁ దెగడుసోయగమువానిఁ
బసిఁడిచాయలవానిఁ బగడంబు జగడంబు,జగడంబు గలమోవిసొగసువానిఁ
దళుకుఁజెక్కులవానిఁదులకింపు పలుకెంపు,పలుకెంపులొలయునవ్వులుకువానిఁ
జిలికిచూపులవాని సిరిమించు దొరయించు,దొరయించు కాంచనాంబరమువాని

గీ. నొఱపుగలవాని మకుట కేయూరహార, కటక కుండలచాక చక్యములవాని
నమ్మహీజానిఁగనిలేచి యమితవినయ ,సంభ్రమము దోఁప నిలిచిరజ్జాతముఖులు.

నాయికానాయకుల ప్రథమసందర్శనమును దజ్జనితశృంగార రసాంకురము లను నతిపేశలముగా వర్ణించినాఁడు. వరూథిని ప్రవరునితో స్వాతిశయోద్ఘాటన ముగాఁ జెప్పిన 'చిన్ని వెన్నెలకందువెన్నఁదన్ని సుధాబ్ధిఁ, బొడమిన చెలువ తోఁ బుట్టుమాకు' నిత్యాదులవలెనె నెచ్చెలులను గిరికాసౌభాగ్యసౌకుమార్యాది ద్యోతకముగా,

"సీ. అడుగువెట్టదు నవ్యహరిచందనలతాంత, సరణిపైఁగాని యీయరుణచరణ
కేల నంటదు కోరకితపారిజాతవల్లరిఁగాని యీయతిలలితబాహ
తనువుఁజేర్చదు నవ్యోదారమందారమం, జులశయ్యఁగాని యీసురభిశాంగి
వెదవిఁజేర్చదు కల్పపృథివీజ ఫలసంత,తియెకాని యీమోవితీపులాఁడి
గురుకులక్రమాయాత మీగిరిజచల్లఁ, దనము జనన్నె కరూఢ మీతటినిపట్టి
సరసగంభీర భావంబు సహజసిద్ధ, మీనలినసోదరీమణి మేనితావి"

యని వర్ణించిరి. అంత మాయామాని రాజును వీడ్కొనిపోయి తిరుగ నై జ వేషముతో సచివుఁడైవచ్చి రాజును గలిసెను. నెచ్చెలు లాసచివుని పలుకుబడి మొదలగు వానినిబట్టి, 'తొంటిమునియెకా' నెఱింగి యతనివాజ్ఞ్మయములను నగుచు భావించిరి. ఇటఁ గవి నర్మసచివుని మరల రాజుకడకుఁ దెచ్చి యతని మా యాదికమును బయలువెట్టుట యనుచితమని తలంపరాదు. అర్థద్వ్యగుంభితము లగుసతని వాజ్ఞ్మయములు పాఠకులకేకాక యాపడఁతులకును ననుభూతిపాత్రము లైననే సార్థకములగును. కొన్నిపట్టులయందలి శ్లేషలు పాఠకులకు మాత్రమే తెలి యుట యుచితము. కొన్నిటఁగలవి పాఠకులకేకాక యుద్దేశించి చెప్పఁబడినవారికిని దెలియుట సరసము. కావుననే యిట చెలులు

"క. కోలాహల శైలాధిప, లీలాగతుఁ డైనపతి యళీకయతీంద్రుక్
నీలాలకావలోకక, శ్వాలోలత ననిపె నని తలంచిరి ముదితల్."

అని చెప్పినాఁడు. అంత నాయికా నాయకులకుఁ గూడిన శృంగారరసమును విరహముచే విప్రలంభముగామార్చి పిదపఁ దదసహనవ్యథచేఁ బరస్పర వరణ మునకుఁ బాకముచేయుటకై పన్నికపన్ను సఖీపరిహాసవాక్యముఁ బ్రస్తుతింపఁ జేసి నాఁడు. ఆపద్యము లతి మనోహరములు.

"చ. అపుడొకబాల మేలమున నల్లనఁ బల్కుచు నింతులార యీ
నృపమణిరాకచే నలరి యీగిరికానన మిప్పు డెంతచో
కపుసిరిఁదాల్చెఁ జూడుఁ డనఁ గన్నియ మో మెదఁజేర్చి సిగ్గురా
గపుఁదమియుం బెనంగఁ బ్రియుఁగాంచెఁ గుచాంచలహారధారలోఁ"

చెలి యిట్లు సిగ్గునూలుకొల్పి చూపును బరిహరింపించి తల వాల్పఁజేసినది. అంతే చాలదు. అచ్చోటనుండి కదల్పవలెను. అందులకై,

చ. అలికులవేణికిఁ లెఱిఁగి యూఁచెలి వెండియు నేకతంబునం
బొలఁతుకలార యీచిగురుఁబోఁడి కుచార్పితహారనాయకో
జ్జ్వలరుచిఁ గంటిరే యనినఁ జంద్రముఖుల్ చిఱునవ్వుఁ బూని రా
లలనలఁజూచి కిన్కయుఁ గలంతయుఁ గొంకును నంకురింపఁగన్

గిరిక 'చారుఘనప్రతిసీరచెంతకు' నరిగెను. అటనుండియుఁ గదల్చిననే వివా
హఘటనాకుశలంబగు విప్రలంభంబు పైకొనునుగాన నాయనుఁగునెచ్చెలి
మఱియు,

'తే. అభినవాలోక నోత్కంఠ నధిపుఁ డలర, నేలరుఁబోఁడి సమగ్రలజ్జానుభావ
భావమై తెరమాటునఁ బగటుచూపఁ,జూపఱికుఁ దోఁచె బరిణయస్ఫూర్తి.' ...

అనెను. అంత నటనుండి కదలిపోవుటకై తలంచి యొంటిమెయిఁబోవలేక తనచెచ్చెలి కలహాంసిని దలఁచుకొనఁగా నదివచ్చి తల్లిని దోడ్తెమ్మన్నదని పిలుచుకొని పోయెను. గిరిక పోవ నుంకించినను శృంగారరసము పోవనీక యడ్డగించును గాన పోకకుఁ జిట్టుముట్టాడుట గలుగును. చెలులోనాయికానాయక సందర్శన జనిత కుతూహలలు గాన రాజును బాపి గిరికను గొనిపోవ నుంకింపరు. కాన రాజు నుండి గిరిక ననివార్యముగాఁ బాపి కొంపోవుటకై కలహంసను గవి తెచ్చికూర్చి నాఁడు. గిరిక పోవుచు,

'అలఘుపదాంగదధ్వనికి నంచలు మూఁగిన నిల్చి నెయ్యపుం
జెలువలఁ గూడఁ బిల్చుగతిఁ జిలుకకుఁ బార్శ్వలతాంచలంబులఁ
ఫలముఁ దెమల్చురీతి నలిపంక్తికి మోమమలంచుకై వడిఁ'

రాజును గ్రమ్మఱిఁ జూచుచుఁ బోవుటయు, రాజును గిరిక పోయిన పిదప నాబిడ యున్న స్థలాదులను జూచి 'కాఁబోలు నివి బాలకమనీయ పదలీల లిచటఁ బల్లవజాల మినుమడించె' నిత్యాదులు చెప్పుటయుఁ గవి శాకుంతలమున దుష్యంతుని వీడి శకుంతల పోవుఘట్టముననుకరించి రచించినట్లు తోఁచుచున్నది. మఱియుఁ 'గానలోఁ గలయఁ జరించు భూపతికిఁ గన్నియరూపమె యెల్లెడఁ దోఁచుట' వలన రామా యణమున రామునకు సీతరూపమె యంతటనుదోఁచి భ్రమించినట్లుగా.

'సీ. కనుఁగొంటి లతకూన ననిడాయుఁ గాకున్న, నభినవతరలతావాప్తిఁ డెలుపుఁ
గంటి పద్మిని నని గమకించుఁ గాకున్నఁ, బరితాపగరిమఁ దామరలఁజూచుఁ
జూచితిఁగొమ్మనంచు నటించుఁ గాకున్న, నలయు శాఖోపశాఖానుర క్తిఁ
దమిఁ జూడఁగంటి నూతనరంభ నని యేఁగుఁ, గాకున్నఁ గదళిచెంగట భ్రమించు
గీ. నయ్యెడ ననంగశరశరవ్యాంతరంగ, కలిత భావతరంగముల్ గప్పికొనఁగ
విభుఁడు చెలిమ్రోలనాత్మీయ విభ్రమములు, దేటపడకుండనేర్పునమాటుసఱుచు.'

నని కవివర్ణించెను. రామునికింబోలె ననన్యాపహారణమువలని దుర్భరచింత గాక రాజున కంతర్ధానమువలని చింతగాన నతఁడు రామునిపలెఁ దనవిభ్రమములు

బయలు పుచ్చకుండ నేర్పున మాటుపఱచుకొన్నట్లు కవి ఘటించుట యొక యౌచిత్యవిభవము. అంత నర్మసచివుఁడు.

" చ. అతివ గురుండు తావకపదానతుఁ డంగనఁ గన్నతల్లి య
ద్భుతభవదీయశౌర్యరసపోషితజీవన కొమ్మనెచ్చెలుల్
సతతము నీకథల్ పొగడ జాణలు బాల భవద్విలాసమో
హిత హితకార్యసంగతికి నియ్యెడ సందియ మందనేటికిఁ."

అని రాజును బురమునకుఁ బిలుచుకొని పోయెను. అంతఁ గవి యిరువురకు విప్రలంభశృంగారమున మన్మథానస్థలను మనోజ్ఞముగా వర్ణించెను. అందు గిరిక,

" ఉ. అమ్మకచెల్ల ధైర్యవిభవాతిశయంబునఁ దండ్రిపెంపు లే
శమ్మును గానరై తి జడజన్మమునఁ జనయిత్రిఁ బోలి పైఁ
గ్రమ్మ సిదాఘతాపహతిఁ గ్రాఁగుచుఁ జిక్కితి లోఁతు దక్కి ని
క్కమ్ముగఁ దండ్రిచాయగల కన్యలు ధన్యలుగా వసుంధరఁ".

'ఒడ్డనొంచువెన్వల్లికి ఱాతికింబొడమి వేఱొడిన్నై తిఁ దలంపులేటికిఁ'

అను వాక్యముల యర్థద్వయ గౌరవమును దెలియునది. విరహబాధాశాంతికై వనికిఁ బోయినది. వసుచరిత్రమున 'చనుఁగప్పుదొలఁగ వాసనగాలికెదు రేఁగుఁ బరు వొప్పనలుఁగులఁ బాఱుకరణి' నను పద్యమునే యనుప్రాసవైచిత్ర్యముతో,

' సీ. పవమానమానవ ప్లవమానకైరవ, చ్యవమానరజము మై నంటఁదివురుఁ
గరసారసాగ్రతామరసాతిసాంద్ర సీధురసాప్తిఁ గన్నీరుఁ దుడువఁగోరు
మదనానలప్రభాసదనాభ్రమకోమల, చ్ఛదనార్చిపైఁ జూపు జరపఁజూచు
సలయాహతలయాకి సలయాగమలయాగ,నిలయా నిలునకూర్పు దెలుపఁదలఁచుఁ
గీ. గుంజపుటగుంజ దళిపుంజశింజితంబు, వెగ్గలంబైనఁ జెవియొగ్గి వినఁగడంగుఁ
బంచశరభూత పరిభూతపంచభూత, ములఁ దదీయస్థలంబులఁ గలుపుకరణి."

నని చమత్కరించినాఁడు. పెద్దన వరూథినికిఁ జెలులచేఁ జెప్పించిన

"ఉ. పూఁతపసింపివంటి వలపుం బచరించు కులంబునీతికిఁ
జేతగదమ యి తెఱఁగు లేమ సురాంగనలెల నిటి సీ
సేతకు మెత్తురమ్మ దయసేయక తిన్ననిమేను వెన్నెలఁ
వేఁతురటమ్మ యింతకనువేఁదుఱు చెల్లునటమ్మ యింతికి" నను పద్యమువలెనే,

కవి గిరికకుఁ జెలులచే

చ. కటకట మమ్ము నొక్కత్రుటికాలముఁ బాయనిదాన వొంటిమై
నెటువలె వచ్చితమ్మ చెలి యిచ్చటిప్రేఁకపుఁదేనెవాఁక లీ
నెటువలె నీఁదితమ్మ తెరువెల్లను బుప్పొడి నీపదాంబుజం
బెటువలె నోర్చెనమ్మ తరుణీ తగునమ్మ కడింది చెయ్దముల్.

అని చెప్పించినాడు. అంతఁ జెలుల వనవిహారవర్ణనములు, శుకశికాదుల మిత్రతా మిత్రతారూపవర్ణనముల శ్లేషభంగిని గవి చిత్రించినాఁడు. మనుచరిత్ర మందలి రగడకు మా ఱిందు వృషభగతి రగడ మఱియు రసవంతముగా నున్నది. చెలుల జల కేళి మనుచరిత్రము నందుంబోలె. పిదప రసమున్మత్తకమై గిరిక మూర్ఛిల్లఁగా శిశిరోపచారములు. అందును గిరికకుఁ దెలివిగలిగించుటకై కవి శ్లేష నాశ్రయించి చెలులు 'నెలఁత కీవసులాభంబు నింపుమనుచు' నన్న వసునామప్రసక్తి సభంగ శ్లేషముచేత సమర్థించి తన్మూలమున మూర్ఛ దేర్చినాఁడు. ఇట్లు చిత్రములగు సంద ర్భములు పొందుపఱచియుఁ బాత్రములను ప్రవేశపెట్టియు, యాదృచ్ఛికములను సూటిపఱచియు, శ్లేషల నాశ్రయించియు నాటకసంవిధానముఁబోలెఁ గథాప్రణాళికను గవి సాగించుచు వచ్చినవాఁడయ్యెను. కావునసే, 'ఆ వాక్యంబులలోసుధా మయశుభై కా యత్తచిత్తేశసం, జ్ఞావర్ణంబు లొకింతవీను లెనయఁ సంజాతచైతన్యమై' యన్నాఁడు. అంతఁ జెలులు గిరికను క్రీడాగృహమునకు మరలఁ దోడ్కొని వచ్చిరి. అంత సూర్యాస్తమయచంద్రోదయాదివర్ణనము లతి హృదయంగమములు మచ్చున కొకపద్యము:—

మ. హరిదభోరుహలోచనల్ గగనరంగాభోగరంగత్తమో
భరనేపథ్యము నొయ్యనొయ్య సడలింపఁ రాత్రి శ్రీలూషికిఁ
వరుసఁ మూఁకికపట్టముఁ నిటలముఁ వక్త్రంబునుం దోఁచె నా
హరిణాంకాకృతి వొల్చె రేకయి సగంబై బింబమై తూర్పునఁ.

గిరిక విరాళిని జూడలేక మంజునాణి యూబిఁహారమును నానవాలుగాఁ గొని వసురాజు కడకు దూతికగాఁబోయినది. అంత గిరిక చంద్రాదులను దూషింపఁ దొడంగెను. అందుఁ జంద్రునిఁజూచి,

"ఉ. ఇంతుల నేఁచుపాతక మ దింతట నంతటఁబోదు పాంథకో
కాంతక నిన్ను ఘోరతమమై ఘనమై యజహత్కళంకమై
వంతలఁబెట్టి యూఱుపది ప్రక్కలుసేయక పూర్వపక్షపుం
గంతులకేమి చూచెదవుఁగా తుది నీబహుళార్తి ఖేదముల్"

యన్న పద్యమునందుఁ గల శ్లేషకృత చమత్కారము సామాన్యమే! మనుచరిత్రమందలి,

"శా. సాహంకారత శంకరుం డలిగి నేత్రాగ్నిం బయిం బంపినఁ
స్వాహాకామునకుఁ డౌట నిన్నతఁడు గావంబోలు మోమోడి సం
దేహంబేని రతీశ నీవు మగుడఁ దేహంబుతో నుండు టె
ట్లాహా దైవము దోసకారులకుఁ దోడైవచ్చు నెప్పట్టునఁ"
అను పద్యమును జూచి,

కమలాభర్త భవద్విరోధిపయిఁ జక్రంబుం బ్రయోగింప ను
త్తమశస్త్రం బది యాత్మనామకభిదాదర్పాంధు నిన్నుఁ మొఱం
గి మహారాహువుఁ దున్మియుం దునుమ కేఁగెం గాక చక్రంబుచేఁ
దుమురై పోవనివారలుం గలరె నీదోషంబు గాదే శశీ".

యని యీపద్యమును గవి రచించినాడు. అందు శివునికంటినిప్పు; ఇందు విష్ణుని చక్రము. ఆయగ్ని స్వాహాకాముకుఁడగుటచేత మన్మథునిఁదెగటార్పక కాచినాఁడు. చక్ర మాత్మ నామకభిదాదర్పాంధుఁ డగుటచేతఁ జంద్రుని మొరంగి రాహువును దున్మితునుమక పోయినది. అందు దైవము దోషకారులకుఁ దోడైవచ్చినది. ఇందుఁ దోడు గాకపోయినది. ఇందు 'కమలాభర్త' యనుపదము సాభిప్రాయత్వమును 'తున్మియుం దునుమ కేఁగె, నను పలుకుల యర్థభావవిభవమును, 'ఆత్మ నామకభిదాదర్పాంధు' నను శ్లేషచమత్కారమును జూడఁ బెద్దనపద్దెమున కిది మెఱుఁగుగా నున్నది. ఈదూషణమందలి 'మోమోటపుం ద్రోవల్' 'నీయెడ గాలిపోయె' 'మూలలవై చె' నను పలుకుబడుల సారస్యము వర్ణనాతీతము. గిరిక,

"శా. ఆజాబిల్లి వెలుంగువెల్లికల డాయ్ లేక రాకానిశా
రా జశ్రీసఖ మైనమోమునఁ బటాగ్రం బొత్తి యెల్లెత్తియా
రాజీవానన యేడ్చెఁ గిన్నెరవధూ రాజత్కరాం భోజకాం
భోజీమేళవిపంచికారవసుధాపూరంబు తోరంబుగాన్."

అను రోదనవర్ణనముతోడఁ బెద్దన రచించిన,

"ఉ. పాటున కింతు లోర్తురె కృపారహితాత్మక నీవుద్రోవ ని
చ్చోట భవన్నఖాంకురము సోఁకెఁ గనుంగొను మంచుఁ జూపి య
ప్పాటలగంధి వేదన నెపం బిడి యేడ్చెఁ గలస్వనంబుతో
మీటిన విచ్చుగుబ్బచనుమిట్టల నశ్రులు చిందువందఁగన్."

అనుపద్యమును దిమ్మకవి రచించిన,

ఉ. ఈసునఁ బుట్టిడెందమున హెచ్చిన శోకదవానలంబుచే
గాసిలి యేడ్చెఁ బ్రాణవిభుకౌఁదుటన్ లలితాంగి పంకజ
శ్రీసఖ మైనమోమునపయిఁ జేలచెఱంగిడి బాలపల్లవ
గ్రాసకషాయకంఠ కలకంఠవధూకలకాకలీధ్వనిన్.

అనుపద్యమును శ్రీనాథుఁడు రచించిన,

ఉ. కొసరివసంతకాలమునఁ గోయినక్రోల్చిన భంగి నేడ్చె న
బ్జిసరుహనేత్ర కొండచటిఁ బెద్ద యెలుంగున వెక్కివెక్కి వె

క్కసమగు మన్యువేగమునఁ గాటుక కన్నుల నీరు సోనలై
యుసిరిక కాయలంతలు పయోధరముల్ దిగువాఱునట్లుగాన్.

అనుపద్యమును బోల్చిచూడఁగా దీనిప్రాశస్త్యము గాన నగును. పూర్వోక్తము లగు పద్యములకెల్ల నిది యెంత మెఱుఁగో తనంతటఁ దేలఁగలదు. ఇట్లు వగచు చున్న గిరికకు నూఱటగా వసురాజుకడకుఁ బోయిన మంజువాణి మఱలి రాక గా న్పించినది. దానిరాకను, 'సీ. ఇది తమ్మికంటివై నీస డించిననిశా, ధవుఁ దోలులోక బాంధవుని పొడుపు' నని వర్ణించుపద్యము హృద్యాతిహృద్యము. హనుమంతుఁడు రాముని ముద్రిక గొనిపోయి సీత చూడామణిని దెచ్చు నభిజ్ఞాపక వ్యాపారమును జూచి,కవి మంజువాణికి గిరికహారమును గొంపోయి వసురాజు ముద్రాంగుళీయమును దెచ్చు పని యలవరించినాఁడు. అంత మంజువాణి వసురాజు కడకుఁబోయి వచ్చిన వృత్తాంతము చెప్పఁదొడంగినది. దానిపోయి వచ్చునంత తెఱపిలోఁజంద్రాదిదూష ణములు పచరించి యంతిమదశకుఁ దెచ్చి విముక్తి సాధనము నాసన్నముచేయుటకై మంజువాణి పునరాగమనమును గవి సంతరించినాఁడు. మంజువాణి వసురాజుముద్రి కను గిరికయెదుట నిడి యూఱటగలిగించి యంత వృత్తాంతము చెప్పఁ దొడంగి నది. అందు నాకాశమునఁ బోవునపుడు,

'కొండ లచ్చనగండ్లయి నిండుచెఱువు, లెల్ల నద్దంపుఁ బిల్లలయి యేర్లు ముత్తి యంపుసరులై యరణ్యంపు గుంపులెల్ల, నాఱులై తోఁచుఁ బొడువుననారులార,

యనువర్ణనము స్వభావానురూపము. అట్లు పోయి వసురాజుపురము హర్మ్యధ్వజా దులచే నెఱిఁగి యందు రాచనగరును,

'యత్రాంగనల్ పుష్కర
ధ్వనితోఁ జారణకన్యకల్ చటులవాగ్వై చిత్రితోఁ బన్నగాం
గన లుద్యన్మణిదీపమాలికలతో గంధర్వకాంతల్ సుకం
ఠనినాదాతిశయంబుతోఁ బ్రహరి చుట్టం గాంచి'
'నరలోకంబఁట సిద్ధసాధ్యఫణి గంధర్వాంగనాసేవనా
పరిపాకంబఁట యెంతవింత, యనుచుం బల్మాఱువీక్షించి యే
సురరాడ్దత్త విమానచిత్ర మహిమల్ సూచి యంచు నూహించి

తెలిసికొన్నవై యాకాశమునుండి క్రిందికి దిగినది. అంతట మహాభారత సభాపర్వమున దుర్యోధనుఁడు మయకృతసభయందుఁ బడినభ్రమణములను గొని యా రాచనగర మంజువాణి భ్రమణములను

సీ. ఒకవంక నిర్మలోదకశంక సంకుచ, త్పరిఘాన నైరిత్తఁ బొదలఁదలఁతు
నొకచోట విఘటితోరుకవాట గృహవాట,మని మిన్నకయ తూఱి చనఁదలంతు

నొకయిక్క నిది వితర్దిక నిక్కమని పదా,గ్రమునిక్క రహి నెక్కఁ గాఁదలంతు నొకచాయఁ జిత్రభి త్తికగా యనుచుసోయ, గమునఁబాయకడాయఁగాఁదలంతు ననివర్ణించినాఁడు.పిదపనంతఃపుర స్త్రీలనిద్రావస్థయందలి రూపచేష్టి తాదులు రామా యణసుందరకాండమున రావణాంతఃపుర స్త్రీలరూపచేష్టి తాది వర్ణనము ననుకరించి రచించినట్లు తోఁచుచున్నది. ఇ ట్లంతఃపుర స్త్రీల ప్రస క్తినిదెచ్చి వారియం దిద్దఱు స్త్రీలకు సంభాషణము ఘటించి మంజువాణి 'చెవులకుఁ గొంతయామెతగా' వసు రాజు విప్రలంభమును సూచించినాఁడు. పిదప మంజువాణికి రాజును మన్మథ వ్యథాసూచకములగు లక్షణములతోఁ జూపిన పద్యమెంతయు మనోజ్ఞము.

సీ. సేసకొప్పునజాఱు చెంగల్వమొగడలు, జాగరారుణకటాక్షముల నెనయ
నిద్దంపుఁగపురంపు నిడుదయొంటులచాయ, గండపాండిమకుఁ గైదండయొసఁగ
నెత్తమ్మినూలిజన్నిదము శయ్యావివ, ర్తనలూనహారసూత్రములఁ బెనఁగఁ
బలుచనివలిప దువ్వలువ తావియచిక్కఁ, బూసిన గంధంపుఁబూఁతఁబోల
నొప్పుపుప్పొడిపఱపు పైనొత్తగిల్లి, మోమునదమ్మి తలాడపై మోపి యడుగుఁ
జివురు చిగురాకుబటువునఁ జేర్చిచిత్ర, ఫలక మిమ్మించునాసార్వభౌముఁ గంటి.

ఇందు జాగరారుణ కటాక్షములు గండపాండిమ మొదలగునవి చెంగల్వ మొగడలు కపురంపు నిడుదయొంటులచాయ మొదలగు వానియందుఁ దేటపడవు. మఱియుఁ జెంగల్వ మొగడలు మొదలగునవి శిశిరోపచారమునకే కాక వట్టియ లంకారమునకును గావచ్చును. కనుక నిట్టి సందేహమును బోఁగొట్టుటకై రాజు చేతఁ జిత్రఫలకమును గవి పెట్టినాఁడు. ఆఫలకమందలి చిత్తరువు గిరికయా? మఱొక్కతియా?

'గురునిగుణ ముర్వీజగిరులు గాంచినఁగాంచుఁ, గాక నీమనంబు గాంచనేల
తల్లికుటిలవృత్తి తగుఁగాక కురులకు, నింత నీదుచెయ్వు లెనయనేల.'

దీనిచేత గిరికయని తెలిసినది. చిత్రఫలకము నుద్దేశించి రాజుపలికిన మాటలు మిక్కిలి నీటుగులుకుచున్నవి. అంత మంజువాణి మహారాజు భ్రూల దారున నిలు చుటయుఁ దనంతట మాఱుపలుకుటయు నయము గాదని దాని నందలి యంత్ర పుత్రికలలో నొకతిని గాఁ గీలుకొలిపి ప్రత్యుత్తరము చెప్పించి రాజునకు గిరిక వ్యథను దెలిపినాఁడు. దీనిచేత స్వరూపమును జూపకయే రాజుతోడి ప్రత్యక్ష సంభాషణమును బడసి యతని హృదయము నామూలముగా నెఱుంగుట గలుగు చున్నది.

శా. మాయాశీలురు చంచలాత్మ లనుకంపాశూన్య లాత్మైకకా
ర్యాయత్తుల్ సమయానుకూలహృదయవ్యాపారగోపాయనో

పాయజ్ఞుల్ మగవార లాపయి మహీపాలుర్ మహావైభవ
శ్రీయోగాంధులు సెప్పనేల మగవారిక నన్నంగా వచ్చునే.

అనెడి యీపద్యమునకుఁ బోలిన శ్లోక మిది

శ్లో॥ మాయాశీలాఃప్రకృతిచపలా నిర్దయా ధూర్తవాచ
స్సాన్వర్థాయత్తా స్సమయహితకృద్దోషనోపాయదక్షాఃl
సాధారణ్యా దితిహిపురుషా స్త్రచాఽపి క్షితీశా
శ్రీయోగాద్ధాఃకిముత పురుషా నైవ విశ్వాసయోగ్యాఃll

మంజువాణి రాజునకు గిరికావ్యథ యూరక యెవ్వరో 'चारणकन्यायो खचरसारसगंधियॊ काक किन्नरा, भोरुहपाणियो' చెప్పినట్లు ఘటించుట చాలదు. సీతకు హనుమంతునిచేతంబోలె రాజునకు గిరికయాప్తురాలిచేత సాభిజ్ఞానముగాఁ దెలుపుటయే నాయకుల దుస్సహావ్యథ మరణపర్యవసితముగాక యుర వడితగ్గి యుండుటకును బరస్పరసంగతిని ద్వరపెట్టుటకును మిక్కిలి యుపయుక్తముగానుండును. మణిపుత్రికాంతర్భూతమగు రూపమున రాజుమర్మము నరసిన పిదపను రాజును జక్కఁ దారసించి యభిజ్ఞానము నిచ్చుట స్త్రీజనోచిత వినయమున కనురూపముగాదని, గిరికావ్యథను విన్నకుందుచే రాజు శయ్యపై సోలునట్లు తెఱపిగూర్చి యాసమయమున గిరికహారము నాతని కంఠమున నిల్పునట్లు చేసినాఁడు. అది గిరికహారమే యని రాజునకుఁ దెలిసిననే కదా తాపశాంతి. అందులకే,

శా. ఈహారం బొకమాటు పిమ్మటికి నే నెచ్చోటనో కన్నయ
ట్టూహం బయ్యెడి నీయమూల్యమణిహారోత్తంసమున్ జిత్రక
న్యాహారంబు నుదారవైఖరి నొకండై తోఁచె నీహార మా
నీహారాద్రిజకన్యహార మగు సందేహంబు లే దెంతయున్.

అనుపద్యము గూర్చినాఁడు. ఆహారమునుగూర్చి రాజు చెప్పిన పద్యముల భావవిభవమును జమత్కార సంపత్తియు నర్థ సారస్యమును నప్రతిమానములు.

'ప్రమదారత్నముపేరుగా నెద నినుం బాటించి ప్రార్థించెదన్'
'నినుఁ జిక్కులఁ బెట్టఁజుమీ'
'నిను ... ...గంధసారములచేఁ దెలివొందఁగఁ జేయుచెన్నఁడో' యను పలుకుబళ్లయందలి చమత్కృతి యింతయని చెప్పనలవిగాదు.

చ. 'చెలులమొఱఁగి నాఁడు మణిచిత్రగృహంబున మోము వాంచి తో
య్యలి భవదేకదర్శిత మదాకృతిఁ జూచెఁ గదా వినీలకుం
తలహృదయంబు నీకు విదితంబుగదా యిఁకఁ దాఁచ నేటికిఁ
వెలఁది మనంబు దెల్పఁగదవే మణిహారమ నిన్ను వేఁడెదఁ".

శా. శుక్తిక్రోడకుటీగుహా వసతివై సూచ్యగ్రసంస్థాయి వై
ముక్తాహారమువై భజించితిగదా ముగ్ధాకుచద్వంద్వసం
సక్తిం దాదృశభూతి తానకకృపాసంసిద్ధి లే కబ్బనే
ముక్తాహారత నున్నయంతన తలంపుల్ నింపు నా కింపుగాన్.

గిరికాహారసంగతివలన రాజునకు సుఖసంభ్రమములు గలిగినవి. ఇంక నా హారముదెచ్చిన పాత్రమును రాజునెదుటఁ బొడసూపించి యాశ్వాసనము గూర్ప వలయును. అందులకై రాజే 'ఓయప్రతిమోపకారసుకృతశ్రీగణ్యదాక్షిణ్యశౌ, లిని నీకుం బ్రతిమావదేశ మింక నేలే పల్కవే సన్నిధి' నని చెప్పఁగా 'రఘునంద నుని సన్నిధిఁ ప్రభూతచైతన్యయై నిల్చుచట్టుపొలంతికరణి రత్నపుబొమ్మగతి మాని' మంజువాణి యెదుట నిల్చినది. రాజునకును మంజువాణికిని సంభాషణసంగతి నలవరించుటకై కవిపొందుపఱచిన సందర్భము లాతనియౌచిత్యపు మెలపును గల్పనాసంపత్తిని సందర్భోచిత వివిధ వేషభాషాది రచనాప్రాగల్భ్యమును నాటక సందర్భసంవిధానములంబోలి యాతని నిరతిశయప్రౌఢి నిరూపించు చున్నది. పిదప రాజునకును మంజువాణికిని సంభాషణము మిక్కిలి నిపుణముగాను రస వంతముగాను గూర్చినాఁడు. ఆయిరువురయుక్తి ప్రత్యుక్తికయందుఁ గలభావ ముల యువతి చతురతయు శ్లేషరచనల చమత్కృతియు నిరుపమములు, ఒక్క పద్యము.

'ఏమేమీ జగతిం గఠోరములు నై లేంద్రంబు లౌఁగా తదీ
యామేయస్థయ భేది యంతకుఁ గఠోరాకారుఁడౌనే కదా
యామేటిక ధృతివాపి చూపులనె యూఁటాడించు వా రెంతవా
రో మీనేక్షణ తా నెఱుంగదె తదారూఢప్రభావోన్నతుల్.

మంజువాణి రాజుంజూచి 'చతురాస్యుడవు. నీకు వచన ప్రౌఢియరుదే! మాతెఱవ నేఁచెదవో ప్రోచెదవో తెలుపు ముల్లె' ననఁగా రాజు 'నామోహా ముం బురంధ్రీమణి నీవ చూచితిగదే తగదే జగదేకధ్వని యక్కాముని యాన సందియముగా ననుఁబల్కి యఘుంబు గైకొన'ననెను. అంత మంజువాణి 'రాజునం గుళి ముద్రికఁగొని గిరికకు నిచ్చి రాజు హృదయము తెల్పి యాబిడవ్యథ నుప శమింపఁజేసెను.

ఇంతవఱకు నాయికానాయకుల యాశ్వాసనమునకై మంజువాణి రాయ బారమును బొందుపఱచినాఁడు. ఇది తెరమాటు సంవిధానము. వారిరువుర యంత రంగముల కుందు వాపులకైన యాంతరంగిక ప్రక్రియ. ఇఁక వారిరువురకు బాహా టమగు వివాహసంగతిని ఘటించుటకై మఱియొక సంధాన కుశలమగు రాయ

బారమును గూర్పవలసియున్నది. ఇందులకు మంజువాణింబోని పాత్రము సరసము గాదు. మహారాజునకుఁ బెండ్లి జరుపువాఁడు నతని ప్రభుత్వమునకు ననురూపుఁడగు నొక ప్రభూత్తముఁడో స్నేహితుఁడో కావలయును. కనుక దేవేంద్రుఁడే యిట్టి పనికిఁ బూనునట్లు కవి సంఘటించెను. అంతఁ బ్రభాతవర్ణనము మనుచరిత్రకృష్ణ మార్గమున నాయికం గూర్చి యొక చెలికత్తియచేత వర్ణితము గావింపఁబడినది. రెండొక యుదాహరణములు.

మ. సకలాశాగతి నర్మకోపవిరతి శ్రోత్రక్రియారంభణా
త్మకవర్ణత్రయికిక్ష మదుచ్చరితశబ్దజ్ఞానమే మూల మిం
తకుఁ బోలఁ వినుఁడంచుఁ దెల్పుగతిఁ జెంతం గొండలఁ బల్లెలం
గృకవాకుల్ మొరసెఁ గృహోపరి ద్రిభంగిఁ భుగ్నకంఠధ్వనిఁ.

(వసుచరి)

మ. ఒకనాఁడింద్రునియంతవేలుపు మదీయోక్తిఁ విడంబించి తా
నొకకాలం బెఱిఁగింప వచ్చి మునిశాపోద్వృత్తి పాలయ్యెమా
మకశబ్దం బిది యల్పమే త్రిమునిసంభావ్య త్రికాలీ విభో
ధక మఁ రీతిఁ ద్రిభంగిగా మొరసెఁ జెంతం దామ్రచూడౌఘముల్.

(వసుచరి)

మ. ఇనుఁ డస్తాద్రికిఁ బోవఁ గొల్లగొని నేఁ డేతేరఁ దద్దీప్తి నం
జనసంబంధజ భాంధవంబున రతిశ్యాంతాంగనా నేత్రకో
ణనికాయంబుల డాఁచి తద్ధవళిమం దాఁ బూనెనో చొప్పు మా
ర్పు నన వెల్వెలఁబాఱె దీపకళికావ్రాతంబు శాతోదరీ.

(మనుచరి)

మ. తొవకుఁ దూరపునంటు రేమగువపొందుం బూర్వపక్షుంబు వ
మ్మవుఁ దారారుచి మద్విభూతి నది గా కబ్జారితో వారికే
యవినాభావము నాకుఁ గాక యని చంద్రాపాయవేళం బ్రబ్రీ
పవిపాండుద్యుతిపేరఁ జంద్రిక శిఖిం బ్రాపించె నీక్షించితే.

(వసుచరి)

మ. జలజాగార పరంపరల్ మఘువదాశాభిత్తిఁదీంద్రించుచుఁ
దళమై వెన్నెలచిచ్చు లంటిన మిళద్బాహ్యచ్ఛదశ్యామికా
చ్ఛలనం గంది ముడుంగుచోఁ జిమచిమచ్ఛబ్దంబుతోఁ బుట్టున
గ్గలపుం గ్రొంబొగలో యనంగ వెడలెఁ గర్వస్వనద్భృంగముల్.

(మనుచరి)

ఉ. తమ్మి పతంగపత్ని తమి దాల్చినపాండురకోరకాండముల్
గ్రమ్మి నిమీలతచ్ఛద పరంపరచేఁ బ్రసవాప్తివేళ రా

నిమ్ముల వాని నొయ్యవిరియించిన హేతుగుణా ప్తి బాంధవ
ర్గమ్ముల నేఁచుతేఁటిపిలుకల్ వెడలెఁ సహజాసితచ్ఛవిక్.

(వసుచరి)

అంత వసురాజునకుఁ గన్యనిమ్మని యడుగుటకై యింద్రుఁడు సపరివారము గాఁ గోలాహలునికడకు వచ్చుట వర్ణింపఁబడినది. ఆపరివారముతో గంగాదేవియు నుత్తరకథాప్రణాళియందు వన్నెగూర్చు నొకసందర్భమును హత్తించి కావ్య సమష్టికి శోభావిశేషమును గలిగించుటకై చేర్పఁబడినది. దేవతాంగనలు గిరికాసౌందర్యమును జూచిపొందిన భావవికృతులు శ్లేషభిత్తిక నాశ్రయించి వర్ణించిన పద్యము గనుఁడు.

సీ. తలయెత్తదయ్యెఁ గేవలజడస్థితి రంభ, జళుకుఁ జూపులఁ జూడసాగె హరిణి
కుందుకుందునఁ జెంది కొదఁదెల్పె శశిరేఖ, పలపలనై వెల్లపాఱెఁ దార
మఱువక పూనె మైమఱువు వరూథిని. చెయ్వు లన్నియు దక్కెఁ జిత్రరేఖ
యుచితకార్య వివేక ముడిగె మదాలస, మానె నుద్ధతభాష మంజుఘోష
ఱాపడియె సానుమతిసాంద్ర తాపమునఁగ, రంగె హేమాభిధాన నిర్జరలతాంగు

లిట్లు దనుఁజూచి సిగ్గుపాటెనయ వినయ, వినతయై యున్ననగరాజ తనయఁ జేరి.

గంగాదేవిని బరివారముతోడఁ జేర్చినందులకుఁ దత్కృతాశీర్వాదరూపమగు సరస పద్యరచనమే కారణము అది యిది

మ. చరణాగ్రానమితాచలేశ్వరునిఁ గా సన్మార్గసంచారిఁ గా
స్థిరకల్యాణ సమాఖ్యుఁగా హరికృపఁ శీఘ్రంబ చేపట్టి యో
గిరికన్యా యరలేక నీ వతఁడు నేకీ భావముం జెందుమీ
గిరికన్యామణికన్న ధన్య వయి యక్షీణానుమోదంబునఁ.

ఇందు సామాన్యముగా మంచిగొప్పవరుఁడు గలుగవలయు నని చేసిన యాశీర్వాదము వసురాజున కన్వయించునట్లు కూర్పఁబడినది. పిదపఁ గోలాహలుఁడింద్రుని సత్కరించుటయు నింద్రుం డీతనిని గిరికను వసురాజున కియ్యనడుగుటయు నతిచతురభంగినిరచింపఁబడినవి. వసురాజున కిచ్చుటయందు గంగావచనమును' చరణాగ్రానమితాచలేశ్వరుఁడు గా' నిత్యాదిని బ్రబమాణముగానింద్రుఁడు రూపించెను. ఈవన్నెగూర్చుటకే గంగాదేవి యింద్రపరివారములోఁ గూర్పఁబడినది. మఱియు నింద్రుఁడు 'నీతపఃపాకంబెట్టిదో కాని పాదనిహతింబై కొన్నవాఁ డంఘ్రినా, ళీక ద్వంద్వనతుండుగా నెరపఁ గల్గెం గల్మ్యుఁ బల్మ్యుఁ' నన్నమాట చాతుర్యముఁ గనుఁడు. ఇంద్రుఁడు గోలాహలునిఁ గన్యనడుగవచ్చుటయు నతఁడందులకియ్యకొనుటయు విని శుక్తిమతియుఁ దక్కిన నదులును హిమవదాదిపర్వతరాజములు నక్కడకు

వచ్చుట మెచ్చులుగులుకు శబ్దార్థవై చిత్రులలో వర్ణింపఁబడినది. ఈవర్ణన ముత్తర వివాహశుభనిర్వహణమునకే కాక కథా శరీరమునకును బుష్టి గలి గించుచున్నది. ఇట్లు గుమిగూడినవారికెల్ల విడిపట్టుగావలయును. అది నూతన ముగా నిర్మించునంత వ్యవధిలేదు. వచ్చిన విందులు పర్వతరాజులుగాన సామా న్యములై యున్న పట్టణములును వారి విడిపట్టునకుఁ జాలవు. కావుననే యిం ద్రుఁడు కోలాహలమునందే యొక పట్టణమును మనస్సుచే నిర్మించుటను గువూర సంభవమున హిమవంతమునందు నిర్మించిన సృష్టిననుసరించి రచించినాఁడు.

సీ. నిమ్న ప్రపాతాంతనిర్ఝరపరిఖతోఁ, గనుపట్టెఁ గోటయై కటకపరిధి
మణి చిత్రకిరణతోరణ మాలికలతోఁ బ్ర,కాశించెగృహములై గహ్వరములు
శుచికరో పలభంగసోపాన సరణితోఁ, జెలఁగె సౌధాళియై శిఖరపాళి
ఘనసారవసుసార గంధసారములతో, నలరె నంగడులై తటాజిరములు
కలమధుర కోకిలాలాపకలనతోడఁ, జెన్నలరెఁ గన్నెలై కొన్ని చిన్నిలతలు
సమధికస్కంధశాఖాభుజములతోడఁ, దనరెఁ దరుణాగ్రగణ్యులై తరువులెల్ల.

అందుఁ గురంగములు తురంగములయిన దానిని వర్ణించు పద్యము సొబగు గనుఁడు.

ఉ. జాతికి నెల్ల రాజపరిచర్యయు గాలికి నెక్కఁ డన్న వి
ఖ్యాతియు రాఁ గురంగములు గట్టున నేమి తపం బొనర్చెనో
యాతత శృంగభార రహితాత్మమహాముఖకాంతతా ప్తి నౌ
రా తనరారె నన్నియుఁ దురంగములై తదభీష్టసంపదన్.

పట్టణము నిర్మించినపిదప నింద్రుఁడు బృహస్పతి నడిగి యొక శుభలగ్నము నేర్పఱచి దానిని గోలాహలునికిఁ దెలిపి యంత నాశుభసన్నాహమును వసు రాజునకుఁ దెలుపవచ్చెను. వెనుక నింద్రుఁడు వసురాజు విషయమై కోలాహలునిఁ గన్య నడుగుటకుఁ బూనినందులకుఁ గారణము స్ఫుటముగా వివరింపమిచే నది కథా ప్రబంధమునం దొక శైథిల్యముగాఁ దోఁచెడిని. దాని నపనయించుటకై యట యింద్రుఁడు వసురాజుంజూచి తా నతనికార్యమునకుం బూనిన హేతువు రూపించు టచే నాపొచ్చెము మానినదయ్యె. ఆకారణ మిది

ఉ. నిన్నటి మాపు మాపురమణీరమణీయసభావిభాగభా
గున్నతరత్నపీఠిఁ గొలువుండి సురాంగనలాడఁ గిన్నరుల్
కిన్నరమీటి పాడఁ దిలకించుచు నియ్యెడ కేల రాఁ డొకో
మన్నిరవద్యమిత్రుఁ డని మక్కువ మీఱి నినుం దలంచితిన్.

వసుచరిత్రము

సవ్యాఖ్యానము

ప్రథమాశ్వాసము

భూపుత్రి వివాహవేళ నిజమం గ జీరాగ్రరత్నస్వలీ
లాభివ్యక్తి వరాంఘ్రిరేణుభవక గ న్యాలీల యంచుక్ మదిం
దా భావింప శుభక్రమాకలనచేఁ గ దద్రత్నమున్ గవ్వ సీ
తా భామాపతి ప్రోవుతం దిరుమలేంగ్ద్ర శ్రీమహారాయనిన్. 1

అవతారిక. రామరాజభూషణుఁ డను మహాకవి యీ కావ్యమును దిరుమలదేవరాయల కంకితముగా రచించువాఁడై 'మఙ్గళాదీని మఙ్గళమధ్యాని మఙ్గళాన్తాని శాస్త్రాణి ప్రథన్తే' అను ప్రమాణముంబట్టియు, శిష్టపరంపరాగతమయిన యాచారమునుంబట్టియు, విఘ్నములు తొలంగి యిది పయింబయిఁ బుష్టినొందుటకును, దొలుత మంగళ మాచరింపఁబూని, యదియు 'ఆశీర్నమస్క్రియా వస్తునిర్దేశో వాపి తన్ముఖమ్' 'కావ్యారంభము ఆశీర్వాదమైనను,నమస్కారమైనను వస్తునిర్దేశమైనను గావచ్చు' నని మూఁడువిధము లగుటంజేసి యం దాశీర్వాదరూపమయిన మంగళమును గ్రంథ రూపముగా నీ పద్యముచే రంచినవాఁ డయ్యె.

అర్థము. శ్రీభూపుత్రి - శ్రీ=లక్ష్మీస్వరూపురాలైన, భూపుత్రి=భూదేవికూఁతురయిన సీతా దేవి,(లక్ష్మీయే సీత యనుటకు 'రాఘవత్వేఽభవ త్సీతా రుక్మిణీ కృష్ణజన్మని,అన్యేషు చావతారేషు విష్ణో రేషానపాయినీ' అని ప్రమాణము.) వివాహవేళక = పెండ్లికాలమందు- అనఁగా వివాహవేది యందు-వరుఁడును దానును గూర్చున్న సమయమందనుట. నిజ...వ్యక్తిక -నిజ=తనదైన-మంజీర= అందియయొక్క,['పాదాబ్జదం తులాకోటి ర్మఞ్జీరో నూపురోఽస్త్రియామ్,హంసకః పాదకటకః' అమరుఁడు. అగ్రరత్న=శ్రేష్ఠమైన రత్నమందలి - ('పరార్థ్యాగ్రప్రధానాగ్రహరప్రాగ్రాగ్యాగ్రీయ మగ్రియమ్' అమ.) శ్రేష్ఠరత్నమందనఁగా నాయకమణియందని కొందఱు. కాని నాయకశబ్దము హారమధ్యరత్నముందే మిక్కిలి రూఢము. ఇందును 'గీలింతు నేఁ గుచశ్రీలాభగరిమ నానాయకత్వము సార్థతాయుతముగ' నని యీ శబ్దమును హారమధ్యమణియందుఁ గవి ప్రయోగించి యున్నాడు. 'హారమధ్యమణిః' అని మేదిని. కాన యందెయందలి 'అగ్రరత్న' మును నాయకరత్న మనుట

యుక్తముగాదు. మఱియు 'అగ్ర' మనఁగా 'అగ్రం పురశ్శిఖామానశ్రేష్ఠాధికఫలాదిషు' అని నానార్థ రత్నమాల చొప్పున 'ముందటిది' అనియు నర్థము గనుక, అగ్రరత్న=అందె ముందటిప్రక్కఁ గల రత్నమందలి యనియు నర్థము చేయవచ్చును. ముందటిప్రక్క రత్నమనుట సిగ్గుచేఁదలవంచు కొని యున్న సీత రూపము ప్రతిబింబించుటకు మిక్కిలి యుపయుక్తముగానున్నది.] స్వలీలా= తన డైనపోలికి (అనఁగా రూపము) యొక్క - (ఇట లీలాశబ్దము 'యః సంయతి ప్రాప్తపినాకిలీలః' రఘువంశ-౬-౭౨. ఇత్యాదులందుంబోలె 'పోలికిని' లేక 'స్ఫూర్తిని' దెలుపుచున్నది.) అభివ్యక్తిక=ప్రతిబింబమును - (తన యందియ ముందటిప్రక్కంగల మణియందుఁ బ్రతిఫలించిన తన రూపము ననుట.) వర...లీల - వర=పతియగు రామునియొక్క, అంఘ్రిరేణు = పాదధూళివలన, భవ=పుట్టిన, కన్యా=కన్యకయొక్క, లీల=పోలిక-రూపము, అంచిత, రాముని పాదధూళిసోఁకి పాషాణ మహల్యారూపము నొందెను; కావున మంజీరాగ్రరత్నమును బాషాణజాతి యగుటంజేసి యతని పాదరేణువుసోఁకి స్త్రీరూపము నొందెనో యనుట. మదిత=మనస్సునందు, తాత = సీత, భావింపత=తలంపఁగా, శుభక్రమ+ఆకలనచేత - శుభ=మంగళకరమైన - పెండ్లికాలమున జరుపఁబడు, క్రమ=పాదవిన్యాసముయొక్క, ('క్రమ పాదవిక్షేపే' అను ధాత్వర్థముంబట్టి క్రమమనఁగా నడుగుపెట్టుట.) ఆకలనచేత=బంధనముచే - చేయుటచేత - (అనఁగా సీతను సన్నెకంటిమీఁద నడుగుపెట్టించుటచేతననుట. తత్+రత్నము=ఆ రత్నమును, కప్ప సీతాభామాపతి= కప్పిపుచ్చు సీతారమణి భర్తయైన శ్రీరాముఁడు, తిరుమలేంద్ర శ్రీమహారాయనిత =తిరుమలదేవరాయశ్రేష్ఠుని, ప్రోవుతత =రక్షించుఁగాత.

తాత్పర్యము. సీత వివాహవేదియందు వరునితోఁ గూర్చుండియున్నపుడు తాను సిగ్గుచేతఁ దలవంచుకొని తనపాదమువంకఁ జూచుచుండెను. అపు డా పాదమునందలి యందె ముందటి ప్రక్కంగల మేటిరత్నమం దామెరూపము ప్రతిఫలించెను. దానిని జూచి సీత పాషాణమును స్త్రీనిఁగాఁ జేసినట్టిరాముని పాదరేణువు సోఁకుటవలన నందె రత్నమును బాషాణమే కనుక స్త్రీయైనదోయని భ్రమించెను. రాముఁ డది యెఱిఁగి సన్నెకంటిని ద్రొక్కించు నెపమున నా రత్నమును మూసి యాబిడభ్రాంతిని బోఁగొట్టెను.

సోమకవి విద్వన్మనోరంజని యను వ్యాఖ్యయందు 'శుభక్రమాకలన' యనుటకు వెనుకవ్రాసిన యర్థము నంగీకరింపక "వివాహవేళ యనఁగా సన్నెకంటిని ద్రొక్కించువేళ. క్రమ మనఁగా పాద విక్షేప ఇతి ధాతుః. సన్నెకంటిని ద్రొక్కించువేళఁ బాదవిక్షేపమును జేయించుచు రత్నమును గప్పె ననని ప్రకారాంతరముచేతఁ గొంద ఱర్థముచెప్పుచున్నారు. సన్నెకంటిని ద్రొక్కించువేళయందు నిలుచుండవలసినది.నిలుచున్నప్పుడు నిజమంజీరరత్ననిజాకారప్రతిఫలనము లెస్సగాసంభవింపదు.శుభ క్రమాకలనయనఁగా శుభపాదవిక్షేపకలనయని చెప్పినచో క్లిష్టనామకదోషము ప్రాప్తమగుచున్నది. 'క్లిష్టంతదర్థావగతి ర్దూరదూరాన్వయాత్' శుభక్రమాకలన యనెడుపదమునకు పాదవిక్షేపణకలన రూపార్థమే కవివ్యాదయమైనయెడ 'పదక్రమాకలన'యని రచించును. కనుకఁ బ్రకారాంతర మపేక్షణీయము. శుభక్రమాకలనచే ననఁగా శుభలీలచేత ననుట" యని వ్రాసియున్నాఁడు. ఇది యొప్పిదమే; కాని 'క్రమ ఆకలన' యను రెండు పదములను బ్రయోగించినందులకు 'లీల' యని మాత్ర మర్థము స్ఫురించుట చాలినట్లు గానిపింపమిచే నది కవివ్యాదయముగాఁ దోఁపకున్నది. మఱియు సీతకుఁ గలిగినభ్రాంతిని సవిశేషముగా వర్ణించినట్లే, దానిని బరిహరించుటకైన రాముని యుపాయకృత్యమును 'నిట్టిశుభలీలచే'నని సవిశేషముగా వర్ణింపకవట్టి 'శుభలీల'యనిసామాన్యముగాఁ జెప్పుటసరసముగాకున్నది.మఱియు'సాగరః ప్లవగేంద్రేణ క్రమేణైకేన లంఘితః''మూఁడుక్రమముల...'ఇత్యాదులందుఁ

గ్రమశబ్దమాత్రము పాదవిశ్లేషమం దక్లిష్టముగానే రూఢమైయున్నది. మఱియు సన్నెకంటిని ద్రొక్కించునపుడు నిలుచుండవలసియున్నను నడుగును దానిని ద్రొక్కుటకై చాఁపవలసియుండుటం బట్టి యాకారప్రతిఫలన మంతగాఁ గొఱవడకుండవచ్చును.

ఇట సీతభ్రాంతి రామునిచేఁ బరిహృతమై తీఱుటఁబట్టి యాబిడ తన యందెయందలి ప్రతి బింబమును గన్యాంతరముగాఁ దలంచి కన్యాంతరసన్నిధానమువలనఁ బ్రణయవైకల్యము నొందఁగా రాముఁడు దానిం బోఁగొట్టెనని వ్యంజితమగుచున్నది. కవి సీతాపాణిగ్రహణరూపమైన పరమలాభ ప్రాప్తిసమయమును వైవాహికానందలీలానుభవసమయమును ననుసంధించుటచేఁ గృతిపతికిని బరమ లాభమును బరమానందమును గూర్చుఁగాతమని యాశయము. 'శ్రీరాముఁ' డని సొంతనామముచే నిర్దేశింపక 'సీతాభామాపతిప్రోచుతన్' అనుటచే సీతారూపయగు లక్ష్మీదేవి కధినాథుఁడు గాన కృతి పతికి లక్ష్మి నవ్వారిగా నొసంగఁజాలునని వ్యంజితము; మఱియు దీనిచే నాశ్రితరక్షణమందు లక్ష్మీ దేవి పురుషకారము నిట సూచితము. నిజప్రతిబింబమందలి కన్యాంతరభ్రాంతిచే సీతకుఁ బ్రణయ వైముఖ్య మంకురించినతోడనే దానిని మెలపునఁ బరిహరించి తదాభిముఖ్యముం గూర్చుకొన్న చతురుఁ డగు సమర్థుఁడు లక్ష్మీవైముఖ్యమునకు హేతువులగు దురితములనెల్లఁ దత్క్షణమ యనాయాసమునఁ బరిహరించి తదాశ్రయత్వము కృతిపతికిఁ గలుగఁజేయుననియు ధ్వనించుచున్నది. మఱియు నిట మంజీరమునఁగల యగ్రరత్నమునందలి సీతాప్రతిబింబముచే, శుక్తిమతియందుఁ గోలాహల పర్వత సంగముచే గిరికాజన్మమును, 'శుభక్రమాకలనచేఁ దద్రత్నముం గప్పు' అనుటచే వసురాజు పాద విశ్లేషముచేఁ గోలాహలు నెగఁజిమ్ముటయు, 'సీతాభామాపతి' యనుటచే రాజునకు గిరికతోడి వివా హమును నవనెడి కావ్యార్థమును 'మనా కాక్వ్యార్థనూచన' మ్మనెడి యభియుక్తోక్తిచొప్పున సూచితమయ్యెనని తెలియునది. కోలాహలోత్క్షేపణమను కావ్యార్థమునకు సూచకమగుటఁబట్టియు శుభక్రమాకలనకుఁ బ్రకృతార్థమొప్పిదముగా నున్నది. ఇట కావ్యాదిని శ్రీకార ముంచుట సర్వ శుభప్రదము.

'వేదములకెల్ల నోంకార మాదియైన, కరణిఁ గృతులకునెల్ల శ్రీ కార మాది
గాన కవివరులెల్లను దానిఁ దక్కి, నితరవర్ణంబు లిడరు స తృతుల మొదల.'
'పదపడి శ్రీకారము కృతి, మెదల నిలిచి దోషపుంజ ము నడంచి శుభం
బొదవించుఁ బరుస మినుమును, గదిసి సువర్ణంబు నేయు కరణిఁ ధరణిన్.'

మఱియు గ్రంథాదిని మగణము ప్రయోగించుట 'మో భూమి స్త్రీగురు శ్మియం వితనుతే' అన్నట్లు శ్రీప్రదము. ఇందుల కప్పకవియు 'నధర్వవేదముఖంబగు మగణంబు వసుమతీదేవతాకంబు గాన శివప్రదం' బని చెప్పినాఁడు.

వ్యాకరణము. ఇట మొదటిపాదమందు 'మంజీర' శబ్దమునకు 'మంజూ రుచ్యమ్ ఈరయతి ఇతి మంజీరః' అని వ్యుత్పత్తి. 'మంజూ ఈరయతి' యనుచో మంజుశబ్దము కడపలఁగల 'ఊ'కారమునకు 'ఇకోయణచి'అను పాణిని సూత్రముచే 'వ'కారము ప్రాపించుటవలన 'మంజ్వీరః' అని రూపము సిద్ధింపఁగా, మంజీరశబ్దము శంకంధ్వాది గణములోఁ జేరినది గనుక 'శకన్ధ్వాదిషు పర రూపం వాచ్యమ్' అను వరరుచివార్తికముచే నది ప్రాపింపకపోవుటచే 'ఊ' కారమునకుఁ బర రూపమైన 'ఈ' కారము వచ్చి 'మంజీరః' అని యైనది.

'శకంధు రథ కర్కంధూః కుద్దాలో లక్తపర్కటీ।
లాబ్జలీషా మనీషా చ హరీషా చ పతఞ్జలిః॥

కుతీ్కలోష్ణీష మఞ్జీర మస్తిష్క:కులటాదయుఃl
తథా వృకంధుసీమన్తా శకన్ధ్వాదిగణే స్మృతాఃll'

అని యివి శకంధ్వాదులు. 'మంజీర' శబ్దమందలి 'ఈ' కారము పదాద్యమైన యచ్చు గాన పదాది 'శ్రీ' తోడ విశ్రమ మెట్లు పొందు నన్నచో,

క. 'విరతికి వ్యాకరణమునను, వరరుచిచేఁ జెప్పఁబడిన • వాక్యమువలనం
బరరూపము నిత్యంబై, పరఁగు శకంధ్వాదులకు ను • భయముం జెల్లున్.'

అని యప్పకవి చెప్పినట్లు శకంధ్వాదిగణములోని పదములయందు హల్లునకును మీఁద నదికిన యచ్చునకును విశ్రమము చెల్లును గనుక మంజీరశబ్దమందుఁ గల హల్లగు 'జ' కారమునకును 'శ్రీ' తోడి విశ్రమము చెప్పఁబడెనని తెలియునది. ఇదియె పరరూపయతి. 'ప్రోచుతక్' అనుటకు 'ప్రోవుతక్' అని వ్రాఁతప్రతులను నచ్చుప్రతులను గానిపించుచున్నది; కాని, యీ రూపము కవి త్రయమతవిరుద్ధము. 'ఆగమాన్య చకారంబులకు నద్విరుక్తంబులకు ముత్తుపరంబగునపుడు పవలగు' (బాలవ్యా. క్రియాపరిచ్ఛేదము) నన్నట్లు లిట ముత్తు పరము గాదు. రాయశబ్దము డుమంతమున 'కు'త్వము రాదు గనుక 'రాయనిక్' అని రూపము.

మంజీరాగ్రరత్నమందలి నిజప్రతిబింబమునందు నితరకన్యాభ్రాంతి నొందుటచే నిట భ్రాంతిమదలంకారము. అది భ్రాంతి యని సీతకు, నితరులకుఁ దెలియకుండఁ దెలుపు రామునిచేష్టనుబట్టి సూక్ష్మాలంకారమని కొందఱు. ఇట సీతాదేవి 'ప్రియోపలాలితా నిత్యం స్వాధీనపతికా మతా' యన్నట్లు స్వాధీనపతిక యనియు, శ్రీరాముఁడు 'ఏకాయత్తో ఽనుకూల స్సాన్యత్' అన్నట్లు అనుకూలనాయకుఁడనియుఁ దెలియునది.

సీ. సకలలోకాభినం 6 ద్య కలాకలాపంబు
దొరయు నెమ్మోము చం 6 దురునితోడ
బహుదివ్యఫలపరి 6 పాక సౌభాగ్యంబు
నెరపు కెమ్మోవిమా 6 నికముతోడ
నవవయశ్శ్రీనిధా 6 నంబులై తగు నురో
భవసుధాపూర్ణకుం 6 భములతోడ
నల్లానసుమమాలి 6 కాభిరూప్యము దాల్చు
లలితభుజాకల్ప 6 లతలతోడ
తే. 'నడరి జనకాబ్ధిసీమ రా 6 మాభిధాన
హరి కహీనగుణప్రోత 6 హరశరాస
గిరిమథనయత్నమునఁ దోఁచు 6 సిరి యశేష
రాజ్యము నొసంగుఁ దిరుమల 6 రాయమణికి. 2

అవతారిక. ఇందుఁ గర్తృపదము 'సిరి' యనుటచే సీతయందు లక్ష్మీత్వము నారోపించి యర్థద్వయము గలుగఁ జెప్పినాఁడు.

అర్థము. సకల...కలాపంబుక్—(సీతాపరమైన యర్థము) సకలలోక = సమస్తజనులచేత, అభినంద్య=మిక్కిలి కొనియాడఁదగిన, కలా=లావణ్యకళయనెడు, కలాపంబుక్ = భూషణమును,

దొరయు=పొందుచున్న, నెమ్మోము చందురునితోడక = చక్కని ముఖమనెడి చంద్రునితోడను, (లక్ష్మీపరమైన యర్థము)—సకలలోక = సమస్తభువనములచేతను, ('లోకస్తు భువనే జనే') అభినవ్యమైన, కలా=పదాలుకళలయొక్క, కలాపంబుక =సమూహమును, ('కలాపో భూషణే బర్హే తూణీరే సంహతావపి' అ.) దొరయు=పొందుచున్న, నెమ్మోము చందురునితోడక = తన ముఖమునుబోలిన చంద్రునితోడను.

బహు...గ్యంబు-(సీత) బహు=మిక్కిలియైన, దివ్యఫల=దేవతావృక్ష (అనగాగల్పవృక్ష) ఫలములయొక్క- పరిపాక=పరిపక్వమగుటయొక్క, సౌభాగ్యంబుక = చక్కదనమును, (మిక్కిలియుఁ జక్కఁగాఁ బండుటవలని మాధుర్యాతిశయమునను.) నెరపు=పచరించునట్టి, కెమ్మోవిమానికముతోడక =ఎఱ్ఱని పెదవియనెడి మాణిక్యముతోడను, (లక్ష్మీ) బహు=అనేకులైన, దివ్య=దేవతలయొక్క-ఫలపరిపాక=వాంఛితార్థములు సిద్ధించుటయొక్క,సౌభాగ్యంబుక =సౌష్ఠవమును - వాంఛితార్థములు మిక్కిలి చక్కఁగా సిద్ధించుట ననుట. నెరపు=కలిగించునట్టి, కెమ్మోవిమానికముతోడక =తన యెఱ్ఱని యధరమును బోలిన చింతామణి రత్నముతోడను. పండు ఎఱుపు వర్ణములోనిది గాన యధరముతోడి సామ్యము. కల్పవృక్షపుఁ బండుగాఁ గొనుట నిరతిశయమైన మాధుర్యమునకు. దాని పరిపాకసౌభాగ్య మా మాధుర్యపరిపూర్తికి. 'ప్రార్థనా కల్పపాదప ప్రాజ్య ఫలము, తియ్యపూఁదేనియల క్రోవి దీని మోవి' అని శృంగారశైషధము.

నవ...నంబులై—(సీత) నవ=క్రొత్తయగు, వయఃశ్రీ=యౌవనలక్ష్మికి, నిధానంబులై =నివాసములై, తగు=ఒప్పునట్టి, ఉరోభవ= స్తనములనెడి, సుధాపూర్ణకుంభములతోడక =అమృతమునిండియున్న కలశములతోడను, ఇట 'నవవయఃశ్రీ నిధానంబు' లగు కుచములనుటచే క్రొత్తయగు యౌవనంపుఁబెంపునకుఁ బ్రకాశకములయిన కుచములనుట; యౌవనప్రాదుర్భావమునకు స్ఫోరకములయిన స్తనములు మంచి బిగియు, వర్తులత్వమును నున్నతియుఁ, గాంతియుఁ గలిగియుండునుగాన సుధాకుంభములతోడి సామ్యము. (లక్ష్మీ) నవవయస్=క్రొత్త యౌవనమయొక్క, శ్రీ=సమృద్ధియనెడి, శ్రీ=ధనమునకు,నిధానంబులై =పాఁతఱలై -(ఇది సుధాకుంభములకు విశేషణము.)ఎప్పుడును క్రొత్తగానుండునట్టి యౌవనమునకు నాస్పదమయినట్టియనుట. ఉరోభవ=తనకుచములను బోలిన, సుధాపూర్ణకుంభములతోడను - సుధాపానముచేసినవా రెప్పుడును నవయౌవనముగలవారై యుందురని తెలియునది.

అమ్లా...రూప్యము-అమ్లాన=వాడని, సుమమాలికా= పూదండయొక్క, ఆభిరూప్యముక = చక్కదనమును, ('ప్రాప్తరూప సురూపాభిరూపా బుధమనోజ్ఞయోషా' అమ. అభిరూపయనగా చక్కనిది. అభిరూపముయొక్క భావము ఆభిరూప్యము.) తాల్చు=వహించు, లలిత=సొగసయిన, భుజా=బాహువుల నెడి, కల్పలతలతోడక = కల్పవృక్షపుఁ దీఁగలతోడను, వాఁడని పూవుమాలె చక్కనగల బాహువులనఁగా రెండు ఖండములు వేఱువేఱ కట్టంబడి పిదప నవి రెండును ముడివేయంబడి యొక పూమాలె గావింపఁబడును. కనుక పూమాలె రెండు ఖండములవలె బాహువులును రెండైయొప్పుననియు, 'ఆఖండము లొకొక్కటియు నగ్రభాగమునఁగల బలుపును, నురువును రానురాను దగ్గఁగా, చివరలందు సన్నముగా నుండునట్లు, బాహువులును మూఁపులకడ స్థూలములును బీనములునై యుత్తరోత్తరసూక్ష్మత గలిగియుండుననియుఁ దెలియునది. పూమాలెవలె సుకుమారములును, సుందరములు ననుట. వాఁడని పూమాలెవలె ననుట దానివలెఁ గాంత్యతిశయమును, గుత్తంపు బలుపును గలిగి గుంద్రమునైయుండు ననుట. (లక్ష్మీ) అమ్లాన=(ఎన్నఁటికిని) వాఁడకుండునట్టి, సుమ

మాలికా=పువ్వుల సమూహముయొక్క-ఆభిరూప్యమును తాల్చి, (ఇటఁ దాల్చినవి కల్పలతలని తెలియునది.) లలి...తోడఁ=సుందరములయి తన భుజములను బోలిన కల్పవృక్షపుఁ దీఁగలతోడ ననుట. (కల్పవృక్షపుఁ బువ్వు లెన్నటికిని వాఁడకుండుట ప్రసిద్ధము.)

అడరి=ప్రకాశించి, జనకాబ్ధిసీమఁ-(సీత) జనక=జనక రాజ నెడి, అబ్ధిసీమఁ=సముద్ర ప్రదేశ మందు, రామ+అభిధానహరికిఁ=రాముఁడను పేరుగల విష్ణువునకు, అహీన...త్నమునఁ-అహీన= హీనముకాని - మిక్కిలి సారముగల, గుణ=నారిచేత, ప్రోత = కూర్పఁబడిన, హరశరాస=శివ ధనుస్సు అనెడి, గిరి=మందరపర్వతముయొక్క, మథన=విఱుచుట యనెడి చిలుకుటయొక్క, యత్నమునఁ=పూనికిచేత, తోఁచు=సంప్రాప్తమైన, సిరి=(సీతయనెడు) లక్ష్మి. (లక్ష్మి) జనక+ అబ్ధిసీమఁ=జన్మస్థానమయిన సముద్రగర్భమందు, రామ+అభిధానహరికిఁ = రమణీయములయిన నామములుగల విష్ణువునకు, అహీన=(అహి+ఇన) సర్వరాజయిన వాసుకి యనెడి, ('ఇన స్సూర్యే ప్రభౌ'అ.) గుణ=కవ్వపుఁద్రాటిచేత,('గుణ స్త్వావృత్తిశబ్దాదిజ్యేష్ఠీయాముఖ్యతన్తుషు' వైజయంతి) ప్రోతమైన, హరశరాసగిరి-హరశర=శివుని బాణమయిన విష్ణువునందు-అతని కూర్మదేహముపయిని, ఆస=నిలిచియుండిన, గిరి=మందర పర్వతమువలని, మథనయత్నమునఁ=త్రచ్చు ప్రయత్నముచేత, తోఁచు=ఆవిర్భవించు, సిరి=లక్ష్మి, తిరుమలరాయమణికిఁ=తిరుమలరాయ శ్రేష్ఠునికి, అశేషరాజ్య ములఁ, ఒసంగుఁ=ఇచ్చుఁగాత. ఇట తద్ధర్మ మాశీరర్థమునఁ బ్రయుక్తము.

శ్రీమద్రామాయణమున నహల్య పాషాణముగా నుండినట్లు గానరాదు. అందు నహల్య బుద్ధి పూర్వకముగా వ్యభిచరించినందులకు వలయు ప్రాయశ్చిత్తము మని శాపరూపమున విధించినాఁడు; కాని యహల్యను శిలయగు మని చెప్పలేదు. పెక్కువేల సంవత్సరములు వాయుభక్షణము నేయుచు, నన్నపానాదులులేక తపించుచు, భస్మంబునం బరుండి సమస్తప్రాణులకుఁ గాన్పింపక యుండు మనియె శాపము. అయినను బద్మపురాణమున 'సా తత స్తస్య రామస్య పాదస్పర్శా న్మహోత్మనః । అభూ త్సురూపా వనితా సమాక్రాన్తా మహాశిలా' అని యహల్యకుఁ బాషాణావస్థ చెప్పఁబడినది. దీనినే కవి యిచ్చట ననుసంధించినాఁడని తెలియునది.

ఇట సిరి తానొక్కతికాక దానమున కుపమానభూతుఁడగు చంద్రుఁడు, కామితార్థముల నెల్ల నొసంగెడి చింతారత్న కల్పలతలు,చిరాయురారోగ్యములనిచ్చు సుధాకలశములు ననియత్యంతదాన శౌండమయిన పరికరసంపత్తితోడ నావిర్భవించినది. మఱి తానో సిద్ధసంకల్పుఁడగు సాక్షాద్విష్ణువు నకుఁ గూడ మహాప్రయత్నమునఁ జే లభింపఁగూడిన నిరవధికాపూర్వాతిదుర్లభవస్తువిశేషభూత యగు సర్వోత్కృష్టరాలు. అట్టి పరికరసామగ్రితోఁగూడిన యిట్టి యపూర్వలోకోత్తరదేవీరత్నము నకు, తక్కిన దేవతలవలెఁ గేవలము ప్రోచుట కాచుట కాదు, సమస్తరాజ్యములు నొసంగుటె యుచితమని 'అశేషరాజ్యము లొసంగు'ననున్నాఁడు.మఱి హరి తన్నుఁబడయుటకై చేసిన మహాప్రయ త్నముమిక్కిలియుఁ జరితార్థమగునట్లు కన్నులు విందులుసేయు చందురునివంటి మోమ్ముతోను,చుంబన మునకు మిక్కిలియుఁ దీపులొలుకుచుఁ గెంపుసొంపారు మోవితోను,ఉపభోగమునకు మిక్కిలియు ననురూపమయి యమృతంపుఁగుండలవలెఁ దగు బిగి వట్రువ గుబ్బలతోఁగూడిన నవవయఃశ్రీతోడను, ఆలింగనమున మిక్కిలి యానందహేతువులయిన తీఁగలవంటి భుజములతోడను నావిర్భవించినదని యాకూతము. హరి నిన్నిముఖముల నలరించినది గావునసే తదీయకృపాపాత్రమయిన కృతిపతినిగూడ

నన్నిరాజ్యములిచ్చి యులరించునని హృదయము. ఇందును 'జనకాబ్ధిసీమ.....గిరిమథన..... సిరి' యనుటచే శక్తిమతియందుఁ గోలాహల బలవత్సమాగమమున నయిన గిరకాసంభవము సూచిత మగుచున్నది.

ఇందు 'సుధాపూర్ణకుంభములతోడ' ననియుఁ బంచమాశ్వాసమున 'సుపర్వగణికామణి స్ఫురణతో సుధారమ్యపాత్రపాలికలతో' ననియు సుధాకుంభముల బహుత్వము చెప్పఁబడెను. సముద్రమథనమం దుత్పన్నమయిన యమృతకుంభ మొక్కటియే యని భాగవతాదులయందుఁ జూపట్టుచున్నది. ఈ బహుత్వము విచార్యము.

ఇట పద్యాంత చరణాంత పదాంత నకారలోపములకు 'వాక్యావసానగస్య స్యాల్లోపో న ప్రాయశోఽత్ర హి' అని యథర్వణకారిక. 'అవసానంబున ద్రుతస్వరంబునకేనియు ద్రుతంబున కేనియు లోపంబు విభాషనగు' (బాలవ్యాకరణము) వాక్య మనఁగా నిచటఁ బదమే. సీసాదులందు వాక్యము ప్రతిపాదమును, వృత్తాదులయందుఁ బూర్వార్ధము నుత్తరార్ధము నను వాక్యద్వయంబు నుగా దెలియునది. ఇందు శ్లేషమునకును రూపకమునకు సంకరము.

మ. సకలామోదక తాళవృత్తగతులక్ కై సంగీత సాహిత్య నా
మక విద్యాయుగళంబు పల్కుఁజెలికిం కై బాలింద్లజోడై సిరుల్
ప్రకటింపక్ నఖరేఖలందు నలఘు కై ప్రస్తారముల్ సేయు స
ర్వకలాకాంతుఁడు ప్రోచుఁ దిర్మలమహా కై రాయ క్షమావల్లభున్. 3

అ. ఇందుఁ గుచపరముగను విద్యాపరముగను నర్థద్వయము కవి నిబంధించినాఁడు. (కుచపర మైన యర్థము) సకల...గతులక్ - సకల+ఆమోదక=సర్వానందకరమైన, తాళవృత్తగతులక్=తాటిపండువలె గుండ్రనను నొందియుండుటలచేత, (విద్యాపరమయిన యర్థము) సకల=కలాసహితులకు-అనఁగాఁ బండితులకు, ఆమోదక=ఆనందకరమయిన, తాళ=ధ్రువాదితాళమార్గములచేతను, వృత్త=శార్దూలాది వృత్తములచేతను, అని సంగీత సాహిత్యములకు క్రమముగా నన్వయించుకొనునది. (ఇట తృతీయకు ద్వితీయ) సంగీ...యుగళంబుక్ -సంగీత=సంగీతమును, సాహిత్య=సాహిత్యమునసెడి, విద్యాయుగళంబు=విద్యలదోయి, పల్కుఁజెలికిక్=సరస్వతీదేవికి, పాలింద్లజోడై=కుచద్వంద్వమై, సిరులు=కాంతిసంపదలను, ప్రకటింపక్=ప్రకాశింపఁజేయుచుండఁగా, అందుక్=ఆ కుచయుగమందు, (ఆ విద్యాయుగళమందును,) (కుచ) నఖరేఖలు=నఖక్షతములనుట. ఇట ద్వితీయకుఁ బ్రథమ. అలఘుప్రస్తారముల్ -అలఘు=స్వల్పముగాని-అధికమయిన, ప్రస్తారముల్=తరతరములు గలవానినిగా, లేక అలఘువనఁగా గురువు. అది బాలచంద్రాకారముగా వ్రాయఁ బడును గావున, బాలచంద్ర సదృశములయిన యంకములు అనఁగా నెలవంకలు గలవానినిగా ననియు నర్థము. (విద్య) నఖరేఖలు=అంగుళిరేఖలు - (ఇట నఖశబ్దముచేఁ దదాశ్రయమయిన యంగుళి లక్షితము. రేఖయనఁగా లేఖ. రలల కభేదము. శ్లో. 'రలయో, ర్లడయో, స్తద్వ, ల్లశయో, శ్నసయోరపి, వలయో, ర్ణనయో ర్బాహుళ్యే సవిసర్గావిసర్గయోఃl సబిన్దుకాబిన్దుకయో స్సాన్య దభేదేన కల్పనమ్' అని భోజరాజు. కనుక నఖరేఖలనఁగా వ్రేలిచేత వ్రాయు వ్రాఁతలనుట.) అలఘుప్రస్తారముల్=గురుప్రస్తారములు గలవానినిగా (సకలచ్ఛందములకును మొదట సర్వగురువృత్తము పుట్టుచున్నది గనుక గురుప్రస్తారము చెప్పినాఁడు. నఖరేఖలకును స్త్రీలింగమునకు 'అలఘుప్రస్తారము' లని విశేషణము నపుంసకలింగమనుటకు 'అమహద్వాచకంబులగు స్త్రీలింగంబులకు నుభయంబునగు'

భాలవ్యాక-తత్సమ.)చేయు, సర్వకలాకాంతుఁడు - సర్వకలా = సమస్తములయిన విద్యలచేత, కాంతుఁడు=ఒప్పుచున్న వాఁడు లేక, సర్వకళా=సరస్వతీదేవికి, కాంతుఁడు=పెనిమిటియైనవాఁడు-బ్రహ్మ, తిర్మలమహారాయ క్షమావల్లభుక్ =తిరుమలరాయ మహీభూనాథుని, ప్రోచుక్ =రక్షించుఁగాక, ఆశీస్సునఁ దద్ధర్మము.

రెండవచరణమున దాపలబిందువు గదిసియున్న బకారము మొదల నున్న మకారమునకు విశ్రమమయ్యెను. ఇదియు బిందుయతి.

క. పనిబూని నిలుచుఁ దమతమ, యనునాసికములకు బిందు ♦ యతులన వెనుకన్
గనుపట్టు నాల్గులిపులును, బెనుసున్నలు డాసి దమకుఁ♦బిఱుఁదఁగదియుచోన్.(అప్పకవి)

సంగీతసాహిత్యములు సరస్వతికి స్తనద్వయములగుటకు, 'సఙ్గీతమపి సాహిత్యం సరస్వత్యాఃస్తనద్వయమ్ । ఏక మాపాతమధుర మన్య దాలోచనామృత'మ్మని ప్రమాణము. ఇందును శ్లేషమునకును రూపకమునకును సంకరము. సంగీతసాహిత్యములే కుచములుగాఁ గలయట్టి స్త్రీని నిపుణముగ భోగించునట్టి కాంతుఁడగువాఁడు క్షమకుఁ గాంతుఁడయినవానిని నట్లే దానిని నిపుణముగా భోగించునట్లు నేయుఁగాత మని కవియాశయము.

మ. రమణీయాక్షరాకృతిం బొలుచు వ ర్ణశ్రేణి వీణానులా
పముచేతం గరఁగించి యందు నిజబిం ♦ బం బొప్ప నచ్ఛామృత
త్వము నాత్మప్రతిపాదకత్వమును ద ♦ ద్వర్ణాళియందెల్లఁ బూ
ర్ణము గావించిన వాణి తిర్మలమహా ♦ రాయోక్తిఁ బొల్చుం గృపన్. 4

అ. ఇందు వర్ణపంక్తికెల్ల శ్రుతిసిద్ధమైన బ్రహ్మాత్మకత్వమను బ్రహ్మప్రతిపాదకత్వమును సరస్వతి భగ్యంతరమునఁ గావించునట్లు కవి యధ్యవసించుచున్నాఁడు. రమణీ...కృతిక్ - రమణీయ=మనోహరమయిన, అక్షర=స్ఫటికాక్షమాలికయొక్క, ఆకృతిక్ =ఆకారముచేత, పొలుచు=ప్రకాశించుచున్న, వర్ణశ్రేణిక్ =అక్షరపంక్తిని, వీణా + అనులాపముచేతక్ =వీణయొక్క పలుకుబడిచేత, కరఁగించి=నీరుసేసి, అందుక్ =కరంగి నీరయిన యా యక్షరపంక్తియందు, నిజబింబంబు=తనదయిన నీడ, ఒప్పక్ =కనఁబడుచుండఁగా, అచ్ఛ=స్వచ్ఛమయిన, అమృతత్వమును=బ్రహ్మస్వరూపమునని యర్థము - తేటయైన నీరగుటని భావము, ఆత్మ ప్రతిపాదకత్వమును=బ్రహ్మ ప్రతిపాదకత్వమునని యర్థము. బింబ ప్రతిపాదకత్వమునని భావము. తత్ వర్ణ ఆళియందెల్లక్ = ఆయక్షర సమూహమునందంతట, పూర్ణము=నిండినది, కావించినవాణి=చేసిన సరస్వతి, తిర్మల...ఉక్తిక్ = తిర్మలమహారాయ=తిరుమలదేవ మహారాయలయొక్క, ఉక్తిక్ =వాక్కునందు. ఇట సప్తమ్యర్థమునఁ దృతీయ. కృపక్ =దయచేత, పొల్చుక్ =వర్తించుఁగాత.

సరస్వతీదేవి యక్షమాలికను వీణియను దాల్చియుండుట ప్రసిద్ధము. అక్షరపంక్తినే యక్షమాలికారూపమునఁ దాల్చియుండున ట్లైతిహ్యము. గానమునకు తాలు గరంగునేకాని యక్షరములు గరంగవు. కాన కవి యక్షరపంక్తిని యక్షమాలికారూపమునంగొని దానిని సరస్వతిచే వీణానాదమునం గరగించి నీరుగావించినాఁడు. నీటిలోఁ దననీడ యగపడునేకద. ఇట్లు వర్ణపంక్తి కరఁగి యచ్చంపునీ రగుటంబట్టి దాని నచ్ఛామృతమనియుఁ, దనబింబమును జూపుటంబట్టి యాత్మప్రతిపాదకమనియు నధ్యవసించి యా పటిమచే దానినే శుద్ధబ్రహ్మమనియు, బ్రహ్మప్రతిపాదకమనియు నధ్యవసించినాఁడని తెలియునది. అచ్చంపునీ రగుటను ఆత్మబింబమును జూపుటను అచ్ఛామృతమని ఆత్మప్రతిపాదక

మని శ్లేషములచే శుద్ధబ్రహ్మముగను, బ్రహ్మప్రతిపాదకముగను నధ్యవసించుటచే నిందలంకారము రూపకాతిశయోక్తి. 'తిర్నాలమహారాయ' అనుచో 'తిర్నాల' యను రూపము 'తిరు' శబ్దశేషము మీఁది ఉకారమునకు లోపము 'కార్నెఱుపులు' 'చన్నవ' మొదలగువానియందుంబోలె వైకల్పిక మగుటంజేసి సిద్ధించెనని తెలియునది.

తా. సుందరమయిన యక్షమాలికారూపమగు నక్షరపంక్తిని వీణానాదముచే నీరుగాఁ గరఁగించి, యా నీటియందుఁ దన నీడ యగపడఁగా, నా యక్షరపంక్తి నచ్చామృతమును (శుద్ధ బ్రహ్మమును - అచ్చంపునీటిని), ఆత్మప్రతిపాదకమును (బ్రహ్మప్రతిపాదకమును - బింబప్రతిపాదక మును) పూర్ణముగాఁగావించినట్టి సరస్వతి తిరుమలరాయనివాక్కునందు దయతో నెలకొనియుండుఁ గాత. వర్ణములందెల్ల నచ్చామృతత్వము, నాత్మప్రతిపాదకత్వమును బూర్ణముగావించిన దిట్టగాన తిరుమలరాయోక్తియందును నచ్చామృతత్వమును - అనఁగా నచ్చంపు నమృతంబగుటయు, నాత్మ ప్రతిపాదకత్వమును - అనఁగాఁ దన సారస్వతవిభవమును వెలయించుటయుఁ జేయుఁగాత - అనఁగాఁ దిరుమలరాయని పలుకులు మీఁదు మిక్కిలి యచ్చంపు నమృతంబువలె రుచులు గులుకుచు మతిమతి చాకచక్యవిభవము గలిగియుండునట్లు చేయుఁగాత మని యభిప్రాయము.

శా. ఆ మందాకిని మౌళిఁ బూని ననుఁ నర్ధాంగీకృతం జేసి తౌ
నౌ మేల్మే లని యార్య యల్గఁ బ్రణతుం డై తత్పదాంభోజయో
గామర్షంబున గంగయుఁ మొరయఁ జూ డాభోగసమ్యక్క్రియా
సామర్థ్యంబున వేఁడు శంభుఁడు గృతి స్వామిం గృపం బ్రోవుతన్. 5

అ. ఆ మందాకినిఁ = ఆ ముసలిదాని నని యర్థము - ఆకాశగంగనని భావము. (మందాకిని యనఁగా 'షష్టివర్షా తు మన్దాకినీ'అను నిఘంటువుం బట్టియు, 'మన్దం అకతి వృద్ధత్వకృతాఙ్గైథిల్యేన గచ్ఛతీతి మన్దాకినీ' అను వ్యుత్పత్తింబట్టియు, అఱువది సంవత్సరములుచెల్లిన ముసలిదానికిని, 'మన్దాకినీ వియద్గఙ్గా' అని యమరునిచొప్పున నాకాశగంగకును బేరు.) మౌళిఁ బూని = తలపయి నెక్కించుకొని, ననుఁ = ఆర్యను - అనఁగా పదియాఱేండ్ల వయసుగల భార్యనయిన నన్ను, (ఆర్య యనఁగా 'ఆర్యా ష్షోడశవత్సరా' అను నిఘంటువుంబట్టియు, 'అరణీయా విలాసిభి రభిగమ్యే త్యార్యా' అను వ్యుత్పత్తింబట్టియు పదియాఱుసంవత్సరముల వయసుగల యువతికిని, 'ఆర్యా దాక్షాయణీ చైవ' అను నమరుని చొప్పున పార్వతికిని బేరు.) అర్ధాంగీకృతంజేసితివి = సగము అంగీకరింపఁబడినదానినిగాఁ జేసితివి - కొంచెముగానే యంగీకరించితివనుట. ఔఁ = ఔను, మేల్ మేలు అని = బాగు బాగు అని, ఆర్య = పార్వతి, అల్గఁ = కోపింపఁగా నని యర్థము. ('మందాకినిని మౌళిఁ బూని' యనఁగా, ఆకాశగంగను జటాజూటమందుఁ దాల్చినాఁడనియు, 'ననుఁ అర్ధాంగీకృతం జేసితి' వనఁగా పార్వతీదేవిని దన కర్ధదేహముగాఁ జేసికొన్నాఁడనియును భావము.) ప్రణతుండై = నమస్కరించినవాఁడై, తత్పదాం...మర్షంబునన్ - తత్ = సపత్నియైన యా పార్వతియొక్క, పద+అంభోజ = అడుగుతామరలయొక్క, యోగ = సోఁకుట చేసయిన, అమర్షంబునఁ = సైఁపమిచేత, గంగయుఁ = జటాజూటమందలి గంగాదేవియు, మొరయఁ = మొఱపెట్టఁగా, చూడా...సామర్థ్యంబునఁ - చూడా+ఆభోగ = జడలనిండు జొంపముయొక్క, సమ్యక్క్రియా = చక్కఁబఱచుకొనుటయందలి - సామర్థ్యంబునఁ = నేర్పుచేత - అనఁగా మ్రొక్కుటకై తలవంచినపుడు క్రిందికి జాఱిన గంగవలనఁ జెదరిన జటాజూటమును మరలఁ

జక్కఁబఱచుకొనుట యనెడు వ్యాజముచేత ననుట. వేఁడు శంభుఁడు = గంగ నోదార్చుటకై ప్రార్థించునట్టి శివుఁడు, కృతిస్వామిక = కృతిపతిని - తిరుమలదేవరాయని, కృపక = దయచేత, ప్రోచుతక = రక్షించుఁగాఁత.

తా. శివునకుఁ బార్వతియు గంగయు నిరువురు భార్యలుగదా. అందు గంగ శివుని తలయందుండును; పార్వతి యర్ధదేహముగా నుండును. ఈ సందర్భములం గొని కవి యొక కథ కల్పించినాఁడు. అది యేదన - పార్వతి శివునితో 'ఆ మందాకినిని (అఱువదియేండ్ల ముసలి యని యర్థము. ఆకాశ గంగయని భావము.) తలపయి నెక్కించుకొని ఆర్య (పదియాఱేండ్లదని యర్థము. పార్వతి యని భావము.) అగు నన్ను నర్ధాంగీకారము చేసితివి (కొంచెముగా నంగీకరించితివని యర్థము. సగము దేహముగాఁ జేసికొంటివని భావము.) అని కోపింపఁగా, శివుఁడు పార్వతికోపమును బోఁగొట్టుటకై యామె పాదములకుఁ దలసోఁక మ్రొక్కును. అపుడతని తలయందలి గంగ తన సపత్నియడుగులు తనకుఁ దగిలినందులకు సైపక మొఱపెట్టెను. అట్లు కలఁగఁబాటి మొఱయిడఁగా, దానిచేఁ జెదరిన జటాజూటమును సవరించుకొను నెపమునఁ బార్వతి కెఱుకపడకుండునట్లు గంగను శివుఁ డోదార్చె' నని యాశయము. శివుఁడు శిరసువంపఁగా గంగ ప్రవాహము క్రిందికి జాఱుటచే ఘూహించెనని భావము. 'తుల్యోఽనేకత్ర దక్షిణః' అన్నట్లు ఇచట నాయిక లిరువురయందును సమానుఁడగుటచే శివుఁడు దక్షిణనాయకుఁడు. ఇరువుర నాయికల నిట్లు లోదార్చు సమర్థుండు కృతిపతి రక్షణమందు సమర్థుండగునని యాశయము. ఇట అలంకారము శ్లేషమూలాతిశయోక్తి.

సీ. ఘనఘనాఘనలక్ష్మ నెనయు కొ ప్పిరుగడ
నిరుగడఁ దరుణాబ్జ కృతవతంస
మురుచిత్రకాగ్నిశి ఖోన్మేష మిరువంక
నిరువంకఁ గుండలి స్ఫురితకర్ణ
ముడివ్రోనిమిన్కలీ నెడు పేరు లిరుదెస
నిరుదెసఁ గమలబం ధురకరంబు
నెఱి మించు చిఱుతవ న్నియచేల మిరుమేన
నిరుమేన రతిమనో హరవిభూతి

తే. యమర ననోన్యవేషభే దాసహిష్ణు
భావవిభవంబుఁ దెలుపుచుఁ బరమమైత్రి
మగనిసామేన నిలిచిన యగతనూజ
ప్రథనజయ మిచ్చుఁ దిరుమల రాయమణికి. 6

అ. ఇందు సీసపాదములు నాలుగింట నర్థద్వయమునకును నభేదాధ్యవసాయముచేసి, శివ పార్వతులకు వేష మొకటియే యగుటను బ్రతిపాదించుచున్నాఁడు. ఇరుగడక = రెండువైపులందును, ఘనఘనాఘనలక్ష్మ నెనయు కొప్ప్ - అనఁగా శివునివైపున, ఘన=అధికమైన, ఘనాఘన= వర్షించుచున్న మేఘముయొక్క, లక్ష్మక = సంపదను, ఎనయు = పొందుచున్నట్టి - మిక్కిలి వార్షికమేఘములు గ్రమ్మియున్నట్టి యాకాశమనుట. కొప్ప్ = కేశబంధము, శివుఁడు వ్యోమ కేశుఁడగుట ప్రసిద్ధము. ఘనాఘనశబ్దమునకు 'శక్రఘాతుక మత్తేభ కర్ష కాబ్దా ఘనాఘనాఃఁ' అని యమరుఁడు. పార్వతివైపున, ఘన = అధికమైన, ఘనాఘనలక్ష్మ = వర్షాకాలమేఘపు కాంతివంటి

కాంతిని, ఎనయు = పొందుచున్న, కొప్ప. ఇట నిదర్శనము. ఇరుగడక = రెండువైపులను;- అనఁగా శివునివైపున, తరు...వతంసము - తరుణ+అబ్జ = బాలచంద్రునిచేత, కృత = చేయఁబడిన, వతంసము = శిరోభూషణము - తలపువ్వు. పార్వతివైపున - తరుణ+అబ్జ = లేఁత తామరచే, కృత - చేయఁబడిన, వతంస మనుట. అబ్జశబ్దము 'అబ్జో ధన్వన్తరౌ చన్ద్రే నిచులే శఙ్ఖ పద్మయోఃశ' అని విశ్వనిఘంటువుచొప్పున చంద్రునియందును, తామరసమునందును వర్తించుచున్నది. అవతంసశబ్దమునకు 'వష్టివాగురి రల్లోప మవాప్యో రుపసర్గయోఃశ' అనుటంబట్టి యుపసర్గము మొదటి 'అ' కారమునకు వైకల్పిక లోపమువలన వతంస మని రూపము సిద్ధించినది.

ఇరువంకక = రెండుప్రక్కలయందును. ఉరు...స్నేహము - శివునిప్రక్క, ఉరుచిత్రక = మిక్కిలి యాశ్చర్యకరమైన, అగ్నిశిఖా = నొసటికంటి యగ్నిజ్వాలయొక్క, ఉస్నేహము = వికాసము. పార్వతిప్రక్క, ఉరు = మిక్కిలియైన, చిత్రక = తిలకరూపమయిన, అగ్నిశిఖా = కుంకుమముయొక్క - ఉస్నేహము = వికాసము, కుంకుమబొట్టుయొక్క వికాసాతిశయ మనుట. 'చిత్రం స్యా దద్భుతాలేఖ్యతిలకేషు' అనియు, 'కుంకుమేఽగ్నిశిఖం మతమ్' అనియు విశ్వము. ఇరువంకక = రెండుప్రక్కలను, కుండలి...కర్ణము - శివునివంక, కుండలి = వాసుకిచేత, స్ఫురిత = ప్రకాశించుచున్న, కర్ణము = చెవియు, వాసుకి పోఁగులుగాఁగల చెవి యనుట. పార్వతివంక, కుండలి = రత్నకుండలములుగలదై, ప్రకాశించుచున్న చెవి యనుట.

ఇరుదెసక = రెండు దిక్కులందును, ఉడి...పేరులు - శివునిదెస, ఉడివోని మిన్కులు = ఉడిగిపోని పలుకులను - అనఁగా వేదములను, ఈనెడు = పుట్టించెడు - పుట్టించు బ్రహ్మాముఖములు, పేరులు=హారములు - అనఁగా బ్రహ్మకపాల మాలిక లనుట. పార్వతిదెసను, ఉడివోని మిన్కులు= ఉడిగిపోని కాంతులను, పుట్టించు హారములని యర్థము. ఇరుదెసక = రెండు దిక్కులందును, కమల బంధురకరంబు - శివునిదిక్కున, కమల = లేడిచేత, బంధుర = సుందరమైన, కరంబు = హస్తము. పార్వతిదిక్కున, కమల = పద్మముచేత, సుందరమయిన హస్తమని యర్థము. కమలశబ్దము 'స్యాత్కరజ్జేఽపి కమలః' అని లేడియందును తామరయందును వర్తించుచున్నది.

ఇరుమేనక = రెండుదేహములందును, నెఱిమించు చిఱుతవన్నియచేలము - శివునిమేన, నెఱి = అందము, మించు = అతిశయించెడి, చిఱుతవన్నియచేలము = మూఁడువన్నెలుగల వ్యాఘ్రాజినాంబరము; పార్వతిమేన, అందము మీఱు చిత్రవర్ణముగల వస్త్రము - లేక చిఱుత వన్నియ యనఁగా సన్నవన్నెగలది యనియు నర్థము. ఇరుమేనక = రెండుదేహములందును, రతి మనోహరవిభూతి - శివునిమేన, రతిమనోహర = మన్మథునియొక్క, విభూతి = భస్మము - మన్మథునఁ జిచ్చుకంటఁ గాల్చిన నీఱనుట. పార్వతిమేన, రతిమనోహరవిభూతి = మన్మథుని విభవము - అత్యంతసౌందర్యాతిశయప్రయుక్తమయిన మన్మథోద్దీపన వైభవ మనుట - లేక, రతి = రతీదేవివలె మనోహరమయిన, విభూతి=అనఁగా శోభ పెంపనియు నర్థము. 'భూతి ర్భస్మని సంపది' అని అమరము.

అమరక = ఒప్పుచుండఁగా, అన్యోన్య...విభవంబుక - అన్యోన్య = పరస్పర సంబంధియగు, వేషభేద = వేషములయొక్క భేదమునందు - వేషములు భేదముగలిగియుండు విషయమున, అసహిష్ణుభావ = సహింపని యభిప్రాయముయొక్క, విభవంబుక = అతిశయమును - ఒండొరుల వేషములు భేదముగలిగియుండుట కెంతమాత్రమును సహింపకుండుట ననుట. తెలుపుచుక = తెలియఁజేయుచు - అనఁగా దంపతుల కిద్దఱకు నొక్క వేషమే యుండవలయు నన్న యభిప్రాయ

మును తెలియఁజేయుచు ననుట. పరమమైత్రిక్ = మిక్కిలియైన స్నేహముచేత, మగని సామీనక్ = వెనిమిటియొక్క యర్ధశరీరమందు, నిలిచిన యగతనూజ = నెలకొన్నట్టి పర్వతపుత్రియైన పార్వతి, తిరుమలరాయ మణికిక్ = తిరుమలరాయ శ్రేష్ఠునికి, ప్రథనజయముక్ = యుద్ధమందలి గెలుపును, ఇచ్చిక్ = ఇచ్చుఁగాక

సంహారకర్తయు, రౌద్రరసాధిదేవతయు నగు శివునికి నిట్లు వేఱైక్యము నొందియున్నట్టి యిల్లాలు గావున నతనివలెనే రౌద్రకర్మమగు యుద్ధమునందును జయమును గృతిపతికి నొసంగుఁ గాతమని యాశయము. ఇరుగడ నిత్యాదులందు సంస్కృతమునందుంబోలె నేకవద్భావము నెఱుం గునది. 'ఇరుగడఁ దరుణాబ్జకృతవతంస' మన్నచో బుత్వ సంబంధయతి. ఇందులకు—

తే. సారిదిఁ గాదులఁ గలవట్టు ♦ సుడులకెల్ల, బుత్వమిత్రంబు లగు నచ్చు ♦ లెనయ వైదు
చెల్లు హాయలును స్వరమైత్రిఁ ♦ జెందునపుడు, వెలయు నివి బుత్వసంబంధ ♦ పళులనంగ.

నని యప్పకవి. శివుఁ డర్ధనారీశ్వరుఁడు గనుక దన్మూర్తియందు వలపలి సగము శివుఁ డనియు, దాపలి సగము పార్వతి యనియుఁ దెలియునది.

తా. సాంబమూర్తియందు, పార్వతీదేవి - తన ప్రక్కను శివునిప్రక్కను, ఘనాఘనలక్ష్మి నెనయుకొప్పు, తరుణాబ్జకృతవతంసము మొదలగునవన్నియు సమానములుగా నమరుచుండఁగాఁ దానంజేసి దనకును,శివునకును వేషములందు భేద మెంతమాత్రము లేకుండవలయునని మిక్కుటమయిన యభిప్రాయమును గలిగియుండుటను దెలిపినదయ్యె. అట్లు వెనిమిటి యర్ధదేహమున గాఢంపు నెయ్యమున నెలకొనియున్న పార్వతి తిరుమలదేవర్తాయలకు యుద్ధములందు జయ మొసంగుఁగాత. ఇందలంకారము శ్లేషమూలకమగు నుత్ప్రేక్ష.

శా. దంతాఘట్టిత రాజతాచల చలత్ గౌరీ స్వయంగ్రాహముం
గంతుద్వేషికిఁ గూర్చి శైలజకుఁ దత్ గంగాఝరాచాంతి న
త్యంతామోదము మున్నుగా నిడి కుమా రాగ్రేసరుండై పితృ
స్వాంతంబుల్ వెలయింపఁజాలు నిభరా డ్వక్త్రుం బ్రశంసించెదన్. 7

అ. దంతా...గ్రాహముక్ - దంత = దంతముచే - కోఱకొమ్మచే, ఆఘట్టిత = అంట టను గట్టనచేయఁబడిన, రాజతాచల = వెండికొండయందు, చలత్ = చలించుచున్న - భయ మున వడఁకుచున్న, గౌరీ = పార్వతియొక్క, స్వయంగ్రాహముక్ = తానే కాఁగిలించుకొను టను, కంతుద్వేషికిక్ = మన్మథవిరోధియైన శివునకు, కూర్చి = కలిగించి, (విఘ్నేశ్వరుఁడు గజ ముఖుఁడును, ఏకదంతుఁడు నగునుగాన తన కోఱకొమ్మచే నేనుంగువలె వెండికొండను గ్రుమ్మి కోరాడఁగా నా యదరుపలనఁ బార్వతి దిగులుగొని వడఁకుచుఁబోయి పతిని దానే కాఁగిలించు కొనె ననియు, భార్య తానే కాఁగిలించుకొనుట పతికి మిక్కిలి యానందావహమగుటచే నట్టి పరమానందలాభమును దండ్రియైన శివునకుఁ దాను సంఘటింపఁజేసినాఁడనియు నర్థము.) ఇంత వఱకుఁ దండ్రిని వెలయించుట చెప్పినాఁడు. ఇఁకఁ దల్లిని వెలయించుటను జెప్పుచున్నాఁడు - శైలజకుక్ = పార్వతికి, తత్ ...ఆచాంతిక్ - తత్ = ఆ శివునిదైన - శివుని శిరసునందుఁగల, గంగా ఝర = గంగాప్రవాహముయొక్క, ఆచాంతిక్ = ఆచమనముచేత - గంగాప్రవాహమునెల్లఁ దొండమునఁబీల్చి యాచమించి వైచుటచేత, అత్యంతామోదముక్ = మీఁదు మిక్కిలియైన సంతో షమును, మున్నుగాక్ ఇడి = ముందుగాఁ గలుగఁజేసి, స్త్రీలకు సవతిలేకుండుట మిక్కిలియు సంతో

పావహము గావునఁ దల్లికి సవతియగు గంగను నిశ్శేషముగాఁ బీల్చి వైచుటచే నామెను మున్ను వెలయించినాఁడనుట. తల్లిని మున్ను వెలయించునట్లు చెప్ప నేలయన 'శ్లో. గర్భధారణపోషాభ్యాం పితు ర్మాతా గరీయసీ' అనునట్లు గర్భధారణ పోషణముల చేఁ దండ్రికంటెఁ దల్లి యెక్కుడుగావున నామెను ముందుగా వెలయించినాఁడనుట. గజముల ముందుగా నీరుద్రావి పిదప సంతోషముచే వప్రక్రీడ (క్రొబ్బిళ్లు కోరాడుట)ను జేయుట వాడుక గనుక ముందు గంగాఝరమును ద్రావి, పిదపఁ గైలాసమున వప్రక్రీడ సలిపినాఁడని భావ మూహ్యము. కుమారాగ్రేసరుండై = కుమారులలో శ్రేష్ఠుఁడై యని యర్థము, (కుమారస్వామి కగ్రజుఁడై యని భావము.) పిత్రోస్సాంతంబుల్ = తలి దండ్రుల మనసులను; మాతాపితరౌ పితరౌ అని పితృశబ్దము తలిదండ్రుల కిరువురకయిన పేరు. వెలయింపఁ చాలు = ఉల్లసిల్లఁ జేయఁజాలినట్టి, ఇభరాడ్వక్త్రిక్ = గజముఖుఁడైన విఘ్నేశ్వరుని- (ఇది సాభిప్రాయపదము. ఇభరాడ్వక్త్రిఁడనుటయె కైలాసఘట్టనమునకు, గంగాఝరపానమునకును నుపయుక్తముగా నున్నది. అట్టి విఘ్నేశ్వరుని) ప్రశంసించెదఁ = మిక్కిలి స్తోత్రముచేయుచున్నాను.

ఇది వాచిక నమస్క్రియారూపమగు మంగళము. నిత్యసమాసమందు హల్లునకును వానిమీఁద నదికిన యచ్చునకును విశ్రమము చెల్లును. స్వాంతసిద్ధాంతాదిశబ్దములు నిత్యసమాసములు. కనుక నాలవచరణమున స్వాంతశబ్దమందలి 'స్వ' యను నుపసర్గమునుమీఁద నచ్చదికియున్నను, నందలి హల్లయిన వకారమునకు విశ్రమము చెప్పఁబడెనని తెలియునది. ఇందులకు—

తే. ఒక్క సమసనమున శబ్ద ♦ యుగముఁగూడి, పదము లేర్పాటుగాఁ గానఁ ♦ బడని ప్రాణ
సంధులకు నిత్యసమసన ♦ శ్రాంతులును న,ఖండ విశ్రమములు ననఁ ♦ రెండుఁ జెల్లు.
నని యప్పకవి. ఇం దలంకార ముత్ప్రేక్ష.

తా. విఘ్నేశ్వరుఁడు తన దంతముచేత వెండికొండను గ్రుమ్మి కోరాడుటవలనఁ భార్యతి భయపడి తానై శివునిఁ గౌఁగిలించుకొనుటచే నతని కట్టి యాలింగన సౌఖ్యము నొసంగెను; అంతకుముందే తన సవతి తల్లియగు గంగాదేవి ప్రవాహమునెల్ల తొండమునఁ బీల్చివైచుటచేఁ దల్లికిని మిక్కిలి సంతోషము గావించెను. ఇట్లు తల్లిదండ్రుల నిరువుర నుల్లసిల్లఁ జేసినవాఁడును, గుమారస్వామి కన్నయు, మేటికుమారుండు నగు గజముఖుని విఘ్నేశ్వరుని మిక్కిలియు స్తోత్రము చేసెదను.

సీ. తరుణార్కకబళనో ద్ధతిఁ జూపె నెవ్వాఁడు
రుచులచే ఫలమోహ ద్రుచులచేత
నకలంకరామము ద్రిక్కఁ బూనె నెవ్వాఁడు
శయముచే హృత్కాశే శయముచేత
ముస్నీరు పల్వలం బుగ దాఁపె నెవ్వాఁడు
జవముచే గుణగణా ర్జవముచేత
నక్షశిక్షాప్రౌఢి నలరారె నెవ్వాఁడు
రణముచే నియమథా రణముచేత

తే. ధరణి నెవ్వాఁడు దానవ ద్విరదదళన
విహృతిఁ దన కేసరికిశోర వృత్తిఁ దెలిపె

నతని మత్కాన్యభవ్యవా క్ఛ గమృతఘటన
మంజులస్వాంతు హానుమంతు క్ఛ మదిఁ దలంతు. 8

అ. ఎవ్వాఁడు = ఎవ్వఁడు, రుచులచేఁ = దేహకాంతులచేతను, ఫలమోహరుచుల చేతఁ = ఫలమనెడు భ్రాంతిచేతఁ బుట్టిన స్పృహలచేతను, 'అభివఞ్ఛే స్పృహాయాం చ గభస్తౌ చ రుచిఃస్త్రీయామ్' అని అమ. తరు...ర్థతిఁ - తరుణ+అర్కఁ = బాలసూర్యునియొక్కఁ, కబళన = తిరస్కరించుటయందును - మ్రింగుటయందును, ఊర్థతిఁ = ఎగురుపాటును - (పదటమును), చూపెఁ = చూపెనో - బాలసూర్యుని దేహకాంతులచేఁ దిరస్కరించుటయు, ఫలభ్రాంతిచే మ్రింగఁబూనుటయు నని తెలియునది. హానుమంతుఁడు బాలసూర్యునివలె నెఱ్ఱనివర్ణముగలవాఁడనుట 'అరుణకమలవర్ణం ప్రజ్వలత్పావకాక్షమ్' 'కాఞ్చనాద్రి కమనీయ విగ్రహమ్' 'ఫుల్లాశోకోత్కరాభాసమ్' ఇత్యాదులచేఁ దెలియునది.

ఎవ్వాఁడు, శయముచేఁ = హస్తముచేతను, హృత్కశేశయముచేతఁ = హృదయ కమలముచేతను, 'పఞ్చశాఖ శ్శయఃపాణిః' 'శతపత్రం కుశేశయమ్' అనియు అమ. అకలంక = నిష్కళంకమయిన, రామముద్రికఁ = రాముని యుంగరమును - స్వరూపముద్రను, పూనెఁ = తాల్చెనో - అనఁగా హస్తముచేత రాముని యుంగరమును, హృదయముచేత రాముని స్వరూప ముద్రను వహించినాఁడనుట. ముద్రిక యనఁగా ఉంగరమును, ముద్రయు నగును. హృదయమందు స్వరూపముద్ర యనఁగా హృదయమున ముద్రవేసినట్లు రాముని స్వరూపము గట్టిగాఁ బాఁదు కొలిపినాఁడని యర్థము.

ఎవ్వాఁడు, జవముచేఁ = వేగముచేతను, గుణగణ+ఆర్జవముచేతఁ = గుణసమూహము యొక్కఁ ఋజుభావముచేతను - తన గుణములెల్లఁ జక్కనై యుండుటచేత ననుట, మున్నీరు = సముద్రమును, పల్వలంబుగఁ = చవుటిపడియగా - చవుటిపడియ యంతటిదిగా, దాఁటెఁ = దాఁటెనో, గుణగణార్జవముచేత ననుటచే సముద్రమును వేగముచే దాఁటుట మాత్రమేకాదు; సురసను జయించుట మొదలయిన చక్కని పరాక్రమాది గుణసమూహముచేతను గూడ దాఁటినాఁడని యర్థము.

ఎవ్వాఁడు, రణముచేఁ = యుద్ధముచేతను, నియమధారణముచేతఁ = బ్రహ్మచర్యాది నియమములయొక్కఁ దాల్చుటచేతను, అక్షశిక్షాప్రౌఢిఁ = అక్షాసురుని శిక్షించుటయందలి నేర్పు చేతను - ఇంద్రియముల నిగ్రహించుట యందలి నేర్పుచేతను, అక్షుఁడనఁగా రావణపుత్రుఁడయిన అక్షకుమారుఁడు. అక్ష మనఁగా 'అక్ష మింద్రియే' అమ. అన్నట్లింద్రియము. అలరారెఁ = ఒప్పెనో - యుద్ధముచే అక్షుని శిక్షించినాఁడనియు, బ్రహ్మచర్యాది నియమముచే అక్షములను - అనఁగా నింద్రియములను - నిగ్రహించినాఁడనియు నర్థము.

ఎవ్వాఁడు, ధరణిఁ = భూమియందు, దానవ...విహ్వృతిఁ - ('ఉపమితం వ్యాఘ్రాదిభిః' అను సూత్రముచే 'దానవా ద్విరదా ఇవ దానవద్విరదాఃఁ' అని యుపమితసమాసముచేయఁగా, దైత్యశ్రేష్ఠులని యర్థము. 'స్యురుత్తరపదే వ్యాఘ్రపుఙ్గవర్షభకుఞ్జరాఃl సింహశార్దూలనాగాద్యాఃపుంసి శ్రేష్ఠార్థగోచరాఃఁ' అని యమరునిచొప్పున వ్యాఘ్రాదు లుత్తరపదములై శ్రేష్ఠార్థవాచకము లగుచున్నవి. ద్విరదశబ్దము కుంజర పర్యాయము గనుక నిట శ్రేష్ఠార్థమును జెప్పెడిని.)దానవద్విరద= దైత్యశ్రేష్ఠులనెడి, దానవద్ద్విరద=మదముగల గజములయొక్కఁ, దళన=భేదనమందలి, విహ్వృతి=విహారముచేత-నిచ్చలు భేదించుచుండుటచేత ననుట -(ఇట 'దానవద్విరద' యనియు, 'దానవత్ద్విరద'

యనియు రెండర్థముల రెండు రూపములు గ్రహింపఁబడెను. ఈ రెండు రూపములను 'దానవద్ది ్వ రద' యని గ్రాయవచ్చును. ఎట్లన 'అనచి చ' (అచఃపరస్య యరో ద్వే వా స్తో నత్వచి) అని పాణిని సూత్రము. 'అచ్చుకంటెఁ బరమైన హకారేతర హల్లునకు నచ్చు పరము గానపుడు ద్విత్వము వికల్పముగా నగును' అని యర్థము. ఈ సూత్రముచొప్పున 'దానవ+ద్విరద' అనుచో 'వ' కార మందలి 'అ' అను హకారేతర హల్లునకు నచ్చుపరముగాక హల్లయిన 'ద' కారయే పరమయినది గనుక నా 'ద' కారమునకు ద్విత్వము వికల్పమగును. కాన 'దానవద్ద్విరద, అని రూపము సిద్ధించుచున్నది. దీనిని 'దానవద్విరద' యని ప్రథమార్థమునకును, 'దానవత్ ద్విరద' యని ద్వితీయార్థమునకు నుపయోగించుకొనవచ్చునని తెలియునది.) తన కేసరికినోరవ్ త్తిక్ = తన సింహపుఁ బిల్ల యొక్క వ్యాపారమును - తన కేసరియనెడు వానరునికిఁ గుమారుఁడగుట నని భావము. తెలిపెక్ = కనఁబఱిచెనో, మేటిరాక్షసు లనెడు మదపుటేనుఁగులను సింహపుఁబిల్లవలెఁ జెండాడువాఁడని యర్థము. అతనిక్ = అట్టివాఁడును, మత్ ...స్వాంతుక్ - మత్ + కావ్య = నేను రచించెడు కావ్యమందు, భవ్యవాక్ = శుభవాక్కులనెడి, అమృత = అమృతముయొక్క, ఘటన = పొందించుటయందు, మంజుల = ఒప్పుచున్న, స్వాంతుక్ = మనసుగలవాఁడును - తన మనఃప్రసాదముచే నమృతమువలె చవులుగులుకు మంచి పలుకులతో న న్నీ కావ్యమును రచించునట్లు నేయువాఁడనుట - కావునఁ జే కవి మీఁద 'జగత్ప్రాణనందనకారుణ్యకటాక్షలబ్ధకవితాధారాసుధారాశి... గ్రంథకల్పునఁ' డనియు, 'పవననందనప్రసాదసమాసాదిత...కవితానిర్వాహకుఁ' డని గద్యమునను జెప్పుకొనెడిని. అగు, హనుమంతుక్ = హనుమంతుని, మదిక్ = మనస్సునందు, తలంతుక్ = ధ్యానించుచున్నాను.

ఇచట హనుమంతునికి 'తరుణార్క కబళన'ముచే బాల్యవృత్తాంతమును, 'రామముద్రికఁ బూనె' ననుటచే రామాంగుళీయకమును గొని, సీతాన్వేషణమునకై పోవుటయు, 'మున్నీరుపల్వలంబుగఁ దాఁటె' ననుటచే సురసాదిజయపూర్వకముగ సముద్రమును దాఁటి లంకఁజేరి సీతంగాంచుటయు, 'అక్షశిక్షాప్రౌఢినలరారె' ననుటచే నక్షాదివధ లంకాదహనాదులు గావించుటయు, 'దానవద్ద్విరద దళన'మును జెప్పుటచే రామాదులతోఁ గూడి వచ్చి యనేక రాక్షసులను జంపి జయము గూర్చుటయు నని యతని చరిత్రమంతయుఁ గ్రమమునఁ జెప్పఁబడుట తెలియునది. మఱియు, మొదటిపాదమునఁ దేజఃప్రభావములును, రెండవదాన భక్తితాత్పర్యములును, మూఁడవదాని యందు జవసామర్థ్యములును, నాల్గవపాదమున శౌర్యపరాక్రమములును దేటపఱుపఁబడినవని తెలియునది. ఇచట నర్థాలంకారము శ్లేషము; శబ్దాలంకారము ఛేకానుప్రాసము.

తా. ఎవఁడు, పండని భ్రమించి దానియందలి రుచులచేత (చవులచేత) బాలసూర్యునిఁ బట్ట నుంకించుటయే కాక దేహరుచులచేత (కాంతులచేత) బాలసూర్యునిఁ దిరస్కరించెనో, ఎవఁడు రాముని యంగుళీయకమును సీత కానవాలుగాఁ జేతఁదాల్చి కొంపోవుటయే కాక రాముని స్వరూపమును హృదయారవిందంబునందు ముద్రించినట్లు భక్తిని దాల్చియుండెనో, ఎవఁడు సముద్రమును వేగముచేతనే కాక చక్కని పరాక్రమాది గుణములచేతను నంతరాయములను దొలఁగించికొని చొటిపడియవలె నవలీలదాఁటెనో, ఎవఁడు యుద్ధముచేసి యతనిఁ జంపు నేరుపు నెఱపుటయే కాక బ్రహ్మచర్యాది నియమముచే నక్షములను (ఇంద్రియములను) గూడ జయించు నేర్పు నెఱపెనో, ఎవఁడు రాక్షసులనెడి యేనుఁగులను సింహపుఁ బిల్లవలెఁ జీల్చెనో, కేసరియను వానరుని కొడుకగునట్టి హనుమంతుని, మనఃప్రసాదముతో నా కావ్యము నమృతప్రాయములయిన మంచి వాక్కులను బొందించుఁగాక యని కోరి మనసున ధ్యానించుచున్నాను.

సీ. భువిఁ గవితాకన్యఁ బుట్టించె నెవ్వాఁడు
బడినాగమము లెల్ల నడపె నెవ్వఁ
డేను నీ వనుమాట లెనయించె నెవ్వాఁడు
కోమలపదలీలఁ గూర్చె నెవ్వఁ
డనఘతులాకోటి నలరించె నెవ్వాఁడు
నిఖిలగుణంబులు నేర్పె నెవ్వఁ
డినకరసంప్రాప్తి నెసఁగించె నెవ్వాఁడు
రహినించె నర్థగా రవము నెవ్వఁ

తే. డట్టివాణీగురుత్వము హత్త్వఖనుల
ఘనులఁ బ్రాచేతసవ్యాస కాళిదాస
దండి భవభూతి మాఘు సత్కవి మయూర
భారవుల భారవుల నాత్మఁ బ్రస్తుతింతు. 9

అ. ఇందు వాల్మీకి మొదలయిన సంస్కృత మహాకవులను గవితయనెడు కన్యకు జనన
ద్యవస్థాసంపాదకులుగా నలవరించి, యర్థద్వయమునకు నభేదాధ్యవసాయము చేసియున్నాఁడు.
ఎవ్వాఁడు = ఎవఁడు, భువిఁ = భూమియందు, కవితాకన్యఁ = కవితయనెడు కన్యను,
పుట్టించెఁ = జన్మింపఁజేసెనో - అనఁగా ప్రథమమునఁ గవిత నవతరింపఁజేసినవాఁడు వాల్మీకియని
తెలియునది. 'భూదివోస్తు ఙ్ఞాయతత్తత్' భూ దివ్ శబ్దములకు సప్తమియందుఁ గల రూపములు
తెనుఁగునఁ బ్రాతిపదికములగు ననెడి శబ్దానుశాసనసూత్రముచే భువి దివియని రూపములు కలిగెను.
బడిఁ = పెంబడిగా, ఆగమములెల్ల నడపెఁ = ఆగమోక్త ధర్మములనెల్ల జరగించెనోయని కన్యాపర
మైన యర్థము. వేదములనెల్ల విభజించి ప్రవర్తింపఁజేసెనో యని కవితాపరమైన యర్థము. వేద
విభాగము చేసినవాఁడు వ్యాసుఁడని తెలియునది.

ఎవ్వాఁడు, ఏను నీవు అనుమాటలు = (కన్యకు) నేను నీవు అనెడి తొలి తొలిమాటలను, ఎన
యించెఁ = పట్టించెనో - నేర్పెనో యనుట; (కవితకు) 'త్వ మేవాహాం న సంశయః' 'నీవే నేను
సందేహము లేదు' అని సరస్వతి కాళిదాసునిఁగూర్చి చెప్పియుండుటచే సరస్వతియైన నేనే నీవు
అను మాటలను వ్యాపింపఁజేసెనో యనుట. దీనిచే కాళిదాసని తెలియునది. ఎవ్వఁడు, కోమలపద
లీలఁ కూర్చెఁ - (కన్యకు) కోమల = మృదువైన, పదలీలఁ = పాదక్రియను - మెల్లగా నడుగులు
పెట్టుట ననుట - కూర్చెఁ = ఘటింపఁజేసెనో, (కవితకు) కోమల = మృదువయిన, పదలీలఁ =
శబ్దవిలాసమును కూర్చెనోయనుట. 'దండినః పదలాలిత్య' మ్మనుటంబట్టి యిట దండి యని తెలియు
నది. 'లీలా విలాసక్రియయోః' అని యమరుని చొప్పున లీలా శబ్దమునకుఁ గ్రియ యనియు నర్థము.

ఎవ్వాఁడు, అనఘ... నలరించెఁ - (కన్యకు) అనఘ = నెఱసులేని, తులాకోటిఁ = అందెను,
అలరించెఁ = అలంకరించెనో - మేలయిన యందెలను గాలికిఁ దొడిగినాఁడనుట. (కవితకు)
*అహో మే సౌభాగ్యం మమచ భవభూతేశ్చ ఫణితిం తులాయా మారోప్య ప్రతిఫలతి తస్యాం

---

*కాళిదాస భవభూతులు భిన్న కాలములందుండిరనుటకు రాజతరంగిణీ గౌరవాది ప్రబం
ధంబు లుండుటంబట్టి యీ వచనములకుఁ బ్రామాణ్యము చింతనీయము.

లఘిమని । గిరాందేవీ సద్యశ్శ్మృతికలితకల్హారకలికా మధూళీమాధుర్యం శ్రీపతి పరిపూర్వ్యై భగవతీ' అన్నట్లు కాళిదాసునకును, భవభూతికిని కవిత్వాతిశయమును బట్టి వివాదము వచ్చుట విని, సరస్వతి వారిరువుర కవనములను వ్రాసునందుఁ దూఁచి, భవభూతి కవనము కొఱవడఁగా చెవిని జెరివిన కల్హారంపుఁదేనియబొట్టును దానియందుఁ బితికిన దని ప్రతీతి. దీనిని బట్టి - అనఘ = దోషములేని, తులాకోటిక్ = వ్రాసుయొక్క నొక మూలను, అలరించెక్ = కవితారూప సరస్వతి నొప్పునట్లు చేసెనో యనుట - తన కవితారూప సరస్వతిని వ్రాసునఁ దూఁచినవాఁడు భవభూతి యని తెలియునది. ఎవ్వఁడు, నిఖిల...నేర్వెక్ - (కన్యకు) నిఖిల గుణంబులు = సమస్త గుణములను, నేర్వెక్ = కఱపెనో, (కవితకు) నిఖిలగుణంబులు = శ్లేషాది సమస్తగుణములను, నేర్వెక్ = తెలియఁజేసెనో, అనఁగా - శ్లో. 'దండినః పదలాలిత్యం భారవే రర్థగౌరవమ్ । ఉపమా కాళిదాసస్య మాఘస్యైతే త్రయో గుణాః' అన్నట్లు దండ్యాదులందలి గుణత్రయమును గలవాఁడు మాఘుఁడని తెలియునది.

ఎవ్వాఁడు, ఇన...నెసఁగించెక్ - (కన్యకు) ఇన = పెనిమిటియొక్క, కరసంగ్రాహ్యక్ = పాణిగ్రహణమును, ఎసఁగించెక్ = ఒనఁగూర్చెనో - వరునేర్పఱిచి పెండ్లికావించెనో యనుట. (కవితకు) ఇన = సూర్యునియొక్క, కర = కిరణములయొక్క, సంగ్రాహ్యక్ = పొందుటను, ఎసఁగించెక్ = ప్రకటింపఁజేసెనో - అనఁగా మయూరుఁడనుట, 'ఇన స్యాన్నేత్యే నృపేఽపత్యే' అని విశ్వము. ఎవ్వఁడు, అర్థగౌరవము రహి నించెక్ - (కన్యకు) అర్థగౌరవము = ధనముయొక్క యతిశయమును, రహిక్ = ఒప్పునట్లు, నించెక్ = నిండించెనో - పెండ్లియైన పిదప నరణముగా నెక్కుడు ధనము నిండించెనో యనుట. (కవితకు) అర్థగౌరవమున్ = శబ్దములయందలి యర్థము పెంపును, రహిక్ = ఒప్పునట్లు, నించె ననుట - అనఁగా 'భారవే రర్థగౌరవమ్' అన్నట్లు భారవి యని తెలియునది.

అట్టి...ఖనులక్ - అట్టి = అటువంటి, వాణీ = కవితారూప సరస్వతియొక్క, గురుత్వ = జనకత్వాది రూపమగు గౌరవముచేనైన, మహత్త్వ = శ్రేష్ఠతకు, ఖనులక్ = ఆధారభూతులయిన, ఘనులక్ = శ్రేష్ఠులను, భారవులక్ - భా = కాంతియందు, రవులక్ = సూర్యులయిన వారిని, వ్రాచేతస...భారవులక్ - వ్రాచేతస = వాల్మీకిని, వ్యాస = వ్యాసుని, కాళిదాస = కాళిదాసుని, దండి = దండిని, భవభూతి = భవభూతిని, మాఘసత్కవిక్ = మాఘుఁడనెడి కవిశ్రేష్ఠుని, మయూర = మయూరుని, భారవులక్ = భారవిని, ఆత్మక్ = అంతరంగమందు, ప్రస్తుతింతుక్ = స్తోత్రము చేయుచున్నాను. 'కవితాకన్యను బుట్టించె' ననుట మొదలుగా 'అర్థగౌరవము నించె' నన్న పర్యంతము చెప్పఁబడిన పుట్టించుట మొదలయిన కార్యములకు వాల్మీకి మొదలుగాని భారవివఱకుఁ గల కవులు క్రమముగాఁ గర్తలని క్రమాలంకారము. కన్యకు నుత్తరోత్తరావస్థాసంపాదకులైనవారుంబలె వ్యాసాదులు కవితకు నుత్తరోత్తరావస్థాసంపాదకు లని తెలియునది. కవితాకన్య యనుచోట రూపకము. ఆగమములు మొదలగుచోట్ల నర్థద్వయమునకు నభేదాధ్యవసాయము చేయుటంబట్టి శ్లేషమూలకమయిన యతిశయోక్తి; రూపకాతిశయోక్తులకు నంగాంగీభావముచేత సంకరము.

మ. మహిమన్ వాగనుశాసనుండు సృజియిం కిపం గుండలీంద్రుండు ద
న్మహనీయస్థితిమూలమై నిలువ శ్రీ కినాథుండు ప్రోవ మహా
మహులై సోముఁడు భాస్కరుండు వెలయిం కిప సొంపు వాటించు నీ
బహుళాంధ్రోక్తిమయప్రపంచమునఁ దకిత్వాగల్భ్య మూహించెదన్. 10

అ. ఇందు నన్నయభట్టు మొదలయిన యాంధ్రకవులను వర్ణించుచున్నాఁడు. మఱియు బ్రపంచమనఁగా విస్తరమును విశ్వమును. కనుక ఆంధ్రోక్తిమయ ప్రపంచమనెడి ప్రపంచము చేత నని యర్థముచేసి యాంధ్రోక్తిమయప్రపంచపరముగాను, ప్రపంచపరముగాను నర్థద్వయము గ్రహించునది. మహిక్ = భూమియందు, ముక్ = ముందు, వాగనుశాసనుండు = శబ్దానుశాసనుఁడైన నన్నయభట్టు, సృజియింపక్ = పుట్టింపఁగా - నని యాంధ్రోక్తిమయప్రపంచపరము, వాగనుశాసనుండు = సరస్వతీ నియామకుఁడయిన బ్రహ్మ - పుట్టింపఁగా నని ప్రపంచపరము. కుండలీంద్రుండు=(కుండలేష్టిఁజేసి కుండలములు ధరించిన) తిక్కనసోమయాజిశ్రేష్ఠుఁడు, తత్ ...మూలమై - తత్ = ఆ యాంధ్రప్రబంధవిస్తరముయొక్క, మహనీయ = ఒప్పిదమయిన, స్థితి = ఉనికికి, మూలమై = ఆధారమై, నిలువక్ = నిలిచి యుండఁగా - నని యాంధ్రప్రబంధవిస్తరపరము. కుండలీంద్రుండు = సర్పములకు రాజయినశేషుఁడు, తన్మహనీయస్థితిమూలమై = ఆ ప్రపంచముయొక్క గొప్పయునికికి నాధారమై నిలువఁగానని ప్రపంచపరము. శ్రీనాథుండు = (ఆంధ్ర) - శ్రీనాథుఁడను కవి, ప్రోవక్ = పోషింపఁగా, (పపంచ) శ్రీనాథుండు = విష్ణువు, రక్షింపఁగా ననుట, మహామహులై ...వెలయింపక్ - (ఆంధ్ర) మహామహులై = గొప్ప తేజస్సుగలవారై, సోముఁడు= నాచనసోమఁడును, భాస్కరుండు = భాస్కరుఁడు ననుకవులు, వెలయింపక్ = ప్రకాశింపఁజేయఁగా, (ప్రపంచ) మహామహులై = గొప్ప కాంతిగలవారై, సోముఁడుక్ = చంద్రుఁడు, భాస్కరుండుక్ = సూర్యుండును, ప్రకాశింపఁజేయఁగా, సొంపు = చక్కనను, పాటించు = కయికొనునట్టి - సొంపు పెంపారునట్టి యనుట. ఈ, బహుళ = అధికమయిన, ఆంధ్రోక్తిమయ = తెనుఁగు మాటలచేతనయిన - ఆంధ్రప్రబంధమయమయిన, ప్రపంచ = విస్తరమనెడి ప్రపంచముచేత, తత్పాగల్భ్యము - తత్ = ఆ పూర్వోక్త కవులయొక్క, ఈ బ్రహ్మాదుల యొక్కయు నని యర్థాంతరము. ప్రాగల్భ్యము = ప్రౌఢిని, ఊహించెదక్ = భావించుచున్నాను- వారి ప్రౌఢి యిట్టిదిగదా యని యెన్నుచున్నాననుట.

'ప్రపఞ్చస్సంచయే ప్రోక్తో విస్తరే చ ప్రకారణే' అని విశ్వము. ఈ పద్యమున వాగనుశాసనాదిపదములు ప్రకృతార్థములయందుఁ గుంఠితశక్తికములు గావున బ్రహ్మాద్యర్థవాచకములు గావు; కనుక శబ్దశక్తిమహిమచే విశ్వపరమైన యర్థము వ్యంగ్యము. కాన, శబ్దశక్తిమూలవ్యంగ్యధ్వని.

తా. 'భూమియందు మొదట నన్నయభట్టు పుట్టింపఁగా, తిక్కనసోమయాజి యునికికి నాధారభూతుఁడై నిలువఁగా, శ్రీనాథుఁడను కవి పోషింపఁగా, సోముఁడును, భాస్కరుఁడు ననుకవులు మిక్కిలి తేజము దీపింప దానిని ప్రకాశింపఁజేయఁగా, పెంపారుచు నధికముగా విలసిల్లుచున్న యీ యాంధ్రప్రబంధవిస్తరమును బట్టి యీ కవుల ప్రౌఢి యిట్టిదిగదా యని భావించుచున్నాను' అని వాచ్యార్థము. 'ముందట బ్రహ్మ సృజింపఁగా, నాదిశేషుఁడాధారమయి నిలువఁగా, విష్ణువు ప్రోవఁగా, చంద్రసూర్యులు మిక్కిలియుఁ బ్రకాశముతో వెలిగింపఁగా పెంపునొందియున్న యీ ప్రపంచమును బట్టి యీ బ్రహ్మాదుల ప్రౌఢి యిట్టిదిగదా యని యెన్నుచున్నా'నని వ్యంగ్యము.

శా. భావం బెక్కడ లేక వృత్తనియమా గ్రే పాయంబుఁ జింతింప కెం
దే నర్తించి పరార్థవంచనలచే గ్రే దీపించి మూర్ఖాళి సం
భావింపం గుకవిప్రణీతకృతి సా గ్రే మాన్యాకృతిం బూని వై
వైవన్నెల్ పచరింప దానిఁ దిలకిం గ్రే పం బోరు ధీరోత్తముల్. 11

అ. ఇందుఁ గుకవినిందనము చేయుచున్నాఁడు. మఱియు నిట 'కుకవిప్రణీతకృతి సామాన్యాకృతిం బూని వైవైవన్నెల్ పచరింప' ననుటచే సామాన్య యనఁగా వేశ్యగనుకఁ గుత్సితకవిచేతఁ

జెప్పఁబడిన ప్రబంధము పరముగాను, వేశ్యాస్త్రీపరముగాను నర్థద్వయము గలుగఁజెప్పినాఁడు. భావంబు ఎక్కడఁ లేక,= వ్యంగ్యార్థ మేపట్టున నరసినను లేక యని కుకవిప్రబంధపరము. భావ మనఁగా వ్యంగ్యార్థమును, చిత్తము నగును గనుక చిత్త మెవనియందును లేక యని సామాన్యాపరము. వృత్త...జింతింపక - వృత్తములనఁగా శార్దూల మత్తేభవిక్రీడితాది వృత్తములును, వ్యాపారములును గనుక, (కుకవిప్రబంధపరముగా) వృత్త=శార్దూలాది వృత్తములయొక్క, నియమ = యతిప్రాసాది లక్షణముయొక్క, అపాయంబుఁ = హానిని, చింతింపక = విచారింపక యని యర్థము. (సామాన్య పరముగా) వృత్త = నడపడియొక్క, నియమ = నియతియొక్క, అపాయముఁ = హానిని - మంచి నడవడి విడిచినందులకు విచారములేక యని యర్థాంతరము. ఎందే వర్తించి - (కుకవి) ఎందేఁ = ఎక్కడనేని, వర్తించి = ప్రవర్తించి - ఎక్కడనో యపండితులయొద్దఁ జదువఁబడినదై యనుట. (సామాన్య) ఎందేఁ = ఎక్కడను - ఎల్లయెడల ననుట, వర్తించి = వ్యభిచరించి, పరా... దీపించి - (కుకవి) పర+అర్థ+వంచనలచేఁ = ఇతరకవుల శబ్దార్థములను దొంగలించుటలచేత, దీపించి = ప్రకాశించి, (సామాన్య) పరుల ద్రవ్యముల నపహరించుటచేఁ బ్రకాశించి, మూర్ఖాళి సంభావింపఁ - (కుకవి) మూర్ఖ+అళి = పామరజనసమూహము, సంభావింపఁ = మెచ్చఁగా, (సామాన్య) మూర్ఖా+ఆళి = మూర్ఖురాలయిన చెలికత్తె, మెచ్చఁగా - "ఆళిస్సంఖ్యావళీ అపి" అమ. కుకవిప్రణీతకృతి - కుకవి = కుత్సితకవిచేత, ప్రణీత = రచింపఁబడిన, కృతి = ప్రబంధము, సామాన్యా+ఆకృతింబూని = వేశ్యయొక్క స్వరూపమును వహించి - బోగముదానిని బోలినదై యనుట, పైపైవన్నెల్ = పైపయి మెఱుఁగులను, పచరింపఁ = నెఱపఁగా - బోగముదానివలె వట్టి పయితళుకులు చూపుటయేకాని లోపల నేమియు సారస్య ముండదనుట. దానిఁ = ఆ కుకవి గ్రంథమును, ధీరోత్తముల్ = పండితశ్రేష్ఠులు - అని కుకవికృతిపరము. దానిఁ = ఆ సామాన్యను, ధీరోత్తముల్ = కామాదులచేఁ గీడుపడక దిటగలిగియున్న యంతఃకరణములు గలవారిలో మేటియైనవారు - ధైర్యశాలులు అని సామాన్యాపరము. తిలకింపఁ బోరు = విమర్శించి చూడనుం జూడరని యర్థము. కన్నెత్తిచూడనయినఁ జూడరని యర్థాంతరము.

'విత్తమాత్రోపాధేస్సకలపురుషాభిలాషిణీ సామాన్యా వనితా' కేవలము విత్తమే కారణముగా సకలపురుషులను గోరునది సామాన్య యని సామాన్యాలక్షణము తెలియునది. ఇందాకృతి శబ్దము సాదృశ్యవాచకము గనుక నలంకారముపమ. 'ఎందేఁ వర్తించి' యనుచో ఏనిశబ్దమునికార మునకు 'అపిశబ్దార్థస్యేతఃశ' 'అపిశబ్దముయొక్క ఇకారమునకు లోపము' అనుసూత్రముచేత లోపము కలుగఁగా మిగిలిన ద్రుతమునకు సరళము పరమగుటచే లోపముకలిగెనని తెలియునది. మొదటి చరణమున ప్రాదియతి. 'భావంబొక్కడలేక' ఇత్యాదులందలి యర్థద్వయమున కభేదాధ్యవసాయ ముచే శ్లేషమూలమయిన యతిశయోక్తి. ఉపమకును, అతిశయోక్తికిని సంకరము.

తా. ఏపట్టునందును వ్యంగ్యార్థములేక, శార్దూలాదివృత్తముల ప్రాసాది నియమములను విమర్శింపక, యెక్కడనో పామరులయొద్దఁ జదువఁబడినదై, యితరకవులశబ్దార్థములను దొంగలించుటచే వన్నెగాంచు పామరసమూహము మెచ్చుకొనఁగా కుత్సితకవి రచించినగ్రంథము పైపయి తళుకులు చూపునే కాని, లోన సారస్యము లేకుండును. కావున, దానిని బండితోత్తములు విమర్శించి చూడనైనను జూడరనియర్థము. ఎవరియందును మనసులేక,నడవడి నియతితప్పటయు సరకుసేయక, యెల్లయెడల వ్యభిచరించి, యితరులద్రవ్యమును మోసపుచ్చి, వానికెక్కి, మూర్ఖురాలయిన చెలికత్తె యందులకు మెచ్చుకొనఁగా పయిపయి తళుకులు బోగముది పచరించునుగాన మనస్సు చిక్కంబట్టిన ధైర్యశాలులు దానిని గన్నెత్తియుఁ జూడరని యర్థాంతరము.

వ. అని యిష్టదేవతావందనంబును సుకవికవితాభినందనంబును గుకవినిందనంబునుం గావించి సనాతనాధునాతనాఖిలమహాకవిజనానుగ్రహంబునఁ బురాతనపుణ్యశ్లోకరాజర్షివర్ణనాకర్ణనోత్కంఠితసకలజనసేవ్యంబగు నొక్క మహాకావ్యంబు రసోచితచమత్క్రియాకల్పనాకల్పభవ్యంబుగా నొనరింపం బూని యున్న సమయంబున. 12

అ. అని = ఇట్లని, ఇష్టదేవతావందనంబును=ఇష్టదేవతలనుగుతించిన నమస్కారమును, సుకవి కవితాభినందనంబును - సుకవి = సత్కవులయొక్క - కవితా = కవిత్వముయొక్క - అభినందనంబును = మెచ్చుకోలును, కుకవినిందనంబును = కుత్సితకవులయొక్క దూషణమును, గావించి = చేసి, సనాత...నుగ్రహంబునన్ - సనాతన = ప్రాచీనులయినవారును, అధునాతన = నవీనులైనవారును, అగు - అఖిలమహాకవి = సకలమహాకవులయొక్క, అనుగ్రహంబునన్ = దయచేత, పురా...సేవ్యంబు - పురాతన = ప్రాచీనుఁడయిన, పుణ్యశ్లోక = పవిత్రమయిన కీర్తిగలిగిన, రాజర్షి = రాజర్షియొక్క, వర్ణన = వర్ణనముయొక్క, ఆకర్ణన = వినుటయందు, ఉత్కంఠిత = తహతహపాటుగల, సకలజన = సమస్తజనులచేతను, సేవ్యంబు = సేవింపఁదగినది, అగు, ఒక్క మహాకావ్యంబున్ = ఒక్క మహాప్రబంధమును, రసో...భవ్యంబుగాన్ - రస+ఉచిత = శృంగారాదిరసములకుఁదగియుండెడు, చమత్క్రియా = శబ్దచమత్కారముయొక్క, కల్పనా = రచనయనెడు, ఆకల్ప = అలంకారముచేత, భవ్యంబుగాన్ = యోగ్యమగునట్లుగా, ఒనరింపన్ పూని = రచింప సమకట్టి, ఉన్న సమయంబునన్ = ఉన్న కాలమునందు. దీనికి ముందటి పద్యముతో నన్వయము.

సీ. వసుమతీభారధూ ర్వహత నెవ్వని యుర్వ
రావరాహాంక మ ర్థము వహించుఁ
గరగతచక్రవి ర్క్రమశ క్తి నెవ్వాని
రామానుజత్వంబు ర మణకెక్కు
జీర్ణకర్ణాటల ర్ష్మిపునస్సృష్టి నె
వ్వాని లోకేశ్వర ర్త్వము పొసంగుఁ
జటులశార్వరమగ్న ర్సర్వవర్ణోద్ధార
పటిమ నెవ్వనిరాజ ర్భావ మెసఁగు

తే. నతఁడు వీరప్రతాప రా ర్జాధిరాజ
రాజపరమేశ్వరాష్టది ర్గ్రాజకులమ
నోభయంకర బిరుద స ర్న్నుతజయాభి
రామగుణహారి తిరుమల ర్రాయశౌరి. 13

అ. ఇందుఁ దిరుమలదేవరాయనికిఁ ద్రిమూర్త్యాత్మకత్వమును ప్రతిపాదించి, యర్థద్వయమున కభేదాధ్యవసాయముచేసియున్నాఁడు. వసునుతీ...వహింక - వసుమతీభార = భూభారమునొయక్క, ధూర్వహత్వ = భారవాహిత్వముచేత - భూభారమును వహించుటచేత - భూరాజ్యమును బరిపాలించుటచేత ననుట. ఎవ్వని = ఏరాజుయొక్క, ఊర్వరా వరాహ అంకము = భూవరాహుఁడను బిరుదము, అర్థము వహించున్ = సార్థకత్వమును దాల్చునో - ఏ రాజుయొక్క భూ

వరాహనామము సార్థకత్వము నొందునో యని యర్థాంతరము. అంక మనఁగా 'అబ్కముత్స్నజ్ఞ చిహ్నయోఃʼ లాంఛనమునకును, నామమునకును బేరు.

కర...శక్తిక్ - కరగత = హస్తగతములయిన, చక్ర = రాష్ట్రములుగలిగిన, విక్రమశక్తిక్ = పరాక్రమశక్తిచేత, ఎవ్వాని = ఏ రాజుయొక్క, రామానుజత్వంబు = రామదేవరాయలయొక్క తమ్ముఁడౌట, రమణకెక్కుక్ = వన్నెకెక్కునో యని యర్థము. కరగత = హస్తగతమయిన, చక్ర = సుదర్శనచక్రముయొక్క, విక్రమశక్తిక్ = పరాక్రమశక్తిచేత, ఎవ్వని = ఏ రాజుయొక్క, రామానుజత్వంబు = బలరామునికిఁ దమ్ముఁడౌట - అనఁగా, కృష్ణుఁడౌట, రమణకెక్కుక్-నోయని యర్థాంతరము. 'చక్రం రాష్ట్రేʼ 'చక్రం సుదర్శనమ్ʼ అమ. ఈ రెండు పాదములందును రాజునకు భూవరాహ నామమును, కృష్ణరూపమును జెప్పుటంబట్టి విష్ణువుతోడి తాదాత్మ్యమును బ్రతిపాదించుట తెలియునది.

జీర్ణ...సృష్టి - జీర్ణ = శిలమయిన - కర్ణాటలక్ష్మ్న = కర్ణాటరాజ్యలక్ష్మ్నయొక్క, పునస్సృష్టి = మరల నిర్మించుటచేత, ఎవ్వాని = ఏ రాజుయొక్క, లోకేశ్వరత్వము, జనేశ్వరత్వము, పొసంగుక్ = ఒప్పుచుండునోయని యర్థము. ఇట లోకశబ్దము జనపరము - 'లోకస్తు భువనే జనేʼ. అజీర్ణకర్ణుఁడనఁగా 'వృద్ధశ్రవాఃʼ అను పదమునకుఁ బర్యాయముగాఁ గొన్నచో నింద్రుఁడగును. అతనినుండి, అట = దుర్వాసుని శాపమువలన చలించిన, లక్ష్మ్న = రాజ్యలక్ష్మ్నయొక్క, పునస్సృష్టిక్ = పునరుద్ధరణముచేత, ఏ రాజుయొక్క, లోకేశ్వరత్వము = బ్రహ్మత్వము పొసంగునో యని యర్థాంతరము. ఇట లోకశబ్దము భువనపరము - 'హిరణ్యగర్భోలోకేశఃʼ అ. ఈ యర్థము కవిహృదయముగాదనియు, 'వసుమతీభారధూర్వహతʼ నను పదమువలె 'జీర్ణకర్ణాటలక్ష్మ్నపునస్సృష్టిʼ యనెడు పదమును శ్లిష్టము గాదనియు, రాజును సృష్టిమాత్రముచేతనే సృష్టికర్తయైన బ్రహ్మగాఁ జెప్పినాఁడనియుఁ గొందఱమతము.

చటుల...పటిమక్ - చటుల = క్రూరులయిన, శార్వర = ఘాతుకులయందు, మగ్న = మునిఁగిపోయిన, సర్వవర్ణ = బ్రాహ్మణాది సకలవర్ణములయొక్క, ఉద్ధార = ఉద్ధరించుట యందలి, పటిమక్ = సామర్థ్యముచేత, ఎవ్వని = ఏ రాజుయొక్క, రాజభావము = ప్రభుత్వము - రాచఱికము, పొసఁగుక్ = అతిశయించునో యని యర్థము. చటుల = దట్టమయిన, శాశ్వర = కటికి చీఁకటియందు, మగ్న = మఱిఁగిన - లీనమయిన, సర్వవర్ణ = తెలుపు, పసపు మొదలయిన యెల్లవర్ణములయొక్క, ఉద్ధార = ఉద్ధరించుటయందలి - వేఱువేఱ తెలుపుటయందలి యనుట. పటిమక్ = పాటవముచేత, ఏ రాజుయొక్క, రాజభావము = చంద్రత్వము, ప్రకాశించునో యని యర్థాంతరము. 'శార్వరం త్వస్థితమసే ఘాతుకే భేద్యలిఙ్గకమ్ʼ 'పరో ద్వ్యజాదాశుక్లాదాʼ 'రాజా మృగాజ్కే క్షత్రియే నృపేʼ. చంద్రుఁడు శివుని యష్టమూర్తులలో నొక మూర్తిగనుక నిందువలన శివత్వము ప్రతిపాదించినాఁడు. శివునకు 'పృథివీ సలిలం తేజో వాయు రాకాశమేవ చ। సూర్యాచన్ద్రమసౌ సోమయాజీ చేత్యష్టమూర్తయఃʼ అని యష్టమూర్తులు తెలియునది. ఇంతవఱకు రాజునకుఁ ద్రిమూర్త్యాత్మకత్వముఁ బ్రతిపాదించినాఁడని తెలియునది.

అతఁడు = ఆ రాజు, 'వీరప్రతాపʼ 'రాజాధిరాజʼ 'రాజపరమేశ్వరʼ 'అష్టదిగ్గాజకులమనోభయంకరʼ యనునట్టి, బిరుద=బిరుదులచేత, సన్నుత = స్తోత్రము చేయఁబడిన, జయ = జయముచేత, అభిరామ = ఒప్పుచున్న, గుణ = గుణములచేత, హారి = మనోహరుఁడయిన, తిరుమలరాయశౌరి = తిరుమలరాయరాజు. దీనికిని ముందటి పద్యముతో నన్వయము. ఇందును శ్లేషమూలమయిన యతిశయోక్తి యలంకారము.

వ. వెండియుం బ్రచండరుచిపిచండిలమార్తాండమండలపాండిత్యభూషితభుజార్గళనిరర్గళప్రతాపదీపితప్రకాశకాశికీభూతకదనభూతలభీతాభీతవిమతక్షమాధీశ్వరుండును, విశ్వవిశ్వంభరావినుతశాశ్వతైశ్వర్యధుర్యతామహేశ్వరుండును, నంభోధివసనసంభాసమానకుంభినీవలయసంభరణదీక్షాశుభారంభసుభగంభావుకగంభీరభేరీభాంకరణదంభశుంభదంభోధరగర్జాసముజ్జృంభణసంభావితాత్మీయపట్టాభిషేకసమయసముత్తంభిత శాతకుంభకుంభనిగుంభితాంభోవర్షవిద్రావిత క్షుద్రనృపోపద్రవతాపభద్రవద్రసానిత్యరసార్ద్రితానుసంధాయకద్వైనందినదానధారాప్రవాహుండును, నసమసమరసముత్సాహసాహసహసిత సితవాహుండును, నభగంభువనమంగళసర్వస్వమరకతదండపుండరీకాగ్రవర్ణనీయసువర్ణకలశకర్ణికాధిష్ఠితరాజ్యలక్ష్మీరతోత్పథానాడంబరసంబోధకాంబురుహబంధుబింబానుబింబవైభవుండును, త్రైలోక్యవినుతచాళుక్యనారాయణాంకసంకల్పితాశేషపోషణప్రాభవుండును, గృపాణకృష్ణనిర్మథ్యమానరణార్ణవసముత్పన్నవిజయలక్ష్మీనిక్షిప్తనిరుపమనిరీక్షణనర్మకరమకరపతాకాలోకనమాత్రసంపాదితకంపస్వేదభీరూభవన్నానావజీరసేనామానభేదనుండును, శ్రీరామచంద్రచరణకమలయుగళాభివాదనుండును, నాత్రేయగోత్రపావనుండును, నఖిలకర్ణాటరాజ్యపునరుజ్జీవనుండును, శ్రీరంగరాజరత్నాకరపూర్ణచంద్రుండును నగు తిరుమలరాయదేవేంద్రుండు నిస్తంద్రవిభవసాంద్రుండై యొక్కనాఁడు వజ్రకీలితద్వారబంధబంధురలక్ష్మీవిలాసంబు జననసమయజలాంతర్లక్ష్యమాణజలజసదనాసమాగమనసంపదసొంపు సంపాదింప సాభోగయవనికాభ్యంతరసద్యస్సముద్యత్తయంత్రపాంచాలికాసంచారంబులు జిలుఁగుతరంగలమఱుంగు దొఱఁగివచ్చునచ్చరమెఱుంగుఁబోండ్లతెఱంగు లెఱిఁగింపఁ జంద్రకాంతభిత్తిబింబితచంద్రానానావదనంబులు తరంగభక్తిబహూకృతనవేందుబింబంబులయందంబు పొందుపఱుప నభినవస్ఫటికోపలసంస్థాపితసోపానపార్శ్వకరికరాకారరేఖావిశేషంబులు సప్రతిచ్ఛాయసంజాయమాన సంక్రందనవేదండశుండాదండ ప్రచారంబులం బచరింపఁ, గలశవారాశి *చెలువునం బొలుపలరు విమలపట్టాంబరవితానవిద్యోతమానమహాస్థానభవనరాజంబునం దెలిదీవితీవి నలరు నమూల్యముక్తామయసింహాసనంబున సుఖాసీనుండై సామంతమకుటఘట్టనజాతజాతరూపరేణుపరంపరఁ బీతాంబరత్వంబు వహించిన మిత్రవర్గంబుతోఁ సారూప్యదేదీప్యమానభర్తోపలాలనపరాయణుండగు నాదినారాయణుకరణి సిరుల నిరవొందుచు. 14

అ. వెండియున్ = మఱియును, ప్రచండ...క్షమాధీశ్వరుండును, ప్రచండ = మిక్కిలియువేండ్రమయిన, రుచి = తేజస్సుచేత, పిచండిల=పెద్దకడుపుగల - మిక్కిలియుఁదేజస్సుచేతఁబరిపూర్ణమయిన యనుట - మార్తాండమండల = సూర్యమండలముయొక్క - పాండిత్య = సామర్థ్యముచేత - తపింపఁజేయుటయందలి ప్రావీణ్యముచేత ననుట, భూషిత = అలంకరింపఁబడిన - అనఁగా

* క. నలువునం బెలువలరు.

ప్రచండసూర్యమండలమునకుంగల యత్యంతతపనశక్తితోఁగూడి వెలుంగుచున్నయనుట. ఇది ప్రతాపమునకు విశేషణము. భుజా+అర్గళ = గడియప్రమానులవంటి భుజములయొక్క, (అర్గళ మనఁగాఁ దలుపున కడ్డముపైచు గడెప్రమాను. గడియప్రమానులనుటచే నిడుదలును బలుపులును దృఢములును దుర్నివారములు నయినట్టి భుజములని తెలియునది. అట్టి భుజములయొక్క) నిరర్గళ = అడ్డములేని, ప్రతాప = ప్రతాపమునయొక్క - శత్రులను దపింపఁజేయు పరాక్రమమునయొక్క, దీపిత= తేజరిల్లుచున్న, (ఇట క్తప్రత్యయము వర్తమానార్థకము.) ప్రకాశ = ప్రకాశముచేత, కాశికీ భూత = గుడ్లగూబలయిన - గూబలవలె నంధులయిన యని యొక యర్థము - ఇంద్రులయిన యని మఱియొక యర్థము. 'మహేంద్రగుగ్గులూలూకవ్యాశ్రగాహిషు కాశికః' అని కాశికశబ్దము గుడ్లగూబ యందును, నింద్రునియందును వర్తించుచున్నది. (కాశికీభూత అను విశేషణము భీతాభీతవిమత క్షమాధీశ్వరులతో నన్వయించును.) కదనభూతల = యుద్ధభూమియందు, భీత=భయపడినవారును, అభీత = భయపడనివారును నగు, విమతక్షమాధీశ్వరుండును = శత్రురాజులు గలవాఁడును, భీతులయినవారు గుడ్లగూబ లయిరనియు, అభీతులయినవా రింద్రులయిరనియుఁ బ్రమాలంకారము. సూర్యుని ప్రకాశమునకు గుడ్లగూబలు గొందుల నడఁగియుండును గదా. సూర్యమండల తేజస్సు వలె మిక్కిలి తీక్ష్ణమయినది గనుక రాజు ప్రతాపమునకు యుద్ధమందు భయపడి పాఱిపోయిన శత్రురాజులు గుడ్లగూబలవలె కొండగొందుల దాఁగిరనియు, దానికి భయపడక యెదురొక్కొని మృతిఁబొందినవార లింద్రునివలె స్వర్గభోగము లనుభవించి రనియు నాశయము. ప్రతాపమునకు సూర్యమండలముతో సాదృశ్యము చెప్పుట గుడ్లగూబలయి రనుట కుపయుక్తమగుచున్నది గాని యింద్రులయిరనుటకు నంతగాఁ బ్రయోజనకారిగాఁ గానిపింపదు. అలం. సావయవరూపకము.

విశ్వ...మహేశ్వరుండును - విశ్వ = సమస్తమయిన, విశ్వంభరా=భూమిచేత-భూప్రజల చేత ననుట. వినుత = స్తోత్రముచేయఁబడిన, శాశ్వత = స్థిరమయిన, ఐశ్వర్య = సంపద యనెడు - లేక నియంతృత్వమనెడి - ఐశ్వర్య = అణిమాదిభూతియొక్క, ధుర్యతా=ధురంధరత్వ మందు, మహేశ్వరుఁడును = శివుఁడయినవాఁడును. 'ప్రభౌ త్రిష్వీశ్వర శ్శమ్భౌ' అని నానార్థరత్నమాల. శివుఁడు 'అణిమా మహిమా చైవ గరిమా లఘిమా తథా । ప్రాప్తిః ప్రాకామ్య మీశత్వం వశిత్వంచాష్టభూతయః' అనెడి యెనిమిది భూతులుగలవాఁడని తెలియునది. శాశ్వత శబ్దము శివునందును వర్తించుచున్నదిగాన శాశ్వతైశ్వర్యము గలవాఁడు మహేశ్వరుఁడగునని శబ్ద సామ్యప్రయుక్తమయిన చమత్కారము గ్రహించునది. అలం. శ్లేషమూలాభేదాధ్యవసాయము.

అంభోధి...ప్రవాహుండును - అంభోధి = సముద్రమనెడి, వసన = వస్త్రముచేత, సంభాసమాన = మిక్కిలియుఁ బ్రకాశించుచున్న, నలుగడల సముద్ర మెల్లగాఁ గల యనుట, కుంభినీవలయ = భూమండలమునయొక్క, సంభరణ = భరించుటయందలి, దీక్షా = దీక్ష యనెడి, శుభారంభ = శుభకార్యారంభమందు, సుభగంభావుక = మనోహరమగుచున్న యని యొక యర్థము. అంభోధివసనసంభాసమాన = సముద్రమనెడి వస్త్రముచేత మిక్కిలి ప్రకాశించుచున్న, కుంభినీ = భూదేవియొక్క, వలయసంభరణ = కంకణధారణమందలి, దీక్షాశుభారంభ = దీక్షయనెడు శుభకార్యారంభమందు, సుభగంభావుకమయిన యని యర్థాంతరము. (ఇట కుంభినికిని దద్గతస్త్రీలింగగమ్యయయిన లౌకికనాయికకు నభేదాధ్యవసాయము చేసి, యర్థద్వయము గలుగఁ జెప్పినాఁడు.) గంభీర = గుంభనము గలిగిన - మిక్కిలియు గొప్ప ధ్వనిగల, భేరీభాంకరణ = భేరీభాంకారమనెడి, దంభ = మిగుగలిగిన, జృంభత్ = ప్రకాశించు చున్న, అంభోధరగర్జా = మేఘధ్వనియొక్క - అనఁగా ఉఱుమునయొక్క, సముజ్జృంభ =

విజృంభణముచేత, సంభావిత = ఊహింపఁబడిన, ఆత్మీయ = తనదయిన - పట్టాభిషేకకాలమందు, సముత్తంభిత = మిక్కిలి రొమ్ముత్తఁబడుచున్న, ఖాతకుంభ = బంగారుమయమయిన - 'తపనీయం ఖాతకుంభమ్' అని అమ. కుంభ = కలశములనుండి, నిగుంభిత = వెడలింపఁబడుచున్న, అంభః = ఉదకమనెడి, పర్వ = పర్వముచేత, విద్రావిత = పాఁగొట్టఁబడిన, 'ప్రద్రావోద్ధ్రావసంద్రావ విద్రవాః' అని అమ. క్షుద్రనృప = నీచులయిన రాజులవలని, ఉపద్రవ=బాధయనెడు, తాపము= తాపముగలదియగు, భద్రవత్ = భద్రవతియైన, క్షుద్రరాజులవలని తాపముదీఱఁగా భద్ర ప్రాప్తినొంది గట్టిదయినయనుట. రసా = భూమికి, నిత్య = ఎడతెగకుండునట్లుగా, రస+ ఆర్ద్రితా = జలముచేతఁదడిసియుండుటను - సంతోషరసముచేతఁ దోఁగియుండుటనని నాయికా పరమయిన యర్థము. అనుసంధాయక = ఒడఁగూర్చుచున్నట్టి, ప్రైనందిన = ప్రతిదినమందయిన, దానధారా = దానోదకధారలయొక్క, ప్రవాహుండును =వెల్లువగలవాఁడును - అనఁగా భేర్యాది వాద్యములు ప్రమోయుట శుభకార్యములందు. అట్టి శుభకార్యములు వివాహకంకణధారణాదులు. వలయశబ్దము మండలమందును, కటకమందును వర్తించుటవలన 'కుంభినీవలయసంభరణదీక్ష' యనుటచే భూమండలభరణ దీక్షను, భూదేవియనెడి నాయికయొక్క కంకణధారణ దీక్షగా నధ్యవసించి, అట్టి దీక్ష 'శుభారంభ' యన్నట్టు శుభకార్యమునగుటచేఁ దత్సూచకముగా భేరీ భాంకరణము చెలంగుటను బొసగించినాఁడని కవి శబ్దార్థసందర్భము నిట తెలియునది. కనుక భూభరణదీక్షను భూదేవీకంకణధారణ దీక్షగా నధ్యవసించుటయు, దానిని శుభకార్య మనుటయు భేరీభాంకృతియుపపాదనమున కని గ్రాహ్యము. మఱి యుఱుము ముందువర్షమును సూచించును. ఆ వర్షంపు ధారలచేత భూమితాప మాఱును. పిదప నద్యాదిప్రవాహములచే నా భూమికి ఆర్ద్రిత గలుగునుగదా. అట్లయిట భేరీభాంకృతి యనెడి యుఱుముచేత పట్టాభిషేకజలధార యనెడి వర్షధార సూచితమయ్యెననియు, ఆ వర్షధారచేత క్షుద్రరాజుల వలని బాధ యనెడి తాపము భూమికిఁ దీసిపోయెననియు, పిదప దానజలధారా ప్రవాహము చేత భూమికి రసార్ద్రిత గలిగెననియుఁ జెప్పంబడినది. తాపమనఁగా వేఁడిమియు, వేదనయు. రసార్ద్రిత యనఁగా జలమునఁదడియుటయు, సంతోషాది రసమునఁ దోఁగి (యనఁగాఁ గూడి) యుండుటయు నగును. కావున భూదేవి యనెడి నాయికపరముగా- రాజు పట్టాభిషేకమున నాయికను జేపట్టఁగానే యది యంతకు ముందు క్షుద్రులవలనఁ బడిన వేదన తోడనే తీతినదయ్యె ననియుఁ, బిదప రాజు కోరినది యిచ్చి యుపలాలింప నిరంతరము సంతోషరసమునఁ దేలుచుండె ననియు భావము వ్యంజితమగుచున్నది. మఱియు 'అంభోధివసన...కుంభినీవలయ సంభరణ' యనుటచే ఆ నాయిక మంచి వలువ గట్టికొని, కంకణములు దొడిగికొని,పట్టాభిషేకమున భేర్యాది వాద్య ధ్వనులు చెలఁగ రాజును జేపట్టెననియు ధ్వనితము. ఇంతకు మును పా నాయిక దివ్యవస్త్రధారణ కంకణాద్యలంకరణములు లేక సొంపుదూలి యుండెననియు సూచితము. 'సముత్తంభిత' అను విశేషణము మిక్కిలి పయికెత్తఁబడిన కలశములనుండి పడు జలధారలు పొడవునుండి కురియు వర్ష ధారల ననుకరించుటకై యుపయుక్తము. ప్రవాహశబ్దముచే నద్యాదిగా దానము లొసంగుట తెలియునది. ఇట భూమికిఁ బట్టాభిషేకసమయమందుఁ దాపనివారణమును, భద్రప్రాప్తి(యనఁగా- నిష్టావాప్తి)యుఁ గలిగె ననుటచే పట్టాభిషేకసమయమందే సకలోపద్రవములు నివర్తించెననియుఁ బ్రజలకు సమస్తాభీష్టము లొనఁగూడెననియు, పట్టాభిషేకానంతరము రాజు నిత్యము నర్థులకు నవ్వా రిగా దానము లిచ్చుచున్నాఁడనియు నాశయము. ఇట అతిశయోక్తి, అపహ్నవము, రూపకము, కావ్యలింగము నలంకారములు.

అసమ...సితవాహుండును - అసమ = సమానరహితమయిన, సమర = యుద్ధమందలి, సముత్సాహ = మిక్కుటమయిన యత్నముచేతను, సాహస = తెగువచేతను, హసిత = పరిహాసము చేయఁబడిన, సితవాహుండును = (శ్వేతవాహనుఁడయిన) అర్జునుఁడును - యుద్ధములందర్జునునికంటె నతిశయించిన యుత్సాహమును, సాహసమును గలవాఁడనుట.

అభంగ...వైభవుండును - అభంగ = భంగములేనిదియు, భువన మంగళ సర్వస్వ = జగన్మంగళమునకు యావద్ధనమైనదియు - జగన్మంగళసారమయినది యనుట. మరకతదండ = మరకత రత్నమయమయిన కాఁడ గలిగినదియు, అగు, పుండరీక = శ్వేతచ్ఛత్రమనెడి, అభంగ = అలులు లేనిదియు, భువన మంగళ సర్వస్వ = ఉదకమంగళమునకు యావద్ధనమయినదియు - ఉదకమంగళసారమయినది యనుట. మరకతదండ = మరకతమణివలెఁ బచ్చనయిన తూఁడు గలిగినదియు, అగు, పుండరీక = తెల్లదామరయొక్క, అగ్ర = కొనయందలి, వర్ణనీయ =స్తుతింపఁదగిన, సువర్ణకలశ= బంగారపుఁ గలశమనెడి, కర్ణికా = దిమ్మెయందు, అధిష్ఠిత = నివసించిన, రాజ్యలక్ష్మి = రాజ్యలక్ష్మియొక్క, రత్న +ఉపధాన = కెంపుల యొఱగుడు బిల్లయొక్క, ఆడంబర = విజృంభణమునకు, సంబోధక = తెలియఁబఱచునట్టి - అనఁగా ఒరగుడుబిల్ల విలాసమును గనఁబఱుచుచున్న యనుట, అంబురుహబంధుబింబ = (తామరలకు చుట్టమయిన) సూర్యుని బింబముయొక్క, అనుబింబ = ప్రతిఫలనముయొక్క, వైభవుఁడును = విభవము గలవాఁడును - సూర్యునిబింబము విభవముతోఁ బ్రతిఫలించి కెంపుల యొరగుదిండువలె చెలువు గులుకుచుఁ జూపట్టుచున్నది యనుట. లక్ష్మి తామరయందు వసించునది కనుక, నిట పచ్చమణిమయమయిన కాఁడగల శ్వేతచ్ఛత్రమును పచ్చనితూఁడుగల తెల్లదామరగాను, ఆ ఛత్రముమీఁది బంగారు కలశమును ఆ తామర నడిమి మిద్దెగాను రూపించి, యా శ్వేతచ్ఛత్రముయొక్క బంగారు కలశమనెడి శ్వేతపద్మముయొక్క కర్ణికయందు రాజ్యలక్ష్మి వసించునట్లు చెప్పినాఁడు. ఆ బంగారు కలశమందు సూర్యబింబము ప్రతిఫలింపఁగా నా ప్రతిబింబ మందలి రాజ్యలక్ష్మికిఁ గెంపుల యొరగుబిల్లవలె నుండునట్లు వర్ణించినాఁడు. శ్వేతచ్ఛత్రము రాజ్యసంపత్తికి ద్యోతకము గనుక నందు రాజ్యలక్ష్మి వసించునట్లు చెప్పఁబడెను. అఖండభూమండలమును జయించి, శ్వేతచ్ఛత్రము దాల్చి, రాచఠీవిపు సిరి యెంతయుఁ గులుకుచున్నాఁడని తాత్పర్యము. ఇట అలం. ఉత్ప్రేక్ష రూపకానుప్రాణితము. 'భఙ్గస్తరఙ్గే రుగ్భేదే భేదే జయవిపర్యయే' 'భువనం విష్టపే లోకే సలిలేఽపి వియత్యపి' అని విశ్వము. 'మకరవక్త్రాజ్జాతం మరకతమ్' మకరమునోటనుండి పుట్టినది మరకతమని వ్యుత్పత్తి. 'ప్రసహ్య మణిముద్ధరేన్మకరవక్త్రదంష్ట్రాన్తరాత్' ఇత్యాదులచే మొసలినోటనుండియు రత్నములు పుట్టునని ప్రసిద్ధి. ఈ శబ్దముంబోలె, 'పశ్యక - కశ్యప' 'హింసికా - సింహికా' ఇత్యాదులు వర్ణవ్యత్యయసిద్ధములయినవని యెఱుంగునది. 'పుణ్డరీకం సితచ్ఛత్రే కుష్ఠభేదే సితామ్బుజే' అని నానార్థరత్నమాల.

త్రైలోక్య...ప్రాభవుండును - త్రైలోక్య = మూఁడు లోకములవారిచేత, విసుత=స్తోత్రము చేయఁబడిన, చాళుక్యనారాయణాంక = చాళుక్యనారాయణ బిరుదమనెడి, నారాయణాంక = నారాయణ నామముచేత, సంకల్పిత = సంకల్పింపఁబడిన, అశేషపోషణ = సమస్త జనులను పోషించుటయందలి, ప్రాభవుండును = సామర్థ్యము గలవాఁడును, నారాయణమూర్తి సర్వజగత్పోషకుఁడగుట ప్రసిద్ధము. అట్లె సమస్తజనపోషకుండగుటంబట్టి ముల్లోకములు గొనియాడునట్లు చాళుక్యనారాయణుఁడనెడి బిరుదము రాజునకుఁ గలిగెనని భావము.అలం. శ్లేషమూలాధ్యవసాయము.

కృపాణ... భేదనుండును - కృపాణ = ఖడ్గమనెడు, కృష్ణ = కృష్ణనామముగల విష్ణువు చేత, నిర్మథ్యమాన = లెస్సగా మథింపఁబడుచున్న, (చిలుకఁబడుచున్న యని విష్ణుపరముగాను,

కలఁగింపఁబడుచున్న యని ఖడ్డపరముగాను గ్రహించునది.) రణార్ణవ = యుద్ధమనెడి సముద్రప పలన, సముత్పన్న = పుట్టిన, విజయలక్ష్మి = విజయసమృద్ధి యనెడు లక్ష్మిచేత, నిక్షిప్త = నిగిడింపఁబడిన, నిరుపమ = సాటిలేని, నిరీక్షణ = చూపులయొక్క, నర్మకర = విలాసమును చేయుచున్న - నిరీక్షణములో యన్నట్లు చూపట్టుచున్న యనుట. మకరపతాకా = మకరాకారములు చిత్రింపఁబడియున్న టెక్కెములయొక్క, ఆలోకనమాత్ర = చూచుట మాత్రముచేత, సంపాదిత= సంపాదింపఁబడిన, కంప = వడఁకును, స్వేద = చెమటయుఁ గలిగిన, భీరూభవత్ = భయశీలు రగుచున్న, నానా = సమస్తమయిన, వజీర = మ్లేచ్ఛప్రధానులయొక్క, సేనా = సైన్యముల యొక్క, మాన = గర్వమును, భేదనుండును = పోఁగొట్టినవాఁడును. లక్ష్మి విష్ణువుచేఁ జిలుకంబడిన సముద్రమునఁ బుట్టినదిగావున విజయలక్ష్మి పుట్టుటకై ఖడ్డమనెడి విష్ణువుచే మథింపఁబడు యుద్ధమనెడి సముద్రమును జెప్పినాఁడు. అట్లు పుట్టినలక్ష్మియొక్క నిరీక్షణములవలె మకరపతాక లొప్పుననియు, ఆ నిరీక్షణములను జూచిన మాత్రమునచే వజీరసైనికులు కంపస్వేదముల నెడు శృంగారానుభావముల నొందిరనియు నర్థము. కంపస్వేదములు శృంగారరసమునకును, భయానకరసమునకును సాధారణములు గనుక భీరూభవద్వజీరసేనలకు భయానకరసమువలనఁ గలిగిన కంపస్వేదములను శృంగారరసమువలనఁ గలిగిన కంపస్వేదములుగా నధ్యవసించినాఁడు. విష్ణువు నల్లని యవతారమగు కృష్ణునిఁ జెప్పుట ఖడ్గము నలుపుగనుక. రాజు మహాయుద్ధమున ఖడ్గముచే వజీరసేనలను గలంచి నలంచి జయలక్ష్మిని బొందుటచే నా శత్రువులు భయముగొని యతని మకరపతాకలను జూచిన మాత్రమునచే వడఁకుచుఁ జెమర్చుచు నుందురు. ఇఁక నెదుర్చుట యెక్కడిదని తాత్పర్యము. ఇట రూపకసంకీర్ణ రసవదలంకారము. శ్రీరామ...వాదనుండును - శ్రీరామచంద్ర = శ్రీరామస్వామియొక్క, చరణకమలయుగళ = పాదారవిందముల జంటనుగూర్చి, అభివాదనుండును=నమస్కారములు గలవాఁడును-శ్రీరామపాదాబ్జయుగళమునకు నమస్కరించువాఁడనుట.

ఆత్రేయగోత్ర పావనుండును = ఆత్రేయగోత్రమును పవిత్రముచేయువాఁడును - ఆ గోత్రమునఁ బుట్టినవాఁడనుట. అఖిల...పునరుజ్జీవనుండును - అఖిల = సమస్తమయిన, కర్ణాటరాజ్య = కర్ణాటరాజ్యమునయొక్క, పునరుజ్జీవనుండును = మరల నుద్ధరించుట గలవాఁడును, శ్రీరంగ... చంద్రుఁడును - శ్రీరంగరాజరత్న = శ్రీరంగరాజశ్రేష్ఠుఁడనెడు, రత్నాకర = సముద్రునకు, పూర్ణచంద్రుండును = నిండుచంద్రుఁడును, అగు, తిరుమలరాయ దేవేంద్రుఁడు = తిరుమలరాయ శ్రేష్ఠుఁడు. ఇంతవఱకును జతగా నంత్యనియమములు చెప్పినాఁడు. నిస్తంద్రవిభవసాంద్రుండై - నిస్తంద్ర = కలంకలేని - నిర్దుష్టమయిన, విభవ = ఐశ్వర్యముచేత, సాంద్రుఁడై = పరిపూర్ణుఁడై, ఒక్కనాఁడు = ఒకదినమందు.

ఇట మీఁద రాజు సభామంటపమును క్షీరసముద్రముగాను, సింహాసనమును శ్వేతద్వీపముగాను, రాజును ఆదినారాయణమూర్తిగాను వర్ణించుదున్నాఁడు. వజ్ర...విలాసంబు - వజ్రకీలిత = వజ్రమణులు దాపిన, ద్వారబంధ = ద్వారబంధమందు - లక్ష్మికమ్మాయందు, బంధుర = సుందరమగు, లక్ష్మివిలాసంబు=లక్ష్మీప్రతిమయొక్క విలసనము, జనన...సొంపు - జననసమయ = జన్మించు సమయమందు, జల అంతఃలక్ష్యమాణ = జలములోపల నగపడుచున్న, జలజసదనా = లక్ష్మిదేవియొక్క, సమాగమన సంపద = వచ్చినట్టి వైభవమునయొక్క, సొంపు = శృంగారమును, సంపాదింపక = ఘటింపఁగా, లక్ష్మికమ్మాయందు దాపిన వజ్రమణుల తెల్లనికాంతులు తనపై ప్రసరించియుండఁగాఁ గనుపట్టుచున్న లక్ష్మీప్రతిమ, పాలకడలి తెల్లనినీటఁ దడిసి వెలువడుచున్న లక్ష్మీదేవివలె అతిమనోహరముగాను,ఆశ్చర్యకరముగాను జూపట్టుచుండెనని భావము.అలం.నిదర్శన.

సాభోగ...సంచారంబులు, సాభోగ=పరిపూర్ణతతోఁగూడిన -నిండుపఱపుగలయనుట - విశాలములయినయని భావము. యవనికా=తెరయొక్క, అభ్యంతర=లోపలనుండి, సద్యః=అప్పుడే, సముద్యత=వెలువడిరానుంకించుచున్న, యంత్రపాంచాలికా=కీలుబొమ్మలయొక్క, సంచారంబులు=ప్రచారములు-మెలఁకువలు, జిలుగుతరంగలమఱుంగు=పెనఁగొన్న అలలమాటును, తొఱఁగి= విడిచి, వచ్చినచ్చరమెఱుఁగుఁబోండ్లు తెఱంగులు=వచ్చుచున్న యప్సరఃస్త్రీలయొక్క విధములను, ఎఱిఁగింపఁ= తెలియఁజేయుచుండఁగా - విఱీవియైన తెరలమాటునుండి తోఁచే వెడలి రాఁజూచునట్లున్న కీలుబొమ్మలు సముద్రపుదట్టంపు టలలలోనుండి వెలువడుచున్న యప్సరఃస్త్రీలవలె నుండెననుట. సముద్రపు పఱపు ననుకరించుటకు తెరకు 'సాభోగ' యని విశేషణము. సముద్రపుటలలకును తెరముడుతలకును సాదృశ్యము. అప్సరఃస్త్రీలతోఁ బోల్చుటచే కీలుబొమ్మల సౌందర్యాతిశయము ద్యోతితము. అలం. ఉపమ. 'పాఞ్చాలికా పుత్రికా స్యా ద్వ్యస్థిదన్తాదిభిఃకృతా' అని అమ. 'తరంగము'నకు చరితాదులలోనిదిగాన 'తరంగ' యని రూపమని బాలవ్యా. 'అంభోధితరఁగలగమి' యనుప్రయోగమునుబట్టి 'తరఁగ' వైకృతమనియు, అరసున్నకు నిండుసున్నరాఁగా 'తరంగ' యని సిద్ధించెననియు శబ్దర.

చంద్ర...వదనంబులు - చంద్రకాంత = చంద్రకాంతమణులచే రచితములయిన, భిత్తి = గోడలయందు, బింబిత = ప్రతిఫలించిన, చంద్రాననా = చంద్రునివంటి ముఖముగల స్త్రీలయొక్క, వదనంబులు = ముఖములు, తరంగ...యందంబుల్ - తరంగభక్తి = అలల విభాగముచేత - వేఱువేఱు పెక్కులుగా అల లేర్పడియుండుటచేత ననుట - లేక భక్తియనఁగా రచన మనియు నర్థముగనుక తరంగముల రచనచేత, బహూకృత = అనేకములుగాఁ జేయఁబడిన, నవ = నూతనమయిన-క్రొత్తగాఁబుట్టిన యనుట. ఇందు బింబంబుల = చంద్రుని బింబములయొక్క, అందంబులు = చక్కఁదనములను, పొందుపఱుపఁ = అలవఱుచుచుండఁగా - చంద్రకాంతపు గోడలయందుఁ బ్రతిబింబించు స్త్రీల చందురునివంటి మొగంబులు పెక్కులయిన యలలందుఁ బెక్కులుగాఁ బ్రతిబింబించు చున్న యప్పుడు పుట్టిన చంద్రుని ప్రతిబింబములవలెఁ జెలువుగులుకుచుండె నని యర్థము. అలం. నిదర్శన.

అభినవ . విశేషంబులు - అభినవ = మిక్కిలియు నూతనములయిన, స్ఫటిక + ఉపల = పటికపురాలచేత, సంస్థాపిత = స్థాపింపఁబడినవి యగు, సోపానపార్శ్వ = మెట్లప్రక్కల యందలి, కరికర ఆకార = ఏనుఁగుతుండములవంటి యాకారములుగాఁ దీర్పఁబడిన, రేఖావిశేషంబులు = రేఖాభేదములు, సప్రతి...ప్రచారంబుల్ - సప్రతిచ్ఛాయ = ప్రతిబింబముతోఁ గూడునట్లులుగా, సంజాయమాన = జన్మించుచున్న, సంక్రందన వేదండ = (ఇంద్రుని యేనుంగయిన) ఐరావతము యొక్క, శుండాదండ = దండమువంటి తొండములయొక్క, ప్రచారంబుల్ = విధములను, పచరింపఁ = నెఱపుచుండఁగా - అచ్చంపుఁ బటికపురాలతోఁగట్టఁబడిన మెట్లకిరుప్రక్కల ఊఁత పట్టులుగా నున్న గోడలయందో, లేక మదురులందో, ఏనుఁగుతుండములవలె రేఖలు తీర్పఁబడియున్నవనియు, అవి సముద్రపుటలలనుండి తొండము ముందుపడ ఐరావతము లేచుచున్నపుడు దానితొండమును ఆ తొండములయొక్క ప్రతిబింబములనును బోలియుండెననియు భావము. తెల్లని పటికపురాల మెట్లు పాలసముద్రపు తెల్లని యలలుగాను, మెట్లపయి నున్న కరికరాకారరేఖలు అలలనుండి పయికిలేచుచున్న యైరావతము తొండమును దాని ప్రతిబింబములునుగాను నుండెనని తెలియునది. 'సంజాయమాన' అను వర్తమాన క్రియ ఐరావతము పుట్టుచున్నయవస్థయందుండుటను దెలుపుటకు. కావునఁ దానిదేహమంతయుఁగాక తొండము మాత్రమే యలలనుండి పయికిఁ బొడ

నూపుట. అట్లా తొండము పయికిలేచుటచే దానికిఁ బ్రతిబింబములు పెక్కులు గలిగెననియు, కాన యిలలపయిని యా తొండమునకును, దాని ప్రతిబింబములకును మెట్లపయిని కరికరాకారరేఖలతో సాదృశ్యముకలిగెననియుఁ దెలియునది. కరికరాకారరేఖలను పటికపుశాలయందుఁ దీర్చుట ఐరావతముయొక్క తెల్లనితొండముతో సాటికై. అలం. నిదర్శన.

కలశవారాశి చెలువునక = పాలసముద్రమువలె, పొలుపు...రాజంబునక - పొలుపు అలరు = ఒప్పుచున్నట్టి, విమల = స్వచ్ఛమయిన, పట్టాంబర = పట్టువస్త్రముయొక్క, వితాన = మేలు కట్టుచేత, 'అస్త్రీ వితాన ముల్లోచఁ' అని అమ. వికోతమాన = మిక్కిలియుఁ బ్రకాశించుచున్న, మహాస్థానభవన రాజంబునక = గొప్పదియైన యాస్థానమంటపశ్రేష్ఠమందు - ఆస్థానమంటపమునకుఁ దెల్లపట్టు మేలుకట్టును జెప్పుట పాలసముద్రముతోడి సాదృశ్యాతిశయమునకు. పాలసముద్రముతో నాస్థాన మంటపమును బోల్చినపుడు, ఆ సముద్రమునఁ బుట్టిన లక్ష్మి, యప్సరసలు, చంద్రుఁడు, ఐరావత మనెడి వీనికి సాటిగాఁ ద్వారబంధలక్ష్మీప్రభృతులను జెప్పినాఁడు. తెలిదీవి శ్వేక = శ్వేతద్వీపము మురువున, (శ్వేత-యన్యదేశ్యము.) అలరు...సింహాసనంబునక - అలరు = ఒప్పుచున్న, అమూల్య = విలువలేని, ముక్తామయ = ముత్యములచే నయిన, మిక్కిలియు ముత్యములుగూర్చి రచింపఁబడిన యనుట. సింహాసనంబునక = సింహాసనమందు, (పాలసముద్రమందు శ్వేతద్వీప ముండుట ప్రసిద్ధము. శ్వేతద్వీపముతోడి సామ్యముకొఱకు సింహాసనమును ముక్తామయ మన్నాఁడు.) సుఖాసీనుఁడై = సుఖముగాఁ గూర్చున్నవాఁడై.

సామంత...పరంపరక - సామంత = సామంతరాజులయొక్క, మకుట = కిరీటముల యొక్క, ఘట్టన = ఒరపిళ్లచేత, జాత = పుట్టిన, జాతరూపరేణు = బంగారపు రజముయొక్క, 'చామీకరం జాతరూపమ్' అని అమ. పరంపరక = వరుసచేత, పీతాంబరత్వంబు = పచ్చనివస్త్రి ములు గలవారగుటను - విష్ణుసారూప్యము నని భావము. వహించిన మిత్రవర్గంబుతోక = తాల్చిన స్నేహితుల సమూహముతో - సామంతరాజుల కిరీటముల రాపిడిచే రాలి బంగారపుదుమ్ము పయిఁ బయిఁ బర్వుటవలనఁ గొలువున నున్న స్నేహితుల వస్త్రిములన్నియు బంగారువస్త్రిములవలె నుండెనని భావము జాతరూపరేణువునకుఁ బరంపరను జెప్పుటవలన పయిఁబయిని ఎడతెగక పర్వు టకు లెక్కలేని కిరీటముల రాపిడి వలయుటయు, దానిచే సామంతులు లెక్కకు మీఱినవారై క్రిక్కిఱిసికొలుచుటయు, దానిచే కృతిపతి సార్వభౌముఁడగుటయు వ్యంజితములు. అలం. శ్లేషము.

సారూప్య...పరాయణుండు - సారూప్య = సమానరూపత్వముచేత - విష్ణువు పీతాంబరుఁ డయినట్టె తామును బీతాంబరులగుటచేత ననుట. దేదీప్యమాన = మిక్కిలి ప్రకాశించుచున్న, భక్త = భక్తులయొక్క, ఉపలాలన = బుజ్జగించుటయందు - భక్తులను బుజ్జగించుటయం దనుట. పరాయణుండు = ఆసక్తుఁడయినవాఁడు, అగు ఆదినారాయణుని కరణిక = అయినట్టి శ్వేత ద్వీపవాసుఁడయిన ఆదినారాయణమూర్తివలె - విష్ణువు భక్తులకు సారూప్యమొసంగుట ప్రతి ప్రసిద్ధము. పీతాంబరుఁడనఁగా పచ్చనివస్త్రిముగలవాఁడనియు, విష్ణువనియు నర్థములుగావున రాజును బీతాంబరుఁడయిన యాదినారాయణునిఁగా వర్ణించి, సామంతరాజుల కిరీటములబంగారుపొడి పర్వుటచే బీతాంబరులయిన (అనఁగా పచ్చని వలువగలవారయిన) యతని మిత్రులను పీతాంబరు లనుగా (విష్ణువులనుగా) శ్లేషముచే నధ్యవసించి, పీతాంబరత్వమందు విష్ణువునకును, నతని భక్తులకుం బోలె రాజునకును, నతని మిత్రులకును సారూప్యము చెప్పినాఁడు. సిరులక = సకలసంపదలచేత - లక్ష్మి మొదలయిన వారలచేత నని యర్థాంతరము. ఇరవొందుచుక = ఒప్పుచున్నవాఁడై. ముందరి పద్యముతో నన్వయము. ఒక్కనాఁ డన్నది మొదలుకొని ఉపమ యలంకారము.

సీ. కటకేంద్రుఁడంపినగంధసింధురము లా,త్మస్వామిమాఱుహస్తములు మొగువ
హయనాథుఁ డంపినహారులు కైజామోర, లార్చుచుఁ బతికి జోహారుసేయ
నావాడపతి పంపినయమూల్యకటకముల్,కర్తపేరుగఁ బదాగ్రములఁ బెనఁగఁ
బాండ్యేశుఁ డంపిన భర్మంబు లధిపతి, ప్రతిగా నిజాంకము ద్రిలు వహింప

తే. శౌర్యకీర్తులతో వచ్చు సకలదిఙ్న, రేంద్రరాజ్యేందిరమాడిక్ నిగురుఁబోండ్లు
చటులమాణిక్యమయదండచారుచామ,రములు వీవంగఁ బేరోలగమున నుండి.

అ. కటకేంద్రుఁడు = కటకపురిరాజు - అనఁగా గజపతి, అంపిన గంధసింధురములు = పంపిన మదపు టేనుఁగులు, ఆత్మస్వామి మాఱు = తమ యధిపతికి బదులుగా, హస్తములు మొగువక్ = చేతులు జోడించి మ్రొక్కఁగానని యర్థము. (హస్తశబ్దము 'హస్తో నక్షత్రభేదే స్యా త్కరేభ కరయోరపి' అని విశ్వనిఘంటుచొప్పున గజతుండమునందును వర్తించును; కనుక తుండ ములు ముడువఁగానని భావము.) హయనాథుఁడు = అశ్వపతి, పంపిన, హారులు = గుఱ్ఱములు, కైజా మోరలు = కళ్లెముతో వెనుకకు బిగించిన మూతులు, ఆర్చుచుక్ = అల్లార్చుచు, పతికిక్ = తమ యేలికకుఁగాను - తమరాజునకుఁ బ్రతిగాననుట. జోహారుసేయక్ = దండములు పెట్టఁగా; నావాడ పతి = నావాడ దేశపు రాజు, పంపిన, అమూల్యకటకముల్ = విలువలేనట్టి గండపెండేరములు, కర్తపేరుగక్ = తమయధిపునిపేరుగా, పదాగ్రములక్ = పాదాగ్రములయందు, పెనఁగక్ = పెనఁచుకొనఁగా - ధరింపఁబడఁగా. (తమరాజు తిరుమలదేవరాయని పాదాగ్రములనుబట్టికొని మ్రొక్కినట్లుగా తాము పాదాగ్రములఁ దగిలియుండెనని 'పెనఁగు' శబ్ద సారస్యము.) పాండ్యే శుఁడు = పాండ్యదేశాధిపతి, పంపిన, భర్మంబులు = సువర్ణములు, అధిపతి ప్రతిగాక్ = తమ రాజునకు బదులుగా, (ఇక్కడ ప్రతియనునది "దేశ్యపదము 'ప్రతిమాటలేఁటికిఁ బలుకవయ్య' అని శబ్దానుశాసనుఁడు; ఉపసర్గమని భ్రమింపవలదు" అని సోమ కవి. శబ్దరత్నాకరమున సాంస్కృతి కావ్యయ మని యున్నది.) నిజ = తనయొక్క, అంకముద్రలు = లాంఛన మయిన వరాహాము ముద్రలను, వహింపక్ = మోమ్మున ధరింపఁగా ననుట - మోమ్మునందు పతిలాంఛనపుముద్రలు ధరించుట భృత్యలక్షణము. అంకమనఁగా లాంఛనమునకును, నామమునకును పేరుగనుక, అవి బంగారు నాణెములు గావింపఁబడి రాజునామపు ముద్రలు దాల్చియుండె నని భావము.

శౌర్యకీర్తులతోక్ = వారివారి ప్రతాపకీర్తులతోఁగూడ, వచ్చు...మాడిక్కక్ - వచ్చు = వచ్చినట్టి, సకలదిక్ +నరేంద్ర = సమస్తదిక్కులయందుండు రాజులయొక్క, రాజ్య+ఇందిరల మాడిక్క = రాజ్యలక్ష్ములలో యన్నట్లు, ఇగురుఁబోండ్లు = స్త్రీలు; చటుల...చామరములు - చటుల = ప్రకాశమానములయిన, మాణిక్యమయ = పద్మరాగమణి వికారములయిన, దండ = కాఁడలచేత, చారు = సుందరములయిన, చామరములక్ = వింజామరలను, వీవంగక్ = వీచు చుండఁగా. ప్రతాప మెట్టినిదనియుఁ, గీర్తి తెల్లనిదనియుఁ గవిసమయము. కనుకఁ బ్రతాపమున కును - పద్మరాగమణి దండములకును, గీర్తికిని - వింజామరలకును, రాజ్యలక్ష్ములకును - చామర గ్రాహిణులయిన స్త్రీలకును ఔపమ్యము దెలియునది. పేరోలగమునసుండి = పెద్దకొలువున నున్న వాఁడై. ముందటిపద్యముతో నన్వయము.

శౌర్యకీర్తులతోవచ్చు రాజ్యేందిరలనెడి యుపమాన మప్రసిద్ధముగనుక నలంకార ముత్ప్రేక్ష. మఱి సీసపాదములు మూఁడవ నాలఱవదానియం దతిశయోక్తి. మఱియు నిట సమస్తరాజులంపిన

యుపాయనములతో వెలుంగుటను జెప్పుటచే సకలదిగ్విజయమును, దత్ప్రియుక్తమయిన రాజాధిరాజత్వ వైభవమును కృతిపతికి వర్ణితములయ్యెనని తెలియునది. ఉదాత్తాలంకారము.

తా. కటకదేశపురాజయిన గజపతి పంపిన మదపుటేనుఁగులు తమరాజునకు బదులుగా హస్తములు మోడ్చినట్లు తొండములు మడువఁగా, అశ్వపతిపంపిన గుఱ్ఱములు కళ్లెముచే వెనుకకు బిగింపఁబడిన మోరల నల్లలార్చుచుఁ దమ యేలికకుగాను దండముపెట్టఁగా, నావాడదేశపురాజు పంపిన వెలలేనిగండపెండేరములు తమయేలిక పేరుగా నడుగులయందుఁ బెనఁచుకొని యుండఁగా, పాండ్యరాజంపిన బంగారములు తమపతికి బదులుగా మ్రొమ్మున తనలాంఛనమయిన వరాహపు ముద్రలు దాల్చు భృత్యులవలె నాణెములై తన నామపు ముద్రలు దాల్చియుండఁగా, ఆయా దిక్కుల రాజులందఱు ప్రతాపకీర్తులతోఁగూడి వారివారి రాజ్యలక్ష్ములు వచ్చెనో యన్నట్లు ప్రకాశించుచున్న కెంపులకాఁడలు గల తెల్లని చామరములను బట్టుకొని, పూవుఁబోఁడ్లు వీచుచుండఁగాఁ బెద్దకొలువున్నవాఁడై.

మ. ననుఁ శ్రీరామపదారవిందభజనా నందుఁ జగత్ప్రాణనం
దనకారుణ్య కటాక్షలబ్ధకవితా ధారాసుధారాశిసం
జనితైకైకదినప్రబంధ ఘటికా సద్యశ్శత గ్రంథక
ల్పను సంగీతకళారహస్యనిధిఁ బి ల్వం బంచి పల్కుం గృపన్. 16

అ. శ్రీరామ...నందుఁ - శ్రీరామ = శ్రీరాముని యొక్క, పదారవింద = పాదపద్మముల యొక్క, భజన = సేవయందలి, ఆనందుఁ = సంతోషముగలవాఁడును, జగత్ప్రాణ...కల్పను-జగత్ప్రాణనందన = వాయుకుమారుఁడయిన హనుమంతుని యొక్క, కారుణ్యకటాక్ష = కరుణతోడి కడకంటి చూపుచేత, లబ్ధ=పొందఁబడిన, కవితాధారా=కవిత్వధారయనెడి, సుధారాశి=అమృతరాశినుండి, సంజనిత = పుట్టుచున్న, ఏకైకదినప్రబంధ = ఒకొక్కదినమునకు ఒకొక్క ప్రబంధము యొక్కయు, ఘటికాసద్యశ్శతగ్రంథ = ఒక గడియలో యొక శతకము యొక్కయు, కల్పనుఁ = కల్పించుటగలవాఁడును, (హనుమంతుని కృపావీక్షణమువలనఁ గవిత్వధార యమృతరాశివలె నుప్పతిల్లఁగా దినమున కొక్క ప్రబంధమును, గడికొక్క శతకమును రచించువాఁడయ్యెననుట. కవిత్వమునకు 'ధారా' యనుటచే నిరతిశయసులభనిరర్గళ విహారమును, 'సుధారాశి' యనుటచే నత్యంత భోగ్యత్వమును వ్యంజితములు. దినమున కొక్క ప్రబంధము చెప్పువాఁడనని స్వాతిశయము ప్రకటించియు, హనుమంతుని కృపాకటాక్షముచే నది గలిగినట్లు చెప్పుటచే వినయము ననుసంధించినాఁడు.) సంగీతకళారహస్యనిధిఁ - సంగీతకళా=సంగీతవిద్యయొక్క, రహస్య=మర్మములకు, నిధిఁ =పాత్రమైనవాఁడును, అగు, ననుఁ = నన్ను, పిల్వఁ పంచి = పిలిపించి, కృపఁ = దయారసముచేత, పల్కెఁ = ఇట్లనిచెప్పెను. చెప్పినదానిని మీఁదిపద్యమునఁ జెప్పుచున్నాఁడు. జగత్ప్రాణనందనుఁడనుచో జగత్ప్రాణశబ్దము సాభిప్రాయముగనుక పరికరాంకుర మలంకారము. జగత్తునకుఁ బ్రాణభూతుఁడయినవాని కుమారుఁడగుటచేఁ దానును జగత్తునకు బ్రాణభూతుఁడును, సధికమహత్వము గలవాఁడు నగునని యాశయము. 'జగత్...రాశి' యనుట పృథక్పదమని సోమకవి. అలం. రూపకము సావయవము.

• తా. శ్రీరాముని పాదారవిందములను సేవించుటయం దానందముగలిగి వాయుకుమారుఁడగు హనుమంతుని కృపాకటాక్షమువలన కవిత్వధార యమృతరాశివలె నుప్పతిల్లుటచే దినమున కొక్క ప్రబంధమును, గడియ కొక్క శతకమును రచించువాఁడనై సంగీతవిద్యామర్మములకెల్లఁ బట్టయినట్టి నన్ను దయతోఁ బిలువనంపి.

శా. శ్రీరామక్షితిపుఁ మదగ్రజు జయ శ్రీలోలు నానాకలా
పారీణుఁ బహుసంస్కృతాంధ్రకృతులం బల్మాఱు మెప్పించి త
త్కారుణ్యంబున రత్నహారహయవే దండాగ్రహారాదిస
త్కారం బందితి రామభూషణకవీ ధన్యుండ వీ వన్నిటన్. 17

అ. నానాకలాపారీణుఁ - నానా = అనేకములయిన, కళా = విద్యలందు, పారీణుఁ = దరిముట్టినవాఁడును - గడిదేఱినవాఁడనుట. జయశ్రీలోలుఁ = జయలక్ష్మియం దాసక్తుఁడయిన వాఁడును, మత్ అగ్రజుఁ = నాకు అన్నయైనవాఁడును, అగు, శ్రీరామక్షితిపుఁ =సంపద్యుక్తుఁడయిన రామదేవరాయలను, బహు సంస్కృత ఆంధ్ర కృతులఁ = అనేకములయిన సంస్కృత తాంధ్ర భాషాకావ్యములచేత, పల్మాఱు = పెక్కుమాఱులు, మెప్పించి = మెచ్చుకొనునట్లు చేసి, తత్కారుణ్యంబునఁ = అతని దయచేత, రత్న ...సత్కారంబు - రత్నహార = మణిహారములును, హయ = గుఱ్ఱములును, వేదండ = ఏనుఁగులును, అగ్రహార = అగ్రహారములును, ఆది = మొదలుగాఁగల, సత్కారంబు = సమ్మానమును, అందితి = పొందితివి, రామభూషణకవీ = రామభూషణుఁడను పేరుగల కవీ, నీవు, అన్నిటఁ = సమస్తవిధములను, ధన్యుండవు = కృతార్థుఁడవు.

వేదండమన్నచోట 'వేద స్సామవేదః అస్యో జనకారణం యస్యేతి వేదణ్ణఃి' సామవేదము అండముగా - అనఁగా జనకారణముగాఁ - గలదిగాన వేదండమని వ్యుత్పాదకమగు విగ్రహము. ఈ శబ్దము శకంధ్వాదిగణములోనిది గనుక సవర్ణదీర్ఘముగాక పరరూపము వచ్చినది. శకంధ్వాదులందు స్వరవ్యంజనములు రెండును యతులగును గాన దీని 'ద'కారము యతియగుట చెల్లుచున్నది. శ్రీరామదేవరాయలు నానాకలాపారీణుండగుటంబట్టియే బహుసంస్కృతాంధ్రకృతులచే మెప్పించుటఘటించినది. అతనిని బల్మాఱు మెప్పించుటచేత రత్నహారాది బహువిధసత్కారముఁ బొందఁగలుగుటయు, దానంజేసి యన్నిట ధన్యుండగుటయు సిద్ధించుచున్నది. అలం. కావ్యలింగము.

తా. నానావిద్యలయం దాతితేఱినవాఁడును, జయలక్ష్మీపరాయణుఁడు నగు మాయన్న శ్రీరామదేవరాయలను నీవు పెక్కు సంస్కృతకావ్యములచేతను, నాంధ్రకృతులచేతను మాటిమాటికి మెప్పించి, యతని కరుణవలన రత్నహారాది బహుసమ్మానములను బొందితివి. రామభూషణకవీ! అన్నివిధముల నీవు కృతార్థుఁడవు.

గీ. తరుతటాకాదిసంతతుల్ ధరణి నెచట
నిలిపి రచటనే యుండు వా నికిని గృతిము
ఖంబుననె విశ్వవిఖ్యాతి గాన కృతియె
సంతతివతంస మది మాకు సంఘటింపు. 18

అ. తరు...సంతతుల్ -తరు=వృక్షములు-వృక్షవన ప్రతిష్ఠయనుట. తటాక =చెఱువును-చెఱువుఁ ద్రవ్వించుటయనుట. ఆది = మొదలుగాఁగల, సంతతులు=సంతానములు, ధరణిఁ = భూమియందు, ఎచటఁ = ఎక్కడ, నిలిపిరి=ప్రతిష్ఠించిరో - ప్రతిష్ఠింతురో యనుట. వర్తమానమునందు భూతము. అచటనే=అచ్చటనే, ఉండును. శ్లో. బ్రహ్మప్రతిష్ఠా సంతానం తటాకోవనమేవ చ। కృతిర్దేవాలయం చైవ నిక్షేపఃి సప్తసంతతిఃిి అగ్రహారప్రతిష్ఠ, సంతానము, తటాకము, వనము, కృతి, దేవాలయము, ధననిక్షేప మని సప్తసంతానములు. ఇందుఁ గృతితప్పఁ దక్కినసంతానములెక్కఁడఁ బ్రతిష్ఠింతురో

యక్కడనే యుండుననియుఁ గృతిమాత్రము సర్వత్ర వ్యాపించుననియుఁ జెప్పినాఁడు. వానికిని = తక్కిన యా సంతానములకును, కృతిముఖంబునకై=కృతిమూలమునకే, విశ్వవిఖ్యాతి=ప్రపంచమందుఁ బ్రసిద్ధికలుగును, కాన=కనుక, కృతియె =ప్రబంధమే, సంతతివతంసము = సంతానములలో శ్రేష్ఠమయినది. అది = ఆ కృతిని, (ద్వితీయకుఁ బ్రథమ.) మాకుఁ, సంఘటింపు = ఒడఁగూర్పుము - అనఁగా మా పేర ప్రబంధము రచింపు మని భావము.

తా. తోఁటపెట్టుట, చెఱువుద్రవ్వించుట మొదలయిన సంతానములు భూమియందెచటఁ బ్రతిష్ఠింతురో యచటనే యుండునుగాని కృతివలె నంతటను వ్యాపింపఁజాలవు. ఆ తీరున తటా కాది సంతానములును గృతి మూలమునఁ బ్రపంచమునఁ బ్రసిద్ధికి వచ్చును. కాఁబట్టి కృతియే సంతానములలో నెల్ల నుత్తమమయినది. కాన యట్టికృతి నొకటి మాపేర రచియింపుమా.

ఉ. కేవలకల్పనాకథలు గృత్రిమరత్నము లాద్యసత్కథల్
వావిరిఁ బుట్టురత్నము ల గృ వారితసత్కవికల్పనావిభూ
షావహపూర్వ్యవృత్తములు గృ సానలఁ దీరిన జాతిరత్నముల్
గావున నిట్టి మిశ్రకథ గృగా నొనరింపుము నేర్పు వెంపునన్. 19

అ. కేవలకల్పనాకథలు=పురాణములందుఁ జెప్పఁబడనివై కేవలము కవిచేతఁ గల్పింపఁబడిన కథలు, కృత్రిమరత్నములు=కల్లమణులు - గాజుపచ్చలు మొదలయినవానివంటి వనుట. ఆద్యసత్కథల్ =పూర్వులయిన రాజాదులచరిత్రలు, వావిరిన్ =క్రమమున-అచ్చముగాననుట. పుట్టురత్నములు= పుట్టెడిరత్నములు - పుట్టినవి పుట్టినట్టుగానేయుండెడి వజ్రములు మొదలయిన మూఁగరాలవంటివి. అవారిత...వృత్తములు - అవారిత =నివారింపఁబడని, సత్కవికల్పనా=శ్రేష్ఠుఁడయిన కవియొక్క, రచన యనెడు, విభూషా = అలంకారమును, వహ = వహించిన, పూర్వవృత్తములు = పూర్వుల చరితములు, సానలన్ తీరిన జాతిరత్నముల్ = వజ్రపుసానలఁ దీర్పఁబడిన ఉత్తమరత్నములవంటివి. తామను అచ్చములై సానలయందును దీరిన మిక్కిలి మేలిమిగన్న రత్నములనుట. కవికల్పనా లంకృతత్వము సానలఁదీరుటకును, పూర్వవృత్తమగుట జాతిరత్నమగుటకును సామ్యము. కావునన్ = కాఁబట్టి, నేర్పువెంపునన్ = నిపుణత్వముయొక్క యతిశయముచేత - మిక్కిలియు నైపుణ్యము మెఱసి, ఇట్టి మిశ్రకథగాన్ = ఇట్లు కవికల్పనము పూర్వవృత్తమును గలసినట్టి కథగానుండునట్లు, రచియింపుము = కృతిని రచింపుమనుట. కవికల్పనాచమత్కృతియుఁ బూర్వరాజ వృత్తాంతమును గూడి యున్నట్టుగా కృతిని రచింపుమని భావము. అలం. రూపకము.

తా. పురాణాద్యాధారములేక కేవలము కవిచేతఁ గల్పింపఁబడిన కథలు గాజుపచ్చలవలె కల్లరత్నములవంటివి. కేవలము పూర్వరాజచరిత్రలును పుట్టినవి పుట్టినట్టుగానే యుండు వజ్రములు మొదలయిన మూఁగరాలవంటివి. మహాకవి నిరర్గళమయిన కల్పనాచమత్కృతిచే నలంకృతములయిన పూర్వరాజచరిత్రములు సానఁబట్టంబడిన యుత్తమరత్నములవంటివి. కాఁబట్టి కవితాకల్పనయును బూర్వరాజవృత్తమును గలసినట్టి కథ గలదిగా నొక కృతిని మిక్కిలియు నేర్పుమెఱసి రచింపుము.

వ. అని సబహుమానంబుగాఁ దాంబూల జాంబూనదాంబరాగ్రహారాదిప్రదానంబుల నాదరించుటయు నేను నానందకందళితాంతరంగుండనై కృతిపతివంశావతారం బభివర్ణించెద. 20

అ. అని=ఇట్లుపలికి, సబహుమానంబుగాఁ=బహుమాన పూర్వకముగా - మన్ననతోఁ ననుట. తాంబూల...ప్రదానంబులఁ - తాంబూల = కర్పూరతాంబూలమును, జాంబూనద=బంగారమును-సువర్ణములుననుట. అంబర=చీనాంబరములును, అగ్రహార=అగ్రహారములును, ఆది=మొదలుగాఁగల వానియొక్క, ప్రదానంబులఁ = ఇచ్చుటలచేత - తాంబూలాదుల నిచ్చుటచేతననుట. ఆదరించుటయుఁ = మన్నింపఁగా, ఏనుఁ=నేనును, ఆనంద...రంగుండనై-ఆనంద = సంతోషముచేత, కందళిత = పల్లవించిన, అంతరంగుండనై=అంతఃకరణము గలవాఁడనై, కృతిపతివంశావతారంబు = కృతిపతియైన తిరుమలదేవరాయలయొక్క వంశము పారంపర్యమును, అభివర్ణించెదఁ = వర్ణించుచున్నాను. అని యొట్లనఁగా.

సీ. జనకక్షేత్రఫలంబయిన శ్రీ పాలపాపఁడు, వరవృద్ధిఁ గాంచు జై శ్రీ వాత్యకుండు
శ్యామాభిరాముఁడై శ్రీ యమరురేఖాశాలి, రహిఁ గళల్ వూను సశ్రీ ర్వజ్ఞమౌళి
కువలయానందంబుఁ శ్రీ గూర్చుచల్లనిరాజు, తమమెల్ల నడఁచు సశ్రీ త్పథవిహారి
వసువులు గురియు దిశ్రీ వ్యవదాన్యతిలకుండు, లచ్చితోఁ బుట్టిన శ్రీ లక్షణాఢ్యుఁ
తే. డంబుజాసనుఁ డన విధుఁశ్రీడనఁగ సోముఁడన నెగడి హంససంగతి శ్రీనడర సురలఁ
బ్రోవదాహ్వాయణీక్షేమఁశ్రీబూనినేర్చు,జాణచంద్రుండుకాంతినిశ్రీ స్తంద్రుఁడలరు.

అ. ఇందు చంద్రునిపరముగను, జన్మ బాల్య కౌమారాద్యవస్థ లానుపూర్వ్యని బొందుచున్న యొక పురుషశ్రేష్ఠుని పరముగను నర్థద్వయముగలుగఁ జెప్పుచున్నాఁడు. జనక...పాపఁడు - జనక క్షేత్రఫలంబు = తండ్రి క్షేత్రములకలిమికి ఫలభూతుఁడు - తండ్రికి క్షేత్రసాఫల్యకరుఁ డనుట. అయిన, పాలపాపఁడు = పాలుద్రావు చిన్న బిడ్డఁడని యర్థము. (చంద్రపరముగా) జనకుఁడయిన అత్రిముని యొక్క క్షేత్రమువలనఁ బుట్టినవాఁడనియు, పాలసముద్రుని బిడ్డఁడనియును భావము. 'అగు పోవుల కడ వ్రాల కిద్వక్రంబులు బరంబులగునపుడు యకారంబగు' (బాలవ్యా. క్రియా. ౯౯) నను సూత్రముచే 'అగు' ధాతువునకు 'అయి' అను రూపము సిద్ధింపఁగా, 'నవర్ణకం బుక్త పదర్థంబునందగు' (క్రి. ర౬) నను సూత్రముచే 'అయిన' యని సిద్ధించెను. వర...జైవాత్యకుండు-వరవృద్ధిక్ = గొప్పయైన యభివృద్ధిని, కాంచు జైవాత్యకుండు=పొందుచున్న దీర్ఘాయుష్మంతుఁడు. (చంద్ర) శుక్ల పక్షమం దభివృద్ధి నొందుచున్నవాఁడనియు, జైవాత్యకుఁడను పేరుగలవాఁ డనియు భావము. 'జైవాత్యకఃకర్షశేన్దోవ్ర్యద్యే చాయుష్మతిషు' నానార్థ.

శ్యామా...శాలి-శ్యామా=నడి యౌవనముగలస్త్రీలకు, అభిరాముఁడై =మనోహరుఁడై, అమరు రేఖాశాలి=ఒప్పుచుండెడు సౌందర్యరేఖచే నొప్పుచున్నవాఁడు-లేక హలకులికాదిభాస్యరేఖలచేత నొప్పుచున్న వాఁడు-(చంద్ర) శ్యామా అభిరాముఁడు=రాత్రియందు అభిరాముఁ డయినవాఁడనియు, రేఖాకారముచే నొప్పువాఁడనియును భావము. 'శ్యామా యౌవనమధ్యస్థా త్రివృతా శారిబా నిశా' నానార్థ. రహి...మౌళి-రహిక్ = ఒప్పిదమగునట్లుగా, కళల్ = విద్యలను, వూను సర్వజ్ఞమౌళి = వహించిన సర్వజ్ఞశ్రేష్ఠుఁడు - విద్యలనెల్లఁ గఱచి మేటిసర్వజ్ఞుఁ డయినవాఁడనుట. (చంద్ర) షోడశకళలను ధరించినవాఁడనియు, (సర్వజ్ఞుఁడను నామము శివునకుఁ గలదు గావున) శివునకు శిరోభూషణమయినవాఁడనియు భావము. 'కృశానురేతా స్సర్వజ్ఞో ధూర్జటిః' అమ.

కువల...రాజు-కువలయ ఆనందంబుక్ =భూమండలమునకు ఆనందమును, కూర్చుచల్లని రాజు= కలిగించుచల్లని ప్రభువు. (చంద్ర) కువలయ=కలువలకు, ఆనందంబుక్ =వికాసము ననుట, కూర్చువాఁ

డనియు, శైత్యగుణముగలవాఁడనియు, రాజనామము గలవాఁడనియు భావము. ('గోత్రాకుః పృథివీ' అనుటచే 'కు' అనఁగా భూమి గనుక కువలయమనఁగా భూమండలము. 'స్యాదుత్పలం కువలయమ్' 'రాజా మృగాజ్కే క్షితియే నృపే'అమ.) తమ...విహారి-తమముఎల్లక్ = తమోగుణమునంతయు, అడఁచు సత్పథవిహారి=పోఁగొట్టునట్టి సన్మార్గమందు వర్తించువాఁడు. రాహౌ ధ్వాన్తే గుణేతమఃʼ అమ. అని తమశ్శబ్దము తమోగుణమునందును చీఁకటియందును వర్తించును. సక్ సత్యే విదుషి శ్రేష్ఠే సాధౌ భవతి చ త్రిషు । సత్లీక్బ మృక్షే' నానార్థ. అని సచ్ఛబ్దము శ్రేష్ఠార్థమందును నక్ష త్రములందును వర్తించును కనుక, (చంద్ర) తమమెల్లక్=చీఁకటినంతయును అడఁచువాఁడనియు, సత్ +పథవిహారి=నక్షత్రముల మార్గమందు-అనఁగా ఆకాశమునందు-వర్తించువాఁడనియు భావము.

వసువులు...తిలకుండు-వసువులు=ధనములను, కురియు=అవ్వారిగా వెదచల్లునట్టి, దివ్యవదాన్య తిలకుండు=శ్రేష్ఠులయిన దాతలకు భూషణమైనవాఁడు-దాతృశిరోమణియైనవాఁడనుట. ('దేవభేదే ఽనలే రత్నే వసూరత్నే ధనే వసుఃʼ అ. అని వసువులనఁగా ధనమునకును, గిరణములకును బేరు గనుక) (చంద్ర) వసువులు కురియు=కిరణములను ప్రసరింపఁజేయువాఁడనియు, దివ్యులనఁగా దేవతలు గనుక దేవతలకుఁ గళల నాహారముగా నిచ్చుటచే దాతృశ్రేష్ఠుఁడయినవాఁడనియు భావము. శ్లో. 'ప్రథమాం పిబతే వహ్ని ర్ద్వితీయాం పిబతే రవిఃʼ అని చంద్రునికళలను ఆ యా తిథులందు అగ్నిసూర్యాదిదేవతలు గొనుట తెలియునది. లచ్చి...లక్షణాఢ్యుఁడు-లచ్చితోఁ బుట్టిన=ఆ గర్భశ్రీమంతుఁడయిన, లక్షణాఢ్యుఁడు=విశాలఫాలత్వాదిశుభలక్షణసంపన్నుఁడు. కలఙ్కాఙ్కౌ లాఞ్ఛనం చ చిహ్నం లక్ష్మ చ లక్షణమ్' అమ. అని లక్షణ మనఁగా లాంఛనమును. (చంద్ర) లచ్చితోఁ బుట్టిన యనుటచే లక్ష్మీదేవికిఁ దోడఁబుట్టినవాఁడనియు, మృగము లాంఛనముగాఁ గలవాఁడనియు భావము.

అంబుజాసనుఁడనక్=(తామర ఆసనముగాఁగల) బ్రహ్మయనునట్లుగా నని యర్థము-తామరలను దిరస్కరించువాఁడని భావము. విధుఁడనఁగక్ = విష్ణువనునట్లులుగా-విధుఁడను నామము గలవాఁడని భావము.(స+ఉమా) సోముఁడు అనఁగక్=శివుఁడనునట్లులుగా-సోమనామము గలవాఁడని భావము. నెగడి=ప్రకాశించి, హంససంగతిక్ అడరక్=హంసవాహనముతోడి కూడికచేత ప్రకాశించుటకు-ఇందులకు అంబుజాసనుఁడనుట హేతువు. 'రవిశ్వేత చ్ఛదా హంసాʼ అమ. అని హంసశబ్దము సూర్యునియందును వర్తించుటచేత, హంససంగతిక్ అడరక్=సూర్యసంగమముచేత ప్రకాశించుటకని భావము. సూర్యునికిరణములు చంద్రునిఁబోంది వెన్నెలలగుచున్నదను ప్రతీతి యిట

శ్లో. 'సలిలమయే శశిని రవే ర్దీధితయో మూర్ఛితా స్తమో నైశమ్ ।
భిన్దన్తీ దర్పణోదరనిహితా ఇవ మన్దిరస్యాన్తఃʼ ॥ వరాహమహిరుఁడు.

యనుసంధించునది. సురలక్ ప్రోవక్=దేవతలను రక్షించుటకు. ఇందులకు 'విధుఁ' (డనఁగా విష్ణుఁ) డనుట హేతువు. విష్ణువు అమృతము నొసఁగి దేవరక్షణముసేయుట సుప్రసిద్ధము. అమృతకళల నొసంగి దేవతలను రక్షించుటకని భావము. 'సురశబ్దంబు నిత్యంబుగా నసురశబ్దంబు వైకల్పికముగా స్త్రీతుల్యంబులగు;సంస్కృతసమాసంబునం గావు.' (బా. తత్స. ౬౦) అను సూత్రముచేత సురశబ్దమునకు స్త్రీత్వము. దాక్షాయణీ ప్రేమక్ పూనక్=పార్వతియందు ప్రీతివహించుటకు-ఇందులకు 'సోముఁ'(డనఁగా శివుఁ) డనుట హేతువు. 'దాక్షాయణీ త్వపర్ణాయాం రోహిణ్యాం తారకాసుచ' విశ్వ. అని దాక్షాయణీశబ్దము రోహిణియందును, అశ్వినాద్యినక్షత్రములయందును వర్తించునుగనుక, రోహిణియందు ప్రీతివహించుటకని భావము. అశ్వినాద్యులందలి ప్రీతికంటె రోహిణియందలి

ప్రీతియే చంద్రునికి ఎక్కుడు గనుక అశ్వినాద్యులను జెప్పక రోహిణిని జెప్పుట సరసతరము. నేర్చుజాణ = నేర్చినచతురుఁడును, కాంతినిస్తంద్రుఁడు = కాంతియందు నిశ్చలుఁడయినవాఁడును, నిశ్చలమయిన కాంతిగలవాఁడు ననుట. అగు, చంద్రుఁడు, అలరుఁ = ఒప్పుచుండును. అంబుజా సనాది నామత్రయమునకు

గీ. జగముఁ బొడమింప నంబుజా ♦ సనుఁడ వైతి, సకలభూచక్ర విస్ఫూర్తి ♦ సమయఁ జేయ
వైతి సోముండ వౌర యో ♦ మాయచంద్ర, విధుఁడ వైతి పోషింపంగ ♦ విధములేక.
రామాభ్యుదయము.

ఇట 'జనక నేత్రఫలం' బనునది మొదలుగా 'లక్షణాధ్యుఁ' డనువఱకును గల శబ్దముల శ్లిష్ట శక్తిచే తండ్రికి నేత్రములు సఫలమగునట్లుగా పుట్టి, పాలుద్రావు చిన్నపాపఁడై పెరిఁగి, కౌమార దశనొంది, దీర్ఘాయుష్మంతుఁడై, యౌవనదశకు వచ్చి, సౌందర్యరేఖచే యువతులకెల్ల మనోహరుఁడై, సమస్తవిద్యలను నేర్చి సర్వజ్ఞు డయి, రాజత్వమునొంది భూప్రజల కానందముగాఁ బాలించుచు, తన సన్మార్గ ప్రవర్తనమువలన లోకుల యజ్ఞానమును బోఁగొట్టుచు, యాచకుల కవ్వారిగా దానము లొసంగుచు, ఇట్లు సర్వశుభలక్షణలక్షితుఁడయి, ఆగర్భశ్రీమంతుఁడగు పురుషుఁడు వ్యంజితుఁడు. వానికిఁ దశావిశేషములు క్రమముచొప్పునఁ గూర్పఁబడినవి. అంబుజాసనుఁడును (బ్రహ్మయు), విధుఁడును (విష్ణువును), సోముఁడును (శివుఁడును) నయిన హేతువునే హంససంగతికి సురలఁ బ్రోచుటకును దాక్షాయణీ (పార్వతీ) ప్రేమఁబూనుటకును నేర్చుట నుపపాదించుటచే పదార్థహేతుకమయి శ్లేషానుప్రాణితమగు కావ్యలింగమును, ప్రకృతవిశేషణములచే అప్రకృత పురుష వృత్తాంతము స్ఫురించుటవలన సమాసోక్తియు, అంబుజాసనత్వాద్యారోపప్రకరణమున శ్లేషానుప్రాణితమాలారూపపరంపరిత రూపకమును నలంకారములు. జనక నేత్ర ఫలమనుట మొదలుగా తుదివఱకును శబ్దశ్లేషమహిమచేత అప్రకృతమగు బాలాదివృత్తాంతము వ్యంగ్యము. అది ప్రకృతంబగు వాచ్యమున కుపస్కారకమే యగును గావున గుణీభూతమని తెలియునది.

చ. అతనికిఁ గల్గె సౌమ్యుఁడు గుణార్జవరమ్యుఁ డతం డవార్యదో
ర్యుతదివిజారిభైరవుఁ బురూరవుఁ గాంచెఁ జిరాయు వాయు వా
కృతికి జనించె నా సుకృతికిం గలిగెఁ నహుషుం డకల్మషుం
డతనికిఁ బుట్టె శామ్యదభియాతి యయాతి తదన్వయంబునన్. 22

అ. అతనికిఁ =ఆ చంద్రునికి, గుణార్జవరమ్యుఁడు - గుణ=సుగుణములయొక్క, ఆర్జవ=బుజా భావముచేత - చక్కటిచేత - అనఁగా తిన్నఁదనముచేత ననుట. రమ్యుఁడు=ఒప్పుచున్నవాఁడు, అగు, సౌమ్యుఁడు = బుధుఁడు, (మనోజ్ఞుఁడయినవాఁ డనియు శ్లిష్టశక్తిచే నూహ్యము. 'సౌమ్యా బుధే మనోజ్ఞే స్యా దనుగ్రే సోమదైవతే' విశ్వ.) కల్గెను. అతండు = ఆ బుధుఁడు, అవార్య .. భైరవుఁ - అవార్య = వారింప శక్యముగాని, దోర్యుత = బాహువులతోఁగూడిన - వారింపరాని భుజపరాక్రమముతోఁ గూడిన యనుట. దివిజారి=రాక్షసులకు, భైరవుఁ - భయంకరుఁ డయినవాఁ డగు, పురూరవుఁ =పురూరవుని, (ఇది సకారాంతశబ్దము.) కాంచెఁ = కనెను. చిరాయువు = దీర్ఘాయుష్మంతుఁడయిన, ఆయువు = ఆయువనెడిరాజు, ఆకృతికిఁ =కుశలుఁడయిన యా పురూరవునికి, జనించెను. ఆ సుకృతికిఁ = పుణ్యాత్ముఁడయిన ఆ యాయువునకు, అకల్మషుండు = కల్మషరహితుఁడయిన, నహుషుండు = నహుషుఁ డనెడిరాజు, కలిగెను. అతనికిఁ = ఆ నహుషునికి,

శామ్యదభియాతి - శ్యామత్ = అడఁగిపోవుచున్న - రూపుమాయుచున్న, అభియాతి = శత్రువులు గల- శత్రువులను రూపుమాపునట్టి యనుట. యయాతి = యయాతియను నెడు రాజు, పుట్టెన్ = జనించెను. తత్ + అన్వయంబునన్ = ఆ యయాతివంశమందు. ముందరిపద్యముతో నన్వయము. అలం. సౌమ్యపదశ్లేషస్థలమున శ్లేషమూలకంబగు కావ్యలింగము.

తా. ఆ చంద్రునికిఁ జక్కని గుణములచే నొప్పుచున్న మనోజ్ఞాకారుఁడగు బుధుఁడు పుట్టెను. ఆ బుధుఁడు వారింపరాని భుజపరాక్రమము గల రాక్షసులకు భయంకరుఁ డయిన పురూరవునిఁ గాంచెను. కుశలుఁ డయిన యా పురూరవునకు దీర్ఘాయుష్మంతుఁ డయిన యాయువు పుట్టెను. పుణ్యాత్ముఁడగు నా యాయువునకుఁ గల్మషరహితుఁడయిన నహుషుఁడు పొడమెను. ఆ నహుషునకు శత్రుల పీఁచమడఁచు యయాతి గలిగెను. ఆ యయాతివంశమందు.

శా. ద్వీపత్రోద్భవ సూక్త పంచమమహా వేదంబు దీపించె నే
భూపాలోత్తము పేర భారతియు నే పుణ్యాత్మ వంశస్తవం
బాపాదించి కృతార్థ యయ్యె నతఁ డా శాంతక్షమాపాలన
వ్యాపారాభిరతుండు వొల్చు భరతుం డాత్రేయగోత్రేయుఁడై. 23

అ. ద్వీప...వేదంబు - ద్వీప త్రోద్భవ = ద్వీపమునందుఁ బుట్టిన వ్యాసుని చేత, సూక్త = లెస్సగాఁ జెప్పఁబడిన, పంచమమహా వేదంబు = అయిదవ వేదమయిన 'భారతము. 'భారతః పఞ్చమో వేదః' అని ప్రతీతి. ఏ భూపాలోత్తము పేరన్ = ఏ రాజశ్రేష్ఠుని పేరిట, దీపించెన్ = ప్రకాశించెనో, అనఁగా భరతు నధికరించి చేయఁబడిన గ్రంథముగాన భారతమని భరతుని పేరఁ జెప్పఁబడినదయ్యెనని భావము. భారతియున్ = సరస్వతీదేవియు, ఏపుణ్యాత్మవంశస్తవంబు = ఏ సుకృతాత్ముని వంశముయొక్క స్తోత్రమును, ఆపాదించి = ప్రతిపాదించి, కృతార్థయయ్యెన్ = కృతార్థురాలయ్యెనో - అనఁగా పుణ్యాత్ముఁడయిన భరతుని వంశముయొక్క స్తోత్రరూపముగా నుండునట్టి ధన్యత్వము నొందెనో యనుట. కృతార్థయనఁగా అన్వర్థయనియు నర్థముగావున, 'భరతస్యేయం భారతీ' యను వ్యుత్పత్తిఁ జేయఁగా, భరతవంశస్తవాపాదనముచే భారతియని యన్వర్థనామము గలదయ్యెనని గ్రాహ్యము. అతఁడు, ఆశా...రతుండు, ఆశా అంత=దిక్కులంతముగాఁగల, క్షమా= భూమియొక్క, పాలన=పరిపాలించుటయనెడు, వ్యాపార = క్రియయందు, అభిరతుఁడు=ఆసక్తుఁడయినవాఁడగు, భరతుండు = భరతుఁడను రాజు, ఆత్రేయగోత్రేయుఁడై = ఆత్రేయగోత్రమునందు జన్మించినవాఁడై, పొల్చున్ = ప్రకాశించును. అనఁగా పూర్వోక్తమయిన యయాతివంశమందు భరతుండను రాజు సార్వభౌముఁడై యత్యంతప్రసిద్ధి గాంచె నని తాత్పర్యము.

ద్వీపశబ్దము 'ద్విధా గతా ఆపః అత్రేతి ద్వీపః' అను విగ్రహముచే ద్వి ఆపః అని రెండుగా వీర్పడినది. 'వ్యస్తరుపసర్గేభ్యోఽప ఈత్' 'ద్వి, అంతః, ఉపసర్గములకంటె పరంబయిన అప్పునకు ఈత్' వచ్చునను సూత్రముచేత, ద్విశబ్దమునకంటె పరమయిన అప్శబ్దముయొక్క అకారమునకు ఈకారాదేశము వచ్చినది. ఇది నిత్యసమాసము. నిత్యసమాసమందు స్వర వ్యంజనములు రెండును యతులగును గాన యీ శబ్దమందలి వకారమునకు విశ్రమము చెప్పఁబడినది. ఇది యఖండయతి యనియు, నిత్యసమాసయతి యనియుఁ జెప్పఁబడుచున్నది.

క. లోకంబునఁ గర్ణాటవ, నౌకో ద్వీ పాంతరీప ♦ నా స్తి పదార్థా
నే కాన్యోన్య జనార్దన, నౌకాదులు నిత్యసమస ♦ నము లండ్రు బుధుల్.

ఇందు 'భారతియు కృతార్థయయ్యె' ననుచో భరతుఁడు పుణ్యాత్ముండయియున్న గుణము చేత భారతియందుఁ గృతార్థత్వము నొందు గుణ ముల్లసితమగుటచే ఉల్లాసాలంకారము. ఒకని గుణదోషములవలన మఱొకనియం దా గుణదోషము లుల్లసిలు నేని యుల్లాసాలంకార మనఁబడును. 'ఏకస్య గుణదోషాభ్యా ముల్లాసో2న్యస్య తౌ యది' అని లక్షణము. 'నిరు క్తి ర్యో గతో నామ్నా మన్యార్థత్వ ప్రకల్పనమ్' నామములకు యోగశక్తి చే వేఱొకయర్థమును గల్పించుట నిరుక్తి యనఁ బడు' నను లక్షణముచే నిట భారతి యను నామము యోగముపలన నన్యార్థమగుటచే నిరుక్తియు నలంకారము. 'పంచమ మహావేద' మనుశబ్దముచే నట్టివేదప్రాయమైనదిగూడ నా రాజు నామమునఁ బ్రకాశించుటచే నతని లోకోత్తరమహిమాతిశయము ధ్వనితము.

తా. వ్యాసుఁడు చెప్పిన పంచమమహావేద మే రాజుపేరిట భారతమని ప్రసిద్ధిగాంచెనో, ఏ పుణ్యాత్ముని వంశపుస్తోత్రము రూపమగుటచే సరస్వతియుఁ గృతార్థయై భారతి యనెడి యన్వర్థ నామము నొందెనో, ఆ భరతుఁ డాత్రేయగోత్రమున జనించినవాఁడు దిగంతభూమండలమును నాసక్తితోఁ బరిపాలించుచు వెలయుచుండెను.

ఉ. ఆ భరతాన్వయంబున రణా ధ్వరయూపభుజుల్ మహాధరి
త్రీభుజు లుద్భవించిరి యు ధిష్ఠిరముఖ్యులు విశ్రుతాఖ్య లు
ర్వీభరణప్రవీణులు వి వేకధురీణులు దానదీక్షి తా
గ్ర్యాభిహితుల్ సుధీయుతు లు దారదయాహృదయుల్ శుభోదయుల్. 24

అ. ఆ భరతాన్వయంబున = ఆ భరతునివంశమందు, రణా...భుజుల్ - రణ = యుద్ధ మనెడి, అధ్వర = యజ్ఞమందు, యూప = స్తంభములయిన, భుజుల్ = బాహువులుగలవారు - యూపములు యజ్ఞనిర్వాహమునకు ముఖ్యములయినట్లు యుద్ధనిర్వాహమునకు బాహువు లత్యంతోప కారములనుట. బాహుల దీర్ఘతయుఁ, బటిష్ఠతయు యూపసామ్యముచే వ్యంజితములు. బాహు బలముచేతఁ బెక్కు-యుద్ధములు గావించి గెలుపుగొన్నవారనుట. మహాధరిత్రీభుజులు=గొప్పరాజులు-ధరత్రీభుక్శబ్దము 'గుణవద్ధణో ద్వితీయైకవచనతుల్యో భవే ద్వికృతౌ' (నన్నియ) అని ద్వితీయైక వచనాంతతుల్యము. విశ్రుత + ఆఖ్యులు = ప్రసిద్ధములయిన నామములు గలవారును, ఉర్వీభరణప్రవీ ణులు = భూమిని భరించుటయందు నిపుణులయినవారును, వివేకధురీణులు = (మంచి చెడ్డరల నేర్వఱచి తెలిసికొను) తెలివియొక్క భారముగలవారును - అట్టిశక్తి మిక్కిలియుఁ గలవారనుట. దాన...హితుల్ - దానదీక్షిత = దానదీక్షగలవారిలో - దానము నియమమునఁ జేయునట్లు ప్రతిజ్ఞ పట్టినవారిలో ననుట: అగ్ర+అభిహితుల్ = మొదటఁ జెప్పఁబడినవారును - అగ్రగణ్యులనుట. నిరవధికదాతృత్వాతిశయము ద్యోతితము. సుధీయుతులు = మంచి బుద్ధితోఁగూడినవారును, ఉదార దయాహృదయుల్ - ఉదార = మిక్కిలియైన, దయా=దయ, హృదయుల్ = మనసునందుఁ గల వారును, శుభ + ఉదయుల్ = మేలయిన అభ్యుదయము గలవారును, వివేకధురీణతా దానదీక్షాది గుణసంపన్న లగుటచేత, మంచి యభ్యుదయము గలవారనుట. అగు, యుధిష్ఠిరముఖ్యులు = ధర్మ రాజు మొదలయినవారు, ఉద్భవించిరి = పుట్టిరి. రణాధ్వరయూపభుజు లనుచో రూపకము.

తా. ఆ భరతవంశమున భుజపరాక్రమముచేతఁ బెక్కు యుద్ధముల నిర్వహించి, ప్రసిద్ధి గాంచి, భూభరణమందు నిపుణులై, వివేకము మిక్కిలియుఁ గలిగి, దానపరాయణులం దగ్ర

గణ్యులయి మంచిబుద్ధిగలిగి, గొప్ప దయతోఁగూడిన మనస్సులతో, ఎంతయు నభ్యుదయము గలిగిన ధర్మరాజు మొదలయిన గొప్పరాజులు పుట్టిరి.

క. ఆ సంతతి వైభవజిత, వాసవుఁడగు తాతపిన్న కే వసుధాధిపుఁ డు
ద్భాసిల్లెఁ గీర్తిమయము, క్తాసౌధ సువర్ణ కలశి కే త విభావసుఁ డ్లై. 25

అ. ఆ సంతతిఁ = ఆ ధర్మరాజాదుల వంశమందు, 'సంతతి ర్గోత్రజననకులా న్వయా' అని అమ. వైభవజితవాసవుఁడు - వైభవ = విభవముచేత, జిత = జయింపఁబడిన, వాసవుఁడు = ఇంద్రుఁడు గలవాఁడు - వైభవముచే ఇంద్రుని జయించినవాఁడు - ఇంద్రునికంటె ఎక్కుడగు వైభవముగలవాఁడనుట. అగు, తాతపిన్నవసుధాధిపుఁడు = తాతపిన్నరాజు, కీర్తి... విభావసుఁడ్లై - కీర్తిమయ = కీర్తిరూపమయిన - అనఁగా కీర్తియేయగు, ముక్తాసౌధ = ముత్యాల మేడయందు, సువర్ణకలశిత = బంగారపు కలశముగా చేయఁబడిన, విభావసుఁడ్లై = సూర్యుఁడు గలవాఁడ్లై, ఉద్భాసిల్లెఁ = ప్రకాశించెను. ఇక్కుడ కీర్తిని ముక్తాసౌధమనుటయందు ముక్తాశబ్ద ముచే ముత్తెములవలెఁ దెల్లనయినదనియు, సౌధమనుటచే మేడవలెఁ బొడవుగా ఆకాశమునకు వ్యాపించినదనియు, కీర్తియనెడు మేడపయిని సూర్యుఁడు బంగారుకలశము గావింపఁబడె ననుటచే ఆ కీర్తి సూర్యమండలమువఱకు వ్యాపించినదనియు భావము. ఇందుఁ గీర్తిని ముక్తాసౌధము గాను, సూర్యుని సువర్ణకలశముగాను రూపించుటచేత రూపకాలంకారము.

తా. ఆ ధర్మరాజాదుల వంశమందుఁ దాతపిన్న యనెడు రాజు, తన కీర్తి సూర్యమండలము వఱకు వ్యాపింపఁగా నెంతయుఁ బ్రకాశించెను.

ఉ. ఆ సుగుణాబ్ధికిం బ్రశమి కే తాఖిలదోషుఁడు చక్రపాలనా
భ్యాసుఁడు సోమదేవుఁ డను కే నద్భుతశీలుఁడు గల్గె నాకళా
భ్యాసికి నుద్భవించె దుర కే హంకృతిమ త్పరవాహినీశ సం
త్రాసద బాణ లాఘవుఁడు కే రాఘవుఁ డాజి కృతప్రమోదుఁ డ్లై. 26

అ. ఆసుగుణాబ్ధికిఁ - ఆ సుగుణసముద్రుఁడయిన రాజనెడు సముద్రునికి, ప్రశమి... దోషుఁడు-ప్రశమిత= మిక్కిలియు నిరసింపఁబడిన, అఖిల=సమస్తములయిన, దోషుఁడు=రాత్రులు గలవాఁడని చంద్రపరమైన యర్థము. పోఁగొట్టఁబడిన సమస్తపాపములు గలవాఁడని రాజపరమయిన భావము. 'దోషస్నాన్యద్దూషణే పాపే దోషా రాత్రౌ భుజేఽపి చ'విశ్వ. చక్రపాలనాభ్యాసుఁడు= చక్రవాకపరిపాలనమందు అభ్యాసము గలవాఁడు, (రాజు) రాష్ట్రపరిపాలనమం దభ్యాసము గలవాఁడని భావము. 'చక్రం చయే జలావర్తే రథాఙ్గే రాష్ట్రసైన్యయోఃఘటసాధన భేదే చక్లీబే కోకే తు పుంస్యయమ్' నానార్థ. సోమదేవుఁడు అను అద్భుతశీలుఁడు 'దేవస్సనే ఘనే రాజ్ఞి'విశ్వ. అని దేవుఁ డనఁగా దేవతయు రాజు నగదురు గాన, చంద్రుఁడనెడి అద్భుతవృత్తిగలవాఁడని యర్థము. విరుద్ధగుణములతోఁ గూడినవాఁ డనుట. (రాజు) సోముఁడనెడి అద్భుతమయిన సద్వృత్తిగలరా జని భావము. కల్గెను. ఇక్కుడ సముద్రునివలన సోముఁడ్లై (అనఁగా చంద్రుఁడయి) పుట్టినందులకు రాత్రిశోభావహత్వాదిసహజగుణములు గలిగియుండక రాత్రినిరాసకత్వాది విరుద్ధగుణములు గలిగియుండుటచే నతనిశీలము (అనఁగా నడవడి) అద్భుతముగా (విపరీతముగా) నున్న దని యర్థము. సోముఁ డనుపేరుతోఁ బుట్టినాఁడనియు, పాపనిరాసకత్వాదిగుణములచేత

అందఱు నాశ్చర్యపడునట్టి మంచి నడవడి గలిగియున్నాఁడనియు భావము. ఆ కళాభ్యాసిక = (కళలనఁగా షోడశ కళలును, విద్యలును గనుక) షోడశకళలు అలవడియున్న యా చంద్రునికి-విద్య లలవడియున్న యా రాజునకని భావము. దురహంకృతి...లాఘవుఁడు - దురహంకృతిమత్ = దురహంకారముతోఁ గూడిన, పర=(పరుఁడనఁగా ఉత్కృష్టుండును, శత్రుఁడు నగును గనుక) ఉత్కృష్టుఁడయిన - ఉల్లోలకల్లోలమాలికలచేత ఉత్కృష్టుఁడయిన యనుట. వాహినీశ=(వాహిని యనఁగా నదియును, సేనయు నగునుగాన) నదీనాథుఁడయిన సముద్రునికి, సంత్రాసద=మిక్కిలి దిగులుగొలుపుచున్న, బాణలాఘవుఁడు = బాణములందలి మెలపుసాదనగలవాఁడు - శరముల నవ లీలఁబఱపి సముద్రుని మిక్కిలియు దిగులుగొలిపినవాఁడనుట. అగు, రాఘవుఁడు = శ్రీరామస్వామి యని యర్థము. దురహంకృతిమత్ = దురహంకారయుక్తులయిన, పరవాహినీశ = శత్రుసేనాధిపతులకు, మిక్కిలి భయముగలిగించుచున్న బాణలాఘవముగల రాఘవుఁడనురాజని భావము. పర స్సాన్యదుత్తమానాప్తవైరిదూతేషు కేవలే' 'వాహిన్యాం చ తరఙ్గిణ్యాం సేనాసైన్యప్రభేదయోః' విశ్వ. ఆజి...ప్రమోదుఁడై ఆజి=అజమహారాజకుమారుఁడయిన దశరథునియందు, కృత = చేయఁబడిన, ప్రమోదుఁడై = సంతోషము గలవాఁడై - అనఁగా దశరథునికి సంతోషము గలిగించు వాఁడై యని శ్రీరామపరమయిన యర్థము. ఆజి = యుద్ధరంగమందు, కృతప్రమోదుఁడై = చేయఁబడిన సంతోషము గలవాఁడై - అనఁగా యుద్ధము చేయుటయందు సంతోషము నొందినవాఁడై యని రాఘవరాజు పరమయిన భావము ఉద్భవించెన్ = పుట్టెను.

ఇట సముద్రునికి రాత్రినిరాసకత్వాది విరుద్ధగుణములతోఁబుట్టి చంద్రుఁడద్భుతశీలుఁడయినట్టు చంద్రునకును, చంద్రేతరవంశ్యుఁడగు రాముఁడు పుట్టి యద్భుతశీలుఁడే యైనాఁడని సారస్యము. కారణమయిన చంద్రునకును, కార్యమయిన రామునకును సారూప్య మున్నది గనుక 'సారూప్య మపి కార్యస్య కారణేన సమం విదుః' అన్నట్లు సమాలంకారప్రభేదము. ఇందు సోమదేవరాజ రాఘవ రాజ పరములయిన యర్థములు శబ్దశక్తిచే వ్యంజితములగుటవలన శబ్దశక్తిమూలధ్వని. ఇది ప్రకృతా ప్రకృతశ్లేష మని నవీనులు. 'ప్రశమితాఖిలదోషఁ' డిత్యాదులందు విరోధము లేకుండియు నున్నట్లు చూపట్టుటచేత విరోధాభాసము శ్లేషానుప్రాణిత మలంకారము.

క. ఆ విభునకు నర్జున పరి,భావకుఁ డయి పిన్నశౌరి కిఁ పగిదిఁ బొడమె వం
శావహుఁడు పిన్నశౌరి ర,మావల్లభుఁ డతఁడు బుక్క కిఁ మహిధవుఁ గాంచెన్.

అ. ఆ విభునకున్ = ఆ రాఘవరాజునకు, అర్జునపరిభావకుఁడై = శౌర్యముచేత అర్జునుని తిరస్కరించినవాఁడై యని రాజుపరమయిన యర్థము. అర్జునము లనఁగా ఏరుమద్ది చెట్లు - వానిని గూలఁద్రోసినవాఁడని బాలకృష్ణపరమయిన యర్థాంతరము. వంశావహుఁడు = వంశోద్ధారకుఁడు-వేణువును ధరించినవాఁడని యర్థాంతరము. రమావల్లభుఁడు = రాజ్యలక్ష్మివల్లభుఁడును - లేక సంపదచేత మనోజ్ఞుఁడయినవాఁడును. లక్ష్మివల్లభుఁడని యర్థాంతరము. ఈ మూఁడుపదములందును అర్థద్వయమున కభేదాధ్యవసాయము. ఇట్టివాఁడయిన, పిన్నశౌరి = పిన్నశౌరి యనురాజు, పిన్న శౌరిపగిదిన్ = బాలకృష్ణునివలె, పొడమెన్ = జన్మించెను. ఇక్కడ ధర్మసామ్య నామసామ్య ములచే పిన్నశౌరితోఁ బిన్నశౌరి సమానుఁడని తాత్పర్యము. అతడు = ఆ పిన్నశౌరి, బుక్కమహి ధవున్ = బుక్కరాజును, కాంచెన్ = కనెను. ఇందు ఉపమ అలంకారము. పగిది యనెడి ఇవార్థకము వలన నుపమ దోఁచినను నర్జునపరిభావకత్వాదిధర్మములు శ్లేషమూలకములగుటచే ఉపమగాక శ్లేషమే యగునని సర్వస్వకార విద్యానాథాదుల మతము.

సీ. తనభవ్యధామంబు గ తనభవ్యధామంబు, కరణి మిత్రోన్మేష గ కరము గాఁగఁ
దనధర్మగుణములు గ దనధర్మగుణముల,ట్లుతులితశ్రుతిమార్గ గ తుల నెసఁగఁ
దనమహాహవదీక్ష గ దనమహాహవదీక్ష, పగిది నానావనీ గ పకులఁ బెంపఁ
దనయంబకంబులు గ దనయంబకము లట్ల,పరభీరువిముఖతఁ గ బరిఢవిల్లఁ

తే. బరఁగుఁ గఠినాద్రి జడ లుఱగజ్జరఠకమఠ, కూట కిటి గూఢచరణ దిగ్గకోటికరటి
కుటిలతా సహ భూసాఖ్య గ ఘటనభూరి, భుజబలవిహారి యార్వీటి గ బుక్కరాయ.

అ. ధామమనఁగా ప్రతాపమును, గృహమును. 'గృహదేహత్విట్ప్రభావాధామాని' అ. తన భవ్యధామంబు = తన శుభకరమయిన ప్రతాపము, తన భవ్యధామంబు కరణిఁ = తన శుభకరమయిన గృహమువలె, (మిత్రుఁడనఁగా సూర్యుఁడును, బంధువును. 'మిత్రం సుహృది మిత్రోఽర్కఃి' విశ్వ.) మిత్ర+ఉన్మేషకరము = సూర్యునకు ప్రకాశము గలిగించునది యని ప్రతాపపరమైన యర్థము. బంధులకు వికాసము గలిగించునది యని గృహపరమైన యర్థము.

ధర్మమనఁగా ధనుస్సును, న్యాయమును, గుణమనఁగా నారియును, గుణమును. 'ధర్మఃి పుణ్యే యమే న్యాయే స్వభావాచారయోఃక్రతౌ'। ఉపమాయా మహింసాయాం చాపే'విశ్వ. 'మౌర్వ్యాం ద్రవ్యాశితే సత్త్వశుక్లసద్ధ్యాదిషే గుణఃి' అమ. తన ధర్మగుణములు = తనయొక్క చాపము నల్లెత్రాళ్లు, తన ధర్మగుణములట్ల = తన న్యాయగుణములవలె, శ్రుతియనఁగా కర్ణమును, వేదమును 'వేదే శ్రవసి చ శ్రుతిఃి' అమ. అతులిత...గతులగ - అతులిత=సమానరహితమగునట్లులుగా, శ్రుతిమార్గ గతులగ = శ్రవణమార్గప్రవర్తనములచేత, ఎసఁగగ=ఒప్పుచుండఁగా అని అల్లెత్రాటి పరమయిన యర్థము. వేదమార్గప్రవర్తనములచేత నొప్పుచుండఁగా నని న్యాయగుణ పరమయిన యర్థము.

ఆహవ మనఁగా యుద్ధము. హవ మనఁగా యజ్ఞము. 'ఆజ్ఞాహ్వానాధ్వరాహవాఃి' అమ. తన మహత్+ఆహవదీక్ష = తనయొక్క అధికమయిన యుద్ధదీక్ష, తన మహత్+హవదీక్ష పగిదిగ = తనయుత్కటమయిన యజ్ఞదీక్షవలె, (అవనీపకు లనఁగా - రాజులు. వనీపకు లనఁగా యాచకులు. పెంపు అనఁగా క్షయమును, వృద్ధియును.) నానా = పెక్కండ్రయిన, అవనీపకులగ = రాజులను, పెంపగ = నాశము నొందించుచుండఁగా నని యుద్ధదీక్షాపరమయిన యర్థము. సమస్తయాచకులను వృద్ధిఁబొందించుచుండఁగా నని యజ్ఞదీక్షాపరమయిన యర్థము. ఇక్కడ పెరుఁగుధాతువు ప్రేరణమగుపెంచు వృద్ధ్యర్థకము; పెరుగుధాతువు ప్రేరణమగుపెంచు క్షయార్థకము. పూసలదారము పెరిగిపోయిన దనఁగా సన్నగిలి పోయినదని యర్థము.

అంబకము లనఁగా బాణములును, నేత్రములును. 'అమ్బకం నేత్రశరయోఃి' విశ్వ. తన యంబకంబులు = తన బాణములు, తన యంబకములట్లు = తన నేత్రములవలె, (పరు లనఁగా శత్రువులును, అన్యులును. భీరువనఁగా భయశీలుఁడును, స్త్రీభేదమును.) పరభీరు = శత్రులలో భయపడువాండ్రపలన, విముఖతగ = పెడమొగము కలిగియుండుటచేత - ఎదురొక్కనక మారొగము కలిగి తిరుగుటచేత, పరిఢవిల్లగ = ఒప్పుచుండఁగా, నని బాణపరమైన యర్థము. పరస్త్రీపరాఙ్ముఖత్వముచేత నొప్పుచుండఁగా నని నేత్రపరమయిన యర్థము.

కఠినాద్రి...విహా - రికఠిన=కర్కశములయిన, అద్రి=పర్వములయొక్కయు, జడలుఱజ్జరఠకమఠ - జడ మనఁగా మాంద్యమును, జలమును. లడలక భేదము. జడ=మాంద్యములో నని యర్థము.

ఇట జడశబ్దము భావప్రధాననిర్దేశము. జలములోనని భావము. ఉరల్ =పొర్లుచుండు, జరఠకమఠ=ముది కూర్మముయొక్కయు, కాపట్యముగల వరాహమని యర్థము. నిజమునకు వరాహము గానివాఁడని భావము. కూటకిటి = కపట వరాహముయొక్కయు, గూఢ చరణ=గూఢచరణుఁడనఁగా కపటమయిన నడవడి గలవాఁడును, సర్వమును గనుక-గూఢప్రచారముగల శేషాహియొక్కయు, దిక్కోటికరటి = దిక్కుల తుదలందుండు ఏనుఁగులయొక్కయు-దిగ్గజములయొక్క యని యర్థము. దిక్కుల మూలలం బనికిమాలి పడియుండు నేనుఁగులయొక్క యని భావము.కుటిలత=కుటిలత్వమును-అనఁగా క్రూరభావమును. అసహ=సహింపని, భూ=భూదేవికి, సౌఖ్య = సుఖమును, ఘటన = పొందించునట్టి, భూరి=అధికమయిన, భుజబల=బాహుబలముచేత, విహారి=విహరించువాఁడు - తన భుజబలముచేత భూదేవిని దాల్చి జరఠకమఠాదులవలని క్రూరత్వమును దానికిఁ గలుగకుండునట్లు చేసినవాఁడనుట - అనఁగా కులపర్వతములు మొదలయినవాని పరిస్పందము లేకుండ భూభారము నంతయుఁ దన బాహుబలముచేతనే భరించియుండువాఁడని భావము. అగు, ఆర్వీటి బుక్కరాయరి= ఆర్వీడను రాజధాని కధిపతియైన బుక్కరాజు, పరఁగుచు =ప్రవర్తిల్లుచుండును.

కమఠకిట్యాదులకు జరఠకూటాదివిశేషణములు తత్కుటిలతాప్రయుక్తమయిన యసహ్యతకుఁ గారణములు. మఱియు నిచట 'తన భవ్యధామంబు కరణి' నని యిత్యాదులం దుపమానోపమేయములు రెండును బ్రకృతములే యగును గనుక, సముచ్చయోపమ యని కొందఱమతము. మొదటి నాలుగు చరణములందును ధర్మసామ్యము శ్లేషకృతము గనుక నుపమగాదు, శ్లేష మని కొందఱమతము. 'నానావనీపకులు' 'మహాహవదీక్ష' యనుచో శబ్దశ్లేషము. భవ్యప్రతాప ధనుర్గుణాదుల యుచ్చైస్త్వము నిఖిలభూభారభరణసూపార్థమును హేతువయి సమర్థించుటవలన వాక్యార్థహేతుక కావ్యలింగము. కమఠాదులకు జరఠత్వాది విశేషణములు కాటిల్యాసహనమునకు హేతువులు గనుకనిది పదార్థహేతుక కావ్యలింగము. 'తనదివ్యధామంబు తనదివ్యధామంబు' కరణి నిత్యాదులందు ఛేకానుప్రాసమును, కఠినాద్రిత్యాదులందు తకార టకారముల అసకృదావృత్తిచేత వృత్త్యనుప్రాసమును శబ్దాలంకారములు.

క. ఆ బుక్కనృపతి కతుల భు, జా బంధీకృత మదాంధ శత్రురమావే
ణీబంధవిలసదసిధా, రాబంధురుఁడయిన రామ రాజు జనించెన్. 29

అ. ఆబుక్కనృపతికిన్ =ఆ బుక్కరాజునకు, అతుల...బంధురుఁడు - అతుల=సమానరహితమయిన, భుజా=బాహువునందు, బంధీకృత=చెఱఁబెట్టఁబడినదయిన, మదాంధ=మదముచేతఁగన్ను గానకయున్న, శత్రు=శత్రురాజులయొక్క, రమా = రాజ్యలక్ష్మియొక్క, వేణీబంధ = జడయొయన్నట్లు, విలసత్ =ప్రకాశించుచున్న, అసిధారా=కత్తివాదరచేత, బంధురుఁడు = మనోజ్ఞుఁడు, అయిన, రామరాజు=రామరాజనెడు కుమారుఁడు, జనించెన్ = పుట్టెను. ఖడ్గముచేత శత్రురాజులను జయించి వారి రాజ్యలక్ష్మినెల్లఁ గయికొన్నాఁడని భావము.

ఇందు ఖడ్గధారను చెఱఁబెట్టఁబడిన రాజుల రాజ్యలక్ష్మియొక్క వేణీబంధముగా నుత్ప్రేక్షించినాఁడు గనుక వస్తూత్ప్రేక్ష యలంకారము. అసియొక్క 'ధార'వలె వేణియొక్క 'బంధ'ము. అసిధారచే భయంకరుఁడు గాక 'బంధురుఁ' డగుట అది వేణిబంధమో యని తోఁచుటంబట్టి. శత్రులను 'మదాంధు'లను జేసినట్టి రమ కడు సొంపయినదియే కావలయును. 'వేణి'చే యౌవనము స్ఫురితము. కాన సొంపయిన యువతీమణివేణిని బట్టుట పురుషునియందు 'బంధుర'మే. మదాంధులగు శత్రుల రాజ్యలక్ష్మిని బట్టిన భుజము గాన 'అతుల'ము.

తా. ఆబుక్కరాజానకు రామరాజను కుమారుఁడు పుట్టెను. అతనిఖడ్గధార యసమాన భుజ బలముచేత మదాంధులయిన శత్రురాజులను గెలిచి చెఱఁబెట్టి గయికొన్న వారి రాజ్యలక్ష్మిరొమొక్క జడయో యున్నట్లు వెలయుచుండెను.

సీ. ఏ రాజు భూరితే జోరుణాలోకంబు, లోకంబుతమము ని రాకరించు
నే ధన్య బాహాధ రాధరాభోగంబు, భోగంబు సవరించు భూమిసతికి
నే పుణ్య నభిరూప రూపానుభావంబు, భావంబు గరఁగించు భామినులకు
నే భవ్య శుభకీర్తి శోభావిహారంబు, హారంబు దశదిశా యావతమున
తే. కతఁడు మతిమంతుఁ డతిశాంతుఁ డరికృతాంతుఁ
డనుపమస్వాంతుఁ డాశ్రిత వనవసంతుఁ
డనఘతర కందనోలిమ హీపురీ ని
శాంతుఁడగు రామమేదినీ కాంతుఁ డలరు. 30

అ. ఏ రాజు = ఏ ప్రభువుయొక్క, భూరి...లోకంబుక్ - భూరి = అధికమయిన, తేజః= ప్రతాపమనెడి, అరుణ = సూర్యునియొక్క, ఆలోకంబు = ప్రకాశము, లోకంబు తమము = లోకములయొక్క చీఁకటిని, నిరాకరించుక్ = నిరసించునోయని యర్థము. తమమనఁగా శోకము నగునుగాన లోకములయొక్క శోకమును బోఁగొట్టునోయని భావము. ('మిహిరారుణ పూషణః' అమ. 'రాహా ధ్వాన్తే గుణే శోకే తమశ్శబ్దోఽభిధీయతే' విశ్వ.) ఏ ధన్య...భోగంబు - ఏ ధన్య = ఏ కృతార్థునియొక్క, బాహా=భుజమనెడి, ధరాధర=ఆదిశేషునియొక్క, ఆభోగంబు=పరిపూర్ణత్వము-నిండు పడుపుగల యాదిశేషుఁడనుట. దీనిచే బాహులదీర్ఘత్వ భూభారధురీణత్వాదులు ధ్వనితములు. భూమిసతికిక్ =భూకాంతకు, భోగంబుక్ =సుఖమును, సవరించుక్ =ఒనగూర్చునో, ఏ పుణ్య... భావంబు-ఏ పుణ్య= ఏ పుణ్యాత్మునియొక్క, అభిరూప=మనోహరమయిన, రూప=చక్కఁదనము యొక్క, రూప మనఁగా—

'అఙ్గాన్యభూషితాన్యేవ ప్రక్షేపాద్యై ర్విభూషణైః ।
యేన భూషితవ దాభ్తి తద్రూప మితి కథ్యతే॥
'ఆవేధ్యారోప్య విక్షేప్య బన్ధనీయై రభూషితమ్ ।
యదూభ్షిత మివాభాతి తద్రూప మితి కథ్యతే ॥'

అనుభావంబు=ప్రభావము, ('అనుభావః ప్రభావే చ' అమ.) భామినులకుక్ =స్త్రీలకు, భావంబుక్ = మనస్సును, కరఁగించునో, ఏ భవ్య...విహారంబు-ఏ భవ్య=ఏ యోగ్యునియొక్క, శుభ=శుభకరమయిన, కీర్తి=యశస్సునియొక్క, శోభా=కాంతియొక్క, విహారంబు=ప్రచారము, దశదిశాయావతమునకుక్ = పది దిక్కులనెడి యువతీసమూహమునకు, హారంబు = ముత్యాలహారమో - ముత్యాలహారమువలె నుండునో యనుట.

అతఁడు=అట్టి, మతిమంతుఁడు=బుద్ధిమంతుఁడయినవాఁడును, అతిశాంతుఁడు=మిక్కిలి శాంతిగుణముగలవాఁడును, అరికృతాంతుఁడు=శత్రువులకు యముఁడయినవాఁడును, అనుపమస్వాంతుఁడు= ఉపమానరహితమయిన మనస్సుగలవాఁడును, ఆశ్రితవనవసంతుఁడు = ఆశ్రితులనెడు వనములకు వసంతర్తువయినవాఁడు-వసంతర్తువు వనములను పల్లవపుష్పాది సమృద్ధి గలిగించి శోభిల్లంజేయు

నట్లు, తాను నాశ్రితులకు సకలసంపత్సమృద్ధి గలిగించి శోభిల్లంజేయువాఁడనుట, అనఘ...నిశాంతుఁడు-అనఘతర = మిక్కిలియు దోషరహితమయిన, కందనోలి మహాపురీ = కందనోలనెడు మహాపట్టణమే, నిశాంతుఁడు = నివాసముగాఁ గలవాఁడును, అగు, రామమేదినీకాంతుఁడు = రామరాజు, అలరుఁ = ఒప్పుచుండును. ఇందుఁ జేజోబాహాదులు సూర్యశేషాదులుగా రూపితములగుటచే నలంకారము రూపకము ప్రతిపాదమున నెఱుంగునది. అవి పరస్పర నిరపేక్షములగుటచేఁ బిలతండుల న్యాయమున సంసృష్టి. ఛేకానుప్రాసము శబ్దాలంకారము.

తా. ఏ రాజు నధికప్రతాపమనెడి సూర్యప్రకాశము లోకమునుతమమును (చీఁకటిసని యర్థము, శోకమునని భావము) నిరాకరించునో, ఏ కృతార్థుని బాహువనెడి యాదిశేషుని నిండుపఱపు భూదేవికి సుఖముగూర్చునో, ఏ పుణ్యాత్ముని సుందరమయిన రూపంపుఁబెంపు చెలువల మనస్సును గరంగించునో, ఏ యోగ్యుని శుభకీర్తికాంతిప్రసారము పదిదిశలనెడి యువతులకు ముత్తైపుహారమువలె నుండునో, యట్టి బుద్ధిమంతుఁడును, మిక్కిలి కాంతుఁడును, శత్రులకు యముఁడయినవాఁడును, సాటిలేని గొప్పమనస్సు గలవాఁడును, ఆశ్రితులనెడి వనమునకు వసంతుఁడయినవాఁడును, మిక్కిలియు దోషరహితమయిన కందనోలి మహాపట్టణము వాసస్థానముగాఁ గలవాఁడు నగు రామరాజొప్పుచుండును.

శా. ఆ రామక్షితిభర్తకుం బ్రథితస త్యాలాపధర్మోద్భవ
శ్రీరమ్యుండగు తిమ్మరాజు, బలల క్ష్మీధామభీమప్రథా
పారీణుండగు కొండశౌరి విజయ ప్రఖ్యాతచారిత్రుఁడౌ
శ్రీరంగేంద్రుఁడుఁ గల్గి రైందవకుల క్షేమంకరాకారులై. 31

అ. ఆ రామక్షితిభర్తకుఁ = ఆ వసురాజానకు, ప్రథిత ... రమ్యుండు - ప్రథిత = ప్రసిద్ధమయిన, సత్య+ఆలాప = సత్యవచనముగల, ధర్మోద్భవ=ధర్మరాజుయొక్క, శ్రీ = శోభ చేత, రమ్యుండు = ఒప్పుచున్నవాఁడు - అనఁగా ధర్మరాజే, అగు, తిమ్మరాజు = తిమ్మరాజు అని యర్థము. ప్రథిత=ప్రసిద్ధమయిన, సత్యాలాప = సత్యము పలుకుటయు నెడు, ధర్మ = ధర్మమువలన, ఉద్భవ = పుట్టిన, శ్రీ=సంపదచేత, రమ్యుఁడు=ఒప్పుచున్నవాఁడని యర్థాంతరము. బల...పారీణుఁడు - బలలక్ష్మీ = బలసమృద్ధికి, ధామ = స్థానభూతుఁడయిన, భీమ=భీమునియొక్క, ప్రథా=ప్రసిద్ధియందు, పారీణుండు=దరిముట్టినవాఁడు-భీమని పూర్ణప్రసిద్ధిని బొందినవాఁడనుట - అనఁగా భీముఁడే, అగు, కొండశౌరి = కొండలరాయఁడని యర్థము. బలసమృద్ధికి స్థానభూతులయినవారలకు, భీమ = భయంకరమయిన, ప్రథా = ప్రసిద్ధియందు, దరిముట్టినవాఁడని యర్థాంతరము. బలసమృద్ధి పరిపూర్ణముగాఁ గలవారికిఁగూడ మహాబలవంతుఁడని భయంకరమయిన పూర్ణప్రసిద్ధినొందినవాఁడనుట. విజయప్రఖ్యాత చారిత్రుఁడు - విజయ=అర్జునునియొక్క, ప్రఖ్యాత = ప్రసిద్ధమయిన, చారిత్రుఁడు = చరిత్రముగలవాఁడు - అనఁగా అర్జునుఁడే, అగు, శ్రీరంగేంద్రుఁడు = శ్రీరంగరాజును, విజయప్రతిపాదకములయిన ప్రసిద్ధచరిత్రలు గలవాఁడని యర్థాంతరము. ఐందవకుల...కారులై-ఐందవకుల=చంద్రసంబంధియైన వంశమునకు - చంద్రవంశమున కనుట. క్షేమంకర=సుఖకరములయిన, ఆకారులై=రూపముగలవారై-ఇది ధర్మరాజభీమార్జునులకును, తిమ్మరాజ కొండలరాయ శ్రీరంగరాజులకు మువ్వురకును సాధారణమగు విశేషణము. కలిగిరి = పుట్టిరి.

సత్యాలాపబలలక్ష్మివిజయముల చేత చంద్రవంశమునకు క్షేమంకరులయిరని యాశయము. క్షేమంకర-'క్షేమప్రియమద్రేఽణ్చ' అని ఖచ్ప్రత్యయము. 'అరుర్ద్విషదజన్తస్య ముమ్' అని ముమా

గమను. ఇందు శ్లేషమును, సత్యాలాపాది హేతుగర్భవిశేషణములచేత ఇందుకులశ్రేమంకరత్వ మును సమర్థించుటచేత పదార్థహేతుకకావ్యలింగము నలంకారములు.

తా. ఆ రామరాజునకు సత్యవచనుం డని వాసికెక్కి ధర్మసంపన్నుఁడగు తిమ్మరాజును, బల సంపన్నులగువారికిఁగూడ మహాబలవంతుఁడని భయంకరమగు ప్రసిద్ధిగాంచిన కొండలరాయుఁడును, విజయములచేఁ బ్రఖ్యాతుఁడైన శ్రీరంగరాజును, ధర్మరాజభీమార్జునులవలెఁ జంద్రవంశమునకు శ్రేమంకరులై యుదయించిరి.

శా. ఆ రాజత్రితయంబులో నసమబా ణారాతివిజ్ఞాతదో
స్సారుం డాత్తసుభద్రుఁ డర్జునగుణ శ్లాఘ్యుండునై పొల్చు నా
శ్రీరంగేంద్రుఁ డశేషరాజ్యపదవీ సింహాసనాక్షీణల
క్ష్మీరాజన్నిజసంతతిప్రథితుఁడై మించెఁ ధరామండలిన్. 32

అ. ఆ రాజత్రితయంబులోఁ = క్రిందచెప్పఁబడిన యా ముగ్గురురాజులలోపల, నిర్ధారణషష్ఠి, అసమ...సారుండు - అసమబాణ = మన్మథునికి, అరాతి = శత్రువయిన రుద్రునిచేత, విజ్ఞాత = ఎఱుఁగఁబడిన, దోస్సారుండు = భుజబలము గలవాఁడని యర్థము. బోయవేషమున శివుఁ డర్జును నితో పోరాడి యతనిబల మెఱుంగుట ప్రసిద్ధము. అసమ = సమానరహితములయిన, బాణ=బాణ ములుగలిగిన, అరాతి = శత్రువులచేత, విజ్ఞాత = ఎఱుఁగఁబడిన, దోస్సారుఁడు = భుజబలముగల వాఁడని భావము. అసమానములయిన బాణములుగల మహాశక్తిమంతులగు శత్రువులకే యతని భుజ బలము దెలియునుగాని యల్పులకుఁ దెలియరాదనుట. ఆత్తసుభద్రుఁడు = పొందఁబడిన సుభద్ర గలవాఁడును - పొందఁబడిన మంచి శుభములు గలవాఁడని భావము. అర్జున...శ్లాఘ్యుండు - అర్జునగుణ = అర్జునుని గుణములచేత, శ్లాఘ్యుండు = కొనియాడఁదగినవాఁడు - అనఁగా అర్జునుఁడే యని యర్థము. అర్జునశబ్దము నిర్మలార్థకము నగునుగాన, నిర్మలములయిన గుణములచేతఁ గొని యాడఁదగినవాఁడని భావము. ఐ = అయి, పొల్చు+ఆ - శ్రీరంగేంద్రుఁడు = ప్రకాశించు చున్న యా శ్రీరంగరాజు, అశేష...ప్రథితుఁడై - అశేష = సమస్తమయిన, రాజ్య = రాజ్య ములలోనెక్క, పదవీ = వైభవముతోఁగూడిన, సింహాసన = సింహాసనసంబంధియైన, అక్షీణ = క్షీణముగాని, లక్ష్మీ = సంపదచేత, రాజన్ =ప్రకాశించుచున్న, నిజసంతతి = తన సంతతిచేత - అనఁగా పరీక్షిత్తు మొదలయినవారిచేత నని యర్జునపరముగాను, తనసంతతిచేత నని శ్రీరంగరాజ పరముగాను తెలియునది. ప్రథితుఁడై = ప్రసిద్ధుఁడై - ధర్మజభీమార్జునులలో అర్జునునిసంతతి రాజ్య సింహాసనాధిపత్యమునకు అంకురమయి నిలిచినట్లు ఆ ముగ్గురురాజులలోను శ్రీరంగరాజు సంతతి మాత్రమే రాచఱికమునకు నిలిచినదని తాత్పర్యము. ధరామండలిన్ =భూమండలమందు, మించెన్ = అతిశయించెను.

శివవిజ్ఞాతదోస్సారత్వాదు లర్జునుని గుణములు. శత్రువిజ్ఞాతదోస్సారత్వాదులు శ్రీరంగరాజ గుణములు. వానికిని రాజగుణములకును శ్లేషమూలకమయిన యభేదాధ్యవసాయము. అశేషరాజ్య పదవీసింహాసనమును సంబంధించినదగుటచే లక్ష్మి 'అక్షీణ' మైనది. అట్టి లక్ష్మిచే రాజిల్లు సంతతి గలవాఁడగుటచే 'ప్రథితుఁడయి మించుట'. అర్జునగుణశ్లాఘ్యుండునై యన్నచో నువర్ణకము అర్థవిశేషద్యోతనమందును, అప్రకృతపరమైన తదభావద్యోతనమందును జెప్పఁబడినది.

శ్లో॥ 'యువర్ణకస్యాన్య దాన్తాత్తు నువర్ణక ఉతో భవేత్ ।
ద్యోతకాపర్థభేదస్య చాన్యత్రాపి క్వచి దభవేత్ ॥'
(యాన్తాత్ = ఇకారాకారాన్తాత్. అన్యత్రాపి = అర్థవిశేషాభావేపి.) (అథర్వణ)

ఆ ముగ్గురు రాజులలో, అసమానబాణశక్తులగు పగవారికే తెలియు బాహుబలముగలిగి, సమస్త శుభములనొంది, నిర్మలగుణములచేఁ గొనియాడఁదగినవాఁడగు శ్రీరంగరాజు, అర్జునునివలె తన సంతతివారు సమస్తరాజ్యముల నేకచ్ఛత్రముగాఁ బాలించుచు నక్షయమయిన సంపత్తిగలవారై వెలయుచుండుటవలనఁ దాను మిక్కిలియుఁ బ్రసిద్ధినొంది భూమండలమునం దతిశయించినవాఁడయ్యె.

శా. క్ష్మోణీవిశ్రుతనిత్యదాననిధియై సొంపొందు శ్రీరంగరా
ట్పాణిం బాయని సత్కృపాణి యదనం బ్రత్యర్థిదానైకపా
రీణంబౌ టరుదే తదీయకరతా దృక్ఖడ్గవిద్ధాహిత
శ్రేణుల్ మున్నుగఁ గర్ణఖేచరవితీ ర్ణిప్రౌఢి వాటింపఁగన్. 33

అ. క్ష్మోణీ...యై-క్ష్మోణీ=భూమియందు, విశ్రుత=ప్రసిద్ధమయిన, నిత్య=ఎడతెగని, దాన = దానమునకు, నిధియై=స్థానమై, సొంపొందు...పాణిక - సొంపొందు = చక్కనగుచున్న, శ్రీరంగరాట్ = శ్రీరంగరాజుయొక్క, పాణిక = హస్తమును, పాయని = ఎడఁబాయకుండునట్టి, సత్కృపాణి = శ్రేష్ఠమయిన ఖడ్గము, అదనక = సమయమందు, ప్రత్యర్థి...పారీణంబు-ప్రత్యర్థి = ప్రతియాచకుని విషయమైన, దాన = త్యాగమందు, ఏక = ముఖ్యముగా, పారీణంబు= తేఱుగడయైనది, బౌట=అగుట, అరుదే = ఆశ్చర్యమా-అనఁగా ఆశ్చర్యము గాదనుట. ప్రత్యర్థి=శత్రువులయొక్క, దాన=ఛేదనమందు, పారీణమయినదని భావము. 'దానం గజమదే త్యాగే పాలన (ఛేదన) చ్ఛేద శుద్ధిషు' విశ్వ. 'అభియాతి పరారాతి ప్రత్యర్థి పరిపన్థినః' అమ. శ్రీరంగరాజు నిత్యదాన నిధియైన పాణిని బాయకుండుటచే కృపాణి తానును దానైకపారీణయైనదని చమత్కారము. తదీయ...శ్రేణుల్ - తదీయకర=ఆశ్రీరంగరాజు హస్తమందలి, తాదృక్ ఖడ్గ = అటువంటిదయిన ఖడ్గముచేత, విద్ధ = వేధింపఁబడిన - గ్రుచ్చంబడిన, అహితశ్రేణుల్ =శత్రుసమూహములు, మున్నుగక = మొదలుగా - శత్రులుకూడననుట, కర్ణ ఖేచరవితీర్ణిప్రౌఢిక =కర్ణునివలెను ఖేచరునివలెను వితరణసామర్థ్యమును, పాటింపఁగాక =పూనఁగానని యర్థము. భయపడి లోపడినవారు కర్ణునివలె అర్థమును, మారొకనిహతులైనవారు ఖేచరునివలెఁ బ్రాణములును నిచ్చెదరని భావము. కర్ణుఁడు దాననునం బ్రసిద్ధుఁడగుటయు, ఖేచరుఁడనువాఁడు సర్పనగరమం దొకానొక నాగకుమారుని మాఱుగా గరుత్మంతున కాహారమై ప్రాణ్యత్యాగమునేయఁ బూనుటయుఁ బురాణప్రసిద్ధము.

నిత్యదాననిధియైన రాజహస్తమునెడఁబాయని ఖడ్గము దానైకపారీణమూట యేమి వింత!అట్టి ఖడ్గముచేత విద్ధులయిన శత్రువులు సహితము వితరణ (దాన) ప్రౌఢిని బూనిరని యర్థము. కృపాణ శబ్దము జాతివాచకము గనుక 'జాతే రస్త్రీవిషయా దయోపధాత్'అను సూత్రముచేత జీష్. ఇది ఈకారాంతస్త్రీలింగమయ్యె, అమహత్తుగాన 'ఉభయవిధ మమహతీనామ్'అను సూత్రముచే దీనికి 'దానైకపారీణం'బను నపుంసక విశేషణము చెల్లుచున్నది. అదనుశబ్ద మూపవిధ క్తికాంతమగుటచే 'అదనక' అనియైనది. ఇందు మూఁడవపాదమున రేఫమునకు బుకారవిశ్రమము చెప్పఁబడెను. ఇదియె బువడి.

ఇట రాజు పాణిగత దాతృత్వగుణము తత్ప్రీతమగు ఖడ్గమునందును తద్విద్ధులగు శత్రురాజులందును ఉల్లసితమయ్యెగనుక నుల్లాస మలంకారము శ్లేషానుప్రాణితము. కృపాణియను స్త్రీలింగ స్వారస్యముచేత వ్యంజితయగు నాయిక శ్రీరంగరాజుపాణిం బాయనిదనుటచే అతని నెడతెగక చెట్టపట్టియుండును దనియు, పత్ని పతికి సహధర్మచరి గనుక నతఁడు నిత్యదాననిధి కాఁగా

దాను నతనిపలెనే దాసైకపారీణ యైనదనియు, పతివ్రతలకుఁ బతిధర్మానుసరణ మొక వింతగా దనియు అప్రస్తుతపతివ్రతావిషయము స్ఫురించుటచే సమాసోక్తియు, కృపాణిచే విద్ధులగువారును దానభ్రాంతి చూపఁగా కృపాణి దానపారీణయగుట చెప్పనేల యని కైముతికన్యాయమువలన అర్థాపత్తియు అలంకారములు.

తా. భూమియందు నిత్యమును దానము సేయుటయందుఁ బ్రసిద్ధిగాంచి మించు శ్రీరంగరాజు హస్తమును నెపుడును బాయకుండుటచే మేటిఖడ్గమును సమయమువచ్చినపుడు ప్రత్యర్థులకు(యాచకులకని యర్థము - శత్రువులకని భావము.) దానము (త్యాగమని యర్థము - ఛేదనమని భావము.)సేయుట యందుఁ దేఱుగడయైనదనుట యొక వింత కాదు. ఏలనఁగా దానిచే విద్ధులయిన శత్రువులుగూడ నర్థములను ప్రాణములను నొసంగి కర్ణునివలెను ఖేచరునివలెను దానసామర్థ్యము నెఱపుచున్నారు.

సీ. వెస విభీషణరాజ్యవిముఖుఁడై సహ్యాభూ, వలయంబుఁ జేకొని నిలువఁడేని
సప్తసాలాంతరస్థాయియై నిదురించు, తతిని జాగరణంబు దాల్పఁడేని
శ్రుతిదూరసక్త విష్ణువీఁగి తాఁ, జరణ మగ్రజుదెసఁ జాఁపఁడేని
యలరారు సిరిఁ దనయడుగునఁగూర్చి గ, ట్టిగ నీగిచేయి మాటికొనఁడేని

తే. రమణఁ బ్రతిసేయవచ్చు శ్రీరంగశౌరి, భయదరిపుపురహరి నిర్భయవిహారి
యార్యసత్కారకారి యౌదార్యవిభవ, ధారియై మించు శ్రీరంగశౌరి కెపుడు.

అ. ఇందు శ్రీరంగశౌరి అనఁగా శ్రీరంగనాథుఁడు. శ్రీరంగశౌరికి ననఁగాఁ బూర్వోక్తుఁడయిన శ్రీరంగరాజు. శ్రీరంగనాథుఁడు శ్రీరంగరాజుతో నామసామ్యము కలిగియున్నను గుణసామ్యము లేనందున సమానుఁడుగాఁడని చెప్పుచున్నాఁడు—వెస...విముఖుఁడై - వెసన్ = శీఘ్రముగా, విభీషణ రాజ్య = భయంకరులయిన శత్రువులరాజ్యములవలన, విముఖుఁడై = మొగము త్రిప్పుకొన్న వాఁడై - ఎదిరించిపోవఁజాలనివాఁడై యనుట, సహ్యాభూవలయంబు=తనకు సహింపను దగినంత భూవలయమును - అనఁగాఁ దనజీవనమునకును శక్తికిని దగినంతమాత్రపు భూమిని, చేకొని = గ్రహించి, నిలువఁడేని = అందులోనే నిలిచి కాలముగడపకపోయెనేని యని యర్థము. విభీషణ రాజ్యమనఁగా లంక, అందులకుఁ బోకున్నవాఁడనియు, సహ్యాభూవలయమనఁగా సహ్యపర్వతము వలనఁ బుట్టిన కావేరియొక్క వలయము. రెండుప్రక్కలఁ గావేరి వలయముగాఁ జుట్టుకొనియున్న శ్రీరంగక్షేత్రమును బరిగ్రహించి నిలిచియున్నవాఁడనియు - అనఁగా ఉభయకావేరిమధ్యమున నెలకొనియున్నవాఁడనియు భావము. 'సహ్యం చ తత్ భూవలయం చ' అని యర్థమునను,'సహ్యాత్ పర్వతవిశేషాత్ భవతీతి సహ్యభూః కావేరీ. తస్యా వలయః సహ్యభూవలయః' అని భావమునను విగ్రహము తెలియునది. 'సహ్య శైలాన్తరారోగ్యసోఢవ్యేషు ప్రచక్షతే' విశ్వ.

సప్త...దాల్పఁడేని-సప్తసాల=ఏడుకోటలయొక్క, అంతర=లోపల, స్థాయియై = ఉన్న వాఁడై, నిదురించుతతిని=నిదురపోవురాత్రిసమయమున, జాగరణంబు దాల్పఁడేని = కన్నుమూయక నిద్రవేగించుచుండక పోయెనేని అని యర్థము. సప్తప్రాకారముల నడుమ నున్నవాఁడనియు,విగ్రహమూర్తి గనుక కన్నుమూయక యున్నాఁడనియును భావము. నిదురించుతతి ననఁగా,చాతుర్మాస్యమందు జాగ్రదవస్థయైన యోగనిద్రను బొందినవాఁడనియుఁ జెప్పవచ్చును. యోగనిద్ర జాగ్రదవస్థయనుటకు—

శ్లో॥ శయ్యా యస్య దృశా శృణోతి భవతి చ్ఛన్దాంసి యద్వ్యాహనం
లీలా యస్య జగన్తి కాలకలనామూలం చ యల్లోచనమ్ ।
నిద్రా జాగ్రత ఏవ యస్య నిగమస్తోమోఽవతంసోత్పలం
వేదః పుష్యతు రఙ్గమఙ్గలనిధిః శ్రేయాంసి భూయాంసి నః ॥
'నిద్రాముద్రాం నిఖిలజగతీరక్షణే జాగరూకామ్' (భోజరాజు)

అనియుఁ బ్రమాణములు.

శ్రుతి...చాఁపఁడేని - శ్రుతిదూర = వేదములకు దవ్వయిన - వేదబాహ్యమయిన యనుట, భోగ = సుఖమందలి, సక్తతన్ = ఆసక్తిచేత, విజృంభిఁగి = గర్వించి, తాను, చరణము = కాలిని, అగ్రజుదెసన్ = పూజ్యుఁడగు నన్నగారయిన యింద్రుని వంకకై, చాఁపఁడేనిన్ = చాఁచి పరుండక పోయెనేని యని యర్థము - వేదబాహ్యమయిన సుఖములం దగిలినవాఁడు గనుక అన్నగారిప్రక్కఁ గాలుసాఁచినాఁ డనుట. ఇట ఇంద్రావరజ శబ్దార్థము ననుసంధించినాఁడు. వామనావతారమున ఇంద్రునకుఁ దమ్ముఁడైకదా యదితికడుపునఁ బుట్టినాఁడు. శ్రుతిదూర = చెవులులేనట్టి శేషాహియొక్క, భోగ = శరీరముయొక్క, సక్తతన్ = సంపర్కముచేత - అనఁగా శేషునిదేహముపయిఁ బవళించుటచేత విజృంభిఁగినాఁడనియుఁ, దూర్పుదిక్కునఁ బాదములు చాఁపి పడమటిదిక్కు తలగాఁ బరుండినాఁడనియును భావము. 'భోగ స్సుఖే ధనే చాహో శ్శరీరఫణయో ర్మతః' అమ.

అలరారు...మాటికొనఁడేని - అలరారు = ఒప్పుచున్న, సిరి = ధనమును, తనయడుగునన్ కూర్చి = తనక్రింద దాఁచిపెట్టుకొని, గట్టిగన్ = దృఢముగా, ఈగిచేయి = దానమిచ్చుకుడిచేతిని, మాటికొనఁడేని = ముడుఁచుకొని యుండకపోయెనేని యని యర్థము. సిరికునఁగా లక్ష్మి. లక్ష్మికిఁ బాదసేవ యొడఁగూర్చినాఁడనియు, కుడిచేయి తలక్రిందఁ బెట్టుకొన్నాఁడనియును భావము.

భయద...హారి - భయద=భయంకరులయిన, రిపు = శత్రులయొక్క, పుర=పట్టణములను, హారి = హరించువాఁడును, నిర్భయవిహారి = భయములేనట్లుగా - భయములేకయనుట, విహరించువాఁడును, ఆర్య = పూజ్యులయొక్క, సత్కార=పూజను - సజ్జనులఁ బూజించుట ననుట. కారి=చేయువాఁడును, ఔదార్యవిభవధారి = దానవైభవమును ధరించినవాఁడును, ఐ, మించు=అతిశయించుచున్న, శ్రీరంగశౌరికిన్ = శ్రీరంగరాజునకు, ఎపుడున్ = ఎప్పుడును, శ్రీరంగశౌరిన్ = శ్రీరంగనాథుని, రమణన్ = ఒప్పిదమగునట్లుగా, ప్రతిసేయవచ్చున్ = సాటిసేయవచ్చును- అనఁగా (భయద...హారి) భయంకరశత్రుపురములను హరించు నట్టివానికి - రాజునకనుట (విభీషణ...) భయంకరశత్రురాజ్యముల నెదుర్పలేక విముఖుఁడయినవాఁడును; (నిర్భయవిహారి) నిర్భయముగా విహరించువానికి (సప్త...) ఏడుకోటలలోపలనుండియు భయముచేతఁ గన్నుమూయకుండువాఁడును; (ఆర్యసత్కారకారి)పూజ్యులయినవారికిఁ బూజసేయువానికి(శ్రుతి...)వేదబాహ్యుఁడయి పూజ్యుఁడగు నన్న నవమానించువాఁడును; (ఔదార్యవిభవధారి) వితరణ విభవముగలవానికి (అలరారు...) ధనము దాఁచిపెట్టుకొని యీవిచేయి ముడుఁచుకొన్నవాఁడు నగు శ్రీరంగనాథుఁడు సమానుఁడు కాఁడని తాత్పర్యము. యథాసంఖ్యమును, వర్ణ్యావర్ణ్యులగు శ్రీరంగరాజ శ్రీరంగనాథులకు శ్లేషమూలకముగ సామ్యమాపాదించి విరుద్ధధర్మములను జెప్పుటంబట్టి వ్యతిరేకమును అలంకారములు. 'ఉపమానాద్యదన్యస్య వ్యతిరేక స్స ఏవ సః' కావ్యప్రకాశము. ఇందు నుపమాఽనిష్పత్తికి హేతువు శ్లేషాధ్యవసితమై యున్నది. యద్యర్థకముచేత నొక యర్థ మారోపించి మఱియొక యర్థ

మును గల్పించుటచేత నతిశయో క్తిభేద మని మతాంతరము. గీతియందు రివర్ణము పలుమా ఱావర్తిం చుటచేత వృత్త్యనుప్రాసము శబ్దాలంకారము.

క. ఆ మనుజేంద్రునకుఁ బురం, ధ్రీమణియయి తిమ్మమాంబ శ్రీరామునకున్
భూమిజ సుత్రామునకుఁ బు, లోమజయునుబలె జగంబు లోనుతికెక్కున్.

అ. ఆ మనుజేంద్రునకున్ =ఆ శ్రీరంగరాజునకు, పురంధ్రీమణియయి=భార్యారత్నమై, తిమ్మ మాంబ = తిమ్మమ్మయను నామె, అయ్య అమ్మ యిత్యాదులు నామపదములమీఁదను బరంబయి పరంబగు ఆర్య అంబాది పదములతో సమసించుట 'నన్నయార్యుఁడు' 'తిక్కమాంబ'యిత్యాదులం గనునది. శ్రీరామునకున్ =శ్రీరామస్వామికి, భూమిజ=సీతాదేవియు, సుత్రామునకున్ =దేవేంద్రునకు, పులోమజయునుబలె=శచీదేవియుఁబోలె, జగంబులోన్=జగత్తున, నుతికెక్కున్ =పొగడ్తకెక్కియుం డును. శ్రీరామునకు సీతయు, దేవేంద్రునకు శచియుఁ బురంధ్రీమణులయినట్లు తిమ్మాంబయు నా రాజు నకుఁ బురంధ్రీమణి యయ్యె నని తాత్పర్యము. భూమిజ యనుటచే నేకపత్నీప్రావణ్యము పెంపును, పులోమజ యనుటచే నగ్రమహిషీత్వవైభవమును దిమ్మమాంబకు వ్యంజితములు. 'తిమ్మమాంబ'యనుచో

'ఆర్యాంబాదికశబ్దా స్సన్య రత్ర శ్లేష్మత్వగోచరాఃl
తత స్తదన్తశబ్దేభ్యో నైవ శ్లేష్మత్వగోచరాఃll' (అధర్వణ)

అను వచనమువలన అంబాశబ్దముమీఁద అంబాశబ్దము కవిస్వాతంత్ర్యకృతమని తెలియునది. ఇం దలంకార ముపమ.

సీ. ధర యే యపాంసుల కే తలసూపరాకుండఁ, దనకూర్మఁజేని న కే ప్పుననె ముంచె
గమల యే నిశ్చల కే రమణు పేరెదకు మో, పై నిల్చి యతనిపే రెరడుగు పటిచె
సతి యే యచండికకే పతిఁ జట్టుకూఁతుర్రై, జగడాలు పచరించి కే సగ మొనర్చె
వాణి యే మితసూక్తి కే వదలదు తలవాకి, లి నిజేశు మాటమో కే చెననఁ జేసె

తే. ననుచు భూకాంత శ్రీకాంత కే హరునికాంత, నజునికాంతను నిరసించి కే యాసిరంగ
పార్థివునికాంత తిమ్మాంబ కే పతికిఁ గుశల,కీర్తి బలవృద్ధి నిర్మల కే స్ఫూర్తులొనఁగు.

అ. ధర యే యపాంసుల-(పాంసులయనఁగా జారిణి. 'స్త్రైవారిణీ పాంసులాఽథ స్యాత్' అమ. పాంసుల గానిది అపాంసుల - అనఁగాఁ బతివ్రత. అప్సు అనఁగా సంస్కృతమైనపుడు జల మును, తెనుఁగయినపుడు ఋణమును. అప్శబ్దమునిత్యబహువచనాంతము. 'ఆపఃస్త్రీభూమ్ని వార్వారి' అమ. అయినను 'అప్వపాలైన శుభ్రాబ్జంబురుచియొంత' ఇత్యాదిప్రయోగములంబట్టి యేకవచనాంత మును గలదు. కూర్మియనఁగా సంస్కృతమున (కూర్మశబ్దముమీఁద జీవ్విధింపఁగాఁగలిగినరూపము గనుక) తాఁబేలు-ఆఁడుతాఁబేలనియు, తెనుఁగునమక్కువ, గారాము. కూర్మేఁడనఁగాగారాబుపతి, ప్రాణేశ్వరుఁడని యర్థమును, కూర్మరాజని విష్ణువునకు నామముగాన ఆదికూర్మమగువిష్ణువనిభావమును దెలియునది. ధర=భూదేవి, ఏ యపాంసుల=ఏటి పతివ్రత - పతివ్రత గాదనుట. ఏలనఁగా- తల ...ముంచెఁ -తలసూపరాకుండఁ = తలయెత్తుకొని తిరుగఁగూడకుండునట్లు, తన కూర్మేఁనిఁ = తన గారాబు పతిని, అప్వనకై=అప్వనంచే, ముంచెఁ =ముంచివేసెను. అప్వలలోనేమునిఁగిపోవునట్లు చేసెనని యర్థము. పాంసువనఁగా దుమ్ము. అదిగలది పాంసుల. పాంసులగానిది అపాంసుల గనుక భూమి యేయపాంసుల-భూమియేటి పరాగరహితురాలనుట. అనఁగాపరాగసహితురాలేయనియును,

తన్ను ధరించిన కూర్మరాజును - అనఁగా ఆదికూర్మమును దలపయికిఁ గానరాకుండునట్లు అప్పనండే (అనఁగా నీటి యండే) మునిఁగియుండునట్లు చేసినదనియు భావము. ''కూర్మమని చెప్పవలసిన చోట కూర్మేఁడనిచెప్పుట 'ప్రకృతానుపయుక్తార్థ మపుష్టార్థం తదుచ్యతే' అని అపుష్టార్థదోషమును గలిగించినను శ్లేషయుగమున 'అపుష్టోఽర్థోపి సాధు స్యాద్యది చేతస్సుభావహం' (అధ్వరణ) అనువచనముంబట్టి సాధువుగా గ్రహించునది.'' అని సోమకవి.

కమల...అడుగుపఱిచె. పేరనఁగా నామమును, హారమును, అడుగుపఱచుట యనఁగా థాపుటయు, క్రిందగునట్లు సేయుటయు. కమల = శ్రీదేవి, ఏనిశ్చల = ఏటి నిశ్చలురాలు-అనఁగా నిశ్చలురాలుగాదనుట. ఏలనఁగా,రమణుపేరెదకుఁ = పెనిమిటియైన విష్ణువు విశాలమయిన ఱొమ్మునకు, మోపు ఐ నిల్చి = బరువగునట్లుగాఁ ద్రొక్కి నిలిచినదై, అతనిపేరు అడుగుపఱిచెఁ = ఆయన పేరడఁగి పోవునట్లు చేసెనని యర్థము. లక్ష్మి యే నిశ్చలురా లనఁగా చంచలురాలే యనియు, పెనిమిటి వక్షస్థలమందు నిలిచి, యాతనిపేరును అనఁగా హారమును గ్రిందుపఱిచినదనియు, లేక లక్ష్మినారాయణాదినామములందుఁ దనపేరు ముందుగాఁ బలుకఁబడుచున్నది గావున నాతని నామమును గ్రిందుపఱిచిన దనియు భావము. ఱొమ్మునద్రొక్కుట యనఁగా అవమానించుట. ఇందులకు—

'జక్కవకవ ఱొమ్మునద్రొక్కి నిల్చినజాడ నున్నవి నవలాపయోధరము' లని విజయవిలాసము.

సతి...సగముచేసె - చండికయనఁగా కోపముగలదియు, పార్వతియు. జగడాలు అనఁగా కలహములును, జగ=గొప్ప, డాలు = కాంతియు. సతి=శివునికాంత, ఏయచండిక = ఏటి కోపము లేనిది - ఉగ్రతలేనిది - అనఁగా ఉగ్రతగలదియే యనుట. ఏలనఁగా, పతిఁ = పెనిమిటియైన శివుని, చట్టుకూఁతురై=చట్టాతికిఁ బుట్టినదై - అనఁగా చట్టాయివలెఁ గనినురాలై, జగడాలు పచరించి = జగడాలాడి, సగముచేసెఁ=కృశించి సగమగునట్లు కావించెనని యర్థము. చండికానామము గలదియనియు, హిమవంతునిఁ గూఁతురయినదనియు, జగ డా లుపచరించి యనఁగా మేలయిన కాంతిని గలుగఁజేసినదనియు, పతిని అర్ధనారీశ్వరునిఁ గావించినదనియును భావము. 'శివా భవానీ రుద్రాణీ శర్వాణీ చణ్డికామ్బికా' అమ. 'జగ' అనుటకు 'జగమెఱుంగు దాని జగమెఱుంగు' విజయవిలాసము. 'జగా' రూపాం. జగాజిగి.

వాణి...జేసెఁ - తలవాఁకిలి యనఁగా బయటివాకిలియు, నోరును. మాటమోచుట యనఁగా వాగ్రూపయైన సరస్వతిని మోచుటయు నిందపాలగుటయు, వాణి= సరస్వతి, ఏమితసూక్తి=ఏటి మితభాషిణి - అనఁగా బహుభాషిణియనుట - వదరుఁబోతని యర్థము. వదలదు తలవాఁకిలి = బయటవాఁకిలి వదలక యండే నిలుచుండును. 'కులకన్యకలకు వేఁడుకఁ దలపిల్లన పరులతోడి తగు మాటలకుం, దలకొననగునే' భార. ఆను. ౧-ఆ. అని సాధ్వికి తలవాకిట నుండుట దగదు. నిజేశుని= తన పెనిమిటియైన బ్రహ్మను, మాటమోచెఁ = నిందపాలయ్యెను, అనంజేసె = అని జనులాడునట్లుగాఁ జేసెనని యర్థము. సరస్వతి యేటి మితసూక్తి యనఁగా, వాగ్రూపగనుక మితమైన సూక్తులుగలదిగాదు సకలోక్తిస్వరూపురాలే యనియు, తలవాకిటనే నిలుచుననఁగా నోటనే వర్తించునదనియు, తన పతిని మాటమోచెననఁ జేసె ననఁగా వాణీవహుఁడనిపించెననియును భావము. 'మాటమోచిన యంచతేట యెంత' అనుచో మాటమోచుట కీ రెండర్థములును బ్రయుక్తమై యున్నవి.

అనుచుఁ = ఇట్లు పలుకుచు, భూకాంతఁ = భూదేవిని, శ్రీకాంతఁ = లక్ష్మిదేవిని, హరుని కాంతఁ = పార్వతీదేవిని, అజునికాంతఁ = సరస్వతీదేవిని, నిరసించి=తిరస్కరించి, ఆ సిరంగపార్థివుని కాంత = ఆ శ్రీరంగరాజుయొక్క భార్య, అగు, తిమ్మాంబ = తిమ్మమ్మ, పతికిఁ =

పెనిమిటికి, కుశల...స్ఫూర్తులు - కుశల = క్షేమమును, కీర్తి = కీర్తిని, బలవృద్ధి = బలసంపత్తిని, నిర్మల స్ఫూర్తులు = మాలిన్యములేని స్ఫూర్తిని (తోఁపికను), ఒసఁగున్ = కలుగఁజేయును.

భూదేవి పతికి 'అప్పనపెముంచె'ననుటచే అకుశలము చేసె ననియు, లక్ష్మి 'పేరడుగుపత్రిచె' ననుటచే అపకీర్తి చేసెననియు, పార్వతి 'సగముచేసె' ననుటనే దౌర్బల్యము కలిగించెననియు, సరస్వతి 'మాటమోచెనఁజేసె' ననుటచే అప్రకాశము నొందించెననియు నాలుగుమొదటి చరణములం దోఁచుచున్నది. తిమ్మాంబ వారలఁ దిరస్కరించి పతికిఁదద్వ్యతిరిక్తములయిన కుశల కీర్తి బలవృద్ధి నిర్మలస్ఫూర్తులు గలుగఁజేసెనని తాత్పర్యము. ఇచట క్రమమును, శ్లేషకృతాభేదాధ్యవసాయమున నప్పనముంచుట మొదయిన హేతువులం బచరించి భూమ్యాదులకుఁ బాంసులత్వాదులను సాధించుటచే అనుమానమును, భూకాంత మొదలగువారికిని దిమ్మమ్మకును సామ్యముఁ జెప్పఁజూచి భేదము సాధించినందుచే వ్యతిరేకమును అలంకారములు.

శా. చేతోజాతసమానమూర్తియగు నా శ్రీరంగధాత్రీధవుం
డా తిమ్మాంబికయందుఁ గోనవిభుఁ దిశ్మాధీశు రామప్రభున్
ధూతాశేషవిపక్షు శ్రీతిరుమలేంద్రున్ వేంకటాఖ్యాన
విఖ్యాతుం గాంచె సురద్రుపంచకము నయ్యంభోధిరాజుంబలెన్. 37

అ. చేతోజాత సమానమూర్తి = మన్మథునికి సమానమయిన యాకృతి గలవాఁడు, అగు, ఆ శ్రీరంగ ధాత్రీధవుండు = ఆ శ్రీరంగరాజు, ఆ తిమ్మాంబికయందున్ = భార్యారత్నమయిన యా తిమ్మమ్మయందు, కోనవిభున్ = కోనమరాజును, తిమ్మాధీశున్ = తిమ్మరాజును, రామప్రభున్ = రామరాజును, ధూతాశేషవిపక్షున్ - ధూత ఎగురఁ గొట్టఁబడిన - అవలీలఁ దఱుమఁగొట్టఁబడిన యనుట. అశేషవిపక్షున్ = సమస్త శత్రువులు గలిగిన, శ్రీ తిరుమలేంద్రున్ = సంపద్యుక్తుఁడయిన తిరుమలదేవరాయనిని, వేంకట+ఆఖ్యాన+విఖ్యాతున్ = వేంకటాద్రిరాయఁడను పేర ప్రసిద్ధుఁడయిన వానిని, సురద్రుపంచకము = కల్పవృక్షము లయిదింటిని, అయ్యంభోధిరాజుంబలెన్ = ఆ క్షీరసముద్రునివలెనే - ఆ క్షీరసముద్రుఁడయిదు కల్పవృక్షములనుగాంచిన ట్లనుట. కాంచెన్ = కనెను. ఇం దలంకార ముపమ.

తా. మన్మథసమానాకారుఁడయిన యా శ్రీరంగరాజు తన భార్యయైన యా తిమ్మమ్మయందు కోనరాజు, తిమ్మరాజు, రామరాజు, సమస్తశత్రులను బాఱఁజిమ్మిన తిరుమలదేవరాజు, వేంకటాద్రి యనెడి యేవురు కొడుకులను, పాలసముద్రుఁ డయిదు కల్పవృక్షములంబోలెఁ గాంచెను.

'అంభోధిరాజుంబలెన్' ఇట-["అంభోధిరాజున్" అని ద్వితీయైకవచనాంతము. 'బలెన్' అనునది సాదృశ్యవాచకమైన దేశ్యపదము. సాదృశ్యవాచకపదములు పరమందుఁడఁగా విభక్తి వైచిత్ర్యము గలదు - 'చందురుంబోని మొగము'; 'చంద్రుఁడుంబోని మొగము' ఇత్యాదులు" సోమకవి.] 'బలెన్ 'పోలెన్' 'వలెన్' అనునవి ఇవార్థకములు. 'పోని' వదర్థకము. ఇందు మొదటి మూఁడును అవ్యయములు. నాలవది విశేషణము. కవిత్రయ ప్రయోగములందు ప్రథమాంతములకు 'బలెన్' 'పోలెన్' పరములగునపుడు వైకల్పికముగా 'ను' గాగమంబగును. పక్షంబున 'పోలెన్'కు అడాగమసరళాదేశాదులును' 'పోని'కి డుజ్వర్ణకేతరముమీఁద సరళాదేశములను 'బలెన్'కు ద్రుతిలోపము నగును. వాఁడువోలె, వాఁడపోలె, వృక్షముపోలె, హరియపోలె, సురకన్యవోని, వేల్పు బలె. ఇట అడాగమము అవధారణార్థకముగాదు. 'వలెన్' పరమగునపుడు పూర్వపదముతోడ షష్ఠీసమాసమగును. కనుక ఉపమేయవాక్యమందలి 'శ్రీరంగధాత్రీధవుండు' అన్నట్లు ఉపమాన

వాక్యమందు దానికి ప్రతియైన 'అంభోధిరాజు'ను ప్రథమాంతముగాఁ గొనుట యొప్పిదము. 'అంభోధిరాజుంబలెఁ' అనుచో నిండుసున్న 'ను'గాగమమున కాదేశమైనది గాని ద్వితీయాప్రత్యయము నకుఁగాదు. కాన యిందు 'అంభోధిరాజు' ప్రథమైకవచనాంతమనుట యుపపన్నము.

క. అం దగ్రజుండు రాజపు, రందరుఁ డన వెలసెఁ గోన కే రాజు నిజభుజా
సందీపితాసిభిదుర, స్పందనిపాతితమహావి కే పక్షోత్కరుఁడై. 38

అ. అందుఁ = ఆ కుమారులలో, అగ్రజుండు = పెద్దవాఁడయిన, కోనరాజు = కోనమరాజు, నిజ...తక్కరుఁడై...నిజ = తన, భుజా=బాహువునందు, సందీపిత = మిక్కిలి ప్రకాశించుచున్న, అసి = ఖడ్గమనెడి, భిదుర = వజ్రాయుధముయొక్క, స్పంద = చలన మాత్రముచేత, నిపాతిత = కూల్పఁబడిన, మహత్ = అధికమయిన, విపక్ష = శత్రులయొక్క, ఉత్కర = సమూహములనెడు, మహా=అధికమయిన, అవి=కులపర్వతములయొక్క, ('అవిశ్శైలే రవౌ మేషే' విశ్వ.) పక్ష = ఱెక్కలయొక్క, ఉత్కరుఁడై = సమూహము గలవాఁడై, రాజపురందరుఁడనఁ = రాజులలో ఇంద్రుఁడనునట్లుగా - రాజేంద్రుఁ డనునట్లుగా నని భావము. వెలసెఁ = ప్రకాశించెను. ఖడ్గమును వజ్రాయుధముగారూపించుటచే నందులకై, మహాపిపక్షోత్కరమనెడు (అనఁగా మహాశత్రు సమూహ మనెడు) మహావి పక్షోత్కరమని (కులపర్వతముల ఱెక్కల సమూహమని) శ్లిష్టముగా రూపణము చేసినాఁడు. ఇం దలంకారము రూపకము సావయవము.

తా. వారిలోఁ బెద్దవాఁడయిన కోనమరాజు తన ఖడ్గము నల్లలార్చిన మాత్రముచే మహాశత్రు సమూహమును, ఇంద్రుఁడు వజ్రముచే మహాకులపర్వతముల ఱెక్కల సమూహములను జెండాడునట్లు పడఁగూల్చి రాజులలో నింద్రుఁ డనఁగాఁ బ్రకాశించెను.

శా. శ్రీరంగాధిపు కోనభూవిభుని కీర్తి కే స్వచ్ఛతుండాంక తే
జోరాజద్ద్విజరాజు తీవ్రగతిచే కే *సూర్యాతిగుండై నభం
బారోహించి పవిత్రహసించుచు నహీ కే నారాతులం జించి త
త్సారాహార్నిశ గుప్త వాసవసుధ కే సాధించుఁ జిత్రంబుగన్. 39

అ. ఇట తేజఃపరముగాను, గరుడపరముగాను నర్థద్వయము. శ్రీరంగాధిపు...రాజు - శ్రీరంగాధిపు కోన భూవిభుని = శ్రీరంగరాజు కుమారుఁడయిన కోనమరాజుయొక్క, కీర్తి = కీర్తియనెడు, స్వచ్ఛ = తెల్లనయిన, తుండ = ముఖమే, అంక = చిహ్నముగాఁగల, తేజః = ప్రతాపమనఁగా అత్యుష్ణమును, అత్యంతమును గనుక, అత్యుష్ణగతిచేత, సూర్య+అతిగుండై = సూర్యునిఁ దిరస్కరించినవాఁడై యని యర్థము. (అత్యంతగతిచేత సూర్యమండలమును దాఁటినవాఁడై యనియు 'తీవ్ర మత్యుష్ణకటుకనితాన్తే ష్వన్యవన్మతమ్' విశ్వ.) నభంబు ఆరోహించి = ఆకాశము పయికిఁబోయి, పవిత్ర = వజ్రాయుధమును, హసించుచుచ్ = హసించుటయనఁగా తిరస్కరించుటయు, సరకు సేయకుండుటయుఁ గనుక, తిరస్కరించుచును, (సరకు సేయక యనియును,) అహీన+అరాతులన్ = అధికులయిన శత్రువులను, చించి = చీలికలు చేసి, (అహి+ఇన+అరాతులన్ = అమృతరక్షకులయిన సర్పశ్రేష్ఠులనెడు శత్రువులను జించియనియు,) తత్...వాసవసుధన్ - తత్ = ఆ యధికులయిన శత్రువులయొక్క, సార = బలముచేత, అహార్నిశ = రేయింబవలును, గుప్త = రక్షింపఁబడుచున్న, వాస = నివాసమైన, వసుధన్ = భూమిని, (తత్ =

* 'సూర్యాతిగంబై' అని పాఠాంతరము.

ఆ సర్వశ్రేష్ఠులయొక్క, సార = బలముచేత, రేయుఁబవలును గుప్తమయిన, వాసవ = ఇంద్రునియొక్క, సుధన్ = అమృతముననియును,) చిత్రంబుగన్ = ఆశ్చర్యమగునట్లుగా, సాధించుక్ = స్వాధీనముగాఁ జేసికొనును.

ఇట గరుత్మంతునికి 'కుఙ్కుమాఙ్కితపర్ణాయ కున్దేన్దు ధవళాయ చ' యన్న స్తోత్రముచొప్పున శరీరమంతయు కుంకుమము నెఱుపును, మొగము తెలుపు నగును.కనుక కోనమరాజు నెఱుపయిన ప్రతాపమును గరుడునిఁగాను, దెల్లనికీర్తిని దానితుండముగాను రూపించినాఁడు. గరుడుఁ డమృతమును దెచ్చుటకై వేగగతిని సూర్యమండలమును దాఁటి యాకాశమునఁ బయిపయిని స్వర్గలోకమునకుఁ బోయి యుద్ధమున నింద్రుఁడు ప్రేసిన వజ్రాయుధమును సరకుసేయక యమృతమునకుఁ గాఁపుగానున్న మేటిసర్పములను జించి చెండాడియు రేయుంబవలును గాచుచుండిన యింద్రుని యమృతమును సాధించెనని గరుడపరమయిన యర్థము.

రాజుప్రతాపము మిక్కిలి వేఁడిమిచే సూర్యు నతిశయించి యాకాశమునకుఁ బయిపయి వ్యాపించి యింద్రుని వజ్రాయుధమునుగూడఁ దిరస్కరించుచు, మేటిశత్రువులను జించి చెండాడి వారు రేయుంబవలును గాచుచుండిన నివాసభూమిని సాధించునని తాత్పర్యము. ఇందు శ్లేషోత్థాపిత మయిన రూపక మలంకారము. 'వాసవసుధ' ననుచో శబ్దశ్లేషము సభంగము.

క. ఆతని తమ్ముఁడు తిమ్మ, క్ష్మాతలపతి వెగడుగనియె ఘనుఁ డనఁ గీర్తి
వ్రాతవినూతన కైతక, జాతద్యోతన*కృపాణ ఘనచపలాన్వితుఁడై. 40

అ. ఆతని తమ్ముఁడు = ఆ కోనమరాజుతమ్ముఁడయిన, తిమ్మక్ష్మాతలపతి=తిమ్మరాజు, కీర్తి ... న్వితుఁడై-కీర్తివ్రాత = కీర్తిసమూహమునెడి, వినూతన = మిక్కిలి క్రొత్తయైన, కైతక = మొగలి పువ్వులయొక్క, జాత = సమూహమునకు, ద్యోతన = సూచకమయిన, కృపాణ = ఖడ్గమునెడి, చపల = మెఱుపుతోడ, అన్వితుఁడయి = కూడుకొన్నవాఁడయి, ఘనుఁ డనన్ = మేఘుఁడను నట్టులుగా నని యర్థము. మహాత్ముఁ డనునట్టులుగానని భావము. పొగడుగనియెన్ =పొగడ్తగాంచెను.

మెఱపుమెఱవఁగానే మొగిలిచెట్లు పూయుట ప్రసిద్ధము. మెఱపుమెఱయఁగానే మొగిలిచెట్లు పూఁతయెత్తుచున్నవని తెలియునట్లు తిమ్మరాజు ఖడ్గము తలతలమని యల్లార్వఁగానే మిగులఁ గీర్తి గలుగఁబోవుచున్నదని తెలియుచున్నదనియు, ఆ ఖడ్గముచేత సూచితమయిన పరాక్రమమున నతఁడు పొగడ్తనొందినాఁడనియు తాత్పర్యము.

తిమ్మరాజును మేఘునిఁగాను,శత్రులపయి వేవేగ అల్లలార్వఁగా తలతలమెఱయు కృపాణమును మెఱచుచున్న మెఱపుగాను, దానిచే వికసిల్లు కీర్తిని పూఁతపట్టు మొగిలిపూవులుగాను రూపించుట చేత నిం దలంకారము రూపకము. ఘనశబ్దము మేఘుపరమున 'ము' వర్ణాంతము గావలసియుండియు, మహత్త్వవివక్షచే దుజ్వర్ణాంత మయ్యెను. ఇట్లు సముద్రుఁడు మొదలగునవి. ఇందులకు

'వివక్షాతః ప్రవృత్తిశ్చ ప్రత్యయస్య క్వచిద్భవేత్' అథర్వణ.

కృపాణమును మెఱపుగా వర్ణించుటచేత మెఱపుమెఱయున ట్లది యతివేగమున నల్లలార్వంబడు

---

* 'కృపాణి చపలాన్వితుఁడై' అని పెక్కుప్రతులు; కాని కృపాణీశబ్దము హ్రస్వాంతము గానరాదు. 'ఈదన్తానా మిద్వదేవ కృతహ్రస్వః' అను ప్రమాణమున్నచో నయినను,కాళిదాసాది శబ్దంబులందుంబోలె 'జ్యాపోస్సంజ్ఞా చ్ఛన్దసో ర్బహులమ్' అన్న సూత్రంబుచే నయినను, ఇకారాన్తత్వము సాధించిన నుపమానోపమేయంబులకు లింగైక్యము కలుగును.

నురవడియు, దాని చేత నే ప్రకాశితమయిన పరాక్రమమునకు జనస్తుతియు, అట్టి పరాక్రమమున కీర్తి వికాసము సూచితమగుటయు తెలియునది.

సీ. ధాత్రీశ్వరులు గాని కే ధాత్రీశ్వరులుగారు, పురుడు వాగనుభూతి కే భూతిగతుల
మానవేంద్రులు గాని కే మానవేంద్రులు గారు, పోల్కి నయాభోగ కే భోగకళల
రాజహంసులు గాని కే రాజహంసులు గారు, సరి సత్కళాసార కే సారరుచుల
నరపుంగవులు గాని కే నరపుంగవులు గారు, తరమెన్న వరధర్మ కే ధర్మభృతుల

తే. జగతి నీమేటి కని నృపుల్ కేవ్రెగడ నెగడె, నేబిరుదరాయరాహుతా కేహితవధూభు
జంగ బిరుదాంకపుంఖిత కేసమర విజయ, కాహలుఁడుతిమ్మవిభుఁడాజి కేదోహలుండు.

అ. జగతిక = భూమియందు, ఈ మేటికిక = ఈ రాజశ్రేష్ఠునికి, వాగనుభూతి భూతి గతులక - వాగనుభూతి = శబ్దవిద్యయొక్కయు, భూతి = ఐశ్వర్యముయొక్కయు, గతులక = మార్గములచేత, పురుడు = ఈడు, ధాత్రీశ్వరులుగాని = ధాతయును ఈశ్వరుఁడుగాని, అనఁగా బ్రహ్మయు రుద్రుఁడునుగాని, ('ధాతా చ ఈశ్వరశ్చ ధాత్రీశ్వరౌ' - 'ఇకో యణచి' అని శేషాదేశము. ప్రకృతియందు ద్వివచనమునకు బహువచనాదేశము విహితము గనుక 'ప్రకృతివద్వికృతి'రను న్యాయమున నిందును ద్వివచనాదేశ మెఱుంగునది. ఇట క్రమాలంకారము. ఇట్లే తక్కిన మూఁడు పాదములందును దెలియవలయును.) ధాత్రీశ్వరులుగారు = భూమీశ్వరులుగారు (ధాత్ర్యాఃఈశ్వరాఃధాత్రీశ్వరాఃధాత్రీశ్వరాఃధాత్రీ

సమసించియున్నది. పరంపరగా విశేష్యాన్వయము దీని కెఱుంగునది. శ్లేషమూలకంబగు పరిసంఖ్యాలంకారము.

వ. తత్క్రమంబున.

అ. తత్ +క్రమంబునక్ = ఆ తిమ్మరాజు కులము వరుసయందు.

తే. రవికులం బలరింప శ్రీరాముఁ డయిన, శౌరి తన రెండు కన్నులసరియకాఁగఁ
దలఁచి సోమాన్వయము పవిత్రంబు సేయ,నవని శ్రీరంగవిభురాముఁడై జనించె.

అ. రవికులంబు అలరింపన్ = సూర్యవంశమును ప్రకాశింపఁజేయుకొఱకు, శ్రీరాముఁడయిన శౌరి = శ్రీరాముఁడుగా నవతరించిన విష్ణుమూర్తి, తనరెండు కన్నులు సరియకాఁగన్ తలఁచి = తనరెండు కన్నులు సమానముగానే విచారించి, ఇట విష్ణువుకన్నులు సూర్యచంద్రులని తెలియునది. 'భూశిపాదౌ యస్య నాభిర్వియ దసు రనిల శ్చంద్రసూర్యౌ చ నేత్రే' యని ప్రమాణము. సోమాన్వయమున్ = చంద్రవంశమును గూడ, పవిత్రంబు సేయన్ =పావనము సేయుటకు, అవనిన్ =భూమియందు, శ్రీరంగవిభురాముఁడై=శ్రీరంగరాజు కుమారుఁడయిన రామరాజయి, జనించెన్ =జన్మించెను.

ఇట శౌరికి తన నేత్రద్వయమునుగుఱించి విచారము సేయుసంబంధములేకున్నను, సంబంధమును జెప్పుటచే సంబంధాతిశయోక్తి. శౌరినే రామరాజుఁగా రూపణముచేయుటచే రూపకము. దాశరథిరాముఁడుగా నుండు దశకంఠె, రామరాజుగా నుండు దశయందు విశేషము కానిపింపమిచే అనుభయము. అతిశయోక్తిచే రూపక ముత్థాపిత మగుచున్నది గాన రెంటికిని సంకరము. రెండు వస్తువులకు నెక్కువ తక్కువలులేమి నుదాహరించుటయందు రెండుకన్నులనెడి లోకోక్తి యిట అనుసంధింపఁబడెను.

తా. సూర్యవంశము నలంకరించుటకు దశరథునకు శ్రీరాముఁడుగా నవతరించిన విష్ణువు, సూర్య చంద్రులనెడు తన రెండు కన్నులను సమానములగుట నాలోచించి, రెండవ కన్నయిన చంద్రుని వంశమును భావనము సేయుకొఱకు భూమియందు శ్రీరంగరాజునకు రాముండుగా జనించెను.

సీ. పట్టాభిషేకవిపర్యయంబునఁ బ్రోలు, వెడలి ప్రియానుజుల్ వెంటఁగొలువఁ
జిత్రకూటాభిఖ్యఁ జెలఁగు వెన్గొండ సాం, ద్రహరిద్వివేంద్ర నా దవనిఁ జేరి
ఖలజనస్థానవా సులఁ బల్వుర వధించి, మహిమ సలక ఖర స్మయ మడంచి
హరివీరభట మహో ద్ధతి నబ్ధి గంపింప, దురమునఁ గదిసి త ద్రోహిఁ దునిమి

తే. యనఘుతరపార్థి వేందిర నధిగమించి, సాధు కర్ణాట విభవసం స్థాపనంబు
పూనిశరణాగతులనెల్లఁ బ్రోచెరాముఁ,డతఁడునిజచరితంబురామాయణముగ.

అ. ఇట రామరాజపరముగాను, శ్రీరామపరముగాను అర్థద్వయము. రాముఁడు అతఁడు = రాముఁడైన యా రాజు - రామరాజనుట. నిజచరితంబు = తనచరిత్రము, రామాయణముగన్ =రామాయణకథ యగునట్లుగా - రామరాజగు తనకథ శ్రీరాముని కథ యగునట్లుగా ననుట. ఆ కథ యీ కథ యగుట అభేదాధ్యవసాయముచేత నని మర్మము! రాముని చరిత్ర రామాయణము కావలసినదే యని ఆనురూప్యము గ్రహించునది. పట్టాభిషేక విపర్యయంబునన్ = పట్టాభిషేకయుయొక్క వ్యత్యయమందు - అనఁగా తప్పిపోవుటయందనుట. శ్రీరామునకుంబోలె రామరాజునకును పట్టాభిషేకము విఘ్నమునొందెనని యిట తెలియునది. ప్రోలు వెడలి = పట్టణమునుండి బయలుదేఱి, ప్రియ + అనుజుల్ = (రాజ) ప్రియులయిన తమ్ములు - అనఁగా తిరుమలరాయఁడును వేంకటాద్రి

యును, వెంటక్ కొలువక్ = తనవెంబడిని కొలిచిరాఁగా, (రామ) ప్రియా + అనుజాల్ = ప్రియురాలయిన సీతయు, తమ్ముఁడయిన లక్ష్మణుఁడును వెంటఁగొలిచి రాఁగా.

అభిఖ్య యనఁగా నామమును, ప్రభయును. (రాజ) చిత్రకూటాభిఖ్యక్ - చిత్ర = విచిత్రము లయిన, కూట = శిఖరములయొక్క, అభిఖ్యక్ = ప్రభ చేత, చెలఁగు = విలసిల్లుచున్న, పెన్గొండక్ = పెనుగొండయందున్న, సాంద్ర ... పేంద్రక్ - సాంద్ర = దట్టమయిన, హరి = గుఱ్ఱములును, ద్విపేంద్ర = మేటియేనుఁగులును గలిగిన, ఆదవనిక్ = ఆదవని యనెడు పట్టణమును, (ప్రకృతమున ఆదోని యనఁబడు పట్టణము,) చేరి = పోయి - ఆక్రమించి, 'చెంది'యని పాఠాంతరమునను అర్థము సమానమే. (రామ) చిత్రకూట + అభిఖ్యక్ = చిత్రకూట మనెడు పేరిచేత, చెలఁగు, పెన్గొండక్ = మహాపర్వతము నందు, సాంద్ర = నిబిడమయిన, హరి = సింహములయొక్కయు, ద్విపేంద్ర = మేటిగజముల యొక్కయు, నాద = ధ్వనులు గలిగిన, వనిక్ = అరణ్యమును, చేరి = చెంది. 'అభిఖ్యా నామ శోభయో' అమ.

ఖల ... వాసులక్ - (రాజ) ఖల = పాపాత్ములయిన, జనస్థానవాసులక్ = జనపదముల వసించు వారిని, పల్వురక్ = అనేకులను, వధించి = సంహరించి, మహిమక్ = ప్రభావముచేత, సలక = సలకుఁడను, ఖర = క్రూరునియొక్క, స్మయము = గర్వమును, అడంచి, (రామ) ఖల = పాపాత్ములయిన, జనస్థానవాసులక్ = జనస్థానమందున్న రాక్షసులను, పల్వురను, వధించి, మహిక్ = భూమియందు, మసలక = జాగుసేయక - భూమియందు తా ననుసరించిన ప్రయోజనమును ద్వరితముగాఁ దీర్చుకొనువాఁడై యనుట. ఖర = ఖరాసురునియొక్క, స్మయము నడంచి = గర్వమును నాశముచేసి.

హరి ... దునిమి - (రాజ) హరి = గుఱ్ఱములయొక్కయు, వీరభట = శూరులయిన భటుల యొక్కయు, మహోద్ధతిక్ = అధికమయిన పదటముచేత - ఎగపుచేసినుట. అబ్ధి = సముద్రము, కంపింపక్ = చలించునట్లుగా, దురమునక్ = యుద్ధమందు, కదిసి = తారసించి - మాఱొక్కని, తద్ద్రోహిక్ = పూర్వము చెప్పఁబడిన యా సలకుఁడను ద్రోహిని, తునిమి = వధించి, (రామ) హరి వీరభట మహోద్ధతిక్ = కపివీరసైనికులయొక్క మహోద్ధతిచేత, అబ్ధి కంపింపక్ = దక్షిణ సముద్రము వడఁకఁగా - సేతువునుగట్టి దాఁటుటచే ఆసముద్రము కలగుండు నొందఁగానుట. దురమునఁ గదిసి, తత్ + ద్రోహిక్ = ప్రసిద్ధుఁడైన యా ద్రోహిని రావణుని, తునిమి. రావణుఁడు సీత నపహరించుటచే రామునకు ద్రోహిగాఁ జెప్పఁబడుటను తెలియునది.

అనఘ ... నధిగమించి - (రాజ) అనఘతర = మిక్కిలి నిష్కల్మషమయిన, పార్థివ + ఇందిరక్ = రాజలక్ష్మిని - రాజ్యసంపత్తిననుట. అధిగమించి = పొంది, (రామ) అనఘతర = నిష్పాపురాలయిన - అగ్నిప్రవేశాదులచే మిక్కిలియు నిర్దోషురాలుగా వాసి గన్నట్టి యనుట. పార్థివ + ఇందిరక్ - పార్థివ = పృథివిని సంబంధించిన - అనఁగా భూదేవికూమార్తయైనట్టి, ఇందిరక్ = లక్ష్మిని - అనఁగా సీతను, అధిగమించి = పొంది - మఱులఁబడసి, సాధు ... పూని - (రాజ) సాధు = చక్కనయిన, కర్ణాటవిభవసంస్థాపనంబు = కర్ణాటరాజ్య వైభవముయొక్క సంస్థాపించుటను, పూని = వహించి, (రామ) సాధు = యోగ్యులయినవారియొక్క, కర్ణ + అట = కర్ణగోచరమయిన - సాధులు విని యామోదించునట్టి యనుట. విభవసంస్థాపనంబు పూని = వైభవముయొక్క సంస్థాపనమును వహించి - సాధువులు విని యనుమోదించునట్లుగా పితృవచనపరిపాలనాదులు నెఱపి ధర్మోత్తరముగాఁ దనరాజ్యవైభవమును గట్టిగా నెలకొలిపికొన్నాఁడనుట. శరణ మనఁగా గృహమును రక్షణమును, శరణా ... ప్రోచెక్ - (రాజ) శరణ + ఆగతులక్ ఎల్లక్ = గృహమునుగూర్చి వచ్చినవారినందఱను, ప్రోచెక్ = రక్షించెను. (రామ) శరణాగతుల నెల్లక్ = రక్షణమునుగూర్చి వచ్చిన విభీషణాదుల నందఱను రక్షించెను. 'శరణం గృహరక్షిత్రోః' విశ్వ. ఇందు శ్లిష్టరూపక మలంకారము.

'హరివీరభట మహోద్ధతి' ననుచో అంత్యోష్మసంధివిశ్రమము. 'హ'కారముతో ఊద్ధతిలోని 'ధ'కారమునకు విశ్రమము. అంత్యోష్మమనఁగా 'శ ష స హ' లనెడి ఊష్మములలో నంత్యమగు హకారము. 'ఊద్ధతి' అనుచో 'ఝషహోఽన్యతరస్యామ్' అను సూత్రముచే హకారమున కాదేశమైన ధకారముగాన విశ్రమము చెల్లుట తెలియునది.

మ. హరిశౌర్యుండగు రామభూవిభుని తీ వ్రవ్రాటోపవద్వాహినీ
శరవేగంబున నాత్మమూలబలముల్ వ్ర జాఱ్ దళాడంబరం
బరుగం గొమ్మలు వ్రోవ లా వతి నిజా వ్ర మాదుల్ వజీరుల్ భజిం
తురు నవ్రమత్వముఁ గానలో ముసలిమా వ్ర నుల్ గా వితర్కింపఁగన్. 44

అ. ఇందు నిజామాదులకును ముదిమ్రాఁకులకును అభేదాధ్యవసాయముగాన అర్థద్వయము దెలియునది. హరిశౌర్యుండు = సింహముయొక్క పరాక్రమమువంటి పరాక్రమముగలవాఁడు, అగు, రామ... వేగంబునన్ - రామభూవిభుని = రామరాజుయొక్క, తీవ్ర = ఉరవడిగల, ఆటోపవత్ = యుద్ధవిజృంభణముగల, వాహినీ = సేనయొక్క, శరవేగంబునన్ = బాణవేగముచేత నని నిజామాది పరమైన యర్థము. తీవ్రవాటోపవత్ = మిక్కిలి యాడంబరముతోఁ గూడిన, వాహినీ = నది యొక్క, శరవేగంబునన్ =జలవేగముచేత నని వృక్షపరమైన అర్థాం. ఆత్మమూలబలముల్ = (నిజా) తమయొక్క నమ్మికగల బలములు, జాఱ్ = తొఱఁగా, పలాయితముకాఁగా, (వృక్ష) ఆత్మ మూల = తమ్రవేళ్లయొక్క, బలముల్ = సత్తువులు - దార్ఢ్యము, జాఱ్ = తీసిపోవఁగా, దళ మనఁగా రాణువయు, ఆకును. దళ+ఆడంబరము = (నిజా) రాణువయొక్క విజృంభణమును, అరుగన్ = పోఁగా- నశింపఁగా, (వృక్ష) ఆకులవిజృంభణము నశింపఁగా. 'దళోంశే వ్రీ భటే భేదే' విశ్వ. ('దళం పర్ణం ఛదః పుమాన్' అమ.) కొమ్మలుపోవన్ = (నిజా) పుత్రపౌత్రాదులు హతులుకాఁగా, (వృక్ష) శాఖలువిఱిగి పడిపోఁగా. ఇంతవఱకు అర్థద్వయమునకు అభేదాధ్యవ సాయము. కొమ్మ లనఁగా పుత్రాదు లనుటకు—

మ. గురుగుం జెంచలి దుమ్మి లేఁదగిరిసాకుం దింత్రీణీపల్లవో
త్కరముంగూడఁ బొరంటి నూనియలతోఁ గట్టావికుట్టారికో
గిరముల్ మెక్కి తమిం గొమల్ పొలమువోఁ వ్రగేఁపుల్ మెయుల్ నాక మేఁ
కెరువుం గుంపటి మంచ మెక్కిరి ప్రభువ్రై వ్కాప్తి రె డ్లజ్జడిన్. (ఆము క్త మాల్యద)

లావతి=బలము నెడి, నిజాము+ఆదుల్ =నిజాము మొదలయిన మ్లేచ్ఛప్రభువులును, వజీరుల్ = మ్లేచ్ఛప్రధానులును, కానలోన్ = అరణ్యమందు, ముసలిమానుల్ కాన్ = ముదిసిన వ్రాఁకులో యనునట్లు, వితర్కింపఁగన్ = (జనులు) ఊహించునట్లుగా, మాను అనుచో శ్లేషసంయోగము లేమికిఁ గారణము మృగ్యము. ముసల్మానులని తురకలను వ్యవహరించుట గలదు గనుక తురక లని భావము. నవ్రమత్వము = వంగుటను - తురకలపరముగా అపజయముచే లోఁబడుటయనియు, వృక్షపరముగా వేళ్లదిట తప్పుటచే ఒఱఁగి కూలుటయనియు నర్థము. భజింతురు = పొందుదురు.

ఇట. తురకలకు ముసల్మాను లను పేరుండుటంబట్టి యా శబ్దశక్తివలన ముసల్వ్రాములుగా నధ్యవసించి వారికిని ముదివ్రాఁకులకు నర్థద్వయము గలుగఁ జెప్పినాఁడు. జీర్ణవృక్షగత ధర్మసంబం ధము నిమిత్తముగాఁ గొని, మ్లేచ్ఛులను వృక్షములుగా నుత్ప్రేక్షించుటవలన ఉత్ప్రేక్షాలంకారము. రామభూవిభునకు హరిశౌర్యుఁడను విశేషణము మ్లేచ్ఛాదులను నవ్రములను జేయుటకు సాధకమగుటచే కావ్యలింగభేదము. ఈ రెంటికిని సంకరము. మిక్కిలి యురనడియై నదీజలవేగమున ముదిసిన

మ్రాఁకులు వేళ్లదిట తప్పి, యాకుల జొంప మంతయుఁ బోయి, కొమ్మలువిఱిగి బలముతీసిపోయి యొఱఁగి పోవుటయును, రామరాజు సేనల బాణవేగముచే తురకప్రభువులు తమమూలబలము పాఱిపోవఁగా, రాణువల యేపుచెడఁగా, పుత్రపౌత్రాదులు నశింపఁగా, బలముతగ్గి, నమ్రులయి, లోఁబడిపోవుటయును నభిన్నముగా నధ్యవసింపఁబడినది. నిజామాదులు యుద్ధమున నోడి, పరికరము లన్నియుఁ దూలి, యడవికిఁ బాఱిపోయిరని తాత్పర్యము.

సీ. ఎదలపైఁ బొదలుపఱయ్యోదలు జాఱఁగఁ బాఱు, బిబ్బీలకు ముసుంగులబ్బఁజేసె
ఘనభేరికాధ్వనుల్ గ వినిగుండియలు వ్రీల, వ్రాలుమల్కలకు గో గ లీలుసేసె
నుడుగనివిభ్రాంతిఁ గ దడగాళ్లు పడ నిల్చి, భానులు డాఁగఁ జీఁ గ కటులుసేసెఁ
గడలేని కాందిశీ గ కత నేఁగు తము కుర్వి, జడధులెల్లను గాలి గ నడలు సేసె
తే. ననుచు శిరములఁదాల్తు రెవ్వని సమగ్ర, సైన్యధుతధూళిఁ జకితులై గ చను సపాద
కుతుపశాహినిజామాదిగ కుతలపతుల, తండునృపమాత్రుఁడే రామగ ధరణివిభుఁడు.

అ. ఎదలపైఁ = వక్షస్థలముమీఁద, పాదలు పయ్యోదలు=ఒప్పారెడు పయఁటలు, జాఱఁ = జాఱిపోవునట్లుగా, పాఱుబిబ్బీలకుఁ = పరుగిడునట్టి మేచ్ఛాంతఃపురస్త్రీలకు, ముసుంగులు=ముసుఁగులు, అబ్బఁ చేసెఁ = కలుగునట్లుగాఁజేసెను. ఘనభేరికాధ్వనుల్ = గొప్పదియైన రణభేరియొక్క భాంకారములను, విని, గుండియలు వ్రీలఁ = గుండెలు పగులునట్లుగా, వ్రాలు మల్కలకుఁ = నిర్జీవులయికూలునట్టి తురకలకు, గోలీలుసేసెఁ=గోలీలేర్పఱచెను. ఉడుగని విభ్రాంతిఁ = తీసిపోవకుండెడు భయముపలని తడఁబాటుచేత, తడగాళ్లుపడఁ = కాళ్లు తడఁబడగా, నిల్చి భానులు = కదలలేక నిలిచిన మ్లేచ్ఛప్రధానులు, డాఁగఁ = దాఁగుటకు, చీఁకటులుసేసెఁ = చీఁకట్లు కల్పించెను. కడలేనికాందిశికతఁ = తుదిముట్టని పలాయనముచేత - తుదిలేక యూరక పాఱుచుండుటచేత - పాఱిపోవుటకు ముగింపులేమి భయాతిశయమువలన, ఏఁగు తమకుఁ = పోవునట్టి తమకు, ఊర్విఁ = భూమియందు, జడధులెల్లను = సముద్రములన్నిటిని, కాలినడలు చేసెఁ = కాలిచే నడచి పోఁదగినంత లోఁతుగలవానినిగాఁ జేసెను.

అనుచుఁ = అనిచెప్పుచు, ఎవ్వని...చకితులై - ఎవ్వని = ఏ రాజుయొక్క, సమగ్ర = సంపూర్ణమయిన, సైన్య = సేనలచేత, ధుత = ఎగురఁగొట్టఁబడిన, ధూళిఁ = దుమ్మును, చకితులై = భయపడి, చను సపాద కుతుపశాహి నిజమాది కుతలపతులు = పోవుచుండు సపాదుఁడు, కుతుపశాహి, నిజాము మొదలయిన భూపతులు - రాజులు, శిరములఁ తాల్తురు = శిరసావహింతురో యని యర్థము. ధూళి వారి శిరస్సులమీఁదఁ బడునని భావము. అతఁడు = అట్టివాఁడయిన, రామధరణివిభుఁడు = రామరాజు, నృపమాత్రుఁడే = రాజులపాటి వాఁడా, అందలి రాజులవంటివాఁడా - కాఁడనుట.

ఇట సైన్యములచేఁ జిమ్మఁబడిన ధూళికి, 'బిబ్బీలకు ముసుంగులబ్బఁజేసె' ననుటచే అత్యంత మగు ప్రసరణమును, 'మల్కలకు గోలీలుచేసె' ననుటచే అత్యంత ప్రసరణ నిబిడత్వములను, 'భానులకు చీఁకట్లుచేసె' ననుటచే అత్యంతప్రసరణ నిబిడత్వబాహుళ్యములను, 'జడధులెల్లను గాలినడలు నేసె' ననుటచే నత్యంత ప్రసరణ నిబిడత్వబాహుళ్య దిగంతవ్యాప్తులను దెలియునది. సేనాధూళి వ్యాపించిన మాత్రమునసే నిజామాదులు నిజసేనలు చెల్లచెదరై, కుటుంబములు చీకాకై పలాయితులయిరని భావము. తమ బిబ్బీలు మొదలగువారికిఁ బరిహారముగా ముసుంగులు మొదలయినవి కల్పించి యుపకరించుటచే నిజామాదులా ధూళిని శిరసావహించి శ్లాఘింతురని చమత్కారము. కాందిశీకల కడలేనిదిగావునసే అందుల కుర్వియుఁ జాలనందున సముద్రములపయినిగూడ నది కొనసాఁగునట్లు

వానిని కాలినడలుగాఁ జేసినాఁడని యాశయము. ఇచట బిబ్బీలు మొదలగువారికి, సేనాధూళి ముఖావరణాదులను కల్పించెనని యూహించిరన్న సంబంధము లేకపోయినను సంబంధమును జెప్పుటచే అతిశయోక్తి. ఆ ధూళి శిరస్సునఁ బడుటనే శిరస్సునఁదాల్చి శ్లాఘించుటగా రూపణము చేయుటచే రూపకమును. అతిశయోక్తి యీ రూపకము నుత్థాపించుటచే రెండింటికిని సంకరము. ఇటువంటివాఁడను హేతువుచే కేవలరాజమాత్రుఁడు గాఁడనుటను సమర్థించుటచే కావ్యలింగమును. ఇట సపాదుఁ డనఁగా మహాబాత్తనియు, కుతుపశాహి యనఁగా కుటుబ్‌షా అనియు నిజాముఁడనఁగా నైజామనియు మ్లేచ్ఛరాజులను దెలియునది.

పయ్యెదనులచో నడిమి 'య'కారమునకును ఎత్వము కలదనుటకు—

"గీ. తాయెతులు నుయ్యెలయుఁ బయ్యెదయును దక్కఁగలుగ దెత్వంబుమధ్య'య'కారమునకుఁ
దుదిని గ్రియదక్క నెత్వంబు ♦ గదియ దాది, నత్వమొందదు తెనుఁగున ♦ నబ్జనాభ.
ముద్దరాజు రామన్న.

గీ. ధరణి నుయ్యెల పయ్యెద ♦ తాయెతులను, గల 'య'కారంబునకు వక్ర♦ములు నిజంబు
ముద్దరాజురామన వాని♦మూటిని బద, మధ్య'యా'లని చెప్పిన♦మాట మిథ్య.

గీ. ఊఁచునెల కాకగుటచేత ♦ నుయ్యెలయ్యెఁ, బైనియెదకు వక్రోక్తిని ♦ బయ్యెదయ్యెఁ
దల్లి కాపునకై కట్టఁ♦దగినసరులు, తేలఁ బల్కఁగఁదాయెతుల్ ♦ దేశ్యమునను. అప్పకవి.

"పయ్యెదేత్యాదినామగత 'య'కారస్యాపి" ఇతి పృథగెత్వం విహితమేవ 'డోలాభూషోత్తరీయాణి వినైత్వం నాస్తి మధ్యయఃʼ అప్పకవిస్తు 'పయ్యెదేత్యాదా వత్వం యశ్రుతిత్వం చావతదేతత్సూత్రప్రామాణ్యా త్స్వకపోలకల్పితమేవేత్యనుసన్ధేయమ్." అహోబలపండితుఁడు.

దీనిచేత నిది యేకపదమనియు పదమధ్య 'య'కార మెత్వయుక్తమనియు గ్రహించునది." అని సోమకవి. కాని 'ఉయ్యెల' 'పయ్యెద'ల 'య'కారమునకు అత్వము-

'అబ్జనాభుని తూఁగుటుయ్యలలు గంటె' భీమఖండము.
ఉయ్యల నూఁపుచుఁ బెనుపఁదొడఁగె నావరశిశువున్. కళాపూర్ణోదయము.
ఉయ్యాలో జొంపములంచుఁ బాడుదురు భిల్లాంభోజపత్రేక్షణల్. భాస్కరరామాయణము.
'యానవేగమునఁ బయ్యదకొంగు సడలిన' పోడశకుమారచరిత్రము.

శా. విశ్వామిత్రునిఁ గొల్చి రాముఁ డతఁ డు ర్వింజెందెఁ గల్యాణముఁ
విశ్వామిత్రులు గొల్వ రాముఁ డితఁ డు ర్వింజెందెఁ గల్యాణముఁ
శశ్వత్కీర్తులు రాము లయ్యిరువురుఁ ర్వి సాధించు కల్యాణ లా
భైశ్వర్యంబులు ధర్మనిర్మథన ధ ర్మాలంబన వ్యక్తముల్. 46

అ. విశ్వామిత్రునిఁ = విశ్వమునకు అమిత్రుఁడయినవానిని, కొలిచి=సేవించి యని యర్థము. విశ్వామిత్రమహాముని సేవించి యని భావము. రాముఁడు అతఁడు=దశరథకుమారుఁడయిన యా రాముఁడు, ఉర్విఁ=భూమియందు, కళ్యాణముఁ జెందెఁ=వివాహమును బొందెను-విశ్వామిత్రుని ప్రాపుచే సీతను బెండ్లియాడె ననుట. రాముఁ డితఁడు=ఈ రామరాజు, విశ్వామిత్రులు కొల్వఁ = విశ్వామిత్ర మహాముని లే తన్నుఁగొల్వఁగా, ఉర్విఁ జెందెఁ కల్యాణముఁ=భూమియందు కల్యాణమును బొందెనని యర్థము. ఆ రామునకును ఈ రామునకు నిట కల్యాణమును బొందుట సమాన ధర్మము. విశ్వ=సమస్తులయిన, అమిత్రులు=శత్రువులు, కొల్వఁ=సేవింపఁగా, ఉర్వియందు కల్యాణ

మనెడు పట్టణమును బొందినాఁడని భావము. కల్యాణపట్టణమును ముట్టడించి శత్రువులెల్లఁ దనకు లోఁబడిపోయి కొలువఁగా దాని నాక్రమించికొన్నాఁడనుట. కల్యాణమును బొందుట ఆ రాము నకును ఈ రామునకును సమానమే. ఇరువురకు విశేషమేమన - అతఁడొక విశ్వామిత్రుని తాను గొలిచి దానిని బొందినాఁడు. ఇతఁడు పెక్కు విశ్వామిత్రులచేఁ దన్నుఁ గొలిపించుకొని దానిని బొందినాఁడు. కాన యితఁడే యతిశయించినవాఁడని చమత్కారము. శశ్వత్ కీర్తులు = ప్రకాశించుచున్న కీర్తిగలవారయిన, రాములు అయ్యిరువురుఁ = ఆ యిద్దఱురాములును, సాధించు...ఐశ్వర్యంబులు - సాధించు = సాధించినట్టి, కల్యాణలాభ = కల్యాణప్రాప్తి రూపమయిన, విశ్వర్యంబులు = వైభవములు - వారిరువురును కల్యాణమునుబడసిన వైభవములనుట. ధర్మ...వ్యక్తముల్ - ధర్మమనఁగా న్యాయమును చాపమునుగాన, ధర్మనిర్మథన = న్యాయమును ధ్వంసముచేయుటచేతను, ధర్మాలంబన = న్యాయము నవలంబించుటచేతను, వ్యక్తముల్ = ప్రకటములయినవి. ఆ రాముఁడన్యాయముగాను, ఈ రాముఁడు న్యాయముగాను కల్యాణమును బొందిరని యర్థము ధర్మ నిర్మథన=విల్లువిఱుచుటచేతను, (శివధనుర్భంగముచేయుటచేత ననుట.)ధర్మాలంబన = విలునవలంబించుటచేతను, (విలుగొని బాణములను ప్రయోగించుటచేతననుట.) ప్రకటములయినవని భావము.

అతఁడు శివుని విల్లువిఱిచి సీతాకల్యాణమును బొందెననియు, ఇతఁడు వింటబాణములువైచి కల్యాణపట్టణమును బొందినాఁడనియు ఆశయము. విశ్వమునకు అమిత్రుఁడయినవానిని గొల్చి ధర్మ నిర్మథన వ్యాపారముచే కల్యాణమును బొందిన యా రామునకంటె విశ్వమున కమిత్రులయిన వారిని గొలిపించుకొని ధర్మావలంబన వ్యాపారముచే కల్యాణమును బొందిన యీ రాముఁడుత్తముఁడని సారస్యము. ఇట శ్లేషోత్థాపితమయిన వ్యతిరేక మలంకారము.

సీ. ప్రబలావలేప విగ్రహజాయమానాగ్ర, హముడించి బహుధావగానాప్తిఁగాంచు
బురమెల్లఁ బ్రత్యగ్ర భూతిపాలుగఁజేసి, యచలాసనాభ్యాసి యై కృశించు
రతినిభరామాను గతమైత్రిపై రోసి, కలనైనఁ గల్యాణ కాంక్షయిడఁడు
సరవిఁ బ్రాణాయామ సంసిద్ధికై సారె, సారెకుఁ గుండలి స్థాన మంటు

తే. మానకనిజాముఁ డపవర్గమార్గవృత్తి, బెరయఁ బరబుద్ధి నెవ్వాని పేరుదలఁచి
యతఁడు శ్రీరాముఁడఖిలసన్నుతికిఁదగఁడె, సేతుకాశీతలాంతరఖ్యాతయశుఁడు.

అ. నిజామునకు రామరాజకృతమయిన అపజయవృత్తిపరముగాను, శ్రీరామకృతమైన అపవర్గ వృత్తిపరముగాను నర్థద్వయమునకు నభేదాధ్యవసాయముచేసి చెప్పుచున్నాఁడు. నిజాముఁడు, మానక = విడువక, పరబుద్ధి = శత్రుబుద్ధిచేతనని యర్థము. పరబ్రహ్మ బుద్ధిచేతనని యర్థాంతరము. ఎవ్వానిపేరు దలఁచి = ఏ రామరాజునామము నెంచి - ఏ శ్రీరాముని పేరు దలఁచి యనియు, ప్రబల...కాంక్ష - (అపజయ) - ప్రబల = బలీయమయిన, అవలేప = గర్వముచేత నయిన, విగ్రహ = విరోధమువలన, జాయమాన = పుట్టుచున్న, ఆగ్రహమున్ = కోపమును, డించి = విడిచి పెట్టి, బహు = తఱచుగా, ధావన+ఆప్తి = పలాయనమును బొందుటను, కాంక్ష = పొందునో- పలాయితుఁడగునో - తాను మిక్కిలి గర్వించి రామరాజుతో విరోధము పెట్టుకొన్నందున నతనిపయిఁ గలిగిన కోపావేశమునుగూడ దిగవిడిచి మిక్కిలియుఁ బాఱిపోవుననుట. (అపవర్గ) ప్రబల = మిక్కుటమయిన, అవలేప = వ్యాప్తిగల, విగ్రహ = దేహమువలన, జాయమాన = పుట్టుచున్న, ఆగ్రహమున్ = అభిమానమును, డించి = పరిత్యజించి, బహుధా = పలువిధములుగా,

వన+ఆ ప్తిక్ కాంచుక్ =అడవులను బొందుటను బొందునో-అడవులకుఁ బోవునో-మీఁదు మిక్కిలి వ్యాపించుచున్న దేహాభిమానమును దిగవిడిచి తపస్సు గావించుటకు వనమునకుఁ బోవునో యనుట.

పురం...కృశించు - (అపజయ) పురమెల్లక్ = పట్టణమంతయు, ప్రత్యగ్ర...పాలుగక్ - ప్రత్యగ్ర = నూతనమయిన, భూతిపాలుగక్ =భూడిదపాలుగా, చేసి; అచల+అసన+అభ్యాసియై-అచల = కొండయందు, అసన = ఉండుటయొక్క, అభ్యాసియై = అలవాటు గలవాఁడై, కృశించుక్ = క్షీణించునో - పట్టణమంతయు శత్రువులకు జిక్కి బూడిదపాలుగాఁగా కొండలకుఁ బాఱిపోయి యచటనే యుండుటవలన క్షీణించిపోవుచున్నాఁడనుట. (అపవర్గ) పురమెల్లక్ = దేహమంతయు, ప్రత్యగ్రభూతి పాలుగక్ చేసి = క్రొత్తబూడిదపాలు గావించి - అనఁగా తురక గనుక శ్రీరామునియందలి భక్తి క్రొత్తగా నంకురించుటచే ఇంతవఱకులేక క్రొత్తగా దేహమంతయు బూడిద పూసికొన్నవాఁడై యనుట. అచల = నిశ్చలమైన, ఆసన = పద్మాసనము మొదలయిన వానియందలి, అభ్యాసియై = పరిచయము గలవాఁడై, కృశించుక్ = చిక్కిపోవునో - రామ భక్తివలనఁ గ్రొత్తగా దేహమంతయు విబూది పూసికొని పద్మాసనాదు లలవాటుచేయుటచేఁ జిక్కిపోయినాఁడనుట. 'పురం పురి శరీరే చ' విశ్వ.

రతి...యిడఁడు - (అపజయ) ఇభరామ = ఇబ్రాహీం అనువానియందు, అనుగత = పొందఁబడిన, మైత్రిపైక్ = స్నేహముమీఁద - ఇభరాముతోడి స్నేహమునం దనుట. రతిక్ = ఆసక్తిని, రోసి = మానుకొని, కలనైనక్ = స్వప్నమందయినను, కల్యాణకాంక్ష = కల్యాణ పట్టణముమీఁది వాంఛను, ఇడఁడు = పెట్టుకొనఁడో - ఇబ్రాహీంతోడి స్నేహమును మానికొని, కల్యాణ పట్టణమును మరలఁ బట్టుకొనవలెననెడి యపేక్షకలయందును లేకుండుననుట. దీనిచేత నిజాము ఇబ్రహీంతోఁగూడి రామరాజుతో శత్రుత్వము గలిగియుండెననియు, కల్యాణ పట్టణమును బోఁగొట్టుకొన్నాఁడనియుఁ జరిత్రాంశము తెలియునది. (అపవర్గ) రతినిభ = రతీదేవితో సాటియైన, రామా = స్త్రీలయందు, అనుగత = పొందఁబడిన, మైత్రిపైక్ రోసి = స్నేహముమీఁద విరక్తిఁజెంది, కలనయినను, కల్యాణకాంక్ష యిడఁడు = బంగారమునం దభిలాష యుంపఁడో. మిక్కిలి చక్కని స్త్రీలయందును విరక్తిగలిగి, బంగారము మొదలయిన అమూల్య వస్తువులందుఁ గలనయినను గోరిక లేకుండు ననుట.

సరవి...మంటుక్ - (అపజయ) సరవిక్ = యుక్తమగునట్లుగా, ప్రాణా+ఆయామ+సంసిద్ధికై =ప్రాణముయొక్క నిడివి సిద్ధించుటకై - ప్రాణము దీర్ఘకాలముండుటను బొందుటకై - అనఁగా వధము దప్పించుకొనుట కనుట. సారెసారెకుక్ = మాటిమాటికి, కుండలి స్థానము అంటుక్ =సర్పములకు స్థానమయిన పుట్టను అంటునో-అనఁగా పుట్టపయి నెక్కునోయనియర్థము. పుట్టనెక్కినవానిని, పూరిగఱచినవానిని, పాఱిపోవు వానిని యుద్ధమందుఁ జంపరాదని సంప్రదాయము. (అపవర్గ) ప్రాణాయామ మనెడి యోగముయొక్క యంగము సిద్ధించుకొఱకు కుంభకమునందు మనస్సు నావేశించికుండలినీశక్తి కి స్థానమయిన మూలాధారమంటునో. కులకుండలినీశక్తి యనఁగా -

భుజఙ్గాకారరూపేణ మూలాధారం సమాస్థితా । శక్తిః కుణ్డలినీ నామ బిసతన్తునిభా శుభా॥
మూలకన్దం ఫణాగ్రేణ దష్ట్వా కమలకన్దవత్ । ముఖేన పుచ్ఛం సంగృహ్య బ్రహ్మరన్ధ్రం సమాస్థితా॥
పద్మాసనగతః స్వస్థో గుద మాకుఞ్చ్య సాధకః। వాయు మూర్ధ్వగతింకుర్వఞ్జుమ్భకావిష్టమానసః॥
వాయ్వాఘాతవశాదగ్ని స్సాన్వధిష్ఠానగతోజ్వలక్ । జ్వలనాఘాతపవనాఘాతాదున్నిద్రితాహిరాట్॥
రుద్రగ్రన్థిం తతో భిత్వా విష్ణుగ్రన్థిం భినత్త్యతః । బ్రహ్మ గ్రన్థిం భినత్త్యేవ కమలాని భినత్తి షట్।

సహస్రకమలే శక్తి శ్శివేన సహ మోదతే । సా చావస్థాపరా జ్ఞేయా సైవ నిర్వృతికారణమ్ ॥
వామకేశ్వరతంత్రము.

ధ్యేయాతుకుణ్డలినీంసూక్ష్మాంమూలాధారనివాసినీమ్।తామిష్టదేవతారూపాంసార్ధత్రివలయాన్వితామ్॥
కోటిసౌదామినీభాసాం స్వయమ్భూలిఙ్గవేష్టినీమ్। తాముత్థాప్య మహాదేవీం ప్రాణమస్త్రేణ సాధకః॥
ఊర్ధ్వన్దినకరోద్ధ్యోతాంయావచ్ఛ్వాసం దృఢాసనః । అశేషాశుభనాస్తర్థ్యంసమాహితమనాశ్చిరమ్॥
తత్పిభాపటలవ్యాప్తం శరీరమపి చిన్తయేత్ ॥ తంత్రసారము.

ఈ 'కుండలిని'కే 'కుండలి' యనియుఁ బేరు.

అధోముఖస్తత్ర లిఙ్గః స్వయమ్భుస్తేన చాల్యతే । నీవారశూకవత్తన్వీ కుణ్డలీ పరదేవతా ॥
శఙ్ఖతుల్యనిభా దేవీ సార్ధత్రివలయాన్వితా।ముఖేనాచ్ఛాద్య బ్రహ్మాస్యం తయా సంవేష్టితః ప్రభుః॥
సమ్మోహనతంత్రము.

దీనికిఁ బర్యాయములు కుటిలాఙ్గీ కుణ్డలినీ భుజఙ్గీ శక్తీశ్వరీ
అరున్ధతీ' ..... హఠయోగదీపిక.

దేహమునందు మూలాధారము, స్వాధిష్ఠానము, మణిపూరము, అనాహతము, విశుద్ధము, ఆజ్ఞ అని ఆఱు చక్రములును దానిపైని సహస్రారపద్మమును గలవు.

'మూలాధారంగుదస్థానం స్వాధిష్ఠానంచ మేహనమ్।నాభిస్తుమణిపూరాఖ్యంహృదయాబ్జమనాహతమ్॥
తాలుమూలం విశుద్ధాఖ్య మాజ్ఞాఖ్యంనిటలామ్బుజమ్।సహస్రారం బ్రహ్మరన్ధ్రమిత్యాగమవిదో విదుః॥

అన్నట్లు గుహ్య లింగములకు నడుమ రెండంగుళులకొలఁది యగు స్థానము మూలాధారము. అందు 'వ, శ, ష, స' అను అక్షరములతోఁ గూడినదై బంగారువర్ణము గలిగి నాలుగు దళములు గల పద్మ ముండును. దానికి నడుమ ఇచ్ఛా, జ్ఞాన, క్రియాస్వరూపమగు త్రికోణము గలదు. అందు పృథివి వర్తించుచున్నది. అందే మృణాళసూత్రమువలె సూక్ష్మమై సార్ధత్రి ($3\frac{1}{2}$) వలయాకారమై మెఱపుంబోని ప్రభ గలిగి స్వయంభులింగమును పరివేష్టించి 'కులకుండలిని' అనెడి శక్తి యున్నది. స్వాధిష్ఠానము రెండవది. ఇది 'వ, భ, మ, య, ర, ల' వర్ణములతోఁగూడి, ఆఱు దళముల పద్మము గలిగియుండును. ఇం దగ్ని వర్తించుచున్నది.

'కుండలిస్థానము' అనుచో శక్తిపరముగా 'కుండలీ' అనియు (జాతియందు జీవ్), సర్వ పరముగా 'కుండలిన్' అనియు (ఇన్నంతముగా) రూపములు. రెండురూపములకు సమముగాఁ బొందు పడుటకై కవి 'కుండలిస్థాన' మన్నాఁడు.]

అపవర్గమార్గవృత్తిక = (అపజయ) వర్గమనఁగా పుత్రపౌత్రాదికము - అపగతమయిన పుత్రపౌత్రాదికముయొక్క మార్గమందలి వృత్తిని - పుత్రపౌత్రాదులమార్గమందు వర్తించుట అప గతమయినవాఁడగుటను - పుత్రపౌత్రాదులతోఁగూడి స్వస్థానమున వర్తించుటలేక పలాయితుఁడయినవాఁడనుట. ఔరయుక = పొందునో, (అపవర్గ మనఁగా మోక్షము. మోక్షమార్గమందలి వృత్తిని బొందునో - మోక్షమార్గమందు వర్తించునో యనియు.) అతఁడు - అనఁగా నిజాముఁడు, పరబుద్ధిచేత ఎవనిపేరు దలఁచి పయిని చెప్పఁబడినప్రకారముల వర్తించునో యతఁడైన యనుట. శ్రీరాముఁడు - శ్రీ = సంపద్యుక్తుఁడయిన, రాముఁడు = రామరాజని యర్థము, శ్రీ = లక్ష్మి యుక్తుఁడయిన, రాముఁడు = శ్రీరాముఁడని యర్థాంతరము. అఖిల సన్నుతికిక = యెల్లవారియొక్క స్తోత్రమునకు, తగఁడె = అర్హుఁడుగాఁడా - అర్హుఁడు గాఁదగుననుట. అతఁడు మఱియు నెట్టివాఁడనఁగా, సేతు...యశుఁడు - సేతు + కాశీతల + అంతర = సేతువునకును కాశీతలమునకు మధ్య

మగు భూమియందు, ఖ్యాత = ప్రసిద్ధమయిన, యశుఁడు = కీ ర్తిగలవాఁడని యర్థము. ఇట శ్లేషము లేక, ధ్వనియు మతభేదమున గ్రహించునది.

చ. అరిజయకీ ర్తిసాంద్రుఁడగు నయ్యభిరామనరేం ద్ర సోదరుం
దిరుమలదేవరాయల ను నిం పఁ దరంబె తదీయహేతి శాం
కరి యతిలోహితావయవఁ గాఁ దను నాత్మహృదంతరంబులం
దరలక తాల్చువారలకుఁ దార్చు సురీవరణీయవైఖరుల్. 48

అ. అరి .. సాంద్రుఁడు - అరిజయ = శత్రుజయమువలని, కీ ర్తి=యశస్సునచేత, సాంద్రుఁడు= దట్టమయినవాఁడు - ఆ కీ ర్తి దట్టముగాఁ గలవాఁడనుట. అగు, అయ్యభిరామ...సోదరుల్ - అయ్యభిరామనరేంద్ర = ఆ రామరాజుయొక్క, సోదరుల్ = తమ్ముఁడయిన, తిరుమలదేవరాయలను, నుతింపఁ తరంబె = పొగడ శక్యమా - శక్యము గాదనుట. ఏలనఁగా, తదీయ...శాంకరి - తదీయ = అతనిదయిన, హేతి = ఖడ్గమనెడి, శాంకరి = శాంకరియనెడు శ క్తి, అతిలోహిత+అవయవఁగాఁ = (ఖడ్గ) మికిక్కిలియు ర క్తముతోఁగూడిన అవయవముగలదానినిగా, (శ క్తి) మికిక్కిలి ఎఱుపైన మూ ర్తిగలదానినిగా, తనుఁ = తన్ను, ఆత్మహృదంతరంబులఁ = (ఖడ్గ) తమవక్షస్థలముల నడుమ. (శ క్తి) తమ హృదయములలోపల, తరలక = చలింపక, తాల్చువారలకుఁ = ధరించునట్టి వారికి, సురీ...వైఖరుల్ - సురీ = దేవతా స్త్రీలకు, వరణీయ = వరింపఁదగిన, వైఖరుల్ = రీతులను, తార్చుఁ = ఒడఁగూర్చును. ఖడ్గము నెత్తుటఁ దోఁగునట్లు తమ వక్షస్థలములందు గ్రువ్వంబడినవై తమ్ము హతులంగావించి స్వర్గమందలి యప్సరఃస్త్రీల ప్రాప్తిని గలిగించుచున్నదని యర్థము. శాంకరి ఉదయసూర్యనిరీతిని మికిక్కిలి ర క్తిమతోఁగూడిన దేహముగలదానినిగాఁ దన్ను తమ హృదయాంతరములందు ధ్యానముచేసి నిలిపినవారికి దేవతాస్త్రీలను వశీకరించు సామర్థ్యము నిచ్చుననియు నర్థము.

శాంకరిని అరుణాకారము గలదానినిగాను, ఆమె దేహకాంతిచేత ముందే భూమిని ఆకాశమును అరుణితమయినదానినిగాను ధ్యానముచేసిన వారికి స్త్రీవశీకరణ సిద్ధి యగునని ఆగమరహస్యము.

శ్లో. యావత్కాష్ఠా నిమగ్నాం యో దివం భూమిం చ చిన్తయేత్ ।
తస్య సర్వా వశంయాతా స్త్రైలోక్యవనితా ధ్రువమ్ ॥

శ్లో. తనుచ్ఛాయాభి స్తే తరుణతరణిశ్రీసరణిభి । ర్దివంసర్వా ముర్వీ మరుణిమనిమగ్నాం స్మరతి యః।
భవ న్త్యస్య త్రస్యద్వనహరిణశాలీననయనాఃసహోర్వ్యాశ్యావాస్యాఃకతికతిన గీర్వాణగణికాఃll
సౌందర్యలహరి.

శ్లో. మాణిక్యారుణమూ ర్తిం త్వాం స్వాత్మన్యావహతో మమ ।
లప్స్యన్య ఏవ వశీకారో జాతఃకనకముద్రికే ॥ ముద్రికాలాభము.

యుద్ధమున హతులయిన వీరులకు దేవకన్యాప్రా ప్తి కలుగుననుటకు—

చ. ఉభయరగండ తావకర ణోగ్రజయానకముల్ గుభుల్ గుభుల్
గుభు లని త్రోయఁగా భవద ణకుంఠితవీరభటుల్ ప్రభుల్ ప్రభుల్
ప్రభు లని శత్రుభూపతుల ణపైఁ జొరఁబాఱి నెడఁక విభుల్ విభుల్
విభులని సంభ్రమింపుదురు ణవేడ్క నఖర్వ సుపర్వ భామినుల్. నరసభూపాలీయము.

ఇచట 'తిరుమల దేవరాయలఁ' అని పూజార్థకబహువచనమునకు విశేషణమగు 'సోదరుఁ' అనునది ఏకవచనాంతము. 'తిరుమల. దేవరాయనిఁ' అని సోమకవి పాఠము. ఇందులకు—

'ఏకత్వం భేదకగతబహువచనానాం చ దృశ్యతే విక్వతౌ' అథర్వణ.

అనునదియే ప్రమాణము గానోపు. ఇందు శ్లేషరూపకములకు సంకరము.

క. ఆ రాయమణికి జగతీ, హారాయితకీర్తిఘృణికి నే ననుసంభవుఁడై
నారాయణాంశభవుఁ డితఁ, డౌరా యన వేంకటక్ష్మ నే మాధిపుఁ డలరున్ 49

అ. వేంకట క్ష్మాధిపుఁడు = వేంకట రాయరాజు, జగతీ...ఘృణికిన్ - జగతీ = భూమికి, హారాయిత = ముత్యాలహారముపలె నాచరించుచున్న, కీర్తిఘృణికిన్ = కీర్తియొక్క ధవళ కాంతి గలవాఁడగు, ఆ రాయమణికిన్ = ఆ తిరుమల దేవరాయ శ్రేష్ఠునకు, అనుసంభవుఁడై = తమ్ముఁడై, నారాయణాంశభవుఁ డితఁడు ఔరా యనన్ = ఔరా ఇతఁడు నారాయణమూర్తి యంశమున జన్మించినవాఁడు అనునట్లు, అలరున్ = ఒప్పుచుండును.

ఇందు కీర్తిఘృణి జగతికి హారాయితమైన దనుటచే కీర్తి మిక్కిలి ధవళమై జగమునంతయు వ్యాపించియుండుట తెలియునది. జగతీ అని స్త్రీలింగమువలన స్త్రీత్వము వ్యంజిత మగుచున్నదిగాన, 'హారాయిత' యనుచో నుపమాలంకారము. సాధారణ ధర్మము కనఁబడమిచే ధర్మలుప్తోపమ.

తా. జగతికి ముత్తెపుహారమువలెఁ దెల్లనయిన కీర్తిప్రకాశము గల యా తిరుమలదేవరాయ శ్రేష్ఠునకుఁ దమ్ముఁడై 'ఔరా ! యితఁడు నారాయణాంశమునఁ బుట్టినవాఁడో' యని జను లెన్న నట్లు వేంకటరాయరా జొప్పుచుండును.

సీ. నిరతంబు దుర్మార్గ నిరతులౌ తురకల, నతుల సన్మార్గ సం గతులఁజేసె
ననియతమోహాంధు లౌపారసీకుల, స్వస్త్రీసుఖైక ని శ్చలులఁజేసె
నతనిర్దయాత్ములౌ యవనుల భూతసం,తాన తృప్తిప్ర దాతృకులఁ జేసె
ద్విజపక్షపాతంబుఁ దెగడు పాశ్చాత్యుల, ద్విజ పక్షపాత భా వితులఁ జేసె

తే. ననుచుఁ గడుమెచ్చి జయలక్ష్మి యాజిరంగ, కాతరబరీదకేతన ఘటితభద్ర
కలశ మెదురుగఁబూనియే ఘనునిఁజెండె, నతఁడుసామాన్యుఁడేవేంకటాద్రివిభుఁడు.

అ. జయలక్ష్మి = జయలక్ష్మి అనెడు నాయిక, నిరతంబు = నిరంతరము, దుర్మార్గనిరతులు = దుర్మార్గమం దాసక్తులు, ఔ, తురకలను, అతుల . సంగతులన్ - అతుల = సమానరహితమయిన, సత్ +మార్గ = సజ్జనమార్గముతోడ, సంగతులన్ = కూడుకొన్నవారిని, చేసెనని యర్థము. దుర్మార్గులగు తురకలను సజ్జనమార్గమందు వర్తించునట్లు చేసె ననుట. సన్మార్గ మనఁగా నక్షత్రమార్గము, అనఁగా ఆకాశము, గనుక సన్మార్గసంగతులన్ జేసె ననఁగా, ఆకాశసంగతులను జేసెనని యర్థాంతరము.

అనియతమోహాంధులు - అనియత = నియతముగానట్టి, మోహ = కాముకత్వముచేత, అంధులు = గ్రుడ్డివారయిన - ఈ స్త్రీని గూడఁదగును, దీనిని గూడఁదగదు అని శాస్త్రనియమము లేక కన్నుగానక కామము పచరించువారయినట్టియనుట. పారసీకులన్ = మ్లేచ్ఛులను, స్వస్త్రీ... నిశ్చలులన్ - స్వస్త్రీ = తమ తమ భార్యలవలని, సుఖ = భోగమందు, ఏక =ముఖ్యమగునట్లుగా, నిశ్చలులన్ = చలింపని వారినిఁగా చేసెనని యర్థము. స్వఃస్త్రీ = స్వర్గస్త్రీలయందలి, సుఖమునం దాసక్తులనుగాఁ జేసెనని యర్థాంతరము. ఇచట స్వ+స్త్రీ = తమ యాఁడుది, స్వఃస్త్రీ = స్వర్గపు ఆఁడుది అని యర్థము. ఈ రెండుపక్షములందును స్త్రీశబ్దసకారమునకు ద్విత్వముగాని, స్వఃశబ్ద విసర్గమునకు వికల్పలోపముగాని చేయవచ్చును.

అతినిర్దయాత్మ్నులు = మిక్కిలియు దయలేని మనసుగలవారు, ఔ, యవనులక్ = యవన దేశపు తురకలను, భూత...త్మ్నకులక్ - భూతసంతాన = ప్రాణికోటికి, ('భూతః ఙ్మ్నాదా పిశాచాదా న్యాయే సత్త్వోపమానయోః' విశ్వ.) తృప్తి+ప్రద = తృప్తినిచ్చునట్టి - హితము గావించునట్టి, ఆత్మ్నకులక్ = మనస్సుగలవారినిగా చేసెనని యర్థము. భూతసంతాన = పిశాచగణమునకు, తృప్తిప్రద = తృప్తినిచ్చునట్టి, ఆత్మ్నకులక్ = దేహములు గలవారినిగా జేసెనని యర్థాంతరము. ఇట ఆత్మ్నక్ శబ్దము దేహపరము. 'ఆత్మా యతోఽ ధృతి ర్బుద్ధి స్స్వభావో బ్రహ్మ వర్ష్మ చ' అమ. తురకలను జంపి వారిక శేబరములను పిశాచాదుల కాహారము గావించెననుట.

ద్విజపక్షపాతంబుక్ = బ్రాహ్మణపక్షపాతమును, తెగడు పాశ్చాత్యులక్ = నిందించునట్టి పశ్చిమదేశవాసులయిన మ్లేచ్ఛులను, ద్విజపక్షపాత = బ్రాహ్మణులయందలి పక్షపాతముచే, భావితులక్ = చిత్తముగలవారినిగా జేసెనని యర్థము. ద్విజ = కంకగృధ్రాది పక్షులయొక్క, పక్షపాత = పక్షవిక్షేపముచేత - ఱెక్కలకొట్టుటచేత, భావితులక్ = పొందబడినవారినిగా జేసెనని యర్థాంతరము. యుద్ధరంగమున హతులయి గ్రద్దలు మొదలగువాని ఱెక్కలచే గొట్టు పడునట్లు చేసె ననుట. 'లబ్ధం ప్రాప్తం విన్నం విత్తం భావిత మాసాదితం చ భూతం చ' అమ.

అనుచుక్ = ఇట్లుపలుకుచు, కడుమెచ్చి = మిక్కిలియు శ్లాఘించి, ఆజిరంగ...కలశము - ఆజిరంగ = యుద్ధరంగమందు, కాతర = భయశీలుఁడయిన, బరీద=బెదరుకోట నవాబుయొక్క, కేతన = ధ్వజమందు, ఘటిత = నిలుపఁబడిన, భద్రకలశము = సువర్ణకలశమనెడి పూర్ణకలశమును - ('భద్రఃకుమ్భఃపూర్ణకుమ్భఃఅమ. 'భద్రంస్యా న్నిర్జలేహేమ్ని ముస్తకాకరణాన్తరే' విశ్వ.) ఎదురుగక్ పూని = ఎదురుగఁబట్టుకొని, ఏ ఘనునిక్ = ఏ మహానుభావుని, చెందెక్ = పొందెనో, బెదరుకోట నవాబును గెలిచి, యతని ధ్వజమందలి సువర్ణకలశమును కయికొనుట జయలక్ష్మి పూర్ణకలశము నెత్తికొని తన్నుఁజెందుటగా నధ్యవసించినాఁడని తెలియునది. ముత్తయిదువ పూర్ణకలశమునెదురుగఁ బట్టికొనివచ్చుట మంగళప్రదమనియు మంగళసూచకమనియుఁ దెలియునది. దానినే యిట కవి యనుసంధించినాఁడు. అతఁడు = అట్టివాఁడయిన, వేంకటాద్రివిభుఁడు = వేంకటరాయఁడు, సామాన్యుఁడే = కేవలుఁడా. అందఱు రాజులపాటివాఁడు గాఁ డనుట.

ఇట జయలక్ష్మికి వేంకటాద్రిరాయని శ్లాఘించు సంబంధములేకపోయినను సంబంధమును వర్ణించుటచే అతిశయోక్తి. ఇది 'సన్మార్గ' ఇత్యాది పదశ్లేషముచే నుత్థాపితము గనుక శ్లేషమునకును దీనికిని సంకరము. మఱియు నిందు బరీదుఁడు జయింపఁబడినాఁడను గమ్యమును జయలక్ష్మి వేంకటరాయని ప్రాప్తించినదనెడి యీ భంగ్యంతరముచేతఁ జెప్పుటచేత పర్యాయోక్తము నలంకారము.

ఇట జయలక్ష్మి దివాభిసారిక. అభిసారిక - ఇది అష్టవిధనాయికలలో నొకతి. 'యా కాన్తా ఽభిసరే త్కాన్తం సారయే ద్వాఽభిసారికా' కాంతునిఁగూర్చి తానై సంకేతస్థలమునకుఁ బోవునది గాని, కాంతుని రప్పించుకొనునదిగాని అభిసారిక. ఇందు పరకీయకు సమయానుగుణమగు వేషభూషలును, శంకాప్రజ్ఞానైపుణ్యములును, కపటసాహసాదులును చేష్టలు. స్వీయకు పతిశుశ్రూషాదులు చేష్టలు. స్వీయకు సమయానుగుణ వేషభూషాదులు గలుగవని కొందఱు; కలుగుటయే చమత్కారియని మఱికొందఱు. ఈ అభిసారిక (కొందఱి మతమున పరకీయ యగునది మాత్రమే) దివాభిసారిక, జ్యోత్స్నాభిసారిక, తమిస్రాభిసారిక యని మూఁడు తెఱంగుల నుండును.

మ. కడిమిక్ వేంకటరాయశౌరి నెదురం గ్రగా లేక యత్యాహితం
బడరక్ గాతమి దాఁటువేళ నిజకాం గ్రతాశ్రు ప్రవాహోత్తిఁ గా

ల్నడ దప్పక జడుఁ డై నిజాముఁ డుడుపా శ్ర లంబంబునం దాఁటి యె
క్కఁడఁ గన్నక భజియించు నయ్యుడుప రే శ్ర ఖక నామమోహంబునన్. 51

అ. నిజాముఁడు, కడిమిక = బలిమిచేత - పౌరుషముచేత ననుట. వేంకటరాయశౌరిక = శూరవంశజాతుండయిన వేంకటరాయలను, ఎదురఁగాక లేక = మారొక్కని నిలుచుటకు శక్తుఁడు గాక, అత్యాహితంబు = మిక్కిలియు భయము - 'అత్యాహితం మహాభీతిః' అమ. అడరక = పయికొనఁగా - ఉద్రేకింపఁగా ననుట. గౌతమిక దాఁటువేళక = పాటిపోవుచు గోదావరిని దాఁటు సమయమందు, నిజ...ఆ ప్తిక - నిజ = తన, కాంతా = భార్యలయొక్క, అశ్రు = శోక బాష్పములవలన నయిన, ప్రవాహ = పయినీటి పొర్లుయొక్క, ఆ ప్తిక = కూడికచేత - తనభార్య లవ్వారిగాఁ దొరఁగిన కన్నీరు వెల్లువయై యా గోదావరిలో పయి వెల్లువరాఁగా ననుట. కాల్నడ తప్పక = కాలితో నడచిపోవుట కయితిలేకపోవఁగా, వెల్లువ యొక్కువయగుటచే కాలనడచి పోవుట అశక్యముకాఁగా ననుట. జడుఁడై=విభ్రాంతిఁ బొందినవాఁడై, ఉడుప+ఆలంబంబునక = తెప్పకొయ్యయొక్క అవలంబించుటచేత - తెప్పకొయ్య నాధారముగా నెక్కి యనుట. గోదావరిని, దాఁటి, ఎక్కడక = యెచోట్లను, కన్నక = చూచినను, అయ్యుడుపరేఖక = (ఉడుప శబ్దము తెప్పయందును, జంద్రునియందును వర్తించుచున్నది - 'ఉడుపం తు ప్లవే చన్ద్రే' విశ్వ.) ఆ చంద్రరేఖను - నెలపొడుపునాఁటి చంద్రలేఖననుట. నామమోహాంబునక =ఏకనామ భ్రాంతిచేత - తెప్పకును, చంద్రునకును 'ఉడుప' యని ఏకనామము. తన కట్టి యాపత్సమయమం దుపకరించిన యా తెప్పకొయ్యపేరే చంద్రుఁడును గలిగియున్నాఁడని చంద్రునియందు మిక్కిటమైన వలపునకుఁ బరవశుఁడైయనుట. భజియించుక = సేవించును - అనఁగా ఉడుపరేఖ ఆపత్కాలమందుఁ దన్నుద్ధరించుటం బట్టి ఉడుపరేఖానామముగల చంద్రరేఖను సేవించునని తాత్పర్యము.

నెలపొడుపునాఁటికి తురకలు చంద్రరేఖను జూచుట ప్రసిద్ధము. చంద్రునికిని, దెప్పకును ఉడుప యను నామసామ్యమును గొని యా చంద్రరేఖను జూచుటకుఁ గారణము అది తన్నుద్ధరించిన తెప్పకొయ్య యొక్క ఉడుప యను పేరుగలిగియుండుటగాఁ గవి యధ్యవసించినాఁడు. లోకమున మహోపకారపరులయినవారియందలి ప్రేమనుగాని, భక్తినిగాని వారిపేరుగలవారియందును జూపుట గలదు. ఇట చంద్రరేఖను జూచుటకు, ఆపత్కాలమున గోదావరిని దాఁటుటకు తెప్ప సాహాయ్య పడుట హేతువుగాకపోయినను హేతువుగా సంభావించుటచే హేతూత్ప్రేక్ష; ఇది ఉడుపశబ్దగత మయినశ్లేషచే నుత్థాపితమయినది గాన రెంటికిని సంకరము. కాంతల యశ్రుపూరమునకు గోదావరీ ప్రవాహమును జెందు సంబంధము లేకున్నను సంబంధమును జెప్పుటచే అతిశయోక్తియు నలంకారములు.

తా. నిజాముఁడు తన బలిమిచే వేంకటరాయల నెదిరించి నిలువంజాలక మిక్కిలి భయము పయికొనఁగా పాటిపోవుచు గోదావరీనదిని దాఁటునపు డతనిభార్యల కన్నీరు వెల్లికొని యా నది యందు పయివెల్లువగాఁ రాఁగా కాలిచే దాని ధాఁటనయితి లేక యొక యుడుపను(అనఁగా తెప్పను) ఊని దాఁటి యాయుడుపనామమే చంద్రుఁడును గలిగియున్నందున, నామసామ్యముచేనయిన మోహముచే నెక్కడఁజూచినను ఆ యుడుపరేఖను (అనఁగాఁ జంద్రరేఖను) సేవించుచుండును.

ఉ. ఏక సపాద లక్ష మిత శ్ర మింద్రజు దోశ్చరిత ప్రబంధ మ
స్తోకమె యంచుఁ జూపజిత శ్ర ధూర్జటి వేంకటశౌరి శౌర్య దీ
ప్తాకృతి కర్ణభీష్మజయ శ్ర శక్తి ననేక సపాదలక్ష సం
ఖ్యా కమనీయ భూరివిభ శ్ర వాప్తి వహించు నుదంచితోన్నతిన్. 52

అ. చాపజితధూర్జటి - చాప = ధనుస్సుచేత, జిత = జయింపఁబడిన, ధూర్జటి = శివుఁడు గలిగి వాఁడయిన - అర్జునునివలె చాపముచేత శివునిగెలిచినవాఁడయిన యని యర్థము. చాపముచేత గెలువఁబడిన ధూర్జటియను రాజుగలవాఁ డయిన యని భావము. వేంకటశౌరి = వేంకటరాయఁడు, శౌర్య...కృతి - శౌర్యదీక్షా = పరాక్రమదీక్షయందు, కృతి = కుశలుఁడయినవాఁడగుచు, ఇంద్రజా దోశ్చరితంబు = ఇంద్రకుమారుఁడయిన అర్జునునియొక్క భుజపరాక్రమచరిత్రము. హరివంశ సహితమైన మహాభారత మనుట. ఏకసపాద లక్ష మితము=పాదసహితమయిన లక్షయనెడు పరిమాణముగలది - అనఁగా ఒకటియుఁ బాతికలక్షకొలఁదిగలది. మహాభారతము లక్షయు, హరి వంశము ఇరువదియైదువేలును గ్రంథములు గలవి. అస్తోకమె = అది మిక్కిలి యధికమయినదా - అనఁగాఁ గొంచెమే, అంచుక, కర్ణభీష్మ జయశక్తిని = (అర్జునునివలె) కర్ణుని భీష్ముని జయంచుట యందలి సామర్థ్యముచేత నని యర్థము. చెవులకు భయంకరమయిన జయశక్తి చేత నని భావము. అనేక.. వాప్తి - అనేక = మితిలేని, సపాదలక్ష = పాదసహితములయిన లక్షలనెడి, సంఖ్యా = సంఖ్యచేత, కమనీయ = ఒప్పుచున్న, భూరి = అతిశయించిన, విభవాప్తిని = పరాక్రమప్రబంధ రూపమయిన విభవముయొక్క ప్రాప్తిని, ఉదంచిత+ఉన్నతిక = మిక్కిలి యొప్పుచున్న ఔన్న త్యముచేత, వహించుక = పొందించుకొనును, అని యర్థము. అనేకులయిన సపాదులయొక్క, లక్షలకొలఁది యగు, భూరి = బంగారముయొక్క, విభవముయొక్క ప్రాప్తిని బొందించుకొను నని భావము. అనఁగా నర్జునునికంటె నితఁడు భుజపరాక్రమ ప్రబంధమెక్కుడుగాఁ గలవాఁడని ఫలి తార్థము. రెండవ యర్థమున భూరియనఁగా బంగారము. 'భూరి ప్రాజ్యసువర్ణయోఃఁ' విశ్వ.

ఇచట శ్లేషోత్థాపితమయిన వ్యతిరేక మలంకారము. ఇట అర్జునునకును వేంకటరాయనికి చాప జిత ధూర్జటిత్వమును, కర్ణ భీష్మ జయశక్తిమత్వమును సమానధర్మములు. అర్జునుని పరాక్రమప్రబం ధము ఏకసపాద లక్ష మితము. వేంకటరాయని పరాక్రమప్రబంధము అనేకసపాదలక్షమితము గాన వేంకటరాయుఁడే యధికుఁడని వ్యతిరేకము దెలియునది.

ఉ. ఆ యనుజుల్ విశుద్ధ హరి కృ దంత మహా కరిదంతకాంతిరే
ఖాయితకీర్తులై కొలువఁ కృ గౌతమినీట నరాతిఘూతికా
ణ్మేయక రక్తముల్ గడిగి కృ శ్రీరమణీ వరమూర్తి రామ భూ
నాయకుఁ డుర్వినేలె భువ కృ న్నుతవనీయ జయాభిరాముఁడై. 53

అ. శ్రీరమణీవరమూర్తి - శ్రీరమణీ = లక్ష్మీకాంతకు, వర = నాథుఁడయిన - నారాయ ణునివంటి, మూర్తి = రూపముగల, రామభూనాయకుఁడు=రామరాజు, ఆ యనుజుల్ = పూర్వము చెప్పఁబడిన యా తమ్ములు - అనఁగా తిరుమలరాయఁడును, వేంకటరాయఁడుననువారు. విశుద్ధ... కీర్తులై - విశుద్ధ = స్వచ్ఛమయిన, హరిదంత = దిగంతములయందలి, మహాకరిదంత = మహా గజముల దంతములయొక్క, కాంతిరేఖాయిత = కాంతిశ్రేణివలె ఆచరించుచున్న - వి స్త రించిన, కీర్తులై = యశస్సుగలవారై. 'కాంతిరేఖాయత'యని పాఠమును గ్రహించినయెడ యతి భంగము. కొలువఁ = సేవింపఁగా, గౌతమినీటఁ = గోదావరిజలమందు, అరాతి...రక్తముల్ - అరాతి = శత్రువులను, ఘాతి = ఖండించిన, కాకేయక = ఖడ్గముయొక్క, రక్తముల్ = నెత్తురు లను, కడిగి = తుడిచివైచి, అనఁగా కందనోలు మొదలుకొని గోదావరివఱకుఁ దన ఖడ్గముచేత శత్రుసంహారముచేసి, గోదావరిలోఁ గత్తిగడిగినాఁడని యాశయము. 'కాకేయకో మణ్డలాగ్రః కరవాలఃకృపాణవత్' అమ. భువన...రాముఁడై-భువన = లోకములచేత, స్తవనీయ = స్తోత్రము

చేయఁదగిన, జయ = శత్రుజయమును చేత, అభిరాముఁడై = ఒప్పుచున్నవాఁడై, ఉర్వీ =భూమిని, ఏలెన్ = పరిపాలించెను. కాంతిరేఖాయితకీర్తులన్నచో నుపమాలంకారము. దిగ్గజములదంతముల కాంతిశ్రేణివలెఁ గీర్తియున్నదనుటచే కీర్తిదిగంతములవఱకు వ్యాపించియున్నదనుట తెలియుచున్నది.

తా. అట్టి ప్రసిద్ధులగు తనతమ్ములు తిరుమలరాయఁడును వేంకటరాయఁడును, దిగంతము లందలి మహాగజముల దంతకాంతి శ్రేణివలెఁ దమకీర్తులు వెలయుచున్నవారై తన్ను సేవింపఁగా, శత్రురాజులను జెండాడిన ఖడ్గము రక్తములను గోదావరినీటఁ గడిగివైచి, లక్ష్మీనాథుఁడగు నారాయణునివలె శుభమంగళవిగ్రహుఁడయిన రామరాజు, లోకములందెల్ల పొగడందగిన జయముచే వెలుంగుచు భూమిని పరిపాలించెను.

క. ఆ రామశౌరిపిమ్మట, ధీరామరశాఖి వీర తిరుమలరాయం
డారామసేతుహిమవ, త్కారామారమణుఁ డై జగంబు భరించెన్. 54

అ. ఆరామశౌరిపిమ్మటన్ =ఆ రామరాజునకు అనంతరము, ధీర+అమరశాఖి=విద్వాంసులకు కల్పవృక్షమయినవాఁడగు - అనఁగా కల్పవృక్షమువలెఁ గోరినవస్తువులెల్ల నొసంగువాఁడగు, వీర తిరుమలరాయండు = శూరుఁడైన తిరుమలదేవరాయుఁడు, ఆరామసేతుహిమవత్కారామారమణుఁడై = రామసేతువు మొదలుకొని హిమవత్పర్వతమువఱకుఁగల భూమి యనుకాంతకు అధిపతియై, జగంబున్ భరించెన్ = జగత్తును పాలించినవాఁడయ్యెను. ధీరామరశాఖి యనుచో నలంకారము రూపకము.

తా. ఆ రామరాజునకుఁ బిమ్మట విద్వాంసులకుఁ గల్పవృక్షమువలెఁ గోరిన కోర్కులనెల్ల నిచ్చు వీరుండయిన తిరుమలదేవరాయఁడు, రామునిసేతువు మొదలుకొని హిమవంతమువఱకుఁగల భూమికెల్ల నేలికయై జగమును బరిపాలించెను.

సీ. కావుకా వనువారిఁ గదిసి తుంగపయోధ,రపదాంతరంబు చే రంగనీదు
వివృతాగ్రదనులై వ్రేళ్లుచీఁ కెడువారి, మోము చేర్చిశిరంబు మూరుకొనదు
పదములు దొట్రిలఁ బరువులెత్తెడివారి, ననురక్తవృత్తి వెన్నాడిచనదు
పలుచాపములఁబుట్టలు మెట్టఁజనువారిఁ దత్తఱంబునఁగ్రిచ్చి యెత్తికొనదు
తే కాంచదోవిజయశ్రీలఁ బెంచదోప్ర, తాపబాలార్కులనుశుభో దయముమీఱి
నార తిరుమలరాయ బాహాసిపుత్రి, యఖిలలోకాద్భుక్రీడ నతిశయిల్లు. 55

అ. ఇందుఁ దిరుమలరాయని బాహాసిని బుత్రవతియైన పుత్రికగా నధ్యవసించి యర్థద్వయము గలుగఁజెప్పినాఁడు. తిరుమలరాయ బాహాసిపుత్రి = తిరుమల దేవరాయల ఖడ్గలత - పుత్రికయును- 'స్యాచ్ఛస్త్రీ చాసిపుత్రీ చ చ్ఛురికా చాసిధేనుకా'అమ. (అసి) కావుకావు అనువానిన్ = రక్షింపు మనువారిని, కదిసి = తారసించి, తుంగ ...నీదు - తుంగ = ఉన్నతములయిన, పయోధర = మేఘములకు, పద=స్థానమునొక్క - అనఁగా ఆకాశమునొక్క, అంతరంబు = మధ్యప్రదేశమును, చేరఁగనీదు = పొందునట్లుగాఁజేయదు. అనఁగా నట్టివారిని హతులను గావించి యూర్ధ్వలోకమునకుఁ బోవునట్లు సేయదనుట. (పుత్రి) కావుకావనువారిఁగదిసి = కావు కావురని పోరు పెట్టి యేడ్చు నిసువులను దగ్గఱఁబోయి, తుంగ ...పదాంతరంబు - తుంగ = నిక్కుగల, పయోధర పద = కుచముల స్థానమునొక్క, అంతరంబు = మధ్యప్రదేశమును, చేరంగనీదు. కావు కావు రని పోరు పెట్టి యేడ్చుబిడ్డలను దగ్గఱకుఁ బోయి గబ్బిగుబ్బ పాలిండ్లనడుమ వారి మోము వొత్తి

చన్నుఁగుడుప దనుట. 'స్త్రీస్తనాభ్రౌ పయోధరౌ' అమ. పయోధరశబ్దము స్త్రీస్తనములందును, మేఘమునందును వర్తించును.

వివృతా...మూరుకొనదు - (అసి) వివృత+అగ్రరదనులై = తెఱవఁబడిన ముందఱిపండ్లు గలవారై, వ్రేళ్లు చీఁకెడివారిక్ = వ్రేళ్లు నోటఁగఱచుకొన్నవారిని, మోముఁజేర్చి=తన మూఁతిని తాఁకించి - మొనవాఁడి తాఁకించి యనుట. శిరంబు మూరుకొనదు = శిరస్సును ఆఘ్రాణింపదు - భేదింపదనుట. (పుత్రి) వివృతాగ్రరదనులై = స్ఫుటముగాఁ గనబడ్డ ముందఱిపండ్లుగలవారై - ముందఱిపండ్లు మాత్రము మొలచి కనఁబడుచున్నట్టి వారనుట, వ్రేళ్లు చీఁకెడివారిక్ = వ్రేళ్లు గుదుచుకొను బాలకులను, మోముచేర్చి = ముఖమునానించికొని, లేక ముఖముతోముఖమును జేర్చుకొని - 'మోమున మోముఁజేర్చు' అని ప్రయోగము. శిరంబుమూరుకొనదు=ఔదలను వాసనఁ జూడదు. మూర్ధాఘ్రాణము సేయ దనుట.

పదములు...చనదు - (అసి) పదములు తొట్రిలక్ = కాళ్లు తడఁబడఁగా - భయాతిశయముచేత ననుట. పరువులు ఎత్తెడివారిక్ = పాఱిపోవునట్టివారిని, అనురక్తవృత్తిక్ = అనుగత మయిన రక్తముగల వృత్తిచేత - నఱకఁగానే రక్తము దొరంగునట్లు ప్రవర్తించునై - రక్తము గార్చునట్లు నఱకుటకైయనుట. వెన్నాడిచనదు=వెంటఁదఱుముకొని పోవదు. (పుత్రి) పదము... వారిక్ = తప్పటడుగులుపెట్టి నడచునట్టి చిన్నవాండ్రను, అనురక్తవృత్తిక్ వెన్నాడిచనదు = అనురాగముగల వృత్తిచేత వెంబడించిపోవదు - వారెక్కడఁ బడుదురో యని అనురాగము గడలుకొనఁగా వారినిఁబట్టుకొనుటకు వెంటఁ బరుగిడ దనుట.

పలు...యెత్తికొనదు—(అసి) పలుచాపములక్ = అనేకవిధములయిన చిత్తచాంచల్యముల చేత, పుట్టలు మెట్టక్ చనువారిక్ = పుట్టలపయి నెక్కఁబోవువారిని, తత్తఱంబునక్ = త్వర పాటుచేత - త్వరపడియనుట. గ్రుచ్చియెత్తికొనదు = పొడిచిలేవనెత్తదు. (పుత్రి) పలుచాపములక్ = పలువిధములయిన బాల్యచాపల్యముచేత పాముపుట్టలమీఁదికి బోవుచున్న బాలురను అట్లు పోకుండునట్లు బిగ్గఁబట్టి కాఁగిలించి ఎత్తికొనదు.

శుభ+ఉదయముమీఱక్ = శుభకరమయిన యభ్యుదయము అతిశయించునట్లుగా - శుభమయిన జననము అతిశయించునట్లుగాననియు, విజయశ్రీలక్ కాంచదో = విజయసంపదలను బొందలేదా - గెలుపులను చక్కఁగా బొందలేదాయనుట. (విజయశ్రీ-శ్రీ యనెడి యాఁడుపిల్లలను గనలేదా యనియు.) ప్రతాపబాలార్కులక్ పెంచదో = బాలసూర్యునివంటి ప్రతాపములను నతిశయింపఁ జేయలేదా. (ప్రతాపుఁడు బాలార్కుఁడనెడి మగచిన్నవాండ్రను బెంపలేదా యనియు.) జోర = భళా, అఖిల...క్రీడ - అఖిలలోక = సమస్తలోకములకును, అద్భుత = ఆశ్చర్యకరమయిన - వింతయైనట్టి, క్రీడక్ = విహారముచేత, అతిశయిల్లుక్ = అతిశయించును.

తా. రక్షింపుమనువారిని, నోట వ్రేళ్లుగఱచినవారిని, పరుగిడువారిని, పుట్టనెక్కినవారిని జంపరాదని వీరసంప్రదాయము. ఖడ్గము, శత్రువులను జంపిననేకదా జయలక్ష్మినిగాంచి ప్రతాపమును బెంచనేర్చును. కావుమన్నవారిని గదియుట మొదలయిన కార్యములు చేయకయే జయలక్ష్మిని గాంచి ప్రతాపమును బెంచుకొన్నది. కాన దానిచరిత్రము సకలలోకాద్భుతముగా నున్నదని భావము. అసి పుత్రియనుచో శబ్దశక్తిచే పుత్రిక యిట వ్యంజిత యగుచున్నది. ఆ పుత్రిక 'విజయశ్రీలక్ ... బాలార్కులక్' అనుటచే ఆఁడుబిడ్డలను, మగబిడ్డలను గన్నదిగాఁజేసి, ఇట్టి పుత్రవతిగానుండియు 'కావు కావనువారి...యెత్తికొనదు' అను మొదలైనవానియం దభేదాధ్యవసాయముచే కావురని యేడ్చు బిడ్డలను చన్నుగుడుపుట మొదలయిన పుత్రవతీ కృత్యములు సేయదయ్యె నని యర్థాంతర

మును బొందుపఱిచి, కావునసే దానిచరిత్ర లోకాద్భుత మయ్యెనని వ్యంజితము గావించినాఁడు. కాన యిట వ్యంగ్యము. అసిపుత్రియనెడి విశేష్యము సయితము శ్లిష్టమయి యుండుటచే సమాసోక్తిగానిశ్లేషముగాని, చెప్పఁదగదు. 'మోఁదినాలుగుచరణములందు శ్లేషమూలాతిశయోక్తి'సోమకవి.

ప్రథమమున కావుకావనికదలమెదలలేక యేడ్చు నిసువులను, పిదప మునిపండ్లు చక్కఁగా మొలచి వ్రేళ్లుగుడుచువారిని, పిదప తప్పటడుగులు పెట్టి నడుచువారిని, పిదప నడ చక్కఁగాఁగదిరి పుట్టల నెక్కఁబోవువారినిని, ఇట్లు పయిపయిని గలుగు బాల్యావస్థలుగలవారినిగా గ్రహించుట తెలియునది. తిరుమలరాయఁడు యుద్ధధర్మమును దప్పక కావుకావుమనుట మొదలగునవి చేయు నట్టి శత్రువులను జంపక యెదిరించి నిలిచిన శత్రువులనే నుఱుమాడి జయలక్ష్మిని బొంది ప్రతాపము నతిశయింపఁ జేసెనని తాత్పర్యము. ఇట 'కావుకావనువారి' నుచో 'మధ్యమపురుష మువర్ణక మునకు హల్లును అవసానమును బరము లగునపుడు లోపము వైకల్పికము' కాన మొదటి కావునకు మువర్ణము హల్లు పరమగుటచే లోపించుట న్యాయము. రెండవ 'కావు' నకు నచ్చుపరమగుటచే నది లోపింపరాకున్నను లోపించియుండుట శబ్దశాస్త్ర విరుద్ధముగాన 'శబ్దశాస్త్రవిరుద్ధం హి చ్యుత సంస్కార మిష్యతే' అన్న చ్యుతసంస్కార దోషము ప్రాప్తించుచున్నదని శంకింపరాదు. 'కావు కావు' అనునది జాతీయము. కావునసే 'కావుకావనుట రక్కసులమూఁకసె కాని ననిచె నీయెడ సింహనాదవిస్మృతి' (పాండురంగమాహాత్మ్యము.) ఇత్యాదులందును నచ్చుపరమయినపుడును మువర్ణము లోపించియున్నదని తెలియునది. 'వర్ణన్యూనాధికత్వాద్వాదృశ్యలక్షణా గ్రామ్యా' అను గ్రామ్యలక్షణముచొప్పున నిట వర్ణలోపముచే నిది గ్రామ్యోక్తిగా గ్రహించినను గ్రామ్యోక్తిని దత్తత్స్వభావవర్ణనమందుఁ బ్రయోగించుట. 'గ్రామ్యం తత్తద్విధౌ సాధ్వీ' దోషముకాదని యథర్వణాదుల మతము. కావున నిట కాందిశీకస్వభావవర్ణనమందే యది ప్రయుక్తమై యుండుటఁబట్టి దోషముగాదు. మఱి 'కాంచదో' 'పెంచదో' అనుచో ముత్తుపరంబయి యున్నపుడు చకారమునకు పకారముఱాఁగా' కాన్పదో' 'పెంపదో'యని రూపములు గావలయును. కావున కాంచదో, పెంచదో యను రూపములు కవిత్రయమతమున దుష్టములు; ఇటీవలి కవులమతమున సాధువులుగా నున్నవి.

చ. కిరి కసహాయ జీవనము కే వలగండము లద్రికోటికిం
గరులకు దుస్సహాప్రకట కే ఖర్జువు శ్వేతపుమేను చక్రి కీ
విరసులఁ బొంద నొల్ల నని కే వేడ్క భజించె ధరాపురంధ్రి శ్రీ
తిరుమలదేవరాయ జగ కే తిరమణిఁ గ రమణీమనోభవున్. 56

అ. ధరాపురంధ్రి = భూకాంత, కిరికిఁ = ఆదివరాహమునకు, అసహాయజీవనము=సహాయ సంపత్తిలేని బ్రతుకు - ఒంటిగాఁ దిరుగుట యని భావము. 'కోలః పోత్రిః కిరిఃకిటిః' అమ. అద్రికోటికిఁ = కులపర్వతముల సమూహమునకు, కేవలగండములు = వట్టి ప్రాణసంకటములు - అన్నియు ప్రాణసంకటములే యనుట. గండశిలలని భావము. కరులకుఁ = దిగ్గజములకు, దుస్సహ ఖర్జువు - దుస్సహ = సహింప నలవిగాని, ప్రకట = స్ఫుటమైన, ఖర్జువు = గర్జి - తీఁట యని భావము. చక్రికిఁ = శేషాహికి, చక్రిశబ్దము కుండలిశబ్దపర్యాయము. లేక 'చక్రీ జాలికభిత్కుక కులాలాజాహిసూచకే' మేదిని. శ్వేతపుమేను = బొల్లివిడిచిన దేహము. ధవళదేహమని భావము. కాఁబట్టి, ఈ విరసులఁ = ఈ రోఁతగొట్టువారిని, పొందఁ ఒల్లను అని = పొందుటకు నిష్టపడ నని, రమణీ మనోభవుఁ = స్త్రీలకు మన్మథుఁడయిన - మన్మథునివలె సౌందర్యాతిశయముచే మోహపెట్టువాఁడయి యనుట. శ్రీ తిరుమలదేవరాయ జగతీరమణిఁ = సంపద్యుక్తుఁడయిన తిరుమలదేవరాయఁడనెడి రాజును, వేడ్కఁ = వేడుకతో-సొంపుతోననుట. భజించెఁ = సేవించెను.

తా. ఆదివరాహమును, కులపర్వతములును, దిగ్గజములును, శేషుఁడును భూమిని భరించువారు గదా. అందు వరాహాదులకు నధ్యవసాయముచే అసహాయజీవనత్వాది దోషములు గల్పించి, భూమియను కాంత యా దోషములచే వారియందు వైరస్యము సంభావించినదై స్త్రీలకు మన్మథునిం బోలి నట్టి వాఁడు గావున తిరుమలదేవరాయలను వేడుకమెయి సేవించిన దని తాత్పర్యము. ఇట భూకాంత తిరుమలదేవరాయని భజించుటకు వరాహాదులు విరసులని సంభావించుట హేతువుగాక పోయినను హేతువుగా నుత్ప్రేక్షించుటచే నుత్ప్రేక్షాలంకారము. 'రమణీమనోభవుఁ'డను విశేషణముచే 'జగతీరమణికి వేడ్క భజనీయుఁ' డగుటను సమర్థించుటచే కావ్యలింగభేదమును.

సీ. బహుమహీధరకూట ప్రతిపాలుగఁజేసె, గంధాంధ సింధుర ప్రఘటలనెల్ల
శాఖి శాఖా శిఖా ప్రచయములఁ దగిలించె, నమిత కోదండ దం ప్రడములనెల్ల
శరధికుటుంబినీ ప్ర ఘురుల వెంబడిఁబంచె, రామాకుచాగ్ర హా ప్ర రములనెల్ల
దుర్దమకర్దమ ప్ర స్తోమంబులో వైచె, విజయమంగళ శంఖ ప్ర వితతినెల్లఁ
తే. దగవరి గదా నిజాముఁ డుద్దండజయ ప, టిష్ఠతిరుమలరాయధాటికిఁ జలించి
పఱచు నెడశక్తిమఱచియు ప్రమఱవఁడయ్యెఁ, దత్తదుచితప్రవేశసంధానయుక్తి.

అ. నిజాముఁడు, ఇదిక ర్త. గంధా...ఘటలక్ - గంధ+అంధ = గర్వముచే కన్నుఁగానని - మికిలియు మదించియున్నట్టి యనుట. సింధురఘటలక్ = గజసమూహములను, ఎల్లక్ = అన్నిటిని, బహు...పాలుగక్ - బహుమహీధరకూట=అనేకములయిన పర్వతశిఖరములయొక్క,పటలి=సమూహముయొక్క, పాలుగక్ = పాలగునట్లుగా, చేసెను. 'కరిణాం ఘటనా ఘటా' 'కూటోస్త్రీ శిఖరం శృఙ్గమ్' అమ. ఘటయనఁగా పంక్తిండేనుఁగుల గుంపు. అమిత కోదండ దండములెల్లక్ = లెక్కకు మీఱిన వింటి బ్రద్దలనన్నిటిని,శాఖి...చయములక్ - శాఖి=వృక్షములయొక్క, శాఖా=కొమ్మలయొక్క, శిఖా=అగ్రములయొక్క, చయములక్ =సమూహములందు, తగిలించెన్ = తగులు పఱిచెను.

రామా...నెల్లక్ - రామా= భార్యలయొక్క, కుచ = చన్నులయందలి, అగ్ర = శ్రేష్ఠములయిన, హారములనెల్లక్ = ముత్యాలహారముల నన్నిటిని, శరధి...వెంబడిక్ - శరధి = సముద్రుని యొక్క, కుటుంబినీ = భార్యలయిన నదులయొక్క, ఘురుల వెంబడిక్ = ప్రవాహముల వెంట, పంచెక్ =పంపెను. విజయ...వితతిక్ - విజయ=జయ ప్రయుక్తములయినవియు, మంగళ=శుభకరములయినవియు,అగు,శంఖ=శంఖములయొక్క,వితతినెల్లక్ =సమూహమునంతయు,దుర్దమ..స్తోమంబులోక్ -దుర్దమ=అడంపగూడని, కర్దమస్తోమంబులోక్ = బురదలొంపిలో, వైచెక్ =పడవైచెను.

ఇట్లు చేసిన నిజాము, తగవరిగదా=తగవుగలవాఁడుగదా - ఔచిత్యము దెలిసినవాఁడుగదా యనుట. ఏమనఁగా, ఉద్దండ...ధాటికిక్ -ఉద్దండ=పరాక్రమముచే వేండ్రమయిన, జయ=గెలుపునందు, పటిష్ఠ=సమర్థుఁడయిన, తిరుమలరాయ = తిరుమలదేవరాయలయొక్క, ధాటికిక్ = దండయాత్రకు-తిరుమలదేవరాయఁడు మిక్కిలి సామర్థ్యముతో తన పయి వేండ్రమగు దండెత్తివచ్చుటకు, చలించి = చలించినవాఁడై, పఱచునెడక్ = పాఱిపోవునపుడు, శక్తిమఱచియుక్ = తన సామర్థ్యమును మఱచిపోయినను, తత్...యుక్తిక్ - తత్తత్=ఆ యా వానియొక్క, ఉచితప్రవేశ = తగినట్టి ప్రవేశముయొక్క-వానివానిని తగినచోటఁ జొనుపుటయొక్క,సంధాన=కూర్చుటయందలి, యుక్తిక్ = ఉపాయమును - లేక ఔచిత్యమును, మఱవఁడయ్యెక్ =మఱచిపోవనివాఁడయ్యెను.

నిజాము తిరుమలదేవరాయల ధాటికి నిలువలేక పలాయితుఁడై పోవునపుడు ఏనుఁగులను బర్వతశిఖరములకయి పాఱఁదోలి, వింటిబ్రద్దలను జెట్లకొమ్మలకుఁ దగిలించి, భార్యల ముత్యాల హారములను నదులవెల్లువలలోఁ బాఱవైచి విజయశంఖములను బురదలోఁ బడవైచి పోవఁగా వాని వానిని వానివాని జన్మస్థానములందుఁ బ్రవేశ పెట్టుట యుచితమని విచారించి యట్లు చేసెనో యన్నట్లు లుండెనని తాత్పర్యము. ఏనుఁగులు పర్వతములందు జన్మించుటయు, వింటి బ్రద్దలు వృక్షశాఖల చేతఁ జేయఁబడుటయు ముత్యాలు సముద్రమందుఁ బుట్టుటయు శంఖములు బురదలో నుప్పతిల్లుటయుఁ బ్రకటము.

మహీధరములు 'బహు' - ఏనుఁగులు ఘటలుగా నున్నవి గాన; అన్నిటిని పట్టుటకు ఒకటి రెండు కొండలు చాలవు. 'కూట' - శిఖరము లందయినచో అవి శత్రువులకంతగా కనఁబడకయు, చిక్కకయు నుండును. 'చయములక' - వింటిబ్రద్దలు 'అమిత'ములు గాన వానిని దాఁచుటకు చెట్ల కొమ్మలు గుంపులుగుంపులుగా వలయును. 'శిఖా' - కొమ్మలకొనలందు దాఁచుట, యవియు కనఁ బడకయు, చిక్కకయు నుండుటకు. 'శరధికుటుంబినీరుధురులు' నిజాము అంతఃపురస్త్రీలు పెక్కండ్రు ఉందురు. ముత్తైపుసరులును లెక్కకు మిక్కిలిగా నుండును. కనుక వానిని వైచుటకు ఒకనదిగాక పాతిపోవు మేరలో అగపడ్డనదులెల్లఁగావలయును. 'ధురులు' వెల్లువలోఁగొట్టుకొని పోవుటకు; నిలిచిన నీటిలో వైచినవి తెలియఁగూడునుగదా. 'శరధికుటుంబినీ' ముత్యములు సముద్రునివి గావున అతనిభార్యలయందు వాని నిడుటయె మిక్కిలి ఉచితము. ఈ యుచితప్రవేశమును దెలుపుటకేనదుల కిట్టినిర్దేశము. 'కుటుంబినీ' నిజాముర్రాజ్యమునుసన్న గ్యసించి పోవునపుడు తనరాముల హారములను గొప్పముత్తైదువలకు దానముచేయుట పూజ్యమను సారస్యము నిట స్ఫురించుచున్నది. 'స్తోమ' విజయశంఖముల 'వితతికి' మొంపులు గుంపులుగా వలయును. 'దుర్దమ' గుంపులయినను పలుచగా నుండినచో వైచినవి చక్కఁగా మఱుగుపడజాలవు. ఇట్లు, దాఁపవలసిన ఏనుఁగులు మొదలయినవానిని పెట్టినపట్టులు కొండమొదలుగా మిక్కిలి అనువైనవిగాను; 'ఘట, అమిత, వితత' అను లెక్కకు 'బహు' చయ, స్తోమ' అని అనుమితములయినవిగాను, 'కూట, శిఖా, ధుర, దుర్దమ' అని మఱుఁగుపడి యుండుటకు మిక్కిలి పదిలమైనవిగాను అలవరించినాఁడని తెలియునది. తిరుమల రాయని ధాటి 'ఉద్దండజయపట్టిశ'ము గాన నిజాముఁడు 'పఱచుట'. పఱచుట ఊరకకాదు. 'చలించి'-కావునసే శక్తి మఱచుట'-శక్తిమఱచియు తుత్తదుచిత్రప్రవేశసంధానయుక్తి మఱువఁడు గావునసే 'తగవరి'. ఇట తిరుమలరాయనిదాడి విన్నంతనే, నిజాముఁడు పలాయితుఁడయినవాఁడని యాశయము. తిరుమలరాయని ధాటికిఁ బాతిపోయిన నిజాము గజాదులను పర్వతాదుల పాలు నేయుటకు తత్తదుచిత ప్రవేశసంధానయుక్తి మఱవకుండుట కారణముగాకున్నను కారణముగా నుత్ప్రేక్షించుటచే హేతూత్ప్రేక్ష యలంకారము.

చ. తిరుమలరాయ శేఖరుని ధీరచమూభటరాజి యాజిభీ
కరయవనేశ్వర ప్రహిత ఖాన బలంబులఁ జక్కఁ సేయ ని
ద్ధరఁ బెనుఁగొండకొండలు మదద్విపచర్మకపాలమాలికా
పరికర భూషితంబులయి బల్విడిఁ గాంచె గిరీశభావమున్. 58

అ. తిరుమల...రాజి - తిరుమల రాయశేఖరుని = తిరుమలదేవరాయశ్రేష్ఠుని, ధీరచమూభట రాజి - ధీర=ధైర్యముగల, చమూ=సేనయొక్క, భటరాజి=బంట్లసమూహము, ఆజి=యుద్ధమందు, భీకర=భయంకరమయిన, యవనేశ్వర=యవనప్రభువులచేత - తురకరాజులచేత, ప్రహిత=పంపఁ

బడిన, ఖానబలంబులక్ = తురకదండులను, చక్కఁ సేయక్ = ఖండించివైవఁగా, ఇద్ధరక్ = ఈ భూమియందు, పెనుగొండకొండలు=పెనుగొండయందలి కొండలు, మద...భూషితంబులయి-మద ద్విప = మదపుటేనుఁగులయొక్క, చర్మ = చర్మములు, కపాలమాలికా = కపాలిమాలికలును అను నట్టి, పరికర = అలంకార సామగ్రిచేత, భూషితంబులై = అలంకరింపఁబడినవై, గిరీశభావమున్ = గిరీశుఁడనఁబడు రుద్రునిభావము నని యర్థము. పర్వతరాజత్వ మని భావము. 'గిరీశో గిరిశోమృడఃʼ అమ. బల్విడిక్ = తత్క్షణమే, కాంచెక్ = పొందెను.

మదద్విపచర్మ కపాలిమాలికలచే భూషితత్వము గిరీశునకును పెనుగొండకొండలకును సమాన ధర్మము. అనఁగా తిరుమలదేవరాయల సైనికులు తురకల చతురంగబలములను సంహరింపఁగా పెను గొండ కొండలపై ఏనుఁగుల కడవసములును గలఘటీయల పంక్తులును బడియుండుటచేత నా కొండలు గజచర్మ కపాలిమాలికాధరుఁడయిన రుద్రునివలెనే యుండెనని తాత్పర్యము. ఇట 'మదద్విపʼ ఇత్యాదిపదార్థముచే పర్వతమునకు గిరీశత్వమును సమర్థించుటవలన కావ్యలింగభేదముశ్లేషసంకీర్ణము.

సీ. కప్పువాటింపదు గ్గగనమధ్యంబుపై, నుప్పొంగు పృథుల గ్గ పయోధరముల
నలఁత నొందదు విని గ్గ ర్మలసుధాధామకో, పరి సమారోహవై గ్గభవమునందుఁ
దడఁబాటుఁ బూనదు గ్గ త్తమరసజ్ఞాస్థాన, వాటిఁ బాటిలునాట్య గ్గపాటవమున
శ్రమమునొంద దశేష గ్గ కమలాకరాభోగ, తరణకేళీ మహో గ్గ ద్యమమునందు

తే. ననుపమాకల్పపరిపూర్తి గ్గ నతిశయిల్లు,ననిశ ని స్తంద్రగతిఁబొల్చు గ్గ నఖిలభువన
గర్భగౌరవ మేరీతిఁ గ్గ గాంచెనొక్కొ, వీరతిరుమలరాయభూ గ్గ విభునికీర్తి. 59

అ. ఇందుఁ దిరుమలదేవరాయని కీర్తియందు స్త్రీలింగస్వారస్యముచేత గర్భిణీత్వారోపణముచేసి, అర్థద్వ్యయమునకు అభేదాధ్యవసాయముగలుగఁ జెప్పినాఁడు. వీర...కీర్తి - వీర=శూరుఁడయిన, తిరుమలదేవరాయ భూవిభునికీర్తి = తిరుమలదేవరాయఁడనెడి రాజుయొక్క కీర్తియనెడు స్త్రీ, అఖిల...గౌరవము - అఖిలభువన = సమస్త ప్రపంచమనెడి, గర్భ = గర్భముయొక్క, గౌరవము = భారమును, ఏరీతిక్ = ఏ విధమున, కాంచెనొక్కొ = చెందినదోకాని, గర్భమును బొందుట యశక్యము, అది యెట్లు పొందినదో తెలియరాదనుట. ఏలనఁగా-గగనమధ్యంబుపైక్ = (కీర్తి) ఆకాశమధ్యమందు, ఉప్పొంగు...పయోధరములక్ - ఉప్పొంగు = ఉల్బణించుచున్న, పృథుల = విస్తృతమయిన, పయోధరములక్ = మేఘములచేత, కప్పువాటింపదు = నలుపు నొందదు - కీర్తి సహజముగానే మిక్కిలియు స్వచ్ఛమయిన వస్తువు గనుక ఆకాశముపయిని వ్యాపించునపు డందలి మేఘములతోడి సంపర్కమనెడి దోషముచేత మలినము కానేర దనుట. (గర్భి) గగనమధ్యంబుపైక్ =ఆకాశముపలె సూక్ష్మమయిన మధ్యప్రదేశముమీఁద, ఉప్పొంగు= విజృంభించుచున్న, పృథుల = బలుపుగల, పయోధరములక్ = పాలిండ్లయందు - పాలిండ్లకొనలయందనుట. కప్పుపాటింపదు = నలుపునొందదు. ఇట సప్తమ్యర్థమున ద్వితీయ. గర్భిణికి నడుము బలుపుగలిగియు పాలిండ్లముక్కులు నలుపెక్కియు నుండుట స్వభావమైయుండఁగా ఈ గర్భిణికి సూక్ష్మమై నడుముండుటయు, పాలిండ్లకొనలు నల్లబడకుండుటయు ఆశ్చర్య మనుట.

వినిర్మల...వైభవమునందు-(కీర్తి) వినిర్మల=మిక్కిలి స్వచ్ఛమయిన, సుధాధామక=అమృత కిరణుఁడయిన చంద్రునియొక్క, ఉపరి=మీఁదికి, సమారోహ = వ్యాపించుటయొక్క, వైభవము నందుక్ = వేడుకయందును-పెంపునందు - ఇట వైభవశబ్దముచే కీర్తి అనాయాసముగ వ్యాపించుట

చెప్పఁబడినది. అలఁతనొందదు=ఆయాసమునొందదు (గర్భ) వినిర్మల= మిక్కిలి తెల్లనయిన, సుధా ధామక=సున్నపుగచ్చు వేసిన సౌధములయొక్క, ఉపరి=మీఁదికి, సమారోహ=ఎక్కుటయొక్క, వైభవమునందుక = విలాసమందు - విలాసముగా నెక్కుటయందు, అలఁతనొందక =గర్భిణి విలాసముగా మేడల నెక్కుటయు, అట్లెక్కియు అలఁతనొందకుండుటయు నాశ్చర్య మనుట.

ఉత్తమ...వాటిక - (కీర్తి) ఉత్తమ=సత్పురుషులయొక్క, రసజ్ఞా = జిహ్వాయనెడు,ఆస్థాన వాటిక = ఆస్థానప్రదేశమందు, పాటిలు నాట్యపాటవమునక = ప్రవర్తించుచున్న నటించు నేర్పు నందు - అనఁగా వారలచే చిత్రగతులఁ గొనియాడఁబడుటయం దనుట. తడఁబాటుక =విపర్యాసమును, వూనదు=పొందదని యర్థము. 'రసజ్ఞా రసనా జిహ్వా' అమ. (గర్భ) ఉత్తమ=శ్రేష్ఠులయిన, రసజ్ఞా=శృంగారాది రసముల నెటింగినవారియొక్క, ఆస్థానవాటిక = సభాస్థలియందు, పాటిలు= ప్రవర్తిలుచున్న, నాట్యపాటవమునక = నటనముయొక్క నిపుణత్వమందు, తడఁబాటు వూనదు= శ్రమచేతఁ దడఁబడదు-ఆయాసపడక నిపుణముగా నాట్యము నేయుట గర్భిణీయం దాశ్చర్యమనుట.

అశేష...నందు - (కీర్తి) అశేష = సమస్తమయిన, కమల+ఆకర = (జలములకు గనులయినట్టి) సముద్రములయొక్క, ఆభోగ = పరిపూర్ణతయొక్క, తరణకేళీ = దాఁటుట యనెడి క్రీడయొక్క, మహా+ఉద్యమమందుక =అధిక ప్రయత్నమందు-మిక్కిలియు ప్రయత్నముచేసి, సముద్రముల నిండుపఱపును అవలీలగా దాఁడుటయందనుట. శ్రమమునొందదు=కష్టము చెందదు. సముద్రములో కొంత భాగముగాక దాని యాభోగమును (నిండుపఱపును) విలాసముగాఁ దాఁటుటకు మిక్కిలియు ప్రయత్నము గావలయునుగాన దానికై 'మహోద్యమ' మన్నాఁడు. అట్టి మహోద్యమము శ్రమకరమయ్యును శ్రమపడలేదనుట. ఇట కీర్తికి దిక్కులవ్యాప్తిని గ్రహించునది. (గర్భ) అశేష= సమస్తమయిన, కమలాకర = తామరలకుఁ బుట్టుచోట్లయిన సరస్సులయొక్క, ఆభోగ = పరిపూర్ణతయొక్క, తరణకేళి = దాఁటుటయనెడి క్రీడయొక్క, సరస్సులం దీగట్టునుండి యాగట్టునకు జలక్రీడ లాడుటయొక్క యనుట. మహోద్యమమందుక = అధిక ప్రయత్నమందు, శ్రమమునొందదు = ప్రయాసపడదు. 'సలిలం కమలం జలమ్' అమ.

అనుపమ...పూర్తిక - (కీర్తి) అనుపమ = సమానరహిత మానట్లుగా, ఆకల్పపరిపూర్తిక = కల్పపర్యంతమయిన పరిపూర్ణత్వముచేత, అతిశయిల్లు = మించును. కల్పపర్యంతము నిరీక్షారుచు పర్థిల్లుచుండునను. (గర్భ) ఆకల్ప = అలంకారముయొక్క, వస్త్రాభరణమాల్యాద్యలంకారముయొక్క, పరిపూర్తిక = పరిపూర్ణతచేత-అనఁగాఁ బూర్ణముగా వస్త్రాభరణాదులు ధరించుటచేత నతిశయించుమని యర్థాంతరము. గర్భిణి యాభరణాదులఁ గొంచెముగా ధరించునేకాని పూర్ణముగాఁ దాల్చుట యాశ్చర్య మనుట. 'ఆకల్పవేషా శ్చైపథ్యే' అమ. అనిశ...గతిక - (కీర్తి) అనిశ = ఎల్లప్పుడును, నిస్తంద్రగతిక = నిరుపద్రవమయిన గమనముచేత - ఏ నెఱసునడ్డియులేక వ్యాపించుచుండుటచేత ననుట. పొల్చుక = ప్రకాశించును. (గర్భ) మాంద్యములేని నడకచేఁ బ్రకాశించును. గర్భిణికి నడమాంద్యము గలిగియుండునుగాన మాంద్యము లేకుండుట యాశ్చర్యము.

నడుము బలియుట, చనుమొనలు నల్లనగుట, మేడలనెక్కుటయం దాయాసము కలుగుట, నాట్యము సేయునపుడు తడఁబడుట, కొలఁకుల జలక్రీడ లాడునపుడు శ్రమపడుట, సొమ్ములు మొదలయినవి కొంచెముగాఁ దాల్చుట, నడ మందముగా నుండుట యును నివి గర్భచిహ్నములు. గర్భము దాల్చినపు డీ గర్భచిహ్నములు తప్పక చూపట్టునుగదా! తిరుమలరాయని కీర్తికాంత కేవలమయిన గర్భమునుగాక సమస్త ప్రపంచమనెడి గొప్పగర్భభారమును దాల్చియుండునది. అట్టిదయ్యు, చను మొనలు నల్లబడకుండుట, మొదలుగా గర్భిణీ విరుద్ధధర్మములు గలిగియున్నదిగాన యట్టి గర్భగౌరవ

మును నెట్లుపొందెనో తెలియరాకున్నదని యాశయము. కీర్తి అఖిలభువనముల గర్భము ధరించి యున్నదనుటచే గర్భమునకంటె గర్భిణి పెద్దదిగనుక భువనములనెల్ల నతిక్రమించి యంతకన్న నెక్కుడు పఱపుగలిగి యున్నదని వ్యంజితము. మఱి యది మేఘమండలము నాక్రమించి చంద్ర మండలము నతిక్రమించిన దనియు, ఉత్తమ జనులచేఁ జిత్రగతులఁ బ్రశంసింపఁ బడుచున్న దనియు, సముద్రములను దాఁటిపోయిన దనియు, బ్రహ్మకల్ప పర్యంతము నిలిచియుండుననియు, ఎల్లకాలము నిరుపద్రవగతిచేతఁ బ్రకాశించుననియు ఫలితార్థము.

ఇట 'అఖిలభువన గర్భగౌరవ'మనుచో నలంకారము రూపకము. దీనిచే అవయవి యగు కీర్తిని స్త్రీగా రూపణము గమ్యమగుచుండుటవలన నిది యేకదేశవివర్తిరూపకము. గర్భధారణ రూపమయిన కారణముండియు కార్యములగు చూచుకస్తైర్యాదులు పుట్టకుండుటచే విశేషోక్తి. రూపకమునకును విశేషోక్తికి నిట అంగాంగీభావముచే సంకరము.

మ. ధర నెవ్వానికి వ్రాయుఁ బద్మజుఁడు వ్రాఁ తల్ వానితో నేఁగున
స్థిరముల్ శాశ్వతకీర్తియూ తిరుమల శ్రీరాయనారాయణుం
డు రహిఁ వ్రాసిన శాసనాక్షరము లుం దుం బుత్రపౌత్రాన్వయ
స్థిరవృత్తింబృథుకాక్షరంబులు గురు శ్రీ వర్ణతుల్యంబులే. 60

అ. పద్మజుఁడు = బ్రహ్మ, ధరఁ = భూమియందు, ఎవ్వానికిఁ = ఎవ్వనికి, వ్రాయుఁ = నొసట వ్రాయుచున్నాఁడో, వ్రాఁతల్ = ఆ వ్రాఁతలు, వానితోఁ ఏఁగుఁ = ఆ పురుషునితోఁ నే పోవును. అస్థిరముల్ = శాశ్వతములుగానివి, యని యర్థము 'అస్థీని రాస్తి గృహ్ణాస్తి, రా ఆదానే' అను వ్యుత్పత్తిచే అస్థులను గ్రహించినవని భావము. నొసటి యస్థులయందు వ్రాయఁబడిన వనుట. శాశ్వతకీర్తి = శాశ్వతమైన కీర్తిగల, తిరుమల శ్రీరాయ = తిరుమల దేవరాయఁడనెడు, నారాయణుండు = నారాయణమూర్తి, (శాశ్వతకీర్తి యనునది యిట ఆరోప్యమాణమునకు ఆరోపవిషయమునకును సాధారణమగు విశేషణము.) రహిఁ = లెస్సగా, వ్రాసిన శాసనాక్షరములు = వ్రాసియిచ్చిన శాసనములమీఁది వ్రాలు, పుత్ర...వృత్తిఁ - పుత్ర = కుమారులు, పౌత్ర = మనుమలు, అన్వయ = వారలవంశము, అను వీనియం దాఁకనయిన, స్థిరవృత్తిఁ = శాశ్వతమయిన వర్తనము చేతను - పుత్రపౌత్ర పారంపర్యముగా శాశ్వతముగ చెడక వర్తించుటచేత ననుట. ఉండును = నిలిచియుండును. కాఁబట్టి పృథుకాక్షరంబులు-(పృథుకశబ్దము అర్భకునియందును, బ్రహ్మయందును వర్తించును. బ్రహ్మపరమయినపుడు 'పృథు ర్మహాఁ కో బ్రహ్మ' యని వ్యుత్పత్తి. 'పోతః పాకోఽర్భకోడిమ్భఃపృథుక శ్శాబక శ్శిశుః' 'మారుతే వేధసి బ్రహ్మే పుంసి కః' అమ.) పృథుక=అర్భకుని యొక్క, అక్షరంబులు=వ్రాలు, గురు...తుల్యంబులే-గురు=జనకునియొక్క, శ్రీవర్ణ=శుభాక్షరముల తోడ, (లేక తల్లిని మాత్రుశ్రీ యనునట్లు తండ్రిని గురుశ్రీ యనియుఁ జెప్పనగును గాన గురుశ్రీ యనఁగా తండ్రి. అతని వర్ణములతో), తుల్యంబులే = సమానములా - సమానములు గావనుట. బ్రహ్మయొక్క వ్రాలు అతని తండ్రియగు నారాయణుని వ్రాలుతో సాటిగావని ప్రకారాంతరము. పసిబిడ్డఁడు తెలియక యేవో గిరుకునక్కరములు పెద్దవారు తెలిసి సొంపుగా వ్రాయువానితో సాటి యగునా? తిరుమల శ్రీరాయనారాయణుం డనుటంబట్టి తిరుమలదేవరాయని నిట నారాయణుఁడుగా గ్రహింపవలయును. పృథుకుఁ డనఁగా బ్రహ్మయనియు, గురుశ్రీ యనఁగా గురుతర సంపత్తిగలవాఁడగు రా జనియు భావము. అనఁగా బ్రహ్మవ్రాఁతకంటె తిరుమలదేవరాయఁడు వ్రాసియిచ్చిన వ్రాఁత శాశ్వతమయినదని ఫలితార్థము.

ఇట అవర్ణ్యమగు బ్రహ్మాలిఖిత లలాటాక్షరమునకు వర్ణ్యమయిన తిరుమలదేవరాయ శాస నాక్షరముతో సామ్యము నిష్పన్నము కామినిఁబట్టి వ్యతిరేకాలంకారము. ఇది అస్థిరాదిపదగత మయిన శ్లేషముచే ననుప్రాణితము. 'పృథుకాక్షరంబులు గురుశ్రీ పర్ణతుల్యంబులే' యనుచో శ్లేషానుప్రాణితమయిన అర్థాంతరన్యాసము. పృథుకశబ్దమునకు—

శ్లో. శయ్యాగారోజ్ఝితవసులవై ర్యస్య జీవన్తి వేదా
శ్శయ్యాక్ష్మాలం జగదనువయ శ్శాల్మలీవాజిశాలా ।
వాజిగ్రాసం వహతి గిరిశోఽప్యజ్ఝ్ఝి భూషా స పూషా
పోషీతోఽస్మాక్ పృథుకపృథుక స్పర్వదేవావతంసః ॥

సీ. ఘనసీధు రక్తలో కచనయుక్తిఁ గడ నుండు, మాతంగతతి నంటు కమలినమెల్ల
గరదుఁడై వెన నభో కగతిఁబడ్డ యమ్మహా,హీనుని నెనసిన కేవమెల్ల
నరకహేతుహిరణ్య కహరణవృత్తిఁ జరించు, కొమ్ముకానిభజించు కకొదువలెల్ల
రౌరవాధారఘో కరప్రపాతకులైన, విషమగోత్రుల నంటు కవృజినమెల్లఁ
తే. గడిగికొనియెవసుంధరా కకమలనయిన, యూర వీరప్రతాపరా కజాధిరాజ
రాజదేవేంద్రతిరుమలకరాయ చంద్ర, సాంద్రపట్టాభిషేకాంబుకసముదయమున.

అ. వసుంధరా కమలనయన = భూకాంత, ఘన...మెల్లక - సీధు వనఁగా మద్యమును, ఏనుఁగు కన్నులయందుఁ బుట్టెడు మదమును. ఇందులకు—

ఉ. 'చెక్కుల దాన మఱులను ♦ సీధువు వీనుల సాగరంబు చే
ముక్కున శీర్ణకంబు చను ♦ ముక్కున శిక్యము శేఫసిక మదం
బక్కున ఘర్మవారి విపు ♦ లాంఘ్రుల మేఘము జాఱుచుండఁ బెం
పెక్కి కరీంద్రమొప్పె సెల ♦ యూఁటలతోడి నగేంద్రచో యనన్.'

మాతంగతతి యనఁగాఁ జండాలసమూహమును, గజసమూహమును. ఘన = అధికమయిన, సీధు = మద్యపానమువలన, రక్త = ఎఱ్ఱనయిన, లోచన=కన్నులయొక్క, యుక్తిక=కూడికతో, కడనుండు=వెలిగానుండునట్టి, మాతంగతతిక = చండాల సమూహమును, అంటు మలినమెల్లక = అంటుకొన్న మాలిన్యమంతయును అని యర్థము. అధికమయిన సీధుపానజనిత మదవిశేషముచేత నెఱ్ఱనయిన కన్నులతో, కడనుండు = దిక్కులయందున్న గజసమూహము నంటియున్నదని భావము.

గరదు...ఏవమెల్లక-గరదుఁడై = గరదుఁడనఁగా—(శ్లో. అగ్నిదో గరదశ్చైవ శస్త్ర పాణి ర్ధనాపహా । క్షేత్రదారాపహర్తా చ షడేతే హ్యాతతాయినః' అన్నట్లు) విషమును బెట్టునట్టి ఆతతాయియై, వెనక = శీఘ్రముగా, అధోగతిక పడ్డ = అధోగతి పాలయినట్టి, అమ్మహాహీనునిక = ఆ మిక్కిలి నీచుఁడయినవానిని, ఎనసిన = కలసిన, ఏవము ఎల్లక = రోఁతయంతయును అని యర్థము. విషప్రదుఁడై, అధోగతిఁబడ్డ = పాతాళలోకమందున్నట్టి, ఆ మహత్ +అహి + ఇనుక = ఆ మహాసర్పస్వామిని - అనఁగా ఆదిశేషునిఁ గలిసికొనియున్నదని భావము.

నరక...కొదువలెల్లక - నరకహేతు = నరకమునఁ బడుటకు కారణమయినట్టి, హిరణ్య హరణపృత్తిక = బంగారమును దొంగలించు వృత్తిచే - స్వర్ణస్తేయమనెడి సప్తవ్యసనములలోని యొక వృత్తిచే ననుట. చరించు = ప్రవర్తించునట్టి, కొమ్ముకానిక =అగసాలవానిని, భజించు = సేవించినట్టి, కొదువలు ఎల్లక = తక్కువలు అన్నియును అని యర్థము. నరకహేతు = నరకా

సురుని యుత్పత్తికి హేతువయిన, హిరణ్య హరణపృత్తిక = హిరణ్యాక్షుని సంహరించిన వ్యాపారముచేత, చరించు = సంచరించిన, కొమ్మ్నాకానిక = కొమ్మ్నగలిగిన యజ్ఞవరాహమూర్తిని, భరించిన దని భావము. హిరణ్యాక్షుఁడు చాపకట్టుగా చుట్టిన భూమి నుద్ధరించుటకై యజ్ఞవరాహుం డవతరించి వానిని జంపుటయు, ఆ వరాహునితో సంయోగముచే భూదేవికి నరకాసురుఁడు పుట్టుటయుఁ బురాణప్రసిద్ధములు. కేవల హిరణ్యశబ్దము హిరణ్యకశిపునియందు వర్తించుటకు—

శ్లో. క్రీడాభిన్నహిరణ్యకుక్షికువశే రక్తాత్మ నావస్థితా
హారంహార ముదారకుఙ్కుమరసా నవ్యాజ సిద్ధాక్ నఖైః ।
వీరశ్రీకుచకుమ్భసీమ్ని లిఖతో వీరస్య పత్రావళీ
స్తబ్ధాలోచిత భావబన్ధమధురం మన్దస్మితం పాతు నః ॥

రౌరవా...వృజినమెల్లక్ - రౌరవ = రౌరవమనెడి నరకమునకు, ఆధార = ఆధారమయిన వారును, ఘోరప్రపాతకులు = భయంకరమయిన మిక్కుటపు పాపములుగలవారును, అయిన, విషమగోత్రులక్ = ఎగుడుదిగుడయిన కులముగలవారిని, చెందు = పొందిన, వృజినముఎల్లక్ = పాపమంతయునని యర్థము. రౌరవ = రురుమృగ సమూహమునకు - అనఁగా జింకగుంపునకు, ఆధార = ఆధారభూతము లయిన, ఘోర = భయంకరములయిన, ప్రపాత = తటములుగలిగిన, 'ప్రపాతస్తు తటోభృగుః' అమ. విషమ గోత్రులను= విషమసంఖ్య-అనఁగా సప్తసంఖ్యగల కులపర్వతములను-లేక విషమాకారములుగల పర్వతములను బొందియున్నదని భావము.

వీర...సముదయమునక్ - వీరప్రతాపరాజాధిరాజ రాజదేవేంద్రయనెడు బిరుదులుగల, తిరుమలరాయచంద్ర = తిరుమలదేవరాయశ్రేష్ఠునియొక్క, సాంద్ర = దట్టమయిన, పట్టాభిషేక = పట్టాభిషేక సంబంధియగు, అంబుసముదయమునక్ = జలసమూహముచేతను, కడగికొనియెక్ = కడిగివైచికొనెను - అనఁగాఁ బోఁగొట్టుకొనె ననుట. జౌర = ఆశ్చర్యము. ఇట తిరుమలరాయనికిఁ బూర్వము భూమిని భరించుచుండు దిగ్గజములు, శేషాహి, ఆదివరాహము, కులపర్వతములను వీనినిశ్లేషశక్తిచే చండాఱురఁగాను, హీనునిగాను, అగసాలవానిఁగాను, విషమకులమువానిఁగాను నధ్యవసించి, వాని సంసర్గమువలనవైన మాలిన్యాదులను తిరుమలరాయల పట్టాభిషేకజలములచేతఁ గడుగుకొన్నదయ్యెనని యర్థముచేసినాఁడు. అనఁగా తిరుమలదేవరాయనికిఁ బట్టాభిషేకము కాఁగానే భూదేవి తనకుఁ బూర్వసంసర్గులయిన దిగ్గజములు మొదలయినవానిని నిరాకరించి తిరుమలదేవరాయలను బొందెనని తాత్పర్యము. ఇట తిరుమలదేవరాయల పట్టాభిషేకజలములకు భూదేవి మాలిన్యాదులను కడుగునట్టి సంబంధములేకుండియు సంబంధమును జెప్పుటచే అతిశయోక్తి యలంకారము. అది శ్లేషముతో సంకీర్ణము.

తే. ఆ విభుని దేవి శ్రీవేంగ శాంబ పుట్టి, నిల్లు మెట్టినయిల్లు వ ర్ధిల్లఁ జేసెఁ
బుట్టినింటికి మథనంబు మెట్టినింటి, కమిత దోషాహతియుఁ గూర్చు కమలఁ దెగడి.

ఆ: ఆవిభునిదేవి = ఆ తిరుమలదేవరాయనిభార్య, శ్రీవేంగశాంబ = సంపద్యుక్తురాలయిన వేంగశమ్మ, పుట్టి... దెగడి - పుట్టినింటికి=దల్లిగారింటికి, మథనంబు = కలగుండును, మెట్టినింటికిక్ = అత్తగారిఁటికి, అమిత్రదోష + ఆహతియు=మితిలేనట్టుగా దోషములచేఁ గొట్టువడుటయును, కూర్చు కమలక్ = కలుగఁజేయునట్టి లక్ష్మిని, తెగడి = తిరస్కరించి, పుట్టినిల్లు మెట్టినయిల్లును, వర్ధిల్లఁ జేసెక్ = వృద్ధిఁబొందించెనని యర్థము. లక్ష్మీదేవికిఁ బుట్టినిల్లు క్షీరసముద్రమును, మెట్టినిల్లు పద్మాకరమనుక పుట్టినింటికి మిన్నగా క్షీరసముద్రమునకు, మథనంబుక్ = మంథరాద్రిచే చిలుకుటను,

మెట్టినింటికిక్ = పద్మమునకు, అమిత దోషా హతియుక్ = మితములేని రాత్రివేధయుఁ గూడ్చునని భావము. తామరలు రాత్రికాఁగానే ముకుళించుట యిట రాత్రిచేఁ గొట్టుపడుటగాఁ జెప్పఁబడినది.

ఇట ఉపమానభూతయైన లక్ష్మీంబట్టి వేంగళాంబయందు గుణవిశేషమును వర్ణించుటవలన నలంకారము వ్యతిరేకము. ఇది 'దోష' యను పదమును బొంది యున్న శ్లేషముచే నుత్థాపితమై యున్నది.

ఉ. ఉంచిన యగ్రహారముల నున్నతవైఖరి విద్యలెల్ల రం
జించిన విప్రవక్త్రములఁ బెంచిన నవ్య వనోత్కరంబులక్
నించిన బల్తటాకముల నెమ్మిఁ గనందగు వేంగళాంబ య
భ్యంచితకీర్తి సౌధ విశదాక్షర సూన *మరాళరాజమై. 63

అ. వేంగళాంబ అభ్యంచితకీర్తి = వేంగళమ్మయొక్క మిక్కిలి యొప్పిదమగుచున్న కీర్తి, ఉంచిన అగ్రహారములక్ = ఆమె ప్రతిష్ఠించినట్టి అగ్రహారములయందును, ఉన్నతవైఖరిక్ = మిక్కిలి గొప్పరీతిని, విద్యలుఎల్లక్ = వేదశాస్త్రాది విద్యల నన్నిటిని, రంజించిన విప్రవక్త్రములను = రప్పించి నట్లు చేయఁబడిన - అనఁగా నేర్పఁబడిన బ్రాహ్మణుల ముఖములందును, పెంచిన...తత్కరంబులక్ - పెంచిన = వృద్ధిఁ బొందించిన, నవ్య = క్రొత్తవియగు, వన + ఉత్కరంబులక్ = వనసమూహము లందును, నించిన బల్ తటాకములక్ = నిండింపఁబడిన గొప్పచెఱువులందును, సౌధ.. రాజమై - సౌధ = సున్నపుగచ్చుచేసిన మేడలును, విశదాక్షర = పరిశుద్ధములయిన యక్షరములును, సూన = తెల్లని పుష్పములును, మరాళరాజమై = హంసశ్రేష్ఠములు నయినవై, నెమ్మిక్ = ప్రీతిచేత, కనఁదగుక్ = చూడఁదగియుండునని క్రమాలంకారము. అనఁగా వేంగళమ్మ చైనిచెప్పఁబడిన అగ్రహారాది సంతానము లనేకములు గావించి బహుకీర్తిఁ జెందినదని తాత్పర్యము. ఇందు, సౌధవిశదాక్షర సూనమరాళ రాజమనునది సమాహార ద్వంద్వము. ఇట కీర్తిని సౌధము మొదలయినవానినిగా ఉల్లేఖించుటచే ఉల్లేఖ మలంకారము. అగ్రహారములు 'సౌధ' యుక్తములు. విద్యలు రప్పించినది 'ఉన్నతవైఖరి' ని. వనములు 'నవ్యములు'. తటాకములు. 'బలుపైనవి'. కావునసే వీనివలని కీర్తి 'అభ్యంచిత' మైనది. సౌధాదులు తెలుపుగణములోఁ జేరినవికాన కీర్తితో సాదృశ్యము. అక్షరములను తెలుపనుటకు నిందే 'రమణీయాక్షసరాకృతిఁ బొలుచు వర్ణశ్రేణి' అనుటం దెలియనగును.

[అక్షరవైశద్య మనఁగా—

'ఉపాంశుదష్టం త్వరితం నిరస్తం విలంబితం గద్గదితం ప్రగీతమ్ ।
నిష్పీడితం గ్రస్తపదాక్షరం చ పదేష్వదీనం నతు సానునాస్యమ్॥'అనుపాతదోషములు లేక
'మాధుర్య మక్షరవ్యక్తిః పదచ్ఛేదస్తథాఽత్వరా
ధైర్యం లయసమత్వం చ షడేతే పాఠకగుణాఃʼ

అను గుణములు గలిగియునికి.]

సీ. వసుమతి దానయ్యకు వరుని వారింపదు, కందమూలఫలాదులను
శ్రీకాంత దానయ్యుఁకు బ్రియు నిరోధింపదు, క్రింది విరోధికిఁ గేలుఁదాను
దాను రుక్మిణియయ్యుఁకు దగదన దాత్మనా,యకుఁ డొకఁ డన్నపూర్ణాభిధానుఁడయ్యును మాన్య, దొకఁ డగుటఁ దనకొకవిరసము

* మరాళరాజియై.

V.R. NARLA MEMORIAL LIBRARY
V.R. NARLA LIBRARY
Acc. No.

తే. ననుచు ధరనిందిరను భోజతనయ నార్య,నార్యనుతనార్య మేయచర్యలహసించి
పతికి నభిమతభోగ సౌభాగ్య మొసఁగు, విమలసద్గుణనికురుంబ వేంగళాంబ. 64

అ. విమల...నికురంబ - విమల=నిర్మలమయిన, సద్గుణ=మంచిగుణములయొక్క, నికురుంబ= సమూహముగలదియగు, వేంగళాంబ = వేంగళమ్మ, వసుమతి తాఁ అయ్యును = వసువులనఁగా ధనములు, తాను ధనవంతురాలై యుండియు, అయ్యుఁ అనుచో అయి+ఉఁ అని విభాగము. ఇకారాంతము లేమ్యాదిగణములోఁ జేరినవి గాన యచ్చుపరం బగునపుడు సంధినిత్యము. వరునిఁ = పెనిమిటిని, కందమూలంబులఁ = దుంపగడ్డలచేతను వేళ్లచేతను, కడుపు పెంపఁ = పొట్టపోసికొను చుండఁగా, వారింపదు = వలదని మాన్పదు అని యర్థము. భూదేవి వసుమతి యను నామముగలదనియు, ఆమెకు వరుఁడయిన వరాహమూర్తికిఁ దుంపగడ్డలు మొదలయినవి యాహారములనియు భావము.

శ్రీకాంత తానయ్యుఁ - శ్రీయనఁగా సంపద, శ్రీ = సంపదచేత, కాంత = మనోజ్ఞురాలు, అయ్యును, ప్రియుఁ = పెనిమిటిని, క్రిందు+ఐ విరోధికిఁ కేలుచాఁపఁ = శత్రువునకుఁ గ్రిందుపడి చేయిచాఁపఁగా, నిరోధింపదు=వారింపదు - లక్ష్మీదేవి శ్రీకాంతయను నామము గలదనియు నామె పెనిమిటియైన విష్ణుమూర్తి వామనుఁడై విరోధియగు బలిచక్రవర్తిని యాచించినాఁడనియు భావము.

రుక్మిణి తానయ్యుఁ = రుక్మమనఁగా బంగారు, అదిగలది రుక్మిణి, తాను బంగారు గలదిగానుండియు, ఆత్మనాయకుఁడు = ప్రాణేశ్వరుఁడు, ఒక నరునిక్రిందఁ = ఒక మనుష్యుని క్రింద, హారులఁ పట్టఁ = గుఱ్ఱములను బట్టెడు కొలువుసేయఁగా, తగదు అనదు = సరికాదని చెప్పదు - విదర్భరాజకుమారి రుక్మిణి యను పేరుగలది యనియు, నామెకుఁ బెనిమిటియైన కృష్ణుఁడర్జునునకు సారథ్యము చేసినాఁడనియును భావము.

తాను, అన్నపూర్ణాభిధాన అయ్యుఁ = అన్నసమృద్ధిచేత సంపూర్ణురాలను పేరుగలదై యుండియు, తనవాఁడు = తనయేలిక - నాథుఁడు, బికిరము ఎత్తఁ = భిక్ష యెత్తుచుండఁగా, ఒకనాఁడుఁ = ఒక్కదినమయినను, మాన్పదు = అడ్డగింపదు - పార్వతి అన్నపూర్ణ యను నామము గలదియనియు, నామెకుఁ బతియైనశివుఁడు కపాలహస్తుఁడై భిక్షయెత్తినాఁడనియును భావము. బికిరశబ్దము వికిరశబ్దమునకు వికృతి.

అనుచుఁ = ఈలాగునఁ బలుకుచు, ధరను = భూదేవిని, ఇందిరను = లక్ష్మీదేవిని, భోజతనయను = రుక్మిణీదేవిని, ఆర్యను = పార్వతీదేవిని, ఆర్య...చర్యలను - ఆర్య = పతిసేవాదులఁబూజ్యులైనవారిచేత, నుత = స్తోత్రముచేయఁబడిన, నారీ = స్త్రీలయొక్క, అమేయ = గణింపనలవికాని, చర్యలఁ = చర్యలచేత, హసించి = తిరస్కరించి, పతికిఁ = పెనిమిటియైన తిరుమలదేవరాయనికి, అభి...భాగ్యము - అభిమత = ఇష్టమయిన, భోగ = భోగములయొక్క, సౌభాగ్యము = సౌష్ఠవము = పెనిమిటికి గోరిన సుఖములను చక్కఁగా ననుభవించుటను, ఒసఁగుఁ = ఇచ్చును - కల్గఁజేయు ననుట. అనఁగా వేంగళమ్మ భూదేవి మొదలగువారికంటె పాతివ్రత్యమం దతిశయించినదై పెనిమిటియొక్క సేవసేయుచుండునని భావము. ఇందు శ్లేషోత్థాపితమయిన వ్యతిరేకమలంకారము. సార్యమత...చర్యలఁ అనుచో వృత్త్యనుప్రాసము.

శా. రారాజద్గుణశాలి తిమ్మనమహీ రాయండు శ్రీవేంగళాం
బా రామామణియందుఁ గాంచె సుతులం బ్రఖ్యాతసత్కీర్తి ల

శ్రీరాము రఘునాథభూమిరమణు శ్రీరంగరాయాగ్రణి
శ్రీరామావనినాథుఁ బ్రాభవనిధి శ్రీ వేంకటక్ష్మాపరున్. 65

అ. రా రా...శాలి - రారాజత్ =మిక్కిలియుఁ బ్రకాశించుచున్న, గుణ = సద్గుణముల చేత, శాలి=ఒప్పుచున్న వాఁడగు, తిర్మలమహారాయండు=తిరుమలదేవరాయఁడు, శ్రీవేంగళాంబారామా మణియందుఁ = సంపద్యుక్తురాలయిన వేంగళమ్మయనెడి స్త్రీరత్నమందు, సుతులఁ = పుత్రులను, కాంచెఁ =కనెను. వారెవరనఁగా, ప్రఖ్యాత...రాముఁ - ప్రఖ్యాత=ప్రసిద్ధమయిన, సత్కీర్తి= మంచికీర్తియందు,లక్ష్మీరాముఁ =లక్ష్మీ మనోహరుఁడయిన నారాయణుఁడయిన. ఇట'కీర్తిస్తు నారా యణే' అను వచనముచొప్పున కీర్తియందు నారాయణ సామ్యము చెప్పినాఁడని తెలియునది. లేక సత్కీర్తిలక్ష్మీ=మంచికీర్తి సంపదచేత, రాముఁ =మనోహరుఁడయినవాఁడయిన యనియు నర్థము. రఘునాథ భూమిరమణుఁ =రఘునాథరాజును, శ్రీరంగరాయాగ్రణిఁ =శ్రీరంగరాయ శ్రేష్ఠుని, శ్రీ రామావనినాథుఁ =శ్రీరామరాజును, ప్రాభవనిధిఁ =ప్రభుత్వమునకు పాఁతఅయైన-మిక్కిలిప్రభుత్వ సంపత్తిచే వెలయువాఁడయిన,శ్రీ వేంకటక్ష్మావరుఁ =శ్రీ వేంకటరాజును, కాంచెనని యన్వయము.

తా. మిక్కిలియుఁ బ్రకాశించుచున్న గుణములచే నొప్పుచుండు తిరుమలదేవరాయఁడు వేంగళమ్మయందు మంచికీర్తియందు నారాయణునివంటివాఁడయిన రఘునాథరాజును, శ్రీరంగ రాజును, రామరాజును, మంచి ప్రభుత్వముగల వేంకటరాయనిని గాంచెను.

క. ఆ జగదభినుత సుగుణస, మాజులలో నగ్రజుండు శ్రీ మహనీయ యశో
రాజీవాసనుఁడు సుధీ, రాజీవాసనుఁడు వెలసె శ్రీ రఘునాథుఁ డిలన్. 66

అ. ఆ...సమాజులలోఁ - జగత్ +అభినుత=జగజ్జనులచేత మిక్కిలియు స్తోత్రముచేయఁ బడిన, సుగుణ=సద్గుణములయొక్క, సమాజులలోఁ = సమూహములుగల ఆ రాజులలోపల, అగ్ర జుండు = జ్యేష్ఠుఁడైనవాఁడు, మహా...వాసనుఁడు-మహనీయ = మిక్కిలి గొప్పదియైన, యశ: = కీర్తియందు, రాజీవాసనుఁడు = చంద్రుఁడయినవాఁడు. (ఇట 'అసుక్షేపణే' యను ధాతువునుబట్టి, 'రాజీవాని అస్యన్తేక్షిప్యన్తే అనేనేతి రాజీవాసనః' పద్మములను దిరస్కరించువాఁడను వ్యుత్పత్తి వలనఁ జంద్రుఁడని యర్థము.) సుధీరాజీవాసనుఁడు - సుధీ=యోగ్యమయిన బుద్ధియందు, రాజీ వాసనుఁడు = బ్రహ్మయగువాఁడును, అగు, రఘునాథుఁడు = రఘునాథరాజు, ఇలఁ = భూమి యందు, వెలసెఁ = ప్రకాశించెను. ఇట రఘునాథరాజును కీర్తి బుద్ధియనెడి విషయభేదముచేఁ చంద్రచతుర్ముఖులుగా నుల్లేఖనము చేయుటచే నుల్లేఖాలంకారము.

తా. జగమునందలి వారిచేత మిక్కిలియు స్తోత్రము చేయఁబడిన సద్గుణసమూహములు గల యా రాజులలోపలఁ బెద్దవాఁడును, చంద్రునివంటి కీర్తిగలవాఁడును, బ్రహ్మవంటి సుబుద్ధిగల వాఁడు నగు రఘునాథరాజు భూమియందు బ్రకాశించెను.

సీ. బలువాహినులమించు శ్రీ మలకల ఘననామ,కంబులు దూలమూ శ్రీ లంబు లెత్తుఁ
బ్రతిరోధి వరణ వ శ్రీ ర్గము ద్రోచి తన్మహా, భోగశాలి క్షేత్ర శ్రీ ములు హరించు
వలగొన్న బహురాజ శ్రీ వంశగుల్మంబులఁ, బలు తెఱంగులఁ గ్రుచ్చి శ్రీ పాఱవైచు
వడిఁజొచ్చికలఁచి యా శ్రీ వనరాసుల సమగ్ర, జీవనంబెల్ల దు శ్రీ ష్కీర్తిఁగలుపు

తే. నవని నసహాయశూరత ∮ నధిగమించు, ననఘు తిరుమలరాయనం ∮ దనసమిద్ధ
భీరరఘునాథభుజపీఠిఁ ∮ బీఁటవెట్టు, సాహసోదగ్ర బిరుదవ ∮ రాహమూ ర్తి. 67

ఆ. ఇందలి గీతి తుదను బిరుదవరాహమూ ర్తియని చెప్పుటంబట్టి బిరుదపరముగాను వరాహ పరముగాను నర్థద్వయము విచారించునది. అనఘు...భుజపీఠిక - అనఘు=నిర్దోషుఁడైన-పుణ్యాత్ముఁడయినయనుట, తిరుమలరాయనందన=తిరుమలదేవరాయని కుమారుఁడును, సమిత్ గభీర = యుద్ధమందు గంభీరుఁడును అగు, రఘునాథ భుజపీఠిక =రఘునాథరాజాయొక్క బాహుపీఠమందు,పీఁట...మూర్తి - పీఁటవెట్టు = స్థిరముగా పాదుకొనియుండునట్టి, సాహస+ఉదగ్ర = సాహసమందు నెక్కుడయిన, బిరుద వరాహమూ ర్తి = లాంఛనమగు వరాహమూ ర్తి, బలు...లెత్తుక - (బిరుద) బలు = బలవంతములయిన, వాహినులక = సేనలచేత, మించు = అతిశయించుచున్న, మలకల = ప్లవించ్చలయొక్క, ఘననామకంబులు = గొప్పలయినపేళ్లు, తూలక = నశించునట్లుగా, మూలంబులు ఎత్తుక = మొదళ్లుతీసివైచును - నిర్మూలముసేయుననుట. (వరాహ) బలువాహినులక = బలువైన నదులయందు, మించు, మలకల = మలుపులయందలి - వంకరలయందుఁగల, ఘననామకంబులక = మేఘములని పేరుగలవానిని - మేఘనామము లన్నియు తుంగలకుఁ జెల్లునుగనుక,తుంగలను, తూలక = తూలిపోవునట్లుగా, మూలంబులు ఎత్తుక = వాని వేళ్లను అనఁగా దుంపలను బెల్లగించును. 'కురువిన్దో మేఘనామా ముస్తాముస్తకమస్తి'యామ్' అమ.

ప్రతిరోధి...హరించుక - (బిరుద) ప్రతిరోధి = చోరులయొక్క, వరణ = ప్రాకారముల యొక్క, వర్గముక =సమూహమును, ప్రోచి=పడగూల్చి, తత్ =వారియొక్క, మహాభోగ=మిక్కిలి యైన భోగములచేత, శాలి=ఒప్పుచున్న, క్షేత్ర=కళత్రములను,హరించుక = చెఱబట్టును. 'ప్రతిరోధి పరాస్కన్ది పాటచ్చరమలిమ్లుచాఃఁ' 'ప్రాకారోవరణస్సాలఃఁ'అమ. (వరాహ) ప్రతిరోధి=అవరోధకమయిన-అడ్డగించునట్టిదయిన, వరణ వర్గము=కంచెలు మొదలయినవాని సమూహమును,ప్రోచి=పడఁద్రోచి, తత్ =ఆ యావరణసమూహములోని, మహా+ఆభోగ=మిక్కిలి విస్తృతములైన, శాలిక్షేత్రములు = వరిమళ్లను, హరించుక = తినును. 'క్షేత్రం శరీరే కేదారే సిద్ధస్థానకళత్రయోఃఁ' విశ్వ.

వలగొన్న...పాఱవైచు - (బిరుద) వలగొన్న = చుట్టుముట్టిన, బహురాజ = అనేక శత్రురాజులయొక్క, వంశ=వర్గములయొక్క, గుల్మంబులక = సేనలను, పలుతెఱఁగులక = అనేకవిధములచేత, క్రుచ్చి = కత్తిచే పొడిచి, పాఱవైచును. (వరాహ) వలగొన్న = చుట్టు నావరించియున్న, బహు = అనేకములయిన, 'రాజవంశ = శ్రేష్ఠమయిన వెదుళ్లయొక్క, గుల్మంబులక = పొదలను, పలుతెఱంగులక = కోఱపంటి ప్రచారములచేత, క్రుచ్చిపాఱవైచుక = పొడిచి సెలఁగివైచును. 'గుల్మారుక్తన్యబనేనాశ్చ' అమ. పలుతెఱంగులనుచో బిరుద పక్షమున, కర్మధారయసమాసము గనుక తకారమునకు దకారాదేశము వికల్పమయ్యు, వరాహపక్షమునఁ దత్పురుషము గనుక నుభయపక్షములకు సమరసముగా తకారము చెప్పుటయే యుక్తము.

తే. సంధిగూర్వంగఁ బ్రథమాంత ♦ శబ్దవితతి, పైఁ గచటపతలకు వికల్పంబుచెల్లుఁ
గాకు సంబోధనావ్యయ ♦ కర్మధార, యంబుల నచేతంబుల ♦ నబ్జనాభ.

వడి...గలపు - (బిరుద)వడిక =త్వరితముగా, చొచ్చి, కలఁచి=కలగుండుపడఁజేసి, యావన రాసుల=యవనదేశసంభవులయిన తురకల సమూహములయొక్క, సమగ్రజీవనంబు ఎల్లక =నిండారునట్టి బ్రతుకంతయు, దుష్కర్తిక కలుపుక =అపకీర్తిపాలుసేయును. (వరాహ) వడిఁజొచ్చి కలఁచి=త్వరితముగా చొరఁబడి కలఁకపాలునట్లుచేసి, ఆవనరాసులక =ఆ సముద్రములయొక్క,సమగ్రజీవ

నంబెల్లక్ = సంపూర్ణమయిన జలమునంతయును, దుష్కీర్తిక్ కలుపుక్ = కీర్తియనఁగా నిచట బురద, 'కీర్తిఃప్రశంసా యశసోర్విస్తారే కర్దమేపిచ' విశ్వ. కొఱమాలిన బురదపాలుసేయును.

అవని...నధిగమించుక్ - (బిరుద) అవనిక్ = భూమియందు, అసహాయశూరతక్ =అసహాయ శూరత్వముచేత, అధిగమించుక్ = ప్రవర్తించును. (వరాహ) ఒంటిగాఁ దిరుగును. వరాహ విషయమున పీఁటపెట్టుట యనుపదమును బ్రయోగించుట జాతీయము. 'పీఁటవెట్టి చూపులనె యేర్చుఁబ్రజ నొక్కసూకరంబు' మనుచరిత్రము. ఇందు వరాహాలాంఛనముగల రఘునాథరాజు చేసినకార్యముల నెల్ల లాంఛనమయిన వరాహమూర్తిచేసినట్లుగాఁ జెప్పుట యౌపచారికము. ఇట వరాహమూర్తియను విశేష్యము శ్లిష్టమగుటచే అప్రకృతవరాహవిషయమయి శబ్దశక్తి మూలమగుధ్వని కాని శ్లేషాలంకారముగాదు. ఉభయశ్లేషమందు విశేష్యము శ్లేషింపదు. 'భోగశాలిక్షేత్రములు' అనుచో పోలికపడి.

క. పోలింపఁ బుఫు బుళులకు మూ, పోలికపడి శీల ముల్లఁమున కెన యనఁగా
శీలం బుల్లం బనఁగా, భూలోకం బమరలోకఁమునకెన యనఁగన్.

తా. తిరుమలదేవరాయని కుమారుఁడును యుద్ధమం దతిగంభీరుఁడును బిరుదవరాహాలాంఛనుఁడు నగు రఘునాథరాజు గొప్పసేనలుగల తురకలను పేరు లడంగిపోవునట్లుగా నిర్మూలము సేయును. చోరులు కట్టుకొనియున్న ప్రాకారసమూహమును బడఁగూల్చి మిక్కిలి భోగములనుభవించుచున్న వారి కళత్రములను జెఱపట్టును. చుట్టునున్న యనేకరాజుల సైన్యములను, నానావిధములఁబొడిచి పటాపంచలు గావించును. త్వరితముగాఁ జొరఁబడి యవనదేశపు తురకల సమూహములను జీకాకుపఱిచి వారి బ్రతుకునంతయు నపకీర్తి పాలుసేయును.

శా. యాదోరాశి గభీరమూర్తి రఘునా థాధీశుఁ డుద్దండ బా
హా దర్పాంధ సపాద మల్లిక నిజా థ మానీకముల్ ద్రుంప జ
న్యాదూరక్షితిఁ బాఱుకృష్ణకును గృ థ ష్ణాంకంబు నాఁ డబ్బె బి
బ్బీదీవ్యన్నయనాబ్జ కజ్జల జలా థ భీల ప్రవాహంబునన్. 68

అ. యాదోరాశి గభీరమూర్తి - యాదోరాశి = సముద్రునివలె, గభీరమూర్తి = గంభీరాకారుఁడయిన, రఘునాథాధీశుఁడు = రఘునాథరాజు, ఉద్దండ...మానీకముల్ - ఉద్దండ = ప్రచండమయిన, బాహాదర్ప = భుజగర్వముచేత, అంధ = కన్నుగానకున్న, సపాద = సపాదుల యొక్కయు, మల్లిక = మలకలయొక్కయు, నిజామ = నిజాముయొక్కయు, అనీకములు = సైన్యములను, ద్రుంపన్ = సంహరింపఁగా, జన్య...క్షితిన్ - జన్య = యుద్ధమునకు, ఆదూర = సమీపమయిన, క్షితిన్ = భూమియందు, పాఱు కృష్ణకున్ = ప్రవహించుచున్న కృష్ణానదికి. బిబ్బీ = మ్లేచ్ఛస్త్రీలయొక్క, అనఁగా బూబులయొక్క, దీవ్యత్ = ప్రకాశించుచున్న, నయనాబ్జ = తామరలవంటి కన్నులయందలి, కజ్జల = కాటుకతోఁగూడిన, జల = నీళ్లయొక్క, ఆభీల = భయంకరమయిన, ప్రవాహంబునన్ = వెల్లుటచేత, కృష్ణా - అంకంబు = కృష్ణయనెడి పేరు, నాఁడు = ఆ కాటుకతోడి కన్నీటివెల్లువ గూడిననాఁడు, అబ్బెన్ = లభించెను.

రఘునాథరాజుచేత యుద్ధమందు హతులయిన సపాదాదితురుష్కులభార్యలందఱు నేడువఁగా వారల కాటుకకన్నీళ్లు వెల్లిగొని కృష్ణలోఁగలసి నదీజలమంతయు నల్లవాతినందున నాఁటనుండి కృష్ణకుఁ గృష్ణయని పేరుగలిగె నని యర్థము. కృష్ణానదీ జలమంతయు నల్లఁబడుటకు వలయునంత కాటుకకన్నీళ్లు ప్రవాహమై పాఱుటకు నెందఱు స్త్రీ లేడువవలసియుండునో యందఱుతురకలను వధించినాఁడని భావము. ఇట కృష్ణాశబ్దమునకు యౌగముచే నన్యార్థమును కల్పించుటచే

నిరుక్తి. కృష్ణయను పేరుగలుగుటకు అంజనాద్రిప్రవాహ మేళనము హేతువు గాకపోయినను హేతువుగా నుత్ప్రేక్షించుటవలన హేతూత్ప్రేక్ష.అంజనాద్రిప్రవాహమునకు నదికి నలుపు కలిగించు సంబంధములేకున్నను దత్సంబంధమును జెప్పుటచే అతిశయోక్తి. ఈ రెంటికిని సంకరము. 'ఉద్దండ బాహాదర్పాంధు' లనుట వారిని ద్రుంపవలయుటకు హేతువు. ప్రవాహ మాభీలమనుట కృష్ణా సంబంధ సౌకర్యమునకు. కృష్ణయందు గలియుట కుపయుక్తముగా అది జన్యాదూరక్షీణ బాఱుట చెప్పఁబడినది. దీనిచే కృష్ణానదికి దాపుగా తురకలతో రఘునాథరాజునకు యుద్ధము జరిగె ననుట తెలియుచున్నది.

మ. హరిమై సాదిశిరంబు సాదిమెయి జా కృ త్వశ్వోత్తమాంగంబుఁ గూ
డ రణోర్వి రఘునాథశౌరి యసిఁ జెం కృ డఁ దివ్యమందారవృ
ష్టి రహిం బ్రాణయుతంబు లై గగనవా కృ టిం బర్వి గంధర్వకి
న్నరరూపంబులు దాల్చి సారె కవి యా కృ నందించుఁ దచ్చౌర్యమున్. 69

హరిమైఁ = గుఱ్ఱపు కళేబరమందు, సాదిశిరంబు = రౌతుతలయును, సాదిమెయిఁ = రౌతు కళేబరమందు 'అశ్వారోహస్తు సాదినః' అమ. జాత్యశ్వ+ఉత్తమాంగంబు = ఉత్తమాశ్వము యొక్క తలయును, కూడఁ = అంటుకొనునట్లుగా, రణ+ఉర్విఁ = యుద్ధభూమియందు, రఘునాథశౌరి = రఘునాథరాయఁడు, అసిఁ = ఖడ్గముచేత, చెండఁ = నఱుకఁగా, దివ్యమందార వృష్టిఁ = దేవతలు గురియునట్టి పారిజాతపుష్ప వర్షముచేత, రహిఁ = లెస్సఁగా, ప్రాణయుతంబులై = ప్రాణములతోఁగూడికొన్నవై, గగనవాటిఁ = ఆకాశవీథిని, పర్వి = ఎగసి, గంధర్వ కిన్నరరూపంబు దాల్చి = గంధర్వ రూపమును కిన్నరరూపమును ధరించి, ఇట కిన్నర గంధర్వ రూపము లనుటకు మాఱుగా గంధర్వ కిన్నరరూపములని వ్యుత్క్రమము. గుఱ్ఱపు కళేబరమందు రౌతుతల యదుకఁగా కిన్నరులయిరనియు రౌతుకళేబరమందు గుఱ్ఱపు తల యంటికొనఁగా గంధర్వులయిరనియుఁ దెలియునది. అశ్వదేహమును నరముఖమును గలవారలు కిన్నరులు; మనుష్యదేహమును అశ్వముఖమును గలవారలు గంధర్వులు. ఇందులకు

శ్లో॥ బిమ్బోష్ఠం బహుమన్తే తురఙ్గవక్త్రే । శ్చమ్బన్తం ముఖమిహ కిన్నరం ప్రియాయాఃశ్లిష్యన్తం మహుదితరోఽపితన్ని జస్త్రీ । మత్తుఙ్గ స్తనభరభఙ్గ భీరుమధ్యామ్ ॥ మాఘుఁడు.

సారెకుఁ = మాటిమాటికి, అవి = ఆ కిన్నరగంధర్వరూపములు, తత్+శౌర్యమున్ = అతని శూరత్వమునుగూర్చి, ఆనందించున్ = సంతోషించును. ఇట హరిమైసాది శిరంబుగూడునట్లు ఖండించుటచే ఖండన త్వరాతిశయమును' దివ్యమందారవృష్టిని జెప్పుటచే దేవతాశ్లాఘాసూచితమయిన ఖండనశ్లాఘాతిశయమును ద్యోతితము. ఆనందించు ధాతు విట సకర్మకమగుట విచార్యము. కిన్నరగంధర్వరూపధారణమునకు రఘునాథశౌరి శౌర్యముతో సంబంధము లేకుండియు సంబంధమును జెప్పుటచే సంబంధాతిశయోక్తి యలంకారము.

తా. రఘునాథరాజు గుఱ్ఱపు కళేబరమందు రౌతుతలయు రౌతుకళేబరమందు గుఱ్ఱపుఁదలయుఁ గూడికొనునట్లు యుద్ధభూమియందు రౌతులను గుఱ్ఱములను నఱుకఁగా, అవి యట్లుగూడి యా రాజుపయి దేవతలు కురియు పారిజాతపుష్పవర్షముచేఁ బ్రాణమునొంది యాకాశమున కెగసి కిన్నరగంధర్వరూపములు దాల్చి యా రాజు శౌర్యమునకు నానందించును.

చ. హరిపదభక్తశీలుఁ డగు కృ నారఘునాథ నృపాలుకార్మిసో
దరుఁడు సిరంగరాయ వసు కృ ధావరుఁ డాత్మగుణ ప్రమోదవ

త్తిరుమలరాయ శేఖరవి ర్ణీ తీర్ణమహాయువరాజ పట్ట బం
ధురుఁ డయి సర్వభూభువన ర్ణీ ధూర్వహశ క్తి వహించు నెంతయున్. 70

అ. హరిపదభ క్తిశీలుఁడు = విష్ణుమూ ర్తిపాదములందలి భ క్తియే స్వభావముగాఁ గలవాఁడు అగు, ఆ రఘునాథ నృపాలుకూర్మ సోదరుఁడు=ఆరఘునాథరాయని ముద్దుతమ్ముఁడు; సిరంగరాయ వసుధావరుఁడు=శ్రీరంగరాయరాజు, ఆత్మ...బంధురుఁడు అయి—ఆత్మ=తనయొక్క, గుణ=సుగుణముల చేత, ప్రమోదవత్ =సంతోషముగల, తిరుమలరాయ శేఖర = తిరుమలదేవరాయశ్రేష్ఠుని చేత, వితీర్ణ = ఇయ్యఁబడిన, మహత్ = గొప్పదియైన, యువరాజపట్ట=యువరాజుయొక్క పట్టము చేత, బంధురుఁడయి = మనోహరుఁడయి - యౌవరాజ్యపట్టాభిషేకము చేత నొప్పినవాఁడైయనుట, ఎంతయుక్ = మిక్కిలియును, సర్వ...శ క్తిక్ - సర్వభూభువన=సమస్తభూలోకముయొక్క, ధూ:= భారమును, వహ=వహించునట్టి, శ క్తిక్ = సామర్థ్యమును, వహించుక్ = పూనియుండును. ఇట తిరుమలదేవరాయండు తనజ్యేష్ఠపుత్రుం డయిన రఘునాథరాజునకు యౌవరాజ్యపట్టము కట్టవలసి యుండఁగా రెండవవాఁడగు శ్రీరంగరాయలకు దానిని గట్టుటకుఁగారణ మతని గుణములకుఁబ్రమోదమునొందుట యనియు, శ్రీరంగరాయఁ డట్టిగుణములఁ బడయుటకు హరిపదభ క్తి శీలుఁడగుట ముఖ్య కారణమనియు యువరాజపట్టబంధురుఁ డయినంతనే సర్వభూలోకభారవహనశ క్తి నెఱపు నేని సామ్రాజ్యము కలిగినపు డెంతటిశ క్తి నెఱపఁగలఁడనియు నాశయములు ధ్వనించుచున్నవి.

తా. ఆరఘునాథరాజు గారాబుతమ్ముఁడును హరిచరణభ క్తి పరాయణుఁడు నయిన శ్రీరంగరాయరాజు తనగుణములకుఁ దిరుమలదేవరాయఁడు సంతుష్టుఁడై గొప్ప యౌవరాజ్యమునకుఁ బట్టము గట్టఁగానతఁడప్పటికే సమస్తభూలోకమును బాలించునంతటి సామర్థ్యమును మిక్కిలియు నెఱపెను.

చ. ఉరమున నేఁగుఁ గుండలీ ప ర్ణీ యోధరధారల నాను నెప్పుడుం
గిరులు గరుల్ రజోవిహృత ర్ణీ కిం జను వెళ్లఁడు నేల * కూర్మశే
ఖరు డిది యేల బాలజన ర్ణీ కల్పితసౌఖ్య మటంచు ధారుణీ
తరుణి సిరంగరాయ వసు ర్ణీ ధావరుఁ జేరెఁ గుమారమన్మథున్. 71

అ. ఇందు భూమిని భరించిన శేషాహి మొదలగువారియందు బాలత్వము నారోపించి దానిని బట్టి భూమి వారిని విడనాడి కుమారమన్మథుఁడయిన శ్రీరంగరాయనిఁ జేరెననుచున్నాఁడు.కుండలీ= సర్పము, అనఁగా శేషుఁడు, ఉరమునక్ ఏఁగు=మొమ్మునకోఁ బాఁకియాడును. బోరగిలి మొమ్మునకు బ్రాఁకులాఁడునంతటి పసిబిడ్డఁ డనుట - సర్పము గనుక మొమ్మునకోఁబోవునని భావము. గిరులు = కొండలు-అనఁగా కులపర్వతములు, ఎప్పుడుక్ =నిరంతరమును, పయోధరధారలక్ = చన్నుఁబాలు ధారలను, ఆనుక్ = కుడుచును బువ్వదినునంత వయసునుగాక చనుఁబాలే యెడతెగక కుడుచు చున్నంతటి పసితనముగలవి యనుట. పయోధరములనఁగా స్తనములును మేఘములునుగనుక,జలధారలచే ఎప్పుడును, నానుక్ =తడియుచుండునని భావము. కరుల్ =ఏనుఁగులు-అనఁగా దిగ్గజములు,రజోవిహృతికిక్ =దుమ్ములుపూసికొనెడి యాటలకు, చనుక్ =పోవును. ఆటలాడికొనునంతటి బాల్యము గలవియనుట. ఏనుఁగులు గనుక మన్నుఁజల్లుకొనునని భావము. కూర్మశేఖరుఁడు=కూర్మరాజు, ఆది

---

* 'కూర్మశేఖరుఁడు' పాఠా.

వరాహమనుట, నేలవెల్లఁడు=నేలపయిఁబోవఁజాలఁడు-నేలయంటు వదలని అనఁగా పరుండఁజెట్టిన చోటనే కదలమెదలలేకుండునట్టి పసికూనయనుట. భూమికాధారమై యుండునని భావము. బాల జనకల్పితసౌఖ్యము = పసిబాలుర సమూహముచే కల్పింపఁబడిన సంయోగసుఖము, ఇదియేల=ఇట్టిది యెందులకు, అని = విచారించుకొని, ధారుణీతరుణీ = భూమియనెడు కొమరుప్రాయముగల స్త్రీ, కుమారమన్మథుఁ =యౌవన పురుషులలో మన్మథునివంటివాఁడయిన, రంగరాయవసుధావరుఁ = శ్రీరంగరాయఁడను రాజును, చేరెను = పొందెను.

శేషాదులకు 'ఉరమునఁగు' నిత్యాదులచే బాలత్వావస్థలును 'కుండలి' యిత్యాది నిర్దేశములచే సౌందర్యరాహిత్యమును జెప్పి యందులకుఁ బ్రతిభటముగా శ్రీరంగరాయనికి కుమారశబ్దముచే యౌవనమును, మన్మథశబ్దముచేసౌందర్యాతిశయమును జెప్పినాఁడు. భూదేవి తరుణి(జవరాలు)గావున బాలత్వావస్థలందున్న శేషాదులపలన సంభోగసౌఖ్యముగాని వారిరూపవికృతులవలన శృంగారోద్దీపనముగాని తనకుఁ గలుగదనియే నారెంటిని గలిగించుటకు వలయు యౌవనసౌందర్యములుగల రంగరాయనిఁ జెందెనని యర్థము. 'జన' ఒక్కఁడుగాక శేషుఁడు మొదలగువారు పెక్కండ్రు గావున. ఇట 'యథాయూన స్తద్వత్పరమరమణీయాపి రమణీ । కుమారాణా మన్యఃకరణహరణం నైవకురుతే' అను శ్లోకార్థమనుసంధింపఁబడినది. అనఁగా శ్రీరంగరాయఁడు భూభరణ సామర్థ్యముచేత శేషుఁడు మొదలయినవారికంటె నధికుఁడని తాత్పర్యము. ఇట 'తరుణి' 'కుమారమన్మథుఁ' డను శబ్దములు సాభిప్రాయములుగాన పరికరము. మఱియు భూకాంత శ్రీరంగరాయనిఁ బొందుటకు శేషాదుల బాలత్వమును సంభావించుట హేతువుగాకపోయినను హేతుగా వర్ణించుటచే హేతూత్ప్రేక్ష. ఇది పయోధరాది పదగతశ్లేషముచే నుత్థాపితము.

సీ. కుంతలస్థలికి నే కొ గుణగరిష్ఠునిచీటి, కమనీయ కేతకీ కొ గర్భదళము
మంజులలాట సీ కొ మకు నేమహాభాగు, తేజంబు కాశ్మీర కొ తిలక రేఖ
వత్సభాగమునకే కొ వైభవాధికుని య,పారకీర్తిమతల్లి కొ హారవల్లి
కాంచిదేశమునకే కొ ఘనుని సంతతదాన, వారి నిర్ఝరధార కొ హీరరశన

తే. యంగమునకెవ్వని చమూతు కొ రంగకోటి, ధాటికాధుతధూళి మాంకొదాళిపట్టు
సమధికాకల్పరుచి పూనుకొజగతి కతఁడు, రాజమాత్రుండె శ్రీరంగకొరాయశౌరి.

అ. సమధిక...రుచిక —సమధిక = మిక్కిలి యతిశయించిన, ఆకల్ప - (ఆకల్ప మనఁగా 'చతుర్థాలంకృతిర్వ్యాసోభూషా మాల్యానులేపనైఃʼ అను లక్షణముంబట్టి వస్త్రాభరణమాల్యానులేపనములనెడి నాలుగు విధములయిన యలంకారము. కనుక, శృంగారాత్మక మయిన యా) చతుర్విధాలంకారముయొక్క, 'ఆకల్పవేషానేపథ్యమ్' అమ. రుచిక = శోభను, పూను=వహించునట్టి, జగతికి =భూదేవియనెడు స్త్రీకి, కుంతలస్థలికిక =కుంతలదేశమనెడు కుంతలదేశమునకు (అనఁగాకురుల ప్రదేశమయిన శిరస్సునకు) ఏగుణగరిష్ఠునిచీటి = గుణములందు మిక్కిలి గొప్పవాఁడయిన ఏరాజుయొక్క ఆజ్ఞాపత్రిక, కమనీయ=మనోహరమయిన, కేతకీ = మొగలియొక్క, గర్భదళము = గర్భములోని రేకయ్యెనో, అనఁగా లేఁత గేదఁగిపూవురేకయ్యె ననుట. తలకురులయందుఁ జెరుపుకొనుట లేఁతగేదఁగి రేకు నని తెలియునది.

మంజు...సీమకుక —మంజుల=మనోహరమయిన, లాటసీమకుక =లాటసీమయనెడు, మంజు=సుందరమయిన, లలాటసీమకుక =ఫాలప్రదేశమునకు, ఏమహాభాగు = మహాభాగ్యశాలియైన ఏరాజు

యొక్క, తేజంబు = ప్రతాపము, కాశ్మీరతిలకరేఖ = కుంకుమబొట్టుయొక్కరేఖ యాయెనో, ప్రతాపమెట్టిదిగాఁ గవిసమయము గనుక కుంకుముగా రూపింపఁబడినది. లలాటమునఁ బెట్టుకొనునది గాన కుంకుమబొట్టుగా జెప్పఁబడెను.

వత్సభాగమునకున్ = వత్సదేశమనెడు వక్షోభాగమునకు, ఏవైభవాధికుని = వైభవముచేత నధికుఁడయిన యేరాజుయొక్క, అపారకీర్తిమతల్లి = అంతములేని మేలయినకీర్తి, మతల్లి కాశబ్దమిట 'మతల్లికామచర్చికా ప్రకాండముద్ధతల్లజౌ, ప్రశస్తవాచకాని, అని ప్రశస్తవాచకము. హారవల్లి = తీఁగవంటి ముత్యాలహారమయ్యెనో, కీర్తితెలుపని కవిసంప్రదాయము గాన, ముత్యాల హారముగా రూపితము. ఇట వక్షోభాగము గాన ముత్యాలహారమన్నాఁడు.

కాంచిదేశమునకున్ = కాంచిదేశమనెడు కాంచిదేశమునకు (కాంచియనఁగా మొలనూలు గాన మొలనూలిప్రదేశమయిన కటిభాగమునకు), ఏఘనుని = గొప్పవాఁడయిన యేరాజుయొక్క, సంతత=ఎడతెగని, దాన=దానసంబంధియైన, వారి=ఉదకమయొక్క, నిర్ఝరధార=ప్రవాహధార, ఘనుఁడనఁగా మేఘమును గనుక ఏమేఘునియొక్క జలప్రవాహధారయని స్ఫురించెడిని. హీరరశన= వజ్రమణులచే నయిన మొలనూలాయెనో, ఇట కటిభాగమును జెప్పుటచే దానధారను రశనగా రూపించినాఁడు. 'స్త్రీకట్యాం మేఖలాకాంచీసప్తకీరశనాచసా' అమ. జలవజ్రములకువర్ణసామ్యము.

అంగమునకున్ =అంగదేశమనెడి అంగమునకు (అనఁగా శరీరమునకు)ఎవ్వని=ఏరాజుయొక్క, చమూతురంగకోటి=సేనకు సంబంధించిన యశ్వసమూహముయొక్క, ధాటికా=దవుడుచేత, ధుత= ఎగురఁగొట్టఁబడిన, ధూళి=పరాగము, మాందాళిపట్టు=మదుపువస్త్రిమాయెనో, ఇట అంగములను జెప్పుటచే సేనాశ్వధూళిని మాందాళి పట్టువస్త్రిగారూపించినాఁడు. ఇట్లు ప్రథమ చరణమున మాల్యశృంగారమును, రెండవచరణమం దనులేపన శృంగారమును, మూఁడవ నాలవ చరణములం దాభరణ శృంగారమును, గీతియందు వస్త్రిశృంగారమును, అని చతుర్విధ శృంగారములును.

ఇదియ నేపథ్యము. ఇందులకు

క. 'ఎందును నేపథ్యమునకుఁ, జందనభూషాంబరప్రసవముల వేర్వే

ఱొందుఁ జతుర్విధ మొక్కొటి, యందంబుగఁ బంచవిధముఁలై యిటు పరఁగున్.' రసాభరణము. అతఁడు = పూర్వోక్తుఁడయిన, శ్రీరంగరాయశౌరి = శ్రీ రంగరాయశ్రేష్ఠుడు, రాజమాత్రుండే = సాధారణ రాజులవంటివాఁడా - అనఁగా కాఁడనుట. జగతి యనెడు కాంతకు కుంతలాది దేశములం దెల్లఁ జతుర్విధాలంకారములఁ గయిసేసినట్టిరాజు సామాన్యరా జగునాయని యర్థము. పైని చెప్పఁబడిన కుంతలాది దేశములనెల్ల స్వాధీనముచేసికొని యేలినాఁడనితాత్పర్యము. ఇట రూపకాలంకారము. జగతీశబ్దముపలన నొకానొక స్త్రీ స్ఫురించుటచే నిది ఏకదేశవర్తి. కుంత లేత్యాదులందు శ్లిష్టమును తక్కినయెడల అశ్లిష్టము.

ము. జలధిక్ దాన పయోధునీ ధురులచేఁ జంద్రుక్ యశోలక్ష్మిచే
జలదవ్రాతము నాత్మకారిత మహాసత్రాగ్నిధూమంబుచేఁ
జెలువొప్పక్ వెలయింపఁజాలు భళిరే శ్రీరంగరాయక్షమా
లలనావల్లభుఁ డల్ల దాతలకు నెల్లన్ దాత యూహింపఁగన్. 78

అ. జలధిక్ =సముద్రుని, దాన...ధురుల-దాన=దానసంబంధియైన, పయో = జలముచేత నయిన, ధునీ=నదులయొక్క; ధురుల చేక్ =ప్రవాహముల చేతను, చంద్రుని, యశోలక్ష్మి చేక్ =

కీర్తిశోభచేతను, జలదవ్రాతమును=మేఘసమూహమును, ఆత్మ...ధూమంబుచేత —ఆత్మ=తనచేత కారిత=చేయింపఁబడిన, మహాసత్ర=మహాయజ్ఞములయందలి, 'సత్రమాచ్ఛాదనే యత్నే సదాదానే పనేపిచ' విశ్వ. అగ్ని=అగ్నిసంబంధియైన, ధూమంబుచేత=పొగచేతను, చెలువొప్పఁ = బాగొప్పఁగా, వెలయింపంజాలును=ప్రకాశింపఁజేయనేర్చును. భళిరే=ఆశ్చర్యము. శ్రీరంగరాయక్షమాలలనావల్లభుఁడు=శ్రీరంగరాయ భూవల్లభుఁడు, ఊహింపఁగఁ = విచారింపఁగా, అల్లదాతలకు నెల్లఁ =ప్రసిద్ధదాతలయిన వారికందఱకును, దాత=దాతయౌను. లోకమున సముద్రుఁడును చంద్రుఁడును మేఘుఁడును దాతలలో శ్రేష్ఠులని చెప్పఁబడుచున్నారు; కనుక నట్టి మేటిదాతలకు సయితము శ్రీరంగరాజు దాతయైనాఁడని యర్థము.

దానోదకనదీప్రవాహములచేత సముద్రునకు జలసమృద్ధిని, శుభ్రయశస్సులయొక్క శోభచేతఁ జంద్రునకుఁ గాంతిసమృద్ధిని, యజ్ఞాగ్ని ధూమపటలముచేత మేఘునకు రూపసమృద్ధిని గలుగఁజేసినాఁడనిభావము. 'వెలయింపంజాలు'నను పలుకుఁగల వాక్యముచేత రాజునందు దాతలకు నొసంగునట్టి దాతృత్వమును సమర్థించుటవలనఁ గావ్యలింగమలంకారము. మేఘమునకు 'ధూమయోనిః' అనఁబడుటచేతను 'ధూమజ్యోతిస్సలిల మరుతాం సన్నిపాతః క్వమేఘః' అనికాళిదాసోక్తినిం బట్టియు 'ధూమ' ముపాదానము. మఱియు సముద్రమునంతటి వానిని వెలయించుటకు కేవలమయిన దానపయస్సుచేఁగాదు గాన దానపయో 'ధునీరుధురులు' కావలయును. చంద్రునివెలయించుటకు కేవలమయిన యశస్సు చాలదుగాన యశో 'లక్ష్మి'. జలదవ్రాతమును వెలయించుటకు కేవలమయిన సత్రాగ్నిధూమము చాలదుగాన, 'మహా'సత్రాగ్ని ధూమము. ఈమూటిచే వరుసగా దానప్రకర్షమును, కీర్త్యతిశయమును, యజ్ఞబాహుళ్యమును దెలియునది.

తా. శ్రీరంగరాయ భూపతి సముద్రమును దాన నదీజలప్రవాహములచేతను చంద్రుని యశస్సులయొక్క శోభచేతను, మేఘ సమూహమును తాను గావించెడు మహాయజ్ఞములందలి హోమానలధూమముచేత చక్కఁగాఁబ్రకాశింపఁ జేయనేర్చుచున్నాఁడు; లోకమున దాతలని ప్రసిద్ధిగాంచినయా సముద్రాదులకుఁగూడ నతఁడూహింపఁగా దాతగానున్నాఁడు. ఏమాశ్చర్యము!

శా. తుంగక్ష్మాధరకోటు లెక్కి కమలా ర్పుక్రమింగి వీరారిరా
ర్యాంగారంబుల నొక్కగ్రుక్కగొని స ద్యశ్శ్రాంతి మానంగనా
నుం గల్లోలవతీభుజంగ జలసం దోహంబు లెల్లఁ సమి
ద్రంగప్రౌఢ సిరంగరాయ పృతనా రంగద్రజో జాలముల్. 74

అ. సమిత్...జాలముల్ —సమిద్రంగ=యుద్ధరంగమందు, ప్రౌఢ=సమర్థుఁడయిన; సిరంగరాయ=శ్రీరంగరాయనియొక్క, పృతనా=సేనాసంబంధియైన, రంగత్ = ఒప్పుచున్న, రజోజాలముల్ = ధూళిసమూహములు, తుంగక్ష్మాధరకోటులు=పొడవయిన పర్వత శిఖరములను, ఎక్కి, కమలార్పుఁ =సూర్యుని, క్రమింగి=కబళించి, వీర అరి శౌర్య అంగారంబులఁ =వీరులయిన శత్రువుల యొక్క శౌర్యములనెడి నిప్పులను, ఒక్కగ్రుక్కగొని=ఒకకబళముగా దిగమ్రింగి, సద్యశ్శ్రాంతి= అప్పుడు పొందిన బడలిక, మానంగఁ =నివారణమగునట్లుగా, అపుడు కలిగిన శ్రమతోడనే నివారితమగునట్లుగా, కల్లోల...సందోహంబులు ఎల్లఁ —కల్లోలవతీ=నదులకు, భుజంగ=విటుఁడయిన సముద్రునియొక్క, జలసందోహంబులెల్లఁ = ఉదకసమూహముల నన్నిటిని, ఆనుఁ = క్రాగును.

'తుంగక్ష్మాధరకోటులెక్కి' ధూళిని పొడవులయిన కొండలకొనలపయికిని నిగిడించినదిగాన ఆసేనలకొలఁది యింతంతని చెప్పనలవిగాదు. 'తుంగ క్రమింగి' మిక్కిలి పొడవుననున్న వస్తువు లట్టి

కొనుటకు నిడుపయిన నిచ్చెనయో పొడవయిన దొంతియుడుకో కావలయునట్లు సూర్యునిఁబట్టుటకు తుంగములయిన పర్వతకోటులు వలయును. 'క్రమింగి' ధూళి మిక్కిలిదట్టమై పఱపుగా నలుప్రక్కలఁ బర్వుటచే సూర్యుఁడు బొత్తిగాఁ గనఁబడఁడయ్యెను. అంతటి ధూళి ఎంతటి దవ్వునకైనను దెలియఁగూడును.'అరి...అంగారంబులు' అట్టిధూళినిచూడఁగానే సేనయెట్టిదిగానుండునని అందలు శత్రువులను దవ్వు 'దవ్వులనే గఁటిమి దూలిపోయిరి. 'వీర' వారు పిఱికి పందలుగారు. కావునసే వారికి 'శౌర్యాగ్ని. 'ఒక్క గ్రుక్కఁగొని' ధూళిని చూచుటచేతనే- వారి ప్రతాపములెల్ల అకలీల ఒక్కపెట్ట అడుగంటినవి. యుద్ధముతో ఇంచుకైనను బనిలేదు. 'కల్లోల...సందోహంబులు' ధూళి వ్యాప్తికి భూతలమువఱకును చాలదు: సముద్రములును గావలయు. 'అనుక' సముద్రముపై వ్యాపించుటకాదు. దానిని పూడ్చియై వైచినది. 'ఎల్లక' అందొకబొట్టుగూడ మిగులదు. భూముని అన్ని దిక్కులతుదలవఱకు అడ్డులేక సేనదాటి పోవుచుండుటచే అన్ని సముద్రములను ఆధూళి ఆవరించినది. అది పొడవైన కొండల కొనలెక్కుట కొంత దవ్వుననున్న శత్రువులకును, సూర్యునిఁగ్రమ్ముట మిక్కిలి దవ్వులనున్న శత్రువులకును, రాజుధాటిని దెలుపుటకు. 'సమ్రదంగప్రౌఢ' ఇంతటిసేన రాజునకు పట్టియాడంబరము గాదు. యుద్ధములం దతఁడాతితేఁకినదిట్ట. 'కల్లోలవతీభుజంగ' ధార్మికోత్తముఁడైన యారాజు సేనాధూళిసైత మతనివలెనే ధర్మాత్ములసొమ్ము ముట్టదు. బొజ్జంగులు మొదలగుదుష్టులను దండించుటకై వారిసొమ్ము దండుగగొనుచున్నది- ఇట నిప్పును దుమ్ముచే నార్చుటయు, దప్పిగొన్నవాఁడు నీరుద్రావుటయుఁ గవి యనుసంధించినాఁడు.

ఇట సేనారజముచేసిన సముద్రపానమునకు తుంగ శ్రోణిధరారోహణాదులచేఁ బుట్టినశ్రమము నివారించుట ఫలముగాకున్నను ఫలముగా వర్ణించుటచే ఫలోత్ప్రేక్షయు ధూళివ్యాపన మాత్రము చేతను శత్రుల శౌర్యములనుమూలఁగా యుద్ధముమాట చెప్పనేల యని కైముతికన్యాయమువలన అర్థాపత్తియు నలంకారములు. 'రజోజాలములందు దండపురుషవ్యవహార సమారోపమువలన సమాసోక్తి' యని సోమకవి. ఇట అనుసంధేయము.

సీ. వేదండభయద ఝం॥డాదండనిర్వ్యంత, వమధువుల్ పైఁ జిల్క॥వారి గాఁగఁ
దత్కర్ణవిస్తీర్ణ ॥ తాళవృంతోద్ధూత, ధూళి చేటలఁ జల్లు ॥ దుమ్ము గాఁగ
శ్రమబుర్బరత్తురం ॥ గమనాసికా గళ, త్పంకంబు వైచుక ॥ ర్దమము గాఁగఁ
గుపితయోధాక్షిప్త ॥ కుంతకాంతారభే, లనములు దండఘ ॥ ట్టనలు గాఁగఁ

తే. జెనఁటిపగఅ ప్రతాపంబు ॥ చిచ్చు లార్చు, కరణి గడిదేశమ్ములు సొచ్చి ॥ కలఁచి యలఁచు
మూరురాయర గండాంక॥వీరకృష్ణ,రాయ భూభృద్భయంకర ॥ ప్రబలధాటి. మనుచరిత్రము.

తా. యుద్ధమందు మిక్కిలి నేర్పరియైన శ్రీరంగరాయలు చతురంగ బలములతో దండెత్తఁగా నతని సేనచే రేఁపఁబడిన ధూళి సమూహము పయికి నెగసి పొడవయిన పర్వతములను గ్రమ్మి మఱియు నెక్కుడయి పయిపయినెగసి సూర్యునిని గ్రమ్మి, శత్రు వీరుల శౌర్యాగ్నులను జల్లార్చి యింతటి ప్రయత్నముచే బడలిక బొందఁగా దానిని బోఁగొట్టుకొనుటకై సముద్ర జలములనంతయు గ్రాగె నన్నట్లు వాని నెల్లఁ బూడ్చివైచెను.

సీ. భూరి భుజంగికా ॥ భుక్తనిర్ముక్తుఁ డై, వారక బుసకొట్టు ॥ వానిఁ దెగడి
పంకనిశ్శ్వంకుఁ డై ॥ పారదారికవృత్తి, వదలక పల్లొత్తు ॥ వాని నెడసి
మధుపాంగనాసంగ ॥ మప్రౌఢి నెపుడుఁ బో, వనిచెక్కుచెమరుల ॥ వాని రోసి
బింకంపుసానుల ॥ వంక రాపడి నెల, వంకవై బూనిన ॥ వానిమాని

తే. పుడమిచెలిఁజెందె నకలంక భోగభాస, మాను నక్షయసౌకర్య మానితాను
భావు నమలినదానవై భవు నకూట, రాగని స్తంద్రు శ్రీరంగ రాయచంద్రు.

అ. పుడమిచెలి = భూకాంత, భూరి...నిర్మ్ముక్తుఁడై—భూరి = అనేకలయిన, భుజంగికా= జారస్త్రీలచేత, భుక్త=భుజింపఁబడి, నిర్మ్ముక్తుఁడై=విడువఁబడినవాఁడై, వారకబుసకొట్టువానిక = ఎడతెగక నిట్టూర్పులు పుచ్చుచుండుశేషుని, తెగడి = నిరసించి, -భూరి = అనేకములయిన' భుజంగికా = ఆఁడుపాములచేత, భుక్త = భోగింపఁబడి, నిర్మ్ముక్తుఁడై =కుబుసమువిడిచినవాఁడై 'నిర్మ్ముక్తో ముక్తకఞ్చుకః' అమ. వారకబుసకొట్టు=విరామములేక ఫూత్కారముసేయుచున్నవాఁడని భా.

పంకనిశ్శంకుఁడై—పంక = పాపవిషయమై, నిశ్శంకుఁడై = జంకులేనివాఁడై, పారదారిక వృత్తిక = పరస్త్రీ కాముకవృత్తితోడ, పదలక పల్లూత్తువానిక = విడువక దంతక్షతములుసేయు యజ్ఞవరాహమును, ఎడసి = ఎడఁబాసి - పంకమనఁగా బురద - దానికి జంకనివాఁడై, పార దారికవృత్తిక—(పారం దృణాతీతిపారదారీ. సఏవపారదారికః అనఁగా దరుల నురులం ద్రోయువాఁడు) దరుల నురులంద్రోయు వ్యాపారముతో, ఎప్పుడును దంష్ట్రాగ్రముచేత ఘట్టనము సేయువాఁడని భా. 'పఙ్కఃకర్దమపాపయోఃశ' విశ్వ.

మధు...క్షౌణి—మధుప = మద్యపానముచేయునట్టి, అంగనా = స్త్రీలతోడి, సంగమ= సంభోగించుటయందలి, క్షౌణిక = సామర్థ్యముచేత, ఎపుడుక పోవని చెక్కుచెమరులవానిక = ఎప్పుడును బోకుండెడి చెక్కుచెమటలుగల దిగ్గజమును, చెక్కుచెమర్చుట అనఁగా శ్రమపడుట. ఇది జాతీయము - కలుగాగిన స్త్రీలతో నెపుడును సంభోగించుచు శ్రమకు పాలయి యుండునట్టి వాఁడయిన దిగ్గజమునకు రోసి. మధుప+అంగనలనఁగా ఆఁడుతుమ్మెదలు, వానితోడి సాంగత్య మందు క్షౌణిగలవాఁడనియు ఎప్పుడును గండస్థలమందు మదధారలుగలవాఁడనియు భా. తుమ్మెదలు ఏనుఁగు మదజల వాసనకు మూఁగుట ప్రసిద్ధము.

బింకంపుసానుల వంకరాపడి-సానియనఁగా వారస్త్రీ, సానువు అనఁగా పర్వతపుఁ బెద్దచటి. బింకముగల వారకాంతల రాపిళ్లంబడి, నెలవంకక = నఖక్షతమును, పైఁబూనినవానిక = వహించిన కులపర్వతమును, మాని = విడిచిపెట్టి - పెద్దచరులయొక్క మలఁకలయందు రాపడిన చంద్రకళను బయిని ధరించినది—అనఁగా మిక్కిలి యున్నతమయియుండునదని భావము.

అకలంకభోగభాసమానుక - అకలంక = కలంకరహితమయిన, భోగ = భోగముచేత, భాసమానుక = ప్రకాశమానుఁడును-ఇది రాజపరము. శేషుఁడో కళంకసహితమయిన భోగముగలవాఁడనుట.ఇది ప్రథమచరణమునకు వ్యతిరేకమని తెలియునది. భోగమనఁగా సర్పదేహము. నల్లనిమచ్చలచేత కళంకితమైన దేహముగలవాఁడని భావము. మూర్ధ్నాముకున్దపదపఙ్కజ ముద్రితేన' అని శేష శిరోవిశేషణముగాఁ జెప్పఁబడియున్నది. 'కళఙ్కోఽఙ్కాకాపవాదయోఃశ'అమ. అక్షయసౌకర్య మాని తానుభావుక -అక్షయ=క్షయములేని, సౌకర్య=తిన్నఁదనముచేత, మానిత=ఒప్పుచున్న, అనుభావుక =ప్రభావముగలవాఁడును-యజ్ఞవరాహమో క్షయసౌకర్యముతోఁగూడినదనుట.ఇది రెండవ చరణమునకు వ్యతిరేకము. క్షయమనఁగా కల్పాంతము, సౌకర్యమన సూకరభావము. కల్పాంతమున సూకరభావముతో అనఁగా వరాహత్వముతోఁగూడినదని భావము. 'క్షయఃకల్పాంతఇత్యపి' అమ. అమలినదానవైభవుక —అమలిన= మాలిన్యరహితమైన, దానవైభవుక = త్యాగముయొక్క యతిశయముగలవాఁడును,దిగ్గజమో మలినదానము గలదనుట.ఇది మూఁడవచరణమునకు వ్యతిరేకము.దాన మనఁగాఏనుఁగుచెక్కిలిమదజలముగానమలినమైనమద్యవైభవముగలదనిభావము.'దానంగజమదేత్యాగే' అమ.అకూటరాగని స్తంద్రుక -అకూట=కపటములేని, రాగ=అనురాగముచేత, ని స్తంద్రుక =ప్రకా

శించువాఁడును, కులపర్వతమో కూటరాగము-అనఁగా కఫటముతోఁగూడిన యనురాగము గల దనుట. ఇట నాలుగవ చరణమునకు వ్యతిరేకము. కూటములనఁగా శిఖరములుగాన శిఖరములందలి ధాతురాగములతోఁ గూడినదై చలింపనిదని భావము. 'మాయానిశ్చల యస్త్రీషుకైత వాస్మృతరా జిషు । అయోఘనే శైలశృఙ్గే సీరాఙ్గేకూటమస్థియామ్' అమ. శ్రీరంగరాయచంద్రుఁ = శ్రీరంగ రాయశ్రేష్ఠుని, చెండెఁ =పొందెను. అనఁగా భూకాంత తనకు భర్తలైన శేషాహి మొదలైనవారి యందు శబ్దశ్లేషముచేత సంప్రాప్తమైన దుర్వ్యటభావములను విచారించినదై వారి సాంగత్యమును నిరసించి యుత్తమనాయక ధర్మములుగల శ్రీరంగరాయప్రభువును బొందెనని యర్థము. శేషాహి మొదలైనవారి సాహాయ్యములేక భూతలముయొక్క భారము నెల్ల శ్రీ రంగరాయుఁడే భరించెనని తాత్పర్యము. ఇట శ్లేషానుప్రాణితమైన వ్యతిరేక మలంకారము.

మ. ఘనశౌర్యుండు సిరంగరాయనరలో కైకస్వామితోఁబుట్టు రా
మనృపాలాగ్రణి సహ్యజాంబుధి పయో కే మధ్యోర్వి శ్రీరంగ ప
ట్టణలంకానగరంబు పుణ్యజన పీ కే డావార్త లేకుండఁ గై
కొనియెఁ మిత్రభవోపకార నిరపే కే ష్టుండై విచిత్రంబుగఁ. 76

ఆ. ఘనశౌర్యుండు = మిక్కిలి పరాక్రమముగలవాఁడగు, సిరంగరాయ నరలోకస్వామితో బుట్టు=శ్రీరంగరాయరాజు తమ్ముఁడయిన, రామనృపాల+అగ్రణి=రామరాజశ్రేష్ఠుఁడు,సహ్యజా... నగరంబు—సహ్యజా = కావేరియు నెడు, అంబుధి = సముద్రముయొక్క, పయః=ఉదకముయొక్క, మధ్యోర్వి - మధ్యభూమియందలి, శ్రీరంగపట్టణలంకానగరంబు=శ్రీరంగపట్టణమనెడి లంకాపుర మును, పుణ్య...వార్త - పుణ్యజనపీడా = సజ్జనబాధయను, వార్త=మాట, లేకుండఁ = లేకుండు నట్లుగా, మిత్ర... పేక్షుండై—మిత్ర=స్నేహితులవలన, భవ = పుట్టెడు, ఉపకార = సాహాయ్య మందు, నిరపేక్షుండై=అపేక్షలేనివాఁడై—అనఁగా అసహాయుఁడై, విచిత్రంబుగఁ = వింతగా - ఆశ్చర్యముగలుగునట్లుగా, కైకొనియెఁ = సాధించిపుచ్చుకొనెను అని యర్థము. దశరథరాముఁ డట్లుకాదు. మిత్రభవోపకారము నపేక్షించినవాఁడై పుణ్యజనపీడ కలుగునట్లుగా, అంబుధిపయో మధ్య భూమియందలి లంకానగరమును గైకొన్నాఁడనుట. మిత్రభవుఁడనఁగా సూర్యునికిఁబుట్టిన సుగ్రీవుఁడు గనుక సుగ్రీవుని యుపకారము నపేక్షించినవాఁడనియు, పుణ్యజనులనఁగా 'యాతు ధానాః పుణ్యజనాః' అన్నట్లు రాక్షసులుగాన రాక్షసులకుఁ బీడకలుగునట్లు గావించినాఁడనియును భావము.

'విచిత్రంబుగఁ' ఆరామనృపాలాగ్రణియైనందులకు మిత్రభవోపకారము నపేక్షించి పుణ్యజన పీడగలుగునట్లుగా లంకానగరమున గైకొనవలసియుండఁగా మిత్రభవోపకార మపేక్షింపకయే పుణ్య జనపీడావార్తయులేనట్లు లంకానగరముగైకొనుట విచిత్రముగానున్నది.ఆదశరథరామనృపాలాగ్రణి కిని ఈరామరాయనృపాలాగ్రణికిని 'సహ్యజాంబుధిపయో మధ్యోర్వి' శ్రీరంగపట్టణ లంకానగరంబు గైకొనుటయందు సామ్యము. పుణ్యజనవిషయమునను మిత్రభవోపకార విషయమునను ఇరువురకును భేదము. ఆరాముఁడు పుణ్యజనులనుబీడించి మిత్రోపకారమును గోరినాఁడు, ఇతఁడో పుణ్యజనులను బీడింపక మిత్రోపకారమును గోరకయున్నవాఁడు గనుకనితఁడారామునికంటెనధికుఁడనియాశయము.

ఇట రామనృపాలాగ్రణి యనెడు రామనృపాలాగ్రణియని రూపకము. అది సహ్యజాంభోధి త్యాద్యవయవ రూపణములచేసావయవరూపకము. దశరథరాముఁడైయున్నయవస్థకంటెరామరాజై యున్న యవస్థయందు మిత్రభవోపకారనిరపేక్షత్వాది శ్లేషముచే ననుగృహీతమైన విశేషమును

బ్రతిపాదించుటవలన అధికాభేదరూపకము. ఘనశౌర్యుండనువిశేషణముచే మిత్రనిరపేక్షముగాలంకా సాధనమునుసమర్థించుటవలనఁగావ్యలింగమునలంకారము. రెండింటికినిఅంగాంగిభావముచేసంకరము.

తా. మహాపరాక్రమశాలియు శ్రీరంగరాజుతోడఁబుట్టువు నయినరామరాజు మిత్రసాహాయ్యము నపేక్షింపకయుఁ బుణ్యజనులకుఁ బీడయన్నమాట కలిగింపకయుఁ దానుకావేరిమధ్యమునందున్న శ్రీరంగపట్టణమును సాధించెను.

శా. రామశ్శ్మావరు దానతోయ తటినీ శ్రీ వ్రాతంబు కల్లోలినీ
స్వామిం జెంద యశంబు మేఘములఁ బ్ర కీర్ణం గల్గు వర్షాశర
త్సామానాధి కరణ్యలబ్ధి కచటం ప్ర జ్రకాయుధుం * డొందు ని
ద్రా ముద్రా నుగతప్రబోధములఁ జి ప్ర త్రం బేక కాలంబునన్. 77

అ. చక్రాయుధుండు = శ్రీమహావిష్ణువు, రామ...వ్రాతంబు...రామశ్శ్మావరు= రామరాజు యొక్క, దాన తోయటినీ వ్రాతంబు=దానజలములచే నయిన నదులయొక్క సమూహము, కల్లోలినీ స్వామిక్ చెందక = నదీపతియైన సముద్రునియందు ప్రవేశించుచుండఁగా, యశంబు = కీర్తి, మేఘములక్ పర్వక్ = మేఘములయందు వ్యాపింపఁగాను, కల్గు—లబ్ధికిక్—కల్గు= సంభవించునట్టి, వర్షాశరత్=వర్షాకాల శరత్కాలములయొక్క, సామానాధికరణ్య=ఒక కాలమందే కలుగుటయొక్క, లబ్ధికిక్ = ప్రాప్తికి-వర్షాశరత్కాలము లేకకాలమందే ప్రాప్తించుటకనుట, అచటక్ = ఆ పాలసముద్రమందు, నిద్రాముద్రానుగత ప్రబోధములు = నిద్రారూపమైన ముద్రను - అనఁగా నేత్రముకుళన రూపమయిన నిద్రను, అనుగత = దాని వెంబడిగలిగిన, ప్రబోధములు=మెలఁకువను - నిదురకై కనులు మొగుచుటయు, దోడనే మేలుకనుటయు ననుట. ఏక కాలంబునక్ = ఒక్క సమయమందే, ఒందుక్ = పొందుచుండును, చిత్రంబు=ఇది విచిత్రము, లేక, చిత్రంబు = విచిత్రముగానని క్రియావిశేషణము. పొందునను క్రియతో నన్వయము. 'ఇది సుఖంబుండె' నిత్యాదుల వలెఁ దెలియునది.

ఏకకాలమందే నిదురయును మెలఁకువయును బొందుట విచిత్రమనుట. విష్ణుమూర్తికివర్షర్తువునందు నిద్రయును, శరదృతువునందు మెలఁకువయు నగునుగనుక ఈ రామరాజు దానములు సేయునపుడు విడుచుజలములు నదులై ప్రవహించి క్షీరసముద్రమునం ప్రవేశించుచుండఁగా, నపుడే యితని శుభ్రయశస్సుపర్వుటచే మేఘములన్నియుఁ దెల్లపాఱుచుండఁగా, సముద్రమున శయనించియుండు విష్ణుమూర్తి నదులు సముద్రమందు ప్రవేశించుటచే వర్షాకాలమని నిద్రను, మేఘములు తెల్లగామండుటచే శరత్కాలమని మెలఁకువను ఒకప్పుడే పొందుచుండెనని యర్థము. ఇట సంబంధాతిశయోక్తులు మూఁటికిని అంగాంగిభావముచే సంకరము. రామరాజవ్యారిగా దానములు సేయువాఁడని యు నతనికీర్తి అంతటను వ్యాపించిన దనియుఁ దాత్పర్యము. శ్రీవిష్ణుదేవు నిద్రాప్రబోధకాలములు

'క్షీరాబ్ధౌ శేషపర్యఙ్కే ఆషాఢ్యాం సంవిశే ద్ధరిః ।
నిద్రాం త్యజతి కార్తిక్యాం తయోస్తం పూజయే త్సదా' యమస్మృతి.

క. ఆరఘునాథ ప్రభృతిధ, రారమణేంద్రులకు మువ్వు ర్ధ రకు సోదరుఁ డై
సారమతి వేంకటపతి, శ్రీరమణీప్రియుఁడు వెలయు శ్రీశత్రుఘ్నుఁడనన్. 78

అ. ఆరఘు...సోదరుఁడై—ఆరఘునాథ ప్రభృతి = ఆరఘునాథుఁడు మొదలయిన, ధరారమణ+ఇంద్రులకుక్ = రాజశ్రేష్ఠులకు, మువ్వురకుక్ = ముగ్గురికిని, సోదరుఁడై = తమ్ముఁడై

* 'డుండు' నని పాఠాంతరము.

ఆరామలక్ష్మణ భరతులకుఁ దమ్ముఁడైయని యర్థాంతరము. సారమతి = శ్రేష్ఠమయిన బుద్ధిగల వేంకటపతి క్ష్మారమణీ ప్రియుఁడు = వేంకటపతియను రాజు, శత్రుఘ్నుఁడనక = శత్రుసంహారకుఁడను నట్టులుగా - శత్రుఘ్నుఁడనునట్టులుగానని యర్థాంతరము. వెలయుక = ప్రకాశించును. ఇట రఘునాథాదులకు మువ్వురకుఁ దమ్ముఁ డౌటయనుధర్మము సంభంధముపలన శత్రుఘ్నుఁడుగా నుత్ప్రేక్షించుటచేత శ్లేషమూలక స్వరూపోత్ప్రేక్ష యలంకారము.

సీ. చెక్కనొక్కదెయంచుఁదిక్కరిగ్రామణి, యక్కుఁజేరదెయంచుఁ*రిక్కరాయఁ
డఱుతనొందదెయంచుఁ హాలాహలాహారి, కంటి కబ్బదె యంచు నే దంటచిలువ
యంక మొందదెయంచుఁయదుకుల† జ్యేష్ఠుండు మోముఁజూడదెయంచుఁ మొదటిగిబ్బ
యడుగుఁత్రొక్కదెయంచుఁనమృతంపుమున్నీరు, చాయనుండదెయంచుఁసారశాఖ

తే. తనచెలిమి కాసపడ నొచ్చెఁమునికి వారిఁ, దెగడి యాత్మసవర్ణలబ్ధికిఁ జరాచ
రంబునఁ జరించుఁ దిరుమలరాయ తనయ, ధీర వేంకటరాయ సతీక్షిత్రికన్య.

అ. తిరుమల దేవరాయ తనయ ధీర వేంకటరాయ సతీక్షిత్రికన్య = తిరుమల దేవరాయల కొమారుఁడును ధీరుఁడునయిన వేంకటరాయల యొక్క శ్రేష్ఠమయిన కీర్తియనెడి కన్య, చెక్కనొక్కదె యంచుక = చెక్కిలి నొక్కి ముద్దయినను బెట్టుకొనదాయెనని, దిక్కరి గ్రామణిక = దిగ్గజ శ్రేష్ఠమయిన ఐరావతమును, అక్కుఁజెందదె యంచుక = ఱొమ్మ పయికైనను రాదాయె నని, రిక్కరాయఁడు=చంద్రుఁడును, అఱుతక ఒందదెయంచుక = కంఠా శ్లేషమయినను జేసికొన దాయెనని, హాలాహల + ఆహారి=శివుఁడును, కంటికిక అబ్బదెయంచుక =కంటికయినను దక్కబాయె నని, కంటికిఁ జూడనుగూడ లేదాయెనని, దంటచిలువ = బ్రౌఢసర్పమును—అనఁగా శేషుఁడనుట, అంకము ఒందదెయంచుక =తొడమీఁదికి రాదాయెనని, యదుకుల జ్యేష్ఠుండు = బలరాముఁడును, మోముక చూడదెఅంచుక = మొగమయినఁజూడదాయెనని, మొదటిగిబ్బ=ఆదివృషభము-నందియు, అడుగుత్రొక్కదెయంచుక = కాలుద్రొక్కకయుఁ-అనఁగా పెండ్లియాడకయు-పోయెనని(కలికినిను రాజకీరంబు కాలుద్రొక్కె' విజయ) అమృతంపుమున్నీరు= క్షీరసముద్రుఁడును, చాయక ఉండదె యంచుక =సరసనైన నుండదాయెనని, సారశాఖి=కల్పవృక్షమును, ఇంతవఱకును జెక్కనొక్కదె యక్కుఁజేరదె యిత్యాది విశేషణములవలవ ఐరావత చంద్రాదులకు నాయకత్వము వ్యవహరించుట స్ఫురించుచున్నది.తన చెలిమికిక ఆసపడక =తనతోడ సాంగత్యమునకు నిచ్చగింపఁగా,ఒచ్చెము ఉనికిక =లోపము ఉన్నందున,వారిక తెగడి=పైని చెప్పఁబడినవారిని దిరస్కరించి,ఆత్మ సవర్ణలబ్ధికిక = తనకుఁ దగినవారు లభించుకొఱకు, తనకు సాటియైన వర్ణము గలది-అనఁగా దనవలెఁ దెల్లనిది లభించుకొఱకనిభావము.చరాచరంబునక =స్థావరజంగమాత్మకమైన ప్రపంచమునం దంతటను, చరించును.

ఇతనికీర్తి నిష్కళంకమయిన థావళ్యముగలది. కనుక దనతో సామ్యము పొందవలయునని విచారించిన యైరావత చంద్రాదులకుఁ గ్రమముగా లోపములుండుట చేతను—అనఁగా ఐరావతమునకు, గండస్థలమందు(చెక్కిన)మదజలమాలిన్యమును, చంద్రునకువక్షోభాగమందు (అక్కినందు) కళంకమును, శివునకుఁ గంఠమందు (అఱుత) శ్యామలత్వమును, శేషునికిఁ గన్నులయందు (కంటియందు) నీలిమయును, బలరామునికిఁ దొడలయందు(అంకమందు) నీలాంబరమును, ఆది వృషభమునకు ముక్కిన (మోమున) నల్లమచ్చలును, క్షీరసముద్రునకు నధఃప్రదేశమున (అడుగున) నల్లని బురదయు, కల్ప

---

* 'రిక్కరాజు' పాఠా. † యదుకుల శ్రేష్ఠుండు. పాఠా.

వృక్షమునకు ఛాయయందు (చాయయందు) నీలిమయును కలిగియుండుటచేత సామ్యమును బొంద లేరయిరి. కనుక వారిని దిరస్కరించి తనకు సాటియైన వస్తువును వెదకు నిమిత్తమయి తిరుగు చున్నదోయన్నట్లుగా జగత్తునం దంతటను వ్యాపించెనని భావము.

చెక్కనొక్కడె యను మొదలయిన విశేషణములవలన దిక్కరిచంద్రాదులకు నాయక స్ఫూర్తి కలుగుచున్నది గనుక సమాసోక్తియని కొందఱు. ఇది గమ్యముగాక కంఠోక్తమగుటచే సమాసోక్తిగాదని కొందఱు. మదజలకళంకాదిమలినీభూతగండస్థల వక్షోజాది యుక్తములయిన దిక్కరి చంద్రాద్యుపమానములకంటెఁ గీర్తియం దాధిక్యము స్ఫురించుచున్నది గనుక, వ్యతిరేకమును. కీర్తి కన్య విషయముగా దిక్కరి ప్రభృతితిర్యగ్జంతువులకుసయితము రతిని బ్రతిపాదించినాఁడు గాన, రసాభాసము. కీర్తికన్య చరాచరముల సంచరించుటకు ఫలముగానట్టి సవర్ణప్రాప్తిని ఫలముగా నుత్ప్రేక్షించుటవలన ఫలోత్ప్రేక్షయు నలంకారములు. వేంకటరాయల నిష్కళంకమయిన కీర్తి దిక్కరి చంద్రాదులకంటె నధికధావళ్యము గలిగిచరాచరములందెల్ల వ్యాపించెనని తాత్పర్యము.

మ. హరుఁ డాతారక శైలదుర్గమున నధ్యాసీనుఁ డై రాజశే
ఖర విఖ్యాతి వహించుఁ జంద్రగిరిదు ర్గంబందు శ్రీవేంకటే
శ్వరుఁడొ ప్పెఁ బహురాజశేఖర సదా సం సేవ్యుఁ డై యీ భ
ద్ధర బంటేలిక వాసి తద్గిరులకుం దద్వల్లభ శ్రీలకున్. 80

అ. హరుఁడు=శివుఁడు, ఆతారకశైలదుర్గమునన్ = నక్షత్రముపేరిటి యీపర్వతదుర్గమందు, తారకశబ్దము పుంనపుంసకమును 'తారకఃకర్ణ ధారేచ దైత్యేచ దృశితారకమ్ । కనీనికాయాం నక్ష త్రేతారకం తారకాపిచ' విశ్వ.అధ్యాసీనుఁడై=నివసించినవాఁడై,రాజశేఖర విఖ్యాతిన్ =రాజశ్రేష్ఠుఁ డని ప్రసిద్ధిని, వహించున్ =దాల్చును. వెండికొండయందు వసించినాఁడనియు,జంద్రశేఖరనామము గలవాఁడనియునుభావము. శ్రీవేంకటేశ్వరుఁడు=సంపద్యుక్తుఁడయిన వేంకటరాయఁడు, చంద్రగిరి దుర్గంబందున్ = చంద్రుని పేరిటిపర్వత దుర్గమందు' బహురాజ...సేవ్యుఁడై—బహురాజశేఖర = అనేకులయిన రాజశ్రేష్ఠులచేత, సదా=ఎల్లప్పుడును, సంసేవ్యుఁడై = సేవింపఁ బడుచున్నవాఁడై, ఒప్పెన్ =వెలయుచుండెను-చంద్రగిరియనెడి పర్వతదుర్గమం దనేకసామంతరాజసేవ్యుఁడై వెలయు చుండెనని భావము. ఔర=భళీ, ఇద్ధరన్ =ఈభూమియందు,తద్గిరులకున్ =ఆతారకగిరి చంద్రగిరుల కును, తత్వల్లభ శ్రీలకున్ = ఆగిరుల కధిపతులయిన హరవేంకటేశ్వరుల సంపదలకును, బంటేలిక వాసి=బంటుదొరవాసి-బంటునకు దొరకును గలయంతతారతమ్యము గలదని యర్థము. తారకముల కును చంద్రునకు రాజశేఖరునకును రాజశేఖర సంసేవ్యునకును గల బంటుదొరవాసినిగొని తారకగిరి నిని చంద్రగిరికిని బంటు దొరవాసిని జెప్పినాఁడని చమత్కారము తెలియునది.

మఱియు 'వసుచన్ద్రాం చార్జునంచ కల్యాణం భూరిగైరికమ్' అని చంద్రమనఁగా బంగారము గనుక,వెండికొండకును బంగారుకొండకును బంటేలిక వాసియనిప్రకారాంతరము. వెండికొండ బంగారు కొండల యేలికలయిన హరవేంకటేశ్వరుల సంపదలును నాకొండల యుపాదానములగు వెండి బంగారములనుబట్టి బంటుదొర తారతమ్యము గలిగియున్నదని చమత్కారము.ఇచట వేంకటేశ్వరు డనఁగా తిరుపతి శ్రీ వేంకటేశ్వరస్వామియుఁ జంద్రగిరి దుర్గమువాఁడును గనుక శివునికంటె వేంకటే శ్వరా పరరూపుఁడయిన విష్ణుఁ డధికుఁడని కవి వైష్ణవ పక్షపాతమున స్ఫురించెడిని. వేంకటరాజు, చంద్రగిరి దుర్గమం దనేక సామంతరాజ సంసేవితుఁడై వెండికొండయందలి శివునకన్నమించిన పెంపు

సొంపుతో వెలయుచుండెనని తాత్పర్యము. ఇచట మొదటి రెండువాక్యములందుఁ చారకగిరి చంద్రగిరులకు వాని యేలికలకును భృత్యరాజాంతరమును సమర్థించుటచే వాక్యార్థహేతుక కావ్య లింగము శ్లేషోత్థాపితము.

సీ. చుట్టఁజుట్టుకొని శేషుఁడు నిద్దురయపోవు, ముదిపన్నగములలోఁ మొదటివాఁడు
మొనయకాదిమకూర్మముఁ ముడుంగుమేను మోపినఁ బెద్దవారిలోఁ బెద్దవాఁడు
సమధికాశా ప్తి హ స్తముచాఁచుఁ బద్మినీ, వైరి దిక్కరి తల వడఁకువాఁడు
తనయొంటి పంటిచేఁ తనె యంటునాదికా, లము ఘోణి పాండురోమములవాఁడు

తే. కదలలేఁడద్రిబహువయఃక్రమము వాఁడ, టంచువారలనిరసించి యవనికాంత
తనభుజాదండమునను ండఁ దనరుచుండు, భూవజనిభుండు వేంకట శ్మావిభుండు.

అ. శేషుఁడు, చుట్టఁజుట్టుకొని నిద్దురయపోవున్ = శరీరమంతయుఁ గుదియఁదీసికొని యెప్పుడును నిద్రపోవుచునే యున్నాఁడు. ఇంతేకాక, ముదిపన్నగములలో మొదటివాఁడు=ముదిసిన పాములలో మొదటఁ జెప్పఁబడినవాఁడు. ఆదికూర్మము = భూమికిముందుగాఁ బుట్టిన కూర్మఁడు, మేనుమోపినఁ = దేహము మోపఁగానే, మొనయక = పయికొనక, ముడుంగుఁ =ముడుఁచుకొనిపోవును. అదియునుగాక, పెద్దవారిలోఁ బెద్దవాఁడు, వృద్ధులలో నతివృద్ధు. దిక్కరి=దిగ్గజము, సమధిక ఆశాఆ ప్తిఁ —సమధిక=మిక్కిలి యధికమైన, ఆశా ప్తిఁ =ఆశనుబొందుటచేత, హ స్తము చాఁచుఁ =చేఁజాచుచుండును - పేరాశవలన చేయిచాఁచి యడుగుచుండుననుట-అనఁగా లేకితన ముగా యాచించుననుట, అదియునుగాక, పద్మినీవైరి=పద్మినీ జాతిస్త్రీలకుఁ గొఱగానివాఁడును,తల వడఁకువాఁడు=తలవడఁకుచుండు ముసలివాఁడును. ఆశలనఁగా దిక్కులు, 'ఆశాతృష్ణా దిశో ప్రోక్తాఃఅ. హ స్తమనఁగా తుండము. 'హస్తోనక్షత్రభేదేస్యాత్కరేభ కరయోరపి' విశ్వ. పద్మినియనఁగా పద్మలత' 'పద్మినీ స్త్రీవిశేషేపి సరస్యామమ్బుజేపిచ'విశ్వ. కనుక దిక్కులయందుఁ దుండము సాఁచువాఁడనియును దామర తీఁగలను ద్రెంచి వేయువాఁడనియును శిరస్సుచాంచల్యమే స్వభావముగాఁ గలవాఁడనియును భావము. ఆదికాలము ఘోణి=అనఁగా ఆదివరాహము, తన యొంటిపంటిచేతనే యంటుఁ =ఒంటిపల్లనఁగా అన్నిపండ్లు నూడిపోఁగా మిగిలినపల్లు - దానిచేతనే నొక్కుననియును, అదియునుం గాక, పాండురోమములవాఁడు=నరసిన వెండ్రుకలవాఁడనియు నర్థము. ఒంటి కోఱ పల్లు గలవాఁడనియు శ్వేత వరాహము గనుక తెల్లనివెండ్రుకలు గలవాఁడనియును భావము. 'దంష్ట్రీఘోణీ స్తబ్ధరోమా' అమ.

కదలలేఁడు అద్రి=అద్రియనఁగా కులపర్వతము-కులపర్వతుఁడు,కదలలేఁడు=కూర్చున్నచోటనుండి యీవలావలఁ గదలఁ జాలనివాఁడు; అదియునుంగాక, బహువయఃక్రమువాఁడు-బహు=అనేకములయిన, వయఃబాల్యకౌమార యౌవనములయొక్క, క్రమువాఁడు = క్రమించుట గలవాఁడు, బాల్యకౌమారాది ప్రాయములు గడచిన ముదుకఁడనుట. అద్రి అచలమనియు, వయశ్శబ్దము పక్షియును నర్థముగలిగియుండుటవలన అనేకములయిన పక్షులయొక్కగతి గలిగినవాఁడనియును భావము. 'వయఃపక్షిణిబాల్యాదౌ వయో యౌవనమాత్రకే' విశ్వ. అటంచు = ఇట్లనుచు, వారల=వృద్ధధర్మములుగలశేషుఁడు మొదలయినవారిని, నిరసించి=నిరాకరించి, అవనికాంత = భూకాంత, తన భుజాదండమునఁ ఉండఁ =తనదు బాహుదండమందు నివసింపఁగా, భూవజనిభుండు=

మన్మథసమానుఁడయిన, ఇది సాభిప్రాయము. వేంకటక్ష్మావిభుండు = వేంకటరాయ భూమీశ్వరుఁడు, తనరుఁ = ఒప్పుచుండును.

దిక్కరిపరాహాద్రులకు మహాద్వేషఁజేసి చెప్పుట తెలియునది. ఇచట నవనికాంత వేంకటరాజ భుజాదండము నందుటకు శేషాదులయందలి వృద్ధధర్మముల సంభావనముచే నయిన నిరసనము హేతువుగాకపోయినను హేతువుగా నుత్ప్రేక్షించుటచే హేతూత్ప్రేక్ష యలంకారము శ్లేషోత్థాపితము. భావజనిభుండను విశేషణముచే భుజాదండాశ్రయణమును సమర్థించుటచే కావ్యలింగమును పరికరము నలంకారములు.

మ. అతిధీరుం డతిదానశూరుఁ డతిర ఁ మ్యాకారుఁ డత్యంతసు
వ్రతుఁ డంచుం దను సన్నుతించుకవివా ఁ గ్వ్యాపార మెల్లఁ యథా
ర్థతమం బై విలసిల్లఁ దిర్మలమహా ఁ రాయేంద్రుశ్రీవేంకట
క్షితినాథో త్తముఁ డందు నిందు గతిఁ గ ఁ ల్పించుం గవిశ్రేణికిన్. 82

అ. తిర్మలమహారాయేంద్రు శ్రీవేంకటక్షితి నాథోత్తముఁడు=తిరుమల దేవరాయని కుమారుఁడయిన వేంకటరాయమహారాజు, అతిధీరుండు=అత్యంత ధైర్యముగలవాఁడును, అతిదానశూరుఁడు=అతిశయమయిన దానమునందుఁ దెగువగలవాఁడును, అతిరమ్యాకారుఁడు = మిక్కిలి మనోహరమయిన రూపముగలవాఁడును, అత్యంతసుప్రతుఁడు=మిక్కిలి యుత్కటమయిన నియమముగలవాఁడును, అంచుఁ, తనుఁ = తన్ను, సన్ను ... మెల్లఁ —సన్నుతించు=స్తుతి చేయుచున్న, కవి = కవులయొక్క, వాక్ వ్యాపారము ఎల్లఁ =వాగ్వృత్తియంతయును-కవిత్వ వ్యాపారమంతయుననుట, యథార్థతమంబై =మిక్కిలియునిజమై, విలసిల్లఁ =ఒప్పునట్లుగా, కవిశ్రేణికిఁ =కవిసమూహమునకు, అందుఁ ఇందుఁ = పరలోకమందును ఈలోకమందును, గతిఁ కల్పించుఁ = సద్గతిని గలుగఁ జేయును. ఇక్కడ నపరిమిత ధనప్రాప్తిచేత ఐహికమును, అతి ధీరత్వాదిగుణములు యథార్థముగాఁగల పుణ్యశ్లోకునివర్ణించిన మహత్వముచేతను వర్ణనావిషయయాథార్థ్యవిభవముచేతను ఆముష్మికమును, గవిశ్రేణికిఁ గలుగఁ జేయుచున్నాఁడని యాశయము. కవి వాగ్వ్యాపారమెల్లఁ =అని కవివర్ణనాకృత్స్నత తెలియునది. కవులెంత వర్ణించినను నంతయు యథార్థతమంబగునే కాని యాలంకారికమాత్రము గాదనుటచే వేంకటరాయని యతిధీరత్వాదులు నిరవధికాతిశయములయినవని తేలుచున్నది. ఇచట 'అతి' యను నుపసర్గ మన్నిగుణములకుండుట కనురూపముగా యథార్థశబ్దమునకు తమ శబ్దమును గూర్చినాఁడు. అత్యంతములయిన ధీరత్వాదులు గనుక నెంతవర్ణించినను నంతకంత యథార్థములనుట. కవి వాగ్వ్యాపారమెల్ల రాజగుణవైభవము నతిక్రమింపఁజాలమియు ధ్వనితము. 'తిర్మల మహారాయేంద్రు' అని పితృనామయోగముచే నట్టి కడుపునఁబుట్టుటయు, నిట్టి మహాగుణసంపత్తికి హేతువనుట ధ్వనితము. నాలవపాదమున యతి మైత్రి విచార్యము. అలం.

క. ఆతనయులు జగతీ వి,ఖ్యాత నయులు గొలువ శాశ్వ ఁ తైశ్వర్యకలా
నీతుఁడు దిర్మలరాయో, ర్వీతలనాయకుఁడు వెలయు ఁ వివిధవ్రోన్నతుఁడై.

అ. జగతీవిఖ్యాతనయులు—జగతీ=భూమియందు, విఖ్యాత=ప్రసిద్ధులయిన,నయులు=నీతిగలవారు, అగు, ఆతనయులు=ఆపుత్రులు, కొలువఁ =కొలుచుచుండఁగా, శాశ్వ..నీతుఁడు శాశ్వత=స్థిరమయిన, ఐశ్వర్యకలా=అధిరాజవిశేషముతో, అనీతుఁడు=కూడినవాఁడగు, తిర్మలరాయ+ఉర్వీ

తలనాయకుఁడు = తిరుమల దేవరాయరాజు, విభవ+ఉన్నతుఁడై = ఐశ్వర్యముచేత అధికుఁడై, వెలయున్ = ప్రకాశించును.

సీ. ఎంతకాలము మహా శాంతసంగతి దివ్య, దంతావళంబులు దనరుచుండు
నెంతకాలమువరాహేంద్రుఁ డద్వంద్వుఁడై, కల్పముల్ వనరాశిఁగడపుచుండు
నెంతకాలము భుజం గేశుఁ డాదిమభిక్షు, పదనిషేవణనిష్ఠ బాయకుండు
నెంతకాలము గిరుల్ సంతతాభ్యున్నతి, నలహంసపద్ధతి నంటియుండు

తే. నంతకాలముఁ దనయందఁయచలయై య, నంతయైరత్నగర్భయై యవనియలర
నలరుఁగర్ణాటరాజ్యసిం హాసనాధి, రాజ్యశుభశాలి దిరుమల రాయమౌళి.

అ. ఎంతకాలము=ఎంతవఱకు, మహాశాంతసంగతిక్ = మహాశాంతులయినవారి సాంగత్యము తోడ, దివ్యదంతావళంబులు=దిగ్గజములు, తరలకుండుక్ =చలింపకుండునో - మహత్ +ఆశా +అంత సంగతిక్ = గొప్ప దిగంతములతోడి సాంగత్యము నెంతకాలము వదలకుండునో యని భావము. దిగంతములం దెంతకాలము చలింపకుండునో యనుట. ఎంతకాలము=ఎంతవఱకు, వరాహేంద్రుఁడు= యజ్ఞవరాహమూర్తి, అద్వంద్వుఁడై = సుఖదుఃఖాది ద్వంద్వరహితుఁడై, వనరాశిక్ = అరణ్య సమూహమందు, కల్పములు=అనేకకల్పములు, కడపుచుండుక్ =తపము సేయుచుఁ గడపుచుండునో - అద్వంద్వుఁడై = అసహాయుఁడై, వనరాశిక్ = జలరాశియందు, కల్పములు గడపుచుండునో యని భావము. వనమనఁగా జలమనియు నర్థము. ఎంతకాలము=ఎంతవఱకు, భుజంగేశుఁడు=ఆదిశేషుఁడు, ఆదిమ ...నిష్ఠక్ - ఆదిమభిక్షు=పురాతన భిక్షుకులయొక్క, పదనిషేవణనిష్ఠక్ = పాదసేవానిష్ఠను, పాయకుండునో-ఆదిమభిక్షువనఁగా శివుఁడు. అతనికి పాదభూషణమయి యుండునో యని భావము. ఎంతకాలము=ఎంతవఱకు, గిరులు=కులపర్వతములు, సంతత+అభ్యున్నతిక్ = ఎడతెగని యతిశయము చేత, అలహంసపద్ధతిక్ =ఆ యోగిమార్గమును, అంటియుండుక్ =అవలంబించియుండునో - ఇక్కడ హంసశబ్దము యోగిపరము. సంతత+అభ్యున్నతిక్ =ఎడతెగని మిక్కిలియైన పొడవుచేత, అలహంస పద్ధతిక్ = హంసశబ్దమునకు సూర్యుఁడని యర్థము గలదు గాన, సూర్యమార్గమయిన యాకాశము నంటియుండునో యని భావము.

అంతకాలము = అంతవఱకు, అనఁగా దంతావళప్రభృతు లెంతకాలము వైరాగ్యదశలలో నుండునో యంతకాలము - శాశ్వతకాలమనుట. దిగ్దంతావళాదులకు దిగంతసంగతి మొదలయినది శాశ్వతముగా సంభవించుట ప్రకటమే. తనయందు=తనయందే, అవని=భూమి, అచలయై=చలింప నిదై - అచలయను నామముగలదై యని భావము. అనంతయై = అంతములేనిదై, నాశరహితయై - 'మృతా వవసితే రమ్యే సమాప్తావస్తుః' విశ్వ. అనంతయను నామముగలదై యని భావము, రత్న గర్భయై=రత్నపరిపూర్ణయై - రత్నగర్భయను నామముగలదై యని భావము. 'జగతీరత్నగర్భాచ' అ. అలరక్ = ఒప్పుచుండఁగా. కర్ణాట...శాలి - కర్ణాటరాజ్య = కర్ణాటరాజ్య సంబంధియైన, సింహాసన = సింహాసనముందలి, ఆధిరాజ్య = అధిరాజభావమనెడు, శుభ = శుభముచేత, శాలి = ఒప్పుచున్న, తిరుమలరాయమౌళి = తిరుమల రాయశ్రేష్ఠుఁడు, అలరుక్ = ప్రకాశించును.

భూభరణపరులయిన శేషాహిప్రభృతులకు, 'ఊరమునఁగు గుండలి' యనెడు పద్యమున బాల్యావస్థయు, 'భూరిభుజంగికా' యనెడు పద్యమున యౌవనావస్థయు, 'చుట్టఁజుట్టుకొని'యనెడు పద్యమున వార్ధక్యావస్థయును 'ఎంతకాలము మహాశాంతసంగతి' యనెడు పద్యమునఁ దుర్యావస్థ

యును జెప్పినాఁడని తెలియువలయును. ఇట దిగ్గజాదులయందు విశేషణసామ్యమువలన నప్రస్తుత యోగి వృత్తాంతము దోఁచుచుండుటవలన సమాసోక్తి యలంకారము.

షష్ట్యంతములు

క. ఏవంవిధ వివిధగుణ, శ్రీవార్ధి కఖిలసుజన సేవధికి ధనుఃప్రావీణ్యశరధిశరధికి, ధావద్రిపుసంఘ లంఘి తదిశావధికిన్. 85

అ. ఏవం - నిధికిన్ - ఏవంవిధ = ఇటువంటిదయిన, వివిధగుణ=నానావిధములయిన సుగుణములయొక్క, శ్రీ=సంపత్తికి, వార్ధికిన్ = సముద్రుఁడయినవానికని యర్థము. గుణశ్రీయనెడు శ్రీకిన్ =అనఁగా లక్ష్మికి, వార్ధికిన్ =ఉత్పత్తిస్థానమయినవానికని ప్రకారాంతరము. అఖిలసుజన సేవధికిన్ - అఖిలసుజన= సమస్త సజ్జనులకు, సేవధికిన్ = నిధియైనవానికి, 'నిధిర్నాసేవధిః, అమ. ధనుః ప్రావీణ్య=విలువిద్యయొక్క సామర్థ్యమందు, శరధి=సముద్రమే, శరధికిన్ = అమ్ములపొదిగాఁగల రుద్రుఁడయినవానికిని, ధావత్ ...అవధికిన్ - ధావత్ =పాఱిపోవుచున్న, రిపు=శత్రులయొక్క, సంఘ=సమూహముచేత, లంఘిత = దాఁటఁబడిన, దిశా అవధికిన్ = దిగంతములు గలవానికి, ఇది మొదలుగా కృతికర్తకు నైదుపద్యములవఱకు షష్ట్యంతములు చెప్పుచున్నాఁడు. ప్రతిపద్యమునను నంత్యప్రాసము కడవఱకుఁ జెప్పబడుచున్నది. ఉల్లేఖాలంకారము.

క. ఉన్నతజయ జన్యబిరుద, మన్నెవిభాళాదిబిరుద మాన్యునకు మహోద్యన్నిబిడ జన్యపటహాజ, ధాన్ననదక్షురదరిచ్ఛ టాసైన్యునకున్. 86

అ. ఉన్నత...మాన్యునకు—ఉన్నత=ఉత్కృష్టమయిన, జయ=విజయమువలన, జన్య=సంభవించిన. బిరుదమన్నెవిభాళఆది = మన్నెవిభాళుడనెడి బిరుదు మొదలయిన - బిరుద = బిరుదుల చేత, మాన్యునకున్ = పూజ్యుఁడయినవానికి, మహోద్యత్ ..సైన్యునకున్ —మహత్ =ఉత్కటముగా. ఉద్యత్ = ప్రకాశించుచున్న, నిబిడ = సాంద్రమయిన, జన్యపటహా = రణభేరివలన, జ=పుట్టిన, ధాన్ననద = ధాంకారధ్వనిచేత, క్షురత్ =నశించుచున్న, అరిచ్ఛటా = శత్రుసమూహముయొక్క, సైన్యునకున్ = సేనలుగలవానికిని - అనఁగా రణభేరీధ్వని విన్నంతమాత్రనే గుండెలుపగిలి శత్రుసైన్యములన్నియు నశించునని తాత్పర్యము. అలం.

క. శ్వేళారుతశీలాహిత, ఫాలాహృతలిపినిభాసి భాసిచ్ఛాయాపాళికిఁ బరిపాలితనర, పాళీదత్తద్విపాద్యుపాయనతతికిన్. 87

అ. శ్వేళా...పాళికిన్ —శ్వేళారుతశీల = సింహనాదమే స్వభావముగాఁగలిగిన-అనఁగా పరాక్రమశాలులయిన, 'శ్వేళాతు సింహనాదస్స్యాత్' అమ. అహిత = శత్రువులయొక్క, ఫాల = నొసళ్లనుండి, ఆహృత = హరింపఁబడిన, లిపినిభ = అక్షరపంక్తివలెనున్న, అసి=ఖడ్గముయొక్క, భాసి = ప్రకాశించుచున్న, ఛాయాపాళికిన్ = ఛాయలవరుస గలవానికి, పరిపాలిత... తతికిన్ —పరిపాలిత = స్వీకరింపఁబడిన, నరప = రాజులయొక్క, ఆళీ = సమూహముచేత, దత్త = సమర్పింపఁబడిన, ద్విపాది = ఏనుఁగులు మొదలయిన, ఉపాయనతతికిన్ = కానుకల సమూహముగలవానికి, 'ఉపాయనముపగ్రాహ్యముపహారస్తథోపదా' అమ. కత్తియొక్క ప్రకాశించుచున్న కాంతివరుసలు పరాక్రమశాలులయిన శత్రువుల ఫాలములనుండి హరించిన యక్షరపంక్తులవలె నున్నదని ఉత్ప్రేక్ష. ఎదిర్చి సింహనాదముచేసినరాజుల రాజ్యప్రాణాదికములెల్ల ఖడ్గమున

హరించువాఁడనియు, లోనయినచో కాచినట్టి రాజులచే నేనుంగులు మొదలయిన కానుకలుగొని మన్నించువాఁడనియుఁ దాత్పర్యము.

క. ఉద్ధతరిపు విద్ధతపన, పద్ధతి కరిభవన దవని కృ పట దంబుధి సం
పద్ధరణ సముద్ధరణ స,మిద్ధరణ రజోవ్రజోద్య కృ దిభమద స్రుతికిన్. 88

అ. ఉద్ధత...పద్ధతికిన్ —ఉద్ధత=ఉత్కటముగా హతులయిన, రిపు=శత్రువుల చేత, విద్ధ = భేదింపఁబడిన, తపనపద్ధతికిన్ =సూర్యమార్గము గలవానికి, 'ద్వావిమౌ పురుషౌలోకే సూర్యమండల భేదినౌ । పరివ్రాడ్యోగయుక్తశ్చరణే చాభిముఖోహతః' అనెడు వచనమువలన యుద్ధాభిలాష చేత నెదిరించి హతులయినశూరులు సూర్యమండలమును భేదించుకొని పోయి వీరస్వర్గమును బొందుచున్నారని సంప్రదాయము. అరి...స్రుతికిన్ —అరి=శత్రువులకు, భవనత్ = దాఁగియుండు గృహమగుచున్నట్టియు, అవని=భూదేవికి, పటత్ =వస్త్రమగుచున్నట్టియు, అంబుధి = సముద్రము యొక్క, సంపత్ =జలరూపమయిన సంపత్తియొక్క, హరణ=హరించుటచేతను, సముద్ధరణ=ఆసంపత్తియొక్కపునరుద్ధరణముచేతను,సమిద్ధ=ప్రకాశమానములయిన,రణరజోవ్రజ=యుద్ధరంగమందలి పరాగసమూహమును,ఉద్యత్ =ఉదయించుచున్న,ఇభమద=గజముల మదజలముయొక్క,స్రుతికిన్ = కాఁగుటయునుగలవానికి, క్రమాలంకారము. సముద్రము శత్రువుల దాఁగుడు గృహమయినందున రణధూళిచేత దాని సంపత్తును హరించినాఁడనియు,భూదేవి కాచ్ఛాదన పటమయినందున గజమదజలప్రవాహముచేతఁ బూరించినాఁడనియుఁ దెలియునది. అరిభవనత్వాది హేతువులచేత సముద్ర సంపద్ధరణత్వాదులను సమర్థించుట చేత కావ్యలింగమలంకారము. సముద్రముజలపూరణముసేయునంత ధూళినిబట్టి సైన్యబాహుళ్యమును,దానినిబూరించునంతటి మదజలప్రవాహములఁ జెప్పుటచే గజసేనాబాహుళ్యమును దెలియునది. సైన్యధూళికి సముద్రసంపద్ధరణ సంబంధమును గజమదజలస్రుతికి సముద్ర సంపదుద్ధరణ సంబంధమును లేకున్నను గలయట్లు చెప్పుటంజేసిఅలంకారము లతిశయోక్తులు.

క. ధీరవివిధారిగిరిపవి, ధారికిఁ గర్ణాటకాంధ్ర కృ ధరణీపునరు
ద్ధారికిఁ దిరుమలదేవమ, హారాయాగ్రణికి వితర కృ ణామరమణికిన్. 89

అ. ధీర...ధారికిన్ —ధీర=ధైర్యవంతులయిన, వివిధ+అరి = నానావిధ శత్రువులనెడు, గిరి = పర్వతములకు, పవిధారికిని=వజ్రాయుధధరుఁడయిన యింద్రుఁడైనవానికిని, 'కులిశంభిదురం పవిः' అమ. కర్ణాట...ధారికిన్ —కర్ణాటక ఆంధ్రధరణీ=కర్ణాటభూమిని ఆంధ్రభూమిని, పునరుద్ధారికిన్ = మరలనుద్ధరించినవానికిని, అనఁగా కర్ణాటాంధ్ర దేశములు మ్లేచ్ఛులచే నాక్రమింపఁబడియుండఁగా వాండ్రను జయించి వానినేలినాఁడని తాత్పర్యము. వితరణ+అమరమణికిన్ = దాతృత్వమందు చింతామణియైనవానికి, తిరుమలదేవ మహారాయాగ్రణికిన్ = తిరుమలదేవరాయశ్రేష్ఠునకు, అలం. రూపకము, ఉపమ.

వ. అభ్యుదయ పరంపరాభివృద్ధిగా నాయొనర్పం బూనిన వసుచరిత్రంబను మహాప్రబంధంబునకుఁ గథాక్రమం బెట్టి దనిన. 90

అ. అభ్యుదయ పరంపరా అభివృద్ధిగాన్ =పూర్వోక్తుఁడయిన తిరుమలదేవరాయనికి శ్రేయఃపరంపరలయొక్క యభివృద్ధిగలుగునట్లు - శ్రేయస్సు లొకటిపయి నొకటి యెడతెగక కలుగుచు వర్ధిల్లుచునుండునట్లుగా ననుట, నాయొర్పంబూనిన= నేనురచింప నుద్యమించునట్టి, వసుచరిత్రంబను మహాప్రబంధంబునకున్ ,కథాక్రమంబు=కథయొక్కక్రమము-కథయావిర్భవించిన మొదలు,ఎట్టిదనిన.

కథాప్రారంభము

శా. శ్రీరమ్యం బగునై మిశంబునఁ దప శ్శ్రీరాజితావ్యాజతే
జోరాజుల్ శుకశౌనకాది మునిరా శ్రీ జుల్ సూతజుం జూచి ము
న్నే రాజేంద్రుఁడు దివ్యచిహ్నధరుఁ డై శ్రీ యేలెఁ మహీమండలం
బా రాజేంద్రుఁని దెల్పు మా కన నతం శ్రీ డత్యంతహర్షంబునన్. 91

అ. శ్రీరమ్యంబు—శ్రీ=వనలక్ష్మిచేత, రమ్యంబు= మనోహరమయినదగు, నై మిశంబునఁ = నైమిశారణ్యమందు, తపఃశ్రీ = తపస్సంపదచేత, రాజిత = ప్రకాశించుచున్న, అవ్యాజ=దంభరహితమయిన-ఒక తెచ్చికోలుకారణముచేతఁ గాక తనంతటనే సహజముగాఁ గలిగియున్న దయిన, తేజోరాజులు= తేజస్సమూహము గలిగిన వారగు, శుకశౌనకాది మునిరాజులు = శుకుఁడు శౌనకుఁడు మొదలయిన మునిశ్రేష్ఠులు, సూతజున్ = సూతుని, చూచి, మున్న = పూర్వకాలమందు, ఏరాజేంద్రుఁడు = ఏరాజశ్రేష్ఠుఁడు, దివ్యచిహ్నధరుఁడై=దేవతాలాంఛనమును ధరించినవాఁడై-ఆకాశవిమానాదులంబోవుట మొదలగు దేవతాలక్షణములుగలవాఁడై యనుట, మహీమండలంబున్ = భూమండలమును, ఏలెన్ =పరిపాలించెనో, ఆ రాజేంద్రునిన్ = ఆరాజశ్రేష్ఠుని, మాకున్, తెల్పుము, అనన్ = తెలియఁజెప్పుమనఁగా, అతండు=ఆసూతుఁడు, అత్యంత హర్షంబునన్ = మిక్కిలి సంతోషముతో, ఇది ముందరి పద్యముతో నన్వయించెడిని. 'తెలుపు మాకు' ననుచో హల్లుపరమగుటచే మధ్యమ పురుష 'ము' వర్ణమునకు లోపమని తెలియునది.

తా. రమణీయమయిన నైమిశారణ్యమందు, మహాతపస్సుచేతఁ దనంతట తేజఃపటలము దొలఁకాడుచుండు శుకశౌనకాది మునివరులు సూతునిఁ జూచి 'పూర్వకాలమునం దే మహారాజు దేవతాచిహ్నములుగలవాఁడై భూమండలమును పాలించెనో యట్టి యతనిని మాకుఁదెలుపు' మని యడుగఁగా నాసూతుఁడు మిక్కిలి సంతోషముతో.

శా. శక్రాపాదిత దివ్యచిహ్నధరుఁ డై శ్రీ చంచద్విమానాధిరా
జక్రీడాపరుఁ డై యమానుషమహా శ్రీ సత్త్వాఢ్యుఁ డై చేదిభూ
చక్రేశుండు ధరిత్రి యేలె వసుసం శ్రీ జ్ఞం దచ్చరిత్రంబు ని
ర్వక్రక్రౌఢిని విన్నవింతు నని వా శ్రీ నై వ్యచిత్రితో ని ట్లనున్. 92

అ. చేది భూచక్రేశుండు = చేది దేశాధీశ్వరుఁడు, శక్ర ... ధరుఁడై—శక్ర = దేవేంద్రుని చేత, ఆపాదిత = పొందింపఁబడిన, దివ్యచిహ్నధరుఁడై = దేవతాలాంఛనములను ధరించినవాఁడై, చంచత్ ... పరుఁడై—చంచత్ =ప్రకాశించుచున్న, విమాన + అధిరాజ=విమానశ్రేష్ఠమందలి,క్రీడా=విహారమందు, పరుఁడై = ఆసక్తుఁడై, అమానుష ... త్వాఢ్యుఁడై—అమానుష = మనుష్యసాధారణముగాని, మహాసత్త్వ + ఆఢ్యుఁడై =మహాబలముచేత అధికుఁడై, వసుసంజ్ఞన్ = వసువనెడి పేరిచేత, ధరిత్రిన్ = భూమిని, ఏలెన్ = పరిపాలించెను. తచ్చరిత్రంబున్ = అతనికథను, నిర్వక్రక్రౌఢిన్ = వంకరలేని - అనఁగా చక్కనయిన సామర్థ్యముచేత, విన్నవింతున్ = విన్నపము చేసెదను, అని వాక్ + వైచిత్రితోన్ = వాక్యచమత్కృతితో, ఇట్లు అనున్ = ఈవక్ష్యమాణప్రకారమునఁ జెప్పెను. ఇట భూతంబున లాట్లు. క్రౌఢిశబ్దమునకు ఇమనిచ్ప్రాదు గనుక 'క్రౌఢిమ' యనుట అసమంజసము; కాని వ్రాఁతప్రతులన్నెల్ల 'క్రౌఢిమ' యని కానఁబడుచున్నది.

తా. చేదిదేశమునకు రాజు దేవేంద్రుఁడొసంగిన దేవలాంఛనములను ధరించి గొప్ప దివ్య విమానమున విహరించుచు మనుష్యులకలవిగాని మహాబలముగలిగి, వసు వసుపేరితో భూమిని బరిపాలించెను. అతని చరిత్రము నేర్పుతోఁ జెప్పెదనని సూతుఁడు శౌనకాదులకు జెప్పఁదొడంగెను.

సీ. వరసుమనోభవ్య ¶ తరుల కావాల మ, త్యలఘుకలాపాలి ¶ కలరుభరణి
సరిలేని తెలిము త్తె ¶ సరులకొటారు క, ళ్యాణపరంపర ¶ లతొలుదీవి
సురుచిరమణుల కా ¶ కరసీమ శ్రుతిహిత, భాషితద్విజకోటి ¶ పట్టుఁగొమ్మ
సరసులకారామ ¶ సరణి శ్రీరంగగే, హక్రోడవాసిని ¶ కాటపట్టు
తే. వెలయు నావరణాంబుసం ¶ వీతహాట, కాండమోహదపరిఖావృ ¶ తాంఘ్రివ్రజ
దంతురప్రాంతగంగాని ¶ రంతరాగ్ర, భూరివరణం బధిష్ఠాన ¶ పురవరంబు 98

అ. వర...తరులకుఁ—వర = శ్రేష్ఠులును, సుమనః = మంచిమనస్సుచేత, భవ్యతరులు = అత్యంత యోగ్యులును, అనెడు, వరసుమనో భవ్యతరులకుఁ—వర=శ్రేష్ఠములయిన, సుమనః = పుష్పముల చేత, భవ్య=యోగ్యములయిన, తరులకుఁ=వృక్షములకు, ఆవాలము=పాఁదు అయినది యు, అత్య లఘు.. భరణి—అతి + అలఘు=మిక్కిలియు గొప్పలయిన, కలా=విద్యలయొక్క, పాలి కలు=సమూహములనెడు, అత్యలఘు=మిక్కిలియు గొప్పవయిన, కలాప = భూషణములయొక్క, ఆలికలకుఁ=సమూహములకు, భరణి=సొమ్ములుంచెడి భరణియైనది. సరి...కొటారు—సరిలేని = సాటిలేనట్టి, తెలిముత్తెసరుల=శుభ్రములయిన ముత్యాలహారము లనెడు; సరిలేని = సమానములేని, తెలిముత్తెసరుల=తెల్లముత్తె సరివడ్లయొక్క, కొటారు=ధాన్యపురాసులుంచెడుకొట్టు, అయినదియు, కళ్యాణ...దీవి—కళ్యాణపరంపరల=శుభపరంపరలనెడు, కల్యాణపరంపరల=సువర్ణ పరంపరల యొక్క, తొలుదీవి=జంబూద్వీపమైనదియు, 'కళ్యాణమక్షయే స్వర్ణే కళ్యాణం మఙ్గళేపిచ' విశ్వ.

సురుచిర...సీమ—సురుచి=మంచికాంతి గలిగిన, రమణులు=స్త్రీలనెడు, సురుచిర=లెస్సగాఁ బ్రకాశించునట్టి, మణులకుఁ=రత్నములకు, ఆకరసీమ=గనియైనదియు, శ్రుతి...గొమ్మ-శ్రుతిహిత= వేదవిహితములయిన, భాషిత=వాక్యములుగల, ద్విజకోటి=బ్రాహ్మణసమూహ మనెడి, శ్రుతిహిత = చెవులకింపయిన, భాషిత=పలుకులుగల, ద్విజకోటి = శుకపికాది పక్షిసమూహముయొక్క, పట్టుఁ గొమ్మ=అవలంబ శాఖయైనది - ఊఁతయైనదనుట—ఆధారమైనదియు ననుట, సరసుల...సరణి - సరసులకుఁ = శృంగారాది రసజ్ఞులనెడు, సరసులకుఁ =కొలంకులకు, ఆరామసరణి = ఉద్యాన వాటిక యైనదియు, శ్రీరంగ...అటపట్టు—శ్రీరంగగేహ =శ్రీరంగమే మందిరముగాఁగల విష్ణు మూర్తియొక్క, క్రోడవాసినికిఁ =వక్షఃస్థల వాసినియైన (అనఁగా 'లక్ష్మీం క్షీరసముద్రరాజ తనయాం శ్రీరంధామేశ్వరీమ్' అన్నట్లు) లక్ష్మియనెడు, శ్రీ = శోభాయుక్తమయిన, రంగగేహ = నాట్యమందిరముయొక్క, క్రోడ=నడుమ, వాసినికిఁ =వర్తించునట్టిదానికి - అనఁగా నర్తకికి, అట పట్టు=నాట్యస్థానమైనదియు, 'ననాక్రోడం భుజాన్తరమ్' అమ.

ఆవరణ...అంఘ్రి—ఆవరణాంబు=మహాజలముచేత, సంవీత=ఆవరింపఁబడిన, హాటకాండ= హిరణ్మయమైన బ్రహ్మాండమోయనునట్టి, మోహద=భ్రాంతిని గలుగఁజేయుచున్న. పరిఖా=అగడ్త చేత, వృత=పరివేష్టింపఁబడిన, అంఘ్రి=అడుగు మట్టుగలదియు, వజ్ర...ప్రాంత-వజ్ర=వజ్రమణుల చేత, దంతుర=నిండిన-చెక్కఁబడిన యనుట, ప్రాంత=పార్శ్వభాగములు గలదియు, గంగా... గ్రాగ్ర - గంగా=ఆకాశగంగతోడ, నిరంతర=ఎడములేకున్న, అగ్ర = అగ్రభాగము గలదియు - ఆకాశ గంగకును దీనికిని నడుమ నెడయులేదనుట. అనఁగా అంతపొడవయినదియు, భూరివర

ణంబు - భూరి=బంగారు మయమైన, పరణంబు = కోటగలిగినదియు, 'స్వర్ణేఽపిభూరి' అమ. 'ప్రాకారో వరణస్సాలః' అమ. అగు అధిష్ఠాన పురవరంబు = అధిష్ఠాన మనెడుపట్టణశ్రేష్ఠము, వెలయుఁ =ప్రకాశించును. పరిఖాజలముచేతను పార్శ్వభాగ వజ్రకాంతులచేతను, అగ్రభాగ మునం దెడములేకయున్న గంగాజలముచేతను నావరింపఁబడిన బంగారపుకోట, ఆవరణాంబు సంవీతహాట కాండమువలె నున్నదనుట. ఇట వరసుమనోభవ్యేత్యాదులందు శ్లిష్టరూపకము. ఆక రసీమేత్యాదులందు నుల్లేఖాలంకారము. కలాపాలికలు సురుచిరవర్ణములు అన్న రెండుచోట్లసభంగ శబ్దశ్లేషము. తక్కినది యర్థశ్లేషము. ఆవరణాం...మోహద - అనుచో భ్రాంతిమంతము. రూప కోల్లేఖములు రెంటికిని సంకరము.

తా. అధిష్ఠానమను పట్టణము మంచివృక్షములును, మహనీయ హృదయులును, సకలకళా వంతులును, గొప్పయాభరణములును, తెల్లనిముత్తెములును, తెల్లముత్తెసరివడ్లును, బంగారమును,శుభ పరంపరలును, మేలయిన రత్నములును, సుందరాకారలయిన స్త్రీలును, వేదాధ్యయన సంపన్న లయిన బ్రాహ్మణులును, నింపయిన రవళినేయు శుకపికాది పక్షులును, రసజ్ఞజనులును, కొలంకు లును, లక్ష్మియు, నర్తకులును గలదయి వెలుంగుచుండును. దాని బంగారుకోట, క్రింద నగడ్డజల మును ప్రక్కల తెల్లనినీరువలెనున్న వజ్రకాంతులును పయిని గంగాజలమును నావరించియుండుట చేతమహాజలముచేత నావరింపఁబడియున్న బంగారు మయమైన బ్రహ్మాండమువలె విలసిల్లుచుండును.

చ. అలఘు తరగ్రహాంశు గుణి కే తాగణి తాభినుతాగ్రరత్నకం
దళరుచిఁ బొల్చు వీటివర కే ణంబు గతావరణం బొనర్ప ని
చ్చలు నలకోటకొమ్మ బలు కే సందుల పొందుల నేఁగఁ గాఁ జుమీ
యలవటిచెం బతంగుఁడు స కే హాయ రథాంగముగా శతాంగమున్. 94

అ. పతంగుఁడు = సూర్యుఁడు, అలఘు...రుచిక్ —అలఘుతర = మిక్కిలి గొప్పవయిన, గ్రహ=సూర్యాది నవగ్రహములయొక్క, అంశు = కాంతులచేత, గణిత = పెక్కుమడుంగులుగాఁ జేయఁబడిన—ఇనుమడింపఁబడిన, తత్తద్గ్రహసమాన వర్ణములుగలవియు ననుట, అగణిత=లెక్కింప నలవికానివియు, అభినుత=అంతటఁ గొనియాడఁబడినవియు, అగు,అగ్రభాగమందలి, రత్నకందళ= పద్మరాగాది రత్నాంకురములయొక్క, రుచిక్ =కాంతిచేత, పురికోటయందు ముందటిభాగమునఁ బొదిఁగియున్న పద్మరాగాదిమణులు సూర్యాది గ్రహములయొక్క యత్యుగ్రకాంతులచేతఁ బెక్కు మడుంగులగు ననుట, పొల్చు=ఒప్పుచున్న, వీటివరణంబు=అధిష్ఠాన పురముయొక్క కోట, గతావర ణంబు ఒనర్పక్ =(గతమనఁగా గతి దానికి ఆవరణమనఁగా నిరోధము) - గతినిరోధముసేయఁగా- పోఁకరాకల నడ్డగింపఁగా ననుట, నిచ్చలుక్ =నిరంతరమును, అలకోట కొమ్మబలుసందుల పొందు లక్ = ఆకోట కొమ్మలయొక్క బలువయిన సందులవెంబడిని, ఏఁగఁగాక్ చుమీ = పోవుటకే చుమీ, శతాంగముక్ =తన రథమును 'శతాఙ్గస్స్యన్దనో రథః' అమ. అసహాయరథాంగముగాక్ = జతలేని యొంటిబండి కల్లుగలదానినిగా, అలవటిచెక్ = పనుపటిచెను.

'గ్రహాంశుగుణిత' యనుటచే నత్యుగ్రహకాంతులు తనయందలి రత్నములకుఁ దాఁకి కాంతి యినుమడింపఁ జేయుటకుఁ గోట యాగ్రహాముల నంటియుండవలయునని వ్యంజితము. మఱియు

'భాస్కరాఙ్గారకా రక్తాశ్వేతాశుక్రనిశాకరా, గురుసోమాత్మజౌపీతాకృష్ణవర్ణ శ్శని స్తథా।
రాహుకేతూ ధూమ్రవర్ణా గ్రహవర్ణాః ప్రకీర్తితాః'

అన్నట్లు సూర్యాంగారకులు రక్తవర్ణమును, శుక్రచంద్రులు శ్వేతవర్ణమును, గురుబుధులు పీతవర్ణమును, శని నీలవర్ణమును, రాహుకేతువులు ధూమ్రవర్ణమును గలవారని యుండుటచే, ఆయా గ్రహకాంతులచే నాయావర్ణ సామ్యముగల పద్మరాగాది మణులకాంతు లిను మడింపఁబడినవని యర్థము. మఱియు నవరత్నములకును దత్తద్వర్ణ సామ్యమూలమున నవగ్రహములు అధిదేవతలు.

'మాణిక్యం తరణే స్సుజాతమమలం ముక్తాఫలం శీతగో
ర్హాహేయస్యతు విద్రుమో మరకతం సౌమ్యస్య గారుత్మతమ్ ।
దేవేజ్యస్య తు పుష్పరాగ మసురామాత్యస్య వజ్రం శనే.
ర్నీలం నిర్మల మన్యయోశ్చ కథితే గోమేధ వైడూర్యకే' అని యున్నది.

ఇందు రెండవ పాఠమునం దనునాసికయతి. మఱియు నిట పతంగుఁడనుటకు పక్షియను నర్థాంతరమున పక్షులు కొమ్మలందు దిరుగాడుటయుంబోలె పతంగుఁడును కోటకొమ్మలందుఁ దిరుగాడువాఁడయ్యెనని భావము స్ఫురించుచున్నది. ఇందుఁ గోటగొమ్మలు సూర్యమండలము నతిక్రమించి యున్నవనియు దాని సఁదుల వెంబడిని సూర్యుఁడు పోవుననుటచే కోటవిరివి యతిమాత్రమయినదనియు దెలియునది. ఇం దలంకారము ఫలోత్ప్రేక్ష 'కొమ్మ'లు 'పతంగుఁ' డను శబ్దములచే నప్రస్తుత పక్షివృత్తాంత స్ఫూర్తినిబట్టి సమాసోక్తియు.

చ. పురిపరిఖా మహాంబునిధి కై భూరిగభీర తరాంబుపూరముల్
సరభసవృత్తిఁజొచ్చి బలి కై సద్మతలం బతలం బొనర్పఁగాఁ
జరణకృత ప్రచారములు కై సాఁగవు వీరికి నంచు నబ్జజుం
డురగులఁజేసెఁ బన్నగకు కై లోద్భవులన్ వడిఁ దేలియాడఁగన్. 95

అ. పురి...పూరములన్ -పురి=అధిష్ఠానపుర సంబంధియైన, పరిఖా=అగడ్తయనెడు, మహాంబు నిధి=మహాసముద్రమునొక్క, భూరి=మిక్కిలియైనదియు, గభీరతర=మిగుల లోఁతయినదియు,అగు, అంబుపూరములు=జలప్రవాహములు, సరభసవృత్తిన్ = వేగముతోఁగూడిన వర్తనముతో-వేగముతోననుట, చొచ్చి = చొరఁబాటి, బలిసద్మతలంబు = రసాతలమును. 'అధోభువన పాతాళ బలిసద్మ రసాతలమ్' అమ. అతలంబు ఒనర్పఁగాన్ = తలముకాని దానిని - అనఁగా స్వరూపరహితమైన దానినిగాఁ జేయఁగా, 'అథస్వరూపయో రస్త్రీతలమ్' అమ. అతలమనఁగాఁ బాతాళముగనుక నిక్కడఁ బాతాళమును జేయఁగానని భావసారస్యము గ్రహింపవలయును. 'భూషాపేటీ భువనమతలమ్' ఇత్యాది ప్రయోగముల నీయర్థ మెఱుంగునది. వీరికిన్ =ఈ సర్పములకు, చరణకృత ప్రచారములు=పాదములచేత చేయఁబడిన గమనాగమనములు - కాళ్లతో రాకపోకలుచేయుట యనుట. సాగవు=చెల్లవు-సరిపడిరావు, అంచున్ =అని, విచారించి=ఆలోచించి, అబ్జజుండు=(తామరయందుఁ బుట్టిన) బ్రహ్మదేవుఁడు, పన్నగకుల ఉద్భవులన్ =సర్పకులమందుఁ బుట్టినవారిని, వడిన్ =వేగమున, తేలియాడఁగన్ = నీటిపయి తేలియాడుకొఱకు, ఉరగులన్ =ఉరముచేతఁ బోవువారినిగా, చేసెను, ఉరగులని పేరు గలవియని భావము. ఇట పన్నగశబ్దమునకు పదములతో నడువనేరదని వ్యుత్పత్తిగాన సాభిప్రాయము. ఇం దలంకార మతిశయోక్తియు నుత్ప్రేక్షయును. రెంటికిని సంకరము. 'అతల' 'ఉరగ' 'పన్నగ' శబ్దములందు యోగముచే అన్యార్థకల్పనముంబట్టి నిరుక్తియు. పరిఖ అంబుధివంటిది గావునసే దాని యంబుపూరములు భూరియు గంభీరతరములు నయినవి. కావునసే యవి రసాతలమును ముట్టినవి. అగడ్త అపారములయిన జలములుగలిగి మిక్కిలియు లోఁతయి మహాసముద్రమువలె నుండునని తాత్పర్యము.

వ. చతురాస్యుల్ పురుషో త్తములో బుధగురుల్ సర్వజ్ఞ మూ ర్తుల్ మహా
శతమన్యుల్ శుచిధర్మ పుణ్యజనతా శ్లాఘ్యుల్ ప్రచేతుల్ సదా
గతు లక్షీణనవార్థక ర్తలు కలా కాంతుల్ జగద్బంధు లా
క్షితిదేవుల్ పురిదేవతా మహిమలం జె న్నొందుటల్ చిత్రమే. 96

అ. ఇందు నధిష్ఠానపురమున గల బ్రాహ్మణులయందు దేవత్వమారోపించి యర్థద్వయమునకు నభేదాధ్యవసాయము చెప్పినాఁడు. ఆక్షితిదేవుల్ =అధిష్ఠానపురమందుఁ గల బ్రాహ్మణులు, చతురాస్యుల్ —ఆస్యమందుఁ బుట్టునది ఆస్యము అనఁగా వాక్యము, చతురములయిన వాక్యములుగలవారని బ్రాహ్మణపరమైన యర్థము. చతురాస్యుఁడనఁగా నాలుగు ముఖములుగలవాఁడు బ్రహ్మ గాన బ్రహ్మ లని యర్థాంతరము. పురుషో త్తములో = పురుషశ్రేష్ఠులు-విష్ణుమూ ర్తులనియు, బుధగురుల్ =పండితు లయిన వారికిని గురువులు అనఁగా హితాహితముల నుపదేశించునట్టి వారనుట - బుధులును బృహ స్పతులుననియు, సర్వజ్ఞ మూ ర్తుల్ = సకలమును దెలిసినవారు-రుద్రమూ ర్తులనియు 'సర్వజ్ఞ: శ్శివ శ్శాలీమహేశ్వర:' అమ. మహాశతమన్యుల్ = మహా త్తరములయిన యనేక యజ్ఞములు చేసినవారు-మహేంద్రులనియు, శుచి...శ్లాఘ్యుల్ —శుచిధర్మ=పరిశుద్ధ ధర్మము చేతను-అనఁగా పవిత్రత్వము చేతను, పుణ్యజనతా =సుజనత్వము చేతను, శ్లాఘ్యుల్ =కొనియాడఁ దగినవారు. శుచియనఁగా అగ్ని 'శుచిరప్పి త్తమ్' అమ. ధర్ముఁడనఁగా యముఁడు, పుణ్యజనుఁడనఁగా నిర్ఋతి గనుక అగ్ని యమ నిర్ఋతులని యర్థాంతరము. ప్రచేతుల్ =ప్రకృష్టమయిన మనస్సుగలవారు-వరుణులనియు 'ప్రచేతా వరుణ: పాశీ'అమ. సదాగతులు=మంచియాగమనము గలవారు-వారిరాక శుభమయినదనుట, వాయు దేవులనియు, ఆక్షీణనవార్థక ర్తలు=అక్షీణ=క్షయింపని, నవ=నూతనమయిన, అర్థక ర్తలు=అర్థకల్పన ములు సేయువారు - నవార్థములనఁగా నవసంఖ్యగల నిధులు-వానికిఁగ ర్తలనఁగాఁ గుబేరులనియు 'అర్థోభిధేయ రైవస్తుప్రయోజన నివృత్తిషు' అమ. అక్షీణసదర్థక ర్తలని పాఠాంతరము. కళాకాం తుల్ = విద్యల కధిపతులు-చంద్రులనియు, జగత్ బంధులు = జగజ్జనులకు ఆప్తులు- సూర్యులనియు 'ఖద్యోతో లోకబాన్ధవ:' అమ. ఇట్టివారైన, ఆ బ్రాహ్మణులు, పురిక =పట్టణమందు, దేవతామహి మలక =దేవతాప్రభావముల చేత, చెన్నొందుటల్ = ఒప్పుచుండుటలు, చిత్రమే=ఆశ్చర్యమా-ఆశ్చ ర్యము గాఁదనుట. అనఁగా శబ్దశ్లేషముచేతఁ బ్రాప్తములయిన బ్రహ్మాదిదేవతాధర్మములు గల బ్రాహ్మణులు దేవతామహిమల చేతఁ జెన్నొందుట యేమివింతయని యర్థము. ఇందు శ్లేషము కావ్య లింగమును.

సీ. పగ లైనఁదెల్వి గోకల్పడనిరాజులు శరం, బులు చన్న వెలు వెలఁగోబోని ఘనులు
ధనదాశఁ గేలుమో కడ్పని సార్వభౌమాంకు, లని వెన్క ముందుఁజూ కడనికుమారు
లరిమెచ్చుఁగరములు కే నెరపనియినులాల, మున వాలుమఱువని కే పురుషసింహు
లనయంబునడకఁ దకప్పనిగోత్రపతు లెప్పు, డును సీదిరము లేనికే యనఘభోగు
తే. లార వీ రన వీరనకైమెకపరులు, వఱలుదురు వీఁటఁ బుష్పవకద్వంశ్య లగుటఁ
గువలయాధార కమలానుకగుణవిహార, సారసోజన్యధరులు రాకజన్యవరులు. 97

అ. ఇం దధిష్ఠానపురమందలి రాజులవర్ణించినాఁడు—పగలు...రాజులు-పగలనఁగా విరోధ ములును పగటిపూఁటయును - రాజులనఁగా క్షత్రియులును చంద్రులును - తెల్వియనఁగా ముఖ

వికాసమును గాంతియు - పగలైనన్ = విరోధము కలిగినను, తెల్వి = ముఖవికాసమును, కోల్ప డనిరాజులు = పోఁగొట్టునొనని రాజులయినక్షత్రియులని యర్థము-ఇందువలన రాజయినచంద్రుఁడు విరోధము కలిగినపుడు ముఖకాంతి దప్పెడువాఁడని తెలియుచున్నది. పగటిపూఁట జంద్రుఁడు కాంతిహీనుఁ డగునని భావము. మీఁదనెల్ల నిట్లె గ్రహించునది. శరంబులు...ఘనులు—శరంబులనఁగా బాణములును నీళ్లును - ఘనులనఁగా అధికులును మేఘములును. శరంబులు చన్నన్ = బాణములుపోఁగా, వెలువెలఁబోని = తెల్లఁబాఱకుండెడు, ఘనులు = అధికులయిన వారు - ఘనులయిన మేఘములు, బాణములు చెల్లిపోఁగా తెల్లఁబోవునట్టివనుట. జలము వర్షింపఁబడఁగా మేఘములు తెల్లపాఱుచున్నవని భావము.

ధనధా...మాంకులు—ధనధుఁడనఁగా ధనమిచ్చువాఁడును కుబేరుఁడును - ఆశయనఁగా తృష్ణయు దిక్కును - సార్వభౌముఁడనఁగా చక్రవర్తియు ఉత్తరదిగ్గజమును - 'ఆశాతృష్ణాదికా ప్రోక్తా' 'సార్వభౌమ స్సర్వపృథ్వీపాలకే దిగ్గజాంతరే' నానార్థ. ధనధాశన్ = ధనమిచ్చువాని యందలి యాశచేత, కేలుమోడ్పని = చేయి ముడుఁచుకొని యాచింపని, సార్వభౌమాంకులు = చక్రవర్తి చిహ్నములు గలవారు - సార్వభౌమ నామముగల దిగ్గజము - ధన దాశచే హస్తముపట్టికొని యడిగికొనునదియనుట, కుబేరునిదిక్కునఁ దుండము ముడిఁచికొని యున్నదనిభావము. అని...కుమారులు...కుమారుఁడనఁగా రాజకుమారుఁడును కుమారస్వామియు. అని = యుద్ధమందు, వెనుకముందుఁజూడని = సంకోచింపని, కుమారులు = కొమరుప్రాయముగలవారు - కుమారస్వామి యుద్ధమందు వెనుకముందుఁ జూచువాఁడనుట - షణ్ముఖుఁడు ముందు మూఁడుముఖములతోను వెనుక మూఁడు ముఖములతోను జూచునని భావము.

అరి...యినులు—అరియనఁగా శత్రువును చక్రవాకమును - కరములనఁగా పన్నులును గిరణములును - ఇనుఁడనఁగా ప్రభువును సూర్యుఁడును, అరమనఁగాఁ చక్రాంగము. 'అరం శీఘ్రేచక్రాఙ్గే' విశ్వ 'అరాణ్యస్యస న్తి'యనెడు వ్యుత్పత్తిచే అరియనఁగా బండిగారెకుఁ బేరు గనుక బండిగారెపేళ్లన్నియు చక్రవాకములకుఁ జెల్లును గనుకను నిక్కడ అరిశబ్దము చక్రవాకములందునువర్తించుచున్నది. 'కోకశ్చ క్రశ్చక్రవాకోరథాఙ్గాహ్వ్యయనామకః' అమ. 'బలిహస్తాంశవఃకరాః' అమ. 'ఇనస్సూర్యేఖనేరాజ్ఞి' అమ. అరిమెచ్చన్ = శత్రువులుమెచ్చునట్లుగాఁ బన్నులియ్యని ప్రభువులు - ఇనుఁడయిన సూర్యుఁడు శత్రువు మెచ్చునట్లుగాఁ బన్నిచ్చువాఁడనుట. సూర్యుఁడు చక్రవాకములు మెచ్చునట్లుగాఁ గిరణప్రసారము నేయుచున్నాఁడని భావము. ఆలము...సింహులు—వాలు అనఁగాఁ గత్తియు తోఁకయు, పురుషసింహుఁడనఁగా పురుషశ్రేష్ఠుఁడును నరసింహుఁడును - నరసింహుఁడు యుద్ధమందుఁగత్తియేమఱినాఁడనుట. నరసింహుఁ డాయుధము లేకయే హిరణ్యకశిపుని వధించినాఁడని భావము.

నడక యనఁగా నడవడియు సంచారమును - గోత్రపతులనఁగా కులపతులును పర్వతశ్రేష్ఠములును. అనయంబున్ =సర్వకాలమును, నడకఁదప్పని =నడవడిఁ దప్పనట్టి, గోత్రపతులు = కులపతులు-గోత్రపతులయిన పర్వతశ్రేష్ఠములు నడవడి దప్పినవనుట. పర్వతము లెప్పుడునుసంచారములేకయుండుననిభావము. సీదిరమనఁగా శృంగారభావమును కుబుసమును. భోగులనఁగా రాజులునుసర్వములును. 'భోగీభుజఙ్గమే రాజ్ఞి' విశ్వము. ఎప్పుడును...భోగులు—ఎప్పుడును = ఏసమయమందును, సీదిరము=రోఁతగొట్టుతనము, లేని అనఘభోగులు=నిర్దోషమయిన భోగము లనుభవించువారు - సర్వములో యెప్పుడును సీదిరముతో నుండునవి యనుట. సర్వములు కుబుసములలో నుండునని భావము.

బౌరవీరు అనక=బౌరా వీరు అనునట్లుగా, వీరనయైకపరులు=వీరనీతియందు ముఖ్యముగా ఆసక్తులయినవారు,పుష్పవత్ వంశ్యులు అగుటక-పుష్పవంతులనఁగాచంద్రసూర్యులు 'ఏకయోక్ష్యా పుష్పవన్తాదివాకరనిశాకరా' అమ. చంద్రసూర్యవంశములఁ బుట్టినవారు పుష్పవద్వంశ్యులు, పుష్పవద్వంశ్య లగుటంబట్టి, కువలయా-ధరులు-కువలయ=కలువలకు, ఆధార=ఆధారమైనదియు,కమల=తామరలకు,అనుగుణ=అనుకూలమైనదియు,అగు,విహార=సంచారములుగలవారనియును,పుష్పవంతుల వంశమునఁ బుట్టినవారు గనుక, కువలయ కమల పుష్పములను బరిపాలనము సేయుచున్న వారనియును రెండర్థములు దెలియనగును. కువలయమనఁగా భూవలయము. 'గోత్రాకుఃపృథివీపృథ్వీ' అమ. కమలయనఁగా లక్ష్మి. 'కమలా శ్రీర్హరిప్రియా' అమ. కాన, కువలయాధార=భూవలయమునకు ఆధారమయినట్టియు-కమలానుగుణ=రాజ్యలక్ష్మికి అనుగుణ మయినట్టియు, విహారములు గలవారనిభావము. సారసౌజన్యధరులు=సార=శ్రేష్ఠమయిన, సౌజన్య = సుజనత్వమును, ధరులు = ధరించినవారలును అయిన, రాజన్యవరులు=రాజశ్రేష్ఠులు, వీటక=అధిష్ఠాన పురమందు, వఱలుదురు = ప్రకాశింతురు.

ఇందు రాజన్యాదిపదములు శ్లిష్టములగుటచే వానిశక్తి ప్రకృతమాత్రమందు విశ్రమించిన వయ్యును, 'పగలైనఁ దెల్విగోల్పడని' ఇత్యాదివ్యతిరేక విశేషముల మహిమచే ప్రతీయమానము లగు చంద్రమేఘాదులందు శ్లేషానుగృహీతమయిన యభేదాధ్యవసాయముచేత వైరకాలిక వైరూప్యాది దోషములు దోఁచుటచేత రాజులయందు చంద్రాది ప్రతియోగికంబగు వ్యతిరేకము వ్యంజితమగుచున్నదిగాన వ్యతిరేకాలంకారధ్వని. మఱి పుష్పవంతుల వంశమునందుఁ బుట్టినవారు గనుక పుష్పపరిపాలనము చేయుచున్నారని యిట సమాలంకారమును 'సారూప్యమపి కార్యస్య కారణేన సమంవిదుఃఁ' అని తల్లక్షణము (సోమకవి).

తా. ఆయధిష్ఠాన పురమందుఁగల రాజశ్రేష్ఠులు, యుద్ధముగలిగినను ముఖకాంతి మాయక, బాణములు వ్యయమయినను వెలవెలఁబోక, యొకరిని గేలుసాచియడుగకయు, యుద్ధములందు జంకులేక, యొకరికి కప్పములుగట్టకయు, ఖడ్గాదిసన్నాహముదప్పక, కులాచారము రోఁతపుట్టునట్లు చేయకయు, ఎడతెగని భోగము లనుభవించుచు, వీరనీతియందును విన్నాణులై, చంద్రసూర్యవంశముల జనించినవారై, భూవలయమును బ్రోచునట్టియు రాజ్యలక్ష్మికిఁ దగునట్టియు వర్తనములు గలిగి, మిక్కిలి సుజనత్వముతో విలసిల్లుచుందురు.

చ. చెలిపులిగూడు మాను పని శ్రీదునిఁ గా దని మిత్రు నక్షయో
జ్జ్వలవసుఁ జేయ మిత్ర వసు శ్రీ సంపద కైనఘనావరోధముల్
వెలువడఁజేయ నేర్తురు మణీ శ్రీ విపణీ తపనీయరాశి పే
శలరుచిఁ గోటికోటి విల శ్రీ సద్ధ్వజకోటిఁ బురీకిరాటకుల్. 98

అ. పురీకిరాటకుల్ -పురీ=అధిష్ఠాన పురమందలి, కిరాటకుల్=వైశ్యులు, చెలిపులిగూడు-చెలి=చెలికాఁడయిన శివునియొక్క, పులిగూడు=భిక్షాన్నమును, మానుపని శ్రీదుని=విడిపింపలేనట్టి కుబేరుని, కాదు అని=సరికాదని, నిందించియనుట. ఇట శ్రీదశబ్దము సాభిప్రాయము. శ్రీనొసంగువాఁడయ్యును చెలికాని బీదతనమును మాన్పఁడయ్యెననుట. మణి...పోచుక—మణీవిపణీ=రత్నమయములయిన యంగడివీథులందలి, తపనీయరాశి=బంగారు రాసులయొక్క, పేశలరుచిక=సిద్ధమయిన కాంతిచేతను, కోటి...కోటిక—కోటికోటి - ప్రతికోటి ధనమందును, విలసత్ = ప్రకాశించుచున్న, ధ్వజకోటి=పడగల సమూహముచేతను - ఒక్కొక్కకోటికి పడగయెత్తుదురు గనుక నిట

యిట్లు చెప్పఁబడినది. మిత్రుఁ=స్నేహితుఁడయిన సూర్యుని, అక్షయ=క్షయములేనిదియు, ఉజ్జ్వల=ప్రకాశమాన మైనదియునగు, వసుఁ=ధనముగలవానినిగా, చేయఁ=చేయుటకును, మిత్రవసు... వెలివడఁ-మిత్రవసు సంపదకై=ఆచెలికాని ధనసంపత్తికిఁగాను, ఐన ఘన+అవరోధముఁ=కలిగినట్టి గొప్పవిరోధమును, వెఱువడఁ చేయఁ=పోఁగొట్టుటకును, నేర్తురు=సమర్థులౌదురని యర్థము. 'మిత్రం సుహృది మిత్రోర్క-ఃఁ' అని సుహృద్వాచకమయిన మిత్రశబ్దము నిత్యనపుంసకమయ్యును 'క్లీబంబులు మిత్రాదులు విభావంబుంలింగ తుల్యంబులగు' (బాలవ్యాక)ననుటంబట్టియు 'క్వచిదర్థవిశేషే తు క్లీబే-ప్యుభయలిఙ్గతా' అను నధర్వణవచనముంబట్టియు నిట పుంలింగము. మణివిపణిశబ్దము లకు 'కృదికారాదక్తినఃఁ' అను సూత్రముచే ఈకారాంతత్వము. 'దేవభేదే నకే రత్నో వసూ రత్నే ధనే వసుఃఁ' అమ. మిత్రునకు వసుసంపత్తిని గలిగించి దానికయిన విరోధమును బరిహరింతురనుటచే ఇష్టావాప్తియు ననిష్టపరిహారము ననుఫలద్వయము కలిగింతురనుట. సువర్ణరాసులయొక్క నిద్దమయిన కాంతిచేత, అక్షయోజ్జ్వలవసుఁ చేయ ననఁగా అక్షయములయిన కిరణములుగలవానినిగాఁ జేయుటకును, వసునంపదకుఁ=ఆకిరణ సంపత్తికిని, ఐన ఘనావరోధముఁ=కలుగు మేఘుచ్ఛాదనమును-మబ్బుక్రమ్మినను, కోటికోటి విలసద్ధ్వజ కోటిచేతఁ - అనఁగా ధ్వజముల పటములచేఁబుట్టిన వాయువులచేతఁ బోఁగొట్టుటకును నేర్తురని భావము. అనఁగా నాపట్టణమందుండు వైశ్యులు సూర్యమండల మేఘమండల పర్యంతమును వ్యాపించియుండెడు సువర్ణరాసులును ధనరాసులునుగలిగి కుబేరునిఁ దిరస్కరించుచున్నారని తాత్పర్యము. ఇచటఁ గిరాటులకుఁ గుబేరునికంటె నాధిక్యమును వర్ణించుటవలన వ్యతిరేకమును వృత్త్యనుప్రాసమును.

మ. బలిచూడామణులందు *విష్ణుపదజుల్ గ్రేపాటించుధాన్యంపుఁ ది
ప్పలు చంద్రామృత సాంద్రసేకమునఁ బై గ్రైపై మోసు లెత్తంగఁ ద
త్కలమాంకూరము మేయుచున్న నెలజింగ్రక్క సారె వారించు వా
రలతోఁబుట్టువు గంగ పద్మముఖనిర్యద్భృంగ నాదార్భటిన్. 99

అ. అందుఁ=ఆపట్టణమందు, బలిచూడామణులు=బలవంతులలో తలమానికము లయినవారైన-మహాబలవంతులైన-శూద్రులు విష్ణుపదమునందుఁ బుట్టినవారు; విష్ణుపాదము బలిచక్రవర్తి శిరోభాగము నాక్రమించినదిగాన యాపదమందుఁబుట్టిన శూద్రు లది యాక్రమించియున్న బలి శిరసునకుఁ జూడారత్నములని ప్రకాంతము-ఇట్టివారయిన, విష్ణుపదజుల్=శూద్రులు, విష్ణుపదశబ్దము బలిచూడామణు లనుదాని యర్థాంతరమునకు గంగతోఁబుట్టుఁదనమునకు నుపయుక్తముగాఁబ్రయుక్తము. పాటించు...తిప్పలు—పాటించు=రచించునట్టి, ధాన్యంపుతిప్పలు=ధాన్యపుప్రోవులు, చంద్రా...సేక మునఁ—చంద్రామృత=చంద్రుని సంబంధించిన యమృతమువలెనున్న, సాంద్ర=దట్టమయిన, సేకమునఁ=కడుపుటవలన, పైపైమోసులు ఎత్తంగఁ=పైపైని మొలక లెత్తఁగా - ధాన్యమును నీటఁదడిపినయెడల మొలకలువిడుచుట సుప్రసిద్ధము. తత్+కలమ+అంకూరము = ఆవరిమొక్కపైరును, మేయుచున్న నెలజింక=మేయుచున్నట్టి చంద్రునిలోనున్న జింకను, ఆ ధాన్యపుతిప్పలు చంద్రమండలమంత పొడవులగుటచే నందలి మొలకలను చంద్రునియందలి జింక మేయుచున్నదని తెలియునది. వారలతోఁబుట్టువు=ఆశూద్రులకుఁ దోడఁబుట్టినదయిన-అనఁగా శూద్రులును గంగయును

*'విష్ణుపదజుల్ పండించు ధాన్యంపుఁదిప్ప'లనియు, 'తత్కలమాంకూరపుఁబంపు మేయు నెలజింక' అనియుఁ బాఠాంతరములు.

విష్ణుపాదమందుఁ బుట్టినవారు గనుక వారికా గంగ తోఁబుట్టువని చెప్పుట తెలియునది. గంగ=ఆకాశ గంగ, పద్మ...దార్భటిక-పద్మముఖ=తామరల నెడు ముఖములవలన, నిర్యత్ = బయలువెడలుచున్న, భృంగనాద=తుమ్మెదల ఝుంకారము నెడు, ఆర్భటిక =అంతు చేత, సారెక =మాటిమాటికిని, వారించుక =మేయకుండఁదోలును. సహోదరికి సహోదరుల సామ్మనక హానిగలుగుట సైఁపదుగాన గంగ తన తోఁబుట్టువులయిన భూద్రుల ధాన్యపుఁదిప్పలందలి మోసులను జంద్రుని జింకదినుటకు సైఁపక వారించినదని యర్థము.

'ఆర్భటిక' పైరుమేయు మృగములను దోలుటకు కోయని బిట్టుగానఅచుట చెల్లునుగాన నెల జింకను దోలుటకై గంగకు కేవలభృంగనాదమును గాక భృంగనాదముయొక్క ఆర్భటిని జెప్పి నాఁడు. 'సాంద్ర' అంతటి తిప్పలను తడుపుటకును మోసులెత్తించుటకును దట్టముగా దడుపవల యును. 'నిర్యత్' తోఁబుట్టువుగాన ఉడుగక ఆర్భటిచేయుచున్నది. కావునసే 'సారె' వారించినది.

'విష్ణుపదజుల్' అనుటచే విష్ణుపదమునఁ బుట్టినవాకు పాటించిన ధాన్యపురాసులు విష్ణుపదము నంటుట యుక్తమనియు ధ్వనించుచున్నది. 'బలిచూడామణు' లనుటచే ధాన్యంపుఁదిప్పలంతటిపాడ వుగాఁ బాటించునంత బలపటిష్ఠతగలవారని స్ఫురించుచున్నది. అనఁగా నాపట్టణమందుండు భూద్రులు పండించు ధాన్యపురాసులు గంగానదిని జంద్రమండలము నంటియుండునని ఫలితార్థము. అల. 'బలిచూడామణులు' 'విష్ణుపదజు' లను నివి సాభిప్రాయములు గాన పరికరము. తిప్పలంత పాడవుగా పాటించుటకును గంగ తోఁబుట్టాదనము నెఱపుటకును సమర్థకములు గాన కావ్యలింగ మును. ధాన్యపుఁదిప్పలకు చంద్రామృతసేకమున మోసులెత్తు సంబంధమును, దాని కలమాంకూర ములకు నెలజింక మేయునంబంధమును లేకయుఁ జెప్పఁబడినవి గాన యతిశయోక్తులు మూఁడు. 'పద్మముఖ...ఆర్భటిక' అనుచో రూపకము. ఇది మూఁడవయతిశయోక్తికి అంగము.

చ. పరబలభంగచంగము లశేభంగుర తుంగమతంగజంబు ల
ప్పురిఁ బరికీర్ణకర్ణపుటశేపూరితభూరితరానిలాహతి
న్వీరియఁగఁ దోల మేఘములు శే నింగి దొఱంగి తదంఘ్రిమూలముల్
శరణము నందఁబోలు ననిశేశంబుఁ బదంబుమదంబు పేరిటన్. 100

అ. అప్పురిక =ఆపట్టణమందు, పర...చంగములు—పరబల = శత్రుసైన్యముల యొక్క, భంగ=భంజించుటయందు-శత్రుసైన్యములను భంజించుట యనుట, చంగములు=సమర్థములైన వియు, అభంగుర.. మతంగజంబులు-అభంగుర=ఓటమిలేనివియు, తుంగ = మిక్కిలి బొడవులయినవి యు, ఆగు, మతంగజంబులు=ఏనుఁగులు, పరికీర్ణ - హతిక -పరికీర్ణ =అంతటను వ్యాప్తమయినదియు, కర్ణపుట పూరిత = చెవులు రెంటిచేతను నిండింపఁబడినదియు, భూరితర=మిక్కిలి అధికమయినదియు నగు, అనిల=వాయువుయొక్క, ఆహతిక =ప్రహారముచేత-బిట్టుగాఁ గొట్టుటచేత - చెవులయందు నిండిన వాయువు మీఁదు మిక్కిలియై యంతటను నిగిడి యురవడిగాఁ గొట్టెడి యుద్ధతిచేతననుట, విరియఁగక =విచ్చిపోవునట్లుగా-చెల్లాచెదరగు నట్లుగా, తోలక =పాలఁగొట్టఁగా, మేఘములు=మబ్బులు, నింగిక = ఆకాశమును, తొఱంగి=విడిచి, తత్ + అంఘ్రిమూలముల్ = ఆ యేనుఁగుల యొక్క పాదముల మూలములను, అనిశంబుక =నిరంతరమును, పదంబు మదంబు పేరిటక =పాదముల వలనఁ బుట్టు మదమునెడి నెపమున, శరణముక + అందక పోలుక =శరణుఁజొచ్చియుండఁబోలును. ఓడినది గెలిచినదాని యడుగులను శరణుఁజొచ్చుట సహజము కదా. అట్లే మేఘములును నప్పురి

యేనుఁగులకు నోడి వాగియడుగులను శరణుఁజొచ్చియుండవచ్చునని యర్థము. ఏనుఁగులకు కపోలములు మొదలయిన యెనిమిదిస్థానములం దెనిమిది మదములు పుట్టుచున్నవి. అందుఁ బాదములందుఁ బుట్టు మదమునకు మేఘమనే పేరు. కాఁబట్టి పాదములందు మేఘమనెడి మదమురూపమున మేఘములే శరణుఁజొచ్చియుండునని కవి యపహ్నవించినాఁడు. ఆయేనుఁగులు 'అభంగురతుంగ'ములు, మేఘమండలమంత పొడవులు కావలయును; కావునఁ దాని కర్ణపుటపూరితమగు వాయువు 'భూరితర' మేఘములనుఁ బాఱఁజిమ్మినంత కొలఁదియు; 'పరికీర్ణ' పాఱఁజిమ్మినంత యురవడియుఁగలది. 'భూరితర' తోలుటకును 'పరికీర్ణ' విరియఁగఁ దోలుటకును. గజమదములకు

'దానం కపోలయో స్సింధు రణ్ణో ఝ్ఝరితోస్తు సాగరః।
కరాగ్రే శీకర స్సిక్థం స్తనాగ్రే మేహనే మదః।
వ్యాదయే ఘర్మసలిలం మేఘస్తు చరణవ్రజే।
సంజ్ఞాయాష్ట మదాహ్యాతే జాయన్తే భద్రదన్తినామ్' అమరశేషము.

ఇట్టి యేనుంగులు గావునఁ యవి పరబల భంగచంగములును. అలం. అతిశయోక్తి, ఉత్ప్రేక్ష, అపహ్నవము. వృత్త్యనుప్రాసము శబ్దాలంకారము.

మహాప్రసద్ధర. పరభూభృత్ప్రాప్తి నబ్ధిం గ బడుపరివారులం గ్రౌఁబాటింపవెందుఁ
సరిగాఁదద్ధికృతుల్ సైఁచక రవి హరియై చాయకుఁ రానడంచుం
జరణోద్యద్ధూళిఁ దద్వా గ సతఁ దగుహరియుఁ గ స్తిగాఁ బాదధారా
స్ఫురణం బేవింతయంచుం గ బురిహరులు నగుం గ బూర్ణ ధారాసమృద్ధిన్.

అ. ఇందశ్వములను వర్ణించుచున్నాఁడు - పురిహరులు=అధిష్ఠాన పురమందలి గుఱ్ఱములు, పరభూభృత్ప్రాప్తిఁ=శత్రురాజు ప్రాప్తిచేత=శత్రురాజాక్రమించుటచేతననుట, అబ్ధిఁ=(భయపడి) సముద్రమునందు, పడుఁరవిహరులఁ=పడునట్టి సూర్యుని గుఱ్ఱములను, ప్రౌఢిఁ=ప్రౌఢిచేత, సరిగాఁ=తమకు సాటిగా, ఎందుఁ=ఏసమయమందును, పాటింపవు=సరకు సేయవు అని యర్థము. భూభృత్ అనఁగా రాజును పర్వతమును, 'పరభూభృత్' అనఁగా పరరాజును పడమటికొండయు. సూర్యుని గుఱ్ఱములు అస్త పర్వతప్రాప్తిచేత సముద్రములోఁ మునుఁగుచున్నవనిభావము. తత్ధిక్కృతుల్=తన గుఱ్ఱములకయిన ధిక్కారములను-లేక ఆపురివారులు తనగుఱ్ఱములను ధిక్కరించుటలను, సైఁచక=సహింపక,('సైఁచక' ఖండబిందువుమీఁది సిద్ధచకారంబునకు ముత్తుపరంబగునపుడు పకారంబు ప్రాయికంబుగ నగు(బా. వ్యా.) అన్నట్లు సైఁపక యని యుండవలసియు ప్రాయికంబుగ ననుటచే 'నోఁచక' వలె 'సైఁపక' యనియుం జెల్లునని తోఁచెడిని.) రవి=సూర్యుఁడు, హరియై=తానుగుఱ్ఱమై, చాయకుఁ రా=పోలికకురాఁజూడఁగా-తమ్మఁబోలఁజూడఁగా, చరణ+ఉద్యత్ ధూళిఁ=గొరిసెలచేసినురుచున్న దుమ్ముచేత, అడంచుఁ=అడఁచివైచునని యర్థము, సూర్యుఁడు హరియనెడు నామముగలవాఁడనియు లేక సంజ్ఞాదేవి నూఅడించుకొఱకై అశ్వమయినాఁడనియు, లేక ఛాయాదేవికై యశ్వమయినాఁడనియును, తాము బిట్టుగా రేఁపు గొరిజలదుమ్ముచే సూర్యునిఁగప్పి పుచ్చుచున్నవనియు భావము. (చాయకుఁ రా నడంచుఁ' అనుటకు నీడక్రిందికి జలపానార్థమై వచ్చుగుఱ్ఱముల పదధూళిచేత నాచ్ఛాదితుఁ డౌచున్నాఁడనియు భావము వర్ణింపఁబడినది. కాని, కవి హృదయముగాఁదోఁపదు.)తత్ వాసతఁ=ఆసూర్యునియందలివాసముచేత,తగుహరియుఁ=ఒప్పుచున్న విష్ణుఁడును,'ధ్యేయస్సదాసవితృమణ్డల మధ్యవర్తీ' అన్నట్లు విష్ణుఁడు సూర్యమండలమధ్యవర్తియగుట నిట యనుసంధించునది.

నప్తిగాఁ=(సూర్యతిరస్కారమును సహింపక తానును) గుట్టుగాఁగా, పాదధారాస్ఫురణంబు=(ధారయనఁగా ఆస్కందితము మొదలయిన యశ్వగతి విశేషమునకుఁ బేరు. పాదమనఁగా-పాతికకును చరణమునకును బేరు.) పూర్ణతలేక పాతికపాలయిన ధార నెఱపఁబడుట, ఏ వింతయంచున్=ఏమి యాశ్చర్యమనుచు, పూర్ణధారాసమృద్ధిన్=సంపూర్ణమయిన ధారలయొక్క పెంపుచేత, నగున్=పరిహాసముచేయును. విష్ణుఁడు పాతికపాలు ధారగలవాఁడని నిండుధారలు నెఱపుచు నతనిని పరిహాసము సేయుచునని యర్థము. విష్ణుదేవుఁడు హయగ్రీవమూర్తియైనవాఁడనియు, పాదధారాస్ఫురణమనఁగాపాద మందుగంగాజలధారయొక్క స్ఫురణముగల వాఁడనియును భావము. 'పాదారశ్మ్యాంఘ్రితుర్యాంశాఃʼ అనియు 'ఆస్కన్దితం ధౌరితకం చేచితం వల్గితంప్లుతమ్ । గతయోఽమూఃʼ పఞ్చధారాఃʼ అమ.

అధిష్ఠాన పురమందలి యశ్వములు సూర్యాశ్వములు మొదలయినవానిని వేగమునఁ దిరస్కరించుచునని ఫలితార్థము. ఇట సూర్యాశ్వములు సముద్రమునం బడుటకుఁ జ్లేషానుగృహీతమయిన పరరాజప్రాప్తిని హేతువుగాఁ జెప్పుటవలన హేతూత్ప్రేక్ష. మఱియు సూర్యుఁడును విష్ణుఁడును అశ్వములగుటకు నశ్వముల ధిక్కృతిసైఁపమియు సూర్యమండల వాసిత్వమును హేతువులుగా నుత్ప్రేక్షించుటచే రెండు హేతూత్ప్రేక్షలు. ఈమూఁటికి అంగాంగిభావముచే సంకరము.

మ. అలఘుస్యందనకోటి వీటిమణిరథ్యావాటికా హాటకా
కలితక్షోణుల నేగుచోఁ జటులచక్రక్షుణ్ణతత్తోదముల్
గలయం బర్వి సుపర్వలోకనదిలో గాంగేయపంకంబు జొ
బ్బిలఁజేయం దఱుచై జనించి యచటం గెంపొందుఁ బొందామరల్. 102

అ. అలఘుస్యందనకోటి=గొప్పవయిన రథములసమూహము, వీటి...క్షోణులక్ - వీటి=పట్టణముయొక్క, మణి=రత్నమయములయిన, రథ్యావాటికా=రథ్యయనఁగా రథములకు ననుపయిన మార్గము ('రథ్యాప్రతోలీ విశిఖాʼఅమ.) అట్టిమార్గముల పరుసలందుఁగల, హాటక=బంగారముచేతను, ఆకలిత=ఒప్పుచున్న, క్షోణులక్=కట్టడపు నేలలందు-రథములు పోవఁదగునట్టి తెరువుల పరుసలందు బంగారుతోఁగట్టంబడిన నెలకట్టులందు, ఏఁగుచోక్=పోవుసమయమందు, చటుల...తోదముల్-చటుల=చంచలములయిన, చక్ర = బండికల్లులచేత, క్షుణ్ణ = నలిగిన-పొడియైన, తత్తోదముల్=ఆ బంగారపుచూర్ణములు, కలయక్=అంతటను, పర్వి=వ్యాపించి, సుపర్వలోకనదిలోక్=దేవలోకనదియైన యాకాశగంగలో, గాంగేయపంకంబు=బంగారపుబురదను, జొబ్బిలక్ చేయక్=ముంపియగునట్లు చేయఁగా, 'తపనీయం శాతకుమ్భంగాఙ్గేయం భర్మకర్బురమ్ʼఅమ. తఱుచై=దట్టమై, జనించి=పుట్టి, అచటక్=ఆయాకాశగంగయందు, పొందామరలు=బంగారుతామరలు, పెంపొందుక్=పృద్ధిఁబొందుచుండును.

అందుఁగల రథసమూహము లపరిమితములగుటచేత వాని చక్రములచే బంగారునెలకట్టుల నుండి బంగారపుదుమ్మును నతిబహుళమై రేఁగుటవలన నవి యాకాశగంగలోఁబడి బంగారుబురదగా జొబ్బిలినదనియు అట్లుజొబ్బిలినంత బురదయగుటచే నందుఁ బొందామరలు తఱుచై పెంపొందిన వనియు నర్థము.అనఁగా పొందామరలు తఱుచై పుట్టునట్లుగా బంగారపుబురద గంగలో జొబ్బిలుటకు రేఁగిననెలకట్టులదుమ్ము అత్యంత బహుళముగా నోపును. కావునఁ దేరథములు 'కోటిʼఅపరిమితములును, 'అలఘుʼఅతిప్రమాణములు నగును. 'హాటకాకలితక్షోణులుʼ బంగారునెలకట్టులుగావునవే చక్రముల రారాపుచే బంగారుదుమ్ముఁ రేఁగి గంగలో బురదయగుటయు దానియందు పొందామరలు పుట్టు

టయు. ఇచట రథ్యాపరాగములకును ఆకాశగంగవఱకు వ్యాపించుటకును సంబంధములేకున్నను సంబంధమును జెప్పుటచే నలంకార మతిశయోక్తి. అందురథములు పోవుమార్గములందు బంగారపు నెలకట్టులు విశేషించియున్నవనియు రథములు లెక్కకుమీఱి కలవనియు వానినుండి శేఁగుదుమ్మ్ లాకాశమునంటుచున్నవనియుఁ దాత్పర్యము.

క. అన్నగరినాట్యశాలలఁ, జెన్నగు మురజములరవళిఁజే నటియించుం
గన్నియలకన్న మున్నుగఁ, బన్నగభుక్తతులు.దృష్టిఁపాత్రములగుచున్. 103

అ. అన్నగరినాట్యశాలలక్ =ఆ పట్టణమందు నాటకశాలలందు, పన్నగభుక్ తతులు= నెమిళ్లయొక్క సమూహములు, 'మయూరోబర్హ్ణోబర్హ్ణో నీలకంఠో భుజఙ్గభుక్' అమ. చెన్నగు = శీఘ్రపదమగుచున్న, మురజముల రవళిచేక్ =మృదంగములయొక్క నాదములచేత, 'మృదఙ్గోమురజాఃఁ' అమ. కన్నియలకన్న మున్నుగక్ =నాట్యము చేయుపలసిన కన్నెపడుచులకంటె ముందుగానే, దృష్టిపాత్రములు అగుచుక్ = చూచుటకు యోగ్యములగుచు 'దృష్టియుక్తం దృష్టిసదృశచిహ్నయుక్తం, పాత్రం పత్రసమూహో యేషాంతే' అను సమాసముచేత దృష్టి సదృశములయిన చిహ్నములతోఁగూడిన యాఁకలు గలవియగుచు నని యర్థద్వయము. నటియించుక్ = నాట్యముచేయును, నెమలియాఁకలమీఁదఁగన్నులపలె గుఱుతులుగలిగియుండుట ప్రసిద్ధము. నెమళ్లు మేఘధ్వనికినటియించుట స్వభావము. ఇచట మృదంగధ్వని మేఘధ్వనియుంబోలి యుండుటచే నది మేఘధ్వనియని భ్రమించి నాట్యమాడుచున్నవని తెలియునది. ఇందలంకారము భ్రాంతిమంతము వ్యంగ్యము. అదినటియించుక్ అని వాచ్యము సిద్ధించుట కంగమయినందున గుణీభూతము. మృదంగధ్వని మేఘధ్వనివలెగంభీరముగా నుండుననుట. ఇట 'కన్నక్' అనునది 'కంటె' శబ్దమునకుఁ బ్రత్యామ్నాయమని యెఱుంగునది.

తా. ఆపురమునందలి నర్తనశాలలలో మద్దెలలు మేఘధ్వనివలె మికిలి గంభీరముగా మ్రోఁగఁగా నందుఁగల నెమిళ్లు మేఘధ్వనియని భ్రమించి యాటలాడు కన్నెలకన్న మున్నుగా నాట్యమాడును.

ఉ. చందనగంధు లిందుమణిసౌధతలంబుల గొండ్లి సల్పఁగా
నందలిదివ్యచిత్రముల నేయం దొకరై యనిమేషభామినుల్
కందళితాద్భుతస్ఫురణఁ గన్గొని తన్నటనాంతగీత ని
ష్యంద సజీపచిత్రముల నేసందడి నేఁగుదు రప్పురంబునన్. 104

అ. అనిమేషభామినుల్ =(ఱెప్పపాటులేని) దేవతాస్త్రీలు, అప్పురంబునక్ =ఆయధిష్ఠాన పురమందు, చందనగంధులు = స్త్రీలు, ఇందుమణి సౌధతలంబులక్ = చంద్రకాంతమణి నిర్మితములయిన మేడలయందు, గొండ్లి=నాట్యమును, సల్పఁగాక్ =చేయఁగా, అందలి దివ్యచిత్రములయందుక్ ఒకరై =ఆమేడలయందలి సుందరములయిన చిత్రప్రతిమలయందు-లేక దేవతారూప చిత్రప్రతిమలయందు - దామును చిత్రప్రతిమలవలె నున్నవారై, అందలి యనుచో అలిగాగమము. సమాసంబున 'అందు ఇందుఎందు' అనువానికి అలిగాగమము వచ్చుటగలదు. ఇట అనిమేషభామినుల్ అనుట సాభిప్రాయము. వారు ఱెప్పపాటులేనివారు గాన ఱెప్పపాటులేనిచిత్తరు బొమ్మలలోఁగలసి యేర్పడక యుండిరని యాశయము. దివ్యచిత్రప్రతిమలవలెఁ దామును దివ్య చిత్రాకారములు గలవారు గావునను నేర్పడకయుండిరనియును గ్రాహ్యము. కంద...స్ఫురణక్ —కందళిత = అంకురించిన,

అద్భుతస్ఫురణన్ = ఆశ్చర్యస్ఫూర్తి చేత, కన్గొని = ఆయాట చూచి, తత్ ... సందడిన్ ...తత్ + నటన + అంత = ఆ నాట్యపుతీరుగడయందలి, గీత = గానామృతముయొక్క, నిష్యంద = ప్రసరణము చేత, సజీవ = ప్రాణయుక్తములయిన, చిత్రముల = చిత్తరుబొమ్మలయొక్క, సందడిన్ = తొందర నడుమను - లేక తొట్రుపాటునందు, ఏగుదురు = పోవుదురు.

మొదలె దేవతాస్త్రీలకు ఱెప్పపాటులేదు గనుక చిత్రపుబొమ్మలతో సామ్యము సిద్ధము. మఱి కందళితాద్భుతస్ఫురణచే కాలుసేతులు గదల్చుటయులేక ప్రాణుపడియుండుటచే మఱింత యాప్రతిమలతోడి సామ్యము సాధితము. గానరసముచేత శిలలుగరగునని కవిసమయము. గానామృత ముచే చిత్రప్రతిమలకుఁ ప్రాణములువచ్చి కదలగా ఆసందడిలో దానును గదలితమ్మొందెలియనీయక యే పోవుదురని యర్థము. ఆపట్టణపుమేడలకు దేవతాస్త్రీలు వచ్చుటచే నవి స్వర్గము నంటియున్న వనియు, దేవతాస్త్రీలును గందళితాద్భుతస్ఫురణతోఁ గనుగొనిరనుటచే నాపురస్త్రీలనాట్యమప్సరఃస్త్రీలకును వింతయై కనుపట్టుచున్నదనియు, ఆనాట్యమందలి గానరసము అచేతనములను సచేతనములుగాఁ జేయఁజాలియున్నదనియుఁ దాత్పర్యము. ఇట నప్సరసలకు చిత్రములకంటె విశేషమేమియుం దోఁపకుండుట వర్ణించుటచే నలంకారము సామాన్యము. మఱి 'దివ్య' విశేషణముచే దివ్యచిత్రములందు దివ్యభామిను లొకరైయుండుట యుపపన్నమేయని వ్యంజితము.

చ. ఒనరుఁ బురాధిరాజమున నే నుజ్జ్వలవజ్రకలాపగోపురా
గ్రనిహిత హేమకుంభములు నే గాంగహిరణ్మయకంజమంజిమం
దనరఁగ నిక్కి దిక్కరులనే తండము తుండము సాఁచునంచు నుం
చినవెఱబొమ్మలో యనఁగఁ నే జిత్రితసాంద్రమృగేంద్రరూపముల్. 105

అ. పురాధిరాజమునన్ = పట్టణశ్రేష్ఠమందు - అధిష్ఠానపురమందనుట. ఉజ్జ్వల ...కుంభము లు—ఉజ్జ్వల = ప్రకాశించుచున్న, వజ్ర = వజ్రమణులయొక్క, కలాప = సముదాయముతోఁగూడిన, గోపుర = పురద్వారములయొక్క, అగ్ర = అగ్రభాగములందు, నిహిత = ఉంపఁబడిన, హేమకుంభములు = బంగారపుకలశములు, 'పురద్వారం తు గోపురమ్' అమ. గాంగ ...మంజిమన్ — గాంగ = గంగాసంబంధియైన, హిరణ్మయకంజ = బంగారుదామరలయొక్క, మంజిమన్ = చక్కందనము చేత-అనఁగా బంగారుదామరలవలె, తనరఁగన్ = ఒప్పుచుండఁగా, నిక్కి = పైకినుబికి, దిక్కరులతండము = దిగ్గజముల సమూహము, తుండము సాఁచుచున్ అంచున్ = తుండమును నిగిడించి పట్టఁబోవునని, ఏనుఁగులు తొండములతో దామరలనుబట్టి ప్రేంచివైచుట సహజము గనుక బంగారు తామరలనెడి భ్రాంతిచేతఁబట్టి పెకలింపఁబోవుననుట. ఊంచినవెఱబొమ్మలో యనఁగన్ = నిలిపిన ఱెప్పురుజంత్రపు రూపములో యన్నట్లుగా, చిత్రితసాంద్ర మృగేంద్రరూపముల్ = చిత్రింపఁబడిన దట్టమయినసింహారూపములు, ఒనరున్ = ఒప్పుచుండును.

వజ్రకాంతులవెల్లుశలకు తెల్లనిగంగానదితోను, అందలిబంగారుకలశములకు-గంగయందలిబంగారు తామరలతోను సామ్యముదెలియునది. అనఁగా గోపురాగ్రమండలి బంగారుకలశములు గోపురమందు దాఁపినవజ్రమణుల తెల్లనికాంతులపయిని స్వచ్ఛమయిన యాకాశగంగా జలముపయిని బంగారుదామరలవలె నుండెననియు, ఆకలశములు దిగ్గజములను మించియుండెననియు, కనుక దానిని తామరలని తలఁచి దిగ్గజములు తుండములు సాఁచిపట్టుకొనునోయని వానిబెదరునకై యుంచినట్లు నలుగడలసింహప్రతిమలు వెలయుచుండెనని యర్థము. దిక్కరినిగాక దిక్కరులతండమును వెఱపింపవలసియుండుటచే మృగేం

ద్రరూపములు సాంద్రముగా నుంపఁబడెనని సాంద్రశబ్ద సారస్యము. 'గాంగ...దనరఁగ' నను దో నిదర్శనాలంకారము. (ఇచట గోపురాగ్ర సువర్ణకలశముల నాకాశగంగా కమలములుగా నుత్పే క్షింపుటవలన స్వరూపోత్పేక్ష యని కొందము.) అచట సింహప్రతిమాస్థాపనమునకు దిగ్గజకరప్రసారణనిష్పత్తి ఫలముగా నుత్పేక్షింపుటచే ఫలోత్పేక్షయు నలంకారము.

సీ. ఘనులఁగొండలపాలుగాఁ జేసినకొఱంత, ద్విజరాజు నెపుడుఁ గుంగేదించుకొదువ
కువలయంబు దినంబుఁ గే గూల్చునాడిక బంధు,జీవ మామోదిగాఁ గే జేయనినడి
కల్యాణగోత్రంబుగే గరిమ వంచినదూఱు, సరసుల నింకించుగే పరుసఁదనము
దానికేల్వసులక్ష్మిఁగే బూనఁ జేయనిఱట్టు, తమ్ములఁబంకా ప్తిఁ గే దార్చునగడు

తే.నలువవారించుకొనియెఁదగే న్నగరసతుల, నెఱిగురులుముద్దుమోములుగే నిడుదగన్ను
లలఁతిమోవులు బిగిగుబ్బగే లరిదినాభు, లలరుతొడలును మృదుపదంగే బులునొనర్చి.

అ. నలువ=బ్రహ్మ,ఘనుల...కొఱంత—ఘనులనఁగా మహాత్ములను మేఘములును-మహాత్ములయినవారిని కొండలపాలుగాఁజేసిన తక్కువయని యర్థము. మేఘములను గొండలయందు వ్యాపింపఁజేసినాఁడని భావము.ద్విజ... కొదువ—ద్విజరాజనఁగా బ్రాహ్మణోత్తముఁడును జంద్రుండును-బ్రాహ్మణోత్తముల నెల్లకాలమును దుఃఖపడునట్లు చేసిన లోపమనుట-చంద్రునిఁ బ్రతిపక్షమందును గృశింపఁజేసినాఁడని భావము. కువలయంబు...నాడిక—కువలయమనఁగా భూవలయమును కలువయును-భూవలయమును బ్రతిదినమును గూలిపోవునట్లు చేయు నపవాదమనుట-కలువలను బగటిపూఁట ముకుళింపఁజేసినాఁడనిభావము.బంధు...నడి—బంధుజీవమనఁగా బంధుజనులజీవనమును మంకెనపువ్వును-ఆమోదమనఁగా సంతోషమును పరిమళమును-బంధుజనుల జీవనమును సంతోషయుక్తమయినదిగాఁజేయనినింద యనుట-మంకెనపువ్వును బరిమళములేకుండఁజేసినాఁడని భావము. 'బన్ధూకో బన్ధుజీవకః' అమ.

కల్యాణ...దూఱు—కల్యాణమనఁగా మంగళమును బంగారమును-గోత్రమనఁగా వంశమును బర్వతమును - మంగళకరమైన వంశముయొక్క గౌరవమును బోఁగొట్టిన దూషణ మనుట - బంగారుపర్వతముయొక్కయున్నతినివంచి శివునకు విల్లుగాఁజేసినాఁడనిభావము. సరసుల...దనము—సరసులనఁగా రసికులును కొలఁకులును, రసజ్ఞులయినవారిని ముడుంగఁజేసిన (అనఁగాఁ దగ్గుపఱిచిన) కఠినత్వమనుట - కొలఁకుల నెండకాలమందు నింకిపోవునట్లు చేసినాఁడనిభావము. దాని...అట్టు - దానియనఁగా దాతయును ఏనుఁగును-కేలనఁగా హస్తమును గజతుండమును-వసులక్ష్మియనఁగా ధనసంపత్తియు కాంతిసంపత్తియును - దాతయొక్క హస్తమును ధనసంపద వహింపఁజేయక పోయినసడియని యర్థము - ఏనుఁగు తుండమును గాంతి సంపదఁ వహింపకుండఁ జేసినాఁడని భావము.తమ్ముల...నగడు—తమ్ములనఁగా సోదరులును తామరలును, పంకమనఁగా పాపమును బోంపియును-సోదరులను బాపమునొందించిన రవ్వయనుట - తామరలను బురదపాలుచేసినాఁడని భావము.

తత్ నగరసతుల = ఆపట్టణపు స్త్రీలయొక్క, నెఱికురులు = నెఱులుగల తలవెండ్రుకలును - లేక చక్కనయిన తలవెండ్రుకలును, ముద్దుమోములు = మనోహరములయిన ముఖములును, నిడుదకన్నులు = సోగలయిన కన్నులును, అలఁతిమోవులు = సన్నని పెదవులును, బిగిగుబ్బలు=బటువైనకుచములును, అరిదినాభులు = వింతయైనపొక్కిళ్లును, అలరుతొడలు = ఒప్పయిన తొడలును, మృదుపదంబులు = మెత్తనయిన యడుగులును, ఒనర్చి = సృజించి, వారించుకొనియెఁ=పోఁగొట్టుకొనెను.ఘనులఁగొండలపాలుగాఁజేసినకొఱంత మొదలుగాతమ్ములఁబంకాప్తిఁదార్చునగడు వఱకుఁగల

యుపశాదములను అవ్వల నన్నిటిని నివారించుకొన్నాఁడని యర్థము. మేఘములు మొదలయినవానిని నెఱికురులు మొదలయినవిగా సృజించినాఁడని భావము. ఇట శిరసు మొదలుగా పాదమువఱకు వర్ణనము. 'మానవా మూళితో వర్ణ్యా దేవాశ్చరణకః స్మృతాః' యని కవిశిక్ష.

ఆపట్టణస్త్రీలు మేఘములవంటినల్లని నెఱికురులును, చందురునివంటిముద్దుగులుకు మొగములును, కలువరేకులవంటి సోగలయినకన్నులును, మంకెనపువ్వువంటి యెఱ్ఱని పెదవులును, బంగారుకొండలవంటి బటువులయినచన్నులును, కొలఁకులవంటి లోఁతులయిన పొక్కిళ్లును, ఏనుఁగు తొండములవంటి చక్కని తొడలును, తామరపువ్వులవంటి మిత్తినియడుగులును గలవారని ఫలితార్థము. ఇందు శ్లేషమహిమచేత మహాపురుషాదులుగా నధ్యవసింపఁబడిన మేఘాదులతో పట్టణస్త్రీల చికురాదులకుఁ దాదాత్మ్యము ప్రతీతమగుటచేత రూపకము వ్యంజితమగుచున్నది. మేఘాదులకును జికురాదులకును గ్రమంబున నన్వయము గలుగుటచే యథాసంఖ్యమలంకారము. లోకమునం దొకానొకఁడు చిరకాలము దుష్కర్మశతములనుజేసి పిదప నేదేనొక సుకృతమువలన వివేకమునొంది మంచికర్మముల నాచరించి పవిత్రుఁడగుచున్నాఁడు. బ్రహ్మాయం దీవృత్తాంతము నారోపించుటవలన సమాసోక్తియు నలంకారము. 'తమ్మాల్' అనుచోట ప్రత్యయాంతమ్ము శ్లిష్టము.

మ. పురిపూఁదోఁటలతావి మిన్నలమ వేఁల్పుల్ మెచ్చి తద్భాజభా
స్వరసంతానములన్ దివిం బెనుప నాకేసంతానముల్ దివ్యని
ర్ఝరిణీ నిర్మలవారిపూరపరిపోషం బందియుం దన్మహా
తరులక్ష్మీ పరిపూర్తిఁ గాన కెసఁగెం గే తత్కల్పశాఖిప్రథన్. 107

అ. పురి...తావి—పురి=అధిష్ఠానపురమందలి, పూదోఁటలతావి = పువ్వుతోఁటలయొక్క పరిమళము, మిన్నలమన్ = ఆకాశమును గ్రమ్మికొనఁగా, వేల్పుల్ = దేవతలు, మెచ్చి=ఆపరిమళమునుమెచ్చి, తత్...సంతానములన్ - తద్భాజ = ఆ పువ్వుచెట్లయొక్క, భాస్వర=ప్రకాశించుచున్న, సంతానములన్ = పిలుకలను, దివిన్ = స్వర్గమందు, పెనుపన్ = నాటివర్ధిల్లఁజేయఁగా, ఆసంతానములు = ఆపిలుకలు, దివ్య...పోషంబు— దివ్యనిర్ఝరిణీ=ఆకాశగంగయొక్క, నిర్మల=స్వచ్ఛమయిన, వారిపూర = జలసమృద్ధిచేత, పరిపోషంబు అందియున్ = మిక్కిలిపోషణమునుజెందిన దయ్యును, తత్...పూర్తిన్—తత్ = ఆమొదటి గొప్పచెట్లయొక్క, లక్ష్మీపరిపూర్తిన్=శోభనమృద్ధిని-సిరిపెంపును, కానక=పొందజాలక - వాని పూర్ణత్వమునుగానక వాని సంతానత్వమును మాత్రమే గలిగియని భావము. తత్...ప్రథన్—తత్+కల్ప=వానికంటెఁ గొంచెముతక్కువైనవియను, ప్రథన్ = ప్రసిద్ధిచేత, ఎసఁగెన్ = ప్రకాశించెను. కల్పప్రత్యయ మిట ఈషదసమాప్తియందుఁ బ్రయుక్తము. దేవతావృక్షము లయిదింటికిని గల్పములని వ్యవహారముగలదు. కనుక, సంతానములు తత్కల్పశాఖిప్రథన్ ఎసఁగెన్ అనఁగా ప్రసిద్ధమైన కల్పవృక్షవ్యవహారములచేతఁ ప్రకాశించెను అని భావము. కల్పవృక్షములని ప్రసిద్ధముగా బిలువఁబడుచున్న వనుట.

ఆ పట్టణము నుద్యానవనములందలి వృక్షములు స్వర్గమందుండెడు కల్పవృక్షములకంటె నతిశయించియున్నవని తాత్పర్యము. పూఁదోఁట 'ప్రాఁతాదులతోలియచ్చు మోఁదిపర్ణంబులకు లోపంబు బహుళంబుగా నగు'ననుసూత్రముచేత తొలియచ్చుమోఁదిపర్ణమగు తకారమునకు లోపమురాఁగా'లుప్తశేషంబునకు నుగాగమంబగు' ననుసూత్రముచేతను ఆనుగాగమమునకు 'బిందు సంశ్లేషంబులు విభాషనగు' ననుసూత్రముచేత ననుస్వారాదేశమునురాఁగా పూఁదోఁటయని రూపము కలిగెను. పురిపూఁ

దోఁటలతావి యాకాశమువఱకు వ్యాపించుటఁబట్టి యే దేవతలుమెచ్చి వానిపిలుకలను దేవలోకమునఁ బెంచిరని తెలియునది. ఇచట దేవవృక్షములకు యోగముచేఁ గల్పశాఖిత్వమును వర్ణించుటచే నలంకారము నిరుక్తి. పురిపూఁదోఁటలందలి చెట్లపిలుకలను దివినిబెంచుటయు గంగాజలము పాతించుటయునను సంబంధము దేవతలులేకుండియును జెప్పుటచే అతిశయోక్తి.

[తత్ కల్పశాఖిప్రథన = తత్ =ఆపుర వృక్షములకంటె, కల్ప = ఇంచుక తక్కువయైన, శాఖి=వృక్షములు,అనెడి ప్రథచేతన =వ్యవహారముచేత, తత్ =ప్రసిద్ధమైన, కల్పశాఖి=కల్పవృక్షములనెడి ప్రథన =వ్యవహారముచేత, ఎసఁగెనని ఆ వృత్తి-ఆ చెట్లకంటె కల్పములు (తక్కువయైనవి) అనుమాటయే కల్పవృక్షము లనుపేరుగా పరిణమించినదనుట. మొదటి యర్థమున తచ్ఛబ్దము ప్రకారాంతరపదము; రెండవదాన తచ్ఛబ్దము ప్రసిద్ధిపరము] సోమకవి. 'మన్దారః పారిజాతకః - సన్తానః కల్పవృక్షశ్చ పుంసివా హరిచన్దనమ్' అన్నట్లు దేవవృక్షములు సంతానములనియుఁ గలవు; పురితరువుల సంతానములు కావుననే యవి సంతానములను పేరొందెననియు సారస్యము. ఇట నిరుక్తి. దేవవృక్షములైదింటికిని కల్పవృక్షములను సామాన్య వ్యవహారముగలదు 'రరాజ ధామ్నా రఘు సూనురేవ కల్పద్రుమాణా మివ పారిజాతః' (రఘు). కాన యాసంతాన (వృక్ష)ములకు కల్పశాఖి ప్రథ కలిగెననియు భావము సూచితము.

సీ. పొన్నపూ వెడినేలఁ గొ బొదవితేచెలి యది, పొడమె బల్దీవిపైఁ గొ బొదువవలదె
చెలువమాటితివేల గొ కలువచా లదియుఁ గ,ప్పఁగరాదె మిన్నుల గొ బావికడది
మొగడతమ్ముల నేల గొ మూసితే సతి మూయఁ,దగదెమానసభూని గొ దానములవి
తరుణిపూ రెమ్మయె గొ త్తవదేల యది హేమ, శిఖరిదాపుది బయల్ గొ సేయఁదగునె
తే. యన్నుచు రసమర్మసరసోక్తు గొ లాడునట్టి, జట్టికాండ్ర యథోచిత గొ సరసవచన
రచనఁదేల్చుచు వివిధవిగ్రభమము వఱల, విరులు విలుతురు పుష్పలాగ్వికలువీట.

అ. ఇం దధిష్ఠానపురమునఁ బువ్వులమ్మెడు పడుచులతోఁ బువ్వులు గొనవచ్చినకోడెకాండ్రు పలికెడి మర్మగర్భిత నర్మవాక్యములకు నావిధమునసే ప్రత్యుత్తరములిచ్చుచు వారు పువ్వులమ్మిట వర్ణించుచున్నాఁడు. పొన్న ... బొదువవలదే—ఇచటఁ బొన్నపూవుపమానము - నాభియుపమేయము. బల్దీవియుపమానము-జఘనముపమేయము.ఉపమానపదములచే ఉపమేయములను గ్రహించునది. నాభిని ఒడిలోఁ గనఁబడకుండఁ బొదువు కొన్నావేమే యని మర్మము పొన్నపువ్వును జూపకయొడిలో దాఁచినావేమేయని మర్మగర్భితమయిన నర్మము. ఇది జట్టికాండ్రప్రశ్నము.(పుష్పలావికలయుత్తరము) అది=ఆనాభి, జఘనముమీఁదఁ బొడమెను, బొదువవలదా యని మర్మము. ఆ పొన్నపువ్వు బలువైన ద్వీపాంతరమునందుఁ బుట్టినదిగాన యపురూపమయినది. దానిని దాఁపవలదాయని మర్మగర్భితమయిన నర్మము. ఇట్లే మీఁదనెల్లను నర్మమర్మములను బ్రశ్నోత్తరములు తెలియునది. (జట్టి) చెలువ...చాలు-ఇట కలువచా లుపమానము-నూఁగారుపమేయము.చక్కనిదానా, నల్లగలువలచాలు కప్పిపెట్టితివేలయని నర్మము. నూఁగారు కప్పిపెట్టితివేమేయని మర్మము. (పుష్ప)అదియు... కడది—మిన్ననఁగా నడుము-బావియనఁగానాభి. కనుక మిన్నులబావియనఁగా నడుముపయినున్న నాభి. ఆకలువచాలు, మిన్నులబావికడది = ఆకాశగంగ దాపుదిగనుకఁ గప్పిపెట్టఁ దగదాయని నర్మము. ఆనూఁగారు నడుముపైనున్న నాభిదాపుదిగనుకఁ గప్పిపెట్టఁదగదాయని మర్మము. (జట్టి) మొగడ...సతి—మొగడతమ్ము లుపమానము - గుబ్బచన్ను లుపమేయము. చిన్నదానా! తామర

మొగ్గల నేలమూసిపెట్టితివేయని నర్మము. గుబ్బచన్నుల నేలమూసిపెట్టితివేయని మర్మము. (పుష్ప) మాయ...లవి—మానసభూమియనఁగా వక్షస్థలము తన్ని క్షేపములనికాని మానసభూ! అనఁగా మన్మథుఁడు, తన్ని క్షేపములని కాని యర్థము. అవి=ఆతామరమొగ్గలు, మానసభూనిధానములు = మానససరోభూమియందలి నిక్షేపములు, మూయఁదగదే=మూసిపెట్టఁగూడదాయని నర్మము. అవి=అగుబ్బచన్నులు, మానసభూ నిదానములు=వక్షఃస్థలమం దుండునవి-లేక మన్మథుని నిక్షేపములయినవి,కనుక మూసిపెట్టఁ గూడదాయని మర్మము. (జట్టి) తరుణి.. వదేల-ఇట పూరెమ్మయుపమానము - చేయి ఉపమేయము. మేరు వుపమానము, స్తనము లుపమేయము. తరుణి=లేఁతవయసుగలదానా,పూదీఁగె యేల యొత్తవే యని నర్మము. చేయి నేటికొత్తవేయని మర్మము. (పుష్ప)అది=ఆపూరెమ్మ, హేమశిఖరిదాపుది=మేరుపర్వతము పొంతనుండునది, బయల్ సేయఁదగునె = బయలు పఱుపవచ్చునాయని నర్మము. చేయి చన్ననకుఁ బొంతనున్నది బయలుపుచ్చవచ్చునా యని మర్మము.

అనుచుక్ = ఈలాగునఁ బలుకుచు, రసమర్మసరసోక్తులు=మోహారస గర్భితములయిన సరస వాక్యములు, ఆడు జట్టికాండ్రక్ =పలుకునట్టి పువ్వులు కొనవచ్చిన కోడెకాండ్రను, యథోచిత... రచనక్ —యథోచిత=వానికిఁ దగినట్టి, సరసవచన = రసవంతములయిన వాక్యములయొక్క, రచనక్ = కూర్పుచేత, తేల్చుచుక్ = ఆనందింపఁజేయుచు, వివిధవిభ్రమము = నానావిధమయిన విలాసము, వఱలక్ =ఊల్లసిల్లుచుండఁగా, వీటక్ =ఆయధిష్ఠానపురమందు, పుష్పలావికలు=పువ్వులఁగోసెడు స్త్రీలు, విరులువిలుతురు = పువ్వులు అమ్ముచుందురు. ఇట నాభిమొదలయిన విషయముల నిగరణముచేత రూపకాతిశయోక్తి యలంకారము.

మ. అమరుం దత్పురిచెంతఁ గాంతకనకా ర్జాలంబరోలంబశో
క్తిమతీవాహిని సారసారణులు త ర్తే్కదారకోదారస
స్యము ముక్కారును బండఁజేయ దివివా ర్రల్ వీటిసత్రాన్నభా
గము లాసింపఁగ దత్సురాలయనదీ ర్ఖ్యాతిక్ విడంబించుచున్. 109

అ. తత్పురిచెంతక్ =ఆపట్టణమునకు సమీపమందు, కాంత.. రోలంబ-కాంత=మనోహరములయిన, కనక+అబ్జ=బంగారు దామరలే, ఆలంబ= అవలంబనముగాఁ గలిగిన - బంగారుతామరలందెప్పుడునుండు, రోలంబ=తుమ్మెదలు గలిగినదియైన-'ఇన్దిన్దిర శ్చఞ్చరీకో రోలమ్బో బమ్భరశ్చసః' అమ. ఈవిశేషణము శుక్తిమతీనదికిని ఆకాశగంగకును సాధారణమైనది. శుక్తిమతీవాహిని = శుక్తిమతియను పేరుగలనది, సారసారణులు—సార=బలమయిన, సారణులు=కాలువలు, 'సారణీచాల్వసరితి' విశ్వ. తత్ ...సస్యముక్ -తత్ = ఆపట్టణమందలి, కేదారక = వరిమళ్లయొక్క, ఉదార=గొప్పవియగు, సస్యము=పైరును, ముక్కారును=మూఁడుకారులయందును, పండక్ చేయక్ =పండునట్లు చేయుచుండఁగా,దివివారల్ =స్వర్గమునకు సంబంధించినవారలు-అనగా దేవతలు,వీటిసత్రాన్నభాగములు—వీటి=ఆపట్టణమందలి, సత్ర=యజ్ఞములందలి, అన్నభాగములు=ఆన్నముయొక్కపాళ్లు-అనఁగా హవిర్భాగములు - ఆసింపఁగక్ = కోరఁగా - కోరినవారై యాపట్టణమునకు వచ్చియుండఁగా, కాలువలు బలవంతములై పైరును మూఁడుకార్లునుబండించుచుండుటవలనధాన్యసమృద్ధింబట్టి యజ్ఞము లెడతెగక యందుఁ జరుగుచుండుననియు, ఆ యజ్ఞములందలి హవిర్భాగములను గొనదేవత లెప్పుడు వచ్చియుందురనియుఁ దెలియునది. 'సత్రమాచ్ఛాదనే యజ్ఞే సదాదానేవనే ఽపిచ' అమ. తత్ ...ఖ్యాతిక్ —తత్సురాలయనదీ = ఆ సుప్రసిద్ధమయిన దేవలోకమందలి

నదియగు గంగయొక్క, ఖ్యాతిక్ = ప్రసిద్ధిచేత, విడంబించుచుక్ = ప్రకాశించుచు, లేక ఖ్యాతిక్ = ప్రసిద్ధిని, విడంబించుచుక్ = అనుకరించుచు, 'పుర మెప్పుక్ మహికంతహారతరళ స్ఫూర్తిక్ విడంబించుచున్' అని ప్రయోగము - అమరుక్ = ఒప్పుచుండును.

'సురాలయనదీ' హవిర్భాగములకొఱకు దేవత లెప్పుడు నాపట్టణమందే యుండుటచేఁ బట్టణము సురాలయముగా నుండును గనుక శుక్తిమతీనదియు సురాలయనదివలెనుండుననుట. 'కనకాబ్జ' బంగారు తామరలు గలిగియుండుటవలనను సురాలయనదీఖ్యాతిని విడంబించుచు నమరునని యాశయము. అనఁగా ఆపురిపొంత శుక్తిమతీనది ప్రవహించుచుండును. అది గొప్పనది గనుక నందుండి బలువయిన కాలువలు నలుగడలఁ బాఱుచుండుటచేఁ బంటలు మూఁడుకార్లును బండుచుండును. ఆపంటల పెంపునుబట్టి యందు యజ్ఞము లెడతెగక జరుగుచుండును. ఆ యజ్ఞములందు హవిర్భాగములు గొనుటకై దేవతలెప్పుడు నచట వచ్చియుందురు. ఆశుక్తిమతిలో బంగారుదామరలు పూఁచును. ఆ పట్టణము స్వర్గపట్టణమువలెనే యుండునని తాత్పర్యము. ఇట శుక్తిమతి సురాలయనదీ ఖ్యాతిని విడంబించునని సామ్యమును వర్ణించుటచేత నుపమయలంకారము. 'సురాలయనదీ' అనునది సాభిప్రాయము గాన పరికరాంకురమును.

శా. వీటక్ మీఁటగుజోటు లేటివఱదక్ వేమాఱుఁ గ్రీడింపఁ దా
త్పాటీరాంకసపంకశంఖగత ము క్తాశ్రేణి యవ్వాసనం
బాటించుక్ మృగనాభిపంకయుతభా భామాకంబుకంఠా ప్తి నై
నాటక్ మిన్కులు గల్గువారి కగుజ న్మస్థానసౌఖ్యోన్నతుల్. 110

అ. వీటక్ =ఆపట్టణమందు, మీఁటు అగుజోటులు=మిన్నలయిన స్త్రీలు, జోటిశబ్దము యోషిచ్ఛబ్దభవము, ఏటివఱదక్ =శుక్తిమతీనది ప్రవాహమందు, వేమాఱుక్ =పలుమాఱును, క్రీడింపక్ = జలక్రీడలాడఁగా-జలక్రీడలాడుచుండుటచేత ననుట, తత్ ...శ్రేణి-తత్ =ఆస్త్రీలదయిన - ఆస్త్రీలు చనుగుబ్బలయందు నలందినట్టి, పాటీర=శ్రీచందనమే, అంక=చిహ్నముగాఁ గలవియు - దానిచేఁ బరిమళించునవి యనుట, సపంక=బురదతోఁగూడినవియు-బురదతోఁగూడి నల్లనైనవియు ననుట, అగు, శంఖ=నదియందలి శంఖములను, గత = పొందిన -అనఁగా నాశంఖములందుఁబుట్టిన. ముక్తాశ్రేణి=మౌక్తికసమూహము, అవ్వాసనక్ =ఆసంస్కారముచేత, మృగనాభి...కంఠాప్తిక్ =మృగనాభిపంకయుత=కస్తూరికా పంకముతోఁగూడిన-అనుకయినకస్తూరి నలందినట్టియనుట, ఇది కంఠములకు విశేషణము, భామా=స్త్రీలయొక్క, కంబుకంఠ=శంకువలె మూఁడురేఖలతోఁగూడిన కంఠములయొక్క, ఆప్తిక్ =ప్రాప్తిని, (కంబుకంఠమనఁగా కమ్బుగ్రీవ-అనఁగా 'కమ్బుగ్రీవా త్రిరేఖాసా' అమ. అని మూఁడురేఖలు గలకంఠము-ఇట్టి కంఠముయొక్క ప్రాప్తిని), పాటించుక్ = పొందును. అనఁగా జలక్రీడలాడు స్త్రీలచందనము తగిలి పరిమళించుచున్న నల్లనిబురదతోఁ గూడినవై మూఁడుచుట్లు గలిగియున్న శంఖములందు మునుపుండినవి కావున అపూర్వవాసనచే పరిమళించుచున్న నల్లనికస్తూరితోఁగూడి మూఁడురేఖలుగలిగి ఆశంఖములకుఁ బ్రతినిధులుగానున్న స్త్రీకంఠప్రదేశములను బొందుచున్నవనుట. పాటీరము నదీగర్భస్థములగు శంఖములనుబొంది పరిమళింపఁజేయునంత బాహుళ్యము కలిగియుండుటకై దాని నలందినజోటులు 'మీఁటు'అగుటయు వారు క్రీడించుట 'వేమాఱు' అగుటయుఁ జెప్పఁబడినది-ధీనిచే సామాన్యమగు లౌకికన్యాయముచే సమర్థించుచున్నాఁడు. ఏనాటక్ ...సౌఖ్యోన్నతుల్ -మిన్కులనఁగా ధనములును గాంతులును, మిన్కులు గల్గువారికిక్ = ధనములు గలవారికి, ఏనాటక్ - ఏదేశమందును, జన్మస్థాన = పుట్టిన

చోటఁ గలిగియుండిన, సౌఖ్య + ఉన్నతుల్ = సుఖాతిశయములు, కలుగును, ధనవంతు లేదేశము నకుఁ బోయినను వారికిఁ బుట్టినచోటఁగల సౌఖ్యములు తప్పక కలుగునని యర్థము. మిక్కిలుగల వారనఁగా-ముత్యాలు కాంతులుగలవియని భావము, ముత్యాలుకాంతులుగలవియగుట శ్లేషముచే ధనములు గలవియనుటగా నధ్యవసించి ధనముగలవారి కెచ్చటఁబోయినను జన్మస్థాన సౌఖ్యములు గలుగును, గావున, నట్టిముత్యములకును, పుట్టుచోటగు సంకువులందున్నపుడు వాసనగల నల్లనిబురద తోడి మూఁడురేఖలుగలవాని పొత్తుగలిగియుండునట్లు స్త్రీకంఠములందున్నపుడును వాసనగలనల్లని కస్తూరితోడి మూఁడురేఖలుగలవాని పొత్తుగలిగియున్నదని సమర్థించినాఁడు. ఋక్తిమతీనది గర్భ మందలి శంఖములందలి ముక్తాఫలములు పురకాంతల కంఠదేశములందు హారములై ప్రకాశించునని ఫలితార్థము. శంఖములందు ముత్యములు పుట్టుట రత్నశాస్త్రప్రసిద్ధము.

క. వరజనితశంఖమౌక్తిక, మరయఁగపోతాండభాతి ♦ నత్యుజ్జ్వలమై
పరఁగు నది మంత్రసాధన, పరులకుఁ దక్కంగ దుర్ల ♦ భం బితరులకున్.

ఇట ముక్తాశ్రేణియొక్క పురస్త్రీకంఠప్రాప్తికి శంఖోత్పత్తివాసనహేతువుగా వర్ణించు టచే హేతూత్ప్రేక్షయు 'ఏనాటఁ...సౌఖ్యోన్నతుల్' అను సామాన్యముచే ప్రకృతార్థమును సమర్థించుటచే అర్థాంతరన్యాసము నలంకారములు.

తా. ఆపట్టణమందు మిన్నలయిన స్త్రీలు ఋక్తిమతీ నదియందుపలుమాఱుగ్రీడించుచుందురు. వారలలందినచందనము నదిలోనున్న శంఖములకు నంటి యందలి ముత్తెములు పరిమళించుచుండును. ఆస్త్రీలాముత్తెములను హారములుగాఁ గ్రుచ్చి ధరించుచుందురు.

ఉ. చెన్నగునన్నదీపులిన కే సీమల దాఁగిలిమూఁత లాడుచుఁ
వెన్నెలరేలఁ గప్పురపు కే విప్పటనంటులనీడ నీఁగు రా
కన్నెల రోయునన్నులకుఁ కే గన్నులు మూయుఁ దదీయవాసనల్
మన్ననఁగాంచి కప్రపుదు కే మారము రేఁచుసమీరడింభముల్. 111

అ. కప్రపు...డింభముల్—కప్రపుదుమారము=కర్పూరధూళిని, రేఁచు=ఎగరఁ జిమ్ముచున్న, సమీరడింభముల్=మందమారుతములు-కూనగాడ్పులు-పిల్లలును, ఇటసమీరడింభములనెడి డింభము లని రూపకాలంకారము. చెన్నగు...సీమలఁ -చెన్నుఅగు=చక్కనగుచున్న, అన్నదీ=ఆఋక్తిమతి యొక్క, పులినసీమలఁ=ఇసుకదిన్నెల ప్రదేశములందు, దాఁగిలిమూఁతలుఆడుచుఁ=డాఁగురుమూఁ తలనెడి యాట నాడుచు, వెన్నెలరేలఁ=వెన్నెలుగల రాత్రులందు, కప్పురపువిప్పటనంటులఁ= గొప్పవియైన కర్పూరపు టరఁటిచెట్లయొక్క, నీడను = నీడయందు, ఈఁగురాకన్నెలఁ= దాఁగి యుండునట్టి రాచకన్నియలను' రోయు అన్నులకుఁ= వెదకునట్టి స్త్రీలకు, తదీయవాసల్= దాఁగి యున్న కన్నెలవియగు దేహవాసనలను, మన్ననఁ= మన్ననచేత, కాంచి = గ్రహించి, కన్నులు మూయుఁ=కన్నులుగప్పును. అనఁగా దాఁగియున్న రాచకన్నెల వాసనలను వారి మన్ననచేఁ దాము పడసినవై యందులకుఁ బ్రత్యుపకారముగా వారికి సహాయముచేయఁగోరి యా స్త్రీలను వెదకవచ్చిన స్త్రీలకుఁ దాము రేఁచిన కర్పూరపుదుమ్ముచేఁ గన్నులు కనఁబడకుండఁజేయునని యర్థము. సమీరములు తామును డింభములగుటచే వారితోఁగూడి యిట్లాటలాడినవని యాశయము.

దాఁగిలి మూఁతలాటకు అన్నది పులినసీమలు 'చెన్ను' అగుటచేఁ దగినయెడ లైనవి; 'రేలు వెన్నెలలు' గలిగియుండుటచేఁ దగిన తఱిత లైనవి. అనంటులు విప్పగుటచే తమక్రిందఁ దాగుటకు

అనువయ్యెను. కప్పురపుటనంటు లగుటచే కప్పురపుదుమార ము చేఁచుటకు వీలయ్యెను. మఱియు నా సమారడింభములు దాఁగిన కన్నెల వాసనలను బడయుటచే ఆకన్నెలవంటివేయై వారివలె వెదకుకన్నెలఁ గన్నులుమూసినవనియు వ్యంజితము. దాఁగిలిమూఁతలనఁగా ఒకతి కూర్చుండి ముందుగా నొకతె కన్నులు గట్టిగామూసి పట్టికొనియుండఁగాఁ దక్కినపడుచులు పోయి యెక్కడెక్కడనో దాఁగియుందురు. అప్పుడు కన్నులు మూయంబడినదానిని విడిచిపెట్టఁగా నదిపోయి దాఁగినవారిని వెదకి యందెవతిని దాఁకునో యాతాఁకఁబడినది దాఁకినదానివలె దాను గన్నులు మూయించుకొని దాఁగినతక్కినవారిని వెదకును. ఇట్లు ఆటసాఁగుచుండును. మఱియు సమారడింభములు దాఁగిన కన్నెలవాసలను గాంచుటచే నాకన్నెలకంటె నవివేఅగుట ననఁగా విశేషముగలవి యగుట తోఁపమి యిచటఁ బ్రతీతమగుటచే సామాన్యాలంకారము వ్యంగ్యము. అది కన్నులు మూయుట యనువాచ్యమునకు నంగమగుటచే గుణీభూతము. వెదకు కన్నెల కన్నులుమూయుటకు దాఁగినకన్నెలవాసనలు గాంచుట హేతువుగా నుత్ప్రేక్షించుట ప్రతీతమగుచున్నది. గాన హేతూత్ప్రేక్షయు గమ్యమగుచున్నది. 'మన్ననఁ' ఆదరముతో నావాసనలు పడసినందుననే ప్రత్యుపకారముగా కప్రపుదుమ్మురేచి వెదకుకన్యల కన్నులుగప్పుట. ఇట ఉపకారమునకుఁ బ్రత్యుపకృతి నేయువాని వృత్తాంతమును స్ఫురించుటచే సమాసోక్తియు.

[డింభపదము గౌణార్థమును ముఖ్యార్థమును జెప్పుచున్నది. ముఖ్యార్థము చెప్పినపుడు దుజం తమేకాని ముప్రత్యయాంతము గానేరదు. తదుక్తమహోబలపతినా 'పోతః పాకోఽర్భకోడిమ్భః పృథుక శ్శాబకశ్శిశు' రిత్యమరః ఇత్యభిధానోక్తిషు అర్భకడిమ్భకాదిశబ్దానాం కేషాంచి న్నపుంస్త్వ వివక్షాయాం డుజ్ స్యాదేవ డింభకుఁడు ఇత్యాదీతి' కనుక నిక్కడ లింగవ్యత్యాస మంగీకరించి చెప్పవలెను.] సోమకవి.

చ. వలనగు నమ్మహాతటిని నీ వారి నవారితకేళిఁ జల్వకాం
తల చనుమిట్టలం దొఱఁగు నీ దట్టపుఁదట్టుపునుఁగు వాసనల్
చిలుకుచు వీటిరాజనపుఁ నీ జేలకు దిద్దినకాల్వవెంట రా
దళముగ వానియప్పునుఁగు నీ తావులె వల్చుఁ దదీయధాన్యముల్, 112

అ. వలను...వారిక -వలనుఅగు=యుక్తమయిన, అమ్మహాతటినివారిక =ఆమహానదియొక్క జలమందు, అవారితకేళిక చల్వు=అడ్డములేనట్లుగా జలక్రీడలాడుచుండెడు, కాంతల=స్త్రీలయొక్క, చనుమిట్టలక =మిట్టచన్నులవలననుండి, తొఱఁగు... పునుగు-తొఱఁగు=వీడుచున్న, దట్టపు=దట్టమయిన, తట్టుపునుంగు, వాసనల్ చిలుకుచుక =పరిమళములు వెదచల్లుచు, వీటిరాజనపుచేలకుక =ఆపట్టణమందలి రాజనాలుపండువరిచేలకు, దిద్దిన=పాఱునట్లు తీర్చఁబడిన, కాలువవెంటక =కాలువవెంబడిని, రాక =రాఁగా, చేనుశబ్ద నువర్ణలోపము బహువచనమున వైకల్పికమగుట తెలియునది. దళముగక =బలముగాక, ఆని=ఆపునుఁగును గ్రహించి, లేక 'నాని'=ఆపునుఁగునందు మిక్కుటముగాఁ దోగి, తదీయధాన్యముల్ =ఆరాజనపు ధాన్యములు, ఆపునుఁగు తావులె = ఆపునుఁగువాసనలనే, వల్చుక =వాసనగొట్టును.గుబాళించుననుట, ఆపునుఁగు వాసనలనే వెలయించుననుట. కాంతలానది యందుకేళి 'అవారితముగా' సలుపుటవలన తట్టుపునుంగు 'దట్టముగా'దొఱఁగఁగా నదికాలువవెంటను బోయి ధాన్యములనాన్చునంత బాహుళ్యము గలవి యగుచున్నది. 'వల్చు' అనుటకు 'తనువుమినొ్వల వల్చు' 'వసవల్చు బాలకుఁడు' ఇత్యాదులు ప్రయోగములం దెలియునది. ఇటధాన్యములకు పునుంగు గంధముతో సంబంధములేకున్నను సంబంధమును వర్ణించుటచేత నలంకారమతిశయోక్తి.

చ. పగడపుఁజిట్టులక్ మనికి ర్ పట్టుగఁ గట్టిన పట్టుజీనువుల్
జిగిబిగి మించుచంచువులఁ ర్ జించినచో రసపూర మూఱఁ జె
న్నగు రసదాడిగుంపులు పు ర్ రాంతికసీమలశాలిపాలికా
జగదభినంద్యగానరస ర్ సంగతిఁ గన్నుల నీరు గన్గతిన్. 113

అ. పడగపుఁజిట్టులక్ =శుక్తిమతీ నదితీరమందున్న పగడపుఁదీగల చిట్టిపొదలను, మనికి పట్టుగక్ =నివాసభూమిగా, కట్టినపట్టు జీనువుల్ =గ్రహించినట్టి పట్టుజీనువులు అనెడి పక్షి విశేషములు, జిగిక్ =కాంతిచేతను, బిగిక్ = కాఠిన్యముచేతను, మించు చంచువులక్ = అతిశయించు చున్న ముక్కులచేత, చించినచోక్ =చీల్చినయెడ, రసపూరము=రసప్రవాహము, ఊరక్ =ఊరు చుండఁగా, రసదాడిగుంపులు = తెల్ల చెఱుకుగుంపులు, పుర + అంతికసీమల = పట్టణమునకు దాపటి ప్రదేశములందలి, శాలి...సంగతిక్ —శాలిపాలికా=వరిచేలుకాచు పడుచులయొక్క, జగత్ + అభినంద్య = జగజ్జనులచే కొనియాడఁదగిన, గానరస = సంగీతరసముయొక్క, సంగతిక్ = అనుభవముచేత, కన్నులనీరు కన్గతిక్ = కన్నుల నానందబాష్పములు వహించినట్లు - కను అను మను ఇత్యాదులగు నుపర్ణాంతములు కొన్నిటికి సమాసంబునఁదుది యుత్వములోపించుట ప్రయోగంబులఁ జూపట్టుచున్నది-అన్వాడు, మన్నాగ్నిను, మొదలగునవి. చెన్నుఅగుక్ = ఒప్పుచుండును. కన్నులనఁగా గణుపులు నగును· కన్నులవిత్తుఁ డిత్యాదులు దెలియునది. పట్టుజీనువులు ముక్కులచేజీల్పఁగాఁ గన్నులం (గణుపులం) దయిన రసపూరోదయమును, రసదాడి గుంపులయందు కన్నుల యందు నానందబాష్పోదయముగా నుత్ప్రేక్షించినాఁడు. మఱియు గానరసమహత్త్వమున మోళ్లు చిగుర్చుట తాలుగరఁగుట మొదలయినవి కవిసమయ సిద్ధములు. కనుక నచేతనములయిన యిట్టు కాండములందు ఆనందబాష్పోదయము యుక్తమే. గానమునఁబ్రాఁకులుచిగుర్చుట 'పట్టిబ్రాఁకులుపల్లవింపగ' నిత్యాదులందు దెలియునది. అలంకార ముత్ప్రేక్ష. వరిచేనికాఁపరి పడుచులగానమేజగదభినంద్యమయియుండఁగా నందలి నాగరక ప్రవీణల సంగీత కౌశలాతిశయమునేమని చెప్పననియు నాశయము.

క. ఆరాజధాని కధిపతి, యై రాజిలు వసునృపాలుఁ ర్ డతఁ డసిధారా
ధారాధరధారాజల, భారాహత రాజహంస ర్ పద్మోదయుఁడై. 114

అ. ఆరాజధానికిక్ = ఆయధిష్ఠానపురమునకు, అధిపతియై = ప్రభువై, వసునృపాలుఁడు = వసురాజు, అతఁడు, అసి...పద్మోదయుఁడై—అసిధారా=ఖడ్గధారయనెడు, ధారాధర=మేఘమునకు సంబంధించిన, ధారాజలభార=ధారారూపమయిన యుదకభారముచేత, ఆహత = కొట్టఁబడిన, రాజహంస=రాజశ్రేష్ఠులయొక్క, పద్మా=సంపదయొక్క, ఉదయ=ఆభ్యుదయమనెడి, రాజహంస= రాజహంసలయొక్కయు, పద్మ = కమలములయొక్కయు, ఉదయుఁడై = అభ్యుదయము గలవాఁడై, రాజిలుక్ = ప్రకాశించును. మేఘములయొక్క ధారారూప జలభారము, రాజహంసలయొక్కయుఁ గమలములయొక్కయు నభ్యుదయము సెట్లు హరించునో యట్లె వసురాజుయొక్క ఖడ్గధార, రాజశ్రేష్ఠులయొక్క సంపదభ్యుదయమును హరించునని భావము. వర్షజలధారలు రాజహంసములకును పద్మములకును అనిష్టములౌట లోకప్రసిద్ధము. ఇట ఖడ్గాదులను మేఘాదిరూపముల రూపించుటచే నలంకారము రూపక. ఇది 'రాజహంస' అనుచో శ్లిష్టము.

సీ. తనయశోవిశదము కై క్తాసౌధపాళికి, నంబుదాయనము వా కై తాయనముగఁ
తనశౌర్యశిఖిశిఖా కై తతికి జాంబూనద, భూధరం బపరంజి కై పూదె గాఁగఁ
దనబలోద్ధతరజో కై దంభకుంభినికిఁదా, రాగ్రహంబులు గర్భ కై రత్నములుగఁ
దనదానధారాఖ్య కై వనధికి మిన్నేఱు, కల్లోలధుతవారి కై కణము గాఁగ
తే. దనవినూతనసుగుణసం కై తానవల్లి, సముదయంబున కంభోజ కై సంభ వాండ
భాండము లఖండఫలపరంకైపరలుగాఁగ, వఱలుభవ్యవిభావిభాకైవసుఁడువసుఁడు.

అ. భవ్య...వసుఁడు—భవ్య = ఉత్కృష్టమయిన, విభా = తేజస్సునందు, విభావసుఁడు= సూర్యుఁడయిన 'విభావసుర్గ్రీహపతిః' అమ. వసుఁడు=వసురాజు, తన...పాళికిక్ —తనయశః = కీర్తియనెడు, ముక్తాసౌధపాళికిక్ = ముత్యాలమేడలయొక్క సమూహమునకు, అంబుదాయనము = ఆకాశము, వాతాయనముగక్ = గవాక్షమగుచుండఁగా, అనఁగా సౌధముపొడవునకుఁ గ్రిందుగను విరివిని తక్కువగను గవాక్షముండును; కనుక ఆకాశమును గవాక్షమయ్యెననుటచే కీర్తియంతకంటె పొడవుగను విరివిగను వ్యాపించినదని భావము. మీఁద నెల్లనిట్లే గ్రహించునది. తన...తతికిక్ —తన= తనయొక్క, శౌర్య = ప్రతాపమనెడు, శిఖిశిఖాతతికిక్ = అగ్నిజ్వాలల సమూహమునకు, జాంబూనద భూధరంబు = బంగారుకొండ, అపరంజిపూదెగాఁగక్ = మేలిబంగారు పూసయగు చుండఁగా-బంగారుపర్వతమె పూసయంతయగునేని శౌర్యాగ్నికొలఁది యెంతయురువైనది యని దాని యత్యంత ప్రమాణమును దెలియునది.

దన...కుంభినికిక్ —తన = తనయొక్క', బల = సైన్య (పద ఘట్టన)ముచేత, ఊద్ధత = ఎగసిన, రజః = పరాగమనెడు, దంభకుంభినికిక్ = కృత్రిమ భూమికి, లేక పరాగదంభ= పరాగ వ్యాజముగల కుంభినికనియుఁ జెప్పవచ్చును. తారాగ్రహంబులు = నక్షత్రములును సూర్యాదిగ్రహ ములును, గర్భరత్నములుగక్ = గర్భమందలి రత్నము లౌచుండఁగా - భూమి రత్నగర్భ యగుట ప్రసిద్ధము. తారాగ్రహములె గర్భరత్నములైనచో ఆపరాగదంభకుంభిని పొడవును విరివియు నతి మాత్రములని తెలియుచున్నది.

తన...వనధికిక్ —తన=తనయొక్క, దానధారాఖ్య వనధికిక్ = దానధారాజలమనెడు సము ద్రమునకు, మిన్నేఱు=ఆకాశగంగ, కల్లోల...గాఁగాక్ —కల్లోల=పెద్దయలలవలన నుండి, ధుత= ఎగసిన, వారికణముగాఁగక్ =జలబిందువగుచుండఁగా, ఆకాశగంగయే జలబిందువైనట్టి దానధారా జలధి ప్రమాణము నిరతిశయమని తేలుచున్నది. తరంగము లొండొంటిఁదాఁకి నురుఁగులతో నెగయు జలబిందువులు తెల్లగానుండును గాన తెల్లని గంగానదికి సాటిగాఁ గయికొన్నాఁడు.

తన...వల్లి—తన=తనయొక్క, వినూతన=అపూర్వమైన, సుగుణ=సుగుణసముదాయమనెడు, సంతానవల్లి సముదయంబునకుక్ = కల్పలతా సమూహమునకు, అంభోజభవాండ భాండములు = బ్రహ్మాండభాండములు, అఖండ...గాఁగక్ -అఖండ = సంపూర్ణమయిన-నిండారఁబండిన యనుట, ఫలపరంపరలు గాఁగక్ = పండులయొక్క దొంతరలగుచుండఁగా, బ్రహ్మాండభాండములు పండ్లు మాత్రమయినట్టి సుగుణకల్పవల్లి కొలఁది నిరతిశయమయినది గదా. వఱలుక్ = ప్రకాశించును - ఇచట శ్లేషానుప్రాణితములగు పరంపరిత రూపకము లయిదింటికి సంసృష్టి. ఈ రూపకములవలనఁ గీర్త్యాదుల కతివై పుల్యము ధ్వనించుచున్నది గాన నలంకారముచే వస్తుధ్వని.

చ. మసలక యెల్లకాలమును కై మారుతపారణధార్యమాణ యై
యసమశిలోచ్చయంబుల కై ననంత యనంతతపం బొనర్చి తా

వసుమతి యై తదీయగుణ కై వాసన గంధవతీప్రతీతియుం
బొసఁగఁగఁ దెల్పె రత్నపరిపూర్ణమహాకటకాభిరూప్యమ్ున. 116

అ. అనంత = భూదేవి. 'భూర్భూమిరచలానన్తా' అ. మసలక = జాగుసేయక, ఎల్లకాలమును = నిరంతరమును, మారుత...మాణయై - మారుత పారణ = వాయుభక్షణముచేత, ధార్యమాణయై - ప్రాణధారణము చేయుచున్నదై, అసమ = విషమాకారములయిన - అనఁగా దుర్గమములయిన, శిలోచ్చయంబులన్ = పర్వతములయందు, అనంతతపంబు ఒనర్చి=అంతములేని తపస్సుచేసి, అనఁగాఁ జిరకాలము తపముసలిపి - మారుతపారణమనఁగా వాయువాహారముగాఁ గలది సర్పము గనుక శేషుఁడగును; అతనిచేత ధరింపఁబడుచున్నదనియు అసమశిలోచ్చయం బనఁగా, అసమసంఖ్య అనఁగా సప్తసంఖ్యగల కులపర్వతములందు నిలిచియున్నదనియును భావము. తాన్ వసుమతియై=తాను వసురాజుగలదై -వసుమతీనామముగలదై యని భావము. 'సర్వంసహావసుమతీ వసుధోర్వీ వసున్ధరా' అమ. తదీయగుణ వాసనన్ = ఆవసురాజుయొక్క గుణవాసనచేత - ఇట గుణప్రకాశమును వాసనగా నధ్యవసించినాఁడు. గంధవతీ ప్రతీతియున్ =గంధవతి యనెడుప్రసిద్ధియు, పొసఁగఁగన్ = ఒప్పుచుండఁగా-ఆవాసనను బొందుటచే తాను గంధవతి (అనఁగా వాసనగలది) యని ప్రసిద్ధిఁగాంచినదనుట. 'గన్ధవతీ పృథివీ' అని భూమికి గంధవతియని పేరుగలదని భావము. రత్న...రూప్యమున్ —కటకమనఁగా హస్తకంకణమును పర్వతసానువును గనుక రత్నములచేతఁ బరిపూర్ణమయిన కంకణ సౌభాగ్యమును, తెల్పెన్ = ప్రకటించెనని యర్థము. 'కటకంవలయే సానా రాజధానీనితమ్బయోశ్చ' విశ్వ. రత్నకటకమనఁగా రత్నసానువయిన మేరుపర్వతము; దానిచేతఁ జేయఁబడిన సౌభాగ్యమును దెల్పెనని భావము. మేరుస్తు మేరుర్హే మాద్రీ రత్నసాను స్సురాలయఃశ' అమ. వసువనఁగా ధనమును గనుక వసుమతియనఁగా ధనికురాలు. తపఃఫలముగా మహాధనికుఁడగు ప్రభూత్తముని వరునిఁగాఁబడసి తదను గుణమైన గంధమాల్యాభరణాది సంపద్విభవమునొందినదని యర్థము. భూమి యాదిశేషకులపర్వతములచే నెప్పుడును దాల్పంబడుచుండుననియు వసుమతీ గంధవతీనామములు గలదనియు మేరుపర్వతము కర్ణికగాఁ గలిగి వెలయుచున్నదనియు భావము. ఇచట భూమియొక్క కులపర్వతనివాసమును దపశ్చర్యగా నధ్యవసించుటచే రూపకాతిశయోక్తి. దీనిని వసుమతీత్వప్రాప్తికి హేతువుగా నుపన్యసించుటవలన హేతూత్ప్రేక్ష. ఇది శ్లేషానుప్రాణితము, మఱి రూపకాతిశయోక్తితోడ దీనికి సంకరము. వసుమతీ గంధవతీశబ్దములంబట్టి నిరుక్తియు.

సీ. మీఱినరాజు బల్మి కై నడంప లోనైన నభినవస్థితిఁ బెంప కై నతఁడె నేర్చుఁ
దేఱిచూచినఁ దీవ్ర కై దీప్తి జూప జనాళి, కక్షీసాఫల్యమీ కై నతఁడె నేర్చు
సింధువింకఁ బ్రతాప కై శిఖిఁ బూన విశ్వాణి, తాంబుల నవి నింప కై నతఁడె నేర్చు
సమిదున్ముఖుని తేజ కై ము మలంపఁ బాదంబు, లంటిన వెలయింప కై నతఁడె నేర్చు
తే. మండలము దాల్పహరిదెస కైమైత్రినిలుప,నలఘు సనాగ్నిర్గతిఁదెల్ప కైనతఁడె నేర్చు
నాజగద్బంధునకు వసు కైరాజనామ, మిడినచతురాస్యకౌశలం కైబెన్న నరిది. 117

అ. ఈపద్యమున వసురాజును శబ్దశ్లేషముచే సూర్యునిఁగా నధ్యవసించి యర్థద్వయమును గలుగఁజెప్పినాఁడు. మీఱిన...నేర్చున్ —రాజనఁగా ఒకానొకరాజును, చంద్రుఁడును,గర్వించి తన్ను ధిక్కరించిన రాజులయొక్క బలిమినడంచుటకును లోకువలయైన నంతకంతకు వృద్ధిఁబొందించుటకును

నతఁడే నేర్చునని రాజపరమైన యర్థము. తనకంటె మీఁద నున్నచంద్రునియొక్క కాంతిసంపదను నడంచుటకును దర్శయందుఁ దనతోఁగూడినవెనుక స్వకిరణప్రాప్తిచేతఁ గళాయుక్తునిఁగాఁ జేయుటకును నతఁడే నేర్చునని సూర్యపరమైన యర్థాంతరము. సూర్యకిణములే చంద్రునియందు సుధాభూతము లవుచున్నవని శాస్త్రము.

'సలిలమయే శశిని రవేర్దీధితయో మూర్ఛితాస్తమోనైశమ్ ।
క్షపయన్తి దర్వణోదరనిహితా ఇవ మన్దిరస్యాన్తఃʼ బృహత్సంహిత.

తేతి...నేర్చున్—(రాజ) ఎదిరించి చూచినవారికి తీక్ష్ణమైనప్రతాపమును గనఁబఱచుటకును తదితరజనులకును ప్రసన్నభావముచేత నేత్రానందము నేయుటకును నతఁడే నేర్చును. (సూర్య) తన్ను తేటికొనఁజూచినవానికి-అనఁగా తనపయి దృష్టినిలిపినవానికిఁ దీక్ష్ణకాంతి కనఁబఱచుటకును సకలపదార్థములఁ బ్రకాశింపఁజేయుటచేత జనులకు నేత్రసాఫల్యము కలుగఁజేయుటకును నతఁడే నేర్చును.

సింధు...నేర్చు—(రాజ) సింధువనఁగా సముద్రములును నదులును, సముద్రములింకిపోవునట్లుగాఁ బ్రతాపము కనఁబఱచుటకును, దానోదకములచేత నా సముద్రమును మఱల నిండించుటకును నతఁడే నేర్చును. ఇట విక్రాణితశబ్దమునకు భావార్థమందు క్త ప్రత్యయముగనుక దానమని యర్థము. (సూర్య) నదులింకునట్లుగా ఎండగాయుటకును దిరుగ మేఘజనిత జలధారలచే నింకిన నదులను నిండింపఁజేయుటకును నతఁడే నేర్చును. ఇక్కడి విక్రాణితశబ్దమునకుఁగర్మార్థమందు క్త ప్రత్యయము. 'సిన్ధుస్సముద్రే నద్యాంచ' అమ. సూర్యకిరణములచేత వర్షముకలుగుచున్నదని 'యాభి రాదిత్యస్తపతి తాభిః పర్జన్యో వర్షతి' శ్రుతి.

సమిత్...నేర్చున్—ఇట 'సమిత్' అనఁగా యుద్ధమును గట్టెయును-(రాజ) యుద్ధమున కున్ముఖుఁడయినవాని ప్రతాప మడఁగించుటకును, కాళ్లమీఁదఁబడిన బాగుపఱుచుటకును నతఁడే నేర్చును. (సూర్య) సమిదున్ముఖుఁడనఁ గట్టెల కెదురెక్కువాఁడు. అగ్ని-అతనితేజస్సును బగటివేళఁ బోఁగొట్టుటకును స్వకిరణప్రాప్తిని జెందఁగానే రాత్రివేళఁ బ్రకాశింపఁజేయుటకును నతఁడే నేర్చును. 'పాదారశ్మ్యంఘ్రి తుర్యాంశాఃʼ అమ.

మండలముదాల్వన్=(రాజ) దేశమును వహించుటకును, (సూర్య) మండలాకారమునువహించుటకును 'మణ్డలం పరిధౌ కోశేదేశే ద్వాదశరాజసు । క్లీబేథ నివహే బిమ్బే త్రిషుʼ మేదిని. హరిదెసమైత్రినిలుపన్=హరియనఁగా ఇంద్రుఁడును కృష్ణుఁడును, మైత్రియనఁగాస్నేహమును,(మిత్రస్య సూర్యస్యాపత్యంమైత్రీ అను వ్యుత్పత్తిచేత-కాళిందియును) (రాజ) ఇంద్రునియందు స్నేహమునిలుపుటకును (సూర్య) శ్రీకృష్ణునియందుఁ గాళిందీకన్యను సమర్పించుటకును, అలఘుసన్మార్గగతిఁ దెల్పన్=సన్మార్గమనఁగా సజ్జనమార్గమును, సత్ అనఁగా నక్షత్రములుగనుక నక్షత్రమార్గమయిన యాకాశమును (రాజ) శిష్టాచారప్రవర్తనముఁ దెలియఁజేయుటకును, (సూర్య) గగనగతిఁ దెలియఁజేయుటకును, అతఁడె నేర్చున్=ఆరాజే నేర్చును-ఆసూర్యుఁడే నేర్చునని యర్థాంతరము. ఆజగద్బంధునకున్=జగజ్జనులకు ఆప్తుఁడైన యారాజునకు, జగద్బంధుఁడు సూర్యుఁడు గనుక నిక్కడ సారస్యము గ్రహింపవలయును. వసురాజనామము=(వసురాజనఁగా వసువనెడిరాజును వసువులనఁగా రశ్మిలుగాన వానికి రాజగు సూర్యుఁడును గనుక,) అతనికి వసురాజనెడుపేరు, ఇడిన=పెట్టిన, చతురాస్య కౌశలంబు=బ్రహ్మదేవుని నిపుణత్వము, ఎన్నన్ అరిది=ఎంచుటకు నలవిగానిది, ఆరాజునకు సూర్యుఁడను నర్థమునుగూడఁ గలుగునట్లుగా వసురాజని పేరుపెట్టిన బ్రహ్మకౌశల మద్భుతమనుట.

ఇటచతురాస్యశబ్దము చతురములయిన వాక్కులుగలవాఁడని సాభిప్రాయము గావున పరికరాంకుర మలంకారము. ఇచట శబ్దశక్తిమూలధ్వని లేక శ్లేషము సాభిప్రాయమని విచారింపవలయుము.

మ. జననాథాగ్రణి యొక్కనాఁడు హిమవ ద్భ్రాతుండు కోలాహలా
ఖ్యనగాధీశుఁడు వ్రాలి శుక్తిమతి నాఁ ద్గ వేగ లేగవ్వ మా
టినసూటిక్ బొటవ్రేలిగోట నెగమీ ద్రెం గుంఠితాహార్య శా
సనగర్వాగ్రహుఁడై బలారి తనతో ద్రె సఖ్యంబు వాటింపఁగాన్. 118

అ. జననాథాగ్రణి=రాజశ్రేష్ఠుఁడయిన యావసురాజు, ఒక్కనాఁడు=ఒక దినమందు,హిమవద్భ్రాతుండు=హిమవంతునివలనఁ బుట్టినవాఁడగు, కోలాహలాఖ్యనగాధీశుఁడు=కోలాహలుఁడనెడి పేరుగల పర్వతశ్రేష్ఠుఁడు, వ్రాలి=పైఁగావచ్చి ప్రవేశించినవాఁడై, శుక్తిమతిక్=శుక్తిమతీనదిని, ఆఁగక్=అడ్డగింపఁగా-రతికై నలమఁగా ననుట, వేగ=శీఘ్రముగా, లేగవ్వమీటిన సూటిక్=చిన్న గవ్వ నెగమీటినట్లుగా, బొటవ్రేలిగోటక్=కాలిబొటనవ్రేలిగోటిచేత, ఎగమీటెక్ = ఎగిరిపోవునట్లుగా మీటివైచెను. ఎట్లనఁగా, బలారి=దేవేంద్రుఁడు, కుంఠితా...గ్రహుఁడై-కుంఠిత=మొక్కపోయిన, ఆహార్యశాసన=పర్వతదండనముచేతనయిన, గర్వాగ్రహుఁడై=గర్వాటోపముగలవాఁడై-ఇంద్రుఁడు పర్వతములను దండించుటవలనఁ బొందిన పెనుగర్వము వసురాజుచే మొక్కపుచ్చఁబడిన దనుట, తనతోక్, సఖ్యంబు పాటింపఁగాక్ =స్నేహము చేయునట్లుగా, ఎగమీటెనని సంబంధము. ఇంద్రుఁడు దాను వజ్రాయుధముచేఁ జేసిన పర్వతశిక్ష వసురాజు కాలిగోటిచేతనే చేసెను గనుక తానుపర్వతములను దండించువాఁడని విజ్ఞప్తిఁగుచుండు గర్వాతిశయమును దిగవిడిచి వసురాజుతో స్నేహముచేసెనని తాత్పర్యము. 'హిమవజ్జాతుండు' కోలాహలుని బలధైర్యస్థైర్యములు స్వభావమహనీయము లనుటకు. అట్టి బలధైర్యధుర్యుని ఎగమీఁటుట చేతనుగాదు, కాలనుగాదు, బొటవ్రేల. అందును బొటవ్రేలి యేకదేశమగు 'గోట;' అదియును 'లేగవ్వ'వలె అవలీలను. దినిచే రాజుబలిమి నిరతిశయమని ద్యోతితము. అలం. వ్యతిరేకధ్వనియు కావ్యలింగమును.

తే. ప్రబలకోలాహలాహార్య ద్రె పతనరుద్ధ, విపులశుక్తి మతీమగ్న ద్రె విపుల కతని
చరణనఖ రేఖ సంవర్తసమయజలధి, నుద్ధరించినకిటిదంష్ట్ర ద్రెయెఱుఁగఁ దెలిపె.119

అ. అతని = ఆ వసురాజుయొక్క, చరణనఖరేఖ = రేఖాకృతిగల పాదనఖము - కాలిగోరు, ప్రబల = బలిష్ఠమయిన, కోలాహల ఆహార్య = కోలాహల పర్వతముయొక్క, పతన = పడుటవలన, రుద్ధ = అడ్డగింపఁబడిన, విపుల = విరివియైన, శుక్తిమతీ = శుక్తిమతీ నదియందు, మగ్న = మునిఁగియున్న, విపులకుక్ = భూమికి, 'విపులాగహ్వారీధాత్రీ' అమ. సంవర్తసమయ జలధిక్ = ప్రలయకాల సముద్రమువలననుండి, ఉద్ధరించిన=పయికెత్తిన, కిటిదంష్ట్ర = యజ్ఞవరాహమూర్తి కోఱయొక్క, ఒఱపుక్ = రీతిని, తెలిపెక్ =ప్రకటించెను. ఇట ప్రలయకాల సముద్రమునకును శుక్తిమతీనదికిని వరాహదంష్ట్రకును వసురాజపాద నఖమునకును ఉపమానోపమేయభావమని విచారింపవలయును. కాన యలంకార ముపమ.

చ. బలరిపుమిత్రుఁడై నయల ద్రె పార్థివతల్లజు పాదపల్లవో
జ్జ్వలనఖ రేఖదండ నగ ద్రె షండవిఖండనచండిమంబు తా

వలముగ నభ్యసించెనొకొ ? వజ్రము రాజశిరోవిభాగ భా
గలఘు కిరీటవ్రజకళి ? కాకృతి నిచ్చలు నాశ్రయించుచున్. 120

అ. వజ్రము=వజ్రాయుధము, 'వజ్రోఽస్త్రీహీరకేపవా' అమ. రాజ...కాకృతిక్ -రాజ=సామంతరాజులయొక్క-, శిరోవిభాగ = శిరఃప్రదేశములను, భాక్ =పొందిన, అలఘు=అతిశయము లైన, కిరీట=కిరీటములందలి, వ్రజకళికాకృతిక్ =మొగ్గలుగాఁ దీర్వఁబడిన వజ్రమణి స్వరూపము చేత, నిచ్చలుక్ =నిరంతరమును, ఆశ్రయించుచుక్ =ఆశ్రయించినదై, బలరిపుమిత్రుఁడు=దేవేంద్రునికి స్నేహితుఁడు, ఐన...దండక్ —ఐన=అయినట్టి, అలపార్థివతల్లజు=రాజశ్రేష్ఠుఁడయిన యా వసురాజుయొక్క, పాదపల్లవ=చిగురుటాకులవంటి పాదమందు, ఉజ్జ్వల=ప్రకాశించుచున్న, నఖ రేఖ=రేఖాకారమయిన నఖములయొక్క, దండక్ =సమీపమందు, నగ...చండిమంబు—నగఖండ=పర్వతసమూహములయొక్క, విఖండన=భేదించుటయందలి, చండిమంబు = తీక్ష్ణత్వమును, తావలముగక్ =స్థిరమానట్లుగా, అభ్యసించెనొకొ=నేర్చుకొనెనేమో, అనఁగా వసురాజుయొక్క పాద నఖము పర్వతభేదము చేసినది గనుక వజ్రాయుధమును దనకాసామార్థ్యము లభించుకొఅకు సామంతరాజమకుట సంఘటిత వ్రజకళికారూపముచేత నాశ్రయించి యాయనపాద నఖసన్నిధానమందుఁ బర్వతసమూహ భేదన పాండిత్యమును, నేర్చుకొన్నట్లున్నదని తాత్పర్యము. ఇట్లు చెప్పుటచేత, వసురాజు కాలిగోటిచేతఁ బ్రబలమయిన పర్వతము నెగమీటిన మహాబలవంతుఁ డనియు సామంతరాజులు నిరంతర మతనికిఁ బాదప్రణామము చేయుచుందురనియుఁ దెలియుచున్నది. అలంకారమ్రత్వేక్షు.

'నిచ్చలుక్ ఆశ్రయించుచుక్' రాజులు ఎడతెగక ప్రొకొక్కచుందురు గాన వజ్రము వారి కిరీటములనుండి ఎప్పుడును రాజు పాదనఖమును ఆశ్రయించుచుండుట గలిగినది. అంతటివిద్యకు అట్టి సేవచేయవలయును. కావునసే యభ్యసించుట 'తావలముగ'. 'కళికా' మొగ్గలవలె మొనసి యుండుట రాజపాద నఖ స్పర్శసౌకర్యమునకు; మఱి వజ్రాయుధసారూప్యప్రయుక్తమైన తాదాత్మ్యసంభావనకు 'బలరిపుమిత్రుఁడు' ఆమైత్రియె తదాశ్రయణాదిసౌకర్యమునకు మూలము.

చ. ఘనుఁ డతఁ డేఁగుదెంచి సరి ? గద్దియ నుండ నగారిశైలఖం
డనకథ చారణాళి వ్రొగ ? డక్ నిజ సస్నుతి కోసరించునే
ర్వ్వనఁ దలవంచి పీఠతట ? రూఢమణిక్ బొటవ్రేల మీటు న
య్యనఘుఁడు కొండ మీటినను ? హాద్భుతకృత్యము దెల్పుకైవడిన్. 121

అ. ఘనుఁడు=గొప్పవాఁడయిన-గుణాధికుఁడయిన యనుట, అతఁడు = ఆవసురాజు, ఏఁగుదెంచి=వచ్చినవాఁడై, సరిగద్దియక్ ఉండక్ =తనకుసమానమగుగద్దెమీఁదఁ గూర్చుండఁగా, నగారి=పర్వతద్వేషియైన యింద్రుఁడు, శైలఖండనకథ=తాను పర్వతములను ఖండించినకథను, చారణాళి=స్తోత్రపాఠకసమూహము, పొగడక్ =స్తోత్రముచేయఁగా, నిజసన్నుతికిక్ =ఆత్మస్తుతికి-తన్నుఁబొగడుటకు, ఓసరించు నేర్వునక్ =సహింపని యట్లుగాఁ దోఁచునట్టి వెరవుతో, అనఁగా సహింపలేదన్న మిష చేతననుట, తలవంచి=తలవంచుకొని, పీఠ...మణిక్ —పీఠతట=గద్దెపీఁటయొక్కదరియందు, రూఢ=స్థాపింపఁబడిన, మణి=ఒకరత్నమును, బొటవ్రేలక్ మీటుక్ =కాలిబొటనవ్రేలితో మీటును, ఏమితాత్పర్యముచేత ననఁగా—అయ్యనఘుఁడు=నిర్దోషుఁడయిన యావసురాజు, కొండమీటిన = కోలాహలపర్వతమును కాలితో నెగమీటిన, మహాద్భుత కృత్యముక్ = అత్యాశ్చర్యకరమయిన కార్యమును, తెల్పుకైవడిక్ =తెలియఁ జేయునట్లుగా, పీఠతటరూఢమణిని బొటనవ్రేలుమీఁటునని

సంబంధము. అనఁగా దివ్యవిమానారూఢుఁడయి స్వర్గమునకుఁబోయి దేవేంద్రునితోఁగూడ సరిగద్దియపయిం గూర్చుండినపుడు దేవేంద్రుఁడు పర్వతముల భేదించిన కథను చారణులు కైవారము సేయఁగా, ఆత్మస్తుతికి లజ్జించినవానివలెఁ దలవంచుకొని బొటనవ్రేలితో పీఠపార్శ్వమందున్న రత్నమును మీటుచుండుట 'ఈవసురా జీరీతిని బొటన వ్రేలిగోటిచేఁ బర్వతమును మీటి వైచినాఁడు; ఇట్టి మహాబలుని సన్నిధానమందు నేను బెద్దవజ్రాయుధముచేఁ బర్వతభంజనముచేసినకథ నేమిగొప్పయని పొగడెదరు? కాఁబట్టి పొగడవల'దని తెలియఁజేసిన యభినయవ్యాపారముగానుండెనని యాశయము. ఇటులజ్ఞానుభావముచేత బొటనవ్రేలిగోటితో పీఠమును రాయుటను వసురాజకృతపర్వతోత్పాటనకృత్యము నివేదించుటగా నుత్ప్రేక్షించుటచే నలంకార ముత్ప్రేక్ష. సూక్ష్మాలంకారమును.

మ. అనఘాత్మీయపదోపకంఠమునఁ బ్రాణాచారముం బూనురీ
తి నితాంతానత శృంగమై నిభృతమై ధిక్కారి యక్కొండ యుం
డినఁ గొన్నాళ్లకుఁ గేళిశైలముగఁ బాటించెఁ మహీజాని మ
న్ననఁ దచ్ఛైలశిరంబుపై మృదుపదన్యాసంబు గావించుచున్. 122

అ. అక్కొండ = ఆకోలాహలపర్వతము, అనఘ...కంఠమునన్ —అనఘ = కల్మషరహితమయిన, ఆత్మీయ=స్వకీయమైన, పద=పాదములయొక్క. ఉపకంఠమునన్ =సమీపమందని యర్థము. ఆత్మీయమైన, పద=స్థానమగు పట్టణముయొక్క సమీపమందని భావము. ప్రాణాచారముం బూనురీతిని=ప్రాణాచారము పడ్డట్లుగానే, 'ప్రాణాచారశబ్దము' బృహదభిధానశబ్దకల్పద్రుమాదికోశములందుఁ గానరాదు. దీనికిఁ బ్రాయోపవేశమని శబ్దరత్నాకరమునన్నది. నితాంత...శృంగమై— నితాంత=మిక్కిలియు, ఆనత=వంపఁబడిన, శృంగమై=శిఖరముగలవై, నిభృతమై = నిశ్చలమైనవై, దిక్కరీది=దిక్కరిచెడి, అక్కొండయుండినన్ =ఆకోలాహలపర్వత ముండఁగా, కొన్నాళ్లకున్ = కొన్నిదినములమీఁద, మహీజాని=వసురాజు, (మహీజాయాఅస్యేతి మహీజానిః 'జాయాని జితి సమాసాన్తోనిజాదేశః') మన్ననన్ =ఆదరముచేత, తచ్ఛైలశిరంబుపైన్ = ఆపర్వతశిరోభాగము మీఁద, మృదుపదన్యాసంబున్ =మృదువయిన పాదవిన్యాసమును, గావించుచున్ = చేయుచు - మెల్లని నడలనడచుచును, కేళిశైలముగన్ =క్రీడాపర్వతముగా, పాటించెన్ =అంగీకరించెను. ఇందు నితాంతానతశృంగత్వ నిభృతత్వానన్యగతికత్వాదులు ప్రాణాచారలక్షణములని తెలియునది. ఉత్ప్రేక్షాలంకారము.

ఉ. ఆనరలోక పాలకుమ కీ హామహనీయ భుజోపగూహన
శ్రీ నిరవొందుచుం బుడమి కీ చేడియ గోత్రము లూరడిల్ల సం
తానసమృద్ధిచే శుభవి కీ తానముతానక మయ్యె నేకసం
తానము గన్న దైవతవ కీ తంసపురిం బురణించి నవ్వుచున్. 123

అ. ఆనర...శ్రీన్ -ఆనరలోకపాలకు=ఆవసురాజుయొక్క, మహత్ =అధికమయిన, మహనీయ=ఒప్పుచున్న, భుజోపగూహనశ్రీన్ = భుజాలింగన సంపత్తిచే - భుజములతోఁ గౌఁగిలించుపెంపుసొంపుచేతననుట, ఇరవొందుచున్ =ఒప్పుచున్ -నిలుకడ గలిగి యొప్పుచుననుట, పుడమిచేడియ=భూకాంత, గోత్రములు ఊరడిల్లన్ =వంశములు ఊరడిల్లఁగానని యర్థము-కులపర్వతములు భూభరణశ్రమముమాని విశ్రాంతినొందఁగానని భావము. సంతానసమృద్ధిచేన్ =సంతాన పరంపరలచేతనని యర్థము-సప్తసంతాన సమృద్ధిచేతనని భావము. ఏకసంతానము గన్న = ఒక్కసంతునుగన్న -

ఒక్కకొడుకు కొడుకుఁగాఁడన్న సామెతచొప్పున నొకసంతు గలిగి కదళీ వంధ్యయైన, దైవతవ తంసపురిక = దేవతాశ్రేష్ఠుని, ఇంద్రునిపట్టణమయిన స్వర్గమును, పురణించి నవ్వుచుక = చెలరేఁగి పరిహాసము చేయుచు, శుభవితానము తానకము అయ్యెక = శుభసమూహమునకు ఆస్పదమాయెనని యర్థము. స్వర్గమందు సంతానవృక్ష మొకటియే యున్నదని భావము.

భూమియనెడికాంత ఆరాజును జేపట్టి యతనిభుజాలింగనము పెంపుసొంపున తనవంశము వారెల్ల నుల్లసిల్లఁగా పెక్కుసంతతులనుగాంచి మఱియు ననేక మంగళముల కాస్పదమై తక్కిన స్త్రీలను బరిహసించినదని ప్రకృతార్థము. రాజు భూమిని తనభుజాదండమునఁ దాల్పఁగా (అనఁగా దాను పాలనముసేయఁ బూనఁగా) కులపర్వతములకు విశ్రాంతిగలిగెననియు తరుతటాకాది సప్త సంతానములు వఱలెననియు, మఱియు ననేక శుభపరంపరలు వ్యాపించెననియుఁ దాత్పర్యము. 'సన్తానసన్తతౌ గోత్రే స్యా దవద్యే సురద్రుమే' విశ్వ. ఇట భూమిని భుజములం దాల్పుటను భుజములచేఁ గొఁగిలించుటగా నధ్యవసించుటచేత అతిశయోక్తి. దేవపురికంటె వాధిక్యమును సమర్థించుటచేత వ్యతిరేకము సంతానపదగతశ్లేషోత్థాపితము. పుడమిని 'చేడియ' యనుటం బట్టి గొప్పవరునిఁ జేపట్టి దానివలనఁ గులమువారూఁటనొంద సంతానశుభపరంపరల నంది సాటిస్త్రీల నతిశయించిన యొక కాంత వృత్తాంతము స్ఫురించుటచే సమాసోక్తియు.

క. ఆగతి నభిమతభోగ, శ్రీగలభుజి కొసఁగె నుల్ల సిత పత్రలతా
సౌగంధ్యము నవకళికా, సౌగంధ్యముఁ జైత్రలక్ష్మి సైరంధ్రిక్రియన్ .124

అ. చైత్రలక్ష్మి=వసంతలక్ష్మి, ఆగతిక = పూర్వోక్తప్రకారమున, అభిమతభోగశ్రీ = అభీష్ట సుఖసంపత్తి, గలభువికిక = గలిగిన భూకాంతకు, సైరంధ్రిక్రియక = సైరంధ్రివలె-(సైరంధ్రియనఁగాఁ బాతివ్రత్య హానిలేకుండఁ బరగృహమందు స్వాధీనురాలై యుండి రాజకన్యకలకు మకరికా పత్ర రచనాది కృత్యములాచరించునట్టిస్త్రీ, 'సైరన్ధ్రీపరవేశ్మస్థా స్వవశాశిల్పకారికా' అమ. ఉల్లసిత... సౌగంధ్యము-ఉల్లసిత=వికసించిన, పత్రలతా=తీఁగలుగా వ్రాయఁబడు మకరికాపత్రరచనలయొక్క, సౌగంధ్యము=సంబంధ సహితతత్వము నని యర్థము. ఆకులయొక్కయు తీఁగలయొక్కయు సంబంధ సహితత్వమునని భావము. గంధ మనఁగా సంబంధము. సంబంధసహితమయినది సగంధము సగంధ భావము సౌగంధ్యమని తెలియునది. 'గన్ధోగన్ధక ఆమోదే లేశే సంబన్ధ గర్వయోఃఁ' విశ్వ.నవ... సౌగంధ్యము - నవకళికా = కొంచెముగా వికసించిన మొగ్గలయొక్క, సౌగంధ్యముక = సౌరభ్యమును, ఒసఁగెక = ఇచ్చినదాయెను.

భూమియందు వసంతర్తువు ప్రవేశించి వృక్షలతాదులను జిగిరింపఁజేసి పుష్పింపఁజేసెనని తాత్పర్యము. వసురాజును జేపట్టి యభిమతభోగము లనుభవించుచున్న రాజ్ఞియగు భూమియను కాంతకు చైత్రలక్ష్మియనెడి సైరంధ్రి మకరికా పత్రరచనలును దీర్చి క్రొత్తమొగ్గల దండలను తావులు గుబాళింపఁగా నలంకరించెనని ప్రకృతార్థము. 'అభిమతభోగశ్రీగల' మహారాజును జేపట్టి అభీష్ట భోగసౌభాగ్యముగల రాజ్ఞి గావునే చైత్రలక్ష్మి సైరంధ్రీవ్యాపారము చేసినదనుట. అభిమతభోగ శ్రీగల' అను విశేషణము హేతుగర్భమగుటచే కావ్యలింగమును శ్లేషానుప్రాణితమైన ఉపమయు నలంకారములు. 'శ్రీగల' యనుచో ప్రథమమొదటి పరుషములకుఁ గసఁడదపలుబహుళ మను సూత్రముచేత గకారమువచ్చినది గాన ప్రాసముగాఁ జెప్పినాఁడు. ఇది సంధిగతప్రాస మనఁబడును.

గీ. 'సంధిగూడిన వ్రాలు ప్రాఁసంబులైన, నవియె సంధిగతాఖ్యల ♦ నలరుచుండు
దివిజులాశ్చర్యమొంద శౌ♦రి వడవైచెఁ, జెంగిపోనీక మధురలో నం గరి నన'. అప్పకవి.

సాగంధ్య సౌగంధ్య శబ్దములకు

ఉ. వింధ్య మధిత్యకాకటకవిస్ఫుటపాదపపుష్పగుచ్ఛసా
గంధ్యము హేమధాతుమయకల్పితసంధ్యము బద్ధమేరుసా
గంధ్యము చండకేసరినికాయనిరాకృతభద్రదంతిద
ర్పాంధ్యముఁ గ్రుంగఁ ద్రొక్కితి మహాగుణభూషణ సత్యభావణా. రామాభ్యుదయము.

సీ. లలనాజనాపాంగ కే వలనావసదనంగ, తులనాభికాభంగ కే దోఃప్రసఁగ
మలసానిలవిలోల కే దళసాసవరసాల, ఫలసాదరశుకాల కే పనవిశాల
మలినీగరుదనీక కే మలినీకృతధునీక, మలినీ సుఖితకోక కే కులవధూక
మతికాంత సలతాంతకే లతికాంతరనితాంత, రతికాంతరణతాంతకేసుతనుకాంత

తే. మకృతకామోదకురవకా కే వికలవకుల, ముకులసకలవనాంత ప్ర కే మోదచలిత
కలితకలకంఠకులకంఠ కే కాకలీవి, కే భాసురము వెల్చు మధుమాస కే వాసరంబు.

అ. లలనా...ప్రసంగము-లలనాజన = స్త్రీజనముయొక్క, అపాంగ = ప్రక్కఁగంటిచూపులయొక్క, వలన=చలనమందు, అవసత్ =నివచించినవారును, అనంగ=మన్మథునితోడ, తులన=సమానధర్మముగలవారును, అగు, అభిక=కాముకులయొక్క, 'కమనఃకామనోఽభికఃʼ అమ. అభంగ = అంతరాయములేని,దోఃప్రసంగము=ఆలింగన ప్రచారములు గలదియు, లలనాజనులయపాంగములందు వసించువారనఁగా నాయపాంగములు వారిపై మిక్కిలి పొలయుచుండుననుట.శృంగారరసప్రేరితములును భావసూచకములు నగుటచేఁ జూపు లపాంగప్రయుక్తములని తెలియునది. 'అవసత్ʼఅనుటచే దృష్టినైరంతర్యమువలని మోహాతిశయము వ్యంజితము. (ముగ్ధాజ్ఞా పాజ్ఞతరజ్ఞితాని' ఇత్యాదులం బట్టి స్త్రీల కడకంటి చూపులు మిక్కిలియు మారోద్దీపకములు గాన అభికులదోఃప్రసంగము లభంగముగాఁ గలుగుట. మన్మథునితోడ సమానధర్మము గలకాముకులనఁగా మన్మథునివలె (మిక్కిలి చక్కనివారై)స్త్రీలను మోహింపఁజేయునట్టి వారనుట. వారలకు,అభంగమయినదోఃప్రసంగమనఁగా మిక్కిలి చక్కనివారగుటచే స్త్రీలు తమంతట వారినివలచి యాభిముఖ్యము నెఱపుటచే వారు వారిని గాఁగిలించువిషయమున భంగము అనఁగా అడ్డులేకుండునని యాశయము. అనఁగా వసంతర్తు మన్మథోద్దీపకమయినది గనుక స్త్రీల యపాంగములపుడు శృంగారరసప్రేరితములును మారోద్దీపకములయ్యెనని యు కాముకులు కాముకురాండ్రు నేయడ్డుయులేక నిచ్చలు క్రీడించిరనియుఁ దెలియునది.

అలసా...విశాల-అలస = మందగతిగల-మెల్లగా వీచునట్టి, అనిల = వాయువుచేత - అనఁగా మలయమారుతముచేత, విలోల=మిక్కిలియు చలించుచున్న, దళ = చిగురుటాకులుగలవియు, సఆసవ=మకరందముతోఁ గూడినవియు, అగు, రసాల=తియ్యమామిడి చెట్లయొక్క, 'ఆమ్రమభ్యాచ్ఛతోరసాలోఽసౌʼ అమ. సాదర=ఆదరముతోఁ గూడికొన్న, శుక = చిలుకలయొక్క, ఆలపన=ఆలాపముచేత, విశాల=విస్తారమయినదియు, మందమారుతములు పొలసినవనియు, తియ్యమామిడి చిగిర్చి పండ్లుపండి ఫలరసములు దొరికినవనియు నందలి పండ్లయందలి యాదరమున చిలుకలు వానిని మెసవి కలకలపలుకులు మిక్కిలియుఁ బలికినవనియు నర్థము.

అలినీ...వధూకము—అలినీ=ఆఁడుతుమ్మెదలయొక్క, గరుత్ = ఱెక్కలయొక్క, అనీక = సమూహముచేత, మలినీకృత=నల్లనివిగాఁ జేయఁబడిన, ధునీ=నదీసంబంధులయిన, కమలినీ=తామరతీఁగలయందు, సుఖిత=సుఖంబున్న,కోకకుల వధూకము=చక్రవాక స్త్రీలు గలదియు,అప్పుడు నదు

లందు తామరతీఁగలు గోముగాఁ బూచుటచే వానిని తుమ్మెదలు జొంపములుగొని గ్రమ్మియుండిన వనియు ఆతామరతీఁగలయందుఁ జక్రవాకములు సుఖముగా నుల్లసిల్లుచుండెననియుఁ దాత్పర్యము.

అతికాంత...కాంతము—అతికాంత=అత్యంత మనోహరములయిన, సలతాంత=పుష్పసహిత మైన, లతికాంతర=తీఁగ యిండ్లలోపల, నితాంత=ఎడతెగని, రతికాంతరణ=మన్మథయుద్ధమందు తాంత=అలసిన, సుతనుకాంతము=స్త్రీపురుషులు గలదియు, పూఁబొదరిండ్లయందు స్త్రీలును బురుషులును ఎడతెగక రతికేళి సలుపుచుందురని యాశయము. ప్రథమపాదమున కాముకులయుఁ జతుర్థపాదమున దంపతులయు రతివ్యాపారము వర్ణితమని తెలియునది.

అకృతక...విభాసురము-అకృతక=కృత్రిమముగాని-అనఁగా స్వభావసిద్ధమయిన, ఆమోద=పరిమళముగల, కురవక=గోరంటపువ్వులుగలిగినవియు, అవికల=విచ్ఛిన్నములుగాని, వకుళ=పొగడచెట్లయొక్క, ముకుళ=మొగ్గలుగలిగినవియు, అగు, సకల=సమస్తములయిన, వనాంత=వనమధ్యములందు, ప్రమోద=సంతోషముచేత, చలిత=సంచరించుచున్న, కలిత = ఒప్పిదము లగుచున్న, కల కంఠ=కోయిలలయొక్క, కుల=సమూహముయొక్క, కంఠకాకలీ = కంఠసంబంధమయిన యవ్యక్త మధురధ్వనిచేత, భాసురము=ప్రకాశించుచున్నదియు అగు, మధుమాస వాసరంబు=వసంత వాసరము, పొల్చెన్=ప్రకాశించును, గోరంటలు పూచినవనియు పొగడలు మొగ్గపట్టినవనియు కోయిలలవ్యక్తమధురధ్వనులు గావించినవనియుఁ దాత్పర్యము. ఇందు నీసము ప్రతిపాదమును నాలుగంత్యానుప్రాసములు గలిగియున్నది. కోయిలలు వసంతర్తువునఁనే కూయుదురనందురు.

చ. ఒనర హిమావకుంఠనము ల్ గొ లూడ్చి తెమల్చిన పత్త్రిభంగముల్
సన నసియాడుచున్ మొగడ గే చన్నులు పల్లవపాణిఁ గప్పునూ
తన లతికాలతాంగుల ను గే దారగతిం జలివాపి నెయ్యపుం
బెనఁకువ నేర్పె దక్షిణస గే మీరణుఁ డొయ్యనఁ దావు లంటుచున్. 126

అ. దక్షిణ సమీరణుఁడు=దక్షిణవాయువనెడు దక్షిణనాయకుఁడు, ఒనరన్ = ఒప్పిదమగునట్లుగా, హిమావకుంఠనములు—హిమ=మంచనెడు, అవకుంఠనములు=పయి ముసుంగులను, ఊడ్చి=విడఁదీసి, తెమల్చిన...భంగముల్ —తెమల్చిన=కదల్పఁబడిన, పత్రభంగముల్ = భంగములనఁగా పరంపరలును రచనలును, పత్ర పరంపర లనెడుకస్తూరికా పత్రరచనములు, చనన్ =పోవుచుండఁగా-చెదరుచుండఁగా ననుట. భంగశబ్దము పరంపరా వాచకమగుటకు 'శిలావిభఙ్గైర్మృగరాజతాఁబ, స్తుబ్ధం నగోత్సఙ్గమి వారురోహ' (రఘు) అసి యాడుచున్ =అల్లలాడుచు-మెల్లగా వడఁకుచు 'అసి' యనుట 'అసికోఁతలు' ఇత్యాదులందు ఈషదర్థకముగా జూపట్టుచున్నది. మొగడచన్నులు = పూమొగ్గ లనెడులేఁత చన్నులను, పల్లవపాణిన్ =చిగురుటాకులనెడి హస్తములచేత, కప్పు...లతాంగులన్ —కప్పు=ఆచ్ఛాదించుచుండెడు, నూతన=క్రొత్తపయిన, లతికా=తీఁగలనెడు, లతాంగులన్ = స్త్రీలను-అనఁగా నవోఢలను, ఉదారగతిన్ =ఉదారశబ్ద మతిశయమందును దాతయందును వర్తించును. 'ఉదారోదాత్తమహతోఃశ' అమ. గనుక అతిశయగతి యనెడు ముక్తాహారాది ప్రదానము చేత, చలివాపి=చలిని బోఁగొట్టియనియును వడఁకును బోఁగొట్టియనియు నర్థము. ఒయ్యనన్ = మెల్లఁగా, తావులు అంటుచున్ =తావులనఁగా వాసనలును స్థానములును, వాసనల నంటుచుననియుఁ గళాస్థానముల నంటుచుననియు నర్థము. నెయ్యపుంబెనఁకువ=పెనఁకువయనఁగా నల్లికయును కలయికయు, ఇష్టమయిన యల్లికననియును కలయికననియు నర్థము. నేర్పెన్ = కఱపెను.

ఇట క్రొత్తతీఁగలను నవోఢలుగా వర్ణించినాఁడు. నాయకుఁడు నవోఢమునుఁగును విడఁదీసి చిగురుటాకులవంటి చేతులఁ గప్పికొనఁగా దానివడఁకును బోఁగొట్టి, కోరినసొమ్ములు మొదలైనవి యిచ్చి నెయ్యముతియ్యమున బుజ్జగించి రతికేళికి మరుగఁజేయునని నవోఢపరముగా గ్రహించునది. శీతకాలముపోయి వసంతకాలమురాఁగానే మలయమారుతము పొలసి పయిని గప్పియున్న మంచును బోఁగొట్టి, నూతనములయిన తీఁగల నెడలిన యాకులు చెదరునట్లుగా నల్లలార్చుచు, చిగురుటాకులను బూమొగ్గలను బుట్టించి యవి యల్లలాడకుండునట్లు అంతట వానినల్లుకొనునట్లుగాఁ జేసెనని. క్రొత్తతీఁగలపరమయిన తాత్పర్యము. అలం. రూపకమునావయవము. పత్రభంగాదిశబ్దములందు శ్లిష్టము. నవోఢా లక్షణము. లజ్జాభర పరాధీనరతిర్నవోఢా.

శ్లో॥ బలాన్నీతాపార్శ్వం ముఖ మనుముఖంనైవ కురుతే
ధునానా మూర్ధానం క్షిపతి వదనం చుమ్బనవిధౌ ।
హృదిన్యస్తం హస్తం క్షిపతి గమనారోపితమనా
నవోఢా వోఢారం రమయతిచ సన్తాపయతిచ ॥ రసమంజరి.

మ. అలరుంగైదువుజోదు కూర్మిసయిదో ఁ డై మాధవశ్రీతపః
ఫల మై యాడుమరుత్కుమారుఁ బ్రియమొ ఁ ప్పందేనె*నీరార్చి లేఁ
దెలిపూజొంపపుఁబొత్తులం బొదిఁగి ధా ఁ త్రీజాతముల్ జోలవా
డె లసత్పల్లవడోల నుంచి కలకం ఁ ఠీనాదగీతంబులన్. 127

అ. ధాత్రీజాతముల్=వృక్షముల నెడు పెంపుడుఁ దల్లులయొక్క సమూహములు, అలరుంగై దువు...జోడై= పూవు లాయుధముగాఁ గల మన్మథునియొక్క, కూర్మిసయిదోఁడై=ముద్దుతమ్ముఁడై, మాధవ...ఫలమై—మాధవశ్రీ=వసంత లక్ష్మియనెడు లక్ష్మీదేవియొక్క, 'మాధవస్తువసన్తేస్యాద్వై శాఖేగరుడధ్వజే' విశ్వ. తపఃఫలమై=తపస్సునకుఫలరూపమై, ఆడు=క్రీడించుచున్న, మరుచ్ఛబ్దము వాయువందును దేవతలయందునువర్తించును. 'మరుతౌపవనామరౌ' అమ. మరుత్కుమారుల్= కుమారవాయు వనెడు దేవతా కుమారుని, ప్రియమొప్పఁగా=ప్రేమాతిశయమొప్పఁగా, తేనెనీరార్చి= పువ్వుఁ దేనియలచేత జలకమార్చి, లేఁదెలిపూజొంపపుఁ బొత్తులఁ = లేఁతవియైనతెల్లని పూగుత్తులనెడు పొత్తిగుడ్డలలో, పొదిఁగి=కప్పి, లసత్...డోలఁ—లసత్=ఒప్పుచున్న, పల్లవ=చిగురుటాకులనెడు, డోలఁ ఉంచి=తొట్లలోఁ బరుండఁబెట్టి, కలకంఠీ నాదగీతంబులఁ - కలకంఠీనాద= ఆఁడుకోవెల నాదములనెడు (అవ్యక్తమధుర కంఠధ్వనిగల స్త్రీలయొక్క), గీతంబులఁ=పాటల చేత, జోలవాడెఁ=జోలపాడెను. 'ధాత్రీ స్యాదుపమాతాపి క్షితిరప్యామలక్యపి' అని విశ్వము.

'అలరు...సైదోడు'-వసంతమందు మన్మథునితోడ మలయమారుతమును పొడమటచేమన్మథునకు తమ్ముఁడయ్యెను. 'కూర్మి'-మన్మథునికి అనఁగా మన్మథోద్దీపనమునకు-అనుకూలమైనది గాన యీ గారాము. 'మాధ...ఫలము'-వసంతపు సొంపునకు మిక్కిలి పెంపుగూర్చునదిగానదాని తపఃఫలము. 'మాధవశ్రీ శబ్దములచే మాధవశ్రీలకు (అనఁగా లక్ష్మీ విష్ణువులకు) పుత్రుఁడగు మన్మథుని తమ్ముఁడుగాన వారికిని తపఃఫలమైన బిడ్డఁడగుననిసారస్యము.'తేనెనీరార్చి'-గాఢ్వాయొక్క చల్లఁదనమునకు.'లేఁదె ...పొదిఁగి'-దానియొక్క తావికి.'ప్రియమొప్పఁ' గొప్పజోదునకుగారాపుఁదమ్ముఁడుగాన యీప్రియము. మతిగొప్పకాంత తపస్సులుచేసి కన్న బిడ్డఁడు. అందును 'మరుత్' దేవకుమారుఁడు కావునఁ

---

* 'దేనెనోలార్చి పెందెలి' పాఠా.

యీ యల్లారుముద్దు. వసంతము రాఁగా మన్నఁగు డుద్దీపించెను. అందులకుఁ దోడుగా మలయమారుతమును వసంతము సొంపుఁ జెంపార వీచుచుఁ బూఁదేనెల నొలికించుచు పూగుత్తులంజొచ్చి తావులు గొల్లలాడుచుఁ జిగుళ్లినల్లలార్చుచు ఆఁడుకోవెల లింపయినరవళులు సేయఁగాఁ జెట్లచాలునఁ బొలయుచుండెనని తాత్పర్యము. అలం. రూపకము సావయవము 'అలరుం...కుమారుల్' అనుచో విశేషణములు సాభిప్రాయములును మీఁది మరందస్నానాదులకు సాధకములును గాన పరికరమును గావ్యలింగమును.

సీ. మును సుమనోరాగకేమున వసంతము సూపెఁ, గాననేందిర యశోకకంపుఁగొమ్మ
కాకొమ్మనగుచు నెకేయ్యమునఁ గ్రొన్ననతేనె, మెలఁగెడు సరసాళికేమీఁదఁజల్లె
నాసరసాళి సో కే యగపుఁబాటలతోడఁ, జని మాధవీప్రవాళ కే శాటిఁ దుడిచె
నామాధవి పరాగ కే మఱి రాగము మించఁ, బర తెంచుకలకంఠి కే పైవిదిర్చె

తే. నిట్లు లతికలు హితకోటికేనెనసి యపుడు, మదనదేవోత్సవ క్రీడఁకేబొదలుననిన
వరులుఁదరుణులువిరులయోకేవరులవఱలు, సిరుల వలరాచజాతరల్ కేసేయుటరుదె.

అ. కానన+ఇందిర=వనలక్ష్మి అనెడు ఒకానొక స్త్రీ, మును=ముందుగా, అశోకంపు కొమ్మ కున్=అశోకవృక్షపు కొమ్మయనెడు శోకరహితయైన యొకస్త్రీకి, సుమనోరాగమునన్ = మిక్కిలి యైన మనస్సునందలి యనురక్తిచేత, లేక కుసుంభాపువ్వులయొక్క పుప్పొడిచేతనని యర్థము. సుమనస్సునఁగా పువ్వు-రాగమనఁగా ఎఱుపును, గనుక పువ్వులయెఱుపని భావము. వసంతసుసూపెన్ = వసంతమనఁగా వివాహాదులందు వేడుకగా నొండొరులమీఁదఁ జల్లుకొనెడి యేదేని యొకరంజక ద్రవ్యము; అది తఱచుగా నెట్టనయి యుండును; అట్టివసంతమును కనఁబఱిచెను - వసంతము చిలికెనను టట. వసంతర్తు ధర్మమును కనఁబఱిచెనని భావము. వసంతమును మిక్కిలి యనురాగముచేతఁగాని యెట్టని రంజక ద్రవ్యముచేతఁగాని చేయఁబడునుగాన సుమనోరాగమనుటకు మంచి మనస్సునొక్క యనురాగముచేత ననికాని కుసుంభా మొదలయిన యెట్టనిపువ్వుల యెఱుపుచే అనఁగా నెట్టని రంజకద్రవ్యముచే నని కాని యర్థము గ్రాహ్యము 'సుమనోరాగశబ్ద' ముభయార్థములందును లాక్షణికము 'కాననేందిర' ఏకదేశవర్తిరూపకము. 'అశోకంపుఁగొమ్మ' శ్లిష్టరూపకము.

ఆకొమ్మ = ఆ యశోకపుఁగొమ్మ, నగుచున్ = పరిహాసముసేయుచు, నెయ్యమునన్ =స్నేహముచేత, క్రొన్ననతేనె = క్రొత్తపూవుఁదేనియ, మెలఁగెడు...మీఁదన్ —మెలఁగెడు = తిరుగుచున్న, సరసాళి మీఁదన్ - సరస+అళి యనియు సరస+ఆళి యనియు విసంధి గ్రహింప వలయును - సరసమైన తుమ్మెదయనెడు సరసురాలయిన చెలిమీఁద, చల్లెన్ = చల్లెను. నగుచున్ నెయ్యమునన్' అను రెండుపదములందును లక్ష్యార్థమునకు ముఖ్యార్థముచేత నభేదాధ్యవసాయము.

ఆ సరసాళి=సరసమైన తుమ్మెదయనెడి సరసురాలయిన యాచెలి, సోయగపు పాటలతోడన్ = ముద్దుగులికెడి పాటలు పాడుచుననుట, చని=పోయి, మాధవి ప్రవాళశాటిన్ = మాధవి యనఁగా బండిగురివెందతీఁగ - ఆ తీఁగయనెడి మాధవనామముగల యొకానొకస్త్రీయొక్క, ప్రవాళశాటిన్ = ప్రవాళ మనఁగా చిగురుటాకు. అది యనెడు వస్త్రీముచేత, తుడిచెన్ = ఆ పూఁదేనెను దుడిచి వైచెను. 'క్రొన్ననతేనె, సోయగపుఁ బాటలు' ఈ రెండుపదములు నుభయత్ర సాధారణములు.

ఆ మాధవి = అనఁగా బండిగురువెందతీఁగ యనెడు మాధవి నామముగల స్త్రీ, పరాగము = అనఁగా రంజకద్రవ్య విశేషము అని యర్థము. పుప్పొడియని భావము. అఱి...విదిర్చెన్ =స్వాభావికమయిన కంటిరక్తిమ మించుచుండఁగాఁ బరుగెత్తివచ్చుచున్న యాఁడుకోవెలమీఁద విదలించె

నని యును, త్వరితముగా వచ్చుచున్న యవ్యక్తమధురకంఠస్వరముగల స్త్రీమీఁదఁ గన్ను లెట్టిఁ బడునట్లుగా విదిలించెనని యు నర్థము. ఇచట నభేదాధ్యవసాయము చేయవలయును.

ఇట్లు = ఈప్రకారముగా, లతికలు = తీఁగలు, హితకోటిక్ ఎనసి = ఇష్టసమూహమును గలసికొని, అపుడు = ఆ వసంత ర్తువునందు, మదనదేవోత్సవక్రీడక్ పొదలుననినక్ = మన్మథ దేవతా సంబంధియైన యుత్సవక్రీడచేత నొప్పుచుండునని చెప్పుచుండఁగా, వరులుక్ తరుణులుక్ = పురుషులును స్త్రీలును, విరులయోవరులక్ = పూవుచప్పరములందు, వఱలుసిరులక్ = ప్రకాశించు చుండెడు పెంపుసొంపులచేత, వలరాచజాతరల్ = మన్మథోత్సవములను, చేయుట అరుదె = చేయుట యొకయాశ్చర్యమా - ఆశ్చర్యము గాదనుట. 'చేయు టఱుదె' యను పాఠమున చేయుటతగదా - తగుననియర్థము. అలం. శ్లేషము. అర్థాపత్తి.

మ. అరిగాఁ బంచమ మేవగించి నవలా కి లవ్వేళ హిందోళవై
ఖరి సూపం బికజాత మాత్మరవభం కి గవ్యాకులం బై వనీ
ధర నాలంబితపల్లవవ్రతవిధుల్ కి తాల్పందదీయధ్వనిక్.
సరిగాఁ గైకొనియెక్ వసంతము మహా కి సంపూర్ణభావోన్నతిన్. 129

అ. నవలాలు = స్త్రీలు, ఇది దేశ్యపదము గనుక హ్రస్వము రాదయ్యె.' దీర్ఘాణాం హ్రస్వ స్సాన్యన్న చ దేశ్యపదే నచైకవర్ణేపి' అని నన్నయ భట్టీయము. అవ్వేళక్ = ఆ వసంతముతోలుత, అరిగాక్ పంచమము వీవగించి = కోవెలలకుఁ బ్రతికూలమానట్లుగాఁ బంచమస్వరమును రోసి యని యర్థము 'పికః కూజతి పఞ్చమమ్' అని పంచమము పికరాగముగా తెలియునది. 'రి' అనఁగా ఋషభస్వరమునకు సంజ్ఞగనుక ఋషభస్వర రహితమగునట్లుగా నని భావము - ఋషభస్వరము పంచమస్వరమును రెంటిని విడిచి యనుట.

'ప్రథమశ్శ్రీవణాచ్ఛబ్దః శ్రూయతే హ్రస్వమాత్రకః
స్తా శ్రుతి స్సమ్పరిజ్ఞేయా స్వరావయవలక్షణా ।
శ్రుతిభ్యస్సప్త స్స్వరాష్షడ్జ ర్షభగాన్ధార మధ్యమాః
పఞ్చమోధైవత శ్చాథ నిషాద ఇతిసప్త తే ॥
తేషాం సంజ్ఞా స్సరిగమ పధనీతి స్వరా మతాః' సంగీతశా స్త్రము.

హిందోళవై ఖరి సూపక్ =హిం దోళమనఁగా హిందోళరాగము. ఆది ఋషభపంచమస్వర ములు రెండును గాక కడమ యైదుస్వరములతోఁ గూడుకొన్న ఔడవరాగమనియును, శిశర ర్తువ సంతర్తువులయొక్క సంధి కాలమందు గానముచేయఁబడునది యనియు సంగీతశా స్త్రి ప్రసిద్ధము గనుక నట్టి హిందోళరాగముయొక్క వైఖరిని గనఁబఱుపఁగా—ఆ రాగమును బాడఁగా ననుట.

'శిశిరస్య వసన్తస్య సన్ధౌ హిన్దోళరాగకః
ఔడవః పఞ్చభిః ప్రోక్త స్స్వరైష్షడ్భిస్తు పాడవః ।
'సంపూర్ణ స్సప్తభిర్జ్ఞేయః ఏవం రాగా స్త్రిధా మతాః' సంగీతశా స్త్రము.

పికజాతము=కోకిల సమూహము, ఆత్మరవ=స్వకీయమయిన పంచమస్వరముయొక్క, భంగ= తిరస్కారముపలన, వ్యాకులంబై =విచారముగలదై, వనీధరక్ =వనభూమియందు, ఆలంబిత=అవలం బింపఁబడిన, పల్లవ=చిగురుటాకులుగల, వ్రత=నియమముయొక్క, విధులు=విధానములను, తాల్పక్ = వహింపఁగా, అనఁగా పర్ణభక్షణముచేసి తపము సలుపఁగా ననుట, తదీయధ్వనిక్ =ఆకోకిల సమూ

హాముయొక్క రవమును-అనఁగా పంచమస్వరమును,వసంతము=వసంతరాగము,మహా సంపూర్ణ భావ ఉన్నతిక్ =మహత్తరమయినిండారినట్టి భావముయొక్కయతిశయముచేత,సరిగాక్ =కోకిలకనుకూల మానట్లుగా నని యర్థము. ఋషభస్వర సహితమగునట్లుగా నని భావము. కైకొనియెక్ =అంగీకరించె నని యర్థము. వసంతర్తు ప్రవేశము కాఁగానే స్త్రీలు ఋషభపంచమములతోఁగూడ సప్తస్వర సహితమయి సంపూర్ణ సంజ్ఞగల వసంతరాగమును బాడిరని యాశయము. 'కేచిదౌడవసంపూర్ణాః కేచిత్షాడవ పూరణాః । కేచిత్సంపూర్ణరాగాశ్చ' యని 'ఔడవ షాడవ' ములను పంచషడ్స్వర పూర్తిచే 'సంపూర్ణ' విశేషణవిశిష్టము లగుటంబట్టి తద్వ్యావృత్తికై సప్తస్వరసహితమైన వసంత రాగమును 'మహా' సంపూర్ణ మన్నాఁడు.

శ్రీరాగోఽథవసన్తశ్చభైరవఃపఞ్చమస్తథా।మేఘరాగోబృహన్నాదఃషడేతేపురుషాహ్వయాఃl
శ్రీరాగో రాగిణీయుక్తో శిశిరే గీయతేబుధైఃl వసన్త స్ససహాయస్తు వసన్తర్తౌప్రగీయతే॥
భైరవ స్ససహాయస్తు బుతౌగ్రీష్మే ప్రగీయతే l పఞ్చమస్తు తథాజ్ఞేయో రాగిణ్యాసహ శారదే।
మేఘరాగో రాగిణీభిర్యుక్తో వర్షాసుగీయతే l నాదనారాయణో రాగో రాగిణ్యా సహహైమకే॥
సంగీతశాస్త్రము.

మ. కరఘూతంబుల కోర్వలేక హిమసం ఘాతంబు శీతక్షుమా
ధరదుర్గంబు భజింపఁగా నలజగ త్కంప ప్రదాస్తోకభీ
కరదోషాయతిశాలిఁ జుట్టుకొని లగ్గల్ పట్టి ధట్టింతు నం
చరవిందాప్తు డుదీచి కేఁగెఁ బ్రబలుం డై మాని దాక్షిణ్యమున్. 130

అ. హిమసంఘాతంబు = మంచుయొక్క గుంపు, కరఘాతంబులకున్ = ముష్టిదెబ్బలకు, ఓర్వలేక =సహింపలేక యని యర్థము. ఇట దుర్బలవ్యవహార సమారోపము-కిరణముల వేండ్రమునకు దాళలేక యని భావము. శీతక్షుమాధరదుర్గంబున్ =హిమవత్పర్వత దుర్గమును,భజింపన్ =ఆశ్రయింపఁగా నని యర్థము. స్వస్థానము గనుక శీతక్షుమాధర దుర్గమును శీతసంఘాతము ఆశ్రయించెనని యాశయము. అల=ఆ, జగత్కంపప్రద = జగత్తులకు తొందర నిచ్చుచున్నదియు. అస్తోకభీకర = అధిక భయమును గలిగించునదియు, దోష=పాపముయొక్క, ఆయతి=దైర్ఘ్యముచేత, శాలిన్ =ఒప్పుచున్న ట్టిదియు నగు దానిని-హిమసంఘాతంబునని యర్థము, జగత్తులను చలిచేత వడఁకించుననియు మిక్కిలి భయంకరమై యుండుననియు దోషాయతిశాలి యనఁగా రాత్రియొక్క దీర్ఘత్వముచేత నొప్పుచుండు ననియునుభావము. శీతకాలపురాత్రి యెక్కువగానుండుట ప్రకటము. చుట్టుకొని=ఇట్టిసంఘాతమును జుట్టువైచుకొని, లగ్గల్ పట్టి = ఆవరణముదాఁటి, ధట్టింతున్ అంచున్ =మర్దింతుఁగాకయని, అరవిం దాప్తుఁడు=కమలములకు హితుఁడయిన సూర్యుఁడు, దాక్షిణ్యమున్ మాని= మోమోటమువదలి యని యర్థము. దక్షిణస్థితత్వమునుమాని యనిభావము. ప్రబలుండై =గొప్ప బలము-అనఁగా సేన-గలవాఁడై-ఇట ప్రబల వ్యవహారసమారోపము—వేండ్రమయినవాఁడని భావము. ఉదీచికిన్ = ఉత్తరపు దిక్కునకు, ఏఁగెన్ = పోయెను. మంచువలన అరవిందములు చెడుచున్నవి గనుక సూర్యుఁడు అరవిందాప్తుఁడు గాన మంచును శిక్షింపఁబోవుట యుక్తమనెడి యభిప్రాయమును గ్రహింపవలయును. అలం. 'కర ..భజింపఁగా' హేతూత్ప్రేక్ష. 'భీక...శాలిన్' కావ్యలింగము. 'అరవిందాప్తుఁడు' పరికరాంకురము. 'చుట్టుకొని...ఏఁగె' హేతూత్ప్రేక్ష లేక సంబంధాతిశయోక్తి.

మ. చివురుంగైదువువేల్పు చైత్రమున నక్షీణధ్వజోత్సేపవై
భవుఁడై తెమ్మెర తేరిపైఁగదలి రాఁ బ్రత్యగ్రసాలాగ్రహా

ర్శ్యవిటంకంబులు ప్రాఁకి వల్లివనజా స్యల్ సల్లిరుత్ఫుల్లప
ల్లవహా స్తంబుల భావిభావుక ఫలో ల్లాసంబుతోఁ గ్రొవ్విరుల్. 131

అ. ఇందు దేవతారథోత్సవము జరుగురీతిని మన్మథ రథోత్సవమును అలవరించి చెప్పుచున్నాఁడు. చివురుంగైదువువేల్పు = (చిగురాకు ఆయుధముగాఁగల) మన్మథుఁడనెడిదేవుఁడు, చైత్ర మునక్ = చైత్రమాసమందు, అక్షీణ...వైభవుఁడై —అక్షీణ=తక్కువకాని, ధ్వజ+ఉత్క్షేపము=ధ్వజమును ఎత్తుట యనెడు, వైభవుఁడై =విభవము గలవాఁడై - ఉత్సవము ప్రారంభించుటకు ధ్వజారోహణముచేయుదురుగాన మన్మథుఁడును మీనధ్వజారోహణమనెడు పట్టాంబరధ్వజారోహణ వైభవముగలవాఁడయి యనుట, తెమ్మెర తేరిపైక్ = మలయమారుతమనెడి రథముమీఁద, కదలిరాక్ = బయలుదేఱిరాఁగా, పల్లివనజాస్యల్ = తీఁగలనెడు స్త్రీలు, ప్రత్యగ్ర...విటంకంబులు—ప్రత్యగ్ర= క్రొత్తలయిన, సాల+అగ్ర = చెట్లకొనలనెడు, హర్మ్య విటంకంబులు = మేడలపయిభాగములను, ప్రాఁకి=ఆరోహించి, ఉత్ఫు...హస్తంబులక్ —ఉత్ఫుల్ల=వికసించిన, పల్లవ=చిగురుటాకులనెడు, హస్తంబులక్ =చేతులచేత, భావి ల్లాసంబుతోక్ - భావి=మీఁదగలుగఁగల, భావుక = ఒప్పిదమయిన, ఫల+ఉల్లాసంబుతోక్ = పండ్లయొక్క తోఁపికయనెడి కోరినఫలముయొక్క యొడఁగూడుటతో, క్రొవ్విరుల్ = క్రొత్తగా విరిసిన పువ్వులను, చల్లిరి.

లోకమున ఏదేవునికేని తఱచుగాఁ జైత్రమాసమున వసంతోత్సవము జరిగించునెడల ముందు ధ్వజారోహణముచేసి పిదప రథోత్సవము జరుగుటగలదు-రథారూఢుఁడైవచ్చు దేవునిమీఁదఁ బుర స్త్రీలు మేడలపైనెక్కి యారథముమీఁదదోసిళ్లతోఁ బువ్వులు మొదలయినవి చల్లుదురు. ఇట చైత్రమునవర్తించు వసంతర్తువు మున్మథోద్దీపకమయినదిగాన, యిది మన్మథోత్సవ సమయముగా రూపించి మన్మథునికిఁ జేఁప పడఁగయు తెమ్మెరతేరు నగుటంజేసి, మీనధ్వజారోహణమునే పట్టాంబరధ్వజారోహణముగాఁజెప్పి తెమ్మెరతేరిపై వచ్చుటయనెడు రథోత్సవమును బన్నినాఁడు. అపుడు సౌధాగ్రములకు మాఱుగా వృక్షాగ్రములను, అందారోహించిన స్త్రీలకు మాఱుగా ప్రాఁకి నలతలనును, స్త్రీలదోసిళ్లకు మాఱుగా లతలయుత్ఫుల్లపల్లవములనును, వారు పువ్వులు చల్లుటకు మాఱుగా నందు పువ్వులు రాలుటను, వారికభిమతఫలము మీఁద నొడఁగూడనుండుటకుఁ ప్రతిగా అందు మీఁదఁబండ్లు పండఁగలుగుటనుఁ, గవి నిబంధించినాఁడు. అనఁగా చైత్రమాసికమగు వసంతర్తువున మన్మథుఁడుత్థాక విజృంభించెననియు, తదుద్దీపకముగా మలయమారుతము వచ్చెననియు, లతలు పెరిఁగి ప్రాఁకులకుఁ బ్రాకి చిగుళ్లు వికసిల్లఁ బువ్వులుపూయఁగా నా తెమ్మెరసోఁకునఁ జిగుళ్ల జొంపమునుండి పువ్వులు రాలెననియు, ఇఁకఁ బండ్లు పండఁగలవనియుఁ తాత్పర్యము. వసంతర్తువు తఱచుగా పల్లవకుసుమఫలాదులకుఁ గాలమగుటయిట యనుసంధించునది. రథారూఢుఁడైన దేవునకు ఆయుధసన్నాహమునకై 'చిగురుంగైదువు' అని చిగురాకడిదము చెప్పుట సాభిప్రాయము. అలం. రూపకము, సావయవము.

'తెమ్మెర'ఇది 'తెమ్మెరలు'అనియెపూర్వకవిప్రయోగములందు 'తెమ్మెరలెలదీఁగకొనలవంకలొత్తు' (ఉద్యోగ. ౨-౧౧౨) దఱుచుగాఁ గనుపట్టుచున్నవి. కన్నడమందలి 'ఎలల్' 'ఎరల్' అను పదమునుండి యిది వచ్చినది గానోపు. కాన 'అరులు' 'ఇరులు' 'మరులు' అనుపదములందుంబోలె నిందును 'లు'వర్ణము బహువచన ప్రయుక్తముగాక స్వతస్సిద్ధము గావలయు. కాని యిటీవల నిందుంబోలె 'తెమ్మెరనీకెంతెమ్మెర' (విజయ) యని తెమ్మెర' గానే ప్రయోగములు చూపట్టుచున్నవి.

మ. మహిళామండల మంజులభ్రమరకా శ్యామర్దంబు శ్యామాముహు
ర్ముహురున్మీలిత పత్రభేదనిపుణం బుం బద్మినీ కంకణ
గ్రహణాపాదియు నై సగంధవిటపి ప్రాప్తిక విజృంభించుచుక్
విహరించెక మధుమత్త గంధవహ మ వ్వేళక వనాంతంబునన్. 132

అ. పూర్వపద్యమున మన్మథుని విజృంభణమును జెప్పి యిపుడు తదుద్దీపకములో నొకటియగు మారుతమువిహరణమును ఉద్దీపనానుగుణ లక్షణయుక్తముగా వర్ణించుచున్నాఁడు. అవ్వేళక = అకాలమందు-వసంత కాలమం దనుట. మధుమత్త గంధవహము—మధు=వసంతమాసమునందు, మత్త=క్రొవ్విన, గంధవహము=వాయువు అని యర్థము. మధ్ము=మద్యముచేత,మత్త=మదించినగంధవహమని యర్థాంతరము. గంధవహమనఁగా గర్వమును వహించినదని సాభిప్రాయము. 'గన్ధోగన్ధక ఆమోదేలేశే సంబన్ధగర్వయోఃఁ' విశ్వ. ఇఁక సామాన్యముగా వసంత వాయువుగావించు చేష్టిత ములను మద్యముద్రావిన గర్వాంధుని చేష్టితములనుగా నర్థధ్వనియుగలుగఁ జెప్పుచున్నాఁడు. మహిళా .. మర్దంబు—మహిళా=ప్రేంకణపుఁ దీఁగలయొక్క, 'శ్యామాతు మహిళాహ్వయా, లతా గోవిన్దనీ గున్ద్రా ప్రియఙ్గుఃఁ ఫలినీ ఫలీ' అమ. మండల= సమూహమందు, మంజుల = సొగసయిన, భ్రమరక=తుమ్మెదలయొక్క, ఆమర్దంబు=సమ్మర్దము-అనఁగా రాపాపు గలిగినదని వసంతవాయు పరమైనయర్థము. మహిళామండల=స్త్రీ సమూహముయొక్క, మంజుల=మృదువయిన, భ్రమరక = ముంగురులయొక్క, ఆమర్దంబు=నలుపుటగలది, స్త్రీల ముంగురులఁ బీడించునదియని మధుమద గర్వితుని పరమైన యర్థాంతరము. 'అలకాశ్చార్జకున్తలాఃఁ । తేలలాచే భ్రమరకాఃఁ' అమ. శ్యామా ...నిపుణంబుక—శ్యామా (వాయు)=లతావిశేషముయొక్క - నల్ల తెగడ లేక భావంజియొక్క, ముహుర్ముహుఃఁ=మాటిమాటికి, ఉన్మీలిత=వికాసమును బొందుచున్న, పత్ర = ఆకులయొక్క, భేద = దుల్చటయందు, నిపుణంబుక = నేర్పుగలదియు. భావంజియం దప్పుడపుడు పాటమరించుచున్న యాకులను దుల్చుచున్నది యనుట. (గర్వి) శ్యామా=నడియౌవనముగల స్త్రీయొక్క,ముహుర్ముహుఃఁ= మాటిమాటికి, (ఇది 'భేద'తో నన్వయించెడిని) ఉన్మీలిత=వికసింపఁ జేయఁబడిన - దిద్దఁబడుచున్న యనుట,పత్త్రి=మకరికా పత్త్రికులయొక్క, భేద=భిన్నపఱచుటయందు, పెల్లగించిచెఱుపుటయం దనుట, నిపుణమయినదనియు, 'శ్యామా యౌవనమధ్యస్థా' అమ. నడియౌవనముగల చెలువ మైన దనుట, నిపుణమయినదనియు, మకరికా పత్రములను మాటిమాటికిఁ జెఱుపుచున్నదనుట. పద్మినీ...పాదియుక (వాయు) పద్మినీ= తామరతీఁగయొక్క, కంకణ=జలబిందువులయొక్క, గ్రహణ=గ్రహించుటను, ఆపాదియుక =కలిగించుచున్నదియు-తామరల నీటిబొట్టులతోఁగూడి చల్లనయి కమ్మనయి వీఁచుచున్నది యనుట. (గర్వి) పద్మినీ=పద్మినీజాతి స్త్రీయొక్క, కంకణ=కడియముయొక్క, ఇటకడియము చేత హస్తము పలక్షితము గనుక, హస్తముయొక్క గ్రహణాపాదనము చేయుచున్నదియు, పద్మినీజాతిస్త్రీలు పతివ్రతలగుదురు. అట్టివారిని జేపట్టిలాగుట గర్వాంధుని చేష్టితమని తెలియునది. ఐ=ఇట్టిదై, సగ... ప్రాప్తిక (వాయు)—సగంధ=వాసనతోఁగూడిన, విటప=వృక్షవిస్తారముయొక్క, ప్రాప్తిక = పొందుటచేత, విజృంభించుచుక =అతిశయించుము-వాసనలు గుబాళించు చెట్లు జొంపంబులంబడి కమ్మఁదనమునను జల్లఁదనమునను నతిశయించుమను 'విస్తారోవిటపోఽస్త్రీయామ్' అమ. (గర్వి) సగంధ=గర్వముతోఁగూడిన, విటప=విటనాయకునియొక్క, ప్రాప్తిక =కూటమిచేత, విజృంభించుచుక =విజృంభించుచు-గంధవహుఁడై మహిళాదులందు దుశ్చేష్టితములచేయు విటునికి సగంధుఁడగు విటపుని కూటమిచేత విజృంభించుట సహజమని యాశయము. వనాంతంబునక =వనమధ్యమందు

లేక అంత శబ్దము రమణీయవాచకమైనచో రమణీయమయిన వనమునందు, విహరించెక్=సంచరించెను. ఇట గంధవహము అనిమువర్ణాంతకమయిన యమహాన్న పుంసకమునకుఁ బుంస్త్వవివక్ష 'పాండవసింహాముల్' 'పురుషసింహమ' ఇత్యాదులందుఁ బోలె నెఱుంగునది.

సీ. ఏపారుపొదరిండ్ల కి నాపాటలాశోక, దీపార్చిఁ గనకకకిలాప మరసె
సాలావలులు దాఁటి కి యేలాలతావార, బాలాతతిపరాగ కి పటము లూడ్చె
నానామధుపనవ్య కి గానామృతము మెచ్చి, సూనాసవములెల్ల కి జూఱి లిచ్చె
శంకారహితధీర కి హుంకారశుకభట, హంకారముల ఫలా కి హతి యొనర్చె

తే. ననుచు నాగంధవహునిధైర్త్యములుదెలుపు, లీల విరిసినవిరులురాకలినరజంబు
లొలికినరసంబు లురిలినఫలము లధిపు,క్రమోల నిడి పల్కిరుద్యానకిపాలురపుడు.

అ. పూర్వపద్యమున వసంతవాయువునకు గంధవహశబ్దసారస్యముచే వనాంతసంచరణమునఁ జేసిన విటధైర్త్యములను గొన్నింటినిజెప్పి యిందును దన్నామమునసే వనమునం జేసిన మఱికొన్ని ధైర్త్యములను ఉద్యానపాలురు రాజునకుఁ దెలుపునట్లుగాఁ గవి వర్ణించుచున్నాఁడు-అపుడు=ఆ సమయమందు, ఉద్యానపాలురు=వనపాలకులు, ఇదిక ర్త. ఏపారు...అరసెక్-ఏపారు = పెచ్చుపెరుఁగుచున్న, పొదరిండ్లక్=తీఁగయిండ్లనెడి యిండ్లయందు, ఆ...అర్చిక్—ఆపాటల=అంతటనెఱ్ఱనయిన, అశోక=రక్తాశోకమనెడి, దీప+అర్చిక్=దీపపుసెగచేత-జ్వలించుచున్న దీపముచేత ననుట, కనకకలాపము=(కనకమనఁగా సంపెఁగయు బంగారమును-బంగారముపేళ్లన్నియు సంపెఁగకుఁ జెల్లునని తెలియునది) సంపెఁగపువ్వులనెడు బంగారపురాశిని, అరసెను=రోసెను, దొంగలు దీపములు వెలిఁగించుకొని ధనికుల గొప్పయిండ్లలోఁ జొచ్చి బంగారములను వెదకు ధైర్త్యము నిట తెలియునది. గొప్పయిండ్లలో దీపములు వెలిఁగించుకొని బాహాటముగా ధనము వెదకుట మిక్కిలియుఁ జౌర్యసాహసాతిశయమని వ్యంజితము.

సాలా...లూడ్చెక్—సాలమనఁగా వృక్షమును ప్రాకారమును, 'అనోకహాఃకుటస్సాలఃశాలోపరణస్సాలఃప్రాకారోపరణస్సాలఃప్రాకారోపరోధనస్సాలఃవృక్షఃప్రాకారఃశాలఃకుటఃప్రాంశుఃప్రాంశుకఃప్రాంశులఃప్రాంశవీనఃప్రాంశవీనఃప్రాంశవీన

శంకా...ఒనర్చెక్ —శంకారహిత=జంకులేనట్టి, ధీర=సమర్థమయిన-దిట్టతనముగలయనుట హుంకార = హుం అనెడి శబ్దముతోఁగూడికొన్న, ఋక = చిలుకలు అనెడు, భట = భటుల యొక్క, అహంకారములక్ = గర్వములచేత, ఫలాహాతిక్ - ఫల = పండ్లయొక్క. ఆహతి = కొట్టుట. అనెడి, ఫలాహతి = ఫలమును జెఱచుట, ఒనర్చెక్ = చేసెను - జంకులేని దిట్టసేనలఁ గూర్చుకొని మాకుఁగలుగు ఫలమునంతయుఁ బాడుచేసె ననుట.

అనుచుక్ = అని పలుకుచు, ఆగంధవహుని = గంధవహుఁడనఁగా వాయువును, గర్వము గలవాఁడును - ఆ వాయువనెడి గర్వగ్రస్తునియొక్క, ధౌర్త్యములు = దుండగములను, తెలుపు లీలక్ = తెలియఁజేయువిధమున, విరిసినవిరులు = రాలిపడిన పువ్వులును, రాలినరజంబుక్ = తొరిఁగిన పుప్పొడులను, ఒలికిన రసంబులు = చిందిన పూఁదేనెలను, ఊరిలిన ఫలములు = కవియఁబండి రాలిన పండ్లను, అని క్రమాన్వయము తెలియునది, అధిపుర్మోలక్ = వసురాజు ముందఱ, ఇడి = ఉంచి, పలికిరి=వక్ష్యమాణమును జెప్పిరి. వసంతర్తువునఁ జక్కఁగా రక్తాశోకములు పూచియున్న యావనమున, మలయమారుతము సుడియఁగా పెరిఁగిన పొదరిండ్లయందు సంపెంగవిరులురాలి యుండెననియు, చెట్లపయిని సుడిసి దానిపయిని బ్రాఁకియున్న యేలకితీఁగలపుప్పొడి దూలెననియు, ఆ గాలిసోఁకున హాయిగా తుమ్మెదలు జుంజుమ్మని పాటలుపాడుచుఁ బూదేనియలవ్వారిగాఁ గ్రోలెనని యును, చిలుకలు చెలరేఁగి కొలకొలగూయుచుఁ బండ్లనుజీల్చి భక్షించెననియును దాత్పర్యము. పొదరిండ్లయందు రాలిన సంపెఁగపువ్వులు వాఁడకమఱింత మనోజ్ఞము లగుటంజేసియు, ఏలకితీఁగల నుండి దొరిఁగిన పుప్పొడి మిక్కిలి పరిమళయుక్తము లగుటంజేసియు, తుమ్మెదలుగ్రోలిన పూఁదేని యలు మిక్కిలి యాస్వాద్యము లగుటంజేసియు, చిలుక ముక్కుపోటుల విరిసినపండ్లు మిక్కిలి మధురము లగుటంజేసియు నవి రాజునకుఁ గానుకలను పెట్టిరని తెలియునది. ఇట రూపకమును, మర్యాదకుఁ బెట్టిన గానుకలను ధౌర్త్యనివేదనమునకై చూపినగుఱుతులుగా నుత్ప్రేక్షించుటచే నుత్ప్రేక్షయుఁ, గ్రమమును, నలంకారములు శ్లేషోత్థాపితములు. వీని కంగాంగిభావముచే సంకరము.

క. స్వామీ యేమని పొగడెద, మామనికిక్ మనికి యైన నీ యారామమునం
గామనిశితాస్త్రములు త,తోఁకమలతర*లతలు జిగురు నీ గొమ్మలుఁజేవల్.

అ. ఇట వనపాలకులు రాజునకుఁజేయు విన్నపము దెలుపుచున్నాఁడు. స్వామీ=ఏలినవారా! అమనికిక్ =వసంతమునకు, మనికియైన= నివాసస్థానమయినట్టి,ఆరామమునక్ = ఉద్యానవనమందు, కోమలతరలతలు=ఇట లతాశబ్దముచేఁ దజ్జన్యములయినపుష్పములు లక్షితములగుచున్నవి.కోమలతర= మిక్కిలియు మృదువులైన, లతలుక్ =తీఁగలయందుఁడు పువ్వులను 'కామనిశితాస్త్రములు—కామ= మన్మథునియొక్క, నిశిత=మిక్కిలి వాఁడియైన, అస్త్రములు=బాణములు, చిగురుకొమ్మలుక్ =లేత కొమ్మలును, చేవల్ =సారములు, 'చిగురుఁగొమ్మల చేవల్' అని పాఠా. కాని'చిగురుగొమ్మైనఁజేవ' (మనుచరిత్ర) 'చిగురుఁగొమ్మయుఁజేవ' (రామాభ్యు) అను వీనింబట్టి ప్రకృతపాఠము గయికొనంబడియె. కాఁబట్టి, ఏమనిపొగడెదము=ఏమని కొనియాడఁగలము-అనఁగా కొనియాడఁజాలమనుట, మిక్కిలియు సుకుమారములయిన పుష్పములు మన్మథకఠోరబాణములని చెప్పుటయుకడుందేలికయైన చిగురుఁగొమ్మలును చేవలనుటయు నిరోధము, మొదటిదానియందు మన్మథోద్దీపకములనియు రెండవ దానియందు దినదిన ప్రవర్ధమానములనియుఁ బరిహారము. అలం. విరోధాభాసము. అతిశయోక్తి.

---

* లతలు చిగురుఁగొమ్మలచేవల్.

తే. నాథచివురులురంజిల్లెఁ*ననలు* మొలిచె, నలరెవిరులెల్లఁ బూఁపలుదలలుసూపెఁ
బసిమినిరవొందెఁబిందియల్ రబలసెనవశ,లాటువులుసాంద్రరుచులఫలంబులెసఁగె.

అ. నాథ=స్వామీ, చివురులు రంజిల్లె=చిగురుటాకులు ఎఱ్ఱఁదనముచే నొప్పెను, ననలు మొలిచెన్ = మొగ్గలు పొటమరించెను, విరులెల్లన్ అలరెన్ =పువ్వులన్నియు వికసించెను. పూఁపలుదలలుసూపెన్ =మొటిమలు పొడసూపెను, పిందియల్ =లేఁతపిందెలు, పసిమిన్ =పసరుచాయచేత, ఇరవొందెన్ =అమరెను, నవశలాటువులు=క్రొత్తలయిన కాయలు, బలసెన్ =బలుపునొందెను, ఫలంబులు=పండ్లు, సాంద్రరుచులన్ =దట్టమయిన తియ్యఁదనములచేత, లేక ఎఱుపు పసుపు మొదలయిన వర్ణములచేత, ఎసఁగెన్ =ప్రకాశించెను. అనగా నివి యన్నియును గలిగియున్నవని తాత్పర్యము. ఇఁట చివురులు మొదలుకొని పండ్లవఱకుంగల యవస్థలు వరుసఁగాఁ జెప్పినాఁడు.

ఉ. కేళివనాళి నీయెడ ఋ రకీనసదార్భటి చెప్పనేల భూ
పాలక నీలకంఠములు రా పాయక మ్రోయు లతాంతవాస నా
జాలము సోడుముట్ట సుర రా సాలము వీడొక్కని వచ్చు షట్పదీ
మాలికఁదోఁచు నబ్బరపు రా మబ్బులయుబ్బులు గుబ్బతిల్లఁగన్. 137

అ. భూపాలక=ఓపసుమహారాజా! కేళివనాళిన్ =క్రీడావనముల వరుసయందు, ఈయెడన్ = ఈ వసంతసమయమున, ఋకీనసదార్భటి—ఋకీ=ఆఁడుచిలుకలయొక్క, నినద = చప్పుళ్లయొక్క, ఆర్భటి=ఆడంబరము, చెప్పనేల=చెప్పనక్కఱలేదు—అనఁగా విరామములేకయే యున్నదనియు వసంతర్తువు గనుక నిపుడుచిలుకల కోలాహలములు గలిగియుండుట వింతగాదనియు ఆశయము. లతాంత=ఉద్యానవనపుష్పములయొక్క, వాసనాజాలము=పరిమళసమూహము, సోడుముట్టన్ = మిన్నంటి కపాలముల కెక్కఁగా, సురసాలమున్ =కల్పవృక్షమును, వీడొక్కని=విడిచిపెట్టి, వచ్చు= వచ్చుచున్న - ఇచటఁ గల్పవృక్షముయొక్క వాసనకంటె ఉద్యానపుష్పముల వాసనలు శ్రేష్ఠములని తాత్పర్యము. షట్పదీమాలికన్ =ఆఁడుతుమ్మెదలయొక్క- సమూహమందు, తోఁచు - స్ఫురించుచున్న, అబ్బరపుమబ్బుల = ఆశ్చర్యములయిన మేఘములయొక్క, ఉబ్బులు=ఉల్బణములు=ఎగపులనుట, గుబ్బతిల్లఁగన్ = అతిశయించుచుండఁగా, నీలకంఠములు = వర్షర్తువునందుఁ ధ్వనిచేయునెమిళ్లను. 'మయూరో బర్హిణోబర్హీ నీలకణ్ఠో భుజఙ్గభుక్' అమ. పాయకమ్రోయున్ =ఎడతెగక కేకారవములు నేయుచుండును—అనఁగా షట్పదీమాలికయందలి మేఘపటల భ్రాంతిచే నీలకంఠము లెడతెగక ధ్వనిచేయు ననుట. షట్పదీమాలిక మబ్బులయుబ్బుంబోలు నంత బాహుళ్యము గలిమిచేత ఉద్యానవన పుష్పముల వాసనాతిశయము వ్యంజితము. కల్పవృక్షములం గల తుమ్మెదలెల్లను బారులుగొని క్రిక్కిరిసి మిక్కుటమై వచ్చుటచేతను మబ్బుల యుబ్బుం బోలిక చూపట్టుట. అధికత్వముచేత అబ్బరములని తెలియునది.

క. మహనీయ మధురఝరీ సం,గ్రహమునఁ గాలువలు వఱపి రా గనిమలుగ రజం
బహరహము నెఱపి మాకున్, సహకారము లయ్యె నచటి రా సహకారంబుల్.

అ. అచటి సహకారంబుల్ =ఆ వసమందలి తియ్యమామిడిచెట్లు, మహ...సంగ్రహమునన్ — మహనీయ=గొప్పదయిన-విస్తరించిన, మధు=పూఁదేనెయొక్క, ఝరీ=ప్రవాహముయొక్క, సంగ్రహమునన్ = సంపాదనముచేత - ఒడఁగూర్చి సమకట్టుటచేత ననుట, కాలువలు పఱపి=కాలువలు

* మొనసె.

సాగించి-కాలువలుగా పాఱించి యనుట-మధువు ఝరిగా దొరిగినను ఆ ఝరి కాలువలుగాఁ బాఱ నంత గొప్పదిగా నుండవలయును. గాన, 'మహనీయ'మని విశేషించినాఁడు. తీనిచేత తియ్యమామిడి జొంపముల పెంపును వాని తియ్యందనపు సొంపు నూహించుకొనునది. రజంబుక్ =పుప్పొడిని, అహరహంబుక్ =ప్రతిదినమును-ఒక్కనాఁటికిని దప్పక యనుట-దీనిచేత వాని సహకారత్వము యొక్క యతిశయము తెలియునది. నెఱపి=నిండించి-పూర్ణముగా సవరించియనుట,మాకుక్ =ఆతోఁటలోకాలు పలుపార్చి గనిమలుకట్టు పనిసేయవలయువార మగుమాకు,సహకారములు అయ్యెక్ =తోడుపనిచేయు నవి అయ్యెను. పఱపునట్టి కాలువయొక్కటిగాక 'కాలువ'లని పెక్కులగుటచేతను, రజస్సు నెఱపుట యొక్కనాఁడు గాక 'అహరహ' మ్మనుటచేతను వాని సహకార్యము నతిశయము తెలియునది.

తా. ఆవనమందలి తియ్యమామిడి చెట్లు మిక్కిలి జొంపములై యవ్వారిగాఁ గాలువలుపాఱు నట్లు పూఁదేనెలు గార్చుచుఁ గుప్పలుగుప్పలుగాఁ బుప్పొడి దొరుఁగుచు నుండును. అలం. ఉదాత్తము, కావ్యలింగము.

మ. బలుకర్పూరపుటంటి కప్పురపుఁ దిప్పల్ గప్పి యుప్పొంగు జా
ల్గల గొజ్జంగల నీరు సజ్జకపుఁగే ళీ శాకూళికిక్ డిగ్గి త
జ్జలసూత్రంబులు వ్రాఁకి తుంపురులుగా ళీ జాఱుక్ నిదాఘాంశు వా
వళి వీడొక్కనతమంబుఁ గాంచి వనిలో ళీ వర్తించు మంచో యనక్. 137

అ. బలు...తిప్పల్ -బలు=బలువయిన - మిక్కిలి దప్పముగాఁ బొరిఁగినట్టి, కర్పూరపుటంటి= కర్పూర పరఁటులకు సంబంధించినట్టి, కప్పురపు+తిప్పల్ = కర్పూరపుఁ బ్రోగులను-కర్పూరపరఁ టులనుండి యవ్వారిగాఁ దొరిఁగి గుప్పలుగొన్న కప్పురపు రాసుల ననుట - ఆ యరఁటులు 'బలు' వగుటచేతను దానినుండి తొరిఁగిన కప్పురమును 'తిప్ప' లయ్యెనని తెలియునది-ఆ తిప్పలను,కప్పి... జాల్ -కప్పి=క్రమ్మి-ముంచి యనుట, ఉప్పొంగు=పయిని బ్రొంకుచుండెడి, జాల్ =ప్రవాహము, కల ...నీరు—కల=కలిగినట్టి, గొజ్జంగల=గొజ్జంగపూవులయొక్క, నీరు-గొజ్జంగిపూవుల నీరాకర్పూరపు రాసులను ముంచియుంచుటకే మిక్కిలియై యుండవలయును. అట్లు ముంచియు నం దినికిపోవక దాని నుండి యుబికి పాఱునంతటి వెల్లువగా నుండె ననుటచేఁ దాని బాహుళ్యాతిశయము వ్యంజితము.అంత బహుళమయినది గావున నే, సజ్జకపు కేళాకూళికిక్ - సజ్జకపు=ఆయత్త పఱుపఁబడియున్న, కేళా కూళికిక్ =జలయంత్ర గృహమునకు-క్రీడాసరస్సున కని కొందఱు-గొజ్జంగిపూవులనుండి వచ్చునీరును బట్టుకొనునట్టి వాటముగాఁ గేళాకూళి యమర్పఁబడియున్న దనుట-దానికి, డిగ్గి=దిగి, తత్+జల సూత్రంబులు=దానియొక్క జలయంత్రములను, వ్రాఁకి=వ్యాపించి-దానిలోని కారంజాలలోనెక్కి- ఆ కేళాకూళి నిండి దానినుండి నలుప్రక్కల వ్యాపించుటకై పన్నియున్న జలయంత్రములం దెల్ల నిండిన వనుట, తుంపురులుగాక్ = సన్నవానచినుకులుగా, వనిలోక్ = ఉద్యానవనములోపల, నిదా...అవళి - నిదాఘాంశు=సూర్యునియొక్క, ఆవళిక్ = అగడును-అడాపడిని, వీడొక్కనతమం బుక్ =తప్పించుకొన్న చీఁకటిని,చెట్లు సూర్యకిరణములను జొరనీయనంత జొంపముగాఁ గ్రమ్ముకొని గలిగించుచున్న దట్టంపునీడల నిచట చీఁకట్లుగా నధ్యవసించినాఁడు. గాంచి= చూచి,వర్తించు మంచో: యనక్ =(తానుగూడ నందు) మెలఁగుచున్న మంచో యనునట్లుగా, జాఱుక్ =క్రిందఁదొరుగును.

గొజ్జంగపూలనీరు కర్పూరరాసులను ముంచి పాఱుటచేత చలువగొని కేళాకూళినిదిగుటచేత మతింత జిలుజిలుమనుచు జలయంత్రములందుఁ దుంపరులుగాఁ బొరఁగుటచే,జిలుజిలుమని సన్న చినుకు

లుగాఁ దొరఁగు మంచుతోడి సామ్యము నొందినది. దీనిచే గొజ్జంగిపూలచెట్లును గర్పూరపు టరఁటులును మిక్కుటముగా నుండుటయుఁ దెలియునది. నీరు తుంపురుమంచువలెఁ దోఁచుటకు నలుగడల నిరివిగా పర్వియుండవలయునుగాన దానినిఁ బర్వఁజేయు జలయంత్రములు పెక్కులుండవలయుననియు వ్యంజితము. సూర్యుని వేండ్రమున కోవనివి చీఁకటియు మంచునే. తమకంటె బలవంతుఁడై తమకును సమానుఁడయిన శత్రువు గల యిరువురు నొకరితోనొకరు పొత్తు గలిగియుండుటయుఁ గూడి ప్రవర్తించుటయు సహజము. కావునసే సూర్యుండను బలవంతుఁడయిన శత్రువుగల మంచు సూర్యుఁడే శత్రుఁడుగాఁగల చీఁకటితోఁ జెలిమిగలదై యది తమ పగవానిబాధ-అనగా సూర్యుని వేండ్రము-తోనిచోట నుండునని తాను నదియున్నచోటనే ప్రవర్తించెనని భావము. దీనింబట్టి సూర్యకిరణములు చొరనీయనంత నిబిడముగా వృక్షములు వనమందు జొంపములుగొని యుండుటయు వానివలనఁ గ్రమ్మిన దట్టంపునీడలు చీఁకట్లపగె మాపట్టుటయు వ్యంజితము. 'చలియింపుక వెట్టు సేడాకులతఁటుల' (మనుచరిత్రము) అనుటచే నా యరఁటుల నుండి దొరఁగుకర్పూరము చలువగతిగి యుండుటయు, 'గొజ్జంగ పూఁబొదల్ గురియుంగఁ బటికంపుకొనల నిండినయట్టి తుహినజలము' అనుటచే గొజ్జంగిపూలనుండి కారు జలము శైత్యసౌరభ్యార్థ మగుటయు తెలియునది.

తా. ఆవనమందు కర్పూరపు టరఁటులును గొజ్జంగలు నవ్వారిగా నుండుటచే గొజ్జంగపూల నుండి కారిన నీ నాకర్పూరపుటరఁటుల నుండి దొరిఁగిన కర్పూరపు వాసుల ముంచుకొని చలువయుఁ దావియు నొంది వెల్లువగొని దానికై యాయత్తపతిచియున్న జలయంత్రపు సరస్సులోనికిఁ దిగియిక్కడనుండి నలుప్రక్కల నిగిడియున్న నీటియంత్రములద్వారా వ్యాపించి సన్ననితుంపురులై మంచువలె జిలుజిలుమని కురియుచుండును. పెట్లు జొంపములయి సూర్యకిరణములను జొరనీయకుండుటచే దట్టంపు నీడలు క్రమ్మి చీఁకటివలె నుండును. అలంకారము ఉత్ప్రేక్ష.

శా. ఆ యీరమ్మిలఁ బొల్చు కొమ్మల బెడం గా పల్లవశ్రేణి రం
గాయూతావుల మించు పూఁబఱపు లాగా హా యెన్నఁగా శక్యమే
తూ యుద్యానము సాటి చైత్రరథ మె గ్లా నాయతశ్రీయుతం
బై యొక్కొక్కనగంబె చైత్రరథమై గ యందున్ విజృంభింపఁగన్. 138

అ. ఆయీరమ్మిల=ఆపొదరిండ్లయందు, పొల్చు... బెడంగు, పొల్చు=ప్రకాశించుచున్నట్టి, కొమ్మల=శాఖలయొక్క-స్త్రీలయొక్క యని యర్థాంతరము, బెడంగు=చక్కఁదనమును, ఆపల్లవ... రంగు—ఆపల్లవశ్రేణి=ఆచిగురుటాకుల బంతియొక్క-విటపంక్తియొక్క యని యర్థాం. 'పల్లవఃకిసలే పిచ్ఛే' విశ్వ. రంగు=సొగసును-పొదరిండ్లయందలి శాఖలును నందు మొలకొత్తిన చిగుళ్లనునని వసంతర్తువు పల్లవితత్వము. ఆపొదరిండ్లయందలి స్త్రీలును వారితోడి కూడికగల విటసమూహములు నని. వసంతసమయంవు మన్మథోద్దీపకత్వాతిశయమును, ఆయా . బఱపులు-ఆయాతావులక్ =ఆయాపరిమళములచేత, మించు=అతిశయించుచున్న, పూ+పఱపులు=పుష్పవిస్తారములు, ఆయాతావులక్ =ఆయాస్థలములందు, మించు, పూపఱపులు=పుష్పశయ్యలునని యర్థాం. వాసనార్థకమయిన తావులను పదమునకేకవచనము తావి. స్థలార్థకమున కేకవచనము తావు. పఱపు అనఁగా విస్తారమును శయ్యయు, వసంతమున పుష్పసమయము గాన పూవులు వలువగల వాసనలుగు శాఖించుచు విస్తరించియున్నవనుట. వసంతము మారోద్దీపకమగుటచే సంభోగమునకై స్త్రీపురుషు లయ్యెయొడలఁబూవు సెజ్జలు పఱచుకొనియున్నారనుట. ఆహా=ఆశ్చర్యము, ఎన్నఁ కాఁ =గణించుటకు, శక్యమే=తరమా-తరముగాదనుట.

చైత్రరథము=కుబేరుని యుద్యానవనము' అస్యోద్యానం చైత్రరథమ్' అము. ఆయుధ్యానమునకు సాటి = ఆవూఁదోఁటకు సమానము, ఎట్లుఅగుట =ఏరీతినగును-ఏవిధమునను సమానము గా నేరదనుటి. వీలనఁ గా - ఒకొక్కకపగంబె=ఒకొక్కకవృక్షమే; ఆ...బై-ఆయత=విస్తరించిన, శ్రీ =సమృద్ధితోడ, యుతంబు+ఐ=కూడినదై, చైత్రరథమై-కుబేరవనమై యని యర్థము. చైత్రుఁడనఁగా వసంతుఁడు; గనుక, వసంతునికి రథమయినదని భావము - ఇట రథశబ్దముచే ఆరోహావిషయమగుటమాత్రము భావము-చైత్రుఁడారోహించునట్టిదియనుట - చైత్రుఁడాక్రమించుటచేఁ జక్కఁగాఁ జిగిర్చి పూచియున్న పెంపు సొంపు గులుకుచున్నదని భావము. అందుట ఆవసమందు, విజృంభింపఁగట = ప్రకాశించుచుండగా, ఆ యుద్యానమునకుఁ చైత్రరథ మెట్లు సాటియగు నని ఈర్ష్యతో నన్వ యము. కుబేరునివన మంతయుఁజేరి ఆయతశ్రీయుతంబగు చైత్రరథమగుచున్నది. ఈ వనమం దొకొక్కకవృక్షము మాత్రమే ఆయత శ్రీయుతమై ఒకొక్కచైత్రరథముగానున్నది. కానఁ బెకొక్క చైత్రరథముల పెంపుగల దీనితో నా యొక్కచైత్రరథమెట్లు సాటియగునని తాత్పర్యము. ఒకొక్కకవృక్షమును బండువై పల్లవపుష్పములచే నలంకృతమైయుండుటఁ జూడఁగా వసంతుఁడనుదేవతకుఁగాను అలంకృతమయిన రథమువలెఁ దేజరిల్లుచుండెననియు భావము వ్యంజితమగుచున్నది.

తా. ఆవనమందుఁగల పొదరిండ్లలోనున్న చెట్లుకొమ్మలయు చిగుళ్లయుసొగసును,స్త్రీలయు విటశ్రేణులయు సొంపును, మది పలువగల వాసనల గుబాళించుచు విస్తారముగాఁ బూచియున్న పువ్వుజొంపములున్న, ఆయాస్థలములందు స్త్రీపురుషు లా పూజొంపములచేఁ గావించుకొన్న శయ్యలును, నాశ్చర్యము గొలుపుచు నింతంతని గణింపఁ దరముకాకున్నవి. మతియు నందలియొక్కొక్క వృక్షమును వసంతమహిమచేఁ జక్కఁగాఁ జిగిర్చియుఁ బూచియు మిక్కిలి పెంపు సొంపారుచుండుటవలనఁ గుబేరుని యుద్యానవన మగుచైత్రరథమునుగూడ నతిశయించి ప్రకాశించుచున్నది. అలం శ్లేషాను ప్రాణితమయిన కావ్యలింగమును, అర్థాపత్తి.

సీ. ఇమ్మైలై మరుహజారమ్మైలై పొదలుండఁ, బూఁజవికలు వేఱి కీ పూనవలదు
తెప్పలై నెత్తావి కీ కుప్పలై పుప్పొళ్లు, రుల గ్రందవడి త్రోవఁ కీ జిలుక వలదు
సార మై హిమజలా కీ సార మై పూఁదేనె, నెఱయఁ గేళాకూ కీ నింపవలదు
మొత్తమై మారుతా కీయత్తమై గంబూర, మెగయ వితానముల్ కీవిగియవలదు

తే. స్వామి యూరామశుభ వైభవములు సూడ
నెపుడు విచ్చేయుదురో యంచు కీ నెదురుసూచు
సహజ సౌభాగ్యములు*గూర్చి కీ చైత్రుఁ డతండు
కూర్మిభవదీయవనపాల కీ కుండు గాఁడొ. 139

అ. ఇమ్మైలై =విశాలములయినవై, మరుహజారమ్మైలై = మన్మథుని కొలువుఁగూటము లై - అనఁగా రత్యాదిక్రీడల పెంపుసొంపారుచున్నట్టి స్థానములైయనుట, పొదలు ఉండఁట =పొదరిండ్లుండఁగా, పూ+చవికలు=పువ్వు చప్పరములు, వేఱి = ప్రత్యేకముగా, పూనవలదు = తాల్పవలదు - అనఁగాఁ గట్ట నక్కఱలే దనుట. పూఁజవికలవలె విరివిగాను మన్మథక్రీడల కుద్దీపకముగాను పొదరు లున్నవనుట. తెప్పలై = తెట్టెలుగట్టినవై, నెత్తావికుప్పలై = పరిమళరాసులై, పుప్పొళ్లు = ఊరులఁట = రాలుచుండఁగా, గందవొడి = బుక్కాపొడి, త్రోవఁట = మార్గమందు, చిలుక

---

* గూర్చు.

వలదు=చల్లనకక్కఅలేదు. గందపొడివలెనే పుప్పొడియు పరిమళము బుగులుకొనుచున్న వనుట. సారమై = చేవగలదై - బలమైనదై యనుట. హిమజల + ఆసారమై = మంచుజడి వంటిదై, పూ + తేనె = మకరందము, నెఱయ = వ్యాపించుచుండగా, కేళాకూళి = జలయంత్రపుగుంత, నింప వలదు=నీళ్లనిచే నింపనకక్కఅలేదు. కేళాకూళియందు నీళ్లునింపి జలయంత్రములచేబర్వించి నలుగడల తుంపురులుగా జల్లించునట్లై పూదెనె దట్టమై మంచుజడివలె గురియుచుండుననుట. (చూడు. ౧౭౯ వ పద్యము). మొత్తమై = రాశియై, మారుత + ఆయత్తమై=వాయువునకు లోనయి, గంబూరము = పచ్చకర్పూరము, ఎఱయ = ఎగురుచుండగా, వితానములు = మేలుకట్లు, బిగియవలదు= కట్టనకక్కఅలేదు. పచ్చకర్పూరము కుప్పలుకుప్పలుగా దట్టముగొని పయినిబర్వుట మేలుకట్లుకట్టి నట్లున్నవనుట.

స్వామి=దేవరా, సహజ...చైత్రుడతడు-సహజ=స్వభావ సిద్ధములయిన, సౌభాగ్యములు= ఒప్పిదములను-శృంగారముల ననుట, కూర్చు=ఒడగూర్చునట్టి, చైత్రుడు=ఆవసంతుడు-పొదలు, పుప్పొళ్లు, పూదేనె గంబూరమును వసంతుని సహజసౌభాగ్యములనియు, ఇట్టి సహజములయినవాని చేతనే పూజవికలు మొదలయినవి నిర్మించినాడనియు,భావము. అరామశుభవైభవములు-ఆరామ= ఉద్యానమునకు సంబంధించిన, శుభవైభవములను=సొగసయిన పెంపుసొంపులను, చూడక = కటాక్షించుకొనకు, ఎపుడు విచ్చేయుదురో అంచక =ఎప్పుడు విజయముచేయుదురో యని, ఎదురుచూచుక =ప్రతీక్షించుచుండును-పొదలు మొదలయిన వసంతుని సహజసౌభాగ్యములచే నయినపూజవికలు మొదలయినవి ఆరామమునకు శుభవైభవములు. ఆరామమున పూజవికలు మొదలయినవిగట్టుట దానికి విభవములగును. దాని పొదరిండ్లు మొదలయినవానిచేతనే యట్టివి తమంతటగట్టింపబడియుండుట దానిశుభవిభవములగునని శుభశబ్దసారస్యము. ఇట్లెదురుచూచుటకుగారణమేమనగా, అతడు=ఆవసంతుడు, కూర్మిక = గారాముచేత, భవదీయ వనపాలకుండు = దేవర తోటను గాచువాడు, కాడె = కాడాయని యర్థము. వసంతుడు సహజముగా వనములను బాలించువాడని భావము. నీతోటవాడుగాన నీయారామునకు నీవెపుడు వత్తువోయని యలంకారములు చేసి యెదురుచూచుచున్నాడని యాశయము. ప్రభువులు వనవిహారమునకై వత్తురని వనపాలకులు పూబందిళ్లుగట్టి మార్గమందు మెత్తగానుండునట్లు గందవొడిచల్లి, కేళాకూళిలో నీరునింపి మంచుచినుకులవలె నలుగడలబడునట్లుచేసి, పయిని మేలుకట్లు కట్టి యాయిత పఱచుట మరియాద. వానిని వనపాలకుల మగు మేముచేయనక్కఅలే ఱండునట్లు వసంతుడు మావలెనే దేవరవనపాలకుడుగావున పూజవికలు మున్నగువానికి మాఱుగా వానింబోలు పొదరిండ్లు మొదలయినవానిని సమకట్టి తమరాక కెదురుచూచున్నాడని తాత్పర్యము. ఉద్యానవన మట్లు వసంతసమయ సహజ సౌభాగ్యములచే నత్యంతశుభవిభవముల రమ్యముగానున్నదిగాన వనవిహారార్థము దేవరవిజయముచేయవలయునని వనపాలకులు విజ్ఞాపనముచేసిరని ఫలితార్థము. అలం. ఉదాత్తము, కావ్యలింగమును.

క. అని వనపాలురు దెలిపిన, జనపాలున కనఘపూగ ఫ *సాలాళీ నూ
తనపాళీ ఘనకేళీ, వనపాళీదర్శనోత్స ఫ వం బిగిరించెన్. 140

అ. అని, వనపాలురు = తోట కాచువాండ్రు, తెలిపినన్ = విన్నపము చేయగా, జనపాలునకున్ = రాజునకు, అనఘ...ఉత్సవంబు—అనఘ = దోషరహితమయిన, పూగసాల = పోకచెట్లయొక్క, ఆవళి = పంక్తులయొక్క, నూతన=క్రొత్తలయిన, పాళీ = సముదాయముతో

---

* సాలావళి.

గూడిన, ఘన = అధికమయిన, కేళీవనపాళీ=క్రీడావనము ప్రదేశముయొక్క, దర్శన=చూచుటయం దలి, ఉత్సవంబు = వేడుక, ఇగిరించెన్ = మొలకొత్తెను - వసంతమునందుఁ బోఁకచెట్లు క్రొత్తగా మొలచినవి మిక్కిలి రమణీయమగుట చేనదియే రాజునకు వనకేళీదర్శనమునకు ఘనకారణముగానుండునట్లూహించునది. ఆవసురా జుద్యానవనమును జూడ నుత్సుకుఁడయ్యెనని తా.అలం. వృత్త్యనుప్రాసము.

తే. నృపుఁ డలవనీపకుల నవ కీ నీపకుల నొ, నర్చి యచ్చో నిజారామ కీ *నవవసంత సమయసౌభాగ్యములుచూడఁ గీజనుమనోర, థంబునరథంబుఁ దెమ్మనఁ గీదడయకపుడు.

అ. నృపుఁడు=వసురాజు, అల వనీపకుల్ =ఆవనపాలకులనని యర్థము-యాచకులనని యర్థాం తరము, అవనీపకుల్ =అనేకగ్రామాదుల నొసంగి భూపతులనుగా, ఒనర్చి =చేసి యని యర్థము - యాచకులుగానివారినిగాఁజేసి యని యర్థాంతరము. 'వనీపకో యాచనకః' అమ. అచ్చో = ఆ సమయమందు, నిజా...సౌభాగ్యములు—నిజా + ఆరామ = తన యుద్యానవనమందలి, నవ=క్రొత్త దయిన, వసంతసమయము=వసంత ర్తువుకు సంబంధించినట్టి, సౌభాగ్యములు=ఒప్పిదములను, చూడ్చ చను మనోరథంబునన్ =చూడఁబోవలయునన్నెడి యభిలాషముతో, రథంబు, తెమ్మనన్ = తెమ్మని యాజ్ఞ నేయఁగా, తడయక - జాగు నేయక, అపుడు = ఆ సమయమందు - దీనికి ముందటిపద్యముతో నన్వయము. ఆరామము (నిజ) తనది. అందును వసంత ర్తువు (నవ) క్రొత్తయొప్పిదములుగలది. కావునన్నే చూడఁబోవలయునని యభిలాషము కలిగినదని 'నిజ' 'నవ' శబ్దముల సారస్యము.

తా. రాజపుడు వనపాలకులకు పలయు ధనాదులిచ్చి వారిని సంపన్నులనుజేసి తనదయిన పూఁదోఁటయందు వసంత ర్తువుపలనఁ గ్రొత్తగాఁగలిగిన యొప్పిదములను జూడఁబోవలయునని యభిలాషపడి రథము దెమ్మనెను. అలం. విరోధాభాసము, వృత్త్యనుప్రాసము.

సీ. జతగూర్చి తారవ కీ ఱ్ఱాలఁ బమ్మినకమ్మి, గ్రమ్మినమణి రథాం కీ గములగములు
నీలాలదృష్టి పూ కీనిననక్రముఖములఁ, దగు బచ్చనినిగ కీనిగని నొగలు
ముత్యాలబవిర కెం కీపులచట్టము తదంశు, దట్టంబుమాడ్కిఁ గెం కీబట్టుపఱపు
పగడాలకంబా అ కీజిగి మించుపుష్యరా, గపులోవ వైడూర్య కీ ఘంటికలును

తే. దలతలని మానికంబుల కీ కలశమును జ,యాంక కేతనమును గల్గు కీనరదమొకటి
మనసుతోనన మెలఁగుసా కీ మ్రాణికాశ్వ,రత్నములఁ†బన్ని తెచ్చెసా కీరథియొకండు.

అ. సారథి ఒకండు=ఒక్కసారథి, జతగూర్చి=జతగా సవరించి - జోడించి యనుట, తార వజ్రాల్ - తారశబ్దము ముత్యములు మొదలగువాని సంశుద్ధియందు వర్తించుచున్నది. 'తారోవా నరభిన్నుక్తావిశుద్ధా శుద్ధమా క్తికే' మేదిని. 'తారోముక్తాదిసంశుద్ధా తరణే శుద్ధమా క్తికే' విశ్వ. పరిశుద్ధములయిన వజ్రములచేత, పమ్మిన = నిర్మించినట్టి, కమ్మి = తట్టుచేత, గ్రమ్మిన = పొదిఁగిన, మణిరథాంగములగములు = పద్మరాగ మణిమయములయిన చక్రములయొక్క సమూహములను - వజ్రాలు అణుగవు గనుక వానిచేత రథపుబండి కమ్మి చేయుట తెలియునది. వజ్రలక్షణము.

ఉ. దాకటిమోఁదఁ బెట్టి బెడిదంబుగ సం మ్మెట వ్రేయ భిన్న మై
పోక జలంబులోఁ బడిన బ్రుంగెనఁ గ్రుం గక లోహపత్రిక
జేకొని వ్రాయ రేఖ విలసిల్లెడు వజ్రము శుద్ధ మిద్ధరం
బాకటలీలఁ దాల్ప నలభార్గవుఁ డిచ్చు శుభంబు నిచ్చలున్.

---

* న గవనంత. † బూన్చి.

నీలాలదృష్టి=నీలమణులే దృష్టులుగా, పూనిన నక్రముఖములన్ - పూనిన = ధరించునట్టి, నక్ర ముఖములన్ =మొసఁడి ముఖముల చేత, తగు = ఒప్పుచున్న, పచ్చపని=మరకతమణి పనితనము చేత, నిగనిగని=నిగనిగ మెఱయుచున్న, నొగలు=నొగకట్టులును - పచ్చలమయములై నిగనిగలాడుచున్న నొగలముఖములు మకరాకారములుగాను, ఆమకరములకు నీలమణులచే దృష్టులుగాను అమర్పఁబడి యున్న వనుట, ముత్యాల...చట్టము — ముత్యాలబవిర = ముత్యాలుగూర్చిన వలయముగల, కెంపుల చట్టము=కెంపులు చెక్కిన చట్టమును. త...మాడ్కిన్ —తత్ + అంశు=ఆ కెంపులయొక్క, కాంతులయొక్క, ధట్టంబు మాడ్కిన్ =సమూహమో యన్నట్లున్న, కెంబట్టు పఱపు=ఎఱ్ఱపట్టు పఱపు పును, దాని చట్టమంతయుఁ గెంపులుపొడిఁగినదనియు, ఆ చట్టమును ముత్యములు వలయముగాఁ గ్రుప్పంబడి యున్నవనియు వానిపయిని గట్టియున్న యెఱ్ఱపట్టు పఱపు ఆ చట్టపుఁ గెంపుల కాంతి వలె నుండెననియు నుత్ప్రేక్ష. పగడాల కంబాలజిగిన్ =పవడపు స్తంభములయొక్క కాంతిచేత, మించు పుష్యరాగపు = అతిశయించుచున్న పుష్యరాగమణిమయమయిన, లోప = చప్పరపు వలయము, వైదూర్యఘంటికలును=వైదూర్యమణి వికారములయిన చిఱుగంటలును, దాని చుట్టువ చప్పరము పుష్యరాగముల చేత రచితమై, పగడపు స్తంభములు కలిగియుండెననుట.

తలతలని మానికంబుల కలశమును = గోమేధికమణి వికారమయిన పయికలశమును, ఇంత వఱకు నవరత్నములు గలుగఁజెప్పినాఁడు, నవరత్నములకు

క. 'కురువింద వజ్రమౌక్తిక, వరమరకత శక్రనీల ♦ వైదూర్య మనో
హారపుష్యరాగ విద్రుమ, నవనుత గోమేధికములు ♦ నవరత్నంబుల్'. రత్నపరీక్ష.

జయాంత కేతనమును, జయ = జయముచే నయిన, అంక = గుఱుతులుగల - బిరుద చిహ్న ములుగల, కేతనమున్ =ధ్వజమును, కల్గు నరదము=కలిగినట్టిరథమును, ఒకటి, మనసుతోనన...రత్న ములన్ —మనస్సుతోనన = మనస్సుతోఁగూడనే - మనస్సు కోరినట్లెల్ల - లేక మనస్సుపోవునంత వేగముతో ననుట, మెలఁగు=ప్రవర్తించునట్టి, సామ్రాణిక=సామ్రాణి సంజ్ఞగల, అశ్వరత్నములను= గుఱ్ఱపుమిన్నులను, పన్ని=కట్టి - ఇట రత్నమయమైన రథమునకు నశ్వరత్నముతోడి కూడిక యర్హా మని ఆనురూప్యము. తెచ్చెన్ =తీసికొనివచ్చెను. ఇట మణిరథాంగము లనుచో పద్మరాగమణిని జెప్పి 'కెంపులచట్టము' అనుచో కెంపులను జెప్పుట పునరుక్తి గానేరదు, పద్మరాగమునకును గెంపునకును భేదముగలదనియుఁ గలియుగమునఁ బద్మరాగము లేదనియుఁ బూర్వయుగములందే యది గలదనియును స్ఫురింపఁజేయుకొఱకు మణిశబ్దమును గ్రహించుట తెలియునది.

క. 'ధరఁబద్మరాగమెందును, దొరకదు కలియుగమునందుఁ ♦ దూఁచిన వ్రేఁ గై
నిరుపమనిర్మలరుచి గల,కురువిందపుఁగెంపు గలదు ♦ కోరిధరింపన్'. రత్నపరీక్ష.

[మనశ్శబ్ద సకారమునకు ద్విత్వముఁరామికి 'ఎందు వేఁటరారె యితరు లేమనసుతో', దారసంగ సుఖముఁ దప్పఁద్రోచి' (రాఘ. పాం.) ఇట్లే 'సదసులోని విప్రజనము మోఁద' ఆది.] సోమకవి.

తా. ఒకసారథి మనోవేగమునఁబోవు సామ్రాణి గుఱ్ఱములు పూన్చిన రథమొక్కటిఁ దెచ్చెను. దానికిఁ బద్మరాగమణులు పొదిగిన చక్రములుండెను. ఆ చక్రముల చుట్టుగల కమ్మిని (కట్టున) మేలయిన వజ్రాలు పొదుగఁబడియుండెను. దాని నొగకట్టులు పచ్చలచే రచితములయి నిగనిగమని ప్రకాశించుచుండెను. ఆనొగకట్టులముఖము మొసడిముఖములవలె నేర్పఱచి దానికి దృష్టులుగా నీలాలు చెక్కఁబడి యుండెను. దాని పయిచట్టము కెంపులు పొదుగంబడినదై చుట్టును ముత్యాలవలయము

కలిగియుండెను. ఆ చట్టుపయిని గట్టంబడిన యెఱ్ఱపట్టు పఱపు దాని కెంపుల కాంతివలెఁ దుల కించుచుండెను. అందు వలయాకారముగ నడుమనున్న చప్పరము పుష్యరాగములతోఁజేయఁబడినది. ఆ చప్పరమునకుఁ బగడపు స్తంభములుండెను. ఆతేరి చిఱుగంటలు వైదూర్యమణి విరచితములు. దానిపయినున్న కలశము తళతళ ప్రకాశించుగోమేధికములతో నయినది. దానికిఁ గట్టఁబడియున్న పెక్కమున రాజు జయబిరుదచిహ్నము లుండెను. అలం. ఉత్ప్రేక్షయు, ఉదాత్తమును.

తే. తెచ్చిన నసేకచక్రసందీప్తమును న, తీతహరిదశ్వమును జగద్విశ్రుతోరు
సారథియు నై నయమ్మహాసారసహితు, నరదమరుదయ్యోజనలోచనాబ్జములకు.

అ. తెచ్చినన్ = సారథి రథమును దోలుకొని తేఁగా, అనేక ... దీప్తమును—అనేక = పెక్కు లయిన, చక్ర = బండి కన్నుల చేత, సందీప్తమును = మిక్కిలియుఁ బ్రకాశించు చున్నదియు, సూర్య రథమో యొకటె బండికల్లుగలదనుట. అతీత ... దశ్వమును—అతీత = అతిక్రమింపఁబడిన, హరిత్ = దిక్కులుగల, అశ్వము = గుఱ్ఱములు గలదియు - అనఁగా దిక్కులనుగూడ దాఁటిపోవునట్టి గుఱ్ఱములు గలది యని యర్థము. సూర్యుని గుఱ్ఱములో అతీతములుగాని హరిత్తులుగలవి యనుట - హరిద్వర్ణము గల గుఱ్ఱములుగలదని భావము. 'దిశస్తు కకుభఃకాష్ఠా ఆశాశ్చాహరితశ్చతాఃʼ అమ. హరిత్తనఁగా గుఱ్ఱమును పచ్చనియు, జగ ... సారథియున్—జగత్ విశ్రుత = జగమునందు ప్రసిద్ధుఁడయిన, ఉరు = గొప్పవాఁడగు, సారథియును = సారథి గలదియని యర్థము. సూర్యరథమో జగద్విశ్రుతుఁడయిన ఉరుసారథి లేని దనుట. జగద్విశ్రుతుఁడయిన అనూరు సారథి గలదని భావము. ఐన ... రథము—అయిన అమ్మహాసారస + హితు = ఆ (తామరలకు బాంధవుఁడయిన) సూర్యునియొక్క రథమని యర్థము. అమ్మహాసార + సహితు = ఆ మహాబలముతోఁ గూడినవాఁడయిన వసురాజుయొక్క రథమని భావము. జనలోచన + అబ్జములకున్ = జనులయొక్క నేత్రములనెడి కమలములకు, అరుదయ్యె = ఆశ్చర్యమయ్యెను. కమలములకు ఏకచక్రాదులతోఁగూడిన సూర్యరథము పరిచితము. ఇది అనేక చక్రాదులుగలిగి, ప్రసిద్ధ సూర్యరథమునకు విలక్షణముగా నున్నదిగాన లోచనకమలములకు ఆశ్చర్య మయ్యెనని యర్థము. ప్రసిద్ధసూర్యుని రథము ఏకచక్రాదులు గలది. ఇది 'మహా' సూర్యుని రథము గనుక అనేకచక్రాదులు గలిగినదని మహాచ్ఛబ్దసారస్యము. మిక్కిలి వెలపొడుగయిన రత్నములు మేటిగుఱ్ఱములు మొదలయినవానితోఁ గూడియుండుటవలన జనుల నేత్రకమలములకు వింతగాఁ జూపట్టెనని భావము. అలం...

తా. సారథితెచ్చిన యారథమనేకచక్రములచేఁ బ్రకాశించుచు, దిక్కులనుగూడఁ గడచు నట్టి మేటియశ్వములు పూన్పఁబడి, జగత్ప్రసిద్ధుఁడయిన గొప్పసారథితోఁగూడి పొడచూపఁగా నమూల్యమణిమయమయిన దానినిజూచి జను లాశ్చర్యపడిరి.

మ. ద్రవిణాధీశ్వరుఁ డాత్మరూఢవసునా ధ్యాతిభీతిం గరం
బు విమానోత్తమ మంపెనో యన రుచిం బొల్చారు నాస్యందనం.
బవనీనాయకుఁ డక్కనొక్కమొగి శం ఖారావముల్ వందిపుం
గవవాచావిభవంబు వేత్రధరహుం కారంబుఁ దోరంబుగన్. 144

అ. అవనీనాయకుఁడు = రాజు, ద్రవిణాధీశ్వరుఁడు = ధనమున కధిపతియైన కుబేరుఁడు, ఆత్మ ... భీతిన్—ఆత్మ = తనయందు, రూఢ = ప్రసిద్ధమై యుండెడు-తనకే వాచకమై యుండునట్టి యనుట. వసు ... భీతిన్—వసునాథ (వసురితినాథః) = వసురాజనెడి, ఖ్యాతి = ప్రసిద్ధిచేతఁ బుట్టిన, భీతిన్ = భయముచేత-సమానమయిన నామముగలిగి యుండుటకు భయపడి యనుట-లేక, వసునాథ (వసు

రాజస్యనాథః)=వసురాజునకు నాథుఁడనెడి, ఖ్యాతిచేతఁ బుట్టిన భయముచేత ననుట-ఇతఁడు నాకు నాథుఁడని యెక్కుడు ప్రసిద్ధినొందుట కర్హుఁడాయని వసురాజునకుఁ గోపము వచ్చునను భయము చేత నని కొందలు. (వసూనాం ధనానాం నాథః) వసువనఁగా ధనము, దానికి నాథుఁడని భావము. ఈయర్థమున కనుగుణముగా ద్రవిణాధీశ్వరుఁడనుపదమును ప్రయోగించినాఁడు, కరంబు=అప్పనమగునట్లు, విమానోత్తమము=విమాన శ్రేష్ఠమును - అనఁగా పుష్పకవిమానమును, అంపెనో యనక=పంపినాఁడో యన్నట్లు, రుచిక=రత్నకాంతిచే, పొల్వారు ఆస్యందనంబు = ఒప్పుచున్న ఆరథమును, ఒక్కమొగిక=ఏకకాలమందు, శంఖారావముల్ = శంఖధ్వనులును, వంది...విభవంబుక—వందిప్రుంగవ=స్తుతిపాఠకోత్తములయొక్క, వాచా=వాక్కులయొక్క, విభవంబుక = వైభవమును, వేత్రధర హుంకారంబు=వెండిబెత్తముల వారియొక్క హుమ్మనెడి యదల్పులును, తోరంబుగక = హెచ్చునట్లుగా, ఎక్కుక=ఎక్కినవాఁడయ్యెను. కుబేరునకును వసునాథుఁడని ప్రసిద్ధిగలదు; అందులకు వసురాజు తన పేరుగలిగి యున్నాఁడని కాని తనకు నాథుఁడని ప్రసిద్ధిగలిగియున్నాఁడని కాని కోపించునోయని భయపడి కుబేరుఁడు తన విధేయతను జూపుటకై యప్పనముగాఁ దన పుష్పకవిమానమును బంపెనో యన్నట్లు వసురాజు రథముండెనని యుత్ప్రేక్ష. ద్రవిణాధీశ్వరుఁడు సాభిప్రాయముగాన పరికరాంకురమును, ఆరథము, పుష్పకవిమానమువలె వైశాల్యమును సమూల్యమణి విరచితమును నతిసుందరమునై యుండెననియు వసురాజు దిక్పాలురకంటె నతిశయించిన వీర్యముగలవాఁడనియు నాశయము.

తా. వసురాజు కుబేరుని పుష్పకవిమానమువలెనున్న యా మేటిరథము నారోహింపఁగానే, శంఖధ్వనులును వందిస్తోత్రములును, వెండిబెత్తములవారిసాహోనినాదములును మిక్కుటముగాబోరు కొనెను.

చ. *పొడగన వేళ యబ్బె ననిగ పొంగి కలింగ శకాంగముఖ్యులయ్యెడ నెడ యాక క్రందుకొనిగ యెల్లెడలక వెడలంగ వారిబల్ తొడవుల రాలి ముత్యములుగ తోరములై తొరఁగెం బురంబునల్గడలఁ బ్రసూనకోరకనిగ కాయము నింపినసొంపుపెంపునన్. 145

అ. కళింగశకాంగముఖ్యులు=కళింగదేశ, శకదేశ, అంగదేశ రాజులు మొదలయినవారు, పొడగనక=దర్శనము సేయుటకు, వేళ=సమయము, అబ్బెక అనిగ=దొరకెనని, పొంగి=సంతోషించి, అయ్యెడక=ఆ సమయమందు, ఎడయాక=సందియ్యక, క్రందుకొని=దొమ్మిగాఁగూడి, ఎల్లెడలక = అన్ని దిక్కులనుండి, వెడలంగక=బయలుదేఱఁగా, వారి బల్ తొడవులక=వారి గొప్పభూషణముల నుండి, రాలి, ముత్యములు, తోరములై=అధికములై, పురంబు నల్గడక=పట్టణపు నాలుగు దిక్కుల యందును, ప్రసూన...నికాయము-ప్రసూనకోరక=పూమొగ్గలయొక్క, నికాయము=సమూహమును, నింపినసొంపు పెంపునక = నిండుగాఁ బోసినట్టి యందమునొయొక్క యతిశయముతో, తొరఁగెక = రాలిపడెను. 'ఎల్లెడల' నుండి వచ్చుటంబట్టియే పురంబు 'నల్గడలను' తొరఁగెను. పట్టణము నలుప్రక్కలను దొరఁగుటంజేసి నలుప్రక్కలను రాజులు వచ్చుచుండిరనియు, ఊరకవచ్చుటకాక ఎడయాక క్రందుకొని వచ్చుటచే వారసంఖ్యాకులై యుండిరనియు దీనిచేత వసురాజు సకలదిక్కులను గెలిచి లెక్కలేని రాజులను గిందుపఱిచియుండెననియు వ్యంజితములు. 'ఎడయాక క్రందుకొనుటం' జేసి తొడవులనుండి ముత్యములు రాలుట. వేళయబ్బెనని పొంగుటచే

* పొడఁగనువేళ.

చిరకాలముగా వేచియుండుటయు కేవలురుగాక కళింగాది దేశాధిపతు లట్లు వేచియుండిరనుటచే నారాజు ప్రభుత్వాతిశయమును సూచితములు. అలం. నిదర్శన.

వ. అప్పు డప్పురందరవైభవుండు మణిచాపశరకలాపరాజితంబును, మదాంధరాజ
హంసోద్వేజక కూజితంబును, మంజుతర కంజరాగ పుంజపింజరిత మరీచిమం
జరీ సంజనిత సమంజస సౌదామనీ ధామంబును, మౌక్తికవితానదంతురితాంత
రాభిరామంబును, మసారసార కిరణ ధోరణీ సంస్మారిత వినీలశరదంబును నగు
నరదంబు నధివసించి సముజ్జ్వలితహేతిధరవిభ్రమంబులు, నుద్దండదండధర
సంభ్రమంబులును, నున్నిద్రపుణ్యజన వాగ్విశేషంబులు,నుజ్జృంభితవాహినీశ్వర
రసోన్మేషంబులు, నుద్ధూతకేతనానిల కోలాహలంబులు, నున్నత రాజరాజభట
కౌతూహలంబులు, నుగ్రసేనాగణ కలకలంబులు నవధరించుచు నానందనో
ద్యానరాజంబుఁ జేరం జనుసమయంబున. 146

అ. ఈ వచనమునందొలుత వసురాజును 'పురందరవైభవుం'డని చెప్పుటచేత రాజపరముగాను ఇంద్రపరముగాను నర్థద్వయము గ్రహింపవలయును. ఎట్లనిన—అప్పుడు=ఆ పయనమగు సమయమునందు, అప్పురందరవైభవుండు=ఇంద్రుని వైభవముగల యావసురాజు, మణి...రాజితంబు—మణిచాప=రత్నమయమయిన చాపముచేతను, మణిచాపమనఁగా ఇంద్రధనుస్సు-'నేన్ద్రధనురితి పరైప్రబూయాత్, యది బ్రూయాత్ మణిధనురిత్యేవ బ్రూయాత్' (ధర్మసూత్రకారః) శరకలాప=బాణములచేతను పొదులచేతను, రాజితంబును=ప్రకాశించుచున్నదియు, అని రాజ రథపరమయినయర్థము. మణిచాప=ఇంద్రధనువుచేతను, శరకలాప=జల సముదాయముచేతను,రాజితంబును=ప్రకాశించుచున్నదియు నని మేఘరూప మహేంద్రరథపర మయినయార్థాంతరము.'శరంనీచే'శరః కాండే. విశ్వ. 'కలాపో భూషణే బర్హే ఽతూణీరే సంహతేఽపిచ' అమ. మదా...కూజితంబును—(రథ) మదాంధ=మదముచేతఁ కన్నులు గానకున్న, రాజహంస=రాజశ్రేష్ఠులకు,ఉద్వేజక-పీడాకరమయిన, కూజితంబును=నేమి ధ్వనిగలది,(మేఘ)-నేమియనఁగా రథచక్రము అంచులు,మధాంధములయినరాజహంసలకు పీడాకరమయిన గర్జాధ్వని గలది, మంజుతర...ధామంబును—(రథ) మంజుతర=మిక్కిలియు మనోహరమయిన, కంజరాగ=పద్మరాగములయొక్క, పుంజ=సమూహముయొక్క, పింజరిత=పసుపురంగుగల(తారకాది ఇతచ్ ప్రత్యయము) మరీచి=కాంతులయొక్క, మంజరీ=గుచ్ఛములవలన, సంజనిత=పుట్టిన, సమంజస=చక్కని, సౌదామనీ=మెఱుపుఁ దీఁగలవంటి, ధామంబును=కాంతిగలది (మేఘ)-మంజుతర కంజరాగపుంజ పింజరితమరీచిమంజరివలెసంజనితమగుచున్న మెఱుపుతీఁగలయొక్క కాంతిగలది 'తటిత్సౌదామనీ విద్యుచ్చలాచలా చపలాపిచ' అమ. మౌక్తిక...రామంబును-(రథ)=ముత్తెములు గూర్చిన, వితాన = మేలుకట్టుచేత, దంతురిత = వ్యాప్తమయిన, అంతర = మధ్యప్రదేశముచేత, అభిరామంబును = ఒప్పుచున్నదియు 'అస్త్రీవితాన ముల్లోచఃʼ అమ. మౌక్తికవితాన=ముత్తెములసమూహముచేత, దంతురిత=వ్యాపింపఁబడిన, అంతర=ఉదరాంతరముచేత, అభిరామంబు=ఒప్పుచున్నది 'పుగోవితానం ప్రకరఃʼ అమరశేషము. మేఘమందు ముత్తెములు పుట్టుటకు

'నీరదముల్ దిగంతముల ♦ నిండి తటిద్ఘన గర్జితంబులే
పార మహోగ్ర వృష్టిగురి♦యం బ్రభవించి నితాంతకాంతితో

నారయఁ గుక్కుటాండ సమ మైపడు మృత్యము లంతరిక్షసం
చారులు పట్టుకొందురు వెసన్ ♦ వసుధం బడకుండ నేర్పునన్' రత్నపరీక్ష.

మసార...శరదంబును-(రథ)మసారసార=ఇంద్ర నీలమణి శ్రేష్ఠములయొక్క, 'మసార మింద్ర నీలంస్యాత్' విశ్వ, కిరణ=కాంతులయొక్క, ధోరణీ=సరణిచేత, సంస్మారిత=లెస్సగా స్మరింపఁజేయఁబడిన, వినీల=మిక్కిలి నల్లనయిన, శరదంబును = మేఘము గలదియు, (మేఘ) మసారసార కిరణ ధోరణీ సంస్మారితమయిన నీలమేఘమనుట. అగు అరదంబున్ = అయినట్టి రథమును, అధివసించి= ఎక్కి కూర్చున్నవాఁడై, సము...భృమంబులును-(రాజ) సముజ్జ్వలిత=మిక్కిలి ప్రజ్వరిల్లుచున్న, హేతి=ఖడ్గములను; ధర=ధరించినవారియొక్క, విభృమంబులును=వీరవిలాసములు, (ఇంద్ర)-హేతి యనఁగా అగ్ని జ్వాలయు, హేతిధరుఁడనఁగా అగ్ని దేవుఁడు, సముజ్జ్వలితుఁ డగుచున్న అగ్నియొక్క విలాసములును 'రవేరర్చిశ్చ శస్త్రించవహ్ని జ్వాలాచహేతయః' విశ్వ. ఉద్దండ...సంభ్రమంబులును-(రాజ)ఉద్దండ=ఉద్దండులయిన, దండధర=బాణాకట్టులు ధరించినవారియొక్క, సంభ్రమంబులును=ఉత్సాహములును, దండధరుఁ డనఁగా యముఁడు, ఉద్దండుఁడయిన యమునియొక్కయుత్సాహములును, ఉన్నిద్ర...విశేషంబులును-(రాజ) ఉన్నిద్ర=వికాసయుక్తులయిన, పుణ్యజన=సజ్జనులయొక్క, వాగ్విశేషంబులును=వాక్యవిశేషములును, (ఇంద్ర) పుణ్యజనుఁడనఁగా నైరుతి, ఉన్నిద్రుఁడయిన నైరృతియొక్క వాగ్విశేషములును, ఉజ్జృంభిత...శ్లేషంబులును-(రాజ)ఉజ్జృంభిత=మిక్కుటముగా విజృంభించుచున్న, వాహినీశ్వర=సేనానాయకులయొక్క, రస+ఉశ్లేషంబులును= వీరరసంబు వికాసములును(ఇంద్ర)వాహినియనఁగా నది వాహినీశ్వరుఁ డనఁగా నదులకు రాజయిన వరుణుఁడు, రసమనఁగా జలము. ఉజ్జృంభితుఁ డగుచున్న వరుణునియొక్క జలోశ్లేషములును, ఉద్ధూత...కోలాహలంబులును—(రాజ) ఉద్ధూత=ఎగురఁ గొట్టఁబడుచున్న, కేతన = ధ్వజపటముయొక్క, అనిల=వాయువుయొక్క, కోలాహలంబులును=కలకలధ్వనులను, (ఇంద్ర) ఉద్ధూత కేతనుఁడయిన వాయువుయొక్కకోలాహలములును, ఉన్నత...కాతూహలంబులను—(రాజ)ఉన్నత=గొప్పవారయిన, రాజరాజ=రాజాధిరాజులయొక్క, భజన=సేవించుటయందలి, కాతూహలములును=కుతుకములును,(ఇంద్ర) రాజరాజనఁగా కుబేరుఁడు.అతని సేనా కాతూహలములును'రాజరాజోధనాధిపః' అమ. 'ఉగ్ర...కలకలంబులును- (రాజ) ఉగ్రసేనా=భయంకరమయిన సేనయొక్క, గణ=సమూహము నందలి, కలకలంబులును=కలకలధ్వనులును, (ఇంద్ర) ఉగ్రుఁడనఁగా శివుఁడు. అతనిసేనయైన ప్రమథగణముయొక్క కలకలములును, అవధరించుచున్ = చిత్తగించుచు, ఆనందన+ఉద్యానరాజంబున్ -అనందన = ఆనందకరమయిన, ఉద్యానరాజంబున్ = ఆ రామశ్రేష్ఠమును, చేరంజను సమయంబున = సమీపించి పోవుచున్న సమయమందని యర్థము. ఆ'నందన' వనమును సమీపించి పోవుచున్న సమయమందని యర్థాంతరము. ఇంద్రుని వనమునకు 'నన్దనం వనమ్' అన్నట్లు నందన మని పేరు. దీనికి మీఁది పద్యముతో నన్వయము. అలం. శ్లేషము.

తా. ఆరాజు మేఘముపయి నారోహించి యష్టదిక్పాలకులు గొలువఁ నందనవనమునకుఁబోవు దేవేంద్రునివలె మణిమయమయిన యారథమునెక్కి కూర్చుండి, ఖడ్గధారులు దండధారులు సేనాపతులు, రాజరాజులు, సేనాసమూహములును బరివేష్టించి రాఁగాఁ దన యుద్యానవనమును జేరఁబోవు సమయమందు.

సీ. నృపమౌళిభవ సువర్ణపరాగములు సువ, ర్ణపరాగములు నభిరన్నత వహించెఁ
గమనీయతపనీయకదళికా పవనంబు, గదళికాపవనంబుఁ గ్రేగలసి మెలఁగె

లలితమాగధలోక కలకంఠగానంబు, కలకంఠగానంబు కలమికొనియెఁ
దతవాదకసమీరకహాత కిన్నరీరుతుల్, కిన్నరీరుతులు నేకీభవించె
తే. నపుడు సేరంగవచ్చినకృయవనిజాని, కవనిజానీక మచట సాష్టాంగ మెఱిఁగెఁ
గేళివనబహిరంగణాకీర్ణమధుర, మధురసఝురానుబింబసంభావనమున. 147

అ. నృప...పరాగములు—నృప=రాజులయొక్క, మౌళి=కిరీటములవలన-కిరీటముల రాపిడి వలన, భవ=పుట్టిన-రాలినయనుట, సువర్ణ పరాగములు=బంగారు రాపొడులును, సువర్ణ పరాగములు=సంపెంగ చెట్లయొక్క పుష్పాడులును - బంగారుపేళ్లు సంపెంగకును జెల్లునని తెలియునది. అభిన్నత్వ = భేదము లేమిని - వేఱుగాక పోవుటను, వహించెన్ =తాల్చెను, కదళీయనఁగా ధ్వజమును కదళీ వృక్షమును. 'కదళీ వైజయన్త్యాం చ రమ్భాయాం హరిణాన్తరే' విశ్వ. కమనీ...పవనంబున్ —కమనీయ=మనోహరమైన, తపనీయ=బంగారు మయమయిన, కదళికా = ధ్వజమునకు సంబంధించిన, పవనంబు = వాయువును, కదళీ కాపవనంబున్ = కదళీవృక్షసంబంధియైన వాయువును, కలసి=కూడికొని, మెలఁగెన్ =ప్రవర్తించెను. కలకంఠమనఁగా మధుర ధ్వనిగల కంఠమును కోయిలయును. బలిత=ఒప్పుచున్న, మాగధలోక =గానరూపముగా స్తుతిసేయు మాగధజనులయొక్క కలకంఠగానంబు=మధురధ్వని గలకంఠముల చేతఁ బాడెడు సంగీతంబును, కలకంఠ = కోయిలలయొక్క, గానంబున్ =పంచమ స్వరగానములును, అలమికొనియెన్ =మిళితమాయెను.

శ్లో॥ 'రాజ్ఞః పురజనస్యాపి మఙ్గళాచార శంసినః ।
మాన్యే ర్మాగధి కాగీతైర్మాగధా ఇత్యుదీరితాఃll' అని మాగధ లక్షణము.

తతవాదక=వీణలు వాయించువారియొక్క, 'తతం వీణాదికం వాద్యమ్' అమ. సమీర...రుతుల్ —సమీర=వాయువుచేత, హత=కొట్టఁబడుచున్న తీఁగలుగల, కిన్నరీ=కిన్నెరయనెడివీణలయొక్క, రుతుల్ =నాదములును, కిన్నరీరుతుల్ =ఆఁడుకిన్నెరపక్షుల నాదములను, ఏకీభవించెన్ = ఒకటి యయ్యెను. అపుడు=ఆసమయమందు, చేరంగన్ వచ్చిన=సమీపించి వచ్చిన, అవనిజానికిన్ = రాజునకు, అవనీజ + అనీకము=వృక్షముల సమూహము, అచటన్ =ఆ ప్రదేశమున, కేళివన=ఉద్యానవనముయొక్క, బహిరంగణ=బయటి ముంగిలియందలి, అక్షీణ=తక్కువకాని, మధుర = తియ్యని, మధురస=మకరందముయొక్క, ఝుర=ప్రవాహమందయిన, అనుబింబ సంభావనమునన్ =ప్రతిబింబమనెడు భావనచేత - నెపముచేత ననుట. సాష్టాంగము=ఎనిమిది యంగములతోఁ గూడినట్లుగా, ఎఱఁగెన్ =నమస్కరించెను. అనఁగా వనము వెలుపలి ప్రదేశమందలి మకరందప్రవాహమందు వనవృక్షములు ప్రతిఫలింపఁగా అడ్డముగాఁ జాఁగియున్న యాప్రతిబింబములవలన, వచ్చిన వసురాజున కవిసేలం జాఁగి పడి నమస్కరించిన ట్లుండెనని యర్థము. వసురాజు కేళివనిచేరంగ వచ్చెనుగాని యింకను జొరలేదు. కాఁబట్టి యతనికి నమస్కరించుట గేళివని దాపునసే—యనఁగా వెలుపలసేయుండఁబలయును. కాన కేళివన బహిరంగణమందలి మకరంద ప్రవాహమందుఁ బ్రతిబింబములు గ్రహింపఁబడెనని తెలియునది. సహోక్తియు వ్యాజోక్తియు చేకానుప్రాసము నలంకారములు.

తా. వసురాజుద్యానవనమును సమీపించిరాఁగా, రాజుల కిరీటముల రాపిడివలని రాపొడులు రాలి సంపెంగపుష్పాళ్లతోఁ గలసియుండెను. అరఁటులగాలియు టెక్కముల గాలియు కలిసికొనెను. మాగధుల మధురస్వరములును కోయిలల స్వరములును గూడికొనెను. కిన్నరీ వాద్యముల రుతులును, కిన్నరీపక్షులరవళులును జేరికొనెను. ఆతోఁటవెలుపల నెడతెగక ప్రవహించుచున్న

పూఁదేనెజాలునందు వృక్షములు ప్రతిఫలింపఁగా వాని ప్రతిబింబము లపుడు చేరవచ్చినరాజునకు నమస్కరించి నటులుండెను.

ఇట రాజురాఁగా సామాన్యముగాఁ జూడవచ్చిన సామంతుల యెరపిడివలని రజమునకును ధ్వజవాయువునకును మాగధమధురస్వరములకును వీణాదివాద్యరవములకును బదులుగా, సంపెంగ పుప్పొళ్లను అరంట్లగాడ్పులును కోయిలలరవళియు, ఆఁడు కిన్నరపక్షుల రుతులును, కేళీవని పచరించెననియు, దెలియునది. మఱి రాజు సమీపించి వచ్చునపుడు హజారమున మ్రొక్కువారివలె వృక్షములును ప్రతిబింబములచే మ్రొక్కినట్లుండెననుట తెలియునది.

క. కులపతియు వేత్రధరు *లొ, త్తిలి సాంగు భళాయనంగఁ దేరు డిగి మహీ
శుల నసిపి బలము నచటనె, నిలిపి యుపవనంబు సొచ్చెనిజహితయుతుఁడై.

అ. కులపతియుక్ =వంశకర్తయైన, వసురాజును, వేత్రధరులు=వెండిబెత్తములవారు, ఒత్తిలి=ఒకవైపునకు నొరసిల్లి, సాంగుభళాయనంగక్ = సాంగుభళాయని హెచ్చరిక సేయఁగా, తేరుడిగి=రథమునుండిదిగి. మహీశులక్ =రాజులను, అసిపి=పంపి-సెలవిచ్చి పంపియనుట, బలముక్ =సేనను, అచటనె = అక్కడనే, వనముబయటనే, నిలిపి, ఉపవనంబుక్ = తోఁటనుచొచ్చి, నిజహితయుతుఁడై =తన యిష్టసఖునితోఁ గూడికొన్నవాఁడై, ముందటిపద్యముతో నన్వయము. రథ మారోహించినపుడును రథముదిగునపుడును వేత్రధరులు సాంగుభళాయని విఘ్నశాంత్యర్థముగాను విభవసూచకముగాను హెచ్చరికసేయుట దేవతలకును రాజులకును సహజము. చంద్రవంశమునకుఁ గూటస్థుఁడగుటంజేసి కులపతి యని యిటఁ జెప్పంబడుట తెలియునది.

తా. వంశకర్తయగు వసురాజు వెండిబెత్తములవారు సాంగుభళాయని యోరగిలి యెచ్చరికలుసేయఁగా రథముదిగి తనతోడవచ్చిన రాజులను వీడుకొలిపి సైన్యము నుద్యానవనమునకుఁ బీడకలుగునని వెలుపలనే నిలిపి యాప్తసఖునితో నాతోఁటను జొచ్చి.

తే. ఘనతరఫలాన తాఖండ కదళికలును, గీరరాజీకృతసజీవ తోరణములుఁ
బొంగునెలమావికురుజు లభంగనవఫ,లావళులుఁగాంచెనృపుఁడు వనాగ్రసీమ.

అ. నృపుఁడు=వసురాజు, వన+అగ్రసీమక్ =ఉద్యానవనము ముందటి ప్రదేశమున, ఘన—కదళికలును—ఘనతర=మిక్కిలిగొప్పలయిన, ఫల=పండ్లగెలలచేత, ఆనత=పంగియున్న, అఖండ=సంపూర్ణమయిన, కదళికలును=అరటిచెట్లును, కీర—తోరణములు—కీరరాజీ = చిలుకలపంక్తుల చేత - బారులుగా నున్న చిలుకలచేత, కృత=చేయఁబడిన, సజీవ=ప్రాణసహితములయిన, తోరణములు, పొంగు...కురుజులు - పొంగు=ఉల్లసిల్లుచున్న - ఎసరేఁగుచున్న, ఎలమావి = గుజ్జుమామ్ల యొక్క, కురుజులును = జొంపములును, అభంగ...వళులుక్ —అభంగ=భంగమునొందని-చిలుకలు మొదలయినవానిచేఁ గొట్టఁబడనివియు, నవ=క్రొత్తలయినవియు, అగు, ఫలా+ఆవళులుక్ =పండ్లసమూహములును. కాంచెక్ = చూచెను.

గొప్పరాజు వచ్చునపుడు పట్టణము, వనము, గృహము మొదలగువాని ముందటిభాగములందు పండ్లగెలలతోఁ గూడిన యరటిచెట్లరెండుప్రక్కలనునిలిపి పచ్చనితోరణములనుగట్టి మామిడిచిగురు జొంపములు వ్రేలఁగట్టి చిలుకముక్కు మొదలయినవానిచే భిన్నములుగాని పండ్లను ముందఱఁ దట్టల

---

* లొత్తిలు.

యందుగానుకలుపెట్టి యిల్లలంకరించుటయును రాజాయలంకారములు చూచుచుఁ బ్రవేశించుటయును, ప్రసిద్ధముగనుక వనాగ్రమసీమయందు స్వతసిద్ధములుగానున్న కదళీస్తంభాదులను వసురాజు చూచెనని తాత్పర్యము. అనఁగా వనముయొక్క ముందటిభాగమందును అప్రయత్నపూర్వకముగా నవి స్వతస్సిద్ధములై యుండెనని తెలియునది. అలం. సమాసోక్తి.

తా. రాజాయుద్యానవనము ముందటిభాగమునఁ దనరాకకై యలంకారములు స్వతస్సిద్ధముగా నలవడి యున్నట్లుంబోలె నున్నవై పెనుబండ్ల బరువులచే వంగియున్న యరటిచెట్లును వసంతర్తువు ఫలసమయముగాన ఫలాస్వాదనమునకై బారులు బారులుగాఁ దీరియున్న చిలుకల గుంపులును, చిగిర్చిన గుజ్జుమామిళ్ల జిగుళ్లజొంపములును, కొట్టుపడని పండ్లును, అరటిచెట్లును నిలిపి తోరణములు గట్టి చిగురు కురుజులను ప్రవేలంజేసి పండ్ల నులుపాయెత్తినట్లు లమరియుండఁగా జూచుచుం బోయెను.

మ. అలచైత్రాంచితసత్త్రశాలికల నిష్టాహారతృప్తిం గుతూ
హలముల్ గాంచు ద్విజావళుల్ శ్రుతిహితావ్యాజానులాపంబుతో
నలఘుశ్రీకరశాఖికాంచలవినిర్యత్కేసరార్ద్రాక్షతం
బులు రాల్చెన్ నరదేవరత్నముకుటీభూషావిశేషంబుగన్. 150

అ. అల...శాలికలన్—అల=ఆ, చైత్ర=వసంతుని చేత, అంచిత=ఒప్పుచున్న, సత్రశాలికలన్=వనప్రదేశములందలి యర్థము. చైత్రాంచిత = చైత్రమాసమందొప్పుచున్న, సత్రశాలికలన్ = యజ్ఞశాలలయందు-లేక, నిరతాన్నదాన శాలలందని యైనను నర్థాంతరము. 'సత్రమాచ్ఛాదనే యజ్ఞే సదా దానే వనేఽపిచ' అమ. ఇష్టఆహారతృప్తిన్ =ఇష్టమయిన యాహారమువలని తనివిచేత, కుతూహలముల్ =సంతోషములను - ఉబ్బులననుట, కాంచుద్విజావళుల్ = పొందుచున్న (చిలుకలు మొద లయిన) పక్షుల సమూహములని యర్థము - పొందుచున్న బ్రాహ్మణసమూహములని యర్థాంతరము. శ్రుతిహిత—లాపంబుతోన్ -శ్రుతిహిత=చెవులకింపయినదియు, అవ్యాజ= ఒకకారణమునుబట్టిగాక సహజముగాఁ గలిగినదియు నగు, అనులాపంబుతోన్ = కొలకొలమనిమాటికిఁ బలుకు పలుకుఁబడితో ననుట. అలఘు...క్షతంబులు-అలఘు=అధికములును, శ్రీకర=శోభాకరములునగు, శాఖికా=కొమ్మల యొక్క, అంచల=కొనలవలన, వినిర్యత్ =జాఱుచున్న, కేసరఆర్ద్రాక్షతంబులు=ఆర్ద్రాక్షతముల వంటి - అనఁగా పసపుచేతఁ దడుపఁబడిన యక్షతలవంటి యకరువులను, నర...విశేషంబుగన్ - నరదేవ=వసురాజుయొక్క, రత్నమకుటీ = మణిమయమయిన కిరీటమునకు, భూషావిశేషంబుగన్ = అలంకార విశేషమగునట్లుగా, రాల్చెన్ = చల్లెను అని యర్థము. శ్రుతిహిత = వేదానుగుణమయిన, అవ్యాజ=దంభమునకుఁ గాక మనఃపూర్వకమయిన, అనులాపంబుతోన్ =వాక్కుతోడ, అలఘుశ్రీ= మిక్కిలియుశోభగల, కరశాఖికా=వ్రేళ్లయొక్క 'అఙ్గుల్యాకరశాఖాస్యాః' అమ. అంచల=మొనల నుండి, వినిర్యత్ = వెడలుచున్న -పడుచున్నయనుట, కేసర-ఆర్ద్రాక్షతంబులు—కేసర = అకరువులవంటి, ఆర్ద్రాక్షతములను నరదేవరత్నమకుటీ భూషావిశేషమగునట్లుగాఁ జల్లెనని యర్థాంతరము. బ్రాహ్మణులు దీవించి చల్లు మంత్రాక్షతములు రాజకిరీటాలంకారములగుట ప్రకటము.

ఇచట వనప్రదేశములందు వసంతర్తువుచేఁ గలిగిన పల్లవ పుష్పఫలాదులచే నిష్టాహారములం దనివినొందిన చిలుకలు మొదలయిన పక్షులను అన్నదానశాలలందు నిష్టాహారములం దనివినొందిన బ్రాహ్మణులుగాను, ఆ పక్షులకేరి చెవికింపుగాఁ గొలగొలమను సహజధ్వనులను బ్రాహ్మణులు వేద సహితముగాఁ జెప్పు నాశీర్వాదధ్వనులుగాను, వానిచేఁ జెట్ల కొమ్మలనుండి రాలు పచ్చని యకరువులను బ్రాహ్మణులు చేతఁగొని చల్లు పసపు అక్షతలుగాను శ్లేషచే నిబంధించినాఁడు. చైత్రమాసమందే

యాగాదులు చేయంబడుట 'వస న్తసమయః శ్రిమా' ఇత్యాదిరామాయణాది సూక్తులచేత దెలియు నది. ఇష్టాహారతృప్తిచేతనే, ద్విజులకు అనులాపము 'అవ్యాజ' మగుట తెలియునది. వసంతర్తువు రాఁగా చిగుళ్లు పువ్వులు పండ్లుపూఁదేనెలును సమృద్ధముగాఁగలిగి పశువులు తనివినొంది కొలకొలమని సహజధ్వనులు చెవి కింపుగాఁ జేయుచుండెననియు కొమ్మలు పువ్వులు పూచి పశులచలనములచేత నకరువులు రాల్చుచుండెననియు ఫలితార్థము. దీనిచే బ్రాహ్మణులు తృప్తిప్రయుక్తముగను మనఃపూర్వకముగాను నక్షతలుచల్లి చేయు నాశీర్వాద ధ్వనులుగా వర్ణించుట తెలియునది. అలం. శ్లిష్టరూపకము.

ఉ. ఆదరణీయరామకథ కే నాంకశుకోక్తులతోడఁ దీవము
త్తెదువచాలు శోభనపు కే టారతు లెత్తె సదాగతిక్ గిరి
శ్రోదవినోదికిం జిగురు కే జొంపపుఁగెంపుల పల్లెరంబులం
బ్రోదిఁ దనర్చునగ్గలపు కే మొగ్గలు ముత్తెపుఁబ్రమ్ముగ్గు లీనఁగన్. 151

అ. తీవముత్తెదువచాలు=తీఁగలనెడి సువాసినుల పంక్తి, ఆద...తోడక్—ఆదరణీయ = మన్నింపఁదగిన, రామకథన=రామరామ అని చెప్పుటయే, అంక=గుఱుతుగాఁగల, శుక = (రామ) చిలుకలయొక్క, ఈక్తులతోడక్=పలుకులు అనెడు రామనామాంకములైన చిలుకపలుకులవంటి పలుకులతోడ, సదాగతిక్=వాయువుచేతనని యర్థము. శుభాగమనముచేతనని యర్థాంతరము. చిగురు జొంపపు కెంపుల పల్లెరంబులక్=ఎఱ్ఱని చిగురాకులగుత్తులనెడు కెంపులతోఁజేసిన పల్లెరములయందు, ప్రోదిక్ = పెంపుచేత, తనర్చు అగ్గలపు మొగ్గలు=మిక్కుటమయిన తెల్లనిపూమొగ్గలు, ముత్తెపు ప్రమ్ముగ్గులు = ముత్యాలరంగవల్లులను, ఈనఁగక్ = కల్పించుచుండఁగా, గిరిశ్రోదవినోదికిక్=కోలాహలపర్వత భంజనవినోదియైన వసురాజునకు, శోభనపు ఆరతులు = మలగళములగు హారతులు, ఎత్తెను. అనఁగా ఉద్యానమందుఁ బున్నలత లెత్తిని చిగురుటాకుల జొంపములతోడను దెల్లని పూమొగ్గలతోడను మలయమారుతముచేతఁ గదలియాడుచుండఁగా వానిమీఁదనుండి చిలుకలు రామ రామయని పలుకుచుండెనని తాత్పర్యము.

ఇట ముత్తెములహారతులు చెప్పఁబడెను. పల్లెరములలో ముత్తెములను ప్రమ్ముగ్గులుగాఁదీర్చి దానిచే నివాళించుట వాడుక. ఇట చిగురుజొంపములు కెంపులపల్లెరముగాను అందలి మిక్కుటముగా నున్న తెల్లనిమొగ్గలను ముత్తెపుప్రమ్ముగ్గులుగాను జెప్పినాఁడు. గాలి అల్లలాడించుటయె ఆరతిత్రిప్పుట. 'గిరిశ్రోదవినోదికిక్' కొండనెగఁజిమ్మిన యొకవేడుకగాఁగల మహాబలుఁడు గావునసే గౌరవార్థమీ హారతి. 'సదాగతిక్' శుభాగమనాది సూచకమేకదా హారతి. 'రామకథనాంక' రామరామయను రామచిలుక పలుకులే రాముని చెప్పుటతోఁగూడిన పలుకులు—అనఁగా ముత్తెదువలారతులిచ్చునపుడు రామునిగూర్చిన పెండ్లిపాటలు మొదలగువానిని చిలుకపలుకులతోఁ బాడిరనుట. ఇందలంకారము. రూపకము. 'ముత్తెపు ప్రమ్ముగ్గులీనఁగక్' అనుచో నిదర్శన.

మ. అలరారక్ నెలపాలఁ గట్టిన కే మహీభావాలముల్ గొన్ని స
త్ఫలసాంద్రంబులు గొన్ని పల్లవరుచి కే ప్రాగ్భారపట్టాంబరో
జ్జ్వలముల్ గొన్ని సమగ్రశారదరజో కే జాలంబు లై మాధవుం
డులుపా నించినరౌప్యపాత్రికలు నా కే నొప్పెక్ నృపాగ్రంబునన్. 152

అ. 'అలచ్చెత్రాంచిత'అనుపద్యమున అక్షతలతోడి బ్రాహ్మణాశీర్వాదములనును 'ఆదరణీయరామ, అనుపద్యమున ముత్తెదువల మంగళమైన హారతులును బచరించి యీ పద్యమునందు వసంతుఁడు పెట్టిన

వెండిపాత్రల కానుకలను బచరించుచున్నాఁడు. అలరారఁ =ఒప్పుమీఱఁగా, నెలకొలఁ = చంద్ర కాంతమణులతో, కట్టిన మహీజ+ఆవాలముల్ =కట్టఁబడిన వృక్షములయొక్క పాదులు, కొన్ని, సత్ ఫలసాంద్రంబులు= మేలయినఫలముల చేత నిండియున్నవియును, కొన్ని, పల్ల...జ్జ్వలముల్ — పల్లవ=ఎఱ్ఱని చిగురుటాకులయొక్క, రుచిప్రాగ్భార=కాంతి యతిశయమనెడి, పట్టాంబర=ఎఱ్ఱపట్టు తాపితాలచేత, ఉజ్జ్వలముల్ =ప్రకాశించుచున్నవియును, కొన్ని, సమగ్ర...జాలంబులు-సమగ్ర= సంపూర్ణమయినే, శారద = ఏడాకు లరఁటిచెట్లయొక్క, రజోజాలంబులు = ధూళిసమూహములు-కర్పూరసముదాయమును గలసినవియును, సప్తపర్ణేవిశాలత్వ్కాచ్ఛరదో విషమచ్ఛదః' అమ. ఏ = అయినవై, మాధవుండు=వసంతుఁడు, 'మాధవస్తు వసన్తేస్యాత్' విశ్వ. ఉలుపా=కానుకలు, నించిన కాప్య పాత్రికలు=నింపినట్టి వెండిపళ్లెరములు, నాఁ = అనునట్లుగా, నృపాగ్రంబునఁ = వసురాజు ముందఱ, ఒప్పెఁ, రాజులకు వెండిపళ్లెరములందు మంచి మంచిఫలములను బట్టుతాపితాలను కర్పూరమునుంచి యెదుటఁగానుక పెట్టుటసహజము. ఇట చంద్రకాంతముల చేతఁ గట్టినపాదులను వెండిపాత్రికలుగాను, అందురాలిన ఫలాదులను గానుకలుగాను గవి నిరూపించినాఁడు. వసంత ర్తు వగుటచేఁ గొన్ని చెట్లయందుఁ బండ్లు చక్కఁగాఁ దమంతఁ బాఁదులందుఁ ద్రొక్కిగియుండెననియు, గొన్నిటఁ జిగుళ్లు మిక్కిలియుఁ జిగిర్చి జొంపములుగా పాదులందు రాలియుండెననియు, ఏడాకు లరఁటిచెట్లనుండి కర్పూరరజమును నిండుగా రాలియుండెననియు ఫలితార్థము. పల్లవ పుష్ప ఫల సమయము వసంతము. ఏడాకులరఁటులును అపుడే ఫలించుటను తెలియునది.

తా. చంద్రకాంతపురాలచేఁ గట్టంబడిన పాదులుకొన్నింట దట్టములుగాఁ బండ్లును,కొన్నిట నెఱ్ఱపట్టుతాపితాలవంటి జిగురు జొంపములును, కొన్నింట ఏడాకు లరఁటులనుండి కర్పూరపురజ మును, రాలియుండుటను జూడఁగా మన్మథుఁడు రాజుముందఱ వెండి పళ్లెరములలోఁ బండ్లును బట్టు తాపితాలును కర్పూరపు సిరమును గానుకలు పెట్టెనోయనునట్లుండెను. అలం. రూపకము. ఉత్ప్రేక్ష.

మ. కలకంఠార్భటి నొండొరుం బిలుచుచుఁ గాఢచ్ఛదాచ్ఛాదికల్
వ్రేలయంగా నవగంధబంధురరజం బుల్ సిందఁగా జాలకం
బులు గాసిం బడఁగా నికుంజనిలయంబుల్ మీఱి వాయుత్వరం
దలసూపెం బ్రతతీసతీవితతి గోత్రాకాంతుఁ డేతేరఁగన్. 153

అ. గోత్రాకాంతుఁడు=భూకాంతుఁడయిన వసురాజు, ఏతేరఁగఁ =రాఁగా, ప్రతతీ సతీ వితతి-ప్రతతీ=తీఁగలనెడి, సతీ=స్త్రీలయొక్క వితతి=సమూహము, కలకంఠ = కోయిలలయొక్క, ఆర్భటిఁ =బిట్టురవళియనెడి, కల=అతిమధురమయిన, కంఠార్భటిఁ = కంఠనాదముచేత, ఒండొ రులఁ =ఒకరినొకరు, పిలుచుచుఁ, గాఢ...ఛాదికల్ —గాఢ=దృఢమయిన, ఛద = ఆకులనెడు, ఆచ్ఛాదికల్ =మేలిముసుంగులు, వ్రేలయంగాఁ =తొలఁగిపోఁగా, నవ...రజంబుల్ -, నవ=క్రొత్త లయిన, గంధ—గంధమనఁగా పరిమళమును అలందికొనుటకుఁ దీసిన గంధమును గనుక పరిమళము చేత, బంధుర=మనోహరమగుచున్న, రజంబులు = పుప్పొడులనెడి, రజంబులు= అంగరాగపుష్పాళ్లు, చిందఁగాఁ =చెదరిపోఁగా, జాలకఁబులు=జాలకములనఁగా పూమొగ్గలును గవాక్షములును-పూమొగ్గ లనెడి కిటికీలు, గాసింబడఁగా-ఒత్తుడుపడఁగా, 'జాలం గవాక్షఆనాయే కోరకేదమ్భ బృన్దయోఃా' విశ్వ. నికుంజనిలయంబుల్ =పొదరిండ్లనెడు గృహములను, మీఱి = అతిక్రమించి, వాయుత్వరఁ = వాయువుయొక్క వేగముచేతనని యర్థము. వాయువేగమువంటి వేగముచేతనని యర్థాంతరము. తల

సూపెక్ =పొడచూపెను.—అనఁగా నుద్యానవనమందు మలయమారుతము వీచుచుండఁగాఁ బొద లలోనున్న తీఁగలు కోవెలలు నాదములుచేయఁగా, బైయాకులు తొలఁగిపోవఁగాఁ, బుప్పొడులు రాలఁగాఁ బూమొగ్గలు గాసిపడఁగాఁ బొదరింట్లుదాఁటి పైకివచ్చెనని తాత్పర్యము. ఇందు రాజు వీధులందురాగా పురస్త్రీలు మేడలపయినెక్కి- చూచుటగా వర్ణింపఁబడినది. రాజు వచ్చినాఁడని తెలియఁగానే స్త్రీలొకరినొకరు బిలుచుకొనుచు మెయినిండ దట్టముగా ముసుఁగులు వైచుకొని మేన నలంది యున్న గంధములు చిటిలిపొడియై రాలఁగాఁ దమ గృహములోపలనుండి వాయువేగమునఁ గిటి కీలు తొందరగాఁదెఱచి తల నిక్కి-చూచునట్లుండెనని వర్ణితము. అలం. శిష్టరూపకము సావయవము.

చ. జనపతిదారసిల్ల నొక కే సంపెఁగతావులకొమ్మ రాగవ
ద్ఘన సుమనోభిరామ యయి కే కాఁక వహింపఁగఁబోలుఁ గానిచో
ననువమపంచసాయక కకే రాంచలచంచలచాపశింజినీ
జనితకఠోరఝుంకృతులు కే సైఁపక యున్నె పరాగపాండు వై. 154

అ. రాజును జూడవచ్చినస్త్రీనిగా ఆయాలతికలను వేఱువేఱ వర్ణించుచున్నాఁడు—జనపతి= రాజు, తారసిల్లక్ =సమీపమునకు రాఁగా, ఒక సంపెఁగతావులకొమ్మ=ఒకానొక సంపెంగచెట్టు వాసనగలకొమ్మయనెడు సంపెంగెపువ్వుల వాసనగలస్త్రీ, ఇది కర్తృపదము. రాగ...రామయయి-రాగవత్ =అనురాగముగలదియు, ఘన = అతిశయమైనదియు, సు=లెస్సయినదియు, అగు, మనఃమనస్సు చేత, అభిరామయయి = ఒప్పుచున్నదై యని యర్థము. రాగవత్ = గౌరవర్ణముగల, ఘన సుమనోభిరామయయి=ఘనమయిన పుష్పములచేత నొప్పుచున్నదై యని భావము. కాఁకక్ = విర హపు తాపమును, పహింపఁగక్ పోలుక్ =తాల్పఁబోలునని యర్థము. సంపెంగపువ్వులందుఁ గాఁక గుణముగలదని భావము. కానిచోక్ =లేనియెడల, పరాగపాండువై =పుప్పొడిపఱఁ దెల్లని వర్ణము గలదై —అనఁగా విరహతాపముచేతఁ దెల్లపడిన దేహముగలదై యని యర్థము. పుప్పొడిచేతఁ దెల్లగానున్నదని భావము. అనుపమ...ఝుంకృతులు—అనుపమ=సాటిలేని, పంచసాయక = మన్మథునియొక్క, కరాంచల= హస్తము మొనయందు, చంచల = చలించుచున్న, చాప=ధనువుయొక్క, శింజినీ=తుమ్మెదలుచాలుచేత రచింపఁబడిన నారివలన, జనిత=పుట్టింపఁబడిన, కఠోర = పరుషము లయిన, ఝుంకృతులు = ఝుంకారములను, సైఁపక యున్నె = సహింపలేక పోవునాయని యర్థము. అనఁగా విరహతాపమును భరింపకయున్నయెడల సహించునుగదా యనుట. విరహులు మన్మథచాప శింజినీధ్వనులను సహింపలేకపోవుట ప్రసిద్ధమేకదా. సంపెంగకును దుమ్మెదలకును విరోధము గనుక సంపఁగికొమ్మ తుమ్మెదలయొక్క ఝుంకారమును సైఁపదని భావము. ఇచట తుమ్మెదల ఝుంకార మును మన్మథచాప గుణధ్వనులుగా అధ్యవసించినాఁడు. అనఁగా వసురాజు సమీపమం దొకసంపెఁగ పువ్వులకొమ్మ స్వభావసిద్ధమయిన యుష్ణగుణముగలిగి పుప్పొడిచేతఁ గప్పఁబడినదై తుమ్మెదలు లేక కనఁబడెనని తాత్పర్యము. అలం. రూపకమును, పర్యాయోక్తమును.

చ. చలితలతాంతకాంతి యనుకే చందురకావిచెఱంగు దాఁటి స
మ్మిళితవయోవిలాసముల కే మీఱినవిచ్చుఫల స్తనాగ్రముల్
వెలువడఁ గప్పెఁ దత్క్షణమ కే వేల్లితదోహదధూపధూమకుం
తలములు విప్పి దాడిమలకే తా*లలితాంగి నృపాలు చెంగటన్. 155

---

* వినతాంగి - వినుతాంగి.

అ. మఱియొక లతను స్త్రీనింబోలె వర్ణించుచున్నాఁడు. దాడిమలతాలలితాంగి-దాడిమ్మలతా= దాడిమకొమ్మయనెడు, లలితాంగి=స్త్రీ, చలిత...కాంతి—చలిత = కదల్పఁబడిన, లతాంతకాంతి= ఎఱ్ఱని పూవుయొక్క కాంతియనెడు, చందురకావి చెఱంగుక =చంద్రకావి పైఁటకొంగును, దాఁటి= కడచి-తొలఁగఁద్రోచికొని, సమ్మిలిత...విలాసములక -సమ్మిలిత = సమకూడియున్న, వయోవిలా సములక =పక్షిచంచువుల విలాసములచేతనని ఫలపరమయిన యర్థము. యౌవనవిలాసములచేత నని స్తనపరమైన యర్థము. 'ఖగబాల్యాదినో ర్వ్యయః' అమ. మిటినక =మిటినయెడ, విచ్చుఫలస్తనాగ్ర ములక -విచ్చు=విరియఁబాఱునట్టి, ఫల=ఫలములనెడి, (మిఁటినవిచ్చు) గోటమిఁటినయెడ విచ్చి పోవునట్లుగానున్న, ఫలస్తనాగ్రములు=ఫలములవంటి కుచములయొక్క కొనలు, వెలువడక =బయలు పడఁగా, తత్క్షణము=అపుడే, వేల్లిత...కుంతలములు- వేల్లిత=వంకరలయిన, 'ఆవిద్ధం కుటిలం భుగ్నం వేల్లితం వక్రమిత్యపి' అమ. దోహద=దోహదమును సంబంధించిన, ధూపధూమ = ధూపముయొక్క ధూమరేఖయనెడు, ఇక్కడ దానిమ్మచెట్టునకు ధూపములు వేయుట దోహదముగా తెలియునది. కుంతలములు=తలవెండ్రుకలు, విప్పి=విడఁదీసి, కప్పెక =ఫలస్తనాగ్రములను గప్పెను. వస్త్రహీనత కలిగినప్పుడు తలవెండ్రుకలచేత మానసంరక్షణము చేసికొనుట స్త్రీలకు స్వభావము.

దోహదమనఁగా తరులతాదులం దకాలమునఁ బుష్పఫలాదులు కలిగించు ద్రవ్యమునకును నట్లు కలిగించుటకును జేరు. 'తరుగుల్మలతాదీనా మకాలే కుశలైః కృతమ్ । పుష్పాద్యుత్పాదకం ద్రవ్యం దోహదం స్యాత్తు తత్క్రియా' అని తెలియునది. యువతులకు చంద్రకావిపయఁట సొంపు. 'సమ్మి...లాసములక' వయస్సుచే మిక్కిలి యుబ్బులగుటంజేసి పయింటలోన అడఁగమి. మఱి సుందరపురుష దర్శనమున రాగిణులకు పయఁటజాఱుటయు చనుఁగవ యుబ్బుటయు స్వభావము. 'మిఁటినవిచ్చు' బిగువులయినవి కావున. రాజ్ఞ్రిమోల యగుటచేఁ దలవెండ్రుకలు విప్పి వానిని గప్పట. 'మిఁటిన విచ్చు గుబ్బచనులు' (మనుచ.) 'మిఁటిన విచ్చు చనుదోయి' (విజయ.)

అనఁగా వసురాజునకు దాపున నొక దాడిమచెట్టుకొమ్మ యెఱ్ఱని పువ్వులయొక్క కాంతి నతి క్రమించి చిలుకలు మొదలయిన వానిచేతఁ బొడుపంబడి మొనలు పగిలినవై దోహదధూపముచేతఁ గప్పంబడిన పండిన పండ్లతోఁ గనుపట్టెనని తాత్పర్యము.

సీ. చిగురుఁగెంగేలు సాఁ చె రసాలవల్లరి, తేఁటిచూపులఁ జూచేఁ దిలకలతిక
పికగీతిఁ బాడి చూ వెఁ బ్రియాళులత పల్కెఁ, గీరభాషలఁ గర్ణి కారశాఖ
ముఖరక్తి నించె నిం పు గలసంవెఁగకొమ్మ, వన్నెగా నగియె లేఁ బొన్నతీఁగ
సురభిళశ్వసనంబు నెరవె సింధుకవల్లి, క్రుచ్చెఁదావులు సోఁకఁ గ్రోవిరెమ్మ
తే. యాత్మరుచిరోపచారంబు లధిపకల్ప, కంబునకుఁ దత్తదామోదగరిమఁబెనుప
నంగనానిత్యకలితదో హదవిశేష, సన్నుతాచారముల సడి సన్నకతన. 156

అ. మఱికొన్ని లతల వ్యాపారముల నుపచారచేష్టితములుగా వర్ణించుచున్నాఁడు - అనఁగా రసాలవల్లరి మొదలగువానియందు స్త్రీలింగమహిమచేత స్త్రీత్వద్యోతన మగుచున్నది గనుక వాని పల్లవస్పర్శాదులు వసురాజునందుఁ జేయఁబడిన కరస్పర్శాదినర్మచేష్టలుగాను వసురాజనెడు కల్ప వృక్షమునకుఁజేయఁబడిన దోహదవిశేషములుగాను జెప్పినాఁడు. ఎట్లనఁగా, అంగనా...చార ములక - అంగనా=రసాలవల్లరి మొదలయిన స్త్రీలచేత, నిత్య=నిరంతరమును, కలిత = తమకుఁ జేయఁబడుచుండెడు, దోహదవిశేష=పూర్వోక్తదోహద విశేషరూపములయిన, సన్నుత=ప్రసిద్ధము

లైన, అచారముల=ఆచారములయొక్క, సడిసన్నకతనక్ =సంజ్ఞ చేతననుట-ప్రసిద్ధిగాంచుటచేత - లేక వానియందు మిక్కిలి అలవడియుండుటచేత ననియుఁ జెప్పవచ్చును. ఆత్మ...చారంబులు— ఆత్మ=తమయొక్క-తాముచేయుచున్న, రుచిర=మనోహరములయిన, ఉపచారంబులు=కరస్పర్శము మొదలయిన దోహదోపచారములు, అధిపకల్పకంబునకున్ = వసురాజనెడు కల్పవృక్షమునకు, తత్...గరిమక్ -తత్తత్ = ఆ యా, ఆమోద = ముదముయొక్క - పరిమళముయొక్క యనియు, గరిమక్ =ఆధిక్యమును, పెనుపక్ =వృద్ధిఁ బొందించునట్లులుగా.

రసాలవల్లరి=తియ్యమామిడికొమ్మయనెడి రసాలవల్లరియను పేరుగలనాయిక, చిగురుఁగెంగేలుక్ =చిగురాకనెడు హస్తమును, చాఁచెక్ =వసురాజుపయికిఁజాఁచెను-అనఁగా హస్తస్పర్శముచేసెననుట. ఇది కరస్పర్శరూపమయిన దోహదము. తియ్యమామిడి హస్తస్పర్శరూపమయిన దోహదము చేతఁ బూచునది గనుక నా పరిచయమునుబట్టి హస్తస్పర్శము చేసిన దని భావము. ఇట్లె మీఁదనెల్ల తత్తద్దోహదపరిచితిగల వృక్షశాఖాంగనలపలనఁ దత్తద్దోహద మాచరింపఁబడెనని తెలియునది. తిలక మనఁగా బొట్టుగుచెట్టు. తిలకలతిక=బొట్టుగుకొమ్మ యనెడు తిలకలతిక యను పేరుగలనాయిక, తేఁటిచూపులక్ =తుమ్మెదలనెడు చూపులచేత, చూచెక్ = చూచెను. ఇది వీక్షణరూపమయిన దోహదము. ప్రియాళు పనఁగాఁ బ్రేంకణము. ప్రియాళులత=ప్రేంకణపుఁ దీఁగ యనెడు ప్రియాళు లత యను పేరుగలనాయిక, పికగీతిక్ =కోకిలపాట యనెడు పాటను, పాడిచూపెక్ = గానము చేసెను. ఇట గానరూపమయిన దోహదము. కర్ణికారశాఖ=కొండగోఁగు కొమ్మయనెడు కర్ణికార శాఖ నామనాయిక, కీరభాషలక్ =చిలుకపలుకులనెడు పలుకులచేత, పల్కెక్ =భాషించెను. ఇది సల్లాపరూపదోహదము. ముఖరక్తియనఁగా శాఖముఖమునందుండెడు పుష్పపురక్తిమయును, ముఖమిచ్చుటయును. ఇంపుగల సంపెఁగకొమ్మ = ప్రీతిగల సంపెఁగకొమ్మయను పేరుగలనాయిక, ముఖరక్తిక్ =శాఖాముఖకుసుమరక్తిమ యనెడు ముఖమిచ్చుటను గలుగఁజేసెను. ఇది ముఖరాగరూప దోహదము. లేఁబొన్నతీఁగ=లేఁతపొన్నతీఁగయనెడు లేఁబొన్నతీఁగ పేరుగలనాయిక,వన్నెగాక్ = వన్నెయనఁగా పువ్వులకాంతియును సొగసును. పుష్పకాంతియనెడు నవ్వుచేత సొగసుగా నవ్వెను. ఇది హసితరూపదోహదము. శ్వసనమనఁగా వాయువును నిశ్వాసమును. సింధుకవల్లి=వావిలికొమ్మయనెడు సింధుకవల్లినామనాయిక. 'అథ సిన్ధుకఃు, సిన్ధువారేన్ద్రిసురసౌ నిర్గుణ్డీన్ద్రాణికేత్యపి' అమ. సురభిశ్వసనంబుక్ - సురభిశ=పరిమళముతోఁగూడిన, శ్వసనంబుక్ =వాయువనెడి నిశ్వాసమును నెరపెక్ =పొందించెను. ఇది ముఖవాయురూపదోహదము. తావులనఁగా వాసనలును, గళాస్థానములును. క్రోవిరెమ్మ=క్రోవికొమ్మయనెడు క్రోవిరెమ్మయను పేరుగల నాయిక, తావులుసోఁకక్ = పరిమళములనెడు కళాస్థానములంటునట్లుగా, క్రుచ్చెక్ =కౌఁగిలించెను. ఇది యాలింగనరూపదోహదము. కల్పక మభీష్ట ఫలప్రదాయిగనుక సకలదోహదక్రియాయోగ్యమని తెలియవలయును. ఆయా వగలాండ్రు కల్పవృక్షమువలెఁ గామితభోగము లొసంగు నా రాజునకు ఆయా యనురాగంపుఁ జెయ్వులు చేసి రనుట. ఆయా వృక్షములకుఁ జేయఁదగిన దోహదక్రియలకుఁ బ్రమాణము,

శ్లో॥ 'అశోక శ్చరణాహత్యా పకుళో ముఖసీధునా। ఆలిఙ్గనా త్తిలకో వీక్షణేన చ।
కరస్పర్శేన మాకన్దో ముఖరాగేణ చమ్పకఃు। సల్లాపతఃు కర్ణికార స్సిన్ధువారో ముఖానిలాత్।
గీత్యా ప్రియాళు ర్నితరాం నమేరు ర్వాసితేన చ॥

అనఁగా అశోకవృక్షము పాదతాడనముచేతను, పొగడచెట్టు ఉమియుటచేతను, ఎట్టిపువ్వుల పెద్దగోరంట కౌఁగిలించుటచేతను, బొట్టుగుచెట్టు చూచుటచేతను, మామిడిచెట్టు చేతనంటుటచేతను,

సంపెఁగచెట్టు ముఖరాగముచేతను, కొండగోఁగుచెట్టు సల్లాపముచేతను, వావిలిచెట్టు ముఖవాయువు చేతను, ప్రేంకణపుచెట్టు గానముచేతను, సురపొన్న నవ్వుటచేతను బుష్పించుచున్నవి. ఆ యా వృక్షము లా యా దోహదముల చేత అకాలమందును బుష్పించుచున్నవని శాస్త్రము. (ఆ రసాలవల్ల ర్యాదులు తమకు స్త్రీలుచేయు సన్నుతాచారములనే రుచిరోపచారములుగా అధిపకల్పకమునకుఁ జేసినవి. అధిపుఁడును గల్పకమును అగుటచే ఆనందమును బరిమళమును వచించు ఆమోదము శబ్దము చెప్పఁబడెను.) నీసము మొదటి రెండు పాదముల రూపకము. తక్కిన రెంట సమాసోక్తి.

తా. రాజురాఁగా తియ్యమామిడి కొమ్మయందలి క్రొంజిగురు నిక్కెను. బొట్టుగు చెట్టునుండి తేంట్లు చాలుగా నిగిడెను. ప్రేంకణపుఁదీఁగయందలి కోయిల యింపుగాఁ గూసెను. కొండగోఁగు కొమ్మయందు చిలుక కలకల పలికెను. సంపెఁగకొమ్మ ఎట్టినిపువ్వులతోఁ జూపట్టెను. లేఁత పొన్న తీఁగ తెల్లని పువ్వులవన్నె గులుకుచుండెను. వావిలితీఁగ గమగమయని మంచి వాసనతోడి గాలి గుబాళించెను. క్రోవికెమ్మయ్ వాసనలు బుగులుకొన చుట్టు బొదివెను.

మ. చనువెప్పఁ నగి పల్కఁ పాడి కని యా శ్వాసంబు నొందించి చే
కొని మోమిచ్చి కవుంగలించి తరులం గొన్నింటి మన్నించి యం
గన లయ్యో మము నెంత చేసి రనుచుం గంకేళియుం గేసరం
బును భూజానికి మ్రొక్కఁ గుచ్చవినతిం బూఁదేనెకన్నీటితోన్. 157

అ. అంగనలు=స్త్రీలు, చనువు ఒప్పఁ=మన్ననయొప్పనట్లుగా, నగి=నవ్వి, పల్కఁ=సల్లాపము చేసి, పాడి=గానముజేసి, కని=చూచి, ఆశ్వాసంబునొందించి=ఊరటనుగలిగించి - ఆ నిశ్వాసమును నెరపియని భావము. చేకొని=అంగీకరించి - చేతముట్టి యని భావము. మోమిచ్చి=ముఖోల్లాసము కనఁబఱచి, కవుంగలించి=ఆలింగనముచేసికొని, గొన్నింటిని తరులఁ=గొన్ని వృక్షములను-అనఁగా పూర్వపద్యమునఁ జెప్పఁబడిన రసాలాదివృక్షముల నెనిమిదింటిని, మన్నించి=గారవించి-బహూకరించి యనుట. పూర్వోక్తములయిన హసనము మొదలుగాఁగల దోహదక్రియ లెనిమిదియును మన్ననచేత జరిపెడు నర్మచేష్టలవంటివిగాన నా క్రియలచేత వానిని మన్నించిరనుట. అయ్యో=అక్కటా, మముఁ=మమ్ము, ఎంత చేసిరి=ఎంత యవమానముచేసిరో, చూచితివా, అనుచుఁ=అని-అనఁగా తన్ని యుమిసినారనుట. అశోకము తన్నఁగా పూయునది యనియు, పొగడ ఉమియఁగాఁ బూయునదియనియును దెలియవలయును. కంకేళియుఁ=అశోకమును, కేసరంబును=పొగడయును, గుచ్చవినతిఁ=పువ్వులగుత్తి బరువువలని వంగుటయనెడు నమ్రత్వముచేత, పూఁదేనెకన్నీటితోఁ=పువ్వుదేనెయను బాష్పముతోడ, భూజానికిఁ=రాజునకు, మ్రొక్కఁ=నమస్కరించెను. ఉత్ప్రేక్ష. వంగి కన్నులనీరుగారఁగా మ్రొక్కుట తమకుఁగలిగిన దుఃఖమును ప్రభువునకు మనవిచేసికొనుట యగునుగాన పూగుత్తుల బరువున వంగుటయు పూఁదేనెచేఁ గన్నీరును బచరించినాఁడు. అనఁగా అశోకమును, బొగడయును స్త్రీకృతమయిన చరణాహతి, ముఖసీధువులను దోహదములచేత దాము వంగునట్లు బటువుగాఁ బూచియుఁ గ్రిందికిఁ జాలుకొనునట్లు పూఁదేనె దొరుఁగుచును నుండెనని తాత్పర్యము.

మ. లలితైణాంకశిలాలవాల మను కే శాకూళిలో నీరుపై
జెలువెప్పఁ ధరియించి తోడనె మిళ చ్చిక్రోడదంష్ట్రాదళ
త్కలరంధ్రంబులచే వెలార్చి జల సూత్ర స్తంభముంబోని య
గ్గలపుంజాయల గుజ్జనారికడముం గాంచెఁ విభుం డయ్యెడన్. 158

అ. గుజ్జుటెంకాయచెట్టు నిచట జలసూత్ర స్తంభముగాఁ గవి వర్ణించుచున్నాఁడు. విభుండు=రాజు, లలిత...వాలము - లలిత=ఒప్పుచున్న, ఏణాంకశిలా=చంద్రకాంతశిలలచేత రచింపఁబడిన, ఆలవాలము=పాదు, అను కేళాకూళిలో నీరు=అనునట్టి కుండులోని - అనఁగా జలయంత్ర సరస్సులోని - జలమును, పైకి=మీఁదిభాగమందు, పయినున్న కాయలం దనుట. చెలువు ఒప్పుకి=అందము మీఱఁగా, ధరియించి=తాల్చి-అనఁగా పయినున్న కాయలలోకి నెగఁబీల్చుకొని, తోడనే=వెంటనే, మిళత్...రంధ్రంబులచేకి - మిళత్=కూడుచున్న - నీళ్లెగఁబీల్చి కాయలలోఁ జేర్చుకొన్నతోడుతనే దానిని గొఱుక సమకట్టినయనుట. చిక్రోడ=ఉడుతలయొక్క, 'చిక్రోడఃస్థూలదన్తకఃఅమరశేష. దంష్ట్రా)=కోఱలచేత, దళత్=బ్రద్దలగుచున్న, ఫల=కాయలయొక్క, రంధ్రంబులచేకి=రంధ్రములచేత, వెలార్చి=బయలువెడలించి, కేళాకూళిలోని జలసూత్ర స్తంభమందలి నీ రెగఁబీల్చుకొని తోడనే వెడలఁ జల్లుచున్నదిగాన యట్లే యిదియు నీళ్లు కాయలలోని కెగఁ బీల్చుకొని తోడనే వెలువరించుట కనువుగా నుడుతలు తోడనే కోఱలతోఁ గొఱుకుట ననుసంధించినాఁడు. జలసూత్ర స్తంభము=స్తంభమువలెనున్న జలయంత్రపుగొట్టమును, పోని=పోలునట్టి, దీనిచే 'పోని' క్రియాజన్యవిశేషణమగుటఁ దెలియునది. అగ్గలపుం...కడముకి -అగ్గలపుంజాయలు=దట్టమయిన నీడలుగల, గుజ్జునారికడముకి=గున్న టెంకాయచెట్టును, అయ్యెడకి=ఆ వనప్రదేశమందు, కాంచెకి=చూచెను.

ఇచట చంద్రకాంత శిలారచితమయి నీళ్లు నిండియున్న పాదును చలువరాలచేఁ గట్టంబడు కేళాకూళిగాను, ఆ పాదులోనున్న గుజ్జుటెంకాయచెట్టును జలసూత్రనాళముగాను, దాని కాయలుడుతలు కోఱలంగొఱికి పెకుక్కి తూంట్లు గావింపఁగా ఆ తూంట్లనుండి బొట్లుగా నీరు గారుటను జలయంత్రము పయినున్న చిన్నబొందలనుండి నీరు తుంపరగాఁ జారుటగాను రూపించినాఁడు. రూపకానుప్రాణితమయిన యుపమ యలంకారము. మఱియు నీడగల పట్టులందే కేళాకూళియుండుట గలదుగాన నారికడమునకును నగ్గలపుంజాయలు చెప్పినాఁడు. 'నిదాఘాంశు నాపళివీడొక్కన్న తమంబుఁగాఁచి వనిలో వర్తించు మంచోయనకి' అనుచో జలయంత్రములదారిని మంచువలె జాఱు తుంపరలు చీఁకటియున్నచోట వర్తించుటను జెప్పుటచే చీఁకటిగా నధ్యవసింపఁబడిన చెట్ల దట్టంపు నీడయందు ప్రవర్తించుట తెలియుచున్నది. దీనింబట్టి కేళాకూళి నీడపట్టులయందే ప్రాయికముగాఁ గట్టఁబడుట తెలియుచున్నది. కాన, యిచటను నీడలకలిమిచేతను జౌపమ్యపూర్తి సిద్ధించుటకై 'అగ్గలంపుఁ జాయ'లని చెప్పుట యగును.

రా జా పనప్రదేశమం దొక గున్న టెంకాయచెట్టును జూచెను. అది చంద్రకాంతపుపాదు గలిగి పయినున్న కాయల నుడుతలు కోఱలచే గంట్లునేయఁగా నా గంట్లవలన నీరు బొట్లుగాఁ గార్చుచుండెను. దానిని జూడఁగా గేళాకూళిలోని నీరు జలయంత్రనాళము పయికిఁ బీల్చుకొని సన్నరంధ్రములదారిని వెడచల్లునట్లుండెను.

తే.నృపునెదుటఁ దేనెవాఁకలోకినిబిడవిచల, దతనుపత్రాళిఫలసాంద్రకమగుచునొక్క-
నగముకైవ్రాలియేటిలోకినాటియున్న, నాఁటి యున్నతనగరాజుకినలువుఁ దెలిపె.

అ. నృపునెదుటకి=వసురాజుముంగల, తేనెవాఁకలోకి = పూఁదేనెకాలువలో, నిబిడసాంద్రము - నిబిడ=దట్టమానట్టులుగా, విచలత్=చలించుచున్న, అతను=గొప్పదయిన, పత్రాళి=ఆకుల సమూహముచేతను, ఫల = కాయలచేతను, సాంద్రము = దట్టమయినది, అగుచుకి,

ఒక్కనగము=ఒక్కవృక్షము, క్రైవాలి=ఒరగినదై, ఏటిలోన్=ఋక్తిమతీనదిలో, నాటియున్న = పాఁదుకొనియున్న, నాఁటి=ఆకాలమందలి, ఉన్నతనగరాజు=పొడవయి పర్వతశ్రేష్ఠమగు కోలాహలముయొక్క, నలువున్ = చందమును, తెలిపెన్=తెలియఁజేసెను. ఋక్తిమతీనదియందు క్రొవ్వియున్న కోలాహలుని తలఁపించినదని యాశయము. ఆ నగము ఆకులచేతను, ఫలములచేతను సాంద్రమగుట వృక్షములచేతను, బండలచేతను సాంద్రమగు పర్వతముతోడి సామ్యంపు దార్ఢ్యమునకు. మఱియు నగశబ్దము పర్వతవాచియునగుటచేతను శబ్దశక్తిచేతను బర్వతసామ్యము పోషితము. పర్వతసామ్యముచే వృక్షము పఱపును, బొడవును గలది యగుటయు వ్యంజితము. అలం. నిదర్శన. 'శైలవృక్షనగావగా' అమ.

ఉ. ఉన్నతి నన్నగాగ్రమున కేనున్న యొకానొక కిన్నరద్వయం
బన్నిఖలోక్తివేది కపు కేడన్యదురాసదమైన యొక్క యా
సన్నశుభంబుఁ దిన్నని కే ప్రసన్ననిజోక్తులఁ దెల్పి తోనయేఁ
గెన్నరదేవపాదపవి కే ఖిన్నబృహన్నగకూటవాటికిన్. 160

అ. ఉన్నతిన్ = నిక్కుతోడ-సుఖంపు పెంపుతోడ, అన్నగాగ్రమునన్ = ఆ వృక్షము కొనయందు, పూర్వపద్యమునఁ జెప్పిన నగశబ్దమునే యిచటను ప్రయోగించుట కిన్నరదేవతావాచి యగు కిన్నరశబ్దము సయిత మన్వయించుటకని తెలియునది. కిన్నరులు పర్వతాగ్రములందు వర్తించుట సహజముగదా. ఒకానొక కిన్నరద్వయంబు=ఒక కిన్నరపక్షి మిథునము, అన్నిఖిల + ఉక్తి వేదికిన్ =సకల జంతువులయొక్క పలుకులు దెలిసిన యా వసురాజునకు, అపుడు=ఆ సమయమందు, అన్యదురాసదము - అన్య = ఇతరులకు, దురాసదము=పొంద నలవిగానిది, ఐన, ఒక్క యాసన్న శుభంబున్ = ఒక సమీపకాల శుభమును, తిన్నని... క్తులన్ - తిన్నని = చక్కనివై, ప్రసన్న = ఆదరముతోఁ గూడిన, నిజ + ఉక్తులన్ = తమ భాషలచేత, తెల్పి = తెలియం జెప్పి, తోన = వెంటనే, నరదేవ...వాటికిన్ - నరదేవ=వసురాజుయొక్క, పాద=చరణమనెడు, పవి = వజ్రాయుధముచేత, ఖిన్న = ఖేదపెట్టఁబడినదియు, బృహత్ = పెద్దదియు అగు, నగ = కోలాహల పర్వతముయొక్క, కూటవాటికిన్ =శిఖరసమూహమునకు, 'కూటోఽస్త్రీ శిఖరం శృఙ్గమ్' అమ. ఏఁగెన్ = పోయెను - అనఁగా వసురాజును గోలాహలపర్వతగమనోత్సుకునిగాఁ జేయుటలోయనఁ గిన్నరమిథునం బా పర్వతశిఖరమున కరిగె ననుట. నగాగ్రమునందుండిన కిన్నరమిథునంబుగాన, నగకూటవాటికిఁ బోయెనని చమత్కారము. అవి యా నగమునకుఁ బోవుట వసురాజును సయిత మచటికిఁ బోవునట్లు నుత్సుకునిఁ జేయుటకుఁగా నని భావము.

తా. ఆ వృక్షము కొనయందున్న యొకానొక కిన్నరపిట్టలకవ యా రాజు సమస్తజంతువుల భాషలు దెలిసినవాఁడుగాన నతనికి స్వల్పకాలములోఁ గలుగనున్నయొక శుభమును(అనఁగా గిరికా సందర్శనమును) తమ భాసను దెలిసి యతని పదవాతిచేఁ గొట్టువడిన కోలాహలపర్వతపుశిఖరములకుఁ బోయెను.

క. ఆ లోకాద్భుత విహగయు, గాలోకప్రీతివలన కే నతిలోకవయఃకోలాహలకోలాహల, లీలాహలహలిక చెంగ కే లించెం బతికిన్. 161

అ. ఆ...వలనన్ - ఆ=అట్టి, లోకాద్భుత=జగమున కాశ్చర్యకరమైన, విహగయుగ = కిన్నరపక్షిమిథునముయొక్క, ఆలోక=చూచుటవలనఁ బుట్టిన, ప్రీతివలనన్ =ప్రేమచేత, పతికిన్ = వసురాజునకు, అతి...వలిక - అతిలోక=లోకాతీతమయిన, వయఃపక్షులయొక్క, కోలాహల=

కలకలధ్వనులుగల, కోలాహల=కోలాహలపర్వతమందు, లీలా=లీలావిహారమందలి, వాలహాలిక = తహతహాపాటు, చెంగలించెక =ఉద్రేకించెను. కిన్నరపక్షులు భూలోకమున కాశ్చర్యకరములనుట. ఆ పక్షులను జూచుటవలన మక్కువపుట్టఁగా నట్టి లోకాతీతములయిన పక్షులు కలకలధ్వనులు చేయుచుఁ గోలాహలమున నుండును గాన వక్కడకుఁబోయి వానిని జూతమను తహతహాపాటు పుట్టినదని యాశయము.

ఆ శ్వా సా ం త ము

మ. అవితోర్వీనవఖండ ఖండపరశు శ్రీ జ్యాభోగిసాభోగభో
గవిభాస్వద్భుజదండ దండధరవీ శ్రీ తీక్ష్ణనానావిప
క్షవిభుక్షేపకకాండ కాండభయక్రృ శ్రీ ద్గంభీరభేరీమహా
రవదీర్ణాద్రిపిచండ చండబలధౌ శ్రీ రంధర్యహార్యగ్రజా. 162

అ. అవిత...ఖండ - అవిత=రక్షింపఁబడిన, ఊర్వీనవఖండ=భూమియొక్క తొమ్మిది ఖండములు గలవాఁడా, ఖండపరశు...దండ-ఖండపరశు=శివునియొక్క, 'భూతేశః ఖణ్డపరశుః' అమ. జ్యా=వింటినారియైన, భోగి=సర్పముయొక్క-అనఁగా ఆదిశేషునియొక్క, స+ఆభోగ = పరిపూర్ణత్వముతోఁ గూడిన-ఆదిశేషుని నిండుపఱపుతోఁగూడిన, భోగ = శరీరమువలె - శరీరముయొక్క నిండు విటివివలె ననుట. 'భోగ స్సుఖే స్త్రీయాదిభృతావహేశ్చ ఫణకాయయోః' విశ్వ. విభాస్వత్ = మిక్కిలి ప్రకాశించుచున్న, భుజదండ=కట్టలవంటి బాహులు గలవాఁడా. దండశబ్దముచేఁ గట్టల వలె నిడుదలై బటువులైన బాహువులని తెలియునది. దండధర...కాండ - దండధర=యముని యొక్క, వీక్షు = చూపువలె, రూక్ష = తీక్ష్ణమయిన, నానా = సమస్తమగు, విపక్షవిభు = శత్రులయిన రాజులను, క్షేపక = చిమ్మి వైచునట్టి, కాండ = బాణములుగలవాఁడా, కాండ... పిచండ - కాండ=బ్రహ్మాండమునకు, 'కస్య బ్రహ్మణః అణ్డః కాణ్డః' అని వ్యుత్పత్తి. భయకృత్ = భయము చేయుచున్న, గంభీర = గొప్పదియైన, భేరి = రణభేరియొక్క, మహత్ = గొప్పది యైన, రవ = ధ్వనిచేత, దీర్ణ =బ్రద్దలుచేయఁబడిన, అద్రిపిచండ= పర్వతోదరములు గలవాఁడా. పర్వతపు నడిమి ప్రదేశములనుట. 'పిచణ్డ ముదరే విన్ద్యాత్పిణ్డో రవయవేఽపి చ' విశ్వ. చండ...హార్య గ్రజా - చండ = ఉద్దండమయిన, బల = బలముయొక్క, ధౌరంధర్య = భారమును వహించుటయందు, హార్యగ్రజా = బలరాముఁడయినవాఁడా -బలరామునివలె బలధురంధరుఁడయినవాఁడా యనుట. అని సంబోధనము. ఈ పద్యము ముక్తపదగ్రస్తము.

క. శ్రీకర్ణాటేశ్వర వి,శ్వాకర్ణితబిరుదశాస శ్రీ నాంక వితీర్ణి
శ్రీకర్ణ దశదిశాలల, నాకర్ణాభరణసుగుణ శ్రీ నవరత్నఖనీ. 163

అ. శ్రీకర్ణాట+ఈశ్వర-శ్రీ=సంపద్యుక్తమయిన, కర్ణాట = కర్ణాటరాజ్యమునకు, ఈశ్వర = ప్రభువయినవాఁడా. విశ్వా...నాంక - విశ్వ=ప్రపంచముచేత, ఆకర్ణిత=వినఁబడిన - ప్రపంచమంతయుఁ జక్కఁగాఁ బ్రసిద్ధమయిన యనుట. బిరుదశాసన=బిరుదులతోఁగూడిన శాసనముయొక్క, అంక=చిహ్నములుగలవాఁడా - లేక-బిరుదశాసనుఁడను బిరుదచిహ్నము గలవాఁడా, వితీర్ణి... కర్ణ - వితీర్ణి=దానముయొక్క, శ్రీ=సంపత్తియందు, కర్ణ = కర్ణుఁడయిన వాఁడా, దశదిశా... ఖనీ - దశదిశా=పదిదిక్కులనెడి, లలనా=స్త్రీలకు, కర్ణాభరణ=కర్ణభూషణములయిన, సుగుణ = సద్గుణములనెడి, నవరత్న=క్రొత్తవియగు రత్నములకు, ఖనీ = గనియైనవాఁడా. దశదిశలందును నీగుణములు ప్రఖ్యాతములై వన్నెగూర్చుచున్నవి యనుట.

తా. కర్ణాటరాజ్యమునకుఁ బ్రభువయినవాఁడా! సమస్త ప్రపంచమునందును జక్కఁగాఁ బ్రసిద్ధమయిన విరుదశాసన చిహ్నము గలవాఁడా! దాని విభవమునందుఁ గర్ణుఁడయినవాఁడా! పదిదిక్కులయందును శోభిలుచున్న సుగుణములుగలవాఁడా!

పృథ్వి. కబంధహర ధీరతా కర కరాసికృత్తత్రుట
త్కబంధపరిపంథిసం గ్రథితసూర్య సూర్యర్పిత
ప్రబంధరసబంధురా ర్థపదబంధ బంధుస్వధీ
నిబంధన యబింధనా గ్నినిభనిత్య తేజోనిధీ. 164

అ. కబంధ...తాకర - కబంధ=కబంధుఁడనెడి యసురుని, హర=సంహరించిన శ్రీరాముని యొక్క, ధీరతా=ధైర్యమునకు, ఆకర=స్థానమయినవాఁడా, అనఁగా శ్రీరామునికిఁగల ధైర్య సంపత్తిగలవాఁడా యనుట. కరా...సూర్య-కరాసి=ఖడ్గము చేత, కృత్త=తుండింపఁబడి, త్రుటత్=తెగిన, కబంధ=మొండెములుగల, 'కబన్ధోస్త్రీ క్రియాయుక్త మపమూర్ధకలేబరమ్' అమ. పరిపంథి=శత్రువుల చేత, సంగ్రథిత=భేదింపఁబడిన, సూర్య=సూర్యమండలము గలవాఁడా-యుద్ధమునందు హతులయిన వీరులు సూర్యమండలమును భేదించుకొని పోవుదురని ప్రతీతి యిట యనుసంధించునది. సూర్యర్పిత...బంధ-సూరి=పండితుల చేత - పండితులగు కవుల చేతననుట. అర్పిత=సమర్పింపఁబడిన, ప్రబంధ=ప్రబంధములయందలి, రస=శృంగారాది రసముల చేత, బంధుర=సుందరమగుచున్న, అర్థ=అర్థమును, పదబంధ=పదసందర్భమును - పదముల కూర్పు ననుట, గలవాఁడా. బంధు... నిబంధన - బంధు=బంధువులయందు, స్వధీ=తానెడు బుద్ధియొక్క, నిబంధన=కట్టుపాటుగల వాఁడా-లేక బంధువులకు స్వాధీనుఁడా, అబింధ...నిధీ-అప్+ఇంధన+అగ్ని=బడబాగ్నితోడ, నిభ=సమానమయిన, నిత్య=శాశ్వతమయిన, తేజః=ప్రతాపమునకు, నిధి=స్థానమైనవాఁడా. ఇది ముక్తపదగ్రస్తమును ద్వ్యక్షరప్రాసమును.

తా. కబంధుని సంహరించిన శ్రీరామునివలె ధైర్యశాలియగువాఁడా! శత్రువులను ఖడ్గము చేతఁ దుండించి చంపి స్వర్గగతులను జేసినవాఁడా! విద్వత్కవులచే రసవంతములయిన యర్థములతోను, బదసందర్భములతోను గూడిన కృతుల నందినవాఁడా! బంధువులను నీవలెనే నియతితో నెంచువాఁడా! బడబాగ్నివలె నెడతెగని చండప్రతాపము గలవాఁడా!

గద్యము

ఇది శ్రీరామచంద్రచరణారవిందవందనపవననందనప్రసాదసమాసాదిత
సంస్కృతాంధ్రభాషాసామ్రాజ్యసర్వంకష చతుర్విధకవితా
నిర్వాహక సాహిత్యరసపోషణ రామరాజభూషణ
ప్రణీతంబయిన వసుచరిత్రంబునందుఁ
ప్రథమాశ్వాసము

వసుచరిత్రము

సవ్యాఖ్యానము

ద్వితీయాశ్వాసము

తిరుమలరాయ జయ

శ్రీతరుణీరమణ సుగుణ శీతల యాకా

శీలత సేతు ధరాతిధు

రాతతభుజదండ మూరు రాయరగండా. 1

అ. శ్రీతిరుమలరాయ=సంపద్యుక్తుఁడయిన తిరుమలరాయనామము గలవాఁడా, జయ... రమణ - జయశ్రీ=జయలక్ష్మియొక్క, రమణ=పతియైనవాఁడా, సుగుణశీతల - సుగుణ=మంచి గుణములచేత, శీతల=చల్లనయినవాఁడా - సుగుణములచేత జనుల కాహ్లాదము గలిగించువాఁడా యనుట. ఆ...దండ - ఆకాశీతల=కాశీప్రదేశము మొదలుకొని, ఇక్కడ 'ఆఙ్' అనెడు నిపాత మభివ్యాప్తిని దెలిపెడిని. 'ఆజీషదర్థేఽభివ్యాప్తౌ సీమార్థే ధాతుయోగజే' అమ. సేతు=సేతువఱకుఁగల, ధరా=భూమియొక్క, అతిధురా=అత్యంతమయిన బరువుచేత, తత=వ్యాప్తమయిన, భుజదండ=బాహుదండముగలవాఁడా - కాశిమొదలుకొని సేతువువఱకుఁగల భూతలమును బాలించు వాఁడా యనుట. మూరురాయరగండా=ముగ్గురు రాజులకు - అనఁగా అశ్వపతి, నరపతి, గజపతులకు భర్తవైనవాఁడా - ఆ ముగ్గురు రాజులను జయించి లోపఱచుకొన్నవాఁడా యనుట.

తే. అవధరింపుము శౌనకాద్యఖిలసన్ము, నీంద్రులకు రోమహర్షణి యిట్లు పలుకు
నమ్మహీజానినిజవిహారాచలేంద్ర,దివ్యసౌభాగ్యములుచూడఁదివురుటయును.

అ. అవధరింపుము=చిత్తగింపుము. రోమహర్షణి=రోమహర్షణుని పుత్రుఁడయిన సూతుఁడు, శౌన...నీంద్రులకు - శౌనక+ఆది=శౌనకుఁడు మొదలయిన, అఖిల=సమస్త, మునీంద్రులకు=మునిశ్రేష్ఠులకు, ఇట్లు = ఈవిధమున, పలుకు=చెప్పుచున్నాఁడు. కొన్నియెడలాట్టును భూతంబునం దగును గాన పలికెనని యర్థము. ఇట్లే- 'స్వరోచి యిట్లనుఁ' (మనుచరిత్రము), 'ఇట్లను నా కీచకాధముండు' (విరాటపర్వము) ఇత్యాదుల నెఱుంగునది. అది యేమనఁగా-అమ్మహీజాని=ఆ వసురాజు, నిజ...సౌభాగ్యములు - నిజ=తనదయిన, విహార+అచలేంద్ర=క్రీడాపర్వతరాజమగు కోలాహలాద్రి

యొక్క, దివ్యసౌభాగ్యములు=దివ్యములయిన వైభవములు, చూడక్ =చూచుటకు, తివురుటయును= ప్రయత్నము చేయఁగాను.

ఉ. ఆయెడ నొక్కనర్మసచివాగ్రణి యిట్లను నోయఖండతే
జోయుత యద్భుతం బొకటి చూచితిఁ జూవెద నీకు నాదుచే
చాయనె చూడు మభ్రమునఁ జక్కఁగ నల్లదె నల్లమబ్బులోఁ
పాయవు కొన్నిమ్రాఁకులు నృపా యవుఁ జుమ్మినాకభూజముల్. 3

అ. ఆయెడక్ =ఆసమయమందు, ఒక్క నర్మసచివఅగ్రణి=ఒకయనుంగు మంత్రిశ్రేష్ఠుఁడు, ఇట్లనుక్ =ఈప్రకారముగాఁజెప్పెను. ఓ అఖండతేజోయుత=అఖండమయిన తేజస్సుతోఁ గూడిన వాఁడా, అద్భుతంబు ఒకటిక్ =ఒకయాశ్చర్యమును, చూచితిని, నీకుక్, చూపెదను, నాదుచే చాయనె=నాచేతివెంబడిగానే-నాచేయిచాఁచిన దిక్కుజూడనే యనుట, అభ్రమునక్ = ఆకాశమందు, చక్కఁగక్ = సూటిగను, చూడుమని వెనుక కన్వయము. అల్లదె = అదిగో, నల్లమబ్బులోక్ =నీలమేఘములో, కొన్నిమ్రాఁకులు =కొన్నివృక్షములు, పాయవు = విడువకయున్నవి - స్థిరముగా నెలకొనియున్నవనుట. నృపా=రాజా, అవి=ఆకనఁబడు వృక్షములు, నాకభూజముల్ =కల్పవృక్షములు, అవుక్ చుమ్మా =అగునుజుమీ. నల్లనిమబ్బులోనుండుటంబట్టి నాకసంబంధియనియు, పాయకయుండుటంబట్టి వృక్షములనియు మంత్రి వివేచించుట తెలియునది.

తా. అపు డొకయనుంగుమంత్రి రాజునుజూచి 'ఓ మహాతేజస్వీ! నే నొకయాశ్చర్యమును జూచితిని. అది నీకుఁజూపెదను. నేనుజేయి నిగిడ్చిన జాడగాఁ జూడుము. అదిగో నల్లనిమేఘమందుఁ గొన్నివృక్షములు స్థిరముగా నెలకొనియున్నవి. రాజా! అవి యట్లుండుటంబట్టి కల్పవృక్షము లగును జుమీ' యనెను.

చ. అన విని నవ్వి సూక్ష్మగతి నా రసి యారసికావతంసుఁ డి
ట్లను మనకేళిశైల మది యల్లది తన్మఘువాశ్మకూట మ
మ్మనికిమహీజముల్ చదలు మ్రాఁకు లటంచు భ్రమించి పల్కెదై
నను మృష గాదు నీపలుకు నాకనగంబులె తద్ద్రుమావళుల్. 4

అ. అనక్ =అని మంత్రిచెప్పఁగా, విని, ఆరసిక + అవతంసుఁడు = రసికులయందు శ్రేష్ఠుఁడయిన యా వసురాజు, నవ్వి=నగి, సూక్ష్మగతిక్ =సూక్ష్మమయిన మార్గముచేత - సూటియైన పద్ధతిచేతను-సన్నని వెరవునననుట, ఆరసి = విచారించి - విమర్శించి, ఇట్లు అనుక్ = ఈవిధమునఁ జెప్పెను. అతఁడు మిక్కిలియు రసికుఁడగుటచే మంత్రిచెప్పినదే యవునని నమ్మకస్థూలదృష్టిచేత నే యదివేఱగునని కనుఁగొని నవ్వినాఁడు. పిదప సూక్ష్మవిమర్శనముచేత ఆవేఱయినది పలానిదని నిర్ణయించినాఁడని తెలియునది—అతఁడు చెప్పినదేమనఁగా, అది = ఆకనఁబడునది యనుట, మనకేళిశైలము = మనక్రీడాపర్వతము-అనఁగా కోలాహలపర్వతమనుట, అల్లది = అదిగోఁ గనఁబడునది. తత్ .. కూటము—తత్ =దానిదయిన, మఘువాశ్మ = ఇంద్రనీలమణిమయమయిన, కూటము = శిఖరము-నల్లమబ్బుగాదనుట, అమ్మనికిమహీజముల్ =ఆచోటునందలి - అనఁగా ఆయింద్రనీలమణిశిఖరమందలి-వృక్షములు, చదలుమ్రాఁకులు=ఆకాశవృక్షములు, అటంచుక్ =అని, భ్రమించి = భ్రమసి, పల్కెదు=పలుకుచున్నావు. ఐనను=అయినప్పటికిని, నీపలుకు=నీమాట, మృష = అబద్ధము, కాదు.

ఎట్లనఁగా, తత్ద్రుమ ఆవళుల్=(మన క్రీడాపర్వతశిఖరమందున్న) ఆ చెట్లవరుసలు, నాకనగంబులె=(నీవుచెప్పినట్లు) ఆకాశవృక్షములేయని యర్థము. స్వర్గసంబంధి కల్పవృక్షములేయని భావము.

నాకశబ్దము ఆకాశమందును స్వర్గమందును 'ఆకాశేత్రిదివే నాకః' అమ. వర్తించుచున్నది గాన నర్మసచివుఁడు కల్పవృక్షపరముగా 'నాకభూజము' లన్నదానిని రాజు రసికావతంసుఁడుగాన కాదని నిరూపించి పిదప రసికత్వమొలుకునట్లు 'ఆకాశ' మనెడి యర్థాంతరమును గర్భీకరించి 'నాకనగములే' యని మంత్రిమాట నాయర్థాంతరమున స్థిరీకరించినాఁడు-ఇదియె రసికత్వాతిశయమునకు ద్యోతకము. ఇందు భ్రమనొందిన సచివునకంటెఁ గలయూపు నిరూపించినరా జెక్కుడుగాన యతని కంటెఁ గొంచెము తక్కువయగు మంత్రి పీఠమర్దుఁడుగావలయును 'కిఞ్చిదూనః పీఠమర్దః' అని లక్షణము. ఇట కోలాహలపు ఇంద్రనీలశిఖరమును నల్లనిమబ్బుగాను, అందలివృక్షములను గల్పవృక్షములుగాను, మంత్రిభ్రమించినాఁడు. మంత్రి యంతటి నిపుణునిఁగూడ నల్లనిమబ్బుగా భ్రమింపఁ జేయుటంబట్టి యాశిఖరముయొక్క ఔన్నత్యాతిశయమును, అది యింద్రనీలమయమగుటచేఁ గోలాహలుని సౌభాగ్యవిభవమును వ్యంజితములు. అలం. పరికరము, నిరుక్తి.

తా. మంత్రి యట్లుచెప్పినది విని రాజు మహారసికుఁడుగాన యట్లుగాదని నవ్వి, యంత సూక్ష్మముగాపరిశీలించి మంత్రితో 'అది మనక్రీడాపర్వతమయిన కోలాహలము, ఆనల్లమబ్బు దాని యింద్రనీలమణి శిఖరము. ఆశిఖరమందలి వృక్షములనే నాకవృక్షములని భ్రమసిచెప్పెదవు. అయిన నవి నాకవృక్షములే; నీపలుకు తప్పుగా'దనెను.

సీ. అచటిసానులు రత్న రుచిరంబు లననేల, వానివంశము లెల్ల నీనుమణులు
ద్రుమము లెల్లను సురాగమములౌటరుదెని, త్యసురాగములుతదీయాంకురములు
లతలు సంజీవను ల్గావె యచ్చట వాని, తావులు నతనుసం జీవనములు
రసము లెల్లను సిద్ధ రసము లౌటెంత త,త్ప్రసవంబులును సిద్ధ రసములచట
తే. నచట మణిచిత్రభూములు నచట నమరు, నమరతరువులగుమురులు నచటితీవ
లచటి పొందమ్మికొలఁకులు నభవు నింట, నైన నాదంటబలువింట నైనఁగలవె.

అ. అచటిసానులు=ఆకోలాహలపర్వతమందలి చఱులు, రత్నరుచిరంబులు=మణులచేతఁ బ్రకాశించుచుండునవి, అనఁ ఏల=అని చెప్పుటయొందులకు - చెప్పనక్కఱలేదనుట. ఏలనఁగా - వానివంశములుఎల్లఁ=వంశమనఁగా 'వంశో వేణా కులే వర్గే పృష్ఠస్యావయవేఽపిచ' అ. వి. అన్నట్లు సంతానములును వెదుళ్లును - వాని సంతతులన్నియును గూడ, మణులఁ=రత్నములను, ఈనుఁ=కనును, అని యర్థము. ఆచఱులయందలి వెదుళ్లు ముత్యములను గనుచున్నవని భావము. వానిసంతతులే రత్నముల నీనుచుండఁగా అవి రత్నములచేఁ బ్రకాశించుటను చేప్పనేలయనుట. వెదుళ్లయందు ముత్యాలుపుట్టుటకు 'విదితముగ బొంగువెదురున, నొదవిన మౌక్తికము తారకోజ్జ్వలము శుభప్రదము' అని రత్నశాస్త్రము. ద్రుమములుఎల్లఁ=అందలి వృక్షములన్నియును, సురాగములు - సుర+అగములు=దేవతావృక్షములు-కల్పవృక్షములు, ఔట=అగుట, అరుదె = ఆశ్చర్యమా - ఆశ్చర్యముగాదనుట. ఏలనఁగా,తదీయ+అంకురములుఁ=ఆవృక్షములయొక్కచిగుళ్లుగూడ, నిత్యసురాగములు-నిత్య=నిత్యములయిన-ఎల్లప్పటికిని, సురాగములు=కల్పవృక్షములు అని యర్థము. వానిచిగుళ్లే నిత్యకల్పవృక్షములు కాఁగా ఆ వృక్షములు కల్పవృక్షములగుట యాశ్చర్యమా యని యర్థము. సు+రాగములు=మంచి రక్తిమగలవియని భావము. చిగుళ్లు ఎప్పుడును మంచియెఱుపుగలిగి యుండుననుట

లతలు=అందలితీఁగలు, సంజీవనుల్ గావె=సంజీవనీలతలుగావా, అవుననుట.ఏలనఁగా, అచ్చట్ = ఆపర్వతమందు, వానితావులును=ఆతీఁగల వాసనలుగూడ, అతనుసంజీవనములు=మిక్కిలియు సంజీవనులు-వాసనలే మిక్కిలియు సంజీవనులు కాఁగా అవి గలలతలు సంజీవనులు కాక పోవునాయని యర్థము. అతను=దేహములేనివారిని, సంజీవనులు = బ్రతికించునవి యని ప్రకారాంతరము. అతనుఁ డనఁగా మన్మథుఁడుగనుక అతను సంజీవనములనఁగా మన్మథుని నుద్దీపింపఁ జేయునవియనుట. వాసనలు మిక్కిలియు మన్మథోద్దీపకములని భావము. రసములు ఎల్లను = జలములన్నియును, సిద్ధ రసములు=మధురసములు, లేక సిద్ధుల సంబంధించిన దివ్యరసములు, ఔట, ఎంత = ఏమిగొప్ప, అచట, తత్-ప్రసవంబులును=దానియొక్క కన్నట్టివి గూడ - ప్రసవమనఁగా గర్భమోచనము గనుక కన్నట్టి నిసువులుగూడ, సిద్ధరసములు=ప్రసిద్ధములైన మధురసములు-లేక సిద్ధులను సంబంధించిన దివ్యరసములు-అవికన్న నిసువులే సిద్ధరసములుకాఁగా నవి యట్లగుట యేమియొక్కవయని యర్థము. 'స్యాదుత్పాతేఫలే పుష్పేప్రసవో గర్భమోచనే' అమ. ప్రసవములనఁగా పుష్పములును గాన, ఆ జలములయందలి పుష్పములును సిద్ధరసములు - అనఁగా సిద్ధమయిన మకరందముగలవని భావము.

కాఁబట్టి - అచటిమణిచిత్రభూముల = అక్కడిరత్నములచేత వింతలయిన నేలలును, అచట= అందు, అమరునమరతరువుల గుమురులు—అమరు=ఒప్పుచున్న, అమరతరువుల=దేవతా వృక్షముల యొక్క, గుమురులు=సమూహములును, అచటితీవలును=అక్కడితీఁగలును, అచటి పొందమ్మికొలఁకులన్ =అక్కడనుండెడి బంగారు తామరలుగల కొలఁకులును, అని క్రమాలంకారము. ఆభవునింటకైనన్ =శివునకు గృహమయిన కైలాసపర్వతమందయినను, ఆదంట = ఆదిట్టయొక్క, బలువింటకైనన్ =గొప్ప విల్లయిన మేరుపర్వతమందయినను, కలవె=ఉన్నవా-లేవనుట. ఇచట శ్లేషమహిమచేఁ గోలాహలమందలి సానువులు మొదలయినవానికి నతిశయముగూర్చినాఁడు. కోలాహలము కైలాస మేరుపర్వతములకంటె మహిమాతిశయముగలదని భావము.

తా. ఆపర్వతమందు చఅులు రత్నములచేతఁ బ్రకాశించుచుండును. వానియందలి వెదుళ్లను ముత్యములు పుట్టును. వృక్షములు కల్పవృక్షులవంటివై యెప్పుడు నెట్టినయిన చిగుళ్లు గలిగియుండును. అందలి తీఁగలు మన్మథోద్దీపకములయి వాసనలు గుబాళించుచుండును. అందలిజలములు తేనియలపలె రుచులుగులుకును. అందలి పువ్వులను మకరందము మిక్కిలియుఁ గలిగియుండును. కాఁబట్టి యది కైలాసమేరు పర్వతముల నతిశయించి యున్నది. అలం. శ్లేషానుప్రాణితార్థాపత్తి.

మ. అది గాదే మనకేళిభూధరము దవ్వా చూత మాయద్రి సం
పద లంచుం గయిదండఁ బూని ధరణీ పాలుండు లీలాగిరిం
గదియన్ నర్మసఖుండు వల్క నచటం గల్పద్రు హాలారసో
న్మదవైమానికమానినీమధురగా నస్థానసానందుఁ డై. 6

అ. మనకేళీభూధరము = మన క్రీడాపర్వతము, అదిగాదే=అదేకదా-అనఁగా నదిగో కనఁబడునట్టిదే మన క్రీడాపర్వతమయిన కోలాహలమనుట. దవ్వా = దూరమా - దూరము గాదనుట. కాఁబట్టి, ఆయద్రిసంపదలన్ =ఆపర్వతమును సంబంధించిన సౌభాగ్యములను, చూతము, అంచున్, కయిదండన్ బూని=హస్తావలంబనముచేసి, ధరణీపాలుండు=రాజు, లీలాగిరిన్ = క్రీడాపర్వతమును, కదియన్ =చేరఁబోవఁగా, నర్మసఖుండు=కూర్మచెలికాఁడు, అచటన్ =ఆచేరఁబోయిన స్థలమందు, కల్పద్రు...సానందుఁడై—కల్పద్రు=కల్పవృక్షమును సంబంధించిన, హాలారస = సురపానమును

చేయుటచేత, ఉన్మద=మత్తుగొనియున్న, వైమానికమానినీ = దేవతాస్త్రీలయొక్క, మధుర=ఇంపయిన, గానస్వాన = పాటయొక్క ధ్వనిచేత, సానందుఁడై - ఆనందముతోఁగూడినవాఁడై, పలుకఁ=జెప్పెను, కల్పద్రు హాలారసపాన ప్రయుక్తమయిన యున్మత్తత గానమాధుర్యమునకు నెంతయుఁ బోషకము. ఆ మధుర గానస్వానము వినుటయే మోఁది పద్యమునంగల పిక గేయమయూర నినదాదిధ్వనిసంకులత్వమును బరామర్శించుటకు మూలమై కోలాహల శబ్దసరుక్తికిఁ బ్రసక్తి కలిగించెడినని తెలియునది.

తా. రాజు కూర్మిచెలికానితో 'మన క్రీడాపర్వత మదియేకదా-దాపునసే యున్నది గాన పోయిచూత'మని యతని కయిదండఁగొని యాపర్వతమును జేరఁబోఁగా నంతనాసఖుఁడు కల్పవృక్షపు మద్యమునుద్రావి మత్తుగొని మిక్కిలి యింపుగాఁబాడు దేవతాస్త్రీల తియ్యని గానధ్వనిని విని యానందముపొంది రాజుతో నిట్లనెను ప్రౌఢోక్తియలంకారము.

సీ. ఒకచాయ ననపాయ పికగేయసముదాయ, మొకసీమ నానామయూరనినద
మొకవంక నకలంక మకరాంకహాయహేష, లొకక్రేన వనదేవ యువతిగీత
మొకచెంత సురకాంతలకరాంత తతనాద, మొకదారి నవశారి కోదితంబు
లొకయోరఁ బటుచారణకుమారఘణితంబు, లొకదండ నలిమండ లికలగాన

తే. మొక్కమొగిళ్రమోయఁ గదళీగృహోపపన్న, కిన్నరీబృందబృందసంగీతరీతి
నమరునతివేల కోలాహలములకలిమి,నధిపయీయాద్రికోలాహలాఖ్య మొకొ్క.

అ. అధిప=రాజా ! ఒకచాయక్ =ఒక వంకను, అన...దాయము—అనపాయ=ఎడఁబాటు లేని-లేక ఎడ తెగని, పిక=కోయిలలయొక్క, గేయ=గానములయొక్క, సముదాయము=సమూహమును, ఒకసీమక్ =ఒక చోట, నానా=అనేకములయిన, మయూర=నెమిళ్లయొక్క, నినదము=కేకాధ్వనియును, ఒకవంకక్ =ఒక వైపున,అకలంక ... హేషలు-అకలంక=కలంకములేని-తొట్రుపడనియనుట మకరాంకహాయ=మన్మథుని గుఱ్ఱములయొక్క, అనఁగా చిలుకలయొక్క, హేషలు=సకిలింపులును-అనఁగా బిగ్గఱ పలుకులును, ఒకక్రేవక్ =ఒకపార్శ్వమందు, సురకాంతల=అప్సరఃస్త్రీలయొక్క, కరాంత=చేతి మొనలయందలి, తత = వీణమొదలయిన వాద్యములయొక్క, 'తతం వీణాదికం వాద్యమ్' అమ. నాదము=ధ్వనియును, ఒకదారిక్ = ఒక మార్గమందు, నవ...దితంబులు—నవ=నూతనమయిన, శారికా=గోరువంకలయొక్క, ఊదితంబులు = భాషితములును 'ఉక్తం భాషితమ్' అమ. ఒకయోరక్ =ఒకవైపున, పటు...ఘణితంబులు—పటు = సమర్థులయిన, చారణకుమార = చారణజాతిపడుచువాండ్రయొక్క, ఘణితంబులు=స్తుతివాక్యములును, ఒకదండక్ = ఒకదిక్కున, అలి మండలి=తుమ్మెదగుంపులయొక్క, కలగానము=అవ్యక్త మధురమయిన గానమును, ఒక్కమొగిళ్రమోయక్ =ఒక్కమ్మడిగా ధ్వనించుచుండఁగా, కదళీ...రీతి—కదళీగృహ=అరటి చప్పరములయందు, ఉపపన్న=కూడుకొన్న, కిన్నరీబృంద=కిన్నర స్త్రీసమూహముయొక్క, బృందసంగీతరీతిక్ =గుంపుగాఁజేరిపాడుపాటయొక్క వైఖరిచేత, అమరు=కలుగునట్టి, అతివేల = మితిమీఱిన, కోలాహలముల కలిమిక్ =కలకలధ్వనులు గలిగియుండుటచేత, ఈయద్రి = ఈపర్వతము, కోలాహలాఖ్య మొకొ్క=కోలాహలమనెడు పేరుగలదాయెనో యే మొ-పిక గేయాదినానావిధకోలాహలములనుబట్టి కోలాహలమని దీనికిఁ బేరుగలిగిన దేమోయనుట. కిన్నరీ బృందముయొక్క బృంద గానమును గ్రహించుట కోలాహలత్వసిద్ధికని తెలియునది. నిరుక్తి, ఉత్ప్రేక్షయు.

మ. ఘనజాంబూనదరౌప్యరత్నరుచులక్ గన్పట్టు నీగట్టుఁజు
ట్టినగండోపలమండలంబుఁ గనుగొం గే మేదినీశైలశా
సన యుష్మచ్చరణావధూత మగునీ గే శైలంబు నూరార్వఁగా
ననుకంపామతిఁ జేరు మేరుముఖగోగే త్రాధీశులం బోలెడిన్. 8

అ. ఘన...రుచులక్ ...ఘన=మిక్కిలియైన, జాంబూనద=బంగారుయొక్కయు, రౌప్య = వెండియొక్కయు, రత్న=మణులయొక్కయు, రుచులక్=కాంతులచేత, కన్పట్టు=అగపడుచున్న - బంగారు వెండి యధికముగా నుండుటచే వానిరుచులతోడఁ గనఁబడుచున్నట్టి అనుట, ఈగట్టుక్ = ఈపర్వతమును, చుట్టిన...లంబు—చుట్టిన=చుట్టుకొనియున్న, గండ+ఉపల=గండశిలలయొక్క, మండలంబు=సమూహమును, కనుఁగొంటే=చూచితివా, మేదినీ.. శాసన—మేదినీ=భూమియందు, శైలశాసన=ఇంద్రుఁడయినవాఁడా - ఈ సంబోధనము కోలాహలపర్వతభంజనాభిప్రాయగర్భము. యుష్మత్=మీయొక్క, చరణ=పాదముచేత, అవధూతము=ఎగురఁ జిమ్మఁబడినది, అగు ఈ శైలంబు=అయినట్టి యీపర్వతము, ఊరార్వఁగాక=ఊఅడించుకొఱకు, అనుకంపామతిక=దయతోడి బుద్ధితో, చేరు...ధీశులక—చేరు=ఒద్దకువచ్చు, మేరుముఖ=మేరుపర్వతము మొదలయిన, గోత్రాధీశులక = పర్వతాధిపతులను, పోలెడిక = పోలుచున్నవి. కనుఁగొంటేయని సంబంధము. ఇందు మిక్కుటమయిన బంగారు వెండి రత్నముల కాంతులచేఁ జూడఁబడుచున్నది. గనుక నీ కాంతులుగల మేరు కైలాసరోహణాద్రులు మొదలయిన పర్వతములేవచ్చి యున్నట్లుగాఁ దోఁచుచున్నవని యర్థము.

(అత్ర గణ్డోపమణ్డలస్య జామ్బూనదరౌప్య రత్నమయత్వాసంబన్ధేఽపి తత్సంబంధోక్త్యా అతిశయోక్తిః. తయానుప్రాణితయా గణ్డోపలానాం మేరుముఖపర్వతోత్ప్రేక్షయా కోలాహలస్య లోకాతిశాయి మహత్త్వం ధ్వన్యత ఇత్యలఙ్కారేణ వస్తుధ్వనిః) సోమకవి.

తా. భూమికి దేవేంద్రుఁడ వయినవాఁడా! ఈ పర్వతము చుట్టును గండశిలలు కొన్ని బంగారుకాంతులును గొన్ని వెండికాంతులును గొన్ని రత్నకాంతులును మిక్కుటముగాఁ గలిగి యుండుటను జూడఁగా బంగారు మయమయిన మేరువు, వెండిమయమయిన కైలాసము, రత్నమయమయినరోహణపర్వతము మొదలయిన మేటిపర్వతములు, నీపాదముచేఁ జిమ్మువడి నొచ్చిన యీ పర్వతము నూరార్చుటకై వచ్చినవో యన్నట్లు చూపట్టుచున్నవి.

ఉ. అక్కట నీయుదగ్రచరణాహతి గే కోరువ లేక యేగతిక
గ్రుక్కెనొ గట్టురాచ కొమగే రుం డలనాఁడు కపోతహుంకృతిక
గ్రక్కున మూల్గుచుం బిలమగే ఖంబున నేఁడును గంఠె నెత్తురుల్
గ్రక్కెడు ధాతువుల్ చెదరఁ గే గా నరుణాంబుర్ఘరీమిషంబునన్. 9

అ. అక్కట=అయ్యయ్యో, నీ...హతికిక —నీ=నీయొక్క, ఉదగ్ర=మొనపయికెత్తఁబడిన - లేక ఊతక్కటమయిన, చరణ ఆహతికిక=పాదముదెబ్బకు, ఓరువలేక=సైఁపఁజాలక, గట్టురాచకొమరుండు=పర్వతరాజయిన హిమవంతుని కుమారుఁడు-కోలాహలుఁడనుట. అలనాఁడు=తన్నువడిన యా దినమందు, ఏగతిక=ఏవిధమున, గ్రుక్కెనో=సొమ్మసిల్లెనో-లేక కీడ్వడెనో, తెలియదని విశేషము. కపోతహుంకృతిక—కపోత = గువ్వలయొక్క, హుంకృతిక = హుంకారమనెడి హుంకారము చేతను - అనఁగా ఆయాసముచేత హుం అనెడు అనుకరణధ్వనిచేత ననుట, గ్రక్కున = తోడనే - ఎడకపోతహుంకృతులను క్రందనకుంధనాదులుగా వర్ణించుట గలదు.

శ్లో॥ చరమగిరికుర్ఘీశఙ్గ కణ్డూాయనేన స్వపితి సుఖ మిధానీ మన్తరిన్దోఃకురఙ్గఃపరిణతరవిగర్భవ్యాకులా పౌరుహూతీ దిగపి మదకపోతీహుఙ్కృతైఃక్రన్దతీవ ॥
(భోజచరిత్రము)

గ్రక్కునన్=తోడనే - ఎడతెగక, మూల్గుచున్=మూలుగుచును, బిలముఖంబునన్ = గుహాయనెడు ముఖముచేత, ధాతువుల్ చెదరఁగాన్ = నాడులు చెదరఁగా - గైరికాది ధాతువులు చెదరఁగానని భావము. అరుణ . విషంబునన్ - అరుణ =ఎఱ్ఱనయిన, అంబు = జలమునొక్క, ఝరీ = ప్రవాహమనెడు, విషంబునన్ = నెపముచేత, నేఁడును =ఇప్పుడును' నెత్తురుల్ క్రక్కెడున్ = నెత్తురుగ్రక్కుచున్నాఁడు. కంటె = చూచితివా. అలం. రూపకము, శ్లేషము, అపహ్నవము; ఈ మూఁటిచే నుత్థాపితమైన అర్థాపత్తియు.

తా. అయ్యో! నీవేంద్రమయిన పాదముదెబ్బకు నా కోలాహలుఁడు, నేఁటివఱకును గువ్వ కూఁతల మూలుగుచు, ధాతువులుచెదరి, యెఱ్ఱని నీటివెల్లువయను నెపమున నెత్తురు గ్రక్కుచున్నాఁడు. నేఁటికే యిట్లుండఁగా దెబ్బతిన్నయూనాఁడు దానికెట్లు సొమ్మసిల్లెనో తెలియరాకున్నది. నేఁటికంటె నెన్నియో మడుంగులు నాఁడు వెతగుడిచియుండునని ఫలితార్థము.

మ. ననునువ్వెత్తుగఁ బాఱమీటితివి నాధైర్యసామగ్రి మ
జ్జనకుఁ మున్నె తృణీకరించితి కృపాస్వాంతంబునం బ్రోవు మిం
కనరేంద్రా యని గట్టువేఁడుడి నినుం గంటే తృణగ్రాహినూ
తననీలాశ్మదరీముఖాగ్రవిచల ద్వాతూలమంద్రధ్వనిన్.

అ. నరేంద్రా=రాజా! ననున్=నన్ను, ఉవ్వెత్తుగన్=ఒక్కమ్మడిని, పాఱన్ మీటితివి=ఎగిరిపోవునట్లు గోటితోఁజిమ్మితివి. నానాధైర్యసామగ్రిన్ =నానావిధమయిన ధైర్యసంపదచేత, మజ్జనకున్ =మాతండ్రియైన హిమవంతుని, మున్నె = మునుపే, తృణీకరించితివి=గడ్డిపరకఁజేసితివి. మిక్కిలి యలక్ష్యపెట్టితివి. కాఁబట్టి, కృపాస్వాంతంబునన్ = దయతోఁగూడిన మనస్సుచేత, ఇంకన్ = ఇఁకమీఁదను, ప్రోవుము=రక్షింపుము, అని. తృణ...ధ్వనిన్ —తృణగ్రాహి = గతికగఱచుకొనియున్న, నూతన = నవీనమయిన, నీలాశ్మ = మహానీలములయొక్క, దరీ = గుహాయనెడు, ముఖ = ముఖమునొక్క, అగ్ర=కొనయనెడు, ముఖాగ్ర=నోరికొనయందు, విదలత్ = మిక్కిలి చలించుచున్న, వాతూల=వాయుసంబంధియైన, మంద్రధ్వనిన్ =గంభీరధ్వనియనెడు హీనస్వరముచేత, గట్టు=ఈ కోలాహలాద్రి, నినున్ వేఁడెడిన్ = ప్రార్థించుచున్నది. కంటె = చూచితివా. ననున్నేయవలీల నెగఁజిమ్మితివి, నాతండ్రి మహాధైర్యనిధి యున్నాఁడను కొంటినిగాని యతనినిగూడ నానాధైర్యసంపత్తిచే గడ్డిపఱకగాఁ జేసితివి. కాఁబట్టి వేఱుదిక్కులేక నీవొక్కడవే శరణ్యుఁడగుటచే దయతోఁ గావుమని వేఁడుటతెలియునది. లోకమందు బలవంతునిచేతఁ గీడ్పడినవాఁడు భయపడి నోటగతిక గఱచుకొని హీనస్వరమున గాని రక్షింపుమని వేఁడికొనుటను ఇట యనుసంధించునది. ఇచట దరి నీలాశ్మమయ మయినదిగాఁ జెప్పుట యేలన నీలములు గతికనుగఱచుట రత్నశాస్త్రప్రసిద్ధము. తృణగ్రాహిత్వ సిద్ధికై నీలాశ్మమయిన దరిని గ్రహించినాఁడు. అలం. చేకాను ప్రాణితమైన ఉత్ప్రేక్షకు గమ్యము. తృణగ్రాహినీలక్షణము.

క. కసవులనిసువులు కరమున, వెస నిడి నీలంబుమీఁద విడ నూఁదుటయున్
వెస నెడసి పోక నిలిచిన, వసుధఁ దృణగ్రాహి యనఁగ వర్ణన కెక్కున్.

తా. ఈ పర్వతమందు నింద్రనీలపు గుహాయందు నామణుల చేతఁ గఅవంబడిన గడ్డిపఅకలను ఆ గుహాయందు వాయువు పొలసి గంభీరముగా ద్రోఁగునట్టి ధ్వనియుఁ జూడఁగా నీపర్వతము నీతో 'రాజా! నన్ను మునుపే యవలీలఁజిమ్మివై చితివి. నాతండ్రిని ధైర్యముచేత సరకుసేయవైతివి. ఇఁక నీవే దిక్కు' అని యోడినవాఁడు నోటఁ బూరిగఅచుకొని హీనస్వరమున నిన్ను వేఁడుకొనునట్లున్నది.

వ. మఱియు నిక్కులాచలసంతానంబు, సంతానకుసుమవాసనాసమాగత సారంగ సంగీతభంగీతరంగంబు లుపాంగంబులుగా పాడువేల్పుగాణీలపాణీరితమాణిక్య వీణామధురరాణామృతంబులఁ గరంగి జరగ్గుకురువిందకందళంబులజలంబులఁ బదనైన గైరికతలంబులం బొడమినకారణగుణంబునఁ బగడంబుడంబువిడం బించునిగనిగని * తొగరు నిగుడ నెగడునగణితలతావితానంబుల నొయ్యనొ య్యన యొయ్యారంబుల నుయ్యెల లూఁగునజరగజరాజయానలయుపరివిస్మృత రచరణకంజమంజుతరమంజీరంబులఁ బెచ్చుపెరుఁగు నచ్చపుఁబచ్చలచాయలు మెచ్చులు సేయఁ బచ్చికలమచ్చిక విచ్చలవిడిఁ*గ్రచ్చుకొనిమెసవ నుకించునం కపురాజింక జంకించి మగుడరాఁ దివియునెడ బెగడి తొడిఁబడఁ దడఁబడ నడుగు లిడఁగందుచందురునిమేనఁ జిందుసుధాబిందుసందోహంబులపొందునడిందుపడి భవదరుణచరణనిహతిఁ బెకలినకఱకుఁబొఱకలు మగుడ నిగిరించినతెఱంగునఁ బరఁగుకార్మ్మగులుతెగలను గని సమదసామజసమాజంబు లని యరసిమెఱసిమె అపునొఅపు లుపరిపరికీర్ణగైరిక పరాగంబులనియును నుఱుము లురుముఖబ్యంహా తంబు లనియు రేసి‡యేసగాఁ దివిసి తడవిండ్లనేసి క్రొవ్వునంగూసి డాసి తదుదరకర కనికరములు జలజల దొరంగినం జూచి గుత్తంపుముత్తియంబు లని యేఱిసారె సారెగీరనగింజ లాడం దలంచుచెంచుముద్దియల యశ్రాంత మృగయాపరిశ్రాంతి నివారించుపటీరతరువాటికలును, బటీరతరువాటికావిటపములు నికటకూటకోటీ విటంకంబుల నొరయ నెరయుసురభిళరజంబులతోఁ బరిఫుల్లహల్లకపరాగపూరం బులు పరిక్షుణ్ణకాశ్మీరకేసరాసారంబులు పరిమృదితశై లేయసారంబులుఁ బసిమి యెసఁగ సగఁబాలు మేళవించి యభ్యంచితకాంచన ప్రసవసౌరభసమాగమంబు నం బువ్వుగట్టి గంధవహుండు సవరించిన యందంపుగందపొడి నెఱివలపులు పల పులఱేనికలనం గల యలపు లపనయింప నింపుసొంపునఁ బెంపుమిగులు కింపురుష చంపకామోదలకు దాఁపులగుసేవంతిపూఁబొదలును, సేవంతిపూఁబొదలచినుకున ననఘుహిమసలిలములు నెలచలపదొనలఁదొట్టి జలజలన జాలుగొని వెల్లువలై మల్లడిగొనియల్లనల్లనయతిశీతల శిలాతలంబులమెలఁగుగస్తూరిమెకంబులమద భరంబులం దొరఁగునాభీరక్తంబు లిగిరి గనిగట్టిననిగరములు గఱచికొని పఱచి యవలఁగమ్మనఁబరిమళించుకఱ్ఱిజవ్వాదికలయికలఁగలనిగ్గుల నగ్గలంబు లై కదలి కర్పూరకదళికలపుప్పొడితిప్పలయొప్పు నప్పళించి ప్రక్కునఁ జిక్కనయిన యా

---

* గచ్చుకొని. † బిందువులపొందున. ‡ రేసియేసి క్రొవ్వునంగూసి.

చొక్కపుఁగదంబంబులు పూయువిద్యాధరీకదంబంబుల యాటపాటలకు మెచ్చి యచ్చట వనదేవత లెత్తు నారతిపల్లెరంబుల కరణిఁదనరు తరణికాంతపట్టికలును, దరణికాంతపట్టికలఁ బుట్టుదట్టంపు సెకలపై నెట్టుకొనుననతిచిరప్రసూత చమరీ స్తన్యంబులుప్పొంగినఁ గనుంగొని చెంగటిమునిజనతపోవనసవనభవనంబులఁ బ్రవర్గ్యారంభంబులని విందులకు ముందుముందుగాఁ గ్రందుకొని వచ్చు బృందా రకసందోహంబులును గలిగి, నవరతామోద సిద్ధమహిళాకులం బయ్యు నవరతామోద సిద్ధమహిళాకులంబై, నిశాకరకాంతరాజీవరాగచ్ఛాయం బయ్యు ననిశాకరకాంత రాజీవరాగచ్ఛాయం బై, మేరుభూరిప్రభాభాసమానం బయ్యు నమేరు భూరిప్రభాభాసమానంబై, వెలయుచున్నయది విలోకింపుము. 11

అ. మఱియును, ఇక్కలాచలసంతానంబు = కులపర్వతమయిన హిమవంతుని సంతానమయిన యా కోలాహల పర్వతము, సంతాన తరంగంబులు—సంతానకుసుమ=పారిజాతపుష్పములయొక్క, వాసనా = పరిమళమునుగూర్చి, సమాగత = వచ్చిన, సారంగ=తుమ్మెదలయొక్క, సరస=మనోహరమయిన, సంగీత = గానముయొక్క, భంగీ=రీతియొక్క, దరంగంబులు = పరంపరలు, ఉపాంగంబులుగా = శ్రుతులగునట్లుగా, పాడు = గానము సేయుచున్న, వేల్పుగాణీల = గానము సేసెడి యచ్చరలయొక్క, పాణి=హస్తముల చేత, ఈరిత = పలికింపఁబడుచున్న, మాణిక్యవీణా=పద్మరాగ మణిమయమయిన వీణలయొక్క, రాణ+అమృతంబులక్ = రాణయనఁగా రాగము, అమృత ప్రాయములయిన రాగముల చేత, కరఁగి=నీరుగానయి, జరగు=ప్రవహించుచున్న, కురువింద కందళంబుల=మొలక కెంపుల సంబంధించిన-కురువిందమనఁగా 'సులలిత మత్తకోకిలలోచనద్యుతి నలరారుఁ గురువిందమనెడు కెంపు' అను రత్నశాస్త్రముచొప్పున కెంపు, దానిని సంబంధించిన, జలంబులక్=నీటిచేత, పదనుఅయిన = తడిసి బురదయైయున్న, గైరికతలంబులక్ = గైరికాదిధాతు ప్రదేశములందు, పాడమిన కారణగుణంబునక్ = ఎఱ్ఱనగు కెంపులనీటిచేత బురదపదనయిన రక్తధాతు ప్రదేశములయందుఁ బుట్టిన హేతువువలన, 'కారణగుణాహి కార్యగుణానారభన్తే' అను న్యాయమిట అనుసంధించునది. పగడంబుడంబు = పగడపుఁగాంతిని, విడంబించు = పోలునట్టి, నిగనిగని = నిగనిగమెఱయునట్టి, ఇట అంత్యనివర్ణము అదంతగుణవాచకములకుం బోలెనని తెలియునది. ఇట్లె'ధగధగని దేహరుచి'(మనుచరిత్రము)ఇత్యాదులూహించునది. తొగరు=ఎఱుపు, నిగుడక్ = వ్యాపింపఁగా, అతిశయింపగా, నెగడు = వృద్ధిఁబొందుచున్న, అనఁగా బగడపుఁదీఁగవలెనున్న, అగణిత=ఎన్నఁదరముకాని, లతావితానంబులక్ = తీఁగమొత్తములందు, ఒయ్యనొయ్యనక్ =తిన్న తిన్నగాను, ఒయ్యారంబులక్ = విలాసముల చేత, ఊయ్యెలలూఁగు = ఊయ్యెలలూఁగునట్టి, అజర గజరాజయానల = దేవతాస్త్రీలయొక్క, ఉపరి = ఊర్ధ్వభాగమందు, విసృమర = వ్యాపించునట్టి, చరణకంజ = పాదకమలములందు, మంజుతర=మిక్కిలి మనోహరములగుచున్న, మంజీరంబులక్ = అందెలయందు, పెచ్చుపెరుఁగు = అతిశయించుచున్న, అచ్చపుఁబచ్చల=పరిశుద్ధములయిన మరకత మణులయొక్క, చాయలు = కాంతులు, మెచ్చులుసేయక్ =మనస్సును రంజింపఁగా,పచ్చికలమచ్చికలక్ =పచ్చగడ్డి పరకలనెడు భ్రమచేత, విచ్చలవిడిక్ = స్వేచ్ఛగా, క్రిచ్చుకొని = కదియఁబడి, మెసవక్ = మేయుటకు, ఊఁకించు = యత్నించుచున్న, అంకపురాజింకక్ = లాంఛనమయిన రాజ కురంగమును, జంకించి=అదల్చి, మగుడక్ =మరల, తివియునెడక్ =వెనుకకుఁదిరుగఁదీసెడు సమయ

మందు, బెగడి=బెదరుకొని, తొడిఁబడఁ= వెంబడివెంబడిగా, తడఁబడఁ=తొట్రుపడునట్లు అడుగులిడఁ=అడుగులు పెట్టి త్రొక్కఁగా - తప్పుటడుగులు పెట్టిత్రొక్కఁగా, కందు=కమలిన, చందురుని మేనఁ= చంద్రుని దేహమునందు చిందు= వెడలిపడుచున్న, సుధాబిందు సందోహంబు పొందునఁ=అమృతబిందు సమూహముయొక్క సాంగత్యము చేత - (అతిశయోక్తి) డిందుపడి = (ముసుపు) అడఁగిపడి; భవత్=నీదయిన, అరుణ=ఎఱ్ఱని, చరణ=పాదములయొక్క, నిహతిఁ=దెబ్బ చేత, పెకలిన=పెల్లగిలి ఊడిపోయిన, కఱకుటాకులు=కర్కశములయిన చెక్కలు, మగుడఁ= మరల, ఇగిరించిన తెఱంగునఁ=చిగిర్చినదోయన్నట్లున్న, కార్మొగుల తెగలను=నల్లనిమబ్బులగుంపు లను-(ఉత్ప్రేక్ష) కని=చూచి, మద=మదముగల, సామజ=ఏనుఁగులయొక్క, సమాజములు అని= సమూహములని, ఆరసి=విచారించి, మెఱసినమెఱపు నొఱపులు=ఆ మబ్బుగుంపులయందు మెఱసిన మెఱపుఁ దీఁగకాంతులను, ఉపరి=మీఁదను, పరికీర్ణ=వ్యాప్తమయిన-అనఁగా చల్లుకొనఁబడిన, నైరిక=నైరికధాతుసంబధియైన, పరాగంబులనియు=దుమ్ములనియు-జాజిరేఖలనుట, ఉఱుములు= గర్జితములు, ఉరుముఖ బృంహితంబులనియును=అధికతరములయిన నోటియందలి ఘీంకారములని యును, భ్రాంతినొందియని భావము. (రూపకానుప్రాణిత భ్రాంతిమంతము) రేసి=ఉద్రేకించి అనఁగా చెలరేఁగి, ఏసఁగాఁ=ఏటవాలుగా, తివిసి=తీసి, తడవిండ్లఁ ఏసి=తడవింటిబద్దలచేత బాణములువేసి, క్రొవ్వునఁ కూసి=ఉబ్బవలన కొవ్వునకేకవేసి, డాసి=సమీపమునకుఁబోయి, తదుదర=ఆమేఘ గర్భములయందలి, కరక=వడగండ్లయొక్క, నికరములు=సమూహములు, 'వర్షోపలస్తు కరకా' అమ. కరకాశబ్దము స్త్రీపుంలింగములందు వర్తించును. జలజల తొరంగినఁ=జలజలమని రాలఁగా. చూచి, గుత్తపుముత్తియంబులు అని=బిగువైన ముత్తెములని భ్రమసి, ఏఁతి, సారె సారెకుఁ=మాటిమాటికి, గీరసగింజలాడం దలంచు=ఓమనగుంట లాడవలయునని యెంచుచున్న, చెందుముద్దియలు = ముద్దరాండ్రగుచెంచు కన్నెలయొక్క, అశ్రాంత = ఎడతెగని, మృగయా = వేఁటయందలి, పరిశ్రాంతిఁ = ఆయాసమును, నివారించు=పోఁగొట్టుచున్న, పటీరతరువాటికలును= శ్రీచందన వృక్షములయొక్క సమూహములును.

పటీరతరువాటికావిటపములు=శ్రీచందన వృక్షసమూహములయొక్క విస్తారములు, నికట = సమీపమందలి, కూట = శిఖరములయొక్క, కోటి = అంచులయొక్క, విటంకంబులను = అగ్ర భాగములను, ఒరయఁ = రాపాడఁగా, నెఱయు = రాలిన, సురభిశరజంబులతోఁ = వాసన బుగులుకొనుచున్న రాపొడితోడ, పరిఫుల్ల = చక్కఁగా వికసించిన, హల్లక=ఎఱ్ఱకలువలయందలి, పరాగపూరంబులు = పుప్పొడులయొక్క మొత్తములును, పరిక్షుణ్ణ = మిక్కిలి నలఁగిన, కాశ్మీర= కుంకుమపువ్వుయొక్క, కేసర = కింజల్కములయొక్క, ఆసారంబులు=ధారాపాతములును, పరి మృదిత= లెస్సగా మర్దింపఁబడిన, శైలేయ=తాతిపువ్వుయొక్క, సారంబులు=స్థిరాంశములను, ఇది పరిమళయుక్తమయినదని తెలియవలయును. 'శైలేయగన్ధిని శిలాతలాని' అని ప్రయోగము. పసిమియెసఁగ సగఁబాలుమేళవించి = పచ్చఁదనమొప్పునట్లుగా అర్ధభాగముగూడఁగలిపి, అభ్యం చిత = మిక్కిలి యొప్పుచున్న, కాంచనప్రసవ = సంపెంగపువ్వులయొక్క, సమాగమంబునఁ = చేరుటచేత, పువ్వుగట్టి = వాసనాయుక్తముచేసి, గంధవహుఁడు=వాయువనెడి బుకాక్రవాఁడు, సవరించిన = సిద్ధపఱిచిన. అందంపు గందవొడి = యోగ్యమయిన బుకాక్రయొక్క, నెఱవలపులు= నిండువాసనలు, వలపులనఁగా వాసనలు, ఇందులకు

'కుందనము గమ్మవలపుం, జెందినచందమునఁ దెల్లఁచెఱకునఁ బం డై
సుందరియగునక్కన్నియ,యందెలప్రాయంబువిడువఁనాయితమయ్యెన్'.కవికర్ణరసాయనము.

(రూపకము, ఉదాత్తమును) వలపులకేని = మన్మథునియొక్క, కలనక్ =యుద్ధమందు, కలఅలయికలను = కలిగినట్టి బడలికలన - అనఁగా రతికేళిశ్రమములను, అపనయింపక్ =పోఁగొట్టుచుండఁగా, ఇంపుసొంపునక్ = అందముయొక్క విలాసముచేత, పెంపుమిగులు=అతిశయించుచున్న, కింపురుషచంపకామోదలకుక్ =సంపెంగె పువ్వు వాసనలవంటి వాసనగల కింపురుషస్త్రీలకు, తావులు= నివాసస్థానములు, అగు, సేమంతి పూబొదలును=చేమంతిపువ్వుఁ బొదరింట్లును, (ఉదాత్తము).

సేమంతి పూఁబొదలక్ = చేమంతిపూవు పొదలవలన, చినుకు - సలిలములు—చినుకు = కురియుచున్న, అనఘ=దోషములేని-నిర్మలమయిన, హిమసలిలములు=మంచునీళ్లు, సెలచలపదొనలక్ = చంద్రకాంతపు శిలమయములయిన కొండదొనలయందు, తొట్టి = నిండి, జలజలఅనక్ = జలజల జాఱునట్లుగా,జాలుగొని= జాలుగట్టి,వెల్లువలై =వరదలై, మల్లడిగొని=చుట్టుకొని-ఒకటినొకటి పెనఁగొని, అల్లనల్లనక్ =మెల్ల మెల్లగా-ఇది 'కఱచికొనిపఱచి'తో నన్వయించెడిని,అతి...తలంబులక్ —అతిశీలత=మిక్కిలి చల్లనయిన, శిలాతలంబులక్ =శిలాతిబండలయందు, మెలఁగుకస్తూరి మెకంబుల = వర్తించునట్టి కస్తూరిమృగములయొక్క, మదభరంబులక్ =మదాతిశయముచేత, తొరఁగునాభిరక్తంబులు=స్రవించుచున్న నాభియందలి నెత్తురులు, ఇగిరి=తడియంతయుఁదీసి=ఎండియనుట, గని గట్టిన నిగరములు=గడ్డగట్టిన పెళ్లికలను, 'వలచుకస్తూరి నిగరాలతలుపుదెఱవ' శృం. నై. ౭ ఆ. ౧౫౮ ప. 'కస్తూరినిగర మనఁగ' భాగవత. 3 స్క. ర. కరఁచికొని= కరఁగఁదీసికొని, పఱచి = ప్రవహించి, అవలక్, గమ్మనక్ = గమ్మనునట్లుగా పరిమళించు, కట్టిజవ్వాదికలయికలక్ = కట్టి జవ్వాదియొక్క కూడికలవలన - జవ్వాదికట్టిలు కూడికొనుటవలన అనుట, కలనిగ్గులక్ = కలిగినట్టినిగ్గులచేత, అగ్గలంబులై =అతిశయించినవై, కదలి = అక్కడనుండి సాఁగి, కర్పూర...ఒప్పను-కర్పూరకదళికల= కర్పూరపు టరఁటులయొక్క, పుప్పొడితిప్పల=పుప్పొడి కుప్పలయొక్క-అనఁగా కర్పూరపురాసులయొక్క, ఒప్పను = ఒప్పిదమును, అప్పళించి = అలమికొని-ఆ బాగునంతయుఁ గయిగొనియనుట, గ్రక్కునక్ =అపుడే, చిక్కనయిన=గట్టిపడిన, ఆ చొక్కపు గదంబంబుల = అచ్చమయిన ఆయను లేపనములను, పూయు విద్యాధరీ కదంబంబుల=అలఁదుకొను విద్యాధర స్త్రీసమూహములయొక్క, ఆటపాటలకుక్ = వృత్తగీతములకు, మెచ్చి= మెచ్చుకొన్న వారై, అచ్చటక్ = ఆస్థలమందు, వనదేవతలు, ఎత్తు...కరణక్ —ఎత్తు=ఎత్తిపట్టిన, ఆరతిపళ్లెరంబులకరణిక్ =నివాళి పళ్లెరముల విధమున-పళ్లెరములో యనునట్లనుట, తనరు...పట్టికలును—తనరు=ఒప్పుచున్న, తరణికాంత= సూర్యకాంత మణులయొక్క, పట్టికలును=వట్టువపలకలును, (ఉత్ప్రేక్ష, ఉదాత్తము)

తరణికాంత మణిపట్టికలవలనక్ =సూర్యకాంత మణిపట్టికలవలననుండి, పుట్టుదట్టంపు సెకలపైక్ =పుట్టునట్టి దట్టమయిన సెగలమీఁద, నెట్టు...స్తన్యంబుల—నెట్టుకొను=వ్యాపించిన, అనతిచిరప్రసూత=అతిచిరప్రసూతలుగానట్టి-అనఁగా క్రొత్తగా ఈనినట్టి,చమరీ=సవరపుమెకములయొక్క, స్తన్యంబులు=చనుఁబాలు,అనగా చన్నులకు మిక్కిలియై తమకుఁదా మె స్రవించుచున్న చనుఁబాలనుట. పొంగినక్ = పొంగఁగా, కనుంగొని=చూచి, చెంగటి...రంభంబులు—చెంగటి=అక్కడికి సమీప మందున్న, మునిజన=ముని జనులయొక్క, తపోవన = తాపసాశ్రమములందలి, సవన భవనంబుల= యజ్ఞశాలలయందలి, ప్రవర్గ్య=యజ్ఞమందు పాలతోఁజేయఁబడు ప్రవర్గ్యహోమముయొక్క,ఆరంభంబులు = మొదలుపెట్టుటలు, అని, విందులకుక్ = హవిర్భాగములకు, ముందుముందుగాక్ = ఒకరికంటె నొకరు ముందుగా, క్రందుకొని=సందడిపడి వచ్చు...దోహంబులును - వచ్చు = వచ్చునట్టి, బృందారక=దేవతలయొక్క, సందోహంబులును=సమూహములును, (భ్రాంతిమంతము)

కలిగి=కలిగియుండి, నవ...య్యకు—నవరత = ప్రథమ సురతమందలి, ఆమోద = ఆనంద ముతో గూడిన, సిద్ధమహిళా=సిద్ధాంగనలయొక్క, కులంబు అయ్యును = సమూహముగలదైనను, అనవర...కులంబై -అనివిరోధము,—అనవరత=ఎప్పుడును, ఆమోద=పరిమళముచేత, సిద్ధ=సిద్ధమై యుండెడు, మహిళా=ప్రేంకణపుతీగలచేత, 'శ్యామాతు మహిళాహ్వయా లతా గోవిన్దనీ గున్దాి' అమ. ఆకులంబై =వ్యాప్తమైనదై, అని విరోధ పరిహారము. నిశా...బయ్యిక్—నిశాకరకాంత = చంద్రకాంతములయొక్క, రాజీ=సమూహమును, పరాగచ్ఛాయంబు అయ్యును=శ్రేష్ఠమయిన వృక్ష చ్ఛాయలును గలదైనను-లేక, చంద్రకాంతములును, రాజీవరాగచ్ఛాయంబు = తామరలును సంబం ధించిన యెఱ్ఱనిఛాయలును గలదైనను అని యర్థాంతరము-అనిశ...చ్ఛాయంబై అని విరోధము— అనిశ=నిరంతరమును, ఆకర=గనులయందు, కాంత=మనోహరములయిన, రాజీవరాగ = పద్మరాగ మణులయొక్క, ఛాయంబై =కాంతులుగలదియై యని విరోధి పరిహారము. మేరు...బయ్యిక్— మేరు=మేరుపర్వతమువలె, భూరిప్రభా=బంగారు కాంతులచేత, భాసమానంబయ్యిక్ = ప్రకా శించుచున్న దయినను, అమేరు...భాసమానంబై అని విరోధము—నమేరు=సురపొన్నవృక్షముల యొక్క, భూరి=అధికమయిన, ప్రభా=శోభలచేత, భాసమానంబై = ప్రకాశించుచున్నదై యని విరోధపరిహారము 'భూరిప్రాజ్యసువర్ణయోః' విశ్వ. వెలయుచున్నయది = ప్రకాశించుచున్నది. విలోకింపుము=చూడు మనుట. (విరోధాభాసము)

చ. కొలకులపజ్జ సజ్జకపుఁ గొజ్జఁగె పూఁబొదరిండ్ల జోరునం
జిలుకు హిమాంబుపూరములు శీతకరోపలపట్టికాతటం
బుల దుముకం బుటం బెగయు భూరితుషారకణంబు లెల్లెడన్
వలగొన నిన్నగంబు హిమ వన్నగమన్ దనరారుభూవరా. 12

అ. భూవరా=రాజా, కొలఁకుల పజ్జ=తామరకొలఁకులయొక్క పొంతనున్న, సజ్జకపు... రిండ్లన్—సజ్జకపు=మనోజ్ఞములయిన, గొజ్జఁగపూపొదరిండ్లన్ =గొజ్జఁగపూవుల పొదలయందును, జోరునన్ =జోరనునట్లుగా, చిలుకు హిమాంబుపూరములు=కురియునట్టి మంచునీటిముంపులు, శీత... తటంబులన్—శీతకర + ఉపల=చంద్రకాంతపు శిలామయములయిన, పట్టికా=పలకలయొక్క,తటం బులన్ =దరులయందు, దుముకన్ =వడిగా నెగసిపడుచుండఁగా, పుటంబుఎగయు = మీఁదికెగురు చున్న, భూరి=అధికమయిన, తుషార=మంచుయొక్క, కణంబులు=తుంపురులు, ఎల్లెడన్ =అంతటను, వలగొనన్ =పరివేష్టింపఁగా-చుట్టుకొనఁగా ననుట. ఇన్నగంబు=ఈ కోలాహలపర్వతము, హిమవత్ నగము=హిమవత్పర్వతము, అన్ తనరు=అనెడియొప్పును, ఆరున్ =నిండియుండును, లేక హిమపన్న గము అన్ =హిమవత్పర్వత మనునట్లుగా, తనరారున్ =ఒప్పుచుండును. ఈయర్థమునందు 'అన్' అనుటకు అనునట్లుగా ననియర్థము విచార్యము 'తనరు'నకు విశేష్యరూపములేక 'తనరి' ఆరు 'తన రారు' అని శబ్దరత్నాకరమందున్నది. అయినను 'అన్' శబ్దము 'అనఁగా' ననుటకుఁ జాలమిచే 'అన్వాఁడు' ఇత్యాదులందుంబోలె నంత్యోక్తారము లోపించిన తద్ధర్మవిశేషణముగాఁగొని 'తనరు' ను విశేష్యముగాఁగొనుట మతింత యుపపన్నమని తోఁచెడిని. అనఁగా తండ్రిని బోలియుండునని భావము. అలం. కావ్యలింగము.

ఇట గొజ్జంగెపూలబొదలనుండి మంచునీళ్లు ధారలుధారలుగా జోరునఁగురిసి యాకొండ యొక్క చంద్రకాంతపుదరులపయిం బడినవడిచేఁ దుంపురులుగా పయికెగయఁగా నవిసన్నని మంచు చినుకులవలెఁ దోఁచుచున్నవి గాన మంచుకొండవలెనున్నదని యాశయము. హిమాంబులు 'పూర

మ్మై' 'శోరునం' గురియుటచేత తుషారకణంబులు 'భూరియై' 'ఎల్లెడను వలగొనుటం' బట్టి 'హిమవన్నగ' మననొప్పుచున్నదనుట. దీనిచే నందు గొజ్జంగెపూఁబొదరింట్లు విస్తరించియున్నపనియుఁగాన యది భోగ్యతాతిశయముగలదనియు రాజునకుఁ దెలుపుచు విహారాస్త్రిఁ బుట్టించుటకుఁబోషకమగుచున్నది. కొలఁకులపజ్జ గొజ్జంగెపూఁబొదలుండుట దానియందుఁ గురిసిన హిమజలములచే నవి పూరితములయి మఱింతచలువయు వాసనయుఁ జెలువుగులుకుకొఱకు.

మ. అని కేళీసచివుండు దెల్ప నిజలీ ల్లాహార్య మాసింహసం
హాననుం డెక్కి తదీయనిర్ఝరసమీ రాందోళితైలాసుగం
ధినికుంజాంతనవేందుకాంతమణివే దిం బ్రోదిమై విశ్రమిం
చిన నం దొక్కకలస్వనంబు వినవ చ్చెం మాధురీదుర్య మై. 13

అ. అని=ఇట్లని, కేళీసచివుండు = క్రీడాసహాయుఁడయినమంత్రి, తెల్పఁ = విజ్ఞాపనము చేయుఁగా, ఆసింహ సంహాననుండు=శ్రేష్ఠములయిన అంగములతోఁగూడిన యారాజు. ఇది భావిగిరికా మోహనమునకుఁ బ్రథమసూచకమగు బీజము. 'పరాఙ్ముఖోపేతోయ స్సింహసంహాననో హిసః' అమ. నిజలీలా+అహార్యము=తన క్రీడాపర్వతమును - ఆకోలాహలాద్రిననుట, ఎక్కి = ఎక్కిన వాఁడై, తదీయ... వేదిఁ —తదీయ=ఆపర్వతమును సంబంధించిన, నిర్ఝర = సెలయేటిప్రవాహము యొక్క, సమీర = వాయువుచేత, ఆందోళిత = కదల్పఁబడుచున్న, ఏలా = ఏలకితీఁగల చేత, సుగంధి = మంచిపరిమళముగల, నికుంజ = పొదరింటియొక్క, అంత = సమీపమందలి, 'అన్తస్తు ప్రాన్తికేనాశే స్వరూపే' విశ్వ. నవ = క్రొత్తయైన, ఇందు కాంతమణి = చంద్రకాంత మణిమయమయిన, వేదిఁ = అరుఁగుమీఁదను, ప్రోదిమైఁ = సుఖముగా, విశ్రమించినఁ = అలఁతతీఱ కూర్చుండియుండఁగా, అందుఁ = ఆపర్వతమందు, ఒక్కకలస్వనంబు = అవ్యక్తమధురమయిన యొకానొక ధ్వని, మాధురీధుర్యమై=మాధుర్యమును వహించినదై-మధురమైయనుట, వినవచ్చెను.

ఇట నిర్ఝరసమీరమును జెప్పుటచే దానికిఁ జలువయు ఏలాందోళనమును జెప్పుటచే వాసనయుఁ జెప్పఁబడినవి. ఇట్టిగాలి వీచుచుండఁగా నవచంద్రకాంతి వేదిపయిని గూర్చుండుటచే ప్రోదిమై విశ్రమముకలిగినది. ఇట గిరికాసమీపాకర్షణమునకయి మొదట ఉద్యానవన దర్శనమును, అందుండి క్రీడాసచివోక్తినిబట్టియుకిన్నరపక్షిగతినిబట్టియుఁగోలాహలాద్రిగమనమును, బొందుపఱచియటనుండి గిరికాసన్నికర్ష సమాకర్షణమునకై మాధురీధుర్యమగు కలస్వనమును సంతరించినాఁడు. అది మాధురీధుర్యమగుటయే ఆకర్షణమునకు ప్రోద్బలకము - ఈకలస్వనము గానము గనుక ఉద్దీపన విభావము.

తా. క్రీడాసహాయుఁడయినమంత్రి యట్లు కోలాహలమునువర్ణింపఁగా నా సుందరాంగుఁడా పర్వతము నెక్కియందు సెలయేటిగాలిచేఁ గదలుచున్నయేలకితీఁగలు పెనఁగొన్నయొక పొదరింటికడ నవచంద్రకాంతపుఁదిన్నెపయి సుఖముగా విశ్రమించియుండఁగా నొకానొకమధురధ్వని యట వినఁబడెను.

క. వీనులవిం దై యమృతపు,సోనలపొం దై యమంద చ సుమచలదళినీ
గానముక్రం దై యూరవ, మానందబ్రహ్మ మయిన నధిపతి వల్కెన్. 14

అ. ఆస్వనము = (వినఁబడిన) ఆధ్వని, వీనులవిందై = చెవులపండువై, అమృతపుసోనల పొందై=అమృతవర్షములతో చెలిమిగలదై—అమృత వర్షములవలె నత్యంత భోగ్యమైయనుట—సోనలనిబహుత్వముచే భోగ్యత్వాతిశయముధ్వనితము, అమంద...క్రందై ..అమంద=అధికమయిన,

సుమ=పుష్పములందు, చలత్ =సంచరించుచున్న, అళినీ=ఆఁడుతుమ్మెదల, గాన = గానముయొక్క, క్రమంబై =నాదముగలదై, కావున నే, ఆనందబ్రహ్మము=ఆనందస్వరూపమయిన పరబ్రహ్మమయినది-బ్రహ్మానందస్వరూపమయిన దనుట, అయినక్ =కాఁగా, అధిపతి=వసురాజు, పలెక్కను. నాయికా రూపమయిన యాలంబనమున కిచట కలస్వనగానం బనెడియుద్దీపనమును బచరించినాఁడు. 'అళినీ' అని ఆఁడుతుమ్మెదలను గ్రహించుట గానముయొక్క మార్ద వాతిశయమునకు. 'అమందసుమచలత్' అత్యంతము పూఁదేనియలంగ్రోలి మత్తిలియుండుట అళినులగానంపుసొంపునకుఁ బోషకము.

తా. ఆవినఁబడినధ్వని చెవులపండువై యమృతవర్షములవలె నతిభోగ్యమై పూవులందుఁ దేనియలాని క్రొవ్వియున్న యాఁడుతుమ్మెదల పాటలవలెనున్నదై బ్రహ్మానందము కలిగింపఁగా రాజొక మాట చెప్పెను.

శా. నాదం బొక్కటి పిక్కటిల్లె దిశలన్ నవ్యామృతావ్యాహితా
స్వాదం బై విననయ్యెడిం బ్రియవయ స్యా వింటివే షట్పదీ
నాదంబో కలకంఠనాదమొ మరు న్నారీమణీవల్లకీ
నాదంబో వివరింపరాదు పరమా నందానుసంధాన మై. 15

అ. ప్రియవయస్యా=ఇష్టసఖా, నాదంబు ఒక్కటి=ఒకానొకధ్వని, పరమాన...ధానమై—పరమానంద = ఉత్కృష్టమయిన ఆనందమునకు, అనుసంధానమై = సంఘటనముచేయునట్టిదై - మిక్కుటమయిన యానందము ఒడఁగూర్చునదై యనుట, దిశలన్ = దిక్కులందు, పిక్కటిల్లెన్ = వెక్కసముగానిండెను-నిండారెననుట. నవ్యా...స్వాదంబై —నవ్య = నూతనమయిన - లేక యింపయిన, అమృత=అమృతమువలె, అవ్యాహిత=అవిచ్ఛిన్నమగునట్లుగా, ఆస్వాదంబై = అనుభవించుటగలదై, ఎడతెగక యమృతము నాస్వాదించినట్లయి యనుట. వినయ్యెడిన్ =వినఁబడుచున్నది. వింటివే=విన్నావా. షట్పదీనాదంబో= ఆఁడుతుమ్మెదలయొక్క నాదమో, కలకంఠనాదమో = కోవెలలయొక్క నాదమో, మరున్నారీమణీ= దేవతాస్త్రీలయొక్క, వల్లకీనాదంబో = వీణాధ్వనియో, వివరింపరాదు = ఏర్పఱుపఁదరముగాదు. అది పరమానందమున మగ్నముచేయుచున్నది. కాన యేనాదమని యేర్పఱుచుటకును దరముగాకున్నదని యాశయము. ఇట పర్వతాగ్రమునకను, దేవతాస్త్రీల వీణానాదమును గ్రహించినాఁడు.

తా. అనుంగుఁజెలికాఁడా! ఒకనాదము మిక్కుటమయిన యానందమునుగూర్చుచు దిక్కులందెల్ల నిండుకొన్నది. అది యెడతెగక యమృతము నాస్వాదించినట్లు మిక్కిలి భోగ్యమై వినఁబడుచున్నది. వింటివా! అది యాఁడుతుమ్మెదల ధ్వనియో! కోవెలల రవళియో! దేవతాస్త్రీల వీణాశబ్దమో! వివరింపఁ దరముగాకున్నది.

శా. నానాగాయనగాయనీమణులనా కం బుర్వి నాలింపమో
నానాఁటక నగభేదివీటఁ గలగం ధర్వాప్సరోగీతవి
ద్యానై పుణ్యము లెన్ని యేని వినమో యం దైన నిం దైన విం
దై నాదం బొనఁగూర్చునే మదికి నిట్లానందసందోహమున్. 16

అ. ఉర్విక్ = భూమియందు, నానా...గానంబు—నానా=వివిధములయిన, గాయనగాయనీమణుల = సంగీతముపాడెడు పురుషులలోను స్త్రీలలోను శ్రేష్ఠులయినవారియొక్క, గానంబు =

సంగీతమును, ఆలింపమో = వినమా - వినియున్నారనుట. నానాఁటికి = నాఁడునాఁడు - అపుడపుడనుట, నగభేదివీటికి = పర్వతభంజనుఁడయిన యింద్రునిపట్టణమునందు, కలగంధ...పుణ్యములు—కల=ఉన్నట్టి, గంధర్వ = గంధర్వులయొక్కయు, అప్సరః = అచ్చరలయొక్కయు, గీత విద్యా = సంగీతవిద్యయందలి, నైపుణ్యములు = నేర్పులు, ఎన్నియేనికి = ఎన్నియైనప్పటికిని, వినమో = విన్నారముగామా, అందైనకి = ఆ స్వర్గమందయినను, ఇందైనకి = ఈభూమియందయినను, వింతై = హితమయినదై, నాదంబు = శబ్దము, మదికికి = మనస్సునకు, ఇట్లు = ఈ ప్రకారముగా, ఆనంద సందోహముకి = సంతోషసమూహమును - పయిపయిని సంతోషములను, ఒనగూర్చునే = సంఘటించెనా - అనఁగా సంఘటింపలేదనుట.

తా. మనము పాటపాడుటయందు మేటులగు పురుషులయు స్త్రీలయు పాట లపుడపుడు భూమియందు వినుచుండలేదా! ఇక్కడనేకాదు; ఇంద్రునిపట్టణమునంగల గంధర్వులయు నప్సరలయు పాటలవిద్యయందలి నేరుపుల నెన్నింటినో గనలేదా! అ స్వర్గమందుఁగాని యీ భూమియందుఁగాని చెవులవింతై నాదమిట్లు పయిపయిని సంతోషములను దొంతరలుగాఁ గలిగింపలేదుగదా.

చ. అన విని కేళికాసచివుఁ డా డాస్వన మల్లన యాలకించి యో
జనవర వల్లకీరవము నా సంగతిఁ బాడిద రెవ్వరో వినూ
తనగతి నిమ్మహాద్రిపయిఁ దన్మృదుపంచమషడ్జశయ్య కొ
య్యన నెలుఁగించె వించె ప్రమ నా కాకులకోకిలకేకిలోకముల్. 17

అ. అనఁ=వసురాజట్లు చెప్పఁగా, (దానిని విని), కేళికాసచివుఁడు=క్రీడాసహాయుఁడయిన మంత్రి, ఆస్వనము=ఆనాదమును, అల్లన=మెల్లగా - సూటిగాననుట, ఆలకించి = విని, ఓజనవర = ఓరాజా, ఎవ్వరో, వల్లకీరవముసంగతికి =వీణానాదముతోఁగూడ, వినూతనగతికి = క్రొత్తరీతిగా, ఇమ్మహాద్రిపయికి = ఈమహాపర్వతమునుమీఁద, పాడెదరు. తత్...శయ్యకుఁ—తత్ = ఆ పాటను సంబంధించిన, మృదు = మెత్తని, పంచమషడ్జశయ్యకుఁ = పంచమస్వరశయ్యకును షడ్జస్వరశయ్యకును, ప్రమ...లోకముల్—ప్రమద=సంతోషముచేత - లేక మిక్కుటమయిన మదముచేత, ఆకుల=తొట్రుపడుచున్న, కోకిల = కోవెలలయొక్కయు, కేకి = నెమిళ్లయొక్కయు, లోకముల్ = సమూహములు, ఒయ్యనఁ = వరుసఁగానే - లేక వెంటనే, ఎలుఁగించెఁ = మాఱుకూసెను. వించె = విన్నావా! 'పికఃకూజతిపఞ్చమం షడ్జం మయూరోవదతి' అన్నట్లు పంచమశయ్యకుఁగోవెలయును, షడ్జశయ్యకు మయూరములును నెలుగించెనని క్రమాలంకారము. కోకిల మయూరము లెలుగించుటంబట్టి యవి పంచమషడ్జస్వరములనియు దానింబట్టి యవి గానధ్వని యగుననియు నూహించుట తెలియునది. అలం. క్రమము, అనుమానము వ్యంగ్యము.

తా. వసురా జిట్లుచెప్పఁగావిని యనుంగుమంత్రి యాధ్వనిని సూటిగా నాలించి విని రాజుతో 'రాజా! ఎవరో వీణవాయించుచు మిక్కిలియు వింతయగురీతిని బాడుచున్నారు. ఆ పాటయందలి మృదువయిన పంచమషడ్జస్వరములకు కోయిలలును నెమిళ్లును మాఱుగూయుచున్నవి. వినుము' అనెను

క. అనవుఁడు శశికాంతదరీ, జనితప్రతినాద మయిన నా సంగీతకల
స్వనము మనమున నొకానొక, యనురాగభరంబుఁ బెనుప-నవనిపుఁ డనియెన్.

అ. అనవుఁడుకి = కేళీసచివుఁ డిట్లుచెప్పఁగా, అవనిపుఁడు = రాజు, శశి...నాదము—శశికాంత = చంద్రకాంతపు తాలమయమయిన, దరీ = గుహాలవలన, జనిత = పుట్టిన, ప్రతినాదము =

ప్రతిధ్వనిగలది, ఐన, సం...స్వనము - సంగీత = పాటనుసంబంధించిన, కలస్వనము = అవ్య క్త మధురధ్వని, మనమునఁ = మనస్సునందు, ఒకానొక యనురాగభరంబు = ఒకానొకటియిన ప్రేమాతిశయమును, పెనుపఁ =వృద్ధిఁబొందింపఁగా, అనియెఁ = ఇట్లుచెప్పెను. శశికాంతదరుల యందు ప్రతిధ్వనించుటచే నది మఱింత స్పష్టముగాను అనుభూతమయి అనురాగభరము పెంచినది. అనురాగముయొక్క 'భరము'ను బట్టియే దాని నరయపలయు ననుబుద్ధి రాజునకుఁ గలుగుట.

ఆలం. సమాధి వ్యంగ్యము-లక్షణము 'సమాధిఃకార్యసౌకర్యం కారణా న్తర సన్ని ధేః' అని చంద్రాలోకము.

ఉ. ఎచ్చటివారొ యీదరుల నీబలుగోనల నీనగాలిలో
నెచ్చట నున్నవారొ మది కింపులు నింపుకలస్వనంబుతో
నిచ్చటఁ బాడుచుండఁ గత మెయ్యదియో వివరించి క్రమ్మఱఁ
వచ్చెదవే తదాయతన వాటికిఁ బోవుద మీక్షణంబునన్. 19

అ. ఎచ్చటివారొ=ఎచ్చటనుండువారో, ఈదరులఁ = ఈగుహాలయందును, ఈ బలుకోన లఁ =ఈపెద్దకోనలయందును, ఈ నగాళిలోఁ = ఈ చెట్లపరుసయందును, ఎచ్చటనున్నవారో = ఏచోటనున్నారో, తెలియకున్నదని శేషము. గుహాలును కానలును నగాళియు తమయందుఁగల వారిని సులువుగాఁ దెలియనీనట్టిమాటులగుటచే నిట యుదాహృతములు. మదికిఁ = మనస్సునకు, ఇంపులు = సుఖములను, నింపుకలస్వనంబుతో =నిండించుచున్న యవ్యక్తమధురమయిన ధ్వనితోడ, ఇచ్చటఁ, పాడుచుండఁ =గానముసేయుచుండుటకు, కతము=కారణము, ఎయ్యదియో = ఏమో, వివరించి=విమర్శించి, క్రమ్మఱఁ =మరలి, వచ్చెదవే=వత్తువా. తదాయతనవాటికిఁ =ఆగృహావాటి కకు ఈక్షణంబునఁ =ఇపుడే, పోవుదము. 'ఈక్షణంబునఁ, అనుటచే పూర్వోక్తమయిన యనురాగభరముచేఁ బ్రయుక్తమయిన త్వరాతిశయము వ్యంజితము.

తా. 'ఆ పాడువా రెక్కడనుండునట్టివారో, ఈగుహాలయందును, ఈ పెనుగోనలయందును ఈచెట్లపరుసను నెచ్చటనున్నారో! మనస్సునకు సుఖ పరంపరలు నిండించుచున్న యతి మధుర ధ్వనితో నీపర్వతమందుఁ బాడుచుండుటకుఁ గారణమేమియో! ఇవన్నియు విమర్శించి తెలిసికొని మరలిరమ్ము. నీవు వచ్చినతోడనే యాగృహమున్నచోటికి మనమిరువురము పోదము' అనెను.

చ. అని యనుపఁ వినోదసఖుఁ డచ్చటి పూఁబొదరిండ్లు చూచి కాం
చనమణికందరాసదన సంతతు లారసి పక్వగోస్తనీ
ఘనతరకాయమానములు గన్గొని తిన్ననికన్నెమావిగుం
పునఁ బెనఁగొన్నమల్లియలు పూచినకోనలు గాంచి యొక్కచోన్. 20

అ. అని, రాజు, అనుపఁ =పంపఁగా, వినోదసఖుఁడు=కేళీ సచివుఁడు, అచ్చటి పూఁబొద రిండ్లు=ఆ పర్వతమందలి పూలఁబొదలను, చూచి, కాంచ...సంతతులు—కాంచన=బంగార మయ ములును, మణి=రత్నమయములు నయిన, కందరా=గుహాలనెడి, సదనసంతతులు=గృహాసమూహములు, ఇట కందరశబ్దము 'దరీతు కన్దరో వాస్త్రీ' అన్నట్లు ఆకారాంత స్త్రీలింగమయ్యు, తెనుఁగునగ్రీకో ల్కా ప్రభృతుల వంటిదిగాన 'ఇచ్చటి రత్నకందరములు' అనిప్రయోగము. అరసి=వెదకి, పక్వ... మానములు—పక్వ = పండిన, గోస్తనీ = ద్రాక్షలయొక్క, 'మృద్వీకా గోస్తనీ ద్రాక్షా' అమ. ఘనతర=గొప్పలయిన, కాయమానములు=పందిళ్లు, కన్గొని=చూచి, తిన్న...గుంపునఁ —తిన్నని = చక్కనయిన, కన్నె మావిగుంపునఁ =గున్నమామిళ్ల సమూహమందు, పెనఁగొన్న మల్లియలన్ =అల్లు

కొన్న మల్లెతీఁగలు, వూచిన కోనలు=పుష్పించియున్న కోనలనును, కాంచి=చూచి,ఒక్కచోట=ఒకానొక స్థలమందు, ముందటి కన్వయము. వూఁబొదరిండ్లును కాంచనమణి కందరా సంతతులును, పక్వగోస్తనీకాయమానములును, తిన్ననికన్నెమావిగుంపునఁ బెనఁగొన్న మల్లియలును - అనఁగా మల్లెపొదరులును, కోలాహలముయొక్క క్రీడాప్రదేశత్వమున కెంతయుఁ బోషకములై దాని రామణీయకవైభవమును దెలుపుచున్నది.

సీ. రేలెల్లనమృతమ రీచినంటున నంటఁ, గరఁగి నిర్మలపయో రీ ఝురులఁ దొరఁగి
బలువిడి బెనులోయఁ రీ బడినక్రొన్నెలఱాల,చఱులలో నిరుగడఁ రీదఱచుమెఱచు
పటికంపుఁబణఁకుల రీ పజ్జగొజ్జఁగినీటి, యేటిక్రేవలఁ జలి రీ యిసుకవెట్టు
నేడాకుటనఁటుల రీ నెలమావిగుమురుల, సురపొన్నకూటాలఁ రీ జుట్టుకొనిన
తే. బండిగురువెందతీఁగ చరీప్పరములెనసి, ముడిగొనిన ద్రాక్షపందిళ్లరీనడుమఁగిన్న
రీనినాదానుకారిశా రీశుకాది, ఘోషఘుమఘుమితం బైన రీ కోన గనియె.21

అ. రేలు+ఎల్లన్ =రాత్రుల యంబంతయు, అమృతమరీచి=చంద్రునియొక్క, నంటునన్ = సంబంధముచేత, అంటన్ కరఁగి=మొదలుముట్ట నీరుగాఁ గరఁగి, నిర్మలపయోఝురుల్ = స్వచ్ఛమయిన జలప్రవాహములచేత-ఆ ప్రవాహములరూపున ననుట, దొరఁగి=స్రవించి-వెల్లువలుగాఁబ్రవహించి యనుట, బలువిడిన్ = విస్తార మగునట్లుగా, బెనులోయన్ = పెద్దసొరియయందు, పడిన, క్రొన్నెలఱాల చఱులలోన్ = క్రొత్త చంద్రకాంతశిలలయొక్క చటియలయందు, ఇరుగడన్ = రెండు ప్రక్కలను, తఱచు=అధికముగా, మెఱచు...పజ్జన్ —మెఱచు = ప్రకాశించుచున్న, పటికంపు=స్ఫటిక శిలలయొక్క, పణఁకుల=పేటులయొక్క, పజ్జన్ = చేరువను, గొజ్జఁగినీటి యేటి క్రేవలన్ =గొజ్జంగి పువ్వుల నీరువలన నయిన యేటియొక్క పార్శ్వములయందు, చలియిసుక వెట్టు=కర్పూరమునుగూడఁ బెట్టుచున్న 'ఘనసారశ్చన్ద్రికాసంజ్ఞ స్సితాభ్రో హిమవాలుకా' అనుచో హిమవాలుకాశబ్దమునకుఁ బ్రతి 'చలియిసుక', ఏడాకుటనఁటులన్ = కర్పూరపుటరఁటులను, ఎలమావిగుమురుల్ = లేఁత మామిడిచెట్ల గుంపులను, సురపొన్న కూటాల్ = కూటములవంటి సురపొన్న చెట్లను, చుట్టుకొనిన = అల్లుకొన్న, బండిగురువెందతీఁగ చప్పరములు = బండిగురువెంద తీఁగ లల్లికొనినయైన చవికలును, ఎనసి=కూడికొని, ముడిగొనిన=పెనఁగొన్న,ద్రాక్షపందిళ్ల నడుమన్ =ద్రాక్షపందిళ్ల మధ్యభాగములందు, కిన్నరీ=కిన్నెర వాద్యముయొక్క, నినాద=నాదమును, అనుకారి=పోలియున్న, శారీశుక + ఆది + ఘోష-శారీ =గోరువంకలు, శుక=చిలుకలు, ఆది=మొదలయిన వానియొక్క, ఘోష=ధ్వనిచేత, ఘుమఘుమితంబు=ఘుమఘుమ యనెడు శబ్దము గలదిగాఁ జేయఁబడినది, అగునొక్కకోనన్ =అయినట్టి యొక్కకోనను; కనియెను. ఇది మనుచరిత్రమునంగల సీసమునుబోల రచింపఁబడినది.

తా. ఆ పర్వతమందు నొకలోయ - అనఁగా కొండచీలిక - గలదు. రాత్రులం దాపర్వతమందలి చంద్రకాంతపుశిలలు చంద్రుని కిరణములచోఁకునకు తుదముట్టఁగరఁగి యచ్చమయిననీటి వెల్లువలయి యాలోయయందుఁబడి యచట మరల కొలయియుండెను. అట్లుండు చంద్రకాంతపు శిలల చేతనయిన చటియ లేర్పఁడెను. అచటియలలో రెండు ప్రక్కలను తళతళమని మిక్కిలియుఁ బ్రకాశించు పటికపుఱాలు పేటులెత్తి యుండెను. ఆపేటులయొరగా గొజ్జంగ పూవులనుండి దొరఁగిన నీ రొకయేఱయి పాఱుచుండెను. ఆయేటి రెండుప్రక్కలను కర్పూరపు టరఁటులు, గున్నమామిడి

తోఁపులు, నురపొన్నచెట్లును మొలచియుండెను. ఆచెట్లను బండిసరువెంద తీఁగలు పెనఁగొని చవికలుగాఁ దీటియుండెను. ఆచవికలతో ద్రాక్షతీఁగలు నల్లుకొని పందిళ్లుగా నేర్పడియుండెను. ఆద్రాక్ష పందిళ్లనడుమ కిన్నెరవాద్యపు ధ్వనివలెనున్న గోరువంకలయు చిలుకలయు ధ్వనులచే ఘుమఘుమయని శబ్దము బోరుకొనుచున్న యొకకొనను మంత్రిచూచెను.

'కొలకుల పజ్జసజ్జకపు గొజ్జఁగెపూఁ బొదరిండ్లు' అన్నట్లు, 'గొజ్జఁగి నీటియేటి క్రేవ'లనుట తెలియునది. కొలఁకులపజ్జ గొజ్జెఁగపూఁబొదరిండ్లుండుట దానం దొరిఁగిననీటిచే నది నింపఁబడుకొఱకు. అలం. స్వభావోక్తి.

లయగ్రాహి.

ఓరగయిఁవాలిన నకమేరువుల పుప్పొడుల,సారువులవెంట సహకార మిలదేలా
ధారములఁ జాఱుహిమకవారి కృతసారణులఁ,బైరయిన చెంగలువకయీరికలలోఁగా
శ్మీరకృత సేతువుల కదారిఁజనుచోనచటఁ, గూరుకలహంసలగకడ్డొరొదలుసేయం
గీరములు సారెఁ బెఱకవార లిట చేరి రని, చారణులఁ జీర వసుకవీరసఖుఁడంతన్.

అ. ఓరగయిఁవాలిన=ఒరగఁబడి వ్రాలినట్టి, నమేరువుల = సురపొన్నలయొక్క, పుప్పొడులయొక్క = పుష్పపరాగములయొక్క, సారువులవెంటక = సారువులనఁగా బరువులయిన వస్తువులను మోఁదికెక్కించుటకుఁ గట్టినవంతెనలు - ఆవంతెనలవెంబడిగానున్న, సహ...ధారములక —సహకార = తియ్య మామిళ్లతోడ, మిళత్ = కూడికొనుచున్న, ఏలా = ఏలకి తీఁగలయొక్క, ఆధారములక = పాదుల వలననుండి, జాఱు = స్రవించుచున్న, హిమవారి = మంచునీటిచేత, కృత = చేయఁబడిన, సారణులక = కాలువలవలన, 'సారణిశ్చాల్పసరితి' విశ్వ. పైరైన = పెరిఁగిన, చెంగలువ = మెట్టి చెంగల్వలయొక్క, ఈరికలలోక = చాల్వులలోను, కాశ్మీర = కుంకుము పువ్వుచేత, కృత = చేయఁబడిన, సేతువుల = కట్టలయొక్క, దారిక = మార్గమునందు, చనుచోక =పోవునపుడు,అచటక ,కూరు=నిదురించుచున్న,కలహంసలు=ధూమ్రవర్ణముగలహంసలు, అగడ్డై =పీడితములయి, రొదలుసేయక =క్రేంకారములు సేయఁగాను, కీరములు=చిలుకలు, సారెక = మాటికి, పెఱవారలు=అన్యులు, ఇట=ఇచ్చటికి, చేరిరి :అని, చారణులక =చారణులనువారిని, చీరక =పిలువఁగా, వసువీరసఖుఁడు=వీరుఁడయిన వసురాజు చెలికాఁడు, అంతక =అటమీఁద.

తా. సురపొన్నచెట్ల పుప్పొళ్లురాలి సేతువులుగా నేర్పడియుండెను. ఆసేతువులవెంట తియ్య మామిళ్లతోఁ బెనఁగొన్నయేలకి తీఁగల పాదులనుండి చిన్నకాలువలుగాఁ జాఱుమంచునీటిచేత చెంగలువలు చాల్వులుగా పయిరయి యుండెను. అందుఁ గుంకుమపువ్వుల గట్టులు గట్టఁబడియుండఁగా, ఆ గనిమలదారిని బోవునపు డచట నిదురించుచుండిన కలహంసలు బెదరి కూయిడఁజొచ్చెను. చిలుక లెవరో వచ్చినారని చారణులను బిలుచుచుండెను. ఆమంత్రి యాసేతువులదారిని బోయి.

ఇట ఏలకిపాదులనుండి తొరిఁగిన మంచు నీటి కాలువలును, అందు సురపొన్నపుప్పొళ్లసారువులును, చెంగలువ మళ్లలలో కుంకుమపువ్వుతోడి గనిమలును, దెలియునది. అలం. ఉదాత్తము.

సీ. పగడాలకొణిగల కనిగనిగల్ వజ్రంపు, జగతిక్రేవల నెఱ కజాజు నింప
నీలజాలకజాల కజాలోకము లఖండ,కాలాగరుజధూప కకాంతిఁ బెనుప
ముత్యాలనవరంగ కములరంగు నవరంగ, వల్లీవిభూతి ముంకగిళ్ల,నునుప
గారుత్మతద్వార కచారుప్రభాపూర,తోరణంబుల హరి కత్తులు పొసంగ

తే. భర్మపాంచాలికాపాణి ర పద్మరాగ, రాజి నీరాజనోపచా ర రముగ వఱలఁ
దరళవైదూర్యవలభికల్ రతెరలునెరప,నిరుపమంబైన దివ్యమందిరము గనియె.

అ. పగడాల కొణిగల నిగనిగల్ =కొణిగలనఁగా ముంజూరులు-పగడాల జాలరుగట్టినముం జూర్లయొక్క నిగనిగమెఱయునట్టి కాంతిరేకలు, వజ్రంపు జగతిక్రేవలక్ =జగతియనఁగా అరుఁగు 'జిగిలియన నరుఁ గనఁగను జగతియనఁగఁ, దిన్నెయన వేది కాఖ్యలై యొన్నఁదనరు' (ఆంధ్రనామ) వజ్రమణులచే రచితములయిన యరుఁగులయొక్క పార్శ్వభాగములందు, ప్రతిఫలించియనిశేషము, నెఱరాజునింపక్ =ఎఱ్ఱనిజాజు పట్టెలను గలిగింపఁగా-ఎఱ్ఱని జాజుపట్టెలవలెఁ దోఁపింపఁగాననుట, నీల...లోకములు——నీల=ఇంద్ర నీలమణిమయములయిన, జాలక = గవాక్షములయొక్క, జాల = సమూహమువలన, జ=పుట్టిన, ఆలోకములు=కాంతులు, అఖండ=ఎడతెగని, కాలాగరు=కృష్ణాగరు వలన, జ=పుట్టిన, ధూపకాంతిక్ =ధూపపుకాంతిని-అనఁగా తదాశ్రయమయిన ధూపమును, పెనుపక్ =వృద్ధిఁబొందింపఁగా, కృష్ణాగరుధూపధూమమువలెఁ దోఁపింపఁగా ననుట, ముత్యాల నవరం గములరంగు = నవరంగముఁ లనఁగా నవరంగపుచవిక లనెడిగృహవిశేషములు, ముత్యాలమయము లయిన నవరంగములయొక్కకాంతి, నవ = క్రొత్తలయిన, రంగవల్లీ = ముత్యాలముగ్గులయొక్క, విభూతిక్ =సంపదను, ముంగిళ్లక్ = గృహాంగణములందు, ఊనుపక్ =ఊంపఁగా - ముత్యాలనవ రంగపు చవికలకాంతి ముంగిళ్లయందు వ్యాపించి ముత్యపుముగ్గులనెడి భ్రాంతిపుట్టింపఁగా ననుట, గారుత్మత...హరిత్తులు——గారుత్మత = మరకతమయములయిన - గరుడపచ్చలచేత రచితములయిన, ద్వార=వాకిళ్లయొక్క, చారు=సుందరమయిన, ప్రభాపూర=కాంతిసమృద్ధియనెడు, తోరణంబుల= తోరణములయొక్క, హరిత్తులు = పసరుచాయలు, పొసంగక్ = ఒప్పఁగాను - మరకతద్వారముల కాంతిపూరములు పచ్చనితోరణములు గట్టినట్లు తోఁపింపఁగా ననుట.

భర్మ...రాజి——భర్మపాంచాలికా=బంగారు మయములయిన బొమ్మలయొక్క,పాణి=హస్త ములందలి, పద్మరాగ=కెంపులయొక్క, రాజి=పంక్తి, నీరాజన+ఉపచారముగక్ = నివాళిదీపము చుట్టు నుపచారముగా, వఱలక్ =ప్రకాశింపఁగా-దోషనివారణమునకై చేయు నుపచారమగు నీరా జనదీపమువలెఁ దోఁపింపఁగా ననుట. తరళ...వలభికల్ ——తరల=తెరవాఱుచుండెడి,వైడూర్య= వైడూర్యమణిమయములయిన, వలభికల్ = స్తంభముమీఁది శ్రేణులు,తెరలు నెరపక్ =తెరచీరలను గల్పింపఁగా ననుట, అనఁగా వైడూర్యవలభికల కాంతులు తెరలనెడుభ్రాంతినిబుట్టింపఁగాననుట,

'పగలు గొందిఁ గానఁబడెడు ♦ బిడాలంబు, కన్నుఁబోలె వెల్గు ♦ గల్గి నూలు
దిరుగునట్టుమీఁదఁ♦దెరవాఱు వైడూర్య,రత్న మునకుఁదీప్ర♦యత్న మునకు.'రత్నశాస్త్రిము.

నిరుపమంబు=ఉపమానములేనిది, ఐన దివ్యమందిరముక్ = అయినట్టి దివ్యగృహమును, కనియెక్ = చూచెను. గృహసంబంధులయిన నానారత్నకాంతులే యాగృహమునకు నానాలంకారాదులై యొప్పఁగా వెలుంగుచుండె ననుట.

తా. ఆవసురాజు చెలికాఁ డొక దివ్యమందిరమును జూచెను. అందుపగడాల ముంజూర్లకాం తులు వజ్రమణిమయములయిన యరుఁగులందు ప్రతిఫలించి దానికి నెఱ్ఱనిజాజు పట్టెలు పెట్టినట్లువన్నె గూర్చుచుండెను. నీలమణులచేత రచింపఁబడిన కిటికీగుంపులనుండి వెడలు నల్లనికాంతులు కృష్ణాగరు ధూపపుఁబొగలు లోపలనుండి వెడలుచున్నట్లు తోఁపించుచుండెను.ముత్యాలతోరచింపఁబడిన నవరం గములనెడి చవికల ముత్యాలకాంతులు ముంగిళ్లయందుఁ బ్రసరించి ముగ్గులు పెట్టినట్లు చూపట్టుచుం డెను. గరుడపచ్చలతోఁ జేయఁబడిన వాకిళ్ల పసరుచాయలు పచ్చతోరణములు గట్టినట్లు కాన్పించు

చుండెను. బంగారుబొమ్మలచేతనున్న కెంపులకాంతి నివాళిదీపములవలెఁ బ్రకాశించుచుండెను. వైడూర్యమణులవలభులకాంతులు ప్రసరించి తెరలుగట్టినట్లుండెను. అలం. స్వభావోక్తి, ఉత్ప్రేక్షయును, ఉదాత్తమును.

క. కనుఁగొని మణిమందిరమున, మునుకొని కలధౌతభిత్తి నొ ముకురతలబహి
ర్జనితానుబింబనస్తులు, వనితారత్నములు మెలఁగు నొ వల నెఱిఁగింపన్. 24

అ. కనుఁగొని=చూచినవాఁడై, మణిమందిరమునఁ = రత్నమయమయిన గృహమునందు, మునుకొని=ముందుగానే, కలధౌ...బింబనస్తులు- కలధౌత = బంగారు మయమయిన - 'కలధౌతం రౌప్యహేమ్నోఃʼ అమ. భిత్తిముకురతల = అద్దమువంటి గోడవలననుండి, బహిఃశ = వెలుపల, జనిత=ఉదయించుచున్న, అనుబింబనస్తులు=ప్రతిబింబములు, వనితారత్నములు = స్త్రీరత్నములు - మేటిపడఁతులు, 'జాతౌ జాతౌ యదుత్కృష్టం తద్రత్నమితి కథ్యతేʼ అమ. మెలఁగు=ప్రవర్తించునట్టి, వలను=జాడను, ఎఱిఁగింపఁ = తెలియఁజేయుచుండఁగా, పయిపద్యముతో నన్వయము.

మందిరము మణిమయమయినది, కనుక, తదీయమణిమయమయిన కాంచనభిత్తిని ముకురతల ముగాఁ బోల్చినాఁడు-అనఁగా నాగోడచుట్టును బంగారుకుందనమును, నడిమ ప్రదేశమందు రత్న ఫలకములును గలిగియున్నవని తాత్పర్యము.

నిద్దములగు బంగారుగోడ లద్దములవలె నుండుటచే లోనున్న స్త్రీలరూపములు వాని యందుఁ బ్రతిబింబించి వెలుపలఁ దోఁచుచుఁడుటచేవారు మెలఁగుజాడ తెలిసినది. కావునఁ జచివుఁడు తటాలున లోనికిఁజొరక మీఁదిపద్యంబునఁ జెప్పినట్లు, 'తరువులపొంతఁబొంచి' చూచినాఁడు. మఱియొక్క సమయమున లోనికిఁ జొచ్చుట మీఁద నలవరింప వలసియుండుటచే నిట మాటునఁ జూచుటయెపొందు. ఈపొందుగలుగుటకే 'కజధౌత..బింబనస్తుల'నుపకారముగాఁ బచరించినాఁడు.

చ. తరువులపొంతఁ బొంచి వసు నొ ధావరమిత్రుఁడు గాంచె నచ్చటం
దరుణిఁ దమోవినీలకచఁ నొ దామరసోదరసోదరప్రభం
దరళవిలోచనం దతని నొ తంబఁ దటిన్నిభగాత్రవల్లరిం
దరుణశశాంకఫాల నొక నొ దన్విఁ దరంగవళిం దలోదరిన్. 25

అ. తరువులపొంతన్ = చెట్లచాటున, పొంచి = పొంచుండి, వసుధావరమిత్రుఁడు = వసు రాజుయొక్క చెలికాఁడు, 'అథమిత్రం సఖాసుహృత్' అని మిత్రశబ్దము నిత్యనపుంసకమయినను 'మిత్రాదులు గ్లీబంబులు విభాషం బుంలింగతుల్యంబులగు' నను సూత్రముచేత దానికిఁ బుంస్త్వము వైకల్పికముగాన మిత్రుఁడన్నాఁడు. అచ్చటన్ =ఆమణిమందిరమందు, తరుణి=కొమిరెప్రాయము గలిగినదానిని. తమోవినీలకచన్ =చీఁకటివలె మిక్కిలి నల్లనయినకురులుకలదానిని. తామర... ప్రభన్ —తామరస=తామరయొక్క, ఉదర=గర్భమునకు-తామరదుద్దునకనుట, సోదర = తోఁబుట్టువయిన-సమానమయినయనుట, ప్రభన్ =కాంతిగలిగినదానిని, తరళవిలోచనన్ = చంచలము లయిన కన్నులుగలదానిని, తతనితంబన్ =విటివియైన కటిభాగముకలదానిని, తటిత్...వల్లరిన్ — తటిత్ =మెఱుపుతోడ, నిభ=సమానమయిన, గాత్రవల్లరిన్ =తీఁగవంటి దేహముగలదానిని, తరుణ... ఫాలన్ —తరుణశశాంక=బాలచంద్రునివంటి, ఫాలన్ =నొసలుగలదానిని, తరంగవళిన్ =తరంగములవంటి కడుపుమడఁతలు గలదానిని, తలఉదరిన్ =అట్టిచేతివంటి కడుపుగలదానిని, ఒకదన్వి = ఒకానొక స్త్రీని, కాంచెన్ =చూచెను. ఇప్పద్యమందు రీతియనెడు గుణమును గ్రహించువది 'యథార్థక్రమ నిర్వాహారీతి రిత్యభిధీయతే' అని లక్షణము.

ఇట తన్వికిఁగల విశేషణములెల్ల 'ద'కారముతోఁ బ్రారంభింపఁబడినవిగాన 'ఒకతన్వి' యను విశేష్యమును 'ఒకదన్వి' యని యుండవలయుననియు నందులకుఁ గర్మధారయసమాసమందుఁగసడ వాదేశము వికల్పముగాన 'దన్వి' యనుట చెల్లుననియు నొకవ్యాఖ్యాత ప్రాసియున్నాఁడు.మఱొక రదిశబ్దశాస్త్రిసామాసముదక్క నన్యముగాదని ఖండించియున్నారు. తెనుఁగులమీఁది సాంస్కృతిక కచటతపలకు గసడదవలురావని సూత్రము. అయినను శబ్దార్థాలంకారైకతానుండగు మహాకవి విశేషణములనెల్ల 'ద' కారముతోఁ బ్రారంభించి విశేష్యమును 'త' కారాదిచేయుననుట యెంత మాత్రముపొసంగదు. 'తన్వి' 'దన్వి'కాదేని దకారాది యైన మఱేదేని పదముపెట్టియుండునే కాని వలయునని నియతితో ముందును వెనుకను దకారాదులుపెట్టి నడుమ తకారమును బెట్టఁడు. కాన యతనిమతమున 'ఒకదన్వి' యనియే యుండనోపు. మఱియు భారతమునఁ గవిత్రయము వారిప్రయోగములం బరిశీలింపఁగాఁ బెక్కుచోట్ల 'ఏమిగారణంబున 'మూఁడుగోట్లు' ఇత్యాదులవ్వారిగాఁ జూపట్టుచున్నవి.

చ. జగములనెల్లెడఁ దురిత♦సంతమసంబు జయింపఁగోరి పొ
ల్పుగఁ బరమేష్ఠినిల్పినవె ♦ లుంగు మహీసురు లట్టివారికిం
దగవు ఘటింప సత్పురుష ♦ దత్తములై చనుజీవనంబు లెం
తగుమతులైన మార్తురె ప♦దంపడియాయువుశ్రీయునొల్లరే. (భార.ఉద్యో.ఆ.౩౯౬)

'అది మొదలుగాఁగవిష్ణుని, మది నిల్పి యతండు నాకు ♦ మగఁడగు నని యి
ట్లు దపంబుసేయుచుండుదు, నిది నాతెఱఁగనినదాన♦వేశ్వరుఁ డనియెన్.' (నిర్వచ.ఉత్తర)

'వీ, రల్గోపించిన నంతకుండుఁ జెడు మీరాయోర్చువారు' (ఉ. హరి. ర. ఆ.)

క. 'అవిముక్తం బవిముక్తం, బవిముక్తం బనుచుఁ బ్రాత♦రారంభములం
దవధానపరత నెవ్వం, డు పఠించును వాఁడు ధన్యుఁ♦డు మునిప్రవరా.' (కాశీఖం)

'వేపణములు' (విజ్ఞా. ప్రా.)

మహాకవులిట్లు తెనుఁగుమీఁది సాంస్కృతిక తకారపకారములకు వరుసఁగా దకారపకారాదేశములు గూర్చియున్నారు. ఈ కవి యిందే

ఉ. 'వివిధోర్వీపతులక్ జగన్నుతుల ముక్ వీక్షింపమో వారిపెం,పు పరీక్షింపమో' (3 ఆ. ౬)

అని సాంస్కృతికపకారమునకు వకారాదేశము గూర్చినాఁడు. కాని యీ గదవాదేశవికల్పము ప్రాసస్థానములందేకాని యతిస్థానములందుఁ జెల్లదని 'భిన్నపదప్రథమలపై, నున్నపకారంబు వ్వమొందునువళులక్, మున్నిజరూపము ప్రాసము, నన్ననరూపంబుఁదాల్చు' (ఆంధ్ర. భూ) 'కొన్నియెడల ననఁగాఁ బ్రాసంబులందు' (ప్రౌఢవ్యా) నని యాక్షేపణములు చూపట్టెడిని. మఱి యొకచో నిది చర్చింపఁబడును. ఇట తరుణీయని యెలప్రాయమును వర్ణించుటచేఁ దదీయయౌవన మును, తలోదరీత్వమును, నితంబతత్వమును, తరంగవళిత్వ మును, తలోదరీత్వమును జెప్పినాఁడు.

తా. ఆ సచివుఁడు చెట్లమాటునఁబొంచి యొకతన్విని జూచెను. ఆబిడ జవ్వని.ఆబిడకుఁగురు లు చీఁకటివలె నల్లనై యుండెను. మేనిజిగి తామరదుద్దువలె నిద్దమై మెఱయుచుండెను. కన్నులు వలెఁ బ్రకాశించుచుండెను. మొగము లేఁతచందురునివలెఁ దులకించుచుండెను. కడుపుపయిని మడఁతలు కరుళ్లవలె నుండెను. కడుపో అంచేతిపలుచనై పల్లము గలిగి యుండెను. అలం. ఉపమ.

మ. లలితామోదలతావితానవృత లీ కా చంద్రశాలాతలో
జ్జ్వలనీలాతతవేదిపై మొగులుక్రే వ మించు క్రొమ్మించు నా
నలువై యత్తటి నత్తలోదరియు వీ ణావాదనప్రౌఢిచేఁ
జెలులక రంజిలఁజేయుచున్క నృపసం సేవాపరుం డాత్మలోన. 26

అ. లలిత...వేదిపై - లలిత=సుందరమయిన, ఆమోద=పరిమళముగల, లతా = తీఁగల యొక్క, వితాన=సమూహముచేత, వృత =ఆవరింపఁబడిన, లీలా = విలాసయుక్తమయిన, చంద్ర శాలా=శిరోగృహ ప్రదేశమందు, 'చన్ద్రిశాలా శిరోగృహమ్' అమ. ఉజ్జ్వల =ప్రకాశించుచున్న, నీల=ఇంద్రనీల మణిమయమయినదియు, ఆతత=విరివియైనదియు, అగు, వేదిపై = అరుఁగుమీఁద, మొగులుక్రేవక్ = మేఘముపొంత, మించు క్రొమ్మించు=అతిశయించుచున్నక్రొత్తమెఱుపో, నాక = అనునట్లు, నలువై =సొగసై, అత్తటిక =ఆసమయమందు, అత్తలోదరియుక = ఆస్త్రీయును, వీణా వాదనప్రౌఢిచేక =వీణవాయించుటయందలి నేరుపుచేత, చెలులక = చెలికత్తెలను, రంజిలక చేయుచున్నక =చొక్కించుచుండుటచేత, నృపసం సేవాపరుండు = వసురాజును నేపనేయుటయం దాసక్తుఁడయిన యానర్మసఖుఁడు, ఆత్మలోక =తనలో, ముందరిపద్యముతో నన్వయము.

తా. చక్కనితావులు గుబాళించుచున్న తీఁగలజొంపము లావరించి యున్న యొకమిద్దిమీఁది యింటియందుఁ, బ్రకాశించుచున్న యొక నీలమణియరుఁగుమీఁద, మబ్బుప్రక్కనున్న క్రొమ్మెఱుఁ గువలె సొగసుగులుకుచు నాచెలువ గూర్చుండి, యాసమయందు మిక్కిలి నేరుపుతో వీణవాయించి చెలికత్తెలను రంజింపుచుండఁగా నామంత్రిచూచి తన మనసులో,

మనుచరిత్రమున నాయిక 'అమలమణిమయ నిజమందిరాంగణమునఁ, దరుణ సహకారమూల వితర్దిమీఁద' నుండఁగా, ఇచటతావులు బుగులుకొను తీఁగలావరించియున్న మిద్దెటింటియందు నీలంపుజాతియరుఁగు పయిని ఈ నాయిక గూర్చుండుట తెలియునది. అలం. ఉహ.

సీ. తనకప్పు నెఱిగొప్పు కా ననె పూని గౌరీస,మాఖ్యమించ జనించి కా నట్టి యార్య
తనచాపలము చూపుకా లనె చూపి సిరులెల్ల,కడఁ జల్లవచ్చిన కా కమలపాణి
తనపాండిమము నవ్వు కా లనె యుంచి గాంధర్వ, మననికిఁదెచ్చిన కా హంసయాన
తనయదృశ్యత నడుకామనె తాల్చి సాంగయై, మొనసినయతనుస కా మ్మోహవిద్య
తే. గావలయునీవెలఁది దీని కా కాంతిగుణక,ళాభిరూప్యంబు లెఱిఁగించికాయామహేశు
నానగోద్ధారకుని నాత్ర కా జాధినాథు, జగన్మోహనునిఁదెత్తు కా ననుచుఁ జనియె.

అ. తనకప్పు=తన దేవామునలుపును, నెఱిగొప్పున నె=దట్టమయిన కేశపాశమందె, పూని = తాల్చి, గౌరీసమాఖ్య=గౌరియనెడి పేరు, మించక =అతిశయించునట్లుగా, జనించినట్టిఆర్య = పుట్టి నట్టి ఆర్యాదేవి అనఁగా పార్వతి. 'ఆర్యాదాక్షాయణీచైవ గిరిజా మేనకాత్మజా' అమ. గౌరవర్ణ ముగలదిగాన గౌరియనియు కులీనురాలుగాన 'ఆర్య' యనియుఁ జెప్పఁబడినది. గౌరవర్ణమనఁగాఁ బసుపుపచ్చన, 'అఙ్గైరఙ్గైః కనకకదళీకన్దళీగర్భగౌరైః' అని జయదేవుఁడు. గౌరవర్ణము శ్లాఘ్య ముగా స్త్రీకి వర్ణించుటచే నిచట ననుసంధింపఁబడెను. 'మహాకుల కులీనార్య సభ్య సజ్జన సాధవః' అని యార్యశబ్దమునకుఁ గులీనార్థము. పార్వతి నీలవర్ణయగుటయు 'గౌరి' 'ఆర్య' యను పేళ్లు గల దగుటయుఁ బ్రసిద్ధములు. ఇందుఁ గొప్పు కటికినల్లఁదనమును మేనిపసుపుచాయయుఁ గులీనత్వమును దెలియునది. తనచాపలము=తనయొక్క చపలత్వము, చూపులనే = చూడ్కులయందే, చూపి = కనఁబఱిచి, సిరులు=సంపదలను, ఎల్లకడక =అన్నిచోట్లను, చల్లక =వెదచల్లుటకు, వచ్చిన కమల

పాణి=పచ్చిన కమలపాణి=పచ్చినట్టి లక్ష్మీదేవి. సిరులనఁగాఁ గాంతి. కాంతిసంపదల నన్ని యెడలఁ బర్వఁజేయునట్టి కమలములవంటి హస్తములుగలదని యర్థాంతరము. లక్ష్మీ చంచలురాలును సంపత్ప్రదయుఁ గమలముచేతం గలిగినదగుటయుఁ బ్రసిద్ధము. దీనిచేత చూపులు బెళుకులగుటయు, కాంతిపెంపులు సొంపారుచుండుటయు చేతులు తామరలవలె నుండుటయుఁ దెలియునది.

తనపాండిమము=తనతెలుపును - తనమేనిధావళ్యమును, నవ్వులనె = నవ్వులయుండే, ఉంచి, గాంధర్వము=గానమును, అవనికిన్ =భూమికి, తెచ్చినహంసయాన = తీసికొనివచ్చిన హంసవాహనమునగల సరస్వతీదేవి యనియర్థము. సరస్వతి తెలుపును, గాంధర్వాభిమానిత్వమును హంసవాహనత్వమును బ్రసిద్ధములు. దీనిచే నాయికకు తెలినవ్వునుగాన విద్యాప్రౌఢియు హంసనడలవంటి మురిపపునడలును దెలియునది. తనయదృశ్యతన్ =తనయొక్క కనఁబడకపోవుటను, నడుమనె = మధ్యమందే, తాల్చి, సాంగయై=అవయవములతోఁ గూడినదై -ఆకారముగలదియై యనుట, మొనసి... విద్య—మొనసిన=పొడసూపిన, అతను = మన్మథునియొక్క, సమ్మోహవిద్య = సమ్మోహనవిద్య. అతను=అధికమయిన, సమ్మోహవిద్య=మోహనవిద్యగలదియని యర్థాంతరము. మిక్కిలియు మోహింపఁజేయునది యనుట, విద్యకు అదృశ్యత్వమును ఆకారరహితత్వమును విదితములు. దీనిచే నడుము సన్నఁదనమును, మోహోద్దీపకత్వమును దెలియునది.

ఈవెలఁది=ఈస్త్రీ, కావలయును. కాఁబట్టి, దీని...రూప్యంబులు—దీని=ఈచెలువయొక్క కాంతి=గౌరకాంతియు, గుణ=నిశ్చలగుణమును, కళా=సంగీతకళను, అభిరూప్యంబులు = చక్కఁదనమును, ఎఱింగించి=తెలిపి, అమ్మహేశున్ =శివుని-ఆమహాప్రభువుననిభావము. అనగోద్ధారకునిన్ = ఆమంథరధరుఁడయిన విష్ణువును,ఆకోలాహలపర్వతము నెత్తినవానిననిభావము. ఆప్రజాధినాథున్ = ఆబ్రహ్మను. 'స్రష్టాప్రజాపతిర్ధాతా' అమ. ఆజనపతిననిభావము. ఆజగన్మోహనునిన్ = జగత్తును మోహింపఁజేసెడి యామన్మథుని - జగన్మోహనాకారునని భావము, తెత్తున్ = తీసికొనివత్తును, అనుచున్, చనియెను.

నాయికను ఆర్యాదిశబ్దములచేఁ బార్వతిమొదలయినవారలుగా నర్థమగునట్లు అలవరించి అందుల కనురూపముగా వసురాజును మహేశాదిశబ్దములచే ఈశ్వరాదులుగాను బొందుపఱిచి చెప్పినాఁడని తెలియునది. ఈతఁడే యామెకుఁ దగినభర్తయని వ్యాకూతము. ఇక్కడ 'తనకప్పు నెఱిగొప్పున...జనించి'నదని కాంతిని బాయనేరక కొప్పున వహించుటను జెప్పుటచేతఁ గాంతికి సార్వకాలికత్వమును, 'సిరులెల్లకడఁజల్లుటను' జెప్పుటచేత శ్రీప్రదత్వరూపగుణమునకు సర్వవిషయకత్వమును, గాంధర్వకళకు స్వర్గభూలోకములురెంటను ప్రకాశంబును, సాంగయై మొనసినదన్నందున అభిరూప్యమునకు సద్భావమునకు తెలియునది. మఱియు 'తనకప్పు నెఱిగొప్పునసెపూని'యన్నందునఁ గొప్పునకతిశైల్యమును 'తనచాపలము చూపులసెచూపి' యన్నందున వీక్షణముల కతిచాంచల్యమును, 'తనపాండిమము నవ్వులనె యుంచి' అన్నందున నవ్వునకు ధావళ్యమును 'తనయదృశ్యత నడుమనె తాల్చియన్నందున మధ్యమున కతిసూక్ష్మత్వమును వ్యంజితములుగాన దీనిచే నత్యంత సౌందర్యము ద్యోతితము.

ఇట ఉపమేయమగు గిరికను గౌర్యాద్యుపమానములుగా ఆరోపించిచెప్పుటచే రూపకము.ఉపమేయమునకు ఉపమానములకంటె నొక్కఁడ సరసంబగు న్యూనత్వమును ఆధిక్యము జెప్పుటచే నిదిఅధికారూఢవైశిష్ట్యరూపకము; గౌర్యాదిశబ్దగతశ్లేషానుప్రాణితము. దీనినే విశేషోక్తియనివామనుఁడు 'కావలయు'ననుటఉత్ప్రేక్షావాచకముగాగ్రహించినచోఉత్ప్రేక్ష. ఆర్యాదిశబ్దములకనురూపముగాను సాభిప్రాయముగాను మహేశాదిశబ్దముల సంఘటించుటచే సమమును పరికరమును నలంకారములు.

తా. ఈపడఁతి దేహము నలుపును గొప్పనందే తాల్చి గౌరియై (గౌరవర్ణముగలదై) పుట్టిన ఆర్యాదేవి (కులీనురాలనుట); తనచంచలత చూపులందేనెఱపి సంపదల నన్నియెడల వెదచల్లవచ్చిన కమలపాణి (లక్ష్మియు, కమలములవంటి చేతులుగలదియు); తనతెలుపునునవ్వులయందేయుంచిగాన మును భూమికిఁదెచ్చిన హంసయాన (సరస్వతి హంసనడలుగలది)తనకనఁబడమిని మధ్యమందేతాల్చి యాకారముతోఁ బొడసూపిన మన్మథునిమోహనవిద్య;కావలయును. కానదీనికాంతినిశ్చలగుణాదుల నెఱింగించి యిందులకెల్ల ననురూపములయిన లక్షణము గలయావసురాజును దెచ్చెద నని పోయెను.

చ. చని విభుఁ గాంచి పల్కఁ బల శ్రీ శాసనసన్నిభ నీదుపంపునం
బనివిని తీవగుం పసక శ్రీ పాండురశైకతనిర్ఝరీతటం
బనక దరీపుటం బనక శ్రీ యన్నియు నారసి యొక్కచో వినూ
తనలవలీలతావళుల శ్రీ తావులతావల మయిన తావునన్. 28

అ. చని=పోయి, విభుఁ=ప్రభువయిన వసురాజును, కాంచి=చూచి, పల్కఁ=ఇట్లు పలి కెను. ఏమనియనఁగా, బలశాసన సన్నిభ=ఇంద్రునికి సమానుఁడయినవాఁడా, నీదుపంపునఁ = నీ యాజ్ఞచేత, పనివిని=పోయి, తీవగుంపుఅనక=పొదరిండ్లనికాక, పాండు...తటంబు—పాండుర = తెల్లనయిన, శైకత=ఇసుకదిన్నెలుగల, నిర్ఝరీ=నదులయొక్క, తటంబనక = గట్టుఅనికాక, దరీ పుటంబనక=గుహయనికాక, అన్నియుఁ=సమస్తమును, ఆరసి=వెదకి, ఒక్కచోఁ = ఒక్కస్థల మందు, విను..తావలము—వినూతన=మిక్కిలి క్రొత్తలయిన-చాల సుకుమారములయిన అనుట, లవలీలతా=ఏలకి తీఁగలయొక్క, ఆవళుల=గుంపులయొక్క, తావుల=పరిమళములకు, తావలము = స్థానము, ఐనతావునఁ=ఐనట్టిప్రదేశమందు, ముందటిపద్యముతో నన్వయము.

తా. మంత్రిపోయి రాజును 'ఇంద్రసమానుఁడా! నీవు పంపఁగాఁబోయి దారిలోఁబొదరిండ్లని కాని తెల్లనియిసుకతిన్నెలుగల యేటిచరియని కాని గుహయనికాని చూడక యన్నింటిని వెదకి యేలకితీఁగల జొంపముల వాసనలు బుగులు కొనుచున్న యొకస్థలమందు.

శా. నాళీకాకరతీరసారకదళీ శ్రీ నారంగపూగావళీ
పాళీవాసిత మయినకోనఁ గని యా బల్కోనలో గానలో
లాళీప్రేరకరత్న కోరకమయూ శ్రీ ఖాళీసమాలీఢ మా
కేళీధామముఁ గంటి భూరమణ యా శ్రీ కేళీనివాసంబునన్. 29

అ. నాళీక...వాసితము—నాళీకాకర=తామరకొలనియొక్క, తీర = దరియందు, సార = యోగ్యమయిన, కదళీ=అరటులయొక్కయు, నారంగ=నారింజచెట్లయొక్కయు, పూగ=పోఁక చెట్లయొక్కయు, ఆవళీ=సమూహముయొక్క, పాళీ=చొకముచేత, వాసితము = పరిమళింపఁజేయ బడినది, ఐనకోనఁ కని, ఆబల్కోనలోఁ=ఆపెద్దకోనయందు, గాన...సమాలీఢము—గానలోల= ఝుంకారరూప మయినగానమం దాసక్తములయిన, అళీ=తుమ్మెదలను, ప్రేరక=పురికొలుపుచున్న, రత్నకోరక = మణిమయములయిన మొగ్గలయొక్క, మయూఖాళీ = కిరణ సమూహముచే, సమా లీఢము = వ్యాప్తమయినది, కేళీధామము = అగునట్టి క్రీడాగృహమును, కంటిఁ = చూచితిని, భూరమణ = రాజా, ఆకేళీనివాసంబునఁ = ఆక్రీడాగృహమునందు, మనుచరిత్రమందలి 'తావుల్ క్రేవలనల్లిబిల్లిగొను కాంతారము' 'చెంగలువ కేదారంబుతీరంబు' 'చలియిసుకవెట్టు' 'గానఘూర్ణిత మగు నొక్కకోన' యను వీనికి బదులుగా, కదళీనారంగపూగావళులును, చెంగలువయారికలును, గానలోలాళీ...సమాలీఢత్వములు జెప్పంబడినవి.

తా. ఒక తామరకొలనునుజేరితిని. దానితీరమున నరటిచెట్లయు నారింజచెట్లయు పోక చెట్లయు తోరపులుండెను. ఆ చెట్లవాసనలు గుబులుకొనుచున్న యొకతోనను జూచితిని. ఆతోనలో నొక క్రీడాగృహము గనుపట్టెను. అందు మణిమయములయిన మొగ్గల కిరణసమూహములంతటను బ్రసరించియుండెను. ఆ మొగ్గలను నిజములయిన మొగ్గలుగాదలచి జుంజుమ్మని పాడుచు తుమ్మెదలు వ్రాలుచుండెను. ఆ క్రీడాగృహమునందు.

ఇట తుమ్మెదలను బ్రేరించుచున్నవనుటచే నామణికోరకములు నిజములయినవానివలె నగపడునట్లు చేసినపనితనమునుచ దమ్మాలమున మందిరరచనయొక్క శిల్పనైపుణియు వ్యంజితములు. భ్రాంతిమంతము గమ్యము.

సీ. వలుదగుబ్బలు ప్రసేకవకవృత్తి దగుగుబ్బ, కాయల కపరంజి కచాయలొసగ
లలితాంగుళీదళం కబులు సమేళము లైన, సారెలపైరాగ కసంపద లిడ
బాణికంకణరుతుల్ కప్రాణానుబంధంబు, గల తాళగతి కను కగ్రహము లీన
నాలాపభంగి య కత్యక్తసంవాదిసమస్వరంబులకు గ్రా కమంబు లునుప
తే. బ్రచురతానామృతముల మూకర్చనలచేన, చేతనంబులు చేతన కరీతి దనర
జేతనంబు లచేతనకభాతి నొనర, వీణ వాయించు నొకయలి కవేణి గంటి. 30

అ. వలుదగుబ్బలు=వట్రువలయిన గుబ్బపాలిండ్లు, ప్రసేవకవృత్తిక = ప్రసేవకమనగా కరివె యనెడివీణావయవము-కరివెయొక్క వ్యాపారముచేతనని యర్థము. 'కకుభస్తుప్రసేవకః' అమ. శ్రేష్ఠుడయిన సేవకునియొక్క వ్యాపారముచేతనని యర్థాంతరము. మంచిసేవకునివలె పరిచరించునట్టిదనుట. తగుగుబ్బకాయలకుక —తగు=అట్టివృత్తికిచ దగినట్టి, గుబ్బకాయలకు=వీణకువేసినకాయలకు, అపరంజిచాయలు=అపరంజిబంగారురంగులను, ఒసంగక =ఇయ్యగా, ఇది రెంటికినిసాధారణపదము-చన్నులు తమకు గుబ్బకాయలు మిక్కిలియు నుడిగముచేయుటకు సంతోషించి దానికిచ దమ మేలిబంగారు రంగునిచ్చినవనుట. పాలిండ్లను వీణకాయలొరయు చుండగా వాని మేలిబంగారుచాయ లాకాయలమీదచ బ్రసరించి బంగారురంగు వేసినట్లున్నవనుట. వలుదగుబ్బలు గుబ్బకాయలకంటె మిక్కిలి వట్రువలై యంగముచూపుచుండె ననుట వ్యంజితము.

లలితాంగుళీదళంబులు-లలిత=ఒప్పుచున్న, అంగుళీదళంబులు=చిగురుటాకులవంటిప్రవేళ్లు, సమేళములు=మేళమనగా ఆయారాగములకు ననుగుణముగా స్వరస్థానములయందు మెట్లుకుదిరికపటిచుట-అట్టి మేళముతోగూడికొన్నవని యర్థము. సమేళములనగా కూడియున్నవని యర్థాంతరము. సారెలపైక =మెట్లమీద, రాగసంపదలు=రక్తిమయొక్క సమృద్ధులను-లేక రాగములయొక్క సంపదలను, ఇడక =ఉంపగా-కలిగింపగానని యర్థము. అనగా అంగుళులచేత వీణమెట్లపయిని దీగలను వాయించునపుడు, అంగుళులు తమ సహజరక్తిమచేత మెట్లను ఎఱ్ఱవాఅగజేసినవని కాని లేక అంగుళులమొనలచేత దీగలమీద వాయింపగా రాగములు పుట్టుచున్నవి; కనుక రాగములు గలుగునట్లుగా జేసినవనికాని భావము. రాగసంపదలననగా అనురాగసంపదల నియ్యగా నని యర్థాంతరము. చిగురుప్రవేళ్లు, తమతో చెలిమిగా సారెలుగూడికొన్నవి గాన యాచెలికారమును బట్టి వానియం దనురాగము పెంపులు నింపినవనుట.

పాణికంకణరుతుల్ -పాణికంకణ = చేతికడియములయొక్క, రుతుల్ = ధ్వనులు, ప్రాణా ...తాళగతికి —ప్రాణములనగా 'కాలో మార్గఃక్రియాజ్ఞాని గ్రహోజాతిఃకళాలయఃయతిఃప్రాణాఃస్మృతాఃక్రమాత్' అమ. కాలము, మార్గము, క్రియ, జ్ఞాని, గ్రహము, జాతి, కళ, లయ, యతి, ప్రాణములు అనునవి క్రమముగా స్మృతములు. ఇవి సంగీతశాస్త్రమునకు సంబంధించినవి. ప్రాణానుబంధంబు=ప్రాణములతో సంబంధించినది, తాళగతి=తాళమనగా సంగీతమున కాలమానము. ఇది రెండువిధములు-మార్గతాళము, దేశితాళము. మార్గతాళము=నిమిషకాలమున 240 అక్షరములు పలుకుతాళము. దేశితాళము=నిమిషకాలమున 480 అక్షరములు పలుకుతాళము. ఇవి రెండును ప్రాణములతో సంబంధించినవి. ఇవి రెండును ప్రాణములవలె ముఖ్యములు. ఇవి రెండును ప్రాణములవలె ముఖ్యములు. ఇవి రెండును ప్రాణములవలె ముఖ్యములు

ప్రస్తారకశ్చైవ తాళప్రాణా దశస్మృతాః' కాలము, మార్గము ,క్రియ, అంగము, గ్రహము, జాతి, కళ,లయ,యతి, ప్రస్తారము, అనునివి పదియును తాళ ప్రాణములు. ప్రాణఅనుబంధంబు=అట్టిప్రాణములయొక్క సంబంధమని యర్థము. ప్రాణమైత్రియని యర్థాంతరము-కల తాళగతికిన్ = గలిగినట్టి తాళప్రచారమునకు, అనుగ్రహములు - అనుగ్రహములనఁగా గీతము తాళము సముగా నడచునట్టి సమగ్రహములు. అట్టిసమగ్రహములను, ఈనన్ = కలిగింపఁగా ననియర్థము.

'గీతాతీతే త్వతీత స్స్యాత్తాళాతీతే త్వనాగతః ।
సమస్సమగ్రహశ్చైవ విషమో విషమగ్రహః'

అనుగ్రహములనఁగా ప్రసాదములు నగునుగాన ప్రసాదముల నిచ్చుచుండఁగానని యర్థాంతరము. తాళముతనకుఁ బ్రాణమిత్రముగాన దానియెడ ననుగ్రహముచేసినదియని చమత్కారము.

ఆలాపభంగి = రాగసంచారమార్గము, అత్యక్త...స్వరంబులకున్ - అత్యక్త = అసంత్యక్త నామకములయిన, 'అసంత్యక్తాస్సమాజ్ఞేయాః సంత్యక్తావిషమస్వరాః' అని సంగీతప్రామాణికవచనము. సంవాది = అమాత్యసంజ్ఞగలిగిన 'చతుర్విధాస్స్వరావాదీ సంవాదీచవివాద్యపి। అనువాదీచ వాదీతు ప్రయోగే బహుళస్వరః। వాదీరాజాస్వరస్తస్య సంవాదీస్యాదమాత్యవత్ । శత్రుర్వివాదీ తస్యస్యాదనువాదీతు భృత్యవత్' సమ=సమసంజ్ఞగల, స్వరంబులకున్ = షడ్జపంచమాదిసప్తస్వరంబులకని యర్థము. శ్రుత్యనన్తరభావీయ స్స్వరోఽనురణనాత్మకః। స్వతోరజ్జయతి శ్రోతృచిత్తం సస్వరఉచ్యతే' అనియు 'స్వయం రజ్జయతే నాదస్సస్వరఃపరికీర్తితః' అనియును స్వరలక్షణము. అత్యక్త=పరిత్యక్తములుకాని, సంవాది=సమ్యగ్వాదముగల, సమ=వైషమ్యరహితములయిన. స్వరంబులకున్ =కంఠనాదముగలవానికి - అనఁగా ఏకరీతిని సమభావముచేత మంచిమాటలాడెడువానికని యర్థాంతరము. గ్రామంబులు=గ్రామములనఁగా స్వరసమూహములు, వానిని, ఉనుపన్ =ఉంపఁగా-ఇయ్యఁగానని యర్థము. యథాకుటుమ్బినస్స్వే స్వేకీభూతా భవన్తిహి। తథాస్వరాణాం సన్దోహో గ్రామ ఇత్యభిధీయతే' అని గ్రామలక్షణము. మాన్యపుగ్రామములియ్యఁగానని యర్థాంతరము. తనతోనెపుడు మంచిమాటలాడుటకు మెచ్చి గ్రామము లిచ్చినవనుట.

ప్రచుర...ములన్ - ప్రచుర=బహుళములయిన, తాన+అమృతముల=అమృతమువంటి తానములచేతను, మూర్ఛనలచేన్ = సప్తస్వరములయొక్క ఆరోహణావరోహణములచేతను, 'క్రమాత్స్వరాణాంసప్తానామారోహాచ్చావరోహణమ్।మూర్ఛనేత్యుచ్యతే గ్రామస్తా ఏతాస్సప్తసప్తచ'అని మూర్ఛనాలక్షణము. అచేతనంబులు = ప్రాణములేనివి - దారుశిలాదులనుట, చేతనరీతిన్ = చేతనములయినవానివలె-అనఁగా మనుజ పశుపక్ష్యాదులవలె, తనరన్ =ఒప్పఁగా, చేతనంబులు = ప్రాణములు గలవి-అనఁగా మనుష్య పశుపక్ష్యాదులు, అచేతనభాతిన్ = ప్రాణములేనివానివలె-దారుశిలాదులవలె, తనరన్ =ఒప్పఁగా, వీణ, వాయించు ఒకయలివేణి = వాయించునట్టి ఒకస్త్రీని, కంటిని.

గాన మహిమచే అచేతనములయినతాలు గరఁగుటయు ప్రొళ్లుచిగురించుటయు, చేతనములయిన మనుష్యపశుమృగాదులు పారవశ్యమునొంది నిశ్చేష్టితములయి యచేతనములవలె నుండుటయుఁ గనిసంకేతసిద్ధము. తానామృతములు మూర్ఛనలు నను రెంటిచేతను అచేతనము చేతనరీతిని చేతన మచేతనరీతిని దనరునని యర్థము. అమృతముచే అచేతనము సచేతనమగుటయు మూర్ఛన (అనఁగా మూర్ఛ)చే సచేతన మచేతనప్రాయమగుటయు సిద్ధము. కాన తానామృతములచే అచేతనంబులు చేతనరీతిని మూర్ఛనలచే చేతనంబు లచేతనభాతిని దనరునని శబ్దశక్తిచే అర్థాంతరము. ఇట ప్రసేవకవృత్తి సమేలములు మొదలగువానికి దాసత్వము కూడికమొదలయిన యర్థాంతరములు

పచరించి, తదనుగుణములగు అపరంజి చాయలొసఁగుట రాగసంపదలిడుట మొదలగువానికి, దాస త్వాదులకు మెచ్చి యపరంజియిచ్చుట యనురాగము నెఱపుట మొదలయిన యర్థాంతరములను నిబంధించినాఁడు. మఱియు మనుచరిత్రమున నాయికాప్రథమసందర్శనమును వర్ణించు 'తతనితంబాభోగధవళాంశుకములోని'యనుపద్యమునుజూచి దీనిని రచించినట్లున్నది. కాన యందలి 'కాయలుత్తుంగకుచపాళిన త్తమిల్ల' ననుటకు 'వలుఁద...లొసఁగ' ననియు 'తరుణాంగుళీ భూతతంత్రీస్వనంబు' నకు 'లలితాంగుళీ...రాగసంపదలిడ' ననియు 'ఆలాపగతి'కి 'ఆలాపభంగి' యనియు 'కటకఝుణఝుణధ్వనిన్భాసి తాళమానములుగొలుప' ననుటకు 'పాణికంకణ...లీన' ననియుఁ జెప్పఁబడినవి.మఱియు 'తరుణాంగుళీరుచుల్ దంతపుసరకట్లనింగిలీకపు వింతరంగులీన' ననుటయే మూఁడవపాదమున భంగ్యంతరమున వెలయింపఁబడియున్నదనవచ్చును. ఇందలినాయికయున్నకోనయు చేతివీణయుఁ బెద్దనవరూధినికిని సమకట్టినాఁడు.

తా. నే నొక చెలువను జూచితిని. ఆబిడ వట్రువగుబ్బలు తమహత్తియున్నవీణకుఁ గరివెగానున్న కాయలకు బంగారుచాయ గలిగించుచుండెను. చిగురాకువంటి మెత్తనిఱ్వేళ్లు సరకట్లమీఁద రాగములను గుదురుపఱచుచు మెలఁగునపుడు తమ కాంతిచే వాని నెఱ్ఱనివిగాఁ జేయఁగా, చేతి కడియముల ధ్వనులు, తానగతికి సముగా శ్రుతినిచ్చుచుండఁగా, రాగము లాలాపించుఘక్కి-సమస్వరములను గుంపులుగొనఁ జెలంగింపఁగా, నమృత ప్రాయములయిన తానములచేతను మూర్ఛనలచేతను నచేతనములు చేతనములవలెఁ గరఁగఁగా చేతనము లచేతనములవలెఁ జొక్కి-ప్రొను పడఁగా వీణ వాయించుచుండెను. అల. 'ప్రసేవక వృత్తిగల' ఇత్యాదిహేతువులచే 'అపరంజిచాయలొసంగుట' ఇత్యాదులను సమర్థించుటచేత శ్లేషమూలకమగు కావ్యలింగము. మఱియు నిందు ప్రభువు సేవక స్నేహితాదుల పట్ల నడచుకొను రీతి వ్యంజితము గాన సమాసోక్తియు.

క. నరరాజకన్యలును గి,న్నరరాజకుమారికలు ఫణాధర విద్యా
ధర వీణాధర శోణా, ధరలును నాతరుణిఁ బోల్పఁ దగరు నరేంద్రా. 31

అ. నరేంద్రా! నరరాజకన్యలును=మనుజపతులయిన రాజులయొక్క కొమార్తెలును, కిన్నరరాజకుమారికలును = కిన్నరశ్రేష్ఠులయొక్క కొమార్తెలును, ఫణా...ధరలను—పణాధర=పన్నగులయొక్కయు, విద్యాధర=విద్యాధరులనెడి దేవజాతి వారియొక్కయు, వీణాధర=వీణను దాల్చిన-వీణనువాయించునట్టి, శోణాధరలును = ఎఱ్ఱని క్రిందిపెదవిగలస్త్రీలును, ఆతరుణిన్ =ఆచిన్నదానిని, పోల్పన్ != పోలికసేయుటకు, తగరు = అర్హులుగారు.

రా. రాజా!మనుష్యరాజులకన్నెలను కిన్నరశ్రేష్ఠులకన్నెలను పన్నగులయు విద్యాధరులయు కన్నెలను వీణవాయించువారుగలరుగాని యందెవ్వరు నాచెలువతోసాటిసేయ నెంతమాత్రముదగరు.

తే. మేటిజమ్మేటియసటఁగ్రొమ్మించుమించు,బొదివి మదనప్రతాపాగ్నిఁగ్రేబుటము వెట్టి
తమ్మిగద్దియదాకటఁగ్రమ్మి యట్టి, కొమ్మఁ గావింపఁబోలు నెగ్గొత్తమ్మిచూలి. 32

అ. నెగ్గొత్తమ్మిచూలి=పద్మమునందుఁబుట్టిన బ్రహ్మ, మేటి...యసటన్ —మేటి=శ్రేష్ఠమయిన, జమ్మేటి=జంబూనదియొక్క,అసటన్ =బురదచేత - జంబూనది బురద బంగారమేగనుక బంగారపు బురదచేత,బొమ్మలు మొదలగువానిని నిర్మించుటకు మొదట మన్నుగావలయునుగాన,యీమంటికిబదులుగా జంబూనదిలోని బంగారుమయమయినమట్టిని జేకొన్నాడని యాశయము.గ్రొమ్మించు మించున్ = క్రొత్త మెఱపుయొక్క కాంతిని,పొదివి=పొదిఁగినవాఁడై, మదన...గ్నిన్ —మదనప్రతాప=మన్మథునియొక్క ప్రతాపమనెడు, అగ్నిన్ =అగ్నియందు, పుటమువెట్టి=పుటమువేసి, తమ్మిగద్దియ దాక

టక్ ...తమ్మిగద్దియ=తామరపువ్వులో నుండెడి దుద్దుఅనెడి, దాకటక్ -దాకలిమోఁద, గ్రమ్మి = కమ్మిసాగించి, అట్టికొమ్మక్ =అటువంటి స్త్రీని, కావింపఁబోలుక్ =నిర్మించి యుండునేమో.

మొదట మెఱుపుఁదీఁగయే యత్యంతము ప్రకాశించుచుండునది; దానిని బంగారు మట్టిలోఁ బొదివి పుటము పెట్టుటచే, దానికాంతి మోఁదు మిక్కిలి యతిశయించిన దగుచున్నది. పిదప దానిని బంగారు పసిమిచాయగల తామరదుద్దుమోఁదఁ గమ్మి సాగించి చేయుటచేత నాచెలువ దేహకాంతి మటింతపసపురంగును బొందుచున్నది. అనఁగా నది మెఱుపుఁదీఁగకంటెమిక్కిలి యతిశయించిన ధాళధళ్యమును, మేలిబంగారు చాయకంటె మిక్కిలి యతిశయించిన పసిమినిగ్గును గలిగియున్నదని భావము. లోకమందు సామాన్యముగాఁగల స్త్రీలకులేనట్టి కాంతియు ధాళదళ్యమును గలిగియుండు నిది యీవిధమయిన బ్రహ్మసృష్టియగు నేమోయని యుత్ప్రేక్ష. ఇదియె లోకోత్తర చమత్కార కారి కావ్యసృష్టి. 'నేరేఁటియసల్ దెచ్చి నీరజాళు సానఁబట్టిన తాపొడిచల్లి మెదిసి, పదను సుధ నిడిచేసెనో పద్మభవుఁడు, వీనిఁగాకున్నఁగలదె యీమేనికాంతి' అను మనుచరిత్రమునందలి నాయకసృష్టికై యలవరించిన సామగ్రులవలెనే యిచటను సామగ్రులు సమకట్టుట తెలియునది.

'సాటి జంబేటిజంబాలజాలమునకుఁ, బాటి నూత్నహరిద్రావిభంగమునకుఁ
దరము సౌదామనీ ధామధామమునకు, గరము పొలుపొందు దీనియంగములకాంతి'.(శృం.శై)

సీ. వనితపాదములుప్ర కాళంబు లైమించుఁ, గటి యచలాభోగ కలనఁ బొదలు
పడఁతిగుబ్బలు మీఱు భద్రకుంభనిరూఢి, వదన మబ్జఖ్యాతి వదల కొనరుఁ
గలికిచెక్కులు చంద్ర ఖండంబు లైపొల్చుఁ,గన్నులు రాజీవ గణన గాంచు
వెలఁదివేనలి నీల విషధరంబై తోఁచుఁ, దనువెల్లఁ గాంచనం బనఁగనెసఁగుఁ
తే. బగడమిగురాకు నిలఁజట్టుఁబనఁటులఁగకరి,కుంభములఁదమ్మినెలనెలకూనఁగపుర
మబ్జములమీల మొగులుఁగాలాహిఁబసిఁడి,సంపెఁగలఁగూర్చినలువనిర్మింపఁబోలు.

అ. మరల ననన్యస్త్రీసాధారణమయిన పరికరముచేతనే బ్రహ్మనిర్మించినట్లుత్ప్రేక్షించుచున్నాఁడు. వనితపాదములు=ఆచెలువయొక్క యడుగులు, ప్రవాళంబులై =పగడములును చిగురుటాకులునై-ఆరెంటినిబోలినవైయనుట, మించుక్ =అతిశయించునని యర్థము. 'ప్రవాళోస్త్రీకిసలయేవీణాదణ్డేచవిద్రుమే' అన్నట్లు ప్రవాళమనఁగాచిగురును బగడమును-పగడముల యొట్టిదనమును జిగురులమెత్తదనముగలిగియున్నవని భావము. కటి=పిఱుఁదు, అచలా...కలనక్ —(అచలా=భూమియొక్కయు, అచల=పర్వతముయొక్కయు), ఆభోగ=పరిపూర్ణతయొక్క, కలనక్ =సంపత్తిచేత, పొదలుక్ =ఒప్పును-భూమియొక్క విశాలత్వమును పర్వతముయొక్క ఔన్నత్యమును గలిగియున్నవని భావము. 'అచలా వసుధాయాం స్యా దచలఃశైలకీలయోఃశ' మేదిని.

పడఁతిగుబ్బలు=ఆచిన్నదాని గుబ్బచన్నులు, భద్రకుంభనిరూఢిక్ - భద్రకుంభ=మంగళకుంభములగు సువర్ణకలశములయొక్కయు, భద్రకుంభ =భద్రజాతిగజముల కుంభములయొక్కయు, నిరూఢిక్ =ప్రసిద్ధిని, మీఱుక్ =అతిశయించును. బంగారుకలశములందలి కాంతియు గజకుంభముల యందలి సమస్థితియును గలిగియున్నవని భావము. వదనము=ముఖము, అబ్జఖ్యాతిక్ —అబ్జ=తామరలయొక్కయు చంద్రునియొక్కయు, ఖ్యాతిక్ =ప్రసిద్ధిని, వదలక=విడువక, ఒనరుక్ = ఒప్పుచుండును. తామరలయందలి చక్కందనమును బరిమళమును చంద్రునియందలి కాంతియుఁ బ్రసన్నతయుఁ గలిగియున్నవని భావము.

కలికిచెక్కులు=ఆస్త్రీయొక్క చెక్కిళ్లు, చంద్రఖండంబులై =చంద్రుని తునుకలై - కర్పూరపుఁ దునుకలై -చంద్రునితునుకలవంటివియు కర్పూరపుఁ దునుకలవంటివియునై, పొల్చుక = ప్రకాశించును. చంద్రశకలములందలి నిగనిగమెఱయు కాంతియు, కర్పూరశకలములయందలి పరిమళమును నిద్దమును గలిగియున్నవని భావము. 'చన్ద్రిఃకర్పూరకాంపిల్ల సుధాంశు స్వర్ణ వారిషు' మేదిని. కన్నులు=ఆస్త్రీ నేత్రములు, రాజీవగణనక - రాజీవ=తామరలయొక్కయు, బెళుకుచేఁపలయొక్కయు, గణనక = ప్రఖ్యాతిని, కాంచుక = పొందును. కమలదళములందలి విశాలత్వదీర్ఘత్వములును బెళుకుచేఁపలయందలి తళుకులును గలిగియున్నవని భావము. 'రాజీవం నళినే నాతు భేదే హరిణమీనయోఃఁ మేదిని.

వెలఁదివేనలి=ఆస్త్రీయొక్కజడ, నీలవిషధరంబై =నల్లనిమేఘమువంటిదియు - కృష్ణసర్పమువంటిదియునై, తోఁచుక =కనఁబడును. మేఘమందలి స్నైల్యమును పఱపును, కృష్ణసర్పమందలి నిడివియు ఆఁదోఁకయును గలిగియున్నవని భావము. విషాత్వతివిషాయాం స్త్రీ విషంతు గరళేజలే' నానార్థ. తనువు ఎల్లక =ఆస్త్రీయొక్క శరీరమంతయు, కాంచనంబు=బంగారము సంపెంగయును, అనఁగక =అనునట్లుగా, ఎసఁగుక =ఒప్పును. బంగారమువంటి పచ్చనికాంతియు సంపెంగపువ్వుల పరిమళమువంటి పరిమళమును గలిగియున్నదనిభావము. బంగారము పేళ్లన్నియు సంపెంగకును జెల్లును.

కాఁబట్టి, పగడము ఇగురాకును=పగడమును జిగురాకును, ఇలచట్టు = భూమిని పర్వతమును, పనఁటులు కరికుంభములుక =కలశములును గజకుంభములును, తమ్మిసెల=తామరను చంద్రునిని, సెలకూనక కపురముక =బాలచంద్రునిని-కర్పూరమును, అబ్జములుమ్రోలు=కమలములనుబెళుకుచేఁపలును, మొగులుకాలాహి=మేఘమును కృష్ణసర్పమును, పసిఁడిసంపెఁగలక =బంగారమును సంపెంగపువ్వులును, కూర్చి=జతచేసి, నలువ=బ్రహ్మదేవుఁడు, నిర్మింపఁబోలు=సృజించియుండవలయును. సీసమునందలి ప్రవాళాద్యుపమానపదముల కొకొక్కకటికినిగల రెండేసియర్థములు కవి తానే యీ గీతియందుఁ దెలుపుట తెలియునది. ఇందాపాదమస్తకము క్రమముగా వర్ణనము. అలం. శ్లేషసంసృష్టోత్ప్రేక్ష.

తే. వదనవనజహృతాంశు సగర్వస్వుఁడగుచుఁ, గుందునిందుని దరహాసకందళమున
మనుపుమనిపాదములవ్రాలికచననివిధుని, కొమ్మలనంతిమృదునఖాంకురములమరు.

అ. ఇట్లాపాదమస్తకము సమష్టివర్ణనముచేసి యిపుడొక్కొక్కటిగావేఱువేఱవర్ణింపఁబూని తొలుత నఖములను వర్ణించుచున్నాఁడు. వదన...సర్వస్వుఁడు—వదన=ముఖమనెడు, వనజ=తామరచేత, హృత=హరింపఁబడిన, సర్వస్వుఁడు=యావద్ధనము గలవాఁడై, కుందు నిందునిక =స్రుక్కుచున్న అనఁగా కృశించుచున్న చంద్రుని - ఇక్కడ వనజమును జయించిన చంద్రునకు వనజముచేతనే సర్వధనాపహరణమగుట యత్యంత దుఃఖకరమని తెలియునది. దరహాసకందళమునక =చిఱునవ్వుయొక్క మొలకచేత, మనుపుము అని=వృద్ధిఁబొందింపుమని - అనఁగా దరహాసము వెన్నెలవంటిదిగనుక దీనిచేత నంశుహీనుఁడయిన చంద్రునిఁ గాంతియుక్తునిఁగాఁ జేయుమనిభావము. హాసమునందును దరహాసమును, ఆదరహాసమునందును కందళమునే ప్రార్థించుటను, జెప్పుటచే కందళమునకే చంద్రునిఁ బోషించునంతకాంతి పెంపుగలిగియుండుటచేనిఁక హాసమయొక్క ధావళ్యకాంతిసంపత్తిని జెప్పనేలయనితెలియునది. పాదములక =అడుగులమీఁద, వ్రాలి=పడి, చనని...కొమ్మలు-చనని=లేచిపోవకున్న, విధునికొమ్మలు=చంద్రునిభార్యలు-అనగా నక్షత్రములు, అనక =అనునట్లు, ఇంతి=ఆస్త్రీయొక్క, మృదు=మెత్తనివయిన, నఖ అంకురములు= మొలకలవంటి గోళ్లు, అమరుక =ఒప్పును.

తన కందళమాత్రముచేతనే చంద్రునికినిగాంతిసంపత్తిగూర్చునంతటిహాసముయొక్కధావళ్యాతిశయమునిరతిశయమనివ్యంజితము. పద్మముచంద్రునికివిరోధిగనుకనదియాస్త్రీవదనరూపమునఁదోఁచి

చంద్రుని సర్వస్వము నపహరించినదనియు, సామాన్యములగు వనజములు చంద్రునిచేఁ గాంతిదూలఁగా, ఈవదనవనజము చంద్రుఁ జే కాంతిదూలించినది గాన సర్వాతిశాయియనియు వ్యంజితములు. అనఁగా నా స్త్రీయొక్క ముఖము తామరవలెఁ దులకించుచున్నదనియు చంద్రుని జయించినదనియు, చిఱు నవ్వు వెన్నెలవలె నున్నదనియును, పాదనఖములు నక్షత్రములవలె నున్నవనియును, ఫలితార్థము. పాదములందు జన్మసిద్ధములై వీడకుండు తెల్లనిగోళ్లను పాదములంబడి లేచిపోక ప్రార్థించు చంద్రుని భార్యలుగా (నక్షత్రములు)గా నుత్ప్రేక్షించినాఁడు, వదనవనజము చంద్రునిఅంశు 'సర్వస్వము'ను హరించుటయు తన్నుజయించుచంద్రుని నత్యంతముగాఁ దిరస్కరించుటయు, వదనముయొక్క యత్యంత సౌందర్యాతిరేకమును ధ్వనింపఁజేయుచున్నది. దరహాసకందళ మాత్రమున హృతాంశు సర్వస్వుఁడగు చంద్రునిమనుపంజెప్పుట.

చ. ఈయెలదీఁగఁబోఁడి కృప ♦ యేర్పడఁగాఁ దనలేఁతనవ్వులో
వేయవపా లపాంగముల ♦ వెంటఁ బ్రసాదముచేసినట్టినిశా
నాయకుఁ డెంతయుం బ్రియము♦నం గయిరోఁడొకొ నాల్గుదిక్కులం
బ్రాయపుఁజంద్రికల్ వడసి ♦ పాఱఁగ వైచుచు నప్పదార్థమున్. (శృం. నై.)

అను శ్రీనాథుని దమయంతీదరహాస వర్ణనముఁ బోలుట తెలియునది.

తా. ఆ స్త్రీయొక్క ముఖమనెడి పద్మముచేతఁ దనకిరణ సర్వస్వమును బోఁగొట్టుకొన్న వాఁడై చంద్రుఁడు కృశించుచుండుటను జూచి యతని భార్యలయిన నక్షత్రము లాస్త్రీని 'నీచిఱు నవ్వు మొలకచేత నతనిని బోషింపుమీ' యని పాదములంబడి లేచిపోవకయున్నట్లు లా బిడపాద ములందలి నఖములు ప్రకాశించుచున్నవి. అలం. 'వదన...నిందుని' అతిశయోక్తి. 'వ్రాలిచనని' అతిశయోక్తి. 'కొమ్మలనక' ఉత్ప్రేక్ష.

ఉ. భానుపదద్వయం బడుగుఁ ♦ బాయకకొల్చు సరోజరేఖలక్
శ్రీమెఱయక్ భరించి మధు ♦ జృంభణచే మొనచూపుపల్లవ
స్తోమము సౌకుమార్యమును ♦ శోభయుఁ గైకొనఁ బోలుఁ గానిచో
గోమలతారుణత్వములు ♦ గోల్పడునే యవి నాఁడునాఁటికిన్. 34

అ. ఇందు పాదములను వర్ణించుచున్నాఁడు. భామా పదద్వయంబు=ఆ స్త్రీయొక్క యడుగులజంటను, అడుగుఁబాయక=ఒక అడుగంతి యెడయైనను ఎడఁబాయక, కొల్చుసరోజరేఖలక్=కొలువుసేయుచున్న తామరల పంక్తులను అనియర్థము. అడుగుఁబాయక=క్రిందిభాగమును అనఁగా అటి కాలినిబాయక కొల్చునట్టి పద్మరేఖలనని భావము. శ్రీ=సంపద, మెఱయక్ = ప్రకాశించునట్లుగా, భరించి=వహించి-అవి యడుగు లాశ్రయించి కొలిచినందులకు వానిని సంపదల నొసంగి ప్రకాశించునట్లుగా బోషించెనని యర్థము. శ్రీ=కాంతి, ప్రకాశించునట్లుగా ధరించెనని భావము. మధు జృంభణచేక్=మద్యముత్రాగిన మత్తుయొక్క యుద్రేకముచేత, మొనచూపు=ప్రతిఫుటించుచున్న పల్లవస్తోమము=విటసమూహముయొక్క, సౌకుమార్యమును=సుకుమారత్వమును, శోభయుక్=తేజస్సును, కైకొనఁబోలుక్=హరించియుండవచ్చును అని యర్థము. వారి మంచిపడుచుఁదనపుమిడిసిపాటును మగఁటిమిని దూలించి యుండుననుట. మద్యముద్రావి యెదుర్చువారి నుక్కుమడఁచి వారిధనాదులను జేకొనుట న్యాయమేకదాయని యాశయము. మధుజృంభణచేక్=మధుమాసముయొక్క విజృంభణముచేత, మొనచూపు=పొడచూపుచున్న-వసంతర్తువుగాన పొటమరించుచున్న యనుట, పల్లవస్తోమము=చిగురుజొంపముయొక్క, సౌకుమార్యము=మృదుత్వమును, శోభయుక్=అరుణకాంతి

యును కైకొనఁబోలునని భావము. కానిచోట=ఆలాగున హరించుట లేకపోయినయెడ, అవి = ఆ పల్లవములు, నాఁడునాఁటికిట=దినదినము, కోమలతారుణత్వములు - కోమలతా = మృదుత్వమును, అరుణత్వములు=ఎఱుపును, కోల్పడునే=పోఁగొట్టుకొనునాయని యర్థము.

చిగురుటాకులు నానాఁటికి ముదిరి మెత్తఁదనముపోయి బిఱుసుపాటి యెఱుపుదీసి పచ్చగాఁ పండిపోవుచున్నవి గదా. భామపదద్వయము వానిమృదుత్వమును గయికొనుటచేతనే బిఱుసుపాటి నట్లును ఎఱుపుహరించుటచేతనే పచ్చగాఁబండునట్లును గవి యుత్ప్రేక్షించినాఁడు. ఆస్త్రీయొక్క పదయుగళము తన్ననుసరించిన పద్మపంక్తుల నాదరముచేత నంగీకరించి ప్రతిఫటించినపల్లవస్తోమమును గర్వముడిపెనని యాశయము. అవి యెఱ్ఱదామరలనుబోలి చిగురుటాకులను నిరసించి యత్యంత కోమలత్వారుణత్వముల చే నొప్పుచున్నవని ఫలితార్థము. భాగ్యముగలస్త్రీలకు అడుగులయందుఁబద్మరేఖలుండునని సాముద్రికశాస్త్రము. 'చక్రస్వస్తికశఙ్ఖాబ్జ ధ్వజమీనాతపత్రవత్ । యస్యాఃపాదతలేరేఖా సాభవేత్పత్నిత్రియాబ్జనా' అని సాముద్రికము.

తా. ఆస్త్రీపాదముల జంట తన యడుగుభాగమందుఁ భాగ్యసూచకములగు పద్మరేఖలను గలిగి యెఱ్ఱదామరలవలెఁ గొమరారుచు, వసంతర్తువునఁ బొటమరించుటచే నవకంబయిన చిగురులమెత్తఁదనమును మెఱుఁగును గలిగి యొప్పుచున్నవి. శ్లేషమూలమగు హేతూత్ప్రేక్ష సమాసోక్తియు.

తే. కలమగర్భహిరణ్యకాకృ హళులు దొరయ
నీఁతలును ద్రోఁతలును జూపి కృ యెలమి మకర
లీల లోఁగొని దొనల శకృ రాళి ముంచి
యబల మృదుజంఘికాప్రకాకృ శౌఘ మడరు. 35

అ. ఇందుఁ బిక్కలను వర్ణించుచున్నాఁడు. అబల...ఓఘము—ఓఘమనఁగా 'ఓఘోవేగే జలస్యచ, బృన్దేపరమ్పరాయాంచ' మేదిని, మృదు=కోమలమయిన, జంఘికా = పిక్కలయొక్క, ప్రకాశఓఘము=ప్రకాశ సమూహమనెడు జలప్రవాహము, కలమగర్భ...కాహళులు-కలమగర్భ = వరిపొట్టలను, హిరణ్యకాహళులక్ =బంగారు బూరలును-అనఁగా తుతారాలను,దొరయక్ =సామ్యమునకుఁ దారసించిరాఁగా, ఈఁతలును=ఈనుటలును, ద్రోఁతలును = ద్రోయుటలును, చూపి—అనఁగావానియందలి యాయవగుణముల చేత సామ్యమునకు యోగ్యములుగావని దెలిపి యని జంఘూపరమైన యర్థము. తనయందలి యీఁదులాటలను ధ్వనిచేయుటలును గనఁబఱిచి యని ప్రవాహపరమయిన యర్థము. ఎలమిక్ =వేడుకచేత, లీలయనఁగా విలాసమును క్రియయును, (జం) మకరలీలక్ =మకరాకారముయొక్క విలాసమును, లోఁగొని=అపహరించి, (ప్రవా) మకరములయొక్క చేష్టలను లోఁగాఁ జేర్చుకొని 'లీలావిలాసక్రియయోఃఁ' అమ. దొనలనఁగా అంపపొదులును బండలమీఁది జలాశయములును. శరమనఁగా బాణమును జలమును, (జం) దొనలక్ = అంపపొదులను, శరాళిక్ =బాణసమూహముచేత, ముంచి, అంపపొదులందు బాణములు నిండియుండుట ప్రకటమే కదా. (ప్రవా) జాతిదొనలను జలసమూహముచేత నిండించి, అడరుక్ =ప్రకాశించును.

ఇట స్త్రీలజంఘుల కుపమానములయినవి కలమగర్భములు హిరణ్యకాహళులు మకరములు అంపపొదులును. జంఘాప్రకాశమును జలప్రవాహముగా నిరూపించి మొదటి రెండుపమానములను ఈఁతలచేతను ద్రోఁతలచేతను, మూఁడవదియగు మకరములను లోఁగొనుటచేతను, జయించినట్లు శబ్దముల శ్లిష్టశక్తి మహిమచేత సమర్థించినాఁడు. ఈఁతలు ద్రోఁతలనఁగా జంఘాపరమున ఈనుటలును ద్రోయుటలు ననెడి యవలక్షణముల నెదుటియందుఁ జూచినవనియు, జలపరమున

సహజముగా నీఁదులాటలును ధ్వనిచేయుటలును దనయందుఁ జూపినదనియు గ్రహించునది. లోఁగొనుటయనఁగా జంఘలు మకరములను లోపఱిచినదనియు జలములు మకరములలీలలను లోపలఁ గలిగియున్నవనియు గ్రాహ్యము. పిదప నాలుగవదియైన యంపపొదులను జయించుటను సమర్థించుటకై దానికి దొనయనుపర్యాయమును జంఘాజలములు రెంటికిఁ ననురూపములయిన యర్థములు గల దానిని సంతరించి దానిని శరాళియుంచి జయించుటను జెప్పినాఁడు. శరాళియనఁగా జంఘాపరమున బాణసమూహమనియు జలపరమున జలసమూహమనియు నర్థము. అనఁగా నాస్త్రీయొక్క జంఘలు పరిపాట్టలను బంగారు కాహళిలను మకరాకృతులను అంపపొదులను దిరస్కరించినచక్కందనమున నిక్కుచుండు నని తాత్పర్యము. అలం. శ్లిష్టరూపకము.

మ. సతియూరుద్యుతిఁ జెందఁబూని నిజదు శ్చర్మాపనోదక్రియా
రతిఁ బాథోలవపూరితోదరములై రంభేభహస్తంబులు
న్నతటిక్ వీడె మరుద్విభూతిఁ గదళి త్వ్యగ్దోష మూచంచలో
ద్ధతశుండాతతిఁ బాయదయ్యె నదె పో తద్వైర మూలంబిలన్. 36

అ. ఇందుఁ దొడలను వర్ణించుచున్నాఁడు. సతి = ఆ స్త్రీయొక్క, ఊరుద్యుతిక్ = తొడల యొక్క శోభను, చెందక్ =పొందుటకు, పూని=ప్రయత్నించి, నిజ...రతిక్ —నిజ=తనయొక్క, దుశ్చర్మ=దుష్టమయిన చర్మముయొక్క, అనఁగా నిచట అరఁటియందుండు చొదుమును, గజతుండమందుఁగర్కశత్వమును దెల్లని పొడలును దుశ్చర్మమనుటచేఁ దెలియునది.అపనోదక్రియా=పోఁగొట్టు కార్యమందలి, రతిక్ =ఆసక్తి చేత,అనఁగా తమయందీ దోషములుండుటచే ఊరులతోడి సామ్యము సిద్ధింపదుగాన ముందుగా నీదోషములను బోఁగొట్టుకొనవలయు నన్న యాసక్తిచేతననుట;పాథో ... దరములై —పాథోలవ = జలముయొక్క లేశమాత్రముచేత, పూరిత=నిడింపఁబడిన, ఉదరములై = కడుపులుగలవై .. అనఁగా లోకమం దెవరేని దోషనివృత్తికొఱకు మితాహారులై తపసు చేయవలయునుగాన నివియు జలకణమాత్రములను గొనుటచేత కడుపు ప్రోచుకొనుచున్నవై యనుట, అరఁటియందును గజతుండమందును నీరు నిండియున్నదనిభావము; దీనినే దోషనివృత్త్యర్థమయిన తపముకొఱకు వలయుజలమాత్రాహారముగాఁ గవి నిబంధించినాఁడు. రంభా.. హస్తంబులు—రంభా= అరఁటిచెట్టును, ఇభహస్తంబులు=గజతుండములును, ఉన్నతటిక్ =ఉన్నసమయమందు-దీక్షవహించియున్న కాలమందనుట, మరుద్విభూతిక్ =దేవతా సంపత్తిచేతనని యర్థము. వాయుసంపత్తిచేతనని భావము, తపస్సు చేసినందులకు దేవతగదా వరమియ్యవలెను. 'మరుతౌ పవనామరౌ' అమ. కదళిక్ =అరఁటియందు, త్వగ్దోషము=దుశ్చర్మదోషము, వీఁడెక్ =వదలిపోయెనని యర్థము. గాలి గొట్టిపయిచొదుముఁడిపోయెనని భావము.ఆచంచల...తతిక్ -ఆచంచల=మొదటినుండి చాంచల్యము గుణము గలిగినదియు, ఉద్ధత=ఎగురుపాటు గలదియు-శాంతిలేక మిడిసిపాటు గలదియనుట, అగ్ర, శుండాతతిక్ =గజతుండ సమూహమందు,పాయదయ్యెక్ =ఆదుశ్చర్మదోషము వదలి పోవదయ్యెనని యర్థము. ఏనుఁగులతొండములల్లలాడుచుండుగుణమును,పైకినెత్తంబడుచుండుటయునుగలిగియుండుట ప్రకటము.ఇలక్ =భూమియందు,తద్వైరమూలంబు=ఆయరఁటిచెట్లకును గజతుండములకును గలవిరోధమునకు హేతువు,అదెపో=అదియేచుమీ-అనఁగాఅరఁటియు నేనుఁగుతుండములునుతపస్సుచేసినందులకు నరఁటియందలి త్వగ్దోషముపోయి యేనుఁగు తొండములయందలి త్వగ్దోషము పోవకుండెనుగాన ఆయీర్ష్యచేత గజతుండము లాయరంట్లను బెల్లగించి వేయుచున్నవని యాశయము-ఏనుఁగు లరఁటి

చెట్లును బెకలించితినుట స్వభావము. ఆస్త్రీయొక్క తొడలు అరఁటిబోదెలవలె నునుపును ఏనుఁగు తొండములవలె నాఁదోఁకయుఁ గలిగియున్నవని ఫలితార్థము.

తా. అరఁటియు నేనుఁగు తుండమును నాస్త్రీ తొడల యందమును బొందవలెనని యత్నించి ముందుగా తమపయి తోలునందలి దోషములను (చొదుమును గర్కశత్వాదులను) బోఁగొట్టుకొనుటకై జలలేశమాత్రమును లోఁగొని తపస్సు చేయుచుండఁగా మరుత్ప్రసాదముచేత (వాయువుచేత ననుట) నరఁటియందు చర్మదోషము (చొదుము) వీడిపోయెను. చంచలమై పయికి మిడిసిపడుచుండుటచే నేనుఁగుతుండమందాదోషము (కర్కశత్వాదులు) వీడకపోయెను. ఆయీర్ష్యచేతనే గజతుండము లాయరఁటిచెట్లతోడ విరోధముగలిగి వానిని బెల్లగించుచున్నవి. అలం. 'సతి ..తతిక్'-హేతూత్ప్రేక్ష. 'ఆచంచ...తతిక్'-కావ్యలింగము. 'అదె...బిలన్'-అతిశయోక్తి.

చ. అతివనితంబబింబ మఖి కే లావనిభాగము నేలి దీవు లం
చితరుచి నాక్రమించి యరి కే జృంభణవారణధుర్య మై సువృ
త్తతఁ బరిపూర్ణరాజరమఁ కే దాల్చి కదా గజమ స్తకోపరి
స్థిత మయి కాంచెఁగాంచిగుణ కే దీపితకాంచనపట్టబంధమున్. 37

అ. ఇందునితంబమండలమును వర్ణించుచున్నాఁడు. అతివ=ఆస్త్రీయొక్క, నితంబబింబము= కటిమండలము, అఖిలావనిభాగము = సమస్త భూప్రదేశమును-భూమండలమునంతయు, ఏలి=లోకువపఱచుకొని యని యర్థము. సమస్త భూభాగమును బరిపాలించియని యర్థాంతరము. దీవులు=ద్వీపములను, అంచితరుచిక్ =(రుచియనఁగా సౌందర్యమును,స్పృహయును)-ఒప్పుచున్న సౌందర్యముచేత, ఆక్రమించి=తిరస్కరించి-సప్తద్వీపములను ఒప్పుచున్న స్పృహ చేత నాక్రమించియని అర్థాం,అరియనగా రథచక్రమును శత్రుఁడును,అరి=రథచక్రముయొక్క జృంభణ=గర్వ సమృద్ధియొక్క,వారణ= పోఁగొట్టుటయందు, ధుర్యమై=సమర్థమై ,అరి=శత్రువులయొక్క- గర్వాపహరణమందు సమర్థమైనదని అర్థాం. సువృత్తతక్ =చక్కని వర్తులవర్తనముచేత,పరిపూర్ణ రాజరమక్ =సంపూర్ణ చంద్రమండలసంపదను,తాల్చికదా=వహించియేకదా, సువృత్తతక్ =సర్వావర్తనముచేత, పరిపూర్ణ రాజరమక్ =సంపూర్ణ రాజలక్ష్మిని,తాల్చి కదా=వహించియేకదా యని అర్థాం, గజ...స్థితమై—గజమస్తక=ఏనుఁగు కుంభములకు,ఉపరిస్థితమై=పయిగానున్నవై -ఏనుఁగు కుంభములను గ్రిందుపఱిచినవై యనుట.ఏనుఁగు మూఁపుపయి నారోహించినదై యని అర్థాం, కాంచి.. పట్టబంధమక్ —కాంచి గుణ = బంగారు మొలనూలనెడు, దీపిత=ప్రకాశించుచున్న, కాంచన=బంగారు మయమయిన, పట్టణరాజ్యాభిషేక సమయమున నొసటఁ గట్టంబడెడు పట్టికయొక్క, బంధమక్ = కట్టుటను, కాంచెక్ =పొందెను.

ఇట నితంబ బింబ పరముగాను రాజు పరముగాను అర్థద్వయము గలుగఁ జెప్పినాఁడు. రాజు భూభాగమంతయుఁ బాలించి పిదప దీవులనాక్రమించి శత్రువులయేపడఁచి మంచి వర్తనముతోఁ బూర్ణరాజలక్ష్మిని బొందికదా పిదపఁ బట్టపేనుఁగుపయినెక్కి బంగారుపట్టమును నొసటఁ గట్టికొని రాజ్యాభిషేకము చేసికొనవలయునని రాజపరమయిన యర్థము. కటిమండలము, భూవిస్తారమునకంటె విరివియై ద్వీపములకంటె నత్యున్నతమై రథచక్రముకంటె చక్కనై, సంపూర్ణ చంద్రమండలముకంటె వర్తులమయై గజకుంభములకంటె సమస్థితిగలిగి,ఉపరిభాగమందు బంగారు మొలనూలుగలిగి యొప్పుచున్నదని తాత్పర్యము. శ్లేషమూలకమైన సమాసోక్తి.'కాంచ...ధమక్'రూపకము.

చ. కలికిముఖేందుకాంతికర కా కాంతవయోజలదాంతవేళ వ
ర్తులకుచగండశై లములు కా దోఁప వళిత్రయశోషరేఖ లిం
పలరఁగ మధ్యసీము బయ కా లైకటిసైకత మొప్ప బాల్య మ
న్బలునది యింకుచోమెఱసె కా నాభి గభీరజలాశయం బనన్. 38

అ. నవవయస్సంధిని వర్ణించుచున్నాఁడు-కలికి...వేళ్ల-కలికి=ఆస్త్రీయొక్క, ముఖేందు=మొగమనెడు చంద్రునకు, కాంతికర=కాంతిని జేయునట్టి-లావణ్యశోభను గలిగించునట్టి యనుట, కాంత=మనోహరమయిన, వయః=యౌవనమనెడు, జలదాంతవేళ్ల=మబ్బులు వీడుసమయమందు-శరదృతువు రాకయందనుట, వర్తు...శైలములు—వర్తుల=వట్రుపలయిన, కుచ=స్తనములనెడు, గండశైలములు=పెద్దపాతిగుండ్లు, తోఁప=కానవచ్చునట్లుగాను, వళిత్రయ=మూఁడుకడుపుమీఁదిముడుతలనెడు, శోషరేఖలు=నీరెండిపోవుటవలన నేర్పడునట్టి యిసుకరేఖలు, ఇంపలరఁగ=చక్కనైయొప్పఁగా, మధ్యసీమ=నడుము, బయలై=అతి సూక్ష్మమై యని స్త్రీపరమయిన యర్థము. మధ్యప్రదేశము ప్రవాహరహితమై యని నదీపరమయిన యర్థము, కటి=పిఱుఁదనెడు, సైకతము=ఇసుకదిన్నె, ఒప్ప=ఒప్పునట్లుగాను, బాల్యము అన్బలునది=పసితనమనెడు పెద్దయేఱు, ఇంకుచో=ఎండిపోవుచుండఁగా, నాభి=పొక్కిలి, గభీరజలాశయంబు=లోఁతయిన మడుఁగో, అన్, మెఱసెను.

పెద్దనది యింకినచో లోఁతయిన మడుఁగును, గండశైలములు మొదలయినవి కనఁబడుటయుఁ గలదు గాన బాల్యమును బలునదిగా యిట నిరూపించినాఁడు. అనఁగా నాస్త్రీకి బాల్యప్రాయము గడచిపోయి యౌవనప్రాయము రాఁగానే ముఖకాంతి యతిశయించెననియు, కుచము లున్నతమై కనుపట్టెననియు, వళులేర్పడెననియు, నడుము మిక్కిలి సన్నగిల్లెననియు, పిఱుఁదు గొప్పదయ్యెనని యు, నాభి లోఁతుగా నుండెననియు దాత్పర్యము. దీనిచే నాయిక యౌవనప్రాదుర్భావమును దన్మూలమున సంభోగార్హతయు సూచితములు. ఇందుఁ బ్రకృతాప్రకృతము లయినయౌవన శరదాగమములయందు ముఖకాంతికుచప్రాదుర్భవాదులును జంద్రప్రకాశగండశైలదర్శనాదులును నగు పస్తువుల తోఁపిక యథాక్రమముగఁ జెప్పఁబడెను. రూపకాను ప్రాణిత ముత్ప్రేక్ష.

తా. ఆచెలువకు యౌవనము శరదృతువువలెరాఁగా నపుడు ముఖకాంతి చంద్రప్రకాశము వలె నతిశయించెను. అంత నాబిడబాల్యము పెద్దనదివలె నింకఁగా వట్రుపలయిన గండశిలలు తోఁచినట్లు గుబ్బచన్నులును, ఎండిపోయిన యిసుకరేఁఖలు తోఁచునట్లు వళిరేకలును, మధ్యదేశము బయలగునట్లు మధ్యము సన్నముగను, యిసుకదిన్నవలె పిఱుఁదులు బలితముగను, లోఁతయిన మడుఁగువలె నాభియును గనుపట్టెను.

చ. అలికులవేణియారు నవ కా యౌవన మక్కవలరాచతోఁటలోఁ
బొలుచునితంబవేదికడఁ కా బొక్కిలిదిగ్గియచెంత నీలసం
కలితనవాంబుయంత్ర మగుఁ, కా గానియెడ రసగుంభనంబు సం
ధిలఁ బుట ముబ్బనే నడుమ కా నిల్చి ఘనస్తనసూనగుచ్ఛముల్. 39

అ. అలి...యారు—అలికులవేణి = తుమ్మెదగుంపువంటి జడగలయాస్త్రీయొక్క, ఆరు = నూఁగారు, నవయౌవనము=క్రొత్తపరువము, అన్, వలరాచతోఁటలో=అనెడి మన్మథునియుద్యానమందు, వలరాచశబ్దముచే రాజోద్యానమని యతిశయము దెలియునది. పొలు...కడ-పొలుచు = ప్రకాశించునట్టి, నితంబవేది కడ = పిఱుఁదులనెడి అరుఁగుదగ్గఱను, పొక్కిలిదిగ్గియ చెంతన్ =

నాభియనెడు బొడ్డనబావి సమీపమందుండునట్టి, నీల...యంత్రము - నీల = ఇంద్రనీలమణులతో, సంకలిత=కూడిన, నవ=క్రొత్తయైన, అంబుయంత్రము = నీళ్లుపాతెడు దోనెపెట్టె, అగును, కాని యెడల=అట్లు గాకపోయినపక్షమందు, రసగుంభనంబు-రస = శృంగార రసమనెడు జలధార యొక్క, గుంభనంబు=కూర్పు, సంధిల = ఒడగూడుచుండగా, ఘన స్తనసూనగుచ్ఛముల్ = గొప్పలయిన కుచములనెడు పువ్వుగుత్తులు, నడుమ=మధ్యభాగమందు, నిలిచి=నిలువంబడి, పుటము ఊబ్బనే=పయికి నుబుకునా - ఉబుకకయే పోవుననుట,

తా. ఆస్త్రీయొక్క యౌవనము మన్మథోద్యానమువలె సర్వజన మనోరంజకముగను, పిఱుందు అరుగువలెను, నాభి బొడ్డనబావివలెను, నూగారు నీలమణులు చెక్కినజలయంత్రమువలెను, కుచములు పువ్వుగుత్తులవలెను నున్నవి. పిఱుందుల విరివియు, పొక్కిలిలోతును, నూగారురేకయు, చనుగవ యుబ్బును, యౌవనోత్సేకసూచకములు. యౌవనమును పలంచాతోటగా రూపించుటచే గోముగా నీళ్లుకట్టిపెంచుటచే పల్లవపుష్పశాఖాద్యుల్లసిత మైన రాజోద్యానమువలె నత్యంత రామణీయకమును నతిభోగ్యత్వమును సూచితములు. అందు, చన్నుగవ పూగుత్తులుగాను, మోవి చేతులు మొదలైనవి కెంజిగుళ్లు లేగొమ్మలు మొదలైనవిగాను, గ్రహించునది. 'నవ' నూగారు క్రొత్తగా నిగిడినది గాన కొత్త దోనెపెట్టెకు సాటి. 'ఘన'చనుగవ గొప్పలగుటచే పుటము బ్బుట. ఈ చనుగవయుబ్బే శృంగార రసోద్దీపనమునకుఁ బాకము దెలుపునది. యౌవనోదయమున కను బంధి యగు శృంగారరసోద్దీపనము రసగుంభనమనియు, తదుద్దీపనానురోధ మగు స్తనప్రాదుర్భావ మును సూనగుచ్ఛోద్భేదమనియు వర్ణితము. అలం. రూపకము.

మ. ఘననాభీగుహాచెంత నారుపొగ లేఁ గా నాని తా నాయనం
గుని మెప్పించి తదాత్మతం బొరయఁ గా నిన్నోఁజాల కుజ్జృంభిత
స్తనయుగ్మంబతనుత్వ మొండె నధరోష్ఠం బిటుధర్మస్థితిం
దనరెం గన్నులు శంబరాహితగతిం గా దాల్చెం బయోజాస్యకున్. 40

అ. పయోజాస్యకున్ = తామరవంటి ముఖముగలయా స్త్రీకి, ఘన...చెంత—ఘన = గొప్పయైన, నాభి=పొక్కిలియనెడు, గుహాచెంతకు =బిలముయొక్క సమీపమందు, లేఁగాను = సూక్ష్మమయిన నడుము, ఆరుపొగ=నూఁగారుఅనెడు ధూమమును, ఆని=పానముసేసి-అనఁగా ఉగ్రమయిన తపస్సుచేసి-పొగనూని తపముసేయుట యొకానొక తీవ్ర తపోవిశేషమని తెలియునది.

మ. దమయంతీస్తనకుంభవిభ్రమము బొందం గోరుటన్ ధూమపా
నము గావించు నధోముఖంబులగు నానాకుంభముల్ పోలె ధూ
పములన్ దోహదమాచరింపఁగఁ గడున్ ♦ బక్వంబులై యున్న దాడిమముల్'

అని శృంగారసైకతమున ధూమపానరూపమగుతపము చేరొక్కనంబడియున్నది. తాను=ఆనడుము, ఆయనంగునిన్ =ఆమన్మథుని-శరీరవిహీనుఁడయిన యామన్మథుని, మెప్పించి=సంతోషింపఁజేసి, తదాత్మతన్ =వానితోడి భావమగుటను-అనఁగా తాదాత్మ్యమును, పొరయన్ =పొందఁగా - మన్మథసాయుజ్యమును బొందగా ననుట, అనంగునిభావమయిన శరీరవిహీనతను అనఁగా అదృశ్యత్వమును బొందఁగాననిభావము. కన్గొన్ చాలక=ఈమేలు చూచి చూపోపక, ఉజ్జృంభిత...యుగ్మంబు-ఉజ్జృంభిత=విజృంభించుచున్న, స్తనయుగంబు=చన్నులజంట, అతనుత్వము=అతనుఁడనఁగా మన్మథుఁడు - మన్మథసాయుజ్యమును పొందెనని యర్థము. అతను శబ్దమున కధికమనియు నర్థముగాన ఆధిక్యమును

బొందెనని భావము. అధరోష్ఠంబు=మోవి, ఇక్షుధర్మస్థితిక్ =ధర్మమనఁగావిల్లును గుణమును, చెఱకు తుంటను విల్లుగాఁగల మన్మథునితోడి స్థితితో-సాయుజ్యముతో ననుట, తనరెక్ =ఒప్పెననియర్థము. ఇక్షువుయొక్క ధర్మము మాధుర్యముగాన మాధుర్యస్థితిచేత నొప్పెనని భావము. కన్నులు, శంబరాహితగతిక్ -శంబరాహిత = శంబరుఁడనఁగా ఆపేరుగల యొకయసుర, శంబరమనఁగా లేడియును, శంబరాసురున కహితుఁడయిన మన్మథునియొక్క సాయుజ్యమును బొందెననియర్థము. లేడికన్నులను దిరస్కరించిన విధమునువహించెనని భావము. 'శమ్బరం సలిలేపుంసి మృగద్వైత్యవిశేషయోఃవిశ్వ.

ఆస్త్రీయొక్క నాభి గుహవలె నున్నదనియు, నడుము కానరాకున్నదనియు,నూఁగారునల్లగా ధూమరేఖవలె నున్నదనియు, చన్నుంగవ గొప్పయై యున్నదనియు, పెదవితీయనై యున్నదనియు, కన్నులు లేడికన్నులఁ దిరస్కరించు చున్నవనియుఁ దాత్పర్యము. చన్నుఁగవ బలితము లగుటయు కన్నులు బెళుకులుగాంచుటయు నడుము సూక్ష్మమగుటయు నూఁగారు నల్లనై పొడచూపుటయు పొక్కిలిలోఁతగుటయు నవయౌవనోదయ విభవముసూచించుచున్నవి. అన్నిటికినిమన్మథసాయుజ్యప్రాప్తిని జెప్పుటచే మన్మథోద్దీపకత్వము వ్యంజితము. పెదవుల కిక్షుధర్మస్థితి వర్ణనముచే చుంబనయోగ్యతయుఁ, గన్నులకు లేడికన్నులబెళుకుచెప్పుటచేదుర్భరమోహకత్వమును, స్తనయుగ్మమున కతనుత్వముచే నాలింగనార్హతయుఁ, దక్కినవానిచే నత్యంతభోగ్యత్వమును నాయికయందు ధ్వనించుచున్నవి.

పెద్దనాభి యనెడుగుహపొంత నూఁగారనెడు పొగనుత్రాగి లేఁతనడుము మన్మథునికై తపముచేసి యతని భావమును-(అనఁగా అదృశ్యత్వమును)బొందఁగా,చన్నుంగవ యందులకుఁజూపోపకతానును అతనుత్వమును (మన్మథత్వమని యర్థము. అధికత్వమని భావము) బొందెను. పెదవియు నిక్షుధర్మస్థితిని (చెఱకువిలుతుని భావమని యర్థము. చెఱకుగుణమయిన తీయఁదనమునని భావము) నొందెను. కన్నులు, శంబరాహితగతిని (మన్మథత్వమును, లేడికి విరోధియగుటను) పొందెను. అలం. 'ఘన...బొరయన్' ఉత్ప్రేక్ష. 'ఘననాభిత్వాదిగత రూపక సంకీర్ణమును తదాత్మతాశబ్దగత శ్లేషమూలకమును. తక్కినదానియందు శ్లేషానుప్రాణితమగు పర్యాయోక్తము. సమాసోక్తియు.

సీ. క్షణవిలాసమెకాని కగజనిమ్మపండులు, సరియె దుర్గాధివాకసమున మనినఁ
బైపూఁతరుచి గాక కప్రతియె కిన్నరకాయ, లరిదిమేరువు తలకయంపి నిడీనఁ
బ్రొద్దువన్నెలెకాక కయుద్దియే తమ్మిమొ,గ్గలు చక్రములఁ గూడికదళముకొనినఁ
గాఁకచాయలెకాక కకనకకుంభము లీడ, శ్రీకరులశికోగ్ర కసీమ నున్న

తే. మిళితఘనసారమై నున్నకమిగిలి కదిసి,యంతరము సూత్రమునకీకయలరిజోడు
వదల కమితరసప్రౌఢిఁకబొదలి మెఱయు,నన్నతలమిన్నవలిగుబ్బచన్నుఁగవకు.

అ. ఇందు నాయిక కుచవర్ణనము సేయుచున్నాఁడు-గజనిమ్మపండులు, క్షణవిలాసమెకాని= నిమిషమాత్రము శృంగారమేకాని, దుర్గాధివాసమునక్ =దుర్గమందలి కాఁపుచేత,మనినక్ =వర్తించి నప్పటికిని-పర్వతసహవాసము గలిగియున్నప్పటికి ననిభావము. సరియె=సమానమగునా- కాపనుట. కిన్నరకాయలు=కిన్నరవీణెకు వేసెడు గుబ్బకాయలు, పైపూఁతరుచికాక=పయిని బూసినపూఁతరంగే కాక, అరిది=ఆశ్చర్యమయిన, మేరువు=బంగారుకొండ, తలయంపి=తలక్రింద, ఇడినక్ =ఉంచుకొన్నను-మేరువుపూసతోఁ గూడికొన్నప్పటికినని భావము, ప్రతియె=ఈడగునా-కాపనుట.తమ్మిమొగ్గలు=తామర మొగ్గలు,ప్రొద్దువన్నెలెకాక=ఆయాప్రొద్దు,గుణములేకాని=వేళ వేళ గుణములేకానియని యర్థము-సూర్యునిచేతనయిన వికాసములే కాని యని భావము. చక్రములక్ =సేనలతోఁగూడి, దళముకొనినక్ =బలువు పాటినప్పటికిని 'చక్రంచానీకమస్త్రీయామ్'అమ. చక్రవాకములతోఁగూడియు

న్నను రేకులు గలిగియున్ననుఅనిభావము. ఉద్దియె=జతయగునా-అనఁగా జతగావనుట. కనకకుంభములు=బంగారుకలశములు, కాఁకచాయలెకాక=కాఁకవలన వచ్చినవన్నెలేకాని, శ్రీకరుల=సంపదహస్తమందుఁ గలవారియొక్క-అనఁగా భాగ్యవంతులయొక్క, శిరోగ్రసీమన్=తలమీఁది ప్రదేశమందు, ఉన్నన్=ఉన్నప్పటికినని యర్థము. శ్రీకరుల=శ్రీదేవిని స్నానముచేయించునట్టి,దివ్యగజముల యొక్క,శిరోగ్రసీమనున్నన్=కుంభములతోఁ గూడుకొన్నప్పటికిని అని భావము.ఈడే=ఈడగునా-అనఁగా కావనుట.'లక్ష్మీర్దివ్యైర్గజేంద్రైర్నభిగణఖచితై స్నాన్నపితా హేమకుమ్భైఃఅనిప్రయోగము.

ఈ నాలుగుచరణముల యందును జెప్పంబడిన గజనిమ్నపండ్లును, పర్వతములును,కిన్నరకాయలును మేరువును, తామరమొగ్గలును, చక్రవాకములును, సువర్ణకలశములును, గజకుంభములునునని యీయెనిమిది యుపమానములందుండెడి లోపములచేత నివి సమానములు కావని చెప్పఁబడుచున్నది. మిళిత...సారమై—మిళిత=కూడఁబడి, ఘన=అధికమయిన, సారమై=చేవగలదై - కర్పూరముతోఁ గూడినదని భావము. గజనిమ్నపండ్లన్ననో క్షణమాత్ర విలాసములగనుకఅల్పసారములనుట. ఇక్కడ కుచయుగమునకు కర్పూరానుకూల్యమును, నిమ్నపండ్లకు కర్పూరప్రాతికూల్యమును గనుక నీవిధమునను వ్యతిరేకము చెప్పవచ్చును. నిమ్నపండ్లనుగూర్చి 'కర్పూర ప్రతికూలతా యదినచేత్త్వయ్యేవ సర్వేగుణాఃఅని చెప్పఁబడియున్నది. నున్నుమిగిలి=నున్నఁదనముచేత నతిశయించి - పర్వతములన్ననో కఱకులయిన వనుట. కదిసి=కదియఁబడి- కిన్నెరకాయలన్ననో యెడగలిగియున్నవనుట. అంతరము సూత్రమునకుఁ, ఈక=దారము దూఱునంతమాత్రముసందులేక - మేరువుపూసయన్ననో దారముచేత గ్రువ్వంబడుచున్నదనుట, అలరి=ఉల్లసించియని యర్థము. తామరమొగ్గలో వికసిల్లవనుట. జోడువదలక=జంటఁబాయక - చక్రవాకములన్ననో సాయంకాలము కాఁగానే జోడుపాయుచున్నవనుట. అమితరస ప్రౌఢిన్=మితిలేని శృంగారరస ప్రౌఢిచేత, పొదలి=విజృంభించి-సువర్ణకలశములన్ననో మితరసప్రౌఢిచేత నొప్పుచున్నవనుట - మితజలములు నిండియుండునని భావము, మెఱయు = ప్రకాశించునట్టి - గజకుంభములన్ననో ప్రకాశింపవనుట. అన్నుతలమిన్న = కాంతా శిరోమణియైన యాస్త్రీయొక్క, వలి=చలువయైన, గుబ్బ = గుబ్బలవలెనుండెడు, చన్నుఁగవకున్=స్తనద్వయమునకు, సరియె మొదలగువానితో సంబంధము.

ఇట గజనిమ్నపండులు మొదలయినవి. తమంతట ఉపమానములయ్యు నాచన్నుఁగవకు సరిగానేరక తమవలెనే యుపమానభూతములగు పర్వతాదులను దోడుసేసికొన్నను సాటిగాకపోవుటచే స్తనములనిరుపమత్వాతిశయము వ్యంజితము. మఱియు నీగజనిమ్నపండ్లు మొదలగువానికి దుర్గాదివాసము-మేరువుతలయంపి, చక్రములకూడిక, శ్రీకరుల శిరోగ్రసీమయని, అత్యంత ప్రభుత్వప్రభావ బలసంపద్విశేషములను నర్థాంతరమునచే నలవఱిచి అట్టి ప్రకృష్టసాహాయ్య సంపత్తిని గుదురుపఱిచియు సాటికామిని దెలుపుటచే చన్నుఁగవ లోకోత్తరసౌందర్యాతిశయము ధ్వనితము. అన్నుతలమిన్న గావునచే దానిని చన్నుఁగవయు నుపమానముల కన్నిటికిని దలమిన్నయనుట యుచితమనియు నాశయము. అలం. వ్యతిరేకము 'ప్రౌద్ధువెన్నెలె' ఇత్యాదులందు శ్లేషోత్థాపితము. 'మిళితఘనసారమై' ఇత్యాదులందు గావ్యలింగముఁ. రెంటికి సంకరము.

తా. ఆకాంతామణి చన్నుఁగవ యెప్పటికిని విలాసము గలిగియుండుటచే నల్పకాలవిలాసముగల గజనిమ్నపండ్లును, నునుపులయి యుండుటచేతఁ గఱకులగు కొండలనును, యొండొంటి గదిసియుండుటచే నెడగలిగియుండు కిన్నెరపిఱికాయలను, మేరుపర్వతమును, ఎప్పుడును వికసించియుండుటచే తామర మొగ్గలనును, కవబాయకుండుటచే జోడుపీడుచక్రవాకములను, సహజ

మయిన చాయలచేఁ గాఁకవలనఁ జాయగాంచు బంగారు కుండలనును, నిగ్గు మెఱయుచుండుటచే నిగ్గులేనియేనుఁగు కుంభములను నతిశయించి వెలుఁగుచున్నది.

చ. సతిహృదయాలవాలమున కి జవ్వనపుం బెనుఁగాఁక జేసి య
య్యతనుఁడు గుబ్బపొంబనఁటు కి లా రనులోహశలాక నె త్తి యూ
ర్జితరుచినింపఁగా దుదలఁ కి జిందినఱాపొడి బాహుమూలజ
ద్యుతి యగుఁ గానిచో నచట కి దో ర్మయభ ర్మలతల్ జనించునే. 42

అ. అయ్యతనుఁడు-ఆమన్మథుఁడు-ఇటమీఁది రూపణములంబట్టి మన్మథుని నగసాలెవానిఁగా రూపించుకొనవలయును, ఇది యేకదేశవ ర్తిరూపకము. సతి...వాలము—సతి = ఆ స్త్రీయొక్క, హృదయ = వక్షఃస్థలమనెడి, ఆలవాలమునక్ = కుదుటియందు, జవ్వనపుంబెను కాఁకక్ = యౌవన మనెడి పెద్దకాఁక చేత, చేసి=నిర్మించి, గుబ్బ పొంబనఁటులు - గుబ్బ=చన్నులనెడి, పొంబనటులు= బంగారుకుండలు, ఆరు=నూఁగారు, అను లోహశలాకక్ = అనెడి యినుపకడ్డిచేత, ఎ త్తి=ఎ త్తిపట్టి, ఊర్జితరుచిక్ =ఉచితమయిన మెఱుఁగు, నింపఁగాక్ =నిండింపఁగా-తగిన మెఱుఁగువచ్చునట్లు సానఁ బట్టఁగా; తుదలక్ =ఆకుచముల నెడి కుండలచివరలందు, చిందినఱాపొడి=రాలిన రజమే, బాహు... ద్యుతి—బాహుమూలజ=భుజముల మొదటఁబుట్టిన, ద్యుతి=కాఁతి, అగును, కానిచోక్,అచటక్ = ఆబాహుమూలప్రదేశమందు, దోర్మయభర్మలతల్—దోర్మయ=బాహురూపములయిన,భర్మలతల్ = బంగారుతీఁగలు, జనించునే=పుట్టునా.

అగసాలెవాఁడు కుంపటియందు నిప్పురగిల్చి దానిచే బంగారుసొమ్ములు మొదలగునవి చేయునుగనుక, నిట మన్మథుఁడనెడి యగసాలెవాఁడు, బొమ్మనెడి కుదుటియందు యౌవనమనెడి కాఁకచే గుబ్బచన్నులను బంగారు కుండలను జేసినాఁడని వర్ణితము. అనఁగా యౌవనము దల సూపఁగా వక్షస్థ్సలమున మన్మథోద్దీపకమయి బంగారుకుండలవలె చన్నుంగవఁ బొడసూపినదని భావము. అట్లగసాలెవాఁడు బంగారుతో నేదయిన వస్తువులను జేసి దానికి వలయునంత మెఱుఁగు వచ్చుటకై సానఁబట్టుటయు దానిచే బంగారుదుమ్ములురాలుటయుఁ గలదు; అట్లే చన్నులనెడు బంగారుకుండలను దగిన మెఱుంగుకొఱకు సానఁబట్టఁగా వాని బంగరుపొడి చివర లందు - అనఁగా బాహుమూలములందు, దొరిఁగినదనియు దానిచేతనే బాహుమూలములందుఁ గాంతిగలిగినదనియుఁ జెప్పినాఁడు. దీనిచే గుబ్బచన్నులు మంచి నునుపారి మెఱుఁగెక్కియున్న వనియు, బాహుమూలములు బంగారు తలతలకాంతులీనుచున్నవనియు భావము. బంగారుదుమ్ము గనుకనే దానినుండి బాహువులను బంగారుతీఁగలవలె పుట్టినవన్నాఁడు. బంగారు భూమియందే కదా బంగారుతీఁగలు పుట్టును. అనఁగా బాహువులు బంగారు తీఁగలవలె నున్నవని భావము. కారణానుగుణముగా కార్యములు పుట్టుట ప్రసిద్ధమేకదా!

తా. ఆ పడఁతికి యౌవనము పొడసూపియుండుటచే మరులు పుట్టించుచు బంగారు కుండల వలె నునుపయి మెఱుఁగెక్కినపాలిండ్లు మెఱయుచుండెను. బాహుమూలములు బంగరు నిగనిగ కాంతుల దులకించుచుండెను. చేతులు బంగారుతీఁగలవలె రంగారుచుండెను. అలం. రూపకాను ప్రాణితమగు ఉత్ప్రేక్ష.

చ. విలసితమౌక్తికంబులు స కి విభ్రమరేఖలు నున్క సాటిరాఁ
దలఁచి మహోద్ధతిఁ మొరసి కి తన్మృదునాదవిలాసకాశలం

బలవడమిక్కముడింగి దరమై తనలో వివరం బెఱింగి యా
వలమురి దాఁ బ్రదక్షిణము నే వచ్చెనో యాతనికంఠలక్ష్మికిన్. 43

అ. ఇందుకంఠమును వర్ణించుచున్నాఁడు,ఆవలమురి=శంఖము.విలసితమౌక్తికంబులు=మిక్కిలి ప్రకాశించుచున్న ముత్యాలపేరులును,సవిభ్రమరేఖలుక్ =విభ్రమశబ్దము భ్రాంతియందును విలాసమందును వర్తించుచున్నది. 'విభ్రమో భ్రాన్తిహావయోః' అమ. విలాసములతోఁగూడిన రేఖాత్రయమును, అని కంఠపరమయినయర్థము. ముత్యములును తిరుగుడు గలరేఖలును అని శంఖపరమయిన యర్థము.

'లలాటేచ గళేచైవ మధ్యేచైవ వళిత్రయం
స్త్రీపుంసయో రిదం జ్ఞేయం మహాభాగ్యైకసూచకమ్' సాముద్రికము.

ఉన్నిక్క =ఉన్నందువలన - అనఁగా విలసితమౌక్తికంబులును సవిభ్రమరేఖలును గంతమందును తనయందును సాధారణముగా నున్నందున, సాటిరాక తలఁచి=ఆస్త్రీకంఠమునకు సరికావలయునని యెంచి, మహోద్ధతిక్ = మిక్కుటమయిన యెగపుచేత, మొరసి = ధ్వనిచేసి, తత్ ...కాశలంబు-తత్ =ఆకంఠమును సంబంధించిన, మృదు - మెత్తనయిన నాద=స్వరముయొక్క, విలాస=సౌష్ఠవ మందలి, కాశలంబు = నైపుణమును, అలవడమిక్ = కలుగక పోవుటచేత, ముడింగి=సంకోచమును బొంది-నీళ్లలో మునిఁగినదని భావము. దరమై=భయమై-దరమనెడి పేరుగలదై యని భావము. తనలో వివరంబుఎఱింగి = తనలోఁగలయాప ద్వృత్తాంతమును దెలిసికొని - అనఁగాఁ దనకు మృదువయిన యెలుఁగులేమిని దెలిసికొనియనుట - లోపలరంధ్రముగలదని భావము. ఆసతి=ఆస్త్రీయొక్క, కంఠ లక్ష్మికిక్ = కంఠముయొక్క సౌందర్యలక్ష్మికి, తాక = తాను, ప్రదక్షిణమువచ్చెనో = అపరాధ క్షామముకొఱకు ప్రదక్షిణము చేసినది కాఁబోలును - దక్షిణావర్తము గలదనిభావము.

ఇక్కడ శంఖమునందలి దక్షిణావర్తత్వమును ప్రదక్షిణాగమనముగాఁగవియుత్పేక్షించి నాఁడు. ఒకటి రెండు గుణములు సమానముగా నుండినంతనే తక్కువయినవాఁడు విజృంభించి తనయెక్కువ వానితో సాటికిరాఁజూడఁగా నంతఁ దనకొఱంత బయలుపడఁగా భయమునొంది తనలోగుట్టునెఱింగి యాయెక్కువ వానికిఁ ప్రదక్షిణమువచ్చుట లోకమున సహజము. దానినే కవి యిట శంఖమునం దనుసంధించినాఁడు. అనఁగా నాస్త్రీకంఠము ముత్యాలపేరులచే నలంకృతమై విలాసయుక్తములగు భాగ్యరేఖలు మూఁడుగలిగి మెత్తనయి యింపారు నెఱుంగుతోఁగూడి శంఖము నతిశయించిన సౌందర్యము పెంపు సొంపారుచుండునని అలం. 'విలసిత - మొరసి' హేతూత్పేక్ష. 'తన్నెఱుఁగు...ముడింగి' హేతూత్పేక్ష. దీనికి 'దరమై...వచ్చెనో' అని శ్లేషానుగృహీతమగు నుత్పేక్షతో సంకరము. సమాసోక్తియు.

సీ. కొమ్మవాతెఱఁతోఁగుణమ్మునఁ గైకొనవచ్చి, కఠినవిద్రుమముచే నకట్లఁబడియెఁ
గోమలీయధరంబు నే తోమొనల్ పచరించి, యరుచిబింబఫలంబు నే లవిసిపడియె
మృగనేత్రవెదవితో నే సొగసుఁబూనఁగడంగి, కెంపునీరసమున నే క్కించుకొనియె
సతిమోవితో రస నే స్థితులు చూపి సుగంధ,వికలబంధూక మూ నే రకయ విరిసె

తే. డాయుగపడంబునకుఁబగఁడంబుబింబ,మునకుబింబంబు మెఱయు కెంపునకుఁగెంపు
బంధుజీవంబునకుఁదాన నే బంధుజీవ,మూర యాకుందరదన గ నే దాంశుకంబు.

అ. కఠినవిద్రుమము=కాఠిన్యగుణముగల పగడము, కొమ్మవాతెఱతోన్ = ఆచెలువయొక్క మృదువయినవెదవితో, గుణమ్మున్ =సమానగుణమును, కైకొనన్ = గ్రహించుటకువచ్చి, చేకట్టన్

పడియెఁ=చేతియందలి కట్టనుబడెను. అనఁగా చేతులుకట్టివేయఁబడెనని యర్థము. గుణమనఁగా దారుఁగనుక దారుఁగ్రుచ్చఁబడి చేకట్టనెడిహస్తాభరణములందుఁ జేరినదని భావము. అరుచిబింబ ఫలంబులు=రుచిలేనిదొండపండ్లు, కోమలి యధరంబుతోఁ=ఆచెలుపతీయని మోవితోడ, మొనల్‌ప చరించి=ఎదిరించినవై, అవిసిపడియెఁ=గుప్పనఁగూలెను. మొనలనఁగా ఫలములయొక్క క్రిందఁ గనఁబడెడు కొనలుగనుక మొనఁజూపి కుల్లిపడిపోవుచున్నవని భావము. కెంపు = రసహీనమయిన పద్మరాగము, మృగశేత్ర పెదవితోఁ=ఆస్త్రీయొక్క రసయుక్తమయిన పెదవితోడ, సొగసు - సొగసనఁగా నిచటకాంతి, కాంతిని, పూనఁకడంగి=వహించుటకుఁదొడంగి, నీరసము = తేలికగుణ మును, ఎక్కించుకొనియెఁ=చెక్కఁ వేయించుకొనెనని యర్థము. నీరసత్వమును బోఁగొట్టించుకొనెననుట, కాంతికొఱకు సానవేయఁబడుచున్నదని భావము. సుగంధవికల బంధూకము-సుగంధ = మంచిగంధముచేత, వికల=శూన్యమయిన-మంచివాసనలేనియనుట, బంధూకము=మంకెనపువ్వు, సతి మోవితోఁ=ఆచెలి యధరముతో, రసస్థితులు=రసమనఁగా నిచట స్నేహము—స్నేహముగలిగి యుండుటను, చూపి, ఊరకయ=నిష్కారణముగా, విరిసెఁ=విచ్చిపోయెను. రసమనఁగా మకరం దమును గాన మకరందరసస్థితులు చూపి తనకుఁ దానే వికసించుచున్నదని భావము.

ఔర=ఆశ్చర్యము, అకుందరదన=ఆస్త్రీయొక్క, రదాంశుకంబు=పెదవి, దాయుపగడంబు నకుఁ=తారసించిన పగడమునకు, పగ=విరోధముయొక్క,డంబు=అతిశయరూపమైనదియు,బింబము నకుఁ=దొండపండునకు, బింబంబు=ప్రతి పక్షియైనదియు, మెఱయుకెంపునకు=ప్రకాశించెడు పద్మ రాగమునకు, కెంపు=కోపప్రయుక్తమయిన రక్తిమగలదియు, బంధుజీనంబునకును=మంకెన పువ్వున కును, 'బన్ధూకోబన్ధుజీవకః' అమ. తాన=తానే, బంధుజీవము=జ్ఞాతిజీవనమయినది అని యర్థము. క్ర మాలంకారము. ఇక్కడ మన్మథునకు మన్మథుఁడన్నట్లు పగడంబునకు పగడంబు, బింబమునకు బిం బము, కెంపునకు కెంపు, బంధుజీవనమునకుఁదానే బంధుజీవము అనిసారస్యము గ్రహించునది.అనఁగా నితరవస్తువులకంటె విద్రుమబింబ పద్మరాగబంధూకముల కెట్టియరుణత్వాతిశయముగలదో యావిద్రు మాదులకంటెను వర్ణనీయమయిన యధరమునకు నట్టి యరుణత్వాతిశయము గలదని సారాలంకారము గమ్యము. అలం. వ్యతిరేకము. 'చేకట్ల' నిత్యాదిపదగత శ్లేషోత్థాపితము. ఛేకానుప్రాసమును.

ఉ. ఇంతివ్మృదూక్తిమాధురికి నిక్షురసం బెనవ్రోలఁ జాలకా
ద్యంతము నోడి మధ్యమగు ణాశ్రయ మై నెఱికాఁక నెన్నిజ
న్మాంతరముల్ వహించియుఁ దనంతనె ఖండములయ్యేఁ గాని యా
వంతయుఁ బూన దెంతవెడి యయ్యు నఖండతదీయసంపదన్. 45

అ. ఇంతి...మాధురికిఁ—ఇంతి=ఆస్త్రీయొక్క, మృదుఉక్తిమాధురికిఁ = మెత్తనిమాటల తీయఁదనమునకు, ఇక్షురసంబు=చెఱకుపాలు, ఎనపోలఁ చాలక = సాటిరాకేరక, ఆద్యంతముఁ ఓడి=ఆద్యంతములయందు ఓడిపోయినదై, 'ఆదిశ్చ అన్తశ్చ ఆద్యన్తమ్' అని యేకపదాభావము-చెఱ కుమొదటి కణుపునందును చివరకణుపునందును మధురరసము లేనిదనిభావము మధ్యమగుణ ఆశ్రయ మై=ఉత్తమగుణముకాకమధ్యగుణమునకాశ్రయమై-మధ్యభాగమందు మాధుర్యగుణమునకాశ్రయమై యని భావము. నెఱికాఁకఁ=గొప్పకోపముచేత-ఘనమయిన యగ్ని చేతని భావము. ఎన్నిజన్మాంత రములఁ=అనేకజన్మములు,వహించియును=తాల్చినప్పటికిని-పెక్కుజన్మములెత్తి నప్పటికిననుట-గుడ శర్కరాదిపదములు పొందుచున్నవనిభావము.తనంతటనె=తనంతటఁ దానే,ఖండములు అయ్యేఁ కాని= తునుకలై పోయెనుగాని-ఖండశర్కర యగుచున్నదని భావము. ఎంతపొడియయ్యును=ఎంత పొడి

పొడియైనప్పటికిని-ఇది జాతీయము-విలవిలఁదన్నుకొని తానెంత నుగ్గునూచ యైనదనుట- పొడిరూప మున శర్కరాభేదమగుచున్నదని భావము-అనగా నవాతు పంచదారయగుచున్న దనుట,అఖండ... సంపదక్ --అఖండ=సంపూర్ణ మయిన, తదీయసంపదక్ =ఆస్త్రీయొక్క-మృదువచన మాధుర్యసంబం ధియైన సమృద్ధిని, ఆవంతయుక్ =ఆవగింజంత యైనను,పూనదు=వహింపఁజాలదు--అనఁగా నాస్త్రీ వాఙ్మాధుర్యము బెల్లమును బులకండములను నవాతుచక్కెరను గూడ మించినదని తాత్పర్యము.

'ఆద్యంత...నొంది' మొదటఁ బోలఁజూడఁగా సంపూర్ణముగాఁదుట కలిగెను. 'మధ్యమ గుణాశ్రయమై'ఎన్నో పాట్లు పడఁగా నడితరపుగుణము కలిగెను.దానియు త్తమగుణము కలుగదయ్యె. 'జన్మాంతరముల్'ఆ జన్మమునందుఁబోల శక్యముగాదని జన్మాంతరము లెత్తినదిగాని 'ఖండములు' తుదకు ఖండములే యైనది. 'అఖండ' ఖండమైనది అఖండముతో సాటి యెన్నటికినిగాదు. చెఱకు రసము సామాన్యముగానే కాక యెన్నిపాకములఁజెందియును సాటిగాదయ్యెననుట. అలం. శ్లేషో త్థాపితమగు వ్యతిరేకమును సమాసోక్తియు. 'అఖండ' కావ్యలింగము.

శా. నానాసూన వితానవాసనల కే నానందించుసారంగ మే
లా ననొల్లదటంచు గంధఫలి బ కే ల్కాఁకం దపం బంది యో
షానాసాకృతిఁ దాల్చి సర్వసుమన కే స్సౌరభ్యసంవాసి యై
పూనెం బ్రేక్షణమాలికామధుకరీ కే పుజంబు లిర్వంకలన్. 46

అ. నానా=సమస్తమయిన, సూన=పుష్పములయొక్క, వితాన=సమూహముయొక్క -వాస నలక్ =పరిమళముల చేత, ఆనందించు సారంగము=సంతోషించునట్టి తుమ్మెద,ఏలా=ఎందులకు,నన్ను ఒల్లదు, అటంచుక్ =అని, గంధఫలి = సంపెఁగమొగ్గ, 'అథ చామ్పేయశ్చమ్పకోహేమపుష్పకః' ఏతస్యకలికా గన్ధఫలీస్యాత్' అమ. బల్ కాఁకక్ =బలుపయిన కోపముచేత నని కాని, పంచాగ్ని మధ్యమందనికాని యర్థము, తపంబు అంది=తపస్సుచేసి యని యర్థము, తపమనఁగా గ్రీష్మకాలమును గనుక అధికమయిన యుష్ణగుణముతోడ గ్రీష్మర్తువునందుఁ బుట్టుచున్నదని భావము. 'ఉష్టఊష్మా గమస్తపా' అమ. యోషా=ఆచెలువయొక్క, నాసాకృతిక్ =నాసికారూపమును - నాసికారూప మయిన జన్మాంతరము ననుట. తాల్చి=పొంది, సర్వ...వాసియై-సర్వ=సమస్తమయిన, సుమనః= పుష్పములయొక్క, సౌరభ్య=సువాసనకు, సంవాసియై = నివాసస్థానమై, సమస్తపుష్పవాసనలను గ్రహించుచున్నదని భావము. ప్రేక్షణ...పుంజంబులు -ప్రేక్షణమాలికా=చూపులచాలనెడు, మధు కరీ=ఆఁడుతుమ్మెదలయొక్క, పుంజంబులు = సమూహములను, ఇర్వంకలక్ = రెండుప్రక్కలను, పూనెక్ =వహించెను. తుమ్మెదలను సేవకులనుగా నేలి యుభయపార్శ్వములందును నిల్పెనని ప్రకారాంతరము. ఆస్త్రీయొక్కనాసిక సంపెఁగమొగ్గవలె చక్కనై యున్నదనియు వీక్షణములు తుమ్మెదచాల్లవలె నున్నవనియుఁ దాత్పర్యము.

'సర్వ' సారంగము 'నానా' సూనముల వాసనలకుఁ జొక్కునది గాన తాను 'సర్వ' పుష్ప ముల వాసనలకు పట్టయినది. అది 'సూన'వాసనలకే చొక్కునది. తాను 'సుమనస్సౌరభ్యముల'కు నిక్కయైనది. 'మధుకరీపుంజంబులు' ఒక్కసారంగము గదా తనొల్లకపోయె. తపముచేసి సారంగీ పుంజములనే రెండుప్రక్కలఁ గొలిపించుకొన్నది. అలం. 'నానా...తపంబంది' ఉత్ప్రేక్ష. 'బలాఁకందపంబంది' ఇత్యాదిపదగతశ్లేషాను ప్రాణితము. 'యోషా...దాల్చి' అతిశయోక్తి. 'ప్రేక్ష...పుంజంబులు' పరిణామము. సమాసోక్తియు.

మ. తనరాజీవశరం బెఱుంగదు నిశా శ తత్త్వంబు లేఁగల్వతూ
పునకుఁ జాలదు వేగలీల యని యా శ పూములక్కా లెగ్గించి క్రొ
న్ననవిల్కాఁడు నవాంబుజోత్పలవితా శ నం బీనుమీనాక్షిలో
చనముల్ వింట ఘటింపఁ బొల్చె నవి ని శ స్తంద్రాంబకఖ్యాతులన్. 47

అ. తనరాజీవశరంబు = తనయొక్క అరవింద బాణము, నిశాతత్వంబు = వాఁడిగలుగుటను, ఎఱుంగదు=గుఱు తెఱుఁగదు—అనఁగా పద్మబాణమునకు వాఁడిలేదనుట. కమలము నిశా(రాత్రి) స్వరూపము నెఱుఁగదని భావము. లేఁగల్వతూపునకున్ = కోమలమయిన నీలోత్పల బాణమునకు, వేగలీల=తీవ్రగమనక్రియ, చాలదు=సరిపోవదు. కలువకు, వేగన్ = తెల్లవాఱఁగానే, లీల = వికాస రూపమయిన విలాసము చాలదని భావము, అని=ఇట్లు విచారించి, ఆ పూములక్కలు = పురాతనము లయిన యా పుష్పబాణములను, ఎగ్గించి=తప్పుపెట్టి, క్రొన్ననవిల్కాఁడు = ఎఱ్ఱనిచిగుళ్లే విల్లుగాఁ గల మన్మథుఁడు, నవ=నూతనములయిన, అంబుజ = తామరలయొక్కయు, ఉత్పల = నల్లకలువల యొక్కయు, వితానంబు = సమూహమును, అనఁగా అభినవాంబుజోత్పల బాణములను, ఈను = ఉత్పాదించుచున్న, మీనాక్షీలోచనముల్ = ఆ స్త్రీయొక్క నేత్రములను, వింటన్, ఘటింపన్ = (క్రొన్నన విల్కాఁ డన్నందున క్రొన్ననవింటను) సంధింపఁగా, ఇక్కడ నేత్రము లంబుజోత్పల వితానమీనుట ధవళనీలకాంతుల నీనుటయే యని భావము. అవి = ఆ నేత్రములు, నిస్తంద్ర అంబక ఖ్యాతులన్—నిస్తంద్రశబ్దము ఖ్యాతిశబ్దమునకు విశేషణమయ్యు, అర్థ సౌందర్యబలముచేత అంబక శబ్దమునకు విశేషణమగుచున్నది. తంద్రయనఁగా దోషవిశేషము. అంబకములనఁగా బాణములను నేత్రములను. అనిశాతత్వాతీవ్రగమనాది దోషములులేని బాణములయొక్క ప్రసిద్ధులచేత, పొల్చె=ప్రకాశించెను. తంద్రాదోషములేని నేత్రములని భావము. అనఁగా ఆ స్త్రీయొక్క నేత్రములు తెల్లదామరకేకులకంటెను నల్లగలువ కేకులకంటెను నతిశయించిన చక్కఁదనము గలిగి మన్మథబాణములవలె నున్నవని తాత్పర్యము. ఇక్కడ రూపకాతిశయోక్తి యలంకారము. ఈ యలంకారముచేత నానావిధానేకబాణసంపాదక కామసాయకసామ్రాజ్యము స్ఫురించుచున్నది గనుక నుపమాలంకారధ్వని కలుగుచున్నది.

తే. త్రిజగతీసుదతీరూప శ విజయకీర్తి, గలుగు నని యింతిఫాలభా శ గమున వ్రాసి
నలువ యాశుభవాచకంబులను శ్రీల, మొదలఁ దుదిని వ్వెననఁగర్ణ శములుదనర్చు.

అ. ఇందుఁ గర్ణములను వర్ణించుచున్నాఁడు. నలువ=బ్రహ్మ, త్రిజగతీ=మూఁడుజగములందలి, సుదతీ=స్త్రీలయొక్క, రూప=చక్కదనమును, విజయ= గెలుచుటచేత నయిన, కీర్తి=యశస్సు, కలుగును అని, ఇంతిఫాలభాగమునన్ =ఆస్త్రీయొక్క నుదుటియందు, వ్రాసి, ఆశుభవాచకంబులకున్ = ఆవ్రాయఁబడిన శుభవాక్యములకు, శ్రీలన్ = శ్రీకారములను, మొదలన్ = మొదటను, తుదిన్ = చివరను, నిల్వెన్ అనన్ = నిలిపినాఁడో యనునట్లుగానే, కర్ణములు= చెవులు, తనర్చున్ = ఒప్పుచుండును, ఏదేని శుభంబగు వ్రాఁతవ్రాయునపుడు మొదట శ్రీకారముంచుట ప్రకటము. ఇటకూడ శుభవాచకములే బ్రహ్మవ్రాయుటంబట్టి మొదటను దుదను శ్రీకారము లుంచినాఁడని చెప్పఁబడినది. మతియు ఫాలమందు బ్రహ్మ ప్రాణుల యాయుర్వాదులు వ్రాయునపుడు ప్రతీతి యిట యను సంధింపఁబడినది. చెవులు శ్రీ యను నక్షరములవలె నున్నవని తాత్పర్యము. అలం. ఉత్ప్రేక్ష. త్రిలోకకామినీ సౌందర్యాతిశాయి యగు నాయికాసౌందర్యవైభవ మిట స్ఫురించుచున్నది.

చ. అనయము నీలకంధరము గ నభ్రము నన్నసమాఖ్యవారితో
నొనరియు నింతివేనలికి గ నోడి యనిశ్చితరూపధేయ మై
చనియె మొగుల్‌నగావళికి గ శబ్దగుణంబులు సూపువాని నె
ట్టనఁ బురివిచ్చువానిదరి గ డాయు జడాత్మ్యుల కెవ్వి నిల్కడల్. 49

అ. ఇందుఁ గొప్పును వర్ణించుచున్నాఁడు. అనయముఁ = ఎల్లప్పుడును, నీలకంధరముఁ అభ్రముఁ అన్న సమాఖ్యవారితోఁ =నీలకంధరము అభ్రము అనునట్టి తనకుసమానముఁలయిననామముఁలుగల నెమిలితోడను ఆకాశముతోడను, ఒనరియుఁ =కూడికొనియుండియును నని యర్థము. మేఘము నెమిలికిఁ బ్రియమైనదియు ఆకాశముతోఁ గూడికొన్నదియునని భావము. ఇంతివేనలికిఁ = ఆస్త్రీయొక్కకొప్పునకు, ఓడి=కాంతిచేత సాటిగాలేక యోడి, అనిశ్చిత...ధేయమై - అనిశ్చిత= నిశ్చయింపఁబడని-తెలియరానియనుట, రూపధేయమై=రూపముగలదై యని యర్థము, నానారూపములు గలదగుటచేత నీరూప మా రూపముగలదని నిశ్చయంపరానిదని భావము. మొగులు=మేఘము, నగావళికిఁ = పర్వతసమూహమునకై, చనియెఁ = పోయెను, ఎందులకనఁగా, శబ్దగుణంబులు సూపువాని=ఇక్కడ గుణములనగా ఆవృత్తులు-శబ్దావృత్తులను గనఁబడుచు వానియొక్కయు - అనఁగా ఆడినమాటలే యాడుచుండునట్టి వదరుఁబోతుయొక్కయు నని యర్థము. శబ్దగుణక మాకాశ మనిభావము, గుణస్త్వావృత్తి శబ్దాదిజ్ఞేన్ద్రియా ముఖ్యత స్తుషు' వైధృతి. నెట్టనఁ =శీఘ్రముగా, పురివిచ్చువాని=పురికొననివానియొక్కయు నని యర్థము. నెమిలిపురి విప్పుచున్నదని భావము. ఇక్కడ వ్యుత్క్రమము. దరిఁ =సమీపమును, డాయు జడాత్ములకుఁ -డాయు=చేరునట్టి, జడాత్ములకుఁ =మందమతుల కనియర్థము. జలమాత్మయందుఁ గలిగియున్నదని భావము. 'లడరయోర భేదః' అనుటచే జడమనఁగా జలమని భావము గ్రహించునది. నిల్కడల్ ఎవ్వి=స్థిరభావము లెక్కడివి-అనఁగా మందమతులకు స్థిరచిత్తములు లేవనుట. ఆస్త్రీయొక్కకొప్పు మేఘమునకంటె నతిశయమయిన నీలకాంతిగలిగి నెమలిపించమువలె విప్పుగలిగి యున్నదని తాత్పర్యము.

'సమాఖ్యవారితో' మేఘము తనంతటఁ దానే ఇంతి వేనలిని గెలువఁదరముకాదుగాన యీడు జోడగు నొకరిన్దనుతోడు నేసికొన్నది. 'ఓడి' అప్పటికిని ఓడుటయే కాక గెలుపన్నమాట లేదయ్యె. 'నగావళికిఁ' ఓడినవారు కొండలపాలేకదా. 'శబ్దగుణంబులు...విచ్చువాని' కార్యశూరత్వము లేక వట్టి వదరుఁబోతును ప్రయత్నపరుఁడు గాని సోమరినిని దోడుగాఁ జేపట్టినవారికి కుదురుపా లెక్కడిది? అలం. 'నీల ..నగావళికిఁ' హేతూత్ప్రేక్ష. 'శబ్ది ..నిల్కడల్' శ్లేషానుప్రాణితమైన అర్థాంతరన్యాసము. సమాసోక్తియును.

సి. కన్నెపాదము లజుఁ గ గన్నమేటికినైన, బాలజంఘలు వర గ శాలికైనఁ
బూఁబోఁడిజఘనంబు గ భూరివేదికినైనఁ, బొలఁతిపొక్కిలిసర గ సులకునైన
సతికాను సర్వజ్ఞ గ మతికైన నతివచ, స్సవ ప్రసన్నాది గ త్యకవులకైన
రమణినెమ్మోము పూ గ ర్ణకళానిధికినైన, వనితవేనలి ఫణి గ స్వామినైన [నె
తే. గుణములన్నియును గ్రహింపగగోచరింప,వనినమముబోంట్లకునుతింపగనలవియగు
కువలయాధీశ నీవు గ గ్నొంటివేని, చెలువచెలువాత్మఁబాయక గ నిలుచునేమొ.

అ. కన్నెపాదములు=ఆకన్యయొక్క యడుగులు, అజుఁ =బ్రహ్మను, కన్నమేటికినయినఁ = కాంచినట్టిశ్రేష్ఠుఁడగువిష్ణువునకయినను-పద్మమునకయిన ననిభా. బాలజంఘలు = ఆపడతిఁయొక్క

పిక్కలు, వరశాలికైనక్ =వరములచేత నొప్పుచున్నవానికయినను - అనఁగా వరములు పడిసిన వానికయిన ననుట. వర=శ్రేష్ఠమయిన, శాలికిక్ ఐనను = వరిపొట్టకయిన ననిభా. పూఁబోఁడి, జఘనంబు = కటిపురోభాగము, భూరివేదికినయినక్ = మిక్కిలి తెలిసినవానికయిన- బంగారమయమైన యరుఁగునకయిన ననిభా, పొలఁతి. పొక్కిలి=నాభి, సరసులకునయినక్ = శృంగారరసయుక్తులకయిన-సరోవరములకని భా. సతి కొను=నడుము, సర్వజ్ఞమతికైనక్ =సర్వజ్ఞుఁడయిన శివుని యొక్క బుద్ధికయినను-ఆకాశమునకయినను అని భా. అతివ, చన్గవ=చన్నులజంట, ప్రసన్నాదిత్యకవులకైనక్ =ప్రసన్నులయిన దేవతలుగల-అనఁగా దేవతలు ప్రసన్నులయియున్న -కవులకయినను 'కే జలే వయఃపక్షిణఃʼ అనెడు వ్యుత్పత్తిచేత కవియనఁగా జలపక్షి. కవులనఁగా జలపక్షులు.ప్రసన్నుఁడయిన సూర్యుఁడుగల కవులు చక్రవాకములుగనుక చక్రవాకములకయిన ననిభావము. రమణి నెమ్మోము=సొగసయిన ముఖము, పూర్ణకళానిధికినయినక్ =సంపూర్ణవిద్యానిధికయిన - సంపూర్ణచంద్రునికయినను అని భా. వనిత, వేనలి=జడ, ఫణీస్వామికయినక్ = శేషునికయినను - సర్వశ్రేష్ఠునకయిన నని భా.

గుణములన్నియును=ఆపాదములు మొదలయిన యవయవములకుఁగలగుణముల నన్నింటిని, గ్రహింపక్ =విష్ణుప్రభృతులకుఁ దెలిసికొనుటకు-పద్మాదులకుఁ గయికొనుటకని భావము. గోచరింపవు=(పాదాదులు) కనుపట్టవు, విషయముగావనుట. విష్ణుప్రభృతు లాపాదాదుల గుణములన్నియును నెఱుంగఁజాలరనుట. పద్మాదుల కాపాదాదుల గుణములన్నియుఁ గలుగఁజాలవనిభావము. పాదాదులు అజుఁడన్న మేటి మొదలయినవారికి గుణములనన్నిటిని గ్రహింప గోచరింపవని యన్వయము. అనిక్ =అనఁగా, మనుబోంట్లకు=మావంటివారికి, నుతింపక్ =స్తోత్రముచేయుటకు, అలవియగునె=శక్యమగునా-శక్యముగాదనుట. కువలయాధీశ=ఓ వసుమహారాజా ! నీవు, కన్గొంటివేని = చూచితివేని, చెలువచెలువు=ఆపడఁతియొక్క చక్కఁదనము, ఆత్మక్ =అంతఃకరణమును,పాయక = ఎడఁబాయక, నిలుచునేమొ=నిలిచియుండునేమొ-అనఁగా నీవుచూచి తీరవలెనుగాని నేనాచక్కఁదనమును గొనియాడ శక్తుఁడనుగానని తాత్పర్యము.

తా. ఆ కన్యపాదములు, పిక్కలు, కటి, పొక్కిలి, నడుము, చన్నుంగవ, నెమ్మోము,కొప్పు, అనువానియం దొక్కొక్కదానికింగల గుణములన్నియు వానికుపమానములయిన తామర, వరిపొట్ట, బంగరుతిన్నె, సరస్సు, ఆకాశము, చక్రవాకములు, చంద్రుఁడు, సర్పము అనువాని కొక్కొక్కనికిని వరుసగా నెంతమాత్రమును గలుగఁజాలవు. వానిని, వర్ణించుట విష్ణువు శివుఁడు శేషుఁడు మొదలయినవారికే శక్యము గాదనఁగా నిఁక మాబోంట్లకుఁ బొగడశక్యమగునా ? రాజా ! నీవు కన్నారఁజూచితివేని యా సుందరీమణి చక్కఁదనము నీమనస్సునం దచ్చొత్తినట్లే యగునేమో. అలం. శ్లేషానుప్రాణితమైన అర్థాపత్తి. ఉపమాధ్వనియు.

మ. కమనీయాకృతియోగ్యకీర్తనములక్ గస్పట్టునాశాస్యమ యా
సుమనోవల్లరి యాసుధాసరసి యా గ్ సొంపొందుడాల్దివి యా
సుమబాణాంబక యాయమూల్యమణి యా గ్ చొక్కంపుఁబూబంతి యా
కొమరుంబ్రాయపురంధ్ర యాచిగురుటా గ్ కుంభోఁడి నీకే తగున్. 51

అ. కమనీయ...కీర్తనములక్ - కమనీయ = సుందరమయిన, ఆకృతి = ఆకారమునకు - అనఁగా అవయవములకు, యోగ్య=తగినట్టివయిన, కీర్తనములక్ - పొగడికలతోడ-అనఁగా మస్తకము మొదలుకొని పాదపర్యంతముగల యవయవములకుఁ దగినట్టివర్ణనములతోడనని యర్థము. లేక -

ఆయా యవయవములకు యోగ్యమయిన శ్యామ సుమబాణాంబక మొదలయినపదములచేతఁ దన్నే పేరొక్కనుటల తోడననియు నర్థము, కన్పట్టు=కనఁబడుచున్న, ఆశ్యామ=ఆనడియౌవనముగల స్త్రీ 'శ్యామా యౌవనమధ్యస్థా' అమ. లేక 'న్యామయనగా 'శ్యామాతు మహిళాహ్వాయా' అన్నట్లు ప్రేంకణపుఁదీఁగ గనుక నాతీఁగయైనదియు-ఆతీఁగవలె నున్నట్టిదియనుట,ఆకృతి శ్యామవలెనుండుటచే ఆకృతిమతియే శ్యామయని కీర్తింపఁబడినది. ఇదియే కమనీయాకృతి యోగ్యకీర్తనమని తెలియునది. అవయవములు కమనీయము లగుటంజేసియే దానికి దగినట్లు కమనీయములయిన శ్యామాది పదములఁచేతఁ గీర్తింపఁ బడుచున్నదని కమనీయవిశేషణసారస్యము. ఆసుమబాణ అంబక=ఆమన్మథునియొక్క బాణము-బాణమువంటిదని యర్థము-మన్మథుని బాణములవంటి కన్నులుగలదియును-ఇట నేత్రావయవమునకు నుపమానముగాఁగల 'సుమబాణాంబక' పదములచేత నేత్రియే యోగ్యముగాఁ గీర్తింపఁబడుట తెలియునది. ఆయమూల్యమణి=ఆవిలువలేని పద్మరాగమణియైనది, ఆమణివంటిదనుట. వెలలేని పద్మరాగమణివంటి యధరోష్ఠము గలదియును. అధరోష్ఠమునకుఁదగు అమూల్యమణి శబ్దముచేత నవయవియే కీర్తింపఁబడినది. ఇట్లె మీఁదనెల్లఁదెలియునది. ఆ చొక్కంపు పూబంతి=ఆయచ్చమయిన పూవుచెండు-పూచెండువంటిదనుట-చొక్కపు పూచెండ్లవంటి చన్నుఁగవగలదియును, ఆసుమనోవల్లరి=ఆపూవుదీఁగ-పూఁదీఁగవంటిదనుట-పూఁదీఁగలవంటి బాహువులుగలదియును, ఆసుధాసరసి=ఆయమృతపుకొలను-అమృతపుకొలనువంటిదనుట - అమృతకొలనువంటి నాభిగలదియు, ఆసొంపొందుడాల్ దీవి=ఆచక్కనగుచున్న కాంతియొక్క ద్వీపము (స్థానము)-కాంతి స్థానమువంటిదనుట. కాంతిగల ద్వీపమువంటి కటిచక్రము గలదియు, ఆకొమరుం ప్రాయపు రంభ=అపూపవయసుగల రంభ-ఎలప్రాయపు రంభవంటిదనుట - రంభయనఁగా అప్సరసయు అరఁటియుఁగనుక-లేఁత యరఁటిబోదెలవంటి తొడలుగలదియు. ఇట యవయవిపరమందు రంభయను నప్సరసను అవయవపరమున రంభయనఁబడు నరఁటినిగ్రహించునది.

ఇట శ్యామాదిపదములు ఉపమానములయి ఆయాయవయవములను గీర్తించుచు తన్మూలమునసే కాక ప్రత్యేకముగనుగూడ నవయవిని గీర్తించు శక్తి గలిగి యుండుటను దెలియునది. ప్రత్యేకముగ నెట్లన-'పూఁదీఁగ' 'మరుని ఫూములికి' 'వెలలేనితనము' 'పూబంతి' 'తళుకులదీవి' 'అమృతంపుబావి' 'రంభ' యిత్యాదిపదము లవయవోపమానత్వము నాశ్రయింపక తమంతటనే సాదృశ్యార్థమున స్త్రీ విషయమందుఁ బ్రయుక్తములైయున్నవి. కవి యిట్లు లవయవములకు నుపమానము లయినవియుఁ దమంతటఁ బ్రత్యేకముగ నవయవికిని ప్రయుక్తములయినవియు నగు పదములనే యిటఁగ్రోడీకరించిన చతురత నెఱుంగునది. ఆచిగురుటాకుంబోడి=ఆ ఆచిగురువంటి మేనుగలదియు - చిగురుటాకుల వంటి పాదములుగలదియును. ఇవి యెల్ల నవయవములనుబట్టి యవయవికి యోగ్యమయినకీర్తనములు. ఇట్టి సుందరి, నీకే, తగును - మఱియొకరికిఁ దగదని భావము. మఱియు శ్యామాపదము మొదలుకొని రంభాపదమువఱకుఁగల యుపమానపదములచేత నుపమేయమయిన స్త్రీలక్షిత యగుచున్నది. కాన యభేదరూపాతిశయోక్తి తెలియునది.

తా. తీఁగవంటిమేనును, మరునియమ్ములవంటి కన్నులును, వెలలేనికెంపువంటి వాతెయు, చొక్కపుఁబూవుబంతివంటి చన్నుంగవయు, పూఁదీఁగలవంటి చేతులును, అమృతంపుఁగొలనువంటి పొక్కిలియు, కాంతులు తళుకొత్తు దీవివలెనున్న కటిచక్రమును, పరువమయిన యరఁటిబోదెలవంటి తొడలును, చిగురాకులవంటి యడుగులును గలిగి యిట్లు సొగసయినయవయవములకుఁదగినట్టి కీర్తనములచే నొప్పుచున్న యాసౌందర్యవతి నీకే తగును గాని మఱొక్కరికిఁ దగదు.

తే.చిత్తజాకారయాచెల్వఁజెలులచెల్వ,మలవియె నుతింప వారు వాఁమాక్షినలనఁ
గలికిచూపులుననవద్యగతులుఁబొరయఁ,గదిసిన సురాహిరాజన్యకన్యలొక్కొ.

అ. చిత్తజాకార = మన్మథునివంటి రూపముగల వసురాజా! ఈసంబోధనముచే ఆసుందరీమణికి నీవే తగుదుననుట మఱింత పోషితము. ఆచెల్వచెలుల చెల్వము = ఆస్త్రీ యొక్క చెలికత్తియల చక్కఁదనము. నుతింపక = పొగడుటకు, అలవియే = శక్యమా—శక్యముగాదనుట. ఏలనిన, వారు=ఆచెలికత్తెలు, వామాక్షీవలనక = సుందరములయిన నేత్రములుగల యాస్త్రీవలన, కలికిచూపులు=సొగసయిన బెళుకుచూపులును, అనవద్యగతులు=దోషములేని అనఁగా లొట్టుపాటులేని నడకలను, పొరయక = పొందుటకు-నేర్చుకొనుటకు, కదిసిన=చేరవచ్చిన, సుర = దేవతలయొక్కయు, అహి = పన్నగులయొక్కయు, కన్యలొక్కొ = కన్నెపడుచులగుదురేమో-అని క్రమాలంకారము.

దేవతాకన్యలు ఱెప్పపాటులేని చూపులుగలవారు. నాగకన్యలు పాదప్రచారములేనివారు. కనుక ఱెప్పలల్లార్చెడు (కులుకు) జూపులను పాదములచే నడచెడు (మురిపెపు) నడలను ఆపడఁతివలన నేర్చుకొనవలయునని వచ్చిన దేవనాగకన్యలుగాని సాధారణపు మానవకన్యలు గారుసుమా యని తాత్పర్యము. దీనిచే జెలికత్తెల యసాధారణ సౌందర్యాతిశయమును దన్మూలమునఁ దల్పెవిత యగు నానాయికయనుపమసౌందర్యవైభవమును వ్యంజితములగుచున్నవి. అలం. ఉత్ప్రేక్ష. దీనిచే నాయికాత్రిలోకోత్తర సౌందర్యరూప వస్తుధ్వని. ఆనాయికను మనుజకన్యలనే కాక దేవకన్యలను నాగకన్యలనుగూడ నతిశయించినదని తా.

శా. ఆలావణ్యవతీమణుల్ గొలువఁగా నాలేమ యాకోనలో
నాలీలాభవనంబులో ననఘకం ఠాలప్తిసౌభాగ్యముల్
వ్యాలోలాంగులిసంజ్ఞచేఁ గఱపుతే వక వీణఁ బల్కించునా
యాలాపంబె గిరిక దరీముఖరమై యాలింపఁగా నయ్యెడిన్. 53

అ. ఆలావణ్యవతీమణుల్ = ఆస్త్రీరత్నములు, కొలువఁగాక = సేవింపఁగా, ఆలేమ=ఆస్త్రీ, ఆకోనలోక = పూర్వముచెప్పఁబడిన యాకోనయందు, ఆలీలాభవనంబులోక = ఆక్రీడాగృహములో, అనఘ...సౌభాగ్యముల్ —అనఘ=నిష్కల్మషములయిన- ఏనెఱుసును లేకుండునట్టి, కంఠ=ఎలుఁగుయొక్క, ఆలప్తి=పలుకుఁబడియొక్క, సౌభాగ్యముల్ = ఒప్పిదములను - తనకంఠస్వరముచేతఁ బలుకంబడిన పలుకులయొక్క యొప్పుపెంపులననుట, వ్యాలోల...సంజ్ఞచేక = వ్యాలోల = మిక్కిలి కదలుచున్న -సరకట్లపయి సంచరించుచున్న, అంగులిసంజ్ఞచేక = వేళ్లయొక్కసైగచేత, కఱపుతేవక = నేర్పుచున్నవిధముగా - నేర్పుచున్నదోయన్నట్లు, వీణక = వీణయందు, పల్కించు ఆ యాలాపంబె = పలికించుచున్న యారాగసంచారమె, మృగాదులకు అవయవసంజ్ఞలచేతనే యేదేని కఱపుట సహజము. ఇట వీణకుఁ దనకంఠస్వరముయొక్క పలుకుబడి పెంపుసొంపులను జేతిసైగచేఁ గఱపుచున్నదో యన్నట్లు మెట్లమీఁద వ్రేళ్లుసంచరించుట చూపట్టుటను వర్ణించినాఁడు, గిరిక = ఈకోలాహల పర్వతమందు, దరీముఖరమై = గుహలయందు మాఱుమ్రోయుచున్నదై - గుహలయందు మాఱుమ్రోయుటయే వినఁబడుటకు నుపకారకముగా నిటచెప్పఁబడెను. ఆలింపఁగా నయ్యెడిక = వినవచ్చుచున్నది.

తా. ఆచెలువ యాసుందరీమణులు గొలుచుచుండఁగా మునుపుచెప్పిన యాకోనయం దాక్రీడాభవనమున నిర్దుష్టమయిన తనకంఠస్వరపురాగసౌభాగ్యములను వ్రేళ్లాడించి సైగలుచేసి వీణకుఁ జెప్పించుచున్నదో యనునట్లుగా వాయింపఁగా నారాగసంచారమే యాకొండయందు గుహలలోఁ బ్రతిధ్వ

నించుచు మనకు వినవచ్చుచున్నది. అలం. ఉత్ప్రేక్ష. దీనిచే నాయిక కంఠధ్వని వీణాధ్వనిం బోలిన దని యుపమాలంకారధ్వని.

ఉ. సైైరవిహారధీర లగు స్త్రీ సారసలోచన లున్నచోటికిన్
బోరన లాతివారు చొరఁ బూనినచో రసభంగ మంచు నేఁ
జేరక పువ్వుఁదీవియల చెంతనె నిల్చి లతాంగిరూపు క
న్నారఁగఁ జూచి వచ్చితి న వాంబురుహాంబక నీకుఁ దెల్పఁగన్. 54

అ. సైైర...ధీరలు...సైైరవిహార = స్వేచ్ఛగా విహరించుటయందు, ధీరలు = ప్రౌఢలు-దిట్టలు, అగు, సారసలోచనలు=స్త్రీలు, ఉన్నచోటికిన్, బోరనన్ =తటాలున, లాతివారు=అన్యులు, చొరన్ పూనినచోన్ =ప్రవేశింపఁజూచినయెడల,రసభంగము=స్వారస్యము చెడుట,అంచున్ -స్వారస్యము చెడిపోవునని, నేను, చేరక=వారిని తారసింపక-వారియెదుటికిఁబోకయనుట, పువ్వుఁదీవియల చెంతనె=పూవుఁదీఁగలపొంతనే - అనఁగా వానిచాటునన్నే, నిల్చి, లతాంగిరూపు= ఆపడఁతియొక్క చక్కఁదనము, కన్నారఁగన్ = కన్నులవిందుగా - కంటికిఁ దృప్తియగునట్లుగా, చూచి, నవ+అంబురుహ+అంబక—నవ = క్రొత్తయైన, అంబురుహ = తామరరేకులవంటి, అంబక = నేత్రములు గలవాఁడా, నీకున్, తెల్పఁగన్, వచ్చితిని.

సారసలోచన లున్నచోటికి నవసారసలోచనుఁడవయిన నీకుఁ బోవుటయుక్తమని యీను రూప్యము గ్రహించునది. నవాంబురుహాంబకయన్నచో అంబకశబ్దమునకు బాణమనియు నర్థము గాన నవమన్మథుఁడనియు నర్థము గ్రాహ్యము. సారసలోచనలు సైైరవిహారధీరలగుటచే బోరనఁ జొచ్చుటయు లాతివారగుటయు రసభంగమునకు హేతువులని తెలియునది.

తా. ఆ సుందరీమణులు, దిట్టలై విచ్చలవిడిని క్రీడించుచుండువారు. అట్లువారు క్రీడించుచున్నచోటికి మొదలెపోరాదు; మఱి ముందెఱుకచేయక తటాలునను బోరాదు. అట్లితరులు చొచ్చినచో స్వారస్యము చెడిపోవును అని నేనువారియెదుటికిఁబోవక పువ్వుదీఁగల మఱుఁగునన్నే యుండి యీచిన్నారి చక్కందనమును గన్నారఁగఁజూచి నవమన్మథుఁడవయిన నీకుఁ దెలుపుటకై వచ్చితిని. అనెను. 'సైైరవిహార...ధీరలు' కావ్యలింగము. 'నవాంబురుహాంబక' పరికరాంకురము.

చ. అనిచెలి విన్నవించుటయు స్త్రీ నాహితవాక్యము మున్నువిన్నయ
న్నినదముకన్నఁ దిన్ననయి స్త్రీ నీరజలోచన యున్నకోనకుం
జనఁ దివిరింపఁ దత్ప్రియ వచ స్థితికన్న విరాళి నించె న
జ్జనపతికిన్ మనోజభుజ స్త్రీ చాపలతాగుణగుంజితార్భటుల్. 55

అ. అని, చెలి=చెలికాఁడు, విన్నవించుటయున్ = విజ్ఞాపనముచేయఁగా, అహితవాక్యము=అప్రియమయిన వచనము, మున్న =మునుపు,విన్న యన్నినదముకన్నన్ =విన్నట్టి యీసంగీత నాదము కంటెను, తిన్ననయి=చక్కనయి ఆసంగీతనాదము విన్నప్పటి యీనందమునకంటె నట్టి సుందరీమణి యున్న దన్నవాక్యము మఱింత యీనందముగ నుండెనని యీశయము, నీరజలోచన=తామరలవంటి కన్నులుగల యీచెలువ, ఉన్నకోనకున్, చనన్ = పోవుటకు, తివిరింపన్ = పూన్పఁగా - ప్రయత్నపెట్టఁగా-లేక తీవరపెట్టఁగా, ఆనినదముకన్న నాహితవాక్యము ఆస్త్రీయున్నకోనకుఁ బోవు విషయమై మఱింత పూనిక్కగలిగించినదనుట, తద్...కన్న-తద్ =ఆసఖునియొక్క,ప్రియ=ప్రియమయిన, వచఃస్థితికన్నన్ =వాక్యసంగతికంటెను, మనోజ...ర్భటుల్—మనోజ=మన్మథునియొక్క, భుజ=

బాహువులందలి, చాపలతా=తీఁగవంటిధనుస్సుయొక్క, గుణ = నారియొక్క, గుంజిత=ధ్వాంత యొక్క, ఆర్భటులు=ధ్వని యాడంబరములు, అజ్జనపతికిన్ =ఆవసురాజునకు, విరాళిన్ =వలపును-మన్మథవికారమునను, నించెన్ =పూర్ణీభవింపఁజేసెను. ఇట తుమ్మెదలఝుంకారములను మన్మథ చాపశింజినీ టంకారములుగాఁజెప్పినాఁడు. కాన నినాదము పోవఁ గుతూహలము గలిగించెను. దాని కంటె సఖుని హితవాక్యము త్వరపెట్టెను. దానికంటె తుమ్మెదలఝుంకారములు మిక్కిలియు వలపు నించెనని యుత్తరోత్తరాతిశయము తెలియునది. ఇట గానాకర్ణనమునఁ దలపూపినరతి సఖునివాక్యముచేఁ బరిణతమై తుమ్మెదల ఝుంకారములవలన శృంగారరసముగా వెలివిరిసినదని యాశయము.

తా. ఇట్లాచెలికాఁడు విన్నవింపఁగా గానధ్వనికంటె నతనిప్రియవాక్యమే యాచెలువయున్న కోనకుఁబోవునట్లు త్వరపుట్టించెను. తుమ్మెదలు ఝుంకృతులుసేయఁగా నపుడవియాప్రియవాక్యముకంటె మఱింత మరులు నించెను. అలం. సారము. 'మనో...ర్భటుల్' పర్యాయోక్తము. సమాధిగమ్యము.

ఇట తుమ్మెదఝుంకారములును మన్మథచాపశింజినీటంకృతిధ్వనులఁగాఁ జెప్పుటచే, మన్మథుఁడు వసురాజు నాక్రమించుటకై సన్నాహసంరంభము వ్యంజితమగుచున్నది. ఎవరో గానము చేయుచున్నారని తెలియుటకంటె యపూర్వసౌందర్యవతి గానముచేయుచున్నదని వినుటమఱింత త్వరాతిశయమును మన్మథవికారప్రాదుర్భావమును జేసెను. మదనపరికరమయిన మధుపఝుంకారము లావికారమును బూర్ణీభవింపఁ జేయుటయుఁ దెలియునది.

తే. కిన్నరవిహంగయుగళిచే కమున్న విన్న, సన్నుతాసన్నశుభద ప్రక సన్నఫణితి
మదికిసరిదాఁకముదమునఁ కబొదలిమేది, నీపతి హితాగ్రణినిద్రోవకసూపు మనుడు.

అ. కిన్నర విహంగయుగళిచేన్ =కిన్నరపక్షులజంటచేత, మున్న =మునుపు, విన్న ...ఫణితి-విన్న =విన్నదియును, సన్నుత=కొనియాడఁ బడినదియు, ఆసన్న శుభద=సమీపమందలి శుభమునిచ్చునదియు, ప్రసన్న =స్వచ్ఛమయినదియు, అగు, ఫణితి=పలుకుబడి-వాక్యరచన, మదికిన్ =మనస్సునకు, సరిదాఁకన్ =తారకాణముకాఁగా, ముదమునన్ =సంతోషముచేత, పొదలి=ఉబ్బి-సంతోషముచేత ఉప్పొంగియనుట, మేదినీపతి=రాజు, హితాగ్రణిని = హితులలో శ్రేష్ఠుఁడయిన చెలికానిని, ప్రోవసూపుము, అనుడున్ =అని చెప్పఁగా, ముందటికన్వయము.

తా. మునుపు కిన్నరపక్షుల జతవలనఁ దనకుఁదోడనే యొక శుభముగలుగునని విన్నపలుకుబడియపుడామంత్రి చెప్పినదానివలనఁ దన మనసునకు సరిపోయినదని తోఁపఁగా, సంతోషముచేనుప్పొంగి యావసురాజు తనమేటిహితుని దారిచూపుమని చెప్పఁగా.

సీ. ఈశాలఁబోరాదు కహేరాళము జవాది, యీరాలనడుచక్క కనేఁగవలయు
నాకాన నేకాల కమడరుఁ దేనియవాన, లాకాన నేర్పున కనరుగవలయు
నీవంక నేవంక కనెనసినతుహినాంబు, లీవంకఁబూఁదెప్ప కనీఁదవలయు
నామూలనునుమూలకతామొత్తములచఱు, లామూలముగఁ దీవ కలంటవలయు
తే. నధిపయిదీమానికపుఁగోన కయదిలతాంత, రజమునారువయిదికప్ప కరంపుటనఁటి
చప్పరంబల్లయది కాంతకసదనమనుచు, నరపతికిఁ దెల్పె నరుగుచోకన ర్మసఖుఁడు.

అ. నర్మసఖుఁడు=కూరిమి చెలికాఁడు, అరుగు నపుడు=పోవుచున్న సమయమందు, నరపతికిన్ = రాజునకు, ఈశాలన్ = ఈశిలలందు, పోరాదు = పోఁగూడదు - ఈశిలలమీఁదుగాఁ బోఁగూడదనుట. ఏలనఁగా, జవాది = జవ్వాజి, హేరాళము = మిక్కిలి యధికము. జవ్వాది

పిల్లు లీఁతాలమీఁద జవ్వాదినింపినందున నవి జిడ్డుగలిగి జాఱుచున్నవని భావము. మఱియొటుపోవలె ననఁగా, ఈరాలనడు చక్కి్ = ఈరాలనఁగాఈరములు పొదలు-పొదలనడిదారిని,ఏఁగవలయుఁ = పోవలయును. ఆకానఁ =ఆయడవియందు, తేనియవానలు=మకరంద వర్షములు, ఏకాలము = ఎల్ల కాలను, అడరుఁ =క్రమ్ముచుండును. కాఁబట్టి, ఆకానఁ =ఆకు + ఆనఁ -ఆకులనూనునట్లుగా-ఆకు లడ్డమగునట్లుగా-ఆకుజొంపముల క్రిందుగాననుట, అరుగవలయుఁ =పోవలయును, ఈవంకఁ =ఈ పార్శ్వమందు, ఏవంకను=ఏదిక్కునందును, ఎనసినతుహినాంబులు=కలయఁబాఱియున్నమంచునీళ్లు, కాఁబట్టి, ఈవంకఁ =ఈసెలయేటిని, పూఁదెప్పఁ =పువ్వుల తెప్పచేత, ఈఁదవలయుఁ =ఈఁది దాఁటవలయును. ఆమూలఁ =ఆకోణమందు, నును .. చరుల్ —నును=నునుపుగలిగిన, మూలతా= వజ్రమణులయొక్క, మొత్తములమయమయిన, చఱుల్ =చఱియలు, చఱులు నున్ననయిన వజ్రమణు లుగా నున్న వనుట కాఁబట్టి, ఆమూలముగఁ =మొదలంటఁగా, తీవలు = తీఁగలను, అంటవల యును=పట్టుకొనవలయు-నునుపగుటచే జాఱును గనుకఁ దీఁగలనుబట్టుకొని దిగవలయుననుట. అధిప=రాజా, ఇది, మానికపుఁగోన=మాణిక్యమయినకోన, అది=ఆకనఁబడునది, లతాంతరజను = పుప్పొడియొక్క, సారువ=మేరువ-అనఁగా బరువయిన వస్తువులు పయికెక్కించుటకయి పొడవుగా మట్టితోఁబోసిన మేరువకు సారువయనియుఁ బేరుగనుక నిక్కడ పుప్పొడిదిన్నె యని తెలియవల యును. ఇది, కప్పురపుటనఁటి చప్పరంబు=కర్పూరపరఁటి చవిక. అల్లయది=అదిగోకానఁబడునది. కాంతసదనము=నేను జూచిన స్త్రీయొక్క గృహము, అనుచుఁ, రాజునకు తెల్పెను. అలం. పృత్త్యనుప్రాసము.

పీ. ప్రకటితో ష్మేష కీ గ పద్మిని కినకర,కాతుకావా ప్తి వేగ గనె ఘటించుఁ
దతవయోవిభవ కీ గ లతకూన కాసన్న,పున్నాగవిహృతి గొ గ బ్బునను యబ్బు
విలసితామోద కీ గ కలికి కొమ్మకు రాజ,సారంగయోగ మీ గ క్షణమ కల్గు
భువనాభివంద్య కీ గ నవ రస సరసికి, మానసప్రియలీల గ తోన దొరకు
తే.ననుచుఁదమలోన లేదోఁట గలరయుమగవ,లాడుననుడువులువిననయ్యె గదియెతింగి
నృపయుపశ్రుతివిఁటి వేగయిచటననుచు,నా ప్తుఁడెఱిఁగింపహర్షించె గధిపుఁడపుడు.

అ. ఇం దుపశ్రుతిని జెప్పుచున్నాఁడు. ప్రకటితో ష్మేషకుఁ —ప్రకటిత=(పరువము) తెలి యఁబడుచున్న, ఉ ష్మేషకుఁ =వికాసము గలిగినదైన, ఈపద్మినికిఁ = ఈతామరతీఁగకు, ఇన... వా ప్తి-ఇనకర=సూర్యకిరణముల చేతనయిన, కాతుక=ఉబ్బుయొక్క, అవా ప్తి=ప్రా ప్తి. వేగనే = తెల్లవాఱఁగానే, ఘటించు=ఒనఁగూడునని యర్థము ప్రకటితో ష్మేషకుఁ =ప్రకటితమయిన యుల్లా సముగల, ఈపద్మినికిఁ =ఈపద్మినీజాతి స్త్రీకి, ఇనకర=రాజహస్తముయొక్క, కాతుక అవా ప్తి = అభిలాష ప్రయుక్తమయిన ప్రా ప్తి, వేగనే ఘటించు=శీఘ్రముగానే ఒనఁగూడునని యర్థాంతరము. 'కాతుకంత్వభిలాషేస్యా దుత్సవే నర్మహర్షయోఃఽ, పరంపరాసమాయాతమబ్జిశేచకుతూహలే' విశ్వ. వేగ నసెడుపదము చరితాదిగణపతితము గనుక సువర్ణలోపమని తెలియునది. మగువలులేఁ దోఁటలు వెదకునపుడు, ఈ తామరతీఁగకు సూర్యకిరణములు తెల్లవాఱఁగానే సోఁకఁగానే యుల్లాసముకలుగు నని తమకుఁ దాము చెప్పుకోఁగానది వారికిఁ దెలియకయే పద్మినీజాతి స్త్రీకి రాజహస్తప్రా ప్తిగలుగు నని యర్థాంతరముగలిగి యుపశ్రుతియగుట తెలియునది. ఇట్లె మీఁద నెల్ల గ్రాహ్యము.

తత ... విభవకుఁ -తత=విస్తరించిన, వయఃఽ=(శుకశారికాది)పక్షులయొక్క,విభవకుఁ =వైభ వముగలదియైన, ఈలతకు నకుఁ =ఈలేఁతతీఁగకు, ఆసన్న ... విహృతి-ఆసన్న = సమీపమందున్న,

పున్నాగ=పొన్న చెట్టునందలి, విహృతి=విహారము-అనఁగా పొన్న చెట్టునఁ బ్రాఁకుట, గొబ్బున నె= త్వరితముగానే, అబ్బుక=లభించును. తత=విస్తరించిన, వయః=యౌవనముయొక్క, విభవముగల యాకన్యకు, ఆసన్న=సమీపగతుఁడయిన, పున్నాగ=పురుషునితోడి, విహృతి=విహారము, త్వర గానే లభించునని యర్థాంతరము. 'పున్నాగేపురుషస్తుఙ్గఃకేసరో దేవవల్లభః' అమ.

విలసితామోదకుక—విలసిత=ఒప్పుచున్న, ఆమోదకుక=పరిమళముగలదయిన, ఈకలికొ మ్మకు=సొగసయిన యీవృక్షశాఖకు, రాజసారంగయోగము=రాచతుమ్మెదతోడికూడిక, ఈక్షణమ= ఇపుడే, కల్గుక=కలుగును. విలసితమయిన, ఆమోద=సంతోషముగల, ఈకలికొమ్మకు = చక్కని స్త్రీకి, రాజసారంగయోగము=రాజకుంజరునియొక్క అనఁగా రాజశ్రేష్ఠునియొక్క, సంయోగము, ఈక్షణమందేకలుగునని యర్థాంతరము. అర్థమున సారఙ్గాణాం భృఙ్గాణాం రాజరాజసారఙ్గః 'రాజ దన్తాదిషుపర'మ్మని ప్రాక్ప్రాయోగార్హమగు సారంగశబ్దమునకు పరనిపాతము. అర్థాంతరమున రాజా సారఙ్గోగజ ఇవ రాజసారఙ్గః.

భువనాభినంద్యకు—భువన=జలముచేత, అభినంద్యకుక=మిక్కిలి కొనియాడందగినదియైన, ఈ, నవరస సరసికిక=క్రొత్తయగు మాధుర్యరసముతో (లేక జలముతో)ఁగూడిన కొలఁకునకు, మానసప్రియలీల—మానసప్రియ=హంసలయొక్క, లీల=క్రీడ, తోన=వెంటనే, దొరకుక = లభించును. భువనాభినంద్య=జగత్తుచే స్తోత్రముచేయఁదగిన యీ నవశృంగార రసముతోఁగూడిన రసికు రాలికి పురుషశ్రేష్ఠునితోడి క్రీడ వెంటనే దొరకునని యర్థాంతరము. 'భువనం విష్టపేఽపిస్యాత్సలిలే గగనే' మేదిని.

అనుచుక=ఇట్లు పలుకుచు, లేఁదోఁటలు=లేఁతతోఁటలనుటచే సూర్యకిరణములకు విరియ కున్న లేతతామరతీఁగయు, చెట్టుపయి ప్రాఁకుగొనని యొలతీఁగయును, తుమ్మెదలింకను ముసరని కొమ్మయును, క్రొత్తఁగా నీరునింపిన కొలఁకును, నిట గ్రహింపఁబడినవని తెలియునది. అరయు= పరిశీలించుచున్న, మగువలు=స్త్రీలు, తమలోనక=ఒకరితో నొకరు, ఆడుమాడువులు = చెప్పికొను మాటలు, వినవయ్యెక=వినవచ్చెను, ఆది, ఎటింగి=అట్టిమాటలు వివవచ్చుటను గనుఁగొన్నవాఁడై యనుట. నృప=రాజా, ఇచటక=ఈప్రదేశమున, ఉపశ్రుతి=ఉపశ్రుతివాక్యమును, వింటివే=విన్నా వా, ఉపశ్రుతియనఁగా నొకపనికిఁబోవునపుడుగాని దానిని గుఱించి మాటలాడునపుడుగాని యందుల కనుకూలముగా నాకస్మికముగ నితరులవలన వినవచ్చుమాటల సముదాయము, అనుచుక=అని పలుకు చును, ఎటింగింపక=తెలియఁజెప్పఁగా, అధిపుఁడు=రాజు, హర్షించి=సంతోషించి, అపుడు = ఆ సమయమందు, పయిపద్యముతో నన్వయము. ఇటపద్మిన్యాదులకుఁగల 'ప్రకటితోన్మేషాది' విశేషణ ములు 'ఇనకరకాతుకావాప్తి శీఘ్ర ఘటనాదులకు' హేతువులు. పరువము ప్రకటముగానుండుటఁ బట్టియే తామరతీఁగకు సూర్యకిరణ ప్రాప్తివలనవికాసమును, పక్షులు ప్రాలునంతపెనుపు నొంది యుండుటచే లతకూనకు పొన్నచెట్టుపయి ప్రాఁకునంతచాఁగుపడియు, వాసనలిచ్చుచుండుటచే శాఖకు తుమ్మెదనాకర్షించికూడుటయు, జలములు కొనియాడఁదగినవగుటచే సరసికి హంసలీలలును, శీఘ్రముగాఁ గలుగునని యాశయము.

ఇట భావికృత రూపార్థాంతరసూచకమైన సఖీవాక్య ముపశ్రుతిగాఁ దెలియవలెను. ద్వ యోరప్యర్థయోర్వాచకత్వా న్నశ్లేషః-నాపిశబ్దశక్తిమూలా ఉపమాలంకార ధ్వనిః సంబన్ధాన్తరే సమ్భనతి సాదృశ్యమూలకత్వకల్పనానపేక్షణాత్ । కింతు సూచకత్వసంబన్ధా చ్ఛబ్దశక్తిమూలో వస్తుధ్వనిః. అతఏవోక్తమలఙ్కారసర్వస్వే శ్లేషాలఙ్కారప్రస్తావే 'యత్రసూచనవ్యాపారో ఽస్తి

తత్రశబ్దశక్తిమూలో వస్తుధ్వనిరోద్ధవ్య' ఇతి. ఇక్కడ యాదృచ్ఛిక సూక్తియందు సూచనవ్యాపార మని తెలియవలెను. ఈరీతినే యుత్తరత్ర 'లలనాలలామ' మొదలగుపద్యములందు యాదృచ్ఛిక సూక్తులందలి సూచనవ్యాపారము గ్రహింపవలెను. ఈ విచారము కవితానే 'అతులప్రౌఢివచోసుభావముల' ననుపద్యములో 'యాదృచ్ఛికసూక్తి సూటిపడ' నన్నచోటఁ బ్రకటముచేసినాఁడు.

క. *కుతుకమున నచలసుత యగు, సతిఁ గనఁ జను రాజమౌలి గ చాడ్పున నపు డా
ఖ్షితిపతి సతిఁ జూచుతమిక్, హితసూచితసరణిఁ గానగ కే తెంచునెడన్. 59

అ. ఆక్షితిపతి = ఆవసురాజు, కుతుకమునక్ = కుతూహలముచేత, అచలసుత = హిమవత్పర్వతపు కూఁతురు, అగుసతిక్ = అయినచెలువను - పార్వతీదేవిని, కనక్ = చూచుటకు, చనురాజమౌళిచాడ్పునక్ = పోవునట్టి చంద్రశేఖరుఁడయిన శివునివలె - శివుఁడో యనునట్లుగా, ఇచట 'అచలసుతయగుసతి' యనఁగాఁ గోలాహలపర్వతపుత్రియైన గిరికాదేవియనియు, రాజమౌళి యనఁగా రాజశ్రేష్ఠుఁడయిన వసురాజనియును భావము. అపుడు = ఆసమయమందు, సతిక్ = ఆస్త్రీని, చూచుతమిక్ = చూడవలయునెడి తమకముచేత, హితసూచిత సరణిక్ — హిత = నర్మసఖునిచేత, సూచిత = సూచింపఁబడిన, సరణిక్ = మార్గమున, కొనకుక్, ఏతెంచునెడక్ = వచ్చునపుడు, ముందటిపద్యముతో నన్వయము.

ఇట 'అచల సుతయగుసతిఁ గనఁ జను రాజమౌలి చాడ్పునక్' అనుచో నవీనమతము చొప్పున నుపమాలంకారము. రాజమౌళిత్వము సమానధర్మమని గ్రాహ్యము-రాజమౌళిపదము ఉపమానవాచకమును రాజమౌళిత్వరూపసమానధర్మవాచకము నని తెలియునది. ఇట్లై అచలసుతాదిపదములకును సమానధర్మవాచకత్వము తెలియునది. ప్రాచీనులు, విశేషణశ్లిష్టతయందు శబ్దమాత్రసాధర్మ్యమంగీకరించి ధర్మసామ్యములేదుగనుక శ్లేషాలంకారమనిరి. కనుక శ్లేషాలంకార మగుచున్నది. శ్లో॥ ప్రకృతాప్రకృతోభయగత ముక్తం చే చ్ఛబ్దమాత్రసాధర్మ్యమ్, శ్లేషోఽయం శ్లిష్టత్వం సర్వత్రాద్యద్వయే నాస్త్యే' అని లక్షణము. 'తనకప్ప నెఱిగొప్పనని పూని' యనెడి పద్యములో ఆర్యాది శబ్దములుపార్వత్యాద్యుపమానవాచకములును ఆర్యాత్వాదిరూపసమాన ధర్మవాచకములునని తెలియవలెను. ఈపద్యములో నుత్ప్రేక్షాలంకారము. చతుర్థాశ్వాసమందు 'నటదీశానశిరస్తటత్రుటితరత్న చ్ఛాయ కల్లోలినీ విటమధ్యంబున వ్రాలె నభ్రమణి' యన్నచో నభ్రమణిపద ముపమేయభూత సూర్యవాచకమును, అభ్రమణిత్వము ఉపమేయభూతహరశిరోరత్న సూర్యసాధారణ ధర్మమును నగుచున్నది గనుక నుభయథా చెప్పవలయును. పూర్వత్ర ఉపమాన పదములందుశ్లిష్టత్వము; ఇక్కడ నుపమేయపదములందు శ్లిష్టత్వమని భేదము. మాఘకవియు 'జగద్వశీకర్తు మివా స్మరస్యప్రభావళీ

---

* ఈపద్యము బ్రౌన్ దొరగారు ప్రకటించిన పుస్తకమునఁ గానరాదు. మతియు నిచటనాయికకుంగల యచలసుతాత్వాదులింకను తెలియంబడకున్నవిగాన తెలియకమునుపే యిట్లుచెప్పుటసంగతముగాదు. కేవల స్త్రీమాత్రముగనే యింతవఱకును గవిజెప్పియున్నాఁడు. కాఁబట్టి యీపద్యము లేమియె యుచితము. అచలసుతాత్వాదులు కంఠోక్తములుగాక యలంకారగమ్యములై యున్నదన్నను జదువరికి మాత్రము తెలిసియు రాజునకుఁ దెలియకయు నుండుటతటస్థించుచున్నది. అపుడు తెలియనిరాజునకుఁ దోఁచునయ్యె·రసాదులు తెలిసినపాఠకుల కంతగ స్ఫోరకములు గానేరవుగాన రాజుతోఁ బాటిగా తెలియకుండుటయే రచనాఘక్కియందలి చాతుర్యము. మతియు గమ్యముగఁ దెలుపుటయు మొదివివరణమునందలి సారస్యమును నపూర్వత్వప్రయుక్తమయిన రామణీయకమును గుందించుచున్నదనుట సహృదయైకవేద్యము.

కేతనవైజయ స్తీ' అన్నాఁడు. ఇందుఁ గదళీవృక్షములను గేతన వైజయంతులుగా నుత్ప్రేక్షించి నాఁడు. కదళులనఁగా వైజయంతులని యర్థాంతరము. 'కదళీ వైజయన్త్యాంచ రమ్భాయాం హరి ణా న్తరే' మదీయపద్యము 'రాజీవ దృశ్యతే చన్ద్రిస్సభాస్తారా ఇ వామ్బరే! సదమ్బుయాని లక్ష్యన్తే శరదాగమరాత్రిషు' సోమకవి.

తా. పర్వతపుత్రిక యైన పార్వతిని జూడఁబోవు శివునివలె నావసురాజు పర్వతపుత్రియైన యాపడఁతిని జూచుటకుఁ బ్రియసఖుఁడు చూపినదారిని బోవునప్పుడు.

తే. తొలుదొలుత భద్రకుంభముల్ గ దోఁప బిదపఁ
బచ్చతామానికపు నిచ్చ గ పచ్చతోర
ణంబు వొడసూప వరుసఁ గ న్యాగృహంబు
నరపతి కమూల్యకల్యాణ గ రిమఁ దెలిపె. 60

అ. తొలుదొలుతక్ =ముందుముందుగా, భద్రకుంభముల్ =పూర్ణకలశములు, తోఁపక్ =కనఁబడఁగా-బంగారుకలశములు తోఁపఁగాననిభావము. 'భద్రస్సాన్యన్నద్ధే హేమ్నిమస్తకేకరణా న్తరే' విశ్వ. పిదపక్ =తర్వాత, పచ్చతామానికపు నిచ్చ పచ్చతోరణంబు=మరకతమణులవలె ఎప్పుడును పచ్చనగుతోరణము, వొడసూపక్ =కనుపట్టఁగా, మరకతమణిమయమయి యొప్పుడును పచ్చనిదగు బహిర్ద్వారము కనఁబడఁగా నని భావము. 'తోరణోఽస్త్రీబహిర్ద్వారమ్' అమ. ఇట 'నిచ్చ' అను టకు నర్థము క్లిష్టముగా నున్నది. శబ్దరత్నాకరముచొప్పున నవ్యయమాత్రమేని వికృతిని సమాస మధ్యగతమగుట పొసఁగదు. ఈకవియే 'దివ్యద్వీపినుల్ నిచ్చరారో' (ఆశ్వా ౨.) అనిఅవ్యయ ముగాఁ బ్రయోగించినాఁడు. వరుసక్ =క్రమముగా, కన్యాగృహంబు=ఆకన్యయొక్క మందిరము, నరపతికిక్ =వసురాజునకు, అమూల్యకల్యాణగరిమక్ =, అనర్ఘ్యమైనశుభాతిశయమును, తెలియఁబఱ చెను. అనర్ఘ్యమయిన బంగారుయొక్క యతిశయమును నెఱింగించెనని భావము. 'కల్యాణం మఙ్గళే స్వర్ణే' నానా. కల్యాణమునకు మంగళమనియు, బంగారమనియు నర్థములుగనుక మంగళసూచక ముగాఁ బూర్ణకలశములును బచ్చతోరణములును గనుపట్టెనని యు, బంగారు -పెంపు నూచించు నట్లుగా బంగారుకుంభములును మరకతమణిమయబహిర్ద్వారములును గనుపట్టెనని యు నర్థద్వయము తెలియునది. గృహములకుముందు బంగారుకలశము లుంచుట ప్రసిద్ధము. అలం. శ్లేషము. దానిచేత నుత్థాపితమైన అనుమానము.

శా. ఆలోఁ గాంచనమందిరంబు నవర గ త్నాలోక ముల్లోకమై
యాలోకోత్సవ మాచరింపఁ బతి డా గ యం బోయి ప్రాచీనపుం
జాలుండీవలచాటునక్ నిలిచి వా గ చాలాళిపఙ్క్తినిలా
లోలత్పల్లవజాలమార్గముల నా గ లోలాక్షి నీక్షించినన్. 61

అ. ఆలోక్ = అంతలోన, కాంచనమందిరంబు = బంగారుమయమయిన గృహముయొక్క, 'ఆలోకాంచనమందిరం'బని సోమకవిపాఠము. ఆజనాంచితమైనగృహమని యర్థము. నవరత్న = తొమ్మిది విధములయిన రత్నములయొక్క. ఆలోకము=ప్రకాశము. ఉల్లోకమై = లోకాతీతమై, ఆ లోక + ఉత్సవము=కనులపండువు, ఆచరింపక్ =చేయఁగా, 'ఆలోకాదర్శనోద్యోతౌ' అమ. పతి = వసురాజు, డాయక్ పోయి=సమీపించిపోయి, ప్రాచీనపుంజాలుం దీవలచాటునక్ =చుట్టునాటి యుండెడు కంచెయొక్క చాలుపుగానున్న తీఁగలయొక్క, 'ప్రాచీనం ప్రాన్తతోవృతిః' అమ. చాటునక్ =మఱుఁగునందు, తీఁగలు చాలుపులుగానిగిడి పెనఁచుకొని చుట్టుకంచెగా నుండఁగా

దానిమఱుఁగుననను ట. తీఁగలుచాలుపుగా నుండుటయే మతీఁగియుండుట కుపకారకము, నిలిచి=నిలు చుండి, వాచాల...మార్గములన్ —వాచాల =మ్రోఁగుచున్న - మొరయుచున్న, అళి = తుమ్మెదల యొక్క, పక్ష=ఱెక్కలవలనఁబుట్టిన, అనిల=గాలిచేత, ఆలోలత్ =అంతటఁ జలించుచున్న పల్లవ= చిగురుటాకులనెడి, జాలమార్గములన్ =కిటికీలసందులనుండి-జొంపముగా నాతీఁగలయందు చిగుళ్లు గుబురుకొనియుండఁగా తుమ్మెదల ఱెక్కలగాడ్పులచే నవి యిటునటుచలించి తెఱపులియ్యఁగా ఆసందులనుండియనుట. తుమ్మెదలఱెక్కలగాలివలననే తెఱపు లిచ్చు ననుటచేఁ జిగుళ్లదట్టపు జొంపమును వానితీవలచాలుపును రాజు మతీఁగియుండుటకు మిక్కిలి సహకారములని తెలియునది. ఆలోలాక్షిన్ =ఆ స్త్రీని, ఈక్షించినన్ = మాఁడఁగా, అనఁగా నాయికను రాజు తీఁగకంచె మాటునఁ బొంచుండి చూచెనని తాత్పర్యము.

తా. ఆ బంగారు గృహమందుఁ దాఁపియున్న తొమ్మిదివగల రతనములకాంతులు లోకా తీతమై కనులపండువులు సేయుచుండఁగా రాజు సమీపించిపోయి చుట్టును జాలుపులుగానున్న తీఁగ లచేనయిన కంచెకోట మఱుఁగునఁ బొంచుండి తుమ్మెదల ఱెక్కలగాలిచే నందలి చిగుళ్లజొంప ములు తెఱపులియ్యఁగా నాసందులనుండి యీపడఁతిని జూచెను. ముందటిపద్యముతో నన్వయము.

చ. కనుఁగవ పూర్ణ కామ మగు నీ గన్గవకన్నను బూర్ణ కామమై
మన మతిచి త్తవృ త్తి యగు నీ మానసవృ త్తికి మున్న చిత్రమై
తనువు రసో త్తరంగ మగుఁ నీ ద త్తనువైఖరి కన్న సంభ్రమం
బొనసి రసో త్తరంగ మగు నీ నీప్సిత మానగమానభేదికిన్. 62

అ. ఆ నగమానభేదికిన్ =కోలాహలపర్వతముయొక్క గర్వమును భేదించిన యా వసురాజున కు, కనుఁగవ=కన్నదోయి, పూర్ణ కామము - పూర్ణ = నిండారిన, కామము = మనోరథముగలది, అగును, మనము=మనసు, కన్గవకన్నను=పూర్ణ కామమయిన కన్నదోయికంటెను, పూర్ణ కామమై= సంప్రా ప్తమనోరథమయి-పూర్ణుఁడయిన మన్మథుఁడుగలదై యని భావము. 'కామఃస్మరేఽభిలా షేచ' అమ. అతిచిత్రవృ త్తియగున్ =మిక్కిలి వింతయైన వ్యాపారముగలది యగును. తనువు=శరీ రము, మానసవృ త్తికిన్ మున్న=అతిచిత్రవృ త్తియైన మనస్సునకంటె ముందుగా, చిత్రమై=అత్యంత చిత్రవృ త్తియై-చిత్రప్రతిమవలెఁ జేష్టారహితమయి యనిభావము. 'చిత్రంస్యాదద్భుతాలేఖ్యే తిల కేషు' విశ్వ. రసో త్తరంగము=రసమనఁగా స్వేదజలము-దానిచే సాంద్రమగునని యర్థము. ఈప్సి తము=అభిలాషము, త త్తనువైఖరికన్నన్ =రసో త్తరంగమయిన యాశరీరమునకంటె మిక్కిలియు, సంభ్రమంబు=తొట్రుపాటును, ఎనసి=పొంది, రసో త్తరంగమగునని యర్థము. రసమనఁగా నిచట అనురాగము-దానిచేత నతిశయించునని భావము. 'శృంగారముఖ్యమధురాది సువర్ణ కేతో నిర్వ్యాస రాగ గరళ ద్రవపారదేషు। ఆస్వాదనధ్వని సుధామ్బరసాఖ్యధాతు ష్వీష్టో రసోథరసనా ధరణీ రసాస్యాత్' నానా. కన్నులకుఁ జగదేకసుందరాకారమును జూడఁగా దనివితీఱెననియు నట్టి యాపమునుబట్టి మనసున మన్మథవికారముద్దీపించెననియు దానిచే దేహము పరవశమయ్యెననియుఁ బిదప గోరికయు ననురాగమును బిరిగొనెననియు ఫలితార్థము.

తా. ఆ నాయికను జూడఁగానే వసురాజునకుఁ గన్నదోయి కోరిక నిండినదాయెను. మనస్సు మన్మథునకులోనయి యద్భుతవ్యాపారయుక్తమయ్యెను. శరీరము చిత్రప్రతిమవలెఁ జేష్టా రహితమయి స్వేదజలసాంద్రమాయెను. అభిలాషము తొందరపాటుఁజెంది యనురాగాతిశయ ముతోఁ గూడినదాయెను.

మ. జననాథో త్తముఁ డింతి జూడ ననిమే ష త్వంబుఁ గాంక్షించు న
య్యనిమేషత్వము కాంతకాంతముఖ చం ద్రాసేవనానందవా
సనఁ బ్రాపించినఁ గోరు నప్పు డనిమే ష స్వామిభావంబుఁ గ
న్గొన నెందుఁ నృపు లుత్తరోత్తరపదా కూనస్పృహాచంచలుల్. 63

అ. జననాథో త్తముఁడు = వసురాజు, ఇంతిఁ =ఆస్త్రీని, చూడఁ = చూచుకొఱకు, అనిమేషత్వంబుఁ =దేవత్వమును, కాంక్షించుఁ =కోరును- ఱెప్పపాటులేక యుండుటను కోరునని భావము. అయ్యనిమేషత్వము = ఆదేవత్వమును, కాంత...వాసనఁ — కాంత = సుందరియైన, కాంత = ఆపడఁతియొక్క, ముఖ=ముఖమనెడి, చంద్ర=చంద్రకళామృతముయొక్క, ఆసేవన = చక్కఁగా సేవించుటవలన నయిన, ఆనంద=సంతోషముయొక్క, వాసనఁ =సంస్కారముచేత, ప్రాపించినఁ =పొందఁగానని యర్థము. 'ప్రథమాంపిబతే వహ్ని ర్ద్వితీయాం పిబతేరవిః' అను నిత్యాదివచనములవలన దేవతలకుఁ జంద్రకళామృతపానము స్వభావధర్మము. వసురాజును నాయిక ముఖచంద్రామృతపానవాసనచేత దేవత్వమును బొందెనని యర్థము. చంద్రకళామృత పానముచేత దేవత్వము సిద్ధించునుగదా. గిరికాదేవిముఖమును నత్యాదరముతోఁ జూచుచుండుటవలన ఱెప్పపాటు లేమి సిద్ధింపఁగాఁగోరు ననిభావము. అప్పుడు=ఆసమయమందు, అనిమేషస్వామి భావంబు=దేవాధిపతిత్వమును-అనఁగా నింద్రత్వమును-వేయికన్నులు గలిగియుండుట ననిభావము. కోరుఁ =కాంక్షించును. కన్గొనఁ =విచారించిచూడఁగా, ఎందుఁ = ఎచ్చోటను, నృపులు = రాజులు, ఉత్త... చంచలుల్ —ఉత్తరోత్తరపద=అంతకంతకు హెచ్చయినస్థానములందలి, అనూన = అధికమయిన, స్పృహా = అపేక్షయందు, అచంచలుల్ = చలింపనివారుగదా - పయిపయి నెక్కుడగు పదవులందు వారికపేక్ష చలింపకుండుననుట. ఏమనిన,. వసురాజు మనుజాఁడైయుండి ముందుగా దేవత్వము గోరి యది సిద్ధింపఁగానే దేవేంద్రత్వము గోరినాఁడు గనుక రాజు లంతకంతకు హెచ్చయిన యధికారమునే కోరుచుందురనుట. 'అసంతుష్టాద్విజా నష్టాఃసంతుష్టాఇవపార్థివాః । సలజ్జాగణికా నష్టా నిర్లజ్జేవ కులాఙ్గనా' అను న్యాయమిట యనుసంధించునది. అనఁగా వసురాజు గిరికాదేవిని జూచునెడల ముందుగా ఱెప్పపాటులేని చూపులుగలుగుటనుగోరి గిరికాముఖ వీక్షణమునందలి యత్యాదరముచేత నది సిద్ధింపఁగా నంతటఁ దనివితీరక వేయిగన్నులు గలుగుటను గోరెనని తాత్పర్యము. 'అనిమేష' 'అనిమేషస్వామి' అనునవి సాభిప్రాయములుగాన పరికరము అలం. శ్లేషోత్థాపితమగు అర్థాంతరన్యాసము.

తే. కాంతపద మొంది యట యూరుఁ గ్రమ్మికాంచి, సీమనెనసి పయోధరశిఖరిదుర్గ
సంగతికి లాఁచు నృపదృష్టి చక్రకాస,నోన్నతస్థాన మపుడుగాయెయొదవ్రుదనకు.

అ. నృపదృష్టి=వసురాజుచూపు, కాంతపదము=నాయికయొక్క పాదమును, ఒంది=చేరి, కాంత=రమణీయమయిన, పదము = స్థానమును బొందియని యర్థాంతరము. అట=ఆపిమ్మట, ఊరు క్రమ్మి=తొడనావరించి-గ్రామము నాక్రమించి యని యర్థాం. కాంచిసీమ = కటిప్రదేశమును, ఎనసి=కూడుకొని-మేఖలాసీమ నెనసియని యర్థాం. తోడనేమీఁద శిఖరిదుర్గమును జెప్పినాఁడు గనుక కాంచీపదము మేఖలాశబ్దార్థకమని గ్రహింపవలయును. మేఖలయనఁగా బర్వతనితంబము. 'మేఖలాఖడ్గబన్ధేస్యాత్కాఞ్చ్యాంశైలనితమ్బయోఃవిశ్వ. పయోధర...సంగతికిఁ -పయోధర=కొండలను బోలెడి కుచములయొక్క, దుర్గ=పొందశక్యముగాని, సంగతికిఁ =కూడికకు - పొందనలవిగాని

యాక్రమణమున కనుట, లాఁచుట = పెనఁగు లాడుచున్నది. మేఘములతోఁగూడిన పర్వత దుర్గముల సంగతికి లాఁచుచున్నదని యర్థాం. తనకుట =అనఁగా నృపదృష్టియగు తనకు, అపుడుగా=ఆ పయోధరశిఖరదుర్గసంగతి గలిగినప్పటికిఁగదా, చక్ర...స్థానము— చక్రశాసన = చక్రవాకములను నిరసించునట్టి, ఉన్నతస్థానము = కుచప్రదేశమని యర్థము. చక్రశాసన = రాష్ట్రిపరిపాలన చేయునట్టి యున్నతస్థానమని యర్థాంతరము. 'చక్రంచయే జలావర్తే రథాఙ్గే రాష్ట్రి సైన్యయోః। ఘటసాధనభేదేపి క్లీబే కోకేతు పుంస్యయమ్' నానా. ఒదవుట =లభించును.

ఇక్కడ నాయిక యడుగులనుండి కుచములవఱకు సాగుచున్న నృపదృష్టి పరముగను, మంచి చోటినుండి పర్వత దుర్గమువఱకు నాశ్రయింపఁజూచు నొకనిపరముగను నభేదాధ్యవసాయముచే నర్థద్వయము గలుగఁజెప్పినాఁడు. అందు రాజుదృష్టి ముందుగా పాదములందుఁబ్రసరించి తర్వాతఁ దొడలనావరించి, యామీఁదఁ గటిప్రదేశమును గలిసికొని, యక్కడనుండి గమింపశక్యముగాని కుచగిరులతోఁ గూడుకొనుటకుఁగా మిక్కిలియుఁ బాటుపడుచుండెనని తాత్పర్యము—అనఁగా నాపర్యంతమొకలాగున వచ్చినదై యక్కడనుండి కుచములను దాఁటిపోఁజాలకుండెననుట. ఎవఁడయిననొకఁడు ముందు నిరాశ్రయుఁడైయుండి ముందుగా మంచిస్థలమును గొంచెము సంపాదించుకొని యా పిమ్మట నొకగ్రామ మాక్రమించుకొని యావెంబడి నొకసీమను అనఁగా తాలూకాను స్వవశముచేసికొని యక్కడనుండి పర్వతదుర్గము నవలంబించుటకుఁ దగిన ప్రయత్నము సేయుట యుక్తమనియు నట్టి దుర్గము సంపాదించినచే రాష్ట్రి పాలకత్వము వానికి సిద్ధింపఁగూడు ననియు నర్థాంతరమందలి భావము తెలియునది. కాంతపదమనుచో నర్థమున కాంతయాఃపదమనియు నర్థాంతరమున కాంతంపదమ్ అనియు విగ్రహము. 'ఊరు' తొడ యగునపుడు సంస్కృతము; గ్రామార్థమునఁ దెనుఁగు. అలం. శ్లేషమూలక మగు సమాసోక్తి.

మ. నిరతిక నాభిసురంగ మీఁగియు వలీ నిశ్రేణికక హత్తియు
న్వరరోమావలి వల్లరీగణము నం గటం బ్రౌఁకియుం దత్పయో
ధర దుర్గంబుల నాక్రమించె నచలేం ద్రద్వేషిచూ పౌర సం
గరసామోదవినిద్రవృత్తికి నశ క్యం బెద్దియుం గల్గునే. 65

అ. ఇందును రాజుదృష్టినే చెప్పుచున్నాఁడు. అచలే...చూపు—అచలేంద్ర=పర్వతశ్రేష్ఠుఁడయిన కోలాహలునికి, ద్వేషి=శత్రువయిన, లేక 'అచలోఽద్రాభువ్యచలా' నానా. అని యుండుటవలన అచల శబ్దము పర్వతమందును,అచలాశబ్దము భూమియందును వర్తించును గనుక అచలేంద్రులనఁగా భూమీంద్రులయిన శత్రురాజులు, వారికి ద్వేషియైన వసురాజయొక్క, చూపు = దృష్టి, నిరతిక =అధికాసక్తిచేత, నాభిసురంగము = నాయికయొక్క పొక్కిలియనెడు సొరంగములో, ఈఁగియుక = తూతియును, వలీనిశ్రేణికక—వలీ = ముత్తరులనెడు - అనఁగా కడుపుమీఁదిమూఁడు ముడుతలనెడు, నిశ్రేణికక = నిచ్చెనను, 'నిశ్రేణిస్త్వధిరోహిణీ' హత్తియుక = హత్తుకొనియును, వర...గుణముక—వర=శ్రేష్ఠమయిన, రోమావలివల్లరీ = నూఁగారుతీఁగ యనెడు-తీఁగవలెనున్న నూఁగారనెడు, గుణమును = లగ్గపట్టుత్రాడును, అంటంబ్రౌఁకియుక =చివరముట్టనల్లుకొనియు, తత్...దుర్గంబులక - తత్ = ఆస్త్రీయొక్క, పయోధర = కుచములనెడు, దుర్గంబులక =పర్వతదుర్గములను, ఆక్రమించెక =స్వవశము చేసికొనెను. ఔర = ఆశ్చర్యము. సంగ...వృత్తికిక —సంగరస = సంభోగానురాగమందలి, ఆమోద = సంతోషముచేతనైన, వినిద్రవృ

త్తికిక్ =నిద్రారహిత వ్యాపారముగలవానికి-జాగరూకత గలవానికనుట, సంగర = యుద్ధమందు, సామోదవినిద్రవృత్తికిక్ =సంతోషయుక్తమయిన జాగరూకతగలవాని కని యర్థాంతరము. అశక్యంబు=శక్యముగానిది, ఎద్దియుక్ =ఏదేని, కల్గునే = కలుగునా - కలుగదనుట.

రాజు దృష్టిపరముగను ఆక్రమశీలుఁడగు శూరునిపరముగను నర్థద్వయము నిట నిబంధించి నాఁడు. రాజుదృష్టి సంభోగరసమందలి సంతోషముచేత హెచ్చరికగలదై నాయికయొక్కనాభీబిలములోఁ జొచ్చివలిత్రయమునుహత్తుకొని రోమావలివెంటఁబ్రాఁకి కుచములమీఁద ప్రసరించెనని యర్థము. ఎవఁడయిన నొకఁడు యుద్ధమందలి యుత్సాహముతోఁ గూడిన జాగ్రత్తగలిగి నేల సారంగముఁ ప్రవ్వించి దానిగుండఁ దూతిపోయినకాని, లేక నిచ్చెనతోడ్పాటుచే నెక్కినకాని, లగ్గపట్టు ప్రాళ్లవెంట ప్రాఁకికాని, దుర్గముసాధించి యాక్రమించుట యుక్తమని యర్థాంతర భావము. అలం. సమాసోక్తియు. శ్లేషానుగృహీతమగు అర్థాంతరన్యాసమును.

ఉ. ఆమనుజేంద్రుచూపు తిలకాంచిత మై నెఱిదావి చల్లు నా
రామముఖంబునక్ నెఱియ కాఁ ప్రవాలుచు హాసమరందచిక్కణం
బై మెఱుఁగారుగండపుల కాఁ గామృత భానుశిలాతలంబుల
న్వేమఱు జాఱి యూఁతగొను కాఁ నిద్దపుఁబెన్నెఱితీవ జొంపముల్. 66

అ. ఇందును రాజుదృష్టియే వర్ణితము. ఈ పద్యమం దంతటను రూపకమున్నందున రాజు దృష్టిని దుమ్మెదగా నిరూపణము సేయఁజనును. ఆమనుజేంద్రుచూపు = ఆవసురాజుదృష్టి, తిలకాంచితమై=కస్తూరీ తిలకముచేత నొప్పుచున్నదై, నెఱిదావి=నిండువాసనను, చల్లు నారామముఖంబునక్ -చల్లు=వెదచల్లుచున్న -వ్యాపింపఁజేయుచున్న, ఆరామముఖంబునక్ - ఆగిరికాదేవియొక్కముఖమందని యర్థము. తిలకవృక్షముచేత నొప్పుచు నిండుపువ్వుల వాసనలను వ్యాపింపఁజేయుచున్న ఉద్యానవనము మొగలనని యర్థాంతరము. ఆరామముఖమన్నచోట రామయొక్క ముఖమనియు ఆరామముయొక్క ముఖమనియు నర్థద్వయమున రూపభేదము, నెరయక్ =అంతటనుగలయ ప్రవాలము, హాస...చిక్కణంబై ...హాస=నవ్వనెడు, మరంద = పూఁదేనియచేత, చిక్కణంబై = నునుపువాటినదై, మెఱుఁగారు తలంబులక్ -మెఱుఁగారు = కాంతినిండుచున్న -మిక్కిలి మెఱయుచున్న, గండఫలక = పలకలవంటి చెక్కులనెడు, అమృతభాను శిలాతలంబులక్ = చంద్రకాంతశిలాప్రదేశములందు, వేమఱు = పలుమాఱును, జాఱి=జరిగి - పడఁబోవుచుననుట, నిద్దపు పెన్నెఱితీవ జొంపముల్ = నిద్దములయిన గొప్పతలవెండ్రుకలనెడు తీఁగగుంపులను. ఊఁతగొనుక్ =
గట్టిగాఁబట్టుకొనును.

తా. వసురాజుయొక్కచూపు, కస్తూరీతిలకముచేత శోభిలుచున్న నాయికముఖము సౌందర్యమునంతయు గ్రహించుచు, నవ్వుచేత దట్టమై తళతళమెఱయుచును జంద్రకాంతమణిశకలములవలెనున్న చెక్కిళ్లయందు నిబ్బరముగా నిలువలేక జెసికిపోవుచును నిగారమయి సోగలైయున్న తలవెండ్రుకలపయి వ్యాపించి నిలిచెను. తుమ్మెద తిలకవృక్షముచే నొప్పుచు పువ్వువాసనలు గుబాళించుచున్న యుద్యానవనము నంతటను ప్రాలుచు మకరందముచేత నునుపువాటి యున్నచంద్రకాంతశిలలయందు ప్రాలి యచోట్ల నిలువ నవకాశములేక తీఁగగుంపులను నవలంబించియుండుట యుక్తమని యర్థాంతరమునందలి భావము. అలం. శ్లిష్టరూపకము.

సీ. పదములఁ బల్లవిం ప్రఁగనోపుఁ దొడలమం, గళమహారంభాప్తిఁ గాంచనోపు
గటిఁగరిస్కంధాధి గమలీలఁ గననోపు, నసదుగొ నెనసి మి న్నంద నోపుఁ
గుబ్బలసిరికల్మిఁ గొండ దాఁకఁగనోపు, నఱుత నొక్కనిధాన మరయనోపుఁ
జక్కెరమోవి ని ష్టఫలం బెనయ నోపు,శ్రుతుల శ్రీలనె యెదురొక్కనఁగ నోపు
తే. రమ్యవదనాబ్జమునఁ బూర్ణ రాజ మండ, లాధిపత్యశుభావాప్తి నలరనోపుఁ
గురుల ఘనసంపదలు చూఱిఁ గొనఁగనోపు, నింతినిమ్మేనఁబర్వ్వ నుర్వీశదృష్టి.

అ. ఇంతినెమ్మేనఁ =ఆస్త్రీయొక్క దేహమందు, పర్వ్వనుర్వీశదృష్టి=వ్యాపించిన రాజుయొ
క్కచూపు, పదములఁ =పాదములయందు, వ్యాపించి, పల్లవింపఁగఁ ఓపుఁ = ఊల్లసింపఁగ నో
పును - చిగురువెట్టఁగ నోపుననిభావము. పదరూపపల్లవము గలదనుట. ఇట్లె మీఁదనెల్ల నయ్యె
యవయవముల కుపమానస్ఫోరకములగు వ్యాపారముల సంతరించుట తెలియునది. తొడలఁ =తొడల
యందు, మంగళ...భాప్తిఁ - మంగళ =శుభముయొక్క, మహత్ - ఆరంభ = గొప్పయారంభ
ముయొక్క, ఆప్తిఁ = ప్రాప్తిని, కాంచనోపుఁ = పొందనోపు - మంగళార్థమయిన మహాకదళీ
స్తంభాప్తిని గాంచనోపునని భావము. ఊరుకాండ రూపరంభాస్తంభాప్తిని గాంచుననుట, కటిఁ =
పిఱుఁదునందు, కరి...లీలఁ —కరిస్కంధ = ఏనుఁగు మూఁపుయొక్క, అధిగమ = పొందుట
యొక్క, లీలఁ =విలాసమును, కననోపును=ఏనుఁగుమూఁపు నెక్కనోపును - గజమస్తక ప్రాప్తిని
గాంచనోపునని భావము-కటిరూపగజమస్తక ప్రాప్తిఁగాంచుననుట. అసదుగొను = సూక్ష్మమయిన
నడుమును, ఎనసి=పొందినదై, మిన్నందఁ నోపుఁ =మిన్ను ముట్టఁబోవును - ఆకాశస్పర్శసేయ
నోపుననిభావము. మధ్యరూప గగనమును స్పృశించుననుట.

గుబ్బలసిరికల్మిఁ =సిరియునఁగా సంపదయని యర్థము - కాంతియని భావము. స్తనసంపద
యొక్కకలిమియుండుటచేత-స్తనసంపత్తిని గలిగియుండుటచేతననుట, కొండతాఁకఁగఁ ఓపుఁ =
కొండతో సరికానోపునని యర్థము. పర్వతస్పర్శము సేయనోపునని భావము. స్తనరూపపర్వతములఁ
దాఁకుననుట. అఱుతఁ =కంఠమందు, ఒక్కనిధానము=అనిర్వాచ్యమయినయొకనిక్షేపమును,అరయ
నోపుఁ =కననోపును-శంఖమును గననోపునని భావము. కంఠరూపశంఖము నరయుననుట. ఇక్కడ
ఒక్కనిధానమనుటచే 'మహాపద్మశ్చపద్మశ్చశ్ఙ్ఖోమకరకచ్ఛపా । ముకున్దఃకున్దనీలాచవరశ్చ నిధయోనవ' అను నీశ్లోకమునఁజెప్పఁబడిన నవనిధులలో నొకటియగుశంఖము లక్షితమగుచున్నది.ఇట'నిధాన'
శబ్దమునకు నభిధేయము శంఖనిధి.దీనికివాచకమగు శంఖశబ్దముచేకంబువులక్షితమగుచున్నదని తెలియు
నది.చక్కెరమోవిఁ =పంచదారతోసాటియైనతీపుగలపెదవియందు,ఇష్టఫలంబుఎనయునోపుఁ =అభీ
ష్టఫలమును బొందనోపును-మధురఫలమును బొందనోపునని భావము. అధరోష్ఠరూప మధురఫలమును
నెనయుననుట. శ్రుతులఁ =చెవులయందు,శ్రీలనె=సంపదలనె, ఎదురొక్కనఁగనోపుఁ =ఎదురుకొన
నోపును-శ్రీకారముల నెదురొక్కన నోపునని భావము. శ్రవణరూప శ్రీకారముల నెదురుకొననుట.

రమ్యవదనాబ్జమునఁ —రమ్య=సుందరమయిన, వదన+అబ్జమునఁ = పద్మమువంటి ముఖ
మునందు, పూర్ణ...వాప్తిఁ —పూర్ణ=సంపూర్ణమయిన, రాజమండల = రాజసమూహముయొక్క,
ఆధిపత్య=ప్రభుత్వముయొక్క,శుభావాప్తిఁ =శుభప్రాప్తిచేత, అలరనోపుఁ =సంతోషింపనోపును-
సంపూర్ణచంద్రమండలాధిపత్యముయొక్క శుభావాప్తిని నలరనోపుననిభావము. వదనరూప సంపూర్ణ
చంద్రమండలాధిపత్యముయొక్క శుభావాప్తిచేత నలరుననుట. కురులఁ = తలవెండ్రుకలయందు,
ఘనసంపదలు-ఘన=గొప్పవారయిన పరరాజులయొక్క, సంపదలు=విభవములును, చూఱగొనఁగ

నోపుట్=దోఁచుకొననోపును - మేఘసంపదలు చూఱగొననోపునని భావము. కుంతలరూప మేఘసంపదలు చూఱగొనుననుట.

రాజుయొక్కదృష్టిగావున రాజోచితకార్యము లాచరింపఁదగుటచే పల్లవించుట మొదలుకొని ఘనసంపదలు చూఱగొనుట తుదిగా రాజకీయములయిన యుత్తరోత్తరావస్థలను యథాక్రమముగాఁ జెప్పినాఁడు. అనఁగా ఉల్లాసమునొందుట, గొప్పశుభారంభములనుజేయుట, గజస్కంధమారోహించుట, మిన్నుముట్టుట-అనఁగా మీఁదు మిక్కిలి విజృంభించుట, కొండదుర్గము ముట్టడించుట, నిధినిగాంచుట, అభీష్టఫలముఁ బడయుట, సంపదలు తనంతనేపొందుట, రాజసమూహమునెల్ల నేలుట, పరరాజులసంపదల కొల్లగొనుట, యను నివి రాజోచితకార్యములు, పల్లవరంభాద్యుపమాన పదములచేఁ బాదాదిచికుర పర్యంతమయిన వర్ణనము స్పష్టము. ఇక్కడ నతిశయోక్త్యను ప్రాణిత మయిన సమాలంకారము.

కనుఁగవపూర్ణకామమగు నసెడి పద్యము మొదలుగా నీపద్యమువఅకుంగల యాఱుపద్యముల యందును వసురాజునకు మన్మథద్వాదశావస్థలలోఁ బ్రథమావస్థయైవ చక్షుఃప్రీతినిజెప్పినాఁడు.ఇందు లకు 'ఆదరాద్దర్శనం చక్షుఃప్రీతిరి త్యభిధీయతేః' యని లక్షణము. ఆదరముతో నాయికను జూచుట చక్షుఃప్రీతియనుట 'ద్వాదశావస్థలీక్షణోత్సవము చిత్త, సంగమంబును సంకల్పసంప్రతాప, జాగరము కార్శ్యమరతి లజ్జావిముక్తి, సంజ్వరోన్మాద మూర్ఛనాచరమములును' అని పండ్రెండవస్థలు. (కొందఱు సంప్రతాప సంజ్వరములనెడి రెండవస్థలను విడిచిపెట్టి తక్కిన పది యవస్థలందురు.)

తే. వాఙ్మనసగోచరేతరాద్వైతరాగ, జలధి నపు డోలిఁదేలి రా జ మౌళి
ఘనతరాశ్చర్యశాలియై వనితరూప, మనితరాయత్తమగు నాత్త నభినుతించె.

అ. వాఙ్మనస...జలధిక్ —వాఙ్మనస=వాక్కునకును మనస్సునకును, గోచరేతర=గోచరించు వానికంటె వేఱయిన-అనఁగా గోచరింపనివయినదియు, అద్వైత=అద్వితీయమయినదియు, అగు, రాగ=శృంగారస్థాయి భావమనెడు, జలధిక్ =సముద్రమందు, అపుడు=ఆసమయమందు, ఓలిక్ =యుక్తమానట్లుగా, తేలి=ఓలలాడి, రాజన్యమౌళి=వసురాజ శిఖామణి, ఘనతర+ఆశ్చర్యశాలియై-అధికమయిన యాశ్చర్యముచేత, ఒప్పుచున్నవాఁడై, వనితరూపము=గిరికాదేవి యాకృతి, అనితరాయత్తము=పరాధీనముగాకయున్నట్టి-ఆరూపమునందే తగులుపడ్డ, ఆత్మక్ =తనహృదయములో, అభినుతించెక్ =కొనియాడెను.

'వాఙ్మ...రాగజలధి'—ఇట్టి రాగమును గలిగించినందున ఆనాయికరూపసౌందర్యముగూడ ఇట్టిదనిచెప్పనుతలంపను ఈడుచూపను అలవిగానట్టిదే కావలయును. కావునసే ఆశ్చర్యమును 'ఘనతరము.' దానిచేతనే ఆత్మ 'అనితరాయత్త' మగుట. ఇక్కడ రాగ మనఁగా శృంగారస్థాయి భావము. సజాతీయమయిన నాయికాంతరాసక్తిచేతను విజాతీయమయిన క్రోధాధికముచేతను,గొట్టు వడకనిల్చి సజాతీయవిజాతీయములను స్వస్వరూపములుగాఁ జేయురాగము శృంగారస్థాయిభావ మనఁబడును. 'సజాతీయైర్విజాతీయైర్ రతిరస్కృతమూర్తిమాక్ । యావద్రసం వర్తమానస్థాస్నాయీ భావ ఉదాహృతః । విరుద్ధైరవిరుద్ధైర్వా భావైర్విచ్ఛిద్యతేన యః । ఆత్మభావం నయత్యన్యాక్ స్థాయీవ లవణాకరః' అని లక్షణము.

సీ. ఘనలక్ష్మి నెనఁగునంగనముంగురులపేర, భ్రమరకంబులు ధాత్రిఁగ్రబలఁబోలుఁ
గమలావళి నదల్చుగ్ విమలాంగిమోముతో, నొనఁగూడిస న్నిత్రుఁగ్డొనరఁబోలు

నమృతసంగత మైన కే యతివచక్కెరమోవి, నీడయై బింబంబు కే నెగడఁబోలు
మేలిమిగట్టులౌ కే మెలఁతచన్నుల కనుం, గై గోత్రవర్గ మిం కే పలరఁబోలు
తే. సాటిరాఁబోలుసరులు భు కే జాలతలకుఁ, జక్రమేల్బడిగాఁబోలు కే జఘనరమకుఁ
దన్నులుపదానుజన్మలై కేతనరఁబోలుఁ,బ్రసవములుగాఁ గ్లనిసువ్వలై కేయెసఁగఁబోలు.

అ. ఘనలక్ష్మిక = అధికమయిన సంపదచేత, ఎసఁగుఅంగన ముంగురుల పేరక = ఒప్పుచున్న స్త్రీ యొక్క నుదుటిపై కురులయొక్క పేరును వహించి, భ్రమరకంబులు=తుమ్మెదలు, ధాత్రిక = భూమి యందు, ప్రబలక పోలుక = వృద్ధిఁబొందఁబోలును-ఇక్కడ భ్రమరకములనఁగా ముంగురులును దుమ్మెదలును, భృఙ్గాలకా భ్రమరకా' నానా. ముంగురు ఘనలక్ష్మి నెసఁగుననఁగా మేఘకాంతి చేత నొప్పునని భావము. గొప్పసంపదగలవాని పేరునుపెట్టుకొనుట మంచిదిగాన భ్రమరకములని ముంగురులకుఁ బేరుండఁగా నాపేరే తుమ్మెదలును దమకు భ్రమరకములని పెట్టుకొనెననియర్థము. ముంగురులు ఘనలక్ష్మిని అనఁగా మేఘకాంతి నెసఁగుననియు తుమ్మెదలకును ముంగురులకును సమముగా భ్రమరకములను పేరుగలదనియు భావము.

కమలావళిక = పద్మసమూహమును, అదల్చు విమలాంగిమోముతోక = ధిక్కరించుచున్న యాపడఁతియొక్క మొగముతో, ఒనఁగూడి=జతగలిగి, సన్మిత్రుండు-సత్ + మిత్రుఁడు=నక్షత్ర ముల కాప్తుడయిన చంద్రుఁడు, ఒనరఁబోలుక = సన్మిత్రుఁడై యొప్పుచుండఁబోలును-అనఁగా శ్రేష్ఠుడైన సఖుఁడై యొనరఁబోలుననుట. ఇక్కడ నాయికముఖమునకును జంద్రునకును బద్మ నిరాసకత్వము సమము గనుక మిత్రత కర్వాత్వము తెలియునది. సన్మిత్రుఁడు (అనఁగా చంద్రుఁడు) తనవలెనే నాయికముఖమును బద్మములను నిరసించుటనుజూచి దానికి సన్మిత్రుఁడై (అనఁగా మేటి చెలికాఁడై) యొప్పినాఁడని యర్థము. నక్షత్రములకు మిత్రుఁడగుటచే సన్మిత్రుఁడను చంద్రునిపేరు చెలిమోమునకు సన్మిత్రుఁడగుటచేతఁ గలిగినట్లుగా నుత్ప్రేక్షయెఱుంగునది.'సక్ సత్యే విదుషిశ్రేష్ఠే సాధౌభవతిచ త్రిషు, సత్కృబమృక్షే' నానా.

అమృతసంగతము=అమృతముతోఁ గూడినది. అయిన, అతిపచక్కెరమోవి=స్త్రీయొక్క చక్కెరవలెఁదియ్యనయిన పెదవియొక్క, నీడయై=ఛాయయై, బింబంబు=దొండపండు, నెగడఁ బోలుక =బింబమనునట్లుగాఁ బ్రసిద్ధిఁబొందఁబోలును-బింబమనఁగా నీడయు దొండపండును-దొండ పండునకుంగల బింబమనుపేరు నాయిక పెదవికి బింబము అనఁగా నీడయగుటచేతఁ గలిగియుండు నేమోయని యుత్ప్రేక్ష.

ప్రతిబిమ్బే తత్ప్రీకృతా ప్రతికృత్యాంచ మణ్డలే।
లాఞ్ఛనేఽపిచ బిమ్బేఽస్త్రీ నద్వయో ర్బిమ్బికాఫలే' నానా.

మేలిమిగట్టులు = మేలిమి బంగారుకొండలు, ఐన, మెలఁతచన్నులకుక = చెలువకుచములకు, అనుంగై =కూర్మియై-గారాబమై, గోత్రవర్గము=పర్వతసమూహము, ఇంపలరక పోలుక =గోత్రవర్గ మనునట్లుగా హితమై యొప్పఁబోలునని యర్థము. గోత్రవర్గమనఁగా నిచట బంధుసమూహమును పర్వత సమూహమును, గనుకఁ జన్నులను బంగారుకొండలుగాఁ జెప్పి పర్వతములతోడిబాంధవము పచరించి నాఁడు. పర్వతములు-పర్వతములకు బంధువులేకదా యనుట. చన్నులకు బంధువులగుటచే వానికి గోత్రవర్గమని పేరుకలిగెను గాఁబోలుననుట. ఘనలక్ష్మినెసఁగుటచే దుమ్మెదలకు ముంగురులనుపేరఁ బ్రబలుటయు, కమలముల నదల్చుటచే చంద్రునికి మొగముతో మైత్రియు, అమృతముతోఁ గూడి

యుండుటచేత మోవికి బింబము నీడ యగుటయు, మేలిమిగట్టులౌటచేత మెలఁతచన్నులకుఁ గొండలు గోత్రవర్ణ మగుటయు నని హేతువులు దెలియునది.

సరులు=హారములు, భుజాలతలకున్ =ఈస్త్రీ తీఁగవంటి భుజములకు, సాటిరాఁ బోలుఁ = సరులు అనునట్లుగా అనఁగా సమానము లనునట్లుగా నీడుపడఁబోలును-సరియనఁగా సమానమును. హారములకు సరులనెడిపేరు భుజాలతలకు సరులు (సమానములు) అగుటచే కలిగెనని యుత్ప్రేక్ష. చక్రము=బండికల్లు, జఘనరమకున్ =ఈ స్త్రీయొక్క కటిపురోభాగ సమృద్ధికి, ఏల్బడికాఁబోలు= చక్రమనునట్లుగా నేలుకోఁదగినది కాఁబోలును-చక్రమనఁగా నిక్కుడఁ గొలుచునట్టి సైన్యము. తమ్ములు=తామరలు, పదానుజన్మంబులై =ఈ స్త్రీయొక్క పాదములకుఁ దోడఁబుట్టువులై, తనరఁ బోలున్ =తమ్ములనునట్లుగా నొప్పబోలునని యర్థము. తమ్ములనగా నిచటఁ గనిష్ఠభ్రాతలు. 'తమ్ములు నాఁబేరగుఁ బద్మమ్ముల కనుజన్మంబులకును దరణేందుధరా' ఆంధ్రనామ సంగ్రహము. ప్రసవములు= పుష్పములు, గోళ్ళనిసువులై =ఈ స్త్రీ నఖములయొక్క శిశువులై, ఎసఁగఁబోలున్ =ప్రసవము లనునట్లునా వృద్ధిఁబొందఁబోలును. ప్రసవములనఁగా శిశువులును తామరలు-పదములకుఁ దమ్ములగు టచేతఁదమ్ములని పేరొందినట్లును-పువ్వులుగోళ్లకుఁ బ్రసవములగుటచేత ప్రసవములని పేరొందినట్లును నుత్ప్రేక్ష. ఈపద్యమందు నాయిక కాకేశపాదము వర్ణనము చేసినాఁడు.

తా. ఈ స్త్రీ ముంగురులు మేఘకాంతిచేనొప్పుచుఁ దుమ్మెదలవలె వెలయుచున్నది. మొగము తామరలధిక్కరించి చంద్రునివలె వెలయుచున్నది. చక్కెరమోవి యమృతముతోఁగూడినట్లు దీయనై దొండపండువలెనున్నది. చన్నుదోయి బంగారుకొండలవలె వెలుఁగుచున్నది. చేతులు హారములవలెను, గటిచక్రము బండికల్లువలెను, అడుగులు తామరలవలెను, గోళ్లు పువ్వులవలెను విలసిల్లుచున్నవి.

'ఘనలక్ష్మినెసఁగు' నిత్యాది హేతువులచేత భ్రమరకత్వాదులను సమర్థించుటచే నాలుగు పెద్ద పాదములందు కావ్యలింగములు నాలుగు. భ్రమరకత్వాది విశేషము లభిప్రాయగర్భము లగుటంజేసి పరికరాంకురము లెనిమిది. వీనికెల్ల నుత్ప్రేక్షయంగి.

చ. బొమవిలు చూపుతూపులును గే బూని మృగాంకునిగెల్చి యింతిమో
మమృతము మందహాసమున గే నచ్చపుడాలు కపోలలీల ఫా
లమునఁ గలావిలాస ముఖ గే లంబుఁ గొనం గని వెన్కఁజొచ్చె న
య్యమృతగభ స్తిభీత తిమిగే రావళి వేనలి వెంపుసొంపునన్ 70

అ. ఇంతిమోము=ఈస్త్రీయొక్క ముఖము, బొమవిలు=కనుబొమ్మయనెడు ధనమ్మును, చూపు= వీక్షణములనెడు, తూపులును=బాణములును, పూని=ధరించి, మృగాంకునిన్ = చంద్రుని, గెల్చి అమృతమున్ = చంద్రునిలోనుండు నమృతమును, మందహాసమునన్ = చిఱునవ్వుచేతను, అచ్చపుడాలు= నిర్మలమయినకాంతిని, కపోలలీలన్ =చెక్కిళ్ళయొక్క విలాసముచేతను, ఫాలమునన్ =నొసటిచేత, కళావిలాసము=చంద్రఖండమయొక్క డంబమును, అఖిలంబున్ =అంతటిని, కొనన్ =హరింపఁగా, కని, అయ్యమృత...రావళి—అయ్యమృతగభ స్తి=ఆచంద్రునివలన, భీత=భయపడిన, తిమిరఆవళి= అంధకారసమూహము, వేనలి వెంపుసొంపునన్ =ఈస్త్రీయొక్క కొప్పనెడు మిషచేత, వెన్కఁ జొచ్చెన్ =శరణుసొచ్చి వెనుకఁజేరెను అని యర్థము. పగవానియొక్క పగవాఁడు బంధువని యున్నదిగనుకఁ జీఁకటులు తమకు విరోధియైన చంద్రుని గెలిచిన ముఖమును, తమమిత్రమునుగాఁ

దలఁచి వెనుకఁజొచ్చెననుట అనఁగా గిరికయొక్క కనుబొమ్మలు పంపఁబడిన విండ్లవలెనున్నవని యుఁ జూపులు బాణములవలె నున్నవనియు, ముఖము చంద్రునివలె నున్నదనియు, నవ్వు అమృతము వలె నున్నదనియు, చెక్కిళ్లు చంద్రప్రభలవలె నున్నవనియు, నొసలు చంద్రకలవలెనున్నదనియుఁ, గొప్ప గాఢాంధకారమువలె మిగుల నల్లనై యున్నదనియు ఫలితార్థము.

'బొమవిలు చూపు తూపులు' పరిణామాలంకారము. దీనిచే 'మృంగాకుని...గొనక' అను అతిశయోక్తి పోషితము. 'అమ...భీత' కావ్యలింగము 'వేన...పుసక' 'అపహ్నవము 'వెనుకఁజొచ్చె' నను దానిశ్లేషముచే ననుప్రాణితము.

చ. బలితపు గుబ్బ గుబ్బలుల కై నిరవొంది మెఱుంగుఁదీఁగచే
నలరి హృతాబ్జపూగరుచి కై యై నిరవద్యకలారవామృతం
బులకలిమిం బికాంగనల కై మూఁకకు మూకత సంఘటించు నీ
చిలుకలకొల్కి కంధర భ కై జింపఁగఁ జెల్లదెకంధరాంకమున్ 71

అ. ఇందు కంఠమునకును మేఘమునకు నభేదాధ్యవసాయముచేత అర్థద్వయము మూఁడుపాదములం దెలియునది. బలితపుగుబ్బగుబ్బలులపైక్ =(కంఠ) గొప్పవయిన చనుఁగొండలమీఁద, ఇరవొంది=ఒప్పుచున్నపై-(మేఘ) కొండలమీఁదనుండుట మేఘధర్మములని తెలియునది. మెఱుంగుఁదీఁగచే-(కంఠ) మెఱుఁగయిన బంగారుతీఁగయనెడు భూషణవిశేషముచేత, అలరి=ప్రకాశించి-(మేఘ) మెఱపుఁదీఁగచేత నలరి-హృత...రుచియై—(కంఠ) హృత=హరింపఁబడిన, అబ్జ=శంకము యొక్కయు, పూగ=పోఁకక్రమాని బోదెయొక్కయు, రుచియై=శోభగలిగినపై-(మేఘ (హరింపఁబడిన పద్మసమూహశోభగలపై-కమలములకు మేఘము ప్రతికూలమగుట ప్రకటముగదా. 'అబ్జోధస్వస్తరా చ్చన్దేనిచుళే శఙ్ఖపద్మయోఃశ' విశ్వము, 'పూగఃక్రముక బృన్దయోఃశ' అమ. నిరవద్య...మృతంబుల కలిమిక —(కంఠ) నిరవద్య=అనింద్యమయిన, కలా=అవ్యక్త మధురమయిన, ఆరవ అమృతంబులకలిమిక =అమృతప్రాయములయిన స్వరముల కలమిచేత-(మేఘ)నిరవద్యమయిన గర్జారవమునొక్కయు జలసందోహములయొక్కయు కలిమిచే-అమృతమనఁగా ఉదకమునకుఁబేరు 'స్యాదవ్యజ్ఞశేషామ్బు నభోరసాయన క్షీరాజ్యసోమాన్నసుధాసు చామృతమ్' నానా. పికాంగనల మూఁకకుక =ఆఁడు కోవెలలయొక్క సమూహమునకు, మూకత=మూఁగతనము, సంఘటించు...కంధర—(కంఠ) సంఘటించు=సంపాదించుచున్నదాని-నీకంఠస్వరమాధుర్యముతోఁ దమ కంఠనాదము సమానముగాదని సిగ్గువడి కోయిలలు పలుకకుండునటు-(మేఘ) వర్షర్తువునందుఁ గోయిలయి గూయుటలేదు గనుకఁ బికసమూహములకు మూకత్వము సంఘటించుటయే మేఘధర్మమని తెలియునది. ఈ చిలుకలకొల్కి కంధర=ఈస్త్రీయొక్క కంఠము. కంధరాంకమున =కంధరమను మేఘనామమును 'గ్రీవాయాంకన్ధరా మేఘేపుమాన్' నానా. భజింపఁగఁజెల్లదె=వహింపఁగూడదా-అనఁగా వృత్తిసామ్యమును నామసామ్యమునుగల కంధర, కంధరాంకమును వహించుటకుఁ దగునను ట. శ్లేషమూలకమైన కావ్యలింగము. 'బలితపు గుబ్బగుబ్బలులు' పరిణామ మంగము.

తా. ఆచెలువకంఠము బంగారుతీఁగచే నలంకృతమై, శంఖమును పోఁక బోదెను చెలువునమించి, యవ్యక్త మధురస్వరముచే కోయిలల నతిశయించి, యొప్పుచున్నది.

మ. సమదాభంగ మనోజసామజ మురోగ్ర జ్రగావ లీలాధిక
క్లమమై నాభిసరోంతరంబున మునుం గగం బొంగు నుద్వేలభం

గము లయ్యెఁ వల లంతరాలమునఁ దఁ కే ద్గంధానుబంధంబు చే
నమరుం దుమ్మెదచాలు నా నొనరె నూఁగా రింతి లేఁగౌనునన్. 72

అ. సమద ... సామజము — సమద=మదముతోఁ గూడినదియు, అభంగ=భంగములేని దియు-పరాజయము నొందనిదియూ, అగు, మనోజ=మన్మథుఁడ నెడి, సామజము=ఏనుఁగు. ఊరోజ... క్లమమై — ఊరోజ=స్తనముల నెడు, గ్రావ=పర్వతములయందలి, లీలా=క్రీడల చేత-పర్వతముల యందుఁ జేయఁబడిన వప్రక్రీడల చేత ననుట, అధికక్లమమై=అత్యంతమయిన బడలికగలదై, నాభి సరోంతరంబునఁ=పొక్కిలి యనెడు కొలఁకులోపల, మునుంగఁ, వళులు=కడుపుమీఁది మడతలు, పొంగు...భంగములు — పొంగు=పయికినుప్పొంగినవై, ఉద్వేల = గట్టుపయింబొరలిన-ఉత్కటమయిన, భంగములు=అలలు, అయ్యెఁ=అయినట్లుగా నుండెను. అంతరాళమునఁ=వళుల నెడు తరంగముల యొక్కనడుమ, తత్ ...బంధంబు చేఁ —తత్=ఆనాభి సరోవరమందు మునిఁగిన మన్మథ మదసామజయుయొక్క, గంధ=మదసౌరభమందలి, అనుబంధంబు చేఁ = ఆసక్తిచేత, అమరుం తుమ్మెదచాలునాఁ=ఒప్పుచున్న తుమ్మెదలబారో యన్నట్లుగా, ఇంతిలేఁగౌనునఁ = ఈస్త్రీయొక్క అతిసూక్ష్మమయిన నడుమునందు, నూఁగారు=రోమావళి, ఒనరెఁ=ఒప్పెను.

ఏనుఁగులు పర్వతములందుఁ గ్రీడసలుపుట స్వభావము. ఇక్కడ మన్మథగజము స్తనపర్వతములందుఁ గ్రీడసల్పుటను జెప్పుటచే స్తనము లత్యంతమన్మథోద్దీపకములనుట వ్యంజితము. ఏనుఁగులు కొండలఁ గ్రొబ్బిళ్లుగోరాడి బడలికదీఱఁ గొలఁకులందు మునిఁగి దాని నల్లకల్లోలము సేయుటయు దాని మదము వాసనకుఁ దుమ్మెదచాలు ముసరుటయు ప్రసిద్ధము. 'సమదాభంగ' మనోజసామజము మత్తిల్లి విజృంభీఁగచుండుటవలననే (ఊరోజ) గ్రావలీల. 'అధిక క్లమ'ముగాక్రీడించి బడలుటవలననే నాభిసరస్సున మునుఁగుట. 'ఉద్వేల' మేనుంగు నంతపెద్దది మునుఁగఁగా అలలు గట్టుపై నెగయక పోవు. ఆనాయిక కుచములు పర్వతములవలె గట్టిగానున్నవనియు, నాభికొలనువలె లోఁతు గలిగి యున్నదనియు, కడుపుమీఁది మడతలు తరంగములవలె వెంబడిగాను స్పష్టమయిన యెగపుగలదిగాను నున్నవనియు, నూఁగారు తుమ్మెదచాలువలె నల్లనై సోగగానున్నదనియు ఫలితార్థము. 'అమరుఁ తుమ్మెదచాలు'అనుచో ఉదంత తద్ధర్మక్రియావిశేషణములమీఁది పరుషములకు నుగాగమ సరళాదేశములు కవిత్రయమతమునం జూపట్టవుగాని మనుచరిత్రమున 'ప్రభలునభోంతరిక్షమున... బొల్పగుం జవిక' ననియు 'మించుంబ్రాయపు లేటిపిండు' ననియుఁ బ్రయోగములు చూపట్టుచున్నవి. 'సమదా...భంగములయ్యెఁ' రూపకము. ఈ రూపకముచే 'భంగములయ్యెఁ' 'తుమ్మెదచాలు నానొనరె' అను ఉత్ప్రేక్షలు రెండు ఉత్థాపితములు.

చ. వనితకుచాద్రులం బొడమి నే వాటపుఁ బొక్కిలి నిండి యుబ్బి జా
ల్గొని కటిచక్ర మూని మెఱుఁ నే గుందొడ లై విరవాసి వచ్చు నూ
తనకిరణామృతౌఘముల నే దండ హలాంకపదోత్థితంబు లై
మను నుడివ్రోనిగర్భకల నే మంబులు గావె లతాంగిజంఘికల్. 73

అ. లతాంగి జంఘికల్=ఈస్త్రీయొక్క పిక్కలు, వనితకుచాద్రులఁ=ఈస్త్రీయొక్క గుబ్బచన్నులనెడు కొండలయందు, పొడమి=పుట్టి, వాటపుపొక్కిలి=కుదురయిన నాభియనెడు నేలగుంతయందునిండి, పొక్కిలియనగా నాభికిని నేలగుంతకును బేరు, ఉబ్బి=అందుండి పయికిను ప్పొంగి, జాల్గొని=జాలుగాఁబ్రవహించి, కటిచక్రము=కటిప్రదేశమనెడు రాష్ట్రమును, ఆని=లోఁగొని, మెఱుఁగుందొడలై=మెఱయుచున్న యూరుయుగములై, విరవాసి=రెండుపాయలై,

వచ్చునూతన...దండక — వచ్చు=వచ్చునట్టి, నూతన=క్రొత్తలయిన, కిరణ=కాంతియనెడు, అమృత+ఓషముల = జలప్రవాహములయొక్క, దండక=చేరువ. హాలాంక...త్థితంబులై — హాలాంక=హాలరేఖలుగల, పద=పాదములనెడు, హాలాంక=నాఁగటి దుక్కిగల, పద = స్థానములవలన, అనఁగా నాఁగేటిచేత దున్ని వెదవేసిన మడిచేలవలన ననుట. 'పదంవ్యవసిత త్రాణస్థానల క్ష్మాంక్షివస్తుషు' అమ. ఉత్థితంబులై = మొలచినవై, మను=వృద్ధిఁబొందుచున్న, ఉడివోని=ఉడిగిపోకుండెడు, గర్భకలమంబులు=పొట్లతోనున్న పరిపైరులు, కావె=కావా-సరిపొట్లలేయగుననుట.

ఇక్కడ ఉడివోనిపిక్కలను ఉడివోనివరిపొట్లుగా నుత్ప్రేక్షించినాఁడు. జలప్రవాహము కొండలయందుఁబుట్టి నేలవాటముగానున్న గుంతనిండి దానినుండి యుప్పొంగి వెల్లువలై దేశమును జుట్టి రెండుపాయలై ప్రవహించి యంతినాఁగేటిచెదున్నఁబడి విత్తుచల్లియున్న ప్రదేశములందుఁ బొఱఁగా నాచోట వరిపైరు మొలచుటప్రసిద్ధము. ఆజలప్రవాహములవలెనే యిచటను నాయికా కాంతిప్రవాహములనుగా రూపించియవి పుట్టుటకుఁ గుచములనెడు పర్వతములను, పొక్కిలియనెడు గుంతను, కటిప్రదేశమనెడి దేశమును, దొడలనెడు పాయలను, తొడలపొంత సౌభాగ్య సూచకములయిన హాలరేఖలనెడి నాఁగేటిచాళ్లను, అవిగల పదములనెడు పాదములను, గుదుఱుపఱిచి యాపదములయందు మొలఁచిన వరిపొట్లులుగా పిక్కలను జెప్పినాఁడు. రూపకోత్థాపితమైన యుత్ప్రేక్ష ఘనలక్ష్మి నెసఁగునటనెడి పద్యము మొదలుకొని యీపద్యము తుదిగానైదుపద్యములలో నవస్థాభేదమయిన ప్రలాపమును జెప్పినాఁడు. ఇందులకు 'వెలయఁగ సతిఁగొనియాడుట, దలఁపఁ బ్రలాపము' అని లక్షణము.

చ. అని వనితాలలామ వినుత స్తాంగతరంగితసౌకుమార్యముల్
గని కొనియాడు సమ్మదము స్త్రగ్ముకొనం దల యూఁచు నవ్వు న
వ్వనరుహాసూతిచేతి యని స్త వారితచాతురి మెచ్చుఁ గాని య
య్యనఘుఁ డెఱుంగఁడయ్యె మన స్త నాంతర మాంతర విస్మయంబునన్ .74

అ. అని, వనితాలలామ=సౌందర్యవతియైన యాస్త్రీయొక్క, 'లలామం త్రిషురమ్యేస్యా స్మాఖ్యస్సామర్థ్యలక్ష్మసు' విశ్వ. వినుత=స్తోత్రముచేయఁబడిన, అంగ=అవయవములందు, తరంగిత=అలలుగాఁజేయఁబడిన-అలలవలె పయి పయి నిగుడుచున్నట్టి, సౌకుమార్యముల్=కోమలత్వములను, కని=చూచి, కొనియాడుట=స్తోత్రముచేయును, సమ్మదము=సంతోషము, స్త్రగ్ముకొనఁ=ఆవరించుకొనఁగా, తలయూఁచుట=శిరఃకంపము నేయును. నవ్వుట=వెట్టి నవ్వుగానవ్వును, అవ్వనరుహా...చాతురిఁ—అవ్వనరుహాసూతి=(తామరయందుఁబుట్టిన యా) బ్రహ్మయొక్క, చేతి=చేతియొక్క, అనివారిత=నివారింపఁబడని, చాతురిఁ=చాతుర్యమును, మెచ్చుఁ=మెచ్చుకొనును, కాని=ఇంతే కాని, అయ్యనఘుఁడు=పాపరహితుడైన యారాజు, ఆంతర=హృదయమందలి, విస్మయంబునఁ=ఆశ్చర్యముచేత, మనాంతరము=మఱియొక యాలోచనమును, ఎఱుంగఁడయ్యెఁ=గుఱుతెఱుఁగడాయెను-అనఁగా విభ్రాంతిపడిచూచుచు నూరకుండెననుట.

తా. ఆరాజు ఆనాయిక యంగములందు నలలవలె పయిపయిం జాఁగుచున్న మెత్తందనపు ముద్దులనుజూచి పొగడుచు సంతోషించుచు మెచ్చిదలయూఁచుచు నవ్వుచు నాచెలువను నిర్మించిన బ్రహ్మయొక్క చేతిశిల్పనైపుణమునకు మెచ్చుచునుండెను. ఇంతేకాని యతని కాసౌందర్యాతిశయముచే మనంబున నాశ్చర్యము పయికొనఁగా మఱేమియుఁ జేయఁదోఁపదయ్యె.

మ. అపు డాన ర్తసఖుండు చేరఁ జని క ళ్యా రత్నమున్ జూచిచే
తపనీయాచలధీర నాపలుకు త థ్యం బౌఁ గదా యింకనే
జపివేషంబునఁ జేరఁబోయి లలనా ళ జన్మప్రకారంబు దే
టపడం గాంచెదఁ బంపు మన్నను నఖం ళ డ్రపేమసామగ్రితోన్. 75

అ. అపుడు=ఆసమయమందు-వసురాజేమియుఁ దోఁపకయున్నపుడనుట. ఆనర్తసఖుండు=ఆప్రియమిత్రుఁడు, చేరక్ జని=సమీపించిపోయి, తపనీయాచలధీర = బంగారుకొండవలె-అనఁగా మేరుపర్వతమువలె ధైర్యముగలవాఁడా, కన్యారత్నమున్=కన్యలలో రత్నమువంటి దయిన యీచెలువను, చూచితే=చూచితివా. నాపలుకు, తథ్యంబు=నిజము, ఔన్ కదా=అగునుగదా. నేను జెప్పినంతటి సౌందర్యవతియే యగునుగదా యనుట. ఇంకన్, నేను, జపివేషంబునన్=మునివేషము చేత, చేరన్ పోయి, లలనాజన్మప్రకారంబు=ఈస్త్రీయొక్క పుట్టుకవిధమును, తేటపడన్=విశదమగునట్లు, కాంచెదన్=కనుఁగొనెదను, పంపుము, అన్నన్, అఖండప్రేమ సామగ్రితోన్-అఖండ=సంపూర్ణమయిన, ప్రేమసామగ్రితోన్=అనురాగ భరముచేత, దీనికి ముందటి పద్యముతో నన్వయము. 'తేటపడంగాంచెద' ననుచో 'తేటయను ప్రథమపురుషునకు సరళాదేశము లేనందున సరళాదేశము వైకల్పికమేకాన నిత్యమను పక్షము నిరస్తము.

తా. అట్లు వసురాజేమియుఁ దోఁపకుండఁగా, గారాబుచెలికాఁడతనిని సమీపించి 'మేరుధీరా! కాంతామణిని జూచితివా? నే నీ చెలువనుగుఱించి వర్ణించి చెప్పినమాట నిజమేయగునుగదా! ఇఁక నేను మునివేషము వేసికొనిపోయి యీకన్య యెవరికూఁతురో తెలిసికొనెదను. నన్ను వంపు'మనఁగా రాజు మిక్కిలియుఁ బ్రేమ గడలుకొనఁగా.

తే. కుంభగత దీపశోభానిగుంభలీలఁ,గుంభకుచమేనఁ జూడ్కి లాగుబ్బికొనఁగఁ
గాంచువిభుఁ డంగనాప్రసంగంబుకతన,మంత్రివరు నెట్టకేలకుఁ బిలిచి చూచి. 76

అ. కుంభ .. లీలన్ —కుంభగత=కుండలోనున్నట్టి, దీప=దీపముయొక్క, శోభా=కాంతియొక్క, నికుంభలీలన్=వ్యాపనమువలె, కుంభకుచమేనన్=కలశములవంటి చన్నులుగల యాపడఁతి దేహమందు, చూడ్కిలు=చూపులు, ఆగుబ్బికొనఁగన్=పిక్కటిల్లునట్లుగా, కాంచువిభుఁడు=చూచుచున్న రాజు, అంగనాప్రసంగంబుకతనన్=ఆస్త్రీనిగూర్చిన ముచ్చటయే యైనందున, మంత్రివరున్=మంత్రిశ్రేష్ఠుని, ఎట్టకేలకున్=కొంతసేపటికి, పిలిచూచి, ఈ పద్యమునకు ముందటి పద్యముతో నన్వయము. రాజు మననాంతరములేక నాయికాయత్తచిత్తుఁడైయున్నను మంత్రి నాయికాప్రసంగమే చేయుటంబట్టి యతనిని పిలిచూచినాఁడనుట. ఇతరప్రసంగమయినచోఁ బాటింపఁజాలఁడని యాశయము. మతి కుండలోపలనున్న దీపము దానియం దావంతచోటయినను విడువక యలమునట్లు రాజాయొక్క జూడ్కిలును నాయికమేనియం దిసుమంతభాగమునయిన విడువక ప్రసరించెననియు దీనిచే ఆనాయిక సర్వావయవములు సౌందర్యాతిశయయుక్తములనియు తెలియునది. నాయికాదేహ మాద్యంతమునందు వ్యాపించుటకై కుంభగతదీప మిచటఁ బోలికగాఁ గయికొనఁబడుట తెలియునది. అలం. ఉపమ.

ఉ. ఏగతి యోగిరూపము వగ హించెదో యేగతిఁ బ్రౌఢి మించెదో
యేగతి వేల గాంచెదవు ళ యేకత మున్నవధూజనంబు నీ
వేగతిఁ బల్కరించెదవు ళ యిష్టసఖా భవదీయనీతికా
ర్యాగతి నేఁడు చూతము గగ దా యని యంపిన నాతణంబునన్. 77

అ. ఇట్టసభా=గారాబు చెలికాఁడా, యోగిరూపము=మునివేషమును, ఏగతిన్=ఏవిధమున, వహించెదో=పూనెదవో, ఏగతిని, ప్రౌఢిమించెదో=నేర్పుచేత నతిశయించెదవో – ఎక్కడు నేర్పును నెఱపెదవో యనుట-వారిని సంధించునపుడు వారికంటె నేర్పున వెనుదీయక యతిశయింతువో యనుట, ఏగతిని, వేశన్=సమయమును, కాంచెదవో=కనిపెట్టెదవో, ఏకతము ఊన్న వధూజనంబున్=ఏకాంతమునందున్న స్త్రీసమూహమును, 'జనస్సమూహే లోకేఽపి' నానా. నీవు, ఏగతని, పల్కరించెదవొ=మాటాడించెదవో, ఏకాంతముగానున్న స్త్రీలను మిక్కిలి యౌచిత్యముతప్పకుండఁగా మెలపున మాటాడవలయుననుట. భవదీయ...గతి-భవదీయ=నీదయిన, నీతికార్య=నయముతోఁగూడిన పనియొక్క, ఆగతి=రాక-కలుగువిధము ననుట, నీతిమెఱసి నీవు కార్యమును బన్నువిధమును, నేఁడు, చూతముగదా=చూడనేచూచెదముగదా, అని,అంపినన్=పంపఁగా,ఆక్షణంబునన్=తత్క్షణమే, ముందరిపద్యముతో నన్వయము. ఏకతమనుచోఁ గ్రియావిశేషణముగా గ్రహించునది.

తా. గారాబు చెలికాఁడా! నీవు మునివేష మెట్లుదాల్చెదవో, ఎట్లు నేర్పు మించెదవో, నీకు సమయమెట్లు గలుగునో, మఱి యేకాంతమందున్న స్త్రీలను నేవిధమున మాటాడించెదవో, నీనీతి కార్యమును నేఁడుగదా చూడఁబోయెదము, అని పంపఁగా నాక్షణమందే.

సీ. కనకవల్లిమతల్లి కి కలపెంపుజడగుంపు, పుష్పపరాగసం కి భూతి భూతి
కమనీయశాఖాప్ర కి కాండంబు దండంబు, తరుణపల్లవకోటి కి ధాతుశాటి
వల్కలధట్టంబు కి వరయోగపట్టంబు, జాలకవిసరంబు కి జపసరంబు
ఫలరసాసారంబు కి పాత్రాంబుపూరంబు,కింజల్కములుచాలు కి మాంజినూలు

తే. సేయఁజాలినయమ్మహా కి శిఖరిశిఖర రుచిరసురభూజరాజిచే కి నుచితవేష
మెరసి నరపాల నిరపాయ కి హితవిహార, హారి గడి దేఱి యొకజడ కి దారియయ్యె.

అ. కనక...పెంపుక్-కనక=బంగారు మయములయిన, వల్లిమతల్లికల=మేటితీఁగలయొక్క, పెంపు=సమృద్ధిని, జడగుంపు=జటల సమూహముగాను, పుష్పపరాగ సంభూతి=పుప్పొడియొక్క చక్కఁగాఁ గలిగియుండుటను-పుప్పొడి చక్కఁగాఁ గలిగియుండుట ననుట, భూతి=భస్మముగాను, కమనీయ—ప్రకాండంబు-కమనీయ=మనోహరమయిన, శాఖాప్రకాండంబు=శ్రేష్ఠమయినకొమ్మను, దండంబు=యోగవేత్రముగాను, తరుణ...కోటి-తరుణ=లేఁతయైన, పల్లవ=చిగురాకులయొక్క, కోటి=సమూహము, ధాతుశాటి=కాషాయవస్త్రముగాను, 'వసాదయస్సప్తకఫాదయస్త్రయో, భూతానిపఞ్చస్వగుణాశ్చ సైరికమ్।శిలావికారేన్ద్రియశబ్దయో నయో, లోహంస్వభావ్యం కనకంచ ధాతవః' నానా. వల్కల ధట్టంబు=వల్కలమనఁగా చెట్టుపయితాట-నార-నారయొక్క బంధమును వరయోగపట్టంబు=శ్రేష్ఠమయిన యోగపట్టెడగాను, జాలకవిసరంబు=మొగ్గలయొక్క సమూహమును, జపసరంబు=జపమాలికగాను, ఫలరస ఆసారంబు=పండ్లరసముయొక్క జడి-జడిగాఁ గురియుచున్న పండ్లరసమనుట, పాత్రాంబుపూరంబు=కమండలు జలసమృద్ధిగాను, కింజల్కముల చాలు=ఆకరువులపంక్తిని,మాంజినూలు=ముంజకసవుచేసైన మొలత్రాడుగాను, చేయన్=చేయుటకు చాలిన, యమ్మహాశిఖరి=ఆకోలాహలమహాపర్వతమయొక్క, శిఖర=శృంగములందు, రుచిర=ప్రకాశమానములగుచున్న, సురభూజ=కల్పవృక్షములయొక్క, రాజి చేన్=సమూహముచేత, ఉచితవేషము=యోగియగుటకుఁదగినవేషము, ఎనసి=ప్రొంది, నరపాల=వసురాజుయొక్క, నిరపాయ=ఎడతెగని, హితవిహార=ఇష్టవిహారమందు, హారి=ఒప్పుచున్న, నర్మనఖుఁడు, గడిదేఱి=జంకులేనివాఁడై,ఒక జడ

దారి=జటాధరుఁడయిన యోగీశ్వరుఁడు, అయ్యెను. 'ఏగతి యోగిరూపము వహించెదో' అని వసు రాజయోగివేషమునకుఁ దగిన పరికర మీ కొండపయి నెక్కడదొరకునని యాశంకింపఁగా కూర్మి సఖుఁడు ఇష్టదాయకములయిన కల్పవృక్షము లా కొండయందు నుండుటచే నవన్నియు నొడఁగూడినవాఁడయ్యెనని తెలియునది.

తా. ఆ మహాపర్వతమందుఁగల కల్పవృక్షముల మహిమచే నానర్మసఖుఁడు బంగారుతీఁగల గుంపు జడలుగాను, పుప్పొడి బూడిదగాను, మేటికొమ్మ యోగదండముగాను, లేఁజిగుళ్లు కాషాయ వస్త్రముగాను, నారముడి యోగపట్టెడగాను, మొగ్గలచాలు జపమాలికగాను, జడివలెఁ దొరఁగు పుండరసము కమండలు జలముగాను, అకరువులపంక్తి ముంజక్రౌదుగాను అలవడఁగా నిట్లు తగిన వేషమును బొంది తెగువచేసి యొక యోగియయ్యె. అలం. సమాధి.

క. ఆ మాయతపసి నియమ,స్థేమాయత నక్షసరముఁ ద్రిప్పుచు నెలమిన్
వామాయతనయనాజన, హైమాయతనంబుఁజేర నరుగుచు నచటన్. 79

అ. ఆమాయతపసి=ఆకృత్రిమయోగి, నియమ...యతన్ - నియమ=నియమముయొక్క, స్థేమా=నిలుకడను, ఆయతన్ = పొందినవాఁడగుటచేత, 'నియమస్థేమానం ఏతీతి నియమస్థేమాయః తస్య భావః నియమస్థేమాయతా'. అక్షసరము=స్ఫటికాక్షమాలికను, త్రిప్పుచున్=త్రిప్పుచుండి-అనఁగా త్రిప్పుచును, ఎలమిన్=ఉత్సాహముచేత, వామ=సుందరమయిన, 'వామావధ్వాంసవ్యరమ్య ప్రతీపేష్వేవవాచ్యవత్' నానా. ఆయత=విశాలములయిన, నయనా=నేత్రములుగల స్త్రీలయొక్క, జన=సమూహముయొక్క, హైమాయతనంబున్=బంగారపుటిల్లును, చేర నరుగుచున్=సమీపించిపోవుచు, అచటన్.

తే. గంధగజయానగీతప్ర బంధ కలన, నలరి యతి లియ్యమై వచ్చు నరిది మగువ
లార కనుఁగొంటిరే యను నాళివాక్య, మొకటివినవైన నిదెవేళ యొదవెననుచు.

అ. గంధగజ...కలనన్ - గంధగజయాన = గంధగజగమనమువంటి గమనముగల యానాయికయొక్క, గీతప్రబంధకలనన్ - గీత = ప్రబంధరచనయందు,—అనఁగా గీతములు చెప్పుటయందు,అలరి=ఒప్పినదై,యతి=వడి-అనఁగా గణాదియైన విశ్రమాక్షరము,'సంగీతకలనాయాం గణాదా యతిరుచ్యతే! ప్రాసోవా యతిసామ్యేన్యే నాతిదూరే విధీయతే' అని సంగీతశాస్త్రము. లియ్యమయి=లీనమయి-కూడఁగలసి, వచ్చున్=వచ్చుచుండును, అరిది=ఇది మిక్కిలివింత, మగువలార=చెలులారా, కనుగొంటిరే=చూచినారటె, అను ఆళివాక్యము=అనెడి చెలికత్తెయొక్క వాక్యము, ఒకటి, వినవైనన్ =వినరాఁగానే, ఇదవేళ ఒదవెన్ అనుచున్ =ఇదియేసమయమునుదొరకెనని, దీనికి ముందరిపద్యముతో నన్వయము.

ఇందుఁ జెలికత్తె సంగీతవిషయమున వాక్యముపలుకఁగా నర్మసఖుఁడు తనకు నిది సమయమని తలంచుట యెట్లనఁగా, గీతప్రబంధకలన నలరి యతి లియ్యమయి వచ్చు నరిది యనెడిచోట గీత ప్రబంధాకర్ణనముచేత సంతోషించి యొకానొక యతీశ్వరుఁ డీ పాటతోనే కలసివచ్చునని చెలికత్తియు పలికినట్లుగా నర్థముచేసి తనకు నిదియ సమయమని తలఁచెనని తెలియునది. 'యతిర్భిక్షౌపుమాన్ స్త్రీతు నియమే శ్లోకవిశ్రమే' అని నానార్థ రత్నమాల.

ఉ. మేలు లతాంగి నీపలుకు కై మెచ్చితి నే యతి వచ్చు జాడ యే
లీల నెఱింగితమ్మ బవు కై లీక్యతచాతురి మించు నీ విపం

చీ లలితారవామృతము గ్రి చిత్తము సోఁకినవార లీకలా
శాలినిఁ జూచి దీవెన లొ గ్రి సంగక పోవరు సుమ్ము నావుడున్. 81

అ. మేలు=బాగుబాగు, లతాంగి=చిన్నదానా, నీపలుకు=నీవుపలికిన వాక్యము, నేను, మెచ్చితిక్, యతి = యతీశ్వరుఁడు, వచ్చుజాడ = వచ్చెడుసంజ్ఞ, ఏలీలక్ = ఏవిధమున, ఎటెంగితమ్మ=గుఱు తెటెంగితివమ్మా, బహు...చాతురిక్—బహులీకృత=పెక్కువిధములుగాఁ జేయఁబడిన, చాతురిక్=నిపుణత్వముచేత, మించు...మృతము—మించు=అతిశయించుచున్న, ఈవిపంచీ=ఈ వీణయొక్క, లలిత = మనోహరమయిన, ఆరవ = ధ్వనియనెడు, అమృతము = అమృతప్రాయమయిన నాదమనుట, చిత్తము=మనసును, సోఁకినవారు=అంటినవారు, మనస్సుచేత నీనాదామృతమును జవిచూచినవారనుట, ఈకళాశాలినిక్=లావణ్యవతియైన యీపడఁతిని, చూచి,దీవెనలు, ఒసంగకపోవరుసుమ్మా=ఇయ్యకపోవరుచుమీ. నావుడుక్ = అనఁగానే—అని యీ కపటయతి మాటుననుండిపలుకఁగానే,కళాశాలిని శబ్దముచేత కళానిధియగు చంద్రత్వము వ్యంజితమైతన్మూలమున నాదరూపామృతస్ఫూర్తికి నుపపత్తి గుదుఱుపడిచిన భావము గర్భితమైయున్నది. అనఁగా వీణానాదమమృతప్రాయమై మనస్సున కతిభోగ్యమై యుండుటచే దీనిని విన్నవారి కిట్టిగానకళావతిని దీవింపకపోవను మనసొప్పదు గాన, తప్పక దీవింతురని యర్థము. ఇట్లు తాను వచ్చుటకు హేతువు నుపపాదించుకొను చాతురి తెలియునది. అలం. అర్థాన్తరన్యాసవిశేషము—శ్లేషోపస్కృతము.

ఉ. అచ్చట నున్న యిందుముఖు గ్రి లందఱు నా పలు కాలకించి 'తా
నెచ్చట నుండియో యొక యతీంద్రుఁడు వచ్చెఁ గదమ్మ' యంచు లో
నచ్చెరుపాటు సంభ్రమము గ్రి నందుచు గద్దియ డిగ్గి రంతలో
వచ్చెఁ దపోధనుండు జనగ్రి వల్లభుఁడు మది మెచ్చె నెచ్చెలిన్. 82

అ. అచ్చటక్=ఆచోట-ఆ నాయికగృహమున, ఉన్న యిందుముఖులు, అందఱుక్, ఆపలుకు=యతీశ్వరుఁడు పలికిన యావాక్యము, ఆలకించి, ఒకయతీంద్రుఁడు=ఒక మునిశ్రేష్ఠుఁడు,తాను, ఎచ్చటనుండియో వచ్చెఁగదమ్మ అంచుక్, లోక్=మనస్సులో, అచ్చెరుపాటు=ఆశ్చర్యమును, సంభ్రమముక్=తొందరపాటును, అందుచుక్=పొందుచు, గద్దియ=కూర్చున్న గద్దెపీఁటలపయినుండి, డిగ్గిరి=దిగిరి. అంతలోక్=లేచునంతలోపల, తపోధనుండు=యతీశ్వరుఁడును, వచ్చెక్=ఆ గృహములోనికి వచ్చెను, జనవల్లభుఁడుక్ = తీఁగలచాటుననుండి చూచుచున్న వసురాజును, నెచ్చెలిక్=తనయొక్క చెలికానిని, మదిక్=మనస్సునందు, మెచ్చెక్=మెచ్చుకొనెను.

తా. ఇట్లా కపటమునిచాటుననుండి చెప్పఁగానే యా నాయిక గృహమందుండిన స్త్రీలందఱును విని'యెవఁడోయొక మునిశ్రేష్ఠుఁడెచ్చటనుండియో వచ్చెఁగదమ్మా' యంచు నాశ్చర్యమును, తొట్రుపాటును మాఱు గద్దెపీఁటలనుండి దిగిరి. వారు లేచినంతలో నా మునియు వచ్చెను. అతఁడు చేసిన నేర్పునకు రాజు మనసునందు మెచ్చుకొనెను. (మునిచాటుననుండి తనరాకయందు తెలుపుటయేకాంతమందున్న యా స్త్రీలు తన సన్నిధానమునకుఁ రాఁబట్టుకొనుటకుఁ దగిన యాయితపాటును మెలపునను నుండుటకని తెలియునది.)

చ. మునియట రాఁదటాలున స గ్రి మున్నతపీఠము డిగ్గి నిల్చి నం
గన నిఱుపేదకౌను కుచ గ్రి గౌరవ మోర్వక కంప మొందఁగా

జనపతిచూడ్కి తోడనె ససంభ్రమసంభరితానుకంపమై
యెనసి వలగ్నముం బొదివె నీశులు దీనదయాలుదర్శనుల్. 83

అ. మునిన=ఆయతి, అటరాక=ఆవిధమునరాఁగా,తటాలునక=తెప్పున,సమున్నత పీఠముక=మిక్కిలి యెత్తుగానున్న గద్దెను, డిగ్గి =దిగి, నిల్చి...కొను-నిల్చి = నిలువఁబడిన, అంగన=ఆస్త్రీయొక్క, నిఱుపేదకొను = మిక్కిలియును బీదతనముగలిగియున్న నడుము, కుచగౌరవము=చన్నులబరువును, ఓర్వక=సహింపలేక; కంపము ఒందఁగాక=వడఁకఁగా; జనపతిచూడ్కి=వసురాజుయొక్కచూపు, తోడనె=ఆవెంబడినె, ససంభ్రమ...కంపమై-సంభ్రమమనఁగా ఆదర మును సంవేగమును, 'సంభ్రమస్సాధ్వసేపి స్యా త్సంవేగాదరయోరపి' మేదిని. ససంభ్రమ=ఆవేగముతోఁ గూడుకొన్నదియు, సంభరిత=లెస్సగా నింపఁబడినదియు, అగు, అనుకంపమై=వడఁకుగలదియై యని యర్థము, ఆదరముతోఁగూడుకొన్నదియు భరింపఁబడిన దయగలదియునై యని యర్థాంతరము. 'కృపాదయానుకమ్పా స్యాత్' అమ. ఎనసి=మిలితమై, వలగ్నముక=నడుమును, పొదివెక=పొదిగి పట్టుకొనెను. 'మధ్యమం చావలగ్నం చ మధ్యస్త్రీ ద్వాపరౌ ద్వయోఃఁ' అమ. 'పట్టి వాగురి రల్లూపమవాప్యోరుపసర్గయోఃఁ' అనువచనమువలన'అవలగ్న'మనువదము మొదటినుండు నకారమునకు లోపముగలదు. కాన వలగ్నమని చెప్పఁబడెను. ఈశులు=ప్రభువులు, 'ఈశశ్శమ్భా ప్రభౌ తు త్రిష్వీశాలాఙ్గలదణ్డకే' నానా. దీన=బీదవాండ్రయందు, దయాళు=దయగలిగిన, దర్శనుల్=చూపుగలవారు, అనఁగా యతిని నాయిక చూచినతోడనే గద్దెపీఁటదిగి నిలుచుండఁగా స్తన భారముచేత నడుము జవజవలాడుచుండెననియు నపుడు చాటున నున్న వసురాజు తొందరపాటును జలనమునుగల చూపులచేత నా నడుముయొక్క విలాసమును జూచెననియు తాత్పర్యము.

కాను నిఱుపేదయనుటచే మిక్కిలి సన్ననిదనియును మిక్కిలి బీదయనియు నర్థములు. మిక్కిలి సన్నమయినదిగావున కుచభారమునకునాఁగక స్వభావముచే వడఁకినదని భావము. మిక్కిలి బీదయైనదిగాన దుఃఖభరమును సైఁపలేక భయమున వడఁకినదని యర్థాంతరము. అట్లు సన్నఁదనముచే నతిమోహనముగా నల్లలాడుచున్న నడుమును జూడఁగా రాజు చూపు ససంభ్రమ, సంభరిత, అనుకంపమైనది=తొట్రుపాటునునొంది, నిండారి, వడఁకుతోఁగూడినదయినది. తొట్రు పడుచు వడఁకుచున్నపూర్ణదృష్టులు నిగిడించెననుట, నిఱుపేదతనముచే వడవడ వడఁకుచున్నదానిని జూచి, ఆదరమును జాలియుఁగొన్నచూడ్కులతోఁ జూచెనని యర్థాంతరము. కనుక 'ఈశులు దీన దయాళుదర్శనుల్' అనుట సిద్ధించినది. అలం. శ్లేషోత్థాపితమగు అర్థాంతరన్యాసము.

తే. ఇంతియును నంత నంతంత కెదిగి పొదలు, నిబ్బరపుగబ్బిగుబ్బలకేయుబ్బుకతన
నోరగాఁబాణికంజంబుకేలూఁదిమ్రొక్కె,మక్కువసఖీమణులుఁదానుకేమానినమణికి. 84

అ. ఇంతియును=ఆస్త్రీయును, అంతక=అంతట, అంతంతక=అంతకంతకు-పయిపయిని, ఎదిగి=వృద్ధిఁబొంది, పొదలు...కతనక—పొదలు=ఒప్పుచున్న, నిబ్బరపు=బటువులయిన, గబ్బి=కదలనట్టి, గుబ్బల=స్తనములయొక్క, ఉబ్బుకతనక=పొంగరింపువలన—అతిశయమువలన, నిర్భర శబ్దభవము నిబ్బరము. ఓరగాక=ఒకప్రక్కకు నొదుఁగునట్లుగా,పాణికంజంబులు=హస్తకమలములు ఊఁది=ఉనిచి—ఒండొంటితో జోడించియనుట—అంజలిగీలిరిచి, గబ్బిగుబ్బలయుబ్బువలన వానికి నడుమసరిగాఁజేతులుజోడింప వీలుపడమిచేత రెండుచేతులు వానికొకప్రక్కఁగాఁగూర్చి యంజలి జోడించినదనుట. మక్కువక = ప్రీతిచేత, సఖీమణుల్కక=చెలికత్తియు మిన్నలును, తానుక=

తానును, మానివరణికిక్ =మునిశ్రేష్ఠునికి, ప్రమొక్కెక్ =నమస్కరించెను. ఇట నమస్కృతిక్రియకు కర్తృబహుత్వముండియు ఆతాత్పర్యం బభిహితంబగుచో సంఖ్యాభిధాయి తద్విశిష్టంబుల కేకవచనం బగు ననుసూత్రముచేత 'ప్రమొక్కెక్' అను నేకవచనాంతక్రియ దెలియునది.

తా. ఆనాయికయును నంతకంతకుఁ బెరుఁగుచున్న బటువులయిన గబ్బి చన్నులయుబ్బవలన తామరలవంటి చేతులురెంటిని నాచన్నులనడుమఁబట్టనేరక వానికి నొకప్రక్కఁగా జోడించి ప్రీతితోడ చెలికత్తెలును దానును నామునీశ్వరునికి ప్రమొక్కిరి.

వ. అప్పు డప్రతినవ తపోనిధి యొప్పులకుప్ప యగు నప్పూఁబోఁడియనల్ప వినయ కల్పనంబులకు నుప్పొంగి 'యో యనన్యకన్యాసామాన్యలావణ్య ప్రభావసు వల్లభుం బెండ్లి యాడు'మని దీవించి తదీయ వివిధ పూజావిధానంబులం బ్రమోద మాన మానసుండై యా ముద్దియ లిడు పసిండిగద్దియ నధివసించె నయ్యోడం దొయ్యలులు నయ్యతిపనుపునం దమతమ యుచితాసనంబుల నలంకరించి రంత నా కంజనయన యనుంగుం జెలులలో సమంజస వచనచాతురీరంజిత యగు మంజువాణి యంజలిపట్టి యతికుంజరునితో నిట్లనియె. 85

అ. అప్పుడు, అప్రతినవతపోనిధి=ప్రతిలేని యాగ్రొత్తతపోనిధి, ఒప్పులకుప్ప=సౌందర్యరాశి, అగు అప్పూఁబోఁడి...నంబులకున్ —అప్పూఁబోఁడి = ఆనాయికయొక్క, అనల్ప=తక్కువకాని-మిక్కిలియైన, వినయకల్పనంబులకున్ =అడఁకువలయొక్క చేయుటలకు-పలువిధముల మిక్కిలియు అడఁకువచూపుటకనుట, ఉప్పొంగి, అనన్య...వల్లభున్ - అనన్యకన్యాసామాన్య=ఇతరకన్యలకు సాధారణముకాని, లావణ్యప్రభావ=లావణ్యమనఁగా ముత్తెములలోఁగనిపించెడు కాంతియొక్క బెళుకువలె నవయవములందుఁ బ్రకాశించెడు కళకుఁ బేరు,అట్టిలావణ్యపుమహిమగలదానా, సువల్లభున్ =మంచి ప్రియపురుషుని, పెండ్లియాడుము = వివాహముగమ్ము. అనిదీవించియనియర్థము. అనన్యకన్యాసామాన్యలావణ్యప్రభా-వసువల్లభుం బెండ్లియాడుమని దీవించియని భావము.తదీయ... విధానంబులన్ —తదీయ=ఆనాయికదయిన, వివిధ=అర్ఘ్యపాద్యాదులచే నానావిధములయిన, పూజావిధానంబులన్ = పూజయొక్కవిధులచేత, ప్రమోదమానమానసుండై = సంతోషించుచున్న మనసుగలవాఁడై, ఆ ముద్దియలు=ఆ పడంతులు-ఆ నాయిక చెలికత్తెలనుట, ఇడు పసిండిగద్దియన్ = తెచ్చియుంచినబంగారుగద్దిపీఁటను, అధివసించెన్ =కూర్చుండెను. అయ్యోడన్ =ఆసమయమందు, తొయ్యలులు=ఆస్త్రీలు, అయ్యతిపనుపునం = ఆమునియనుజ్ఞ చేత —ముని కూర్చుండుఁడని యనుజ్ఞయొసంగఁగా, తమతమ యుచితాసనంబులన్ =వారివారికి నర్హములయిన పీఠములను, అలంకరించిరి= శోభిల్లఁజేసిరి—అనఁగా తమతమగద్దెలమీఁద వస్త్రె దొలఁక గూర్చుండిరనియు,వారు కూర్చుండుటయా గద్దియల కొకయలంకారమైయుండెననియు భావము.ఆ కంజనయనయనుంగుం జెలులలోన్ =తామరలవంటి కన్నులుగల యానాయిక గారాబుచెలిమికత్తెలలో,సమంజస...రంజిత—సమంజస=చక్కనయిన, వచనచాతురీ = మాటనేరుపుచేత, రంజిత=ప్రకాశింపఁబడుచున్నది, అగు, మంజువాణి= మంజువాణియనెడి చెలికత్తియ, అంజలిపట్టి= చేతులుమోడ్చి, యతికుంజరునితోన్ =మునిశ్రేష్ఠునితో, ఇట్లు అనియెన్ = ఒక వాక్యము చెప్పెను. అదియేదనఁగా.

ఉ. ఎచ్చటనుండి యెచ్చటికి నేగుచు నిచ్చటి కద్భుతంబుగా
వచ్చితి రార్యసన్నుత భవచ్చరణాబ్జనఖేందుయుక్తిచే

నచ్చపుఁదెల్వి వచ్చెఁ దమ కిం మంతయు విచ్చెఁ గలాకలాపముల్
హెచ్చె మదాళిభాగ్యమిఁక కిం నింద్రపురంధ్రుల కయినఁ గల్గునే. 86

అ. ఆర్యసన్నుత! = పూజ్యులయిన వారిచేత స్తోత్రముచేయఁబడినమహాత్మా! ఎచ్చటనుండి ఎచ్చటికిఁ వీఁగుచుఁ ఇచ్చటికిఁ అద్భుతంబుగాఁ వచ్చితిరి. భవత్ ...యుక్తి చేఁ—భవత్ = దేవరవారియొక్క, చరణాబ్జ=పాదపద్మములయొక్క, నఖ=గోరనెడు, ఇందు = చంద్రునియొక్క, యుక్తి చేఁ = కూడుకొనుటచేత, అచ్చపుఁదెల్వివచ్చెఁ—తెలివి యనఁగా వికాసమును వెన్నెల యును గనుక, స్వచ్ఛమయిన తెలివి యనెడు వెన్నెలవచ్చెను, తమము అంతయుఁ విచ్చెఁ=తమ మనఁగా అజ్ఞానమును చీఁకటియును.—అజ్ఞానమనెడి చీఁకటి విచ్చిపోయెను, కలాకలాపముల్ హెచ్చెఁ=లావణ్యకళలనెడు షోడశకళా సమూహములు అతిశయించెను. మత్ ఆళిభాగ్యము = నాయొక్క చెలికత్తె—అనఁగా నాయికయొక్క - అదృష్టము, ఇఁకఁ = ఇఁకమీఁద, ఇంద్ర పురంధ్రులకైనఁ=దేవతాస్త్రీలకయినను, కల్గునే=కలుగునా—కలుగనేరదనుట. నఖమును జంద్రు నిఁగా నిరూపించుటచే, చంద్రునివలని వెన్నెలరాకయు చీఁకటివిచ్చుటయు, కళలు హెచ్చుటయు నిట సంఘటింపఁబడెను. మీపదారవిందములు పెట్టఁగానే మాకు వికాసము గలిగెననియు, అజ్ఞానము మానెననియు, లావణ్యకళ లతిశయించె ననియుఁ దాత్పర్యము. అలం. శ్లిష్టరూపకము.

మ. అంబరుహాప్తతేజ భవత్ దంఘ్రుల వ్రాలఁగఁ గల్గు నుత్తమాం
గం బది యుత్తమాంగము జగ న్మహనీయ భవత్కథావిశే
షంబు నుతింపఁగాఁ గల రస జ్ఞ రసజ్ఞ భవద్విభావనా
ప్తిం బరిపూర్ణమై జరుగు దిష్టము దిష్టము శిష్టకోటికిన్. 87

అ. అంబురుహాప్తతేజ=సూర్యుని తేజస్సు వంటి తేజస్సు గలవాఁడా, శిష్టకోటికిన్=పెద్దల సమూహమునకు, భవత్ అంఘ్రులకిన్=దేవరవారియొక్కపాదములందు, వ్రాలఁగఁ కల్గు=పడుటకుఁ గలిగిన-అనఁగా వ్రమొక్కఁగలిగిన, ఉత్తమాంగంబుఅది=ఆశిరసే, ఉత్తమాంగము=శిరసును-ఉత్తమ మయినయంగమును, 'ఉత్తమాఙ్గం శిరశ్శీర్ష్ణమ్' అమ. జగన్మహనీయ = జగత్తులయందుగొప్పవాఁడా, భవత్కథావిశేషంబు = మీయొక్క చరిత్రాతిశయము, నుతింపఁగాఁ = స్తోత్రముచేయుటకు-కల రసజ్ఞ = చాలిన నాలుక, రసజ్ఞ=నాలుకయును సమస్తరసములును గురుతెఱుఁగునదియును, 'రసజ్ఞా రసనా జిహ్వా' అమ. భవత్ = దేవరవారియొక్క, విభావనా ఆప్తి=ధ్యానముయొక్క వ్రాప్తిచేత, పరిపూర్ణమై = సంపూర్ణమై, జరుగు=కడచునట్టి, దిష్టము=కాలమే, దిష్టము = కాల మును—శుభకరమయిన యదృష్టమును - 'దిష్టం దైవే చ కాలే స్యాత్' అమ.

తా. మహాత్మా! మీపాదములకు వ్రమొక్కఁగలిగిన శిరసే శిరస్సు. నీ చరిత్రములను గొనియాడు నాలుకయే నాలుక. నిన్ను ధ్యానముచేయుటచే జరుగునట్టి కాలమే కాలము సుమా.

క. లలనాలలామ వీణా,కలనాదము మెచ్చి కరుణఁ గమనీయవరా
కలనాదరమున వచ్చిన, యలనాదప్రియుఁడవో మహాత్మ తెలుపవే. 88

అ. లలనా.. నాదము—కాంతారత్నమయిన మాచెలియొక్క వీణియయొక్క అవ్యక్త మధురమయిన ధ్వనిని, మెచ్చి=మెచ్చుకొని, కరుణన్=దయతో, కమనీయ...దరమునన్—కమ నీయ=ఒప్పుచున్న, వరాకలన=వరములిచ్చుటయందలి, ఆదరమునన్=ఆదరముచేత నని యర్థము. సుందరుఁడయిన వరుని అనఁగా పెనిమిటిని ఘటించెడి యాదరముచేతనని యర్థాంతరము. 'దేవప్రసాదే

వరణే జామాతరి పరః పుమాన్, క్లీబేతు కుబ్జకమే శ్లేష్మే త్రిష్వేష్మే త్వవ్యయం పరమ్'నానా.
వచ్చిన అల నాదప్రియుఁడవో= ఆ గానప్రియుఁడయిన నారదుఁడవేమో, తెలుపవే.

ఉ. ఓ యతులప్రభావయుత కే యో యతిలోకమణీ యనంత ర
త్నాయతతేజ తావక శుక భాంకముఁ గన్నసువర్ణ రేఖలం
బాయనికూ ర్మిఁ దెల్పి యనక పాయము గాఁగ మదీయకర్ణపా
ళీయుగళీపరిష్కరణ కే లీల ఘటింపఁగదే ముదంబునన్. 89

అ. ఈ పద్యమున 'యతిలోకమణీ' యన్నందున యతిపరముగాను మణిపరముగాను నర్థ ద్వయము. ఓ యతులప్రభావ (యతి)=సాటిలేని మహిమగలవాఁడా 'తులా సాదృశ్యమానయోః' అని మేదిని. (మణి) తులయనఁగా మానమును, అతుల=మానమునతిక్రమించినదియు, ప్రభావ=ప్రభావముతోఁ గూడినదియును, ఓయతిలోకమణీ=(యతి) ఓయతిజనశ్రేష్ఠుఁడా, (మణి) లోకాతిశయమయిన మాణిక్యమా, అనంత... తేజ—అనంతరత్న= (యతి) సూర్యునివలె, ఆయతతేజ=విస్తరించిన తేజస్సు గలవాఁడా-(మణి) అసంఖ్యములయిన రత్నముల యొక్క ఆయతమయిన తేజముకలది. 'అనన్తం గగనేక్లీబే పుమాన్ కేశవశేషయోః । అనన్తా పూర్ణిమా దూర్వా విశల్యాశారిబా మహీ' నానా. తావక శుభాంకమున్=(యతి)నీయొక్క శుభమయిన నామమును, కన్నసువర్ణ రేఖలన్= కాంచినట్టి అనఁగా నీనామముగా నేర్పడినయట్టి, సువర్ణ రేఖలన్= యోగ్యములయిన యక్షరపంక్తులను, (మణి)మాణిక్యాంకిత కాంచనరేఖలని అనఁగా కర్ణాభరణ విశేషములని యర్థము.పాయనికూర్మిన్= ఎడతెగని ప్రేమచేత, తెల్పి = ఆనతిచ్చి, అనపాయము కాఁగన్ = అపాయరహితమగునట్లుగా, మదీయ...లీలన్ - మదీయ = (యతి) నాదయిన, కర్ణపాళీ = చెవితమ్మెలయొక్క, యుగళీ = జంటకు, పరిష్కరణలీలన్= సంతుష్టివిలాసమును, ముదంబునన్= సంతోషమున, ఘటింపఁగదే= ఒడఁగూర్పఁగదే - కర్ణాలంకారమును జేయఁగదేయని మణిపరమైన యర్థము. అనఁగా గిరికాదేవి ప్రియసఖియైన మంజువాణి యతిని స్తోత్రముచేసి మీ నామధేయ మానతిచ్చి శ్రవణానందముఁ జేయవే యని యడిగెనని తాత్పర్యము. అలం. ప్రకృతాప్రకృతశ్లేషము.

చ. అన మునిరాజు వల్కు వని కే తా జనతావినుతాభిధేయుఁడై
యొనరిన గౌతమున్ మునికు కే లోత్తముఁ జెప్పఁగ విందువే కదా
యనఘ తదన్వవాయ కల కే శాంబుధిఁ బుట్టినవాఁడ గౌతమా
ఖ్య నెసఁగువాఁడ నేఁ బరమ కే హాసరసప్రతిభానుభావుఁడన్. 90

అ. అనన్=మంజువాణి యిట్లడుగఁగా, మునిరాజు పలుక్=మునిశ్రేష్ఠుఁడు బదులు చెప్పుచున్నాఁడు.ఏమనియనఁగా,వనితా=ఓచిన్నదానా,జన... ధేయుఁడై - జనతా=జనసమూహముచేత, వినుత=స్తోత్రముచేయఁబడిన, అభిధేయుఁడై=పేరుగలవాఁడై, ఒనరినగౌతమున్=ఒప్పిన గౌతముఁడనువానిని, మునికులోత్తమున్=మునికులశ్రేష్ఠుఁడయినవానిని-మునికులోత్తముఁడయిన గౌతముఁడనువానిని, చెప్పఁగన్=చెప్పుకొనఁగా, విందువే=వినియుందువేకదా, అనఘ...శాంబుధిన్—అనఘ= దోషరహితమయిన, తత్ అన్వవాయ = ఆగౌతమమునియొక్క వంశమనెడు,కలశాంబుధిన్= పాల సముద్రమునందు, పుట్టివాఁడను, గౌతమాఖ్యన్ = గౌతముఁడనుపేరుచేత, ఎసఁగువాఁడన్=ఒప్పుచున్నవాఁడను, నేను, పర... భావుఁడన్—పర=పరమపురుషునియందు, మహాసరస=మిక్కిలియు

సారస్యముగల, ప్రతిభా=అప్పటప్పటికిని వికాసముఁ బొందుచుండెడి బుద్ధియొక్క, అనుభావుఁడ=ప్రభావముగలవాఁడను-నాబుద్ధి పరమపురుషునియందు మిక్కిలియుఁ బ్రయోజనయుక్తముగా నిష్ణమై యెంతయు నతిశయము నొందినదనియర్థము. పరమ=ఉత్కృష్టమయిన, హాసరస=హాస్యరసమందలి ప్రతిభావిభవముగలవాఁడనని యర్థాంతరము. హాసరసమందు నాబుద్ధి మిక్కిలియతిశయించినదనుట. 'ప్రజ్ఞాం నవనవోన్మేషశాలినీం ప్రతిభాం విదుఃʼ హాసరసముగలవాఁడనఁగా నాయికానుకూల్యమందు సహాయుఁడైన విదూషకుఁడని తెలియవలయును. 'సన్ధానకుశల శ్చేటో హాస్యకారీ విదూషకఃʼ అని విదూషకలక్షణము.

ఈపద్యము మొదటిపాదమున 'తాʼ అనునక్షరముమీఁది సంబోధనవిశిష్టమయిన యాకారము యతిగాఁజెల్లినది. ఇది కాకుస్వరయతి యనియు ప్లుతయతి యనియుఁ జెప్పఁబడును. 'పలుకులతల గల్పవాలకు, పలనగుచోఁ బ్లుతము నిల్పి వానికి రెండుక్, వళులుగఁ జెప్పినఁగావ్యం, బుల నది కాకు స్వరంబు ప్లుతపళియు నగుక్' అని లక్షణము. గౌతముఁడు జనతావినుతాభిధేయుఁడగుటంబట్టియే 'చెప్పఁగ విందువేకదా' యనుట. అన్వవాయమును గలశాంబుధి యనుటకుఁ దగినట్లు తజ్జనితుఁడయిన గౌతమునిఁ జంద్రునిఁగా రూపింపలేదుగాన నిచట కలశాంబుధిశబ్దముచే దానివలె స్వచ్ఛమును, విస్తృతమునయినదని తెలియునది. ఇట నర్మసఖుండు తన గోత్రనామమే చెప్పినాఁడని తెలియునది. తాను నొకమునిగాఁ దోఁచునట్లు చెప్పుటచే పరమపురుషునియందాసక్తియు విదూషకుఁడు గాన హాసమం దాసక్తియు నిట దెలిపినాఁడు. ఇట 'హాస్యకారీ విదూషకఃʼ అను లక్షణముచొప్పున ప్రియసఖుఁడు శాకుంతలాదులందుంబోలె నాయకునికిఁ దోడగు విదూషకుఁడనియే తెలియునది.

ఉ. ఓ వలమానమీనమిథునా నోపమలోల విలోచనాంత కాం
తా వసునాథు నున్నత నగా గాహిత పాదననాథు నాత్మసం
సేవక శేవధిం దగ భ జించి తదీయరహస్యమంత్ర సం
భావనచే ననాదిముని గా మార్గముఁ గాంచితి నద్భుతంబుగాన్. 91

అ. ఇదిమొదలుగా నా సఖుఁడు తన్ను మునిగాను రాజసఖునిఁగాను దెలియునట్లు అర్థద్వయము గలుగఁజెప్పుచున్నాఁడు. ఓవలమాన...నాంత-వలమాన=బెళుకుచుండెడు, మీనమిథున=వాలుగుచేఁపలజంటతోడ, ఉపమ=సామ్యముగల, లోల=చలించుచున్న, విలోచన=నేత్రములయొక్క అంత=కొనలుగలదానా, కాంతా=చక్కనిదానా, ఉన్న...నాథున్ -ఉన్నత=పొడవయిన, నగ=వృక్షములందు, ఆహిత=ఉంపఁబడిన-నిగిడింపఁబడిన, పాద=కిరణములతోడ, సనాథున్=కూఁడుకొన్నవాఁడని సూర్యపరమయిన యర్థము. ఉన్నత నగ = మిక్కిలి పొడవయిన కోలాహల పర్వతమునకు 'శైలవృక్షో నగావగాʼ అమ. అహిత=ప్రతికూలమయిన, పాద= పాదముతో, గూడుకొన్నవాఁడని రాజపరమయిన యర్థము. పాదముచేఁ గోలాహలునెగఁజిమ్మినవాఁడనుట—మునిపరముగా సూర్యానుభజనమును, సఖిపరముగా రాజానుభజనమును బచరించుట తెలియునది. 'పాదా రశ్మ్యంఘ్రిగతుర్యాంశాఃʼ అమ...సం. శేవధిక్—సంసేవక = లెస్సగా సేవించువారికి, శేవధిక్=నిధియైనవానికి 'నిధిర్నా సేవధిఃʼ అమ. ఈవిశేషణము రెంటికిని సమానము. వసునాథున్=సూర్యుని-వసురాజునని యర్థాంతరము. ఆత్మన్=మనస్సునందు, తగన్, భజించి=కొలిచి, తదీయ...సంభావనచేన్—తదీయ = ఆసూర్యునిదయిన, రహస్యమంత్ర=గోప్యమయిన మంత్రముయొక్క, సంభావనచేన్=సమ్యగ్భవనచేత, చక్కఁగా ననుష్ఠించుటచేత - ఆవసురాజుయొక్క రహస్యకార్యాలో

చనమందలి యూహ చేత నని యర్థాం. 'మన్తో వేదభేదే స్యాద్దేవాదీనాం చ సాధనే గుప్తవాదే' అని విశ్వ. అద్భుతంబుగాఁ = ఆశ్చర్యమగునట్లుగా, అనాది మునిమార్గముఁ - అనాదిమునిపురాతనులయిన మునులయొక్క, మార్గమును కాంచితిని. ఇట నవిధ్యతే ఆది ర్యస్తాత్స అనాదిః, అనాదిశ్చాసౌ మునిశ్చ అనాదిమునిః అని విగ్రహము. అనాదిముని మార్గము=నూతనమునిమార్గమును బొందితినని యర్థాంతరము. ఇట 'ఆదిశ్చాసౌ మునిశ్చ ఆదిమునిః ఆదిముని ర్న భవతీత్యనాదిమునిః అని విగ్రహము. ఇప్పద్యమందును రెండవపాదమునఁ గాకుస్వరయతి. కిరణములను వృక్షులపయిఁ బ్రసరించుసూర్యునిదయిన రహస్యమంత్రమును లెస్సగా జపించి పురాతన ఋషులమార్గమును జెందితి నని ఋషిపరముగాను, కాలిచేత బర్వతమును జిమ్మినవసురాజు రహస్యకార్యము నాలోచించి యది యొడఁగూర్చుటకై క్రొత్తగా మునిరూపము దాల్చితినని సఖిపరముగాను నర్థములు గ్రాహ్యములు.

తే. నాఁతి వినుమేను బిన్నట నాఁటనుండి,యును దదంఘ్రిసేవావృత్తి నున్నకతన
నిచ్చెనాకుఁ బ్రసన్నుఁడై యినుఁడతండు,సకలపదముల నాత్మాను సరణమహిమ.

అ. నాఁతి=ఓపడఁతీ, వినుము, ఏను, పిన్నటనాఁటనుండియును=చిన్ననాఁట నుండియును, తత్ ...వృత్తిఁ —తత్=(యతి)ఆసూర్యునియొక్క,అంఘ్రి=కిరణమును, సేవా=సేవించు,వృత్తిఁ = వ్యాపారముచేత - అనఁగా కిరణములను ఆస్వాదించు వృత్తిచేత-కిరణములను బానముసేయు తపోవ్యాపారముచేత ననుట, ఉన్నకతనఁ=ఉన్నందుచేత (సఖి) తత్=ఆ వసురాజుయొక్క, అంఘ్రి సేవావృత్తినున్నకతనఁ = పాదసేవావ్యాపారమున నున్నందువలన, ప్రసన్నుఁడై=ప్రత్యక్షమయిన వాఁడై - అనుగ్రహించినవాఁడై యని యర్థాం. ఇనుఁడు=సూర్యుఁడయిన యతఁడు-ప్రభువయిన యతఁడని యర్థాం. పదమనఁగా స్థానమును అధికారమును, అనుసరణమనఁగా, అనుగమనమును, అనుకరణమును, సకలపదములఁ=(యతి) మేరుకైలాస మందరాది సమస్తస్థానములయందు,ఆత్మాను సరణమహిమఁ=తనవెంట సంచరించుప్రభావమును,(సఖి)సకలాధికారములయందును ఆత్మానుసరణ మహిమఁ=తన్ను ననువర్తించుట-అనఁగా స్వతంత్ర ప్రవర్తనముసేయు పెద్దతికమును 'పదం వ్యవసిత ప్రాణస్థాన లక్ష్మాంఘ్రివస్తుషు' అమ. నాకుఁ, ఇచ్చెను=దయచేసెను. నేను సూర్యకిరణము లాహారముగాఁ దపముసేయఁగా నాకా సూర్యుఁడు ప్రత్యక్షమయి మేరుమందరాది సమస్త స్థానము లందును దన్ను వెంబడించు మహత్వము నాకు దయచేసెననియు, ఆరాజుపాదములను గొలుచు చుండుటవలన నతఁడనుగ్రహించి నాకు సమస్తాధికారములందునుస్వతంత్రముగాఁ బ్రవర్తించు గౌరవమును దయచేసెననియుం నర్థములు.

సీ. కావున నుద్యానగతుఁడైన మత్స్వామి, తోనమేరుసమేధగమానమంజు
లచ్ఛాయలఁ గరం బలరుచు నీలగ్రీవ, నిలయాభిరామసీమల దెలియుచు
సుమనోమనోజ్ఞఫలములు మెచ్చుచుఁబుష్క,రసరోవరోర్మిసంక్షోభమముగనుచు
రంభాదిలాస్యసంరంభముల్ దిలకించు,కొనుచుఁగిన్నరమృదుధ్వనులు వినుచు
తే. శిశిరశిఖరిస్థలంబు లీక్షించుకొనుచుఁ, జంపకారణ్య మరయుచు జగతి నద్భు
తం బయిన పుండరీకకేతు దారసేతు,వైఖరికి నిచ్చగించుచు వచ్చి వచ్చి. 93

అ. కావునఁ =అట్లగుటవలన-అట్లు సూర్యునివెంట మేరుమందరాది సకలస్థానములకుఁబోవునట్టి మహిమ గలుగుటంబట్టి యఖిల, ఉద్యానగతుఁడు-ఉత్ యాన (యతి)=ఊర్ధ్వయానమును అనఁగా

మీఁదుగా ఆకాశమునఁబోవుటను, గతుఁడు = పొందినవాఁడు, అగు, మత్ స్వామితోఁ = నా స్వామియగు సూర్యునితోఁగూడనే, మేరు...ఛ్ఛాయలఁ - మేరు=మేరుపర్వతమందు, సమేధమాన=లెస్సగా వృద్ధిఁబొందుచున్న, మంజుల=మనోహరములయిన, ఛాయలఁ=కాంతులచేత, కరంబు=మిక్కిలి, అలరుచుఁ=సంతోషించుచు, (సఖి) ఉద్యానగతుఁడయిన మత్స్వామితోఁ=పూఁదోఁటకు వచ్చిన నా యేలికయగు రాజుతోఁగూడ, నమేరు...ఛ్ఛాయలఁ - నమేరు = పొన్నచెట్లయొక్క, సమేధమాన = వృద్ధిఁబొందుచున్న, మంజుల = చల్లఁదనముచేత మనోహరములయిన, ఛాయలఁ=నీడలయందు, మిక్కిలి సంతోషమునొందుచు 'ఛాయా సూర్యప్రియా కాన్తిః ప్రతిబిమ్బమనాతపః'-అమ. నీల...సీమలఁ-(యతి)నీలగ్రీవ=శివునికి,నిలయ=వాసస్థానమయిన కైలాసమందు, అభిరామ = ఒప్పుచుండెడి, సీమలఁ = ప్రదేశములను, తెలియుచుఁ = కనుఁగొనుచు—(సఖి) నీలగ్రీవములనఁగానెమిళ్లు, వానికి స్థానభూతములయిన ప్రదేశములను జూచుచును.

సుమనః...ధామములు— (యతి) సుమనః = దేవతలయొక్క, మనోజ్ఞ=సుందరములయిన, ధామములు = మేడలు మొదలయిన గృహములను, మెచ్చుచుఁ = మెచ్చుకొనుచు, (సఖి) సుమనః=పుష్పములచేత, మనోజ్ఞ=మనోహరములగుచున్న, ధామములు=గృహములను- అనఁగాఁబూఁబొదరిండ్లను, మెచ్చుచుఁ, పుష్కర...భ్రమముఁ— (యతి) పుష్కరసరోవర=పుష్కరసరస్సనెడు తీర్థమందలి, ఊర్మిసంభ్రమముఁ=అలల కొందలపాటును, కనుచుఁ=చూచుచును,(సఖి) పుష్కరమనఁగా తామర, పుష్కరసరోవర=తామరకొలఁకులందలి, తరంగసంచలనమును జూచుచును, రంభా...రంభములఁ— (యతి) రంభాది=రంభ మొదలుగాఁగల అప్సరస్త్రీలయొక్క, లాస్యసంరంభములఁ=నాట్యవిజృంభణములను, తిలకించుకొనుచుఁ=చూచుకొనుచు-(సఖి) రంభాది=అరఁటిచెట్లు మొదలయినవానియొక్క, లాస్యసంరంభములు=అల్లలాడు సంరంభములను చూచుకొనుచును, కిన్నర మృదుధ్వనులు—(యతి) కిన్నర=కిన్నరులనెడు దేవజాతివారియొక్క - అనఁగా అశ్వముఖులయొక్క, మృదుధ్వనులు=సౌమ్యములయిన సంగీతనాదములను, వినుచు, (సఖి) కిన్నరపక్షుల మృదువయిన నాదములను వింతును, శిశిరశిఖరిస్థలంబులు— (యతి) శిశిరశిఖరి=చలికొండయైన హిమవత్పర్వతముయొక్క స్థలములను జూచుకొనుచు—(సఖి) శిశిర=చల్లనయిన, శిఖరిస్థలంబులు=వృక్షప్రదేశములను - వృక్షచ్ఛాయలచేఁ జల్లనయిన ప్రదేశములను గాంచుచు 'తరుశైలా శిఖరిణో' అమ. చంపకారణ్యము = (యతి) చంపకారణ్యమనెడి పుణ్యభూమిని, అరయుచుఁ=పరిశీలించుచును, (సఖి) సంపెంగవనమును జూచుచును, జగతిఁ = లోకమందు, అద్భుతంబు=ఆశ్చర్యకరము, అయిన...వైఖరికిఁ —(యతి) అయిన, పుండరీకము, కేదారము, సేతువు అనెడు పుణ్యక్షేత్రములయొక్క రీతికి, ఇచ్చగించుచుఁ=ప్రియపడుచు-వానిని సేవించుచు, (సఖి) పుండరీక కేదార=తామరమళ్లపట్టులయొక్క, 'పుణ్డరీకం సితచ్ఛత్రే కుష్ఠభేదే సితాబ్జకే, నా త్వ్రమే రజతే వ్యాఘ్రే దిగ్గజే కుఞ్జరే స్వరే' నానా. సేతువైఖరికిఁ = కట్టలుండెడు పొందికకు, ఇచ్చగించుచుఁ=మెచ్చుకొనుచు, వచ్చివచ్చి. శబ్దశక్తిమూలధ్వని.

చ. సరసదరీఝరీ వికచ శీ సారససౌరభ సారపూరితాం
బరమగు నిమ్నహానగము శీ పజ్జనె యీ నవపద్మినీమనో
హరుఁడు వెలుంగ నాయన కు శీ పాయన మిచ్చుటఁ గూర్చువాఁడనై
యరయుదుఁ బద్మినీసముద శీ యం బని వచ్చితినమ్మ నెచ్చలీ. 94

అ. నెచ్చెలీ=సఖీమణీ, సరస...బరము—సరస=రసవంతమైన-సొగసైనయనుట, దరీ=గుహా ప్రాంతములందలి, ఝరీ=ప్రవాహములయందు, వికచ=వికసించిన, సారస=తామరలయొక్క, సౌరభ సార=మేలయిన వాసనచేత, పూరిత = నిండింపఁబడిన, అంబరము=ఆకాశము, అగు,...పజ్జనె= ఈగొప్ప కోలాహల పర్వతము యొక్క ప్రాంతమందే, ఆ నవపద్మినీమనోహరుండు=పద్మినియనఁగా తామరతీఁగయును, పద్మినీజాతిస్త్రీయును - 'పద్మినీ కరిణీ శ్రీస్త్రీసరోబ్జనలినీషు చ' నానా. నూతన మయిన పద్మలతకుఁ బ్రియుఁడయిన యా సూర్యుడు, వెలుంగఁ = ప్రకాశింపఁగానని యర్థము. నూతన పద్మినీజాతిస్త్రీలకుఁ బ్రియుఁడయిన వసురాజు విలసిల్లఁగానని యర్థాంతరము. ఆయనకుఁ, ఉపాయనముఁ =కానుకను, ఇచ్చుటను, కూర్చువాఁడనై =ఒడఁగూర్చువాఁడనై, సూర్యునకుఁ గానుక సమర్పించుటను సమకట్టువాఁడనై -వసురాజునకుఁ గానుకనొసంగుట సమకట్టువాఁడనై యని యర్థాంతరము. పద్మినీసముదయంబుఁ =తామరతీఁగల సమూహమును, అరయుదుఁ =వెదకుదును గాక-పద్మినీజాతిస్త్రీ సముదాయమును వెదకుదును కాకయని యర్థాంతరము. వచ్చితినమ్మ=వచ్చినాను. ఈకొండ గుహాలయందలి ప్రవాహములందుఁ దామరలు విరిసి వాసనలు గుబాళించుచున్నవిగాన తామరతీఁగ లిటఁగలవని తెలిసి దీనిప్రక్కనే యీ సూర్యునకుఁగానుక సమర్పించుటకై క్రొత్త తామరతీఁగలను సమర్పింపవచ్చునని యిటవచ్చితినని యర్థము. ఈకొండప్రక్కనే పద్మినీజాతి స్త్రీల మనసును హరించునట్టి యీ వసురాజునకుఁ గానుకనొసంగుటకై యిట వచ్చితినని యర్థాంతరము. విరిసిన తామరలవాసనలు మిన్నుముట్టుటచే నిందుఁ దామరతీఁగలున్నవని యనుమానమునకు హేతువు.

క. అని తెలిపి మఱియు నిట్లను, వనితా యీ కన్య ననఘ వైభవధన్యం
గనుఁగొన వాత్సల్యంబును, ననుకంపయు నద్భుతంబు నయ్యెడు మాకున్.

అ. అని తెలిపి, మఱియుఁ, ఇట్లనుఁ, ఏమనియనఁగా, వనితా=ఓ పడఁతీ, అనఘ వైభవ ధన్యఁ =దోషరహితమయిన విభవముచేతఁ గృతార్థురాలయిన, ఈ కన్యఁ, కనుఁగొనఁ = చూడఁగా, మాకుఁ, వాత్సల్యంబును=ప్రేమయును, అనుకంపయుఁ =కరుణయు, కారుణ్యం కరుణా ఘృణా కృపా దయానుకమ్పా స్యాత్'అమ. అద్భుతంబుఁ =ఆశ్చర్యమును,అయ్యెడుఁ = అగుచున్నది. స్వభావముచే వాత్సల్యమును, అనురూపవర సంఘటనమునకై యనుకంపయు, అతిశయ రూపసంపత్తినిబట్టి అద్భుతమునని తెలియునది.

చ. అనుపమభాగ్యలక్షణస మన్విత యీ రమణీలలామ యీ
మనసిజరాజరాజ్యరమ మానసవీథిఁ దలంప సింధునం
దన యచలేంద్రనందన య నం గననయ్యెడి నీ లతాంగి పా
వనకులగోత్రభూతి చెలు వా చెలువారఁగఁ దెల్పవే యనన్. 96

అ. అనుపమ...సమన్విత=సమానరహితములగు భాగ్యచిహ్నములతోఁ గూడినదయిన, ఈ రమణీలలామ=ఈ కాంతారత్నము, ఈ మనసిజరాజరాజ్యరమ = మన్మథరాజుయొక్క రాజ్యలక్ష్మియు, అయిన యీ కన్య, మానసవీథిఁ =మనఃప్రదేశమందు, తలంపఁ =విచారింపఁగా, సింధు నందన=లక్ష్మీదేవియును,అచలేంద్రనందన=పార్వతీదేవియును,అనఁ =అనునట్లుగా,కననయ్యెడిఁ = చూపట్టుచున్నది అని యర్థము. 'సిన్ధుస్తు వారిధౌ, దేశే నదే గజమదే నా నద్యాడా స్త్రీయామయమ్' నానా. సింధువనఁగా నదియునుగాన ఋక్షమతీనది పుత్రికయనియును, అచలేంద్రనందన యనఁగా, పర్వతశ్రేష్ఠుఁడయిన కోలాహలుని పుత్రికయనియును, గిరికాపరమయిన ధ్వనితార్థము

తెలియునది. ఇక్కడ నప్రకృతవాచకములయిన సింధునందనాదిపదములందు సూచనావ్యాపార మని గ్రహింపవలయును చెలువా=ఓ మగువా, ఈలతాంగి=ఈ స్త్రీయొక్క, పావన.. భూతి - కులగోత్రములనఁగా వంశమును నామమును - పవిత్రములయిన కులగోత్రములయొక్క వైభవమని యర్థము. పావనమనఁగా ఉదకము, 'పావనం తు జలే కృత్స్నే' విశ్వ. కులగోత్రమనఁగా కులపర్వత మయిన కోలాహలము; దానివలన, భూతి=పుట్టుకయని యర్థాంతరము. చెలువారఁగఁ=చక్కనగు నట్లుగా, తెల్పవే=తెలియఁజెప్పవే, అనఁ=అని యడుగఁగా, ఇక్కడ కపటయతి నాయికా వృత్తాంతము నడుగుచునే సంతరించిన శబ్దముల యర్థశక్తిచే శుక్తిమతీనదికిని గోలాహలపర్వతము నకును బుట్టుటయు స్ఫురించునట్లు చెప్పుట దెలియునది.

మ. అతులప్రౌఢివచోఽనుభావములప్రో కై వైమించు నా వంచనా
యతి యాదృచ్ఛికసూక్తి సూటిపడ న కై నోన్యానననాలోకనా
యతనానాద్భుతలీలఁ దేలి మునిమా కై హాత్మ్యంబు వర్ణించి రా
శతపత్రేక్షణలెల్ల నుల్లముల వి కై శ్వాసంబు సంధిల్లఁగఁ. 97

అ. అతుల...ప్రోవు—అతుల=సమానములేని, ప్రౌఢివచఃఅనుభావముల=ప్రభావములయొక్క, ప్రోవు=రాశి, ఐ,మించు నా వంచనాయతి=అతిశయించుచున్న యా కపటమునియొక్క, యాదృచ్ఛిక=తనంతటనే పలికిన-బుద్ధిపూర్వకముగాఁ గాక దైవికముగాఁ జెప్పఁబడిన యనుట, సూక్తి=మాట-నాయికావృత్తాంత సూచకమయిన వాక్యమనుట. 'వ్యాహార ఉక్తిర్లపితం భాషితం వచనం వచఃʼ అమ. సూటిపడఁ=వాస్తవముగాఁ దారాకాణపడఁగా-అతఁడు నాయికవృత్తాంతము తెలియకయడిగినది తెలిసియడిగినట్లుగాఁ బొందికపడఁగా ననుట. ముని 'సింధు నందన అచలేంద్రనందన'అని వర్ణనాపరముగాఁ జెప్పిన మాటలకు నదికూఁతురు పర్వతపుఁగూతురని వృత్తాంతము దెలిసియడిగినట్లుగాఁ బొందికపడుటయు, 'పావనకులగోత్రభూతి' యనుచోటను దెలి యక యడుగుట జలమునకుఁ గులపర్వతమునకును బుట్టుటయని తెలిసి యడిగినట్లుగను బొందికపడు టయుఁ దెలియునది. కావునఁ నేయతఁడు తెలియకయడిగిన దెల్ల తెలిసియడిగినట్లు నిజములయినవిగా నే సూటిపడెనని భావము. అన్యో...లీలన్—అన్యోన్య=ఒండొరులయొక్క, ఆనన=ముఖములయొక్క, ఆలోకన=చూచుటతోఁగూడిన, ఆయత=అతిశయించిన, నానా=బహువిధమయిన, అద్భుతలీలన్=ఆశ్చర్యపులీలయందు, తేలి=తెప్పలదేలి-మిక్కిలి యాశ్చర్యరసమునందు మునిఁగినవారై యనుట, ఆ శతపత్రేక్షణలు ఎల్లన్=ఆ స్త్రీలందఱును, ఉల్లములన్=మనస్సులందు, విశ్వాసంబు=నమ్మకము, సంధిల్లఁగన్=సమకూడఁగా-అతఁడు పరోక్షజ్ఞానముగల మునియని నమ్మకము గుదురఁగాననుట. ముని మాహాత్మ్యంబున్=ఆ ఋషియొక్క ప్రభావమును, వర్ణించిరి=స్తోత్రముచేసిరి. ఇట కపట యతి తెలి యక యడిగిన మాటలు నాయికవృత్తాంతము తెలిసియడిగినవిగా నుండునట్లు కవి పొందుపఱుచుట, యా చెలికత్తెల కతనియందు మహాముని యని నమ్మికగలిగి నాయికావృత్తాంతమును జెప్పుటకును దన్మూలమున నుత్తరకథావిస్తృతికి బీజము లవడుటకును నుపపత్తి గలిగించినాఁడని తెలియునది. ఇందు రెండవపాదమందలి 'అన్యోన్య' శబ్దము భయవళులలోనిదిగావున, 'య' అనుదానితో యతి మైత్రి నొందుచున్నది. 'యాదృచ్ఛికసూక్తి సూటిపడుటయే' యతనియందు మునియనెడు విశ్వాసము సంధిల్లుటకు హేతువు.

ఉ. అయ్యెడ మంజువాణి విన కై యమ్మున నమ్మునిరాజుఁ బల్కు నో
యయ్య సమస్తలోకభర కై ణాభరణాత్మమహత్వమహోజ్జ్వలున్

నెయ్యముమీఱఁ గొల్చి మహ నీయశుభోన్నతిఁ గాంచి యున్న నీ
కియ్యఖిలప్రపంచకథ లెల్ల నెఱుంగు తెఱంగు చోద్యమే. 98

అ. అయ్యెడ=ఆ సమయమందు, మంజువాణి, వినయమ్మునన=అడఁకువతోడ, అమ్మునిరాజున పలుకున=ఆ ఋషిశ్రేష్ఠునితోడఁ జెప్పుచున్నది. ఏమనిన - ఓ యయ్య=ఓతండ్రీ! సమస్తలోక=సకలభువనములయొక్క, భరణ=భరించుటయే, ఆభరణ=భూషణముగాఁగల, ఆత్మ=తమదయిన, మహత్=అధికమయిన, మహ=ఉత్సవముల చేత, 'మహ ఉద్ధవ ఉత్సవః'అమ. ఉజ్జ్వలున=వెలుఁగుచున్న సూర్యుని, నెయ్యముమీఱన=ఆ ప్రభావము మించఁగా, కొల్చి=సేవించి, మహనీయ... న్నతిన—మహనీయ=మిక్కిలిపూజ్యమయిన, శుభోన్నతి=శుభాతిశయమును, కాంచి=పొంది, ఉన్న నీకు, ఇయ్యఖిలప్రపంచకథలు=ఈ సమస్త జగత్తునందలి వృత్తాంతములు, ఎల్లన, ఎఱుంగు తెఱంగు=తెలిసియుండువిధము, చోద్యమే=ఆశ్చర్యమా-ఆశ్చర్యముగాదనుట. అనఁగా మీకు నీ ప్రపంచమందలి వృత్తాంతములన్నియుఁ దెలిసియున్న విగావున నీ కన్యయొక్క వృత్తాంతమును దెలిసియుండక తప్పదని భావము. సమస్తలోకభరణముగలవానిని గొల్చుటంజేసి యీ సమస్తప్రపంచము కథలు తెలియుట చోద్యముగాదని యాశయము.

చ. అనుపమభాగ్యలక్షణస మన్విత యీ రమణీలలామ యీ
మనసిజరాజరాజ్యరమ మానసవీథిఁ దలంప సింధునం
దన యచలేంద్రనందన య నం గననయ్యెడి నంచు నిట్లు పే
ర్కొనియును గ్రమ్మఱిం దెలియఁ గోరుట కూరిమి పెంపునంగదా. 99

అ. అనుపమ... సమన్విత-అనుపమ=సాటిలేని, భాగ్యలక్షణ=భాగ్యచిహ్నములతోఁగూడిన, ఈ రమణీలలామ=ఈ కాంతారత్నము, ఈ మనసిజరాజరాజ్యరమ=మన్మథుఁడనెడి రాజుయొక్క రాజ్యలక్ష్మియైన యీ కన్య, మానసవీథిన్=మనస్సునందు, తలంపన=విచారింపఁగా, సింధునందన=శుక్తిమతీనది పుత్రికయు, అచలేంద్రనందన=కోలాహలాద్రి పుత్రికయు, అన=అనునట్లుగా, కనయెయ్యెడినంచున=చూపట్టుచున్నదని, ఇట్లు=ఈ విధమున, పేర్కొనియును=పేరుచెప్పినవారయ్యు-సింధునందనాచలనందనా పదములను కపటయతి లక్ష్మీపార్వతీపరముగాగ్రహించి చెప్పఁగా నవియే శుక్తిమతీ కోలాహలాద్రిసంభవపరముగా నర్థమిచ్చుటంబట్టి శుక్తిమతీకోలాహలాద్రి పుత్రిగా మారే దీనిని పేరుకొనియును, క్రమ్మఱిన=మరల, తెలియఁగోరుట=తెలిసికొనవలయునని నిచ్చగించుట, కూరిమి పెంపునంగదా=ప్రేమాతిశయముచేత నేగదా. 96 వ పద్యమున మాయామునివాక్యమున నర్థద్వయముగల్గునట్లుగాఁ జెప్పఁబడిన 'సింధునందన, అచలేంద్రనందన' యనెడు పదములకు మంజువాణి శుక్తిమతీనదీపుత్రియనియుఁ గోలాహలాద్రిపుత్రియనియును నర్థమును గ్రహించి, యీ పద్యమందు నీరీతిగాఁ గపటమునితోఁ బలికెనని తెలియునది.

క. కావున నీ వనజానన, పావనజననక్రమంబు భవదీయదయా
శ్రీవలన విన్నవించెద, నే విను మని యవ్విలాసి నీమణి వలికెన్. 100

అ. కావునన=కాఁబట్టి, ఈ వనజానన=ఈ కన్యకయొక్క, పావనజనన క్రమంబు=పవిత్రమయిన జన్మప్రకారమని యర్థము. వనజాననపావనజననక్రమంబు అనుచోట తెనుఁగుషష్ఠీ సమాసముగనుక వనజాననాశబ్దమునకు హ్రస్వము కలిగినది. పావనమనఁగా జలమునుగనుక జలమందు అనఁగా

జలమయశు క్తిమతియందుఁ బుట్టినవిధమని యర్థాంతరము. భవదీయ దయాశ్రీవలనఁ = దేవరవారి యొక్క కృపాసంపత్తిచేత, నేఁ = నేను, విన్నవించెదఁ = విన్నపముచేయుచున్నాను, వినుము అని, అవ్వీలాసినీమణి=ఒయ్యారులలో మేలుబంతియైన యా మంజువాణి, పలికెను.

మ. కలఁ డుల్లోకమహామహోగ్రహుతభు ఁ గ్జ్వాలావళీనిర్జల
స్థలదంభోనిధి లక్ష్యహైమవత ఁ పక్షుత్తోదదత్తోరుది
గ్వలభీదుర్భర భేరికాభయదభాం ఁ కారైకసంప్రీణితా
చలవైరిస్తుతకీర్తిసాంద్రుఁడు వసు ఁ శ్రేష్ఠాపాలచంద్రుం డిలన్. 101

అ. ఉల్లోక ... సాంద్రుఁడు-ఉల్లోక=లోకాతీతమైన, మహస్=ప్రతాపమనెడు, మహోగ్ర=మిక్కిలి తీక్ష్ణమయిన, హుతభుక్ = అగ్నియొక్క, జ్వాలావళీ = జ్వాలలసమూహముచేత, నిర్జలస్థలత్ =జలశూన్యప్రదేశముగా నాచరించుచున్న, అంభోనిధి=సముద్రమందు, లక్ష్య=చూడఁదగినఁకనఁబడుచున్న, హైమవత=హిమవత్పర్వతపుత్రుఁడయిన మైనాకునియొక్క, పక్ష = ఱెక్కలయొక్క, క్షోద=పిండిచేయుటయందు, దక్ష=సమర్థమైనదియు, ఉరు=అధికమయినదియు, దిగ్వలభీ=దిగంతములచేత, దుర్భర=భరింప నలవికానిదియు నగు, భేరికా=రణభేరియొక్క, భయద = శత్రువులకు భయమునొసఁగునట్టి, భాంకార=భాం అనునట్టి ధ్వనిచేత, ఏక = ముఖ్యమగునట్లుగా, సంప్రీణిత = సంతోషపెట్టఁబడిన, అచలవైరి=పర్వతద్వేషియైన యింద్రునిచేత, స్తుత = స్తోత్రము చేయఁబడిన, కీర్తి=యశస్సునుచేత, సాంద్రుఁడు=పూర్ణుఁడు, అనఁగాఁ దనయొక్క ప్రతాపాగ్ని జ్వాలలచేత సముద్రజలము నింకింపఁజేయఁజాలిన శౌర్యము గలవాఁడయిన, వసుశ్రేష్ఠాపాలచంద్రుఁడు=వసురాజశ్రేష్ఠుఁడు, కలఁడని యర్థము. ఇంద్రుఁడు పర్వతముల ఱెక్కలు ఖండించుచో హిమవంతుని కొడుకయిన మైనాకుఁడు సముద్రమునం బడి దాఁగికొని ఱెక్కలఁ గాపాడుకొనుట పురాణప్రసిద్ధము. వసురాజుప్రతాపాగ్నిజ్వాలలచే సముద్రజలమంతయు నింకిపోఁగానపుడు మైనాకుఁడు బయలుపడె ననియు, వసురాజుశ్రైత్రభేరీభాంకారములచే వెలువడిన మైనాకుని ఱెక్కలు తుమురైపోవఁగా తనకుమాఱుగా నట్లు వాని ఱెక్కలుపోకార్చినందులకు నింద్రుఁడు మిక్కిలి సంతుష్టినొంది వసురాజు నెంతయు బొగడెననియు నర్థము. ప్రతాపాగ్నిజ్వాలచే సముద్రజలము నింకసంబంధము లేకుండియు సంబంధమును జెప్పుటచే నతిశయోక్తి. భేరీభాంకారధ్వనిచే మైనాకుని పక్షుత్తోదాసంభవమయ్యు సంభవమును జెప్పుటఁజేసియు నతిశయోక్తి. 'హైమవత పక్షుత్తోదదక్ష' మను విశేషణగతిని భేరీభాంకరణజనితసంప్రీతికి హేతువగుటచే కావ్యలింగము నలంకారములు.

శా. స్వారాజ్యంబును బోలె నింద్రున కధి ఁ ష్ఠానం బధిష్ఠానమై
యా రాజన్యున కింపుసొం పెసఁగు ని ఁ త్యశ్రీలతావాలమై
యారామ స్థయమానసూనమకరం ఁ దాసారశై వాలినీ
ధారావర్ధితమాధురీగుణలస ఁ త్కాంతారకాంతారమై. 102

అ. ఇంద్రునకుఁ =దేవేంద్రునకు, స్వారాజ్యంబునుబోలెఁ =స్వర్గరాజ్యమువలె, అధిష్ఠానంబు=అధిష్ఠానమనెడు పట్టణము, అధిష్ఠానమై=నివాసస్థానమై—రాజధానియై యనుట, 'అధిష్ఠానం పూర్వప్రభావచక్రేష్వధ్యాస నేపి చ' నానా. నిత్య ... వాలమై—నిత్యశ్రీ=శాశ్వతమయిన సంపత్తియనెడు, లతా=తీఁగకు, ఆవాలమై=పాదుఅయి, పాదనుటచేత దానియందు నాఁటిన తీఁగ పయిపయి

వర్ధిల్లునట్లు ఆ పట్టణమునందలి సంప త్తియు ను త్తరో త్తరాభివృద్ధి నొందుచుండెననుట ధ్వనితము. ఆరామ...కాంతారమై-ఆరామ=ఉ ద్యానవనములందు, స్ఫాయమాన=వికసించుచున్న, సూన=పుష్ప ములయొక్క, మకరంద=పూఁదే నెయొక్క, ఆసార=ముసరువలనఁబుట్టిన, శై వాలినీ = నదియొక్క 'తరఙ్గిణీ శైవలినీ తటినీ హ్రాదినీ ధునీ' అమ. శైవలినీ శబ్దమునకు'శై వాలినీ' రూపాంతరము.ధా రా= అల్పప్రవాహముచేత, వర్ధిత=వృద్ధిఁబొందింపఁబడుచున్న, మాధురీగుణ=మాధుర్యముచేత, లసత్ = ఒప్పుచున్న, కాంతార=చెఱుకుయొక్క, కాంతార=తోఁటలు గలదై, ఆ రాజన్యనకున్ = ఆ వసు రాజునకు, ఇంపుసొంపు=ఆనందాతిశయము, ఎసఁగున్ = అతిశయించును - మిక్కిలి ప్రీతికరమయి యుండునని భావము. 'ఇక్షుదణ్డప్రభేదేస్యాత్కాన్తారఃవిశ్వ. 'కాన్తారోఽస్త్రీ పనే దుర్గవర్త్మ న్యక్షాస్తరే తు నా' నానా. తోఁటలయందలి పూఁజేనియల జాలుచేతఁ జెఱుకునందలి సహజ మాధు ర్యము వర్ధిల్లుచున్నదనుట.

తా. ఇంద్రునకు స్వర్గమువలె నా రాజునకు నధిష్ఠానము రాజధానియై యొప్పును. ఆ పట్టణ మందు సంపద నానాఁటికి హెచ్చుచుండెను. పూఁదోటలు మిక్కిలి మెండుకొనియుండును. చెఱుకు తోఁటలును విస్తరించి యుండును. అలం. రూపకము సావయవము.

తే. రత్నభూషితయైన యా కే రాజధాని, యఱుత నురుతరముక్తాఫ కే లాభిరామ
దామకం బనఁజాలి నిక్షిద్దంపుఁజవులఁ, బరఁగు శుక్తిమతీనామ కే భవ్యతటిని.

అ. రత్నభూ+ఉషిత-రత్న = మణినిబద్ధమయిన, భూ = భూమితోడ, ఉషిత = ఉండు నదియు, రత్నభూషిత=రత్నాలంకృతయు, ఐన యా రాజధాని=(ఇట స్త్రీలింగ పటిమచేత ఒకా నొక స్త్రీ స్ఫురించుచున్నది గనుక,) రాజధాని యనెడు స్త్రీయొక్క, స్త్రీస్ఫూర్తిచేతనే 'రత్న భూషిత' అను విశేషణమునకు అర్థద్వయము. అఱుతక్ =కంఠమందు - సమీపమునననుట, ఉరు... దామకంబు—ఉరుతర = మిక్కిలి గొప్పలయిన, ముక్తాఫల = ముత్యములతోడ, అభిరామ=ఒప్పు చున్న, దామకంబు అనక్ =హారమోయనునట్లుగా, చాలి=అర్హమై, శుక్తిమతీనామభవ్యతటిని = శుక్తిమతియనెడి దివ్యనది, నిద్దంపుఁజవులక్ = స్నిగ్ధమయిన మధురరుచులచేతను - మౌక్తికముల చేతను, పరఁగుక్ =ఒప్పుచుండును. చవులనఁగా రుచులకును,మౌక్తికములకును బేరు. ఇందులకు'చవు లనఁగా నభిధానము, లవు సద్రుచులకును ముత్తియంబుల కభవా' అని యాంధ్రనామసంగ్రహము. అధిష్ఠానరాజధానియనెడు స్త్రీయొక్క కంఠమందుఁ బ్రకాశించు ముత్యాలహారమో యన్నట్లు, మధురజలముచేతను ముత్యములచేతను నొప్పుచున్న శుక్తిమతీనది పట్టణప్రాంతమందుఁ బ్రవహించు చుండును నని తాత్పర్యము. అఱుతక్ -ఇది అఱుశబ్దము సప్తమ్యేకవచనము. పట్టణము 'నఱుతక్' అనుటంబట్టి పట్టణము చుట్టునుగాక నడుమనుగాక, అట్టు దేహమునం దొకవలన నుండునట్లుగా పట్ట ణముయొక్కప్రక్కను ప్రవహించుచున్నదని గ్రాహ్యము. శుక్తిమతియందు ముత్తెపుఁ జిప్ప లుండు టయు, వానియందు ముత్యములు పుట్టుటయు ప్రకటము. కాన నిద్దంపుఁజవుల నని యర్థద్వయము గూర్చినాఁడు. ముత్తెపుఁ జిప్పల ముత్యము లుండుటకు—

'ఒప్పెసఁగు పలుదెఱంగుల, చిప్పలలో స్వాతివాన ♦ చినుకులు మున్నే
చొప్పునఁ బడు నప్పరుసున, నొప్పారదవును మౌక్తికంబు ♦ లొక్కొకభంగిన్.' రత్నపరీక్ష.

అలం. శిష్టరూపకోత్థాపితమగు నుత్ప్రేక్ష.

ఉ. జీవనమెల్ల సత్కవిని కే మేవిత మాశయమెల్ల నచ్చతా
పావనతాగభీరతల కే పట్టు ప్రచారములెల్ల విశ్వథా

త్రీవలయత్రికాలఫల కే దేశికముల్ నవకంబు లెల్లము
క్తావళి విభ్రమాస్పదము కే లా నదిపెంపు నుతింప శక్యమే. 104

అ. శుక్తిమతీనదిని వర్ణించుచున్నాఁడు. ఇట నదీపరముగాను, ధార్మికురాలి పరముగాను అర్థద్వయము. జీవన...నిషేవితము-జీవనమనఁగా జలమును, బ్రతుకును, 'సలిలేపి చ జీవనమ్' నానా. కవులనఁగా జలపక్షులును, కవిజనులును—జీవనమెల్లక్ =(నదీ) జలమంతయు, సత్క-వినిషేవిత్రము= శ్రేష్ఠములయిన జలపక్షులచేత సేవింపఁబడుచున్నది. (ధార్మి) బ్రతుకంతయును శ్రేష్ఠులయిన కవిజనులచేత ననుభవింప బడుచున్నది- కవిజనుల భరణమునందే యావజ్జీవమును వినియోగించుచున్నదనుట. ఆశయమెల్ల...పట్టు—ఆశయమనఁగా మడుఁగును, మనస్సును. ఆశయమెల్లక్ =(నదీ) మడుఁగంతయును, అచ్ఛతా పావనతా గభీరతల పట్టు = నిర్మలత్వముయొక్కయు, పావనత్వముయొక్కయు,అగాధత్వముయొక్కయు స్థానము-మడుఁగు తేఁటయై,పవిత్రమై, లోఁతుగలిగియుండుననుట. (ధార్మి) మనస్సు నిష్కల్మషత్వముయొక్కయు, పవిత్రత్వముయొక్కయు, గంభీరత్వముయొక్కయు స్థానము. ప్రచారము...దేశికముల్—ప్రచారము లనఁగా జలప్రవాహములును, ప్రవర్తనములును, ప్రచారములెల్లక్ = (నదీ) జలప్రవాహములన్నియును, విశ్వత్రీవలయ = సమస్తభూతలమునకును, త్రికాలఫల దేశికముల్ = ముక్కారుపంటలు గలుగఁ జేయుచున్నవి. (ధార్మి) ప్రవర్తనములన్నియు సమస్తభూజనులకుఁ గాలత్రయ ఫలములను దెలియంజేయునట్టివి. భూతకాలపుణ్య సూచకములును, భవిష్యత్కాల శుభహేతుకములును, వర్తమానకాల దురితభంజకములు నని యాశయము. నవకంబు...స్పదములు—నవ = (నదీ) నూతనమయిన, కంబులు ఎల్లక్ = శంఖములన్నియును, ముక్తావళి = ముత్యముల సమూహముల, విభ్రమ = చుట్టు రేకలకును, ఆస్పదంబులు = ఆధారభూతములు - శంఖములన్నియు ముత్తెములుగలిగి చుట్టు రేకలతోఁగూడియుండుననుట. ఇట విభ్రమశబ్దము భ్రమణాశ్రయమయిన రేఖల కుపలక్షకము. నవకంబులు=(ధార్మి) కోమలత్వములు,-అనఁగాఁ జక్కఁదనములు - ఇది దేశ్యము. ముక్తావళి=ముక్తులయినవారికిని, విభ్రమాస్పదములు=భ్రమను గలిగించుట కాస్పదములు—ముక్తులనుగూడ మోహపెట్టునట్టివనుట. 'పరిత్యక్తేఽపిముక్తస్యాన్యన్ముక్తా ఫలే స్త్రీయామ్' నానా. ఆ నది పెంపు=ఆ శుక్తమతియొక్కఘనతను, నుతింపఁ శక్యమే=కొనియాడఁ దరమా - తరముకాదనుట. అలం. శ్లేషము.

సీ. అనుకూలఖేలనా కే యత్తజీవనమైత్రి, నడరి నర్మద బోటి కే యై భజింప
నూర్మికాకంకణ కే ద్యుతికలాపము దోఁప, బాహుద కైదండఁ కే బరిఢవింప
సముదితారావసం కే భ్రమసాంద్రయై సారె, సారె వేత్రవతి హేకేచ్చరికఁ దెల్ప
గంభీరరసగుంభ కే సంభృతప్రౌఢిమ,తో సరస్వతి పల్కఁ కే దోడు గాఁగ

తే. గులములోఁబెద్దయు నమూల్య కే గుణమణిప్ర
కాండపరిపూర్ణయును గాన కే గారవమున
నఖిలనదులునుఁ గొల్వ కే ననుదినంబు
నలువఱొలుపున కేఁగు న కే న్నది యతీంద్ర. 105

అ. ఇందును నదీపరముగాను, స్త్రీపరముగాను అర్థద్వయము. యతీంద్ర = ఓ మునీంద్రుఁడా, అన్నది = ఆ శుక్తిమతి, అనుకూల...మైత్రిక్ — (స్త్రీ) అనుకూల = ఇష్టమయిన-ఖేలన = క్రీడయందు, ఆయత్త = అధీనమయిన, జీవనమైత్రిక్ =ప్రాణస్నేహముచేత, తానుకోరిన

క్రీడల కాయితపడి యుండునట్టి చెలియైనదనుట, అడరి=ప్రకాశించి, నర్మద=నర్మదానదియనెడు నర్మప్రదయైన చెలికత్తియ, బోటియై=పరిచారికయై, భజింపక = కొలువఁగా. (నది) అనుకూల ఖేలనాయత్త-కూలమనఁగా గట్టు. గట్టుల నానుకొని విహరించుటయం దధీనమయిన - గట్టు నతి క్రమింపక లోనయి ప్రవహించుటగల యనుట, జీవనమైత్రి=జలమైత్రిచేత, అడరి=ప్రకాశించియని భావము. దానిజలములు గట్టు ననుసరించి ప్రవహించుచుండుననుట. నదులిట్టు ప్రవహించుచుండుట సహజము. బాహుదయనఁగా బాహుదానదియు,కయిదండయొసఁగు స్త్రీయును. ఊర్మి...లాపము - ఊర్మికలనఁగా-ఉంగరములును,అలలును. కంకణములనఁగా కడియములును,జలకణములును-ఊర్మికా=(స్త్రీ) ఉంగరములయొక్కయు, 'అఙ్గులీయక మూర్మికా' అమ. కంకణ=బంగారు కడియముల యొక్కయు, 'కఙ్కణం కరభూషణమ్' అమ. ద్యుతికలాపము = కాంతిసమూహము, తోఁపక = ప్రకాశింపఁగా, బాహుద = బాహుదానదియనెడు కైదండయిచ్చు చెలికత్తెయు, కైదండక = చేయూఁతయిచ్చుటయందు, పరిఢవింపక = ఒప్పుచుండఁగానని యర్థము. (నది) ఊర్మిక=అలలను సంబంధించిన, కంకణ = జలబిందువులయొక్క, ద్యుతికలాపముతోఁపక = కాంతిసమూహము విలసిల్లఁగా నని భావము. నదులయలలందు లేచు జలబిందువులు కాంతిచే నొప్పుట ప్రకటము.

వేత్రవతియనఁగా వేత్రవతీనదియును, వెండిబెత్తము పట్టుకొని కొలిచెడి స్త్రీయును, సముదితా...సాంద్రయై—(స్త్రీ) సముదిత + ఆరావ=యోగ్యమయిన వాక్యధ్వనులయొక్క, సంభ్రమ=తొట్రుపాటుచేత, సాంద్రయై=పూర్ణయై, వేత్రవతి=వేత్రవతీ నదియనెడు వెండిబెత్తపు కొలువుడు గత్తె, సారెసారె=మాటిమాటికిని, హెచ్చరిక తెలుపక=పరాకు తెలుపఁగా. ప్రవాహసముదితమయిన ధ్వని సంభ్రమముగలదియని భావము. నదులు ప్రవాహవేగముచే ధ్వనినేయుట స్వభావము. సరస్వతియనఁగా సరస్వతీనదియును, మాటకారియు, గంభీర!..ప్రౌఢిమతోక—గంభీర=నిగూఢమయిన,రస=శృంగారరసముయొక్క, గుంభ=పూర్తిచేత, సంభృత=భరింపఁబడిన,ప్రౌఢిమతోక=ప్రౌఢల్భ్యముతోడ, సరస్వతి = సరస్వతీనదియనెడు మాటకారియగు చెలికత్తియ, పల్కఁదోడుగాఁగక=సహోక్తి ప్రత్యుక్తికలు జరిగించునది యగుచుండఁగానని యర్థము. గంభీర=అగాధమయిన, రస=జలముయొక్క, గుంభ=పూర్తియొక్క, సంభృత=దాల్చియున్న, ప్రౌఢిమతోనని భావము. నర్మదాదిపదములు నర్మప్రదానాది యోగ్యతాభిప్రాయగర్భితములయిన విశేష్యములు గనుక బరికరాంకుర మలంకారము.

ప్రౌఢిశబ్దముక్తిన్నంతమేకాని ఇమనిజంతముగాదు.కనుక 'ప్రౌఢిమ'యనుట విచార్యము, ఇట్లై 'పాటలీచంపకోత్పల ప్రౌఢిమములు'అని పారిజాతాపహరణమందును (ఆ-శ-శఒ)'గంభీరవాక్ప్రౌఢిమ'నని శకుంతలాపరిణయమందును మఱికొన్నిప్రౌఢకవిప్రయోగములందును గనఁబడుచున్నది. దీనిని బట్టియె సీతారామాచార్యులవారును 'ప్రౌఢిమ' శబ్దమును దమనిఘంటువున నుదాహరించిరి కాఁబోలు. కులములోక్ పెద్దయుక్=వంశశ్రేష్ఠురాలని యర్థము. స్వజాతిగణములోఁ బెద్దదియని భావము. అమూల్య...పూర్ణయుక్ - ప్రకాండము శ్రేష్ఠవాచకమును, సమూహవాచకమును, అమూల్య=విలువలేని, మణిప్రకాండ=మణిశ్రేష్ఠములవంటి, గుణ=గుణముల చేత, పరిపూర్ణయును=సంపూర్ణమయినదియు నని యర్థము. అనర్ఘగుణమయిన మణిసమూహముచేఁ బరిపూర్ణయని భావము. కాన=కాఁబట్టి, గారవమునక్=ప్రేమచేత, అఖిల నదులును=ఎల్ల నదులును, తనుక్, కొల్వక్=సేవింపఁగా-కొలిచిరాఁగాననుట, అనుదినంబు=ప్రతిదినము, నలువ కొలువునకుక్=బ్రహ్మదేవుని సభకు, ఏఁగుక్=పోవుచుండును. ఆనది స్త్రీరూపయై నర్మదాదినదులు స్త్రీరూపముతోఁ బూర్వోక్తప్రకారముగాఁ బరిచరించుచు గొలిచిరాఁగాఁ బ్రతిదినమును బ్రహ్మసభకుఁబోయి వచ్చుచుండునని తాత్పర్యము.

క. ఆ లీల నమ్మహానది, నాళీకజుఁ గొల్చి యొక్క కే నాఁడు ప్రియాళీ
కేళీసంభ్రమవినుత మ, రాళీగతు లడర మఱలి కే రా నొకచోటన్. 106

అ. ఆ లీలన్ =ఆ విధమున, అమ్మహానది=ఆ గొప్పనదియైన శుక్తిమతి, నాళీకజున్ =బ్రహ్మ దేవుని, కొల్చి = సేవించి, ఒక్కనాఁడు=ఒకానొక దినమందు, ప్రియాళీ...గతులు—ప్రియాళీ = ప్రియసఖులతోడి, కేళీ=క్రీడయందలి, సంభ్రమ=సంబరముతోఁగూడిన, వినుత = స్తుతింపఁబడిన, మరాళీగతులు=ఆఁడు హంస నడలవంటినడలు, అడరన్ =ప్రకాశింపఁగా, మఱలిరాన్ =మఱలివచ్చు చుండఁగా, 'ప్రియా...గతులు' అనుచో ప్రియములగు అఱుల (తుమ్మెదల) కేళీసంభ్రమములును వినుతములయిన మరాళుల (ఆఁడుహంసల) గతులును గలిగినదని నదీపరముగా నర్థము క్లిష్టము. ఒక చోటన్ = ఒక స్థలమందు - ముందటిపద్యముతో నన్వయము.

సీ. సుమనోధివాసభా కే సురశిఖోన్నతివాఁడు, ఘనసారతిలకవా కే సనలవాఁడు
ఘనసంకుమదసాంద్ర కే గండభాగమువాఁడు, నవపద్మరాగదం కే తములవాఁడు
కలితోపకంఠన కే క్షత్రమాలికవాఁడు, హరిచందనచ్ఛాయ కే నమరువాఁడు
తపనీయమేఖలా కే ధాళధళ్యమువాఁడు, మణిపాదవలయధా కే మంబువాఁ డ

తే. నర్ఘరత్నావళీ విచి కే త్రాంబరాభి, రామశృంగారములవాఁడు కే హైమగర్భ
గేహమునకేఁగువాఁడుకో కే లాహలాఖ్యుఁ,డొకధరాధీశుఁడెదుర య్యె కే నువిదకపుడు.

అ. ఇట యెదురువచ్చిన కోలాహలపర్వతుని,పర్వతపరముగాను పురుషపరముగాను వర్ణించు చున్నాఁడు. అధివాస మనఁగా గంధమాల్యాదులచేతఁ జేయఁబడు సంస్కారము. 'సంస్కారో గన్ధమాల్యాద్యైర్య స్సాన్య త్తదధివాసనమ్' అమ.సుమనఃఅధివాస= పుష్పములచేతనైన అలంకార ముచేత, భాసుర=ప్రకాశించుచున్న, శిఖోన్నతివాఁడు = సిగముడియొక్క హెచ్చుగలవాఁడును అనియర్థము. సుమనోధివాస=దేవతానివాసముతోడ, 'సుమనాఃపుష్పమాలత్యోస్త్రిదశే'విశ్వము. భాసుర=ప్రకాశించుచున్న, శిఖోన్నతివాఁడు = అగ్రభాగముయొక్క పొడవుగలవాఁడును అని భావము. అగ్రము పొడవగుటచే నందు దేవతలు వాసముచేయుదు రనుట.ఘన...వాఁడు-కర్పూర తిలకముయొక్క వాసనలు గలవాఁడు-కర్పూరపుటరఁటులయొక్కయు,తిలకవృక్షములయొక్కయు వాసనలు గలవాఁడని భావము. ఘనసం...గమువాఁడు - ఘన=అధికమయిన, సంకుమద=జవ్వాది చేత, సాంద్ర = దట్టమయిన, గండభాగమువాఁడు = చెక్కిళ్లుగలవాఁడు - జవ్వాదిచేత దట్ట మయిన గండశిలలు గలవాఁడని భావము. గండశిలలందు జవ్వాదిపిల్లులు జవ్వాది విడుచు ననుట. నవ...దంతములవాఁడు-నవ=నూతనమయిన, పద్మరాగ=పద్మరాగమణులవంటి, దంతములవాఁడు= పండ్లుగలవాఁడు-పద్మరాగమణిమయములయిన సానువులు గలవాఁడును అని భావము. 'దన్తోఽద్రి కటకే కుఞ్జే రదనే ప్యున్నతోపలే' నానా. 'దన్త స్సానుని కథ్యతే' విశ్వ.

కలిత...మాలికవాఁడు—నక్షత్రమాలికయనఁగా ఇరువదియేడు ముత్యాలు గూర్చిన హారము. 'సైవ నక్షత్రమాలాస్యాత్స ప్తవింశతిమౌక్తికా'అమ.కలిత=కూడుకొనఁబడిన,ఉపకంఠ=కంఠప్రాంత మందలి, నక్షత్రమాలికవాఁడు = నక్షత్రమాలికగలవాఁడును - సమీపమందు నక్షత్రసమూహము గలవాఁడని భావము - నక్షత్రమండలమంత పొడ వించుమించుగాఁ గలవాఁడనుట. 'ఉపకణ్ఠాన్తి కాభ్యర్ణాభ్యర్ణగాఃఅమ. హరిచంద ... నమరువాఁడు — హరిచందనచ్ఛాయన్ =పీతవర్ణము

గల చందనపుఁబూఁతయొక్క కాంతిగలవాఁడును - హరిచందనవృక్షముల ఛాయచేత నొప్పుచున్నవాఁడునని భావము. మొదటి ఛాయాశబ్దమునకుఁ గాంతియు, రెండవఛాయాశబ్దమునకు నీడయు నర్థములు. 'హరిచన్దన మాఖ్యాతం గోశీర్షే సురపాదపే' విశ్వము. తపనీయ...ధళ్యమువాఁడు - తపనీయ=బంగారుమయమయిన, మేఖలా=మొలనూలియొక్క, ధాళధళ్యమువాఁడు=ధళధళయను కాంతిగలవాఁడును-బంగారుమయమయిన నితంబప్రదేశము గలవాఁడును అని భావము. ఇక్కడ మేఖలాశబ్దము శైలనితంబపరము.'మేఖలా ఖడ్గబన్ధే స్యా త్కాఞ్చ్యాం శైలనితమ్బయోఃఁ' అని విశ్వము. మణి...ధామంబువాఁడు - మణి = రత్నఖచితములయిన, పాదవలయ = కాలియందెలయొక్క, ధామంబువాఁడు = కాంతిగలవాఁడును అని యర్థము. రత్నమయమయిన ప్రత్యంతపర్వతము యొక్క యావరణము గలవాఁడని భావము. 'పాదాఃఁ ప్రత్యన్తపర్వతాఃఁ' అమ.

అనర్ఘ...శృంగారములవాఁడు-అనర్ఘ = విలువలేని, రత్నావళీ = రత్నసమూహములచేత, విచిత్ర=వింతగానున్న, అంబర=వస్త్రములవలన, అభిరామ=ఒప్పుచున్న, శృంగారములవాఁడు = సింగారములు గలవాఁడును - అనర్ఘ=అమూల్యములయిన, రత్నావళీ=నానావిధరత్నకాంతులచేత, విచిత్ర=నానావర్ణమయిన, అంబర=ఆకాశముగలిగిన, అభిరామ=రమణీయములయిన, శృంగ=శిఖరములయొక్క, అరములవాఁడు=అంచులుగలవాఁడు నని భావము-శిఖరాంచలము లాకాశమునొరయుచున్నవనుట. హైమగర్భగేహమునకుఁ-హైమగర్భ=బ్రహ్మదేవుని సంబంధించిన, గేహమునకుఁ = గృహమునకు-సభామందిరమున కనుట, ఏఁగువాఁడు=పోవుచున్నవాఁడును, కోలాహలాఖ్యుఁడు= కోలాహలుఁడనెడి పేరుగలవాఁడును అగు ఒక ధరాధీశుఁడు = ఒక రాజు-పర్వతాధీశ్వరుఁడని భావము. ఈవిదకుఁ =స్త్రీరూపయగు శక్తిమతికి, అపుడు, ఎదురయ్యెఁ = ఎదురుపడెను.

తా. సిగయందుఁ బువ్వులదుఱిమి,కప్పురపుబొట్టు పెట్టి,చెక్కిళ్లయందు జవ్వాదియు మేనఁ జందనమును బూసికొని, పలువరుస కెంపులవలె మెఱయ, కంఠమున ముత్యాలహారమును, నడుమ బంగారుమొలనూలును, కాలియందు రతనాలయందెలును వెలుఁగ, మణిమయమగు పుట్టముగట్టి సింగారించుకొని కోలాహలుఁడనువాఁడు బ్రహ్మసభకుఁ బోవుచుండి దారిలో నెదురుపడెను.

చ. అనుపమభాగ్యశాలి కచ కే లాధిపమౌళికిఁ బుత్రుఁడై జగ
జ్జనని కనుంగుఁదమ్ముఁడయి కే శంకరుముద్దుమఱందికుట్టియై
మను తనభాగధేయమహి కే మంబున మిన్నులు ముట్టివచ్చుధ
న్యుని నతనిఁ భజించి నది కే యుఁ వినయంబున నోరయై చనన్. 108

అ. నదియుఁ = శక్తిమతియు, అనుపమభాగ్యశాలికిఁ = సమానరహితములయిన భాగ్యములచేత నొప్పుచున్నవాఁడయిన,అచలాధిపమౌళికిఁ =పర్వతరాజశ్రేష్ఠునికి-అనఁగా హిమవంతునికని యర్థము. అచలాశబ్దము భూవాచకముగనుక భూపతిశ్రేష్ఠునికని యర్థాంతరమును- ధరాధీశుఁడని పూర్వపద్యమున పర్వతరాజోత్తమపరముగాఁ గ్రహించుటచే నిచ్చట నట్లే గ్రహించుట జెల్లును. పుత్రుఁడై=కుమారుఁడై,జగజ్జననికిఁ =లోకమాతయైన పార్వతికి,అనుంగుఁదమ్ముఁడయి=గారాబుతమ్ముఁడయి,శంకరు...కుట్టియై=శంకరునియొక్క ముద్దులపిన్నమఱఁదియై, కుట్టిశబ్ద ముత్తరపద మైనపుడు కనిష్ఠార్థమునఁ బ్రయోగింపఁ బడుచున్నది. కొడుకుఁగుట్టి, తమ్ముఁగుట్టి యిత్యాదులు.మను...మంబునఁ —మను=పర్థిల్లుచున్న,తనభాగధేయమహిమంబునఁ =తనభాగ్యాతిశయమునొయొక్కమహత్త్వము చేత,మిన్నులుముట్టి=ఉప్పొంగి మిన్నుముట్టి, ఇట మిన్నులుముట్టుట భాగ్యాతిశయముచే విజృంభించుట

కును, పర్వతమగుటచే ఔన్నత్యముచేత ఆకాశమునొరయుటకును చెల్లును. వచ్చుధన్యునిక=వచ్చుచున్న కృతార్థుఁడయిన, అతనిక=ఆ కోలాహలుని, భజించి=సేవించి, వినయంబునక=అడఁకువతో, ఓరయై=ఒకప్రక్కగా ఒదిఁగినదై, చనక=పోవఁగా, ఇట మిన్నులు ముట్టివచ్చు నన్నచోటఁ బర్వతమత్యున్నత మగుటచేత మిన్నుముట్టుటయు నగును. రాజాధిరాజుకొడుకు, లోకమాతకుఁదమ్ముఁడు, దేవదేవుఁడగు శంకరుని మఱఁది; కనుకనే భాగ్యమహిమయు, మిన్నులుముట్టుటయు, ధన్యుఁడగుటయు. 'ఓరయై చనన్' అన్నచోట నది పర్వతప్రాంతములకు నొరసిల్లి ప్రవహించుటయును స్వభావమని గ్రాహ్యము. అలం. సమాసోక్తి.

సీ. బాలకూర్మవిలాస కపదములు కాంతరం,భాప్రతిబింబోరు కభవ్యరుచులు
సరసశైకతసార కజఘనసౌభాగ్యంబు, నతనాభిరూపవ కనభమంబు
బెడఁగారుదరులయొ కప్పిదమునునామోఁదఁ,జనుజక్కవలనిక్క్కచక్కఁదనము
కమలకోమలముఖ కకామనీయకము ను, త్పలమంజులాలోక కవిలసనంబు

తే. ఘనఘటానీలవేణియుఁ కగలతరంగి,ణీరమణినిత్యని ర్మలా కకారకాంతి
ధార ధారున నెదిరినం కతనె నగేంద్రు, గాఢతరధైర్య ముత్వోత్తుకగా హరించె.

అ. ఇందును స్త్రీనదీపరముగా అర్థద్వయము-బాలకూర్మ...పదములు - బాలకూర్మ=చిన్నతాఁబేళ్లయొక్క-, విలాసపదములు=విలాసముతోఁగూడిన స్థానములును, బాలకూర్మవిలాసములవంటి విలాసములుగల మిఁగాళ్లును, కాంత...రుచులు-కాంత=మనోజ్ఞములయిన, రంభా=అరఁటిచెట్లయొక్క, ప్రతిబింబ=ప్రతిచ్ఛాయలయొక్క, ఊరు=అధికమయిన, భవ్య=యోగ్యమయిన, రుచులు=కాంతులును-రంభాస్తంభప్రతిరూపములయిన తొడలయొక్క భవ్యకాంతులును, సరస...సౌభాగ్యంబు-సరస=జలముతోఁగూడిన, శైకతసారజ=సారములయిన-అనఁగా శ్రేష్ఠములయిన యిసుకదిన్నెలపలనఁ బుట్టిన, ఘన=అధికమయిన, సౌభాగ్యంబు=సౌష్ఠవమును-శృంగారరసయుక్తమును శైకతసారసదృశమును నయిన జఘనముయొక్క సౌభాగ్యమును, 'సారో బలే స్థిరాంశే చ న్యాయ్యే క్లీబం పరే త్రిషు' విశ్వము. నత...భ్రమంబు-నత=గంభీరమయినదియు, నాభిరూప=నాభిసదృశమయినదియు, (లేక) న+అభిరూప=సుందరముగానిదియు-అనఁగా భయంకరమయినదియు నగు, వనభ్రమంబు=నీటిసుడియు, గంభీరమయి నాభివంటి నీటిసుడియును-స్త్రీపరముగా నీటిసుడివంటి నాభియును, బెడఁగారుదరుల...యొప్పిదమును - బెడఁగు ఆరు= గొప్పవియగు-బెడఁగుశబ్దమునకు 'ప్రబలాకారముతో గిరీశశిరముం బ్రాపించి పెట్టాఁగనాఁ, గ బెడంగయ్యె జనాపవాదము' అను ప్రయోగముఁబట్టి గొప్పదియని యర్థము తెలియునది. దరులయొప్పిదము=తీరముల చక్కఁదనమనుట, తఱులనఁగా వళులు, బెడఁగుఆరు=విలాసములుఁ గులుకుచున్న, తఱుల యొప్పిదమును=వళుల చక్కఁదనమును-ఇక్కడ బెడఁగారు దరులనుచోఁ గర్మధారయ సమాసముగనుక వికల్పముచేత 'త' కారమునకు 'ద'కారము వచ్చినది. (వళులనుచో 'తఱు'లని శకటరేఫయుక్తముగాను, తీరములనుచో దరులని లఘురేఫయుక్తముగాను శ్లేషైకతానమగు నీ కవనమున గ్రహింపకతీఱదు.) ఆమోఁదక=ఆ తీరములమోఁద, చను...చక్కఁదనము—చను=సంచరించుచున్న, జక్కవల=చక్రవాకములయొక్క, నిక్కు=ఎగపుయొక్క, చక్కఁదనమును-ఆ మోఁదక ఆవళులమోఁద, చనుజక్కవల=చక్రవాకములవంటి కుచములయొక్క, నిక్కుచక్కఁదనము=ఎగపుయొక్క అందము. కమల...కామనీయకమును—కమల=తామరలయొక్క, కోమల=మృదువయిన, ముఖ=అగ్రభాగములయొక్క,

కామనీయకమును = సౌందర్యమును-కమలమువలె గోమలమైన ముఖముయొక్క సౌందర్యమును, ఉత్పల.. విలసనంబు—ఉత్పల=నల్లగలువలయొక్క, మంజుల=మనోహరమయిన, ఆలోక=ప్రభయొక్క, విలసనంబు=విలాసమును-ఉత్పలమువలె మనోహరములయివ, ఆలోక=చూపులయొక్క విలాసమును, 'ఆలోకా దర్శనోద్యోతౌ' అమ.

వేణీశబ్దము నదీప్రవాహమందును,జడయందును వర్తించును.'వేణీ నదీప్రవాహే చ కచోచ్చయే' విశ్వము. ఘనఘటా=నీరుద్రావవచ్చిన మేఘమాలిక చేత, నీల=నల్లనిదగు, వేణియుక్త=ప్రవాహమును-ఘనఘటా=మేఘమాలికవలె, నీల=నల్లనయిన, వేణియుక్త=జడయును, కలతరంగిణీ రమణి=కలిగియున్న నదీకాంతయొక్క, నిత్య...ధార - నిత్య=నిరంతరమైన, నిర్మలస్వరూపకాంతిగల జలధారయు—నిత్యనిర్మలమయిన ఆకారముయొక్క కాంతిధారయు, ధారునక్త==అదాటున, ఎదిరినంతనె=ఎదురయినమాత్రముచేతనే,నగ...ధైర్యము=పర్వతశ్రేష్ఠుడయినకోలాహలునియొక్క మికిలి దృఢమయిన ధైర్యమును, ఉవ్వెత్తుగాక్త=బొత్తిగా, హరించెను, శుక్తిమతి మీఁగాళ్లవంటి యడుగులు మొదలుగాఁగల యవయవసౌందర్యముచేత కోలాహలుని బలువయిన తాల్మిని హరించెననియు, తాఁబేళ్లు మొదలుగాఁగల ప్రవాహవేగముచేత ఆ కొండ దిటను హరించెనన్నియు నర్థములు.నదీప్రవాహధారలు పర్వతములను కలగుండుపెట్టుట ప్రకటము. అలం. శ్లేషోపమానుప్రాణిత కావ్యలింగము.

క. ఆకరణిఁ దరంగిణి నగ, లోకేశ్వరుధైర్యమెల్ల నే లోఁగొనిరా నీ
రాకరగభీర యా, సుశ్లోకుఁడు నాచెలువచెలువు నే లోఁగొని చనియెన్. 110

అ. నీరాకరగభీర=సముద్రునివలె గంభీరుఁడయిన యతీంద్రా, ఆ కరణిక్త=ఆప్రకారమున, తరంగిణి=శుక్తిమతీనది, నగలోకేశ్వరు ధైర్యమెల్లక్త=పర్వతరాజయిన కోలాహలుని ధైర్యమంతయును, లోఁగొనిరాక్త=తనలోఁజేర్చుకొనిరాఁగా, ఆ సుశ్లోకుఁడు=మంచికీర్తిగల యా కోలాహలుఁడును, 'పద్యే యశసి చ శ్లోకః'అమ.ఆ చెలువచెలువు=ఆ శుక్తిమతియొక్క చక్కఁదనమును,లోఁగొని=తనలోఁజేర్చుకొని, చనియెక్త=పోయెను-అనఁగాఁ గోలాహలుఁడు శుక్తిమతి సౌందర్యము నాలోకించుటవలన ధైర్యహీనుఁడై యా సౌందర్యమును మనస్సునందే నిలుపుకొని పోయె నని యర్థము. నదులు గట్లను దెగఁగోసి యావరించుటయును,గట్లు నదీజలమును లోఁగొనుటయును స్వభావములు.

మ. అలఘుశ్రీనిధి యా నగేంద్రతనయుఁ డా సైకతశ్రోణియొ
ప్పులు తెప్పార్పక చూచి చన్న మొదలుం బొంగారి వైవైరసం'
బులు జృంభించు భ్రమించు నాశయము కూ ర్మల్ మించ దీపించు ను
త్కలికాచాపలముల్ మనోనిబడచిం తాతన్యయత్వంబునన్. 111

అ. అలఘుశ్రీనిధి-అలఘు=అధికమయిన, శ్రీ=ఐశ్వర్యమునకు, నిధి=స్థానమయినవాఁడని యర్థము. గురుత్వనిధియని భావము. ఆ నగేంద్రతనయుండు=పర్వతరాజకుమారుఁడయిన యా కోలాహలుఁడు,ఆ సైకతశ్రోణి యొప్పులు=ఇసుకదిన్నెలవంటి పిఱుఁదులుగల దానియొక్క చక్కఁదనమును-పిఱుఁదులవంటి యిసుకదిన్నెలుగలదని భావము. ఒప్పుఆర్పక=ఒప్పగదల్పక-ఒప్పప్రాల్పక యనుట, మూచి, చన్న మొదలుక్త=పోయినది మొదలుకొని, ఇట 'మొదలు' శబ్దముమాత్రము 'మొదలుకొని' 'మొదలుగా' ననునర్థములం బ్రయుక్తమై క్రియావిశేషణ మగుచున్నది. 'వాలారుం గొనగోళ్ల నీ వలసతక్ వాయించుచో నాటకుక్ మేళంబయిన విపంచి నిన్న మొదలుక్' అని యిది ద్రుతాంతముగాను 'లక్కయిలు గాలినది మొద లక్కట' (ఉద్యోగపర్వ. 3. ఆశ్వాసము) యని కేవలముగాను బ్రయుక్తమైయున్నది. మనో...యత్వంబునన్ — మనః = మనస్సునందు, నిబిడ = దట్ట

మయిన, చింతా = చింతచేతనయిన, తన్మాయత్వంబునన్ = శక్తిమతీమయమయిన యంతఃకరణ వృత్తికలుగుటచేత ననియును - శక్తిమతీ స్వరూపత్వముచేత ననియును నర్థద్వయము. ఈ యర్థ ద్వయమునకు అభేదాధ్యవసాయముచేసి శక్తిమతీధర్మములయిన జలాశయములు మొదలయినవి పొడసూపినవని చెప్పవలయును. ఇక్కడఁ జింతయనెడు సంచారిభావము 'ఇష్టానధిగమా ద్ధ్యానం చిన్తా శూన్యత్వతాపకృత్.' పొంగారి=ఉప్పొంగి, పై...జృంభించున్ -ఇటరసములనఁగా అనురాగ ములు, అతిశయద్యోతనార్థము బహువచనము. పైపైన్ =మీఁదమీఁద - అంతకంతకుననుట. రసం బులు=అనురాగములు, జృంభించున్ = విజృంభించుననియర్థము. ఉప్పొంగి మీఁదమీఁద రసము లనఁగా జలములు వెల్లువపెట్టునని యర్థాంతరము. ఆశయము భ్రమించున్ -ఆశయమనఁగా మానస మును 'ఆశయస్స్యా దభిప్రాయే మానసాధారయోరపి' మేదిని. మానసము భ్రమించుననఁగా మోహిత మగునని యర్థము. ఇట భ్రమణ మనఁగా వైచిత్ర్యము గనుక మోహ మనెడి సంచారిభావము. 'మోహస్తు మూర్ఛనం భీతిదుఃఖావేశానుచిన్తనైః' అని లక్షణము. ఆశయమనఁగా ఆధారమును గనుక జలాధారమగు స్థలము, భ్రమించుననఁగా సుడిగొనునని యర్థాంతరము. కూర్మిల్ మించున్ = ప్రేమ లతిశయించును. ఇక్కడఁజెప్పఁబడిన ప్రేమలకును, లోపలఁజెప్పఁబడిన యనురాగములకును నవస్థాభేదమువలన భేదమని తెలియునది. ఎట్లనఁగా—

'రాగోఽనువృత్తోఽవిచ్ఛిన్న మనురాగ ఉదాహృతః'
'సప్రేమా యన్నిథో యూనో ర్నిరూఢం భావబన్ధనమ్'

అని భేదము తెలియునది. ఉత్కలికా చాపలముల్ = ఔత్సుక్యమును, చాపల్యమును, దీపించున్ = ప్రకాశించునని యర్థము. ఇక్కడ ఔత్సుక్య చాపల్యము లనెడి సంచారిభావ ద్వయము: 'కాలాక్షమత్వ మౌత్సుక్య మప్రాప్తే రిష్టవస్తునః, చాపలం త్వనవస్థానం రాగద్వేషాది సంభవమ్' అని తెలియునది. కూర్మిల్ మించఁ =ఆఁడుతాఁబేళ్లు ఉల్లసిల్లఁగా, ఉత్కలికాచాపల ముల్ =అలలయొక్క చాంచల్యములు, ప్రకాశించునని యర్థాంతరము. కథితోత్కలికోత్కణ్ఠాహేలా సలిలవీచిషు' మేదిని. ఈ పద్యమునఁ జింతామోహౌత్సుక్య చాపలము లనెడు నాలుగు సంచారిభావ ములు చెప్పఁబడినవి. ఇట తన్మాయత్వమని శక్తిమతీత్వము నధ్యవసించుటచే శక్తిమతీధర్మము లయిన జలములు పొంగారుట, జలాశయము సుడిగొనుట, ఆఁడుతాఁబే ళ్లుల్లసిల్లుట, అలలు చలిం చుట మొదలగునవి కోలాహలునియందు ప్రతిపాదింపఁబడినవని తెలియునది.

సీ. తనకూటములఁ బ్రోదిఁ దాల్చు రంభాదులు,సరసభావము దప్పి శిరమువంపఁ
దనలోలతలఁ బెంపుఁ గను కీలకంఠులు, చేరిపై వ్రాలక చెదరి పలుకఁ
దనవంక నలరు పద్మిను లెల్లఁదమిఁగాన,కయ వాఁడి మ్రోము లగ్గలముముడువఁ
దనమహాభోగంబు కిల నెసంగు భోగినుల్, దెరలి నిట్టూరుపుఁ దెరలు నెరప

తే.నకటకటమంచుమలపట్టి యతను తాప,వహ్ని పాలయ్యెఁరుర బాష్పవారియగుచు
నిత్యశక్తిమతీధ్యాన నిశ్చలాత్మఁ,డగుచు నంచితమహానరోత్తమాంచుఁ డగుచు.

అ. ఇట పర్వతమును గ్రమ్మిన దావాగ్ని పరముగాను, కాముకుని నలమిన మన్మథాగ్ని పరము గాను అర్థద్వయము. మంచుమలపట్టి = హిమవంతుని పుత్రుఁడు - కోలాహలుఁడు. తనకూట... వంపన్ - కూటమి యనఁగా కలయిక, తనకూటములన్ =తనయొక్క కలయికలచేత, ప్రోదిన్ = పెంపును, తాల్చు రంభాదులు=వహించుచున్న రంభ మొదలయిన దేవకాంతలు, సరసభావమున్ =

సరసత్వమును, తప్పి=మాని, శిరమువంపక = తలవంచుకొనఁగా నని యర్థము. కూట మనఁగా శిఖరము - తనశిఖరములందుఁ బెంపువహించుచున్న, రంభాదులు=అరఁటులు మొద లయిన వృక్షములు, సరసభావము=ఆర్ద్రత్వము-తడి గలిగియుండు ననుట.తప్పి, వాఁడుచూపి అగ్ర భాగములను వంపఁగా నని భావము. వహ్నికిఁ జెట్లు నీరుసురిఁగి కమరి తల మొగ్గతిలుట స్వభావము. 'శిరోగ్రం శిఖరం వా నా' అమ. తనలోలతలక -లోలతయనఁగా ఆసక్తియు, లోపలితీఁగ యనియు నర్థము. తనయాసక్తులచేత, పెంపుగను కలకంఠులు=ఘనతను బొందుచున్న అవ్యక్తమధుర కంఠ నాదము గల స్త్రీలు, 'కలకణ్ఠస్తు కోకిలే' 'హంసే పారావతే చాపి త్రిషు త్వేష కలస్వరే' నానార్థ. చేరి, పైప్రాలక=దగ్గఱవచ్చి-పయికొనక, చెదరిపలుకక = తొలఁగి మాటాడఁగానని యర్థము. తనలోఁ గల లతలయందుఁ బెంపుగను ఆఁడుకోవెలలు చేరి తనపైప్రాలక తొలఁగి కూయఁగా నని యర్థము. నిప్పు వ్యాపింపఁగా కోకిలలు తీఁగలను బాసి కూయుట సహజము.

తనవంక=తనదెస, అలరు = సంతోషించునట్టి, పద్మినులుఎల్లక=పద్మినీజాతిస్త్రీ లంద ఱును, 'పద్మినీ కరిణీశ్రీస్త్రీసరోఽబ్జనలినీషు చ' నానా. తమిక = తనవలని తమకమును, కాన కయ = ఎంతమాత్రము గాంచలేకయే, వాడి = వికాసముదప్పి, మోములు అగ్గలము ముడువక = ముఖములు మిక్కిలియు ముడిఁచికొనఁగానని యర్థము. వంకయనఁగా - ఏఱు, తనవంక=తన్ను సంబంధించిన సెలయేటియందు, అలరు = వికసించుచుండు, పద్మనులెల్లక = తామరతీఁగ లన్ని యును, తమిక = రాత్రిని, చూడకయే = రాత్రిరాకుండఁగనే 'రజనీ యామినీ తమీ' అమ. వాడి...ముడువక = వాఁడువాతి యగ్రములను మిక్కిలి ముడుఁచుకొనఁగా నని భావము. వహ్నిసోఁకఁగా తామరతీఁగలు రాత్రిలేకయే మొనలు ముడుంగుకొనును. తన మహాభోగంబులక = తన యధికమయిన సంభోగములచేత, ఎసంగు=ఒప్పుచున్న, భోగినులు = పట్టపుదేవిగాక తక్కిన రాజభార్యలు, 'కృతాభిషేకా మహిషీ భోగిన్యోఽన్యా నృపస్త్రియః'అమ. తెరలి=పెడమొగమై, లేక, చలించి, నిట్టూరుపు దెరలునెరపక =పెద్దయూర్పుల పరంపరలను నింపఁగానని యర్థము. మహత్=అధికమయిన, ఆభోగములక =తనయొక్క విస్తారములందు-తన పెద్దపఱపులయిన భాగ ములం దనుట, ఎసంగుచున్న, భోగినులు=ఆఁడుపాములు, తెరలి, నిట్టూరుపు దెరలునెరపక = ఫూత్కారములు నింపఁగా నని భావము.

అకటకట=అయ్యయ్యో! ఇట మంచుమలపట్టి యయ్యను దాపముపాలయ్యె నని విరోధము తెలియునది. ఝర...వారి—ఝర=జలప్రవాహమువలె ఉల్బణించుచున్న, బాష్పవారి = అశ్రు జలధారలు గలవాఁడు అగుచు - బాష్పమనఁగా ఊష్మమును.ప్రవాహములయందలి ఊష్మముతోఁ గూడిన జలములు గలవాఁడగుచున్నాఁడని భావము. 'బాష్పో నేత్రజలోష్మణోఃవిశ్వము.ఈమాఁదఁ జెప్పఁబడిన అతనుతాపవహ్ని పాలయ్యెనసెడి చోటనున్న భావార్థ మిపుడు చెప్పఁబడిన భావార్థక మందును మీఁదఁ జెప్పఁబడిన భావార్థములయందును హేతువుగా గ్రహించునది. వహ్నిని గ్రాఁగు టచే ప్రవాహములందు వేఁడినీరు చూపట్టెనని యాశయము. నిత్య...నిశ్చలాత్ముఁడు—నిత్య=ఎడ తెగని, శక్తిమతీధ్యాన=శక్తిమతీవిషయమయిన చింతచేత, నిశ్చల=క్రియారహితమయిన, ఆత్ము డగుచుక=గాత్రముగలవాఁడగుచు నని యర్థము.పర్వతుఁడుగనుక జలింపఁడని భావము.అంచిత... రోమాంచుఁడగుచుక - అంచిత=ఒప్పుచున్న, గహన=అడవిరూపమయిన, రోమాంచుఁడగుచుక= గగురుపాటుగలవాఁడగుచు నని యర్థము. 'రోమాఞ్చో రోమహర్షణమ్' అమ. ఈ పూర్వోక్తము లయిన వికారములుగలవాఁడగుచు, అతనుతాపవహ్ని పాలుఅయ్యెక=మన్మథతాపమసెడి యగ్ని పా

లయ్యెను అని యర్థము. అతను శబ్దమునకు మన్మథుఁడనియు, అధికమనియు నర్థములు. పర్వతము గనుక అధికతాపదావాగ్ని పాలగుచున్నదని భావము. బాష్పవారియు,నిశ్చలాత్మత్వమును,రోమాంచమును నని యీ మూఁడును సాత్త్వికభావములు. అలఁ. రూపకము శ్లేషానుప్రాణితము.

'అక్రమక్రోడ్భవం వారి దుఃఖరోషప్రహర్షజమ్,
స్తంభస్యాన్యన్నిషిక్తీయాఙ్గత్వం రాగభీత్యాదిసంభవమ్,
సుఖాద్యతిశయా జ్జాతో రోమాఞ్చో రోమవిక్రియా.'

చ. కులగిరిరాజనందనుఁడు కే కూరిమి నా భువనాభినందితం
దలఁపఁ దలంపులోపలనె కే దర్పకకేతనవల్లనంబు లం
చలయెలగొలు నంబుజవి కే శాలశిలీముఖతాండవంబు లు
త్పలదళమండలాగ్రములు కే వై కొను నెట్టివె తత్ప్రభావముల్. 113

అ. కులగిరిరాజనందనుఁడు=కులపర్వతశ్రేష్ఠుఁడయిన హిమవంతుని కుమారుఁడగు కోలాహలుఁడు,కూరిమిక్=ప్రేమచేత, ఆ భువనాభినందితక్=లోకసన్నుతయైన యా శుక్తిమతినని యర్థము. జలాభినందితయైన నది నని భావము. 'భువనం భాంబులోకేషు' నానా.తలఁపక్=తలఁపఁగా, తలంపులోపలనె=తలంచుకొన్నంతలోపలనే,దర్పకకేతనవల్లనంబులు = మన్మథునియొక్క ధ్వజచలనములు-దర్పకకేతనము మీనము గనుక మత్స్యచలనము లని భావము. అంచలయెలగోలుక్ = హంసరూపములయిన మన్మథుని యెలగోలుమూఁకలును - హంసల కోలాహలము లని భావము. అంబుజ... తాండవంబులు-తామరరూపము లయిన పెనుబాణములయొక్క పతనములును - 'అరవిన్ద మశోకం చ చూతం చ నవమల్లికా, నీలోత్పలం చ పంచైతే పంచబాణస్య సాయకాఃʼ అమ.—తామరలందు విహరించుతుమ్మెదల నటనము లని భావము. శిలీముఖము 'అలిబాణౌ శిలీముఖౌ' అమ.అన్నట్లు తుమ్మెదలందును, బాణములందును వర్తించుచున్నది. ఉత్పలదశమండలాగ్రములు = కలువరేకుల రూపమయిన ఖడ్గములును - కలువరేకుల మండలమయొక్క (అనఁగా తంపరయొక్క) అగ్రభాగములని భావము. వైకొనుక్=క్రమ్మికొనును. తత్ప్రభావముల్ ఎట్టివో = ఆ శుక్తిమతి మహిమ లెట్టివో-అనఁగా మిక్కిలి విచిత్రములనుట. కోలాహలుఁడు శుక్తిమతిని దలంచుకొన్నమాత్రనే మన్మథావిర్భవముగలవాఁడయ్యెనని యర్థము. మత్స్యచలనము మొదలయిన నదీధర్మములను మన్మథకేతన చలనాది మారోద్దీపన ధర్మములుగా నధ్యవసించుట తెలియునది.

ఆక్రమించుకొన పయినెత్తివచ్చువాని ధ్వజము మొట్టమొదటను, పిదప వాని తొలి సైన్యములును, పిమ్మట వాని బాణములును,అల్లెక్రాటి చలనములును,పిమ్మట వాని ఖడ్గమును జూపట్టుటయుఁ దారసించుటయును ప్రసిద్ధము. ఇచ్చటను కోలాహలు నాక్రమింపవచ్చు మన్మథుని మీనధ్వజమును, హంసల యెలగోలుసేనయు, అంబుజబాణములును, తుమ్మెదనారినటనములును, కలువరేకు ఖడ్గమును వరుసగాఁ బయికొనెనని ఆక్రమణ పరికరమునకు ఆనుపూర్వ్యని తెలియునది. మండలాగ్రములును బయికొనునట్లు చెప్పుటచే మన్మథుఁడు పరిపూర్ణముగాఁ దారసించి యాక్రమించినాఁడని వ్యంజితము. తలంపులోపలనే వైకొనెననుటచేత, సంకల్పమాత్రమున నట్లు మనఃపారవశ్యముగలిగించిన శుక్తిమతీ సౌందర్య సౌకుమార్యాది ప్రభావములును వ్యంజితములు.మఱి 'తలంపులోపలనె'యను సంకల్పములోపలనె యవి పయికొనుటకు మన్మథుఁడు సంకల్పసంభవుఁడుగాన వాని కేతన వల్లనాదు అన్నియును సంకల్పములోనే తోఁచెననియు సారస్యము స్ఫురించెడిని.కులగిరిరాజనందననుఁ దలంచుటకు

భువనాభినందితయై తగునని యానురూప్యము. తలంచినమాత్రనే పైకొనునట్లుచేయుటను కేవల కృత్యము లనరాదు. 'ఎట్టివొ తత్ప్రభావములో' అవి ప్రభావము లగును. అలం. పూర్వోక్తము.

తే. మరుని నాళీకసాయకో ష్ట క్కరము కరము
ధరముఁ దరమిడి మెఱిము చే ష్ట యరిది సారిది
నుఱిది నవి మెట్లు తెగఁగోయు ష్ట నురునదీరు
రంబుల జనింపవో శతార ష్ట ములు గావె. 114

అ. మరుని...కరము - మరుని=మన్మథునియొక్క, నాళీకసాయక ఉత్క్కరము=తామరలనెడి అలుఁగులబాణముల పరంపర, కరము=మిక్కిలి, ధరముక్ =కోలాహలపర్వతమును, తరమిడి= అదరంటునట్లు, మెఱుముట=మర్మములందుఁ గ్రుచ్చియిటునటు మెదల్చుట, ఏయరిది=ఏమియాశ్చర్యము? ఇట 'ఏమి' కి 'ఏఁ' అనియు రూపములు. 'బఱిచెద విదియేఁ' అని భాగవతము. 'ఏమిటిమాట' లిత్యాదులందుఁ బ్రౌఁఢప్రతులనెల్ల 'ఏఁటి' మాటలని మివర్ణస్థానమున నర్థబిందువు చూపట్టెడిని. సారిదిక్ =యుక్తమగునట్లుగా, అవి = ఆ పద్మబాణములు, ఉఱిదిక్ = ఉరవడిచేత, మెట్లు తెగఁగోయు ఉరునదీరురంబులక్ జనింపవో = కొండలను దెగునట్లుగా భేదించుకొని పాఱెడి గొప్ప నదీప్రవాహములందుఁ బుట్టినవి గావా, శతారములుగావో = పర్వతములను భేదించెడి నూఱంచులు గల వజ్రాయుధములుగావా; కాఁబట్టి కోలాహలపర్వతమును భేదించుట యాశ్చర్యముగాదని యర్థము. శతారమనఁగా 'సహస్రపత్రం కమలం శతపత్రం కుశేశయమ్' అని నూఱు రేకులు గలది గాన పద్మములని భావము. వజ్రాయుధమును 'శతకోటి స్స్వరుః' అనుటంజేసియు 'నూఱంచుల వాలు' అనుటంజేసియు నూఱంచులు గలదని తెలియునది. కారణగుణము కార్యమునకును గలు గునుగాన గట్లఁ గోసెడి నదులం బుట్టిన తామరలకు గట్టునుగోయుట సహజమనుట. నాళీకమనఁగా అలుఁగులబాణమునగునుగాన మన్మథుఁడు తామరలనెడి యలుఁగుల బాణములను కోలాహలుని మర్మాలందు గ్రుచ్చి యిటునటు మెదల్చినాఁడనుటకై తామరకు నాళీకశబ్దము. పూర్వపద్యమున సంకల్పజనితమగు మన్మథాక్రమణమును, ఇందు మన్మథ బాధనమును, మెట్లు తెగఁగోయు నదీరుర ములం బుట్టినవి; మఱి మెట్లు తమంతటనే తెగనఱుకు వజ్రాయుధము లయినవి. కనుక మెట్టగు కోలాహలుని మెఱుగుట వింతకాదు. అలం. శ్లేషమూలకమగు కావ్యలింగము, అర్థాపత్తియు.

చ. కపురపుఁగమ్మతావిఁ జలిగ్రమ్మెడు ష్ట గొజ్జఁగ పువ్వునీట న
చ్చపునెలఱాలవెల్లువలఁ ష్ట జందనవాసన నేమిటక్ నగా
ధిపు నతితీవ్రతాపశిఖి ష్ట దీఱికపోయె గతాగతక్రియా
నిపుణ ఘనాళినీతతటి ష్ట నీలలితామృతధారఁ దక్కఁగాక. 115

అ. కపురపుఁగమ్మ తావిక్ =కర్పూరముయొక్క యింపయిన పరిమళముచేత, చలిగ్రమ్మెడు గొజ్జఁగపువ్వునీటక్ =చల్లఁదనము గ్రమ్ముచుండెడు అనఁగా చలువలు మిక్కిలియు నిచ్చుచుండెడు గొజ్జంగ పూనీటిచేతను-అనఁగా జల్లని పన్నీటిచేతను-లేక 'బలుకప్రంపుటనంటి కప్పురపుఁ దిప్పల్ గప్పి యుప్పొంగు జొల్లల గొజ్జంగెల నీరు'అన్నట్లు, గొజ్జంగెనీటికి శైత్యాతిశయము కలిగించుటకై కపురపుటరంటి కపురపుఁదిప్పలఁ బాతించుట చెప్పినాఁడుగాన,'కపురపుఁగమ్మ తావి చలిగ్రమ్మెడు గొజ్జగిపువ్వునీట'నని యొకటిగా గ్రహింపవచ్చును. కర్పూరముయొక్క యింపయిన తావితోఁగూడి చలువలు గ్రమ్మిచున్న పన్నీటిచేతననుట-అచ్చపు నెలఱాల వెల్లువలక్ =స్వచ్ఛమయిన చంద్రకాంత

శిలలు కరఁగి ప్రవహించు ప్రవాహముచేతను, చందనవాసనన్ =శ్రీచందనపు వాసనచేత, ఏమిటన్ = వీనిలో దేనిచేతను, నగాధిపు అతితీవ్రతాపశిఖి=పర్వతశ్రేష్ఠునియొక్క మిక్కిలియు వేఁడిమయిన విరహతాపమనెడు అగ్ని, తీఱకపోయెన్ =అడఁగకపోయెను. కర్పూరపరఁటులును, గొజ్జంగులును, చంద్రకాంతశిలలును, శ్రీచందనవృక్షములును పర్వతమందుఁగల వస్తువులనియు, ఎరగలిచిచ్చు దగలఁగా నివి యన్నియు నుండియు నది శమింపదనియుఁ దెలియునది. మతి శమించుట యెట్లనిన-గతా...ధారన్ —గతాగత=పోవుచు వచ్చుచునుండెడు, క్రియానిపుణ=కార్యమందు నేర్పుగల-కార్యమొడఁగూర్చుటయందు నిపుణలయిన, ఘనాళి=గొప్ప సఖీజనులచేత నని యర్థము-పోవుచు వచ్చుచుండు కార్యముగల మేఘపంక్తిచేత నని భావము. నీత=పొందింపఁబడిన,తటినీ=ఋక్తిమతీనదియొక్క, లలిత=మనోహరమయిన, అమృతధారన్ = అమృతమనఁగా జలమును గనుక జలధారయనెడు సుధాధారచేత, తక్కఁగాన్ = తప్ప, మతియొకదానిచేత తీఱకపోయెనని సంబంధము. అనఁగా ఋక్తిమతీనదినిగూర్చి కోలాహలునికిఁగల కేవల మన్మథాగ్ని, యాబిడచెలికత్తెలు తోడ్కొని వచ్చిన యామె యింపయిన యధరసుధారసము గ్రోలిననే తీఱునుగాని కేవలశైత్యప్రదములయిన తక్కిన కర్పూరాదులచే శమింపదయ్యెననుట. ఇట పర్వతమునందు స్వతస్సిద్ధములైన కర్పూర చందనవృక్షములును, చంద్రకాంతశిలాద్రవములును శైత్యసంపాదకద్రవ్యములుగా సమకట్టినాఁడు. ఆ పర్వతమందు కారుచిచ్చుపుట్టఁగా, అందలి గొజ్జగినీరు నెలతాల వెల్లువలు మొదలగువానిచే శమింపక మేఘములు ఋక్తిమతీనది జలములు ద్రావివచ్చి కురిసిన జలములనే శమించెననుట. పర్వతమందలి యెరగలి నిప్పులు అందుఁగల కర్పూరకదల్యాదులచే నడఁగక మేఘవర్షముచేతనే యడఁగునని భావము. అలం. సమాసోక్తి శ్లేషానుప్రాణితము.

ఉ. శైలకులేంద్రుఁ డిట్లు మద కీ శాలిశుకాలిపికాలిశారికా
జాలకనీలకంఠరవ కీ సంగతిఁ దాలిమి నిల్పఁ జాల కు
ద్వేలకరాలకంతుశర కీ వేదన దీఱ నదీరసోర్మికం
దేలక యేల కల్గు మహ కీ నీయసుఖం బని నిశ్చితాత్ముఁడై. 116

అ. శైలకులేంద్రుఁడు=కోలాహలపర్వత శ్రేష్ఠుఁడు, ఇట్లు=ఈచెప్పఁబడిన విధమున,మద... సంగతిన్ —మదశాలి = మదముచేత ఒప్పుచున్న చిలుకలయొక్కయు తుమ్మెదలయొక్కయు కోకిలలయొక్కయు సమూహములయొక్కయు, శారికాజాలక=గోరవంక పిట్టల గుంపుల యొక్కయు, నీలకంఠ=నెమిళ్లయొక్కయు, రవ=కలకల ధ్వనులయొక్క, సంగతిన్ =కూడిక చేత, తాలిమి=ధైర్యము, నిల్పఁజాలక=నిలుపలేక, 'ద్విరేఫః పుష్పలిడ్భృంగషట్పదభ్రమరాళయః' 'వన ప్రియః పరభృతః కోకిలః పిక ఇత్యపి' 'నీలకంఠా శిఖీశ్వరా' అమ. కరాళ... వేదనన్ —కరాళ=భయంకరమయిన, కంతుశర=మన్మథబాణములవలని, వేదన=బాధ, తీఱన్ =శమించునట్లుగా, నదీ...ర్మికిన్ —నదీ=ఋక్తిమతీనదియొక్క, రస+ఊర్మికన్ =సంభోగశృంగారరసతరంగమందు నని యర్థము. జలతరంగమందని భావము. తేలక=ఓలలాడకపోయిన పక్షమున, మహనీయసుఖంబు=అతిశయమయిన సౌఖ్యము,, ఏలకల్గున్ =ఎట్లుగలుగుచున్నది, అని, నిశ్చితాత్ముఁడై=నిశ్చయింపఁబడిన యంతఃకరణముగలవాఁడై -మనసులోన నిశ్చయించుకొన్నవాఁడై యనుట. ముందటిపద్యముతో నన్వయము.

ఇట పర్వతమందలి ఋకపికాదులనే యుద్దీపనములుగా నలవఱచినాఁడు. కంతువేదన ఉద్వేలముగాన నదీరసతరంగములఁ దేలకతీఱదు. పర్వతమందలి చిచ్చు, అందలి నదీతరంగిత ప్రవాహముల చేతనేకాని తక్కినవిధముల నుపశమింపదని భావము.

క. రుచిరాజితమణిభూషా,రుచిరాజి వెలుంగ దివ్య రూపోజ్జ్వలుఁడై
యచలాధీశ్వరుఁ డొకనాఁ, డచలామణిహారమగు మహానదిఁ జేరెన్. 117

అ. రుచిర...రాజి—రుచిర=ప్రకాశించుచున్నవై, అజిత = వెలకులోఁబడని - అనఁగా అనర్ఘములయిన, మణి = రత్నమయములయిన, భూషా = ఆభరణములయొక్క, రుచిరాజి = కాంతిపుంజము, 'రుచిస్తు కిరణే కాన్తా వభిషఙ్గాభిలాషయోః' నానా. వెలుంగన్ = ప్రకాశింపఁగా, దివ్య=సౌందర్యయోగ్యమయిన, రూప=ఆకృతిచేత, ఉజ్జ్వలుఁడై = ప్రకాశించుచున్నవాఁడై, అచలాధీశ్వరుఁడు=కోలాహలుఁడు, ఒకనాఁడు=ఒకానొక దినమందు, అచలా=భూమికి, మణిహారము = ముత్యాలహారమువలె నున్నట్టి, మహానదిన్ = గొప్పనదియైన శుక్తిమతిని, చేరెన్ = సమీపించిపోయెను. అలం. యమకభేదము శబ్దాలంకారము.

శా. చేరన్ రా నదియుం దటోద్గతఝరీ సీమాధికోదగ్రసం
చారశ్రీ నెదురేఁగి యూర్మిమయహ స్తన్యస్తరాజీవరా
జీరాజన్మణిభాజనంబుల రజ శ్శ్రీగంధకింజల్కరే
ఖారక్తాక్షతముల్ వహించి వరుసం గావించెఁబూజావిధుల్. 118

అ. చేరన్ రాన్ = కోలాహలుఁడు సమీపించిరాఁగా, నదియున్ = శుక్తిమతీనదియును, తట...గ్రశ్ = తట+ఉద్గత=తీరము నతిక్రమించి పైకివచ్చిన, ఝరీ = ప్రవాహముయొక్క, సీమయనఁగా నిట మర్యాద. 'సీమసీమే ఇమే శ్లేత్రే కూలమర్యాదయోరపి' నానా. సీమాధిక = మేరమీఱినదై, ఉదగ్ర=ఉత్కటమగుచున్న, సంచారశ్రీ =సంచారసంపత్తిచేత, ఎదురేఁగి=ఎదురుగాఁబోయియని యర్థము. సీమయనఁగా పొలిమేర - పూజ్యులయినవారు తనయొద్దకు వచ్చుచుండఁగా పొలిమేర దాఁటి యెదురుగాఁబోవలసినది న్యాయమైనందున సీమాధికోదగ్రసంచారమనఁగా పొలిమేర దాఁటిపోవుట యని యర్థాంతరము. అర్థద్వయమునకు నభేదాధ్యవసాయము. ఊర్మి . భాజనంబులన్ —ఊర్మిమయ=అలలరూపములయిన, హస్త=చేతులందు, న్యస్త=ఉంపఁబడిన, రాజీవ రాజీ=పద్మసమూహమనెడి, రాజత్ +మణిభాజనంబులన్ = ప్రకాశించుచున్న రత్నపాత్రములందు, 'భాజనం యోగ్యపాత్రయోః' నానా. రజః = పుప్పొడియనెడు, శ్రీగంధ = శ్రీచందనమును, కింజల్కరేఖా=అకరువులచాలనెడి, రక్తాక్షత = ఎఱ్ఱని యక్షతలను, అక్షతశబ్దము కుశాదిగణములోఁ జేరినదయ్యు 'చరితాదికశబ్దానాం స్వరూపం చ యథా భవేత్' అని యధర్వణుఁడు చెప్పినట్లు హంసాక్షతాదిశబ్దములకు వికల్పముగాన నిచట అక్షతములని ప్రయోగము. వహించి = ఉంచుకొని, వరుసన్ =అర్ఘ్యపాద్యాదిక్రమముచేత, పూజావిధులు=అర్చావిధానములు, గావించెను. అనఁగా లోకమందుఁ బూజ్యులయినవారు తన యింటికివచ్చుచుండఁగాఁ దెలిసికొని పొలిమేర కవతలికి నెదురుగాఁబోయి వెంటఁబెట్టుకొనివచ్చి పల్లెరములందు గంధాక్షత లుంచుకొని యర్ఘ్యపాద్యాది విధులచేతఁ బూజచేయుట మర్యాదగనుక నట్లు శుక్తిమతి కోలాహలునికిఁ బూజసేసెనని తెలియునది. నది గట్లపయి నుప్పొంగి వెల్లువగొని తనయందలి తామరలు తేలుచుండఁగాఁ బర్వతములఁ బ్రవహించుట ప్రకటము. అలం. రూపకానుప్రాణితోత్ప్రేక్ష గమ్యము.

తే. గిరియును దదంతికోత్తుంగ తరచిరత్న, రత్నతటవీథిఁ జెందె గా రవము వలల
వరలలితవాహినీ వైభవంబుఁగాంచి, కాంచె బహుపద్మనిధిలాభ కాతుకంబు.

అ. గిరియును=కోలాహలపర్వతమును, తత్...పీఠిక - తత్ = ఆ నదియొక్క, అంతిక = సమీపమందలి, ఉత్తుంగతర = ఉన్నతమయిన, చిరత్నరత్న = ప్రాచీనరత్నమయమయిన, తటి= తీరమనెడు, పీఠిక =పీఠమును, గౌరవము వఱలక =ఘనతమీఱునట్లుగానని యర్థము. దుర్భరత్వ మెప్పఁగా నని భావము. చెందెక =అధిష్ఠించెను, వర...వైభవంబులక -వర=శ్రేష్ఠమును, లలిత= ఒప్పిదమునైన, వాహినీవైభవంబు=శుక్తిమతీనదియొక్క వైభవమును, కాంచి=చూచి, బహు పద్మనిధిలాభకాతుకంబుక కాంచెను=అనేకములయిన పద్మములనెడి నిధులయొక్క ప్రాప్తివలని సంతోషమును బొందెనని యర్థము. అనేకపద్మాకరలాభకాతుకమును బొందెనని భావము. ఈ పద్యము ముక్తపాదాంత్యప్రస్తుముగాఁ జెప్పంబడెను.

ఇట 'లలిత' మనఁగా సౌకుమార్యప్రయుక్తమయిన శృంగారచేష్టావిశేషము. కోలాహలుఁడు తన పెద్దతికము మీఱుపచ్చి యా నదియిడిన రత్నపీఠిని గూర్చుండి దానిమేలి లలితముతోడి సౌందర్య వైభవమును జూడఁగానే పెక్కు పద్మనిధులు దొరికినంత సంతోషము నొందెనని యర్థము. పర్వతములు 'గౌరవము' మిక్కిలి యురువులగుటయు నదులు దానికడఁబాఱుటయు నదీప్రవాహములచే దానియందుఁ బద్మాకరము లేర్పడుటయు ప్రకటము.

వ. అప్పుడప్పుణ్యాతరంగిణి యన్నగాగ్రణితోఁ నిట్లనియె. 120

అ. అప్పుడు=ఆసమయమందు, అప్పుణ్యాతరంగిణి=పుణ్యనదియైన యా శుక్తిమతి, అన్నగాగ్రణితోక =పర్వతశ్రేష్ఠుఁడయిన యా కోలాహలునితో, ఈరీతిగాఁ బలికెను. ఏమనినక.

సీ. అతులశైవలవతీ కశతము లీనెడు మీకు, నాయిచ్చువిమలార్ఘ్యకతోయ మెంత
ప్రాలేయనిలయసం కభవము గాంచినమీకుఁ, బన్నీట నొనరించుకపాద్య మెంత
సరసమందారమం కజరుల రంజిలు మీకుఁ, బెనఁచి పూదండ ల కర్పించు టెంత
గోరత్నదోహన కగురులక్ష్మి గల మీకు, నుపదగా మణివర్గకి మొసఁగు టెంత

తే. యనఘుయెవ్వారలై నఁ గొంకడంతవారి,కవనిఁ గొండంతపూజ సేకయంగఁగలరె
భక్తినేనిచ్చు నీ పుష్పకపత్రతోయ, మాత్రములు గైకొనుటెకాకకగోత్రతిలక.

అ. అతుల=ఎనలేనట్టి, శైవలవతీ=నదులయొక్క, శతములు=వందలను, ఈనెడు మీకుక = పుట్టించునట్టిమీకు, నాయిచ్చు విమల అర్ఘ్యతోయము= నేను ఇచ్చునట్టి నిర్మలమయినయర్ఘ్యజలము, ఎంత=ఎంతమాత్రము,-అనఁగా ఎక్కువలోనిదిగాదనుట. ప్రాలేయనిలయ =.హిమజలములకు నివాస మయిన పర్వతమువలన-అనఁగా హిమవంతునివలన'ప్రాలేయం మిహికాచాథ హిమానీహిమసంహతిః' అమ. సంభవముక =పుట్టుకను, కాంచిన మీకుక =పొందినట్టి మీకు, పన్నీటక ఒనరించు పాద్యము ఎంత=పరిమళముతోఁగూడకొంచెము హిమజలము చేతనిచ్చునట్టి పాద్యమెంతమాత్రమనుట. సరస... జరులక -సరస=మకరందముతోఁగూడిన, మందారమంజరులక = కల్పవృక్షపు పూగుత్తులచేత, రంజిలు మీకుక =రక్తినొందుచున్న మీకు, పెనఁచిపూదండ లర్పించు టెంత=కలయఁబెనఁచి పుష్ప మాలికలర్పించుట యెంతమాత్రము-ఏపాటియనుట. గోరత్నదోహనగురులక్ష్మిగల మీకుక -గోశబ్దము గోవునందును, భూమియందును వర్తించును-'స్వర్గేషు పశువాగ్వజ్రదిజ్నేత్రఘృణిభూజలే, లక్ష్య దృష్ట్యోస్త్రినిర్యాం పుంసి గౌః' అమ. గో=గోరూపయైన భూమివలన, రత్నదోహన=రత్నములను పిదుకుటగలిగిన, గురు=తండ్రియైన హిమవంతునియొక్క, లక్ష్మిగలమీకుక = సంపదగలయట్టిమీకు, ఉపదగాక = కానుకగా, మణివర్గము=రత్నసమూహము, ఒసఁగు టెంత=ఇచ్చుట యెంతమాత్రము.

'ఉపాయన ముపగ్రాహ్య ముపహార స్తథోపదా' అమ. భూదేవి గోరూపిణియైనదనియు, హిమవత్పర్వ తము వత్సరూపమయినదనియు, రత్నాదులు పిదుకఁబడినవనియుఁ బ్రసిద్ధము. అనఘ=నిష్కల్మషుఁ డయిన యో కోలాహలాద్రీ, ఎవ్వారలయినఁ=ఎవ్వరయినప్పటికిని, కొండంతవారికిఁ = కొండ పాడుగు ఘనతగలవారి కని యర్థము. పర్వతమున కని భావము. అవనిఁ=భూమియందు, కొండంత పూజ=కొండపాడుగుపూజ, చేయంగఁగలరె=చేయఁగలరా-చేయలేరుగదాయనుట. ఇంక నేమనిన, భక్తిఁ=భక్తితోను, ఇచ్చు, ఈపుష్పపత్రతోయమాత్రములు=ఈపుష్పము పత్రము ఉదకముఅనెడి యింతమాత్రములు, కైకొనుటెకాక=గ్రహించుటయేకాని - మఱేమికాదనుట. నే నీ యల్పమాత్ర ములు సమర్పించినను భక్తిపూర్వకముగా నియ్యంబడినవని యీ యల్పములను బహూకరించి మీరు చేకొనుచున్నారేకాని లేకున్న నివి మీకెంతమాత్రమని యర్థము. గోత్రతిలక=వంశశ్రేష్ఠుఁడాయని యర్థము. వంశతిలకునకే యిట్టి సౌజన్యము దగునని యాశయము. పర్వతశ్రేష్ఠుఁడా యని భావము. 'పత్రం పుష్పం ఫలం తోయం యో మే భక్త్యా ప్రయచ్ఛతి, తదహం భక్త్యుపహృత మశ్నామి ప్రయతాత్మనః' అను గీతాశ్లోక మిట యనుసంధేయము. అలం. ఇట విభావన, లోకోక్తియర్థాం తరగర్భమగుటంజేసి ఛేకోక్తి.

చ. విలసితరత్నకూటములు నే వేలుపుఁగన్నెలకూటముల్ సుధా
కలితసరఃకృపీటములు నే కామితనూతన వస్తుజాలదో
హలసురభూజవాటము లొ నే కప్పుడుఁ బాయక కల్గు నీకు న
వ్వల నొక యర్థనీయమగు నే వస్తువు గల్గునే ముజ్జగంబులన్. 122

అ. విలసిత ... కూటములు-విలసిత=మిక్కిలియుఁ బ్రకాశించుచున్న, రత్నకూటములు=మణి మయములయిన శిఖరములును,'కూటోఽస్త్రీశిఖరంశృఙ్గమ్' అమ. వేలుపుక న్నెలకూటముల్=దేవతా స్త్రీలయొక్క సాంగత్యములును, మొదటి 'కూటముల్' 'కూట' శబ్దమునకు బహువచనము, రెండ వది 'కూటమి' శబ్దమునకు బహువచనమని తెలియునది. ఇట కోలాహలునియందు ఇంద్రవ్యవహార సమారోపణమును స్ఫురించుచుండుటచే, నింద్రునివలె, విలసితరత్నకూటములు = ప్రకాశించుచున్న రత్నసమూహాములు, 'వేలుపుక న్నెలకూటముల్'-దేవతాస్త్రీలతోడి సంభోగములును గలవాఁడ వని యర్థాంతరము నూహ్యము. సుధా ... కృపీటములు-సుధా=అమృతములే, కలిత = ఒప్పుచున్న - మాధుర్యముచేత ననుట, సరః=సరస్సులయొక్క, కృపీటములు= జలములు, 'కృపీట ముదకే జలే' నానా. అమృతముతోఁ గూడియున్న కొలంకుల జలము - అనఁగా సరస్సునందలి జలము లమృత మగుట యని యింద్రత్వారోపణమునకు ననురూపముగా గ్రహించునది. కామిత ... వాటములు— కామిత=కోరఁబడిన, నూతన=క్రొత్తయయిన, వస్తుజాల=పదార్థసమూహాములను, దోహల=ఇచ్చు నట్టి,సురభూజవాటములు=కల్పవృక్షపుచాలుపులును, ఒకప్పుడుఁ =ఏకాలమందును-నిరంతరమనుట, పాయక=ఱిడక, కల్గు నీకుఁ =కలిగియుండునట్టి నీకు, అనఁగా ఈచెప్పఁబడిన వస్తువులు గలవాఁడు దేవేంద్రుఁడుగనుక దేవేంద్రవైభవముగల నీకు నని ధ్వనితార్థము. అవ్వలఁ = అవతల, ముజ్జగం బులఁ =మూఁడులోకములందును, ఒక అర్థనీయము అగు వస్తువు=ఒక కోరఁదగినపదార్థము,కల్గునె= కలుగ నేర్చునా - కలుగ నేరదనుట.

'సంపత్తికో విలసితరత్నసమూహ(కూట)ము లున్నవి.రతికో దేవతాస్త్రీలతోడి సంభోగము. అన్నపానీయములకో సుధగలసరోజలములు.ఇఁకఁదక్కినభోగములు క్రొత్తక్రొత్తఁగ నేవియేని తలం చుకొన్నచో వానినిచ్చెడు కల్పవృక్షము లున్నవి. ఇట్టివైభవములు దేవేంద్రునికిఁగలయట్టివి.మఱియొ

కప్పుడుండియొకప్పుడులేకపోవునవిగాక నిరంతరముగలిగియుండునవి. ఇట్టినీకు మనుబోఁటివారివలనఁ గోరవలసినదేమున్నది. భక్తినొకటిమెచ్చుకొనుటతప్ప' ననియర్థము. పర్వతముగనుక శిఖరములందురత్నములు గలవనియు నవి పొడవులగుటచే నాకాశమునందుఁగల దేవతాస్త్రీలువచ్చెదరనియు కొలఁకుల నీరంతయు నమృతమువలెఁ జవులుగులుకుననియు, క్రొత్తక్రొత్త వస్తువులేది కోరినను గల్పవృక్షములందుఁగలవి యొసంగుననియు భావము. ధనములందు రత్నములకంటెను, స్త్రీలందు దేవకన్యలకంటెను, పానీయములం దమృతముకంటెను, ఇష్టార్థప్రదములందుఁ గల్పవృక్షములకంటెను నతిశయించినవి ముల్లోకములందు లేవుగాన ముజ్జగములందు మతియొక కోరఁదగిన వస్తువు లేదన్నాఁడు. ఇక్కడ ఇంద్రసమారోపణము గమ్యమగుటచే నలంకారము సమాసోక్తి.

క. ఏతాదృశగుణగరిమస, మేతాత్మలు మీర లిచటి కే తెంచుట యో
శీతాద్రితనయ మదుపరి, జాతాభినవానురాగసంపత్తిఁగదా. 123

అ. ఓ శీతాద్రితనయ = ఓ హిమవత్పర్వతపుత్రా, ఏతా...త్మలు—ఏతాదృశ=ఇటువంటి, గుణ=సుగుణములయొక్క, గరిమ=గౌరవముతోడ-గొప్పగుణసంపత్తితోడ ననుట, సమేత=కూడిన, ఆత్మలు = అంతఃకరణముగలవారని యర్థము. ఏతాదృశగుణ=ఇటువంటిగుణముగల-ఇటువంటిదయిన యనుట, గరిమ=గురుత్వముతోడ-అనఁగా దుర్భరత్వముతోడ, సమేత = కూడిన, ఆత్మలు=మూర్తిగలవారని భావము. (అగు) మీరలు=మీరు, పూజ్యార్థమందు బహువచనము. 'ద్రోణులందు భీష్ములదేన'(ఉద్యోగ. ర ఆ.)నని తిక్కన,ఇచటికిఁ, ఏతెంచుట=వచ్చుట, మత్...సంపత్తిఁ—మత్+ఉపరి=నామీఁద, జాత=పుట్టిన, అభినవ=క్రొత్తయైన, అనురాగ సంపత్తిఁ కదా = వాత్సల్యము పెంపుచేతఁగదాయని యర్థము. నామీఁదఁగలిగిన స్త్రీవిషయానురాగసమృద్ధిచేతఁ గదా యని (కొందఱు మతమున, నా నీళ్లపయిభాగమునం దేలుటకుం గలిగినయాస్థచేతఁగదాయనియు) ఋక్తిమతీ వాక్య మందబుద్ధిపూర్వకమగు నర్థమును స్ఫురించెడిని. 'గుణగరిమ' యనుచో గుణాతిశయము గలవారలు గాన 'మదుపరి' నాపయిని వాత్సల్యగుణమున వచ్చితిరనుట బుద్ధికృతమైన యర్థము. (కొందఱు) అతిదుర్భరత్వముగలవారుగాన నానీళ్లపయిభాగమునం దేల నాస్థగలవారయితి రని అబుద్ధికృతమైన యర్థమును దెలిపెదరు. ఈ రెండవయర్థము 'నిజంబ పల్కితి వవుఁ భువనాశయసన్నివేశవేదిని' అను కోలాహలుని వచనములచేత ఉన్నీత మందురు.'సంసక్తిఁగదా'యని పాఠాం.

చ. అన విని గట్టురాకొమరుఁ డాననగహ్వరరోచమానతా
నతరదంతహీరరుచి ధారలు వెల్వడ నొక్కలేఁతన
వ్వు నగి నిజంబ పల్కితి వవుఁ భువనాశయసన్నివేశవే
దిని సరసాగ్రగణ్యవు గదే యని యన్నదిఁ బల్కు వెండియున్. 124

అ. అనఁ, విని, గట్టురాకొమరుఁడు=పర్వతరాజకుమారుఁడయిన కోలాహలుఁడు, ఆనన... ధారలు—ఆననగహ్వర= గుహవంటి ముఖమునందు, రోచమాన = ప్రకాశించుచున్న, నూతనతర = మిక్కిలి క్రొత్తలయిన, దంతహీర=వజ్రమణులవంటి దంతములయొక్క, రుచి = కాంతియొక్క, ధారలు=అల్పప్రవాహములు.'ధారా పూఃకాపి సేనాగ్రం పతదంభ్వాదిసంతతిః,ఖడ్గాదినిశితప్రాంతే తురంగగతిపఞ్చకే' నానా. వెల్వడఁ = బయలుదేఱఁగా నని యర్థము. ఆననగహ్వర=ముఖమువంటి గుహయందు, రోచమాన=ప్రకాశించుచున్నవియు, నూతనతర=మిక్కిలి క్రొత్తవియు నగు, దంత= సానువులందలి, 'దంత స్సానుని కథ్యతే' విశ్వము. హీర=వజ్రమణులయొక్క, కాంతిధారలు వెలువడఁగా నని భావము. ఒక్కలేఁతనవ్వు నగి= ఒక చిఱునవ్వునవ్వి, నిజంబ పల్కితివి, అవుఁ =

అవును, యథార్థమే చెప్పితివి. భువన... వేదిని—భువన=జగత్తులయొక్క, ఆశయ=అభిప్రాయము యొక్క, సన్నివేశ=స్థితిని, వేదిని= గుర్తెఱిగినదానాయని యర్థము. భువనాశయ=జలాశయమందలి, సన్నివేశ=సత్ + నివేశ = సత్పురుషప్రవేశమును, వేదిని=గుఱుతెఱింగినదానాయని భావము. సరస అగ్రగణ్యవుగదే = సరసులయినవారిలో-అనగా రసికురాండ్రలో శ్రేష్ఠురాలవుగదే యని యర్థము. సరసా=జలసహితలయిన నదులలో శ్రేష్ఠురాలవుగదే యని భావము. అగ్రగణ్యమనగా ముందుగా నెన్నఁదగినది. మొదటఁ గారవింపఁదగినదనుట. అని, అన్నది = ఆనదినిగూర్చి, పలుక్ = ఒక వాక్యమును జెప్పెను.

శక్తిమతి 'మదుపరిజాతాభినవానురాగసంపత్తింజేసి' వచ్చితిరని యతని వాత్సల్యసంపత్తిని వచ్చుటకు హేతువుగాఁ గొనియాడఁగా నండే స్ఫురించు భావార్థమునుండి 'స్త్రీవిషయానురాగ సంపత్తి చేతఁ దానువచ్చినట్లు చెప్పినదిగా నన్వయించుకొని 'అవును నిజమే చెప్పితివి' అని నవ్వినాఁడు. 'సరసాగ్రణ్య'-తనలోని యభిప్రాయమును దెలిసికొనుటకు మేటిరసికురాలు గావలయును. పర్వత గుహలందు వజ్రములు కాంతులు పర్వుటయు నదుల మడుఁగులందు సత్పురుషులు చొచ్చి జలక మాడుటయు నదులు గొప్పనీటిపట్టులగుటయు ప్రకటము. 'పలుక్' అని భూతంబునలట్లు. అలం. కేవలప్రకృతగోచరశ్లేషము.

మ. పరమామోదముతో నశేషతటినీ పద్మాస్యలం గూడి నీ
వరవిందోద్భవుఁ గొల్చి యేఁగుతఱి నీ యచ్ఛాచ్ఛభావంబు నీ
సరసత్వంబును నీ గభీరతయు నీ సర్వంకషప్రౌఢి నీ
పరిపూర్ణత్వముఁ గాంచి మెచ్చి మదిలో భావింతు నిన్నెప్పుడున్. 125

అ. నీవు, పరమ+ఆమోదముతోన్ = మిక్కిలి గొప్ప సంతోషముతోడ, అశేషతటినీపద్మాస్యలన్ =సమస్తనదీకాంతలను, కూడి=కూడుకొని, అరవిందోద్భవున్ = బ్రహ్మదేవుని, కొల్చి= సేవించి, ఏఁగుతఱిన్ = పోవుచుండునపుడు, నీ అచ్ఛ+అచ్ఛభావంబున్ = నీదయిన మిక్కిలి నిర్మలమయిన హృదయమును-నీ యత్యంత నిర్మలత్వము నని భావము. 'భావఃపదార్థే సత్తాయాం క్రియాచేష్టాత్మయోనిషు । విద్వల్లీలా స్వభావేషు భూత్యభిప్రాయజన్తుషు' నానా. నీ సరసత్వంబున్ = నీ రసికత్వమును - జలసహితత్వమని భావము. నీ గభీరతయున్ =నీదయిన గాంభీర్యగుణము - అనఁగా మనోవికారములను సులువుగా బయలుపుచ్చమి యను గుణమును. నీ లోఁతునని భావము. నీ సర్వంకషప్రౌఢిన్ =నీయొక్క సమస్తమును సంగ్రహించు నేర్పును-సర్వమును వ్యాపించు సామర్థ్యము నని భావము. నీ పరిపూర్ణత్వము=నీయొక్క సంపూర్ణభావమును- నీప్రవాహపరిపూర్ణత్వము నని భావము. కాంచి=చూచి, మెచ్చి=మెచ్చుకొని, మదిలోన్ =మానసమందు, నిన్ను, ఎప్పుడున్, భావింతున్ = తలంచుచుందును. 'భావింతు నిన్నెంతయున్' అని పాఠాం. నిన్ను మిక్కిలియుఁ దలంతునని యర్థము. ఇచట నుత్తమసుందరీధర్మములును నుత్తమనదీధర్మములును నభేదాధ్యవసాయముచేతఁ జెప్పంబడినవి. అలం. శ్లేషము.

శా. ఆ పద్మోద్భవు నోలగంబునకు ది వ్యద్వీపినుల్ నిచ్చ రా
రో పోరో మతి యెందఱేనియును వా రుర్ మేము సంధింపమో
యే పద్మాననఁ జూచినం జెలియ ని న్నీక్షించిన ట్లుండ దే
లా పల్మాటలు పూర్వజన్మకృతముల్ గాఁబోలు నీ నెయ్యముల్. 126

అ. ఆపద్మోద్భవు ఓలగంబునకుఁ =ఆ బ్రహ్మదేవునియొక్క కొలువునకు, దివ్యద్వీపినుల్ =దివ్య నదులు, 'స్రోతస్వినీ ద్వీపవతీ' అమ. నిచ్చఁ =ఎప్పుడును 'ఎపుడు నెడపక యుండుగక యెల్లపుడన, నిచ్చ యనయంబునాఁ గను నిచ్చలనఁగఁ,దనరు నాఖ్యలు సంతతంబనుట కభవ' ఆంధ్రనామ.మతి యెంద మీనియుఁ = ఇఁక నెందఱయినను, రారో పోరో = వచ్చుచుండలేదా పోవుచుండలేదా. వారుఁ మేముఁ సంధింపమో=వారును మేమును ఎదురొక్కనలేదా, ఏపద్మాననఁ =పద్మమువంటి ముఖముగల యే స్త్రీని చూచినను - ఆననమువంటి పద్మములుగల యే నదిని జూచినను అని భావము. నిన్నఁ, ఈక్షించినట్లు ఉండదు = చూచినట్లుగా నుండదు. ఏలా పల్మాటలు = పెక్కుమాట లెందుకు, ఈ నెయ్యములఁ =ఈ మక్కువలు, పూర్వజన్మకృతములఁ =తొల్లిటి పుట్టుకయందుఁ జేయఁ బడినవి, కాఁబోలుఁ =అగునేమో-ఎందఱనో దివ్యనదీమణులను జూచుచున్నారముగాని వారిని జూచుట నిన్నుఁ జూచినట్లుండదు. అనఁగా వారిమీఁద నీమీఁదంబోలె నెయ్యములుగలుగదు. ఇట్లు నెయ్యములుగలుగుటకుఁ గారణ మిప్పటి పుట్టువునం దేదియుఁ గానరాకున్నది. ఇది పూర్వజన్మకృత మయిన స్నేహముచేఁగలిగినదిగా నుండవచ్చునేమో యని యర్థము. 'సంస్కారాః ప్రాక్తనా ఇవ' యన్నట్లు లిప్పటి జన్మమునఁ గలుగుట కంతగా హేతూపపత్తి పొసఁగనిదానికి పూర్వజన్మవాసనము హేతువుగా రూపించుట తెలియునది. మన కిరువురకు నెయ్యము జన్మాంతరకృతమగుటచే నాతప్ప గాదనియుఁ, ద్రోసిపుచ్చ నలవిగాదనియు భావము తెలియునది.

ఉ. నావలనం బ్రియుం బెఱిఁగి నన్నొకమాఱును బల్కరింప కీ
వే వెస నోరసేసికొని యేఁగుదు గాని సరిల్లలామ ని
న్నేవగఁ జేరవత్తు మది కింపగు నీదు నవ్రోదితామృతం
బేవగఁ గ్రోలఁ గాంతు నని యే నెపుడుం దలపోయుచుండుదున్. 127

అ. సరిత్ +లలామ=నదులకు భూషణమువయిన శుక్తిమతీ, నావలనఁ ప్రియంబు ఎఱింగి= నీవిషయమై నాకుఁగల ప్రేమను దెలిసికొని- నాకు నీయందుఁగల మక్కువను గుఱు తెఱిఁగియనుట, నన్నున్, ఒకమాఱును=ఒకసారియైనను, పల్కరింపక=మాటలాడనీయక-నాతోడ నొకపరియైన మాటాడకయనుట, ఈవే వెసఁ ఓరచేసికొని ఏఁగుదు కాని = నీవే త్వరితముగా తొలంగుపాటు చేసికొని పోదువుగాని-ఇంతవఱకును నదీప్రవాహపరముగాను నిట్లె యర్థము చెప్పవలయును. నిన్నున్, ఏవగఁ =ఏవిధముచేత, చేరఁ కవత్తున్=సమీపించివత్తును-నీవు నామక్కువ తెలిసి కొని నాతో మాటాడక ఓరగా నొదిఁగిపోయినను బోదువుసో. నిన్ను నే నేవిధమునఁ గదియుదు నని యర్థము. మదికిఁ =మనస్సునకు, ఇంపగు...అమృతంబున్ - ఇంపగు=ప్రియమయినట్టి, నీదు, నవ= నూతనమయిన ఉదిత = మాటయనెడు, అమృతంబుఁ = అమృతమునని యర్థము. నవ= క్రొత్తగా, ఉదిత = పుట్టిన, అమృతంబుఁ =ఉదకమునని భావము. ఏవగఁ =ఏవిధమున, క్రోలఁ కాంతుఁ = పానముసేయుదును, అని = అనుకొని, ఏను, ఎపుడుఁ =ఎల్లప్పుడును, తలపోయు చుండుదుఁ = చింతించుచునే యుందును. అనఁగా నామీఁద నీకుమాత్రమే మక్కువలేదు గాని,నాకెల్లప్పుడును నీమీఁదనే మక్కువగలిగియున్నదని యర్థము. నదులు పర్వతముల యోరగాఁ బ్రవహించుటయు, పర్వతజలములచే నదు లుపకార మొందుటయు, నదులు క్రొత్త ప్రవాహములు రాఁగా పర్వతప్రాంతములఁ దారసించుటయుఁ దెలియునది. అలం. శ్లేషము.

తే. విమలమధురమనోహరనవ్య త్తి వెలయు, వారిఁగొనియాడబుధులెంతరదూరమైనఁ
బోవుదురుగాన యేను నీరపొందుఁగోరి, ద వ్యనక వచ్చితి నశేషరతాపళమని.

అ. అశేషతాపశమని - అశేష=నిశ్శేషముగా, తాప=మన్మథతాపమును, శమని=శమింపఁ జేయుదానా - దప్పి మొదలయిన తాపములను శమింపఁజేయుదానా యని భావము. విమల... వృత్తిఁ - విమల=నిర్దుష్టమును, మధుర=ప్రియమును, మనోహార=చక్కనిదియు నయిన, వృత్తిఁ=వర్తనముచేత, వెలయువారిఁ=ప్రకాశించెడువారలను- నిష్కలుషమును, మాధుర్యయుక్తమును, మనోహరమును నయిన స్థితిగలవారిని-అనఁగా జలమునని భావము. 'స్వాదుప్రియా చ మధురా' అమ. కొనియాడఁ=వర్ణించుకొఱకు, కొని=గ్రహించి, ఆడఁ=స్నానముసేయుకొఱకని భావము. 'ఏను తీర్థంబులాడంగ నేఁగుదెంచి' యేను దీర్థంబులాడక యని 'ఆడు' ధాతువు స్నానార్థము తెలియునది. బుధులు=తెలిసినవారు-పెద్దలనుట, ఎంతదూరమయినఁ బోదురుగాన=ఎంతదూరమయినను పోవుదురుగనుక, ఏనుఁ=నేనును, నీపొందుఁ=నీయొక్క సాంగత్యమును, కోరి, దవ్వనక=దూరమని యెంచక, వచ్చితిని. బుధులుగూడ దవ్వనక వత్తురుగాన నేనువచ్చుటయుఁ దప్పుగాదు ఒప్పేయని యాశయము. అశేషతాపశమని యనుట సాభిప్రాయముగాన పరికరాంకురము. సామాన్యముచే విశేష సమర్థనమునుబట్టి అర్థాంతరన్యాసము. విమలమధుర మనోహారవృత్తియను హేతువు చేత బుధులుపోవుట నిబంధించుటచే పదార్థహేతుకమును బుధులు పోవుటంజేసి నేనును వచ్చితి ననుటచేత వాక్యార్థహేతుకమనయిన కావ్యలింగము శ్లేషానుప్రాణిత మలంకారములు.

ఉ. చెప్పెడిదేమి నాకుఁ గల జీవనమంతయు నీక కూర్చి యె
ల్లప్పుడు నిన్నుఁబాయక ప్రి యాచరణం బొనరింపనేర్తు నీ
చొప్పున కీవు నియ్యకొని చొక్కపుజక్కవగుబ్బలాఁడి మేల్
దప్పక యంతరంగమునఁ దారిచి నన్ను నదీనుఁ జేయవే. 129

అ. చెప్పెడిదేమి=ఇఁకమీదఁ జెప్పవలసిన దేమున్నది. అనఁగా వేఱొకమాట చెప్పవలసినది లేదనుట. నాకుఁ, కల జీవనమంతయుఁ నీక కూర్చి=జీవనమనఁగా బ్రతుకును, జలమును-నాకుఁ గలిగియున్న బ్రతుకు బంతాలమునంతటిని నీకే యొప్పగించి-నాయందుండెడు సెలయేటిజలములను నీయందుఁజేర్చి యనిభావము. ఎల్లప్పుడుఁ నిన్నుఁ బాయక=ఎల్లకాలము నిన్ను నెడఁబాయక, ప్రియాచరణంబుఁ ఒనరింపఁ నేర్తుఁ=ప్రియము నేయుటను-చేయ నేర్తును-ప్రియము గావింప నేర్తు ననుట-ప్రియుఁడు చేయుకార్యము చేయ నేర్తునని భావము. ఈచొప్పునకుఁ=ఈపద్ధతికి, ఈవుఁ=నీవును, ఇయ్యకొని=సమ్మతించి- నేను సమ్మతించుట చెప్పనక్కఱలేదని భావము.చొక్కపు జక్కవగుబ్బలాఁడి=చక్కని చక్రవాకములవంటి కుచములుగలదానా-చక్కని కుచములవంటి చక్రవాకములుగలదానా యని భావము. మేల్ తప్పక=మోహమునువిడువక - మేలుచెఱుపక యని భావము. 'వలపు కూరిమి మేలునా నలరుఁ బేళ్లు, మోహమునకు' ఆంధ్ర. అంతరంగమునఁ దారిచి=హృదయమందుఁజేరిచి-నాహితము నీహృదయమునందుఁ దలపోసియని యర్థము. నాయందు వలపును నీహృదయమందుఁగలిగి యనిభావము. నన్నుఁ, అదీనుఁ=దీనుఁడుగానివానినిగా-నదీనుఁ—నదీ+ఇనుఁ=నదీనాథునిఁగా నని భావము. వలపును గంతోక్తముగాఁజెప్పుట అరసికత్వమును, అమనోజ్ఞమును కాన తదర్థకములనెల్ల భావములుగా నిట గ్రాహ్యము. చేయవే=చేయుమా-అనఁగా నన్నువలచి వరించి శక్తిమతీనాథుఁడనునట్లుగాఁ జేయవే యనుట. 'చొక్కపు జక్కవగుబ్బలాఁడి' యనుట కోలాహలుని మోహమునకు ముఖ్యకారణము తెలిపెడిని. పర్వతములనుండి ప్రవహించు జలములు నదులంజేరుటయు, పర్వతములు నదుల కధ్యక్షములగుటయుఁ బ్రసిద్ధము. అలం. శ్లేషము.

క. అన విని నగరాజుఘన, ధ్వనిగరివకుఁ గలఁగి ముకులి తకరాంబుజయై
వినయమునయంబుభయమును, మనమునఁబెనఁగొనఁగశక్తిమతియిట్లనియెన్.

అ. అనఁ, విని, నగరాజు.. గరిమకుఁ —నగరాజు = కోలాహలునియొక్క, ఘన = గొప్ప దయిన, ధ్వని=వాక్యధ్వనియొక్క, గరిమకుఁ =అతిశయమునకు, గొప్ప వ్యంగ్యార్థవైభవమునకు- అనఁగా తన్ను వలచుటను సూచించుటకు, కలఁగి=వ్యాకులపడియని యర్థము. ఘన = మేఘముల యొక్క ధ్వని గరిమకు, కలుషితమయిన తామరలు గలదైయని భావము. వినయము=అడఁకువయును, నయంబు=నీతియును, భయమును=వెఱపును, మనమునఁ = మనస్సునందు, పెనఁగొనఁగఁ = పరిగొనఁగా, ముకుళితకరాంబుజమ్ములై = మోడ్చినచేయిదమ్ములు గలదై, శుక్తిమతి, ఇట్లు అనియెఁ =ఈ వాక్యము చెప్పెను.

సీ. నిలువెల్ల నీచాతి కి నీచోపసరణంబు, ప్రకృతియెల్లను జాడ్య కి పరిణతంబు
పెంపెల్లనియత గాం కి భీర్యమాన విహీన, మంతరంబెల్లఁ బం కి కావిలంబు
జీవనంబెల్ల నంచి కి త బుద్బుదప్రాయ, ముదయమెల్లను దుర్ది కి నోన్నుఖంబు
గతులెల్లఁ గుటిలప్ర కి కారకారణము లు, త్సేకంబులెల్ల భం కి గాకులములు
తే నిలుకడహళికిఁ తావులు కిపొలసువల్చు,నిట్టిమాబోంట్లతోఁజెల్మి కియెట్లుపొసఁగు
నచలితోత్తుంగ ధైర్యున కి కలఘుమతికి, ననఘగతికి నభంగశీ కి లునకు నీకు.

అ. నిలువెల్లక =స్వరూపమంతయు, నీచ అతినీచ ఉపసరణంబు = హీనాతిహీనప్రవర్తనము గలది- నిమ్నాతినిమ్నస్థల సరణముగలది-అనఁగాఁ బల్లముకంటె మఱింత పల్లముగానుండు చోటికిఁ బాఱునది యని భావము. ప్రకృతియెల్లను = స్వభావ మంతయును, జాడ్యపరిణతంబు = మాంద్య ముచేతఁ బరిపక్వమయినది-శైత్యముచేతఁ బక్వమయినదని భావము. 'జడో మూకే హిమగ్రస్తే' అమ. 'శైత్యం హి యత్నా ప్రకృతి ర్జలస్య' పెంపెల్లక = అభివృద్ధియంతయు, నియత ... విహీనము—నియత=నియమముతోఁగూడియున్న, గాంభీర్య=గంభీరభావముతోడను, మాన=చిత్తసమున్నతితోడను, విహీనము = తక్కువయైనది-అనఁగా గాంభీర్యమానములు లేనిదనుట. గాంభీర్యమును మానమును విడిచి పెరుఁగునదని యర్థము. పెంపెల్లక =జలాధిక్యమంతయును, నియత=నియతమైన-ఇంతయని యొక కొలఁది గల, గాంభీర్య=లోఁతుయొక్క,మాన=ప్రమాణముచేత, విహీనము= లేనిదనిభావము,లోఁతు ఒకటెకొలఁదిగాలేక యొక్కవతక్కువలుగా నుండుననుట. అంతరంబెల్లక = హృదయమంతయు, పంక ఆవిలంబు=పాపముచేతఁ గలుషితమయినది. జలములోపలి భూమియంతయును బురదతోఁ గూడినదని భావము.

జీవనంబెల్లక =ప్రతుకంతయును, అంచితబుద్బుదప్రాయము=ఒప్పుచున్న నీరుబుగ్గవంటిది- అనఁగా క్షణభంగురమని యర్థము. జీవన మనఁగా ఉదకమును, అది బుద్బుదబహుళమయినదని భావము. ఇచట ప్రాయశ్శబ్దము తుల్యార్థమందును బాహుళ్యమందును వర్తించుచున్నది. 'ప్రాయస్త్వనశనే మృత్యౌ తుల్యబాహుళ్యయోరపి' విశ్వ. ఉదయమెల్లను = అభ్యుదయమంతయును, దుర్దిన + ఉన్నుఖంబు=దుష్టదినమునకు మోఁదుచూచునది-దుష్టదినములందలి కుత్సితవృత్తిచే అభ్యుదయము పొంద నెదురుచూచునది యనుట. ఉదయమెల్లను=ఉత్పత్తియంతయును, దుర్దిన=మబ్బు క్రమ్మిన దినమునకు, ఉన్నుఖంబు=మోఁదుచూచుచున్నదని భావము. 'మేఘచ్ఛన్నేహ్ని దుర్దినమ్' అమ. అనఁగా సూర్యుఁడు గనఁబడకుండ మేఘముపట్టి వర్షించుటచేత నదులు జలపూరితములగుచున్నవనుట. గతులెల్లక =నడకలన్నియు, కుటిలప్రకార=కుటిలపద్ధతులకు, కారణములు=హేతువులయినవి-ప్రవాహగతులెల్ల వంకరలుగా నుండునని భావము - అనఁగా నదులు వంకవంకలుగాఁ బవహించుననుట. ఉత్సేకంబులెల్లక =ఉద్రేకములన్నియు, భంగ ఆకులములు = అపజయములచే

నెరసినవి. మిట్టిపడి నిక్కుచూపి యపజయములపా లగుటయేకాని మఱేమిలేదనుట - ప్రవాహము పొంగివచ్చుట లన్నియు అలలతోఁ గూడియుండునని భావము. 'భఙ్గి స్తరఙ్గే రుగ్భేదే భేదే జయ విపర్యయే' విశ్వ.

నిలుకడ=స్థైర్యము, హులిక్కి = దబ్బఱ - మనస్సు నిలుకడలేదని యర్థము. నిలిచియుండుట యొన్నటికి లేదని భావము. 'బద్దునా బొంకునాఁగ దబ్బఱయనంగఁ,గల్లనాఁగ హులిక్కినాఁ జెల్లుఁ బేళ్లు, ధరనసత్యంబునకును' (ఆంధ్ర). తావులు=దేవావాసనలు, పొలసువల్కి=నీచువాసన వాసించును-స్థానములు నీచువాసించునని భావము. మత్స్యాదులు నదులందుండుటంబట్టి నీచువాసనయని తెలియునది. 'తావులన స్థలములొప్పును, దావులునా వాసనలకుఁ దగుఁబేళ్లు శివా' (ఆంధ్ర). ఇట్టి మాబోంట్లతోడి=ఇట్లుండెడు మావంటివారితో, అచలిత...స్థైర్యునకు—అచలిత= చలింపని, ఉత్తుంగ=ఉన్నతమయిన, స్థైర్యునకు=స్థైర్యముగలిగిన వానికిని, అలఘుమతికి = ఘనమయిన మనస్సుగలవానికి, అనఘగతికి=పాపరహితమయిన నడవడిగలవానికి, అభంగశీలునకు = భంగపాటులేని మంచివృత్తిగలవానికి, ఇట్టివాఁడయిన నీకు, చెల్మి = స్నేహము - సహవాసము, ఎట్లు పొసఁగు=ఏవిధమున పొందికపడును-పొందికపడదనుట. ఇట క్రమాలంకారము తెలియునది.

ప్రథమచరణాదులందున్న నీచాతినీచోపసరణత్వాదులకుఁ బ్రతిద్వంద్వులుగా అచలితోత్తుంగ స్థైర్యాదులు చెప్పఁబడెనని తెలియునది. అనఁగా మేము చలించువాండ్రము, నీవు చలింపనివాఁడవు మేము మహానీచులము, నీవు గొప్పవాఁడవు. మేము పాతిపోవువాండ్రము, నీవు స్థైర్యము చెడని వాఁడవు. మేము మందమతులము, నీవు గొప్పమతిగలవాఁడవు. మేము కుటిలప్రవర్తనముగల వాండ్రము, నీవు కుటిలప్రవర్తనము లేనివాఁడవు మేము భంగపడిన శీలము గలవాండ్రము, నీవు భంగములేని శీలముగలవాఁడవు. కాఁబట్టి యిట్టి దుర్గుణములుగల మాతోడ నిట్టిసుగుణగరిష్ఠుఁడవయిన నీ కేలాగునఁ బొందు పొసఁగును. ఎంతమాత్రము పొసఁగనేరదని భావము.

క. పుడమి నచలేంద్రు లెచ్చట, జడవాహిను లెచట నెచటి కీ సఖ్యము వినఁ జొప్పడదు పొడవడరు మీయెడ, నెడపక మారసము లెచటి కీ కెక్కు మహాత్మా!

అ. పుడమిన్=భూమియందు, అచల + ఇంద్రులు=పర్వతశ్రేష్ఠులు, ఎచ్చట=ఎక్కడ, జడవాహినులు=జలమయములయిన నదులు ఎక్కడనని యర్థము. అచలా + ఇంద్రులు=భూదేవేంద్రులయిన రాజులెక్కడ, జడవాహినులు=నీళ్లకడవలు మోయు పనికత్తియ లెక్కడనని యర్థాంతరము. ఎచటి సఖ్యము=ఎక్కడి స్నేహము, వినఁ చొప్పడదు = వినుటకే యుక్తముగాదు. పొడవు అడరు మీయెడన్=అతిశయము గలిగిన మీవిషయమై, ఎడపక=ఎడపడక, మారసములు=మాయనురాగములు, ఎచటి కెక్కున్=ఎక్కడికందుచున్నవి. మాయనురాగములు మిక్కిలి గొప్పవారగు మీ కెంత మాత్రము పట్టవని యర్థము. మిక్కిలి పొడవుచేత నొప్పుచుండెడు మీయందుఁ గ్రిందనుండెడు మా జలము లెక్కడి కెక్కఁగలవని యర్థాంతరము. మహాత్మా = పూజ్యుఁడయినవాఁడాయని యర్థము. పెద్దదేహముగల కోలాహలుఁడాయని భావము. జడశబ్దమునకు 'లడయో రభేదః' అను సూత్రముచే జలమని రూపాంతరము. అలం. విషమము.

ఉ. నా విని గట్టుజేఁడు వద కీ నంబున విన్నఁదనంబు దోఁప నో శైవలినీశిఖామణి ని కీ జంబు భవత్కమనీయకాంతిథా రావళిలో మునింగితి ద కీ యామతిఁ బ్రోవక సుళ్లఁ బెట్టెదో నీ వింకఁ గ్రుచ్చియెత్తి ఘన కీ నిర్వృతిఁ దెప్పలఁదేల్చెదో యన

అ. నాక = ఇట్లు శుక్తిమతి చెప్పఁగా, విని = ఆలకించి, గట్టుకేఁడు=పర్వతనాథుఁడయిన కోలాహలుఁడు, వదనంబునక =ముఖమునందు, విన్నఁదనంబు=దీనత్వము, తోఁపక = కనఁబడఁగా, ఓ శైవలినీశిఖామణి=ఓ నదీశిరోమణీ-శుక్తిమతీ, నిజంబు=నీమాటనిజమే, అయినను, భవత్ ...వలిలోక —భవత్ = నీదయిన, కమనీయ = ఒప్పమున్న, కాంతిధారా ఆవళిలోక = కాంతియొక్క ధారాప్రవాహపరంపరయందు, మునింగితిక = అడఁగితినని యర్థము. కమనీయమయిన కాంతిగల ప్రవాహపరంపరయందు నడంగితినని భావము. దయామతిక = కృపతోఁగూడిన మనస్సుచేత, ప్రోవక=రక్షింపక, సుళ్లక పెట్టెదో=నడుసుళ్లయందుఁ బెట్టెదవో-అనఁగాఁ జిక్కులంద్రుంచెదవో, లేక, నీవు, ఇఁకక =ఇఁకమీఁద, క్రుచ్చియెత్తి = క్రుచ్చికాఁగిలించుకొని, ఘననిర్వృతిక = గొప్ప సౌఖ్యమునందు, తెప్పలఁదేల్చెదో = తెప్పలఁదేలునట్లుగాఁజేసెదవో, అనక = అనికోలాహలుఁడు చెప్పఁగానని యర్థము. సుళ్లఁబెట్టెదోఅనుచోట సుడిగుండములలోఁబడవైచి ముంచెదవోయనియు, తెప్పలఁదేల్చెదో యనుచోట తెప్పలమీఁదఁదేలునట్లుగాఁదేలఁజేయుచున్నావోయనియు సారస్యము గ్రహించునది.ముంచిన ముంచును,తేల్చినఁ దేల్చు మను లోకోక్తి యిట భావితము. నీయొక్క ధారాప్రవాహరూపమయిన లావణ్యమునకు మోహితుఁడనయి యున్నవాఁడను. కనుక నన్నుఁజేపట్టి సుఖపెట్టెదవో లేక నిరసించి వ్యాకులపెట్టెదవో నీకే తెలియునని కోలాహలుఁడు చెప్పెనని తాత్పర్యము. ఇట నదీసంబంధులగు సుళ్లఁబెట్టుటయు తెప్పలందేల్చుటయుఁ బ్రతికూలనాయికాకృత్యములుగా నధ్యవసించి చెప్పుట తెలియునది. నదిప్రవాహమందు మునింగినవాఁడు సుడిగుండములోనైనఁ జిక్కుకొనును; లేక తెప్పఁదేలునట్లుగాఁ బయి నీఁదులాడు ననుట యిట యనుసంధించినాఁడు.

చ. వెలువెలఁబాతి శుక్తిమతి కి వెండియుఁ గొండలఱేనిఁ బల్కఁ న
గ్గలమగు పంచసాయకవి కారమునక నిజగౌరవోన్నతు
ల్దలఁపవు గాని మాదృశజ కిడస్థితిఁ దెప్పలఁదేలుచున్న మీ
కులగిరికోటిలోఁ గడు ల కి ఘుత్వము గాదె తలంచి చూడుమా. 134

అ. శుక్తిమతి, వెలువెలక పాతి=వెలువెలఁబోయి-వివర్ణతనొందియనుట, వెండియుక =మరల, కొండలఱేనిక =పర్వతనాథుఁడయిన కోలాహలునిఁగూర్చి, పల్కిక = ఇట్లుచెప్పుచున్నది-ఏమని యనఁగా, అగ్గలము=మిక్కుటము, అగు పంచసాయక వికారమునక =అయిన మన్మథవికారముచేత, నిజగౌరవ ఉన్నతుల్ =నీదయిన గౌరవమును ఉన్నతియును, తలఁపవుగాని=విచారించుకొనవుగాని, మాదృశజడస్థితిక =మాబోఁటి జడులయందునికిచేత, తెప్పలఁదేలుచున్నక =ఉద్ధరింపఁబడి ఆనందము నొందుచున్నచో - మాబోటిజడులతోఁ జేరియుండి చొక్కుచుండినయెడలననుట, మీకులగిరికోటిలోక = మీకులపర్వతముల సమూహములలో, కడు లఘుత్వముగాదె= మిక్కిలిచులకనగాదా, తలంచిచూడుమా = విచారించిచూడుమాయని యర్థము. నీగౌరవోన్నతులనఁగా నీపృథులత్వమును పాడవును విచారించుకొనక మాబోఁటిజలములందుఁ దెప్పలమీఁదఁ దేలుచుండుట పర్వతశ్రేణిలో చులకఁదనముగాదాయని యర్థాంతరము. కొండ నీళ్లలోఁ దేలుట యెంతయుఁ బొసఁగమి ప్రకటము గదా.జడులమయిన మేమెక్కడ!మిక్కిలి గొప్పవారయిన కులపర్వతముల వంశములోని మీరెక్కడ! ఇట్టిమీరు మాయందు నిలిచి మాప్రాపు గుడుచుచుంటిరేని మీబోఁటికి మిక్కిలి తక్కువపాటగు నని కలంగినచో విపర్ణతనొందుట ప్రసిద్ధము. అలం. శ్లేషమూలాభేదాధ్యవసాయము.

మ. మతిఁ గ్రీడారతి గల్గెనేని సకల క్ష్మాపుణ్యదేశాళిఁ గాం
చి తపస్సూన్నతి మెయిం గృశించి వనరా శిం జెందుమాభోంట్లను
ద్ధతిచేఁ గ్రమ్మఁగనేల నీకుఁ గఱవే తారుణ్యలావణ్య జృం
భితరంభాదినిలింపభామ లన భూ భృన్నాళి రాగాంధుఁడై. 135

అ. మతిక=బుద్ధియందు, క్రీడారతి=సంభోగక్రీడలయందలి యాసక్తి, కల్గెనేని=కలిగినయెడ, సకల...శాలిక -సకల=సమస్తమయిన, క్ష్మా=భూమియందలి, పుణ్యదేశాళిక=పుణ్యక్షేత్రసమూహమును, కాంచి = చూచి యని తపస్వినీపరమయినీ యర్థము. సమస్తపుణ్యభూమిప్రదేశములందు వ్యాపించి యని నదీపరమయిన భావము. తపఃస్ఫూర్తి మెయిక=తపస్సునొయొక్క స్ఫురణముచేత, కృశించి=సన్నగిల్లియని యర్థము.గ్రీష్మర్తువుయొక్క విజృంభణముచేత శుష్కించిన యని భావము. వనరాశిక=అరణ్యసమూహమును-సముద్రము నని భావము. చెందుమాభోంట్లు=పొందునట్టి మావంటి వారిని-అనఁగా తపస్స్వినుల ననుట - మావంటినదులనని భావము. 'వనేసలిలకానసే' అమ. ఉద్ధతిచేక=ఎగపుచేత, క్రమ్మఁగనేల = పయికొనసేల, తారుణ్య...భామలు-తారుణ్య = యౌవనము చేతను, లావణ్య = ముత్యపుసీరువలెఁ బ్రకాశించు దేహకాంతిచేతను, జృంభిత = నిక్కుచున్న, రంభాది = రంభ మొదలయిన, నిలింపభామలు = దేవతాస్త్రీలు, నీకుక, కఱవే = లేకున్నారా - ఉన్నారుగదా యనుట. అనక = అని శక్తిపతిచెప్పఁగా, భూభృన్నాళి = పర్వతశేఖరుఁడయిన కోలాహలుఁడు - రాజశేఖరుఁడని భావము. రాగాంధుఁడైక=కామాతురత్వముచేతఁ గన్నులుగానని వాఁడై. అలం. శ్లేషమూలాభేదాధ్యవసాయము.

సీ. అతనుభూతి ఘటింప క్ష్మదయ్యేనే చదలేఱు, సికఁదాల్చునింధాన క్ష్మచిత్రకునకు
వరవంశవైఖరి క్ష్మవదలెనే రవిసుతా,పతియైన డై తేయ క్ష్మభంజనునకు
వసులాభసంపత్తి క్ష్మమసలెనే జాహ్నవిఁ, జేకొన్నశంతను క్ష్మితిపమణికిఁ
గమలోదయఖ్యాతి క్ష్మదెమలెనే నానాన, దీకాంతుఁడయిన ర క్ష్మత్నాకరునకు

తే. వారి కే లాఘవమువచ్చె క్ష్మవనిత యెంత,మాఱుమసలెదు వట్టినే క్ష్మమనులు చాలు
నేలు నన్ని సతికమ క్ష్మలాలిపట్టు, ప్రబలతరదీర్ఘ భుజశాఖఁ క్ష్మబట్టుటయును.

అ. చదలేఱు సికఁదాల్చు=ఆకాశగంగను జటాజూటమందు ధరించిన, ఇంధానచిత్రకునకుక = అగ్నియే తిలకముగాఁగల శివునకు, 'తమాలపత్రతిలకచిత్రకాణి విశేషకమ్' అమ. అతను = అధికమయిన, భూతి=ఐశ్వర్యము, ఘటింపదయ్యేనే = ఒనఁగూడకపోయెనా - అనఁగా ఒనఁగూడినది గదా యని యర్థము. అతను=మన్మథునియొక్క, భూతి = భస్మము, ఘటింపదయ్యేనే = ఘటింపక పోయెనా-అనఁగా ఘటించినదని భావము. రవిసుతాపతియైన = సూర్యునికొమార్తెయైన కాళిందికి భర్తయగు, డై తేయభంజనునకు = శ్రీకృష్ణునకు, వర=శ్రేష్ఠమయిన, వంశవైఖరి = వంశవిస్ఫూర్తి, వదలెనే = వదలిపోయినదా - అనఁగా వదని పోలేదుగదా. శ్రేష్ఠమయిన వేణుగానవైఖరి గలవాఁడని భావము.జాహ్నవిక చేకొన్న=జహ్నుకన్యకయైన భాగీరథిని బరిగ్రహించిన,శంతనుక్షితిపమణికిక=శంతనుఁడనెడు రాజశ్రేష్ఠునకు, వసులాభసంపత్తి మసలెనే=ధనలాభసంపత్తి గలుగక పోయెనా-అనఁగాఁ గలిగినదిగదా యనుట. అష్టమ వసువయిన భీష్ముఁడు గలిగినాఁడని భావము. నానానదీకాంతుఁడయిన = సమస్తనదులకును పెనిమిటియయిన, రత్నాకరునకుక = సముద్రునకు, కమలోదయఖ్యాతి తెమలెనే=సంపదుదయప్రఖ్యాతి చలించెనా - అనఁగాఁ జలించి పోలేదు

గదా యనుట. లక్ష్మీదేవి పుట్టినదనెడి ఖ్యాతియున్నదని కాని, లేక కమలమనఁగా జలముగనుక జలపూరితోదయఖ్యాతి యున్నదని కాని భావము.

వారికిఁ, ఏ లాఘవముపచ్చెఁ =అనఁగా నదులయిన యాకాశగంగను, గాలిందిని, భాగీరథిని, ఇది యది యనక సమస్తనదులను, బరిగ్రహించిన శివుఁడు, శ్రీకృష్ణుఁడు, శంతనుఁడు, సముద్రుఁడు అనువీరి కేమి చిన్నతనము వచ్చినది-అనఁగా చులుకఁదనమేమియు రాలేదుగదా యనుట. వనిత= ఓశుక్తిమతీ, ఎంతమాత్రమసలెదు=ఎంతగాఁ బ్రతికూలభావము వహించుచున్నావు. వట్టినేమములు చాలుఁ =పనికిమాలిననియమము లింతటితోఁజాలును. ఏలునన్నుఁ అని=నన్నేలుకొమ్మని, సతి=శుక్తిమతియొక్క, కమలాలి=పద్మసమూహముగల, పట్టు=పట్టువస్త్రమును, తమ్మిపూఁబనిగల వస్త్రమునను, ప్రబలతర=మిక్కిలియు బలిష్ఠమయిన, దీర్ఘభుజాశాఖఁ =శాఖాసదృశమయిన దీర్ఘబాహువుచేత, పట్టుటయును=పట్టఁగానని యర్థము-పట్టు అనఁగా స్థానమునుగనుక శుక్తిమతీనది కమలములుగల స్థానముగలదియునియును గోలాహలపర్వతము బ్రబలతరదీర్ఘబాహుసదృశశాఖలు గలదనియును భావము. అలం. శ్లేషమూలవిశేషోక్తి "కార్యాజని ర్విశేషోక్తిస్సతి పుష్కలకారణే.'

ఉ. వేణి చలింపఁ గంపితన వీనమృణాలభుజాగ్రకంకణ
- శ్రేణి నటింప లోలశఫ రీనిబిరీసకటాక్షకాంతి వి
న్నాణము చూప హంసకగ ణక్వణనంబును మీఱ నైకత
శ్రోణివివర్జితాబ్జముఖ శోభితయై కడు సంభ్రమించినన్. 137

అ. ఇట కాముకగ్రస్తవిముఖస్త్రీపరముగను పర్వతనిరుద్ధనదీపరముగను నర్థద్వయము గ్రహించునది. వేణిచలింపఁ - వేణియనఁగా ఏటిపాయకును, పామువలె నల్లిన స్త్రీలజడకును బేరు. 'వేణీ ప్రవాహే సరితాం మేలనే కేశబన్ధనే, దేవశార్ఙ్గే' నానా. పాయయనెడి జడ కదలియాడఁగా, కంపిత...శ్రేణి—కంపిత=చలించుచున్నట్టి, నవీన=క్రొత్తయైన, మృణాల=తామరతూఁడులనెడు, భుజ=బాహువులయొక్క, అగ్ర=కొనలందు, కంకణ=జలబిందువులనెడు, కంకణ=కడియములయొక్క, 'స్యా త్కఙ్కణం వా స్తమాత్రశిఖరే కటకే జలే' నానా. శ్రేణి=పంక్తి, నటింపఁ =అల్లలాడఁగా, లోల...కాంతి-లోల=కదలుచున్న, శఫరీ=ఎగసిపడెడు చేఁపలనెడు, 'ప్రోష్ఠీ తు శఫరీద్వయోఃఁ' అమ. నిబిరీస=దట్టమయిన 'నిబిడం నిబిరీసం చ దృఢంగాఢ ప్రచక్షతే' వైజయ. కటాక్ష=క్రేఁగంటి చూపులయొక్క, కాంతి=ప్రకాశము, విన్నాణముచూపఁ =అందము గనఁబఱుపఁగా, భయముచే మిట్టిపడు బెదరుచూపులు గాన మిడిసిపడుచేఁపలుగా రూపించినాఁడని తెలియునది. హంసకము లనఁగా హంసలును కాలియండెలును. 'హంసకః పాదకటకః' అమ. హంసక=హంసలనెడు కాలియండెలయొక్క, గణ=సమూహముయొక్క, క్వణనంబులు=ధ్వనులు, మీఱఁ =అతిశయింపఁగా, నైకతశ్రోణి=ఇసుకదిన్నెలవంటి పిఱుఁదులు గలది-శుక్తిమతి, వివర్జిత=త్రిప్పఁబడిన, అబ్జ=తామరయనెడు-తామరవంటి, ముఖ=మొగము చేత, శోభితయై=ఒప్పుచున్నదై, కడుఁ =మిక్కిలి, సంభ్రమించినఁ =తత్తఱపడఁగా-మిక్కిలియు తొందరపాటు నొందఁగాననుట. దీనికి ముందటి పద్యములో నన్వయము.

నదీప్రవాహ మల్లకల్లోలపడఁగా, తామరతూఁడులిట్టట్టు నల్లలాడుటచే జలబిందువులు చెదరఁగా చేఁపలు మిడిసిమిడిసి పడి మినమినకాంతుల సొంపునెఱిపఁగా, హంసల గుంపులు రొదలు చేయఁగా, తామరలు తొఱుమాఱువడఁగా, మిక్కిలియు నాకులపడినదని యర్థము. శుక్తిమతీ నాయిక జడయల్లలాడఁగా లేఁదూఁడులంబోని చేతులు వడఁకుటచేఁ గడియములు చలింపఁగా, మిట్టి

పడు చేఁపలవలె కడకంటిచూపులు మిట్టిమిట్టిపొలయుచు చకచకకాంతులు చెలువుచూపఁగా, కాలి యందెలు మ్రోఁగఁగా, తామరపువ్వువంటి నెమ్మొగమును ద్రిప్పుకొని మిక్కిలి తొందరపాటు నొందినదని యర్థాంతరము. అబ్జమువంటి ముఖమును వివర్తితముచేయుఁగా మొట్టమొదట వేణి (జడ) చలించుచున్నది. పిదప చేతులతోవలదని యడ్డగింపఁగా కంకణములు(కడియములు) నటించుచున్నది. పిమ్మట మొగము త్రిప్పుకొనుటచేఁ గంటి నిండు చూపులుగాక కడకంటి బెదురుచూపులు చేఁపల వలె మిడిసి పొలయుచుఁ జకచకకాంతి విన్నాణము చూపుచున్నది. పిదప సంభ్రమించి యవ్వలి కడుగులిడఁ బెనఁగుటచే కాలియందియలు మ్రోఁగుచున్నది. ఇట్లు పెనఁగి కొంచెము పెడమరలు టచే, నిసుకదిన్నెలవంటి పిఱుఁదుల (సైకతశ్రోణి) యొఱపు చూపట్టుచున్నదని యిందలి విషయ ముల యనుక్రమము తెలియునది. మొదట మొగము ద్రిప్పుకొనుటయు, అంతకు విడువనిచో చేతు లతో నడ్డగించుటయు, దానికిని మాననిచో కడకంటిచూపులతో వలదని వేఁడుటయు, అందుల కును వీడనిచో నవ్వలికిఁబోవ నడుగులుపెట్టుటయు, పెనఁగులాడి పెడమఱలుటయు ప్రతికూలయగు నాయికయందు వర్ణించిన క్రమ మెంతయు స్వాభావికము.అలం. శ్లిష్టరూపకము. స్వభావోక్తియు.

మ. నిలువెల్లఁ నిరపాయశంబరమయో ఁ నేహంబునంబొంగు బ్రా
గలఁ గూలంకషగాఢగర్వనిధులం ఁ గాంతానుకూల్యంబుచేఁ
దలమే నిల్పఁగఁ బ్రాతికూల్యపరుషో ఁ ద్యత్ప్రౌఢిఁ గా కంచు న
య్యలఘుం డాస్యము జేవుఱింప నిజరూ ఁ పాటోపసంరంభియై. 138

అ. ఆ అలఘుఁడు = ఆ గొప్పవాఁడు - ఆ గొప్పశరీరముగల కోలాహలుఁడనియు నర్థము. నిలువుఎల్లఁ =దేహమాద్యంతము-స్వరూపమంతయు ననుట, నిర ... స్నేహంబునఁ —శంబరమనఁగా మాయయును జలమును, నిరపాయ=అపాయములేని, శంబరమయ=శంబరాసురునియొక్కయు మయునియొక్కయు, ఉస్నేహంబునఁ =వికాసముచేత, అనఁగా వారలమాయవంటి మాయచేత ననుట-లేక శంబరమయ=శాంబరీమయమయిన - అనఁగా మాయాత్మకమయిన, ఉస్నేహముచేత-మాయను బచరించుటచేతననుట,పొంగుతాఁగలఁ =ఉద్రేకించుచున్న భూర్తస్త్రీలను, కూలంకష... నిధులఁ -కూలంకష=గట్టును ఒఱయుచున్నదియు-అనఁగా పరిపూర్ణమయినదియు, గాఢ=దట్టమై నదియు, అగు, గర్వ=గర్వమునకు-అలక్ష్యభావమునకనుట, నిధులఁ -స్థానభూతలయినవారిని-అట్టి భూర్తస్త్రీలననుట,కాంత ఆనుకూల్యముచేఁ =పురుషులయొక్క అనుకూలభావముచేత, నిల్పఁగఁ = జవదాటనీయక నిలుపుటకు, తలమే=శక్యమగునా-కాదనుట. మతిదేనిచేత శక్యమన్నచో, ప్రాతి కూల్య=ప్రతికూలభావముచేత, పరుష=కఠినమయిన, ఉద్యత్ =ప్రకాశించుచున్న - స్ఫుటముగా నెఱపఁబడుచున్నయనుట, ప్రౌఢిఁ గాక =నేర్పుచేతనేకాని-ప్రతికూలముగాను బరుషముగాను నడ చుకొనెడు దిట్టతనముచేతనేకాని యనుకూలముగా నడచుకొన్నచో మేరయందు నిలువరు, అని, అంచుఁ =అనుచునని యర్థము. నదీపరముగా-నిలువెల్లఁ =పొడవాద్యంతము, నిరపాయ=వీడుటలేని-ఎడతెగనియనుట, లేక, నిరపాయ=అపాయములేని - అడ్డులేనియనుట, శంబరమయ, జలమయమైన, ఉస్నేహంబునఁ =వికాసముచేత, జలము మిక్కిలిగా నుల్లసిల్లుటచేత ననుట. పొంగుతాఁగల=పెల్లువ పెట్టఁజాలిన,కూలంకష=ఒడ్డులను రాచుకొనునట్టి-ఒడ్డులనురాచుకొనెడి ప్రవాహమయొక్కయనుట. గాఢ=దృఢమయిన,గర్వ=కావరమునకు,నిధులఁ =స్థానములయినవారిని,అనఁగాఁగట్టలుపొంగఁబ్రవ హించునట్టి యురవడిగల నదులననుట- ఇట నదీపరమున 'రాఁగల'నని లఘురేఫాదిగాను,స్త్రీపరముగ

'తాఁగల'నని శకటరేఫాదిగాను గ్రహించునది. కూలంకష = నదులమనెడి, 'కూలంకషా నిర్ఘృణీ' అమ. గాఢ=దృఢమయిన, గర్వ=అహంకారమునకు, నిధులక్ =స్థానములయినవానిని - అని బ్రౌన్ దొరగారు వ్రాయించిన టీకయం దర్థము వ్రాయఁబడియున్నది. కాని యీ యర్థము సమంజసము గాదు. కాంత=ఒప్పిదమయిన, ఆనుకూల్యంబుచేక్ =కూలానుసరణముచేత - గట్టులను బొందికగా ననుసరించిపోవుటచేత, నిల్వఁగక్ =నిలువఁబట్టుటకు-గట్టుల నతిక్రమింపక దానిననుసరించియే ప్రవహించునట్లు చేయుటకనుట, తలమే=శక్యమా, మఱి దేనిచేత శక్యమన్నచో, ప్రాతి...ప్రౌఢిక్ గాక—ప్రాతికూల్య=కూలమునకుఁ బ్రతియైనదానియందు-అనఁగాఅడ్డకట్టుటయందు-పరుషమయిన ప్రౌఢిచేతనే శక్యమగునుగాని యనుచు ననినదీపరమయినయర్థము. ఇటకోలాహలునికిఁగల 'అలఘు' విశేషణము రెండర్థములకును బొందయినది. అలఘుఁ (గొప్పవాఁ) డగుటచే నట్టి ధూర్తస్త్రీని జవదాఁటనీక నిలువఁబట్టఁజాలు ననియు, అలఘుఁ (గొప్పదేహముగలవాఁ) డగుటచే నట్టి పెద్దనది నడ్డకట్టఁజాలుననియుఁ దెలియునది. ఆస్యము=ముఖము, జేవుతింపక్ =(కోపముచే)ఎఱ్ఱవాఱుచుండఁగా, నిజ . సంరంభియై—నిజ=తనదయిన, రూప=పర్వతరూపమునొక్క, ఆటోప=విజృంభణమందు - ఆటోపమనఁగా ఉద్దేశ్యకార్యజాతవ్యగ్రత, సంరంభియై=త్వరగలవాఁడై - తన గొప్పస్వరూపము నొక్క పెంపును జూపఁద్వరగలవాఁడై యని స్త్రీపరమయిన యర్థమును. మఱియు ఆస్యమనఁగా పర్వతముఖము; అది జేగుఱుధాతువుచే మెఱయఁగానని పర్వతపరమయిన యర్థము. 'డొల్లిపడినట్టి జేగుఱుఁ గల్లువోలె' నని పర్వతసంబంధివర్ణనముల నరయునది. 'అడుగుమోపఁగ జేగుఱయిన తటులక్' 'జేగుఱు సెలయేటి' ననియుఁ బ్రయోగములు.

మఱి 'తాఁగ' శబ్దము ధూర్తస్త్రీవాచకము శకటరేఫాదియగుటకు 'అంతులు మీఁదుమిక్కిలిగ తాఁగతనంబున దొమ్మిచేసి' (భీ-ర-ఆ.) నదులు నిలువెల్ల జలమునిండఁగా గట్లకు లోనుగాక పొంగి ప్రవహించుటయు దాని నడ్డకట్టులచేఁ బొంగనీక యూఁగుటయు, పర్వతములు నదీప్రవాహముల నడ్డగించుటయు గైరికధాతువగు జేగుఱు గలిగియుండుటయు ప్రకటములు. 'నిజరూపాటోప' అనుచో కాముకపరమున తన సౌమ్యభావముగాక శక్త్యాదిప్రయుక్తమయిన తన పౌరుషస్వరూపమని తెలియునది. 'నారూపుఁజూపెద' 'నారూపు దెలియవు' 'ఉన్నరూపెఱుంగఁడు' ఇత్యాది ప్రయోగములం దెలియునది.

'పొంగు...నిధులక్' అనుచో ధూర్తస్త్రీపరముగా 'పొంగు తాఁగలఁ గూలంకష... నిధులక్' అనియు ఉద్వేలనది పరముగా 'పొంగుతాఁగల గూలంకష...నిధులక్' అనియు పాఠము గ్రహించునది. ఈ రెండర్థములకును పాఠమునందు 'తాఁగల' కు పరముగానున్న అర్థబిందువు యొక్క సద్భావాభావములవలని భేదము తప్పఁ దక్కినయొడల సామ్యమే. 'కూలంకష' శబ్దము మొదటి 'క' కారమునకు స్త్రీపరమున ద్రుతపూర్వక మగుటచే 'గ' కారమును, నదీపరమున కర్మధారయమగుటచే గసడదవాదేశవిధిచొప్పున 'గ' కారమునుఆదేశమని తెలియునది. ఈపాఠముచేతఁ గాక మఱియొక తీరున రెండర్థములును బొసఁగవు. అర్థబిందు సద్భావాభావభేదమును రేఫలఘుత్వాలఘుత్వభేదమును వ్యర్థికవనంబున నిరాకరింపక తీఱదు. ఇందే 'జెడఁగారుదరుల (దఱుల) యొప్పిదమును' మొదలగువానివలన రేఫభేదనిరాకరణము తెలియుచున్నది. మఱి 'విని యతనిం దలపైనిడి, కొని యేఁగినియమికి' (రాఘవపాండ) ననుచో నర్థబిందుభేదనిరాదరణమును జూపట్టెడి. అయినను గొందఱు 'ఏగి' సబిందుకముగాఁ జెప్పెదరుగాన యిది నిదర్శనముగాకపోవచ్చును; ఎట్లయినను నిట యర్థద్వయానుగుణ్యమునకు 'గూలంకష' యని గకారాదిగనే పాఠము గ్రహింపవలసినదిగాన 'ఒక దన్వి' యనుటయు నిట్లే సాధువుగా నెన్నఁదగియున్నది. వ్యాకరణైకశరణులగు

వారు రెండర్థములందును 'రాగలకూలంకష' అని పాఠము గ్రహించెదరు. అపుడు 'పొంగురాగల' అనగా ఉద్రేకించునట్టి అని రెంటను అర్థము. కాని యిది విరసమును గవితాశ్లేషసంపత్తికిఁ బ్రతికూలమును నగును. కాన కవిహృదయమునుగాదు. సోమకవ్యాదివ్యాఖ్యాతల కభిమతమునుగాదు.

వ. నెట్టన నాగట్టుదొరపట్టి యెట్టకేలకు మట్టుమీఱి గుట్టునం బట్టరాని తమకం బునం దట్టువడి కట్టలుకం గట్టలువడ నేయు కట్టిఁడివమరుని యంపసెలకట్టియల బెట్టునం బుట్టు బెట్టిదపు నొప్పి దొట్టి దట్టంపునిట్టూరుపుఁబొగలు నిగుడుసోగ సునం దగులు మొగులు తెగలరచ్చల నచ్చటం బెచ్చు పెరుఁగుజొంబూనదాంబుజ కదంబ కాలంబి కాదంబ కాడంబరంబులు వారించుచు రాకరాకలం బైకొను కోకారిసెకసోఁకులం బ్రాఁకిన యూకారపాండిమంబునలువునం జెలువలరు కలువచెలి చలుపవన్నెల నెలకొన్నవెన్నెల వెల్లువల నుల్లోలకల్లోలమాలికా దోలికాకేళికాచతురచక్రబాలికాజాలంబుల మేలంబులఁ దూలించుచుం దమిఁ గొలుపు నగ్గలపువలపునం గల యలపునం బొడముడగ్గుత్తికఁ దడఁబడ నుడువు నుడువులవడువున మెఱయు సరయుచంక్రమణ చలదుపలఫలకమిలదలఘుతర ఘుమఘుమార్భటి నికటతట విటపివిటపచ్ఛటారటదపారకీర కిన్నరమిథునాదులం జదల మెదలంజేయుచుఁ దన యవార్యభావగౌరవంబు కల్లోలినీరయునివార ణంబునుం గామోపభోగసమయసముచితవిజనతాకారణంబునుఁ, గందర్పబల సంబాధబాధావధీరణంబునుంగాఁగ మాటిమాటికిం గూటములం బాటింపుమని యబ్బోటిపదంబులం బడినవడువున నడుగున వ్రాలి యడ్డగించి యలముకొని చెంగల్వతావులు చెదర వేణిఁ దెమలించుచు మకరికలు నులియ గండపాలి నొక్కుచు మధురామృతంబులువడయం బలుతెరసొబగులానుచు నూక్తికంబులు జడియం బయోధరస్థలులం బట్టుచు విశదాంశుకాంతస్థితి దొరలంగ నతివివుల పులినజఘనారోహంబుల నుత్పలపత్రంబులు నెఱవుచుం దనివి లేక దద్దయు నా గద్దతి యమ్మద్దరాలిం బెద్దయుం బ్రొద్దు నిరోధించుసమయంబున. 139

అ. ఆ గట్టుదొరపట్టి=పర్వతరాజకుమారుఁడయిన యా కోలాహలుఁడు, నెట్టన=అనివార్యముగా, ఇది రూపాంతరము. 'నెట్టనముగనని యుండుటంబట్టి ద్రుతాంతముగా'దని శబ్దరత్నాకరము. ఎట్టకేలకున్=తుదకు, మట్టుమీఱి=మితిమించినదయి, గుట్టునన్ పట్టరాని = రహస్యమున నిలువఁ బట్టఁగూడని-వెలిపుచ్చక గోప్యముగా నుంచుకొనఁగూడని యనుట, తమకంబునన్=తమిచేత-కామాతురత్వముచేత - అభిలాషయందలి లొందరచేత ననుట, తట్టువడి=కొట్టువడి - అట్టితమికి మిక్కిలియు లోనయి, ఒకదానిచే తట్టువడుటయనఁగా దానికి శీఘ్రముగా మిక్కిలియుఁ గ్రిందుపడుట. కట్టలుకన్=మిక్కుటమయిన కోపము చే (ఇదిమరునిసంబంధించినది.) కట్టలువడన్=మోపులయిపడునట్లుగా, ఏయు=ప్రయోగించుచున్న, కట్టిఁడిమరుని=కఠినుఁడయిన మన్మథునియొక్క, అంపసెలకట్టియలు=అంపకోలలయొక్క-అనఁగా శరకాండములయొక్క, బెట్టునన్=పటిమచేత, పుట్టు బెట్టిదపు నొప్పి=పుట్టెడిమిక్కుటమయిన బాధ, దొట్టి=వ్రస్తాప్తించి, దట్టంపునిట్టూరుపు పొగలు నిగుడుసోగసునన్=దట్టమయిన నిట్టూరుపు ధూమములు వ్యాపించినతీరుగా - వ్యాపించినవో యనునట్లుగా ననుట.

తగులు మొగులు తెగల రచ్చల్ =తనయందలి మేఘసమూహములయొక్క సమ్మర్దముల చేత, అచ్చట్ = ఆశు క్తిమతీనదియందు, పెచ్చు పెరుఁగు=అతిశయించుచున్న, జాంబూనద అంబుజ=బంగారు తామరలయొక్క, కదంబక = సమూహమును, ఆలంబ = అవలంబించిన, కాదంబక = కలహంసలయొక్క, ఆడంబరములు = విజృంభణములను, వారించుచుఁ = నివారించుచు - అనఁగాఁ గోలాహలుఁడు తనకు విరహోద్రేకముఁజేయుచున్న శు క్తిమతీ సువర్ణకమలములందు విహరించుచున్న హంసలయాడంబరములను తన నిశ్వాసధూమములో యన్నట్లున్న తనయందలి మేఘమాలిక చేత నివారించినాఁడని యర్థము. మేఘములకును హంసములకును విరోధము ప్రకటము. అలం. ఉత్ప్రేక్ష.

రాకరాకల్ -రాకయఁగా పున్నమ. పున్నమలువచ్చుటల చేత = పున్నమలువచ్చినపుడెల్లనను ట, పైకొన =క్రమ్మచున్న, కోకారి=చంద్రునియొక్క, సెక = సెకలయొక్క, సోఁకులఁ =అంటుకొనుటల చేత, 'వెన్నెలవిరహికి వేఁడి'యని కవిసమయము.

'చన్ద్రిఃచణ్డకరాయతే'

వికిరతి హిమకైరవరశ్మిమిందు ర్మయూఖైఃత్వమపి కుసుమ బాణాఁవజ్రసారీకరోషి' శాకుంత.

ప్రాఁకిన=వ్యాపించిన,ఆకారపాండిమంబునలువునఁ = మేనియొక్క తెల్లఁదనమురీతిని-విరహము చేమేనికిఁగలిగినవెలుకఁదనమో యనునట్లుగా,చెలువుఅలరు=ఒప్పుమీఱుచున్న, కలువచెలిచలుప=చంద్రకాంతశిలలయొక్క,వన్నెలఁ =కాంతుల చేత, నెలకొన్న =కలిగిన, వెన్నెలవెల్లువలఁ =చంద్రికాప్రవాహముల చేత-చంద్రకాంత శిలకాంతి ప్రసారమనెడు వెన్నెల ప్రవాహము చేతననుట. ఉల్లోల... మేలంబులఁ —ఉల్లోల=ఉప్పొంగుచున్న,కల్లోలమాలికా =శు క్తిమతీనదియొక్క అలలవరుసలనెడు, డోలికా=తొట్లయందలి,కేళికా =క్రీడయందు, చతుర =ప్రవీణములయిన, చక్రవాకస్త్రీలయొక్క, జాలంబుల=సమూహములయొక్క, మేలంబులఁ =పరిహాసములను, తూలించుచుఁ = భంగపఱుచుచు-అనఁగా శు క్తిమతీనది జలతీరంగ మాలికలయందుఁ మూఁగుచున్నవై తనకు విరహోద్దీపనము చేయుచున్న చక్రవాకస్త్రీలను పూర్ణిమాచంద్రునియొక్క కాఁకలుసోఁకుట చేత వ్యాపించిన తనయొక్క విరహపాండిమమో యన్నట్లున్న చంద్రకాంతశిలా కాంతులనెడు వెన్నెలల చేతఁదిరస్కరించినాఁడనుట. ఇక్కడ వెన్నెలలకును జక్రవాకములకును విరోధము తెలియునది. అలం.ఉత్ప్రేక్ష.

తమిగొలుపు=అభిలాషను పుట్టించెడి, అగ్గలపువలపునఁ =మిక్కుటమయిన మోహమువలన,కలఅలపునఁ =కలిగినట్టి ఆయాసము చేత, పొడము,=పుట్టిన, డగ్గుత్తికఁ =గద్గదస్వరము చేత, తడఁబడనుడువు=తొట్రుమాటుగాపలికెడు, నడుఝలనడువునఁ =పలుకులరీతిని-పలుకులోయనునట్లుగా ననుట. మెఱయు=ప్రకాశించుచున్న,సరయు=వేగముతోఁ గూడుకొన్నట్లుగా, చంక్రమణ=చెంగలింపుల చేత, చలత్ =కదలుచున్న-దొరలుచున్న యనుట.ఉపలఫలక=పలకలవంటితావులతోడ'పాషాణప్రస్తరప్రాయోపలాశ్మానశ్మలాదృషత్' అమ. మిళత్ =కూడుకొనుచున్న, అలఘుతర=అధికమయిన, ఘుమఘుమ ఆర్భటి=ఘుమఘుమయనెడుధ్వని చేత,నికట=సమీపమందలి,తట=శు క్తిమతీతీరమందలి విటపి=వృక్షములయొక్క, విటపచ్ఛటా=శాఖాసమూహమందు, రటత్ = రొదసేయుచున్న, అపార=అంతములేని, కీరకిన్నర మిథునాదులఁ = శుకదంపతులు కిన్నరపక్షి దంపతులు మొదలయినవానిని, చదలఁ = ఆకాశమందు, మెదలఁ చేయుచుఁ = తిరుగునట్లుగాఁ జేయుచు, అనఁగా శు క్తిమతీతీరవృక్షశాఖలందు రొదసేయుచును విరహోద్రేకమును జేయుచున్న కీరకిన్నర పక్షి మిథునములు మొదలయినవానిని, శు క్తిమతియందలి మోహాతిరేకము చేత డగ్గుత్తికపడి పలికెడి తనపలుకులో యన్నట్లుగా

నున్న దొర్లిపడు తాల చప్పుళ్లిచే బెదరుకొని పయికగసిపోవునట్లు చేసినాఁడనుట. ఇక్కడ శిలా పతనజాతక్షుమక్షుమార్భటికిని బత్తులకును ప్రాతికూల్యమని శేలియునది. అలం. ఉత్ప్రేక్ష.

తనయహార్యభావగౌరవంబు=తనయొక్క పర్వతభావము చేతనయిన దుర్భరత్వమునని యర్థము. 'అహార్యధరపర్వతాః' అమ. హరింపఁదగినది హార్యము. హార్యముగానిది అహార్యము. అనఁగా సజాతీయ విజాతీయముల చేతఁ దిరస్కరింపఁబడని దనుట. ఈవిధమయినభావమునొక్క, గౌరవము=అతిశయము. 'సజాతీయైర్విజాతీయైరతిరస్కృతమూర్తిమాక్ । యావద్రసంవర్తమానస్థాయీభావఉదాహృతః' అనియున్నదిగనుక స్థాయిభావమని యర్థాంతరము. కల్లోలినీ=శుక్తిమతీనదియొక్క, రయ=ప్రవాహవేగమునొక్క, నివారణంబును=నివారకమైనదియును, కామోపభోగసమయ=సంభోగకాలమునకు, సముచిత=తగినట్టి, విజనతా=ఏకాంతస్థితికి, కారణంబును=హేతువయినదియు, కందర్పబల=మన్మథబలమునొక్క, సంబాధ=సమ్మర్దమును చేసినయిన, బాధా=వ్యథకు, అపధీరణంబును=తిరస్కారకమయినదియు, కాఁగిళ్ళ=అవుచుండఁగా - తనశృంగారస్థాయిభావ పుతిశయింపఁగా, ఆశుక్తిమతీకాంతనుబట్టి యడ్డగించుటయు నాపడఁతితోడ సంభోగమునకు నేకాంతము నేర్పఱచుటయు, మన్మథబలములగు శుకకోకిలాదులబాధను నిరాకరించుటయుఁ జేసినాఁడని యర్థము. తాను పర్వతమగుటచే పొడపును వెడలుపును గలిగియుండుటవలన మహానది నడ్డగింపనేర్చినవాఁడనియు, తనపయిఁ యేకాంత మొనగూర్చినదనియు, తనయందలి మేఘమాలికలు చంద్రకాంత శిలాకాంతులు ఉపలక్షుమక్షుమార్భటి మొదలయినవానిచే మన్మథుని బలంగములగు శుకపికాదుల రొదలు వారించినాఁడనియు నర్థము. అలం. శ్లేషానుప్రాణిత రూపకము.

మాటిమాటికిన్=సారెసారెకు, కూటములం పాటింపుము అని=కలయికల చేత ఆదరింపుము అని, అబ్బోటిపదంబులన్ పలికినపడువునన్=ఆశుక్తిమతియొక్క పాదములందుఁబడినట్లుగా, అడుగునన్ ప్రవాలి=జలాధః ప్రదేశమునందు ప్రవాలి-అడుగనఁగాపాదమునుగనుకనిక్కడఁ జమత్కారముగ్రహింపవలయును. జలము లోఁతునకుఁబడినదై, తనకూటములన్=శిఖరములను, పాటింపుము=చేపట్టుము. శిఖరములందుఁబ్రవహించుచున్నాఁడని నదీపరమయిన యర్థము నదిలోఁతునకు ప్రవాలిప్రవాహము రుట్టునకు శిఖరములఁ దెచ్చినాఁడని గ్రాహ్యము. అడ్డగించి అలముకొని=నిరోధించి కాఁగిలించుకొని, చెంగల్వతావులుచెదరన్ వేణిన్ తెమలించుచున్=చెంగల్వపువ్వుల వాసనలుచెదరిపోవునట్లుగాజడనుబట్టి కదలించియని యర్థము-చెంగలువలుండెడు స్థలములు నలఁగిపోవునట్లుగాఁ బ్రవాహము పారలఁజేసినాఁడని యర్థాంతరము. మకరికలు నులియన్=మకరికాపత్రరచనలు చెదరిపోవునట్లుగా, గండపాళిన్ నొక్కుచున్=చెక్కులు నొక్కుచుననియర్థము. మొసళ్లు ఒత్తుడుపడునట్లుగా, గండశిలల నొక్కినాఁడని యర్థాంతరము. మధుర అమృతంబు పడయన్ పలుదెర సొబగులు ఆనుచున్=మధురమయిన యమృతమును గ్రోపించుకొనుకు అధరము చెలువముల నానుచు-అనఁగా నధరపానము నేయుచుననుట. పలుదెర అనఁగా పంటికితెర అనఁగా రదచ్ఛదమయిన అధరము. ఇట పంటియొక్క తెర యని తత్పురుషము. మధురామృతమనగా మధురజలమును-ఆజలమును బొండుకొనుకు, పలుదెర సొబగులు ఆనుచున్=బహువిధములయిన యలలయొక్క చక్కందనములను గ్రహించినాఁడని యర్థాంతరము. ఇట పలుతెర కర్మధారయము. మూర్తికంబులు=మూర్తులు, జడియన్=చిట్లిపడునట్లుగా, పయోధరస్థలులు=కుచప్రదేశములుఅంటుచుననియర్థము. 'తరుణీస్తనవీరాజతేమణిహారావలిరామణీయకమ్' అన్నట్లు, మూర్తెములహారములు గుబ్బలపయిం బొలుపుగుమికొనుటచే నిట్లు చెప్పంబడెను. శుక్తిమతి

యంబలి మాక్తికములు చెదరునట్లుగా జలము లున్నపట్టుల నంటినాఁడని యర్థాంతరము. శుక్తిమతి యను నామమన్వర్థముగా నానది మత్స్యములకుఁ బట్టగుట తెలియుచున్నది. అలం. శ్లేషమూల రూపకము.

విశద...నెఱపుచుక్ — విశద=శుభ్రమయిన, అంశుక=వస్త్రములయొక్క, అంత:స్థితి=లోపల నుండుట, తోరఁబంగిన్ =కలంగునట్లుగా, వస్త్రము చేమలుఁగుపడియున్నది బయలుపడునట్లుగానుట. అతివిపుల = మిక్కిలివిశాలమయిన, పులిన=ఇసుకదిన్నెలవంటి, జఘన=కటిస్థల మందలి, ఆరోహంబులన్ =ఎక్కటములతోడను, కటిస్థలములపయిని భాగములతోఁగూడ ననుట. ఉత్పలపత్రంబు=ఉత్పల పత్రములనెడు నఖక్షతవిశేషములను, నెఱపుచుక్ =పర్వఁజేయుచుననియర్థము. ఉత్పలపత్రిమనఁగా సంభోగకాలమున నితంబమునపయినిజేయు నఖక్షతము. 'భవేదుత్పలపత్రింతు తద్ధ్యేస్త్రీనఖక్షతే' విశ్వ. 'శంభోస్తుమణిమాలాస్యాత్కపోలే చన్ద్రికేఖికా, నితమ్బేచోత్పలం పత్రం స్థానే శంఖ పదం స్మృతమ్' రతిరహస్యము. 'చెలువుఁ డుత్పలపత్రముఁ బిఱుందున నుంప, నవని లాంగలరేఖ నమరెనని యమ' నని రాజశేఖరచరిత్రము. విశదాంశు =తెల్లనికిరణములుగల చంద్రునివలె 'విధుస్నుధాంశు శ్శుభ్రాంశు రోషధీశోనిశాపతిః' అమ. కాంత=రమ్యమయిన, స్థితి=ఊనికి, లేక 'విశద+అంశుక = శుభ్రవస్త్రములయొక్క, అంత=రమ్యమైన (మృతౌవవసితే రమ్యే సమాప్తావన్త ఇష్యతే' అమ. స్థితి=ఊనికి-ఆస్థితివంటి స్థితియని నిదర్శనాలంకారము. తోరఁబంగిన్ =కలంగునట్లుగా, అతివిపుల = మిక్కిలి విరివియైన, పులినజఘన=జఘనము వంటి యిసుకదిన్నెలయందలి, ఆరోహంబులన్ ఎక్కటల చేత, ఉత్పలపత్రంబులు నెఱపుచుక్ =నల్లగలువరేకులను వ్యాపింపఁజేయుచును - నదియందు నల్లగలువలరేకులను జెల్లచెదరుగావించుచునని యర్థాంతరము. తనివిలేక =తృప్తినొందక, తద్దయున్ = మిక్కిలియు, ఆగద్దఱి=ఘూర్తుఁడయిన యాశోలవాలుఁడు, ఆముద్దరాలిన్ =ఆశుక్తిమతీకాంతను, పెద్దయుంబ్రొద్దు=తడవుసేపు, నిరోధించు సమయంబునన్ = అడ్డగించియున్న సమయమందు - ఈ పద్యమునకు ముందటి పద్యముతో నన్వయము. అలం. ఉక్తము.

ఉ. ఓవసుధామహేంద్ర కరుణోదధి యీతఁడ వేల ప్రోవ రా
వే వసుభూప యంచు నెలుఁగెత్తి వెసన్ మొఱవెట్టుచాడ్పునన్
శైవలినీరవం బెసఁగ శైవలిసీనినదంబుకన్న ము
న్నావిలభూరివారి విహగారవగౌరవ మెచ్చె నెల్లెడన్. 140

అ. శైవలినీరవంబు=శుక్తిమతియొక్కధ్వని, ఓవసుధామహేంద్ర=ఓభూలోకదేవేంద్రుఁడా, ఈవిశేషణముచే నింద్రుఁడు పర్వతముల భేదించున ట్లీవు నీపర్వతమును భేదింపనర్హుఁడవనిభావము వ్యంజితము కరుణోదధి=దయాసముద్రుఁడా, దీనిచే ఆర్తరక్షణ మవశ్యమనుట సూచితము. వసు భూప=వసురాజా, ఈతడవు ఏల=ఈజాగెందుకు, ప్రోవన్ రావే=రక్షింపరమ్మా, అంచున్ =అనిపలుకుచు, ఎలుఁగెత్తి=పెద్దగొంతుచేసికొని, వెసన్ =శీఘ్రముగా, మొఱవెట్టుచాడ్పునన్ = కయ్యిడుచున్నట్లుగా, ఎసఁగెన్ =అతిశయించెను. శైవలినీనినదంబుకన్నన్ = మున్న = నదియొక్కధ్వనికంటె ముందుగా, ఆవిల...గౌరవము — ఆవిల=కలఁకనొందిన, భూరి=అనేకములయిన, వారివిహగ=జలపక్షులయొక్క, ఆరవ=ధ్వనులయొక్క, గౌరవము=అతిశయము, ఎల్లెడలన్ =అంతటను-అన్నిదిక్కులనుట, ఎచ్చెన్ =అధికమాయెను. వసుధామహేంద్ర, కరుణోదధి యనువిశేషణములచే ప్రళ్హోపయుక్తములయిన పర్వతభంజన సామర్థ్యమును రక్షణశీలత్వమును రాజునందు సూచితములు.

అలం. ఉత్ప్రేక్ష.

మ. కలగుండై నెల వేది యిట్లు వరటాకారండవాదిద్విజా
వళి ఘోషించుటకన్న మున్ను గిరిరాగ్రడ్వ్యావిద్ధకల్లోలినీ
సలిలోపప్లుతభూజనుల్ నిజనివాసక్షేమసంశూన్యులై
కలఁకన్ ఘూర్ణిలుఘోష మొక్కమొగి దిక్చక్రంబులం గ్రమ్మినన్. 141

అ. వరటా...ద్విజావళి—వరటా=ఆఁడుహంసలును, 'హంసస్యాపి ద్వరటా' అమ. కారండవ=కన్నెరేడుపక్షులును, ఆది=మొదలయిన, ద్విజ+ఆవళి=పక్షులయొక్క సమూహము, శకుంతిపక్షి శకుని శకుంతశకునద్విజాః' అమ కలగుండై=కలఁతనొంది - గజిబిజియై, నెలవుఏది = వాసస్థలమువిడిచి, ఇట్లు=ఈవిధమున, ఘోషించుటకన్న మున్న=రొదసేయుటకంటె ముందుగా, గిరి...భూజనుల్—గిరిరాట్=కోలాహలుని చేత, వ్యావిద్ధ=మరలింపఁబడిన, కల్లోలినీ=శుక్తిమతి యొక్క, సలిల=ఉదకము చేత, ఉపప్లుత=ముంపఁబడిన, భూజనులు=భూమియందలి మనుష్యులు, నిజ... సంశూన్యులై—నిజనివాస=తమగృహములందలి, క్షేమ=నిలుకడ-ఊనికి, సంశూన్యులై=మిక్కిలియు లేనివారై, కలఁకన్=కలఁతచేత-భయమున విరవిరఁబోవుటంజేసి యనుట. ఘూర్ణిల్లు=గుబ్బటిల్లునట్టి, ఘోషము=పెనుధ్వని, ఒక్కమొగిన్=ఒక్కసారిగా, దిక్చక్రంబులన్=దిగ్వలయములందు, క్రమ్మినన్=ఆవరింపఁగా, దీనికి ముందటిపద్యముతో నన్వయము. ఇటశుక్తిమతి ఘోషముకన్న మున్ను వరటాకారండవాది ఘోషము లెసఁగెననుటచే వరటాదులసంక్షోభము తొలఁతను పిదపశుక్తిమతీసంక్షోభమును గలిగెనని తెలియునది. వరటాది ఘోషముకంటెముందుగా భూజనఘోషము దిక్చక్రములను గ్రమ్మెనటచే, దిక్చక్రములం గ్రమ్మునంతటిజనఘోషము పర్వుటకుమూలమయిన నివాసక్షేమసంశూన్యత యత్యంతమయినదియు, అందులకుమూలమైనకల్లోలినీసలిలోపప్లుతి యపారమయినదనియుం దాసిచే నిరోధకమయిన కోలాహలుని ప్రమాణమతిమాత్రమయినదనియుఁ దెలియునది. అలం. శ్లేషమూల రూపకము.

మ. విని యాఁఅంతు దురంతశైలమథనాక్షోభవిర్భూతసింధూద్ధత
ధ్వనియో కాక మహోదకప్రళయసంక్రాసంబు లోకాళి బై
కొని కారించెనొ యీసుదుస్సహమహాకోలాహలోద్వృత్తి కే
మి నిమిత్తం బని భర్త లోకభరణోక్తేష్మంబు వాటింపఁగాన్. 142

అ. భర్త=వసురాజు, విని=ఆఘోషమును విన్నవాఁడై, ఆఅంతు = ఆఘోషము, దురంత... ధ్వనియో-దురంత=అంతములేని, శైల=మందరపర్వతము చేత, మథన=చిలుకుటవలన, ఆవిర్భూత = పుట్టిన, సింధు=సముద్రమునొక్క, ఉద్ధత=చిమ్మిరేఁగిన, ధ్వనియో=ఘోషమో యని యర్థము కోలాహలపర్వత బాధవలన ఆవిర్భవించిన, సింధు=శుక్తిమతీ నదియొక్క ధ్వనియో యని యర్థాంతరము. కాక=లేక, మహో...క్రాసంబు-మహోదక=బ్రహ్మాండము నావరించియున్న మహాజలమువలని, ప్రళయ=నాశమునుగూర్చి కలిగిన, సంక్రాసంబు=గొప్పదిగులు, లోక+ఆళి=జగజ్జాలమును, పైకొని=ఆక్రమించి, కారించెనో=బాధించెనో యని యర్థము. శుక్తిమతి మహాజలము నేయుప్రళయమువలని భయము, లోకాళిన్=జనసమూహమును, ఆక్రమించి బాధించెనో యని యర్థాంతరము. సుదుస్సహా... ద్వృత్తికిన్—సుదుస్సహా=మిక్కిలి సహింపనలవిగాని, మహత్=మిక్కిలి యధికమయిన, కోలాహల=ఈకలకలధ్వనియొక్క, ఉద్వృత్తికిన్=ఉద్రేకమునకు, ఏమినిమిత్తంబు=ఏమిహేతువు అని యర్థము. కోలాహలుని యుద్వృత్తికేమినిమిత్తమని యర్థాంతరము. అని=విచారించి, లోకభరణోక్తేష్మంబు= జన సంరక్షణమందలి యుల్లాసము, పాటింపఁగన్=కయికొనఁగా-లోకమును రక్షింపవలయునని ప్రయ

త్మ మున నుల్లసిల్లఁగాననుట. ఇచట గోలాహలపర్వత వృత్తాంతమును దెలియని వసురాజయొక్క వచనమందు శ్లేషభంగిచేఁ దద్వృత్తాంతద్యోతకమయిన సత్యవాక్యత్వము స్ఫురించుచున్నది. భర్త యను విశేషణమువలన భర్తగావునఁ బో లోకభరణమునం దుస్మేషము వహించినాఁడని యాశయము. ఇట భర్తృశబ్దాదులచే లోకభర్తయు మందరపర్వతోద్ధారకుఁడు నగు విష్ణువృత్తాంతము సమారోపితముగాన సమాసోక్తి.

క. నానాజనపద కటక స్థానాశ్రయ లాక్షణంబ నే చనుదెంచి వసు
స్థానాథుఁ గాంచి పలికిరి, దీనానూనానులాప నే దీపితభయులై. 143

అ. నానా...శ్రయులు—నానా=సమస్తమయిన, జనపద=గ్రామములయొక్కయు, 'జనో గ్రామే జనపదః' నానా. కటక = పట్టణములయొక్కయు, స్థాన = స్థలములను, ఆశ్రయులు = ఆశ్రయించినవారు-అనఁగానందుఁగాపురమున్నవారు, ఆక్షణంబె=అపుడే, చనుదెంచి=వచ్చి,వసుస్థానాథుఁగాంచి=వసురాజునుజూచి, దీన...భయులై-దీన=కొఅడిన, అనూన=అధికమయిన, అనులాప=ముహుర్భాషణముల చేత-అనఁగా ఆడినమాటలే ఆడుటలచేత, దీపిత=ప్రకాశితమగుమున్న, భయులై=భయముగలవారై, పలికిరి=ఇట్లుచెప్పిరి. అదియేమనఁగా

సీ. ఇష్టకృత్యము నిర్వహించుఁగాని దినంబు, శుచి మలీమసగతుల్ నేసూపవెఱచు
దాక్షిణ్యమువహించితనరుఁగాని సదాగ, తి రజోభరభ్రాంతినేదిరుగవెఱచు
జగతికిఁ దేజంబునేసమకూర్చుఁగాని మి, త్రుండు చండకరశక్తినేదొడరవెఱచుఁ
గొలుచునాయమె చూపి నే నిలుచుఁగాని ధరిత్రి, జీవనదంబు గర్జింప వెఱచు

తే. దేవ తావకకరుణా సుధావిశేష, పోషితాశేష సద్వీపభూతలమున
నేటితుద కీక్షణంబునఁనాఁటుకొనిన, పాటు మదిఁ జిత్తగింపవే పార్థివేంద్ర. 144

అ. దేవ = దేవరా, నేటితుదకున్ = నేటివఱకును, తావ ... తలమునన్ — తావక = నీదయిన, కరుణాసుధావిశేష = కృపయనెడి యమృతవిశేషముచేత, పోషిత = పోషింపఁబడిన, అశేష = సమస్తమయిన, సద్వీప = ద్వీపములతోఁగూడిన, భూతలమునన్ = భూమియందు - అనఁగా దయతోఁ బాలించుచున్న సప్తద్వీపములతోఁగూడిన భూమండల మందనుట. దీనిచే వసురాజు సార్వభౌమత్వము ద్యోతితము. శుచి = అగ్నిహోత్రుఁడు - పరిశుద్ధుఁడని యర్థాంతరము. 'శుచిర్గ్నిహ్నాగ్నిశృంగారే హ్వాషాఢే శుద్ధమంత్రిణి, జ్యేష్ఠేచపుంసిధవళే శుద్ధేనుపవాతేత్రిషు' మేదిని. దినంబున్ = ప్రతిదినమును, ఇష్టకృత్యము నిర్వహించున్ కాని=ప్రియమయిన కార్యమే చేసి తీర్చునుకాని, మలీమసగతుల్ చూపన్ వెఱచు = కుత్సిత మార్గములను జూప భయపడునని యర్థము. ఇష్టమనఁగా యజ్ఞము. యజ్ఞకార్యమే నిర్వహించునుగాని గృహారణ్యాదులను నుపద్రవము సేయుఁడని భావము. అనఁగా దాను ఇష్టకార్య నిర్వాహకుఁడును గృష్ణవర్త్మఁడును గనుక తనయందలిగుణ మవలంబించి దుర్గుణమును విడిచినాఁడనుట. 'ఇష్టమాశంసితేఽపిస్యాత్సా జితే ప్రేయసి త్రిషు । సప్తతన్త్రే పుమాన్క్లీబే నంస్కారే క్రతుకర్మణి' మేదిని. సదాగతి=వాయువు - మంచియాగమనము గలవాఁడని యర్థాంతరము. దాక్షిణ్యమె వహించి = మోమోటమేపూని, తనరున్ కాని=ఒప్పునుగాని,రజోభరభ్రాంతిన్ =రజోగుణ ప్రయుక్తమయిన చాంచల్యముచేత,తిరుగ వెఱచున్ =తిరుగ భయబడునని యర్థము. దాక్షిణ్యమనఁగా దక్షిణదిక్కునఁ బుట్టుట-దక్షిణదిగ్భవ

త్వము నొంది అనఁగా మలయమారుతమై యుండునుగాని, రజస్సు అనఁగా దుమ్మును గనుక దుమ్మెత్తోఁగూడి సుడియునట్టి సుడిగాలియై తిరుగఁడని భావము.

మిత్రుఁడు=సూర్యుఁడు-స్నేహితుఁడని యర్థాంతరము. 'మిత్రంసుహృది మిత్రోఽర్కఃఅమ. జగతికిన్ =జగజ్జనులకు, తేజంబుసమగూర్చుకొనిన=జయప్రయుక్తమయిన తేజమునేయొడఁగూర్చును గాని, చండకరశక్తికిన్ =వేఁడిమయిన భుజశక్తితో, తొడరివెలిచుక్ =తలపడవెలిచునని యర్థము. తీక్ష్ణమయిన బాహుపరాక్రమముచూపి పయినెత్తి రాఁడనుట—అంధకారమును దొలఁగించి, తేజమును=ప్రకాశమును, గలిగించునేకాని కిరణములవేఁడిమిని చూపఁడనిభావము. జీవదంబు=జలమునిచ్చు మేఘము—జీవనప్రదాయకమని యర్థాంతరము. 'జీవనం వర్షనే నీరప్రాణధారణయోరపి' మేదిని. ధరిత్రికిన్ =భూమియందు, కొలుచు నాయమును చూపి=కొలువుగొలిచెడి మరియాదనేచూపి, నిలుచుఁగాని, గర్జింపక్ వెలిచుక్ = ప్రతిభటించి ధిక్కరించి పలుకవెలిచునని యర్థము. కొలుచనఁగా ధాన్యము, ఆయమనఁగా వచ్చు బడి-ధాన్యమువచ్చు బడిని కనఁబడఁజేయు నేకాని వ్యర్థముగా ఊఁబు మదని భావము.

గుణావలంబనమును దోషత్యాగమును అంతట నెఱుంగునది. అనఁగా అగ్నిప్రముఖులు నీదు రాజ్యములో తమతమశుచ్యాదినామానుగుణముగా వర్తించినారనుట. నేఁటివలి కీవిధమున నుండఁగా, ఈక్షణంబునక్ =ఈసమయమందు, నాఁటుకొనినపాటు=తగులుకొన్నకష్టి,పార్థివేంద్ర=రాజాగ్రణీ, మదిన్, చిత్తగింపవే=అవధరింపుము. మహనీయులును దేవతలును నయిన అగ్నిప్రభృతులు సయితము నీయాజ్ఞకు వెలిచుచుండఁగా నేడొకఁడు వెలివకచేసిన యవినీతిసహింపమని యాశయము. అగ్న్యాదులు వెలిచుటను జెప్పుటచే వసురాజుయొక్క ప్రతాపాతిశయము వ్యంజితము. ఇట గుణమవలంబించి దోషమును ద్యజించుటచేతను అగ్న్యాదులు స్వశుచ్యాదినామానుగుణముగా వర్తించుటచేతను వర్ణనీయమగుచున్న రాజప్రతాపాతిశయము గమ్యమగుటఁబట్టి ప్రస్తుతాంకుర మలంకారము.

ఉ. అక్కట మిక్కుటం బగు రయంబున నెక్కడనుండి వచ్చెనో
యొక్కనగంబు వచ్చి నినదోద్ధతి నొక్కట దిక్కటాహముల్
పిక్కటిలంగఁ బెల్లున గుభిల్లున శుక్తిమతీస్రవంతి పై
రక్కస వ్రాలి యూఁగె భువనావళి నుద్భటవింధ్యవైఖరిన్. 145

అ. అక్కట=అయ్యయ్యో, మిక్కుటంబు అగు=అతిశయమయిన, రయంబునన్ =వేగముచేత, ఎక్కడనుండి వచ్చెనో=ఏస్థలమునుండి వచ్చెనో, ఒక్కనగంబు = ఒక్కపర్వతము, వచ్చి, నినద+ఉద్ధతిన్ = ధ్వనితోఁగూడిన యెగపుచేత, ఒక్కట్ = ఏకకాలమందు, దిక్కటాహముల్ = కటాహములవంటి (కుండబొచ్చెలవంటి) దిక్కులు, పిక్కటిలంగన్ = పూర్ణీభవించు నట్లుగా, పెల్లునన్ = ఉద్రేకముచేత, గుభిల్లునన్ = గుభిల్లనునట్లుగా, శుక్తిమతీస్రవంతి = శుక్తిమతీనది యొక్క, 'స్రవన్తీనిమ్నగాపగా' అమ. పేరు అక్కునన్ వ్రాలి=పెద్దబొమ్మనుమోఁదవ్రాలి, భువనావళిన్ =లోకసమూహమును అని వింధ్యగిరిపరమయిన యర్థము. ఉద్భటవింధ్య వైఖరిన్—ఉద్భట=పొడుచుకొచ్చినయిన, వింధ్యవైఖరిన్ =వింధ్యపర్వతమువలె, భువనావళిన్ =జలసమూహమును(అని కోలాహల పర్వత పరమయిన యర్థము.) ఆఁగెన్ =అడ్డగించెను. ఉపమ. 'భువనావళి' శ్లేషోపసంకృతము.

క. గోత్రాజనవిత్రాసద, గోత్రార్భటి కోర్వలేక గ ఘూర్ణిలి నదియున్
మాత్రాతీతభయభ్రమ, పాత్రాశయ యగుచు ధాత్రిఁ గ బదపడి యలమెన్.

అ. గోత్ర యనఁగాభూమి. గోత్రమనఁగా పర్వతము. 'గోత్రంనామ్ని కులే క్షత్రే గోత్రాభువి కవాంకణే, గోత్రశైల్యాలే' నానా. గోత్రాజన=భూజనులకు, విత్రాసద=మిక్కిలి దిగులుపుట్టించు నదయిన, గోత్ర=కోలాహలపర్వతముయొక్క. ఆర్భటికిన్=ఆర్భాటమునకు, ఓర్వలేక = సహింపఁజాలక, నదియున్=శుక్తిమతీనదియు, ఘూర్ణిల్లి = గిరగిరఁదిరిగి, మాత్రాతీత=మితిమీఱిన, భయ=భయంకరమగుచున్న భ్రమ=సుడిగుండములకు, పాత్ర=భాజనమయిన, ఆశయయగుచున్=జలోదర ప్రదేశమాలుగలదై యనియర్థము. అతిమాత్రమయిన భయభ్రాంతులకు భాజనమయిన, ఆశయ=మనస్సు గలదైయని యర్థాంతరము. ధాత్రిన్-ధాత్రియనఁగా భూమియుఁదల్లియు, ధాత్రిన్ పదపడి అలమెన్=భూమిని ప్రత్యాసక్తిచేత నప్పళించెనని యర్థము. తల్లిని గౌఁగిలించికొనెనని యర్థాంతరము. 'ధాత్రీ జనన్యామలకే వసుమత్యుపమాతృషు' అమ. ఇక్కడ శుక్తిమతీనదియందు భయగ్రస్తబాలికావ్యవహారారోపము చేయుట తెలియునది. భూజనులకు భయంకరమయిన కోలాహలపర్వతము యొక్క పతనవేగమును సహింపఁజాలక శుక్తిమతీనది తిరుగుడుపడి వెల్లువపెట్టి భూమి నాచ్ఛాదించినదని యర్థము. బెట్టిదుఁడయిన కాముకుఁడు బలాత్కారమునఁ బయింబడఁగా, వానికిభయపడి తల్లిని గౌఁగిలించుకొనెనని భావము గమ్యము. అలం. గూఢశ్లేషాంగకమైన సమాసోక్తి.

ఉ. ఏ మని చెప్పవచ్చు ధరణీశ్వర యాబలుసేఁగి తన్మహా
భూమిధరోపరోధమునఁ గే బొంగు నభంగసరిజ్జ్వరంబు పై
పై మహియెల్ల నల్లుకొన గే బల్విడి నం దనుబింబితాభ్రరే
ఖామహిమంబు గాన నగు గే గ్రక్కున మిన్నులు వడ్డకై వడిన్. 147

అ. ధరణీశ్వర=వసుమహారాజా, ఆబలుసేఁగి = ఆప్రబలమయిన కీడు, ఏమనిచెప్పవచ్చున్ = ఎంతనిచెప్పఁగూడును - అనఁగాఁ జెప్పనలవిగాదనుట ; ఏమని - తత్మహాభూమిధర = మిక్కిలి గొప్పదయిన యాకోలాహలపర్వతముయొక్క, ఉపరోధమునన్ =అడ్డగింపుచేత, బొంగు=ఉబ్బొంగునట్టి, అభంగ = అడ్డులేకున్న, సరిత్ఝరంబు = నదీప్రవాహము, పైపైన్ =మీఁదమీఁద, మహియెల్లన్ =భూమియంతయును, అల్లుకొనన్ = వ్యాపింపఁగా, బల్విడిన్ = త్వరితముగా, అందున్ = ఆ వెల్లువయందు, అనుబింబిత.. మహిమంబు—అనుబింబిత=ప్రతిఫలించిత, అభ్రరేఖా=ఆకాశస్వరూపముయొక్క, 'నభస్స్వార్ధాంబుదేష్వభ్రమ్' నానా. మహిమంబు = అతిశయము, మిన్నులుపడ్డకైవడిన్ =ఆకాశముపచ్చి దానిలోఁబడినట్లుగా, కాననగున్ =చూడనొప్పును. అనఁగా భూమియు నాకాశము నేకమయినట్లు వెల్లువపయికగసి పఱవపెట్టినది. అందువలనఁ గలిగిన యుపద్రవమింతయో మీరే యూహించుకొన నగునుగాని మాకుఁ జెప్ప నలవిగాదనియాశయము. అలం. ఉత్ప్రేక్ష.

మహిని కొంచముగాక 'ఎల్ల'ను అల్లుకొనుటచేతనే అభ్రరేఖ కొంకగాక దాని 'మహిమంబు' అనుబింబితమయినది. 'మిన్నులుపడ్డ' వనుట జాతీయము. 'పారవై చిలె మిన్నులుపడ్డచోట, (మను) 'మిన్వీటిగిపైఁబడినట్లు' (తారాశశా)ఇత్యాదులందు అత్యంత దుర్నివారమైన ప్రతిరోధముసూచితము. అతివిస్తృతమయిన ఆకాశముపడినట్లు చెప్పుటచే ప్రవాహమునకు అంతటను వ్యాప్త్యతిశయమును దానిచే ఉపద్రవముయొక్క అతిబాహుళ్యమును దెలియుచున్నది. 'మిన్నులుపడ్డ' అను జాతీయపు భావముచే అప్రమేయభయావేశమును దెలియునది.

సీ. సర్వసర్వంసహా గే చక్రంబు జడమయ్యె, గ్రామముల్ భంగసంగతము లయ్యె
నాలయవ్రాతంబు గే లవనశూన్యము లయ్యె, సాలముల్ కాండశేషంబు లయ్యె

వివిధజంతువితాన గ్రే విహృతి వారితమయ్యె, వస్తుజాతము లెల్ల గ్రే వంకలయ్యె
నరలోక మెల్ల గంగ్రతగతజీవనమయ్యెఁ, గలమంబు లప్పాగ్రప్తఫలము లయ్యెఁ
తే. దోఁటచేనుకొఁటారంబు గ్రే దొడ్డియనెడు, నాసలన్నియునిసుమంత గ్రే లయ్యెస్వామి
పాదపద్మంబు లీక్షించుగ్రభాగ్య మునికిఁ, దప్పి వచ్చితి మేము గోగ్రాతలేంద్ర.

అ. గోగ్రాతలేంద్ర = రాజా, సర్వ...మయ్యె—సర్వసర్వంసహాచక్రంబు = సమస్తమయిన భూవలయమును, జడమయ్యెక్ = స్తబ్ధమయ్యెను- అనఁగా అడఁగియున్నదయ్యెనని యర్థము. 'జడయోరభేదః' అనుటంబట్టి జడమనఁగా జలమునగునఁగనుక జలమయ్యెనని యర్థాంతరము. భూమండలమంతయు జలమయ్యెననుట. గ్రామముల్ =ఊళ్లు భంగసంగతములయ్యెక్ =వైకల్యముతోఁగూడినవయ్యెను - భంగమనఁగా తరంగమునఁనుక - తరంగములతోఁ గూడినవయ్యెనని యర్థాంతరము. ఆలయగ్రాతంబులు = గృహసమూహములు, అవనభూన్యములయ్యెక్ = అవనమనఁగా రక్షణము - రక్షాశూన్యములాయెను - వనమనఁగా ఉదకము. వనశూన్యములుగానివి అవనశూన్యములు-అనఁగా జలయుక్తములయ్యెనని యర్థాంతరము. పాలముల్ = వృక్షములు 'అనోకహాఃకటస్థాలఃఁ' అమ. కాండశేషంబులయ్యెక్ = బోదెలుమాత్రము మిగిలినవాయెను - కొమ్మలు మొదలగునవిపోయి పట్టి బోదెలుమాత్రమే నిలిచియున్నవనుట - కొమ్మలువితిగి మోళ్లయ్యెనని యర్థము. జలశేషములాయెనని అర్థాంతరము. వివిధ...విహృతి—వివిధ=నానావిధములయిన, జంతువితాన = ప్రాణిసమూహము యొక్క, విహృతి = విహారము, వారితమయ్యెక్ = నివారింపఁబడినదయ్యెను - వారితమయ్యెక్ = సంజాతవారి యయ్యెనని యర్థాంతరము. వస్తుజాతము లెల్లక్ =వస్తుసమూహము లన్నియును, వంకలయ్యెక్ = నానానదీగతము లాయెను-వంకయనఁగా నదియు-వస్తువులన్నియు నదులై ప్రవహించెనని యర్థాంతరము. నరలోకమెల్లక్ = జనసమూహమంతయు, కంగతజీవనము =కంగతప్రాణము అయ్యెను—జీవనమనఁగా జలముగనుక కుత్తుకబంటినీరు గలదయ్యెనని యర్థాంతరము. కలమంబులు=వరిపైరులు, అప్పాగ్రప్తఫలములయ్యెక్ =నష్టములయిన ఫలములుగలవయ్యెను. అప్పులనఁగాజలములు-జలప్రాప్తఫలములయ్యెను- అనఁగా జలములందు మునింగిపోయెనని యర్థాంతరము. అ+ప్రాప్తఫలములు, అప్+ప్రాప్తఫలములు అని రెండర్థములందు రూపములు. 'అనచిన' అను సూత్రమంబట్టి 'దానవద్విరద' (౧ఆ. ౭పద్య) అనుచోటంబోలె పకారద్విత్వము సాధువని తెలియునది.

తోఁట...యనెడు = ఇదితోఁట ఇదిచేను-ఇదికొఁటారు ఇదిదొడ్డి అనునట్టి, ఆసలన్నియుక్ = ఆశలెల్లను, ఇసుమంతలయ్యెక్ = కించిన్మాత్రములయ్యెనని యర్థము.—ఇసుకమాత్రము లయ్యెనని అర్థాం. స్వామిపాదపద్మంబులీక్షించు భాగ్యమునికిక్ =దేవరవారి పాదారవిందములు దగ్గనము చేయునట్టి భాగ్యము గలిగియున్నందున, ఏము తప్పివచ్చితిమి=మేమాయాపదకుఁదప్పి ప్రాణములతోవచ్చినారము. ఇక్కడ రెండర్థములును ప్రకృతములుగాన ప్రకృతి శ్లేషమలంకారము.

మ. అనుచుక్ వారలు విన్నవించుటయు లోగ్రకానీక రక్షాకళా
కనదుత్సాహరసచ్ఛవిస్ఫురణ మైగ్రకన్దోయిఁ గట్టిట్టి దా
ర్కొన నుర్వీజనదైన్యభంజనఘనగ్రభూభంగభంగీ వినూ
తనశక్రధ్వజ ముద్భవిల్ల ఖలగోగ్రాతధ్వంసనోద్యగ్రుఁడై. 149

అ. అనుచుక్ =ఈప్రకారమున, వారలు, విన్నవించుటయుక్ =విజ్ఞాపనముచేయఁగా, లోకానీక...స్ఫురణమైక్ -లోకానీక =జనసమూహముయొక్క, రక్షాకళా=రక్షించుకార్యమందు, కనత్ =

ప్రకాశించుచున్న, ఉత్సాహరస=ఉత్సాహరసముయొక్క, ఛవి=కాంతియొక్క,ఇచట వీరరసము నకు స్థాయియైన యుత్సాహమని తెలియునది. వీరరస మెట్టినిదని కవిసమయము గావున వీరరసము యొక్క అరుణవర్ణ మే యుత్సాహపువర్ణమును; కాన దాని ఛవియనఁగా అరుణచ్ఛవి, దాని యొక్క, స్ఫురణమై=తోఁపికయై-దాని స్మూర్తియో యనునట్లుగా ననుట. కన్గోయిఁ = కన్నుల రెంటియందు, కట్టెట్టి తారొక్కన = మిక్కిలి యెత్తుపుపయికొనఁగా, ఊర్వీ...ధ్వజము - ఊర్వీ జన=భూజనులయొక్క, దైన్య=దీనత్వమును, భంజన=పోఁగొట్టుటయందు, ఘన = దట్టమయిన, భ్రూభంగభంగీ=బొమముడియొక్క తీరనెడి; నూతనశక్రధ్వజము=క్రొత్తయింద్రధ్వజము-క్రొత్తగా నెత్తఁబడిన యింద్రధ్వజమనుట. ఇంద్రధ్వజమనఁగా ఉత్సవకాలమందు వస్త్రముగట్టి నిలుపునట్టి ధ్వజము. భాద్రపద శుక్ల ద్వాదశియం దెత్తంబడు ధ్వజమని కొందఱు.ఇది యుత్సవాదుల ప్రారంభమునకు సూచకముగా నెత్తంబడును. అపుడు జనులు చూచి సొంపునొందుదురు.

'పురుహూతధ్వజస్యేవ తస్యోన్నయనపఙ్క్తయః,
నవాభ్యుత్థానదర్శిన్యో ననందు స్సప్రజాః ప్రజాః.' (రఘువంశము)

ఇంద్రధ్వజమును క్రొత్తగా బయికెత్తునపుడు జనులు సొంపునొంది యుత్సవము కలుగునని తలఁచునట్లు రాజుసొమ క్రొత్తగాఁబయికెత్తి ముడివేయుఁగా జనులు దీనత్వమువిడిచి పర్వతభాధా నివృత్తిరూపమయిన యుత్సవముగలుగునని తలంచిరని భావము. ఖల...దగ్రుఁడై - ఖల=దుర్మార్గుఁడయిన, గోత్ర=కొలాహల పర్వతునియొక్క, ధ్వంసన= నశింపఁజేయుటయందు, ఉదగ్రుఁడై = ఉద్యుక్తుఁడై. ముందటి పద్యములో నన్వయము. ఖలగోత్రమనఁగా దుష్టవంశములనియు నర్థము గాన దుష్టవంశ్యులను ధ్వంసము సేయువాఁడైయనియు భావము వ్యంజితము. 'కట్టెట్టిదారొక్కన' ఎత్తుపు గదిరిన కంటిపయి నెత్తఁబడిన బొమలు, ఎత్తుపట్టు వస్త్రము గట్టఁబడిన యింద్రధ్వజమువలె నుండెను.

'యష్టిం చ వైణవీం తస్మై దదౌ వృత్రనిషూదనః'
"తస్యాః శక్రస్య పూజార్థం భూమౌ భూమిపతిస్తదా। ప్రవేశంకారయామాస సర్వోత్సవవరంతథా॥
మార్గశీర్షే మహారాజ పూర్వపక్షే మహామఖమ్ । తతఃప్రభృతి చాద్యాపి యష్టేః క్షితిపసత్తమైఃll
ప్రవేశఃక్రియతే రాజన్ యథాతేన ప్రవర్తితఃlఅపరేద్యుస్తత స్తస్యాఃక్రియతేఽత్యుచ్ఛ్రితోన్నతైఃll
అలంకృతాయాఃపిటకై ర్గంధమాల్యై శ్చ భూషణైఃl మాల్యదామపరిక్షిప్తాం ద్వాత్రింశల్లక్షణాంకితామ్॥ ఉద్ధృత్య పిటకే చాపి ద్వాదశారత్నికోచ్ఛ్రితేlమహారజనవాసాంసి పరిక్షిప్య ధ్వజోత్తమమ్॥ వాసోభిరన్నపానై శ్చ పూజితై ర్బ్రాహ్మణర్షభైఃl పుణ్యాహాం వాచయిత్వాథ ధ్వజ ఉచ్ఛ్రియతే తథా॥ శంఖభేరీమృదఙ్గైశ్చ సనాదఃక్రియతే తథా" (మహాభారత)

ఆ యుత్సవమపుడు ప్రజల యుల్లాసము—

'నానావిధానిదానానిదత్త్వార్థిభ్యఃసుహృజ్జనైఃlఅలంకృతాస్త్వమాల్యదామైర్వస్త్రైర్నానావిధైస్తథా॥
దృతిభి స్సజలైఃసర్వైక్రీడిత్వా నృపశాసనాత్ lసభాజయిత్వారాజానంకృత్వానర్నక్రియాఃకథాఃll
రమన్తేనాగరాఃసర్వే తథా జానపదై స్సహlసూతాశ్చ మాగధాశ్చైవ రమన్తే నటనర్తకాఃll'

'ఏవం జానపదా స్సర్వే చక్రు రింద్రమహం మహత్' అని యున్నది.

ఇట 'మహారజనవాసాంసి' అని కుసుమయుద్దినరొట్టినివస్త్రములను గట్టుటను జెప్పుటచే నిట కట్టెట్టి దారొక్కన్నకంటిబొమల నిక్కునకును, మహారజనవాసముగట్టిన యింద్రధ్వజము నెత్తుటకును బోల్కి యొలియునది. ఆ యింద్రధ్వజోత్సవముపలని ఫలమును,

'యేపూజయిష్యన్తి నరారాజానశ్చమహంమమ।కారయిష్యన్తిచముదాయుధా చేదిపతే ర్నృపః॥
తేషాం శ్రీర్విజయశ్చైవ సంస్థాస్యన్తిధ్రువాం భవిష్యతి । తథా స్ఫీతో జనపదో ముదితశ్చభవిష్యతి॥
నిరీతికాని సస్యాని భవన్తి బహుధా నృప । రాక్షసాశ్చ పిశాచాశ్చ న లుంపన్తేకథంచన॥'
అనియున్నది. కావునసే యిట్టి యింద్రధ్వజము నెత్తుటయందు ప్రజలయుబ్బు.

క. నరవరుఁ డభయం బొసఁగుచు, హరిరథనిరసనమనోరగ యంబున నరిగెం
గరిభరణకరణపరిణత,కరుణాపరిణాహియగు జగత్పతిలీలన్. 150

అ. నవరుఁడు=వసురాజు, అభయంబు ఒసంగుచున్=ప్రజలకు అభయప్రదానముసేయుచు, హరి...రయంబునన్ - హరిరథ=విష్ణువు రథమయిన గరుత్మంతుని, లేక హరియనఁగా ఇంద్రుఁడు గనుక నింద్రరథమయిన మేఘమును, లేక హరియనఁగా జింక గనుక జింకవాహనముగాఁగల వాయువును, లేక హరియనఁగా సూర్యుఁడుగనుక సూర్యరథమును,నిరసన=తిరస్కరించునట్టి,మనోరయంబునన్=మనోవేగముచేత, అరిగెన్=(కోలాహల పర్వతము నెగఁజిమ్మినటకు)పోయెను. ఎట్లనినన్ - కరి...పరిణాహి - కరి=గజేంద్రునియొక్క, భరణకరణ=రక్షణసేయుటయందు, పరిణత=పరిపక్వమయిన-సిద్ధమయినయనుట. కరుణా=కృపయొక్క-పూర్ణమును సన్నద్ధము నయిన కరుణయొక్క, పరిణాహి=విశాలతగలవాఁడు-కరుణాబాహుళ్యము గలవాఁడనుట. అగు, జగత్పతిలీలన్=నారాయణునివలె అరిగెనని యన్వయము. ఇచట జగత్పతిశబ్దము విష్ణువునకును వసురాజునకును వాచకమగుంగాన ఆ జగత్పతివలె నితఁడును జగత్పతిగాన కరుణాపరిణాహియై యభయంబొసఁగుచు నరుగుట యుక్తమేయని వ్యంజితము. అలం. ఉపమ.

సీ. దశనశంబముల దుర్ధరమహీధరకూట, కోటి నుగ్గులు సేయు కుంజరములు
ఖురధూతగురుధూళి శరధిలీననగాళి, మట్టు దట్టించు నారట్టజములు
పటుచక్రచంక్రమార్భటిఁ గొండ లవియించు, సమిదభంగశతాంగశతశతంబు
లెత్తువడ్డమహాకు భృత్తుల నతులిత, ధృతిఁ జేరికిఁ గొనని ధీరభటులు
తే. తడయకప్పుడు పతివెంటఁదవిలినడువ,నమరుబృంహితహేషితఘుమఘుమిత భూ
జాసమాస్ఫాలితంబుల జడికి నడిఁకి, కులకుధరమండలమూ గలగుండు వడియె.

అ. దశనశంబముల్ - దశన=దంతములనెడు 'రదనా దశనా దన్తాః' అమ. శంబముల్=వజ్రాయుధములచేత, 'శతకోటిస్స్వరుశ్శంబోదంభోళిరశనిర్ద్వయోః' అమ. దుర్ధర=ధరింపశక్యముగాని, మహీధర=పర్వతములయొక్క, కూటకోటిన్=శిఖరసమూహములను,నుగ్గులుసేయు=పొడిపొడిగాఁజేయుఁ జాలిన, కుంజరములు=ఏనుఁగులును, 'మతఙ్గజో గజో నాగః కుఞ్జరో వారణః కరీ' అమ. ఖుర=గిట్టలచేత, 'శఫం క్లీబే ఖురః పుమాన్'అమ. ధూత=ఎగురఁగొట్టఁబడిన,గురు=అతిశయించిన, ధూళిన్=దుమ్ముచేత, శరధి=సముద్రమందు, లీన=దాఁగియున్న, నగ+ఆళి = పర్వతసమూహము యొక్క, మట్టున్ దట్టించు=మట్టుపెట్టు-అడంచునట్టి-మాటును. (పాఠాం. గుట్టున్=మర్మమును, ధట్టించు=భేదించునట్టి), ఆరట్టజములు=ఆరట్టదేశసంభవములయిన గుట్టములును, అనఁగా ఆ గుట్టముల గొరిజలవలన నెగసిన ధూళి సముద్రములోఁబడి నీళ్ల నింకింపఁగా నందు దాఁగియున్న పర్వతములన్నియు బయటఁబడుచున్నవని తాత్పర్యము. పూర్వపాదమున దశనములు శంబములవంటివిగాన పర్వతసమూహమును నుగ్గులుసేయఁ జాలు నని భావము.

పటు...ర్భటిక్ - పటు=పటువయిన, చక్ర=బండికన్నులయొక్క, చంక్రమ=దూఁకుడుంవలనఁ బుట్టిన, ఆర్భటిక్=ఘోషముచేత, కొండలు=పర్వతములను, అవియించు.. తంబు - అవియించు=బ్రద్దలు సేయఁజాలిన, సమిత్=యుద్ధమందు, అభంగ=పరాజయములేని, శతాంగ=రథములయొక్క, శతశతంబులు=వందవందలును - అనఁగా వందలకొలఁదిని - లెక్కలేని రథములు ననుట. ఎత్తువడ్డ మహీకుభృత్తులక్=లేవలేక యెత్తువడిన మహాపర్వతములను, అతులితధృతిక్=ఎనలేని ధైర్యముచేత, చీరికిక్ కొనని=ఎంతమాత్రము లక్ష్యపెట్టని - చీరియనఁగా నలుసు - మిక్కిలి యల్పాంశము. 'ఒక చీరియుఁ బంచియిత్తునే' అని ఉద్యోగపర్వము. కొనుట యనఁగా లక్ష్యపెట్టుట. 'లక్షణకుమారుఁడు కొనఁడరాతుల నధిపా' ఉద్యోగపర్వము. శబ్దరత్నాకరమున 'చీరి' షష్ట్యంతముగనే కనఁబడుచున్నదని యున్నది. కాని ప్రథమాంతముగను జూపట్టుచున్నది. కొనుధాతువునకుఁ బ్రత్యేకముగా 'లక్ష్యపెట్టు' అని యర్థముగలదు. ధీరభటులు=ధైర్యవంతులయిన కాలిబంట్లు, ఎత్తువడ్డ మహీకుభృత్తులనుచో పర్వతములు నగములు గనుక ఉన్నచోటనుండి లేవనేరవని భావము. ఎత్తువడుట యనఁగా చెడుట. 'దరిద్రుఁ డెత్తువడి ఋషీకభూతుఁడై' యని ప్రయోగము. చెడినట్టి పర్వతములననియు నర్థము చెప్పవచ్చును. ధైర్యమందుఁ బర్వతముతో సాటికవులు చెప్పుదురు. ధృతి అనఁగా పర్వతమువలె నెందులకుఁ జలింపక దిటముగలిగియుండుట - అదియె శోకహర్షాదులచే మనోవికారము నొందకుండుట.

తడయక=జాగుసేయక, అపుడు=ఆ సమయమందు, పతివెంట=వసురాజువెంబడిగా, తవిలినడవక్=అంటినడవఁగా, అమరు=ఒప్పుచున్న, భృంహిత=ఘీంకారములయొక్కయు, హేషిత=సకిలింతలయొక్కయు, ఘుమఘుమిత = ఘుమఘుమ ధ్వనులయొక్కయు, భుజాసమాస్ఫాలితంబుల = భుజము లప్పళించెడు మల్ల చఱుపులయొక్కయు ననిక్రమము. జడికిక్ = అంతునకు, నడిఁకి=భయపడి, కులకుధర మండలము=చుట్టునున్న కులపర్వత సమూహము. మండలశబ్దము పలయముగానున్న దానిఁబే వచించును గాన భూమిచుట్టునున్న కులపర్వతసమూహము ననుట. కలగుండువడియెక్=ఆకులత్వము నొందెను. ఇందు 'హస్త్యశ్వరథపాదాతం సేనాంగం స్యాచ్చతుష్టయమ్' అని చెప్పఁబడిన చతురంగబలమును జెప్పి, చతురంగబలమునకును బర్వతనిర్భేదన నిపుణత్వమును గలుగఁజెప్పినాఁడు గనుక అట్టి పరికరసంపత్తియు మీఁదఁజెప్పఁబడు కోలాహలపర్వత నిర్భేదనమునకు నత్యంతసహకారమగుట సూచితము. ఇది ముద్రాలంకారము. 'సూచ్యార్థసూచనం ముద్రా ప్రకృతార్థపరైః పదైః' అని తల్లక్షణము.

ఉ. అంత ననంతవేగభుజ గాంతకుఁ డమ్మహికాంతుఁ డాశ్రిత
స్వాంతము సంతసిల్ల సుర చారణసన్నుతి పర్వ నవ్వనా
భ్యంతరరోధకంబగు మ హాద్రి నఖంబున మీఁటె నభ్రవి
భ్రాంతము గాఁగ దుందుభిక బంధము మీటిన రాముకైవడిన్. 152

అ. అంతక్=పిదప, అనంత,...గాంతకుఁడు - అనంత=కొలఁదిలేని, వేగ = వడియందు - గమనత్వరయందు, భుజగ అంతకుఁడు=(సర్పములకు యమఁడయిన) గరుత్మంతుఁడు అని రాజపరమయిన యర్థము. అనంతవేగముగల వాహనమయిన భుజగాంతకుఁడు గలవాఁడని శ్రీరామపరమయిన యర్థము. అమ్మహీకాంతుఁడు=ఆ వసురాజని యర్థము - ఆ విష్ణుదేవుఁడని యర్థాంతరము. ఆశ్రిత స్వాంతము=ఆశ్రయించినజనుల హృదయములు, ఇట స్వాంతమని బహుత్వమం దేకవచనము. సంతసిల్లక్=సంతోషింపఁగా - ఆశ్రయించిన సుగ్రీవునిహృదయము సంతోషింపఁగానని యర్థాంతరము. సురచారణసన్నుతి=దేవతలయొక్కయు చారణులయొక్కయు స్తోత్రము, పర్వక్=వ్యాపింపఁగా,

అవ్వనాభ్యంతరరోధకంబు - వనమనఁగా ఉదకమును, అరణ్యమును. (వనే సలిలకాననే' అమ. ఆ శుక్తిమతీనది జలాభ్యంతరము నడ్డపఱచునది-అనఁగా జలములకు నడ్డకట్టయినది యని యర్థము. అరణ్యమున కడ్డకట్టయినదని యర్థాంతరము. మహాద్రిక్ =గొప్పదయిన కోలాహలపర్వతమును, అభ్రవిభ్రాంతముగాఁగక్ =మింటియందుఁ దిరుగుడుపడునట్లుగా - మింటికి సుడివడుచు నెగయునట్లుగా ననుట. దుందుభికబంధముక్ =దుందుభియనెడు రాక్షసునియొక్క మొండెమును, మోటిన రాముకైవడిక్ =చిమ్మిన రఘురాముని వలె, నఖంబునక్ = కాలిబొటనవ్రేలి గోటిచేత, మీటెక్ = చిమ్మెను. తొల్లి రాముఁ డరణ్యము నడ్డగించియున్న దుందుభిరాక్షసుని కళేబరమును కాలి బొటన వ్రేల మింటి కెగయునట్లు చిమ్మినరీతి నే వసురాజాను నదీజలముల నడ్డగించియున్న యా పర్వత మును నా వ్రేలనే యట్లే యెగయునట్లు చిమ్మెను. శ్లేషానుప్రాణితమయిన యుపమాలంకారము.

క. వసురా జయ్యెడ బలవ, ద్విస్మయమరపాదప్రసార ! దీర్ణాచలుఁడై
యెసఁగఁగ వసుధాపరికీ, ర్ణసరిన్నిర్ఝరము తత్క్ష ! ణంబునఁ దిగిచెక్. 153

అ. వసురాజా = వసురాజని యర్థము. వసువులకు అనఁగా రశ్మిపటలమునకు రాజయిన సూర్యుఁడని యర్థాంతరము. అయ్యెడక్ = ఆసమయమందు, బల...చలుఁడై - బలవత్ = మిక్కిలి బలముగల, విస్మయమర=వ్యాపించు గుణముగల, పాద=చరణమునొక్క, ప్రసార=చాఁచుటచేత-అనఁగాఁ జిమ్మిటచేత, దీర్ణ =బ్రద్దలుగాఁ జేయఁబడిన, అచలుఁడై=పర్వతముగలవాఁడై యని రాజ పరమయిన యర్థము. బలవత్ =మిక్కిలి బలిమిగల, విస్మయమర=వ్యాపనశీలమయిన, పాదప్రసార= కిరణముల ప్రసరణముచేత, 'పాదా రశ్మ్యంఘ్రితుర్యాంశాః'అమ. దీర్ణ = నెఱియలు విచ్చునట్లుగాఁ జేయఁబడిన, అచలుఁడయి - అచల యనఁగా భూమి. 'భూ ర్భూమి రచలానన్తా' అమ. భూమిగల వాఁడయి యని సూర్యపరమయిన యర్థము. ఎసఁగఁగక్ =ఒప్పుచుండఁగా,వసుధా=భూభాగమందు పరికీర్ణ =వ్యాపించిన, సరిత్ =శుక్తిమతీనదియొక్క, నిర్ఝరము=ప్రవాహము, తత్క్షణంబునక్ =ఆక్షణ మందే, తిగిచెక్ =ఈడ్చుకొనెను-తీసిపోవఁజేసెనని యర్థము. భూచక్రమందు వ్యాపించియున్న నదుల ప్రవాహము తీసిపోయెనని యర్థాంతరము. సూర్యునివేఁడిమికి భూమి బ్రద్దలు వాఱుటయు నదీప్రవాహము లింకిపోవుటయుఁ బ్రకటము. వసురాజు మిక్కిలి బలముగల తనపాదమును జాఁచి యా కోలాహలుని బ్రద్దలువాలు నెగఁజిమ్మఁగా నంతకుమునుపు భూమియంతయు వెల్లువగట్టియుండిన శుక్తిమతీ జలప్రవాహము తోడనే మరలి తీసిపోయెనని తాత్పర్యము. ఇచటఁ బ్రాచీనులమతమున శబ్దశక్తిమూలధ్వని; నవీనులమతమున ప్రకృతాప్రకృతశ్లేషము.

శా. మొక్కల్ వోయిన యొక్కమొక్కగమితో ! మూర్ఛాలసత్వంబుతో
జిక్కుల్వడ్డ లతాద్రుమావళులతో ! శీర్ణోపలశ్రేణితో
నక్కోలాహల ముర్వి ద్రావియును నె ! య్యం బొప్ప నయ్యేటికే
గ్రుక్కిళ్ ద్రిమ్గుచు నుండె నండనె వసు ! శ్రోణీధవత్రస్తమై. 154

అ. అకోక్కలాహలము=ఆ కోలాహలపర్వతము, మొక్కల్ వోయిన=తునుకలయిన, ఒక్క మొక్కగమితోక్ = మొలకలవంటి ఒక్కలగుంపులతోడ-వాఁడితఁడిగి మోటువడిన ఒక్కలగుం పులతోననుట. మూర్ఛా+ఆలసత్వంబుతోక్ =మూర్ఛవలనఁబుట్టిన దుర్బలత్వముతోడను, చిక్కుల్ పడ్డలతాద్రుమ+ఆవళులతోక్ =తాఱుమాఱుగాపెనఁచుకొన్న తీఁగలయొక్కయు, చెట్లయొక్కయు సమూహములతోడను, శీర్ణ +ఉపలశ్రేణితోక్ =జాఱిన బండలయొక్క సమూహముతో, ఉర్విక్ = భూమిపయిని, ద్రావియును, నెయ్యంబు ఒప్పక్ =ప్రేమమీఱఁగా, అయ్యేటికే=ఆ శుక్తిమతి నిమి త్తమే, గ్రుక్కిళ్ ద్రిమ్గుచు=గుటకలుద్రిమ్గుచు-ఇష్టవస్తువుప్రాప్తియందలి మికుటమయిన యార్తి

చేత నోరు గుటకలుమ్రింగుట సహజము. వసుభోజీధవత్ర స్తమై = వసురాజుచేత దిగులుపెట్టఁబడి నవాడై, అండనె=సమీపమందే, ఉండెన్ =నిలిచియుండెను.

తా. ఆ కోలాహలపర్వతము తనయొక్కలన్నియు మొక్కలువోయి పట్టిమోడులై మిగులఁగా మూర్ఛవలన సత్తువదూలఁగా, తనయందలి వ్రాఁకులును తీఁగలును తామమాఱై యొండొంటితో గజిబిజిగాఁ బెనఁచుకొనఁగా, తనయందలి తాలు దొర్లిపోవఁగా నేలపయి నొరగియు వలపు విడువక నాశక్తిమతినదికొఱకే యార్తితో గుటకలుమ్రింగుచు, వసురాజు దిగులుపెట్టుటచేత బలవంతముగాఁ బయికొనఁజాలక సమీపమందే యూరకపడియుండెను.

'గ్రుక్కిళ్ మ్రింగుచున్' బహువచనము పరంబగునపు డాదేశమగు నలఘురేఫసుమాత్రము క్రియాపదంబులు పరములగుచో శేషించుట 'వసివాళ్ వాడుచు' నిత్యాది ప్రౌఢకవి ప్రయోగములందుఁ గానఁబడుచున్నది. 'వసివాళ్లు వాడి యెంతయు, వసంతసమయంపు టెండ' (కళా. పూ.) 'వసివాళ్వాడుచు వచ్చెఁ జూడుము చెలీ వారాంగనారత్నమున్.' 'చందమామ చెలులు, కెంపుమోవుల సుధకు గ్రుక్కిళ్లు మ్రింగ' (తారాశ.)

ఉ. పోటనబంతి మీటుగతి న్ భూవరుఁ డంఘ్రినఖాంచలంబునన్
మీటిన గట్టు బిట్టెగసి న్ మేదిని వ్రాలు ఘనస్వనంబునన్
హాటకశై లకూటకట న్ కాలిఁ బ్రతిధ్వని పర్వె నా నభో
వాటి నెసంగె నంత సుర న్ వారవధూమురవారవార్భటుల్. 155

అ. భూవరుఁడు=వసురాజు, పోటనబంతిన్ మీటుగతిన్ =పూలచెండు నెగమీటినట్లుగా, అంఘ్రి నఖ అంచలంబునన్ =కాలిగోటికొనచేత, మీటినన్ = ఎగమీటఁగా, గట్టు = కోలాహల పర్వతము, బిట్టు ఎగసి=మిక్కిలియు ఎగసినవై, మేదినిన్ =భూమిపయిని, వ్రాలు ఘనస్వనంబునన్ = పడెడు గొప్పధ్వనిచేత, హాటక ... కాళి - హాటకశై ల=మేరుపర్వతముయొక్క, కూట=శిఖరముల యొక్క, కటక=చరులయొక్కయు, 'కటకోఽస్త్రీ నితమ్బోఽద్రేః' అమ. ఆళి = సమూహమందు, ప్రతిధ్వని పర్వెన్ నా =మాఱుమ్రోఁతపుట్టినో యున్నట్లుగా, అంతన్ =ఆ మీఁదట, సుర వార...ర్భటుల్ - సురవారవధూ=దేవతావేశ్యలయొక్క - అనఁగా రంభాదులయొక్క, మురవ= (మురః చర్మపటికాసంవేష్టనం తం వాతి గచ్ఛతీతి మురవః) మృదంగములయొక్క, ఆరవ=ధ్వని యొక్క, ఆర్భటుల్ =ఆర్భటములు, నభోవాటిన్ =ఆకాశప్రదేశమందు, ఎసఁగెన్ =అతిశయించెను.

వసురాజు వీరకృత్యమునకై మెచ్చిన రంభాదుల మద్దెలధ్వనిని కోలాహలుని పాటునఁబుట్టిన మేరుకూటకటకములందలి ప్రతిధ్వనిగా నుత్ప్రేక్షించుటచే మేరుశిఖరములు మింటి నంటుచున్న వగుటయు, అవి దేవతావాసములగుటయుం సూచితములు. మింటఁ జెలంగిన మహాధ్వనిని కోలాహల పతనవేగమువలని మేరుకూటప్రతిధ్వనిగా నిరూపాతిశయమును, వసురాజవిక్రమప్రయుక్తమయిన రంభాదిమృదంగరవార్భటిగా ఉత్కృష్టాతిశయమును పర్వతవసురాజులకుఁ గ్రమముగా స్ఫురించునట్లు నిబంధించినాఁడు. కోలాహలుఁడు పడిన ధ్వనికి మింటినొరయుచున్న మేరుశిఖరములందుఁ బ్రతిధ్వనిగలిగినట్లుండెననుటచే ఆప్రతిధ్వని యాకాశము ముట్టినదియు దానిచే పర్వతపతనము యొక్కయురవడియుఁ దానివలన నెగఁజిమ్మిన వసురాజు బలవిక్రమాతిశయమును వ్యంజితములు. మింట వసురాజ కీర్తనపరముగాఁ జెలంగిన రంభాదిమృదంగరవార్భటిని కోలాహలునికి పతనజనిత నికృష్టాతిశయద్యోతకమగు మేరుకూట ప్రతిధ్వనిగా నుత్ప్రేక్షించుటచే అలం. ఉత్ప్రేక్ష.

క. నా విని పరమాద్భుతకల, నావినివేశమున మించి న్ నవమునియవధా
నావలితనేత్రుఁడై చెలి, నావలికథఁ దెలుపు మనియె న్ నధికప్రీతిన్. 156

అ. నవముని=క్రొత్తమునిచే - వేషముచే క్రొత్తగా మునియైనమంత్రి, నాక్ = అట్లు మంజువాణి చెప్పఁగా, విని, పరమ...వేశమునక్ - పరమ+అద్భుత = మిక్కిలియైన యాశ్చర్యముయొక్క, కలనా=ఒడఁగూడుటయొక్క - మిక్కిలిగా ఒడఁగూడిన యాశ్చర్యముయొక్క, విని వేశమునక్ =ఆవేశముచేత, మించి=అతిశయించి, అవధాన=ఎచ్చరికచేత, ఆవలిత = వికసించిన, నేత్రుఁడై=కన్నులుగలవాఁడయి-అనఁగా వినుటయందలి అత్యాదరముచేత కన్నులు లెస్సగా విచ్చి తేటిచూచుచున్నవాఁడై యనుట. చెలిక్ =మంజువాణిని, అధికప్రీతిక్ =మిక్కిలిప్రేమచేత, ఆవలికథక్ =తరువాతికథను, తెలుపుము, అనియెక్ =అని యడిగినవాఁడయ్యెను.

ఆ శ్వా సాం త ము

శా. వర్ధిష్ణుప్రతిభాపరాశర శర స్వ్ధేనువాణీసుధా
వార్ధిస్పర్ధియశోధురంధర ధర ధ్వంసిస్వరుశ్రీమహా
దోర్ధామర్ధివిశేషభాసుర సుర స్తోమస్తుతాజిక్షమా
దుర్ధర్షధ్వజినీసముత్కర కరా ధూతేందుధారాధరా. 157

అ. వర్ధిష్ణు...పరాశర - వర్ధిష్ణు=వృద్ధినొందుగుణముగల, ప్రతిభా=అప్పటప్పటికి వికాసమునొందునట్టి ('ప్రతిభా నవనవోన్మేషశాలినీ' అమ.)బుద్ధియందు, పరాశర=పరాశరమునివైనవాఁడా, శర...ధురంధర - శర=అల్లుతోడను, స్వ్ధేను=కామధేనువుతోడను, వాణీ=సరస్వతితోడను, సుధావార్ధి=క్షీరసముద్రముతోడను, స్పర్ధి=మచ్చరించెడు, యశః = కీర్తియొక్క, ధురంధర = భారమును వహించినవాఁడా - అనఁగా అల్లుమొదలయిన తెల్లనివస్తువులను దిరస్కరించిన ధవళమయిన కీర్తిగలవాఁడా యనుట. ధరధ్వంసి=పర్వతములను ధ్వంసముచేయు దేవేంద్రునియొక్క, స్వరు=పర్యాయుధమువంటి, 'శతకోటి స్స్వరుశ్శంబఃు' అమ. శ్రీ = శోభతోఁగూడిన, మహత్ = మిక్కిలి యధికమయిన, దోర్ధామ = బాహుతేజమునొక్క, బుద్ధివిశేష = సమృద్ధివిశేషముచేత, భాసుర=ప్రకాశించుచున్నవాఁడా, సురస్తోమ=దేవతాసమూహముచేత, స్తుత = స్తోత్రము చేయఁబడిన, ఆజిక్షమా=యుద్ధభూమియందు, దుర్ధర్ష =జయింపనలవిగాని, ధ్వజినీ=సేనలయొక్క, 'ధ్వజినీ వాహినీ సేనా' అమ. సముత్కర=సమూహముగలవాఁడా. కర+ఆధూత - కర = హస్తముచేత - హస్తముయొక్క దానమహిమచేత ననుట. ఆధూత=విదుల్వఁబడిన - తిరస్కరింపఁబడిన, ఇందు = చంద్రుఁడును, ధారాధరా=మేఘములును గలవాఁడా యని కృతిపతి సంబోధనము.

తా. పయిపయి వికసించునట్టి బుద్ధియందుఁ బరాశరమునివంటివాఁడా! అల్లు,కామధేనువు, సరస్వతి, పాలసముద్రము మొదలయినవానికంటె ధవళమయిన కీర్త్యతిశయముగలవాఁడా! దేవేంద్రుని వజ్రాయుధమువలె నధికమయిన బాహుప్రతాపసంపత్తిగలవాఁడా! దేవతలను గొనియాడునట్టి సైన్యసమూహమును, యుద్ధరంగమునుం గలవాఁడా! దానముచేత చంద్రుని, మేఘమును నిరసించినవాఁడా. అలంకారము, ఉపమ, రూపకము, ప్రతీపము.

క. లజ్జావతీమనోజ ద, లజ్జాతిసుగంధిగుణ క స్తూలానలినీఖే
లజ్జాలపాద సమరమి, లజ్జాంగలఖానహాలహా స్త్రిపురహారా. 158

అ. లజ్జావతీ మనోజ=స్త్రీలకు మన్మథుఁడయినవాఁడా, ఇట లజ్జావతీశబ్దముచే ఉత్తమనాయికాత్వమును తన్మూలమున సౌందర్యసంపత్తియు సూచితములనికొందము. సౌందర్యవతులయినయుత్తమనాయికలకు వలపుగొలుపునట్టివాఁడే చక్కనివాఁడు గాన లజ్జావతీశబ్దసారస్య మూహించున దని

కొందఱు. దలత్ ...గుణ-దలత్ =విరియుచున్న, జాతి=జాజిపువ్వువలె, సుగంధి= పరిమళించుచున్న, గుణ=సుగుణములుగలవాఁడా, కలా=విద్యలనెడు, నలినీ=తామరతీఁగలయందు, ఖేలత్ =క్రీడించుచున్న, జాలపాద=రాజహంసమయినవాఁడా-విద్యలనెల్ల నాత్రితేటి యందు వినోదించువాఁడా యనుట-విద్యల సారస్యములనెల్లఁ జక్కఁగాఁ దెలిసి యందు వినోదించువాఁడా. ఒకదానియందు జితశ్రముఁడయినవానికే దాని సారస్యమందు వినోదించుట గలుగును. సమర ...హారా - సమర= యుద్ధమందు,మిలత్ =కూడిన-తారసించినయనుట. జాంగలఖాన=జాంగలదేశాధిపుఁడయిన మ్లేచ్ఛుఁడనెడు, హలహల=కాలకూటమునకు, త్రిపురహారా=రుద్రుఁడవయినవాఁడా-రుద్రుఁడు కాలకూటమును హరించినట్లు జాంగల తురకను నొక్కుమ్మడి రూపడఁచినవాఁడా యనుట. తీనిచే జాంగలఖానుఁడు హాలాహలమువలె భయంకరుఁడును, మహాప్రతాపుఁడు ననియు, నట్టివాని నవలీలఁ గబళించుటచేఁ గృపతియు నసదృశబలపరాక్రముఁడనియు వ్యంజితము. అలం. రూపకములు.

పంచచామరము. వరాహవాపదాతవాహ కి వాహరాజగర్వశా
ర్వరాహరీశ దోర్విటంక కి వజ్రపీఠలాలితో
ర్వరా హరీశవైభవాభి కి రామభూమ భూమహా
వరాహ వారణాధిరాజ కి వారిరాశిమందరా. 159

అ. వర ...వాహ-వర=శ్రేష్ఠమయిన,ఆహవ=యుద్ధమందు, అపదాతవాహ=శ్వేతవాహనుఁడవయినవాఁడా-అర్జునుఁడవయినవాఁడా. వాహరాజ=అశ్వపతియొక్క,గర్వ=దర్పమునెడు,శార్వర=అంధకారమునకు, అహరీశ=సూర్యుఁడయినవాఁడా, దోర్విటంక=భుజప్రదేశమునెడు, వజ్రపీఠ=వజ్రపుఁ బీఁటయందు, లాలిత=బుజ్జగింపఁబడిన,ఉర్వరా=భూమిగలవాఁడా, దోర్విటంకము చందనలిప్తమగుటఁజేసియు నతిదృఢత్వముబట్టియు వజ్రమయమయిన పీఁటగాఁ జెప్పుట తెలియునది. భూమి యతని బాహువులందు వజ్రపీఠమునందుఁబోలె స్థిరముగాఁ జాదుకొన్నదని భావము.భూమి లాలితమనుటచే నితని బాహుపాలనమున మిక్కిలియు సుఖంబొందె ననియు వ్యంజితము. హరి+ ఈశ=హరిహరులయొక్క, వైభవ = ఐశ్వర్యమువంటి ఐశ్వర్యముచేత, అభిరామ=ఒప్పుచున్న, భూమ=మహత్త్వముగలవాఁడా-రక్షణ శిక్షణములందు హరిహరులవలె మిక్కిలియు నొప్పువాఁడా యనియుఁ జెప్పవచ్చును. భూమహావరాహ=భూచక్రమునకు ఆదివరాహమయినవాఁడా-భూమినుద్ధరించువాఁడా యనుట. ఇందు భూమికి నుద్ధరణమును, వజ్రపీఠలాలిత యనుచో స్థిరావస్థితియు నత్యంతసుఖమును వర్ణించినాఁడని భేదము తెలియునది. వారణ...మందరా = వారణాధిరాజ=గజపతియనెడు, వారిరాశి=సముద్రమునకు, మందరా=మందరపర్వతమైనవాఁడా-అనఁగా గజపతిని గలంచి నలంచినవాఁడా యనుట. సముద్రమువలె నత్యోభ్యుఁడయిన గజరాజును సయితము గలగుండుపటిచినాఁడనుట.

గద్యము

ఇది శ్రీరామచంద్రచరణారవిందవందనపవననందనప్రసాదసామాసాదిత
సంస్కృతాంధ్రభాషాసామ్రాజ్యసర్వంకష చతుర్విధకవితా
నిర్వాహక సాహిత్యరసపోషణ రామరాజభూషణ
ప్రణీతంబయిన వసుచరిత్రంబను
మహాప్రబంధమునందు
ద్వితీయాశ్వాసము

---

2 80

వసుచరిత్రము

సవ్యాఖ్యానము

తృతీయాశ్వాసము

శ్రీతిరభూదక్షిణ

వీభూదక్షిణభుజాగ్ర్ర వివిధారివురీ

శిక్షణపాలేక్షణ శుభ

లక్షణధారేయ తిరుమల మహారాయా. 1

అ. శ్రీ...జాగ్ర = లక్ష్మీదేవియొక్కయు, భూదేవియొక్కయు రక్షించుటయందు సమర్థమయిన చూపును, కుడిభుజముయొక్క మీదిభాగమును గలవాడా, అనగా చూడ్కియందు మహాలక్ష్మియు, భుజాగ్రమందు భూమియును గలవాడా యనుట. చూచినవారిని శ్రీమంతులను జేయుచున్నాడనియు, భూమిని జక్కగా బరిపాలించుచున్నాడనియు నాశయము. వివిధా... పాలేక్షణ=నానావిధములయిన శత్రు(రాజు)ల పట్టణముల నెడి త్రిపురములయొక్క శిక్షించుటయందు నొసటికంటివాడా (రుద్రుడా), శుభ...ధారేయ = శుభకరములయిన సాముద్రిక లక్షణములను ధరించినవాడా, తిరుమలమహారాయా ! అని కృతిపతింగూర్చి సంబోధనము.

తే. అవధరింపుము శౌనకాద్య ఖిల సన్ము,నీంద్రులకు రౌమహర్షణి గి యిట్లుపలుకు
మతియు నమ్నాయతపసితో గి మంజువాణి,మంజువాణీవిలాస సం గి పదల ననియె.

అ. అవధరింపుము=చిత్తగింపుము అని కృతిపతినిగూర్చి చెప్పుట. శౌనక...ద్రులకున్=శౌనకుడు మొదలుగాగల సమస్తమునిసత్తములకు, రౌమహర్షణి=రోమహర్షణుని పుత్రుడయిన సూతుడు,అమ్నాయతపసితోన్=ఆ బూటకపు బుషితోడ, మంజువాణీ...సంపదలన్=ఇంపయిన వాక్కయొక్క విలాసముయొక్క పెంపుసొంపుల చేత - ముద్దుపలుకుల సొబగు మిక్కిలియు పెంపుగులుకునట్లుగా ననుట. మంజువాణి యా మాయతపసికిఁ జెప్పినదని తాత్పర్యము. మంజువాణిగాన మంజువాణీవిలాససంపదలు చూపినదని యాశయము.

క. మందారవర్షవర్ధన, బృందారకబృందదుందు గి భిధ్వనిగర్జా
సందోహ మపుడు నృపజయ, నందితశక్రోపస గి ర్వణం బెఱిఁగించెన్. 3

అ. అపుడు, మందార...సందోహము=పారిజాతపుఁబువ్వుల వానను వృద్ధిఁ బొందించు చున్నట్టి(అనఁగా పయిపయి మిక్కిలిగురియుచున్నట్టి)దేవతల సమూహములయొక్క, భేరులయొక్క చప్పుడనెడు ఉఱుముల(ఉఱుములవంటి భేరిచప్పుళ్ల) సమూహము. నృప...సర్వణంబు=వసురాజు యొక్క (కోలాహలపర్వత భంజనరూపమయిన) జయమునుచేత సంతోషపెట్టఁబడిన, ఇంద్రుని యొక్క రాకను - వసురాజు కోలాహలుని నెగఁజిమ్మిన వీరకృత్యమును విని యింద్రుఁడతనికడకు వచ్చుటను, ఎతింగించినదని యర్థము.

వసురాజు కోలాహలమును కాలిగోటఁ జిమ్మునపుడు దేవతలు గుంపులుగొని కల్పవృక్షపుష్ప ములు పయిఁబయిఁ గురిసిరనియు దేవదుందుభులు ప్రమోసెననియు, ఆ ధ్వని యింద్రుఁ డిక్కడకు వచ్చుచున్నాఁడని సూచించెననియుఁ దాత్పర్యము. ఇంద్రుఁడు పర్వతమును భంజించువాఁడు గాన తనవలెనె పర్వతభంజనముచేసిన వసురాజునెడ నతనికి సంతోషము పుట్టుట సహజము. 'దుందుభి ధ్వని గర్జాసందోహము' ఇంద్రుఁడు మేఘవాహనుండుగనుక నతని రాకను మేఘగర్జనములు దెలు పును. ఇట దుందుభిధ్వనిని గర్జలంగా రూపించుటచే వాని ధ్వన్యతిశయమును ఇంద్రాగమనమున కయిన సాధనానుగుణ్యమును స్ఫురించుచున్నవి.

సీ. గోత్రవర్గముపాదు కొల్పిన నయశాలి, కరమున శతకోటి గలుగు మేటి
కల్యాణమయధామ గరిమ గాంచిన ధన్యుఁ, డహితబలచ్ఛేది యైనజోదు
భూరిసంపదఁ దల పువ్వువాఁడని భోగి, వరసుధర్తావాప్తిఁ బరఁగుసుకృతి
సకలభారమాపూను సైదోడుగల పెద్ద, విద్యాధరుల నేలు వినుతకీర్తి

తే. వేయికన్నులవేల్పు భూవిభుని మెచ్చి, యుచితమగు పారితోషికంబొసఁగవచ్చి
ననలుఁడర్కజుఁ డసురేశుఁ గడబ్ధిరాజు, ననిలుఁడర్థేశుఁడలికలోచనుఁడుఁగొలువ.

అ. ఇట సామాన్య రాజపరముగాను ఇంద్రపరముగాను అర్థద్వయము దెలియునది...గోత్ర... శాలి...(రాజ)గోత్రవర్గము=(గోత్రమనఁగా కులమును పర్వతమును 'గోత్రంకులేబలేనామ్నిగోత్రస్తు ధరణీధరే' విశ్వము.) బ్రాహ్మణ క్షత్రియాదులయిన కులముల సమూహమును,పాదుకొల్పిన=(సంక రముకాకుండ తమతమమేరలందు) గట్టిగా నిలిపిన, 'తావుకొల్పిన' అని పాఠా. నయశాలి=నీతిచేత నొప్పువాఁడు-(ఇంద్ర) పర్వతసమూహముయొక్క రెక్కలుఁద్రెంచి వానిని దమతమ స్థానములందే కదలనీక కుదురుకొలిపిన వాఁడనిభావము. కరమునన్ -(రాజ)=చేతియందు, శతకోటి=నూరుకోట్ల ధనమును, గలుగుమేటి=గలిగిన గొప్పవాఁడు. శతకోటియనఁగా వజ్రాయుధము గనుక హస్తమందు వజ్రాయుధముగలవాఁడని భావము. కల్యాణ...గరిమన్ —(రాజ) కల్యాణమయ = (కల్యాణ మనఁగా మంగళమును బంగారమును) మంగళరూపమయిన, ధామ = గృహముయొక్క, గరిమన్ = గొప్పతనమును (అట్టిగృహముగలవాఁడనెడు గౌరవమునను ట), కాంచిన ధన్యుఁడు = పొందిన కృతార్థుఁడు. కల్యాణమయు=బంగారుమయమైన మేరుపర్వతమే, ధామగరిమ=గృహముగాఁగలవాఁ డను గౌరవమును బొందినవాఁడని భావము. మేరుపర్వతము దేవతలకు వాసమగుట ప్రకటము. అహితబలచ్ఛేది ఐన జోదు=(రాజ) శత్రుసైన్యమునుఛేదించునట్టి యోధుఁడు—(ఇంద్ర) అహితుఁ డయిన బలాసురుని ఖండించినవాఁడని భావము. భూరిసంపదన్ = (రాజ) అధికసంపత్తిచేత, తల పువ్వువాఁడనిభోగి=తలయందలి పువ్వువాఁడునంత (మాత్రపు శ్రమమయిన) లేనిభోగముగలవాఁడు- (ఇంద్ర) అధికమయిన సంపత్తితోడ నెప్పుడును వాఁడకుండెడు కల్పవృక్షపుఁ బువ్వులను దలను ధరించినవాఁడని భావము.(కల్పవృక్ష పుష్పములు వాఁడకుండుటకు 'అమ్లానసుమమాలికాభిరూప్యముఁ

దాల్చు లలిత భుజాకల్పలతలతోడ' నని యిందును జెప్పఁబడుట తెలియునది)వరసుధర్మాఅవాప్తి(రాజ)=శ్రేష్ఠమును శోభనము నయిన ధర్మముయొక్క ప్రాప్తిచేత, పరఁగుసుకృతి =ప్రవర్తించు పుణ్యాత్ముఁడు - శ్రేష్ఠమయిన సుధర్మయనుపేరిటి సభయొక్క ప్రాప్తిగలవాఁడని భావము. 'స్యాత్సుధర్మా దేవసభా' అమ.

శక్రస్యతు సభా దివ్యా భాస్వరా కర్మనిర్మితా,విస్తీర్ణా యోజనశతం శతమధ్యర్ధమాయతా,
వైహాయసీకామగమా పంచయోజనముచ్ఛ్రితా,జరాశోక సమాపేతా నిరాతంకా శివా శుభా,
వేశ్మాననవతీ రమ్యా దివ్యపాదపశోభితా,తస్యాం దేవేశ్వరః పార్థ,సభాయాం పరమాసనే,
ఆస్తే శచ్యా మహేంద్రాణ్యా శ్రియా లక్ష్మ్యాచ భారత. (భార. సభాపర్వ. ఴ అధ్యా.)

సకలభారము వూను సైదోడుగలపెద్ద=(రాజ)సమస్తరాజ్య భారమును వహించునట్టి తమ్ముఁడు గలపెద్దవాఁడు-(ఇంద్ర)సమస్తభువనభారధురంధరుఁడయినయు పేంద్రుఁడు(అనఁగావిష్ణుదేవుఁడు) తమ్ముఁడుగాఁగలవాఁడని భావము. విష్ణుదేవుఁడు దేవేంద్రునకుఁ దమ్ముఁడగునట్లుగా నదితిగర్భమందు వామనుఁడై పుట్టుట ప్రసిద్ధము. విద్యాధరులక్ ఏలువినుతకీర్తి =(రాజ) విద్యావంతులను భరించెడి పొగడంబడు కీర్తిగలవాఁడు-(ఇంద్ర) విద్యాధరులనెడు దేవజాతుల నేలుచున్నవాఁడనిభావము. 'విద్యాధరోఽప్సరో యక్షరక్షో గన్ధర్వకిన్నరాః, పిశాచో గుహ్యక స్సిద్ధో భూతోఽమీ దేవ యోనయః' అమ. వేయికన్నులవేల్పు=సహస్రాక్షుఁడయిన యింద్రుఁడు,భూవిభునిక్ =వసురాజును, మెచ్చి, ఉచితము అగు పారితోషికంబు=తగిన బహుమానమును, ఒసఁగక్ =ఇచ్చుటకై, వచ్చెను- ఎవరెవరితోఁగూడి యనఁగా - అనలుఁడు=అగ్ని దేవుఁడును, అర్కజుఁడు = యముఁడును, అసురేభ్యుఁడు=నైరృతి,అబ్ధిరాజు=వరుణుఁడు, అనిలుఁడు=వాయువును, అర్థేశుఁడు=కుబేరుఁడును, అలిక లోచనుఁడు=నొసటియందుఁ గన్నుగల యీశానుఁడును, కొలువక్ =కొలిచిరాఁగా,వచ్చెనని సంబంధము. ఇచట విద్యాధరుల నేలు వినుత కీర్తియను పర్యంతము నయాలి, మేటి, ధన్యుండిత్యాదులయిన యంత్యపద్యములకు హేతునిరూపణముగా 'గోత్రవర్గము పాదుకొల్పుట' మొదలయినవి ప్రతిపాదించుటఁజేసి కావ్యలింగము. ఇంద్రునకు రాజునకును నభేదాధ్యవసాయము చెప్పంబడుటచే ఇచట నింద్రునియందు నయాలిత్వాదులు సమర్థనీయములు. ఆ సమర్థనము ఉక్తములగు నర్థముల కభేదాధ్యవసాయము లేక గలుగదు గాన అతిశయోక్తి స్ఫురించుచున్నది కనుక అతిశయోక్త్యను ప్రాణితమని తెలియునది.

తే. వచ్చి యభివాదనమొనర్చి వసునృపాలుఁ,గరములాలించి కన్నులఁగప్పికొనియ
మందమందార మకరంద మధురవచన, రచనలిరవొందఁ బలికెఁ బురందరుండు.

అ. పురందరుఁడు = దేవేంద్రుఁడు, వచ్చి, అభివాదనము ఒనర్చి వసునృపాలుక్ = తనకు (సొంతపేరు చెప్పుచు) మ్రొక్కుచున్నవసురాజును, అభివాదనమనఁగా స్వనామోచ్చారణముతోడ నమస్కారము సేయుట) కరము=మిక్కిలి, లాలించి = బుజ్జగించి-గారవించి యనుట, కన్నులక్ కప్పికొని = (కన్నులఁబెట్టుకొన్నాఁడనెడి లోకోక్తి ననుసరించి యిచట) కన్నులఁగప్పుకొనియని యర్థము, కన్నుల కొత్తుకొనుట బహుమానాదరప్రేమ గౌరవములకు సూచకము. 'ఇన్నిదినంబులుక్ సవతు లిందరలోఁ గడుగారవంబునం గన్నియ నన్నువల్ల భుఁడు గన్నులఁ గప్పుకొనంగ నుండి' (పారిజాతా ఁ అ. ౯౯.)

వేయికన్నులగలవాఁడు గనుక నాలింగన వ్యాజముచేతఁ గన్నుల నలముకొన్నాఁడని యర్థాంతరము.అమంద...రచనక్ —అమంద=తక్కువకాని,మందార మకరంద=పారిజాతపు పూఁదేనెవలె, మధుర=తీయనైన, వచనరచనలు=మాటకూర్పులు,ఇరవొందక్ =ఒప్పఁగా, పలికెను. 'కన్నులఁ గప్పికొనియె' నను లోకోక్తియందు వేయికన్నులఁ గప్పికొనియె ననెడి అర్థాంతరముండుటచే ఛేకోక్తి.

వ. వివిధోర్వీపతుల్ జగన్నుతుల ముఁ గీ వీక్షింపమో వారిపెం
పు వరీక్షింపమొ నింపమో చెలిమి యే గీ భూపాలునం డైన నీ
భువనత్రాణ పరాయణోద్భటభుజా గీ భూరిప్రభావంబు నీ
జవనాక్షీణబలంబుఁ గంటిమె వసు గీ శ్లోమండలాఖండలా. 6

అ. వసుశ్లోమండల + ఆఖండలా = భూమండలమున కింద్రుఁడవు, (ఆఖండల స్సహస్రాక్షుఁ) అయిన వసురాజా, జగత్ + నుతుల్ = లోకులచేతఁ బొగడఁబడిన వారగు, వివిధ ఊర్వీపతుల్ = అనేకులయిన రాజులను, ముఁ = మునుపు, వీక్షింపమో = చూడమా - చూచితిమనుట. వారిపెంపు = ఆ రాజులమహత్త్వము, పరీక్షింపమో = విచారించినవారముగామా - విచారించినామనుట. చెలిమి, నింపమో = నిండింపమా - నిండారుస్నేహము నెఱపమాయనుట. ఏభూపాలునందయినఁ = ఏరాజునందుఁ గాని ఈ...ప్రభావంబుఁ — ఈ = ఇటువంటి, భువనత్రాణ = (భువనమనఁగా లోకమును జలమును గనుక) లోకమునుగాచుట యందనియర్థము. (శక్తిమతీ జలరక్షణమందనియర్థాంతరము.) పరాయణ = ఆసక్తిగల, ఉద్భట = ఉద్దండమయిన, భుజా = భుజములయొక్క, భూరి = అధికమయిన, ప్రభావంబుఁ = సామర్థ్యమును, ఈ...బలంబుఁ — ఈ, జవన = వడితోగూడిన, అక్షీణ = తక్కువగాని, బలంబుఁ = (పర్వతము నెగమోటుట యందలి మేని) బలిమిని, కంటిమె = చూచితిమా చూడలేదనుట.

[పెంపు వరీక్షింపమో యన్నచోట సంధినిగూర్చి వ్యాఖ్యానకోధకులొకరు పెంప నెడుపదము జడవాచకము గనుక -

'జంగమపదములు దక్కఁ, రంగల పదములు ద్వితీయఁ బ్రథమయునగు నా
జంగదము లూడ్చెఁ బతి నూ, నాంగదములు దాల్చె నా నుఁ దాహరణంబుల్'

అను లక్షణోక్తిచే నీ ద్వితీయకుఁ బ్రథమవచ్చినది. దీనికిఁ బ్రమాణము. 'ఇతరత్రచద్వితీయా తస్యాఃప్రథమా చ జడపదానాంస్యాత్' అని నన్నయభట్టీయము.

'పాసఁగంబల్కెడు నెడఁ బెం, పెసఁగిన ప్రథమాంతముల పఁయిం గలసి కడుం
బసమీఱు కచటతపలకు, గసడదవల్ ద్రోచినచ్చుఁ బ గవిజనమిత్రా.'

అన్నందుచేతఁ బెంపనెడు పదముపైనున్న పరీక్షాశబ్దాదిమ 'ప'కారమునకు 'వ'కారము వచ్చినది.

'న వికృతిశబ్దాత్పరతః సాంస్కృతికానాం భవన్తి గసడదవాఃʼ నన్నయ.

అను సూత్రముచేతఁ బెంపనెడు వికృతిశబ్దమునకంటెఁ బరంబయిన సంస్కృత సమమయిన పరీక్షాశబ్దముయొక్క పకారమునకు వకారాదేశము రాదని విచారింపవలదు. ఎందువలన ననఁగా-

'సంధిగూర్పంగఁ బ్రథమాంతశబ్దవితతి, పైఁగచటతపలకు వికల్పంబు సెల్లుఁ
గాకు సంబోధనావ్యయకర్మధార, యంబుల నచేతనంబులఁగమలనాభ.'

అని యీయర్థవిశేషములందు సంస్కృతాసంస్కృత సాధారణ్యముచేతఁ జెప్పంబడి యున్నది. కనుక నచేతనార్థకమయిన 'పెంపు' అనెడు పదముపైనున్న 'ప' కారమునకు 'వ'కారాదేశము వచ్చినది. ఉక్తార్థవిశేషములందు వికల్పము చెప్పుటచేతఁ, దక్కిన స్థలములయందు నిత్యముగా రావలసి నప్పటికిని సర్వత్ర యతిస్థానమునందురాదనియుఁ బ్రాసస్థానమందు వచ్చుననియును గ్రహింపవలయును.

'భిన్నపద ప్రథమలపై, నున్నపకారంబు వత్వ మొందును వలుల్
మున్నిజరూపముప్రాసము, నన్నవరూపంబుఁదాల్చు నాళీకాక్షా' ఆంధ్రభాషాభూషణము'

అని వ్రాసియున్నారు. ఈ విషయముమీఁదఁ జర్చింపఁబడును. 'వారి పెంపు విచారింపమొ' అని సోమకవి పాఠము.]

'జగన్నుతులక్' అనుటచే కేవలురయిన రాజులనుగాదు, నీవలె జగన్నుతులయినవారినే చూచితిమి. ఊరకచూచుటయేకాక వారిపెంపెంతయనియు బరీక్షయుఁ జేసితిమిగాని నీవంటిరాజును జూడనులేదు. నీయంతటి పెంపును గనలేదనిభావము. అట్టిరాజులతో 'చెలిమినింపమో' యనుటచే వారికంటె నధికుఁడవయిన నీతోడ 'చెలిమినింపఁదగు' నన్నయాశయము వ్యంజితము. వసుధామండలమునకు ఆఖండలుఁడవు; కనుక స్వర్గమునం దాఖండలుండయిన నాకును భూమియం దాఖండలుండ వయిన నీకును చెలిమి మిక్కిలి యనురూపముగాన యవశ్యము కార్యము. 'సమశీల శ్రుతవ్రతులకు, సమధనవంతులకు' భారతము. అనుట యిచట ననుసంధించునది.

చ. సరయనఖాపసారితర క్ష సాధర యీ ధరణీంద్రకోటిలో
నరయుదుఁ బెద్దగాఁ బృథున క్ష రాధిపుఁ గొంత తదీయశ క్తి నీ
చరణనఖాంచలంబునకు క్ష సాటియె వేయునేల మద్బుజాం
తరపవిరేఖ నీయడుగు క్ష నం బడదే, శుభలక్షణాకృతిన్. 7

అ. సరయ...రసాధర—సరయ=వేగముతోఁ గూడినట్లుగా, నఖ = కాలిబొటనవ్రేలిగోటి చేత, అపసారిత=చిమ్మఁబడిన, రసాధర=కోలాహలపర్వతముగలవాఁడా, వసురాజాయనుట-కాలి గోటిచేతనే పర్వతముల నెగఁజిమ్మెడు నీ ముందఱ చేతివజ్రముచేతఁ బర్వతములను నెగఁజిమ్మటు నే నెంతమాత్రమని స్వనికర్షానుసంధానము గర్భితము. ఈధరణీంద్రకోటిలోక్ = భూమియందు నింద్రులుగా నున్న (యింద్రులనిపించుకొన్న యనుట) యీ రాజసమూహములో, పృథునరాధిపుక్ = పృథుమహారాజును, కొంత=కొంచెము-ఒకపాటిగాననుట, పెద్దగాక్ = గొప్పవాఁడని, అరయుదుక్ = కనుఁగొందును-లేక విచారింతును. (పెద్దయనెడు పదము పృథుశబ్దార్థక మనియును విచారించునది. పృథువు అనఁగా పెద్దయని యర్థముగా నరయుదురనుట 'పృథుసాన్యన్మహాత్రిషు, త్వక్పర్ణ్యాం కృష్ణజీరేస్త్రీ పుమానగ్నౌ నృపాంతరే' మేదిని.) తదీయశ క్తి = ఆపృథుమహారాజాయొక్క సామర్థ్యము, నీచరణనఖాంచలంబునకుక్ = నీకాలిగోటికొనకు, సాటియె=సమానమగునా - కాదనుట, వేయునేల=బహుభాషలెందుకు, మద్భుజాంతరపవిరేఖ=నాదయినబాహుమధ్యమందలి (తొమ్మనందలి యనియును) వజ్రాయుధపురేఖ - (రేఖవలె నిడుదగానున్న వజ్రమనుట.) శుభలక్షణ ఆకృతిక్ =మహారాజ పురుష శుభలక్షణమయిన వజ్రరేఖ రూపముచేత, నీయడుగునక్ =నీపాదము నందు, పడదే=పడలేదా-పడియున్నదనుట—నీకాలికి నమస్కరింపలేదాయనుట. అడుగు అనఁగా, 'చరణమునకు నధఃప్రదేశమునకును, సమాఖ్యయై యొప్పునడుగు నలికనేత్ర' ఆంధ్రనామసం.

కాలును క్రిందిభాగమును గనుక నీకాలిక్రింది భాగమున వజ్రరేఖారూపమున నున్నదని భావము. చరణమునకును అధఃప్రదేశమునకును వాచకములుగా-

'అడుగునడుగు లెండవడిఁబురపురఁబొక్క; నిర్ష్వరాంతరముల నిలుచుఁబొలుచు' (భార.ఆర.) నని నన్నయ ప్రయోగించినాఁడు. [ఇచట నొకకలయందుఁ దక్కువ నైపుణిగలవారుదానియందుఁ బండితులయిన గురువులయొద్ద. 'తద్విద్ధిప్రణిపాతేన పరిప్రశ్నేన సేవయా' యున్నట్లు పాదములాశ్రయించినేర్చుటసహజము. అట్లై నాచేతనున్న వజ్రాయుధము పర్వతభంజనవిద్యను లెస్సగాఁగలుగుటకై నీపాదముల నాశ్రయించి యున్నదని యర్థము. అడుగునందు వజ్రరేఖ మహారాజలక్షణముగా-

'చక్రాసిచాపవజ్రాభా రేఖాః కుర్వన్తి భూపతిమ్' సాముద్రికము. వసురాజునకుఁ బాదతలములందుఁ గల వజ్రరేఖ పాదము లాశ్రయించి విద్యగలవ వచ్చినవజ్రరేఖ (రేఖాకార వజ్రాయుధము)గా నధ్యవసింపఁబడినది. నా వజ్రాయుధము నేయునట్టి పర్వతభంజనక్రియను

నీయడుగు చేసినదిగదా యనియును భావము వ్యంజితము. 'వేయును నేల' నాభుజమధ్యమునం బ్రాలు వజ్రాయుధమే నీయడుగునకు బ్రొక్కుచున్నదనఁగా నిఁక దక్కినవారు దానికి సాటిగారని పలు మాట లెందులకని యర్థము. 'నఖ అంచలమునకు సాటియే' ముల్లోకములకు నింద్రుఁడయిన నా మేటి శక్తియే నీగోటికి సాటికాకుండఁగా నీభూమాత్రమున కింద్రులయిన వారిలో నొకఁడు గోటి యంచల మునకుఁగూడ సాటి కానేరఁడని భావము. 'మత్ భుజాంతరపవిరేఖ' 'భుజాంతర' మనుటచే నాతొమ్మినందలి వజ్రమును నీకాలియందలిగోరు మించుటచే నన్ను 'తొమ్మిద్రొక్కి' నట్లున్న దనియు భావము వ్యంజితము. 'తొమ్మిద్రొక్కుట' యనఁగా అతిశయించి కీడ్పఱచుట.

'జక్కవకవ తొమ్మిద్రొక్కినిల్చినచాయ, నున్నదీ బింబాధరోష్ఠిచనులు' విజయవిలాసము. 'పృథు' 'పెద్ద' అని యీరెంటినిబట్టి భూమీంద్రులలో పృథువును బెద్దగాఁదలఁతును. ఆ పెద్దతిక మను నతనికిఁ జాలవఱకు శబ్దమాత్రముచేత సిద్ధించినదిగాఁ దోఁచెడిని గాని నీయందుంబోలె సార్థ కముగాఁ జూపట్టదనియు భావవర్ణనముల్లసిల్లెడిని. 'కాలిగొన గోటికి నీడుగా' దనెడి లోకోక్తియు నిట యూహ్యము. 'సరయ...ధర' కావ్యలింగము. పెద్ద...ధిపు' నిరుక్తిధ్వని. 'నీచర...కృతి' అతిశయోక్తి మూలాపహ్నవమును, అర్థాపత్తియు.

తే. ప్రబలఖలగోత్రహృతికి నీ పదనఖంబె, చాలు శతకోటి సాధనం బేల మాకు
నేడుగా సౌమనస్యంబు నివ్వటిల్లె, నెల్ల సురలకు నీయంత హితుఁడు గలుగ. 8

అ. నీపదనఖంబె=నీకాలిగోరే, ప్రబలఖలగోత్ర హృతికిన్ —ప్రబల=మిక్కిలియు బలవంతు లును, ఖల=దురాత్ములనయిన, గోత్ర=పర్వతములయొక్క, హృతికిన్ =(గర్వమును) వారించుటకు, చాలును, మాకు, శతకోటిసాధనంబు=(శతకోటిస్వరు శ్శంభోదంభోళిః అమ.) వజ్రాయుధము, ఏల=ఎందుకు-వజ్రాయుధముతో పనిలేదనుట. ప్రబలుండయిన దుర్జనులయొక్కవంశమును నిర్మూలముచేయుటకు నీయొక్క అల్పావయవమయిన కాలిగో రొక్కటియే చాలును. శతకోటి సంఖ్యలు గల సాధనములు (అనఁగా సాధనములు నూఱుకోట్లు) ఎందులకు మాకని యర్థాంతరము. ఇట సాధనశబ్దముచేత సాధనసముదాయము గ్రాహ్యము. శతకోట్యవయవసాధనసముదాయమనుట, దీనిచే ఏకవచనానుపపత్తి గలుగదు. ఎల్లసురలకున్ =సమస్తదేవతలకును, నీయంత హితుఁడుగలుగన్ =నీయంత గొప్పవాఁడయిన యాప్తుఁడు గలుగుటచేత, నేఁడుగా=నేఁడే-ఇట 'కా' శబ్ద మవధారణార్థకము. 'కృష్ణా నేఁడుగా వచ్చెనే' (భారత. ఉద్యోగ.)

'నేఁడుగా మాకనిందిత పర్వసామగ్రి కలిగెఁబో,నీరాక కుపలయేశ' (వసుచరిత్ర. ౫. ఆశ్వా)

సౌమనస్యంబు=చక్కనిమనసు-మనసుకుదురుపాటు అని యర్థము. సుమనసాంభావః సౌమనస్యం అను వ్యుత్పత్తినిబట్టియు, 'సుపర్వాణస్సుమనస స్త్రిదివేశాదివౌకసః'అను నమరోక్తింబట్టియు దేవత్వము గలిగెనని భావము. గొప్పయాప్తుఁడు కలుగుటచే మనసునకు నెమ్మదిగలుగుట సహజమే కదా! నివ్వటిల్లెన్ =మిక్కిలి యొప్పెననిభావము. తమ విరోధులయినవారిని తమకు బహుసాధన పరిశ్రమ మక్కఱలేకయే యవలీల నడంచునట్టి యాప్తుఁడుగలుగుట తమ మనసునకెంతయు నెమ్మదియేకదా.

చ. హితసుమనోమనోరథము లెల్ల ఘటింపఁగఁ జాలు లోకస
న్నుతునకు నీకు నిత్తసుమ నోరథ మొక్కటిఁ గొమ్మటించు దై
వతపతి రాజవర్యున క వార్యమహార్యమహార్యభీకసం
యుతమణి భాసమాన మగు నొక్కవిమానము చూపి యిట్లనున్. 9

అ. దైవతపతి=దేవతలకురాజు-దేవేంద్రుఁడు, హిత...ఎల్లన్ —హిత=ఇష్టులయిన, సుమనఃసు=దేవతలయొక్క, మనోరథములెల్లన్ =కోరికలను అన్నిటిని, ఘటింపఁగన్ =సమకూర్చుటకుఁ జాలునట్టియని యర్థము. హిత=హితులయిన రాజులయొక్కయు, సుమనఃసు=('సుమనాఃపుష్పమాలతో ర్స్త్రీన్నియాం నా ధీరదేవయోఃసు' మేదిని.) పండితులయొక్కయు, కోరికలన్నెల్ల సమకూర్పం జాలినట్టియని యర్థాంతరము. లోక సన్నుతునకున్ =లోకులచేత పొగడఁబడిన, నీకు, సుమనోరథము ఒక్కటి ఇత్తున్ =(సుమనోరథమనఁగా మంచికోరిక యు దేవతావిమానమును గనుక) ఒక మంచికోరిక నిచ్చెదను. (ఒక దివ్యవిమానము నిచ్చెదననియు) ఇట సూచ్యార్థమని గ్రహింపవలయును. లేనియెడ అర్థద్వయమునకు అభేదాధ్యవసాయము సేయవలయును. కొమ్మ్నిఅటంచు=పరిగ్రహింపుమని, రాజవర్యునకున్ =రాజశ్రేష్ఠునకు, అవార్య...భాసమానము—అవార్య=వారింపనలవికాని, మహత్=మిక్కుటమయిన, ఆర్యము= (శూరసూరార్యమాదిత్యద్వాదశాత్మదివాకరాఃసు' అమ.) సూర్యునివలె, హారి=మనోహరములయిన,అభీశు=('అభీశుఃప్రగ్రహే రశ్మౌ' నానా.) కిరణములతోడ,సంయుత=కూడుకొన్న, మణి=రత్నములచేత, భాసమానము=ప్రకాశించుచున్నది, అగు, ఒక్కవిమానమున్ , చూపి, యిట్లనెను.

'యం ప్రశంసంతి విద్వాంసో,యం ప్రశంసంతి బాన్ధవాఃసు,యం ప్రశంసంతి రాజానఃసు,తమాహుఃసు పురుషోత్తమమ్'హితశబ్దము రాజులకును ఉపలక్షకము. 'సుమనోరథము'లన్నిటిని ఘటింపఁజాలువానికి సుమనోరథము ఒక్కటినేని యిచ్చుట యెంతయు నుచితమని చమత్కారము. సుమనోమనోరథము లిచ్చువానికిఁ దానియ్యనేల యనఁగాఁ దాను దైవత (సుమనఃసు) పతిగదా. 'సుమనో...జాలు' నీకు సుమనోరథమిత్తునని పరస్పరోపకారము చెప్పుటచే అన్యోన్యాలంకారము. వసురాజున కిట్టి విమానమును దేవేంద్రుఁ డిచ్చుటయు నందుచేతనే నతఁడాకాశమునను విహరించుటకును దానంబట్టి 'ఉపరిచరవసు'వని పేరుగలుగుటకును—

'దైవోపభోగ్యం దివ్యం త్వం మాకాశే స్ఫాటికంసుమత్'
ఆకాశగం త్వాం మద్దత్తం విమాన ముపపత్స్యతే,
త్వమేకఃసర్వమర్త్యేషు విమానవరమాస్థితఃసు,చరిష్యస్యుపరిస్థోహి దేవోవిగ్రహవానివ'.(భారత)

చ. జలనిధి సార్వభౌమతను కు జాదనుజారుల యేఁగుఁబెండ్లి నా
డలఘుఁడు విశ్వకర్మయభ కు వాబ్జ భవాదులు మెచ్చఁజేసెఁ గౌ
శలమున దీని దీనిపయిఁ కు జారురమాపరమానుషంగుఁడై
యలరెఁ గదాధరుఁ కు డహస్కరుపై నొఅపైన కైవడిన్. 10

అ. అలఘుఁడు=గొప్పవాఁడు—మహాత్ముఁడు, అగు విశ్వకర్మ, జలనిధి...నాఁడు—జలనిధి సార్వభౌమ=సముద్రములకు చక్రవర్తియైన పాలసముద్రునియొక్క, తనుజా=కూఁతురయిన లక్ష్మీదేవియొక్కయు, దనుజారుల=రాక్షసులకు శత్రువయిన విష్ణుదేవునియొక్కయు, (అనఁగా లక్ష్మీనారాయణులయొక్క)ఏఁగు పెండ్లినాఁడు=పెండ్లియూరేఁగింపునాఁడు, అభవ, అబ్జభవ ఆదులు=శివుఁడు బ్రహ్మమొదలగువారు, మెచ్చన్ =మెచ్చుకొనునట్లుగా, దీనిన్ =ఈవిమానమును, కౌశలమునన్ =శిల్పమందలి నైపుణ్యముచేత, చేసెను, దీనిపయిని,చారు...షంగుఁడై-చారు=ఇంపయిన,రమా=లక్ష్మీదేవియొక్క, పరమ=మిక్కిలి యొక్కుడయిన, అనుషంగుఁడై=కూడికగలవాఁడై-లక్ష్మీదేవితోఁగూడియనుట, గదాధరుఁడు=విష్ణువు, అహస్కరుపైన్ = (భాస్కరాహస్కర బ్రధ్న ప్రభాకరవిభా

కరాఃʼ అమ.) సూర్యునిపయిని - సూర్యమండలము మీఁద ననుట. ఒఱపయినకైవడిక = అందము గులుకునట్లుగాఁ, అలరెక గదా=ఒప్పుచుండెనుగదా. విష్ణుదేవుడు సూర్యమండల మధ్యవర్తియగుట-

ʻధ్యేయ స్సదా సవితృమండలమధ్యవర్తీ నారాయణఃʼ అని చెప్పంబడియున్నది.

విమానము ʻఅవార్య మహార్యమహార్యభీశుసంయుతమణిభాసమానమయినది రవికోటి బింబ సంభాసితమునైనది గాన సూర్యునివలెఁ బ్రకాశించుటచే సూర్యమండల సాదృశ్యమిట చెప్పఁబడినది. లక్ష్మీనారాయణుల పెండ్లికొఱకు సృజింపఁబడినదని చెప్పుటచేత గిరికావసురాజవివాహ హేతుత్వమును నిందు స్ఫురించుచున్నది.

ఉ. శ్రీసతిఁ బ్రేమ మించఁగ వరించి విరించిగురుండు కాతుకా
వాసములో సురాళి గొలువైవం గొలువై రవికోటిబింబసం
భాసిత మైన యీ శుభవిమానముఁ దప్పక చూచునాదు పే
రాస యెఱింగి సైంధవగజాదులతో నొసఁగెం బ్రియంబునన్. 11

అ. విరించిగురుండు=బ్రహ్మకుఁ దండ్రియైన విష్ణుదేవుఁడు, శ్రీసతిక =లక్ష్మీకాంతను, ప్రేమ మించఁగక, వరించి=పరిగ్రహించి, కాతుక + ఆవాసములోక = కల్యాణమండపమందు, సుర + ఆళి కొలువక =దేవతాసమూహము సేవింపఁగా, కొలువు + ఐ=కొలువుదీరియుండి-అనుధాతువుక్త్యార్థక మపెక్కర్థములం జూపట్టెడిని. ʻఅర్జునుఁడును నేనునైʼ భారత. ఉద్యోగ. రవికోటిబింబసంభాసితము= సూర్యులయొక్క కోటిబింబములవలె (కోటిసూర్యబింబములవలె) మిక్కిలి ప్రకాశించుచున్నది,విన, యీ, శుభవిమానము=శుభాస్పదమయిన విమానమును, తప్పక చూచు నాదుపేరాస=విడువక చూచు చున్న నామికుఁటమయిన యభిలాషమును-విడువక చూచుట యత్యంతాభిలాష సూచకము.

ʻఅక్కజమయిన రూపమున నాత్మకు ప్రేగయిపొల్చుపొల్తిపై
నెక్కొనుచూపు గ్రమ్మఱుపనేరక. (భారత-విరాట.)
ʻరామం మేఽనుగతా దృష్టి రద్యాపి న నివర్తతే. (రామా-అయోధ్యా)

ఎఱింగి=తెలిసికొని, ప్రియంబునక =నాయందలి ప్రేమచేత, సైంధవగజ ఆదులోక =గుఱ్ఱములు ఏనుఁగులు మొదలయినవానితో, ఒసంగెను, సైంధవమనఁగా సింధుదేశమునఁ బుట్టిన యశ్వ విశేషములయినను నిచట విష్ణువర్పించు దివ్యాశ్వములుగాన అశ్వసామాన్య పరముగా గ్రహించునది.

మూఁడవపాదమున ʻసమ్భాసితʼ, ʻవిమానముʼ అని యీరెంటికి యతి బిందుయతి యనంబడును.

క. పంచమవర్ణాక్షరములు, పంచమవర్ణములఁగూడి ♦ పరఁగనటించుం
బంచశరజనక పెఱనా, ల్గించితముగఁ బిఱుఁదఁ ♦ బున్న లంటినచోటక. అనంతునిచ్ఛందము.

క. భూనాయక యీదివ్య వి, మానం బసమానదివ్య మణిశకలశలా
కాసీకనిర్మితం బిది, నానాఁటి కనంతకాంచనంబులు గురియున్. 12

అ. భూనాయక=వసురాజా, ఈ దివ్యవిమానంబు, అసమా...నిర్మితంబు—అసమాన=సాటి లేని, దివ్యమణి = చింతామణి రత్నములయొక్క, శకల = (ʻభిత్తంశకలఖట్టోవాʼ అమ.) తునుక చేతనైన - శలాకా = కమ్మలయొక్క, అనీక = సమూహముచేత, నిర్మితంబు = నిర్మింపఁబడినది. కాఁబట్టి ఇది, నానాఁటికిక = ప్రతిదినము, అనంతకాంచనంబులు = మితిలేనిబంగారములను, కురి యును = వానగురిసినట్లు అవ్వారిగా నీనుననుట. దీనిని రచించిన మణులె చింతామణులై యనంత కాంచనములు గురియుఁగా దీనిమహత్త్వముచెప్ప నక్కఱలేదని భావము.

సీ. పటుగాత్ర యీచిత్రభానూజ్జ్వల మఖర్వ, సర్వలోకాలోకసౌఖ్య మొసఁగు
ధాత్రీశ యీదివ్య ధామోన్నత మనంత, వాహినీవిభవంబు వరలఁ జేయు
నరవరో త్తమ యీ ఘనప్రకాశ మభంగ, మణిచాపశరపరంపరలు గురియు
సురమిత్ర యీశర జ్యోతిర్వ్యాకృతి, శార్వరగర్వభం జన మొనర్చు

తే. నిది య శేషదోషాంతకం బిది నితాంత, కాంతకల్యాణనిధి యిది కామరూప
రమ్యమిది యమృతాన్న సారప్రదంబు,దీనిఁగొనియాడఁదరమె వాగ్జానికైన.

అ. పటుగాత్ర = (రోగములేమిచే) దృఢమయిన దేహముగలవాఁడా - వసురాజాయనుట. ఈ చిత్రభాను + ఊజ్జ్వలము - చిత్రభానూజ్జ్వలమైన యీచిత్రభానూజ్జ్వలమని యన్వయము. ఇట్లే మీఁదనెల్ల నన్వయమెఱుంగునది. చిత్రభాను=('చిత్రభానుర్విరోచనః, విభావసుర్దీప్తిపతిః' అమ.) సూర్యునివలె, ఊజ్జ్వలము=ప్రకాశమానమగుచున్న, చిత్రభాను=విచిత్రములైన రత్నములకిరణముల చేత, ('భానుః కరో మరీచిః స్త్రీపుంసయోర్దీధితిః స్త్రియామ్' అమ.) ఊజ్జ్వలము = ప్రకాశించుచున్న యీవిమానము, అఖర్వ...సౌఖ్యము—అఖర్వ=మిక్కిలియైన-సర్వలోక = ('లోకస్తుభువనే జనే' అమ.) సమస్తజనులయొక్క, ఆలోక = చూచుటయొక్క, సౌఖ్యమును=సుఖమును-అనఁగా నేత్రసాఫల్యమును ఒసఁగుననియర్థము. ('ఆలోకాదర్శనోద్యోతౌ' అమ.) కన్నులుగలిగియుండుటకు నిట్టివిమానమునుజూచి తీఱవలయుననుట-అఖర్వమయిన సమస్తలోకములనుజూచెడిసొంపునొసఁగునని భావము. దీనినెక్కి-సమస్తలోకములన నడ్డిలేకపోయిచూడవచ్చుననుట. చిత్రభానునివలె (సూర్యునివలె) వెలుంగునదిగాన సర్వజనులకు దృష్టి సాఫల్యమొసఁగునని మొదటియర్థమునకు సంబంధము.

ధాత్రీశ = రాజా, ఈదివ్య...న్నతము - దివ్యధామోన్నతమయిన యీదివ్యధామోన్నతము. అనఁగా-దివ్య=దేవతలకు-ధామ=స్థానమయిన మేరుపర్వతమువలె, ('మేరూరత్న సానుస్సురాలయః' అమ.) ఉన్నతము=పొడవయిన, దివ్యధామ= ('ధామ జన్మప్రభాస్థానప్రభావసుఖసద్మసు. నానా.) దివ్యమయిన ప్రభచేత, ఉన్నతము = అధికమయిన యీవిమానము, అనంత...వంబుర్ — (అనంత వాహినియనఁగా ఆకాశగంగ 'అనంతంసురవర్త్మఖమ్' అమ.) ఆకాశగంగయొక్క పెంపును, వరలఁ జేయుర్ =పొందునట్లుగాఁజేయును. మేరుపర్వతము ఆకాశగంగా ప్రవాహసంగతిగలదిగాన మేరుపర్వతమువంటి యిదియు ఆకాశగంగా ప్రాప్తిని గలిగించునని యర్థము. అనంత=తుదలేని, వాహినీ= ('వాహినీస్యాత్తరఙ్గిణ్యాం సేనాసైన్యప్రభేదయోః' విశ్వ.) సేనయొక్క విభవము పొందునట్లు చేయునని భావము.

నరవరో త్తమ=రాజశ్రేష్ఠా, ఈఘనప్రకాశము=(ఘనమనగా మేఘము) మేఘప్రకాశమువంటి ప్రకాశముగలదియైన, ఈ ఘనప్రకాశము = గొప్పప్రకాశముగలిగిన యీ విమానము, అభంగ... పరలు-అభంగ=అఖండమయిన, మణిచాప=ఇంద్రధనుస్సును, శరపరంపరలు=జలసమూహములను, గురియును-మేఘప్రకాశమయినదిగాన మేఘమువలె నింద్రధనువును వర్షధారలును గురియునని యర్థము. అభంగములయి రత్నమయములయిన ధనుస్సులను బాణసమూహములను బుట్టించునని భావము.

సురమిత్ర=దేవతాసఖుఁడా, ఈశర...కృతి= (జ్యోతిర్వరుఁడనఁగా తారాపతియైన చంద్రుఁడు.) ఈ శరతాకులపు చంద్రుని యాకారముగలదియైన - శరతాకులపు చంద్రునివలె మిక్కిలి యాహ్లాదకమయిన రూపముగల యీ విమానము. శార్వర...జనము-శార్వర= (శార్వరంత్వంధతమసే ఘాతుకేభేద్యలింగకమ్' అమ.) చీఁకటియొక్క, గర్వ=నిక్కుయొక్క, భంజనము=తూలించుటను,

చేయును. చంద్రాకృతియైనదిగాన చీఁకటిని దూల్చునని యర్థము. శరచ్చంద్రునివంటి దగుటచే చీఁకటిగర్వమును దూల్చునన్నాఁడు. శరచ్చంద్రుని ప్రకాశాధిక్యమువలన అంధకారముయొక్క సైల్యవిజృంభణము భగ్నమగుననుట. ఘాతుకులయిన వారి కాపరమును దూల్చునని భావము.

ఇది, అశేషదోషా అంతకంబు=సర్వరాత్రులను తుదముట్టించునదని యర్థము. (చిత్రభాను) సూర్యునివలె నుజ్జ్వలమగుటచేతనని తెలియునది. ఇట్లే నీసమందలి యొక్కొక్క పాదమందును అర్థమున కనుగుణముగాగీతములం దొక్కొక్క విశేషణము క్రమముగా నిబంధింపఁబడియున్నది. అశేషదోషాంతకమనఁగా సమస్తదోషములను బోఁగొట్టునది యని భావము. ఇది, నితాంత...నిధి — నితాంత=ఎల్లప్పుడును, కాంత=మనోహరమయిన, కల్యాణ=బంగారమునకు, (కల్యాణమనఁగా బంగారును శుభమును)నిధి=స్థానమయినదని యర్థము. దివ్యధామము (మేరువు) వంటిదగుటచేతనని తెలియునది. ఎప్పుడును సొంపయినశుభములకాస్పదమయినదనిభావము. ఇది, కామరూపరమ్యము=నానారూపములచేత సొగసయినదని యర్థము. ఘన(మేఘము)ము వంటిదిగాన మేఘమువలె నానారూపముల నెత్తుననుట. కామరూప=కోరఁదగినట్టి రూపముచేత సొంపయినది-అనఁగా దీనిరూపము మిక్కిలియు మనస్సునకుఁ గోరఁదగినదై సొంపు గులుకచుండునని భావము. ఇది, అమృత...ప్రదంబు—అమృతాన్న=అమృతాహారముగల దేవతలకు, సారప్రదంబు=బలము నిచ్చునది. జ్యోతిర్వర(చంద్ర)ఆకృతిగలదిగాన చంద్రునివలెనే దేవతలకమృతమయిన తనకళలనొసంగి బలదాయకమగుచున్నదని యర్థము. అమృతాన్నసారప్రదంబు=దేవతల బలమువంటిబలము నొసంగునది యని భావము. కాఁబట్టి, దీనిక్, కొనియాడక్, వాగ్జాన్యైనక్=సరస్వతీనాథుఁడయినబ్రహ్మకయినను, తరమె=శక్యమగునాకాదనుట-స్తోత్రరూపమయిన వాక్ప్రలాపమున కధిదేవతయైన సరస్వతిని బట్టిగానేలుకొన్న బ్రహ్మకేకాదనఁగా మతియెవ్వనికిని గాదనుట చెప్పనేల యను నభిప్రాయమున బ్రహ్మకు 'వాగ్జాని' యను పర్యాయమిటనుంపఁబడుట తెలియునది. అలం. శ్లేషము పరికరమును.

తే. ప్రకటితామోదదివ్యపుష్పకసహస్ర, మాలికాధార మైనయీగ్రమణివిమాన
రాజమున కెట్లు సరి వసుగ్రరాజ సారె, పుణ్యజనభర్తృ బాసినగ్రపుష్పకంబు. 14

అ. వసురాజా! ప్రకటిత...ధారము—ప్రకటిత=ప్రసిద్ధమయిన, ఆమోద=('సౌగన్ధ్యహర్షవామోదౌ' నానా.) సంతోషముగల, దివ్య=గొప్పదయిన, పుష్పక = పుష్పకమనుపేరుగలవిమానములయొక్క, సహస్రమాలికా=వేయిపరుసలకు, ఆధారము=పట్టయినదని యర్థము. ప్రకటిత = ప్రసిద్ధమగుచున్న, ఆమోద=వాసనగలిగిన, దివ్యపుష్పక=పారిజాత పుష్పములుగల, సహస్రమాలికా=వేయి(అనగా అనేక)మాలికలకు, ఆధారము=స్థానమయినదని భావము. ఐన, ఈమణివిమానరాజమున కిట్ల=ఈ రత్నమయమయిన విమానశ్రేష్ఠమునకు, సారె=పలుమాఱు, పుణ్యజనభర్తృ=('పుణ్యజనస్సుజనేస్యాద్రక్షసి యక్షే' నానా.)యక్షులకు రాజయిన కుబేరుని, పాసిన=ఎడఁబాసిన, పుష్పకమనెడి విమానము, సరి ఎట్లు=సమాన మెట్లగును-అనఁగాఁ గాదనుట. పుష్పక సహస్రమాలికాధారమయిన యీవిమానమునకు ఆకుబేరునియొక్కపుష్పకమెట్లు సాటియగును. పుణ్యజనభర్తను బాసినపుష్పకము పుణ్యుఁడును జనభర్తవునయిన నిన్నుఁబొందుచున్నయీవిమానముతో సరిగాదనియు వ్యంజితము. ఆ పుష్పకము కుబేరుని సారెఁబాసినదనుట చింత్యము. రావణుఁడపహరించినపుడొకసారి పాసినదిగాని సారెకుఁబాయుట కనుపట్టదు. లేక 'సారె సరి యె'ట్లనుటఅన్వయముగాదు. అలం. శ్లేషమూల కావ్యలింగము.

సీ. మాననీయానంతకమణికాంతధామ మై, యిది హిమానీవేళకనింపు నింపు
శోణప్రవాళమంకజులతానికాంత మై, యలరించు నిది వసంకతాగమమునఁ
దరళముక్తాదీప్తికధారాధివాసమై, వేసవి నిది మహోకల్లాస మొసఁగుఁ
బ్రబలవజ్రోపలకప్రాసాదభాసమై, తొలుకరి నిది కుతూకహాలము నిలుపు
తే. జనపరోత్తమ యిది సర్వకసమయసౌఖ్య, జనక మిందలి యాలేఖ్యకసాధ్యసిద్ధ
కిన్నరాంగన లవిగీతకగీతనృత్య,వాద్యములు సూపి నిలుతురుకవలయునెడల. 15

అ.జనపరోత్తమ=రాజశ్రేష్ఠా! ఇది,హిమానీవేళ=('హిమానీహిమసంఘాతిఃఅమ.)మంచుకారు నందు-శిశిరర్తువునందనుట. మాన...ధామమై—మాననీయ=మన్నింపదగిన, అనంతమణి=('ద్యుమణిస్తరణిర్మిత్రఃఅ' 'అనన్తం సురవర్త్మ ఖమ్'అమ.)సూర్యునియొక్క, కాంత=మనోహరమయిన,ధామము ఐ=కాంతివంటి కాంతికలదయి యని యర్థము. మాననీయ=అంగీకరింపఁదగిన, అనంత=అంతములేని-అమితమయిన, మణి=పద్మరాగమణులచేత, కాంత=సుందరములగుచున్న, ధామమై=('ధామదేహే గృహేరశ్మౌ' హలాయుధ) గృహములుగలదై యని భావము. ఇంపునింపుక=సుఖము కొరపును. ఇది, వసంత+ఆగమమునక=వసంతము రాకయందు-ననకారునందసుట. శోణ...నికాంతమై—శోణ ప్రవాళ=ఎఱ్ఱనిచిగుళ్లచేత, మంజు=సొగసుగులుకుచున్న, లతానికాంతమై = తీఁగయిండ్లుగలదై యని యర్థము. వసంతర్తువు రతివిహారాదులకుఁ బొదరిండ్లు సుఖావహములగుట ప్రకటము. శోణప్రవాళ ('ప్రవాళోవల్లకీదణ్డే విద్రుమే నవపల్లవే' విశ్వ.) ఎఱ్ఱని పగడములయొక్క, మంజులతా=మనోహరత్వమునకు, నికాంతమై=పట్టయి-ఆస్పదమై, అలరించుక=సంతోషింపఁ జేయును అని భావము.

ఇది,వేనవిక=ఎండకారునందు-గ్రీష్మర్తువుననసుట,తరళ...వాసమై—తరళ=భాసురమయిన, ముక్తా=ముత్యములయొక్క, దీప్తిధారా=కాంతిధారలనెడు, ధారా=జలధారలకు-లేక ముత్యముల వలెఁ గాంతిగల-అనఁగా తెల్లనయి నిర్మలములయిన జలధారలకు, అధివాసమై=స్థానమైయనియర్థము. ముత్యములకాంతి పరంపరలకు స్థానమయి యనిభావము. మహోల్లాసము=మిక్కిలియు నుత్సాహము, ఒసఁగును. ఇది, తొలుకరిక = వానకారునందు-వర్ష ర్తువునందసుట, ప్రబల...భాసమై—ప్రబల = మిక్కిలి పటువులయిన, వజ్రఉపల = వజ్రమణులచేనయిన, ప్రాసాద=మేడలతోడ, భాసమై= ప్రకాశమానమై, కుతూహలము సలుపుక=సంతోషమునుఁ బొందించును. ఇది, సర్వసమయ సౌఖ్య జనకము=సమస్తములయిన కాలములందు-(అనఁగా చెప్పక తక్కిన హేమంతశరదృతువులందు వానివానికిఁదగినట్టి) సౌఖ్యములను గలిగించునది. ఇందలి ఆలేఖ్య...రాంగనలు—ఆలేఖ్య=చిత్తరువు లందలి, సాధ్యసిద్ధకిన్నర అంగనలు=సాధ్యసిద్ధ కిన్నర స్త్రీలు, వలయునెడలక=కావలసిన సమయములందు,అవిగీత గీతనృత్తవాద్యములు=అనిందితములయిన పాట ఆట వాద్యములను, చూపి= సెఱపి, నిలుతురు = నివసించియుందురు. అనఁగా ఈవిమానపు మహత్త్వముచేత నిందలి చిత్తరువు లందలి ప్రతిమలు సయితము సచేతనములై వలసినపుడెల్ల నృత్తగీత వాద్యములను జరిగించునని భావము. ఇట.

"హిమశిశిరవసంతగ్రీష్మవర్షాశరత్సు, స్తన తపన వనాంభో హార్మ్య్యగోక్షీరపాన్నైఃసుఖ మనుభవ రాజన్ త్వద్విహీనాస్తు నాశం, దివసకమలలజ్జా శర్వరీరేణు పంక్తైఃఁ"

అనెడి యాశ్లోకార్థము ననుసంధించియుండుట తెలియునది. ఇందు శిశిరవసంతగ్రీష్ములందు వరుసగా, తపన (సూర్య) వన (ఉద్యానవన) అంభస్సు (జలము)లు సుఖావహములుగాఁ జెప్పఁబడి యుండుటచే, తదనుగుణముగా 'అనంతమణి...'కి సూర్యకాంతిగాను. 'శోణప్రవాళ...'కు చిగుళ్లు

అగు, ఆ రాజన్యుండు=ఆ వసురాజు, అనన్యాదృశ ప్రమోదభరంబునన్ =సమానములేనట్టినంతోషంపు పెంపుచేత, పురంబునకున్, మఱలివచ్చి, అఖిలజ...మంబునన్ —అఖిలజగత్ =సమస్తజగత్తుల చేతను, జేగీయమాన=మిక్కిలి కొనియాడఁబడుచున్న, విమాన=విమానమునొయొక్క, మహిమంబునన్ = ప్రభావముచేత, ప్రతిదివస జాయమానంబులు=దినదినమును బుట్టుచున్నవి, అగు, జాతిరూపమణికలా పంబులన్ =బంగారులయు రత్నములయు సమూహములచేత (चामीकरं जातरूपं महारजत కాంచనే. అ.) భూదేవ దేవతావరులకున్ =బ్రాహ్మణశ్రేష్ఠులకును దేవతాశ్రేష్ఠులకును, సపర్యలు కావించుచున్ =పూజలుసలుపుచు, ('సపర్యాశ్చార్హణాస్సమాః' అమ.) ఇష్టాపూర్తంబులు

[అగ్నిహోత్రం తపస్సత్యం వేదానాం చానుపాలనం।ఆతిథ్యం వైశ్వదేవంచ ఇష్ట మిత్యభిధీయతే॥
వాపీకూపతటాకాది దేవతాయతనానిచ । అన్నప్రదానమారామాః పూర్త మిత్యభిధీయతే॥]

అనఁబడు ఇష్టాపూర్తములను, నిర్వర్తించుచున్ =ఆచరించుచు ననఁట. ఒక్కొక్కయెడ, అవిమానంబున్, ఎక్కి, నాకలోకాదిలోకంబులు = స్వర్గలోకము మొదలయిన లోకములను, నానానగవన అనీకంబులు=అనేకములయిన కొండలయు అడవులయు సమూహములను, నవద్వయద్వీపసాగరంబులు=రెండుతొమ్మిదుల (అనఁగాఁ బదునెనిమిది) ద్వీపములును సముద్రములును, నదీనదప్రచారములన్ =నదులయు (అనఁగాఁ దూర్పుసముద్రములోఁ బ్రవేశించునట్టి యేఱులయు) నదములయు (పడమటి సముద్రములోఁజొచ్చు నేఱులయు) గమనవిశేషములను, ఈక్షించుచున్ =చూచుచు, ఋక్తిమతీ మహానది, విహారదీర్ఘికయు=క్రీడార్థమయిన సరస్సును, కోలాహలంబు, లీలాచలంబునుంగాన్ =క్రీడాపర్వతమును గాఁగా, మెలంగుచుండెన్ =ప్రవర్తించుచుండెను. అంత, ఇచ్చట= ఇక్కడ, దీనికి ముందటిపద్యముతో నన్వయము.

తే. అఖిలభువననిరోధకాహార్యరాజ, గంధనిర్గంధనుని రాకకిలిమి నలమి
కొన్నయలజడి యుడుగఁ బ్రసన్న మైన, యేటి కొయ్యన గర్భంబు గేటువడియె.

అ. అఖిల...కలిమిన్ —అఖిలభువన=సమస్తమయిన జలములను, నిరోధక=అడ్డగించువాఁడయిన-అడ్డుగట్టినట్టి, అహార్యరాజ=పర్వతశ్రేష్ఠుఁడయిన కోలాహలునియొక్క, గంధ=గర్వమునకు, నిర్గంధనుని=గర్వము లేకుండునట్లు బోఁగొట్టిన వసురాజుయొక్క, రాకకలిమిన్ = వచ్చుటచేత నని యర్థము. సమస్తలోకములను నడ్డగించు వింధ్యాచలము గర్వమును బోఁగొట్టిన యగస్త్యునియొక్క యుదయము చేతనని యర్థాంతరము. అలమికొన్న అలజడి = ఆక్రమించిన దుఃఖము, ఊడుగన్ = తీఱఁగానని యర్థము. (అలజడి నెంజిలి బిమ్మటి, సిలు గుత్తలపాటు వంతనేగినెగుల్ కొం,దల మలమటడఁ గోడు, మ్మలిక మనఁగఁ గుందునా నమరు దుఃఖాఖ్యల్' ఆంధ్రనామశేషము) అలమికొన్న =వ్యాపించిన, అలజడి=ఆజడివాన యుడుగఁగా నని యర్థాంతరము. ప్రసన్నమైన యేటికిన్ = మనస్సు కలఁకదేఱిన యాఋక్తిమతికి ననియర్థము. నీటికలఁకదేఱినయానడికినని భావము. ఒయ్యనన్ = తిన్నగా, గర్భంబు తేటపడియె=గర్భము స్పష్టముగాఁ జూపట్టెనని యర్థము. నడిమియేఱు గాన వచ్చెనని యర్థాంతరము.

ఇట అగస్త్యోదయము చెప్పఁబడుటచే శరత్కాలము సూచితము. వసురాజువచ్చి కోలాహలుని యడ్డగింత నుడువఁగా ఋక్తిమతిమనస్సు కలఁకదేఱినదనియు కోలాహలుని సంయోగముచేత నామెకు గర్భము కలిగెననియు నర్థము. వింధ్యపర్వతము నడ్డగింతదూర్చిన యగస్త్యుఁడుదయింపఁగా శరత్కాలము వచ్చెననియు, అపుడు ఋక్తిమతీనది జలములు రొంపిమాని తేటపడెననియు జలము

శోషించుటచేత నడియేఱును గనుపట్టెననియు నర్థాంతరము. అగస్త్యోదయము శరత్కాల సూచక మగుట సుప్రసిద్ధము. ఇందులకు,

మ. స్ఫుటభూయోహృతిశంక వార్ధినిధర ♦ శ్మశ్రు మిన్నుం చేర్పం దటి
చ్ఛట లౌర్వంబుగఁ గారుగొంచు ఘనమై ♦ క్ష్మాఁ దీర వర్షింప న
చ్ఛాటనుం దోఁచి గ్రసింపఁ బోలుఁ గలశీ ♦ సూనుండు గాకున్నచో
ఱొక్కటఁ దారాగ్రహ భాస్కరేందుమణి శు♦క్తుల్ వ్యక్తమై తోఁచునే

చ. అల మలయాద్రిఁ గుంభభవుఁ ♦ డక్కతకంబు శరద్ఘటంబు పం
డలిఁ బ్రతిబింబకైతవము♦నం దమ కిచ్చిన వారిదేవతల్
లొలఁకులకేలఁ దాపనిడి ♦ తోమఁ గలం కడఁగెం దదీయ త
ప్పలతకు హ్రస్వ మూఁచె కరి ♦ తారక లంబువుఁ జేర్చునే యనన్.

ఆముక్తమాల్యద. ర. ఆ. ౧౪౬-౧౪౭.

ఇందు నాలవచరణమున ఖండాఖండ ప్రాస యతియునియు నిందుల కాదిపర్వమున మత్తళోకిల. 'తీఁగె యుయ్యెలలూఁగుఁ జల్లని తియ్యమామిడి మ్రాఁకలం
ద్రాగుఁ బూవుల తేనెసోనలఁ దారుఁగేతకి జోపుఁ బు
న్నాగపూగ మహాగవీథుల నాట్యముల్ పచరించు సా
భోగనానలతాగృహంబుల భోగముల్ గనువేడుకన్.'

అని ప్రయోగమనియు సోమకవిప్రా నెను. 'తేటపడు' సబిందుకముగాఁ జూపట్టిదు.

సీ. నాళీకముఖికి నెఱ్ఱనడుము గానఁగ నయ్యెఁ, దనరు నెత్తరుల బిత్తరము దరలె
శఫరాక్షి కున్నతస్థలు లగమ్యములయ్యె, బడిబడి నడలెల్లఁ జడనువడియెఁ
జారువేణికి వింతచివుల నింపులుమీఱెఁ, గనుపట్టె విశదమై గండరేఖ
కంబుకంఠికి సాంద్రకంకణంబులు జాఱె, నాదంబు మందమంథరత వహించె

తే. హంసయానకు నలిమేచకకాంచలముల, గుబ్బపొందమ్ము మొగ్గలుగొమరుమిగిలెఁ
బ్రకటితావర్త నాభి కేఱ్ఱడియె నంత, రుచిరతర శైవలశ్యామరోమరాజి.

అ. ఇందు గర్భిణీపరముగాను శరత్కాల నదీపరముగాను నర్థద్వయము తెలియునది. నాళీక ముఖిక్ =(గర్భిణి)తామరవంటి ముఖముగలదానికి, నెన్నడుము కానఁగనయ్యెక్ =(నెల+నడుము అని సంధి) నడుము దొడ్డదియై చూపట్టెను - (నది) ముఖమువంటి తామరలుగల దానికి నడియేఱు గానవచ్చెను. తనరు...తరలెక్ —(గర్భి) (తఱు లనఁగా వళులు) వళులయొక్క విలాసము ఊడి గెను - (నది) వళులవంటి తరంగముల విలాసము వదలెను. నీట్లువట్టుటచే అలలు కలుగవని తెలియు నది. శఫరాక్షీకిక్ =(గర్భి) చేఁపలవంటి కన్నులుగలదానికి (శఫరమనఁగా ఉట్టిపడెడుమీను-బెళుకు చూపుల కనుల నిట్టిచేఁపలతోఁ బోల్చువాడుక. 'మిట్టమీనైపడె మెలఁతచూపు' విజయవిలాసము.) ఉన్నతస్థలులు=పొడవులయిన మేడలు మొదలగు ప్రదేశములు, అగమ్యములు అయ్యెక్ =(గర్భభార ముచే) పొందనలవిగాని వయ్యెను-(నది) కన్నులవంటి మీనములుగలదానికి ఉన్నత ప్రదేశములు జలశోషణముచేత పోవనలవిగాని వయ్యెను. బడిబడి=(గర్భి) క్రమముగా, నడలెల్ల=నడకలన్నియు, జడను వడియెక్ =మందగించెను. ('నడ జడనుపడియె నా కేర్పడియెం జనుమొనలు నల్లవడియెను' అని మనుచరిత్రము.) (నది) ప్రవాహగతులు మందగించినవి.

చారువేణికిక్ =(గర్భ) సొగసయిన జడగలదానికి, 'జలదవేణికి' నని సోమకవిపాఠము. వింత చవులక్ = క్రొత్తరుచులయందు, ఇంపులుమీఱెక్ = ప్రియము లతిశయించెను. (నది) సొగసయిన ప్రవాహముగలదానికి అపూర్వమయిన-(అనగా వర్షర్తువునందలి నీటిరుచికన్న తేటపడియున్న శరదృతువునందలి) నీటిరుచులచేత నింపులు మీఱెను, కనుపట్టై...రేఖ—(గర్భ) గండరేఖ = కపోలపాలిక - చెక్కుల పయిప్రదేశము, విశదమై= తెల్లనయి, కనుపట్టెను-(నది) గండశిలలయొక్క శ్రేణి ప్రకటమయి కనఁబడెను.('గండోపలే కపోలే పిటకే గర్వే మృగాంకరేయోగే।మూలాది దుష్టభాగే హయభూషణే బుద్బుదేప్యుపాయేచ' నానా.) కంబుకంఠికిక్ = (గర్భ) శంఖమువంటి కంఠముగల దానికి, సాంద్రకంకణంబులు=దట్టమై (అనగా గుత్తమయి)యుండిన చేతికడియములు, జాఱెక్ = నడల బాఱెను-(నది)కంఠమువంటి శంఖములుగలదానికి, దట్టములయిన (కంకణములనఁగా జలకణములు గాన 'స్యాత్కంకణం హస్తసూత్రే శిఖరే కటకే జలే' నానా.)జలబిందువు లుడిగిపోయెను. నాదంబు...వహించెక్ = (గర్భ) ఎలుఁగు రానురాను నన్నగిల్లెను. (నది) ప్రవాహధ్వని మఱిమఱి నన్నగించెను.

హంసయానకిక్ =(గర్భ) అంచనడకవంటి నడలుగలదానికి, గుబ్బపొందమ్మి మొగ్గలు=బటువులయి బంగారుతామర మొగ్గలవలెనున్న చన్నులు, అలిమేచక అంచలములక్ =తుమ్మెదలవలె నల్లనయిన మొనలచేత, రోమరుమిగిలెక్ =ఒప్పుమీఱెను-చూచుకములు నల్లపడెననుట-(నది) హంసల సంచారములు గలదానియందుఁ దుమ్మెలచేత నల్లనయిన యగ్రములచేత గుబ్బలవంటి బంగారు తామరమొగ్గలు రోమరుమీఱెను. తామరమొగ్గలు విరియకమునుపు దానిలోని పూఁదేనెను గ్రాగుటచే తుమ్మెదలు దానిమొనలందు నల్లగా మూఁగియుండుట ప్రకటము. ప్రకటిత ఆవర్తనాభికిక్ = (గర్భ) ప్రసిద్ధమయిన సుడితోఁగూడిన పొక్కిలిగలదానికి, ఆంతిక్ =ఆమోదట, రుచిర...రాజి— రుచిరతర=మిక్కిలి చెలువయిన, శైవల=('జలనీలీతు శైవాలశైవలే' అమ.) నాఁచుతీఁగవలె, శ్యామ=నల్లనయిన, రోమరాజి=నూఁగారు, ఏర్పడియెక్ =స్ఫుటముగాఁ గనఁబడెను-(నది) నాభియనఁగా ('నాభిర్మధ్యే ప్రధానేంగే కస్తూర్యాం కుత్రియే నృపే' నానా.) మధ్యప్రదేశముగనుక ప్రకటితమయిన నీటిసుడి గుండముతోఁగూడిన నడిమిప్రదేశముగలదానికి శ్యామరోమరాజివంటి రుచిరతరమగు శైవలమేర్పడెనని యర్థాంతరము.

'గుబ్బపొందమ్మి మొగ్గ' లన్నచో స్త్రీపరమున ఉపమితసమాసము. నదీపరమున మధ్యమపదలోపి సమాసము. 'అన్యేచకేచి దుపమానోత్తరపద లోప రూపకాఖ్యాద్యాఃʼ అని శబ్దానుశాసననిబట్టి యీసమాసములును నిందుఁగలవు. స్త్రీలకు పొక్కిలి బిలము సుడిగలిగి యుండవలయునని 'గంభీరా దక్షిణావర్తనాభి స్సాన్యత్సునసంపదే' సాముద్రికశాస్త్రము.

క. ఆపన్నసత్త్వ యాపగ, యాపగిదిక్ నీపమోసి కే యధిగతసేవా
వ్యాపారద్విజమహిళ, ల్గాపాడఁగ నొక్క-పుణ్య కే లగ్నమునందున్. 21

అ. ఆపన్నసత్త్వ=(సత్త్వమనఁగా 'శుద్ధేశుక్లార్తవేసత్త్వస్స వ్యాకర్మక్లేశచోదితఃlగర్భస్సంపద్యతేయుక్తివశాదగ్నిరివారణో' అన్నట్లు జీవుఁడగును. కనుక ఆపన్నసత్త్వయనఁగా 'ఆపన్న సత్త్వాస్యాద్గుర్విణ్యంతర్వత్నీత్నీ గర్భిణీ' అమ. అన్నట్లు) గర్భిణీయని యర్థము. ఆపన్నసత్త్వ=('ఆపన్న ఆపత్ప్రాప్తస్సాన్యత్' అ. 'సత్త్వమస్త్రీతుజంతుషు' అ. అనుటచే) ఆపత్ప్రాప్తమయినజలజంతువులుగలదని యర్థాంతరము.ఆపగ=(స్రోతస్విన్యనీ ద్వీపవతీ స్రవంతీ నిమ్నగాపగా' అ.)నది-గర్భ

ణియైన శుక్తిమతీనది, ఆపగిదిక్ =ఆవిధమున, నీరుమోసి=నీరువట్టియని యర్థము-జలస్వరూపమువహించియని యర్థాంతరము. అధిగత...మహిళల్ — అధిగత=పొందఁబడిన, సేవావ్యాపార=కొలుచునట్టి పనిగల-పరిచర్యావృత్తిగల, ద్విజమహిళల్ =బ్రాహ్మణస్త్రీలు, కాపాడఁగక్ =రక్షణముసేయఁగానని యర్థము. ద్విజమహిళలనఁగా హంసస్త్రీలు గాన, పొందఁబడిన యనుసరణవృత్తిగల హంసాంగనలు కాచుకొనియుండఁగా—ఆఁడుహంసలు ప్రవాహముపొడుగున ననుసరింపఁగానని యర్థాంతరము. ఒక పుణ్యలగ్నమునందుక్ =ఒక శుభముహూర్తమునందు-దీనికి ముందటిపద్యముతో నన్వయము. అఖిల భువన నిరోధకాది పద్యత్రయమందును నభేదాధ్యవసాయ మని గ్రహించునది.

చ. గురుతరనవ్యవేతసనికుంజము రంజిలుచోట హల్లకో
త్కరకరదీపదీధితులు కే గ్రమ్మెడుచోట నవారవింద బ
న్ధురమకరందతైలములు కే నూల్కొనుచోటఁ బరాగరక్షచే
గర మరు దైనచోట నది కే గాంచెఁ గుమారుఁ గుమారికామణిన్. 22

అ. నది=శుక్తిమతీనది, గురు...కుంజము—గురుతర=మిక్కిలి యధికమయినదియు, నవ్య=క్రొత్తదియునగు, వేతసనికుంజము=('ద్వాపరివ్యాధవిదులా నాదే యీచాంబువేతసే' అమ.)ప్రబ్బలిపొద, రంజిలుచోటక్ =ఒప్పుచున్నచోట, హల్ల...ధితులు-హల్లక=(హల్లకం రక్తసంధ్యకమ్'అ.) ఎఱ్ఱగలువలయొక్క, ఉత్కర=సమూహము నెడు, కరదీప=దివిటీలయొక్క, దీధితులు=కాంతులు, క్రమ్మెడుచోటక్ = వ్యాపించుచుండు చోటను, నవారవింద..తైలములు—నవ అరవింద=క్రొత్తతామరలయందు, బంధుర=ఇంపగుచున్న, మకరంద=పూఁదేనెయనెడు('మకరందఃపుష్పరసః' అమ.)తైలములు=చమురులు,నూల్కొనుచోటక్ =ఒడఁగూడి యుండునట్టిచోట, పరాగరక్షచేక్-పరాగ=పుప్పొడియనెడి, రక్షచేక్ =విభూతిచేత, ('భూతిర్భసితభస్మని, క్షారోరక్షాచ' అమ.) కరము=మిక్కిలి, అరుదయినచోటక్ =వింతగానుండెడు చోటను-ప్రసవమునకు వలయునట్టి వస్తుపరికరములెల్లఁ దనంతటనే అప్రయత్నపూర్వకముగా సమకూడి యుండుటచే నట్టిచోటు 'కరమరుదైనది' అనఁబడెను.ఒక్కకుమారుక్,కుమారికామణిక్ =ఒకచక్కనికుమారికను, కాంచెక్ =కనియెను.ఇది

'మృగనాభికరంపు భుగభుగల్గలచోటఁ, జదలేటితుంపురుల్ చెదరుచోట' (మను.) అనుపద్యమునకుఁ బోలికగా రచింపఁబడినది. అందు రత్యాదులకు నుపయుక్తములయిన పరికరములే లతాగృహాంతరసీమ యందున్నవి. ఇందు ప్రసవోచితములయినవానిని మతింత పొంకముగా గూర్చినాఁడు. ప్రసవగృహమున దీపములును, చమురులును, బూడిదయు నుండవలయును. అవియెయిందును సమకట్టింపఁబడినవి. మనుచరిత్రమందలి 'చిగురుమావులసంజ' కన్న నిందలి 'హల్లకోత్కర కరదీపదీధితులును' 'కర్పూరతరుధూళి'కన్న నిందలి 'పరాగరక్ష'యు మిక్కిలి యుపయుక్తములు.

తే. ఆ నదీనందన జనించుకేననఘువేళ, నిందుతారాప్రసాదంబుకేలెన్నఁదరమె
తారకాభర్తసుముఖతఁకేదాల్చెఁదార,కలు శుభాంగ్రుల నఖరవైఖరివహించె.

అ. ఆనదీనందన=ఆశుక్తిమతికూఁతురు, జనించుఅనఘవేళక్ =పుట్టిననిర్దుష్టమైనసమయమందు, ఇందు తారాప్రసాదంబులు=చంద్రునియు తారలయు అనుగ్రహములు, ఎన్నక్ తరమే=గణింపశక్యమా-అనఁగా శక్యముగాదనుట-ఏలనఁగా, తారకాభర్త=చంద్రుఁడు, సుముఖతక్ తాల్చెను=సుముఖత్వమును వహించెనని యర్థము-సుముఖాకారమును వహించినాఁడనిభావము.ఆబిడమొగము పుట్టి

నపుడె చందురునివలె నుండెనని ఫలితార్థము. తారకలు ('నక్షత్రమృక్షం భం తారం తారకాప్యుడు వాస్త్రియామ్' అ.) శుభాంఘ్రులక్ =మంగళకరములయిన-(లేక అందములయిన) పాదములచేత, అఖరవైఖరిక్ =(ఖరమనఁగా తీక్ష్ణము. 'తిగ్మంతీక్ష్ణం ఖరంతద్వత్' అ. అదికానిది అఖరము-అనగా అనుగ్రహము) అనుగ్రహవైఖరిని వహించెనని యర్థము. శుభలక్షణాస్పదములయిన పాదములందు, నఖరవైఖరిక్ =నఖాకారమును వహించినవని భావము. ముఖము చంద్రునివలె నుండుటయు గోళ్లు చుక్కలవలెఁ దెల్లగాఁ బ్రకాశించుటయు కన్యాశుభలక్షణములు. దీనిచేఁ బాలికకురాఁగల మహా భాగ్యోదయమును సూచితమును నత్యంత సౌందర్యాతిశయమును ద్యోతితము నని తెలియునది.చంద్రుఁడు సుముఖత=(తిన్నని మొగము)ను, తారకలు అఖర(చల్లని) వైఖరియుఁ జూపుటంబట్టి వారిప్రసాదములు చెప్పనలవిగాదనుట. చంద్రుఁడు ఆమె ముఖమునాకృతియుం తారకలు దాని నఖములయాకృతియుఁ గలవనిభావము. ఆవిడ మంచిముహూర్తమున .శుభనక్షత్రమున జనించినదని ఫలితార్థము. అలం. శ్లేషము.

ఉ. అయ్యెడ శీతశైలతన యాగ్రణియ్ ముద మంది నెయ్యపుం
దొయ్యలియందుఁ గల్గిన త నూభవసంపదపేర్మిఁ బావనం
బయ్యె మదన్వయంబు కృతి నైతి నటంచు వసుక్షితీంద్రుచే
ప్రయ్యలు వడ్డ నెవ్వగ ల వంబుఁ దలంపకయుండె నెమ్మదిన్. 24

అ. అయ్యెడక్ =ఆసమయమందు, శీతశైల తనయాగ్రణి = హిమవంతునిపుత్రులలోశ్రేష్ఠుఁడయిన కోలాహలుఁడు, ముదముఅంది=సంతోషించి, నెయ్యపుందొయ్యలియందుక్ = ప్రేమాస్పదురాలయిన తనపడఁతియందు శుక్తిమతియందనుట. కల్గిన తనూభవసంపదపేర్మిక్ = సంభవించిన సంతానసంపత్తియొక్క పెంపుచేత, మదన్వయంబు = నావంశము, పావనంబయ్యెక్ = పవిత్రమయ్యెను. కృతిక్ ఐతిక్ =కృతార్థుఁడనయితిని, అటంచుక్ =అని తలంచుచు, వసుక్షితీంద్రుచేక్ = వసురాజుచేత, ప్రయ్యలువడ్డ నెవ్వగ=ప్రబ్బలుచేయుఁబడిన మహావ్యథను, మహాభారతమందును

'నిశ్చక్రామ తతస్తేన ప్రహారవివరేణసా' అని కాలితోఁపుచేఁ బాసినబ్రద్దలనుండి నదివెలువడెననుటచేఁ గోలాహలుని ప్రయ్యలువడుట తెలియునది. 'ఇటప్రయ్యలువడ్డ నెవ్వగ' ననుచో ప్రయ్యలుపడుటచేతనయిన నెవ్వగ' యనియర్థము. కర్మాదులకుం ప్రాధాన్యవివక్షయందు, ధాతుజ విశేషంబులు కర్తతోడంబోలె వానితోడ సమసించు'నను సూత్రముచే నిది సిద్ధము. ఇట్లె, 'నీవుసంకటపడియెదు దేవపదవి' (భారత-ఉద్యోగ) ఇత్యాదులెఱుంగునది. లవంబుక్ తలంపక=రవ్వంతయినను ఎన్నక, నెమ్మదిక్ =స్వస్థమయిన మనస్సుతో, ఉండెను. ఇట్టి సంతానము లభించుటవలని సంతోషమా తాఁపువలని వ్యథను బోఁగొట్టెనని భావము.

మ. అమితానందరసద్విజారవము చెక్కొన్నారం గుమారోదయ
ప్రమదారంభవిజృంభమాణ యగుచుం బద్మాస్య శైలావరో
ధము వారించి తనుక్ ధరించె వసుపా దంబంచు నూహించి నె
య్యము దైవాఱి నొసర్చెఁ దద్వసుపదా ఖ్యానంబు తొల్చూలికిన్. 25

అ. పద్మాస్య=తామరవంటి ముఖముగలిగిన శుక్తిమతియని యర్థము-ముఖమువంటి తామరగల దని యర్థాంతరము. ఇది కర్త. అమితా...రవము—అమిత=మితములేని, ఆనందరస=సంతోషము పెంపుగలిగిన, ద్విజ+ఆరవము=బ్రాహ్మణుల (ఆశీర్వాద) ధ్వని, చెన్నారక్ =ఒప్పఁగాననియర్థము. అమితానంద=మిక్కుటమయిన యానందముగల, రసద్విజ ఆరవము=జలపక్షి కోలాహలము, ఒప్పఁ

గానని యర్థాంతరము. కుమార...మాణ—కుమార + ఉదయ=పుత్రజననమువలనఁ బుట్టిన, ప్రమద + ఆరంభ=సంతోషముతొడరుటచేత-తొడరిన సంతోషముచేతననుట. విజృంభమాణ=నిక్కుచున్నది అని యర్థము. విజృంభమాణ=ఉప్పొంగినది-అనఁగా వెల్లివొడిచినది యని యర్థాంతరము. అగుచు, వసుపాదము=వసుమహారాజుయొక్క చరణము, శైల+అవరోధము = పర్వతమువలని యడ్డగింత, వారించి=పోఁగొట్టి, తనుక్, భరించెక్=రక్షించెను. అంచుక్, ఊహించి=విచారించి, నెయ్యము=భక్తి, ప్రేవాఱక్=మీఱఁగా, తొల్చూలికిక్=తొలుతఁబుట్టిన కుమారునికి, తత్+వసువద+ఆఖ్యానంబు=ఆవసుపదమనెడి నామమును, ఒనర్చెక్=చేసెను-వసుపదుఁడని పేరుపెట్టెనని భావము. ఎవరియండేని మిక్కిలి భక్తిగలిగినచో వారిపేళ్లుగన్న బిడ్డలకిడుట ప్రసిద్ధముకదా. బ్రాహ్మణాశీర్వాద పురస్సరముగాను నామకరణముచేయుటయుఁ బ్రకటమే. వసుపదుఁడను పేరిడినందులకునీ హేతువే.

'తస్తాద్విమోక్షణాత్ప్రీతా నదీరాజ్ఞేన్యవేదయత్ ।యఃపుమానభవత్తత్రతం సరాజర్షి సత్తమః॥
వసుర్వసుపదశ్చక్రే సేనాపతిమరిందమః' అని భారతమునందును బ్రతిపాదితము.

క. గిరిరాజ తనయకైవడి, సిరి రాజిల వెలయు నీ సుశీల యనుచు నా
గిరికన్య కచటిమానులు, గిరికా శుభనామ మిడిరి కిల్బిషఫణితిన్. 26

అ. అచటిమానులు=ఆశుక్తిమతి తీరమందుండు బుషులు, ఈసుశీల = మంచిస్వభావముగల యీచిన్నది, గిరిరాజతనయకైవడిక్=హిమవత్పర్వతరాజకుమారియైనపార్వతివలె, సిరి=ఐశ్వర్యము, రాజిలక్=ప్రకాశింపఁగా, వెలయుక్=విలసిల్లును, అనుచుక్, ఆగిరికన్యకుక్ = ఆశోలాహలుని కూఁతునకు, అకిల్బిషఫణితిక్=నిర్దుష్టమయిన వాక్యముచేత '(కిల్బిషంత్వఘే అపరాధేపి' నానా.) గిరికాశుభనామము=గిరికయనెడు శుభయుక్తమయినపేరు. ఇడిరి=పెట్టిరి. గిరిరాజకన్యకవలె గిరికన్యకయుండవలయునని తలఁచుట యుచితమేకదా యని సారస్యము.

చ. జలకము లార్చి పాండుజల కృ జచ్ఛదపాళికఁగప్పి తమ్మిసం
కులఁ దెలిదేనె లుగ్గులిడి కృ క్రొందరఁగల్ గదలించుకల్వ తో
ల్పులలఁ గుమారుఁ గూఁతును ఘు కృ టించి భజించు నదీలలామ కో
మలకుముదాగతాళికుల కృ మంజు రవంబున జోల వాడుచున్. 27

అ. నదీలలామ=నదులకు భూషణమువంటి యాశుక్తిమతి, కుమారుక్, కూఁతును, జలకము లార్చి=స్నానములుచేయించి, పాండు...పాళికక్—పాండుజలజ=తెల్లతామర పువ్వులయొక్క, ఛదపాళికక్=ఆకుల సమూహమనెడి వస్త్రముల సమూహమును ('పత్రంపలాశం ఛదనం దళంపర్ణం ఛదః పుమాక్' అమ.) బిడ్డలకుఁ దెల్లని మడుఁగు పేలికలు అనఁగా పొత్తిగుడ్డలను మేను ఒత్తుకొనకుండుటకు నుపయోగించుటవాడుక. కప్పి, తమ్మిసంకులక్=తామరలనెడి శంఖపాత్రలచేత, తెలిదేనెలు = నిర్మలమయిన మకరందములనెడు తెల్లనితేనియలను - బిడ్డలకు పాలెడలలోఁ దేనియలు పుట్టినపుడాదిగాఁ బోయుటవాడుక, ఉగ్గులిడి = ఉగ్గులుపోసి, క్రొందరఁగల్ = క్రొత్తయలనెడు (దాదులూఁచుచున్న), కల్వతొల్పులలక్ = కలువపువ్వులనెడు నుయ్యాలలందు, ఘటించి=కూడుకును గూఁతును బరుండఁబెట్టి, కోమల...రవంబునక్ - కోమల=లేఁతలయిన, కుముద=తెల్లగలువలనుగూర్చి, ఆగత=వచ్చిన, అళికుల=తుమ్మెద గుంపులనెడు, ఆళికుల=చెలికత్తెల సమూహములయొక్క ఇచట 'అళికుల' అనుచోఅకారమును 'ఆళికుల'అనుచో ఆకారమునుసవర్ణ దీర్ఘమువలనసంధిగూడినవి, మంజురవంబునక్ = మధురఝుంకారధ్వనియనెడు లాలిపాటలచేత, జోలవాఁడుచుక్ = జోలపాడుచును, భజించుక్ = విడువక పరిచరించుచుండును. పరిచర్యారూపసేవ చేయుచుండును.

భజనశబ్దముచే పరిచర్యయు గారవమును ప్రేమయు మూఁడును వ్యంజితములు. అలం. శ్లిష్టాశ్లిష్టవ్యధికరణైకదేశవర్తిరూపకములు దెలియునది.

సీ. మందయానము నేర్పఁ నిందిందిరాజీవ, రాజీవరాజ న్మఁ రాళరాజి
కలికిపల్కులు నేర్పఁ లలితనానావాస,నావాసనికట కాఁ ననఁకాళి
గొనబుపాటలు నేర్పుఁ గుముదరసామోద,సామోద మధుప శుఁద్ధాంతసమితి
నటనలీలలు నేర్పుఁ దటరూఢకల్పాగ, కల్పాగచర నీల ఁ కంధవితతి

తే. యన్నదీకన్య కఖలభాఁగ్యములుగలుగ, మునిపురంధ్రీ జనంబు దీఁవన లొసంగు
నతివసైరంధ్రులై దాదుఁలై వయస్య, లై విపినదేవతలు ప్రోతుఁరనుదినంబు.

అ. అన్నదీకన్యకుఁ =శుక్తిమతీనది పుత్రికయైన గిరికాదేవికి, ఇందిం...రాజి—ఇందిందిర = తుమ్మెదలయొక్క, ఆజీవ=('ఆజీవోజీవికావార్తా' అమ.) జీవికలయిన - బ్రతుకుఁ దెరువులయిన, రాజీవ=తామరలయందు, రాజత్ =ప్రకాశించుచున్న, మరాళరాజి = హంసశ్రేణి, మందయానము నేర్పుఁ =మెల్లనినడక నేర్పును. బిడ్డలకుఁ దప్పటడుగులు గఱపుటవాడుక. అట్లుగఱపునవి మంద యానసౌందర్యమున పన్నెగాంచినహంసలే యైనచో ఆ మందగమనవిలాసమెంత యతిశయముగాఁ గుదురునని వ్యంజితము. 'ఇందిందిరాజీవ' - తుమ్మెదలనుఁ బూఁదేనెచేఁ బోషించునట్టి తామరల సొంపు సూచితము. అట్టిసొంపయిన తామరలందు విహరించు మరాళములు మత్తిల్లి నడలమరిపెము మతింత గులుకుచుండును. ఇట హంసలసహజమందయానవిలాసమునకు నతిశయమునుగూర్చు పరికర మును గూడఁ జెప్పినాఁడు.

లలిత...కాళి-లలిత=మనోహరమయిన, నానావాసనా=సకలమయిన వాసనలకు, వాస = ఱనికిపట్టయిన, నికటకానన=దాపటివనమందలి, ఱకాళి=చిలుకలగుంపు, కలికిపల్కులు నేర్పుఁ = ముద్దుగులుకుమాటలు గఱపును. లొకలొకపలుకులు దిద్ది బిడ్డలకు నేరుపుటగలదు. అదియు పలుకుల ముద్దునం దుద్దులయిన చిలుకలే నేర్చినచో నింక పలుకులముద్దు ఎంత విశేషముగాఁ గుదురునని వ్యంజితము. మఱియు నానావాసనలకు వాసమయిన కాననములనుటచే కాననవృక్షములు పువ్వు ఫలాదిసౌభాగ్యమున నందుండు కీరముల మత్తతయుఁ దన్మదప్రయుక్తమయిన వానిపలుకులమాధుర్య మును ద్యోతితములు. పలుమాఱాయితముగాఁ గఱపుటకు నవియున్న కాననము నికటమయినదిగా గ్రహింపఁబడెను.

కుముద...సమితి-కుముద=కలువపువ్వులయందలి, రస=పూఁదేనెయందును, ఆమోద=పరిమళ మందును, సామోద = సంతోషయుక్తములగుచున్న, మధుపశుద్ధాంత=ఱఁడు తుమ్మెదలయొక్క, సమితి=సమూహము. ఇట శుద్ధాంతశబ్దమంతఃపుర స్త్రీలయందు వర్తించుచున్నది.

'సిద్ధాంతం శూలపాణి శుద్ధాంతమ్' (మూకపంచశతి - ఆర్యాశతకము)

గొనబుపాటలనేర్పుఁ =ఒప్పిదములగు పాటలను గఱపును. తేంట్లకుఁ బాటలుచెప్పుట కవిసమయము.

ప్రమదమునఁ దేఁటు లెఁలుగెత్తిపాడుచోట — మనుచరిత్ర.
ఒకదండ నళిమండలికల గానము. — వసుచరిత్ర.
భృంగా కృష్ణుఁడు మంచివాఁడనుచుఁ జెప్పఁ రాకు...
సంగీతమ్మున మేము చొక్కుదుమె — భాగవత ద. స్కం.

అందు నాఁడు తుమ్మెదలపాట లతిమధురములుగా వర్ణింతురు.

క. అంగీకృతరంగన్నా, తంగీ మదగంధ మగుచుఁ దద్దయు వేడ్కన్
సంగీత విశేషంబుల, భృంగీగణమొప్పి ప్రాను పెట్టెడుమాడ్కిన్. భాగ. అష్టస్కం.

క. వీనులవిందై యమృతంపు, సోనలపొందై యమందసుమచలదళినీ
గానము క్రందై యూరవ, మానందబ్రహ్మమైన నధిపతి పలికెన్. వసుచరి. ం. ఆ.

పాటలయందు మేటులయిన తుమ్మెదలె పాటలు నేర్పునవికాఁగా ఆబిడ్డకు పాటలతీయఁదనమెంతగా నలవడవలయు నని భావము. అందు నాతుమ్మెదలు కలువపూవులతేనియను ద్రావి తావులనాని మత్తిల్లినవి. కాన వానిగానమాధుర్యమతిశయమైనదిగాఁ దగును. తట...వితతి—తటశుక్తిమతీతీరమందు, రూఢ=మొలచిన, కల్పాగకల్ప=కల్పవృక్షములకు సాటియైన, అగ=వృక్షములందు, చర=క్రుమ్మరునట్టి, నీలకంఠవితతి=నెమిళ్లగుంపు, ('మయూరోబర్హిణోబర్హీ నీలకంఠో భుజంగభుక్') అమ. నటనలీలలు=ఆట సొబగులు, నెర్పున్=కఱపును. ఆటలయందు నీటుచూపు నెమిళ్ళ యాటలు నేరుపఁగా నాబాలిక నాట్యవిలాస మద్భుతముగాఁ గుదురఁదగినదని భావము. అందు నా నెమిళ్లు కల్పవృక్ష సదృశములయిన వృక్షములందుఁ జరించునట్టివిగాన మత్తములయి నాట్యవిలాసము మిక్కిలియు గులుకునని తెలియునది. మునిపురంధ్రీజనంబు=(స్యాత్పుంభిన్యపి పురంధ్రి' అమ.) తాపసస్త్రీజనము. అఖిలభాగ్యములుగలుగన్=సమస్తములయిన సంపదలుగలుగునట్లుగా, దీవనలొసంగున్=ఆశీర్వాదములనిచ్చును-దీవించుననుట. విపినదేవతలు=వనదేవతలు, సైరంధ్రులై ('సైరంధ్రీ పరవేశ్మస్థా స్వవశా శిల్పకారికా' అమ.) అనఁగా పాతివ్రత్యముదప్పక పరగృహమందుండి రాజకన్యల కలంకారముచేసెడు స్త్రీ సైరంధ్రి అట్టి) సైరంధ్రులు కొందఱగుచును, దాదులై=కొందఱు దాదులగుచునుఁ వయస్యలై=కొందఱు చెలికత్తెలగుచును, ('ఆశిస్సఖీ వయస్యాచ' అమ.) అతివన్=గిరికాదేవిని, అనుదినంబునన్=ప్రతిదినమును, ప్రోతురు=సంరక్షణము చేయుచుందురు. అనఁగా గిరికాదేవి హంసనడకలవంటి నడలును, చిలుకపలుకులవంటి పలుకులును, తుమ్మెదల పాటలవంటి పాటలును, నెమిళ్ళయాటలవంటి యాటలును గలది యయ్యెనని భావము. శైశవ మందుండియె యీ యావిలాసమందు దిట్టలలో దిట్టలయినవారివలన నేర్పఁబడఁగా ప్రాయమున దాని గమనాదివిలాసవైభవాతిశయము వాచామగోచరము గావలయునని వ్యంజితము. ఇందు ముక్తప్రదగస్తమలంకారము. గమన వచో విలాసాదులకు నందుల కుపమాన భూతులయిన మరాళశుకాదులు, దీవనలకు నిగ్రహానుగ్రహసమర్థులయిన మునిపురంధ్రులు, నేపథ్యపోషణాదులకు వనదేవతలు. ఇఁక నాంగిక సౌభాగ్యసామ్రాజ్యము వర్ణనాతీతమని స్ఫురించుచున్నది.

మ. వెలఁదుల్ దానును గూఢరత్న సికతా న్వేషంబు గావించుచుం
జెలి బాల్యంబున నిక్కువల్ గనకయుం జే సాఁచి యాత్మప్రసూ
పులినోర్వీ మణు లెందునేని గొని రా జోటుల్ భళీ తల్లి నిక్
గెలిపించెన్ సిరికల్మి నంచు నగుచుం గ్రీడింతు రబ్బాలతోన్. 29

అ. చెలి=ఆగిరిక, వెలందుల్ తానును=చెలికత్తెలును తానును, గూఢరత్నసికత అన్వేషంబున్=గూఢరత్నమనఁగా బాలికలయొక్క క్రీడావిశేషము. అనఁగా అదియొక విధమయినయాట.

[రత్నాదిన్యాలుకాదాగుప్తేర్ద్రిష్టవ్యకర్మభిః। బాలికాభిఃకృతాక్రీడానామ్నా గూఢమణిఃస్మృతః॥ అనియున్నది. ఇసుక కుప్పలుచేసి యందొకకుప్పయందుఁ జెలికత్తియలు గిరికాదేవికిఁ దెలియకుండునట్లు ఒకరత్నము లోపల నుంపఁగా గిరిక యేదేని యొకకుప్ప పట్టుకొని యందు వెదకిన రత్నమెపుడు కనఁబడుచున్నదో యపుడు గిరిక గెలిచినట్లు నంతవఱకును గెలుపులేనట్లును నిట్లొకయాటయాడును.]

బాల్యంబునన్ =పసితనముచేత, ఇక్కఁపల్ =దాఁచినచోట్లు, కనకయుఁ =కనుఁగొనకయు-కనసేరకపోయినను అనుట. చేచాఁచి = చేయిచాఁచి, ఆత్మ—ర్విన్—ఆత్మప్రసూ = తనతల్లియైన శుక్తిమతియొక్క, ('జనయిత్రీప్రసూర్మాతా జననీ' అ.) పులిన + ఉర్విఁ =ఇసుకతిన్నెలుగలచోట మణులు ఎందునేనిఁ గొనిరాఁ =రత్నములెక్కడఁబట్టిన అక్కడనుండి తీసికొనిరాఁగా, బోటులు= చెలికత్తెలు; భళీ=సెబాసు, తల్లి=నీతల్లియైన శుక్తిమతి, సిరికల్మిఁ = సంపత్తికలిగి యుండుటచేత-రత్న సంపదల కలిమిచేతననుట. నిఁ, గెలిపించెఁ, అంచు, నగుచుఁ = నవ్వుచును, అబ్బాల తోఁ =ఆగిరికతోడ, క్రీడింతురు=ఆటలాడుచుందురు. సంపన్నులకే యెట్లయినను గెలుపుగలుగుట ప్రసిద్ధముగదా. ఇందువలన శుక్తిమతీ నదిలోనందలి యిసుకలో నెక్కడఁజూచిన నక్కడ నెల్లను నానావిధరత్నము లుండునని తాత్పర్యము.

'గిరిరాజతనయ' యనుపద్యమున నాయికకు నామకరణమును 'జలకములార్చి' యనుచో పొత్తుల పాపకు వలయు పరిచర్యలును 'మందయానము' అనుచో నడయాడు వారలవలయు శిక్షణములును, 'వెలఁదుల్' అనుట యాదిగా బాల్యక్రీడలను జెప్పినాఁడు.

చ. గురుసవిధప్రదేశమునఁ గ గోమలకల్పక పుష్పధూళిచే
ధరసుత బొమ్మరిల్ నిలిపి గ తన్మృదుపల్లవ పాత్రపంక్తిఁగే
సరములు ఖాద్యముల్ మధుర గ సంబు ఘృతంబు ప్రసూనపుంజ మో
గిర మని వెట్ట నన్నియు స గ ఖీతతి కట్టివ యాఁ బ్రియంబునన్. 30

అ. ధరసుత = పర్వతకుమారియైన గిరిక, గురుసవిధప్రదేశమునఁ =తండ్రియైన కోలాహలుని సమీపస్థలమందు, ('సదేశాభ్యాసనవిధసమర్యాద సవేశవత్' అ.) కోమల...ధూళిచే—కోమల = మృదువయిన, కల్పక = కల్పవృక్షపుదయిన, పుష్పధూళిచేఁ = పుప్పొడిచేత, బొమ్మరిల్ నిలిపి= బొమ్మరిల్లుగట్టి, తత్ ..పంక్తిఁ—తత్ =ఆ కల్పవృక్షముయొక్క, మృదు=మెత్తనయిన, పల్లవ= చిగురుటాకులనెడు, పాత్రపంక్తిఁ = పళ్లెరములయొక్క బంతియందు, కేసరములు ఖాద్యములు= అరువులు తినుబండములనియు, మధురసంబు ఘృతంబు = పూఁదేనె నెయ్యియనియు, ప్రసూన పుంజము ఓగిరము అని=పువ్వులసమూహము అన్నము అనియు, వెట్టఁ =వడ్డింపఁగా,సఖీతతికిఁ =చెలి కత్తెల గుంపునకు, అన్నియుఁ =ఆ వడ్డించినవన్నియును, ప్రియంబునఁ = ప్రీతిచేత, అట్టివబ్బోఁ = తినుబండములు నెయ్యిఅన్నము నే యవును.—అనఁగా గల్పవృక్షప్రభావముచే ఆరీతిగా నగునని తెలియునది. ఇందు గుజ్జెనగూళ్లువండుట తెలియునది. పూర్వపద్యమున గూఢరత్నక్రీడ. ఇందు గుజ్జెనగూళ్లు వండుటకు నంతకన్న వయసు కొంత యెక్కువగా నుండవలయును. ప్రతిపద్యమునను వయసు క్రమముగా హెచ్చుట సూచించు చేష్టితములను నాయికకు వర్ణించుట తెలియునది.

ఉ. పంకజపాణిశంఖపరిభావక గ కంధరఁ దల్లి యేలొకో
సంకులు గట్టె నంచుఁ గుల గ శైలసుతాగ్రణి పాయఁద్రోచి ర
త్నాంకితహార ముంప బరు గ వానునొ బిడ్డ కివేల కర్కశా
లంకృతు లంచు హల్లక క గ లాపము లుంచు నదీలలామయున్. 31

అ. కులశైలసుతాగ్రణి= కులపర్వతకుమారోత్తముఁడయిన కోలాహలుఁడు—కర్త, పంక...ధరఁ —పంకజపాణి=తామరలవంటి చేతులుగల గిరికయొక్క, శంఖ=శంఖమును, పరిభావక=తిర స్కరించునట్టి, కంధరఁ =కంఠమందు,తల్లి=తల్లియైన శుక్తిమతి, ఏలొకోసంకులు గట్టెఁ అంచుఁ =

ఎందుకొఅకో శంఖములు గట్టినదియని—అనఁగా శంఖములను దిరస్కరించిన కంఠమునకు శంఖములను భూషణముగాఁగట్టుట యెంతమాత్రము యుక్తముగాదని భావము. పాయఁద్రోచి=ఆశంఖములను దీసివైచి, రత్న+అంకితహారము=మణులచే చిహ్నితమయిన అనఁగా ఖచితమయినహారమును, ఉంపక = వేయంగా, బిడ్డకుక = పసిబిడ్డయైన కూఁతునకు—మక్కువ యతిశయముచేత బిడ్డయనుట తెలియునది. బరువుఆనునో=బరువు ఒత్తుకొనునో—బరువగునేమో. ఇవి ఏల కర్కశ+అలంకృతులు అంచుక = ఇవి యెందులకుఁ గఠినములయినసొమ్ములు అని పలుకుచు, నదీలలామయుక =ఏఱులమిన్నయైన శుక్తిమతియు, హల్లకకలాపములు=ఎట్టగలువలసొమ్ములను, ఉంచుక = పెట్టును-రత్నహారము కూడ బరువనుటచే గిరికశరీర సౌకుమార్యాతిశయము ధ్వనితము. హల్లకముతె భూషణముగానుంచుట ఆ సౌకుమార్యము పుష్పసదృశమనియు వ్యంజితము. పూవువంటిమేనికి పూవులే యలంకారములని యాశయము. తండ్రికులశైల సుతాగ్రణి, తల్లినదీలలామ ఈ'అగ్రణీ' 'లలామ' శబ్దములచే పుట్టినింటి తల్లివంకయు దండ్రివంకయు ఆభిజాత్యముచేఁ గిరికకు నత్యంత సౌభాగ్యమును ధ్వనితము.

మ. అనుఁగుంగ్రీడల నెల్లవారలకు నిట్లల్లారుముద్దైన కూఁ
తునకుక వాహిని వాణిఁ దాల్చు సుకవి స్తోమంబు రప్పించి త
ద్ఘన విద్యామహిమల్ కరామలకముల్ గావించె నాత్మీయనూ
తన పద్మోపచయం బశేషమును దత్ప్రాప్తంబు గావించుచున్. 32

అ. వాహిని=నది-శుక్తిమతి, అనుఁగుంగ్రీడలక =ఇంపయినయాటలచేత, ఎల్లవారలకుక =అందఱికును, ఇట్లు=ఈప్రకారమున, అల్లారుముద్దు=మిక్కిలిగారాము, ఐన, కూఁతునకుక =కూఁతురగు గిరికకు, కూఁతుశబ్దమునకు ప్రథమయందుఁ దప్పరు వర్ణకము తక్కిన విభక్తులయందు రాదనుట కిదియ ప్రమాణము. వాణిక =సరస్వతిని, తాల్చు=వహించుచున్న—అనఁగా విద్వాంసులయిన, సుకవిస్తోమంబుక =సత్కవులయొక్క సమూహమును, రప్పించి=పిలువనంపించి యనియర్థము. వాణిఁదాల్చు= మధురవాక్యములను వహించుచున్న యనిగాని, సరస్వతీదేవిని వాహనముతై వహించుచున్న యనిగాని చెప్పవచ్చును. సుకవిస్తోమంబుక = (కవులనఁగా నిట జలపక్షులు, సుకవులనఁగా జలపక్షిశ్రేష్ఠములయిన రాజహంసలు,) రాజహంసల సమూహములను, రప్పించి యని యర్థాంతరము.తత్ ... మహిమల్—తత్=ఆవిద్వత్కవులయొక్క, ఘనవిద్యామహిమలు = గొప్పవయిన విద్యాప్రభావములను, కర+అమలకముల్ కావించెక =అరచేతి యుసిరికాయ లగునట్లుగా-అనఁగా సర్వము బోధపడునట్లుగాఁ జెప్పించెనని యర్థము—ఆరాజహంసలయొక్క మధురవాక్యరూపములయిన విద్యాప్రభావములను నేర్పించెనని యర్థాంతరము. గిరికాదేవి పద్మినీజాతి స్త్రీ గనుకఁ బద్మినికి హంస పలుకు లర్హములని విచారించునది. పద్మినీజాతి లక్షణము.

వ్రజతి మృదు సలీలా రాజహంసీవ తన్వీ, త్రివళి లలిత మధ్యా హంసవాణీ సువేషా
మృదుశుచి లఘుభుక్తే మానినీ గాఢలజ్జా, ధవళకుసుమవాసోవల్లభా పద్మినీ స్యాత్.

సీ. రాజీవగంధి స॥ద్రాకేందు బింబాస్య, నీలోత్పలాక్ష్యమ॥ నిర్మలాంగి
సద్గుణచారిత్ర ॥ సత్యవ్రతాచార, తరుణకురంగాజ్ఞ ॥ ధవళనేత్ర
పాటలాధర రక్త ॥ పల్లవమృదుపాణి, గానవిద్యా ॥ లోల దానవిభవ
హంసభాషిణి మణి ॥ హార విభూషిత, మదమదావళయాన ॥ మధురభుక్తి
విమలవస్త్రింబు పద్మిని వేడ్కఁగట్టు (కళాస్త్రీము)

ఆత్మీయనూతనపద్మ+ఉపచయంబు=క్రొత్తదయిన లక్ష్మియొక్క (అనఁగా సంపదయొక్క) పెంపును, (పద్మాయనఁగా లక్ష్మీ క్రమాత్సంఖ్యా వాస్తి బిన్దో ర్నిధివ్యూహా న్తరాహిషు'అజ్జేభాజ్జి శ్రియోఃపద్మాః క్లీబే పుంస్యస్త్రియాం స్త్రియామ్, అమ.)అశేషమును=మిగులులేకుండునంతయును, తత్ ప్రాప్తంబు= (ఆసత్కవులను) పొందినదిగా, కావించుచుక్ =చేయుచును ననియర్థము. పద్మమనఁగా తామరయు కవులనఁగా జలపక్షులు అనఁగా నిట రాజహంసలు గాన, తనదయిన క్రొత్త తామరతంపరను రాజహంసలను బొందినదిగాఁ జేయుచును ననియర్థాంతరము. తత్ఘనవిద్యామహిమల్ కరామలకముల్ కావించె నని సంబంధము.

కూఁతునకుఁ జదువుచెప్పువారు సుకవులు. మఱి 'వాణిఁదాల్చు' సుకవులు. అందు నొక్కరుగారు సుకవిస్తోమంబు. కావునఁ దనయొక పద్మముకాక నూతనమైన పద్మోపచయంబు వెచ్చవెట్టినది. ఇచ్చినదనక 'తత్ప్రాప్తంబుఁ గావించుచు' ననుటచే ముందిచ్చియే పిదపఁ జెప్పించినదని భావము వ్యంజితము. సుకవులు పెక్కండ్రు; మఱి అవ్వారిగా మున్నట్టి ధనములం బడయుటవలన నత్యంతసంతుష్టులు; ఇంతేకాక వాణిఁదాల్చునట్టి మహావిద్వచ్ఛిఖామణులు; కాఁబట్టి వారి ఘన విద్యామహిమలు గిరికకుఁ గరామలకములు గావించినదని సంగతి. సుకవులు కేవలురుగాక వాణిఁదాల్చువారగుటచే వారి విద్యలును గేవలములుగాక 'ఘన'ములయినవి. అట్టికవులో యొక్కరుగాక 'స్తోమ'ముగా నుండుటచే వారి ఘనవిద్యల 'మహిమ'లును జెప్పఁబడినవి. అట్టి గొప్పవిద్యల మహత్త్వములు సుగ్రహములుగాని వయ్యును, తన పద్మరాసులసెల్ల నాకవులపాలు సేయుటచే కూఁతునకు నరచేతి యుసిరికాయలవలె మిక్కిలి తేటతెల్లము గావించినది. 'అశేషము' ననుటచే తనకు కూఁతు విద్యయందలి యార్తిపెంపువలనఁ దనసర్వస్వము నిచ్చినదనుట. 'తత్ప్రాప్తంబు గావించుచుక్' అనుటచే వారి సొమ్మును వారికిచ్చినట్లుగా గౌరవపూర్వకముగను డంభరహితముగను సంకోచలేశదూరముగను నిచ్చుట ధ్వనించుచున్నది. 'నూతన'యనుటచే ఆయమునకుఁదగిన వ్యయము చేయపలయునుగాన సంచిమొదలునకుఁ గ్రొత్తగావడ్డిరూపున వచ్చిచేరినధనము నొసంగినదనియు, అట్టిధనములే పద్మముల రాసులుకాఁగా మూలధనముయొక్క కొలఁది చెప్ప నలవిగామిచేఁ దల్లి నిరతిశయసౌభాగ్యాతిశయము గలదనియు వ్యంజితములు. రాజహంసపరమునఁ గ్రొత్తతామరలు మిక్కిలియు భోగ్యములగుటచే హంసలు తమంతట వానిని వచ్చి పొందినవనియు భావము. తామరలన్నియు హంసప్రాప్తములయ్యె ననుటచే ఒక్కటియు వితథముగాక అతిభోగ్యములై యుండెనని యూహ్యము.

ఇట అభేదాతిశయోక్తి యని సోమకవి. ఇట్టి ఘట్టములయందును శక్తిమతీకోలాహలసంగమాదిఘట్టములయందును గవి తాను స్త్రీనదీపరముగాను పురుషపర్వతపరముగాను నిబంధించియుండునర్థములు రెంటియందు నొకటి కథాసందర్భానుగుణముగాఁ బ్రకృతముగాను మఱియొకటి కథావిధానమున కావశ్యకము గాకున్నను సహృదయరంజనార్థమప్రకృతముగాను నుండుటవలనఁ బ్రాచీనుల మతముచొప్పున శబ్దశక్తిమూలధ్వనిగా గ్రహించుట సరసము. అయినను నవీను లిట్టిచోట్ల ప్రకృతాప్రకృతశ్లేషమని చెప్పెదరు. అర్థద్వయమున కభేదాధ్యవసాయముచేత నతిశయోక్తియని సోమకవి. అయినను ప్రాచీనమతానుసారముగా రెండును ప్రకృతములయినచోటనే శ్లేషముగాను ప్రకృతాప్రకృతములపట్టున శబ్దశక్తిమూలధ్వనిగాను గ్రహించుట సరసముగాను దోఁచెడిని. ఇట్లే మిఁదనర్థద్వయనిబద్ధములగు పట్టులసెల్ల గ్రహించునది.

ఉ. అన్నగశేఖరుండును మహామణికూట సమర్పణంబుచేఁ
గిన్నరకోటులక్ నిలిపి గేయవిశారదఁ జేసెఁ గూఁతునుం
గిన్నరమీట వీణఁ బలి కింపఁగ గీతములుం బ్రబంధముల్
వన్నియఁ బాడఁ జెప్ప నని వారితచాతురి గల్గునట్లుగాన్. 33

అ॥ ఇట తండ్రి చెప్పించు చదువును వర్ణించుచున్నాఁడు—అన్నగశేఖరుండును=ఆకొండల మిన్నయు, మహా.. ర్పణంబుచేక్=(కూటమనఁగా సమూహమును పర్వతశిఖరమును గనుక) గొప్పలయిన రతనముల రాసులయొక్క యిచ్చుటచేతనని యర్థము. (గొప్పలయి మణిమయములయిన శిఖరముల నిచ్చుటచేత నని యర్థాంతరము.) కిన్నరకోటులక్ = కిన్నరులనెడు దేవజాతివారిని, నిలిపి= (రత్నములిచ్చి) కొలువుంచి యని యర్థము. (శిఖరములందుఁ) గాఁపురము పెట్టియని యర్థాంతరము. కూఁతునుక్ =కుమారిని, కిన్నరక్ =రెండుతీఁగలుగట్టి వాయించునట్టి కిన్నరవీణను, మీటక్ =మీటుటకును, గీతములుక్ = ప్రబంధములును, వీణక్ = వీణయందు, పలికింపన్ =పలుకునట్లు చేయుటకును, వన్నియక్ =సొగసుగా, పాడక్ = పాడుటకును, చెప్పక్ = మఱొకరికిఁ గఱపుటకును, అనివారిత చాతురి = అడ్డులేని నేర్పు—ధారాళమయిన నైపుణ్యము, కలుగునట్లుగా, గేయవిశారదక్ = సంగీత విద్యయందు పండితురాలగునట్లు చేసెను.

పూర్వపద్యమునఁ దల్లి సాహిత్యవిద్యయందును నిందుఁ దండ్రి సంగీతవిద్యయందును గిరికను ప్రవీణురాలినిజేయుట చెప్పఁబడినది. తల్లి పద్మరాసులచే సాహిత్యము కరతలామలకము చేయఁగాఁ దండ్రి మహామణిరాసులచే సంగీతమున 'అనివారితచాతురి' గలుగఁజేసెను. తల్లి తనపద్మములు 'ప్రాప్తంబు' గావించినట్లై తండ్రి తనమణులను 'సమర్పణంబు' చేసినాఁడని గౌరవవినయాసంకోచముల సంగతి ధ్వనించుచున్నది. అందు సుకవి'స్తోమము' ఇందు గిన్నర'కోటులు' కవి నదీగోచరములయిన రాజహంస తామర సమూహములచేతనే విద్యోపయుక్తములయిన సుకవిపద్యోపచయములను పర్వతశిఖర గోచరములయిన కిన్నరమణి శృంగములచేతనే, కిన్నరమణి సమూహములను నలవఱచుట తెలియునది. అలం. అభేదరూపాతిశయోక్తియుని సోమకవి.

శా. వీణావాదనవేళలన్ ఘుమఘుమా గవిర్భూతి నింపన్ జగ
త్ప్రాణాచంచలతైలశూన్యనవ దీ గపాళీకాపాదియై
రాణింపన్ ముఖలక్ష్మికిన్ ముకురమై గరంజిల్ల లేఁబట్టికిన్
మాణిక్యాయతనం బొనర్చె గిరి యాగాత్మశ్రీ ప్రభావంబునన్. 34

అ. గిరి=పర్వతము-కోలాహలుఁడు, లేఁబట్టికిన్ =లేఁతవయసుగల తనముద్దుకూఁతునకు, వీణావాదనవేళలన్ = వీణవాయించు సమయములందు, ఘుమఘుమ ఆవిర్భూతిన్ = ఘుమఘుమయనెడు ఘుంకారముయొక్క పుట్టుకను, నింపన్ =నిండించుకొనుటకును - వీణాధ్వని కుపధ్వనిగా నుండుటకై ఘుంకారము మిక్కిలి పొడమునట్లు చేయుటకనుట; జగత్ ...దియై... జగత్ ప్రాణ=వాయువు చేత, అచంచల =కదలని - అల్లలాడకుండునట్టిదియు - లేక చలించుటచే ఆటుటయు నుపలక్షితము గాన—ఆటుపోకుండునట్టివియు, తైలశూన్య=చమురులేనిదియు (చమురు పోయవలసిన యక్కఱ లేని వనుట), నవ=క్రొత్తవియునయిన, దీపశ్రేణికా=దివ్వెలవరుసను, ఆపాదియై=ఒడఁగూర్చునదియై-గాలికి ఆటనిచమురునకు వెలుఁగని క్రొత్తరతనాలదీపములు వరుసలుగాఁగలిగించునదియై, రాణింపన్ = ప్రకాశించుటకొఱకును, ముఖలక్ష్మికిన్=మొగము చెలువుసొంపునకు మొగము చెలువుకనఁబడుటకనుట, ముకురమై=అద్దమై; రంజిల్లన్ =ఒప్పుటకును, ఆత్మశ్రీ ప్రభావంబునన్ =తనదయిన సంపత్తియొక్క మహత్వము చేత, మాణిక్య + ఆయతనంబు=పద్మరాగమణులచేనయిన గృహమును, ఒనర్చెన్ =చేసెను.

దీపములు కోణగణములోఁ బఠితము. మాణిక్యాయతనమందు వరుసగాఁ దాపియున్న పద్మరాగపుఁగెంపులు దీపముల వరుసలుగాఁ బ్రకాశించుచున్నవి. మతీయా కెంపులు పాషాణజాతివిగాన పాషాణములవలెఁ బఠిధ్వని కుపయుక్తమగుటచే ఘుమఘుమధ్వనులను వీణాధ్వని కుపకారముగాఁ గలిగించుచున్నవి. ముఖలట్కాయనుటచే మోముయొక్క శోభాసౌభాగ్యము ధ్వనితము.

ఉ. ఆనగజాత యీతరుణి కీయవనదేవత లీవయస్యలా
మానవనాథపాదనఖ కీమర్దితభూధర మీనగోత్తమం
బీనగమాళిపైనెసఁగు కీనీమణిధామము లీకొలంకు లీ
కోనలు నీ నికుంజములుఁ కీ గుంజరయానవిహారరంగముల్. 35

అ. ఆనగజాత=ఆకోలాహలునికిఁ బుట్టినదియే, ఈతరుణి=ఈజవరాలు, ఆవనదేవతలు, ఈవయస్యలు=ఈచెలికత్తెలు, ఆమానవ...ధరము—ఆమానవనాథ=ఆవనురాజుయొక్క, పాదనఖ=కాలిగోటిచేత, మర్దిత=పీడింపఁబడిన, భూధరము=పర్వతమే, ఈనగోత్తమము=ఈమేటికొండ, ఈనగమాళిపైక్=ఈకొండల మిన్నమీఁద, ఎసఁగు ఈమణిధామములు=ఒప్పుచున్న యీపద్మరాగమణుల గృహములును, ఈ కొలంకులును, ఈ కోనలును=ఈలోయలును—లోయలోని వనప్రదేశములనుట, ఈనికుంజములుక్ = ఈపొదరిండ్లును, కుంజరయానవిహారరంగముల్ = ('మతంగజో గజో నాగః కుంజరో వారణః కరీ' అమ.) వీనుఁగు నడవంటి నడలుగల యీగిరికాదేవియొక్క విహారపుఁబట్టులు.

ఇందు 'తరుణి' 'కుంజరయాన' శబ్దములచే ఉపభోగ్యమయిన ప్రాయము కలిమియు, వనదేవతలు వయస్యలనుటచే సౌభాగ్యాతిశయమును సూచితములు.

క. అని వనిత యుపరిచరవసు, జననాయకుకథయుఁ గన్య కీ జననాగతియుక్
వినయంబున వినిపింపఁగ, విని యమ్మునిసమ్మదాబ్ధి కీవీచికఁ దేలెన్. 36

అ. అని, వనిత=మంజువాణి, ఉపరి...కథయుక్=ఉపరిచరవసురాజు వృత్తాంతమును, కన్యజనన+ఆగతియుక్=గిరిక పుట్టుకరాకయు—పుట్టుకకలిగిన విధమునను, వినయంబునక్=అడఁకువతో, వినిపింపఁగక్, అమ్మునిసమ్మదాబ్ధివీచికక్=సంతోష సముద్రముయొక్క యలయందు ('భంగస్తరంగ ఊర్మిర్వా స్త్రియాం వీచిః' అమ.), తేలెక్=ఓలలాడెను.

మ. లతికాసంవృతగాత్రుఁడై నిజకథా కీలాపంబు లాలించు భూ
పతి యచ్చో హితునేర్పు బోటివచన కీప్రాగల్భ్యముం గన్యయు
న్నతగోత్రోద్భవవైభవంబును మది కీన్వర్ణించి యూహించె ధ
న్యత నాశుక్తిమతీరుధీరజనితరత్నం బాత్మవిత్తంబుగాన్. 37

అ. లతికాసంవృతగాత్రుఁడై=తీఁగలచేత చక్కఁగాఁ జుట్టుకొనఁబడిన- (అనఁగా తెలియనట్లు గప్పఁబడిన) దేహముగలవాఁడై, నిజకథ+ఆలాపంబులు=తన కథలనుగుఱించిన మాటలను, ఆలించుభూపతి=వినుచున్న వసురాజు, అచ్చోక్ =అక్కడ, హితునేర్పు=నర్మసఖునిచతురత్వమును, బోటివచనప్రాగల్భ్యముక్ =మంజువాణియొక్క మాటలప్రౌఢియు, కన్య ఉన్నతగోత్ర+ఉద్భవ వైభవంబును=ఆచిన్నదాని హెచ్చయినవంశము (గోత్రమనఁగా వంశమును, పర్వతమును) నందలి పుట్టుకయొక్క పెంపుసొంపునని యర్థము. (పొడవయిన కొండవలని పుట్టుకయని యర్థాంతరము.) మదిక్,పర్ణించి = పెచ్చుకొని, ధన్యతక్ = కృతార్థత్వముచేత, ఆశుక్తిమతీరుధీరజనితరత్నంబు= ఆశుక్తిమతీ నదివలనఁ బుట్టిన మేలివస్తువు, ఆత్మవిత్తంబుగాక్ =తనధనముగా, ఊహించెను. శుక్తి

పతి తనకు సొంతము. అందుఁబుట్టిన మేలివస్తువులన్నియు 'రత్నహారీతు పార్థివః' అన్నట్లు తన సొమ్ములేకాన గిరికయుఁ దనధనమేయని యూహించెను. అట్టిరత్నము తనవిత్తముగా నూహించుట చేతనే ధన్యత్వముగలుగఁగా ప్రాప్తించుటయొక్క ధన్యత్వాతిశయమును జెప్పనేలయని భావము.

శా. మాయామానియు నంతఁ గొంతతడ వా కృత్ధ్యాన విజ్ఞాన ము
ద్రాయత్తంబున నున్నయ ట్లలరి కాం కృతారత్నముం బల్కు లే
మా యే మాంతరదృష్టిఁ జూచితిమి భా కృమాభావిభాగ్యోదయం
బీ యబ్జాననఁ బెండ్లియాడు వసురా కృజేంద్రుండు వాలాయమున్. 38

అ. మాయామానియున్=కపటయతియు, అంతన్,కొంత తడవు, ఆత్మ ... త్తంబునన్—ఆత్మ ధ్యాన=పరమాత్మధ్యానమందలి, విజ్ఞానముద్రా=చిన్ముద్రకు, ఆయత్తంబునన్=లోనయినట్లుగా (క్రియావిశేషణార్థకమయిన అగుధాతు తుమంతకమునకు మారుగా నవర్ణముపచ్చుట ('అగ్ని సాక్షికం, బునఁబరిణీతయైన' 'యా, నందముబొంది నిర్భయమునన్' ఆదిపర్వము) చూపట్టుచున్నది. లేక భావప్రధాన నిర్దేశమైననుం గావచ్చును.) ఉన్నయట్లు, అలరి=ఒప్పి (అనఁగా చిన్ముద్రపట్టి యోగసమాధియందు నున్నవానివలెనుండి), కాంతారత్నమున్ పలుక్కున్—ఏమనియనఁగా, లేమా=ఓమంజువాణీ, భామాభావిభాగ్యఉదయంబు=గిరికయొక్క రాఁగల అదృష్టముయొక్క లోఁపికను, ఏము, ఆంతరదృష్టిన్=లోనిదయిన (జ్ఞాన) దృష్టిచేత, చూచితిమి, వసురాజేంద్రుఁడు, వాలాయమున్=అవశ్యముగా, ఈయబ్జాననన్=తామ్రరవంటి మొగముగల యీచెలువను, పెండ్లి యాడును, వసురాజు అనుదానికి సూర్యుఁడనియు అబ్జాననశబ్దమునకు మొగమువంటి తామర యనియు నర్థములు పొసంగుటచే సూర్యుఁడు తామరకుఁ బతియగునట్లు ఈ చెలికి వసురాజు పతియై వికాసము కలిగించునని భావము ధ్వనించుచున్నది.

తే. రమణి యిట్టికాంతాలోకకృరత్న మమరఁ, జేసినవిధాత వసువుతోఁ కృ జేర్పఁడేని
యాతని నిసర్గమధుర స కృర్గానుభావ, మఖిలభువనప్రసాధనంకృబగుటయెట్లు. 39

అ. రమణి=మంజువాణీ, ఇట్టి కాంతాలోకరత్నము=ఆఁడువారి సమూహమునకు మిన్నయైన గిరికాదేవిని, అమరన్=ఒప్పిదమగునట్లుగా, చేసిన, విధాత=బ్రహ్మ, వసువుతోన్=వసురాజుతో, చేర్పఁడేని=కూర్పకపోయెనేని యనియర్థము. (కాంత=మనోహారమయిన, ఆలోక=ప్రకాశముగల, రత్నమును, అమరన్ చేసిన విధాత, వసువుతోన్=బంగారముతో, చేర్పఁడేని అనియర్థాంతరము.) ఆతని, నిసర్గ...భావము—నిసర్గ=స్వభావముచేత, మధుర=అందమయిన, సర్గ=సృష్టియొక్క, అనుభావము=ప్రభావము, అఖిలభువన ప్రసాధనంబు=సకలమయిన జగత్తునకు అలంకారమగుట, ఎట్లు=ఏవిధమున - ఏవిధమునను కాదని భావము.

'అనర్ఘమపి మాణిక్యం హేమాశ్రయ మపేక్షతే' అనునట్లు మణి బంగారముతోఁజేరక యలంకారముగా నేరదనుట యిట యనుసంధించినాఁడు. బ్రహ్మసృష్టియందు మధురములును అమధురములును గలవు. అందు స్వభావమనోజ్ఞము లయినవాని నతఁడు సృజించుట సకలజగదలంకారమునకు. అట్టి వస్తువును తదనురూపమయిన దానితో, రతనమును బంగారుతోడంబోలెఁ గూర్చిన నేదానికి వన్నెగలిగి యుదిసృజించిన బ్రహ్మయుద్దేశమును(అనఁగా సకలజగదలంకారకరణమును) నెఱవేర్పఁజాలును. కాన బ్రహ్మతననిర్మించిన యాయుద్దేశమొనఁగూడుటకై తానే వసురాజుతోఁ గూర్పకమానఁడు. కూర్పక పోవునేని దానిమహిమ వ్యర్థమగును, తనయుద్దేశమును విఫలమగునని యాశయము. అలం. శ్లేషము.

చ. నెలఁతలలోఁ ద్రిలోకనుత కి నిర్మలరూపకలాపధన్య యీ
కులగిరిరాజకన్య నృపకో కి టులలో వసురాజు మేటి య
య్యలఘుఁడు నీ లతాంగియు ల కి తాంతముఁ దావియుఁ బోలి యేకమై
వెలయఁగఁ గన్నులారఁ గను కి వేడుక వేగమ మ్రోకుఁ గల్లెడున్. 40

అ. నెలఁతలలోక = స్త్రీలలోపల, ఈ కులగిరిరాజకన్య=పర్వతరాజయినకోలాహలుని కూఁతు రగు ఈగిరికాదేవి, త్రి...ధన్య-త్రిలోక=ముల్లోకముల చేతను, నుత=కొనియాడఁబడిన, నిర్మల=నెఱసు లేనట్టి, రూప=(రూపమనఁగా 'ఆలేప్యాకోప్యనిక్షేప్యబంధనీయై రభూషితమ్।యదూచ్ఛితమివాభాతి తద్రూపమితి కథ్యతే' వస్త్రాభరణ గంధమాల్యములచే నలంకృతము గాకయే యలంకరింపఁబడిన ట్లుండునట్టిది. అట్టి) రూపమనెడు, కలాప=భూషణముచేత, ధన్య = కృతార్థురాలయినది—ఇట రూపమే యలంకారముగాఁ గలదిగాన యలంకారాపేక్ష లేనిదనుట స్ఫురించెడిని. నృపకోటులలోక = రాజసమూహములలోపల, వసురాజు, మేటి=గొప్పవాఁడు. కాఁబట్టి, అయ్యలఘుఁడుక = ఆగొప్ప వాఁడును, ఈలతాంగియుక = ఈపడఁతియును, లతాంతముక తావియుక పోలి=పువ్వును బరిమళ మును వలె, ఏకమయి=ఒక్కటియై-మిక్కిలి యొకరికొకరు పొసఁగి యెసఁగియనుట. ఏకమై అను విశేషణము 'లతాంతము తావికిఁ' జెల్లునుగాని 'అలఘు లతాంగులకుఁ' జెల్లదు; కాన విపరిణామమునఁ జెల్లించుకొనవలయును. వెలయఁగక = ప్రకాశింపఁగా, కన్నులారక = కన్నులనిండుగా, కనువేడుక=చూచెడువేడుక, మ్రోకుక, వేగమ=శీఘ్రముగా, కల్లెడిక=కలుగఁగలదు.

పూవుతావిచేత మతింత శోభించునట్లు వసురాజీ కన్యచేత మిక్కిలియు నుల్లసిల్లును. తావి పూవు నాశ్రయించియే వెలయఁగూడును గాన యీకన్య వసురాజును జేపట్టియే వెలయఁ జెల్లునని యాశయము. దాంపత్యమునకు 'పూవునుం దావియుఁబోలెఁజాలఁబ్రమదం బొనరించిరినాకు నెచ్చెలీ.' (మనుచరిత్రము.)అని పూవును దావిని చెప్పుటగలదు. రూపమునందు గిరిక స్త్రీలలో నెక్కుడు; గొప్ప తనమందు వసురాజు రాజులలో నెక్కుడు. కావునఁ గౌరవసూచకమయిన 'అలఘు' శబ్దముచేతను సౌందర్యద్యోతకమయిన 'లతాంగి' శబ్దముచేతను వారిరువురను మరల నిర్దేశించినాఁడు. అలం. ఉపమాసంకీర్ణమగు సమము.

వ. అనిన నమ్మందయాన సందియంబున నిట్లనియె. 41

అ. అమ్మందయాన=ఆ మంజువాణి, సందియంబునక = సందేహముచేత.

ఉ. ఇన్నగరాజుఁ జూడ వసు కి ధేశ్వరుఁ డొన్నఁడు వచ్చు వచ్చి యీ
క్రొన్ననతీవజొంపముల కి కోనకు నెన్నఁడు డిగ్గు డిగ్గి యీ
కన్నియఁ గన్నులారఁ గుతు కి కంబున నెన్నఁడు గాంచుఁ గాంచి తా
నెన్నఁడు గారవించుఁ జెలు కి లెన్నఁడు గాంతు రభీష్టసంపదల్. 42

అ. వసుధేశ్వరుఁడు=వసురాజు, ఇన్నగరాజుక =పర్వతశ్రేష్ఠుఁడయిన యీకోలాహలుని, చూడక, ఎన్నఁడు, వచ్చును. వచ్చి, ఈక్రొన్ననతీవజొంపములకోనకుక =క్రొత్తవయిన పూవుఁ దివియల గుబురులుగల యీలోయకు, ఎన్నఁడు, డిగ్గుక = దిగును, డిగ్గి = దిగి, ఈకన్నియక, కన్నులారక, కుతుకంబునక = వేడుకతో, ఎన్నఁడు, కాంచును, కాంచి=చూచి, తాను, ఎన్నఁడు, గారవించుక =మన్నించును, చెలులు=చెలికత్తెలు-మేమనుట, అభీష్టసంపదల్ =కోరినసిరులను- వసు

రాజు గిరికను పరిగ్రహించుటచేతఁ దమకుఁ గోరినసంపద లెల్లననుట, ఎన్నఁడు, కాంతురు=పొందఁగలరు, ఇది మిక్కిలి దుర్లభముగదా యని యాశయము.

వసురాజుతోడి కూడిక యీకన్నియకుఁ గల్గుట దుర్లభము. అయిన నందులకుఁ గొన్నియుపపత్తులు గలుగవచ్చును. ఈనగరాజాతనిక్రీడాపర్వతము గాన యిందులకు విహారార్థము రావచ్చును. అట్లు వచ్చునేని యీకోన క్రొన్ననతీవజొంపములు గలదిగాన నిందు దిగవచ్చును. దిగినపిదప నీకన్నియను జూడఁ దటస్థించును. చూచినపిదప నతఁడు మన్నించునేని మాసంపదలన్నియుఁ బండినట్లై. మహాసార్వభౌముఁడు మాచెలిని జేపట్టినపిదప మాకుఁ దక్కువయేమి? యని తాత్పర్యము. కన్నియను జేపట్టుననుటకు గారవించునని గౌణముగా జెప్పుటచే రాజానందలి వారిగౌరవప్రతిపత్తియు స్త్రీత్వప్రయుక్తమయిన వారిమానంపు పలుకుబిగియు వ్యంజితములు. 'ఏలుకోఁ గద మాచెలి బాలనిపుడు' (విజయవిలాసము) ఇత్యాదు లెఱుంగునది.

చ. అని జవరాలు వెండియుఁ బ్రి కి యమ్మున నమ్మునిఁ జూచి యో తపో
ధనమణి యీలతాంగి వసు కి ధావరు నెన్నఁడు చెట్టపట్టునో
యని యనురక్తి పెంపుమెయి కి నాడితిఁ గాక శుభప్రసంగ మం
గనకు నొసంగఁ గొంగుముడి కి గాదె భవద్వచనంబు నావుడున్. 43

అ. అని, జవరాలు=మంజువాణి, వెండియుక్ =మరల, ప్రియమ్మునక్ =ప్రీతిచేత,అమ్మునిక్ , చూచి, ఓతపోధనమణి=తపస్సే ధనముగాఁగలవారిలో మేలయినవాఁడా, ఈ లతాంగి, వసుధావరుక్ =భూపతియైన వసురాజును, ఎన్నఁడు, చెట్టపట్టునో=పాణిగ్రహణము చేయునోకదా, అని, అనురక్తిపెంపుమెయిక్ =మక్కువయొక్క యొక్కువచేత, ఆడితిక్ కాక=చెప్పితినేకాని, భవద్వచనంబు=దేవరవారిమాట, అంగనకుక్ =గిరికాదేవికి, శుభప్రసంగము=మంగళమయిన ప్రసక్తిని-రాజు పాణిగ్రహణమునను, ఒసంగక్ =ఇచ్చుటకు, కొంగుముడిగాదే=కొంగుముల్లెకదా-కొంగుముల్లెవలె సిద్ధమైనదిగదాయనుట. నావుడుక్ =అని పలుకఁగా.

కొంగుముల్లె తలఁచిన కార్యము సెఱవేర్చుటకుఁ దోడనే సిద్ధముగా నుపకరించునది-అనఁగా సిద్ధముగా సమకూర్చునది. అట్లై దేవరవచనమును గిరికకు శుభప్రసంగ మొడఁగూర్చుటకు నత్యంత సిద్ధమైనది. అట్లుండ సందేహమేల యన్నచో 'అతిస్నేహాః పాపశంకీ' అను న్యాయముచొప్పున, అనురక్తిపెంపుచే నట్లు గలిగినది. ఇట 'ఈలతాంగి...వట్టునో' అని స్త్రీ పురుషునిఁ జెట్టపట్టుట వ్యుత్క్రమము. 'లతాంగిక్ వసుధావరుఁ డెన్నఁడు చెట్టవట్టునో' యని పాఠముఁజేసినచో నిది తొలఁగును. అతనివచనము కొంగుముడి యనుటకు నతఁడు 'తపోధనమణి' గదా.

మ. లలనా! యీయెలనాఁగఁ బెండ్లి యగు వా కి లాయంబుఁ జేదిక్షమా
తలనాథుం డిది నమ్మవేని నిజమం కి త్రప్రౌఢి రప్పింతు నా
నలనాసత్యసమానుఁ జూడు మని పం కి తం బొప్ప మాయూజపా
కలనాదంభము పూని మౌని దిశ లా కి కర్ణించి మర్ద్దూ యనన్. 44

అ. మౌని=ఆబుపి, లలనా = మంజువాణి, ఈయెలనాఁగక్ = ఈగిరికను, చేదిక్షమాతలనాథుండు=చేదిభూమికి రాజయినవసురాజు, వాలాయంబుక్ =అవశ్యముగా, పెండ్లియగుక్ =వివాహము కాఁగలఁడు, (పెండ్లి,పయనము మొదలగువానితోడ 'అగు' ధాతు వయ్యె యర్థములఁజూపట్టు

చున్నది. ఇది భాషాశైలి. పెండ్లియగు=పెండ్లిచేసికొనునను) ఇది=ఈమాటను, నమ్మవేని, ఆ నల నాసత్య సమాను=నలునితోడను అశ్వినీదేవతలతోడను ('స్వయ్వైద్యా వశ్వనీసుతౌ, నాసత్యావశ్వినౌ దస్రావాశ్వినేయౌచ తా వుభౌ' అమ.) సమానుడ్ =సాటియైన యావసురాజును-నలునివలెను నశ్వి దేవతలవలెను సౌందర్యవంతుఁడయిన యా రాజు ననుట. ఇట సౌందర్యద్యోతకములయిన యుప మానములు రాజునకుఁగూర్చుట 'కన్యా వరయతే రూపమ్'అన్నట్లు కన్య యిష్టము చొప్పున. నిజ మంత్రప్రౌఢిన్ =నాయొక్క మంత్రప్రభావము చేత, (నారహస్యాలోచనముయొక్క నేర్పు చేతనని యర్థాంతరము.) రప్పింతును, చూడుము, అని, పంతంబు ఒప్పన్ =ప్రతిజ్ఞ యొప్పునట్లుగా, మాయా... దంభము—మాయాజప=కల్లజపముయొక్క, ఆకలనా=చేయుటయనెడు, దంభము=నెపము, పూని= కయిఁకొని-ఆనెపముపన్ని యనుట, ('కపటోస్త్రీ వ్యాజదంభోపధయ శ్ఛద్మకైతవే, కుసృతిర్మిక్కృతి శ్శాఠ్యమ్' అమ.) దిశలు ఆకర్ణించి=దిక్కులాలించి, మర్ష్మూఅనన్ =మర్ష్మూఅని ఆకర్ణనోపయోగియైన శబ్దమును బలుకఁగా.

'సంధానకుశల శ్చేటఃి' అనుటంబట్టి సంధానకౌశలముచేత నర్మసఖుఁడు చేటుఁడు.

మ. ఇది సంధింపఁగ వేళయంచు వసురా ట్ జేంద్రుండు నీరంధ్ర నీ
రదవారప్రతిసీర వెల్వడిన తా ట్ రాభ ర్తలీలన్ లతా
చ్ఛదసంఛాదికఁబాసి నిల్చె నెదుటన్ ట్ సారంగరాగభ్రమ
న్మదభృంగీరుతి వందిమాగధకథా ట్ మాధుర్యముం దెల్పఁగన్. 45

అ. వసురాజేంద్రుఁడు, ఇది సంధింపఁగన్ వేళఅంచున్ =ఇదియొకలియుటకు సమయము అని, నీరంధ్ర...సీర—నీరంధ్ర=దట్టమయిన, నీరదవార=మేఘసమూహమనెడు ('స్తోమాఘ నికర వ్రాత వార సంఘాత సంచయాఃి' అమ.) ప్రతిసీరన్ = తెరవలననుండి, ('ప్రతిసీరా యవనికా స్యాత్తిరస్కరిణీచ సా' అమ.) వెల్వడిన=బయలుపడిన, తారాభ ర్తలీలన్ =చంద్రునివలె, లతా... దికన్—లతా=తీఁగలయొక్క, ఛద=ఆకులచేనైన, సంఛాదికన్ =కప్పును, పాసి=వదలి-అనఁగా మఱుఁగువిడిచి, సారంగ...రుతి—సారంగ=మగతుమ్మెదలయందలి, రాగ=అనురాగముచేత, భ్రమత్ =తిరుగుచున్న, మద=మత్తుగొనియున్న, భృంగీ=ఆఁడుతుమ్మెదలయొక్క, రుతి=ఝంకా రమే, సారంగరాగ=సారంగమనెడు రాగమందు, భ్రమత్ =సంచరించుచున్నదియు, మదభృంగీ రుతి=మదించిన యాఁడుతుమ్మెదల నాదమువంటిదియునగు నాదము-ఈరెండర్థములకు నభేదాధ్యవ సాయము. వందిమాగధ=వందిమాగధులు పాడునట్టి, కథా=చరిత్రలయొక్క, మాధుర్యమున్ =తీయఁ దనమును, తెల్పఁగన్=తెలియఁజేయుచుండఁగా, ఎదుట, నిలిచెను.

రాజాగమనమందు, వంధిమాగధకథాగానములుండుట సహజముగాన మగతుమ్మెదలయందలి రక్తిచే మొరయుచున్న యాఁడుతుమ్మెదల రవలియే వందిమాగధకథాస్తవముగాఁ జెప్పినాఁడు. దట్టంపు మబ్బుల పటలమునకుఁ బ్రతిగా నుండుటకై తీవెలనుమాత్రము చెప్పక తీవయాకుల జొంపమును జెప్పినాఁడు. మబ్బులదట్టమునుండి వెలువడిన చంద్రుఁడతిరమణీయుఁడు, నత్యంతా హ్లాదకరుఁడును. మతిచంద్రునకు 'తారాభర్త' యనుట, రాజునందలి భర్తృత్వానుగుణ్యమునకు సూచకము. వందిమాగధకథామాధుర్యమును పచరించుటకై లతాచ్ఛదసంఛాదికనుండి వెలువడఁగా నది చలించి యందుండి కదలిన యాఁడుతుమ్మెదల రవళినే హావణించినాఁడు.

సీ. తలిరుఁబ్రాయమువాని ట్ వలరాజు నలరాజు, నలరాజుఁ దెగడుసో ట్ యగమువానిఁ
బసిఁడిచాయలవానిఁ ట్ బగడంబు జగడంబు,జగడంబుగ్గలమ్మోవి ట్ సొగసువానిఁ

దళుకుఁజెక్కులవానిఁగదులకింపుపలుకెంపు, పలుకెంపులొలయునగ్వ్వొలుకువానిఁ
జికిలిచూపులవానిగ్సిరిమించుదొరయించు, దొరయించుకాంచనాంగ్బరమువాని
తే. నొఱపుగలవాని మకుటకేగ్యూరహార, కటకకుండల చాకచగ్క్యములవాని
నమ్మహీజానిఁగనిలేచిగ్యమితవినయ,సంభ్రమముదోఁప నిలిచిరగ్బ్జాతముఖులు.

అ. అబ్జాతముఖులు=తామరవంటి మొగములుగల స్త్రీలు, తలిరుఁబ్రాయమువానిక్=లేఁత వయసుగలవానిని, వలరాజు = మన్మథునీ, అలరాజుక్=ఆచంద్రునీ, నలరాజుక్ = నలచక్రవర్తినీ, తెగడు=తిరస్కరించునట్టి, సోయగమువానిక్ = చక్కఁదనముగలవానిని, పసిఁడిచాయలవానిక్ = బంగారుకాంతివంటి కాంతులుగలవానిని, పగడంబు...డంబు-పగడంబు=పగడముయొక్క, జగ=శ్రేష్ఠమయిన, డంబు=కాంతితోడ, జగడంబు=కలహముగల, మోవిసొగసువానిక్ = వాతెఱి యందముగలవానిని,పగడముకంటె మించిన యెఱుపుగల యందమయిన క్రింది పెదవిగలవానిననుట.

తళుకుఁబెక్కులవానిక్ =తళతళమని మెఱయు చెక్క్లుగలవానిని, తులకి...కెంపులు—తుల కింపు=సొగసు గులుకునట్టి,పలుకెంపు=పండ్లనెడి కెంపులయొక్క, పలు=పెక్కులయిన, కెంపులు=ఎఱ్ఱని కాంతులు, ('కెంపుతొగరుతొవరు కెంజాయ యెఱుపెట్టి,యనఁగనరుణకాంతి కాళ్యలయ్యె' ఆంధ్ర నామ.) ఒలయు=వ్యాపించుచున్న, నవ్వు, ఒలుకువానిక్ = చిందువానిని, చికిలిచూపులవానిక్ = మెఱుఁగారు తేటచూపులవానిని, సిరిమించుదొర = లక్ష్మీదేవిచే నతిశయించుచున్న స్వామియగు శ్రీవిష్ణువుయొక్క, ఇంచు=కొఱఁతను,దొరయించు=పొసఁగించుచున్న, కాంచన అంబరమువానిక్ = బంగారు పలువగలవానిని—అనఁగా విష్ణువు పీతాంబరమువంటి బంగారువలువ గలవానిననుట.

ఒఱపుగలవానిక్ = తేజస్సుగలవానిని, మకుట...క్యములవానిక్ —మకుట=కిరీటముయొక్క యు,('అథ మకుటం కిరీటం పున్నపుంసకమ్' అ.) కేయూర=('కేయూర మంగదం తుల్యే' అ.) భుజకీర్తులయొక్కయు, హార=ముత్యాలహారముయొక్కయు, ('హారోముక్తావలీ దేవచ్ఛందోసా శతయష్టికః' అ.) కటక=కడియములయొక్కయు, ('కటకం కరభూషణమ్' అ.) కుండల=చెవిపోఁగులయొక్కయు' ('కుండలం కర్ణ వేష్టనమ్' అ.) చాకచక్యములవాని=చకచకకాంతులు గలవానిని, అమ్మహీజానిక్ =ఆరాజును,కని, లేచి, అమితవినయసంభ్రమము=మితిలేని అడఁకువయును తొందరపాటును, తోఁపఁగా, నిలిచిరి=నిలుచుండిరి. అలం. ఉపమ, ఛేకానుప్రాసము.

మ. క్షితిపాలోత్తముఁ డంత సంతసమునం గ్జేరంగ నేతెంచి 'చిం
తితకల్యాణసమృద్ధిర' స్తనుచు సన్మగ్త్రుండు దీవింపఁగాఁ
గుతుకస్మేరముఖారవిందుఁ డయి కోగ్ర్కుల్మీఱి నారీజనా
ర్పిత జాంబూనదపీఠిఁ బొల్చె జలజగ్ప్రేంఖన్మరాళం బనన్. 47

అ. క్షితిపాలోత్తముఁడు=వసురాజు, అంత, సంతసమునక్ =సంతోషముతో, చేరంగక్ = దగ్గఱినట్లు, ఏతెంచి=వచ్చి, చింతితకల్యాణసమృద్ధిః అస్తు=తలఁచుకొనఁబడిన శుభములయొక్క పరిపూర్తి అగుఁగాకయని యర్థము. (తలంపఁబడిన వివాహసమృద్ధి యగుఁగాకయని భావము.) అనుచుక్, సన్మగ్త్రుఁడు=మునివేషమున నున్న ప్రియసఖుఁడు, దీవింపఁగా,కుతుక...దుఁడయి-కుతుక=వేడుకచేత, స్మేర=నవ్వుచున్న,ముఖారవిందుఁడయి=మోముదామరగలవాఁడై,కోర్కుల్, మీఱుక్ = అతిశయించుచుండఁగా, నారీ...పీఠిక్ – నారీజన = ఆఁడువారిచేత – గిరిక చెలిక త్తెలచేత ననుట, అర్పిత=ఉంపఁబడిన,జాంబూనదపీఠిక్ = మేలిబంగారు పీఠమందు ('రుక్మం కార్తస్వరం జాంబూనద

మష్టాపదోస్త్రియామ్' అ.) జలజ...బనక్ —జలజ = తామరపువ్వుమీఁద, ప్రపేంఖత్ = తూఁగి యాడుచున్న, మరాళంబనక్ =రాజహంసయో యనునట్లుగా, పొల్చెక్ =ప్రకాశించెను—అనఁగా బంగారుపీఠమందు సుఖాసీనుఁడై యుండెనని తాత్పర్యము. అలం. ఉపమ.

చ. అనుపమకాంతివైభవసమన్వి కతు నావసురాజుఁ గాంచు ప
ద్మిని సరసాంతరంగమున కే మించెవినూతనరాగకందళం
బొనరె నఖండవాసనలు కే నుత్కలికల్ విలసిల్లె నల్లన
ల్లన నిగిడెం బ్రమోదతర కే ళస్థితులై తమిఁ జూపు తుమ్మెదల్. 48

అ. అనుపమ . న్వితుక్ -అనుపమ=సాటిలేని, కాంతి= ('కాంతిశ్శోభావరేణ్యయోఃశ' అమ. అన్నట్లు కాంతియనఁగా లావణ్యమును ప్రకాశమును-ముత్యములలోఁ దిరిగెడు నీరువలె నవయవము లందుఁ బ్రకాశించునది లావణ్యమందురు. అట్టి) లావణ్యముయొక్క, వైభవ=పెంపుతోడ, సమన్వితుక్ =కూడుకొన్నవాఁడయిన, ఆ వసురాజుక్ =ఆ వసురాజు (అనెడు అనుపమమయిన ప్రకాశ సంపత్తితోఁగూడిన యాసూర్యుని. ఇట వసువులనఁగా కిరణములు, 'వసుర్నాదేవభేదేషు యోక్తాగ్నిధనదాంశుషు,మధుచైతు త్రిషుక్లీబే సలిలేధనరత్నయోఃశ' నానా. వసువులకురాజు వసురాజు-అనఁగా సూర్యుఁడని యర్థము.) కాంచు=చూచుచున్న, పద్మిని=పద్మినీజాతిస్త్రీయైన గిరిక (యనెడుతామర తీఁగయొక్క,) సరస అంతరంగమునక్ =సరసమయిన హృదయము (అనెడి రస (=జల) యుక్త మయిన లోపలనున్న కందమందు-అనఁగా మూలదుంపయందు), వినూ...శంబు-వినూతన=మిక్కిలి క్రొత్తదయిన, రాగకందళంబు=అనురాగపు మొలక (అనెడి క్రొత్తదయిన యెఱ్ఱనిమొలక - అనురాగము ప్రేమయందును ఎఱుపునందును వర్తించును), మించెక్ =అతిశయించెను. అఖండవాసనలు-అఖండ=నిండయిన, వాసనలు = భావనలు (అఖండ వాసనయనఁగా త్మనయీభవనము; ఇదియె సత్త్వము. సాత్త్వికభావము లయిన రోమాంచ కంపస్వేదాదులు) అనెడు పరిమళములు, ఒనరెక్ = ఒప్పెను - ఇట అఖండవాసనాజన్యములయిన సాత్త్వికభావముల నఖండవాసనలని జన్యజనకముల యభేదోపచారముచేతఁ జెప్పుటతెలియునది. ఉత్కలికల్ =ఉత్కంఠలు [ఉత్కలికయనఁగా ఔత్సుక్యమనెడి సంచారిభావము గనుక నిట బహువచనముచేత శృంగారరసమందుఁ బ్రయుక్తములగు శంకాసూయాది సంచారిభావములని తెలియునది.

'శఙ్కాసూయా భయం గ్లాని ర్వ్యాధి శ్చింతా స్మృతి ర్ధృతిః
ఔత్సుక్య విస్మయావేగా వ్రీడోన్మాదా మదస్తథా
విషాదో జడతా నిద్రావహిత్థా చాపలం మృతిః
ఇతి భావాః ప్రయోక్తవ్యాః శృంగారే వ్యభిచారిణః'

అని శంకాదులు. లేక ఉత్కలికలనఁగా తరంగములు. 'భవేదుత్కలికోత్కంఠాహేలాసలిల వీచిషు' విశ్వ. కనుకఁ దరంగములవంటి సంచారిభావములు నుత్కలిక లనఁబడుచున్నవని తెలియునది. అట్టి] ఉత్కలికలనెడు ఉత్కలికలు—అనఁగా పయికి లేచిన మొగ్గలు, విలసిల్లెను. [ఇక్కడ ఉత్కలికలవలెనే ఉత్కలికలు—అనఁగా తరంగములవలెనే సంచారిభావములు చూడఁబడుచున్నవి. ఎట్లన సముద్రమందుఁ దరంగములు పయికి లేచుచు లోపల నడంగుచునుండి యా సముద్రమునకు నుత్కర్షమునుజేయుచును మరలఁ దత్స్వరూపత్వమునొందుచును వర్తించునట్లె స్థాయిభావమయిన రతియందు సంచారిభావము లయిన శంకాసూయాదులు వర్తించుచును నాస్థాయిభావమును దమ్మును బోషించుచున్నవై రసాత్మకత్వముఁ బొందుచున్నవి.

'ఫలసంపాదకత్వసామ్యేన క్షేత్ర మివ క్షేత్రం శరీరమ్, ఆవరకత్వసామ్యేన తమ ఇవ తమో మోహః ఇత్యాదివత్, మజ్జనోన్మజ్జనసామ్యేనోత్కలికా ఇవోత్కలికా ఇతి సంచారిభావా లక్ష్యన్తే' ఇత్యాది॥ మజ్జంతశ్చ నిమజ్జంతః కల్లోలాన్తే యథార్ణవే। తస్యోత్కర్షం వితన్వంతి యాంతి తద్రూపతామపి॥ తథా స్థాయిని నిర్మగ్నా ఉన్మగ్నా వ్యభిచారిణః। పుష్యన్తి స్థాయినం స్వాంశ్చ తత్ర యాన్తి రసాత్మతామ్॥

అని చెప్పఁబడియున్నది.] అల్లనల్ల...తుమ్మెదల్ — ప్రమోదతరళస్థితులై - (ప్రమోద మనఁగా హర్షమనెడి సంచారిభావము.

'హర్షోమనస్సముల్లాసోదేవీగురుమహీభుజామ్।ప్రసాదాత్పి్రయసంగాచ్చభవేదిష్టార్థలాభతః॥' అనియున్నది.) హర్ష ముచేతఁ జంచలస్థితికలిగినవై, తమిక్ =తమకముచేత, చూపుతుమ్మెదల్ = చూపులనెడి తుమ్మెదలు, అల్లనల్లనక్ =మెల్లమెల్లగా-అంతంత ననుట లేక, నల్లనల్లనక్ —('ప్రకారే గుణవచనస్య' అను పాణినిసూత్రముచేతను 'ప్రకృతివద్ధ్మకృతిః' అను నన్నయసూత్రముచేతను వచ్చిన ద్విర్భావముచే) నీలప్రకారముగా నిగిడెననియు నర్థము.

దేదీప్యమానకిరణములతో సూర్యుఁడు పొడసూపఁగా తామరతీఁగయొక్క జలములోనున్న మూలదుంపయందు క్రొత్తగా నెట్టనిమొలక పుట్టి పిదప గుమగుమ వాసనలు గలిగి, యంత పయికి మొగ్గలు పొటమరించుటయు, అంత సంతోషముచేఁ జలించుచు దుమ్మెదలు దానికి నిగుడుటయు నిట ననుసంధించినాఁడు. మిక్కిలి లావణ్యమొలుకుచున్న యా వసురాజును జూడఁగాఁ బద్మినీ జాతిస్త్రీయగు గిరికకు మనసు రసార్ద్రమై క్రొత్తగా ననురాగము మొలకొత్తెననియుఁ బిదప సాత్త్వికభావములు నవ్వల సంచారిభావములు నుప్పతిల్లెననియు, నంత సంతోషముచేఁ జంచలములయిన చూపులను నారాజుపయి నిగిడించె ననియు నర్థము. అలం. శ్లిష్టరూపకము సావయవము.

రసవిచారము

ఒకరి సుఖదుఃఖాదులను జూచునపుడును దెలియునపుడును వాసనారూపముగా మన మనస్సులకును నొక వికారము పుట్టుచున్నది. 'సుఖదుఃఖాదిభి ర్భావై ర్భవ స్తద్భావ-భావనమ్' ఇట్టి మనో వికారమే భావ మనఁబడును. 'వికారో మానసోభావః' అమ. ఒక స్త్రీ సౌందర్యమును జూడఁగా అనురాగమును, విరూపత్వమును జూడఁగా హాసమును మనస్సునకుఁ గలుగుచున్నది గదా. మనో వికారము లయిన యీ యనురాగాదులే భావములు. ఇట్టి భావము సజాతీయములయిన భావముల చేతఁగాని విజాతీయములైన భావములచేతఁగాని డిందుపడక రసముగాఁ బరిణమించువఱకు మనస్సున స్థిరముగా నుండునేని యది స్థాయి యనఁబడును. ఒకనికి నొక నాయికయందు అనురాగ మనెడి భావము గలిగియున్నదని తలంతము. ఆ భావమునకు మఱియొక నాయికయందలి యనురాగము సజాతీయమైన భావము. హాస్యము, భీభత్సము (రోఁత) మొదలగునవి దానికి విజాతీయములయిన భావములు. అనురాగమనెడి యాభావము అట్టి సజాతీయముల చేతను విజాతీయముల చేతను గొట్టుపడక చిత్తమున దృఢముగా వర్ధిల్లుచు రసముగాఁ బరిణమించునంత పటుత్వము గలదగునేని యది స్థాయిభావ మనఁబడును.

'సజాతీయైర్విజాతీయైరతిరస్కృతమూర్తిమాన్।యావద్దృఢం వర్తమాన స్థాన్యిాభావ ఉదాహృతః॥'

సముద్రములోనఁ గలయు నదుల తీయని జలములు దానివలెనే యుప్పనయై దాని స్వరూపము నొందునట్లు, స్థాయిభావమునందుఁ గలయు నితరభావములెల్ల విరుద్ధములయినవియు విరుద్ధములు గానివియు దానిని జెఱుపనేరక దానిమయములే యగుచున్నవి.

'విరుద్ధైరవిరుద్ధైర్వా భావై ర్విచ్ఛిద్యతే న యః, ఆత్మభావం నయత్యన్యాన్ స్థాయీ భావ స్తథాకరః॥'

ఇట్టిస్థాయిభావము పైపయివర్ధిల్లి మిక్కుటమయిన యానంద సంవిద్రూపముగాఁ బరిణమించునేని రసమనఁబడును. రతి, హాసము, శోకము, క్రోధము, ఉత్సాహము, భయము, జుగుప్స, విస్మయము, శమము అని యీ తొమ్మిదియు స్థాయిభావములు. ఇవియె వృద్ధినొంది వరుసగా శృంగారము, హాస్యము, కరుణము, రౌద్రము, వీరము, భయానకము, బీభత్సము, అద్భుతము, శాంతము అని రసములు తొమ్మిది.

'రతిర్హాసశ్చ శోకశ్చ క్రోధోత్సాహౌ భయం తథా।
జుగుప్సావిస్మయశమాఃస్థాయిభావా నవ క్రమాత్ ॥
శృంగారహాస్యకరుణరౌద్రవీరభయానకాః ।
బీభత్సాద్భుతశాన్తాశ్చ రసాఃవూర్వైర్వుదాహృతాఃʼ ॥

ఈస్థాయిని బుష్టినొందించి రసముగాఁ బరిపక్వమునేయు సామగ్రియుఁ గలదు-అది విభావములు, అనుభావములు, సాత్త్వికములు, వ్యభిచారులని నాలుగు విధములనుండును. వ్యంజనాదులు అన్నము వొట్లు భోగ్యముగాఁ జేయునో యట్లె విభావాదులును స్థాయిని స్వాద్యముగాఁజేసి రసముగావించును. 'విభావైరనుభావైశ్చసాత్త్వికైర్వ్యభిచారిభిఃlఆనీయమానస్వాద్యత్వం స్థాయీభావోరసస్స్మృతఃʼ.

ఇట 'రతి' యనెడు స్థాయిభావము నుదాహరణముగాఁ గొందము. రతి యనఁగా స్త్రీపురుషులకు సంభోగవిషయమైన కలుగు నొక యిచ్ఛావిశేషము.

క. తరుణులుఁ బురుషులు నితరే, తరనంబంధేచ్ఛ నెలమి ♦ దలకొనఁగాఁ ద
త్వరమతిఁ దివురుట శృంగా, ర రసజ్ఞుల మతమునందు ♦ రతి యనఁ బరఁగున్.

స్థాయిని(రతిని)బుట్టించుటకు మొదటి సామగ్రి విభావము.'విభావఃకథ్యతే తత్ర రసోత్పాదన కారణమ్'. ఈ విభావము ఆలంబనము, ఉద్దీపనమని రెండు విధములు. రత్యాదులకు విషయభూతులైన నాయికా నాయకులు ఆలంబనవిభావము. ఈ నాయికా నాయకులయొక్క (1) గుణములు, (2)చేష్టలు(3)అలంకారము(4)తక్కినతటస్థులు అని ఉద్దీపన విభావము నాలుగు విధములుగానుండును.గుణములు రూప యౌవనాదులు చేష్టలు యౌవనమూలనఁబుట్టు హావభావాదులు.ఇవిపదునెనిమిది.

'హావోభావశ్చహేలాచమాధుర్యంస్థైర్యమిత్యపి।లీలావిలాసో విచ్ఛిత్తిర్విభ్రమఃకిలికించితమ్।
మోట్టాయితం కుట్టమితం బిబ్బోకోలలితంతథా।కుతూహలంచ చకితం విహృతం హాస ఇత్యపి'॥

అలంకారము నూపురాంగదహారాదులు. తటస్థములు మలయానిలచంద్రశుకపికాదులు. ఇట్లు నాయికానాయకులనెడి ఆలంబనము చేతను వారి గుణచేష్టాదులైన యుద్దీపనము చేతను రత్యాది భావములకు స్థాయిత్వము గలుగును. అనఁగా నా స్థాయిభావమునకు నివియె కారణములగును.

శ్లో॥ ఆలంబనం తు రత్యాదేర్విషయా నాయకావిహ।ఉద్దీపనం తదుత్కర్ష హేతు స్తచ్చచతుర్విధమ్।
ఆలంబనగుణశ్చైవ తచ్చేష్టా తదలంకృతిః । తటస్థాశ్చేతి విజ్ఞేయశ్చతుర్ధోద్దీపనక్రమః ॥
ఆలంబనగుణోరూపయౌవనాదిరుదాహృతఃతచ్చేష్టా యౌవనోద్భూతహావభావాదికామతాః॥

స్థాయికిరెండవసామగ్రి అనుభావములు. ఇవి శరీరజనితములైన కటాక్షము (కడకంటిచూపులు)భ్రూవిక్షేపము(కనుబొమలు త్రిప్పుట)మొదలగునవి ఇవి హృదయమందలి రత్యాదిభావములను వెలిపుచ్చును.

'భ్రూవిక్షేప కటాక్షాది వికారోహృదయస్థితమ్। భావంవ్యనక్తియస్సోయమనుభావఇతీరితఃʼ

ఈ యనుభావములు స్థాయిబలనఁ గలుగు కార్యములు.ఇవి స్థాయిబలనఁగలుగునట్టివేనిస్థాయిని వెలిగించు సామగ్రి యెట్లగు ననరాదు. నాయికాదుల చిత్తములందుఁగల రత్యాదులచే భ్రూవిక్షేపాదులు పుట్టుచు వారిచిత్తములందలి రత్యాదులను, నాయకాదులకుఁ దెలిపి వారికిఁగూడ నార

త్యాదులను గలిగించుచున్నవి. ఇట్లు మొదటివారి రత్యాదుల కవి కార్యములయ్యు రెండవ వారి రత్యాదుల కవి కారణములగుటచే నట్టిసామగ్రిగాఁ జెప్పఁబడినవి. స్థాయికి మూఁడవసామగ్రి సాత్త్వికభావములు. సత్త్వమనఁగా ఒకరి సుఖదుఃఖాదులను భావించుటకు మనస్సు మిక్కిలి యనుకూలముగానుండుట. పరగతిములయిన సుఖదుఃఖాదుల ననుభవింపఁగా నంతఃకరణము తన్మయమగును. మనస్సునకఁగల తన్మయీభావమే సత్త్వము. సత్త్వముచేత నిర్వృత్తములయినవిగాన సాత్త్వికము లనఁబడుచున్నవి. ఇవి స్తంభము ప్రలయము మొదలయినవి యెనిమిది.

'స్తంభప్రలయరోమాంచా స్స్వేదోవైవర్ణ్యవేపథూ।
అశ్రువైస్వర్యమిత్యష్టౌ సాత్త్వికాః పరికీర్తితాః'

అనుభావములవలెనే సాత్త్వికములును రత్యాదిసూచకములుగాన నివియు ననుభావములే యనఁదగినను నివి సత్త్వముఁలనఁ గలుగునవిగాన విశేషించినవని తెలియునది. స్థాయికి నాలుగవసామగ్రి వ్యభిచారిభావములు. ఇవి నిర్వేదము, గ్లాని, శంక మొదలైనవి ముప్పదిమూఁడుగలవు. ఈవ్యభిచారులే 'ఏకత్రనియతా భావారభ్యన్తే వ్యభిచారికాః, తదేవాన్యత్ర సంచారాత్సంచారిణ ఇతిస్మృతాః' అని సంచారులు నగును. ఇట్లు స్థాయిభావము-విభావములు, అనుభావములు, సాత్త్వికములు, వ్యభిచారులనెడి చతుర్విధ సామగ్రిచే సముల్లాసితమై రసమగును. స్థాయికి నాయికానాయకులును, కటాక్షాదులును, నిర్వేదాదులును వరుసగా కారణమనియు, కార్యములనియు, సహకారులనియు లోకవ్యవహారమునఁ జెప్పఁగా కావ్యనాటకములందు విభావములనియు, అనుభావములనియు, వ్యభిచారులనియు చెప్పఁబడుచున్నవి. రసమునకు విభావములతోను, అనుభావములతోను, వ్యభిచారులతోను వరుసగా కార్యకారణసంబంధమును, జ్ఞాప్యజ్ఞాపక సంబంధమును, పోష్యపోషకసంబంధమును నుండును. అనఁగా దానికి, విభావములచేతనుత్పత్తియు, అనుభావములచే జ్ఞప్తియు, వ్యభిచారులచేతఁ బుష్టియుఁగలుఁగుచున్నవి. సముద్రమం దలలు లేచుచును బడుచును దానిని జెలరేఁగించునట్లు స్థాయిభావమునందు వ్యభిచారులును మెలఁగి దానిని విజృంభింపఁజేయును. రసము వస్త్రీమువంటిది. దానికి స్థాయి తంతువులవంటిది. విభావాది సామగ్రులు నాలుగును సాలెవాఁడు మొదలగువానివంటివి. వస్త్రీమునకు తంతువులెట్లు సన్నిహితములో, అనఁగా మిక్కిలి సమీపమందున పూర్వావస్థ తంతువు లెట్లగునో, యట్లే రసమునకు మిక్కిలి దాపైన పూర్వావస్థ స్థాయియై యగును. అనఁగా తంతువులే వస్త్రీమగునట్లు స్థాయియై రసమగును. సాలెవాండ్రు మొదలగునవి తమంతఁగాక తంతువుల మూలమునసే వస్త్రీము కలిగించునట్లు, విభావాదులు తమంతటగాక స్థాయిమూలమునసే రసమును గలిగించునుగాన భావములలో స్థాయి రసమునకు సన్నిహితమైనదియు, విభావాదులు వ్యవహితములైనవియు నగును.

'యథాహి తంతవో వేమతురీయాదిభిరన్వితాః। పటాత్మనా పరిణతాః పటవాచ్యా భవన్తి తే॥
తథైవ స్థాయినో భావా విభావాదిభిరన్వితాః। రసాత్మనా పరిణతా రసవాచ్యా భవన్తి తే॥

ఇది రసస్వరూపము. ఇందు 'అనుపమకాంతి' యను పద్యమున గిరికాపరమయిన యర్థమందు సంపూర్ణమయిన శృంగారరసమును జెప్పినాఁడు. కాంతి యుద్దీపనవిభావము. వసురాజు ఆలంబన విభావము. 'సరసాంతరంగమున మించె వినూతనరాగకందళం' బనఁగా అనురాగయుక్తమయిన యమంతరంగమునం దాయనురాగము పూర్ణమయ్యెననుట. అనురాగ మనఁగా రతియనెడు స్థాయిభావము. కందళపదము అపరిపూర్ణత్వమును దెలుపుచున్నది. వినూతనపదము స్పష్టార్థము. మించెననెడి పదము పూర్ణత్వమును జెప్పుచున్నది. అపరిపూర్ణమయినచో స్థాయిభావమనియుఁ బరిపూర్ణమయినచో రసమని

యును గ్రహించునది. అఖండవాసన లనఁగా సాత్త్వికభావములు. ఉత్కటికలనఁగా సంచారిభావములు. చూపులనఁగా అనుభావములు ఈరీతిని విభావానుభావసాత్త్వికసంచారిసమ్ముల్లసితమయిస్థాయిభావమయిన యనురాగకందళము సంపూర్ణమయిన శృంగారరసమని గ్రాహ్యము.

చ. తొలుదొలుతఁ విలోలగతిఁ గ దొంగలిఱెప్పల నాని కర్ణకుం
డలరుచిధాళధళ్యముల గ డాపున నల్లన పొంచి మించు లై
వెలువడి పూర్ణచంద్రుపయి గ వెన్నెలపుల్లులచాలు వ్రాలులీ
లల విభుమీఁద వ్రాలె నవగ్రేలా నవలాలితదృష్టిజాలముల్. 49

అ. నవలా...లముల్ — నవలా=గిరికయొక్క,నవ=నూతనమయిన, లాలిత=విలాసములుగల, దృష్టిజాలముల్ = చూపుల సమూహములు, తొలుదొలుతఁ = ముందుముందుగా, విలోలగతిఁ —(లోలమనఁగా 'లోలశ్చపలకృష్ణయోః' వి. అన్నట్లు) ఆసక్తిచేతను చపలతచేతను, తొంగలిఱెప్పలఁ = విప్పుగల కనుఱెప్పలను,ఆని=ఱోఁది-ఆఱెప్పలందుఁ గొంతసేపు నిలిచియనుట,కర్ణకుం...డాపునఁ - కర్ణకుండల=చెవుల కమ్మలయొక్క,రుచి ధాళధళ్యము=ధళధళయను కాంతులయొక్క,డాపునఁ = చెంత, అల్లన=మెల్లగా, పొంచి=మఱీఁగియుండి-కొంతసేపునిలిచి, మించులై=అతిక్రమించినవై — (మెఱుపుతీఁగలవంటివై యనియు), వెలువడి=బయలుదేఱి, పూర్ణచంద్రుపయిఁ =నిండుచంద్రునిమీఁద, వెన్నెలపుల్లులచాలు=చకోరపక్షులచాలు,వ్రాలులీలఁ =వ్రాలునట్లుగా,విభుమీఁదఁ =వసురాజుమీఁద వ్రాలెను—ఇందు లజ్జాతిశయము స్ఫురించుచున్నది గనుక నాయిక ముగ్ధ. 'ఉదయద్వ్రీవనాముగ్ధా లజ్జావిజితమన్మథా'. లజ్జయనునది సంచారిభావము. 'చేతస్సంకోచనం వ్రీడానంగరాగస్తవాదిభిః'.

లజ్జగలవారు మొట్టమొదట వెడలుపులయిన మాటులందుండి పిదప తముబోంట్లనడుమఁజక్కఁగానేర్పడకుండఁ బొంచి పిదపఁ దమిపట్టలేక బయలుపడునట్లు, చూపులును విప్పులయిన ఱెప్పలయందు మఱీఁగియుండి పిదప చెవికమ్మల ధళధళలందు పొంచి పిదపఁ బట్టలేక వెలువడి నిగిడెనని తెలియునది. లజ్జాతిశయముచే నిగుడక తొంగలిఱెప్పల నండగొనుట. పిదప దానినిగడచి చొరలుగాఁ గొంత నిగుడుటచే చెలికమ్మల ధళధళలందుఁ బొంచు. దీనిచేఁ గన్నులు గర్ణాంత విశ్రాంతములగుట వ్యజింతము. లేకున్నఁ గమ్మలు ధళధళలతోఁ గలియుట గలుగదు చూపులును వెన్నెలపుల్లులుగులును శ్వేతగుణములోనివి. అలం. సమాసోక్తి, ఉపమ.

ధవళబహులశుగ్ధా దుగ్ధకల్యేవ దృష్టిః. (ఉత్తరరామచరిత్ర)
విలోకనప్రభా, వీచికలం దదీయపదవీ కలశాంబుధి వెల్లిగొల్పుచుఁ. (మనుచరిత్ర)
కటాక్షాః క్షీరోదప్రసరదురువీచీసహచరాః. (ప్రతాపరుద్రీయము.)

వెన్నెలపుల్లులు పూర్ణచంద్రుపయి వ్రాలుట కతిశయోక్త్యలంకారమని యభిప్రాయముచే. అట్లే చూపులను చంద్రునివలె నాహ్లాదకరమయిన రాజు మొగమందుఁ దన్మాధుర్యాస్వాదమునకై వ్రాలుట.ఇట మొగము చెప్పకపోయినను బూర్ణచంద్రుపయిననుటచే రాజు మొగమే గమ్యము. ముఖమాధుర్యాస్వాదనమే కామార్తులకు భోగ్యము.

'వరుచూడిక ముద్దియవదనంబుపై వ్రాలి తివుటమై నునుఁగాంతి తీపుగ్రోలు'. (విరాటపర్వ)

నవలాశబ్దము 'దీర్ఘాణాంహ్రస్వస్స్యాత్' అనుసూత్రముచేత హ్రస్వము నొందవలసియున్నను 'నచదేశ్యపదే' అనుసూత్రముచే దేశ్యములకు నిషేధముగాన హ్రస్వము గలుగదయ్యె.'డాపు' శబ్దము దకారమునకు డత్వము వచ్చుటకు.

తే. డంభడిండీరడోలికా♦డాడిమాది, శబ్దముల కాదివర్ణముల్ ♦ సంస్కృతమున
నుపరివర్గ తృతీయమై ♦ యొప్పినట్లు, దెనుఁగున దకారము డవర్ణ ♦ మొనరుచుండు.

తే. డాఁక దగ్గతి దిగ్గియ♦డాయఁబోయి, డాపలను దిగ్గ మనువై ♦కృతముల మొదల
డాఁక డగ్గతి డిగ్గియ♦డాయఁబోయి, డాపలను డిగ్గ మని డాక♦డంగి నిల్చు.(అప్పకవీయము.)

క. వసుధాసుధాంశుఁ బొదువుచు, వెస మరలుచు మరలి మగుడ నేవెడలుచు లలనా
లసమాన దృష్టిజాతము, లసమాంబకు చిత్రశరము గైలై విలసిల్లెన్. 50

అ. లలనా...జాతము=గిరికయొక్క ప్రకాశించుచున్న చూపులసమూహములు, వసుధానుధాం
శుక్=భూలోకచంద్రుఁడయిన వసురాజును, పొదువుచుక్=క్రమ్మచును, వెసక్=తోడనే, మరలు
చుక్,మరలి=మరలినవై, మగుడక్ =తిరుగా, వెడలుచుక్ = రాజుమీఁదికిఁబోవుచు, అసమాంబకు=
సమానరహితములయిన బాణములుగల మన్మథునియొక్క, చిత్రశరములై = వింతలయిన బాణములై,
విలసిల్లెక్ = ప్రకాశించెను.

లలన దృష్టిజాతము లలరుటకు హేతువు నాయకుఁడు 'వసుధానుధాంశుఁడు' చూపులు మర్మ
ములను గొనుటచే శరములనియు,తక్కిన బాణములవలె పోయినదే పోక, పోవుచును మరలివచ్చు
చునుండుటచే చిత్రశరములనియు నాశయము.అసమబాణుని(సమానరహిత బాణములుగల విలుకాని)
బాణములుగదా యవి యట్లుండుటకు. ఇట చూపులు కామముచేనిగుడుటయు లజ్జచే మరలుటయుఁ
జెప్పుటచే లజ్జాకామముల సామ్యస్థితి వ్యజింతము. ఇందుఁగొంత శృంగారరస పటిమచే లజ్జ ప్రిది
లుట సూచితము. అలం. అతిశయోక్తి.

చ. వనజదళాయతాక్షి నిడుగైవాలికచూ పనిమేషవృత్తి నా
ఘను నవకంబుపైఁ బొలసి గై కాంతతదీక్షణజాలకంబు పై
కొనినఁ ద్రపాబ్ధిఁ గ్రుంకియును గై గోరికఁ గ్రమ్మఁజీఁ గూడఁబాఱు మో
హనగుణశక్తి నివ్వటిలు గై నవ్వలరాయని నేర్పు పెంపునన్. 51

అ. వన...చూపు—వనజదళ+అక్షి=తామరతొగలవలె విరివయిన కన్నులుగల గిరిక
యొక్క, నిడుపువాలికచూపు = మిక్కిలియుసోగయైనచూపు, అనిమేషవృత్తిక్ = ఱెప్పపాటులేని
వృత్తిచేతనని యర్థము.(అనిమేషమనఁగా చేఁపగనుక చేఁపవృత్తిచేత ననియు నర్థము.)ఆఘనునవక
ంబుపైక్ =ఆగొప్పవాని చక్కఁదనముమీఁద, (ఘనుఁడనఁగా మేఘుఁడునుగనుక ఆమేఘునియొక్క,
నవ=క్రొత్తదయిన, కంబుపై =నీటిపైనని యర్థాంతరము) పొలసి=ప్రసరించి, కాంత...జాలకంబు
పైక్—కాంత = చెలువయిన, తత్ =ఆరాజుయొక్క,ఈక్షణ=చూపులనెడు, జాలకంబు=వల,('జా
లం సమూహ ఆనాయ్యే గవాక్షక్షారకావపి' అమ.)జాలజాలక శబ్దములు సమానములు, పైకొనినక్=
మీఁదనావరింపఁగానని యర్థము. త్రపాబ్ధిక్ = లజ్జయనెడు సముద్రమందు, క్రుంకియును=మునిఁగిన
దయ్యాను, మోహనగుణశక్తిక్ = మోహింపఁజేయు గుణముయొక్క సామర్థ్యముచేత, నివ్వటిల్లు=
అతిశయించుచున్న, అవ్వలరాయని = ఆమన్మథునియొక్క, నేర్పు పెంపునక్ = నైపుణ్యముయొక్క
యతిశయముచేత నని యర్థము. (మోహనగుణశక్తిక్ =గుణమనఁగా త్రాడును, మోసపుచ్చునట్టి వల
త్రాటియొక్క సామర్థ్యముచేత నతిశయించుచున్న, అవ్వలరాయని=వలకు రాయుఁడయిన యాబెస్త
వానియొక్క, నేర్పు పెంపునని యర్థాంతరము)కోరికక్ = అభిలాషచేత, క్రమ్మఱక్ =తిరుగ, కూడఁ
బాఱుక్ =మరల నాతనిచూపుపయిఁ బురికొనునని యర్థము.(మరల నావలతోఁ గలియుటకుఁబాఱు

నని యర్థాంతరము.) చేప మేషమును గురిసినక్రొత్తనీటం బడి యందు బెస్తవాఁడు వైచియున్న వల యందుఁ దగిలి మునిఁగియు మరల నావలలవాఁడు నిపుణముగా వైచిన గాలపుఁద్రాటికిఁ బరుగున వచ్చుట నిట ననుసంధించునది. మబ్బుల క్రొత్తనీరుబడి చేపలుచచ్చుటయు నపుడు జాలరులు వలలు వైచి చేపలుపట్టుటయుఁబ్రసిద్ధము. ఇట వలకాఁడు మన్మథుఁడు. వసురాజసౌందర్యము పయిని మచ్చె కంటిచూపు పొలసినది. రాజుచూపు నెదురుకొనఁగా మిక్కిలి సిగ్గున మునింగి మరలినది. మరలియు మరల మన్మథునిసేర్పుచే(మదనోద్దీపనము చేత)నతనినిఁ జూచినదని తాత్పర్యము.ఇందునాయికయందు లజ్జయును మదనవికారమును సమానములుగాఁ జెప్పుటవలన మధ్యాత్వము స్ఫురించెడిని. 'సమానలజ్జా మదనా మధ్యా' అని లక్షణము. అలం. శ్లేషము.

తే. కాతుకమపూనియొండొరుఁగాంచఁదివురు, చంచలాక్షికిఁబతికినేత్రాంచలములు
గూర్చె వలరాచయొజ్జగోర్కులు దలిర్ప, నది గదా భావిశోభనవ్యంజకంబు.

అ. వలరాచయొజ్జ=మన్మథుఁడనెడి ఉపాధ్యాయుఁడు, కాతుకమపూని=వేఁడుకపడి-తోరముగట్టుకొనియనియు, ఒండొరుఁ=ఒకరినొకరు, కాంచఁ=చూచుటకు, తివురు=ప్రయత్నపడుచున్న, చంచలాక్షికిఁ=గిరికకును, పతికిఁ=వసురాజునకును, కోర్కులుతలిర్పఁ = కోరికలు చేకుఱినట్లుగా, నేత్రాంచలములు=క్రీగంటిచూపులను, కూర్చెను=జతగూర్చెను, అదిగదా, భావిశోభన వ్యంజకంబు=(నేత్రశబ్దము వస్త్రియందును వర్తించుచున్నది గనుక నేత్రాంచలములుగూర్చుట యన్నది వస్త్రాంచల సంయోజన రూపమయిన) భావికాలశుభసూచకమని భావము.

'నేత్రం వస్త్రేక్షణేవైశాఖగుణభూరుహామూలయోః' నానా. వస్త్రాంచలసంయోగమనఁగా పెండ్లికాలమందు వధూవరుల యుత్తరీయపుఁజెఱఁగులరెండును గూర్చి వైచునట్టి బ్రహ్మహ్మనుడి. అనుపమకాంతియను పద్యము మొదలుకొని యీపద్యము తుదిగాఁగల యైదుపద్యములలో గిరికాదేవికిఁ బ్రథమావస్థయైన నయనోత్సవమును జెప్పినాఁడు. అలం. రూపకము.

సీ. కనుగలవింటఁ జొక్కపుఁజవుల్ పుట్టించి, నారిచే విభ్రమోన్నతులు వెనఁచి
తమ్మితూఁపున రసోదగ్రత సవరించి, కంకేళిఁ బ్రబలరాగంబు నించి
యెలమావిఁగేలంటి మెలమిమీఱఁగఁజేసి, విరవాది నూష్మాభివృద్ధి నెఱపి
కలువచేఁ దమివెంపు వెలయించి చిగురాకు, మొనలనాకులపాటుమొనయఁజేసి

తే. యసమశరవీరపుంగవుఁ డాత్మసాధ, నముల నన్నింటిచేఁ జూపి కమిచి పోటు
గంటిదూఱినరీతి వాక్కల్గంటి మనము, నవనిపతిచిత్తమును దూఱెనాటుణమున.

అ. కను...పుట్టించి—(కనులనఁగా గణుపులయొద్ద నుండెడు గుంటలు. అవిగలది చెఱకు-గాన)కనుగలవింట= చెఱకువింటిచేత, చొక్కపు చవుల్ పుట్టించి=అచ్చమయిన ప్రేమనుపుట్టించి యని యర్థము. (చవియనఁగా రుచి. తన్మూలమున ప్రేమము.) ప్రేమలక్షణము.

'స ప్రేమా యన్నిర్హేతూన్నోర్నిరూఢం భావబంధనమ్'

ఇట బహుపచన మతిశయము దోఁపించుటకు—అనఁగా చవులకాస్పదమయిన సాధనముచేతఁ చవులు పుట్టించినాఁడనుట. చెఱకుతుంటలు తీపిగలవని భావము. మఱియుఁ గనుగలవిల్లనఁగా హెచ్చరికగల విల్లనియును భావమూహ్యము.

నారిచే...పెనఁచి=తుమ్మెద యల్లెక్రాటిచేత భ్రాంతియొక్క యతిశయములను పెనఁగొనఁజేసి (ఇట భ్రాంతిని జెప్పినాఁడు. అది 'మోహస్తుమూర్ఛనం భీతిర్దుఃఖావేశానుచింతనైః' అన్నట్లు

మోహమనెడి సంచారిభావమునకు అనుభావము - విభ్రమోన్మత్తులుగల సాధనముచేత విభ్రమోన్మత్తులు పుట్టించి నాఁడనుట. తుమ్మెదలు భ్రమణముగలవని భావము.)

తమ్మి...నవరించి—తమ్మిగూపునఁ = అరవిందబాణముచేత, రసఉదగ్రతఁ-(రసమనఁగా ఆనురాగము) అనురాగంపు పెచ్చును, నవరించి=ఒడఁగూర్చి, (రసోదగ్రతగల సాధనముచేత రసోదగ్రత్వమును గలుగఁజేసినాఁడనుట. అరవిందము మకరందరసము గలదని భావము.)కంకేళిఁ =అశోకపుష్ప బాణముచేత, ప్రబలరాగము నించి=మిక్కుటమయినరక్తిని నిండించి-ప్రబలరాగముగల సాధనముచేత ప్రబలరాగమును నిండించినాఁడనుట. రక్తాశోకపుష్పము ప్రబలరాగము-అనఁగా మిక్కిలి రక్తిమగలదనిభావము. రక్తాశోకము మన్మథవృద్ధికరమని శాస్త్రము.

'ప్రసూనకై రశోకస్తు శ్వేతోరక్త ఇతిద్విధా। బహుసిద్ధికర శ్శ్వేతోరక్తస్తు స్మరవర్ధనః'॥

ఎలమావి...జేసి—ఎలమావిఁ =చూతపుష్పబాణముచేత, కేలు అంటి = చేతిని స్పృశించి, ఎలమి=ఉబ్బు,మీఱఁగఁజేసి=అతిశయింపఁజేసి-(కేలంటి యెలమిమీఱఁ జేయుసాధనముచేతఁగేలంటి యెలమిమీఱఁ జేసినాఁడనుట - చూతము కేల నంటినఁ బుష్పించుచున్నదని భావము. దానికి కరస్పర్శముద్దోహదమని దెలియునది.విరవాదిఁ ...నెఱపి – విరవాదిఁ =నవమల్లికాబాణముచేత,ఊష్మ+అభివృద్ధిఁ =సంతాపముయొక్క యతిశయమును, నెఱపి=పచరించి, (సంతాపము చింత యనుసంచారిభావమున కనుభావము. 'ఇష్టానభిగమాద్ధ్యానం చింతాశూన్యత్వతాపకృత్' ఊష్మాభివృద్ధిగల సాధనముచేత ఊష్మాభివృద్ధిని నెరపినాఁడనుట. 'గ్రీష్మఊష్మాగమః' అమ.అన్నట్లుఊష్మమనఁగాగ్రీష్మర్తువు. విరవాదులు గ్రీష్మర్తువందు వృద్ధిఁబొందుచున్నవని భావము.

కలువచే...వెలయించి—కలువచేఁ =నీలోత్పలబాణముచేత, తమిపెంపుఁ = ఔత్సుక్యముయొక్క అతిశయమును, వెలయించి=ప్రకటించి, ('తమిపెంపు' అనునది అచ్చతెనుఁగు సమానము. ఇక్కడ ఔత్సుక్యమనెడి సంచారిభావము. 'కాలాత్యమత్వ మౌత్సుక్యం మనస్తాపత్వరాదికృత్' తమిపెంపుగల సాధనముచేతఁ దమిపెంపు వెలయించినాఁడనుట. తమియనఁగా 'రజనీయామినీతమీ' అమ. అన్నట్లు రాత్రి. కలువలు రాత్రియందు వికశించుననిభావము.) ఇట మిశ్రసమాసము. చిగురా...జేసి – చిగురాకుమొనలఁ =చిగురాకులనెడి మొనలుగల యాయుధములయొక్క మొనలచేత, ఆకులపాటు=వ్యాకులత్వమును, మొనయఁజేసి=కలిగించి, (వ్యాకులత్వమనఁగాచాపలమనెడి సంచారిభావము. 'చాపలం త్వనవస్థానం రాగద్వేషాదిసంభవమ్'. ఆకులపాటు మొనయఁజేయుసాధనముచేత ఆకులపాటు మొనయించినాఁడనుట.చిగురాకులు మొనలు చూపువేళఁబండుటాకులు రాలుచున్నవనిభావము.)

అసమశర వీరపుంగవుఁడు=మన్మథుఁడనెడు వీరశ్రేష్ఠుఁడు, ఆత్మసాధనములఁ అన్నింటిచేఁజూపి=తన యాయుధము లెన్నికలవో యన్నిటిచేతను శూరత్వమును గనఁబఱచి,కమిచి=ఆక్రమించి, పోటుగంటిమూఁతనరీతిఁ =పొడిచితీసినపోటుగంటిలోఁదూఁతినట్లుగా,వాల్గంటిమనమునఁ =గిరికయొక్క మనస్సును, అవనిపతి చిత్తమును=పసురాజుయొక్క మనస్సును, ఆకృణమునఁ =తోడనే, తూఁచెను.

మన్మథునిసాధనము లెవ్వియన—చెఱకు విల్లు; అల్లెత్రాడు;తుమ్మెదలబారు;'అరవిన్దమశోకంచ చూతంచ నవమల్లికా, నీలోత్పలంచ పంచైతే పంచబాణస్య సాయకాః' అన్న అరవిందాది బాణములైదు;చిగురాకు బాకు;ఇవియె వానియన్ని సాధనములును వరుసఁగాఁ జెప్పఁబడినవి. 'సాధనములన్నింటిచేఁ జూపు'టనఁగా మన్మథుఁడు తనచేత సైనంతవఱకుఁ గలఁచినాఁడు.ఎక్కడుగాఁ గలంచుటకు మన్మథునికి నలవిగాదు ఇట మదనోద్దీపనముయొక్క పూర్ణ కాష్ఠయు దానిచే ఆలంబనభూతులయిన

నాయికానాయకులసౌందర్యాది మోహనగుణసంపత్తి పెంపును వ్యంజితములు. ఒక బలీయుఁడు తన శత్రువులపయినిదనకుగల యుద్ధసాధనముల నెల్లఁ బ్రయోగించి పిదప నాక్రమించి యంతఁ దాను గావించిన కోటరంధ్రముగుండ లోనికి దూఱినచే పూర్ణవిజయరుగుచున్నది.అట్లె మన్మథుఁడును దనసాధనములన్నింటిచేఁ జేతనయినంత మోహపెట్టి గంటిచేసి దానిగుండ లోపల దూఱినాఁడనఁబడినది.'సాధ...కమిచి' పరిపూర్ణమయిన యుద్దీపనమును, 'పోటుగంటి దూతి' ఆయుద్దీపనము మిక్కిలియుఁ బాధాకరమగుటయు,'చిత్తమునుమూఁబె'పూర్ణముగ మన్మథుని బారింబడుటయు,నాయికానాయకుల కొండొరులనుజూడఁగానే కలిగెనని తెలియునది. అలం. అతిశయోక్త్యంగక సమాలంకారము.

క. ఆరాజవదనహృదయము, నా రాజపరేణ్యుతలఁపు నే నారసి మృదుగం
భీరతరవచనరచనా, పారీణత మంజువాణి నే పలికెం బ్రేమన్. 54

టీ. ఆరాజవదనహృదయమున్=చందురునివంటి మొగముగలయాగిరికయొక్కమనసును, ఆరాజపరేణ్యుతలఁపున్=ఆవసురాజు నెన్నికయును,అరసి=విచారించి, మంజువాణి, గం...ణతన్—గంభీరతర=మిక్కిలియుగోఁతయినయర్థముగల, వచన=మాటలను, రచన=కూర్చుటయందలి, పారీణతన్=తేఱుగడచేత, ప్రేమన్=ప్రీతిచేత, పలికెను. ఆగంభీరతరవచనరచనచే మీఁదఁ జెప్పఁబడుచున్నది.

సీ. నేఁడుగా మా కనింద్యితపర్వసామగ్రి, నవరించె నీరాక నే కువలయేశ
నేఁడుగా మా తమోనివహంబు నడఁచె నీ, యాలోకమహిమ లోకైకమిత్ర
నేఁడుగా మాకు నన్నియుఁగూర్చె నభిమతా, ర్థములు నీసన్నిధి నే రాజరాజ
నేఁడుగా మాకు మాన్యితసౌమనస్యంబు, లొసఁగె నీపాదాప్తి నే వసుధరేంద్ర
తే. సురభిచరితుని నిన్ను నిచ్చోభజింపఁ, గాఁ గలిగెఁగాన సఫలతాకలితమై వె
లసెమదీయకాంతారాగలతిన్నయింకఁ, దరమెమానాతిచిరభాగ్యగరిమఁబొగడ.

అ. కువలయేశ=(కువలయమనఁగా భూవలయము. 'గోత్రా కుః పృథివీ పృథ్వీ' అ.) భూవలయమునకు ఈశుఁడయినవాఁడా, నీరాక=నీవుపచ్చుట, మాకున్, నేఁడుగా=నేఁడుగదా, అనింద్యితపర్వసామగ్రిన్=నిందితముగాని (అనఁగా పొగడదగిన)పండువుయొక్క నిండుఁదనమును-నిండయినపండుగుననుట, నవరించెన్=అలవఱిచె ననియర్థము. [కువలయమనఁగాఁకలువయుఁగాన,కలువలకు రాజయిన చంద్రుఁడా!నీరాక(యనఁగా పున్నమ)మాకు అనిందితమయిన పర్వకాలపు పెంపును గలుగఁజేసెనని యర్థాంతరము. పున్నమ పర్వదినమనుట ప్రకటము.]

నేఁడుగా...మిత్ర—లోకైకమిత్ర=లోకులకుఁ అనఁగా సర్వజనులకు)ముఖ్యుఁడయినచెలికాఁడా, నీఆలోకమహిమ=నీదర్శనముయొక్క ప్రభావము, నేఁడుగా=నేఁడేకదా,మాతమోనివహంబులు=మాయొక్క అజ్ఞాన సమూహములను, అడఁగించెన్=పోఁగొట్టెనని యర్థము. (లోకైకమిత్రయనఁగా లోకబాంధవుఁడయిన యోసూర్యుఁడా, నీ ఆలోకమహిమ=నీవెలుతురు గొప్పతనము-ప్రకాశమహత్త్వమనుట, తమోనివహంబులను=చీఁకటిగుంపులను, బోఁగొట్టెనని యర్థాంతరము.)

నేఁడు...రాజ-రాజరాజ=రాజాధిరాజా, నీసన్నిధి=నీసన్నిధానము, నేఁడుగా, మాకున్,అభిమతార్థములు అన్నియుఁగూర్చెన్=ఇష్టపడిన వస్తువులన్నిటిని ఒడఁగూర్చెనని యర్థము. (రాజరాజనఁగా'రాజరాజో ధనాధిపః' అ. కుబేరుఁడు. ఓకుబేరుఁడా,నీసన్+నిధి—(అనఁగా మేలయిన నిధి) బంగారు మొదలయిన కోరిన వస్తువులన్నిటిని సమకూర్చెనని యర్థాంతరము. అర్థోభిధేయైర్వస్తుప్రయోజన నివృత్తిమ' అను.)

నేఁడు ... కేంద్ర—వసుధకేంద్ర=వసురాజా, నీపాదాప్తి=నీయడుగులను బడయుట, నేఁడుగా, మాకుక్, మానిత సౌమనస్యంబులు=ఒప్పుచున్న, కెమ్మోదులను, ఒసఁగెనని యర్థము - నీయడుగుల నండగొనుటచే మామనస్సులు స్వస్థములయ్యెనని యర్థము. వసువనఁగా-బంగారు, ధరేంద్ర మనఁగా=పర్వతశ్రేష్ఠము-బంగారుకొండ ('మహీధ్రధరిత్ర్యభృదహార్య ధరపర్వతాః' అ. బంగారు కొండా, నీపాదాప్తి=నీప్రత్యంతపర్వతప్రాప్తి('పాదాః ప్రత్యంతపర్వతాః'అ.), మానితసౌమనస్యంబుల నొనఁగూననఁగా పూజ్యములయినదేవత్వములనిచ్చునని యర్థాంతరము. ('సుపర్వాణస్సుమనసః స్త్రిదివేశా దివౌకసః' అని సుమనసులనఁగా దేవతలు-సౌమనస్యమనఁగా దేవత్వము.) ఇంతవఱకు నాఱుగుపాదములందును ప్రకృతాప్రకృతశ్లేషము.

సురభిచరితుక్ = పరిమళించుచున్న చరిత్రములుగల, నిన్న, ఇచ్చోక్, భజింపఁగలిగెను గాన=సేవింపఁగలిగెను గాఁబట్టి,('సురభిర్ఘ్రాణతర్పణః'అ.) మదీయకాంతా + రాగలక్ష్మి=మాదయిన గిరికయొక్క యనురాగసంపద, సఫలతాకలితయై = సాఫల్యముచే నొప్పుచున్నదై, వెలసె ననియర్థము-(సురభియనఁగా వసంతర్తువు 'వసంతే పుష్పసమయ స్సురభి.' అ. వసంతసమయపు నడవడిగలవాఁడవయిన నిన్న భజింపఁగలుగుటచే, మాదయిన, కాంతార=వనమందలి, ఆగలక్ష్మి = చెట్ల పెంపుసొంపు,ఫలసహితమయ్యెనని యర్థాంతరము).ఇఁక మానాతి చిరభాగ్యమహిమ=మాగిరికయొక్క శాశ్వతమయిన భాగ్యాతిశయమును, పొగడఁ తరమే=కొనియాడశక్యమా-కాదనుట.మాన-+అతిచిర=అతిస్వల్పకాలములోఁ గలుగనున్న భాగ్యవైభవమును గొనియాడఁదరమా యనియు ధ్వనించెడిని.

పెందటి(రాక)వచ్చుచున్నాఁడనుటచే(పర్వసామగ్రి)నిండుపండుగుగానుండును. వచ్చికంటగనఁబడఁగా (తమోనివహంబు లడఁగి) మిక్కిలి తెలివిగలుగును. ఇఁక(సన్నిధి)దగ్గఱకేరాఁగా కోరిన కోర్కెలొనఁగూడును.పిదప నడుగులను గొలువఁగా మనస్సు లెంతయు నుల్లసిల్లుచుండునని క్రమమిటయనుసంధించునది. మఱి మాయిచ్చోట నిన్న సేవింపఁగలుగుట మాచెలివలపు చరితార్థమగుటయునయ్యె. ఇఁకమాచెలిభాగ్యము పెంపు-మాకుఁ జిరకాలములోనేకలుగనున్న భాగ్యాతిశయము-(అనఁగా మాచెలిని జేవరచెట్టపట్టుట) ఇంతంతని చెప్పఁదరముకాదు. కోర్కెకాష్ఠను జెందుటచేఁ జెప్పనశక్యమన్నది. మఱి యిట గిరిక 'యనురాగలక్ష్మి సఫలతాకలితయై వెలసె'ననుటచే నింతకమునుపే నాయికకు నాయకునందు ననురాగముండుట సూచితము. ఇదియే, మీఁదిపద్యమునఁ జెప్పంబడియున్నది. మా కలభ్యుఁడయిన నీ యందనురాగమును దీనికిఁ బెంచుచువచ్చితిమి. దానిని చరితార్థముచేయుటకే నీవే యిచ్చటికి విజయము చేయుట యని యభిప్రాయము.

అవ:-సఫలతాకలితయై వెలసెనన్న కాంతారాగలక్ష్మికి మూలమెట్లనఁగాఁ జెప్పుచున్నారు.

చ. అనయము నీ మహోవనము గానందినవారము గాని సజ్జనా
వనగుణధుర్య యేము కడగ్గవారము గాము సుమయ్య నీవినూ
తన విజయాంక గేయములఁ గ దావకచాటు కథాసుధారసం
బున నలరింతు మీ భువన గ మోహినిఁ బిన్నటినాఁటనుండియున్. 56

అ. సజ్జన అవన గుణధుర్య = మంచివారిని గాచుట యను గుణమును వహించువాఁడా,అనయమున్ =ఎప్పుడును, నీమహోవనమున్ అందిన వారముగాని=నీగొప్ప అవనమును (అనఁగా కాపుదలను) పొందియున్న వారమేకాని, ఏము, కడవారము గాముసుమయ్య = అన్యులయిన వారముగాముసుమాయని యర్థము. (ఈ మహత్ +వనము)-గొప్పదియగు వనమునుబొందియున్న వారమే కాని మఱియొక

చోటివారముగామని యర్థాంతరము. గిరిక చెలికత్తెలు వనదేవతలుగాన యిట్లుచెప్పుటతెలియునది.) ఇంతేకాక, నీవినూతనవిజయ అంకగేయములక్ =నీదయిన క్రొత్తగెలుపులే గుఱుతులుగాఁగల (గెలుపులను దెలుపునట్టి) పాటలచేతను, తావకచాటుకథాసుధారసంబునను=నీదయిన స్తుతియోగ్యమగు చరిత్రయనెడు అమృతరసముచేతను, ఈభువనమోహినిక్ =జగమును మోహింపఁజేయునట్టి యీ చెలువను, పిన్నట నాఁటనుండియుక్ =చిన్ననాఁటినుండి, అలరింతుము = సంతోషింపఁజేయుదుము.

పిన్నట నాఁటినుండియే నిన్నువలచుట యెన్నతోడనె తినియున్నది. అనఁగానిపు డీవలపు పెంపుఁ జెప్పనక్కఱలేదు. ఇట్లు వలచినకన్యను విడువరాదు. వల పుండిననేమి పొలుపు వలదా యన్నచో 'భువనమోహిని'. వలపును బొలుపును రెంటినిబట్టియు నిది యవశ్యపరిగ్రహార్హయనుట వ్యంజితము. గానమును కథాకథనమును దటస్థోద్దీపనవిభానములు.

అవ:—వలపును బొలుపునుండినను దలిదండ్రులియ్య నొడంబడుదురో యనఁగాఁ జెప్పుచున్నది.

మ. అనఘామూల్యమణిప్రరోహముల నీ కర్పించు నే దివ్యవా
హిని గౌరీపతికిన్ హిమాచలమున కీ ట్లేగట్టు నీకున్ విహా
రనగంబై తగు నట్టి శుక్తిమతియుం గ్రాలేయశైలేంద్రనం
దనుఁడుం గాంచిన కన్యఁగా నధిప యీ కీ తన్వంగి నెన్నందగున్. 57

అ. అధిప=రాజా, అన...హములక్ -అనఘ=నెఱుసులేని, అమూల్య=విలువలేని, మణిప్రరోహములను=రతనంపు మొలకలను-మొలకముత్తెములను, నీకున్ ,ఏ దివ్యవాహిని=ఏ దివ్యనది, అర్పించున్ = సమర్పించుచుండునో, గౌరీపతికిన్ = పార్వతి పెనిమిటియైన శివునకు, హిమాచలమునట్లు=హిమవత్పర్వతమువలె, ఏగట్టు=ఏపర్వతము, నీకున్ , విహారనగంబై =ఆటతిప్పయై, తగున్ , అట్టిశుక్తిమతియును, గ్రాలేయశైలేంద్రనందనుఁడున్ =పర్వతరాజయిన హిమవంతుని కొడుకయిన కొలాహలుఁడును, కాంచిన=కన్నట్టి, కన్యన్ కాన్ , ఈ తన్వంగిన్ =ఈ చిన్నదానిని, ఎన్నందగున్ = తలంపనొప్పును.

దీనితల్లి నీకుఁ దనయందుఁ బుట్టు రత్నాంకురములను సమర్పించుచుండిన దనుటచేఁ దనయందు జనించిన రత్నాంకురమువంటి గిరికను నీకు సమర్పింపఁగలదియే యని వ్యంజితము. ఇట వస్తువుచేత వస్తుధ్వని. ఇట గిరికను రత్నాంకురముగా నధ్యవసించుటతెలియునది. మణిప్రరోహములనఁగా శుక్తిమతీ పదమునుబట్టి మొలకముత్తియములు. ఈయర్థమునకే సాభిప్రాయముగా శుక్తిమతియని ప్రయుక్తము. తల్లియైనవాహిని 'దివ్య'; తండ్రియో 'గ్రాలేయశైలేంద్రనందనుఁడు' అనుటచే నట్టియుత్కృష్టదంపతులకుఁ బుట్టినకన్య యాభిజాత్యము వ్యంజితము. తల్లి నీకు రత్నాంకురసమర్పిణి; తండ్రి నీకు విహారనగమని యీయిరువుర పరాధీనత్వము చెప్పుటచేఁ దజ్జన్యయగు కన్య రాజునకు నడుగకయే కయికొనం దగినంత సొంతమయిన సొమ్మగుట ధ్వనించెడిని. గౌరీపతికి హిమాచలమునట్లు విహారనగంబను సాదృశ్యముచే, హిమాచలము విహారనగమగుటయే కాక యతనిపుత్రికయగు పార్వతి పరిగ్రహపాత్రమయినట్లు, కొలాహలుఁడగు నీకు విహారనగమగుటయే కాక యతనిపుత్రియైన గిరికయు నీకుఁ బరిగ్రహణయోగ్యురా లగుననుట స్ఫురించెడిని. ఇట నుపమాలంకారముచేత వస్తుధ్వని. ఈ పడఁతి సర్వవిధముల నీకు సొంతమయినదేకాని వేఱుకాదని ఫలితార్థము.

అవ:—గిరిక సౌందర్యసౌకుమార్యాదుల రాజున కుద్దీపకముగాఁ జెప్పుచున్నది.

సీ. అడుగువెట్టదు నవ్యహరి కీ చందనలతాంత,సరణినై ఁగాని యీ కీ యరుణచరణ
కేల నంటదు కోర కీ కితపారిజాత వ, ల్లరిఁగాని యీ యతి కీ లలితభాహ

తనువుఁజేర్పదు నవ్రొ క్క దారమందారమం, జుల శయ్యఁ గాని యొక్కసురభిళాంగి
వెదవిఁజేర్పదు కల్ప క్క పృథ్వీజఫల సంత,తియొక్కాని యీ మోవి క్క తీపులాఁడి
తే. గురుకులక్రమాయాత మీ క్క గిరిజ చల్లఁ, దనము జన్నై కరూఢ మీ క్క తటినిపట్టి
సరసగంభీరభావంబు క్క సహజసిద్ధ, మీ నలినసోదరీమణి క్క మేనితావి. 58

అ. ఈ యరుణచరణ=ఎఱ్ఱనియడుగులుగల యీ చిన్నది. నవ్య...వ్రైక్ కాని=క్రొత్తదయిన హరిచందన (మనెడుదేవవృక్ష)ముయొక్క చిగురాకులతోఁగూడినదారిమీఁదనేతప్ప, అడుగుపెట్టదు తక్కినవానిపయిని అడుగిడదు. చిగురుటాకులకంటె మిక్కిలిసుకుమారములయిన యడుగులుగలదిగాన చిగురాకులమీఁదనే కాని నడువఁజాలదని భావము. (లతాంతశబ్దమునకుఁ జిగురాకు లనుటకు—

'నవపలాశపలాశవనం పురస్ఫుటపరాగపరాగతపఙ్కజమ్ ।
మృదులతాంతలతాంతమలోకయత్')

(మాఘ. ఒ సర్గము.)

('అరుణచరణ'యని యడుగు లెఱ్ఱనివనుటచే ఎఱ్ఱని లేఁజిగురుటాకులవంటివనియు చిగురాకువంటిదానికిని చిగురాకునకే పొందిక సరిపడుననియు వ్యంజితము.) అలం. ఉదాత్తము.

ఈ యతిలలితభావా = మిక్కిలియు సొగసయిన చేతులుగల యీ చిన్నది, కోరకితపారిజాత వల్లరిక్ కాని=మొగ్గవిడిచిన పారిజాత (మనెడుదేవ)వృక్షముయొక్కతీఁగనేకాని, కేలక్ అంటదు=చేతముట్టదు. (పారిజాతపుఁ దీఁగకంటె మిక్కిలి మృదువయిన చేతులుగలదిగాన యా తీఁగలనే కాని చేతముట్టదనుట. అతిలలితయనుట మిక్కిలియు మెత్తందనము. కావునసే మిక్కిలియు మెత్తనయిన పారిజాతవల్లరి గ్రహింపఁబడెను. పారిజాతము 'కోరకిత' మైనదనుట అందు మొగ్గలుకోయుటకు. ఊరక దానిని నంటుటకు నిమిత్తములేదుగదా. అతిలలితమైనది అతిలలితమైనదానితో పొందుపడునని భావము.)

ఈ సురభిళాంగి=వాసనలొలుకుచున్న దేహముగలది, నవ=క్రొత్తదియు, ఉదార = గొప్పదియు నయిన, మందార=మందార (మనెడుదేవ) వృక్షముయొక్క - వృక్షముయొక్క పుష్పముల చేతనయిన యనుట, మంజుల = సొగసయిన, శయ్యఁగాని = సెజ్జయందేకాని, తనువుక్ = మేనిని, చేర్పదు=హత్తింపదు-పవ్వళింపదనుట. మందారపుఁ బువ్వులకంటె మృదువులగుటచే మందారపుఁ బువ్వులసెజ్జనేకాని పరుండదనుట. ఇట సురభిళాంగి అనుట సురభిళశబ్దముచే పువ్వులు సూచితములుగాన తదనుగుణముగా మందారశబ్దమునకు మందారపుష్పములే గ్రాహ్యము. పువ్వులవంటివానికిఁ బువ్వులతోడి పొత్తే యుచితమని భావము.

ఈ మోవితీపులాఁడి=ఈ పెదవితియ్యఁదనముగలది, కల్ప...తతియొక్కాని-కల్పపృథివీజ=కల్పవృక్షముయొక్క, ఫలసంతతియొక్కాని=పండ్లసమూహమునేకాని, పెదవిఁజేర్పదు=పెదవికిఁ దెచ్చుకొనదు. అనఁగా అనుభవింపదనుట. తీయనిదానికి తీయనిదానితోడి కూడికయే యొప్పిదమనుట.

ఈ నాలుగు చరణములందును 'పంచైతే దేవతరవో మందారః పారిజాతకః। సంతానః కల్పవృక్షశ్చ పుంసి వా హరిచందనమ్'అను దేవతావృక్షము లయిదింటిలో హరిచందన,పారిజాత,మందార, కల్పవృక్షములచే పల్లవిత, కోరకిత, పుష్పిత, ఫలితములనెడి నాలుగవస్థలు వరుసగాఁ జెప్పినాఁడు. మఱియు చిగుళ్లకును చరణములకును సామాన్యధర్మమయినఅరుణత్వమునుగూర్చి'అరుణచరణ'యనియు, వల్లరికినిభావమునకునయిన అతిలలితత్వమునుగూర్చి'అతిలలితభావా'యనియు,మందారపుష్పమునకును మేనికినయిన సౌరభమునుగూర్చి 'సురభిళాంగి' యనియు, కల్పఫలమునకును, మోవికినయిన తీపినిగొని 'మోవితీపులాఁడి'యనియు నాలుగింటఁ వరుసగా నాలుగు సాభిప్రాయవిశేషణములను గూర్చినాఁడు.

ఈ గిరిజచల్లఁదనము-పర్వతపు కూఁతురయిన దీని సౌమ్యభావము, గురుకుల క్రమ ఆయాతము=గొప్పవంశపు వరుసనుండి వచ్చినదని యర్థము. (చల్లఁదనము=శైత్యము, గురు=తండ్రియగు కోలాహలునియొక్క, కులక్రమ=వంశపరంపరవలన, ఆయాతము=వచ్చినదని యర్థాంతరము. హిమవంతుని నాఁటనుండి వచ్చినదనుట—హిమవంతుఁడు చలిమలగదా) ఈతటినిపట్టి=శుక్తిమతీనది కూఁతురయిన దీనియొక్క, సరసగంభీరభావంబు=సరసత్వమును గాంభీర్యమును, జనకైకరూఢము=పుట్టుకతోఁగూడనే పుట్టినవని యర్థము. [సరసత్వము-రసమనఁగా జలము గనుక జలముతోఁగూడియుండుటయు లోఁతును, శుక్తిమతీనదివలనఁ బుట్టుటచేత వచ్చినవని యర్థాంతరము.] ఈ నలినసోదరీమణి=తామరలకుఁ దోఁబుట్టువయిన దీనియొక్క, మేనితావి=శరీరసువాసన, సహజసిద్ధము=స్వభావసిద్ధమయినదని యర్థము. (సహజములయిన—అనఁగాఁ దోడఁబుట్టిన తామరలవలన సిద్ధమయినదని యర్థాంతరము. పద్మినీజాతి కన్యలు పద్మగంధులుగదా.)

ఈ నాలుగుపాదములందును సమృద్ధిమద్వర్ణనముచేసినాఁడు గనుక నుదాత్తమలంకారము. మఱియు నీ నాలుగింట హరిచందనాది దేవవృక్షములయొక్క పల్లవ, కోరకిత, వల్లరీ, పుష్ప, ఫలములకును గిరిక పాద, బాహు, గాత్ర, అధరోష్ఠములకును సంబంధము సాదృశ్యపర్యవసాయిగాన ఉపమాలంకారము వ్యంగ్యము. సాదృశ్యమున 'అరుణచరణ, అతిలలితబాహా, సురభిళాంగి, మోవితీఁపులాఁడి' యను గిరికానామములును, గీతియం దర్థాంతరములందు, గిరిజ, తటినిపట్టి, నలినసోదరీమణి యను నామములును సాభిప్రాయములు గావున, పరికరాంకురము నలంకారము.

'సాభిప్రాయే విశేష్యే తు భవే త్పరికరాంకురః' అని లక్షణము.

మ. పదమెత్తం గలహంసలీల యధర స్పందంబుసేయఁ శుభా
స్పదమా రాగకదంబకంబు శ్రుతి చూ స్పఁ శ్రీవిలాసంబు కే
ల్గదలింపఁ సుకుమారపల్లవనవై స్పలాలక్ష్మి వీక్షింప ష
ట్పదియుం బొల్చుఁ దరంబె కన్నెఁ గొనియాస్పఁడఁ గేయవాక్స్పృహిమన్. 59

అ. పదమెత్తఁ=అడుగిడఁగానే-నడవఁగానే యనుట, కలహంసలీల=కలనాదమునొక్క విలాసము. (కలహంస మనఁగా కలనాదమని శబ్దకల్పద్రుమము. లేక,

'కున్దావదాతాः కలహంసమాలాः:ప్రతీయిరే శ్రోత్రసుఖై ర్నినాదైः' భట్టికావ్యము.

అను వచనముచొప్పున కలహంసలనాదము శ్రోత్రసుఖముగావున చెవికింపయిన నాదముల విలాసమనియు నర్థము. లేక తకిటతక యధరస్పందాదుల కొకొక్కదానికి నొకొక్కరాగమును జెప్పినట్లు పదమెత్తుటకును నొక రాగముచెప్పుట క్రమముగాన కలహంసమనెడి రాగవిశేషముగా నోపు. ఇందులకు ననురూపముగా 'గేయవాక్స్పృహిమఁ' అని కడపట సంగీతమును జెప్పియున్నాఁడు గాన కలహంసమనునది సంగీతశాస్త్రగతమయిన యొక రాగమనుటకు నయితిగానున్నది.) నడవఁగా రాజహంసలవిలాసము పొల్చుచున్నదని భావము. అధరస్పందంబుసేయఁ=పెదవిగదల్చుటను—అనఁగా పలుకుటను, చేయఁగాఁ=పలుకఁగాననుట. శుభాస్పదము=మంగళములకు లేక ఒప్పిదములకు చోటు, జెరాగకదంబకంబు=అయినట్టి రాగముల సమూహమును, పొల్చుననుట-ఈ'పొల్చు'నిట్లే మీఁదనెల్ల నొకొక్కదానితో నన్వయించుకొనునది. (పెదవి గదలుపఁగా ఎఱుపువన్నెలు గుబురుకొనునని భావము.) ఇట 'కలహంసలీలఁ=రాజహంసవిలాసముచేత, పదమెత్తఁ=నడవంగా, అధర

స్పందంబు చేయక=పలుకఁగా, శుభాస్పదమయిన, రాగకదంబకంబు=రాగసమూహము పొల్చునని యర్థమును, చరణాధరోష్ఠరక్తిమ పొల్చునని భావమును బ్రౌక దొరగారి టీకయం దున్నవి. కాని యీ యర్థమున 'కలహంసలీల' వ్యర్థమగుచున్నది. తక్కిన యధరాదులకు రాగాదులు వేఱువేఱఁ జెప్పినట్లై పదమెత్తుటకును వేఱయొక్కటిఁ జెప్పినాఁడనుటయె యుచితము. మఱియు శ్రుతికి శ్రీకారమును, కేలికి ఏలకిలతయు, చూడ్కికి పట్పదియును ఉపమానభూతము లయినవానిని జెప్పినట్లైనడకకును 'కలహంస' యని ఉపమానభూతముగా నిబంధించియున్నాఁడు. కాన పదమెత్తుటకు 'కలహంసలీల' యనుటతో మాత్రమే సంబంధము మఱింతసరసము. 'అదరస్పందంబు' నకు నుపమానము చెప్పక పోయినను ఔపమ్యమునకయిన సాధారణధర్మమగు రాగమును జెప్పియున్నాఁడు. అధరస్పందాదులొక్కొక్కటికి నుపమానసాధారణధర్మాన్యతమనిబద్ధమైన యొక్కొక్కవాక్యమును, ఆ యా వాక్యమందే యొక్కొక్కరాగమును గవి యలవఱిచినట్లై 'పదమెత్తక' అనుటకుంగూడ నలవఱిచి యుండును. కనుక దానికి 'కలహంసలీల' యని ఉపమాననిబద్ధమైనవాక్య మున్నదిగాన యిక నందే రాగవిశేషమును నిబంధించియుండును. కనుక, 'పదమెత్తఁగా కలహంసలీలపొల్చు'నని యన్వయమే యుచితముకాని 'కలహంసలీలఁబదమెత్తఁగా' నను నన్వయ ముచితముగాదు. శ్రుతిచూపక=చెవికనఁబఱుపఁగానే, శ్రీవిలాసంబు=శ్రీరాగము పొలుచునని యర్థము. శ్రీకారమయొక్క విలాసము పొలుచునని భావము. ఇందు 'పదమునెత్తక' అనుచో పదములనెడి సంజ్ఞ గలపాటలనారంభింపఁగానియు, 'శ్రుతిచూపక' అనుచో సుతిని-అనఁగా స్వరావయవమును జూపఁగా ననియును కొందఱు గ్రహించెదరుగాని తక్కిన హస్తవీక్షణాదుల పక్షమున నట్లుగ్రహించుట పొసఁగనందున గ్రాహ్యముగాదు. కేవల మవయవపరముగా గ్రహించుటే యన్నిటికి సమరసమైనది. కేల్ కదలింపక=చేయి అల్లలార్పఁగానే, సుకు...లక్ష్మి—సుకుమార=మృదువయిన, పల్లవ=పల్లవి (పల్లవమను గీతావయవము) గల, నవ=క్రొత్తయైన, ఏలాలక్ష్మి=ఏలయ నెడిపాటయొక్క పెంపుసొంపు పొలుచునని యర్థము.—(మెత్తని, పల్లవ=చిగుళ్లుగల, ఏలాలక్ష్మి-ఏలకితీఁగ సిరిపెంపు సొంపారునని భావము) వీక్షింపక=చూడఁగానే, పట్పదియుక=పట్పదియనెడు పాటయును పొల్చునని యర్థము. (ఆఁడుతుమ్మెదస్ఫురించునని భావము.) కాఁబట్టి, గేయవాక్ ప్రౌఢిమక=సంగీతమందలి వాక్కుయొక్క నేర్పునందు—సంగీతవాణియందలి నిపుణత్వమునందనుట, కన్నెక, కొనియాడక, తరమే=శక్యముగాదనుట. ఏయవయవము గదల్చినను రాగములు గాన్పించుచున్నవి. కాన యీచిన్నదాని గానమహిమ వర్ణింపనలవిగాదని యాశ్చర్యము ధ్వనించుచున్నది.

అడుగు పెట్టినను, పెదవిగదల్చినను, చెవులొగ్గినను, కన్నుగీటినను, చేయాడించినను రాగములు పొడకట్టుటచే సంగీతవాణియందు దీనికిఁగల నేరుపు పొగడఁదరమాయని యాశయము ధ్వనితము. హంసలీల, శ్రీవిలాసంబు, ఏలాలక్ష్మి, అను నిమ్మూడుభావములందు నిదర్శన యలంకారము. 'వీక్షింప...పట్పదియుక' ఇట భావమున చూడ్కిప్రభను నాఁడుతుమ్మెదగా నధ్యవసించి నాఁడు గనుక రూపకాతిశయోక్తి. మఱి ప్రౌఢిశబ్దము మహిమాదులలోఁ జేరకుండియు 'ఇమనిచ్' ప్రత్యయాంతముగా దానిని ప్రయోగించుట ప్రౌఢకవులందును జూపట్టుచున్నది.

ఇట్లు గిరిక సౌందర్యసౌకుమార్యాభిజాత్యములును సంగీతప్రవీణతయుఁ దదనురాగమును దత్ప్రాప్తిసౌలభ్యమును జెప్పి నిగమించుచున్నది.

క. శ్రీనిధి భవదభినివస, న్మానస యీ సింధుతనయ కే మహనీయగుణ
శ్రీనుతికి నెక్కొనఁ జే డీ, మానిదయీమందరాగ కే మహిమము కలిమిన్. 60

అ. శ్రీనిధి=సంపదకు ఆస్పదమైనవాఁడా, లక్ష్మీదేవికి స్థానమైన విష్ణూ అనియు, భవ... నస-భవత్=నీయందు,అభినివసత్=వసించుచున్న-ఆసక్తిగలిగియున్న, మానస=మనస్సుగలది,అగు, ఈ సింధుతనయ=(సింధువనఁగా నదియు సముద్రమును) నదికూఁతురయిన గిరికాదేవిఅనెడు,భవత్ అభినివసత్ మానస=నీయొక్క వసించుచున్న పక్షముగల సముద్రునికూఁతురయిన లక్ష్మీదేవి,నేఁడు, ఈ...కలిమిక=ఈమాని, దయా=కృపతోడి, అమందరాగ=మిక్కిలి అనురాగమనెడు,మందర+అగ=మందరగిరియొక్క, మహిమము కలిమిక=ప్రభావము కలుగుటచేత, మహా..శ్రీక—మహనీయ=గొప్పదయిన, గుణశ్రీక=గుణసంపత్తిఅనెడు, (గుణమనఁగా త్రాడునుగనుక) వాసుకిరూపమయిన గొప్పత్రాటియొక్కకలిమిచేత, నుతికిక ఎక్కిక=పొగడ్తనొందెను. 'భవదభినివిశన్మానస' యని సోమకవిపాఠము. కాని గిరికకు లక్ష్మితోడిరూపణమునందుఁ బ్రకృతపాఠము మఱింత యుపయుక్తము.ఇట్లు రూపకముగా గ్రహింపనియెడల 'మానిదయా...కలిమిక'అను రూపణము పొసఁగదు.

అతఁడు శ్రీనిధి గనుగ సింధుతనయ మానసమభినివేశమొందినదని చమత్కారము. విష్ణువునందు లక్ష్మికింబలెఁదత్సదృశుఁడయిన నీయందు లక్ష్మింబోని యీ పడఁతికి మనసు నెలకొనుట సహజము, ఉచితమును. లక్ష్మికిఁగల అభినివసన్మానసత్వమాత్రము విష్ణుప్రాప్తికి నిమిత్తముగానేరదు. మంథరమును దానినిబట్టి వాసుకి (గుణమును) యాఁకత్రాళ్లును గావలయును. అట్లే యీ మునీశ్వరుని దయ గలిగినది. దానినిబట్టి గొప్పగుణంపుపెంపు నొందినది. అనఁగా నిన్నుఁ జేపట్టగలిగినంతటి యొప్పిదపుఁ బెంపుగలదాయెనని యాకూతము. నిన్నే మనస్సునందు వలచియుండిన యీ చెలువకు నేఁటిదినమే యీ మానిదయవలన నిన్నుఁ జేపట్టఁగలిగినంత యొప్పిద మొడఁగూడెనని తాత్పర్యము అలం. శ్లిష్టరూపకము.

చ. అన జనభర్త పల్కఁ ముది తా విదితాతనుమంత్రిజాలు ని
మ్మునిఁ గొనియాడ శక్యమె స తి ముజ్జ్వలరూపకలాపయైన మీ
యనుఁగువయస్యఁ గాంచు సుకృ తాతిశయం బవలీలఁగూర్చె నీ
యనఘుఁ డితండు మాకుఁ బర తి మాప్తుఁడు గాక మునీంద్రమాత్రుఁడే. 61

అ. అనక, జనభర్త=వసురాజు,పల్కిక=ఇట్లనిపలికెను.—ముదితా=ఓమంజువాణీ, విదిత అతను మంత్రిజాలుక=తెలిసిన ఎక్కువయగు మంత్రముల సమూహముగలవాఁడని యర్థము-(తెలిసిన మన్మథమంత్రసమూహముగలవాఁడని యర్థాంతరము. అగు ఇమ్మునిక, కొనియాడక=పొగడుకొనుటకు, శక్యమే=అలవియగునా-అలవికాదనుట. ఏలనిన, ఈ యనఘుఁడు=ఈ పుణ్యాత్ముఁడు,సముజ్జ్వలరూపకలాప = మిక్కిలి ప్రకాశించుచున్న రూపే సొమ్ముగాఁగలది. ఐన, మీయనుఁగువయస్యక=మీగారాబుచెలిని-గిరిక ననుట, కాంచు సుకృత+అతిశయంబుక=చూచునట్టి పుణ్యముయొక్క పేరిమిని, అవలీలక=అనాయాసముగా, కూర్చెక=ఒడఁగూర్చెను. కాఁబట్టి, ఇతఁడు, మాకు, పరమాప్తుఁడుకాక=మిక్కిలియుఁ గూర్చునట్టి హితుఁడునగునేకాని, మునీంద్రమాత్రుఁడే=కేవలము మునిమాత్రమే యగునా. ఇట్టియతఁడు మునియేఁకాఁడు. మాకు పరమహితుఁడునగునని తాత్పర్యము. (మాకు మిక్కిలియుఁగూర్చునట్టి స్నేహితుఁడేకాన మునీంద్రమాత్రుఁడా-అనఁగా మునీంద్రుఁడుగాఁడు - మాకు స్నేహితుఁడే యని యర్థాంతరము.)

అనుఁగువయస్యకు రూపమేసొమ్ము. అట్టిదానిఁ గాంచుట కేవలసుకృతముగాదు; సుకృతాతిశయము. అట్టి మహాసుకృతము గలుగుట చిరసాధ్యము. అట్టిదానిని 'అవలీలఁ' గూర్చినవాఁడుగాన గొనియాడుట అశక్యము. అతఁడు గూర్పఁగలుగుట అతనుమంత్రములఁ దెలిసినవాఁడుగాన. వసు

రాజు సత్యసంధుఁడగుటచే నబద్ధము చెప్పరాదుగనుక నాతఁడు పొందుపఱిచిన యీ పద్యమందు యథార్థవిషయముగ నొక యర్థమును పరభావానుకూలముగ నొకయర్థమును స్ఫురించుచున్నది.

వ. మఱియు నితనిమంత్రప్రభావంబున భవాదృశదివ్యభామినీమృదుమధుర కోమలాలాపంబు లాలింపం గలిగెనని మనుజపతి బహూకరించుటయు నవ్వాని సమ్మదమ్మునఁ గొమ్మనెమ్మోముఁ జూచి తమ్మికంటీ యకుంఠితభువననిర్మాణచాతురీ ధురీణుండగు పితామహుం డేతాదృశయోగ్యవస్తుయోజనంబునం బొగడు వడసి, యపారపరీవాదపారావారభంగంబుల మునుంగఁడుసుమీ. అదియునుం గాక తదీయఘటనావైభవాభంగరంగప్రసంగంబునకుం బూర్వరంగంబు రసోత్తరంగం బగుట యెఱింగితివిగదా ! యింక సందియంబువలదని వీడ్కొని, యవ్వసుంధరాధరునకు నవ్వారాంహకు నమూల్యకల్యాణకాతుకసమృద్ధియుం గావలయునని దీవించి వారల వినయసంవిధానంబుల నానందమొందుచు మణి మందిరంబు వెడలి చని యనతిదూరంబునం దోరంబులగు మందారతరువారం బుల యీఱంబులలో సారంబగు తపోధనాకారంబు డించి యథాపూర్వ వేషం బుతో రాజు నన్వేషించు క్రమంబునం గ్రమ్మఱ నేతెంచి యమ్మహీమండలా ఖండలుం గాంచి యద్భుతంబు నటించి పరిసరంబున నిల్చునవసరంబున. 62

అ. మఱియుఁ, ఈతని, మంత్రప్రభావంబునఁ =మంత్రముయొక్క మహిమచేతనని యర్థము- రహస్యాలోచనముయొక్క శక్తిచేతనని యర్థాంతరము. భవా...లాపంబులు—భవాదృశ=మీవంటి, దివ్యభామినీ = దేవతాస్త్రీలయొక్క, మృదు=మెత్తనివియు-పరుసనయిన యక్కరములులేనివనుట. మధుర=తీయనివియు, కోమల = సుకుమారములయినవియు, ఆగు, ఆలాపంబులు=మాటలు, ఆలింపఁ గలిగె=వినఁగలిగెను, అని, మనుజపతి=రాజు, బహూకరించుటయుఁ =మన్ననసేయఁగా.

అమ్మాని,సమ్మదమ్మునఁ =మికిక్కిలియు యుబ్బుతో,కొమ్మనెమ్మోము=మంజువాణి మొగమువంక, చూచి,తమ్మికంటీ=తామరరేకులవంటి కన్నులుగలదానా,అకుం...రీణుండు-అకుంఠిత=మొక్కవోని (కీడ్పడనియనుట, ఇది చాతురికి విశేషణము.)భువన=జగత్తులయొక్క,నిర్మాణ=సృజించుటయొక్క, చాతురీ=నేర్పునందు,ధురీణుఁడు=ధురంధరుఁడు, ఐన,పితామహుండు=బ్రహ్మ,ఏతా...జనంబునఁ - ఏతాదృశ=ఇటువంటి, యోగ్యవస్తు=తగినట్టి వస్తువుల (రెంటి) యొక్క,యోజనంబునఁ =కూర్చుట చేత, పొగడువడసి=మెప్పువడసి, (అనఁగా గిరికావసురాజులవంటి యుత్తమ స్త్రీపురుషులను గూర్చి పొగడ్తగన్నవాఁడయి)అపార...గంబులఁ - అపార=దరిలేని,పరీవాద=నిందయనెడు,పారావార= సముద్రముయొక్క, భంగంబులఁ =అలలయందు, మునుంగఁడుసుమీ. ఇట్టియుత్తమస్త్రీపురుషులను గూర్చి లోకమునం బొగడ్తనే పడయుననుట. అదియునుంగాక, తదీ...సంగంబునకుఁ - తదీయ= బ్రహ్మయొక్క, ఘటనా=కూర్చుటయొక్క, వైభవ=పెంపుసొంపనెడు- పెంపుసొంపార కూర్చుట యనెడు,అభంగరంగప్రసంగంబునకుఁ =వైకల్యములేని నాటకప్రస్తావమునకు,పూర్వరంగంబు=(నా టకమునకు లోలుత విఘ్నోపశాంతికొఱకుఁజేసెడు వినాయకతాళము. అనఁగా) ప్రథమకార్యము,

'యన్నాట్యవస్తునః పూర్వం రంగవిఘ్నోపశాన్తయే
కుశీలవాః ప్రకుర్వన్తి పూర్వరంగః స కీర్త్యతే'

రస+ఉత్తరంగంబు=రసముయొక్క పొంగుచున్న యలలుగలది-మిక్కిలి రసము పయిపయి పచరించుచున్నది-మీఁదుమిక్కిలి రసవంతముగా నొనఁగూడినదనుట, అగుట, ఎతేంగితివికదా, గిరికా వసురాజుల పొందునకు మునుముందు నిరాతంకముగా సమకూర్చుటకు వలయు పనులెల్ల విరసముగాక నా కెంతయు సరసముగానే జరుగుట నీకుఁ దెలిసెనుగదా. ఇఁక (మీఁదటి కార్యమునకు) సందియంబువలదు అని వీడ్కొని.

అవ్వసుంధరాధరునకున్=ఆ భూపతికిని, అవ్వరారోహకున్=బలితంపుఁ బిఱుఁదులుగల యా గిరికాదేవికిని, అమూ...సమృద్ధియున్-అమూల్య=వెలలేని, కల్యాణ=శుభమువలని, కౌతుక = సంతోషముయొక్క, సమృద్ధియున్=పరిపూర్తియు నని యర్థము. (కల్యాణమనఁగా పెండ్లి, కౌతుకమనఁగా కంకణము-తోరము, గనుక వివాహదీక్షకయిన కంకణము పెంపుసొంపని యర్థాంతరము.) కలుగుఁగాక యని దీవించి, వారల=ఆ గిరికా వసురాజులయొక్క, వినయసంవిధానంబునన్=అడఁకువ నెఱపుట చేత, ఆనంద...మందిరము, వెడలి=చని, అనతిదూరంబునన్ = కొంచెపుదవ్వున - దాపుననునుట, తోరంబులు=విస్తారములు, అగు మందారతరువారంబుల=మందారములనెడి దేవవృక్షముల సమూహములయొక్క, యాఱములలోన్=తఱచులలోపల, (ఈఱము అనియు ఈఱిమి యనియు రూపద్వయము గలదు.

'పక్షముల యాఱిమిగాటుక చిమ్మచీఁకటిన్' (శృం-నై. ౭. ఆ.)
'పూఁబొదరిండ్ల యాఱిమి మఱుంగునన్' (కళా. ౧.)
'ఈఱింపుఁబొదలు') (కన్యకాపురాణ. ౧. షోడశ. ౯. అ.)

సారంబగు=(శ్రేష్ఠమయిన, తపోధనాకారంబున్=మునివేషమును, డించి = సడలించి - తీసివైచి, 'ఉడించి' యనియు 'విడిచి' యని యర్థమనియుఁ గొందఱమతము. దీనిస్వరూపము విచార్యము. యథాపూర్వవేషంబుతోన్=మునుపున్న యెప్పటి (మంత్రి) రూపముతో, రాజును, అన్వేషించు క్రమంబునన్=వెదకురీతిని, క్రమ్మఱన్, ఏతెంచి=వచ్చి, అమ్మహీమండలాఖండలున్=భూమండలమున కింద్రుఁడయిన యా రాజును, కాంచి, అద్భుతంబు నటించి = ఆశ్చర్యమును అభినయించి - అచ్చెఱుపడినవానివలెఁ జేష్టలు పచరించియనుట, పరిసరంబునన్=ప్రక్కను, నిల్చినవసరంబునన్=నిల్చున్నసమయమందు, ముందటిపద్యముతో నన్వయము.

తే. పడఁతు లా రాజసచివుని కే పలుకుబడియు
మోముచాయయుఁ గని తొంటి కే మునియె కాఁగ
నరసి మందాక్షమందమం కే దాక్షి లగుచు
నగుచు భావించి రతనివా కే జ్ఞానపుణములు. 63

అ. పడఁతులు=స్త్రీలు-గిరికచెలికత్తెలు, ఆ రాజసచివుని=ఆ రాజు మంత్రియొక్క, పలుకుబడియు=మాటయెలుఁగుతీరును, మోముచాయయు=మొగమువన్నెయు, కని, తొంటిమునియె కాఁగన్=మునుపువచ్చిన మునియేయని, అరసి=విమర్శించి-తెలిసి, మంద...క్షులు - మందాక్ష=('మందాక్షం హ్రీ స్త్రీపా వ్రీడా' అ.) సిగ్గుచేత, మందమంద=మిక్కిలిమందగించిన, అక్షులగుచున్=(మందాని అక్షాణి యాసాం తాః అని విగ్రహము) ఇంద్రియములుగలవారగుచు - లేక చూపులుగలవారగుచు (మందాని అక్షీణి యాసాం తాః=మందాక్ష్యః. దీనికిఁ దత్సమరూపము మందాక్షులు అనియగును), నగుచున్, అతని, వాఙ్నైపుణములు=మాట నేరుపులు, భావించిరి=మనసునఁ దలపోసిరి.

అతనిని మున్ను ఋషియని నమ్మి బేలుపోయినందులకు సిగ్గు. దానిచే నతనినిఁ జక్కఁజూడలేమి యని తెలియునది.

క. కోలాహలశైలాధిప, లీలాగతుఁడైన పతి యళీకయతీంద్రున్
నీలాలకావలోకక, శాలోలత ననిపె నని తళి లంచిరి ముదితల్. 64

అ. ముదితల్=ఆ స్త్రీలు, కోలా...గతుఁడైన = కోలాహలపర్వతశ్రేష్ఠమందలి విలాసార్థముగా వచ్చినవాఁడు అగు, పతి=రాజు, అళీకయతీంద్రున్=కపటపు మునీశ్వరుని, నీలా...లతన్-నీలాలకా=నల్లని కురులుగల యీ గిరికయొక్క, అవలోకకశా=చూచుపనియందలి, లోలతన్=తగులు చేత-చూచి రమ్మని యనుట, అనిపె నని తలంచిరి. దీనిచేఁ జెలికత్తెల రసజ్ఞతయు భావగ్రాహియుఁ దెల్లములు.

చ. అపు డొక బాల మేలమున నళి నల్లనఁ బల్కుచు నింతులార యీ
నృపమణిరాకచే నలరి నళి యీ గిరికానన మిప్పు డెంత చొ
క్కపుసిరిఁ దాల్చెఁ జూడుఁ డనఁ నళి గన్నియ మో మెదఁజేర్చి సిగ్గు రా
గపుఁదమియుఁ బెనంగఁ బ్రియుఁ నళి గాంచెఁ గుచాంచలహారధారలోన్. 65

అ. అపుడు, ఒక బాల, మేలమునన్ = పరియాచకముచేత - కోడిగముగాననుట, అల్లనన్ = మెల్లగా, పల్కుచున్ = నేరుపుమాటలాడుచు, ఇంతులార=ఓ చెలియలారా, ఈనృపమణిరాకచేన్ = ఈరాచమిన్న వచ్చుటచేత, అలరి=వికసిల్లి, ఈ గిరి + కాననము = ఈ కొండయందలి యడవి అని యర్థము. (ఈ గిరిక + ఆననము=ఈ గిరికాదేవి మొగమని యర్థాంతరము.) ఎంత చొక్కపుసిరిన్ = ఎంతచెలువయిన శోభను (కళను అనియు), తాల్చెనో=వహించెనో, చూడుఁడు, అనన్ =అనఁగా, కన్నియ=గిరికాదేవి, (తన)మోము, ఎదన్ చేర్చి=లొమ్మపైఁ జేర్చుకొని-అనఁగా మిక్కిలియుఁ దలవంచుకొని, సిగ్గును, రాగపుతమియున్ =అనురాగముయొక్క తమకమును, ఎసఁగన్ = ఒకటితో నొకటి మల్లాడఁగా, కుచ...ధారలోన్ -కుచాంచల=చన్నులప్రక్కనున్న, హారధారలోన్ =ముత్తెపు హారముయొక్క కాంతిపూరమందు, ప్రియున్ =తనకు నింపయిన వసురాజును, కాంచెన్ =చూచెను-ముత్తెపుసరికాంతియందు ప్రతిబింబించిన రాజుయొక్క రూపమును జూచెనని తాత్పర్యము.

సిగ్గు నాయకునిఁ జూడనీదు. అనురాగపుఁదమి చూడకుండనీదు. కాన హారకాంతిప్రతిబింబితునిఁ జూచుటచే రాజును జూచుటయుఁగాక జూడమియుఁగాక రెంటికి ననుగుణముగా నుండుటచే నట్లు సేసినదని నాయికనేర్పు. అనురాగపుఁదమి యేల? ప్రియుఁడుగదా. మొగమెత్తిన ముఖవికాసము తనమర్మమును బయలుపుచ్చును. కాన వంచిన మొగమునసే యిట్లుచూచుట పచరించినది. ఇందు 'సిగ్గు రాగపుందమియున్ పెనంగ' ననుటచే గిరిక లజ్జామన్మథమధ్యస్థురాలయిన మధ్యమనాయిక యని తెలియుచున్నది. 'లజ్జామన్మథమధ్యస్థా మధ్యమా' అని లక్షణము.

తా. అపు డొక చెలికత్తె తక్కినవారిని జూచి కోడిగముగా 'చెలులారా! ఈ రాజు రాఁగా నీ గిరికాననము (ఈ కొండ యడవి, ఈగిరికాదేవి మొగము) వికసిల్లి యెంత మిక్కిలి శోభగలిగి యున్నదో చూడుఁ డనెను. అది గిరిక తెలిసికొని సిగ్గుచేఁ దలవంచుకొనెను. కాని యనురాగము చేత రాజును జూడఁదహతపడుటచే యుక్తిచేసి తన చన్నుఁగవ ప్రక్కల నున్న ముత్తెపుసరికాంతియందుఁ బ్రతిబింబించిన రాజురూపమును జూచి తమిదీర్చుకొనెను. అలం. సూక్ష్మము.

చ. అలికులవేణి కీ లెఱిఁగి నళి యీ చెలి వెండియు నేకతంబునం
బొలఁతుకలార యీ చిగురుఁ నళి బోఁడి కుచార్పితహారనాయకో

జ్వలరుచిఁ గంటిరే యనినఁ గ్రి జంద్రముఖుల్ చిఱునవ్వులఁబూని రా
లలనలఁ జూచి కిన్కయుఁ గ్రి లంకయుఁ గొంకును నంకురింపఁగన్. 66

అ. ఆ చెలి, అలికులవేణికీలు=(తుమ్మెదకదుపువలె నల్లనయిన జడగల) గిరికయొక్క మర్మమును (కుచాంచలహారధారయందు రాజును జూచు కిటుకును), ఎఱింగి=తెలిసికొని, వెండియుఁ=మరల, ఏకతంబునఁ=ఏకాంతముగా, పొలఁతుకలార=చెలులార, ఈచిగురు...రుచిఁ-ఈచిగురుఁబోఁడి=ఈ గిరికయొక్క, కుచ=చన్నులందు, అర్పిత=ఉంపఁబడిన, హార=ముత్తైపుసరియందలి, నాయక=నాయకమణియొక్క, ఉజ్జ్వలరుచిఁ=ప్రకాశించుచున్న కాంతినని యర్థము - (చన్నులందలి హారమందు ప్రతిఫలించిన వసురాజుయొక్క ఉజ్జ్వలమయిన లావణ్యమునని యర్థాంతరము. 'నాయకో నేతరిశ్రేష్ఠే హారమధ్యమణావపి' వి. నాయకశబ్దమునకు అధిపతియనియు, హారమధ్యమణియనియు నర్థములు) కంటిరే, అనినఁ, చంద్రముఖులు=(చందురునివంటి మొగముగల) తక్కిన స్త్రీలు, చిఱునవ్వుఁ బూనిరి=ముసిముసినవ్వును వహించిరి. ఆ లలనలఁ జూచి=అట్లు పరిహాసభావమునూనిన స్త్రీలను జూచి, కిన్కయుఁ=కోపమును-అమర్షమనెడి సంచారిభావమును. 'అమర్షఃస్యాత్పరాభవేషు చేతఃప్రజ్వలనమ్.' కలంకయుఁ=మనఃకాలుష్యమును-(ఇది ఆ యమర్షమునకు అనుభావము)కొంకును=వ్రీడయనెడు సంచారిభావమును. ('చేతస్సంకోచనంవ్రీడా'అ.)అంకురింపఁగఁ=మొలకొత్తఁగా. ముందటిపద్యముతో నన్వయము. ఇట మిక్కిలి యుద్దీపించుచున్న శృంగారరసమగ్నత కొకింత విడుమరగాఁ గవి నాయికయందుఁ గోపాద్యనుభావములకు నయితి గల్పించుట తెలియునది.

చ. సొలసి తటిల్లతాంగి జిగి గ్రి సూపు వెలుంగులచేఁ గలధ్వను
ల్లల కలకంఠులఁ గదిమి గ్రి గాటపునెమ్మి నటింప హంసకం
బులు జడియం బయోధరస గ్రి మున్నతి భంగురమధ్యపుష్కరాం
చల మరదోఁపఁగా నరిగెఁ గ్రి జారుఘనప్రతిసీరచెంతకున్. 67

అ. ఇక్కడ గిరికను తటిల్లతాంగి యనుటచే గిరికాపరముగాను తటిల్లతాపరముగానర్థద్వయము తెలియునది. తటిల్లతాంగి=మెఱపుఁదీఁగవంటి దేహముగలది-గిరిక, సొలసి=ప్రయాసపడి, జిగిసూపు వెలుంగులచేఁ=నిగ్గయినచూపులకాంతులచేత, గలధ్వనుల్లల=కంఠధ్వనులుగల-అనఁగా గొణగొణలాడుచున్న, కలకంఠులఁ=చెలికత్తెలను, గదిమి=అదల్చి, యని గిరికాపరమైనయర్థము.-(జిగిసూపు=కాంతినికనఁబఱుచునట్టి, వెలుఁగులఁ=ప్రకాశములచేత, కలధ్వనుల్=అవ్యక్తమధురధ్వనులు, కల, కలకంఠులఁ=ఆఁడుకోవెలలను, గదిమి=పోఁదోలియని తటిల్లతాపరమైనయర్థము. 'కదిమి' అని గ్రహించినచో ఆక్రమించియని యర్థము. ఇట జిగిసూపు వెలుంగులఁ అనుచో మొదటియర్థమున 'చూపు' విశేష్యము. రెండవయర్థమున క్రియ. మొదటియర్థమున 'జిగిగలచూపు'లని కర్మధారయము గనుక, చకారమునకు సకారాదేశము. రెండవయర్థమున 'ప్రథమమీఁదిపరుషములకుఁ గసడదవలగ'నను సూత్రముచే 'చ' కు 'స' వచ్చినదని తెలియునది. 'వెలుంగులచేఁ గలధ్వనుల్' అనుచో గిరికాపరమయిన యర్థమున 'గల' అని గకారాదిగను, అర్థాంతరమున 'కల' అని కకారాదిగను దెలియునది. మొదటి యర్థమున దీనికిముందున్న ద్రుతమునకు లోపము. రెండవదానియందు ద్రుతముపయిని 'క' కారమునకు 'గ' కారాదేశము గలిగించి తా నర్థబిందువగుచున్నది. సఖండనిర్బిందువులకు శ్లేషమందు 'శ్లేషే సఖండనిర్బిందో ర్నేశనం కుత్రచిన్మతమ్' అధర్వణకారికా, అని మేశనము గలుగుట గలదు.) గాటపు నెమ్మినటింపఁ=గాఢమయిన మక్కువ విజృంభింపఁగా (గాఢముగా నెమిలి నట

నమునేయఁగానని యర్థాంతరము), హంసకంబులు జడియక=కాలియందెలుమోయఁగా—(హంసలు వెఱపునొందఁగానని యర్థాం), పయోధరసమున్నతిక=చన్నుల నిక్కుచేత - నిబ్బరపుగుబ్బచన్నుల బరువుచేతననుట, భంగుర=నకనకలాడుచున్న, మధ్యపుష్కర అంచలము=(పుష్కరమనఁగా ఆకాశము గనుక) ఆకాశమువంటి నడుముయొక్కమొన-(అగ్రభాగము), అరదోఁపక=సగము కనిపింపఁగా—(పయోధర సమున్నతిక=మబ్బులపొడవుచేత, భంగుర=కనఁబడకయున్న, మధ్య=నడిమిభాగముగల, పుష్కర=ఆకాశముయొక్క, అగ్రభాగము సగము దోఁపగానని యర్థాం ఆకాశము నడిమిని మబ్బులు క్రమ్మఁగా దానిపార్శ్వములే కొంచెము తెలియుచుండఁగా ననుట,) చారు ...సీరచెంతకుక-చారు=అందమయిన, ఘన=గొప్పదయిన, ప్రతిసీర=తెరయొక్క, చెంతకుక, అరిగెను—(చారుఘనమనఁగా వర్షాకాల మేఘముగనుక తెరవలెనున్న నల్లని మబ్బుచెంతకుఁ బోయెనని యర్థాంతరము.)

గిరిక, చెలికత్తె లేమోమో గొణుగుచుండఁగా మెఱుఁగుజంకెనల చూపులచే నదల్చి, రాజు నందలి వల పగ్గలించుచుండఁగాఁ గాలియందెలు మొరయ గబ్బిగుబ్బల నిక్కున సన్ననినడుము నకనకలాడుచు సగముదోఁపఁగా, పెద్దతెరమాటునకుఁ బోయెనని యర్థము.

మెఱుఁదీఁగ తళతళలాడు ప్రభలచే కొలకొలమని కూయుచున్న కోకిలలు బెదరఁగా, నెమిలి నటనమునేయఁగా, హంసలు భయపడఁగా, మబ్బులాకాశము నడిమి భాగమంతయుఁ గ్రమ్మ దానియోరలుమాత్రము కొంచెము దెలియుచుండఁగా నల్లనిమేఘము పొంతకుఁబోయెనని యర్థాంతరము.

వర్షాకాలమున మెఱుపులకు కోకిలాదిపక్షులు బెదరి కూఁతలుమానుటయు, హంసలు మెఱుపులను జూచి మేఘములకు భయపడి మానససరస్సునకుఁ బోవుటయు, నెమిళ్లు వర్షాకాలమునఁ బురివిచ్చి యాడుటయు, ఆకాశమం దిందునందుఁ శార్శ్వభాగములుదప్ప మధ్యభాగమంతయు మబ్బులచేఁ గ్రమ్మంబడుటయు ప్రకటములు. మెఱుపులు శరదృతువునఁ దెల్లని మబ్బులను బొందవు. కావుననే 'చారుఘన' మనఁబడెను. శ్లేషకృతసాధర్మ్యమూలమగు ఉపమ యని సోమకవి. గిరికాదేవి చెలులు సేయు పరియాచకములకు సైఁపక దట్టంపుఁ దెరచాటునకుఁ బోయెనని తాత్పర్యము.

క. పరమాణుమధ్య యీగతిఁ, దెరమాటున కరుగఁ దనివి రా దీరనిచూడ్కిం
బరమానురాగసూచన, పరమానసుఁ డగుచు రా ధరణిపాలకుఁడంతన్. 68

అ. పరమాణుమధ్య=(పరమాణువనఁగా ఉన్నదనెడి ప్రతీతిమాత్రము గలదై కంటికిఁ గానరాకుండు రేణువు--చిన్న నలుసు) చిన్న నలుసువంటి నడుముగలది, ఈగతిక=ఈవిధమున, తెరమాటునకుక, అరుగక=పోఁగా, తనివితీరనిచూడ్కిక=తృప్తిపొందని చూపుచేత, పర .. మానసుఁడు-పరమ+అనురాగ=మిక్కుటమయిన ప్రేమయొక్క, సూచన=కనఁబఱచుటయందు, పర=తగులుగల, మానసుఁడు=మనస్సుగలవాఁడు, అగుచుక, ధరణిపాలకుఁడు=వసురాజు, అంతక=ఆమోఁదట. ముందటిపద్యముతో నన్వయము. ఇందు ద్వితీయాసము.

సీ. మెఱుఁగొప్పు నెఱిగొప్పు రా నెఱుగప్పుతఱిఁగప్పు, జలదమాలికచొప్పు రా దెలుపలేదొ
బలువాలుగలనేలు రా తెలివాలుఁగనుడాలు,కలువపూఁదెరమేలు రా దెలుపలేదొ
నలువైన కలలీనఁ రా గల లేనగవుసోన, కలశాబ్ధి తెరమేన రా నిలుపలేదొ
కనకంపు ననసొంపు రా కడనుంపు రుచిపెంపు, పసిఁడితీఁగలగుంపు రా మెసఁగలేదొ
తే. ప్రాణసఖులార నెయ్యంపు రా టలుకఁబూని. యేల యీబాల యీవేళ రానీవిశాల
యవని రా భ్యంతరంబున రా కరిగెననఁగ, ననుఁగునెచ్చెలిమతియు నెయ్యమునఁజేరి.

అ. మెఱుఁ...గప్ప-మెఱుఁగొప్ప=నిగనిగమని మెఱయుటయొప్పెడు,(ఇది కొప్పుపక్షమున-నిగనిగమని మెఱపుతీఁగచే నొప్పెడునని జలదమాలిక పక్షమున నర్థము.) నెఱిగొప్ప=సొగసయిన కొప్పయొక్క, నెఱిగప్ప=నిండయిన నలుపు—నల్లనికాంతియనుట, తఱిక=సమయమందు- అనఁగా వర్షాకాలమందు, కప్ప=క్రమ్మునట్టి,జలదమాలిక చొప్ప=మబ్బుల బంతియొక్క రీతిని, తెలుపలేదొ-అనఁగా నెఱిగొప్పయొక్క నల్లనికాంతులు పర్వి తన్నుఁ గనఁబడకుండ జేయుచుండలేదా యనుట. కాన తెర మాటునకుఁ బోవ నక్కఱలేదే యనిభావము.ఇందు 'మెఱుఁగొప్ప' అనునది రెంటికిని సమానధర్మము.

బలువాలుగలక=గొప్పవాలుగచేఁపలను,ఏలు=తిరస్కరించు(అని కంటిపక్షమున,క్రిందుపడఁజేయుటయని కలువపూవుపక్షమున; కాన ఈరెంటికి సమానధర్మము) తెలి=తెల్లని,వాలు=సోగలైన, కనుడాలు=కనులప్రభ, కలువపూఁదెరమేలు = కలువపువ్వుల తెరయొక్క సొగసును, తెలుపలేదా (అనఁగా కన్నుల ప్రభలు కలువపువ్వుల తెర గ్రమ్మినట్లు తన్నుఁ గనఁబడకుండఁ జేయలేదా యనుట. ఇట తెలికన్నడాలు కలువపూఁదెరవలె నల్లనికాంతి నిగుడ్చుట యెట్లన్నచో కనునల్లనిగ్రుడ్డు కలువపూవులచాలువలె నల్లనికాంతులును, తెల్లని కొలుకులు తెల్లనికాంతులును దొలంకునట్లును గవులు వర్ణింతురు.

'ఆకృష్ణే వసనాంచలే కుపలయశ్యామా త్రిప్రాధఃకృతా...దృష్టిఃఁ'(కృష్ణకర్ణామృతము)
'అబ్బురపాటుతోడ నయనాంబుజముల్ వికసిల్లఁ గాంతి పె
ల్లుబ్బి కనీనికల్ వికసితోత్పలపంక్తులఁ గ్రుమ్మరింపఁగా' (మనుచరిత్రము)
'విలోకనప్రభా, వీచికలం దదీయపదవీకలశాంబుధి వెల్లిగొల్పుచున్' (మనుచరిత్రము)

నలువైన కలలు=సొగసయిన తళతళకాంతులు (అని నవ్వు పక్షమున -సొగసయిన చంద్రకళలని పాలసముద్రము పక్షమున - కాన యిది రెంటికి సమానధర్మము), ఈనఁగల లేనగవుసోన=కలిగింపఁజాలు లేఁతనవ్వునెడి సోనవాన, కలశాబ్ధితెర = పాలసముద్రపు అలయనెడు తెరను (తెరయనఁగా తరంగమును), మేనఁ నిలుపలేదో=దేహముపయి నుంపలేదో - అనఁగా చిఱునగవుసోనవాన పాలసముద్రపు కరళ్లు గ్రమ్మినట్లు గ్రమ్మి తన్నుఁ గనిపింపకుఁడఁజేయలేదా యనుట.

కనకంపుననసొంపు = సంపెఁగ పువ్వుచెలువు, (అని మేనిరుచి పక్షమునను పసిఁడితీఁగ పక్షమునను నర్థము. కాన యిది రెంటికిని సాధారణధర్మము) కడనుంపు = దూరమునఁబెట్టు- నిరసించు, రుచిపెంపు = జిగియెక్కుడు - లావణ్యాతిశయమనుట, పసిఁడితీఁగెలగుంపుఁ = బంగారుతీఁగెల జొంపమును - పెనఁచుకొన్న తీఁగజొంపపు మఱుఁగును, మెసఁగలేదొ = (ఇది 'ఒసఁగలేదో' యని యుండునుగాఁబోలు) కలిగింప లేదా - అనఁగా దేహలావణ్యము పసిఁడితీఁగల జొంపపు మఱుఁగువలె తన్నుఁ గనఁబడకుండ మఱుఁగుపుచ్చుచుండ లేదా యనుట. ('కనకం కాఞ్చనే నా తు దుత్తూరే నాగకేసరే, చమ్పకే కాఞ్చనాగే చ' నానా.)

ప్రాణసఖులార=గిరికకు అనుంగు చెలులారా! నెయ్యంపుటలుకఁ పూని=ప్రణయకోపమును దాల్చి, ఏల, ఈబాల, ఈవేళఁ, ఈవిశాలయవనికా అభ్యంతరమునకుఁ =వెడలుపయిన యీ తెరలోపలికి, అరిగెను. 'ప్రతిసీరా యవనికా స్యా త్తిరస్కరిణీ చ సా' అమ. అనఁగఁ =అని రాజు చెప్పఁగా, అనుఁగు నెచ్చెలి=ప్రియసఖి-మంజువాణి, మఱియు నెయ్యమునఁ చేరి=మిక్కిలి చెలిమినిబట్టి గిరికదగ్గఱకుఁబోయి, కొప్పునలుపు, కన్నులజిగి, నగవుతెలుపు, మేని మెఱుఁగే పర్వి తన్నుఁ గనఁబడకుండఁ జేయఁగా తనకు మాటునకై యొక తెర కావలయునా యని తాత్పర్యము. మెఱుఁగొప్ప మొదలయిన సాధారణధర్మములనుగూడ నిబంధించి నెఱిగొప్ప మొదలయినవానికిని

జలదమాలికాదులకును సాదృశ్యము చెప్పినాఁడు. అనఁగా నెత్తిగొప్ప మబ్బులగుంపువలెను, కను మెఱుఁగుచూపు కలువపూలచాలువలెను, లేనగవు పాలసముద్రపు అలలవలెను, మేను బంగారుతీఁగ వలెను వెలుంగుచున్నదని భావము. నాయిక తెరచాటునకుఁ బోనేల యను నెపమునుగొనియె తన శృంగారరసమున కాప్యాయనముగా గిరికసౌందర్యమును వర్ణించినాఁడని తెలియునది. అలం. ఉపమాధ్వనియు, సమాధియు.

తే. అభినవాలోకనోత్కంఠ నధిపుఁ డలర, నలరుబోఁడి సమగ్రలజ్జానుభావ
భావయై తెరమాటునఁ బగటుచూపఁ, జూపఱికుఁదోఁచెఁ బరిణయస్ఫూర్తియనఁడు.

అ. అధిపుఁడు=రాజు-(పెండ్లికొడుకనియర్థాంతరము) అభి..తఃకంఠ-అభినవ=క్రొత్తఁగా-మరల ననుట, ఆలోకన=చూచుటయందలి, ఉత్కంఠ = ఉత్సుకతచేత - తహతహచేతననుట. (క్రొత్తఁగాఁ జూచుటయందలి తహతహచేతనని యర్థాంతరము. పెండ్లికొడుకు తెరమాటుననున్న పెండ్లికూఁతునుగ్రొత్తఁగాఁజూడఁ దుకతుకపడుట ప్రకటము.) అలరఁ =ఒప్పుచుండఁగా, అలరుఁబోఁడి=ఈగిరిక, సమగ్రలజ్జ+అనుభావభావయై=నిండయైనసిగ్గయొక్క పేరిమితోఁగూడిన మనస్సుగలదై-లేక నిండారిన సిగ్గనెడు అనుభావముతోఁగూడిన రతియనెడి స్థాయిభావముగలదై, తెరమాటునఁ, పగటుచూపఁ =మురువుగులుకఁగా, చూపఱికుఁ = చూచువారికి, పరిణయస్ఫూర్తి = పెండ్లితోఁపిక, తోఁచెఁ =కనఁబడెను. అనుడుఁ =అని అలవోకగాఁ జెప్పఁగా ననుట.

రాజు మరల నాయికను జూడఁగోరుటయు వరుఁడు క్రొత్తఁగాఁ జూడఁగోరుటయు, పెండ్లి తంతుచొప్పున పెండ్లికూఁతురు సిగ్గుతో తెరమాటున నుండుటయు, సిగ్గుచేత గిరిక తెరమాటుననుండుటయు సామ్యముచేసి పెండ్లి తోఁపికగానున్నదని చెలిచెప్పినదని చమత్కారము. అలం. స్మరణము.

చ. వినికలకాకుఘోష మొదఁ వించు మదాళిని బట్టుగౌరవం
బెనయ నదల్చి మంజుగతి నీ వనజాతములోఁ మదీయ ఖే
లనముల కెల్లఁ దోడయి మెలంగఁగ నాకలహంసి రాదొకో
జననివయస్య యంచు నగ జాత మదిం దలపోయుచున్నెడన్. 71

అ. ఇట కలహంసి యను చెలికత్తెకును కలహంసికిని (అనఁగా ఆఁడురాయంచకును) అభేదాధ్యవసాయము చెప్పినాఁడు. నగజాత=గిరికాదేవి, విని=ఆమంజువాణి చెప్పినది ఆలించి, (చెలికత్తె పరముగా)-కల కాకు ఘోషము=అవ్యక్తమధురమయిన వికారస్వరముతోఁ గూడిన అంతు, ఒద వించు మత్ అళిన్ = కలిగించుచున్న నాచెలికత్తెను, పక్షగౌరవంబు ఎనయన్ = తోడుపాటు పెంపొప్పఁగా 'పక్ష స్సహాయేపి' అమ. నాకు మిక్కిలియుఁ దోడుపడియనుట, (ఇందులకు కలహంసి కర్తి)) అదల్చి, (ఆఁడురాయంచపరముగా) మద+అళిని=మదముతోఁగూడిన తుమ్మెదను, పక్షగౌరవంబు=తన యొక్కల పెంపు, ఎనయన్ =ఒప్పునట్లుగా, అదల్చి,యర్థా. మంజుగతిన్ =మృదురీతిని (మృదువయిన నడకతోనని అర్థాం.) ఈ వనజాతములోన్ = ఈ యడవుల గుంపులలో-(ఈ తామరలో నని అర్థాం.) మదీయ ఖేలనములకున్ ఎల్లన్ =నా యాటలకన్నిటికిని, తోడయి=సహాయమై, మెలంగఁగన్ =సంచరించుటకు, జననివయస్య=తల్లియైన శక్తిమతిచెలి-(జననవయస్య యను పాఠమున నాకుఁ బుట్టుచెలియైన) ఆ కలహంసి=ఆ కలహంసి యను స్త్రీ (ఆఁడురాయంచ యని యర్థాంతరము.) రాదొకో=రాదాయేమి, అంచు, మదిన్ తలపోయుచున్, ఉన్నెడన్ =ఉండఁగా-ఆఁడురాయంచతామరయందు జుంజుమ్మని మూఁగుచున్న మత్తిల్లిన దేఁటిని యొక్కచేఁ దోలి యందు విహరించుట యిట అనుసంహితమయినది.

ఉ. ఆకలహంసి వచ్చి యచలాత్మజఁ గాంచి కుమారి తాపసా
నీకము నీకమూల్యశుభ నిర్వహణంబు ఘటిల్లఁ గల్పకా
నోకహసూనరాజము ల నూనమనూక్తులతో నొసంగినం
గైకొని తల్లి నిఁ బిలువఁగాఁ బనిచెఁ విరు లిచ్చువేడుకన్. 72

అ. ఆకలహంసి వచ్చి,అచలాత్మజఁ =గిరికను, కాంచి, కుమారి, తాపస+అనీకము=మునుల సమూహము, నీకుఁ, అమూల్య శుభ నిర్వహణంబు = వెలలేని కల్యాణమును ఒడఁగూర్చుట, ఘటిల్లఁ =సమకూడునట్లుగా, కల్పక+అనోకహ సూనరాజముల్ =కల్పవృక్షముయొక్క మేలయిన పువ్వులు, అనూన మను ఉక్తులతోఁ =కొఱఁతపడని (ఆశీస్సు) మంత్రపు మాటలతోడ, ఒసంగినఁ = ఇయ్యఁగా, కైకొని, తల్లి=నీతల్లి-శక్తిమతి, విరులు=ఆ పువ్వులు, నీకు ఇచ్చువేడుకఁ, నిఁ, పిలువఁగాఁ బనిచెఁ. దీనికి ముందటిపద్యముతో నన్వయము.

'అభినవాలోక' అనుపద్యమున 'పరిణయస్ఫూర్తి'యను వివాహమును బుద్ధిపూర్వకముగా చెలితోఁపించినది. ఇట 'మను లాశీర్వాదమంత్రములు చెప్పి కల్పవృక్షపుఁబువ్వులు నీకు శుభసిద్ధికై తల్లి చేత నిచ్చియున్నారు. రమ్మ,' అని వివాహసిద్ధిసూచకముగా శుభశకునమును దైవికముగాఁ బొందు పఱిచినాఁడు. మునులొక్కరుగాదు 'అనీక'ము. ఇచ్చినవి కేవలములయిన పువ్వులుగావు; కల్పవృక్షపు సూనరాజములు. చెప్పినవి పట్టిమాటలుగావు; అనూనములయిన మంత్రములు. కాఁబట్టి యిన్నిటికూడికవలన ఘటిల్లు శుభసిద్ధి 'అమూల్యమే' కావలయును. అలం. శ్లేషము.

క. రారమ్మనఁ గోమలి కుచ, భారమ్మున నడుము వడఁకఁ బదకటకఝణ
తారమ్ము లెసఁగఁగుసుమా,సారమ్ములు కబరిఁదొరఁగఁ జనఁదివురుటయున్.

అ. రారమ్మ, అనఁ =అని పిలువఁగా, కోమలి=గిరిక, కుచభారమ్మునఁ, నడుమువడఁకఁ, పదకటకఝణతారమ్ములు = కాలి యందెల ఝణఝణధ్వనులు, ఎసఁగఁ =మీఱఁగా, కుసుమ ఆసారమ్ములు=పువ్వుల సోనలు, కబరిఁ =కొప్పునుండి, దొరఁగఁ =రాలఁగా, కొప్పులోఁదుఱిమిన పువ్వులు దొరుఁగఁగానను ట, చనఁ ,తివురుటయుఁ =ఉంకింపఁగా, ఇందు ద్వ్యక్షరాసము. 'హంసకః పాదకటకః' అమ.

చ. నెనరునఁ జేయివట్టి తరు ణీ ధరణీసరణీపురందరుం
డనుపక పోవు నెట్లు తగ నీ వా నగ వాఱిడిఁ బెట్ట నంచు జ
వ్వనిఁ జెలు లెల్ల నిల్పి మహి నీ వల్లభ మా చెలిమోఁది ప్రేమ నీ
మనమునఁ బాయకుండు మని నీ మానినిఁ దోడ్కొని పోవు నంతటన్. 74

అ. చెలులెల్లఁ =చెలికత్తెలందఱును, నెనరునఁ =మక్కువతో, చేయివట్టి=చేతినిబట్టుకొని, తరుణీ, ధరణీసరణీపురందరుండు=భూమిత్రోవను దేవేంద్రుఁడు-భూదేవేంద్రుఁడయిన వసురాజు, భూమికి రాజనక·దేవేంద్రుఁ డనుటచే నతని యాధిపత్యపుఁబెంపు నత్యంతపూజ్యత్వముయొక్క సొంపును ధ్వనితములు. ఎంతో గొప్ప యేలిక, ఎంతో పూజ్యుఁడు. దీనిచేత తత్సాన్నిధ్యమిత్వమును తదారాధ్యత్వమును మీఁదు మిక్కిలి స్ఫురించెడిని. ఇట్టివాఁడు, అనుపక = సెలవునిచ్చిపంపకుండఁగా, పోవుట ఎట్లు=ఎట్లుపోవచ్చును, నగవు ఆఱిడిఁ పెట్టఁ తగవా=నవ్వులాటయు, నిందయుఁ బెట్టుట న్యాయమా, అంచుఁ , జవ్వనిఁ =గిరికాదేవిని, నిల్పి=పోనీయక ఆఁగి, మహివల్లభ=రాజా,

మాచెలిమీఁది ప్రేమ నీమనమునఁ పాయక ఉండుము, అని, పల్కి-, మానిఁ, తోడ్కొనిపోవు నంతటఁ=తోడుకొని పోవుచుండఁగా. నెనరనఁగా ప్రేమ యనుటకు—

'పేర్మి యర్మిలి మక్కువ ♦ కూర్మి నెమ్మి, నెనరు గాదిలి గారాము ♦ నెయ్యమింపు
ప్రేముడి యనుఁగు ముద్దనఁ ♦ బ్రియమునకును, నామధేయంబులు' ఆంధ్రనామశేషము.

దీనికి ముందరి పద్యముతో నన్వయము.

మ. శతపత్రేక్షణ వెంటనంటినవసుశ్శ్రీ పాలకాలోకముం
బ్రతిరోధింపఁగ జాలదయ్యె భవన శ్రాంతోరుకాంతారవే
ల్లితవల్లీవలయంబు తచ్చికురపా శ్శీనీరదాళీ మిళ
న్నృతికేళీరతకేకిలోకగరుదు శ్శీన్మీలన్నరుల్లోలమై. 75

అ. శతపత్రేక్షణఁ=తామరలేకులవంటి కన్నులుగల గిరికాదేవిని, వెంటనంటిన వసు శ్శ్రీపాలక ఆలోకముఁ=వెనుదగిలిన వసురాజుచూపును, భవన...వలయంబు-భవన=గిరికమణి మందిరముయొక్క, శ్రాంత=దాపటి, కాంతార=తోఁపునందు, వేల్లిత=వంకరలయిన-వక్రములుగా పెనఁచుకొన్న, 'వేల్లితం వక్ర మిత్యపి, (పెనఁచుకొనుటకు 'వేల్లదేలాలతావలయంబగు మల యంబునఁ' మనుచరిత్రము) వల్లీవలయంబు=తీఁగలగుంపు,వలయశబ్దముచే చుట్టలుచుట్టలుగాఁగాని చుట్టువలయాకారముగాఁగాని పెనఁచుకొనియున్న తీవజొంపములనుట, తత్...లోలమై-తత్=ఆ గిరికయొక్క, చికురపాళీ=తలవెండ్రుకల గుంపనెడు, నీరద+ఆళీ=మబ్బులబంతితోడ, మిళత్=కూడుకొనుచున్న, నృతికేళీరత=నర్తన క్రీడయందలి రతిగల-ఆతలవెండ్రుకలగుంపును జూడఁగానే మబ్బులని యుల్లాసముతో పురివిచ్చి యాడుచున్నయనుట, కేకిలోక=నెమిలికదుపుయొక్క, గరుత్=ఱెక్కలనుండి, ఉన్మీలత్=నిగుడుచున్న, మరుత్=గాలిచేత, లోలమై=కదలుచున్నవై, ప్రతిరోధింపఁగఁ=అడ్డగింపఁగా, చాలదయ్యెను.

గిరికమణిమందిరముదాపునఁబెద్దతోఁపుగలదు.అందు'వేల్లితవల్లీవలయంబు'చుట్టును తీఁగలుచుట్టలు చుట్టలుగాజొంపముగొనియున్నవి. అట్టిది, రాజుదృష్టినడ్డపడక సాగనిచ్చునా? కానరాజు చూపునకు మిక్కిలియు నడ్డముగలుగవలయును. అయినను గిరికన్నులనైన కురులు మబ్బులనిభ్రమించి నెమిళ్లు గుంపులు పురులువిచ్చి యాడఁగా నా ఱెక్కలగాడ్పులచేనవి యిటునటు నల్లలాడుచు సందిచ్చు చుండెను గాన యా తెఱపి మూలమున రాజుచూ పడ్డువడక గిరికవెంట సాగుచునే యుండుననుట. అలం. సమాధి. భ్రాంతిమంతము వ్యంగ్యము.

కాంతారము 'ఊరు'వైనది, అందలి తీఁగలో అక్కడనిక్కడఁగాక ('వ్రేల్లిత' 'వలయము') చుట్టలుగాఁబెనఁచుకొని జొంపముగొనియున్నవి. కావునచే చూపెంతమాత్రమును సాగనీయదు. తీఁగలచాలు పొడుగునకు సందులిచ్చుచుండుటకు ఒకటిరెండు నెమిళ్లు ఱెక్కలగాడ్పుచాలదు. కాన (లోకము)-తీఁగచాలుపొడుగునను నెమిళ్లు పెక్కులుండుటచే నందందువానిగాడ్పులచేచెదరిసందులు గలుగుటయుఁ దన్మూలమున చూపు పయిపయి సాగుటయు.పురివిచ్చియాడుటయు 'కేళీరతము' చేత- అనఁగా మిక్కిలి యుబ్బగలిగి నిబ్బరముగాఁ బురివిచ్చియాడుట; దానిచే తీఁగలు పాయదీయునంత గాడ్పులుపుట్టుటయు. చికురపాళీ నీరదాళిని దూరమునఁజూచికాదు,'మిళత్' తారసించినచోటులం దెల్లఁ జూచినంతనే పురివిచ్చియాడుటచేతనే నాచోటులందెల్లఁ దీఁగలు పాయవిడుచుచుండుటం బట్టి చూపు వెంబడింపఁజాలినది. చికురాది నీలవస్తువులను జూచి మేఘభ్రాంతిని నెమిళ్లు పొందుట-

'యాం దృష్ట్వా యమునాం పిపాసు రనిశం వ్యూహో గవాం గాహతే,
విద్యుత్వానితి నీలకణ్ఠనివహో యాం ద్రష్టు ముత్కణ్ఠతే।

ఉత్తంసాయ తమాలపల్లవ మితి చ్ఛిన్దన్తి యాం గోపికాః
కాన్తిః కాలియశాసనస్య వపుషః సా పావనీ పాతు నః' (కృష్ణకర్ణామృతము ౩-౩)

చ. వనతరువల్లికాకుసుమ గ వాసన లొల్లక శైలకన్యకా
ఘనఘనవేణికాభరము గ కవ్వనితావికిఁ జిక్కఁ మోఁయుచుఁ
వెనుచనియెఁ ద్విరేఫములు గ వేమఱు భావివియోగచింతచే
వనరుచు వెంటఁబోవు మహి గ వల్లభచూపుల ప్రోవులో యనన్. 76

అ. ద్విరేఫములు=తుమ్మెదలు, వన...నల్-అడవియందలి చెట్లయొక్కయు తీఁగలయొక్కయు పువ్వులందలి తావులను, ఒల్లక=ఇచ్చగింపక, శైల...తావికిఁ-శైలకన్యకా=గిరికయొక్క, ఘన=మేఘమువంటిదియు, ఘన=గొప్పదియునగు, వేణికాభరము=దట్టంపుజడయొక్క, కవ్వనితావికిఁ, చిక్కఁ=వశమై, మోయుచుఁ=ఝుంకారమునేయుచు, వెనుచనియెఁ=వెంటనంటిపోయెను-ఎట్లనిన వేమఱుఁ=మాటికి, భావివియోగచింతచేఁ=మీఁదఁగలుగఁబోవు ఎడఁబాటువలని విచారముచేత, వనరుచుఁ=విలపించుచు, వెంటఁబోవు=గిరికను వెంబడించిపోవుచున్న, మహివల్లభ చూపుల ప్రోవులో యనఁ=రాజుయొక్క చూడ్కులరాసులో యనునట్లు, వెనుచనియెనని సంబంధము.

వనతరువల్లికాకుసుమముల 'వాసనలు' వట్టివి. గిరిక వేణికాభరము తావియో 'కమ్మని'ది. కావునఁ దుమ్మెదలు వెనుదగులుట. ప్రోయుచుఁ వెనుచనుతుమ్మెదలు, వనరుచు వెఁటఁబోవు రాజు చూపులవలెనున్నవి. తుమ్మెదల ప్రోయుటను చూపుల వనరుటఁగాఁ బోలికి. తుమ్మెదలు 'వేమఱు' వెనుచనుటచే వెంటఁబోవు రాజుచూపులు 'ప్రోవు'లుగ నుండెను. ఇట భావివియోగమనఁగా కలయకమునుపటి వియోగముగాన యభిలాష మనెడు విప్రలంభశృంగారము. అలం. ఉత్ప్రేక్ష.

చ. కలయకమున్న రాగమధి ♦ కంబగునే నభిలాష మిద్ధముం
గలసినమీఁదఁ బాయుట త ♦ గఁ విరహంబు నిజేశుఁ డొండు తొ
య్యలిఁ గవయంగ నవ్వనిత ♦ యబ్బుట యార్ష్య విదేశవాసు లై
నిలుచుట దాఁ బవాసము గ ♦ ణింపఁగ నిన్నియు విప్రలంభముల్. (నరసభూపాలీయము)

తే. ఆళిహస్తావలంబనం గ బడర నడచు, కన్యఁ దదధీనవృత్తి నై గకాంచునట్టి
వసుపతి నిరంతరాలోక గ నైభవంబు, సాగనీదయ్యెఁ దన్నీటిగొజడి గడంగి. 77

అ. ఇట రాజుదృష్టిపరముగాను సూర్యతేజఃపరముగాను నర్థద్వయము. ఆళిహస్తావలంబనంబు=చెలికత్తియకైదండ, అడరఁ=ఒప్పఁగా, నడచుకన్యఁ=నడచిపోవుచున్న గిరికాదేవి నని యర్థము. ('ఉత్తరాయాం త్రయఃపాదాః హస్తచిత్రార్ధం కన్యా' అనియున్నది గనుక హస్తనక్షత్రముయొక్క అవలంబనముతో వర్తించు కన్యారాశినని యర్థాంతరము) తదధీనవృత్తియై=ఆ గిరికకు లోనయిన (మనో) వ్యాపారముగలవాఁడై, కాంచునట్టి వసుపతినిరంతర ఆలోకనైభవంబుఁ= చూచుచున్న వసురాజు ఎడతెగనిచూపుల పెంపుసొంపుననియర్థము. (కన్యారాశిలోనయినవ్యాపారముగలవాఁడై ప్రాపించుచున్న సూర్యునియొక్క యెడతెగని కాంతిసంపదనని యర్థాంతరము) కన్నీటిజడి=ముసరువలె తొరుఁగుకన్నీరు, కడఁగి = అతిశయించి, సాఁగనీదయ్యెఁ = నిగుడనీయక పోయెను-ముసరువాన నిగుడనీయ దయ్యెనని యర్థాంతరము. చెలికైదండగొని గిరిక పోవుచుండఁగా వసురాజుబిడయందుఁ దగులుకొని యెడతెగక చూపులు నిగుడ్పఁగా నింతలో కన్నీరు జడివలె

గ్రమ్మి దాని నడ్డగించెనని యర్థము. సూర్యుఁడు కన్యారాశియందు హస్తనక్షత్రమును బొందఁగా ముసరుపట్టి వాన గురియఁగా సెండఁగాయ దయ్యెనని యర్థాంతరము. అలం. శ్లేషము.

పసుపతి 'ఆలోకము' అప్పపాటు తెఱపినిగూడ తాళదుగాన 'నిరంతరంబు'. 'వైభవ' మేమి? పయింబయి పెల్లుల్ల సిల్లు సొంపు. ఈనిరంతరత్వ వైభవములకు హేతువేమి? 'తదధీనవృత్తి'. 'పట్టి' యాలోకమేని 'కన్నీరు' మాత్రమే నిలుపును. 'ఆలోకముయొక్క వైభవము'నకు కన్నీటి యొక్క 'జడి'యె నిలుపఁగావలయును. ఆలోకము అప్పుడప్పుడుగాక 'ఎడతెగని'దగుటచే దాని నాపుటకు 'కన్నీరు'ను వట్టివానగాక ముసరుపట్టిన జడి కావలయును. ఇట రాజునకు అశ్రుసముద్గమ ముచే సాత్త్వికభావోదయము తెలియునది.

'సంతోష రోష దుఃఖా, క్రాంతస్వాంతులకుఁ బొడము ♦ కన్నులనీళ్లం
జింతింప నశ్రులని వ, ర్ణింతురు భావవిదులగు మఁనీషులు కృతులన్.' అని తల్లక్షణము.

చ. కలికియు నా నృపాలకునిఁ గ్రమ్మఱఁ జూచుచు నేఁగె నేర్పుతో
నలఘుపదాంగద ధ్వనికి నంచలు మూఁగిన నిల్చి నెయ్యపుం
జెలువలఁగూడఁ బిల్చుగతిఁ జిల్కకుఁ బార్శ్వలతాంచలంబులన్
ఫలము దెమల్చురీతి నళి పంక్తికి మోము మలంచుకైవడిన్. 78

అ. కలికియు=గిరికయు, అలఘుపద అంగదధ్వనికిన్=గొప్పదయిన కాలియందెలధ్వనికి, అంచలు, మూఁగినన్=(తమజాతిహంసల రవళియని భ్రమసి) ముసరుకొనఁగా, నిల్చి, నెయ్యపుం జెలువలన్=ప్రియసఖులను, కూడన్ పిల్చుగతిన్=కలసిరమ్మని పిలుచుతీరుగాను, చిల్కకున్=(చేత వ్రాలినపెంపుడు) చిలుకకు, పార్శ్వలత + అంచలంబులన్=ప్రక్కలనున్న కొమ్మలయందు, ఫలమున్=పండును, తెమల్చురీతిన్=కోయునట్లుగాను, అళిపంక్తికిన్=(తామరవాసనచే తమ్మి యని భ్రమసి పయినివ్రాలునట్టి) తుమ్మెదలచాలునకు, మోము, మలంచుకైవడిన్=త్రిప్పినట్లుగాను, అనఁగా నిట్టినెపములనుబన్ని యనుట, ఆ నృపాలకునిన్=ఆరాజును, నేర్పుతోన్=తిరిగిచూచుటకై యిట్టినెపములను బన్ని నేరుపుతో, క్రమ్మఱన్=తిరిగి, చూచుచున్, ఏఁగెన్=పోయెను.

కాలియందెలధ్వని 'అలఘు' వగుటచే ఒక యంచగాక 'అంచలు' మూఁగుటయు దానిచే నిలుచుటయు. అంచలు పోనీక యూఁగుటచే చెలులనుగూడ రమ్మనిపిలుచుటకై తిరుగుట, చిలుకకు నెదుటనున్న కొమ్మలందుఁగాక ప్రక్కవాటుకొమ్మలందుఁ బండుగోయుటకై తిరుగుట, తుమ్మెదలు కొన్నిగాక పంక్తులుగా ముసరుటచే మోము త్రిప్పకొనుటకై తిరుగుట-ఇవియె నేర్పుతోఁ గ్రమ్మఱఁజూచుటలు.

ఉ. ఆ నగరాజభేదియును గా నానఁగరాని మనోరథంబుతో
మానిని నాత్మనిల్పి ధృతి గా మాని నిరంతరబాష్పవారిఁ గ
న్నోనల నాని మానికపుఁ గోనలలో నెలమావికానలో
నా ననవిల్తుఁ డేఁప నలిగినా నన యేఁగినజాడ నేఁగుచున్. 79

అ. ఆ నగరాజభేదియును=కొండలమిన్నయైన కోలాహలుని భేదించిన యా రాజును, ఆనఁగ రాని మనోరథంబుతోన్=తాళఁగూడని యభిలాషతోడ, మానినిన్, ఆత్మన్=మనస్సునందు, నిల్పి=నెలకొలిపి, ధృతిమాని=ధైర్యమడిగవిడిచి, నిరంతరబాష్పవారిన్=ఎడతెగని కన్నీటిని, కన్నోనలన్=కంటికొలకులందు, ఆని=ఆఁగఁబట్టి, మానికపుఁగోనలలోన్=మణిమయములయినచటియలలోను, ఎల

మావికానలోక=లేతమామిడివనములోను, ఆ, ననవిల్తుఁడు=మన్మథుఁడు, ఏఁపక = కారింపఁగా, నలినానన=తామరవంటి నెమ్మొగముగల గిరిక, ఏఁగినజాడక ఏఁగుచుక=పోయినత్రోవ వెంటనే పోవుచునని ముందరిపద్యములో నన్వయము. రాజు ధృతి కుపమానమగు నగరాజును భేదించినవాఁడే. అట్టి దిట్ట మనస్సును భేదించి ధృతి మానిపిన నాయిక యక్కజంపుఁ జక్కఁదన మేమని చెప్ప. కొండలందలి కోనలు మొదలగునవి శృంగార విహారస్థానములుగాన మన్మథోద్దీపకములు.

'నెత్తమ్ము లే కొండనెత్తమ్ములం దాడు విద్యాధరీకోటి విటులతోడ' (మనుచరిత్ర)
'చఱులఁ గ్రీడించు కిన్నరచయముఁ గలిగి' (భాగవత. ౮ స్కం.)

అందును మానికపుఁగోనలు. కానయో యెలమావిది. ఎలమావియు మారోద్దీపకము.

'మాకందాంకురచ్ఛాయకుం దొలఁగుం గొమ్మ మనోభవానలశిఖాదోదూయమానాంగియై'(భాగ-దశ)
'ఒక యెలమావినీడ మరుఁడో యనఁగా నరుఁ డుండె నయ్యెడన్' (విజయవిలాసము)

అట్టికోనలును ఇట్టికానయు మరుఁ డేఁపనీకుండనిచ్చునా. గిరిక పోయినజాడఁ బోవుటకు అది 'నలినానన'-తామరపలె కొమరుచూప దానిముద్దుమొగము లాగుచున్నది. ధృతిమానుటకు చిహ్నము 'బాష్పవారి' గ్రమ్ముట. అయిననది సమూలముగా భిన్నముగానందున కన్గోనలందుదాఁగుటకలిగినది. 'మానిని నాత్మనిల్వి' అనుటచే రాజునకు ద్వితీయావస్థయగు మనస్సంగ మారంభించుట తెలియునది.

సీ. కాఁబోలు నివి బాలకమ నీయపదలీల, లిచటఁ బల్లవజాల మినుమడించెఁ
గాఁబోలు నివి బోటి మగనుఁగొన్నవనవాటి, నిచట భృంగీకోటి రుచులునెఱసెఁ
గాఁబోలు నీవంకఁ గలికి పల్కిన పొంక, మిచటఁ దేనియ వంక లింక కొదవెఁ
గాఁబోలు నీచాయఁ గాంత నవ్వినచాయ,లిచట సూననికాయమింపు మెఱసెఁ
తే. జూచి తె వయస్య యనుచు న శోక తిలక, కర్ణికార నమేరు సం ఘాతలతల
నలరు నారామసరణిలో నరసి యరసి, సరసిజాననఁ గానక సంభ్రమించి. 80

అ. ఇవి=ఈకనఁబడునట్టివి, బాలకమనీయపదలీలలు=గిరికయొక్క సొగసయిన యడుగుల విలాసములు, కాఁబోలును, ఏలనఁగా నిచ్చట, పల్లవజాలము=చిగురుటాకులగుంపు, ఇనుమడించెఁ = రెట్టించెను, గిరిక యడుగులు చిగురుటాకులవంటివి గనుక అవిగూడఁ గలియఁగాఁ జిగు ల్గినుమడించిన వనుట. (దీనిగీతియందు 'అశోక తిలక కర్ణికార నమేరు సంఘాతలతల, నలరునారామసరణిలో' ననుటచేఁ గ్రమముగా నీచరణమందు పాదవిన్యాసరూపదోహదముచేత నశోకము చిగిరించుట వలనఁ జిగు ల్గినుమడించెనని భావము.) ఇది, కనుఁగొన్నవనవాటి = చూచినతోఁపులచాలు, కాఁబోలుఁ, ఏలనఁగా, నిచట, భృంగీకోటి=ఆఁడుతుమ్మెదల గుంపులయొక్క,రుచులు=కాంతులు, నెరసెఁ =నిండెను. గిరిక చూపులు తుమ్మెదలవంటివి గనుక వాని రుచులుగూడి యిచట నాఁడు తుమ్మెదలరుచులు మఱింత నిండారెననుట. (ఈచరణమందు తిలకవృక్షములు వీక్షణరూపదోహదము చేత చిగుర్పఁగా నందులకుఁ దుమ్మెదలు గుంపులుగొని మూఁగిన వని భావము.) ఈవంక = ఈ ప్రక్కను, కలికిపల్కినపొంకము=గిరిక మాటలాడినపొందు, కాఁబోలును, ఏలనఁగా, ఇచటఁ, తేనియవంకలు=పూఁదేనెకాలువలు, ఇంకక, ఒదవెఁ =ఇగిరిపోకయొప్పుచున్నవి. గిరిక పలుకులును దేనియలవంటివిగనుక వానినిగూడి పూఁదేనెకాలువలు తేనెనిండుగాఁబడసినవనుట. (ఇందు కొండ గోగుచెట్లు సల్లాపరూప దోహదముచేతఁ బూచి పూఁదేనెలు మిక్కిలియు వెల్లిగొన్నవనిభావము.) ఈ చాయఁ =ఈవైపున, కాంత, నవ్వినచాయలు = నవ్వినజాడలు, కాఁబోలుఁ, ఏలనఁగా, ఇచటఁ, సూననికాయము=పువ్వులగుంపు, ఇంపుమెఱసెఁ =సొంపుగా నుల్లసిలినది. అనఁగా గిరిక

నవ్వులును పువ్వులవంటివి గావున వానివలన నిక్కడి పూజొంపము లింపుగులుకుచున్న వనుట. (ఇందు పొన్నచెట్లు హసనరూపదోహదముచేత పుష్పించిన వని భావము.) సామాన్యముగాఁ బువ్వులు తెల్లనివిగా గ్రహించుట కవిసమయము.

'సామాన్యగ్రహణే వారిముచాం కృష్ణత్వమేవ హి।
రక్తత్వమేవ రత్నానాం పుష్పాణాం శౌక్ల్యమేవ చ॥' (కావ్యకల్పలత)

వయస్య=చెలికాఁడా, చూచితే=చూచితివా, అనుచుక, అశోక తిలక కర్ణికార నమేరు సంఘాతలతలక=అశోకము బొట్టుగు కొండగోఁగు సురపొన్న యనువాని సమూహములయొక్క కొమ్మలచేత, అలరు=ఒప్పుచున్న, ఆరామసరణిలోక=తోఁటదారియందు, అరసి అరసి = వెదకి వెదకి, సరసిజాననక=గిరికను, కానక, సంభ్రమించి = తొందరపడి. ముందరి పద్యముతో నన్వయము. ఇందు పెద్దపాదముల త్రిప్రాసమును అనుప్రాసమును జెప్పంబడినవి. అలం. అనుమానము.

చ. కళికలు లేఁజిగుళ్లు నవ కేకంపుటనంటులు కప్పురంపుఁ ది
ప్పలు ననగుత్తులుక లతలుఁ కే బద్మములుక సమదాళిజాలముల్
వెలయ మనోజరాజభుజ కే వీర్య మవార్య మొనర్చు కానలోఁ
గలయఁ జరించు భూపతికిఁ కే గన్నియరూపమె తోఁచు నెల్లెడన్. 81

అ. కళికలు=పూమొగ్గలును, లేఁజిగుళ్లు=లేఁతచిగురుటాకులును, నవకంపుటనంటులు = లేఁతలయిన యరఁటులును, కప్పురంపు తిప్పలు=కర్పూరపుఁ దిప్పలును, ననగుత్తులుక = పూగుత్తులును, లతలుక=తీఁగలును, పద్మములుక=తామరలును, సమద+అళిజాలముల్=మత్తిల్లినతుమ్మెదగుంపులును, వెలయక=ఒప్పుచుండఁగా, మనోజరాజభుజవీర్యము=మన్మథుఁడనెడి రాజుయొక్క బాహుపరాక్రమమును, అవార్యము=నివారింపరానిదిగా, ఒనర్చు కానలోక = చేయుచున్న వనమందు, కలయక=అంతటను, చరించు భూపతికిక = తిరుగుచున్న రాజునకు, ఎల్లెడక = ఏస్థలమందును, కన్నియరూపమె, తోఁచుక.

ఇందు వనమునఁగల పూమొగ్గలు చిగుళ్లు మొదలయిన యుపమానములచేత గిరికాదేవి గోళ్లు అడుగులు మొదలయిన యుపమేయములు స్ఫురించుచున్నవి. కనుకనే 'ఎల్లెడక కన్నియరూపమె తోఁచుట'. ఇవన్నియు దానువలచిన కన్నియ యా యా సుందరావయములను దోఁపించుటచే మనోజరాజభుజవీర్య మొనర్చుచున్నవి. అవి కన్నియరూపును దలఁపించుటగాదు;కన్నులయెదుటఁ దోఁపించునంత మిక్కుటమయిన యుద్దీపనము గలిగించుటచే మన్మథుని భుజవీర్య మవార్యమయ్యె. భుజవీర్యముగలవాఁడు రాజుగానుండిన అంతకువన్నె, కాన మన్మథుఁడు 'మనోజరాజు' అనఁబడెను.

సీ. కనుఁగొంటి లతకూన కే నని డాయుఁగాకున్న, నభినవతరలతా కే వాప్తిదెలుపుఁ
గంటిఁ బద్మిని నని కే గమకించుఁ గాకున్నఁ, బరితాపగరిమఁ దా కే మరలఁజూచుఁ
జూచితిఁ గొమ్మనం కే చు నటించుఁ గాకున్న, నలయు శాఖోపశా కే ఖానురక్తిఁ
దమిఁ జూడఁగంటి నూకేతనరంభ నని యేఁగుఁ,గాకున్నఁ గదలిచెం కేగటభ్రమించు
తే. నయ్యెడ ననంగశరశర కే వ్యాంతరంగ, కలితభావతరంగముల్ కే గప్పికొనఁగ
విభుఁడుచెలిప్రేమాలనా త్మీయకేవిభ్రమములు, దేటపడకుండ నేర్పునకేమాటుపఱుచు.

అ. విభుఁడు=రాజు, లతకూనక=కన్నెపడుచును, (లేతతీఁగను) కనుఁగొంటిని, అని, డాయుక=దగ్గఱకుఁబోవును. కాకున్నక=కన్నెగానియెడ, (సఖునికిఁ దన విభ్రాంతి తెలియు

కుండుటకై) అభినవతర లతా అవాప్తిక=మిక్కిలి క్రొత్తదయిన యొక తీఁగను బొందుటను, తెలుపు నని యర్థము-గిరిక ను లతకూన కనఁబడిన దని చెప్పి యది కనఁబడక పోఁగా తనభ్రమ గప్పిపుచ్చు టకై లతకూనయనుటకు లేఁతతీఁగయనియు నర్థముగాన లేఁత తీఁగను జూచితినని తాను చెప్పినట్లు సఖుఁడు గ్రహించుటకై యొక లేఁత తీఁగను బట్టుననియర్థము—క్రొత్తయైన చాంచల్యముయొక్క (దిటలేమియొక్క) ప్రాప్తిని దెలియఁజేయునని యర్థాంతరము. తరలత అనఁగా చంచలత.

పద్మినిక=పద్మినీజాతిస్త్రీయైన గిరిక ను (తామరతీఁగెననియు), కంటి నని, గమకించుక = ఉత్సహించును, కాకున్నక=అట్లుగిరిక కాకపోఁగా, పరితాపగరిమక=తుందుడుకుయొక్క పెల్లిద ముతో, తామరలక=తామరతీఁగలను, చూచును-అనఁగా తామరతీఁగల పైపుచూచిన వానివలెఁ గనఁబడునని యర్థము-పరితాపాతిశయముచేత, తాక=తాను, మరలఁజూచును=తిరుగఁ జూచునని యర్థాంతరము.

కొమ్మను=చెలువను-గిరిక ను (చెట్టుకొమ్మననియును), చూచితిని అంచుక, నటించుక = ఆడును. కాకున్నక=గిరిక కాకపోఁగా, శాఖ=కొమ్మలయొక్కయు, ఉపశాఖ = కొమ్మలందలి కొమ్మలయొక్కయు, అనురక్తిక=అనురాగముచేత, అలయుక=అలఁత నొందును. అనఁగా కొమ్మ లను బట్టి విడుచుటయందలి రక్తిచే అలసినవానివలెఁ గనుపట్టునని యర్థము. శాఖోపశాఖముగా (ఒకటిపయి నొకటిగా) నున్న యనురాగముచేత-అనఁగా పలువగలుగా పుట్టుచున్న యనురక్తిచేత అలయునని యర్థాంతరము.

నూతనరంభక=క్రొత్తరంభను - రంభవంటి గిరిక ను - (క్రొత్తయరఁటిచెట్టుననియును), కంటిని, అనుచుక, తమిక=ఆసక్తితో, ఏఁగును = పోవును, కాకున్నక=గిరిక కానిచో, కదలి, చెంగటిక=అరఁటిచెట్టుదాపున, భ్రమించుక = తిరుగును - వేఁడుకకై యరఁటిచెట్టు దాపున గ్రుమ్మరుచున్నవానివలెఁ జూపట్టునని యర్థము. కదలి=చలించి, చెంగటిక=దాపున, భ్రమించు నని యర్థాంతరము.

అయ్యెడక=గిరిక కనుపట్టకున్న యా సమయమందు, అనంగ...రంగముల్—అనంగశర= మదనుని బాణములకు, శరవ్య=గుటియైన, అంతరంగ=మనస్సునందు—అనఁగా మనస్సునందలి రతి యనెడు స్థాయిభావమునందు, కలిత=కూడుకొన్న, భావతరంగములు=సంచారిభావ పరంపరలు—(లేక భావతరంగములు=సంచారిభావము లనెడి యలలని రూపకముగా గ్రహించినచో నిందులకను గుణముగా, అంతరంగమనెడి సముద్రమని మఱియొక రూపకము జేసికొనవచ్చును. ఎట్లనఁగా—

'మజ్జన్తశ్చ నిమజ్జన్తః కల్లోలాశ్చ యథార్ణవే ।
తస్యోత్కర్షం వితన్వన్తి యాన్తి తద్రూపతామపి ॥
తథా స్థాయిని నిర్మగ్నా ఉన్మగ్నా వ్యభిచారిణః ।
పుష్యన్తి స్థాయినం స్థాస్నో తత్ర యాన్తి రసాత్మతామ్॥'

అని స్థాయిభావమునకు సముద్రసామ్యమును, సంచారిభావమునకుఁ దరంగసామ్యమును జెప్పఁబడినది గనుక నీ పద్యమందు మూఁడు సంచారిభావములు చెప్పినాఁడు. అవి యెవ్వియనిన—గిరికాదేవిని జూచితినని డాయఁబోవుట ఉన్మాదము—'ఉన్మాదస్తుల్యవస్తుత్వం చేతనాచేతనేష్వపి'.భ్రాంతిని మఱుఁగుపుచ్చుట అవహిత్థయను సంచారి—'హర్షాద్యాకారసంగుప్తి రవహిత్థేతి కథ్యతే' - తరలత్వము మొదలయిన నాలుగును చాపలమనెడు సంచారి. 'చాపలం త్వనవస్థానం రాగద్వేషాది సంభవమ్')-ఇట్టిసంచారిభావములు. కప్పికొనఁగక=క్రమ్ముకోఁగా, చెలిమోలక = ప్రియసఖుని

యెదుట, ఆత్మీయవిభ్రమము=తనయొక్క విభ్రాంతి వికారములు, తేటపడకుండన్ = తెలియనట్లుగా, నేర్పునన్, మాటుపఱుచున్ = మఱుఁగుచేయును.

ఇందు గిరిక, లేఁతతీఁగవలెను, తామరతీఁగవలెను, పూరెమ్మవలెను, లేఁతయరఁటి బోదివలెను, లేఁతదనమును, మెత్తఁదనమును, పచ్చఁదనము నను గుణములంబట్టి వెలయుటచే నయ్యవి గిరికమేనుగా రాజు బ్రమయుటఁ దెలియునది. మఱి 'లతకూన' మొదలగు నర్థద్వ్యయముగల పదములను సంతరించి యొక్కొక్క యర్థము గిరికాపరముగా హావణించి మఱియొక యర్థముచేఁ దన భ్రాంతిగోపనమును జేయుటయే కాక యీ రెండర్థములకును బొసఁగునట్లుగా 'అభినవతరలతావాప్తి' ఇత్యాదులను పాదముల రెండవసగములందు తాను బొందుపఱిచి కవి యపూర్వశబ్దసంధానవైచిత్రియు నర్థఘటనాచమత్కృతియు నిరుపమానముగా వెలయించుట తెలియునది. అలం. శ్లేషాను ప్రాణితమైనయుక్తి.

శా. ఆ రామామణి మోఁది ప్రేమమున నిం ట్లారామసీమాసరో
వారంబుల్ దిలకించి యందు నతి దుం ర్వారంబులై మీఱు భృం
గారావంబులచే ననంగరుజ, పొం గారం గురంగాక్షిశృం
గారాగారముఁ జేరి తాల్మి నిలుపం గా రాక గారాముసన్. 83

అ. ఆ రామామణిమోఁది ప్రేమమునన్ =ఆ యన్నులమిన్నమోఁద యనురాగముచేత, ఇట్లు, ఆరామసీమాసరోవారంబుల్ =తోఁటయందలి చోట్లయు, కొలంకులయు, సమూహములను-తోఁటయందుఁ బెక్కుచోట్లను పెక్కుకొలంకులను, తిలకించి = విమర్శించిచూచి, అందున్ = ఆచోట్లయందు, అతిదుర్వారంబులై =మిక్కిలియు భరింపరానివై, మీఱు = అతిశయించుచున్న, భృంగ ఆరావంబులచే=తుమ్మెదల ఝుంకారధ్వనులచేత, అనంగరుజ=మన్మథవ్యాధి - (అనఁగా మరులు) పొంగారన్ =ఉబుకుచుండఁగా-మిక్కుటమగుచుండఁగా, కురంగాక్షీ శృంగార+అగారమున్ = లేడికన్నులవంటి కన్నులుగల గిరికసింగారపు ఇంటిని, చేరి=మరలఁజేరి, తాల్మి=దిటము, నిలుపఁగాన్ రాక, గారామునన్ =ప్రేమచేత, ముందరిపద్యముతో నన్వయము. (ఇందు అనంగరుజ యనఁగా వ్యాధియు నెడు సంచారిభావము.

'మనస్తాపాద్యభిభవో జ్వరాది ర్వ్యాధి రిష్యతే.'

ప్రేమమునకు హేతువు 'రామామణి'. తోఁటలు కొలంకులను దిరుగఁగాఁ దుమ్మెదల రొదలచే మరులు పయిపయిం బొదలె. కాన గిరికయుండిన మణిమందిరమునకే మరలి రాక. విరహులకుఁ బ్రియురాలు మెలఁగినపట్లు ననుభవించిన వస్తువులు నతిభోగ్యములును, ఒకింత ఆప్యాయనములును. శాకుంతలమున శకుంతల యుండిపోయిన పట్టునందు దుష్యంతుఁడు—

'తస్యాఃపుష్పమయీ శరీరలులితా శయ్యా శిలాయా మియం
క్లాన్తేన మన్మథలేఖ ఏష నలినీపత్రే నఖేన ర్పితః।
హస్తా దభ్రష్ట మిదం బిసాభరణమ్'

(శాకుంతలము)

అంబరంబుసొచ్చి, యీ నగరుచేసినదిగదా యదృష్టమనుచు. (విజయవిలాసము)

మ. అవనీనాథుఁడు పల్కుఁ జూచి తె వయం ర్స్యా యీ మణీధామ మీ
ధవళాశ్మీమణి యేఁగ శూన్యగతియై ర్తద్రూపచిత్రాహితో
త్సవ మేతన్మృదుగానగుంభితరసా ర్ద్రంబై తదీయాంగరా
గవరామోదము పూని మామకమనః ర్కంజాతముం బోలెడిన్. 84

అ. ఇందు మణిధామపరముగాను వసురాజు మనఃపరముగాను అర్థద్వయ మెఱుంగునది— అవనీనాథుఁడు=రాజు, పలుక్కఁ=ఇట్లని చెప్పుచున్నాఁడు. వయస్యా=చెలికాఁడా, ఈ మణిధామము=ఈ రత్నమయమయిన మందిరము, ఆ ధవళాక్షీమణి=ఆ తెలికన్నుల గిరిక, ఏఁగఁ=పోఁగానే, శూన్యగతియై=పాడుపడిన రీతిగలదై, తద్రూప..త్సవమై—తత్=ఆ గిరికయొక్క, రూప=ఆకృతిగా వ్రాయఁబడిన, చిత్ర=చిత్తరువుచేత, ఆహిత=పొందింపఁబడిన, ఉత్సవమై=కనుల పండువుగలదై, యని మణిమందిర పరము—(తత్=ఆ గిరికయొక్క, రూపచిత్ర=చిత్తరుబొమ్మవలె నిశ్చయముగా నిలిచియున్న రూపముచేత, ఆహిత=కూర్పఁబడిన, ఉత్సవమై=వేడుకగలదియై-నామనసునం దా గిరికరూపు చిత్రమువలెఁ దిరముగా నెలకొనియున్నదని రాజమనఃపరము.) త...ర్ద్రంబై—(మణిధామ)-తత్=దానియొక్క, మృదుగాన=మెత్తనిపాటచేత, గుంభిత=రచింపఁబడిన, రస=జలముచేత - పాటకుఁ గరఁగిన రత్నకందళములచేత ననుట, ఆర్ద్రంబై=తడుపఁబడినదై—(రాజమనస్సు) ఆ గిరిక, మెత్తనిపాటచేత నింపఁబడిన శృంగారరసముచేత స్తిమితమయి, తదీయ...మోదము - (మణిధామ) తదీయ=దానిదయిన, అంగరాగ=మైపూఁతయైన, వర=కుంకుమపువ్వుయొక్క ('వరం కాశ్మీరజం మతమ్' వి.) ఆమోదము=పరిమళమును, పూని=వహించి, (రాజమనస్సు) తదీయ=దానిదయిన, అంగ=అవయవములను గుతించిన, రాగ=అనురాగముచేఁ బుట్టిన, ఆమోదము=సంతోషమును, పూని, మామకమనఃకంజాతముఁ=నాహృదయకమలమును, పోలెడిఁ=పోలుచున్నది, చూచితే. అలం. శ్లేషానుప్రాణితమైన యుపమ.

ఇట మనఃపరమయిన యర్థమున శూన్యగతి యైనదనఁగా చింతయనెడు సంచారిభావమున కనుభావము. గిరికాస్వరూపమును మనస్సున నిశ్చలముగా నిలిపియుండుట చింతాఖ్యసంచారిభావము. గాన ముద్దీపనవిభావము. రసమనఁగాఁ బూర్ణమయిన శృంగారరసము. అంగ మాలంబనవిభావము. రాగము రతియనెడు స్థాయిభావము. ఆమోదమనఁగా శృంగారరసానుభావమయిన ప్రమోదము.

సీ. శుచివృత్తి నెన్నాళ్లు సేవచరించెనో తీర్థ, సంవాస మిచటి హంస్రవజంబు
సురసాలముల నెన్ని వరఫలంబులఁ జెంది, నిలిచెనో యిచటి రాచిలుకచాలు
సుమనోనురక్తి నెట్టి మహోసవంబుల, నందెనోయిచటి మత్తాలిసమితి
యదన నెంత తపంబుసేతుదివిూఅ నోఁచెనో, యిచటి గంధాంధబర్హిణగణంబు

తే.లతివ వెను వెంటఁదిరుగనట్టి బ్రాక్షిముద్దు, మోవి చవిగొనసతిమోముతావిగొనరఁ
గన్యఘనకంకణనినాదగర్జనలరఁ, గాంచెనని యుస్సురను మహీకాంతుఁడపుడు.

అ. ఇచటి, హంస్రవజంబు=హంసలసమూహము, శుచివృత్తిఁ=(శుచియనఁగా పరిశుద్ధమును గ్రీష్మర్తువును 'శుచి శుద్ధేఽనుపహతే శృంగారాషాఢయో స్సితే। గ్రీష్మే హుతవహేఽపిస్యా దుపధాశుద్ధమంత్రిణి' వి.) పరిశుద్ధమయిన వ్యాపారముతో, తీర్థసంవాసము=(తీర్థమనఁగా పుణ్యక్షేత్రమును జలమును) పుణ్యక్షేత్రవాసమును, ఎన్నాళ్లు, చేసెనోయని యర్థము. (గ్రీష్మసమయంపు ప్రవర్తనముచే కొలంకుల జలమందు వాసముసేయుచున్నదని భావము.)

ఇచటి, రాచిలుకచాలు=రాచిలుకలగుంపు, సురసాలములఁ=(సుర+సాలములనఁగా దేవతావృక్షములు-కల్పవృక్షములు. సు+రసాలములనఁగా మంచి తియ్యమామిడిచెట్లు) దేవతావృక్షముల వలన, వరఫలంబులఁ=వరరూపములయిన ఫలములను, ఎన్ని, చెంది, నిలిచెనోయని యర్థము. (మంచి తీయమామిడిచెట్లవలన మేలయినపండ్లను బొంది నిలుచుండునని భావము.)

ఇచటి, మత్తాలిసమితి=మదించిన తుమ్మెదలగుంపు, సుమనోనుర క్తిఁ - (సుమనఃశబ్దమునకు దేవతలును బువ్వులునర్థము.) దేవతలయందలి యనురాగముచేత, ఎట్టిమహాసవంబులఁ=(సవమనఁగా యజ్ఞము, ఆసవమనఁగా పూఁదేనె) ఎటువంటి మహాయజ్ఞములను, అందెనో=పొందెనో-ఆచరించెనో యని యర్థము. (సుమనోనుర క్తిఁ=పువ్వులందలి యాస క్తిచేత, ఎట్టి మహా+ఆసవంబులఁ అందెనో=ఎటువంటి పూఁదేనెలను బొందెనోయని భావము. 'యజ్ఞ స్సవోఽధ్వరో యాగఃʼ అ.)

ఇచటి, గంధాంధబర్హిణగణంబు=కావరముచే కన్నఁగానని నెమిళ్లగుంపు, అదనఁ=కాలమందు, ఎంత తపంబు - (తపమనఁగా తపస్సును గ్రీష్మర్తువును) ఎంతతపస్సు, తుదిమొగిఁ=తుదముట్టునట్టులుగా, నోఁచెనో=చేసెనోయని యర్థము. (తపంబుతుదిఁ=వేసవికడపలయైన వానకారునందు, మొగినోఁచెనో = అతిశయముగా నోఁచినవనిభావము. వర్షర్తువు నెమిళ్లకు ప్రీతికరము.)

ఇట్లు హంసాదులకు తీర్థసంవాసాది వ్రతనియమాది పుణ్యకర్మములు చెప్పనేలయనఁగా, అతివ వెనువెంటఁ=గిరిక వెంబడిని, తిరుగఁ=తిరుగుటకును, అబ్జాక్షి ముద్దుమోవి చవిగొనఁ=గిరికసొగసయిన పెదవిని రుచిఁజూచుటకును, సతిమోము తావిఁ+గొసరఁ=చెలిమొగము వాసనను వేఁడుటకును-కొసరననుటచే మాటిమాటికి వేఁడి యాస్వాదింపననుట. కన్యకనకంకణనినాదగర్జఁ అలరఁ=గిరికయొక్క గొప్పదయిన కంకణముల రవళియనెడు ఉఱుమువలన సంతోషించుటకును, కాంచెఁ=అర్హతవహించెను. అని, మహీకాంతుఁడు=రాజు, అపుడు, ఊస్సురనుఁ=ఊస్సురని నిట్టూర్పు పుచ్చెను. అంతటిభాగ్యము తాను నోఁచనందుల కని భావము.

ఇచట గిరిక నడ, మోవి, మోము తావి, కడియములరవళి యను వీనియందు వరుసగా తమజాతినడయనియు, ఎఱ్ఱనిపండనియు, తామరతావియనియు, ఉఱుమనియు భ్రాంతిగలుగుటచేత వరుసగా నాబిడను హంసలు మొదలయినవి అనుసరణము మొదలయినవానిని చేసెడినని తాత్పర్యము. అట్టి హంసాదులకు నభేదాధ్యవసాయముచేత తపఃకరణాదులుగావించి ధన్యములగుటను సమర్థించి దా నధన్యుఁడగుటచే నుస్సురని యూర్పువిడిచినాఁడు. హంసాదులు తీర్థసంవాసాదుల చేత ధన్యములైనవి అను స్తుతియును తదనుసరణాద్యభావమువలనఁ దాను ధన్యుఁడు గాలేదను నిందయును దోఁచుచున్నవి గనుక నలంకార మిచట వ్యాజస్తుతి.

'ఉ క్తి ర్వ్యాజస్తుతి ర్నిన్దాస్తుతిభ్యాం స్తుతినిన్దయోఃʼ.

ఉ. మించినవేడ్క-తోఁ నచట నే మీనవిలోచన మున్న వీణవా
యించినచోటు బోటు లల నే యింపఁగ మాటున నున్నచోటు న
య్యంచితగాత్రి యేఁగఁ జెలు నే లాఁగిన చోటును గాంచి రాగముల్
గాంచుఁ దమోమయావృతులు నే గాంచు భజించుఁ జలాచలత్వముల్. 86

అ. మీనవిలోచన=మచ్చికంటి, అచటఁ=ఆమణిమందిరమందు, మించినవేడ్కఁ, మున్న, వీణవాయించినచోటు, బోటులు=చెలికత్తెలు, అలయింపఁగఁ=కోడిగమూచే వేసటనొందింపఁగా, మాటునఁ=తెరచాటున, ఉన్నచోటు, అయ్యంచితగాత్రి=ఒప్పుచున్న అవయవములుగల యాచిన్నది, ఏఁగఁ=పోఁజూడఁగా, చెలులు, ఆఁగినచోటు=అడ్డగించినచోటు, కాంచి=చూచి, రాగముల్=శ్రీరాగాదిరాగములును, కాంచుఁ=తలంపునకుఁ దెచ్చుకొనుననియర్థము. (అనురాగంపు పగలు పొందునని యర్థాంతరము. ఇట బహువచన మతిశయద్యోతనార్థము,) తమోమయ ఆవృతులు కాంచుఁ=చీఁకటిమయములయిన యావరణములును గాంచునని యర్థము. (మోహరూపము

లయిన యావరణములను గాంచునని యర్థాం. ఇట తమస్సదృశమగుటచే మోహమునకు తమోవ్యపదేశము) చలాచలత్వములు భజించుట=మట్టిమల్లాడుటల నూహించునని యర్థము. (చాంచల్యమును బొందునని యర్థాం.)

ఇట వీణావాదనాదిస్మృతిని జెప్పినాఁడుగనుక స్మృతియనెడు సంచారిభావము. చలాచలత్వమనఁగా చాపల్యమనెడి సంచారిభావము. వీణవాయించినచోట రాగములు గాంచుటయు, మాటునన్నచోట తమోమయావృతులు గాంచుటయు,ఏఁగఁజెలులాఁగినచోట చలాచలత్వములు భజించుటయు నని క్రమము. అర్థద్వయమునకు అభేదాధ్యవసాయము. వీణవాయించుచోట రాగములు పుట్టుటయు, మాటునందు తమస్సు ఆవరించుటయు, పోవునపు డడ్డగింపఁగా చలాచలత్వమును స్వభావము. గానాదినిష్పత్తిస్థానమందు రాగాదినిష్పత్తి యుపయుక్తమని తెలియునది. అలం. శ్లేషానుప్రాణితమగు సమము.

చ. జనపతి యిట్లు పంచశరశా | తశరాహతిఁ జంచలింపఁగాఁ
గని హితమంత్రి వల్కు మహి | కాంత నిరంతరచింత నింత విం
తనెగులు పూననేల లల | నానలినాస్త్రీఁడ వీవు నిన్నుఁ గ
న్గొనిన లతాంగియీాలువు మ | నోభవుఁడింతకుఁ గొల్లలాడఁడే. 87

అ. జనపతి=వసురాజు, ఇట్లు, పంచశర శాతశర ఆహతిక=మన్మథునివాఁడియమ్ముల దెబ్బచేత, చంచలింపఁగాక=పడఁకఁగా-మనసు దిటతప్పి కళవళింపఁగాననుట. కని, హితమంత్రి, పల్కుక-ఏమనియనఁగా, మహికాంత=భూపతీ, నిరంతరచింతక=ఎడతెగని విచారముచేత,ఇంత, వింత నెగులుక=అపూర్వమయిన వ్యథను-ఇంతమాత్రపుబాధ నీవుపడుటచూచి యెఱుఁగమనుట, పూనక ఏల, లలనానలినాస్త్రీఁడవు = స్త్రీలకు మన్మథుఁడవు, కాఁబట్టి, నిన్నుక కన్గొనిన, లతాంగి=గిరికయేకక్క, ఈలువు=మానము-లొంగని బింకము ననుట, మనోభవుఁడు=మన్మథుఁడు, ఇంతకుక=ఈసరికి-నిన్నుఁజూచినపుడే యాఁడుదిగాన తన మరులు వెలిపుచ్చలేకపోయినను ఇంతటికి నీకయి మరులుపెల్లున మురియుచుండదా యనుట. కొల్లలాడఁడే=చూఱగొనఁడా, అభిమానము కొంచమేని దక్కనీయఁడనుట.

మరుని బాణములు 'శాత' వాఁడియగుటచే చంచలించుట-అనఁగా మిక్కిలియు చలించుట. 'లలనానలినాస్త్రీఁడవు' మన్మథునకుఁ బ్రతిగా నేర్పడిన మన్మథుఁడవు నీవు. కావునసే యా మన్మథునికి నీయెడ ఈసు. ఇట్టి నిన్నుఁజూచిన యాఁడుదాని నూరకవిడువఁడు; ఈలువు కొల్లలాడును. మనసులోని యీాలువు అద్దములోసి ముడుపు. దానిని మన్మథుండెట్లు కొల్లలాఁడునందువా? వాఁడును మనోభవుఁడేకదా! మనసులోఁబుట్టువానికి మనసులోనివస్తువు కొల్లగొనుట యశక్యముగాదు. 'కొల్లలాడఁడే' ఇసుమంతయైన మానము దక్కనీయఁడు. నిన్నుఁ జూచినపుడే యాబిడ 'ఇంతకు' నిలుపోపక మఱుఁగుచుండును జుమీ!

అవ. అది నన్ను వలచినను దలిదండ్రులకు బరతంత్రురాలుగదా. వారిత్తురో, ఇత్తమన్నను దాని చెలులు వలదందురో యనఁగా చెప్పుచున్నాఁడు.

చ. అతివగురుండు తావకపదానతుఁ | డంగనఁ గన్నతల్లి య
ద్భుతభవదీయశౌర్యరసపోషిత | జీవన కొమ్మనెచ్చలుల్
సతతము నీకథల్ వెగడ జాణలు | బాల భవద్విలాస మో
హిత హితకార్యసంగతికి ని | య్యెడ సందియమంద నేటికిన్. 88

అ. అతివ, గురుండు=తండ్రి-కోలాహలుఁడు, శాపకపద ఆనతుఁడు=నీయడుగునకు లొంగిన వాఁడు-నీయడుగుఁజేరి బ్రతుకువాఁడనుట—(నీయడుగు దెబ్బచేఁ గ్రిందుపడ్డవాఁడని యర్థాంతరము) అంగనక్=గిరికను, కన్న, తల్లి=భక్తిమతి. అద్భుత...జీవన-అద్భుత=మిక్కిలి వింతయైన, భవదీయ=నీదయిన, శౌర్యరస=శూరత్వముచేత, పోషిత=పోషింపఁబడిన, జీవన=బ్రతుకుగలదని యర్థము—(రసము, జీవనము అనఁగా జలము. జలమునకు జలమువలన పోషణము (పెంపు) గనుక నీదుశౌర్యరసమనెడి రస(జల)ముచేత పోషిఁపఁబడిన రసముగలదని చమత్కారము.) కొమ్మ నెచ్చెలుల్=గిరిక చెలికత్తెలు, సతతము=ఎప్పుడును, నీకథల్ పొగడక్, జాణలు=చదురాండ్రు-దిట్టలనుట, బాల=గిరిక, భవత్ విలాసమోహిత=నీసొగసువగలచేత మోహింపఁబడినది. కాఁబట్టి, హితకార్య సంగతికిక్=అభీష్టమయిన కార్యము ఒనఁగూడుటకు, ఇయ్యెడక్=ఇపుడు, సందియము అందనేటికిక్—సందేహ మెంతమాత్ర మక్కఱలేదనుట.

కన్యకు మొట్టమొదటి సొంతకాఁపు తండ్రి, అట్టితండ్రి నీయడుగులకడ నూడిగము. తల్లియో నీ పెట్టుపోఁతలచే బ్రతుకునది. ఇట్టివారు వలచినను వలవకున్నను కన్య నిచ్చి తీఱవలసినదే. మఱి గిరిక యనుఁగు చెలులో,

"నీ వినూతనవిజయాంకగేయములఁ- దావకచాటుకథాసుధారసం
బునఁనలరింతు మీ భువనమోహినిఁ బిన్నటనాఁటనుండియున్."

అని నీకథలు పొగడువారనుటకు వారిమాటయే ప్రమాణము. కేవలము పొగడుటకేకాదు. నిన్నొల్లకున్నమ వలపించునట్లుగాఁ బొగడునట్టి జాణలుసుమీ. వారెల్ల వలపించుట యటుండనీ.కన్య తానై వలచుటకో నీ 'విలాసమే' యున్నదిగద. నీవిలాసము వలపించుటగాదు 'మోహిత' ఒడలే మఱి పించినది. నీకే దక్కించినది. అలం. అర్థాపత్తి.

క. బాలాపాణిగ్రహశుభ, వేలానిర్ణీతి కిపుడ ; విచ్చేయుము భూ
పాలావతంస యన విని, శైలారి యలీకధైర్య ; చాతుర్యమునన్. 89

అ. భూపాల+అవతంస=రాజులకు శిరోభరణమైనవాఁడా, బాలా...నిర్ణీతికి-చిన్నదాని యొక్క పెండ్లికొఱకయిన మంచిముహూర్తము నిర్ణయించుటకు, ఇపుడ=ఇపుడే, (పట్టణమునకు) విచ్చేయుము, అనక్=అని, నర్మసఖుఁడుపలుకఁగా, విని, శైలారి=కోలాహల పర్వతమునకు శత్రుపయినరాజు, అలీకధైర్యచాతుర్యమునక్=కల్ల (అనఁగా తెచ్చుకోలు) ధైర్యముయొక్క నేరుపు చేత. ('అలీకం త్వప్రియేఽనృతే' అ.) ముందరిపద్యముతో నన్వయము.

కన్య దక్కునా యను వగలేల, దక్కినట్టియని యిఁక పెండ్లికే-అదియు నెప్పుడో కాదు, 'ఇపుడ', మంచి లగ్న మేర్పఱుచుటకే పోఁదగునని ప్రత్యాయన ప్రోత్సాహనములు. జాగునకు నిలుపోపదుగాన 'ఇపుడ' అని ప్రాప్తిత్వర నెచ్చరించుట. లోకోత్తరసౌందర్యవతిని జూడఁగాఁ గలిగిన మిక్కుటంపుమోహము వట్టిమాటలచే పోయి ధైర్యముపుట్టినది నిజమైనదా? 'అలీకము' లేని ధైర్య మున్నట్టు నటించుటయే చాతుర్యము.

మ. అగకూటాగ్రము డిగ్గి సంభ్రమసమ ; గ్రాధ్వోరణానీత గం
ధగజోత్తంసము నెక్కి చూడ్కి కెలమిం ; దత్కుంభహస్తద్యుతుల్
నగజాచారుకుచోరువైఖరులు తె ; ల్పం బుట్టు ఘర్మంబు నే
ర్పుగఁ దత్కర్ణవిశీర్ణచామరమరు ; త్పోతంబులం దీర్చుచున్. 90

అ. అగకూట అగ్రము=(కోలాహల) పర్వతముయొక్క శిఖరముకొనను, డిగ్గి=దిగి, సం... రమ్ర—సంభ్రమ=త్వరపాటుచే, సమగ్ర=నిండయిన—(నిండారు త్వరతోఁగూడిన) ఆధోరణ=మావటినిచేత, 'ఆధోరణా హస్తిపకాఃఅ. ఆనీత=తేఁబడిన, గంధగజోత్తంసమ్ర=మదించిన మేటియేనుంగును, ఎక్క, చూడ్క్కిక్ర=చూపునకు-కన్నులకనుట, ఎలమిక్ర=ఉబ్బుతో-కనుబండువుగా ననుట. తత్కుంభహస్తద్యుతుల్=ఆయేనుఁగు కుంభములయొక్కయు, తొండములయొక్కయు శోభలు, నగజాచారుకుచ ఊరువైఖరులు=గిరికయొక్క సొగసయిన చన్నులయొక్కయు తొడలయొక్కయు రీతులను, (కుచములు మన్మథుని సామ్రాజ్యపీఠములు. ఊరువులు, మన్మథాంతఃపురకదళీస్తంభములు కాన, అవి తలంపునకురాఁగా అత్యంతము మదనుఁడుద్దీపింపక మానఁడు. 'ఆమూఢస్య సమున్మత్తస్తనతటీసామ్రాజ్యసింహాసనమ్ । కన్దర్పస్య విభోర్జగత్త్రయజయప్రాకట్యముద్రాయతే॥' (మూకపంచశతి.) తెల్పక్ర, పుట్టు, ఘర్మంబు=చెమట - ఇది సాత్త్వికభావ జనితము.

క. సమరతి ఘర్మాదులచే, విమల శరీరములయందు ♦ విస్ఫుటమగు న
చ్చెమటకు నభిధానము స్వే, దముగాఁ బలుకుదురు సమ్మ♦దమున నభిజ్ఞుల్.

నేర్పుగక్ర=ఉపాయముగా, తత్క...బుల్క—తత్=ఆయేనుంగుయొక్క, కర్ణ=చెవుల నెడు, విశీర్ణచామర=కదలుచున్న—అనఁగా వీవంబడుచున్న - చామరలయొక్క, మరుత్పోతంబుల్క=గాలిపిల్లల చేత, తీర్చుచుక్ర=పోఁగొట్టికొనుచును, ముందఅ నన్వయము. మేనంబుట్టిన స్వేదమును, నేర్పున నేనుంగు చెవులగాడ్పులచేఁ బోఁగొట్టుకొన్నాఁడుగాని వ్యజనాదులచేత బ్రకటము చేసినాఁడుగాఁడు. కనుక ఘర్మాకారగోపనరూపమయిన యవహిత్థయనెడి సంచారిభావము చెప్పఁబడినది. ఇందులకు సంవాదము.

సీ. జాగరదోద్భూత దృగ్రాగంబు మాణిక్య, కర్ణకుండలదీప్తిఁ గప్పిపుచ్చు
రాజకార్యాపరంపరా ఖేదమిషమున, నిట్టూర్పుగాడ్పుల నిగ్గువించు
ఘనసారబహుళచందనవిలేపనమున, నాపాండుభావంబు నపలపించు
దోరంతరస్వస్తతారహారంబుల, నంతఃపరీతాప మపనయించు

తే. మానునీయశశాంకకో♦మలములైన, యామినీసమయములుఁ బ♦ర్యంకములును
సాత్మలుగఁగొంచు బలవంత ♦ జనవిభుండు, కన్నె కూర్మిప్రకాశంబు ♦ గాకయుండ. (శృం.సై)

గజము కేవలమయినది గాదు, గంధగజోత్తంసము. కాన దానికుంభయుగళిబలుపును తుండముపొలుపును జెప్పవలయును. కామార్తునకు నవి కాంతకుచోరువులను మీఁదు మిక్కిలి తలఁపింపక మానునా? తెలిపినది ఆమదపుటేనుంగు మిన్నయొక్క కేవల 'కుంభహస్తములు గావు' వానిద్యుతులనుటచే వానిపోలికతొడ పొలుపును బలుపునుగూడ మీఁదుమిక్కిలి తెలిపెననుట. దీనిచే తదీయమయిన స్మరణము మఱింత స్మరోద్దీపకము. కావునసే స్వేదము. దానిని బుట్టించిన యా యేనుంగే దానిని బోకార్చుటకును సాయపడినది. అది పెద్దదిగాన చెవులు చామరలవలె వెడఁదలు; మదముగలదిగాన చెవుల అల్లలార్పు లెక్కుడు. కావునసే వానివలన చెమటఁ బోఁగొట్టునన్ని పిల్లగాడ్పులు పుట్టుట. అలం. వ్యాజోక్తి. ఇట ఉక్తి యనుట వ్యాపార మాత్రోపలక్షణము.

పు. అవనీభర్త వినూతనాతనుపతాకాలోకసంక్లేక్షణీ
యవిలాసంబు గజాధిరాజగమనో ♦ దారంబుఁ గాశ్మీర ప

త్రవిచిత్రంబుఁ దటిద్విభాసిరుచి యాగ్రతద్వాహినీజాతవై
భవముఁ లోవెలిఁ గాంచుచుం జనిరయె సంపత్పేటికిఁ వీటికిన్. 91

అ. ఇందు వాహినీజాత వైభవము అనుటచే వాహిని యనఁగా నదియు సేనయు గనుక నదీ కన్యయగు గిరికవైభవమును సేనవైభవము నని యుభయపరముగా నర్థద్వయము తెలియునది. అవనీ భర్త=రాజు, వినూ...లాసంబు—(గిరిక) వినూతన=క్రొత్తదయిన, అతనుపతాకా=మన్మథుని గుఱు తులయిన చేఁపలవంటి, ఆలోక=చూపులయొక్క, ప్రేక్షణీయ=చూడఁదగిన, విలాసంబు=చెవులు గల యట్టిదియును—(సేన)—వినూతన = మిక్కిలి క్రొత్తదియు, అస్తోక = అధికములయినవియు అగు, పతాకా=ధ్వజముల, ఆలోక=కాంతులయొక్క చూడఁదగిన చెలువుగలది ('పతాకావైజ యన్త్యాంచ సౌభాగ్యే జేగ్ధ్వజేఽపిచ' వి. 'ఆలోకాదర్శనద్యుతీ' అ.)గజా...దారంబు = (గిరిక) మేటి యేనుంగుయొక్క నడకవంటి నడచేత మించినది. (సేన)—మదపుటేనుంగుల గతులచేత నతి శయించినది. కాశ్మీరపత్రవిచిత్రంబు=('పత్రంస్యా ద్వాహనే పర్ణే పక్షేచ శరపక్షిణోఃవి.అని పత్ర మనఁగా మకరికాపత్రములును గుట్టములును,)—(గిరిక) కుంకుమపత్ర రచనముల చేత వింతయైనది—(సేన) కాశ్మీరదేశపు గుట్టముల చేత విచిత్రమయినది. తటిత్ విభాసిరుచి=(గిరిక) మెఱుపుఁదీఁగల పలె ప్రకాశించుచున్న, మేనిజిగి = (లావణ్యముగలది)—తటిత్విభ = మెఱుపుఁదీఁగ కాంతివంటి కాంతిగల, అసి=కత్తులయొక్క, రుచి=ధాగధగ్యము గలది)జౌ, తత్ వాహినీజాత వైభవమున్—ఆనదికూఁతురయిన గిరికయొక్క సొంపు పెంపును, (ఆసేనయొక్క, జాత = సమూహముయొక్క వైభవమని యర్థాంతరము) లోక వెలిక = లోపలను వెలుపలను, కాంచుచున్, సంపత్పేటికిక్ = సిరులకు మందసపుఁ బెట్టెయైన, వీటికిక్ =పట్టణమునకు, చనియెను.

లోక వెలిక చూచుచు ననఁగా గిరికావైభవమును హృదయమందును సేనావైభవమును బాహ్యమందును జూచుచుఁ బోయెననుట. నునుఁజేఁపలవంటి బెళుకుఁజూపుల చెలువు, మదపుటేనుఁగు నడతీవి, కుంకుమ పత్రరేఖల వింతసొంపు, మెఱుపుఁదీఁగవంటిమేనిజిగి, గిరికవైభవంపు పరికరము. క్రొత్తజండాలు, మదపుటేనుంగుల నడలు, కాశ్మీరపు గుట్టముల వింత, మెఱుపువలెఁదళతళలాడు కత్తులడాలు, సేనావైభవము నంగములు. అలం. శ్లేషము.

తే. నగరిపుసమానుఁ డీరీతినగరి కరిగి, సింధురము డిగ్గి గాంధారసింధు కుకుర
కాశముఖ్యుల ననిపి ప్రకాశవృత దిశాంత మగు నాత్మకేళీ నికాంత మొంది.

అ. నగరిపుసమానుఁడు = (కొండలకుఁ బగవాఁడయిన) ఇంద్రునికి సాటియైనవాఁడు—వసు రాజు. ఈరీతిని=ఇట్టి యింద్రవిభవముతో ననుట. (నగరిపు శబ్దమిచట సాభిప్రాయము) నగరికిక్, అరిగి, సింధురము=ఏనుఁగును, డిగ్గి, గాంధా...ముఖ్యులక్—గాంధారసింధు కుకుర కాశుల నెడు దేశపురాజులను, అనిపి, ప్రకాశవృత దిశ+అంతము=(మణుల) వెలుతురుచే క్రమ్మికొనఁబడిన దిక్కుల తుదలుగలది, ఐన, ఆత్మకేళీ నికాంతమున్ =తనక్రీడా భవనమును, ఒంది=చేరి,

అట్టివాహినీ వైభవమును గాంధారరాజాదిపరివార వైభవమును గలవాఁడు నగరిపుసమా నుఁడే. కేళీమందిరపుఁ గాంతులు దిక్కులను గ్రమ్మటచే దాని విరివియుఁ బొడువును నమూల్యమణి మయత్వమును వ్యంజితములు.

చ. అతివలు ద్రిప్పునారతులకేయట్లు మనంబు భ్రమింపఁ గుంభినీ
పతి జలకంబువేళ యనికభామలు దెల్పఁగఁ బల్లేరంబు వె

ట్టితి మని తొయ్యలుల్ బడిబడిన్ నడతేర ననాస్థతోడ యథో
చితవిధు లాచరించి పువుసెజ్జకు నొయ్యన మేను దార్చుచున్. 93

అ. అతిపలు, త్రిప్పు, ఆరతులయట్లు=ఆరతులు తిరుగునట్లుగానే, మనంబు, భ్రమింపన్ = తిరుగుడు పడుచుండఁగా, కుంభినీపతి, భామలు=స్త్రీలు, జలకంబువేళ=స్నాన సమయము, అని, తెల్పఁగన్, తొయ్యలుల్ = (మఱికొందఱు) స్త్రీలు, పళ్లెరంబు=భోజనపాత్రము, పెట్టితిమి=వడ్డించుటకై యుంచినారము, అని, బడిబడిన్ =వెంబడి వెంబడిఁగా-ఒకరివెంటనే మఱొకరుగా, నడతేరన్ =రాఁగా, పళ్లెరములు భోజనపాత్రములందుఁ బ్రయుక్తమగుటకు, 'అనఘు లౌనఱుసదియెని మిదివేవురు, పసిండి పళ్లెరములన్' భార, సభా. 'లేమనీభర్త పళ్లెరమునఁ గుడుపఁడు' (వీర.) అనాస్థతోన్ =తగులు - అక్కఱ - దేనియందును లేక, యథోచితవిధులు = అప్పటికిఁదగిన కృత్యములు, ఆచరించి, పువుసెజ్జకున్ =పుష్పశయ్యకు, ఒయ్యనన్ =మెల్లగా, మేనును, దార్చుచున్ =హత్తించుచు—అనఁగా మెల్లఁగా నొరగుచును- ముందఱి నన్వయము.

ఆరతులు దివ్వెలతోమండుచు గుండ్రముగాఁదిరుగుడుపడునట్లె మనసును మదనాగ్ని జ్వాలలచే నెరియుచు తిరుగుడు పడుచున్నది. కావునఁనే అనాస్థ, అయినను 'విధులు' కాన చేయకతీఱదు. మఱి 'భామలు తొయ్యలులు' అని ఒకటిగాదు. ఒకటివెనుక నొకటిగా వెక్కుండ్రువచ్చుచు విన్నవించుచుండుటచేత త్రోసిపుచ్చరాని నిర్బంధము. దీనినిబట్టి 'యథోచిత'ముగా ఆచరించుట,అనఁగా నొకపాటిగా మజ్జనభోజనాదులు జరిగించుట. చింతచే నిదురరాదు; కాన సెజ్జకుఁబోక, 'ఒయ్యనన్' అందును బ్రీతితోఁ బరుండుటగాదు బలవంతముగా 'మేనుదార్చుట'యె. నీళ్లాడుట నిత్యవిధి.అందు భామలు తెల్పియు వారియెడుటనే నిరాకరించుటమిగులనీరసము.తొయ్యలులు బడిబడివచ్చిపిలిచియుఁ గుడుపకుండుట వారికి గుట్టుబయలఁ బెట్టినట్లగును. కావునఁనే యాచరించినాఁడు. ఇట 'అనాస్థతోఁ' ననుటచే ఆలస్యమనెడి సంచారిభావము. 'మన్దోద్యమత్వ మాలస్యం కర్తవ్యేషు ప్రకీర్త్యతే' ఇంతపఱకు రాజునకుఁ జింతాసంగమును జెప్పినాఁడు.

సీ. గిరికన్యమేన నేకీభవించినఁగాని, తియ్యవిల్తుని నిరోధింపరాదు
సింధుజనెదనుంచి కిరులమించినఁగాని, మిహికాంశుఁగను సన్న మెలపరాదు
శుభవాణి యభిముఖస్ఫురణఁ జూపినఁగాని, పఱచుటంచలఁగ్రిందుపఱుపరాదు
పద్మినిఁ గరముఖప్రౌఢిఁ దేల్చినగాని, రేలుమ్మరము వారింపరాదు

తే. నేర్పుననటించునృపతియాకినెలఁతఁదలఁచి,తలఁచినగమగునాత్మకోదయదశాను
భావములఁజెందును న్మదప్రసవబాణ, బాణమగ్నతఁగాంచుఁదాపమువహించు.

అ. నృపతి=రాజు, నేర్పునన్ =ఉపాయముతో—ఇదిమోఁదనెల్లఁ గూర్చుకొనునది, గిరికన్య మేనన్ =గిరికాదేవి దేహమునందు, ఏకీభవించినన్ కాని=ఒకటిగా కలసికొన్న నేకాని యనియర్థము. (ఇచట 'గిరియొక్క మేనన్' అని షష్ఠీతత్పురుషము—గిరికన్య=పార్వతి, మేనన్ =తనదేహమందు ఏకీభవించినఁగాని—అనఁగా శివుఁడనైనఁగాని యని యర్థాంతరము. ఈయర్థమున గిరికన్య కర్తృపదము.) తియ్యవిల్తునిన్ =మన్మథుని, నిరోధింపరాదు=వారింప నలవిగాదు—-మన్మథుని యుద్రేకమడంప నలవిగాదని రాజపరమైన యర్థము—మన్మథునిచేసంహరింపఁ బొసఁగదనిశివపరమైనయర్థము.)

సింధుజన్ =నదికిఁ బుట్టినగిరికను, ఎదన్ ఉంచి=లోమ్మునఁజేర్చుకొని,సిరులన్ =సొంపు పెంపుల చేత, మించినన్ కాని, యని యర్థము. (సింధుజ=సముద్రకన్యయైన లక్ష్మిని, వక్షఃస్థలమందు నిలిపినఁ

గాని—అనఁగా విష్ణుఁడనైనఁగాని యని యర్థాం.) మిహికాంశుక = చంద్రుని, కనుసన్నల మెలపరాదు=కంటిసన్నలచేత నడపింపరాదు—మిక్కిలి వశవర్తిగాఁ జేసికొన నలవిగాదని రాజపరమైన యర్థము - (చంద్రుని నేత్రరూపముగాఁ బ్రవర్తింపఁ జేయరాదని విష్ణుపరముగానర్థము. విష్ణునకు లక్ష్మి వక్షమందుండుటయుఁ జంద్రుఁడు కన్నగుట ప్రకటము.)

శుభవాణి=మంచి పలుకులుగల గిరిక, అభిముఖస్మరణ = మొగము నాదెసఁద్రిప్పికనఁబడినఁ గాని యని అర్థము—(శుభాస్పదురాలయిన వాణీదేవి ముఖమందు నిలిచిన నేకాని—అనఁగా బ్రహ్మనైనఁగాని యని అర్థాం.) పఱచుటంచల = దుండగములయిన హంసలను, క్రిందుపఱుపరాదు=అడంపనలవిగాదు - హంసలు దుండగము సేయుట మాన్పరాదనుట—(పఱచునట్టి హంసలను వాహనములుగా పయినెక్కి క్రిందుపడఁజేయఁ దరముగాదని అర్థాం. బ్రహ్మ వాణిని మొగమందుఁ దాల్చుటయు హంసవాహనుఁడగుటయుఁ బ్రకటము.

పద్మినిక =పద్మినీజాతిస్త్రీయైనగిరికను, కరముఖప్రౌఢిక = చేతికొనల (గోళ్ల) నేర్పుచేత—అనఁగా స్తనజఘనాదులందు నఖక్షతముల మెలపుతో, తేల్చినక కాని=ఉల్లసిలంజేసిననే కాని అని అర్థము—(పద్మినిక = తామరతీఁగను, కరముఖప్రౌఢిక =కిరణాగ్రముల నైపుణిచేత, వికసిల్లఁజేసిననేకాని-అనఁగా సూర్యుండనైననే కానియని అర్థాం. రేలుమ్మరము=రాత్రుల యుద్రేకము, వారింపరాదు=నిలుప నలవిగాదు—(రాత్రుల చీఁకటి విజృంభణమును బోఁగొట్ట నలవిగాదని అర్థాం—సూర్యుఁడు తామరతీఁగను వికసింపఁజేయుటయుఁ దనయుదయముచే రాత్రుల నుడుపుటయుఁ.బ్రకటము.

అటంచుక, ఆనెలఁతక =ఆగిరికను, తలఁచితలఁచి=మాటికిఁ దలచుకొని, సగమగుక =చిక్కిపోవునని రాజపరము—(అర్ధనారీశ్వరత్వమును వహించునని శివపరము.) సాత్త్వికోదయ దశానుభావములక పొందును—(కంపస్వేదము మొదలయిన) సాత్త్వికోదయ భావములను పది మన్మథావస్థలను బొందునని రాజపరము—సత్త్వగుణోదయ దశాప్రభావములను - లేక సత్త్వగుణోదయమును దశానుభావముల ననఁగా దశావతారములను గాని పొందునని విష్ణుపరము-విష్ణువు సత్త్వగుణప్రధానుఁడగుట ప్రసిద్ధము) ఉన్మదప్రసవబాణబాణమగ్నతక కాంచుక = మదమునిక్కిన మన్మథుని బాణములందు మునిఁగిపోవుటను గాంచునని రాజపరము—(ఉన్మదప్రసవమనఁగా పద్మము - అదిబాణముగాఁగలవాఁడు ఉన్మద ప్రసవబాణుఁడు - మన్మథుఁడు) అతనిబాణ మున్మద ప్రసవము—అనఁగాఁ బద్మము-దానియందు—మగ్నతక =ఎడతెగకవాసముచేయువాని తనమును—అనఁగా బ్రహ్మతనమునని అర్థాం. తాపమువహించుక = (చింతాదులవలన గలుగు) తుందుడుకును బొందునని రాజపరము—(ఎండతాపమును వహించునని సూర్యపరము.) గిరికన్య మొదలగు నాలుగింటి అర్థాంతరముల శివ విష్ణు బ్రహ్మ సూర్యపరముగా వరుసను, సగమగుట మొదలయిన నాలుగర్థాంతరములు నిబంధింపఁబడుట తెలియునది.

ఇట్టి రసోద్దీపకములయిన మన్మథుఁడు, చంద్రుఁడు, హంసలు, రాత్రులనెడు నాలుగింటికిని, బరిహారములు వరుసను గిరికాసంగమాదులుగాఁ జెప్పినాఁడు. మొదటినాలుగు చరణములందు రాజునకు సంకల్పావస్థయు, గీతి మొదటిచరణమందుఁ గృశత్వావస్థయుఁ జెప్పఁబడెను, నాలుగు చరణములందును వరుసగా స్ఫురించుశివుఁడు మొదలగువాని కనురూపముగాఁ బార్వతి మొదలగు నర్థములు వచ్చునట్లు గిరికన్యాది పర్యాయములు గిరికకుఁ జెప్పిన చమత్కారము గ్రాహ్యము.

మ. అనిశధ్యాతనదీసుతావయవుఁ డై కయమ్మేటి యయ్యేటి శో
భనముక్తావళు లన్న నన్నగదినవాబ్జం బన్న గోరంతనం
టును నొక్కింతముఖానురాగమును బూకనుంగాని యేసొమ్ముఁ గై
కొనఁ డేకానుక లిచ్చినం గొనఁడు గోరుల్ నిండి దైవాఱఁగాన్. 95

అ. అమ్మేటి=ఆగొప్పవాఁడు—వసురాజు, అనిశధ్యాత నదీసుత అవయవుఁడై=ఎల్లప్పుడును ధ్యానము సేయఁబడుచున్న గిరిక అవయవములు గలవాఁడై—గిరికాదేవి నఖముఖాద్యవయవముల నే యెప్పుడును ధ్యానముసేయుచు ననుట. కావునసే, అయ్యేటి...వళులు = ఆనది సొగసయిన ముత్తి యములసమూహములు, అన్నక, అన్నది నవ అబ్జంబు=ఆయేటి క్రొత్తతామర, అన్నక=అనిచెప్పి నను, గోరంతనంటును=ఇంచుక నెయ్యమును, ఒక్కింత ముఖ+అనురాగమును=ఇంచుకంత మొగము తెలివియు, పూనుంగాని=తాల్చనేకాని, కోరుల్నిండి దైవాఱఁగాక=కాపటసినయభిలాషములు పూర్ణములయి పొరలిపాఱుచుండఁగా - పలసిన కామితవస్తువులు మీఁదు మిక్కిలిగా వెలయుచుండు టను బట్టియనుట, ఏసొమ్మునక = (పూర్వోక్తమయిన ముత్తెములు దప్ప మఱి) ఏభూషణమును, కైకొనఁడు=చేపట్టఁడు, ఏకానుకలు = (పూర్వోక్తమయిన తామరలుదప్పమఱి) ఏ యుడుగరలు, ఇచ్చినను, కొనఁడు = పుచ్చుకొనఁడు, (కోరుల్ నిండిదైవాఱఁగన్ = గిరికావిషయమయిన కోరికలు పొంగిపొరలుచుండఁగా ననియుఁ గొందఱర్థము సెప్పెదరు.)

రాజు 'కోరుల్ నిండిదైవాఱు' చుండువాఁడు గావునసే యేసొమ్ముఁగొనఁడు, శుక్తిమతిముత్తె ములుదప్ప; ఏకానుకలను గొనఁడు, శుక్తిమతి క్రొందామరదప్ప. ఈరెంటిని మాత్రముగొనసేల? గిరిక తల్లియందలివిగదా. ప్రియ యందలి ప్రేమాతిశయము దానిని జేరినవారిపయిని బొంగిపొరలుట సహ జము. ఇదియొకటె కారణముగాదు. గిరిక అవయవములనే యెపుడును దలంచుకొనుచుండువాఁడు గాన ద్దానిగోళ్లపలెను మొగమువలెను నున్నవని యీరెంటిని ముట్టుచున్నాఁడు. నంటు 'గోరంత' ముఖానురాగము 'ఒక్కింత' యనసేల నిండుగాఁగూడదా? కోరుల్ నిండిదైవాఱుచున్నదే. కొఱఁత యుండినఁగదా కోరినిండుగాఁగలుగును? ఆ'గోరంతయు' 'ఒక్కింతయు' వెనుకటి కారణములం బట్టిమాత్రమే. 'గోరంత' 'ముఖానురాగ' అనువానియందలి 'గోరు' 'ముఖ'మను శబ్దము లా ముత్తె ములును నవాబ్జములును తమవంటివగు గిరికగోళ్లను మొగమును దోఁపించుచున్నవిగా శబ్దచమత్కార ముగ్రహించునది. మౌక్తికములు భూషణార్థము, నవాబ్జములు ఉపాయనార్థము కాన, తదను గుణ ములుగా 'ఏసొమ్ము' 'ఏకానుక' అని చెప్పుట లెలియునది. అనిశధ్యాతనదీసుతావయవుఁడనుటచే నిచట చింతయనెడు సంచారిభావము. ఏసొమ్ముఁగైకొనక పోవుటయు, ఏకానుకలిచ్చినను బుచ్చుకొన కుండుటయు 'అరతి' యనెడు నవస్థ. 'అన్యత్రా ప్రీతిరరతిః' అని తల్లక్షణము. అలం.

తే. కన్యలావణ్య రససుధాగ్రగాహనమున, విభునినయనము లగ్రస్వప్నవృత్తిఁ జెంద
మనసు తదురోజహేమాద్రిమనికిమరగి, మహితసురతానుభూతికై గ్రమలయుచుండు.

అ. విభుని నయనముల్ = రాజుకన్నులు, కన్య, లావణ్యరస సుధాగాహనమునక = కాంతి ముంపనెడి అమృతమందలి క్రుంకుచేత, అస్వప్నవృత్తిక = ('అస్వప్నా అమృతాంధసః'అ.) దేవ తల వ్యాపారమును (దేవత్వమును), చెందక =పొందఁగా నని యర్థము. (నిద్రలేకుండుటను బొందఁగా నని భావము.) మనసు = రాజుమనసు, తత్ ఉరోజహేమాద్రిమనికిక = ఆకన్యయొక్క గుబ్బ లనెడు బంగారు కొండయందలి యునికిని, మరగి = అలవాటుచేసికొని, మహితసురతా+అను

భూతికై=ఒప్పుచున్న దేవత్వముయొక్క అనుభవముకొఱకు అని యర్థము. మహిత = ఒప్పిదమయిన, సురత=సంభోగముయొక్క, అనుభవమునకై, యని భావము.మలయుచుండుఁ =ఊహించుచుండును.

అమృతాస్వాదనముచే దేవత్వసిద్ధి. దేవతలమృతపాయులు, అస్వప్నులు,సురలు ననఁబడుదురు. మేరుపర్వతనివాసులువారు. వారి యీలక్షణములును గొని కవియిందలి చమత్కృతి నలవరించినాఁడు. కన్నులు కన్యాలావణ్యమనెడి యమృతమును బానముచేసి అస్వప్నవృత్తిని (దేవత్వమును) జెందినవి. దానిమీఁది యీసుచే మనస్సు కన్యచనుగుబ్బయనెడు బంగారుకొండయందలి వసతిగయికొని సురతానుభూతికై (దేవత్వానుభవమునకై) పాటుపడుచున్నదని యర్థము. కన్ను లస్వప్నములనఁగా నిదురలేకున్న దనియు మనసు సురతానుభూతికనఁగా రతిసేయుటకు మలయుచున్న దనియు భావము. రాజుకంటికి నిదురపట్టదయ్యెననియు మనసు కన్యచనుగుబ్బలనే యెడతెగక తలంచుచు రతికై యువ్విళ్లూరుచున్నదనియు ఫలితార్థము. లావణ్యముయొక్క 'రస'మగ్రహించుట అమృతముగా రూపించుటకు. కన్యలావణ్యము కన్నుల కతి భోగ్యమగుటచే అమృతము; అత్యంతమగుటచే అందు గాహనము, కొంచెపాటి దానిలోఁ గ్రుంకుట పొసఁగదుగదా. చన్నులుబ్బులై బంగరుజిగి దొలఁకుటచే బంగారుకొండతోసాటి. మేరువాసము దేవతలస్వర్గమహాభోగమునకుంబోలె స్తనగ్రహణము సంభోగసామ్రాజ్యపదవికిఁ బట్టుఁగమ్మ గదా. అలం. శ్లిష్టసమస్త వస్తువిషయ రూపకము.

సీ. శ్రమము నొందింపఁడో కజగదద్భుతాఖండ, కాండప్రయోగకలాఘవముఁ దెలిపి
సాత్త్వికగుణసార కసామగ్రి సవరింపఁ,డో సుమనోధర్మ్ము కమొనరఁదాల్చి
సంకల్పసిద్ధి యొకసంగఁడో తగువేళ, నమితప్రతాపసాహ కయ్య మొంది
నవ్యసాహిత్యచింకత వహింపఁజేయఁడో, నవరసభావవై కభవముఁ జూపి
తే. యతనుఁ డతనికికసహృదయుఁడై యమేయ, శక్తి నేమేమి గావింపఁకజాలఁడయ్యఁ
బతియు నితరప్రసంగ సంకభావనమునఁ, దవులక తదేక పరవశుఁకడవుటయరుదె.

ఇట మన్మథుఁడు రాజునకు బెక్కులు మహోపకారములను జేసినట్లు శ్లేషముచే సమర్థించి తన్మూలమున రాజు తదేక పరతంత్రుఁడగుట నుపపాదించుచున్నాఁడు. ఎట్లనఁగా. అతనుఁడు=మన్మథుఁడు, జగ...లాఘవముక —జగదద్భుత = జగత్తునకు మిక్కిలి వింతయైనదియును, అఖండ = కొట్టుపడనిదియు-అప్రతిహతమైనదియు ననుట, అగు, కాండ=బాణముల, ప్రయోగ=ఏయుటయందలి, లాఘవముక = చుక్కఁదనమును-సాదనను, తెలిపి = తెలియఁగఅపి, శ్రమమునొందింపఁడో =పరిశ్రమము చేయింపఁడో-అలవాటుపొందించిన వాఁడుగాఁడా యని యర్థము - (జగదాశ్చర్యములయిన యఖండబాణములనఁగా పుష్పబాణములు - వానిని సేయుటయందలి చుక్కనను దెలిపి మిక్కిలి చుక్కఁగాఁ బెక్కులేసియనుట) రాజునకు వ్యథగలిగించినాఁడని భావము.

సుమనోధర్మ్ము = విద్వద్ధర్మ్ము - పండితుల తెఱంగుననుట, ఒనరక = ఒప్పిదముగా, తాల్చి, సాత్త్వి...సామగ్రిక —సాత్త్వికగుణ = సత్త్వప్రచురములయిన (శమదమాది) గుణములయొక్క, సార = మేలయిన, సామగ్రిక = నిండుఁదనము - పరిపూర్తిని - (చక్కఁగా పరిపూర్తినొందిన సాత్త్వికగుణముల పెంపుననుట)సవరింపఁడో=ఒడగూర్చినవాఁడుగాఁడా?యని యర్థము-(సుమనశ్శబ్దము విద్వాంసునియందేకాక పుష్పమందును వర్తించును. ధర్మమనగా విల్లును, సుమనోధర్మ్ము= పూవింటిని, ఒనరక తాల్చి, సాత్త్వికగుణ = కంపము మొదలయిన సాత్త్వికభావములకుఁ జక్కని పరిపూర్తిని గూర్చినవాఁడని భావము.) అమిత...య్యము=మితములేని పరాక్రమముయొక్క-తోడ్పా

టును, ఒంది, తగువేళ=యుక్తకాలమున, సంకల్పసిద్ధి=తలఁచినకోరిక ఒనఁగూడుట, ఒసంగఁడో =కలుగఁజేసినాఁడు గాఁడా యని యర్థము-(అమితప్రతాపుఁడనఁగా వసంతుఁడు-వసంతునితోడ్పా టునొంది, విరహకాలమందు, సంకల్పమనెడు మన్మథావస్థను బుట్టించినాఁడని భావము.)

నవ...వముక = (శృంగారాదులయిన) తొమ్మిది రసములయొక్కయు . వానిభావముల యొక్కయు పెంపుసొంపును, చూపి = తెలియఁజెప్పి, నవ్యసాహిత్యచింతక = క్రొత్తయగు సా హిత్యవిద్యనుగుఱించినచింతను-నూతనముగా అలంకారశాస్త్రాదివిచారమునఁబుట, వహింపఁజేయఁ డో=కలిగింపఁ జేసినవాఁడు గాఁడా యని యర్థము. (నవరస=క్రొత్తయగు అనురాగమనెడి స్థాయి భావముయొక్కయు, భావ = నిర్వేదాదులయిన సంచారిభావములయొక్కయు, వైభవమును, చూ పి = నెఱపి - పుట్టించియనుట. నవ్యసాహిత్యచింత = క్రొత్తయగు కలయికను - అనఁగా సంభోగ మును - గుఱించిన చింతను వహింపఁజేసినాఁడని భావము.) అతనికిక = రాజునకు, సహృదయుఁడై= ఆప్తుఁడైయని యర్థము - (హృదయగతుఁడైయని భావము.) అమేయశక్తిక =ఎన్నఁదరముగాని సా మర్థ్యముచేత, ఏమేమికావింపఁజాలఁడయ్యెక = ఏమేమిచేయుటకు శక్తుఁడుగాకపోయినాఁడు- అన్ని కార్యములను జేయనేర్చినవాఁడైనాఁడనుట. కాఁబట్టి, పతియు = రాజును, ఇతర ప్రసంగ సంభావమునక = తక్కిన ప్రసక్తులను ఆదరించుటయందు, తవులక = తగులుకొనక, తదేకపరవ శుఁడు = ఆమన్మథునికి మాత్రమే లోనయినవాఁడు, అవుట, అరుదే = ఆశ్చర్యమా - ఆశ్చర్యము గాదనుట. పాఠాం - ఊఅదె=తగదా - తగుననుట.

అద్భుత బాణప్రయోగమును గఱపి, విద్వాంసునివలె సత్త్వగుణములు గలిగించి, ప్రతాపము నెఱపి కోరినకోరిక సాధించివచ్చి, సాహిత్యవిద్యయు నలవఱచి మఱియుఁ గావలసిన పనులన్నియుఁ రాజునకుఁ గావించినాఁడుగనుక నట్టి మహోపకారుఁడగు మన్మథునికి రాజు తక్కిన ముచ్చటలెల్ల మాని మిక్కిలి పరతంత్రుఁడై యుండుట వింతగాదని యర్థము. పూవువింట పూవుటమ్ములుదొడిగి బాధించి, కంపస్వేదాది సాత్త్విక భావములు కలిగించి, వసంతునిఁ దోడునేసికొని సంకల్పావస్థను గూర్చి, రతినిగలిగించి సంభోగచింతఁ బుట్టించి హృదయగతుఁడై మఱియునెన్నియో వలపంతలు పెట్టుటవలన రాజు తక్కిన విషయములెల్ల మాని మన్మథ వికార పరవశుఁడయ్యెనని భావము.

'జగదద్భుత' 'సామగ్రి' 'అమిత' 'వైభవము' అనెడి యీ నాలుగును వరుసగా నాల్గుపాద ములందలి యుపకృతులకుఁగాని మన్మథావస్థలకుఁగాని మిక్కిలి యతిశయావహములు 'ఏమేమి... జాలఁడయ్యె' చేసి యైనట్టియివియేకాక యిఁకనెట్టి యుపకారమేని - (మరణాంతమువఱకుఁ గల యవస్థలేని) చేయఁజాలినవాఁడు. చాలుటకుమూలము 'సహృదయుఁడు, అమేయశక్తి' అనఁగామన స్సును శక్తియుఁగలవాఁడు. కావునఁనే వానికే పరతంత్రుఁడై వర్తించుటయని యర్థము. మనసునందే యున్నవాఁడు గాన మనసు వానికే పరవశమయి తక్కిన యుబుసులెల్లఁ బాటింపదని భావము. శృంగారరసము పూర్ణమయి మన్మథపారవశ్య మతిశయించెనని ఫలితార్థము. అలం ఉభయశ్లేషము.

క. సుమనోమార్గణవశుఁ డై, క్షమ యెల్లను దద్గతంబుఁ గ గావించిన భూ
రమణుని సాంగ యశోజా, లములీలం బొంసిమం బగలరె నెమ్మనన్. 98

చు. ఇందుసాత్త్వికభావమయిన వైపర్ణ్యమును జెప్పుచున్నాఁడు. సుమనో మార్గణవశుఁడై- సుమనఃసమంచిమనస్సుగల, మార్గణ=యాచకులకు, వశుఁడై =లోనయినవాఁడై, క్షమయెల్లను=భూమి నంతయును, తద్గతంబుక =వారలను బొందినది, గావించిన= చేసిన - వారలకు దానముచేసివైచిన,

భూరమణుని=వసురాజుయొక్క యనియర్థము. (సుమనఃపుష్పములు, మార్గణ=అమ్ములుగాఁగ మన్మథునకు, పడుఁడై క్షుమ=ఓర్పును, అంతయు వాని పాలుచేసినాఁడని భావము. మార్గణోయా చకే శరే' వి.'క్షితిక్షాన్త్యోఃక్షమాప్రోక్తా' వి.) సాంగయశోజాలములీలన్ =అవయవములతోఁగూడిన-ఆకారముతోఁగూడిన - కీర్తిసమూహవిధమున, అట్టికీర్తియోయనునట్లుగా, నెమ్మేనన్, పాండిమంబు=తెలుపు, అలరెను.

తెల్లవాతీనరాజుమేను ఆకారముపహించిన యతని దానకీర్తియో యనునట్లుండెనని యుత్ప్రేక్ష. మార్గణులు సుమనస్సులుగాన సత్పాత్రము. క్షమ 'యెల్లను' నిచ్చట యీవి పెంపుసొంపు. తగనిపాత్రమును ఇంచుక యీవియుఁగాదు. కావునసె యశస్సుయొక్క 'జాలము'. ఇట యశస్సు యొక్కపటలమును జెప్పుటచే దాని యుపమేయమగు వైవర్ణ్యముయొక్క యతిశయము వ్యంజితము. 'నెమ్మేనన్' ఒడ్డుబొడువునుగల యాతనిమేనియం దంతటను బర్వినపాండిమము యశఃపటలము వ్యాపించినట్లుండెను. అలం. శ్లేషమూలకోత్ప్రేక్ష.

సీ. పెనుగట్టు గోటమ్రాఁకటిన మేటి కిపు డెంత, యరుదయ్యెఁగన్యాకుఁచాద్రిగరిమ
గగనఘంటాపథక్రమణశీలున కెంత, గగనమయ్యె లతాంగికాంచుచదలు
బలువెల్లి కిల యెల్లఁనిలిపిన ఘనునెంత, సుడివెట్టె సతిదృంగఁ శుక్రసవంతి
యనుదినవ్యయితనవ్యసువర్ణ రాశి నెం, తాసఁగొల్పెవధూవి భాసువర్ణ

తే. మనుచు విస్మితహృదయుఁడై కనికరించి,యవనిపతికాంతరంగికుఁడగుననంగుఁ
డనుపమోజ్జ్వలగాత్రి నన్యాచలరాజ, పుత్రిఁదధీనమానసాంబుజనొనర్చె.

అ. అవనిపతికిన్ =రాజునకు, ఆంతరంగికుఁడు=మనస్సు గలిసినవాఁడని యర్థము—(అంతరంగమందుఁ బుట్టినవాఁడని భావము) అగు, అనంగుఁడు=మన్మథుఁడు కర్త, పెనుగట్టుగోట మ్రాటినమేటికిన్ =పెద్దకొండను(కోలాహలమును)గోటిచే నెగఁజిమ్మిన గొప్పవానికి,కన్యాకుఁచాద్రిగరిమ=గిరిక చనుఁగొండలయొక్క పేరిమి, ఇపుడు=ఈసమయమందు, ఎంత అరుదయ్యెన్ =ఎంతయాశ్చర్యమాయెను.గిరికచనుగొండలను గోటమ్రాఁటనలవిగాని పయ్యెననుట. 'గోట' ననుచో పెనుగట్టుపక్షమున కాలిగోరనియు, చనుఁగొండలపక్షమున వ్రేలిగోరనియు తెలియునది.చనుఁగవ గోటమ్రాటుటసహజము.

గగన ఘంటాపథక్రమణశీలునకున్ =ఆకాశమనెడి రాజమార్గమందలి తిరుగుటయే స్వభావముగాఁ గలవానికి -(అనఁగా ఊపరిచరుఁడు గనుక ఇంద్రదత్తవిమానారూఢుఁడయి యాకాశమార్గమందు సంచరించువానికనుట.) లతాంగి, కానుచదలు=నడుమనెడి యాకాశము. ఎంత, గగనమయ్యెన్ =పొందరానిదయ్యెను. ఆకాశము గగననామము గలదౌట స్వభావమే,

బలువెల్లికిన్ = బలీయమయిన (శక్తిమతీనది) వఱదకు, ఇలన్ ఎల్లన్ నిలిపిన ఘనునకున్ = భూమియంతయుఁ జెడకుండనిలిపిన గొప్పవానికి, సతి,దృక్ +అంచుత్రసవంతి=కన్నుల మెఱుఁగులనెడు ఏఱు, ఎంత, సుడివెట్టెన్ = సుళ్లంబెట్టెను - తప్పుల నలజడిపఱిచెననుట. ఏఱు సుళ్లంబెట్టుటయు సహజమే.

అను...రాశిన్ —అనుదిన=ప్రతిదినమును, వ్యయిత = వెచ్చింపఁబడిన, నవ్య=క్రొత్తలగు—సువర్ణరాశిన్ =బంగారపు కుప్పలుగలవానికి—ఒకొక్కనాటికిని బంగారము రాసులురాసులుగా వెచ్చించువానికనుట. వధూవిభా సువర్ణము=గిరికయొక్క కాంతియనెడు బంగారము, ఎంత, ఆసఁగొల్పెన్ =ఆసించునట్లు చేసెను. బంగారము ఆసగొలుపుట సహజము.

అనుచుక, విస్మితహృదయుఁడై=ఆశ్చర్యపడిన మనసుగలవాఁడై,కనికరించి,అనుపమఉజ్జ్వల గాత్రిక = సాటిలేనిదియు మెఱయుచున్నదియు నగు అవయవములు గలదియైన, అయ్యచలరాజ పుత్రిక = గిరికను, తత్ +అధీనమానసాంబుజక = అతనికి లోనయిన మనస్సుగలదానినిగా, ఒనర్చెక =చేసెను.

కుచాద్రి, కొనుచదలు, దృగంశుస్రవంతి, విభాసువర్ణము అను వీనియం దొక్కొక్కటిఁ గల యుపమానోపమేయములకు రెంటికిని బొందువడునట్లు వరుసగా గోటమీటుట, గగనమయ్యె, సుడి వెట్టె, ఆసగొల్పె నను క్రియలుంచిన చమత్కారము తెలియునది. 'మేటి' 'ఘనుఁడు' నని యట్టి గొప్పరాజే యింతటి కీడ్పడెనాయని మన్మథునికే విస్మయము. విస్మితహృదయుఁడును ఆంతరంగికుఁడు నగుటచే 'కనికరించి'నాఁడు. ఎవ్వతికై యింత కీడ్పడెనో దానినే యతనికి 'అధీనమానసాంబుజ' నొనర్చినాఁడు. 'ఆంతరంగికుఁడు' అంతరంగమున వాఁడుగాన గిరికయంతరంగమును వసురాజున కధీనముచేయుట. కుచాద్రులును, కొనుచదలును - పెనుగట్టును గగనము నతిశయించినవిగాన 'అనుపమ'ములు; దృగంశువు విభాసువర్ణమును 'ఉజ్జ్వల'మును, కాన యది 'అనుపమోజ్జ్వలగాత్రి. ఇందు గిరికాదేవికి వసురాజునందు ద్వితీయావస్థయైన చిత్తసంగమును బుట్టించినాఁడు.

మ. లలనారత్నము నొయ్యనొయ్య మొనర్పే కలఁ నేలఁ వ్రాయించి ని
శ్చలవృత్తిక వరవర్ణపూర్ణఫలకాకసంగంబు నొందించి మి
న్కులు వేమాఱుఁ దదర్థచింతనలతోకనూలొక్కల్వి నెయ్యంపు టొ
జ్జలు పైపై నెనయింపసాఁగెఁ బటు శాకస్త్రశ్రేణికాభ్యాసమున్. 100

అ. ఇందు మన్మథుని నొజ్జలుగాను, గిరికను శిష్యురాలుగాను రూపించి, చింతావేశము మొదలు మన్మథైకపారవశ్యమువఱకుఁ గల యవస్థలను అక్షరాభ్యాసము మొదలుగా శాస్త్రీపరిశ్రమము వఱకుఁగల శిక్షాక్రమముగా నధ్యవసించి చెప్పుచున్నాఁడు— నెయ్యంపుటొజ్జలు = ప్రణయోపాధ్యాయుఁడు-మన్మథుఁడనుట, (ప్రేమగల యుపాధ్యాయులని యర్థాంతరము.) లలనారత్నముక =ఆఁడువారియందు మిన్నయైన గిరికను, ఒయ్యనొయ్యక =మెల్లమెల్లగా, మొనర్పేలక నేలఁ వ్రాయించి= (చింతపుట్టించి దానిచే) బొటనవ్రేలికొనచేత నేల వ్రాయించి యని యర్థము—'చింతచే బొటనవ్రేలవ్రాయుట స్వభావము. 'బొటవ్రేల నేలవ్రాయుచు జొటజొటఁ గన్నులను నీరు జొబ్బిలఁగ (తారాశ.)(చేతివ్రేలికొనచేత నేలవ్రాఁతలు వ్రాయించి యని యర్థాంతరము.)నిశ్చలవృత్తిక =కదల మెదలకుండు వ్యాపారముచేతనని యర్థము - ప్రమానుపాటుతో ననుట—(తిరమయిన వ్యాపారము చేత నని యర్థాంతరము—నిలుకడతప్పక యనుట.) వర...సంగంబుక —(వరశబ్దము గొప్పవాని యందును,వరునియందును, వర్ణశబ్దము 'వర్ణో ద్విజాదౌ శుక్లాదౌ స్తుతౌ రూపయుతాక్షరే' ని.రూప మందును అక్షరమందును వర్తించును.) వర=వరుఁడయిన రాజుయొక్క, వర్ణ = రూపముచేత, పూర్ణ =నిండిన, ఫలకా=చిత్తరువు పలకయొక్క, సంగంబుక =కూడికను, ఒందించి యని యర్థము. (నాయికానాయకు లొండొరుల చిత్తరువులు పలకయందు వ్రాయుట స్వభావము.)—(వర = గొప్పలయిన, వర్ణ =అక్షరములచేత, పూర్ణ =నిండిన, ఫలకా = వ్రాఁతపలకయొక్క, సంగంబు నొందించి యని యర్థాంతరము. బాలురను పలకలయం దక్కరములు వ్రాయించుట ప్రసిద్ధము.) మిన్కులు=పలుకులు, వేమాఱుక, తత్ అర్థచింతనలతోక =రాజుకొఱకయిన యాలోచనలతోడ, నూలొక్కలిపి=పొందుపఱిచి యనియర్థము. రాజు నెట్లుపొందఁగలుగునా యను విచారముతోడి పలుకులే పలుమాఱు పలికించుచుననుట-(మిన్కులనఁగా చదువులునుగనుక చదువులు పలుమాఱును, తదర్థ

చింతనలోక్ =వానిశబ్దార్థములయొక్క వల్లనలో బొందుపఱిచి యని యర్థాంతరము. శబ్దార్థ విచారపూర్వకముగా నయ్యవి చదివించియనుట.) పటు...నమున్ -పటు=సమర్థమయిన, శాస్త్ర=(శాస్త్రమనఁగా 'నిదేశగ్రంథయోఃశాస్త్రిమ్' అ. ఆజ్ఞ) తనయాజ్ఞలయొక్క, శ్రేణికా=పరంపరయొక్క, అభ్యసముక్ =అలవాటుననియర్థము—తనకట్టడలచొప్పున నడచుటననుట - (వ్యాకరణాదిశాస్త్రముల నభ్యసించుటనని యర్థాంతరము) పైపైక్ =మీఁదమీఁద-అంతకంతకు, ఎనయింపసాఁగెక్ =పొందింపసాఁగెను.

మన్మథుఁడు మొదట వలపును గఱపించి చింతచే నేమియుఁదోఁపక బొటనవ్రేల నేల వ్రాయించి మ్రానుపాటు గలిగించి, నాయకునిరూపు చిత్తరువుపలకయందు వ్రాయించి, యతని నెట్లు పొందఁగలుగునను విచారంపుమాటలే మాటికిఁ జెప్పించుచు పయిపయిని తన బలుత్రిప్పలకెల్ల లోపడునట్లు అలవఱుచుచున్నాఁడని యర్థము.

ఒజ్జలు నెయ్యముకలిగియుండుటచే చదువుగఱపువాఁడై మొదట చేతివ్రేల నేలపయి గీఱులు వ్రాయించి, పిదప నిలుకడతోఁ బలకలయం దక్కరములు వ్రాయించి, యక్షరజ్ఞాన వాచకములు గుదిరిప పిదప శబ్దార్థములు మాటికిఁ జింతించి గ్రహించుకొనునట్లుచేసి, అర్థాన్వయజ్ఞానము గుదిరిన పిదప గొప్పవియగు వ్యాకరణాదిశాస్త్రపరంపరలం దభ్యాసమును బయింబయిఁజేయించుట ప్రసిద్ధము. అలం. శ్లేషము.

(నాయికా నాయకులు ఒండొరుల చిత్తరువు పలకలందు వ్రాయుటంగలదు.

'నేర్పుగలచిత్రకరులచే నిలయభిత్తి, భువనమోహనాకారతఁ బొలుపుమిగుల
మగని మగువను వ్రాయించి మదిఁదలంచు, నిషధరాజును దన్నుఁగా నీరజాక్షి'

ఇత్యాదు లెఱుంగునది.) ఇందు నిశ్చలవృత్తియనఁగా స్తంభమనెడు సాత్త్వికభావము.

'తలకొనిన రాగభీత్యా, దుల కతమునఁ జేష్టలెల్లఁ దొరఁగి శిలా దా
రులఁజేసిన యట్లుండినఁ, గలిత స్తంభాఖ్య సాత్త్వికంబై వెలయున్.'

శా. ఆ తన్వంగి యనంగరూపంకరణవ ర్జ్యాముక్తచూతాస్త్రని
ర్ఘాతం బోర్వక తమ్ములంచుఁ దటినీ గర్భైకసంజాతకం
జాతవ్రాతమువాటుఁ జెంద నవి యేఁ చక్ సాగె మున్నున్నగా
'జ్ఞాతిశ్చే దనలేన కి' మ్మనెడి వా చారూఢి సత్యంబుగన్. 101

అ. ఆ తన్వంగి=ఆ గిరిక, అనంగ...నిర్ఘాతంబు-అనంగ=మన్మథునియొక్క, రూంకరణవత్ = రూంఅను ధ్వనితోఁగూడిన, చూతాస్త్ర=చూతపుష్పాస్త్రముయొక్క, నిర్ఘాతంబు = దెబ్బను, ఓర్వక=సయింపలేక, తమ్ములంచుక్ =తోడఁబుట్టినవారనీయర్థము. (తమ్ములనఁగా పద్మములకును జేరని భావము.)తటినీ...మాటుక్ చెందక్ -తటినీ=(తనతల్లియైనశక్తిమతీ)నదియొక్క, గర్భ=గర్భమువలన, ఏక=ముఖ్యమగునట్లుగా, సంజాత=పుట్టిన, కంజాతవ్రాతము=తామరసమూహముయొక్క, మాటుక్ చెందక్ =మఱుఁగునకుఁబోఁగా-తోడఁబుట్టువులని వారి నండ గొనఁగా ననుట. అవి=ఆ తామరలు, ముక్ మున్నున్నగాక్ =ముందుముందుగా, జ్ఞాతిశ్చేత్ అనలేన కిమ్=జ్ఞాతియగు నేని నిప్పుతోఁ బనేమి-దాయాది యగ్ని చేసెడుపని చేయు ననెడి, వాచారూఢి=మాటయొక్కనిరూఢి - జనులు రూఢిగాఁ జెప్పికొనెడిమాటయనుట, సత్యంబుగక్ = యథార్థమగునట్లుగా, ఏఁచక్ సాఁగెక్ = బాధింపఁ దొడఁగెను. 'తమ్ము... జెందక్' అతిశయోక్తి. 'జ్ఞాతిశ్చే...' అర్థాంతరన్యాసము.

'రూమ్' అని యల్లెతాడు మ్రోగుటచే ఏటు మిక్కిలి బెట్టిదముగావలయును. కావునసెయ్ దెబ్బకునోర్వక తామరలను 'తమ్ము'లనియు తటినీగర్భైకసంజాతమ్ములనియు నండగొన్నది. ఇట

గర్భశబ్దము తప్తులనుటను శబ్దశక్తిచే సమర్థించుటకు నదిలోపలయని భావము. నదిలోపలి పంకమునుండి కదా తామరతీగ పొడముచున్నది.కన్యకుఁ బెండ్లికిమునుపు జ్ఞాతిత్వముగలదని శాస్త్రీయముగనుక శక్తిమతియందుఁ గిరికతోడఁబుట్టిన హేతువుపలనఁగలిగిన జాతిద్వేషముచేఁ దామరలు గిరికను బాధింప సాగెననియర్థము. తామరలగ్గివలె వేఁడిగా-జూపట్టెనని తాత్పర్యము. కామార్తులకు శిశిరోపచారముగా తామరలనుహత్తించుటగలదు.వారికి తామరసాదులు మేనికి వేఁడిమియగుటయుఁ బ్రకటము. 'చిగురుఁ దామరపాకు జవ్వంచు చనుదోయిమొనల క్రొవ్వేఁడిని ముడుఁగఁబాఁబె'. (శృంగారవైభవము)

చ. ఎరువుగఁ జూడసాఁగె హరిణేక్షణ పిన్నటనాఁటనుండియుం
బరిచితిఁ బూని మంజుగతి మాధురియుఁ మృదువాగ్విభూతియుఁ
వరుసనె తెల్పి తల్లికడ వారును దండ్రి భజించువారునై
గరిమముఁ గన్న సద్ద్విజశిఖామణులఁ వసులుబ్ధచిత్తయై. 102

అ. 'సద్ద్విజశిఖామణు'లనుటచే హంసశుకపరముగాను బ్రాహ్మణపరముగాను నర్థద్వయము. హరిణేక్షణ=గిరిక, పిన్నటనాఁటనుండియుఁ = చిన్నప్పటినుండి, పరిచితిఁ బూని=మచ్చికనొంది, (హంస) మంజుగతిమాధురియుఁ =సొగసయిన నడలయొక్క మురిపెమును, మృదువాఁ విభూతియుఁ =మెత్తనిపలుకుల పెంపుసొంపును, వరుసనె=వెంబడివెంబడిగా, తెల్పి=నేర్పి, (బ్రాహ్మ) మంచినడవడియు తిన్ననిమాటలును నేర్పి, తల్లికడ...మణులఁ -ద్విజశబ్దము పక్షులందును బ్రాహ్మణులందును వర్తించుచున్నది. (హంస) తల్లియైన శక్తిమతి, కడవారును = రెండుదరులందు వసించువారును-తండ్రియగు కోలాహలుని సేవించువారును నై గౌరవములను బొందిన మేటిపిట్టలయిన హంసలకు చిలుకలకు, (తల్లికడవి అంచలు తండ్రికడవి చిలుకలు. పక్షిపరముగా 'తల్లికడవియుఁ' తండ్రి భజించునవియు నని యుండవలయుటకు మహద్వాచకములకుఁబోలె 'వారును' అనుట సాధువు గాకున్నను శ్లేషానుగుణ్యమునకై సాధువుగా గ్రహింపఁదగును—(బ్రాహ్మ)తల్లివంక వారును దండ్రిపోష్యవర్గములోనివారు నై పెద్దతికముగాంచిన బ్రాహ్మణశ్రేష్ఠులకు('దత్తవిప్రాణ్ణా ద్విజాఃi' అ.) వసులుబ్ధచిత్తయై=వసురాజునందు పేరాసగల మనస్సుగలదైయని యర్థము. (ధనమందుఁ బేరాసగల మనస్సుగలదైయని యర్థాంతరము.) ఎరువుగఁ =మటియొక్కటిగా, చూడసాఁగెఁ = పెఱవారను బుద్ధితోఁ జూడఁదొడఁగెననుట.

ధనలుబ్ధునకు, తల్లివంకవారని తండ్రివంకవారని కాని, పెద్దలనికాని, బ్రాహ్మణోత్తములని కాని పాటించుటగలుగదు. వారో కేవల 'ద్విజులు'కారు. ద్విజశిఖామణులు. అందును 'గరిమమున్' గన్నవారు. వారినిబట్టి గౌరవమునఁ గాకపోయినను, తల్లిని దండ్రిని బట్టియేని ప్రేమమున నయినను, కాకున్న పిన్నటినాఁటినుండి గల తన చెలికారమును బట్టియైనను, తనకు మంచినడవడియు మంచిపలుకుబడియు గఱపిన యుపకారధర్మమును బట్టియయినను, బాటించుట కలుగదయ్యెనని వసులోభంపు జొత్కట్యము ఉద్ఘాటితము.మనస్సు వసురాజునందు మరులుగొన్నదనియు,అట్టియవస్థయుం దుద్దీపకములుగాన యంచలును జిలుకలును కామార్తిజనకములై యసహ్యము లాయె ననియుఁ గావున వానిని ఎరువుగఁ జూడసాగెననియు భావము. పిన్నటి నాఁటినుండియుఁ బరిచితికి నిందే 'మందయానము నేర్పు నిందిందిరాజీవరాజీవరాజన్నరాళరాజి, కలికి పల్కులు నేర్పు లలితనానా వాసనావాసనికటకాననశుకాళి'. యని యున్నది. అలం. శ్లేషమూలకకావ్యలింగము. శ్లేషోత్థాపిత మగు సమాసోక్తియని కొందలు.

తే. ఆకులాహార్యనందనకేయలసపవన, జాలములఁదూలగతిఁ జాలఁదూలఁదొడఁగె
గరిమఁదానెంత యచలేంద్రకన్యయైన,బలుచనగుఁగాదెఘనవసుప్రార్థనమున.

అ. ఆకుల+అహార్యనందన(—'అహార్యధరపర్వతాః') ఆకులపర్వతపు కూఁతురు—గిరిక, అలసపవనజాలములన్ =మందమారుత సమూహాముల చేత, తూలగతిన్ =దూదివలె, చాలన్, తూలఁదొడఁగెన్ =తూలిపోసాఁగెను. అదియుక్తమే—ఎట్లనిన, గరిమన్ =పెద్దతికముచేత, తాను, ఎంత, అచలా+ఇంద్రకన్యయైనన్ =('భూర్భూమి రచలానంతా' అ.) రాజకన్యకయైనను, ఘనవసుప్రార్థనమునన్ =మిక్కిలియగు ధనవిషయమైన యాచనచేత, పలుచనగుఁగాదె = చులుకఁదనమును బొందుచున్నదేకాదా యని యర్థము, గరిమన్ =దుర్భరత్వముచేత, తాను, ఎంత యచలేంద్రకన్యయైనన్ = ఎంత పర్వతరాజపుత్రియైనప్పటికిని, ఘనవసుప్రార్థనమునన్ = గొప్పవాఁడగు వసురాజును గుఱించిన యాచనచేత, పలుచనగుఁగాదె=కృశత్వము నొందుచున్నదే కదా యని యర్థాంతరము.

గాలియో బెట్టిదముగాదు. 'అలస'మైనది. అది తూలించినదో కొండలలో కొండయైన కుల పర్వతపు కూఁతును. అట్టిదిగాన తూలించుట యను మాటయే తలపెట్టరాదు. తూలింపఁజాలెనన్నను ఎంతోకష్టముమీఁదఁగదా కావలయును. అట్టిది 'తూలగతిన్' మిక్కిలి చులుకఁగానైనది-పెను గొండపట్టి దూదిపింజయైనది. ఇందలి విరోధమునకు 'ఆకుల అహార్యనందన' అను సమాసాంతరము నాశ్రయించుటంజేసి ఆకులయైనదిగాన తూలుట చెల్లునని పరిహారము గలుగుట చేత విరోధాభాసము. 'అచలేంద్రకన్య' యనుచో పర్వతకన్య రాజకన్యయను రెండర్థములకు ననుగుణముగా 'గరిమ' (బరువును గొప్పతనమును) 'పలుచన' (తేలికయు తక్కువపాటును) అని 'గరిమ' 'పలుచన' శబ్దములను రెండర్థములు గలవిగాఁ గవి నిబంధించినాఁడు. ఇందలంకార మర్థాంతరన్యాసము.

చ. చెలితెలిఱెప్పముత్తియపుఁ జిప్పల నొప్పగు బాష్పవారి చి
ప్పిలి చనుగట్టుపైఁ దొరఁగు నీ వెంపు నుతింపఁగ నయ్యె నయ్యెడన్
వెలఁది మనోగతం బరసి నీ వెల్వడి శుక్తిమతీప్రవంతి యా
యలికులవేణిఁ గాంచిన మ నీ హార్దికిఁ దెల్పఁగ నేఁగు నైవడిన్. 104

అ. చెలి, తెలి ఱెప్పముత్తియపుచిప్పలన్ =తేటలయిన కనుఱెప్పలనెడు ముత్తెపుచిప్పలయందు, ఒప్పగు, బాష్పవారి=కన్నీరు, చిప్పిలి=వెల్లివిరిసి, చనుగట్టుపైన్ =చన్నుఁగొండపయిని, తొరఁగు వెంపు = ప్రవాలించునట్టి వైభవమును, అయ్యెడన్ = ఆసమయమందు, నుతింపఁగన్, అయ్యెన్ =పొగడఁ దగియుండెను. ఎట్లనిన-శుక్తిమతీప్రవంతి=శుక్తిమతీనది, వెలఁది మనోగతంబు= కూఁతురయిన గిరికమనస్సులోని భావమును, అరసి=తెలిసికొని, వెల్వడి=వెడలివచ్చి, ఆ యలికులవేణిన్ కాంచిన మహార్దికిన్ =ఆ తుమ్మెదగుంపులవంటి జడగలదానిని కన్నట్టి వెనుగొండయగు కోలాహలునికి, తెల్పఁగన్, ఏఁగునైవడిన్ = పోవుచున్నదో యనునట్లుగా, నుతింపఁగ నయ్యెనని సంబంధము.

ఱెప్పలు (తెలి=)తెల్లనై తేటలయినవి. కావునవే ముత్తెపుచిప్పలు. ముత్తెపుచిప్పలనుండి తొరఁగునట్టి కన్నీరు, ముత్తెముచిప్పలనొప్పుచున్న శుక్తిమతి జలపూరమునకు సాటి. చన్ను కోలాహలునికి సాటిగట్టుగాన గట్టుతోడి సామ్యమనిభావము. బాష్పవారి శుక్తిమతీనదిగా రూపించుటచేత అవ్వారిగాఁ దొరుఁగుటయు నిక్కుగల చన్నులను దడుపుటయు వ్యంజితములు. అలం. ఊత్ప్రేక్ష. 'తెలిఱెప్పముత్తియపుఁజిప్ప చనుగట్టు' అని వానియందలి రూపకముచేఁ బోషితము.

చ. కొమిరె మనోవ్యథం బొగులఁ గీ గ్రుచ్చి కవుంగిటఁ జేర్చి తల్లి శు
క్తిమతి తదీయతాపశిఖి గీ కీలల నింకఁగఁ బోలుఁ గానిచో

రమణిమెయిఁ బిసాంకురప రంపరలుఁ ఘనసారవాలుకా
సముదయముఁ సుజాతజల జాతదలంబులు నుల్లసిల్లునే. 105

అ.కొమిరె=కూఁతురయినగిరిక,మనోవ్యథఁ=మనస్సు వేదనచేత,పొగులఁ=తపింపఁగా,తల్లి శక్తిమతి,క్రుచ్చి, కవుంగిటఁజేర్చి=బిగియఁ గౌఁగిలించుకొని,తదీయతాపశిఖికీలలఁ=ఆ గిరికదయిన విరహతాపమనెడు అగ్ని సెగలచేత,ఇంకఁగఁ బోలుఁ=ఇగిరిపోయి యుండవచ్చును.కానిపోఁ= అట్లుకానియెడ, రమణిమెయిఁ=గిరికదేహమందు, బిసాంకురపరంపరలుఁ=లేఁత తామరతూఁడుల సమూహములును, ఘనసారవాలుకాసముదయముఁ = కర్పూరమనెడు ఇసుకతెరయును, సుజాత జలజాత దలంబులుఁ -సుజాత = లెస్సగాఁబుట్టిన - సొగసయిన, జలజాతదలంబులుఁ = తామర తీఁకలును-మిగుల మెత్తనివయిన తామరలోపలి తీఁకలనుట. ఉల్లసిల్లునె=ఒప్పుచుండునా.

గిరికకు శైత్యోపచారములుగా నొనఁగూర్చిన బిసాంకురాదులను,గిరికను దల్లి శక్తిమతి గౌఁగిలించుకొని యాకూఁతు విరహజ్వాలలందు నిగిరిపోఁగా నానదియందు మిగిలిన బిసాంకుర వాలుకా పద్మదలములుగా నుత్పేక్షించినాఁడు. గిరిక విరహతాపము పెల్లుదనము దెలియునది. బిసాంకురాదుల చేత శక్తిమతీశోషము నూహింపఁబడుటవలన అలం. అనుమానము.

చ. ప్రసవశరాఖ్యయోగి బహు భంగుల భావన లిచ్చి మర్దనం
బెసఁగఁగ ధాతువేర్చి బలి యించి రసంబు నిశాంత మంతయు
న్వసువుగఁ జేయ మైమఱచి నాతి గలన్మణిభూష లెన్న దా
ప్తసఖులు చేరి పల్కినను బల్కదు చూచియుఁ జూడ దెంతయున్. 106

అ. ఇందు మన్మథపరముగాను యోగిపరముగాను అర్థద్వయము. ప్రసవశర+ఆఖ్యయోగి= మన్మథుఁడనెడి రసవాదమునేయు యోగీశ్వరుఁడు, బహుభంగులఁ = పెక్కువిధములుగా, భావనలిచ్చి=(మన్మ)సంకల్పములను బుట్టించి-(యోగి)(పృక్షరసముల చేత భావనలుచేసి,మర్దనంబు=(మన్మ) పీడించుట—(యోగి) నూఱుట, ఎసఁగఁగఁ =అతిశయింపఁగా, ధాతువుఏర్చి = (మన్మ)ఇంద్రియములఁ గాల్చి-ఇంద్రియమూర్ఛ గలిగించి—'ధాతు ర్నేంద్రియేషు చ, శబ్దయోని మహాభూతతద్గణేషు రసాదిషు।మనశ్శిలాదా శ్లేష్మాదా విశేషా ద్ధ్రిరికేఽస్థి నచ' (మేదిని.) (యోగి)-అభ్రకాది గైరిక ధాతువులను గూర్చి, రసంబు బలియించి=(మన్మ) 'రసో గంధరసే జలే, శృంగారాదా విషే వీర్యే తిక్తాదా ద్రవరాగయోఃl దేవ ధాతుప్రభేదే చ పారదస్వాదయోఃపుమాన్'మే.)అనురాగరసమును మిక్కుటముచేసి—(యోగి) పాదరసమును బంధించి యని యర్థాంతరము. నిశాంతము అంతయున్ వసువుగఁ చేయఁ = (మన్మ) ఇల్లంతయు వసురాజుమయముగాఁ జేయఁగా ననుట— (యోగి) ఇల్లంతయు బంగారుమయముగాఁ జేయఁగా, మైమఱచి = (మన్మ) దేహస్థితి యెఱుఁగనిదై— (యోగి) మదముచేత నొడలుదెలియనిదై, నాతి = గిరిక, గలత్‌మణిభూషలు = జాఱిపోవుచున్న రత్నాలసొమ్ములను, ఎన్నదు = మన్మథవికారముచేత పాటింపఁదని యర్థము— (మదముచేతఁ బాటింపదని యర్థాంతరము) ఆప్త...పల్కదు=అనుగుఁదెలులు దగ్గఱఁజేరి మాటలాడినను బలుకదని యర్థము—(అనుంగు చెలులుపల్కరించిననుబదులుచెప్పియాదరింపదని అర్థాం.)చూచియున్ చూడదు ఎంతయున్ = దగ్గఱనున్న వస్తువులను గూడఁ జూడదని యర్థము. కన్ను మిన్నుఁ గానదని అర్థాం.

ఇందు బహుభంగుల భావనలనఁగా సంకల్పమనెడి యవస్థావిశేషము. మర్దన మనఁగా అంతఃకరణద్రవీభవనము. ధాతువేర్చుట యనఁగా ప్రలయమనెడి సాత్త్వికభావము. 'ప్రలయ స్స్తంభ

దుఃఖాద్యేకార్థమింద్రియతాపనమ్'. రసము బలియించి యనఁగా రతియనెడు స్థాయిభావము. వసురాజును సర్వత్ర చూచుట ఉన్మాదమనెడి సంచారిభావము. 'ఉన్మాదశ్చిత్తవిభ్రమః'అ. మైమఱచుటయు, జాతిన సొమ్ములు సవరింపకపోవుటయు, సఖులకు బదులియ్యకపోవుటయు మోహమనెడి సంచారిభావము. అలం. శ్లేషానుప్రాణితమగు రూపకము.

ఉ. కొంచకయంబుధిం బడిన కొండలపత్త్రిము లూడ్చదయ్యె నూ
ఱంచులకత్తి దాని యుదుటంతయు నెంతని కంతుచేతి నూ
ఱంచుల కత్తి హత్తి జవరాలికుచాద్రుల ముంచెఁ బత్రరే
ఖాంచితవైభవం బెడల నాతతబాష్పమహాపయోనిధిన్. 107

అ.నూఱంచులకత్తి=శతకోటియైన వజ్రాయుధము, కొంచక=జంకక, అంబుధిన్ పడినకొండల పత్రములు=సముద్రమందు పడినకొండల రెక్కలను,ఊడ్చదయ్యెన్=కొట్టివైచదాయెను.'ఊడ్చ్' అని చకారమునకు ముత్తు పరంబగునపుడు పకారము రావలసియుండియు రామికి, 'కం,జాతవ్రాతము మాఁటుఁజెంద నవి యేఁచ్ సాగె' నని గంగ పద్యమే యుపోద్బలకము.దానియుదుటు అంతయు నెంత=దానిపదటమెల్ల ఎంతపాటిది, అని, కంతుచేతి నూఱంచులకత్తి = మన్మథుని చేతనుండెడి శత కోటి యని యర్థము—(శతపత్రము అనఁగా అరవిందమని భావము.) హత్తి=తాఁకినదై, పత్రరేఖాంచితవైభవంబు=రెక్కలరేకల యొప్పుచున్న పెంపును,ఎడలన్=వీడిపోవునట్లుగా నని యర్థము. (మకరికాపత్రపు రేకల యొప్పుచున్న పెంపు తూలునట్లుగానని భావము.) జవరాలికుచాద్రులన్=గిరికచన్నులనెడి కొండలను, ఆతత...నిధిన్=విరివియైన కన్నీరనెడు మహాసముద్రమందు,ముంచెను.

ఇంద్రునిచేతి నూఱంచులకత్తి మైనాకాదిపర్వతములకు పత్త్రిము లూడ్పకయే సముద్రమాత్రమందుఁ బడంజేసినది.మరుని నూఱంచులకత్తియో గిరిక కుచపర్వతములను పత్త్రిములెల్ల వీడునట్లుగా మహాసముద్రమునందు ముంచినది. కాన దానికంటె నిదియే యెంతో యొక్కువయని యర్థము. ఆ మైనాకాదులు సముద్రమున నింద్రునికత్తిచేతఁగాదు మఱియొకదానిచేత - (అనఁగా వాయువుచేత) నూరకపడినవి మాత్రమే. గిరికాకుచాద్రులో మరునినూఱంచులకత్తిచేతనే యూరకపడుటగాక యడుగంట ముంపఁబడినవి. బాష్పము 'అతీత' మైనదిగాన దానిచే సముద్రము 'మహా' సముద్రము. జవరాలనుచో 'ఆలు' శబ్దమునకు విశ్రమము చెల్లుటకు—

'ఆలనుపదంబు మొదలను • రాగమంబు, వచ్చుసంధికి నుభయంబు • వడికిఁ జెల్లు
నతివ జవరాలు బాలెంత • రాలు ముద్ద, రాలు ధర్మాత్మురాలన • రాక్షసారి.(అప్పకవీయము)

ఇందు 'కంతుచేతి నూఱంచులకత్తి' యనుచో నతిశయోక్తి. 'కుచాద్రులు' 'ఆతత...నిధి' యనుచో రూపకములు. ఇంద్రుని నూఱంచుల కత్తికంటె మరుని నూఱంచులకత్తికి నుత్కర్షము చెప్పుటచే వ్యతిరేకము - పూర్వోక్తములయిన యతిశయోక్తి రూపకములచే అనుప్రాణితము. మైనాకుఁడు వాయువుచేత సముద్రమునంబడుట—

'పూర్వంకృతయుగే తాత పర్వతాః పక్షిణోఽభవన్। తే హిజగ్ముర్దిశస్సర్వా గరుడానిలవేగినః॥
తతస్తేషుప్రయాతేషు దేవసంఘాస్సహర్షిభిః। భూతాని చ భయంజగ్ము స్తేషాం పతనశంకయా॥
తతఃక్రుద్ధస్సహస్రాక్షః పర్వతానాం శతక్రతుః।పక్షాంశ్చిచ్ఛేద వజ్రేణ తత్ర తత్ర సహస్రశః॥
స మాముపగతఃక్రుద్ధోవజ్రముద్యమ్య దేవరాట్।తతోఽహం సహసాక్షిప్తఃశ్వసనేన మహాత్మనా॥
అస్మిన్నవణతోయే చ ప్రక్షిప్తః ప్లగోత్తమ।గుప్తపక్షస్సమగ్రశ్చ తవ పిత్రాభిరక్షితః॥(రామాయ)

'సుజాత జలజాత దలంబులుక్' అని తామరతీకుల శిశిరోపచారమునకై గిరిక మేన వత్తించి రనియు మదనతాపంపుఁ బెల్లునకు సయింపక కన్నుఁగవవెల్లి గబ్బిగుబ్బలపయి దిగుపాటి ముంచె ననియు ఫలితార్థము.

క. కంజనయనావిలోకన, ఖంజనయుగ మెదకు వ్రాలఁ గని వసు వాలో
రంజిలుటఁ దెలిసి శంబర, భంజనుఁ డతినిశితవిశిఖ పంక్తి నగల్చెన్.

అ. ఇందు మన్మథపరముగాను కిరాతపరముగాను అర్థద్వయము. శంబరభంజనుఁడు=(శంబర శబ్దము 'శంబరో దైత్య హరిణ మత్స్య శైల జలాంతరే' అని శంబరాసురునియందును లేడియందును వర్తించుచున్నది గనుక)శంబరాసురుని ఖండించిన మన్మథుఁడని యర్థము. లేడిని భంజించు కిరాతుఁడని యర్థాంతరము. కంజ.. యుగము - కంజనయనా = తమ్మికంటియైన గిరికయొక్క, విలోకన=చూపులనెడు, ఖంజనయుగము=కాటుకపిట్టల జోడు, ('ఖంజరీటస్తు ఖంజనః' అమ.)'లోకే దృశౌ రుచిరచఞ్చలఖఞ్జరీటౌ' అమరుక. కాటుకపిట్టలకు చూపులకు నౌపమ్యము. ఎదకున్ వ్రాలన్=హృదయప్రదేశమందు వ్రాలఁగా నని విలోకనపరమైన యర్థము-ఎదకు వ్రాలుటయనఁగా సంభోగమునకై వ్రాలఁగానని ఖంజనపరమైన యర్థము-ఎదయనఁగా పశుబుద్ధుత్వము. ఇట తన్మూలమైన సంభోగము లక్షితము.) కని=చూచి, వసువు ఆలోక్ రంజిలుటన్ తెలిసి=(వసువనఁగా వసురాజును ధనమునుగనుక మన్మథపరముగా) వసురా జా గిరికాహృదయములోఁ బ్రకాశించుటను దెలిసినవాఁడై, (కిరాత) ధనము కాటుకపిట్టలు సంభోగార్థమై వ్రాలిన భూమిలో నుండుటను దెలిసినవాఁడై, అతినిశిత విశిఖపంక్తిన్=మిక్కిలి వాఁడియైన యమ్ముల సమూహముచేత, అగల్చెన్=భేదించెను. ఇది యుభయత్ర సమానము.

గిరిక దుఃఖభరముచే తలవాల్పఁగా నామెచూపుఁగవ మొమ్మునయి నెలకొనెననియు దానిచే నామె హృదయమందు వసురాజు వెలయుచున్నాఁడనియుఁ దెలిసి మరుండు మఱియు దెప్పరముగాఁ గారించెనని యర్థము. కాటుకపిట్టలు సంభోగమునకు వ్రాలుచోట ధన ముండునట్ల. అలం. శ్లేషమూలక రూపకము.

'ఖంజరీటమిథుననిధువనసంచారోపజ్ఞాతనిధిగ్రహణకౌతుకితమతికిరాతఖన్యమానస్థపుటితాభ్యాశ జలాశయాః' 'తస్మిన్నిధి ర్భవతి మైథున మేతి యస్మిన్' (బృహత్సంహిత.)

తే. పూఁటపూఁటశరతోక్కటి పొడము కతన, విన్నయై యన్నదీకన్య వేణి దూల
సన్నగిలియున్న గతినెన్నఁ గజనునెయకట,యూర్మికలుకంకణాకృతినొనరెనపుడు.

అ. ఇందు 'నదీకన్య' యనుటచే అల్పనదిపరముగాను గిరికాదేవిపరముగాను నర్థద్వయము తెలియునది. పూఁటపూఁట శరతోక్కటి పొడముకతనన్=ఒకొక్కనాఁడును సంవత్సరకోటి పుట్టుట కారణమువలన - అనఁగా ఒక దినము కోటిసంవత్సరములుగా నుండుటచే యని యర్థము. (శరత్కాలపు కోటిభాగము - దినదినమును శరత్కాలమందుఁ గొంత గొంత భాగము జరుగుట-యని యర్థాంతరము.) శరదృతుకాలమునం దందలి దినములు దాని భాగములుగా నెన్నుట తెలియునది. అన్నదీకన్య=ఆ గిరికాదేవి, (ఆ చిన్నయేఱు) విన్నయై=చిన్నఁబోయి యని యర్థము-(నీరు వట్టిపోయి యని యర్థాంతరము.)వేణితూలన్=జడతూలిపోఁగా (ప్రవాహము తీసిపోఁగాననియు,) సన్నగిలి యున్నగతిన్=చిక్కిపోయియున్న విధమును, ఎన్నఁజనునె=తలఁపఁగూడునా-తలఁపనలవిగాదనుట. అకట=అయ్యయ్యో, అపుడు=ఆసమయమందు, ఊర్మికలు కంకణాకృతిన్ ఒనరెన్=ఉంగరములు కంకణములాయెను. (అలలు జలకణప్రాయము లయ్యెనని యు.)

దిన మొక్క సంవత్సరముగా గిరికకుఁ దాపమెచ్చుటచే నాబిడ చిన్నఁబోయి జడసొంపు తూలఁగా మిక్కిలి చిక్కెను.దానిచే నామె యుంగరములు చేతికడియములయ్యెనని యర్థము. కృశత్వముచేత నుంగరములు కరకంకణములగుట. 'కరముద్రిక చూడహస్త కంకణమయ్యెఁ' (చాటు) నాఁడునాఁటికి శరత్కాలము కొంతకొంత జరుగుచుండఁగా నా చిన్నయేఱు నీరింకి వెల్లువతీసి పోయి సన్నగిలెను. దాని యలలు జలబిందుప్రాయములయ్యెనని యర్థాంతరము. విరహార్తిని స్త్రీలు జడవేసికొనమిచే నది సొంపు చెడుట. అలం. శ్లేషానుప్రాణితమగు సమాసోక్తి.

'ఏకవేణీధరా సీతా వాసో మలిన మంబరమ్' (రామా) 'ఆద్యే బద్ధా విరహదివసే యా శిఖా దామ హిత్వా, శాపస్యాన్తే విగళితశుచా తాం మయోద్వేష్టనీయాం, స్పర్శక్లిష్టా మయమితనఖే నాసకృ త్సారయన్తీం,...ఏకవేణీం కరేణ.' (మేఘసందేశము)

సీ. మదినున్న మరుఁడువంకఁప మహోగ్రగతి వచ్చు,కమ్మఁదెమ్మెరలనఁగ్ గదిసెనూర్పు
లూర్పుగాడ్పుల రాకఁకులికి పాండుమృణాల, కుండలిపైఁబూనెఁగుచసురాద్రి
కుచసురాద్రి గరంగెఁఘోరతాపార్చినాఁ, బడసెఁ బుప్పొడితోడిఁవలపుఁజెమట
చెమటవెల్లువకు ఫేఁనములయ్యెఁ బెనుఁగాఁక, నవసి నీరుగఁబొంగుహారమణులు

తే. హారమణివార తారాపఁసారమును గ, ఠోరమూర్ఛాంధకారవిఁస్తారమును న
పారమైరేయుఁబగలునేఁర్పఱుపకునికి,మగువకనుఁదమ్ములరమోడ్పుఁమఱవయ్యె.

అ. మదిఁ ఉన్న మరుఁడు పంపఁ =మనస్సునందున్న మన్మథుఁడు పంపఁగా, మహోగ్రగతిఁ =మిక్కిలి యుగ్రమయినవిధమున, వచ్చు, కమ్మదెమ్మెరలు = మలయమారుతములో, అనఁ, ఊర్పులు, కదిసెఁ =దాఁపరించెను,ఊర్పుగాడ్పుల రాకకుఁ =నిట్టూర్పుల నెడి వాయువులువచ్చుటకు, ఉలికి = భయపడి, కుచసురాద్రి=చన్న నెడు మేరుపర్వతము, పాండుమృణాలకుండలిఁ =తెల్లని తామరతూఁడ నెడి సర్పమును - తెల్లని సర్పమననుటచే శేషునిననుట. పైఁ, పూనెఁ, ఘోరతాప అర్చిఁ =పెట్టిదమయిన విరహంపుకాఁకయనెడు అగ్ని చేత, కుచసురాద్రి=చన్న నెడు బంగారు కొండ, కరంగెనాఁన్ = కరఁగినదో యనునట్లుగా, పుప్పొడితోడి వలపుఁజెమట=పూవుపొడితోఁ గూడి వాసనలు గుబాళించు చెమట, పడసెఁ = కలిగెను, చెమట వెల్లువకుఁ, పెనుఁగాఁకఁ = పెట్టిదమయిన విరహతాపముచేత, అవిసి=కుమిలి, నీరుగఁ పొంగు=నీళ్లుగా నుబుకుచున్న, హారమణులు=హారపు ముత్తెములు, ఫేనములయ్యెఁ =నురుఁగులయ్యెను, హారమణివార=హారపుముత్తెముల సమూహమనెడు, తారా=నక్షత్రములయొక్క, అపసారమును=పోవుటయును, కఠోర=కటువయిన, మూర్ఛ=పరవశత్వమనెడు,అంధకార=కాఱుచీఁకటియొక్క, విస్తారము=ఆధిక్యమును,అపారమై=తుదిలేనిదై, రేయుంబగలు నేర్పఱుపకునికిఁ =రాత్రియగుటయు పగలగుటయు నేర్పాటుగాక యుండుటచే, మగువకనుఁదమ్ములు=గిరిక కన్నులనెడు తామరలు, అరమోడ్పు మఱవయ్యెఁ = సగము మోడ్చుటను మానకుండెను.

మన్మథునికి కమ్మదెమ్మెరలను బంపఁగలుగుట కతఁడు వాని నెక్కి రౌతుగాన.'మహోగ్రగతి వచ్చు' తెమ్మెరలనుట యూర్పులదండు దట్టమునకు. 'కమ్మ' తెమ్మెరలనుట గిరికయూర్పులతోడి పోలికకు. మన్మథతాపముచేత నిట్టూర్పులు వేండ్రముగా నిగిడెను. గాడ్పును క్రిందుగొంగ సర్పముగాన కుచసురాద్రిపాండుమృణాళకుండలిని పయినిబూనినది.కుచములపయి నిట్టూర్పులుపొలయుటచే దాని యూన్నత్యము వ్యంజితము. తొల్లివాయువునకు నాదిశేషునికి బలాధిక్యము లెవరనివాదుపుట్టఁగా నపుడాదిశేషుఁడు మేరుగిరిశృంగమును బడగలచేఁగప్పి దానిని గదల్పుమని వాయువునకుఁజెప్పఁగా

నతఁడు గదల్పక పోయెనను పురాణకథ యిట యనుసంధించునది. గిరిక పద్మినీజాతి ప్రయుక్తమయిన పద్మగంధము మేనగలదిగాన చెమటకు వలపు; చెమ్మట, కరఁగిన బంగరుగొండద్రవమువలె పసిమినొందుటకై పుప్పొడితోడికూడిక. చన్నులయందుఁ దామరతూండ్లు చలువకై కప్పఁబడినవి.

కాఁకచే హారమునందలి ముత్తెములు పెటిలుట. తాపము మున్మారముచే చెమ్మట వెల్లువ. మున్మారమునకు హారపుముత్తెములు పెటిలఁగా ఆవెల్లువకు 'నురుఁగు'లయ్యెను. ముత్తెములనెడి చుక్కలు పోయినందునఁ బగలు; మూర్ఛయనెడి కటికిచీఁకటి క్రమ్ముటచే రాత్రి. పగలును రాత్రియు నొక్కటఁ గలుగదుకాన రేయనియు పగలనియు ఏర్పఱుపకునికి. కాన కన్నులనెడి తామరలు పగలుగాన విచ్చియు రేయిగాన మోడ్చియుఁ దుదకు అరమోడ్పునొందెను.

మొదటి మూఁడు పాదముల మూఁడుత్ప్రేక్షలు. రెండవది రూపకసంకీర్ణము గమ్యము. మూఁడవది రూపకోత్థాపితము. చాల్గవపాదమున పరంపరిత రూపకము. గీతిని రూపకాన్యప్రాణిత కావ్యలింగము.

సీ. వరగుణజాల సంభవనన సామగ్రితోఁ, బాశంబు లాశలఁ బాదుకొల్పి
చటులతాపానల జ్వాలికల్ నెఱపి జీ, వనమంతయుఁ గలంచి వనచరాళి
నిస్వనంబులు రేఁచి నిగురుకాతర నేత్ర, శంబరంబులు వాడు శరభగండ
కములుదూలెడుచిత్రకాయలీలలుసోయ, గములవీడొక్కనుభద్రగతులుజడియు

తే. నాతత స్నిగ్ధగోమంబుకలలసిత్రాలు, ఘనసితాపాంగములుగాఁగ గాండవృష్టిఁ
పఱపివేటాడఁదొడఁగె శంబరవిరోధి, కాంతయావనరేఖలోఁ గలయమెలఁగి.

అ. ఇందలి గీతియందుఁగల 'శంబరవిరోధి' యనెడు విశేష్యపదమునకు మన్మథుఁడనియుఁ గిరాతుఁడనియుఁ బ్రకృతాప్రకృతశ్లేషముగల్పించి యంతట నర్థద్వయము గలుగఁజెప్పినాఁడు. శంబరవిరోధి=మన్మథుఁడని యర్థము. (కిరాతుఁడని యర్థాంతరము) కాంత, యావన + రేఖలోఁ = పరువపుయొక్క యొప్పిదములో, (కాంతయా + వనరేఖలోఁ =అందమయిన అడవి వరుసలోనని యు), కఁయఁ, మెఱఁగి=అంతటను దిరిగి, వర...మగ్రితో—(మన్మథ) వర=వరుఁడైన రాజాయొక్క, గుణజాల=రూపయౌవనాది గుణముల సమూహమనెడి, సంవనన సామగ్రితోఁ =వశము చేసికొనుట యొక్క నిండుతనముతో - (కిరాత) వర = మేలయిన, గుణ=ఊర్ధ్వత్రాళ్లయొక్కయు, జాల=వలలయొక్కయు, సంవనన=వశక్రియలయొక్కయు, సామగ్రితోఁ =సాధనములతో ('వశక్రియా సంవననమ్' అ.) పాశంబులు =(మన్మథ) (ఇట పాశశబ్దముచే బంధములు లక్షితము.) బంధములను, ఆశలఁ =ఆశలచేత, పాదుకొలిపి=నెలకొలిపి, తిరముగావించి - ఆపాశబంధములు గలిగించియనుట - (కిరాత) పాశములు = ఊర్ధ్వత్రాళ్లు, ఆశలఁ = (దిశస్తుకకుభఃకాష్ఠా ఆశాశ్చ హరితశ్చతాఃʼ అ.) దిక్కులందు, పాదుకొలిపి=ఘటించి యనియు

చటుల.. జ్వాలికల్ = (మన్మథ) వేఁడ్రమంజున తుందుడుకులనెడు అగ్నిసెగలను, నెఱపి=పర్వఁజేసి-(కిరాత) వేఁడ్రమయిన ప్రాఁచుటగల యగ్నిసెగలను నెరపియనియు, జీవనమంతయుఁ గలంచి= (మ) ప్రబుద్ధకంతయుఁ గలఁతనొందించి-(కి) జీవనమనఁగా జలము గనుక సరస్సులందలి జలమును దుష్టవస్తువులుగలిపి కలుషితములుగాఁజేసి, వనచరాళి నిస్వనంబులు రేఁచి=(మ) వనమందుఁజరించు శకపికాదుల కలకలధ్వనులు రేఁగునట్లుగాఁజేసి - (కి) వనమందుఁ గ్రుమ్మరుతనపాటియెఱుకవాండ్ర కూఁకలు బొబ్బలు నతిశయించు నట్లుచేసి.

నిగుడు కాతరనేత్ర శంబరంబులు = (మ) నిగుడుచున్న చలించుచున్న కన్నులందలి జలములు-(కి) బయలుసాగుచున్న బెళుకుఁగన్నులుగల (లేక దీనంపు చూడ్కులుగల) యెట్టజింకలును (శంబరమనగాఁ జలమును ఎట్టజింకయు.) వాడు శరభగండకములక్ - (మ) వాడు=పదలుచున్న, శర=ఎల్లు వెన్నుపొక్క, భ=కాంతివంటికాంతిగల- అనఁగా విరహముచేఁ దెల్లపాటిన, గండకములు=చెక్కిళ్లును-(కి) వాడు=నవయౌచున్న, శరభములును గండకములును - శరభమనఁగా ఎనిమిదికాళ్లమృగము, గండకమనఁగా గెండామృగమును, తూలెడు చిత్రకాయలీలలక్ =(మ) తూలిపోవుచున్నవింతలయిన మేని విలాసములను - (కి) తూలియాడుచున్న పులుల లీలలును - ('ద్వీపీ వ్యాఘ్రశ్చిత్రకాయః' అమరశేషము.)

సోయగములు వీడొక్కను భద్రగతులు=(మ) మరిపములువీడిన మేలయిన నడలును - (కి) (మెల్లందనంపు) సొగసులు వీడినట్టి భద్రజాతి యేనుంగుల సంచారములున. ('భద్రోమంద్రోమృగశ్చేతి విజ్ఞేయాస్త్రి విధాగజాః' అమ.), జడియు ఆతత స్తబ్ధరోమములు - (మ) జడియు = చచ్చుచున్న, ఆతత=విస్తరించిన, స్తబ్ధ=నిట్టపొడిచిన, రోమములు = గగురుపాటనుట - (కి) జడియు=భయపడుచున్న విస్తారములయిన పందులును, ('దంష్ట్రిఘోణీస్తబ్ధరోమా' అ.) అలసి వ్రాలు ఘనసితాపాంగములక్ =అలసటచే సోలుచేన్న మిక్కిలి తెల్లనయిన క్రేఁగంటిచూపులును- (కి) బడలికచే పోలేక వ్రాలుచున్న గొప్పనెమిట్లును, సితాపాంగమనఁగా శుక్లాపాంగము. కాఁగక్ =అగునట్లుగా, కాండపృష్టిక్ పఱపి=బాణవర్షము గురియించి, వేఁటాడక్ తొడఁగెను.

మొదట నాయకుని పెక్కుగుణములకు మనస్సు మిక్కిలి వశమగుట, ఆశలు కుదురుకొనుట, మన్మథతాపమెనఁగుట, ఊబునంతయు కలఁగుండువడుట, శుకపికముల రొదలు, కన్నులనీటి జాలు, చెక్కులు పలుచనై తెలుపెక్కుట, మేనిసొబగులు దూలుట, నడలుమురువులు వీడుట, గగురుపాటు, కడకన్నులు సోబుట, యని వరుసగా ఈయవస్థలు తెలియునది. 'కాంతయూహన రేఖలోఁ గలయ మెలఁగి వేఁటాడఁ దొడఁగె' ననుటచే గిరిక పరువము నూఁది విచ్చలవిడి బాధించినాఁడనుట. ఇట్టిఁ బ్రకృతాప్రకృత శ్లేషము. విశేష్యశ్లిష్టతనుబట్టి శబ్దశక్తి మూలధ్వని యని మతాంతరము.

చ. అలికులవేణి యిట్లు వలకేయాంక బిసాంకుర పన్నగాళికిం
జలమరి చల్లగాలికిని కే జక్కెరఖాణపుఁదేజిఁ దోలుపూ
విలుతువయాళికిం జిగురుకేవిందుల నీలిగయాళికిక్ హలా
హలగుళికాభదుర్మదఘకేనాళికి నాళికి లోఁగి యాత్మలోన్. 112

అ. అలికులవేణి=గిరిక, ఇట్లు, వల...గాళిక్ —వలయ అంక=గుండ్రనయే గుఱుతుగాఁగల, బిసాంకుర=లేఁతతామర తూఁడులనెడు, పన్నగ ఆళిక్ =పాముల సమూహమునకును, చల్లమరిచల్లగాలికిని=చలపాదియైన చల్లనిగాడ్పునకును, 'చలిమిరిసన్నగాలికి' నని పాఠా. చక్కెర... వయాళిక్ —చక్కెర ఖాణపుతేజిక్ =పంచదారయే మేతగాఁగల గుఱ్ఱమును-అనఁగాచిలుకను, తోలు, వూవితులు=మన్మథునియొక్క, వయాళిక్ =వాహ్యాళిక [వయా ళియనఁగా వినోదార్థము సపరివారముగాఁ జేయువిహారము, 'ప్రమదనిష్యంద తరంగితపద్మాలశుచుఁ, బౌరజనులు విలోకింపఁ బ్రమదలీల, సమచితావల్ప పరిజారిసహితుఁడగుచు, నవనినాథనుతుఁడు వాహ్యాళివెడలె' (శృంగారశైప) పాలనునీరు నేరుపలు ; పంగలమావుల వేదపీథివా, హ్యాళియొనర్చు నేయలిక ; లాలక (రామాభ్యుదయము.) మన్మథుఁడుచిలుక తేజీనెక్కి చేయుచున్న వయాళిక ననుటచే, చిలుక లొదలకనుట.]

చిగురువిందుల నీలిగయాళికిఁ =చిగురే తిండిగాఁగల నల్లనిగయ్యాళికి- అనఁగా కోకిలకనుట. నీలిశబ్దముచేతను నిందధ్వనితము. హాలా...నాళికిఁ —హాలాహాలగరళిక +ఆభ =కాలకూటపు గుటిక తోసాటియైన - (గుండ్రగాఁగాని యుండగాఁగాని యుండువానిని గుటికగా రూపించుటగలదు.) 'హరిహరబ్రహ్మ మహానుభావంబు లొక్కటిగాఁ గరంగిన గుటికయునఁగ...భానుబింబంబు పూర్వాద్రి పైవెలింగె (భార. విరాట)

ఆరూఢస్థితిఁ జంద్రికాధవళితా ♦ జాండంబులోఁ జంద్రుఁ డొ
ప్పారెం గాలభిమగ్వరుం డవిరళం♦బై కాముక శ్రేణికిం
మారోత్సాహము నిల్పఁ బాదరసముఁ ♦ బంధించి గ్రాసార్థమై
క్షీరస్థాలికఁ బెట్టినట్టిగుటికా♦సిద్ధౌషధం బోయునఁ. (మనుచరిత్రము.)

నూర్యు నెట్టని గుటికగాను జంద్రుని తెల్లని రసగుటికగాను వర్ణించునట్లు, తుమ్మెదను నల్లని విషపు గుటికగా వర్ణించినాఁడు. విషము నలుపు కవిసమయ సిద్ధము.) దుర్మద=చెడుకావరముగల, భృం=గొప్పదయిన, ఆళికిఁ = తుమ్మెదకును, ఆళికిఁ =చెలిక త్తియకును, లోఁగి=జడిసినవై, అల్మలోఁ = తనమనస్సునందు, మీఁదికన్వయము.

విసాంకురము 'పలయాంక'ము లగుటంజేసి పన్నగాలియయ్యె. 'చల్ల'గాలిగాన చలమరి. మరుని తేజికి 'చక్కెర ఖాణ' ముగాన చక్కెరవంటి తీయని రవళి. మరుని 'పయాళి' విరహిణికి 'విషాళి'. 'నీలిగయాళి' యగుట చిగురువిందులచేత. 'పల్లవగ్రాస కషాయకంఠ కలకంఠ మహాగాలకాళీ ధ్వనిఁ.' (పారిజాతాపహరణ). అని పల్లవ గ్రాసముచేత కోవెలలకుఁ గలధ్వనిగలుగును. కావునఁ గయాళి. అది మన్మథునకు 'కలకంఠకూజితై ర్నిబద్ధపుష్పాయుధతూర్యనిస్వనః' అన్నట్లువాద్య గాఁడుగదా. వానివయాళి కీగయాళి వాద్యగాఁడు. అళి దుర్మదఘనమైనదిగాన హాలాహలపు గుళికవసాటి. ఇంతకు గొసరుగా 'ఆళి' యొకటి చేరినది. ఆళియేమి బాధకమా? తనమరుని బలవంత దోనికిఁ దెలియునో యను సిగ్గుచే దానిఁ జూచినను విసపువిత్తే.

'తేజీ' యనుపదమునకు 'దీర్ఘాణాం హ్రస్వస్నాన్యత్' అనుసూత్రముచే హ్రస్వముప్రాప్తించి 'నచదేశ్యపదేన' అనెడు సూత్రముచే-హ్రస్వప్రాప్తి లేకున్నను 'నైకవర్ణేఽనదేశ్యే హ్రస్వోదేశ్యేపి వాక్వచిత్' అనెడు నధర్వణ వచనమువలన హ్రస్వము వచ్చినది. గయ్యాళి గయాళి, అని ద్విత్వా ద్విత్వరూప భేదముచేత రెండువిధము లగుటకు 'అద్విత్వంచ భవేద్ద్విత్వం దీర్ఘోహ్రస్వశ్చకేషుచిత్' అని యధర్వణవచనము. ఇందుఁ దటస్థోద్దీపనములను జెప్పినాఁడు. 'పల...గాళికిఁ' రూపకము. 'చక్కెర...గయాళికిఁ' పర్యాయోక్తములు. 'హాలా...నాళికిఁ' ఉపమ.

ఉ. అమ్మకచెల్ల ధైర్యవిభవాతిశయంబునఁ దండ్రిపెంపు లే
శమ్మును గాననైతి జడరాజన్మమునఁ జనయిత్రిఁ బోలి నై
గ్రమ్మనిదాఘతాపహతిఁ గ్రాఁగుచుఁ జిక్కితి లోఁతు దక్కి ని
క్కమ్మగఁ దండ్రిచాయ గలకన్యలు ధన్యలుగా వసుంధరన్. 113

అ. అమ్మకచెల్ల=ఓయమ్మ అక్క చెల్లెలా,యని సంతాపజనిత మయినమాట- నేనేమి సేయుదు ననుట, ధైర్యవిభవఅతిశయంబునఁ =దిటయొక్క పెంపుసొంపుచే, తండ్రిపెంపుఁ = తండ్రియైన కోలాహలుని అతిశయమును, లేశమ్మును, గానసైతిని=పొందనయితిని. (పర్వతము ధైర్యమున కుపమానముగాన యిట కోలాహలుని ధైర్యమునకు నుపమానభూతునిఁ గాఁగొనుట.) (జడమనఁగా అచేత నమువలె గ్రానువడియుండుటయు జలమును.ఇట జడల కభేదము.;నిదాఘమనఁగావేఁడియు వేసవి యును, లోఁతనఁగా గాంభీర్యమును నిమ్నత్వమును,)జడజన్మమునఁ ...దక్కి—జడమయిన జన్మము

చేత తల్లియగు శక్తిమతిని బోలి, మీఁదఁ బయికొనెడు, వేఁడియైన కొండలపాటుయొక్క తాఁపచేత, తపించుచు, గాంభీర్యముచెడి, చిక్కితిక = కృశించితినని యర్థము. తల్లిని బోలియున్నందునఁ బల్లి నదిగనుక జలజన్మమును, పైఁగ్రమ్మచున్న గ్రీష్మకాలపు సెండతాఁపచేఁగ్రాఁగుచు నిమ్నత్వమువాని సన్నగిలుటయు, నదీధర్మములని తెలియునది. 'నిదాఘో గ్రీష్మకాలే స్యాత్తృష్ణా స్వేదాంబునోరపి' విశ్వము. వసుంధరక = భూమియందు, నిక్కమ్ముగక, తండ్రిచాయగల కన్యలు=తండ్రిపోలికగల కన్నెలు, ధన్యలుగా=కృతార్థలు గదా. 'ధన్యా పితృముఖీకన్యా ధన్యో మాతృముఖ స్సుతః' అన్నట్లు తండ్రినిబోలినకొమార్తెయుఁ దల్లినిబోలిన కుమారుఁడును ధన్యులని కలదు. నేను దండ్రినిబోలక తల్లిని బోలినందున నిట్టి వ్యథపాలయితినని యర్థము. శ్లేషాను ప్రాణిత మగు అర్థాంతరన్యాసము.

మ. సయిదో డయినసువృత్తపాండుర్మణీ జాలంబు మున్నున్నగా
భయకృత్పల్లవసూచికాస్థితిఁ దపఃక్లాంతాంగిఁ బే రైనృపా
న్వయచూడామణి పేరురం బెన సెనే కనట్లయ్యఁ బ్రాపింప లే
నయితిం దాదృశవైభవం బకట భాగ్యాయత్తముల్ గా సిరుల్. 114

అ. ఇందు 'పాండురమణీ జాలంబు' అనుచో రమణీజాలమనియు మణీజాలమనియుఁ గల రెంటికిం బొసఁగునట్లుగా నర్థములు దెలియునది. సయి...జాలంబు—సయిదోడైన=తోడఁబుట్టిన, సువృత్త=చక్కఁగా గుండ్రనయిన, పాండుర=తెల్లని, మణీజాలంబు = రశనముల గుంపు - అనగా ముత్తెములని యర్థము - (సువృత్త=మంచినడవడిచేత, పాండు=నిర్మలమయిన, రమణీజాలంబు=స్త్రీ సమూహము, అని యర్థాంతరము.)మున్ మున్నుగాన =ముందుముందుగా, భయ...స్థితిక —(మణి) భయకృత్ =వెఱపును జేయునట్టి, పల్లవ=చిగురువంటి-గడ్డిపోఁచ వంటి, సూచికా=సూదులయందలి, స్థితికి విశేషణము-సూదులచేత గ్రుచ్చఁబడుట చేతననుట- (రమణీ)భయకృత్ =వెఱపుఁబుట్టించు, పల్లవ-పత్+లవ = పాదము కొంచెమువయొక్క - అనఁగా బొటనవ్రేలియొక్క, సూచికాస్థితిక = సూదులయం దునికిచేత - బొటనవ్రేలిని సూదియం దూఁదిగ్రుచుట చేతననుట, తపఃక్లాంతాంగిక = (మణి) గ్రీష్మర్తువుయొక్క యతిశయించుటచేత, పేరైన=హారమై,[వేసంగికాలమందు చలువకై ముత్తెపు సరులు వైచుకొనుట ప్రకటము.

క. మొలతొడవును వెలివలువయుఁ, గలపిఱుఁదుల ముత్తెసరులు ♦ గందపుఁ బూఁతల్
గలచనులఁ దానపుంబొడి, నలరుకురులఁ బతులవేఁడి ♦ నడఁగింత్రు చెలుల్.

చ. చెలువుగ రేలుమేడపయిఁ జెల్మిపడంతులు పాడఁ దమ్మిపూల్
గలుగుకొలంకు నీటిమునుకఁ బొయియొప్పఁగఁ బాటలీసుమం
బులపెనుతావి సారెకును ముక్కును దన్పఁగ ముత్తెసర్లు వె
న్నెలలు సుఖంబుగూర్పఁ జెలి నిత్యము వేసఁగి యింపునింపుతన్. (ఋతుసంహార.)
'తరళముక్తాదీప్తి ధారాధివాసము వేసవి నిది మహోల్లాసమొసఁగు. (తృతీయా. ౧౫)]

(రమణీ) తపఃక్లాంతాంగిక = తపస్సునొయొక్క మికిలియైన దిటచేత - మికిలి దిటయైన తపము చేతననుట, పేరైన=ప్రసిద్ధినొందినదై, నృపాన్వయ చూడామణి=రాజకులమునకు తలమానిక మయిన వసురాజుయొక్క, పేరురంబు = వెడలుపయిన బొమ్మును, ఎనసెన =పొందినదాయెను. ఏను, అట్లు అయ్యున్న =ఆముత్తెములకుఁ గలిగిన సువృత్తాది లక్షణములుగల దానవయ్యును, తాదృశవైభవంబు= అటువంటి - అనఁగా ముత్యములు గలుగఁ జేసికొన్నట్టి- పెంపుసొంపును-వసురాజు పేరురంబైనయు

టను, ప్రాపింప లేనయితిని, అకట, సిరులు=సంపదలు, భాగ్య + ఆయత్తములు = పుణ్యమునకు లోనయి నవిగదా - అనఁగా పూర్వజన్మ పుణ్యరూపమయిన భాగ్యమునకుఁ దగునట్లుగానే సంపదలు గలుగు చున్నవి గదాయనుట.

తోడఁబుట్టిన ముత్తెములు పొందినంత భాగ్యము నాకు లేకపోయెననియు, తోడఁబుట్టిన యాఁడుబుట్టువులు పొందినంత భాగ్యము నోఁచక పోయితిననియు నర్థములు. ముత్తెములు పెడిదంపు నూదులచే గ్రుచ్చంబడి వేసంగికాలము ముమ్మరింపఁగా హారములుగా రాజు పేరురమను బొందెను. ఆఁడుబుట్టువులు సూఁదిపయి బోటనవ్రేలూని తపసుచేసి పేరెన్నికగాంచి రాజు పేరురమును బొందిరి. పేరురమును ఎనయుట యనఁగా ఆలింగనము సేయుటయని రమణీపరమయిన యర్థమున. ('చెక్కొకటెయుంచు దిక్కరి గ్రామణి నక్కసేరదెయుంచు దిక్కరాయఁడు' ఇత్యాదులలాఁగునది) 'అట్లయ్యెఁ' దానివలెనే నేనును సపత్నాములు గలిగినదాననే! పేరురంబెనయకుంట యేల! వాని వలె 'భయ...పేరై' యుండలేదు, ఎప్పుడు! 'ముమ్మాటికి' పూర్వజన్మములందు. కావునఁ 'సిరుల్' భాగ్యాయత్తములు = పూర్వజన్మకృత పుణ్యాధీనములు. 'భయ...ప్రాపింపఁ' యని యిట్టి మహాకఠినతపంబునకు ఫలముగా నెనసిన పేరురంబు 'నృపు'నిదిగారాదు 'నృపాన్వయ చూడామణి' దిగావలయు. 'పాండురమణీ' 'నృపాన్వయ చూడామణి'యనుట మణులు మణినే పొందునియాచిత్యము. పేరు పేరురమును బొందుటయుఁ బొందు. అట్టివాని పేరురంబెనయుట 'వైభవ'ము. కావునఁనే యట్టిదిరి 'భాగ్యాయత్తము.' అలం 'సయి...నయితిని' శ్లేషోత్థాపితమగు వ్యతిరేకము. 'భాగ్య... సిరుల్' అర్థాంతరన్యాసము; రెంటికిసంకరము. సమాసోక్తియు.

ఉ. తల్లియుఁ దండ్రియుఁ బహువిధంబులఁ గామితముల్ ఘటింపఁగా
నుల్లము చల్లనై సిరుల కొండుసుపర్వనరాహిరాట్పురీ
హల్లకపాణులం దొకతె కైనై జనియింపక యొడ్ల నొంచుపె
న్వెల్లికి జాతికిం బొడమి కైవేఁడి నైతిఁ దలంపులేటికిన్. 115

అ. తల్లియుఁ తండ్రియుఁ బహువిధంబులఁ, కామితముల్ = కోరికలను, ఘటింపఁగా = సమకూర్చుచుండఁగా, ఉల్లముచల్లనై, సిరులఁ = సంపదలను, ఒందు, సుపర్వనరాహిరాట్పురీహల్లకపాణులందుఁ = దేవతలయొక్కయు మనుష్యులయొక్కయు మేటిసర్పముల యొక్కయు పట్టణములందలి - అనఁగా స్వర్గమర్త్య పాతాళలోకములయందలి - చెంగలువలవంటి చేతులుగలవారియందు - స్త్రీలయందు, ఒకతెనై, జనియింపక = పుట్టక, ఒడ్లఁ = ఇతరులను, నొంచు=బాధించుచుండునని యర్థము. ఒడ్లఁ నొంచు=గట్టును ఊరలఁదీసెడునని భావము. పెన్వెల్లికిఁ = పెద్దపఱద పెట్టెడునదికిని, జాతికిఁ = కఠినపాషాణమయిన కొండకును, పొడమి=పుట్టి,, వేఁడినైతిఁ = కొఱమాలిన దాననయితిని. తలంపులేటికిఁ = నాతలంపులతోపనియేమి.

తా. స్వర్గమర్త్య పాతాళములయందుఁ సామాన్యముగా జన్మించెడుస్త్రీలలో నొక్కతెనై పుట్టినట్టయిన వసురాజావిషయకుయిన నాకోరిక తలిదండ్రులు సఫలముఁజేయుదురుగదా. అట్లు పుట్టకయేటికిని గొండకును బుట్టినందున నాకోరిక సఫలముచేయువారులేక నాపుట్టుక కొఱమాలిన దయ్యెను. తల్లియగు పెన్వెల్లి ఒడ్లనొంచునది. కాన నాకు 'ఉల్లముచల్లన' గావింపదు. తండ్రి 'తొయి' కాన 'సిరుల' నొందింపఁడు. ఱాలు రత్నములగునా. కావుననే 'వేఁడి' నైతి. 'ఒడ్ల...నైతి' అలం. శ్లేషమూలక కావ్యలింగము.

సీ. సోయగంబున వీణ వాయింప మాయంపు, జటిలుఁ డచ్చటికి నేమిటికి వచ్చె
వచ్చుఁగా కేమి యవ్వసుమహీపాలు బా, లామనోభవుని నేలా తలంచెఁ
దలఁచుఁగా కేమి మిథ్యాజపప్రౌఢి నా, పృథివీశు నేల రప్పించి చూపెఁ
జూపుఁగా కేమి మాయాపారికాంక్షి ద, ర్శితవసుభ్రాంతిఁ జెందితి ని దేల

తే. తల్లికాటిల్య మెన్నఁడు దలఁగుఁదండ్రి, హృదయ మెన్నఁటికిఁ గరంగునీవియోగ
నీరనిధినెట్లుగడతు శృంగారవనికి, నరుగ నన్నియుఁ జక్కనౌ నచట ననుచు. 116

అ. సోయగంబునన్ = విలాసముచేత, వీణ వాయింపన్, మాయంపుజటిలుఁడు=కల్లముని, అచ్చటికిన్ =ఆమణిమందిరమునకు, ఏమిటికిన్ వచ్చెను. వచ్చుఁగాకేమి=వచ్చిన నేమాయెను. బాలామనోభవున్ =పడఁతులకు మున్మథుఁడైన, అవ్వసుమహీపాలున్, ఏలాతలంచెను. తలఁచుఁగాకేమి= తలఁచిన నేమాయెను. మిథ్యాజపప్రౌఢిన్ = అబద్ధపు జపము నేర్పుచేత, ఆపృథివీశున్ = ఆరాజును, ఏలరప్పించి చూపెను. చూపుఁగాకేమి, మాయా...భ్రాంతిన్ —మాయాపారికాంక్షి=కల్లముని చేత, దర్శిత=చూపఁబడిన, వసు = బంగారమందలి, భ్రాంతిన్ =భ్రమమును-అని యర్థము. (వసుభ్రాంతిన్ =వసురాజానందలి భ్రాంతినని భావము) చెందితిన్ = చెందితినే, ఇదిఏల=ఈభ్రాంతిని జెందనేల (ఇట ఇది అనునది భ్రాంతికివిశేషణము. 'ఏల' తోఁగూడ 'ఇది' అది' యు వాక్యాలంకారముగానేని పూర్వగత విశేష్యమునకు విశేషణముగానేని ప్రయుక్తమగుట గలదు.)

ఈ. బాలుఁ డబ్భావికాలు హరి ♦ పాదపయోరుహా చింతనక్రియా
లోలుఁ గృపాలు సాధు ♦ గురులోకపదానతఫాలు నిర్మల
శీలు సమస్తసభ్యనుత ♦ శీలు విఖండిత మోహవల్లికా
జాలు నదేల తండ్రి వడిఁ ♦ జంపఁగఁబంచె మునీంద్రచెప్పవే. (భాగవ)

తల్లికాటిల్యము ఎన్నఁడుతలఁగున్ = తల్లియైన కుక్తిమతియొక్క (వంకరతనము) - వంకర బుద్ధి యెన్నఁటికి నశింపఁగలదని యర్థము - (నది వంక వంకలుగాఁ బ్రవహించునుగాన వంకలుగాఁ బోవుటమానదని భావము), తండ్రి...కరంగున్ = తండ్రియైన కోలాహలుని దయమాలిన మనసెన్నఁటికిఁ గరఁగునని యర్థము - (జాయిగనుక కరఁగదని భావము.) ఈ, వియోగనీరనిధిన్ = ఎడఁబాటుఅనెడి సముద్రమును, ఎట్లు, కడతున్ =దాఁటుదును, శృంగారవనికిన్ =సింగారపుఁదోఁటకు, అరుగన్, అచట, అన్నియున్, చక్కనౌను=అన్నికార్యములు సరిపడివచ్చును. లేక అన్నివెతలు తీరును, అనుచున్ = అని తలఁచినదై మోఁదికన్వయము.

వచ్చిన జటిలుఁడు మాయంపువాఁడు. తలఁచినరాజు బాలామనోభవుఁడు. అతనినిరప్పించుట మిథ్యాజపప్రౌఢిని. వసుభ్రాంతిఁజెందుట మాయాపారికాంక్షించేసి. తల్లియందుఁ గాటిల్యము; తండ్రిగుండెఱాయి. విరాళి పెనుసముద్రము. ఇవి యుద్దీపనానుకూలములగు ప్రాతికూల్యములు. ఇవియే శృంగారవనిని జక్కనౌ ననుచుఁదలఁచిన 'అన్నియును'. అలం. 'మాయా...దేల' శ్లేషము.

క. సకియఁ గనుమొఱఁగి మధుకర, చికుర నిజారామవాటిఁ జేరి ప్రసూనాం
బకథాటీశుక ఘోటీ, నికరాటీకనము మనము నివ్వెఱపఱుపన్. 117

అ. మధుకరచికుర=తుమ్మెదలవంటి కురులుగల గిరిక, సకియన్ =చెలికత్తెను, కనుమొఱఁగి= ఏమఱించి-అనగాఁ దప్పించుకొని, నిజారామవాటిన్ =తనయొక్క ఉద్యానవనపుఁ బ్రదేశమును, చేరి, ప్రసూ...కనము—ప్రసూనాంబక=పూవులు బాణములుగాఁగల మన్మథునియొక్క, థాటీ=

దాడియందలి, శుకఘూటీనికర=చిలుక గుట్టపుగుంపులయొక్క, ఆటీకనము=రాక, 'టీక్కగతౌ'. మన ముక్=మనస్సును, నివ్వెఱపఱుపక్=నిండయిన యాశ్చర్యమును బొందింపఁగా, మోఁది కన్యాతము. థాటియనఁగా - 'శత్రుసేనావమర్శాయ సద్యస్స్నథటఘూటకైః। విజిగీషాప్రవృత్తి ర్యా సా థాటీతి నిగద్యతే' అనిలక్షణము. మదనునిబారిఁ దప్పించుకొనుటకై పోవ మదనునిదాడియే యూరనడిగా నెదురుపడెనని యుద్దీపనాతిశయము ధ్వనితము.

సీ. పవమానమానవ కేప్లవమానకైరవ, చ్యవమానరజము మైకేనంటఁదివురుఁ
గరసారసాగ్రతా కేమరసాతిసాంద్రసీ, ధురసా ప్తిఁ గన్నీరుఁ కేదుడువఁగోరు
మదనానలప్రభాకేసదనామ్రకోమల, చ్ఛదనార్చిపైఁ జూపుకేజరపఁ జూచు
సలయాహతలతాకికేసలయాగమలయాగ, నిలయానిలునకూర్పుకేదెలుపఁదలఁచుఁ

తే. గుంజపుటగుంజ దళిపుంజకేశింజితంబు, వెగ్గలంబైనఁ జెవియొగ్గికేవినఁగడంగుఁ
బంచశరభూతపరిభూతకేపంచభూత,ములఁ దదీయస్థలంబులఁ కే గలుపుకరణి.

అ. పవ...రజమున్ —పవమానమానవ=గాడ్పుపిల్లచేత (ఇట మానపమనఁగా మాణపము;నణల కభేదము) ప్లవమాన=తూఁగియాడుచున్న, కైరవ=కలువలనుండి, చ్యవమాన=జాఱుచున్న,రజము=పుప్పొడిని, మైన్=శరీరముచేత, అంటన్, తివురున్ = ఊంకించును. మై పృథివీ భూతముగాన పృథివీ వికారమయిన రజస్సుతో పృథ్వీవికారమగు దేహమును గలుపఁజూచుననుట.

కర...ప్తిన్ —కరసారస=చేఁదమ్మియొక్క, అగ్ర=చివరయందలి, తామరస = (అట) తామరయందు, అతిసాంద్ర=మిక్కిలి దట్టముగానున్న, సీధురస=పూఁదేనెయొక్క, ఆప్తిన్ = పడయుటచేత,కన్నీరును,తుడుపఁగఁగోరును=కడుగఁగోరును-అప్పు వికారమయిన కన్నీటిని అప్పువికారమయిన పూఁదేనెయందుఁ గలుపుట యిటతెలియునది. మదన...ర్చిపైన్ - మదనానలప్రభా=మరునియగ్ని వెలుంగులకు, సదన=పట్టయిన, ఆమ్ర = మామిడియొక్క, కోమలచ్ఛద = చిగురుటాకులనెడు, అర్చిపైన్ = నెగమ్మోఁద చూపు, జరపన్ చూచున్=నిగిడింపఁదలఁచును. మామిడి తేఁత చిగురు ఎఱుపుగాన మదనానల ప్రభకు సదనమయినది; మిక్కిలి విరహులకుఁ బ్రాఁచునదియు, చూపు మెఱుంగుగలదిగాన తేజస్సు వికారము. మామిడిచిగురును మదనాగ్ని ప్రభాసదనమనుటచే అందగ్నిత్వముగాన తేజస్సువికారమయినది. కనుక తేజస్సును దేజస్సుతోఁ గలుపుట.

సలయా...నిలునకున్ —సలయ = లయతోఁగూడుకొన్నట్లుగా (లయయనఁగా న్యూనాధిక రహిత తాళసామ్యము. 'తాళః కాలక్రియామానం లయస్సామ్యమ్' అ.) ఆహత=కొట్టఁబడుచున్న, లతాకిసలయ=కొమ్మల చిగుళ్లుగల, అగ=వృక్షములుగలిగిన, మలయాగనిలయ = మలయాచలమే వాసముగాఁగల, అనిలునకున్ =వాయువునకు, అనఁగా మలయమారుతమునకు, ఊర్పున్, తెలుపఁదలంచును, ఊర్పు వాయువికారము. మందమారుతమును వాయువికారము; కాన రెంటికిఁగలయిక.

కుంజ ..శింజితంబు—కుంజపుట=పొదరిండ్లయందు, గుంజత్ =మ్రోయుచున్న, అళిపుంజ=తుమ్మెదగుంపులయొక్క, శింజితంబు=ఝంకారధ్వని, వెగ్గలంబైనన్ =మిక్కిటముగాఁగా-అనన్యాముకాఁగానను, చెవియొగ్గివినన్ కడంగున్ =చెవిదోరగిలఁ బెట్టుకొని వినఁజూచును. ఆకాశము శబ్దగుణముగలది - అతులభ్రమోతయు శబ్దరూపముగాన ఆకాశవికారము; శబ్దేంద్రియమగు చెవియు ఆకాశవికారము కాన రెంటికింగలయిక.

పంచ...భూతములన్ —పంచశరభూత=మన్మథుఁడనెడి పెనుభూతముచేత, పరిభూత=అవమానింపఁబడిన - కీడ్పఱుపఁబడిన, పంచభూతములన్ =(తనదేహమందలి) పెనుభూతములు (యంత

ముల) ను, తదీయస్థలంబులక్ = వానిచోట్లయందు - పంచమహాభూతములం దనుట. కలుపుకరణిక్ = కలుపునట్టిరీతిగా, ఇట పుప్పొడిగాలి చేత రేపఁబడినదిగఁ జెప్పుట మేనంతయు నంటుటకు. కన్నీరు దుడుచుటకు సాధనసౌకర్యమునకై చేతిచేఁదమ్మి యందలి పూఁదేనె. లేతమామిడిచిగురునందు, మదనానిల ప్రభాసదనమని మన్మథతాపకరమగుటచే అగ్నిత్వము. ఆచిగురుక్రాఁచుటచేత నేకాక ఎఱుపుచేతను అగ్నితోడి పోలికనిండుటకై లేఁతదిగా గ్రహింపఁబడెను. ఉద్దీపకమై యూర్పువెడలించుటకు గాడ్పుగంధపుగొండది. కుంజపుటమందలి గుంజదళిపుంజము మతింతయుద్వేజకము. కావు ననే 'శింజితంబు' మకుటనిబంటి టంకారము. ఇందు మరణమనెడి వ్యభిచారిభావము. 'మరణం మర ణార్థస్తు ప్రయత్నః పరికీర్తితః' అని తల్లక్షణము. అలం. సమము, ఉత్ప్రేక్ష. రెంటికినంకరము.

క. ఈరీతిఁ బొదల మెదలుచు, నారీతిలకంబు మేనిగ్రేనచ్చిక యిచ్చం
గోరక నవసహకారక, కోరక మూరుకొని వడి నిగ్గుడ గమకించెన్. 119

అ. నారీతిలకంబు, ఈరీతిన్, పొదలన్ మెదలుచు=పొదరిండ్లయందు తిరుగుచు, మేనినచ్చిక=దేహమందలి నమ్మకము - తనయొడలినమ్ముట, ఇచ్చన్ =మనసునందు, కోరక=ఆశింపక-అనఁగా-దేహధారణమందాసక్తిలేక యనుట, నవసహకారకకోరకము=క్రొత్త తియ్యమామిడిమొగ్గను, ఊరుకొని=మూర్కొని, వడిన్, నిగుడన్ =ముగియుటకు, గమకించెన్ =ఊంకించెను. ఇందును మరణాఖ్యభావము.

ఉ. అత్తఱిఁ బత్తరిన్ మణి గృహాంబునఁ గానక బోటిక త్తియల్
తత్తఱ మంది హాగిరిసుగ్రీతామణి యెచ్చటికేఁగితే కడుం
గ్రొత్త యటంచుఁ గేలివనకుంజము లారయ వచ్చి యచ్చటం
జిత్తజభల్లభగ్న యగుచెల్వఁ గనుంగొని సంభ్రమంబునన్. 120

అ. అత్తఱిన్ =ఆసమయమందు, బోటిక త్తియల్ =చెలికత్తెలు, పత్తరిన్ = గిరికను, మణి గృహాంబునన్ కానక, తత్తఱమందిది=తొందరపడి, హాగిరిసుగ్రీతామణి = అయ్యయ్యోగిరికాదేవి, ఎచ్చటికిన్, ఏఁగితే=పోయితివే, కడుంగ్రొత్త=మిక్కిలి వింతగానున్నది. అటంచున్, కేలివనకుంజములు=ఉద్యానవనమందలి పొదరిండ్లను, ఆరయన్ =వెదకుటకై, వచ్చి, అచ్చట, చిత్తజభల్లభగ్న=మన్మథుని బాణములచే భిన్నపడినది, అగుచెల్వన్, కనుంగొని, సంభ్రమంబునన్ = తొట్రుపాటుతో, మిగిలినన్వయము.

చ. కటకట మమ్ము నొక్క త్రుటి కాలముఁ బాయనిదాన వొంటిమై
నెటువలె వచ్చితమ్మ చెలి యిచ్చటిప్రేఁకపుఁ దేనెవాఁక లీ
వెటువలె నీఁదితమ్మ తెరువెల్లను బుప్పొడి నీపదాంబుజం
బెటువలె నోర్చెనమ్మ తరుణీ తగునమ్మ కడింది చెయ్దముల్. 121

అ. కటకట=అయ్యయ్యో, మమ్ము, ఒక్క, త్రుటికాలమున్, పాయనిదానవు, ఒంటిమ్రై = ఒంటిపాటుతోడ, ఇట 'ఒంటి' విశేష్యముగాఁ బ్రయోగించుటకు 'ఒంటిసనుటయేడ యిట్టులు కడిందివిచారము పుట్టె' (భారత. విరాట) ఎటువలెన్, వచ్చితిమమ్మ, చెలి, ఇచ్చటి, ప్రేఁకపు తేనెవాఁకలు=బరువయిన - దాఁటుటకు కఠినమైన - పూఁదేనె కాలువలు, తెరువు=దారి. కడింది చెయ్దముల్ = తెగువపనులు. తగునమ్మ=తగునా - తగవనుట.

తేనెవాఁకలు 'ప్రేఁకని' వానిని దాఁటుటయు, పుప్పొడి యొక్కఁ జోఁగాక 'ఎల్లను' గల తెరువున నడుచుటయు, త్రుటికూడఁ గాయనిది యొంటిగవచ్చుటయు 'కడింది చెయ్దముల్.'

ఉ. ఇచ్చ హితాహితంబు గణియింపనిగోలవు గాన గానకున్
వచ్చితి గా కయో పథిక కేవర్గము నొంటి చరింపనిచ్చునే
యిచ్చటియన్యపుష్టచయ కేమిచ్చటి మత్తమధువ్రతవ్రజం
బిచ్చటిపల్లవోత్కరము కేలిచ్చటి పాంసులపంకజావళుల్. 122

అ. ఇచ్చక=మనసునందు, హితాహితంబుక=మంచిసెబ్బరను, గణియింపని గోలవు=ఎన్న నేరని ముద్దరాలవు, కాన, కానకుక=ఈ ద్యానవనమునకు, అడవికని యర్థాం. అన్యపుష్టచయము= ఇందలి కోయిలలగుంపని యర్థము - (అన్యపుష్ట=తలిదండ్రులకంటె ఇతరులు కూడు పెట్టి పెంచినకిప్ప కాయలని యర్థాంతరము) ఇచ్చటి మత్తమధువ్రతవ్రజంబు=ఇందలిమత్తిల్లిన తుమ్మెదల సమూహమని యర్థము - (మత్తులై మద్యమాంసాగుటయె వ్రతముగాఁగల వారిసమూహమని యర్థాంతరము.) ఇచ్చటి, పల్లవ ఉత్కరము = చిగురుటాకులగుంపు అని యర్థము - ('పల్లవోస్త్రీకిసలయే పిచ్ఛే'వి. విటుల సమూహమని యర్థాంతరము.) ఇచ్చటి, పాంసుల పంకజఆవళుల్ = పుప్పొడి నిండియున్న తామరల బంతులని యర్థము - ('పాంసులఃపుంశ్చలే' అ.వి. పాంసుల=జారులయొక్కయు, పంకజ='ఆస్త్రీ పంకంపుమాక పాప్మా' అ. పాపసంభవులయొక్కయు, సమూహములని యర్థాంతరము) పథికవర్గ మాక = విరహిసమూహమునని యర్థము. (బాటసారులనని యర్థాంతరము) ఒంటి=ఒంటిగా, చరింప నిచ్చునే=తిరుగనిచ్చునా-తిరిగినయెడల బ్రతుకనీయవని యాశయము.

బాటసారులను పాపాత్ములగు చోరులు బాధింతురు; అందును స్త్రీలయినచో బ్రతుకబోతులును, జారులును బాధింతురని యర్థాంతరము. విరహార్తులకు కోయిలలును, గండుదుమ్మెదలును, జిగుర్లును, పుప్పొడితోడితామరలును స్మరోద్దీపనము గలిగించునని భావము. అలం. నిరుక్త్యను ప్రాణితమగు కావ్యలింగము.

సీ. ఫలభంగములు సేయుకేచిలుకకు సాంగమై, క్రోధరసంబు ముకుక్కనెయుండుఁ
గాలభేదికి మహాకేకాలమూర్తికి దంట, కోయిల కెఱమంటకేగురియు గంట
మదమరాళికి సదంకేభస్థితి యుడివ్రోదు, ముఖరాగమును గళంకేబున విసంబు
నలరుఁగొమ్మల తావుకేలార్చియూనవపూర్తి, నెడలించు నళికి మేకేనెల్ల మలిన

తే. మట్టియిట యేలవచ్చి తీకేయధరబింబ, మీతలిరుఁగేలు నీభుజాకేమృదుమృణాళి
కలును నీపుష్పకోమలాంకేగములుపూని,గట్టుదొరపట్టివగు చెల్లఁకేగంటిమబల.

అ. ఫలభంగములుసేయు చిలుకకు - (ఫలమనఁగా లాభమును మామిడిపండు రెండుపలయిన వియు 'ఫలంజాతఫలేసస్యే హేతూత్థేవ్యష్టిలాభయోఃఁ' మేదిని.) లాభమును జెఱుపుటను జేయు చిలుకలకని యర్థము. మామిడి రెండవలగువాని పండ్లను భంగముసేయునవి యని భావము. సాంగమై= నిండుగా, క్రోధరసంబు ముకుక్కనసే ఉండుక=కోపము ముక్కునసేయుండునని యర్థము. (ఇటలో కోక్తినిబట్టి కోపము మూకుక్కనసే యుండునని చెప్పుట తెలియునది. (సాంగమయి = రూపునొంది-అనఁగా ఎఱుపువన్నెగాఁ బ్రత్యక్షాకారమునొంది, క్రోధరసంబు ముక్కునసె ఉండునని భావము.) ముక్కునందలి యెఱుపును నిగరణముచేసి క్రోధరసముయొక్క సాంగత్యము ప్రత్యక్షాకారము చేత నధ్యవసించినాఁడు. అతిశయోక్త్యను ప్రాణితమగు లోకోక్తి.

కాలభేదికిక - (కాలమనఁగా మృత్యువు - 'కాలోమృత్యౌ మహాకాలే సమరే యుమకృష్ణ యోఃఁ' వి.) మృత్యువును భేదించునదియు, మహాకాలమూర్తికిక = (మహాకాలో మహానటఃఁ' అ.)

మహారుద్రమూర్తియైనదియు, అగు. దంటకోయిలకుఁ = బ్రోడయుగు కోకిలమునకు, ననియర్థము. (వసంతకాలమునందు భేదమునొందునదియు మిక్కిలి నల్లనిరూపుగలదియునని భావము.) కంటఁ, ఎఱిమంట=ఎఱ్ఱనయిన యగ్ని జ్వాల, కురియుననియర్థము. కన్ను లెఱ్ఱని కాంతి లొలఁకుచుండునని భావము. ఇటకోకిల కంటియెఱ్ఱనికాంతిని నిగరణముచేసి వహ్ని జ్వాలారూపముచేత నధ్యవసించినాఁడు. అతిశయోక్తి.

మదమరాళికిఁ =మదించిన యాఁడుహంసకు, స+దంభస్థితి = కాడుతోఁగూడిన ఉనికి, ఉడివోదు=మానదు, ఇదియునుంగాక, ముఖరాగమును = మొగము కోపమున జేవుటించుచుండుటయు, గళంబున విసంబు = గొంతునందు (వరుసంపు పలుకనెఱి) విషమును, మొగమెట్టిచేసికొని విషము గ్రక్కుచుండునటు. ఇట పరుసనిపలుకులను విషరూపముచేత నధ్యవసించినాఁడు. విసము విషశబ్ద భవము. (సత్ +అంభస్థితి=మంచినీటియందునికి, మానదనియు, ముఖరాగమును = మొగమెట్టిగా నుండుననియు, గొంతునందు విసంబు - 'పబయోరభేదః' అనుటచే బిసము - తామరతూఁడనియు భావము. 'మృణాళంబిస మబ్జాదికదంబే' అ.) శ్లేషభిత్తికమగు నతిశయోక్తి.

అలరుఁగొమ్మల తావులు ఆర్చి=(కొమ్మలనఁగా స్త్రీలును శాఖలును. తావులనఁగా నివాసములును వాసనలును) సంతోషించుచున్న స్త్రీలయొక్క కొంపలుగూల్చి, ఆసవపూర్తి = (ఆసవమనఁగా ఆసువును - అనఁగా ప్రాణమును సంబంధించినదియు పూఁదేనెయు) ప్రాణములపూర్తి (నిండు ప్రాణములను), ఎడలించు అళికిఁ =వదలించుచున్నతుమ్మిదకు, మేనెల్ల మలినము=ఒడలంతయు అపవిత్రమనియర్థము. అలరు అనఁగా పువ్వును గనుక, పువ్వుశాఖల వాసనలను బోఁగొట్టిపూఁదేనెనింపును దొలఁగించుననియు దేహమంతయు నలుపుగలదనియు భావము. అతిశయోక్తి.

అట్టియిట = అట్టిశుకపికాదు లున్న యీవనమునకు, ఈయధరబింబము = దొండపండువంటి మోవియును, ఈతలిరుఁగేలుఁ =చిగురువంటి యీచేయియును, ఈభుజామృణాళికలును=లేఁతతూఁడువంటి యీబుజములును, ఈపువ్వు కోమలాంగములుఁ =పువ్వులవలె మెత్తనయిన యీయవయవములును, పూని=ధరించి-యని క్రమాలంకారము. ఏలవచ్చితివి, అబల=ముద్దర్శాలా, గట్టుదొరపట్టివి అగుట ఎల్లఁ =పర్వతరాజు కూఁతురయిన లక్ష్మీమంతయు, కంటిమి = తెలిసికొంటిమి, కొండకుఁ బుట్టినదానవు గనుక నింతగట్టిగుండెగలదానవయితివని భావము.

ఒకటికి ముక్కునఁగోపము. రెండవదానికి కన్నులమంట, మూఁడవదానికి మొగమెల్లజేవులు. శాలవదానికి మేనంతయు మలినము. కావునసే శాలవది యుసుఁ తే యెడలించును. ఈనాలుగింటికి వరుసగా బింబము, తలిరు, తూఁడు, పువ్వుఁదేనెయు నాహారములు. అట్టివింబాదులంబోలు నధరాదులుగల నీస్త్రవచ్చిన నవి బాధింపకుండునా యనిభావము. ఇట్టియంగములు పూనియు నట్టిశుకపికాదులుండుట తెలిసియు వచ్చినకడిఁది గుండెవుగాన 'గట్టుదొర పట్టివగుట' తెలిసినది. అలం 'గట్టుదొర పట్టివి' పరికరము.

'తలిరుఁగేలు' అన్నచో 'స్తనాదాద్వ్యత్వవిశిష్టాజాతిః' అనెడు వామనవచనమువలన, గేలు శబ్దమునకు ద్వ్యత్వమే చెప్పవలయునని శంకలదు. 'కేలు' శబ్దము నిత్యైకవచనాంతము. ఇందులకు 'బహుత్వంక్వచిదేకత్వం బహుత్వం ప్రత్యయేక్వచిత్' అని యాథర్వణోక్తి ప్రమాణము.

మ. గురువిద్వేషికి విప్రయోగి హరణక్రూరుండు మారుండు దా
బరమాప్తుండు తదీయభృత్యులు దలంగేపం గాంచనస్తేయత

త్వరగంధానిలముల్ మహామధుపముల్ కృతన్మైత్రిఁ గాంచెం బిక
స్వరమున్ బంచమశబ్ద మిందుకు సుదృక్జ్జాలంబు రాఁ జెల్లునే. 124

అ. గురువిద్వేషికిఁ = గురువునకు మిక్కిలిద్వేషించుచున్నవానికి - గురుతల్పగుఁ డయిన చంద్రునకిఁ నట. విప్రయోగి హరణక్రూరుండు=విప్రుఁడయిన యోగియొక్క - అనఁగా బ్రాహ్మణుఁ డయిన మునియొక్క, హరణ=చంపుట చేత, క్రూరుండు, అగు, మారుండు = మన్మథుఁడు—(మార, శబ్దము చంపువాఁడని వ్యుత్పత్తిగలదిగాన యిట సాభిప్రాయము—విప్రయోగమనఁగా విరహము అదిగలవాఁడు విప్రయోగి. విప్రయోగి హరణమందుఁ గ్రూరుఁడైనవాఁడని భావము.) తదీయ భృత్యులు=వానియొలువుడుగాండ్రు, తలంపఁ = విచారింపఁగా, కాంచన స్తేయ తత్పర గంధానిలముల్ =బంగారు దొంగలించుటయే పనిగాఁగల తావిగాడ్పులని యర్థము. (కాంచనమనఁగా సంపెంగయు గనుక, సంపెంగపువ్వులు రాల్చుచున్నవని భావము). మహామధుపముల్ =మిక్కిలి మద్యము త్రాపెడునవి. తుమ్మెదలనుట—మధువనఁగా తేనెయుఁ గనుక పూఁదేనెను గ్రోలునని భావము. ('మధు మద్యేపుష్పరసే క్షౌద్రే' అ.) పికస్వరమున్ = కోకిలరవమియును, తత్ పైత్రిఁ = వారితోడి (అనఁగా నామహాపాతకులతోడి) చెలిమిచేత, పంచమశబ్దము=అయిదవదియైన శబ్దమును - అయిదవ మహాపాతకశబ్దమునను, కాంచెను. (పంచమహాపాతకములు 'బ్రహ్మహాచ సురాపశ్చ స్తేయీ చ గురు తల్పగ:।మహాపాతకిన శ్చైతే తత్సంయోగీచ పంచమ:'అనియున్నది. గురుతల్పగాదులు, చంద్రాదులు నలువుఁ నాలుగుమహాపాతకులు. వారితోడి సంయోగముచేత కోకిల యొలుంగును పంచమహాపాతకి యైనదని యర్థము. 'పికఃకూజతి పంచమమ్' అన్నట్లు పంచమ స్వరరూఢిని గాంచెనని భావము.)

ఇందుకు - ఈపంచమహాపాతకు లున్నచోటికి, సుదృక్ జాలంబు = మంచిచూపు = అనఁగా యుక్తాయుక్తవివేకముగల జనమని యర్థము. సొగసయిన కన్నులుగల స్త్రీనమూహామని భావము. రాఁ జెల్లునా = రావచ్చునా—రాఁదగదని భావము.

చంద్రుఁడు గురుతల్పగుఁడు. మన్మథుఁడు బ్రాహ్మణహంత. గంధానిలములు స్వర్ణస్తేయులు. తుమ్మెదలు సురాపములు. వీరితోడి సంయోగముచేత పికస్వరము పంచమ మహాపాతకి. ఇట్టి పంచ మహాపాతకులున్నచోటికి సుజ్ఞానులు రారాదని యర్థము. మరులుద్దీపింపఁజేయు చంద్రాదులున్న యెడల విరహిణులయిన చెలువలు రాఁగూడదని భావము. శ్లేషమూలక కావ్యలింగము రత్నావళియును.

చ. అని చెలులెల్ల దూతి ధవగేహాంబుజభాజనరాజి నావటిం
చిన కుసుమాన్నరాశిపయిఁ గ్రక్కని చెందొవజోతి నిల్పి య
వ్వనితకుఁ జుట్టురాఁ బడిసి గ్రైచి సగంధపలాశవాటిఁ బా
యని యశరీరిబంటులకు గ్రే నామితఁజేసి రనేకభంగులన్. 125

అ. అని, చెలులెల్ల, దూతి=తూలనాడి, ధవగే...రాజిఁ = తెల్లతామర పువ్వులనెడి పల్లెర ములయొక్క సమూహమునందు,ఆవటించిన...పయిఁ —వడ్డించిన పువ్వులనెడి యున్నపురాశిమీఁద, చక్కని చెందొవజోతిఁ =చక్కనైనయెఱ్ఱగలువ పువ్వనెడు జ్యోతిని, నిల్పి, అవ్వనితకుఁ, చుట్టురా= చుట్టు తిరిగి వచ్చునట్లుగా, పడిసిగ్రైచి=దిగఁదుడిచిగ్రైచి, సగంధపలాశవాటిఁ పాయని శరీర బం టులకుఁ =వాసనతోఁగూడిన చెట్లతోఁపులను విడువని మన్మథుని (శుకపికాదులను) బంట్లు అనెడు కావరముతోఁగూడిన మాంసాహారుల పీథినివిడువని భేతాళుని భృత్యులకు-అనఁగా బిశాచములకు, ('పలాశివృక్షరక్షసో:' విశ్వము) అనేకభంగులఁ =బహువిధములుగా, ఆమిషఁ చేసిరి=ఆహారము చేసిరి.

తెల్లసున్నపు పూఁతపూసిన మూఁకుళ్లలలో నన్నముపడ్డించి దానిపయి యఖండ దీపము పెట్టి పిశాచగ్రస్తులగు వారికి దిగఁదుడిచి క్రొవ్విమాంసపూలు దినుభేతాళుని బలంగమయిన పిశాచములకు బెట్టుట వాఁడుక. తెల్లమూఁకుళ్లకుమాఱుగా, తెల్లతామరపూలు. పుష్పాలన్నము. పుష్పాలు సామాన్యముగా, తెల్లగణములోనిదిగాన యన్నమునకుసాటి. జ్యోతి యెఱుపుగాన యందులకు మాఱుగా ఎట్టి గణవ. ఇట గిరికను బట్టినది 'పంచశర' భూతము, బేతాళునివలెనే వాఁడును అశరీరి. వానిబలంగమువలెనే వీనిబలంగమును 'సగంధపలాశ వాటీచాతురీవి' కావునసే యామిరఁబెట్టుట. అలం. రూపకము. 'సగంధ...బంటుల' కనుచో శ్లిష్టము.

క. ఆవేళ మంజువాణి య, నావిలగతిఁ జేరి గ్రదుస్సహామిళిందపుళిం
దావలి కావలికరువలి, యావలి కావలితహృదయ గ్రయగునతిఁ బలికెన్. 126

అ. ఆవేళక్, మంజువాణి, అనావిలగతిక్ = నిమ్మలమయినరీతిని, చేరి = దాపునకుఁబోయి, దుస్సహా మిళింద పుళింద ఆవలికిక్ = సయింపనలవిగాని తుమ్మెదలనెడు బోయల గుంపునకును, పుళిందు లనఁగానిపాదాదులలో నొకతెక, 'భేదాఃకిరాతశబర పుళిందాస్తేచ్ఛజాతయః' అ.ఆవలికరువలి = ఆచల్లగాలియొక్క, ఆవలికిక్ = (ఆపలీశబ్దము ఆవడి హోపడి శబ్దముల రూపాంతరము) ఉపద్రవమునకును, ఆవలితహృదయ = కలఁతనొందిన మనస్సుగలది, అగు, సతిక్ = గిరికనుగూర్చిఁ పలికెను. ఏమనియనఁగా. అలం. వృత్త్యనుప్రాసము.

'మిళిందములు' దుస్సహత్వముచే 'పుళిందులు'. కరువలి 'వలి' యైనదిగాన దానికి 'ఆవలి'. 'గతి' యో - జాలి వంత నెయ్యమునితియ్యము మొదలయిన వానిచే మంచిదిగాని యిచ్చకము లోపలి యుబ్బు యీసు మొదలయిన వానిచే కలుషితముగాదు గాన 'అనావిలము'.

తే. కలికి యలికీరమండలి గ్రకలికి చూడ, వేల యీవేళ బలుక గ్రవీ వేల గోల
నీకటాక్షోర్మి వాక్సుగ్రధానీకమునకు, జాలిఁ బడిగాదె యివి యీకుగ్రజాలిబడియె.

అ. కలికి...లికిక్—సొగసయిన చిలుకలయు తుమ్మెదలయు చుట్టుకొన్న గుంపునకు - చుండలి శబ్దముచే గుంపుగొని చుట్టుకొనియుండుట వ్యంజితము. అలికి=పిలిచి, చూడవేల=ఏలకన్నెత్తి చూడవు, ఈవు, ఈవేళక్, పలుకవేల, గోల = ముద్దరాలా! నీకటాక్షోర్మి...నీకములకుక్ = నీదయిన కడగంటిచూపుల పరంపరలకును, పలుకుల యమృతంపు గుంపునకును, జాలిఁబడికాదె=భంగపడియేకదా, ఇవి = ఈతుమ్మెదలును చిలుకలును, ఈకుజాలిక్ = ఈ చెట్లబంతియందు, పడెను.

'నీకటా...నీకమున—కడగంట చూచినమాత్రనే, పలుకు తిన్నఁగపలికినమాత్రనే, వికావికలయి చెట్లపాలగునవి యివి. వీని కాభయపడుట, కాన'చూడవేల''పలుకవేల' చూచితివేని పలికితివేని యందులకు మనుపే దుఃఖపడికుజముల (దుర్గతుల)పాలయి యీరెండును మతియుఁ బటాపంచలుకావా! నీచూపులో పలుకులో వీని వికావికలుండఁగా చూడకయు పలుకకయునుండుట యెంతమాత్రము సరికాదు. అంతనులువయిన కిటుకు నీవు తెలియక నిన్నుఁజూచి జాలిపడియున్నదానిచే యులికెదవు గాన 'గోలవు'. అళికీరములు చుట్టును గుంపులుగొనుటచే 'మండలి' యనుట. అళులయు కీరములయు 'మండలి' కనుగుణముగా కటాక్షములకు ఊర్మియు వాక్సుధలకు అనీకమును జెప్పఁబడెను. అలం. 'నీకటా...బడియె' హేతూత్ప్రేక్ష. నీఅళులకంటెను గీరధ్వనులకంటెను కటాక్షములకును వాక్కులకును ఆధిక్యమునుస్ఫురించుటచే వ్యతిరేకముగమ్యము. కటాక్షోర్మిలకు భంగపడినవానినిజూచి అలుకుటచే కారణములేకయే కాకోక్త్యుత్పత్తిగాన విభావనయు.

సీ. సకలాగమాంతవాసనలుగాంచి, విముక్తకాంచనం బగు మాధుకర కులంబు
వర్ణిత్వమున దృఢావాప్తి సంయమములై, శౌరిం బేరొక్కనుశుకసంతతులు
గన్న వెంచినవారిం గలయక మాధవార్పితసూక్తి మను వనప్రియచయంబు
పద్మాసనాభ్యాస పారవశ్యమున బ్ర, హ్మాధీనగతు లైనహంసతతులు

తే. పుష్పఫల పత్రజలమాత్రములశరీర, యాత్ర గడపుచు సన్మార్గ మధిగమించి
యెసఁగునివియెల్లనీకేల యెగ్గొనర్చు, వనిత యావంత యావంత వలవదమ్మ

అ. వనిత=గిరికా, సకల...తులంబు—సకల=సమస్తములయిన, ఆగమాంత = వేదాంతముల యొక్క, వాసనలు=భావనాత్మకమయిన జ్ఞానములను, కాంచి=పొంది, విముక్తకాంచనంబు=విడిచి పెట్టఁబడిన బంగారుగలది,అగు, మాధుకరకులంబు=భిక్షుకజనమునని యర్థము. (సకల,ఆగమ+అంత ముల (లతాంతముల)=పుష్పాల, వాసనలు=పరిమళములును, కాంచి, విముక్తకాంచనంబు=విడిచిపెట్టఁబడిన సంపెఁగపుష్పాగలది, అగు, మాధుకరకులంబు=తుమ్మెదలగుంపుఅని భావము.)

వర్ణిత్వమునక్ =('వర్ణిస్యాల్లేఖకే చిత్రకారేపి బ్రహ్మచారిణీ'వి.) బ్రహ్మచారిత్వముచేత, దృఢ +అవాప్తిక్ = గట్టియైన పొందుటచే - దృఢమగునట్లుగానటు, సంయమములై = ఇంద్రియ నిగ్రహముగలవై, శౌరిక్ = విష్ణువును, పేరొక్కను = పలుకుచుండెడి - హరినామ కీర్తనము చేయు చుండెడి, శుకసంతతులును = శుకమని సమూహములును (ఇట 'వర్ణిత్వమున దృఢావాప్తి' అనుచో నవర్ణము షష్ఠీసమాసమున వచ్చినదని గ్రహింపవచ్చును. భక్యతపంబున ఫలమనంగ' 'గారవంబున పేర్మిక్' 'ఊరమునయందుఁ గన్నులు' (భారత) ఇత్యాది ప్రయోగములున్నవిగాన వర్ణిత్వముయొక్క దృఢమయిన పొందుటచేత ననుట. శుకులు నిత్యబ్రహ్మచర్యధుర్యులగదా. కావున నేతదీయ దృఢావాప్తి. వర్ణిత్వమున దృఢావాప్తిక్ =వర్ణిత్వమున (ఇట మతుప్ ప్రశంసార్థకము 'భూమనిందా ప్రశంసాసు నిత్యయోగేతిశాయినే, సంబంధేస్తి వివక్షాయాంథసంతి మతుబాదయః'అను వచనముచొప్పున 'ప్రశస్తోవర్ణాహరితారుణా వేషాంస్త ఇతిపర్ణినః' అనివ్యుత్పత్తి.) ప్రశస్తములయిన శరీరవర్ణములు గలు గుటయొక్క, దృఢావాప్తిక్ =గట్టిపొందిక చేత, సంయమములై =జోడుగూడినవై, శౌరిం బేరొక్కము శుకసంతతులను - రామరామయని విష్ణువును బలుకుచుండెడి చిలుకల గుంపులని భావము.

కన్న వెంచినవారిక్ కలయక - కన్నవారిని బెంచినవారిని - అనఁగా తలిదండ్రులు పెంచిన యినవారిని, కలయక, మాధవ+అర్పితసూక్తిక్ = విష్ణువునందు సమర్పింపఁబడిన మంచిమాటల చేత- విష్ణుచరిత్రములను మెచ్చటించుచుండుటచేతనే యనుట. మను, వనప్రియచయంబు=వనవాసప్రియుల- (వానప్రస్థులయొక్క) సమూహము నని యర్థము. (కన్నకోకిలములను బెంచినకాకులను గలయక) మాధవ అర్పితసూక్తిక్ =వసంతర్తువునందు వినియోగింపఁబడిన మంచి పలుకులచేత, మనుచున్నకోకిల సమూహమని భావము. 'మాధవస్తు వసంతేస్యాద్వైశాఖే గరుడధ్వజే' అని వి. 'వనప్రియఃపరభృతః కోకిలఃపికఇత్యపి' అ. కోకిలమును కోకిలగనుటయుఁ గాకి తనగ్రుడ్డని పొడిచి పెంచుటయు వసంతకాలమురాఁగా కూయుటయు ప్రకటములు.

పద్మాసన అభ్యాసపారవశ్యమునక్ = యోగవిహితమయిన పద్మాసనమునొక్క యలవా టునందు మిక్కిలిలోనై యుండుటచేత, బ్రహ్మఅధీనగతులు=పరబ్రహ్మమునకు లోనైన చిత్తవృత్తులు గలిగినవారు, ఐన, హంసతతులు=యోగిసమూహములు నని, యర్థము. పద్మ ఆసన = కూర్చుండెడి యలవాటునొక్క పరవశత్వముచేత, చతుర్ముఖ బ్రహ్మకులోనయిన గమనములు - అనఁగా బ్రహ్మ కువాహనములు-అయిన శాయంచలని భావము.

పుష్పఫలపత్ర జలమాత్రములన్ = పువ్వులు, పండ్లు, చిగురుటాకులు, నీళ్లనెడి యింతమాత్ర ము స్వల్పాహారముచేత, క్రమాలంకారము. శరీరయాత్రకు కడపుచుక్, సన్మార్గము అధిగమించి = మంచివృత్తినిబొం.ది యని యర్థము - (అకాశమార్గమును ఊఁదియని భావము.) ఎసఁగు ఇవి ఎల్లన్ = ఒప్పుచుండెడి యీచెప్పఁబడినవి యన్నియును, నీకు ఏల ఎగ్గొనర్చునఁ=నీ కిందులకుఁ గీడు సేయును. కాబట్టి, ఆ పంత = ఆవిచారము, ఆపంత=ఆనగింజంత యైనను, వలవదమ్మ = అక్కఱలేదమ్మ.

ఇందు వరుసగా తుమ్మెదలు, చిలుకలు, కోయిలలు, అంచలును పేరికి, భిక్షుకత్వ,బ్రహ్మచర్య, వానప్రస్థత్వ, యతిత్వములు నాలుగు పాదములం జెప్పఁబడినవి. ఈ నాలుగును పువ్వులను, పండ్లను, చిగుళ్లను, నీళ్లను నూఁది బ్రతుకునవిగాన 'పుష్పఫలపత్రజలమాత్రము' అనఁబడెను. 'సన్మార్గ'మనియు జెప్పఁబడెను. ఇట్లు భిక్షుకత్వాదులు వానికిఁజెప్పుటచే 'ఎగ్గు' నేరమి సమర్థింపఁబడినది. కావున 'వంత' 'యావంత'యు వలవదు. మన్మథభృత్యులయిన తుమ్మెదలు మొదలయినవి యీచెప్పఁబడిన సన్మార్గముల ననఁగా భిక్షుకత్వాదులయిన యాశ్రమముల నవలంబించిన వారనుట. అలం. అభేదాధ్యవసాయమూలమగు కావ్యలింగము. రత్నావళియు.

ఉ. సారసకైరవంబులకుఁ జంద్రదినేంద్ర విరోధ మంచకుం
బారము లేనిమందగతికిభారము దెమ్మెరకుఁ ఫణిగ్రహా
క్రూరవిధూత మంగజునకుం గడతేరని భీమవీక్షణాం
గారకవైర మింత తలఁగించకం బనిలేదు మనోజుధాటికిన్. 129

అ. సారసకైరవంబులకున్ = తామరలకును గలువలకును, చంద్ర దినేంద్రవిరోధము = చంద్ర సూర్యగ్రహములయొక్క ప్రాతికూల్యము - అనఁగా తామరలకుఁ జంద్రుఁడును గలువలకు సూర్యుఁడును వైరులనుట. తామరలు రేలుముకుళించుననియు కలువలు పగలు ముకుళించుననియును భావము. అంచకున్ =హంసకు, పారములేని మందగతి భారమ్ము = ఎన్నటికిని గడముట్టని శనిగ్రహము గతియొక్క భారము. అనఁగా హంసకు శనిగ్రహము చాలఁదనుట-ఎన్నటికిని మందగతియొక్క యతిశయముగలదని భావము. తెమ్మెరకున్ = మలయమారుతమునకు, ఫణిగ్రహక్రూరవిధూతము=రాహు గ్రహముయొక్క కటువయిన విరోధము అనఁగా మలయమారుతమునకు రాహుగ్రహము చాలదనుట. వాయువు సర్పములచేత గ్రహింపఁబడుట (అనఁగా భక్షింపఁబడుట) అనెడు క్రూరమయినచెఱుపు గలదని భావము. అంగజునకున్ =మన్మథునకు, కడతేఱని=తుదిగానని, భీమవీక్షణ=ఉగ్రదృష్టిగలిగిన అంగారక వైరము=అంగారక గ్రహవిరోధము. అనఁగా మన్మథున కంగారకుఁడు చాలదనుట. (భీముఁడనఁగా 'భవోభీమః స్థాణూ రుద్ర ఉమాపతిః' అన్నట్లు శివుని ఉగ్రమయిన కంటియొక్క, అంగారక=నిప్పుతోడి వైరము అనఁగా శివుని మూఁడవకంటి నిప్పుచేతఁ గాల్పువాఁడని భావము.) కాఁబట్టి, వనిత=గిరికాదేవి, మనోజుధాటికిన్ =మన్మథునియొక్క దాడికి,తలఁకంబనిలేదు=భయపడ నక్కఱలేదు. మన్మథునికిని వారిపరివారమునకును గ్రహచార బలము చాలకున్నదిగాన వానికి భయ పడవలసినది లేదని తాత్పర్యము. మనోజుధాటికనఁగా ధాటిలోఁజేరిన శుకపిక కోకిలాదుల కనుట. అలం. విరోధాభాసము.

ఉ. నమ్మిక మీఱి నెత్తు వదగ్గన మ్మిక నెమ్మదికోర్కి నెమ్మితో
ని మ్మని యేము నీదయకు జే నిమ్మని కమ్మని వింటిజోదుసా
దమ్ములు మెట్ట కెంపువిరిజేదమ్ములు చేర్చి భజింతు మమ్మో
రమ్మని బోటి కోమలికరమ్మనివార్యగతిం దెమల్పఁగన్. 130

అ. బోటి=చెలిక త్తియ - మంజావాణి, వదనమ్మున్కి=మొగమును, నమ్మికమీఱి, ఎత్తుము=వంచినమొగము నెత్తుమనుట, ఇక, నెమ్మదికోర్కి=మనసులోని యభిలాషమును-అనఁగా వసురాజ పరిగ్రహమునననుట. నెమ్మితోఁ ఇమ్ము అని=ప్రేమతోడఁ గలుగఁజేయుము అనియును, నీదయఁ ఇమ్ము అని=నీకృపకుఁ బాత్రులమనియును, కమ్మనివింటిజోదు పాదమ్ములు=మన్మథుని యడుగులను, మెట్టకెందుపువిరిదమ్ములు=విరిసిన మెట్టకెందామర పువ్వులను, చేర్చి=అర్పించి, భజింతుము=కొలుతుము, అమ్మరో, రమ్ము అని, కోమలికరమ్ము=గిరిక చేతిని, అనివార్యకతిఁ=విడిపించుకొనఁగూడ నట్లుగా, తెమల్పఁగాఁ=పట్టితీయఁగా, మీఁదికన్వయము.

ఇట శుకమధుకరాదుల సన్మార్గవృత్తులుగాని ప్రగల్భ దౌర్బల్యములుగా చెప్పినను జెలి వినమిని జూచి గౌణముగా 'నెమ్మదికోర్కి నిమ్ముని కమ్మనివింటి జోదుపాదమ్ములను భజింతుము రమ్మ'న్నది. ఇట మన్మథుని వేఁడుట వరసంయోగప్రాప్తికిఁ గాక మతియొక్కటికిఁగానేరదు. గాన వసురాజ ప్రాప్తియే 'నెమ్మదికోర్కి' యని సామాన్యముగా గూఢోక్తిని జెప్పినదని తెలియునది.

ఎట్టిదానికి నట్టివస్తువుల జేతనే పూజింపుట పొంకము. మన్మథుని పాదములు కెందమ్ముల వంటివి గాన మెట్టకెందమ్ములచేఁ బూజ ఇదియె. అలం. పర్యాయోక్తము.

క. సోలుచుఁ జెలికెదురాడక, తూలుచుఁ గైదండయొకసఁగు తొయ్యలిమేనన్
వ్రాలుచుఁ జింతాజలనిధిఁ, దేలుచుఁ గైసేయుసఖులఁ గెదగదుచుఁ గంటన్.

అ. సోలుచున్ = సొటసొటలాడుచు, చెలికిన్, ఎదురాడక = అడ్డుచెప్పక, తూలుచున్ తూలితూలిపడుచు, కైదండయొసఁగు తొయ్యలిమేనన్ = చేయూఁత యిచ్చుచున్న చెలికత్తె దేహమునుమీఁద, వ్రాలుచున్ = జరగుచు, చింతాజలనిధిన్ = విచారసముద్రమందుఁ, తేలుచున్, కైసేయుసఖులన్ = అలంకరింపవచ్చు చెలికత్తెలను - వీడిన కొప్పమర్చుట, పైటచక్కనొత్తుట, పట్టుదప్పినసొమ్ములను పొందుగా సవరించుట మొదలయిన కైసేఁతలకువచ్చు చెలులననుట, కంటన్ = కనుసైఁగచేతనే, మాటలచేతను, జేష్టలచేతను వారించుటకు సత్తువలేనందున తెగదుచున్ = ఆదలించుచు, మీఁదికన్వయము.

ఇందు సోలుటయు, తొయ్యలిమేన వ్రాలుటయును గ్లానియనెడి సంచారిభావమున కనుభావములు. 'గ్లానిర్బలస్యాపచయో వైవర్ణ్యా రతికారణమ్.' చెలికెదురాడకపోవుట ముగ్ధాలక్షణము. తూలుట ఉన్మాదానుభావము. 'వినా విచారమాచార ఉన్మాద ఇతిలక్షణమ్.' కంటఁదెగడుట అమర్షానుభావము. 'అమర్షస్యాపరాధేషు మనఃప్రజ్వలనమ్ మతమ్' అనిలక్షణము.

సీ. నిబిడదుస్సహదీర్ఘ నిశ్వాసపవనంబు, పఱచుతేటుల బరాకబరులుసేయ
నుజ్జ్వలావయవతాపజ్వాలికలవేడి, చివురు జొంపములపై నవఘళింప
లలితాననేందుమండలపాండురచ్ఛాయ, వనరుహావళి వళాకవళి యడంప
శ్రమజలాభివ్యక్త సహజసాంకవ ముదా, మోదంబు చిలుకల మూలకొత్త
తే. నెసఁగు భసలములను గీతసలములను నీర, జాతములను గీరజాతములను
విగ్రహింప నీనిశవిరహంబె తోడుగా, వెలఁది వెడలె విపినవీథులకును. 132

అ. నిబిడ...పవనంబు—నిబిడ=దట్టమును, దుస్సహ = సహింపశానిదియు, దీర్ఘ=పొడువు వయిన, నిశ్వాసపవనంబు=ఊర్ధ్వశ్వాసము, పఱచుతేటులన్ =ధూర్తములయిన తుమ్మెదలను, ('వఱచు

నకీ యర్థమునందు 'పటుచు తేఁటులఁ గ్రిందుపఱుపరాదు' అని యిందే ప్రయోగము చూపట్టెడిని. లేక పటుచు=పయికిఁ బాఱు తెంచునట్టి తేఁటు అనియేని చెప్పవచ్చును. పయికి పాఱు తెంచు దుండగపు తుమ్మెదలనఁట.) బరాబరులు సేయఁ = ప్రక్కలకుఁ దొలఁగఁద్రోయఁగా, ఉజ్జ్వ...వికలవేఁడి— ఉజ్జ్వల=జ్వలించుచున్న, అవయవతాప = అవయవముల యందలి విరహతాపాగ్నియొక్క, జ్వాలికల=సెగలయొక్క వేఁడి, చివురు జొంపములపైఁ, అవఘళింపఁ =వ్యాపింపఁగా, లలిత...చ్ఛాయ —లలిత=ఒప్పుచున్న, ఆనన+ఇందు మండల = ముఖమనెడు చంద్రమండలమయొక్క, పాండుర చ్ఛాయ=విరహంపు వెలుకయనెడి తెల్లనివెన్నెల, వనరుహావళి = తామరగుంపులయొక్క, వళిఁ =అడవడిని, అడంపఁ = అడఁపఁగా; శ్రమ...దంబు—శ్రమజల = చెమ్మటనీరువలన, అభివ్యక్త=ప్రకటమయిన, సహజ=స్వభావసిద్ధమయిన, సాంకవమద = జవ్వాదియొక్క, ఆమోదంబు= తావి, చిలుకలను, మూలకొత్తఁ =మూలలకుఁ దోలఁగాను. (జవ్వాదిపిల్లులకు చిలుకలు భయపడుట ప్రకటము. స్త్రీలశరీరమందు జవ్వాది తావిగలదనుటకు,

'బింబోష్ఠియని నీవు బెదరింపకు శుకంబ సాంకవామోద యీ సన్నతాంగి.' (రసికజన)

'అవ్వెలఁదిమేని జవ్వాదిపసగదంబించునొడలు గడిగికొనివార్చి ప్రవరుండు.' (మనుచరిత్ర)

ఎసఁగు, భసలములను = (ఖంభరశ్చ మిళిందశ్చ హింధోళ భసలౌసమా' యాదవము) తుమ్మెదలను, కిసలములను - ('కిసాలయం కిసలయం కిసాలంకిసలం కిసమ్' ద్విరూపకోశము ఇందులకు 'జీర్ణపర్ణద్రుసంకీర్ణాహిమణి విభామాయాకిసల పంచ్యమానపికము' అని ప్రయోగమును) చిగుళ్లను, నీరజాతములును = తామరలను కీరజాతములను = చిలుకల గుంపులను, విగ్రహింపఁ =నీనివిరహంబె= విరోధము నేయనీయ వియోగమే, తోడుగాఁ = సహాయముగానని క్రమాలంకారము. వెలఁది= గిరిక, విపినవీథులకును=వనవాటికలకు, వెడలెను.

విట్టుగాలి తేంట్లకును, అగ్నిసెగ చివుళ్లకును, వెన్నెల తామరలకును, జవ్వాదిపిల్లి చిలుకలకును, విరోధులు. నిట్టూర్పులగాలి విరహాగ్నిసెగ మొదలగు వానిఁ గొని యాతేంట్లు మొదలగువాని నడంచినది. ఇట్టివెల్ల నొడంగూర్చినది విరహము. కావున నదియే 'తోడుగా' నయ్యెను విరహము విగ్రహింప నీక మట్టుపెట్టినవే గదాయని యాదరభావము దెలుపుట కై గిశ్వము ప్రయోగించుట సూచితమగునట్లుగా 'భసల గిలస నీరజాత గీరజాత' అనుట తెలియునది. నిశ్వాసపవనము నిబిడమును దుస్సహమును దీర్ఘము నగుటచేతనే, తేటులు బరాబరులు సేయుట. అవయవములన్నిట తాపమాత్రముగాక వాని యుజ్జ్వలజ్వాలికలును గావున చివురు జొంపములమీఁదఁబర్వుట. పాండురచ్ఛాయ తామరల నడంచుటకై ఆననము చంద్రుఁడుగా చెప్పఁబడినది. చంద్రుని కాంతియెకదా తామరలకుం బగ. సాంకవామోదము పొలయుటకై (శ్రమజల) చెమ్మట గూర్పఁబడినది. ఇట 'శ్రమజల' మునఁ జొచ్చు శ్రమమనెడి సంచారిభావము. 'ఖేదోధ్వర్యాదే ర్జ్ఞాతస్స్వేదాతి భూమకృత్' అని తల్లక్షణము. అలం. 'నిబిడ దుస్సహ దీర్ఘ' కావ్యలింగము. 'ఆననేందు మండల' వనరుహావళి నడంచు ప్రకృతకార్యమునకుపయుక్తముగాన పరిణామము. 'శ్రమజలాభివ్యక్త' కావ్యలింగము.

క. లలనామణు లపు డుపవన, తలనానాసూనసంపదలు కలకంఠీ
కలనాదకుఁ దెలిపిరి త,త్కలనాదంభమునఁ బ్రొద్దుఁగడగొనుద మనుచున్. 133

అ. అపుడు, లలనామణులు, ఉపవన ... సంపదలు—ఉపవనతల=ఉద్యానవన ప్రదేశమందలి, నానా=సమస్తమైన, అనూన=తక్కువగాని, సంపదలు=వైభవములు, కలకంఠీకలనాదకున్ = కోకిలయొక్క అవ్యక్తమధురమయిన కంఠనాదమువంటి నాదముగల గిరికకు, తత్కలనాదంభమునన్ = ఆతెలుపుటయనెడు మిసచేత, ప్రొద్దుగడపుదమనుచున్ = ప్రొద్దుపుత్తమనుచు, తెలిపిరి. ఇందు ద్విప్రాసము.

సీ. కనకగంధము లెఱుంగనివాని కిష్టాప్తి, కాయహీనునకును గరణపటిమ
పెక్కుకాలపుమూఁగకెక్కుడువాక్ప్రౌఢి, యతిచంచలాత్మునికలఘువృత్తి
యిలఁ బుట్టుగ్రుడ్లకుగ్రహితదర్శనప్రీతి, యగమకోటికిఁ బల్లగవాభివృద్ధి
జడజాతమునకు శాశ్వతబోధసామగ్రి, కోపనావళికి భావోపశమము

తే. నెరపునిరుపమమాధవనిత్యసన్ని, ధానమునఁ బొల్చు భవదీయపాతపాద
సన్నిహితసద్గుణారామసరణియిడె ల, తాంగిగనుఁగొనుమిచటిశోభాతిశయము.

అ. లతాంగి = గిరికా, కన ... వానికిన్ —(కనకమనఁగా బంగారును సంపెంగయు; గంధమనగా గొంచెమును వాసనయు-'గంధో గంధక ఆమోదే లేశే సంబంధగర్వయోఃవి.) బంగారు గొంచెమును తెలియనివానికి, ఇష్టాప్తి=కోరినవస్తువులను బొందుటయని యర్థము-(సంపెంగ వాసనలను దెలియని తుమ్మెదలకు ఇష్టమయినది-అనఁగా వూఁదేనె-దొరకుట యనిభావము.) కాయహీనునకున్ = (కరణమనఁగా గాత్రమును సాధనమును-'కరణం సాధకతమే క్షేత్ర గాత్రేంద్రియేష్వపి'అ.) దేహము లేనివానికి గాత్రపటిమయని యర్థము-(దేహములేనివాఁడు మన్మథుఁడు గనుక మన్మథునకు పువ్వులు చిగుళ్లు మొదలయిన నానాసాధనముల పటిమయని భావము. మన్మథునకుఁ బువ్వులు మొదలయినవి బాణాదులుగదా.) పెక్కుకాలపు మూఁగకున్ = బహుకాలమునుండి మాటలులేకయున్న మూఁగవానికి, ఎక్కుడు వాక్ ప్రౌఢి=మిక్కిలియైన మాటలనేరుపు. (పదినెలలవఱకును బలుకుటలేకుండు కోయిలకు మిక్కిలియు మధురస్వరమని భావము.) అతిచంచలాత్మునకున్ =మిక్కిలి చపలమయినస్వభావముగలవానికి, అలఘువృత్తి=గొప్పదిటవైనవృత్తి, (మిక్కిలిచపలమయిన వాయువునకు తేలికగాని, అనఁగా వడిలేకమందమయిన - వృత్తియని భావము.)

ఇలన్ =భూమియందు, పుట్టుగ్రుడ్లకున్ = జాత్యంధులకు, హితదర్శనప్రీతి = హితులయిన వారిని జూచుటవలని సంతోషము. (ఇలఁబుట్టుగ్రుడ్లకున్ =భూమియందు మొదటగ్రుడ్లుగాఁ బుట్టు శుకపికాది పక్షులకు, హితములయిన పండ్లు చిగుళ్లు మొదలయిన హితవస్తువులను గనుంగొనుటచేఁ గలిగెడి సంతోషమనెడిభావము.) అగమకోటికిన్ =గమనశక్తిలేని (కుంటి) వాండ్ల సమూహమునకు, పల్లవ+అభివృద్ధి—పత్+లవ ('లవోలేశేవిలాసేచ' వి.) పాదముల విలాసము=విలాసంపునడపెంపు (అగమకోటికి=గమనశక్తిలేని వృక్షలతాదులసమూహములకు, చిగుళ్లపెంపు, అనిభావము.) జడజాతమునకున్ = (జడజాతమనఁగా జడుల - (అజ్ఞుల) - సమూహమును, జడల యభేదముంజట్టి జలజాతములును-అనఁగాతామర సమూహములును.) అజ్ఞుల సమూహమునకు, శాశ్వతబోధ సామగ్రి= ఎప్పటికిని జ్ఞానముయొక్క పరిపూర్ణతయని యర్థము. (తామరకు శాశ్వతముగా సమ్యగుత్పన్నమయిన వికాసముయొక్క, సంపూర్ణత్వమని భావము.) 'పునస్సదార్థయోఃశశ్వత్' అ. కోపనా అవళికిన్ = కోపశీలురయినవారికి, భావోపశమము=చిత్తశాంతి. (కోపనా=కోపముగల స్త్రీల సమూహమునకు, కోపశాంతియని భావము. 'కోపనాస్వైవ భామినీ' అ.)

నెఱపు...థానమునక — నెఱపు=ఓడఁగూర్చుచున్న, నిరుపమ=సాటిలేని, మాధవ=విష్ణువు యొక్క,నిత్యసన్నిథానమునక =ఎడబాయని సాన్నిధ్యముచేత,(మాధవ=వసంతునియొక్క,నిత్యసాన్నిధ్యముచేతనని భావము.) పొల్చు=ఒప్పుచున్న ('మాధవస్తు వసంతేస్యా ద్వైకాఖే గరుడధ్వజే' వి.) భవదీ...సరణి—భవదీయ=నీతండ్రియైన కోలాహలునియొక్క, పాదసన్నిహిత=చరణముదాపటి, సద్గుణ+ఆ+రామ=మంచిగుణములచే అంతట మనోహరులయిన వారియొక్క, సరణి=మార్గము,ఇదే=ఇదియేచుమీ. (కోలాహల పర్వతముయొక్క, పాద = ప్రత్యంతపర్వతమునకు, సన్నిహిత=దాపటిదయిన, సద్గుణ=సుగుణ సంపన్నమయిన, ఆరామసరణి=తోటదారి, యిదియేసుమాయని భావము.) ఇచటి శోభాతిశయము=ఇచ్చటి యొప్పిదముయొక్క పెంపుసొంపును, కనుఁగొనుము.

మీతండ్రి యడుగుల ప్రాపున నుపజీవించుచుండు మహాగుణవంతులయినవార లుండు పట్టిది. ఇచట నిత్యమును (మాధవుఁడు) విష్ణువు సన్నిథానమునేయుచు కంటి గ్రుడ్డి మూఁగ నిరుపేద మొదలగువారికి, కాలు, కన్ను, నోరు, బంగారు మొదలయిన యిష్టవస్తువులనెల్ల నొసంగుచుండును. ఇట్టి స్థల మెంత విలక్షణముగా నొప్పుచున్నదో చూడుమని యర్థము. వసంతుఁడు వచ్చుటచేత, శుక పికకోకిలాదులకెల్లవలయు ఫలపల్లవ మృదుస్వరాదులు గలుగుచుండఁగా సొంపై కోలాహలపర్వతము దాపున నన్ని యొప్పిదములచే నొప్పుచున్న తోఁటదారియిది. దీని రామణీయక వైభవమునుజూడు మాయని భావము. విష్ణు ప్రత్యక్షీకరణముచే తీరరాని కొదువలెల్లఁ దీఱుచున్నసుగుణగణములున్న పట్టుగాని భయపడవలసినదిలేదని యాశ్వాసనము. మన్మథోద్దీపకములయిన శుకపికాదులను శాంతి రసోద్దీపకములయిన సజ్జనగణముగా నధ్యవసించినాఁడు. శబ్దశక్తిమూలధ్వని.

చ. పరిమిళితప్రవాళనవ పట్టపటధ్వజచూతనూతన
స్మరరథరాజముక్ భ్రమరరాజాలగుణాంచితపాంసుచక్రము
ల్లీరల మహాబలంబు దరళింప లతావనితాళి రువ్వులే
మరువపుబంతులట్ల శుకకేమండలి యాడెడిఁగంచె వైపయిన్. 135

అ. ఇందు మామిడిచెట్టును మన్మథునిరథముగా నిరూపించి మన్మథునిరథోత్సవమును వర్ణించుచున్నాఁడు. పరిమిళి...రాజముక్ — పరిమిళిత=కలయఁగూడుకొన్న, ప్రవాళ=ఎఱ్ఱనిచిగుళ్లనెడు, నవపట్ట=క్రొత్త పట్టువస్త్రముగల, ధ్వజ=కెక్కములుగల, చూత=మామిడిచెట్టనెడు, నూతన = క్రొత్తదయిన, స్మరరథరాజముక్ =మన్మథ దేవతయొక్క రథశ్రేష్ఠమును,భ్రమ...ముల్ — భ్రమర జాల=తుమ్మెదల బారుననెడు, గుణ=మోకుత్రాళ్లచేత, అంచిత=ఒప్పుచున్న, పాంసుచక్రముల్ = నుళ్లునుళ్లుగా తిరుగుచుండెడు పుప్పొడి పటలములనెడు తేరిచక్రములు, కెరలన్ = దొర్లునట్లుగా, మహాబలము=వాయువు అనెడు జాతరకువచ్చిన పెనుప్రజ. తరళింపన్ =కదల్పఁగా, లతావనితాళి= తీఁగలనెడు పడఁతుల సమూహము, అవ్వులే మరువపు బంతులట్ల=పైని అవ్వుచున్న లేఁతమరువము చేతఁ గట్టఁబడిన చెండ్లోయన్నట్లు, పైపయిన్ =మీఁద మీఁద, శుకమండలి=చిలుకలగుంపు, ఆడెడిన్ =తిరుగుచున్నవి. కంచె=చూచితివా.

ఒకదేవతకు రథోత్సవము నపుడు తేరికిఁ గ్రొత్తపట్టుగుడ్డలుగట్టిన జెండాలనుగట్టి పెద్ద మోకు త్రాళ్లనుబట్టి ప్రజ లీడ్చుచుండఁగా నాచక్రములు గదలిపోవుటయు స్త్రీలు పూబంతులు మొదలయి నవి నాతేరిపై విసరివైచుటయుఁ బ్రకటము. చిగుళ్లు 'పరిమిళితము' లౌట జెండాగుడ్డలవలె పటపటయయ్యుండుటకు, వసంతర్తుప్రవేశముఁ గ్రొత్తగాఁబొడమిన చివుళ్లుగాన.'నవ'క్రొత్త పట్టుగుడ్డలవలె

నువ్వవి. దానియం దందందుఁగలయుఁ గూడికొన్న క్రొంజిగురుల గుబురులే క్రొత్తపట్టుగుడ్డల యెట్ల నిజెండాలు. చూతము మరుని 'రథరాజ' మనుట స్మరోద్దీపనమందు మిక్కిలి మేటియైనది. రథమెక్కి యెగదా పనిమొదలు పెట్టుట, మామిడి చిగుర్చుటయు మరునియుద్దీపనకు మొదలు పెట్టుటయని తెలియునది. గాలికిపెద్ద గుండ్రని వలయములుగా సుడియు, పుప్పొళ్లు, పెద్ద తేరిచక్రములు. పుప్పొళ్లు పయినిసాఁగు తుమ్మెదలబారులు, మోక్రాళ్లు. గాలికదలించుట మహాప్రజగదలించుట. గాలిచేత పుప్పొడి చక్రములు సుడియునట్లు మహాప్రజచేతనే తేరిచక్రములు దొర్లును. తీఁగలకుండి మామిడి పైపైప్రాలుచుండు చిలుకలు స్త్రీలు పైపై తేరిమీఁదవైచు మరువంపుచెండ్లు. మరువముతోఁ గట్టిన చెండ్లు, చిలుకలవలెఁ బచ్చగాను చిలుక కడుపులోని యీఁకల తెరలవలె రేకులుగలిగియు నుండును; కాన చిలుకలుగా రూపించుట. మామిడి చిగుర్చుటయు తుమ్మెదల బారుమూఁగుటయు, గాలి పొలసి యల్లల్లఁ జెట్లుచేమ నల్లలాడించుచు పుప్పొళ్లసుళ్లను ద్రిప్పుచుండుటయు; తీఁగలనుండి చిలుకల గుంపు లెగసి యిటునటు చెలులాడుటయు నెంతయు మన్మథవికారోద్దీపకముగా నున్నదని ఫలితార్థము. అలం. రూపకాను ప్రాణితమగు నుత్ప్రేక్ష.

చ. మరునకుఁ జైత్రమంత్రి వనరాజ్యమండలరాజ్యఫలైక కాంచనో
త్కరము కరం బొసంగుటయుఁ గే దావులబచ్చలు చేరి తచ్ఛదా
వరణముఁ బాయవిప్పి పరుగేవంబుగ నెన్నిక కెక్కఁజేయుచుఁ
దొరయఁగనీవు గంటె చెలిగూర్తవతంసమలీమసాళులన్. 136

టీ. మరునకుఁ =మన్మథునకు(ఇటుచైత్రుని మంత్రిగాఁజెప్పుటచే మన్మథుని రాజుగాగ్రహింప వలయును గాన) మన్మథుఁడనెడి రాజునకు, చైత్రమంత్రి=వసంతుఁడనెడి మంత్రి, వన...త్కరముఁ —వనమండలరాజ్య=వనమండల మనెడి రాజ్యముయొక్క, ఫల=ఫలములలో, ఏక = (ఏకే ముఖ్యాన్యకేవలాఃʼ అ) ముఖ్యమంబున, కాంచనోత్కరము = సంపెంగమొగ్గ గుంపనెడు బంగారు సమూహమును, కరంబు ఒసఁగుటయు=('భాగధేయఃకరోలలిఃʼ అ) అప్పనమొయ్యగా, తావులబచ్చలు= (తావులనఁగా వాసనలును స్థానములును - బచ్చలనఁగా నాణెగాంద్రును సరాబులును) వాసనల నాణెము దెలిసిన వాయువులనెడి ఆస్థానమందుండెడి సరాబులు, చేరి=వచ్చినవారై, తత్ఛద ఆవరణము=దానియొక్క ఆకులకప్ప ఆనెడు గుడ్డలకప్పను, పాయవిప్పి = తొలఁగునట్లుగా విప్పి-మూల్లెలు విప్పియనుట, పరువంబుగఁ ఎన్నికకు ఎక్కఁజేయుచుఁ = పరువము గలుగునట్లుగా పొగడ్త కెక్కఁజేయుచు - (ఉత్సవమగునట్లుగా, లెక్కపెట్టుచునని బచ్చలపరముగా, నర్థము) ధూ ... భులఁ —(ధూర్తమనఁగా 'ఉన్మత్తఃకితవోధూర్తోధుత్తూరఃకనకాహ్వయఃʼ అ. ఉమ్మెత్తపువ్వును) ఉమ్మెత్తపువ్వుయొక్క, పతంస=కొనలయందుండునట్టి, మలీమస=మలినము లయిన, అళులఁ = తుమ్మెదలని యర్థము. ధూర్తపతంస=పలుగాకి మిన్నలయిన, మలీమస+అళులఁ =మలినజన సమూహముల నని యర్థాంతరము. దొరయఁగాఁ ఈవు=చేరనీయుము. చెలి=గిరిక్రా, కంటె=చూచితివా.

రాజునకు మంత్రియు రాజ్యమందలి ఫలములలో ముఖ్యమయినదిగా బంగారు సమూహాను నర్పించుటగలదు. అపుడాస్థానపు సరాబులువచ్చి బంగారు ముల్లెలవిప్పి వానిని తూనిక వేయుదురు. వారు తక్కిన ధూర్తులయిన వారిని చేరనీయక [illegible] ప్పించుటయు స్వభావముగాన యావిషయమే యిటయనఁ సంధించబడినది. వసంతకథన స్వారస్య

V.R. NARLA MEMORIAL LIBRARY
V.R.NARLA
D.P.R.I.
ACC.

మొగ్గ లుపవనమండలమందుఁ బొటమరించెననియు గాడ్పు వానిపయి తేఁకులు విచ్చి వికసింపఁజేసి దాని వాసనలు నలుగడలఁ బర్వఁజేసిన దనియు, ఆసంపెంగ తావికిఁ దుమ్మెదలు మూఁగక తొలఁగు చున్నవనియు ఫలితార్థము. బచ్చుశబ్దమునకు 'నిషధేంద్రు బచ్చుకొఁ' (శృంగారనై)'వసుధఁజెల్లింపఁ దరమె యెవ్వారికైన, మెచ్చువాఁడొర వలరాచ బచ్చువాఁడు' 'దొరయంగనీవు' అనుటబచ్చులను మహా దర్థక కర్తకన్వయింపవు. 'నీరు' అని యుండిన లెస్స. అలం. శ్లేషము. సమాసోక్తియు.

చ. రతిపతిధర్మకర్త ఋతురాజా జబలావళి నొంచి యేఁగుదు
ర్మతుల మథించి కైకొనినమానధనంబుల ముద్రవెట్టుచో
బ్రతినవ దీపికాశిఖిఁ గరంగెడు లక్కయుఁబోలె వంజుల
స్థిత మయి తేఁటి వెగ్గలపుఁదేనియ గ్రాయుట గంటివే చెలీ. 137

అ. రతిపతిధర్మకర్త=మన్మథుని ధర్మస్థాపకుఁడయిన, ఋతురాజు=వసంతుఁడు, అనియర్థము. (మన్మథునికి ధర్మము అనఁగా విల్లయిన పువ్వులకు వసంతుఁడు కర్తయని భావము. ఈ యర్థమందు రతిపతియనెడు మన్మథనామము అనురాగ పర్యాయమయిన రతికిఁ బతియని యర్థాంతర క్రోడీకారము చేత నుపయుక్తమగుచున్నది.) 'రతిఃస్మరప్రియాయాంచ రాగేఽపి సురతేఽపిచ' విశ్వము.) అబలా...మథించి—అబలా+ఆవళి=స్త్రీసమూహమును,నొంచి=విరహవ్యథపాలుచేసి, ఏఁగు దుర్మతులఁ ఎడఁబాసిపోవుచున్న దుష్టబుద్ధులగుపాంథులను, మథించి=మర్దించి,కైకొనిన మానధనంబుల నెల్లఁ=పుచ్చుకొన్న మానమనెడి ధనములను - అనఁగా వారిప్రణయకోపములనెడి ధనములను ముద్రవెట్టుచోఁ = ముల్లెలుగట్టి సీకాముద్రచేసెడు సమయమందు, ప్రతినవ దీపికాశిఖిఁ=ప్రతి దీపపుఁ గొడిమొఁదను, కరంగెడు లక్కయుఁబోలెఁ=కరఁగినదై కొంతజాఱుచున్న లక్కయో యన్నట్లు, వంజులస్థితమయి = ('వంజులోఽశోకే' ఇటదీప శిఖతోడి సామ్యమునుబట్టి) రక్తాశోకము పువ్వు మొనయందు నిలిచి, తేఁటి=తుమ్మెద, వెగ్గలపుఁదేనియ=వెక్కసపుయిసతేనెను, గ్రాయుటఁ = వెడలఁగ్రక్కుటను, చెలీ = సఖీ, కంటివే = చూచితివా? ఎట్టియశోకపుష్పపుకొన దీపము మొన; ఆ పువ్వుపయి వ్రాలియున్న తుమ్మెద దీపము మొనపయి కాలుచున్న లక్క; అది వెడఁగ్రక్కఁ తేనె కాఱుచున్న లక్క; అని ఉపమానోపమేయ భావము తెలియునది.

రక్తాశోకములు పూచుట పాంథులకు విరహోద్దీపకముగా నున్నదనియు ప్రోషిత భర్తృకలకు మనోవ్యథాకరముగా నున్నదనియు భావము. తమ్మాడించి పోవువారిని నిలువఁజేయని దౌర్బల్యము గల వారుగాన 'అబలలు'. ప్రణయకోపమున దయలేక పోవువారుగాన 'దుర్మతులు'. 'మథించి' కలంచి నలంపనిచో దాఁచిన ధనమియ్యరు. ప్రణయకోపమును దిగవిడువరు. వసంతున కీపనియేలన 'ఋతు రాజు' రాజుగదా. రాజేకదా దండ్యులను దండించి ప్రోగుచేసిన ధనములనెల్ల ముద్రవెట్టుట. రాజయినచో పాంథులను దండింపనేల? రతిపతికి ధర్మకర్తగదా. స్త్రీపురుషులకు రతిగలిగించువాని ధర్మములకు నిర్వాహకుఁడగుటచే స్త్రీలనెడఁబాసి విరతితోఁ బోవువానిని దండించుట. తేఁటి తీపయిన తేనియను గ్రాయుట యేలన నది 'వెగ్గల'మయినందున; లేకున్నఁ గ్రాయుటగలుగదు. దీనిచేఁ బూఁచిన పువ్వుల పెంపుసొంపు ధ్వనితము. అలం. సమాసోక్తి, ఉత్ప్రేక్షయు.

ఉ. తుమ్మెద త్రిమ్మరీఁడు పయిఁగేదోఁచు పిశంగిమ పద్మనీనిశాం
కమ్మని తాఁ బరాగపటిఁ గప్పి మధువ్రతిఁ జేరఁబోవుచున్

నమ్మిక కంగజ ప్రహరణమ్ములఁ ముట్టెడుఁ జూడవమ్మ ప
ల్గొమ్మలఁ జెందువారలు తగులీరియాటలు నేరకుందురే. 138

అ. తుమ్మెద ప్రిమ్మరీఁడు=(ప్రిమ్మరీఁడనఁగా మిక్కిలియుఁ దిరుగువాఁడు-ఇక్కడ)తుమ్మెద యనెడు మిక్కుటమయిన యనేక స్త్రీవిహారము గలవాఁడు, పయిఁదోఁచు పిశంగిమ = పయిని గను పట్టువట్టి పసపురంగు అనెడి, పద్మినీనిశాంకమ్ము = (పద్మినియనఁగా తామరతీఁగయు పద్మినీ జాతి స్త్రీయును, నిశాంకము=రాత్రిప్రాప్తమయిన చిహ్నము) పద్మినీజాతి స్త్రీదయిన, నిశాంశము = (నిశ యనఁగా పసపు) పసపుచిహ్నము అని యర్థము-పరపురుషునికి రాత్రి సంభోగము కలుగుటచే పద్మినితో రాత్రి గవగూడి దానిమేని పసపంటుకొన్న చిహ్నమనుట-(తుమ్మెదలు రాత్రులందు తామరలయందుఁ జిక్కువడుచున్నవి గావున రాత్రియందుఁ దామరపుప్పొడి యంటుకొన్న చిహ్నమని భావము) తుమ్మెదల వీఁపు పిశంగిమకు.

'అడరు నవీనభానుకిరణానల మంటినఁ గూడుకొన్న పు
ప్పొడికొలుచెల్ల మోచికొని పోయెడు సంభ్రము మెప్పఁ గంటివే
పడఁతి భవద్విహారవనపద్మసరఃకుముదాలయంబులన్
వెడలుమిళింద బృందముల వీఁపు పిశంగిమ కైవసంబునన్. (మనుచరిత్రము.)

రాత్రిపేర్లన్నియు పసపునకుఁ జెల్లును, అది=ఆ పద్మినీనిశాంకమ్మును, తాన్=తాను, పరాగపటిక=తెల్లని పుప్పొడియనెడు వస్త్రమును చేతఁగప్పి, మధువ్రతిన్ = (మధువ్రతియనఁగా ఆఁడు తుమ్మెద) మధువ్రతియనెడు నాయికను గలయఁబోవుచు, నమ్మికకున్=ఆనాయికకు నమ్మికపుట్టెడి కొఱకు, అంగజప్రహరణమ్ములన్ = మన్మథుని ఆయుధమ్ములను, ముట్టెడున్ = ముట్టి బాసచేయుచున్నదని యర్థము. (మన్మథాయుధములు పువ్వులుగనుక పువ్వుల నంటుచున్నదని భావము.) చూడవమ్మ = అయిన నిదివింతగాదు, ఏమనిన, పల్గొమ్మలఁ జెందువారలు=అనేక స్త్రీలను బొందువారలు అని విటపరమయిన యర్థము. (అనేక వృక్షశాఖలను బొందువారని తుమ్మెదపరమయిన యర్థము.) తగుల్ విరియాటలు-తగుల్ = తగులును- ఇది యుభయత్ర సాధారణము. విరియాటలును = స్వేచ్ఛావిహారములునని విటపరముగా-(విరులయందలి-అనఁగా పువ్వులయందలి యాటలని భృంగపరమయిన యర్థము.) నేరకుందురే=నేర్చియె యుందురనుట, పెక్కుస్త్రీలతోఁ బొందునట్టి విటులు, తగులాటములును, స్వేచ్ఛావిహారములును నేరకుందురాయని యర్థము. పెక్కుచెట్ల శాఖలందుఁ బొందెడు తుమ్మెదలు తగులాటమును పుష్పక్రీడయు నేరకుండునాయని యర్థాంతరము.

పద్మపరాగము ఎఱుపుమించినపసుపు. సామాన్యముగాఁబుప్పొడి తెల్లనిది. కావునసే మొదటి దానినంటుకొన్న పసుపుగా వర్ణించినాఁడు. ఆ పసుపు దెలియమికై తెల్లనిగుడ్డ (పరాగపటి) కప్పి కొనుట. బాసకు ఆయుధములు ముట్టుట ప్రసిద్ధము. ఒక స్త్రీతోఁబోయి యుండియు లేదని బాస చేయుట నిరంకుశ పాపస్వేచ్ఛ. అది తగునా యున్నచో 'పల్...విరయాటలు నేరకుందురే' అట్టి వారికి స్వేచ్ఛావిహారము లేకున్నఁ దీఱదని యాశయము. అలం. రూపక సంకీర్ణమగు నర్థాంతరన్యాసము. 'అంగజ ప్రహరణమ్ములు' పర్యాయోక్తము.

చ. అనిలకుమారకుండు మరుదధ్వనిరోధిపలాశిమండలీ
ఘనవనరాశిలోఁ బుడమికాకానుపు పద్మినిచిక్కి స్రుక్కఁగా
నినకరముద్రఁ జూపి వెలగేయించి తదంబుజరాగపాళిఁ గై
కొనుచుఁ బ్రవాలతేజమునఁ గేరుచెఁగంటె పలాశవీథులన్. 139

అ. ఇందు 'అనిలకుమారకుఁ' డనుటచే పిన్నగాడ్పుపరముగాను హానుమంతుని పరముగాను అర్థద్వయము తెలియునది. అనిలకుమారకుండు=పిన్నవాయువని యర్థము. హానుమంతుఁడని యర్థాంతరము. మరుత్ ...రాశిలోఁ —మరుత్ +అధ్వ = (వా) ఖేచరమార్గమును, విరోధి=అడ్డగించిన, పలాశమండలీ = వృక్షమండలముచేత, ఘన=గొప్పదగుచున్న, వనరాశిలోఁ = ఉద్యానవన సమూహములో-(హ)మరుత్ అధ్వనిరోధి=దేవతామార్గము నడ్డగించునట్టి, పల+ఆశిమండలీ = రాక్షస మండలమనెడి, ఘనవనరాశిలోఁ =గొప్పసముద్రములో, పుడమికానుపు పద్మిని=(వా)భూమియందుఁ బుట్టినతామరతీఁగ-అనఁగా మెట్టతామరతీఁగ, చిక్కఁ; బ్రుక్కఁగా=చిక్కుకొని, వాడఁగాఁ(హ) భూమి కూఁతురును పద్మినీజాతియు నయిన సీత చిక్కుపడి బాధపడఁగా, ఇనకరముద్రఁ చూపి-వెలయించి=(వా) సూర్యుని కిరణముల ప్రసారమునఁ కనఁబఱిచి - వికసింపఁజేసి - (హ) ఇనుఁడు-అనఁగా వెనిమిటి-అగు రామునిచేతి యుంగరమును జూపి సంతసింపఁజేసి, తత్ ...గైకొనుచు = (వా) దానితామరల యొక్కరాగముయొక్క - (ఇట రాగముచేత రాగాశ్రయ మయినపరాగము గ్రాహ్యము గాన) పుప్పొడియొక్క పంక్తిని గ్రహించుచు (హ) సీతాదేవియొక్క పద్మరాగమణి పాళిని గ్రహించుచు, ఇట పాలియనఁగా 'పాళిఃకేతుర్ధ్వజోలింగం నిమిత్తం వ్యంజనంపదమ్' చిహ్నమును - అనవాలునని యర్థము. ప్రవాళ...వీథులక్ - (వా)పలాశవీథులక్ = వృక్షవాటిక లను-చెట్ల చాళ్లను, ప్రవాళతేజమునక్ =చిగురుటాకులయొక్క కాంతితోడ, కూరిచెక్, కంటివే-(హ) పలాశవీథులక్ = రాక్షసులవీథులను, ప్రవాలతేజమునక్ = ప్రకృష్టమయిన వాలమందలి యగ్గితో, కూర్చెను చూచితివా. లంకకు నిప్పుదరికొలిపినాఁడు చూచితివా.

పిల్లగాడ్పు, ఆకాశమార్గము నడ్డగించునట్లు పొడువుగా చెట్లగుంపులు పెరిఁగియున్న దట్టంపు టడవులతో నొకపెట్ట దామరతీఁగ యాచెట్ల దట్టములఁబడి నెండసోఁకమిచేచిక్కి యెండిపోవు చుండఁగా, తాను చెట్లనడుమఁ దెఱపిచేసి సూర్యకిరణము దానికిఁ దగులనిచ్చి వికసిల్లునట్లు చేసి యందలి పుప్పొడిని గొల్లగొనుచు చెట్లచాళ్లనకు చిగురుటాకుల మొలవఁజేసినవాఁడయ్యెనని యర్థము. సూర్యకిరణము తగులనియెడఁ జెట్లు చేమలు వెఱ్ఱొకనక పోవుట ప్రకటము.

వాయుపుత్రుఁడయిన హానుమంతుఁడు దేవతలమార్గము నడ్డగించుచు మహాసముద్రమువలె విస్తరించియున్న రాక్షససమూహమునడుమ భూదేవికూఁతురయిన సీత చిక్కి క్రుక్కుచుండఁగా, నామె పతియగు రాముని యంగుళీయక ముద్రనుజూపి సంతసింపఁజేసి యామె పద్మరాగమణియయిన చూడామణిని ఆనవాలుగాఁగొని యంత లంకలో రాక్షసగృహ వీథులందుఁ దనతోఁకయందు ధగధగమండుచున్న యగ్గిని దరిగొలిపెనని యర్థాంతరము. అలం. శ్లేషము.

శా. అంచల్లీల హరించెఁ గొంచక యయుగ్రక్తాఘుకీమాభోగముల్
పంచాస్త్రుం డని యాకు లెత్తఁగని పైపైఁగాంచన స్నానమా
డించెఁ మాధవుఁ డీసదాగతిని గంగేఁ కన్నెపున్నాగ మె
క్కించెం గోకిలకాహళుల్ మొఱయ నేఁగించెఁ వనీవీథులన్. 140

అ. ఇందు మన్మథ వసంతవాయు వ్యాపారములనుగొని ఒకరాజు పుత్ర విజయవార్త దెచ్చిన దూతకు సమ్మానములు చేయు మచ్చటగావర్ణించి చెప్పుచున్నాఁడు. మాధవుఁడు=విష్ణుదేవుఁడని యర్థము-వసంతుఁడనిభావము. పంచాస్త్రుఁడు=మన్మథుఁడు, అయుక్త ...గముల్ -(విష్ణు)అయుక్త=(అయుక్త

లనఁగా కనతోఁగలయునివారు-శత్రువులనుట)శత్రువుల, ఓఘ=సమూహములయొక్క,క్ష్మా=భూముల యొక్క, ఆభోగములన్=నిండువిస్తారములను-వారిభూవిస్తారముల నన్నిటిని బూర్ణముగా ననుట, కొంచక=జంకక,అంచల్లీలన్=ఒప్పిదమగువిధమున, హరించెన్=పుచ్చుకొనెను-(వసం) మన్మథుఁడు, అయుక్త...గములన్—అయుక్తులనఁగాకూడనివారు-విరహివిరహిణీజనులు.క్ష్మయనఁగా ఓరుపు విరహిజనులయొక్కనిండయిన తాలుములను హరించినాఁడని భావము. అని=ఇట్లనిచెప్పి, ఆకులుఎత్తన్=(వి) పత్రికలెత్తఁగా-జాబులెత్తిచూపఁగా(వసం)ఆకులువీచుటచే లేచునట్లు చేయగాననిభావము. కని=చూచి, ఈసదాగతిని=(వి)(సత్+ఆగతిని) :మంచిరాకగలవానిని-కొడుకు విజయవార్తను దెచ్చినవాఁడుగనుక శుభాగమనముగలవాఁడనుట-(వ) వాయువును,('మాతరిశ్వాసదాగతిః' అ.) కాంచన స్నానము ఆడించెన్=(వి)కనకాభిషేక మాడించెను-(వ)కాంచనమనఁగా=సంపెంగ గనుక సంపెంగ పువ్వులచేఁ బర్వినవానిని గావించె నని భావము. సంపెంగ పువ్వులు గాలియందెల్లఁ దట్టముగా వ్యాపించియుండెననుట. కన్నె=గిరికా, పున్నాగము ఎక్కించెన్=(వి)పుగయేనుఁగును ఎక్కించెను. (వ) కన్నెపున్నాగమును=లేఁతపొన్న చెట్టును, ఎక్కించెననిభావము. కోకిల కాహళుల్=కోకిలధ్వనులవంటి తుతారాలు, మెరయన్=మ్రోఁగఁగా, వనీవీథులన్=వనవీథులనెడు వీథులందు, ఏఁగించెన్=ఊరేఁగించెను. (వ) తుతారాలవంటి కోకిల ధ్వనులు చెలఁగఁగా వనవాటికలందు పొలయునట్లు చేసెను. కంటె=చూచితివా

శత్రువిజయమునకై పోయినపుత్రుని విజయవార్తఁదెచ్చి జాబుమూలముగ రూపించిన దూతకుఁ దండ్రియగురాజు, కనకాభిషేకముచేసి యేనుఁగునెక్కించి తుతారాలుమ్రోఁగఁగా వీథులందు నూరే గింపఁజేయుట ప్రసిద్ధము. శత్రువుల భూవిస్తారములెల్ల మన్మథుఁడపహరించినాఁడని విష్ణునకుఁ జెప్పఁగా వచ్చినశుభాగతుఁడగు దూతకు నద్దేవుఁడిట్టి సమ్మానము చేసినాఁడని యర్థము.

వసంతర్తువున మన్మథ సముద్దీపనముచే విరహివిరహిణీజనుల తాలుములెల్లం బూర్ణముగాఁ దూలినవసియు, గాలిమెల్లనిగతితో నాకులను గదల్చుచు సంపెంగపువ్వులఁ బర్వంజేయుచు లేత పొన్నల నూఁచుచు, వనవాటికలందుఁ బొలసెననియు, కోకిలలు గూసెననియు భావము.

కన్నెపున్నాగమనుచో 'సంస్కృతపదేన పరిమిత మాంధ్రపదం కర్మధారయోభవతి' అను నన్నయభట్టీయము చొప్పున, సమానమని తెలియునది. పంచాస్త్రీఁడనఁగా విరివియైన యస్త్రములు గలవాఁడని శత్రుభూవిజయపరముగా నర్థము వ్యంజితమగుచున్నది. (కొంచక) భయపడక యని యర్థము. అయ్యోయని దయ చూపకయని భావము. ఆకులెత్తుట, నోటఁజెప్పుటకంటెజాబులుచూపుటమతింత నమ్మికకుఁ బాత్రము. అలం. శ్లేషమును సమాసోక్తియు.

తే. కానఁగడుమాని యై పెద్దకాలముండి, వాక్యసంసిద్ధి మాధవుకేవలనఁ గన్న
మత్తకోకిలకవివాక్కనేమాజమెల్లఁ, బంచమశ్రుతి వింటివే కే చంచలాక్షీ. 141

చంచలాక్షీ=బెళుకుఁగన్నులదానా, కానన్=అరణ్యమందు, కడుమానియై=మిక్కిలి మాన వ్రతముదాల్చి, పెద్దకాలము, ఉండి-చిరకాలముండియని యర్థము.పదినెలలకంటుఁ బలుకుటలేకయుండి యనిభావము. మాధవువలనన్=విష్ణుదేవునివలన, వాక్యసంసిద్ధి = మాటపరిపాకమును పొందిన యని యర్థము. (మాధవువలనన్=వసంతునివలన, పలుకటను బొందిన యని భావము.')మత్తకోకిలకవి=మదించిన కోయిలయనెడు కవియొక్క, లేక కోకిలక=చిన్నకోయిలయను, వి=పక్షియొక్క యనియుంజెప్పవచ్చును. వాక్సమాజమెల్లన్=మాటలసమూహమంతయు, పంచమశ్రుతి = పంచమవేదమయిన భారతమని యర్థము - పంచను స్వరమని భావము. వింటివే=వింటివా.

'పికః కూజతి పంచమమ్' అని కోకిల పంచమస్వరమును బలుకుచున్నదని శాస్త్రము. పంచమశ్రుతియనఁగా స్వరారంభకావయవమయిన శబ్దవిశేషము, 'ప్రథమశ్రవణాచ్ఛబ్దఃశ్రూయతే హ్రస్వమాత్రకఃl సాశ్రుతిః సంపరిజ్ఞేయా స్వరావయవలక్షణా' (సంగీతశాస్త్రము.) అడవియందుఁ బెద్దకాలము మౌనవ్రతము ధరించి తపముచేయఁగా విష్ణుండు వాక్పరిపాటిని గృపచేసెననియు దాని చేఁ జెప్పినమాటలన్నియు భారతమువలె సకలపురుషార్థబోధకములై యున్నవనియు నర్థము. భావము సుగమము. అలం. శ్లేషమూలక కావ్యలింగము.

మ. నునుఁగ్రంపుటనంటివిప్పపొర యగ్గో కెక్కి మాధ్వీమహా
వనధిం బుప్పొడిదీవికిఁ మధుకరవ్యాహారు లేతేరఁ ద
ద్ఘన కర్పూరపటంబు లందుకొని వేగఁడ్కిం గోరకవ్యూహమో
హనముక్తావళిఁ దార్చె నీతరగుగాఁడ్పబ్జాక్షి వీక్షించితే. 142

అ ఇందు, తుమ్మెదలను బేరగాండ్రుగాను, గాలిని తరగరిగాను, రూపించుచున్నాఁడు- అబ్జాక్షి=గిరికా, మధుకరవ్యాహారులు=తుమ్మెదలనెడు బేరగాండ్రు, నునుక్రంపు టనంటి విప్ప పొర=నున్నని కర్పూరపరఁటి విచ్చుపొర, అగ్గో కెక్కి,మాధ్వీమహావనధిఁ= పూఁదేనెయనెడు గొప్పసముద్రమందు, పుప్పొడిదీవికిఁ = పుప్పొడి తిప్పయనెడు ద్వీపమునకు, ఏతేరఁ =రాఁగా, తద్ఘన కర్పూరపటంబులు = వారివయిన గొప్పకర్పూరములనెడి వస్త్రములను, అందుకొని=తీసికొని, ఈతరగుగాడ్పు=ఈతరగరిగాలి, వేడ్కఁ =వేడుకచేత, కోర...వళిఁ = మొగ్గలయొక్క సమూహమనెడి మనస్సుహరించు ముత్తియములను, తార్చెను=పొందించెను. వస్త్రములను దీసికొని వానికిబదులుగా ముత్యాలిచ్చెననుట. వీక్షించితే= చూచితివా.

ముత్తెములు సముద్ర పరివృతములయిన లంక మొదలయిన ద్వీపములందు మెండుగా దొరకును గాన, బేరగాండ్రు తమయూరియందలి యపూర్వములయిన గుడ్డలు మొదలగునవి యెత్తికొని యోడ లెక్కి యా దీవులకఁబోయి యాసరకలకు మాఱుగా నాదీవిలోని ముత్తెముల గొనితెచ్చుట వాడుక. దీనినిబట్టియే యిక్కడ మకరంద రసమనెడి యొక మహాసముద్రమును దానియందుపుప్పొడితో నొక దీవియు కర్పూరపరఁటినుండి వీడినపొరతో నొకదోనెయుఁగల్పించి తుమ్మెదలను బేరగాండ్రుగను వాని పయి నంటిన కర్పూరములను వస్త్రములుగను, గాలి తరగరిగను, ఆపుప్పొడి దీవిలోని మొగ్గలను ముత్తెములుగను రూపించినాఁడని తెలియునది. తేనియ లవ్వారిగాఁజిప్పి వెల్లిగొని యొక్కడ నుండఁగా దానినడుమ పుప్పొడితిప్ప యొక దీవివలె నుండెననియు, ఆవెల్లిలో వీడిన కర్పూరపరఁటి పొరయొక్కటి గొట్టుకొని యాపుప్పొడి తిప్పయొద్దకు గాలివడిని బోవుచుండెననియు,ఆపొరయందలి వాసనలకఁ మూఁగి యందలి కప్పురపురజము చే నవి బ్రుంగియుండెననియు. ఆతిప్పనుబేరఁగా గాలి కొట్టి వానిపయి కప్పురము దుమ్మునంతయుఁ జిమ్ముకొనిపోవఁగా నవియు దరియందలి పూమొగ్గలయందుఁబ్రాలి యండగొనెననియుఁ దాత్పర్యము. అలం. రూపకము సావయవము.

మ. అలినీలాలక కంఠి చిల్క భవదీయాలాప లీలా ప్తి నిం
పలరం గోరి విపక్వదాడిమ తరుశ్రేణ్యాలంబి శాఖాఫల
జ్వలనావాఙ్ముఖమై తపంబు సవరింపన్ సాగె నే లబ్జెడిం
దలఁక్రిం దైన ననూనవాగ్గ్రహణ మేధాశక్తి బింబాశికిన్. 143

అ. అలినీలాలక=తుమ్మెదఱవరె నల్లనయిన ముంగురులు గలదానా, చిలుక...లాప్తి—భవదీయ=నీదయిన, ఆలాపలీలా=మాటల మురువుయొక్క, ఆప్తి=ప్రాప్తిచేత, ఇంపు అతిరేక=సంతోషము ఉల్లసిల్లఁగా, కోరి=నీయొక్క వాగ్విలాసము తనకులభించి యానందింపవలయునని కోరియుంటఁ, విపక్వ...ఖమై—విపక్వ=మిక్కిలి పండివిరిసిన, దాడిమతరు=దానిమ్మ చెట్టుయొక్క, వ్యాలంబి=వ్రేలుచున్న, శాఖా=కొమ్మయందలి, ఫల=పండనునట్టి, జ్వలన=అగ్నికి, అవాఙ్ముఖమై=అధోముఖమై, తపంబు సపరింపఁ సాగెఁ=తపస్సు చేయఁదొడఁగెను. అయినను, బింబాశికిఁ=దొండ పండ్లు దినువానికి, తలక్రిందయినను=తలక్రిందుగాఁదపస్సు చేసినను, అనూన...శక్తి—అనూన=కొఱఁత తలేని, వాక్ గ్రహణ=మాటలు గ్రహించుటయందలి, మేధాశక్తి=బుద్ధిబలము, ఏల, అబ్బెడిఁ=ఎందులకు లభించును - అనఁగా లభింపదనుట. (దొండపండు దిన్నవారు 'సద్యోబుద్ధిహరంబింబం సద్యో బుద్ధికరీవచా' అన్నట్లు, బుద్ధిహీనులగుదురని ప్రసిద్ధము.) అగ్ని తేజుండగు సూర్యునిఁజూచుచు తపం బుసేయుటగలదు ఇట పండిన దానిమ్మపండు అగ్ని. దాని క్రిందుభాగము విరిసి లోనిగింజలు దెలియుచుండును గాన చిలుక దానియడుగుననుండి మొగము పైకెత్తుకొని దానిగింజలనుగొంటికి తినుటచే నధోముఖమగుచున్నది. చిలుకకుఁ దలపయికిఁ ద్రిప్పుట యధోముఖము. గిరికయాలాపలీల తపస్సిద్ధి చేసినపడయందగినట్టిదిగాన, అట్లుచేసినను బింబాశియగుటచే నది పడయదయ్యెను. తపస్సుచేసి సంపాదించిన దాని మాటల బుద్ధియంతయు దొండపండు తోడనే హరించునుగదా. చిలుకపలుకులకంటె గిరిక పలుకులు తీయనివని ధ్వని. 'భవదీయ...కోరి.' ఈ తృతీయకు. 'ఫలజ్వలన=పరిణామము' 'అధో...సాగెను' అతిశయోక్తి. 'తల...బాశికిఁ' అర్థాంతరన్యాసము.

మ. అసితాబ్జేక్షణ చూడు కేతకి శివత్యాగాపవాదంబు దీ
ర్ప సముద్ధూళితధూళికాభసిత మై బద్ధాళిరుద్రాక్ష మై
యసిపత్రాసికఁ బూని నిల్చుటయు నయ్యష్టాత్ము త్రైలోక్యజీ
వ సమూజ్జీవక మైనమూర్తి దరియఁ వచ్చెన్ సదాక్షిణ్యతన్. 144

అ. అసితాబ్జేక్షణ=నల్లకలువలవంటి కన్నులుగలదానా, కేతకి = మొగలిపువ్వు, శివత్యాగ అపవాదంబుఁ = శివునిచేత విడువఁబడుటవలని నిందను, తీర్పఁ = పోఁగొట్టుకొనుటకు. 'నకేతక్యా సదాశివమ్' అనుటయిట అనుసంధించునది. సము...సితమై = లెస్సగాఁ బూయఁబడిన తెల్ల పుప్పొడియనెడి భస్ముగలదై, బద్ధాళిరుద్రాక్షమై = కట్టఁబడిన తుమ్మెదలచారనెడు రుద్రాక్షమాలికలు గలదై, అసిపత్రాసికఁ = మొగలియాకనెడు కత్తిని, పూని, నిల్చుటయుఁ = నిలువఁగా, ప్రమాణము చేసికొనుటకు సిద్ధపడఁగా నభిప్రాయము. అయ్యష్టాత్మ=అష్టమూర్తియైన యా శివుని యొక్క, త్రైలోక్య=మూఁడు లోకములయందలి, జీవ=జంతువులకు, సమూజ్జీవకము=ఊజ్జీవనకరము, ఐనమూర్తి=అనఁగా నష్టమూర్తులలో నొకమూర్తియైన వాయువు, సదాక్షిణ్యతఁ = మోమోటము లోనని యర్థము - (దక్షిణుఁడనఁగా దక్షిణపు దిక్కువాఁడు. వానిభావము దాక్షిణ్యము-దాక్షిణ్య సహితుఁడు సదాక్షిణ్యుఁడు గనుక, దక్షిణదిక్కు వానితనముతోడ ననిభావము) దరియఁ వచ్చెఁ = సమీపమగునట్లు గావచ్చెను - ప్రత్యక్షమాయెనని భావము.

మేనంతయు విభూతిఁబూసికొని రుద్రాక్షమాలికలు వైచికొని చేతఁగత్తి బట్టుకొని 'శివుఁడనగ్రహించెనా సరి; లేకున్నఁగత్తిచేత నఱుకుకొని ప్రాణములు విడుతునని ప్రమాణముచేసికొనుటకు సిద్ధపడఁగా నతఁడు తనమూర్తులలో నొకమూర్తిరూపమున మోమోటమున డాయవచ్చెనని యర్థము.

మొగలికి గలువెల్లఁ దెల్లసిబుప్పొడి గలుగుటయుఁ దుమ్మెదలు వనఁగుటయు దానిమొకుళు గత్తివలె నుండుటయుఁ బ్రకటము. అట్లు కత్తిచేఁబూని నిలుచుటచే, శివుఁడు మల్లోకముల కుజ్జీవకమయిన తన మూర్తిని బంపుట యనుగ్రహించినవాఁడు 'సదాక్షిణ్యతన్' దక్షిణపు దిక్కుగాలి దానిపయిఁ బొలసెనను ట.అలం.హేతూత్ప్రేక్ష. సమాసోక్తి. 'అష్టాత్మ'పరికరము,'త్రైలో...మూర్తి'పర్యాయోక్తము.

తే. కన్నె మరునకుఁ బూఁదూపుగలెన్ని లేవు, కన్నె గేదంగివిరి కెనగ్గావు గాక
సూనబాణాభియాతికి గ దీనిగాలి, సోఁకినను గాదు తలయేఁటు గ సోఁకు నెపుడు.

అ. కన్నె = గిరికా, మరునకిక్ =మన్మథునకు, పూఁదూపులు ఎన్ని లేవు- అనఁగా అనేకము లున్నవనుట, అవియన్నియును, కన్నె గేదంగి విరికిక్ = తేఁత మొగలిపువ్వునకు, ఎనగావుగాక = సమానములు గావుగాని,కన్నె గేదంగితో సమానమగుటతప్పఁదక్కిన గుణము లేమో వానికిఁగలవనుట. అదేలనఁగా, సూనబాణాభియాతికిక్ = మన్మథునికి శత్రువయిన శివునకు, దీనిగాలి సోఁకినను, కాదు=సరిపడదు-దీనిగాలి సయితము విరోధించుచున్నదనుట. తలయేఁటు సోఁకు నెపుడు=తలనొప్పి యెప్పుడును గలుగునని యర్థము. తలయందలి గంగ యలముకొనునని భావము.

ఒకదానిగాలియుఁ దగులరాదనుట ఇదియెంతమాత్రము గిట్టదనుటకు జాతీయము. ఏలనఁగా 'తలయేఁటు సోఁకును' గాలికే తలనొప్పి గలుగుచున్నది. కావుననే మన్మథునకుఁ దనశత్రువయిన శివుని నొప్పించు బాణములలో నింతటి పనివడిగలది లేదు. తక్కిన పూవుదూఁపులుపోయి గ్రుచ్చి కొని నొప్పించునవి. ఇదియోపోయి నాటక తనగాలి సోఁకినంత మాత్రనే తలయేఁటు గలిగించునది. కాఁబట్టి యవియన్నియుఁ దనతో సాటికావు. కన్నె గేదంగియనుట మతింత మోహోద్దీపకత్వమునకు 'కామనిశితాస్త్రములు తతోత్కమలతరలతలు చిగురుఁగొమ్మలచేవల్' అని యున్నదిగదా. అలం. శ్లేషానుప్రాణితమగు కావ్యలింగము.

చ. కనఁ బదమూనఁ బాడఁ బలుగ్గేక్ మొగమెత్తుకొనక్ మదింపఁజే
యఁ నలమఁ జల్ల నూర్చ నగగ్గినంటను జాలవు గాక కాఁకచే
ఘనకుచ పువ్వులీవె తిలగ్గికంబు నశోకముఁ బ్రేంకణంబు గో
గును గనకంబుఁ గేసరముఁ గ్రోవియు వావిలి పొన్న మావియున్. 146

అ. ఘనకుచ=గబ్బిగుబ్బలు గలదానా, కాఁకచేక్ =విరహతాపముచేత, కనక్ =చూచుటకును, పదము + ఊనక్ = కాలుమోపుటకును, పాడక్, పఱకక్, మొగమెత్తుకొనక్ =ముఖరాగము కనఁబఱచుటకును, మదింపక్ చేయక్ =ముఖనీధువు నించుటకును, అలమక్ =కొఁగిలించుటకును, చల్లనూర్చక్ =చల్లని యూర్పుగూర్చుటకును, అగక్, అంటను, చాలవుగాక = ఓపక యున్నావు గాని, తిలకంబుక్ = బొట్టుగుచెట్టును, అశోకముక్, ప్రేంకణము=మంకెనతీఁగయు, గోఁగును= కొండగోఁగుచెట్టును, కనకంబు = నంపెఁగయు, కేసరము=పొగడచెట్టు, క్రోవియుక్ =కోవిదార మును, వావిలి, పొన్న, మావి=తియ్యమామిడి చెట్టును, పువ్వులీవె=పువ్వులు సమర్పింపవా, నీవు పయిని చెప్పినట్టు లూరక చూచుట కాలగట్టుట మొదలుగా నిట్టిరవంత యనుగ్రహము చేసిన చాలు నే, అంతమాత్రనే యవి వలయుపువ్వులనునీకిచ్చునే యనియర్థము. చూచుట మొదలయినదోహదములను బడింటినిజేయఁగా తిలకాదులు పుష్పించునని యాశయము. క్రమాలంకారము.

సీ. కలికి నీచేపట్టు గ కలది మాకందంబు, సతి నీవు గనునది గ సరసతిలక
మబల నీయెదఁ జేరుగనది తావిగ్రోవి తొ,య్యలి నీవు పదముంచు గనది యశోక

మతివ నీయిరవొందుగనది దగుఁబొగడ బి, త్తరి నీవు నగునది గ దా నమేరు
వమలాంగి నీదురాగము గన్నది ప్రియాళు, వగజ నీవెదిరించుగనది సువర్ణ
తే. మింతినీచేఁ గృతాశ్వాసగమింద్ర సురస,మళికచ భవన్మృదూక్తికగర్ణాభరణముఁ
గాంచునది కర్ణికారంబు గ గానఁగాన, నెరవుసేయక చెలి వీని గ విరులుగొనుము.

అ. కలికి=గిరికా, నీచేపట్టుగలది మాకందంబు = నీచేతి తాకుఁడు గలది మామిడిచెట్టని యర్థము - నీచేత మా నెడివస్తువే మాకు అందమైనదని యర్థాంతరము.

'మాకందర్వని ముఖుకులు, మాకందము లగుటఁజేసి ♦ మాకందంబుల్
మాకందములను క్రియఁదగ, మాకందాగ్రములఁ బికసమూజము నిలిచెన్. (భాగవత)

లేక మా యనఁగా లక్ష్మి 'ఇందిరా లోకమాతా మా రమా మంగళ దేవతా' అని లక్ష్మీమూల మయినదని యర్థము. సతి, నీవు కనునది = నీవుచూచునది, సరసతిలకము = రసవంతమయిన తిలక వృక్షము - నీచూపుచేత నది సరసమగుచున్నదనఁట - (నీచూచిన వస్తువే సరసమయిన వానిలో మేలయినదని-మిక్కిలియు సరసవస్తువని - అర్థాంతరము) అబల, నీఎదఁ చేరునది=నీలోమ్మునఁ జేరునట్టిది, తావిగ్రోవి=వాసనగల గ్రోవిచెట్టు,(నీవులోమ్మునఁజేర్చి యాదరించువస్తువే పరిమళములకు స్థానమనియు ఎదఁజేర్చుట యనఁగా కొగిలించుటయు మిక్కిలి యాదరించుటయు) తొయ్యలి,నీవు పదముంచునది = నీవు కాలుతాకించునది, అశోకము = అశోకవృక్షము - (నీపడుగుపెట్టిన వస్తువే శోకరహితమైన దనియును.)

అతివ, నీయిరవు ఒందునది = నీదయిన కలుపుకిక్కిలింతను బొందునట్టిది, తగుబొగడ=అర్హమయిన పొగడచెట్టు-('ఇరా'శబ్దము సురయందు వర్తించును. 'గంధోత్తమా ప్రసన్నేరా కాదంబర్యః పరిస్రుతా' అ. ఇర+పొందునది = ఇరవొందునది యని ప్రథమమొఁది కచటతపలకు గసడదవాదేశము- ఇరవు+ఒందునది యని యర్థాంతమున విభాగము. నీనెలవును బొందుచున్న అనఁగా నీవున్నచోటనున్నట్టివస్తువే,తగుఁ పొడగఁ =పొగడుటకుఁ దగును. అర్థమున'తగుఁబొగడ'='తగునట్టి పొగడ్త' అని తద్ధర్మవిశేషణముతోడి విశేష్యముగాను, అర్థాంతరమున 'తగుఁ పొగడఁ' అనితద్ధర్మ క్రియతోడి తుమంతముగాను గ్రహించునది) 'తగుఁబొగడ' యనునది క్రియాజన్యవిశేషణ సమాసము. నకారము క్రియాపదావయవముగనుక నిక్కడ ఱుగ్విషయముగాదయ్యెను. కాఁబట్టి పరమందలి 'ప' 'బ' యయ్యెను. 'మించుఁ గ్రొమ్మించు' ఇత్యాదిపదములందుం బలెనని గ్రహించునది. బిత్తరి=గిరికా, నీవు నగునది తాను అమేరుపు=నీవు నవ్వఁదగినది పొన్నచెట్టు-(నిన్ను నవ్వించునట్టి వస్తువే మేరువు-మేరువంతగొప్పది యనియును) అమలాంగి, నీదురాగముగన్నది=నీయొక్క గానమును గాంచినదే, ప్రియాళువు=ప్రేంఖణమని యర్థము (నీయనురాగ మెయిందినదే హృదయాంగమమనియును. ప్రియగతి అను ధాతువునుబట్టి హృదయమును గాంచునది గావున ప్రియాళువని తెలియునది) అగజ నీవు, ఎదిరించునది=మొగమెదుర్కొ నిలుచునది - అనఁగా ముఖరాగము నించునది, సువర్ణము = సంపెఁగయని యర్థము. (నీచేత ఎదిరింపఁబడు వస్తువే బంగారమనియు.)

* ఇట 'తగుఁబొగడ' అనుచో తద్ధర్మార్థక విశేషణ సమాసమున తద్ధర్మవిశేషణములకును నుకారాంతములకు షష్ఠీసమాసమందుంబోలెఁ గచట తపలు పరంబులగు నపుడు నుగా గమము వచ్చుటగలదు. ఇందులకు మనుచరిత్రమున.

చ. ప్రభలు నభోవిటంకమున ♦ భానుమరీచులఁ బ్రోదిసేయఁ గా
స్తుభనిభ నూత్నరత్న పరిశోభితమై గరుడాశ్మవేది రు

గ్వికభవ కు పొల్పగుం జవిక ♦ విద్రుమ పాదనువర్ణపీఠిమ్రిం
బ్రభుతదలిగ్వ మాను వన♦పక పసియించె నుదంచితస్థితిక. (ఆ. ఆ. 36)

వా. కాంచెక భూవిభుండొక్క నాఁడు కనకా♦ఖర్వప్రభామంజులా
స్యాంచన్మేచకరత్నవిభ్రమ సనా♦థానూనదృగ్గోచులక
మించుంబ్రాయపులేడి పిండు తనుఁ గూ♦ర్మిం జుట్టి రాఁ దద్వనో
దంచద్భూమిఁ జరించునొక్క హరిణో♦త్తంసంబు నింపారఁగాన్.

ఇందే 'ఆరుందీవల నుల్లసిల్లులలితోద్యానంబనూనంబుగ' అని యున్నది.

ఇంతి నీచేక, కృత+ఆశ్వానము=చేయఁబడిన ముఖవాయువుగలది. ఇంద్రసురసము=వావిలిచెట్టని యర్థము - (నీచేత, కృత+ఆశ్వాసము=చేయఁబడిన, యూఅడింపుగల వస్తువు, ఇంద్రునకు మిక్కిలి ప్రియమనియు) అళికచ=తుమ్మెదలవంటి కురులుగలదానా, భవత్ మృదు+ఉక్తి నీయొక్క మెత్తని సల్లాపమనెడి, కర్ణాభరణము కాంచునది=చెవి చెఱువులోను సొమ్ములయినపువ్వులను బుట్టించునది, కర్ణికారంబు=కొండగోఁగుచెట్టని యర్థము. 'అథద్రుమోత్పలకర్ణికారపరివ్యాధః' అమ. నీమాటలనెడి కర్ణములకు భూషణముగాంచినవస్తువే కర్ణికాయుక్తమనియర్థాంతరము. అనఁగా నలంకృతమయిన కర్ణము గలదనుట, 'కర్ణికాం కర్ణభూషణం ఇయర్తీతి కర్ణికారః' అని సమాసము. 'ఋగతౌ' అని ధాతు వ్యుత్పత్తి. 'కర్ణికా కర్ణభూషణే' అమ. కాంచుటయనఁగా ప్రసూతియగుటయును పొందుటయును, కాన=కాఁబట్టి, కానను=ఈవనమును, ఎరవుసేయక=వేఱుగాఁ దలఁపక, చెలి=గిరికా, వీనివిరులు గొనుము=ఈచెట్లయొక్క పువ్వులను సంగ్రహింపుము.

ఈవనమును ఎరవుగా దలంపవలదు. ఏలన అన్నియును నీచేపట్టుగలది మొదలయినవిగానే యున్నదిగాని వేఱుగాదనుట. విరులుగొనుము 'చేపట్టు' కరస్పర్శాదిదోహదములుచేసి మామిడి మొదలగువాని పువ్వులు గ్రహింపుమని యర్థము. ఊరక చేతనంటుట మొదలయిన స్వల్పానుగ్రహములుపచరించి వలయునన్ని పువ్వులు కోసికొనుమని యర్థాంతరము అలం. శ్లేషమూలక కావ్యలింగము.

క. అని పనితలు జవ్వని క, వ్వని విభవముఁ దెల్పి కమ్మఁవలపులు గొనుగా
డ్పినయమికి ఫణులఁ బెనఁచిన, యనువున జడలడరఁ గుసుమగ్రహరణోత్సుకలై.

అ. అని=ఇట్లని, పనితలు=స్త్రీలు, జవ్వనికిక=గిరికకు, అవ్వనివిభవముక, దెల్పి, కమ్మవలపులు=మంచివాసనలను, కొనుగొనుటకై, గాడ్పు=మలయమారుతము, ఎనయమికిక=సోఁకకయుండుకొఱకు, ఫణులక=సర్పములను, పెనఁచినయనువునక=పెనవేసి చుట్టవేసికొన్నారోయనునట్లుగా, జడలు, అడరక=ప్రకాశింపఁగా-కమ్మవలపులగాడ్పు సోఁకకుండుటకై వాని నాహరించుసర్పములనుదమపయి నిగట్టిపెట్టుకొన్నారోయనునట్లు జడలున్నవని భావము. ఇదియే 'పాముకోలతోడసాముచేసినగాడ్పువి సపువిత్తై సోఁకివిగటుచూప.' (విజయవిలాసము.) 'ఉరగఫూత్కారధూమోగ్రగంధముఁ బాసిపోలయుఁబోయాతావిమలయుపవనుఁడు.' (మను) అని మందమారుతమునకు విరహిజనుల నేఁచుగుణము పాము నూర్పుల విసముతోడి కూడికచేత నని యనుసంధించుట గలదు. కుసుమహరణ ఉత్సుకలై=పువ్వులకోయుటయందు కుతూహలము గలవారై. మీఁది కన్వయము-జడలు ప్రేలుచుండినచో చెట్లకొమ్మలకుఁ దగులువడునని పువ్వులు గోయఁబోవునపుడు పెనఁచి కట్టుకొనుట సర్పసామ్యముచేతనే కాక కుసుమహరణ సమయనిరచితోద్బంధనమునను జడలదీర్ఘత మటంత మురువుగాఁ దుటారించుచున్నది. అలం. ఉత్ప్రేక్ష.

వృషభగతి రగడ.

బాల బాలరసాల మిది పికకపాలిపాలిటియమరసాలము
గేలిఁ గే లిడి గ్రుచ్చఁ గడురాగిల్లు గిల్లుము తత్ప్రవాలము
కొమ్మ కొమ్మఁ గదల్చి నన గైకొనక కొన కది యేల నిక్కెదు
రమ్మురమ్మున మోపఁ గురువకరాజి రాజిలు నెంత పొక్కెదు
నాతి నాతిచిరప్రసూత నకనంటి నంటి కదల్వ నేటికి
నీతి నీతిలకంబు వలపులు కే నించు నించుక చూచుబోటికి
నోమి యోమితమధ్య నీపదకముంచు ముంచు నశోకవాసన
లేమ లేమరువములు నీ కవకలీల లీలల వీఁకలోఁ జన
రామ రా మన కొనరఁగూర్చుసకరాలు రాలుతు ననలు వైళము
భామ భామహానీయ మగు నీకపాటపాటపమునఁ బ్రియాళము
నింతు నింతుల కంటఁ బుప్పొడి కే నెరసు నెరసులు పల్క నింతయుఁ
గాంత కాంతముఖానురాగము కే కనక కనకము పూయ డెంతయుఁ
గ్రొవ్వి క్రొవ్విరి మొగ్గ మరుబరికే గోల గోల యి డేల దాఁటితి
నవ్వ నవ్వనవాటిఁ బొన్నలు కే ననుచు ననుచు నెఱుంగఁ జాటితి
ముదిత ముదితమనోజ్ఞయై తెలికమొల్ల మొల్లము మెచ్చె మాటికి
మదిర మది రహిఁ బూని వకుళము కే మన్న మన్నన మధుపకోటికిఁ
జెలువ చెలువపుఁదావియూరుపు కే సిందు సిందుర మింపు మీఱఁగ
వలదు వలదురుమధుమధుప్రతకేవాసవాసంతికలు దూఱఁగ
వనిత వనితరులతలయలరులకేవాడి వాడితి కొప్పుల్రవేఁగున
మనము మనమునఁగోరి చెలులకు కే మాట మాటలు వచ్చు గోఁగున
వెలయ వెల యని చూపెదవు కురుకవేరు వేఱుగఁబల్కఁదగుదువె
యలసి యలసిరిగంద మడరెడుకనాడ నాడ భుజంగి వగుదువె
వాసి వాసి తెమల్తురా విరకవాది వా దిడ వత్తు రింతులు
గాసిగా సిర మంఁటె నలఁపక కే కప్పు కప్పుర మేల ఱింతులు
లతిక లతికమనీయకరకిసకలయములయమున నాడె ని త్తఱి
నతను నతనుయశోభరం బనకనలరు నలరులు చూడ బి త్తరి
తావితా విది గంధవహాకంకేదళము దళముగ వీచునెప్పుడు
కావ కావలిజాజు లీపు డవికఘనము ఘనములు మించు నప్పుడు
మూలమూలల మల్లె లెంతటికమోహామో హారిణాక్షి దాఁచితి
యేల యేలకిపొదలు వెదకెదకవింత వింతలె యెందుఁ జూచితి
గోర గోరఁట నించితివె కలికగొట్టు గొట్టుగఁ గోయఁ బొసఁగవు

నారి నారికడంపుఁబాలెలు గ్రేనాకు నాకులవృత్తి నొసఁగపు
కలయ కలయకలంకకేతకిగ్రకళిక కళికచ పఱిచేఁ బల్లమె
యళికి యళికి వడంకె నీయిభగ్రయాన యాననవిల్తుఁ గొల్తమె. 149

అ. ఈరగడయందు చెలులు పువ్వులుగోయు సమయము దాడుకొను వాక్యములున్నవి బాల= ఓ చెలియా, బాలరసాలము ఇది=ఈలేఁత తియ్యమామిడిచెట్టు, పికపాలి...సాలము=కోకిలకదుపుల పాలిటి కల్పవృక్షము. అనఁగా చిగురుటాకులచేత సభీష్టసిద్ధి గావించునదని భావము. కేలిక్ర = క్రీడచేత, కేలు+ఇడి, గ్రుచ్చిక్ర = చేయిపెట్టి గ్రుచ్చఁగానే, కడుక్ర రాగిల్లు=రంజించును. కసుక, తద్ +ప్రవాళము=దానిచిగురును, గిల్లును. 'కరస్పర్శేన మాకందః' అ. హస్తస్పర్శమునెడి దోహదముచే తియ్యమామిడి రంజిల్లుచున్నదని భావము. నీవు చేయిపెట్టఁగానే రంజించునని యర్థము. 'అమరపాలము' ప్రథమాంతముగనుక పరమయిన కేళి గేలియయ్యెను. కొమ్మ=గిరిక, కొమ్మను కదల్చి=విదిల్చి, ననక్ర =పువ్వును, కైకొనక=చేకొనక, కొనకు,అదియేలనిక్కడు=కొమ్మకొనకెందులకు నిక్కుచున్నావు. కొమ్మనుబట్టి యాడింపగా పువ్వులు తనంతటనే రాలుచున్నవి. దాని కొనయందలి పువ్వునకు కాలునొవ్వ నిక్కనేలయనుట. రమ్మ=ఇటురమ్మ, ఉరమ్మనక్ర =మొమ్మనందు. మోపక్ర =ఆనించుకొనఁగానే, కురవక రాజి=ఎఱ్ఱపువ్వుల పెద్దగోరంటబంతి, రాజిలుక్ర = ప్రకాశించును - నీవు మొమ్మఁజేర్చుకొని యాదరించినంతనే యది యుల్లసిల్లునని యర్థము. ఎంతపొక్కెడు=ఎందుకఁ దపించుచున్నావని యర్థము. 'ఆలిఙ్గనారూపదోహద ముచే కురవకములు ప్రకాశించునని భావము.

నాతి=గిరిక, న+అతి చిరప్రసూత=కొన్నిదినములనాఁడు గెలవేసిన, అనంటిక్ర =అరఁటి చెట్టును, అంటి కదల్పనేటికిక్ర = ముట్టియాడింపనేల - గెలవేసి కొన్నిదినములే యైనదిగాన ముట్టి యల్లలార్చిన గెలకు హానియని యర్థము. నీతిక్ర =నయముతోడ, ఈతిలకంబు-ఈబొట్టుగుజెట్టు, ఇంచుక, చూచుబోటికిక్ర =తనవంకఁ జూచునట్టి పడఁతికి, వలపులు=వాసనలను, నించును = నిండించును. ఊరకకన్నెత్తి చూచినఁజాలును. వలయునంత వాసనలు గుబాలించునని యర్థము. లేక, వలపులు= ప్రేమలునించును-కన్నెత్తిచూడఁగానే యెంతో వలపుగల నెయ్యముదియ్యములు నెఱపునని యు- 'తిలకో వీక్షణేనచ' అన్నట్లు, ఆలోకన రూపదోహదముచే తిలకము పూఁచునని భావము. ఓ మితమధ్య=కొలదిపాటి నడుముగలదానా. ఓమి=పోషించి, నీపదముఁజుంచు=నీయడుగెత్తి పయినిపెట్టుము. అశోకవానన, ముంచుక్ర =క్రమ్మకొనును. నీపడుగునెత్తి మోపినంతచాలును - అశోకము వాసనలు గుబాళించునని యర్థము. 'అశోకశ్చరణాహత్యా' అన్నట్లు, పదతాడనమునెడి దోహదముచేత అశోకమువూయుచున్నదని భావము. లేమ=చెలియా, లీలల వీక్షలోక్ర చనక్ర =లీలావిహారములు సేయు నపుడు, లేమరువములు నీకు, అలీల=మిక్కిలి సులువుగా దొరకును.

రామ=చెలియ, రా=రమ్మ, ననలు వైళము రాలుతును=పువులు శీఘ్రముగా రాల్చుచున్నాను. మనకు, సరాలు=దండలు, ఓనరక్ర కూర్చుము. భామ=చెలియా, నీపాటపాటవమునక్ర =నీగాన సామర్థ్యముచేత, ప్రియాశము=ప్రేంకణము (ఇది అకారాంతమగుటకు 'చూతైః ప్రియాలైః పనసైః'అని శీభాగవతము) భామహానీయము=కాంతిచేత గొప్పదిఅవును. నీపాటనేర్పునకు నిది యెంతో తెలివి లోఁకాడునని యర్థము. 'గీత్యాప్రియాళుః' అన్నట్లు గానరూప దోహదముచేత ప్రకాశించుటతెలియునది. ఇంతులకంటక్ర =చెలులకన్నులందు, పుప్పొడి=పుష్పపరాగపు, నెరసులు,నింతును=నింపుదును, ఇంతయక్ర, నెరసులు పలుకును=తప్పులుచెప్పనని యర్థము. నిజముగానే పుప్పొడినింతును గల్లగా

దనుట, కాంత=చెలియా, కాంతముఖ అనురాగము = గిరికయొక్క ముఖరక్తిమను, కనక=చూడక, కనకము=సంపెంగ, ఎంతయుక్త=ఎంతమాత్రమును, పూయదు=పుష్పింపదు. అనురక్తితో మనగిరిక మొగము కనబడిచెనా చాలును-పూచునని యర్థము. 'ముఖరాగేణచంపకః' అన్నట్లు, ముఖరక్తిమ యును దోహదముచేత సంపెంగ పూచుననిభావము.

గోల=ముద్దరాలా, క్రొవ్వి=మదించి, ఇది క్రొవ్విరి=ఈకనబడు కొత్త వికసించినపుష్పము. మరుబరిగోల=మన్మథునిబాణముగదా, ఏలదాటితివి = దానినెందులకు దాటితివే - ఆయుధమును దాటరాదుగదా, ఇదేల=ఇదియేల 'ఇత్యాదులందలి 'ఇది' ఆది' వాక్యాలంకారార్థములు. అవ్వన వాటియందు=ఆతోపుచాలునంచు, పొన్నలు, నవ్వక, నసుచుక=పూచును, అనుచు, ఎఱుంగక, చాటితి=తెలియజెప్పితిని గదాయని యర్థము. 'నచేరుర్వాసితేవచ' అన్నట్లు హాసనరూపదోహద ముచేత బొన్నలుపూయుననిభావము. ముదిత=ఆచెలియ, ముదితమనోబ్జయై=సంతసించిన మనఃకమలము గలదై, తెలియ మొల్ల మొల్లను=తెల్లని మొల్లపుష్పాల సింగారమును, మాటికిక, మెచ్చెనని యర్థము. పకుళశము=పొగడచెట్టు, మదిరక=మద్యముచేత, మదిరహిక పూని=వికాసమునొంది, మన్నక=ఉండి నట్టియినచో, మధుపకోటికిక=తుమ్మెదల సమూహమునకు, మన్నన=బహుమతియును అని యర్థము. మధుపశబ్దమిట సాభిప్రాయము. 'పకుళోముఖసీధునా' అన్నట్లు సురాగండూషరూప దోహదము చేత బొగడ చెట్లుల్లసిల్లునని తెలియునది.

చెలువ=చెలియా, సిందురము=వావిలిచెట్టు, ఇంపు, మీఱగక, చెలువపుదావియూరక్రు=మనోహరమయిన వాసనగల ముఖవాయువును-నిశ్శ్వాసమునను చిందుమనియర్థము. 'సిందువారో ముఖాసిలాత్' అన్నట్లు సిందువారము ముఖవాయుతూపదోహదముచేత పల్లవించుచున్నదని భావ ము. వలత్ ...వాసంతికలు=వలత్=తిరుగుచున్న, ఉరుమధు=మిక్కుటమయిన తేనెగల, మధువ్రత= తుమ్మెదలకు, వాస=నివాసములయిన, వాసంతికలు=బండిగురివెందతీగలు 'వాసన్తీమాధవీలతా' అ. దూఱగక, వలదు అని యర్థము. మధువ్రతశబ్దము సాభిప్రాయము. వనిత = ఓచెలియా, వని = వనమందలి, తరులతల=చెట్లయు తీగలయు, అలరులక=పువ్వులను, వాడి=వ్యయపఱచి, అనగా పువ్వులుగోసి, కొప్పు, క్రేగునక=బరువుచేత, వాడితిక=బడలిపోయితివని యర్థము. మనము, మన మునక, కోరి, చెలులకు మాటక=తోడి చెలిమికత్తెల కియ్యక దాచినయెడ గోగునక=ఈకొండ గోగుమూలమున, మాటలువచ్చుక=వివాదములు రాగలవు అని యర్థము. 'సల్లాపతః కర్ణికారః' అని సల్లాపరూప దోహదముచేత కొండగోగుచెట్టు పుష్పించునని భావము.

కురువేరు, వెలయక=ఓప్పుచుండగా, వెలయని=మిక్కిలి విలువగలదని, మాకు చూపెదవు, వేఱుగక పల్కదగుదువె=భేదముగా మాట్లాడదగుదువటే, యని యర్థము. అలసి, అలసిరిగంద ము=ఆ శీచందన వృక్షము, ఆడరెడునాడక=ప్రకాశించుచుండెడుచోట, ఆడక = క్రీడించుటకు, భుజంగి వగుదువే=సర్పాంగనవా యేమేయని యర్థము. భుజంగియనగా విటకత్తెకును నర్థముగనుక పరిహాస గర్భమని తెలియునది. సర్పములు చందనవృక్షములనుజుట్టియుండుటయు నిట యనుసంధించి నాడు. వాసిక పాసి=తారతమ్యమును విడిచి, విరవాదిక=విరజాజిని, తెమల్తురా=కదలింతురా, ఇంతులు=తోడిచెలులు, వాదు ఇడక పత్తురు=జగడమాడ వత్తురుసుమీయని యర్థము. గాసిగాక = బాధకమగునట్లుగా, సిరము అంచెక=తలకెక్కను, కప్పురముక, నలఁపక=నలిపిపొడిచేయక, కప్ప=కప్పిపెట్టుము. అంతులుఏల=తోలాటములు లెందులకు, ఇత్తఱిక=ఈసమయమందు, లతికలు, అతి...కినలయము=మిక్కిలి అందమైన, చేతులవంటి చిగుళ్లయొక్క, లయమునక=లయచేత, ఆడెను.

బిత్తరి=చెలియా, అతను=మన్మథునియొక్క, అతను=అధికమయిన, యుశోభరంబనక=కీర్తి వెల్లిదమనునట్లుగా, అలరులు=పువ్వులు, అలరుక=విప్పును, చూడక=చూడఁగా, ఇది=ఈచోటు, తావితావు=పరిమళముయొక్క స్థానము, కాఁబట్టి, గందవహాకందళము = లేఁతవాయువు, దళముగక=తటుచుగా, ఎప్పుడు, వీచును. ఆవలి జాజులు=అవ్వలి జాజితీఁగలను, ఇపుడు = ఈసమయమందు, కావకు=కనిపెట్టుకును, ఘనములు=మేఘములు, మించునప్పుడు=అతిశయించునపుడు, అనఁగా వర్షాకాలమందు, అవి=ఆజాజులు, ఘనము=అతిశయము. అనఁగా నావలి జాజితీఁగలు వర్షాకాలమందుఁ బూయుచున్నవిగాని యిపుడు పుష్పింపవుగనుక వానిని గాచియున్నను పసలేదని యర్థము. ఓహరిణాక్షీ, ఎంతటిమోహము=ఎంతమోహమోకాని, మల్లెలు=మల్లెపువ్వులను, మూలమూలలక=కనఁబడకుండునట్లు చాటుచాటులనును, దాఁచితి = దాఁచిపెట్టుకొంటివని యర్థము. ఏల, ఏలకి పొదలు, వెదకెదవు, ఇంకవింతలె=ఇంతటివింత లెక్కడనైనను గలవా, ఎందుక చూచితి=ఎక్కడచూచి నేర్చితివని యర్థము. గోరక=గోళ్లయందు, గోరఁట నించితివో=గోరంటాకునూటి గోళ్లకుఁ బెట్టుకొనుట ప్రకటము, అయిన, కలిగొట్టు = పాటలిపువ్వులను, గొట్టుగక = అలవికానట్లుగా, కోయక పోసఁగవు=కోయుటకు వీలుపడదు-గోరంటాకు పెట్టుకొన్న గోళ్లట్లుగా నుండుట చేతను కలిగొట్టుపువ్వులు నెట్టగానే యుండుచేతను భ్రాంత్యపరోధము గలుగునుగానఁగోయఁజాలవనిభావము.

నారి=చెలియా, నారికడంపు పాళెలు=కొబ్బరి బొండ్లాలు, నాకుక, ఆకులవృత్తి=వ్యాకుల పాటును, ఒసఁగవు. అనఁగా నవి కొంతపొడవున నున్నప్పటికిని అనాయాసముగానెక్కికోయఁగలుగుదుననిభావము. కలయక=నాతోఁగలయక, అల అకలంక కేతకి కళికకుక=కలంకరహితమయిన అమ్మొగలిపూమొగ్గ యున్నదిక్కనకు, అళికచ=గిరిక, పటిచెక, పిల్లమె=పిలుతమా - అనఁగా మరణింపనెంచి యసిపత్రములగల మొగలిపూమొగ్గకై పరుగిడినదిగనుక పిలుతమని యాశయము. ఈయిభయాన=గిరిక, అళికి=భయపడి, అళికిక=తుమ్మెదకు, వడంకెక=కంపించెను. ఆ ననవిల్తుక=ఆమన్మథుని, కొల్తమె=పూజింతుమాయని యర్థము.

ఇది వృషభగతిరగడ. దీనికి నిరువది యెనిమిది మాత్ర లుండవలయును. లఘువొకమాత్ర గలది, గురువు రెండుమాత్రలు గలదిగాన, యట్టిమాత్ర లిరువదియెనిమిదియని తెలియవలయును. పదియేనవమాత్ర మొదటియతి. రెండు రెండు పాదంబులాద్యంతప్రాసయుక్తంబులై యుండవలయును. దీనిపాదములకు సంఖ్యాయతిలేదు. ఈరగడయందుఁ గావ్యగుణములలో నొకటియగుకాంతిగుణము చెప్పబడెను. కావ్యగుణములు, శ్లేషము, ప్రసాదము, మాధుర్యము, సౌకుమార్యము, సమతార్థము, దీపనము, ఔదార్యము, కాంతి, ఓజస్సు, సమాధి' యనిపది. అందు గాంతియనఁగా చిత్రవర్ణక్రమస్థితులను మొండుగఁ గూర్చుట.

చ. అని వనకేళి సల్పి లలితాంగు లతాంతలతాంతకోటిలో
వనపవనానుషంగమున నే వాసన వ్రోవనివానిఁ దేనియల్
దొనఁకని వానిఁ బుప్పొడులు నే దూలని వాని మదాళిమాలికల్
చెనకనివాని భావభవునేవకు నేర్పున నేర్పరించుచున్. 150

అ. అని=ఇట్లు చెలులుచెప్పి, వనకేళిసల్పి=వనవిహారము చేసినవారై, లలితాంగులు = స్త్రీలు, అతాంత,...కోటిలోక -అతాంత=వాడని, లతాంతకోటిలోక=పువ్వులగుంపులో, వనపవనఅనుషంగము

నక్ =అడవిగాలి సోఁకుచేత, వాసనవోవనివానిక్, తేనియలు, తొనఁకనివానిని = చిందిపోక యున్నవానిని, పుప్పొడులు, తూలనివానిని=ఎగిరిపోకయున్నవానిని, మదాళిమాలికల్ = మదించిన తుమ్మెదగుంపులు, చెనకనివానిక్ =ముట్టకయున్నట్టి వానిని, ఇట్టివగు, పువ్వులననుట, భావభవ సేవకుక్ =మన్మథుని పూజకు, నేర్పునక్, ఏర్పరించుచుక్. మీఁదికన్వయము.

పవనము 'వన' సంబంధియైనదే వాసనలఁ గొల్లలాడునది. కాన 'వనపవనము' చేత వాసన వోవనివాని నన్నాఁడు. 'తేనియల్ దొనఁకని' నిండి తనంతట చిందిపోవని తేనె. 'మదా...చెనకని' లోనుండఁగా గ్రహించబడని తేనె, ఇట్టి వానినిగా నేర్పరించుటయే 'నేర్పు'. వాసనలు, తేనె, పుప్పొడి అను మూటిచేతను బువ్వులు మరుని కారాధనపాత్రము లనుట.

సీ. కుసుమవాసన లెల్లఁగొల్లలాడితిమింకఁ, బఱచుటామని యెంత పర్వ్వలిడునో
చివురుజొంపము లెల్లఁజిదిమివై చితిమింకఁ, బగఱకోయిలయెంత యెగసిపడునో
ఫలపరంపర లెల్ల నులిచివై చితి మింకఁ, గొదమచిల్కలవెంత వదరుకొనునో
కమ్మఁదేనియ లెల్లఁ గ్రుమ్మరించితి మింకఁ, గట్టల్కనళులెంత చుట్టుకొనునో

తే. యెఱుఁగరా దింతులార యీ తెఱువ నిచట
మసలఁగానీక తోడ్తెండు మనము గొనిన
కుసుమ కిసలయ ఫల నవ ప్రసవరసము
లసమశరునకు నర్పింత మనుచు వెడలి. 151

అ. కుసుమవాసనలెల్లన్ =పువ్వుల వాసనల నన్నిటిని, కొల్లలాడితిమి = చూఱపుచ్చితిమి. ఇంకన్, పఱచుటామని=ప్రల్లదపువసంతుఁడు, 'పఱచు'నకు పేర్వాదులలోనిది టుగాగమము. ఎంత పర్వ్వలిడునో=ఎంత దుముకునో, చివురుజొంపములెల్లన్ = చిగురుటాకుల గుత్తులనన్నింటిని, చిదిమివై చితిమి=త్రుంచివైచితిమి, ఇంకన్, పగఱకోయిల=శత్రువయినకోకిల, ఎంత, ఎగసిపడునో = మిడిసిపడునో, ఫలపరంపరలెల్లన్ =పండ్లగెలల నన్నిటిని, నులిచివైచితిమి = నలిపితిమి. ఇంకన్, కొదమచిల్కలు అవి=ఆ పరువపువయసుగల చిలుకలు, ఎంత, వదరుకొనునో = తప్పకూఁతలు కూయునో. కమ్మ దేనియలెల్లన్, క్రుమ్మరించితిమి=ఒలకఁబోసితిమి. కట్టల్కన్ =మిక్కిలి కోపము చేత, అళులు=తుమ్మెదలు, చుట్టుకొనునో = చుట్టుముట్టునో. ఆమని పర్వ్వలిడు ననఁగా నంతట వ్యాపించుననియు, కోయిల ఎగసిపడునో యనఁగా పక్షి గనుక ఎగిరిప్రాలుననియు, చిలుకలు వదరుకొనునో యనఁగా పలువగల పలుకులు పలుకుననియు, తుమ్మెదలు చుట్టుకొనునో అనఁగా గుంపులు గట్టి ముసరుకొనుననియు భావము.

ఇంతులార, ఎఱుఁగరాదు, ఈ తెఱవన్ =ఈ చిన్నదానిని, గిరికాదేవి, ననుట, ఇచట, మసలఁగానీక=జాగుగానుండనీయక, తోడ్తెండు=తోడొకనిరండు, మనము, కొనిన, కుసుమ... రసములు=పువ్వులును, చిగుళ్లును, పండ్లును, క్రొత్త పూఁదేనెలును, అసమశరునకున్ = మన్మథునకు, అర్పింతము, అని పలుకుచు, వెడలి. మీఁది కన్వయము. ఇందు శంకయనెడి సంచారిభావము చెప్పఁబడెను. 'అనిష్టాభ్యాగమోత్పేక్షా శంకా రోషాదికారణమ్.'

క. మందార ముకుళ కుహళీ, కందళిత మరంద తుంది కదంబ మిళింద వధూ
బృందాభినందితంబగు, మందానిల మొలయ విజిత కుసుమార్గ్రశమ్మై. 152

అ. మందార...నందితంబు-మందారముకుళ=మందారవృక్షము మొగ్గలయొక్క, కుహళీ=గుత్తులందు, కందళిత=పుట్టుచున్న, మరంద=పూఁదేనెవలన, తుందిక=పెద్ద పొట్టగల - బలిసిన యసుట. మిళిందవధూ=ఆఁడు తుమ్మెదలయొక్క, బృంద=సమూహము చేత, అభినందితంబు=మిక్కిలిస్తుతింపఁబడుచున్నది, అగు, మందానిలము, ఒలయఁగ=వీవఁగా, విజితమార్గశ్రమలై=గెలువఁబడిన-(పోయిన) దారిబడలిక గలవారై. ముందరి కన్వయము. [కుహళీశబ్దము పూగుత్తియందు వర్తించుటకు,

చ. ప్రతినవచారుకేసరప ♦ రాగశలాటు మిళిందబృందచి
త్రిత కుహళీయుగంబుగతిఁ ♦ గ్రేవలఁ గర్ణకలాపరత్నని
ర్గతరుచిమంజరుల్ దనరఁ ♦ గాఁ గ్రముకద్రుమకంతలక్ష్మ్మికిం
బ్రతిభటవృత్తిఁ జూపెడును ♦ భామిని కంతము... (పింగళిసూరన)]

చ. వనజముఖుల్ గనుంగొని ర కై వారిత వారితరంగ రంగ న
ర్తన సలిలభ్రమ భ్రమణ కై రంగదభంగ రథాంగధామముల్
మనసిజహోమకుండనిభ కై మంజులకంజగతాళిధూమముల్
ధనదసరోజధామ సమ కై ధామము నొక్క సరోలలామముల్. 153

అ. వనజముఖుల్=గిరిక చెలిక త్తెలు, అవారిత.....ధామముల్—అవారిత= వారింపఁబడని, వారితరంగ=నీటి తరఁగలనెడు, రంగ=నాట్యస్థానమందలి, నర్తన=నాట్యమందు, సలిలభ్రమ = నీటిసుడియందలి, భ్రమణ=తిరుగుట అనెడు సుడివలెఁ దిరిగెడి చక్రనాట్యముచేత, రంగత్ = ఒప్పుచున్న, అభంగ=కీడ్వాటులేని, రథాంగ=చక్రవాకములకు, ధామముల్ = స్థానమయినదియు-రూపకము. మనసిజ..ధూమముల్ -మనసిజ=మన్మథునియొక్క, హోమకుండనిభ=వేలిమిగుండములతో సాటియైన, మంజులకంజ=అందములయిన (యెఱ్ఱ) దామరలను, గత=పొందియున్న, అళిధూమముల్ = తుమ్మెదలను పొగ-పొగవంటి తుమ్మెదలను-గలదియు, ఉపమ. ధనద...ధామముల్ -ధనద=కుబేరుని యొక్క, సరోజధామ=పద్మములకు నిలయమయిన మానససరోవరముతోడ, సమ=సాటియైన, ధామముల్ =ప్రభ కలిగినదియు, ఉపమ. అగు, ఒక్క, సరోలలామముల్ =మేటి కొలంకును, కనుంగొనిరి.

రంగమందు చక్రనాట్య మాడుట గలదు. ఇట నీటికరళ్లనెడు రంగమందు గుండ్రముగాఁ దిరుగలి యనెడి చక్రనాట్యము చక్రవాకములు చేయుచున్నవి. కార్యసిద్ధికై హోమగుండముల నగ్నివేల్చుట గలదు. మన్మథుఁడును నెఱ్ఱిదామర లనెడు హోమగుండములందు వేల్చుచున్నాఁడు. వేల్చుటకు నడియాల మందుండి వెడలు తుమ్మెదలనెడు పొగయే. నిప్పువేల్వక పొగరాదు. ఇందువలన నతఁడు కోరిన కార్యసిద్ధి మోహనము. ఎఱ్ఱిదామరలనుండి వెడలుచున్న నల్లని తుమ్మెదలచాలును జూడఁగా మన్మథోద్దీపక మగుచున్నదని భావము. ఇందు వృత్త్యనుప్రాసము.

వ. కనుంగొని కఱంగట మెలంగు వనదేవత లాత్మీయచిత్రపత్రలతాతిలకజాలకా
లోకంబు లాలోకింపఁగోరి కమలాకరముకురంబు వేమఱు మెఱుంగిడఁ గ్రేవలం
దొరఁగు రాపొడిక్రైవడిం దట కటక రూఢ ప్రౌఢ తరుపటల పరిపతిత పరాగ
బృందంబులు నెరయు నందంబున కానందంబునొందుచు నందనారామసీమా
విహార పరిశ్రాంతలగు తమకు నుపభోగ్యంబుగా వినమ్రశాఖాంచల ప్రవాళ
తాళవృంతంబుల విసరి విసరి మృదులపవనవలనగళితకుసుమసముదయంబులం
బువ్వుగట్టి యబ్జాకరవారిపూరంబు నదీతుషారంబు నసారసౌరభోదారంబునుం

జేయు శిశిరకిరణశిలాఫలకపాళికాస్థాపితసోపానోపాంతకల్పితాలవాలమూల సలిలసేక సంవర్ధిత సేవంతికా మల్లికాది వల్లికల యల్లికల కుల్లసిల్లుచుఁ బైతామహాశ్రమంబునం గిరణమాలి సాహాయ్య రంజిత కింజల్క కీలికీలా మధ్యంబునం బెక్కు కాలంబు నిల్చినకతంబున నాత్మమాలిన్యంబు దొలంగి యభినవసువర్ణ తేజోవిరాజమానంబు లగు తెఱంగునఁ దరంగిత తదీయ రజోనుషంగ పిశంగితాంగంబు లగు భృంగంబులం గని యుప్పొంగుచుఁ దరుణ తరణికిరణచ్ఛదచ్ఛటాచ్ఛాదితంబును దపనీయవర్ణ కర్ణికాధివాసంబును దామ్ర కేసర వ్రాత జాతరూపస్తంభ సంభార సంభృతంబును దటిద్రాగ పరాగ పరభాగ పరంపరిత పట్టాంబర వితాన సందీపితంబును నగు నిందిరా మహాదేవి యెక్కిన శోణారవిందస్యందనంబు క్రిందటం బటికంపు టిరుసున సంఘటించిన భర్మరథాంగయుగ్మంబులభంగి నంగీకృతైకమృదుమృణాళకాండ మండితతుండంబులగు రథచరణదంపతుల సొంపున కింపుమీఱుచుఁ ద్రిభువన యువలోక మోహా ప్రపంచ నిర్మాణచుంచుండగు పంచశర విరించునకుఁ బడివాగె పట్టిన కలధౌత ఖలీనసూత్ర సంకలిత కంఖాణరాజంబులై సంచలిత చంచూ పుటకోరకితసరసబిసఖండ సంతాయమానతంతుసందానితాంసంబులగు హంసం బులం బ్రశంసించుచుఁ, దరళతరంగమాలికాస్ఫాలననటత్కమల కరపుటసర యసమున్మత్తన బంధురగంధాంధపుష్పంధయ స్తనంధయదంభంబున జంభరిపుశిలా సంఘటితఘుటికావినోదంబులు సలుపు సరోవరలక్ష్మి జలభ్రమతాటంక చక్రం బులందళుక్కురను తిర్యక్ప్రసారితకటాక్షచాకచక్యంబులపగిది నెగడుమగబేడిస మొత్తంబుల బిత్తరంబులు చిత్తగించుచు, జలాధిదేవత తనకు నఖర్వసార్వ కాలిక సర్వతోముఖసమృద్ధికై వరలక్ష్మి నావహింపంజేసి కింజల్కపుంజరక్తాక్ష తంబులుఁ గీర్ణపరాగహరిచందనంబులుం గీలితాగ్రశైవలపలాశంబులుం గ్రీడదళి ధూపధూమంబులుం బరిష్వవిల్ల నోమిన సుధాధౌత నూతన పూర్ణకలశంబుల సొంపు సంపాదించు నమందమకరందపూరితోదరదరవికస్వరపుండరీకమండంబుల మెండునకు నిండువేడుక నెరపుచుఁ, జంచరీకకుటుంబినీఝంకార మంగళసంగీత నాదంబులతోఁ జలాచల క్రౌంచకారండవమండలీపక్షపటపటత్కారపటహా రవంబులతోఁ జపలతరతరంగ భుజోత్క్షిప్తశీకరాచారలాజంబులతో విహారదీర్ఘిక యనతిదూరమ్మున వచ్చు తమ్ము నెదురొక్కనం గక్ష్యాంతరంబులు గడచి యే తెంచు సొంపుఁ దెలుపు నిజవదనచంద్రచంద్రికావృతప్రతీర చంద్రకాంతజాత నూతన స్రోతోభరంబులయుబ్బునకు నబ్బురపాటు దొరయుచు మఱియుఁ దత్కాసారం బపరిమితపాండుపక్షివిశేషభూషితంబు గావునఁ బ్రబర్హిత ధార్తరాష్ట్రీముఖ శ్యామికంబై బహులహరివిలాసభాసురంబు గావునఁ బ్రథమాన మీన కూర్మా ద్యవతార దారకంబై యూర్మిలాభాసమానంబు గావున లక్ష్మణోపభోగ భవ

నంబై మానసజయమహనీయంబుగావున నంతరున్మీలితనాళికోపరి వికస్వర కమలకర్ణికా నిర్ణిరోధమాధురీధురీణంబై రాణించుట కుదంచితరోమాంచ కంచుకితదేహాలై యవ్వారారోహాలు ముదంబునం దదంబుఖేలనాయత్తచిత్తలై.

అ. కనుంగొని=చూచినవారై, కుఱంగటక్=దాపున, ఆత్మీయ...లోకంబులు—ఆత్మీయ=తనవియైన, చిత్ర=వింతవింతలగు, పత్ర=ఆకులయొక్కయు, లతా =తీగలయొక్కయు, తిలక = బొట్టుగు చెట్లయొక్కయు, జాలక=పూమొగ్గలయొక్కయు, ఆలోకంబులు=ప్రకాశములను, అని వనపరమైన యర్థము—(ఆత్మీయ=తమవియైన, చిత్ర=చిత్రితములయిన, పత్ర = మకరికాపత్రముల యొక్కయు, లతా = తీగలరూపమునన్నున్న రచనలయొక్కయు, తిలక = కుంకుమాదులచే రచిత మయిన తిలకములయొక్కయు, జాలక=సమూహములయొక్క ప్రకాశముల కని దేవతాస్త్రీపర మయిన యర్థము.) ఆలోకింపంగోరి=చూడగోరి, కమలాకరముకురంబుక్=తామరకొలను అనెడి అద్దమును, వేమఱుక్=పలుమాఱును, మెఱుంగిడక్=మెఱుగుపెట్టగా, క్రకేపలక్ = పార్శ్వము లందు, తొరగు రాపొడికైవడిక్=రాలిన రాపొడియో యన్నట్టులుగా, తట...బృందంబులు—తట=గట్టుయొక్క, కటక=పలయాకారమగు చుట్టునందు, రూఢ = మొలచినవియును, ప్రౌఢ = చక్కగా ఎదిగినవియును నగు, తరు=చెట్లయొక్క, పటల = జొంపమునుండి, పరిపతిత=అంతట రాలిన, పరాగ బృందంబులు=పుప్పొడుల కుప్పలు, నెరయునందంబునకున్ = నిండుగా వ్యాపించి యున్న సొగసునకు, ఆనందంబు నొందుచును, స్త్రీలు మొగమునఁ బెట్టుకొన్న బొట్టు మకరికా పత్రాదులు అద్దమునఁ జక్కగాఁ దెలియుటకై దానికి తాపొడితోఁదొడసి మెఱుఁగుపెట్టుట గలదు. ఇట వనదేవతలు స్త్రీలు, పత్రలతికాదులు మకరికాపత్రలతాదులు, తామరకొలను అద్దము, దాని దరులందు దట్టముగా రాలిన పుప్పొడి దానినిదొడయఁగా పార్శ్వముల దొరఁగిన తాపొడియని తెలియునది. మెఱుంగు వేమఱుఁబెట్టుటచే రాపొడి దట్టముగాఁ దొరఁగినదగును గాన 'క్రౌఢతరు... బృందంబులు' చెప్పినాఁడు. అలం. శ్లేషమూలకమగు ఊత్ప్రేక్ష.

నంద...క్రాంతలు—నందన=సంతోషకరమయిన, ఆరామ=తోఁటయొక్క, సీమా=చివర దనుకనయినట్టి, విహార=సంచారమువలన-అనఁగా తోఁటయెల్లలవఱకు దవ్వుగా విహరించుటచేత ననుట. (సీమాశబ్దము 'సీమసీమే స్త్రియా ముభే' అ. అని ఆకారాంత స్త్రీలింగము.) పరిక్రాంతలు=మిక్కిలిబడలినవారు, అగు తమకుక్=గిరిక చెలికత్తెలకనుట. ఉపభోగ్యంబుగాక్=(తామరకొలఁకు నీరు) అనుభవయోగ్య మగునట్లుగా, వినమ్ర...వృంతంబులక్—మిక్కిలి వంగిన కొమ్మలయొక్క కొనలయందలి చిగురుటాకులచెడు విసనకఱ్ఱలచేత. [తాళవృంత మనఁగా తాఁటియాకుచేతఁ గట్టఁబడిన విసనకఱ్ఱ. అది తక్కినవానిచేఁ జేయఁబడు వీవనలందును రూఢమయియున్నది.

'కిం శీతలైః క్లమవినోదిభి రార్ద్రవాతైః, సంచారయామి నళినీదళతాళవృంతైః'.(శాకుంతల)]

విసరివిసరి - దీనికిక ర్త వాసంతికాదివల్లికలు, మృదుల...దయంబులక్—మెత్తని గాలి యొక్క కదలికచే జాతిన పువ్వుగుంపులచేత, పువ్వుగట్టి=వాసనగలదిగాఁజేసి, (పువ్వులచే వాసన కలిగించుటకు పువ్వుగట్టుట యనఁబడును.) అబ్జాకరవారిపూరంబుక్ = తామరకొలఁకు నీటి ముంపును, అతితుషారంబుక్=మిక్కిలి చల్లనిదిగాను, అపారసౌరభోదారంబుక్=మితిలేనివాసనచే హెచ్చయినదిగాను, చేయుచున్న, శిశిర...అల్లికలకుక్—శిశిరకిరణశిలాఫలక=చంద్రకాంతపు తాతిపలకలయొక్క, పాళికా=వరుసచేత, స్థాపిత = చెక్కుకట్టఁబడిన, సోపాన = మెట్లయొక్క, ఉపాంత=సమీపమందు, కల్పిత=రచింపఁబడిన, ఆలవాల=పాదులయొక్క, మూల=మొదళ్లయందలి,

సలిలసేక=నీటిపోఁతచేత, సంవర్ధిత=పెంపఁబడిన, సేవంతికా=చేమంతులు, వాసంతికా=బండిగురు వెందలు, మల్లికా=మల్లెలు, ఆది=మొదలుగాఁగల, వల్లికల=తీఁగలయొక్క, అల్లికలకున్, ఉల్లసిల్లుచు, ఆతామరకొలఁకునకు చంద్రకాంతపుఁజాలచేఁ గట్టఁబడిన మెట్లు గలవు.ఆ మెట్లకు దాపున పాదులు వేసి నీళ్లుపోసి చేమంతులు బండిగురివెందలు మల్లెలు మొదలయిన తీఁగలు చక్కఁగా పెంపఁబడి యల్లి బిల్లిగా నల్లుకొనియున్నవి. ఆ తీఁగలు మెట్లకుదాపున మొలఁచినవగుటచేఁ జక్కఁగాఁ బెరిఁగినవి గావున వాని కొమ్మలు కొలఁకు నీటిపయిని 'విస్రమ' వంగి గాలికి అల్లలాడుచును మెల్లని గాలికి ఆ నీటియందు పువ్వులుకొరుఁగుచు నుండెను. అట్లు వంగినకొమ్మలు కొనలచిగుళ్లతో ఆ నీటిపయి మాటికి నల్లలాడుచుండఁగా విసనకట్టలతో దాని నీటిని మాటికి విసరి చల్లార్చినట్లును వాని పువ్వులు దానియందుఁ దొరిఁగి వాసనలు గుబాళించుటచే ఆ నీటికి వాసనగలిగించినట్లును జెప్పినాఁడు. మిక్కిలి బడలినవారికి ఏలకులు వట్టివేరు మొదలయిన వాసనద్రవ్యములనుగూర్చిన చల్లని నీరిచ్చుట బడలికపోకకు మిక్కిలి యుపయుక్తముగదా. గిరిక చెలికత్తెలును వనవిహారమున మిక్కిలి బడలి నచ్చినవారగుటచే వాసంతికాది వల్లికలు వారి బడలికపోకకై యా కొలఁకు నీటిని నట్లు తమ పంగిన కొమ్మలచేఁ జల్లార్చియుఁ దమదొరిఁగిన పువ్వులచే వాసనగట్టియు అనుభవయోగ్యము గావించిన వని యాశయము.శాఖలు విస్రములనుట నీటికి వాని గాలి సోఁకుటకై. వానికొనల ప్రవాళములను జెప్పుట గాలిపాలయుటకై. వట్టికొయ్యలాడించిన గాలి గలుగదు; దానియం దాకులు మొదలయినవి గట్టినచే గాలి. అల్లె యిట చిగుళ్లు. మృదులమయిన పవనమును చెప్పుట పువ్వు లండే రాలుటకు. గాలి పరుషమయినచో పువ్వు లందు రాలక చెదరిపోవును. విసరివిసరి'అతితుషారము' చేయుటకు. కుసుమ ములు వాసంతికాదులవి యగుటయు మఱి సముదయములగుటయు 'అపారసౌరభోదారంబును' జేయుటకు సోపానముల ఉపాంతమున పాదు లేర్పఱుచుట ఆ తీఁగలకొమ్మలు కొలఁకు నీటిపయి వ్రాలుటకు. పాదులుగట్టి నీరుపోయుట 'సంవర్ధిత' గోముగాఁబెరిఁగి మొల్లముగా నల్లికొనుటకు; కావునచే యందుల కుల్లసిల్లుట. అలం. ఉత్ప్రేక్ష.

పుప్పొడియందుఁ దోఁగి తుమ్మెదలు పసపువాఱుట తపఃఫలముగా శ్లిష్టశక్తిచేత వర్ణించు చున్నాఁడు. పైతామహాశ్రమంబునన్=ప్రయాగయందని యర్థము.

[క్షేత్రం ప్రజాపతేః పుణ్యం సర్వేషామేవ దుర్లభమ్,
లభ్యతే పుణ్యసంభారైర్నాన్యథార్థస్య రాశిభిః' అని ప్రయాగమహిమానువర్ణనము.]

పితామహునకు అనఁగా బ్రహ్మకు ఆశ్రమమయిన తామరయందని భావము. కిరణ...ధ్యంబు నన్—కిరణమాలి=(అంశుమాలి) సూర్యునియొక్క, సాహాయ్య=తోడ్పాటుచేత, రంజిత=ఒప్పు చున్న, కింజల్క=ఎఱ్ఱని తామరయకరువుల నెడు, కీలికీలా=అగ్ని జ్వాలలయొక్క, మధ్యంబునన్=నడుమ, (చుట్టునున్న ఎఱ్ఱని యకరువులు నాలుగువైపులనున్న నాలుగగ్ని జ్వాలలు. తోడ్పాటగు సూర్యుఁడు పయినున్న యగ్గిగాన నన్నియుఁజేరి తపస్సునకు బలయు పంచాగ్నులగుట చెప్పఁబడి నది. ఇట్లు బంచాగ్నులనడుమ) పెక్కుకాలంబు నిల్చినకతంబునన్-అనఁగా పైతామహాశ్రమమందు పంచాగ్నిమధ్యమునఁ దడవుకాలమునిలిచి తపస్సుచేసిన హేతువుఁబట్టి యని యర్థము. తామరయం దకరువులనడుమఁ దుమ్మెద దడవుకాలము వసించుచున్నదని భావము. ఆత్మమాలిన్యంబున్=మనస్సు యొక్క కాలుష్యమునని యర్థము. తనదైన దేహము నలుపునని భావము. తొరంగి=విడిచి, అభినవ సువర్ణతేజోవిరాజమానంబులు అగు తెఱంగునన్=సువర్ణము బ్రహ్మవర్ణముగనుక క్రొత్తదయిన బ్రహ్మవర్ణ తేజముచేతఁ బ్రకాశమానములయినట్లుగా నని యర్థము-తపస్సునకు ఫలము బ్రహ్మ సారూప్యముగదా! సువర్ణమనఁగా బంగారమునగును. క్రొత్త బంగారపు కాంతివంటి కాంతిచెల

ప్రకాశమానము లగునట్లుగా నని భావము. తరంగిత...గంబులు - తరంగిత=అలలవలె వ్యాపించు చున్న - తెర తెరలుగా పర్వుచున్నయనుట, తదీయరజః= ఆ తామరపుప్పొడియొక్క, అనుషంగ= కూడికచేత, పిశంగిత=పసపుచాయగాఁ జేయఁబడిన, అంగంబులు=దేహములుగలది. అగు, భృగం బులక్=తుమ్మెదలను, కని, ఉప్పొంగుచు, బ్రహ్మక్షేత్రమున పంచాగ్నిమధ్యమున దీర్ఘతపముచేసి బ్రహ్మసారూప్యముపొందెనని యర్థము.సూర్యుని కిరణము సోఁకి విచ్చిన తామరపూవు లకరువులందుఁ దడవుండుటచే తుమ్మెద లందలి పుప్పొడి తగిలి మేని నలుపుపోయి పసపురంగుగాఁ జూపట్టెనని యర్థాంతరము. శ్లిష్టరూపకానుప్రాణితమగు ఉత్ప్రేక్ష.

తరుణ...దితంబును - తరుణతరణి=బాలసూర్యునియొక్క-, కిరణ=కిరణములనెడు, ఛద= వస్త్రములయొక్క, ఛటా=సమూహముచేత, ఆచ్ఛాదితంబును=కప్పఁబడినదియు,తపనీయ...వాసం బును - తపనీయవర్ణ=బంగారుచాయగల, కర్ణికా=మిద్దెయనెడు రథకర్ణికకు, అధివాసంబును=స్థాన మయినదియు, తామ్ర...సంభృతంబును-తామ్రకేసర=ఎఱ్ఱనియకరువులయొక్క,వ్రాత=సముదాయ మనెడు, జాతరూపస్తంభ సంభార = బంగారుకంబముల సమూహముచేత, సంభృతంబును=లెస్సగా భరింపఁబడినదియు, తటి...దీపితంబును - తటిద్రాగ=మెఱుపుఁదీఁగవలె ఎఱ్ఱగానున్న, పరాగ= పుప్పొడియొక్క, పరభాగ=గుణోత్కర్షముల నెడు 'పరభాగో గుణోత్కర్షే' కోశము. పరంపరిత= పరంపరగా నాచరింపఁబడిన, పట్టాంబరవితాన=పట్టువస్త్రంపు మేలక్ట్లచేత, 'అస్త్రీ వితాన ముల్లోచఃఅ.సందీపితంబును=లెస్సగాఁ బ్రకాశించుచున్నదియు,అగు, ఇందిరామహాదేవి=లక్ష్మీదేవి, ఎక్కిన, శోణారవిందస్యందనంబు క్రిందటన్= ఎఱ్ఱదామరయ నెడు రథముక్రింద, పటికంపు టిరు సునన్, సంఘటించిన=పూర్చిన, భర్మరథాంగయుగ్మంబుల భంగిన్=బంగారుచక్రములో యను నట్లుగా, అంగీ...తుండంబులు - అంగీకృత=స్వీకరింపఁబడిన, ఏక=ఒక్కటైన, మృదు=మెత్తని, మృణాళకాండ=తామరతూఁడుచేత, మండిత=అలంకరింపఁబడిన, తుండంబులు=చంచువులుగలది. అగు, రథచరణదంపతుల=చక్రవాక మిథునములయొక్క, సొంపునకున్=చక్కందనమునకు, ఇంపు మీఱుచున్, ఇందు లక్ష్మీదేవికి నెఱ్ఱదామర రథముగా నుత్ప్రేక్ష. ఆ తామర తేరికి సూర్యకిరణములు పయివస్త్రిపటలము, పచ్చనిదుద్దు బంగారుకర్ణిక, ఎఱ్ఱనియకరువులు బంగారుకంబములు, ఎఱ్ఱని పుప్పొడిపట్టు మేలుకట్లు, దాని క్రిందనున్న హంసదంపతులు రెండుచక్రములు. అవి రెండును నొకొక్కటిగాఁ గలిచుకొన్న తెల్లనితూఁడు ఆ చక్రములకు వైచిన పటికంపు టిరుసు అని రూపణములు తెలియునది.

త్రిభువన...చుంచుండు—త్రిభువన=మూఁడులోకములందలి- స్వర్గమర్త్యపాతాళములందలి, యువలోక=వయసుకాండ్ర సమూహముయొక్క, మోహప్రపంచ=మోహవిస్తారమనెడి ప్రపంచము యొక్క, నిర్మాణచుంచుండు=సృష్టియందు ప్రసిద్ధుఁడు. (ఇట చుంచుప్రత్యయము. 'తేనవిత్త ఱ్ఱంచుపచ్చణపో' అని ప్రసిద్ధార్థమందు ప్రయుక్తము. కాన నిర్మాణచుంచుండని కలిపి యర్థము వ్రాయవలెనుగాని ప్రకృతినివిడిచి ప్రత్యయమున కర్థముచెప్పరాదు.)పంచశరవిరించునకున్=మన్మథుఁ డనెడి బ్రహ్మకు, 'విరించి' 'విరించః' 'విరించనః' అని యీ శబ్దము త్రివిధము. పడివాగె=జొల్లుతీలు, పట్టిన, కలధౌత=వెండితోఁజేసిన, ఖలీన=కళ్ళెపుత్రాళ్లతోడ, సంకలిత=కూడుకొన్న,కంఖాణరాజం బులై=గుట్టపుమిన్నలై, సంచలిత=సంచలించుచున్న, చంచుపుట=దొప్పలవంటి ముక్కులయందు, కంచుకిత=దట్టమైయున్న, సరసబిసఖండ=పచ్చి తామరతూఁడులయొక్క, సంతాయమాన=దీర్ఘము లగుచున్న, తంతు=సూత్రముల చేత, సందానిత=కట్టఁబడిన, అంసంబులు=మూఁపులుగలవి, అగు, హంసంబులన్ = హంసలను, ప్రశంసించుచున్=కొనియాడుచు, ఇట మన్మథుఁడు బ్రహ్మ. నిర్మించు

ప్రపంచము మోహప్రపంచము. ఇతనికిని కంఖాణరాజము హంసము. దానికి వెండికళ్లెము ముక్కునఁ గఱచుకొనఁబడినదై మెడ చుట్టుకొనియున్న నిడుదతామరతూఁడు, శ్లిష్టరూపకసంకీర్ణమగు నుత్ప్రేక్ష.

తరళ...దంభంబునఁ —తరళ=చలించుచున్న, తరంగ=కరళ్లయొక్క, మాలికా=పంక్తుల యొక్క, ఆస్ఫాలన=తాఁకుడుల చేత, నటత్=కదలి యాడుచున్న, కమల=తామరల నెడు, కరపుట=దోయిలిపలననుండి, సరయ=వేగముతోఁ గూడికొనునట్లుగా, సముత్పతన=పైకెగయుట చేతను, పతన=ఎగసి మరలపడుట చేతను, బంధుర=సుందరములగుచున్న, గంధాంధ=మదము చేత కన్నఁగానని, పుష్పంధయ=తుమ్మెదలయొక్క, స్తనంధయ=పిల్లల నెడు, దంభంబునఁ=వ్యాజము చేత, జంభరిపు=ఇంద్రుని సంబంధించిన, శిలా=బొలచేత-అనఁగా ఇంద్రనీలముల చేత, సంఘటిత=రచింపఁబడిన, ఘుటికా=గుండ్లయొక్క, ఈశబ్దము గకారాదిగా నిఘంటువులనున్నను దెనుఁగు కావ్యములందుఁ జెక్కిట ఘకారాదిగాఁ జూపట్టును. ('ఘుటికాసిద్ధౌషధంబో యనన్' అని మనుచరిత్రముద్రణమందును వ్రాఁతప్రతులందును జూపట్టుచున్నవి.) వినోదంబులసలుపు=ఆటలాడుచున్న, సరోవరలక్ష్మి=తామరకొలను లక్ష్మియొక్క, జలభ్రమ=నీటిసుళ్లనెడు, తాటంక చక్రంబులఁ=చక్రములవలెనుండు బొజ్జల కమ్మలయందు, తళుకుఱ్ఱను, తిర్యక్ ప్రసారిత = అడ్డముగా నిగిడింపఁబడిన, కటాక్ష = క్రేఁగంటి చూపులయొక్క, చాకచక్యంబుల పగిదిఁ=చకచకలో యనునట్లుగా, నెగడు=ప్రకటమగుచున్న, మగబేడిస మొత్తంబుల=గండుబేడిస చేఁపతండములయొక్క, విత్తరంబులు=విలాసములను, చిత్తగించుచు. స్త్రీలు గచ్చకాయలు మొదలగువానిని నటిచేతఁ బెట్టుకొని పయికెగవైచుచు మరలఁబడఁగాఁ బట్టుచు నాడుటగలదు. మఱి చెలువల కన్నులకొన లాకర్ణాంతములనుటయు గలదు గాన, వారడ్డముగాఁ గెలంకులఁ గడకంటిచూడ్కుల నిగిడ్చినచో నవి వారికన్నుల కమ్మల చకచకలందుఁ బిరిగొనుటయుఁ గలదు. ఈరెండు నిట ననుసంధింపఁబడుట యెట్లన-తామరకొలఁకులక్ష్మి ఆడుకొను బాల. కరళ్లచే పయికిని క్రిందికిని నూఁగులాడు తామరలు ఆయమచేతులు. ఆ యూఁగులాటల కందుండి పైకెగసి మరల దానియందుఁ వ్రాలు తుమ్మెదలు నల్లనియాటగుండ్లు. నీటిసుళ్లు ఆమె పొజ్జ కమ్మలు. దానియందలి చకచకలాడు మగబేడిస మీలగుంపులు కెలంకుల నడ్డముగా నిగుడు క్రేఁగంటి చూపులు. రూపకాపహ్నవసంకీర్ణమగు నుత్ప్రేక్ష.

జలాధిదేవత, తనకు, అఖర్వ...సమృద్ధికై-అఖర్వ=ఉన్నతమును, సార్వకాలిక = కలకాల ముండునదియు, సర్వతోముఖ=అంతట వ్యాపించునదియునగు, సమృద్ధికై=సంపదకొఱకనియర్థము. (అధికమును సర్వకాలస్థితము నయిన సర్వతోముఖముయొక్క-అనఁగా జలముయొక్క, సమృద్ధి కొఱకని భావము.) వరలక్ష్మిఁ=వరలక్ష్మిదేవిని, ఆవహింపఁజేసి = ఆహ్వానముచేసి యని యర్థము. తామరలు లక్ష్మికి విహారస్థానములని భావము. కింజల్కపుంజ రక్తాక్షతంబులఁ = అకరువుల గుంపులనెడి యెఱ్ఱని యక్షింతలును, కీర్ణ పరాగ హరిచందనంబులఁ=వ్యాప్తమైన పుప్పొడియనెడి పచ్చని శ్రీచందనములును, కీలితాగ్రపైవలపలాశంబులఁ=అంతర్నిష్ప్రముఖులైన మొదళ్లుగల నాఁచుతీఁగలనెడి ఆకులును, క్రీడత్...ధూమంబులఁ-క్రీడత్=విహరించుచున్న, అళి=తుమ్మెదలనెడు, ధూపధూమంబులఁ = అగరుసాంబ్రాణి ధూమములయొక్క పొగలును, పరిఢవిల్లఁ = ఒప్పుచుండఁగా, నోమిన=నోఁచినట్టి, సుధౌత=సున్నముచేత తెల్లనయిన, నూతన=క్రొత్తలయిన, పూర్ణకలశంబుల=జలపూరితములయిన కలశములయొక్క, సొంపుఁ, సంపాదించు = కలుగఁజేయుచున్న-అనఁగా వానివలెనే యున్నట్టి, అమంద=తక్కువకాని, మకరంద=పూఁదేనెచేత, పూరిత=నిండింపఁబడిన, ఉదర=గర్భములుగలిగిన, దరవికస్వర = కొంచెముగా వికసించిన-కావునఁనే కలశములవలెనున్నవనుట. పుండరీక షండంబుల=తెల్లదామర తంపరలయొక్క, మొండునకుఁ, నిండువేడుక =

పూర్ణకాతూహలమును, నెరపుచుక్ =ప్రకటించుచు, పుండరీకములు దరవికస్వరములగుట కలశ ములవలె నుండుటకు; మకరందపూరితోదరములగుట పూర్ణకలశములగుటకు; పుండరీకములు (తెల్లదామరలు) అగుట సుధాధౌతకలశములగుటకు. తెల్లపూఁతపూసిన పూర్ణకలశములందు అక్షిం తలు, చందనమును జేర్చి మామిడి మొదలయిన యాకులు పయిఁజెట్టి ధూపమువేసి వరలక్ష్మిని నావా హనము చేయుట వాడుక. ఇట శైవాలములు కీలితాగ్రములగుట ఆకులవలెనుండుటకని తెలియు నది. రూపకసంకీర్ణమగు నిదర్శన.

చంచరీక...నాదంబులతోక్ - చంచరీకకుటుంబినీ=ఆఁడుతుమ్మెదలయొక్క, ఝుంకార= ఝుంకారములనెడు, మంగళ సంగీతనాదంబులతోక్ =మంగళార్థములయిన సంగీతధ్వనులతోడను, చలాచల=చలితములయిన, క్రౌంచ = కొంగలయొక్కయు, కారండవ = కన్నెరేడు పులుఁగుల యొక్కయు, పటపటతాక్కార=పటపట అను ధ్వనులనెడు, పటహ+ఆరవంబులతోక్ = తప్పెటుల యొక్క చప్పుళ్లతోడను, చపలతర=మిక్కిలి చలించుచున్న, తరంగ=కరళ్లనెడు, భుజ=హస్తముల చేత, ఉత్క్షిప్త=ఎగఁజల్లఁబడుచున్న, శీకర=తుంపురులనెడు, ఆచారలాజంబులతోక్ = మంగళా చారము కొఱకయిన వరిపేలాలతోడ, ఆచారలాజములనుటకు 'ఆచారలాజైరివ పౌరకన్యాః' అని రఘువంశము. విహారదీర్ఘిక=క్రీడాసరస్సు, అనతిదూరమ్మునక్ =సమీపమందు, వచ్చు, తమ్మునక్, ఎదురొక్కనక్, కక్ష్యాంతరంబులు=తొట్టికట్లనడుములు, 'కక్ష్యా ప్రకోష్ఠేహార్ష్యాదౌ' అమ.కడచి= దాఁటి, ఏతెంచు సొంపు=వచ్చునట్టి యొయ్యారమును, తెలుపు=కనఁబఱుచుచున్న, దీనికి 'స్రోతో భరంబుల'తో నన్వయము. నిజవదన=తమ ముఖములనెడు, చంద్ర=చంద్రులయొక్క, చంద్రికా = వెన్నెలచేత, ఆవృత=ఆవరింపఁబడిన, ప్రతీర=గట్టునందలి, 'కూలం రోధశ్చ తీరంచ ప్రతీరంచ తటం ర్తిషు' అమ. చంద్రకాంత=చంద్రకాంత మణులవలన, జాత=పుట్టిన, నూతన=క్రొత్తని, స్రోతః = జలప్రవాహములయొక్క, భరంబుల=పెల్లిదములయొక్క, ఉబ్బునకుక్ = ఉల్బణమునకు, అబ్బుర పాటు దొరయుచుక్ =ఆశ్చర్యమును బొందుచు, మంగళార్థ మెదురుకొనువారు స్త్రీల మంగళంపుఁ బాటలతోను మద్దెలల ధ్వనులతోను వేలాలతోను వచ్చుట యాచారము. ఇట సరస్సు గట్టునందలి చంద్రకాంతపుశాలు చెలికత్తెలముఖచంద్ర చంద్రికలకరఁగి జాలుగా నుబికివచ్చుట సరస్సు ముందుగా నెదురొక్కనుటగాను, తుమ్మెదఝుంకారము లందలిపాటలుగాను, కొంగలు మొదలగువానియొక్కల పటపటతాక్కారములు మద్దెలధ్వనులుగాను, కరడులపైనెగయు తెల్లనితుంపరలు వరిపేలాలుగాను రూపితములు. స్త్రీలముఖచంద్రచంద్రికలును చంద్రకాంతశిలలు గరఁగుటయు తామరలు ముడుఁగు టయు మొదలయిన చంద్రికాసాధర్మ్యములు కవిసమయములం జూపట్టెడిని. ఇందే 'లలితానవేందు మండలపాండురచ్ఛాయపనరుహావళివళావళియడంప' ననియున్నవి. రూపకసంకీర్ణమగు నుత్ప్రేక్ష.

మఱియుక్, తత్కాసారంబు = ఆ కొలను, అపరిమిత...భూషితంబు - అపరిమిత = మితి లేని, పాండు = పాండురాజు సంబంధులయిన యుధిష్ఠిరాదులయొక్క, పక్ష = బలముచేత, విశేష భూషితంబు = మిక్కిలి యలంకరింపఁబడినది, కావున, ప్రదర్శిత = కనఁబఱుపఁబడిన, ధార్త రాష్ట్రి = దుర్యోధనాదులయొక్క, ముఖశ్యామికంబై = మొగము నల్లఁదనము గలదై - యుధి ష్ఠిరాదులందు మిక్కిలి పక్షమువలన దుర్యోధనాదుల మొగములు నల్లపాఱెనని యర్థము— (పాండుపక్షములనఁగా 'హంసాస్తు శ్వేతగరుతః' అ. అన్నట్లు తెల్లని రెక్కలుగల హంసలు, ధార్తరాష్ట్రిములనఁగా 'ధార్తరాష్ట్రాస్సితేతరైః' అ. అన్నట్లు మిక్కిలి నల్లనయిన ముక్కులు పాదములును గల హంసలు.కనుక అపరిమితములయిన హంసవిశేషముల చేత శోభితమైనదియు,ధార్త రాష్ట్రిములను హంసలు చంచుచరణముల సైల్యముగలవనియు భావము. శ్లేషమూలక కావ్యలింగము.

బహుల...సురంబు—బహుల=మిక్కిలియైన, హరివిలాస = నారాయణుని విలాసములచేత, భాసురంబు=ప్రకాశించునది, కావున, ప్రథ...రకంబై--ప్రథమాన=ప్రసిద్ధములగుచున్న, మీన కూర్మాద్యవతార=మత్స్యకూర్మాద్యవతారములకు, ధారకమై=కలిగినదై యని యర్థము - (బహు=అనేకములయిన, లహరి=పెద్దకరడులయొక్క,విలాసము చే ప్రకాశమైనదనియు మత్స్యము కూర్మము మొదలయిన జలజంతువుల ఆవిర్భావములకు ధారకమయినదనియు భావము.) ఊర్మిళా భాసమానంబు=ఊర్మిళాదేవిచే ప్రకాశమానమైనది. కావున, లక్ష్మణోపభోగభవనంబై = లక్ష్మణునకుఁ గేళికాగృహమైనదై యని యర్థము. -(ఊర్మి=అలలయొక్క, లాభ=ప్రాప్తిచేత, అసమానమైనదనియు, లక్ష్మణా=ఆఁడుబెగ్గరు పక్షులకు, భోగార్హ మయినదనియును, భావము. 'హంసస్య యోషిద్వరటా స్తారసస్యతు లక్ష్మణా' అ.) మానసజయ మహనీయంబు = మనోజయముచేత గొప్పది, కావునన్, అంత...ధురీణంబై—అంత రున్మీలిత=లోపల వికసించిన, నాళికా ఉపరి=పటక్కమలములకు మీఁదనున్నట్టి, ఇట నాళికా శబ్దము కమలపరము, వికస్వర కమలకర్ణికా = సహస్రారపద్మ కర్ణికాకారమగు చంద్రమండలము నుండి, నిర్నిరోధ=అడ్డులేనట్లుగా, బోధ = ఉద్భవమయిన, మాధురీ = సుధామాధుర్యమునకు, ధురీణంబై=ధురంధరమైయని యర్థము.

'తమోమోచకైరేచకైః పూరకాద్యై స్సముద్దీపితా ధారపీఠ్యబ్జషట్కైః !
హఠల్లంబికారాజ యోగప్రభావా ల్లుఠత్కుండలివ్యక్తముక్తా వకాశాం ।
సహస్రార పద్మస్థితా పారవాదాంసుధామాధురీం సాధురీత్యా పిబద్భిః!'(సాంబభుజంగము.)
(మానస సరోవర జయముచేత గొప్పదియు, లోపల ఉత్పన్నములయిన నాళికలనఁగా నాళములు-తూఁడులు - వానిపయిని వికసించుచున్న తామరల, కర్ణికా = మిద్దెలయొక్క, అడ్డులేని వికాసము యొక్క,మాధురీ=చక్కఁదనమునకు ధురీణమనియుభావము.)రాణించుటకున్ =ఒప్పుటకు,ఉదంచి...దేహాలై—ఉదంచిత=మిక్కిలిబలిసిన, రోమాంచ=గగురుపాటుచేత, కంచుకిత=నిండఁబర్విన, దేహాలై=దేహములుగలవారై, అవ్వారాంగనలు = ఆస్త్రీలు, ముదంబునన్, తత్ అంబుఖేలన ఆయత్త చిత్తాలై=ఆకొలఁకు నీటియందలి క్రీడించుటకు లోనయిన మనస్సులు గలవారై, ముందరి కన్వయము.

సీ. తనయిల్లు దామరకతంపమై మెఱయ సం, పన్నలినాక్షి గాఁగపున్న చోటు
వలరాజు ముజ్జగంబులు గెల్చి దర్పమే, ర్పడ నిజాంకశరంబుగలిడినచోటు
వలిగాలి పన్నగావలిగాహితగరాగ్ని, ఘోరసంజ్వరము వీగడొనినచోటు
తొగకొమ్మదమిగ్రమ్మఁగదగురాజు కరమంటి,యెండకన్నెఱుఁగక యెసఁగుచోటు
తే. నిందుముఖులార యిదిసుఁడీ యిందుఁ గ్రుంకి
మదనుఁబూజింపఁగోర్కులు పొదలు ననుచు
తొడవు లటు వెట్టి వలిపపా వడలుగట్టి
శృంగములు వట్టి నీరాడఁ జేరునపుడు. 155

అ. సంపత్ +సలినాక్షి = సంపత్తున కధిదేవతయైన లక్ష్మి, తనయిల్లు తామరతంపమై మెఱయన్ =తనయిల్లు పుత్రపౌత్రాభివృద్ధి గలదై ప్రకాశించునట్లుగా, కాఁపున్న చోటు=కాఁపురమున్న చోటని యర్థము. అభివృద్ధి పరముగా తామరతంపమనుట లోకోక్తి. (తామర యిల్లు గాఁగలదని భావము. లక్ష్మి కమలాలయగదా.) అర్థద్వ్యయమునకు నభేదాధ్యవసాయము-ఇట 'తనచోటునకు తన

యిల్లు తామరతంపమై మెఱయ' ననుటచే అభివృద్ధి కరత్వము, 'సంప ..గాపున్న' అనుటచే నిశ్చల సంపత్ప్రదత్వమును దెలియుచున్నది. సంపన్నలినాక్షీ శబ్దము సాభిప్రాయము. వలరాజు=మన్మథుఁడు, ముజ్జగంబులు గెల్చి, దర్పమేర్పడఁ = తనగెలిచిన గర్వము తేటపడునట్లుగా, నిజ అంకశరంబులు = (అంకమనఁగా ధ్వజము, శరములనఁగా బాణములు) తన ధ్వజబాణములను, ఇడినచోటని యర్థము-(మన్మథుని ధ్వజములయిన చేఁపలును బాణములయిన తామరలునుగలిగియున్నదనిభావము.) ఇట చోటునకు త్రిభువన జయసాధనాశ్రయత్వము స్ఫురించుచున్నది. వలరాజనుట సాభిప్రాయము. త్రిజగజ్జయమునకు రాజుగదా సమర్థుఁడనుట.

వలిగాలి=చల్లగాలి—మలయ మారుతమనుట, పన్నగఆవలి = మలయాద్రియందలి సర్పముల సమూహములవలన, గాహిత=చొచ్చిన, గరాగ్ని = విషానలముయొక్క, ఘోర = భయంకరమయిన, సంజ్వరమున్ = సంతాపమును, వీడొక్కనిచోటు = పోఁగొట్టుకొన్న స్థలమని యర్థము - పాము గాలినాహారించునది. మలయపర్వతమున చందన వృక్షములు పెక్కులు. అందుఁ బెనఁచుకొనియుండు పాముల యూర్పుల విషపునిప్పుచే నటనుండి వచ్చుగాలి క్రాఁగియుండును గనుక నిందలి జలముల చలువతగిలి యాక్రాఁగిన వేఁడిమి పోవుచున్నదని యర్థము. చల్లని జలములు గలదని భావము. ఇందు చోటునకు ఉపద్రవ నివర్తకత్వము స్ఫురించుచున్నది. తొగకొమ్మ=కుముదినీకాంత, తమిగ్రమ్మన్ = తమకము ముంచుకొనఁగా, తగురాజు కరమంటి=తగిన రాజుయొక్క పాణిగ్రహణము వడసి, ఎండ కన్నెఱుఁగక=కష్టలేశమును దెలియక, ఎసఁగుచోటు = మిక్కిలి గోముగాఁ బెరుఁగుటకు 'ఎండక న్నెఱుఁగక' యనుట. 'ఎండకన్నెఱుఁగని యింద్రుని యిల్లాలు పలుపంచలను బాటుపడియె నేఁడు' (భాగ.) 'ఎండకన్నున వానకన్ను నెఱుఁగని'భారతము. (తమిగ్రమ్మన్=రాత్రికాఁగానే,తగురాజు కరమంటి=యుక్తుఁడయిన చంద్రునియొక్క కిరణస్పర్శము గలదై, ఎండకన్నెఱుఁగక = సూర్యుని గుర్తెఱుఁగక యున్నదనిభావము.)-ఇట చోటునకు 'తగురాజు కరమంటి' అనుటచే శుభహేతుత్వమును'ఎండకన్నెఱుఁగకయెసఁగు'ననుటచే సుఖసంపాదకత్వమును స్ఫురించెడిని. ఇందు ముఖులార= ఓచెలులారా, ఇదిసుమీ=ఈపయిని చెప్పఁబడిన గుణములు గలదిచుఁడీ,ఇది.ఇందున్ క్రుంకి,మదనున్ = మన్మథుని, పూజింపన్, కోర్కెలు, పొదలు = సిద్ధించునని ఒకరికొకరు చెప్పికొనుచు, తొడవులు= సొమ్ములు, అటుపెట్టి, వలిపపావడలు = సన్ననిపావడలు, కట్టి, శృంగములు వట్టి = చిమ్మనగ్రోవులు చేతఁబట్టుకొని, నీరాడన్ = జలక్రీడ సలుపుటకు, చేరునపుడు. అలం. 'తొగకొమ్మ' రూపకము. తక్కినచో అతిశయోక్తి రెంటికిని సంకరము. కావ్యలింగమును.

మ. కరముల మూఁపు లూఁదుకొని కే కన్నెలు చన్నులబంటి నొండొరుల్
బరిగొని నిల్వఁ దత్పరిధిఁ గ్రాంశుదృగంశు కలాపపూరితాం
తరమయి పొల్చె భావభవగ్రైవతభావిత హేమకుంభసం
భరితమృణాళమండలితకేపద్మమయప్లవమండలం బనన్. 156

అ. కన్నెలు, కరములన్ = తమచేతులచేత, మూఁపులు ఱోఁదుకొని=ఒక రొకరిబుజములు పట్టుకొని, చన్నులబంటిన్ = చన్నులపఱుకయిన నీటియందు, ఒండొరుల్ = ఒకరినొకరు, బరిగొని నిల్వన్ =చుట్టురాఁదిరిగి నిలువఁగా, తత్పరిధి = ఆకన్నెలయొక్క పరివేషాకారమయిన మండలము, క్రాంశు...తరము—క్రాంశు = పొడుచయిన, దృక్ అంశుకలాప = కంటిమెఱుంగుల సమూహము చేత, పూరిత=నిండింపఁబడిన, అంతరమై = నడిమి ప్రదేశముగలదై, భావ...మండలంబు—భావభవ

దైవత=మన్మథుఁడనెడి దేవతకొఱకు, భావిత=కల్పింపఁబడిన, హేమకుంభ=బంగారు కుండలచేత, సంభరిత=చక్కఁగా భరింపఁ బడినదియు - కుండలు నీటముంచి దానిపయిని తెప్పలను దేలునట్లు పన్నుట యిట ననుసంధించునది. మృణాల మండలిత = తామరతూఁడులచే మండలాకారముగా చేయఁబడినదియు, పద్మమయ = తామరపువ్వులచేత నయినదియు, అగు, ప్లవమండలంబు= తెప్ప యొక్క వలయమో, అనక, పొల్చెక = ప్రకాశించెను.

కుచములకును సువర్ణ కుంభములకును, భుజములకును మృణాలములకును, నడుమ ప్రసరించు నేత్రకాంతికిని తామరల తెప్పకును సాదృశ్యము. నీటికుండలు వైచి చుట్టును మండలాకారముగా ప్రాళ్ళచే తెప్పగట్టుట ప్రకటము. దేవతలకు ప్లవోత్సవమున నిట్లు తెప్పగట్టుదురు గాన మన్మథదేవత కిది తెప్పగా ననుసంధానము. అత్యంతము మన్మథోద్దీపక మగునని భావము. అలం. ఉత్ప్రేక్ష.

చ. నెలఁతలు బంతిగట్టుకొని కేనీ రెగఁజల్లఁ దదీయపుంజులాం
జలికలితోదకం బెగయు కేజాడ నుతింపఁగ నయ్యెఁ దత్కుచాం
చలజఘనాభిఘాతములు కేసైఁపక ప్రోయుచుఁ బద్మయుక్త మై
కొలను సరోజబాంధవునకేకుఁ మొఱవెట్టఁగ నేఁగునైవడిన్. 157

అ. నెలఁతలు, బంతిగట్టుకొని = చుట్టు వరుసగా బంతికొని, నీరు, ఎగఁజల్లఁ; తదీయ... తోదకంబు=వారల సొగసయిన దోసెళ్లయందు ఒప్పుచున్న నీరు, ఎగయుజాడ=ఎగసెడు విధము, తత్...ఘాతములు=ఆస్త్రీల చను మొనలయొక్కయు కటిపురో భాగములయొక్కయు తాఁకుడు దెబ్బలను, సైఁచక = సహింపలేక, ప్రోయుచుఁ, కొలను, సరోజబాంధవునకుఁ = తామరల కాప్తుఁడయిన సూర్యునకు, మొఱవెట్టఁగఁ, ఏఁగునైవడిఁ =పోవువిధమున, నుతింపఁగనయ్యెఁ = పొగడం దగియుండెను. సరోజబాంధవ శబ్దము సాభిప్రాయము.

స్త్రీల దోసిళ్లతోఁగూడ సరోవరజలము పైకెగయుట తామరలతోఁగూడినసరస్సు పైకి పోవుటగా నుత్ప్రేక్షితము. సరోవరము సరోజములతోడఁ గూడుకొని సరోజబాంధవునికి మొఱ పెట్ట పయికి నుద్గమించుటగా నుత్ప్రేక్షితము. బంతిగట్టుకొని చల్లఁబడిన నీరవ్వారి యగుటచే సరోవరమనియు, బంతులు గొన్నవారి దోసిళ్లు పెక్కులగుటచే తామరలతోడి కూటమియు వర్ణింప నుపయుక్తము లయినవి. నీరెగయుధ్వని సరోవరపు మొఱచప్పుడుగాఁ దెలియునది.

చ. చిగురుంజిమ్మనఁగ్రోవిలో నొకతె రాకేజీవాసవం బుంచి పై
నిగిడింపఁ గమకింప నొక్కనవలా కే నెమ్మోము వే ద్రిప్పిన
జ్జగజంపై నెఱిగుంపు గప్పుకొనియె కే నద్దత్తి క్షి ప్త మాధ్వీరసం
బు గొనం బంచినచంచరీక పృతనాకేపుంజంబు చండంబునన్. 158

అ. ఒకతె, చిగురుం జిమ్మనఁ గ్రోవిలో=చిగురుటాకులచేఁ జేయఁబడిన చిమ్మనగొట్టములో, రాజీవాసవము=తామర పూఁదేనెను, ఉంచి=పోసి, పైనిగిడింపఁ = పైని చిమ్మటకు, గమకింపఁ, ఒకనవలా=ఒకస్త్రీ, నెమ్మోముఁ - వే, ద్రిప్పినఁ =శీఘ్రముగా అవతలికి ద్రిప్పుకొనఁగా, జగజంపై= మేలయిన జాలరువలె, లేక 'జంపు కురులతోడ'నని యిలాదేవీయమునంబోలె మేలయిన నిడివిగలదై నెఱిగుంపు= వెండ్రుకలసమూహము, కప్పుకొనియెఁ = మొగమును గ్రమ్ముకొనెను—అనఁగా ముఖము ద్రిప్పఁగానే కొప్పువీడి వెండ్రుకలు మొగముపైఁ గ్రమ్మెననుట. తత్ =ఆ మొదటిదాని చేత, క్షిప్త= చిమ్మఁబడిన, మాధ్వీరసంబు=పూఁదేనెను, కొనఁ =హరించుకొనుటకు, పంచిన=పంపఁబడిన, చంచరీక

పృతనా పుంజంబు చందంబునక్ =తుమ్మెదల దండుగుంపులో యనునట్లుగా కప్పుకొనెనని సంబంధము. 'నెఱిగుంపు సొంపునెఱిపె' నని సోమకవిపాఠము, కొప్పువీడి వెండ్రుకలు పఱిపండ్రేనెననుట. నెఱిగుంపు గప్పుకొనుట మొగమును వేఱ్రిప్పుటచేత. జగజంపైన నెఱిగుంపుగాన చంచరీక పృతనా పుంజంబుపలె నుండుట. 'పృతనా' - తన్నుఁగాచుటకు దండుపన్నినట్లున్నదనుట. తుమ్మెదలు పూఁదేనె క్రోలునవిగాన మఱియొకతె చిమ్మెతామరపూఁదేనెను కొనుటకు తుమ్మెదల గుంపులను జెప్పినాఁడు. అలం. ఉత్ప్రేక్ష. ఉపమాధ్వనియు.

ఉ. కొందఱుమందగామినులకోమలపాణితలంబు లొక్క యిం
దిందిర నీలవేణి తెలిగ్రనెమ్మొగ మంబుల ముంచునొప్పు నె
న్నందగుఁ దావుబల్మి నలిగ్రనమ్ములు దొమ్ములు గూడి క్రమ్మ పూ
ర్ణేందుని మున్నుగొన్నరుచుగ్రలిమ్మని నీటికిఁ దాల్చుఁగై వడిన్. 159

అ. కొందఱుమందగామినుల, కోమ...బులు=మృదువులయిన యఱిచేతులు, ఒక్క యిందిందిర నీలవేణి=తుమ్మెదలవలె నల్లనిజడగల యొకతె యొక్క, తెలినెమ్మొగము = తేటగల చక్కని ముఖమును, అంబులన్ =నీళ్లయందు, ముంచునొప్పు = ముంచుచున్న సొగసు, తావుబల్మిన్ = స్థాన బలముచేత, నలినమ్ములు = తామరలు, దొమ్ములుగూడి = దొమ్మిచేసి, క్రమ్మ=చుట్టుకొని, పూర్ణేందునిన్ = నిండుచందురుని - ముఖచంద్రుననుట. మున్నుగొన్నరుచులు=మునుపుతీసికొన్న కాంతులను—అనఁగా రాత్రిహరించిన మాయొక్క శోభలను, ఇమ్మని, నీటికిఁదార్చు కైవడిన్ =నీటిలోఁ బడలాగుచున్నదో యన్నట్లుగా, ఎన్నందగును.

ఇట స్త్రీల అఱిచేతులకును తామరలకును, మఱియొక్కతి ముఖమునకును పూర్ణచంద్రునకును ఉపమానోపమేయ భావము. బలవంతుఁడొకఁడుచేసిన యపరాధమును బలహీనులు పెక్కండ్రు తీర్పఁజూచి తఱిచేచి తమ పట్టునకు వాఁడురాఁగా గుంపులుచుట్టుకొని వానిని గ్రమ్మి తమ పట్టునకు లాగుట ప్రకటము. అలం. ఉత్ప్రేక్ష సమాసోక్తి, ఉపమాధ్వనియును.

ఉ. బంగరుకొమ్మ పూని యొకగ్రప్రౌఢ రయంబున నీరుచల్ల ము
గ్ధాంగన యోర్తు పక్త్రికిరగ్రణాప్తి గరంగెడుచంద్రకాంతపుగ్
శృంగము పూని దాని గెలిగ్రచ్చె వెస నక్షయకాండలబ్ధి ను
ద్భాంగరె రాజరత్నపరిగ్రపూర్ణ బలంబున నెట్టివారలున్. 160

అ. ఒకప్రౌఢ=ఒకప్రౌఢయగు స్త్రీ, బంగరుకొమ్మ=బంగారపు చిమ్మనగ్రోవి,పూని,రయంబునగ్ =వేగముగా నీరుచల్లగ్, ముగ్ధాంగన ఓర్తు=ఒక ముద్దరాలు, పక్త్రికిరణాప్తిగ్ = మొగము యొక్క మెఱుంగులను బొందుటచేత, కరంగెడు, చంద్రకాంతపుగ్ శృంగము=చంద్రకాంత మణిచేరచింపఁబడిన చిమ్మనగ్రోవి, [ప్రసిద్ధచంద్రకిరణములకే కాక ప్రమదాముఖచంద్ర కిరణములకుచంద్రకాంతపుఁదాలు గరంగుట 'నిజవదనచంద్రచంద్రికావృత ప్రతీరచంద్రకాంతజాతనూతనస్రోతో భరంబులయుబ్బునకు' (3 ఆ 61వ 3. పద్య) ననియున్నది.] పూని, దానిని, గెలిచెను. ఇట పక్త్రిమందుఁ జంద్రభ్రాంతిని జెప్పవలయును. ఎట్టివారలుగ్ =ఎటువంటి వారైనను-అనఁగా ఎంతప్రౌఢతచాలని వారైనను, రాజరత్న పరిపూర్ణ బలంబునగ్ =రాజశ్రేష్ఠునియొక్క నిండు బలిమిచేత,అక్షయకాండలబ్ధిగ్ =తఱుఁగని బాణముల దొరకుటచేత, వెసగ్, ఉద్భాంగరె=ఉత్సాహమును బొందరాయేమి

యని యర్థము—రాజనఁగా చంద్రుఁడు, రాజరత్నము = చంద్రకాంతమణి, దానియొక్క పరిపూర్ణ బలము చేతనైన, అక్షయకాండలబ్ధిక్ =అక్షయమయిన జలలాభము చేతనుప్పొంగదాయని భావము.

'చంద్రకాంతపుక్ శృంగము' అనుచో పరుష సరళములు పరము లగునపుడు పుంపులకు నుగాగమము వచ్చుననియుండఁగా నిట్టిరములు పరము లగునపుడును నది చూపట్టుచున్నది. ఇట్లు 'పూర్వపున్నకుక్ప' (నరసభూ) మొదలగు నిటీవలి కవులప్రయోగములందే కాని కవిత్రయ ప్రయోగములఁ గనుపట్టవు. 'సమాసేషు నమ్వోక్తః' అను శబ్దానుశాసన సూత్రమందలి సమాసేషు అనెడు బహువచనముచేతఁ బుంప్వాది వికారమునకంటెఁ బరంబుగ నుగాగమము వచ్చునని గ్రహింప వచ్చును. 'కరంగు కురంగభృన్మణీశృంగ' మనిసోమకవి పాఠమున నీదోషము కలుగదు. బంగరు కొమ్ముపూని నీరుచల్లినది ప్రౌఢయయ్యును, చంద్రకాంతపు కొమ్మునఁ జల్లుటచే ముగ్ధదానిని జయించెను. ఏలన తన ముఖచంద్రునిచే నాకొమ్ము కరంగుటవలన జలమవ్వారిగాఁ గలుగుటచే, దానికంటెఁ దానెక్కుడునీరు చిమ్మఁజాలి గెలుపునొందెను. అలం. సమాధియు శ్లేషమూలకమగు నర్థాంతర న్యాసమును. ముగ్ధయయ్యు గెలుచుటచే విషమమును.

ఉ. హాసవిలాస చంద్రికల కబ్జిని మోము ముడుంచు దీని కు
ద్భాసిరమావలేపము గదా యని యొర్తు దశప్రకాండముల్
గాసిలఁజేసి కైకొనియెఁగర్ణికఁ దత్కమలాధివాస సిం
హాసనముక్ హరించి నిజహస్తగతంబుగఁ జేయుచాడ్పునన్. 161

అ. ఓర్తు=ఒకస్త్రీ, అబ్జిని=తామరతీఁగ, హాసవిలాస చంద్రికలకుక్ = నానవ్వులనెడు విలాసపు వెన్నెలలకు - వెన్నెలలవంటి నావిలాసపు నవ్వులకనుట, మోము ముడుంచుక్ = మొగము ముడుఁచు కొనుచున్నది—అనఁగా చూపోపఁ జాలకున్నది యనుట. ముఖచంద్రకాంతికి తామర మొగుడు ననిభావము. దీనికిక్ =ఈతామరకు, ఉద్భాసిరమా అవలేపము=మిక్కిలి ప్రకాశించుచున్న సంపదయొక్క గర్వము గదాయని యర్థము (తామరలక్ష్మికి స్థానమనిభావము.) దశప్రకాండముల్ → (దశమనఁగా దండును తొకును) శ్రేష్ఠములయిన తొకులనెడు సేనాసమూహములను, గాసిలక్ చేసి= గాసిపెట్టి,తత్ ...హాసనముక్ =ఆలక్ష్మికి వాసమయిన సింహాసనమును,హరించి=తీసికొని,నిజహస్త... చాడ్పునక్ =తనచేతికిదొరకినది చేసికొన్నట్లుగా,కర్ణికక్ =అందలిమిద్దెను,కైకొనియెక్ =తీసికొనెను.

తన్నుఁజూచి చూపోపని పగవాని సంపద్గర్వమును హరించుటకై వానిపైదండెత్తి వానిసేనల చీకాకుపఱిచి, రాజ్యమూలమగు వాని సింహాసనమును హరించుట ప్రకటము. ఇట శత్రువు తామర తీఁగ, వానిసేనలు తొకులు, దానిలోని మిద్దె లక్ష్మిసింహాసనము. స్త్రీముఖచంద్రికకుఁ దామర మొగుడు ననియు, ఒకతి యొక తామరపూవునందు తొకులు నలియఁగా దుద్దుచేతఁ గిల్లెననియు తాత్పర్యము. దీనిచే దానిసహజముకుళమును చూపోపమిచేత మూతి ముడుఁచుకొనుటగాను కాఁబట్టి దాని దుద్దును గిల్లుట దాని సంపత్సింహాసనమును హరించుటగాను నుత్ప్రేక్షించినాఁడు. 'హాస...కైకొనియెక్' ఉత్ప్రేక్ష శ్లేషానుప్రాణితము. 'తత్క...చాడ్పునక్' ఉత్ప్రేక్ష. సమాసోక్తియు.

శా. ఓలంబాలక యోల యోల యననో కలో లంచు మేలంబునక్
రోలంబాలక యోర్తు గ్రుంకి బిసవల్లుల్ దున్మి తూఁటాడి కెం
గేలం బట్టి తటాలునక్ నెగసె నక్షీణాంబునాథాంబుజా
క్షీలోకంబు జయించి వారలయశఃశ్రీఁదెచ్చుచందంబునన్. 162

అ. రోలంబాలక = తుమ్మెదలవంటి ముంగురులుగలది 'ఇంవిందిరశ్చంచరీకో రోలంబోబంభ రో2పిచ'అ. అగు, ఓర్తు, మఱొకదానిని, ఓలంబాలక = ప్రేలుచున్న ముంగురులుగల ఓచెలియా! (ఓలోలాంబక = బెళుకుగన్నులు గలదానాయనిపాఠాంతరమున నర్థము.) ఓలఓలయనక = మీఁద నీరుచల్లుచు ఓలఓలయని చెప్పఁగా, మఱియొకటి, మేలంబునక = కోడిగముచేత, ఓలోలంచు = ఓలఓలయని మాటుపలుకును, క్రుంకి=నీటిలోమునిఁగి, బిసవల్లుల్ = తామరతూండ్లను, తున్మితూఁటూడి, కెంగేలంబట్టి, తటాలునక, నెగసెను. నెగయుధాతువు 'నీరిలోననుండి నెగయుదెంచె'నని నకారాదియుఁ గలదు. అక్షీణ...లోకంబుక —అక్షీణ=కొఱవడని, అంబునాథ=జలాధినాథుఁడయిన వరుణునియొక్క, అంబుజాక్షీ లోకంబుక =స్త్రీసమూహమును, జయించి=సౌందర్యముచేత గెలిచి, వారలయశశ్శ్రీక = వారియొక్క కీర్తిసంపత్తిని, తెచ్చు చందంబునక = తీసికొనివచ్చునట్లుగా, తటాలున నెగసెనని సంబంధము.

నీటిలోని బిసవల్లులను, నీటిదేవతయగు వరుణుని స్త్రీల యశశ్శ్రీగా నుత్ప్రేక్షి. ఇట రెండవ పాదమున నహోబలపతి 'రోలంబాలక యోర్తుగ్రుంకి బిసవల్లుల్' అనుపాఠమును గ్రహించెను. ఈపాఠమున రేఫమునకు లకార విశ్రమముచెల్లదుగాన సమంజసముగాదనియు'లోలంబాలక' లోపలంబములయిన అలకలు గలదియనియు నప్పకవి. ఇందుల కహోబలపతి రేఫలకారముల కభేదము గనుక విశ్రమము చెల్లుననియు నిది తెలియక యప్పకవి విశ్రమము చెల్లదన్నాఁడనియు 'రాయంచ గాళ్లఁ దొలకయముగ్నె' మొదలయిన యీకవి ప్రయోగములు సాధువులై యున్నవనియు వ్రాసెను. కాని, "తవులుటకు తొలుటయని వక్రతమము వచ్చుటకాకరమేమో తెలియఁ జేయఁడయ్యె. 'అయిగ వుగాదేశాస్తుక్రమేణసర్వత్ర వక్రతమయోర్వా' అనుసూత్రము స్వభావసిద్ధములయిన వక్రతమములకు అయి, అవు, అనెడు ఆదేశములు వికల్పముగా వచ్చునని యున్నదిగాని వ్యస్తపర్ణములకు వక్రతమాదేశము విధింపదు. మఱియు 'కలహంసకాళ్ల దవులకయముగ్నె'యని పాఠభేదము నున్నది. రేఫలకారములకు విశ్రమము భారతాది గ్రంథములం దెక్కడను గానరాదు. కాన లోలంబాలకయనెడు పాఠమే సాధువును గవిహృదయమునని తోఁచెడి" నని విద్వజ్జనరంజనీవ్యాఖ్యాతయగు సోమకవియు వ్రాసెను కాని 'తవులు' నకు 'తొలు' అని 'నుస్థిరు నిను మావిభుం డనుమతిక వెనుదొలెద మాదరంబునక' (రాఘ. 3. ఆ) ఇత్యాదిప్రయోగములంగలదు. రేఫలకారములకు యతి 'భా,రము నంబుచ్చుచు వర్ధమానవిరహగ్లానిక మదిం గుందుచున్' (శకుంతలాపరిణయము) అని పెక్కుచోట్లఁ గలవు.

సీ. కేలఁ దమ్మిఘటించి కపాలమున్నీటిలోఁ, బొడమిన జవరాలిఁ కబోలె నొకతె
యమలవ్యణాళనాకళాక్షసూత్రముఁ బాణిఁ,గీలించి యజురాణిఁకబోలె నొకతె
వెలిదమ్మిజేకు వేకనలి నంట లేనెల, పువ్వుఁ దాల్చుభవానిఁ కబోలె నొకతె
కలువపుప్పొడి రాల్చికాయజాస్త్రముల తు,ప్పులుడుల్చుకరతిదేవిఁబోలె నొకతె
తే. సారకాసార సాగర కజనితజలజ, కుండమాధ్వీసుధాధారఁ కగ్రోలఁదివురు
ప్రబలరోలంబమాలికాకరాహఁబఱిపి,దంభనారాయణి యనంగఁకదనరెనొకతె.

అ. ఒకతె, కేలక, తమ్మిఘటించి, పాలము...జపరాలిక =లక్ష్మిని, పోలెను. లక్ష్మి కమలహస్తగనుక నామెను బోలుట. మఱియొకతె, అమల...సూత్రమునక =అచ్చమయిన తామరతూఁటి కాఁడయనెడు పటికపుపూసల జపమాలికను, పాణిక కీలించి=చేతఁబట్టి, అజురాణిక =సరస్వతిని, పోలెను. సరస్వతి యక్షమాలికాధర. మఱియొకతె, వెలిదమ్మిజేకు= తెల్లదామరపూజేకు, వేనలిక = కొప్పునందు, అంటక = అంటుకొనఁగా, లే...భవానిక = లేఁత చంద్రుఁడను పువ్వుధరించిన

పార్వతిని, పోలెను. ఒకతె, కలువ ..రాల్చి, కాయజాస్త్రముల తుప్పలు = మన్మథ బాణముల యొక్క తుప్పను, దుల్చురతిదేవిని, బోలెను.

ఒకతె, సార...ధారక —సార = శ్రేష్ఠమయిన, కాసార=కొలఁకు అనెడి, సాగర=సము ద్రమువలన, జనిత=పుట్టిన, జలజకుండ = తామరయనెడు కలశమందలి, మాధ్వీ=పూఁదేనెయనెడు, సుధాధార=అమృతపుధారను, క్రోలక, తివురు=యత్నించుచున్న, ప్రలంబ...రాహుక =బలకంట మయిన తుమ్మెదల చాలనెడి రాహుగ్రహమును, పఱపి=వెడలఁగొట్టి,దంభ నారాయణియనంగక = కపటవిష్ణువు (అమృతము పంచిపెట్టునపుడు రాక్షసులను వంచింప నారాయణుఁడయిన మోహిని) అనునట్లుగా, ఒప్పెను. సముద్రమునఁ బుట్టిన యమృతకలశమును దేవతలకుఁ బంచునపుడు రాహువు దేవతారూపమున నమృతము ద్రావ నుంకింపఁగా మోహినీ రూపుఁడయిన విష్ణువు వానిని జక్రమున ఖండించుట యిట ననుసంధించునది. అలం. ఉపమ.

ఉ. ఆటకొలంకునం గరఁగి కే యంబుజగంధులగంధసారముల్
గాటుకయుక్త హరిద్రయును కే గానఁగనయ్యె నితాంతధన్య ల
జ్జోటులు మున్నువేళఁ బరికశుద్ధసితాసిత నిర్ఝరంబు ల
న్నీటఁ బిశంగవర్ణ తటికానీమణితోఁ దలచూపెనో యనన్. 164

అ. అంబుజ...సారముల్=ఆపడఁతుల చందనములు, ('గంధసారో మలయజః అ.) కాటు కయుక, హరిద్రయును = పసపును, ఆటకొలంకునక కరఁగి, నితాంతధన్యలు=మిక్కిలియుపుణ్య వతులు, ('తీవై)కాంతనితాంతా నిగాఢ బాధదృఢానిచ' అ.) అజ్జోటులు=ఆస్త్రీలు, మున్నువేళక, పరిశుద్ధసిత అసిత నిర్ఝరంబులు=అచ్చములయిన, (గంగాయమునల) తెల్లనినల్లని ప్రవాహములు,అన్నీ టక =ఆకొలఁకునీటియందు,పిశంగవర్ణ తటినీమణితోక =పచ్చనివన్నెగలనదితోడ-(అనఁగాసరస్వతి తోడ. 'సరస్వతీరజోరూపాతమోరూపాకళిందజా। సత్త్వరూపాచ గంగాత్రత్రితయం బ్రహ్మనిర్దు ణమ్'అని యున్నది. సరస్వతి పిశంగవర్ణయని తెలియునది.) తలచూపెనోయనక, కానఁగనయ్యెను.

ఆపడఁతులు జలకమాఁడునపుడు వారిమేననుండి కరఁగిన చందనము, కాటుకయు, పసపును, గంగయు యమునయు సరస్వతియుఁగా నుత్ప్రేక్షు. ఈపవిత్రనదులు పొడసూపనేల? ఆపడఁతులు నితాంతధన్యలు కనుక కావ్యలింగమును.

తే. కొలన నీరీతి నీరాడి కే కొప్పు లంబు, రాశి నిర్గతవార్షి కాభ్రములఁ బోల
నాత్మనిరసనభీతి నాకర్ధాంబరములు, తనులతల నంటఁబెనఁగఁగ దత్తటముఁ జేరి.

అ. ఈరీతిక, కొలన, నీరాడి, కొప్పులు, అంబు...భ్రములక = సముద్రమునుండి బయలు వెడలుచున్న వర్షాకాలపు మేఘములను, పోలక. ఆర్ద్ర అంబరములు=తడిసినపావడలు, ఆత్మనిరస నభీతిక =తమ్ము దిగవిడుతురను భయముచేత, తనులతలక =తీఁగలవంటి దేహములను, అంటుక పెనఁగక =గట్టిగా పెనఁచుకొనఁగా, తత్తటముక =ఆకొలనిగట్టును, చేరి, మీఁదికన్వయము.

కొప్పులు వార్షికాభ్రములనుట నలుపును పఱపును బట్టి. నీటఁదడిసి లేచినవి గాన, సముద్ర నిర్గతములయిన వార్షికాభ్రము లనుట. అంటఁ బెనఁగుటకు తనువును లతయనుట మిక్కిలి యుప కారకము. అలం. ఉపమయు, ఉత్ప్రేక్షయు.

ఉ. కామిను లన్నగాత్మజకుఁ కే గల్పకభూరుహ దత్తకోమల
క్షౌమముఁ గట్టనిచ్చి యలకేకల్ దడియార్చి విరుల్ ఘటించి ము

క్తామణిభూషణంబు లిడి గంద మలంది వెలందియూనతిం
దాము నలంకృతాంగులయి దర్పకరాడ్భజనా దరంబునన్. 166

అ. కామినులు, అన్నగాత్మజకున్=ఆగిరికకు, కల్పక...క్షౌమము=కల్పవృక్షముచేత నియ్యఁ బడిన మృదువయిన పట్టువలువను కట్టనిచ్చి,'క్షౌమందుకూలే స్యాదతసీకుసుమేపిచ' (విశ్వప్రకాశము) అలకల్, తడియార్చి, విరుల్, ఘటించి = తుఱిమి, ముక్తామణి భూషణంబులు=ముత్తెపుసొమ్ములు, వెలందియూనతిం=గిరికపంపున, తాము, అలంకృతాంగులు=అలంకరించుకొన్న దేహములు గలవారు. దర్పకరాట్ భజన ఆదరంబునన్=మన్మథ మహారాజును భజించుటయందలి ప్రీతిచేత, మీఁదికన్వ యము. ఇట నాయికకు వస్త్రమాల్యాభరణచందనములను చతుర్విధాలంకారములు దెలియునది. చెలులు నలంకరించుకొనిరి. ఏల, మహారాజు నేపకు నలంకరించుకొనక తీఱదు, ఆరాజెవఁడు? మన్మథుఁడు.

సీ. నారంగములు వాసకనారంగములు, గొన్నియళినాదమంత్రముల్ గదెలుపుచోటఁ
దిలకంబు లవనీజతిలకంబు లవిగొన్ని, ప్రసవాసవార్ఘ్యంబుగలొసఁగుచోటఁ
గాంచనంబులు వనైకాంచనంబులుగొన్ని, కళికాప్రదీపముల్ గనిలుపుచోట
సహకారములు చైత్రసహకారములు గొన్ని,తలిరాకుటారతుల్ గదాల్చుచోట

తే. ముప్పిరిఁబెనఁగి ద్రాక్షలుగప్పికొనిన, గొప్పక ప్రంపుటనఁటులచప్పరాల
నొప్ప రాలినకప్పురాగలుప్పరాలఁ, బెనఁచి వలిగాడ్పు ధూపమగర్పించుచోట.

అ. వాసనారంగములు = తావులకు స్థానములు, నారంగములు = నారింజచెట్లు, అళినాద మంత్రముల్=తుమ్మెదలఝుంకారముల నెడు మంత్రములు, తెలుపుచోట్ట=చెప్పుచుండెడునట్టిచోట, అవనీజ తిలకంబులు=వృక్షశ్రేష్ఠములు,తిలకములు=బొట్టుగుచెట్లు,ప్రసవ ఆసవ అర్ఘ్యంబులు=పూఁదేనె అనెడి అర్ఘ్యములు, వనైకాంచనంబులు=వనమునకు ముఖ్యముగా చెలువుగూర్చునవి, కాంచనంబులు= సంపెంగచెట్లు, కళికాప్రదీపముల్=మొగ్గలనెడు దీపములు,చైత్రసహకారములు=వసంతునికిఁ దోడు పాటయినవి, సహకారములు=తియ్యమామిడి చెట్లు, తలిరాకుటారతుల్=చిగుళ్లనెడి నీరాజనములు.

ద్రాక్షలు, ముప్పిరిక్ పెనంగి = ముప్పేటలుగా పెనఁగొని, కప్పికొనిన=అల్లుకొన్న, గొప్ప కప్రపుంపుటనఁటుల చప్పరాల=పెద్దకర్పూర ఫరఁటి చప్పరములనుండి, ఒప్పక్, రాలిన, కప్పురాలు ఉప్పరాలక్ = ఊర్ధ్వభాగములను, పెనఁచి, వలిగాలి, ధూప మర్పించుచోట్ట = కర్పూరము నెగఁజిమ్ముటయె ధూపమర్పించుటగాఁ జెప్పినాఁడు.

తుమ్మెదలరవళి మంత్రములు. బొట్టుగుచెట్ల పూఁదేనె అర్ఘ్యము. సంపెంగమొగ్గలు దీపములు. మామిడిచిగుళ్లు ఆరతులు. గాలికెగిరిన కర్పూరధూళి ధూపము. మన్మథపూజ నేయఁ దలఁచినారు గావున, అందులకు పలయు మంత్రార్ఘ్య ప్రభృతులిచట స్వతస్సిద్ధములై యున్నవని తాత్పర్యము. అలం. వృత్త్యను ప్రాసము. అతిశయోక్తియు.

ఉ. గొజ్జెఁగమంచునం గలపి కూర్చినపుప్పొడి తిన్నెమీఁద లా
మజ్జక కాయమానలస మానవిమానముక్రింద నొక్క పూ
సెజ్జ ఘటించి యం దొకకుశేశయకర్ణిక నిల్పియందు సం
పజ్జలజేక్షణాసుతునిభావము గ్రావి కురంగనాభికన్. 168

అ. గొజ్జెఁగమంచునఁ=గొజ్జంగపువ్వులమోఁదనుండి కురిసిన మంచుచేత - పన్నీరుచేతననుట, కలపి...మోఁదఁ, లామజ్జక...క్రిందఁ - లామజ్జక=వట్టివేళ్ళయొక్క, 'అభయం నళదం సేవ్య మమృతాశం జలాశయమ్, లామజ్జకం లఘులయ మవదాహేష్టకాపథే' అ. కాయమాన=పందిటి యందు, లసమాన=ఒప్పుచున్న, విమానముక్రిందఁ=పువ్వుచప్పరము క్రింద, ఒకఁ, పూసెజ్జ=పుష్పశయ్యను, ఘటించి, అందు, ఒక, కుశేశయకర్ణికఁ=తామరమిద్దెను నిలిపి, అందు, సంప... భావము=లక్ష్మీపుత్రుఁడయిన మన్మథుని రూపమును, కురంగనాభికఁ=కస్తూరిచేత, వ్రాసి. కురంగనాభికఁ అను పదము కాకాక్షీన్యాయమున పూర్వమునకును ఉత్తరమునకును నన్వయింపవలెను.

పందిరివేసి యందొక వేదికగట్టి దానిపయిని శిలాలోహాదులందు కొల్చు దేవతరూపు వ్రాసియో చెక్కియో ఆరాధించుట గలదు. ఇట, వట్టివేళ్లపందిరి; పన్నీరుగలపిన పుష్పాడివేదిక; తామరదుద్దు శిల; మన్మథునిభావము దానిపయిని వ్రాయఁబడినది; వ్రాయుటకు మసి కస్తూరి - అని పరికరోత్కర్షము తెలియునది.

తే. అతని వామాంకమునరతికినావహించి,మోల్కిలనుడురాజుబుతురాజుఁగీలుకొల్పి
వ్రకేవల సగంధపవనకోకిలమరాళ, కీరసారంగముల వ్రాసి చేరి చెలులు. 169

అ. చెలులు, రతిఁ=రతిదేవిని, అతని వామాంకమునఁ=ఎడమతొడమీఁద, ఆవహించి=ఆవాహనముచేసి - నిలిపి అనుట, మ్రోలఁ=ముంగల, ఉడురాజుఁ=చంద్రునిని, బుతురాజుఁ=వసంతునిని,కీలుకొల్పి=సంఘటించి, వ్రకేవలఁ=పార్శ్వములందు, సగంధపవన...సారంగములఁ=వాసనతోడి గాలిని - (మలయమారుతమును),కోయిలను,రాయంచను, చిలుకను,తుమ్మెదలను వ్రాసి, చేరి=సన్నిధికిఁ జేరినవారై. మన్మథుని పరిచ్ఛదమును పరివారమును లిఖించుట తెలియునది.

సి. ధ్యానంబు హృదయవా స్తవ్యకుటుంబికి, నావాహనము జగ ద్వ్యాపకునకు
నర్ఘ్యపాద్యములు నా రాయణ ప్రియసూతి, కభిషేక మబ్ధిక న్యాంకశాయి
కలరుదోయిళ్లు పు వ్వులవింటిదొరకు గం,ధము గంధగిరి మరు ద్బాంధవునకు
ధూప మప్రతిమప్ర తాపోష్ణ సురభికి, దీపంబు తిమిరభ యాపహునకు

తే. మధురసఫలోపహారంబు మధుపకీర
పరిజనపరాయణున కంచు భక్తి నొసఁగి
మానమథనాయ మదనాయ మధుసఖాయ
మనసిజాయ నమో నమో యనుచు మ్రొక్కి. 170

అ. హృదయ వాస్తవ్య కుటుంబికిఁ=హృదయమందు కాఁపురమున్న గేస్తునకు, ధ్యానంబు=హృదయమందే యున్నవానిని హృదయమందు నిల్పి ధ్యానముసేయుట స్థితస్థాపనతుల్యము. అనఁగా హృదయమందే యున్నవానిని హృదయమందు నిలుపుటయేమని యాశయము. మోఁదనెల్ల నిట్లే యాశయము గ్రహించునది. జగద్వ్యాపకునకుఁ=జగత్తునెల్లఁ బర్వియున్నవానికి, ఆవాహనము-జగత్తునంత ఆవహించినవానికే ఆవాహనమనుట. 'నారాయణప్రియసూతికిఁ=(నారములనఁగా జలములు. నారములే అయనముగా అనఁగా స్థానముగాఁ గలవాఁడు-నారాయణుఁడు,'ఆపో నారా ఇతి ప్రోక్తా ఆపో వై నరసూనవః । తా యదస్యాయనం పూర్వం తేన నారాయణస్స్మృతః' అని భారతమనుస్మృత్యాదులు) జలములు స్థానముగాఁగల నారాయణునకు గారాబుకొడుకయినవానికి

అర్ఘ్యపాద్యములు=జలముచేత నియ్యఁబడు నర్ఘ్యమును పాద్యమును. అబ్ధికన్యాంకశాయికిన్ =సముద్రుని కూఁతురయిన లక్ష్మీదేవి తొడలపై పవళించువానికి, అభిషేకము=జలాభిషేకము.

పువ్వులవింటి దొరకున్ =పువ్వులే విల్లుగాఁ గలవానికి,అలరుదోయిళ్లు=పుష్పాంజలులు,గంధ... ధవునకున్ =మలయపర్వతపు గాలికి చుట్టమయినవానికి,గంధము=గందము. అప్రతిమ...సురభికిన్ = ఎనలేని మగఁటిమియొక్క వేఁడిమిచేత పరిమళించుచున్నవానికి, ధూపము. ధూపము వేఁడిమియు వాసనావ్యాప్తియు గలది. ప్రతాపమును వేఁడిమియు వ్యాప్తియుఁగలది గాన పోలిక. (సురభిశబ్దము, కేవలప్రతాపపరముగ వ్యాప్తియు, ధూపసాదృశ్యపరముగ వాసనయు నర్థములుగాఁ గలుగుట తెలియునది. లేక ప్రతాపోష్మ యనఁగా ధూపోష్మ.ధూపోష్మచేఁ బరిమళించుచున్న వానికి ధూపమని యర్థము. ధూపజనిత సౌరభ్యముగలవానికి ధూపముచేత నేమిప్రయోజనమని యాశయము.) ప్రథమార్థమున,ఊష్మసౌరభ్యములుగలవానికి ధూపమేల యనుట. తిమిరభయాపహునకున్ =చీఁకటి వలని వెఱపును బోఁగొట్టువానికి, దీపము. కామార్తులకు చీఁకటియును భయమును లేమి ప్రకటము.

మధుప...యణునకున్ —(మధువును ద్రావెడు) తుమ్మెదలును, (పండ్లనే తినెడు) చిలుకలును అనెడు పరిజనమునం దాసక్తుఁడయినవానికి, మధు...హారంబు=తేనెయును బండ్లును గానుక. అంచున్ , భక్తిన్ , ఒసఁగి,మానమథనాయ=స్త్రీపురుషుల ప్రణయకోపములను బోఁగొట్టువాఁడును, మదనాయ=స్త్రీపురుషులను మదింపఁజేయువాఁడును, మధుసఖాయ=వసంతునికి చెలికాఁడయిన వాఁడును, అగు, మనసిజాయ=మనసునందుఁబుట్టినవానికొఱకు, నమో నమః=నమస్కారము నమస్కారము,అనుచున్ ,ద్రొక్కి. 'నమో యనుచు' అనుచోట 'లోపో నమ ఆదిశే విసర్గస్య' అనెడు శబ్దానుశాసనసూత్రముచేత నమయనుచు చెప్పవలసినను 'నమశ్శబ్ద విసర్గస్య లోప ఓత్వ మపీష్యతే' అను నధర్వణవచనమున 'నమోయనుచు' ననియుఁ జెప్పవచ్చును. 'అనుకృతేస్తు వాక్యంతు' అను సూత్రముచే ననుకరణమందు సంస్కృతవాక్యము ప్రయుక్తము.

అర్పింపవలసినవన్నియు నవ్వారిగాఁ గలవానికి నవియవి యర్పించుట 'భక్తి' చేత ననుట. సర్వకామసమృద్ధుఁడు గాన కామితప్రదుఁడగుట సిద్ధమని వ్యంజితము. అలం. సమాలంకారము.

క. కామ కమలాస్త్ర కమలా, కాముకసుత కామనీయ కకనిధీ యనుచుం
గామినులు విన్నవించిరి, కోమల కోకూయమాన కకోకిలఫణితిన్ . 171

అ. కామినులు, కామ=కాముఁడను పేరుఁగలవాఁడా ! కమలాస్త్ర=పద్మము బాణముగాఁ గలవాఁడా ! కమలా...సుత=లక్ష్మీకాముకుఁడయిన విష్ణువుకుమారుఁడా ! కామనీయకనిధీ=చక్కందనమునకు పట్టయినవాఁడా ! అనుచున్ , కోమల...ఫణితిన్ =మృదువైన కుహుకుహు అనెడు ధ్వనిగలుగుచున్న కోయిలలయొక్క పలుకుబడిచేత, విన్నవించిరి.

శా. వాతాందోళితచందనాగరులతా కవ్యాలీఢకేళీవనీ
జాతంబుల్ భవదీయనర్మ గృహముల్ కచైత్రుండు నీబంటు నీ
కేతత్కాననజాతవస్తునిచయం కబే మిచ్చి పూజించుటల్
'శీతాంశో రమృతార్పణ' మ్మను క్రియం కజేకొమ్మ చేతోభవా. 172

అ. చేతోభవా=మనస్సునందు పుట్టెడు మన్మథుఁడా! వాతాం...జాతంబుల్ -వాత=గాలిచేత,ఆందోళిత=ఊచఁబడుచున్న,చందన=శ్రీగంధముయొక్కయు, అగరు=కృష్ణాగరుయొక్కయు, లతా = కొమ్మలతోడ, వ్యాలీఢ = కూడుకొన్న, కేళీవనీ = ఆటతోఁటలయొక్క, జాతంబులు =

సమూహములు, భవ...గృహాముల్=నీయొక్క కేళీగృహములు. (ఇట గాడ్పు సేవకుఁడు, చందనా గరులతలు ఈయ్యేలలు అని వ్యంజితము. అట్టిసేవకుఁ డూఁచుచున్న యిట్టి యీయ్యేలలు గలదుగాన నర్మగృహాములగుట.) చైత్రుండు=వసంతుఁడు, నీబంటు, నీకున్=ఇట్టివాఁడవగు నీకు, ఏత...నివ యంబు=ఈవనమందుపుట్టిన (పుష్పఫలాదులయిన) వస్తువుల సమూహమును, ఏము, ఇచ్చి పూజించుటలు, శీతా...ర్పణమ్మనుక్రియన్=చంద్రునికి అమృతమును సమర్పించునట్టులుగా, తలంచి, చేకొమ్ము. అమృతమయుఁడయిన చంద్రునకు అమృతనివేదనము సేయుట యొక్కుపగానట్లు, మేము సమర్పించు పుష్పఫలాదులు, వనజాతములే నర్మగృహాములుగాను పుష్పఫలాదికరుఁడయిన వసంతుఁడే బంటుగాను గల నీకు నెక్కుపకావు; అయినను, అనుగ్రహించి కైకొమ్మని తాత్పర్యము.

మ. బలవన్మేరుశరాసనంబును బర శ్రీ బ్రహ్మాస్త్రమ్ము గల్గు బ
ల్వలుకానిం దృణమైన చాపమున గా శ్రీ లిం బోవు లేయల్గులం
జల మానించి సగంబు చేసి తవు నా శ్రీ సంకల్పసిద్ధుల్ గొన
బలుమేరున్ నిరసింప లేఁజిగురుఁగొ శ్రీ మ్మఁ జేవ గాకుండునే. 173

అ. బలవ...సనంబును=మిక్కిలి బలువయిన మేరువను విల్లును, పరబ్రహ్మాస్త్రి=పర బ్రహ్మమయిన విష్ణువనెడి అస్త్రమును, కల్గు, బల్వలుకానిన్=మేటివిలుకాఁడయిన శివుని, తృణమయిన చాపమునన్=గడ్డిపోఁచవలె నిస్సారమయిన వింటిచేతను - (చెఱకు తృణవృక్షములలోనిది. 'నడాదయు స్తృణంగర్మ్నచ్ఛ్యమాకప్రముఖా అపి' అ. చెఱకువింటిచేతనని భావము.) గాలింబోవు లేయల్గులన్=గాలికెగిరిపోవు మృదువయిన యమ్ములచేత-(మన్మథుని బాణములు పువ్వులు కనుక గాలి కెగిరిపోవునని భావము.) చలము ఆనించి=చలము కలిగించి, సగంబుచేసితి=చిక్కి సగమగునట్లు చేసితివి-(శివుఁ డర్ధనారీశ్వరుఁడని భావము.) అవు నౌన్=మేలుమేలు, లేఁజిగురుఁగొమ్మన్=లేఁత చిగురుకొమ్మయును, సంకల్పసిద్ధుల్=సిద్ధసంకల్పులు-తలఁచినది అప్పుడే సిద్ధించు మహాత్మ్యముగలవారు, కొనన్=చేకొనఁగా-ఉపయోగింపఁగా ననుట. బలుమేరున్ నిరసింపన్=బలిష్ఠమయిన మేరుపర్వతమును దూలించుటకు, చేవగాకుండునే=సారమయినది గాకపోవునా. తలఁచినది తలఁచినట్లే సిద్ధించునట్టి మహాత్మ్యముగలవారిచేత లేఁతచిగురుఁ గొమ్మయైనను మహామేరువునుగూడ నిరసించునంత చేవగలది యగు ననుట. మన్మథుఁడు సంకల్పసిద్ధుఁడనియు అనఁగా తలంపునఁ బుట్టువాఁడనియు చిగురాకు వానికి కైదువనియు, మేరువు విల్లుగాఁగల శివునిని గెలిచినాఁడనియు భావము.

'లేఁజిగురుఁ గొమ్మన్' ఇట కొమ్మకు సుకారవ్యవధానము లేకయే సముచ్చయ నువర్ణము వచ్చుట 'వెండియున్' 'వెండిన్' 'ఉండియున్' 'ఉండిన్' ఇత్యాదులంబోలెఁ దెలియునది. కొమ్మన్ అనునది సప్తమ్యంతముగా గ్రహింపఁబడునేని, చిగురుగొమ్మయందును జేవ గలుగకుండునా యని యర్థము. చిగురుఁగొమ్మయు చేవగాకుండునా యనుటయేసరసతరము. ఒకటియందు మఱొకటిగల్గుటకంటె ఒకటి మఱొకటియే యగుననుట మఱింత యతిశయము. మఱియు నిందే 'కామనిశితాస్త్రిములు తతోఽమలతరలు, చిగురుకొమ్మలచేవల్' అని ప్రథమాంతముగానే యున్నది. 'అచ్చటఁ బుట్టిన చిగురుఁగొమ్మైనఁ జేవ' అని మనుచరిత్రమందును ప్రథమాంతమేకాన యట్లే యిట పాఠము గృహీతము. అలం. అర్థాంతరన్యాసము శ్లేషోత్థాపితము.

ఉ. కొండఁట విల్లు వేదలల శ్రీ కుండలిరాజఁట నారి యమ్మనం
తుండఁట బైటిపల్లియలు శ్రీ దున్నినవాఁడఁట యొండు రెండు భ

ర్గుం డిది నిండుపౌరుష మొ క్కో యని గెల్వవె ముజ్జగంబు లు
ద్దండత నొక్క తుంటవిలు క్కి దాలిచి యంటినఁ గందుతూపులన్. 174

అ. కొండఁట విల్లు=విల్లు మేరుపర్వత మనుట. వేదలల కుండలిరా జఁట నారి=అల్లెత్రాఁడు వేయితలలుగల ఆదిశేషుఁడఁట. అమ్ము, అనంతుండఁట = విష్ణుమూర్తియఁట. ఇట్టి మహాబలీయము లయిన సాధనములు గల్గియుండియు, భర్గుఁడు=శివుఁడు, ఒండురెండు పైటిపల్లియలు=ఒకటిరెండు-అనఁగా స్వల్పములయిన, చాటులేక బట్టబయట నున్న పల్లెలను - ప్రాకారాది దుర్గస్థిలేని పేల పంపు టూళ్లననుట. తున్నినవాఁడట. (ఒండు రెండు పల్లెలనఁగా అంతరమందున్న త్రిపురములని భావము.) ఇది నిండుపౌరుషమొక్కో = ఇదిపూర్ణమయిన పరాక్రమమా. (శివుఁడర్ధనారీశ్వరుఁడు గనుక పూర్ణమయిన పౌరుషము-అనఁగా పుంస్త్వము-మగతనము-లేనివాఁడని భావము. (పౌరుషం పురుషస్యోక్తం భావే కర్మణి తేజసి' అని; విశ్వము.) అని, ఉద్దండతక్ = ప్రతాపముచేత, ఒక్క తుంటవిలు దాలిచి=ఒక వింటితునుకను దాల్చి-(తుంటయనఁగా చెఱుకుతుంటయనియు), అంటినక్ కందుతూఁపులక్ =చేతఁదాఁకఁగానే కందిపోవు బాణములచేత-(మన్మథుని బాణములు పువ్వులు గనుక చేత నంటఁగానే కందిపోవునని భావము.) ముజ్జగంబులు = మూఁడులోకములను, గెల్వవె = జయింపవా.

కొండ విల్లుగా బలవత్తరములయిన పరికరము లుండియు శివుఁడు బట్టబయలుగానున్న యొకటి రెండు (పట్టణములనుగాదు) పల్లెలను గెలిచినాఁడు. అతని దేమి శక్తి? నీ వొక వింటితునుకను, అంటఁగానే కందిపోవు బాణములను గొని మూఁడులోకములను గెలిచివైచితివి. నీదే శక్తియని యర్థము. శివునకు విల్లు మేరువనియు, నారి శేషుఁడనియు, బాణము విష్ణువనియుఁ ద్రిపురములు దహించెననియు ననుసంధించునది. అలం. విభావనయు, వ్యతిరేకమును.

ఉ. సూనశరాస నీశరము క్కి సొచ్చిన ధాతకు నీ మహోభరం
బానక రౌప్యభూధరగు క్కి హగృహ మీఁగిన శూలికిం ద్వదీ
యానఘశౌర్యశక్తి హృద క్కి యంబున బూను రమావిలాసికిన్
మానదువో రజంబును ద క్కి మంబును సాత్త్వికముం గ్రమంబునన్. 175

అ. సూనశరాస=పువ్వువిల్తుఁడా, నీశరము...ధాతకున్ =నీబాణము నాటిన బ్రహ్మకు నని యర్థము-(మన్మథబాణము తామరగనుకఁ దామరయందుఁ జొచ్చియున్నాఁడని భావము.) నీ మహోభరంబు=నీతేజంపు అతిశయమును, ఆనక=ఆఁగలేక, రౌప్యభూధరగుహాగృహము = వెండి కొండ గుహయనెడు నింటియందు, ఈఁగినశూలికిన్ =దాఁగియున్న శివునకు-(శివుఁడు కైలాసమం దుండునని భావము.భరమనఁగా 'అప్యర్థాతిశయో భరః' అ.) త్వదీ...శక్తిన్ =నీదయిన నిర్దుష్ట మయిన పరాక్రమశక్తిని, హృదయంబున...లాసికిన్ =మనస్సునఁబూనిన విష్ణువునకు - (లక్ష్మీదేవిని వక్షఃస్థలమందు ధరించినాఁడని భావము.'హృదయం మానసోరసోః' అని విశ్వము.లక్ష్మీదేవిని నిగరణముచేసి యనఘశౌర్యశక్తి రూపముచేత నధ్యవసించినాఁడు. ఈ భావార్థమున 'రమావిలాసి'యను పదము సాభిప్రాయము. క్రమంబునన్ =వరుసను, రజంబును=పుప్పొడియు-తామరయందుఁ జొచ్చుటచే పుప్పొడియనుట. (రజోగుణమని భావము.) తమంబును=చీఁకటియు- కైలాసగుహను దాఁగుటచే చీఁకటియనుట-(తమోగుణమని భావము.) సాత్వికమున్ = సాత్త్వికభావము. విలాసమున

కాంతను తొమ్మనఁబూనుటచే స్మరోద్దీపనజనితమగు సాత్త్వికభావములగు కంపస్వేదాదులు తప్పవనుట-(సత్త్వగుణమని భావము.) మానదీవో=మానిపోదుగదా. అనఁగా త్రిమూర్తులను వశము చేసికొన్నాఁడవుగదా యని తాత్పర్యము.

నీ 'శకిరముసొచ్చిన' అనుచో శరమందుఁ జొచ్చినయ నెడు సప్తమ్యర్థమున 'అన్యస్యాఃక్వచి ద్భవేచ్చాన్యా' అను సూత్రముచేత ప్రథమవచ్చినదిగాన రెండర్థములందును బ్రథమాంతమయిన శరమనెడు పదమునకంటెఁ బరంబయిన చకారమునకు సకారము వచ్చినది. 'నీశరముసొచ్చిన ధాతకున్' పర్యాయోక్తము. 'నీమహో...శూలికిన్' ఉత్ప్రేక్ష. 'త్వదీ...విలాసికిన్' పర్యాయోక్తము. 'రమావిలాసి'పరికరము. ఇవన్నియు నంగములు;శ్లేషానుప్రాణితమైన కావ్యలింగము అంగి.

క. మొన యంగనకా కటకట, మొనయం గనకాద్రిధరుఁడె కే ముదిత నుపవనా
తనుపవనాహతి కొసఁగక, తనుపవనా మదన నీయు కే దంచిత కరుణన్. 176

అ. మదన=ఓ మన్మథుండా, మొన=బారుదీరుట-సేనలతో నొడ్డుపన్ని ప్రతిభటించుట. అంగనకా=ఈ యాఁడుచిన్నదానికా. ఇది యేమి గొప్పకార్య మనుట. కటకట=అయ్యయ్యో, మొనయుటకున్=నిన్ను తారసించుటకు, కనకాద్రిధరుఁడె=మేరువు విల్లుగాఁగల శివుఁడాయేమి, ముదితకున్=గిరికను, ఉపవన అతను పవన=ఉద్యానవనమందలి అధికమయిన గాడ్పువొక్క, హతికిన్=తాఁకుడునకు, ఒసఁగక=అప్పగింపక, అనఁగా మలయమారుతమును గాసిపెట్టనీయక, నీ ఉదంచిత కరుణన్=గొప్పదయిన నీదు దయారసముచేత, తనుపవనా=తృప్తినొందునట్లు చేయుమయ్యా-అనఁగా నీదయకుఁ బాత్రురాలిని గావింపుమన్నా యనుట. అలం. యమకము.

సీ. లోకత్రయీరాజయోగ కే త్సేకంబుదెల్పు నీ,పడఁగ నారాయణ కే ప్రథమమూర్తి
రెం డంటఁజేయు నీ కే కాండచాతురికి నా,ద్యనిదర్శనంబు వా కే మార్ధజాని
గాఢనాళీకసం కే గ్రస్తుఁడై నేఁడును, నీడాఁగువాఁడు వా కే ణీవిలాసి
యొక్కత్రొక్కనిచోటుఁకే ద్రొక్కించు నీయాజ్ఞఁ, గడవఁడు పద్మినీకే కాముకుండు

తే. కాంతలననెంత నీయంత కే ఘనునకింక,నళిచికురఁ బ్రోవవయ్య పద్మా కే ఁ గావ
వయ్యశుకవాణిఁగరుణింప కే వయ్యపూర్ణ,చంద్రముఖనేఁచకయ్యయో కే చక్కనయ్య.

అ. ఓ చక్కనయ్య=ఓ సుందరుఁడవయిన మన్మథుఁడా! లోక...పడఁగ—లోకత్రయీ=(లోకమనఁగా పురాణమయినది. ఇందులకు,

'నానీశ్వరం భవితు మర్హతి విశ్వమేత దబ్రహ్మేశ్వరం తు నితరా మయథాప్రమాణమ్,
తల్లోకవేదవిదితేశ్వరవర్జనేన కోయం ప్రభుః కతిచి దీశ్వర మన్య మాహుః.'శివసూక్తిమాల.)

పురాతనములయిన మూఁడువేదములును, జయ=జయించుటయొక్క, ఉత్సేకంబు=ఎగపును, తెల్పు, నీపడగ=ధ్వజము, నారాయణ...మూర్తి=నారాయణుని ప్రథమమూర్తియైన మత్స్యము. (మన్మథునకు చేఁపపడగ యని తెలియునది.) రెండు...తుదికిన్=రెండువస్తువు లొక్కటిగాఁగలిపి కొనునట్లు చేయు నీబాణముల నేర్పునకు, వామార్ధజాని=ఎడమభాగము సగము భార్యగాఁగల సాంబమూర్తియే, ఆద్యనిదర్శనంబు = మొదటిసాక్షి. (ఇట 'ఏకమేవ ద్విధాకర్తుం బవాన స్సన్ని ధన్వినఃమార ఏకో మహాధన్వీ ద్వయ మేకం కరోత్యసౌ' అనుట అనుసంధించునది.

గాఢ...సంగ్రస్తుఁడై-గాఢ=గట్టిగా, నాళీక=(నాళీకమనఁగా బాణమును తామరయును.) బాణమయిన పద్మముచేత, సంగ్రస్తుఁడై=మిక్కిలి గ్రహింపఁబడినవాఁడై, నేఁడును=ఇప్పటికిని, వాణీ

విలాసి=బ్రహ్మ, నీడాఁగువాఁడు=నీచిహ్నముగలవాఁడు (మన్మథునకు బాణము తామరయునియు బ్రహ్మకు పద్మము వాసమనియు ప్రకటము.) నీడాఁగుపోఁడు=నీపంచయందు దాఁగినవాఁడు-నిన్ను శరణుసొచ్చినవాఁడనియు నర్థాంతరము. ఎక్కి...యాజ్ఞ=ఎక్కి క్రొక్కరానిచోట్లనెల్లఁ గాముకులచేతఁ క్రొక్కించునట్టి నీయానతిని, పద్మినీకాముకుఁడు=స్త్రీకాముకుఁడయిన సూర్యుఁడు, కడవఁడు=జవదాఁటఁడు.(సూర్యుఁడు పద్మములకును తామరతీఁగలకు ప్రియుఁడనియు ఎక్కి క్రొక్కరాని యాకాశమునందెక్కి సర్వత్ర కిరణముల నిగిడించుచున్నాఁడనియును భావము.)

కాఁబట్టి, నీయంతఘనునకుఁ, కాంతలనెంత=స్త్రీలనఁగా నెంతమాత్రము, ఇంకఁ, అళి చికురఁ=తుమ్మెదలవంటి కురులుగలదానిని, ప్రోవవయ్య, పద్మాక్షిఁ=తామరలవంటి కన్నులుగల దానిని, కావవయ్య, శుకవాణిఁ=చిలుక పలుకులవంటి పలుకులదానిని, కరుణింపవయ్య, పూర్ణ చంద్రముఖి=నిండు చందురునివంటి ముఖముగలదానిని, ఏఁచకయ్య=బాధింపకుమయ్య.

వామార్ధజాని, వాణీవిలాసి, పద్మినీకాముకుఁడు ఇవి సాభిప్రాయములు. నీమహిమచేతనే యట్టి గొప్పవారును నింతటిస్త్రీపరతంత్రులయిరనుట. అళి, పద్మ,శుక, పూర్ణచంద్రులు నీకు మార్వ్వి, బాణ, వాహన,బంధువులుగనుక వానినిబోలిన చికుర,నేత్ర,వాణీ, వదనములుగల గిరికాదేవి నీచేతఁ గావందగినదిచుమీ యని భావము. శ్లేషమూలకమైన యర్థాపత్తియు, పరికరమును.

క. వలదు కొల దాఁకు సుమ్మని, చెలువలు మరుఁ గొసర విసరె జిలిబిలిగాడ్పుల్
జలజల నలరులు రాలెను, గలకలమను శుకపికాళి కల కల మెసఁగెన్. 178

అ. చెలువలు, మరుని, వలదు=వద్దు, కొల దాఁకు సుమ్మ=స్త్రీహత్య తగులునుజుమీ, అని, కొసరఁ=కొసరివేఁడఁగా, జిలిబిలిగాడ్పుల్ = మలయమారుతములు, విసరెను, అలరులు=పువ్వులు జలజలరాలెను, కలకలమను=కలకలగూయుచున్న, శుకపికాళికల=చిలుకలయు కోయిలలయు తుమ్మెదలయు, కలము=అవ్యక్తకోలాహలధ్వని, ఎసఁగెఁ = అతిశయించెను.

చ. అఱిమి రమాకుమారుఁ డపు విడ్రగతలంబున వచ్చి నిల్చిన
ట్లటిముటఁ దోఁచినం గువల యాఁతి వడంకి కడంకఁదూలి మై
మఱచి సగంధగంధగిరి మారుతపాతితవల్లికాభయై
యెఱిగిన సంభ్రమించి చెలు లుద్గతబాష్పతరంగితాక్షులై. 179

అ. రమాకుమారుఁడు=మన్మథుఁడు, అఱిమి=గదమాయించి, అపుడు, అగ్రతలంబునవచ్చి నిల్చినట్లు, అటిముటఁ=నిశ్చయముగా, తోఁచినఁ, కువలయాతి=గిరిక, వడంకి, కడంకఁదూలి= పూనికచెడి-భ్రమానుపడి యనుట. మైమఱచి, సగం...భయై=కావరముతోఁగూడిన మలయపు గాడ్పు చేత, కూల్పఁబడిన తీఁగవంటిదై, ఒఱిగినఁ=మూర్ఛచేసోలఁగా, చెలులు, సంభ్రమించి=తొందర పడి, ఉద్గత...తాక్షులై=బయలువెడలుచున్న కన్నీళ్లచేత అలలుగొనుచున్న కన్నులు గలవారై-కన్నీరు పయిపయిని వెల్లిగొనుచుండఁగాననుట. మీఁదికన్వయము. ఇందు వడంకుట వేపథువనెడి సాత్త్వికభావము. ఇందులకు,

'మోదమునన్నైన రోషభ, యాదుల నేనియును గంప మధికంబగుఁ దా
నే దేహి దేహమున నది, మేదిని వేపథు వనంగ మెఱయుచు నుండున్.'

నైమఱచియనుట మొదలుగా మోహమనెడి సంచారిభావము. 'మోహస్తు మూర్ఛనం భీతిదుఃఖావేశానుచిన్తనైః' వల్లికపాతనము గంధగిరిమారుతముచేఁ జెప్పుట దాని సౌకుమార్యంపు సొంపునకు.

ఆ మారుతము సగంధమనుట ఒఱగించునంత బిట్టుగా నుండుటకు. కావున చెలుల యూపులు ఉద్గత శాష్పతరంగితములు.

సీ. మోహాపదేశతమోముద్రితము లయిన, కనుఁదమ్ముల హిమాంబుగలునుపరాదు
శ్రమబిందుతారకాగమఖిన్నకుచకోక,ములఁ జంద్రనామంబుఁ గదలఁపరాదు
శీర్ష్యదాశావృంత శిథిలితాసులతాంత, మసియాడ వీవనల్ విసరరాదు
పటుతాపపుటపాక పరిహీణతనుహేమ, మింకఁ బల్లవపుటా ర్చిడగరాదు

తే. లలన కానంగకీలికీ లాకలాప, సంతతాలీఢ హృదయపా త్రాంతరాళ
పూరితస్నేహపూరంబుపొంగి పొరలఁ, జల్లని పటీరసలిలంబుఁజల్ల రాదు. 180

అ. మోహా...ద్రితములు - మోహా=మూర్ఛయనెడు, అపదేశ=నెపముగల, తమః = చీఁకటి చేత, ముద్రితములు=మోడ్వఁబడినవి, అయిన, కనుదమ్ములక్ =కన్నులనెడి తామరలందు, హిమాంబులు=పన్నీరు, ఉనుపరాదు. మంచునీ ళ్లుంపరాదనియు అర్థద్వయమున కభేదాధ్యవసాయను. మీఁదను నర్థద్వయమున్న చోట నభేదాధ్యవసాయము సేయుపలయును. చీఁకటికిఁ దామరలు మొగుడుటయు మంచు దానిచెఱువునదగుటయుఁ బ్రకటము. ఇట కన్నులు తామరలు. దానికి మోహము చీఁకటి. పన్నీరు మంచునీరు, మూర్ఛదేఱుటకై మొగంబునఁ బన్నీరుచల్లుటగలదు.చల్లఁదగిన పన్నీరును జల్లనుగూడని యుపచారముగా శబ్దశ్లేషమహిమచే నధ్యవసించుట సారస్యము. పన్నీరు శిశిరోపచారముగాఁ జల్లుటకు 'ఒల్లంబోయినఁ జెంగావుల మృణాళభంగంబుల హిమాంబు పూరంబుల నంగంబులకుఁ జలువ పుట్టించిన' నని మనుచరిత్రము.

శ్రమ...కోకములక్ -శ్రమబిందు=చెమటబొట్టుల నెడు, తారక=నక్షత్రములయొక్క,ఆగమ=రాక చేత, ఖిన్న = దుఃఖితములయిన, కుచకోకములక్ = చనులనెడుజక్కవలవిషయమై, చంద్ర నామంబు=(చంద్రునిపేరుగల) కర్పూరమును, (చంద్రునిపేరుననియును 'ఘనసార శ్చంద్రసంజ్ఞ:' అ.) తలఁపరాదు. జక్కవలకును చంద్రునకును విరోధము. నక్షత్రములరాకకే జక్కవలు దుఃఖపడుచుండఁగా నిఁక దత్కాలచితమయిన చంద్రునిరాకకు దానిదుఃఖము చెప్పఁదరమా! ఇట చన్నులందు కర్పూరము పూయుటయు నుపచారము. దాని కనుపపత్తి నధ్యవసించినాఁడు.

శీర్ష్య...లతాంతము - శీర్ష్యత్ =జాఱుచున్న, ఆశా=(వసురాజువిషయమయిన) ఆశయనెడు, వృంత=తొడిమనుండి, ('వృంతం ప్రసవబంధనమ్') శిథిలిత=సడలిన, అసులతాంతము=ఊసుఅనెడు పువ్వు,అసియాడక్ =ఇంచుకైనను గదలునట్లుగా,అపుడే మికిలి వీడి రాలునట్లున్నదిగాన యించుక కదల్చినను రాలిపోవునుగాన యించుకయుఁ గదలునట్లుగా, వీవనల్ విసరరాదు. తొడిమనుండి ప్రిదిలిపడనున్నట్టి పువ్వుపయి గాలి యించుకసోఁకి కదల్చినను నది పడిపోవునని. ప్రాణములపుడే పోవలసినది. అయినను ఆశనుబట్టి కొంచె మంటుకొనియున్నదని తాత్పర్యము. ఇట వీవనలు విసరుటయనెడి యుపచారమునకు అనుపపత్తి నధ్యవసించినాఁడు.

పటుతాప=మిక్కుటమయిన (చింతాదులచే నయిన) సంతాపమనెడి, పుటపాక=పుటముల యొక్క పచనముచేత, పరిహీణ=తఱిగి కడవన్నె మట్టునకు నిలిచిన, తనుహేమము = మేను అనెడి బంగారము, ఇంకక్ =ఇగిరిపోవునట్లుగా, పల్లవపుట ఆర్చి=చిగుళ్లనెజ్జయనెడి యగ్ని జ్వాల, ఇడఁగరాదు. బంగారము పుటముపెట్టుచురాఁగా వన్నె హెచ్చుకొలఁదిని తూనిక తగ్గుచుండుమని తెలియునది. పల్లవపుటమనెడి పుటవిశేషముయొక్క ఆర్చి నిడరాదనియును నర్థము. చిగురుసెజ్జను పైచెడి

యుపచారమునకు అనుపపత్తి యిట నధ్యవసితము. మిక్కిలి పుటము పెట్టిన బంగారము మొదలంట రూపుమాయుట ప్రకటము. (పుటపాకముయొక్క లక్షణము—

'పుటపాకస్య పాకోఽయం లేపస్యాంగారవర్ణతా, లేపం చ ద్వ్యంగుళం స్థూలం కుర్యాద్వ్యంగుళిమాత్రకమ్, కాశ్మీరీవటజంబ్వాదిపత్రైశ్చ్యోట్టనముత్తమమ్' ఆకులను జుట్టి యొట్టిమట్టితో పూఁతపూసి యగ్నిపచనము చేయుట పుటపాకము.) లలనకున్=గిరికకు, అనంగ...పూరంబు-అనంగ కీలి=మన్మథాగ్నియొక్క, కీలాకలాప=సెగలగుంపుల చేత, సంతత=ఎల్లప్పుడును, ఆలీఢ = వ్యాప్తమయిన, హృదయ=ఎదయనెడు, పాత్ర=పాత్రముయొక్క, అంతరాళ=లోపల, పూరిత = నిండియున్న, స్నేహపూరంబు=స్నేహమనెడు చమురు, పొంగిపొరలన్=మిక్కిలి పొంగి కాఁటిపోవునట్లు, చల్లని, పటీరసలిలంబు = చందనపునీటిని, చల్లరాదు = చిలుకరింపరాదు. పాత్రయందు చమురు తెరలఁ గాఁగుచుండఁగా చల్లనినీరు చల్లిన పొంగి యొలికిపోవుటగలదు. ఇట హృదయమును పాత్రగాను, స్నేహమును చమురుగాను, మన్మథాగ్నిని ప్రాయ్యిమంటగాను జేసి చల్లని చందనపు నీరు చల్లుట అను నుపచారమును బొసఁగమిని జెప్పినాఁడు.

హిమంబు, చంద్ర, పల్లవపుటార్చి శబ్దములకు పన్నీరు, కర్పూరము, పూసెజ్జ అను శీతోపచార ద్రవ్యము లర్థములు. వానికే మంచునీరు, చంద్రుఁడు, పల్లవపుటమనెడి పుటము అనెడి అర్థాంతరములను గొని వీనికి విరోధులయిన కనుదమ్ములకును, కుచకోకములకును, తనుహేమమునకును ఇవి పొసఁగవని నిరూపించినాఁడని చమత్కారము దెలియునది. అసువును ప్రిదులుచున్న పువ్వుగాను, స్నేహమును చమురుగాను, నధ్యవసాయముచే, విసరుట, చందనపు నీరు చల్లుట యను నుపచారములను బొసఁగమి కుదిర్చినాఁడు. అలం. ఇందు పెద్దపాదములు నాలుగింటను గీతిని రూపకాను ప్రాణితములగు కావ్యలింగము లయిదు.

క. ఏమంద మేమి సేయుద, మేమం, దని మందలింత నే మేమందమొ యిం
దేమందయూన నడుగుద, మేమందఱ మనుచుఁ దరళనే హృదయాంబుజలై. 181

అ. ఏమందము=ఏమనిచెప్పుదుము. ఏమందు అని, మందలింతము=చెప్పుదము, ఏమందమొ=ఏమిచందమో, ఇందు, ఏమందయూనను అడుగుదము, ఏము అందఱమున్=,అనుచున్=అని పలుకుచు, తరళ...లై=చలించుచున్న హృదయకమలములు గలవారై. ఇందు విషాదమనెడి సంచారిభావము.

సీ. జవరాలియడుగులఁ జివురాకులంటించి, పొలఁతియూరు లనంటి పొరలఁ బూదివి
కొమ్మచేదోయి చెం దమ్ములహత్తించి, లేనుబాహులు మృణా ళికలఁ బెనఁచి
యతివగుత్తపుగుబ్బ లలరుగుత్తులఁగూర్చి, కాంతచెక్కులఁ జంద్రఖండములఁది
కలికిక్రేఁగన్నులు కలువజేకులఁగప్పి, లలనవెన్నెఱుల వాలంబు ముడిఁచి

తే. నవనవగుణానుబంధ బాంధవము లైన, చలువలెన్నేనిగావించి చెలువచెలులు
నెలఁతకీవసులాభంబు నించుమంచు, నించువిల్కానిమరలఁ బ్రార్థించుటయును.

అ. చెలువచెలులు=గిరికచెలికత్తెలు, జవరాలియడుగులన్=గిరికపాదములందు, .. ఱొమ్ములు=తొడలు, అనంటిపొరలన్=అరఁటిచెట్టుపై పొరలచేత, ...చెందమ్ములన్=ఎఱ్ఱదామరలను, హత్తించి=కదియించి-చేర్చి, ...మృణాళికలన్=తామరతూండ్లచేత, ...గుత్తపు=బిగిగల, అలరుగుత్తులు=పూగుత్తులు, చంద్రఖండము=కర్పూరమును-ఇట ఆ యా యవయవములకు సదృశములయిన యా యా

పదార్థమునే యుపచారముగాఁ గయికొనుటచేఁ జెక్కులకును సాదృశ్యపరముగా, చంద్రఖండము నకు చందురుని తునుకలని అర్థమును, కర్పూరమని భావమును గ్రహించునది. క్రేఁగన్నులు = కడఁ గన్నులు, పెన్నెఱులు=గొప్పకురులు, వాలంబు = కురువేఱు, సాదృశ్యపరముగా చమరీవాలమని గ్రాహ్యము. ('వాలఃకచేఽశ్వాదిపుచ్ఛే స్త్రీబేరే తు నపుంసకమ్' నానా.)

నవనవ ... బాంధవములు=(నవనవ=క్రొత్తక్రొత్తయనియు, భిన్నభిన్నమైనయనియు నర్థములు గావున) క్రొత్తక్రొత్తలగు (రక్తిమాది) గుణముల యెడలెకని కూడికచేత చుట్టములయిన (సదృశ ములైన) యని యర్థము. ఆ యా వేఱువేఱు గుణములు గల వారికి వేఱువేఱుగుణములచే బాంధవు లయిన-అనఁగా ఏ తీరు గుణము గలవారికి ఆ తీరు గుణముగలవారు బంధువులని యర్థాంతరము. చలు వలు=శైత్యోపచారములు, ఎన్నేని=ఎన్నియో, కావించి, నెలఁతకున్, ఈవు, అసులాభంబు=ప్రాణ లాభము, నించుమంచున్=కలిగింపుమనుచు నని యర్థము. (నెలఁతకు ఈ వసురాజులాభము గలిగింపు మనియు నర్థము.) ఇంచువిలుకానిన్=మన్మథుని, మరలన్, ప్రార్థించుటయున్=వేఁడికొనఁగా.

చలువ సరకు లా యా యవయవములకు చలువసేయుటయే కాక ఆ యా వాని గుణములను గూడఁ గలిగియుండుటచే నవనవగుణానుబంధ బాంధవము లన్నాఁడు.

శా. ఆ వాక్యంబులలోఁ సుధామయశుభై కాయత్తచిత్తేశసం
జ్ఞావర్ణంబు లొకింత వీను లెనయన్ సంజాతచైతన్యమై
పూవుంబోఁడి సుధాంశుబింబసుషమా పూర్ణాభిషేకప్రమి
లావీతోత్పలవల్లి వ్రాలెఁ గనుఁగ ల్వల్ విప్ప నాళీజనుల్. 188

అ. పూవుంబోఁడి=గిరిక, ఆ వాక్యంబులలోన్ = చెలికత్తెలాడిన యా మాటలలో, సుధా ... వర్ణంబులు- సుధామయ = అమృతప్రాయములయినవియు, శుభ ఏక ఆయత్త=శుభమునకే లోనయి నవియు, అగు, చిత్తేశ సంజ్ఞావర్ణంబులు=హృదయేశ్వరుఁడయిన వసురాజుయొక్క పేరిటి యక్ష రములు, 'వసు' అనునవి, వీనులెనయన్ = చెవులుసోఁకఁగా, సంజాతచైతన్యమై = పుట్టిన తెలివి గలదై, సుధా ...వోలెన్ - సుధాంశుబింబ=నిండుచంద్రబింబముయొక్క, సుషమా = మేలయిన కాంతియొక్క - అనఁగా వెన్నెలయొక్క, పూర్ణ అభిషేక = నిండుతడుపుటచేత, ప్రమిలా = మొగుడునుండి, వీత=పాసిన - మోడ్పువీడినయనుట. ఉత్పలవల్లివోలెన్ = కలువతీఁగవలె, కనుఁ గల్వల్=కలువలవంటి కన్నులను, విప్పన్ = తెఱవఁగా, ఆళీజనుల్=చెలికత్తెలు.

సుధామయములైన వర్ణములచేతఁ దెలివినొందుటచే సుధాంశుబింబకాంతిచేత విరిసిన కలువ యనుట. గిరిక కలువతీఁగవంటిది గాన కన్నులు కలువలు. సుధాంశుఁడు దూరమందుండియు తన కాంతి నొలుకుటంజేసి కలువతీఁగను వికసింపఁజేసినట్లు, వసురాజు పరోక్షముననుండియు నతనిపేరి యక్షరములు గిరికకుఁ దెలివిగూర్చినవి యనుట. అలం. ఉపమ. ఇందు బోధ మనెడి సంచారిభావము. ఇందులకు,

క. జగతిం జిత్తనిమీలన, మగు నిద్ర యనంగ మూర్ఛ । నందుఁ బె మోహం
బగు బోధ మెలుకఁ జెందుట, యగణితమృతియత్న మంత।మగు నెట్లన్నన్. (నరసభూపా.)

ఉ. కొందల మేల బాల మన కూర్చు సపర్యకు మెచ్చి యిందిరా
నందనుఁ డిందు సన్నిధి యొ నర్చెఁజుమీ సుమనఃప్రసాదముం
జెందెఁజుమీ శుకోక్తిఁ గల సేనుము దెల్పెఁజుమీ సమీహితం
బందెడు సందియంబు వల దమ్మ యటం చభయంబుఁ దెల్పుచున్. 184

అ. బాల, కొందలమేల=పరితాపపడుట యెందులకు, మన కూర్చు సపర్యకుఁ=మన మొడఁగూర్చిన పూజకు, మెచ్చి, ఇందిరానందనుఁడు = మన్మథుఁడు, ఇందు, సన్నిధి యొనర్చెఁచుమీ = సాక్షాత్కరించినాఁడు చుమీ, సుమనఃప్రసాదముఁ=పుష్పప్రసాదమును-దేవతాప్రసాదము నని యును, ఱుకో క్కిఁ=చిలుకపలుక నెడు వాక్యముచేత,కలసేమము=కలిగియున్న కుశలమును, తెల్పెఁచుమీ=తెలిపినాఁడుచుమీ, కాఁబట్టి, సమీహితంబు అందెడుఁ=కోరిక సిద్ధింపఁగలదు, సందియంబు, వలదమ్మ, అభయంబు=భయములేమిని. మీఁదికన్వయము.అలం. శ్లిష్టాశ్లిష్టరూపకసంకరము.

క. కేళికమనీయకానన, పాళిక వెలువడి కురంగ కే పాళికళాబిం
బాళికలు బాళికడిమిఁ, బాలిఁకఁ దెచ్చిరి విహార కే భవనంబునకున్. 185

అ. కురంగ...బాలికలు-కురంగపాళి-('పాళిఃకేతు ర్ధ్వజో లిఙ్గం నిమిత్తం వ్యంజనం పదమ్' అ.) జింక లాంఛనముగాఁ గల చంద్రునియొక్క, కళా=కళకు, బింబ=ప్రతిబింబమైన, అళికలు=నొసళ్లుగలవారు, (ఇట చతుర్థినాఁటి చంద్రునితో ఫాలమునకు సాదృశ్యముగలదు గనుక కళాబింబాళికలని చెప్పినాఁడు. అయినను 'అష్టమీశశాంకబింబంబుల విడంబించు' 'విదియచందురు నైన వెలఁది' యని యితరతిథులనాఁటి చంద్రునితోఁగూడ నుపమించుట గలదు.) కేళీకమనీయకానన పాళికఁ=క్రీడార్థమై సొగసుగులుకుచున్న వనప్రదేశమును, వెలువడి, బాలికను = గిరికను, బాళికడిమిఁ=విశాలిబలిమినిబట్టి, విహారభవనంబునకుఁ = క్రీడాగృహమునకు, దెచ్చిరి. కేళివనము బాళిని మిక్కుటము గావించుటచే నది విడిచి యింటికిఁ దెచ్చి రనుట. ఇందు ద్వ్యక్షరాసము.

ఆశ్వాసాంతము

శా. పశ్యత్కాఫలవిలోచనానలశిఖా కే భాస్వన్మహోమిత్ర, మి
త్రశ్యామారమణేక్షణప్రవణచే కే తఃపద్మ, పద్మాంగభూ
దృశ్యాంగద్యుతిసంగ, సంగరమదో కే ద్వృత్తారిరాహుత్తరా
డ్వేశ్యాలోకభుజంగ, జంగమనగ కే ద్వేదండపూర్ణాంగణా. 186

అ. పశ్య...మిత్ర - పశ్యత్కాఫల=చూచుచున్న నొసలుగల-నొసటఁగన్నుగల-శివునియొక్క, విలోచన అనల=కంటినిప్పయొక్క, శిఖా=జ్వాలికవలె, భాస్వత్ = ప్రకాశించుచున్న, మహాఃప్రతాపమే, మిత్ర=చెలిగాగలవాఁడా, మిత్ర...పద్మ - మిత్ర= సూర్యుఁడును, శ్యామారణమ = చంద్రుఁడును,('శ్యామా యౌవనమధ్యస్థా ప్రియవృతా శారిబా నిశా' నానా.)ఈక్షణ=కన్నులుగాఁగల విష్ణుదేవునియందు, ప్రవణ=ఆసక్తమైన, చేతఃపద్మ = మనఃకమలము గలవాఁడా, పద్మాంగ...సంగ - పద్మాంగభూ=మన్మథునివలె, దృశ్య=చూడఁదగిన, అంగద్యుతి=దేహకాంతితోడ, సంగ=కూడిక గలవాఁడా, సంగర...భుజంగ - సంగర=యుద్ధములందు, మదోద్వృత్త=కావరముచేత విజృంభించున్న, అరి=పగవారగు, రాహుత్త=యోధులనెడు, వేశ్యాలోక=భోగము జనమునకు, భుజంగ = విటుఁడైనవాఁడా, జంగమనగత్ = నడగొండలవలె నాచరించుచున్న, వేదండ = ఏనుఁగులచేత, పూర్ణ =నిండిన, అంగణా=ముంగిలిగలవాఁడా. ఇది కృతిపతి సంబోధనము. ఇందు ముక్తపదగ్రస్తము అను ఛేకానుప్రాసభేదము. అలం. ఉపమారూపకములు.

క. శంబరనయనానూతన, శంబరహర విమతకుధర కే శంబ రణజయా
డంబరపీతాంబర యెం, తెంబరగండాంక యతుల కే ధృతినిశ్శంకా. 187

అ. శంబరనయనా=లేడికన్నులవంటి కన్నులుగల స్త్రీలకు, నూతన శంబరహర=క్రొత్త మన్మథుఁడయినవాఁడా, విమతకుధరశంబ=పగవారనెడు కొండలకు వజ్రాయుధమైనవాఁడా, 'శతకోటి స్స్వరు శంబో దంభోళి రశని ర్ద్వయోఃశ' అ. రణజయాడంబరపీతాంబర= యుద్ధజయము నాడంబరమందు విష్ణువైనవాఁడా, ఎంతెంబరగండాంక=ఎంతెంబరుఁడను రాజునకు మగఁడవు గనుక ఎంతెంబరగండఁడను బిరుదుగలవాఁడా, అతులధృతినిశ్శంకా = ఎనలేని ధైర్యముచేత జంకులేనివాఁడా ! ఇందు ద్విప్రాసము. 'విమతకుధరశంబ' రూపకము.

కవిరాజవిరాజితము

అనయనిషూదన శశ్వదసాదన ! యప్రతిపాదన దివ్యఝరీ
వనమదనోదన కీర్తివినోదన ! వైరివనాదనమత్తకరీ
ఘనఘననాదనటజ్జయవాదన ! గాఢనినాదనతేంద్రగిరీ
వినమదసూదన మల్కవినోదన ! వీరబరీదనరాదహరీ. 188

అ. అనయ నిషూదన=నీతిలేనివారిని జంపునట్టివాఁడా, శశ్వత్=ఎల్లప్పుడు, అసాద=క్షీణత్వములేనట్టి, నయ=నీతిని, ప్రతిపాదన=ఒసంగువాఁడా-నీతిని బచరించువాఁడా యనుట. (సాద శబ్దము కార్యవాచకము.) 'శరీరసాదాద సమగ్రభూషణా' (రఘువంశ.) దివ్యఝరీ=ఆకాశగంగ యొక్క, వన=జలమునొక్క, (వనే సలిలకాననే' అ.) మద=గర్వమును, నోదన=పోఁగొట్టునట్టి, కీర్తి వినోదన=కీర్తిచేఁ గ్రీడించువాఁడా - ఆకాశగంగ యుదకము లెల్లనిదిగాన దానికంటె నతిశయించిన ధావళ్యముగల కీర్తిగలవాఁడనుట. వైరివనాదన=పగవారనెడు వనములయొక్క భక్షణమందు, (అనఁగా భంజనమందు,)మత్తకరీ=మదపుటేనుఁగయినవాఁడా, ఘన...గిరీ-ఘన=మిక్కుటమయిన,ఘననాద=మేఘగర్జనమువలె,నటత్=ప్రవర్తించుచున్న,జయవాదన=జయభేరియొక్క,గాఢనినాద=బిట్టయిన ధ్వనికి, నత=వంగిన, ఇంద్రగిరీ=మహేంద్రపర్వతము గలవాఁడా - మహేంద్రపర్వతమువఱకుఁగల దేశమును జయించినవాఁడా యనుట. వినమత్=మిక్కిలి నమ్రులగువారికి, అసూదన=సంహారకుఁడవు గానివాఁడా-అనఁగా రక్షకుఁడయినవాఁడా, మల్కవినోదన=మ్లేచ్ఛులను బాఱఁజిమ్మువాఁడా, వీరబరీద=పరాక్రమవంతుఁడయిన బెదరుకోట నబాబు సంబంధులనెడు, నరాద=రాక్షసులకు, హరీ=నారాయణుఁడయినవాఁడా ! ఇందు వృత్త్యనుప్రాసమును, అంత్యప్రాసమును. దివ్య...నోదన' వ్యతిరేకము. 'వైరి...కరీ' రూపకము. 'ఘన...గిరీ' అతిశయోక్తి. 'వీరహరీ' రూపకము.

గద్యము

ఇది శ్రీరామచంద్రచరణారవిందవందనపవననందనప్రసాదసామాసాదిత
సంస్కృతాంధ్రభాషాసామ్రాజ్యసర్వంకష చతుర్విధకవితా
నిర్వాహక సాహిత్యరసపోషణ రామరాజభూషణ
ప్రణీతంబయిన వసుచరిత్రంబను
మహాప్రబంధంబునందుఁ
దృతీయాశ్వాసము

వసుచరిత్రము

సవ్యాఖ్యానము

చ తు ర్థా శ్వా స ము

రంగరాయకలశాం
భోరాశినిశాసహాయ కభూభువనధురా
ధౌరేయ వీరగోష్ఠీ
ధీరాద్భుతసాంపరాయ కతిరుమలరాయా. 1

అ. శ్రీరంగ...సహాయ=శ్రీరంగరాజనెడు పాలసముద్రమునకు చంద్రుఁడవైనవాఁడా! భూ... ధౌరేయ=భూలోకముయొక్క భారమునకు ధురంధరుఁడవైనవాఁడా! వీర...రాయ-వీరగోష్ఠీ=వీరుల సభకు, ('సమజ్యా పరిషద్గోష్ఠీ సభా సమితి సంసదః' అ.) ధీర=మనోహరమును, అద్భుత=ఆశ్చర్యకరము నయిన; 'సాంపరాయ = యుద్ధముగలవాఁడా! తిరుమలరాయా! అని సంబోధనము. 'సాంపరాయో స్త్రీయాం ద్వంద్వం యుద్ధమ్' అమరశేషము. ఇందు వృత్త్యనుప్రాసము. అలం.రూపకము.

తే. అరిధరింపుము శౌనకా కద్యఖిల సన్ము,నీంద్రులకు రామహర్షణి కయిట్లుపలుకుఁ
జెలులకైదండఁబూని యాకచిగురుఁబోఁడి,చారుమణిధామమల్లనఁకజేరఁజనుఁడు.

అ. అవధరింపుము=చిత్తగింపుము, శౌనకాదులకుఁ=శౌనకుఁడు మొదలయిన సమస్తమునిశ్రేష్ఠులకు, రామహర్షణి=రోమహర్షణుని పుత్రుఁడయిన సూతుఁడు, 'రోమహర్షణస్యాపత్యం పుమాన్ రామహర్షణిః' అని వ్యుత్పత్తి. ఇట్లు పలుకుఁ=ఏమనియనఁగా, చెలులకైదండఁ=పూని, ఆ చిగురుఁబోఁడి=గిరిక, చారుమణిధామము=సొగసయి మణిమయమైన తన గృహమును,అల్లన, చేరఁజనుఁడు=చేరఁబోవఁగా.

సీ. పతి వంచనామానిఁ కబంచిమించినవేడ్కఁ,బొంచియుండినపువ్వు కబొదలుసూచి
సమయానుగుణ సమా కగమలీలఁ గాంచిన, నరనాథుచరణాంక కసరణిఁ జూచి
రమణీకృతోపచా కరము లిచ్చఁగైకొన్న, ప్రియుఁడున్న సౌవర్ణ కపీఠిఁ జూచి
రమణానుబింబభా కగ్యములు నోఁచిన చక, చకితమాణిక్యభి కత్తికలు సూచి
తే.హైమగృహవాటి నాఁటివ కరావలోక,కౌతుకం బప్పు డటుగన్న కకరణిఁదోఁప
నలసి సొలసి ప్రవాళశ కయ్యాతలమున,నల సితాపాంగ మై సేర్చి కయడలునంత.

అ. పతి=రాజు, వంచనామానిక్ =కల్లమునిని, పంచి, సమయా...లీలన్ =సమయమునకుఁ దగు నట్లుగా వచ్చిన రాకడయొక్క సొగసును, కాంచిన=పొందిన, నరనాథు...సరణిక్ =రాజు అడుగుల చేత గుర్తితిడంబడిన మార్గమును, రమణీ...చారములు=చెలిక త్తెలు చేసిన మరియాదలు, ఇచ్చక్ = ఆసక్తితో, సౌవర్ణ పీఠి=బంగారపు గద్దియ, రమణానుబింబభాగ్యములు = చెలువుఁడయిన రాజు యొక్క (ప్రతిబింబముయొక్క) భాగ్యములును, చకచకి...భిత్తికలు=చకచకమని మెఱయుచుండు రతనంపు గోడలను, రాజు ప్రతిబింబములు తమయందుఁ గనఁబడుట లా గోడలు సోఁచిన భాగ్యములే యనుట. హైమగృహావాటిక్ =బంగారపు టింటిపట్టున, నాఁటి...కౌతుకంబు=నాఁడుపొందిన రాజుయొక్క దర్శనమువలని కుతూహలము, అప్పు...తోఁపక్ =అప్పు డట్టే పొందినట్లుగాఁ దోఁచుచుండఁగా, అలసి సొలసి, ప్రవాళ...తలమున=చిగురుటాకుల సెజ్జపయిని, అల సితాపాంగ=తెలికడగన్నులగల యా గిరిక, మై=దేహమును, చేర్చి, అడలునంతక్ =ఆఱట పడుచుండఁగా.

ఇందు భూతార్థసాక్షాత్కార వర్ణనముం జేసినాఁడు గనుక భావికాలంకారము. 'భావికం భూతభావ్యర్థసాక్షాత్కారస్య వర్ణనమ్' అని లక్షణము. ప్రియవిరహమందు తదీయదానవిహారాది స్థలాదులు ప్రియురాలికి నత్యంతప్రియములు.

సూర్యాస్తమయవర్ణనము

చ. భవదనుజాత్మజక్ వసు కృ నృపాలుఁడు గైకొను నెల్లినేఁట న
య్యవనివరప్రసాదమున కృ నంటదువో భవదీయజాతికిం
బవిభయ మంచు మంచుమల కృ పట్టికి భావిశుభంబు లోకబాం
ధవుఁ డెటొంగింపఁ బోయిన వి కృ ధంబున నేఁగెఁ బయోధిచెంతకున్. 4

అ. లోకబాంధవుఁడు=సూర్యుఁడు, మంచుమలపట్టికిక్ =హిమవంతుని కొడుకయిన మైనాకునికి, భవత్...జక్ =నీ తమ్ముఁడయిన కోలాహలుని కూఁతును, వసునృపాలుఁడు=వసురాజు, ఎల్లినేఁట=నేఁడో రేపో, కైకొనును, అయ్యవనివరప్రసాదమునక్ =ఆ రాజు ననుగ్రహముచేత, భవదీయజాతికిక్ =నీ సంబంధియైన పర్వతకులమునకు, పవిభయము=వజ్రాయుధభయము, అంటదువో=తగులదుసుమీ, అంచుక్ =ఇట్లని, భావి శుభంబు=ముందుగాఁ గలుగనున్న శుభమును, ఎఱింగింపక్ పోయిన విధంబునక్, పయోధిచెంతకుక్ =పడమటిసముద్రము ప్రాంతమునకు, ఏఁగెక్ =పోయెను-సూర్యుఁడస్తమించు సమయ మయ్యెనని తాత్పర్యము. లోకబాంధవపదము సాభిప్రాయము.

ఇంద్రుఁడు వజ్రాయుధమునఁ బర్వతముల రెక్కలు ఖేదించునపుడు మైనాకుఁడు భయపడి యతివేగమున వాయుసాహాయ్యముచే సముద్రమునంబడి దాఁగికొనుట ప్రసిద్ధము. మైనాకుఁడును, గోలాహలుఁడును హిమవంతుని కొడుకులు. అలం. ఉల్లేఖ.

ఉ. కాలవశంబునం దన య కృ ఖండితచండిమ దూలి హేళి య
స్తాలయవాటికిం జనుచు కృ నాత్మకరావృతదుర్గపాళి నా
స్తాళి నమర్చెనా బరిణ కృ తాతపముల్ గిరు లెక్క నిక్కెఁ ద
న్మూలములం దనాతపస కృ మూహము పేరిటి యిర్ల వేలముల్. 5

అ. హేళి=సూర్యుఁడు, కాలవంశంబునక్ =కాలమునకు లోనగుటచేత-చెడుకాలమునకు లోనై యనుట. సంధ్యాకాలమునకు లోనగుటచేత నని యర్థము - కాలవిపర్యయముచేతనని అర్థాం

తరము. అస్త+ఆలయవాటికిక్ =అస్తాచలమనెడు ఇంటిపట్టునకు, చనుచుక్ =పోవుచు, ఆత్మకరా మృత దుర్గపాళిక్ =తన కిరణములచేత ఆవరింపఁబడిన పర్వతసమూహము లందని యర్థము - తన చేతికి లోనయిన - హస్తగతములయిన - పర్వతదుర్గపాళియం దని అర్థాం. ఆప్తాళిక్ = ఆప్తజన సమూహమును, అమర్చెనాక్ =కావలిపెట్టెనో యన్నట్లుగా, పరిణత+ఆతపముల్ =పడఁబాటిన యెండలు, గిరులెక్కక్ =పర్వతాగ్రములకెక్కఁగా, తన్మూలములందుక్ =ఆ కొండఱు యడుగుమట్టములందు, అనాతప ..వేలముల్ =నీడలయొక్క గుంపులనెడి చీఁకట్లదండు, నిక్కెక్ =విజృంభించెను.

కాల...దూలి - పగవా రాక్రమించుకొనఁగా ననుట. ఇట పగవారిదండు ('అనాతప... వేలముల్'). తన యాప్తులను సూర్యుఁడు కొండలపయిని గాఁపుపెట్టిపోఁగా వారిని ముట్టడించుటకు సూర్యుని పగవారయిన యిర్లవేలముల్ అడుగుమట్టమున విజృంభించుచున్నదనుట. సూర్యుఁడస్తమించుచున్నాఁడనియు, అతని కిరణములు సంజకెంజాయచే నెఱుపెక్కి పర్వతాగ్రములందుఁ బసపెండలుగా వెలుంగుచుండెననియు, పర్వతములక్రింద చీఁకట్లుగ్రమ్మి రానురాను పయికి నిక్కుచుండెననియుఁ దాత్పర్యము. కొండమీఁద నున్న పగవారిని శత్రువులు ముందు కొండయడుగునాక్రమించి, క్రమంబునఁ బయికినెక్కి ముట్టడించుట ప్రకటము. ఉత్ప్రేక్షకును, రూపకమునకు సంకరము. సమాసోక్తియు.

తే.అప్పుడపరానుషంగలక్ష్మీభాంగరాగ, మేర్పడఁగ నతీగతుఁడైన కే యినునిఁజూచి
పద్మిని ముడించెనెమ్మోముకైప్రభదలిర్ప,దయ్యె వెంబడిఁజనకచ్ఛాయయునుమఱలె.

అ. అప్పుడు, పద్మిని=తామరతీఁగయనెడు పద్మినీజాతిస్త్రీ, అపరా...రాగము - అపరా=పడమటిదిక్కుయొక్క, అనుషంగ=కూడికవలన, లబ్ధ=కలిగిన, అంగరాగము=ఆకారములయొక్కయెఱుపు, ఏర్పడఁగాక్ =తేటపడునట్లుగానని యర్థము. అపరా=అన్యస్త్రీతోడి, అనుషంగ=సంభోగమువలనఁగలిగిన, అంగరాగము=మైపూఁత తేటపడునట్లుగానని అర్థాంతరము. అతీగతుఁడు=కంటి కగపడ్డవాఁడు, ద్వేషింపఁదగియుండువాఁడని యర్థాంతరము. 'ద్వేష్యే త్వతీగతో వధ్యః' అమ. ఐన, ఇనునిక్ =సూర్యుఁడనెడు పెనిమిటిని, జూచి, నెమ్మోము ముడించెక్ =మొగము ముడుచుకొనెను. ఇట తామరపువ్వు మొగడుటను మోము ముడుంచుటగా నధ్యవసించినాఁడు. ప్రభ=ప్రభయనెడు స్త్రీ, తలిర్పదయ్యెక్ =మందమయ్యెనని ప్రభాపరము. ఉల్లసిల్లకపోయెనని స్త్రీపరము. ఛాయయును=ఛాయయనెడు స్త్రీయును, (సూర్యుఁడు ఛాయాదేవిపతిగదా.) వెంబడిక్ చనక=వెంటఁబోవక, మఱలెను. వెంబడిఁ జనకపోవుట యనఁగా వెనుకకు సాఁగుట యని ఛాయాపరము, అనుసరణము మానుట యని స్త్రీపరము.

సూర్యుఁడు పడమటిదిక్కును జేరి యెఱ్ఱవాఁ అనియు, సంధ్యాకాలము వర్తించెననియు, తామరపూవు మొగుడఁ దొడఁగెననియు, పగటివెలుతురు మందగించెననియు, నీడలు వెనుకకు నిడుదలుగా సాగుచుండెననియుఁ దాత్పర్యము. ఇందు ఖండిత యను నాయిక చెప్పఁబడినది.

క. ఇతరదిశ రాత్రి రతిచి, హ్నితుఁడగు పతిరూపుఁగని స ♦ హింపనియది ఖం
డితయగుఁ గలహాంతరితయుఁ, బతి నవమానించి పిదపఁ ♦ బరితప్తయగున్. నరసరాజీయము.

ఇందు పద్మిని మోమముడుఁచుటమాత్రముచేత ముగ్ధయనియు, ప్రభాస్త్రీ ఉల్లసిల్లకపోవుటచే మధ్యయనియు, ఛాయాస్త్రీ వెంబడిఁజనక మఱలుటచే ప్రౌఢయనియుఁ దెలియునది. పద్మినియందు ముగ్ధాచేష్టయును, ఛాయాస్త్రీయందు ప్రౌఢాచేష్టయును బ్రకటించినాఁడు గాన ప్రభాస్త్రీయందు మధ్యచేష్ట చెప్పవలయును. అలం. ఏకదేశవర్తి రూపకము. శ్లేషమూలక సమాసోక్తి

యని కొందఱు. జనకఛాయయనుచో 'శ్చేచ' యని విహితంబగు తుగాగమము లేకుండుట 'ఆగమ శాస్త్రి మనిత్యమ్' అనుటచే నందురు. తుగాగమమానిచే శ్చుత్వము లేకున్నది.

ముగ్ధాదులు—"ఉదయద్యావనా ముగ్ధా లజ్జావిజితమన్మథా । లజ్జామన్మథమధ్యస్థా మధ్య మోదితయౌవనా ॥ స్మరమందీకృతవ్రీడా ప్రౌఢా సంపూర్ణయౌవనా."

ఇందు నాయకుఁడు ధృష్టుఁడు. 'వ్యక్తాపరాధో గతభీ స్స ధృష్ట ఇతి కథ్యతే.'

సీ. వనజాలయము మూసి కే యినుజాడఁదిలకించు, లలితాబ్జినీరాగ కే లక్ష్మి యనఁగ
ఘనపదాయసపట్టి కే కఁ దమోంజనము పట్టు, నపరాశ యిడిన దీ కే పార్శ్వి యనఁగ
గప్పుచూపుచుఁ బాంథ కే గణము నేఁచు ప్రదోష,కరిమేనిధాతుశృంకేగార మనఁగ
ద్విజసూక్తి బతిరాక కే డెలిసి మోమె త్తి రా,త్రి వహించుకాశ్మీరకేతిలక మనఁగ
తే. సమయమృగహృతరవి రథూ కే త్తమునిసతిఁ బ్ర
భామయిఁ దమోనిశాటుండు కే పటువకుండ
ననలధామంబులో డాఁచి కే యమరు లిడిన
వంచనాగారగాత్రినా కే వఱలె సంధ్య. 7

అ. సంధ్యానర్ణనము చేయుచున్నాఁడు. వనజాలయము మూసి = తామరయనెడి యింటిని మూసి, ఇనుజాడఁ తిలకించు = ('సాయంకాలే త్వయం విష్ణుః' అన్నట్లు విష్ణుస్వరూపుఁడయిన) సూర్యుని వెదకునట్టి, లలిత... లక్ష్మి=ఒప్పుచున్న తామరతీఁగయొక్క అనురాగలక్ష్మియో యన్నట్లుగానని యర్థము. రాగలక్ష్మియన్నచోట సామ్రాజ్యలక్ష్మ్యాదిస్థలములందుఁబోలెఁ దెలియునది. రాగలక్ష్మియనఁగా ఎఱుపుసంపదయని అనురాగలక్ష్మినే ఆరుణ్యలక్ష్మిగా నధ్యవసాయము. సంధ్యా వర్ణనముగాన యిట్లుగ్రహించుట యవసరము. ఈచరణమందు నాయిక అభిసారిక. 'కాంతాభిసరణోద్యుక్తా స్మరార్తా సాభిసారికా. తామరలు ముకుళించెననియు, దానియందలి శోభాసంపత్తి తీసిపోయెననియు, సంధ్య యొఱ్ఱవాఁ అనెననియుఁ దాత్పర్యము. అలం. ఉత్ప్రేక్ష రూపకోత్థాపితము.

ఘనపద+ఆయసపట్టికఁ=ఆకాశమనెడి యినుపతొట్టెకునందు, తమోంజనముపట్టఁ = చీఁకటి యనెడి కాటుకను పట్టెడుకొఱకు, అపరాశ=పడమటిదిక్కనెడు స్త్రీ, ఇడిన, దీపార్చియనఁగఁ = దీపపుజ్వాలయో యనునట్లు, ఇనుపతొట్టిక్రింద దీపముపెట్టి కాటుకను దానియందుఁబట్టునట్లుచేయుదురు. పడమటిదెస మాత్రము సంజచేత ఎఱ్ఱవాఱుచుండెననియు, దక్కిన యాకాశ భాగమంతయు నల్లగా చీఁకట్లు గ్రమ్ముచుండెననియుఁ దాత్పర్యము. (ఇందు నాయిక వాసకసజ్జిక. 'ప్రియాగమన వేళాయాం మణ్డయన్తీ ముహుర్ముహుః । (కేళీగృహానం తథాత్మానం సా స్యా ద్వాసకసజ్జికా.) అలం. రూపకానుప్రాణితోత్ప్రేక్ష.

కప్పుచూపుచుఁ=నలుపును గనఁబఱచుచు, పాంథగణముఁ=విరహులనెడు తెరువరులను, ఏఁచు=బాధించు, ప్రదోషకరి=ప్రదోషకాలమనెడి యేనుఁగుయొక్క, మేని, ధాతుశృంగార మనఁగఁ=జాజుచేత రేకగా రచింపఁబడిన యలంకారమో యన్నట్లుగా, శృంగారమనఁగా, 'శృఙ్గార స్స్మరతే నాట్యే రసే ఽపి గజమణ్డనే' విశ్వము. ఏనుఁగుదేహమందు జాజురేఖలు ప్రాయుట ప్రకటము. తెరువరులనేనుఁగులు వేధించుటయుఁ బ్రసిద్ధము. ప్రదోషమును, ఏనుఁగును నలుపు. పాంథశబ్దము విరహులకును తెరువరులకును వాచకము. ప్రదోషకాలమురాఁగా మసకలు గ్రమ్మ్ చుండెననియు, విరహులను స్మరూఢుద్దీపించుచుండెననియు, సంజ యొఱ్ఱవాఱెననియుఁ దాత్పర్యము. రూపక సంకీర్ణమగు నుత్ప్రేక్ష.

ద్విజసూక్తి=పక్షి కలకలమనెడు బ్రాహ్మణవాక్యములవలన, ('దన్తవిప్రాండజా ద్విజాఃʼ అ.) పతిరాక=చంద్రుఁడనెడి పెనిమిటివచ్చుటను, తెలిసి, మోమెత్తి=ప్రదోషమనెడు ముఖము నెత్తి (మోమనఁగా రజనీముఖము-అనఁగా ప్రదోషము. 'ప్రదోషో రజనీముఖమ్ʼ అ.) రాత్రి=(ఇట స్త్రీలింగమహిమచే నొకానొక స్త్రీ స్ఫురించెడిని గనుక) రాత్రియనెడు స్త్రీ, వహించు, కాశ్మీర తిలకమనఁగా=కుంకుమము బొట్టో యనఁగా, పక్షులు దమపట్టులకు బాఱుచుఁ గలగలధ్వనులు చేయుచుండెననియు, ప్రదోషము వచ్చెననియు, ప్రదోషముదోఁచుదిక్కున సంజ కుంకుమముపలె నెఱ్ఱి వాఱు చుండెననియుఁ దాత్పర్యము. ఇందు 'ద్విజసూక్తి...తెలిసిʼ అనుపఱకు ప్రోషితభర్తృకను జెప్పినాఁడు. 'దేశాంతరగతే కాంతే భిన్నా ప్రోషితభర్తృకాʼ 'మోమెత్తి...తిలకమనఁగʼ ననుపఱకు వాసకసజ్జికను జెప్పినాఁడు. ఉత్ప్రేక్ష, 'ద్విజసూక్తిʼ యనుచో శ్లేషసంకరము.

సమయ...సతిక=సమయ=సాయంకాలసమయమనెడు, మృగ=మాయామృగముచేత, హృత=తీసికొనిపోఁబడిన, రవి=సూర్యుఁడనెడు, రఘూత్తముని=రాముని యొక్క, ప్రభామయిక=ప్రభారూపమైన, సతిక=భార్యను, తమోనిశాటుండు=చీఁకటిఅనెడు రాక్షసుఁడు-అనఁగా రావణుఁడు, పఱపకుండక=బాధలుపెట్టకుండఁగా, (పఱచుటకు బాధపెట్టుట యను నర్థమునకు 'అట్టులుపఱచెడిదె జూదమాడరె యెందుకʼ భార-ఉద్యో.) అనలధామంబులోకి=అగ్ని తేజస్సునందు, ఇదిప్రభాపరముగను, సీతాపరముగను సమము. డాఁచి=డాఁచిపెట్టి, అమరులు=దేవతలు, ఇడిన=ఎదుటనిలిపిన, వంచనాగౌరగాత్రినాక=పసపుచాయశరీరముగల మాయాసీతయో యన్నట్లుగా, సంధ్య,వఱలెక=ప్రకాశించెను. సూర్యునికాంతి దినాంతమున నగ్నినిజెందుట శ్రుతిప్రసిద్ధము. సాయంసమయముచేత సూర్యుఁడస్తమింపఁబోయినాఁడనియు, అతనిఁబాయనిప్రభ-అనఁగా వెలుతురు-తీసిపోయినదనియు చీఁకటిపర్వెనని యు, అగ్ని కాంతి హెచ్చెనని యు, సంజ యెఱ్ఱవాఁ బెనని యుఁ దాత్పర్యము.

'అనలధామంబులోఁదాఁచిʼ ప్రభాపరమున సూర్యునికాంతి దినాంతమునందు నగ్నినిజెందుట ప్రసిద్ధము. ఇందులకు,

'ఇనుఁడస్తాద్రికిఁబోవఁ గొల్లగొని నేఁ ♦ డేతేరఁ దద్ధ్వాన్తి నం
జనసంబంధజ భాంధవంబున రతి ♦ శ్రాంతాంగనానేత్రకో
ణనికాయంబులడాఁచి తద్ధ్వళిమం ♦ దాఁబూనెనో చొప్పు మా
ర్పననక వెల్వెలఁబాఱె దీపకళికా ♦ వ్రాతంబు శాతోదరీ'. మనుచరిత్రము

అందులకు సీతాపరముగా నర్థము. రావణుఁడు సీతను గొనిపోవఁదలఁచుటను రాముఁడు దెలిసి సీత నగ్నియందుఁ దాఁచుకొమ్మని మాయాసీతను వానికిఁబొడకట్టించెననియు, అగ్నిప్రవేశకాలమున నిక్కపుసీత బయలువెడలి మాయసీత మాయమయ్యెననియు అధ్యాత్మరామాయణాదులందున్నది.

'అథ రామోఽపితత్సర్వం జ్ఞాత్వా రావణచేష్టితమ్। ఉవాచసీతా మేకాంతే శృణు జానకి మద్వచఃరావణో భిక్షురూపేణ హ్యాగమిష్యతి తేంతికమ్।త్వంతు చ్ఛాయాం త్వదాకారాంస్థాపయిత్వా టజే విశ। అగ్నా వదృశ్యరూపేణ పర్ణ ంతిష్ఠ మమాజ్ఞయా।రావణస్యవధాంతే మాం పూర్వవత్ప్రాప్స్యసే ఋభే'॥(అధ్యాత్మరామాయణము). మఱి కూర్మపురాణమందును నిట్లేయున్నదని తెలియునది. రాగలక్ష్మి, దీపార్చి, ధాతుశృంగారము, కాశ్మీరతిలకము, గౌరగాత్రి యిత్యాదులు అరుణగణములోనివి గనుక సంధ్యతోడి సాదృశ్యము. 'లక్ష్మిʼ శబ్దమునకు పెంపును, లక్ష్మీదేవియు నర్థములుగనుక అనురాగంపు పెంపనెడి యచేతనమును, ఇనుజాడతిలకించునట్టిచేతనముగావించుటకై యనురాగలక్ష్మి

యనుకాంతగా నధ్యవసించినాఁడు. ఇట్లచేతనములు చేతనకార్యక్లిప్తికై చేతనములుగా నధ్యవసించుట 'మధురిమస్వారాజ్యలక్ష్మి' యిత్యాదిప్రయోగములం జూపట్టెడిని. మఱియు రాగలక్ష్మి యనుట దీపార్చి మొదలగువానివలె సంధ్యతోడి పోల్కికి వలయు నెఱుపుగలిగియుండుటకై అనురాగపుఁబెంపు అనెడి ఎఱ్ఱని లక్ష్మి యని అభేదాధ్యవసాయము.

ఉ. అంబుజినీపురంధ్రి హృద యే యాధిపుఁ గానక వ్రుక్కి యబ్జవ
క్త్రంబునఁ దేఁటియూరుపుపొ గల్ వెడలం గడు మూర్ఛవ్రోవఁ గో
కం బది హేళికిం దెలుపఁ గాదె ప్రియప్రమదావియోగశో
కంబు గణింప కేఁగె నిజ కార్యము లెంతురె మిత్రతత్పరుల్. 8

అ. అంబుజినీపురంధ్రి=తామరతీఁగయనెడు స్త్రీ, హృదయాధిపుఁ=హృదయేశ్వరుఁడయిన సూర్యునిని, కానక, వ్రుక్కి-=వాడుదేరి, అబ్జవక్త్రంబునఁ=తామరయనెడు మొగమునందు, తేఁటి యూరుపుపొగల్ వెడలఁ=తుమ్మెదలనెడు నిశ్వాసధూమములు బయలువెడలఁగా, కడుఁ, మూర్ఛ వోవఁ, కోకంబు=చక్రవాకము, అది, హేళికిఁ=సూర్యునకు, తెలుపఁ గాదె=తెలియఁజేయుట కొఱకేకదా, ప్రియప్రమదా.. కంబుఁ=గారాబు ఇల్లాలి నెడఁబాయుటవలని దుఃఖమును, గణింపక, ఏఁగెఁ=పోయెను. అది యుక్తమెకదా, మిత్రతత్పరుల్=చెలికాండ్రయందు తగులుగలవారు, నిజ కార్యములు ఎంతురె ఎన్నరనుట. (మిత్రశబ్దము సూర్యునియందును వర్తించునుగాన, సూర్యునియందాసక్తికలిగినవి చక్రవాకములని భావము.)

తామర సూర్యుఁడస్తమింపఁగా మొగిడెననియు, అపుడందుండి తేటిబారులు వెడలెననియు, చక్రవాకము రాత్రియగుటచే పెంటిని బాసెననియుఁ దాత్పర్యము. 'అంబు...వోవఁ' రూపకాను ప్రాణితమైన అతిశయోక్తి. 'కోకం...కేఁగెఁ' హేతూత్ప్రేక్ష. 'నిజకార్య...తత్పరుల్' అర్థాంతరన్యాసము. తామరలు ముడుంగునపుడందుండి తుమ్మెదలచాలు పోగచాలువలె వెడలుట.

మ. జలజాగారపరంపరల్ మఘవదా ఖాభిత్తిఁ దీండ్రించుచుఁ
దలమై వెన్నెలచిచ్చు లంటిన మిళ ద్బాహ్యాచ్ఛదశ్యామికా
ఛలనం గంది ముడుంగుచో సిమసిమ చ్ఛబ్దంబుతోఁ బుట్టు న
గ్గలపుం గ్రొంబొగలో యనంగ వెడలెఁ గర్భస్థ్వానద్భృంగముల్. (మనుచరిత్రము)

ఇందు విరహోత్కంఠిత చెప్పఁబడినది.

క. విరహోత్కంఠిత యనునది, వరునితడవు సైఁపలేక వగ నొందున దీ
శ్వరుఁ డిక్కకు రాకుండిన, భరపడునది విప్రలబ్ధ భావజ్ఞాకేఁకల్.(నరసరాజీయము.)

చ. మొగము మొగంబుఁ గూర్చి బలు వ్రేమ ముచ్చటఁ బట్టపుటాంతరంబులఁ
బిగియఁ గవుంగిలించి తన ప్రేయసి ముంగలఁ జంచుపాళికా
విగళితనాళదంభమున వేగనె రాఁ గత వించి యేఁగె లో
నొగులుచు నొక్క జక్కవ యి నుండు సనం దదధీనవృత్తియై. 9

అ. ఒక్క జక్కవ,ఇనుఁడు సనఁ=సూర్యుఁడస్తాద్రికిఁబోవఁగా, తదధీనవృత్తియై=అతనిలోనయిన నడవడి-అనఁగా నతనివెంట ననుసరించుట- గలదై యనుట-(ఇనుఁడనఁగా ప్రభువును గనుక ప్రభువు వైత్రయాత్రపోవఁగా అతనికి లోనయిన జీవముగలదై -తనబ్రతుకు కతనికి లోఁకువగాఁ గలదై -తన యుసురు నతని కప్పగింపవలయునదై ననుట. 'ఆజీవో జీవికా వార్తా వృత్తి ర్వ్యర్థన

జీవనే' అ.) మొగంబు...గూర్చి=పెంటియొక్క ముఖమునందు ముఖము చేర్చి, బలు ముచ్చట=మిక్కిలి మక్కువచేత, పక్షపుట...లించి=ఱెక్కదొప్పలలోపలి ప్రక్కలచేత బిగ్గఁ గౌఁగిలించికొని, తన ప్రేయసి ముంగల, చంచుపాళికా=ముక్కుపట్టునుండి, విగళిత=జాఱిన, నాళ=తామరతూఁడనెడు, దంభమున = నెపముచేత, వేఁగనె = తెల్లవాఱఁగానే, రా = వచ్చుటకు, కతము=హేతువును- గుఱుతును, ఇచ్చి, పద్మవికాసము ప్రాతఃకాలలక్షణముగనుక పద్మనాళము ప్రాతఃకాలాగమనజ్ఞాపకమని యిట యాశయము. (శీఘ్రముగా వచ్చుటకు నడియాలమిచ్చి యని యర్థాంతరము.) వేగనెడు పదము చరితాదులలోనిది గనుక ముపర్ణలోపము. లోక, నొగులుచు=కుందుచు, ఏఁగెక = పెంటి నెడఁబాసిపోయెను.

ప్రభువు దిగ్విజయయాత్ర పోవఁగా నతని క్రిందిబంటు నతని యుప్పదిన్నందునఁ దన యుసు అతనికి లోనైనదిగాన యతనివెంటఁ బోవువాఁడై తన గారాబు ప్రియురాలిని మొగమునందు మొగము చేర్చుట మొదలయిన బుజ్జవములఁదనిపి శీఘ్రముగా వచ్చున ట్లూనవెట్టి యెడఁబాసిపోవుట నిట సూర్యాస్తమయ చక్రవాక చక్రవాకీ వియోగములం దనుసంధించినాఁడు. ఇట పోషితభర్తృక. 'ఒక దేశమునకుఁ దననాయకుఁ డేఁగినఁ జిన్నఁబోవునది ప్రోషితభర్తృక' (నరసంజీయము) సూర్యుఁ డస్తమింపఁగా చక్రవాకములకవ జోడుపీఁడై నని తాత్పర్యము. అలం. సమాసోక్తి 'ఇనుఁడు...వృత్తియై' యిత్యాదిగతశ్లేషానుప్రాణితము.

మ. నటదీశాన శిరస్తటత్రుటితర త్నచ్ఛాయఁ గల్లోలినీ
విటమధ్యంబున ప్రాలె నభ్రమణి త ద్వ్యోగాభిపాతోన్నమ
త్పటుపాథోలవధారఁ దార లెగసెం ద దద్బిందుసందానితో
త్కటసంధ్యానలధూమకందళములై క కన్పట్టెఁ గ్రొంజీఁకటుల్. 10

అ. నటత్...చ్ఛాయ - నటత్=సంధ్యాకాలమందు నాట్యముచేయుచున్న, ఈశాన=శివునియొక్క, శిరస్తట=తలనుండి, త్రుటిత=తెగిపడిన, రత్నచ్ఛాయ=మాణిక్యమోయన్నట్లుగా, అభ్రమణి = సూర్యుఁడు, కల్లోలినీవిటమధ్యంబున = నదీనాథుఁడయిన సముద్రుని నడుమ, ప్రాలెక=పడెను - పూర్ణముగా నస్తమించెననుట. తత్...ధారక - తత్=ఆ మణియొక్క, వేగాభిపాత=పడితోఁగూడిన పాటుచేత, ఉన్నమత్=పైకెగయుచున్న, పటు=సమర్థమయిన, పాథోలవ=సముద్రజలబిందువుల, ధారక=తీరుగా, తారలు=చుక్కలు, ఎగసెక, తద్బిందు=ఆ నీటిబిందువులతోడ, సందానిత=సంగతమైన, లేక, కట్టఁబడిన, ఉత్కట=మిక్కుటమయిన, సంధ్యా అనల = సంధ్యారాగమనెడి అగ్నివలనఁబుట్టిన, ధూమకందళములై = పొగమొలకలో యనునట్లుగా, క్రొంజీఁకటుల్=తొలుతటి మసకచీఁకట్లు, కన్పట్టెక.

సూర్యుఁడభ్రమణిగాన ఈశానశిరస్త్రుటిత రత్నము. రత్నము సామాన్యముగా నెఱుపని కవిసమయము.

'సామాన్యగ్రహణే వారిముచాం కృష్ణత్వ మేవ హి,
రక్తత్వ మేవ రత్నానాం పుష్పాణాం శౌక్ల్య మేవ చ' కా. క. ల.

కాఁబట్టి రత్నమును సూర్యునితోఁబాటి నెఱుపుగా గ్రహించుట. సూర్యుఁడు శివుని శిరోరత్న మనుట ఆకాశము శివుని శిరస్సగుటచే. అభ్రమణిగావున శివునికి శిరోమణియైనాఁడు. అభ్రమణి శబ్దము సాభిప్రాయము. శివుఁడు వ్యోమకేశుఁడుగదా! నీటియందు తాయిపడఁగా పైకి బొళ్ళెగయునట్లు చుక్కలు.నీటిబొట్లు తగులఁగా నిప్ప కొంత యాటి మొలకపొగలు వెడలునట్లు మసక

చీఁకట్లు. బిందువులుపడుటచే ఎగసినవి భూమపు కందళములే. క్రొంజీకట్లుగాన భూమపు కందళములతో సాటి. సూర్యుఁడు పూర్ణముగా నస్తమించెననియు, చుక్కలు తలమూపెననియు, వెంటనే సంజెమసకచీఁకట్లు చూపట్టెననియుఁ దాత్పర్యము. సంధ్యానలము ఉత్కటమనుటచే పూర్ణముగా నాతిక కొంత వెలుఁగుచుండుట వ్యంజితము. మొలకచీఁకట్లు పర్వెననియు మిక్కుటమయిన సంజ కెంజాయ కొంతతీసియుఁ గొంత వెలుఁగుచును నుండెననియు వ్యంజితములు. 'నట...మణి' ఉత్ప్రేక్ష. 'తద్వే...లెగసెఁ' ఉత్ప్రేక్ష. తద్బిందు...కన్పట్టె' రూపకము.

మ. అరవిందోదరమూర్తి భానుఁ డపుడూ ష్మాంతంబునఁ సంకుచ
త్సరసీజేక్షణుఁడై పయోనిధిఁ జొరఁ ష్మ సంధ్యాతటిత్పూర్వమై
నెలసెం జీఁకటికార్ష్మగుల్ జగతిపై ష్మ నిమ్మొన్నతాభోగముల్
సరిఁ గావించుచు సర్వతోముఖమహా ష్మ సారప్రసారంబులన్. 11

అ. ఇట విష్ణుసూర్యపరముగ నర్థద్వయము. అరవిందోదరమూర్తి=(తామర బొడ్డునందుగల) విష్ణువుయొక్క మూర్తిగలవాఁడు ('సాయంకాలే త్వయం విష్ణుఃʼ అని ప్రమాణము) అని యర్థము. తామరకడుపువలె ఎఱుపయిన మూర్తిగలవాఁడని యర్థాంతరమును. అగు, భానుఁడు=సూర్యుఁడు, అపుడు, ఊష్మతంబునఁ=(ఉష్మయనఁగా 'గ్రీష్మ ఊష్మాతపఃతపఃʼ 'గ్రీష్మ ఊష్మకఃʼ అ. అని ఎండయును వేసవియును గనుక) ఎండయొక్క ముగియికయందు-ఎండవేఁడిమి తీఱిపోఁగానని సూర్యపరము-గ్రీష్మర్తువుయొక్క కడపలకాఁగా నని విష్ణుపరమైన యర్థము-అనఁగా వర్షర్తువు రాఁగాననుట.) సంకుచత్...క్షణుఁడై-సంకుచత్=మొగుడుచున్న, సరసీజ+ఈక్షణుఁడై-(సూర్య) తామరలవంటి తామరలుగలవాఁడై=(విష్ణు) మూఁతపడుచున్న తామరలవంటి కన్నులు గలవాఁడై, పయోనిధిఁ=(పయశ్శబ్దము 'పయఃక్షీరం పయోంబు చ'అ.జలమందును, పాలునందును వర్తించును గనుక) పడమటిసముద్రములో, చొరఁ=ప్రవేశింపఁగానని యర్థము. పాలసముద్రములోఁజొచ్చి పవ్వళింపఁగానని యర్థాంతరము. విష్ణువు వర్షర్తువురాఁగానే క్షీరసముద్రశాయియగుట ప్రకటము. ఇండే వర్షాశరత్ 'సామానాధికరణ్యశక్తికచటఁ...నిద్రాముద్రానుగత ప్రబోధములు-'ంఆఁ అని యున్నది. సంధ్యాతటిత్ పూర్వమై=సంజయనెడు మెఱుపు తొలుతగాఁ గలిగినదై, చీఁకటికార్ష్మగుల్=చీఁకటియనెడి నల్లని మేఘము, జగతిపైఁ=భూమిమీఁద, సర్వతో...ప్రసారంబులఁ-సర్వతోముఖ=అన్నివైపుల వ్యాపించిన, మహాసార=మిక్కిలిబలిమిగల, ప్రసారంబులఁ=నిగుడుటలచేతనని చీఁకటిపరము. సర్వతోముఖ=('కబంధ ముదకం పాథఃపుష్కరం సర్వతోముఖమ్'అ.) జలములయొక్క, మహాసార=గొప్పజడులయొక్క ('ధారాసంపాత ఆసారఃʼ అ.) ప్రసారంబులఁ=నిగుడుటచేత-కురియుటచేతనని మేఘపరము. నిమ్మొన్న...చుచుఁ=పల్లమయొక్కయు మెఱకయొక్కయు విస్తారములను సమముగాఁజేయుచు, దట్టఁపుచీఁకటిచేతను మిక్కుటంపు వెల్లువచేతను మెఱకపల్లములు సమములగుట తెలియునది. సెరసెఁ=పర్వెను.

భానుఁడు అరవిందోదర (విష్ణు) మూర్తిగాన విష్ణువు వలెనె 'ఉష్మా...నిధిని జొచ్చినాఁడని అభేదాధ్యవసాయము. విష్ణువు వర్షర్తువున శయనించునుగాన యపుడు మెఱపులుదోఁచి మబ్బులు క్రమ్మి జడివానలుగురిసి మెరకపల్లములు సమముగాఁ గురియునట్లు, సూర్యుఁడస్తమించునపుడు సంజతోఁచి చీఁకట్లుగ్రమ్మి దెప్పరముగాఁబర్వి మెరకపల్లములు దోఁపనీయక వ్యాపించుచున్నవి. ఎండతాపముతీఱి, తామరలు మొగుడుచుండ, సూర్యుఁడు పడమటిసముద్రమునఁ గ్రుంకెననియు కటికి

చీఁకటి యన్నివైపుల వ్యాపించెననియు- దాత్పర్యము. పూర్వపద్యమున క్రొంజీకటి; ఇందు కటికి చీఁకటియని తెలియునది. అలం. ప్రకృతాప్రకృతశ్లేషము.

సీ. హరిహయవాహనా ౙ హంకారము హరించి, వేఁడివేలుపుజాడ ౙ వెంటనంటి
తపనజాయసదండ ౙ తాండవం బెడలించి, దనుజఘోరాకార ౙ దర్ప మడఁచి
కడలిజేని బిడార ౙ మడుగుముట్టఁ గలంచి, గాలి రజోవ్యాప్తిఁ ౙ గాకుచేసి
ధనరాజనిధిముద్రఁ ౙ దనవశం బొనరించి, యిభ్యదైత్యహరునిప ౙ ల్లెల్లఁ జెఱిచి

తే. యవనిఁగబళించినభ మెల్లఁ౪నాక్రమించి,కమలజాండకటాహంబు౪గడవఁ బెరిఁగె
జాలితాదిత్యసంధ్యాభి ౙ చారహోమ, వీతిహోత్రభవాభీల ౙ వృత్రమూర్తి.

అ. ఇట అంధకారపరముగాను వృత్రాసురపరముగాను అర్థద్వయము తెలియునది. చాలితా ...మూర్తి - (ఆదిత్యశబ్దము 'ఆదిత్యో భాస్కరే' మేదిని. అన్నట్లు సూర్యునియందును దేవతలయందును వర్తించును. వృత్రశబ్దము 'ధ్వాన్తారిదానవా వృత్రాఃi' అ. అని చీఁకటియందును వృత్రాసురునియందు వర్తించును.) చాలిత=చలింపఁజేయఁబడిన, ఆదిత్య=సూర్యుఁడుగల, (అని సంధ్యాపరము) చలింపఁజేయఁబడిన దేవతలుగల, (అని అభిచారహోమపరము) సంధ్యా=సంజయనెడు, అభిచారహోమ=(హింసాకర్మాభిచారఃi స్యాత్' అ.) పరుల హింసించుటకైన వేలిమియొక్క, వీతిహోత్ర=అగ్నియందు, భవ=పుట్టిన, ఆభీల=భయంకరమైన, వృత్రమూర్తి=చీఁకటి అనెడు వృత్రాసురమూర్తి, హరిహయవాహన అహంకారము హరించి=ఇంద్రునియొక్క వాహనమైన మేఘములయొక్క గర్వమును బోఁగొట్టి-దానికంటె నలుపై యని అంధకారపరము. ఇంద్రుని గుఱ్ఱముయొక్క త్రుళ్లడంచి అని వృత్రపరమైన యర్థము. వేఁడివేలుపు...నంటి - (అంధ) అగ్నియొక్క మలినమార్గ మాక్రమించి-అగ్ని 'కృష్ణవర్త్మ' యని మార్గము నల్లనిదిగాఁ గలవాఁడుగనుక నతని దారియొక్క నలుపును దా ననుసరించియనుట. (వృత్ర) అగ్నిదేవుని వెనుదగిలి.

తప...బెడలించి - (అంధ) తపనజ=సూర్యపుత్రుఁడయిన యమునియొక్క, ఆయసదండ=ఇనుపకాలదండయొక్క, తాండవము=ఆటను - త్రుళ్లును, ఎడలించి=పోఁజేసి-ఆ యినుపదండమున కంటె నలుపైయనుట- (వృత్ర) ఆ యినుపదండముయొక్క యాటను-యముఁడు దానిని జిత్రముగా ప్రయోగించుటను-పోఁగొట్టి, దనుజ...మడఁచి-(అం)దనుజ=నిర్ఋతియొక్క, ఘోరాకారదర్పము=భయంకరమయిన నల్లని యాకారపుకావరమును, అడఁచియనుట-వానియాకృతి నలుపుకంటె నల్లనై యనుట. రాక్షసులు నల్లనివారనుట ప్రకటము - (వృత్ర) - నిర్ఋతియొక్క భయంకరత్వము నడఁచి.

కడలిజేని బిడారము=(అం) వరుణుని సేనాస్థానమును - అనఁగా జలమును, అడుగుముట్టఁ గలఁచి=దానియడుగుననుండెడు నల్లని బురదను కలఁతపెట్టియని-దానికంటె నలుపైయనుట-(వృ) అతని బిడారము=వైభవమును, తుదముట్ట చీకాకుచేసి, గాలి...చేసి = (అం) వాయుదేవునియొక్క దుమ్ము పర్వించుటను ఆక్రమించి,గాలిచే పర్విన దుమ్ముకంటె నలుపై యనుట. దుమ్ము నలుపనుటకు,

'దివిజస్త్రీకుచకుంభకుంకుమముతో, దివ్యాంగనావీటికా
నవకర్పూరరజంబుతో, నమరకాంతాదేహహారిద్రపం
కవిశాలోన్నతితో, సురీనిటలభాగన్యస్తకస్తూరితో
నవనీరేణువు సాటియై పరఁగె నాకాకాశసీమంబులన్.' (విక్రమార్క-చరిత్ర)

స్రగ్ధరా. రాజీవాక్షీ ప్రహారస్రవదసృగసుహృత్రాంశువంశాళి నేత
త్తేజోధూమధ్వజంబుల్ దిరిగి తిరిగి రోధించు దుస్సాధలీలన్
రాజావర్తోపలాంశుప్రతిమతదుదితప్రాజ్యధూమంబుగా రా
రాజన్నాసీరవాజిప్రజఖురజరజోరాజి ఘూరాజి భూమిన్. (శృంగారనైషధము)

అని మొదట కస్తూరి సాటిగను రెండవది రాజావర్తోపలము సాటిగను వర్ణితములుగాన నలుపును గలదు. రాజావర్తమనఁగా నల్లమణి. 'ధరకెంధూళులు...ఎట్టిని వింతచీఁకటులు' అని యెఱుపుగను వర్ణితము. (వృత్ర) వాయుదేవునియొక్క రాజసవ్యాప్తి నడఁచి.

ధనరాజనిధి...బొనరించి - కుబేరుని నిధులయందలి ముద్రిక (నలుపు)ను, తనకు లోనుగాఁ జేసికొని - ఆ లక్కముద్రకంటె నలుపైయనుట. ముద్ర నలుపనుటకు నిందే,

చ. రతిపతి ధర్మకర్త బుతు ♦ రా జబలావళి నొంచి యేఁగు దు
ర్మతుల మథించి కైకొనిన ♦ మానధనంబుల ముద్రవెట్టుచోఁ
బ్రతినవదీపికాశిఖిఁ గ ♦ రంగెడులక్కయుఁబోలె పంజుల
స్థితమయి తేఁటి వెగ్గలపుఁ ♦ దేనియ గ్రాయుటఁ గంటివే చెలీ. (3 ఆ. 132 ప.)

అని తేఁటిని లక్కముద్రగా వర్ణించినాఁడు. (వృ) అతని పెన్నిధులు తనవశముచేసికొని, ఇభ... చెఱిచి (అం) గజాసురసంహారకుఁడయిన యీశానునియొక్క, పట్టు=ఏనుఁగుచర్మము రూపమయిన వస్త్రమును, చెఱిచి=అనఁగా దానికంటె నలుపైయనుట-(వృ) అతఁడు పట్టినపల్లెల్లఁ జెఱిచి. ఈ నాలుగు చరణములందును అంధకారము అష్టదిక్కుల వ్యాపించుటయు వృత్రాసురుఁడష్టదిక్పాల కుల భంజించుటయును జెప్పినాఁడు.

అవనిఁగబళించి=భూమిని దిగ్రమింగి, నభమెల్ల నాక్రమించి = ఆకాశమంతయు ఆవరించి, కమలజాండకటాహంబు కడవక్ =బ్రహ్మాండపు కొప్పెరను మించునట్టులుగా, పెరిఁగెక్ = విజృంభించెను. ఇది వ్యాపన విజృంభణములకుఁగ్రమముగా నన్వయించుకొనినది. అంధకారపరమున ఉపమ.

సీ. తమి నహల్యాజార ♦ తారతాశయుఁ డయిన,జంభారి కిది రత్న ♦ జాల మయ్యె
వల్లవీరతిఁ గూడి ♦ మల్లాడు మాయగొ,ల్లని కిది చూడాక ♦ లాప మయ్యె
దారుకావనమౌని ♦ దారకాముకుఁ డయిన, పశుపతి కిది గళా ♦ భరణ మయ్యె
దారాభిసారసా ♦ దరతఁ ద్రిమ్మరిన త,మ్ములదాయ కిది యురో ♦ ముద్ర యయ్యె

తే. నభిమతనవీనవరనిధా ♦ నాప్తిహేతు
దివ్యసిద్ధాంజనం బైన ♦ దీనివంటి
యనుఁగుఁ గనుఁగవ నొత్తుటే ♦ యురుదటంచుఁ
గులటలు నుతింపఁ దిమిరంపు ♦ గుంపు లెసఁగె. 13

అ. కులటలు చీఁకటిని నుతించుటను వర్ణించుచున్నాఁడు. కులటలు=అంకుటాంద్రు,తమిక్ = కాంక్షయందు('రజనీ యామనీ తమీ)-లేక తమకముచేత, అహల్యా...శయుఁడు= గౌతమునిభార్య యైన అహల్యతోడి అంకునందుఁ దగులుగల అభిప్రాయముగలవాఁడు, ఐన, జంభారికిక్ = ఇంద్రునికి, ఇది=ఈ చీఁకటి, రత్నజాలము=ఇంద్రనీలమణిమాలికారూపమయిన యలంకారము, అయ్యెక్. వల్లవీరతిక్ =గొల్ల చెలువలగుంపులను కూడి, మల్లాడు =క్రీడించునట్టి, మాయగొల్లనికిక్ = కపటపు

గోపమూర్తియైన శ్రీకృష్ణునికి, ఇది, చూడాకలాపము = నెమిలిపించె, ('కలాపో భూషణే బర్హే తూణీరే సంహతావపి' అ.) దారు...కాముకుఁడు=దారుకావనమందుఁగల మునిభార్యలకుఁ గామించినవాఁడు, ఐన, పశుపతికిన్=శివునికి, ఇది, గళాభరణము=కంఠాభరణము-మెడనలుపని భావము. తారా...దరతన్-తారా=బృహస్పతి భార్యయైన తారయొక్క, అభిసార=అభిసరణమందలి, సాదరతన్=ఆదరముతోడి కూడిక చేత, ప్రిమ్మరిన=ప్రవర్తించిన, తమ్ములదాయకున్=తామరలకు విరోధియైన చంద్రునకు, ఇది, ఉరోముద్ర యయ్యెన్=లోమ్మున కలంకారమయ్యె నని యర్థము. కళంకమయ్యెనని భావము. (ఇట రాత్రియం దవాల్యాది కాంతాభిసారమం దాదరసహితులైన యింద్రాదులకు సమయానుకూలమయిన తదలంకార చతుష్టయము ఏతద్దమనోపయోగియై యవాల్యాది స్త్రీలకుఁ దదాప్తిహేతువయ్యెనని తెలియునది.

ఇదియుంగాక, అభిమత...సిద్ధాంజనంబు - అభిమత=మిక్కిలి యిష్టులయిన, నవీన = అప్పటప్పటికిఁ గ్రొత్తలయిన, వర=ప్రియులనెడు, సిధాన = నిక్షేపములయొక్క, ఆప్తి = ప్రాప్తికి, హేతు=కారణమయిన, దివ్యసిద్ధాంజనంబు=దివ్యమైన సిద్ధులచేత గల్పింపఁబడిన యంజనము, ఐన, ఈనివంటి=ఈ అంధకారమువంటి, అనుఁగున్=చుట్టమును, కనుఁగవ...దటించున్=కన్నుల నొత్తుకొనుట ఏమి వింత యనుచు నని యర్థము.కనుఁగవనొత్తుట యనుచో అంజన పక్షమున కన్నుల ధరించుటయనియు చుట్టముపట్టున ప్రేమచేత కన్నుల నొత్తికొనుట యనియు, చీఁకటిపట్టున కనుచూపు నడ్డగించుట యనియు నర్థత్రయము గ్రహించునది. నుతింపన్ = స్తోత్రము చేయఁగా, తిమిరంపు గుంపులు ఎసఁగెను. అలం. అంధకారమున కింద్రాదులయందు రత్నజాలాదిరూపసంబంధము లేకుండియు సంబంధమును జెప్పుటచే అతిశయోక్తి. 'అభిమత...సిద్ధాంజనము' పరంపరితరూపకము. ఇంద్రాదులకు రత్నాదులైనదానిని కనుఁగవనొత్తుట యరుదుకాదనుటచే కావ్యలింగము. చీఁకటి ఇంద్రనీలాదులపలె నలుపని యుపమాధ్వని.

తే. తపనుఁదతితిమి దురంతసంతతమస మతని,సంతతులఁ బట్టితెచ్చి శీర్షములపైని
నిజాంక మిడి కాచివిడిచె నా నగ్రకలిత, కజ్జలములైన గృహదీపకళికలమరె.

అ. అగ్రకలిత కజ్జలములు=అగ్రభాగములందుఁ గూడుకొన్న కాటుకలుగల, గృహదీపకళికలు=ఇంటిదీపపు మొగ్గలు, తపనున్=సూర్యుని, తతిమి, దురంతసంతమసము = తుదిలేని కటికచీఁకటిని, అతని సంతతులన్=ఆ సూర్యునియొక్క సంతానములను,పట్టితెచ్చి, శీర్షములపైని=తలలమీఁద, నిజాంకమిడి=తనలాంఛనముల నిలిపి- తననిషాచేసి యనుట, కాచివిడిచె = క్షమించి విడిచిపెట్టెనో, నాన్=అనునట్లుగా, అమరెన్=ఒప్పెను. ఇట, దీపకళికలను సూర్యుని సంతానములుగాను, దానిపయిని కాటుకను సంతమసమువైచిన నల్లని ముద్రలుగాను దెలియునది. పగవానిని బాఁదోలినను వాని సంతానములనుఁ దననిషాచేసి కాచి విడిచిపుచ్చుట జయశీలుఁడును దయాళువయిన రాజకృత్యము. అలం. ఉత్ప్రేక్షయు, సమాసోక్తియు.

సీ. నటదీశహాసవి స్ఫుటితవేధోండకే,ఖలఁ దోఁచు వరణాంబు కణిక లనఁగఁ
బెల్లుబ్బునిర్ల వి స్వల్లి నెల్లపదార్థ,ములు మున్గఁ బొడము బుద్బుదము లనఁగ
రవికి మందేహని ర్మథనసాధనమునై, వచ్చిన ద్విజమంత్ర వర్ణము లన
హరిపదంబును నీశు శిరమునైన నభంబు, న నభోగతులు నించుకనన లనంగఁ

తే.జరమగిరియనుమరకాఁడు గ జలధిసరణిఁ, దరణి డించిన నతఁడు తగ్గ్నిలమగ్న
వివులముక్తాఫలంబులుగ వెలికిఁ జొరివె, ననఁగ నవతారకానికాయంబు లడరె.

అ. నవతారకానికాయంబులు=క్రొత్తలయిన చుక్కలగుంపులు, నట...రేఖలన్=నటన్=సంధ్యాకాలమందు నాట్యముసేయుచున్న, ఈశ=రుద్రునియొక్క, హాస=ఆట్టహాసముచేత, విస్ఫుటిత=పగిలిన, వేథోండరేఖలన్=బ్రహ్మాండముయొక్క పగుళ్ళయందె, తోఁచుచనఁబడుచున్న, వరణాంబుకణికలు=ఆవరణ జలబిందువులో అనునట్లుగా, బ్రహ్మాండము చుట్టును పయిని మహాజలమావరించియుండునని శ్రుతి, శబ్దమునకు కతిపదార్థములును బీటికలువాఱుట గలదు. కనుక, సంధ్యాకాలమున శివుఁడు తాండవముచేయునపుడు పెట్టిన పెడనవ్వు చప్పుడుచే బ్రహ్మాండపుఁజిప్ప బీటికలు పాఱఁగా ఆ బీటికలగుండ నవ్వలి యావరణమహాజలమునుండి దోఁచుబొట్లవలె చుక్కలు చూపట్టెననుట.

పెల్లు...వెల్లి=మిక్కిలియు ఉల్బణించుచున్న చీఁకటివెల్లువయందు, ఎల్లపదార్థములు=సకలవస్తువులు, మున్గ్=మునుఁగఁగా, పొడము, బుడ్బుదములు=నీరుబుగ్గలో యున్నట్లుగా, రవికిన్=సూర్యునికి, మండేహనిర్మథన సాధనములై=మండేహరాక్షససంహారమునకు ఆయుధములై, వచ్చిన ద్విజమంత్రవర్ణములనన్=వచ్చిన బ్రాహ్మణమంత్రాక్షరములో యున్నట్లుగా, సూర్యుని ఉదయాస్తమయ కాలములందు మండేహాదిరాక్షసులువచ్చి నిరోధింపఁగా ఆ సమయములందు బ్రాహ్మణోత్తముల చేత నియ్యఁబడు మంత్రార్ఘ్య జలబిందువులు వజ్రాయుధప్రాయములై యా రాక్షసులను వధించుచున్నవని ప్రసిద్ధము. ఇందులకు సాంబపురాణమున, 'మద్దేహదేహనాశార్థ ముదయే స్తమయే రవిః, సమాహతే ద్విజోత్సృష్టమంత్రతోయాంజలిత్రయమ్'. అక్షరములు లెలుపు గణములోనిదనుటకు నిదే, రమణీయాత్మసరాకృతిం బొలుచు వర్ణశ్రేణి వీణానులాపముచేతం గరఁగించి' యని యున్నది.

హరి...నభంబునన్=విష్ణువునకు పాదమును శివునకు శిరస్సునయిన యాకాశమునందు ('విష్ణోర్విష్ణుపదమ్' 'వ్యోమకేశో భవో భీమః' అ.) నభోగతులు=దేవతలు, నించు=పూజచేసిన, ననలనంగన్=పువ్వులో యున్నట్లుగా. చరమగిరి...కాఁడు=అస్తాద్రియను పెడు ఓడసరంగు, జలధిసరణిన్=సముద్రములోని మార్గమందు, తరణిన్=సూర్యుని, డించినన్=దింపఁగా, అతఁడు=ఆ సూర్యుఁడు, తత్...ఫలంబులు=ఆ సముద్రపు జలములందు మునిఁగియున్న అచ్చపు ముత్తెములచిప్పలను, వెలికిన్ జొనిపెననఁగన్=బయటికిఁ దెచ్చెనో యున్నట్లుగా, అడరెన్=పర్వెను, ముత్తెముల సలాపకులవారు ఓడలలో మనుష్యుల నెక్కించుకొనిపోయి ముత్తెములుండు సముద్రముపట్టున మనుష్యులను లోనికిదింపఁగా వారు మునిఁగి ముత్తెపుఁజిప్పల నేరి పయికిఁ దెచ్చుట గలదు. అలం. 'నట...కణికలనఁగ' ఉత్ప్రేక్ష. 'పెల్లు...బుద్బుదములనఁగ' ఉత్ప్రేక్ష'. 'ఇర్ల పెన్వెల్లి' యను పరిణామముచే అనుప్రాణితము. 'రవి...వర్ణమునన్' ఉత్ప్రేక్ష. 'హరి...ననలనంగన్' ఉత్ప్రేక్ష. హరిపదవిష్ణుశిరశ్శబ్దగత కావ్యలింగానుప్రాణితము. 'చరమ...చొరివెననఁగ' రూపకానుప్రాణితమైన ఉత్ప్రేక్ష.

చ. ఘనతరగాఢ సంతమస గ కల్పమహోదధి సన్న లోకముల్
తనయుదయారుణద్యుతి వి గ తానము పేరిరజోగుణంబుచే
ననువుపడన్ సృజింపఁ గమ గ లాసనుఁడై ద్విజరాజు రా నమ
ర్చిన ధవళాబ్జవీథ మనఁ గ జెన్నలరెం దొలితెల్పు తూర్పునన్. 16

అ. తూర్పునన్, లోలిలెల్పు=మొట్టమొదటఁ దోఁచు ధవళిమ, ఘన...దధి - ఘనతర=మిక్కిలి యధికమైన, గాఢసంతమస=దట్టపు కటికిచీఁకటియు నెడు, కల్పమహోదధిన్=ప్రళయసముద్రము, సన్నన్=తీసిపోయిన పిమ్మట, లోకముల్, తన...గుణంబుచేన్ = తన యుదయకాలపు నెట్టని కాంతిసమూహమునెడు రాజసగుణముచేత, అనువుపడన్=పొందికపడునట్లు, సృజింపన్=నిర్మించుకొఱకు, రజోగుణ మతుణవర్ణ మనియు, సృష్ట్యాదివ్యాపారాత్మకమనియుఁ బ్రసిద్ధము. ద్విజరాజు=చంద్రుఁడు, కమలాసనుఁడై=బ్రహ్మయైయని యర్థము. తామరలను దిరస్కరించినవాఁడైయని భావము. రాన్=రాఁగా, ద్విజరాజుగనుకఁ గమలాసనుఁడైనాఁడని స్వారస్యము గ్రహించునది. అమర్చిన, ధవళాబ్జ పీఠమనన్=తెల్లదామరగద్దెయో యన్నట్లుగా, చెన్నలరెన్=ప్రకాశించిన దయ్యె. రజోగుణము ఎఱుపును గ్రియాత్మకమును, కనుక దానికి నచట ఉదయారుణద్యుతివితానము పేరిటిదిగాను సృష్టికర్మోపయుక్తముగాను జెప్పఁబడినది. సంతమసము ఘనతరగాఢము. కావునఁ గల్పపయోనిధిగాఁ జెప్పుట. లోకములన్నియుఁ గల్పపయోధివలెనే ఘనసంతమసమును కబళించినదనుట. అలం. శ్లేషమూలకమైన యుత్ప్రేక్ష. చంద్రుని యుదయమందు అరుణద్యుతి యెట్లనఁగా చంద్రోదయము దెలుపు కలిసిన యెఱుపుతోఁగూడినది. ఇందులకు,

తే. లలిత కాశ్మీరభవ సమా । లంభకర్మ, పాటలంబైన నీముఖా । బ్జంబుతోడ
నొరయుఁగాన భవత్కీర్తి । యోగ్యమైన, పాడుపుగుబ్బలిఁ బొడతెంచు । పూర్ణవిధుఁడు.

(శృంగారనైషధము ౫. ఆ. ౪౯ ప.)

ఇట 'పాటలం'బనుటచే తెలుపుగలసిన యెఱుపును దెలియునది. లోకములు చనుట యనఁగా కల్పపయోధిపరముగా నశించుటయనియు కటికి చీకటిపరముగా ఎంతమాత్రమును గనఁబడకుండుటయనియుఁ దెలియునది. సృజించుటయనఁగా మరలఁ బుట్టించుటయనియు, మరలఁ గనఁబడఁజేయుట యనియుఁ గ్రమముగాఁ దెలియునది. కటికిచీఁకటి లోకములఁ గ్రమ్మెననియు చంద్రోదయ సూచకముగాఁ దూర్పునఁ దెలుపు దోఁచెననియు ఇఁకఁ జంద్రుఁ డెఱుపుగలసిన తెల్లని కిరణములతో నుదయించుననియు వెన్నెలచేత లోకములు తేటపడఁగలవనియుఁ దామరలు మొగుడు చున్నపనియుఁ దాత్పర్యము.

మ. హరిదంభోరుహలోచనల్ గగనరం గాభోగరంగత్తమో
భరనేపథ్యము నొయ్యనొయ్య సడలిం గ్రవ్ రాత్రిశైలూషికిన్
వరుసన్ మాక్తికపట్టముల్ నిటలముల్ గ్రవ్ వక్త్రింబునుం దోఁచెనా
హరిణాంకాకృతి వెల్చ రేకయి సగం గ్రవ్ బై బింబమై తూర్పునన్. 17

అ. హరిదంభోరుహలోచనల్=దిక్కులనెడు తమ్మికంటులు-స్త్రీలు, గగ...థ్యముల్-గగన=ఆకాశమనెడు, రంగాభోగ=నాట్యస్థానము నిండునందు-నాట్యస్థానమునందంతటను, రంగన్=ఒప్పుచున్న, తమోభర=చీకటిముంపనెడి, నేపథ్యముల్=తెరను, ఒయ్యన్ ఒయ్యన్=మెల్లమెల్లగా, సడలింపన్=తొలఁగఁదీయఁగా, రాత్రిశైలూషికిన్=రాత్రియనెడు ఆటకత్తెకు, వరుసన్=క్రమముగా, మాక్తికపట్టముల్=ముత్యాలపట్టయును, అనఁగా నొసటికిఁబయిని ముత్యాలజంపులతోఁ గూర్చి యడ్డముగాఁగట్టుకొను పట్ట యనుట, నిటలముల్=నొసలును, వక్త్రింబునున్=మొగమును, తోఁచెనాన్=కనఁబడెనోయన్నట్లుగా, హరిణాంకాకృతి=చంద్రునియొక్క రూపము, రేకయి=రేఖాకారమై, సగంబై=సగఁబాలై, బింబమై=గుండ్రనై, తూర్పునన్, పొల్చెను.

నేపథ్యమనఁగా తెర. 'నేత్రయోఃపథ్యమ్ నేపథ్యమ్' అని వ్యుత్పత్తి. ఇది పృషోదరాది గణములోనిదిగాన 'త్ర' కారలోపము. నర్తకి తొలుత నేపథ్యమున నుండుట 'నేపథ్యాంతరితా భూత్వా నర్తకీ నృత్త మాచరేత్'(వృత్తప్రస్తారము). తమస్సునొక్క ('భర'ము) పెల్లిదము చెప్పుటచే, గగనరంగముయొక్క ('ఆభోగము' అనఁగా) నిండుపఱపున, రంగత్ = ఒప్పుచుండినది. పెల్లిదమగుటచే ఆకాశము విరివియంతయుఁ బరివియుండెననుట. చంద్రుఁడు, మొదట లేకగా నుండుటచే ముత్యాలపట్ట సగముచూపట్టఁగా, నిటలము;(బింబము)గుండ్రనైకనఁబడఁగా వక్త్రము నని క్రమాలంకారము. వరుసఁదోఁపనేల? నేపథ్యము సడలించుట 'ఒయ్యనొయ్య' గాన. చీఁకటి తూరుపునుండి మాసి తక్కినదిక్కులందు గ్రమ్మియుండుటచే తూర్పునుండి యా చీఁకటి తెరను తక్కినదిక్కులనెడు స్త్రీలు తీసిపెట్టుకొనిరనిచెప్పుట. 'హరిణాంకాకృతి' అను విశేషణము రాత్రి నలుపు కాన. చంద్రునిలోని హరిణరూపమయిన నలుపు రాత్రియొక్క అచ్చంపు మేనిచాయ. ముత్యాలపట్టె ముత్యములచేత నయినది గావునను నొసలు అరచందురునివలెను మొగము నిండు చందురునివలె నుండును గావునను చెలువలమొగంబు తెలిమొగంబని వర్ణించుటయు గలదు గావు నను, ముఖరేఖార్ధపూర్ణభాగములు మాత్రము తెల్లనిచంద్రుని భాగములవలె నుత్ప్రేక్షితము లని తెలియునది.

చ. తనుఁ గడుపారఁగాంచిన సుధానిధిఁ గ్రాఁచు మహార్ణకీలముల్
కనదుదయాంశుదంభమునఁ గైకొనివచ్చి యరివ్రజంబు నె
మ్మనమున వైచి పాండురుచి మండలకీర్తికలాప మొందు నిం
దునిమెయిఁ గందు దోఁచె నతి దుర్భరతద్భరణప్రసంగతిన్. 18

అ. తనుక్ కడుపారక్ కాంచిన సుధానిధిక్ =తన్ను అనఁగా చంద్రుని కడుపునిండ కన్నట్టి పాలసముద్రుని, క్రాఁచు మహార్ణకీలముల్ = ఊడికించుచున్న పెద్దవయిన బడబాగ్ని జ్వాలలు (జ్వాలకీలశబ్దములు స్త్రీపుంలింగంబులు 'ద్వయోర్జ్వాలకీలా' అ.), కనత్ ...దంభమునక్ = ప్రకాశించుచున్న ఉదయించునప్పటి కిరణములనెడి నెపముచేత, కైకొనివచ్చి, అరివ్రజంబు నెమ్మనమునక్ =పగవారివర్గముయొక్క హృదయమందు అని యర్థము—(అరి యనఁగా చక్రము. తన్మూలమున చక్రనామములన్నియుఁ జక్రవాకమునకును జెల్లును. 'అరిదరకరుఁడై, సుమనో, వరభరణధురీణుఁడై యవారితలక్ష్మి, స్థిరవాసభాసురుండై, నరసింహుండొప్ప' నని నరసరాజీయము. చక్రవాకముల హృదయమందని భావము.) వైచి, హృదయమందు బడబాగ్నివైచుటయనఁగా మిక్కుటమయిన శోకాగ్నిని బుట్టించుటయని తెలియునది. పాండు...లాపము—పాండురుచి మండల=తెల్లని కిరణముల-వెన్నెలల-పటలము. అనెడు, తెల్లనికాంతిసమూహముతోఁగూడిన, కీర్తి కలాపము=కీర్తిసమూహమును, ఒందునిందునిమెయిక్ = పొందుచున్న చంద్రునిదేహమందు, అతి... సంగతిక్ - అతిదుర్భర=మిక్కిలి భరింప నలవికాని, తత్ =ఆ బడబాగ్ని జ్వాలయొక్క,భరణ= మోచుటయొక్క, ప్రసంగతిక్ =కూడికవలన, కందు=కమిలి యేర్పడ్డ నలుపు - అగ్నినిదాల్చుటచే మాఁడి కలిగిన మచ్చ యనుట. తోఁచెను.

ఔర్వకీలములను దెచ్చుట 'తను...సుధానిధిని' గ్రాఁచుటంజేసి. ఉదయాంశుదంభమునఁ దెచ్చుటయేలన తూర్పుసముద్రముననుండి కదా పయికినుదయించుట. కాన యప్పు డా సముద్రమునందుండి ఔర్వజ్వాలలను బట్టితెచ్చినాఁడు. బాలచంద్రుఁ డెఱుపనుట ప్రసిద్ధము. అట్లు తండ్రిని

గ్రాఁచు బడబాగ్నినిదీసి శత్రువులహృదయములందుఁ బెట్టుట మహాశౌర్యకృత్యము. కావునఁ జే 'పాండు...కలాపము.' అంతటి కీర్తి ధావళ్యములో నల్లనిమచ్చ యేమి. మోచితెచ్చిన యా బడబాగ్నిచే మాఁడి యేర్పడిన మచ్చ యది. ఇది వీరచిహ్నము. వీరులకు యుద్ధాదులవలని గాయములు మొదలగు వికృత చిహ్నములు వీరభూషణములుగాన కీర్తికిఁ గొఱంతలేదు. 'ఔర్వకీలముల్' 'మహత్' అయినవికాన 'కనత్' అంశువులుగా అపహ్నుతి. చంద్రుఁ డెఱుపుచాయతో నుదయించె ననియు, చక్రవాకములకు విరహాగ్ని మిక్కుటమయి పాసె ననియు, తెల్లనిపండువెన్నెలలు పర్వె ననియు, చంద్రునినడుమ కలంకము గానిపించుచుండెననియు భావము. పూర్వపద్యమున 'బింబమై' అనుటచే ఇంచుమించుగా నిండుచందురుఁడె కావచ్చునుగాన 'పాండురుచిమండల'ము చెప్పఁబడె నని తెలియునది. అలం. 'తను . . వైచి' సాపహ్నవంబగు నతిశయోక్తి. 'అతి...సంగతిక్' గమ్యోత్ప్రేక్షు, సమాసోక్తియు.

మ. పటుతారాపటఖండమండితనిజ ప్రాగంశుధారాపరి
స్ఫుటసూత్రంబులఁ బోఁగువాఁటి వెస నం భోవాహమార్గాఖ్యమా
నటవిం బ్రాక్తనభిల్లమాళిమణి వేఁ టాడఁ మదానేకప
చ్చట లోదంబులఁ బడ్డయట్లు తమముల్ జాఱెఁ బిలశ్రేణికిన్. 19

అ. ప్రాక్తనభిల్లమాళిమణి=పురాతనపు టెఱుకువాఁడయిన శివునియొక్క తలమానికమయిన చంద్రుఁడనెడు ప్రాఁతయెఱుకు తలమిన్న, అంభోవాహమార్గాఖ్యమా= మేఘమార్గమయినఆకాశము అనెడు, అటవిక్=అడవియందు, పటు...సూత్రంబులక్ - పటు=దృఢమయిన, తారాపటఖండ= చుక్కలనెడు గుడ్డపేలికలచేత, మండిత=ఒప్పుచున్న, నిజ=తనవియగు, ప్రాగంశుధారా=ఎడతెగక నిగుడుచున్న తొలుతటి కిరణముల నెడు, పరిస్ఫుటసూత్రంబులక్ =చక్కఁగా తెలియు ప్రాళ్లచేత, పోఁగువాఁటి=పోఁగుప్రాడుచుట్టి రాఁబఱపి. ప్రోఁగువారి అని ముద్రణపుప్రతి పాఠము. అందులకుఁ గూడఁబాఱినవాఁడై యని యర్థము వ్రాయఁబడియున్నది. పోఁగువాఁటి యనియె వ్రాఁతప్రతులం దున్నది. చుట్టును పోఁగుపాఱించుట దానిని మెకము తగులఁగానే యది కదలుటచే దానిరాక యెఱుకులకుఁ దెలిసి యెచ్చరికతోను నాయితపాటుతోను నుండుటకు. ఇందులకు మనుచరిత్రమున 'గాలిపరికించి దిగువదెస దొడ్డివల పన్ని యెగువ, పాలిమేర బారాదియగు దూరంబేఁగఁ బోఁగు వాఱించి యత్తాఁటివలమోవం దెరలెత్తి.' (మను 4. ఆ. 37 వచనము)

వేఁటాడక్, మదానేకపచ్చటలు=మదపుటేనుఁగుల గుంపులు, ఓదంబులక్ =కపటపు గుంట లను. (ఏనుఁగులకు ముఖ్యముగాను మఱియు వృషభాదులకును వేఁటకాండ్రు ఓదములుత్రవ్వుట కలదు. 'వల యురి యోదము గాలము, కలిగిక దా మృగముఁ బట్టి గజము రుమము దఱుపులు పట్టుదురు. (భార. శాంతి. ర. ఆ.) 'వల్లియలు వైచి యోదముల్ పెల్లుద్రవ్వి' యనుచోటను ప్రాళ్లువైచుట తెలియుటంబట్టి యిట పోఁగువాఁటి యను పాఠమే సరసము. ఓదములనఁగా నడవిలో వేఁటకాం డ్రేనుఁగులను బట్టునపుడు వాని మోసపుచ్చెడుకొఱకు నిర్మించునట్టి కపటపు గుంటలు.) పడ్డయట్లు, తమముల్ =చీఁకట్లు, బిలశ్రేణికిక్ జాఱెను=బిలముల వరుసలలోఁ జొచ్చెను.

'ప్రాగంశువులు' ఉదయమునప్పటివిగాన అవియే చాలనిడుదలుగా నిగుడుటచే 'ధార' లను టయు; దానిచే సూత్రంబులఁ బోగువాఱుటయు. ఆకాశమధ్యంగతుఁడుగాని అపరదిగ్గతుఁడుగాని యగు చంద్రుని కిరణము లంత దీర్ఘములుగాఁ జూపట్టవు. అప్పటికి గుహాలందును జీఁకట్లు దట్టముగా

నుండవు. కావునసే సూత్రసామ్యమునకైన నిడివికిని, గుహాలందు చీఁకట్లును దాఁగనిచ్చునంతటి పలుచనకును ప్రాంగణవు లనఁబడెను. 'తారాపటఖండము' దానికి గుడ్డపేలికలుచుట్టుట. 'పటు' ఆత్రాటి దార్ఢ్యముకొఱకు. 'ప్రాక్తనభిల్లమాళిమణి' పెక్కు సంవత్సరములుగా వేఁటయం దాతీఁతేతిన బలుదిట్టకావునసే యేనుఁగు లోదములంబడుట. చంద్రునికిరణములు ప్రసరించెననియు, వెంటసే చంద్రుఁడుదయించెననియు, నంత చీఁకటులు విచ్చిపోయి వెన్నెల ప్రకాశించుచుండెననియుఁ దాత్పర్యము. అలం. రూపకానుప్రాణితమైన ఉత్ప్రేక్ష.

మ. ఉదయోలూఖల మెక్కి నిక్కి సహజాం ఁ కోపేంద్రసంయుక్తుఁడై
చద లక్ బూద శశాంకసీరి కరవి ఁ స్తారంబులం బట్టి బి
ట్టదుమం గాఁ జకోరగోపతతిపా ఁ లై చంద్రికాక్షీరముల్
పొదవెఁ ఘూర్ణితదుగ్ధధామనిబిడ ఁ ప్రోద్భూతసంరంభముల్. 20

అ. శశాంకసీరి=చంద్రుఁడనెడు బలరాముఁడు, సహజ...యుక్తుఁడై=తనతోఁగూడఁ బొడచూపిన, అంక=చిహ్నమనెడు, సహజాంక=కూడఁబుట్టిన శ్రీవత్సమను లాంఛనముగల, లేక, సహజాంక=తోడఁబుట్టినవాఁడనెడు, ఉపేంద్ర=కృష్ణునితోడ, సంయుక్తుఁడై=కూడినవాఁడై, ఉదయోలూఖలము=ఉదయాచలమనెడు తోటిని, ఎక్కి, నిక్కి, చదలు అక్ బూద=ఆకాశమనెడి బూద కుండను-అనఁగా ఉట్టిపైనున్న పాలకుండను, కరవిస్తారంబులక్ = కిరణవిస్తారములనెడు చేతులు చాఁచుటలచేత, పట్టి, బిట్టు అదుమక్ =గట్టిగా ఒత్తఁగా, చంద్రికాక్షీరముల్ =వెన్నెలలనెడి పాలు, చకోరగోపతతిపాలై =వెన్నెల పులుఁగులనెడు (సహచరులయిన) గొల్లవాండ్రసమూహమునకు పాలు పడినవై-వారికబ్బినవైయనుట,ఘూర్ణిత...రంభముల్ - ఘూర్ణిత=తిరుగుడుపడుచున్న-చిమ్మిరేఁగుచున్న, దుగ్ధధామ=పాలసముద్రమనెడు పాలుంచు నింటియందు, నిబిడ=దట్టముగా, ప్రోద్భూత = పుట్టుచున్న, సంరంభముల్ =జలసంరంభములును—(కలకలములనియు), పొదవెక్ =వ్యాపించెను-పుట్టెను. చంద్రోదయమున క్షీరసముద్రము మిక్కిలి ఉప్పొంగెనని యర్థము. (పాలంతయుఁగాతీ గొల్లలపాలై నశింపఁగా నది యుంచిన యింటిలోనివారు చూచి కొల్లపోయెనని గలకలమును పెట్టిరని భావము.)

పొదవెక్ -ఇది ఒదవుయొక్క రూపాంతరమైన నిచటనర్థము మఱింత పొంకముగా నుండెడిని. అయినను 'పూను పొదవుల కాదిలోపం బొకండు వచించె; అది నిరాకరంబు' అని చిన్నయ్యసూరిగారు విధించియుండుటచే, వ్యాప్త్యర్థ మిట చెప్పఁబడెనని తెలియునది. చంద్రుఁడు కళంకయుక్తుఁడై యస్తాద్రిపై నుదయించెననియు, చంద్రికలు చక్కఁగాఁ గాసెననియు, చకోరములు చంద్రికాస్వాదనముఁ జేసెననియు, పాలసముద్రము చిమ్మిరేఁగెననియుఁ దాత్పర్యము. రూపక సంకీర్ణమైన ఉత్ప్రేక్ష.

శా. ఆవేళం బతిసంభ్రమానుగుణ గం ఁ గాంభోర్ధురంబుల్వలెక్
ద్యోవీథిం దెలివెన్నెలల్ నిగుడ నిం ఁ దుం డందుఁ గ్రీడించు దే
వావాసద్వీప మయ్యెఁ దన్మథితళు ఁ భ్రాబ్జంబులై తాఁ దా
రావర్గంబులు తత్కరోదకములై ఁ రాలెం దుషారాంబువుల్. 21

అ. ఆవేళక్, తెలివెన్నెలల్, పతి...వలెక్ : పతి = పెనిమిటియొక్క, సంభ్రమ = ఉత్సాహమునకు-చిమ్మిరేఁగుటకని భావము, అనుగుణ=అనుకూలములయిన, గంగాంభోర్ధురంబుల్

వలె=ఆకాశగంగ జలప్రవాహములో యన్నట్లుగా-(పతియగు సముద్రుఁ డుప్పొంగి చెలరేఁగఁగా నతనిభార్యయైన యాకాశగంగయుఁ దాను నుప్పొంగుటకు సూచకముగా వెల్లివొడిచెనో యన్నట్లనుట.ఇట'ఆర్తార్తే ముదితా హృష్టే ప్రోషితే మలినా కృశా।మృతే ప్రియేత యా నారీ సా స్త్రీజ్ఞేయా పతివ్రతా' అను పతివ్రతా నియమముచొప్పునఁ బతిసంతోషింపఁగాఁ బతివ్రత గావున గంగయు సంతోషించినదని తెలియునది. ఇందుండు=చంద్రుండు, అందుక్ =ఆ వెన్నెలరూపమయిన గంగా ప్రవాహమందు, క్రీడించు=విహరించెడు, దేవావాసద్వీపము = దేవలోకపు ఏనుఁగు - ఐరావతము, తారావర్గంబులు=నక్షత్రసమూహము, తత్ ...బ్జంబులు - ఆ (చంద్రరూపమైన) యైరావతముచేత, మథిత=కలంచి నలంపఁబడిన-తుత్తునియలు చేయఁబడిన, శుభ్రాబ్జంబులై = తెల్లదామరపువ్వులో యన్నట్లు, తా ఱొక్ =దిగుపా ఱెను-కాంతిమాసి డిందెననుట. తుషారాంబువుల్ = మంచు తుంపురులు, తత్ కరోదకములై = ఆ చంద్రుఁడనెడి యైరావతముయొక్క తొండమువలనఁ జాతిన (యాకాశగంగాజలముల) జలబిందువులో యన్నట్లు, రాలెను.

చంద్రోదయమయిన సముద్ర ముప్పొంగి రేఁగెననియు,ఆకాశమందుఁ దెల్లని వెన్నెలవెల్లికలు గాసెననియు, చుక్కలు గాంతి మాసె ననియు, మంచు గురిసె ననియు తాత్పర్యము. ఏనుఁగులు జలములం దీఁదులాడుటయు అందలి తామరలు చెల్లచెదరు సేయుటయు, తొండముల నీరెక్కించి కొని తుంపరలుగా సెగఁజల్లుటయుఁ బ్రకటములు. అలం. ఉత్ప్రేక్ష.

సీ. మిత్రాధికారంబు కే మీఱరా దని కాక, వెసఁ బట్టపగలు గా కే వింపలేదె
ర్మాఁకుల క్రింది సోమరు లెంత యనికాక, మలసి నీడలరూపు కే మాపలేదె
బాడబాక్షేప పాప కే మున కోపకకాక, యౌర్వాగ్ని నయినఁ కే జల్లార్పలేదె
రాజకాంతాకృతి కే ప్రతిసర్గ మని కాక, శిలలెల్ల సరసముల్ కే సేయలేదె

తే.జగతినిదియనిజగములుకేవ్రుగడనెగడె, హరునితలయెక్కివెలిదమ్ముకేనడఁగఁద్రొక్కి
కలశవారాశి నెమ్మేనఁ కే గలయఁబ్రాఁకి, కుముదరుచినేలికాముదీకేసముదయంబు.

అ. కాముదీ సముదయంబు=వెన్నెలల సమూహము, మిత్రాధికారంబు...కాక = (మిత్రుఁడనఁగా చెలికాఁడును సూర్యుఁడును) చెలికాని యధికారమును జవదాఁట రాదనియేకాని యని యర్థము. (సూర్యాధికారము మీఱరాదనికాక యని యర్థాంతరము.)వెసక పట్టపగలుగావింపలేదె= శీఘ్రముగా పట్టపగలుగానే చేయఁజాలదా-చేయనే చాలుననుట - (పగలు కావించుట సూర్యాధికారమని భావము.) ర్మాఁకుల...కాక=చెట్లక్రిందఁ బడియుండెడి మిక్కిలి సోమరులయిన వారలు ఎంతమాత్రపువారనియేకాని, మలసి=వ్యాపించి, నీడలక, రూపుమాపలేదే=నశింపఁజేయఁజాలదా-అనఁగా నీడల నలుపురూపును దెలుపుచేయఁ జాలదా యనుట. ఇక్కడ నీడలే సోమరులన్నాఁడు. బాడబా...కాక—బ్రాహ్మణుల నాక్షేపించు దోషమునకు, ఓపకకాక=సహింపకయేకాని, (బడబానల మార్చుటయని యర్థాంతరము.) ఔర్వాగ్నియైనక=(సముద్ర జలమందుండియు ఆఱని)బడబాగ్నియైనను, చల్లార్పలేదె =చల్లారునట్లు చేయఁజాలదా - చేయఁజాలుననుట. బాడబశబ్దము బ్రాహ్మణునందును ఔర్వునందును వర్తించును. ఔర్వుని బాడబుఁడని—(అనఁగా బ్రాహ్మణుఁడని) అడంపక విడిచినదనుట. బాడబమని. నామము గలిగియున్నదని భావము. రాజ...కాక= రాజాంతఃపురస్త్రీలయొక్క ఆకారములకు ప్రతిసృష్టియనియే కాని-చంద్రకాంతశిలాకారప్రతిసృష్టి

యని భావము. శిలలెల్ల సరసముల్ చేయలేదె=టాలనన్నిటిని నీరుగాఁ జేయఁజాలదా. చంద్రకాంతపుటాలె కరఁగునది. తక్కిన టాలనుగూడఁ గరఁగునేని చంద్రకాంతపుటాల కది మాఱగుచున్నది. ఇక్కడ 'రాజకాంత' అను శ్లేషముచేత నిది నిషిద్ధము గావించినాఁడు.

జగతిక్ ఇదియని, జగములు=లోకులు, పొగడక్=పొగడునట్లుగా, హారునితలయొక్కి=తెలుపుచేత హరుని మించినదైయని యర్థము—(హరుఁడు చంద్రుని తలయందుఁ గలవాఁడు గనుక నతని శిరస్సునందు పర్యాయనియు, లేక హరునిశిర మాకాశముగనుక దానియందు వ్యాపించియనియు నర్థాంతరము.) తెలిదమ్మిక్ అడఁగఁద్రొక్కి=తెలుపునందు తెల్లదామరను మాతీ, (తెల్లదామరను మొగుడఁజేసి యనియు తనకాంతిచేత వస్త్రమాపియనియు నర్థాంతరములు.)కలశవారాశి...ప్రాఁకి=పాలసముద్రముతో సాటియై, (పాలసముద్రముతో నేకీభవించి యనియు, దానిని కాఁగిలించికొనియు ననియు నర్థాంతరములు.) కుముదరుచినేలి=తెల్లగలువకాంతి నతిశయించి, తన కాంతిచేత తెల్లగలువకాంతిని బోషించియని యర్థాంతరము. నెగడెక్=విజృంభించెను.

ఇట సూర్యుఁడు, ఔర్వుఁడు, చంద్రకాంత మనువానికిఁగల మిత్ర, బాడబ, రాజకాంతములను పర్యాయములనుగొని వాని యర్థాంతరములగు చెలికానిని, బ్రాహ్మణునిని, రాజస్త్రీనిని నుల్లంఘింపరాదను శాస్త్రనియతిని శ్లేషశక్తిచే సంతరించి నిషేధములను సమర్థించినాఁడని తెలియునది. ప్రాఁకుల క్రింది సోమరులు, ఇంటిపంచె కాక నేలపఱపులేక చుట్టు ఆవరణములేక చెట్లక్రిందనే కాలుసేయియుఁ గదల్పలేక పడియుండువారు అతిమాత్రము సోమరులుగాన వారిని సరకుసేయమి. చెట్లక్రింది నీడలు తొలఁగిపోక స్థిరముగానుండుట ప్రకటముగాన సోపరిసామ్యము. ఇందు అతిశయోక్తియలంకారము.

వ. (a) వెండియు నఖండశశిమండల కుండలీతకుసుమకోదండకాండాసన హిండిత కరకుముదకాండప్రకాండతాండవిత పాండురపరాగమండలంబున మెండుకొనుచు (b)నిండార విరిసిన బొండుమల్లియల తండంబులం బొదలు మృదులదలపుటాంతరంబుల వడిగొనిన తేటతేనియం దోఁచిన శిశిరకరకిరణాసారంబు లుత్పల్లహల్లకపరాగమధురాచ్ఛమత్స్యండికాపుంజంబులం బొరలించి పుక్కిళ్లకు వెక్కసంబుగా ముక్కినబంటి మెక్కి మెడలు నిక్కించు చలచ్చంచుసుందరీబృందంబులయానందబాష్పబిందుసందోహంబులంగ్రందుకొనుచు(c)జిగిమిగులుతొగలదొర నిగనిగల మిగులఁబుగులుకొను నెగులునం దనమగని నగణితవనప్రదేశంబుల నరసియరసి వేసరి యోసరిలి సరసీమధ్యంబునం దననీడఁజూచి కంటిఁగంటినంటుకానిననుచు నంటంబోవ నదియునుం దవుల కవ్వలికిఁ జన నాసన్నుండయ్యనొల్లండు వల్లభుం డేల యని యుసురుసురనుచు నసురుసుర్రై పొక్కి జక్కవజవరాలి బహువిధావిల విలాపంబులకుం గనికరించిన తెఱంగునం గరంగు కురంగధరకాంతకందలంబుల జలజలని తెలినీటి జాలునం గ్రాలుకొనుచు, (d) నచ్చెన్నెల విచ్చలవిడిఁ బెచ్చుపెరిఁగి పచ్చతామానికంపుఁ జిప్పలం బరిశుద్ధాసవంబు నించకయ నించినట్లుండఁ జంచలనఖాంచలంబులం బయలుచిందించు

వారును (e) బూర్ణపాత్రంబులం దోఁచు నిండుచందురుం బిండి యమృతం బని వాసితాసవంబుఁ గ్రొలుచుఁ గలంకశంకం గలువఱేకుఁ దివిచివై చువారును, బ్రతి ఫలీతతారకంబులు ద్రాక్షాఫలంబు లని రిత్త చప్పరించువారును, నిజాననాం భోజభోజనంబులం బట్టిన మైరేయంబు మగలకుఁ ద్రావించునెడ వారు వాసనా ర్పిత సహకారపల్లవంబని చక్కెరమోవి చుఱుక్కున నొక్కినం గలక్వణిత కంకణాంకితకరంబులు విదిర్చుచుం గనీనికలు జెప్పల తుదల నప్పళించుచుం గమనీయసీత్కారకంఠనాదభేదంబులం గులుకరించుచుం బానశాలాపురోభాగ సమాననలదకాయమానంబులం బొడము పొడవెన్నెలలఁ బువ్వు లని యెత్తి ఱువ్వంబోవువారును, (f) కాదంబరీమదోన్మాదంబున మోదమ్ములు పెరిఁగి చేదమ్ములు సఱచుచుం జిందులుగ నాడుచుం బాడుచుం దమ నృత్తంబులకు మెచ్చి నెత్తమ్ములపగఱ పుత్తెంచిన యుడుగరు లని ముంగిళ్ల రంగుమాఱు ముత్యాలయరుంగుల చెఱంగులం దుఱంగలించు మెఱుంగులు కరాంగుళుల విప్పి కప్పికొనఁబోవువారును నై (g) యతిప్రబంధగంధోత్తమాగంధానుబంధ బంధురలగు సింధురయానల యుదస్త నాసామణి ప్రభాస్తబకంబుల నుల్లసిత గల్ల సితలోధ్రచూర్ణంబుల నున్నమితావటుంవిలంబిహారంబులఁ బేరెంబులు వాఱెనో యనం (h) గొన్ని యెడల నున్నతచంద్రశాలాబహిరంగణంబుల నడుగు లకు మడుఁగులుపఱచి నారని చరణకిసలయాయాసంబు లెఱుంగక చందనతిలకం బులు గరంగఁ బారుహారంబు లెగురఁ జపలమండలహీరకోరకంబులు వెలంగ భావిపుంభావసంభావనాపరిచయంబు సంపాదించుసొంపునం బింపిళ్లుగూయు కలికి కొమిరెల మొలకచనుమోసులం దులకరించిన తళుకుసిబ్బెంపుఁ దళతళ దళముకొనియెనో యన (i) నొక్కొక్కకడం గడవరాని తమచేడియల బెడంగు నుడుగుల నడుగు లావమడలుగా వచ్చి యభినవవిహారహర్మ్యంబులు సొచ్చి శాత కుంభస్తంభంబుల నత్తమిల్లి యుత్తరీయంబులుపట్టి తివియ నీడిగలంబడుచుం దనులతల యడంకువలం దఱుఁగని వడంకులం దనుదాన ముడిసడలు నిద్దంపువలువ లదరిపాటునం జరణాంగుళీదంశికలం బట్టి నుసిమిన మిట్టివడి యిట్టట్టుఁగదలనేరక వరులహృదయపంజరంబులుదూటి యెట్టకేలకుంజిట్ట కాలకుంజెవియొగ్గినసిగ్గరికత్తి యలు వాతాయనంబుల డగ్గఱి మెలంగు చలినిగ్గులగనిం గని తొంగి చూచు ధూర్తసఖసుస్మితవదనం బని యదరిపడి పొదవుకొన్న నున్నచేలలఁ జిన్నారి నెఱికలఁ జెన్నారు మిసమిసలఁ గన్నంబు వెట్టి కైకొనియెనో యనఁ(j)గతిపయ స్థలంబులం బచ్చి దేఱు నంగవచ్చంబులతో వచ్చి తచ్చనవినయంబులు దెచ్చు కొని మోవిమాటి మాటాడియుఁ చేతులుగట్టుక నిలిచియు గట్టువాతనంబున కొడిగట్టిన దిట్టవిటులంబట్టి పూదండలంగట్టి వ్రేలింపం జూలాగతకిరణడండంబు

లకుఁ జెయిసాఁచు ముగుదమగువల కరనఖరకాంతి భంగంబులం బొంగిపొరలెనో యన (k) వేఱొండుచాయలం గోయకకోయ కాయజు మాయకత్తుల రాయిడిం బడలేక ధవలాంబరమాల్యానులేపననేపథ్యంబులు పూని మునివాపు చూచి వచ్చిన కర్పూరకదలీకాంకితకుంజంబులకు వచ్చి యచ్చట నఖలకుంజంబులు నట్లయుండం గొండొకసేపు వివరింపలేక వలపులవలనం దెలిసి నిజసమయనిలయంబు లీఁగు నిత్వరీజనంబుల మనంబు లరయవలసి మార్కొగలు మాటన కరుగుటయు, నవ్వేళ నెవ్వరిఁగానక యరణ్యరోదనంబు నిజంబయ్యెనని నిశ్శబ్దంబుగా నేడ్చుచుం జేయునదిలేక చేష్టలు దక్కియున్న యన్నెగులు వారింప సన్నిహితులై వారి కన్నీరు దుడిచి కవుఁగిట మన్నించినం గనుదెఱచి చూచి నన్నెలంతల విస్మయసూచనప్రభాధట్టంబుల నిట్టవెడిచెనో యన మఱియుం బెక్కు నెలవులం గళల యిక్కువలఁ గలసినయదన మదనకదనంబున సదమదంబులగు నంగంబుల నంగధట్టంబులు మార్పడవైచుకొని యుప్పరిగల బయళ్లకు నేగుదెంచి చందమామగుటికలు గ్రోలు మందయానల చెక్కుల వెలుంగు వలివెలుంగుం జూపి మీమొగముల మిలమిలలు గిలుబాడవచ్చెఁజుమీ వెన్నెలబచ్చు ముచ్చు వీఁడిచ్చోట మసలుట మనకు నేరమని నారులం బునారతంబులకు నెలయించి కొనిపోవు వలకారుల జూఱుకొప్పులం దొరఁగు విరిగుత్తులతోఁ బొత్తుగలసెనోయన (l) వెలసి యభివ్యక్తశుద్ధవర్ణబ్రహ్మంబు గావున నుర్వింగలవారినెల్ల సర్వజ్ఞులంజేయుచుఁ దారవాదధౌరేయంబుగావునఁ గొండలనెల్ల వెండికొండలఁ జేయుచుఁ బద్మాహితపాదప్రభూతనూతనస్రోతోవిశేషంబుగావున నఖిలభువనమాలిన్యంబులఁ దొలఁగింపుచుఁ బంకజభవాండమండపంబు సంకుచేసిన పొంకంబున నంకింపుచు నకలంకమీనాంకనిరంకుశయశోమరీచీవీచీ సధ్రీచీనంబై విజృంభించు సమయంబున. 23

అ. (a) వెండియుఁ=మఱియు, అచ్చవెన్నెల-ఇది కర్త. అఖండ .. మండలంబునఁ - అఖండ=నిండయిన, శశిమండల=చంద్రబింబమనెడు, కుండలీకుసుమకోదండకాండాసన=గుండ్రఁగాఁజేయఁబడిన (అనఁగా వలయాకారముగా మోపెట్టఁబడిన) పూవిలుతుఁ వింటినుండి, హిండిత=వెడలుచున్న - (హిడి గతౌ అని ధాత్వర్థము) కర=కిరణములనెడు, కుముదకాండప్రకాండ=తెల్లగలువతూపుల మిన్నలయందు, తాండవిత=ఆడుచున్న - (గాలికిలేచి యాడుచున్న), పాండురపరాగమండలంబునఁ=తెల్లని పుప్పొడిసమూహముచేత, మెండుకొనుచుఁ=మిక్కిలియగుచు-ఇట చంద్రమండలమును గుండ్రముగా మోపెట్టఁబడిన మరునివిల్లుగాను, అందుండి నిగుడు కిరణములను ఆ వింటినుండి వెడలు తెల్లగలువ తూపులుగాను రూపించినాఁడు. చంద్రబింబమగు జంద్రకిరణములును, మిక్కిలి స్మరోద్దీపకములుగా నున్నవని యాశయము. అచ్చవెన్నెలను జెప్పి చంద్రునుండి వెడలు కిరణములుజెప్పుట పునరుక్తప్రాయము. రెండవదాని కుసుమకోదండుని విల్లును తూపులునుగా నవస్థాభేదమునం జెప్పుటచే భేదమేకాని పునరుక్తిగలుగదన్నచో, అవస్థాభేదమందును నది వెన్నెల మెండు

కొనుటకు నుపయుక్తముగాక దానియందు తాండవితమగు పరాగముచేతనే మెండుకొనుట గలుగుటచే నిరర్థకమగుచున్నది. అనఁగా వెన్నెల మెండుకొనుటకు చంద్రబింబకిరణములు మన్మథ ధనుర్బాణములుగా రూపించుట యావశ్యకములుగావు. కాన యిట పాఠదోషముగాఁ జూఁపట్టెడిని. నిండయిన చంద్రబింబమువలె గుండ్రముగా మోపెట్టఁబడిన పూవిలుతుని వింటినుండి, హిండిత=పెడలుచున్న, కుముద...తెల్లగలువ పూఁదూపులయందు, తాండవిత=రేఁగియాడుచున్న, పాండురపరాగమండలంబు అనఁ=తెల్లని పుప్పొడిసమూహమో యనునట్లు, మెండుకొనుచునని పాఠము గ్రహింపవచ్చును. ఇందు 'కర' శబ్దము త్యక్తము. అఖండ...కుండలిత=ఉపమితసమాసము గావింపఁబడెను. వింటిని గుడుసుపెట్టి యవ్వారిగాఁదొడిగిన తెల్లగలువదూపుల దండడిని దొరుఁగు తెల్లని పుప్పొడివలె నచ్చవెన్నెల మెండుకొనియున్నదనుట. లేక, మొదటిపాఠమునే గొని, పాండురపరాగ మండలంబున=ఆ కలువపూవుఁ దూపులయందలి తెల్లని పుప్పొడియనెడు సాధారణముగాఁ బర్వియున్న పుప్పొడిచేత నని యభేదాధ్యవసాయముచేతను నర్థము గ్రహింపవచ్చును. - సామాన్యమయిన తెలిపుప్పొడిని మరుని తెల్లగలువతూపులనుండి పర్విన పుప్పొడిగా నధ్యవసాయము.

(b) నిండార...తడంబులఁ=సమూహములందు, పొదలు=ఒప్పుచున్న, మృదుల...రంబులఁ=సన్నని తేకుదొప్పలనడుమనుండి, వడిగొనిన=వడసినట్టి, తేటతేనియఁ=తేటి తేఁటగా నున్న పూఁదేనెయందు, శిశిర...సారంబులు=చంద్రునికిరణముల జడులు - జడివలె నిగుడుచున్న కిరణములనుట. ఉత్పుల్ల...జంబులఁ - ఉత్పుల్ల=లెస్సగా విరిసిన, హల్లక=ఎఱ్ఱగలువలయొక్క, పరాగ=పుప్పొడియనెడు, మధుర=తియ్యని, అచ్ఛ=అచ్చమయిన, మత్స్యండికా=కండచక్కెరయొక్క, ('మత్స్యండీ పాణితం ఖండవికారే శర్కరా సితా' అ.) పుంజంబులఁ=పొళ్ళయందు, పొరలించి=పొలిపి, చలచ్చంచు...హంబులఁ - చలచ్చంచుసుందరీ = వెన్నెలపులుఁగు పెంట్లయొక్క, ('చలచ్చంచుద్విజజ్యోత్స్నాప్రయాశ్చ విషసూచకాః' విశ్వ.) బృందంబుల=సమూహములయొక్క, ఆనంద...హంబులఁ, క్రందుకొనుచు=సందడిపడుచు-అనఁగా బలియుచు-జలబిందువులు తెలుపువర్ణములోనివి గనుక వెన్నెలకు బలుపుగూర్చుట. బొండుమల్లియల నిండారవిరియుట, తేకులు సడలి పూఁదేనె పక్వమైవడియుట, దశములు పుటములు (దొప్పలు) అనుట పూఁదేనె నిలుచుటకు, తేనె వడిసి తేటయగుట కిరణంబులఁ దోఁచుటకు. ఏదేని భక్ష్యములను కండచక్కెర మొదలయినవానితో బరపిగొనుట సహజము. ఇట కండచక్కెరకు బదులుగా ఎఱ్ఱగలువ పుప్పొడిని జెప్పినాఁడు. ఇందులకు 'గోధూమనేలికాగుచ్ఛంబు లల్లార్చి ఖండశర్కరలతోఁ గలపికలపి' (శృంగారనైషధము) నిండారవిరిసిన బొండుమల్లెలకును వెండిగిన్నెలకును, అందలి పూఁదేనెకును మద్యమునకును, అందు వ్యాపించిన చంద్రకిరణములకును తెల్లని పిండివంటలకును, ఎఱ్ఱగలువ పుప్పొడికిని కండచక్కెర పొడికిని ప్రతియని తెలియునది. ముక్కునబంటి యనుచో 'మాత్రాద్యర్థే తు బంట్యాది స్తుతఃపూర్వే తు నః క్వచిత్' అని యధర్వణపచనము.

(c) జిగి...నిగలఁ=కాంతి అతిశయించుచున్న చంద్రునియొక్క నిగనిగలచేత, మిగులఁ=మిక్కిలి, బుగులుకొను=ఆవరించుచున్న, నెగులునఁ=వెతచేత, తనమగనిఁ=పోతుపిట్టను, అగణిత వనప్రదేశంబులఁ=లెక్కలేనివనములపట్టులందు-లేక, నీటిపట్టులందు, అరసిఅరసి=వెదకివెదకి, వేసరి=విసికి, ఓసరిలి=ఒత్తగిలినదై, సరసీమధ్యంబునఁ=మనికిపట్టయిన కొలంకునడుమ, అంటుకానిఁ=ప్రియుని, కంటిఁగంటిఁ అనుచు, అంటఁబోవఁ=కదియరాఁగా, అదియును=ఆ నీడయును, దవులక=

చిక్కక, అవ్వలికిఁ+జనఁ=అవతలికిఁబోఁగా ఆసన్నుండయ్యుఁ=డగ్గతినవాఁడయ్యును, వల్లభుండు=మగఁడు, ఏల ఒల్లండు, అని, ఊసురుసురనుచుఁ = ఉస్సురని నిట్టూర్పులు పుచ్చుచు, అసురుసుఁ=బ్రుసుక్కినదై.

క. 'ముసరుకొను జరభరంబున, నసురుసుఁగొయున్న మమ్ము ♦ నడిఁకించితి వి
ట్లుసురు మనఁ బడుము' (మనుచరిత్రము)

పొక్కు=పరితపించుచున్న, జక్కవజవరాలి=చక్రవాకస్త్రీయొక్క, బహువిధ=పెక్కువిధ ములయిన, ఆవిల=కలఁతనొందిన, విలాపంబులకు=పలవించుటలకు, కనికరించిన = జాలిపడినట్లుగా, కరంగు, కురంగ...దళంబులఁ=మొలకలవంటి చంద్రకాంతమణులవలన, జలజలని = జలజలప్రవహించుచున్న (జలజల-ఇది నల్లాదులలోనిదిగాన నివర్ణకము. నివర్ణకము పరముగాకయుఁ బ్రయోగము గలదు. 'కలయవెల్లువఁగట్టి జలజలఁబ్రవహించు' (మను.) 'జలజల నలరులు రాలెను' (వసు.) తెలినీటిజాలునఁ=తెల్లని నీటివెల్లువచేత, ప్రకాలుకొనుచుఁ = ప్రకాశించుచు, చంద్రకాంతపు మోసులు కరఁగి తొరుఁగు నీటిజాలువలన వెన్నెలతెలుపు మఱింత వెలిఁగెననుట.

(d) విచ్చలవిడిఁ=అడ్డులేక, ఇందులకు కర్త అచ్చవెన్నెల. పెచ్చుపెరిఁగి=మిక్కిలి వర్ధిల్లి. తన ధావళ్యప్రకాశములకుఁ బుష్టి పూర్వోక్తవిధములఁ గలుగుటంజేసి, విచ్చలవిడి పెచ్చుపెరిఁగినదనుట. పచ్చ...చిప్పలఁ=మరకత మణిమయములయిన చిప్పలవంటి పాత్రలు, పరిశుద్ధాసవంబు=తెల్లనిసారాయము. నించకయ నించినట్లుండఁ = పోయకేపోసినట్లుండఁగా - ఆ పచ్చపాత్రలలో వెన్నెలప్రసరించుటచే తెల్లనిసారా పోయకయే పోసినట్లుండెననుట, చంచలనఖాంచలంబులఁ = కదలుచున్న వ్రేలికొనలచే, బయలుచిందించువారు = వెలికినొలుకునట్లు చేయువారును - నిండుగ నుండుటచేతఁ ద్రావుట కనువుపడదుగానఁ గొంత యొలికించుచున్నారనుట. ఆసవమనఁగా చెఱకు రసముతో జేయఁబడినమద్యము. ఇది యొక తెగ స్త్రీలు. ఇట్టితెగ స్త్రీలు మీఁదఁ గొందఱు చెప్పఁబడెదరు. వీని కన్నింటికిని 'ఐ' అను దానితో నన్వయము.

(e) పూర్ణపాత్రంబులఁ = నిండినపాత్రలందు, తోఁచు=ప్రతిబింబించు, నిండుచందురుఁ పిండి, వాసితాసవంబుఁ=ఆ పాత్రలో నున్న కలువలమొదలయిన పువ్వులచేత వాసనగలదిగాఁ జేయఁబడినమద్యమును, అమృతంబని=చంద్రుఁడమృతమయుఁడు గనుక వానిని నలిపి పిండఁగాఁ దొరిఁగిన యమృతమే యని నిశ్చయించి, క్రోలుచుఁ = త్రాగుచు, కలంకశంకఁ = ఆ చంద్రుని యందలి కళంకమనుశంక చే, కలువతుకుఁ =ఆయాసవమందలి కలువపూరేకును, తివిచివైచువారును=తీసివైచువారును-ఆసవము వాసితమైనదిగాఁ జెప్పుట యమృతమని భ్రమగొలుపుటకు. ఇందుఁ గేవలముగ్ధలని తెలియుచున్నది. ప్రతిఫలితతారకంబులు=అందు ప్రతిబింబించు చుక్కలు, ద్రాక్షాఫలంబులని=ద్రాక్షపండ్లని, రిత్త చప్పరించువారును=వట్టిదే చప్పరించువారును-(తారకశబ్దము 'కనీనికాయాం నక్షత్రే తారకం తారకాపి చ' విశ్వము.) అని నపుంసకమునుం గలదు. ద్రాక్షాఫలములు చుక్కలుగాఁ జెప్పుటకు,

క. 'అరుదుగ నపు డొక్కొకయెడ, మరకతమణిపాత్ర గగన ♦ మండల మయ్యెఁ
జిరుపడముల పాసెము శశ, ధరుఁడయ్యెం జుక్కలయ్యె♦ద్రాక్షఫలంబుల్'(శృం.ఉ ౧౩-౨)

నిజా...మైకేయంబు=తమ పుక్కిళ్లతోఁ బట్టిన యిప్పపూఁగల్లును, మగలకుఁ, ద్రావించునెడఁ =తమపుక్కిళ్లతోడనే త్రాగించునపుడు, వారు=ఆ ప్రియులు, వాస...వంబని=వాసనకై వేయంబడిన తియ్యమామిడి చిగురాకని, చక్కెరమోవి=చక్కెరవలె తియ్యనైనపెదవిని, చిలుకుఁగొనఁ, నొక్కినఁ = పంటనొక్కఁగా, కల...కరంబులు - కలక్వణిత = అవ్యక్తమధురమయిన ధ్వనులు

గల, కంకణ=కడియములచేత, అంకిత=గుఱుతిడఁబడిన, కరంబులు=చేతులు, విదిర్చుచుఁ, కనీనికల నప్పళించుచుఁ=నల్లగ్రుడ్లు కొనఁజెప్పలచేతఁ గ్రమ్మించు, కమనీయ=ఒప్పుచున్న, సీత్కార=సీత్ అని పలికెడు సీత్కారములనెడి,కంఠనాదభేదంబులఁ=ఎలుఁగు విశేషములను-అనఁగా స్త్రీలు రతికాలమందు పావురాలవలెఁజేయు కంఠధ్వనులను, గులుకరింపుచుఁ=మురిపెములుగాఁ బచరింపుచు, పాన...మానంబులఁ=మద్యపానము నేయునట్టి యిండ్లముందర వెలుంగుచున్న వట్టివేళ్ల ('నలదం స్యాత్పుష్పరసోశీరమాంసీషు న ద్వయోఃʼమేదిని.) పందిళ్లయందు, పొడము = పుట్టునట్టి, పొడవెన్నెలలఁ=వెన్నెల పొడలను, పువ్వులని=తెల్లనిపువ్వులని, భ్రమసి, ఎత్తిఱువ్వఁబోవువారును. చేయివిదిర్చుట నల్లగ్రుడ్లను గొనఁజెప్పలతో నప్పళించుట, సీత్కారములు నేయుటయు నొప్పిచేత. కులుకరించుట యని సొగసు గులుకఁజేయుటచే నా సీత్కారములు రతికాలికములవలెఁ జూపట్టుట. వెన్నెలపొడలను పువ్వులని రువ్వుట భ్రమము. పుక్కిళ్లతోనే క్రాగించుట వారల మోవి కొఱుకుట యలవడుటకు. అందులకు నెపము వాసనగట్టుటకై వైచిన తియ్యమావిచిగురనుట. దీనికిని 'ఐ'తో నన్వయము. మైరేయాదుల స్వరూపము—

'సీధు రిక్షురసైఃపక్వైరపక్వైరాసవో భవేత్,
మైరేయం ధాతకీపుష్పగుడధాన్యామ్లసంహితమ్.' (మాధవః)

పక్వమైన చెఱుకురసముతోఁ జేయఁబడినది సీధువు. పక్వముగాని చెఱుకురసముతోఁ జేయఁబడినది ఆసవము. ఆరెపువ్వు బెల్లము పులియఁ బెట్టిన కడుగు అను వీనితోఁజేయఁబడినది మైరేయమని భేదము. కొన్నిప్రతుల 'ధానామ్ల'మని యున్నది. అపుడు దనియాలును పులుసుతోఁ జేయఁబడినదని యర్థము. (మారం కామం జనయతీతి మైరేయం. మార+ఢక్) అను వ్యుత్పత్తిచే స్మరోద్దీపకముగనుక కామినీకాముకులు గ్రావుదురు. భేదములు పాటింపకయే సామాన్యముగా 'మద్యన్తు సీధు ర్మైరేయ మిరా చ మదిరా సురా। కాదంబరీ వారుణీ చ హాలాపి బలవల్ల భా'(భావప్రకాశము) అని చెప్పఁబడుచున్నది. మైరేయగుణములు-'తీక్ష్ణఃకషాయో మదకృత్ దుర్నామకఫగుల్మహృత్। కృమిమేదోఽనిలహరో మైరేయో మధురో గురుఃʼ సుశ్రుతము.

(ఛ) కాదంబరీమద ఉన్మాదంబునఁ=(కదంబరస్య కుత్సితాంబరస్య నీలాంబరస్య ఇయం కాదంబరీ అని వ్యుత్పత్తి. బలరామునికి ప్రియమైనదిగాన కాదంబరి-అనఁగా మద్యము.) మద్యపానమువలని మత్తుచేనయిన వేఁదుఱుచేత, మోదమ్ములు = ఉబ్బులు- వెట్టివెట్టి సంతోషములు, పెరిఁగి, చేదమ్ములు సఱచుచుఁ = చప్పట్లుగొట్టుచు, చిందులుగఁ = చిందులు త్రొక్కునట్లుగా, ఆడుచుఁ పాడుచుఁ, నృత్తంబులకుఁ=నాట్యములకు, నెత్తమ్ములపగఱ = తామరకుఁ బగవాఁడయినచంద్రుఁడు, పుత్తెంచిన ఉడుగరలు=పంపిన కానుకలు, రంగుమీఱు = వన్నె మీఱుచున్న, అరుఁగుల=తిన్నెల, చెఱుంగులఁ = తుదలందు, తుఱుఁగలించు మెఱుంగులు = ప్రకాశించుచున్న వెన్నెలతళుకులను, కరాంగుళులఁ విప్పి = వ్రేళ్లువిప్పి, కప్పికొనఁబోవువారును = మూసికొనుటకై గమకించువారును-ముత్యాలతిన్నెల తుదలందు వెన్నెలలు ప్రతిబింబించి మిక్కిలియు తళతళమని మెఱయుచుండుటచే వెన్నెలగాదు, తమకయిన కట్నములని భ్రాంతికలిగె ననుట. ముంగిళ్లయందనుట వెన్నెలపయిఁ బ్రసరించుటకు. అరుంగులు ముత్యాలవియనుట వెన్నెల ప్రతిబింబించి తళతళలాడుటకు.అరుంగులనుట కానుకలనించిన పాత్రికలవలెఁ దోఁచుటకు. ముత్యాలయరుంగులు కానుకలు నింపు వెండిపళ్లెరములవలెను అందులకు దళతళలాడు వెన్నెల తళుకు లుడుగరలవలెననియు గ్రాహ్యము. వెండిపళ్లెరములఁ గానుకలు నించుట ప్రకటము. ఇందే,

'అలరారక నెలకొలఁగట్టిన మహీ ♦ జావాలముల్ గొన్ని స
త్ఫలసాంద్రంబులు గొన్ని పల్లవరుచి ♦ ప్రాగ్భార పట్టాంబరో
జ్జ్వలముల్ గొన్ని సమగ్రశారదరజో ♦ జాలంబులై మాధవుం
డులుపానించిన కౌప్యపాత్రికలు నా ♦ నొప్పెక నృపాగ్రంబునన్.' (౧ ఆ. ౧౪౮)

ముత్యాలయరుంగులకు, 'ముదురువెన్నెలగాయు ముత్యాలదిన్నెపైఁ, బైఁడియచ్చనగుండ్లు పాఱవైచి' (యయా. ఆ. 3). ఐ=అగుచుండి-'పచ్చకామానికంపుఁ జిప్పల్' మొదలుగా, 'కప్పి కొనఁబోవువారును' అనువఱకుఁగల పలువగల స్త్రీలును నిట్లయి రనుట. చంద్రికచే నిన్నివిధముల భ్రాంతిబొందినవారై యనుట.

(g) అతి ..బంధురలు - అతిప్రబంధ=మిక్కిలి యెడతెగక నిగుడుచున్న, గంధోత్తమా= ('గంధోత్తమా ప్రసవ్నేరాకాదంబర్యః' అ.) మద్యములయొక్క, గంధ=వాసనయందలి, [అతి ప్రబంధశబ్దమునకు 'అతిప్రబంధప్రహితా స్త్రీవృష్టిభిః' (రఘు.)] అనుబంధ = ఆసక్తిచేత, బంధురలు=ఒప్పుచున్నవారు, (అతిప్రబంధ అనుటకు మిక్కిలి వాసనగట్టినయని యర్థము పూర్వ వ్యాఖ్యానమం దున్నదిగాని దానికి ఆకరము తెలియలేదు.) అగు, సింధురయానల=ఏనుఁగునడవంటి నడగల స్త్రీలయొక్క, ఉద్యస్త=(మద్యముద్రావుటకై) పయికెత్తఁబడిన, నాసామణి=ముంగఱ ముత్తియములయొక్క, ప్రభాస్తబకంబులక్=మెఱుంగు గుత్తులచేతను, ఉల్ల...చూర్ణంబులక్ - ఉల్లసిత=ఒప్పుచున్న, గల్ల=చెక్కిళ్లయందలి, సితలోధ్రచూర్ణంబులక్ = (అలంకారముకొఱకై ధరించు) తెల్లని లొద్దుగు పుప్పొళ్ళచేతను, (స్త్రీలలంకారమునకై లొద్దుగపుప్పొడిని దాల్చుట కలదు. అందులకు 'హస్తే లీలాకమల మలకే బాలకుందానువిరుద్ధం। నీతా లోధ్రప్రసవరజసా పాండుతా మానసే శ్రీఃl చూడాపాశే నవకురవకం చారుకర్ణే శిరీషం। సీమన్తే చ త్వదుపమగజం యత్ర నీపం వధూనామ్॥' (మేఘ) ఉన్నమిత=పైకెత్తఁబడిన, అవటు=మెడవంపులయందు, విలంబి= ల్రవేలుచున్న, హారంబులక్=ముత్యాలపేరులచేత, పేరెంబులు వాఱినో యనక్=పరుగులెత్తెనో యను నట్లుగా. ఈ వాక్యములకెల్ల వచనము తుది నున్న 'వెలసి'తో నన్వయము. ఇట నాసామణి 'ఉదస్త' మగుటయు, గల్లము ఉల్లసితమగుటయు, అపటు ఉన్నమితమగుటయు మద్యపానార్థము. వెన్నెల నాసామణి పయికెత్తఁబడునపుడు దానిపయి పొలసి చకచకలును, గల్లములు పుక్కిటి మద్యములచే మఱింత యుబ్బియు, పయికెత్తంబడియు నుండుటచేత దాని నిద్దంపు పయిభాగములఁ బూసియున్న లొద్దుగపుప్పొడిపయిఁ బొలసి మఱింత నిగనిగలును, మెడ పయికెత్తఁగా ల్రవేలుచున్న హారములపయిఁ బొలసి మఱింత తళతళలును గలిగించి తాను బలుపునొందినదని యాశయము. చంద్రి కలు నాసామణ్యాదులపయిం బొలయుటకే 'ఉదస్తాది' విశేషణములు మూఁడు నుపయుక్తములు.

(h) కొన్నియెడల, ఉన్నత...రంగణంబులక్=పొడపయిన మిద్దెటింట్ల బయటి ముంగిళ్ళ యందు, అడుగులకు, మడుఁగులు=చలువగుడ్డలు, చరణ...యాసంబు=చిగురుటాకులవంటి పాదముల కష్టములను, చందనతిలకంబులు (స్త్రీలు ఉత్తరదేశములందు చందనముతోడను దిలకంబులు పెట్టు కొందురు. దిక్సున్దరీపదనచందనబిన్దు రిన్దుఃl బిల్హణ.) చారుహారంబులు=సొగసయిన ముత్తెపుసరులు, చపల...కోరకంబులు=అల్లలాడుచున్న చెవికమ్మలయందలి మగరాలమొగ్గలు, భావి...చయంబుల్ - భావి=మోఁదటి, పుంభావ=ఉపరిసురతముయొక్క - మగలాగునందలి, సంభావనా=కలుగుటల యొక్క - చందనతిలక ప్రసవణాదులయొక్క యనుట. పరిచయంబుల్=అలవాటును, సంపాదించు సొంపునక్=సమకూర్చుకొనురీతిని, పింపిళ్లుకూయు=చిడుగుడుకూయుచున్న, కలికి కొమెరల=చక్కని

చిన్నపడుచులయొక్క, మొలకచనుమోసులక్ = మొలకవంటి పూపచన్నులందు, తులకరించిన = పొటమరించిన, తళుకు సిబ్బెంపు తళతళ = తళుకుగల పొడల తళతళయను కాంతులచేత, దళముకొని యెనో = దట్టమైనదో యన్నట్లుగాను, పింపిళ్లనఁగా పింపిసలు పెదవిమీఁదుగా నొక విధమయిన ధ్వని గలిగించుచు వర్తించెడు బాలికాక్రీడావిశేషము. (శ. రత్నాకరము.) ఇపుడు కలికి కొమిరెలు - ఇంకను బెండ్లికాలేదు. పెండ్లియైనను ఉపరిసురతమునకు వలయునంత ప్రౌఢలును గారు. కావున నే పుంభావరతము 'భావి'. ఉపరిసురతమందలి చందనతిలకము గరఁగుటలు, హారము లెగురుటలు, మణితములు మొదలయినవి నలవాటుచేయున ట్లున్నదనుట. వారి పింపిళ్లను, మణితధ్వను లలవాటు చేయుటగాఁ జెప్పినాఁడు. పుంభావ మనఁగా,

'ఈషత్కఠ్మపయోధరం గురుకటీప్రౌఢ్రప్రహారాద్భుతం
స్వేద్యత్కాఫల మేకహాస్యసరసం సంకథ్యపాదవ్యధమ్,
వారంవార మురఃప్రపాతసుభగం సందశ్యమానాధరం
కిఞ్చిద్ధత్తనితమ్బదేశనఖరం ధన్యో రతం సేవతే.'

'వల్గత్కచం వ్యాకులకేశపాశం స్వేద్యన్ముఖం స్వీకృతమన్దహాసమ్,
పుణ్యాతిరేకా త్పురుషా లభన్తే పుమ్భావ మమ్భోరుహలోచనానామ్.'

ఇందు మణితములకు,

'ముక్తాభూషణ మిన్దుబిమ్బ మజని వ్యాకీర్ణ తారం నభః
స్మారంచాప మపేతచాపల మభూ దిన్దీవరే ముద్రితే,
వ్యాలీనం కలకణ్ఠమన్దరణితం మన్దానిలైర్నన్దితం
నిష్పన్దస్తబకాచ చమ్పకలతా సాఽభూ న్న జానే తతః.' (భవభూతి)

'స్విన్నం మణ్డల మైన్దవం విలులితం స్రగ్భారనద్ధం తమః
ప్రాగేవ ప్రథమానకైతకశిఖాలీలాయితం సుస్మితమ్,
శాంతం కుణ్డలతాణ్డవం కువలయద్వన్ద్వం తిరోమీలితం
వీతం విద్రుమసీత్కృతం న హి తతో జానే కిమాసీ దితి.'

సిబ్బెము తెల్లని పొడ కావుననే దానితెలి తళతళలు వెన్నెలకు దలముకొలుపుట. చందనతిలకములు గరఁగుట, చారుహారము లెగురుట, హీరకోరకంబు లల్లలాడుటయు పింపిళ్లాటయందును పుంభావ సురతమందును గలుగుచున్నవని తెలియునది. పుంభావసురతమున చందనమతిలకము చెమటచేఁ గరఁగుటకు,

పూవుల భూరిసౌరభము ♦ పూని భరంపడి యేఁగుదెంచు బృం
దావనసంచరిష్ణుఁడు స ♦ దాగతి పాంథుఁడు దప్పిపెంపునఁ
ద్రావఁగలాఁడు బాలునివి ♦ ధంబునఁ జిత్రకగంధసార పం
కావిలమైనసం గువల ♦ యాక్షి భవద్రతిఘర్మతోయమున్.' (శృంగార.)

(i) ఒకొక్కకడఁ, కడవ...డియలఁ = త్రోసిపుచ్చరానిచెలికత్తెలయొక్క, బెడంగునుడు గులఁ = ముద్దుమాటలకు - సొగసుపలుకులకు, అడుగు లామడలుగా = ఒకొక్క యడుగు ఒకొక్క యామడఁగా, ఎప్పుడెప్పుడు చేరుదుమా యను తమిచేత అడుగామడగాఁ దోఁచెననుట. వచ్చి, అభినవ...హార్మ్యంబులు = క్రొత్తలయిన క్రీడార్థపు ఉప్పరిగలను, చొచ్చి, శాంతకుంభస్తంభంబులఁ =

బంగారు కంబములందు, అత్తమిల్లి=చేరగిలంబడినిలిచి, ఉత్తరీయంబు=పయివస్త్రము, తివియక=పెనిమిటి వీడువఁగా, ఈడిగలంబడుచుక=రాక పెనఁగులాడుచు, తనులతల అడంకువలక=మేను తీఁగల ముడుంగుకొనుటలచేతను, తఱుఁగని వడంకులక, తనుదాన = తనకుఁదానే, ముడిసడలు, నిద్దంపు=నునుపయిన, అదరిపాటునక=ఉన్నట్టున-ఏమఱిపాటున, చరణాంగుళీదంశికలక = కాలి వ్రేళ్ల నెడు పట్టుకారుచేత, నుసిమినక=లాగివైవఁగా, మిట్టివడి=దిగంబరలగుటచే బెదరున నట్టి పడి, ఇట్టట్టుగదల నేరక=వలువలేనందున నెటుపోవనుంగూడక, వరులహృదయపంజరంబులు=పెనిమిటులగూండ్లవంటి యొమ్ములందు-కాఁగిళ్లయందనుట. ఎట్టకేలకుక=కొంతసేపటికి,చిట్టకాలకుక = శృంగారపుఁ బలుకులకు, చెవియొగ్గి=ఆలించి, అనుకూలలైన, సిగ్గరిక త్తియలు=లజ్జావతులు- ముగ్ధాంగనలు, వాతాయనంబుల=కిటికీల, చలినిగ్గులగనిక = చల్లనికిరణములకు గనియైన చంద్రునిని, కని, ధూర్త...వదనంబు=దుండగపు చెలికత్తె నవ్వుతోడి మొగము, పొదవుకొన్న=కప్పుచున్న, నున్న చేలల=నునుపుగల వెలిపుట్టములవయిన, చిన్నారి నెఱికలక=సొగసయిన పైఁటపావడలు, నునుపు గల వలిపంపు పైఁటపావడ లనుట. నెఱిక లనఁగా పైటపావడలనుటకు,

'అచ్చవెన్నెలచాయ నవఘళింపఁగఁజాలు, నిద్దంపు వెలిపట్టునెఱిక గట్టి'

పైఁటపావడయైనచే పొదవుకొనుట కుపయుక్తము. చెన్నారుమిసమిసలక=మిసమిసయను కాంతులను, కన్నంబు వెట్టి కైకొనియెనో యనక=కన్నమిడి దొంగిలించెనో యన్నట్లుగా, సిగ్గరిక త్తియలుగావున పైఁట తివియఁగా ఈడిగిలంబడుట. తనులతల యడంకువలును, తఱుఁగనివడంకులును వలువముడి తనుదాన వీడుటకు హేతువు. ఇట్టట్టుగదలలేకుండుటకు హేతువు పెనిమిటులు వీడిన వలువల కాలివ్రేళ్లతోఁబట్టి తటాలున లాగివైచుట. ముడివీఁడి క్రిందికి జాఱుటచేతనే కాలివ్రేళ్లతోఁబట్టి లాగఁగూడుట. తటాలున లాగుట యాపడఁతులు దానిని దోడనే యెత్తి కట్టుకొనకుండుటకు. కావునే వారి కాఁగిలిగూండ్ల దూఱుట. గూండ్లనుటచే పిట్టలవశముగా గూండ్లం జిక్కినట్లు అవశలై పతుల కాఁగిళ్లం జిక్కువడుట. ఎట్టకేలకుక=వారి వశమునం జిక్కుటచే తుట్టతుదకు వారి చిట్ట కాల కొగ్గుట.'ఇంతలో కిటికీదాపునఁదోఁచిన చంద్రబింబమును నగుమొగముతోడి తమతోడిచెలి కత్తెమొగ మని భ్రమయుట. అట్టి మంతనపువేళ తొంగిచూచుటచే సఖి ధూర్త. పైటపావడ పొదువుకొనుట సిగ్గరికత్తెగాన.

(j) పచ్చితేఱు నంగమచ్చంబులతోక = పచ్చియాఱనిదంతక్షతాదిచిహ్నములతో, వచ్చి, తచ్చనవినయంబులు=కోడిగపు అడఁకువలు, తెచ్చుకొని, మోవిమాటి=పెదవినిగనఁబడనీక - అనఁగా పల్లొత్తులు తెలియునని తెలియకుండునట్లుగా ననుట. చేతులుగట్టుక నిలిచియు-ఇటకొనికి కాదేశము విచారణీయము. గట్టుకొని యనియే యుండవలయును. దీనిచే అతివినయములు పచరించుట తెలియునది. గట్టువాతనంబునకుక =ధూర్తత్వమునకు, దిట్టవిటుల=గడుగాయలైన విటకాండ్రను, జాలాగత కిరణదండంబులకుక = కిటికీలనుండివచ్చిన చంద్రకిరణముల నెడి కట్టలకు, ముగుదమగువల = ముగ్ధస్త్రీలయొక్క, కరనఖర...గంబుల=గోళ్లమెఱుఁగుల యలచేత, పొంగి పొరలెనో యనక=పల్లొత్తులు తెలియకుండుటకై మోవిమాటుట, తొమ్మినందలి గుఱుతులు తెలియమికొఱకు చేతులుగట్టుకొనుట. ఈ యంగమచ్చము లెప్పటివోకాక పచ్చిదేఱుచున్నందున నిట్టిచేఁతలు. ఇట్టిచేఁతలు వినయమునకును గలవు గాన వినయమునటించుట - అనఁగా మోవిమాటుట, చేతులుగట్టుట వినయముచేతనే కాని గోపనముకొఱకుఁగాదని తెలుపుటకై. ఇట్టి యపరాధులగు విటులకు గట్టివాతనము 'దిట్టలుగాన'. జాలాగత కిరణములు దండంబులవలె నుండుటచే పూదండలని భ్రమము. ఇట్లనిభ్రమ

యుటయు మిగుదలుగాన. ద్రవేలించుటకు గట్టిత్రాళ్లనుగాక పూదండలను గొనఁజూచుట దండనము కాని దండనము. ఇందులకు ద్రపేమతోఁ గోపము పిరిగొనుట కారణము. వట్టికోపమయినంగదా గట్టిత్రాళ్లు, రాగము గూడియుండుటచే పూలదండలే త్రాళ్లయినవి. గోళ్లకాంతి భంగములనుట పొంగిపారలుటకు. అలలచేతనే వెల్లువపొంగుట. రాగము పూవువలె మెత్తనయినది. కోపము త్రాడువలె బరువయినది. రాగమును, గోపమును గూడఁగా త్రాడును, బూవును గూడిన పూదండ దండనసాధన మయినది.

(*k*) వేఱొండుచాయలక్ =మఱియొక వైపులను, కోయకకోయు=కోసినట్లు కనఁబడకయె కోఁతలు పెట్టునట్టి, కాయజు మాయకత్తులు=మన్మథుని మాయకత్తులయొక్క, రాయిడింబడలేక = శ్రమకు నోరువఁజాలక - అనఁగా మన్మథవేదనకుఁ దాళలేక యనుట. ధవళా...పథ్యంబులు= తెల్లని వస్త్రములు, పూదండలు, మైపూఁతలు వీనితోఁగూడిన వేషములు, పూని, మునిమాపు = సాయంకాల మందు, కర్పూర...కుంజంబులకున్ =కర్పూరపరంట్లచేత గుఱుతిడంబడిన సంకేతపుఁ బొదరిండ్లకు, వచ్చి, (ఇట తెల్లనివలువలు మొదలయినవి గట్టి సంకేతస్థలములకు వచ్చినా రనుటచే జ్యోత్స్నాభిసారిక లని తెలియునది.

'మల్లికామాలభారిణ్య స్సర్వాఙ్గీణార్ద్రిచన్దనాఃఽ,
క్షౌమవత్యో న లక్ష్యన్తే జ్యోత్స్నాయా మభిసారికాఃఽ' అని లక్షణము.

అఖిలకుంజంబులు = అన్ని పొదలును, అట్లయుండక్ =కర్పూరకదళికాంకితసంకేతనికుంజముల వలెనే యుండఁగా - అనఁగా వెన్నెలచేత నన్ని పొదలును కర్పూరకదళికాంకితసంకేతనికుంజ ములవలెనే యుండెననుట. కొండొకసేపు=కొంతసేపు, వివరింపలేక=తమసంకేతించిన పొదరిండ్లివి యని యేర్పఱుపనేరక, వలపులవలనక్ = కర్పూరవాసనలవలన, నిజసమయనిలయంబులు = తాము సంకేతముచేసిన పొదరింటిపట్టులు, ఈఁగు=తూఱు, ఇత్వరీజనంబుల=('పుంశ్చలీ ధర్షణీ బంధక్యసతీ కులజేత్వరీ' అమ.) విటకత్తియ గుంపులయొక్క, మనంబులు, అరయవలసి = తెలిసికొనవలసి, మార్గగలు=విటులు, మాటునకున్ =చాటునకు, అరణ్యరోదనంబు=అడవి యేడుపన్నమాట. నిశ్శబ్దం బుగాక్ =చప్పుడు లేకుండునట్లు-ఎలుఁగు వినఁబడనటుగా ననుట. చేయునదిలేక=ఏమిచేయుటకుఁ దోఁపక, చెయ్వులు=చేష్టలు, (ఇట అవ్వేళ నెవ్వరింగానక నిశ్శబ్దముగా నేడ్చుచున్నారనుటచే నాయికలు విప్రలబ్ధలును, బరకీయలు నని తెలియునది.

'క్వచి త్సంకేత మావేద్య దయితేనాథ వంచితా,
స్మరార్తా విప్రలబ్ధేతి కళావిద్భిఃఽ ప్రకీర్తితా.' అని లక్షణము.

అన్నెగులు=ఆ వంతను, వారింపక్ = పోఁగొట్టుటకు, సన్నిహితులై = దగ్గఱవచ్చినవారై, వారి కన్నీరు=ఆస్త్రీల కన్నీరు, అన్నెలంతల=ఆ విటకత్తియల, విస్మయసూచన...ధట్టంబులక్ =అచ్చెరు పాటును దెలుపు కన్నులకాంతులసమూహముచేత, నిట్టవొడిచెనో యనక్ =నిగ్గినదో యనునట్లుగా. కాయజుని కత్తులు మాయమైనవి గావున నే కోయక కోయుట. ధవళాంబరాదులు ధరించుట ధవళ మగు వెన్నెలలో తాము తెలియరాకుండుటకు. రూపువలనఁగాక వలపువలనం దెలియుట తెల్లని వెన్నెలలో నన్ని పొదరిండ్లును కర్పూరకదళికాంకితములగు నికుంజములవలెనే యుండుటంబట్టి. నిశ్శ బ్దముగా నేడ్చుట పరకీయలుగాన. అరణ్యరోదనంబు-అడవిలో నెంత యేడ్చినను విను దిక్కులేనట్లు తమ యేడ్పులు నని. ఇందులకు 'కి మరణ్యే రుదితం మయా' యని శాకుంతలము. విస్మయరసమును తెలుపు లోచనప్రభలును దెలుపు.

'ధవళబహుళముగ్ధా దుగ్ధకుల్యేవ దృష్టిః' (ఉత్తరరామ.)
'కటాక్షాః క్షీరోదప్రసరదురుపీచీసహచరాః' (ప్రతాపరుద్రీయమ్)

కావునసే వానిచేఁ దెలివెన్నెల నిట్టవొడుచుట. మఱియుఁ బెకుక్కసెలవులక్ =మఱియు ననేక స్థలములందు, కళలయిక్కువలక్ = మన్మథ కళాస్థానములను, కలసినయదనక్ =సంభోగించిన సమయమందు, మదన కదనంబునక్ =మన్మథయుద్ధమందు, సదమదంబులు=బడలి నలినలియైనవి, అగు, అంగంబులక్ =దేహములయందు, అంగదట్టంబులు,మార్వడవైచుకొని=కట్టుకొనవలసిన ప్రక్క తప్పి వేఱుప్రక్క వైచుకొని, లేక స్త్రీపురుషు లొకరిపావడల నొకరు గప్పుకొని, చందమామ గుటికలు గ్రోలు=చంద్రకిరణములు నాస్వాదించుచున్న. మందయానల=స్త్రీలయొక్క, చెక్కులవెలుంగు= చెక్కులందు ప్రతిఫలించిన, వలివెలుంగుక్ = చంద్రుని, మీమొగ...జూమీ= మీముఖములయందలి మిలమిలకాంతులను సంగ్రహించుకొనుకొఱకు వచ్చినాఁడుసుమీ, వెన్నెలబచ్చు=వెన్నెల నాఁడు గాఁడు - అనఁగా చంద్రుఁడు, వీఁడు, ప్రుచ్చు=దొంగ, కాఁబట్టి, ఇచ్చోట మసలుట=తడవుగా నుండుట, నారులక్ =స్త్రీలను, పునారతంబులకుక్ =పునస్సంభోగములకు, ఎలయించి=ఉల్లసింపఁ జేసి, కొనిపోవు=తోడ్కొనిపోవు, లేక, ఎలయించికొని= కూడఁదీసికొని, పోవు, వలకారుల=విట కాండ్రయొక్క, జారుకొప్పులక్ = సేసకొప్పులనుండి- జారుసిగలనుండి, తొరఁగు=రాలుచున్న, విరి గుత్తులతోక్ = పువ్వుగుత్తులతోడ, పొత్తుగలసెనోయనక్ = జతఁగూడినదోయన్నట్లుగా, అంగములు సదమదంబులనుట కళలయిక్కువలు దెలిసి కలసినందున. అంగదట్టంబులు మార్వడవైచుకొనుటయు అంగములు సదమదము లగుటంజేసి. పావడలు సరిగాఁగట్టుకొనుటకునుగూడ సత్తువలేనంత సదమద మును జెప్పుటచే గాఢరతి తెలియునది. బడలికదీఱుటకై యుప్పరిగల బయళ్లకు రాక. చందమామ గుటికలు గ్రోలుట ఆప్యాయనమునకు. అందులకై మొగము పయికెత్తఁగా చెక్కుటద్దంబులందు చంద్రుఁడు ప్రతిబింబించుట.

వెన్నెలబచ్చనుట బచ్చువాండ్రకే మోసపుచ్చుటలు సహజముగాన చెక్కు-ల ప్రతిబింబించిన చంద్రుఁడు ముఖకాంతి నపహరింప వచ్చినాఁడని మసలరాదనుట నాయకులు మరలఁ బునారతికిఁ గొంపోవుటకు. దీనిచే నాయికలును ముగ్ధలని తెలియునది.

(1) వెలసి=ప్రకాశించి, అభివ్యక్త...గావునక్ - అభివ్యక్త=ప్రత్యక్షమయిన, శుద్ధబ్రహ్మ వర్ణంబు=పరిశుద్ధాక్షరబ్రహ్మము గావున, ఊర్విఁగలవారినెల్లక్ =భూమిలోఁగలవారినందఱను, సర్వ జ్ఞులక్ జేయుచుక్ = సకలవిద్యాపారంగతులను జేయుచు నని యర్థము. లేక శుద్ధవర్ణ బ్రహ్మ మనఁగా - ధవళవర్ణ బ్రహ్మము హరుఁడు. ఆ దేవుఁ డభివ్యక్తుఁడైన తాను సర్వజ్ఞుఁడు గనుక నుర్వింగలవారినెల్ల సర్వజ్ఞులను జేయుచున్నాఁ డనఁగా సారూప్య మేదీప్యమానులం జేయుచున్నాఁ డని యర్థాంతరము. అభివ్యక్త ధవళవృద్ధమనియు ఊర్వింగలవారినెల్ల సకలపదార్థజ్ఞానము గలవారిని జేయుచున్నదనియుఁ జంద్రికాపరమయిన భావము. బ్రహ్మమనఁగా 'బృహబృహివృద్ధౌ' అనెడి ధాతువువలనఁ బ్రవృద్ధమైన వస్తువని తెలియునది.

తారవాద...చేయుచుక్ - (తారవాదమనఁగా రసగుటిక-తరుసంబంధియైనది తారవము అనఁగా వృక్షరసము- దానిని భక్షించునది తారవాదము. లేక, తారమనఁగా వెండి, దానియొక్క వాదము తారవాదము. తక్కువలోహాముల నెక్కువలోహాములుగాఁజేయు విద్య వాద మనఁబడును.

తారవాదధ్యాశేయము గావునఁ గొండల నన్నిటిని వెండికొండలుగాఁ జేయుచు నని యర్థము- తార మనఁగా నక్షత్రమును, నపుంసకలింగమును. తారవాదధ్యాశేయ మనఁగా నక్షత్రముతో రచ్చలాడుటయందు గట్టిది - అనఁగా నక్షత్రకాంతితో నొడ్డారించి మించునది యనియును, కొండలనెల్లఁ దెల్లగాఁ జేయుచున్నదనియును జంద్రికాపరమయిన భావము.

పద్మా...విశేషంబు-పద్మా=లక్ష్మీదేవికి, హిత=ప్రియుఁడయిన విష్ణుదేవునియొక్క, పాద=అడుగుపలన, ప్రభూత=పుట్టిన, నూతన=క్రొత్తయగు,స్రోతోవిశేషంబు=ప్రవాహ విశేషము గనుక- అనఁగా విష్ణుపాదములందుఁ బుట్టిన భాగీరథి గనుక, అఖిల...గింపుచున్=సమస్త లోకముల యొక్క, పాతకములను భజించునని యర్థము - పద్మ=కమలములకు, అహిత=శత్రువైన చంద్రుని యొక్క, పాద=కిరణములపలన, ప్రభూత=పుట్టిన, నూతనస్రోతోవిశేషంబు గావున-ప్రభారూపమయిన ప్రవాహముగాన - వెల్లివొడిచిన వెలుఁగుగాన యనుట. అఖిల...అడంగింపుచున్=సమస్త లోకముల యంధకారములను నివారించినదని భావము. ఇట చంద్రికయందుఁ జంద్రకిరణ జనిత స్రోతోవిశేషారోపము చేసినాఁడుగనుక రూపక మలంకారము. ఇది కవికల్పితముగాన యుత్ప్రేక్ష యనరాదు. 'స్వర్గంగా విమనస్కకోకవదనస్రస్తా మృణాళీలతా' అనుచో స్వర్గంగా...సదృస్తమైన మృణాళీలత కవికల్పితమయ్యును రూపకాలంకారమున కుదాహరింపఁ బడియున్నది.

పంకజభవాండమండపంబు=బ్రహ్మాండమనెడు మండపమును, సంకుచేసిన పొంకంబునన్=తెల్లరంగుచేసిన విధమున-సంకువుల సున్నముతో పాలగచ్చుచేసిన ట్లనుట. అంకింపుచున్=ఉల్లసిల్లుచున్, అకల...చీనంబై - అకలంక=నిర్మలమయిన, మీనాంక=మన్మథునియొక్క, నిరంకుశ=అడ్డులేని, యశఃకీర్తియొక్క, మరీచి=కాంతితోడ, సద్రీచీనంబై=సమానమై-అనఁగా మన్మథుని యశస్సుకాంతియో యనునట్లుగా-మన్మథోద్దీపకముగా నని భావము. విజృంభించు సమయంబునన్=చెలరేఁగునపుడు.

శా. అచ్చంపుండెలి నిండువెన్నెలలతో నబ్జారి వచ్చెం గడున్
హెచ్చెం బచ్చనివింటిజోదు చలిగా నేతెంచె నిచ్చోటము
చ్చిచ్చుం గూడిన నోర్చునే చెలి యయో నెచ్చెల్లంచు నాళీజనం
బిచ్చన్ మెచ్చఁగ మంజువాణి సకలా నీభీష్టక్రియాధుర్యయై. 24

అ. మంజువాణి, అబ్జారి=చంద్రుఁడు, అచ్చంపు...వెన్నెలలతోన్, వచ్చెను, పచ్చనివింటి జోదు=మన్మథుఁడు, ఏతెంచెన్=వచ్చెను, ముచ్చిచ్చును=మూఁడగ్నులును, చెలి=గిరికాదేవి, అయో చెల్లంచున్=అయ్యయ్యో నేఁ జెల్ల నని పలుకుచు, ఆళీజనంబు=చెలికత్తెలగుంపు, ఇచ్చన్ మెచ్చఁగన్=మనసున మెచ్చునట్లుగా,సకల...ధుర్యయై=అన్ని కోరిన పనుల భారము వహించినదై- నెఱవేర్చఁ బూనినదై. మాఁదికన్వయము.

సీ. రిక్కరాయనికళల్ నెక్కుగీటకమున్న, వెడతూపు దృగ్వీథిఁ బడకమున్న
యెలతుమ్మెదలదిమ్ము తలఁగ్రమ్మకయ మున్న, చిగురు చేపట్లకు డిగకమున్న
కలికికోయిల గళ గ్రహము సేయకమున్న, రాచిల్కమాటకు రాకమున్న
నిసువు తెమ్మెరదంట యసువులంటకమున్న, రాయంచ కాళ్లఁ దొక్కలకయమున్న
తే. యబ్జముఖులార యేఁబోయి యచలకన్య, యుత్తలము దెల్పి వసురాజు చిత్తమరసి
వత్తునత్యంతశుభ వార్తఁ దెత్తునని చుఁ, గొమ్మహారంబుపూని యేఁగుటయునిచట.

అ: అబ్జముఖులార = ఓచెలియలార, రిక్కరాయనికళల్ = చంద్రునికళలు, చెక్కగీటక మున్న =బుగ్గలుపొడుపకమునుపే—(ఇట చంద్రకళలు చెక్కగీటు అనుటచే రెంటికిని సాదృశ్యము స్ఫురించెడిని. ఇట్లై మీఁదఁ జెల్ల నొళ్ళొక్కదానికిని సాదృశ్యవ్యంజకముగా విధేయము విధించియుండుట తెలియునది). వెడతూపు=వెడవింటిపూఁదూపు లేక వెడయునఁగా వెట్టిబుట్టించునట్టి మన్మథుని బాణము - అనఁగా ఉన్మాదనమైన యరవిందబాణము. అడి, దృగ్వీథిన్ = చూపుత్రోవను, పడక మున్న =పడుటకుమునుపే - ఇట కమలమాలకు చూపుతోడి సాదృశ్యసంబంధము స్ఫురించెఁను. మన్మథునిపరికరములగు చంద్రాదులలో చంద్రుఁడును, అరవిందబాణము నిటచెప్పఁబడినవి. బుగ్గలుపొడుచుటయు, దృష్టిపథమునఁ బొడకట్టుటయుఁ బ్రతికూలుర చేష్టితములని తెలియునది. మన్మథబాణములు ['ఉన్మాదనస్తాపనశ్చ శోషణః స్తమ్భనస్తథా । సమ్మోహనశ్చ కామస్య పఞ్చ బాణాఃప్రకీర్తితాఃʼ] అని యుండుటంబట్టి ప్రథమబాణమయిన పద్మము ఉన్మాదకముగాన వెడదూపనఁబడినది.

ఎలతుమ్మెదలదిమ్మ=కొదమతేంట్లరొద,తలఁగ్రమ్మకయమున్న =తలపట్టుకొనకమునుపే,చిగురు, చేపట్లకు=చేయిపట్టుకొనుటకు-గ్రుద్దులాటకు, డిగకమున్న, 'తుమ్మెదలదిమ్మ' తుమ్మెదల సమూహము తల గ్రమ్మటయునటచే తుమ్మెదగుంపులకును తలగ్రమ్మినకురులకును,'చిగురు''చే'అనుటచే నీరెంటికిని సాదృశ్యము వ్యంజితము. ఇటదిమ్మ శబ్దము సాదృశ్యపరముగా సమూహవాచకము 'తలదిమ్మగొనుఁ దుమ్మెదలదిమ్మచటన్' (విజయవిలాసము) మన్మథపరికరములోనివి తుమ్మెదలును చిగుళ్లును. తల గ్రమ్మటయు చేపట్లకు దిగుటయు ప్రతికూలుర లక్షణము.

కలికికోయిల=సొగసయినకోకిలము, గళగ్రహము...మున్న = గొంతుపట్టకమునుపే, రాచిలుక, మాటకురాకమున్న =వాదునకు రాకమునుపే,కోయిలయు, రాచిలుకయు,మన్మథునిపరివారము. కోయిల గళగ్రహము; 'రాచిలుక, మాటకురాక' యనుపీనిచే సాదృశ్యముప్యంజితము. గళగ్రహమునేయుట విరోధిలక్షణము. ఇటనేయర్థమున ప్రతికూలించుట. ఇందులకు 'గళగ్రాహీ పౌరందరపురవనీపల్లవరుచాం । దినప్రారంభాయాం తపనమహసామాదిపురుషః । సమింధే బంధూకస్తబకసహయోద్ధా దిశిదిశి । ప్రసర్పన్ కామాఖ్యశ్చరణకిరణానామరుణిమా' ॥ (మూకపంచశతి). మాటకువచ్చుట యనఁగా జోలికి లేక(వాదునకు) వచ్చుట. 'నామాటక రావలదు' అని లోకోక్తియు. కావమాటక వచ్చుటయు ప్రతికూలుర లక్షణము

నిసువు తెమ్మెరదంట=బాలసమీరఁడనుగడుసరి, అసువులంటకమున్న = ప్రాణముల నంటకమునుపే, రాయుచ, కాళ్లఁదొలకయమున్న =కాళ్లయందు బెనఁగొనకమునుపే-బాలసమీర కలహాంసములు మన్మథునివర్గములోనివి. నిసువు తెమ్మెరలకును అసువులకును సాజాత్యసంబంధము.వ్యజింతము.కలహంసకును కాళ్లదవులుటకును సంబంధము. సంబంధస్ఫూర్తియందు, కాళ్లదవులుటయనఁగా పోనీక కాలనుబెనఁగొనుట 'అంచలుగట్టి కాలితొడుసై చననీవుగదమ్మ ప్రొదిరాయంచ లివేటినంగడములు' (మనుచరిత్ర) పోనీకకాలి నరికట్టుటయని ప్రాతికూల్యపరమయిన యర్థము. ప్రాణములంటుటయుఁ బ్రాతికూల్యలక్షణమే. ఏఁగి=పోయి, అచలకన్య ఉత్తలము=గిరికవెత, అరసి=పరిశీలించి,కొమ్మహారంబుఁ =గిరికముత్తెపుఁబేరును - ఆనవాలుకొఱకనుట.

'ఇట చెక్కగీటక, దృగ్వీథిఁబడక' ఇత్యాదులను నొక్కయర్థమున సాదృశ్యసంబంధములను స్ఫురించునట్లును మఱియొక యర్థమునఁ ప్రాతికూల్యము వివక్షితమగునట్లును బొందుపఱిచినాఁడు.

ఎట్లన-రికక్...మున్న =చంద్రకళలవంటి చెక్కుల తళతళలు-చెక్కుగీటుట, వెడ...మున్న =వెడ తూపయిన తామరవంటికన్నులు-కన్నులగుట, ఎల...మున్న =తుమ్మెదలవంటికురులు-తలగ్రమ్మ్నుట,చిగు రు...మున్న =చిగురువంటిచేతులు-చేతులగుట, కలికి ...మున్న =కోకిలవంటియెలుగు-గొంతునఁగఁగు ట, రాచి...మున్న =రాచిలుక-మాటలు-మాటకు(మాటలాడుటకు)వచ్చుట, నిసువు...మున్న =లేతగాడ్పు వంటి ప్రాణములు-ప్రాణములుగనుండుట, కలహంస...మున్న. కలహంసవంటి సెన్నడలు-కాళ్లకు దగుఁట యని యిట్లు సాదృశ్యమునకు సాధర్మ్యమునకు వ్యంజకములుగా క్రియలు జోడించినాఁడు. మున్నగుపరికరములగుటచే బుగ్గలుపొడుచుట, కంటఁబడుట, తలగ్రమ్మ్నుట, చేతిగ్రుద్దులాటకు దిగుట, గొంతుపట్టుట, వాదుకువచ్చుట, ప్రాణములను గలంచుట, కాళ్లనరికట్టుట, యని యర్థములు దెలియు నది. ఇట చంద్రాదివస్తువులు తటస్థోద్దీపన విభావములుగనుక విరహవేదనా హేతువులని దెలియునది. అలం. అతిశయోక్తి.

శా. క్రీడామందిరజాల మార్గముల చక్కిక్కసిక్కి జాబిల్లిపా
గోడల్ నీరుగ జాలఁ ద్రోచి నెలతక్కళ్కుల్ వొచ్చి వెన్నాడి మై
నాడం గోమలి యోర్వలేక వలవంతం బద్మినీజాతికిం
గీడొ నుగ్రశిఖామణిం బలికె నక్షీణానులాపంబులన్. 26

అ. నెలతక్కుల్=చంద్రకిరణములు-గిరిక, క్రీడా...చక్కిక్క=కేళీగృహముయొక్క కిటికీల సందులవైపుగా, నిక్కి=సాగి - లోనికినిగిడి యనుట. జాబిల్లిపాగోడల్=చంద్రకాంతపు గోడలను, నీరుగ...త్రోచి=నీరయికరఁగి జాఱిపోవునట్లు చేసి, (ఇట వెన్నెలతక్కులను దొంగలుగాఁగాని పగ వారుగాఁగాని రూపించుటచే దొంగలు కిటికీలగుండ నిక్కిచూచి, ('గోడలు నీఱుగఁ, దుమ్మ్నగ గూలఁద్రోచి' యని యర్థాంతరము) చొచ్చి=లోపలఁజొరఁబడి, వెన్నాడి=వెంటఁబడి, మైఁ=దేహ మును, ఆడఁ=కాఁడఁగా - గ్రుచ్చుకొనఁగా, - కోమలి=గిరిక, వలవంతఁ=విచారముచేత, పద్మినీ జాతికిం=పద్మినీజాతిస్త్రీలకు - (తామరతీఁగలకని భావము) కీఁడు=నేగి, ఱొ, ఉగ్రశిఖామణిఁ= క్రూరజనులఁదు మిన్నయైనవానిని "ఉగ్రః కపర్దీ శ్రీకంఠశ్చితికంఠః కపాలభృత్" అన్నట్లు, ఉగ్ర డనఁగా శివుడు ఆతనిచూడామణియైన చద్రుననిభావము. అక్షీణానులాపంబులఁ = తిక్కపకాని-మాటినూటికి చెప్పెడు మాటలచే-అనఁగా రెట్టింపుమాటలచేత 'అనులాపో ముహుర్భాషా' అ.పతికను.

క్రీడా...త్రోచి=పగవారు (లేక దొంగలు) కిటికీలగుండ నిక్కిచూచి గోడల రాలఁగూలఁ ద్రోచి లోపలఁదూఱి వెంటఁబడి దేహమున నాయుధములచేఁ గాఁడునట్లనుట. ఓర్వలేకపోవుట'కో మలి'గాన. కీడగుటపద్మినీజాతి కేలయన్నచో వారు మిక్కిలియుఁ బతివ్రతలు - పతివ్రతలకే కదా యుగ్రశిఖామణులపలనఁ గీడు. ఆలాపములు 'అక్షీణ' ములగుట ఓర్వలేమిచేత. అవి ముహుర్భాషణ ములగుట 'వలవంత, చేత. అలం. సమాసోక్తి; పర్యాయోక్తము; 'పద్మినీజాతి' పదగతశ్లేషానుప్రాణితము.

శా. రాజీవాక్షుల నేఁచుపాతకివి చంక్రద్రా రాజవా నీవు నీ
రాజత్వంబునఁ జక్రముల్ మనియెనో కరంజిల్లి సత్సంతతుల్
తేజం బందెనొ డిందెనో యహిభయోత్క్రాదేకంబు తా జెల్లరే
రాజై పుట్టుట రశ్మిమాత్రఫలమే రాజోట దోషార్థమే. 27

అ. చంద్రా, రాజీవాక్షులక్ =తమ్మికంటులను, ఏఁచుపాతకివి=బాధించునట్టిపాపాత్ముఁడవు, తామరలవంటి కన్నుల వారుగాన తామరలకుఁ బగయైననీవు వారినిబాధించుట యని రాజీవాక్షీ

విశేషణము సాభిప్రాయము. రాజవా నీవు=నీవు రాజవగుదువా-కానేరవనుట. (రాజనామము గల వాఁడని భావము) నీరాజత్వంబునన్ =నీప్రభుత్వముచేత (నీచంద్రత్వముచేతనని భావము) చక్రములో = రాష్ట్రీములు (చక్రవాకములని భావము), మనియెనో =బ్రతికినవా, సత్ సంతతుల్ =సత్పురుష సమూహములు (నక్షత్రసమూహములని భా.) రంజిల్లి, తేజంబందెనో= మహిమనుబొందెనా, (ప్రకాశమునుబొందెనా యని భా.) అహిభయోద్రేకంబు = (మహీభుజామహిభయం స్వపక్ష ప్రభవం భయమ్') స్వపక్షమువలని భయము (సర్పమయిన రాహువువలని భయమును.), తాన్ =తాను, డిందెనో=తగ్గెనా, చెల్లరే=నేఁజెల్లబో, లేక, తాఁజెల్లరే=నేఁజెల్లఁబో, రాజై పుట్టుట=లోకమందు రాజుగా జన్మించుట. (రాజుఅను పేరుతోఁబుట్టుటయని భా.) రశ్మిమాత్రఫలమే=ధనముగడించుమాత్రపుఫలమా-(కిరణసంపత్తిమాత్రఫలమాయని భావము) రాజౌట, దోషార్థమే. (రాజ్యాన్తే నరకం ధ్రువమ్, అన్నట్లు)పాతకముకొఱకా -(రాత్రికొఱకా యనిభావము. చంద్రుఁడు నిశాకరుఁడనుట నిట యనుసంధించుట తెలియుచది.)

రాజపటుకు రాష్ట్రీములు బ్రతుకుటయు, సత్పురుషులు మహిమనొందుటయు, స్వపక్షభయము లేకుంటయు ఫలము. ధనముగడించి దోషములాచరించుటగాదని యర్థము. చంద్రునిచే చక్రవాకములు కుందునొందుటయు,చుక్కలు కాంతిమాయుటయు, రాహుగ్రహణభయమును, కిరణప్రసారమును, రాత్రియగుటయుఁ గలుగుట ప్రకటము. అలం. శ్లేషము.

ఉ ఇంతుల నేఁచుపాతక మగ్గదింతట నంఁతట బోదు పాంథలో
కాంతక నిన్ను ఘోరతమకైమై ఘనకైమై యజహత్కళంక మై
వంతులఁ బెట్టి యాఁటు పదికోవక్కలు సేయక పూర్వపక్షపుం
గంతుల కేమి చూచెదవు కేగా తుది నీబహుళార్తిఖేదముల్. 28

అ. పాంథలోకాంతక=విరహిజనులను తుదముట్టించువాఁడా, ఇంతులన్ = స్త్రీలను, ఏఁచు పాతకము అది=బాధించెడి యాపాపము, ఇంత నిన్నున్, ఘోరతమకైమై=మిక్కిలియు ఘోరమై, తమప్ ప్రత్యయము 'రాహ్వాఢ్యస్తే గుణే తమఃవి. అన్నట్లు తమస్సనఁగా రాహువు గనుక భయంకరరాహు రూపమైయని భావము.) ఘనకైమై=మిక్కిలిగాఁ బెరిఁగినదై-(మేఘమైయనిభావము.) అజహత్ కళంకమై=విడువని యపవాదమై విడువని చిహ్నమైయని భావము. 'కళంకోంకాపవాదయోఃఅ. ఇట రాహు మేఘ కళంకముల నపహ్నవించి పాతకత్వ మారోపితమైనది. పాతకము నీలవర్ణమని కవిసమయము.) వంతలఁబెట్టి=బాధలనుబెట్టి, ఆఁటుపది ప్రక్కలుసేయక=పదియాఁటు తునకలుగావింపక!(పదియాఁటుకళలుగల వాఁడనిభావము.) ఇంతటనంతటన్ బోదు=ఇంతటంతటితో తప్పిపోదు. కాఁబట్టి పూర్వపక్షపుంగంతులకేమి = ముందటికిరాని యిప్పటిదునుకుల కేమివచ్చె-(శుక్లపక్షపుదినదినాభివృద్ధికేమివచ్చెనని భా.)తుదిన్ =కడపట,నీబహుళార్తిఖేదములో =నీతఱుచయిన వ్యథలని దుఃఖములను-(బహుళపక్షమందలి క్షయమునని భావము.) చూచెదవుఁగా=చూచెదవుసో. యనుట. అలం. శ్లేషసంకీర్ణాపహ్నవము.

సీ. కమలించెఁ గాక యంగ్గజవిరోధిశిరోధిఁ, దల కెక్కఁ జాలనేగ్గహాలహాలంబు
క్రాఁచెఁ గాక పయోధిగ్గకాండప్రకాండంబుఁ,బెకిఁ బొంగించెనేగ్గబాడబంబు
తూఁచెఁగాక ముకుందగ్గతుందప్రఘూర్ణంబు, వెడలెనే దొడ్డఁ గాలిగ్గవిపినకీలి
యడఁచెఁ గాక శిలోగ్గచ్చయచ్ఛదాహంకృతుల్, గరఁచెనే నీరుగాగ్గసురపహేతి

తే. నీకరణి నిట్లు దయలేక నేలోక మేర్చు, నీకరణి యైన యలయత్రినేత్రమునకు
ఖరకరాలోకగాఢనిష్ఠురతపోగ్ని, బెటిలిపడ కున్కి భరమె కృపీటజన్మ. 29

అ. కృపీటజన్మ-(కృపీటమనఁగా జలము, దానివలన జన్మముగలవాఁడు అగ్నియు చంద్రుఁడునుగనుక) అగ్నిహోత్రుఁడా(చంద్రుఁడా యనిభా.)ఇట చంద్రునినగ్నిహోత్రునిఁగా నధ్యవసించి యర్థము చెప్పుట తెలియునది. వాలహాలంబు=కాలకూటము, అంగజవిరోధిశిరోధి=(మన్మథునిశత్రువయిన) శివుని కిత్తుకను, కమలించెఁగాక=కమలి నల్లఁబడునట్లు చేసెనుగాని, నీకరణిక్=నీవలె,కలకాకఁజాలినే = నిత్తికాకనేర్చినా, (చంద్రుఁడు శివుని శిరసున భూషణమైనాఁడని భా.)

బాడబంబు=బడబాగ్ని, పయోధి...డంబు=సముద్రమునీటిని, క్రాఁచెఁగాక=కాలనట్లు చేసెనుగాని; (నీకరణిక్) పైకిక్, పొంగించెనే=ఉబికించెనా(చంద్రోదయమందు సముద్రముపొంగుచున్నదని భావము.) విసినకీలి=దవాగ్ని-కారుచిచ్చు. ముకుందతుంద ప్రఘూణంబు=శ్రీకృష్ణుండయిన విష్ణునిపొట్టయనెడుతలవాకిటి ముందటి దిన్నయింటిని, ('ప్రఘూణప్రఘూణాలిందాఃబహిర్ద్వార ప్రకోష్ఠకే' అ.) తూఱెఁగాక=తూఱిపోయుడఁగి పోయెనేగాని, నీకరణిక్, ఎదఁగాలి=హృదయమును దహించి, వెడలెనే=బయలువెడలెనా, (చంద్రుఁడు విష్ణువు హృదయమునుండి పుట్టినాఁడని శ్రుతి.కృష్ణుఁడుగోపాదులను జుట్టుకొన్నదావాగ్ని క్రమంగి వారినిగాచుట భాగవతసిద్ధము.) సురపతిహేతి=దేవతలకధిపతియైన యింద్రుని ఆయుధమయిన వజ్రము, శిలో...తుల్—శిలోచ్చయ=కొండలయొక్క,ఛద=ఱెక్కలయొక్క,అహంకృతుల్=అహంకారములను,అడఁచెఁగాక=అడఁగించెనేగాని, నీరుగాఁగరఁచెనే (చంద్రకిరణములచేతఁ జంద్రకాంతపుకొండ కరఁగుచున్నవనిభావము.)

(కాలకూటాదులగు నాలుగింటికంటె నీవు వేండ్రమయినవాఁడవు.) ఏర్చు=దహించుచున్న, నీకున్=అగ్నిహోత్రుఁడయిన నీకు, అరణి=పుట్టుచోటు, ఐన, అల అత్రినేత్రమునకున్, ఖర...గ్ని—ఖరకర+ఆలోక-(వేండ్రమయిన కిరణములుగల) సూర్యుని చూచుటయనెడి, గాఢ=గాటమున, నిష్ఠుర=కటువునయిన, తపోగ్నిక్=తపస్సువలని యగ్నిచేత, పెటిలిపడకఉన్కి=చిట్లిపడిపోకయుండుట, భరమె=బరువా-కాదనుట. కాలకూటాదులను మించిన పెనువేండ్రముగల నీవంటి నిప్పునుగన్న యత్రికంటికి సూర్యునిఁజూచుఁ దపమునలుపుట యొక కష్టముగా నేరదనుట.

'కృపీటజన్మ' అని చంద్రు నగ్నిగా నధ్యవసించుట తత్తీవ్రత్వాతిశయసమర్థనమునకై. సాటికిఁ దెచ్చిన కాలకూటాదులును నగ్నిస్వరూపములుగాన అత్రితపమును నగ్నిగా రూపించినాఁడు. ఆయగ్నులనెల్ల మించిన నీబోఁటియగ్నినిదాల్చిన వానికి నీయగ్ని యెంతమాత్రమనుట. ఖరకరశబ్దము సాభిప్రాయము. కాలకూటాదులకంటె మిక్కిలివేండ్రమయిన వాఁకవనితాత్పర్యము. అలం.పరికరము, వ్యతిరేకధ్వనియు, రూపకమును.

మ. విషరాశిక్ జనియింప వో విషసహాకవిర్భూతి వాటింప వో
విషభృన్నాగ్నర్గము నంట వో విషధరుల్ కవేష్టింపఁ గాలూఁద వో
విషభుక్కూటికిఁ బిన్ననాఁడె కన వో కవిఖ్యాతకౌటిల్యముక్
విషమం బెట్లగు నీకు జీవకృతవికద్వేషంబు దోషాకరా. 30

అ. దోషాకరా=పాపములకు ఆకరమైనవాఁడా - (రాత్రినిజేయువాఁడని భావము. దోషాశబ్దము రాత్రివాచకమయినపుడు, అవ్యయము. 'దోషానక్తంరజనావపి' అ.) విషరాశిక్=విషపుంజమందు-(విషమనఁగా జలమును గనుక జలరాశియందు జనించినాఁడని భా.)విషసహ అవిర్భూతి

వాటింపవో=కాలకూటవిషముతోఁగూడఁ బుట్టుటను కయికొనవా, (కాలకూటమును చంద్రుఁడును సముద్రమునఁ బుట్టినవారని భా) విషభృత్ మార్గముఁ అంటనో=విషమును భరించినవారిపద్ధతిని అవలంబింపవా-(విషభృత్=అనఁగా జలమును భరించినమేఘములు- వానిమార్గము ఆకాశమునకు ఆకాశము నంటియున్నవాఁడని భావము.) విషధరుల్ వేష్టింపఁ=విషమునుధరించినవారు బలిసియుండఁగా, విషభుక్కూలికిఁ=విషమునుదిన్నవాని తీరయందు, కాలూఁదవో=నిలిచియున్నావుగావా- (విషధరులనఁగా సర్పములు, విషభుక్కు=కాలకూటమును దిన్న శివుడు. అతనికి భూషణములు సర్పములు. గనుక సర్పములు పరివేష్టింపఁగా శివుని శిరస్సునం దున్నవాఁడని భా.) ఇందులకు

'సర్వప్రోతకలాపశుక్తి శకలైర్వ్యాకీర్ణసచ్ఛేఖరమ్' అని యున్నది

పిన్ననాఁడె=బాల్యమందె, విఖ్యాత కౌటిల్యముఁ కనవో = ప్రసిద్ధికెక్కిన కుటిలభావమును, బొంద వా- (బాంచంద్రుఁడు కుటిలుఁడు అనఁగా వంకరగానుండునని భావము.) కాఁబట్టి, నీకుఁ =ఇట్టి వాఁడవయిన నీకు, జీవ...ద్వేషంబు=ప్రాణులందుఁ జేయఁబడిన విరోధము, విషమంబు=అనర్థమయినది. ఎట్లగుఁ-అర్హమే యగుననుట. (జీవశబ్దము 'జీవః ప్రాణిని గీష్వ'తో విశ్వము. బృహస్పతికిని జెల్లునుగాక బృహస్పతియందుఁ జేయఁబడిన విరోధము విషయముగా లేదని భావము. 'జీవ ఆంగీరసో వాచస్పతిశ్చిత్ర శిఖండిజః' అని అమరుఁడును.)

విషమున పుట్టుక. తోఁబుట్టువిషము. నడవడివిషవంతులది. కూడికవిషధరులతోడ. కాఁబట్టి ప్రాణుల బాధించుట నీకువిషమగుగాదనుట. అలం శ్లేషమూలక కావ్యలింగము.

మ. కమలాభర్త భవద్విరోధిపయిఁ జక్రంబుం బ్రయోగింపఁ
దత్తమశస్త్రంబది యాత్మనామకభిదాక్రేదర్వాంధు నిన్నుఁ మొఱం
గి మహారాహువు దున్నియుం దునుమకేగెం గాక చక్రంబుచేఁ
దుమురై పోవనివారలుం గలరె నీకుదోషంబు గాదే శశీ. 31

అ. శశీ=చంద్రుఁడా, కమలాభర్త=-లక్ష్మీపతి-విష్ణుఁడు-లక్ష్మికి నీవు సోదరుఁడవు గనుక' భవద్విరోధిపయిఁ =నీపగవాఁడయిన రాహువుమీఁద, చక్రంబుఁ =సుదర్శనమును ప్రయోగింపఁ = వైవఁగా, ఉత్తమశస్త్రంబది=ఆమేటి ఆయుధము-దీనిచే దానికడ్డులేదనుట. ఆత్మనా...ంధుఁ చక్రమనెడు తనపేరుపహించిన చక్రవాకములయొక్క భేదనము వలని గర్వముచేఁ గన్నఁగానని వాఁడు, అగు నిన్నుఁ, మొఱంగి=మోసపుచ్చి, మహారాహువుఁ, తున్నియుందునుమక=చంపియుఁ జంపక-చంపినట్లుగా తోఁపించి చంపక ఏఁగెంగాక=పోయెనేకాని, (శిరస్సుఖండించియు సమృత పానముచే జీవితుఁడయినాఁడనిభావము.) లేనిదో, చక్రంబుచేఁ, తుమురైపోవనివారలుఁ =పొడి పొడియైపోవనివారును కలరె=లేరనుట. పొడిగాకుండుటకు హేతువేమనంగా, నీదోషంబుగాదే= నీవుచేసికొన్న పాపమేకదా.

విష్ణుఁడు నీపగవానివయి చక్రము ప్రయోగించుట తనయిల్లాలయిన లక్ష్మికి నీవు తోఁబుట్టువయిన చుట్టుతీరమునుబట్టి. ఆచక్రమే ఉత్తమశస్త్రమగాన యడ్డులేనిది. అట్టిది రాహువు నేల తుదముట్టింప దన్నచో తనపేరుగల చక్రవాకములను నీవు బాధించుటచే నీయందు ద్వేషముగలిగి నీపగవాఁడయిన యారాహువును జంపియుఁజంపక ప్రాణములతోనే నిన్ను బాధించుటకై విడిచినది. చక్రముచేత నెట్టివారును జావవలసియుండఁగా రాహువుమాత్రము చావక బ్రతుకుటకు నీవుచేసిన పాపకర్మమే హేతువుగాని మొదియొకటిగాదని తాత్పర్యము.

స్వపక్షాభిమానియైన విష్ణువు చేతనుండునది గనుక చక్రమును స్వపక్షాభిమానమున నిలిపిన దని యాశయము. అలంకారము ఉల్లాసము. 'ఏకస్య గుణదోషాభ్యా ముల్లాసోన్యస్యతౌయది' అని లక్షణము. కావ్యలింగమును, ఉత్ప్రేక్షయు.

చ. సమధికకాలనేమిగుణశాలివి నీవ్రదరస్థలోకసం
ఘములకుఁ గీడొనర్తువని కైటభదానవభేది యంతరం
గము వెడలించెఁగాని నినుఁ గండడఁగింపక పోయె నిందిరా
రమణిఁ దలంచి రాత్రిచర రాగనిమగ్నుల కేడ ధర్మముల్. 32

అ. రాత్రిచర=నిశాచరుఁడా—రాక్షసుఁడా=(చంద్రుడాయని భా.) సమధిక ...శాలివి= మిక్కిలియు కాలనేమియను రాక్షసునియొక్క గుణములవంటి గుణములు గలవాఁడవు—(కాల మనెడు చక్రమునకు నేమిగుణము చేత-చుట్టుకట్టుగా నుండుటచేత-ఓప్పువాఁడవనుట. ఇట కాల మునకు చక్రసామ్యము గమ్యము.) నీవు, ఉదరస్థలోక సంఘములకుఁ=తన కడుపులోనున్న లోక సమూహములకు, కీడొనర్తువు, అని కైటభదానవభేది=కైటభరాక్షసుని భేదించిన విష్ణువు, అంత రంగము వెడలించెఁ కాని = లోనుండి బయటికి వెడలఁద్రోచినాఁడే కాని, ఇందిరారమణిఁ= నీతోడఁబుట్టిన లక్ష్మీదేవిని, తలఁచి, నినుఁ, గండడఁగింపక పోయెఁ=ఊకుకొనడంపక పోయెను. చంపఁడయ్యె ననుట. (అంతరంగము వెడలించెనవఁగా చంద్రుఁడు విష్ణువు మనస్సునలనఁ బుట్టి నాఁడని భావము.) రాగ నిమగ్నులకుఁ = స్త్రీలయందలి మక్కువయందు మునిఁగినవారికి, ధర్మ ముల్ ఏడ=మర్యాదలొక్కడివి. లేవనుట.

విష్ణుఁడు కైటభరాక్షసుని భేదించినవాఁడు గాన రాత్రిచరుఁడు (రాక్షసుఁడు)అగునిన్నును భేదింపవలెను.ఇందిరారమణుఁడు నగుటచే భేదింపక బయటికిఁ ద్రోచినాఁడింతే.లోకములకుఁ గీడొన ర్చుచున్ననిన్ను,రాక్షసుని,కైటభదానవునివలెఁ దుదముట్టింప వలసినదిధర్మము.అట్టిధర్మము నతఁడుల్లం ఘించుట రాగనిమగ్నుఁడుగాన. అలం పరికరము, ఉత్ప్రేక్ష, అతిశయోక్తి, ఆర్థాంతర న్యాసము.

ఉ. కొండొకసేపు నిన్నుమది గూర్చిన మాధవు నంతవానికిం
బండె వధూవధ ప్రబలపాతకజాతకళంక మింక నీ
దుండగ మేమి చెప్పఁదగుఁ దోయజవైరిశిఖండవీథి నీ
ఖండము పూను శంకరుఁ డఖండజగన్నథనుండు గాఁడొకో. 33

అ. తోయజవైరి=తామరలకుఁ బగవాఁడయిన చంద్రుఁడా, కొండొకసేపు = కొంతసేపు, నిన్ను మదిగూర్చిన...వానికిఁ =నిన్ను మనస్సునందంతరంగునిఁగాఁ జేర్చుకొన్న విష్ణువునంతటి వానికి-(మనస్సునుండి పుట్టకమును చంద్రుని విష్ణువు మనసునందుఁ గొంతసేపు నిలిపినాఁడని భావము) వధూ...కళంకమూ—(నీయందున్న) ఆఁడువారిని జంపుటవలనఁ గలిగిన మిక్కుటమయిన పాపసమూ హపు కళంకము. పండెఁ =ఫలించెను— సమకూడెను. (విరహిణులను వధించుటవలని ప్రబలపాతక సమూహరూపమయిన మాలిన్యమని చంద్రపక్షమునఁ దెలియబడినది. ఇట కలంకత్వము నపహ్నవించి పాతకత్వ మారోపించినాఁడు—విష్ణుపక్షమందు భృగుపత్నిని వధించుటవలని ప్రబలపాతకముచేఁ గలిగిన యపవాదమని యర్థము.) జాతమనఁగా సమూహమును, బుట్టినదియు. కళంకమనఁగా 'కళం కోంకాపవాదయోః' అ. అంకమందును అపవాదమందును. మాధవుఁడు భృగుపత్నిని వధించి భృగుశాపమువలన దశావతారము లెత్తుట భాగవతమున చతుర్థస్కంధమందు ౧౦, ౧౫

అధ్యాయముల నున్నది. ఇంక,నీదుండగము=ధైర్యము, ఏమిచెప్పక, శిఖండవీథిక (‘కాకపక్ష్మిళ
ణ్డకః’ అ.) నెత్తిపయిపట్టున, నీఖండముక = నీతునియను - అర్ధాకృతియైనదానిని, పూజ=ధరించిన,
శంకరుఁడు=సుఖకరుఁడైన శివుఁడు, అఖండ...గాఁడొకో=(నీవలె) నిండుజగమును సంహరించు
వాఁడు గాఁకపోవునో—అగుననుట.

‘సంసర్గజా దోషగుణా భవన్తి’ అను న్యాయముచేత జంద్రుని సహవాసముచేత మాధవ
శంకరులకును ధైర్యము ప్రాప్తించినదనుట. నిన్ను మదిలోఁ జేర్చుకొన్నంతకే ప్రబలపాతకము
పట్టినది, అదియుఁ గేవలునికిఁ గాదు; మాధవునంతవానికే. అతనికి బహుకాలమునకుఁ గాక - కొం
డొకసేపునకే. మాధవశబ్దము సాభిప్రాయము. లక్ష్మీకాంతకు ధవుఁడయ్యు వధూవధమునుజేయునట్టి
వాఁడగుట అబ్బురము. శివుఁడుఁ, శంకరుఁడు, సుఖప్రదుఁడు, అకఁడు నీనిలువెల్లఁ దలఁపుండుఁ
దాల్పలేదు; ఖండమే. అంతకే ‘అఖండ...నం’, డయివాడు. కొండొకసేపు మనస్సునంతఁ జేర్చి
నంతనే,కొండొకనీ తునియ తలయందుఁ బెట్టుకొన్నంతనేమాధవుఁడు వధూవధకరుఁడును,శంకరుఁడు
జగన్మాధనుఁడు నయినాఁడు.కాఁబట్టి ఏమిచెప్ప నీదుండగము.అలం-అతిశయోక్తులు రెండు,పరికరమును.

శా. ఈ వబ్జుండపు నీటఁ బుట్టితిఁ జుమీ కే యే నంచు మోమోటపుం
ద్రోవల్ సెప్పఁగ సిగ్గుగాదె మఱి నీకతోఁబుట్టు శ్రీదేవి లీ
లావాసంబు సిరుల్ హరింతు వనుచో కే నయ్యో కళాదుండు చే
తోవీథిక సహజాధనాపహరణో కే ద్యోగంబు నెగ్గించునే. 34

అ. ‘తోయజవైరి’ అని అభ్యాహార్యము. నీ తోఁబుట్టు, శ్రీజేవియొక్క, లీలావాస=క్రీడా
గృహమునొక్క, సిరుల్ =సంపదలన్, హరింతువు అనుదోనని యర్థము-(లక్ష్మీనివాసమయిన తామర
యొక్క శోభను హరించుచున్నాఁడని భా.)మఱి=ఇంక, నీవు ఆబ్జుండవు = నీటియందుఁ బుట్టిన
వాఁడవు—(అబ్జనామము గలవాఁడని భా.)ఏను నీటఁబుట్టితిని జుమీ=నేను శుక్తిమతి నీటియందుఁ
బుట్టినదానసే చుమా, అని, (ఇట్లు నీకు నాకును జుట్టుతికమ అని),మోమోటమఱి = మొగమోటము
నాయందుఁ గలుగు విధములను జెప్పుట. నాకు లజ్జగదా—అనఁగా చక్కఁదోడఁబుట్టిన లక్ష్మీ
యింటి సంపద హరించి నీకు నీవును నేను నీటఁబుట్టిన వారముగాన నాయందు దాక్షిణ్యము
వలయునని యంతలపొంతల చుట్టుతికములు దెలుపుకొన్నందున దయపుట్టునా యనుట—(మోము
ఓటపుంద్రోవల్ = మొగమునం దోడిపోవు రీతులని, చంద్రునికిని దనకునుగల ముఖసామ్యమిట
స్ఫురింపుచున్నది.) అయ్యో,కళాదుండు = (‘నాడింధమ స్స్వర్ణకారః కళాదో రుక్మకారకః.అ’.)
కంసాలివాఁడు; చేతోవీథిక = మనస్సునందు, సహజాధనాపహరణోద్యోగంబుక = తోడఁ
బుట్టిన దానియొక్క సొమ్మును దొంగిలించునట్టి పూనికను, ఎగ్గించుసే=తప్పుగాఁ దలఁచునా—
తలంపఁడనుట. లోకమునఁ గంసాలి తనతోడఁబుట్టినది చేయుమని యిచ్చిన సొమ్మునుగూడ దొంగి
లించునని ప్రతీతి యిట యనుసంధించునది—(కళాదుండనఁగా దేవతలకుఁ గళాప్రదానముచేయు
చంద్రుఁడని భావము.) అలం. అర్థాపత్తియు, శ్లేషానుప్రాణితమైన యర్థాంతరన్యాసమును.

తే. నీరజారాతి నినుఁదనకే నెలవుగూల, నేలసృజియించె విధి సృజి కేయించుఁగాక
యేలజ్జె వాత్యకునిఁ జేసెఁ గనేలతప్పుఁ,బుడమిఁ“బాపీచిరాయు”వగ్నెబడఁగనుడుగు.

అ. నీరజారాతి=చంద్రా, విధి=బ్రహ్మ, తన నెల[illegible]తనయిల్లు నశించునట్లుగా, నినక,
ఏల సృజియించెను - (బ్రహ్మనెలవు నీరజము అనఁగా [illegible]

నట్లుగా నిన్నేల సృజించెనని భావము.) నీరజారాతిఅనుసంబోధనము సాభిప్రాయము. సృజియించుఁగాక=పుట్టించిన పుట్టించుఁగాక, ఏల జైవాతృకునిక్—(జైవాతృకః కృశేచద్దేవో)భేషజాయుష్మతోరపి' అ.)దీర్ఘాయుష్మంతునిఁగా, జేసెను. (జైవాతృకుఁడను పేరుగలవానినిగాఁ జేసినాఁడని భావము) పుడమిక్=భూమియందు, పాపీచిరాయుఃకు='పాపీచిరాయుఃసుకృతీ గతాయుఃసుకృతీ' అనుమాట-అనఁగా పాపాత్ముఁడు దీర్ఘాయుష్యము గలవాఁడగుననుమాట,ఏలతప్పక్=ఎందులకుతప్పను. అలం. శ్లేషము.

సీ. స్వామివై నిగమాతిభూమివై సురపురో, గామివై యబ్ధిజాకామి యుండ
హారివై హాలహలాహారివై భవదంశు,ధారివై ప్రసవాయుధారి యుండ
ధాతవై కుశలసంధాతవై భువన ని, ర్మాతవై వాగ్వధూ నేత యుండ
మిత్రుఁడై పరమపవిత్రుఁడై విమలచా,రిత్రుఁ డై నలినీక ళత్రు డుండఁ

తే. దొలుతొలుతఁ గృష్ణవర్త్మకుఁగళయొసంగి, నంటుగావించు టెల్ల నసహాధయువతి
జనతనూదాహసాహాయ్యకమునకుఁగాక, కానవా వారి నెవ్వారిఁగ గమలవైరి.

అ. కమలవైరి=చంద్రా! స్వామివై=సకలమునకు అధినాథుఁడై, నిగమ అతిభూమివై=వేదములకు కడచిన మేరవై-వేదములకు ప్రతిపాదింప నలవికానివాఁడై, సురపురోగామివై=దేవతల మొనకాఁడై, అబ్ధిజాకామి=లక్ష్మి వలపుకాఁడయిన విష్ణుదేవుఁడు. హారివై = (సమస్తగుణముల చేత) ఒప్పుచున్నవాఁడై, హాలహల ఆహారివై = (జగత్తున కుపద్రవకరమయిన) కాలకూటమును భక్షించి (మాన్పిన) వాఁడై, భవదంశుధారివై=కేవలము నీయొక్క కళనే ధరించియున్నవాఁడై, ప్రసవాయుధారి=(మన్మథునకు విరోధివైన) శివుడు. ధాతవై=జగత్తులను ధరించిన వాఁడై, కుశల సంధాతవై=క్షేమమునుఁ బొందించువాఁడై, భువననిర్మాతవై=లోకములను సృజించువాఁడై, వాగ్వధూనేత=సరస్వతీ నాయకుఁడయిన బ్రహ్మ. మిత్రుఁడై = మిత్రత్వము గలవాఁడై—(మిత్రనామము గలవాఁడై యనియు) పరమ పవిత్రుఁడై = మిక్కిలియు పావనుఁడై—తాను స్వతస్సిద్ధముగా పవిత్రుఁడై, యన్యులను పవిత్రము చేయువాఁడై, విమలచారిత్రుఁడై=నిర్దుష్టమైన చరిత్రముగలవాఁడై, నలినీ కళత్రుఁడు=సూర్యుఁడు.

తొలుతొలుతఁ = మొట్ట మొదట, కృష్ణవర్త్మకుఁ—'బర్హిర్భుష్మాకృష్ణవర్త్మా శోచిష్కేశ ఊషర్బుధఃl ఆశ్రయాశో బృహద్భానుఃకృశానుఃపావకోఽనలఃl') అగ్నికి - (నల్లనిఅనఁగా మలినమైన మార్గముగలవానికి అని భావము.) కళఁజినంగి=కళాప్రదానముచేసి, ('ప్రథమాం పిబతే వహ్నిఃద్వితీయాం పిబతే రవిఃl' అనుట తెలియునది.), నంటుగావించు టెల్ల=స్నేహముచేసికొనుటయంతయు, అనాథ...య్యమునకుఁ కాక—అనాథయువతి జన=దిక్కుమాలిన వయసుకత్తెలగుంపుల యొక్క, తనూ=దేహములను దాహ = దహించుటయందలి, సాహాయ్యమునకుఁ =తోడ్పాటునకే, కాక, వారి నెవ్వారిఁ = ఆవిష్ణువు మొదలయిన వారినెవ్వరిని, కానవె=కానవా-అనఁగా వారిలో నెవ్వరికయినను ముందుగాఁ కళాప్రదానము చేయవా యనుట.

హరి హర బ్రహ్మ సూర్యులకు స్వామ్యాది విశేషణములు సత్ప్రతాభిప్రాయములు. కృష్ణవర్త్మయనెడి అగ్ని నామము అపాత్రతాభిప్రాయ గర్భము. అగ్ని మొట్టమొదట కళాప్రదానము సేయుట అనాథయువతుల [illegible] దహించుటకై యతఁడు తనకుఁ తోడ్పడుగాఁకని. లేకున్న చల్లనివాఁడు [illegible] విరహిణులకు చంద్రుఁడు వేఁడిమియగుట 'విసృజతి హిమ

గ్రైభ రగ్ని మిందు ర్మయూఖైః | త్వమపి కనుమ బాణాక్ష బ్రజసారీకరోషి॥' (శాకుంతలము)
ఇది అవకలి వడిసీసము. సీసము - సమ, సర్వతఃప్రాస, వడిసీస, అవకలి వడిసీస, విషమసీసము అని యేను విధములు. అలం. ఉత్ప్రేక్షయును, పరికరమును.

క. అని మఱియుఁ బెక్కు భంగుల, వనజారిని దూఱి నారి గ వనితాజనతా
ఘన తాప వ్రజఘనతా, భినుతాంబకధరుని మరునిఁ గ బేరొక్కని కినుకన్.

అ. అని మఱియున్, పెక్కుభంగుల్ = అనేకవిధముల చేత, నారి=గిరిక, వనజారిని=చంద్రుని, వనితా...ధరునిన్ —వనితాజనతా=విరహిణీ స్త్రీసమూహముయొక్క, ఘనతాప=అధికమైన తాప మనెడు, వ్రజ=పిడుగునకు, ఘనతా=మేఘమువంటిదగుటచేత, అభినుత = మిక్కిలికొనియాడఁబడిన, అంబకధరునిన్ = బాణమును ధరించినవాఁడగు, మరునిన్ =మన్మథుని, కినుకన్ =కోపముచేత. ఘన తాపము గనుక వ్రజముతో పోలిక. అట్టివేండ్రమయిన బాణముగలవాడు గావున నీ 'కినుక.' అలం. రూపకము.

క. వలదాశుగశిఖికీలల, వల దాశుగతిన్ నిగుడ్ప గ వలరాయఁడ చె
ల్వలదాయవె కలదా కే, వలదారుణవృత్తి దయ లవంబును వలదా. 38

అ. వలరాయఁడ=మన్మథుఁడా | వలన్ ...కీలలన్ = చుట్టఁబెట్టుచున్న బాణాగ్ని జ్వాలను, ఆశుగతిన్ =వేగమయినగతిచేత, నిగుడ్ప వలదు, ఏమనిన, చెల్వలదాయవె = (నీకేమని) స్త్రీలకు పగవాఁడవా, కేవలదారుణవృత్తి=ఆచ్చము ఇంతబెట్టిదమయిన వ్యాపారము, కలదా=ఎక్కడనయినను కలుగునా, దయ, లవంబును=ఇంచుకైనను, వలదా=అక్కఱలేదా.

'ఏదాతౌ ప్రశ్న లక్షణౌ భవతః' అనుసూత్రమువలన, దాయువె, కలదా,వలదా, అను ఏతత్పద ప్రత్యయాంత్యములందు ఏ ఆ అను ప్రశ్నార్థద్యోతకములగు అచ్చులుంపఁబడుటచే ఇవి ప్రశ్నార్థకములని తెలియునది. ఇందు ద్విప్రాసము.

ఉ. శంబరవైరి వీవు పటు గ శంబరపోషణశాలి యాతఁ డ
బ్జాంబకధారి వీవు మథిగ తాబ్జుఁ డతండు నిశాటరూపదం
బంబడఁగించుబల్లిదునిగ పట్టివి నీవు నిశాటుఁ డాతఁ డో
యంబుచరాంక నీకుఁ దగు గ నా హరిణాంకునితోడికూటముల్. 39

అ. ఈవు=నీవు, శంబరవైరివి=శంబరవిరోధివి. అతఁడు=ఆచంద్రుఁడు, పటుశంబరపోషణశాలి=శంబరపోషణముచేత నొప్పువాఁడు-నీవు శంబర హరణముచేయువాఁడవు. అతఁడు శంబర భరణముచేయువాఁడని యర్థము. (నీవు శంభరాసుర హరుఁడవు; అతఁడు మృగధరుఁడని భావము. 'శంబరం సలిలే పుంసి మృగద్వైత్యవిశేషయోః' మేదిని) ఈవు, అబ్జాంబకధారివి = అబ్జబాణము ధరించువాఁడవు. అతఁడు, మథిత+అబ్జుఁడు=కలంపబడిన అబ్జముగలవాఁడు - అబ్జవిరోధియనుట, నిశాటరూపదర్పంబు = రాక్షస సమూహముయొక్క గర్వమును, అడఁగించు బల్లిదునిపట్టివి=పోఁగొట్టుబలవంతుని (విష్ణుదేవుని) కుమారుఁడవు. అతఁడు, నిశాటుఁడు, రాక్షసుఁడు - (రాత్రియందు సంచరించువాఁడని భావము.) ఓయంబుచరాంక=జలచరమును (చేపను) చిహ్నముగాఁగలవాఁడా! హరిణాంకుని తోడికూటముల్ =(భూచరమైన) ఇట్టిచిహ్నముగాఁగలవాని (అనఁగా చంద్రుని) తోడి స్నేహములు, నీకుఁ దగునా - తగదనుట, జలచరాంకునకు భూచరాంకునితోడికూటములు తగవనుట. 'హరిణోమృగవారణః' (వైజయంతి) అని హరిశబ్దములకు వల అను నర్థముచెప్పి వల జలచరమునకు

విరోధిగణక జలచరాంకునకు హరిణాంకునిలో స్నేహమ్వర్తింపుగాదని చెప్పుచున్నారు. వైజయంతిలో 'హరిణోమృగవారణ' అనికనిపింపలేదు. ఎందలిదో విచార్యము. అలం. శ్లేషమూలక కావ్యలింగము.

ఉ. అద్దిర జీవమాత్రచరితార్థక నీయెడ గాలివోయె న
స్నిద్ధయనీయవాక్యములు శాంభవలోచనవహ్నిఁ గ్రాఁగి వె
న్నిద్దురఁ బూని మే నెఱుఁగనేరక యుండెడు నీకు మ్రొక్కి వే
సుద్దులుచెప్పినఁ మనసుఁచొచ్చునె బోధము పుట్ట నేర్చునే. 40

అ. అద్దిర=ఔరా, జీవమాత్ర చరితార్థక=ప్రాణధారణమాత్రము చేత చరితార్థుఁడవయిన వాఁడా,అనఁగా పరోపకార శూన్యుఁడాయని యర్థము. (జీవమాత్రము ఉన్న దేశాని దేహము లేని వాఁడని భావము) అస్నిత్...క్యములు—నాదయిన జాలిపుట్టుమాటలు, నీయెడఁ=నీయందు, గాలివోయెఁ=గాలికిపోయెన-అనఁగా వ్యర్థమాయెననుట (దేహములేక గాలి పిశాచముపలె నుండు నీయందుగాలికిఁ బోవలయునని స్వారస్యము), శాంభవలోచన వహ్నిఁ=శివునినంబంధించిన కంటి నిప్పుచేత, గ్రాఁగి=తపించి, వెన్నిద్దురఁ బూని=కటికినిద్రను వహించి, మేను...నీకు = దేహస్మృతి లేకయుండునట్టి నీకుఁ-(దీర్ఘనిద్రను బొందినవాఁడనియు అనంగుఁడనియు భావము.) మ్రొక్కి, వేసుద్దులు=వేయిమాటలు, చెప్పినను మనసుచొచ్చునె=మనసునందుచొచ్చునా, బోధముపుట్టనేర్చునే=తెలివిపుట్టనేర్చునా—నిద్దురపోవువాని కాళ్లకుమ్రొక్కి వేయిమాటలు చెప్పినను అవివాని మనసునందుఁ జొరవు. వాని కెఱుక పడవు అనుట. నిదురపోవువాని కాళ్లకుమ్రొక్కినట్లు అను లోక్తి నిట ననుసంధించినాఁడు. వెన్నిద్దురపోయినాఁడనఁగా మృతుఁడయినాఁడనియు, మేనెఱుంగనేరఁడనఁగా అతనుఁడనియు భావము. అలం అర్థాంతరన్యాసవిశేషము.

మ. అణుమధ్యాతతిమిూఁద నంతవిరసం శ బౌ చాపమ్ము సీధుపా
రణ మత్తాగొని సోలునారి శిఖిమిత్రం బైన తేరు వనాం
గణలుబ్ధానుగ కోటిఁ బూని వెడలంశగా నిట్టి చే ధర్మ మే
గుణ మే యెక్కు డిదేఁ బలంబు సుమనఃశ కోదండ నీకెంతయున్. 41

అ. సుమనఃకోదండ = పూవిలుతుఁడా, అంత విరసంబు=అంతటివిరోధి, బౌచాపమ్ము = అయిన విల్లును, సీధుపారణ = సురాపానముచే, మత్తాగొని=మత్తుగొని, సోలు=సోలిపడుచున్న, నారి = అల్లెత్రాడును, (మత్తాపదము ఆకారాంతమైన దేశ్యపదము గనుక హ్రస్వము రాదయ్యె, ఇందులకు, 'దీర్ఘాణాం హ్రస్వస్సాన్యన్నచ దేశ్యపదే' శబ్దానుశాసనము) శిఖిమిత్రంబైన తేరు = అగ్నికి సాటియైన రథమును, వనాంగణ...కోటి—వనాంగణ =అరణ్య ప్రదేశమందలి, లుబ్ధ= కిరాతులనెడి, అనుగకోటిఁ = అనుచర సమూహమును, వూని = వహించి, అణుమధ్యాతతిమిూఁద = స్త్రీజనసమూహము మిూఁద, వెడలంగాఁ = బయలుదేఱుటకు అని యర్థము. చాపము అంతవిరసంబు = చెఱుకుతుంట కొనలయందు రసము లేనిదనియు, రథమయినవాయువు, అగ్నికి మిత్రమనియు, అనుచర తతియైన శుకపికాది పక్షిగణము వననివాసమందు లుబ్ధమనియు, భావము. (లుబ్ధోమృగయుకాంక్షిణోఃʼ అని విశ్వము.) నీకు, ఎంతయున్ =ఎంత విచారించినను, ఇట్టి దేధర్మము=ఇదేమిన్యాయము-(ఏమి ప్రశస్తమయిన విల్లనియు)ఏ గుణము=ఏమిసద్గుణము-(ఏమి ప్రశస్తమయిన అల్లెత్రాడనియు) ఏయెక్కుడు=ఏమి అతిశయము-(ఏమి ప్రశస్తమైన వాహనమనియును) ఇదేబలంబు=ఇదిఏమి సామర్థ్యము-(ఏమి ప్రశస్తసైన్యమనియు). ఇందలంకారము క్రమము; శ్లేషమూలకాతిశయోక్తి.

మ. అనిదానాగ్రహముం బ్రియోక్తుల నమర్షాధిక్యముం బాంథమ
ర్దన నీకుఁ మధుమత్తభావమునఁ గాకేదా కల్గెఁ గాకున్న నీ
వనిలాంకూరము నెక్కి యాడుదువె కేవన్యానీడజశ్రేణిచేఁ
బనిపాటల్ గొనఁజూతువో మఱితువో కేప్రఖ్యాతకాయక్రియల్. 42

అ. పాంథమర్దన=విరహిజనులను మర్దించువాఁడా యని యర్థము-(బాటసారులను గొట్టెడు వాఁడాయని యర్థాంతరము) -అర్థద్వయమునకు అభేదాధ్యవసాయము, నీకుఁ, అనిదానాగ్రహా ముఁ—అనిదాన = కారణములేని, ఆగ్రహాముఁ = నిగ్రహమును, ప్రియోక్తుల్ =మంచిమాటల చేత, అమర్షాధిక్యముఁ =మిక్కుటమయిన కోపమును - అనఁగా మంచిమాటలకుఁ గోపమతిశయించు టయు ననుట, మధుమత్తభావమునఁ కాదాకల్గెఁ =సురాపానము ద్రావుటచేతఁ గదా కలిగెను అని యర్థము - (మన్మథుఁడు మధుమాసమున విజృంభించుచున్నాఁడని భావము) కాకున్నఁ = అట్లు కానియెడల, నీవు అనిలాంకూరము ఎక్కి యాడుదువో=లేతగాలిపయి నెక్కి క్రీడింతువా. వన్యా నీడజశ్రేణిచే=వన సమూహమందలి పక్షిసమూహముచేత, పనిపాటల్ గొనఁజూతువో=పనిపాటలు చేయించు కొనఁజూతువా యని యర్థము. ప్రఖ్యాత కాయక్రియల్ =ప్రసిద్ధములయిన శరీరచేష్టలు, మఱితువో=మఱచిపోదువా యని యర్థము. అనిలారూఢత్వమును, పక్షినియామకత్వమును, చేష్టారహితత్వమును, సురాపానమువలనఁ బుట్టెడు గుణములు; మన్మథునకు స్వభావగుణములునని తెలియునది.

సీ. మునుప లేఁడాయనే కే మోహకగ్రహ సం, గ్రస్త సామజపరిత్రాణమునకు
మనుప లేఁడాయనే కే మనుజాశనునిఁ జీరి, యనఘ నిష్టాయుక్తునాత్మభక్తుఁ
బెనుప లేఁడాయనే కే పృథ్వీసుపర్వ కు,మారు నిర్గత జీవకేమారుతముల
నునుప లేఁడాయనే కే యుగ్రఫాలాగ్నిఁ దూ,లినలోక మెల్లఁ దొల్లింటిపగది
తే. శౌరి యఘటితఘటనా కే విహారహారి యేమి గావింగానేరఁ కేడామఱతు మ్మఁ
డసదృశచరిత్రు నినుఁబుత్రుఁకేడనకకినుక,గిరిశఫాలాగ్నిఁ బడనువేకఁ జ్ఞించెఁగాక. 43

అ. అఘటితఘటనావిహారహారి = పొందింపఁబడని కార్యమాయొక్క పొందించునట్టి సామర్థ్యము చేత ఒప్పుచున్నవాఁడయిన, శౌరి=విష్ణువు, మోహక ... త్రాణమునకుఁ —మోహక=వంచనకారియైన, గ్రాహ=మొసలిచేత, సంగ్రస్త=లెస్సగా గ్రహింపఁబడిన, సామజ=ఏనుగుయొక్క-గజేంద్రునియొక్క, పరిత్రాణమునకుఁ =కాపాడుటకు, మునుపలేఁడాయె నే=ముందువడఁడయ్యెనా? ముందుగా సమర్థుఁడు కాకపోయెనా యనుట. మనుజాశనునిఁ =మనుష్యనాహారించు హిరణ్యకశిపుని, చీరి=చీల్చి, అనఘనిష్టాయుక్తుఁ = కల్మషములేనిభక్తి ప్రపత్తినిష్ఠలోడఁగూడినవాఁడయిన, ఆత్మభక్తుఁ =తనభక్తుఁడయిన ప్రహ్లాదుని, మునుపలేఁడాయె నె=బ్రతికింపఁ జాలకపోయినాఁడా! పృథ్వీ...తరులఁ =బ్రాహ్మణకుమారునియొక్క పెడలిపోయినప్రాణవాయువులను, పెనుప లేఁడాయనే=తిరిగి కొనసాఁగునట్లు చేయకపోయెనా! పెనుప యనుటకు తిరిగి పెనవేయఁజాలకపోయెనాయని కొందఱర్థముచేసెదరుగాని యది పెనపలేఁడాయె నేయని యుండవలయును. ఉత్వమధ్యములగు 'మనుప' ఇత్యాదుల కది సజాతీయము కాకపోవును గాన త్యాజ్యము—ఇటమృతినొందిన బ్రాహ్మణకుమారుని మరల బ్రతికింపజాలకపోయెనా యనుట. ఊగ్రఫాలాగ్నిఁ =రుద్రునియొక్క నొసటి(కంటి) నిప్పుచేత—అనఁగా ప్రలయాగ్నిచేత, తూలినలోకమెల్లఁ =నశించిపోయిన జగమునంతయు,' తొల్లింటిపగిదిఁ =మునుపటివిధమున, ఉనుప లేఁడాయె నే=ఉండునట్లు చేయకపోయెనా

ఏమిగావింపఁ గాసేరఁడు=ఏమిచేయఁజాలఁడు—ఏదియైనను జేయఁగలఁడనుట. కనుక అతఁడు, అసదృశచరిత్రుక్ = నీకు సాటిగాని నడనడి గలవాఁడయిన, నిన్నుక్, పుత్రుఁడనక,కినుక్ = కోపముచేత, గిరిశఫాలాగ్నిక్ = రుద్రుని కంటిమంటయందు, పడక్ = పడఁగా, ఊపేక్షించెఁ గాక = ఊరకుండెనేకాని లేనిచో నిన్ను బాగుపఱుపఁడాయని తాత్పర్యము.

ఇందుఁ బ్రథమపాదమున గజేంద్రమోక్షణమును, రెండవదానియందు ప్రహ్లాదచరిత్రమును మూఁడవదానియందు శ్రీరాముఁడుగాని కృష్ణుఁడుగాని బ్రాహ్మణమృతపుత్రునకుఁ బ్రాణదానము సేయుటయు ననుసంధిపఁబడినది. ఇది అక్కిలి ప్రాసనీసము. అలం. ఉల్లేఖిక.

తే. అనుచు ననవింటిపెనుదంట కే నాడరాని
గెంటనము లాడి మఱియు నక్కేమ్మంటమారిఁ
గలయ నెక్కించుకొనివచ్చుకేమలయ నగభు
జంగవిషదిగ్ధపవనుపైఁ కే జలము వ్రేడమ. 44

అ. ననవింటిపెనుదంటక్ = పూవిలుగల గొప్పధూర్తుని-మన్మథుని, ఆడరానిగెంటనములు= చెప్పఁదగని కంటసపుమాటలు, అమ్మంటమారిక్ =కోపస్వభావుఁడయిన యామన్మథుని, కలయక్ = అంతటను, మలయనగ...వనుపైక్ =మలయ పర్వతమందలి పాములయొక్క విషముచేత, వ్రాయంబడిన గాలిమోఁద=మలయమారుతముమీఁద, చలము బొడమక్ = కోపముపుట్టఁగా - మీఁది కన్వయము.

తనంతటనే 'మలయ.....దిగ్ధుఁడు.' అంతటితోఁబోక 'మంటమారి'...వచ్చువాఁడు. కావున నదే చలము. మలయపర్వతమందలి గంధపుబ్రాఁతలకు పాములు పెనఁగొనుట ప్రసిద్ధము. పామునకు గాలి యాహారముగాన దానివిషముతోడ గాలికి సంబంధము చెప్పంబడినది. అలం. కావ్యలింగము.

ఆ. విరియుఁగువలయంబు కే విధిపదంబు చలించు, నెసఁగు భువనభంగకేమిూవు వ్రేలయ
మలయవలదు పవన కే జలదవేణికలపై, మలయవలదుపవనకేవలయభవన. 45

అ. మలయ...భవన—మలయ=గంధపుగొండను, వలన్ =చుట్టియున్న, ఉపవన=లోఁటల యొక్క, వలయ=సమూహమే, భవన=ఇల్లుగాగలవాఁడయిన, పవన = గాలి - మలయమారుతమా యనుట. ఈవు, పొలయక్ = వీచినమాత్రమునకే, కువలయంబు = భూమండలము,విరియక్ =అవసి పోవును - (కలువ వికసించుచున్నదనిభావము)విధిపదంబు=బ్రహ్మకు స్థానమయిన సత్యలోకము,చలించును, (బ్రహ్మకు పట్టయిన తామర చలించుచున్నదని భావము) భువనభంగము = (భువనమనఁగా లోకమును జలమును, భంగమనఁగా ప్రలయమును అలయును) లోకప్రలయము గలుగును. (జలము నలలు అతిశయించునని భావము.) కాఁబట్టి, జలదవేణికలపైక్ = మబ్బులవంటి జడలుగల పడఁతుల మీఁద, మలయవలదు = విసరవలదు.

బలదవేణికలు-జలదములు నీకాఁగదుగనుక నట్టివేణికలుగలవారును నీకాఁగలేరని యాశయము. భూలోకమవియుటయే కష్టము, అంతకంటె చిరశాశ్వతమైన సత్యలోకముగూడ చలించుట మఱింతకష్టము. సమస్తలోకమయమైన ప్రపంచమునకే ప్రలయమువచ్చుట మిక్కిలియుఁ గష్టమని యాక్షేపం దెలియునది. అలం. శ్లేషమూలక కావ్యలింగము.

ఉ. కీలియు నీవ్రుఁగూడి యుడికేకింతురు లోకమటంచు నెప్పుడుక్
మూలలవై చె మిమ్మ నలుకేమోములవే ల్పటువై చినం జనం

జాలక హవ్యవాహనునిసంగతినుండి జగంబు గాలుపం
గాలుపదంబు చేరితి ప్రకంపన నీ వనుకంప చాలమిన్. 46

అ. ప్రకంపన = (లోకమును) మిక్కిలి కంపింపఁజేయువాఁడా--వాయూ అనుట. ఇది సాభిప్రాయము. కీలియుఁ = అగ్నియు, నీవును,కూడి లోకముఁ, ఊడికింతురు, అటంచుఁ, నలు మోముల వేల్పు = చతుర్ముఖబ్రహ్మ, ఎప్పుడుఁ = ఎల్లప్పుడును, మూలలఁ బై చెఁ = మూలలయందు-అనఁగా ఈమూలనొక రామూలనొకరుగాఁ బడవై చెనని యర్థము. (వాయవ్యాగ్నేయ కోణములం దుంచినాఁడని భావము) అటువై చినఁ = అట్లు పడవై చినప్పటికిని, నీవు, చనఁజాలక=ఒకరి నొక రెడఁబాసిపోలేక, హవ్యవాహనునిసంగతిఁ = అగ్నిహోత్రుని పొత్తున, ఉండి, జగంబుఁ, కాలు పఁ = కాల్చుకొఱకు, కాలుపదంబుఁ =యమునిస్థానమును, అనుకంపచాలమిఁ =కనికరములేమిం జేసి చేరితివని యర్థము. వాయు వగ్ని సఖుఁడనియు, యమునిదిక్కయినదక్షిణమునుండిపుట్టుచున్నా ఁడనియును భావము.

బ్రహ్మనియమమును గూడ నతిక్రమించి ధైర్యము చేయుదువని యిట తాత్పర్యము.'అనుకంప చాలమి' కాలుపదంబుఁ జేరుటకు కారణము.కాలునికిఁగూడ ననుకంపలేదుగదా. మూలఁబడియుండు టయును లోకోక్తినుండి మూలలవైచుట యున్నీతమయినది. వాయువుచేత నగ్ని మఱిమఱి ప్రజ్వరిల్లుట ననుసంధించునది. అలం. ఉత్ప్రేక్షలు రెండు.

క. గోలలనావల్లభుఁడిది, గో లలనల యుసుఱు ఖ్రోసి కొందు వని వనీ
బాలానిల నిను మెసవం, గాలాహికి నేండ్లు వేయు గ్రక్కునఁ జెవెసన్. 47

అ. గోలలనావల్లభుండు—('స్వర్గేషు పశువాగ్వ్రజదిఙ్నేత్ర ఘృణిభూజలే! లక్ష్యదృష్ట్యోఃస్త్రీయాం పుంసి గౌఃʼ అనునట్లు గోవనఁగా వాక్కు) వాక్కు పతిప్రియుఁడు=బ్రహ్మ, ఇదిగోఁ, లలనల=స్త్రీలయొక్క, ఉసుఱు పోసికొందువు = ప్రాణములను బుచ్చుకొను చున్నావు. అని, వనీ బాల+అనిల=వనసంబంధియైన లేఁతగాడ్పా - అనఁగా మలయమారుతమా, నినుఁ, మెసవఁ =తిను టకు, కాలాహికిఁ =కాలసర్పమునకు, వెసఁ =యుక్తమగునట్లుగా, ఏండ్లు వేయుఁ గావించెఁ = వేయిసంవత్సరముల యాయువు గలిగించెను-అనఁగా వేయేండ్లుగా సర్పములు పట్టి తినుచున్నప్పటికిని నశింపకయున్నావు గనుక నీబ్రతుకు మిక్కిలి మొండిబ్రతుకుగదా యని భావము. 'గృధ్రోలూక శుకధ్వాంక్షసర్పాణాంతు సహాప్రకమ్' అని యున్నది గనుక పామునకు నాయువు వేయేండ్లనుట ప్రసిద్ధము. అలం. ఉత్ప్రేక్ష.

మ. అమితోల్లాసి పలాశవృత్తివయి బాల్యావస్థఁ గొల్లాడి తౌ
సుమనస్సంపద నింక నీ వతనువిక్రస్ఫూర్తి విజృంభింప లో
కము ధూలిం జనదే ప్రభంజన రమాకాంతుం డనంతావతా
రమహాయత్నము పూనికాని నినుఁ దీ ర్చంజాలఁ డల్పంబునన్. 48

అ. ప్రభంజన=వాయూ-మిక్కిని భంజించువాఁడని వ్యుత్పత్తిచే సాభిప్రాయము. అమిత... వృత్తివి—అమిత=మితిలేనట్లుగా, ఉల్లాసి=వికాసమును బొందిన, పలాశివృత్తివి=రాక్షసవర్తనము గలవాఁడవు, అయి, బాల్యావస్థఁ =పిన్ననాఁడే, సుమనస్సంపదఁ = దేవతలయొక్క సంపత్తిని, కొల్లలాడితివౌ=చూఱగొంటివి భళా యని యర్థము. (పలాశియనఁగా 'పలాశీ వృక్షరక్షసోఃʼ వి.

రాక్షసునియందును, వృక్షమందును. సుమనశ్శబ్దము 'సుమనాఃపుష్పమాలతోష్యస్త్రీదశే కోవిదేపిచ' వి. అని దేవతలయందును బుష్పములందును వర్తించును గనుక పిన్నగాడ్పు వృక్షములందలి వర్తనముగలదై పువ్వసంపదను గొల్లలాడును అనఁగా పువ్వులను రాల్చునని భావము.) ఇంకన్=ఇఁక మీఁద, నీవు, అతను విస్ఫూర్తిన్-విజృంభింపన్=మిక్కుటమయిన స్ఫురణచే--అనఁగా ప్రౌఢత్వముచే-విజృంభించితివేని, లోకము, ధూళింజనదే=దుమ్మాయి యెగిరిపోదా యని యర్థము (అతనుఁడనఁగా మన్మథుఁడు గనుక మన్మథవిస్ఫూర్తిచే నీవు చెలరేఁగితివేని, లోకమంతయు వ్యాకుల మగుననిభావము. బాలవాయువు మన్మథోద్దీపకముగాఁ జెలంగుట నిట యాశయము- అతను విస్ఫూర్తినఁగా=తను(దేవా)విస్ఫూర్తిలేమిచేత విజృంభించుచున్నదనియు, లోకము ధూళింజనుట యనఁగా పెద్దగాలి విసరి యంతటను దుమ్ము గప్పుచున్నదనియు వాయుస్వభావ పరముగాఁజెప్పవలయును.) రమాకాంతుండు=విష్ణుదేవుఁడు, అసంఖావతార మహాయత్నము పూనికాని=అసంఖ్యములయిన యవతారముల యొక్క మిక్కుటమయిన ప్రయత్నమును వహించిన మీఁదటఁగాని, అల్పంబునన్=కొంచెమున, నినున్, తీర్పంజాలఁడు=సంహరింపలేఁడని యర్థము. '(శేషోఽనన్తః') అన్నట్లు ఆది శేషావతారము దాల్చిగాని నినుఁ దుదముట్టింప లేఁడాయెనని భావము శేషుఁడు సహస్రముఖుఁడని సాభిప్రాయము. అలం. శ్లేషము.

పసితనమునే రాక్షసవృత్తివై దేవతల సంపదనెల్లఁ గొల్లలాడితివి ఇఁక ఁ బెద్దవెరిఁగి చెలరేఁగితివో జగము దుమ్మువమ్మయిపోవఁదా. ఇఁక శ్రీవిష్ణువు నిన్నుఁ దుదముట్టించుటకై పెక్కవతారము లెత్తవలసి వచ్చునని యర్థము. రాక్షసులు దేవతలను బాధించుటయు వారి యుపద్రవముడుపుటకై విష్ణువవతారము లెత్తుటయును ప్రసిద్ధములు. లేతగాడ్పు పూచి కాచియున్న చెట్లగుంపులపయిని బొలసి పువ్వుల రాల్చుటయు మిక్కుటముగాఁ బెరిఁగి చిమ్మరేఁగినచో లోకమంతయు వ్యాకులపడుటయు, వాయువునకు దేవాస్ఫూర్తిలేమియు, మిక్కిలి చిమ్మరేఁగినచో భూమ్యాకాశములందు దుమ్ము మిక్కిలి గ్రమ్ముటయు, సర్వము వాయువును భక్షించుటయుఁ బ్రకటములు.

క. చలదలఘు చటులకీలా, హలహలమున నఖిలభువనకేహరణాక్రీడా
హలహలిక వెలయు బలియుని, గలయం బవమాన నీవ కే కాంచితివి గదా.

అ. పవమాన=వాయూ, నీవ=నీవే, చల...హలమునన్ —చలత్=చలించుచున్న, అలఘు=గొప్పవయిన, చటుల=వేండ్రములు నయిన, కీలా=జ్వాలికల నిడు, హలహలమునన్=కాలకూటము చేత-('హలాహలో హలహలో హాలహాల ఇతి శ్రుతేః' అ) అఖిల...హలికన్ —అఖిలభువన=సమస్తలోకములయొక్క, హరణక్రీడా = సంహరించెడి ఆటయందలి, హలహలికన్ = తొట్రుపాటుచేత, వెలయు బలియునిన్=ప్రకాశించుచున్న బలవంతుని-అనఁగా ప్రళయాగ్నిని, కలయన్=కూడుకొను నట్లుగా, లేక యంతటను గలయు నట్లుగా, నీవకాంచితివి గదా. నీవే కంటివిగదాయని యర్థము. వాయువువలన నగ్ని పుట్టెనని శ్రుతియున్నది గనుక నగ్నిని వాయుకుమారునిఁగాఁ జెప్పినాఁడు-ప్రళయాగ్నికిఁ గన్నతండ్రివిగాన దానికంటెఁ గూర్చుండవనిభావము.

చ. నిబిడతమోనుబంధ మహనీయమహోమహిజాతమైత్రిమైఁ
బ్రబలుశనైశ్చరుండ వతిపాంసుల నీవిఁక భీకరాకృతిం
గబళము గొందుగాక త్రిజగంబు వడంక బెడంక నిత్తువే
యబలల జీవనానిలము కే లన్నియు నాయుషకేతుసంగతిన్. 50

అ. అతిపాంసుల=మిక్కిలి పాపాత్ముఁడా-(పాంసువులచే-అనఁగా దుమ్ములతోఁగూడిన వాఁడాయని భావము) నీవు, నిబిడ...మైత్రిమైక్ —నిబిడ=ఎడతెగని, తమః =రాహువుయొక్క, అనుబంధ=సాంగత్యముచేత, మహనీయ=మిక్కిలియొప్పుచున్న, మహత్=ఆధికుఁడయిన మహీజాత=భూపుత్రుఁడయిన యంగారకునియొక్క, మైత్రిమైక్ =చెలిమిచేత, ప్రబలు శనైశ్చరుండవు=అతిశయించుచున్న శనిగ్రహమవని యర్థము. (నిబిడతమః+అనుబంధ=దటమయిన చీఁకటితోడి కూడికచేత, మహనీయ=గొప్పలయిన, మహామహిజాత=పెనుగ్రుఁడులయొక్క, మైత్రిక్ = సంబంధముచేత, ప్రబలు =ప్రబలుచున్న, శనైశ్చరుండవు=మెల్లగాచరించువాఁడవు. పెనుగ్రుఁడులడ్డపడుటచే మందముగా వీచువాఁడవనిభావము.) ఇఁకక్, భీకరాకృతిక్ =భయంకరమయిన రూపముచేత, ఆ రుషకేతుసంగతిక్ =మీనమందున్న కేతుగ్రహసాంగత్యమువలన ననియర్థము. (రుషకేతుఁడనఁగా చేఁపపడగగాఁ గల మన్మథుఁడు-మన్మథునితోడి కూడికవలన ననిభావము.) త్రిజగంబు వడంకక్ =మూఁడులోకములును గంపించునట్లుగా, అబలల జీవనానిలములన్నియుక్ =స్త్రీల ప్రాణవాయువుల నన్నింటిని, కబళము గొందుగాక=మ్రింగుదువేకాని, బెడంకనిత్తువే=బెణికిపోనిత్తువా-అనఁగా తొలఁగిపోనిత్తువా యనుట.

రాహువు సర్పము. అనిలమును భక్షించున . అట్టిజానితోడి సంగతిగల నీవు స్త్రీల ప్రాణనిలములను విడిచిపుత్తువా యనుట. నిబిడ ..మైత్రిమైక్ =పెనుగ్రుఁడులు మిక్కిటమయిన చీఁకటి గ్రమ్మినొఁడఁగా మఱింతపెద్దవిగాఁ గానిపించుట ప్రసిద్ధము. 'శనైశ్చరుఁడు'-మందగామి చెట్లపయిఁ బొలయునపుడు. 'అతిపాంసుల'-మిక్కిలిదుమ్మొగనెత్తి భీకరాకృతిం జెలరేఁగునపుడో 'త్రిజగంబును గబళముగొనుట' మఱియు రుషము జీవనమును (జలమును) గలంచునది.సర్పము అనిలమును భక్షించునది. ఆట్టి రుషమునందుఁగల కేతువుతోను సర్పరూపముగల రాహువుతోను గూడినపుడు స్త్రీల జీవనానిలములను బెడంకనిత్తువా యని యాశయము ధ్వనించెడిని. మఱియు, 'క్రూర భానుతమశ్శనిధ్వజకుజాఃి' అను కాలామృతోక్తినిబట్టి నిచట పాపగ్రహకూటము గలుగనట్లుగాఁ జెప్పినాఁడు. అలం. పుకరము, కావ్యలింగము, రత్నావలీయము.

క. అని వనిత నాలిగాలిం, గనలుచుఁ బోనాడి తుహిన కిరకిరణరుచిక్
మునుఁగఁ జనఁ జెలులు గని హా, యని వనరుచు నడ్డగింపఁ గనతిశోకమునన్.

అ. అని, వనిత=గిరిక, నాలిగాలిక్ =కుటిలమయిన మందమారుతమును, కనలుచుక్ =కోపించుచు-కోపముతో, పోనాడి=నిందించి, తుహినకరకిరణరుచిక్ = చంద్రునివెన్నెలలవెల్లువయందు, మునుఁగక్ చనక్ =మునుఁగవలయునని పోనఁగా, చెలులు, కని, హా, అని వనరుచుక్ =విచారపడుచు, అడ్డగింపక్ =వారింపఁగా అతిశోకమునక్ =మిక్కిటమయిన దుఃఖముతో - మూఁది కన్వయము.

శా. ఆజాబిల్లివెలుంగువెల్లికల డాఁయక్ లేక రాకానిశా
రాజశ్రీసఖు మైనమోమునఁ బటాఁగ్రం బొత్తి యెల్లెత్తి యా
రాజీవానన యేడ్చి గిన్నరవధూఁరాజత్కరాంభోజకాం
భోజీమేళవిపంచికారవసుధాఁ పూరంబు తోరంబుగాన్. 52

అ. రాజీవానన = తామరపంటి మొగముగలది - గిరిక, ఆజాబిల్లి ...కలక్ ...=ఆచంద్రుని కిరణప్రవాహములను, డాయక్ లేక=తటిసిపోఁజాలక, రాకా నిశారాజ శ్రీసఖము=పున్నమనాఁటి

చంద్రునియొక్క శోభకు శెలి-అనఁగా రాకాచంద్రునివలె శోభిల్లుచున్నది. ఐన మోమునక్, పటాగ్రంబు=పైటకొంగు, ఒత్తి=హత్తించుకొని, ఎల్లెత్తి=పెద్దగొంతుచేసికొని, కిన్నర...పూరంబు—కిన్నరవధూ=కిన్నరస్త్రీలయొక్క, రాజత్=ప్రకాశించుచున్న, కరాంభోజ = చేఁదమ్మలయందలి, కాంభోజీమేళ=కాంబోదిరాగ మేళముతోఁగూడిన,విపంచికారవ=వీణాధ్వనియనెడు, సుధాపూరంబు=అమృతపు ప్రవాహము, తోరంబుగాన్ = విస్తరించునట్లుగా-అనఁగా కిన్నరస్త్రీలు కాంబోదిరాగమును మేళవించి వాయించు వీణియారవళికి సాటియగునట్లుగా, ఏడ్చెను.

కాంభోదిరాగము దీనస్వరమగుట తెల్లము. ఇటఁ కరుణాత్మక వియోగశృంగారమును జెప్పినాఁడు. ఇందులకు నరసరాజీయము.

'వనిత పరోక్షంబునఁ బతి,యును బ్రియుని పరోక్షమునఁ బ్రియోజాక్షియు రో
దనమొనరించుట వర్ణించినఁ గరుణాత్మకవియోగశృంగార మగున్.'

ఉ. అప్పుడు ముద్దరాలిఁ జెలుకేలకుఁ జేర్చి ముఖాబ్జ మెత్తి కన్
తెప్పల బాష్పముల్ దుడిచి కే జేవె నృపాలుఁడు గారవింప నీ
వెప్పులకుప్పవై సిరుల కే నొండెద వేటికిఁ గుండెదమ్మ మా
యప్పవుగా మదిం దలఁపకమ్మ వినూతనసాహసంబులన్. 53

అ. చెలులు= చిలిక త్తెలు, అప్పుడు, ముద్దరాలిన్ =గిరిక ను, అక్కునఁజేర్చి=కౌఁగిలించుకొని, ముఖాబ్జము ఎత్తి=వంచుకొన్న మొగమునపయికెత్తి, కన్ తెప్పల బాష్పముల్ తుడిచి, జేవె=నేఁడు లేదు మేపటిదినమే, నృపాలుఁడు=వసురాజు, గారవింపన్ =మన్నింపఁగా, నీవు, ఓప్పులకుప్పవై = ఓప్పిదములరాశివై-అనఁగా సకలశుభములకు నాస్పదురాలివై, సిరుల్ =సంపదలను, ఒండెదవు, కాఁబట్టి, ఏటికిన్, కుండెదమ్మ =విచారపడుచున్నావమ్మా, మాయప్పవుగా=మాయమ్మవుగా,ఇది యత్యరితప్రేమచేతఁ బలికెడిమాట. వినూతన సాహసంబులన్ = క్రొత్తక్రొత్తలగు తెగువపలను-అనఁగా మరణోద్యోగములను, మదిన్, తలఁపకమ్మ=తలఁచుకొనవలదమ్మా. మనస్సునందేని తలంపకు మనుచో నిఁకఁజేయుటవలదని చెప్పవలయునా యని భావము.

చ. అని మన సూర నూరడిల కే నాడి యయో మన మంజువాణియుం
జని తడవయ్యె నేమిటికి కే జా గొనరించెనొకో నగేంద్రనం
దనమది కొంపలం బెఱుఁగకే దా తగదా పగదాయవెన్నెలన్
మునిఁగెడిబాల నెత్తి నయకేముం బ్రియమున్ దయ మున్నుగాఁగనన్. 54

అ. అని, మనసు, ఊరన్ =మనసు ఆశయమూరునట్లుగా, ఊరడిలన్ ఆడి = ఊరటఁబొందునట్లుగాఁజెప్పి, మనమంజువాణియును, చని, తడవయ్యెను = చాలసేపయ్యెను. ఏమిటికిన్, జాగు= ఆలస్యము. ఒనరించెనొకో=చేసెనో, నగేంద్ర...దలంబు=గిరిక మనసు తల్లడపాటును, ఎఱుఁగదా= తాను గుఱుతెఱుఁగదా, పగదాయవెన్నెలన్ = శత్రుపయిన వెన్నెలయందు, మునిఁగెడుబాలను, గిరికను, ఎత్తి, నయమున్ = నయమును - మెత్తఁదనమును లేక మెఱుపును, ప్రియమున్=హితమును, దయ=దయయును, మున్నుగాన్=ముందుఁ గలుగఁగా, నయాదులను బరిస్కరించుకొని యనుట, కనన్ తగదా=చూచుటకుఁ దగినదిగాదా. మీఁది కన్యాయము.

శా. ఎట్టో కా కని యన్నులన్ని దెసలన్ కే వీక్షింప నప్పట్టునం
బుట్టుంగెంపున నింపుమీఱు రవివెంకేపుం బెంపి దట్టంపు గెం

బట్టుం బుట్టమురంగు నింగిరమ కాఁగాపాదించు దివ్యప్రభా
థట్టం బొక్కటి పుట్టెఁ గట్టెదుర సంధ్యాలక్ష్మికిం జుట్ట మై. 55

అ. అన్నులు = స్త్రీలు - గిరిక చెలికత్తెలు ఎట్లోకాక అని=ఇఁక నేమియో లోఁచలేదని-లేకమంజువాణి రాదయ్యె నేమో కాని యని, అన్ని దెసల్ = వీక్షింపక్ = చూచుచుండఁగా, అప్పట్టున = ఆసమయమందు, పుట్టుఁగెంపున = ఉదయకాలపు ఎఱ్ఱఁదనముచేత, ఇంపుమీఱు = మనోహర మగుచున్న, రవి = సూర్యునియొక్క, పెంపుక్ = అతిశయత్వమున, పెంపి = పోఁగొట్టి-అనఁగా నిరసించి, దట్టంపుకెంబట్టుం బుట్టమురంగు = దట్టమయిన యెఱ్ఱ పట్టుచీరయొక్క ఛాయ, నింగిరమకు = ఆకాశలక్ష్మికి, ఆపాదించు దివ్యప్రభా ధట్టంబు = కలిగించు దివ్యమయిన కాంతి సమూహము, సంధ్యాలక్ష్మికి = సంధ్యాకాంతిను సంపత్తికి, చుట్టమై = వియ్యమై-అనఁగా సంజకెంజాయకు సాటియై, కట్టెదుర = నూటిగా నెట్టయెదుట, పుట్టక్ = పొడమెను-కనుపట్టె ననుట.

నింగియొక్క రమను జెప్పుట దివ్యప్రభా ధట్టమును గెంబట్టుచీరఁగా నలపరించినందులకు. ఈప్రభాధట్టము వసురాజుపద్మరాగ ముద్రాంగుళీయకప్రభ యని మీఁదిపద్యమునఁ దెలియుచున్నది.

సీ. ఇది తమ్మికంటివై కి నీసడించిన నిశా, ధవుఁ నోలు లోకబాంధవుని పొడుపు
పొడుపు గా దిది తల్లి కి పడఁతి కెత్తఁగఁ దెచ్చు, రక్తరాజీవనీ రాజనార్చి
యర్చి గాదిది సహకిజానురక్తి నగాత్మ,జను బ్రోవఁ గదియు నోషధులచాయ
చాయ గా దిది కూఁతుకిచంద మారయవచ్చు, కోలాహలుని రక్తకూటదీప్తి
తే. దీప్తిసూత్రంబుగాదిదికిదివ్యధామ,మనుచుఁ జెలులాడు కొనవచ్చెకినంతనాన్న
పార్శ్వతనవాబ్జ రాగముకిద్రాంగుళీయ,రంజితాత్మీయ పాణియైకిమంజువాణి. 56

అ. చెలులు=గిరిక చెలికత్తెలు, ఇది=ఈకనఁబడుచున్న యెఱుపు, తమ్మికంటివైక్ = తామరలవంటి కన్నులుగల గిరికపై, ఈసడించిన=విరోధించిన, నిశాధవుక్ = చంద్రుని, లోలు=పలాయనము నొందించుచున్న, లోకబాంధవుని పొడుపు = సూర్యునియొక్క ఉదయము, ఇక్కడ 'తమ్మికంటి లోకబాంధవ' పదములు సాభిప్రాయములు. తమ్ములకుఁ బ్రియుఁడయి సూర్యునిచేత తమ్మికంటి రక్షణీయురాలనియు లోకములకు బంధువుగనుక ఆర్తజన రక్షణము కర్తవ్యమనియు, ఆశయముచేత సాభిప్రాయము. పొడుపుగాదిది=ఇది సూర్యోదయముగాదు. మఱేమనఁగా, తల్లి = గిరికతల్లియైన శక్తిమతి, పడఁతికిక్ = గిరికకు, ఎత్తఁగక్ = నివాళించుటకై, దెచ్చురక్తరాజీవ నీరాజనార్చి=తీసికొని వచ్చుచున్న యెఱ్ఱతామరల రూపమయిన అరతిదీప జ్వాలిక. అర్చిగాదిది=ఇది యాజ్వాలిక కాదు. సహజానురక్తికి=తోడఁబుట్టిన దానియందలి యనురాగముచేత ననియర్థము. (సహజమయిన రక్తిమచేత ననిభావము.) నగాత్మజను = గిరికను - (ఇట నగాత్మజశబ్దముచే గిరికకు నోషధులకును సహజత్వము సమర్థితము. ఓషధులను నగమునందుఁ బుట్టినవేకదా.) బ్రోవక్ = కాచుటకై, కదియు = దగ్గఱుచున్నట్టి, ఓషధులచాయ = (సంజీవసంధానసాపర్ణ్యవిశల్య కరణులనెడు) ఓషధులయొక్క కాంతియో, దివ్యౌషధు లెట్టఁగా నెలుఁగుననుట ప్రకటము. ఇందులకు 'జ్యోతిర్లతాప్రతానాతపంబో' యని పసపెండకు సాటిగా మనచరిత్రమున వర్ణితము. చాయగాదిది=ఇదిఓషధుల కాంతిగాదు. కూఁతుచందము=కుమారితయొక్క యునికి తెఱఁగు, ఆరయుక్ =విచారించుటకు, వచ్చు, కోలాహలుని, రక్తకూటదీప్తి=గిరికధాతుమయమై యెఱ్ఱగానున్న

శిఖరముల కాంతి. దీప్తిమాత్రంబుగా దిది=ఇది సాధారణమైన కాంతిమాత్రముగాదు,దివ్యధామము= ఏదో దివ్యమైనయొక తేజస్సు, అనుచుక్, ఆడుకొనక్ =చెప్పుకొనుచుండఁగా, అంత,ఆసృ...పాణియై—ఆవసురాజుచేత సయ్యఁబడిన, నవాబ్జరాగ=క్రొత్తపద్మరాగపు కెంపులతోఁగూడిన, ముద్రాంగుళీయ=ముద్రతోఁగూడిన యుంగరముచేత, రంజిత=ప్రకాశించుచున్న, ఆత్మీయ పాణియై=తన చేయిగలదై, మంజువాణి వచ్చెను. కాన మంజువాణిచేతనున్న వసురాజు పద్మరాగమణి యుంగరము దవ్వులవచ్చునపుడు, సూర్యనిపొడుపు కెంజాయగాను, మఱియుఁ దారసింపఁగా శుక్తిమతి నివాళించుటకైన యెఱ్ఱదాపురలడాలుగాను రూపించినాఁడు. మఱియు సమీపించుటచేత ఉపమాన భూతములయిన ఓషధులకు 'కదియు' ననియు కోలాహలునికి 'వచ్చు' ననియు సామీప్యనిబంధనములు చెప్పఁబడెను. అల. సందేహాము.

క. వచ్చి వసురాజశేఖరుఁ, డిచ్చిన ముద్రిక లతాంగి కే యెదుట నిడి చెలుల్
గ్రచ్చుకొని యడుగ నిట్లను, నచ్చేడియ తనయుదంత కే మాద్యంతంబున్. 57

అ. అచ్చేడియ=ఆగిరిక, వచ్చి, వసురాజశేఖరుఁ డిచ్చిన ముద్రికను, లతాంగియెదుటక్ = గిరికముందట, ఇడి=ఉంచి, చెలుల్, గ్రచ్చుకొని యడుగక్ = క్రమ్ముకొని అడుగఁగా, తన ఉదంతము ఆద్యంతంబుక్ = తనవృత్తాంతమంతటిని, ('వార్తా ప్రవృత్తి ర్వృత్తాంత ముదంతః' అ.) ఇట్లనుక్ =ఈలాగని పలికెను.

ఉ. అమ్మనుజేంద్ర చంద్రుహృదకేయ మ్మది యెట్టిదయో యెఱింగి యీ
కొమ్మవనమ్మునం గలుగు కే కొందల మంతయుఁ దెల్పి రమ్మ పో
పొమ్మని మీరు వంపఁ బనిఁ కే బూని పొలంతుకలార కార్యవే
గమ్మున నంబరోత్పతనకేకాశల మందితిఁ దత్క్షణంబునన్. 58

అ. అమ్మనుజేంద్రచంద్రు =ఆవసురాజుయొక్క... ఈకొమ్మ=ఈగిరికయొక్క,...పోపొమ్మని = పోపోఅని, పనిఁబూని=నియోగమును వహించి, పొలంతుకలార=చెలియలారా, కార్యవేగమ్మునక్ = పూనినపనియందలి త్వరచేత, తత్క్షణంబునక్, అంబర+ఉత్పతన కాశలము = ఆకాశమునకెగయు నేర్పును, అందితిని=పొందితిని, ఆకాశమార్గమున కెగసితి ననుట.

సీ. బడివాయ కిల నగకేప్రతతితో జీవ్వున, నెగిరిన క్రొత్తోఁచు కే మగువలార
వైవై సమీరణాకేర్భటినింగి బోరన, నఱచిన క్రొత్తోఁచు కే నతివలార
నిఖిలభూములు జవకేనిక వాప దారున, నెదిరిన క్రొత్తోఁచు కే నింతులార
చనఁజనవెడఁదయై కే శశిమేను గ్రక్కునఁ, బెరిఁగినక్రొత్తోఁచుఁ కే దరుణులార
తే. కొండ లచ్చనగండ్లయి కే నిండుచెఱువు, లెల్లనద్దంపు బిల్లలై కే యేర్లుముత్తి
యంపుసరులై యరణ్యంపుకేగుంపులెల్ల, నారులైతోఁచుఁబొడువునకేనారులార. 59

అ. పొడువునక్ = ఊర్ధ్వభాగమునఁ బోవుచున్నపుడు, మగువలారా=చెలియలారా, బడివాయక=వెంటనెడఁబాయక, ఇల=భూమి, నగప్రతితోక్ = పర్వత సమూహముతోఁగూడ, జీవ్వునక్ =అతివేగముగా, ఎగిరనక్రొత్తోఁచుక్ =మీఁదికెగసి పచ్చినట్లుగాఁ గనఁబడును. అతివలార=చెలులార, వైవైక్ =మీఁదమీఁద, సమీరణ ఆర్భటిక్ = వాయువుయొక్క ఆర్భాటముచేత-అనఁగా వాయువుయొక్క విట్టుతాఁకుడుచేత, నింగి=ఆకాశము, బోరనక్, అఱచినక్రొత్తోఁచును. ఇంతు

లార = చెలులార, నిఖిలభూములు = సమస్తజగత్తులు, జవనిక వాఁపక = తెరదీయఁగానే, ద్వారనక ఎదిరినట్లై = తెప్పున నెదురుపడ్డట్లుగా, తరుణులార = చెలులార, చనక చనక = పోఁగాపోఁగా, శశిమేను = చంద్రునిదేహము, వెడదయై = విరివియై, ప్రకృతినక పెరిఁగినట్లైతోఁచుక = అతిశీఘ్రముగా వృద్ధిఁబొందినట్లు చూపట్టున. నారులార = చెలియలార, కొండలు, అచ్చనగండ్లయి = అచ్చనగాయలంతలై అరణ్యంపు గుంపులు, నారులై = నాఁటుపోసిన మొలక లంతలై, తోఁచుక. అల.స్వభావోక్తి

చ. పురములు దుర్గముల్ శిబిరముల్ ర వెలిపేటలు నూళ్లు పల్లియల్
ధరపయిఁ గుప్పవ్రాసినవిధంబున నేర్పడకున్కిఁ గొంతసే
పరయుటకై వినిశ్చలతరాకృతి నుండి వసుక్షమాతలే
శ్వరునగరీలలామకము ర చాయఁ గనుంగొని సంభ్రమంబునన్. 60

అ. శిబిరముల్ = సేనవిడిపట్టులును, వెలిపేటలు = పట్టణమునకు వెలుపలనుండు పేటలును, ఊళ్లు = గ్రామములు, ధరపయిక్ = భూమిమీఁద, కుప్పనోసిన విధంబునక, ఏర్పడక ఊనికిక = రాశిపోసిన విధముగా నిది యదియని తెలియరాకుండుటచే, కొంతసేపు, అరయుటకై = విమర్శించుటకు, వినిశ్చలత రాకృతినుండి = కదలకుండి, వసు...చాయక = వసురాజులొక్క మేలయిన పట్టణము యొక్క జాడను, కనుంగొని, సంభ్రమంబునక = (ఉద్దేశించిన కార్యమందలి) త్వరచేత మీఁది కవ్యయము.

సీ. పోవఁబోవఁగఁదోఁచెఁ ర బురరమామకుటమా, ల్యంబులై భర్మహార్మ్యధ్వజంబు
లేఁగనేఁగనెదర్చె ర గృహదేవతామాళి, కలితాబ్జకళికలై ర కలశతతులు
చేరఁజేరఁదలిర్చె ర వీరలక్ష్మీనివాస, వనజాతదళము లై ర వప్రశిఖులు
చనఁజనఁ దులకించె ర జగతీసతీకాంచి, హారపర్వంబులై ర తోరణంబు

తే. లరుగ నరుగంగఁజూపట్టె ర సిరి యనంత, తనువులై మల్లఖురళికాభినయవాటి
కాకరితురంగశాలికా ర గంధవిపణి, కాముఖార్పితమణిపుత్రికాచయంబు. 61

అ. పోవక పోవక కక = భూమికైదిగి పోఁగాపోఁగా, భర్మహార్మ్య ధ్వజంబు = బంగారు మేడలమీఁది చెక్కములు, పురరమామకుటమాల్యంబులై = పురలక్ష్మియొక్క కిరీటమందలి పూదండలో యన్నట్లుగా, తోఁచెక = కనుపట్టెను. ఏఁగక ఏఁగక = మఱియు క్రిందికిఁబోఁగాఁబోఁగా, కలశతతులు = గృహోపరిభాగములందుండు కలశ సమూహములు, గృహ...కళికలై — గృహదేవతా = గృహాధిదేవతలయొక్క, మాళి = జొదలలయందు, కలిత = ఒప్పుచున్న, అబ్జకళికలై = తామర మొగ్గలో యనునట్లుగా, ఎదిర్చెక = ఎదురుపడెను. చేరక చేరక = మఱియు సమీపించిపోవఁగా, వప్రశిఖలు = కోటకొమ్మలు ('సానుప్రాకార యోర్వప్రః' విశ్వ. 'శిఖాశిఖాయాం చూతాయాంజ్వాలాయామగ్ర మాత్రకే' విశ్వ) వీర...దళములై = వీరలక్ష్మికి ఊనికిపట్టులయిన తామరల రేకులో యనునట్లుగా, తలిర్చెక = చూడనొప్పెను. చనక చనక = మఱియు దగ్గఁజేపోఁగాపోఁగా, తోరణంబులు = (తోరణోస్త్రీ బహిర్ద్వారక) బహిర్ద్వారములు, జగతీ...పర్వంబులై. జగతీసతీ = భూకాంతయొక్క, కాంచి = మొలనూలియందలి, హారపర్వంబులై = వజ్రగ్రంథులో యనునట్లుగా, తులకించెక = ప్రకాశించెను.

అరుగక అరుగక = మఱిమఱి దగ్గఱకుఁబోఁగా, మల్ల...చయంబు — మల్లఖురళికా = సానుగరిడీలయొక్కయు, అభినయవాటికా = నాటకశాలలయొక్కయు, కరితురంగశాలికా = ఏనుఁగులయు

గట్టిమ్ములయుం శాలలయొక్కయు, గంధవిపణికా=వాసనద్రవ్యములమ్మెడునంగడివీథులయొక్కయు, ముఖ=మొగదలయందు, ఆర్పిత=నిలుపఁబడిన, రుణిపుత్రికాచయంబు = రతనపుఁబ్రతిమలయొక్క సమూహమును, సిరియనంత తనువులై=లక్ష్మియొక్క లెక్కలేని మూర్తులో యనునట్లుగా=చూపట్టెక్కానిపించెను. వజ్రగ్రంథులనఁగా వజ్రపుకట్లు. అల. రూపకోత్ప్రేక్షలు.

హర్మ్యములు పురలక్ష్మి కిరీటముంబోలుటకై భర్మమయములుగాఁ జెప్పఁబడినవి. ఇట తోరణములనఁగా మంగళతోరణములు, లేక బహిర్ద్వారములు. అవి వజ్రమయములగుటచే భూసతి మొల నూలియం దందంద దాపఁబడిన వజ్రపుకట్లపలెఁ జెప్పినాఁడు. మణిపుత్రికలు మిక్కిలి చక్కఁదనముగలిగియు లెక్కలేకయు నుండుటచే సిరియనంతతనువు లగుట. కోటప్రాకారము గుండ్రనై చుట్టును లేకులపలెఁ గొమ్మలుగలిగియుండుటచే వనజాత దళములుగాఁ జెప్పఁబడినవి. మిక్కిలి పొడవయినవి మేడలపయి ధ్వజములు. వానికిఁబిదప నందలి కలశములు, వానికిఁగొంత దిగువుగా కోటకొమ్మలు, అంతకుఁ గొంతక్రిందుగా తోరణములు. వానికి దిగువగా సాముగరిడీలు మొదలగువాని యందలి రతనపు బొమ్మలని తెలియునది. మల్లఖురళిక లనఁగా సాముగరిడీలనుటకు,

తే. బహువిరోధి మణిప్రభా ♦ పల్లవాగ్ర, మల్లసంగ్రామ ఖురళికా ♦ మండలాయ
మానసానా వరిషాకర ♦ మహితగాత్రి, మనుజపుత్రిక యాస్థాన♦మునకువచ్చె.(శృ.ఆ.ప.)

క. అందు ఘనసారమృగమద, చందన కాశ్మీరసారకేసారభలహరీ
సందోహదోహదానిల, కందళి నుపశమితగగనకేగమనశ్రమ మైనన్. 62

అ. అందున్=ఆపట్టణమందు, ఘన...కందళిన్ ఘనసార = కర్పూరమయొక్కయు, మృగమద=కస్తూరియొక్కయు, చందన=శ్రీగంధమునొక్కయు, కాశ్మీర=కుంకుమపూయొక్కయు, సార=మేలయిన, సౌరభ=పరిమళము యొక్క, లహరీ=వెల్లువయొక్క, సందోహ = సమూహము నకు, దోహద=ఉత్పాదక ద్రవ్యమయిన - అనఁగా కర్పూరాదుల పరిమళమును ప్రకటింపఁజేయుచున్న, అనిలకందళిన్ =గాలిమొలకచేత - అనఁగా పిన్నవాయువుచేత, ఉపశమిత = నివారింపఁబడిన, గగనగమన శ్రమమై=ఆకాశ గమనమునఁ బుట్టిన శ్రమగలదానమై, మీఁదికన్వయము.

గగనగమనశ్రమ ముపశమించుటకు హేతువు అనిలముయొక్క కందళిగాన; అదియును ఘనసారాది వాసనలతోఁ గూడినదిగావునను, వీచుగాలియందే ఘనసారాది వాసనలు గుబాళించుటను జెప్పుటచే పట్టనముయొక్క నిరతిశయమయిన భాగ్యసంపత్తియు, పురజనులభోగసమృద్ధియు వ్యంజితములు.

చ. అదె యిదె వింతనీడ యని కే యూరెకు లూరక సంభ్రమింపఁగాఁ
జెదరి కపోతముల్ గొణిగె కే చేరక తారకవీథిఁ బాఱఁగా
నిదురఁదొఱంగి కేకిరమకేణీ నివహంబు విధూత పక్షమై
రొద లొడవింపఁగా నొక శికోగృహపాళిక వ్రాలి యున్నెడన్. 63

అ. ఆరెకులు=తలారులు - గస్తు దిరిగెడువారలు-ఇది ఆరక్షక శబ్దభవము. 'అదెయిదె వింత నీడ' అని, ఊరక=ఏమియులేకయె, సంభ్రమింపఁగాక =తొందరపడఁగా, కపోతముల్=పావురాలు, చెదరి. కొణిగెచేరక=మనికిపట్టియిన చూరుపట్టెకు రాక, తారకవీథిక = ఆకాశమందు, పాఱఁగాక =సంచరింపఁగా, కేకిరమణీ నివహంబు=ఆఁడు నెమిళ్ల సమూహము, నిదురక తొఱంగి విధూతపక్షమై=చలింపఁజేయఁబడిన ఱెక్కలుగలదై - ఱెక్కలు విదుర్చుచు ననుట. రొదలు,

ఒదవింపఁగాఁ = కలిగింపఁగా, ఓక శిరోగృహపాళికిఁ = ఓకానొకమేడమీఁది ప్రదేశమందు, వ్రాలియున్నెడఁ – పయినుండి దిగివున్న సమయమునందు.

శిరోగృహమున వ్రాలుటచేతనే యందలి కొణిగయుఁదలి పావురాలు కలగుండువడి చెదరుట. ఆఁడునెమిళ్లను స్త్రీలు మేడలమీఁద బెంచుట ప్రకటముగాన కేకీరవణీ నివహ మిటచెప్పఁబడినది. స్త్రీజనసంబంధమును బట్టి ఆఁడునెమిళ్లను గ్రహించుట.

ఉ సాలము యంత్రపీఠము విశాలకవాటికఘట్టనంబు దృ
క్జీలన మైందవామృతసమేతపతాకిక జిహ్వ చంద్రికా
జాలము భూతిపూఁత నవచంద్ర శిలాంబువు లశ్రుధారగాఁ
బ్రోలు ప్రశాంతఘోషమయి నే పూర్ణసమాధిఁ జెలంగె నయ్యెడన్. 64

అ. ఇందు చప్పుడుడిగియున్న పట్టణమునకు సమాధిదశ వర్ణించుచున్నాఁడు—సాలము= ప్రాకారమే, యంత్రపీఠము=యంత్రమయమయిన పీఠము. విశాలక వాటికఘట్టనంబు=పెడలుపయిన తలుపులమూఁతయే, దృక్ మీలనము=కనుమూఁతయు, ఐందవ...పతాకిక—ఐందవ=చంద్రునివలనఁ బుట్టిన, అమృత = జలముతోడ - అనఁగా మంచునీటితోడ, సమేత = కూడుకొన్న, పతాకిక = ధ్వజమే, ఐందవ=సహస్రారకమలమందలి చంద్రమండలము వలన స్రవించిన, అమృత=అమృతము తోడ, సమేత=కూడిన, జిహ్వా=జిహ్వయును - ఐందవామృత సమేతము అనునది- పతాకికకును జిహ్వాకును విశేషణము, చంద్రికాజాలము=వెన్నెల సమూహము, భూతిపూఁత=విబూది పూసికొనుట, నవచంద్ర శిలాంబువులు = క్రొత్తవియగు చంద్రకాంతపు జాలనుండి తొరుఁగుచున్న నీళ్లు, ఆశ్రుధారగాఁ =ఆనంద బాష్పధారగా, ప్రోలు=పట్టణము, ప్రశాంతఘోషము = మిక్కిలి యడఁగిన చప్పుడుగల- అడఁగిన ప్రాణఘోషమనియు, ఐ, పూర్ణసమాధిఁ =నిండయిన లంబికాయోగ సమాధి చేత, అయ్యెడఁ =ఆనడిరేయియందు, చెలంగెఁ =ఓప్పుచుండెను.

సమాధియనఁగా శబ్దాది విషయములయందు శ్రోత్రాదులు వర్తించువఱకును గావించునది ధ్యానము. శబ్దాదులనుండి మొత్తిగానివర్తించి మనస్సు ఆత్మతోలయించుట సమాధి. ఇందులకు

'శబ్దాదీనాంచ తన్మాత్రా యావత్కర్ణాదిషుస్థితాః।తావదేవకృతంధ్యానం స్యాత్సమాధిరతఃపరమ్

జలసైంధవ యోస్సామ్యం యథాభవతి యోగతః। తథాత్మ మనసోరైక్యం సమాధి రిహభణ్యతే॥

సమాధినిష్ఠుఁడు యంత్రపీఠము వైచుకొని కన్నులరెండు మూసికొని సహస్రారకమల చంద్రునినుండి యమృతము నాలుకయుం దూరుచుండఁగా బూదిపూసికొని యానందబాష్పము దొరుఁగ, ఏచప్పుడును లేక నిశ్చలుఁడై యుండుట నిట యనుసంధింపఁ బడెను. ఇదియె పూర్ణసమాధి. దీనిచే నర్ధరాత్ర మూహ్యము. అల. రూపకసంకీర్ణమైన ఉత్ప్రేక్ష.

సీ. పతిగళార్పితభుజాగ్రలతిక లై రతికేళి, యలపార్వ ముంగిళ్లఁ మెలఁగువారు
నలిగి యేఁగుచుఁ బ్రియుల్ నిలిపిన నిజభుజం,గీభావ మేర్పడఁ గెరలువారు
వరు లొండుకడకేఁగఁ బురుషభూమికఁబూని, తెరువాఁగి భంగింపఁదివురువారు
రాకుమారులయిండ్లఁ కేకతంబునఁ దదా,ప్తులవెంట బుసిబుసిఁ బోవువారు
తే. మదనమంత్ర రహస్యముల్ సదనవలభి, నిభృత పారావతములకునేర్పువారు
నైన వెలయాండ్రచే నప్పురాధిరాజ, వేశవాటిక చూడ్కికివేడ్కయొసఁగె. 66

అ. ఇందు వెలయాండ్రను వర్ణించుచున్నాఁడు - కొందఱు. పతిగళార్చి...కలై=మగల (విటుల)యొక్క కఁఠములందు ఉంపఁబడిన తీఁగలవంటి చేతులుగలవారై, రతికేళి, యలపు=అలయికను, ఆర్పక్=తీర్చుకొనుటకు, ముంగిళ్లక్=ఇంటిముంగిళ్లయందు, కొందఱు,అలిగియేగుచు = కోపించిపోవుచు, ప్రియుల్ = గాదిలి విటులు, నిలిపినక్ = పోవనీక యడ్డగింపఁగా, నిజభుజంగీ భావము = (భుజఁగియనఁగా ఆఁడుసర్పమును విటక త్తెయును గనుక) తమ సర్వాంగన చేష్టయని యర్థము. తమవిటకత్తెతనమనిభావము. (భుజంగో విటసర్పయోఃʼ అ. ʻభావస్సత్తా స్వభావాభిప్రాయ చేష్టాత్మజన్మసుʼ అ.) ఏర్పడక్, కెరలువారు=చిరాకుపడువాఁడు - సర్పములనాఁగిన చిరాకు పడుట సహజము. కొందఱు, వరులు=తమ మనుపుకాండ్రు - అనఁగా లంజెకాండ్రు,ఱిండుకడకుక్, ఏఁగక్ = వేఱొకస్త్రీతోడి సంభోగమానకై మఱియొకచోటికిఁ బోవఁగా, పురుషభూమికక్ = (ʻభూమికారచనాయాంస్యాన్నార్త్యంతిర పరిగ్రహేʼ అని విశ్వము.) పురుషవేషమును, వూని=తాల్చి, తెరువాఁగి=వారికాచి, భంగింపక్ తిరువారు=భంగపఱుప వలెనని ఉద్యుక్తులయ్యెడువారు, కొందఱు, రాకుమారుల యిండ్లకుక్ = రాజకుమారుల గృహములకు, ఏకతంబునక్ =రహస్యముగా, తదాప్తులవెంటక్ = వారికిష్టులయిన వారివెంబడిని, బుడిబుడిక్ పోవువారు=తెప్పతెప్పనఁ బోయెడువారు.

కొందఱు, సదన...తములకుక్ — సదనవళభి=ఇండ్ల చూరుపట్టెలయందు, నిభృత=చలింపకుండునట్టి, పారావతములకుక్ = పావురాలకు, మదనమంత్ర రహస్యముల్ = మన్మథ మంత్రముల యొక్క రహస్యార్థములును, నేర్పువారును, ఐన వెలయాండ్రచే, అప్సరాధిరాజ వేశవాటిక=అపట్టణ శ్రేష్ఠమందలి భోగమువాడ, చూడ్కికిక్ వీడ్కయొసఁగెక్ =చూపులకు వేడుకపుట్టించెను. (ʻవేశోవేశ్యా జనశమాశ్రయఃʼ అ.) అల. స్వభావోక్తి.

సీ. కమనీయకౌముదీకాంతివారి వియోగ, గాఢపాండిమపొత్తుకగలయఁబోలు
వలివెల్లు జాలవెల్లుకవలు వారిమదన వహ్నిజ్వాలికలవేడికనిగురఁబోలుఁ
బ్రతిహట్టరత్నదీకపసులు వారిదృగంశు, యమునోర్మిమాలికకనడఁగఁబోలు
యామికారభటీభకయంబు వారిమనోజ,భూవరాజ్ఞాసిద్ధికబొలయఁబోలుఁ

తే. బండువెన్నెలయనకయాకపయివిధూప,లాంబువనక యాత్రోవరకత్నాంకురార్చ్చ
లనకయామిూఁద నారెకుకలనక చనిరి, తరుణులొకకొందఱివియెల్లకనరసికొనుచు.

అ. కమనీయ కౌముదీకాంతి = ఒప్పుచున్న వెన్నెల తెల్లనివెలుంగు, వారివియోగ గాఢ పాండిమపొత్తుక =ఆస్త్రీలయొక్క విరహమువలని దట్టమయిన తెలుపుతోడి కూటమిని, కలయఁబోలుక్ =కూడియుండఁబోలును. వలివెల్లు జాలవెల్లువలు = చంద్రకాంత శిలలయొక్క (వెన్నెలచేతఁగరఁగి స్రవించిన) ప్రవాహములు, వారి మదనవహ్ని జ్వాలికలవేడిక్ =ఆస్త్రీ మన్మథాగ్ని సెగల వేఁడ్రముచేత, ఇగురఁబోలుక్ =ఇగిరిపోయి యుండవచ్చుమ. ప్రతిహట్ట రత్న దీపములు=ప్రతియంగడి పీధియందును గల రత్నమయములయిన దీపములు వారి=ఆస్త్రీలయొక్క, దృగంశు=దృష్టికాంతుల నెడు, యమునోర్మిమాలికక్ =యమునా జలతరంగంబుల బంతిచేత, అడఁగఁబోలుక్ =అడఁగిపోయి యుండవచ్చును. యామికార భటీభయంబు = తలారుల యార్భాటమువలని భయము. వారి... సిద్ధిక్ =ఆస్త్రీలమన్మథ మహారాజుయొక్క ఆజ్ఞసిద్ధించుటచేత-మన్మథుఁడు రాజువలె ఆజ్ఞ చేయఁగానునట్లు. బొలియఁబోలుక్ =నశించి యుండవచ్చును. కనుక నే.

పండువెన్నెల, అనక, ఆపయిన్ = ఆటమీఁదట, విధు + ఉపల అంబువు = చంద్రకాంతపు తాలనీరు, అనక, ఆత్రోవన్ =ఆదారియందు, రత్నాంకుర అర్చ్చులు= మొలకలవంటి రతనంపు దివ్వెల జ్వాలలు, అనక, ఆమీఁదన్, ఆరెకులు=తలారులు, అనక, ఒకకొందఱు తరుణులు=ఎలప్రాయముగల కొందఱు స్త్రీలు, అవియెల్లన్ = ఆపండువెన్నెల మొదలయిన వానినన్నిటిని, అరసికొనుచున్ = చూచుచు, చనిరి = పోయిరి.

కొందఱు అకుటాంత్రు, విటుల సంకేతమునఁగూర్చి పోవుచెడలఁ బండువెన్నెలయు, చంద్రకాంతపుతాల మంపును, రత్నదీపములు కాంతులును, తలారుల యడవడియాను విరుద్ధములయినను కామాతురత్వముచేత వానినెంతమాత్రము విచారింపక పోయిరని తాత్పర్యము. అల. ఈత్వేగిక.

చ. హరిహయ సౌధసన్నిభము కేలన్నియు నన్నియు నద్భతాకృతుల్
హరితమణి ప్రకల్పితము కేలన్నియు నన్నియుఁ జిత్రకేతువుల్
హరిపద మార్గలంఘనము కేలన్నియు నన్నియు హేమవప్రముల్
పురిభవనంబు లిందు నృపకేవుంగవుమంగళధామ మెద్దియో. 67

అ. పురిభవనంబులు = పట్టణమందలి గృహములు, అన్నియున్ =సమస్తమును, హరిహయ సౌధసన్నిభములు=ఇంద్రునిమేడతో సమానములయినవి, అన్నియున్, అద్భతాకృతులు=ఆశ్చర్యకరమైన రూపముగలవి. అన్నియున్, హరితమణి ప్రకల్పితములు=పచ్చలచే నిర్మింపబడినవి. అన్నియున్, చిత్రకేతువుల్ = విచిత్రములయిన ధ్వజములుగలవి, అన్నియున్, హరిపదమార్గ లంఘనములు = ఆకాశమార్గముయొక్క దాఁటుటను గలవి. అన్నియున్, హేమవప్రములు = బంగారు ప్రాకారములు గలవి. కాఁబట్టి, ఇందున్ =వీనిలో, నృపపుంగవు మంగళధామము=వసురాజు శుభాస్పదమయిన గృహము, ఎద్దియో. మీఁదికన్వయము.

మ. అని చింతించుచు నొక్కధామమునకున్ కేయత్తొంగనల్ పుష్కర
ధ్వనితోఁ జారణకన్యకల్ చటులవాక్పైచిత్రితోఁ బన్నగాం
గన లుద్యన్మణిదీపమాలికలతో కేగంధర్వ కాంతల్ సుకం
ఠనినాదాతిశయంబుతోఁ బ్రహరిచుకేట్టం గంటిఁ జిత్రంబుగాన్. 68

అ. ఒకధామమునకున్ = ఒకానొక యింటికి, యత్తొంగనల్ = యక్షస్త్రీలు, పుష్కరధ్వనితోన్ =('పుష్కరం కరిహస్తాగే వాద్యభాండ ముఖేజలే' అ.)పుష్కరమనెడి వాద్యభాండముతోను, చారణకన్యకల్ = చారణస్త్రీలు, చటులవాక్పైచిత్రితోన్ = పటుతరమైన వాక్య చమత్కారముతోడను, పన్నగాంగనాగకన్యకలు, ఉద్యన్మణిదీప మాలికలతోన్ = ప్రకాశించుచున్న రత్నదీప శ్రేణులతోడ, గంధర్వకాంతల్ = గంధర్వస్త్రీలు, సుకంఠనినాదాతిశయంబులతోన్ = మంచికంఠధ్వని పెంపుసొంపుతో - అనఁగా పాటతోడను, ప్రహరి = అలంగము, చుట్టున్ =తిరుగుచుండఁగా, చిత్రంబుగాన్ =ఆశ్చర్యమగునట్లుగా, కంటిన్ =చూచితిని.

ఇందు యక్షచారణపన్నగ గంధర్వకాంతలకుఁ తత్తదుచితవ్యాపారమును జెప్పినాఁడు అనఁగా యక్షులకును వాద్యమును చారణులకును వాక్పటిమయు పన్నగులకు మణులును గంధర్వులకు గాంధర్వమును విశేషములు. ఇట దేవతాస్త్రీలు గొలుచుటకుఁ గారణము మీఁదఁ జెప్పుచున్నాఁడు.

మ. నరలోకంబఁట సిద్ధసాధ్యఫణి గంధర్వాంగనాసేవనా
పరిపాకంబఁట యెంతవింత యనుచుం కేబల్మాఱు వీక్షించి యే

సురరాడ్దత్త విమానచిత్రమహిమల్ గ్రసూయంచు నూహించి యా
ధరణీనాథకులావతంసభవనద్వారంబుసేరం జనన్. 69

అ. నరలోకంబటట=లోకమువిచారింపఁగా మనుష్యలోకమటట, సిద్ధ...బటట=పరిచర్యవిచారిపఁగా సిద్ధసాధ్యపన్న గంధర్వస్త్రీలయొక్క పరిచర్యసిద్ధియటట, ఎంతవింత=ఏమియాశ్చర్యము, అనుచు, చూచి, అనఁగా మనుష్యలోకమున దేవతాస్త్రీలు సేవసేయుట మిక్కిలి యద్భుతముగదా యనితలంచుచు ననుట, పల్మాఱు వీక్షించి=మాటికిఁజూచి ఏక్ =నేను, సురరాట్దత్త విమానచిత్రమహిమల్ సూ=దేవేంద్రునిచేత వసురాజునకీఁబడిన దివ్యవిమానముయొక్క యద్భుతమయిన ప్రభావములు సుమీ.యని, ఊహించి=భావనచేసి, ఆధరణీనాథ కులావతంసభవనద్వారంబు=రాజకులశ్రేష్ఠుఁడయిన వసురాజుయొక్క గృహద్వారమును, సేరంజనక్ =దగ్గరిపోవఁగా.

దేవతాస్త్రీలు గొలుచుటకు హేతువది దేవేంద్రదత్తమగుట. అట్టిదిగావునసే యది వసురాజు గృహమని యిందు గృహములలో వసురాజు గృహమును గుఱుతెఱుంగుటకు సాధనము సవరించుట తెలియునది.

క. దానాగతరసికాళిస,దానాహతగీతిచెవులగ్రనంటఁగ నిదురల్
పూనని బహిరంతరవీ,రానేకపరాజి యచట గ్రనచ్చెరు వొసఁగెన్. 70

అ. దాన...ళి—దాన=మదజలముకొఱకు - మదజలమును ఆసుటకు, ఆగత=వచ్చిన, రసిక=సరసములయిన, అళి=తుమ్మెదలయొక్క,సదా+అనాహత=ఎప్పుడును ఎడతెగని, గీతి = ఝంకార ధ్వనియని యర్థము - (దాన=అర్ధప్రదానముకొఱకు, ఆగత=వచ్చిన, రసికాళి=రసికజన సమూహము యొక్క, సదా అనాహత=సంతతమును గొట్టుపడకయున్న, గీతి = గానస్వరమని యర్థాంతరము.) చెవులక్ అంటఁగక్ =చెవిసోఁకఁగా, నిదురల్, పూనని=నిద్రింపకున్నట్టి, బహిరంతరవీర+అనేకపరాజి=బయటను లోపలనునున్న మదించిన యేనుఁగులసమూహమని యర్థము. (నిదురింపకున్న - జాగరూకతలైయున్న-బయటిలోపట వీరశ్రేష్ఠసమూహమని యర్థాంతరము.) ఇట శ్రేష్ఠవాచి యగునానా శబ్దమునకుఁ బర్యాయమయిన అనేకపశబ్దమునకు శ్రేష్ఠవాచకము సమర్థించుకొనునది. అచటక్ = ఆపట్టణమందు, అచ్చెరువు ఒసఁగెక్ =ఆశ్చర్యమును బుట్టించెను.

మదజలమునకు మూఁగి ఝంకారములుసేయు తుమ్మెదలొడలకు నిదురింపకున్న మదపుటేనుఁగులసమూహము లాశ్చర్యమునలిగించెననియును తమ యీవికివచ్చి యెడతెగక రసికజనుల గానములు సేయుచుండుటచే నెచ్చరికగలిగియున్న వీరోత్తములు వింతగొలుపుచుండిరనియు రెండర్థములు తెలియునది. అల. శ్లేషము.

సీ. పటుహీరము లెచాలుఁగ్రబొలసున్న మొనర్ప,శక్రాశ్మము లెచాలుఁగ్రజాదుపూయ
శశికాంతము లెచాలు గ్ర జలసేక మొనరింపఁ, గలికిపచ్చ లెచాలు గ్ర నలికివైవ
విద్రుమంబు లెచాలు గ్ర వింతజాజుఘటింప, ముక్తామణు లె చాలుఁగ్రముగ్గుగ్రలిడఁగ
వైడూర్యము లెచాలు గ్ర వన్నెల తెరలుంపఁ, దేటకెంపు లెచాలు గ్ర దివియలెత్తఁ
తే. జకచకిత పుష్యరాగమాగ్రలిక లెచాలు, గగనచిత్రవితాన సంగ్రగతి యొసంగ
నిమ్మహాస్థానికనఁదోఁచెగ్రనృపుహజ్జార,మామహామంటపముదాఁటిగ్రయవలఁజనుచు.

అ. ఇమ్మహాస్థానిక్ = ఈసభామంటపమునకు, పొలసున్న మొనర్ప్ = పొలుఁగుసున్నము చేయుటకు - సన్నగచ్చుపూయుటకనుట, పటుహీరము లెచాలుక్ = మేలయిన వజ్రములేచాలు -

దాఁపినవజ్రములే మెఱుఁగుసున్నముచేసినట్లుగా గనఁబడుచున్నవనుట. ఇట్లే మీఁదనెల్లఁ దెలియునది.శక్రకాశ్మముల=ఇంద్రనీలమణులు,చాఁదుపూయక (చాఁదనఁగానల్లరంగుచేసెడువర్ణద్రవ్యము గనుక)చాఁదుపూయుటకు, చాలుఁ, శశికాంతములె=చంద్రకాంతపుఱాలె, జలసేకము ఒనరింపఁ = నీరుచల్లుటనుజేయుటకు, చాలుఁ, కలికిపచ్చలె=అందమయిన మరకతమణులె,విద్రుమంబులె=పగడములె, వింతజాజా=వింతగానున్న యొట్టిజాజిపట్టెలు, తీర్చుటకు, చాలుఁ, ముక్తామణులె = ముత్తెములె. వైడూర్యములె, వస్నిలతెరలుంపఁ = వస్నివస్ని పరదాలువేయుటకు, చాలు. వైడూర్యమణుల నూలుపోఁగులు తెరఁబాఁతినటులుండుననుట ప్రసిద్ధము. లేటకెంపులె, దివియలెత్తఁ = దీపములుపెట్టుటకు, చాలుఁ, చకచకిత పుష్యరాగమాలికలె=చకచకమని మెఱయు పుష్యరాగమణిపంక్తులె, ఱనవిచిత్రవితానసంగతిఁ=ఆకాశమందు విచిత్రమయిన మేలుకట్లుకట్టుటకు, చాలుఁ, అనఁ=అనునట్లుగా, నృపగృహాజారము=రాజాయొక్క కొలువుకూటము. తోఁచెను, ఆమహామంటపమును, దాఁటి అవలఁ చనుచు మీఁదికన్వయము. ఇందు నవరత్నములకుఁ దత్తద్వర్ణోచిత క్రియలసంజెప్పినాఁడు.

చ. తళుకుఁబసిండియోవరులు గ దంతపుఁజావడు లర్చనాగృహం
బులు గుడినీరుమేడలును గ భోజనశాలలుఁ గెంపుటోడుబి
ళ్లలఱరిడీలు శీతలశిలాతలముల్ భువనేశ్వరంబు లు
జ్జ్వలజలయంత్రధామములు గ సజ్జలు దాఁటి ధరావతీర్ణనై. 72

అ. తళుకుపసిండియోవరులు=మెఱుగుగల బంగారపుఁ గోళీగృహములు, దంతపుచావడులు=దంతపుచవికలు, అర్చనాగృహంబులు=దేవపూజామందిరములును, గుడినీరుమేడలును=పానీయశాలలును, భోజనశాలలు=భోజనపుఁజావట్లును, కెంపుటోడుబిల్లలఱరిడీలు=కెంపులచేఁ జేయబడిన గూనపెంకులు గప్పినసావఱరిడీలును, శీతలశిలాతలముల్ =చల్లని చంద్రకాంతపుటాతికట్టడములును, అనఁగా నెలకట్లును, భువనేశ్వరంబులు = చుట్టుబవంతులను, ఉజ్జ్వలజలయంత్రధామములు = ప్రకాశించుయన్నజొతుఖానాలుండెడు గృహములును, సజ్జలు=గృహవిశేషములును, దాఁటి, ధరావతీర్ణనై=భూమికిదిగినదానినై - మీఁదికన్వయము.

సీ. ఒకవంక నిర్మలోదకశంకసంకుచ,త్పరిధాన నైరిత్తఁ గ బాఱి వెఱతు
నొకచోటవిఘటితోగ్రరుకవాట గృహవాట మని మిన్నకయతూతీగ్ర చనఁదలంతు
నొకయిక్కనిది వితర్దికనిక్కమని పదా,గ్రము నిక్కరహినెక్కఁగాఁదలంతు
నొకచాయఁ జిత్రభిత్తికగాయనుచుసోయ, గమునఁబాయకడాయఁగాఁదలంతు
తే. నిట్లు గృహరాజకీలితాగ్రనేకరత్న, వివిధరుచివైభవంబులు గ వెగడుపఱుప
నిడియకాఁబోలునృపుకేళిగ్రసదనమనుచు,నచటమాయాబలతిరోహిగాంగినగుచు.

అ. నిర్మలోదకశంక = తేటనీరనెడు సందేహముచేత, సంకుచత్ పరిధాననై =పైకిముడువఁబడుచున్న వస్త్రముగలదానినై, రిత్త =వ్యర్థముగా,పాఱఁతలఁతును,విఘటిత ఉరుకవాటగృహవాటము=తెఱవఁబడిన గొప్పతలుపుగల యిండ్లవరుస, అని,మిన్నక=ఊరకయే,తూతి=వొచ్చి, ఒకయిక్క =ఒకచోట, వితర్దికనిక్కము=నిజముగా అరుఁగేకాని మఱొకటిగాదని ('స్యాద్వితర్దిస్తువేదికా' అ.) పదాగ్రము నిక్క =కాలిచివరయెత్తఁబడునట్లుగా, రహిన్ = ఉల్లాసముచేత,

చిత్రభిత్తికగా=చిత్తరువువ్రాసిన గోడగదా, సోయగమునన్=విలాసముచేత, పాయక=తొలఁగి పోక. గృహ...భవంబులు—గృహశ్రేష్ఠమందు కూర్పఁబడిన బహువిధములయినరత్నములయొక్క నానాప్రకారములయిన కాంతి సంపదలు, వెగడుపఱుపన్=విభ్రాంతి పొందించుచుండఁగా, ఇదియ=ఇదే, నృపక్రీడానివసనము=రాజు క్రీడాగృహము కాఁబోలు నని, అచటన్=ఆగృహమందు, మాయాబల తిరోహితఅంగిన్=మాయయొక్క ప్రభావముచే మఱుఁగుపడిన - (ఇతరులకు గనఁబడని) దేహము గలదానసై - అదృశ్యాకారము గలదానసైయనుట. మీఁది కన్యయు. ఇందు ప్రానసీసము.

చ. అనుపమరత్నసౌధకమలాల యవాటిక నొత్తగిల్లిసై
జనుమొన దోఁప నొంటివలిగ్రక్కవతో నరవిందముల్ మొగి
డ్చినయెలదమ్మి తీవియలఁ దీవిఁ గనుంగవ మూసియున్న యం
గనల ననంగదేవతలఁ గాంచితి రాజసమీపభూములన్. 74

అ. అనుపమ...వాటికన్—అనుపమ=సమానములేని, రత్నసౌధ = రత్నాలమేడయనెడి, కమలాలయవాటికన్=కొలఁకుపట్టునందు, ఒత్తగిల్లి=ఒత్తిగిలిపరుండి, పైచనుమొన=మీఁదిస్రక్కనున్న కుచాగ్రము, తోఁపన్=కనఁబడఁగా, ఒంటివలి జక్కవతోన్=(చక్రవాకి నెడఁబాసి) యొంటిగానున్న చక్రవాకముతోడను, అరవిందముల్...తీవిన్ = తామరలు ముకుళించియున్న శీతతామర తీఁగలవలె, కనుంగవ, మూసియున్న, అనంగ దేవతలన్=మదనదేవతలవలె నుండెడు, అంగనలన్=స్త్రీలను కొందఱను, రాజసమీపభూములన్=వసురాజు దాపటిప్రదేశములందు, కాంచితిన్ = చూచితినని యర్థము. రాజనఁగా చంద్రుఁడనుగనుక, చంద్రసమీప ప్రదేశములందని యర్థాంతరము. అల. రూపకోపమలకు సంకరము.

వసురాజు మేడయం దాతనికి దాపటిస్థలములందు, ఒకవైపుచనుమొనలు పైకిఁ గనఁబడునట్లుగా నొత్తిగిలిపరుండి కన్నులుమూసికొని నిదురించుచున్న స్త్రీలు, చంద్రుని సమీపప్రదేశములందు తామర కొలంకునందు పెంటినిబాసిన యొంటి జక్కవపిట్టతోడ తామరలుపెంగిడియున్న శీత తామర తీఁగలోయనునట్లు చూపట్టిరని తాత్పర్యము. ఇందు 'పలి' శబ్దము 'బలు' శబ్దమువంటిదని తెలియునది. మేడకును తామరకొలంకునకును, ఒక చనుమొనకును ఒంటిజక్కవకును, పెంగిడిన తామరలకును మూసిన కనుఁగవలకును, ఎలతామరతీఁగలకును, అంగనలకును నుపమానోపమేయభావము తెలియునది.

సీ. ఒకతె చన్నులమీఁదిక్ యుదిరికిన్నర గాలిఁ, బలుకనింతచలించిక్రబయలుమీఁటు
నొకతెయూరుపుగాలి క్ కనురిలిపూనురఁటితే, నియచిందఁగనువిచ్చిక్రబయలువిసరు
నొకతెచంద్రాశ్మవేదికముఖద్యుతిఁజల్లఁ, బడనుల్కచేయాకుక్ర బయలుసాఁచు
నొకతె కప్రపుఁగళాక్రచికదేంట్లు సందడిం, పఁగ మిట్టిపడి కేలుక్రబయలుపట్టు

తే. నిదురతమినైన నుడిగంపుఁక్రజదురులిట్లు, వాసనాబలమునఁబూనుక్రవనజముఖులఁ
గంటిఁ గని తత్ప్రదేశంబుక్రగడచి చనఁగ, నువిద లిద్దఱు పతియొద్దక్రనుండివచ్చి.

అ. ...చన్నులమీఁది, ఉదిరికిన్నర=అచ్చపు బంగారుమయమయిన కిన్నరయను వీణావిశేషము, గాలిన్ =వాయుప్రశమన, పలుకన్ =తనంతటఁ దానుప్రేరేపించఁగా, ఇంతచలించి=కొంచెము చలనమునొంది, బయలుమీటున్ =పట్టిబయలు ప్రేళ్లతోమీటును - ఇది కిన్నరవాయించు నుడిగము సేయునది. ఊరుపుగాలిన్ =నిట్టూరుపుగాడ్పుచేత, ఉరిలి=ఉరలఁబడి, పూనురఁటియందలి, తేని

యు,చిందక్ =ఓలుకఁగా, కనువిచ్చి=మెలఁకువగలిగి కన్నులు తెఱచి, బయలువిసరుక్ =పట్టబయలున పీచును. ఇది సురఁటిపీచు నుడిగముది. చంద్రాశ్మవేదిక = తానున్న చంద్రకాంత మణిరచితమైన యరుఁగు, ముఖద్యుతిక్ = ముఖచంద్రకాంతిచేత, చల్లఁబడక, ఊల్కి = ఊలికిపడి, చేయాసి = చేతనున్న యాకుమడుపును, బయలుసాఁచుక్ = బయలునకందిచ్చును. కప్రపుకళాచిక=కప్పురపు పెట్టియ, తేంట్లుసందడింపగక్ =తుమ్మెదలుకదల్వఁగా, మిట్టిపడి=అదరిపడి, కేలుబయలుపట్టుక్ = చేయి బయలఁ జూఁపిపట్టును.

నిదురతమిపైనక్ =నిద్రాపరవశత్వము చేతనైనను, ఉడిగంపుచదురులు = పరిచర్యలయందలి మెలఁకువలు, ఇట్లు, వాసనాబలమునక్ = పూర్వపరిచితి యొక్కచార్థ్యముచేత, పూను, పనప ముఖులక్ =స్త్రీలను,కడచిచనఁగాక్ =దాఁటిపోఁగా, ఉవిదలిద్దఱు=ఇద్దఱుస్త్రీలు, పతియొద్దనుండి = రాజసన్నిధినుండి, మీదికన్వయము.

శా. ఏమే హేమలతా యటంచుఁ బని యేకేమే మాధవీ యంచు నీ
భామామన్మథుచంద మెట్లనుచుఁ జెక్కేప్పం జాల భూపాలుఁడా
రామయ్యోణికిఁ జన్ననాఁటఁగొలె నిద్రాసౌఖ్యముల్ మానినాఁ
డేమో యంచు వచింప వింటిఁ దమలో నేకాంతలీలాగతిన్. 76

అ. 'ఏమే హేమలతా' ఇది యొకతియడుగువాక్యము. పనియేమేమాధవీ' మఱియొకతి యడుగుమాట. 'ఈభామామన్మథుచంద మెట్లు=స్త్రీలకు మన్మథుఁడయిన యితనివర్తమానమేలాటిది యని అడుగుప్రశ్నము. చెప్పఁజాల...మానినాఁడు ఏమో=సేనిదియని చెప్పజాలను. రాజు ఆటతోఁటపట్టు నకుఁ బోయినదిమొదలుగా, నిద్రవలని సుఖములను విడిచినాఁడు - అనఁగా నిదురచెందకున్నాఁడు. అదెందువలననోకాని, యని బదులుమాట. ఏకాంత లీలాగతిన్ =రహస్యప్రకారముగా.

క. ఆమాట కొంతచెవులకు, నామెతగాఁ బ్రియము విస్మయము నాదుమనో
భూమిఁ దళుకొత్త నృపమణి, ధామాభ్యంతరము సొచ్చి తడయక యచటన్.

అ. ఆమాట=రాజుద్యానభూమికిఁ బోయివచ్చినదిమొదలుకొని నిద్రాసుఖము మానినాఁడన్న మాట, కొంత,చెవులకుక్ ఆమెతగాక్ =విందుకాఁగా-అనగా ఉద్యానభూమిని గిరికనుజూచి వలచి నాఁడనివ్యంజితమగుటచే చెవులకుమిక్కిలి యింపుగలిగినదనుట. ప్రియమును, విస్మయమును=ఆశ్చ ర్యమును, నాదుమనోభూమిక్, తళుకొత్తక్, నృపమణిధామాభ్యంతరముక్ =రాజుయొక్క రత్న మందిరములోపల, చొచ్చి, అచటక్, తడయక=ఆలస్యముచేయక, మీఁదికన్వయము.

చ. మొలక మొఱుంగుఁగెంపు మొనగేముక్కుల నిక్కుకిరీటిపచ్చతా
చిలుకలకోళ్లతోఁజికిలి చెంద్రికవన్నియ పట్టుపట్టెతోఁ
దొలఁకుపసిండిద్రాఁత తెరతోఁ నెఱితావుల మేలుకట్టుతోఁ
జలువలు చిందుముత్తియవుఁ జప్పరమంచముపై మహోన్నతిన్. 78

అ. మొలక...ముక్కులక్ = మొలయుచున్న పద్మరాగపు రత్నాంకురములచేత రచితము లయిన ముక్కులచేత, నిక్కు=నిక్కుచున్న, కిరీటిపచ్చతా చిలుకలకోళ్లతో = మకరతోరణములచేత నిర్మితములయిన చిలుకలుగల కోళ్లతోడను, చికిలిచెంద్రికవన్నియ పట్టుపట్టెతోక్ = తళుకుగల సిం దూరవర్ణపుపట్టునవారుపట్టెతోడను, తొలఁకు...తెరతోక్ = తులఁకించుచున్న బంగారు ద్రాఁత

పనిగల తెరతోడను, నెలతావుల మేలుకట్టుతోడ = నిండయిన వాసనలుగల చందువాతోడను, చలువలుచిందుము త్తియపుఁ జప్పరమంచము పైఁ = చలువలు గుమ్మరించుచున్నదియు ముత్యాలుగూర్చి నట్టి దోమ తెరమంచముమీఁద, మహోన్నతిఁ = మిక్కిలి సిక్కతోడ.

సీ. సేసకొప్పున జాఱుకే చెంగల్వమొగడలు, జాగరారుణ కటాక్షముల నెనయ
నిద్దంపుఁ గవురంపుఁనిడుదయెంటులచాయ, గండపాండిమకుఁ గైదండయొసఁగ
నెత్తమ్మినూలిజన్నిదము శయ్యావి వ, ర్తనలూనహారసూత్రములఁ బెనఁగఁ
బలుచనివలిపదుప్పలువ తావియ చిక్కఁ బూసిన గందంపుఁబూఁతఁ బోల
తే. నొప్పుపుప్పొడిపఱపుపై నొత్తగిల్లి, మోముఁదమ్మిఁతలాడపై నేమోపి యడుగుఁ
జివురు జిగురాకుబటువునఁ జేర్చి చిత్ర, ఫలకమీక్షించునాసార్వభౌముఁగంటి.

అ. సేసకొప్పునఁ = కొండెసిగనుండి, జాఱు చెంగల్వమొగడలు = ఎఱ్ఱగలువమొగ్గలు, జాగర అరుణకటాక్షముల = నిదుర మేలుకొనుటచే ఎఱ్ఱఁబడిన కడఁగన్నులతోడ, ఎనయఁ = సరిపోలుచుండఁగా, నిద్దంపుఁగవురంపు నిడుదయెంటులచాయ = తేటలయినకర్పూరముతోఁ జేయఁబడిన సోగలయిన పాలకాయకుండలముల కాంతి, గండపాండిమకుఁ = చెక్కుల తెలుపునకు, గైదండయొసఁగఁ = చేయూఁతయియ్యఁగా - అతిశయింపఁజేయఁగా నగుట. నెత్తమ్మినూలిజన్నిదము = తామరతూఁదులోని నూలిచేనయిన జందెము, శయ్యావివర్తనలూన హారసూత్రములఁ = సెజ్జపయిని పొర్లాడుటచేత తెగినముత్తెపుసరిదారములతోడ, పెనఁగఁ = పెనఁచుకొనఁగా, పలుచని పలిపదుప్పలువ = సన్ననయి తెల్లనిరవదుప్పటి, తావియచిక్కఁగాఁ = పరిమళముమాత్ర నిలుచునట్లు మిక్కిలి పలుచనగా, పూసిన గందంపుఁ బూఁతను, పోలఁ = అనుకరించుచుండఁగా, తెల్లని సన్నని జిలుగువలువ వాసనమాత్రమే నిలుచునట్లు మిక్కిలి పలుచనగాఁబూసిన తెల్లని గందపుబూఁతపలె కనుపట్టెననుట.

ఒప్పు, పుప్పొడి పఱపుపైఁ = పుప్పొడిచేఁ గల్పితమయిన సెజ్జమీఁద, మోము = ముఖము, తమ్మి తలాడపైఁ = తామరాకుల తలగడమీఁద, మోపి, అడుఁగుజివురు = చిగురాకులవంటి పాదములు, చిగురాకుబటువునఁ = చిగురుటాకులతోఁ జేయంబడిన బటువ్రబిళ్లమీఁద, చిత్రఫలకము = చిత్తరువువ్రాసిన పలకను, ఈక్షించు = చూచు, ఆసార్వభౌముఁ = ఆచక్రవర్తిని = పసురాజును. కటాక్షములు జాగరారుణములగుట, నిదురలేమిని. గండములకు పాండిమమూ, విరహవ్యథచేత. హారసూత్రములు తెగునట్లు పడుకపైఁ బొరలాడుట మదనార్తిపట్టలేక. తెల్లనిగందపుఁబూత, శైత్యోపచారము కొఱకు. పుప్పొడి పఱపును దమ్మితలాడయు చిగురాకుబటువును శిశిరక్రియలు. ఇవియెల్ల వేసవి యెండవేఁడ్రమునకయిన శిశిరోపచారములా. కడగన్నుల యెఱుపునహజమనియు, తెలిగందపుఁబూత యలంకారార్థమనియుఁ జెప్పినదో, చెక్కుల తెలుపును ముత్తెపుసరులు పెరుగుటయు నహజములుగావు; మన్మథకృతములు. ఇంతకును మన్మథకృతమనుట సందేహమేని 'చిత్రఫలక' మీక్షించుట మన్మథకృతమని సిద్ధాంతీకరించుచున్నది. అయిన నీమరులు పుంజావాణివాయికను గిరికనగూర్చి యా మఱొక్కతిని గూర్చియా? ఇదె మీఁదిపద్యమున నాక్షేపింపఁబడినది. తమ్మితలాడ = తామరాకులును శైత్యోపచారమునకు నుపయుక్తములు. ఇందే

'రమణిమెయింబిసాంకురపటీరంపరలుం ఘనసారవాలుకా
సముదయమున్ సుజాతజలజాతదళంబులు నుల్లసిల్లునే.' (3-ఆ-౧౦౫)

'నలదమయంతులిద్దఱు మనఃప్రభవానలబాధ్యమానలై
సలిపిరి దీర్ఘవాసర నిశల్ విలసన్నవనందనంబులక్
నలినదశంబులక్ మృదుమృణాళములక్ ఘనసారపాంసులక్
దలిరులశయ్యలక్ సలిలధారలఁ జందనచారు చర్చలక్.' (భార. అరణ్య.)

అనియునుండుట నరయునది.

చ. కనుఁగొని యాన్యపాలకశిఖామణి డెందము శైలకన్యకా
మనమహానురాగఝరకేమగ్నమొ కాక ప్రియాంతరస్పృహా
ఘనరసపోషరూషితమొకేకందము గాక నిగంధశైలభా
జనభవనప్రదీపికల కేచాటున నల్లనఁ బొంచి యుండఁగాన్. 80

అ. ఆన్యపా... డెందము=ఆరాజశ్రేష్ఠునిమనసు, శైల—మగ్నమొ—శైలకన్యకా=గిరికను గుతించిన, మనసు=చింతనముతోఁగూడిన, మహానురాగ = మిక్కుటమయిన వలపుఅనెడి, ఝర = ప్రవాహమందు, మగ్నమొ = మునిఁగినదో - అనఁగా గిరికయందలి మక్కువను మిక్కిలి లోనయి యున్నదో, కాక=అట్లుగాక, ప్రియా—రూషిత—మొ-ప్రియాంతర=మఱియొక ప్రియురాలియందలి, స్పృహా=ఆసక్తియనెడు, ఘనరసపోష=జలసమృద్ధిచేత, రూషితమో=వ్యాప్తమో-అనఁగా ముంపఁ బడినదో, కందముకాక=మూతముకానీ, అని గంధ—చాటునన్—గంధశైల=వాసననూనెతో - అనఁగా సంపెంగనూనెతోఁగూడిన, భాజన=పాత్రలయందలి, భవనప్రదీపికల = ఇంటిదివ్వెలయొ క్క, చాటునన్=మఱుఁగునందు, అల్లనన్=తిన్నగా, పొంచియుండఁగన్ = దాఁగియుండఁగా, మాఁది కన్వయము.

ఘనరసముచే రూషితమగుటకంటె ఝరియందు మగ్నమగుట యెక్కుఁడు. మంజువాణి గిరికవిషయమై రాజును ఝరియందుముంచినది. అన్యకాంతవిషయమై, ఘనరసము నూరకపూసినది. అనఁగా రాజుపలపు గిరికనుగూర్చినదే కాఁబోలునని యాచెలికి గాఢమయిన యభిప్రాయము.

చ. ఉసు రనుఁ గన్నమోడ్చుఁదలకేయీచు దలంచు నగుం జెమర్చు న
ల్లైసలు గనుంగొనుం బొరలు కే రేచు వడంకుఁ జలింపకుండు హా
ప్రసవసుగంధి యంచు బువుఁకేబాన్పున ప్రాలు నృపాలపుంగవుం
డసమశరప్రవీరనిశితాశుగదుర్దినదూయమానుఁడై. 81

అ. నృపాలపుంగవుండు=రాజశ్రేష్ఠుఁడు, ప్రసవసుగంధి = పువ్వులవంటిమేని మంచిదావి గలదానా, పువుఁబాన్పునన్=పుష్పశయ్యయందు, అసమ—మానుఁడై—అసమశర = మన్మథుఁ డనెడి, ప్రవీర=మేటివీరునియొక్క, నిశిత = వాఁడియైన, ఆశుగ = బాణములవలన నయిన, దుర్దిన=మబ్బుదినముచేత - అనఁగా వర్షముచేత, దూయమానుఁడై=నొప్పింపఁబడుచున్న వాఁడై.

ఇందు ఉస్సురనుట పొరలుట చింతయనెడు సంచారిభావమునకనుభావములు. పొరలుటతాప కార్యము. తాపము చింతాకార్యము. తలయూఁచుట స్మృతియనెడు సంచారిభావమునకనుభావము తలంచుట స్మృతియను సంచారిభావము. నగుటయును నల్లెసలు గనుఁగొనుటయును లేచుటయును, హా ప్రసవసుగంధియంచుఁ బువుపాన్పునప్రాలుటయును, ఉన్మాదమనెడిసంచారిభావమునకనుభావములు. చెమర్చుటయు వడంకుటయు చలింపకుండుటయు స్వేదవేపథుస్తంభములనెడిసాత్త్వికభావములు. ఇట క్రియాసముచ్చయము.

క. భావగతభావనాసం,భావితభావంబు లిట్లు గ మల్లడిగొనఁ గో
త్రావల్లభుఁ డిట్లనుఁ జి,త్రావేశితవనితఁ గని మహా మోహమునన్. 82

అ. భావగ—భావంబులు—భాగవత=మనస్సునుబొందిన, భావనా = సంస్కారములచేత, సంభావిత =కయికొనఁబడిన, భావంబులు=సాత్త్విక సంచారిభావములు, ఇట్లు, మల్లడిగొనఁగాన్ = చుట్టుఁబెట్టగాఁ-ఒండొంటితోఁ బెనఁగఁగా, గోత్రావల్లభుఁడు ('గోత్రాఖ్యః పృథివీ' అ) భూపతి= రాజు, చిత్రావేశితవనితన్ =చిత్తరువులోఁ జేర్పఁబడిన స్త్రీని, కని, మహామోహమునన్, ఇట్లనున్.

ఉ. ఏమిటి కల్గితే కువల గ యేక్షణ పల్క వి దేటికే వధూ
టీమణి యేల తాకటికిగడుందము పూనితివే లతాంగి య
య్యో మనసారఁ దావకపగ్రయోధర పాళి దృఢాంకపాళి యీ
వే మృదువాణి నీకు నొక గ యెగ్గును జేయఁగదే తలోదరీ. 83

అ. కువలయేక్షణ=కలువపూఁకులవంటి కన్నులదానా, అల్గితే=కోపించితివే, వధూటీమణి = స్త్రీలయందు మేటియైనదానా, తాకటికిడుందము=తాయిపలె కఠినమయిన మనస్సు, లతాంగి = తీఁగవంటిమేనుగలదానా, మనసారన్ =మనస్సు నిండునట్లుగా—నిండుమనస్సుతో లేక మనఃపూర్వకముగా, తావకపయోధరపాళీ దృఢాంకపాళి —తావక=నీయొక్క, పయోధరపాళి = పాలిండ్ల పట్టుయొక్క, (పాళిఃకేతుర్ధ్వజోలింగనిమిత్తం వ్యంజనపదం) దృఢ+అంకపాళి=('అంకపాళిఃపరిష్వంగస్సంశ్లేష ఉపగూహనమ్' అమరశేషము) బిగికౌఁగిలి, ఈవే=ఇయ్యవే, మృదువాణి = మృదువయిన పలుకులదానా, ఎగ్గు = నేరము, తలోదరీ=అరచేయంతటి కడుపుగలదానా.

'భూయోపిజేశ్య శబ్దేషులోప పర్ణాగమశ్రుతిఃఁ' అని యథర్వణ వచనమునంబట్టి 'ఏమిటికి' అనుదానియందలి మధ్యమ పర్ణమునకు లోపమునచే 'ఏటికి' అనియు రూపము.

చ. అళులకు మోము త్రిప్పుగతి గ నంచలు రాఁ జెలిఁ బిల్చురీతి రా
చిలుకకుఁ బండ్లు గోయుక్రియఁగజిత్రగృహంబుననుండి పోవుచున్
సొంపున నీవు నక్కమలి గ చూడఁ త్రిశుద్ధిగ నేలి తంచు నే
నలరితిఁగాని భావజుని గ కగ్గము సేయు మెఱుంగఁ గోమలీ. 84

అ. అళులకున్ = తుమ్మెదలకు, అంచలురాన్ = హంసలురాఁగా, పిల్చురీతిన్ = వెనుకకుఁ దిరిగిపిలిచినట్లును, చిత్రగృహంబుననుండి = రత్నములచే చిత్రితమయిన మందిరమునుండి, సొంపున =దీనభావముచేత, త్రిశుద్ధిగన్ =త్రికరణశుద్ధిగా, ఏలితి=ఏలుకొంటివి - నన్నుఁ జేకొంటివి, అని, అలరితిన్ గాని=సంతోషించితిగాని యని యర్థము. త్రివారదర్శనము - అనఁగా మూఁడు మాఱులు చూచుటయనిభావము. భావజునికిన్ =మన్మథునికి, అగ్గము సేయుట=అప్పగించుట.

త్రిశుద్ధిగన్ =మనోవాక్కాయములనెడి త్రికరణముల శుద్ధితో - అనఁగా త్రికరణములును నొక్కరూపమున సమ్మతించి యని యర్థము. మనోవాక్కాయములను త్రికరణముల వ్యాపారముచేత ననిభావము - అనఁగా 'అళుల - త్రిప్పుగతి' కాయికవ్యాపారము. 'అంచల...రీతిన్' వాచికము. 'చిలుకకు—క్రియన్' మానసికము అని త్రికరణముల కేవలవ్యాపారములనుగొని త్రికరణశుద్ధిగనను నర్థము సమర్థించినాఁడు. ఇదియే.

.....'అంచలు మూఁగిన నిల్చి నెయ్యపుం
జెలువలఁగూడఁ బిల్చుగతిఁ జిలుకుఁ బార్శ్వలతాంచలంబులన్
ఫలము దెమల్చురీతి నళిపంక్తికి మోమువలంచు కైవడిన్'

అని మున్న చెప్పఁబడినది. 'అంచలరా' నని పూర్వ పాఠము, అంచలుమూఁగిన...బిల్చుగతిఁ' నను టచే 'అంచలురాఁ జెలిఁ బిల్చురీతి'నని దిద్ది 'అంచలురాఁ=హంసలువచ్చి మూఁగగానని యర్థము నేయఁబడినది. లేదా 'అంచెలరా'నని పాఠమ్రగహించి తనతోఁబాటి పరుసను పచ్చటకని యర్థ మును జేయవచ్చును. అంచల ననఁగా పార్శ్వముల నని యర్థముగానిపింపదు.

ఆ. గురునిగుణ ములోకజగిరులుగాంచినఁగాంచు, గాక నీమనంబుఁ గాంచనేల
తల్లికుటిలవృత్తి కగుగాక కురులకు, నింత నీదుచెయ్వు కెనయనేల. 85

అ. ఇంతి=ఓపడఁతీ, గురునిగుణము = నీతండ్రియైన కోలాహలునియొక్క కాఠిన్యగుణము ను, ఉరోజగిరులు = నీచనుఁగొండలు, కాంచినఁగాంచుఁగాక=పొందినను; బొందుఁగాక - అనఁగా గిరిగుణములు గిరులకుపయుక్తమనుట. ఇట గురుత్వవాచికమయిన గురుశబ్దమును బుచ్చుకొన్నాఁడు గనుక గురుఁడయిన కోలాహలుని కాఠిన్యపుగుణము గురువులయిన నీచనుల కుపయుక్తమనియును జెప్ప వచ్చును.నీమనంబుక్, కాంచనేల=అట్టి కాఠిన్యగుణముపొందనేల, గురుగిరిశబ్దములచే నీతండ్రి గిరియు గురుఁడును మీరును గిరులును గురువులును,కాన యతనిగుణము మీకుఁదగినను దగునుగాని గురువును గిరియునుగాని మనసునకుఁ బెట్లు దగునని యాశయము. కాంచినక్ కాంచుఁగాక యని కష్టముతోడ ఱంగీకారము సూచించుటచేత, కుచములు కాంచుటయే యిష్టమంతఁగాఁ గాదనుచో మఱి మన సెట్లుకాంచనగునని యు అశయము ధ్వనితము. తల్లికుటిలవృత్తి=నీకుఁ దల్లియై కుటిలగామినియైన శక్తి మతి కుటిలత్వము, కురులకక్ = నీతలవెండ్రుకలకు, తగుక్ గాక = తగునుగాని - అనఁగా కుటిల గామినియొక్క కుటిలత్వము కుటిలములయిన కురులకు నుపయుక్తమనుట. నీయొక్క చేష్టలట్టి కుటి లత్వమునెందులకుఁ బొందవలయును. కొండలు కఠినములగుటయు నదులు వంకలుగాఁ బ్రవహించుట యును ప్రకటములు.

సీ. కలికిపెన్నెఱు లింద్రశిలలయందుముఁజూపుఁ, జూపుక్రొన్ననవిల్తుతూపుచిలుకు
చిలుకుతేనియల జొక్కబ్బలుమోవి సురమణి, రమణీయవజ్రాళి కదనపాళి
పాలిండ్లు పసిఁడిగుబ్బలులయి చెన్నారు, నారుశాతకృపాణి కయందమెఱుఁగు
మెఱుఁగుచక్రమునింపు కింపుల జఘనము, ఘనమూరురుచిక రికరముకన్నఁ
తే. గన్నెళవుసేయుఁ గచ్చపాకారగరిమఁ, గరివరాళికయూననీకచరణ మహిమ
మహిమనోభవమణి పుత్రిమాడ్కినీకు, నీకుటిలకర్కశత మాను కే నేలకలికి.

అ. కలికిపెన్నెఱులు = సొగసయిన సోగవెండ్రుకలు, ఇంద్రశిలలయందము = ఇంద్రనీల ముల మురువును, చూపును, చూపు = చూడిక, క్రొన్ననవిల్తుతూపుచిలుకు = మన్మథుని బాణము యొక్క యలుఁగు ఆనఁగా ములికి. చిలుకు...మోవి=చిందుచున్న తేనెలచేత జొబ్బిల్లుచున్న యెఱ్ఱని పెదవి, సురమణి = చింతామణి, చింతామణి యెఱుపు కావునచే మోవితోడిపోల్కి 'బహుదివ్య ఫలపరిపాక సౌభాగ్యంబు దొరయుకైమ్మోవి మానికముతోడ'అని యిదియె యిందుఁజెప్పినాఁడు. రద నపాళి=పలువరుస, రమణీయవజ్ర ఆళి = చక్కని మగరాలబంతి, పాలిండ్లు, పసిండిగుబ్బలులయి=

బంగారుకొండలై -కొండలవంటివై యనుట. నారు = నూఁగారు, శాతకృపాణి యిందము=వాఁడి ఖడ్గముయొక్క సౌందర్యమును, ఎఱుఁగును - అనఁగా వాఁడి ఖడ్గమువలె నుండుననుట. జఘనము = కటిపురోభాగము, మెఱుఁగుఁ జక్రముక్ = మెఱుపుగల బండికల్లును, మించులక్ =కాంతులచేత, ఊరురుచి = తొడలశోభ, కరికరముకన్నక్ = ఏనుఁగు తొండమునకంటెను, ఘనము = గొప్పది, కరిమరాళికయాన = ఏనుఁగు యొక్కయు ఆఁడు హంసయొక్క నడలవంటి నడలదానా! నీచరణమహిమ = నీయడుగుల (పయిభాగపు) వేరిమి: కచ్ఛపాకారగరిమక్ = తాఁబేటిఱాపు యొక్కపెంపును, కన్నళవుసేయుక్ =అగడుసేయును, ఎట్లనిన-మహిక్ = భూమియందు, మనోభవమణి పుత్రికమాడిక్=మన్మథుని రత్నప్రతిమవలె, నీకుక్, కలికి = సుందరీ, ఈకుటిల కర్కశత = ఈవంకరయైన కాఠిన్యము-అనఁగా నిర్దయత్వము. ఏలమాను = ఎందులకు మానును.

మణిపుత్రికకు కఠినత్వము సహజమని భావము. క్రిందిపద్యమునఁజెప్పిన కఠినత్వమును గుటిలత్వమును ఇట అనువదించి మణిపుత్రికగాన యవి రెండును మానవన్నాఁడు. కాఠిన్యమునుబట్టి మణిపుత్రి. మోహకత్వమును బట్టి మనోభవుని మణిపుత్రి. ఇందు 'కలికి' యనుపదమును ఆద్యంతముల యందుఁ బెట్టుట లెలియునది. 'కలికి యొప్పిదంబు కాంతయయ్యె'నని నిఘంటువు. దీనంగాంతి యనెడు కావ్యగుణమును దెలయుఁనది. కరిమరాళికయనుచోట సమాహారద్వంద్వముగావున నపుంసకము. లేక మరాళిక అని సార్థకశ్వార్థ్యయముఁ జేసినను సమంజసమే.

చ. అని విభుఁ డింతిఁ బల్కవిని కేయప్రతిమాన సుధాపయోధి జీ
వనములఁ దేలినట్లు బహుకేవాసరపుణ్యఫలంబు కన్నులం
గనుఁగొనఁ జాలినట్లు త్రిజకేగంబులు నొక్కఁట నేలినట్లు ప
ద్మనయనలార సంతసముఁ కేఁ జాల్చితి మామక మానసంబునన్. 87

అ. విభుఁడు=వసురాజు, ఇంతిక్ =గిరికనుగూర్చి, అప్రతి...జీవనములక్ =సాటిలేని యమృతంపు సంద్రముయొక్క జలములయందు, తేలినట్లును,=ఓలలాడినట్లును, బహువాసర పుణ్యఫలంబు= పెక్కుదినములు చేసిన సుకృతమయొక్క ఫలము, కన్నులం గనుఁగొనఁజాలినట్లు=కన్నారఁజూడనయినట్లుగాను,త్రిజంగంబులుక్ ,ఒక్కఁటక్ ఏలినట్లు=మూఁడులోకములును ఒక్కసారిగా నేయేలినట్లుగాను, పద్మనయనలార = చెలులార, మామక మానసంబునక్ = నామనస్సునందు, సంతసముక్, చాల్చితిని.

'అప్రతి... దేలినట్లు' అనుటచే నిరుపమమయిన సౌఖ్యాతిశయమును. 'బహు...జాలినట్లు' అనుటచే ఆసదృశమయిన సౌభాగ్యాతిశయమును. 'త్రిజగం...యేలినట్లె' అనుటచే అసమానమయిన మహాన్నత్యమును ధ్వనితములు.

ఉ. వెండియు దూఱుచుండెఁ బృథికేవీపతి యానరలోకపుష్పకో
దండునిఁ బల్కరించి వనికేతామణియున్కయుఁ దెల్పియాత్మకుం
బండు వెనర్తునంచు నృప కేమంచసమంచితయంత్రపుత్రికా
మండలిలోన నొక్కమణికేమండితపుత్రికనై రయంబునన్. 88

అ. పృథివీపతి=రాజు, వెండియుక్ =మఱియును, దూఱుచుండెను = గిరికనుగూర్చి నిష్ఠుర వాక్యములు పలుకుచుండెను. ఆనరలోక పుష్పకోదండుని=మనుష్యలోకమందలి మన్మథుఁడయిన యారాజును, పల్కరించి=మాటలాడించి; వనితామణి యున్కయుక్ =గిరికయున్న స్థితియు, తెల్పి=

ఆయనకు నెటేంగించి, ఆత్మకుఁ పండువు=అతని మనస్సునకు ఉత్సవము, నృప...మండలిలోనఁ = రాజు మంచముదాపున ఒప్పుచున్న కీలుబొమ్మలయొక్క చుట్టువరుసలోన, ఒక్క మణిమండితపుత్రిక నై=రతనంపు బొమ్మనై, రయంబునఁ=శీఘ్రముగా. మోఁదికన్వయము.

చ. పకపక నవ్వి యో వసున్న కపాలక బాలిక దూఱె దేల సా
రెకుఁ బరతంత్ర లింతులు వ కరింతురె కాంతులఁ దమ్ముఁదామ క
న్యకలకు నేరమా యది య కనన్యగతిఁ సుదతిఁ మనోజ బా
ధికి నెరఁజేసి లోఁ గనిక కరింపనివారివి కాక నేరముల్. 89

అ. సారెకుఁ=మాటికి, బాలికఁ=గిరికను, ఇంతులు = స్త్రీలు, పరతంత్రలు = పరాధీనలు, తమ్ముఁదామ=తమంతటఁదామే, కాంతులఁ=పెనిమిటులను, వరింతురె=వరింపరనుట. అది=అట్లు తమ్ముఁదామే వరింపకపోవుట, కన్యకలకుఁ, నేరమా = నేరముగాదనుట. నేర మెవ్వరిదనఁగా, అనన్యగతిఁ = మతియొక దిక్కు లేకున్నట్టి - మతియొక రేలుకొనఁదగువారు లేకున్నయట్టి యనుట. సుదతిఁ=స్త్రీని, మనోభవబాధికిఁ=మన్మథునిబాధకు, ఎరఁజేసి = పాలుపఱిచి, లోఁ = మనస్సునందు, కనికరింపనివారివి=జాలిపడకుండెడు వారివే, నేరముల్ కాక=తప్పిదములగును గాని కన్యలు తామై పురుషులను వరింపకుండుట నేరముగాదనుట.

శా. మాయాశీలురు చంచలాత్ము లనుకం కపాపూన్యులాత్తైకకా
ర్యాయత్తుల్ సమయానుకూల హృదయ కవ్యాపారగోపాయనో
పాయజ్ఞుల్ మగవార లాపయి మహీ కపాలుర్ మహావైభవ
శ్రీయోగాంధులు సెప్పనేల మగ కవారిఁ నమ్మఁగా వచ్చునే. 90

అ. మగవారలు=సామాన్యముగా పురుషులు, మాయాశీలురు=కపటమే స్వభావముగాఁ గలవారు, చంచలాత్ములు = నిలుకడలేని మనస్సుగలవారు, అనుకంపాపూన్యులు = దయమాలినవారు, ఆత్మ+ఏక కార్య+ఆయత్తుల్ =తమయొక్క కార్యమునకే పూనిక్కగలిగియుండువారు. సమయా... జ్ఞుల్ - సమయ+అనుకూల=అప్పటి సమయమునకుఁ దగునట్లుగా, హృదయవ్యాపార=మనోవ్యాపారముయొక్క, గోపాయన=రక్షణమందలి, ఉపాయజ్ఞుల్ =ఉపాయమును దెలిసినవారు. సామాన్యముగా మగవారిట్టివారు. ఇఁకఁ, ఆపయిఁ=అందుమీఁదట, మహీపాలురు = భూపతులు, మహావైభవశ్రీయోగ+అంధులు=గొప్ప విభవముయొక్క పెంపుతోడి కూడికచే కన్నుఁగానని వారు. కాఁబట్టి, చెప్పనేల=వారిమాటచెప్పఁ బనియేలేదు. మగవారిఁ, నమ్మఁగావచ్చునే = ఎన్నివిధములను నమ్మరాదనుట. అలం. కావ్యలింగము.

ఉ. అంటి ననంగ నంగజని కభాంగుఁ డభంగురవిస్మయార్ణవం
బంటినచూడ్కితో విని ప్రి కయాహృదయానుశయాగ్ని సూచనం
గంటకితాఖిలాంగుఁడయి కంతువనాటవిపాటర్తూటసం
లుంటితమైన డెందము ర్ధు కలుక్కని వెక్కు తలంపు లూరఁగాన్. 91

అ. అంటిని=ఇట్లని చెప్పితిని, అనంగఁ = ఇట్లు నేను జెప్పఁగానే, అంగజనిభాంగుఁడు = మన్మథునికిని సాటియైన మేనుగలవాఁడు, అభంగురవిస్మయ అర్ణవంబు=ఎడతెగని ఆశ్చర్యమనెడి సముద్రము, అంటిన = తగిలిన, చూపుతోఁ, ప్రియా...సూచనఁ -ప్రియా=ప్రియురాలియొక్క,

హృదయఅనుశయ అగ్ని=మనస్సునందలి తాపమనెడు అగ్నియొక్క, సూచనక=తోఁపిక చేత,కంటకిత అఖిల అంగుఁడు=గగురుపొడిచిన సమస్తములయిన అవయవములు గలవాఁడు, అయి,కంతు... లుంటితము - కంతు = మన్మథుఁడనెడి, వనాట=బోయవానియొక్క, విపాట = విదారించుటకొఅకయిన, ఝూట=(ఝూటో నికుంజే కాంతారే వ్రణాదీనాం చ మారణే. మేదిని)శస్త్రవిశేషముచేత, సంలుంటితము=లెస్సగా ఛేదింపఁబడినది, ఐన డెందము, ఝలుక్కని = ఝుల్లుమని, ఊరఁగక = ఊదయింపఁగా.

'ఝలుక్కని' అను క్త్వార్థకము సమానాశ్రయములం బూర్వకాలికంబు గానేరదు. ఇట 'రాహుశిరము తెగి దేహము ధరణిఁబడియె' నను భారతప్రయోగమందు 'తెగి' ధాతువువలె హేత్వర్థకమునం బ్రయుక్తమని తెలియునది. విపాఠమనఁగా పెద్ద యమ్మ. కంతుఁడనెడు బోయవానియొక్క, విపాఠ=పాఅమ్మలయొక్క, ఝూట=సమూహముచేత, సంలుంటితము = లెస్సగాఁగుంటుపఱుపఁబడినది - బాధింపఁబడినదని యర్థము ఉపపన్నము. 'ఝూటో...మారణే' అని యుదాహరించిన నిఘంటువున శస్త్రవిశేష మర్థమేమియుఁ గానరాదు. విపాఠమనియే దీనికిఁ దఱుచుగా రూపము. బాణమని త్రికాండశేషము. ఇందులకు మహాభారతమున 'ఏకైకేన విపాఠేన జఘ్నే మాద్రవతీసుతః.' ఆరణ్య. ౨౭౦. అ. ౧౭. అలం. ఏకదేశవివర్తిరూపకము.

ఉ. చారణకన్యయో ఖచర స్త్రీ సారసగంధియొ కాక కిన్నరాం
భోరుహపాణియో చిలువ స్త్రీ పొల్తుకయో మఱి శైలకన్యకా
ధీరవయస్యయైన వన స్త్రీ దేవతయో యొక మంజువాణి యే
తేరఁగఁబోలు బాలగతిఁ స్త్రీ దెల్వఁగ నిచ్చటి కద్భుతంబుగాన్. 92

అ. ఖచర సారసగంధియో = దేవతాస్త్రీయో, చిలువపొల్తుకయో = పన్నగస్త్రీయో, శైలకన్యకా ధీరవయస్య=గిరికయొక్క దిట్టమైన చెలికత్తె, ఒక మంజువాణి = ఇంపయిన మాటలుగలయొకానొక స్త్రీ, బాలగతిక = గిరికరీతిని, ఏతేరఁగఁబోలుక = వచ్చియుండవచ్చును. (అలం. ససందేహము.)

మంజువాణి యని రాజు స్త్రీసామాన్యపరముగాఁ జెప్పినమాట నిజముగా మంజువాణియను పేరుగల యా చెలికత్తెకు సంబంధించు స్వారస్యమిటఁ గవి కుదురుపఱిచినాఁడు. వనదేవతలు గిరికకుఁ జెలులని పూర్వము చెప్పఁబడియున్నది. 'ఆలి స్సఖీ వయస్యా చ' అని యమరుఁడు.

మ. అని యూహించి నదీతనూజతలఁ పా స్త్రీ హా మామకప్రేమబం
ధనిమగ్నం బని పల్క వింటి నిఁక నా స్త్రీ తాపానలం బాఱఁ బ్రా
క్తనపుణ్యంబు ఫలించెఁ బంచశర శ స్త్రీశ్రేణినిం జీరికిం
గొనఁబో నే నిఁక నొక్కఁ డా ప్రియతమా స్త్రీ ఘోరార్తికిం గుందెదన్. 93

అ. నదీతనూజ తలఁపు = గిరికాదేవి ఎన్నిక, మామకప్రేమబంధ నిమగ్నంబు = నాదయిన అనురాగమనెడు కట్టునందు మునిఁగినది-అనఁగా ఆ గిరికాదేవియొక్క కోరిక నాయనురాగమందు లీనమైయున్నది. అని, పల్కక = చెప్పఁగా, ప్రాక్తనపుణ్యంబు = పూర్వసుకృతము, ఫలించెను. పంచశర శస్త్రీశ్రేణిని = మన్మథుని కైదువులపంక్తిని, జీరికింగొనంబో = ఇంచుకయినను లక్ష్యము పెట్టనుగదా, ఇఁకక ఒక్కఁడు=ఇఁకమీఁద నొక్కటి లక్ష్యపెట్టవలసినది ఉన్నది - అదియే దనఁగా, ఆ ప్రియతమాఘోరార్తికిక = మిక్కిలి గారామయిన యా గిరిక పెట్టిదమయిన వ్యథకు, కుందెదక =దుఃఖించుచున్నాను.

—

శా. నాడెందంబున నుండి కందెనొ కటా నన్నాత్మలోనుంచి తా
వాడంబాతెనొ నేన తా నగుట నా వర్ధిష్ణు సంతాపచిం
తాడోలాకలనంబు దా నెనసెనో తథ్యంబు నావంకకై
తా డస్సెన్ నవలా యటంచు నొఱగెం దల్పప్రఘూణంబునన్. 94

అ. నాడెందంబుననుండి కందెనో=విరహాగ్ని చేఁ గ్రాఁగుచున్న నాహృదయమందు నిలిచి కమలిపోయెనో, కటా=అయ్యో, నన్నాత్మలోన ఉంచి తాను వాడంబాతెనో=లేక తపించుచున్న నన్నుఁ దనమనస్సునందు నిలిపికొని వాడిపోయినదో, లేక, నేనె తానగుటన్ =నేనే తానై యుండుటచేత-అనఁగాఁ దన్ను ధ్యానముచేసి తనయొక్క తాదాత్మ్యమును బొందియున్నదగుట చేత ననుట. నావర్ధిష్ణు...కలనంబున్ - నా, వర్ధిష్ణు=పెరుఁగుచున్న, సంతాప = తుందుడుకుగల, చింతా=విచారమనెడు, డోలా ఆకలనంబు=ఊయ్యాలయందు ఊఁగుటను, తాను, ఎనసెనో=పొందినదో, నావంకకై=నానిమిత్తమై, నవలా, తాను, డస్సెన్ =శ్రమపడెను, తథ్యంబు = ఇది నిజము, అటంచున్, తల్పప్రఘూణంబునన్ =శయ్యముంగల, ఒఱగెను.

చ. ఒఱగినఁ జూచి యా నృపకు లోత్తము చిత్తముకూర్మి కాత్మ ని
వ్వెఱపడి తాపవారకము విస్మయనీయము నింతి నెయ్యపుం
గుఱుతును నయిన మత్కరవి నూతనహారము చేరఁబోయి యా
నెఱిదొర కంఠపీఠమున నిల్పితి నిల్పఁ బ్రఫుల్లనేత్రుఁడై. 95

అ. ఆ నృపకులోత్తము, చిత్తముకూర్మికిన్ =మనస్సునందలి ప్రేమకు, ఆత్మన్ =మనస్సునందు, నివ్వెఱపడి=మిక్కిలి యాశ్చర్యపడి, తాపవారకము=తాపమును బోఁగొట్టునదియు,విస్మయనీయము= ఆశ్చర్యపడఁ దగినదియును, ఇంతి నెయ్యపుంగుఱుతును=గిరిక ప్రేమకు ఆనవాలును, ఐన, మత్కర వినూతన రత్నహారము = నాచేతియందలి క్రొత్త ముత్తెపుసరిని, చేరఁబోయి = దగ్గఱకుఁబోయి, ఆ నెఱిదొర కంఠపీఠమునన్ =ఆ మహారాజుయొక్క కంఠపీఠికయందు,నిల్పితిని=ఉంచితిని,నిల్పన్ = అట్లుంపఁగా, ప్రఫుల్లనేత్రుఁడై=వికసించిన కన్నులుగలవాఁడై - కన్నులు తెఱచి యనుట.

ముత్తెములసరిగాన తాపవారకము. ఊన్నట్టుండి వచ్చుటచే విస్మయనీయము. రాజుచిత్తము కూర్మి తెలిసినదిగాన యింతి నెయ్యపు గుఱుతయిన హారమును నిల్పినదని యాశయము. నెయ్యపుం గుఱుతు-'సమాసంబులందుఁ బుంపులకు పరుష - సరళంబులు పరంబులగునపుడు నుగాగమంబగు' నను సూత్రముచే నిచట నెయ్యపు+ను+గుఱుతు అనుచో ద్రుతమునకు సంశ్లేషము.

ఉ. అబ్బలభిన్నిభుండు మణి నీ హారముఁ దప్పక జూచి యీర్ష యెం
తబ్బుర మీ యమూల్య మణి నీ హారము రాఁ గతమెద్ది యొకొ్క యే
గుబ్బెతహార మొకొ్క యిది నీ కూరిమి నే చెలి దెచ్చె నొకొ్క హా
నిబ్బరమైన తాపము జ నీ నింపదువో మేనుసోఁకఁగాన్. 96

అ. అబ్బలభిన్నిభుండు=ఇంద్రు సమానుఁడయిన యా రాజు,తప్పక, మణిహారమున్ చూచి, ఎంత, అబ్బురము=ఆశ్చర్యము, అమూల్య=వెలలేని, రాన్ కతమెద్దియొకొ్క =వచ్చుటకుఁ గారణ మేమియో, ఏ గుబ్బెతహార మొకొ్క=ఏ జవరాలిసరియో, కూరిమిన్ =ప్రేమచేత, ఇది మేనుసోఁకఁగాన్, నిబ్బరము=తాళనలవిగానిది, జనింపదువో=పుట్టదుగదా.

శా. ఈహారం బొకమాటు పిమ్మటికి నే కై నెచ్చోటనో కన్నయ
ట్లూహాం బయ్యెడి నీయమూల్యమణిహా కై రో త్తంసముం జిత్రక
న్యాహారంబు నుదారవైఖరి నొకం కై డై తోఁచె నీ హార మా
నీహారాద్రిజకన్యహార మగు సం కై దేహంబు లేదెంతయున్. 97

అ. పిమ్మటికి = వెనుకటి - అనఁగా నింతకుమునుపు, ఒకమాటు = ఒకసారి, ఊహాంబు = మనస్సునకుఁ దోఁపిక, అమూల్య... త్తంసముక్ = వెలలేని ముత్తెపు సరిమిన్నను, చిత్రకన్యాహారం బును=చిత్తరువునందలి గిరికహారమును, ఉదారవైఖరిక్ =అతిశయమయినరీతిచే, ఒకండై=ఒక్కటై, తోఁచెను. ఆ రెండు నొక్కటిగా దోఁచుట మిక్కిలి యతిశయముగా నున్నదనుట. ఈ హారము, ఆ నీహారాద్రిజ కన్యాహారము=ఆ మంచుకొండ కొడుకయిన కోలాహలుని కూఁతురగు గిరికహారము.

ఊహాశబ్దమునకు 'సంభావనం యదిత్థం స్యా దిత్యూహో ఽన్యస్య సిద్ధయే'అని చంద్రాలోక మునఁ బ్రయోగము. ఒకం డనునది యమహత్తయిన హారమునకు విశేషణమయినను డుజ్జు వచ్చినది. ఇందులకు 'క్వచి దమహదోఽపి డుజ్ఞ్యల్' అని నన్నయభట్టీయము. 'ఏకాదే రమహతాం చ డావున్న' అను సూత్రముచే డుజ్జు పరమయ్యు ఉత్వము రాదయ్యెనని తెలియునది.

మాలినీవృత్తము

అని విభుఁ డెద నుంచుక్ కై హార మందంద కాంచున్
గనుఁగవఁ గదియించుం కై గంధపీఠిక్ ఘటించున్
దను వఖిలముఁ జేర్చుం కై దత్క్షణస్వేదధారా
ఘననయనజలంబుల్ కై గాఢతన్మైత్రిఁ జూపన్. 98

అ. విభుఁడు=రాజు, ఎదక్ =మొమ్మొమ్మోఁద, అందంద=మాటిమాటికి, కంధపీఠిక్ =(పీఠి పీఠ శబ్దములు విటేవికి సూచకముగా ననుప్రయుక్తములు. వక్షఃపీఠి, బాహుపీఠి, భుజపీఠి యనియుఁ గలవు.

చెలి భుజపీఠి నొత్తగిలి ♦ చిల్కను దువ్వుచు వాలుఁగన్నుఁ గ్రేవ
వలకుదఁ ధారచేత నొక ♦ వారవిలాసిని చూచె రాసుతున్. (మనుచరిత్రము)

విటేవియైన కుత్తుకయందు, తనువు అఖిలముక్ = మేనుఅంతటిని, తత్క్షణ... జలంబుల్ - తత్క్షణ=ఆ క్షణమందే కలిగిన, స్వేదధారా=చెమ్మటధారచేత, ఘన=అధికమయిన, నయనజలంబుల్ = కన్నీళ్లను, గాఢ తన్మైత్రిక్ = ఆ గిరికయందలి దృఢమయిన నెయ్యమును, చూపక్ = చూపు చుండఁగా. 'చూపుక్' అని పాఠము. చెమటనీటిచేత నధికమగుచున్న కన్నీళ్లను గిరికయందలి యగ్గలమయిన నెయ్యమును రాజు చూపునని యర్థము. ఇది సరసముగాదు. స్వేదబాష్పములుమైత్రిని జూపు ననుటయే సరసమును, స్వభావానుగుణమును కాన 'చూపక్' అని పాఠము దిద్దఁబడెను. ఇది మాలినీవృత్తము. ననమయయగణములు. తొమ్మిదవయక్షరము యతిస్థానము.

క. ఈగతి నా రా జుపకం, ఠాగతనక్షత్రదామ కై మభినవకరసం
యోగమున గారవించుచు, రాగోపనిబద్ధబంధు కై రంబుగఁ బల్కెక్. 99

అ. ఆ రాజు = వసురాజు - (చంద్రుఁడనియు), ఉపకంఠాగత నక్షత్రదామము = కంఠము దాపలికి వచ్చిన - కంఠమునుబొందిన నక్షత్రమాలికయను ముక్తాహారము (నైవ నక్షత్రమాలా స్యా

త్సప్తవింశతి మౌక్తికైఃʼ అ.)—(ఉపకంఠ=సమీపమునకు, ఆగత=వచ్చిన, నక్షత్రదామము=అశ్వి న్యాది నక్షత్రసమూహమునని యర్థాంతరము.) అభినవకర సంయోగమునక్ = క్రొత్తయగు చేత తాఁకుడుచేత, (క్రొత్తయగు కిరణము సోఁకుడుచేత ననియును,) గారవించుచుక్ = మన్నించుచు, ఇంతపఅకుఁ బ్రకృతాప్రకృతశ్లేషము. రాగోపనిబద్ధబంధురంబుగక్ -రాగ = స్వరవిశేషముచేతను, రాగవిశేషముచేతను. ఇక్కడ నర్థద్వయమును బ్రకృతపరముగానే గ్రహించునది. ఉపబద్ధ = కట్టఁబడినదై, బంధురంబుగక్ = మనోహరమగుచుండునట్లుగా-అనఁగా స్వరభేదము ననురాగమును గనఁబడునట్లుగా వచించెననుట. లేక చంద్రుఁడు, రాగ=అనురాగముచేత, అశ్వినీన్యాదులను జూచి చెప్పెననియు, వసురాజు, రాగ=స్వరవిశేషముతోడ, ముత్తెపుసరిని జూచి చెప్పెననియును భావము.

మ. కమనీయద్యుతిధామమా విమలము క్తాదామమా సేమమా
కమలామోదకుఁ దత్సఖీసమితికిం గల్యాణమా తన్మరా
శమయూరీశుకశాబశారికల కెల్లన్ భద్రమా తెల్పుమా
ప్రమదారత్నము వేరుగా నెద నినుం బాటించి ప్రార్థించెదన్. 100

అ. కమనీయ ద్యుతిధామమా=సొగసయినకాంతికి స్థానమైన దానా! ఇక్కడ ధామశబ్దము ద్యుతివాచకముగనుకఁ బునరుక్తవదాభాస మలంకారము. విమల ముక్తాదామమా = స్వచ్ఛమయిన మౌక్తికహారమా, కమలామోదకుక్ = తామరవంటి మేనివాసనగల గిరికకు, సేమమా = కుశలమా, తత్సఖీసమితికిక్ కల్యాణమా=ఆ గిరిక చెలికత్తెల సమూహమునకు శుభమా, తత్ =ఆబిడయొక్క, మరాళ=పెంపుడుహంసలకును, మయూరీ=ఆఁడునెమిళ్లకును, శుకశాబ = చిలుకపిల్లలకును, శారికల కుక్ =గోరవంకలకును, ఎల్లక్ =అన్నిటికి, భద్రమా=సుఖమా, తెల్పుమా= తెలియఁజెప్పుము. ఏమనిన, ఆ ప్రమదారత్నము వేరుగాక్ ఎద నినుం బాటించి ప్రార్థించెదన్ = స్త్రీరత్నమయిన యా గిరికా దేవికి మాఱుగా మనస్సునందు నిన్ను మన్నించి వేఁడుకొనుచున్నానని యర్థము. (వేరుశబ్దము సరికి నర్థము. ఎదయనఁగా హృదయమును, వక్షమును గనుక ఆ గిరిక ముత్యాలసరిగా నిన్ను వక్షస్థల మందు మన్నించుచున్నానని భావము.)

మ. నిను భాగ్యాక్షరపంక్తిగాఁ దలఁతునో నిర్వ్యాలమూర్ఛాపనో
దనదివ్యామృతధారగా మనమునం దర్కింతునో కాక మ
ద్ఘనపుణ్యద్రుమకోరకావలియ కాఁ గన్గొందునో ప్రేమ నే
మని వర్ణింతుఁ బ్రియాపయోధరవిహా రా హారవంశోత్తమా. 101

అ. ప్రియా=ప్రియురాలయిన గిరికయొక్క, పయోధర=పాలిండ్లయందలి, విహారా=విహారము గలయట్టి, హారవంశోత్తమా=ముత్తెపుసరిమిన్నా, నినుక్, భాగ్యాక్షరపంక్తిగాక్ = మాయొక్క భాగ్యవర్ణముల వరుసగా, తలఁతునో, లేక, నిర్వ్యాల...ధారఁగాక్ -నిర్వ్యాల = మితిలేని, మూర్ఛా= నన్నుఁబొందిన మూర్ఛయొక్క, అపనోదన=పోఁగొట్టుటయందలి, దివ్యామృత ధారగాక్ = దివ్య మయిన యమృతధార యగునట్లుగా, మనమునక్, తర్కింతునో=ఊహింతునో, కాక = అట్లుగాక, మత్...వలియకా-మత్ =నాయొక్క, ఘనపుణ్య=గొప్ప సుకృతమనెడు, ద్రుమ=వృక్షముయొక్క కోరకావలియకాక్ =పూమొగ్గలపంక్తిగానే, కన్గొందునో=చూతునా, ప్రేమక్ =నీయందలి ప్రేమ చేత, ఏమనివర్ణింతును=ఏమని కొనియాడుదును. నాప్రేమ మిక్కుటమగుటచేత నిన్ను నేవిధమున గొనియాడుటకు నాకుఁ దోఁపకున్నదియనుట. అలం. ఉల్లేఖాలంకారభేదము. 'ఏకస్య బహు థోల్లేఖే ప్యసౌ విషయభేదతః' (అని లక్షితము).

'హారవంశోత్తమా' యని సంబోధనమందును, దద్విశేషణమయిన 'ప్రియాపయోధరవిహారా' యను సంబోధనమందును ముపర్ణకము చెప్పమికి 'అంగభృంగాదిశబ్దేభ్యో మ్యాది రామంత్రణేన వా' అని యథర్వణవచనము. అక్షరపంక్తి దెల్లనిగణములోఁజేరినది. ఇందే సరస్వతీస్తోత్రమున,

'రమణీయాక్షసరాకృతింబొలుచు వ ♦ ర్ణశ్రేణి వీణానులా
పముచేతం గరఁగించి యందు నిజబిం ♦ బం బొప్పనచ్ఛామృత
త్వము నాత్మప్రతిపాదకత్వమును ద ♦ ద్వర్ణాలియందెల్లఁ బూ
ర్ణము గావించిన వాణి తిర్మలమహా ♦ రాయోక్తిఁ బొల్చుంగృపన్.'

అని చెప్పుట తెలియునది.

చ. వనజముఖీకుచోపరిని ♦ వాససుఖోన్నతి నున్కిమాని నా
మనికిత మార్వ వచ్చితివి ♦ మాక్తికహారము నీగుణంబు లే
మని వినుతింతు నట్టిద క ♦ దా యవదాతసువృత్తమూర్తు లెం
దును నిజసౌఖ్యభంగము గ ♦ నుంగొన రార్తులఁ బ్రోచువేళలన్. 102

అ. వనజ...న్నతిక్ - వనజముఖీ=గిరిక యొక్క, కుచ+ఉపరి=చన్నులపయిని, నివాస=వసించుటవలని, సుఖ+ఉన్నతిక్ =సుఖాతిశయము చేత, ఉన్కిక్ =ఉండుటను, మాని, నామనికితము=నామనోవ్యథను, ఆర్వక్ వచ్చితివి, మాక్తికహారము=ముత్తెపుసరీ, నీగుణంబులు = నీసుగుణములను, ఏమని వినుతింతుక్ =ఏమని కొనియాడుదును-అనఁగాఁ గొనియాడఁజాలనని యర్థము. (ముత్యాల యొక్క ఆణి సుపాణి సుతారము లనెడు మూఁడుగుణముల నని భావము. ఇందులకు,

క. అఱలేని చుక్కతెఱఁగున, మెఱయు సుతారంబు మేలి ♦ మిగ వట్రువయై
మెఱుఁగొందుఁ బాణి ఘనమై, నెఱిసిరి వట్రువ సుపాణి ♦ నిర్మలకాంతిన్. (రత్నపరీక్ష)

అట్టిదకదా=అట్లైకదా-అది యుక్తమేకదా యనుట. అవదాతసువృత్తమూర్తులు-అవదాత=పరిశుద్ధమైన, సువృత్త=మంచివర్తనముగల, మూర్తులు=స్వరూపముగలవారని యర్థము. [ముత్యములు-అవదాత=(అవదాత స్సితే పీతే విశుద్ధే ప్రవరేఽపి చ'వి.) తెల్లనివియు,సువృత్త=చక్కఁగా గుండ్రనివియు నయిన రూపుగలవని భావము.] ఎందును=ఎక్కడను, ఆర్తులన్ = వ్యథపడుచున్నవారిని, ప్రోచువేళలన్, నిజసౌఖ్యభంగము=తమ సుఖముచెడిపోవుటను, కనుంగొనరు=పాటింపరు. హారమునకు వనజముఖీకుచోపరినివాసము సుఖప్రదమగుట రాజు బుద్ధినిబట్టి. అలం. శ్లేషమూలకమగు అర్థాంతరన్యాసము.

చ. చెలుల మొఱంగి నాఁడు మణి ♦ చిత్రగృహంబున మోము వాంచి తో
య్యలి భవదేకదర్శిత మ ♦ దాకృతిఁ జూచెఁగదా వినీలకుం
తలహృదయంబు నీకు విది ♦ తంబుగదా యిఁక దాఁచనేటికిన్
వెలఁదివనంబు దెల్పఁ గద ♦ వే మణిహారము నిన్ను వేఁడెదన్. 103

అ. మణిహారమ, నాఁడు=నే నకడకు వచ్చియున్ననాఁడు, చెలులన్, మొఱంగి = ఏమఱఁచి, మణిచిత్రగృహంబునన్ =రత్నములచేత చిత్రితమయిన యింటియందు, మోమువాంచి=సిగ్గుచే మొగమువంచుకొని, తొయ్యలి=గిరిక, భవ...కృతిక్ - భవత్ =నీచేత, ఏక = ముఖ్యమగు నట్టులుగా, దర్శిత=చూపఁబడిన, మదాకృతిక్ =నాయొక్కరూపమును- అనఁగా నీయందు ప్రతిఫలిం

చిన నా రూపము ననుట. చూచెఁగదా, విసీలకుంతల హృదయంబు = (నల్లని కురులుగల) గిరిక యొక్క మనస్సు, (హృదయ మనఁగా లోమ్మును గనుక గిరికయొక్క లోమ్మునని భావము.)నీకు, విదితంబుగదా=తెలిసియున్నదిగదా, ('హృదయం మానసోరసోఃʼ అ.) వెలఁదిమనంబుక్, ఇఁకఁ దాఁచనేటికిక్, తెల్పఁగదవే=తెలియఁజెప్పుమా, నిన్ను వేఁడెదక్=నిన్నుఁ బ్రార్థించుచున్నాను. వెనుక కన్వయము.

మోమువాంచినది సిగ్గుచేత. కావున నే లోమ్ముపయిని తెలిముత్తెములందుఁ బ్రతిబింబించిన రాజును జూడఁగలుగుట. కాన, మోమువంచుటకు, స్త్రీజనోచితమగు సిగ్గునకునుఁ, దన్మూలమున లోమ్మునఁ బ్రతిఫలించు రాజును జూడఁగలుగుటకును, నట్లు చూచుట తెలియకుండుటకును నుపయుక్తమగుచున్నది. సిగ్గు నెపమున నితరులకుఁ దెలియకుండఁగనే రాజును జూచు నుపాయమిది.

ఉ. గ్రావసుతాకుచాగ్రపరి ష్ వంభనిగుంభసుఖోపలంభసం
భావితభావిమత్కరవి ష్ మర్దన కోడకుమీ విశుద్ధము
క్తావలి బాలికానవస ష్ మాగమయోగ్యమహోపలాలన
శ్రీ వెలయింతుఁగాని నినుఁ ష్ జిక్కులఁ బెట్టఁ జుమీ రయంబునన్. 104

అ. గ్రావ...విమర్దనకుక్ - గ్రావసుతా = ('గిరి గ్రావాఽచల శైల శిలోచ్చయాఃʼ అ.) పర్వతపుత్రియైన గిరికాదేవియొక్క, కుచాగ్ర=చనుమొనలయొక్క, పరిరంభనిగుంభ=ఆలింగనము కూడుటవలనైన, సుఖ+ఉపలంభ=ఆనందము ననుభవించుటచేత, సంభావిత = పూజితమయిన దానా! ఇట గ్రావసుత యన్నందునఁ గుచములయందుఁ గాఠిన్యము స్ఫురించుచున్నది. భావి మత్కర విమర్దనకుక్ =మీఁదట నా చేతులచే నయిన నలఁగుడునకు, ఓడకుమా = భయపడకుమా, విశుద్ధముక్తావళి=పరిశుద్ధమైన ముక్తామణి మాలికాయని యర్థము. (శుభవర్ణము గలదని భావము.) బాలికా...శ్రీక్ - బాలికా=గిరికయొక్క, నవసమాగమ=తొలుకూటమియందు, యోగ్య=తగిన, మహోపలాలనశ్రీక్ = మిక్కిలియైన బుజ్జగింపు పెంపుచేత - పెంపుసొంపార మిక్కిలియు బుజ్జగించుటచేత ననుట. వెలయింతుఁగాని=ఉల్లసిలం జేయుదునేగాక, రయంబునక్ = త్వరితముగా - ఊరవడితోననుట. నినుక్, చిక్కులఁబెట్టక్ చుమీ = సంకటములందుఁ దగుల్పను జుమా యని యర్థము. (చిక్కుపఱుపనని భావము.)

ముక్తావళి విశుద్ధమైనది - మంచి నిర్మలవృత్తి - గలది, కావునే, యా విశుద్ధికి ఫలముగా గిరికాకుచాగ్రపరిరంభసుఖము గన్నది. మిక్కిలి శుభ్రములగుటచే నట్టి కాంతామణి కుచాలంకార మయినదనియు, అట్టి హాయి ననుభవించుచున్నదానికి మీఁద నాచేత నలఁగుడు కలుగునని భయము వలదు. ఏలన, గిరిక బాలిక. అందును దొలుకూటమి. అది మిక్కిలి మెలుపుతోఁగూడి యుండును గాన కుచముల మృదుమర్దనమే కలిగి మిక్కిలియు బుజ్జగింపు పెంపు సొంపారునే కాని గాఢవిమర్దనముచేఁ జిక్కులఁబెట్టుట కలుగదు. బాలికతోడి నవసమాగమము గావునే ఉపలాలనము మహా త్తయ్యు శ్రీ (పెంపు) గులుకుచు నుండు ననుట. ఇట ముత్తెపుసరి శుద్ధిగలది. అందును మహాపదవియందు మిక్కిలి సుఖమనుభవించునది. కాన మీఁదటి మిక్కుటపు నలఁకువ కోర్వదు. కావునే బుజ్జగింతును గాని, జిక్కులఁ బెట్టననియు నాశయము.

శా. శు క్తిక్రోడకుటీగుహావసతివై ష్ సూచ్యగ్రసంస్థాయివై
ముక్తాహారమవై భజించితిగదా ష్ ముగ్ధాకుచద్వంద్వసం

సక్తిం దాదృశభూతి తావకకృపా కసంసిద్ధి లే కబ్బునే
ముక్తాహారత నున్నయంతనె తలం కపుల్ నింపు నా కింపుగాన్. 105

అ. ముక్తి...వసతివై - ముక్తి = ముత్తెపుఁజిప్పయొక్క, క్రోడ = నడిమిప్రదేశమనెడు, కుటీగుహా=గుడిసెవంటి గుహయందలి, వసతివై =ఉనికిగలదానవై, సూచ్యగ్రసంస్థాయివై = సూది మొనమీఁద నిలిచినదానవై; ముక్తాహారమవై =వదలఁబడిన ఆహారము గలదానవై యని యర్థము. గుహయందుండుటయు, సూదిమొనపై నిలుచుటయు, నిరాహారత్వమును దపశ్శాలులయొక్క ధర్మములుగాన యట్టి తాపసధర్మములుగలదానవై - అట్టినియమములతోఁ గడింది తపస్సుచేసినదానవై యనుట. (ముత్తెములు, ముత్తెపుఁజిప్ప నడుమ నుండుననియు, సూదిమొనచేత నవి బెజ్జముచేయఁబడుచున్న వనియు, అట్లు బెజ్జముచేయఁబడి వానిచేతఁ గూర్పంబడియు ముత్తెము హార మగుచున్నదని భావము. అర్థమున 'ముక్త+ఆహారము' అనియు, భావమున 'ముక్తా+హారము' అనియు విభాగము.) ముగ్ధాకుచద్వంద్వసంసక్తి = ముద్దరాలయిన గిరికయొక్క చన్నుఁగవతోడి కూటమిని, భజించితి గదా = పొందితివిగదా. ముక్తాహారతఁ ఉన్నయంతనె=(గుహావాసమును, సూచ్యగ్రనివాసమును జేయలేక నేను) నిరాహారత్వమాత్రముచేత నున్నంతనే, తాదృశభూతి=(నీవు మూఁడు నియమములును ఆచరించి పడసినట్టి) అటువంటి (గిరికాకుచసంపర్కరూపమయిన)వైభవము, తావక కృపా సంసిద్ధి=గుహావాసాదులు మూఁడును గల్గి మహాతపస్వివగు నీదు కృప యొనఁగూడుట, లేక, అబ్బునే= ప్రాప్తించునా - ప్రాప్తింపదనుట. గొప్ప వైభవములు సంశితవ్రతులయిన మహనీయుల కృపాతిశయముచేతనే కలుగవలయును. కాఁబట్టి, నాకు, ఇంపుగా=ఇష్టమగునట్లుగా, తలంపుల్ నింపుము= కోరిక లొనఁగూర్పుము - అనఁగా గిరికాకుచసంపర్కము గలిగింపుమని యర్థము. ('ముక్తాహారత' ననుచో నిరాహారత్వమును ముక్తావలిగా నధ్యవసించి తనయందు ముక్తావలిత్వ మాత్రమును దెలిపి, నేనును నీవలె ముత్తెపుసరిని గనుక నంతమాత్రకు నాకును గిరికాకుచసంపర్కయోగ్యత యున్నం దునఁ దత్ప్రాప్తి నొనఁగూర్పుమని ప్రకారాంతరము తెలియునది.)

ముత్తెపుఁ జిప్పలయందు ముత్యములుగాఁబుట్టి, నూదులచే బెజ్జముచేయఁబడియు, గ్రువ్వంబడియు ముత్తెపుసరియై, ముద్దరాలి చనుమొనలపయి కెక్కుచున్నదని భావము. ఇదియె గుహాలందు వసించి, సూదిమొనపయి నిలిచి, యాహారము విడిచి యిట్టి కడిఁది తపసుచేసి ముద్దరాలి చనుమొన పట్టులను బొందఁగలుగుటగా శ్లేషచే సమర్థించినాఁడు.

ఉ. చిన్నటనాఁటనుండియును కజెల్వకుఁ గూర్చినదాన వౌట నేఁ
డెన్నిక కెక్కఁ దద్వ్యథకు కనీవును గుందితిగాన సద్గుణా
భ్యున్నతరత్నమాలిక య కయో నిను మచ్ఛ్రిమశీకరార్ద్రయో
షిన్నవగంధసారముల కచేఁ దెలివొందఁగఁ జేయుచెన్నఁడో. 106

చిన్నటనాఁటనుండియును=పసితనమునుండియు, చెల్వకున్ =గిరికకు, గూర్చినదానవు=మిక్కిలి మనస్సు కలసినదానవని యర్థము. (గిరికకొఱకు చెలులచేతఁ గూర్పఁబడిన దానవని భావము.ఇట చెలులధ్యాహార్యము.'అన్యస్యాఃక్వచిదభవే చ్చాన్యా''కర్తాదేః కర్తృత్వం ప్రథమా చ నవర్ణకశ్చ తద్వత్యాన్యత్' అను సూత్రము లిచట ననుసంధింపవలయును.) నేఁడు, ఎన్నిక కెక్కన్ = ప్రసిద్ధికెక్కునట్లుగా, తత్ వ్యథకున్ = ఆ గిరిక విరహబాధకు, నీవును, కుందితివి=సొలసితివని యర్థము. (లెక్కపెట్టఁబడినదనియు,గిరికదేహతాపముచేతఁ గందినదనియు భావము.) కాన,సద్గుణ+అభ్యున్నతరత్న

మాలిక=(చెలిమిని గొనియాడుటయు నెడి) మంచిగుణముచేత మిక్కిలి యతిశయించిన మణిహారమా యని యర్థము. (మంచిసూత్రమునం దొకదాని మీఁద నొకటిగాఁ గూర్పఁబడి యున్నతస్థితి నొందిన రత్నములయొక్క మాలిక యని భావము.) అయో=అకటా,నిను,మత్...సారములచే - మత్ = నాయొక్క, శ్రమ = రతిశ్రమవలనఁ బుట్టిన, శీకర = తుంపర చేత - అనఁగా చిఱు చెమటచేత, ఆర్ద్ర=తడిసిన, యోషిత్=గిరికయొక్క, నవ=క్రొత్తయగు, గంధసారములచే = చందనములచేత, తెలివి, ఒందఁగఁ చేయుట=ఉల్లసిలఁజేయుట, ఎన్నఁడో = ఎప్పటికోకదాయని యర్థము. (తెలివొందఁ జేయుటయునఁగా కందు పోఁగొట్టుటయని భావము. చందనాదు లయిన పొళ్లను గలిపిన జలములందుఁ గందుపోవుట ప్రకటము.)

తత్ (గిరికా) వ్యథకుఁ గుందుట చిన్నటనాఁటనుండియును గూర్చినదగుటచేత. ఇట్టిది కావునఁ జే సద్గుణాభ్యున్నత. తన చెమట తుంపరలును, గిరిక చందనాదులును గలయుట యిరువుర రతిక్రీడయందుఁగదా. రెంటికలయికచే పరస్పరగాఢసంశ్లేషము వ్యంజితము. శ్రమజలములనఁగా శ్రమశీకరములనుట. పెనుచెమటచే చందనమంతయు గరఁగి కాతిపోవక చిఱుచెమటచేఁ దడిసి యనుకరొంపియైనచో ముత్తెముల కందు పోవుట కుపయుక్తమగును. గంధసారములు నవములగుట కందు మఱింత బాగుగ పోవుటకు. గిరికకును నాకును సంశ్లేషమెప్పుడుగలుగునో యని తాత్పర్యము.

మ. అని రాజేంద్రుఁడు రత్నపుత్రిఁగని యీ హారాధిరాజంబుఁ దె
చ్చిన యో యప్రతిమోపకారసుకృత శ్రీగణ్యదాక్షిణ్యశా
లిని నీకుం బ్రతిమాపదేశ మిఁక నే లే పల్కవే సన్నిధిఁ
వనితావల్లభజీవితంబులు సఖీ వాక్యస్థితంబుల్గదే. 107

అ. రాజేంద్రుఁడు=వసురాజు, రత్నపుత్రిఁ = రతనపు ప్రతిమను, హారాధిరాజంబుఁ = హారశ్రేష్ఠమును, తెచ్చిన, ఓ అప్రతిమ...శాలిని - అప్రతిమ=సాటిలేని, ఉపకార=ఉపకృతిరూపమయిన, సుకృతశ్రీ=పుణ్యసమృద్ధిచేత, గణ్య=కొనియాడఁదగిన, దాక్షిణ్య=(పరకార్య నిర్వహణ) శక్తిచేత, శాలిని=ఒప్పుచున్న దానాయని యర్థము. (అప్రతిమా=ప్రతిమగానిదానియొక్క,ఉపకార సుకృతశ్రీగణ్యదాక్షిణ్యశాలిని యని యర్థాంతరము.) నీకు = ఇట్టినీకు, ఇఁకఁ, ప్రతిమాపదేశము = ప్రతిమ యనెడు వ్యాజము, ఏలే=ఎందులకు, సన్నిధిఁ = సమక్షమందు, పల్కవే = మాటాడవే, వనితా వల్లభ జీవితంబులు = నాయికా నాయకుల బ్రతుకులు, సఖీవాక్య స్థితంబుల్గదే = చెలు (దూతిక)ల వాక్యము లందున్నవేకదే.

అప్రతిమపరె నుపకారముచే నొప్పుచున్న దానికి ప్రతిమాపదేశ మేల? 'తెచ్చిన+ఓ అప్రతిమ' అను నీ సమాసమున సంబుద్ధివాచకములగు ఓయాదివ్యస్తములును సమసించుట తెలియునది. 'అప్రతి...శాలిని' యగుట ఆ హారాధిరాజంబుఁ దెచ్చుటచేత. అలం. కావ్యలింగము.

సీ. అన విని రఘునంద నుని సన్నిధిఁ ప్రభూత, చైతన్యమై నిల్చు చట్టుపొలఁతి
కరణి రత్నపుబొమ్మ గతి మాని ధృతిపూని, క్షితిజానికి జోహారు చేసి నిలిచి
పలికితి నో మహా భాగ తావకమహా, మహితోక్తి దప్పనే మంజువాణి
నచలకన్యక బోటి నగ్గుదుఁ గన్నియయున్కఁ, దెలుపవచ్చితిఁ గదా తెఱవనిట్లు
తే. పంచశరశాతశరహేతి పాలుచేసి, తిరిగిచూడవు దగునయ్య దొరలకెందు
మఱపుగలిగిన ననదలమఱతురయ్య, వెలఁది దూతీన దూఱులువినఁగదయ్య.

అ. రఘునందనుని సన్నిధిన్ = రఘురాముని యెదుట, ప్రభూతచైతన్యయై = పుట్టినచేతన భావము గలదై-చేతనత్వమునొంది యనుట, నిల్చి, చట్టుపొలఁతి కరణిన్ =తాతిరూపమైనయహల్య వలె, రత్నపుబొమ్మగతిన్ = రతనపుఁ బ్రతిమయై యుండువిధమును, ధృతిన్ = ధైర్యమును, క్షితిజానికిన్ =రాజునకు, జోహారుచేసి = మ్రొక్కి, మహాభాగ = మహాభాగ్యవంతుఁడా, తావకమహామహిత ఉక్తి తప్పనే=నీదు గొప్పదయిన సత్యవాక్యము అబద్ధమగునా, కాఁబట్టి, మంజువాణిని, అచలకన్యబోటిని అగుదున్. (ఇందు ౯-అ వ పద్యమున 'శైలకన్యకాధీరవయస్యయైన వనదేవతయో' యని సంభావనచేఁ జెప్పినమాట యథార్థమగుటయు, 'ఒక మంజువాణి'యని స్త్రీసామాన్య పరముగాఁ జెప్పినపదము మంజువాణియను నిక్కపుచెలి పేరగుటయుఁ, దారకాణించి చెప్పుట తెలియునది.) కన్నియ...గదా. ఇది 'యేతేరఁగఁబోలు బాలగతిఁ దెల్వఁగ' ననుటకుఁ దారకాణము. తెఱవన్ =ఆ చిన్నదానిని, పంచశర శాతశర హేతిపాలు = మన్మథుని వాఁడిబాణముల యగ్నికీలోను, తిరిగిచూడవు = అటుపైపు తిరిగిచూడవు, దొరలకు, ఎందుమఱపు గలిగినన్ = మతి దేనియందు మఱపుగలిగినను, అనదల మఱుతురయ్య=అనాథలను - అనఁగా వేఱుదిక్కు లేనివారిని మతిచిపోదురటయ్యా, వెలఁది=గిరిక, దూఱులు = నిందించినమాటలు. అలం. ఉపమ.

ఉ. తావకశైలభేదనక థాబిరుదాంకము లేము పేర్కొనం
దా విని వెచ్చ నూర్చి వని థ తామణి నిత్యకఠోరముల్ కుల
ప్రాగవము లంద్రు వానిఁ బద థ ఘట్టన గీటడఁగించినట్టి గో
ప్రావరుఁ డింక నేమిటఁ గరం థ గునయో యని నించు బాష్పముల్. 109

అ. వనితామణి=గిరిక, తావక...డాంకములు=నీదయిన కొండను (కోలాహలమును) భేదించిన చరిత్రతోఁగూడిన బిరుద నామములను, ఏము=మేము, పేర్కొనన్ =చెప్పఁగా, తాను, విని, వెచ్చనూర్చి=వేఁడి నిట్టూర్పులుపుచ్చి, కులప్రాగవులు=కులపర్వతములు, నిత్యకఠోరములు=ఎప్పటికిని గఠినములు, అంద్రు=అందురు, వానిన్ =అట్టివానిని, పదఘట్టనన్ =కాలఁజిమ్మినట్టిచే, గీటడఁగించినట్టి గోప్రావరుఁడు = గర్వముడుగించినట్టి భూపతి - వసురాజు, ఇంకన్, ఏమిటన్ = దేనిచేత, కరంగున్ = మెత్తఁబడఁగలఁడు, అయో, యని, బాష్పములు నించును.

నిత్యకఠోరములను కాలఁ జిమ్మినట్టివాఁడు అతిమాత్రకఠినుఁడు గావలయును. అట్టివానిని గరఁగించుటకు మతి వేఱొద్దియులేదు.ఇఁక నాపయిఁ గనికరించు టెక్కడిది యని కన్నీరునించుట.

మ. జనలోకస్పృహణీయభవ్యసుషమా థ సౌభాగ్యమున్ భాగ్యవ
జ్జనభోగానుగుణత్వముం దదితరా థ శానిత్యదైన్యవ్యథా
జనకత్వంబును గల్గఁ జూచియొ ధరా థ జంభారి కంభోజజుం
డొనరించెన్ వసునామ మంచు నవలా థ యూహించు మోహంబునన్. 110

అ. నవలా=గిరిక, జన...భాగ్యమున్ - జనలోక = జన సమూహమునకు, స్పృహణీయ = కోరఁదగిన,భవ్య=తగిన,సుషమా=మేలయిన కాంతియొక్క, ('సుషమా పరమా శోభా' అ.) సౌభాగ్యమున్ =చక్కఁదనమును, భాగ్య...త్వమున్ - భాగ్యవత్ జన = భాగ్యవంతులయిన జనులకు, భోగ=భోగించుటకు, అనుగుణత్వమున్ =అనురూపమై యుండుటయును, తది...కత్వంబును - తత్ ఇతర=ఆ భాగ్యవంతులకంటె నితరులయినవారికి-అనఁగా అభాగ్యులకు, ఆశ=ఆసయు, నిత్యదైన్య

వ్యథా=ఎడతెగని దీనత్వముయొక్కయు కష్టముయొక్కయు, జనకత్వంబును = పుట్టించుటయును, కర్ణక్ =కలిగియుండఁగా, అంభోజజుండు = (తామరయందుఁ బుట్టిన) బ్రహ్మ, చూచియొ, ధరాజంభారికిక్ = భూదేవేంద్రునికి, వసునామము = వసువనెడిపేరు, ఒనరించెక్ =చేసెను, అంచుక్, మోహంబునక్ =వ్యామోహముచేత, ఊహించును.

వసువనఁగా బంగారు. జనలోక ...సౌభాగ్యాది గుణములు బంగారునందును, రాజునందును గలిగియుండుటను జూచి యతనికి బంగారు అనునర్థముగల 'వసు'వను నామము బ్రహ్మదేవుఁడు చేసి నాఁడేమోయని తాత్పర్యము. రాజు భాగ్యవంతులకే భోగ్యుఁడు, భాగ్యవతికాని తనకో వట్టియాశ గొలుపుచు నెడతెగని దీనతయుఁ గష్టమునే పెట్టుచున్నాఁడు. తాను రాజును జేపట్టునంత భాగ్యవతి గాదనుట. అలం. ఉత్ప్రేక్ష.

సీ. అనుఁగుఁ దమ్ములఁబాసి కనుసన్నల మెలఁగు,నిందిరఁ దృణముగాఁ నెంచుననినఁ
గూర్మాసనాభ్యాస కర్మఠయై భజిం,చు ధరిత్రిఁ జులుకఁగాఁ జూచు ననిన
మధురాధరస్పంద విధివశంవదయైన, భాష నొండొకమాఱు పల్కఁ డనిన
నాత్మపాణిస్పర్శ నాయత్తమగు కీర్తి, నెనసి దిక్కులకడ నునుచు ననిన

తే. జగతి గొఱనోము నోఁచిన జలజముఖుల
కూరిమి గణించి యతఁ డేల గారవించు
వరుని బహువల్లభామనో హారునిఁ గోరు
ముదిత ముదితయె యని బాల మోమువాంచు. 111

అ. బాల, అనుఁగుఁదమ్ములక్ =గారాబు అనుజులను, పాసి, కనుసన్నలక్ మెలఁగు=కను సైఁగలకు-అనఁగా మిక్కిలి చులకనియాజ్ఞలకును సైతము-లోనై వర్తించు,ఇందిరక్ =లక్ష్మీకాంతను, తృణముగా నెంచుక్ అనినక్ =చులకగాఁ జూచునని చెప్పఁగా ననియర్థము.(ప్రేమాస్పదములయిన తామరలను రాత్రియుం దెడఁబాయుచున్నదనియును, రాజు కనుమెలపినవారి నాశ్రయించుచున్న దనియు,యాచకుల కిచ్చునెడఁ దృణప్రాయముగా చూడఁబడుచున్న దనియును భావము.)అనుఁగుఁ దమ్ములసైతము దిగవిడిచి తనయాజ్ఞ కతిమాత్రము లోనైయుండు కాంతను నెంతో గారవింపవలసి యుండఁగా నట్టిదానినే తృణీకరించుచున్నాఁడనుట.

కూర్మాస...కర్మఠయై=కూర్మాసనమనెడి యాసనవిశేషమందలి యభ్యాసమునఁ గర్మఠుఁడు రాలై, 'కర్మఠస్తు కర్మఠః' అ. మిక్కిలి వాఁడినియమముతో కూర్మాసన మభ్యసించుచున్న ట్టిదైయనుట. భజించు ధరిత్రిక్ =తన్ను సేవించునట్టి భూకాంతను, చులుకఁగాక్ =అగౌరవముగా నని యర్థము. (ఆదికూర్మముమీఁద నిలిచియున్నదనియును, ద్రన్నుఁ బొందినదనియును, దుష్టనిగ్ర హముచేసి బరువు లేకుండునట్లు చేయఁబడుచున్నదనియు భావము.) కూర్మాసనమునుండి గొలుచు కాంత నెంతో మన్నించుటకు మాఱుగా సగౌరవముతో చూచుచున్నాఁడనుట.

మధురా...వద = ఇంపుగా పెదవిని గదల్చినపాటి క్రియకే వశ్యురాలైన, భాషక్ = సర స్వతీకాంతనుగూర్చి, ఒండొకమాఱు పల్కఁడనినక్ =మఱియొకసారి మాటాడఁడనఁగా - రెండవ సారి మాటాడఁడని యర్థము. (తమ మధురాధరస్పంద విధానమువలన స్వాధీనురాలనియును, గంభీరుఁడు గనుక బలుమాఱు పలుకఁడనియును భావము. ఇట విధియనఁగా బ్రహ్మయును, భాష యనఁగా సరస్వతియుఁ గనుక బ్రకృతములును సహపఠితములు నైన సరస్వతీ బ్రహ్మవాచకపదము లను జెప్పటచేత రత్నావళ్యలంకారము. 'క్రమికం ప్రకృతార్థానాం న్యాసం రత్నావళిం విదుః'

అని లక్షణము.) పెదవియాడించిన మాత్రనే లోనైప్రవర్తించునట్టి కాంతతో నెన్నిమాఱులేని పలుకఁ దగియుండఁగా మఱియొకమాఱు పలుకఁడనుట.

ఆత్మపాణిస్పర్శ నాయత్తమగు కీర్తిక = తమ పాణిగ్రహణమునకు లోనయిన కీర్తికాంతను, ఎనసి=కలసి, దిక్కులకడ నుంచుననినక = చేరువనుంచికొని యాదరింపక దూరముగాఁ జేసినవాఁడనఁగా నని యర్థము. (కీర్తి తన బాహుపరాక్రమమునకు లోనై యున్నదనియు, దిగంతములందు వ్యాపింపఁజేయఁబడుచున్నదనియును భావము. ఇటఁ గీర్తికిని స్త్రీలింగమహిమచేతఁ బ్రతీయమానయైన నాయికకును అభేదాధ్యవసాయము.)

జగతిక, కొఱనోములు=తక్కువనోములు, నోఁచిన, జలజముఖుల కూరిమి = స్త్రీలప్రేమను, గణించి=సరకుసేసి, అతఁడు = ఆరాజు, ఏల, గారవించును = మన్నించును, బహువల్లభా మనోహారునిక = పెక్కండ్రు ప్రియురాండ్రకు చెలువుఁడయినవానిని, కోరు ముదిత=స్త్రీ, ముదితయే = సంతోషచిత్తురాలా-కాదనుట. అని, చింతచేత, మోమువాంచును.

మిక్కిలి పరిచర్యావతులును, మహాభాగ్యవతులును, గొప్ప ప్రియురాండ్రు నయిన శ్రీ భూవాణీ కీర్తికాంతలనే యాదరింపనివాఁడు భాగ్యహీనురాల నయిన నన్ను మన్నించునా యనియు, నట్టి బహుస్త్రీవల్లభుఁడయినవానిని గోరినందున సంతోషము గలుగునా యనియుఁ దాత్పర్యము. శ్లేషమూలకమైన అర్థాపత్తి, పరికరము.

చ. అనుటయుఁ బిన్ననవ్వు వెలయ్ యం బ్రణయంబున సారెసారెకున్
వినుచుఁ దదుక్తికౌశలము నేవేమఱు నాత్మఁ దలంచి మెచ్చుచున్
జనపతి యాదరాతిశయ సాంద్రముగా నుచితోత్తరంబుగా
ఘనరసభావబోధకము గాఁ బలికెం గిలికించితంబుగాన్. 112

అ. పిన్ననవ్వు=చిఱునగవు, పొలయన్క =వ్యాపించునట్లుగా, ప్రణయంబునక = ప్రేమచేత, తదుక్తికౌశలము=ఆ మాటనేరుపు, వేమఱుక =పలుమాఱును, ఆత్మక =మనస్సునందు,జనపతి=రాజు, ఆదరాతిశయసాంద్రముగాక = మన్ననయొక్క పెల్లిదముచేత దట్టమగునట్లుగా, ఉచితోత్తరంబుగాక =(ఆ యాడినమాటలకు) తగిన ప్రత్యుత్తర మగునట్లుగా, ఘనరసభావ బోధకముగాక = అధికమయిన అనురాగముగల తాత్పర్యమునకు తెలియఁజేయునది యగునట్లుగా - తన గొప్ప యనురాగమును దెలియఁజేయునట్లుగా ననుట. కిలికించితంబుగాక =('క్రోధాశ్రుహర్ష భీత్యాదే స్సంకరః కిలికించితమ్')కోపమును, గన్నీరును, సంతోషమును, భయమును మొదలయిన వొక్కటిగాఁ గూడికొనునట్లుగా, పలికెను. ఏమనియనఁగా.

శా. ఏమేమీ జగతిం గఠోరములు శై లేంద్రంబు లౌఁగా తదీ
యామేయస్మయభేది యంతకుఁ గఠో రాకారుఁ డౌనేకదా
యా మేటిక ధృతివాపి చూపులనె యూఁ టాడించువా రెంతవా
రో మీనేక్షణ తానెఱుంగదె తదా రూఢప్రభావోన్నతుల్. 113

అ. ఏమేమీ = ఏమంటి వేమంటివి, శైలేంద్రంబులు = మేటిపర్వతములు, కఠోరములు, ఔఁగా=ఔనుగదా, తదీయ అమేయ స్మయభేది=వానియొక్క కొలఁదిలేని గర్వమును బోఁగొట్టిన వాఁడు, అంతకుక =వానికంటెను, కఠోరాకారుఁడు, ఔనేకదా, ఆమేటిక = అట్టిదిట్టకఠినుని, చూపులనె, ధృతివాపి=ధైర్యమును బోఁగొట్టి, ఊఁటాడించువారు=ఉట్టూఁత లూఁచువారు, ఎంతవారో=ఎంతటివారో-ఎంతటి మహాకఠినాత్ములో యనుట. తత్ ఆరూఢప్రభావ ఉన్నతుల్ - తత్ =

ఆకథోరవస్తువులు మాఁటిలోపల, ఆరూఢ=కాఠిన్యాతిశయ స్థానముగల దానియొక్క, ప్రభావ + ఉన్నతుల్ = మహిమాతిశయములు, మీనేక్షణ = గిరికాదేవి, తాను ఎఱుంగదే - అనఁగాఁ గాఠిన్యోత్కర్షస్థానము గనుక గిరికాదేవి యారూఢురాలని తెలియవలయును. మీనేక్షణ పదము సాభిప్రాయము.

ఉ. ఆసలఁబెట్టి యేఁచు వసు కే వంచు వచింపఁగనేల సంతతో
ద్భాసినిజాభిజాత్యమునఁ గే దద్వసువ్రు వెలఁగొన్న మోహసం
వాసపదం బుదారమణి కే వారకశు క్తిమతిక్ జనించె ల
క్ష్మీసముదగ్రమై జగ మశే షము నివ్వెఱఁ గందఁ జేయఁగాన్. 114

అ. వసువు=బంగారము, ఆసలఁబెట్టి యేఁచునంచు వచింపఁగనేల= ఆశలు కొలిపి బాధించు చున్నదని చెప్పనేటికి, (వసురాజు ఆశలుపెట్టి బాధించుచున్నాఁడని చెప్పనేల యని భావము.) సంతత ఉద్భాసి నిజ ఆభిజాత్యమునన్ = ఎల్లపుడును మిక్కిలి ప్రకాశించుచున్న తన మంచి కులముచేతనని యర్థము. ('అభిజాత స్థినతే న్యాయ్యే కులీనశ్రా ప్తరూపయోఃఁ' అని విశ్వమునుబట్టి సౌందర్యముచేత నని భావము.) తత్ వసువు...పదంబు=ఆ బంగారును విలుచుకొన్న మోహనివాస స్థానము, అయిన ఉదారమణి=మేటిరత్నము-('ఉదారో దాతృమహతోఃఁ' అ.) అనఁగా ముక్తామణి యని యర్థము. (ఆ వసురాజు వశము చేసికొన్న మోహనివాసస్థానమయిన, తాను రమణి = స్త్రీ యగు గిరికయని భావము. ఇట మోహనివాసపదంబు + తాక్ + రమణి యని విభాగ మూహ్యము. లేక ఉదారమణి యనియే భావమును గ్రహించినచో గిరికను నిగరణముచేసి మణిగా నధ్యవ సించినాఁడని తెలియునది.) వారక, శుక్తిమతిక్, జనించి, లక్ష్మీసముదగ్రమై=కాంతిచే పరిపూర్ణమై, జగము అశేషముక్ = సమస్తమయిన జగత్తును, నివ్వెఱఁగందక్ చేయఁగాక్ = విభ్రాంతిని బొందు నట్లు చేయఁగా, 'ఆసలఁబెట్టి...వచింపఁగనేల' యని సంబంధము. అలం. రూపకాతిశయోక్తి.

బంగారాశగొలిపి వేధించుచున్నదని చెప్పనేల. ఎప్పటికిని వన్నెకెక్కుచున్న జాతి మేలి మిచే నా బంగారమును గొనిన మోహనివాసస్థానమైన మేటి ముక్తారత్నము, శుక్తిమతియందుఁ బుట్టి కాంతిచేత నతిశయించినదై సమస్తప్రపంచమును విభ్రాంతిఁ బొందించుచుండఁగా నని యర్థము.

వసురాజాశలు గొలిపి వేధించుచున్నాఁడని చెప్పనేల. ఎడతెగని మేలి సౌందర్యాతిశయ ముచే, నా వసురాజు గొనిన మోహనివాసస్థానమయిన గిరిక శుక్తిమతియందుఁ బుట్టి సంపద చేతను, లావణ్యముచేతను నతిశయించి జగమునంతయుఁ భ్రమింపజేయుచుండఁగా నని భావము.

శా. శ్రీ వాణీ ధరణీ ముంఖాంగనలపై కే జిత్తంబులే కున్కి కే
మీ వేమాఱును దూఱి నిత్యగుణల క్ష్మీ సంతతావక్రవృ
త్తావిర్భావ నఖండరూపనిధిఁ గ కే న్యం గోరువాఁ డేల సం
భావించుక్ సిరిపెంపు వాగ్విలసన కే ప్రౌఢిక్ మహీభోగముక్. 115

అ. శ్రీవాణీ...నలపైక్=లక్ష్మి సరస్వతి భూమి మొదలుగాఁగల స్త్రీలమీఁదను, చిత్తంబు లేకున్కికిక్ = మనస్సు లేకపోవుటనుగుఱించి, వేమాఱును దూఱి నేమో = పలుమాఱును నిందింప వలసినదెందులకు, నిత్యగుణలక్ష్మిక్ =ఎన్నటికినుండు గుణములుగల లక్ష్మినని యర్థము. (అచంచలము లగు గుణముల పెంపుసొంపు నని భావము.) సంతత అవక్రవృత్త ఆవిర్భావక్ -సంతత=ఎల్లప్పుడును, అవక్రవృత్త=కుటిలముకాని వృత్తితోడి, ఆవిర్భావ = ఆవిర్భవించుటగల సరస్వతియును, అఖండ రూపనిధిక్ =నిండయిన చక్కఁదనమునకు స్థానమయిన భూమియు అయినట్టి, కన్యను గోరువాఁడని

యర్థము - లక్ష్మీదేవి అనిత్యగుణములు గలదనుట - (సిరులు నిలుకడలేని వని భావము.) సరస్వతి యైతే సంతతమును అవక్రవృత్తావిర్భావములేనిదనుట. వక్రవృత్తావిర్భావము గల దని భావము. అనఁగా గురువులు వక్రాకారములును, లఘువు లవక్రాకారములు నగునట్లుగా వ్రాయఁబడుచున్నవి గనుక గురులఘుయుక్త వృత్తరూపావిర్భావము గలదని తెలియవలయును. భూమియన్నానో ఖండ రూపనిధియనుట - అనఁగా నవఖండస్వరూపము గలదని భావము. ఇట్టి కొఱఁతలులేనట్టి కన్యను గోరువాఁడు, సిరి పెంపు=లక్ష్మియొక్క అతిశయమును, వాగ్విలసన్మౌఢ్యిక్ = సరస్వతియొక్క విలాసప్రౌఢిని, మహీభోగముక్ =భూమియొక్క సుఖమును, ఏల సంభావించుక్ = ఎందులకు పాటించును-పాటింపఁడనుట. అనఁగా గుణశాలినియైన గిరికను గోరుచున్న తానుశ్రీ వాణీ ధరణీ కాంతలయొక్క పెంపును, ప్రౌఢినిని, భోగమును సంభావింపనని యర్థము. సంపదలయొక్క యభి వృద్ధియు, విద్యాప్రౌఢియు, భూసౌఖ్యమును దనకు రుచింపకున్నవని భావము. ఇట అభేదాధ్యవ సాయము. ఇందు అరతి యను నవస్థాభేదము చెప్పఁబడెను. 'అన్యత్రాప్రీతి రరతిః' అని లక్షణము. అలం. శ్లేషమూలక కావ్యలింగము.

క. నా విని చతురాస్యుఁడ వరు, దే వచనప్రౌఢి నీకుఁ ♀ దెఱవ యిఁక వియో
గావృత్తి కోర్వ దేఁచెద, వొ వెసఁ బ్రోచెదవె తెలుపు ♀ ముల్లం బనినన్.

అ. నాక్ =వసురాజిట్లు చెప్పఁగా, విని, చతురాస్యుఁడవు = బ్రహ్మవని యర్థము - చతుర మయిన నోరు అనఁగా మాటలు గలవాఁడవని యర్థాంతరము. వచనప్రౌఢి = మాటనేర్పు, నీకు, అరుదే = వింతయా! తెఱవ=గిరిక, ఇఁకక్, వియోగావృత్తికిక్ = విరహముయొక్క మరలి రాకకు, ఓర్వఁదు, ఏఁచెదవో = ఇట్లై బాధపెట్టెదవో, లేక, ప్రోచెదవో = రక్షించుచున్నావో, ఉల్లము, తెలుపుము. అనినక్ = అనఁగా. అలం. పరికరము.

ఉ. నామదిలోనఁ బాయనియ ♀ నారతసారతరానురాగచిం
తామయదామయంత్రపరి ♀ ణాహము దాహము మోహముం బురం
ధ్రీమణి నీవ చూచితి గ ♀ దే తగదే జగదేకధన్వి య
క్కామునియాన సందియము ♀ గా ననుఁ బల్కు యఘుంబు గ్గొనన్.117

అ. నా...పాయని - పాయని=విడువని, అనారత...పరిణాహము-అనారత = ఎడతెగని, సారతర=మిక్కిలి బలీయమయిన, అనురాగ=ప్రేమతోఁగూడిన, చింతామయ=చింతారూపమయిన, దామయంత్ర=ఊర్ధ్వత్రాటియొక్క, పరిణాహము=విరివియు, 'పరిణాహో విశాలతా' అ. దాహము= తాపమును, మోహముక్ = అపేక్షయును, పురంధ్రీమణి = స్త్రీరత్నమా, నీవ=నీవే, చూచితికదే, కాఁబట్టి, జగదేకధన్వి=జగత్తులోపల మేటివిలుకాఁడయిన,అక్కామునియాన=ఆ మన్మథునితోడు, ననుక్ ,సందియముగాక్ పలికి=నన్నుగుఱించి సందేహ మున్నట్లుగా చెప్పి-నా విషయమై సందేహ పడి యనుట. అఘుంబు=పాపమును, కైకొనక్ తగదే = చేకొనుట అర్హముగాదే-నాదురవస్థను జూ చియు నాయందు సందేహమున్నట్లుగాఁబలికి పాపముగట్టుకొనుటనీ కెంతమాత్ర ముచితముగాదనుట.

ఆ. నాతి విను నగేంద్ర ♀ నందన గురుజనా, ధీన గాన మనసు ♀ గానకుంట
నెసఁగుసందియమున ♀ నిన్నాళ్లు నీఖేద, జలధిఁ గడవఁ దెప్పఁ ♀ గలిగె నేఁడు.

అ. నాతి=ఓ మంజువాణీ! వినుము, నగేంద్రనందన=పర్వతరాజి పుత్రియైన గిరిక, గురుజన అధీన=తల్లిదండ్రులయొక్క యధీనురాలు, కాన = కనుక, మనసు గానకుంటక్ = దాని మనసు

తెలియకపోవుటచేత, ఎసఁగు సందియమునక్ = పెరుఁగుచున్న సందేహముచేత, ఇన్నాళ్లు, ఈఖేద జలధి=ఈ దుఃఖసముద్రము, కడపక్ = ఈఁది దాఁటుటకు, నేఁడు, తెప్ప=నీవ నెడు తెప్ప, కలిగెను, నీవలన నీ దుఃఖసముద్రమును దాఁటుదు ననుట.

ఉ. మన్ననబోటి నేటిమును గ మాపు మహేంద్రభుజిష్య వచ్చి తా
నన్నియుఁదెల్పె నింద్రుఁడు మ గ దాశయ మాత్మ నెఱింగి భక్తిసం
పన్నతఁ బాణిపీడనశు గ భం బొనఁగూర్చుటకై నగోత్తముం
గన్నియ వేఁడ వచ్చునఁట గ కాతుకసాంద్రమునీంద్రకోటితోన్. 119

అ. నేఁటి మునుమాపు= నేటిసాయంకాలము, మన్ననబోటి = బహుమాన పాత్రురాలయిన, మహేంద్రభుజిష్య=మహేంద్రునియొక్క పరిచారిక, వచ్చి, తాను, అన్నియును తెల్పెన్ =అన్ని వర్తమానములు చెప్పెను, అవి యేవి యనఁగా, ఇంద్రుఁడు, మత్ ఆశయము=నాయభిప్రాయమును, భక్తిసంపన్నతన్ =ప్రేమయొక్క పెంపుచేత, ఆత్మన్, ఎఱింగి, పాణిపీడనశుభంబున్ = పాణిగ్రహణరూపమయిన శుభకార్యమును, ఒనఁగూర్చుటకై, కాతుకసాంద్రమునీంద్రకోటితోన్ = సంతోషము దట్టమయిన మేటిమునుల సమూహముతోడ, నగోత్తమున్ =పర్వతశ్రేష్ఠుని - కోలాహలుని, కన్నియవేఁడన్ వచ్చునఁట. మీఁదికన్వయము.

క. ఆచల్లని తియ్యని శుభ, వాచావిభవంబు విన్న గ వాఁడ నయి సుమీ
వాచాలమదనగుణనా, రాచార్భటి కోర్చినాఁడఁ గ ప్రాణంబులతోన్. 120

అ. ఆ చల్లని తియ్యని, శుభ=మంగళకరమైన, వాచావిభవంబు = మాటపెంపు, విన్నవాఁడ నయి చుమీ=వినుటంబట్టియె చుమా, వాచాల...ర్భటికిన్ -వాచాల=ప్రేమాయుచున్న, మదనగుణ= మన్మథుని వింటినారియొక్కయు, నారాచ=బాణపాతముయొక్కయు, ఆర్భటికిన్ = ఆర్భాటమునకు, ప్రాణములతోన్, ఓర్చినాఁడను-లేనిచో నోర్వక ప్రాణములు విడిచియుందుననుట.

ఉ. ఈ శుభవార్త మీచెలియ గ కిప్పుడ పోయి యెఱుంగఁజెప్పి కా
మాశుగపీడితంబులగు గ ప్రాణము లూరడిలంగఁ జేయు మో
పేశలవాణి యంచు ననుఁ గ బేర్కొని యీ మహితాంగుళీయ ము
ర్వీశుఁ డొసంగి వీడ్కొలిపె గ నేనును వచ్చితి నీక్షణంబునన్. 121

అ. ఈ శుభవార్త, మీచెలియకున్ = మీగిరికాదేవికి, ఇప్పుడపోయి యెఱుఁగఁజెప్పి, కామాశుగపీడితంబులు = మన్మథబాణములచేత బాధింపఁబడుచున్నవి, అగు, ప్రాణములు = గిరిక ప్రాణముల, ఊరడిలంగన్ చేయుము, ఓ పేశలవాణీ=ఓ మంజువాణీ, యంచు, ననున్, బేర్కొని= పిలిచి, ఈ మహిత అంగుళీయకము=ప్రశస్తమయిన యీ ముద్రికను, ఉర్వీశుఁడు = రాజు, ఒసంగి, వీడ్కొలిపెన్ = పంపెను. నేనును వచ్చితి నీక్షణంబునన్.

చ. అని యఖిలంబుఁదెల్పి రమ గ ణాంగుళిముద్రిక మంజువాణి యి
చ్చిన నవలా విలాసమునఁ గ జేకొని కైశ్యపయోదపద్ధతిం
దనరఁగఁ జేయు నేత్రనలి గ నంబుల నొత్తు ఘటించు నున్నత
స్తనయుగళీరథాంగములఁ గ ద్రవితేజము నేకతంబునన్. 122

అ. మంజువాణి, అఖిలంబున్ =సమస్తమును, రమణ+అంగుళిముద్రిక =ప్రియుఁడయిన వసు రాజు సికాయుంగరమును, నవలా=గిరిక, విలాసమునన్ = కామలజ్జాది సంకీర్ణమయిన శృంగార

చేష్టచేత, తద్రవితేజమున్ = సూర్యప్రభవంటి ప్రభగల యా ముద్రికను, ఏకతంబునన్ = ఒంటరి పాటున, కైశ్య పయోద పద్ధతిన్ =('తదభ్రంబే కైశికం కైశ్యమ్' అ.) కేశబృందమనెడు మేఘ మార్గమందు-అనగా ఆకాశమందు, (ఇట ఆకాశమనక పయోదపద్ధతి యను పర్యాయమును జెప్పుట పయోదము చే కైశ్యమునకు సామ్యము రూపించుటకని తెలియునది.) తనరగాన్ చేయున్ =ఒప్పునట్లుగాజేయును-అనగా మేఘమువంటి కొప్పుపైజేర్చుకొనుననుట. నేత్రనలినంబులన్ =కన్నుదామరలయందు-అనగా కమలములవంటి కన్నులయందు, ఒత్తున్ =ఒత్తికొనును, ఉన్నతస్తన యుగళీ రథాంగములన్ =పొడవులయిన చన్నుగవలనెడు జక్కవలందు-జక్కవలవంటి చన్నుంగవలందనుట. ఘటించున్ = హత్తించుకొనును.

రవితేజము పయోదపద్ధతియందును, నలినంబులందును, రథాంగములయందును వెలయునుగదా. ఆ ముద్రిక యు రవితేజముగాన కైశ్యపయోదపద్ధతియందును, నేత్రనలినంబులందును, స్తన రథాంగములందును హత్తినదని యానురూప్యము తెలియునది. అట్లు చేయుట అవివాహితగాన లజ్జించేసి బాహాటముగాదగాదు. ఏకతమునన్ జొదల కాల్చుట గౌరవాతిశయముచేత. కన్నులనొత్తికొనుట కడు లాలనముంబట్టి. చన్నులహత్తించుట మన్మథతాపశాంతికి. మతియు ముద్రికను జేకొనుట గొబ్బునానా ? నిర్వికారతనా ? కాదు విలాసమున. ఇందు సిగ్గుపెం పున్నది - మరులు సొంపున్నది. మరులు తీసికొనుటకు నుంకింపకమానదు. సిగ్గు తీసికొనుటకుఁ గొంకక మానదు. ఆ ఊంకింపును, ఈ కొంకును జేరి పొంకముగా విలాసమయినది. సీతయు హనుమంతుఁడిచ్చిన ముద్రికను గొన్నదానిని వాల్మీకి,

'గృహీత్వా చాపి మాణా సా భర్తుః కరవిభూషణమ్,
తత స్సా శ్రీమతీ బాలా భర్తృసందేశహర్షితా.'

అన్నాఁడు. ప్రౌఢకును 'శ్రీమతీ' యని లజ్జ పయికొనుట శృంగారరస ముప్పొంగుటంజేసియు, దానిని వెలిపుచ్చరాని పరసన్నిధానమంబట్టియు. ఇఁక ముగ్ధకుఁ బరిచితయగు చెలిసమక్షమున లజ్జాసంకలిత శృంగారరససముల్లాసమే విలాస మనఁబడుట తెలియునది. మతియు నిట 'రవితేజ' మన్నందునసే ముందఱ వర్ణింపఁబడు సూర్యోదయము సూచితముగాన ముద్రాలంకారము. 'సూచ్యార్థసూచనం ముద్రా ప్రకృతార్థపరైః పదైః' అని లక్షణము. శ్లేషముకూడ. ముద్రికావిశేషణము. 'రవితేజ'మని నపుంసక మగుటకు 'ఉభయవిధ మమహతీనామ్' అని నన్నయసూత్రము.

ఉ. మున్నుగ నన్నగాత్మజకు గే ముద్రికపై బతిపేరు సూడఁ దో
చె న్నలుఁ జూచినట్లు నును గే సిగ్గు తదూర్మిక ప్రేలఁ బూన భా
గ్యోన్నతిఁ దత్కరగ్రహ మ గే హోత్సవ మప్పుడె కాంచినట్లు మిం
చె న్నవకాంతివిభ్రమవి గే శేషససంభ్రమవైభవోన్నతుల్. 123

అ. అన్నగాత్మజకున్ = ఆ గిరికకు, మున్నుగన్ =ముందుగా, నునుసిగ్గు=ఇంచుకలజ్జ, తత్ + ఊర్మికన్ = ఆ యుంగరమును, ప్రేలన్ పూనన్ = ప్రేలికి తొడుగుకొనఁగా, భాగ్యోన్నతిన్ = భాగ్యాతిశయముచేత,తత్కరగ్రహ మహోత్సవము=ఆ రాజు పాణిగ్రహణమను పెద్దవేడుక,కాంచినట్లు=పొందినట్లు, నవ...న్నతుల్ - నవకాంతి = (ముఖవికాసముచేత నయిన) క్రొత్త తెలివిజిగియొక్క, విభ్రమవిశేష = (శృంగారరసప్రయుక్త) విలాసవిశేషములయొక్కయు, ససంభ్రమ వైభవ=సంబరముతోఁగూడిన పెంపుయొక్కయు, ఉన్నతుల్ =అతిశయములు, మించెను.(సంభ్రమస్సాధ్వసేఽపి స్యా త్సంవేగాదరయోరపి' విశ్వము.)

'నునుసిగ్గు' నృపుఁజూచినట్లగుటచేత. 'నవకాంతి...వొన్నతులు' నృపుఁజెట్టఁబట్టినట్లగుట చేత. రాజు కరగ్రహము ఱొరక కలుగదు 'భాగ్యోన్నతి' చేతనే. అట్టిదికావునఁ జేయది మహోత్సవము. ఇందులకు సంవాదముగా వాల్మీకి రామముద్రాంగుళీయకము గొన్నపుడు సీతనుగూర్చి చెప్పినది చూడుఁడు—

'గృహీత్వా ప్రేక్షమాణా సా భర్తుఃకరవిభూషణమ్। భర్తారమివ సంప్రాప్తా జానకీ ముదితాభవత్॥
చారుతద్వదనం తస్యా స్తామ్రశుక్లాయతేక్షణమ్। అశోభత విశాలాక్ష్యా రాహుముక్త ఇవోడురాట్॥
తత స్సా హ్రీమతీ బాలా భర్తృసందేశహర్షితా। పరితుష్టా ప్రియం కృత్వా ప్రశంస మహాకపిమ్॥'
(రామా. సుందరకాండము. 36 వ సర్గము)

సీ. ఒకనాఁడు చూచెఁ బాలిక నిలాపతి యంచుఁ,బతియంచుఁ దనకు నప్పార్థివేంద్రు
నతివ గోరఁగ మించెఁ నంగజానల మంచు, నలమంచుచాయవాఁ డబలనేఁచ
నుర్వీశుకడకేఁగె నొకబోటి కొమ్మంచుఁ, గొమ్మంచు నతఁడును గుఱుతొసంగి
చెలియతోఁదెలిపెఁదొయ్యలిమోఁదితమియంచుఁ,దమియంచుముట్టునంతనెబలారి
తే.వచ్చునటవిందునకునిందువనితనడుగ,ననుచు ననుచువయస్యలాద్యంతమునునె
ఱుంగఁజెప్పినవినిమహా భంగగరిమఁ,బొంగెజనయిత్రిమిన్నందెభూమిధరము.

అ. ఇలాపతి=వసురాజు, ఒకనాఁడు బాలికను చూచెను. అతివ=గిరిక, అప్పార్థివేంద్రున్=ఆ రాజును, కోరఁగన్=బలవఁగా, అంగజానలము = మన్మథాగ్ని, మించెను, అలమంచు చాయవాఁడు=ఆ చంద్రుఁడు, ఏఁచన్=బాధింపఁగా, ఒక, బోటికొమ్మ=చెలికత్తె, ఊర్వీశుకడకున్=వసురాజునొద్దకు, అతఁడును=ఆ రాజును, కొమ్మనుఅంచున్=తీసికొమ్మని, గుఱుతు=ఆనవాలు, (ఉంగర మనుట.) చెలియతోన్ = చెలికత్తెయగు మంజువాణితో, తొయ్యలిమోఁది తమి = గిరికపయింగల వలపు. (ఇట తెలుపుధాతువు షష్ఠికిమాఱుగా తృతీయతోడ నన్వయించుట తెలియునది. 'చెలియకున్ తెలిపె' లేక 'చెలియతోన్ తెలిపె'నని.) తమి=రాత్రి, ('రజనీ యామనీతమీ' అ.) అంచు ముట్టునంతనే=తుదముట్టఁగానే-తెల్లవాఱఁగానే యనుట. బలారి=ఇంద్రుఁడు, విందునకున్ = తన చెలికాఁడయిన వసురాజునకు, వనితన్ =గిరికను, అడుగన్ ఇందు వచ్చునటఁట, ననుచువయస్యలు= కూరిమిగల చెలికత్తెలు, ఆద్యంతమును, ఎఱుంగన్ = తెలియునట్లుగా, మంజువాణి, చెప్పినన్, జనయిత్రి=గిరికతల్లియును - శుక్తిమతి, మహా=ఉత్సవముయొక్క, అభంగ=ఎడతెగని, గరిమన్ = అతిశయముచేత-ఎడతెగని వేడుక పెంపుతో, పొంగెన్ =ఉప్పొంగెనని యర్థము. (మహత్ = అధికమయిన, భంగ=అలలయొక్క, గరిమన్ =అతిశయముచేత, పొంగెనని యర్థాంతరము.) భూమిధరము=(కోలాహల) పర్వతము, మిన్నందెన్ =మిన్నుముట్టెను-మిక్కిలి విజృంభించెను. ఆకాశము పటకుఁ బొడువుగలిగి యుండెనని యర్థాంతరము.

చ. అపు డరవిందగంధి హృద యాంబుజఖేద మడంప వచ్చి తో
రపురుచితో వెలుంగువసు రాజుకరోర్మికఁ గాంచి భీతిమైఁ
జపలవిలోచనం బొదువఁ జాలక తారభటాలితో నిశా
ధిపునిబలంబు లేఁగినగ తిన్ రహి వీడెను బాండుచంద్రికల్. 125

అ. అపుడు, అర...ఖేదము - అరవిందగంధి=గిరికయొక్క, హృదయాంబుజ = అంబుజము వంటిహృదయముయొక్క, (హృదయము నెడి యంబుజముయొక్కయనియు,) ఖేదము = దుఃఖమును,

(వాఁడుటను,) అడంపవచ్చి=పోఁగొట్టుటకు వచ్చి, తోరపురుచితోఁ = అగ్గలమయినకాంతితో, వెలుంగు, వసురాజుకర + ఊర్మిక=వసురాజు చేతి యుంగరమని యర్థము. (వసువులనఁగా కిరణములు. వానికి రాజు సూర్యుఁడు గనుక సూర్యునికిరణపుచాలు అని యర్థాంతరము. ఇట ఊర్మికయనఁగా తరంగము.తరంగము రేఖాకృతిగాను,చాలుగాను నుండుటచేత కిరణపురేఖయనికాని,చాలనికాని గ్రహింపవచ్చును.) కాంచి=చూచి, భీతిమ్రైఁ =భయముతో, చపలవిలోచనఁ = గిరికను,పొదువఁ చాలక=ఆక్రమింపలేక, నిశాధిపునిబలంబులు=చంద్రుఁడనురాజు సేనలు, తారభటాళితోఁ = నక్షత్రముల వంటి భటుల సమూహముతోనని యర్థము. (భటులవంటి నక్షత్రసమూహముతోనని యర్థాంతరము.) ఏఁగినగతిఁ =తీసిపోయినవో యన్నట్లుగా, పాండుచంద్రికల్ = తెల్లనివెన్నెలలు, రహిఁబీడెను = కాంతిడిందిన వయ్యెను.

కరోర్మిక వసురాజుది. హృదయమో అంబుజను; మఱియు అరవిందమువంటి గంధముగలదానిది. అరవిందమువంటి తావియు, అరవిందమువంటి హృదయమును గలది గావునసే అరవిందాప్తుఁడగు వసురాజు కరోర్మిక ఖేద మడంచుటకు వచ్చినది. అట్లువచ్చియు మబ్బులు మొదలయినవానిచే మాటుపడినచో ఖేద మడంగదుగాన 'తోరపురుచితో' వెలింగినది. 'ఊర్మిక'గా అనఁగా రేఖగా నిగుడుటయు. ఒకసేనయందలి యూథ (పటాల)మున కొకొక్కఁ యూథపతి - అనఁగా మేటి భటుఁడుండుటగలదు. ఈ తెల్లవెన్నెలయను సేనలకు ఒడయుఁడు చంద్రుఁడు; అందలి యూథపతులు తారకములు. రాజు పోఁగా సేనలును సేనాభటులును దాఁటుట సహజమేకదా. మఱి వసురాజు కరోర్మికను శ్లిష్టమహిమచే వసురాజుచేతి యుంగరమును సూర్యకిరణ ప్రసారమునుగా ననుసంధించుటచే సూర్యోదయముకాఁగా వివాహప్రసక్తి యారంభించుటచేతను దానిచే గిరిక కానంద మగుటచేతను సూర్యకిరణప్రసారము గిరికాఖేదనివారకముగా వచ్చునట్లు సారస్యము పొందించుట తెలియునది. ఇట యుత్ప్రేక్ష ప్రకృతశ్లేషోత్థాపితము.

రాజు ముద్దుటుంగరమును జూడఁగానే గిరికమనసు కుందు వాసెననియు, నింతలోఁ జంద్రుఁడును, నక్షత్రములును దాఁఁగా వెన్నెలలు కాంతిడిందినవనియుఁ దాత్పర్యము.

మ. ఒకనాఁ డింద్రునియంతవేలుపు మదీ శ యోక్తిఁ విడంబించి తా
నొకకాలం బెఱిఁగింప వచ్చి మునిశా శ పోద్వ్యత్తిపాలయ్యె మా
మకశబ్దం బిది యల్పమే త్రిమునిసం శ భావ్యత్రికాలీవిబో
ధకమ్రీతిఁ ద్రిభంగిగా మొరసెఁ జెం శ తం దామ్రచూడౌఘముల్.126

అ. ఇంద్రునియంతవేలుపు=ఇంద్రుఁడు అను అంతగొప్పదేవుఁడు, మదీయ+ఉక్తిఁ = నాపలుకుబడిని, విడంబించి=అనుకరించి, తాను, ఒకకాలంబు=(నాయుక్తియందలి హ్రస్వదీర్ఘప్లుతములలో) ఒకానొక కాలమునని యర్థము.(ఒకానొక ప్రాతఃకాలమునని భావము.) ఎఱిఁగింపఁ,వచ్చి, మునిశాప ఉద్వ్యత్తిపాలు = గౌతము మునియొక్క శాపమునొక్క తనపయి వర్తించుటకులోను, అయ్యెను, కాఁబట్టి మామకశబ్దంబు ఇది=ఈ నాదయిన శబ్దము, అల్పమే=కాదు- మిక్కిలి గొప్పదనుట. ఎట్లనఁగా, త్రిముని...విబోధకము - త్రిముని = వ్యాకరణశాస్త్రప్రవర్తకులయిన పాణిని కాత్యాయనుఁడు పతంజలి యనెడు మువ్వురు మునులచేత, సంభావ్య=ఆదరింపఁదగిన, త్రికాలీ = మూఁడుకాలములకు, విబోధకము=తెలివిడి పఱుచునట్టిది, అట్రీతిఁ = అన్నట్లుగానని యర్థము. (త్రికాలి యనఁగా హ్రస్వదీర్ఘప్లుతకాలములని భావము.) తామ్రచూడౌఘముల్ = (కృకవాకుస్తామ్రచూడఃకుక్కుటశ్చరణాయుధఃఅ.) కోళ్లసమూహములు, చెంతఁ =సమీపమందు, త్రిభంగిగాఁ =మూఁడు విధములుగా-మూఁడువిధములతోఁ గూడినట్లుగాననుట. మొరసెఁ =కూసెను.

తా. తమయుక్తిని యెవ్వరోకాదు ఇంద్రుఁడంత దొడ్డదేవుఁడే యనుకరించెను. అనుకరించియు అందు ఒక కాలమే చెప్పఁగలిగెను. ఆ కాలమును చెప్పినందులకు ఒక మునిచేతనైనను మన్ననవడసెనా? లేదు. ఒక మునిశాపమునకే పాలయ్యెను. మేమో మూఁడు కాలములను తెలుపఁగలము. మఱి యా మూఁడు కాలములును మువ్వురు మునుల మన్ననవడసినట్టిది. కావుననే మామక శబ్దము 'అల్ప'ము గాదు అని మూఁడు ప్రకారములను (అనఁగా కొం, కోఁ, కోఁ) యని మొరసెనని యర్థము. మునిత్రయమును కోఁడికూఁతయందున్నట్టి ఊ, ఊఁ, ఊఁ 3 అనెడి హ్రస్వ దీర్ఘ ప్లుత కాలములను ననుకరించి అకారాది స్వరములకు హ్రస్వ దీర్ఘ ప్లుతములను జెప్పినారనుటయిట యనుసంధించునది. అలం. ఉత్ప్రేక్ష.

క. ఆతతి నొక కాతరనే, ప్రాతిలకము కలికిఁ బలికెఁ ప్రాభాతికళో
భాతిశయవత్కుశేశయ, నూతనమధుమధురతావ నోహరఫణితిక్. 127

అ. ఆతతిక్ = ఆ సమయమందు, ఒక కాతరనే ప్రాతిలకము = బెళుకుఁ గన్నుల స్త్రీలలో మేటియైన యొక చెలికత్తియ, ప్రాభాతిక ... ఫణితిక్ - ప్రాభాతిక = వేకువను సంబంధించిన, శోభాతిశయవత్ = కాంతి పెల్లిదముతోఁగూడిన, కుశేశయ = తామరలందలి, నూతన = క్రొత్తయగు, మధు = పూఁదేనెయొక్క, మధురతా = తీపువంటి తియ్యఁదనముచేత, మనోహర=ఒప్పిదమయిన, ఫణితిక్ = వాగ్వైఖరిచేత, కలికిక్ = గిరికాదేవినిగూర్చి, పలికెను. అప్పుడు విరిసిన తామరయందలి క్రొందేనె మిక్కిలి తీయన. అలం. ఉపమ.

మ. అమృతాంశుండు నిశాసతిం గలసి శీ ర్యచ్ఛ్రంద్రికాగంధశి
ల్పముతోఁ బుష్కరశయ్యఁ బాసి చన వే ళాదూతి తత్కాలసం
భ్రమసంకీర్ణతరోడుహారమణివా ర్ధం బేరి తా నొక్కచో
గుమిగాఁబోసెనొ నా మినుక్కురను వే ర్గుంజుక్కఁ గంటే చెలీ. 128

అ. చెలీ = గిరికా, అమృతాంశుండు = చంద్రుఁడనెడు నాయకుఁడు, ఇక్కడ నేకదేశవివర్తిరూపకము. నిశాసతిక్ =రాత్రియనెడు స్త్రీని,కలసి=కూడి, శీర్యత్ ... శిల్పముతోక్ = చెదరిపోవుచున్న వెన్నెలయనెడు గంధపురచనతో - చందనపుఁబూఁత చెదరిపోవుచుండఁగా ననుట. పుష్కరశయ్యక్ = ('వ్యోమ పుష్కర మంబరమ్') ఆకాశమనెడు సెజ్జను, పాసి చనఁగా, వేళాదూతి = వేకువకాల మనెడి దూతిక, తత్ ... వారంబు - తత్కాల = అప్పటికాలమనెడు రతికాలమందలి, సంభ్రమ = సంబరముచేత - తొందరచేత, సంకీర్ణతర = మిక్కిలియు చెదరిన, ఉడు = నక్షత్రములనెడు, హార = ముత్తెపు సరియొక్క, మణివారంబు = ముత్తెముల సమూహమును, ఏరి, తాను, ఒక్కచోక్, గుమిగా = గుంపుగా, పోసెనోనాక్ =పోసినదో యనునట్లుగా, మినుక్కురను = తళుక్కుమని మెఱయునట్టి, వేగుంజుక్కను, కంటె = చూచితివా.

నాయకుఁడు మేన చందనము పూసికొని నాయికం గలయుటయు, రతికాలమందలి యురవడిచే ముత్తెపుసరియందలి ముత్తెములు తెగి శయ్యపయి చెదరిపడుటయు,దూతిక దానినేరి యొకచోప్రోవుగాఁ బెట్టుటయు నిట యనుసంధించినాఁడు. రాత్రియంతయు చంద్రుఁడు వెన్నెలగాయుచుండి తెల్లవాఱుజాము సమీపింపఁగా ఆకసమువీడి యస్తమించెననియు, చంద్రికలు పలుచంబాఱెననియు, చుక్కలు చెదరి తాఱెననియు, వేగుఁజుక్క మినుక్కురని తోఁచె ననియుఁ దాత్పర్యము. అలం. రూపకసంకీర్ణమగు నుత్ప్రేక్ష.

మ. తొవకుం దూరపునంటు రేమగువపొం గ్రందుం బూర్వపక్షుంబు వ
మ్మవుఁ దారారుచి మద్విభూతి నది గా గ్రకబ్జారితో వారి కే
యవినాభావము నాకుఁ గాక యని చం గ్రద్రాపాయవేళం బ్రదీ
పవిపాండుద్యుతిపేరఁ జంద్రిక శిఖిం గ్రబ్రాపించె నీక్షించితే. 129

అ. ఇట చంద్రికను విరహిణియగు నాయికగాఁజేసి వర్ణించుచున్నాఁడు. చంద్రిక = వెన్నెల యనెడు నాయిక, ఆ నాయిక చేయు చింత యేమనఁగా - తొవకుఁ దూరపునంటు= కలువతీఁగకు దూరపు స్నేహమని యర్థము. (చంద్రునకును, గలువలకును ద్విలక్షయోజన వ్యవధానమని భావము.) రేమగువపొందుఁ = రాత్రియను కాంతతోడి కలయికయు, పూర్వపక్షుంబు = నిలుకడలేని దని యర్థము. (శుక్లపక్షమందే యోగమని భావము. 'అన్యస్యాఃక్వచిద్భవే చ్చాన్యా' అను సూత్రముచేత సప్తమ్యర్థమునఁ బ్రథమ.) తారారుచి = (అశ్వినాద్యాది) తారలయందలి రుచి - అనఁగా అభిరతి, మద్విభూతిఁ = నా పెంపు సొంపు చేత, వమ్మౌ అవుఁ = వ్యర్థమగునని యర్థము. (రుచియనఁగాఁ గాంతియు గనుక వెన్నెలపలనఁ జుక్కలు కాంతిరహితములగుచున్న వని భావము.) అదిగాక = అదియునుంగాక, వారికి = ఆ కుముదాదులకు, అబ్జారితోడ, ఏ అవినాభావము = ఏమి ఎడతెగని కూటమి, నాకుఁగాక = నాకే చంద్రునితోడి వీడ్వాటులేమి - కలువతీఁగకును, రాత్రికిని, తారలకును చంద్రునితోడి రాకపోకలుగలుగవు. వెన్నెలకే చంద్రుని వీడకుండు రాకపోకలని తాత్పర్యము. అని, చంద్రాపాయవేళఁ = చంద్రుఁడు పాసిన సమయమందు - మృతుండుకాఁగాననుట (అస్త మింపఁగా నని భావము.) ప్రదీపవిపాండుద్యుతిపేరఁ = దీపములయొక్క మిక్కిలి తెల్లకాంతి యనెడు మిషచేత, శిఖిఁ ప్రాపించెను = అగ్నిని బొందెను - అనఁగా సహగమనముచేసెను. ఈక్షించితే= చూచితివా.

తొవ మొదలయినవానికి చంద్రునితో వేఱుపాటు గలుగుటఁగలదు. చంద్రికకుమాత్రము వేఱు పాటు గలుగదు.కనుక నతఁడు మృతుఁడుకాఁగా నతనినుండి వేఱుపడియుండనిదిగాన తానును సహ గమనముచేసి యతనిని గూడఁబోయె నని యర్థము. దీపములందు తెల్లవాఱునపుడు గలుగు తెలుపు వెన్నెలఁజొచ్చుటచేనయినదిగాఁగవి వర్ణించినాఁడు. తెల్లవాఱఁగా వెన్నెల తీసిపోయెననియు, దీప ములు తెల్లపాఱెననియుఁ దాత్పర్యము. అలం. శ్లేషమూలకకావ్యలింగము, సమాసోక్తి, అపహ్నుము.

శా. తారాసస్యము పండినన్ గగనకే గ్రదారంబునం జంద్రికా
నీరం బాఱఁగఁ గోసి తద్రుచిఫలానీ గ్రకంబు ప్రాతర్హా
సీరిగ్రామణి తూరువెత్తెననఁ దో గ్రచెం దూర్పునం దెల్పు త
ద్దూరన్యస్తపలాలరాశిక్రియ నిం గ్రదుం డేఁగె నిస్సారుఁడై. 130

అ. ప్రాతర్హాసీరిగ్రామణి = ప్రాతఃకాలమనెడి పెద్దకాఁపుమిన్న, గగనకేదారంబునన్ = ఆకాశమనెడు పరిమడియందు, తారాసస్యము = నక్షత్రములనెడు పరిపైరు, పండినన్, చంద్రికా నీరంబు=వెన్నెలయనెడు నీరు, ఆఱఁగాన్ =ఇంకిపోవఁగా, కోసి=కోఁతకోసి, తద్రుచిఫలానీకంబు= ఆ నక్షత్రముల కాంతులనెడు ధాన్యపురాశిని, తూరుపెత్తెననన్ = తూరుపుదిక్కునందు తూర్పారఁ బట్టెనోయనఁగా - ఇట తూరుపుఅనుట తూర్పుదిక్కునకును, తూరుచు ధాతుకృత్తునకును బేరు. తూర్పునన్ తెల్లుతోఁచెను - అనఁగా తూర్పు తెల్లవాఱెననుట. తత్ ...క్రియన్ - తత్ = తూర్పెత్తిన యా ధాన్యరాశికి, దూర = దవ్వునందు, న్యస్త = ఉంపఁబడిన, పలాలరాశిక్రియన్ = (పలాలోస్త్రీ సనిష్ఫలఃʼ అ.) పొల్లురాశివలె, ఇందుఁడు = చంద్రుఁడు, నిస్సారుఁడై = చేవలేని వాఁడై - (కాంతిహీనుఁడై యని భావము.) ఏఁగెన్ = పడమటి దిక్కునకుఁ బోయెను.

పొలములందుఁ దడితీయఁగా కోఁతగోయుటయు,కోసినదానిని తూర్పెత్తి పొల్లను దూరముగా నుంచుటయు ప్రకటము. తూర్పెత్తినచోట తెల్లగానుండునుగాన తూర్పునందుఁ దెలుపుతోఁచె నన్నాఁడు. చుక్కలు రుచిమాసెను. వెన్నెల తీసిపోయెను. తూరుపు దెల్లవాఱెను. చంద్రుఁడు కాంతిమాలి పడమట నస్తమించుచుండె నని తాత్పర్యము. అలం. రూపకము. 'తూరుపెత్తె'ననుచో శ్లిష్టము, ఉత్ప్రేక్షయు.

మ. సిరి నెత్తామరయింటికిఁ బగిడిరాఁ జేఁ జెంతఁ ద్విజారావమా
ధురిఁ బుణ్యాహముఁ దెల్పుచుఁ గురుతరుల్ జేఁ దోడ్తో నటత్పల్లవో
దరనీహారజలంబు చిల్కఁగ నయుక్తం బొంటిమై నుండ నం
చు రథాంగంబు ద్విజాతిగాన గవయై జేఁ చూపట్టె నప్పట్టునన్. 131

అ. సిరి=లక్ష్మీదేవి, నెత్తామర .. ర్ఁ=విడిచిపెట్టిన తామరయింటికి మరలరాఁగా నని యర్థము. (వేకువను తామరలు శోభాయుక్తములు కాఁగా నని భావము.) చెంతఁ = సమీపమందు, ద్విజారావమాధురిఁ = (ద్విజుఁడనఁగా బ్రాహ్మణుఁడును, పక్షియుఁగనుక) బ్రాహ్మణమంత్ర ఘోషము మాధుర్యముచేత, పుణ్యాహముదెల్పుచుఁ=పుణ్యాహవాచన మాచరించుచునని యర్థము. (పక్షి కలకలధ్వని మాధుర్యముచేత,పుణ్యాహము=మనోజ్ఞమయినదినమును దెలుపుచుచునని భావము. పుణ్యమనఁగా 'పుణ్యో మనోజ్ఞే విహితం తథా సుకృతధర్మయోఃఁ' విశ్వము. అహమనఁగా దినమును.) గురుతరుల్ = పెద్దలనియర్థము.(గొప్ప వృక్షములని భావము.)తోడ్తోఁ =పుణ్యాహవచనముకాఁగానే యనుట.(పక్షులు కలకలధ్వనులు చేయఁగానే యని భావము.) నటత్ పల్లవ .. జలంబు - నటత్ = (చేతిచే ఆడించుటచే) నటించుచున్న, పల్లవ=చిగురుటాకులచేత, ఉదర=కలశములోపలి, నీహార జలంబుఁ =పుణ్యాహవచన సంబంధియగు పన్నీరును, చిల్కఁ = చిలుకరింపఁగా - కలశములో మంత్రపూతజల ముంచుకొని దానివాయివ్యం దున్న మామిడి మొపలగువాని చిగుళ్లనెత్తి యా జల మునఁ దోఁచి యా చిగుళ్లచేఁ బ్రోక్షించుట యిట యనుసంధించునది.(వాయువుచేత నటించుచున్న చివుళ్లచేత తమలోపలనున్న మంచినీరును జిలుకరింపఁగా నని భావము. నీహారమనఁగా పన్నీరును, మంచును.) రథాంగంబు=చక్రవాకము, ద్విజాతిగాన=బ్రాహ్మణజాతిగనుక, ఒంటిమైఁ ఉండఁ = ఒంటిగా నెదురుపడియుండుట, అయుక్తంబు=అనుచితము, అంచునని యర్థము. అప్పట్టునఁ = ఆ లక్ష్మీప్రవేశసమయమందు, కవయై=జోడై, చూపట్టెనని యర్థము. (చక్రవాకము ద్విజాతి పక్షి కావున జన్మద్వయము గలదనియు, ప్రాతఃకాలమున, ఒంటిమైనుండఁ అయుక్తంబంచున్ కవయై-ఒంటరిగానుండుట తగదని పెంటితో జోడుగూడినదై యుండెననియు భావము.)

క్రొత్తగా గృహప్రవేశము సేయునపుడు బ్రాహ్మణులు పుణ్యాహవాచనము దెలుపుచు కలశమందలి మంత్రపూత జలమున మామిడిచిగుళ్లచే తోఁచి ప్రోక్షింతురు. ఒంటి బ్రాహ్మణుఁ డెదురుపడుట అయుక్తమని యిద్దఱుగాని, యంత కెక్కుడుగాని బ్రాహ్మణు లెదురువత్తురు,ఇదియె యిట యనుసంధింపఁబడినది. ఇది లక్ష్మీ గృహప్రవేశ మహోత్సవ సందర్భముగాఁ గవి వర్ణించి నాఁడు. తెల్లవాఱఁగా కొలంకుల తామరలు వికసించి శోభనొందెననియు, పక్షులు కలకలధ్వనులు సేయఁగా నా దిన మింపయి తోఁచెననియు, వేకువగాలికి కొలనితీరమున చెట్లయందలి చిగుళ్లలోన రాత్రి పడియుండిన మంచుబొట్లు తామరలపయి నొలికెననియు, చక్రవాకములు జోడుగూడె ననియుఁ దాత్పర్యము. ప్రాతఃకాలమున గాలిపొలయుట ప్రకటము.

సీ. తరుణులుఁ బతులు వా ♦ తాయనంబుల నల్లఁ, బొలయు వేఁబోకటి ♦ మలయు పవను
నింపారుచోఁకున ♦ నిగురొత్తు చిత్తంబులు. (విరాట. ఆ ఆ. 3౬౬)

చ. తెలతెలవాఱ నొయ్య నరు ♦ దెంచి నిశాతాంతరతాంతతాంతలౌ
చెలువల కింపుగా మెలఁగి ♦ చెక్కులఁగూరిన చూర్ణకుంతలా
వలి సరలంబుగా జడిసి ♦ వాడిన సెజ్జలమీఁది ప్రావిరుల్
దొలఁగఁ బ్రభాతవాయువులు♦తోఁచుఁ బురిం బరిచారికాకృతిన్.(పాండురంగవిజయము)

అలం. శ్లేషానుప్రాణితమగు నుత్ప్రేక్ష.

చ. ఎలమి మనోజలుబ్ధుఁ డొన రి యించిన జక్కవదీము పెంటి పే
రెలుఁగునఁ బిల్చి చూడ్కిఁ గది రి యించి యెదుర్కొని మేను మేను ని
శ్చలగుణ సంగతిఁ బెనఁచి రి చక్రము దామర తెంకిఁ జేర్వఁ ద
త్కలకలశంకఁబోలె విహ రి గంబులు వీడ్కొ గులాయకూటముల్. 132

అ. మనోజలుబ్ధుఁడు=మన్మథుఁడనెడు బోయవాఁడు, ఎలమిన్ = ఉత్సాహముచేత, ఎనయించిన = పొందించిన, జక్కవదీము పెంటి = (దీ మనఁగా నొకజాతి పక్షులను మోహపెట్టెడు కొఱకుఁ దజ్జాతిస్త్రీప్రతీ నుంచి యందులో నురులొడ్డి యుంచెడు భోను పెట్టె.అందున్న పిట్టయె దీము పెంటి.) చక్రవాకియనెడు దీము పెంటి, పేరెలుఁగునన్ పిల్చి=పెద్దయెలుఁగుతోఁబిలిచి, చూడ్కిన్ కదియించి=(అట్లు పిలువఁగా వచ్చునట్టి పోతుపక్షీయందు) దృష్టినిలిపి, ఎదుర్కొని, ఈ మూఁడు చోట్లను ప్రకృతాప్రకృతసాధారణమని తెలియునది. మేను మేను నిశ్చలగుణసంగతిన్ పెనఁచి- మేను మేను=దేహములు రెంటిని, నిశ్చలగుణసంగతిన్ = నిశ్చలత్వమనెడి నిశ్చలసూత్రముయొక్క కూడిక చేత, పెనఁచి=ఒండొంటితో పెనవైచి, ఒండొంటిని గదియఁగాఁ బారవశ్యముచేఁ గలిగిన నిశ్చలత్వమునే యిట నిశ్చలమైన (గట్టి) ప్రాటిచే గట్టుటగాఁ జెప్పినాఁడు. చక్రము = మగజక్క వను, తామరతెంకిన్ =తామరయనెడు నివాసస్థానమును, చేర్వఁగానని యర్థము. (ఈ యర్థమున చక్రమనెడు పదము ద్వితీయకుఁ బ్రథమవచ్చినది గనుక తామరయనెడి పదమునందలి మొదటి తకారమునకు దకారాదేశము వచ్చినది. దామర యనఁగా నురుగట్టిన ప్రాడుగనుక దామరతెంకిఁ జేర్వఁగానే యని యర్థాంతరము. తత్ కలకలశంకఁబోలెన్ = ఆ యురిలోఁబడిన పక్షియొక్క కలకలమనెడు సందేహముచేతవలె, విహగంబులు = పక్షులు, కులాయకూటముల్ ('కులాయో నీడ మస్త్రియామ్' అ.) నివాసస్థానములయిన గూండ్లను, వీడ్కొన్ = విడిచిపెట్టెను.

తెల్లవాఱఁగానే రాత్రి జక్కవపోతునెడఁ బాసియున్న పెంటి యెలుఁగించి పిలిచి యది రాఁగానే చూచి యెదురుకొని తనశరీరము దానిశరీరముతోఁ బెనఁచికొని వాసస్థానమయిన తామరకుఁ బ్రవేశపెట్టెను. పక్షులసమూహములన్నియును నెరకయి గూండ్లువిడిచి పోయెను అని తాత్పర్యము. అలం. శ్లిష్టరూపకానుప్రాణితమైన యుత్ప్రేక్ష.

ఉ. పంచశిలీముఖుండు తుద రి బాణమునన్ జగమెల్ల గెల్చి య
భ్యంచితపుష్పవృష్టి మరు రి దావళి నింపఁగ నిప్పు డల్గు ము
ద్రించినజాడఁ దెల్పె సుద రి తీ మధుపంబు పరిచ్ఛదచ్ఛటా
కంచుకితోత్పలంబు తుద రి కచ్చునఁ జిక్కి యచంచలాకృతిన్. 133

అ. పంచశిలీముఖుండు = అయిదుబాణములుగల మన్మథుఁడు, తుదబాణమునన్ = (అరవిన్ద మశోకంచ చూతంచ నవమల్లికా, నీలోత్పలంచ పంచైతే పంచబాణస్య సాయకాఃʼ అ. అన్నట్లు) నీలోత్పలము (నల్లగలువ) అనెడు కడపటిబాణముచేత. (లేక మన్మథుఁడు అరవిందము మొదలయిన బాణములు నాలుగును ప్రయోగించినపిదపఁ ప్రయోగించు బాణముగాన తుదబాణ మన్నాఁడనియుఁ దెలియునది.) ఇందుల కనురూపముగా—

క. కూ డుడిగించు నశోకము, వాడించును మల్లెవిరి వి ♦ వర్ణతఁజేయుం
జూడఁగఁ జూతము తలఁపుల్, జోడించుం దమ్మి చంపఁ ♦ జూచుం గలువల్.

అనియున్నది. కావునఁ జే సర్వజ్ఞుఁడయిన యమరసింహుఁడు నీ యభిప్రాయమునే మున్నిడి కొని నల్లగలువను దుదను జెప్పినాఁడు. అట్టి నీలోత్పలబాణముచేత, జగములెల్లఁ గెల్చి-(అనఁగా రాత్రియందే తనకు నుద్రేకమును, రాత్రియందె నల్లగలువలకు వికాసమును గనుక నల్లగలువలచేతనే) ప్రపంచమంతయు జయించి, మరుదావళి=('మరుతో పవనామరౌ అ. అన్నట్లు మరుత్తనఁగా వాయువును, దేవతయు.) దేవతాసమూహములని యర్థము. (వాయుసమూహము లని భావము.) అభ్యంచిత పుష్పవృష్టిక్ =మిక్కిలియొప్పుచున్న పువ్వులవానను, నింపఁగఁ =నిండింపఁగా-కురియఁగా ననుట. దేవతలు పువ్వులవాన కురియఁగా నని యర్థము. వాయువులు పువ్వులు రాల్పఁగాననిభావము.ఇప్పుడు= ఈసమయమందు, మధుపంబు = తుమ్మెద, ఉపరి...కచ్చునక్ - ఉపరిచ్ఛదచ్ఛటా = పయినున్న యాకులగుంపులచేత అని కేవల ముత్పలపరము - వస్త్రీసమూహముచేతనని బాణపరమైన యర్థము. కంచుకిత = కప్పఁబడిన, ఉత్పలంబు = నల్లగలువయొక్క, తుదకచ్చునక్ = చివరకేకుల కప్పులో, చిక్కి - అనఁగాఁ గొంతదేహము పయికిఁగనిపించునట్లుగాఁ జివరను జిక్కికొన్నదై, అచంచల ఆకృతిక్ =చలింపని దేహముతోడ, అల్లముద్రించినజాడక్ = నల్లగలువబాణము యొక్క అలుఁగుమీఁద ముద్రవేసినరీతిని, తెలిపెను.

పంచశిలీముఖుఁడని బాణముతైదుగలవాఁడుగాఁ జెప్పుటచే అయిదవదికడపటిబాణమనియు అనఁగా నీలోత్పల మని తెలియుచున్నది. గెలుపునొంది దేవతాపుష్పవర్ష మును బయినిగురిసినపిదప బాణములతోఁ బనియేమి? దానిని గుడ్డలఁజుట్టి ముద్రవేసి మూలవైచుటె కావలయును. తుమ్మెదతుదికచ్చునఁ గదలక చిక్కియుండుటంబట్టియే మొనయలుఁగునందలి నల్లని సికాకు సాటియగుట. తేకులొకటిపైనొకటిగాఁ గప్పియుండుట బాణముపయిచుట్టిన గుడ్డమడత లొకటిపయినొకటి యుండునట్లు. ఛదశబ్దము వస్త్రీపరమయినందులకు 'ఇభేడార్ద్రాజినాచ్ఛచ్ఛదః' అని కాళిదాసు. ఇటకలువ మొగుడుటచే గుత్తముగా గప్పిన తేకులు గట్టిగా చుట్టిన గుడ్డమడఁతలవలెను, మొగుడునపుడు చిక్కికొన్న తేటి లక్కగాను చెప్పఁబడెను. అలం. పరికరాంకురము, శ్లేషానుప్రాణితమగునిదర్శన.

ఉ. తమ్మి పతంగపత్ని తమిఁ గ్రి దాల్చిన పాండురకోరకాండముల్
గ్రమ్మి నిమీలితచ్ఛదప గ్రి రంపరచేఁ బ్రసవా ప్తివేళ రా
నిమ్ముగ వాని నొయ్య విరి గ్రి యించిన హేతుగుణా ప్తిఁ బాంథవ
ర్గమ్ముల నేఁచు తేఁటిపిలు గ్రి కల్ వెడలెక్ సహజాసితచ్ఛవిన్. 184

అ. తమ్మి=తామరతీఁగయనెడు, పతంగపత్ని =(పతంగమనఁగా సూర్యుఁడును, పక్షియును గనుక) పక్షికాంతయని యర్థము. (సూర్యపత్నియని భావము.) తమిక్ = రాత్రియందు, (రజనీ యామినీ తమీ' అ.) తాల్చిన, పాండురకోరక అండముల్ = తెల్లనిమొగ్గలనెడు గ్రుడ్లను, నిమీలిత చ్ఛదపరంపరచేక్ =(ఛదమనఁగా ఆకులును, రెక్కలునుగాన) మొగిడిన యాకుల పరంపరయనెడు ముడుఁగుకొన్న రెక్కల పరంపరచేత, క్రమ్మి = పొదిగి, ప్రసవాప్తివేళ = విరిసి పువ్వులయ్యెడు సమయము అనెడు ప్రసవకాలము, అనఁగా గ్రుడ్డునవియించునట్టికాలము, రాక్ = రాఁగానే, (స్యాదుత్పాతే ఫలే పుష్పే ప్రసవో గర్భమోచనే' అని విశ్వము.) వానిక్, ఆ మొగ్గలననుట. ఆ గ్రుడ్లని భావము. ఇమ్ముగక్ = లెస్సగా, ఒయ్యక్ = క్రమముగా, విరియించినక్ = వికసింపఁజేయఁగా యని తామరతీఁగపరముగా నర్థము. ముక్కుతోఁబొడిచి గ్రుడ్డునవియింపఁగానని

పక్షికాంత పరముగా నర్థము. ఉభయత్రఅభేదాధ్యవసాయము. హేతుగుణఆప్తిక్ = హేతువయిన రాత్రియొక్క- గుణప్రాప్తిచేత, పాంథ... తేఁటిపిలుకల్ = విరహిసమూహమును బాధించు తుమ్మెద లనెడు పిల్లలు, సహజ అసితచ్ఛవిక్ =స్వభావసిద్ధమయిన నల్లని కాంతితోడ, వెడలెక్ = బయలు దేఱెను.

'కారణగుణా హి కార్యగుణా నారభన్తే' అను న్యాయముచేత కారణమగు రాత్రియందుఁ బెట్టిన కోరకాండములవలనఁ గార్యములగు తేటిపిలుకలగుచున్నవి. కారణమగు రాత్రియొక్కగుణ ములగు పాంథబాధకత్వమును, అసితచ్ఛవియు కార్యములయిన తేఁటిపిలుకలయందును జూపట్టెనని యెఱుంగునది. పక్షికాంత తెల్లనిగ్రుడ్లను ఱెక్కలచేఁ బొదివి తగినకాలమున ముక్కుతోఁబొడిచి యవియించి పిల్లలను వెడలించుట నిట యనుసంధించినాఁడు. ఇట ముకుళించియుండిన తామరలు వికసించుటయు, వానియందుఁ జిక్కుకొనియుండిన తేంట్లు వెడలుటయుఁ దెలియునది. అలం. శ్లిష్ట రూపకమును, ఉత్ప్రేక్షయును.

చ. సమయమహర్షి బోధగుణ శాలి మహోదయభూమభృద్వ్రతం
సమునకుఁ బ్రాగ్వధూటియెడఁ జక్రహితుండు నశేషదేవతా
శమ నగు సూనునిం దలఁచి సాంధ్యమహోమయహోమవహ్ని దీ
ప్తముగ నొనర్చెఁ దారచరు భక్తశతాహుతిపూర్వకంబుగాన్. 135

అ. బోధగుణశాలి= మేలుకొనుటయనెడి జ్ఞానగుణముచేత ఒప్పుచున్నవాఁడయిన, సమయ మహర్షి = ప్రాతఃకాలమనెడి ఋషీశ్వరుఁడు, మహోదయభూమిభృత్ వ్రతంసమునకుక్ =గొప్పది యగు ('ఉదయస్తు పుమాన్ పూర్వపర్వతే చ సమున్నతౌ' మేదిని.) ఉదయపర్వతశ్రేష్ఠము అనెడు ('భూభృదూర్ధ్వమిధరే నృపే'అ.) మిక్కిలి యభ్యుదయముగల రాజశ్రేష్ఠునకు,ప్రాగ్వధూటియెడక్ = తూర్పుదిక్కనెడు ధర్మపత్నియందు, చక్రహితుండుక్ = చక్రవాకహితుఁడును, (రాష్ట్రీహితుఁడు ననియు,) అశేషదేవతాంశమును = సమస్తదేవతాత్మకుఁడు, (ఆదిత్యహృదయమున సూర్యుఁడు సమస్తదేవతాత్మకుఁడగుట-'ఏష బ్రహ్మా చ విష్ణుశ్చ శివః స్కందః ప్రజాపతిః,మహేంద్రో ధనదః కాలో యమస్సోమో హ్యపాంపతిః' (రామా. యుద్ధ.) అని చెప్పఁబడియున్నది.) (రాజుపరముగా అష్టదిక్పాలకాంశములని యర్థము-'అష్టాభిర్లోకపాలానాం మాత్రాభిర్నిర్మితో నృపః' అని రాజష్ట దిక్పాలకాంశుఁడనుట ప్రసిద్ధము.) అగు, సూనునిక్ (సూనుః పుత్రేఽనుజే రవౌ' విశ్వము.) కుమారు ననుట.(సూర్యుని అనియు.) తలఁచి=సంకల్పించి, ఇక్కడ నభేదాధ్యవసాయము. సాంధ్యమహో మయహోమవహ్నిక్ =తొలుసంజయనెడు హోమాగ్నిని, తారచరు...గాక్ - తార=నక్షత్రము లనెడు, చరుభక్త=హవ్యములయిన పక్వాన్నములయొక్క, శతఆహుతి=నూఱు వేల్చుటలు, పూర్వ కంబుగాక్ =ముందు గలుగునట్లుగా - నక్షత్రములనెడు హవ్యాన్నపు మెతుకులను వందలకొలఁదిని మున్న వేల్చి యని యర్థము. [నక్షత్రములను తెల్లని యన్నపు మెతుకులుగా రూపించుట—

మరునకొసంగ...సితోడుభక్తముక్.

హరిహాయదిఙ్ముఖస్థలమునం బలిచల్లి వటాంకముక్ వసూ
త్కరభరితంబు నై వెలుఁగఁ గాంచి సుధానిధి నెత్తె నత్తటిన్.

అని మనుచరిత్రము. దీప్తముగనొనర్చెక్ = ప్రకాశమగునట్లుగాఁజేసెను.

భక్తమనఁగా 'భిస్సాస్త్రీభక్తమస్థ్నోఽన్నమ్' అని అమరుఁడు. మేలుకొనుట యనెడు పరి జ్ఞానముచేత నొప్పుచున్న ప్రాతఃకాలమనెడు ఋషీశ్వరుఁడు మహత్తయిన యుదయాచలేంద్ర

మనెడు మహాభ్యుదయముగల రాజశ్రేష్ఠునకుఁ బ్రాగ్దిశయనెడు ధర్మపత్నియందుఁ జక్రవాకహితుఁడును సమస్తదేవతాత్మకుఁడును నయిన సూర్యుఁడనెడు రాష్ట్రహితుఁడును నష్టదిక్పాలకాంశమును నయిన కుమారుఁడు గలుగునట్లుగా సంకల్పించి సంధ్యారాగమనెడు హోమాగ్నిని నక్షత్రములనెడు హవ్యాన్నశతములను ముందుగా వ్రేల్చి ప్రకాశించునట్లు చేసెను - అనఁగా పుత్రకామేష్టి చేసెనని తాత్పర్యము.

సంజకెంజాయలోఁ దోఁగియున్న చుక్కలను హోమాగ్నిలో వేల్చు నన్నపు మెతుకులుగాఁ గవి రూపించినాఁడు. దీనినే పెద్దన 'స్ఫురదరుణప్రభాపథికశోణితసిక్తసితోడుథక్తముక్' యని విరహులరక్తముతోఁగూడిన యన్నపుమెతుకులుగా రూపించినాఁడు. నక్షత్రములను అన్నము వలె వేల్చుటంజెప్పుటచే అగ్నియందుఁ జల్లఁబడిన యన్నపుమెతుకులవలె చుక్కలు చెల్లచెదరై యుండుట అనఁగాఁ జుక్కలు చాలవఱకు దాఱుట వ్యంజితము. తెల్లవాఱఁగా తూర్పుదిక్కున నుదయపర్వతమందుఁ గొన్నిచుక్కలు చెల్లచెదరుగాఁ జూపట్టఁగాఁ దొలుసంజ మిక్కిలి మెఱయుచు సూర్యోదయ ముపస్థితమగుట సూచించుచుండెనని ఫలితార్థము. అలం. శ్లిష్టరూపకము.

మ. కుముదాధారవిహారముల్ కమలకన్యోఁజాల కంభోజగే
హము మూయం దెఱపింతు వేగ నని వాకై మాలోకముఁ మాటి యా
సమయోపేంద్రుఁడు దక్షిణాక్షిఁ దెఱచెఁ గై సంజాతరాగానుబం
ధముతో నా విధుఁ డేఁగెఁ బ్రొద్దు పొడిచెఁ గై బంధూకబంధుచ్ఛవిన్. 136

అ. కమల=లక్ష్మీదేవి, కుముదాధారవిహారముల్=(కుశబ్దము 'గోత్రాకుః పృథివీ పృథ్వీ' అ. అని భూమికి చెల్లునుగాన తనసవతియైన) భూదేవియొక్క ప్రీతికి నూఁతయైన - అనఁగా ప్రీతి ప్రేరితములయిన విహారములని యర్థము. (కుముదములనఁగా కలువలును గనుకఁ గలువల కాధారము లయిన విహారములని భావము.) కన్యోఁజాలక=చూడనోపక - చూచియోర్వఁజాలక యనుట. అంభోజ గేహముమూయఁగ=తామర యింటివాఁకిటిని మూసికొనఁగానేయని యర్థము. చూపోపనివారు తక్కిన వారల పెంపుసొంపుతోడి విహారమును జూడలేక యింటితలుపుమూసికొనుట వాడుక.(రాత్రియందుఁ దామరలు ముకుళించుచున్నవని భావము.) వేగఁ దెఱపింతునని=శీఘ్రముగా తెఱచునట్లు చేయుదు నని యర్థము. (వేగఁ=తెల్లవాఱఁగానే, తెఱపింతునని=విరియఁజేయుదునని భావము.) ఆ సమయ ఉపేంద్రుఁడు = ప్రాతఃకాలసమయమనెడు మహావిష్ణువు, వామ+ఆలోకముఁ = ఎడమకన్నును, మాటి = మూసి, సంజాతరాగానుబంధముతోఁ = పుట్టిన యెడతెగని యనురాగముతో, దక్షిణాక్షిఁ = కుడికన్నును, తెఱచెఁ నాఁ = తెఱచినాఁడో యన్నట్లుగా, విధుఁడు=చంద్రుఁడు, ఏఁగెఁ =పోయెను, క్రుంకెననుట. బంధూకబంధు+ఛవిఁ =మంకెనపూవునకు చుట్టమయిన(అనఁగా ఎఱ్ఱని)కాంతితో, ప్రొద్దుపొడిచెఁ =సూర్యుఁడుదయించెను.అలం. శ్లేషానుప్రాణితమైనయుత్ప్రేక్ష.

సవతి పెంపుసొంపుగ మగనితోఁ దిరుగుచుండుట చూడనోపక స్త్రీ యిల్లు మూసికొనుట ప్రకటము. విష్ణువునకు చంద్రుఁడు ఎడమకన్ను, సూర్యుఁడు కుడికన్ను. ఎడమకన్ను మూసెననఁగా చంద్రుఁడు క్రుంకెను. కుడికన్ను తెఱచెననఁగా సూర్యుఁడుదయించునట్లు చేసెను. ఎందులకు? తన యిల్లాలయిన లక్ష్మియింటిని తెఱపించుటకు-అనఁగా సూర్యునికిరణపు సోఁకుచే తామరను వికసింపఁ

జేయుటకని భావము. అనురాగము అరుణమని కవిసమయము. మంకెనపూవువంటి కాంతితో నుదయ సూర్యుఁడు చూపట్టుటచే అనురాగముతోడ అనఁగా తద్వ్యంజకమయిన యరుణవర్ణముతోఁ గుడికన్ను దెఱచె నన్నాఁడు. దృష్టికి ననురాగయుక్తత్వము—

'కాకతిక్ష్మాపతేర్దృష్టి రనురాగతరంగితా, లగ్నా కల్హారమాలేవ వధ్వా స్తుంగకుచద్వయే.'

అని ప్రతాపరుద్రీయము. చంద్రుఁ డస్తమించెను. సూర్యుఁ డెఱ్ఱని బింబముతో నుదయించెను. తామరలు వికసించెనని తాత్పర్యము.

శా. ఓ చామీకరచారుగాత్రి నిను గో త్రో త్తంసమ్ము వేఁడి నే
డా చేదిక్షితిపాలశేఖరునితో నీ హ త్తింపఁగ వచ్చు త
త్ప్రాచీభ ర్తకుఁ బట్టుపట్టుగొడుగై నీ భానుండు దోఁపం బ్రభా
వీచుల్ తద్గతరత్నగుచ్ఛముల తీ నీ విం బొల్చెఁ బ్రాంతంబునన్. 137

అ. ఓ చామీకరచారుగాత్రి = ('चामीकरं जातरूपं महारजतकाञ्चने'. అ.) బంగారపు కణికవలె సొగసయిన దేహముగలదానా - గిరికా, నినున్ గోత్రోత్తంసమ్ము వేఁడి = నిన్నిచ్చునట్లు పర్వతశ్రేష్ఠుఁడయిన కోలాహలుని యాచించి, (ఇట వేఁడుధాతువు ద్వికర్మకము.) నేఁడు, ఆ చేది...నితోన్ = చేదిదేశపు రాజోత్తముఁడయిన యా వసురాజుతో, హత్తింపఁగాన్ = నిన్నుఁగూర్చుటకై, వచ్చు=వచ్చుచున్న, తత్ప్రాచీ భ ర్తకున్ = తూర్పుదిక్కునకు నాథుఁడయిన యింద్రునకు. [కన్నె నడుగ వచ్చువారు సభార్యులై వచ్చుట గలదు. కాన ప్రాచీభ ర్త యనుట. కాదేని ప్రాచియందు సూర్యుఁడు పట్టుగొడుగు పట్టినట్లు తోఁచుటచే ప్రాచీభ ర్తయనుట సాభిప్రాయము.] పట్టు=పట్టినట్టి, పట్టుగొడుగై=ఎఱ్ఱపట్టు గొడుగో యన్నట్లుగా, భానుండు=సూర్యుఁడు, తోఁపన్=కనఁబడఁగా, ప్రభావీచుల్=కాంతుల యలలు - అలలవలె చాఁగివచ్చుచున్న యెఱ్ఱని కాంతులు, ప్రాంతంబునన్=దాపున, తద్గతరత్నగుచ్ఛముల తీవిన్ = ఆ సూర్యుఁడనెడు గొడుగునంటియున్న కెంపుమణుల గుత్తులవలెనే, పొల్చెన్ = ప్రకాశించెను.

'నినున్ గోత్రోత్తంసమ్ము వేఁడి'-ఇట వేఁడుధాతువు ద్వికర్మకము. ప్రాచీభ ర్తగావుననే యింద్రునకుఁ బ్రాచియందు సూర్యుఁడను గొడుగు పట్టుట. 'రత్న' - రత్నములు సామాన్యముగా వ్యవహరించునపు డరుణములుగా గ్రహించునది. ఎఱ్ఱపట్టుగొడుగు సూర్యుఁడు. దానికి వ్రేలఁగట్టిన కెంపుల జాలరులు ప్రభావీచులని తెలియునది. నిన్నిచ్చునట్లు వేఁడుట 'గోత్రోత్తంసమ్ము' అని ఉత్తంసశబ్దముచే నాయిక యాభిజాత్యము స్ఫురితము. చేదిక్షితిపాలశేఖరుఁడని శేఖరశబ్దముచే నాయిక యత్యనురూపము పరప్రాప్తిరూపమయిన సౌభాగ్యము ధ్వనితము. ప్రాచీభ ర్తకు-ప్రాచి తనమగనికిఁ బట్టు పట్టుగొడుగువలె సూర్యుఁడున్నాఁడనుట. అలం. రూపకమునకు, ఉపమకు సంకరము.

క. అని విన్నవించుటయుఁ గ్రొ, న్ననపానుపు డిగి ప్రసన్న నీ నలినానన దా
ననఘదినాననకృత్యము, లొనరించి గురున్ భజించి నీ యుండెం బ్రీతిన్. 138

అ. విన్నవించుటయున్ = చెలికత్తె విజ్ఞాపనముచేయఁగా, క్రొన్ననపానుపు = పూలసెజ్జ, ప్రసన్ననలినానన=కలఁకదేఱిన తామరవంటి మొగముగలది, తాను=ఆ గిరిక, అనఘ...కృత్యములు - అనఘ=నిర్దుష్టములయిన, దినానన = అహర్ముఖమందలి-ప్రాతఃకాలమందలి, కృత్యములు=కరణీయములు, గురున్ = తండ్రియైన కోలాహలుని.

ఆశ్వాసాంతము

మ. అధరీభూతజయంతకంతుకుసుమా కారాకార ! రాకారజ
న్యధికోత్తేజితరాజబింబరుచిధా కారాధార ! రాధారమ
ణ్యధినాథాంఘ్రిసరోరుహద్వితయసే కావాచార ! వాచారమా
మధురాశేషవిశేషభూషితసుధీ కమందార ! మందారతా ! 139

అ. అధరీ...కార - అధరీభూత = క్రిందుపఱుపఁబడిన, జయంత=జయంతుఁడు, కంతు=మన్మథుఁడునుగల, సుకుమార=మెత్తని, ఆకార=రూపముగలవాఁడా, రాకా...ధార-రాకారజనీ=పున్నమరాత్రిచేత,అధిక=మిక్కిలిగా, ఉత్తేజిత=ప్రకాశింపఁజేయఁబడిన, రాజబింబ=చంద్రబింబముయొక్క, రుచిధారా=కాంతిప్రవాహములవంటి లావణ్యధారలకు, ఆధార=ఆస్పదమయినవాఁడా-అనఁగా చంద్రబింబమునందలి లావణ్యమువంటి లావణ్యము గలవాఁడా యనుట. రాధారమణీ = రాధికాకాంతయొక్క, అధినాథ=ప్రాణనాథుఁడయిన కృష్ణునియొక్క, అంఘ్రి...సేవా=అడుగుదామరల జంటను కొలుచుటయే, ఆచార=ఆచరణముగాఁగలవాఁడా, వాచా...మందార - వాచారమా=పచోలక్ష్మియొక్క, మధుర=ఇంపయిన, అశేషవిశేష=సమస్త విశేషములచేత, భూషిత = అలంకృతులయిన, సుధీ=విద్వాంసులకు, మందార=కల్పవృక్షమైనవాఁడా - అనఁగా వారి వాంఛితార్థముల నిచ్చువాఁడాయనుట. మందారతా - మంద=అలసులందు, అరతా = ఆసక్తిలేనివాఁడా! అని కృతిపతి సంబోధనము.

క. అబ్రాశిధీర ధీరచి, తబ్రాహ్మీధవవివేక కతరుణచరణభా
గిబ్రామశరణ సకలక, కుబ్రామాభరణకరణ కగుణసంభరణా. 140

అ. అబ్రాశి ధీర=జలరాశివలె-అనఁగా సముద్రునివలె, ధీర=లోనఁకనివాఁడా-గంభీరుఁడా యనుట. ధీ...వివేక - ధీ=స్వబుద్ధిచేత, రచిత=చేయఁబడిన, బ్రాహ్మీధవ=సరస్వతి పెనిమిటియైన బ్రహ్మయొక్క, వివేక=యుక్తాయుక్త పరిజ్ఞానము గలవాఁడా-అనఁగా వివేకమందు బ్రహ్మసమానుఁడా యనుట. తరుణచరణ...శరణ - తరుణచరణభాక్=మృదువులయిన యడుగులను బొందిన-నీయడుగులకుఁ బ్రణతుఁడయిన, ఇబ్రామ=ఇభరామ్ అను తురకరాజునకు, శరణ = రక్షకుఁడయినవాఁడా, సకల...భరణా - సకల=సమస్తమయిన, కకుబ్రామా=దిక్కాంతలకు, ఆభరణకరణ = అలంకారములను జేయునట్టి, గుణ=గుణములను, సంభరణ = లెస్సఁగా భరించినవాఁడా - ఇతని సుగుణములు దిక్కులందెల్ల సొంపుగా వెలుంగుచున్నవనుట. 'దిశస్తు కకుభఃకాష్ఠాఃఅ.

మాలినీ. పరిచితకరహాటీ కప్రాప్తకర్పూరవీటీ
విరుతకటకలాటీ కవిశ్రుతస్వర్ణశాటీ
స్థిరవిజయకిరీటీ కతిమ్మమాగర్భపేటీ
వరమణినిభధాటీ కవల్గుధారాటఘోటీ. 141

అ. పరి...వీటీ - పరిచిత=పరిచితురాలయిన, కరహాటీ = కరహాటదేశస్త్రీచేత, ప్రాప్త = పొందఁబడిన, కర్పూరవీటీ=కపురపువీడెముగలవాఁడా, విరుతకటకలాటీ - విరుతకటక=ఝణఝుణ

యని మెరయుచున్న కడియములుగలిగిన, లాటీ = లాటదేశస్త్రీచేత, విశ్రుత = తెలియఁబడిన, స్వర్ణకాటీ=దాని బంగరు పైఁటవలువగలవాఁడా, స్థిరవిజయకిరీటీ=నిలుకడయైన గెలుపునందు అర్జునుఁడయినవాఁడా, తిమ్మనామగర్భచేటీ=తిమ్మాంబయొక్క గర్భమనెడు పెట్టెకు, వరమణినిభ = మేలిమాణిక్యమువంటివాఁడా, ధాటీ...ధారాటఘూటీ- ధాటీ = దాడియందు, వల్గు = సుందరమయిన, ధారా=ఆశ్వగతి పంచకము చేత, అట=సంచరించునవియు నగు, ఘూటీ=గుజ్జములుగలవాఁడా-లేక, ధారాట=ధారాటదేశసంభవములయిన, (ఇది 'ధార్వాడ్' అనఁబడును.) ఘూటీ = ఆఁడుగుజ్జములు గలవాఁడా - అనఁగా మాదువాను గుజ్జములు గలవాఁడా యనుట. ధారాశబ్దము దేశవిశేషవాచకముగా—'బాహ్లికపారసీకశకధారాటఘూట్టాణముల్' (ఆముక్తమాల్యద).

గద్యము

ఇది శ్రీరామచంద్రచరణారవిందవందనపవననందనప్రసాదసామాసాదిత
సంస్కృతాంధ్రభాషాసామ్రాజ్యసర్వంకష చతుర్విధకవితా
నిర్వాహక సాహిత్యరసపోషణ రామరాజభూషణ
ప్రణీతంబయిన వసుచరిత్రంబను
మహాప్రబంధంబునందుఁ
జతుర్థాశ్వాసము

వసుచరిత్రము

సవ్యాఖ్యానము

పంచమాశ్వాసము

సదృశవేంగళాంబా
భాసురలాక్షాంఘ్రికంఖ ఫ పద్మశుభాంక
ప్రాసాదకేళీరసిక సు
ధీసన్నుతగుణనికాయ ఫ తిరుమలరాయా. 1

అ. శ్రీ...రసిక - శ్రీసదృశ=లక్ష్మీసమానురాలయిన, వేంగళాంబా = వెంగళమ్మయొక్క, భాసుర=ప్రకాశించుచున్న, లాక్షా = లత్తుక చేత, రంజిత = రంజింపఁబడిన - రంగువేయఁబడిన, అంఘ్రి=పాదములందలి, శంఖపద్మ=శంఖములను పద్మములను సూచించు, శుభాంక = శుభచిహ్నములుగల-అనఁగా నెఱ్ఱనిశంఖములు పద్మములుంబోని ప్రుగ్గులచేత-అనఁగా ప్రుగ్గులచేత నలంకృతములయినట్లున్న, ప్రాసాద=మేడయందలి, కేళీ = క్రీడయందు, రసిక = రసికుఁడయినవాఁడా. ఇట వస్తువుచేత నలంకారధ్వని. (ఈవిధమునఁ బెద్దన)—

'తిరుమలదేవీచరణో, దరలాక్షాకల్పకల్పి ♦ తస్థలకమల
స్ఫురదిందీవరబంధుర, హరివాయమణివలయకూట ♦ హార్మ్యవిహారి.'

అని కృష్ణరాయలకుఁ జెప్పినాఁడు.) సుధీసన్నుతగుణనికాయ = విద్వాంసులచేత పొగడఁబడిన సుగుణసమూహముగలవాఁడా, తిరుమలరాయా=తిరుమలదేవరాయా. ఆశ్వాసాదిసంబోధనము.

తే. అవధరింపుము శౌనకా ఫ ద్యఖిల సన్ము, నీంద్రులకు రౌమహర్షణి ఫ యిట్టులనియె
నాత్మకన్యోపలాలనాఫ యత్తహృదయుఁ,డై హిమాహార్యసుతుఁడున్న ఫ యవసరమున.

అ. అవధరింపుము=చిత్తగింపుము, శౌనక ఆది అఖిల సన్మునీంద్రులకున్=శౌనకుఁడు మొదలయిన సమస్త మునిశ్రేష్ఠులకు, రౌమహర్షణి = రోమహర్షణు పుత్రుఁడయిన సూతుఁడు, హిమ+అహార్యసుతుఁడు=హిమవంతుని కొమారుఁడయిన కోలాహలుఁడు, ఆత్మీ...యుఁడై - ఆత్మకన్యా=తనకూఁతురయిన గిరికయొక్క, ఉపలాలన=బుజ్జగించుటయందు, ఆయత్త = అధీనమయిన, హృదయుఁడై=మనస్సుగలవాఁడై, తనకూఁతును బుజ్జగించుట మిక్కిలి యాసక్తి గలిగి యనుట. మీఁది కన్వయము.

సీ. తొలుదొల్తఁ బారిజా | తలతాంతమాలికా, పవనంబు ఘుమ్మునఁ | బరిమళించె
నావెన్క నాకాండి | కాభ్రగర్జార్భటి, బుభుదుందుభుల్లు | భుల్లుభులుమనియె
నాపిమ్మట వియచ్చ | రీపాణివల్లకీ, గుంభస్వరంబులు | ఘుమ్మురనియె
నాపిదప నఖండ | మై దండిమై నొక్క, దివ్యతేజము ధి | గద్ధిగ వెలింగెఁ

తే. జదల నొకకొంత సేపున | కిది విమాన, పంక్తియనియును వీరు ది | క్పాలురనియు
మునులనియు లేఖభామిను | లనియు నవనిఁ, గలజనులకద్భుతంబుగాఁ | గాననయ్యె.

అ. తొలుదొల్తన్ = ముందుముందుగా, పారి...పవనంబు = పారిజాత పూదండలగాలి, ఆకాండికా...ర్భటిన్ -ఆకాండిక=ఆకస్మికమయిన, అభ్ర=మేఘములయొక్క, గర్జా+ఆర్భటిన్ = ఉఱుముల యార్భటమువంటి యార్భటముచేత, బుభుదుందుభులు = దేవతలదుందుభులు, వియచ్చరీ...స్వరంబులు - వియచ్చరీ=దేవతాస్త్రీలయొక్క, పాణి=చేతులందలి, వల్లకీ = వీణలవలన, గుంభ=కల్పితములయిన, స్వరంబులు=షడ్జపంచమాదిధ్వనులు, అఖండమై=అవిచ్ఛిన్నమై - మిక్కిలి నిండుకొన్నదై యనుట. దండిమైన్ =బలమగునట్లుగా, ఒక, దివ్యతేజము = దివ్యమయిన కాంతి, చదలన్ =ఆకాశమందు, లేఖభామినులనియు=వీరు దేవతాస్త్రీలనియును, అవనిన్ =భూమియందు, అద్భుతంబుగాన్ =ఆశ్చర్యమగునట్లుగా.

మొదట పారిజాతపు పువ్వులవాసన, పిదప దేవదుందుభులధ్వని, పిమ్మట అప్సరల వీణారవము, అవ్వల మేలి వెలుతురు, పిదప విమానములును, దిక్పాలురును, దేవతాస్త్రీలును అని ఇంద్రాగమనసూచకమైన బలంగము తెలియునది.

క. హరిముఖహరిదీశానులు, హరిహయసామజవిమాన | హరిహరిణాక్షీ
హరిముఖముఖులును దోఁపఁగ, హరిహరి యంబరము చిత్ర | మై విలసిల్లెన్. 4

అ. హరిముఖ=ఇంద్రుఁడు మొదలయిన, హరిత్+ఈశానులు=దిక్పాలురును, హరిహయ... ముఖులును - హరిహయసామజ = ఇంద్రుని యేనుఁగయిన ఐరావతమును, విమాన = విమానమును, హరి=గుఱ్ఱమును - ఉచ్చైశ్శ్రవమును, హరిణాక్షీ=అప్సరఃస్త్రీలును, హరిముఖ = అశ్వముఖులయిన గంధర్వులును, ముఖులు=మొదలయినవారును, హరిహరి-ఇది యాశ్చర్యపూర్వకమయిన హరిస్మరణ. అంబరము=ఆకాశము, చిత్రమై=చిత్తరువు వ్రాయఁబడిన దానివలె, విలసిల్లెను. హరిశబ్దమునకు - 'హరిర్వాతార్కచంద్రేంద్రయమోపేంద్రమరీచిషు, సింహాశ్వకపిభేకాహిశుకలోకాంతరేషు చ' అని విశ్వము.

మ. ప్రబలాకారముతోఁ గిరీశశిరముం | బ్రాపింపఁ బెన్దాఁగనాఁ
గ బెడంగయ్యె జనాపవాద మిది యు | క్తం బౌనె నాకంచుఁ దా
నబలాకారముఁ బూని చయ్యన గిరీ | శావాప్తికిన్ వచ్చెన
వ్వివుధేంద్రాపగ పద్మపాదపదవీ | విన్యస్తభృంగాళియై. 5

అ. అవ్వివుధేంద్రాపగ = ఆ దేవనది-ఆకాశగంగ, ప్రబలాకారముతోన్ = ప్రబలమయిన రూపముతోడ, గిరీశశిరముం బ్రాపింపన్ =కైలాసపతియైన శివునియొక్క తలపై నెక్కినందున, పెద్దాఁగనాఁగన్ =పెద్ద గయ్యాళి యనునట్లుగా, జనవాదము=నింద, బెడంగయ్యెన్ =అతిశయించెను, ఇది=ఈ జననింద, యుక్తంబె నాకున్ అంచున్ =నాకుఁ దగునాయని, తాను, అబలాకారమున్

పూని=ప్రబలముకాని యల్పాకారమును వహించి, చయ్యనక్, గిరీశావాప్తికిక్=గిరీశునిఁ జెందుటకు, వచ్చెనని యర్థము. అబలాకారము = స్త్రీరూపమును దాల్చి, పర్వతశ్రేష్ఠుఁడయిన కోలాహలునిఁ జేరవచ్చెనని భావము. ఎట్లువచ్చె ననఁగా, పద్మపాద...భృంగాక్షియై=పద్మములవంటి పాదముల యందు ఉంపఁబడిన తుమ్మెదలవంటి నేత్రములు గలదై యని స్త్రీపరమయిన యర్థము. పాదముల వంటి పద్మములం దుంపఁబడిన కన్నులవంటి తుమ్మెదలుగలదై యని యాకాశగంగాపరమైన యర్థము.

ప్రబలాకారమున గిరీశశిరమును ప్రాపించుటచే జాఁగయని నింద. దాని నుడుపుటకై అబలాకారములతో గిరీశప్రాప్తికి వచ్చినదనుట. జెడంగు శబ్ద మిచట నతిశయపరముగా గ్రహించునది. గంగయు కోలాహలునికడకు వచ్చెనని తాత్పర్యము. అలం. ఉత్ప్రేక్ష.

సీ. తవిలి యర్ధపులాయి నితమున జోడనఁజూపు, నోజ జేజేరాచ నితేజి డిగియెఁ
దులకించు మొనవ్రేలఁ నితలవంచుకొన్న వ,న్నియమీఱ వేల్పుక నిన్నియలుడిగిరి
కరఘూతపతదబ్జ నిఘటఁ గొమ్మకొనఁ జిమ్మ, తమిదోనెడొగ్గి చౌ నిదంతి డిగియె
రేచకాభ్యాస సం నిసూచకాత్మీయచా, తురిఁజేసి బాసవా నిల్దొరలు డిగిరి

తే. గిరిగరుచ్చేదిముఖ వియ నిచ్చరుల యుచిత, గమనకథనకటాక్షరేనిఖాగుణముల
వెంబడిన దివ్యరథకదంనిబంబు డిగియె, వసుధ నుద్ధ్రివులై యెల్లనివారుఁ జూడ.

అ. తవిలి=అంటి, అర్ధపులాయితమునక్ = మండలగతి విశేషమందు, జోడనక్ చూపు నోజక్ =ధౌరితకగతి కనఁబఱచునట్లుగా - అనఁగా కావాదిరిగినట్లుగా, జేజేరాచతేజి = ఇంద్రుని గుఱ్ఱము - ఉచ్చైశ్శ్రవము, క్రిందికి దిగెను. అలం. ఉత్ప్రేక్ష.

తులకించు మొనవ్రేలక్ =తలతలమనుచున్న కాలి బొటన వ్రేలియందు, తలవంచుకొన్న వన్నియ=తలవంచికొనియున్న డంబు, మీఱక్ =అతిశయింపఁగా-తలవంచుకొన్న తీరు నిద్దమయిన కాలిబొటనవ్రేలియందుఁ బ్రతిబింబించుచుండఁగా వేల్పుకన్నియలు అప్సరసలు దిగిరి. మొనవ్రేలికై తలవంచుకొనుట స్త్రీలకు స్వాభావికమైన చేష్టావిశేషము.

కర...ఘటక్ - కర=తొండముచేత, ధూత=చిమ్మంబడి, పతత్ =పడుచున్న, అబ్దఘట = మబ్బులగుంపును, కొమ్మకొనక్ =దంతపు మొనచే, చిమ్మితమిక్ =క్రుమ్మిచిమ్మివైచు తమకముచేత, చౌదంతి=చతుర్దంత దంతావళము, దోనెడొగ్గి = క్రిందికి మోఁకరించుకొని, దిగెను. ఏనుఁగులకు కాలఁదాఁచి పడినదానిని మోఁకరించుకొని కొమ్మలఁ గ్రుమ్ముట స్వాభావికము. పడుచున్న మేఘమును జిమ్మటంబట్టియు, చిమ్మటకయిన 'తమిం' బట్టియు అవతరణలాఘవమును, త్వరాతిశయమును వ్యంజితములు. అలం. ఉత్ప్రేక్ష.

రేచకా...జేసి - రేచక+అభ్యాస=ప్రాణవాయువును అధోముఖము సేయుటయందలి అలవాటును, సూచక=తెలుపు,ఆత్మీయచాతురిఁజేసి=తమ చాతుర్యమువలన, బాసవాల్దొరలు=వాక్కులే కత్తులుగాఁగల - అనఁగా మాటలచేతనే కత్తిచేయు పనిచేయు, మునులు దిగిరి = మునులు మిక్కిలి నేరుపుతో దిగిరి. ఆనేరుపు వారికి రేచకాభ్యాసమును సూచించె ననుట. రేచకము నభ్యసించుచుఁ జతురముగా దిగిరనుట.

గిరి...వెంబడిన - గిరిగరుత్ చ్ఛేది=కొండలనెక్కలు ద్రుంచు దేవేంద్రుఁడు, ముఖ = మొదలయిన, వియచ్చరుల=దేవతలయొక్క, ఉచితగమన=తగినపోకను, కథన=చెప్పినట్టి - తెలుపునట్టి యనుట. కటాక్షరేఖా=ప్రేగంటిచూపుల బంతులనెడు, గుణముల = త్రాళ్లయొక్క, వెంబడిన =

వెంటనే, దివ్యరథ కదంబంబు=దివ్యవిమానముల సమూహము, దిగెను. వసుధ=భూమియందు, ఎల్ల వారును, ఉద్దీప్తులై =మెడయెత్తినవారయి, చూడ = చూచుచుండగా - పయిని చెప్పబడిన వన్నియు దిగెనని సంబంధము.

దివ్యరథములు, దేవతలు పలానినడగా పోవలయునని నిగిడిన కడగంటిచూపులచే సైగ చేయగా ఆచూపులచాలు వెంటనే-అనగా ఆ చూపులు నిగిడినవంకనే,వానితోబాటిగనే గమ్య స్థానమును జేరుననుట. చూపులు నిగిడినవంకకు నవి చేరునంత వడిగానే రథములును జేరుననుట. ఎట్లు? అవి 'దివ్య'ములుగాన-లేక వానికిబూన్చిన యశ్వములు దివ్యములగుటం జేసియేని. మఱియు నెట్లు? 'గుణములక' త్రాడుకట్టి యొకదాని నీడువగా నవి యిటునటు తప్పిదాటిచనక యాడ్చిన దారినే చక్కనూటిగా వచ్చునట్లు, చూపులు నిగిడ్చినదారినే చక్కనూటిగా చను ననుట. ఆ నూటిగా త్రాళ్లుగట్టి యాడ్చినంత బుజువుగాను,దప్పి దొలంగుట లేకయునుండెనని యాశయము.

ఇట నయ్యయ్యది స్వస్వభావాభ్యాసానుగుణముగా దిగిన వ్యాపారములను తత్తదుచిత చేష్టారూపములుగా వర్ణించుట తెలియునది.

మ. సకలామర్త్య భటాళికిఁ భటుల నా కై చొదంతికిఁ దంతి దే
జికిఁ దేజిఁ మణిబింబదంభమునఁ దా కై ల్చెంగాక పైవచ్చు వ
జ్రికి గట్టిమియు నల్కఁడయ్యె వసుధా కై త్రీభృన్నఖాగ్రంబువేఁ
తకు బిట్టోర్చిన గట్టు దా వెఱచునే కై దంభోళిభృత్కేళికిన్. 7

అ. గట్టు=కోలాహలుఁడు, సకల అమర్త్యభట ఆళికిన్ = సకలమైన దేవతలబంట్ల సమూహమునకు, భటులన్ =బంట్లను - ఇంద్రునిబంట్లకు మాఱుగా బంట్లనుట. ఆ చొదంతికిన్ దంతి= ఆ తెల్లయేనుఁగునకు ప్రతిగా నట్టి యేనుఁగును, తేజికిన్ తేజిన్ =ఆ యుచ్చైశ్శ్రవమను గుఱ్ఱమునకు ప్రతిగా నటువంటి గుఱ్ఱమును, మణిబింబదంభమునన్ =తనయందలి మణులయందుఁ బ్రతిఫలించిన వాని ప్రతిబింబములనెడు మిషచేత, తాల్చెంగాక=ధరించెనేకాని - అనఁగా కోలాహలుఁ డింద్రునిఁ బ్రతిగా వెనుదీయక భటాదిసన్నాహమును ప్రతిఘటించియే తీవినాఁడు కాని, పైవచ్చు వజ్రికిన్ =తనపయి దండెత్తివచ్చుచున్న యింద్రునకని యర్థము. (తనపయిభాగమున వచ్చుచున్న యింద్రునకని భావము.)'వజ్రికి'ననుట యిట సాభిప్రాయము. వజ్రాయుధమేకదా పర్వతపక్షచ్ఛేదదక్షము. అట్టిది పూనివచ్చుచున్ననుగాని, ఏమియున్ అలఁకఁడయ్యె=ఎంతమాత్రము జడిసినవాఁడు కాఁడు. ఇంద్రునికి జడిసినవాఁడేని పలాయితుఁడగునే కాని నిలిచి యతనికి మాఱుగా భటాదులను సమకట్టునాయునుట. ఇట్టి స్థైర్యమునకు హేతు వేమనఁగా, వసు... వేఁతకున్ =వసురాజు కాలిగోటి మొనవలని దెబ్బకు, బిట్టు=మిక్కిలియు, ఓర్చినగట్టు=సహించిన కోలాహలుఁడు, దంభోళిభృత్ కేళికిన్ =వజ్రాయుధమును ధరించిన యింద్రుని యాటలకు, వెఱచునే=వెఱవఁడనుట.

వసురాజు కాలిగోటి కడిందిదెబ్బకు నోర్చినవాఁడు, ఇంద్రుఁడు వజ్రము పయిఁబడి వైచినను సరకుసేయఁడనఁగా నిక నతఁడు వేడుకకు దానిని తెచ్చినపుడు వెఱచునా యని యాశయము. వసురాజు గోటిమొన వజ్రమునకంటె కఠిన మనుట వ్యంజితము. వజ్రపుపోటుకే వెఱవఁడు, ఇక దాని యాటకు వెఱచునా యనుట. తాను నగముల యింద్రుఁడుగాన యా దేవతల యింద్రునికి సాటిగా నెదురుచన్నాఁడనుట. అలం. అపహ్నవము.

చ. అమరసమాగమావిలమృ గౌఘవిలంఘనదీర్ణధాతుచూ
ర్ణము బహువర్ణరత్నశిఖ గ్రరద్యుతితో నపు డభ్రమార్గముం
గమిచె నగేంద్రుఁ డింద్రశుభ గ్రకార్యసమాగతి కిచ్చమెచ్చి త
త్సముచితచాపచంచదుప గ్రధారుఁడై యెదురేఁగుకైవడిన్. 8

అ. నగేంద్రుఁడు=(ఈపదమందలి యింద్రశబ్ద మింద్రునితో సమానకక్షను దెలుపుచున్నది.) పర్వతశ్రేష్ఠుఁడయిన కోలాహలుఁడు, ఇంద్రశుభకార్యసమాగతికిన్ = ఇంద్రునియొక్క శుభకార్యమునుగూర్చి వచ్చుటకు, ఇచ్చన్ మెచ్చి, తత్...ధరుఁడై = ఆయింద్రునికిఁ దగిన మణిచాపమునెడు ప్రకాశించుచున్న కానుకను ధరించినవాఁడై, ఎదురేఁగుకైవడిన్ = ఎదురుగాఁ బోయినాఁడో యన్నట్లుగా, అమర...చూర్ణము - అమర = దేవతలయొక్క, సమాగమ=రాకనుగుఱించి, ఆవిల= కలఁగిన, మృగ ఓఘ = మృగసమూహములయొక్క, విలంఘన = దాఁటులచేత, దీర్ణ = పగుల్చఁబడిన - అనఁగా నలిఁగిన, ధాతు = గైరికాదిధాతువులయొక్క, చూర్ణము = దుమ్ము, బహువర్ణ రత్నశిఖరద్యుతితో = పెక్కువర్ణముల రత్నములు గల శిఖరములయొక్క కాంతితో - శిఖరములందలి పెక్కురంగుల రత్నముల పలువన్నెల కాంతులతోడ ననుట. అభ్రమార్గమున్ =ఆకాశమార్గమును - లేక అభ్రమనఁగా ('అభ్రం మేఘః' అ.) మేఘమును గనుక మేఘమార్గమయిన యాకాశమును, కమిచెన్ = ఆక్రమించెను. (అభ్రం నభస్సున్వర్గవలాహకేషు' విశ్వము.)

గైరికాది ధాతుచూర్ణపటలము కోలాహలుఁడు. బహువర్ణరత్నశిఖరద్యుతి మణిచాపము. ఆపటలము ఆద్యుతితోడ పయికిఁబోవుట కోలాహలుఁడు మణిచాపమును గానుకగొని యెదురుపోవుటగా నుత్ప్రేక్షించినాఁడు.

ధాతుచూర్ణము ఆకాశమునకు దట్టముగా నెగయించుటకు మృగముల 'ఓఘములు' కావలయును. అవియు నూరక పరుగెత్తినఁ గాదు 'విలంఘన' ములు చేసిన నలిఁగి అంతధూళిరేఁగును. ఆ చూర్ణమును జూడఁగా కోలాహలుఁడని తోఁచుట అంతటిబాహుళ్యమును ఔన్నత్యమును బట్టి. ఆ ధూళితోఁగూడ శిఖరముపయి రత్నములకాంతులును పయికి నెగయుటకు ఆ రత్నముల ప్రభాతిశయమును, ఆశిఖరముల ఔన్నత్యమును వ్యంజితములు. పలురంగుల రత్నములు చెప్పుట పలురంగుల మణిచాపము సిద్ధించుటకు. చాపము మణిమయమైనదిగాఁ గొనుట ఇంద్రునికి సముచితమయిన యుపదకై. ఇంద్రుఁడు మణిచాప (ఇంద్రధనుర్) ధరుఁడుగదా.

సీ. సరసపర్జన్యసం గ్రజ్ఞాధురంధరుఁడు రా, నాటెఁ గాంతారఘో గ్రరానలార్చి
శతకోటిదీప్తి దీ గ్రపితకరుం డరుదేరఁ, దరలె గువాంతర గ్రధ్వాంతరాజి
సకలజగన్నియా గ్రమకుఁడు చెంగట నిల్వ, వదలె జంతుజజాతి గ్రవైరవిహృతి
సతతసర్వర్తు సే గ్రవితుఁడు చెంతకుఁజేరఁ, జనియెఁ గేకిపికాది గ్రసమయముద్ర

తే. యమరపతి జంగమస్థావ గ్రరాభివాద, నీయచరణాంబుజుండు స గ్రన్నిధియొనర్ప
ధరణిధరరాజమునఁ గల్గు గ్రతరులతాప, రంపరలు మించె బహుఫల గ్రప్రసవవృష్టి.

అ. సరస...ధరుఁడు =(పర్జన్యుడనఁగా 'పర్జన్యో మేఘశబ్దేఽపి ధ్వనదంబుదశక్రయోఃవి. అన్నట్లు ఇంద్రుఁడును, మేఘుఁడును గాన) రసికుఁడైన పర్జన్యనామము ధరించిన యింద్రుఁడని యర్థము. [రసము (జలము) తోఁగూడిన మేఘుఁడని యర్థాంతరము.] రాన్ =రాఁగానే, కాంతార ఘోరానలార్చి = వనమందలి పెట్టిదమయిన యగ్గిమంట - కారుచిచ్చుమంట, ఆటెను.

శతకోటి=(శతకోటి స్స్వరు శ్శంబో దంభోళి రశనిర్ద్వయోఃʼ అ.)వజ్రాయుధముయొక్క, దీప్తి=కాంతిచేత, దీపిత=ప్రకాశితమగు, కరుఁడు=హస్తముగలవాఁడు-ఇంద్రుఁడు, అరుదేరఁ=రాఁగానేయని యర్థము. శతకోటి = నూఱుకోట్లు-లెక్కలేనివి అనుట. దీప్తి = కాంతులచేత, దీపిత = ప్రకాశమానములయినవియు అగు, కరుఁడు=కిరణములుగల సూర్యుఁడు రాఁగానే యని యర్థాంతరము. గుహాంతరధ్వాంతరాజి = గుహలయందలి చీఁకట్లగుంపు, తరలెఁ=వెడలిపోయెను.

సకలజగన్నియామకుఁడు=మూఁడులోకములకును నియంతయైన యింద్రుఁడనియర్థము. సమస్త లోకములకు నియంతయైన యీశ్వరుఁడని యర్థాంతరము. జంతుజ...విహ్వాతి-జంతుజ = జంతువుల వలనఁ బుట్టెడు - అనఁగా మృగపక్షిప్రభృతులకుఁ గలిగియుండు, జాతి = జన్మసిద్ధమయిన, వైర=పగయొక్క, విహ్వాతి = సాఁగుబడి, వదలెను. సర్వేశ్వరుని నియమములేక ప్రాణులకు పరస్పరము స్నేహవైరములు గలుగవు. అట్టి యతని సన్నిధిని జాతివైరములు గలుగవయ్యె ననుట.

సతతసర్వఋతుసేవితుఁడు = ఎప్పుడును సమస్తమయిన ఋత్వధిదేవతచేత కొలువఁబడు నింద్రుఁడని యర్థము. చెంతకుఁ చేరఁ, కేకిపికాదిసమయముద్ర=నెమిళ్లు కోయిలలు మొదలయిన వాని వాఙ్నియమముయొక్క యేర్పాటు, చనియెఁ=పోయెను. అనఁగా నెమిళ్లు వర్షర్తువందును, కోకిలములు వసంతర్తువందును గూయిడునను నియమమువదలి యవియు ధ్వనులుచేసెనని తాత్పర్యము.

జంగమ...జుండు=చరాచరభూతములచేత నమస్కరింపఁదగినయడుగుఁదామరలుగల, అమరపతి=ఇంద్రుఁడు, సన్నిధియొనర్పఁ, ధరణిధరరాజమునఁ=ఆ పర్వతశ్రేష్ఠమందు, కల, తరులతాపరంపరలు, బహుఫలప్రసవపృష్టి=మిక్కుటమయిన పండ్లయు, పువ్వులయు కురియుటచేత, మించెను.

ఇట 'సరస...ధురంధరుఁడు' మొదలయిన యింద్రునివిశేషణములందు ఘోరానల మార్చుట మొదలగు కార్యముల కుపయుక్తములయిన మేఘాదిపరములగు నర్థాంతరములు నిబంధించియుండుట తెలియునది. అలం. కావ్యలింగము శ్లేషానుప్రాణితము.

మ. పతయాళుప్రబలప్రపాతఝురముల్ పాద్యంబుగాఁ దిర్యగా
యతమందారతరుప్రసూనఘటనం బర్చావిధానంబుగా
నతదివ్యోపలకూటదర్శనము నా నారత్నపూజాసమా
గతిగా నింద్రున కన్నగేంద్రుఁడు నతుల్ గావించె నత్యున్నతిన్. 10

ఆ. అన్నగేంద్రుఁడు=ఆ పర్వతశ్రేష్ఠుఁడు - కోలాహలుఁడు, పతయాళుప్రబలప్రపాతఝుర ముల్ - పతయాళు=పడుచున్న, ప్రబల=బలిష్ఠములయిన, ప్రపాత=('ప్రపాతస్తు తటో భృగుఃʼఅ.) తటములందలి, ఝురముల్=ప్రవాహములు, పాద్యంబుగాఁ = పాదములం దర్పించునట్టి జలములు గాఁగాను, తిర్యక్ = అడ్డముగా, ఆయత=విస్తరించియున్న, మందారతరు = మందారములను దేవవృక్షములయొక్క, ప్రసూన = పువ్వులయొక్క, ఘటనంబు = ఒడఁగూర్చుట- ఆ కొండయం దడ్డముగా నిగిడియున్న మందారవృక్షముల చాలు పువ్వులుదాల్చుటయనుట.అర్చావిధానంబుగాఁ = పూజసేయుటగాను-పువ్వులర్పించుట పూజావిధానము.నత=వసురాజు పాదవతిచేవంగిన,దివ్యఉపల కూట=దివ్యములయిన ('ఉపలఃప్రస్తరేమణౌʼ విశ్వము) మణులుగల శిఖరములయొక్క,దర్శనము= లోఁకువ, నానారత్నపూజాసమాగతిగాఁ = పలువిధముల రత్నము లర్పించురూపమయిన పూజా విధిగాఁగాఁన్లు, ఇంద్రునకుఁ; అత్యున్నతిఁ = మిక్కిలి ఔన్నత్యముచేత నని యర్థము- మిక్కిలి వైభవముచేత నని భావము. నతుల్ గావించెఁ = ప్రణామములు చేసెను.

ప్రపాతరుూరములు పతయాళువులుగావునవే పాద్యములయ్యెను. మందారతరువులు తిర్య గాయతము లనుట కడుపున కడ్డముగాఁ బట్టిన పూలపుట్టికం బోలుటకు. అట్లున్నయవి పువ్వుల రాల్చుట, పూజకుఁడు కడుపున కడ్డముగాఁ బట్టిన పూలపుట్టికనుండి పువ్వులురాల్చినట్లు. కూటములు నతములగుట దానియందలి నానామణులచే నానారత్నపూజ గావించినట్లుండుటకు. ప్రబలప్రపాత రుూరములు, ఆయతమందారతరువులు, దివ్యోపలకూటములు ఇవి యన్నియు కోలాహలుని 'అత్యున్నతి' తెలుపునవి. ఇంతటియున్నతి వెలయించుచునే ప్రణతుఁడయినాఁడని వైభవముయొక్కయు, ఆచారములయొక్కయు ధౌరంధర్యము. మిక్కిలియున్నతుఁడయి ప్రణతుఁడెట్లని విరోధము. మిక్కిలి విభవాతిశయముతోఁగూడినవాఁ డనుటచే తత్పరిహారము.

తే. వెండియున గేంద్రతనయుండు శ వేఁడివేల్పు,మున్నుగావేఁడివేల్పులశమునులకెరఁగి
గంగ నలరించి క్రమమెసఁశగంగఁగ్రతుభు,గంగనలనందఱ మృదూక్తిశనాదరించి.

అ. నగేంద్రతనయుండు=హిమవంతుని కొడుకు-కోలాహలుఁడు, క్రమము ఎసఁగంగక = వరుసవడి యొప్పునట్లుగా, వేఁడివేల్పు మున్నుగాక =అగ్నిదేవుఁడు మొదలుగా, వేల్పులక =దేవతలను, వేఁడి, మునులకుక, ఎఱఁగి=క్రొక్కి, గంగను, అలరించి = సంతోషింపఁజేసి, క్రతుభుక అంగనలక =దేవతా స్త్రీలను, మృదూక్తిక =మెత్తనిమాటలచేత, ఆదరించి. మీఁదికన్వయము.

ఉ. నాకులదైవతంబు లల శ నాకులభూషణ మీలతాంగి మే
నాకులభూధరేంద్రుల య శ నాకులనిర్మలభాగ్యరాశి మై
నాకుల ముద్దుకూఁతురు పి శ నాకులకోడ లటంచుఁ దెల్పి నా
నాకులపాలికల్ వ్రేగడ శ నాకుల క్రొక్కఁగఁ బంపె బాలికన్. 12

అ. ఈ లతాంగి, నాకులదైవతంబు=నాకులమునకు దేవతయైనది, లలనాకులభూషణము = స్త్రీసమూహమున కలంకారమైనది, మేనాకుల భూధరేంద్రుల=మేనకాదేవియొక్కయు కులపర్వత శ్రేష్ఠుఁడయిన హిమవంతునియొక్కయు, అనాకుల నిర్మలభాగ్యరాశి=కలఁత నొందనిదియు కల్మషము లేనిదియు నగు భాగ్యములప్రోవు-వారి భాగ్యములకు ఫలమయినదనుట. మైనాకుల ముద్దు కూఁతురు=మాయన్నగారైన మైనాకపర్వతులయొక్క గారాబుకూఁతురు, పినాకులకోడలు=పినాక మనెడు విల్లుగల శివునకు మేనగోడలు,'మైనాకుల''పినాకుల'అనుచోఁ బూజ్యార్థమున బహువచనము. 'స్యాత్పూజ్యత్వవివక్షాయాం మహతాం బహుతా మతా.' అధర్వణకారిక. నానాకులపాలికల్ = సకలకులస్త్రీలను,('కులస్త్రీ కులపాలికా' అ.) కన్నియక =కూఁతును-గిరికను, నాకులక =దేవతలను, క్రొక్కింగక పంపెను. క్రొక్కుధాతువు 'నాకులక' అనికర్మముతో నన్వయించుటచే నిట సకర్మకముగా నున్నది. కోలాహలుఁడును, పార్వతియును దోఁబుట్టువులు గనుక కోలాహలుని కూఁతురు పార్వతికిని తన్మూలమున శివునికిని మేనగోడలని తెలియునది.

క. గురుననుమతి గురుకుచభృతి, సరి నవనతిఁ గాంచి నిలుచు శ శైలజ గనఁగా
సురల యనిమేషభావము, హరి బహులోచనతయం గృ శ తార్థతఁజెందెన్. 13

అ. గురు ననుమతిక =తండ్రియగు కోలాహలుని యాజ్ఞ చేత, గురుకుచభృతిక =గొప్పలలిత చన్నులబరువు చేత, సరిక =సరిగా, అవనతిక =నమ్రత్వమును, - వంగియుండుటలోని దేవతల యొక్క, శైలజక =గిరికను, కనఁగాక =చూడఁగా చూడఁగా, సురల యనిమేషభావమున దేవతల యొక్క పాటులేమియును, హరి బహులోచనతయక =ఇంద్రుని యొక్క కన్నుల యొక్క తార్థతఁజెందెను.

NARLA MEMORIAL LIBRARY V.R.NARLA D.P.R.I. Acc. No.

గిరిక చక్కఁదనమును దేవతలు మెప్పవాల్పక చూచి రనియును, నింద్రుఁడు వేయిగన్నుల జూచె ననియు భావము. గిరిక సౌందర్యము నిరతిశయము నత్యద్భుతము నయినది గనుక నెడనెడ మెప్పవ్రాల్చి చూచు చూపు చాలదు - ఎడతెగక మెప్పవాల్పకయె చూచి తెలియవలయును. అందును రెండు గన్నులు చాలదు. వేయి గన్నులచేత నట్లుచూచినచే సరియగు ననియు భావము. అందుల కుపయుక్తమయిన మెప్పపాటులేమి గలిగియుండుట దేవతల కపుడే సార్థకత్వమొందిన దనియు, నింద్రుని వేగన్నుల కనురూపమయిన సౌందర్యదర్శనము గలుగుటచే నపుడే యవియు సార్థకములయ్యె ననియును భావము.

సి. తలయె త్తదయ్యెఁ గే కి వలజడస్థితి రంభ, జళుకుఁజూపులఁ జూడ కి సాగె హరిణి
కుందుకుందునఁ జెంది కి కొదఁ దెల్పె శశిరేఖ, పలపలనై వెల్ల కి వాఱెఁ దార
యుచితకార్య వివేక కి ముడిగె మదాలస, మానె నుద్ధతభాష కి మంజుఘోష
మఱవక పూనె మై కి మఱువు పరూథిని, చెయ్వొలన్నియుఁ దక్కెఁ కి జిత్రరేఖ
తే. తాపడియెసానుమతిసాంద్రకీతాపమునఁ గ,రంగె హేమాభిధాన నిష్కర్జరలతాంగు
లిట్లు దనుఁజూచి సిగ్గుపా కి టెనయ వినయ,వినతయైయున్న నగరాజకీతనయఁ జేరి.

అ. రంభ=రంభయను నప్సరసయని యర్థము. (అరఁటిచెట్టని యర్థాంతరము.) కేవలజడ స్థితి=కేవల మందభావముచేత, తలయె త్తదయ్యెను. వంచినతల యె త్తదయ్యెనని యర్థము.అరఁటి చెట్టు కేవలజడ (అనఁగా జల) స్థితిచేత అగ్రభాగము వంచుకొని యుండెననియును. లడలకళే దము. హరిణి=హరిణియును నది, (లేడియును,) జళుకుచూపుల కి చూడసాగెను = ఎదిరించిచూడఁ జాలని-అనఁగా పిఱుదీయు-చూపులనుజూచె ననుట.(లేడి సహజములయిన బెళుకుఁజూపులఁజూచెనని యును.) శశిరేఖ=శశిరేఖయను నప్సరస-చంద్రరేఖయు,కుందుకుందున కి చెంది కొదఁ దెల్పెను= కృశించు దుఃఖమును బొంది లోపమును జూపెనని యర్థము. చంద్రరేఖ మిక్కిలియు క్షీణత్వమును పొంది తక్కువగుటను దెలిపె ననియును. తార=(తారయనఁగా అచ్చర-నక్షత్రమును) తారయను నచ్చర, పలపలనై వెల్ల వాఱెను=డిల్లపడి వెలవెలపోయెను. నక్షత్రము పలుచఁబాటి కాంతిహీన మయ్యెననియును.

మదాలస=ఒకయప్సరసయు-మద్యపానపు మత్తుచేత ప్రాలుమాలిక గలదియు, ఉచితకార్య వివేకము ఉడిగెను=(మదాలసయను నప్సరస - తనచక్కఁదనమం దోడుటచేత చిత్తభ్రమముచేత) అర్హాకృత్యములందలి వివేకమును విడిచిపెట్టెనని యర్థము. మద్యపాన మదముచే ప్రాలుమాలిక గలది వివేకముచెడి అకార్యము లాచరించెననియు, మంజుఘోష = ఒకయప్సరసయు - ఇంపయిన కంఠస్వరముగలదియు, ఉద్ధతభాషమానెను = దిట్టమయిన మాటలు నుడిగెను - అనఁగా మాటలు హీనస్వరమయ్యెననుట.ఇంపయిన కంఠస్వరముగలది పరుషములయిన భాషణములు మానెననియును.

పరూథిని=ఒక యప్సరసయు-సేనయును, మఱవక మైమఱువు పూనెను = (మఱువుఅనఁగా పయి ముసుకును,కవచమును.)పరూథినియను నప్సరస పయిముసుకు సేమఱక తాల్చె నని యర్థము. సేన కవచము సేమఱక తాల్చెననియు. చిత్రరేఖ=ఒక యప్సరసయు,చిత్తరువును. చెయ్వొలన్నియుఁ దక్కెఁ కి=చిత్రరేఖయును నప్సరస చేష్టలు మానెనని యర్థము - చిత్తరువు నిశ్చలత్వమును వహించె ననియును.

సానుమతి-ఒకయచ్చరయు, సానువులు (అనఁగా కొండచఱియలు) గలదియు. తాపడియెను= సానుమతియను నచ్చర రాయిడిపడెనని యరము - సానువులుగలది రాయి - పాషాణము - అయ్యె

ననియును, హేమాభిధాన=హేమయను పేరుగల యప్సరసయు బంగారును, సాంద్రతాపమునన్ కరంగెను=హేమ యను నచ్చర గాఢతాపము చేత నీరయిపోయెను-బంగారు గాఢాగ్నిసంతాపము చేత కరగెననియును, నిర్జరలతాంగులు=దేవతాస్త్రీలు, ఇట్లు, తన్నున్=తన్ను - గిరికను, చూచి, సిగ్గుపాటు, ఎనయన్=పొందుచుండగా, వినయవినతయై=అడుకువ చేతదలపంచుకొన్నదై, ఉన్న, నగరాజు తనయను=గిరికాదేవిని, చేరి. మూడికన్వయము.

గిరిక నిరుపమాన సౌందర్యాతిశయమునకు రంభాద్యప్సరసలు సిగ్గుపాటునుబొంది తలయెత్తుము మొదలయిన వ్యాపారములను, అరటిమొదలగువాని స్వాభావిక చేష్టలగు అగ్రభాగము వంచుకొనుట మొదలయినవిగా శ్లేషముచేత సమర్థించుట తెలియునది.

ఉ. మన్నన నీశమౌళిమణి కై మండనయై శుచివృత్తి జల్లగా
మన్న నదీలలామ గరి కై మన్ ననబోడిని గౌగిలించి యో
యన్నవపట్టి నిన్ గనిన కై యన్ను వసుంధర సింధుజాతిలో
వన్నియకెక్కి నీవు గలు కై వన్ నియతోన్నతిం గాంచెం దండ్రియున్. 15

అ. మన్ననన్=ఆదరముచేత-గారవముచేత, ఈశమౌళిమణిమండనయై = (ఈశుండనగా పెనిమిటియును, శివుడును.) పెనిమిటికి ఔదల మణిభూషణముపలె శిరసావహింపం దగినదై యని యర్థము. శివుని శిరసునకు ముత్తెపుదండపలె నున్నదని భావము. శుచివృత్తిన్=పరిశుద్ధమయిన నడవడిచేత, చల్లగా మన్న=హాయిగా బ్రతికిన. (పావనమయిన వృత్తిగలదై శైత్యప్రకృతియగు అని భావము.) నదీలలామ=నదులలో భూషణమయిన యాకాశగంగ, గరిమన్=గౌరవముచేత, ననబోడిని=గిరికను, గౌగిలించి, ఓ అన్నవపట్టి=ఓచిన్నవిడ్డా, నిన్, కనిన, అన్ను=కన్నట్టిపడుతి, వసుంధరన్=భూమియందు, సింధుజాతిలోన్=నదీజాతిలో, వన్నియకెక్కును = ప్రసిద్ధికెక్కును. నీవు, కలువన్=కలుగగా, ['అనాద్యంబయి యుద్వికృతంబయిన గకారంబునకు పకారంబగు' బా. వ్యా. దీనిచేత 'పాయక యొమ్మునం దవడుఁ బాముల (ఆదిపర్వము), 'వినుము నరేంద్ర విప్రుఁడలివెన్' (శాంతిపర్వము) ఇత్యాదులు ప్రయుక్తములని తెలియునది.] తండ్రియున్=నీతండ్రి కోలాహలుఁడును, నియత+ఉన్నతిన్=ప్రమాణమయిన ఔన్నత్యమును, కాంచెనని యర్థము. (పర్వతము గనుక ఉన్నతమయినదని భావము.)

ఇట 'మన్నన...లలామ' యని అత్యంతము పాతివ్రత్యమహత్వముగలదిగాఁ జెప్పుట తత్పూర్వయుక్తాశీర్వాద మక్షరతః సిద్ధించుటకని తెలియునది. ఇట తల్లిపక్షము తండ్రిపక్షమని యుభయపక్షముల యుత్కృష్టమాభిజాత్యాదులు వర్ణితములు. ఇంక నుత్తమభర్తృప్రాప్తియే కొఱంత; ఇదియే మూడిపద్యమున గలుగునట్లు వివరణ.

మ. చరణాగ్రానమితాచలేశ్వరునిఁగా కై సన్మార్గసంచారిఁగా
స్థిరకల్యాణసమాఖ్యుఁగా హరికృపన్ కై శీఘ్రుంబ చేపట్టి యో
గిరికన్యా యరలేక నీ వతఁడు నే కై కీభావముం జెందుమా
గిరికన్యామణికన్న ధన్యవయి య కై ఖ్యానుమోదంబునన్. 16

అ. ఓ గిరికన్యా=గిరికాదేవీ, చరణాగ్ర...నిఁగాన్ - చరణాగ్ర=పాదములయొక్క అగ్రభాగమందు-అడుగులముందనుట, ఆనమిత=నమ్రములుగాఁ జేయఁబడిన, అచలా+ఈశ్వరునిఁగాన్ = (భూ ర్భూమి రచలా' అ.) భూమీశ్వరులుగలవానినిగాను అని యర్థము. (కాలియొనచేత లెస్సగా

వంపఁబడిన, అచల+ఈశ్వరునిఁగాఁ =పర్వతశ్రేష్ఠుఁడయిన కోలాహలుఁడు గలవానినిఁగా నని యర్థాంతరము.) సన్మార్గసంచారిఁగాఁ =సజ్జనమార్గ ప్రవర్తకునిఁగానని యర్థము. (సత్ = అనఁగా నక్షత్రము. సన్మార్గమనఁగా నక్షత్రమార్గమయిన యాకాశముగనుక ఇంద్రదత్తవిమానముచే ఆకాశ మార్గమున సంచరించువానినిగానని యర్థాంతరము.) స్థిరకల్యాణసమాఖ్యుఁగాఁ - స్థిర = శాశ్వత మయిన, కల్యాణ=శుభమును, సమాఖ్యుఁ కాఁ =కీర్తియును గలవానినిగానని యర్థము.(యశఃకీర్తి స్సమాఖ్యాచ.)(కల్యాణమనఁగా బంగారును,సమాఖ్యయనఁగా పేరునుగనుక, కల్యాణసమాఖ్యయైన వసువను పేరునుగలవానినిగానని యర్థాంతరము.) హరికృపఁ = శ్రీవిష్ణువు ననుగ్రహముచేత ననుట-ఇంద్రునికృపచేతననియు, శీఘ్రంబ, చేపట్టి=చెట్టఁబట్టి, అఱలేక=భేదములేక యనియర్థము. (అఱ యనఁగా సగముగాన అర్ధశరీరత్వములేక యని యర్థాంతరము. 'గిరికన్యా' యను సంబోధనముచే పార్వతివలె ప్రకృతనాయికయు గిరికన్యయయ్యు ఆదేవివలె అఱలేనిదిగాన యామెకంటె ధన్యు రాలని వ్యంజితము.) గిరికన్యామణికన్నఁ =హిమవంతుని కూఁతురయిన పార్వతికంటెను, ధన్య వయి, అక్షీణ+అనుమోదంబునఁ =సంపూర్ణమయిన సంతోషముచేత, నీవును, అతఁడును, ఏకీ భావము=ఏకత్వమునని యర్థము - అన్యోన్యతనని యర్థాంతరము. చెందుమా.

పార్వతియు గిరికన్య, నీవును గిరికన్య. ఇంతమాత్రకు నిరువురు సాటియే. అయినను పార్వ తియు శివుఁడును అఱగలిగి యేకీభావమును జెందినారు. నీవును నీపతియును అరలేక ఏకీభావమును జొందుదురుగాత. ఈ విషయమున నీవు పార్వతికన్న ధన్యురాల వగుదువని యాశయము. ఏకీ భావము పార్వతీ పరమేశ్వరులకు దేహముచేతననియు,నీకును నీపతికిని మనస్సుచేతననియు 'అఱలేక' యనుటచే వ్యంజితము. 'ఈశ...నదీలలామ' యన్న మహాపతివ్రతాతిలకము గనుక గంగ.సామాన్య ప్రతిపత్తితోఁ జెప్పిన 'చరణాగ్రానమితాచలేశ్వర'త్వాది లక్షణములు వసురాజునందు నన్వ యించుట తెలియునది. వరశ్రేష్ఠునిగూర్చి సామాన్యముగాఁ జెప్పినమాట వసురాజుపరముగా నను టయు గంగ సత్యవచస్కతను ద్యోటించుచున్నది. మహాపతివ్రత పలుకు తెలియకచెప్పినను బొల్లునా! అలం. వ్యతిరేకము.

క. అని యనిమిషనది పలికిన, విని వినియతహృదయుఁడగుచు నీ వినయమునఁ బునఃపునరవనతి సలిపి సురేం, ద్రున కవనిధరేంద్రుఁ డిట్లు నీనుఁ గృతాంజలియై. 17

అ. అని, అనిమిషనది=గంగ, విని, వినియతహృదయుఁడు=నియమముతోఁ గూడిన మనస్సు గలవాఁడు, అగుచు, అవనిధరేంద్రుఁడు=కోలాహలుఁడు, సురేంద్రునకు, పునఃపునఃఅవనతి సలిపి = మరల మరల ప్రొక్కి.

మ. ఘనముల్ వాహనముల్ వదాన్యమణి యీ నీ కల్పంబు కల్పాగముల్ వనముల్ వేలుపుగిడ్డి దొడ్డిపసి దే నీ వా నీకుఁ బాదార్ఘ్యమి త్తునొ రత్నాంజలి యిత్తునో యలరుఁ బ్రత్తుల్ దివ్యసద్వస్తు లి త్తునొ యీ వేమిట మెత్తు వేమి దగ ని నీ త్తుక భక్తపుంజప్రియా. 18

అ. దేవా! భక్తపుంజప్రియా=భక్తసమూహమున కిష్టుఁడవయినవాఁడా, ఘనముల్ =(సమ స్తములయిన జంతువులకు జలప్రదానము చేయు) మేఘములు, వాహనముల్ =నీయొక్కడు గుఱ్ఱములు, వదాన్యమణి=సకలవస్తువుల నిచ్చు చింతామణి, ఆకల్పంబు = నీసొమ్ము. కల్పాగముల్ = (కోరిన కోర్కెలు నొసంగు) కల్పవృక్షములు, వనముల్ =నీ యుద్యానవనములు, వేలుపుగిడ్డి = కామధేనువు,

దొడ్డిపసి = దొడ్డిలోనియావు, నీకున్ = (ఇట్టి సర్వవస్తుప్రదాతలయిన మేఘాదులే సొమ్మాగాఁగల) నీకు, పాదార్ఘ్యమిత్తునో = పాద్యమని యిత్తునా, రత్నాంజలి యిత్తునో = రత్నముల దోసిలియని యిత్తునా, అలరు+ఎత్తుల్ = పూదండలను, దివ్యసద్వస్తులు = దివ్యములయిన మేలివస్తువులను, ఇత్తునో, అని క్రమాలంకారము. ఏమిటన్ = దేనిచేత, ఈవు = నీవు, మెత్తువు - నీవు మెచ్చునది యేదియులేదనుట. ఏమి తగన్ ఇత్తున్ = ఏవస్తువును నీకుఁదగునట్లుగా ఇత్తును - నీవు మెచ్చునట్లు నీకోఁటి కియ్యఁదగినట్టి వస్తువిచ్చుట కేదియుఁ లేదేయనుట - లేక నేను నీకీఁదగు వస్తువులన్నియు నీయధీనములు గనుక .నేదియును నీకుఁ దగినట్లుగా నీఁజాలననుట.

జలము పాద్యమునకై యిత్తునన్న జలప్రదాతయగు మేఘములే నీవాహనములు. రత్నంపు దోసిలి యర్పింతునన్న చింతారత్నమే నీసొమ్ము. పూదండ లిత్తునన్న కల్పవృక్షములు నీతోఁటలోనివి. మటి యే కామితమయిన గొప్పవస్తు విత్తునన్న కామధేనువు నీ దొడ్డియావు. ఇందేది యిచ్చినను నన్నియు నీయధీనములే గనుక నీకు మెచ్చుగాదు. నీ వొకవేళ దయచేత మెచ్చినను నీకుఁదగినదియుఁ గాదు. అయినను మాభక్తినిబట్టి నీవు దీనిని పరిగ్రహింపవలయును. ఏలన భక్తపుంజ ప్రియుఁడవు గదే. ఘనములనఁగా గొప్పలనియు వదాన్యమణి దాతృశ్రేష్ఠమనియు నర్థములు స్ఫురించెడిని. అలం. పరికరము, పరిశేషము.

సీ. మహనీయ యోగస న్నహసాధకుండనై, యనఘాపగాంబుగా హానముగనుట
వసురాడఖర్వతీ వ్రతరాంఘ్రిసవాఁడనై, గాఢసంతాపాగ్ని వ్రగాఁగుచుంట
బహుదూరగతభూరి పక్షగౌరవుఁడనై, పరమనిశ్చలవృత్తి బాదుకొనుట
యనవాప్త గురుబాంధ వనిబంధనుండై, గిరికాననరసైక పరత మనుట

తే. యిది మదీయాపదానంబు కృప నపార,తరతపోరచనంబుగాఁ దలఁచి నన్నుఁ
గావవచ్చితొయహహావెంకగలికిఁ దోడు,వేల్పులనుమాటనిజముగావిబుధవర్య.

అ. మహ...కుండనై - మహనీయ = గొప్పదియగు, యోగ = కూడికలయొక్క - సంభోగములయొక్క, సన్నహ = పూనికిని, సాధకుండనై = సాధించినవాఁడనై, అనఘ అపగా అంబు గాహనమున్ = నిష్కల్మషమయిన (శుక్తిమతీ) నది జలములందలి ప్రవేశమును కనుటను-అనఁగా సంభోగముకొఱకు శుక్తిమతీ ప్రాప్తిఁగనుట యని యర్థము. గొప్పదియగు అష్టాంగయోగ ప్రయత్నమును సాధించువాఁడనై పుణ్యనదీస్నానము సేయుట యని యర్థాంతరము. వసు... సహుఁడనై - (వసురాట్టనఁగా వసురాజు, సూర్యుఁడును. అంఘ్రియనఁగా చరణమును, కిరణమును.) వసురాట్ = వసురాజులయొక్క, అఖర్వ = కుంటువోని, తీవ్రతర = మిక్కిలియు తీక్ష్ణమయిన, అంఘ్రి = పాదమును - పాదవాతిననుట. సహుఁడనై = సహించినవాఁడనై, గాఢసంతాపాగ్ని = దృఢమయిన పరితాపమనెడు అగ్ని చేత, వ్రగాఁగుచుంట = వేగుచుంటయని యర్థము. (వసురాట్ = సూర్యునియొక్క, అధిక = తీక్ష్ణములయిన, అంఘ్రి = కిరణములను. అంఘ్రిశబ్దము కిరణవాచకమగుట 'జాలేషు మూర్ఛన్తి హి చంద్రపాదాః' (కాళిదాసు)అని కిరణవాచకమగు పాదశబ్దమునకుఁ బర్యాయముగాన యిదియు కిరణార్థకమే.) సహించినవాఁడనై, గాఢసంతాపకరమయిన ఎరగలి (దావాగ్ని)చేత వేగుచుండుటయని యర్థాంతరము.పర్వతమునకు దవాగ్ని సహజముకదా.)

బహు...వుఁడనై - బహుదూరగత = మిక్కిలి దవ్వుగాపోయిన - చాల నశించినయనుట. భూరి = అధికమయిన, పక్షగౌరవుఁడనై = రెక్కలయొక్క గౌరవము గలవాఁడనై - నా వెను

మొక్కలగరిమ మిక్కిలియుఁ దూలిపోయినవాఁడనై, పరమనిశ్చలవృత్తిక్ = మిక్కిలియు కదలక మెదలకుండు విధముచేత, పాదుకొనుట=స్థిరముగ నిలిచియుండుట - మొక్కల పస పోయినందున కదల మెదలనేరక యొక్కచోటనే కదురుగాఁ బడియుండుటయని యర్థము. (బహుదూరగత = మిక్కిలి దూరమైపోయిన, భూరిపశ్య=('భూరి ప్రాజ్యానువర్ణయోశ్' విశ్వము)బంగారవిషయమయిన గౌరవము గలవాఁడనై, ఉత్కృష్టమయిన నిశ్చల మనోవ్యాపారమున స్థిరీభూతుఁడ నగుట యని యర్థాంతరము. బంగారునందలి గౌరవము మిక్కిలి దిగనాఁడుట యనుట.) అన...నుండనై - అనవాప్త = పొందఁబడని, గురుబాంధవ = గురువులును బంధువులు నయిన .పర్వతములయొక్క, నిబంధనుండనై = కూడికలు గలవాఁడనై, గిరికానన...మనుట - గిరికా = కూఁతురయిన గిరిక యొక్క, అననరస = ముఖమును చూచెడి యనురాగరసమునందె, ఏకపరతక్ = ముఖ్యముగా ఆసక్తికలిమిచే, మనుట = బ్రతుకుట, బంధువులు గురువులతోడి పొత్తుమాలి కన్నకూఁతురు మొగముచూడఁగన్న సొంపునుబట్టిమాత్రము ఊసుఱుపెట్టుకొని యుండుటయని యర్థము. గురువుల యొక్కయు, బంధువులయొక్కయు సాంగత్యమును వీడినవాఁడనై.గిరి + కానన=పర్వతములందును అరణ్యములందును, రస=జలములందును, ముఖ్యాసక్తితోడ మనుట యని యర్థాంతరము.

ఇది మదీయాపదానంబు = (అపదానం కర్మవృత్తమ్' అ.) నాదయిన యీ గొప్పకార్యము, నాచేతఁ జేయఁగలిగిన ఘనకార్యమంత యిదియె అని నికర్ష పరముగా చెప్పుట. కృపక్ =దయచేత, అపారతరతపోరచనంబుగాక్ =మితిలేని తపస్సుచేయుటగా, తలఁచి, నన్నుక్, కావవచ్చితో, అహహా= ఆశ్చర్యము, వెంగలికిక్ తోడు వేల్పులు = వెట్టివానికి సహాయము వేల్పులు, అనుమాటక్ = లోకోక్తి, నిజముగాక్ = నిక్కమగునట్లుగా, కావవచ్చితివో యని సంబంధము. విబుధవర్య = దేవతాశ్రేష్ఠా!

ఇందలి యర్థాంతరములు తపోరచనపరములు. అష్టాంగయోగమును సాధించు పుణ్యనదీ స్నానములు సేయుచు, సూర్యునివేఁడిమి కోర్చి బంగారమును సరకుసేయక, మనసు మిక్కిలి నిశ్చలము గావించికొని చుట్టాలు పెద్దలు మొదలగువారి పొత్తులుమాని, పర్వతములందును, నడవులందును, జలములందును గాలము కడపుచు నుండుట మహాతపోరచనమని అర్థాంతరసారము.

ఉ. ఇచ్చటఁ జేదిరాజనఖ శ్రీ హేతిహతిక్ గతిదూలి యున్న యీ
పిచ్చుకగుంటుమ్రోఁదఁ గృప శ్రీ మెంపున నామరలోకవాహినిం
దెచ్చితిఁగా నగారిజగతిం శ్రీ గృతినైతి భవత్ప్రసన్నతక్
వెచ్చె మదీయగౌరవ మ శ్రీ హీనమహీధరజాతిలోపలన్. 20

అ. చేది...హతిక్ = చేదిపతియైన వసురాజుయొక్క కాలిగోరనెడు ఖడ్గముయొక్క దెబ్బచేత, గతిదూలి = గతిచెడి - అనఁగా దిక్కుమాలి, (గమకములేక యనియును.) ఉన్న, ఈ పిచ్చుకకుంటుమ్రోఁద = కాళ్లులేని వానియెడ - అనఁగా తనమ్రోఁద, ఆమరలోకవాహినిక్ = దేవలోకపు నదియగు గంగను, తెచ్చితిగా = తెచ్చితివిగా, (ఇట 'పంగూపరి గంగాప్రవాహమ్' 'పిచ్చుకకుంటుమ్రోఁద భాగీరథి' యనెడు లోకోక్తి ననుసంధించినాఁడని తెలియునది.) జగతిక్ కృతిని అయితిని = గంగవచ్చుటచే లోకమందుఁ బుణ్యాత్ముఁడ నయితిని, ఇదియునుంగాక, భవత్ ప్రసన్నతక్ = నీ యనుగ్రహముచేత, అహీనమహీధరజాతిలోపలక్ = అధికమయిన పర్వతకుల ములో, మదీయ గౌరవము = నా పెరిమయు - పృథుత్వమును,, హెచ్చెను.

నీవో నగాధివయ్యును నగమనయిన నాకొడ ననుగ్రహించితివి. నీ నిగ్రహమునకుఁ బాత్రు లయిన పర్వతములందు నీయనుగ్రహమునకుఁ బాత్రుఁడనగుటచే నాకు గౌరవము కలిగెను. ఎక్కలు కొట్టువడకుండుటచే పృథుత్వమును గలిగెనని యాశయము. నీవు నగవిరోధివి. కొండ యొక్కఁడ? కొండలను జెండాడు నింద్రుఁ డొక్కఁడ? అట్టి నీవు నాకడకు ననుగ్రహింపవచ్చుట పిచ్చుకకుంటు మీఁద భాగీరథి వచ్చినట్లు. నిజమునకు నేను విచ్చుకకుంటునే, 'చేదిరా...దూలి'యున్నవాఁడ నగుటచే.

మ. అన నింద్రుం డను లాఁతిరీతి నచలేం ద్రా! యేల యిట్లాడ నీ
జనకుం డధ్వరభాగభోక్త యనిమే ధ్వ క్షేణిలోఁ బెద్ద త
త్తనయగ్రామణివైన నీకు నరుదే ధాత్రీధరేంద్రాభినం
ద్యనితాంతోన్నత కీర్తిగౌరవము మే ధ్వ నాశుక్తిముక్తామణీ. 21

అ. అచలేంద్రా = పర్వతశ్రేష్ఠా! లాఁతిరీతిన్ = అన్యునివలె, నీజనకుండు = నీతండ్రి-హిమవంతుఁడు, అధ్వరభాగభోక్త = యజ్ఞభాగము ననుభవించువాఁడు, మతియును; అనిమేష...పెద్ద = దేవసమూహములో గొప్పవాఁడు, తత్తనయగ్రామణివి = అతని కుమారశ్రేష్ఠుఁడవు, ధాత్రీ...గౌరవము - ధాత్రీధరేంద్ర = పర్వతశ్రేష్ఠులచేత, అభినంద్య = కొనియాడఁదగిన, నితాంత + ఉన్నత = మిక్కిలియుఁ బెచ్చయిన, కీర్తి = యశస్సును, గౌరవమున్ = అతిశయము నని యర్థము. నితాంత = ('తీవ్రైకాంతనితాంతాని గాఢబాఢదృఢాని చ' అ.) మిక్కిలియైన, ఉన్నత = పొడవయినవాఁడు, కీర్తిగౌరవము = గీర్తియును బృథుత్వమును నని యర్థాంతరము. (ఈయర్థమున 'జాతిర్గుణానామ్' అను సూత్రముచేత కీర్తిగౌరవము' అని యేకవద్భావము.) మేనాశుక్తిముక్తామణీ = మేనకాదేవియను ముత్తైపుఁజిప్పకు ముత్తెమయినవాఁడా! అరుదే = ఆశ్చర్యమా! (ఉఱుదే = అనుపాఠమున 'తగదా' యని యర్థము.) అనఁగా నీకు నీకీర్తిగౌరవములు స్వభావసిద్ధములే కాని యాశ్చర్యములోనివి కావనుట.

శా. చేదిక్ష్మావరపాదకంజకృత ఖం ధ్వ జీభావముం జెందు నీ
ఖేదం బార్వఁగఁగల్గె నీతనయు ల ధ్వ క్ష్మింగన్న దుగ్ధాబ్ధినా
నా దాక్షాయణిఁ గన్న పెన్నగమునా ధ్వ నర్హాధినాథార్పణా
హ్లాదం బందఁగరాదె మామకనియో ధ్వ గాయత్తచిత్తుండవై. 22

అ. చేది...భావమున్ = చేదిరాజయిన వసురాజుయొక్క ఆడుగుతామరచేత చేయఁబడిన కుంటితనమును, చెందు = పొందిన-అనఁగాఁ గుంటివాఁడవయిన, నీఖేదమును, ఆర్వఁగన్, ఈతనయు = ఈకూఁతురు, కలిగెను, కాఁబట్టి, లక్ష్మింగన్న దుగ్ధాబ్ధినాన్ = లక్ష్మీదేవినిగన్న క్షీరసముద్రునివలెను, ఆదాక్షా...గమునాన్ = ఆపార్వతినిగన్న పెద్దపర్వతమును - అనఁగా హిమవంతునివలెను, అర్హా... దంబు = తగిన వరున కిచ్చుటవలని సంతోషమును, మామకనియో గాయత్తచిత్తుండవై = నాయేర్పాటు నకు లోనయిన మనస్సుగలవాఁడై-నాయానతికి సమ్మతించియుంటివనుట. అందఁగరాదే = పొందరాదా. అనఁగా నాపంపుచొప్పున నీకూఁతుఁ దగినవరున కిమ్మనుట. అట్లుచేయుటవలన దుగ్ధాబ్ధి హిమవత్పర్వతములవలెఁ గృతార్థుఁడ వగుదువని ప్రోత్సాహనము.

ఈ తనయ కలిగియున్న దుఃఖమును బోఁగొట్టునది. కలుగకున్న సంతోషమును ఈ తనయ చేతనే పొందరాదా! అది యర్హవరున కిచ్చుటయే. మతి నాపంపున నిచ్చివేని క్షీరాబ్ధిహిమవంతములవలెఁ బెంపుసొంపునుగూడ నొందుదువు. నీకు ఖేదము వసురాజు పాదకృతము. అది యార్చుట వసురాజుప్రసాదకృతము. అట్టి యార్చుటకయిన రాజుప్రసాదమునకయి యీకూఁతురు నీకు పుట్టినది అను వచనవ్యక్తిచేత వసురాజున కీకన్నె నిమ్మనుట వ్యంజితము.

క. అగతనయ యగతనయ నిగ, నిగ నిగని మెఱుంగు దెగడు కీ నీ కన్నియకున్
మగనిఁ దగఁనతని గుణగరి, మగనిఁ వినిపింతు వినుము కీ మత్ప్రాణసఖున్. 23

అ. అగతనయ=అగత=అనాగతమయిన - తెచ్చికొన్నది కాక స్వభావసిద్ధమయిన, నయ = నీతిమార్గముగలవాఁడా! అగతనయ=పర్వత పుత్రుఁడా - శోలాహాలా! నిగ...మెఱుంగున్=నిగనిగ నిగమని మెఱయునట్టి మెఱపుఁదీఁగను, తెగడు=తిరస్కరించు, ఈ కన్నియకున్,గుణగరిమగనిన్=గుణము గౌరవమునకు గనియైనవాఁడును, తగునతనిన్ =తగినవాఁడును, మత్ప్రాణసఖున్ = నా ప్రాణస్నేహితుఁడయినవాఁడును, అగు, మగనిని, వినిపింతున్, వినుము.

మ. చరణాగ్రానమితాచలేంద్రుఁడు సదా కీ సన్మార్గసంచారి సు
స్థిరకల్యాణసమాఖ్యుఁ డా వసుధరా కీ ధీశుండువో గోత్రశే
ఖర గంగావచనం బపార్థ మగునే కీ కల్యాణి నీకన్నె న
న్నరనాథాగ్రణిరాణిఁ జేసి కనుమా కీ నానావిధైశ్వర్యముల్. 24

అ. గోత్రశేఖర=కులభూషణుఁడాయని యర్థము - పర్వతశ్రేష్ఠుఁడాయని భావము. చరణాగ్రానమితాచలేంద్రుఁడు=పాదముముంగల నమ్రుఁలై మ్రొక్కుచున్న, అచలా+ఇంద్రుఁడు=భూపతులు గలవాఁడును, (పాదాగ్రపు దెబ్బచే లొస్సగావంగిన పర్వతశ్రేష్ఠుఁడు గలవాఁడును,) సదా సన్మార్గసంచారి=ఎప్పుడును సజ్జనమార్గమండే నడచువాఁడును,(ఎప్పుడును విమానముతోడ ఆకాశమార్గమున సంచరించువాఁడు.) సుస్థిరకల్యాణ సమాఖ్యుఁడు=శాశ్వతమయిన శుభమును కీర్తియును గలవాఁడును,(కల్యాణ మనఁగా బంగారును,సమాఖ్య యనఁగా పేరునుగనుక బంగారుపేరయిన వసువను సంజ్ఞగలవాఁడును,) వసుధరాధీశుండువో=ఆ వసురాజే సుమా,గంగావచనంబు= గంగచెప్పిన మాట, అపార్థమగునే=నిరర్థకమగునా- గంగ పూర్వోక్తములయిన విశేషణములుగల వరునిఁ జేపట్టుమని దీవించినదిగనుక నా విశేషణములుగలవాఁడు వసురాజే యాయెనుగాన యీమెమాట వ్యర్థముగాదనుట. కాఁబట్టి,కల్యాణిని,ఈ కన్నెను,అన్నరనాథాగ్రణి రాణిన్ చేసి=ఆ రాజశ్రేష్ఠునియొక్క పట్టిమహిషిగాఁజేసి, నానావిధైశ్వర్యముల్ =సకలవిధములయిన వైభవములను, కనుమా=పొందుమా.

కల్యాణసమాఖ్యునికిఁగా కల్యాణి. కల్యాణునికి కల్యాణియే తగినది. గంగ గిరిక కాకీర్వచనము సేయుట యీ యాశ్వాసమునందు ౧౬ వ పద్యమున జూచునది.

శా. లోకత్రయ్యభినందనీయవిమలా కీ లోకుండు సుశ్లోకుఁ డా
లోకాలోకధరాధురీణుఁ డతఁ డ కీ ల్లుం డయ్యెడిన్ నీతపః
పాకం బెట్టిదొ కాని పాదనిహతిం కీ బైకొన్నవాఁ డంఘ్రినా
ళీకద్వంద్వనతుండుగా నెరపఁ గ కీ ల్దిం గల్మియున్ బల్మియున్. 25

అ. లోకత్రయీ=మూఁడులోకములవారిచేతను, అభినందనీయ=మిక్కిలి కొనియాడఁదగిన, విమల=స్వచ్ఛమయిన, ఆలోకుండు=ప్రకాశముగలవాఁడు - అనఁగా తేజముగలవాఁడనుట. సుశ్లోకుఁడు=మంచికీర్తిగలవాఁడు, ఆలోకాలోకధరాధురీణుఁడు=చక్రవాళపర్యంతమయినభూమియొక్క భారమును వహించినవాఁడు ('లోకాలోక శ్చక్రవాలః' అ.) అతఁడు= అట్టి యా వసురాజు, నీకు అల్లుండు అయ్యెడిన్, నీతపఃపాకంబు ఎట్టిదోకాని=నీవు చేసిన తపస్సులయొక్క పరిపాక మెట్టిదోకాక, పాదనిహతిన్ బైకొన్నవాఁడు = కాలిదెబ్బచే ఆక్రమించినవాఁడు - కాలఁదన్ని నిన్ను మించినవాఁడనుట. అంఘ్రినాళీకద్వంద్వనతుండుగాన్ = నీరెండు అడుగుదామరలకు మ్రొక్కెడు

కాఁడగునట్లుగా - అల్లుఁడు మామయుఁడుగులకు ప్రొక్కుట ప్రసిద్ధము. కల్మియుక్ =ఐశ్వర్యమును, బల్మియుక్ = సామర్థ్యమును, నెరపక్ కర్లెక్ = పచరింపఁగలిగెను. కాన, నీతపఃపాకంబెట్టిదో కాని యని సంబంధము.

ఉ. నా వలచుట్టి హర్షకల కై నావలమానమనోంబుజంబుతో
నా వలవైరిఁ బల్కు నచ కై లాగ్రణి మామకశోకవార్ధికిక్
నావ లతాంగి నబ్ధిరశ కై నావలయేశ్వరు కేలఁ గూర్చెదే
నావలవంత దీర్చెదె యనం కై తకృపారసవాస వాసవా. 26

అ. నాక్ = అని యింద్రుఁడు చెప్పఁగా, ఆ వలవైరిక్ = ఆ బలవైరిక్ -బలాసురునకు శత్రువయిన యింద్రునిఁగూర్చి, (ఇట వబల కభేదము.) వలచుట్టి=ప్రదక్షిణముచేసి, హర్షకలనా వలమానమనోంబుజంబుతోక్ - హర్షకలనా=సంతోషాతిశయముచేత, వలమాన = ఆపరింపఁబడుచున్న, మనోంబుజంబుతోక్ = మనస్సునామరతో, పల్కుక్ = పలికెను, అనంతకృపారస వాస = అమితమయిన దయారసమునకు ఉనికిపట్టయినవాఁడా! వాసవా = ఇంద్రుఁడా ! మామక శోకవార్ధికిక్ = నా (పరాభవ జనితమయిన) దుఃఖమనెడు సముద్రమునకు, నావ = ఓడయైన, లతాంగిక్ = తీఁగవంటి మేనుగల నా కూఁతును, అబ్ధిరశనావలయ ఈశ్వరుకేలక్ = సముద్రము మొలనూలుగాఁగల భూమియొక్క మండలమునకు ప్రభుఁడయిన వసురాజుయొక్క హస్తమందు, కూర్చెదే=కూర్చుచున్నావా ! అనఁగా వసురాజు పాణిగ్రహణముచేయించుచున్నావా ! నావల వంత దీర్చెదే = ఇంతటితో నాచింతను దీర్చుచున్నావా !

అబ్ధిరశనావలయేశ్వరు = సముద్రము మొలనూలుగాగల భూమి- సముద్రముచే చుట్టఁబడిన భూమండలమంతయు ననుట. 'సముద్రరశనా చోర్వీ సఖీ చ యువయో రియమ్' కాళిదాసు. ఇంద్రుఁడు 'చేదిక్ష్మావరపాదకంజకృతఖంజీభావముంజెందు నీ ఖేదంబార్వఁగఁ గర్లె నీతనయ'యని గిరిక శోకమార్చునదనిచెప్పి, శోకమార్చుట 'చేదిక్ష్మావర' అనుపదముచే వసురాజును జెట్టపట్టుటచే నని సూచించి, పిదప కంతోక్తముగాఁ దెలిపినాఁడు. అవమానదుఃఖముచేత సదా యెరియుచున్న వానికి దుఃఖశల్యవిమోచకముగా వసురాజునకుఁ గన్నె నిమ్మనుట తదనంగీకార లేశమును బొసంగనీని దృఢసమ్మతికయి. భావి మహాసంతోషలబ్ధికంటెను చిరబాధకహృదయశల్యవిముక్తి ప్రబలమయిన ప్రేరకముగదా. కాఁబట్టి రెండవదానినే ముఖ్యముగాఁ బురస్కరించుకొని మొదటి దానిని గౌణముగా నుపన్యసించినాఁడు. దీనినే 'పాదనిహతింబైకొన్నవాఁ డంఘ్రినాళీకద్వంద్వ నతుండుగా నెరపఁగర్లెం గల్మియుక్' అని స్పష్టముగా నెత్తి చెప్పినాఁడు. దీనినే కోలాహలుఁడును, 'మామకశోకవార్ధికిక్ నావ లతాంగి' యని చెప్పి, నావయగువిధమును 'అబ్ధిరశనా... వలవంతఁ దీర్చెదె' యని చెప్పినాఁడని తెలియునది.

తే. అవనినొకవేల్పుప్రత్యక్షమైనసిరులు,దొరలునం డ్రందజేవేల్పుదొరలుగొలువ
నీవ ప్రత్యక్షమై కృప కై నింపఁగా ఫ, లింపవె తలంపులెల్ల ని కై లింపరమణ. 27

అ. నిలింపరమణ = దేవనాథా ! అవనిక్ = భూమియందు, ఒక వేల్పు= ఒక దైవము, సిరులు దొరలును అండ్రు = సంపదలు పొంగిపొరలునని చెప్పుదురు. 'తొరలు' నని తకారాదిగా గ్రహించినచో, కలుగునందురని యర్థము. ఎందఱో వేల్పుదొరలు కొలువక్ = పెక్కండ్రయిన దేవతాపతులు సేవింపఁగా, నీవ = నీవే - దేవాధీశ్వరుఁడవే, తలంపులెల్లక్ = కోరికలన్నియు, నింపఁగాక్ = నిండఁగాఁ - గూర్పఁగా.

సామాన్యముగా ఒక వేల్పు ప్రత్యక్ష మగుటమాత్రకే సిరులుదొరలు ననఁగా, వేల్పుదొర లెందఱినోగూడి వేలుపు తోఁడే ప్రత్యక్షమగుటయే కాక కృపయు నింపుచో ఫలము చెప్పవలెనా యనుట. అలం. అర్థాపత్తి.

చ. సతి నడిగించు భవ్యగుణ శాలి వసుం డఁట వేఁడవచ్చువాఁ
డతులిత దేవరాజ్యభర శ్లాఘధురంధరుఁడైన యా శత
క్రతుఁ డఁట సత్కృపామహిమఁ గన్నియ నిచ్చుట సర్వదేవతా
హిత మఁట యింతకన్న శుభ మెయ్యది తొయ్యలిఁ గన్న వారికిన్. 28

అ. సతిన్=కన్నెను, అడిగించు భవ్యగుణశాలి=అడుగనంపించిన శుభగుణములచేత నొప్పువాఁడు, సత్ కృపామహిమన్ = మంచి కరుణపెంపుచేత, దేవరాజ్యభరణ ఏకధురంధరుఁడు = దేవతారాజ్యమును భరించుటయందు ముఖ్యసమర్థుఁడు, శతక్రతుఁడట = నూఱుయాగములు చేసిన యింద్రుఁడట, సర్వదేవతా హితమఁట = సమస్త దేవతలకు నిష్టమయినదఁట, తొయ్యలిఁ గన్న వారికిన్ = పిల్లను గన్నట్టివారికి, ఇంతకన్నను శుభమెయ్యది = దీనికంటె వేఱొక శుభమేమున్నది - ఇదియే శుభముగాని యింతకంటె మఱియొకటి లేదనుట.

ఉ. ఇమ్మనివేఁడ వేఱొకఁడ నే భవదీయజనుండఁ గాన నా
సొమ్మన నెద్ది నీయదియ సు మ్మఖిలమ్మును దేవ యీ యదూ
ర్మమ్మున నున్న శుక్తిమతి రాఁ గరుణించి తదీయబంధుజా
తమ్ము మదాప్తులంబిలిచి తావకమిత్రుని కిమ్ము కన్నియన్. 29

అ. వేఱొకఁడనే = నే నన్యుఁడనా! భవదీయ జనుండను = నీవాఁడను, అఖిలమ్మును నీయదియసుమ్మ, ఈ అదూరమ్మునన్ =ఈ సమీపమందు, రాన్ కరుణించి=వచ్చునట్లు దయచేసి, తదీయబంధుజాతమ్ము = ఆ శుక్తిమతి బంధుసమూహమును - అనఁగా నదులను, మత్+ఆప్తులన్ = నా బంధువులను - అనఁగా పర్వతములను, తావకమిత్రునకున్ = నీస్నేహితునకు - వసురాజునకు.

ఇట వివాహమర్యాద చొప్పున తల్లివంక బంధువులను దండ్రిపక్షపువారిని నడిగియే తండ్రి కన్నె నిచ్చుట యౌచిత్యమని తద్భంగము కలుగకుండుటకై యిట్లు చెప్పినాఁడని తెలియునది.

చ. అనుటయుఁ దాతపార్శ్వగత శ్లై తగు నా లతకూన దా నతా
ననయయి కేలి కేళినళి శ్ల నంబుమొనల్ నఖరాంచలంబులం
దునుమఁచు నుండె వజ్రధర శ్ల దోరశనిప్రతిమానమానలాం
ఛనవిశిఖంబు లింక నఖ శ్ల సాధ్యము లంచు గణించుకై వడిన్. 30

అ. అనుటయున్ = లోలాహలుఁడింద్రుని నిట్లు చెప్పఁగా, తాతపార్శ్వగతయై = తండ్రి ప్రక్కనున్నదై, ఆ లతకూన = ఆ గిరిక, తాను, నత+ఆననయయి= వంపఁబడిన మొగముగలదై, కేలి కేళినళినంబు మొనల్ = చేతియందలి లీలార్థమయిన తామరపూవు చివరలను, నఖర+అంచలంబులన్ = గోటికొనలచేత, తునుముచుండెను. ఎట్లనిన్, వజ్ర...ఖంబు - వజ్రధర=ఇంద్రుని యొక్క, దోశ=భుజమందలి, అశని = వజ్రాయుధముతోడ, ప్రతిమాన=సాటియైన, మానలాంఛన విశిఖంబులు=మన్మథబాణములు - తామరలు, ఇంకన్, నఖసాధ్యములు=గోటఁజిమ్మినవైవఁదగినవి, అంచున్, గణించుకైవడిన్ = ఎంచినట్లుగా, తునుముచుండెనని సంబంధము.

తలవంచుట లజ్జచేత. దానిని దెలియకుండునట్లు ముఖపుటకై లీలాపద్మము మొనలు త్రుంచుట. ఏదేని మిక్కిలి సులువైన పనిని నోటితో నగునదని చెప్పుట గలదు. 'గోటనగుదానికి గొడ్డలి యేటికి' అని యిత్యాదులుగలవు. గోటఁద్రుంచుటను గోటిచేఁ దీర్పఁజాలుటగాఁ గవి నిబంధించి రాఁడు.

చ. అంతకుమున్న సర్వకలు షాంతకమా నగవైరివాక్యముం
జెంతకు వచ్చు నెచ్చెలుల షే చే విని పుణ్యమహాతరంగిణీ
కాంతలుఁ దాను శుక్తిమతి షే కాశికుఁ గొల్వఁగ వచ్చె దేవతా
సంతతి యాత్మ నాత్మశుభ షే సంతతికిల్కి సంతసిల్లఁగాన్. 31

అ. సర్వకలుషాంతకము=సమస్తములయిన కల్మషములను బోకార్చునది. జెం=అగు, నగవైరి వాక్యముక్ = ఇంద్రునిమాటను, నెచ్చెలులచేక్ = చెలికత్తెలచేత, పుణ్య మహాతరంగిణీకాంతలుక్ తాను=తానును పావనలయిన గొప్ప నదీకాంతలును, శుక్తిమతి, దేవతాసంతతి = దేవసమూహము, ఆత్మక్ =తమమనస్సునందు, ఆత్మశుభసంతతి కల్మికిక్ =తనయొక్క శుభసంతానపు కలిమికి, సంతసిల్లఁగక్, కాశికుక్ = ఇంద్రుని, (మహేంద్రగుర్గ్లులూలూక వ్యాశ్రగాహిమ కాశికఃʼ అ.) కొల్వఁగక్ వచ్చెను. దేవేంద్రుఁడు తనకన్నెను వేఁడుట, వసురాజు వరుఁడగుట యనునివియె శుక్తిమతియొక్క శుభసంతతి.

సీ. అమృతమూర్తివహించు షే హరజటాసంభవ,సుమనోమణులఁబ్రోచు షేసోమకన్య
ధర నుద్ధరించు భూ షే దారరాజతనూజ, తమమెల్ల వారించు షే తపనపుత్రి
కాలవైషమ్యమ్ముఁ షే గడపు రుద్రాంఘ్రిజ, చలువలు వెదచల్లు షే మలయదుహిత
యభవసాధనరత్న షే మగు పినాకోత్పన్న, యార్యాప్తి నెనఁగు శీ షే తాద్రిజాత

తే. మతీయుఁడక్కిన పుణ్యని షే మ్న గలు మరుద, ధీశభవ్య నిదేశాప షే దేశమున ని
ష్ప్రశుక్తిమతీతన షేయావివాహ, మహామునకు వచ్చిరాత్రి్య షేమహిమ మెఱిసి.

అ. అమృత...భవ = (అమృతమనఁగా మోక్షమును) మోక్షస్వరూపము దాల్చు (శివుని జటలందుఁబుట్టిన) ఆకాశగంగయని యర్థము. హరుఁడమృతస్వరూపుఁడు గనుక నతనిజడలవలనఁ బుట్టినది గంగయు నమృతస్వరూపమును వహించినదనుట. అమృతమూర్తి యనఁగాఁ జంద్రుఁడు. హరుఁడు చంద్రుని వహించినాఁడు గనుక హరజటాసంభవయైన గంగయును జంద్రుని వహించినదని ప్రకారాంతరము. (అమృతమనఁగా నుదకముగనుక నుదకస్వరూపము వహించినదని భావము. మతీయు గంగ యమృతమూర్తిని వహించినదనఁగా గంగోదకములు అమృతమువలె మధురములనియు నుపమయును దెలియుచున్నది.) సుమనోమణులక్ ప్రోచు సోమకన్య =దేవతాశ్రేష్ఠులనుప్రోచెడి నర్మదానదియును అని యర్థము. సోముఁడు దేవతాశ్రేష్ఠులను ప్రోచువాఁడు గనుక నతనివలనఁ బుట్టిన నర్మదయును దేవతాశ్రేష్ఠులను ప్రోచుచున్నదనుట. మంచిమనస్సుగలవారిని రక్షించునదని భావము.

ధర...రాజతనూజ—భూమినుద్ధరించెడి భూదారరాజతనూజ=వారాహియను నెడు నది.

('వారాహీ యమునా గంగా కరతోయా సరస్వతీ,
కావేరీ చంద్రభాగా చ సింధు ఖైరవ సాగరాఃʼ.
పశుస్నానవిధానాయ సాన్నిధ్య మిహ కల్పయʼ

బృహన్నందికేశ్వరపురాణము)

ఆదివరాహము భూమి నుద్ధరించినది గనుక దత్సంభవలైన నదియును భూమి నుద్ధరించు చున్నదనుట. (భూమి జనుల నుద్ధరించుచున్న దని భావము.) తమ...పుత్రి = చీఁకటి నంతయు నివారణముసేయు సూర్యునికూఁతురయిన యమునానదియని యర్థము. సూర్యుఁ డంధకారమును బోఁగొట్టువాఁడు గనుకఁ దత్పుత్రియు నంధకారనివారణము సేయుచున్న దనుట. తమమనఁగా తమస్సు - తమోమూలకమయిన యజ్ఞానము - అజ్ఞాననివారణము సేయునదని భావము.

కాలవైమ...ఘ్రిజ = కాల విపర్యాసమును గడపుచున్న రుద్రాంఘ్రిజయనెడు నదియని యర్థము. రుద్రుఁడు త్రికాలత్రయాభాధ్యుఁడు గనుక దదంఘ్రిజయుఁ గాలత్రయాబాధ్యయనుట. (కాలుఁడనఁగా యముఁడును గనుక యమదండనము లేకుండునట్లుగాఁ జేయునదని భావము.) చలువలు...దుహిత=శైత్యములను వెదచల్లునట్టి తామ్రపర్ణినదియని యర్థము. మలయపర్వతము చందనాలయమై చలువలు వెదచల్లుచున్నది గనుకఁ దత్పుత్రియును చలువలు వెదచల్లుచున్న దనుట. (అది చల్లనిజలములు గలదని భావము.)

అభవ...కోత్పన్న - అభవ=శివునకు, సాధనరత్న = మేటిసాధనమయిన, పినాకమందుఁ బుట్టిన పినాకినీనదియని యర్థము. అభవునకు పినాక ముత్తమసాధనము గనుకఁ దదుత్పన్నయు నభవునకు నుత్తమసాధనమనుట. (అభవమనఁగా పుట్టుకలేమి - పుట్టుకలేమికి మేలయిన సాధనములలో శ్రేష్ఠమగుచున్నదని భావము.) ఆర్యాప్తి...జాత - ఆర్య+ఆప్తి = గౌరీప్రాప్తిచేత, ఎసఁగు, శీతాద్రిజాత=శీతాద్రిజాత యనెడు నదియని యర్థము. శీతాద్రి అనఁగా (హిమవంతుఁడు) గౌరీప్రాప్తిచేత నొప్పుచున్నది గనుకఁ దత్సంభవయు గౌరీప్రాప్తిచేత నొప్పుచున్నదనుట. (ఆర్య జనప్రాప్తిచేత నొప్పుచున్నదని భావము.)

ఇంతవఱకును 'కారణగుణా హి కార్యగుణా నారభన్తే' అనెడు న్యాయ్యము ననుసంధించి చెప్పినాఁడు. మతియుక్త, తక్కిన, పుణ్యనిమ్నగలు=పవిత్రనదులు, మరుత్ అధీశ=దేవతాపతియైన యింద్రునియొక్క, భవ్య=ముఖ్యమయిన, నిదేశ=రమ్మని యాజ్ఞాపించుట యనెడు, అపదేశమునన్ = వ్యాజముచేత, నిజాప్త=తమకాప్తురాలయిన, శుక్తిమతీ=శుక్తిమతియొక్క, తనయా=కూఁతురయిన గిరికయొక్క, వివాహమహామునకున్ = పెండ్లివేడుకకు, ఆత్మీయమహిమమెఱసి = తమప్రభావమును ప్రకాశింపఁజేసి, ఇట మెఱయు ప్రేరణార్థకము, మెఱయించి యని యర్థము. కామరూపత్వముచేత స్త్రీరూపములదాల్చి యనుట. (శేక అమృతమూర్తి వహించుట యిత్యాదికములయిన తమ మహత్వములను ప్రకటించి యనియును. అయిన నిది సరసముగాదు.) వచ్చిరి.

ఇం దయ్యె నదులకు తమతమ సంభవమూలమునందలి మహనీయగుణములను శ్లేషముచే జెప్పుట లెలియునది.

శా. ఉత్సాహంబున నిట్లనేకతటినీ వ్యూహంబు లేతేరఁగా
వత్సాళిన్ వెనుకొన్న గోగణముతో వచ్చేఁ దోడ్తో మహీ
భృత్సందోహ మభంగశృంగములు నా వీనస్ఫురాంచన్నితం
బోత్సేధంబు వృషోపసర్పణవిధా నౌచిత్యక్రమంబున్ దగన్. 33

అ. అనేకతటినీవ్యూహంబులు = పెక్కు నదీసమూహములు, ఇట్లు, ఉత్సాహంబునన్ = ఉల్లాసముచేత, ఏతేరఁగాన్ = రాఁగా, వత్సాళి...తోడన్ = కేఁగదూడలను వెంబడించివచ్చిన ఆవులగుంపువలె, తోడ్తోన్ = నదులవెంటనే, మహీభృత్సందోహము=పర్వతసమూహము, అభంగ శృంగములు - (శృంగములనఁగా శిఖరములును, గొమ్మలును. 'శృంగం ప్రభుత్వే శిఖరే చిహ్నేపి జల

యంత్రకే, విషాణోత్కర్షయోగ' అని విశ్వము.) అభంగ = వైకల్యములేని, శృంగములు = శిఖరములు - అని పర్వతపరమయినయర్థము. వైకల్యములేని కొమ్ములు అని గోగణపరమయిన యర్థము. ఆపీన...ధంబు - ఆపీన=అంతటబలుపుగల, స్నుతా=('స్నుః ప్రస్థ స్సానురస్త్రి)యామ్' అ. స్నువనఁగా కొండచతిగనుక) చబలులుగలుగుటచేత, అంచత్=ఒప్పుచున్న, నితంబ = కటకప్రదేశములయొక్క, ('కటకస్తు నితమ్బోఽస్త్రీ' అ.) ఉత్సేధంబు=ఔన్నత్యమునని పర్వతపరముగా.ఆపీన=('ఊధస్తు క్లీబ మాపీనమ్' అ.)పాదుగునుండి,స్నుత=('స్యన్నం రీణం స్రుతం స్నుతమ్' అ.)స్రవించునట్టి - స్రవించునట్టి పాదుఁగుయొక్కయు ననుట. అంచన్నితంబ = ఒప్పుచున్న పిఱుఁదుల యొక్కయు, ఉత్సేధంబు = ఔన్నత్యమని గోగణపరముగా, వృష...మంబుక్ - వృష=(వృష శబ్దము 'వృత్రహా వృషా' అని నకారాంతమింద్రునియందు వర్తించును.) ఇంద్రునియొక్క, ఉపసర్పణ=అనుసరణమందలి, యోగ్యక్రమంబుక్=తగినరీతియునని పర్వతపరము. (వృష=వృషభము యొక్క అనుకరణమునకు యోగ్యమయినరీతియని, గోగణపరము.) తగక్=తగియుండఁగా,వచ్చెను.

పర్వతములవలన నదులు పుట్టునుగాన నదులవెంబడినివచ్చు పర్వతములను లేఁగదూడలవెంబడి యావులవలెఁ బోల్చినాఁడు. లేఁగదూడవెనువెంటనె యావువచ్చునట్లు నదులువచ్చినతోడనే పర్వతములువచ్చెనని యవ్యవహితావిలంబానుగతి సూచనకై పర్వతములకును గోగణమునకు నుపమానోపమేయభావము గల్పించి, అభంగశృంగాది విశేషణములచే నర్థద్వయము బొందుపఱిచినాఁడు.

వికలముగాని కొమ్ములును, బలుపయిన పాదుగులును, బొడవులయిన పిఱుఁదులును గలిగి, యావోతులవెనుదగిలివచ్చుట కెంతయుఁ దగినవని గోగణపరముగాను,వికలముగాని శిఖరములును, అంతట పెద్దవిగానున్న చఱులును, కటకములును గలిగి, యింద్రునిపంపు ననుసరించు విధముతో నని పర్వతపరముగాను నర్థములు గ్రహించునది. అలం. శ్లేషము.

సీ. అజ్ఞాతగోత్ర యగు నాదిశక్తి సుగోత్ర, భవ యయ్యె నితనిగర్భమునఁ బుట్టి
యాదిభిక్షుండు దుర్గాధ్యక్షుఁడయ్యె నీ, తనిపాదతీర్థ మూఁదల ధరించి
మితతేజుఁడగు జగన్మిత్రుఁ డుత్కటవసు, స్థితి నొందె నీతని దిక్కుఁ జేరి
కులమువా రభిరామ గోరత్నములు గాంచి, రితని శేషంబున కిచ్చగించి

తే. తన కొక ముహూంశ మొసఁగు నయ్యనిమిషులకు
ననవరతయాగభాగ భోజనము లొసఁగి
యితఁ డపర్ణైకగురుఁ డన నెసఁగు ననుచు
నాకులు నుతింప వచ్చె మే నాకుటుంబి. 34

అ. ఇందు హిమవంతుని వర్ణించుచున్నాఁడు. మేనాకుటుంబి = మేనకభర్తయగు హిమవంతుఁడు, అజ్ఞాతగోత్ర=(గోత్ర మనఁగా నిక్కుడ కులము.) తెలియఁబడని కులముగలది - ఏదో మిక్కిలి తక్కువకులమునఁ బుట్టినదనుట. అగు, అనాదిశక్తి=ఆదియేర్పడనిశక్తి, ఇతనిగర్భమునన్=ఈతనికడుపున, పుట్టి, సుగోత్రభవ = సత్కులమునందుఁ బుట్టినదిఅయ్యెను - భవాని కులములేనిదనియు, హిమవంతునకుఁ బార్వతిగాఁ బుట్టినదనియును భావము.

ఆదిభిక్షుఁడు=జన్మమెత్తినది మొదలు భిక్షుకుఁడయినవాఁడు, ఈతని పాదతీర్థము = ఇతనిపదజలమును, దోదలధరియించి = శిరస్సునందాల్చి, దుర్గాధ్యక్షుఁడయ్యె=దుర్గాధిపతి యాయె నని యర్థము. మహనీయుల పాదతీర్థమును భక్తులు శిరసునఁ దాల్చుట యాచారము. (ఆదిభిక్షుఁడ నెడు

పేరుగల శివుఁడు హిమవంతుని పాదములందు-అనఁగా ప్రత్యంతపర్వతములందు ('పాదాః ప్రత్యంత పర్వతాః' అ.) ప్రవహించుచున్న గంగను శిరస్సున ధరించినాఁడనియు, దుర్గాదేవికిఁ బెనిమిటి యనియును భావము.

మితతేజుఁడగు జగన్మిత్రుఁడు=అల్పతేజుఁడయిన లోకోపకారకుఁడు, ఈతనిదిక్కుఁ చేరి= ఇతనిప్రాపునండగొని, ఉత్కటవసుస్థితిఁ చెందెఁ=మిక్కుటమయిన ధనస్థితిని బొందెననియర్థము. జగద్బంధుఁడయిన సూర్యుఁడు దక్షిణాయనమందు మితతేజుఁడగుచున్నాఁడనియు, ఉత్తరాయణ మందు ఉత్కటతేజుఁడగుచున్నాఁడనియును భావము. 'దేవభేదే నకే రశ్మౌ వసూరత్నే ధనే వసు' విశ్వ. హిమవంతుఁడు ఉత్తరదిక్కునందుండెడువాఁడు గనుక నీతనిదిక్కుఁ జేరియున్నాఁడు.

కులమువారు = కులమువారందఱును, ఇతనిశేషంబునకు ఇచ్చగించి = ఇతని భుక్తశేషమును భవించుటకు సమ్మతించి, అభిరామగోరత్నములు గాంచిరి = మనోహరమయిన ప్రకాశముగల రత్నములను గాంచిరని యర్థము. ఇక్కడ గోశబ్దము కిరణవాచకము.

యద్గోసహస్రమపహన్తి తమాంసి పుంసాం నారాయణో వసతి యత్ర సశంఖచక్రః,
యన్మండలం శ్రుతిగణం ప్రవదన్తి విప్రాస్తస్మై నమో వకుళభూషణభాస్కరాయ.'

సమస్తపర్వతములును, భూమిని పృథుచక్రవర్తి పిదుకుకాలమున దూడయూపుననున్న హిమవంతుని చన్నుగుడిచిన యొంగిలి కిచ్చగించి యభిరామములయిన గోవులనెడు భూసంబంధిరత్నములను బొందినవని భావము ఇక్కడ గోశబ్దము భూవాచకము. 'స్వర్గేషు పశువాగ్వజ్రదిఙ్నేత్రఘృణి భూజలే, లక్ష్యవృష్ట్యోస్త్రియాం పుంసి గౌ:' అని అ.) పూర్వకాలమున సమస్తమయిన పర్వతములును భూమిని గోవునుగాను, హిమవంతుని లేఁగను గాను జేసి, రత్నములను నోషధులనుం బితికెనుట పురాణప్రసిద్ధము.

తనకున్, ఒక మఖాంశము = ఒక్క యజ్ఞభాగమును, ఒసఁగు = ఇచ్చిన, అనిమిషులకున్ = దేవతలకు, అనవరతయాగభోగభాజనములు ఒసఁగి = ఎడతెగని యజ్ఞభాగభోజనములు పెట్టి యని యర్థము. (యజ్ఞమునకు భాగములు - అనఁగా అంగములయిన సోమలతాదుల కుత్పత్తిస్థానమనియు తనపయిపట్టులందు యాగభాగ భోజనములుచేయుట నొడఁగూర్చెననియు భావము. హిమవంతము పయిని దేవతలు యాగము లొనర్చుట ప్రసిద్ధము.

'పరిపరివిధంపు జన్నంపుఁ బరికరంపు, సొంపుసంపద నిఖిలని లింపసభయు
నప్పటప్పటికిని జిహ్వ త్రుప్పు డుల్ల, నామెత లెతింగెనీ తుపా రాద్రికతన.' (మనుచరిత్ర)

ఇతఁడు అపర్ణ ఏకగురుఁడనన్ = అపగతమయిన ఋణములగలవారలు అపర్ణులు - అనఁగా ఋణములేనివారు - వారికి నితఁడు ముఖ్యగురువు - అనఁగా అనృణశ్రేష్ఠుఁడనున ట్లొప్పునని యర్థము. ఋణములేనివాఁడు పరమసంతుష్టుఁడని మహాభారతమందలి యారణ్యపర్వమున—

'పఞ్చమేఽహని షష్ఠేవా శాకం పచతి స్వే గృహే,
అనృణో వ్యపరత్రైష్య స్న రాత్రించర మోదతే.'

అని యక్షప్రశ్నములలో 'కో మోదతే' యని యడుఁగడుగఁగా ధర్మరాజు చెప్పిన యుత్తరము. అపర్ణా = పార్వతికి. (అపర్ణా పార్వతీ దుర్గా' అ.) తండ్రియని భావము. అనుచున్, నాకులు = దేవతలు, నుతింపన్ = పొగడఁగా, వచ్చెను.

ఏమికులమో యెఱుఁగరానిది యితనికడుపునఁ బుట్టి మహాకులప్రసూతయగుటయు, పుట్టు బిచ్చగాఁడితనిపాదతీర్థము తలయందుఁదాల్చి దుర్గాధిపతియగుటయు, అల్పతేజుఁడగలవాఁడితని యండగొని గొప్పధనస్థితినొందుటయు, ఇతనికులమువారితఁడు తిన్న మిగత యొంగిలిని గుడిచి భూమి

యండలి మేలివస్తువులను బడయుటయు, తనకొక్క యజ్ఞభాగము నిచ్చినవారికి సెడలెగక సెక్క యజ్ఞభాగభాజనములిచ్చుటయు, ఏ యప్పను లేక మహామోదమునఁ దేఱుచుండుటయు, దేవతల నుతికి శాత్రములయిన గుణములుగా నిందుఁజెప్పఁబడినవి.

తే. ఆ వడఁకుమెట్టదొరకు హస్తావలంబ, మగుచు మేనక వచ్చె భవ్యగుణమంజి
మ నమరాళిమానసమునకేమనమరాళి,మనమరాలివివాహసంభ్రమముఁజూడ.

అ. ఆ వడఁకమెట్టదొరకున్ = ఆ హిమవత్పర్వతరాజునకు, మేనక, హస్తావలంబము = చేయూఁత, అగుచున్ వచ్చెను. ఎందులకనఁగా - భవ్యగుణమంజిమన్ = సుగుణములయొక్క సొగసుఁదనముచేత, అమర ఆళి మానసమునన్ =దేవతాసమూహములయొక్క మనస్సునఁజెడు మానస సరోవరమందు, మనన్, మనుటకు, మరాళి = ఱేఁడుహంసలైన, మనమరాలి = కొడుకు కూఁతు రయిన గిరికయొక్క, వివాహసంభ్రమమును = పెండ్లిసంబరమును, చూడన్, వచ్చెను. మనుమరాలని ఉకారమధ్యమైన రూపాంతర మున్నది.

[క. కని కనికర మొదవఁగఁ జ, క్కని కరములఁ గౌఁగిలించి ♦ కాంతాయుతుఁడై
మనుమని సుఖాన్వితుఁడవై, మనుమని దీవించె సభయ♦మానముగాఁగన్. (అనిరుద్ధ.-౫ ఆ.)

మన్నఁడు అనియు రూప ముత్వలోపమున సిద్ధించెననుట మఱింత సమంజసము.] ఇట 'మనమ రాలి' అనెడి అనుప్రాసమునుబట్టి 'మనమరాలు' అనియు రూపాంతరము గ్రాహ్యము. 'మరాళి అగు మనమరాలి వివాహసంభ్రమము' అనుచో అగుధాతువ్యవధానము 'మరాళి' యను విశేషణమునకు లేకయే ప్రథమవచ్చుటఁ దెలియఁబడినది. ఇదియొ ప్రయోగవైచిత్ర్యంబుగాఁ జిన్నయసూరిగారు చెప్పిరి. మానసమున వాసమునకు మరాళి యొంతతగునో సురలమనమున మనుటకు గిరిక యంత తగిన దనుట. ఇందులకు నుభయత్ర హేతువు 'భవ్యగుణమంజిమ'. హస్తావలంబము వడఁకువానికిని, దొర యగువానికిని గాన 'వడఁకుమెట్టదొర' యనుట.

సీ. పిడుగుకైదువుపెట్టు ♦ తడకట్టుగాఁ బయో,ధి మహౌషధిరసంబు♦చమురొనఁగఁ
గడవి కరళ్లరా ♦ యిడఁ గీడ్పడి తటాంత,వనరాజి మైనంట ♦ వ్రాలె ననఁగ
మున్నీటివెన్నీటి ♦ ముదురుచిల్వలయలజ, డిక్కిఁ బచ్చలజోడు ♦ దొడిగె ననఁగ
దనకుందనపుఁజాయ ♦ వెనుసీటికుప్పక, ప్పెనసిన పసఁ బస ♦ రెక్కె ననఁగ

తే. సంతతజలాంతరాళసం ♦ స్థానమహిమఁ, బ్రాఁచిపట్టినమేనితో ♦ బయలుమెఱసి
వచ్చె వలిగట్టు తొలిపట్టి ♦ వానవాధి, వాహితనిజానుజభవావి ♦ వాహమునకు.

అ. వలిగట్టుతొలిపట్టి = హిమవంతుని పెద్దకొడుకయిన మైనాకుఁడు. పిడుగు...కట్టుగాన్ - పిడుగుకైదువు పెట్టు = వజ్రాయుధపుదెబ్బ, తడకట్టుగాన్ = స్తంభనముగా - అడ్డగింపఁగా, పయోధి = సముద్రుఁడు, మహౌషధిరసంబున్ =సిద్ధమూలికలయొక్క రసమును, చమరొనఁగన్ = వూసెనోయన్నట్లుగా.

కడలి కరళ్లరాయిడన్ = సముద్రపు అలల ఘట్టనచేత, కీడ్పడి = కూలి - వ్రేళ్లిపడి, తటాంతవనరాజి=తీరమునుదలయుందలి వనసమూహము, మైనంట వ్రాలెననఁగన్ =తనదేహమం దంటునట్లు వ్యాపించెనో యన్నట్లుగాను, మున్నీటిపెన్నీటి ముదురుచిల్వల యలజడిక్కి = సము ద్రములయొక్క పెద్దనీరుప్రాఁచుపాములయొక్క విషవేధక - అనఁగా విషమెక్కకుండునట్లుగా,

పచ్చలపోఁత = గరుడపచ్చలచేత రచింపఁబడిన కవచము, తొడిగెననఁగా, గరుడపచ్చలు విష హారములు.

మ. పవనాహారవిషంబు సోఁకదు యుడా ♦ పమ్యంబునం గేకికే
కివిలాసంబునఁ దాండవారభటి సం ♦ క్రీడించుటఁ శ్యేన భ
క్ష్యవహారించెఁ గపాలి యున్న మతియే ♦ లా చెప్పఁదచ్చక్తి? యం
న్నవగారుత్మతభుక్తిపాత్ర యొసఁగెఁ ♦ రాజాత్మజాభర్తకున్. (శృంగా. ఉ-గ)

తనకుందనపుఁజాయ = కుందనపులంగారు కాంతివంటి తనదేహకాంతి, పెనుసీటికుప్ప=మహా జలరాశియొక్క, కప్ప = నలుపు, ఎనసినఁ = కలియఁగా, పసఁబసరెక్కినఁగఁ = మాగయిన పసరుచాయ యొక్కినదోయున్నట్లుగా, ఇట కుందనపు ఎఱుపును, కడలినలుపును జేరి మిసిమిపసిమి లైనట్లు చెప్పినాఁడు. ఎఱుపుతో నలుపు గలియఁగా ఆకుపచ్చయనియు, తెలుపు గలియఁగా పసుపుపచ్చ యనియు వర్ణవ్యవస్థ.

ఇట పస శబ్దము తెల్లాదులకుంబోలెఁ గర్మధారయమున తెల్లనివూస తెల్లఁబూస, తెల్లినివూస యనునట్లు పసనిపసరు, పసఁబసరు అని రూపము. లేక పసనుశబ్దముగా గ్రహించినచో పసనుశబ్ద మునకు—

క. కుసుమం బద్దినవిధమునఁ, బసుపున హత్తించినట్లు ♦ బంగారమునఁ
బనిచ్చినగతి సంధ్యా, వసరంబున నింగి యరుణ ♦ వర్ణంబయ్యెన్. (నై. ౯ ఆ.)

అనుచో అరుణవర్ణముగను,

చ. పిసపరిజాణఁ డొక్కఁ డొక ♦ యుగ్మలిచేరువ మాఱువెట్టఁగాఁ
బసనికురంగికాపలల ♦ ఫాళి నిజాధరపల్లవంబుపైఁ
బసిఁదొని చేరఁబట్టి ముని ♦ పండుల నొయ్యన నప్పళింపఁగా
ముసిముసినవ్వునవ్వె-నది ♦ మోమొకయించుక దోరనేయుచున్. (నై. ఉ-౧౩౩)

అనుచు నధరమునకు సాటిగా మాంసముముక్కను పసనియనుటచే ఎఱుపుగాను అర్థము తోఁచుచున్నది. ఇట్లే 'పసనిపుప్పొడి' (కళా. 3 ఆ.) అనియున్నది. సీతారామాచార్యులు ఎఱుపు మించిన పసుపువన్నెయని యర్థము వ్రాసినారు. కుందనపుచాయను ఎట్టినిపసరనుట అసంగతము గాదు. 'పసనిలేనవ్వు' (భాగ. 3 స్కం.) అనునట్లు.

పసువు నిమ్నల గిరివ్రజ మనుపేరఁ, బసనుగా నిర్మించెఁ బట్టణం బొకటి. (రా.బాలకాం.)
.....వాఁ డీల్గకమున్నె, మసలక తెప్పించి మందుఁబోయించి
పసనుగా నొనరింపు ప్రాణదానంబు. (హరిశ్చం. ద్విపద ౨ భా.)

ఇత్యాదులందలి 'భాగు' అనునర్థముగల పసను శబ్దముగా గ్రహించినచో 'పసఁబసరు' అని నువర్ణ లోపము విచార్యము. పసశబ్దమె తెల్లాదులవలెఁ బ్రయుక్తముగానోపు. లేదేని, 'పెనుసీటికుప్ప కప్ప ఎనసిన పసక = సముద్రముయొక్క నలుపును గూడిన సొంపుచేత ననియు నర్థము చేయ వచ్చును. కాన 'పస' శబ్దమే తెల్లాదులవలె నివర్ణపరకముగాను, లేనిచో ద్రుతపరకముగాను ప్రయుక్తమనుట సమంజసము.

సంతత...మహిమక = ఎప్పుడును నీటిలోపల నుండుటయొక్క ప్రభావముచేత, ప్రాఁచి పట్టిన మేనితోక = పచ్చప్రాఁకుడు పట్టినదేహముతో, బయలు మెఱసి = (సముద్రము కుక్షినుండి) బయటికి వచ్చి, వాస...మునకున్ - వాసవ=ఇంద్రునిచేత, అధివాహిత = పూనుకొనఁబడిన, నిజ+ అనుజభవా = తనతమ్మునికూఁతురయిన గిరికయొక్క, వివాహమునకున్, వచ్చెను.

మైనాకుఁ డింద్రునిచే నెక్కలు తుండింపఁబడుటకు వెఱచి సముద్రమునఁ దాఁగికొనుట రామాయణాదులయందుఁ బ్రసిద్ధము. అతఁడు తమ్మునికూఁతురు పెండ్లికి వచ్చిన నెక్కలు పోవా యున్నచో నెక్కలు పోఁగొట్టు నింద్రుఁడేకదా యీ పెండ్లికి నిర్వాహకుఁడు.కనుక, పెండ్లిపెద్దను నవమానించునా యని తెలియునది. మైనాకునికి కుందనపుఁజాయ యొట్లున రామాయణమున,

ఇతి కృశ్వా మతిం సాధ్వీం సముద్ర శ్చన్న మంభసి, హిరణ్యనాభం మైనాక మువాచ గిరిసత్తమమ్.
(సుంద. 604)

ఇందులకు 'హిరణ్యనాభం' 'హిరణ్యశృంగం' అనుచో 'నాభిశబ్దో వ్యాధ్యక్షవాచీ శృగం చ పర్వతస్యాధ్యక్షమేవ' యని గోవిందరాజులు. 'హిరణ్యనాభం హిరణ్యప్రధానం హిరణ్మయ మిత్యర్థః' అని మహేశ్వరతీర్థులు.

చ. ఇరువురు దేవసంభరణు లిర్వురు నబ్జధరోన్నమత్కరాం
తరమహనీయు లిర్వురు న లనంతగుణాఢ్యులు గావునం బర
స్పరసమతాసమగ్రతర లై సఖ్యమునం గవగూడి మేరుమం
దరధరణీధరాన్వయుల లై తంసులు వచ్చిరి తత్క్షణంబునన్. 37

అ. ఇందు మేరుమందరపర్వతములు రెంటికినర్థద్వయము గలుగఁజెప్పినాఁడు గనుకనభేదాధ్య వసాయము తెలియునది. ఇరువురును, దేవసంభరణులు=(మేరు) దేవతలకు గృహారూపమున భరించిన వాఁడు, (మందర)దేవతలచేత సముద్రమథనముకొఱకు భరింపఁబడినవాఁడు, ఇర్వురుక్, అబ్జ... నీయులు, (అబ్జమనఁగా చంద్రుఁడును, శంఖమును.) -(మేరు) అబ్జధర = చంద్రధరుఁడయిన శివుని యొక్క, ఉన్నమత్ =ఎత్తఁబడుచున్న, కరాంతర=చేతినడుమ, మహనీయుఁడు=(విల్లుగా) ఒప్పిన వాఁడు,(మందర) అబ్జధర=పాంచజన్యమను శంఖమును ధరించిన విష్ణువుయొక్క, ఉన్నమత్కరాం తరములచేత, తఱుపఁబడినవాఁడు, (అబ్జో ధన్వంతరౌ చంద్రే నిధౌ శంఖపద్మయోఃi విశ్వము) ఇర్వురుక్, అనంతగుణ ఆఢ్యులు=(మేరు) అనంతుని-అనఁగా శేషుని - రూపమునన్నున్న అల్లెత్రాటి చేత నిండినవాఁడు,(మందర)అనంతమైన వాసుకియు నెడి కవ్వపుత్రాటిచేత నిండినవాఁడు,కావున్క, పరస్పర...సఖ్యమున్క -పరస్పర=ఒండొరులలోడి, సమతా = సమానధర్మమువలని, సమగ్రతర= మిక్కిలిపూర్ణమయిన, సఖ్యమున్క =మైత్రిచేత, కవగూడి=జతగూడి, మేరు.....సులు = మేరు మందరములు అనెడి పర్వతకులశ్రేష్ఠులు, తత్క్షణంబున్క, వచ్చిరి.

ఉ. రోహణశైలరాజము మరు ద్గిరితోడన వచ్చి నిల్చె వై
వాహికకార్యకర్త మఘు వంతుఁ డనంతసువర్ణరత్నసం
దోహము రాశివోసి విబు ధుల్ మనుజుల్ భుజగుల్ నుతింపఁగా
నా హిమవత్కుమారతన యామణి కుంకువ దెచ్చెనో యనన్. 38

అ. మరుద్గిరితోడన = మేరుపర్వతముతోఁగూడనే, రోహణశైలరాజము = రోహణమను పర్వతశ్రేష్ఠము, వచ్చి, నిలిచెను. ఎట్లనిన - వైవాహిక కార్యకర్త = పెండ్లికార్యమును జరుపు వాఁడు అగు, మఘవంతుఁడు=ఇంద్రుఁడు, ('ఇంద్రో మరుత్వాన్ మఘవాన్' అ.) అనంతసువర్ణ రత్న సందోహమున్క =కొలఁదిలేని బంగారమునొక్కయు రత్నములయొక్కయు సమూహమును, రాశిపోసి=ఉప్పఁగాఁబోసి, విబుధుల్ =దేవతలను, మనుజుల్, భుజగుల్ = నాగులును - అనఁగా

దేవకలోక మర్త్యలోక పాతాళలోకములను మల్లోకములందలి వారును, నుతింపఁగాఁ, ఆ హిమవత్ కుమార తనయామణికిన్ =హిమవంతుని కుమారుఁడయిన కోలాహలుని యీ కూఁతురు మిన్నకు, ఉంకువు=ఓలి, తెచ్చెనోయనన్ =తెచ్చినాఁడో యనునట్లుగా, వచ్చి నిలిచెనని సంబంధము.

మేరుపర్వతము బంగరుకొండ. రోహణపర్వతము రత్నాలకొండ. బంగారుకొండ వెంబడిని రత్నాలకొండ వచ్చినయిచుటను జూడఁగా పెండ్లిపెత్తనగాఁడయిన యింద్రుఁడు గిరికాదేవికి నోలిగా పెనుబంగారును రతనములను రాసులుగాఁబోసి నిలిపినట్లుండెనని యుత్ప్రేక్ష. రోహణము రత్నపర్వతమని ప్రసిద్ధి. 'గుణరత్నరోహణగిరే' అని ప్రతాపరుద్రీయము.

వ. మఱియున్ వచ్చిరి ధాత్రిఁ గల్గు నగసా ర్వ్రాజ్యకధౌరేయు లం
దఱుఁ దదూర్ధ్వభరా ప్తిఁ గ్రుంగు నవనిం ర్దామ్యత్ఫణారాజిఁ బ
ల్మఱు సంధించుచునుండఁ గాని వసుక ర్ల్యాణంబు వీక్షింప రా
వెఱచెన్ శేషుఁడు శేషవృత్తి కగునే ర్విస్రంభసంచారముల్. 39

అ. నగసార్వ్రాజ్యకధౌరేయులు = పర్వతాధిపత్యమునకు ముఖ్యధుర్ధంధరులయినవారు - అనఁగా మిక్కిలి ముఖ్యులయిన పర్వతాధిపతులు అందఱును, వచ్చిరి. తత్ భూరిభర ఆప్తిన్ = ఆ మేటిపర్వతములయొక్క అధికమయిన బరువుయొక్క ప్రాప్తిచేత, క్రుంగు = దిగఁబడుచున్న, అవనిన్ =భూమిని, శేషుఁడు, దామ్యత్ ఫణారాజిన్ =బడలుచున్న - అనఁగా సోలుచున్న - పడగలవరుసయందు, పల్మఱు, సంధించుచు నుండఁగాని, వసుకల్యాణంబు=వసురాజు పెండ్లి, వీక్షింప రావెఱచెను. ఏలనఁగా, శేషవృత్తికిన్ =దాసవృత్తిగల వానికని యర్థము-శేషశబ్దవృత్తిగలవానికని భావము. శేషుఁడను శబ్దము నామముగాఁ గలవానికనుట. ఇట వృత్తియనఁగా అభిధావృత్తి.విస్రంభ సంచారముల్ =ప్రణయవిహారములు-వేడుకకయిన తిరుగులాటలు, అగునే=అగునా-యుక్తపడవనుట.

వసుకల్యాణమనుచో కాంచనార్థకమయిన శబ్దవ్యుత్పత్తిని గ్రహించుటచేఁ బునరుక్తవదాభాసము. అర్థాంతరన్యాసము నలంకారము.

ఉ. వచ్చిన సింధుకాంతల న ర్వారిత సత్కరుణాభివృద్ధిచే
హెచ్చుగఁ జేసి గోత్రశిఖ ర్రీంద్రుల నున్నతి గారవించి వై
యచ్చరలోకభర్తయు హి ర్మాలయసూతికి నాస్పదంబుగా
నచ్చట నొక్క నూతనమ ర్హానగరంబు మదిం దలంచినన్. 40

అ. వైయచ్చరలోకభర్తయున్ = స్వర్గలోకాధిపతియైన యింద్రుఁడును, వచ్చిన, సింధుకాంతలన్ =వివాహార్థమువచ్చిన నదీకాంతలను, అవారితసత్కరుణాభివృద్ధిచేన్ =అడ్డులేని మంచికృపారసము పెనుపుచేత, హెచ్చుగఁజేసి=అతిశయించునట్లుచేసి, గోత్రశిఖరీంద్రులన్ =కులపర్వతశ్రేష్ఠులను, ఉన్నతిన్ =పొడువుచేత, గారవించి = బహూకరించి, హిమాలయసూతికిన్ = కోలాహలునకు, ఆస్పదంబుగాన్ =పట్టుగా-విడిపట్టుగా ననుట, అచ్చట, ఒక నూతనమహానగరంబున్, మదిన్ తలంచినన్.

సింధుకాంత లభివృద్ధిచే హెచ్చునవి. గోత్రశిఖరీంద్రులు ఉన్నతిచేత గారవమందుదురు - కాన మొదటివానిని అభివృద్ధిచే హెచ్చించి రెండవవారిని ఉన్నతిచే గారవించినాఁడు. ఏ ధర్మము గలవారియం దా ధర్మ మాపాదించినాఁడనుట. కోలాహలునకు కేవలనగరముగాక మహానగర మేల? అందు నది నూతన మేల? యున్నచో హిమాలయసూతికదా! అట్టివానికి చిన్ననగరములు చాలవు.

అవ్వటి మహానగరములును కాలవు. అంతకుఁదగిన పెద్దనగరము నూతనముగా నిర్మింపవలసినదే. అదియుఁ బనివాండ్రను గొని కట్టించుటకుఁ బెక్కులేండ్లును బట్టును. కాన 'మదిఁ దలంచినఁ' చేయుపలయును. చేయువాఁడు 'వైయుచ్చరలోకభర్త' కదా. దీనికి మీఁదికన్వయము.

సీ. నిమ్నప్రపాతాంత నిర్ఝరపరిఖతోఁ, గనుపట్టఁ గోటయై కటకపరిధి
మణిచిత్రకిరణతోరణమాలికలతోఁ బ్రబ, కాశించె గృహములై గహ్వారములు
శుచికరోపలభంగ సోపానసరణితోఁ, జెలఁగె సౌధాళియై శిఖరపాళి
ఘనసారవసుసార గంధసారములతో, నలరె నంగడులై తటాజిరములు

తే. కలమధుర కోకిలాలాప కలనతోడఁ, జెన్నలరెఁ గన్నెలై కొన్ని చిన్నిలతలు
సమధికస్కంధ శాఖాభుజములతోడఁ, దనరెఁదరుణాగ్రగణ్యులై తరువులెల్ల.

అ. నిమ్న ...పరిఖతోఁ - నిమ్న=లోఁతయిన, ప్రపాత అంత=('ప్రపాతస్తు తటో భృగుఃఅ.) పర్వతశిఖరములక్రింద నుండెడు పాడవయిన ప్రదేశములయొక్క చివరలను ప్రవహించునట్టి, నిర్ఝర=(ప్రవాహో నిర్ఝరో ఝరఃఅ.) సెలయేళ్లనెడు, పరిఖతోఁ=అగడ్తతో, కటకపరిధి = ('కటకం వలయే సానా' అ. 'పరివేషస్తు పరిధిఃఅ.) చటిలయొక్క వలయము - వలయాకారముగా నున్న నిలువుబండలచాలు, కోటయై, కనుపట్టెను, మణి...మాలికలతోఁ - మణి = రత్నముల యొక్క, చిత్ర=నానావిధములయిన, కిరణ=కాంతులనెడు, తోరణమాలికలతోడఁ=తోరణముల వరుసలతోడ, గహ్వారములు=గుహలు, గృహములై ప్రకాశించెను.

శుచి...రణితోఁ - శుచికర=తెల్లనికిరణములుగల చంద్రునియొక్క, ఉపల=శిలయొక్క - అనఁగా చంద్రకాంతపు డాలయొక్క, భంగ = తునియలనెడు, సోపానసరణితోడఁ = మెట్లచాలుపులతోడ - భంగ మనఁగా నిచట మెట్లవరెను అలలవరెను చాలుపుగానుండునది, అలచాలుపుగానుండు చంద్రకాంతపుడాలు, (ఇదియె. 'మణిపట్టిభంగసరణిఁ' అని మనుచరిత్ర మునఁ జెప్పఁబడినది. మణిపట్టి = మణులపలకలయొక్క, భంగ = అలలవంటి చాలుపులయొక్క, సరణిఁ =దారినని యర్థము. కాళిదాసును 'భంగీభక్త్యా విరచితవపుఃఅ(మేఘసందేశము,) అని మెట్ల చాలుపుపరముగాఁ జెప్పినాఁడు.) సౌధాళియై=మేడలవరుసయై, శిఖరపాళి=శిఖరములసమూహము, చెలఁగెను. ఘనసా...రములతోఁ - ఘనసార=కర్పూర పరఁటులనెడు కర్పూరముతోడను, వసు సార=రత్నశ్రేష్ఠములనెడు మతింతమేలయిన మణులతోడను, గంధసారములతోఁ = చందన వృక్షములనెడు చందనముతోడను, తట అజిరములు=తటముల అంగణములు - అనఁగా ముంగిళ్ల ప్రదేశములు, అంగడులై, అలరెను.

కల...తోడఁ - కలమధుర = అవ్యక్త మధురములయిన, కోకిల ఆలాప = కోయిలపలుకు లనెడు, కలనతోడఁ = అవ్యక్తమధురములయిన కోయిల పలుకులవంటి పలుకులతోడ, కొన్ని, చిన్నిలతలు=లేఁదీఁగలు, కన్నెలై =కన్నెపడుచులై, చెన్నలరెఁ =శోభనమొందెను. సమధిక ...ముల తోడఁ - సమధిక =పొడవులయిన, స్కంధ=బోదెలనెడు భుజశిరస్సులుగల, శాఖ=కొమ్మలనెడు, భుజములతోడఁ =బాహువులతో, తరువులెల్లఁ =వృక్షములన్నియు, తరుణ అగ్రగణ్యులై = చేటి వయసుకాండ్రగు పురుషులై, తనరెఁ =ఒప్పెను. ఇంద్రానుగ్రహమున నిర్ఝరాదులకుఁ బరిభాది రూపములు సిద్ధించుటవలన నారోపశంక సేయఁగూడదు.

ఉ. ధాతుపరాగరక్తియును శ్రీదంతవిభక్తియుఁ జామరప్రకా
శాతిశయంబు సంకులమ శ్రీచాంకనమున్ గదళీకదంబసం
భూతియుఁ గర్బురాకృతియుఁ శ్రీ బుష్కరభూతియుఁ బూని భద్రకా
ఖ్యాతి వహించె మించెఁ బృథు శ్రీ గండము లచ్చట నద్భుతంబుగాన్. 42

అ. ఇందు కోలాహలపర్వతమందలి గండశిలలు పట్టణమునకుఁదగిన భద్రగజత్వఖ్యాతిని వహించెనని చెప్పినాఁడు. కనుక, గండశిలాధర్మములన్నియును భద్రగజధర్మములుగాఁ జెప్పఁబడుచున్నవి. ఎట్లనిన - ధాతుపరాగరక్తియును = గైరికధాతువు ధూళియొక్క యొఱుపును, గైరికధాతురజముచే శేఖాశృంగారరంజనమును - రేకలుగా నలంకారమునకై రంగుపెట్టుటయునుట. దంతవిభక్తియున్ =('దన్తః సానుని కథ్యతే' అని విశ్వముచొప్పున దంతమనఁగా సానువును గనుక) సానువుల పేర్వాటును-ఏనుఁగు దంతముల విభాగమును, చామరప్రకాశ అతిశయంబు = చమరీ మృగసమూహాముయొక్క, ప్రకాశాతిశయమ్ము=వింజామరల ప్రకాశాతిశయమును, సంకుల మదాంకనమున్ =(సంకులనఁగా జవ్వాదిపిల్లలు) జవ్వాదిపిల్లల మదచిహ్నమునని యర్థము. (సంకులన్నచోట 'అసంబుద్ధా భవే ద్వా వు రస్త్రీయాం ల్యాదివర్గకే' అను అధర్వణవచనముచేత వుప్రత్యయము చెప్పినాఁడుగాఁడు. సంకులమదాంకనమన్నది షష్ఠీతత్పురుషసమాసము. 'షష్ఠీ భవే ద్వితీయాతుల్యా తత్పురుషసంజ్ఞికా నామ్నామ్' అను నన్నయభట్టీయ సూత్రముచేత షష్ఠీస్థాన మందు 'సంకుల' అని ద్వితీయ వచ్చినది.) సంకులమైన గజమదచిహ్నము నని యర్థాంతరము. కదళీకదంబసంభూతియున్ = అరటిచెట్లయొక్క కడపచెట్లయొక్క పుట్టుకయును - ('కదళీ వైజయన్త్యాం చ రంభాయాం హరిణాంతరే' వి. 'కదంబ మాహు స్సిద్ధార్థే నీపేపి నికురుంబకే' విశ్వము.) అనుచొప్పున పతాకల సమూహాముయొక్క గొప్ప వైభవము. [ఏనుఁగులపయిని పతాకలుగట్టుట ప్రసిద్ధము. దీనిని దెంచనము లనెదరు. భారత విరాటపర్వమున,

'పొడవుల సడిసన్న యొడళులు దెంచనమ్ముల పెంపు గగనంబు కొలఁదివెట్ట'

ఇది రేనుంగుల పయిఁ గట్టు నాయుధప్రాయములయిన పతాకలు. దీనినే 'కూలు నేనుఁగులుఁ గుంభమధ్యముల, వ్రాలు మావతులుఁ బైవ్రాలు దెంచనలు' (రామా. యుద్ధకాం.) అని యున్నది. విరాటపర్వమందలి దెంచనమ్ములకు మాఱుగా డెక్కీయమ్ములనియుఁ బాఠము చూపట్టుచున్నది. దీనిని పెద్దపిరంగిపూని సీతారామాచార్యులు వ్రాసిరి. దంచన, దంచనము అను శబ్దములకే కాని దెంచనములకుఁగాదు. 'దంచనపుఁదేతులు గంగను కాసెచుట్టుగా' (ఆముక్తమాల్యద) ధంచనములును జబురుజంగులును తుపాకులును (కళాపూర్ణోద).

కదళీశబ్దమునకు,'కదళీ వైజయన్తీ' అని వాలాయుధుఁడు. ఏనుఁగు నంబారిమోఁది పెక్కుమని శబ్దరత్నాకరము. 'కదళీకాంచనకట్యుల్ మెఱయు లేఖస్వామి చౌదంతిపై' అని మనుచరిత్రమును,అంబారిమోఁది పెక్కుమయినచేతనే 'పొడువుల సడిసన్న యొడళులు దెంచనమ్ముల పెంపు' నని యొడలి పొడువులతో దెంచనమ్ముల పెంపును గగనమును కొలఁది పెట్టెనన్నాఁడు. కేవలాయుధపరమయినచో నట్లుచెప్పుటకు వీలుపడదు. కాన, దెంచనములనఁగా అంబారిమోఁది పెక్కుములె. తెక్కీయమ్ములని యిందులకుఁ బాఠాంతరము చూపట్టుటయు నిందుల కుపబలముగానే యున్నది.] కర్బురాకృతియున్ =తమ నీలవర్ణమును-ఏనుఁగు నీలవర్ణమును, పుష్కరభూతియున్ =(పుష్కరమనఁగా 'పుష్కరం కరివాస్త్రాగే వాద్యభాండముఖే జలే' అ. అనుటచే జలమును,ఏనుఁగుతొండము

శోనయు, భూతియనఁగా 'భూతి ర్భాశంగశృంగారే జాతౌ భస్మని సంసది' వి. అనుటచే సమృద్ధియను నేనుంగు శృంగారమును) జలసమృద్ధి యని యర్థము. తొండము శృంగారమునని యర్థాంతరము. పూని=ధరించి, పృథుగండములు=గొప్పలయిన గండశిలలు, అచ్చట్, అద్భుతంబుగాఁ, భద్రతాఖ్యాతిఁ=భద్రగజములనెడి ప్రసిద్ధిని - భద్రగజములగుటను, వహించి, మించెనని యర్థము. భద్రమనఁగా శుభమును, గండములనఁగా గండదోషములు, పృథుగండములు అనఁగా గొప్ప గండములను దోషముల, భద్రతాఖ్యాతి వహించెఁ=శుభములను మించెను. ఇది అత్యాశ్చర్యము గాన 'అద్భుతంబుగా' నన్నాఁడు.

ఏనుఁగులకును, గుఱ్ఱములకును నలంకారముగా చామరము గట్టుట తొల్లి గలదు. 'లంబమాన రవిరథతురంగ శృంగార చారుచామర చ్ఛటాప్రేక్షణ తృణోద్గ్రీవ చమరసముదయంబగు నుదయంబున' (మను-1-72) మఱియు శిలాతలంబుల జవ్వాదింగూర్చి 'కసటువో చీఁ అండఁ గరఁగి కట్టలనంటి గమగమవలచు చొక్కపుజవాజి' (మను-2-55).

ఉ. జాతికిసెల్ల రాజపరి ర్యచర్యయు గాలికి నెక్కు డన్న వి
ఖ్యాతియు రాఁ గురంగములు ర్యగట్టున నేమితపం బొనర్చెనో
యాతతశృంగభారరహితా ర్యత్మమహాముఖకాంతతా ప్తి నౌ
రా తనరారె నన్నియుఁ దు ర్యరంగములై తదభీష్టసంపదన్. 43

అ. కురంగములు=శేళ్లు, జాతికిసెల్లఁ=తమ లేడిజాతికంతయు, రాజపరిచర్యయుఁ = రాజసేవయని యర్థము - చంద్రసంగతియని భావము, గాలికిఁ ఎక్కుడు అన్న విఖ్యాతియుఁ=గమన వేగమందు వాయువుకంటె నధికమనెడు ప్రఖ్యాతియు నని యర్థము. వాయుదేవునకు - ఎక్కుఁడు వాహనమని భావము. రాఁ=ఈరెండును వచ్చుకొఱకు, గట్టునఁ = కోలాహల పర్వతమందు, ఏమితపంబు ఒనర్చెనో, తదభీష్టసంపదఁ=వానికోరిక యొడఁగూడుటగా, ఆతత...తాప్తిఁ - ఆతత=నిడుదలయిన, శృంగభార రహిత = కొమ్ములబరువు లేనట్టి, ఆత్మమహాముఖ = తమ పెను మొగములయొక్క, కాంతతా+ఆప్తిఁ =సొగసుందనమునొయొక్క ప్రాప్తిచేత, అన్నియును, తురంగములై=గుఱ్ఱములై, తనరారెను, జెఁరా=భళాయని యర్థము. (శృంగారము కొమ్ముఅనఁగా ఊకారము-ఆతత శృంగభారరహిత=నిడుదలయిన ఊకారములేనట్టి, ఆత్మమహాముఖ=తమ కురంగశబ్దము ముఖవర్ణమయిన, కాంత=కకారమునొయొక్క అంతము - అనఁగా లోపము - గల, తాప్తి=తకార ప్రాప్తిచేత, తురంగములై తనరారెనని యర్థము.)

అనఁగా ఊకారరహితమయిన కురంగశబ్దము లోలికకారము కేవలకకారమని గ్రహించునది. కేవల కకారస్థానమందు 'త'కారము వచ్చి కకారముమీఁది ఊకారముతోఁ గూడికొని తురంగమయినదని యాశయము. అనఁగా కురంగాకారము తురంగాకారమై, కురంగశబ్దము తురంగశబ్దమై, ఆకృతిచేతను, నామముచేతను కురంగములు తురంగము లయ్యెనని యాశయము.

చ. హరివరతంత్రవృత్తియు మ ర్యహామణిచాపశరానుబంధబం
ధురతయు రాజహంసకవి ర్యనోదనముం బవిఘోషఘర్ఘర
స్వరమును చిత్రవిగ్రహవి ర్యశంకటభావమునఁ బూని శైలరా
ట్పురి నరదంబులై శరద ర్యమ్ముల్ నెరసెం జపలాంశుసంపదన్. 44

అ. ఇందుఁ గోలాహలునియందలి మేఘములు పట్టణోచితరథము లయ్యెనని చెప్పినాఁడు గనుక మేఘధర్మములన్నియు రథధర్మములుగాఁ జెప్పఁబడినవి. హరిపరతంత్రవృత్తియున్ =(హరియనఁగా నింద్రుఁడును,గుప్తియును.)ఇంద్రునకు లోనయినవృత్తిని-గుప్తులకు లోనయిన వృత్తిననియు, మహా...ధురతయున్ = (మణిచాపమనఁగా ఇంద్రధనుస్సును మణిమయమయిన చాపమును. శరమనఁగా జలమును బాణమును.) ఇంద్రచాపముతోను జలముతోను కూడిన సొగసును - మణిమయములయిన ఎండయు బాణములయు కూడికపలని సొగసును, రాజహంస కవి నోదనమున్ - రాజహంస = రాజాంచలనెడు, కవి = పక్షులయొక్క, నోదనమున్ = పోకార్పును, (మేఘములకును హంసలకును విరోధము. మేఘోదయమును జూడఁగా హంసలు మానస సరస్సునకుఁ బోవును. లేక - రాజ = చంద్రునియొక్కయు, హంస = సూర్యునియొక్కయు, కవి= శుక్రునియొక్కయు, నోదనమున్ = ఆచ్ఛాదనముననియు నర్థము. రాజహంసక = రాజశ్రేష్ఠులయొక్క, వినోదనమున్ = క్రీడించుటను - రాజోత్తములకు విహారాదులచే నుల్లాసముగొలుపుటయు నని యర్థాంతరము. పవిఘోషఘర్ఘరస్వరమును = ఘర్ఘరస్వరమువంటి - అనఁగా నేమిధ్వనివంటి వజ్రనిర్ఘోషమును-అనఁగా ఉఱుమును-ఉఱుమువంటి నేమిధ్వనిని, చిత్రవిగ్రహవిశంకటభావమున్ =('విశంకటం పృథు బృహద్విశాలం పృథులం మహత్' అ.) కామరూప శరీరమహత్వమును - అద్భుతాకార మహత్త్వమును, పూని=వహించి, శైలరాట్పురిన్ = కోలాహలపర్వతరాజపట్టణమందు, అరదంబులై =రథములై, శరదముల్ =మేఘములు, చపల+అంశుసంపదన్ =మెఱపుఁదీఁగలయొక్క కిరణసంపత్తిచేతను - చపల+అంశుసంపదన్ =చంచలములయిన కాంతిసంపదచేతనని రథపరముగా, నెరసెన్ =వ్యాపించెను.

చ. గిరివరఘోరకందరలఁ గేవలవన్యగజైకవృత్తిచేఁ
దరలక యున్న సత్కృతము తప్పనె యప్పురికేసరుల్ నృకే
సరులయి పూర్ణపౌరుషవి శాలత మించె మహానృకేసరిం
బరునకు మార్కొగం బిడమి భక్తునిఁ బ్రోవ సటల్ ఘటింపమిన్. 45

అ. గిరివరఘోరకందరలన్ =కోలాహలమందలి భయంకరములయిన గుహలయందు -(దరీ తు కన్దరో వా స్త్రీ - 'కందరా గ్రీవోలూక-ప్రభృతుల స్త్రీత్వంబు వైభాషికంబు')కేవల...వృత్తిచేన్ - కేవల=ముఖ్యమగునట్లుగా, వనీ=వనమందలి, అగ=వృక్షములవలన, జ=పుట్టిన, ఏకవృత్తిచేన్ = ఒకటేవృత్తిచేత, - అనఁగాఁ గేవల వనవృక్షఫలాద్యాహారనియతవ్యాపారముచేత నని యర్థము. కేవలము, వన్యగజ=అడవియేనుఁగులే, ఏకవృత్తిన్ =ముఖ్యవ్యాపారముగా, అనియె ముఖ్యమయిన యాహారముగానని భావము. తరలక = చలింపక, ఉన్న, సత్కృతము = మంచికార్యము - పుణ్యమనుట - అనఁగా కొండగుహలందు వన్యాహారములతోఁ దపము చేయుట, తప్పనే=వ్యర్థమగునా! కాదు. కనుకనే, కేసరుల్ = సింహములు, అప్పురిన్ = ఆ పట్టణమందు, నృకేసరులై = పురుషశ్రేష్ఠులై, పూర్ణపౌరుషవిశాలతన్ = నిండయిన పరాక్రమముయొక్క వితివిచేతనని యర్థము - నిండయిన పురుషాకారముచేతనని భావము. (పౌరుషం పురుషస్యోక్తం భావే కర్మణి తేజసి' అని విశ్వము.)మహానృకేసరిన్ =మహానృసింహుని, మించెను, ఎందుచేతననఁగా - పరునకు మార్కొగంబు ఇడమిన్ = శత్రువునకు పెడమొగము వహింపకపోవుటచేతను-భక్తునిన్ బ్రోవన్, సటల్ =(సట

లనఁగా అసత్యములు) అసత్యములాడకపోవుటచేతను మహానృసింహుని మించెనని సంబంధము - మహానృసింహుఁడు పరునకు మార్మ్నగముపెట్టినవాఁడును, భక్తునిఁ బ్రోచుటకు సటలు(అసత్యములు) ఘటించినవాఁడును, అని దోషారోపము. మార్మ్నగంబిడుట=మనుష్యరూపమునకు మాఱయిన సింహ ముఖముఁదాల్చినవాఁడనియు,సటలుఘటించినాఁడనఁగామెడమీఁదజూలుగలవాఁడనియునుభావము.

మొదట కేసరులు, పిదప నృకేసరులయినవి; అవతల మహానృకేసరిని మించినవి అన్నందున కేసరు లుత్కృష్టమయిన నృకేసరిజన్మమునొంది యా జన్మమందుఁ దమకంటె నధికుఁడయిన మహా నృకేసరిని జయించిన సరోత్కృష్టదశను జెందెనని స్వారస్యము స్ఫురించుచున్నది. సటయనుపదము కల్లయనుటకు 'పలపులు సట వావులు నహి' సారంగధరచరిత్రము. అలం.శ్లేషానుప్రాణిత వ్యతిరేకము.

సీ. విపులవప్రంబులు నవిప్రవరావాస,వాటముల్ కల్యాణ నకూటములును
భూదారవర్గముల్ నభూరికంచుకిఖడ్గి, హరిరాజతతులు యూ నథాధిపతులు
శ్యామాసమాజముల్ నసామోదవిటపప్ర, కాండముల్ సరసులనితండములును
నిర్జరస్థానముల్ నిరుపమగణికావి, నోదముల్ వంశీని నాదములును

తే. గలుగుఁగాకేమి నగములఁ గలుగు టరుదె
కలయ నివియెల్ల నిజనామ నగరిమ వదల
కచట నుచితార్థగతిఁ బూను నటరిది గాక
యనఁగ హరికృపఁ బట్టినం నబయ్యె వనము. 46

అ. విపుల వప్రంబులు = విరివియైన సానువులును, వి+ప్రవర+ఆవాసవాటముల్ = పక్షి శ్రేష్ఠములు నివాసపువరుసలు, కల్యాణకూటములును=(కూటోఽస్త్రీ శిఖరం శృంఙ్గిమ్' అ.) బంగారు శిఖరములును, భూదారవర్గముల్ = పందులగుంపులు, భూరి...తతులు - భూరి = పెక్కులయిన, కంచుకి = సర్పములయొక్కయు, ఖడ్గి=ఖడ్గములయొక్కయు, హరి=సింహములయొక్కయు,రాజ= (రాజా ప్రభౌ నృపే చంద్రే యక్షే క్షత్రియశక్రయోఃవిశ్వ.)యక్షులయొక్కయు, తతులు=సమూహ ములును, యూథాధిపతులును=గుమికి మొనగాండ్రయిన మృగములును, శ్యామాసమాజముల్ =ప్రేంక ణపుతీఁగలగుంపులును, స+ఆమోదవిటప ప్రకాండముల్ = వాసనలతోఁగూడిన కొమ్మలుగల చెట్టు బోదెలును, సరసులతండములును = కొలఁకుల సమూహములును, నిర్జరస్థానముల్ = దేవతాస్థానము లును, నిరుపమగణికావినోదముల్ = సాటిలేని యడవిమొల్లల వేడుకలును - ('గణికాయాంథికాం బష్టా' అ.) వంశీనినాదముల్ = బొంగువెదుళ్లయొక్క ధ్వనులును, కలుగుట, కాక యేమి = కోలా హల పర్వతమందుండిన నేమాయెను, నగములఁ = పర్వతములందు, గలుగుట=ఉండుట, అరుదె= ఆశ్చర్యమా = కాదసుట. ఇఁక నేమనఁగా, కలయఁ ఇవియెల్లఁ = ఈచెప్పఁబడిన వప్రాదులన్ని యును, నిజనామగరిమఁ = తమపేరిగౌరవమును, వదలక, అచటఁ, ఉచితఅర్థగతిఁ = పట్టణ మునకు ఉచితమయిన వస్తురీతిని, పూనుట - అనఁగా.

విపులవప్రంబులు=(సానుప్రాకారయోర్వప్రకఃవి.) విఱివియైన కోటలును, విప్ర+వరావాస వాటముల్ = బ్రాహ్మణశ్రేష్ఠుల యిండ్లవాడలును, కల్యాణకూటములును = (వాసఃకూటోద్వయోశ్శాలా' అ.) శుభకరమయిన గృహములును, భూదారవర్గముల్ = భూమి దార - అనఁగా పెండ్లిగా గలిగిన రాజుల సమూహములును, భూరి...తతులు - భూరి=అనేకులయిన, కంచుకి=కవచముదాల్చిన వారియొక్కయు, ఖడ్గి = ఖడ్గములఁదాల్చినవారియొక్కయు, హరి=అశ్వములయొక్కయు, రాజ=

క్షత్రియులయొక్కయు, తతులు = సమూహములును, యూథాధిపతులు = సేనాపతులును, శ్యామా సమాజముల్ = నడియౌవనముగల స్త్రీలసమూహములును, ['శ్యామాస్వఙ్గం చకితహరిణీప్రేక్షణే దృష్టిపాతమ్' (మేఘసందేశము) అని కాళిదాసును 'శ్యామాలతల'ను స్త్రీలమేనికి సాటిగాఁజెప్పినాఁడు.] సామోదవిటపప్రకాండముల్ = సంతోషముతోఁగూడిన విటశేఖరుల సమూహములును - (విటపో నష్ఠ్రియాం స్తంబశాఖావిస్తారపల్లవే, విటాధిపే నా' మేదిని) సరసుల తండములును= రసికులసమూహములును, నిర్జరస్థానముల్ =జర - అనఁగా ముదిమి - లేనివారల (వయసుకాండ్ర) స్థానములును, నిరుపమగణికావినోదముల్ = అసమానలయిన వేశ్యాంగనల వినోదములును, వంశీనినాదములును = పిల్లఁగ్రోవుల ధ్వనులును, అని, ఉచితార్థగతిఁబూనుట = పట్టణమునకుఁదగినవస్తువులరీతిని వహించుట - పట్టణమునకుఁదగిన ప్రాకారాదివస్తువులగుట, అరిదిగాక = ఆశ్చర్యమేకాని, అనఁగన్ = అనునట్లుగా, హరికృపన్ = ఇంద్రుని యనుగ్రహముచేత, వనము = కోలాహలపుఅడవి, పట్టనం బయ్యెన్ = ఒక పట్టణమాయెను.

మ. ఘనఘోషార్భటియున్ సమీరణముఖా ర్పి ఘూతాహితానాహత
స్వననానాసుషిరావళీఘుమఘుమ ర్పి వ్యాపారముం గిన్నరీ
నినదంబుం గలకంఠికారవసుధా ర్పి నిష్ఠ్యూతియున్ ఝర్ఝరా
ఘనినాదంబును నందుఁ గ్రందుకొనుచుం ర్పి గప్పెం గకుప్పాళికన్. 47

అ. ఘనఘోషార్భటియున్ = మేఘములగొప్పధ్వనియని యర్థము - (కాంస్యం తాళాదికం ఘనమ్' అన్నట్లు ఘనమనఁగా కాంస్యతాళాదిధ్వని గనుక) తాళాదికాంస్యవాద్యఘోష మని యర్థాంతరము. సమీ...వ్యాపారముల్ - సమీరణ = వాయువుచేత, ముఖాఘూత = ముఖప్రదేశ మందలి తాఁకుడుచేత, ఆహిత = కూర్పఁబడినదియు, అనాహత = కొట్టువడనిదియునయిన, స్వన= నాదములగల, నానాసుషిరావళీ = నానావిధబిలసమూహమందలి, ఘుమఘుమవ్యాపారముల్ = ఘుమఘుమాకారము నని యర్థము. సమీరణ = (సమ్యక్ + ఈరణం = సమీరణమని వ్యుత్పత్తి - లెస్సగాఁబలుకుచున్నదయిన, ముఖ = ముఖముచేత, ఆఘూత=పూరించుటచేత, ఆహిత అనాహత= ఆహితమును అనాహతమునయిన, స్వన = నాదములగల, నానా=నానావిధములయిన, సుషిరావళీ= వంశాదివాద్యములయొక్క, ఘుమఘుమవ్యాపారమని యర్థాంతరము. ('వంశాదికం తు సుషిరమ్' అని అ.) కిన్నరీనినదంబుల్ = కిన్నరపక్షి కాంతలధ్వనియునని యర్థము - కిన్నరీవాద్యవిశేషనాద మని యర్థాంతరము. కల...తియున్ - కలకంఠికా = ఆఁడుకోవెలలయొక్క, ఆరవసుధా = నాదమనెడి అమృతమయొక్క, నిష్ఠ్యూతియున్ = వెడలఁగ్రక్కుటయు నని యర్థము - అవ్యక్త మధురమయిన కంఠనాదములగల స్త్రీలయొక్క మధురనాదమని యర్థాంతరము. ఝర్ఝర + ఓఘ నినాదంబును = విశీర్ణనదియొక్క ప్రవాహధ్వనియునని యర్థము - (వాద్యప్రభేదా డమరు మర్దల డిండిమ ఝర్ఝరాః' అని అ. 'విలంబితం ద్రుతం మధ్యం తత్త్వమోఘో ఘనం క్రమాత్' అ.)వాద్య విశేషముయొక్క - అనఁగా జేగంటలయొక్క ద్రుతనినాదమని యర్థాంతరము. అందున్ = ఆ కోలాహలాచలపట్టణమందు, క్రందుకొనుచున్ = దొమ్మియగుచు, కకుప్పాళికన్ = దిక్కుల సమూహమును, కప్పెను-(దిశస్తు కకుభః కాష్ఠాః' అ.) దిక్కుల నెల్లఁగ్రమ్మొనను ట. పర్వతమందు స్వాభావికములగు మేఘాదులధ్వనులను పట్టణమందలి వాద్యాదుల ధ్వనిగా సమర్థించినాఁడు.

మ. అగురుత్తోదపటీరభేద ఘనసా ర్పి రామోదసంభేదము
మృగనాభిద్రవచర్చికల్ వికచమ ర్పి ల్లీ మాలికల్ కీరరా

జగరుద్రాజివిరాజితోరణము లం ధ చచ్చామరంబుల్ ధగ
ద్ధగితామూల్యమణీవితానకములుం ధ దదూభ్భమిం బొల్చెం దగన్. 48

అ. అగురుక్షోద = అగరుచెట్ల పొడియొక్కయు, పటీరభేద = చందనపుద్రవానితునియలయొక్కయు, ఘనసార=కర్పూరపరటులయొక్కయు, ఆమోదసంభేదముల్ =పరిమళములకూడిక లనియర్థము - అగరుచందన కర్పూరములయొక్క మేళములని యర్థాంతరము. మృగనాభిద్రవచర్చికల్ =మృగములయొక్క నాభిరక్తపుపూతలని యర్థము - కస్తూరి గందపుబూతలని యర్థాంతరము. వికచమల్లీమాలికల్ =వికాసముతోగూడిన మల్లెతీగలచాలుపులని యర్థము. వికసించిన మల్లెపూలదండలని యర్థాంతరము. కీర...రణములు - విరాజి=రాజిల్లుచున్న -తోరణములవలెనుండు, కీరరాజ=మేటి చిలుకలయొక్క, గరుత్రాజి=ఈకలచాల్పులని యర్థము - ఉరణములనగా కొండగొతియలును గనుక చిలుకల ఈకలచాలుపులును గొండగొతియలుననియు-కీరరాజగరుద్రాజుల వంటి విరాజించుచున్న తోరణములని యర్థాంతరము. అంచత్ చామరంబుల్ = ఒప్పుచున్న చమరీమృగ సమూహములని యర్థము - వింజామరలని యర్థాంతరము. ధగద్ధగితఅమూల్యమణీవితానకములుక్ =ధగధగమని మెఱయు విలువలేని మణులసమూహములని యర్థము. ధగధగమని మెఱయు వెలలేని రత్నముల ('అస్త్రీ వితానముల్లోచఃʼ అని అ.) మేలుకట్టులని యర్థాంతరము. తద్భూమిక్ = ఆ స్థలమందు, తగన్, పొల్చెను. పర్వతమందలి సహజములయిన అగరుచందన వృక్షాదులను పట్టణమందలి అగరుచందనాద్యలంకార వస్తుసామగ్రిగా జెప్పినాడు.

సీ. పద్మినీనవపాత్ర ధ పాళికానీతగం, ధరజంబు లొకవంక ధ దాపులీన
వరవర్ణినీవర్గ ధ పరికల్పితాంగరా,గ విశేష మొకచాయ ధ గడలుకొనగ
రంభోరు కాండోత్క ధ రపురోముఖన్యస్త, ఫలజాత మొకదెస ధ బరిఢవిల్ల
బూగీసుకంధరా ధ పుంఖితక్రముకతాం, బూలీదళము లొక్క ధ పొంత నెసగ

తే. మిత్రకాంతాభిలక్షితా ధ రాత్రికములు, శ్రుతిహిత ద్విజకామినీ ధ సుస్వరములు
మృగవిశా లేక్షణాదత్త ధ మృగమదములు, బలసియందుశుభార్థవై ధ భవము దెలుప.

అ. అందుక్ =ఆ కోలాహలపర్వత పట్టణమందు, పద్మినీ...రజంబులు - పద్మినీ=తామర తీగచేత, నవపాత్రపాలికా=వివాహమునందు నవధాన్యములు పోసెడి పాలిక మూకుళ్లవలెనున్న, నవపాత్రపాలికా=క్రొత్తపోకులసమూహముచేత, ఆనీత=చేకొనబడిన, గంధరజంబులు=పరిమళముతోగూడిన పుప్పొడులని యర్థము. పద్మినీ=పద్మినీజాతి స్త్రీలచేత, నవపాత్రపాళికా = క్రొత్తపాత్రలవరుసచేత, ఆనీత=తేబడిన, గంధరజంబులు=గందవొళ్లని యర్థాంతరము. శుభసూచకముగాబేరుటాండ్రు పాత్రలయందు గందవొడి పెచ్చుట గలదు. ఒకవంక =ఒకపైపున, తావులీనక్ =వాసనలు గుబాళింపగా, వర...విశేషము-వరవర్ణినీవర్గ=(స్త్రీరత్నేచ ఫలిన్యాంచ దృశ్యతే వరవర్ణినీ' విశ్వము.) ప్రేంకణపుతీగల సమూహముచేత, పరికల్పిత=కల్పింపబడిన, అంగ = తమయాకారముయొక్క, రాగవిశేషము=రక్తచ్ఛాయా విశేషమని యర్థము. ప్రేంకణపుతీగ లెట్టిగానుండును. (వరవర్ణినీవర్గ=స్త్రీసమూహముచేత, పరికల్పిత=చేయబడిన, అంగరాగ విశేషము=మైపూతయనియును,) ఒకచాయక్ =ఒక్కపైపున, కడలుకొనగక్ = నెరయగా, చందన చర్చితలగు స్త్రీలును శుభనిమిత్తమే.

రంభో...జాతము- రంభా=అరటిచెట్లచేత, ఊరు=గొప్పలయిన, కాండ=బోదెలయొక్క, ఊత్కర=సమూహముయొక్క, పురోముఖ=అగ్రభాగమందు, న్యస్త=ఉంపబడిన - అనగా గెల

వేయఁబడిన, ఫలజాతము=ఫలసమూహమని యర్థము. (రంభోరు=స్త్రీలయొక్క, కాండ = సమూహముయొక్క, ఉత్కర=ఎత్తఁబడిన చేతులయొక్క, పురోముఖ=అగ్రభాగమందు,న్యస్త=ఉంపఁబడిన, ఫలజాతము=నానావిధఫలసమూహమనియు.) ఒకదెసన్, పరిఢవిల్లన్ = ఒప్పుచుండఁగా-స్త్రీలు చేతుల ఫలములెత్తికొని యుండుటయు శుభసూచకము. పూగీ...దళములు - పూగీ=పోఁక చెట్లచేత, సుకంధరా = యోగ్యమగు కంఠప్రదేశమందు, పుంఖిత = నిండింపఁబడిన, క్రముక = పోఁకలును, తాంబూలీదళములు = తములపాఁకు తీఁగలుననియర్థము. అనఁగా పోఁక చెట్లును తముల పాకు తీఁగలును మెలఁగియున్నవనుట.(పూగీసుకంధరా=పోఁక బోదెలవంటి కుత్తుకలుగల స్త్రీల చేత, పుంఖిత=కూర్పఁబడిన, క్రముక తాంబూలీదళములు = పోఁకలును తములపాకులు ననియు.) ఒక్కపొంతన్, ఎసఁగన్ = అతిశయింపఁగా, స్త్రీలు వక్కలాకులు తెచ్చుటయు శుభకరమే.

మిత్ర..త్రికములు - మిత్రకాంత=సూర్యకాంతముల చేత, అభిలక్షిత = కనఁబఱుపఁబడిన, అరాత్రిక ములు=రాత్ర్యభావములుగల సమయములనియర్థము. అనఁగా సూర్యకాంతమణిదీప్తుల చేత రాత్రులును బగళ్లవలె నగుచున్నవని భావము. ఇట రాత్రియను పదమునపై బహువ్రీహియందు 'క' ప్రత్యయము. (మిత్రజనులయొక్క కాంతల చేత, అభిలక్షిత=కైకొనఁబడిన, ఆరాత్రికములు= ఆరతులనియు.) శ్రుతి...స్వరము - శ్రుతివిహిత = చెవికి ఇంపయిన, ద్విజకామినీ = పక్షికాంతలయొక్క, సుస్వరములు=మంచి కంఠధ్వనులని యర్థము. (శ్రుతిహితధ్వజ=వేదాధ్యయనపరులయిన బ్రాహ్మణులయొక్క, కామినీ=స్త్రీలయొక్క, సుస్వరములు=యోగ్యమయిన పెండ్లిపాటలయొక్క స్వరములనియు.) మృగ...మదము - మృగవిశాలేక్షణా=కస్తూరి మృగకాంతల చేత, దత్త=ఇయ్యఁబడిన, మృగమదములు=కస్తూరికలని యర్థము. (మృగములయొక్క నేత్రములవలె విశాలములయిన నేత్రములుగల స్త్రీలచేత ఇయ్యఁబడిన మృగమదములనియును.)బలసి=ఇవన్నియుఁ జుట్టును కలిగి-లేక బలిష్ఠములై, శుభార్థ వైభవమున్=శుభనిమిత్తకమయిన విభవమును, తెలుపన్=తెలుపఁగా, మీఁదికన్వయము.

చ. కనుఁగొని కన్నెనెచ్చెలులు కొ కాననదేవత లాయహార్యశా
సనవసువాసవప్రబల కొ సఖ్యము నాత్మమనోరథద్రునూ
తనఫలపాకరేఖయు ము కొ దంబున నెన్నుచుఁ బుణ్యవాహినీ
వనితలుఁ దారు సామయిక కొ వైభవముల్ సమకూర్చునంతటన్. 50

అ. కన్నె...దేవతలు = గిరిక చెలికత్తెలయిన వనదేవతలు, కనుఁగొని = చూచి, ఆ...సఖ్యమున్ - ఆ, అహార్యశాసన = పర్వతమును దండించిన, వసువాసవ = వసురాజుయొక్కయు ఇంద్రునియొక్కయు, ప్రబలసఖ్యమున్ =బలీయమయిన చెలిమిని,ఇరువురును పర్వతశాసనులుగనుక నిరువురకును కేవలసఖ్యమేకాదు ప్రబలమయిన సఖ్యమును ఘటిల్లెనని 'అహార్యశాసన' విశేషణ సారస్యము. ఆత్మ...రేఖయున్ - ఆత్మమనోరథ=తమకోరికలనెడు, ద్రు = వృక్షములయొక్క, ('పలాశి ద్రు ద్రుమాగమాఃఁ అ.) ఫలపాకరేఖయును=ఫలపరిణతియును-అనఁగా ఫలించుటయును, ఎన్నుచున్=కొనియాడుచు, ఇట నెచ్చెలులు వనదేవతలుగనుక వారి వృక్షఫల సంబంధము స్ఫురించుచున్నది. పుణ్యవాహినీవనితలున్ తారున్=పుణ్యనదీకాంతలును దామును, సామయిక వైభవముల్ = సమయసంభవములయిన విభవములను, సమకూర్చు నంతటన్ = ఆయిత పఱచుచున్న మీఁదట - అప్పటికిఁదగిన పెంపుసొంపుల నొడఁగూర్చుచున్నపు డనుట. మీఁదికన్వయము.

క. ఈరే యొక శుభలగ్నం, బీరే వివరించి వరున కిం కింతికిఁ గుశలం
బీరే యన వాచస్పతి, యీరేడుజగంబు లేలు నేలికఁ బలికెన్. 51

అ. ఇంద్రుఁడు - కర్త, అధ్యాహార్యము. బృహస్పతితో, ఈరేయి, ఈరే = మీరే, ఒక శుభలగ్నంబును, వివరించి = విచారించి, వరునకుఁ ఇంతికిఁ = వధూవరులకు, కుశలము, ఈరే = ఇయ్యరే, అనఁగా, వాచస్పతి = బృహస్పతి, ఈరేడుజగంబులు ఏలు నేలికఁ = పదునాలుగు లోకములను పాలించు ప్రభువయిన యింద్రునిఁగూర్చి.

శా. సూర్యాదిగ్రహతారకాతతదధిప స్తోమంబుతో నిట్టి స
త్కార్యం బీవు భరింప శోభనముహూ ర్తధ్యేయపుణ్యాపగా
హార్యస్వాములు పెండ్లిపెద్దలయి రా నస్మత్కృతాచార్యకం
బార్యప్రస్తుతమై వధూవరుల కతై శ్వర్య మీఁజాలదే. 52

అ. సూర్యా...తోఁ - సూర్యాదిగ్రహ=సూర్యుఁడు మొదలయిన నవగ్రహములతోడను, తారకా = అశ్వినీయాది నక్షత్రములతోడను, తత్ అధిపస్తోమంబుతోఁ = ఆ నక్షత్రముల కధిదేవతలయిన అశ్వినీదేవతలు మొదలయినవారి సమూహముతోడను, ఇట్టి సత్కార్యంబు, ఈవు = నీవు, భరింపఁ = పూనుకొనఁగా, శోభ...స్వాములు = సుముహూర్తకాలమందు మహాసంకల్పములోఁ జెప్పఁబడుచున్న గంగాది పుణ్యనదులును మేరుమొదలయిన మేటి పర్వతములును, పెండ్లిపెద్దలు అయి రాఁ = పెండ్లిపెత్తనగాండ్లయి వచ్చియుండఁగా, అస్మత్కృత ఆచార్యకంబు = నాచేఁజేయఁబడిన ఆచార్యత్వము, ఆర్యప్రస్తుతమై = పూజ్యులచేత స్తుతింపఁబడినదై, వధూవరులకుఁ, అతైశ్వర్యము = మిక్కుటమయిన విభవమును, ఈఁ చాలదే = ఇయ్యఁ జాలదా - ఈఁగలుగుననుట. నక్షత్రాధిపతులనిర్ణయము కాలామృతమున 3 వ శ్లోకమునఁ జూడనగును.

మహాసంకల్పమున జపింపఁబడువారే పెండ్లిపెద్దలు. నిర్వాహకుండవో నీవు. నీకుఁ దోడయిన వారో సూర్యాదులు. ఇఁక నాయాచార్యత్వమువలనఁ ప్రయోజన మేమి? లగ్నాధిపతులగు గ్రహ నక్షత్రములు పెండ్లివిందులు. ఇఁక లగ్నమును శుభమయినదానిని నిర్ణయింపవలసిన యగత్య మేమున్నది అందలి శుభప్రదాతలందఱను సన్నిధిసేసియుండఁగా? అయినను దానివలన నాకొక మంచివన్నె గలదు. మీరందఱను జేరి మీయంటతఁ గలిగించుశుభము నే నాచార్యుఁడనయి పెట్టిన లగ్నముచేతఁ గలిగినట్లుగా నా యాచార్యకమునకు లేని యార్యప్రస్తుతి కలుగఁ గలదు. కాన యకార్యము నాకీర్తికొఱకే కాని దీనివలన మీకొక లాభము కలుగుటలేదని యాశయము.

చ. అళి ఘటమీన కేసరి శ రాసన గో మకరంబులం గచం
బులఁ గుచ నేత్ర మధ్యముల భ్రూకటి జంఘికలఁ జయించి ని
స్తులత నిజాంగనాధికయ శ్రీనిధియైన యవక్రవృత్తికిం
గలికికి నియ్యెడఁ మిథున కల్పన యోగ్య మటంచుఁ బల్కఁనన్. 53

అ. అళి...మకరంబులఁ - (అళి యనఁగా 'అళి ర్వృశ్చిక భృంగయోఃi' వి. వృశ్చికమును, తుమ్మెదయును. గోవనఁగా వృషభమును, భూమియును.)వృశ్చిక కుంభ మీన సింహ ధనుర్వృషభ మకరరాసులనని యర్థము. కచంబులఁ = తలవెండ్రుకలచేతను, కుచ = కుచములచేతను, నేత్ర = కన్నులచేతను, మధ్య = నడుముచేతను, భ్రూకటిజంఘికలఁ - భ్రూ=కనుబొమలచేతను, కటి=

నితంబోపరిభాగముచేతను, జంఘికలక్ =పిక్కలచేతను, జయించి = తిరస్కరించి, అని క్రమాలంకారము. ఇట కచములచేత అళిని జయించినదనఁగా తుమ్మెదను జయించినదనియు,కటిచేత గోవును జయించిన దనఁగా భూమిని జయించినదనియును భావము. ఘటాదిపదముల కర్థద్వయము స్పష్టము. (ఇచటఁ బ్రౌణ్యంగముల కేకపద్మావముచేసి కుచనేత్రమధ్యమునక్, భ్రూకటిజంఘమునక్ అని పాఠముఁజేసిన బాగుగనుండును.) నిస్తులతక్ =తులారాశి నతిక్రమించుటచేతనని యర్థము. సమానరహితత్వముచేతనని భావము. అజాంగనాధిక యశోనిధి = (అజమనఁగా మేషరాశియుఁగనుక)వీనికంటె నధికురాలనెడి గీర్తికి నిధియైనయని యర్థము. అజాంగన యనఁగా సరస్వతిగనుక ఆయమకంటె నధికధవళమైన కీర్తికి నిధియైనదని భావము. అవక్రవృత్తికిక్ = కర్కట రాశివలె వక్రవృత్తి లేని దానికని యర్థము - చక్కని నడకగలదని భావము. కలికికిక్ = ఇట్టి గిరికాదేవికి, మిథునకల్పన = మిథునలగ్న నిర్ణయము, యోగ్యము అటంచుక్ పల్కినక్ = యుక్తమని పలుకఁగా అని యర్థము. మిథునరాశి స్త్రీపురుష యుగ్మరూపము గనుక మిథునసామక లగ్నకల్పన యోగ్యమనియును నర్థము. ముందరిపద్యముతో నన్వయము. అలం. శ్లేషమూలక కావ్యలింగము, రత్నావళియు.

శా. ఆచార్యోదితలగ్నమంగళ మహా ర్యస్వామికిం దెల్పి యా
ప్రాచీపాలుఁడు చేదిభర్త కెటేఁగిం ర పఁ వచ్చెఁ జంచత్పతా
కాచాంచల్యము కార్యసిద్ధియు సురీ ర గానంబు కల్యాణచ
ర్యాచారంబును దూర్యఘోషము వరా ర హ్వానంబు సూచింపఁగాన్. 54

అ. ఆ ప్రాచీపాలుఁడు= తూర్పుదిక్కును పాలించెడి ఆ యింద్రుఁడు, ఆచార్య...గళము= బృహస్పతిచేత చెప్పఁబడిన ముహూర్తరూపమైన శుభమును, అహార్యస్వామికిక్ = పర్వతాధిపతియైన కోలాహలునికిని, తెల్పి, చేదిభర్తకుక్ = వసురాజునకు, చంచత్ పతాకాచాంచల్యము = ప్రకాశించుచున్న ధ్వజపటముయొక్క చలనము, కార్యసిద్ధియును = కార్యము సిద్ధించుటను, సురీగానంబు = దేవతాస్త్రీలయొక్క సంగీతము, కల్యాణచర్యా ఆచారంబును = వివాహమంగళాచారమును, తూర్యఘోషము = చతుర్విధవాద్యధ్వని - అనఁగాఁ గాంస్య తాళ మృదంగ వేణు వీణానాదము, వరాహ్వానంబుక్ = వరునిఁబిలుచుటను, సూచింపఁగాక్, ఎఱిఁగింపక్ = తెలియఁ జేయుటకు - అనఁగా వివాహకార్యసిద్ధిని దెలియఁజేయుటకు, వచ్చెక్ = అరుగుదెంచెను.

ధ్వజమెత్తికట్టుటచే పూనినకార్యము సిద్ధినొందుటఁ దెలుపుట వాడుక. జండా గాలికి అల్లలాడునట్లెత్తిగట్టుట వివాహకార్యమునకై ప్రయత్నము సిద్ధించెనని సూచించెను. దేవతాస్త్రీల పాటలు పెండ్లిపనులు జరుగుచుంటను సూచించెను. వాద్యధ్వనులు వరునిఁ దోడ్తెచ్చుటకైన పిలుపును సూచించెను. ఇంద్రుఁడు వసురాజునకు వివాహకార్యము నాయత్తపఱచి వచ్చిన లక్షణములు ధ్వజపట చాంచల్యాదులచేత సూచనసేయుచు తద్వృత్తాంతము వసురాజునకుఁ దెలియఁజేయుకొఱకు అతనియొద్దకుఁ దానై వచ్చెనని తాత్పర్యము. చంచత్పతాకా చాంచల్యాదులన్నియు సూచకములే. కంఠోక్తముగాఁ జెప్పుట యాచారము. కావుననే 'చేదిభర్తకెటేంగింపక్ వచ్చెట.' తెలుపువాఁడో ప్రాచికిపాలుఁడు - అట్టివానిచే తెల్పఁబడుటకుఁ గోలాహలుఁడు అహార్యములకు స్వామియగుటచే దగువాఁడు; పిదప వసురాజు చేదికిభయర్తయగుం గావున తెల్పఁదగువాఁడు; అని యిట్లు చెప్పువానికిని జెప్పఁబడువారికిని గల సాదృశ్యానురూప్యములను సమర్థించుటకై, స్వామి, పాల, భర్తృశబ్దము లనుప్రయుక్తములగుట దెలియునది.

ఉ. నిండుమనంబునం దనమ నీపితమెల్ల ఘటింపవచ్చు నా
ఖండలురాక చారణము నఖంబున మున్నయెఱింగి చేదిభూ
మండలభర్త గాంచె నతి నమాత్రముదం బది యెందుఁ జిత్రమే
కొండలు పిండిసేయు శత నకోటియుతుండు హితుండు గల్గినన్. 55

అ. చేదిభూమండలభర్త=వసురాజు, నిండుమనంబునన్=సంపూర్ణ భావముచేత, తనమనీ
షితము=తనమనస్సునఁ గోరినది, ఎల్లన్ ఘటింపన్ వచ్చు, ఆఖండలురాక=ఇంద్రుని వచ్చుటను,
చారణముఖంబునన్=చారణుల మూలముగా, మున్న = మునుపే, ఎఱింగి, అతిమాత్రముదంబు =
కొలఁదిమీఱిన సంతోషమును, గాంచెన్=పొందెను, అది=అట్లు సంతోషించుట, ఎందున్,
చిత్రమే=ఆశ్చర్యమా - కాదనుట, ఏలనఁగా, కొండలు పిండిసేయు = పర్వతములను నుగ్గునూఁచ
చేసెడు, శతకోటియుతుండు=వజ్రాయుధముతోఁ గూడినవాఁడు,హితుఁడు=ఆప్తుఁడుగా, కల్గినన్,
అది యెందున్ చిత్రమాయని వెనుక కన్వయము. శతకోటి పదార్థముగలవాఁడు హితుఁడుగాఁగా
ననియును అర్థము స్ఫురించుచున్నది. అలం. అర్థాంతరన్యాసము.

తే. రత్నకూటవిహారగౌరవమెకాని, యెందుఁగుస్సృష్టియెఱుఁగనికయింద్రుపదము
లపుడు నిజమౌళిరత్నకూటాగ్రసరణిఁ, గూర్చె నుచితంబుగా వసుక్షోణిభర్త.

అ. రత్నకూట=రత్నసమూహముమీఁది, విహార=సంచారమందలి, గౌరవమెకాని = గొప్ప
తనమేకాని, ఎందున్=ఎప్పుడును, కుస్సృష్టి=కల్పిత వస్తుస్పర్శము, ఎఱుఁగని,ఇంద్రు, పదములు=
అడుగులు అని యర్థము. ఇంద్రునిపాదములు రత్నకూటము (అనఁగా మేరుపర్వతము) నందు సంచ
రించుననియు, కుస్సృష్టియనఁగా భూస్పర్శము గనుక నది యెఱుఁగనివనియును భావము.అపుడు=
ఆసమయమందు, వసుక్షోణిభర్త=వసురాజు, ఉచితంబుగాన్=ఆర్హమగునట్లుగా, నిజమౌళిరత్న
కూట అగ్రసరణిన్=తనకిరీటమందలి రత్నసమూహముయొక్క అగ్రభాగమందు, కూర్చెను.

రత్నకూట విహారములగల యింద్రునిపదములకు రత్నకూటవిహారమే యొనగూర్చినాఁడని
యర్థము. అనఁగా నింద్రునిపాదములు తనకిరీటముమీఁద సోఁకునట్లుగా నింద్రునకు నమస్కరించె
నని తాత్పర్యము. దేవతలకు భూస్పర్శములేమి తెలియునది. అలం. శ్లేషానుప్రాణితమగు సమము.

క. అడుగుల కెరఁగినఁ బెండిలి, కొడుకవు గమ్మనుచు నలమి నకొని వజ్రి ముదం
బడర నొడలెల్లఁ గన్నులు, గడలుకొనం జూచి యవని నకాంతునిఁ బలికెన్. 57

అ. వజ్రి=ఇంద్రుఁడు, అడుగులకున్=తనపాదములకు, ఎరఁగినన్=మ్రొక్కఁగా, పెండిలి
కొడుకవు కమ్ము, అనుచున్, అలమికొని=కదుముకొని - కౌగిలించికొని, ముదంబు, అడరన్,ఒడ
లెల్లన్ కన్నులు కడలుకొనన్ చూచి=తనగాత్రమంతయు నేత్రమయ మగునట్లుగా అత్యంత
ప్రీతిచేతఁ జూచియని యర్థము. దేహమంతయుఁ గల వేయికన్నులు గలవాఁడని భావము. దేహ
మంతయుఁ గన్నులుగాఁజేసి చూచుట అత్యంతప్రీతిసూచకము.

'.....మేనెల్లఁ గన్నులుగాఁజేసి కుమారుజవ్వనముచెన్నొందఁజూచు చందంబునన్' అనుట
నుండి యిది యుద్ధవృత్తము. రెండుగన్నులం జూచినఁజాలఁదు; ఒడలెల్లఁ గన్నులుచేసికొని చూచి
నచేతనివి. (అనఁగా అంతటి కుతూహలాతిశయము.) అవనికాంతునిన్=వసురాజునుగూర్చి,పలికెను.

ఉ. నిన్నటిమాపు మాపురమ నీరమణీయసభావిభాగభా
గున్నతరత్నపీఠిఁ గొలు నవుండి సురాంగన లాడఁ గిన్నరుల్

కిన్నరమిూటి పాడఁ దిల కిఁకించు నియ్యెడ కేల రాఁడొకో
మన్నిరవద్యమిత్రుఁడని కిఁ మక్కువ మిూఱ నినుం దలంచితిక్. 58

అ. నిన్నటిమాపు = నిన్నటిరాత్రి, మా...పీఠిక్ - మాపురమణీ = మామేటి పట్టణమయిన అమరావతియందలి, రమణీయ=చెలువయిన, సభా=సుధర్మాఖ్య సభయొక్క, విభాగ = ఏకదేశమును, భాక్=పొందిన, ఉన్నత = పొడువయిన, రత్నపీఠిక్ = చింతామణి రత్నమయ సింహాసనమందు, కొలువుండి, సురాంగనలు=రంభాదులయిన దేవతాస్త్రీలు, ఆడక్ = నృత్యముసేయఁగా, కిన్నరుల్, కిన్నరమిూటి పాడక్, తిలకించుచుక్=విమర్శించి చూచుచు, ఇయ్యెడకుక్, వేల, మన్నిరవద్యమిత్రుఁడు=నాయొక్క యేదోషములేని చెలికాఁడు, రాఁడొకో, యని, మక్కువ మిూఱక్=ప్రేమ అతిశయింపఁగా, నినుక్, తలంచితిని.

మిత్రుఁడు, నిరవద్యుఁడు, ఏ నెఱసును లేనివాఁడు కావునసే రావలయును. రాకుండుటకు అవద్య మేమియుండునని యింద్రుని యాశయము. మక్కువమిూఱుట చేతసే రాజును తలంచుకొనుట.

క. తలఁచి భవదీయమానస,తలచింత యెఱింగి యెంత కిఁ తలఁకెనొకో నా
చెలి పేరామనిచెలికిం, గలువ చెలి కనుచు నిదుర కిఁ కంటికి రామిక్. 59

అ. తలఁచి=తలంచుకొని, భవ...చింత=నీదు మనస్సునఁబట్టునందలి, విచారమును, ఎఱింగి = దివ్యదృష్టిచేఁ దెలిసికొని, నాచెలి=నాచెలికాఁడు. వసురాజనుట, పేరామనిచెలికిక్ = వసంతుని చెలికాఁడయిన మన్మథునికిని, కలువలచెలికిక్=చంద్రునకును, ఎంత, తలఁకెనొకో = భయపడెనో, అనుచుక్, నిదురకంటికిక్, రామిక్=రాకపోవుటచేత నని యర్థము. దేవత లస్వప్న్ము లని భావము. మిూఁది కస్వ్యయము.

ఉ. అంబకపంచకంబుఁ గల కిఁ యం బచరించుచు నంబకత్రయా
డంబరశాలిచేఁ గడు వి కిఁ డంబితుఁడై న యనంగుఁ డాసహా
స్రాంబకబాంధవుం జెనకి కిఁ యీరడిఁ బెట్టిడివాఁడె యంచుఁ జి
త్తంబునఁ దావకాంగభవ కిఁ తాపవివారణతత్పరుండనై. 60

అ. అంబకపంచకంబుక్ = బాణము లయిదింటిని, కలయక్, పచరించుచుక్ = ప్రయోగించుచు, అంబకత్రయాడంబరశాలిచేక్ = మూఁడుబాణముల యొగపుగలవానిచేత, కడుక్ విడంబితుఁడు=మిక్కిలి తిరస్కరింపఁబడినవాఁడు, ఐన, అనంగుఁడు=అంగరహితుఁడయిన మన్మథుఁడు, ఆ సహస్రాంబకబాంధవుక్ =సహస్రబాణములుగలవానియొక్క స్నేహితుని, చెనకి = తారొక్కని, ఆరడిఁబెట్టెడివాఁడె=బాధపెట్టువాఁడాయెనా, అంచునని యర్థము. అంబకమనఁగా కన్నును గనుక, శివుఁడు మూఁడుకన్నులుగలవాఁడు, ఇంద్రుఁడు వేయికన్నులుగలవాఁడు అని భావము. చిత్తంబునక్ =మనస్సునందు, తావక అంగభవతాప నివారణ తత్పరుండనై=నీయొక్క మన్మథతాపమును నివారించుటయందలి యాసక్తిగలవాఁడనై, మిూఁదికస్వ్యయము.

మన్మథుఁడు అయిదు అంబకములును వేయుచున్నవేమి? మూఁడంబకములు గలవానికి నోడినట్టివాఁడు వేయంబకములుగలవాని చెలికానికి ఆరడిఁబెట్టువాఁడా! ఇంతేకాక 'అనంగుఁడు' అంగముకూడ లేనివాఁడు, ఇంతలు చేయువాఁడా యని యర్థము. అలం. కావ్యలింగము.

ఉ. ప్రొద్దున వచ్చి శీతనగ కృ పుత్త్రినిఁ గన్నియ వేఁడి గట్టురా
పెద్దలఁ బుణ్యవాహినులఁ కృ బెడ్లికిరా నియమించి నీకు న
మ్ముద్దులకన్నె నిచ్చు నగ కృ ముఖ్యున కొక్క పురీలలామకం
బుద్ధవిడిఁ సృజించి సుము కృ హూ ర్తము నేఁడె యనఁ రయంబునన్. 61

అ. ప్రొద్దునఁ = నేఁటివేకువను, వచ్చి, శీతనగపుత్త్రినిఁ = హిమవంతుని కొడుకయిన కోలాహలుని, కన్నియఁ వేఁడి = చిన్నదాని నడిగి, గట్టురా పెద్దలఁ = పర్వతశ్రేష్ఠులయిన మేరు మందరాదులను, పుణ్యవాహినులఁ = పుణ్యనదులను, పెండ్లికిఁ రాఁ నియమించి, నీకుఁ, అమ్మ్నా ద్దుల కన్నెను, ఇచ్చు, నగముఖ్యునకుఁ = కోలాహలునికి, ఒక్క, పురీలలామకంబు = పట్టణశ్రేష్ఠ మును, ఉద్ధవిడిఁ = శీఘ్రముగా, సృజించి = నిర్మించి, సుముహూర్తము, నేఁడె, అనఁ = అని బృహ స్పతి చెప్పఁగా, రయంబునఁ = శీఘ్రగతిచేత. మీఁదికన్వయము.

శా. గంధర్వానకదుందుభిధ్వనులతో కృ గంగాదిసాధ్వీవరమా
బంధుశ్రీపరిణీతిగానములతో కృ భవ్యద్విజాశీర్వచ
స్సంధానంబులతో నగేంద్రతనయా కృ సాంద్రానురాగద్విప
స్కంధారూఢుని నిన్నుఁ బెండ్లికొడుకుం కృ గావింపఁగా వచ్చితిన్. 62

అ. గంధర్వానకదుందుభిధ్వనులతోఁ - గంధర్వ = గంధర్వులచేత వాయింపఁబడునట్టి, ఆనక = నిస్సాణములయొక్క, దుందుభి = భేరులయొక్కయు, ధ్వనులతోఁ = నాదములతో, గంధర్వానకధుంధుమాధ్వనులతో అని పాఠాంతరము. అప్పుడు - ధుమధుమధ్వని యానకధ్వని కనుకరణమగుచున్నది. గంగాది...గానములతోఁ - గంగాది = గంగ మొదలయిన, సాధ్వీ = పుణ్యాంగనలయొక్క, రమాబంధుశ్రీపరిణీతిగానములతోఁ = లక్ష్మీనారాయణులయొక్క పెండ్లి పాటలతోడ, భవ్యద్విజ ఆశీర్వచ స్సంధానంబులతోఁ = యోగ్యులయిన బ్రాహ్మణులయొక్క యాశీర్వాదముల ఒనగూర్పులతోడ, నగేంద్ర...రూఢునిఁ - నగేంద్రతనయా = గిరికాదేవియొక్క, సాంద్ర అనురాగద్విప = దట్టమయిన మక్కువయనెడు ఏనుఁగుయొక్క, స్కంధ = మూఁపునందు, ఆరూఢునిఁ = ఎక్కినవానిని, నిన్నుఁ, పెండ్లికొడుకుఁ గావింపఁగా వచ్చితిని.

పెండ్లిచవికకు గజస్కంధారోహణముతో వచ్చువాఁడు పెండ్లికొడుకు గావింపఁబడినవాఁడు-వసురాజునుగూడఁ బెండ్లికొడుకుగావింపనుండుటచే 'నగేంద్ర...రూఢుఁ' డయినాఁడన్నాఁడు-అనఁగా నిటఁ బెండ్లికొడుకునకు, విహితమై శ్వశురగృహాగమనకాలకర్తవ్యమయిన గజస్కంధారోహణము సూచించినాఁడని సారస్యము గ్రహించునది. ఇది ముద్రాలంకారము.

చ. అనిన మహేంద్రునానతి ముకృ ఖానతిఁ గాంచు మహీమహేంద్రు నె
మ్మనమున నవంబుగా నెఱిఁగి కృ మంత్రి పురోహిత దండనాథ శా
సనధరు లాకుణంబ శుభ కృ సంభ్రమసన్నహనానులాపముల్
మొనపఁగ నమ్మహానగర కృ ముం గయిసేయఁగఁ బంచి రెంతయున్. 63

అ. అనిన మహేంద్రు + ఆనతిఁ = ఇట్లుచెప్పిన దేవేంద్రునిపంపున, ముఖానతిఁ కాంచు మహీమహేంద్రు నెమ్మనమున్ = సిగ్గుచేత మొగమును వంచుటను బొందిన భూదేవేంద్రుఁడయిన వసురాజుయొక్క మనస్సు, (ఇట ఆనతివలన ఆనతిగాంచినాఁడనియు మహేంద్రునకుఁ దాను

బ్రతిమహేంద్రుఁడనియు శబ్దవైఖరిచేఁ జమత్కారము గ్రహించునది.) నవంబుగాఁ = సరసమగుటను, ఎఱిఁగి, మంత్రి పురోహిత దండనాథ శాసనధరులు=మంత్రులును బురోహితులును సేనాపతులును ఆజ్ఞఁబూని నిర్వర్తించువారును, ఆక్షణంబ=అప్పుడే, శుభసంభ్రమ సన్నహన అనులాపముల్ =శుభ కార్యము చేతనయిన అత్యాదరముతోఁ గూడుకొన్న ప్రయత్నమందలి మాటిమాటికిఁ జెప్పఁబడు వాక్యములు, మొనపఁగఁ =ప్రకటమగునట్లుగా, అమ్మహానగరమును, కయిసేయఁగఁ = అలంకరించుకొనుటకు, పంచిరి=పురజనులకందఱకు నాజ్ఞాపించిరి.

వివాహపుశుభ మిది, కావున సంభ్రమము-సంబరము. మఱియు నదియైనదా, ఇది సిద్ధమాయని యాయితపాటునుగాన సన్నహానమును. ఇట్టి సంబరమువలనను, సన్నాహమునుబట్టియు పలుమాఱు మాటలాడికొనుచుండవలసియుండుటచే 'అనులాపముల్'.

సీ. పన్నిరి మేరువుల్ గ బహుసంఖ్యలకొలందిఁ, జంద్రసూర్యాకల్ప గ శతముతోడ
నాటిరి హరిచం గ దననగంబు లెన్నేని, యధికాయమానరం గ భాళితోడ
సవరించి రింద్రర గ త్నవితానములు వెక్కఁ, వజ్రకూటప్రభా గ వలులతోడ
నిలిపిరి చిత్రరే గ ఖలచాలు మితిమీఱి, నతులహేమాకృతి గ ప్రతితోడ
తే. గట్టి రగణితపుండరీ గ కవ్రజంబు, తగునెడ ననంతకుముదసం గ తతులతోడ
వాసవపురస్థితానేక గ వస్తుమహిమఁ, జూచి వాసవపురివారు గ చోద్యమంద. 64

అ. చంద్రసూర్య=చంద్రసూర్యులనెడు, ఆకల్ప శతముతోడఁక =వందలకొలఁది - అనఁగా లెక్కలేని-అలంకారములతోడను, బహుసంఖ్యలకొలఁదిఁక =అసంఖ్యములుగాను, మేరువులు=మేరు పర్వతములను, పన్నిరి=అమర్చిరని యర్థము. చంద్రసూర్య రూపములగు చిహ్నములను సారువులను బన్నిరనిభావము. అధికాయమాన=అధికమగునట్లుగా ఆచరించుచున్న -అనఁగాఅసంఖ్యమైన,రంభాళితోడఁక =రంభలనెడి అప్సరస్త్రీసమూహముతోడను, ఎన్నేని=అసంఖ్యములయిన, హరిచందననగంబులు=హరిచందనములనెడి దేవతావృక్షములను, నాటిరని యర్థము. అధికాయమాన=(కాయమానములనఁగా పందిళ్లు) పందిళ్లను మించిన, రంభాళితోడఁక =అరఁటిచెట్లతోఁగూడ, హరిచందన నగంబులఁక =('హరిచందన మాఖ్యాతం గోశీర్షే సురపాదపే' విశ్వ.) పచ్చచందన వృక్షములును నాటిరని భావము. వజ్రకూట ప్రభావలులతోడఁక =వజ్రాయుధ సమూహముయొక్క కాంతివరుసలతోడను, ఇంద్రరత్న వితానములు వెక్కఁ=ఇంద్రనీల సమూహములను తఱచుగా, సవరించిరి = కుదురుకొలిపిరని యర్థము. వజ్రమణి సమూహముల కాంతులతో నీలములుగూర్చిన వితానములు - అనఁగా మేలుకట్టు-తఱచుగాఁ గట్టిరని భావము. ('వజ్రోస్త్రీ హీరకే పవౌ' అని అ.) అతులహేమాకృతి ప్రతితోడఁక =సాటిలేని హేమలు అనఁబడు అప్సరఃస్త్రీ సమూహముతోడ, మితిమీఱిఁక, చిత్రరేఖలచాలు=చిత్రరేఖలనెడు అచ్చరలపంక్తిని, నిలిపిరని యర్థము. బంగారు ప్రతిమలను చిత్తరువువ్రాసిన పటములను నిలిపినారని భావము. అనంతకుముద సంతతులతోడఁక =అమితములయిన కుముదములనెడి దిగ్గజసమూహములతోడ, తగునెడ=తగినస్థలమందు, అగణిత పుండరీక వ్రజము=లెక్కలేని పుండరీకములనెడి దిగ్గజసమూహమును, కట్టిరి=బంధించిరని యర్థము. (కుముదములనఁగా తెల్లగలువలు. పుండరీకములనఁగా తెల్లతామరలు.) తెల్లగలువలను, తెల్లతామరలను దోరణములుగాఁ గట్టిరని భావము. ఎట్లనినఁక - వాసవపురస్థితానేకవస్తు మహిమఁక =వసురాజును సంబంధించిన పట్టణమందున్న వస్తువులయొక్క మహత్త్వమును, చూచి, వాసవపురివారు=స్వర్గపురమందలివారు-అనఁగా దేవతలు, చోద్యమందఁక =ఆశ్చర్యపడునట్లుగా, పూర్వోక్తకార్యములను జేసిరని సంబంధము.

అధిష్ఠానపురమును, అమరావతియు వాసవపురములే. అయినను అమరావతియందు మేరుగిరి చందనాదు లొకొక్కటియో లేక యొకకొన్నియో. అధిష్ఠానమందో మేరుగిరిచందనాదులకు లెక్కయేలేదు. కావునసే దేవతలు చోద్యమంది రని యర్థము. భావార్థములందుఁ జెప్పఁబడిన ప్రకారమున అధిష్ఠానపురమును శృంగారించిరని ఫలితార్థము. వాసవా...మహిమ - ఇందలి మేరువు మొదలయిన వస్తువుల యనేకత్వమే దేవతల కాశ్చర్యహేతువని తెలియునది. అలం. అతిశయోక్త్యనుప్రాణితమైన కావ్యలింగము.

చ. పరిణతదివ్యగంధఫల భారనమత్కదళీపరంపరా
పరివృతకాయమానములఁ బర్వు ఫలావళిఁ జూచి వైపయిం
బరిగొని వచ్చు రాజశుక పంక్తులచొప్పున నొప్పె నప్పుడ
ప్పురవిపణిప్రఘూణముల భూరిహరిన్మణితోరణావలుల్. 65

అ. అప్పురవిపణిప్రఘూణములక్ = ఆ పట్టణము నంగడులయొక్క బహిర్ద్వార గృహాములందు, భూరిహరిన్మణితోరణావలుల్ = పెక్కులయిన మరకతమణి తోరణములు, పరిణత...వళిక్ - పరిణత = కాలపరిపక్వమయిన, దివ్యగంధ = మంచిపరిమళముగలిగిన, ఫల = పండ్లయొక్క, భార = బరువుచేత, నమత్ = వంగుచున్న, కదళీపరంపరా = అరటిచెట్ల చాల్పులచేత, పరివృత = ఆవరింపఁబడిన, కాయమానములక్ = పందిళ్లయందు, పర్వు = ప్రేలుచున్న, ఫలావళిక్ = పండ్ల గెలలను, చూచి, వైపయిక్ = మీఁదమీఁద, పరిగొని = మూఁకలుగట్టి, వచ్చు, రాజశుక పంక్తులచొప్పునక్ = రాచిలుకల వరుసలాయేమి యనునట్లు, అప్పుడు = ఆశృంగారించిన సమయమందు, ఒప్పెక్. అలం. ఉత్ప్రేక్ష.

ఆ యధిష్ఠానపురమం దంగడులముందటి చోపాలయందుఁ బందిళ్లువేసి పండ్ల గెలలతోనున్న యరటిచెట్లు నిలిపి, వానిమీఁద మరకతమణితోరణములు గట్టఁగా నవి ఆ యరటిపండ్లకొఱకై బారులుగట్టుకొని వచ్చినిలిచిన రాచిలుక చాలుపులో యన్నట్లుండెనని తాత్పర్యము. 'ప్రఘూణ ప్రఘణాళింద బహిర్ద్వారప్రకోష్ఠకే' అని యమరము.

చ. పసిఁడికురుంజులక్ మెలఁగు బంగరుబొమ్మలఁ జూచు దేవతా
ప్రసవసుగంధులక్ ధ్వజప రంపరఁ బిల్చి వివాహవీటికా
విసర మొసంగ నెత్తు వసు వీరపురేందిర బాహులో యనక్
లసదహివల్లికామృతఫ లక్రముకంబులు నాటి రెల్లెడన్. 66

అ. పసిఁడికురుంజులక్ = బంగారు బురుజులమీఁద, మెలంగు = సంచరించుచున్న, బంగరు బొమ్మలక్ = బంగారపు కీలుబొమ్మలను, చూచు = వింతగాఁ జూచుచున్న, దేవతాప్రసవసుగంధులక్ = దేవతాస్త్రీలను, ధ్వజపరంపరక్ = జెండాగుడ్డల యంచులచేత, పిల్చి, వివాహవీటికావిసరము = పెండ్లితాంబూలములను, ఒసంగక్, ఎత్తు = మీఁదికెత్తిన, వసువీర పురేందిర = వసురాజు పురలక్ష్మి యొక్క, బాహులోయనక్ = చేతులో యన్నట్లుగా, లస...కంబులు-లసత్ = ప్రకాశించుచున్న, అహివల్లికా ('తాంబూలవల్లీ తాంబూలీ నాగవల్ల్యపి' అ.) తమలపాకు తీఁగలచేత, ఆవృత = ఆవరింపఁబడిన, ఫల = ఫలసహితములయిన, క్రముకంబులు = పోఁకచెట్లు, ఎల్లెడక్ నాటిరి.

కురుంజు లనఁగా ఎత్తుగా వేసెడి చప్పరమువంటి మంచెలు. ఇందులకు—

'.....జాళువా
యొప్పులకుప్పలై మెఱయుచుండెడు మేరువులుం గురుంజులుం

జప్పరముల్ వితానములు, సర్వము నాయితపెట్టి' (విజయవిలాస. అ. ఆ.)

ఎత్తుగా వేయఁబడునవి గావున నే యందలి బొమ్మలకై దేవతాస్త్రీలు రాక. వారలుపచ్చట తమకంపె నా బొమ్మలు మిక్కిలి చక్కనైయుండుట కబ్బురపడి. దేవలోకమున మఱుఁగున నుండిరేని వారిని బిలుచుట పొసఁగదు. వారై పురికురుంజులవఱకు రాఁగా నిఁక బేరంటము పిలువకుండుట తగదు. పేరంటము పిలుచు ముత్తైదువ పురలక్ష్మి. ఆమెకు వసురాజు పెండ్లికి పెత్తనమేల యన 'వసువీరుని' పురలక్ష్మిగాన. పిలుచుట యెట్లు ? జెండాగుడ్డల యల్లలార్పుల చేత. దూరమున నుండువారిని జెండా యల్లలార్చి పిలుచుట వాడుకగదా! అట్లు పిలువఁగా వచ్చువారికి చేతులుచాఁచి పోఁకలాకులు తాంబూలము పెట్టుట పెండ్లిమరియాద. పెండ్లికై నిలువున నాఁటిన పోఁకచెట్లు పురలక్ష్మి పైకి చాఁచిన చేతులు. దానిని పెనఁచికొనియున్న తములపాఁకుతీఁగలందలి యాఁకులును, దానియందలి (ఫలములును)పోఁకలును మరియాదకైన వక్కలాకులు (తాంబూలము). బంగారుకురుంజులాకాశము నంటుచున్నవనియు, నందలి బొమ్మలు దేవతాస్త్రీలకంటె మిక్కిలి చక్కనివనియు, ధ్వజములు నాకాశమార్గమున మిక్కిలి పొడువులయినవనియు, పెండ్లికై తములపాకుఁ దీఁగలు పెనఁచియున్న పోఁకచెట్లుంతిటను నిలిపిరనియుఁ దాత్పర్యము. అలం. ఉత్ప్రేక్షయు, వ్యతిరేకధ్వనియు.

చ. హిమసలిలాభిషిక్తయును హేమపటావృతయుం బటీరకుం
కుమరసలిప్తయుం గుసుమ గుంభితయుఁ నవధూపధూమసం
భ్రమపరిజృంభమాణశిఖి బర్హశిరోజయు నై యెసంగె భూ
రమణపురాధిదేవత హి రణ్మయదర్పణదీప్యమానయై. 67

అ. ఇందుఁ బురాధిదేవత యనుటయందుఁగల స్త్రీలింగపు స్వారస్యముచేత స్ఫురించు నాయికపరముగాను రెండవయర్థము చెప్పఁబడుచున్నది. భూరమణపురాధిదేవత=వసురాజుయొక్క పట్టణాధిదేవత, హిమసలిల అభిషిక్తయుఁ=(పట్టణ) చల్లని జలములచేత అంతటను దడుపఁబడి నదియును,(నాయిక) పన్నీటిచేత జలక మార్పఁబడినదియును, హేమపట ఆవృతయుఁ=(పట్టణ) బంగారు వస్త్రముచేత ఆవరింపఁబడినదియు,(నాయిక) బంగారు పీతాంబరము గట్టుకొన్నదియు, పటీరకుంకుమరసలిప్తయుఁ=(ఉభయత్ర) చందన కుంకుమ రసములచేత పూయఁబడినదియు, కుసుమగుంభితయుఁ=(ఉభ) పువ్వులచేతఁ గూర్పఁబడినదియు, నవ...రోజయుఁ - (పట్టణ) నవ=క్రొత్తదయిన, ధూపధూమ=నల్లయగురు ధూపపుపొగచేత-ఆ పొగయందు మబ్బనెడి భ్రాంతి చేత ననుట. సంభ్రమ=సంబరముచేత, పరిజృంభమాణ=అంతటను వితివియగుచున్న, శిఖిబర్హశిరోజయుఁ=నెమిలియొక్క తలవెండ్రుకలవంటి పురులుగలది, (నాయిక) క్రొత్తగా ధూపపుఁబొగ పట్టించు సంభ్రమముచేత విరియఁబోసికొన్న నెమిలిపురులవంటి తలవెండ్రుకలు గలదియును - ఐ, హిరణ్మయదర్పణదీప్యమానయై=(పట్టణ) (గోడలయందుఁ గూర్పఁబడిన) బంగారుమయములయిన యద్దములచేతఁ బ్రకాశించుచున్నదై, (నాయిక) చూచుకొనుటకై తెచ్చిన బంగారపు టద్దము నందుఁ బ్రతిబింబించిన నిజరూపముచేతఁ బ్రకాశించినదై, ఎసంగెను=ఒప్పినదయ్యెను.

వసురాజు పట్టణమును జల్లనినీటిచేతఁ దడిపి, సరిగగుడ్డల జెండాలెత్తి, చందనము కుంకుమ రసమును బూసి, పూదండలఁగట్టి, క్రొత్త నల్లయగురుధూపములు పొగవేసి, గోడలయందు నిగనిగని బంగారపుటద్దములు నిలిపిరి. ఆ నల్లని ధూపపుఁబొగలను జూచి నెమిళ్లు మబ్బులని భ్రమించి సంబరముతోఁ బురులువిప్పి యొప్పచుండెనని తాత్పర్యము. ఒక నాయిక పన్నీటిజలకమాడి కురులతడి

యూటుటకై దానిని విప్పి యుగరుధూపము పొగవేసికొని, బంగారు సరిగచీరఁగట్టి, చందనమును గుంకుమము నలందుకొని, పూదండలు చెవులవి, యిట్లలంకరించుకొన్న తనరూపమును బంగారపు టద్దమునఁ జూచుకొనుట యిట యనుసంధింపఁబడినది. అలం. శ్లేషము.

ఉ. కాంచనపత్రికావళులఁ గాతుకసూచకవాచికంబు వ్రా
యించి సమస్తదేశవసు ధేశుల కంచిన వారు మూలి సం
ధించి సువర్ణపట్టభృతి నేఁడుగదా మన కంచుఁ దెచ్చి ర
భ్యంచితపత్రయోగ్యనవ హాటకపుష్పఫలోపహారముల్. 68

అ. కాంచనపత్రికావళులన్ = బంగారపు టాకులయందు, కాతుకసూచక వాచికంబు = పెండ్లినిసూచించు ('సందేశవా గ్వాచికం స్యాత్' అ.) సందేశవాక్యమును, వ్రాయించి, సమస్తదేశ వసుధేశులకున్ =సకలదేశముల రాజులకును, అంచినన్ =పంపఁగా, వారు, మూళిన్ సంధించి = తల యందుఁ జెరివికొని (అని అలంకారపరముగా), శిరసావహించి (అని ఆజ్ఞాపరముగా), సువర్ణ పట్టభృతి=బంగారుపట్టెను దాల్చుట (అని ఆభరణపరముగా), భాగ్యసూచకమయిన అక్కరము లతోఁగూడిన పట్టెనుదాల్చుట-మంచి తలవ్రాలను దాల్చుట యనియు (పత్రికలు కాంచనమయము లగుటచే బంగారుపట్టెలను తలయందుఁ దాల్చినట్లనియు, లిఖితములయిన వాచికాక్షరములు గలవి యగుటచే వానిని తలఁ దాల్చుట మంచి తలవ్రాలను దాల్చినట్లనియును జెప్పుట తెలియునది. మొదటియర్థమున రాజులు రాజచిహ్నముగా నొసటఁగట్టికొను బంగారుపట్టెగాన నేఁడే గాజత్వము తమకు లభించినదని యర్థము. రెండవయర్థము భాగ్యసూచకముగా బ్రహ్మ నుదుట వ్రాయు వ్రాలు గాన-నేఁడే భాగ్యవంతుల మయితిమని యర్థము తెలియునది.) నేఁడుగదా మనకు, (లభించెనని అధ్యాహార్యము.) అంచున్, అభ్యంచిత...హారముల్ - అభ్యంచిత=ఒప్పుచున్న, పత్ర=బంగారు శుభలేఖకు, యోగ్య=తగినట్టి, నవ=క్రొత్తవియగు, హాటక=బంగారము, పుష్పఫల=పువ్వులు పండ్లు అనెడి, ఉపహారముల్ =కానుకలు, తెచ్చిరి.

'అభ్యంచిత...హారముల్' అనుచో 'పత్ర, పుష్పఫల' అను శబ్దములచే-పత్రమునకు (ఆఁకు నకు) యోగ్యములయిన పుష్పములును ఫలములు (పువ్వులును బండ్లు) ననియు, ఆ పత్రములు'కాంచ నము' లగుటచేత పుష్పఫలములును 'హాటక'ము లనియు నర్థసారస్యములు స్ఫురించెడిని.

రాజు బంగారులేఖను బొందఁగానే రాజు లప్పుడే రాజత్వమును బొందితిమనియు, భాగ్య వంతుల మయితిమనియు నుబ్బుటనుబట్టి రాజుల రాజత్వాదిప్రతిపత్తి వసురాజాజ్ఞారూపప్రసాద మగుటచే నతని నిరతిశయసార్వభౌమత్వము ధ్వనించెడిని.

సీ. వైణికవల్లకీ శ్రేణి నిమ్ముల మీఁటె, గాయకగాంధర్వ గమకరేఖ
గాంధర్వగమకరే ఖఁ బరాహతముచేసె, వాంశికవంశికా వైభవంబు
వాంశికవంశికావైభవం బెగనూఁదెఁ, దాళికాధరకర తాళగరిమ
కరతాళగరిమంబు కంచుమించుగ నొత్తె, నానద్ధచటులతూ ర్యవ్రజంబు

తే. చటులతూర్యవ్రజమునంటఁగజఱచెఁబరిణ, యాగతదిగంతనృపతినాగాశ్వరథప
దాతికోలాహలంబు రో దసి నఖండ, మగుచు నాదాత్మకబ్రహ్మ మతిశయిల్ల.

అ. గాయకగాంధర్వగమకరేఖ-గాయక = సంగీతపాఠకులయొక్క, గాంధర్వ = సంగీత మైన, గమక=('స్వన స్సకంపో గమక స్స చ పంచవిధః స్మృతః' అన్నట్లు) స్వరకంపము

యొక్క - అనఁగా కంఠనాదమందలి కదలికయొక్క, రేఖ = తీరు, వైణికవల్లకీశ్రేణిక = వీణ వాయించువారి వీణెలసమూహమును, ఇమ్ములక = చక్కఁగా, మాఁటెక = గోటమీటెననియర్థము. వీణలను గోటమీటుట సహజముగనుక నిక్కడ మీటఁదగినవానిని మీటినదని యానురూప్యము. గమకరేఖ వీణెలనుమీటుట యసంభావ్యముగాన. మీటెననఁగా చిమ్మివైచెను అనఁగా అణఁచెనని భావము. వాంశికవంశికావైభవంబు-వాంశిక=పిల్లఁగ్రోవులు వాయించువారియొక్క, వంశికా = పిల్లఁగ్రోవుల (ధ్వని) పెంపుసొంపు, గాంధర్వగమకరేఖను, పరాహతముచేసెక -(ఆహతానాహత లక్షణము—

'ఆహతో ఽనాహతశ్చేతి ద్విధా నాదో నిగద్యతే, సోయం ప్రకాశతే ఖణ్డ స్తస్మాత్ఖండో విధీయతే। తత్ర చానాహతం నాదం మునయ స్సముపాసతే, గురూపదిష్టమార్గేణ ముక్తిదం న తు రంజకమ్। ఆహతః కేవలం లోకరంజకో భవబంధకః। శ్రుత్యాదిద్వారతః' (సంగీతశాస్త్రము)

కావున, పర=ఉత్కృష్టమయిన, ఆహతముచేసెక =ఖండసంజ్ఞచే కేవలలోకరంజకమయిన దానినిగాఁ జేసెనని యర్థము. ఇక్కడ ఆహతస్వరమైనదానిని ఆహతస్వరముఁజేసెనని యానురూప్యము. గాయకగాంధర్వగమకమును పరాహతముచేసెననఁగా మిక్కిలియుఁదూలఁగొట్టెనని భావము.

తాళికాధరకరతాళగరిమ = తాళగాండ్రచేతులయందలి కంచుతాళములపెంపు, వాంశిక వంశికావైభవమును, ఎగనూఁదెక =ఊపిరిచేతఁ బూరించెననియర్థము. పిల్లఁగ్రోవుల నూఁదుట సహజముగాన, ఊఁదఁదగినవానిని ఊఁదినదని యానురూప్యము. ఎగనూఁదె ననఁగా నిలిచి కనఁబడకుండునట్లు చేసెనని భావము.

ఆనద్ధ...వ్రజంబు - ఆనద్ధ = మృదంగాదులయొక్క, చటుల=వడిగల, తూర్యవ్రజంబు = వాద్యధ్వనిసమూహము. కరతాళగరిమంబుక =అట్టి తాళగౌరవమును, కంచుమించుగక ఊఁదె= కంచుమించునట్లుగా ఒత్తెనని యర్థము. కాంస్యమయినదానిని కాంస్యము మించునట్లుగా నొత్తిన దని యానురూప్యము. కంచుమించుగ నూఁదెననఁగా ఆ తాళనాదమును జెదరఁగొట్టెనని భావము.

పరిణ . హాలంబు - పరిణయ ఆగత=పెండ్లికి వచ్చిన, దిగంతనృపతి = దిక్కుల తుదలందలి రాజులయొక్క, నాగ, అశ్వ, రథ, పదాతులయొక్క, కోలాహలంబు= కలకలధ్వని, రోదసిక = భూమ్యంతరిక్షములందు, నాదాత్మకబ్రహ్మము=శబ్దాత్మక బ్రహ్మము, అఖండమగుచుక =నిండినదై, అతిశయిల్లక =అధికమగునట్లుగా, చటులతూర్యవ్రజమును, అంటక చఱచెక =లెస్సగా వాయించెనని యర్థము. ఇట చఱవవలసినదానిని చఱిచినదని యానురూప్యము. చతురంగకోలాహలము మృదంగాదుల ధ్వనిని అంటఁ జఱచెననఁగా అడఁగఁగొట్టెనని భావము.

బ్రహ్మమనఁగా 'బృహతి బృంహతి' యను వ్యుత్పత్తిచే సర్వత్ర పెరిఁగియుండునది. నాదము రోదసిని బెచ్చు పెరుఁగుటచే బ్రహ్మముగా రూపణము. బ్రహ్మమువలె అఖండము ననియు. ఇందు మొదటి నాలుగుచరణములందు వీణయు, గీతమును, వేణువును, తాళమును, మృదంగాదులు నని పంచవిధవాద్యములు చెప్పఁబడెను. గీతమందు చతుర్విధబలము చెప్పఁబడెను. భావార్థములనుబట్టి వెనుకటివానికంటె ముందటివానికి అధిక్యము తెలియునది.

వీణెలరవళిని పాటగాండ్రగమనిక మించెను. దానిని పిల్లనగ్రోవిరవళి తూలించెను. ఆ రవళిని తాళగాండ్ర కంచుతాళముల యులివు అడఁచెను. దానిని మద్దెలమొదలగు వాద్యములమ్రోఁత నడఁగఁ ద్రొక్కెను. దానిని రాజుల చతురంగబలముల కలకలము దూలఁగొట్టి భూమ్యంతరిక్షములం దఖండమై బ్రహ్మమువలె నిండెను. ఇందు సీసపాదములు ముక్తపదగ్రస్తములు.

క. హరియనుమతి సప్తవ్రతి, హరిమధ్యలు దెచ్చి రరిది హరివాణములన్
హరితశతపర్వికాఫల, హరిచందనవీటికాశుభా హృతవితతిన్.

అ. సప్తప్రతిహరిమధ్యలు = సప్తర్షులభార్యలు, హరియనుమతిక = ఇంద్రునిపంపున, అరిది హరివాణములక =గొప్పపల్లెరముల చేత, హరిత ...వితతిక - హరిత= పసరువన్నెగల, శతపర్వికా= ('దూర్వాతు శతపర్వికా' అ.) గతికయును, ఫల=పండ్లును, హరిచందన=పచ్చచందనమును, వీటికా= పోకలాకులును, శుభాక్షతవితతిక =మంగళకరమగుయక్షింతలసమూహమును, తెచ్చిరి.హరిశబ్దమునకు,

హరి ర్యమారాకశ్వాగ్నీందువిష్ణ్వింద్రాంశుకేషు నా,
వాయుభేకాహిసింహేషు కపౌ చ కపిలే త్రిషు. నానార్థరత్నమాల.

చ. అకుటిలసౌమ్యమానని ల స్ఫురణంబును నాతిమాత్రతా
గకపరివర్తనంబు శుభ స రాగమిళత్పదపల్లవాంకము
ద్రికయును బెంపుమీఱి నజ స దృష్టులఁ బోలిన సింధుకన్యకా
ప్రకటవివాహగీతికలు స పాడిరి పుణ్యపురింధ్రికామణుల్. 71

అ. పుణ్యపురంధ్రికామణుల్ =సుమంగలులయిన పేరటాండ్ర మిన్నలు, అకుటిల...స్ఫురణం బును - అకుటిల = వంకరలేనిదియు, సౌమ్య=తిన్ననిదియునగు, మాన =ప్రమాణయుగల, ని=నిషాద స్వరముయొక్కయు, లయ = లయలయొక్కయు, స్ఫురణంబును = స్ఫూర్తియును, (అని గీతికా పరము.) [నిషాదస్వరమునకు—

'శ్రుతిభ్య స్స్న్య స్స్వరా ష్షడ్జర్షభగాంధారమధ్యమాఃు, పఞ్చమా ధైవత శ్చాథ నిషాద
ఇతి సప్త తే, తేషాం సంజ్ఞా స్సరిగమపధనీత్యపరా మతాఃు.'
లయయనఁగా 'తాళాంతరానువర్తి యఃు కాలోఽసౌ లయనా ల్లయఃు'.] అకుటిలమును సౌమ్యమును మాననిలయము నయిన స్ఫురణముగలది (అని దృష్టిపరము), నాతిమాత్ర...పరివర్త నంబు - (గీతి) నాతిమాత్ర = అతిశయముకాని, తారకపరివర్తనంబు = ఉచ్చైస్స్వరసంచార మును, (దృష్టి) నాతిమాత్ర=అతిశయముగాని, తారక=కనునల్లగ్రుడ్లయొక్క, పరివర్తనంబు=తిరు గుటయును, శుభ ...ముద్రికయును-(గీతిక) శుభ రాగ=మంచిరాగములతోడ, మిళత్ =కూడుకొను చున్న,పదపల్లవ=పదపల్లవులయొక్క,ముద్రికయును=అంకితమును,(దృష్టి) శుభ=మంగళకరమయిన, రాగ=ఎఱుపుతో, మిళత్ = కూడుకొనుచున్న, పదపల్లవ = అడుగుఁజిగురునందలి, అంకముద్రిక యును = గుఱుతయిన ముద్రయనుట - అనఁగాఁ బాదన్యస్తమయిన దృష్టి యనుట. ఇట గీత పరముగాను 'అజదృష్టుల' అనుటచే దృష్టిపరముగాను అర్థద్వయము. స్త్రీలు మొగ్రవేలికై తలవంచుకొనుట స్వాభావికమయిన చేష్టావిశేషము. 'దులకించు మొగ్రవేలఁ దలవంచుకొన్న పన్నియమీఱ వేల్పుఁగన్నియ లుడిగిరి' అని యిందును జెప్పఁబడియున్నది. పెంపుమీఱిక = అంత కంతకు మిక్కుటముకాఁగా, నిజదృష్టులక =తమచూపులను పోలిన, సింధుకన్యకా = సముద్రుని కూఁతురయిన లక్ష్మీదేవియొక్క, ప్రకట=ప్రసిద్ధములయిన, వివాహగీతికలు= పెండ్లిపాటలు, పాడిరి, అనఁగా లక్ష్మీకల్యాణములు పాడి రనుట. సింధుకన్యకాశబ్దము సాభిప్రాయము.

పృథ్వీవృత్తము. సుపర్వగణికామణి స స్ఫురణతో సుధారవ్యపా
త్రపాలికలతో శుభా స ర్థమగు వేలుపున్త్రానితో
నృపాలగృహసీమఁ జెం స దె హరిరాణి రామాసుధా
సుపాత్రతరుమాత్రవ స త్సురపదర్వ మల్పంబుగాన్. 72

అ. సుపర్వగణికామణిస్ఫురణతోక =దేవతావేశ్యారత్నములయొక్క అనఁగా - అచ్చర మిన్నలయొక్క-స్ఫూర్తితోడనని యర్థము. సుపర్వ = మంచికణుపులుగల, గణికా=అడవిమొల్ల

తీఁగలయొక్కయు, మణి=రత్నముయొక్కయు, ఇవి శోభార్థము తేఁబడునవి. స్ఫురణతో నని భావము. సుధారమ్యపాత్రపాలికలతోఁ=అమృతముచే రమణీయములయిన కలశసమూహముతోడ నని యర్థము. సుధయనఁగా సున్నమునుగనుక సున్నముపూసిన జాజాలమూఁకుళ్లతో, లేక కుండల వరుసతో నని భావము. సుధాకుంభములకు బహుత్వము లేనందున 'స్ఫురణతా సుధారమ్య' అని పాఠాంతర మున్నది. అప్పుడు గణికలును సుధాపాత్రికలును నని బహుత్వముగాన యిదియె సమంజసము. శుభార్థమగు వేలుపుఁ బ్రూనితోఁ = శుభనిమిత్తకమయిన పారిజాతవృక్షముతో నని యర్థము. కులదేవతయగు వృక్షవిశేషముతో నని భావము. హరిరాణి=లక్ష్మీదేవి యని యర్థము. హరిరాణి యని భావము-అనఁగా నళివేణియనుట. రామాసుధా...దర్పము -రామా=అప్సరస్త్రీలును, సుధాసుపాత్ర=అమృతకుంభములును, తరు = పారిజాతవృక్షము అని, మాత్ర = ఇవిమాత్రముగల, సురపదర్పము = ఇంద్రుని గర్వము, అల్పంబుగాఁ = కొంచెమగునట్లుగా, నృపాలగృహసీమఁ చెందెను = వసురాజు గృహమునందుఁ బ్రవేశించెను.

వసురాజగృహమునకు, నింద్రునిగృహమునకును సుపర్వగణికామణులు, సుధాపాత్రపాలిక, శుభమగు వేలుపుఁబ్రూనును సమానములు. వసురాజగృహమునకు ఎక్కుడేమనిన హరిరాణిరాకడ. ఇది యింద్రునిగృహమునందు లేదుగాన యతనిగర్వ మడంగెను. పాలసముద్రము చిలికినప్పుడు సుపర్వ గణికాదులన్నియు నింద్రునిఁజేరెనుగాని లక్ష్మీమాత్ర మింద్రుని వరింపక శ్రీ మహావిష్ణువును వరించుట ప్రకటము. ఇది పృథ్వీవృత్తము. ఇందులకు గణములు జసజసయవలు. తొమ్మిదవయక్షరము యతి.

ఉ. ముజ్జగమేలువేల్పు తల కై మోసలనుండి వివాహయత్నముఁ
సజ్జ మొనర్ప నాతనిప్ర కై సాద మెటింగి సురాంగనాజనం
బజ్జగతీమహేంద్రు శిర కై సంట నలుంగిడ బుజ్జవంబునఁ
మజ్జనమార్పఁ గల్పకుసు కై మంబులు గూర్పఁ గడంగి రయ్యెడన్. 73

అ. ముజ్జగమేలువేల్పు = మూఁడులోకము లేలుచున్న దేవుఁడు - అనఁగా నింద్రుఁడు. తలమోసలఁ = తలవాకిట, ఉండి = నిల్చి, వివాహయత్నముఁ = పెండ్లిప్రయత్నమునంతయు, సజ్జమొనర్పఁ = ఆయత్తపఱుచుచుండఁగా, ఆతనిప్రసాదము = ఆ యింద్రుని యనుగ్రహమును, ఎటింగి = గుఱుతెఱింగి, సురాంగనాజనంబు = దేవతాస్త్రీసమూహము, అజ్జగతీమహేంద్రుఁ = భూమహేంద్రుఁడయిన యా వసురాజాయొక్క, శిరసంటఁ = తలయుంటుటకును, నలుంగిడఁ = నలుఁగు పెట్టుటకును, బుజ్జవంబునఁ = లాలనముచేత, మజ్జనమార్పఁ =స్నానముచేయించుటకును, కల్పకుసుమంబులు గూర్పఁ = కల్పవృక్షపుఁ బువ్వులలంకరించుటకును, అయ్యెడఁ = ఆ సమయమందు, కడంగిరి = పూనిరి.

మహేంద్రుని సురాంగనలు వసురాజునకు సేవసేయుట యతఁడు జగతీమహేంద్రుఁడుగాన. అతని సురాంగనలు సేవసేయునంతపాటి వసురాజున కెట్లు ? వారి యేలికయైన యింద్రుఁడే రాజు పెండ్లిపెత్తనగాండ్రలో నొకానొకఁడుగాక తలమోసలనుండి పెండ్లిజరుపు పెద్దపెత్తనగాఁడై యున్నాఁడు. మఱి యీ యింద్రుఁడో 'ముజ్జగములేలువేల్పు'గాన యట్టివాఁడు తలమోసలనుండి పెండ్లి జరుపునంతటి ప్రసాదముగన్న వాఁడు కేవలుఁడుగాఁడు. అవి యట్లుండ రాజు తనంతటనే, జగతీమహేంద్రుఁడు. దేవలోకమున కీ యింద్రుఁడుపలె భూలోకమునకుఁ దా నింద్రుఁడు.

సీ. ఈ రాజుఁ గరమొప్పఁ గై జేరి సేవలుసేయఁ, దటి తారసిలెఁగ దేకతార యనుచు
రాజమాత్రుఁడె ధరేంద్రస్వామి యితనిమై, నంటుమైనంటు మేకనకయటంచు

నీ సర్వమంగళా కే వాసుని శిర సంట, శశిరేఖ నీవపో కే జాణ వనుచుఁ
గమనీయగతిఁ దిలో కే త్తమనేర్చుఁగాక నూ,నియయంట నెవ్వారు కేనేర్తురనుచు
తే.బరమవసుసంవహనలీలఁ కే బరిఢవిల్ల, రత్నమంజరి నీవ నే కే ర్పరి వటంచు
నతిచటులచాటుచతుకో క్తులాడుకొనుచుఁ,గదిసితత్కాలమునశుభాకృతచులునుప.

అ. ఇందు నప్సరసలు దమలోఁదాము చతురోక్తు లాడుకొనుచు వసురాజునకు సేవసేయుట వర్ణించుచున్నాఁడు. తార=(ఒక యప్సరసయు, నక్షత్రమును) తారయనుదానా, ఈ రాజున్ = ఈ వసురాజును, కరమొప్పఁ జేరి = మిక్కిలియొప్పునట్లుగా కదిసి, సేవలుసేయఁ = పరిచర్యలు చేయుటకు, తతి = సమయము, తారసిలెఁ కదే=తటస్థించెనుగదా-అనుచు ననియర్థము. తార = నక్షత్రమా, ఈ రాజున్ =ఈ చంద్రుని, కరము=కిరణమును, (కిరణము చేతనని తృతీయ చెప్పి యన్వయింపవలెను. అయిన నిట్టి ప్రయోగము పూర్వకవిమతవిరుద్ధము. లేక, కరము = కిరణము, ఒప్పుచుండఁగా, కిరణములచేతఁ బ్రకాశించుచుండఁగా ననియెనని యర్థము చేయవచ్చును.) సేవలుసేయఁ దతితారసిలెఁ గదేయని యర్థాంతరము.

మేనక=(ఒకయప్సరసయు, హిమవంతునిభార్య మేనకాదేవియు.) మేనకయను అప్సరసా, ధరేంద్రస్వామి=భూపతిశ్రేష్ఠుఁడయినవసురాజు, రాజమాత్రుఁడె=సామాన్యపురాజులవంటివాఁడా-అనఁగా రాజాధిరాజుగదా యనుట. ఇతనిమైఁ =ఈతని దేహమును, నంటుమైఁ = మక్కువతోడ, అంటుము=చమురంటుము, (ఇటఁ బ్రార్థనార్థక మువర్ణకమున కవసానమునంజేసి పాక్షికలోపముచే లోపము.) అటంచు-నని యర్థము. మేనక=ఓ మేనకాదేవీ, ధరేంద్రస్వామి = ('అహార్యధరపర్వతాఃi' అ.) పర్వతశ్రేష్ఠుఁడయిన హిమవంతుఁడు, ఇతనిమైఁ =ఇతని మేనిని, నంటుమైఁ =ప్రేమతోడ, అంటుము = హత్తికొనుము, అని యర్థాంతరము.

శశిరేఖ=(ఒకయప్సరసయు,చంద్రరేఖయు.) శశిరేఖయనుదానా,('ఘృతాచీ తిలోత్తమా... హేమా రంభా శశిరేఖ, లుదారగుణాఢ్యలు మదీయులగు ప్రాణసఖుల్' మనుచరిత్రము) ఈ సర్వమంగళ+ఆవాసుని శిరసంటఁ =సకలమంగళములకు మనికిపట్టయిన యీవసురాజు తలయంటుటకు, నీవపోజాణవు=నీవేచుమా నేర్పుకత్తెవు, అనుచునని యర్థము. చంద్రరేఖా, ఈ సర్వమంగళా + వాసుని శిరసు అంటఁ = సర్వమంగళకువాసమైన-అనఁగా పార్వతిని వామాంగమందు దాల్చిన-శివునియొక్క శిరస్సును అంటియుండుటకు, నీవే తగినదానవని యర్థాంతరము.

కమనీయగతిఁ =ఒప్పిదమయినరీతిని, నూనియఅంటఁ = నూనెనంటుటకు, తిలోత్తమ = తిలోత్తమఅను నప్సరస, నేర్చుఁగాక, ఎవ్వారు= మఱెవ్వరు, నేర్తురు, అనుచు ననియర్థము. తిలోత్తమయనఁగా మేలయిన నువ్వులనుగనుక-నూనె నంటుటకు మేలయిన నువ్వులుగలదే నేర్చుఁగాక మఱి యెవ్వరు నేర్తురని యర్థాంతరము.

రత్నమంజరి=(అప్సరసయు, మణిగుచ్ఛమును.) రత్నమంజరి యనుదానా, పరమవసుసంవహనలీలఁ -పరమ=అంగీకారమానట్లుగా, వసు సంవహనలీలఁ = వసురాజు ఒడలుపిసుకు పనిచేత, పరిఢవిల్లఁ = విలసిల్లుటకు, నీవ, నేర్వరివి అటంచుఁ =నీవే నేర్పుగలదానవు అని పలుకుచు, ననియర్థము. ఓ మణిగుచ్ఛమా, పరమ=ఉత్కృష్టమయిన, వసు=బంగారుయొక్క, సంవహనలీలఁ = వహించుటచేత, విలసిల్లుటకు నీవే తగినదానవని యర్థాంతరము.బంగారమునఁ బొదుఁగఁబడియుండుటకు మణులకే యర్హ్యముగదా. అతిచటుల=మిక్కిలి చదురులయిన, చాటు = ఆదరపూర్వకము

లయిన, చతురోక్తులు=చాతుర్యపుమాటలు, ఆడుకొనుచును, కదిసి, తత్ఫలమునక్ = ఆవసురాజు నొసటియందు, శుభాక్షతము లునుపక్ =మంగళప్రయుక్తములయిన యక్షింతల నుంపఁగాను, మీఁది కన్వయము.

ఇందు అప్సరఃస్త్రీ నామములయిన తారాదిపదములు నక్షత్రాద్యర్థాంతరవాచకములును గనుక నర్థద్వయమునకును నభేదాధ్యవసాయముచేసి యనురూపవ్యాపారము చేయవలయునట్లు చెప్పినాఁడు గాన అతిశయోక్త్యనుప్రాణితమయిన సమాలంకారమని తెలియునది.

చ. తఱు లరనిక్కఁ బూఁత నెఱ గీ తావియ చిక్క నపాంగమాలికల్
మెఱుఁగులు ప్రక్క నూరుపుల గీ మేలిమిఁ దేఁటులు సొక్క హారముల్
కుఱుచలు ద్రొక్క ముంగురులు గీ ర్రొంజెమటం బదనెక్క వేలుపుం
దెఱవ యొకర్తు చేదిజగ గీ తీపతికిన్ శిరసంపె వేడుకన్. 75

అ. వేలుపుం దెఱవ ఒకర్తు = ఒక దేవతాస్త్రీ - అప్సరస, తఱులు=వళులు - కడుపుమీఁది మడతలు, అరనిక్కన్ =సగముపయికినిక్కఁగా,పూఁత నెఱతావియచిక్కన్ =మైపూఁతనిండువాసన మాత్రమే మేనియందు మిగిలియుండఁగా - అనఁగా గందపుపూఁత యంతయు రాలిపోఁగానని భావము, అపాంగమాలికల్ =క్రేఁగంటిచూపులు, మెఱుఁగులుప్రక్కన్ =కాంతులు వెదచల్లఁగా, ఊరుపులమేలిమిన్ =నిశ్వాసముల వాసనాసౌష్ఠవముచేత, తేఁటులుచొక్కన్, హారములు, కుఱుచలు ర్రొక్కన్ =(కుఱుచలనఁగా నొకవిధమయిన నాట్యవిశేషము) తుంపెసలాడఁగా, ముంగురులు, ర్రొంజెమటన్ =ర్రొత్తచెమటచేత, పదనెక్కన్ =తడియఁగా, చేదిజగతీపతికిన్ =వసురాజునకు, వేడుకన్, శిరసంపెన్ = తలయంపెను.

సీ. భ్రమరకంబులచిక్కఁ గీ వాపవే యన నింక, భ్రమరకంబులచిక్కఁ గీ వాయుననుచు
బృథులకుచంబు లు గీ బ్బింపకే యనఁ బృథు, లకుచప్రకాశకా గీ లం బటించుఁ
గరఁగెఁబో వరతిల గీ కం బన సుస్నేహ, కలనఁ గరఁగు వర గీ తిలక మనుచుఁ
గడు మొరయింపకే గీ కటకంబులన ప్రాయుఁ, గటకముల్ శుభయత్న గీ గరిమననుచుఁ
తే. జెలిపలుకు గేరడించుచుఁ గీ జికిలిగోళ్ల, సొగసుసోఁకులఁ గళలునిం గీ చుచుమెఱుంగు
ముంగురులుగూడదువ్వచు గీ ముడికిఁ దార్చి, మజ్జనపువేళ తడవేల గీ మహిపయనుడు.

అ. ఇట తలయంటుచున్న పడఁతికిని మఱియొక పడఁతికిని గలుగు చతురోక్తిప్రత్యుక్తికను గవి చెప్పుచున్నాఁడు. భ్రమరకంబులచిక్క వాపవేయనక్ =(భ్రమరకములనఁగా ముంగురులును, తుమ్మెదలును.) ముంగురులచిక్క విడఁదీయవే యని యొక చెలికత్తె చెప్పఁగా, (తలయంటుచున్న చెలి) ఇంక భ్రమరకంబుల చిక్క వాయు ననుచుక్ =ఇఁకమీఁద ముంగురులచిక్క వీఁడిపోవునని యర్థము. తుమ్మెదలవలని కస్తి యిఁకమీఁద తీసిపోవునని అర్థాంతరము.

పృథు + లకుచంబులు ఉబ్బింపకే అనక్ =గొప్పలయిన నిమ్మపండ్లు('లకుచో లికుచో డహుఃఅ.) ఉబ్బింపకే=పట్టియొత్తకే, యనఁగా, పృథుల + కుచప్రకాశకాలంబు = గొప్పలయిన కుచములను ప్రకాశింపఁజేయు కాలమే యిది యని పలుకుచునని అర్థాంతరము. అభ్యంజనకాలమునఁ దలకు నిమ్మపండ్లరసము పెట్టుట గలదు.

కరఁగెఁబో వరతిలకంబు అనక్ -వరతిలకంబు=(వర మనఁగా 'వరంకాశ్మీరజంమతమ్'అ.) కుంకుమబొట్టు, కరఁగెఁబో=కరఁగి పోయినదిచుమీ. అనఁగా, సుస్నేహకలనక్ =(స్నేహమనఁగా

చమురును, నెయ్యమును,) మంచి చమురుతగులుటచేత, వరతిలకము=మేలయిన కుంకుమబొట్టు,కరఁగును అనుచు నని యర్థము. నెయ్యముచేత, వరతిలకము=పెండ్లికొడుకుమిన్న - (ఇట తిలకశబ్దము శ్రేష్ఠవాచకము) కరఁగుచున్నాఁడని యర్థాంతరము.

కడుఁక మొరయింపకే కటకంబులు అనఁగా=(కటకములనఁగా గాజులును, కాలివలయములును.) గాజులు మిక్కిలి చప్పుడుగానీయకె యనఁగా, శ్రోయుఁక కటకముల్ శుభయత్నగరిమఁక అనుచుఁక - శుభయత్నగరిమఁక=శుభకార్యమయిన పెండ్లిపనుల బాహుళ్యముచేత, కటకములు = గాజులు శ్రోయుచున్నపని యర్థము. 'శుభక్రమాకలనచే' నిత్యాదులందుఁబోలె నిందును శుభ శబ్దము వివాహపరము. శుభయత్నగరిమఁక = సంభోగక్రియయొక్క పెల్లిదముచే-గాఢమయిన రతిక్రీడచేతననుట. కటకముల్ = కాలివలయములు శ్రోయునని యర్థాంతరము.

చెలిపలుకు=ఇట్లు చెలికత్తె మొదటఁజెప్పుమాటలను, కేరడించుచుఁక=కోడిగముగావించుచు-పరిహాసమునందుఁ బర్యవసింపఁజేయుచు ననుట. చికిలిగోళ్ల సొగసుసోఁకులఁక = వాఁడిగల గోళ్ల యొక్క యొయ్యారపు చెనఁకులచేత, కళలునించుచుఁక=కాంతులను నిండించుచునని యర్థము. మన్మథకళలూరఁజేయుచునని యర్థాంతరము. మెఱుంగుముంగురులు గూడఁదువ్వుచుఁక=నిగనిగలాడు ముంగురులుసయితము నిడుదతలవెండ్రుకలతోడఁ గలియునట్లుగా దువ్వుచు, (ముంగురులు దువ్వుటయు కామోద్దీపకమగు వ్యాపారము.) ముడికిఁక దార్చి=ముడివైచి, మహీప=రాజా, మజ్జనప్రవేశ=స్నానసమయము, తడవేల, అనుడుఁక. మీఁది కన్వయము.

ఇందొక చెలికత్తె తలయంటుచెలికత్తెతో తలయంటునప్పటి చేష్టితములను అనఁగా ముంగురులచిక్కు సడలించుట, నిమ్మపండ్లరసమును చిలుకుట, కుంకుమబొట్టు కరఁగుట, చేతికడియములు గల్లుగల్లని మ్రోగుట యను వీనినిగుఱించి ముచ్చటింపఁగా ఆ చెలి వానినెల్ల పతిసంభోగాభిముఖ్య ప్రయుక్తములయిన ముద్దులుగా నన్వయించి కోడిగముసేయుట తెలియునది. పురుషుఁడభిముఖుఁడు కాఁగానే మన్మథబాధాపరికరములోని (భమరకముల) తుమ్మెదల కారియవాయుట, తనగబ్బిబలి తంపుగుబ్బలు కామేంగితముగాఁ బచరించుట, అందులకు నెయ్యముప్పొంగ కాంతుఁడు కరఁగుట, పిదప సంభోగము, అందుఁ గోటిగొనను నొక్కుటచేఁ గళలూరఁజేయుట, ముంగురులు దువ్వుట యని కాంతాభిముఖ్యము మొదలు సంభోగక్రీడాపర్యంతమయిన వ్యాపారములుగా నన్వయించుట తెలియునది.

తే. సింహగతివిమోఱువసురాజుఁక చెంతనొక్కఁ, తోయధరవేణి పాదముల్ గదుడిచి మెట్లు
వెట్టనొకకన్యహస్తమఁ ర్పింపవచ్చె, సలిలభవనంబునకుఁ బ్రజోత్సవము మెఱయ.

అ. ఇట వసురాజనుశబ్దము మజ్జనశాలకరుగు రాజునకును జలరాశిని ప్రవేశించు సూర్యునకును బరముగా నర్థద్వయముగలుగఁ జెప్పినాఁడు. సింహగతివిమోఱు వసురాజుచెంతఁక =సింహమునడకచేలేక పరాక్రమ విధముచేత - అతిశయించుచున్న వసురాజుచెంతనని యర్థము. సింహరాశి నతిక్రమించుచున్న సూర్యునిచెంతనని యర్థాంతరము. ఒక్క తోయధరవేణి=(వసు) మబ్బువంటి జడగల యొక స్త్రీ, (సూర్య) జడవంటి మేఘము, పాదముల్ తుడిచి మెట్లుపెట్టఁక = (వసు) అడుగులు తుడిచి పాదుకలుపెట్టఁగా, (సూర్య) పాదములనఁగా కిరణములును గనుక-కిరణములు ప్రసరింపకుండునట్లునిలిపి నిలుకడపఱుపఁగానే, ఒకకన్య హస్తము అర్పింపఁక =(వసు) ఒక స్త్రీ కైదండయొసఁగఁగా, (సూర్య) కన్యారాశి హస్తనక్షత్రమందుఁ బ్రవేశముసేయింపఁగా, ['హస్తచిత్తార్ధం

కన్యా' యనుట తెలియునది.] ప్రజోత్సవము మెఱయ = ప్రజలకు వేడుక ప్రకాశించునట్లుగా, ఊభయత్ర సమము. సలిలభవనంబునకు = (వసు) జలకమింటికి, (సూర్య) జలరాశికి-లేక జలోత్పత్తికి (భవనమనఁగా గృహమును, ఉత్పత్తియు.) వచ్చెను.

సింహగతి మీఱివచ్చి వసురాజునొద్ద నొక యచ్చర యాతని యడుగులు దుడిచి పాదుకలు పెట్టఁగానే మఱియొక యప్సరస కైదండయియ్యఁగా జలకమింటికిఁ బ్రజ లుల్లసిల్లఁగా వచ్చెనని యర్థము. సూర్యుఁడు సింహరాశిని గడవఁగా నతనిపొంత నొక నల్లనిమబ్బు క్రమ్మి కిరణప్రసారము గాకుండఁజేసి నిలుకడ నేయఁగానే, కన్యారాశి హస్తానక్షత్రమును జొప్పించెను. అంతఁ బ్రజలకెల్ల సంతోషము కలుగునట్లు జలోత్పత్తికి అనఁగా వర్షమునకుఁ బ్రేరకుఁడుగాఁ బూనెనని యర్థాంతరము.

చ. పతియభిషేకవేళఁ గర స్థ భావితకుంభకురంగభృన్మణి
ప్రతిమలు నిర్జరీసుముఖ స్థ భావముఁ గన్గొని నీరువంచి య
య్యతివలు సిగ్గునం గనలి స్థ యాస్యము వంచిన నూరకుండ న
ప్రతిమరసజ్ఞ రత్నపరి స్థ పాకము లిట్టివకావె ధారుణిన్. 78

అ. కర...ములు - కర=చేతులందు, భావిత=ఉన్న, కుంభ=కుండలుగల, కురంగభృన్మణి ప్రతిమలు=చంద్రకాంతరత్నపుఁ బ్రతిమలు-అనఁగా చేతులందు చంద్రకాంతపు గలశములుగల చంద్రకాంతపు ప్రతిమలనుట. పతియభిషేకవేళ, నిర్జరీసుముఖభావము=అప్సరసలయొక్క సుముఖత్వమును, కన్గొని=చూచి, నీరువంచి=కలశములవలన నీరు గ్రుమ్మరించి యని యర్థము. అప్సరసల ముఖములుచూచి చంద్రభ్రాంతిచే స్రవించినవని భావము. ఇట ప్రతిమలచేతులందలి కలశములు గొంచెము క్రిందుగానుండునని తెలియునది. అయ్యతివలు=ఆయప్సరఃస్త్రీలు, సిగ్గునన్ కనలి=తాము ప్రయత్నపడి చేయవలసినపనిని ప్రతిమ లప్రయత్నముగా చేసినందులకు సిగ్గుపడి కోపగించి, ఆస్యము వంచినన్ =మొగమువంచుకొనఁగా-అనఁగా విముఖులుకాఁగానే, ఊరకుండెన్ =నీరు క్రుమ్మరింపక నుండెనని యర్థము. చంద్రభ్రాంతిజనకములయిన ముఖములను వంచుకొనుటచేత స్రవింపక పోయెనని భావము. (స్త్రీముఖములను జూచియు చంద్రకాంతము లచేతనములయ్యు స్రవించుట యిండే పెక్కుపట్టులఁ దెలియునది.) ధారుణిన్ =భూమియందు, అప్ర...పాకములు-అప్రతిమ=సాటిలేని, రసజ్ఞరత్న=రసికశ్రేష్ఠులయొక్క, పరిపాకములు=స్వభావములు, ఇట్టివకావే = ఈలాటివే కావాయని యర్థము. రసజ్ఞరత్నము లనఁగా చంద్రకాంతములు. చంద్రకాంతములు అప్పీతిములు - అప్పు ప్రచురములయిన ప్రతిమలు - అనఁగా జలము ప్రచురములయిన ప్రతిమలు వేనిచేతనో యవి యప్పీతిమములు - అవియ రసజ్ఞరత్నములు. వానియొక్క పరిపాకము లీలాటివే కావాయని అర్థాంతరము.

చంద్రకాంతపు ప్రతిమలు, అప్సరసల సుముఖభావమును జూచి నీరు వంచినవి; విముఖభావమునుజూచి యూరకుండినవి. ఇట్టి స్వభావపరిపాకములు రసికులకు గావు. అప్రతిమ రసికరత్నములకే కలుగునవి. సిగ్గుచేత మొగమువంతురు. కనలుచేత మొగము త్రిప్పికొందురు. రెంటను సుముఖభావము గలుగదు. శ్లేషోత్థాపితమగు అర్థాంతరన్యాసము.

మ. ఘనచాంపేయకవాసనాధివశభృ స్థ శ్రేణిఁ జేఁట్టి చ
ల్లనిపూఁదేనియ చల్లి తేర్చుమధువే స్థ శాలక్ష్మియో నాఁగ సో

గనెఱుల్ సంపెఁగనూనె నిగ్గుసడలం ¶ గాఁ బైపయిఁ దువ్వి నే
ర్పున గంధామలకంబు వెట్టె నొక యం ¶ భోజాక్షి భూజానికిన్. 79

అ. ఒక అంభోజాక్షి=ఒక యప్సరస, ఘన...శ్రేణిఁ - ఘన=గొప్పదియగు, చాంపేయక=సంపెంగయొక్క, వాసనా=పరిమళముచేత, వివశ=మూర్ఛనొందిన, భృంగశ్రేణిఁ = తుమ్మెదచాలును, చేపట్టి=చేతఁబట్టుకొని, చల్లనిపూఁదేనియను, చల్లి, తేర్చు = నేదఁదేర్చునట్టి, మధువేళాలక్ష్మియోనాఁగఁ=వసంతలక్ష్మియో యన్నట్లుగా, సోఁగనెఱుల్=నిడుదలయిన తలవెండ్రుకలు, సంపెఁగనూనె నిగ్గుసడలంగాఁ=సంపఁగినూనె జిడ్డు వదలునట్లుగా, పైపయిఁ = మీఁదమీఁద, దువ్వి, నేర్పునఁ=మెలఁకువచేత, భూజానికిఁ=రాజునకు, గంధామలకంబు = వాసనతోఁగూడిన యుసిరిక పిండి యటకలిని, పెట్టెను-అనఁగా జిడ్డుచక్కఁగా తీసిపోవునట్లు పులుముటకై గంధపుటటకలిని బెట్టె ననుట.

వెండ్రుకలు సోగలనుట భృంగములశ్రేణితోఁ బోలుటకు. సంపెంగనూనెచే నెఱులు తలకునంటి వ్రాలుట సంపెంగవాసనకుఁ దుమ్మెదలు సోలుటవలె. నెఱులను జేతఁబట్టికొనిదువ్వుటతుమ్మెదలను జేపట్టి తేర్చుటవలె. గంధపుటటకలిపెట్టుట చల్లని పూఁదేనియ చల్లుటవలె. దువ్వుట సంపెఁగనూనె జిడ్డు సడలుటకు. మిక్కిలి జిడ్డుండిన మిక్కుటముగా పులుమవలసి వచ్చును గదా. పయిదువ్వుట నొప్పిలేకుండుటకు. కావునఁనే 'నేర్పునఁ' అన్నాఁడు. మధువేళాలక్ష్మి యేల ? వసంతంపు పెంపేకదా తుమ్మెదలకు సొంపు. అలం. ఉత్ప్రేక్ష.

చ. కరముల నుజ్జ్వలాభినవ ¶ గైరిక కుంభము లంటఁగూర్చి పు
ష్కరములు కంకణప్రకర ¶ సంభ్రమ మొప్పఁగ వంచి రాజకుం
జరునకుఁ గుంభినీభరణ ¶ సమ్మదశాలికిఁ బద్మినీపరం
పర పరమానురాగమున ¶ మజ్జన మార్చెఁ బయోగృహంబునన్. 80

అ. ఇందు రాజకుంజర శబ్దముచే రాజుపరముగాను కుంజరపరముగాను అర్థద్వయము తెలియునది. పద్మినీపరంపర=పద్మినీజాతిస్త్రీ పరంపరయని యర్థము. (పద్మములనఁగా 'పద్మకం బిందుజాలకమ్' అ. ఎట్టినిపొడలు-అవిగలది పద్మి. దానియాఁడుది పద్మిని-అనఁగా) ఆఁడేనుఁగుల పరంపరయని యర్థాంతరము. కరములఁ = (రాజ)చేతులందు, (గజ) తొండములందు, ఉజ్జ్వల అభినవగైరిక కుంభములు=(రాజ) ప్రకాశించుచున్న క్రొత్తవైన బంగారుకలశములను, అంటఁగూర్చి = గట్టిగా సంధించి - పట్టుకొని యనుట.(గజ) ప్రకాశించుచున్న క్రొత్త, గైరిక=('గైరికం కనకే ధాతౌ' విశ్వము.) జాజురేఖలుగల, కుంభస్థలములను, అంటఁ కూర్చి = తాఁకునట్లుగాఁజేర్చి - ఏనుఁగులు తొండములతో కుంభములను స్పృశించుకొనుట ప్రకటము. పుష్కర...వంచి - (రాజ) పుష్కరములు=జలములు, కంకణప్రకర సంభ్రమము ఒప్పఁగఁ=చేతికడియముల సమూహముల ఝణఝణధ్వను లొప్పఁగా, వంచి=కుమ్మరించి, (గజ) పుష్కరములు=తొండము చివరలు, కంకణప్రకర=జలబిందుసమూహములయొక్క, సంభ్రమము=తిరుగుట-చిందుట, ఒప్పఁగాఁ క్రిందికివంచి, పరమానురాగమునఁ=మిక్కిలియైన ప్రేమచేత, పయోగృహంబునఁ=జలకమింటియందు- నీటిపట్టునందనియు - అనఁగా కొలంకునందనుట, కుంభినీభరణసమ్మదశాలికిఁ = భూభరణమందు సంతోషముచేత ఒప్పుచున్నవాఁడగు-(గజ) కుంభిని యనఁగా ఆఁడుగజముగనుక ఆఁడేనుఁగుల భరించు

టచేనొప్పువాఁడయిన, రాజకుంజరునకుఁ = రాజశ్రేష్ఠునకు - పురుషగజశ్రేష్ఠమునకును, మజ్జన మార్చెఁ = జలకమాడించెను.

పద్మినీజాతులయిన యుత్తమస్త్రీలు క్రొత్త బంగారు కలశములను జేతఁబట్టికొని కంకణములు ఝణఝణయని ప్రోఁగవంచి జలకమింటియందు రాజోత్తమునకుఁ బ్రేమమీఱ జలకమార్చిరని యర్థము. ఆఁడుగజములు క్రొత్తజాజురేఖలుగల కుంభస్థలములందు తొండములనెత్తి కూర్చి యక్కడి నుండి క్రిందికివంచి తొండముల చివరలనుండి జలబిందువులు పడుచుండఁగా కొలంకునందు మగ యేనుఁగుమిన్నకు జలకమార్చెనని అర్థాంతరము.

చ. పడఁతి యొకర్తు చెందిరిక పావడఁ బైతడి యొత్తివైవ సు
గ్గడితపుజీబునేత్ర మొక కామిని గట్ట నొసంగ సంజకెం
పెడలిచి నిండువెన్నెల వ హించి పయోనిధిమండలంబు వె
ల్వడు నుడురాజు నా నలక ళానిధి యంబుగృహంబు వెల్వడన్. 81

అ. పడఁతి ఒకర్తు=ఒక యప్సరఃస్త్రీ, చెందిరికపావడఁ =చందురకావిపావడచేత, పైతడి యొత్తివైవఁ, సుగ్గడితపు జీబునేత్రము=దట్టపునేఁతగల కట్టుపుట్టము, ఒకకామిని, కట్టఁ = కట్టుకొనుటకు, ఒసంగఁ,-('నేత్రం వస్త్రే(ఽక్ష్ణి)పి శాఖగుణభూరుహామాలయోఃనానా.) (ఇచట సుగ్గడితము జీబు అనుశబ్దములు విశేషణవిశిష్టవస్త్రీవాచకములయినను, నేత్రశబ్దసాన్నిధ్యమువలన విశేషణమాత్రపర్యవసన్నము లగును.) సంజకెంపు=తొలుసంధ్యయెఱుపును, ఎడలిచి=విడిచి, నిండువెన్నెలవహించి, పయోనిధి మండలంబు=పూర్వసముద్రపు పటిపును, వెల్వడు ఉడురాజునాఁ = బయలువెడలు చంద్రుఁడో యనునట్లుగా, అలకళానిధి = లావణ్యనిధియైన యీ వసురాజు, అంబుగృహంబు వెల్వడఁ =జలకమింటినుండి బయలుదేఱఁగానని యర్థము. (కళానిధియనఁగా చంద్రుఁడనియు, అంబుగృహమనఁగా సముద్రమనియుఁ జమత్కారము.)

ఇట చెందిరికపావడకును తొలుసంజ యెఱుపునకును, దట్టమయిన సన్నపు తెల్లవస్త్రమునకును నిండువెన్నెలకును, జలకమింటనుండి వెడలు రాజునకును బయోనిధి మండలమునుండి బయలుదేఱిన చంద్రునకును ఉపమానోపమేయభావము. ఇట నిండువెన్నెలకును సుగ్గడితపు జీబువలువకును సామ్యమునుబట్టి, నిండుకు ప్రతిగా సుగ్గడిత ముండుటచే - సుగ్గడితమనఁగా దట్టపునేఁతయని తెలియుచున్నది. జీబు అనఁగా ఆఁడుదాని కట్టుఁగోకయని సీతారామాచార్యులు. దీనిచేత సామాన్యముగా కట్టుఁగోకయని కాని లేక తెల్లని వస్త్రమయినకాని తేలుచున్నది. అలం. ఉత్ప్రేక్ష.

తే. నవనవావర్తమండలోత్కన్నమిత్రక్రదు, విద్రుమంబులఁ ద్రిప్వు సాముద్రభద్ర
విమలతరవీచికలచందకమమర నమర, రమణులెత్తిరి మంగళారాత్రికములు.

అ. అమర రమణులు = దేవతాస్త్రీలు, నవ...ద్రుమంబులఁ - నవనవ = మిక్కిలి క్రొత్తలయిన, ఆవర్త=సుళ్లయొక్క, మండల=సమూహమునందు, ఉన్నమిత=పైకిలేచిన, కద్రు=పింగళవర్ణములయిన - అనఁగా ఎఱుపుమించిన పసపుచాయగల, ('కడారః కపిలః పింగపిశంగౌ కద్రుపింగళే' అ.) విద్రుమంబులఁ =పగడపుఁ దీఁగ మోసులను, త్రిప్వు=తిరుగునట్లుగా చేయుచున్న, సాముద్ర=సముద్రసంబంధులును, భద్ర=సొగసయినవియును, విమలతర=మిక్కిలి స్వచ్ఛము లయినవియు, అయిన, వీచికల=అలలయొక్క, చందము అమరఁ, మంగళారాత్రికములు=మంగళపు హారతులు, ఎత్తిరి.

ఇక్కడ ఆవర్తమండలమునకును ఆరతి పళ్లెరములకును, విద్రుమములకును దీపకళికలకును, వీచికలకును దేవతాస్త్రీలకును ఉపమానోపమేయభావము. సుళ్లు గిట్టని తిరిగినపుడు లోనున్నవి పయికిఁ దేలుటకలదు గాన ఉన్నమితము లనఁబడెను. విద్రుమములు కద్రువర్ణము లయినవి దీపకళికలతోడి సాటికి.

శా. అంభోజేక్షణువక్షమో యన శుభాం కాలంకృతంబుర్ జతుఃస్తంభశ్రీకరవైభవాన్వితము భద్రశ్రీకృతామోదముర్
శుంభన్నూతనవైజయంతికము నై శోభిల్లు వైవాహికారంభస్థాపితవేదిఁ జెందె వసురాడ్రత్నంబు భవ్యోన్నతిన్. 88

అ. వసురాడ్రత్నంబు=వసురాజశ్రేష్ఠుఁడని యర్థము. వసువనఁగా రత్నమును గనుక, రత్నశ్రేష్ఠమయిన, రత్నము = పద్మరాగము - అనఁగాఁ గౌస్తుభమణి యని యర్థాంతరము. [రత్నసామాన్య మెఱుపు.

సామాన్యగ్రహణే వారిముచాం కృష్ణత్వ మేవ హి,
రక్తత్వ మేవ రత్నానాం పుష్పాణాం శుక్లత్వ మేవ చ. (కా. క. ల.)

కావునఁనే రత్నమనఁగా నిట పద్మరాగముగాఁ దెలియుట.] అంభోజేక్షణు వక్షమోయనర్ = శ్రీమహావిష్ణువు వక్షఃస్థలమో యనఁగా, ఇదిమొదలు విశేషణములు విష్ణువక్షఃస్థలపరముగాను, వివాహవేది పరముగాను నర్థద్వయము గలుగఁ జెప్పవలయును. శుభాంక అలంకృతంబుర్ = (వేది) శుభచిహ్నములచేత అలంకరింపఁబడినదియు, (వక్ష) శుభమయిన అంకము అనఁగా లాంఛనము - శ్రీవత్సము-దానిచేత నలంకరింపఁ బడినదియు, చతు...తమ - (వేది) చతుఃస్తంభ=నాలుగు కంబములయొక్క, శ్రీకర=శోభాకరములయిన, వైభవ=విభవములతోడ, అన్వితము = కూడుకొన్నదియును, (వక్ష), చతుఃస్తంభశ్రీ=కంబముల శోభవంటి శోభగలిగిన, కర=హస్తములయొక్క, వైభవాన్వితము, భద్ర...దమున్ - (వేది)=భద్రశ్రీ=('భదశ్రీ శ్చన్దనో ఽస్త్రీయామ్' అ.) చందనముచేత, కృత=చేయఁబడిన, ఆమోదమున్ =పరిమళము గలదియు, (వక్ష) భద్ర=శుభస్పదురాలయిన, శ్రీ=లక్ష్మీదేవికి, కృత = చేయఁబడిన, ఆమోదమున్ = సంతోషము గలదియు. ('శ్రీవత్సాంకితకాస్తుభస్ఫురితలక్ష్మీచారువక్షఃస్థలశ్రీవిభ్రాజిత'(గంగన భాగవతము గ స్కంధము) శుంభ...తికము-(వేది) శుంభత్=ప్రకాశించుచున్న, నూతన=క్రొత్తదియగు, వైజయంతికము = పతాకలు గలదియు, (వక్ష) ప్రకాశించుచున్న వైజయంతీ మాలికగలదియు, ఐ, శోభిల్లు = ప్రకాశించుచున్న, వైవాహికారంభస్థాపితవేదిన్ =వివాహకర్మకు తొలుతఁ బ్రతిష్ఠింపఁబడిన వేదికను, భవ్యోన్నతిన్ = మిక్కిలి పెరిమతో, చెందెను = పొందెను.

రాజు శుభలక్షణలక్షితమైన నాలుగు స్తంభములచే సొంపుగులుకుచు చందనపు వాసనల గుబాళించుచు క్రొత్తపతాకలు కట్టంబడియున్న వివాహవేదికను బొందెనని తాత్పర్యము.

సీ. ఆ గిరిజాసక్తు నాదల తడియార్చె, నొక శరద్రమ్యరా జ్జ్యోత్స్నాస్య
యా రాజహంసుపై నడరించె మృదుజలా, ర్ద్రానిలం బొక మానసాభిరామ
యా మోహనాగ్రణి కలరు లందిచ్చె నొ, క్కలతానిభాత్యంతకోమలాంగి
యా జగజ్జీవను నలరించె వరగంధ, పరిలేపమున నొక్క సురభిచరిత

తే. ఘటితఘనకంకణశుభాంకగరిమఁదాల్చు, నా యగణ్యలావణ్యరత్నాకరునకు
బహువిధామూల్యమణికలాపంబులునిచె, నిర్మలస్వాతి విఖ్యాతినిధియొకర్తు.

అ. ఒక, శ...లాస్య - శరత్=శరత్కాలమందు, రమ్య=ఒప్పుచున్న, రాజ = చంద్రుని వలె, ఉజ్జ్వల=ప్రకాశమానమగు, ఆస్య = ముఖముగల యొక స్త్రీ, ఆ గిరిజాసక్తు = పార్వతియం దాసక్తుఁడయిన యా శివునియొక్క, జౌదలతడి=శిరోగంగను, ఆర్చెన్=తనకాంతిచేత అడఁగించె నని యర్థము. ఇట చంద్రునకు శరద్విశేషణము తత్సమానముఖమునకుఁ బ్రకాశాతిశయసిద్ధికిని, ధవళ్యాతిశయమును వ్యంజితము గావించి శిరోగంగను గ్రిందుపఱుచుటకును నని తెలియునది. గిరికయం దాసక్తుఁడయిన యా వసురాజుయొక్క తలతడి యార్చెనని భావము.

ఒక మానసాళిరామ = మానస సరస్సునవలె రమణీయ అయిన యొక స్త్రీ, ఆ రాజహంసు వైన్ = ఆ రాజహంసముమీఁద, మృదు = మందమును, జల ఆర్ద్ర = జలముచేఁ దడిసినదియు - చల్లనిదియునయిన, అనిలంబు=వాయువును, అడరించెన్ = వ్యాపింపఁజేసెనని యర్థము. మనసున కింపయిన యొక స్త్రీ ఆ రాజోత్తమునిమీఁద విసనకఱ్ఱచేత విసరెనని భావము. మానసాళిరామ యనుచో మానససర స్సర్థమగునట్లు మానసశబ్ద ప్రయోగము రాజహంసమనెడి యర్థము పొసఁగు పాటునకై. మానస సరస్సునందలి యలలతుంపురులం దడిసిన చల్లని మెల్లని గాలి విసరెననుట.

ఒకొక్క లతానిభాత్యంతకోమలాంగి - లతా=ప్రేంకణపు తీఁగతోడ, (ఇట లతకు సామాన్య లతాపరముగాఁ జెప్పుటకన్నను ప్రేంకణపుఁ దీఁగయనుట మతింత పొంకము.

'లతా గుం...గుంద్రా శ్యామా తు మహిళాహ్వయా' అమరుఁడు.

ఆ తీఁగకు స్త్రీమేనితోడి యత్యంతసామ్యరూఢినిబట్టియే దానికి 'మహిళాహ్వయా' అనియుఁ బేరుపచ్చినది. మఱియు, 'శ్యామా స్వంగంచకీతహరిణీ ప్రేక్షణే దృష్టిపాతమ్'అని మేనికి శ్యామను అనఁగా ప్రేంకణమునే పోలిక్కగా గాళిదాసును బరిగణించియున్నాఁడు కాన యిదియె యుపపన్నము.) నిభ=సాటియైన, అత్యంతకోమల అంగి=మిగుల మెత్తనిదేహము గల స్త్రీ, ఆ మోహనాగ్రణికిన్=ఆ మన్మథునకున్, అలరులందిచ్చెన్ = పువ్వులందిచ్చెనని యర్థము. లతలే కద పువ్వులిచ్చునది. కావున 'లతా...ంగి' యనియు, మన్మథునకుఁదూపులకై పువ్వులేకదా కావలయుఁగావున 'అలరు లందిచ్చె' ననియుఁ జమత్కారములు దెలియునది. సుందరపురుషులలో నగ్రణియైన యా రాజునకుఁ బువ్వు లందిచ్చెనని భావము. ఇట 'అందిచ్చె' ననుచో క్త్వార్థకేత్తునకు సంధిగా గ్రాహ్యముగాదు.

'విల్లందిమ్మనుడు' (భార. విరా.) 'ఆనతిచ్చె' (విరాటపర్వ) ఇత్యాదిమహాకవిప్రయోగాను గృహీతము లగుటంజేసి యివి శబ్దపల్లవములుగా నెన్నందగు. 'ఒకొక్క' అనుటకు 'ఒకొక్క ముహూర్తంబున...గూడంద్రిలోకంబులన్' (భార. ఉద్యో.)

ఒక్క, సురభిచరిత-సురభి=వసంతునియొక్క, చరిత=చరిత్రవంటి చరిత్రగలదని యర్థము - ప్రఖ్యాతమయిన చరిత్రగలదని భావము. ఆ జగజ్జీవనున్=జగత్ప్రాణుఁడయిన యా వాయువును, పరగంధ పరిలేపమునన్=మేలయిన వాసనను బూయుట-అనఁగా కలిగించుట-చేత, అలరించెన్=సంతోషింపఁ జేసెనని యర్థము - జగత్పోషకుఁడయిన యా రాజును గుంకుమగంధానులేపముచేత సంతసిల్లఁజేసెనని భావము. (పరశబ్దమున కిచటఁ గుంకుమమని యర్థము.)

ఘటిత...గరిమన్ - ఘటిత=సంఘటింపఁబడిన, ఘన=మేఘమునియొక్క, కంకణ=జలబిందు రూపమయిన, శుభాంకగరిమన్ = శుభచిహ్న గౌరవమును, తాల్చు, ఆ, అగణ్యలావణ్యరత్నా

కరునకుఁ = అప్రమేయుఁడయిన లవణసముద్రునకు, ఇట లవణమే లావణ్యమని తెలియునది. నిర్మల...నిధియొకర్తు - నిర్మల = స్వచ్ఛమయిన, స్వాతి=స్వాతినక్షత్రమువంటి, విఖ్యాతి = కీర్తికి, నిధి = స్థానమయిన, ఒక యప్సరసయని యర్థము. నిర్మల = స్వచ్ఛమయిన, స్వ = తన, అతి విఖ్యాతి = అత్యంతకీర్తికి, నిధియని భావము. బహువిధ = ఆణిపాణి సుపాణి యను నివిమొదలుగా నానేకవిధములయిన, అమూల్య=వెలలేని, మణి = ముక్తామణులయొక్క, కలాపంబులు = సమూహములను, ఉనిచెనని యర్థము. ఘటిత = సంఘటింపఁబడిన, కంకణ=వివాహసూత్రమనెడు, శుభాంక గరిమను, తాల్చి, ఆ యగణ్యలావణ్యరత్నాకరునకుఁ = కొలఁది యిడరాని లావణ్యమునకు సముద్రుఁడయిన యా రాజునకు, బహువిధ అమూల్యమణి కలాపంబులు = అనేకవిధములయిన అమూల్య రత్నములు దాపిన భూషణములను, ఉనిచెనని భావము.

ఇట తాల్చినను పదము వర్తమానార్థకమును, భవిష్యదర్థకమునగు నని గ్రహించునది. స్వాతి నక్షత్రమునఁ బడు వర్ష జలబిందువులు సముద్రమునందు ముక్తామణ్యుత్పాదకములని ప్రసిద్ధి. కావునఁ జే స్వాతివంటి విఖ్యాతిగలది స్త్రీ. లవణసముద్రునియందు ముక్తామణి సమూహమును గలిగించెనని యర్థము.మఱియు'శరద్రమ్యరాజోజ్జ్వలాస్య' 'మానసాభిరామ' 'లతానిభాత్యంతకోమలాంగి''సురభి చరిత' 'నిర్మలస్వాతివిఖ్యాతినిధి' అను ఈ స్త్రీవిశేషణములందు 'శరద్రమ్యరాజ' 'మానస' 'లతా' 'సురభి' 'స్వాతి' అనుపదములను ఆర్థములందుఁగల 'శివునితల, గంగ, రాయంచ, మరుఁడు, వాయువు లవణసముద్రము' అనువీనికిఁ బొసఁగుటకై నిబంధించుట తెలియునది. శరచ్చంద్రబింబము గంగను భావశ్యమున నడంచుటయు, మానససరస్సు రాయంచలకు నీటిబిందువులఁ దోఁగిన మెల్లని గాడ్పును బొలయించుటయు, తీవియలు మరునికిఁ దూపులయిన పూవులిచ్చుటయు, వసంతము గాలిని వాస నలఁచే గుబాళింపఁజేయుటయు,స్వాతినక్షత్రము లవణసముద్రమున ముత్తెములు పుట్టించుటయుఁ బ్రకటములు. మఱియు 'ఒకొక్క...కోమలాంగి' అనుచో 'ఒకొక్క'యని హ్రస్వవక్రరూపము గలదు.

'ఒ, కొక్క నిమేషంబున...గూడంద్రిలోకంబులక్.' (ఉద్యోగపర్వము)

ఒ,కొక్కమొగిం బెల్లగిలంగ బెట్టదిమె నుతోక్తిభాంతరంగంబునన్.' (కర్ణపర్వము)

క. ఇట నవ్యరూథినియు నొ,కొక్కటఁ గతిపయసఖులు తన్నుఁ గొలిచి నడువఁగాఁ
గటకఝుళింఝుళరవపద, కటకసమాకృష్ట కేళికలహంసికయై. (మనుచరిత్రము)

స్రగ్ధర. ఆ రాజన్యోత్తముం డిట్లనుదితరభసుండై భవత్సత్వరవ్యా
హారం బిట్లోర్చి యుం టన్యముగఁ గొనకు మాత్మాంగనాశులక్తాదృ
క్సారోగ్రశ్వాస మట్లశ్రమజిత మగుటెంచంగ నాచేతికాటం
గ్రూరశ్వాసంబులే దొకొక్కఁడు గలుగునె మద్ఘోరయుద్ధంబు సైఁపన్.
(రాఘవపాండవీయము)

చ. ఘనఘనసార చూర్ణతిల కంబు వహించి నిధీశదత్తనూ
తనమకుటంబుఁదాల్చె వసు ధాపతి వక్రవతంసఖండచం
ద్రుని దిగఁద్రోచి యక్షయశి రోమణిభావవిభాసమానుఁ నా
యనుపమభాను భానుఁ దన ధాయాదలఁ బూను మహేశుకైవడిన్. 85

అ. వసుధాపతి = వసురాజు, ఘనఘనసార చూర్ణతిలకంబు = గొప్పదయిన కర్పూరము పొడిచేత రచింపఁబడిన నెలవంకనామమును, వహించి, నిధీశ...టంబు = కుబేరునిచేత నియ్యఁ

బడిన క్రొత్తకిరీటమును, వక్రవతంసఖండచంద్రునిఁ = వంకరయూపుగలిగి తలపువ్వుగానున్న అర చందురుని, దిగఁద్రోచి = క్రిందుగాఁజేర్చి యని యర్థము. (వక్రవతంస = భూర్తశిరోమణియు, ఖండ = నిండుఁదనములేనివాఁడునుగాన చంద్రుని, దిగఁద్రోచి = క్రిందికిఁ బడఁద్రోచియనియు నర్థస్వారస్యము ధ్వనించెడిని). అక్షయ...మాను - అక్షయ= నాశములేని, శిరోమణిభావ=చూడామణిత్వముచేత, (సూర్యుఁడు ద్యుమణి - అనఁగా ఆకాశమణియని వ్యవహరింపఁబడును. ఆకాశము వ్యోమకేశుఁడగు శివునకు శిరసుగాన ఆకాశము శివునకు శిరోమణియగుటను దెలియునది.) విభాసమానుఁడు=మిక్కిలి ప్రకాశించువాఁడు, (చంద్రుఁడు క్షయిష్ణుఁడు గనుక అక్షయశిరోమణి గాఁడనుట.) ఆ = అట్టి, అనుపమభానుక్ = సాటిలేని కిరణములుగలవానిని, భానుక్ =సూర్యుని, తన, జౌదలక్, పూను, మహేశుకైవడిక్ = శివునివలె, తాల్చెను.

మహేశుఁడనఁగా రాజునుగనుక సారస్యము గ్రహించునది. కుబేరుఁడు 'నిధీశుఁ'డు గావుననే రత్నమకుటప్రదాతృత్వ మతనికిఁ జెప్పుట. చంద్రుఁడు వక్రవతంసుఁడు - అనఁగా కుచ్చితులమిన్న, అఱగొఱివాఁడును గావుననే వానిని దిగఁద్రోచుట. అనఁగాఁ బరిష్కారముగా నిరసించుట. సూర్యుఁడో అక్షయశిరోమణి - ఆధ్యులతలమానికము, కావుననే జౌదలఁబూనుట-అనఁగా శిరసావహించుట మిగుల గారవించుటయనియు, 'దిగఁద్రోచు' 'జౌదలఁబూను' అను క్రియలచే ఆశయాంతరములును ధ్వనించెడిని. కప్పురపుగీరునామము తెల్లని వంకచంద్రునితోడి సాటికి. మణుల కాంతులచే మెఱయు బంగారు కిరీటము కిరణము లెనలేక నిగిడించు నెఱ్ఱనిసూర్యునితోడి సాటికి. శివుఁడు చంద్రధరుఁడేగాన సూర్యధారణ మెట్లనుచో నిది కవికల్పిత సృష్టిలోని సూర్యధారణము, లేదా,ఆకాశము శివునకు శిరసుగనుక అస్తమించినచంద్రుఁడు దిగఁద్రోయఁబడినట్లును,ఆకాశమధ్యగతుండగు సూర్యుఁడు జౌదలఁదాల్పంబడినట్లును దెలియవచ్చును. ఇట నిధీశుని రత్నకిరీటదాతృత్వమువలెనే, మీఁదట దాతృదాతవ్యసంబంధము తెలియునది. అలం. ఉత్ప్రేక్ష.

మ. వసురాజన్యకిరీటవీథి ననఘ కై స్వర్లోకవాస్తవ్యభ
వ్యసతీకల్పితకల్పదామఘటితం కై బై ముత్తెపుంబాసికం
బెసఁగెం గాంచనశైలరోహణమహా కై శృంగంబుపై నుద్భవిం
చు సురదీపవతీప్రతిరూపవిపుల కై స్రోతోవిశేషం బనన్.

86

అ. వసురాజన్యకిరీటవీథిక్ = వసురాజుయొక్క కిరీటపాళికయందు, అనఘ...ఘటితంబై - అనఘ = నిర్దోషమైన, స్వర్లోకవాస్తవ్య = ఇంద్రునియొక్క, భవ్యసతీ = ప్రియకాంతయైన శచీదేవిచేత, కల్పిత = కట్టఁబడిన, కల్పదామ = కల్పవృక్షపుఁ బూదండలచేత, ఘటితంబై =కూర్పఁబడినదై, ముత్తెపుంబాసికంబు, ఎసఁగెక్, కాంచన...శృంగంబుపైక్ - కాంచనశైల = మేరుపర్వతమందలి, రోహణ = రోహణమను పేరుగల, మహాశృంగంబుపైక్ = పెద్దశిఖరముమీఁద, ఉద్భవించు, సురద్వీపవతీ = దేవతానదియొక్క - అనఁగా గంగయొక్క, విపుల=విస్తారమయిన, స్రోతోవిశేషంబు అనక్ = ప్రవాహవిశేషమో అన్నట్లుగా, ఎసఁగెను.

రోహణము - రత్నపర్వతము. అది మేరుగిరియొక్క శిఖరమనియుఁ బ్రతీతి. రాజు మేరుగిరివలెను,కిరీటము రోహణశిఖరమువలెను,ముత్తెపుబాసికము మూఁడుమార్గములుగాఁ బ్రవహించు గంగాప్రవాహమువలెను నున్నదని తాత్పర్యము. (కల్పపుపూదండ ముత్తెపుబాసికమునకుఁ జుట్టుట మంగళార్థము. మఱి యిట ధవళ్యాతిశయముచే త్రిపథగతోడి సాదృశ్యమును బుష్టినొందించుటకు నుప

యుక్తము. ముల్లోకములనేలు కిరీటాధిపతి పట్టపుదేవికే కిరీటమునకు బాసికమునుగట్టుట యెంతయు నర్హము. వసురాజు నొడ్డుఁబొడువుగలిమియు, బంగారువన్నెచాయయుకాంచనపర్వతముచేత వ్యంజితము. కిరీటము రోహణసాదృశ్యముచేత రత్నమయము. త్రిరూపవిపులస్రోతోవిశేషంబు - ఒక వెల్లువయే మూఁడువంకలుగానుండునట్లు - ఒకబాసికమను భూషణమే మూఁడువంపులుగానుండుట. స్రోతస్సు విపులమనుట పూదండచేఁ బెనఁచి వెడఁదయైన బాసికముతోడిసాటికి. అలం. ఉత్ప్రేక్ష.

ఉ. క్ష్మోణిబలారికిన్ బలని కిం షూదనదత్తములైన గొప్పక
ట్టాణి సుపాణి యెంటు లల కిం రారె నగాత్మజలక్షణంబు శ
ర్వాణికి శక్రురాణికిని కిం వాణికిఁ గానమటంచు నా ఘన
శ్రోణివిధంబు దెల్ప గురు కిం శుక్రులు వీనులుసేరిరో యనన్. 87

అ. క్ష్మోణిబలారికిన్ = భూలోకదేవేంద్రుఁడయిన వసురాజునకు, బలనిషూదనదత్తములు = ఇంద్రునిచేత నియ్యఁబడినవి, ఐన, కట్టాణి సుపాణి యెంటులు = గొప్పలయిన ఆణి సుపాణి యనెడు రకముల ముత్యాలచెవిపోఁగులు - అనఁగా అంటుపోఁగులు, అలరారెన్ = ఒప్పుచుండెను, ఎట్లనిన - నగాత్మజలక్షణంబు = గిరికాదేవియొక్క వైఖరి, శర్వాణికిన్ = పార్వతికిని, శక్రురాణికిన్ = శచీదేవికిని, వాణికిన్ = సరస్వతికిని, కానము అటంచున్ = చూచినవారముకాము అని, ఆ ఘన శ్రోణివిధంబున్ = బలితములయిన పిఱుందులుగల యా గిరికయొక్క లక్షణము, తెల్పన్ = తెలుపుటకు, గురుశుక్రులు = బృహస్పతియు శుక్రుఁడును, వీనులు సేరిరో అనన్ = చెవులయొద్దకు వచ్చిరో యనునట్లుగా, అలరారెనని సంబంధము. (ఇందలి అంతరార్థము విచార్యము.)

బలారి క్ష్మోణిబలారికి నిచ్చెనని యూచిత్యము. అలం. ఉత్ప్రేక్ష.

మ. వెలిదీవిం దెలిబావిలో నమృతమున్ కిం వే ద్రావి దివ్యాంబుదం
బులు వర్షింప సుధాబ్ధిలోఁ బొడము బ కిం ల్పూసల్ ఘటింపన్ సుధా
గుళికానిర్మలహార మయ్యె నిది నై కిం కొమ్మాయురారోగ్యముల్
గలుగున్ నీ కని యబ్ధినాథుఁ డొక ము కిం క్తాహార మర్పించినన్. 88

అ. దివ్యాంబుదంబులు = దేవసంబంధులయిన మేఘములు, వెలిదీవిన్ దెలిబావిలో = శ్వేతద్వీపమందలి అమృతపుబావియందలి, అమృతమున్, వే, ద్రావి, వర్షింపన్, సుధాబ్ధిలోన్ = పాలసముద్రములో, పొడము బల్ పూసల్ = పుట్టిన బటువులయిన ముత్తెములను, ఘటింపన్ = కూర్చుటవలన, సుధాగుళికానిర్మలహారమయ్యెన్ = అమృతపుగుళికలచేత రచింపఁబడిన మాలిన్యములేని హారమైనది, ఇది, దీనిని నైకొమ్మని, నీకున్, ఆయురారోగ్యముల్ గలుగును, అని అబ్ధినాథుఁడు = సముద్రముల కధినాథుఁడయిన వరుణుఁడు, ఒకముక్తాహారమును, అర్పించినన్. మూఁడికన్వయము.

అంబుదంబులు దివ్యములనుట వెలిదీవియందలి తెలిబావిలోని యమృతమును ద్రావంగలుగుటంబట్టి. అమృతమును అనఁగా సుధను సుధాబ్ధియందు వర్షించుట ఉచితము. అందులకై పాలకును, నమృతమునకును వాచకమయిన సుధాశబ్దము ప్రయోగించినాఁడు. మేఘమువలన ముత్యములుపుట్టుట ప్రకటము. అమృతసుధాబ్ధిలోఁబుట్టిన పూసలుగాన, సుధాగుళికానిర్మలములగుట యని హేతువు. సుధ ఆయురారోగ్యముల నిచ్చునదిగావున, సుధాగుళికామయమగు హారము నట్టిదే యగును. సుధాబ్ధిలోఁ బొడమునదిగాన యబ్ధినాథుఁడొసంగుటయుం దౌచిత్యము.

ఉ. మానవనాథుఁ డయ్యమృత కృ మూక్తికహారము పేరురంబునం
బూనె నగాత్మజాభజన కృ భూరిసుఖాచిరలాభహర్షసం
ధానవిశల్యకౌషధము కృ నక్కమది నాటిన పంచసాయకా
నూనలతాంతకోరకస కృ ముత్కరమ్ముక వెలిఁబర్వెనో యనన్. 89

అ. మానవనాథుఁడు=వసురాజు' అయ్యమృతమూక్తికహారము=అమృతమయిన యా ముత్యపు హారమును, పేరురంబునక=విఱివియైన వక్షఃస్థలమందు, పూనెను,ఆదియెట్లున్నదనఁగా-నగాత్మ... కౌషధమునక - నగాత్మజా=గిరికయొక్క, భజన=పొందికవలని, భూరిసుఖ = మిక్కుటమయిన సౌఖ్యముయొక్క, అచిరలాభ=శీఘ్రప్రాప్తివలననయిన, హర్షసంధాన = సంతోషమును గూర్చుట యనెడి, విశల్యకౌషధమునక = విశల్యకరణిచే - అనఁగా నాటిన ములుకులను వెలికిదీయునట్టి మహౌషధముచేత, మదిక, నాటిన, పంచసాయక=మన్మథసంబంధియగు, అనూన = అధికమైన, లతాంతకోరక=పూమొగ్గరూపయిన బాణములయొక్క, సముత్కరముక = సమూహము, వెలిక, పర్వెనోయనక = వ్యాపించెనో యన్నట్లుగా, పేరురంబునక పూనెనని సంబంధము.

'హారము పేరురంబునక'అనుచో హారము పేరని చెప్పుటచే పునరుక్తవదాభాసమలంకారము. 'యత్రార్థాః ప్రముఖే కించి ద్భాసతే పునరుక్తవత్, పునరుక్త వదాభాస స్సోలంకార స్సతాం మతః. 'లాభహర్షసంధానవిశల్యక' అనుచో సంధానశబ్దము నోషధీపరముగాన రత్నావళ్యలంకారము. 'క్రమికం ప్రకృతార్థానాం న్యాసం రత్నావళిం విదుః.' అలం. ఉత్ప్రేక్ష.

ఇందులకుఁ బాఠాంతరము:—

ఉ. మానవనాథుఁ డయ్యమృత కృ మూక్తికహారము పేరురంబునం
బూనె నగాత్మజాపృథుస కృ మున్నతవృత్తకుచోపగూహాన
శ్రీనిరవద్యవైభవము కృ చెంతకుఁ దెచ్చిన భాగ్యవర్ణసం
తానము తద్భుజాంతరము కృ నం బ్రకటంబయి తోఁచెనోయనన్. 90

అ. మానవనాథుఁడు, అయ్యమృత...పూనెక - ఎట్లనఁగా, నగాత్మ...వైభవముక -నగాత్మజా=గిరికయొక్క, పృథు=గొప్పలయిన, సమున్నత=మిక్కిలి నిక్కుగల, వృత్త = వర్తులమగు, కుచ=చన్నులయొక్క, ఉపగూహనశ్రీ=కౌగిలింత పెంపుయొక్క, నిరవద్య=నెఱిసులేని - నిర్దుష్టమయిన, వైభవమును, చెంతకుక తెచ్చిన, భాగ్యవర్ణసంతానము=భాగ్యాక్షరపంక్తి, తత్భుజాంతరమునక=ఆ వసురాజు బాహుమధ్యమునందు, ప్రకటంబయి, తోఁచెనో యనునట్లుగా, పేరురంబునం బూనె నని సంబంధము.

చ. గరుడసమన్వితాభినవ కృ గారుడరత్నమయాంగదంబు భూ
వరభుజపీఠిఁ బొల్చె నగ కృ వర్యసుతావరణాభ్యసూయచేఁ
దరలని భూతధాత్రియనఁ కృ దత్సతిఁ బల్మఱు నూరడించువై
ఖరినడరెం దదీయభుజ కృ కాండపరిస్ఫురణంబు లయ్యెడన్. 91

అ. గరుడ...అంగదంబు = గరుత్మంతునిచేత ఈఁబడిన క్రొత్తదయిన గరుడపచ్చలు చెక్కిన బాహుపురి,భూవరభుజపీఠిక =వసురాజు బాహుపీఠమందు,పొల్చెను. ఏలాగునఁననఁగా,నగవర్యసుతావరణ-అభ్యసూయచేక =గిరికాదేవి పెండ్లాడుటనుగుఱించిన యీసుచేత, తరలని భూతధాత్రి యనక = కదలక నిలిచియున్న భూకాంతయో యనునట్లుగా, పొల్చెనని సంబంధము

భూదేవి నలుపని మహాకవి ప్రసిద్ధము. 'శ్రీవక్షోజకురంగనాభ మెదపైఁ జెన్నొంద విశ్వంభరాదేవిం దత్కుమలాసమీపమునఁ బ్రీతిఁ నిల్పినాఁడో యనంగా' (మనుచరిత్రము)

అయిన నిట గరుడపచ్చలు ఆకుపసుపువర్ణముగాన నల్లనిభూకాంతగా నుత్ప్రేక్షించుట యొట్లన్నచో ఆ పసిమి నలుపునం దంతర్భూతము గాన గరుడపచ్చల బాహుపురిని భూదేవిగాఁ జెప్పినాఁడు. ఇందులకు గ్రంథాంతరము—'మరకతమణినీలం బాల మాలోకయేను, మరకతమణి స్తంభ గంభీరబాహుమ్. (కృష్ణకర్ణామృతము.)

'నిఖిలభూవన...తనబాహుపురి మరతకముచేసె.' (మనుచరిత్రము)

(ఉరుభుజశాఖలనుండు తేటులఁబోలెఁ గేలఁ బచ్చలకడియాలు దనరె.)

అయ్యెడఁ=ఆ సమయమందు, తత్పతిఁ = ఆభూకాంతను, పల్మఱు, ఊరడించు వైఖరిఁ = ఊరడించుచున్నట్లుగా, తదీయభుజకాండ = ఆవసురాజు దక్షిణబాహుదండముయొక్క, పరిస్ఫురణంబులు = అదరుటలు - చలనములు, అడరెఁ = ఒప్పెను. పురుషునకు కుడిభుజమదరుట శుభకరమని శాస్త్రము.'దక్షిణాక్షిపరిస్పందా ద్దక్షిణస్య భుజస్య చ, మనసశ్చ ప్రసాదేన సానుకూల్యానిలేనచ, ఏవం నిమిత్తైర్నిశ్చిత్య విజయం భూపతిర్వ్రజేత్.' (మానసోల్లాసము)ఇందులకుఁ గాళిదాసుఁడు 'శాంత మిద మాశ్రమపదం స్ఫురతి చ బాహుః కుతః ఫల మిహాస్య, అథవా భవితవ్యానాం ద్వారాణి భవన్తి సర్వత్ర.' (శాకుంతలము) 'భుజపీఠి' భూతధాత్రి - తరలకకూర్చుండుటకుఁ బీట వంటిది. 'భుజకాండపరిస్ఫురణంబులు' పెక్కులదరుటలు, పల్మఱు ఊరడించు వైఖరికిఁగాను. అలం. రెండు ఉత్ప్రేక్షలు.

శా. సుత్రామప్రియమిత్రపాణియుగళిఁ శోభిల్లెఁ జిత్రప్రభా
పాత్రస్ఫారవిదూరజాభరణముల్ శ పర్జన్యరాడ్దత్తముల్
క్షేత్రశ్రీకరనూత్నసన్నహనల శ్మీం దన్నృపాగామి స
త్క్షేత్రశ్రీకరసూత్రసన్నహనల శ్మీవైఖరుల్ తెల్పుచున్. 92

అ. పర్జన్యరాడ్దత్తముల్ = మేఘశ్రేష్ఠునిచే ఇయ్యఁబడిన, చిత్ర...భరణముల్ - చిత్రప్రభా = వింతలయినకాంతులకు, పాత్ర = భాజనములును, స్ఫార = అధికములును, విదూరజ = వైడూర్యమణిమయములు నయిన - అనఁగా వైడూర్యములు దాఁపిన, ఆభరణముల్ = చేతికంకణములు, సుత్రామప్రియమిత్రపాణియుగళిఁ = ఇంద్రునకు అనుఁగు చెలికాఁడయిన వసురాజు చేదోయియందు, శోభిల్లెను. [ఇట మేఘధ్వనివలన వైడూర్యములు పుట్టుచున్నవి గనుకఁ బర్జన్యరాజు విదూరజాభరణము లిచ్చెనని చెప్పినాఁడు - ఇందులకు—

'తయా దుహిత్రా సుతరాం చకాశే స్ఫురత్ప్రభామండలయా సవిత్రీ,
విదూరభూమి ర్ననచ మేఘశబ్దా దుద్భిన్నయా రత్నశలాకయేవ. (కుమారసంభవము)]

క్షేత్ర...లక్ష్మిఁ - క్షేత్ర = (ఆ వైడూర్యరత్న) స్థానములందలి, శ్రీకర = శోభాకరములయిన, సూత్ర=నూలుదిరుగుటలయొక్క, సన్నహనలక్ష్మిఁ =ప్రయత్నము పెంపుచేత, తత్...ఖరుల్ - తత్నృప=ఆ వసురాజుయొక్క, ఆగామి=ముందురాఁగల, సత్క్షేత్ర=(క్షేత్రం శరీరే కేదారే సిద్ధస్థానకళత్రయోఃʼ అని అ.) ఉత్తమకళత్రమయిన గిరికాదేవికి, శ్రీకర=సౌభాగ్యకరమైన, సూత్ర=మంగళసూత్రముయొక్క, సన్నహన=('ణహ బంధనే' అనుధాతునిమ్పత్తిచే) బంధనము చేతయిన, లక్ష్మివైఖరుల్ =శ్రేయోవైఖరులను, తెల్పుచుఁ =సూచించుచు, శోభిల్లెఁ =ప్రకాశించెను.

వైడూర్య రత్నమందు సూత్రములు దిరుగుటకు—

గీ. పగలు గొందిఁ గానఁబడెడు బిడాలంబు, కన్నుఁబోలి వెలుఁగు గలిగి నూలు
దిరుగునట్లు మీఁదఁ దెరవాఱు వైడూర్య, రత్నమునకు దీప్రయత్నమునకు.' (రత్నపరీక్ష)

చేతులందలి కడియములందు నూలుదిరుగుట గిరికకు మంగళసూత్రముగట్టు సన్నాహమునకు సూచకముగా నున్నదని యుత్ప్రేక్ష.

చ. అలకారాజకుమారుఁ డద్భుతముగా నే నర్పించు చొక్కంపుఁ గెం
పులపెండేరము చేదిరాజచరణాం నే భోజంబుసం బొల్చె నీ
బలవద్దీప్తిఁ బ్రదీప్తమయ్యె నిదె నా నే పార్శ్వద్వయం బంచు నా
వలయగ్రావము వందనప్రవణమై నే వర్తిల్లు చందంబునన్. 93

అ. అలకారాజకుమారుఁడు = కుబేరుని కొడుకయిన నలకూబరుఁడు, అద్భుతముగా, అర్పించు, చొక్కంపుఁ గెంపుల పెండేరము = పట్టికెంపులమయమయిన గండపెండరము, చేది రాజచరణ అంభోజంబునన్ = వసురాజుపాదమందు, పొల్చెను. ఏలాగనఁగా, నీబలవద్దీప్తిన్ = బలీయమయిన నీప్రతాపముచేత-కాంతిచేత, ఇదె = ఇదిగో, నాపార్శ్వద్వయంబు = నాయొక్క వెనుకముందతివైపులు, ప్రదీప్తమయ్యెన్ = మిక్కిలియుఁ బ్రకాశించెను, అంచున్, ఆ వలయ గ్రావము = ఆ చక్రవాళపర్వతము, వందనప్రవణమై = ప్రొక్కు నంబలి ఆసక్తిగలదై, వర్తిల్లు చందంబునన్ = ప్రవర్తించుచున్నదోయన్నట్లుగా, ప్రకాశించెనని సంబంధము.

చక్రవాలపర్వతము భూమిచుట్టి పొలి యెల్లగా నుండునది. దాని లోవైపుననే సూర్యప్రకా శము; వెలిప్రక్క సూర్యచంద్ర ప్రకాశములులేక చీఁకటి గ్రమ్మియుండును. వసురాజుప్రతాపము చక్రవాలపర్వతముగూడ నతిక్రమించిపోవుటచే దాని రెండుప్రక్కలును ప్రకాశమానము లయినవి. అట్లు తనయవలిప్రక్కయుఁ ప్రదీప్తముగావించిన మహోపకారమునకై యా పర్వతము వసురాజునకు వందనప్రవణమైనది. కెంపుల పెండెరము రూపమున ఇట కాలియందు గీలుకొనుటయె కాలికి వందనముచేయుటగాఁ జెప్పుట. అచ్చపుఁగెంపు పెండేరముగాన యిరువైపుల యెఱ్ఱఁదనము. దానినే చక్రవాలపు ఇరుప్రక్కల ప్రకాశమునకు నిరూపకముగాఁ జెప్పుట. ఇదె యని ప్రత్యక్ష ముగా నిజవందనహేతువగు నుభయపార్శ్వపు దీప్తిని జూపుటగా గ్రహించునది. చక్రవాల పర్వతముయొక్క రెండుప్రక్కలను ప్రకాశింపఁ జేయునదిగాన రాజదీప్తి 'బలవత్' బలీయ మయినది. అచ్చపు కెంపులదిగాన అద్భుతముగా నర్పింపఁబడుట. ఇచట బలవద్దీప్తిఅనుచో వసు రాజు నరుణకాంతి యని పూర్వవ్యాఖ్య గలదు గాని యది పెండేరము నిరుప్రక్కల వెలిఁగించుటకు నగును గాని చక్రవాలము నిరుప్రక్కలకుఁ గాదు. కాన తేజఃప్రకాశమే న్యాయము. ప్రతాప మెఱుపని కవిసమయము. అలం. ఉత్ప్రేక్ష.

మ. చెఱఁగుల్ పూఁతపసిండిప్రాఁతమిసిమిం నే జిత్రాతిచిత్రంబులై
మెఱయన్ రత్నపుఁగుచ్చు లంచులబడిన్ నే మించుల్ దువాళించు క్రొ
మ్మెఱుఁగుం జంద్రికకావిపట్టు సురభూ నే మీజార్పితం బిచ్చె నా
తఱిచుంగన్నులవేల్పుపట్టి వసుగో నే గ్రామండలస్వామికిన్. 94

అ. తఱిచుంగన్నుల వేల్పుపట్టి=మిక్కిలి కన్నులగల - అనఁగా వేయికన్నులగల-యింద్రుని కుమారుఁడయిన జయంతుఁడు, వసుగోగ్రామండలస్వామికిన్ =భూమండలాధిపతియైన వసురాజునకు

పూత పసిండిప్రాత మిసిమిక్ = మొలాము బంగారపు ప్రాతపనియొక్క నిగనిగని కాంతిచేత, చెఱఁగుల్ = అంచులు, చిత్రాతిచిత్రంబులై = వింతలలో మిక్కిలి వింతలై, మెఱయక్, రత్నపు కుచ్చులు = ముత్యాలకుచ్చులు, అంచులబడిక్ = అంచులవెంట, మించుల్ = కాంతులు, దువాళించు = చల్లుచున్న, క్రొమ్మెఱుఁగుం జెంద్రిక కావిపట్టు = క్రొత్తమెఱుఁగుగల చంద్రకావిపట్టు తాపితాను, సురభూమీజ అర్పితంబు = కల్పవృక్షములచేత అర్పింపఁబడినదానిని, యిచ్చెను.

వస్త్రము క్రొత్త చంద్రకావిపట్టు. దానిఅంచులు సరిగపనిచేసినవి. ఆ అంచులవెంబడిని ముత్యాలకుచ్చులు కూర్పఁబడినవి. మించుల్ దువాళించు...పట్టు = ఇట మించులు దువాళించునదిరత్న పుఁగుచ్చులు గాని కావిపట్టు గాదు. 'దువాళించు' అను ధాతువిశేషణము ప్రాధాన్యవివక్షచే కుచ్చులతో నన్వయించునని తెలియునది. 'నీవు సంకటపడియెడు దేవపదవియైన నేనొల్లను' (విరాటపర్వము)

ఉ. ప్రీళవివర్తితాస్యయయి కి వేలుపుటింతి యొక్క చేదిభూ
పాలమహేంద్రు కట్టెదుటఁ కి బట్టె మణీమయదర్పణంబు శో
భాలలితానురూప్యమునఁ కి బార్థివ యీ ముకురంబు మేలో నా
మేలిమిచెక్కుటద్దములు కి మేలో కనుంగొను మన్వితంబునన్. 95

అ. వేలుపుఇంతి ఒక్క = ఒకదేవతాస్త్రీ, ప్రీళవివర్తితఆస్య = (ఇట ప్రీళశబ్దము అకారాంతమును గలదు. 'ప్రీడోఽక్లీబే త్రపా లజ్జా' అని రభసుఁడు.) సిగ్గుచేత అడ్డముగా మరల్చుకొనఁబడిన ముఖము గలది, ఐ, చేదిభూ...దుటక్ = వసురాజు నెట్టయెదుట, మణీమయదర్పణంబు = రత్న వికారమయిన యద్దమును, పట్టెను. ఏమనియనిన, శోభాలలిత అభిరూప్యమునక్ = కాంతిచేత ఒప్పుచున్న చక్కఁదనముచేత, పార్థివ = రాజా, ఈ ముకురంబు మేలో, నా మేలిమి చెక్కుటద్ద మిది మేలో = నా మేలిబంగారమువంటి యీ చెక్కుటద్దము మేలా, కనుంగొనుము = చూడు, అనువిధంబునక్, అద్దము నెదుటఁబట్టెనని సంబంధము.

అద్దముపట్టినది వేలుపుటింతి గదా. మనుజునిముందట ప్రీళ యేల? కేవలరాజుగాదు భూపాలమహేంద్రుఁడు-తానుగొల్చుచున్న మహేంద్రునంతటివాఁడు - కావునసే సిగ్గు. అందును అద్దమునకై ఎట్టెదుట నిలుపవలసివచ్చుటంబట్టి మొగము ఓరగామరల్చుటయు. ఇదియే 'వంచనలేక నెమ్మొగమువంచిన యప్పుడు ఫాలమోరగా, వించినఁ జెక్కుటద్దములు ప్రీడభరంబున కీలెఱింగిచుంబించి' (శృంగారనైషధము. 8.). అప్పుడు చేతఁబట్టిన యద్దమును, చెక్కుటద్దమును సరిగా రాజున కభిముఖులగుచున్నవి. కావునసే యిదిమేలో యదిమేలో చూడుమన్న ట్లున్నదనుట. అనఁగా నా పడఁతి చెక్కిలి అద్దముకంటె నిద్దమయి మఱింతబిగిదళుకొత్తుచుండెనని తాత్పర్యము. అద్దమువంటి చెక్కిలి గలది అద్దము పట్టెనని యౌచిత్యము. అలం. ఉత్ప్రేక్ష.

చ. వసువసుధాసుధాంశునకు కి వారిదవాహనుఁ డా ఋణంబునం
దసదృశచిహ్న మొక్కటి మ కి హామహనీయమహోచితంబుగా
నొసఁగఁ దలంచి దివ్యసరి కి ద్దుద్భవరత్నమృణాళినీ బిస
ప్రసవసరంబు మంగళక కి రంబు గరంబున నెత్తి యిట్లనున్. 96

అ. వారిదవాహనుఁడు = మేఘవాహనుఁడయిన యింద్రుఁడు, వసువసుధాసుధాంశునకుక్ = భూలోకచంద్రుఁడయిన వసురాజునకు, ఆ ఋణంబునక్, అసదృశచిహ్నము = సాటిలేని యొక లాంఛన

మును-గుఱుతుననుట. ఒక్కటిని, మహామహనీయ మహ ఉచితంబుగాఁ=గొప్పదయిన మేలయిన వివాహోత్సవమునకుఁ దగియుండునదిగా, ఒసఁగఁ తలంచి, మంగళకరంబు=శుభకరమయినదగు, దివ్య...రంబు - దివ్యసరిత్=ఆకాశగంగయందు, ఉద్భవ=సంభవించిన, రత్నమృణాళినీ = మణిమయమయిన తామరతీఁగయందలి, బిసప్రసవ=తామరల చేతనయిన, 'బిసప్రసూన రాజీవ పుష్కరాంభోరుహాణి చ' అని. అ. సరంబు=మాలిక, కరంబునఁ ఎత్తి=చేతఁబైకెత్తి, ఇట్లనును.

తామరపూలదండ పుట్టినదిదివ్యనదిని,అందును మానికపుఁ దామరతీఁగయందు.కావునఁ అసదృశచిహ్నమును మహామహనీయ మహోచితమును. మఱి'పసువసుధాసుధాంశునకుఁ' 'వారిదవాహనుఁడు' అనుశబ్దములలో సుధాంశుఁడును, వారిదుఁడును తామరలకు విరోధులు. అందొకరు దానికి దాతయు, మఱొకఁడు ప్రతిగృహీతయునగుట విరుద్ధము. కావునఁ 'అసదృశము'. అయినను దివ్యసరిత్తునందలి రత్నమృణాళినివి గాన విరోధములేదు. మంగళకరమేయనియు భావము ధ్వనించెడిని.

ఉ. కమ్మపసిండిగట్టుపయిఁ గ్రమ్మెడు వేలుపుఁటేటిపార్శ్వదే
శమ్ముల నిమ్ములై పొదలు గ్రాగపుఁబ్రమ్మాఁకుల మానికంపుఁ బూ
దుమ్ములు రాలఁగ నయిన గ్రోరపుఁ బేరసటఁ జనించె నీ
తమ్ములు చిత్రదీప్తిమహి గ్రతమ్ము లొసంగు నభీప్సితమ్ములున్. 97

అ. ఈతమ్ములు=ఈతామరలు,కమ్మపసిండి గట్టుపయిఁ=అందమయినబంగారుకొండమీఁద, క్రమ్మెడు=ఆక్రమించి పాఱుచున్న, వేలుపు+ఏటి పార్శ్వదేశమ్ములఁ = ఆకాశగంగయొక్క రెండువైపులను, ఇమ్ములై=లెస్సగా, పొదలు=పెరుఁగుచున్న, చాగపుఁబ్రమ్మాఁకుల = ఈవిగల చెట్లయొక్క-అనఁగా కల్పవృక్షములయొక్క, మానికంపుఁ బూదుమ్ములు = మాణిక్యమయపుష్పములయిన పుప్పొడి పొడులు, ఆగంగలో రాలఁగాఁ, అయిన=ఏర్పడిన, గోరపు బేరసటఁ=విస్తారమయిన పెనుబురదయందు, జనించెను=పుట్టెను, కావునఁనే, చిత్రదీప్తిమహితమ్ములు (ఇతరములయిన తామరలకులేని) వింతకాంతిచే ఒప్పునవి. మఱియు, అభీప్సితమ్ములఁ=కోరినదానిని, ఒసంగును.తమ్ములు పుట్టినచోటు 'కమ్మపసిండిగట్టు' పాతినీళ్లు 'వేలుపుఁటేటి'వి. పెరిఁగినబురద కల్పవృక్షపు 'మానికంపుఁబూఁదుమ్ములు' రాలఁగానయినది. కావునఁనే 'చిత్రదీప్తిమహితమ్ములు.' కల్పవృక్షములపుష్పపరాగమందుఁ బుట్టినవి కావునఁనే 'ఒసంగు నభీప్సితమ్ములఁన్'. ఏలన, కల్పవృక్షములు 'చాగపుఁబ్రమ్మాఁకులు' గదా. అలం. కావ్యలింగము. పరికరమును.

ఉ. అవ్యయనవ్యవాసన లొ గ్రకప్పుడు వీడక వాడకుండు నీ
దివ్యసరోజదామకము గ్రదీధితిమాత్రదినేశమిత్రతా
భవ్యము దీనిఁ గన్న నెడఁ గ్రబాయుఁ బ్రదోషము లన్నచోఁ బ్రదో
షవ్యసనంబు వైకొనఁగఁ గ్రజాలునె దీని జగత్త్రయంబునన్. 98

అ. అవ్యయనవ్య వాసనలు=ఉడిగిపోని క్రొత్త పరిమళములు, ఒకప్పుడుఁ, వీడక = వదలక, వాడక, ఉండు, ఈ, దివ్యసరోజదామకము=దివ్యమైన తామరదండ, దీధితి...భవ్యము-దీధితిమాత్ర = కాంతిమాత్రముచేతనే, దినేశ = సూర్యునియొక్క, మిత్రతా = స్నేహమునకు, భవ్యము = యోగ్యమయినది-లోకమున తామరలు కాంతినపేక్షించి సూర్యునితో మైత్రిగలిగియుండును. ఇవి యట్లుగావు. తమసమానకాంతిచేతనే సూర్యునకు మిత్రములగుననుట. దీనిఁ, కన్నఁ=

చూడఁగానే, ప్రదోషములు = ప్రదోషకాలములు, ఎడఁబాయక్ అన్నచోక్ = వీడిపోవునని చెప్పుచుండఁగా, జగత్త్రయంబునక్ = మూఁడు లోకములందును, దీనిక్, ప్రదోషవ్యసనంబు = ప్రదోషకాలమందలి క్లేశము - అనఁగా స్త్రీవిరహక్లేశము, పైకొనఁజాలునె = ఆక్రమింపనేర్చునా- నేరదనుట. లేక ప్రదోషకాలకృతమగు దృష్టి నిరోధత్వముగాని ప్రదోషకాలమందలి ముకుళీభావముగాని దీనిని పైకొనఁజాలునాయని ప్రకారాంతరములు. ప్రదోషమనఁగా పాతకము. ఈపద్మమాలికను చూడఁగానే పాతకములు వీడిపోవుననుచుండఁగా పాతకములవలని క్లేశము దీనిని పైకొనఁజాలునా యనియును జెప్పనగును. ఈ నాలుగర్థములలో ప్రథమ ద్వితీయ చతుర్థార్థములు పద్మమాలిక ధరించినవారికే చెప్పవలయును. తృతీయార్థము పద్మమాలికకు చెప్పవలయును. 'ప్రదోషఃకాల భేదే స్యాత్ర్పదోషాదోష ఇష్యతే' విశ్వ. 'వ్యసనం త్వశుభే శక్తౌ పానస్త్రీమృగయాదిషు' విశ్వ.

పద్మమాలిక 'దివ్య' మైనదిగావునసే 'అవ్య...వాడకుండు'ను. దీధితి...భవ్యము'కాన సామాన్యకమలములకంటె అతిశయించినదని వ్యతిరేకము వ్యంజితము. ఎడఁబాయు...జాలునే. అర్థాపత్తి.

క. ఈ శరజాతములకు నెన
యే శరజాతములఁ గాన కే మివి బవరములో
నా శరజాతము వటు పెడు
నా శరజాతముల నడఁచు కే నభినవమహిమన్. 99

అ. ఈ శరజాతములకున్ = ఈ తామరలకు (శరమనఁగా జలము. దానియందు పుట్టినది శరజాతము), ఎన = సమానము. ఏ శరజాతములన్ = ఏ తామరలను, కానము=చూడము, ఏలనఁగా, ఇవి = ఈ తామరలు, బవరములోన్ = యుద్ధములో, ఆ శరజాతము=(ఆశరు లనఁగా రాక్షసులు, జాతమనఁగా సమూహము) రాక్షససమూహము, పటు పెడు=ప్రయోగించునట్టి, ఆ శరజాతములన్ = ఆ బాణసమూహములను, అభినవమహిమన్ = వింతయైన మహత్త్వముచేత, అడఁచున్ = నిగ్రహించును. ఇది పంచప్రాసకందము. దీని మహిమ 'అభినవ' మైనదిగావున ఆ సురసమూహమును నడఁచుచున్నవి. కావునసే వీనివంటి తామర లెచ్చటను గలుగవు. అలం. కావ్యలింగము. ఆశర శబ్దమునకు 'దాశరథి కీశరథీ, యాశర నిర్వపణ వేంకటాచలరమణా' అనిప్రయోగము. 'క్రవ్యాదో ప్రసప ఆశరః' అని అమరుఁడు.

శా. సోఁకవచ్చు శిలీముఖంబుల నడం కే చున్ రాజహంసాళి న
ట్లాఁకం బెట్టు ననంతరత్నరుచి వ్యూ కే నాడుం దపశ్శీలకున్
ప్రాఁకంబై వెలయున్ ఘనోదయమునన్ కే విప్పారు నిప్పద్మముల్
వీఁకం జిత్రచరిత్రపాత్రములుగా కే వే ధాత్రి నూహింపఁగాన్. 100

అ. ఇప్పద్మముల్ = ఈ తామరలు, సోఁక...డంచున్ —(శిలీముఖములనఁగా 'అళిబాణౌ శిలీముఖౌ' అ. తుమ్మెదయు, బాణములును) ముట్టవచ్చు తుమ్మెదలను వారించునని యర్థము. నాట వచ్చెడు బాణములను ప్రతిహతము సేయునని భావము. రాజ...బెట్టును = రాయంచలను మిక్కిలి యాఁకల బెట్టును - రాకుండ నడ్డగించునని యర్థము, రాజశ్రేష్ఠుల నిరాకరించునని భావము. అనంత...నాడున్ =(అనంతరత్న మనఁగా ద్యుమణి - సూర్యుఁడు గనుక) అతనియందలి ప్రీతి నిరసించునని యర్థము. అపరిమితములయిన పద్మరాగమణులయొక్క కాంతిని దిరస్కరించునని భావము. తపశ్శీలకున్ =(తపస్సనఁగావేసవి) వేసవి యెండదీప్తులకు=బరువై -అనఁగా అసాధ్యమై,

వెలయునని యర్థము-తపస్సంపదలకును దుర్లభములని భావము. ఘనఉదయమునన్ = మేఘము లోఁపిక యందు - అనఁగా వర్షర్తువునందు, విప్పారుఁ = వికసించు నని యర్థము. అధికమయిన అభ్యుదయముచేత ఉల్లసిల్లు నని భావము. ధాత్రిఁ = భూమియందు, ఊహింపఁగఁ = విచారింపఁగా, వీఁకఁ = ప్రభావముచేత, చిత్ర చరిత్ర పాత్రములుకావే = అద్భుతచరిత్రకుఁ దగినవికావా-వెనుక అర్థములందుఁ జెప్పఁబడిన, భృంగ నివారకత్వాదులయిన పద్మేతర ధర్మములు గలిగిన వగుటచే ఈ పద్మములు చిత్రచరిత్రములు గలవి యనుట. ఇందు నాలవచరణములోఁ గాకుస్వరయతి. అలం. కావ్యలింగము.

ఉ. కమ్మనివింటిజోదు నెఱి గై దువులైన మిటారితమ్ము లీ
తమ్ముల నెట్లుప్రోలు సత గ తమ్ము లతాంగుల మానయు క్త చి
త్తమ్ములఁ గూడఁబాఱు నవి గ తమ్ము లసన్మహిళామనోంబుజా
తమ్ములుఁ గూడి మోహసహి గ తమ్ములుగా నివి మించు మించులఁ. 101

అ. కమ్మనివింటిజోదు = మన్మథునియొక్క, నెఱిదైవులు = మేలయిన ఆయుధములు, ఐన, మిటారితమ్ములు= చక్కనితామరలు, ఈతమ్ములఁ = ఈ తామరలను, ఎట్లు పోలును=పోలనేరవనుట - ఎందుచేత ననఁగా, అవి-ఆమన్మథాయుధములయిన తామరలు, సతతమ్ము=నిరంతరమును, లతాంగుల=స్త్రీలయొక్క, మానయుక్తచిత్తమ్ములఁ = అలుకలోఁగూడినమనస్సులను, కూడఁబాఱుఁ = వెంబడించిపోవును, ఇవి = ఈ మాలికయందలి తామరలు, తమ్ములఁ, లసత్ - మహిళామనోంబుజాతమ్ములు = ఒప్పుచున్న-స్త్రీల-మనఃకమలములు, కూడి=కలసికొని, మోహసహితమ్ములుగాఁ = మోహముతోఁ గూడినవికాఁగా, మించులఁ = కాంతులచేత, మించుఁ = అతిశయించును.

మన్మథాయుధములయిన తామరలు స్త్రీచిత్తముల ననుసరించునవి. ఈతామరలు స్త్రీల చిత్తములచేత ననుసరింపఁబడునవి. కనుక వానికి నివి సరికా వని యర్థము. 'మానయుక్తచిత్తమ్ములఁ గూడఁ బాఱు' స్త్రీలు మానముచేత కలియని యపుడే కాముకులకు మన్మథబాధ మిక్కుటము 'కామకేళికిఁ గటుకులగాని మానములుగావేఁ బ్రదీపనసిద్ధిహేతువుల్' (శృంగా ౮-౪౨) కావున నే యట్టిమానముతోడి చిత్తమును మన్మథ బాణములయిన తామరలు అనఁగా మోహనబాణములు కూడఁ బాఱుననుట. ఈ తామరలలో స్త్రీలమనసులే వెంబడించును. దీనిని దాల్చిన పురుషుని స్త్రీ లెంతయు కామింతు రనుట. ఆ తమ్ములు ఒకానొక విలుకానిదిగాదు, కమ్మనివింటివానిది. మఱి వానికి నెఱిదైవులు; ఇంతటివిగావున నే మిటారియైనవి. అయినను వీనితో సాటిగావు.

ఉ. తమ్ములకెల్లఁ బెద్దయగు గ తామర సోదర నాభికాసరో
జమ్మది విశ్వముఁ విధివ గ శమ్మునఁ గాని సృజింపఁజాల దీ
తమ్ములయెత్తు చిత్రచరి గ తమ్ము జగ త్త్రియ సారవస్తు జా
తమ్ము సృజింప నేర్చు నిర గ తమ్ము దలంచిన యంతలోపలఁ. 102

అ. తమ్ములకు ఎల్లఁ పెద్ద అగు తామర స+ఉదర నాభికాసరోజమ్ము,అది = తామరల కన్నిటికిని మొదటిదైన విష్ణుదేవుని నాభియందలి యా తామర, విశ్వముఁ =ప్రపంచమును విధివశమ్మునఁ కాని=దైవవశముచేతఁగాని యని యర్థము. బ్రహ్మమూలముచేతననిభావము. (విధియనఁగా బ్రహ్మయు) సృజింపఁజాలదు. ఈ తమ్ములయెత్తు=ఈ తామరమాలిక, చిత్రచరితమ్ము=అద్భుతచరిత్రముగలది. ఎందుచేతననఁగా, నిరతమ్ము=నిరంతరమును, తలంచినయంతలోపలఁ = తలఁచుకొన్న

మాత్రమునన్నే, జగత్త్రయ సారవస్తు జాతమ్మున్ =మూఁడు లోకములం దుండెడు శ్రేష్ఠవస్తు సమూహమును, సృజింపనేర్చును.

అది, తమ్ములకెల్లఁబెద్ద = అనుజులకెల్లను బెద్దది, ఇది తమ్ములయెత్తు=అనుజుల యూన్నత్యము (గలది) యని రెంటికి భేదము చమత్కృతము. అది దైవవశముచేతనే కాని స్వశక్తిచేత సామాన్య ప్రపంచమును నిర్మింపఁజాలదు - ఇదియో తమ్ములయున్నతి గలిగి స్వశక్తిచేతనే, అదియుఁ దలంచినమాత్రనే, సామాన్య ప్రపంచ మటుండ నందలి సారవస్తుసమూహమునే నిర్మింపఁగలదు. కాన దాని కంటె నీ పద్మమాలిక యధికప్రభావముగలది. కావునన్నే దీని చరిత్రము చిత్రము. అలం. వ్యతిరేకము.

ఉ. వాసవమాలికాంకమున నీ వర్తిలు నీ నిరవద్యవాసనా
వాసవరాసవాభినుత నీ వారిజ దామము ధాత్రిఁ జెందియున్
వాసవమాలికాంకమున నీ వర్తిలుఁ దావకమై వసుక్షమా
వాసవ చాల నెత్తయిన నీ వారికి నెందును బేరు దప్పనే. 103

అ. వాసవమాలికా అంక మునన్ =వాసవమాలిక యనెడు పేరిచేత, వర్తిలు, ఈ నిరవద్య=దోషరహితమయిన, వాసనా = పరిమళమునకు, వాస = స్థానమయిన, వర ఆసవ=మేలయిన పూఁదేనెచేత, అభినుత=కొనియాడఁబడుచున్న, వారిజదామము=పద్మమాలిక, ధాత్రిన్ చెందియున్ = భూలోకమును బొందియు, వసుక్షమావాసవ = భూలోకదేవేంద్రుఁడా - వసురాజా, తావకమై= నీదియై, వాసవమాలికా అంకమునన్ = వాసవమాలిక యను పేరిచేతనే, వర్తిల్లును. (స్వర్గమందు వాసవుని మాలిక గనుక వాసవమాలికయనియు భూమియందు వసుసంబంధియైన మాలికగనుక వాసవమాలికయనియును నామమొక్కటెలప్పకుండుట తెలియునది. లేక వసురాజు క్షమావాసవుఁడనుటచే నీతఁడును వాసవుఁడే గనుక వాసవుని మాలిక యనియుఁ జెప్పవచ్చును.) చాలన్ ఎత్తయిన...తప్పనే=(ఎత్తనఁగా ఉన్నతియు పూదండయును. పేరనఁగా నామమును హారమును) మిక్కిలి యున్నతిగలవారికి ఎక్కడనయినను ప్రసిద్ధి దప్పనా యని యర్థము. పువ్వుదండకు పేరని చెప్పుట తప్పనా యని యర్థాంతరము. అలం. శ్లేషమూలకమగు అర్థాంతరన్యాసము. ఇందు ద్వ్యక్షరాసము.

చ. ఉరగుల కీసుపర్ణరుచి నీ యుక్తము డాయఁ గడింది ధాత్రిపై
నరులకుఁ బోల వీ కమల నీ నాయక తేజముఁ దేటిచూడ నీ
పరమవహేంద్రమాలిక సు నీ పర్వులకైన భరింప భార మో
గిరిహర నీవు నే నని స నీ ఖత్వము మీఱఁగ నీ కొసంగితిన్. 104

అ. ఉరగులకున్ = పాతాళ వాసులయిన పన్నగులకు, ఈ సుపర్ణరుచి యుక్తమున్ = (సుపర్ణుఁడనఁగా గరుడుఁడు) గరుడుని ప్రతాపముతోఁ గూడికొన్న యీ తామరదండను, డాయన్ కడింది = సమీపించుటయే దెప్పరము అని యర్థము. (సుపర్ణములనఁగా మేలయిన యాకులు గనుక మేలి యాకులకాంతితోఁగూడిన దని భావము.) ధాత్రిపైనరులకున్ =భూమిపయినున్న మనుష్యులకు, ఈ కమల నాయక తేజమున్ -(కమలనాయకుఁడు అనఁగా సూర్యుఁడు గనుక) సూర్యప్రకాశము గల యీ తామరదండను, తేటిచూడన్ = దృష్టి నిలిపి చూచుటకే, బోలదు= శక్యముగాదని యర్థము. కమలనాయకములనఁగా కమలశ్రేష్ఠములు గనుక వానియొక్క తేజము

గలదని భావము. ఈ పరమమహేంద్రమాలిక =ఉత్కృష్టమయిన యీ యింద్రమాలిక, సుపర్వుల కైనన్ =దేవతలకయినప్పటికిని, భరింపన్, భారము=ప్రేగు-అలవిగాదనుట-అనగా స్వర్గమర్త్య పాతాళవాసులయం దెవ్వరికిని దాల్ప శక్యముగాదనుట. అయినప్పటికిని, ఓ గిరిహార=పర్వతభంజకుడా -వసురాజా, నీవు నేను అని=నీవును గిరిహారుడవు, నేనును గిరిహారుడను గావున నీవు నేను గాని వేఱుగాదని, సఖిత్వముమీఱగన్ =చెలిమి అతిశయించునట్లుగా, నీకు,ఒసంగితిన్ =ఇచ్చితిని.

ఉరగులు సుపర్ణుని డాయుట కడింది గాన సుపర్ణరుచియుక్తమును డాయుటయుఁ గడింది. నరులకు కమలనాయకునిఁ దేటిచూడను బోలదుగాన కమలనాయకతేజమును దేటిచూడఁబోలదు. సుపర్వులకు పరమమహేంద్రత్వము భరింపఁదరముగాదు గాన పరమమహేంద్రమాలికయు భరిపఁదరముగాదు. 'గిరిహార' ఇది సాభిప్రాయము. ఇరువురును 'గిరిహారులము' కాన నేనే నీవు. ఇట్టి ప్రతాపసామర్థ్య మొక కారణమటుండఁగా మఱొకటి 'సఖిత్వమునీఱఁగాను' ననుటయు నొక కారణము. సమానులకే కదా సఖిత్వము. గిరిహారత్వముచే సమానులమేకాక నేనే నీవని యభేద ప్రతిపత్తియుఁ గలిగినచో చెలిమిమీఱుట చెప్పవలయునా ? త్రిలోకవాసుల కెవ్వరికిని లభ్యము గాని దీనిని మత్సామ్యమునుబట్టియు, సఖిత్వమును బట్టియు నీకు లభ్య మని తాత్పర్యము. అలం. మూఁడు పాదము లందును కావ్యలింగములు; 'గిరివర' పరికరము.

శా. భూనాథోత్తమ యస్మదీయవరసం భూతామరత్వంబుతో
దీనిం గొమ్మని వాసవుం డొసఁగఁ జే సి దిస్వామి నెమ్మేన న
మ్లానస్వచ్ఛసరోజమాల్య మది చా సి లం బొల్చె నింద్రైక్యదీ
క్షానిర్ణేతృమహాసహస్రనయనీ సి సౌభాగ్యముం దెల్పుచున్. 105

అ. భూనాథోత్తమ = రాజవర్య, అస్మదీయ వర సంభూత-అమరత్వంబుతోన్ = నాదయిన వరములవలనఁ - గలిగిన దేవత్వముతోడ, దీనిన్ కొమ్మని అని, వాసవుండు = ఇంద్రుఁడు, ఒసంగన్, చేదిస్వామి నెమ్మేనన్ = వసురాజుదేహమందు, అమ్లానస్వచ్ఛసరోజమాల్యము అది = ఎప్పటికిని వాడిపోని నిర్మలమయిన యీ తామరదండ, చాలన్ పొల్చెను - ఏలాగుననఁగా, ఇంద్ర...గ్యమున్ -ఇంద్ర = ఇంద్రునితోడి, ఐక్య నిర్ణేతృ = అభేదదీక్షను నిర్ణయపఱచుచున్న, మహాసహస్రనయనీ = అధికమయిన వేయికన్నులయొక్క, సౌభాగ్యమున్ = చక్కఁదనమును, తెల్పుచున్, చాలం బొల్చెనని సంబంధము.

ఇంద్రునకు వేయిగన్నులు, కన్నులు తామరలువలె నుండును. వసురాజును దామరలదండ వైచుకొనఁగా తామరలవంటి వేగన్నులుగలవానివలె నుండెను. వేగన్నులు ఒడలెల్ల నుండునట్లు తామరదండయు నుండవలయునుగాన 'నెమ్మేనన్' అన్నాఁడు. ఆ తామరలు వాడనివి. 'అమ్లాన' తన్మూలమున మొగుడనివియు; కావునన్ మొగుడనికనులుగల యింద్రునితోడి సాదృశ్యము. దేవత్వమింద్రుడిచ్చినాఁడు; దేవపతిత్వస్ఫూర్తి కమలమాలిక యిచ్చిన దనుట. ఐక్యదీక్షానిర్ణేతృ-మేనంతయు నెరసియున్న యీ తామరలను జూడఁగా వేగన్నులయింద్రుఁడే యితఁడు అని వాదించి తీర్చుటకు నడుముకట్టుకొన్నట్లున్నదనుట. అత్యంతసాదృశ్యస్ఫూర్తి వ్యంజితము. సహస్రనయనీ-ద్విగువునం దేకవదాభావము త్రిలోకీ యిత్యాదులందుంబోలె.

క. ఆవేళ దివిజమురజవి, రావము హరిరచితగిరిపు సి రప్రాంగణవీ
థీవితతంబై గిరిజా, వైవాహికకలనమునకు సి వడిఁ దరువిడియెన్. 106

అ. ఆవేళ, దివిజదుందుభిరవము = దేవతలమద్దెలధ్వని, హరి...తతంబు = ఇంద్రుని చేత నిర్మింపఁబడిన కోలాహలపర్వతపట్టణముయొక్క ముంగిటిపట్టునందు విస్తరించినదై, గిరిజా వైవాహికకలనమునకున్ = గిరిక పెండ్లిపసిపాటలకు, వడిన్, తరువిడియెన్ = తరువు పెట్టెను - నిర్బంధపెట్టె ననుట.

'తరువుపనిచెను దనదు కింకరుల వారు, నేఁగి ధనము వచ్చుటకునై యిట్టునట్టుఁ
బరుసఁదనములు చూపి తద్విరచితావహానులై క్రమ్మఱఁగ వచ్చి మనుజపతికి. (పర. శ-అ)

కోలాహలపర్వతపట్టణమందు, వసురాజునొద్ది దేవదానవరజధ్వనులు వినఁబడఁగానే గిరిక పెండ్లికయిన పనులు త్వరగా జరిగింపవలయునని యక్కడివారందఱను తొందరపడిరని తాత్పర్యము.

ఉ. ఆయెడ సంభ్రమం బెసఁగ నాప్తసఖీకుల మున్సవాకులం
బై యగకన్యఁ జేరి శిర సంటుఁడు మజ్జన మార్పుఁ డర్థిఁ గై
సేయుఁడు లేశముం దడపు సేయకుఁ డంచు ముహూర్త మెంతయుం
డాయఁగ వచ్చెనంచు వినుఁ డాడ నృపతూర్యము లంచుఁ బల్కఁగాన్. 107

అ. ఆప్తసఖీకులము = గిరికకు ఆప్తురాండ్రయిన చెలికత్తెల సమూహము, ఆయెడన్ = ఆ మద్దెలలు వినఁబడునపుడు, సంభ్రమంబు = సంబరము, ఎసఁగన్, ఉత్సవ - ఆకులంబై = వేడుక చేతఁ - దొట్రుపడుచున్నదై, అగకన్యన్ = గిరికను, చేరి, శిరసుఆంటుఁడు = తలఆంటుఁడు, మజ్జనము ఆర్పుడు = స్నానముచేయింపుఁడు, అర్థిన్ = ఆక్కఱతో, కైసేయుఁడు = అలంకరింపుఁడు. లేశమున్ తడవుసేయకుఁడు అంచున్, ముహూర్తము ఎంతయున్, డాయఁగన్ వచ్చెన్ = కదియవచ్చెను, అంచున్, నృపతూర్యములు వినుఁడా అంచున్ =వసురాజు తరలి వచ్చెడు భేరీమృదంగాదివాద్యధ్వను లాలకింపుఁడీ యనుచును, పల్కఁగాన్ =ఒండొరులతో మాటాడికొనఁగా, మీఁదికన్వయము. వినుఁడా యనుచో ప్లుతయతి.

చ. హరికరుణాకటాక్షమహిమ నాగత దివ్యవివాహమందిరో
దరకురువిందవేదియెడఁ నార్చిన నిర్మలవజ్రపీఠివై
ధరసుత నుంచి నెన్నుదుటఁ దామ్రతరాక్షతముల్ ఘటించి పె
ట్టిరి నలుఁగుల్ సకుంకుమ పనీరరజంబునఁ బుణ్యభామినుల్. 108

అ. పుణ్యభామినుల్ = ముత్తైవదులు, హరి...యెడన్ -హరి=ఇంద్రునియొక్క, కరుణాకటాక్ష = దయతోడి కడగంటియొక్క, మహిమా = ప్రభావముచేత, ఆగత = ప్రాప్తించిన, దివ్యవివాహమందిర = యోగ్యమయిన పెండ్లిచవికలో నున్న, కురువిందవేదియెడన్ = కెంపుల అరుఁగునందు, నార్చిన = చేరనుంచిన, నిర్మలవజ్రపీఠివైన్ = అచ్చపుమగరాలపీఁటమీఁద, ధరసుత = గిరికను, ఉంచి = తూర్చుండఁబెట్టి, నెన్నుదుటన్, తామ్రతర అక్షతముల్ = మిక్కిలి యెఱ్ఱని యక్షింతలను, ఘటించి = పెట్టి, సకుంకుమపనీరరజంబునన్ = కుంకుమపువ్వుగలిపిన చందనపుఁబొడిచేత, నలుఁగులు పెట్టిరి. ఇట వివాహవేదియు నింద్రకల్పితమని తెలియుచున్నది.

సీ. కంకణగోమేధికచ్ఛాయఁ దొలుతొల్తఁ, జేటనూనియనిగ్గు నీటునెఱపఁ
దరళవతోజము క్తాధార బడిబడి, జాళువాబిందెల జాలుపఱుపఁ

గమనీయనిశ్వాస కందళం బెడనెడ, సురటివట్రువగాలి సొగసు దెలుపఁ
దరుణారుణాంగుళీ కిరణముల్ పయిఁబయిఁ, జెంగల్వ రేకుల చేరు చెరువ
తే. మున్ను గానాత్మశృంగార కముఁ లెలతాంగి, మంగళస్నానవిభవసా కమగ్రిఁగూర్ప
గమ్మనఁ బిసాళివలపులు గుమ్మరించు, కమ్మజవ్వాదిఁదలయంచు గలికి యొక తె.

అ. కంకణగోమేధికచ్ఛాయ = చేతికడియములందలి గోమేధికరత్నముల కాంతి, తొలు దొల్తఁ = ముందుముందుగా, తేటనూనియనిగ్గు = తేటగల నూనె మెఱుఁగుయొక్క, నీటు = సొగసును, నెరపఁ = పచరింపఁగా, గోమేధికములు గోమూత్రచ్ఛాయగలవి; కావున నే వానిని నూనెతోఁబోల్చినాఁడు. ఇందులకు—

గోమేధికమణి నిర్మల, గోమూత్రచ్ఛాయఁజాలఁ గొమరై మేనం
బ్రేమ ధరించిన విజయో, ద్దామంబుగ నలవిధుండు దత్పీఠుఁడగుఁ. (రత్నపరీక్ష)

చేతికడియముల గోమేధికములకాంతి నిగుడఁగా నది నూనెమెఱుఁగు తలపయిని జరిమినట్లు నూనె నంటకమునుపే కనఁబడినదనుట. తరళవక్షోజముక్తాధారఁ - తరళ = ఒకానొకప్పుడుచలించు, వక్షోజ = గుబ్బలపయిని, ముక్తాధార = ముత్తెపుహారముయొక్క ధారారూపమయిన కాంతివిశేషము, బడిబడి = వెంబడివెంబడిగా, జాఱువాబిందెల జాలుపఱుపఁ =బంగారుబిందెలనుండి వెడలు నీటిజాలును గల్పింపఁగా, ఇట ముక్తాధారయనుచో ముక్తాకాంతిధారయనుటకు నిండే 'తరళముక్తా దీప్తిధారాధివాసమై వేసవి నిది మహోల్లాస మొసఁగు' (3 ఆ. ౧౫) అని యున్నది. వక్షోజములు తరళములనుట నీరుపోయునప్పుడు బిందెలను గదల్చుటంబోలుటకు. ముక్తాధార - నీటిధారంబోలుటను. ఒక గుబ్బెత చలించుచున్న గబ్బిగుబ్బలందలి ముత్తెసరుల కాంతిధారలు బంగారుబిందెలను గదల్చి పోయు నీటిధారలవలె నుండుననుట. గుబ్బలును, బంగారుకుండలును, ముత్తెపుకాంతులును, తెలినీటి ముంపును సమానములు.

కమనీయనిశ్వాసకందళంబు = మనోహరమయిన నిట్టూర్పుగాడుపుమొలక, ఎడనెడఁ = నడుమనడుమ, సురటివట్రువగాలిసొగసుఁ = వట్రువగానుండు వీవనగాలియొక్క చెలువును, తెలుపఁగాను. సురటినుండి యల్లనిగాలి యింపుగాఁబోలయును. గాలియల్లనకు 'కందళ' యనియు, ఇంపితమునకు 'కమనీయ' యనియు ఘటింపఁబడినది. తరుణ అరుణఅంగుళీ కిరణములు = మెత్తనయిన ఎఱ్ఱని ప్రవేళ్లకాంతులు, పయిపయిఁ = మీఁదమీఁద, చెంగల్వరేకులచేరు = ఎఱ్ఱగలుపరేకులదండను, చెరువఁ = చెక్కఁగానని యర్థము.

ఆత్మశృంగారములె = తనయొక్క చెలువములె, లతాంగి మంగళస్నానవిభవసామగ్రిఁ = గిరికాదేవి పెండ్లికయిన మంగళస్నానమునకుఁ దగు పెంపుసొంపుయొక్క నిండుఁదనమును-నిండయిన మంగళస్నానపు పెంపుసొంపును, కూర్పఁ = ఒడఁగూర్చుచుండఁగా, గమ్మనఁ = గమ్మమనునట్లుగా, పిసాళివలపులు = దట్టమయిన వాసనలు, గ్రుమ్మరించు, కమ్మజవ్వాదిఁ = ఇంపయిన జవ్వాదిచేత, కలికియొకతె, గిరకకు, తలయంచెను.

నూనెతోఁ దలయంటుట, బిందెలతో నీరు పోయుట, ఎడనెడ సురటిగాలి విసరుట, పిదప చెంగల్వదండ చెరువుట యని యివి క్రమవ్యాపారములు. ఇందులకు వలయు నూనెయు, బిందెలు, నీరును, అల్లనిగాలియు, చెంగల్వదండలును అని మంగళస్నానమునకు సొంపుగూర్చు నీ

పరికరములన్నియు కలికి చెలువములే యొడఁగూర్చినవని యాశయము. కమ్మజవ్వాది యనుచో జవ్వాదిమిళితమయిన నూనెయే కావలయును. అలం. సమాధి.

ఉ. మంజులచంద్రకాంతమణి గ మజ్జనశాలవిశాలహేమపీ
ఠం జపలేక్షణార్పితప గ టీరజలోక్షితకేశపాశయై
కంజనిభాస్య పొల్చె నతి గ గౌరసుధానిధిమధ్యవీచికా
పుంజితఫేనయుక్తయయి గ పుట్టు సరోరుహగేహయో యనఁ. 110

అ. కంజనిభాస్య=తామరవంటి మొగముగల గిరిక, మంజుల...పీఠిక - మంజుల=మనోహర మయిన, చంద్రకాంతమణి = చంద్రకాంతమణిమయమైన, మజ్జనశాలఁ = జలకమింటియందు, విశాల హేమపీఠిక = విశివియైన బంగారు పీఁటమీఁద, చపలేక్ష...పాశయై-చపలేక్షణా=స్త్రీలచేత, అర్పిత = అర్పింపఁబడుచున్న, పటీరజల = చందనజలముచేత, ఉక్షిత = పయిని పోయఁబడిన - అనఁగా తడుపఁబడిన, కేశపాశయై = తలవెండ్రుకలు గలదై, పొల్చెను. ఎట్లనఁగా-అతిగౌర... యుక్త - అతిగౌర = మిక్కిలి తెల్లనయిన, సుధానిధి = పాలసముద్రమందలి, మధ్యవీచికా = నడిమినీటియలచేత, పుంజిత = నిండింపఁబడిన, ఫేన = నురుఁగులోడ, యుక్తయయి = కూడు కొన్నదై, పుట్టు = ఉద్భవించుచున్న, సరోరుహగేహయోయనఁ = తామరయే గృహముగాఁగల లక్ష్మీదేవియో యనునట్లుగా, పొల్చెనని సంబంధము.

ఇందు చంద్రకాంతమణిమయమజ్జనశాలకును - క్షీరసముద్రమునకును, హేమపీఠికిని-ఆసన పద్మమునకును, చందనోదక మర్పించుచున్న స్త్రీకిని-మధ్యవీచికకును, చందనోదకమునకును-ఫేనమున కును, గిరికకును-లక్ష్మీకిని, ఉపమానోపమేయభావము. వీచికలను—

దివసముఖకార్యజాతంబు దీర్చివచ్చు, పతి నెదురొక్కనె భక్తి సంభ్రమ మెలర్పఁ
జెలువ ప్రత్యగ్ధిశాసింధుసలిలవీచి, తూర్పుదెసవచ్చు నిండుచందురునిఁబోలె. (శృంగార. ఆ-30)

అని స్త్రీసామాన్యముగా వర్ణించుట గలదు. మధ్యవీచిని జెప్పుట సముద్రమధ్యమున లక్ష్మీ పుట్టుటచేత. 'సరోరుహగేహ' యను విశేషణముచేత హేమపీఠోపమానమగు ఆసనపద్మము వ్యంజితమని తెలియునది.

మ. ప్రమదాభ్యున్నతిఁ జెక్కుదోయి చెమరిం గ పం బూర్ణశృంగారతన్
సుమనోదంతులు శాతకుంభకలశీ గ శుద్ధాంబువుల్ నింపఁగాఁ
గమలాభ్యంచితపాణి వ్రెల్చె సురరా గ ట్కారుణ్యలబ్ధానివా
ర్యమహైశ్వర్యకులాద్రిధుర్యగృహసా గ తొల్లష్మిచందంబునన్. 111

అ. ఇందు సుమనోదంతులనఁగా స్త్రీలును, ఆఁడుగజములును గనుక జలకమార్చువారగు నీ యుభయులపరముగా అర్థద్వయము చెప్పవలయును. ప్రమదాభ్యున్నతిఁ = ఆనందముయొక్క అతిశయముచేత, నని స్త్రీపరమైన యర్థము-మదముయొక్క యతిశయముచేత నని దేవతాగజపర మైన యర్థము. చెక్కుదోయి చెమరింపఁ = చెక్కులు చెమ్మగిల్లఁగానని యర్థము - గండస్థలములు మదజలముచేఁ దడియఁగానని యర్థాంతరము. పూర్ణశృంగారతఁ =నిండయిన సింగారముతో నని యర్థము - సింధూరరేఖాశృంగారముతో నని యర్థాంతరము. (శృంగార మనఁగా గజమండనమున కును బేరు.) సుమనోదంతులు=(సుమనస్సులనఁగా పువ్వులు—ఇట మొల్లలు) మొల్లపూవులవంటి దంతములుగల స్త్రీలని యర్థము - (సుమనశ్శబ్దము దేవతావాచకమును గనుక) దేవతాగజములని యర్థాంతరము. శాతకుంభకలశీశుద్ధాంబువుల్ నింపఁగాఁ =బంగారు కుంభముల నిర్మలజలములను

ైపై బోయుచుండఁగా, కమలాభ్యంచితపాణి = తామరపలె మిక్కిలి యొప్పుచున్న హస్తములు గల గిరిక, కమలాభ్యంచితపాణి= తామరలచేత నొప్పుచున్న హస్తములు గలదైన, సుర...చందంబునన్ - సురరాట్=దేవేంద్రునియొక్క, కారుణ్య = అనుగ్రహముచేత, లబ్ధ = పొందఁబడిన, అనివార్య = అడ్డులేని, మహైశ్వర్య = మహావైభవముతోఁ గూడిన, కులాద్రిధుర్యగృహ = కుల పర్వతాధ్యక్షుఁడయిన కోలాహలుని గృహమందలి, సాక్షాత్ లక్ష్మియో యనన్ =ప్రత్యక్షలక్ష్మియో యన్నట్లుగా, పొల్చెనని సంబంధము. అలం. ఉత్ప్రేక్ష.

ఇట గజలక్ష్మిస్నానము ననుసంధించినాఁడు. లక్ష్మిర్దివ్యైర్గజేంద్రైర్నగణఖచితైఃస్నాపితా హేమకుంభైఃʼ అని యున్నది. లక్ష్మికిజలకమార్చునది దివ్యగజములు. గిరికకు స్త్రీలు. కానలక్ష్మిగిరికలకు నిరువురకు నన్వయించునట్లుగా దివ్యగజకామినీ వాచకమయిన ʻసుమనోదంతుʼ లన్నాఁడు. లక్ష్మిదేవి రెండుచేతులను దామరలిడుకొని యుండును-గిరికకురెండు చేతులును దామరలవంటివిగాన యిరువురకును బొసఁగినట్లుగాʻకమలాభ్యంచితపాణిʼ యన్నాడు. ఇదియే రామాయణము సుందరకాండమునను,

ʻనియుజ్యమానాస్తు గజా స్సుహస్తా స్సకేసరా శ్చోత్పలపత్రహస్తాఃʼ,
బభూవ దేవీ చ కృతా సుహస్తా లక్ష్మీ స్తథా పద్మని పద్మహస్తాʼ. (అష్టమస్సర్గఃʼ)

చ. మెలఁతలు శైలరాట్తనయ కు మేదడి యొత్తఁగఁగూర్చి నిండువె
న్నెలపొరవంటి దువ్వలువ కు నిద్దపు గుబ్బల ద్రావలుచుఁ గళం
బలముచుఁ జెక్కు లంటుచు ను కు దంచితరాగరసార్ద్రమయ్యెఁ బూ
పలమెయిసోఁకినఁ విమల కు భావము నిల్చునె యెట్టిపట్టునన్. 112

అ. ఇందు గిరికాదేవి మేని తడి దుడుచుటకై స్త్రీలు గూర్చిన వెలిపట్టు దుప్పటియందు నాయకత్వారోపణముచేసి అర్థద్వయమును గలుగఁ జెప్పినాఁడు. ఎట్లనఁగా—మెలఁతలు=స్త్రీలు, శైలరాట్తనయ=గిరికయొక్క, మేదడి, ఒత్తఁగఁ=తుడుచుటకు, కూర్చు = సమకట్టిన, నిండువెన్నెలపొరవంటి, దువ్వలువ=వెల్లపట్టుదుప్పటి, నిద్దపుగుబ్బలద్రావలుచుఁ=నిగ్గుగల చన్నులపయిని ద్రావలుచును, గళంబు అలముచుఁ= కంఠము నప్పళించుచు, చెక్కులంటుచుఁ= కపోలములను స్పృశించుచు, ఈ మూఁడు పనులు నాయకకృత్యములుగాను దెలియునది. ఉదంచితరాగరస ఆర్ద్రిము=ఒప్పుచున్న కుంకుమాదులయొక్క రక్తిమతోఁ గూడిన జలముచేతఁ దడుపఁబడినది, అయ్యెనని యర్థము.—అనురాగరసార్ద్రిమయ్యెనని నాయకపరమైన యర్థము. పూఁపలమెయిసోఁకినఁ=కోమలచ్ఛాయముగల పడుచులదేహము నంటఁగా, ఎట్టిపట్టునఁ=ఎటువంటి వెలిపట్టువస్త్రిమందయినను, విమలభావము నిల్చునే=తెల్లఁదనము నిల్చునా యని యర్థము. ఎట్టిపట్టునఁ= ఎటువంటి స్థలమందయినను, విమలభావము నిల్చునె=పరిశుద్ధత్వము నిల్చునాయని నాయకపరముగా నర్థము గ్రహించునది. చెక్కులయందును, చన్నులయందును కుంకుమాదులపూఁతలు గనుక వాని పయి నలముటచే నెట్టఁదనము చెప్పినాఁడు. తొలుతఁ దడియొత్తు గుడ్డ గుబ్బలపయిని వైచి, కొంగు మెడను గొంచెము చుట్టుకొని మొగము దుడుచుకొనుట స్త్రీస్వభావముగాఁ దెలియునది.

చ. కళుకుమెఱుంగుఁ గ్రొంబసిఁడి కు కాంచికయై కటిమించఁజాలు నం
చులమణి లంఘ్రిభూషలయి కు శోభిలఁజాలుఁ జెఱంగు ముత్తియం
బులె యెద నుంపఁజాలు సర కు ముల్ పటవాసకసౌరభంబె మ్రో
గలపము నింపఁజాలు ననఁ కు గట్టిరి దివ్యదుకూల మింతికిన్. 113

అ. కళుకు మెఱుఁగు క్రొంబసిఁడి = తళుకుగలకాంతితోఁగూడిన క్రొత్త బంగారపుతగటు, కళుకనఁగా తళుకనుటకు 'కళుకులుదేఱు గండములు గండము లా శశిఖండలక్ష్మికిన్' అని ప్రయోగము. కాంచికయిం=గంటల మొలనూలై, కటిక=పిఱుఁదులయందు, మించక చాలుక=అతిశయింపఁజాలును, అంచులమణులు = అంచులయందు గూర్చిన రత్నములు, అంఘ్రిభూషలయి = కాలిసొమ్ములయి, శోభిలక చాలును, చెఱంగుముత్తియంబులె = పైఁటకొంగునందుఁ గూర్పఁబడినముత్యములె, ఎదక సరముల్ ఉంపక చాలును=వక్షమునందు హారములుగా కల్పింపఁజాలును, పటవాసక=వస్త్రములను పరిమళింపఁజేయు బుక్కాముయొక్క, సౌరభంబె = పరిమళమే, మైక = దేహము నందు, కలపము నింపఁజాలుక=సుగంధద్రవ్యములుగూర్చిచేసిన మెయిపూఁతను గల్పింపఁజాలును, అనక=అనునట్లుగా, దివ్యదుకూలము = దివ్యమయిన వెలిపట్టుచీర, ఇంతికిక=గిరికకు, కట్టిరి.

గిరికకు దివ్యమయిన వెలిపట్టుచీర కట్టిరి.దానికి బంగారు సరిగతగటు గలదు. దానిని నడుమునఁ జుట్టినపు డా తగఁ కాంచికగా నుండును. దానియంచుల జాలరులుగా నుండు మణులు రెండు పాదముల చుట్టును వ్రేలునపుడు కాలిసొమ్ములవలె నుండును. దాని నడుమఁ గూర్చిన ముత్యములు పైఁట వేసినపుడు మొమ్మున ముత్తెసరులవలె నొప్పుచున్నది. దానికిఁ బట్టించిన బుక్కామేమేన తావి కలప మలందియుంటకు సాటియగుచున్నది. ఇట్లు కట్టుచీర యొక్కటియే వస్త్రిమేకాక యాభరణముగాను నిట్లు వివిధాకారముగాఁ బరిణమించెడినని దాని అతిశయ మిచట వర్ణితము. పెక్కువగల సొమ్ము లగుటచే వస్త్రిముయొక్క మహార్హతయు వ్యంజితము.

చ. తపుతమతమ్ములం దిగిచి కతన్ముఖలక్ష్మికిఁ ద్రిప్పరీతి ను
త్తమతమపుణ్యసింధువని కతల్ బహుచిత్రదళంపు టారతుల్
క్రమమున నెత్త నయ్యచలకన్యక కవచ్చె నమూల్యపద్మమా
ల్యమున నెసంగు చేదిపభు కజాంతరకల్పవివాహవేదికిక. 113

అ. ఉత్తమతమపుణ్యసింధువనితల్ = మిక్కిలి యుత్తములయిన గంగాయమునాది పుణ్యనదీకాంతలు, తమతమ తమ్ములక = తమతమయందున్న తామరలను, తిగిచి=తీసి, తన్ముఖలక్ష్మికిక = ఆ గిరిక మొగము చక్కందనపు పెంపునకు, ద్రిప్పరీతిక = బడిమిద్రిప్పినట్లుగా, బహుచిత్రదళంపు టారతుల్ =అనేకములును వింతవింతలు నయిన తీకులు గల పద్మమయనీరాజనములను, క్రమమునక = వరుసవెంబడిని, ఎత్తక, అయ్యచలకన్యక = ఆ గిరిక, అమూల్యపద్మమాల్యమునక - అమూల్య = విలువలేని, పద్మమాల్యమునక = ఇంద్రుఁడిచ్చిన తామరమాలిక చేత, ఎసంగు = ఒప్పుచున్న, చేదిప = వసురాజాయొక్క, భుజాంతరకల్ప = వక్షమునకు సాటియైన - అనఁగా దానివలెనే అమూల్యపద్మమాలికాలంకృతమయిన, వివాహవేదికిక = పెండ్లియరుఁగునకు, వచ్చెను.

'అమూల్య పద్మమాల్యమునక ఎసంగు' ఇది వసురాజు వక్షస్థలమునకును, పెండ్లివేదికకును సాధారణవిశేషణము. కావుననే వివాహవేదిని చేదిపభుజాంతరకల్పమన్నాఁడు. గిరికముఖము తమ్మికంటె చక్కనయినదిగాన, తమ్ములను దానికి దిగఁదుడుచునట్లుండె ననుట. ఒక దానికిఁ బోలికయైనదానినే దానికి నివాళించుట యనఁగా నది దానికంటెఁ దక్కువయని లోకవ్యవహారసిద్ధి. ఇందులకుఁ గర్ణామృతమున—

శ్లో. శ్రుత్వా రూపమసే యది వచఃశ్రవణు మామకీనం, పూర్వైరపూర్వకవిభి ర్నకటాక్షితం యత్,
నీరాజనక్రమధురం భవదాననేన్దోఃనిర్వ్యాజ మర్హతి చిరాయ శశిప్రదీపఃశ్లో.)

ఇక్కడ ఆరతిపల్లెరములు ఆకులవలెఁ జుట్టు నమర్పంబడి తామరపూవులవలె నుండుటయు ఆ యాకులందు దీపము లుంచి దిగఁదుడుచుటయుఁ గలదు. కావున వానికి తమ్మలతోడి సామ్యము. అవి బహుచిత్రదళములనుట పెక్కు నదీకాంతల వింతవింతలగు తమ్మలతోడి సాటికి. చేదిరాజు వసువు ఇంద్రుఁ డిచ్చిన యమూల్యపద్మమాల్యము చేతను, వివాహవేది అలంకారార్థము గట్టిన యమూల్యపద్మమాల్యము చేతను అలంకృతము. అలం. ఉత్ప్రేక్షయు, ఉపమయు.

క. ఆకల్పలలామకములు, నాకల్పకదామకములు గ నపు డగసుత కా
ర్యాకల్ప కనిచె హరిసతి, యాకల్పవిభూతి గలుగ గ నాళీతతిచేన్. 114

అ. హరిసతి=ఇంద్రుని భార్యయైన శచీదేవి, ఆకల్పలలామకములు=అలంకారశ్రేష్ఠములును, ఆ+కల్పకదామకములున్ =ప్రసిద్ధమయిన కల్పకపు పూదండలును, అపుడు, అగసుతకున్ =గిరికకు, ఆర్యాకల్పకున్ = పార్వతితో సమానురాలయినదానికి, (గిరిక అగసుత. పార్వతియు అగసుత కావునసే గిరిక ఆర్యాకల్పయని 'అగసుతా' విశేషణముచే ధ్వనితము.) ఆకల్పవిభూతి = కల్పము వఱకయిన యైశ్వర్యము, కలుగన్, ఆళీతతిచేన్ =. చెలికత్తెల సమూహముచేత, అనిచెన్ = పంపెను. 'ఇందు ద్విప్రాసము.

సీ. జవరాలినెఱివేణి గ జడవాహములమించఁ, దడియార్చినుడిఁచెఁ బై గదలియొక ర్తు
తరుణిక్రొవ్వేద తుమ్మెగదలదాఁటుదాఁట సం,పఁగె దండచెఱివెఁగోగమలియొక ర్తు
చెలువవేనలి చిమ్మచీఁకటిఁ గికురింపఁ,జంద్రసూర్యుల నుంచెఁ గ జామ యో ర్తు
మగువకొప్పు నభంబుగ దెగడ నిర్దోషంపుఁ, జుక్కచేఱు ఘటించెగసుదతియో ర్తు

తే. నెలఁతతుఱుము మహామహా గ నీలరాశిఁ, బకపకహసింప. మరకత గ శకలకలిత
మృదులదూర్వాంకురములలోఁగ గదియఁజేసెఁ,జకితసారంగశాబలోగ చనయొక ర్తు.

అ. జవరాలి నెఱివేణి = గిరిక నిండారుజడ, జడవాహములన్ = మేఘములను, మించన్ = అతిశయించుకొనుకు, పైదలి ఒక ర్తు తడియార్చి ముడిచెన్ = ఒక చెలికత్తె తడి తుడిచి ముడిఁచెను. తడిలేకపోవుటయు, ముడిగొనుటయు మేఘములకు సంభవింపవని భావము.

కోమలి ఒక ర్తు, తరుణిక్రొవ్వేద=గిరికకొప్పు, తుమ్మెదలదాఁటున్ = తుమ్మెదలగుంపును, దాఁటన్ = అతిక్రమించుకొనుకు, సంపంగెదండను, చెరివెన్ = చొప్పించెను, లేక ముడిచెను. తుమ్మెదలకు సంపంగెపూలతోడి సంగతిలేదని భావము. చామఓ ర్తు, (చామశబ్దము శ్యామాభవము.) చెలువవేనలి = గిరికకొప్పు, చిమ్మచీఁకటిని, కికురింపన్ = వంచించుకొనుకు - నిరసించుకొనుకనుట. చంద్రసూర్యుల్ ఉంచెన్ =చంద్రునిని సూర్యునిని ఉంచెనని యర్థము - చంద్రసూర్యరూపాభరణముల నుంచెనని భావము. చీఁకటి చంద్రసూర్యులు రాఁగా విరిసిపోవునని భావము. సుదతియో ర్తు, మగువకొప్పు, నభంబున్ =ఆకాశమును, తెగడన్ = తిరస్కరించుకొనుకు, నిర్దోషంపుచుక్కచేఱున్ - (దోషయనఁగా 'దోషా నక్తంచరజనౌ' అ. అన్నట్లు రాత్రి నిర్దోషంబనఁగా రాత్రియందుదయింపనిది) అట్టి చుక్కచాలును ఘటించెనని యర్థము. ఆకాశమున రాత్రిలేనిచో చుక్కలు చూపట్టదని భావము. చకితసారంగశాబలోచన=బెదరిన లేడిపిల్లవంటి కన్నులు గలది ఒకతి, నెలఁత తుఱుమున్ = గిరికకొప్పును, మహామహా నీలరాశి = గొప్పయిన మహానీలముల సమూహమును,

[మహానీలము లనఁగా, 'సింహశస్యాకరోద్భూతా మహానీలా స్తు తే స్మృతాఃʼ అని సింహలపు ఁగని యందుఁ బుట్టు నీలము తల్లక్షణము.

క. కప్పెసఁగు వెన్న వెదిరికి, పుప్పారపన్నియకు సవతుఁ ♦ బోలు ననంగా
ముప్పాతిక రంగులతో, నొప్పు మహానీల మది ఱు ♦ భోన్నతిఁజేయున్. (రత్నపరీక్ష)

ఇంద్రనీలము దీనికంటె వేఱు. ఇందులకు రామాయణములో, 'ఇంద్రనీల మహానీల మణిప్రవర వేదికమ్' (సుందరకాండము) అని యున్నది.] పకపకహసింపక =పకపకనవ్వెడుకొఱకు, అనఁగాఁ బరిహాసము చేయుకొఱకు, మరకతశక...లలోక - మరకతశకలు=మరకతపుఁ బచ్చలియాకుల వలె, కలిత=ఒప్పుచున్న, మృదుల=కోమలములయిన, దూర్వాంకురములక = లేఁతగరికపోఁచలను, లోక =లోపల, కదియఁజేసెను=చొప్పించెను. అనఁగా అంతర్లీనము చేసె ననుట. మహానీలములో తృణము నంతర్లీనముగాఁ జేయ వనుట. ఇందులకు,

క. కసవుల నిసువులు కరమున, వెసనిడి నీలంబుమోఁద ♦ విడ నూఁదుటయుక్
వెస నెగసిపోక నిలిచిన, వసుధఁ దృణగ్రాహి ♦ యనఁగ వర్ణనకెక్కున్. (రత్నపరీక్ష)

అన్నట్లు తృణములను గ్రహించుట మహానీలములకు లక్షణము. శుభార్థముగా గతికపోఁచలను గొప్పనఁగూర్చిరని భావము. అలం. సీసపాదములు నాల్గిట నాలు గుత్పీతిక్షులు, గీతియం దొకటి.

మ. ఘనశృంగారరసో త్తరంగ రుచిరం బై నద్వేణికిక్ బాసికం
బున దండక్ బలుగట్ట గట్టి విలస న్ముక్తాకలాపచ్ఛలం
బునఁ దూ మేర్పడఁబెట్టి శోటి గిరిజా శ్రీ భ్రూపుంద్రసౌభాగ్యముల్
ద్దినరం గస్తురిరేఖ దీర్చె నవకు శ్రీ ల్యావైఖరిక్ మించఁగన్. 146

అ. ఘన...వేణికిక్ - (వేణియనఁగా జడయు, నదీప్రవాహమును.) ఘన = అధికమైన, శృంగారరస = శృంగారరసమనెడు రసము (అనఁగా జలము) చేత, ఉత్తరంగ=కొలఁదికిమించిన (యని జడపరముగా) - పైకిలేచిన యలలుగల (అని నదీప్రవాహపరముగా), రుచి = కాంతియనెడు తీయని చవిచేత, రంగత్ =ఒప్పుచున్న, వేణికిక్ = జడయనెడు నదీప్రవాహమునకు, బాసికంబునక్ = బాసికముచేత, దండక్ =సమీపమున, బలుగట్ట కట్టి, విలసత్ ముక్తాకలాప చ్ఛలంబునక్ = ప్రకాశించుచున్న ముత్యాలబొట్టనెడి మిషచేత, తూమేర్పడక్ పెట్టి = తూముకట్టి, శోటి=చెలికత్తియ, గిరికా...భాగ్యముల్ - గిరికా = గిరికాదేవియొక్క, భ్రూ = కనుబొమలనెడి, పుంద్ర = ఎఱుపుగలసిన నల్లచెఱుకుయొక్క, సౌభాగ్యముల్ = చక్కఁదనములు, (ఇక్కడ కనుబొమల సౌభాగ్యము చక్కఁదన మనియుఁ దెలియునది. పుంద్ర మనఁగా,

'ఇక్షుఃపీతః పుంద్రకః కృష్ణరక్తః కాంతార స్సాస్య చ్ఛ్వేతపీత స్తథైవ'

అన్నట్లు ఎఱుపుగలసిన నల్లచెఱుకు. ఇట నల్లనిబొమలతో సాటికిఁ జెప్పఁబడెను.) నవ = క్రొత్తదగు, కుల్యా = కాలువయొక్క, వైఖరిక్ = రీతిచేత, మించఁగక్ =అతిశయించునట్లుగా, కస్తూరిరేఖక్ =రేకపలె కస్తూరిబొట్టును, తీర్చెను.

ఇట జడకాంతి నదీప్రవాహము. పాపటనుండి యిరువైపుల చెవితమ్మిలవఱకు నెఱికురులకు నుదుటికి నడుమఁ గట్టంబడునదిగాన బాసికము ఆ ప్రవాహమునకు కట్ట. అది యెత్తుగలదిగావున బలుగట్ట. బాసికమునడుమ పాపటచివరకడఁగట్టు ముత్యాలటీకాబొట్టు దాని కేర్పఱిచిన తూము. ఆ

బొట్టున సరిక్రిందుగా బొమలనడిమికి రేకగాఁదీర్చిన కస్తూరిబొట్టు కాలువ. అది పాతి పయిరయి నది బొమలనెడి నల్లచెఱకులు. జడకాంతి యను నీ వెల్లువ నలుపుగాన యది పాఱు కాలువయు నలుపుగానుండుటకై నల్లనికస్తూరిరేకను, దానినుండి పయిరగునదియు నల్లగానుండుటకై నల్లనిచెఱకులను గయికొన్నాఁడనితెలియునది. 'రుచిరంగద్వేణి' యనుట మంచినీరుపాఱుటచేతనే చెఱకునకుఁ దీపిపుట్టుటకు. నల్లచెఱకు మోసులవంటి యాకులుజొంపముగాఁగలిగి మిక్కిలినిడుదలయి యొప్పునట్లు కనుబొమలును వెండ్రుకలు దట్టముగాఁగలిగి నిడుదలయి కొనలవంపుగలిగియుండును. చెలువలబొమలను సామాన్యముగా మరునిచెఱకువిండ్లుగా వర్ణించుట ప్రకటము. జడ మిక్కిలియు నలుపుగలిగి నిగనిగలు దేఱుచు నెంతయు మరులుగొలుపుననియు, కనుబొమలు మిక్కిలి నలుపులయి దప్పములయి నిడుదలయి నీటయిన నలుపుగలిగి సొంపారుచుండుననియుఁ దాత్పర్యము. అలం. రూపకము, అపహ్నుతి.

శా. శ్యామోజ్జృంభితతారకావరరుచిక్ సంధించి యెందుఁ వసు
స్వామిం గన్గొనుచుం బ్రకామశరవ ర్షస్ఫూర్తిఁ జెన్నొంది ని
ష్కామోదంబున మించు మంచుఁ జెలి నే ర్ప్రాబ్జంబులఁ వశ్యల
క్ష్మీమూలంబగు గావు నించె నన నుం ర్చెం గజ్జలం బింతికిన్. 117

అ. ఇందు నేత్రాబ్జములనుటచే నేత్రపరముగాను అబ్జపరముగాను అర్థద్వయము తెలియునది. ఎట్లనఁగా-శ్యామ...రుచిక్ -('శ్యామా స్యా చ్ఛరిబా నిశా' అ.) (అబ్జ). శ్యామా=రాత్రియందు, ఉజ్జృంభిత=ప్రకాశమానుఁడైన, తారకావర=చంద్రునియొక్క, రుచిక్ =ప్రీతితోడ, సంధించి = కూడికొని, (నేత్ర) శ్యామ = నల్లనికాంతిచేత, ఉజ్జృంభిత =అతిశయించిన, తారకా=నల్లగ్రుడ్ల యొక్క, వర=మేలయిన, రుచిక్ =కాంతితోడ, సంధించి, ఎందుక్ =అన్ని దిక్కులయందును, వసుస్వామిక్ = (అబ్జ) సూర్యుని - (నేత్ర) వసురాజును, కన్గొనుచుక్, ప్రకామ...చెన్నొంది - (అబ్జ) ప్రకామ = అధికమైన, శరవర్ష స్ఫూర్తిక్ =జలవర్షము తోఁపికచేత, చెన్నొంది = సొంపు వహించి - (నేత్ర) అధికమయిన మన్మథబాణవర్ష స్ఫురణముచేత చెన్నొందియని భావము. నిష్కామోదంబునక్ మించుము = (అబ్జ) ఎడతెగనివాసనచేత అతిశయింపుమని యర్థము - (నేత్ర) ఎడతెగని ఆనందముచేత అతిశయింపుమని భావము. అంచుక్, చెలి=చెలికత్తియ, ఇంతికిక్ = గిరికాదేవికి, నేత్రాబ్జంబులక్ = కమలము వంటి నేత్రములందు, వశ్యలక్ష్మీ మూలంబు అగు = చంద్ర సూర్యాది మిత్రామిత్ర వశ్యసంపత్తికి మూలమయిన, కావునించె ననక్ -కావలి బొట్టు పెట్టినదో యన్నట్లుగా నని యర్థము. వసురాజవశ్యసంపత్తికి మూల మని భావము. కజ్జలంబు = కాటుకను, ఉంచెను = పెట్టెను. అలం. శ్లేషము. ఉత్ప్రేక్షయు.

శరశబ్దమునకు 'శరో దధ్యాద్యగ్రసారే బాణే కాండే తృణాంతరే, శరం తు నీరే' నానార్థ. తామరలకు చంద్రకాంతి సరిపడదు. సూర్యుఁడు పగటనే కనుపట్టును. ఈ కనుదామరలకు చంద్రరుచి ఒప్పుటయేకాక సూర్యునిసెప్పుడును జూచుటయుఁ గలదు. మఱి తామరలకు వర్ష మునందు చెన్నుఁదఱుఁగుటయు, ఆమోదము గుందుటయుఁ గలదు. వీనికో వర్ష మునఁ జెన్నొందుటయు, ఆమోదము తప్పకుండుటయు. కావున మిత్రుఁడయిన సూర్యుఁడేకాక, శత్రువులయిన చంద్రవర్షాదులుగూడ మిత్రములుగావించుకొనుటకై కావు. పరులను వశముచేసికొనుటకై కావుబొట్టు కన్నులకుఁబెట్టుకొనుట యిట అనుసంధింపఁబడినది. నల్లనిమెఱుంగులు దుఱుంగలించు కనుగ్రుడ్లు రుచిగులుక, వసురాజును జూచుచున్నెప్పుడును నతనియెడ మరులుగొని యెంతయు సంతోషమున నొప్పుచుండు మని భావము.

మ. అతితీవ్రాశుగవృత్తిమై నతనుధ న్వాభోగసీమ గతా
గతముల్ సల్పి భ్రమించు లోలతరవీ క్షాపాతపాంథాళికిన్
శ్రుతికూపాంతసుధానిపానకము లై శోభిల్లు నిత్యప్రభా
చితవజ్రోపలకుండలంబులు ఘటిం చెన్ బోటి పూఁబోఁడికిన్. 118

అ. అతితీవ్రాశుగవృత్తిమైన్ -(ఆశుగ మనఁగా బాణమును, వాయువును. అశుగో వాయుం విశ్వ' అ.) అతితీవ్ర=మిక్కిలియు తీవ్రమయిన, ఆశుగవృత్తిమైన్ = బాణవృత్తిచేత (ఆని వీక్షా పరమైన యర్థము)-అతివేగముగల వాయువృత్తిచేత - అనఁగా వడగాలివేగము చేత (ఆని పాంథపరమయిన యర్థము)అతనుధన్వఆభోగసీమన్ - (వీక్ష)అతను=మన్మథునియొక్క,ధను + ఆభోగసీమన్ = వింటియొక్క నిండయిన పట్టునందు—ఇట ఉపమానమయిన మరునిచాపము చేతనే ఉపమేయమైన భూవల్లిని జెప్పినాఁడు. (పాంథ) అతను= అధికమైన, ధన్వ= ('ధన్వజాంగలదేశే స్యా ద్ధన్వచాపే స్థలేఽపిచ' విశ్వము) మరుభూమియొక్క నిండుప్రదేశమునందు, గతాగతముల్ =రాకపోకలు, సల్పి, భ్రమించు = తిరుగుచుండెడు,లోలతరవీక్షాపాతపాంథాళికిన్ -(లోలమనఁగా చలనమును తృష్ణగల వాఁడును,'లోపశ్చాలసతృష్ణయోశ్చ' విశ్వము) లోలతర=మిక్కిలిచంచలములయిన, వీక్షాపాత=చూపు పాటులనెడు, లోలతర=మిక్కిలి తృష్ణతోఁగూడిన, పాంథాళికిన్ =పథికసమూహమునకు, శ్రుతి... లై -శ్రుతి=చెవులనెడు, కూప=బావులయొక్క, అంత=సమీపమందలి, సుధానిపానము లై =(సుధయనఁగా సున్నమును అమృతమును;నిపానమనఁగా నీళ్లకుఁగట్టించిన ధర్మపుగాఁడియును నీటిపట్టును. 'ఆహావస్తు నిపానం స్యా దుపకూప జలాశయే' అ.) సున్నపుగచ్చుచేసిన నిపానములయి యని యర్థము -లేక అమృతజలాశయము లై, శోభిల్లు=ప్రకాశించుచున్న, నిత్యప్రభా అంచిత=నిత్యమైన కాంతిచేత నొప్పుచున్న, వజ్రఉపలకుండలంబులు=వజ్రమణిమయములయినకమ్మలు, పూఁబోఁడికిన్ = గిరికాదేవికి, బోటి = ఒక చెలిక త్తియ, ఘటించెన్ =కూర్చెను-అనఁగాఁజెవులందుఁ బెట్టెననుట.

అతి...సీమన్ గతాగతముల్ సల్పి, అతనుధన్వఆభోగసీమన్ =మరునివింటి నిండుపట్టునందు-అనఁగా మరునినెఱవింటివలెనున్న కనుబొమలపట్టునందు,'అతితీవ్రాశుగవృత్తిమై'అకనుబొమలనెడు మరునివింటినుండివాఁడిబెడుకుచూపులు- వాఁడిములుకులవలె నున్నవి. వీక్షాపాతములు, లోలతరములు కావునవే గతాగతముల్ సల్పి భ్రమించుట. పాంథులు మరుభూమియందు వడగొని దప్పికై నీటి కొఱకు నిటునటు పోవుచును వచ్చుచు నుండురుగాని నిడివిగాఁజూఁగిపోరు. వీక్షాపాతములు నల్లై పోయిమరలివచ్చుచుండును-ఎంతవఱకు?('శ్రుతి...నిపానకము') ఒకయమృతమువలె తీయనినీరుగల పట్టో లేక యొకబావియొద్ది నీటిగాఁడిపట్టో అంతవఱకుఁబోయి యా నీరుత్రాగి విశ్రమించును, అవతలఁబోవఁడు.చూపుపాటును చెవులవఱకును నిగిడి యవలఁ జనక మరలును. నిత్య...అంచితములు-ఇట కుండలము,నిపానకములు, నిత్యప్రభ,యెడతెఱనినీళ్లు, భ్రమించు చెలువల చూపులు,బెడుకులచే భ్రమించుట సహజము.''మిట్టిమిట్టిపడునంబుచరంబులుఁబోలె నత్తఱిక్.(వసుచరిత్రము)''మిట్టిమిట్టై పడె మెలఁతచూపు.'' (విజయవిలాసము) అలం. రూపకము.

మ. శ్రుతికూపామృతమున్ వతంసకళికా శ్రోయంత్ర సంక్రాంతదీ
ధితిదండోజ్జ్వలవర్తులాభరణపా శ్రేణి నించి తాటంకక
ల్పితకుల్యాముఖహీరసారకిరణో ద్భేదంబు పేరన్ వెలా
ర్చి తటిద్దేహకు నవ్యపత్రలతికా శ్రీ నించి రాళీజనుల్. 119

అ. ఆళీజనుల్ = చెలికత్తెలసమూహములు, శ్రుతికూపఅమృతముక్ = చెవియనెడుబావియందలి నీటిని, వత...త్రిక్ - వతంస = చెవిపువ్వయిన, కళికా = పూమొగ్గయనెడు, అర్ణోయంత్ర = ఏతపుపిడియందు, సంక్రాంత = తగులుకొన్న, దీధితి = కాంతియనెడు, దండ = కఱ్ఱచేత, ఉజ్జ్వల = ప్రకాశించుచున్న, వర్తులాభరణ = రత్నపుబవిరయనెడు, పాత్రిక్ = పాత్రయందు, నించి = నిండించి, తాట...రక్ - తాటంక = కమ్మలనెడు, కల్పిత = కల్పింపఁబడిన, కుల్యాముఖ = కాలువమొదట నున్న ఏతపుబానలో నీళ్లుగ్రుమ్మరించెడు మోటతొట్టియొక్క, హీర = వజ్రమణులయొక్క, సార = శ్రేష్ఠమయిన, కిరణ + ఉద్భేదంబుపేరక్ = కిరణప్రసారమనెడు మిషచేత, వెలార్చి = వెడలఁబోసి, తటిద్దేహాకుక్ = మెఱుపుతీఁగవంటి దేహముగలదానికి -. గిరికాదేవికి, నవ్యపత్రలతికాశ్రీక్ = క్రొత్తవయిన మకరికాపత్రరచనలనెడు ఆకులయొక్కయు తీఁగలయొక్కయు సమృద్ధిని, నించిరి. అలం. రూపకము, అపహ్నుతి.

'నవ్యపత్రలతికాశ్రీ' మకరికాపత్రరచనలే ఆకులును తీఁగలును. దానినిపెంచుటకు నీరును అందులకై బావి, ఏతము మొదలగు పరికరములును గావలయును. అందులకై గిరికచెవిపూవును ఏతపుపిడిగాను, రతనపుబవిరను ఏతపుబానగాను, బవిరకిరణమును ఏతపుగడగాను, వజ్రపుకమ్మను బానలో నీళ్లు గ్రుమ్మరించెడు కాలువమొదటి తొట్టిగాను, కమ్మలనుండికాంతులు నిగుడుటను చెవిబావినుండి జలముపాఱుటగాను, పత్రరచనలను పత్రయుతలతలుగాను జెప్పినాఁడు. అనఁగా గిరికకు వజ్రపుకమ్మలు రతనాలబవిరలును దొడిగి, చెక్కుల మకరికాపత్రములు వ్రాసి, చెవిపువ్వుఁబెట్టించిరని తాత్పర్యము.

చ. సురభికురంగనాభికఅ కై చొక్కపుఁగుంకుమఁ గప్పి కుంకుమ
స్ఫురితమహోష్మ గప్పురపు కై సోఁకుల మానిపి కప్పురంపుఁజ
ల్లిరి మెఱుఁగుంజవాది నెడ కై లించి కదంబము గూర్చి నెచ్చెలుల్
తరుణి కలంది రన్నియును కై దత్తనువాసనఁ బూవుగట్టుచున్. 120

అ. సురభికురంగనాభికఅ = మంచిపరిమళముగల కస్తూరియొక్కడాగు, చొక్కపుకుంకుమక్ = మేలయిన కుంకుమపువ్వుచేత, కప్పి, కుంకుమస్ఫురితమహోష్మక్ = ఆ కుంకుమపువ్వునందు స్ఫురించుచున్న యెక్కుడువేఁడిమను, కప్పురపుసోఁకులక్ = కర్పూరపుమేళనముల చేత, మానిపి = నివారించి, కప్పురంపుచల్లిరి = కర్పూరమందలి శైత్యమును, మెఱుఁగుంజవాదిక్ = నిగ్గుగల జవ్వాదిచేత, ఎడలించి = పోఁగొట్టి, కదంబముగూర్చి = కలపమేర్పఱచి, అన్నియును = ఈపరిమళ ద్రవ్యములనన్నిటిని, తత్తనువాసనక్ = ఆ గిరికయొక్కదేహపువాసనచేత, పూవుకట్టుచుక్ = వాసనాయుక్తములుగాఁ జేయుచు, నెచ్చెలులు, తరుణికిక్ = గిరికకు, అలందిరి = పూసిరి.

కస్తురి కఱలు తెలియకుండునట్లు కుంకుమపువ్వు. ఆ పువ్వు కాఁకనడంచుటకుఁ గర్పూరమును, దానిచలువను బోఁగొట్టుటకు నిగ్గు జవ్వాదియుఁ జేర్చుట. ఇట్లు కఱలుపడక మిక్కిలివెట్టగాక చలువగాకయు నున్నది గందపుకదంబము కూర్పు. ఒకొక్కటియు మంచి పరిమళముగలది. అన్నియుఁ జేరఁగా పరిమళ మింతింతనరాదు. ఇంతటి పరిమళాతిశయమును నాయక మేనివాసననుండఱ పరిమళముకాదయ్యె. కావునఁ జే యా మేనివాసనతో నా కదంబమునకుఁ బూవుగట్టుట.

సీ. అధరమాధుర్య భిక్షాగతంబగు సుధా, గుటిక నా ముంగఱఁగుదురుపఱిచి
సమయానుగుణమహోక్తిచ్ఛగత్రగ్రహళినాఁ, జనుదోయినవరత్న కేసరమువైచి

కిసలకోరకభృంగ కీరవర్ణంబునా, దోర్వల్లిపయి వన్నె తొడవు లునిచి
ఘనకుచాంగజదుర్గ కల్పితాధరవప్ర, పరిధినా నొడ్డాణ మిరవుకొల్పి
తే. యనఘజఘనానుషంగ మష్టాంగయోగ
కలన నివి గాంచె నన వజ్ర కాంచిక లిడి
యంగజతరతిబిరుదాంక మంఘ్రిఁ గట్టు
కరణి మణికుయమకరనూ పురము దొడిగి. 121

అ. అధర:. ...గతంబు = క్రింది పెదవియందలి తియ్యఁదనముయొక్క బిచ్చుకొఁకు వచ్చిన, సుధాగుటికనాఁ = అమృతగుళికయో యన్నట్లు, ముంగఱఁ = ముక్కుమొత్తియును, కుదురుపఱిచి = సవరించి,

సమ.....హళినాఁ - సమయ అనుగుణ = వివాహసమయమునకు అనుగుణముగా, మహోచ్చగత=పరమోచ్చదశను బొందిన—(అని గ్రహాళిపరముగా) సమ్యక్ = లెస్సయైన, అయ = శుభావహకర్మము దేనియందో యది ('అయ: శుభావహో విధిః')అటువంటియు, అనుగుణ=(గుణ మనఁగా సూత్రము గనుక అనుగతమయిన సూత్రము దేనికిఁగలదో యది అనుగుణము) అటువంటియు, మహోచ్చగత=కుచరూపమైన యున్నతస్థానమును బొందినదనియు, (నని నవరత్నసరము పరముగా నర్థము.) సమయానుగుణమహోచ్చగతగ్రహపంక్తియో యన్నట్లుగా సమయానుగుణమహోచ్చగత నవరత్నసరమును జనుదోయియందు వైచి యని యర్థము. నవరత్నములను వర్ణసామ్యనిమిత్తముచేత నవగ్రహములుగా నుత్ప్రేక్షించినాఁడు. గ్రహపరమయిన యర్థమున మహోచ్చగతు లన్నందులకు సూర్యాదిగ్రహములకు మేషాదిరాసు లుచ్చస్థానములు, మేషాదిరాసులయొక్క ౧౦,౩,౨౮,౧౫,౫, ౨౭,౨౦ భాగములు పరమోచ్చభాగములు. ఉచ్చస్థానమున కేడవది నీచస్థానము. ఇందులకు 'అజ వృషభమృగాంగనాకులీరా ఝషవణిజౌ చ దివాకరాదితుంగాఃు, దశశిఖిమనుయుక్తి ధీంద్రియాంశై స్త్రినవకవింశతిభ స్తద స్తనీచఃు.' అని జ్యోతిశ్శాస్త్రము.

కిసల...నాఁ - కిసల = ('కిసాలయం కిసలయం కిసాలం కిసలం కిసమ్' ద్విరూప.) ఎఱ్ఱని చిగుళ్లయొక్కయు, కోరక = తెల్లనిపూమొగ్గలయొక్కయు, భృంగ = నల్లని తుమ్మెదల యొక్కయు, కీర=పచ్చని చిలుకలయొక్కయు, వర్ణంబునాఁ = సమూహమోయన్నట్లుగా, దో ర్వల్లిఁ=బాహువనెడు తీఁగయందు, పలువన్నెతొడవులు=రక్త శ్వేత నీల హరిద్వర్ణములు గల పద్మ రాగ మౌక్తిక హరినీల మరకత మణియములైన భూషణములు, పెట్టి, ఘన=గొప్పలయిన, కుచ = చన్నులనెడు, అంగజదుర్గ=మన్మథగిరిదుర్గములకు, కల్పిత = రచింపఁబడిన, అధరవప్ర = క్రింది కోటయొక్క, పరిధినాఁ = వలయమోయన్నట్లుగా, ఒడ్డాణము, ఇరవుకొల్పి = పట్టుకొలిపి.

అనఘజఘనఅనుషంగము = నెఱుసులేని కటిపురోభాగముయొక్క సాంగత్యమును, ఇవి=ఈ వజ్రకాంచికలు, అష్టాంగయోగకలనఁ = యమ నియమ, ఆసన, ప్రాణాయామ, ప్రత్యాహార ధ్యాన, ధారణా, సమాధు లనెడు అష్టాంగయోగముల చేతనని యర్థము. అష్టధారాయోగము చేత నని భావము. (వజ్రమున కష్టధార లుండును:—

క. రూపొదవి చులుకనై మెఱుఁగు, గేపారఁగ వాని ధార లెనిమిది యగుచుఁ
దాపొల్చు మూల లనై, చూపట్టుట వజ్రమణికి శుద్ధగుణంబుల్.)

కాంచెనన్ = పొందినవో యనునట్లుగా, వజ్రకాంచిక లిడి = వజ్రమణిమయము లైన మొలనూళ్లుపెట్టి, అంగజితరతిబిరుదాంకము - అంగజిత = మేనిచే (మేనిచక్కఁదనముచే) గెలువఁబడిన, రతి=రతీదేవియొక్క (‘అథో రతిః రతీ కామప్రియాప్రీత్యోః’ నానార్థ.) బిరుదాంకము = మకరాకారమగు బిరుదుటెక్కెము, అంఘ్రిక్ కట్టుకరణిన్ = కాలను గట్టునట్లుగా, మణిమయ మకరనూపురము = రత్నమయమై మకరాకారమైన అందెను, తొడిగి. అలం. సీసమున నాలుగును, గీతిని రెండు నుత్ప్రేక్షలు.

చ. చెలువలు బాల నిట్లు గయి కేయఁగఁ బైదలి యొర్తు రాగ మం
ఘ్రుల నలరించి చూచితిరె కొమ్మలు తమ్ము లినాంఘ్రిరాగకం
దళిఁ దగు ధాత్రి నీయరిది తమ్ము లినోజ్జ్వలమౌళి రంజనా
కలనము లంచుఁ బల్కఁ జెలి కన్నుల నించుక నించె రాగమున్. 122

అ. చెలువలు = చెలికత్తియలు, బాలన్, ఇట్లు, కయిసేయఁగన్ = శృంగారింపఁగా, పైదలి యొర్తు=వారిలో నొక చెలికత్తె, రాగము=లత్తుకరసమును, అంఘ్రులన్ = పాదములందు, అలరించి=అలంకరించి, కొమ్మలు=చెలులారా, చూచితిరే=చూచినారలే, ధాత్రిన్ = భూమియందు (‘ఉపమా తా చ ధాత్రీ స్యా ద్భూమి రామలకీ చ సా’ నానార్థ.), తమ్ములు=ప్రసిద్ధమయిన తామరలు, ఇనాంఘ్రిరాగకందళిన్ - (ఇనశబ్దము పతియందు సూర్యునియందును, ‘ఇన స్వామ్యర్క నృపే పతౌ’ అని విశ్వము.) ఇన=పతియొక్క, అంఘ్రి= పాదములయొక్క, రాగకందళిన్ =ఎఱుపు మొలక చేత, తగునని అర్థము - అనఁగా తద్రంజితములనుట - సూర్యకిరణములవలని యెఱ్ఱఁదనము మోసుచేఁ దగునని భావము. ఈ అరిది తమ్ములు = ఈ (గిరికాచరణరూపములయిన) వింతతామరలు. ఇట చరణములను నిగరణముచేసి తమ్ములని చెప్పినాఁడు. ఇన...కలనములు - ఇన = పతియొక్క, ఉజ్జ్వల = ప్రకాశమానమగుచున్న, మౌళి=కిరీటముయొక్క (మౌళి స్సంయతకేశేషు మూడాయాం మకుటే ద్వయోః’ నానార్థ.), రంజన=రంజనమందు-అనఁగా గిరీటమును ప్రకాశింపఁజేయుటయందు, ఆకలనములు=సమర్థములయినవి, అంచున్, పల్కన్ =చెప్పఁగా, చెలి=గిరిక, రాగమున్ =ఎఱుపును, ఇంచుక, నించెను. అలం. శ్లేషమూలక వ్యతిరేకము.

గిరికయడుగులు పతికిరీటమును రంజించుట సురతబంధవిశేషమందుఁగాని, ప్రణయకోప నివారణార్థముగాని పెనిమిటిచేత శిరసా వహింపఁ బడుచున్న వని తాత్పర్యము. చెలికత్తె పలికిన నర్మోక్తికి సిగ్గుతోడి కినుక నించుక కస్మిన్ఱఁజేయుట. ఇందు లళల కభేదప్రాసము. ‘రేఫమునకుఁ బైనుండు మాతృకకుఁ బెద్ద, భాయభేదాహ్వయప్రాసమై యొసంగు.’ (అప్పకవీయము)

శా. కాంతల్ శుక్తిమతీనగేంద్రభవము క్తారత్నరాజిం దదే
కాంతస్వచ్ఛశరీరయుక్తి ననుజా కల్యాణవేళార్హ్యా స
త్కాంతుల్ నించిరిగాక కానియెడ లో కన్లాఘ్యసౌభాగ్యవ
త్కాంతాలోకమణిక్ మణీశతములం గైసేయఁగా ముగ్ధలే. 123

అ. కాంతల్ = గిరికాదేవిచెలులు, శుక్తి...రాజిన్ = శుక్తిమతీనదియందును, కోలాహలుని యందును పుట్టిన ముత్తెములయొక్కయు, రత్నములయొక్కయు సమూహమందు, (శుక్తిమతీ సంభవములు ముత్యములనియుఁ, గోలాహల సంభవములు రత్నము లనియుఁ గ్రమము.) తత్ = ఆ గిరికాదేవియొక్క, ఏకాంతస్వచ్ఛ=ఒక్క రూపున నిర్మలమయిన, శరీర = మేనియొక్క,

యుక్తిక్ =యోగముచేత, అను...తాంతుల్-అనుజా=తోడఁబుట్టినదయిన గిరికయొక్క,కల్యాణ వేళా = పెండ్లిసమయమునకు, అర్హా = తగిన, సతాంతుల్ = శ్రేష్ఠమయిన కాంతులను, నించిరిగాక = నిండఁజేసిరేకాని, కానియెడక్ = అట్లు గానిచోక్- గిరికమేనికాంతులచేత ముక్తారత్న రాజిని నలంకరించుటకానిచో, లోక...మణిక్ - లోకశాఘ్య్ = లోకమువారిచేతఁ గొనియాడఁదగిన, సౌభాగ్యవత్ = సౌందర్యముగల్గిన, కాంత ఆలోక = మనోహరమయిన ప్రకాశముఁగలిగిన, మణిక్ = రత్నమును-అని యర్థము. (ఆలోకా దర్శనద్యుతీ') అగ్నికాంతాజనరత్నమని భావము, మణిశతములక్ = రత్నముల వందలచేత=రత్నసమూహముచేత ననుట, కైసేయఁగాక్ = అలంకరించుటకు, ముగ్ధలే=తెలియనివారా-కారనుట. 'అథ త్రిషు ముగ్ధ స్స్నాన్యే నవే మూఢే' నానా.

'ఋక్తిమతీ నగేంద్రభవముక్తారత్నరాజి' ముక్తారత్నరాజి ఋక్తిమతీ నగేంద్ర భవములు. గిరికయు ఋక్తిమతీనగేంద్రభవ. కావునచే గిరిక ముక్తారత్నములకు అనుజ. అనుజయైన గిరిక వివాహమున రత్నము లలంకరించుకొనవలయునుగదా కావునచే వానిని గిరిక దేహకాంతులచేత నలంకరించినారట. వానికంటె మించిన కాంతులు గల గిరిక దేహమును వానిచేత నలంకరించుట ఘటిల్లదని చమత్కారము. అనఁగా గిరికాదేవికి నలంకరించిన రత్నాభరణము లామెదేహకాంతిచేఁ బ్రకాశించుచున్నవే కాని యాభరణము లామె దేహమును ప్రకాశింపఁజేయఁ జాలకయుండె నని ఫలితార్థము.

శా. నానాభూషణరత్నజాలములలో నం బొల్చు నాత్మీయకా
యానుచ్ఛాయలచేఁ గరం బలరె మే నాపత్యసత్పుత్రి నె
మ్మేనుల్ దాల్చి శుభాధిదేవతలు సం నీ ప్రీతిం ప్రవేష్టింప ని
ర్వ్యానందంబున నందమొందు నరవిం నీ దావాసచందంబునన్. 124

అ. మేనాపత్యసత్పుత్రి=మేనక కొడుకయిన కోలాహలుని మేలికూఁతురయిన గిరిక, నానాభూషణరత్నజాలములలోనక్ = సకలాభరణములందలి రత్నసమూహములలోపల, పొల్చు = ప్రకాశించుచున్న, ఆత్మీయకాయ అనుచ్ఛాయలచేక్ = తనమేని ప్రతిబింబములచేత, కరంబు అలరెను = మిక్కిలి ప్రకాశించెను. ఏలాగుననఁగా - శుభాధిదేవతలు = హ్రీ శ్రీ భీ మొదలయిన మంగళాధిదేవతలు, నేమ్మేనుల్ దాల్చి, సంప్రీతిక్, ప్రవేష్టింపక్ =పరివేష్టించి కొలువఁగా, నిర్వ్యానందంబునక్ అందమొందు, అరవిందావాసచందంబునక్ = లక్ష్మీదేవివలె, కరం బలరె నని సంబంధము.

భూషణరత్నసమూహములందుఁ బ్రతిబింబించిన గిరికాదేహములను శుభాధిదేవతలుగాను, గిరికాదేవిని లక్ష్మీదేవిగాను జెప్పినాఁడు. అలం. ఉపమ.

క. ఐదువగాణీల శుభా, పాదనగేయములపేర నీ భారతి సతిపై
మోదమున ధవళవర్ణ, ప్రాదుర్భావంబు నెఱపెఁ నీ బలుమఱు నచటన్. 125

అ. ఐదువగాణీల = (గాణీశబ్దము గాయనశబ్దభవము.) పాటముడు ముత్తైదువలయొక్క, శుభాపాదనగేయముల పేరక్ = మంగళపుఁబాటలనెడు నెపముచేత, భారతి = సరస్వతీదేవి - అనఁగా గేయరూపభారతి యనుట. సతిపైమోదమునక్ = గిరికమీఁది సంతోషముచేత, అచటక్, పలుమఱుక్ = మాటిమాటికి, ధవళవర్ణప్రాదుర్భావంబుక్ = శుభస్వరూపప్రాదుర్భావము నని యర్థము - ధవళాక్షరీప్రాదుర్భావమునని యు. నెఱపెను. అలం. అపహ్నుతి, అతిశయోక్తి.

ధవళవర్ణము లనఁగా ధవళములను పెండ్లిపాటలరాగము లని భావము. పెండ్లిలో ధవళము పాడుట ప్రకటము. 'ధవళంబు విని చొక్కు హావణుఁ డెల్వెడు లీల హోఁ గోయిలపల్కు లాలకించి' (విజయవిలాసము)

ఆశ్వాసాంతము

శా. సంధాభార్గవ భార్గవహ్నినయన శ్రీ జ్వాలాభశౌర్యప్రభా
సంధానాదర నాదర క్తిరసిక శ్రీ శ్యామామనోవారణా
సంధారోహణ రోహణప్రతిమదో శ్రీ శ్చారుక్షమాపాలసం
బంధాపాదన పాదనమ్రహయరా శ్రీ డ్భాస్వత్సపాదాంకనా. 126

అ. సంధా=ప్రతిజ్ఞయందు, భార్గవ=పరశురామా, ('సంధాప్రతిజ్ఞా మర్యాదా'అ.)భార్గ... ప్రభా - భార్గ=భర్గ (అనఁగా శివ) సంబంధియైన, వహ్నినయన= నిప్పుకంటియొక్క, జ్వాలా = మంటలయొక్క, ఆభ=ప్రకాశమువంటి ప్రకాశముగల, శౌర్యప్రభా=ప్రతాపప్రకాశముయొక్క, సంధాన = కూర్చుటయందలి, ఆదర= ఆసక్తిగలవాఁడా, అనఁగా ప్రతాపశీలుఁడనుట. నాద... రోహణ - నాదరక్తిరసిక = గానమందలి రసికత్వముగల, శ్యామా = నడి యౌవనపుఁబడఁతుల యొక్క, మనః = మనస్సనెడు, వారణస్కంధ = ఏనుఁగుమూఁపునందలి, ఆరోహణ = ఎక్కుట గలవాఁడా-నడి యౌవనముగల జవరాండ్రమనసున కెక్కుట యేనుఁగుమూఁపు నారోహించుట వంటిది-ఉత్కృష్టులకే గజస్కంధారోహణము. శ్యామమనస్సమారోహణముచే రాజుసౌందర్యసౌభాగ్యాదులు వ్యంజితములు. నాదరక్తిరసిక = గానమందలి యాసక్తిచేత రసికములయిన, శ్యామా= ప్రేంకణపుఁ దీఁగలయొక్క, మనః = మనస్సనెడు, అవారణస్కంధ = అడ్డుపాటులేని బోదియ యందలి, ఆరోహణా = ఎక్కుటగలవాఁడా యనియు నర్థాంతరము. ప్రేంకణమునకు గానము దోహదక్రియ యని ప్రసిద్ధము. శ్యామ యనఁగా అప్రసూతాంగనయు, ప్రేంకణమును. స్కంధ మనఁగా మూఁపును, చెట్టుబోదెయు - చెట్టునడుగునుండి కొమ్మలవఱకు నుండు ప్రాఁకు. 'స్కంధః ప్రకాండే కాయే చ బాహుమూలసమూహయోశ్చ' అని అ. రోహణప్రతిమ = రత్నప్రదానమందు రోహణపర్వతమునకు సాటియైన, దోః = దక్షిణ బాహువుచేత, చారు=ఒప్పుచున్న, క్షమాపాల= రాజులతోడ, సంబంధ ఆపాదన = సంబంధముచేసినవాఁడా, పాదనమ్ర = అడుగులకు ప్రణతుఁడయిన, హయరాట్ = అశ్వపతియొక్క, భాస్వత్ = అన్వర్థభాసురమయిన, సపాద అంకనా = సపాదుఁడనెడు నామము గలవాఁడా. ఇది ముక్తపదగ్రస్తము.

క. ఖల్యాభయకర హరఖుర, హల్యాహతజన్యజాంగ శ్రీ లాంగణఫలసా
కల్యావహ బహుదిగ్జయ, కల్యాణ నిజామగుప్త శ్రీ కల్యాణహారా. 127

అ. ఖల్యా = ఖలసమూహమునకు, ('ఖలానాం ఖలినీ ఖల్యా' అ.) భయకర=భయంకరుఁడైనవాఁడా, హయ = గుఱ్ఱములయొక్క, ఖుర = గిట్టలనెడు, హల్యా = హలసమూహముచేత, (హల్యా హలానాం అ.) ఆహత=దున్నఁబడిన, జన్య=యుద్ధమనెడు, జాంగలఅంగణ ('జాంగలో జలనిర్ముక్తదేశే' వి.) జలములేని ప్రదేశమునకు, ఫలసాకల్యావహ=పంటలనిండుఁదనమునకును సంపాదకుఁడైనవాఁడాయని యర్థము. ఫలమనఁగా 'సబాణాగ్రయోఃఫలమ్' అని విశ్వము. బాణాగ్రములు వైచినాఁడని భావము. నిర్జలప్రదేశమందు సంపూర్ణ ఫలప్రాప్తి చేసినాఁడని యద్భుతార్థము. బహు దిగ్జయకల్యాణ=అనేక దిగ్జయరూపమయిన మంగళములు గలవాఁడా. నిజామగుప్తకల్యాణహారా =

నిజాముచేత రక్షింపఁబడిన కల్యాణపట్టణమును దీసికొన్నవాఁడా యని యర్థము; నిజాముచేతఁ దాఁపబడిన బంగారమును హరించినవాఁడా యనియు.

తరలము. ద్రవిళలాటకురువరాట కే దహళఖోటకుంభినీ
రమణజూటతటకిరీట కే రత్నపాటలప్రభా
కమలధూట కలితకూట కే కనకవాటసంభ్రమ
ద్భ్రమిత ఘూట బెడదకోట కే పటుకవాటపాటనా. 128

అ. ద్రవిళ, లాట, కరువరాట, దహన, ఖోట-అను దేశములయొక్క, కుంభినీరమణ = రాజులయొక్క, జూటతట = శిరసులందలి, కిరీట = కిరీటములందలి, రత్న = మణులయొక్క, పాటలప్రభా = తెలుపుగలసిన యెఱుపుచాయలనెడు, కమలధూట = తామరవనముగలవాఁడా, కలిత = పొడవులయిన, కూట = శిఖరములుగల, కనక = కనకగిరియొక్క, (ఇట "నామైకదేశే నామగ్రహణమ్" అని యున్నది గనుక కనక శబ్దముచేత కనకగిరి చెప్పఁబడెను.) వాట= ('వాటో మార్గే వృతిస్థానే' మేదిని.) మార్గమందు, సంభ్రమత్ = ధాటీవేగముచేత, భ్రమిత = భ్రమించుచున్న, ఘూట = గుఱ్ఱములుగలవాఁడా, బెడదకోట = బెడదకోట అనెడు పట్టణముయొక్క, పటు = సమర్థమయిన, కవాట = పెద్ద దర్వాజాతలుపులయొక్క, పాటన = భేదనముగలవాఁడా, - బెడదకోట తలుపులు బ్రద్దలుచేసి లోపలికిఁబోయి జయించినాఁడనుట. ఈ వృత్తమునకు న భ స న జ ర గణములు, పదునొకండవ యక్షరము యతిస్థానము.

గద్యము

ఇది శ్రీరామచంద్రచరణారవిందవందనపవననందనప్రసాదసమాసాదిత
సంస్కృతాంధ్రభాషాసామ్రాజ్యసర్వంకష చతుర్విధకవితా
నిర్వాహక సాహిత్యరసపోషణ రామరాజభూషణ
ప్రణీతంబయిన వసుచరిత్రంబను
మహాప్రబంధంబునందుఁ
బంచమాశ్వాసము

కఠి

వసుచరిత్రము

సవ్యాఖ్యానము

ష ష్ఠా శ్వా స ము

రామచరణవందన
పారీణ యపారరణక్ర గ పారీణ ధను
ర్వా రాచనవ్యదీవ్య
ద్వీరాచరితాంక గేయ గ తిరుమలరాయా. 1

అ. శ్రీరామ = రామస్వామియొక్క, చరణవందన = పాదప్రణామమునందు, పారీణ = తుదముట్టినవాఁడా, అపార = మితిలేని, రణ = యుద్ధమందు, కృపా అరీణ = దయారహిత మయిన, ('స్యన్నం రీణమ్' అ.) ధనుర్వా రాచ= విలునమ్ములు గలవాఁడా, నవ్య= నూతనమయిన, దీవ్యత్ = ప్రకాశించుచున్న, వీరాచరితాంక = శౌర్యాంకములచేత, గేయ = స్తోత్రముచేయఁ దగినవాఁడా, తిరుమలరాయా.

ఆ. అవధరింపుము శౌనకా గ ద్యఖిలసన్ము, నీంద్రులకు రామహర్ష ణి గ యిట్లువలకు
నితరదిక్పాలకాంతలు గ నిగురుఁబోఁడి, కర్హభూషావిశేషంబు గ లనిపి రపుడు.

అ. అవధరింపుము = చిత్తగింపుము, రామహర్ష ణి = సూతుఁడు, ఇతరదిక్పాలకాంతలుక్ = మున్ను చెప్పిన శచీదేవికాక తక్కిన దిక్పాలకుల భార్యలును, ఇగురుఁబోఁడికిక్ = గిరికకు, అర్హా భూషావిశేషంబులు = తగిన యలంకారవిశేషములు, అపుడు, అనిపిరి.

శా. పౌలోమీప్రభృతుల్ కుమారి నిటు సం గ భావింపఁగా మున్ను ది
క్పాలుర్ భూపు నలంకరించి శుభల గ గ్నంబుం బ్రతీక్షింపఁగా
నాలోఁ దాను దదర్హావస్థణివిశే గ షోన్మేషసన్నద్ధుఁడో
నా లోకాప్తుఁడు చేరె రాగమహిమ గ రత్నాకరప్రాంతమున్. 3

అ. పౌలోమీప్రభృతుల్ = శచిమొదలయినవారు, కుమారిక్ = గిరికను, ఇటు సంభావింపఁగాక్ = గౌరవింపఁగా, మున్ను = ఇంతకుముందుగా, దిక్పాలుర్, భూపు = రాజుక్, అలంకరించి, శుభలగ్నంబుక్, ప్రతీక్షింపఁగాక్ = ఎదురుచూచుచుండఁగా, ఆలోక్, తాను, తత్ = గిరిజావసురాజులకు, అర్హ = తగిన, సన్మణివిశేష = మేలయినమణివిశేషములయొక్క, అన్వేష = వెదకుటకు, సన్నద్ధుఁడో నాక్ = ఆయితపడ్డవాఁడో యనునట్లుగా, లోకాప్తుఁడు = సూర్యుఁడు, రాగమహిమక్ = ప్రేమాతిశయముచేత నని యర్థము. ఎఱుపునతిశయముచేత నని భావము. రత్నాకర ప్రాంతముక్ = రత్నములకు స్థానమయిన పడమటి సముద్రపు సమీపమును, చేరెను. అనఁగా సూర్యుఁ డస్తమించె ననుట. అలం. ఉత్ప్రేక్ష.

దిక్పాలురవలెఁ దానును రాజు నలంకరింప సన్నద్ధుఁడగుట 'లోకాప్తుఁ డగుటచేత. రత్నములనే సన్నాహము చేయవలయుటచే 'రత్నాకర' ప్రాంతమునకుఁ బోయినాఁడు.

మ. వసుసమ్రాడ్గిరికాకరగ్రహమహా ర్హ వ్యాలోకనానందసాం
ద్రసురేంద్రప్రమదాశ్రయంబగు నభః ర్హ ప్రాసాదదేశంబునన్
ఘుసృణాలేప మొనర్చి ధూపమిడి ముల ర్హ గ్గుల్ వెట్టిరో నాఁ గరం
బెసఁగెన్ సంజయు నిర్ణుఁదారకలు భూ ర్హ యిష్టప్రకాశంబునన్. 4

అ. వసుసమ్రాట్ = వసురాజుయొక్కయు, గిరికా = గిరికాదేవియొక్కయు, కరగ్రహమహా = పాణిగ్రహణమహోత్సవముయొక్క, వ్యాలోకన = విశేషదర్శనమందలి, ఆనందసాంద్ర = ఆనందముచేత దట్టమయిన, సురేంద్రప్రమదా = ఇంద్రునిభార్యయైన శచీదేవికి, ఆశ్రయంబు = స్థానము, అగు, నభఃప్రాసాదదేశంబునన్ = ఆకాశమనెడు మేడపట్టునందు, ఘుసృణాలేపము = కుంకుమపూఁత, ఒనర్చి, ధూపముఇడి = కృష్ణాగరుధూప మిచ్చి, ముగ్గుల్ వెట్టిరో = ముత్యాలముగ్గులు తీర్చిరో, నాక్ = అనునట్లుగా, సంజయున్ = సంధ్యారాగమును, ఇర్ణుక్ = చీఁకటియును, తారకలు = నక్షత్రములును, భూయిష్టప్రకాశంబునన్ = అతిశయప్రకాశముచేత, కరంబు, ఎసఁగెన్ = అతిశయించెను.

ఇట సంధ్యారాగమును గుంకుమపూఁతగాను, చీఁకట్లను ధూపధూమములుగాను, నక్షత్రములను ముత్యపు ముగ్గులుగాను నుత్ప్రేక్షించినాఁడు. నభమను ప్రాసాదదేశం బనుట ఔన్నత్యస్ఫూర్తికిని, సురేంద్రప్రమదకు ఆశ్రయంబగుటం బట్టియు. పెండ్లిమొదలగు వేడుకలను పడఁతులు మేడల తుదలందుండి చూచుట సహజము.

ఉ. ఒప్పుననంతసౌధమున ర్హ నుండి తదుత్సవచిత్రసంపదల్
ముప్పదిమూఁడుకోట్ల సుర ర్హ ముఖ్యుల పట్టపుదేవు లందఱుం
దప్పక చూడఁగా నిడిన ర్హ దట్టపుసోరణ గండ్లు నా దెసల్
గప్పు రుచిప్రరోహములఁ ర్హ గానఁగ నయ్యె నపారతారకల్. 5

అ. ముప్పదిమూఁడుకోట్ల సురముఖ్యుల పట్టపుదేవులు, అందఱును, ఒప్పు అనంతసౌధమున నుండి = ప్రకాశించుచున్న ఆకాశమనెడు మేడలోపలనుండి, తత్ ఉత్సవ చిత్రసంపదల్ = ఆ వివాహోత్సవముయొక్క వింత పెంపుసొంపులను, తప్పక చూడఁగాక్, ఇడిన = ఏర్పఱచిన, దట్టపుసోరణ గండ్లునాన్ = క్రిక్కిఱిసిన కిటికీలో యన్నట్లుగా, అపారతారకల్ = మితిలేనినక్షత్రములు, దెసల్ కప్పు రుచిప్రరోహములక్ = దిక్కులను గ్రమ్మచున్న కాంతిమొలకలచేత, కానఁగనయ్యెను.

ఆ వివాహోత్సవము చిత్రసంపదలు గలది. కావున దానిని జూచు పడఁతులు గొందఱనుగాని, కేవలులుగాని కారు. ముప్పదిమూఁడుకోట్ల సురముఖ్యులపట్టణపుదేవులు. కాన ఇంతమందియు జూచు సౌధము 'అనంత' మే (అంతములేని దని యర్థము. ఆకాశమని భావము.) కావలయును. ఈ యంద ఱును దప్పక చూచుటకు సోరణగండ్లు దట్టముగా నుండును. తారకము లపారము లనుటకు సరిగా సోరణగండ్లు దట్టములనుట. అందఱు స్త్రీలును తప్పకచూచుటకు నవి అపారములయి క్రిక్కిఱిసి యుండకతీరదు. సోరణగండ్లనఁగా గవాక్షములరంధ్రములు. సోరణములనుమాత్రకే

'పెద్దతామర కెంపుబిగిపట్టి యలచేత సొబగైన ముత్యాలసోరణముల' (యయాతి - ౧)

గవాక్షము లని యున్నది. అందలి రంధ్రములనే గండ్లందురు. కావునసే దీని కేకవచనమును 'మెఱుంగు కెంపుసోరణగండిచిఱుత తెమ్మెరసోఁకున' (ఉ-రా-౬) అని యున్నది. ఇది యఱువుళ్ళు పలె బహువచనాంతమయ్యు వృత్తియం దేకవచనాంత మని సీతారామాచార్యులవారు వ్రాసిరి కాని గండ్లు అనుటను ప్రత్యేకశబ్దముగా గ్రహింపమిచేనయిన పొరబాటు. గండియనఁగా రంధ్రమని ప్రత్యేకముగా అవృత్తియందును ప్రయోగము గలదుగాన యఱువుఁడువంటిదిగాదు. గవాక్ష మందలి గండ్లు పెక్కులుగావున బహువచనము సంఖ్యనుబట్టి వచ్చినదేకాని స్వరూపసిద్ధముగాదు. ఒక్కగండినుండి వచ్చుటంజేసి 'చిఱుత తెమ్మెరసోఁకున' చిఱుత యనియు, 'సోకున'ననియు స్వల్పార్థమును, ఏకవచనాంతమును ప్రయుక్తములు. దీనికి నడుమ 'పెద్దతామర కెంపుబిగిపట్టియ' 'మెఱుంగు కెంపుతా' అని కెంపుపట్టె లుండునట్లు వర్ణించుటచే నీ కిటికీలు గుండ్రముల్లై నడుమ నిలువునను, నడ్డముగను బట్టెలు గలిగియుండుననియు, వానినడిమి చిన్న చిన్న సందులే గండ్లనియుఁ దేలుచున్నది. కావునసే యిట చుక్కలకును పట్టెలకుమాఱుగా, దిన...రోహము లని కాంతిమోసులు చెప్పుట. అడ్డంబు నిడుపుగా నిగుడు కాంతిమోసులు. చుక్కలనెడు సోరణగండ్లకు పట్టెలలాగున నుండుటకు రామాయణమున కిటికీలను వర్ణించుచో 'జాలవాతాయనై ర్యుక్తం కాంచనై స్స్ఫాటికైరపి' (సుందర. నవమసర్గము) అనుటకు గోవిందరాజులు 'జాలాని తిర్యగూర్ధ్వవిన్యస్తఘనక ఘటితాని, వాతాయనాని కేవలాని రంధ్రాణి, యనియు, మహేశ్వరతీర్థులు 'జాలవాతాయనై ర్యుక్తం కుడ్యైకపరిభాగే అలంకారార్థం స్వస్తికసర్వతోభద్రాద్యాకారేణాయామవత్తయా కృతం జాలం, వాయుసంచారార్థం కృతో గవాక్షఃవాతాయనమ్' అని వ్రాసియున్నారు. దీనింబట్టి నడుమ పట్టెలుగలిగి గాలికొఱకయినది సోరణగండ్లని తెలియునది.

'తెల్లవాఱుచున్న దివియ లల్లార్చుచు, సోర్లగండ్లయందుఁ జొచ్చి సుడిసి
తిరిగి వేగుఁబోక తెమ్మర కలఁదీఁగ, కొనలవంకలొత్తు ననలఁబ్రోచు.'

(భారత - విరాటపర్వము)

ఉ. ఉన్నతవైజయంతవల కై యోపరిభాగము చేరి చేదిభూ
భృన్నగరీమహోత్సవము కై పెం పఖిలంబును నిక్కి చూచు వేఁ
గన్నులవేల్పురాణిముఖ కై కంజము పైపయిఁ దోఁచు రేఖఁ దే
గన్నియఱేని మేను తొలు కై గట్టుతుదం బొదలెం ప్రమంబునన్. 6

అ. ఉన్నత...భాగము - ఉన్నత=పొడవయిన, వైజయంతవలయ (స్యాత్రాసాదో వైజయన్తః అ.) ఇంద్రుని వట్రువమేడయొక్క, ఉపరిభాగమును, చేరి, చేదిభూభృత్ నగరీమహోత్సవము=చేదిదేశపు రాజయిన వసురాజుయొక్క పట్టణమందలి పెద్దపెండ్లి వేడుకను, అఖిలంబును=

సకలమును, నిక్కిచూచు=తలయెత్తి చూచుచున్న, వేగన్నుల వేల్పురాణి ముఖకంజము = సహస్ర నేత్రుఁడయిన యింద్రుని భార్య (శచి)యొక్క మోముదామర, పై పయిఁ తోఁచురేఖ =మీఁద మీఁదఁగనుపించుచున్నదో యన్నట్లుగా, తేగన్నియరేనిమేను=(రాత్రియనుపడఁతికినాథుఁడయిన) చంద్రుని దేహము (అనఁగా బింబము); తొలుగట్టుతుదఁ =ఉదయ పర్వతపు కొనయందు, క్రమంబునఁ, పొదలెఁ = ప్రకాశించెను.

వైజయంత మింద్రునిమేఁడ. అది యున్నతమయినది. దాని యున్నతి చెప్పుట తొలుగట్టునకు సాటికి. దాని యుపరిభాగమును జెప్పుట తొలుగట్టు తుదను బోలుటకు.అందు శచి కొంచెము మొగ మెత్తిచూచినట్లు, కొంచెము చంద్రబింబము కనఁబడినది. పట్టణ మహోత్సవము పెంపునంతయుఁ జూడఁగోరినదిగాన పైపయి నిక్కిఁగా మొగము కొంచెము కొంచెముగా పైకితోఁచి యంతయు పొడగట్టినట్లు, చంద్రబింబమును క్రమముగాఁ బొదలెను. అనఁగా కొంచెముకొంచెముగా అంతయుఁ గనుపట్టి ప్రకాశించెను. ఇట చంద్రబింబము కొంచెముకొంచెముగా క్రమంబునఁ బైకివచ్చి యంతయుఁ గనఁబడుట శచి పైపయి నిక్కినిక్కి చూడఁగా కొంచెకొంచెముగా నామెమొగ మంతయుఁ గనఁబడినట్లుగా నుత్ప్రేక్ష. కనుక ఆమెమొగము పైపయిఁదోఁచురేఖ చంద్రబింబము క్రమంబునఁ బొదలుట.

చ. సరసిరుహారి యప్పు డిలఁ గ జందనసేకము దిక్తటంబులం
బరమసుధానులేపము న గ భంబునఁ బాండువితానలక్ష్మియుఁ
నిరుపమకాముదీరుచుల గ నించుచు సారె నలంకరించె నా
సురకులసార్వభౌమహిత గ శోభనవేళ నజాండగోళమున్. 7

అ. సరసిరుహారి=చంద్రుఁడు, అప్పుడు, ఇలన్ =భూమియందు, చందనసేకము = తెల్లని శ్రీ చందనపు నీటఁ దడుపుటయు, దిక్తటంబులన్ = దిక్కులపట్లయందు, పరమసుధా +అనులేపము = మిక్కిలి మేలయిన సున్నపు పూఁతను, నభంబునన్ =ఆకాశమందు, పాండువితాన లక్ష్మియుఁ= తెల్లని మేలుకట్టు (చాందినీ) యొక్కశోభను, నిరుపమకాముదీరుచులన్ =సాటిలేనివెన్నెలయొక్క శుభ్రకాంతులచేత, నించుచున్ =నిండించుచు, అజాండగోళమున్ =కోలవట్టుపగా నుండు బ్రహ్మాండమును, ఆ సురకులసార్వభౌమహితశోభనవేళన్ =దేవతాసమూహమునకు చక్రవర్తియైన యింద్రుని చెలికాఁడయిన వసురాజుయొక్క శుభ వివాహ సమయమందు, అలంకరించెను = శృంగారించెను.

నేలను చందనపు కలయంపి చల్లుటయు, చుట్టును గోడలకు సున్నపుపూఁత పూయుటయు, పయిన మేలుకట్లు కట్టుటయు శుభకార్యములకు నాప్తులు సింగారించు పనులు. చంద్రుఁడు వసురాజు పెండ్లికి బ్రహ్మాండగృహమును సింగారించెను. ఏలనఁగా నతఁడు సురకులసార్వభౌమహితుఁడు గదా. ముల్లోకములరాజు. నాప్తుఁడు గాన యాతనికి మాఱుగా బ్రహ్మాండము నలంకరించె ననుట. ఆ వివాహ సమయమున భూమ్యాకాశములందును దిక్కులందును దెల్లని వెన్నెలలు గాయుచు, ప్రకాశించుచుండె నని తాత్పర్యము. అలం. ఉత్ప్రేక్ష.

చ. అతినికటంబు లగ్నమని గ యాంగిరసుం డపు డెచ్చరింప వై
వతవిభుఁ డాదరోక్తిఁ బిలు గ వఁ నలువంకలఁ బుణ్యభామినీ
కృతశుభగేయముల్ మగధ గ కీర్తనవైభవముల్ సెలంగఁగా
సితకరి నెక్కి యొప్పెఁ బతి గ శీతనగోజ్జ్వలశంకరాకృతిన్. 8

అ. ఆంగిరసుఁడు=('జీవ ఆంగిరసో వాచస్పతి శ్చిత్రశిఖండిజఃʼ) బృహస్పతి, లగ్నము, అతినికటంబు=మిక్కిలి సమీపించినది, అని, ఎచ్చరింపక, ద్వైపతవిభుఁడు=ఇంద్రుఁడు, ఆదరోక్తిక=గారవంపుమాటలచేత, పిలువక, నలువంకలక=నాలుగుదిక్కులను, పుణ్యభామినీ కృత శుభగేయములు=పుణ్యస్త్రీలచేతఁ జేయఁబడుచున్న పెండ్లిపాటలును, మగధకీర్తన వైభవములు = మాగధులు చేయునట్టి గానముతోఁగూడిన కైవారములయొక్క విభవములును, చెలంగఁగాక, పతిక=రాజు, సితకరిక=వెల్లయేనుఁగును-ఐరావతమును, ఎక్కి, శీతనగ ఉజ్జ్వలశంకర ఆకృతిక=హిమవంతము మీఁద ప్రకాశించు శివునివలె ఒప్పెను. అలం. ఉపమ.

వ. ఇవ్విధంబున నవ్వసుంధరాధురంధరుండు పురందరసింధురస్కంధాధిరూఢుండై పాండురద్వీపరాజోపరిక్రీడనోల్లాసి యగు సింధుజావిలాసియో యన ననంతమణి మాలికామహితమహాభోగాతపత్రసహస్రంబుల నడుమ విలసిల్లుచు నతితుముల ధమామికా తమ్మట భేరికా పటహ తుత్తుంభికాది వాదిత్రగంభీరఘోష సంరంభంబు కుంభినీకబళనారంభజృంజమాణజంభారిపురమురవరవంబుపై అవ అవంబోలె హాటకగిరికూటకటకవాటికాపాటనాటోపంబు వాటింప నిబిడతర విద్యోతమానసూతనకేతనప్రకాండదండాఘాతకాతరత్వంబున ధరాతలంబులకు దిగిన జ్యోతిర్జాతంబుకరణి గణనాతీతగంధతైలదీపితకరదీపికానికాయంబులు వెలుంగ సమగ్రతరసాంద్రమాణికధూపధూమంబుల జాడలను జడిగొన్న గొడుగుల నీడలను గెరలి తెరలెత్తు నిరులం దెరలింప ననేకరూపంబులం దీపించు తమోరిపుత్రయం బనం జిత్రయంత్రకారసంధానితలీలాగ్నియంత్ర చంద్రసూర్యజ్యోతుల మరీచిఘట్టంబులు దట్టంబులై నెట్టనం బట్టపగలు గావింప నాత్మీయసామ్రాజ్యలక్ష్మీసకాశంబున ననిందితస్థైర్యవిద్యాపరిచయంబు పచరింప నవతరించిన క్రొమ్మించుఁ దీవియగుంపు నింపు వెలయం గలయవెదకి కొన వచ్చిన తదీయవిరహపాండురంబగు నంబుదంబు డంబు విడంబించుచుఁ గంబుకంఠీకదంబంబు పయిం బట్టిన యుల్లాభంబు పశ్యల్లోచనవల్లభంబై మెఱయఁ బాకశాసను శాసనంబునం బరిణయోచితదివ్యవస్తుసంభారసంభావనం బునకునై విశ్వంభరావలయంబుఁ జెందిన మందారవల్లికల యందంబునంగొంద ఱిందువదనలు చిత్రజాంబూనదాంబరఫలకుసుమాది మంగళద్రవ్యంబులు పూని కుఱంగట నడువ జగత్త్రయజేగీయమానధైర్యాసమానవసుమానవనాథ చిత్తంబు శైలజాయత్తంబుగా సమకట్టి గాసిఁబెట్టిన జగజ్జెట్టి నెఱజో దన బిరుదు వక్కాణించి చెఱకువిలుకాని కోదండదండంబులఁ బూదండలు గట్టి యగ్గించు తదీయవిజయేందిరల చందంబున మఱికొంద ఱిందీవరాక్షులు పుష్పమాలికాలంకృతపుంజ్రడేక్షుకాండంబులు బూని పురోభాగంబున నడతేరఁ గందర్పకోటిసౌందర్యశాలియగు నితని కామనీయకంబు భవదీయలోకాలోకనీయకుమారబృందంబునందు నెందేనియుం గంటిరే యనిదివిజభుజగరాజరాజీవ

గంధులకుం దెలుపుపొలుపున లాస్యప్రవీణకమలాస్య లభినయముఖంబుగాఁ
గరకిసలయంబులు సాఁచి మెలపుచూప వై వాహికముహూర్తసారప్రతీక్షాపర
మహర్షులు పరమహర్షులై పర్వానుపర్వసుపర్వపాతితపారిజాతపరాగపాళికా
దుర్లక్ష్యంబగు నంతరిక్షంబువలన సమక్షంబునకు నాకర్షించిన దాక్షాయణీ
చక్రంబుకైవడి నవక్రచక్రడోలాయంత్రంబులం దిరుగు మెఱుంగుఁబోండ్లా
తండంబు శోణభ్రమన్మదనబాణభ్రమం బొనరింప నెడనెడం బన్నిన యపరంజి
కురుంజులపై రంజిల్లుచు మృదంగదింధిమిధ్వానంబులకు నాడు యంత్రపాంచా
లికాసముదయంబు విమలమణివిమానమండలంబుననుండి గొండ్లి బరిభవించు
తెఱగంటి తెఱనల తెఱంగు నంగీకరింప, వర్ణనీయవారవరవర్ణినీవారవారణ దుర్ల
భయానవైభవంబు వాసవావాసవామలోచనావర్గంబులకు వసుధాపదన్యాస
వైధుర్యంబు సంపాదింపఁ బల్యంకికాదివాహనంబులు డిగ్గి పాదచారంబుల
నడచు పట్టాభిషిక్తుల పద్మరాగకిరీటపాటలప్రభాపటలంబులు పవనసఖశిఖా
మఖంబులకు మలినసరణి సవరింప సమస్తజనసముచితమార్గమర్యాదానుశాసన
సముద్దండదండధరసంభ్రమంబులు సమవర్తికి సమధికశ్యామిక సమకూర్పఁ
బ్రబలతమస్సాహరదురహంకారవీరభటకృపాణికాచాకచక్యంబులు రాత్రించర
కరాళకరవాలకాళిమంబులు మూలకుం జొనుప బహులసితదంతిధారాటకోటీ
సమాటీకనిర్వేలసర్వతోముఖవాహినీశ్వరసంసేవ్యమాన రసాధినాథసన్నాహం
బులు వారిధిస్వామికి వదలని జడస్థితి యొసంగఁ బరిమళితఘనసారగంధసార
పరిమిళితకస్తూరికాసారంబుల వసంతమాడు సామంతబాంధవావళి గంధవహాన
కపారతారళ్యంబు వెనుప గంభీరబిరుదగాథాపఠనపరాయణపాఠకపరంపరలకు
నెడనెడ హితపురోహితామాత్యజనం బొసంగు నసంఖ్యాతధనసంఘాతంబుల
ధనదున కమందమందాక్షిభావంబు సంఘటింపఁ బ్రచండతరనటనప్రకాండ
తాండవపాండిత్యంబులు ప్రాచీననటుని నెమ్మేనఁ బాండిమంబు నిండింప ని ట్లాశా
పతులకు నాశాసనీయంబును నహీవల్లభులకు నతిదుర్లభంబును సిద్ధుల కనను
భూతసిద్ధంబును సాధ్యుల కసాధ్యంబును జారణులకు నవిచారణీయంబును
యక్షులకు ననక్షీలక్షితంబును నైన యనన్యసామాన్యమహావిభవంబునం
గోలాహలపురంబుఁ జేరంజను సమయంబున. 9

అ. అవ్వసుంధరాధురంధరుఁడు= భూమిభారమును వహించినవాఁడు-వసురాజు, పురందర ...రూఢుఁడు=ఇంద్రుని ఏనుఁగు(ఐరావతము)యొక్క మూఁపుమీఁద ఎక్కినవాఁడు, ఐ,పాండుర ద్వీపరాజ = మేటిదీవియైన శ్వేతద్వీపముయొక్క, ఉపరి = ఊర్ధ్వభాగమందలి, క్రీడన = విహరించుటయందు, ఉల్లాసి=ఉల్లాసము గలవాఁడు, అగు, అయిన, సింధుజావిలాసియో అనఁ=లక్ష్మీకాంతుఁడో యన్నట్లు-ఐరావతారూఢుఁ డయిన వసురాజు శ్వేతద్వీపవాసియైన లక్ష్మీకాంతుఁడో యన్నట్లుండె ననుట. వసుంధరాధురంధరుఁడనుట వసురాజేకాక విష్ణుండు నగును. సింధుజావిలాసి

యనుట విష్ణువేకాక వసురాజు నగును. వసుంధరాధురంధరుఁడు సింధుజావిలాసియగుట సిద్ధమే కదాయని సారస్యము. సింధుజయగు లక్ష్మికి విలాసము నెఱపుటకై శ్వేతద్వీపమున వసించు విష్ణువుం బోలె సింధుజయగు గిరికకు వివాహవిలాసమునకై ఐరావతము నధిరోహించినాఁడనియు భావము ధ్వనించుచున్నది. సింధుజావిలాసిత్వముపలని విశేషమును జెప్పుచున్నాఁడు:— అనంత...నడుమ విలసిల్లుచుఁ -అనంత=లెక్కలేని, మణిమాలికా=రత్నమాలికలచేత, మహిత=ఒప్పుచున్న, మహా + ఆభోగ = నిండు విఱివిగల, ఆతపత్ర = తెల్లగొడుగులయొక్క, సహస్రంబు= సమూహమునయొక్క నడుమ విలసిల్లుచు నని రాజపరముగా - అనంత= శేషునియొక్క, మణిమాలికా=రత్నశ్రేణులచేత, మహిత = ఒప్పుచున్న, మహాభోగ ఆతపత్ర=తెల్లగొడుగులవంటి పెద్దపడగలయొక్క, సహస్రంబు నడుమ విలసిల్లుచునని విష్ణుపరముగాను నర్థము. పెండ్లికొడుకు ఊరేఁగునపుడు వేలకొలఁది గొడుగులు పట్టుట ప్రకటము. 'ఇట్లు శృంగారంబు సేసిన యమ్మద్దియకు ముక్తాఫలప్రాలంబమాలికలతోడి గొడుగులు వట్టించి యత్యాదరంబు...ధారాధరనికరమనోహర యగు పర్జన్యలక్ష్మియుంబోలె.' (విరాటపర్వ. ౫ ఆ. ౩౫). ఆదిశేషునకు వేయిపడగలనియు నతండు తెలుపుగాన నవియుఁ దెల్లగా నుండుననియుఁ దెలియునది.

అతి...సంరంభంబు - అతితుముల= మిక్కిలి దొమ్మియగుచున్న, ఢమామికా=డమాయులు, తమ్మట=తప్పెటలు, ('రాజకన్యావివాహే తు కేవలం తమ్మటధ్వనిః' అని చాటువు.) భేరికా = పెద్దనగారాలు, పటహ=తప్పెట, తుత్తుంభికా = ఇది యొక వాద్యవిశేషము, అనునివి, ఆది = మొదలుగాఁ గల, వాదిత్ర=('చతుర్విధ మిదం వాద్యం వాదిత్రాతోద్యనామకమ్' అ.) నాలుగు విధములయిన వాద్యముల, గంభీర = మంద్రమైన, ఘోష = ధ్వనియొక్క, సంరంభంబు=విజృంభణము, కుంభినీకబళన...రవంబుపైఁ - కుంభినీకబళన = భూమిని క్రమ్మివేయుటయొక్క, ఆరంభ=ప్రయత్నమందు, జృంభమాణ=విజృంభించుచున్న, జంభారిపుర = ఇంద్రుని పట్టణమందలి, మురవ=మద్దెలలయొక్క, రవంబుపైఁ=ధ్వనిమీఁది, అవఱవంబోలె=కొఱకొఱ చేతవలె-అసూయ చేతంబోలె ననుట. హాటక...నాటోపంబులు - హాటకగిరి = మేరుపర్వతమునయొక్క, కూట = కొమ్మలయొక్కయు, కటక = చఱులయొక్కయు, వాటికా = పరుసయొక్క, పాటన=చీల్చుట యందలి, ఆటోపంబుఁ = విజృంభణమును, పాటింపఁ = కనఁబఱుపఁగా, అనఁగా-వివాహసమయ మున స్వర్గమందు మద్దెలధ్వనియు, భూమియందు వాద్యధ్వనియుఁ జెలంగుచుండఁగా స్వర్గవాద్య ధ్వని కుంభినీకబళనసంరంభమును జూపఁగానే వానిమీఁది యీసుచేతంబోలె భూమియందలి వాద్యధ్వనులు దేవతాస్థానమయిన మేరుపర్వతమునయొక్క కూటకటకవాటికల నుత్పాటించెననుట. స్వర్గమందలి మద్దెలధ్వని భూమియంతయుఁ బర్వునట్లు చెలంగెననియు, భూమియందలి వాద్య ధ్వనులు నింగిక్రమ్మి చెలంగెననియుఁ దాత్పర్యము. మేరుశిఖరములు స్వర్గలోకమున నుండుటచే వానిని నుత్పాటించెననఁగా స్వర్గలోకమునిండఁ జెలంగె ననియు, మేరువు కటకముల నుత్పాటించె ననఁగా భూమినిండఁ జెలంగెననియు నూహించునది. భూమ్యాకాశనిబిడవ్యాప్తికే మేరువు కటక ములను కూటములను గవిగ్రహించినాఁడు.

నిబిడ...వెలుంగఁ - నిబిడతర=మిక్కిలి దట్టమగునట్లుగా, విద్యోతమాన = ప్రకాశించు చున్న, నూతన = క్రొత్తవయిన, కేతనప్రకాండ = శ్రేష్ఠములయిన పెక్కులయొక్క, దండ= కట్టలయొక్క, ఆఘాత = దెబ్బలవలని, కాతరత్వంబునఁ = భయముచే, ధరాతలంబునకుఁ = భూప్రదేశమునకు, దిగిన, జ్యోతిర్జాతంబుకరణిఁ =నక్షత్రసమూహమోయన్నట్లుగా, గణన + అతీత=

లెక్కమీఱిన, గంధతైలదీపిత = వాసనచమురుచేత వెలిఁగింపఁబడిన, కరదీపికా = చేదివ్వెల - దివ్వటిల, నికాయంబులు=సమూహములు, వెలుంగన్. జెండాలు ఆకాశమునంటునంత పొడువు లగుటచే గాలికల్లలాడు వాని దండముల దెబ్బలకు జ్యోతులు భయపడి దిగుట. దివిటీలు లెక్క లేనివియు జ్యోతులవలెఁ బ్రకాశించునవియుఁ గనుక లెక్కలేని జ్యోతులో యని యుత్ప్రేక్ష. మిక్కిలి పొడువుగా జెండాలెత్తిరనియు, వేలకొలఁది దివ్వటీలు జ్యోతులవలె ప్రకాశించుచుండెనియు తాత్పర్యము.

సమగ్రతర...పగలు గావింపన్ - సమగ్రతర = సంపూర్ణములయిన, సాంద్రాణికధూప = సాంద్రాణిధూపములయొక్క, ధూమంబుల=పొగలయొక్క, జాడలను=మార్గముల చేతను, జడిగొన్న గొడుగులనీడలను=ముసురుకొన్న గొడుగులనీడల చేతను, కెరలి=విజృంభించి, తెరలెత్తు = తెరలు గట్టుచున్న, ఇరులన్ = చీఁకటిని, తెరలింపన్ = పోఁగొట్టెడుకొఱకు, అనేకరూపంబులన్ = పెక్కురూపుల చేత, దీపించు = ప్రకాశించునట్టి, తమోరిపుత్రయంబు అనన్ =(చంద్రాగ్న్యర్కాస్తమోనుదః) చంద్రసూర్యాగ్నులు మువ్వురోయనునట్లుగా, చిత్రయంత్రకార=బాణాకారీల చేత, సంధానిత=సంఘటింపఁబడిన, లీలాగ్నియంత్ర=వేడుకకొఱకయిన కొమ్మ్ నల్లాలు మొదలయినవాని యొక్కయు, చంద్రసూర్యజ్యోతుల=చంద్రజ్యోతులయొక్కయు సూర్యజ్యోతులయొక్కయు, మరీచిఘట్టంబులు=కాంతులసమూహములు, దట్టంబులై, నెట్టనన్ =శీఘ్రముగా, పట్టపగలుగావింపన్, ఆత్మీయ...మెఱయన్ - ఆత్మీయ = తనయొక్క, సామ్రాజ్యలక్ష్మి = అచంచలయైన రాజ్యలక్ష్మి యొక్క, సకాశంబునన్ = సన్నిధానంబునందు, అనింది = నిందింపఁబడని, స్థైర్యవిద్యా = నిలు కడ (చలించి పోకుంట) అను విద్యయొక్క, పరిచయంబు=అభ్యాసమును, పచరింపన్ = చేయు టకై, అవతరించిన=క్రిందికిదిగివచ్చిన, క్రొమ్మించుఁ దీవియగుంపు=మెఱుఁగు తీఁగలసమూహమును, ఇంపువెలయన్, కలయన్ =అంతటను, వెదకికొనవచ్చిన=వెదకుటకై వచ్చినదియు, తదీయ = ఆ మెఱుఁగుఁ దీఁగలయొక్క, విరహ=వియోగము చేత, పాండురంబగు=పాలి తెల్లపడినదియు నగు, అంబుదంబు = మేఘమునొక్క, డంబున్ =వైఖరిని, విడంబించుచున్ = అనుకరించుచు, కంబు కంఠీకదంబంబుపయింబట్టిన=స్త్రీజనసమూహము మీఁదుగాఁ బట్టినట్టి, ఉల్లాభంబు= వెలిపట్టు మేలు కట్టు - ఉల్లెడ, పశ్యత్ = చూచుచున్నవారికి, లోచనవల్లభంబై = కన్నులపండువై, మెఱయన్. ఇట మెఱుపుతీఁగలకును - స్త్రీలకును, తెలిమేలుకట్టునకును-తెల్లనిమేఘమునకు ఉపమానోపమేయ భావము. లక్ష్మి సాధారణముగా చంచల. ఇతని రాజ్యలక్ష్మియో అచంచలయైనది. మెఱుపుఁదీఁగలు స్వభావచంచలములుగాన రాజు రాజ్యలక్ష్మికడ అచాంచల్యమును గఱచుటకై క్రిందికి దిగివచ్చినట్లు మెఱుంగుఁబోండ్లు. ఆ మెఱుఁగుఁదీఁగలవలని విరహమువలన వెలుకఁబాటి వెదకికొనివచ్చిన మేఘము వలె తెల్లని యుల్లెడ. ఉల్లెడకు మేఘసామ్యముచే మిక్కిలి యొత్తును, బఱపును వ్యంజితములగు చున్నవి. స్త్రీల నందఱను ఉల్లెడ గప్పియుండుటచే 'కలయన్' అనుట.

పాకశాసను...నడువన్ - పాకశాసనుశాసనంబునన్ = ఇంద్రుని యాజ్ఞచేత, పరిణయ + ఉచిత=పెండ్లికిఁదగిన, దివ్యవస్తు=దేవతాసంబంధములయిన వస్తువులయొక్క, సంభార=సమకట్టుట యొక్క, సంభావనంబునకై = ఒనగూడుటకై - సమకట్టుకొఱకనుట. విశ్వంభరావలయంబున్ = భూమండలమును. చెందిన, అనఁగా భూమికి వచ్చిన, మందారవల్లికలయందంబునన్ = మందార మనెడు దేవవృక్షముయొక్క తీఁగలోయన్నట్లు, కొందఱు, ఇందువదనలు, చిత్ర=చిత్రవర్ణముగల - లేక, వింతవింతలగు, జాంబూనద=బంగారుమయములయిన, అంబర=వస్త్రములును, ఫల=పండ్లును,

కుసుమ=పువ్వులును, ఆది=మొదలుగాఁగల, మంగళద్రవ్యంబులు=శోభన పదార్థములు, వూని=పట్టుకొని, కుఱుంగటక్=ముంగల, నడువఁగా, వస్త్రి ఫల పుష్పాదులగల కొందఱ స్త్రీలను, వస్త్రిఫల పుష్పాది కామితవస్తువులను నొసంగు కల్పలతికలుగా నుత్ప్రేక్షించినాఁడు. కల్పలతికలతో ఒల్లియ మేనులంబట్టియు, వస్త్రిపుష్పాదులంబట్టియు సామ్యము. కల్పవృక్షము—

వాస శ్చిత్రం మధు నయనయో ర్విభ్రమా దేశదక్షం
ప్రాయ స్సాత్మే సకల మబలామండనం కల్పవృక్షః. (మేఘదూత)

జగత్త్రియ...నడతేరక్ - జగత్త్రియ=మూఁడులోకములవారిచేతను, జేగీయమాన = కొనియాడఁబడుచున్న, ధైర్య=ధీరత్వమందును, అసమాన=సాటిలేని, వసుమానవనాథ = వసురాజు యొక్క, చిత్తంబుక్=మనస్సును, శైలజాయత్తంబుగాక్=గిరికకులోనైనదిగా, సమకట్టి=ఏర్పఱచి, గాసిఁబెట్టిన=శ్రమపఱిచిన, జగజెట్టి నెఱజోదుఅనక్=శ్రేష్ఠుఁడయిన బలియుఁడు, నిండుయోధుఁడు అని, బిరుదు వక్కాణించి=బిరుదావళిచెప్పి, చెఱకువిలుకాని=చెఱకువిల్లుగాఁగల మన్మథునియొక్క, కోదండదండంబులక్ = వింటికఱ్ఱలయందు, పూదండలుగట్టి, అగ్గించు = పొగడుచున్న, తదీయ విజయ+ఇందిరల చందంబునక్=ఆ మన్మథునియొక్క విజయలక్ష్మ్మలో యనునట్లుగా, మఱికొందఱు ఇందీవరాక్షులు, పుష్పమాలికాలంకృతపుండ్రేక్షుకాండంబులు = పువ్వుదండలచేత నలంకరింపఁబడిన చెఱకుగడలు, వూని=పట్టుకొని పురోభాగంబునక్ = ముందఱ, నడతేరక్ = నడువఁగా. కొండకంటె ధైర్యముగలవాఁడు వసురాజు. అట్టివానిని ధైర్యమున కొండకుఁబుట్టిన దానిచేతనే పోఁగొట్టినవాఁడు మరుఁడు. ముల్లోకములను బేరువడ్డ ధీరు నిట్లు జయించినవాఁడుగాన మరుఁడు జగజెట్టి నెఱజోదు, మేటిజెట్టి, పూర్ణయోధుఁడు. అంతటి జెట్టియు అంతటియోధయు జగంబునఁ గలుగఁడు. ఒక శూరాగ్రణిని బొగడుట వాని యాయుధములకుఁ బూదండలు చుట్టి వాని నగ్గించుట లోకప్రసిద్ధము. ఇట మన్మథునికి వాని జయలక్ష్మ్మలే యగ్గించువారు. లక్ష్మ్మలని బహుత్వము కొందఱు స్త్రీల బహుత్వమునుబట్టి. వివాహమునందు స్త్రీలు చెఱకుగడలకుఁ బువ్వులుచుట్టి కొనిపోవుట గలదు.

కందర్పకోటి...మెలుపుమాపక్ - కందర్పకోటి సౌందర్యశాలి = కోటిమన్మథులయొక్క చక్కఁదనముచేత ఒప్పుచున్న, ఇతని = ఈ వసురాజుయొక్క, కామనీయకంబు = చక్కఁదనము, భవదీయలోక=మీ మీలోకములందు, ఆలోకనీయ=చూడఁదగియున్న, కుమారబృందంబునందుక్ = వయసుకాండ్ర సమూహమునందు, ఎండేనియుం గంటిరే యని= ఎక్కడనైనను జూచితిరా యని, దివిజ భుజగరాజ రాజీవగంధులకుక్ తెలుపు పొలుపునక్=దేవతాశ్రేష్ఠులయొక్కయు సర్పశ్రేష్ఠులయొక్కయు స్త్రీలకుఁ దెలియఁజేయుచున్నారో యన్నట్లుగా, లాస్యప్రవీణ కమలాస్యలు = నాట్యమందు నిపుణలయిన స్త్రీలు - అనఁగా వేశ్యాంగనలు. అభినయముఖంబుగాక్ = అభినయపూర్వకముగా, కరకిసలయంబులు సాఁచి=చిగురుటాకులవంటి చేతులుచాపి, మెలపుచూపక్ =మెలఁకువను - జాడను - గనఁబఱుపఁగా, భోగమువారు నాట్యముసేయునపుడు హస్తములను అభినయమున మోఁదికిని గ్రిందికిని జూపుట గలదు. దానినే దేవతాస్త్రీలను పాతాళవాసి సర్పస్త్రీలను అట్లడుగుటగా నుత్ప్రేక్షించినాఁడు. అనఁగా క్రింది మోఁది లోకములందు వసురాజువంటి చక్కనివాఁడు లేఁడనుట.

వైవాహిక...బొనరింపక్ - వైవాహిక = వివాహసంబంధమైన, ముహూర్త = లగ్నముయొక్క, సార = పుష్కరాంశముయొక్క, (పుష్కరాంశములనఁగా—

'ఏకవింశో మనుశ్చైవ జలాశీమునయస్తథా,
మేషాదిమీనపర్యన్తరాశీనాం పుష్కరాంశకాః'

మేష అం, వృషభ గర, మిథున అర, కటక ఒ, సింహ అం, కన్య గర, తులా అర, వృశ్చిక ఒ, ధనుస్సు అం, మకర గర, కుంభ అర, మీన ఒ - ఈ రాసులయం దీ భాగములు పుష్కరాంశములు.)

ప్రతీక్షాపర = కనిపెట్టుటయం :దాసక్తులైన, మహర్షులు, పరమహర్షులై = పరమానంద యుక్తులై, పర్వానుపర్వ = చట్టమగునట్లుగా, సుపర్వ=దేవతలచేత, పాతిత = గుప్పఁబడుచున్న, పారిజాతపరాగపాళికా=పారిజాతవృక్షముల పుప్పొడుల పరంపరలచేత, దుర్లక్ష్యంబు=కనఁబడనిది, అగు, అంతరిక్షంబువలనన్ =ఆకాశమువలన, సమక్షంబునకున్ =తనయెదిటికి, ఆకర్షించిన=రప్పించి నట్టి, దాక్షాయణీచక్రంబు కైవడిన్ =('దాక్షాయణ్యోశ్విన్యాదితారా' అ.) నక్షత్రమండలియో యన్నట్లుగా, అవక్ర = వంకరలేని - తిన్నైన, చక్రడోలాయంత్రంబులన్ = చక్రాకారముగలి గిన తొట్ల నమర్చిన యంత్రవిశేషములందు, తిరుగు, మెయ్యఁగుఁబోండ్ల తండంబు = స్త్రీసమూ హము, శాణ = చికిలిసానమీఁద, భ్రమత్ = తిరుగుచున్న, మదనబాణ = మన్మథబాణములో యనునట్టి, భ్రమంబు ఒనరింపన్ = భ్రాంతిని గలిగింపఁగా, ఇట నిలువుగా నున్న చక్రమువలె ఈ డోలాయంత్ర ముండును. ఆ యంత్రము తుదపాడుగునను తొట్లుండును. దానియందు స్త్రీలు గూర్చుండఁగా ఆ యంత్రములు ద్రిప్పినపుడు ఆ తొట్లలోనివారు క్రిందికిని మీఁదికిని గుండ్రముగా చుట్టుచుందురు. మహర్షులు లగ్నమునకు పుష్కరాంశమును గనిపెట్టుటయందే కన్ను గలిగి యుండియు దేవతలు దట్టముగాఁ గురియు పుప్పొడులచే నాకాశము గ్రమ్మఁబడినది గాన ఆ రాశి నక్షత్రములను కనుఁగొనఁజాలక వానినెల్లం దమ యెదిటికి రప్పించినట్లు ఆ చక్రడోలాయంత్ర మందలి స్త్రీలు చూపట్టి రనుట. అట్లు ఆ స్త్రీలు చక్రయంత్రముపై చుట్టివచ్చుట మన్మథబాణములు పదనుపెట్టునపుడు చికిలిసానమీఁద చుట్టివచ్చున ట్లుండె ననియు నుత్ప్రేక్ష.

ఎడనెడం...అంగీకరింపన్ - ఎడనెడన్ = అంతటంతట, పన్నిన = అమర్చిన, అపరంజి కురుంజులపైన్ = మేలిబంగారు మంచెలమీఁద, రంజిల్లుచున్, మృదంగధింధిమధ్వానంబులకున్ = ధింధిమ్మను ధ్రోయు మద్దెలధ్వనులకు, ఆడు = తమంతటఁ దామే నాట్యమాడుచున్న, యంత్ర పాంచాలికాసముదయంబు = కీలుబొమ్మల సమూహము, విమలమణి విమాన మండలంబుననుండి = నిర్మలమయిన రత్నములుగూర్చిన విమాన సమూహమునందుండి, గొండ్లి=నాట్యమును, పరిభవించు= చేయుచున్న, తెఱగంటి తెఱవల తెఱంగున్ = దేవతా స్త్రీల విధమును, అంగీకరింపన్ = కయి కొనఁగా, ఇక్కడఁ గీలుబొమ్మలును తెఱగన్నులుగలవి గనుక నుపమానభూతలగు దేవతా స్త్రీలను తెఱగంటితెఱవలని సాభిప్రాయముగాఁ జెప్పినాఁడు. కురుంజులనఁగా మిక్కిలి పొడువుగాఁ గట్టం బడి కీలుబొమ్మలు మొదలయినవానిచే నలంకృతములైయుండు మంచెలు. ఇందు మద్దెలగాండ్రు మొదలయినవా రుండి వాద్యములు వాయించుట గలదు. ఇప్పటికిని తురుష్కులు మొదలయినవారి పెండ్లియందు చిన్నమంచెలు గట్టి యందు వాద్యములు వాయించుట గలదు. మంచెలు మిక్కిలి పొడువులగుటచేతను, అపరంజిమయములగుటచేతను, విమానములతోడిసాటి. మద్దెలల చప్పు ళ్లకు కీలుబొమ్మలుగాన తమంతటనే యాడుట. తెఱగన్నులంబట్టియు,చక్కందనపు పెంపుఁబట్టియు దేవతాస్త్రీసామ్యము.

వర్ణనీయ...సంపాదింపక - వర్ణనీయ = కొనియాడఁదగిన, వారవరవర్ణినీవార = వేశ్యా స్త్రీసమూహముయొక్క, వారణదుర్లభ = ఏనుఁగులకును లభింపని, యానవైభవంబు = నడకయొక్క విభవము, వాసవ ఆవాస = ఇంద్రునకు ఆవాసమయిన - స్వర్గసంబంధములయిన, వామలోచనా = స్త్రీలయొక్క, వర్గంబులకున్ =సమూహములకు, వసుధా=భూమియందలి, పదన్యాస=అడుగు పెట్టుటయొక్క, వైధుర్యంబు = శూన్యత్వమును - లేమిని, సంపాదింపక - అనఁగా ఆ వారకాంతలయొక్క నడకసొబగు తమకు లేనందున సిగ్గుపడి దేవతాస్త్రీలు భూమియందు నడచుట మానినారని తాత్పర్యము. దేవతలు భూమిని స్పృశింపకుండుట ప్రకటము.

ఇది మొదముగా దిక్పాలురయిన అగ్ని యముఁడు మొదలయినవారిని గ్రిందుపఱచుటగా నర్థము పొందుపఱిచి క్రింత పెంపు సొంపును వర్ణించుచున్నాఁడు. పల్యంకికాదివాహనంబులు = పాలకి మొదలయిన సవారులు, డిగ్గి, పాదచారంబులన్ =కాలినడకలచే, నడుచు, పట్టాభిషిక్తుల=రాజులయొక్క, పద్మరాగకిరీటపాటలప్రభాపటలంబులు = పద్మరాగమణిమయములయిన కిరీటములయొక్క కొంచెము తెలుపు గలసిన యెఱ్ఱని కాంతులయొక్క - అనఁగా అగ్నివర్ణముగల కాంతులయొక్క - సమూహములు, పవనసఖ = అగ్నియొక్క, శిఖా=జ్వాలికలయొక్క, ముఖంబులకున్ =మొగములకు, మలినసరణిన్ సవరింపన్ = వైవర్ణ్యము కలుగఁజేయుచుండఁగా-అనఁగా ముఖము నల్లఁబుచ్చుకొనుటను గలుగఁజేయఁగాను. ఇట పద్మరాగకిరీటపాటలప్రభ లపరిమితములు గనుక బరిమితములయిన (అనఁగా తొమ్మిదియైన) పవనసఖ శిఖలయొక్క ముఖములకు వైవర్ణ్యము సంపాదించినవని యర్థము. తిరస్కారాపమానాదులు పడ్డవానికి ముఖము నల్లఁబడుట ప్రకటము.

లలన, పొద మవ్వలికి నంచుఁ బలుకుటయును ♦ బుష్కరద్వీపపతి యాస్యపుష్కరమునఁ
దదనవాప్తి జఘనపరితాపపహ్ని ♦ చిహ్నమగు కార్ష్ణ్యధూమ మీక్షింపఁబడియె.

(శృంగా. ఉ-౩౯)

దాసిచేసిన యప్పరిహాసమునకు ♦ హాసపరిపాండురంబైన యక్కొక్కలువున
నా నృపాలు ముఖమ్మాని గానఁబడియె ♦ నలుపుగానఁగఁబడుఁగదా తెలుపులోన.

(శృంగా. ఉ-౧౨౮)

ముఖములనఁగా నగ్రములనియు మలినసరణియనఁగా మొనలయందు వెడలు నల్లని పొగచాలనియు భావము. అగ్నియనఁగా నిట దిక్పాలుఁడయిన యగ్నిగా నూహ్యము.

సమస్త...సంభ్రమంబులు - సమస్తజన = సకల జనులకు, సముచిత = తగినట్లుగా, మార్గ మర్యాదా = త్రోవనడచురీతికి, అనుశాసన=శిక్షకులయిన, సముద్దండ=పరభీకరులైన, దండధర = దండధరులయొక్క, సంభ్రమంబులు = తొందరలు, సమవర్తికిన్ =('ధర్మరాజః పితృపతి స్సమవర్తీ పరేతరాట్'అ.) యమునికి, సమధికశ్యామిక = మిక్కిలియైన దేహపు నల్లఁదనమును, సమకూర్పన్ = కలుగఁజేయఁగా - అనఁగా సమస్తజనసముచిత మార్గమర్యాదానుశాసనులై వర్తించినవారు గనుక సమవర్తులైన దండధరు లనేకులయినందున నొక సమవర్తియైన దండధరునకు శరీరవైవర్ణ్యము సంపాదించినారని యర్థము. దండధరు లనఁగా పెత్తములవారు. వారు జనులనెల్లపాయు దొలంగుఁడని రాజు వచ్చుమార్గము మేరను వీర్పఱచువారనియు, యముఁడు శ్యామిక యనఁగా దేహము నల్లనిదిగలవాఁడనియు భావము. ఇట యముఁడు చెప్పఁబడెను.

ప్రబల...బొనుపక - ప్రబల=బలిష్ఠములయిన, తమఃశ్చీఁకటియందు, స్ఫార=అతిశయించుచున్న, దురహంకార =దుర్ధర్షము గలవారని యర్థము - అనఁగా రాత్రించరులనుట. ప్రబలతమో

గుణమును స్మారమయిన దురహంకారము గలవారని భావము. అటువంటి వీరభటుల, కృపాణికా= ఖడ్గములయొక్క, చాకచక్యంబులు = చకచ్చకకాంతులు, రాత్రించర = నైరృతియొక్క, కరాళ= భయంకరమయిన, కరవాల = ఖడ్గయొక్క, కాళిమంబులు = మాలిన్యములును, మూలకుఁ జొను పఱ = అప్రయోజకము చేయఁగా నని యర్థము. నిరృతి మూలను వసించుచున్నాఁడని భావము. ఇట నిరృతి చెప్పఁబడెను. నిరృతియు రాక్షసుఁడు గనుక నలుపుచాయ చెప్పఁబడినది.

బహుల...సన్నాహంబులు - బహుల = అనేకములయిన, సితదంతి = తెల్ల యేనుఁగుల యొక్కయు, ధారాట = అశ్వములయొక్కయు, అనఁగా ఐరావతోచ్చైశ్శ్రవములయొక్క, కోటీ = సమూహములయొక్క, సమాటీక = సంచారములు గలిగిన, నిర్వేల = చెలియలికట్టను గడచిన, సర్వతోముఖ = జలములు గలిగిన, వాహినీశ్వర = నదీనాథులచేత-అనఁగా సముద్రముల చేత, సంసేవ్యమాన=సేవింపఁబడుచున్న, రసాధినాథ=జలాధిపతులయినవరుణులయొక్క,(ఇక్కడ రసశబ్దము జలపరము.) సన్నాహంబులు=ఆడంబరములని యర్థము. బహు=అనేకములయిన, లసిత= ఒప్పుచున్న, దంతి=ఏనుఁగులయొక్కయు, ధారాట=గుఱ్ఱములయొక్కయు, కోటీ = సమూహముల యొక్క, సమాటీక =సంచారము గలిగినవియు, నిర్వేల=అతిమాత్రము లయినవియు, సర్వతోముఖ= నానాముఖము లయినవియు నగు, వాహినీ =సేనలకు, ఈశ్వర=నాయకులయిన వారిచేత, సంసేవ్య మాన=సేవితులయిన, రసాధినాథ=భూపతులయొక్క, (ఇట రసాశబ్దము భూపరము.) సన్నాహం బులు=ఆడంబరములని భావము. వారిధిస్వామికిఁ =వరుణునికి, వదలని జడస్థితి యొసంగఁ =విడువని జాడ్యమును సంపాదింపఁగానని యర్థము. అనఁగా అనేకములయిన ఐరావతోచ్చైశ్శ్రవముల యొక్క సంచారము గలిగి వేలాతిక్రాంతజలము గలిగిన యనేకసముద్రములచేత సేవింపఁబడు చున్న వరుణు లనేకులు గనుక నొక్క యైరావతముయొక్కయు ఉచ్చైశ్శ్రవముయొక్కయు సంచారము గలిగి వేలను గడవలేని జలములు గలిగిన యొక్క సముద్రునిచేత సేవింపఁబడుచున్న యొక్క వరుణునికి జాడ్యమును సంపాదించినారనుట. జడస్థితి యనఁగా జలస్థితి. వరుణునకు జల స్థితి యని భావము. ఇట వరుణుఁడు చెప్పఁబడెను.

పరిమళిత...పెనుపఁ - పరిమళిత=సంజాతపరిమళములయిన, ఘనసారగంధసార = కర్పూర రపు చందనములతోడ, పరిమిళిత=కూడుకొన్న, కస్తూరికా=కస్తూరియొక్క, ఆసారంబులఁ = జడులచేత, వసంతంబులు ఆడు సామంతబాంధవ ఆవళి=సమానప్రతిపత్తిగల బంధుజనసమూహము, గంధవహునకుఁ =వాయువునకు, అపారతారళ్యంబు=అమితమైన చిత్తచాంచల్యమును, పెనుపఁ = వృద్ధిపొందింపఁగాను-అనఁగా సురభిద్రవ్యములచేత వసంతములాడి గంధవహులయిన బంధువులు గంధవహునకుఁ చిత్తచాంచల్యము పుట్టించిరని యర్థము. వాయువు చంచల మని భావము. ఇందు వాయువు చెప్పఁబడెను.

గంభీర...సంఘటింపఁ -గంభీర=మంద్రధ్వని గలుగునట్లుగా, బిరుదగాథాపఠన=వసురాజు బిరుదావలులు చదువుటయందు, పరాయణ=ఆసక్తులైన, పాఠక = వందిమాగధులయొక్క, పరం పరలకుఁ =సమూహములకు, ఎడనెడఁ =అప్పుడప్పుడు, హితపురోహిత అమాత్యజనంబు = ఇష్టు లయిన మంత్రి పురోహితజనము, ఒసంగు=తా మిచ్చునట్టి, అసంఖ్యాతధనసంఘాతంబులఁ = లెక్కలేని ధనసమూహములచేత, ధనదునకుఁ =కుబేరునకు, అమందమందాక్షభావంబు = అధిక మయిన లజ్జాభావమును, సంఘటింపఁ =కలిగింపఁగా, అనఁగా అసంఖ్యాతధనసంఘాతప్రదాత

లయిన హితపురోహితామాత్యజనులు నవసంఖ్యాకనిధి ధనప్రదాతయైన కుబేరుని సిగ్గుపడఁజేసినా రని యర్థము. మందాక్షభావ మనఁగా కుబేరుఁడు పింగళాక్షుఁడు గనుక తద్భావము-అనఁగా కాయ కంటివాఁడని భావము. ఇందు కుబేరుఁడు చెప్పఁబడెను.

ప్రచండ...నిండింపక - ప్రచండతర=మిక్కిలి వేండ్రమయిన, నటన=వీరతాండవము గల వారిలో, ప్రకాండ = శ్రేష్ఠులయిన్నవారియొక్క, తాండవపాండిత్యములు = నటనసామర్థ్యములు, ప్రాచీననటుని నెమ్మేనక =హరునియొక్క దేహమందు, పాండిమంబు నిండింపక = తెల్లఁదనమును పూర్ణీభవింపఁ జేయఁగా నని యర్థము. ఈశానునకు తెల్లఁదనమని భావము. ఈశ్వరుఁడు ధవళవర్ణుఁడనుట ప్రకటము. ఇట యీశానుఁడు చెప్పఁబడెను.సర్వత్ర అనేకత్వము వ్యతిరేకమని తెలియునది.

ఇట్లు, ఆశాపతులకుఁ = దిక్పతులకు, ఆశాసనీయంబును = కోరఁదగినదియును, అహివల్లభులకుఁ =సర్పశ్రేష్ఠులకు, అతిదుర్లభంబును=పొంద శక్యముగానిదియును, సిద్ధులకుఁ అనను భూతసిద్ధంబును=సిద్ధుల కనుభవసిద్ధముగానిదియును, సాధ్యులకుఁ అసాధ్యంబును, చారణులకు, అవిచారణీయంబును=విచారింపఁదరముగానిదియు, యక్షులకుఁ, అనక్షీలక్షీతంబును = దుర్లక్ష్యమయినదియు, ఐన, అనన్యసామాన్యమహావిభవంబునఁ, కోలాహలపురంబును, చేరంజను సమయంబునఁ = సమీపించి పోవు సమయమందు.

ఇట ఆశాపతులకు నతిశయించిన పెంపుసొంపులు చెప్పఁబడుటచే వారికిఁగూడ ఆశాసనీయమనఁబడినది.

శా. క్రీడామంథరదృష్టిపాతముల ను ర్వీపాలవంశాగ్రణీ
చూడారంజితపాదపీఠ నతనిం ర్జూడఁ మణీనిర్మిత
క్రీడాసౌధతలంబు లెక్కిరి నవ శ్రీమన్మహాశైలస
మ్రాడావాసపురాంగనల్ కుతుకసా మగ్రీసముద్భ్వికన్. 10

అ. నవ...గనల్ - నవ=క్రొత్తదయిన, శ్రీమత్=శ్రీమంతుఁడగు, మహాశైలసమ్రాట్ = కోలాహలమహాపర్వతరాజునకు, ఆవాస=నివాసమయిన, పుర=పట్టణమందలి, అంగనల్ = స్త్రీలు, క్రీడామంథరదృష్టిపాతములఁ -క్రీడా=సిగ్గుచేత, మంథర=మందప్రచారములుగల, - ('మందగామీ తు మంథరః, అ.) దృష్టిపాతములఁ =చూపులచేత, ఉర్వీ...వీరుఁ -ఉర్వీపాలవంశాగ్రణీ = రాజవంశ శ్రేష్ఠులయొక్క, చూడా=శిఖలచేత, రంజిత=ప్రకాశింపఁజేయఁబడిన, పాదపీఠుఁ = పాదములక్రింది పీఠముగలవాఁడగు, అతనిఁ = ఆ వసురాజును, చూడఁ, కుతుకసామగ్రీసముద్భ్వికఁ - కుతుక=సంతోషముయొక్క, సామగ్రీ=నిండుఁదనమువలన - నిండయిన సంతోషమువలన ననుట. సముద్భ్వికఁ = మెడ యెత్తుటతోడ, ('గ్రీవోన్నయన ముద్భ్వోద్భ్వికా చాపి కథ్యతే') మణీనిర్మితక్రీడాసౌధతలంబులు, ఎక్కిరి.

రాజు కేవలుఁడుగాఁడు, ఉర్వీపాల...పీఠుఁడు. కావునఁనే యతనిని చూడవలయునని కుతుకము. అది సామగ్రికలదిగావునఁనే 'సముద్భ్విక'. ఎంత కుతుకముతో మెడయెత్తినను దృష్టిపాతములు క్రీడామంథరములే. కుతుకము ప్రేరించుచున్న వ్రీడ మందగింపఁజేయుచున్నది. నిర్లజ్జదృష్టి స్త్రీస్వభావమున కనుగుణమునుగాదు అందమును గాదు.

సీ. రాగంబు మూ ర్తమై రహిఁద్రోవఁజూపు వెం,పునఁబదచ్ఛాయ మున్నన్న నిగుడ
వీక్షాప్రహితదూతి వెస నేఁగు మని మ్రొక్కు,గతి నంఘ్రిఁగర్ణాజ కళిక ప్రవాల

నీవిఁ జుట్టిన భోగి కి నిట్టూర్పుగమి నుబ్బి, సడలెనా నొడ్డాణ కి మెడలి తూలఁ
గందునెన్నడుముపైఁ కి గరుణించిచనుదోయిఁ,జిందు పన్నీరునాఁ కి జెమురుదొరుఁగఁ

తే. కటికరటికంతపీఠిపైఁ కి గంతుఁడనెడి, బిరుదుమోవంతుఁడే సిన కి పీలుజల్లి
వెంపుగను వెన్నెఱులగుంపు కి ప్రిదిలిజాఱి,వచ్చె నొక సతి వసుమతీ కి వరునిఁ జూడ.

అ. ఒకసతి = ఒక పడఁతి, రాగంబు = అనురాగము, (ఎఱుపు అనియును జమత్కారము ప్రహింపపలయును.) మూర్తమై = ఆకృతివహించినదై, రహిక = చక్కఁగా, క్రోవక చూపు వెంపున = దారిచూపుచున్నదో యన్నట్లు, పదచ్ఛాయ = అడుగుల యెఱ్ఱనికాంతి, మున్నున్న నిగుడక =ముందుముందు సాగఁగాను - ఇట ముందుగా నిగిడిన యడుగుల రాగమును (ఎఱుపును) ముందుగా దారిచూపు రాగముగా (అనురాగముగా) అధ్యవసించుట తెలియునది. అనురాగముచేత ప్రేరితయైకదా వచ్చుట. కావునసే యనురాగము దారిచూపునట్లు చెప్పినాఁడు. అనురాగము పురి కొలుపఁగా అడుగుల యెఱుపు ముందు నిగుడఁగాఁ బోయినదని తాత్పర్యము.

వీక్షాప్రహితదూతి - వీక్షా = చూపనెడు నాయికచేత, ప్రహిత = పంపఁబడిన, దూతి, వెనక ఏఁగుము అని, మొక్కగతిక = మొక్కుచున్నదో యన్నట్లుగా, అంఘ్రిక = పాదము లందు, కర్ణాబ్జ కళిక = చెవి పువ్వయిన తామరమొగ్గ, వ్రాలక = పడఁగా. వీక్ష రాజిపై నిగుడ నువ్విళు లూరుచుండుటచేత రాజును బొందఁగోరు నాయికవలె స్త్రీలింగ సారస్యముచేత వ్యంజిత మగుచున్నది. ఆ నాయికకు చెవి. తామరమొగ్గ దూతిక. నాయికకు మిక్కిలి డాపుననున్న యా పురాలేదూతిక; మఱి నాయికకుఁ గొంత తక్కువయగు ప్రతినిధిగాను వ్యవహరించునది. దీనిం బట్టి వీక్షకు దూతయగు నబ్జకళిక సన్నిహితవర్తినిగాఁ జెప్పుటచే వీక్షకుఁ గర్ణాంతములవఱకు చాఁగియుండుటయు, వీక్షకు అబ్జకళిక కొంత తక్కువయగు ప్రతినిధియనుటచే అబ్జములకంటె నెక్కుడు సౌందర్యసంపదయు స్ఫురించుచున్నది. ఇట వేగముగా పోవుటచే చెవినుండి జాఱి పువ్వు అడుగులంబడుటను అడుగులంబడి మొక్కటగా నుత్ప్రేక్షించినాఁడు. చెవిపువ్వు పడుటే వేగమును దెలుపుచున్నది. వెన నేఁగుమని మొక్క మన్నట్లున్న దన్నాఁడు.

నీవిక =(నీవి యనఁగా 'నీవీ పరిపణే ప్రగ్ధా స్త్రీణాం జఘనవాससః' విశ్వ. పోకముడియు, మూలధనమును. పరిపణమనఁగా 'నీవీ పరిపణమ్ మూలధనమ్ అ.' అన్నట్లు మూలధనము.) నీవి యనెడు నీవిని అనఁగా పోకముడి యనెడు మూలధనమును, చుట్టినభోగి = పరివేష్టించియున్న సర్పము, నిట్టూర్పుగమిక = నిట్టూర్పుగాడ్పులసమూహముచే, ఉబ్బి = ఉబ్బరించి, సడలెనాక = వదలినదో యన్నట్లు, ఒడ్డాణము = కమ్మరుపట్టా, ఎడలితూలక =వదలి తూలిపడుచుండగా. మఱుఁగునఁ బాఁతిన మూలధనమునకు పాములు చుట్టుకొని యుండునని ప్రతీతి కలదు. ఇట నిట్టూర్పు గమి వేగాతిశయము తెలుపుచున్నది. దానిచే నడుము వడఁకుటయు ఒడ్డాణము సడలుటయు. పాములు నిండుగా గాలి యెరగొని యుబ్బరించెనేని మెలికగొనలేక తూలిపడుట ప్రకటము.

కందునెన్నడుముపైక =బడలిక నొందుచున్న నడుముమీఁద, కరుణించి, చనుదోయి, చిందు=చిలకరించు, పన్నీరునాక, చెమరు=చెమ్మటనీరు, తొరుఁగక =జాఱఁగాను, నెన్నడుము కందుట సన్ననిదగుటచే వేగపాటువలని చన్నులప్రేఁకకు. కావునసే చన్నులు దానిపయి కరు ణించుట. బడలికవాయుటకు పన్నీరు చిలుకుట ప్రకటము. ఇట చన్నులందుల చెమరు గమన వేగమువలని బడలిక చేతను సాత్త్వికోదయమునను. కటికరటికంతపీఠిపైక - కటి=నితంబోపరిభాగ మనెడు, కరటికంతపీఠిపైక =ఏనుఁగు మూఁపుమీఁద, కంతుఁడు = మన్మథుఁడు, అనెడి, బిరుదు

మావంతుఁడు = దిట్టఁడయిన మావటీఁడు, ఏసిన, పీలిజల్లిపెంపు = నల్లసవరపు చౌరియొక్క ఘన తను, కను = పొందుచున్న, పెన్నెఱులగుంపు, ప్రిదిలి = సడలి, జాఱఁ = ప్రేలఁగాను, 'కటి' - మావంతునకు కరటిదేహమున కంధపీఠి యెట్లో యట్లె మన్మథునకు స్త్రీదేహమున కటి యారోహణ స్థానము - అనఁగా నది యత్యంతమదనోద్దీపక మనుట. నెఱులు నిడుదలగుటచే నితంబమండలిపై నత్తమిల్లినవి. గమనవేగముచే నెఱులు 'ముడివడి' కటిపై ప్రేలుట దెలియునది. వసుమతీవరునిఁ = వసురాజు, చూడఁ, వచ్చెను.

ఇం దావేగ మనెడు సంచారిభావము. ఇందులకు 'ఇష్టానిష్టాగమా జ్జాత ఆవేగ శ్చిత్తవిభ్రమః' అని లక్షణము.

చెవిపువ్వు ప్రాలుట, ఒడ్డాణము తూలుట, చన్నులు చెమరించుట, నెఱికురులు జాఱుట యను నివి త్వరాగమనమునకును సాత్త్వికప్రాదుర్భావమునకును జిహ్నములు.

ఉ. డించఁగఁ బ్రొద్దు లే కెద ఘ ట్టించిన రత్నవిపంచితోఁ సు
వర్ణాంచితమూ ర్తియో ర్తు ముఖ రాంఘ్రిసమాశ్రితసత్కలాపయై
యంచల వచ్చు సోయగపు హ టంచలఁదోలుచు మిన్కుచేడె యా
నంచు నుతింపవచ్చె వెస నా చతురాస్యుని మోముఁ గన్గొనన్.

అ. డించఁగఁ = దించి దిగువనుంచుటకు, ప్రొద్దు = వ్యవధానము, లేక, ఎదఁ ఘటించిన = మోమ్మునఁ బూనిన, రత్నవిపంచితోఁ = రత్నమయమైన వీణతోడను, సువర్ణ అంచితమూ ర్తి ఓర్తు = (సువర్ణమనఁగా బంగారును, చంపకమును.) బంగారపు (లేక చంపకపు) కాంతివంటి కాంతిచేత, ఒప్పుచున్న శరీరముగల ఒకతి యని స్త్రీపరమైన యర్థము. శోభనవర్ణస్వరూపు రాలు అని సరస్వతీపరమైన యర్థము. ముఖర ...లాపయై - (స్త్రీ) ముఖర = ప్రమోయముచున్న, అంఘ్రి = అడుగులను, సమాశ్రిత=ఆశ్రయించిన, సత్కలాపయై = మేలిభూషణములు - అనఁగా అందెలు - గలదై - (సరస్వతి) ముఖర = వాచాలురయిన, అంఘ్రిసమాశ్రిత = పాదాశ్రితులయిన, సత్ = సత్పురుషులయొక్క, కలాపయై = సమూహముగలదై, ('కలాపో భూషణే బర్హే తూణీరే సంహతావపి' విశ్వ.) అంచలవచ్చు సోయగపు అంచలఁ తోలుచుఁ =(స్త్రీ) అండగొనివచ్చునట్టి యెయ్యారపురాయంచలఁ దొలఁగదోలుచు - (సరస్వతి) వాహనమయిన హంసమునకు సమీపముగా వచ్చు తక్కిన హంసములను తోలుచు, మిన్కుచేడె = సరస్వతీదేవియే, డౌనంచుఁ = అగునని, నుతింపఁ =కొనియాడఁగా, వెసఁ, ఆ చతురాస్యునిమోముఁ గన్గొనఁ =(స్త్రీ) నేర్పుమాటలుగల యా వసురాజు మొగమును చూచుట కని యర్థము - (సరస్వతి) నాలుగు మొగములుగల ఆ బ్రహ్మ మొగమందు నునికికొఱకు కని యర్థాంతరము. వచ్చెను.

'డించఁగ ...విపంచితోఁ' - పీఁకెనుడించుటకు క్షణము చాలును. అది చాలకుండుట అంత మాత్రము జాగును సైతము తాళకుండుటచేత. దీనిచే దర్శనకౌతుకాతిశయము ధ్వనితము. సరస్వతి కెప్పుడును ఎదను విపంచి ఘటితమైయుండుట ప్రకటము. చతురాస్యుఁడనుట స్త్రీకిని సరస్వతికిని బొసఁగుటకు. మాటకారిసే కదా మగువలు మెత్తురు.

మ. పొలఁతి యొక ర్తు చెంగలువ హ పొట్లము చేతనె పూని వచ్చుచుఁ
వలపులదండ జాఱు గుణ హ వద్దళమాత్రమె తాల్చె నిమ్హీ
తలపతి కేన కూ ర్తు నని హ త ప్తపరశ్వధ మెత్తి వైచి మం
జులదళ తంతులేశపరి హ శుద్ధి జనాళికిఁ దెల్పుకైవడిన్. 13

అ. పొలఁతి ఒక ర్తు=మఱియొక పడఁతి, చెంగలువ పొట్లము= ఎఱ్ఱగలువపూదండ పొదిఁగిన యాకు పొట్లము, చేత నెపూని, వచ్చుచుఁ, పలపులదండ = వాసనతోఁగూడిన యా పూవుదండ, జాఱఁ =జాఱిపడిపోవఁగా, గుణవత్ దళమాత్రమె=ఆ పొట్లపు దారముతోఁ గూడిన యా పొట్లపు చిగురుటాకులను మాత్రమే, తాల్చెఁ= చేతఁ బట్టుకొన్నదాయెను. ఏలాగుననినఁ, ఇమ్మహీతల పతికిఁ = ఈ వసురాజునకు, ఏన=నేనే, కూర్తును = ప్రియురాలగుదును, అని, తప్తపరశ్వథము= ఎఱ్ఱగాఁగాలిన గండ్రగొడ్డలి, ఎత్తివైచి = దూసివైచి, మంజుల = కమిలిపోక కోమలములయి యున్న, దళ = చిగురుటాకులతోఁగూడిన, తంతులేశ=సన్నపు నూలుపోగులు గలుగునట్లుగా, పరిశుద్ధిఁ = తనయొక్క శపథపరిశుద్ధతను, జనాళికిఁ = చూచుజనములకు, తెల్పుచైవడిఁ, గుణవద్దళమాత్రమె తాల్చెనని సంబంధము.

లోకములో నెవ్వరేని ప్రమాణము సేయువారు సన్నపు నూలుదారములతోఁ గూడిన లేఁత చిగురుటాకులను దోసిటంబెట్టికొని యెట్టిగాఁగాలినయినుపముద్ద నాదోసిటనే పట్టియెత్తివైచిదానిచే నెంతమాత్రమును గందకుండెడు చిగురుటాకులును, దెగకుండు దారములును చూచువారి కందఱకును గనఁబఱిచి దృఢాధ్యవసాయమును బ్రకటము చేయుట ప్రసిద్ధము. ఆ ప్రతీతి యిట అనుసంధింపఁబడినది. వీడిన చెంగలువదండ ఎట్టిగాఁ గాలిన యినుప గండ్రగొడ్డలి. పొట్లముగట్టిన చిగురుటాకులును, దానిపయిఁ జుట్టిన దారములును ఆ లేఁత చిగురుటాకులును దారములునుగా గ్రహించునది.

ఉ. బిత్తతి యోర్తు ముత్తియపుఁ జేరు వలగ్నమునఁ ఘటించి కే
ల్గుత్తపుఁజన్నుదోయి నొన జేర్చి రయంబునఁ జూడవచ్చె రా
జోత్తము నాత్మహార విభ జేజ్జ్వలు మధ్యవిచారణక్రియా
యత్తములైన చన్నులఁ బ్రి జేయంబున వేఁడుచు వచ్చెనో యనన్. 14

అ. ఓర్తుబిత్తతి = ఒక శృంగారవతి, ముత్తియపుచేరు = ముత్యాలహారము, వలగ్నమునఁ ఘటించి = నడుమున దోపుకొని, కేలు = చేయి, గుత్తపుచనుదోయిఁ = (గమనవేగముచేతఁ గంపించుచున్నవి గనుక) బిగువైన చన్నుఁగవపైని, ఒనఁగూర్చి = చేర్చుకొని, రాజోత్తముఁ, రయంబునఁ, చూడవచ్చెను. ఏలాగుననినన, ఆత్మహార విభవ = తనదయిన ముత్యాలహారము యొక్క వైభవముచేత, ఉజ్జ్వల=ప్రకాశించుచున్న, మధ్య = నడుముయొక్క, విచారణక్రియా ఆయత్తములు=భంజించుపనికి లోనయినవి- అనఁగా నడుమును భంగపెట్టుటకు నుద్యుక్తములగుచున్నవి, అగు చన్నులను, ప్రియంబునఁ = మంచితనముచేత, వేఁడుచు వచ్చెనో యనఁ - వచ్చెనని సంబంధము.

చెలి ఒకతి హారము మెడను వైచుకొనఁ జేత నెత్తుకొన్నది. ఇంతలో రాజు రాక చెవిని బడఁగానే యాహారము సవరించుకొనునంతసేపునకును దాళక దానిని నడుమున దోపుకొని గమనవేగమున నల్లలాడుచున్న బిగువుచన్నులను జేత నదుముకొని పరుగునఁ బోయె నని తాత్పర్యము.

ముత్తెపుసరి మెడను నలవరించుకొనునంత విలంబమున కోర్వమిచే, నడుమున దోపుకొన్నది. రయంబునఁ జూడవచ్చుటచే చన్నులు గుత్తములయినవిగాన యల్లలాడుటంబట్టి కేలు దానిపయి నొనగూర్చినది. హారము కుచములది. అది నడుమునకు తొడుగఁగా కుచములు, దానిపయిఁగోపమున భంగపఱుపఁజూచినవి. వలదని దాని వేఁడుటకుఁగాను కేలు దానిపయి ఘటించుట. చన్నులు గుత్తములుగాన దమ ప్రేఁగునను గమనత్వరచే నయిన తమ కంపమునను సన్ననిపేదనడుమును విదారింపఁజూచుట. తన విభవమునుగొని పేదవాఁ డొక్కఁడు విజృంభించుచున్న బలుపుగల యిద్దఱు చూడఁ

గలరా? చేతిమొనతో నల్లనంటుచు సమాధానపెట్టుట ప్రకటము. ఇందు విభ్రమము. 'విభ్రమ స్త్వరయా కాలే భూషాస్థానవిపర్యయః' అని లక్షణము. సన్ననిసెన్నడుమును బిగువులయిన చన్నులును గలిగి ముత్తెపుసొమ్ములు దాల్చినది గావునదే బిత్తరి.

మ. రమణీయోజ్జ్వలవజ్రకుట్టిమముపై గ రత్నాంకభూషానుబం
ధముతోడం బరువెత్తె మే లని పద గ ద్వంద్వంబుపై నాహిత
ప్రమదంబై హృదయంబు వేగ విగళ గ త్ప్రాలంబముక్తాభిషే
కము గావింపఁగ వచ్చె నోర్తు వసులో గ కస్వామి నీక్షింపఁగన్.

అ. ఓర్తు=ఒక్కతి, రమణీయ ఉజ్జ్వల వజ్రకుట్టిమముపైక్ = మనోహరముగా ప్రకాశించు చున్న వజ్రమణుల నెలకట్టుమీఁద, రత్న అంకభూష అనుబంధముతోడక్ = వజ్రచిహ్నితము లయిన-వజ్రములు దాఁపిన - సొమ్ము అనఁగా అందెల-కూడికతోడ, పరువెత్తెక్ =జాతిపడక పరు గెత్తెను. మేలు=సెబాసు, అని, పదద్వంద్వంబుపయిక్ =అడుగుల జంటమీఁద, ఆహితప్రమదంబై = కూర్పఁబడిన సంతోషముగలదై, హృదయంబు=డెందము, వేగ = గమనంపువడిచేత, విగలత్ = తెగిజాతిపడుచున్న, ప్రాలంబ = హారసంబంధమయిన, ('ప్రాలంబ మృజులంబి స్యా త్కంఠాత్' అని అ.) ముక్తాఅభిషేకము = ముత్తియముల చేత అభిషేకము,. కావింపఁగక్, వసులోకస్వామిక్, ఈక్షింపఁగక్ = చూచుకొఅకు, వచ్చెను.

హృదయము రాజును త్వరగాఁ జూడవలయునని యువ్విళ్లూరుచున్నది. అయినను పాద ద్వయము చేత నేకదా నడచిపోవలయును. అది పోవుచోట నిద్దమయిన వజ్రాల నెలకట్టు. దానితోఁ గూడ రత్నాల అందెలొక తొడుసు.అందును మెల్లగఁ బోవుటకాదు-తన తహతహపాటునకుఁ దగి నట్లుగా పరుగెత్తుట. ఇన్ని యిడుములలో నుండుటచే నా పాదద్వయము జాతిపడుదుమో యని యైన విచారింపక తన కనుకూలముగా పరుగెత్తుచున్నది. కాన సెబాసు అని మెచ్చుకొని దానిపయి హృదయము ముత్యాలతో నభిషేకము చేసినది. ముత్యాలు హృదయముతోఁజేరినదిగదా(మనస్సుతో చేరినదని యర్థము. లొమ్ముతోఁ జేరినదని భావము). కావునదే యది వానిని జల్లినది. తనయిష్టము చొప్పున సంకటములకు వెనుదీయక పనిచేసి తర్లిన భృత్యుని సంపన్నుఁడగు ప్రభువు రత్నాభిషే కముసేయుట గలదుగదా. హృదయముయొక్క యాతురతచొప్పున పాదద్వయము పరుగెత్తుట తెలియునది. రాజును జూడవలెనని యొకతె హృదయమున మిక్కిలి యపేక్షకలుగఁగా మగరాల నిద్దపు నెలకట్టున జాతిపడుదుమని విచారింపక, అందెలతొడుసును బాటింపక, వేగముచే ముత్తెపు సరి ముత్తెములు తెగి యడుగులపయిఁ బడుచుండఁగా పరుగునఁబోయె నని తాత్పర్యము.

సీ. తనుఘనంబున నమ్మికదరియునెమ్మికిఁగొప్ప,మాల్యభోగి నొకసంగి మఱిలఁబంచెఁ
దనుఁగొండయనివచ్చుకనునుజింకఁగుచముగా, రుడశిలాసరదూర్వకలిడి మరల్చెఁ
దనుఁగల్పలతికఁగాఁ గదలఁచి వ్రాలెడుశారిఁ, గరము రత్నఫలాళికనెరపి నిలిపెఁ
దనుఁబద్మమని యంటఁకబెనఁగునంచకునంఘ్రి,హీరాంగదమృణాళకమిచ్చియనిచె

తే. నాత్మపోషితవర్గంబు గ లవనిపావ, లోకగమనాంతరాయంబు గ గాకయుండ
నవయవంబులెతోడయ్యెనతివకనుచు, నెచ్చెలులు మెచ్చవచ్చెమూనినియొకర్తు.

అ. మానినిఒకర్తు=ఒకస్త్రీ, తనుక్, ఘనంబుగక్ నమ్మి=మేఘమనినమ్మి యని యర్థము - గొప్పదియని నమ్మి అని యర్థాంతరము. దరియు=సమీపించివచ్చుచున్న, నెమ్మికిక్ =నెమలికి,కొప్ప,

మాల్యభోగిక = పూదండయనెడు సర్పమును, ఒసంగి, మరలక పంచెను = వెనుకకుఁ దిరుగఁ బంపెను. ఇట మేఘమువలన నీరుపామువు పడుచున్నవిధాన భోగినిచ్చుటఁగాఁ జెప్పినాఁడు. నెమిల్లకు పాము లాహారము. గొప్పగా నమ్మి యండఁజేరినందులకు గోరినతృప్తి చేయవలయునుగదా.

తనుక, కొండయని = పర్వతమని భ్రాంతిపడియని యర్థము - మహోన్నతవస్తువని యర్థాంతరము. వచ్చు, నును జింకక = చిన్న లేడిని, కుచము = గుబ్బచన్ను, గారుడశిలాసర = గరుడపచ్చల బన్నసరమనెడు, దూర్వలు = లేగతీకపోఁచలు, ఇడి, (దూర్వా తు శతపర్వికా సహస్ర వీర్యాభార్గవ్యారుహానన్తా'అ.) మరల్చెను. జింకకు గతీకపోఁచ లిష్టము. కొండవలెనిను నమ్మితి నని లోకములో చెప్పుటవాడుక - చనుగుబ్బలు కొండలవంటివనియు, గరుడపచ్చల బన్నసర మియ్యఁగా గతీకపోఁచలని తలఁచి పెంపుడుజింక మరలినదనియు భావము.

తనుక, కల్పలతికగాక = కల్పవృక్షపుఁ దీఁగయని, తలఁచి, యని యర్థము. కోరిక లిచ్చెడు దానినిగాఁ దలఁచి యని యర్థాంతరము. వ్రాలెడు, శారిక = మాటాడెడు గోరువంకపక్షిని, కరము = చేయి, రత్నఫలాళిక = రత్నములనెడు ఫలసమూహమును, నెరపి=వెదచల్లి, నిలిపెక = నివారించెను. ['సామాన్యగ్రహణే...రక్తత్వమేవ రత్నానామ్' (కావ్యకల్పలత.) అన్నట్లు రత్నములు సామాన్యముగా ఎఱుపని గ్రహింపఁబడును. ఫలములను (పండ్లును) 'ప్రార్థనాకల్పపాదప ప్రాజ్యఫలము.....దీనిమోవి'(శృం.నై.) 'బహుదివ్యఫలపరిపాక సౌభాగ్యంబునెఱుపు కెమ్మోవి మానికముతోడ - (వసుచరి ౧ ఆ.) అని యెఱుపు.] తనుక, పద్మము అని తామరయని యర్థము. పద్మమనెడు నిధిగానని యర్థాంతరము. అంటక పెనఁగు=కదిసిమల్లాడుచున్న, అంచకుక, అంఘ్రి= పాదము, హార=వజ్రమయమైన, అంగద=అందెయనెడు, మృణాళము = తామరతూఁడును, ఇచ్చి, అనిచెను. మృణాళము తెలుపుగనుక హారమయ్యెనని యండెను జెప్పినాఁడు.

ఆత్మపోషితవర్గంబులు = తనచేతఁ బోషింపఁబడుచున్న ఆ నెమ్మొదలయినవి, అవనిప అవలోకగమన అంతరాయంబు = వసురాజుయొక్క దర్శనమునకయిన పోకకు - వసురాజును జూచుటకై పోవుటకు, కాకయుండక = కాకుండునట్లుగా, అతివకుక = ఈ స్త్రీకి, అవయవంబులె = కొప్పు చన్నులు చేయి అడుగులనెడి యీ యవయవములె, తోడయ్యెను = సహాయమయ్యెను, అనుచుక, నెచ్చెలులు = చెలికత్తెలు, మెచ్చుక = మెచ్చుకొనఁగా, మానిని ఒకర్తు = ఒక స్త్రీ, వచ్చెను.

ఇట, ఘనము, కొండ, కల్పలతిక, పద్మము అనెడి యీ పదములు కొప్పు, కుచము, కరము. అంఘ్రి అను వీని కుపమానములగుటయేకాక బహూకారమునకును ఆశ్రయమునకును నుపయుక్తములయిన విశేషములుగాను నుండుట తెలియునది. మనుచరిత్ర—

'అంచెలు గట్టి కాలితొడుసై చననీవుగదమ్మ ప్రోదిరా
యంచ లి వేటిసంగడము వేలయ్యెను దయ్యమ యేటివేడ్క నా
కంచుఁ బదంబునక మొరయు నందియ యూడఁగఁదన్ని పోయి వీ
క్షించె లతాంగి యోర్తు మురజిన్నిభు సాగరమేఖలావిభున్.

అని అంచలయూగడ ముడుపుకొన్నట్లు చెప్పఁబడినది. ఇట దీనినే యనుసరించి మఱియు మాటివలని యూగడము మాన్చుకొనుట చెప్పఁబడెను. అచ్చట ప్రోదిరాయంచలు. ఇట ప్రోది నెమిలి, పెంపుడు జింక, గారాపు గోరువంక, అనుంగుటంచయు నని తెలియునది. ఇంతవఱకు ఆవేగ మనెడు సంచారిభావము. ఇది అక్కిలిప్రాస సీసము.

ఉ. పౌరపురంధ్రు లిట్లు వసు కృ పార్థివుఁ గన్గొన వచ్చి మంగళా
చార మనోజ్ఞలాజములు కృ చల్లిరి సింధుభవావివాహవీ
థీరమణీయమూర్తియగు కృ శౌరిపయిం గలశాబ్ధినిర్మలో
దారతరంగరేఖలు సు కృ ధాలవముల్ వెదచల్లుకైడిన్. 17

అ. పౌరపురంధ్రులు=కోలాహల పురమందలి స్త్రీలు, ఇట్లు, వసుపార్థివున్ = వసురాజును, కన్గొనన్ వచ్చి, మంగళాచార మనోజ్ఞలాజములు = మంగళాచరణమునకయిన సొగసయిన పరి పేలాలు, చల్లరి, ఏలాగునన్ఁగా—సింధు...మూర్తి-సింధుభవా=క్షీరసముద్రుని కూఁతురయిన లక్ష్మి తోడ, వివాహ = పెండ్లియందలి, దీక్షా = నియమముచేత, రమణీయ = సుందరమగు, మూర్తి = ఆకృతిగలవాఁడు, అగు, శౌరిపయిన్ = విష్ణువుమీఁద, కల...ళలు - కలశాబ్ధి = పాలసముద్రము యొక్క, నిర్మల = స్వచ్ఛములయిన, ఉదార =అతిశయములైన, తరంగరేఖలు = అలల బంతులు, సుధాలవముల్ = అమృత జలబిందువులను, వెదచల్లుకైవడిన్ = వెదచల్లినట్లు, సింధుభవా = శుక్తి మతినది సంభవయైన గిరికా దేవితోడి, వివాహదీక్షా = వివాహ నియమముచేత, రమణీయమూర్తి= సొగసయిన ఆకారముగలవాఁడు, ఐన, శౌరిపయిన్ =శూరసంభవుఁడయిన వసురాజుమీఁద, చల్లిరి.

ఇందు విష్ణువునకును-వసురాజునకును, లక్ష్మీదేవికిని - గిరికాదేవికిని, క్షీరాబ్ధితరంగరేఖలకును-పురస్త్రీలకును, సుధాలవములకు శుభలాజములకును ఉపమానోపమేయభావము. తరంగముల రేఖ లనుట స్త్రీలింగముచే పురంధ్రులతోడి సాటికి.

మ. అపు డద్రీశ్వరుఁ డాప్తబాంధవులతో కృ నభ్రాపగాముఖ్యపు
ణ్యపురంధ్రీతతితో నెదురొక్కనఁ దదీ కృ య ద్వారసీమన్ సిత
ద్వీపమున్ డిగ్గి సురాధిరాజపురవే కృ త్రిశ్రేణి సాహో యనన్
నృపచూడామణి తత్ప్రధానజనతా కృ నిర్దిష్టమార్గంబునన్. 18

అ. అపుడు, అద్రీశ్వరుఁడు=కోలాహలుఁడు, ఆప్తబాంధవులతోన్ =ఆప్తులయిన బంధువుల తోడను, అభ్రాపగాముఖ్యపుణ్యపురంధ్రీతతితోన్ = ఆకాశగంగ మొదలయిన పుణ్యాంగనల సమూహముతోడను, ఎదురొక్కనన్ = ఎదురురాఁగా, తదీయద్వారసీమన్ = ఆ కోలాహలపురము ద్వారదేశమందు, సితద్వీపమున్ = తెల్లయేనుఁగును, డిగ్గి = దిగి, సురాధిరాజపుర వైత్రిశ్రేణి=ఇంద్ర పురమునందలి అమరావతియందలి ఔత్తాలవారి సముహము-అనఁగాఁ జోపుదార్లు, సాహో అనన్ = పరాకు దెలుపఁగా, నృపచూడామణి = వసురాజు, తత్ప్రధాన జనతానిర్దిష్ట మార్గంబునన్ = ఆ కోలాహలుని మంత్రిజనసమూహముచేత నియమింపఁబడిన మార్గముచేత. మీఁది కన్వయము.

సీ. మణికుట్టిమములు భా కృ మాగీతికార్ద్రవి, భావ భవ్యజాలా స్తిఁ కృ బాద్య మిడఁగ
మందారసుమకాయ కృ మానముల్ పవమాన, శీర్ణ కేసరముల కృ సేసచల్లఁ
జిత్రితారాత్రికా కృ పుత్త్రికల్ కర స్త, రత్నదీధితుల నా కృ రతులు ద్రిప్ప
జవనవిధద్వారరం కృ భాకోటి పరిపక్వ, ఫలరసంబుల మధు కృ పర్క మొసఁగ

తే. మున్నుగా నన్నగాన్వయకృముఖ్యభవన, లక్ష్మి యిట్లు వివాహవే కృళా మహోప
చారముల నన్నిటి ఘటింప కృసాంద్రవిభవ, కలితకల్యాణవేదికఁ కృగదిసె నపుడు.

అ. మణికుట్టిమములు = మణులచేత కట్టఁబడిన నెలకట్టులు, భామా...ప్తిక్ - భామా = స్త్రీలయొక్క, గీతికా=పెండ్లి పాటలచేత, ఆర్ద్రీవిభావ=కరఁగినందున, భవ్యజల ఆప్తిక్=మంచి నీటిదొరకుట చేత, పాద్యము ఇడఁగక్-గానమునకు తాలు కరఁగునని ప్రతీతి-స్త్రీలు పెండ్లి పాటల మాధుర్యమునకు మణులును తాలుగనుక కరఁగి పాద్యము తనంతటనే యిచ్చినట్లుండె ననుట. మందారసుమకాయమానముల్ = మందారమను దేవతావృక్షముల పువ్వులచేతనయిన పందిళ్లు, పవమానశీర్ణ కేసరములక్ = గాలిచే రాల్పఁబడిన అకరువులచేత, నేసచల్లక్ = నేసఁబ్రాలు చల్లఁగా, అకరువులు ఎట్టని వన్నె గలిగి సన్నవై యుండుటచేత అక్షింతలతో సాటి.

చిత్రిత ఆరాత్రి కాపుత్రికల్-చిత్రిత=చిత్రములు గావింపఁబడిన-అనఁగా చిత్రదళయుక్తములయిన, ఆరాత్రికా = ఆరతి పళ్లెరములతోఁగూడిన, పుత్రికల్=కీలుబొమ్మలు, కర = చేతులందు, దీప్త = వెలుఁగుచున్న, రత్నదీధితులక్ = పద్మరాగ రత్నముల కాంతులచేత, ఆరతులుత్రిప్పక్ కీలుబొమ్మలచేత చిత్రపుఁబనిగలిగిన యారతి పళ్లెరము లిడి యందు రత్నమయములగు దీపములుంపఁగా నవి కీలుబొమ్మలుగావున నారతులు త్రిప్పిన ట్లుండెననుట. బహువిధ ద్వారరంభాకోటి=పెక్కు దెఱఁగులయిన వాకిళ్లయందలి ఆరఁటులసమూహము. పరిపక్వఫల రసంబులక్ =చక్కఁగాఁబండిన పండ్లయొక్క రసముచేత, మధుపర్కము, ఒసఁగక్ - ఇయ్యఁగాను-మధుపర్కమనఁగా.

'దధిసర్పిర్యుతం క్షౌద్రంసితైతాభిస్తు పఞ్చభిః ప్రోచ్యతే మధుపర్కస్తు సర్వదేవౌఘతుష్టయే ।
జలంతు సర్వతఃస్వల్పం సితాదధి ఘృతంసమమ్, సర్వేషామధికంక్షౌద్రం మధుపర్కే ప్రయోజయేత్' పెండ్లికొడుకుపవాసముండి పిదప దీనిని భారణచేయును.

ఇట్లు, మున్నగాక్, అన్నగాన్వయ ముఖ్యభవనలక్ష్మ్యా=పర్వత కులశ్రేష్ఠుఁడయిన యా కోలాహలుని గృహసంపత్తి, వివాహవేళా మహోపచారములక్ = పెండ్లిసమయమున వరునకుఁ జేయవలసిన గొప్ప యుపచారములను, అన్నిటిని ఘటింపఁగా, అపుడు, సాంద్ర విభవ కలిత కల్యాణవేదికక్ = దట్టమయిన వైభవములతోడ కూడుకొన్న పెండ్లి బంగారపు టరుఁగును ('కల్యాణం మజ్జగే స్వర్లోనా), కదిసెక్ = సమీపించెను.

పెండ్లి గృహమునకు వచ్చిన పెండ్లికొడుకునకుఁ బాద్యమిచ్చుట, సేసచల్లుట, ఆరతులు త్రిప్పుట, మధుపర్క మొసఁగుట యను నివి మహోపచారములు. దీనిని గోలాహలుని గృహంపు పెంపుసొంపే యప్రయత్నముగా నొడఁగూర్చినదని గృహలక్ష్మి వైభవము స్ఫురించుచున్నది.

మ. నరనాథోత్తమ్రమోల నున్నమిత దం ష్ట్ర స్తంభమై చారుచా
మరకక్ష్యాకదళీకలాపశుభకుం ష్ట్ర భం బై సదామోదమే
దురసారంగమదాంక సంకలితమై ష్ట్రో ద్యో మహావారణ
స్ఫురణల్ దెల్పువివాహవేదికపయిన్ ష్ట్ర శోభిల్లెఁబద్మావళుల్.

అ. 'మహావారణస్ఫురణల్' 'వివాహవేదిక'అను రెంటిచే వివాహవేదికాపరముగాను గజపరముగాను అర్థద్వయము తెలియునది-నరనాథోత్తమ,ప్రమోలక్ =ఎదుట. ఉన్న మితదంతస్తంభమై=(వేదిక) ఉన్నమిత=ఎత్తఁబడిన, దంత=ఏనుఁగుదంతముచేత నయిన, స్తంభమై= స్తంభములుగలదై-(గజ) ఎత్తఁబడిన స్తంభములవంటి దంతములుగలదై, చారు...కుంభంబై - (వేదిక) చారు = సొగసయిన, చామర - ('చమరంచామరే స్త్రీతు మంజరీ మృగభేదయోఃఁ' మేదిని) - చమరి అనఁగా పూగుత్తి - చామరమనఁగా చమరీణాం సమూహశ్చామరమ్-పువ్వు గుత్తుల సమూహము-లేక వింజామరలును, కక్ష్యా = (కక్ష్యాబృహతికాయాంచ కాఖ్యాస్యం మధ్యేభబన్ధనే, వార్ష్యాదీనాం ప్రకో

త్తేచ' విశ్వ.) బంకులును—అనఁగా సందుపీథులును, కదళీకలాప = ('కదళీవైజయన్త్యాచ రమ్భాయాం హరణాన్తరే' అ. కలాపోభూషణే బర్హేతూణీరే సంహతావపి' అ.) అరఁటిచెట్ల సమూహములును, శుభకుంభంబై = పూర్ణకలశములును గలదై—(గజ) చారుచామర = సుందరములయిన వింజామరలును, కక్ష్యా=నడిమిమోకును, కదళీ=పయిజెండాలును—ఏనుఁగు జండాకు 'గజవైజయన్తీ కదళీ' అని పేరు. [కదళీ కాంచనకక్ష్యలక్ వెలయులేఖస్వామి చౌదంతివైక్] (మనుచరిత్రము) కలాప = నెమిలిపురియు, శుభ కుంభంబై = సొగసయిన కుంభస్థలములును గలదై (కుమ్భౌభసు జేభమూర్ధాంశౌ' అ.) సదా.....సంకలితమై - (వేదిక)-కుత్ =మంచి, ఆమోద = పరిమళముచేత. మేదుర=దట్టమయిన, సారంగమద=కస్తూరియొక్క, అంక = చిహ్నములతోడ, సంకలితమై = కూడుకొన్నదై - కస్తూరిచే అలుకఁబడినదై యనుట - (గజ) సదా=ఎల్లప్పుడును, మోదుమేదుర = ఆనందముచే దట్టములగుచున్న, సారంగ—(చాతకేహారిణే పుంసి స్థారబ్ధశ్మబలే త్రిషు' అ.) తుమ్మెదలుగలిగిన, మద=మదజలములయొక్క, అంక=గుర్తులతో, కూడుకొన్నదై, తోడ్తోక్ =వెంబడిగా—అనఁగా గజపరములుగాఁ జెప్పఁబడిన యర్థాంతరముల చేత - వేదిపరముగాఁ జెప్పఁబడు పదముల చేతనే గజపరములుగాను దెలియఁబడు నర్థముల చేత ననుట, మహావారణ స్ఫురణల్ తెల్పు=పెద్దయేనుఁగు స్ఫూర్తులను దెలియఁజేయుచున్న యనియర్థము, మహా=ఉత్సవముయొక్క, అవారణ=అనివార్యములయిన, స్ఫురణలు తెలియఁజేయుచున్నదని భావము. దంతస్తంభములు, అరఁటిచెట్లు మొదలయినవి వెంటనే పెండ్లి మహోత్సవమునకు త్రోసిపుచ్చరాని చిహ్నములనుట ['మహాభద్ర విస్ఫురణల్ తెల్పు' అని పాఠాంతరము. భద్రమనఁగా భద్రజాతియేనుఁగును మంగళమును గనుక గొప్ప యేనుఁగు స్ఫూర్తులుగాననియును గొప్ప మంగళముయొక్క స్ఫూర్తులనియు నర్థములు] వివాహవేదికపయిక్ = పెండ్లియరుఁగుమీఁద, పద్మావళుల్ = తామరదండలు, శోభిల్లెనని యర్థము. పద్మమనఁగా 'పద్మకం బిన్దుజాలకమ్') అన్నట్లు ఏనుఁగు దేహముమీఁది పొడలు - పొడలవరుసలు శోభిల్లెనని గజపరమయిన యర్థాంతరము.

పెండ్లి యరుఁగునందు దంతపు స్తంభములెత్తి పూగుత్తులు అరఁటిచెట్లు పూర్ణకలశములును గూర్చి మంచివాసన గుబాళించు కస్తూరితో నలికి, తామరపూదండలచే దాని నలంకరించిరని యర్థము.

క. మనుజపతి యపుడు నగపతి, పనుపున మణిపీఠి నమరెఁ బ్రకటితకమలా
కనకాంబరకల్యాణాం, కనకాంతవివాహ సదన కాంచనవేదిక్.

అ. మనుజవిభుఁడు=వసురాజు, అపుడు, నగపతి పనుపునక్ =కోలాహలుని యాజ్ఞచే, ప్రక.....వేదిక్ —ప్రకటిత=ప్రసిద్ధమగుచున్న, కమలా కనకాంబర=లక్ష్మీనారాయణుల యొక్క, కల్యాణ అంకన = పెండ్లిపాటలచేత, కాంత=ఒప్పుచున్న, వివాహసదన = పెండ్లిచవికలలోనున్న, కాంచనవేదిక్ =బంగారపు పెండ్లియరుఁగునందు, మణిపీఠిక్, అమరెక్, అనఁగా గూర్చుండెననుట.

చ. విధివిహితంబుగా బుధగ వీదధిమిశ్రసురద్రుమంజరీ
మధుమధుపర్కముక్ విమల మౌక్తికపాత్రిక దెచ్చి యాగుణో
దధికి నొసంగె మామ మధు దానవవైరికి లచ్చి నిచ్చునం
బుధి యమృతాంశుతో నమృత పూరము మున్నె యొసంగుకైవడిన్.

అ. మామ=మామయగు కోలాహలుఁడు, విధివిహితంబుగాక్ =శాస్త్రోక్తప్రకారమున, బుధగ ...ధమక్ —బుధకవీ=కామధేనువుయొక్క, దధి=పెరుఁగుతోడ, మిశ్ర=కలిసిన, సురద్రు=కల్ప

వృక్షముయొక్క, మంజరీ = పువ్వుగుత్తియందలి, మధు = పూఁదెనెయనెడి, మధుపర్కమున్ — 'సర్వేషా మధికం క్షౌద్రం మధుపర్కే ప్రయోజయేత్' యన్నట్లు తేనే అం దధికముగా జేరును గాన దధిమిశ్రమధువనియు, మధుపర్కమను నామమనియుఁ జెప్పుట తెలియునది. విమల మౌక్తిక పాత్రిక = అచ్చమయిన ముత్తెపుగిన్నెతో.

'తం దద్యా త్కాంస్యపాత్రేణ రాక్నశ్వేతభవేన వా' అని కంచు, లేక, బంగారు, వెండి పాత్రలలో నియ్యవలయునని శాస్త్రీయము. ఇట ముత్తెపుగిన్నె 'శ్వేతభవేన' అనుటంబట్టి కావలెను. శ్వేతమనఁగా శంఖము. శంఖమునఁ బుట్టినవి శ్వేతభవములు. అనఁగా ముత్తెములు కాన, యిట ముత్తెపుగిన్నె యన్నాఁడు. శంఖమున ముత్తెములు పుట్టుట—

"వరశంఖజనితమౌక్తిక, మరయఁగపోతాండమువలె నత్యుజ్జ్వలమై
పరఁగు నది మంత్రసాధన, పరులకుఁ దక్కంగ దుర్లభం బితరులకున్." (రత్నపరీక్ష)

ఇందే ప్రథమాశ్వాసమున—

వీటన్ మీటగు జోటు లేటిపఱదన్ వేమాఱుఁ గ్రీడింపఁ ద
త్పాటీరాంకసపంకశంఖగతముక్తాశ్రేణి యవ్వాసనన్
బాటించున్ మృగనాభిపంకయుతభామాకంబుకంఠాప్తి నే
నాటన్ మిన్కులుగల్గువారి కగు జన్మస్థానసౌఖ్యోన్నతుల్. అని యున్నది.

లెచ్చి, ఆ గుణోదధికిన్ = గుణసముద్రుఁడయిన యా వసురాజునకు, ఒసంగెన్ = ఇచ్చెను. ఏలాగున ననిన, మధుదానవవైరికిన్ = శ్రీమహావిష్ణువునకు, లచ్చిన్ ఇచ్చు, అంబుధి=(పాల) సముద్రుఁడు, అమృతాంశుతోన్ = చంద్రునితోడ, అమృతపూరమున్, మున్నె=ముందుగా, ఒసంగు కైవడిన్ = ఇచ్చినట్లు, ఇచ్చెనని సంబంధము.

ఇట వసురాజునకు-విష్ణునకును, గిరికకును-లక్ష్మికిని, కోలాహలునకును-సముద్రునకును, ముత్తెపు గిన్నెకును - చంద్రునికిని, మధుపర్కమునకును - అమృతపూరమునకును ఉపమానోపమేయభావము. వసురాజునకు గిరికాదేవి నిచ్చినట్టి కోలాహలుఁడు ముత్తెపుగిన్నెలో మధుపర్కమిచ్చుట విష్ణుదేవునకు లక్ష్మి నిచ్చి సముద్రుఁడు చంద్రునితో నమృతపూరము నిచ్చినట్లుండె నని యర్థము. 'మున్నె యొసంగు కైవడిన్' చంద్రుఁడును, అమృతమును బుట్టినపిదప లక్ష్మి యుదయించెనుగాన, అట్లు వారు ముందు పుట్టుట ముందు ముత్తెపుగిన్నెతో మధుపర్క మిచ్చి, పిదప లక్ష్మి నిచ్చునట్లున్నదని పూర్వ సంభవమును పూర్వప్రదానముగా నన్వయించినాఁడు. మౌక్తికపాత్రిక —అనఁగా పాత్రికలో మధుపర్కము. ఇట 'లో' ఆధారాధేయభావమునుబట్టి. అమృతాంశుతోన్ అమృతపూరము— ఇట'తో' తత్సామ్యమునకుఁగాను ఆధారాధేయసంబంధము గ్రహించుట పొసఁగుటకు. అయిన నా సంబంధము పొసఁగదుగావున అమృతాంశునితోఁగూడ అమృతమని సాహచర్యపరముగా భావము. ఈ యర్థభావములు రెంటికిఁ బొసఁగుటకై 'లో'ననక 'తో'నని పెట్టుట. మధుపర్కమున 'సర్వేషా మధికం క్షౌద్రం మధుపర్కే ప్రయోజయేత్' అనుటంబట్టి తేనె మిక్కిలిగాఁ జేరి యుండును. తేనె ఎఱుపుగలసిన నలుపు. ఇందులకు నిందే—

చ. రతిపతి ధర్మకర్త ఋతురా జబలావళి నొంచి యేఁగు దు
ర్మతుల మథించి కైకొనిన మానధనంబుల ముద్ర పెట్టుచోఁ
బ్రతినవదీపికాశిఖిఁ గరంగెడు లక్కయుఁబోలె వంజుల
సితమయి తేఁటి వెగ్గలపుఁ దేనియ గ్రాయుట గంటివే చెలీ. (3-ఆశ్వా-౧౩౭)

అని కరఁగెడు లక్కఁగాఁ దేనెను వర్ణించినాఁడు. తన్మిశ్రమయిన మధుపర్కము తెల్లని యమృతముతో సాటి యెట్లనఁగా దీనితో దధిమొదలగునవియు మిశ్రమయి యుండుటచే తెలుపు వన్నెసాటికి రావచ్చును; లేక 'దధిమధునీ సర్పి ర్వా మధ్వలాభే' అన్నట్లు మధువులేనిచో నేయి కలుపవచ్చును. సర్పిష్మిశ్రమయ్యు నమృతపూరముతో వర్ణసామ్యమును బొందవచ్చును. ఇట మధుపర్కము మామ యల్లునకు మంగళసూత్రధారణమునకు మునుపిచ్చుట యాచారమై కనుపట్టెడి.

పారణచేసె రాజు మధుపర్కపుఁ దేనియ మామ భీమధా
త్రీరమణుండు మంత్రసముదీరణ పూర్వముగాఁగ నీయ. (శృంగార. ఆ-౮౯)

క. విధియుతముగ ఋచరుఁ డవ, న్యధినాథున కొసఁగెఁ బసిఁడి హరివాణమునఁ
మధుర మఖభుగ్గవీదధి, మధురససంపర్కమయిన మధుపర్కంబున్. (మనుచరిత్ర-ఆ-౭౭)

మనుచరిత్రమున 'విద్రుమపాద సువర్ణపీఠిపైఁ బ్రభుతఁదలిర్ప మామ పనుపఁ వసియించె' 'మధురమఖభుగ్గవీదధి మధురససంపర్కమయిన మధుపర్కంబుఁ' అను వీనింజూచియె యిందును- 'మనుజవిభుఁడపుడు నగపతి, పనుపున మణిపీఠి నమరె' ననియు, 'బుధగవీ దధిమిశ్రసురద్రు మంజరీ మధు మధుపర్క' మనియుఁ జెప్పంబడెను. అంబుధి యనఁగా ఉదధి. విష్ణుదేవునికి మామ ఉదధి. (గుణ) ఉదధికి మామ కోలాహలుఁడు. విష్ణుదేవుని మామయైన యుదధికంటె గుణోదధికి మామయైన కోలాహలుఁడు అధికుఁడని వ్యతిరేకము తెలియునది. మామయగు ఉదధికంటె గుణోదధికి మామయైనవాఁ డధికుండగుట యుక్తము. మనుచరిత్రమున 'పసిండిహరివాణమునఁ' మధుపర్క మిచ్చుట 'తం దద్యా త్కాంస్యపాత్రేణ రాకాశ్వేతభవేన వా' అని రాకాపాత్రను విధించుటంబట్టి, ద్రుశబ్దమునకు 'అనోకహాః కుట స్సాలః పలాశీ ద్రుద్రుమాగమాః' అని అమ.

చ. అపుడు పురంధ్రివర్గవృత మై యై చరణాంకకృతార్థమైన క
ప్రపు నునుమ్రుగ్గునై మకర మై పద్మము లేర్పడ నీక్షణప్రభా
స్నపనపవిత్రకుట్టిమము మై నఁ వరనీలనిధుల్ జనింప నా
నృపమణి భాగ్యలక్ష్మి కర మై ణిం దరుణీమణి వచ్చె నొయ్యెనన్. 23

అ. అపుడు, తరుణీమణి = స్త్రీరత్నము - గిరిక, పురంధ్రివర్గవృతయై = ముత్తయిదువుల గుంపుచే పరివేష్టింపఁబడినదై, చరణాంక కృతార్థము =అడుగు గుఱుతులచే ధన్యమయినది, అగు, కప్రపు నునుమ్రుగ్గునైఁ =కప్పురపుపొడితో రచింపఁబడిన నిద్దపు మ్రుగ్గుమీఁద, మకరపద్మములు= మకరము పద్మము అను నిధులు, ఏర్పడఁగానని యర్థము. ఇక్కడ మ్రుగ్గులరూపమున నుండు మకర పద్మములను మకరపద్మనిధులుగా నధ్యవసించుట తెలియునది. మకరపద్మాకార ముద్ర లేర్పడినవని భావము. చరణాంకకృతార్థము అనుచో, చరణాంక=సకలసంపత్సంపాదకములయిన పాదశుభ చిహ్నముల చేత, కృత=చేయఁబడిన, అర్థము=మకరపద్మ నిధులరూపమైన అర్థము-అనఁగా ధనము గలదియనియు - లేక - కప్పురపుపొడియందు అడుగునొత్తుడుచేత రచితమైన మకరపద్మములయిన పాదచిహ్నము లనెడు మకరపద్మనిధిరూపమయిన యర్థముగలదనియు నర్థద్వయము సూక్ష్మదృష్టి చేతఁ దెలియునది. పాదతలచిహ్నములు పద్మాకారముగా నుండుట గలదు.

కాలియడుగు నొత్తుకేక లంటినచోట మెట్టదామరలుగా నేర్పడెననియు చెప్పఁబడియున్నది. కాన కప్పురపుఁబొడియందు పద్మరూపములగు పాదముద్రల నిట పద్మనిధులుగా నధ్యవసించినాడని యెఱుంగునది. ఈక్షణప్రభా = చూపుకాంతులయొక్క, స్నపన = స్నానముచేత, పవిత్ర = పావనమయిన, కుట్టిమమునక్ = నెలకట్టునందు, వరనీలనిధుల్ జనింపక్ = వరనిధియు నీలనిధియును బుట్టఁగానని యర్థము - మేలయిన నీలకాంతిస్తోమములుపుట్టఁగానని భావము. వరములైన నీలకాంతిస్తోమములను వరనిధిగను, నీలనిధిగను నధ్యవసించినాఁడు. ఆ నృపమణి భాగ్యలక్ష్మీకరణిక్ = ఆవసురాజుయొక్క భాగ్యలక్ష్మివలె, ఒయ్యక్ = ఒప్పిదమగునట్లుగా, వచ్చెను.

అనఁగా వసురాజుయొక్క భాగ్యలక్ష్మివంటిదిగానఁ దాను త్రొక్కినచోట మకరపద్మనిధులును దాను జూచినచోట వరనీలనిధులును జనింపఁగా గిరికాదేవి వచ్చినదనుట. నీలశబ్దముచే నీలమణులు నర్థముగనుక నీలరత్నకాంతిసమూహములు తోఁచుటంబట్టి యిందలి యాశయము 'తిరుమలదేవీచరణోదర' యను పద్యమందలి 'స్థలకమల, స్ఫురదిందీవర'శబ్దములచే వ్యక్తమగుఁగా గన్పట్టెడి.

ఉ. ఐదువ లా మహేంద్రగురు కి నానతిఁ గొందెర యెత్తి విశ్వధా
త్రీదయితుక్ సతిం గదియఁ కి దెచ్చిరి వేడ్కఁ బ్రభాతవాతసం
పాదితబోధలైన నవ కి. పద్మిను లాత్మపరాగపాళికా
చ్ఛాదన మావహించి కవ కి జక్కవలం గదియించుకైవడిన్. 24

అ. ఐదువలు = ముత్తైదువలు, ఆ మహేంద్రగురు ఆనతిక్ = ఆ బృహస్పతియొక్క యనుజ్ఞచేత, కొందెర = ఎట్టపట్టు తెర, ఎత్తి=ఎత్తిపట్టి, విశ్వధాత్రీదయితుక్ =సమస్తభూమికిని వల్లభుఁడయిన వసురాజును, సతిక్ = గిరికాదేవిని, వేడ్కక్, కదియఁదెచ్చిరి = సమీపించునట్లు తెచ్చిరి. ఏలాగునఁగా, ప్రభాత...బోధలు = వేకువగాడ్పుచేత పొందఁబడిన వికాసముగలవి, ఐన, నవపద్మినులు = క్రొత్త తామరతీఁగలు, ఆత్మపరాగపాళికా ఆచ్ఛాదనము = తమయొక్క యెట్టని పుప్పొడిపటలముచే మాటును, ఆవహించి = కలిగించి, కపజక్కవలక్ =చక్రవాకపుజతను, కదియించుకైవడిక్ = కదియఁజేసినట్లుగా, కదియించిరని సంబంధము.

ఇట ఉపమానవాక్యమందలి 'బోధ'కు వికాసమనియు-ఎఱుకయనియు, పద్మినులకు తామరతీఁగలనియు-పద్మినీజాతిస్త్రీలనియు నర్థద్వయముగలదు. దీనింబట్టి ఉపమేయవాక్యమునను బృహస్పతియానతిచేత సంపాదితబోధలయిన నవపద్మినులగు ముత్తైదువలు రాజును, సతిని గదియఁదెచ్చిరని నర్థంపుసొంపు సంక్రమించుచున్నది. వాతము 'ప్రభాత'-మందలిదిగావునే పద్మినులకు 'బోధ'. వాతమునుబట్టియే పరాగములేచుట. పద్మపరాగ మెఱుపు గాన కొందెరకు సాటి. 'పద్మపరాగంబు పరఁగిన యరుణోదయంబుకాంతికి ననుడంబుగూర్చి'-(భారత విరాటపర్వము). పరాగముయొక్క 'పాళికా'పటలమును జెప్పుట ఎత్తిపట్టిన తెరవలె పటపుగలిగియుండుటకు. 'కపజక్కవలక్'—ప్రభాతమందే జక్కవలు ఒండొకటిని గవగూడుట. మఱియు రాత్రియంతయు నెడఁబాసియుండిన జక్కవలవలెనే వధూవరులకు నొండొరులకుఁ జూచుటయందును, గూడుటయందును గల గుతుకమును, ఆర్తియు ధ్వనితములు. 'పద్మినులు'—తామరతీఁగలయందు-అనఁగా తామరలందు. జక్కవలకూడికమనుచరిత్రమున—

'అరసి కన్నీటితో మరల తామర యెక్కి వదన మెండఁగ సరోవారి నద్ది
నద్ది త్రావఁగనైఁప కట్టిట్టు గన్గొని, ప్రతిబింబ మిమ్మీంచి బ్రమసి యుఱుక

నుటికి యెఱకలు దడియ వేఱొక్క తమ్మి, కరుగు నరిగి రవంబుతోఁ దిరుగుతేంట్లఁ
బొడుచు ముక్కున మటియును బోవు వెదక, సంజఁ బ్రియుఁ బాసి వగ నొక్క చక్రవాకి.
(మనుచరిత్ర-3-౧౬)

ఆని తామరలయందుఁ జక్రవాకి చక్రవాకము నరయుట చెప్పఁబడియున్నది. తామరతీఁగల యందలి పూవులు వేకువను విరియుటయు, నపుడు సుడియు గాడ్పుచే నందలి పుప్పొడి రేఁగుటయు, నపుడె యొండొరులకయి కవఁగూడ నువ్విళులూరుచున్న జక్కవజంట ఆతామరలయందుఁ గదియుటయు నిట మిక్కిలి స్వాభావికముగ వర్ణితము. వేగుంబోక గాడ్పుచే విరిసిన తామరతీఁగలు తమయెట్టపుప్పొడిని మాటుచేసి జక్కవకవను గదియించునట్లు, బృహస్పతి యనుమతిచే సంపాదిత బోధలైన సువాసిను లెట్టిపట్టు తెరఁ బట్టి వసురాజును, గిరికాదేవిని గదియించిరని యర్థము. ఇం దలంకార ముపమ.

ఉ. రాజకరానుషంగమున కై రామకరాంబుజ మొప్పఁ గన్యకా
రాజితహస్తయోగమున కై రాజకరంబు నతిప్రకాశమై
రాజిల రక్షగట్టుక్రియ కై రాజముఖీకరపంకజంబున
న్రాజకరంబునన్ గురుఁ డొ కై నఱ్చె సమంత్రకకాతుకాంకముల్. 25

అ. గురుఁడు = బృహస్పతి, రాజకరానుషంగమునన్ =వసురాజుయొక్క చేయితాఁకుచేత, రామకరాంబుజము = గిరికయొక్క తామరవంటిచేయి, ఒప్పఁగానని యర్థము. రాజకరములనఁగా చంద్రకిరణములు గనుక చంద్రకిరణానుషంగముచేత, రామ = రమణీయమైన, కరాంబుజము = చేయివంటి తామర యొప్పఁగా నని యర్థాంతరము. కన్యకారాజితహస్తయోగమునన్ రాజకరంబు అతిప్రకాశమయి రాజిలన్ = గిరికాదేవి ఒప్పిదమయిన హస్తస్పర్శముచేత వసురాజుయొక్క హస్తము మిక్కిలి ప్రకాశమై యొప్పినట్లుగానని యర్థము. కన్యారాశియైన హస్తనక్షత్రముతోడి యోగముచేతఁ జంద్రకిరణము ప్రకాశింపఁగానని యర్థాంతరము. ఇంతవఱకు నభేదాధ్యవసాయము. రక్షగట్టుక్రియన్ =రక్షాబంధనముచేసినట్లుగా, రాజముఖీ కరపంకజంబునన్ = గిరిక చేయితామర యందును, రాజకరంబునన్ =వసురాజుయొక్క చేతియందును, సమంత్రకకాతుకఅంకముల్ = వేద మంత్రములతోఁగూడిన కంకణపుగుఱుతులను, ఒనర్చెను - అనఁగా కంకణములు గట్టెననుట.

కాతుక మనఁగా పెండ్లియందుఁ గట్టెడు తోరము. కాతుకమునకు సమంత్రకత్వము ధర్మ శాస్త్రమునందు—

'విశ్వే తాం తే త్యృచా పుంసాం బధ్నీయా ద్దక్షిణే కరే,
అథ వామకరే స్త్రీణాం బృహత్సామేతి మంత్రతః.'

అని యున్నది. కాతుకశబ్దముచే వధూవరుల కది కాతుకావహమగుటయు వ్యంజితము.

మ. సుముహూర్తం బని సన్మనుల్ దెలుప న కై చ్చో దివ్యశై లేంద్రుఁ డా
యమరాధీశహితక్రియానిరతు నా కై యజ్ఞానమాలాకలా
పమనోహారి నకుంఠవిక్రమునిఁగా కై భావించి లక్ష్మీగురు
త్వము దీవింపఁగ ధారవ్రోసెఁ దనయన్ కై వర్ధిష్ణుసంపన్నిధిన్. 26

అ. సన్మనుల్ సుముహూర్తంబు అని తెలుపన్, అచ్చోన్ =ఆయెడ, దివ్యశైలేంద్రుఁడు= దేవతామహిమగల కోలాహలుఁడు, ఆ అమరాధీశహితక్రియానిరతున్ = ఇంద్రునకు ఇష్టమయిన

కార్యమందు ఆసక్తుఁడయిన యా వసురాజునని యర్థము. రాక్షససంహారముచేసి దేవతాధిపతులకు హితమునేయుచుండువానిని - అనఁగా విష్ణువునని యర్థాంతరము. ఆ, అమ్లాన...హారిక - (వసు) అమ్లాన = వాడకుండు, మాలాకలాప = పద్మమాలికయను సొమ్మునేత, మనోహారిక = ఒప్పుచున్న వానిని. (విష్ణు) వైజయంతీ మాలికాలంకృతుని, అకుంఠ విక్రమునిఁగాక = (వి అనఁగా పక్షి, ఇట గరుడుఁడు. క్రమ మనఁగా సంచారముగనుక) మొక్కవోని గరుత్మత్సంచారముగలవానినిగా- అనఁగా నారాయణస్వరూపునిఁగా - భావించి యని యర్థము. వసురాజు అకుంఠితపరాక్రమముగల వాఁడని భావము. లక్ష్మీగురుత్వము దీపింపఁగాక = లక్ష్మీజనకత్వము ప్రకాశింపగానని యర్థము - సంపత్తిగౌరవము దీపింపఁగా నని భావము. వర్ధిష్ణుసంపన్నిధిక =వృద్ధిఁబొందెడు సంపదల కాస్పదమయిన లక్ష్మీదేవినని యర్థము. అభ్యుదయమునకు నిధియైనదాని నని భావము. తనయక్ = కొమార్తను, ధారవోసెను=ఉదకధారాపూర్వకముగా దానముచేసెను.

కన్యాదానముసేయునపు డల్లుని విష్ణుస్వరూపునిఁగాఁ దలఁచి యతనికిఁ గన్య లక్ష్మీగా నను సంధించు మంత్ర ముచ్చరించుచు ధారవోయుటంబట్టి యీ పద్యార్థము నిబంధింపఁబడెను.

వసురాజును 'అకుంఠవిక్రమునిఁగా' నని విష్ణువుగా నర్థముగూర్చుటచే 'అమ...నిరతుక' 'అమ్లాన...హారిక' అను విశేషణములు సయితము రాజునకును విష్ణునకును జెల్లునట్లు రచింపఁబడెను. రాజు విష్ణుఁడుకాఁగా, కన్యాదాతయగు కోలాహలుఁడు సముద్రుఁడు గావలయునుగాన 'లక్ష్మీగురు' శబ్దము. ఇఁక గిరిక 'లక్ష్మీ' కావలయునుగాన 'వర్ధిష్ణుసంపన్నిధి' విశేషణము.

మ. నతచూడాపరికర్మచంద్రతపనుల్ కి నక్షత్రదామంబునం
బ్రతిబింబింపఁగ నున్న కన్నెయఱుతక్ కి మాంగల్యసూత్రంబు శా
శ్వతకల్యాణగుణావహుం డునిచెనా కి చంద్రార్కనక్షత్రసం
తతిపై మించు తదీయనిత్యగుణముల్ కి నాకుల్ ప్రశంసింపఁగన్. 27

అ. నత...తపనుల్ - నత = సిగ్గుచేత వంచుకొనఁబడిన, చూడా=శిరస్సునందలి, పరికర్మ చంద్రతపనుల్ = అలంకారభూతులయిన చంద్రసూర్యులు, నక్షత్రదామంబునక్ = ముత్తైపుహార మునందు, ప్రతిబింబింపఁగక్ =ప్రతిఫలించునట్లుగా, ఉన్న, కన్నె అఱుతక్ = గిరికాదేవి కంఠమందు, మాంగల్యసూత్రంబు=మంగళసూత్రమును, శాశ్వతకల్యాణగుణ ఆవహుండు=శాశ్వతమయిన మంగళసూత్రము నావహించువాఁడని యర్థము. శుభగుణావహుఁడని భావము. అట్టి వసురాజు, ఉనిచెను. ఏలాగున ననఁగా—ఆచంద్ర...మించు=(ఇచట 'ఆఙ్' 'ఆజీవదర్థేఽభివ్యాప్తౌ సీమార్థే ధాతుయోగజే' అమ. అనునట్లు అభివ్యాప్త్యర్థకము) చంద్రసూర్యులు నక్షత్రసమూహములనెడి వీని మీఁద వ్యాపించుచున్న, తదీయనిత్యగుణముల్ =ఆ గిరికాదేవియొక్క నిత్యములయిన సుగుణములని యర్థము. ప్రతిబింబించు చంద్రార్కులతోఁగూడిన నక్షత్రదామముమీఁద నున్న గిరికాదేవి మంగళసూత్రత్రయమునని యర్థాంతరము. (మంగళసూత్రత్రయమనుటకు గృహ్యకారులు—

'మాఙ్గల్యతన్తునా ఽనేన బద్ధ్వా మఙ్గళసూత్రకమ్,
హేమహస్తసరం బద్ధ్వా కణ్ఠే చ త్రిసరం తథా.'

అని యున్నది. ఈ యాచారము దేశాంతరవిషయమని తెలియునది.) నాకుల్ = దేవతలు, ప్రశంసింపఁగక్ = కొనియాడఁగా, మంగళసూత్రమును కట్టెనని సంబంధము.

ఆచంద్రార్క....నిత్యగుణముల్ -ఆ గుణములు చంద్రసూర్యనక్షత్రములపై వ్యాపించెననఁగా భూమియందు వ్యాపించి, యూర్ధ్వలోకమందును వ్యాపించినవనుట. కావునఁనే నాకులు ప్రశంసించుట. గిరిక తలవంచుకొనఁగా ఆమె నొసటి చంద్ర సూర్య భూషణములు వక్షమందలి నక్షత్ర దామమునఁ బ్రతిఫలించెను. ప్రతిబింబిత చంద్ర సూర్య కలితనక్షత్రదామముపయి నున్న మూఁడు మంగళగుణ (సూత్ర)ములను చంద్ర సూర్య నక్షత్రపు సమూహముపయి వ్యాపించిన మంగళగుణములుగా అభేదాధ్యవసితి చేసినాఁడు. రాజు శాశ్వతకల్యాణగుణావహుఁడు గావునఁనే కన్నెకు నిత్య (శాశ్వత)ములగు వినయాదిగుణములు. శాశ్వతమంగళసూత్రావహుండుగాన మాంగల్యసూత్రము. ముప్పేటలు ఆచంద్రార్కసంతతిపైమించుట ఆచంద్రార్కనక్షత్రస్థాయి యగుట యని భావములు ధ్వనించెడిని. నక్షత్రదామమనుటకు 'సైవ నక్షత్రమాలా స్యా త్సప్తవింశతిమౌక్తికా' అని అమ. • ఇరువదియేడు ముత్తెము లుండినది గాన యిరువదియేడు నక్షత్రములుగా రూపణమునకుఁ బొసఁగుట.

చ. అతివ సతీకరోన్నమిత కై యై విభునౌదల సేసఁ జల్లెఁ ద
త్పతినవమౌళిరత్నగత కై భవ్యనిజాకృతి చూచి కంటిరే
పతిశిర సెక్కె నీ తృణమె కై బాల యటంచు ధరాధరోపరి
స్థితి సరిదాత్మసంభవకుఁ కై జెల్లఁడె యంచు సఖుల్ వచింపఁగన్. 28

అ. అతివ=గిరికాదేవి, సతీకర+ఉన్నమితయై=పతివ్రతా స్త్రీల హస్తములచేత ఎత్తఁబడినదై, విభు నౌదలక=పతియైన వసురాజు శిరస్సునందు, సేసక=తలఁబ్రాలును, చల్లెను. ఏలాగున ననిన, తత్పతి = ఆ వసురాజుయొక్క, నవ = క్రొత్తదయిన, మౌళి = కిరీటమందలి, రత్న=రత్నములయందు, గత = పొందియున్న-అనఁగా ప్రతిఫలించిన, భవ్య = మేలయిన, నిజాకృతిక=తనయొక్క రూపమును, చూచి, కంటిరే = చూచినారటే, బాల=ఈ చిన్నది, ఈ తృణమె, పతిశిర సెక్కెను=పెనిమిటి తలపై కెక్కెను, అటంచును, ధరాధర ఉపరిస్థితి= పర్వతముమీఁది యునికి, సరిత్+ఆత్మసంభవకుక=నదికిఁ బుట్టినదానికి, చెల్లఁడె అంచునని యర్థము. (వసు)రాజ శిరఃస్థితి శుక్తిమతీసంభవయైన గిరికాదేవికిఁ జెల్లదా యని భావము. సఖుల్ వచింపఁగన=చెలికత్తెలు సరసోక్తులాడఁగా, నేసచల్లెనని సంబంధము.

ఉ. శుక్తిమతీకుమారి కర కై శుక్తుల ముత్తెపుసేస చల్ల నా
రక్తసరోజపాణిపయి కై రమ్యగుణాబ్ధియు నట్ల నించెఁ ద
న్నాక్తికముల్ వధూకచస కై మూజకరాంబుజకాయకాంతిసం
సక్తి ననేకవర్ణమణి కై జాలముతై విభవంబుఁ దెల్పఁగన్. 29

అ. శుక్తిమతీకుమారి= గిరికాదేవి, కరశుక్తులక=చేతులనెడు ముత్తెపుఁ జిప్పలచేత, ముత్తెపు సేస చల్లక = ముత్యాల తలఁబ్రాలుపోయఁగా. ఇట శుక్తిమతీకుమారి యను విశేషణముచే తల్లి శుక్తులు గలదిగాన కుమారియు కరములనెడు శుక్తులు గలదని సారస్యము దెలియునది. ఆ రక్తసరోజ పాణిపయిక =ఎఱ్ఱదామరపువ్వులవంటి చేతులుగల యా గిరికమీఁద, రమ్యగుణాబ్ధియక =రమ్యగుణాబ్ధియనెడు అబ్ధియును-అనఁగా సుగుణసముద్రుఁడయిన వసురాజనెడు సముద్రుఁడును, అట్ల నించెక =ఆతీరుగనే ముత్యాలతలఁబ్రాలు నించెను. ఏలాగుననిన, తత్ మౌక్తికముల్ =ఆముత్తెములు, వధూ...సక్తిక -వధూ=గిరికయొక్క, కచసమాజ=తలవెండ్రుకల గుంపులయొక్కయు, కరఅంబుజ= చేదామరలయొక్కయు, కాయ=మేనియొక్కయు, కాంతి = కాంతులయొక్క, సంసక్తిక =

సంబంధముచేత, అనేక వర్ణమణిజాలములై=పెక్కు వన్నెలు గల రత్నసమూహములై - అనఁగా కచకాంతిచేత ఇంద్రనీలములును, కరకాంతిచేత పద్మరాగములును, దేహకాంతిచేత పుష్యరాగములును నయినవనుట. విభవంబు తెల్పఁగన్, అట్లు, నించెనని వెనుకకు నన్వయము.

శుక్తిమతీకుమారికి రమ్యగుణాబ్ధిని వరించుటయె యందము. నదీకన్యకు నబ్ధియేకదా వరణీయుఁడు. శుక్తిమతీసంభవయందును ముత్తెములు, అబ్ధియందును ముత్తెములు. కాన పరస్పరపరివర్తనము. రక్తసరోజపాణి—యిది ముత్తెము లనేకవర్ణము లొందుట కొక కారణము గాన సాభిప్రాయము. 'అనేకవర్ణమణిజాలము' ఇందులకు సంవాదము—

'జానక్యాః కమలామలాఞ్జలిపుటే యాఃపద్మరాగాయితాఃకాఃపద్మరాగాయితాఃకాఃపద్మరాగాయితాఃక

సూర్యుఁడు చీఁకటిమునరు మాన్చి తామరశేకులు విరియఁ గిరణాగ్రముల నిగిడించుచు, నాకాశమున మిక్కిలి ప్రకాశించుచుఁ, దనతోడి మిక్కిలి కూడిక చేత నగ్నికి నతిశయప్రకాశము గూర్చినాఁడని గదా యర్థాంతరము. పగట సూర్యుఁ డుదయించుటయు, నస్తమించునపుడు అగ్నియందుఁ దన తేజము నుంచుటయునని యుండఁగా రాత్రియం దుదయించుటయు, ఉదయించునపుడు తన తేజ మగ్నియం దుంచుటయు ననుట మహాద్భుతముగదా. కాన యర్థాంతరము మహాద్భుతముగ నుండెను. మహాద్భుతంబుగ ననుటచే నర్థాంతరము నూహ్యము.

ఉ. లేజవరాలిపాణియుగ ళీపరిరంభణపాటలీభవ
ల్లాజచయంబు భావినిఖి ళీ లక్రతుభుక్తినిమంత్రణాక్షత
శ్రీజనకంబు గాఁగ నుని ళీ చెఱ శిఖి నా శిఖియుం బ్రసన్నుఁడై
యాజితచిత్తభూరతుల ళీ కారతు లిచ్చెఁ బ్రదక్షిణార్చులన్. 31

అ. లేజ...యంబు - లేజవరాలి = లేఁతవయస్సుగల గిరికాదేవియొక్క, పాణియుగళీ = చేదోయియొక్క, పరిరంభణ=కౌఁగిలింత చేత - పట్టుకొనుట చేతనగుట, పాటలీభవత్ = తెలుపును ఎఱుపును గలసిన పాటలవర్ణమగుచున్న, లాజచయంబు =వరిపేలాలు, గిరికచేతు లెఱ్ఱని కాంతిగలవి గాన తత్సంపర్కముచేతఁ దెల్లని లాజలు పాటలవర్ణములయినవని తెలియునది. భావి...గాఁగన్ - భావి=మీఁదటి, నిఖిలక్రతు=అశ్వమేధాంతములయిన సకలయాగములందలి, భుక్తి = భోజనము కొఱకు, నిమంత్రణ = నియమించిపిలుచుటకొఱకైన, అక్షత=అక్షింతలయొక్క, శ్రీ = పెంపునకు, జనకంబుగాఁగన్ = కలిగించునది యగునట్లుగా, శిఖిన్ = అగ్నియందు, ఉనిచెను. అనఁగా అగ్నియందు లాజహోమము చేసె ననుట. ఆ శిఖియున్=ఆ యగ్నిహోత్రుఁడును, ప్రసన్నుఁడై= అనుగ్రహించినవాఁడై, ఆ జితచిత్తభూరతులకున్=సౌందర్యము చేత జయింపఁబడిన మన్మథుఁడును రతీదేవియును గలవారికి-అనఁగా వసురాజునకును గిరికాదేవికిని, ప్రదక్షిణఅర్చులన్=కుడివైపుగా చుట్టు జ్వాలలచేత, ఆరతు లిచ్చెను.

ఇట నాయిక లేజవరాలు. 'పాణియుగళీపరిరంభణ'—అట్టిది రెండుచేతులను బిగియఁ గౌఁగిలించుకొనఁగా 'పాటలీభవత్' లాజలేని రక్తిమఁ బూనకుండునా ! అని 'లేజవరాలు' 'పరిరంభణ' శబ్దములచే లాజలయందు నాయకత్వము ధ్వనించుచున్నది. 'లేజవరాలు చెక్కఁగీటిన వనవల్చు బాలకుఁడు డెందమునం గలఁగంగనేర్చునే' యనుచో లేజవరాలిచేతితాఁ కెంతయు వయసుకాండ్రకు రసోద్దీపకముగదా. అట్టి లేజవరాలే 'పాణియుగళీ' తన రెండుచేతులను 'పరిరంభణ' బిగియఁ గౌఁగిలింపఁగా 'పాటలీభవత్' రక్తి కలుగకమానదు. 'నిఖిలక్రతు'—ఒక్కక్రతువుగాదు, పెక్కులందు భోజనము. నిమంత్రణ - ఊరక పిలుచుట కాదు - త్రోసిపుచ్చరాకుండునట్లు నియమముతోఁ బిలుచుట. నిమంత్రణ మనఁగా—

'అత్ర యస్యాకరణే ప్రత్యవాయస్తన్నిమన్త్రిణమ్. యథా—'ఇహ భుఞ్జత భవాన్' యస్యాకరణే ప్రత్యవాయో న స్యాత్ తదామన్త్రిణమ్. యథా—'ఇహ శయీత భవాన్' ఇతి నిమన్త్రిణామన్త్రిణయో ర్భేదః' (ముగ్ధబోధటీకా—దుర్గాదాసు)

అన్నట్లు చేయకుండరాని పిలుపు. అందులకై అక్షతలు పెట్టుట మతింత నియమాత్యతిశయమునకు, అపరిహార్యత్వమునకును. అన్నింటిక్రతువులం దట్టి పిలుపు గలుగఁగలదుగాన శిఖి ప్రసన్నుఁడగుట. ప్రసన్నుఁడయినందులకు ఫలమే దక్షిణార్చులు. అది శుభసిద్ధిసూచకము. అంతేకాని ఆరతు లిచ్చుట

చూపఱి కనుఁబాటు తగులకుండుటకై యారతు లిచ్చుట. ప్రదక్షిణముగాఁ దిరుగు జ్వాలలు ప్రదక్షిణముగా బడిసి రానిచ్చు ఆరతిదీపములవలె నుండుటచే ఆరతులుగా నధ్యవసించినాఁడు. ఒక్కయారతిదివ్వె గాదు—'అర్చుల' ఆ సౌందర్యాతిశయమునకు పెక్కు దివ్వె లారతు లిచ్చినాఁడు. అగ్ని కుడివై పుగాఁ బ్రజ్వరిల్లుటచే శుభము చేకూడునని ప్రసిద్ధము.

మ. జనకోత్సంగనివాసవాసననొ రా ౙ జన్యస్తహస్తాభిమ
ర్శనసౌఖ్యామృతపారవశ్యముననో ౙ సైఁచెఁ శిలాయోజనం
బని సాధ్వుల్ వెగడం బ్రియాంఘ్రి సనెకల్ ౙ హత్తించె భూజాని త
ద్ధనభాగ్యంబు ఝుళంఝుళత్కటకర ౙ త్నంబుల్ ప్రశంసింపఁగన్. 32

అ. భూజాని=వసురాజు, జనక + ఉత్సంగనివాస వాసననొ=తండ్రియైన కోలాహల పర్వతుని యొక్క తొడయందలి ఉనికియొక్క సంస్కారము - అనఁగా అలవాటు - చేతనో, లేక, రాజ... వశ్యముననో - రాజ = వసురాజుచేత, న్యస్త = ఉంపఁబడిన, హస్త=చేతియొక్క, అభిమర్శన = అంటుటవలన నయిన, సౌఖ్య అమృత = అమృతప్రాయమైన సుఖభావముచేత, పారవశ్యముననో= మైమఱపుచేతనో, శిలాయోజనంబు=జాతితోఁ గూర్చుటను- తాయితాఁకుననుట. సైఁచెఁ=సహించెను. అని, సాధ్వులు = పతివ్రతలు, పొగడఁ, ప్రియాంఘ్రిఁ = ప్రియురాలి పాదమును, సనెకల్, హత్తించెఁ = తాఁకించెను. ఎట్లనిన-తద్ధనభాగ్యంబు=ఆ సన్నెకల్లుయొక్క లోకిక్కించుట అను గొప్పభాగ్యమును, ఝుళంఝుళత్ కటకరత్నంబుల్ = ఝుళంఝుళమని ప్రోఁగుచున్న అందెలయొక్క మణులు, ప్రశంసింపఁగఁ=శ్లాఘించినట్లుగా, సన్నెకల్లు హత్తించెనని సంబంధము.

గిరిక యడుగు లత్యంతకోమలములు. అది సన్నెకంటి తాఁకుడును సైఁచుట అభ్యాసవాసనచేగాని, పారవశ్యముచేతఁగాని కావలయు. వాసనయేని జనకోత్సంగ నివాసముయొక్క వాసన. పారవశ్యమేని రాజన్య...అమృతమువలని పారవశ్యము కావలయును. తద్ధనభాగ్యంబు కటక మణులు ప్రశంసించుట తామును శిలాజాతియే కావున. మనజాతిలోని సన్నెకల్లు గిరికాపదస్పర్శ భాగ్యముంబొందె నని ఝుళంఝుళధ్వనిచేఁ బొగడినవి. రాజు ప్రియురాలియడుగు నెత్తి యందియలు ఝుళంఝుళమని మొరయుచుండ సన్నెకల్లు మెట్టించెనని తాత్పర్యము.

చ. సిరులు ఫలింప దంపతులు ౙ చెంత నరుంధతిఁ జూచుచోఁ బర
స్పరనయనాంతముల్ గదియ ౙ బాలికచూపులు పర్వె నప్పుడ
ప్పరమసతీపదాబ్జముల ౙ పై భవదీయసువాసినీత్వమై
ఖరిఁ గరుణింపు మంచు విరి ౙ గల్వలఁ బూజలు సల్పెనో యనన్. 33

అ. దంపతులు = వధూవరులు, సిరులు ఫలింపఁ = సకల సంపదలును ఒనఁగూడుకొనఁ, చెంతఁ = పెండ్లికై వచ్చి పొంత నేయున్న, అరుంధతిని, చూచుచోఁ = చూచెడిసమయమందు, పరస్పరనయన అంతముల్ = ఒండొరుల కడగన్నులు, కదియఁ = తారసింపఁగానే, ఇరువుర గన్నులను ఒక్క లక్ష్యమునందే గిట్టికొనుటచే కడగన్నులు కదిసినవనుట.కడగన్నులు గదియుటవలన కడగంటి చూపులును గదియుట వ్యంజితము. బాలిక చూపులు=గిరిక చూపులు, అప్పుడు, అప్పరమ సతీ పదాబ్జములపైఁ=పరమపతివ్రతయైన యా యరుంధతియొక్క యడుగుఁదామరలమీఁద,వ్యాపించెను. దంపతుల కడగంటి చూపులు గదియఁగానే గిరిక లజ్జచేఁ దలవంచెననియు, ఆయమ

చూపు లరుంధతియడుగులపయిని ప్రసరించెననియుఁ దాత్పర్యము. ఆ ప్రసరించుట యెట్లుండె ననఁగా - భవదీయసువాసినీత్వైఖరిన్ = నీదు ముత్తైదువతనమయొక్క తీరును - నీ ముత్తైదువతనము వంటి ముత్తైదువతనమును, కరుణింపుమంచున్ = దయసేయుమని, విరిగల్వలన్ = వికసించిన కలువ పూలచేత,పూజలుసల్పెనో యనన్, బాలికచూపులు పరమసతీపదాబ్జములపైఁ బర్వెనని సంబంధము.

ఎలజవ్వని చూపులు వల్లగలువలవలె నుండును—

'నీరా త్తీర ముపాగతా శ్రవణయో స్సీమ్ని స్ఫురన్నేత్రయోఃశ్రోత్రే లగ్న మిదం కి ముత్పల మితి జ్ఞాతుం కరం న్యస్యతి,శైవాలాఙ్కురశఙ్కయా శశిముఖీ రోమావలీం ప్రోంఛతిశ్రాన్తాస్మీతి ముహుఃసఖీ మవిదితశ్రోణీభరా పృచ్ఛతి.' (రసమంజరి)

సీ. వెలయించి రభిజాత శ్రే వేదులతో జాత, వేదుఁ బ్రబదక్షిణా శ్రే పాదనములఁ
గాంచిరి ధ్రువపదం శ్రే బంచితామరవర్య, వరముతో నుత్తరో శ్రే త్తరముగాఁగఁ
దాల్చిరి గురుతపోధ శ్రే నుల దీవనలతో, నమృతవర్ణంబు లా శ్రే ర్ద్రాక్షితములు
తిలకించి రవలోకి శ్రే చలకిరీటములతో, రత్నరమ్యములు నీ శ్రే రాజనములు

తే. తనిపి రనుపాధికహవప్రశ్రేద త్తరుచిమ, దమృతసారాన్న సామగ్రిశ్రేనాత్మబంధు
జాతములతోమహోత్సవాశ్రేయాతసకల,శతమఖపురాధివాసులశ్రేసతియుఁబతియు.

అ. సతియుక్ పతియుక్ = గిరికాదేవియును వసురాజును, అభిజాతవేదులతోక్ = (అభిజాతు లనఁగా 'అభిజాతస్తు కులజే బుధే' అ. మంచికులముగలవారు. వేదులనఁగా వేదముగలవారు) సత్కులీనులయిన శ్రోత్రియులతోడ, జాతవేదుక్ = అగ్నిహోత్రుని, ప్రదక్షిణాపాదనములక్ (ప్రదక్షిణ+ఆపాదనములక్) = పలగొనుట గలిగించుటలచేతను, (ప్రదక్షిణా+ఆపాదనములక్ = ప్రకృష్టములయిన దక్షిణలను గలిగించుటలచేతను,) వెలయించిరి = ఉల్లసిల్లఁజేసిరి. అగ్నిదేవునిఁ బ్రదక్షిణములచేతను, శ్రోత్రియులను ప్రకృష్టదక్షిణలచేతను వెలయించిరని యర్థము.

అంచిత అమరవర్య వరముతోక్ =ఒప్పుచున్న మేటిదేవతల వరముతోడ, ధ్రువపదంబు = ధ్రువునియొక్క స్థానమును, ఉత్తరోత్తరముగాఁగక్ = ఉత్తరస్థితములయిన చుక్కలకు ఉత్తరముగాను, ఉత్తరోత్తరాభివృద్ధిగాను, కాంచిరి. ఉత్తరమున ధ్రువపదమును జూచిరనియు, ఉత్తరోత్తరాభివృద్ధిగా దేవతావరము పడసిరనియు నర్థము.

గురుతపోధనుల దీవనలతోక్ = పెద్దలయిన మునులయొక్క దీవనలతోడ, అమృతవర్ణంబులు ఆర్ద్రాక్షితములు = అమృతమువలెఁ దెల్లని వన్నెగల యక్షింతలని యక్షతపరమైన యర్థము. అమృతాక్షరములు గలవియని దీవనలపరమైన యర్థము గనుక అమృతధవళాక్షతములను - అమృతాక్షరసహితములైన దీవనలను, తాల్చిరి.

అవలోకి...లతోక్ -అవలోకి=చూచెడువారియొక్క, చల=శిరఃకంపమువలన చంచలములైన, కిరీటములతోక్, రత్నరమ్యములు = (నీరాజనపరముగా) రత్నములవలె రమ్యములైనవి- (కిరీటపరముగా) రత్నముల చేత రమ్యములయినవి, అగు నీరాజనములను, తిలకించిరి=చూచిరి. ఆ వధూవరులనుచూచిన రాజులందఱును మెచ్చి,రత్నఖచితమకుటయుక్తములయిన శిరముల నల్లార్చిరనియు,కనుఁబాటు తగులకుండుటకై తోడనే రత్నములవలె వెలుంగుచున్న హారతులను నివాళించిరనియు నర్థము.

ఆత్మబంధుజాతములతోఁ = తమ బంధువుల సమూహముతోడ, మహోత్సవ = వివాహమను పెద్దవేడుకకు, ఆయాత = వచ్చిన, సకల = సమస్తమైన, శతముఖపురాధివాసులఁ = ఇంద్రపట్టనమే నివాసముగాఁగల దేవతలను, అను...సామగ్రిఁ - అనుపాధిక=అయత్నసిద్ధమైనదియు - తనంతటనే కలిగినదియు, హవప్రదత్త=హోమముచేత ఈఁబడినదియు, రుచిమత్ =చవిగలిగినదియు, అగు, అమృతసార అన్నసామగ్రిఁ =హవనముచేత దత్తమైనది గనుక అమృతరూపమైన సారాన్నము నిండుఁదనముచేత, తనిపిరి=దేవతలను దృప్తిపొందించిరనియు - అయత్నసిద్ధమైనదియు, హవప్రదత్తము = ఆహ్వానముచేత ఈఁబడినదియు, రుచిమత్ = పద్రుచులు గలదియు, అమృతసార = అమృతమువలె సారమైనదియు నగు అన్నసమృద్ధిచేత ఆత్మబంధువులను దృప్తిఁబొందించిరనియు నర్థము. హవిస్సుచేత ఈఁబడినది అమృత మనఁబడును. ఇదియే యజ్ఞశేష మందురని తెలియునది.

క. వీడు చదివించె నయ్యోడ, వీడనివేడుక బలారి కి విబుధులతోఁ లే
వీడు మణు లనఁగఁ దగు తన, వీడునఁ గల మానికములు కి వివిధాంబరముల్.

అ. అయ్యోడఁ =ఆసమయమందు, బలారి=ఇంద్రుఁడు, విబుధులతోఁ =దేవతలతోడ, వీడనివేడుకఁ = శిథిలముగాని యుత్సవముచేత, లేవు ఈడు మణులు అనఁగఁ తగు = వీనికి సాటియైన మణులు లేవనునట్లు దగియున్న, తనవీడునఁ =తనపట్టణమునందు, కల మానికములును, వివిధ అంబరముల్ = నానావిధములైన మేలు వస్త్రములును, వీడు చదివించెఁ = కట్నము చదివించెను.

సీ. గండశైలములకుఁ గి గరపాదములు వచ్చె, నో యన మెఱయు నా గి గాయుతములు
హరిణజాతికి మరు కి న్నిరసనోద్ధతి గల్గె, నోయనఁ దగు సైంధ కి వ్రోత్కరములు
నంభోదములకుఁ బా కి యనిమించులొదవెనో, యనమించుమణిమయ కి స్యందనములు
నవలతావళికి యాన కి విలాస మెసఁగెనో, యనఁ బొల్చు సరసక కి న్యాయుతంబు

తే. లాత్మమణిహేమరజతంబు కి లపుడయుచిత, తనువులువహించెనో యనఁ కి దనరువివిధ
శయనపాత్రాసనములు భూ కి జాని కొసఁగె, హరికృపాలబ్ధశుభశాలి కి యచలమౌళి.

అ. హరికృపాలబ్ధశుభశాలి = ఇంద్రుని దయచేత పొందఁబడిన శుభములచేత ఒప్పుచున్న వాఁడగు, అచలమౌళి = కోలాహలుఁడు, భూజానికిఁ = వసురాజునకు, గండశైలములకుఁ = గండశిలలకు - పెద్ద పెద్ద బండతాలకు, కరపాదములు వచ్చెనో యనఁ = తొండములును కాళ్లును వచ్చెనాయేమి యన్నట్లుగా, మెఱయు = ప్రకాశించునట్టి, నాగాయుతములు = ఏనుఁగుల పదివేలు-పెక్కు పదివేల యేనుఁగులనుట.

హరిణజాతికిఁ =లేళ్ల సమూహమునకు, మరుత్ +నిరసన+ఉద్ధతి=వాయువును తిరస్కరించెడి యొగపు, (వాయువునకు లేళ్లు వాహనములై క్రిందపడియుండినవి. వానికి యిప్పుడు వాయువు నతిశయించునట్టి యుద్ధతి,) కల్గెనోయనఁ, తగు, సైంధవములు = గుఱ్ఱములును, వాయువునకును, లేళ్లకును మించిన వేగముగల గుఱ్ఱములనుట.

అంభోదములకుఁ = మేఘములకు, పాయనిమించులు = ఎడతెగని మెఱుపులు, ఒదవెనో అనఁ = పొందినవా యేమి యనునట్లుగా, మించు, మణిమయ స్యందనములు = రత్నమయములయిన రథములును, నవలతావళికిఁ = లేఁదీఁగల గుంపులకు, యానవిలాసము = నడసొబగు, ఎసఁగెనో యనఁ, పొల్చు, సరసకన్యా అయుతంబులు = పదివేలకొలఁది రసికురాండ్రగు స్త్రీలును.

ఆత్మమణిహేమరజతంబులు=తనయందలి రత్నములును బంగారమును వెండియు, అపుడ= ఆసమయమందే, ఉచితతనువులు = తగినట్టి దేహములు, వహించెనోయనక, తనకు, వివిధ = పలు దెఱంగులయిన, శయన = శయ్యలును, పాత్ర = పాత్రములును, ఆసన=ఆసనములును, ఒసఁగెను.

గండశిలాదులు పర్వతస్థితపస్తువులుగాఁ దెలియునది.

సీ. కస్తూరిమెకములు గ కమ్మజవ్వాదిపి, ల్లులు సుమ్మివి మదంక గ విలసితములు
ఘనసారకదళికల్ గ గంధద్రువులు సుమ్మి, వి మదీయజీవన గ సమధికములు
కిన్నరద్వంద్వముల్ గ కీరరాజములు సు, మ్మివి మదీయక్రోడ గ వివళితములు
మాణిక్యసారంబు గ లాణిముత్యములు సు,మ్మివి మదాకరవంశ గ హిండితంబు
తే. లివి మృదులదివ్యవసనంబు గ లివి యమూల్య
భూషణము లివి యమ్లాన గ పుష్పములు మ
దగ్రసంతానజములు సు గ మ్మనుచుఁ దెలిపి
యల్లునికి నిచ్చె వెండియు గ నాదరమున. 37

అ. కమ్మ = సొగసయిన—లేక, కమ్మజవ్వాది = ఇంపయిన వాసనగల జవ్వాది. ('కమ్మ జవాది వాసనలు గ్రమ్మఁగ', 'కమ్మ వలపు' ఇత్యాదులందుఁ కమ్మ శబ్దము వాసనకు విశేషణముగా ప్రయుక్తములు.) ఇవి, మత్ అంకవిలసితములు = నాఒడియందు ఒప్పునవి - నా ఒడియం దిడి ప్రేమతోఁ బ్రోచినవి యనుట. నాదాపున నొప్పుచుండునవని యర్థాంతరము.

ఘనసారకదళికల్ = కర్పూరపు అరంటులును, గంధద్రువులు = శ్రీచందన వృక్షములును, ఇవి, మదీయజీవన సమధికములు = నాయొక్క బ్రతుకునకంటె ఎక్కుడయినవి - అనఁగా నా ప్రాణమునకంటె హెచ్చయినవని యర్థము. జీవనమనఁగా జలమును గనుక, నాయందలి జలముల వలన అధికములయినవని అర్థాంతరము.

కిన్నరద్వంద్వముల్ = కిన్నరపక్షిమిథునములును, కీరరాజములు = రాచిలుకలును, మదీయ క్రోడ వివళితములు = నాఒళ్ళోనందు వర్తించునట్టివి. అక్కున మక్కువతోఁ బెట్టుకొని పెంచిన వని యర్థము. క్రోడమనఁగా గుహయు. నాదు గుహాంతరమందుఁ బ్రవర్తించునట్టివని యర్థాంతరము.

మాణిక్యసారంబులు = పద్మరాగమణిశ్రేష్ఠములును, ఆణిముత్తెములును, మత్ ఆకరవంశ హిండితములు=నాకు గనియైన కులమందు ప్రవర్ధితములయినవని యర్థము. మత్ = నాయందలి, ఆకర = గనులయందును, వంశ = వెదుళ్లయందును, హిండితములని యర్థాంతరము.

వసనంబులు = వస్త్రములు, అమూల్య = వెలలేని, అమ్లాన = వాడని, ఈ వసన భూషణ పుష్పములు మూఁడును, మదగ్రసంతానజములు = నా జ్యేష్ఠపుత్ర సంభవములని యర్థము. జ్యేష్ఠ పుత్రుని సంతానము తండ్రికిఁ బ్రియతమ మగుట ప్రకటము. అగ్రభాగములందలి సంతానము లనెడు దేవవృక్షములవలనఁ బుట్టినవని యర్థాంతరము. కల్పవృక్షములుగాన వస్త్ర మాల్య భూషణ ముల నిచ్చుట. అనుచుక, తెలిపి, అల్లునకుక, వెండియుక, ఆదరమున, ఇచ్చెను.

(అంక) తొడయం దిడి పెంచుట, (జీవన) ప్రాణములకంటె నెక్కుడగుట, (క్రోడ) అక్కునఁ బెట్టుకొని ప్రోచుట, కులమునందు వర్ధిలుట, పెద్దకొడుకు బిడ్డలగుట—యివి మూఁడును అత్యంత ప్రియములగుటకు సూచకములుగాన యిట్లు చెప్పఁబడినవి. ఇట్టి గారాబువస్తువుల నల్లునకిచ్చుట 'వెండియు నాదరమున.'

చ. అసదృశభక్తి శుక్తిమతి గ యాత్మజరత్నములక్ నిరంకుశ
దివ్యసృమరదీప్తివాని శుచి గ వృత్తమహత్త్వమువాని నన్నిటిక్
వసున కొసంగి యయ్యెడ న గ వారితభూరితదీయసామ్యవ
ద్వసుపదనామపుత్త్రిమణిం గ దద్వసుపాదము సేర్చెం జేర్చినన్. 38

అ. శుక్తిమతి, అసదృశభక్తిక్ = సాటిలేనిభక్తిచేత, నిరంకుశత్ విస్మరదీప్తివానిక్ = అడ్డులేనిదానివలె ఆచరించుచున్న (అనఁగా నడ్డులేని) వ్యాపించు శీలముగల కాంతిగలిగినవియు, శుచివృత్తమహత్త్వమువానిక్ = తెలుపును, గుండ్రనయు, ఉరువును గలిగినవియు, అగు, ఆత్మజరత్నములక్ =(శుక్తిమతియని సాభిప్రాయముగాఁ జెప్పుటవలన) తనవలనఁబుట్టిన ముక్తామణుల నని యర్థము. నిర...వానిక్ =అప్రతిహతమును, వ్యాపనశీలమునయిన, దీప్తివానిక్ = ప్రతాపము గలిగినవియు, శుచివృత్తమహత్త్వమువానిక్ = పరిశుద్ధమైన వర్తనపు పెంపుగలవియునగు, ఆత్మజరత్నములక్ =కుమారశ్రేష్ఠులనని యర్థాంతరము. ఇట రత్నశబ్దము శ్రేష్ఠవాచకము. అన్నిటిని, వసునకుక్ ఒసంగి=వసురాజున కిచ్చి యని యర్థము. వసువనఁగా బంగారము గనుక 'అనర్ఘ మపి మాణిక్యం హేమాశ్రయ మపేక్షతే' అన్నట్లు రత్నకాంచనయోగము గలిగించియని సారస్యము. అయ్యెడక్, అవారితభూరి...మణిక్ -అవారిత = వారింపరాని, భూరి = అధికమైన, తదీయ = ఆ ఆత్మజరత్నములయొక్క, సామ్యవత్ = సమాన ధర్మములు గలిగిన, వసుపదనామ = వసుపదుఁడను పేరుగల, పుత్త్రిమణిని, తద్వసు పాదముచేర్చెక్ =ఆ వసురాజుయొక్క అడుగులను జేర్చెను. అనఁగా రాజునకు నమస్కారము సేయించెను, చేర్చినక్ =అట్లు చేర్పఁగా. మీఁది కన్వయము.

'నిరంకుశ...వానిక్' 'శుచి...వానిక్' అనుచో తచ్ఛబ్దము అమహద్వాచక నపుంసక లింగములతోను సమసించుట ఘటించుచున్నది. పుల్లింగములకుఁ గలదు—'నలరాజు దెగడు సోయగమువాని' (వసుచ). 'చిప్పకూకటివానిఁ జిన్ననవ్వులవానిఁ జెరివినమంచి పించియమువాని' (పాండురంగ). ఇట 'వాని' అనునది అమహత్తు ద్వితీయాబహుపచనముగాని మహత్తు ద్వితీయైకవచనముగాదు. అప్పటికి ప్రథమయందు 'నిరంకుశ...దీప్తిది' 'శుచి...త్వముది' అని రూపములు తెలియునది. వసుశబ్దమునకు 'వసువునకుక్' 'వసునకుక్' అని రెండు రూపములును గలదు. ఉకారాంతములకు వుగాగమము వైకల్పికము. 'ఉకారాంతశబ్దములకు వైకల్పికముగా గోశబ్దంబులకు నిత్యముగా వుగాగమంబగు' (బాలవ్యాకరణము). మఱియు నిందులకు లక్షణము—

'వుత్వము విసర్గలోపంబు నొంద నొకటి, చన నుకారాంతశబ్దంబు దెనుఁగుసేయ
రఘు రఘువు బాహు బాహువు రాహు రాహు, వూరు వూరువు నన మేరు మేరువనఁగ.'

అవియును వీఁడును 'నిరంకుశ...దీప్తివారును''శుచి...త్వమువారును.' అవి ఆత్మజ(పుత్త్రి)) రత్నములు, వీఁడు (పుత్ర) మణి. కావునచే (తదీయసామ్యవత్) వానితోడి సామ్యము వీనికి. మఱియు 'ఆత్మజరత్నములను వసున కొసంగి' యనుచో ఆ రత్నములు వసుపదమగుచున్నవి. వీఁడును 'వసుపద' అను అభిధేయమునుబట్టి వానితోడ అభిధేయత్వసామ్యమును గలఁడు. ఇట్లు తదీయ సామ్యము 'భూరి' అధికముగా నున్నది. ఇట ముక్తామణులకును వసుపదమునకును శ్లిష్టవిశేషణ మహిమచేత సామ్యమును నిబంధించి, వానిని వసునకొసంగినట్లే వీనిని వసుపాదము సేర్చినాఁడని సామ్యమునకుఁ గల భూరిత్వమునుం బ్రకటించినాఁడు.

మ. సకలాశాంతనిశాంత రాజమకుటీ కృ సంక్రాంతమాణిక్యకో
రకనీరాజనముక్ మహాకటకధౌ కృ రంధర్యముం గాంచి పా
యక పద్మోన్నతిఁ బూనుచుఁ నిజపదా కృ ఖ్యాయోగ్యతక్ మించ రా
జకులగ్రామణి యుంచె నవ్వసుపదుక్ కృ సైన్యాధిపత్యంబునన్. 39

అ. ఇందు 'నిజపదాఖ్యాయోగ్యత' ననుటచే వసురాజుపాదమునకును, వసుపదునకును అర్థ
ద్వయము గలుగఁజెప్పినాఁడు. సకల...రాజనముల్ - సకల ఆశా అంత=సమస్త దిక్కుల తుదలు,
నిశాంత=వాసముగాఁ గలిగిన, రాజ=రాజులయొక్క, మకుటీ=కిరీటములందు, సంక్రాంత = కూడి
కొన్న, మాణిక్యకోరక=మొగ్గలవలెనున్న పద్మరాగముల చేత, నీరాజనముక్ =ఆరతియును, మహా
కటకధౌరంధర్యముక్ =మిక్కిలి గొప్పలయిన పాదవలయములయొక్క ధురంధరత్వమును, కాంచి=
పొంది (అని పాదపరము), దిక్కుదిక్కులయందలి రాజులు కిరీటమాణిక్యకాంతులు పరిభ్రమించు
నట్లుగాఁజేయుచున్న శిరఃకంపములను, మహాపట్టనధురంధరత్వమును బొంది (యని వసుపదపరము).
పాయక, పద్మోన్నతిక్ పూనుచుక్ =విడువక తామరల యున్నతినిగాని, పద్మరేఖోన్నతినిగాని
వహించు (నని పాదపరము), సంపదభ్యున్నతిని వహించుచును (అని వసుపదపరము), నిజపద +
ఆఖ్యాయోగ్యతక్ - నిజ =తనయొక్క (అనఁగా వసురాజుయొక్క), పద=పాదమందలి, ఆఖ్యా =
శోభయొక్క, యోగ్యతచేతనని యర్థము. నిజపద = తనపాదమనెడు-అనఁగా వసుపదుఁడనెడు,
ఆఖ్యా = పేరియొక్క, అర్హత్వముచేతనని భావము. మించక్, రాజకులగ్రామణి = వసురాజు,
అవ్వసుపదుక్, సైన్యాధిపత్యంబునక్, ఉంచెను.

వసురాజుపాదము 'సకలా...పద్మోన్నతిఁ బూనుచు' నుండినది. వసుపదుఁడు నట్టివాఁడే.
కావునచే 'నిజ పదాఖ్యాయోగ్యత'-వసురాజుపాదముయొక్క శోభకు అర్హమగుటయు, వసుపదుం
డను పేరికి అర్హమగుటయు. ఆ యోగ్యత అంతతోఁబోక 'మించు'టకై సైన్యాధిపత్యమునం
దుంచెను. పద్మమనఁగా తామర. పద్మయనఁగ లక్ష్మి - ('లక్ష్మీఃపద్మాలయా పద్మా' అమ.)
అనఁగా సంపద. ఆఖ్యయనఁగా పేరును, శోభయును.

ఉ. రాజపురందరుండు నగ కృ రాజతనూజయు నిట్లు శక్రసం
యోజితమంగళం బెనసి కృ యున్కిఁ గనుంగొని మున్ను వారి ను
ద్వేజకతీవ్రతేజమున కృ వేఁచినసాహసి గాన వేగ నం
భోజవిరోధి సేరెఁ బర కృ భూధరకందరకోటరాంతమున్. 40

అ. రాజపురందరుండు=రాజేంద్రుఁడు-వసురాజు, నగరాజతనూజయుక్ =గిరికయు, ఇట్లు,
శక్రసంయోజిత మంగళంబు=ఇంద్రునిచేతఁ గూర్పఁబడిన వివాహమయమయిన శుభమును, ఎనసి=
పొంది, ఉన్కిక్ =ఉండుటను, కనుంగొని, మున్ను=పెండ్లికిముందు, వారిక్ =ఆదంపతులను, ఉద్వే
జక తీవ్రతేజమునక్ =భయపెట్టునట్టి వేండ్రమయిన ప్రతాపముచేత నని యర్థము - వేండ్రమయిన
చంద్రికచేత నని యర్థాంతరము. విరహులకు చంద్రకిరణములు వేఁడియనుట ప్రసిద్ధము. వేఁచిన
సాహసిగాన, వేగక్ =శీఘ్రముగానని యర్థము - తెల్లవాఱఁగా నని యర్థాంతరము. అంభోజవిరోధి =
చంద్రుఁడు, పరభూధర.....రాంతముక్ - పరభూధర=పడమటి కొండయొక్క, కందర=గుహ
యనెడు, కోటర=తొఱటయొక్క, అంతముక్ =లోపలిని, చేరెను. అనఁగా అస్తమించె ననుట.

మ. జనరాడ్దివ్యవివాహవైభవము మిం గ చఁ రేయి రేరాజు నిం
చినజ్యోత్స్నాంశువితానతారకసుమ శ్రేణుల్ నెఱుల్ వీడఁగా
దినరా జన్నియు నూడ్చి యయ్యెడ మిళ గ త్తేజోమయాతామ్రనూ
తనపట్టాంబరముల్ ఘటించె హరిదం గ తవ్యోమభాగంబునన్. 41

అ. జనరాట్ దివ్య వివాహ వైభవము=వసురాజుయొక్క మేలయిన పెండ్లి పెంపు సొంపు, మించఁ = అతిశయించునట్లుగా, రేయి = రాత్రియందు, రేరాజు=చంద్రుఁడు, హరిత్ అంతవ్యోమ భాగంబునఁ =దిక్కుల తుదలందలి ఆకాశప్రదేశమందు, నించిన = నిండారఁజేసిన, జ్యోత్స్నాంశు-వితాన=వెన్నెల-కిరణముల-సమూహమనెడు(తెల్లని వస్త్రమును వస్త్రముతోఁగూర్చిన నవారు పట్టెలును గల) మేలుకట్టునందలి, (ఇట జ్యోత్స్నాంశువితానమనెడి వితానము అని గ్రహించునది. చంద్రిక మేలుకట్టునందలి ధవళవస్త్రముగాను, తదంశువులు అందలి నవారుపట్టెలుగాను రూపించు కొనునది.) తారకసుమశ్రేణుల్ = నక్షత్రములనెడు పూవుపంక్తులు, నెఱుల్ =బాగులను, వీడఁగా, బాగులుదప్పి చెడిపోఁగాననుట. దినరాజు = సూర్యుఁడు, అన్నియు నూడ్చి = వాని నన్నిటిని దీసి వైచి, అయ్యెడఁ = ఆ సమయమందు, మిళత్ ...బరముల్ - మిళత్ = కూడుకొనుచున్న, తేజో మయ = అరుణకాంతిరూపమైన, ఆతామ్ర = అంతట నెఱ్ఱనయిన, నూతన=క్రొత్తవియగు, పట్టాం బరముల్ = పట్టువస్త్రములను, ఘటించెఁ = కూర్చెను.

రేరాజును, దినరాజును తమకు విహితమైన కాలమందు తగిన యలంకరణ సామగ్రితో వసు రాజును సేవించిరని యాశయము. రేరాజు తెల్లని మేలుకట్టుకట్టి పూలపందిరులు వైచెను. దినరాజు ఎఱ్ఱపట్టుగుడ్డల నలుదిక్కులను గట్టెను. తెల్లవాఁగానే వెన్నెలయొక్కయుఁ జంద్రకిరణముల యొక్కయు, నక్షత్రములయొక్కయు సౌష్ఠవము చెడిపోయినదనియు, సూర్యునియొక్క అరుణ కాంతి యంతటను వ్యాపించె ననియుఁ దాత్పర్యము.

ఉ. ఇంతికిఁ జేదిభూపతికి గ నిట్లు వివాహమహంబు శేషహో
మాంత మొనర్చి యా చతుర గ హంబులఁ బూర్ణహావాదిక్రియా
సంతతదీయమానచరు గ సారములఁ బరిత్పృ్తిఁ గాంచి య
త్యంతకుతూహలంబున సు గ ధాంధసు లిచ్చి రభీప్సితార్థముల్. 42

అ. ఇంతికిఁ = గిరికాదేవికిని, చేదిభూపతికిఁ = వసురాజునకును, ఇట్లు, వివాహమహంబు= కల్యాణోత్సవము, శేషహోమాంతము = శేషహోమమే చివరయగునట్లుగా, ఒనర్చి, ఆ చతురహం బులఁ = ఆ పెండ్లి నాలుగు దినములయందు, పూర్ణ ...సారములఁ -పూర్ణహవ+ఆదిక = పూర్ణా హుతులు మొదలయిన, క్రియా = హోమక్రియలందలి, సంతత = నిరంతరము, దీయమాన= ఇయ్యఁ బడుచున్న, చరుసారములఁ = మేలయిన చరువులచేత - హోమయోగ్యపక్వాన్నము చరువు. పరిత్పృ్తిఁ గాంచి = లెస్సగాఁ దృప్తిని బొంది, అత్యంత కుతూహలంబునఁ = మిక్కిలి సంతో షముచేత, సుధాంధసులు=(అమృతమన్నముగాఁగల) దేవతలు, అభీప్సిత అర్థముల్ =కోరిన ప్రయో జనములు, ఇచ్చిరి. అనఁగా గిరికా వసురాజులకు సమస్తవరముల నొసంగి రనుట.

సీ. సురభిసంతాన వి గ స్ఫురణ మిచ్చె నగారి, యిష్టార్థసంసిద్ధి గ నిడియె వహ్ని
యహితధర్మ్మగుణంబు గ లర్పించె సమవర్తి, కామరూపతఁగూర్చెఁ గ్రవ్యభోజి

భువనవశీకార క్రము ఘటించె సలిలేశుఁ, డసమదివ్యామోదక్రమొసఁగె గాడ్పు
కల్యాణసామగ్రి క్రి ఘటియించె నిధిరాజు, జితదర్పకత్వంబు క్రి చేర్చె శివుఁడు
తే. ప్రబల దీర్ఘాయురారోగ్య క్రి భాగ్యకరము
లగు వరంబులు సమకూర్చి క్రి రఖిలమునులు
నూతనవివాహకాతుక క్రి ద్యోతమాన
మాననీయాకృతికిఁ జేది క్రి మనుజపతికి. 43

అ. నూతన...కృతికిక్ర - నూతన = క్రొత్తదయిన, వివాహకాతుక = పెండ్లితోరముచేత, ద్యోతమాన = ప్రకాశించుచున్న, మాననీయ = మన్నింపఁదగిన, ఆకృతికిక్ర = ఆకారముగలవాఁడగు, చేదిమనుజపతికిక్ర = వసురాజునకు, నగారి = ఇంద్రుఁడు, సురభిసంతాన విస్ఫురణము = సురభిసంతానవిస్ఫురణముగలవాఁడు గనుక సురభిసంతానవిస్ఫురణ మిచ్చె ననుట. ఉత్తరత్ర యాలాగుననే తెలియునది. కామధేను కల్పవృక్ష స్ఫూర్తి నిచ్చె నని యర్థము. సురభిగుణములచేత పరిమళించుచున్న సంతానముల నిచ్చెనని యర్థాంతరము.

వహ్ని=అగ్ని, ఇష్టార్థసంసిద్ధిక్ర ఇడియెక్ర=(ఇష్టమనఁగా 'ఏకాగ్ని కర్మహవనంత్రేతాయాం యచ్చ హూయతే । అంతర్వేద్యాం చ యద్దాన మిష్టం త దభిధీయతే' అని స్మృతిచొప్పున యాగము) యాగకార్య సంసిద్ధి నిచ్చె నని యర్థము. అభీష్టార్థసంసిద్ధి నిచ్చెనని యర్థాంతరము.

సమవర్తి = యముఁడు, అహతధర్మగుణంబులు = అవిచ్ఛిన్నమయిన ధర్మగుణముల నిచ్చెనని యర్థము. (ధర్మమనఁగా విల్లును, గుణమనఁగా నారియుఁగనుక) విఱుగని విల్లును, నారియు నిచ్చెనని యర్థాంతరము. క్రవ్యభోజి=నైరృతి, కామరూపతక్ర కూర్చెను = కామరూపత్వమును గలిగించెనని యర్థము. కామిని - అనఁగా మన్మథుని - సౌందర్యమును గలుగుటను గూర్చెనని యర్థాంతరము.

సలిలేశుఁడు = వరుణుఁడు, భువనవశీకారము ఘటించెక్ర = జలవశీకరణమును ఒనగూర్చెనని యర్థము. లోకవశీకరణము గలిగించెనని యర్థాంతరము. గాడ్పు, అసమదివ్య ఆమోదము ఒసఁగెక్ర =సాటిలేని మేలయిన పరిమళము నిచ్చెనని యర్థము. మిక్కిలి యుత్కృష్టమయిన యానందము నిచ్చెనని యర్థాంతరము.

నిధిరాజు = కుబేరుఁడు, కల్యాణసామగ్రిక్ర ఘటియించెను=బంగారు సమృద్ధిని ఒడఁగూర్చెనని యర్థము. శుభసామగ్రిని బొందించెనని యర్థాంతరము. శివుఁడు=ఈశానుఁడు, జితదర్పకత్వంబు చేర్చెను = జయింపఁబడిన మన్మథుఁడు గలుగుటను సమకూర్చె నని యర్థము. జయింపఁబడిన గర్వగ్రస్తులు గలుగుటను గూర్చెనని యర్థాంతరము.

అఖిలమునులుక్ర, ప్రబల దీర్ఘాయురారోగ్యభాగ్యకరములు, అగు వరంబులు, సమకూర్చిరి.
క. వెండియు నాఖండలుఁ డరి, ఖండనజయసాధనప్ర క్రి కాండము సమిదు
ద్దండ మొక దివ్యవైణవ, దండము దయ నొసఁగి ధరణి క్రి ధవునకు ననియెక్ర. 44

అ. ఆఖండలుఁడు = ఇంద్రుఁడు, వెండియుక్ర, అరిఖండన జయసాధన ప్రకాండము = శత్రువులను ఖండించినదయిన జయసాధనములందలి శ్రేష్ఠమయినదియు - అరిఖండనమయిన జయసాధన శ్రేష్ఠమనుట. సమిత్ ఉద్దండము - యుద్ధమందు మిక్కిలి వేండ్రమయినదియు, సమిత్ = కట్టెలయందు, ఉత్+దండము = అతిశయించిన కట్టయైనదియు, అగు, ఒక, దివ్య, వైణవదండము = వెదురుకట్ట, దయక్ర, ఒసఁగి, ధరణిధవునకుక్ర, రాజునకు, ఇట్లనియెను.

సీ. తన యనంతాతిదు ర్దాంతమూలబలంబు, లహిలోకతలమెల్ల నాక్రమింపఁ
దన శతకోటి ప ర్వనితాంతమహిమ యం, తికనగంబుల వకా వకలుసేయఁ
దన మేచకశిరోధి కనిరూఢనటన మ, భ్రగపురంబుల నెల్ల రాయిడింపఁ
దన యభిజాతనూ తనసుపర్ణస్ఫూ ర్తి, విషధరంబులమూఁక విప్ఫానర్పఁ

తే. బుట్ట నేవంశ మపరంజి గట్టుమీఁద, దాని తుదవ్రయ్య లీశాన దనుజహరుల
కాదిఁ బృథుకార్ముకములయ్యె నయ్యఖండ, వేణుకాండంబుసుమ్మిదివిబుధమిత్ర.

అ. తన...బలంబులు - తన, అనంత = లెక్కలేని, అతిదుర్దాంత = మిక్కిలియు ఆడంపరాని, మూల = వేళ్లయొక్క, బలంబులు = సత్తువలు, అహిలోకతలము ఎల్లన్ = పాతాళలోక ప్రదేశమంతటిని, ఆక్రమింపన్ =ఆవరింపన్, అని యర్థము—అనంతుని (అనఁగా శేషుని) యొక్క అతిదుర్దాంతములయిన, మూలబలములు = సొంతవర్గము లేక మూలసేనలు, నాగలోకప్రదేశము నాక్రమింపఁగా నని యర్థాంతరము. ఇట్లే యర్థము, నర్థాంతరమును మీఁదఁ దెలియునది.

తన...మహిమ - తన, శతకోటి = పెక్కుకోట్ల లెక్కగల, పర్వ = గనుపులయొక్క, నితాంతమహిమ = ఎక్కుడయిన ప్రభావము, అంతికనగంబులన్ = దాపటిచెట్లను, వకావకలు నేయన్ = బ్రద్దలుసేయఁగా—శతకోటి = వజ్రాయుధముయొక్క, (శతకోటి స్స్వారు శ్శంభో దంభోళి రశని ర్ద్వయోఃʼ అ.) పర్వ=(అది దధీచి వెన్ను నెముగనుక) గనుపులయొక్క, అతిశయ మహిమ,నగములను=పర్వతములను,వకావకలు నేయఁగాననియును. (శైలవృక్షే నగావగాʼ విశ్వము.)

తన మేచక...నటనము - తన, మేచక=నల్లనయిన, శిరః=కొనయొక్క, అధిక = బిట్టుగా, నిరూఢ = ఏర్పడిన, నటనము = ఆట - అల్లలాట, అభ్రగపురంబులన్ ఎల్లన్ = ఆకాశమందలి పట్టనముల నన్నిటిని, రాయిడింపన్ = రాపిడిపెట్టఁగా—మేచకశిరోధిక = నల్లనికుత్తుకగల శివుని యొక్క, నిరూఢమయిన, నటన = తాండవము, అభ్రగపురంబులన్నెల్లన్, రాయిడింపననియు—హరుఁడు తాండవముసలుపఁగా నతని జటాసమూహమువలన ఆకాశభాగము రాయిడి నొందుచున్న దనుట. (ʻమహుర్ద్యౌర్ధ్వస్థ్యం యాత్యనిభృతజటాతాడితతటాʼ) లేక, నటనమనఁగా విలాసమని యర్థము చేసినచో హరునివిలాసము పురత్రయమును రాయిడిపెట్టినదనియు నర్థాంతరము.

తన...స్ఫూర్తి - తన, అభిజాత = పుట్టిన, నూతన = క్రొత్తవియగు, సుపర్ణ = సొబగైన యాకులయొక్క, స్ఫూర్తి, విషధరంబుల మూఁకవిప్ప = (విషధరములనఁగా జలధరములును, సర్పములును) మేఘములచెదరుటను, ఒనర్పన్ = చేయఁగా - చెల్లాచెదరుచేయఁగాననుట. అభిజాత = సుందరమయిన, నూతన = క్రొత్తవయిన - ప్రతినవమయిన, సుపర్ణస్ఫూర్తి=గరుడునితోఁపిక—సర్పములను చెల్లాచెదరుసేయఁగాననియును. [ఇట ʻవిషధరంబులకెల్ల విప్ఫానర్పʼ నని అచ్చుప్రతులఁ భాఠము చూపట్టుచున్నది. అపుడు విప్ప అనఁగా విడియఁబాఱుట. ఈ పాఠమునే సీతారామాచార్యులవారును గ్రహించి—

ʻఛిద్రోత్థహతవలక్రూజమనఁ జుట్టతో విప్పతో దరిఁ దొండమాడʼ (ఆముక్తమాల్యద.)

అని యుదాహరించి, విప్పనకు ʻవిడియఁబాఱుటʼ యని యర్థముచేసిరి. కాని సోమకవి వ్యాఖ్యయందు ʻమూఁకవిప్పʼ అనియే యున్నది. ఇది యర్థమునకు మిక్కిలి యనుగుణము. మనుచరిత్రమందును ʻమొనయు చింతాక్రేణి మూఁకవిప్పʼ అని ప్రయుక్తమైయున్నది.]

ఏవంశము = ఏ వెదురు, అపరంజిగట్టుమీఁదన్ = మేరుపర్వతముపయిని, పుట్టెను. దాని తుదవ్రయ్యలు = చివరబ్రద్దలు, ఈశానదనుజహరులకున్ = శివునకును విష్ణుదేవునకును, ఆదిన్ = తొల్లి, పృథుకార్ముకములు = గొప్పవింట్లు, అయ్యెను. అయ్యఖండవేణుకాండంబు ఇది సుమ్ము=ఆ నిండయిన (తెంపులేని) వెదుఱు కట్టసుమా యిది. విబుధమిత్ర = దేవసఖుఁడవయిన వసురాజా. ఇట నాలుగుపాదంబులయందును వరుసగా 'అనంత' 'శతకోటి' 'మేచకశిరోధిక' 'సుపర్ణ' యను శబ్దముల యర్థధ్వయమున కనుగుణముగా నర్థధ్వయమును బొందుపఱచుట తెలియునది.

తుదవ్రయ్యలే విష్ణు రుద్రుల పెను విండ్లయ్యె ననఁగా అఖండమయిన నడిమిబోదె పటిమఁ జెప్పనక్కఱలేదు. ఇట్టిది వసురాజున కిచ్చుటకు నతఁడు 'విబుధమిత్రుఁడు' గదా.

క. ఈ దండము పరపాదప, వేదండము పరమపటిమ ⁋ విహసితపురభి
తోఁదండము భవదీయభు, జాదండమునన్ ఘటింప ⁋ జయమగు నాజిన్. 46

అ. పరపాదపవేదండము = శత్రువులు అనెడి చెట్లకు ఏనుఁగు అయినది - ఏనుఁగు వృక్షములను ధ్వంసముసేయునట్లు పగవారిని ధ్వంసముసేయునది. పరమ...కోదండము = మిక్కుటమయిన చేవచేత ఎగతాళిచేయఁబడిన (త్రిపురసంహారకుఁడగు) శివుని విల్లు కలది—శివుని ధనుస్సును దిరస్కరించు పటుత్వముగల దనుట. భవదీయ భుజాదండమునన్ = దండమువంటి నీచేతియందు, ఘటింపన్ = తాల్పఁగా, ఆజిన్ = యుద్ధమందు, జయము, అగును. దండమును భుజాదండమున ఘటించుట యనురూపమేగదా. శివుని కోదండమునకంటె పటువయి'పర.. వేదండ'మగుటచే జయకరమగును.

సీ. ఘనమై ఘటించు లో ⁋ కక్రూరనిర్ఘాత, మాశుగమై కూల్చు ⁋ నలఘుతరుల
నతిఘోరతమమై ప ⁋ రాంధ్య మాపాదించుఁ, గీలియై సమిదిద్ధ ⁋ కేళి నెఱపు
విలసద్విశేషమై ⁋ విషమములనేఁచు న, చ్యుతమూర్తియై బలి ⁋ స్ఫురణ మడఁచు
మహితోగ్రవృత్తియై⁋యహితేభహతి సల్పు, భానిధియై ప్రతా⁋పంబు సూపుఁ
తే. బార్థివ యఖర్వసర్వసు ⁋ పర్వవిభవ
ధూర్వహము గాన యిది యాజిఁ ⁋ దోఁచు నఖిల
దివ్యసాధనసారమై ⁋ దీనిఁ దాల్చు
ధన్యుఁ డుద్దండసుభటమూ ⁋ ర్ధన్యుఁ డరయ. 47

అ. ఘనమై ఘటించు లోకక్రూరనిర్ఘాతము = గొప్పదియై లోకద్రోహులగు జనులకు మిక్కిలి ఘాత మాచరించునని యర్థము— మేఘమై లోకమందు క్రూరమయిన అశనిపాతము (పిడుగుపాటు) చేయునని యర్థాంతరము—ఇట్లై అర్థధ్వయము మీఁదనెల్లఁ దెలియునది. ఆశుగమై కూల్చున్ అలఘుతరులన్ = తీవ్రగమనముగలదై మిక్కిలి అధికులయిన వారిని కూల్చును - వాయువై గొప్ప వృక్షములను కూలఁద్రోయునని యు. (ఆశుగ మనఁగా తీవ్రగతిగలదియు, వాయువును.)

అతిఘోరతమమై పరాంధ్యము ఆపాదించున్ = మిక్కిలియు భయంకరమై పరులకు (శత్రులకు) ఆంధ్యము = అడ్డుపాటు - నిరోధము కలిగించును - మిక్కిలి ఘోరమయిన, తమమై = చీఁకటియై, పర = ఉత్కృష్టమయిన, ఆంధ్యము = అంధత్వము - గ్రుడ్డితనమును, ఆపాదించుననియును, కీలియై సమిదిద్ధ కేళి నెఱపు - కీలియై = చిల్లలుగలదై, సమిత్ = యుద్ధమందు, ఇద్ధ = ప్రకాశించుచున్న, కేళి = క్రీడను, నెఱపును, కీలియై = కీల లనఁగా జ్వాలికలును గనుక అగ్నియై, సమిధ్ = కట్టెలయందు, ఇద్ధకేళి నెఱపునని యు.

విలసత్ విశేషమై విషములక్ ఏఁచుక్ = విలసిల్లుచున్న విశేషము (అతిశయము) గలదై విషమజనులను బాధించును. వి = పక్షులలో, లసత్ విశేషమై = ప్రకాశించుచున్న అతిశయమై - అనఁగా గరుత్మంతుఁడై, విషనివారణ చేయుననియును, అచ్యుతమూర్తియై బలస్మరణము అడఁచుక్ = అభంగవిగ్రహముగలదై బలవంతుల స్మార్తి నడఁచివేయును - విష్ణుమూర్తియై - అనఁగా వామనమూర్తియై - బలిచక్రవర్తియొక్క విజృంభణ మడఁచుననియును.

మహిత ఉగ్రవృత్తియై అహిత ఇభహతి సల్పుక్ = ఒప్పుచున్న రౌద్ర వ్యాపారము గలదై, శత్రుశ్రేష్ఠులను హతముసేయును (ఇట ఇభశబ్దము 'స్యురుత్తరపదే వ్యాఘ్రపుంగవర్షభకుంజరాః। సింహ శార్దూల నాగాద్యాః పుంసి శ్రేష్ఠార్థగోచరాః' అ. అని శ్రేష్ఠవాచకము) - ఉగ్రుఁడనఁగా శివుఁడు గనుక - శివుని వృత్తిగలదై, అహిత+ఇభహతి = శత్రువయిన గజాసురుని వధముసేయుననియు, భానిధియై ప్రతాపంబు నూపుక్ = ప్రకాశనిధియై ప్రతాపము కనఁబఱుచును - సూర్యుఁడై యెండతాపమును కనఁబఱుచుననియు.

పార్థివ=రాజా, అఖర్వ...గాన - అఖర్వ=వంకరలేని - చక్కనయిన, సర్వ=సకలమయిన, సుపర్వ = మంచి గనుపులయొక్క, విభవ = పెంపునకు, ధూర్వహముగాన = ధురంధరమయినది గనుక - అఖర్వమయిన సమస్తదేవతావిభవములకు ధురంధరమయినది గనుకననియు, అఖిల దివ్య సాధనసారమై = సమస్తములయిన దివ్యాయుధములలో శ్రేష్ఠమై - దేవతాసాధనములందు శ్రేష్ఠమైన వజ్రమై, (సుపర్వ—మంచిగనుపుల సంపత్తి గలది యనుటకు మేటి దివ్యాయుధమై యనియు, సుపర్వ—దేవతల పెంపునకు ధురంధరమైన దనుచో-దివ్యమగు వజ్రాయుధమై యనియు, ఆ యర్థద్వయమునకు ఈ యర్థద్వయమును వరుసగా నన్వయించుకొనునది.) ఇది, ఆజిక్ = యుద్ధమందు, తోఁచుక్, కాన, దీనిని దాల్చు ధన్యుఁడు, అరయక్ ఉద్దండ సుభటమూర్ధన్యుఁడు = ప్రచండులయిన శూరులలో శ్రేష్ఠుఁడు సుమా—ఉన్నతదండము గల శూరులలో ననియుఁ జమత్కారము.

శా. సచ్ఛిద్రం బసమగ్రసార మొక వం శ్ర శం బూని గోచక్ర మా
త్మేచ్ఛాధీన మొనర్చె గోపతనయుం శ్ర డీ దివ్యవంశో త్తమం
బచ్ఛిద్రం బతిమాత్రసార మిది బా శ్ర హామండలిం బూనువాఁ
డచ్ఛిన్నంబుగ నేలఁజాలఁడె సమ శ్ర స్తావక్రగోచక్రమున్. 48

అ. గోపతనయుండు = గొల్లపిల్లవాఁడని యర్థము - కృష్ణుఁడని భావము. సచ్ఛిద్రంబు = బొందతోఁగూడినది, అంతశ్ఛిద్రత్వ మను దోషముతోఁ గూడినదనియు నర్థము. (లోపల బొంగుగా నుండుట యొక దోషముగా గణింతురు.) అసమగ్రసారము = నిండయిన చేవలేనిది - లోపల బొంగుగా సత్తువలేనిదనుట - దుర్బలమయినదనియు నర్థము. (అగు) ఒక వంశంబు ఊని=ఒక వెదురును దాల్చి, గోచక్రము = భూవలయమునని యర్థము - గోసమూహమునని భావము. ఆత్మ ఇచ్ఛాధీనము = తన యిచ్ఛకు లోనయినదానినిగా, చేసెను—తనకు స్వాధీనముగాఁ జేసికొనెననుట. ఈ దివ్యవంశ+ఉత్తమంబు = దేవసంబంధియైన యీ వెదురుమిన్న, అచ్ఛిద్రంబు = ఛిద్రములు లేనిదియు, అతిమాత్రసారము = మితిమీఱిన లోనిచేవగలదియు - అధిక బలముగలదియు అని యర్థము. కాఁబట్టి ఇది, బాహామండలిక్ = భుజమండలమందు, పూనువాఁడు, సమస్త అవక్ర గోచక్రమున్ = సమస్తమయిన వంకరలేని (అనఁగా సరిగా గుండ్రనయిన) భూచక్రమును, అచ్ఛిన్నంబుగన్ = అవిచ్ఛిన్నముగా - నడుమ నెడతెఱపి లేకుండునట్లుగా, ఏలన్ చాలఁడె = ఏలఁజాలుననుట.

గొల్లపిల్లవాఁడొకఁడు లోపల సత్తుపలేక బొంగయిన వెదురు నొకటి గొని, భూచక్రము నంతయుఁ దనయధీనము చేసికొనెనఁట. ఈ వెదురు దివ్యమయినది, ఉత్తమమయినది. లోపల బోలుకాదు. మఱి చేవ యతిమాత్రముగలది. ఇట్టిదానిని జేతఁబూనినవాఁడు భూవలయమునంతయు నేల నేర్చునను చెప్పవలయునా యని తాత్పర్యము. శ్రీ కృష్ణుఁడు బొంగువెదురు నొకటి పిల్లన గ్రోవిగాఁజెట్టుకొని గోగణమునంతయు గానధ్వనిచే వశముచేసికొనియుండె నని భావము.

సచ్ఛిద్రము అసమగ్రసారమయిన ఒక (ఏదో సామాన్యమయిన) వంశము చేపట్టి గోచక్రము ఇచ్ఛాధీనమయ్యెను. అనఁగా తన యిచ్చకు లోనయ్యెను. అచ్ఛిద్రమును అతిమాత్రసారమునయిన దివ్యవంశోత్తమమును బూనినచో సమస్తావక్రగోచక్రమును ఆత్మేచ్ఛాధీనము కాదా. గోపతనయుండు గోచక్రమును ఆత్మేచ్ఛాధీన మొనర్చె ననఁగా శ్రీకృష్ణునకు భూపలయమంతయు సంకల్పాధీన మనియు భావము వ్యంజితము.

ఉ. చండతమంబు పర్వలవ సంధి నొకానొకవేళ రాజమా
ర్తాండులఁబట్టి క్రాయునది సం దారుణచండతమంబె యీ మహో
ద్దండతమం బఖండగతిఁ సం దారొక్కని క్రమ్మఱనీదు రాజమా
ర్తాండులఁ బర్వసంధిఘటి సం తద్రఢిమంబు నిరంతరంబుగన్. 49

అ. చండతమంబు = '(చండ స్త్వత్యంతకోపనః' 'తమస్తు రాహు స్స్వర్భానుః' అ.) మిక్కిలి కోపముగల రాహుగ్రహము. పర్వలవసంధిక్ = పర్వతముయొక్క సూక్ష్మకాల సంధియందు - అనఁగా పాడ్యమికిని పంచదశికిని నడిమి యవకాశమండనుట. ఒకానొకవేళన్, రాజమార్తాండులన్ పట్టి క్రాయున్ = చంద్రసూర్యులను గ్రహించి వెంటనే వెడలఁగ్రక్కును. కాబట్టి అది, దారుణచండతమంబె = (దారుణపదము చండత్వస్తుతిపరము) దారుణచండతమమా కాదని యర్థము - అనఁగా చండతమ మనెడి నామమునకు యోగ్యముగాదనియు, చండ మయిన తమ మత్యంతచండము గాదనియుఁ దెలియునది. చండతమముగాని దారుణచండతమము గాదని యర్థాంతరము. ఈ మహోద్దండతమంబు = మహోద్దండమయిన యీ తమము (అనఁగా రాహువు) అని యర్థము. మహోత్తరమయిన యున్నత దండశ్రేష్ఠమని భావము. (అతిశయితోద్దండః దండతమః ఉన్నతశ్చాసౌ దండతమశ్చ ఉద్దండతమః మహోద్దండతమః అని విగ్రహము.) అఖండగతిన్ తారొక్కని = ఖండములేని - అనఁగా నిండయిన - గతితోడ తారసించియని యర్థము. (ప్రసిద్ధ రాహువు ఖండితగాత్రుఁడనుట.) రాజమార్తాండులన్ = చంద్రసూర్యులనని యర్థము. (రాజశ్రేష్ఠుల నని భావము.) పర్వసంధి ఘటితద్రఢిమంబు = పర్వసంధియందు సంఘటితమై రాజమార్తాండ గ్రసనదార్ఢ్యము, నిరంతరంబుగన్ = ఎడతెగకుండునట్లుగా, —పర్వ సంధియందుఁ బట్టుట యెప్పుడును శిథిలముగాకుండునట్లుగా, క్రమ్మఱనీదు = మఱలిపోనీయదని యర్థము. గనుపుల సంధి యొక్క దార్ఢ్యము ఎడతెగకుండునట్లుగా రాజశ్రేష్ఠులను తప్పించుకొని మరలిపోనీయ దని భావము.

క. ఈ గద సాకారజయశ్రీ, గద జగదవనధుర్య సం చిరకీర్తివధూ
యోగద యనఁదగు దీని స, యోగద లెన్నైనిఁ బోల సం నోపునె జగతిన్. 50

అ. జగత్ అవనధుర్య=లోకరక్షణమును వహించినవాఁడా, వసురాజా, ఈ గద, సాకార జయశ్రీకద=ఆకృతి దాల్చిన జయలక్ష్మీగదా, చిరకీర్తివధూయోగద=శాశ్వతకీర్తి యనెడు కాంత

తోడి కూడిక కలుగఁజేయునది, అనఁ తగు దీనిఁ, జగతిఁ, అయోగదలు = ఇనుపగుదియలు, ఎన్నెనిఁ, పోలనోపునే - అనఁగాఁ బోలనేర వనుట.

చ. రతిపతితండ్రితూపును *బు ధ రత్రయశాసనుశాతహేతి భా
రతిపతియంబకంబు నగ ధ రంధ్రవిధాయకుశక్తి దీనికిం
బ్రతి సమ మీడు జోడనఁగ ధ రాదు ధరాధిప దీని భక్తితోఁ
బ్రతిసమముఁ భజించుచు స ధ పర్య లొనర్ప శుభంబు నీకగున్. 51

అ. ధరాధిప = రాజా, రతిపతితండ్రి తూపును = మన్మథుని తండ్రియగు విష్ణుదేవుని అస్త్రి మును-అనఁగా నారాయణాస్త్రిమును, లేక చక్రమును, పురత్రయశాసనుశాతహేతి=త్రిపురాంతకుఁడగు శివునియొక్క వాడి ఆయుధమును - అనఁగా పాశుపతాస్త్రిమును, లేక త్రిశూలమును, భారతిపతి అంబకంబు = బ్రహ్మాస్త్రిమును, నగరంధ్రవిధాయకుశక్తి = క్రౌంచపర్వతమునకు తొల చేసిన కుమారుని శక్తి అనెడు ఆయుధమును, దీనికిఁ = ఈ వేణుదండమునకు, ప్రతి, సమము, ఈడు, జోడు, అనఁగరాదు - అనఁగా నారాయణాస్త్రిము ప్రతియనియు, పాశుపతాస్త్రిము సమమనియు, బ్రహ్మాస్త్రి మీడనియు, శక్తి జోడని ననరాదు. అనఁగా దీనికి నవి సమానము కావనుట. కాఁబట్టి, దీనిఁ, ప్రతిసమము = ఏఁచేఁట - ప్రతిసంవత్సరమును, భజించుచుఁ = కొలుచుచు, సపర్యలు = పూజలు, ఒనర్పఁ = చేయఁగా, శుభంబు నీకుఁ అగును.

ప్రతిసమము—అనుచో 'సమాసు సమాసు ప్రతిసమమ్' అని వ్యుత్పత్తి. 'సంవత్సరోవత్సరోఽబ్దో హాయనోఽస్త్రీ శరత్సమాঃ' అమ. సమాశబ్ద మాకారాంత స్త్రీలింగంబును, నిత్యబహువచనాంతంబు నని తెలియునది. 'ప్రతిసమకల్పిత కరుణై' అని భారత మాదిపర్వము. ఇట తూపు, హేతి, అంబకంబు, శక్తి అనువీనికిఁ గర్తలగు విష్ణు, రుద్ర, బ్రహ్మ, కుమారులను 'రతిపతితండ్రి' 'పురత్రయశాసన' 'భారతిపతి' 'నగరంధ్రవిధాయక' అను విశేషణములచేఁ బేర్కొనుట తదతిశయ ద్యోతనార్థము; తన్మూలమున తదీయాయుధప్రాశస్త్యసమర్థనార్థమును.

ఆ. అనుచు దివ్యవంశ ధ మా దివ్యవంశబాం, ధవున కఖిలధరణి ధ ధవున కొసఁగి
యతుల హితుల నెనసి ధ యతులవైఖరి నేఁగె,వాసవుఁడు నిజాధి ధ వాసమునకు.

అ. అనుచుఁ, వాసవుఁడు = ఇంద్రుఁడు, దివ్యవంశము= దివ్యమయిన యీ వెదురుఁగట్టిను, ఆ దివ్యవంశబాంధవునకుఁ = యోగ్యమయిన కులమందలి సగోత్రపురుషుఁడైన యని యర్థము - దేవతావర్గమున కాప్తుఁడైన యని భావము. 'వంశో వేణౌ కులే వర్గే దృష్టస్యావయవేఽపి చ' (విశ్వము) అని యిట వంశశబ్దము వర్గపరము. అఖిలధరణిధవునకుఁ = సమస్తభూమికి నాథుఁడయిన వసురాజునకు, ఒసఁగి, యతులఁ = మునులను, హితులఁ = ఆప్తులను, ఎనసి = కూడికొని, నిజఅధివాసమునకుఁ, అతులవైఖరిఁ = సాటిలేనిరీతిని, ఏఁగెను. నిజాధివాసువునకు నని పాఠాంతరము. వాస్తువు అనఁగా నిల్లని కలదుగాని వాసువు శబ్దము మృగ్యము. ఇందు యమకము దెలియునది.

క. గిరియును గిరిజామాతయు, గిరిజామాతయు యథార్హ ధ కృతసత్కారా
దరగరిమ ననుపఁ దమ తమ, యిరువుల కరిగిరి సరిద్ధి ధ రీశ్వరు లంతన్. 53

---

* (క) బురత్రయహర్తనిశాతహేతి. (గ) బురత్రయకుంతను చేతిహేతి.

అ. గిరియును = కోలాహలుఁడును, గిరిజామాతయు = అతని కల్లుఁడయిన వసురాజును, ('జామాతా దుహితుఃపతిః' అ.) గిరిజా+మాతయుక్ = గిరికతల్లి శక్తిమతియు, యథార్హాకృత సత్కార ఆదర గరిమక్ = వారివారికిఁ దగినట్లుగా చేయఁబడిన పూజలచేతను ఆదరాతిశయము చేతను, అనుపక్, సరిత్ గిరీశ్వరులు = నదులును పర్వతశ్రేష్ఠులును, తమ తమ, యిరువులకుక్ = నివాసములకు, అరిగిరి, అంతక్.

ఉ. హేమలతానిభాంగికి నగ్ధీశనివేశనవప్రవేశదీ
క్షామహనీయమంగళము గ్ సర్వము సాంగముగా ఘటించి య
క్కోమలిఁ జేరఁబిల్చి తల గ్ *గ్రుచ్చియుఁ గౌఁగిటఁ జేర్చి భూధర
గ్రామణి పల్కు గాఢతర గ్ గద్గదికాఘుననిస్వనంబునన్. 54

అ. భూధరగ్రామణి = పర్వతశ్రేష్ఠుఁడయిన కోలాహలుఁడు, హేమలతానిభాంగికిక్ = బంగారుతీఁగవంటి దేహము గల గిరికాదేవికి, అగ్ధీశనివేశనవప్రవేశదీక్షామహనీయమంగళము = పెనిమిటి గృహమునందలి క్రొత్తగా ప్రవేశించుటయొక్క నియమముగల ఒప్పిదమయిన శుభము—అనఁగా నూతనగృహప్రవేశమునకుఁ దగిన లాంఛనము, సర్వము, సాంగముగాక్ = సమగ్రముగా, ఘటించి, అకోమలిక్ చేరక్ పిల్చి, తలగ్రుచ్చియు = తల కడుపులో నుంచియు, కౌఁగిటక్ చేర్చి, గాఢ...నిస్వనంబునక్ = మిక్కిలి బిట్టయిన డగ్గుత్తికతోఁ గూడిన పెద్ద యెలుంగుచేత, పల్కుక్.

క. నీ తమ్ముల శుభవాసన, నీ తలిదండ్రుల గభీర గ్ నిశ్చలగుణవి
ఖ్యాతియును దలఁచి మెలఁగుము, నాతల్లీ కులవధూజ గ్ నమతల్లికవై. 55

అ. నీ తమ్ముల శుభవాసన = నీతోడఁబుట్టువులయొక్క మంచి శీలమును అని యర్థము—తామరలయొక్క మంచి వాసనను అని భావము. నీ తలిదండ్రుల=నీతల్లియైన శక్తిమతియొక్కయు, నీ తండ్రియైన నాయొక్కయు, గభీరనిశ్చలగుణవిఖ్యాతియును = గభీరనిశ్చలగుణములయొక్క ప్రసిద్ధియును అని యర్థము - లోఁతును గదలకుండుటయును అని భావము. ఇట క్రమాలంకారము. తలంచి = విచారించి, నాతల్లీ = మాయమ్మా, కులవధూజనమతల్లికవు ఐ = పతివ్రతాజనములో శ్రేష్ఠురాలవై, మెలఁగుము.

సీ. మాఱుమాటాడదు గ్ మఱుచియైనను గురు, వ్యాహారమున కీయ గ్ హార్యతనయు
యానక్రమగతిఁ బూను గ్ మానంపుసవతు లె, ట్లైన నీ దివ్యర గ్ త్నానుజాత
కౌఁగయైమేర మీ గ్ అ దొకప్పుడును ఘన,శ్రీలఁ బొంగియును నీ గ్ సింధుకన్య
యేకాకృతి వహించు గ్ నినురాగవృత్తికి, నపరాగవృత్తి కీ గ్ యబ్జవదన

తే. యచ్చెరువు వింత యబ్బురం గ్ బరిది యనుచు
విశ్వధాత్రీశ్వరులు మెచ్చ గ్ వెలయవమ్మ
యమ్మ భవదీయచిత్రగు గ్ ణాతిశయము
వలన మాకెల్ల వన్నెరా గ్ మెలఁగవమ్మ. 56

---

* 'గ్రుచ్చికవుంగిటఁ జేర్చి' యని పాఠాంతరము.

అ. ఈ అహార్యతనయ = ఈ పర్వతకుమారిక, గురువ్యాహారములకున్ = ('వ్యాహారఉక్తి ర్లపితమ్') పెద్దలయిన ఆత్తమామలు మొదలయినవారి మాటలకు, మఱిచియైనను, మాఱుమాట, ఆడదు అని యర్థము. పర్వతమైతే గురువ్యాహారమునకు మాఱుమాటాడుచున్నదనుట. పెద్దపెట్టుగాఁ బలికినచోఁ బ్రతిధ్వని యిచ్చుచున్నదని భావము.

ఈ దివ్యరత్న అనుజాత = మేలయిన ముక్తామణులకుఁ దోఁబుట్టువైన యిది, మానంపుసవతులు = కోపముగల సపత్నులు, ఎట్లైనన్ = తనయెడల నేలాగున విపర్యాసము జరిగించినప్పటికిని, ఆనమ్రగతిన్ పూనున్ = నమ్రత్వమును వహించునని యర్థము—ముక్తామణులైతే మానంపు సవతు లెట్లయినను నమ్రభావము వహింపవనుట. రత్నములు తుల్యమానములైన - (సరియైనతూనిక కొలఁదులుగల) కట్టెల నీవలావల నిడి తూఁచినప్పటికిని సమానముగానే యుండునుగాని మొగ్గకొలఁదులుగల) కట్టెల నీవలావల నిడి తూఁచినప్పటికిని సమానముగానే యుండునుగాని మొగ్గ చూపవని భావము. సరియైన తూనిక గలవానికి సరిగానే తులదూఁగును గదా. ఈ యర్థమం దిది సవతు శబ్దము బహువచనము. సవతు అనఁగా సాటి.

ఈ సింధుకన్య = ఈ నదికూఁతురు, ఘనశ్రీలన్ = గొప్ప సంపదలచేత, పొంగి=ఉప్పొంగుచున్నను, ఒకప్పుడును, తాఁగయై = గయ్యాళియై, మేరమీఱదు. మర్యాద నతిక్రమింపదనియర్థము. నదులైతే ఘనశ్రీలచేత నుప్పొంగి యొకప్పుడు తాఁగయై మేరమీఱుననుట. నదులు వర్షాకాలమందు మేఘోదకములచేతఁ బొంగి సంపూర్ణమై దరులను మించి ప్రవహించుచున్నవని భావము.

అబ్జసహజ = తామరల తోఁబుట్టువు, ఇను = పెనిమిటియొక్క, రాగవృత్తికిన్ =అనురాగముతోఁ గూడిన నడవడికి, అపరాగవృత్తికిన్ =అనురాగములేని నడవడికిని, ఏకాకృతివహించున్ = ఒక్కవిధముగానే యుండునని యర్థము. అబ్జములో యినుని రాగవృత్తికిని అపరాగవృత్తికిని ఏకాకృతి వహించి యుండవనుట. తామరలు, సూర్యుని రాగవృత్తికిన్ = (రాగముచేత ఉదయరాగము లక్షితముగాన) ఉదయపు ఉనికికిని, అపర అగవృత్తికిన్ = పడమటి కొండయందలి యునికికిని - అస్తమయమునకుననుట, ఏకవిధముగా నుండునని భావము.

అచ్చెరువు, వింత, అబ్బురంబు, అరిది. (చిన్నది మొదటి నాల్గుచరణములయందుఁ జెప్పిన చొప్పునఁ దనబంధువులకు విరుద్ధములయిన మంచిగుణములం జూపుటచే నాల్గింటికిని నాలుగాశ్చర్యవాచకములు) అనుచున్, విశ్వధాత్రీజనులు = సమస్తభూజనులు, మెచ్చన్ వెలయవమ్మ, అమ్మ = మాతల్లీ, భవదీయచిత్రగుణ అతిశయమువలనన్ = నీ యాశ్చర్యకరమైన గుణముల పెంపువలన, మాకెల్లన్, పన్నెరాన్ = వాసిగలుగునట్లుగా, మెలఁగవమ్మయని యర్థము. చిత్రగుణ అతిశయము వలనన్ = చిత్రవర్ణములగు నూలిపోఁగుల పెంపువలన, పన్నెరాన్ = వర్ణపుచీర కలుగునట్లుగా, అని యొక యర్థమును వ్యంజితమగుచున్నది. పన్నెయనఁగా వర్ణపుఁజీర యనుటకు—

తన్వంగి వలిపంబు దాల్చివచ్చిన తీవి పన్నెగట్టిననాఁటి చెన్నుఁ దన్ను (విజయ. 3)
పన్నెచీరలును... (గౌరన హరిశ్చంద్రోపాఖ్యానము - ద్విపద)

గుణములు చిత్రములు (ఆశ్చర్యకరములు) అగుట ఎవరికడుపునను ఎవరితోఁగూడను బుట్టెనో వారికిఁ గలిగియున్న గుణములకు విరుద్ధములై యుండుటంబట్టి. చిత్రగుణములచే పన్నె కలుగక మానదుగదా. చిత్రవర్ణపు పోఁగులచే వర్ణపుచీరయు కలుగునను ఆశయమును ధ్వనితము.

'వెలయవమ్మ యమ్మ..... మెలఁగవమ్మ' అని యిట 'అమ్మ' అనుట ఆవర్తింపఁబడుట లిప్సకుగాని ప్రార్థనాగాఢత్వమునకుఁ గాని యని తెలియునది. ఇట్లే '.....జయింపవయ్య అయ్య నీ మ్రోల మేలాడ రయ్య జనులు' (భాగవత. 8 స్కంధ.)

చ. పతికృతధర్మకౌశలము గ పట్టునఁ దోడగునారి నారి దాఁ
బితృశరణప్రచింత మదిఁ గ బెట్టక యీశనివేశితాత్మయూ
సతి సతి రాశికెక్కి యిన గ సత్కృతిఁ గైకొనుకన్య కన్య శా
శ్వతమతి నిట్లుగా మనని గ వామయె వామ సుమమ్మ కోమలీ. 57

అ. పతి.....నారినారి - (ధర్మ మనఁగా సత్కర్మమును, విల్లును. నారి యనఁగా స్త్రీయును, అల్లెత్రాడును.) పతి = నాథునిచేత, కృత = చేయఁబడిన, ధర్మకౌశలము పట్టునక్ = ధర్మనిపుణత్వపు వేశయందు, నిపుణముగా ధర్మము నాచరించు సమయమందనుట. తోడు అగు, నారి = స్త్రీ, నారి = నార్యుచిత ధర్మవతి యని యర్థము. అధిపతిచేతఁ జేయఁబడిన విలువిద్య యందలి నేర్పుపట్టున సహాయపడు అల్లెత్రాడే అల్లెత్రాడని యర్థాంతరము. తాఁ, పితృశరణ... సతి సతి. (శరణమనఁగా గృహమును, రక్షణమును. ఈశుఁడనఁగా పెనిమిటియు, శివుఁడును. ఆత్మ అనఁగా మనస్సును, దేహమును. సతియనఁగా పతివ్రతయు, పార్వతియు.) పితృశరణ ప్రచింత = తండ్రి యింటి మీఁది తలంపు, మదిఁ బెట్టక, ఈశనివేశిత ఆత్మ = పెనిమిటియందు చేర్పఁబడిన మనస్సుగలది. ఔ, సతి=స్త్రీయే, సతి = పతివ్రతయని యర్థము. పితృశరణ ప్రచింత మదిఁబెట్టక= తండ్రియైన దక్షుని సంరక్షణమీఁది తలంపు మనస్సునఁ నిడక, ఈశనివేశితాత్మ=శివునియందుఁ జేర్పఁబడిన యర్ధదేహము గలది, ఔ సతియే, సతి=పార్వతియని యర్థాంతరము. రాశికెక్కి...కన్య కన్య-రాశికెక్కి=ప్రసిద్ధికెక్కి, ఇన=పెనిమిటియొక్క, సత్కృతిఁ గైకొను=మన్ననబొందిన, కన్యయే, కన్యయని యర్థము. రాశికెక్కి=ద్వాదశరాసులలో నొకరాశియై, ఇనసత్కృతిఁ = సూర్యసత్కారమును, గాంచిన కన్యయే కన్యారాశి యని యర్థాంతరము. శాశ్వతమతిఁ =స్థిరబుద్ధిచేత, ఇట్లుగా= ఈవిధముగా, మనని వామయె=బ్రతుకని స్త్రీయే, వామ = వక్రురాలు-ప్రతికూలురాలు, సుమమ్మ = చూడుమమ్మా, కోమలీ అని సంబోధనము.

పతికృత...ఇత్యాదులందుఁ జెప్పఁబడినట్లుగా నడచుకొనని స్త్రీయే, వామ = విపరీతవృత్తి గలది. ఇందులకుఁ గాళిదాసు 'ఋఙ్మూషస్య గురూఁ కురు ప్రియసఖీవృత్తిం సపత్నీజనే...భాగ్యే ష్వనుత్సేకినీ,యాస్త్యేవం గృహిణీపదం యువతయో వామాఃకులస్యాధయః' అని శకుంతలకు కణ్వుండిట్టిపుట్టమున పతివ్రతాధర్మ ముపదేశించుచో 'వామాఃకులస్యాధయః' అన్నాఁడు. దీనిని జూచియే మనకవియు వామశబ్దము ప్రయోగించుట. అచ్చుప్రతులందు 'శాశ్వతమతి నిట్లుగామని వామయె వామగదమ్మ కోమలీ' అని పాఠము చూపట్టుచున్నది. ఇట్లుగా=పూర్వోక్తప్రకారముగా, మనిన = బ్రతికిన, వామయె=స్త్రీయే, వామగదమ్మ=రమ్యయైనదిగదమ్మ. రమ్యపర్యాయమైన వామయను అన్వర్థనామము గలదిగదమ్మా అని యర్థము చేయఁబడినది. వామలోచన ఇత్యాదులందు వామశబ్దము రమ్యార్థకము. కాని ప్రతికూలార్థమున వామశబ్ద మన్వర్థనామముగాఁ గలది యనుటయే మతింత సరసము. ఈ పద్యమున యమకము.

శా. ఈ శైవాలవతీప్రతీరభజనం గ బీ నిర్మలప్రస్తరో
ద్దేశావాసము నీ మృగార్భకశకుం గ తీసఖ్యమ్ము లేమిఁ జిం
తాశల్యంబు వహింపకమ్మ చెలి యే గ తచ్చర్య లెల్లం దపఃక్లేశాంగంబులు నీ కభీష్టవరల గ లక్ష్మీధన్య కింకేటికిఁ. 58

అ. ఈశైవాల...భజనంబు = ఈ నదిగట్టును గొలుచుటయు, ఈ నిర్మల ప్రస్తర ఉద్దేశ ఆవాసమును = ఈ శుభమైన తావులపట్టున నివసించుటయు, ఈ మృగ అర్భకశకుంతీ సఖ్యముక్ = ఈ లేడిపిల్లలయొక్కయు ఆఁడు పక్షులయొక్కయు చెలిమియు, లేమిక్ = ఇఁకమీఁద లేకుండుట చేత, చింతాశల్యంబు = విచారమనెడు ఆయుధపుటలుగు - ఆయుధపుటలుగు గ్రుచ్చుకొనఁగా నెట్లో చింత యుల్లె బాధించుననుట. 'చింతాశల్యము వాసెనే మనసు నిశ్చింతంబునం బొందెనే' భారతము. వహింపకమ్మా = మనసులో నిలుపుకొనకు మమ్మా. చెలి, ఏతత్ చర్య లెల్లక్ = ఈ నడవళ్లన్నియు, తపఃక్లేశ అంశంబులు = తపోవిషయమయిన కష్టమునకు అవయవములు, కనుక ఇవి అభీష్ట వరలక్ష్మి ధన్యకుక్ = అభిమతమయిన వరముయొక్క సంపత్తిచేఁ గృతార్థురాలయిన నీకు, ఇంచేటికిక్. పరము సిద్ధించినపిదప తపఃక్లేశ మేటికని యర్థము. అభిమతుఁడయిన వరుఁడను సంపత్తిచే ధన్యురాలయినదాని కని భావము. ఇట గిరికాదేవి భక్తిమతీవిహారాదులను తపశ్చర్యలుగాను, అభీష్టపురుషప్రాప్తిని తత్తపస్సిద్ధిజనితమయిన అభీష్టవరప్రాప్తిగాను జెప్పుట తెలియునది.

శైవాలవతీప్రతీరభజనము=తల్లియొద్ద మనికి. నిర్మలప్రస్తరోద్దేశావాసము=తండ్రియొద్ద మనికి. మృగార్భకసఖ్యము = తండ్రివలనివానితోడి మచ్చిక, శకుంతీ = తల్లివలనివానియు తండ్రివలని వానియుతోడ మచ్చిక. తపస్సునకు నదీతీరములందు నుండుట యావశ్యకముగాన తద్భజనమును, పర్వతగుహలందు వసించుట వలయుఁగాన తదావాసమును, నిర్జనంబగుచోఁ బక్షిమృగాదులతోడి సహవాసమును వలయుగాన తత్సఖ్యమును జెప్పినాఁడు. మహనీయుఁడయిన పురుషునిఁ జేపట్టిన పిదప మహార్హసౌధములందు మెలఁగు నీకు ఈ నదీతీరభజనాదులు క్లేశప్రాయములే యని యాశయము.

క. అని తెలుప నశ్రుధారా, వినివేశ విలీయమాన కృ వినతాననయా
తనయం గని కల్లోలిని, తన యంగనితాంతయుక్తిఁ కృ దార్చుచుఁ బలికెక్. 59

అ. కల్లోలిని=నది - శుక్తిమతి, అశ్రు...నన - అశ్రుధారా = కన్నీటిదారలయొక్క, వినివేశ=చొచ్చుటతోడ, విలీయమాన=కూడుకొనుచున్న, వినత =నంచుకొనఁబడిన, ఆనన=ముఖము గలది, ఔ, తనయక్ = కూఁతును, కని, తన, అంగని తాంతయుక్తిక్ = మేనియొక్క బిట్టయిన కూడికను - అనఁగా ఆలింగనమును, తార్చుచుక్ = చేర్చుచు, కొఁగిలించుకొను చనుట. పలికెను.

ఉ. తమ్ములఁ బంపుదుక్ మణిశ కృ తమ్ములఁ బంపుదు రాజహంసపో
తమ్ములఁ బంపుదుక్ బరిచి కృ తమ్ములఁ గాననదేవతాళిజా
తమ్ములఁ బంపుదుక్ ద్రుత కృ గతమ్ముల నేనును సారణీప్రపా
తమ్ముల వత్తు విశ్వవిది కృ తా ముదితా మది తాప మేటికిక్. 60

అ. తమ్ములక్ = సహోదరులను - తామరలనని భావము. మణిశతమ్ములక్ =వందల కొలఁది ముక్తామణులను, రాజహంస పోతమ్ములక్ = రాయంచకొదమలను, పరిచితమ్ములక్ = మచ్చికపడిన వగు, కానన దేవతా ఆళిజాతమ్ములక్ = వనదేవతాపంక్తి యనెడు చెలికత్తెల సమూహములను, ద్రుతగతమ్ములక్ = శీఘ్రగతులచేత, నేనును, సారణీ ప్రపాతమ్ములక్ = ('సారణీ చాల్వసరితి' పిల్ల కాలువ. ప్రపాతో నిర్ఝరే భృగా' సెలయేఱు.) పిల్లకాలువలయు, సెలయేళ్లయు రూపములతో, వత్తును, విశ్వవిదితా=అంతటను ప్రసిద్ధురాలవయిన, ముదితా=గిరికా, మదితాపము, ఏటికిక్.

మణిశతమ్ములు తోఁబుట్టువులుకాన పంపెద నన్నది 'రాజహంసపోతమ్ములు.' రాజహంసములు పెద్దదిగా నెదిగిన మగవి - పోతుటీఁగయుఁ జొరరాని యంతఃపురములోని స్త్రీలకుం దగదు. కావున

పోతమ్ములన్నాఁడు. కావున నే వెనుకటిపద్యమున మృగములను జెప్పక దాని అర్భకములన్నాఁడు; శకుంతములకు శకుంతీ అన్నాఁడు. సారణీయని తన స్వకల్పితరూపము; ప్రపాతమనుట కోలాహలుని ప్రేరితరూపము. కావున నె రెండును జెప్పఁబడినవి. మదియొక్క తాపము మదితాప మని సమాసము.

సీ. మెదలుమిటారితు మ్మెదలుజుమ్మని మ్రోయఁ,బొదలునిచ్చటిపువ్వుఁ బొదలుచూడఁ
దేటి మాధురిఁగడ తేటి పేరివము న, వారిసేయు మదీయ వారిఁదేల
* వలనంది దరుల మ్రోవల నండికొనుచు నా,వల నగల్చుమహోర్మ్మివలన మరయ
గములఁబాయక తరంగములపైఁదగుసితాం,గముల మానవిహంగములఁబట్ట
తే. నరిదివ్రతముల సరిగంగ లాడఁ జైత్ర, శుచినభోబాహుల తపోవి శోభికల
సమయములఁ దావకప్రాణసమునిఁగూడి,యిచట నెమలంగెదు కలంగె దేలతల్లి.

అ. తల్లి = గిరికా, మెదలుమిటారితు మ్మెదలు=తిరుగుచుండెడు సొగసయిన తేంట్లు, తేటి= తేటవడి, మాధురిక్ కడతేటి = తీయఁదనమందుఁ గడముట్టి - తీపియొక్క యెల్లను బొంది, పేరివము=మిక్కిలి చలువ, ఇవమనఁగా ఇగము; గకారమునకు వకారము. అవారిసేయు = అవ్వారిగాఁ జేయునట్టి - అపరిమితముగాఁ జేయునట్టి, మదీయవారిక్ = నాజలమునందు, తేలక్ = జలక్రీడ సలుపుకొఱకు, వలను = ఒప్పిదమును, అంది, దరుల మ్రోవలక్ = గట్ల పార్శ్వములను, అంది కొనుచుక్ =వ్యాపించుచు (అంటికొనుచుక్ = ఒరిసికొనుచు), ఆవలక్ = పిదప, అగల్చు = ఆ దరులను భేదించునట్టి, మహోర్మ్మివలనము=పెనుకరడుల సుడియుటను, గములక్ పాయక=గుంపులు వీడక, తరంగములపైక్ = అలలమీఁద, తగు, సితాంగములక్ = తెల్లని దేహములుగల, మానస విహారములక్ =మానససరోవర సంబంధులయిన పక్షులను - అనఁగా రాజహంసములను.

అరిదివ్రతములక్ =విశేష వ్రతములందు, సరిగంగ లాడక్ =సరిగంగాస్నానములు నేయుటకొఱకును, చైత్ర శుచి నభోబాహుల తపోవిశోభి సకల సమయములక్ -చైత్ర=చైత్రమాసము చేతను, శుచి=('శుచిస్స్వయం ఆషాఢే' అ.) ఆషాఢమాసము చేతను, నభస్ = ('శ్రావణే తు స్యాన్నభా శ్శ్రావణికశ్చ సః'అ.)ఆషాఢమాసము చేతను, బాహుల=('బాహులోర్జ్జా కార్తికికః' అ.) కార్తిక మాసము చేతను, తపస్ =('తపా మాఘే'అ.) మాఘమాసము చేతను, ఇట చైత్రాది మాసపంచకము చేత వసంతగ్రీష్మవర్షా శర చ్ఛిశిరర్తువులను గ్రహించునది. హేమంతము శిశిరర్తువునం దంతర్భూతము. తావక ప్రాణసమునిక్ =ప్రాణములకు సమానుఁడయిన నీవిభుని, కూడి,ఇచట నె మెలంగెదు,ఏల కలంగెదు.

వసంతర్తువునందుఁ బూఁబొదలు చూచుకొఱకును, గ్రీష్మర్తువున జలక్రీడ లాడుకొఱకును, వర్షర్తువునందుఁ దరంగవిహారము విమర్శించుకొఱకును, శరదృతువునందు హంసలం బట్టెడుకొఱకును, నీవు నీ విభునితోఁగూడి యిక్కడనే విహరింతు వనుట. ఇది అపకలి వడిసీసము.

క. బెగడవల దనుచు బెట్టిద, మగు నెవ్వగ నగడుపడుచు నా ఁడుఁబడుచు లే
పగవారికి వల దన నా, పగవారికి నేల యొసగెఁ బద్మజుఁ డనుచుక్. 62

అ. బెగడవలదు=జడియకుము, బెట్టిదము=మిక్కిలియైనది. నెవ్వగన్ =నిందువిచారముచేత, అగడుపడుచుక్ = తొట్రుపడుచు, ఆఁడుఁబడుచులు, ఏ పగవారికిక్ = ఎట్టి పగవారికయినను, వల దనక్ = కలుగరాదని లోకమం దనుకోఁగా, పద్మజుఁడు=బ్రహ్మ, ఆపగవారికిక్ =ఆపగయొక్క

* 'వలనంటి దరుల మ్రోవల నంటికొనుచు' అని పాఠాంతరము.

వారికి - నదీజలమునకు, ఏల ఇచ్చెను, అనుచుక్. ఇక్కడ ఏ పగవారికి వలదనఁగా ఆపగవారికిచ్చెనని స్వారస్యము. ఆపగవారి—తత్పురుషసమాసముగనుక ఆపగా శబ్దమునకు హ్రస్వము. 'స్రోతస్వినీ ద్వీపవతీ స్రవన్తీ నిమ్నగా ఽఽపగా' అని అ.

చ. అనుప మహేలతో నరవ రాగ్రణి రత్నరథాధిరూఢుఁడై
యనుపమహేలతోఁ గదలె నాత్మపురంబున కభ్రమండలిక్
ఘనమురవార్భటిం దెరువు గట్టి నిలింపనితంబినుల్ ఘనా
ఘనమురవార్భటిక్ మెఱచు కాఱు మెఱుంగులరంగు లీనఁగన్. 63

అ. అనుపక్ = పంపఁగా, ఇక్కడ 'ఆపగవారికి నేల యొసఁగెఁ బద్మజుఁ డనుచుక్' అని కులకము చెప్పినాఁడు. ఆంధ్రమందును గులకము చెప్పవచ్చు నన్నందులకు 'క్వచి త్తుల్యకసంబన్ధోప్యత్ర నాహితకృ ద్భవేత్' (అధర్వణకారిక). మహేలతోక్ =(మహేలా యోషితా యోషా యువతిః' అని అమరశేష. మహిళా మహేలా శబ్దములు రెండును స్త్రీపర్యాయములు గలవు.) స్త్రీతోడ - గిరికతోఁగూడ, నరవరాగ్రణి = వసురాజు, రత్నరథాధిరూఢుఁడై=రత్నమయమైన రథము నెక్కినవాఁడై, అభ్రమండలిక్ = ఆకాశమండలమందు, ఘన మురవ ఆర్భటిక్ = గొప్పదయిన మద్దెలధ్వనితో, తెరువుగట్టి = దారి నడ్డగించి, నిలింపనితంబినుల్ = దేవతాస్త్రీలు, ఘనాఘన మురవార్భటిక్ = వర్షించుచున్న మేఘముయొక్క ధ్వని యార్భటితో - అనఁగా ఊఱుముతోఁగూడి, మెఱచు, కాఱు మెఱుంగుల రంగులు = తొలకరి మెఱుపుఁదీఁగలయొక్క రీతులను, ఈనఁగక్ = పుట్టింపఁగా - కనఁబఱుపఁగా ననుట. అనుపమ హేలతోక్ = అసమానమయిన విలాసముతో, ఆత్మపురంబునకుక్ = తనపట్టనమునకు, కదలెను.

వసురాజు ఊపరిచరుఁడు గనుక 'రత్నరథాధిరూఢుఁడై అభ్రమండలి' నేఁగుట. ప్రయాణసూచకముగా 'ఘనమురవార్భటి'. అది విని యాకాశమునఁ బోవు నతనిని జూచుటకై యామార్గముగ నిలింపనితంబినులు దెరువుగట్టిరి. రథము ఘనాఘనము. మురవార్భటి=ఉఱుము. రథస్థుఁడగు రాజును జూచుటకై తెరువుగట్టిన నిలింపనితంబినులు మెఱచు కాఱుమెఱుంగులని యుపమ తెలియునది. లేక వసురాజు అభ్రమండలమునఁ బోయినచో భూమియందలి పురస్త్రీలు మిద్దె లెక్కి చూచుటఁ దటస్థింపదు. కాన వసురాజును గిరికను బెండ్లాడిపోవునపుడు చూచెడి సంతోషమున దేవతాస్త్రీలు హర్షసూచకముగా మురవధ్వనులు చెలంగించుచుఁ దెరువుగట్టి రనుట యుక్తము. ఆకాశమున సంతోషసూచకముగా మురవధ్వనులు మొదలగునవి గలుగుటకు—

క. నవనవసౌరభముల నె, క్కువ కుపలయవర్ష మపుడు కురిసెక్ మెరసెక్
రవరవ మురజరవంబులు, దివి దివిషజ్జలజముఖులు తెలిసి నటింపక్.

మురవశబ్దమునకు—'మురః చర్మపట్టికాసంవేష్టనమ్. తం వాతి ప్రాప్నోతీతి మురవః. వా గతి గంధనయోః' అని ధాత్వర్థము.

ఉ. వేడుక నిట్లగణ్యరుచి రాగ విభ్రమధన్య యగేంద్రకన్య రాఁ
జూడఁ దలంచి నిల్చిరి వరాగ సుకీర్తిపాలపురీపురంధ్రికల్
మాడువులక్ హజారముల రాగ మచ్చుల సజ్జల గోపురంబులక్
మేడల నాట్యశాలికల రాగ మేరువులక్ భువనేశ్వరంబులన్. 64

అ. వేడుకన్ = ఉత్సవముతో, ఇట్లు, అగణ్యరుచివిభ్రమధన్య=ఎన్నఁదరముకాని కాంతి చేతను, విలాసముచేతను కృతార్థురాలు, అగేంద్రకన్య = గిరిక, రా=రాఁగా, చూడఁదలంచి, వసుక్షితిపాల పురీ పురంధ్రికల్ = వసురాజు పట్టినపు స్త్రీలు, మాడువులన్ = హర్మ్యములను, హజారములన్ = మొగసాలలయందు, మచ్చులన్ = డాబాలయందు - మీఁద కట్టడములేని మిద్దె టిండ్లయం దనుట. సజ్జలన్ = శిరోగృహాములందును, గోపురంబులన్ = బహిర్ద్వారములందును, మేడలన్ = సౌధములందును, నాట్యశాలికలన్ = నాటకసాలలందును, మేరువులన్ = పోఁత మట్టి దిబ్బలందును - సారువులందనుట. భువనేశ్వరంబులన్ =చుట్టుబవంతులందును, నిల్చిరి. మాడు వనఁగా హర్మ్య మనుటకు—

తే. కడు రయంబునఁ జను నొక కాంతఁ గాంచి, తరుణి యెట వోయె దెవ్వరిదాన వనిన
మాఱుపలుకక యట సని మాడువెక్కి, టయును గ్రక్కున నొక్కెడ హాయముగట్టి.

క. మనమున శంకింపక చ, య్యనఁ దానును దానిపజ్జ నా హర్మ్యం బెక్కి(మార్క. ఆ.ఆ)

మేడయనఁగా సౌధ మనుటకు—

క. ఆ మగువ యట్లు పలుకుచు, నా మేడన్ వారి నిలిపి యరుగు తెఱఁగు త
త్సామ్యమినియగు గణికామణి, తా మఱుఁగున నుండి చూచి తలఁకెదుమదితోన్.
క. ఎవ్వారో దివ్యస్త్రీ, లివ్వరసౌధంబు నాశ్రయించి. (కళా. ఉ. ఆ)

మచ్చులమేడల నెలవులెల్ల. (అచ్చ.రా.అర.కాం.) ఉ,ప్పరిగల్ సజ్జలు చప్పరాలుచవికల్ పైఁజూడ లే దెక్కి. (రామా. ఉ ఆ.) ఇత్యాదులచే నివి యెల్ల వేఱు వేఱని తెలియునది. 'చన్దన్ శాలా శిరోగృహమ్' 'హర్మ్యాదిః ధనినాం వాసః ప్రాసాదో దేవభూభుజామ్' 'సౌధోఽస్త్రీ రాజ సదనమ్' అని హర్మ్యసౌధాదిశబ్దముల భేదము తెలియునది.

సీ. సరిగాదు మద్వ్యధూసర్గ మీ సతి కంచుఁ, దెలుప నందఱిఁ దెచ్చెనలువ యనఁగ
నిజభాగ్యలక్ష్మి రానెమ్మిఁ బొజిడ ననం, గుఁడు మూలబలమెల్లఁగూర్చెననఁగ
గొనియె మాసిరుల నీకొమ్మ నంచుఁ బతికిఁ దె,ల్ప నశేషయూవతంబెనసెననఁగ
జలసుతాసమకన్య గలుగునో యని నేల, యీసున వేవేల నీన ననఁగ
తే. గణసమీతివయోరూపగరిమమించు, లలనతోఁదులఁదూఁగఁ జాలకభజించి
రుపరిభాగంబులనఁ జేది నృపలలామ, పట్టనపయోజముఖులు చూపట్టిరపుడు.

అ. నలువ=బ్రహ్మ, మద్వ్యధూసర్గము=నాయొక్క స్త్రీజనసృష్టి, ఈ సతికిన్, సరిగాదంచున్ తెలుపన్, అందఱిన్=స్త్రీలనందఱను, ఒక్కచోటికి, తెచ్చెనోయన్నట్లుగా, నలువసృష్టియం దే స్త్రీయును దానికి సాటిగారనుట. నలువ యంత చక్కనిదిగా నే పడఁతిని సృజించలేఁడయ్యె నని భావము.

అనంగుఁడు = మన్మథుఁడు, నిజభాగ్యలక్ష్మి, రాన్ =వచ్చుచుండఁగా, నెమ్మిన్ = చెలిమి చేత, పొజి=బారు - వరుస, ఇడన్ =ఉంచుటకు, మూలబలమెల్లన్ కూర్చెనో యనఁగా, రాజు మొదలగువారు వచ్చినప్పుడు మర్యాదకొఱకు భృత్యులనుగాని, సైనికులనుగాని యిరువంకల బారు నిలుపుట సహజము. ఇరువైపుల నున్న స్త్రీవర్గములను బారు నిలుపుటగా నిటఁ జెప్పినాఁడు. మూల బల మనుటచే, మన్మథునకు జయప్రదమగు ముఖ్యబలముగాన యా స్త్రీలకు, మిక్కిలి మోహోద్దీపక మగు చక్కందనమును పెక్కండ్రగుటయు వ్యంజితములు.

అశేషయూవతంబు = ఎల్లజవరాండ్ర సమూహము, ఈ కొమ్మ, మాసిరులన్ = సౌందర్య సంపదలను, కొనియెను=అపహరించెను. అని, పతికిన్ =వసురాజునకు, తెల్పన్, ఎనసెన్ అనఁగన్ =

గుంపుగూడినదో యనునట్లుగాను. సొమ్మ నపహరించిన క్రుచ్చును రాజునకుఁ బట్టియియ్యవలయుఁ గదా. సకల యువతీజనుల సౌందర్యసంపదలను హరించెననుటచే, సర్వయువతీజన సౌందర్యము లన్నియుఁ బ్రోవుచేసి చేసినది గిరిక - అనఁగా సర్వలోకాతిశాయి సౌందర్యవతి యనుట.

నేల, జలసుతాసమకన్య = జలమునఁబుట్టిన గిరికకు సాటియైన పడఁతి, కలుగునో అని, ఈసునక్, వేవేలక్ = వేలకొలఁది స్త్రీలను, ఈనెనో యనునట్లుగాను, భూతత్త్వము జలతత్త్వముపయి నీసుచే నట్లుచేసినదనుట. అందును గిరికకు సాటిగా నొక్కతిని ఈనఁజాలదయ్యె. పెక్కండ్రను వేలకొలఁదిగా నీని, యాయొక్కతితో సాటినొందఁగఁ గోరినదనుట. భూమి యీనినదనుటచే భూమియందలి స్త్రీలెల్ల నందు వచ్చిరో యనునట్లు లెక్కలేని స్త్రీలు చూడవచ్చిరని వ్యంజితమగు చున్నది.

వయోరూపగరిమక్ =వయస్సునొక్కయు రూపమునొక్కయు గౌరవము అనెడి భారము చేత, మించు=అతిశయించుచున్న, లలనతోక్ = గిరికతో, తులఁ దూగఁజాలక =సరితూఁగలేక, ఉపరిభాగంబులక్ భజించిరనక్ =పయికిఁబోయిరో యనునట్లు - గిరికను దక్కిన పడఁతులను చక్కఁదనమందుఁ దులయందు చెఱియొక్కప్రక్క నిడి తూపఁగా వయోరూపగరిమ బరువుచేత గిరిక మొగ్గువహించి క్రిందనుండఁగా, తేలికయైన తక్కినవారు సరితూఁగలేక మీఁదికి నెగసిరో యన్నట్లు, చేది ..ముఖులు=వసురాజు పురస్త్రీలు, గణనమీఱి యపుడు చూపట్టిరి.

ఆ స్త్రీలు మేడలు మొదలగు వానిపయి, నెక్కుటయు గిరిక వారికిఁ గ్రింద నుండుటయుఁ గని, సౌందర్యపుతూనికయందు గిరిక క్రొగ్గి క్రిందికిఁ బోవుటయు, వారు తేలికపడి మీఁదికి నెగయుట యుఁగా నుత్ప్రేక్షించుట తెలియునది. గణనమీఱి యుండుటంబట్టియే 'అందఱఁ దెచ్చె' 'మూల బలమెల్లం గూర్చె' 'అశేషయూవతం బెనసె' 'వేవేల నేల యీనె' నని యపరిమితసంఖ్యాకత్వము చెప్పఁబడినది.

క. కమలోపమలోచన లా, కమలోపేంద్రులవిభాతిఁ గనఁ దగు జగదు
త్తమలోలాక్షీరమణులఁ, దమలో నెన్నుచు గుణార్ద్రతమలోభమునన్. 66

అ. కమల ఉపమ+లోచనలు = తామరల వంటి కన్నులు గల స్త్రీలు, ఆ కమలా ఉపేంద్రుల విభాతి=ఆ లక్ష్మీ నారాయణులవలె, జగదుత్తమ లోలాక్షీరమణులక్ =లోకోత్తరులయిన స్త్రీపురుషులను - గిరికా వసురాజులను, తమలోక్, ఎన్నుచుక్ =పొగడుచు, గుణార్ద్రతమ లోభమునక్ = గుణములచేత పూజ్యులయిన వారియందలి యాసక్తిచేత. మీఁది కన్వయము.

చ. అమరబలావకృష్టమయి నంబుధిఁ జేరి యెసంగెఁ బూరుషో
త్తమునకు మందరాగ మొక తన్వి నదెంత యటంచు నీ నగం
బమర నమందరాగమయి యీ వరసింధువుఁ జేరి పూరుషో
త్తమున కొసంగె నౌర వని తామణి నంచు నుతించి రెంతయున్. 67

అ. అమరబల అవకృష్టమయి = దేవతలచేత బలాత్కారముగా ఈడువఁబడినదై యని యర్థము - దేవతాసైన్యముచేత నడుపఁబడినదని భావము. (స్థైర్యసామర్థ్యసై న్యేషు బలమ్' అ.) అంబుధిక్ =సముద్రమును, చేరి, మందరాగము = మందమయి అనురాగముగల మందరపర్వతము, ఒక తన్విక్ = ఒక స్త్రీని - లక్ష్మీననుట, పురుషోత్తమునకుక్ = విష్ణుదేవునకు, ఇచ్చెను. అది ఎంత అటంచుక్, ఈ నగంబు = ఈ కోలాహలము, అమరక్, అమందరాగము అయి = మిక్కిలి యను

రక్తిగలదై, ఆ వరసింధువుక్ = శ్రేష్ఠమయిన సముద్రమును, చేరి, యని యర్థము. శుక్తిమతీనదిని జేరి యని భావము. (సింధు స్సముద్రే నద్యాం చ.) విశ్వవనితామణిక్ = శ్రీరత్నమును, పురుషోత్తమునకుక్ = విష్ణువునకని యర్థము - పురుషశ్రేష్ఠుఁడయిన వసురాజున కని భావము. ఇచ్చెను. జౌర, అంచుక్, ఎంతయుక్, నుతించిరి.

పూర్వపద్యాంతమందుఁ గల 'గుణార్హతమ లోభమునన్' అను పదము నీ పద్యమందలి 'నుతించిరెంతయుక్' అను వాక్యముతో నన్వయించునది. మందరాద్రి మందరాగము, కోలాహలము అమందరాగము. అది చేరినది సామాన్యమైన అంబుధి - ఇది చేరినది 'వర' అంబుధి (సింధువు). అది యొసంగినది 'ఒక తన్వి' - ఇది యొసంగినది వనితా 'మణి' అని వ్యతిరేకము తెలియునది.

ఉ. కాంతికలాపరూపజిత కంతుజయంతున కీ వసుంధరా
కాంతునకుం జరాచరయు గంబున నీడగు కాంత లేమి య
త్నాంతరశాలియై విధి చ రాచరయోజనచే సృజించెఁ గా
కింతి ఝరిం గిరిం బొడము నే యని పల్కిరి కొంద అయ్యెడన్. 68

అ. అయ్యెడక్ = ఆ సమయమందు, కొందఱు, పల్కిరి. ఏమని యనఁగా—విధి = బ్రహ్మ, కాంతి...జయంతునకుక్ = కాంతిసమూహముచేతను రూపముచేతను జయింపఁబడిన మన్మథుఁడును జయంతుఁడును గల, ఈవసుంధరాకాంతునకుక్ = ఈ వసురాజునకు, చరాచరయుగంబునక్ = జంగమములు స్థావరములు రెంటియందును, ఈడు అగు కాంత, లేమిక్ = లేనందున, యత్న అంతర శాలియై = మతియొక యత్నముచే ఒప్పినవాఁడై, చరాచరయోజనచేక్ = జంగమస్థావరముల (యొండొంటితోడి) కూడిక చే, సృజించెక్ = (గిరికను) నిర్మించినాఁడు. కాక = అట్లుకానిచో, ఇంతి = ఆఁడుది, ఝరిక్ = ప్రవాహమునందును, గిరిక్ = కొండయందును, పొడము నే = పుట్టునా. వెల్లువపలనను గొండపలనను ఆఁడుది పుట్టునా? అని పల్కిరి.

ఈ రాజో 'కాంతిజిత...జయంతుఁడు'. ఇతనికి నీడయిన కాంత తాను ప్రయత్నపడిచేసిన చరసృష్టియందును లేదు, అచరసృష్టియందును లేదు. చరమును, అచరమును వేఱువేఱ నిట్టి స్త్రీని గలిగింపఁజాలమిచేత ఆ రెంటిని ఒకటితో నొకటి గూర్చి చేయుట అను యత్నాంతరము. కావున నే చరమైన ఝరినిని, అచరమైన గిరినిని యోజనచేసి గిరికను బుట్టించుట. ఇట్లు కాకున్న వెల్లికిని, తాతికిని నాతి పుట్టునా? యని యర్థము. గిరిక అన్యస్త్రీసామాన్యమగు సౌందర్యాదులుగలది. అట్టి చెలువు చెలువకుఁగాని ఏచిత్తరువునకుఁగాని గలుగదు. కావునఁనే, 'కాంతి...జయంతునకు' ఈడగుట యని యాశయము. 'ఝరిక్ గిరిక్' రెండవపదము గివర్ణాదియగుటచే 'నదిగిది' అనునట్లు నిందాపరముగాను దోఁచుట స్వారస్యము. ఇట్లే—

'ఎసఁగు భసలములను గిసలంబులను నీర, జాతములను గీరజాతములను'

అని ప్రయోగించియున్నాఁడు. చేతనములు చరము లనియు, అచేతనములు అచరము లనియు ప్రసిద్ధసంకేతము. ఇట ఝరి పాఱుచుండుటచే చరమనియు, గిరి కదలకుండుటచే అచరమనియుఁ ప్రయోగించిన భావమును దెలియునది.

సీ. తరుణ ధూర్తశిఖావ తంసున కొక్క కా, ర్యాయనిఁ గూర్చిన యరగొఱంత
రాజుతో సత్కళా రాశితో నతిప్రౌ, జాతిఁ దార్చిన పటు పాతరచన
యభినవచ్ఛాయతో నతిదుస్సహచ్ఛాయఁ, జేర్చిన నేరని చేఁతఱట్టు
రతితో ననిందితా కృతితో మధుపగుణం, బులవానిఁ గూర్చిన మోహసృష్టి

తే. సమవయోవంశలావణ్య కసద్గుణాభి
నుతుల నీ దంపతుల శుభా కన్వితుల సంఘు
టించి వారించికొనియె వి కరించి యనుచుఁ
బొగడి రొక కొంద ఱానంద కపూర్ణఫణితి. 69

అ. ఒక కొందఱు=మఱికొందఱు, ఇట ఒకశబ్దము పృథగ్భూతిని దెలుపుట తెలియునది. ఆనందపూర్ణఫణితిక్ =సంతోషము చేలి నిండిన వైఖరితోడ, పొగడిరి, ఏమని యనఁగా - తరుణ ధూర్తశిఖావతంసునకుక్ =వయసుకాఁడయిన విటకానిమిన్నకు, ఒక కాత్యాయనిక్ =('కాత్యాయన్యర్థపృచ్ఛా యా కషాయవసనాఽథవా' అ.) ఒక సగము యుదిసినదానిని కూర్చిన, అఱగొఱంత = సగము తక్కువ-అర్ధలోపము-న్యూనసృష్టియని యర్థము. తరుణ=క్రొత్తదియగు,ధూర్త=('ధూర్తం తు ఖండలవణే ధుత్తూరే నావిటే త్రిషు' మేదిని.) ఉమ్మెత్తపువ్వు, శిఖావతంసునకుక్ = శిరోభూషణ ముగాఁ గల శివునకు, కాత్యాయనిక్ = పార్వతిని, కూర్చిన = (అర్ధదేహముగా) కూర్చినట్టి, అర గొఱంత = అర్ధనారీశ్వరసృష్టి యని భావము. శివునకు నుమ్మెత్తపువ్వు నివేద్య మగును.

పసిఁడిధుత్తూరపుష్పంబు ఫాలనయను, పానవట్టంబుపైఁ బెట్టఁ బార్థివుండు.
(శృంగార. ఆ. ౧౦౫.)

సకలవిద్యల ప్రోవయిన, రాజుతోక్ = క్షత్రియునితో, నక్షత్ర జాతిక్ = క్షత్రేతరజాతిని, తార్చిన=కూర్చిన, పక్షపాతరచన = పక్షపాతపు సృష్టియని యర్థము. (అనఁగా లోకములలో జాతిగాని జాతిని గూర్చినాఁడు గనుక నిట పక్షపాతసృష్టి యనుట.ఇక్కడ, న+క్షత్రమ్=నక్షత్రమ్ 'సుపున్నపేతి సమాసః' అని యైనను లేక 'అక్షత్రమ్' అని స్వరాదిగాఁ జెప్పి, సంహితచేత నకారము వచ్చినదనియైనను జెప్పవచ్చు.) సత్కళారాశి యనఁగా షోడశకళానిధి.అట్టి రాజు అనఁగా చంద్రుఁడు. అట్టి చంద్రునితో అశ్వినీయాదినక్షత్రములను గూర్చిన ఱెక్కలపక్ష కృష్ణ పక్షపాతసృష్టి యని భావము. ('రాజా ప్రభౌ నృపే చన్ద్రేక్షత్రియశక్రయోఃఁ' విశ్వము.)

అభినవచ్ఛాయతోక్ =కోమలమయిన చాయగల స్త్రీతో, అతిదుస్సహాచ్ఛాయక్ =మిక్కిలి సహింపఁగూడని చాయగల పురుషుని, చేర్చిన, నేరనిచేఁత అట్లు=చేతఁగాని పనివలని అపవాద మని యర్థము. అభినవచ్ఛాయతోక్ = (అభినవచ్ఛాయ అను పదము స్త్రీసామాన్యవాచకముగాన నిట ప్రకరణబలముచేత సంజ్ఞానామకస్త్రీవిశేషవాచకమయినది, లేక, 'అభినవచ్ఛాయా యస్యాఃభవతీ త్యభినవచ్ఛాయా' క్రొత్తదియగు ఛాయాదేవి యే స్త్రీవలెననయినదో యా స్త్రీ అభినవచ్ఛాయ - అదియె సంజ్ఞాదేవి యని సంజ్ఞాదేవి యాగికనామమయినను గావచ్చును. ఏలన సూర్యుని తీవ్రకిరణ ముల వేఁడిమునకు తాళలేక సంజ్ఞాదేవి ఛాయాదేవిని నిర్మించి గృహమందు నిలిపి, తాను దపమాచ రింపఁబోయె నని విష్ణుపురాణ స్కాందపురాణములయం దున్నది. కనుక) సంజ్ఞాదేవితో, అతి దుస్సహతేజుఁడైన సూర్యునిఁగూర్చిన నేరని సృష్టి యని భావము.

అనిందిత+ఆకృతితోక్ = నెఱసులేని యాకారముగల, రతితోక్ = రతీదేవితో, మధుప గుణంబులవానిక్ = మద్యమును ద్రాగు గుణమును గలవానిని, కూర్చిన, మోహసృష్టి=భ్రాంతిసృష్టి యని యర్థము. మధుపములు అనఁగా తుమ్మెదలు. వానిని గుణముగా (అనఁగా నారిగా) గల మన్మథునిఁగూర్చిన మోహవిద్యాసృష్టి యని భావము.

సమవయో వంశ లావణ్య సద్గుణ అభినుతులక్ = సమానమయిన వయస్సుచేతను, వంశము చేతను, కాంతిచేతను, మేలయిన గుణములచేతను స్తుతిచేయఁబడినవారను, (ఇట క్రమాలంకారము. సమశబ్దము వయోవంశలావణ్యసద్గుణములకు విశేషణము.) శుభాన్వితులక్ = శుభలక్షణములతోఁ గూడినవారును, అగు, ఈ దంపతులక్ = ఈ వధూవరులను, సంఘటించి=కూర్చి, విరించి=బ్రహ్మ, వారించికొనియెక్ =(వెనుకఁజెప్పఁబడిన సృష్టిదోషములను)బోఁగొట్టుకొనెను. అనుచుక్, పొగడిరి.

నాలుగు పాదములందును వరుసగా వయస్సునను, వంశమునను, కాంతిని, గుణములను, వైషమ్యము గల సృష్టి స్ఫురించుచున్నది. అట్టి సృష్టివలని దోషము నివారించుకొనుటకు వయస్సు మొదలగు నాలుగింటను సామ్యముగల యీ దంపతులను సృజించినాఁడని యర్థము.

మ. అవి యాలించుచు వేడ్క నచ్చతరము క్తాలంకృతంబై ద్విజ
ప్రవరాధిష్టితమై యనంతమణి శో భానిత్యనీరాజనో
త్సవదంబై తెలిదీవిఁ బోలు నిజస ద్మంబుం బ్రవేశించె న
య్యవనీభ ర్త తరంగిణీప్రియసుతా హస్తాంబుజాలంబియై. 70

అ. ఇట 'అవనీభ ర్త' యనుపదము విష్ణువునకు, వసురాజునకు జెల్లునగనుకఁ దదుభయపరముగాను అర్థద్వయము తెలియునది. అయ్యవనీభ ర్త=ఆ వసురాజు·ఆ విష్ణువనియు,అవి=ఆ పౌరులాడువాక్యములను, ఆలించుచుక్, వేడ్కక్, అచ్చతరముక్తా అలంకృతంబై =(ఇది మొదలుగా విష్ణువాసమగు శ్వేతద్వీపమునకు, వసురాజు గృహమునకు బరముగా నర్థద్వయము) (రాజగృహ) మిక్కిలి స్వచ్ఛమయిన ముత్తెములచేత అలంకృతమై-(శ్వేతద్వీప) మిక్కిలిపరిశుద్ధులైన, ముక్త = ముక్తపురుషులచేత అలంకృతమై, ద్విజప్రవర అధిష్ఠితమై=(రాజగృహ) బ్రాహ్మణోత్తములచేత అధిష్ఠింపఁబడినదై, (శ్వేతద్వీప) (ద్విజప్రవరుఁడనఁగా పక్షిశ్రేష్ఠుఁడగు గరుడుఁడు) గరుత్మంతునిచేత నధిష్ఠింపఁబడినదై, అనంత...త్సవదంబై = (రాజగృహ) లెక్కలేని మణులకాంతులచేత ఎప్పుడును ఆరతి (యెత్తుచున్న) వేడుకను గలిగించునదై - ఎడతెగక నిగుడుచుండు మణులకాంతులు ఎడతెగక హారతులు నివాళించుచుండునట్లు వేడుక గలిగించుచుండు' ననుట. (శ్వేతద్వీప) అనంతుఁడనఁగా శేషుఁడు-ఆయనపడగలయందలి మణులకాంతులచేత నిత్యనీరాజనోత్సవము గలిగించునదై, తెలిదీవిక్ = శ్వేతద్వీపమును, పోలు, నిజసద్మంబుక్ = తనగృహమును, తరంగిణీప్రియసుతాహస్త అంబుజ ఆలంబియై - తరంగిణీ=శుక్తిమతీనదియొక్క, ప్రియసుతా = గారాబు కూఁతురయిన గిరికయొక్క, హస్త అంబుజ = చేఁదమ్మియొక్క, ఆలంబియై = ఊనుటగలవాఁడై - గిరికచేయి పట్టుకొన్నవాఁడై యని యర్థము. తరంగిణీప్రియ=నదీనాథుఁడయిన సముద్రునియొక్క, సుతా = కూతురయిన లక్ష్మియొక్క, హస్తాంబుజము నవలంబించినవాఁడై యని విష్ణుపరమయిన యర్థము. ప్రవేశించెను.

రాజగృహము 'అచ్చతర...నీరాజనోత్సవదంబై' యుండుటచేత తెలిదీవిం బోలుట. వసురాజు పురజనుల స్తుతివాక్యముల వినుచు, గిరికాదేవి చేయి పట్టుకొని, పూర్వోక్తవిశేషణములతోఁ గూడిన నిజగృహమును ప్రవేశించె నని తాత్పర్యము.

వ. ఇట్లు శుభలగ్నంబునం గృశావలగ్నయుం దానును సమందవిభవసందీపిత
నిజమందిరప్రవేశమంగళం బంగీకరించి గురు బుధ కవి సమాజంబునకు నతిభాస్వ
ద్రుచికలాపసౌభాగ్యంబు సంఘుంటించుచు రాజమండలంబునకు నత్యుణలక్ష్మి

విలాసంబు * సవరించుచు మిత్రవర్గంబునకు నసంఖ్యతరతురంగతరంగితశ తాంగ సంఘాతంబు నొసంగుచు మహానటులకు మహనీయచిత్రాంబరసంపదలసొంపు సంపాదించుచు విద్యాధరులకు విపులవిపులాధిపత్యంబు వెలయించుచు మఱియుం దక్కిన మార్గణగణంబులకు వేర్వేఱ యగణితఫలంబు లొదవించుచు విశ్వ విశ్వంభరాజనవిస్మయనీయవితరణచాతురీధురీణుండై విలసిల్లు నవ్విబుధరాజ బాంధవుండు వివిధకల్యాణగుణవిభాసితంబగు నొక్క సమయంబున. 71

అ. కృశాపలగ్న = సన్నని నడుముగలది - గిరిక. అమంద ... మంగళంబు = అధిక మయిన విభవముచేత లెస్సగాఁ బ్రకాశింపఁజేయఁబడిన తన గృహమందలి ప్రవేశము అను శుభ మును, అంగీకరించి = స్వీకరించి - అనఁగా గృహప్రవేశము చేసి, గురు...బునకున్ - గురు = గురువులయొక్కయు, బుధ = పండితులయొక్కయు, కవి = కవులయొక్కయు, సమాజంబునకున్ = సమూహమునకు, అతి భాస్వత్ = మిక్కిలి ప్రకాశించునట్టి, రుచి=కాంతులుగల, కలాప = భూష ణములయొక్క, సౌభాగ్యంబును = చక్కఁదనమును, సంఘటించుచున్ అని యర్థము. (గురు బుధ కవి సమాజంబునకున్ = బృహస్పతి బుధ శుక్రులకు, (కవి అనఁగా 'ఉశనా భార్గవః కవిః' అ.) అతి భాస్వత్ = (భాస్వత్ అనఁగా 'భాస్వద్విభావస్వత్ సప్తాశ్వ హరిదశ్వోష్ణరశ్మయః' అ. సూర్యుఁడు. 'భాస్వాన్ భాస్వర సూర్యయోః' విశ్వము.) సూర్యు నతిక్రమించిన, రుచికలాప = కాంతి సమూహమునయొక్క, సౌభాగ్యంబును సంఘటించునని యర్థాంతరము. రాజమండలంబు నకున్ =రాజసమూహమునకు, అక్షీణ = కొఱవడని, లక్ష్మీ విలాసంబున్ = సంపత్తి సోయగమును, సవరించుచు నని యర్థము (కల్పించుచు నని పాఠాంతరము). రాజమండలమనఁగా చంద్రమండలము గనుక చంద్రమండలమునకు కొఱవడని, లక్ష్మీ=('శోభాసంపత్తిపద్మాసు లక్ష్మీఃశ్రీరపి కథ్యతే' అ.) శోభయొక్క విలాసమును సవరించునని యర్థాంతరము. మిత్ర పర్ణంబునకున్ = చెలికాండ్ర సమూహమునకు, అసంఖ్యతర = మిక్కిలియు లెక్కింపరాని, తురంగ=గుఱ్ఱముల చేత, తరంగిత = పరంపరితమయిన, అనఁగా పెక్కు అశ్వములను బూన్చిన, శతాంగ సంఘాతంబున్ = రథముల సమూహమును, ఒసంగుచునని యర్థము. మిత్రుఁడనఁగా సూర్యుఁడు - ఆదిత్యుఁడు. మిత్రవర్ణంబు నకున్ = ద్వాదశాదిత్యులకు, లెక్కలేని గుఱ్ఱములు పూన్చిన రథముల నిచ్చెనని యర్థాంతరము.

మహానటులకున్ = గొప్ప నట్టువులకు, మహనీయ చిత్రాంబర సంపదల సొంపు = మేలయిన చిత్రవస్త్రము సంపదలయొక్క భాగులను, సంపాదించుచు నని యర్థము — 'మహానట' శబ్దము 'మహాకాలో మహానటః'అని శివపర్యాయముగాన, మహానటులకున్ = ఏకాదశ రుద్రులకు - మేలయిన చిత్రవర్ణముగల వ్యాఘ్రచర్మాంబరము లిచ్చినాఁడని యర్థాంతరము. విద్యా ధరులకున్ = విద్యా ధరులకు, విపుల విపులా ఆధిపత్యంబు = విరివియైన భూమియొక్క పతిత్వమును, వెలయించుచు నని యర్థము. విరివియైన భూము లిచ్చి యేలునట్లు చేసినాఁడనుట. విద్యాధరు లను దేవజాతివారికి విస్తరించిన ధరాధిపత్యము గలిగించినాఁడని యర్థాంతరము. మఱియును తక్కిన మార్గణ గణం బులకు=('మార్గణో యాచకే శరే' విశ్వము. అని మార్గణము యాచకునియందును; బాణమందును ఫల శబ్దము 'ఫలం లాభశరాగ్రయోః' విశ్వము. లాభమందును, బాణపుకొనయందును వర్తించును.) యాచక సమూహములకు, వేఱువేఱ, అగణితఫలంబులు = లెక్కలేని లాభములను, ఒదవించునని

---

* కల్పించుచునని పాఠాంతరము.

యర్థము. బాణములకొకటి కొకటికి అనేకములయిన మొనల నొదవించినాఁడని యర్థాంతరము. విశ్వ...రీణుండై - విశ్వ=సమస్తమైన, విశ్వంభరాజన = భూజనులచేత, విస్మయనీయ=అబ్బురపడఁదగిన, వితరణ = ఈవియందలి, చాతురీ = నేర్పునందు, ధురీణుఁడై = ధురంధరుఁడై, విలసిల్లి. ఇట వితరణ చాతురి, 'విస్మయనీయము' అనఁగా పూర్వోక్తములగు అర్థాంతరములచే విస్మయకరమనుట. అవ్విబుధరాజ బాంధవుండు = ఇంద్రుని చెలికాఁడు - వసురాజు, వివిధ కల్యాణగుణ విభాసితంబు = పలుతెఱగుల శుభగుణములచేత మిక్కిలి వెలుంగునది, అగు, ఒక సమయంబునన్. మీఁది కన్వయము.

విశ్వవిశ్వంభరాజన.....చాతురీధురీణుండు - వితరణచాతురి విస్మయనీయ మగుట, గురు బుధకవి, మిత్ర, మహానట—ఇత్యాదులకు గల యర్థాంతరముల విషయములు విస్మయకరములుగాన, కావునఁనే యవి విశ్వవిశ్వంభరాజనులకు విస్మయము.

సీ. అత్రాసవృత్తిఁ జెన్నలరి నూతనరాగ,మహిమఁ గుల్కెడికల్కిఁ గమానికములు
నవసమాగమమునఁ జవులు వక్కాణించి,మించఁజాలువెలందిఁ మిన్నగములు
మరునితేజీలవై ఖరిఁ బొల్చిరతులని,రూఢిఁ జూపు నితాంతఁ రుచిరమణులు
ప్రౌఢపుంభావసం ఫ భావనల్ పచరించి, ప్రబలు వామాలోకఁ రత్నతతులు
తే. గలయఁగీలించి చిత్రించి ఫకన్నియలకుఁ, గామనిగమరహస్యఁ ప్రకాశనం బొ
నర్పఁ బన్నినయాతీన్మయఫనర్మ భర్మ,హార్మ్యరాజంబునకు వేడ్కఁనరిగి యచట.

అ. అత్రాసవృత్తిఁ = (త్రాసమనఁగా పద్మరాగమణియొక్క యాఱువిధముల దోషములలో నొకటి—

'పగిలినగతి రేఖపైనున్నఁ ద్రాసంబు కలహా మెప్పుడుఁ దానఁ గలుగుచుండు'. రత్న పరీక్ష.) త్రాస మనెడి దోషములేని వృత్తిచేత, చెన్నలరి = అందము ఒప్పి, నూతన రాగమహిమఁ = క్రొత్తయగు ఎఱుపుయొక్క అతిశయముచేత, కులెక్కుడు, కల్కిమానికములు = సొగసయిన పద్మరాగమణులని యర్థము. త్రాస మనఁగా లజ్జాకార్యమగు భయము. అత్రాసవృత్తియనఁగా లజ్జాభయరహితవృత్తి. అనఁగా ప్రౌఢత్వము - అట్టి ప్రౌఢత్వముచేత, చెన్నలరి = బాగుమీఱి, నూతన రాగ మహిమఁ = క్రొత్త యనురాగంపు పెంపుచేత, కులెక్కుడు, కల్కిమానికములు = కాంతారత్నములని యర్థాంతరము. (కలికి యనఁగా—'కలికి యొప్పిదంబు' కాంతయయ్యె, నన్నట్లు సొగసును, స్త్రీయును.) నవసమాగమమునఁ = క్రొత్తగావచ్చుటయందు, చవులు వక్కాణించి = (చవులనఁగా ముత్యాలయొక్క తూనిక మానములు. ఇందులకు విజయవిలాసము 'చక్కెర మోవిచ్చి చవులఁ దేలించు నీ ముత్యాలకమ్మల ముద్దులాఁడి...') చవులును ప్రకటించి, మించఁజాలు, వెలంది మిన్నగములు = మేలయిన రత్నముల సమూహములని యర్థము - అనఁగా ముత్యములనుట. వెలంది అనఁగా మే లనుటకు—'ఈ వెలంది యొడల్ పైఁడిలో వెలంది' (విజయ) మిన్న యనఁగా రత్నమనుటకు—'కడలిఁగల మిన్నబలువన్నె గన్నవాఁడు' (సమార 2 ఆ.)—నూతన సంభోగంపు రుచులను దేటపఱిచి అతిశయింపఁజాలిన, వెలంది మిన్నగములు = స్త్రీరత్నముల యొక్క సమూహములని యర్థాంతరము. ఇట నవ సమాగమ మనఁగా గిరికా వసురాజుల నవ సంభోగమనియు గ్రాహ్యము.

మరుని తేజీల వైఖరిఁ = మన్మథుని గుఱ్ఱములు చిలుకలుగనుక చిలుకలవలె పసరుగలిగిన కాంతిచేత ననుట, పొల్చి = ప్రకాశించి, రతులనిరూఢి = రతులనఁగా పచ్చల తులామానములు.

('అతివినోదముగాఁగ రతులమెప్పించు నీ పచ్చలకడియాల పద్మగంధి' విజయవిలాసము.) రతుల యొక్క నిరూఢిని అనఁగా ఊతీదిని చూపుచున్న, నితాంత=మిక్కిలియు, రుచిర = ప్రకాశించు చున్నట్టి, మణులని యర్థము-పచ్చలనుట. మన్మథుని తేజీలవలెఁ ప్రకాశించి, రతుల = రతిక్రీడల యొక్క, నిరూఢినిజూపు, నితాంతరుచి=మిక్కిలియైన కాంతిగల, రమణులు=స్త్రీలని యర్థాంతరము.

ప్రౌఢ పుంభావ సంభావనల్ -పుంభావ మనఁగా పురుషత్వము - ప్రౌఢ = ప్రవృద్ధమైన, పుంభావ = పురుషత్వముయొక్క, సంభావనల్ =తోఁపికలను, పచరించి=నెఱపి-అనఁగా పురుష రత్నములనెడు ప్రతీతిని గనఁబఱిచియనుట. ప్రబలు వామ + ఆలోకరత్నతతులు = సొగసయిన ప్రకాశముగల రత్నసమూహములని యర్థము. అనఁగా వజ్రములనుట. వజ్రములు పురుషరత్నములని ప్రసిద్ధము. ప్రవృద్ధ పురుషాయిత రతియందలి మన్ననలను గనఁబఱిచి ప్రబలుచున్న వామా-లోక-రత్నతతులు = స్త్రీ-జన-రత్న సమూహములని భావము.

కలయక్ = అంతటను, కీలించి = (పూర్వోక్తములయిన పద్మరాగ మౌక్తిక మరకత వజ్ర మణులను) చెక్కి, చిత్రించి = (పూర్వోక్త స్త్రీరత్నములను) చిత్తరువుగా వ్రాసి యని క్రమాలంకారము. కన్నియలకు = నవోఢలకు, కామనిగమరహస్యప్రకాశంబు ఒనర్వక్ =మన్మథ వేదరహస్యములను - అనఁగా సంభోగక్రీడా మర్మములను ప్రకటముచేయుకొఱకు, పన్నిన = నిర్మించిన, ఆత్మీయనర్మభర్మహార్మ్యరాజమునకుక్ = తనక్రీడార్థమైన బంగారు మేటిమేడకు, వేడక్క, అరిగి, అచట. మీఁది కన్వయము.

ఇందు కల్కిమానికములు మొదలగువానియందు స్ఫురించు రత్నములను స్త్రీరత్నములను క్రమముగా కీలించియు చిత్రించియు నుండుట తెలియునది. మొదటి నాలుగు చరణములందుఁగ్రమముగా నవోఢప్రథమానురాగప్రకటనము మొదలు ప్రౌఢపూరుషాయితక్రీడవఱకును, అనఁగా నవోఢ రతిమాధ్వ్యము మొదలుగా ప్రౌఢబంధవైదగ్ధ్యమువఱకును గలదశలక్రమము చెప్పఁబడినది. మొదట (అత్రాసవృత్తి) లజ్జయును భయమును వీడి, క్రొత్తగా అనురాగము పెంపు గుల్కుట. పిదప నవ సమాగమము చవులుచూపుట, పిదప బంధయుక్తముగ నానావిధరతుల నిరూఢిప్రకటించుట, పిదప ప్రౌఢతమిఱి పూరుషాయిత క్రీడల విజృంభించుట యని క్రమము. నూతనరాగ మహిమ 'కుల్కు' చును, నవసమాగమము చవులు 'వక్కాణించుచును' రతుల నిరూఢి 'చూపుచును' పుంభావములను 'పచరించు'చును నుండునవి గాన 'కామనిగమరహస్యప్రకాశనం బొనర్పఁబన్ని' నట్టివి. ఎవరికి ? కన్నియలకు-అనఁగా నవోఢలకు. ఆ నాలుగుచరణములయందలి చిత్తరువు పడఁతులును, గన్నియలకు సంభోగక్రీడా రహస్యములను క్రమక్రమముగాఁ గఱపునట్టివి గనుక 'మహిమఁగుల్కు' 'మించఁ జాలు' 'నిరూఢిఁజూపు' 'ప్రబలు' అని కామశాస్త్రోపదేశమందు దిట్టలగు ప్రౌఢలుగానే చెప్పఁ బడిరి. కన్నియలకు లజ్జ యుడిపి, దిగులు దొలఁగించి, క్రొత్తయగు ననురాగమునుప్రకటింపఁజేసి, నవ సమాగమమునకు రుచిగల్పించి, రతుల దిట్టతన మలవఱచి, పూరుషాయితమునకు విజృంభించునంతటి తేఱుగడగా దిద్దుటయె యీ చిత్తరువుల పని. ఇట్టి హార్మ్యరాజము గావునఁ జే రాజునకు 'నర్మ' మయినది. కనుక నందులకు నరుగునపుడు 'వేడక్క'. అలం. శ్లేషము.

సీ. బండీకృతాన్యరా కృ డ్భవనలక్ష్మీపరంప, రలు నిట్టూరుపుల్ కృ పఱిపుకరణిఁ
బుంజీకృతస్నేహ కృ భూరిమోహానశ క్తు, లనురాగకళికలఁ కృ బెనఁచు కరణి

సంగీకృతాంగచై త్రాధిదేవత లాత్మ,సుమచోరు మచ్ఛంబు త చూపుకరణిఁ
బ్రకటీకృతానంత త రతిమూర్తులు లతాంత, శరశాస్త్రసంచికల్ త సాఁచుకరణి

తే. యంత్రపాంచాలికలుగొన్ని త యగురుధూప
వితతి వెడలింపఁ గొన్ని దీ త వియలు దాల్ప
గొన్ని విరివీవనలు వీవఁ త గొన్ని పసిఁడి,
తళుకుఁ దెలనాకులొసఁగ సం త తసము లెసఁగ. 73

అ. బందీకృత...పరలు=చెఱఁబెట్టఁబడిన శత్రురాజులయొక్క గృహలక్ష్మ్ముల వరుసలు, నిట్టూరుపుల్ పఱపుకరణిక=నిట్టూర్పులు పుచ్చుచున్నవో యన్నట్లుగాను - బందీకృతము లగుట చేతనే నిట్టూరుపులు పఱపుట. భవనలక్ష్మ్ములుగా నుత్ప్రేక్షించుటచే బొమ్మల సౌందర్యంపు సొంపు పెంపును వ్యంజితములు.

పుంజీ...శక్తులు-పుంజీకృత=ప్రోవుచేయఁబడిన - కలయఁగూర్పఁబడినయనుట. స్నేహ = నెయ్యముగల, భూరిమోహనశక్తులు=అనేకములయిన సమ్మోహనశక్తులు, అనురాగకలికల్క = అనురక్తి మొగ్గలను, పెనఁచుకరణిక = పెనఁగఁబట్టునట్లుగాను - ఆ బొమ్మలు మిక్కిలి మోహకరము లగుటచే మోహనశక్తు లన్నాఁడు - స్నేహము 'పుంజీకృతమగుట'చే అనురాగకలికలను 'పెనఁచుట'. ఏ భావమేని మిక్కుటమైనచో దాని వ్యాపారము బిట్టుగా పచరింపఁబడును గదా. ఇట మోహనశబ్దము భావార్థవిహితల్యుట్ప్రత్యయాంతము. స్నేహమనఁగా చమురును, భూరియనఁగా బంగారును గనుక కలయఁగూడిన చమురుగలదై బంగారుమయములును, మోహన = మోహింపఁజేయు, సుందరములయినవి యనుట. అగు శక్తులనియు నర్థము.ఇట మోహనపదము కర్త్రర్థవిహితల్యుట్ప్రత్యయాంతము. అనురాగమును కలికలుగాఁ జెప్పుట పల్లవితాద్యవస్థలందు కోరకితముగాఁ జెప్పుట దీపపు మొగ్గలకు సాటియగుటకొఱకు. స్నేహముగలవియేకదా అనురాగమును జూపుట.

అంగీకృతాంగ చైత్రాధిదేవతలు - అంగీకృత = స్వీకరింపఁబడిన, అంగ = దేహములుగల, చైత్రాధిదేవతలు=వసంతాధిదేవతలు, ఆత్మసుమచోరు మచ్ఛంబు=తమపువ్వులదొంగయొక్క గుఱుతును, చూపుకరణిక =వాని గుఱుతును జూపి యిచ్చినట్లుగాను. పూసురఁటినుండి గాలిని బొలయించుటను, ఆ గాలి తమపువ్వులను నపహరించిన ప్రుచ్చని గుఱుతుచూపి పట్టి యిచ్చుటగా నుత్ప్రేక్షించినాఁడు.

ప్రకటీకృత అనంతరతిమూర్తులు - ప్రకటీ కృత=ప్రకటముగా చేయఁబడిన, అనంత=అపరిమితములయిన, రతిమూర్తులు = రతిక్రీడమూర్తులు - ఆకారము దాల్చిన రతులు, (ఇచ్ఛామూర్తులని కొందఱు. లతాంతశరశాస్త్ర సంచికల్=మన్మథశాస్త్రపు సంచికలను, చాఁచుకరణిక = అందిచ్చునట్లుగాను.

యంత్రపాంచాలికలు = జంత్రపుఁబొమ్మలు-కీలుబొమ్మలనుట. కొన్ని అగురుధూపవితతిక, వెడలింపక, కొన్ని దీవియలు దాల్పక, కొన్ని విరివీవనలు=పూసురఁటులు, వీవక, కొన్ని పసిఁడి తళుకు తెలనాకులు =బంగారు పరకు వేసిన పండుటాకులు, ఒసఁగక అని క్రమాలంకారము. సంతసములు, ఎసఁగక = అతిశయింపఁగా, భవనలక్ష్మ్ములనుటచే సౌభాగ్యసంపత్తియు. మోహనశక్తులనుటచే సౌందర్యాతిశయమును, చైత్రాధిదేవతలనుటచే సౌరభ్యవిభవమును, రతిమూర్తులనుటచే ఉద్దీపకత్వమును బొమ్మలయందు వ్యంజితములు. మూఁడికన్వయము. నాలు గుత్ప్రేక్షలు.

చ. చికిలిపసిండిబ్రాఁత నునుఁ గే జెంద్రికవన్నియమేలుకట్టునం
జకచక పర్వఁ బ్రొవ్వీరులు గే చంపకముల్ సవి దేంట్లు మూతిము
ట్టక నవకంపుఁ గెంపుమొగ గే డల్ గని రాఁ దెలిము త్తియంపు బ
ల్సకినలకూకలం గిలకి గే ల నగు మోహనశయ్య నున్నెడన్. 74

అ. చికిలిపసిండి బ్రాఁత = తళుకుగల బంగారు బ్రాఁతపని గలిగిన, నును=మెత్తని, చెంద్రిక వన్నియ = చంద్రకావిరంగుగల, మేలుకట్టునన్ = చాందినీయంచు, చకచక పర్వన్ = చకచక మెఱచుచుండెడు కాంతి వ్యాపింపఁగా, బ్రొవ్వీరులు=ఆ చాందినియం దలంకరింపఁబడిన పువ్వులు, చంపకముల్ సవి = సంపెంగపువ్వులు అని భ్రాంతిచేత, దేంట్లు = తుమ్మెదలు, మూతిముట్టక = మూతితో తాఁకక - ఆస్వాదింపక యనుట. నవకంపు కెంపు మొగడల్ కనిరాన్ = పడుకయందలి నేవళమయిన పద్మరాగమణులచేతఁ జేయఁబడిన మొగ్గలను జూచి యెఱ్ఱనిపువ్వులని భ్రమించి రాఁగా, తెలిము త్తియంపుబల్ సకినల కూకలన్ = తెల్లనిముత్యములు గూర్చిన కీఁచుబిళ్లలబ్రాఁత లనెడు వ్యాజముచేత, కిలకిలన్ నగు = అపహసించుచున్న, మోహనశయ్యన్ = మోహనకర మయిన పానుపుమీఁద, ఉన్నెడన్ = ఉండఁగా. మీఁది కన్వయము.

మేలుకట్టు చంద్రకావివన్నె. అందు బంగారు బ్రాఁతపని. బంగారు తీఁగపువ్వులు సంపెంగ పువ్వులని భ్రాంతి. బంగారమునకు సంపెంగకును వర్ణమున సామ్యము. 'పైఁడిగోళ్లు హింసారతి నేయుదర్పకుని సంపెఁగ ముల్కులువోలె మించఁగన్' అని మనుచరిత్రము. కావునఁ దేంట్లు మూతి ముట్టమి - కెంపు మొగ్గలను జూడఁగా అవియే యెఱ్ఱని పువ్వులని వచ్చినవి - వాని మాధ్యమునకు నా శయ్య కిలకిలనవ్వునట్లు, తెలి.....కూకలు - తెలిము త్తియములచే 'నగుట' సకినలకూకలచే 'కిలకిలనగుట'. 'మోహనశయ్య' శయ్యయు నిటఁ దటస్థోద్దీపకముగాఁ జెప్పుట తెలియునది. అలం. భ్రాంతి, ఉత్ప్రేక్ష.

ఇట 'చంపకముల్ సవి' యనుచో 'సవి' అనఁగా 'అని' యనియర్థము. ఇది దేశ్యావ్యయము. ఇందులకు నెట్టాప్రగడ—

'నాకునిచ్చియున్న నామెడహారంబు, నిజనఖాంకురముల నిగిడికొనుచు
సరభసముగఁ జనియె సవి రాత్రి నేఁ గల, కంటి నడపుమేలు కంటి ననఘ.
(లక్ష్మీనృసింహావతారము 3-ఆ.)

శా. ఆ కోలాహలశైలసంభవ రస గే వ్యాకృష్ణనాళిప్రయ
త్నైకప్రస్థితయై ప్రతిక్షణసభం గే గారాళసంచారయై
వ్యాకీర్ణాంబరఫేనయై పిహితవ గే క్ష్మాబ్జస్ఫుర ద్వేణియై
శ్రీకల్యాణగుణార్ణవుం డలరవ గే చ్చెన్ నూత్నరాగంబునన్. 75

అ. ఇట శైలసంభవ యనుట గిరికకును సెలయేటికిని జెల్లునుగాన ఉభయపరముగా అర్థ ద్వ్యయమును తెలియునది. ఆ కోలాహలశైలసంభవ = కోలాహల పర్వత పుత్రికయగు నా గిరికయని యర్థము - సెలయేఱని యర్థాంతరము.—ఇట్లె సర్వత్ర రూపకమని తెలియునది - రస స్థితయై—(గిరిక) రస = శృంగారరసమును, వ్యాకృత్ = వెదచల్లుచున్న—అనఁగా తెలుపుచున్న, ఘన ఆళి = గొప్పవారలగు చెలిక త్తెలయొక్క, ప్రయత్న = పూనిక చేతనే, ఏకప్రస్థిత = ముఖ్యముగా తరలుచున్నయై—(సెల) రస = జలమును, వ్యాకృత్ = వెదచల్లుచున్న—అనఁగా కురియుచున్న,

ఘన ఆళి = మబ్బుల గుంపులయొక్క, ప్రయత్నముచేతనే ముఖ్యముగా ప్రవహించుటగలదై, ప్రతి...చారయై—(గిరిక) ప్రతిక్షణ = క్షణక్షణమును, సభంగ = తొట్రుపాటుతోఁగూడిన, అరాళ = కుటిలమైన, సంచారయై = గమనముగలదై—(సెల) ప్రతిక్షణమును, సభంగ = అలలతోఁగూడినదియు వక్రమయినదియునగు, సంచారముగలదై, వ్యాకీర్ణ అంబరఫేనయై—(గిరిక) వ్యాకీర్ణ = వ్యాప్తమయిన, అంబరఫేనయై = తెల్లని నురుఁగువంటి వస్త్రముగలదై—(సెల) వ్యాప్తమయిన యాకాశముగల అనఁగా ఆకాశమందు వ్యాపించిన నురుఁగులుగలదై, పిహిత... వేణియై—(గిరిక) పిహిత = ఆచ్ఛాదింపఁబడిన, పక్త్రాబ్జ = మోముదామరగలిగి, స్ఫురత్ =ప్రకాశించుచున్న, వేణియై = జడగలదై,—(సెల) ఆచ్ఛాదింపఁబడిన ముఖమువంటి తామరలుగలదై ప్రకాశించుచున్న పాయలుగలదై,—గిరిక సిగ్గుచేత చేతులచే మొగము మాటికొని పెడమరలుగా నుండుటచే - మోముఁదామర గప్పఁబడినదనియు, జడ ప్రకాశించుచున్నదనియు ననుట—మేఘవర్ష ణ సమయముగాన సెలయేటి తామరలు మాటుపడుటయు జలము మిక్కుటముగాఁ బొంగి పాయలువాఱుటయునని తెలియునది. శ్రీకల్యాణగుణ అర్ణవుండు = (గిరిక) సంపత్కరములయిన శుభగుణములకు సముద్రుఁడయి వసురాజు, (సెల) శుభగుణములుగల సముద్రుఁడు, అలరన్ = సంతోషించునట్లుగా, నూత్నరాగంబునన్ = (గిరిక) క్రొత్తయనురాగముచేత-(సెల) (గైరికాది ధాతుమిశ్రముచేతఁగాని వండుచేతఁగాని కలిగిన) క్రొత్తయెఱుపుచేత. క్రొత్తవెల్లువ యెట్టిగా నుండుట ప్రకటము. వచ్చెను. అలం. శ్లేషము.

ఉ. వచ్చి నృపాలకేళిగృహ రి వాటము నెచ్చెలిపిండుచాటునం
జొచ్చి మెఱుంగుదేఱు తొగ రి చుట్టపురా మొగరంబుమాటుగా
నచ్చపలాక్షి నిల్వ నది రి యవ్వల భర్తకుఁ జూపె రాచసొ
మ్మెచ్చటనైన నిత్యశుచి రి వృత్తులు మాటికొనంగ నేర్తురే. 76

అ. అచ్చపలాక్షి = గిరిక, వచ్చి, నృపాల కేళిగృహవాటము = రాజు క్రీడాగృహపు పట్టును, నెచ్చెలి పిండుచాటునన్ = చెలికత్తియలగుంపు మఱుఁగున, చొచ్చి, మెఱుంగుదేఱు = మెఱయుచున్న, తొగచుట్టపురా మొగరంబు మాటుగాన్ =చంద్రకాంత శిలచేతనైన స్తంభము చాటుగా, నిల్వన్ =నిలిచియుండఁగా, అది = ఆ స్తంభము, అవ్వలన్ =ఆ పిమ్మట, భర్తకున్ = పెనిమిటియైన వసురాజునకు, (గిరికను) చూపెను - (కంబముయొక్క ఈ ప్రక్క చాటున గిరిక మఱీఁగియుండఁగా, చంద్రకాంతపుఁబొయి గనుక ఆప్రక్కను గూడ నద్దంపునందుం బోలె గిరిక కనబడఁగా వసురాజునకు నది గిరికను దెలిపినట్లుండెనన్నాఁడు. రాచసొమ్మ్ = రాజద్రవ్యము, ఎచ్చటనైనన్, నిత్యశుచి వృత్తులు=ఎప్పుడును పరిశుద్ధ వర్తనముగలవారని యర్థము-ఎప్పుడును స్వచ్ఛముగా నుండినవని భావము, మాటికొనంగ నేర్తురే = దాఁచిపెట్టుకొనఁ జాలుదురా—చాలరనుట.

మ. నవరత్నప్రతిబింబదంభమున న రి న్నాళీకపత్రాక్షిఁ ద
త్సవయోరూపసఖుల్ భజింపఁగని ల రి జ్జాయుక్తినై్మఁబోలె నా
ళివితానం బొకనేర్పునన్ వెడల ని రి ల్చెం దాన వ్రీడావయ
స్య వధూటీలలితాంతరంగచిర రి సఖ్యాభ్యాసబంధంబునన్. 77

అ. అన్నాళీక పత్రాక్షిన్ =(తామర కేకులవంటి కన్నులుగల యా) గిరికాదేవిని, నవరత్న ప్రతిబింబదంభమునన్ =గృహమందుఁ దాఁపిన క్రొత్తరత్నముల యందలి ప్రతిచ్ఛాయలు—అనఁగా

నీడలు అనెడి నెపముచేత, తత్సవయోరూప సఖుల్ = ఆగిరికాదేవికి సమానమయిన వయస్సును రూపము గల చెలికత్తెలు, భజింపన్ = సేవింపఁగా, చుట్టునున్న రత్నములందలి గిరికా ప్రతిబింబ రూపములు గిరిక వయస్సును రూపమునుగల చెలికత్తెలుగా బలసియుండునట్లుగాఁ దోఁచెననుట. కని=చూచి, ఆళీ సమూహంబు = చెలికత్తెలగుంపు, లజ్జాయుక్తిమై పోలె=సిగ్గుతోఁగూడికొనుట చేతవలె, ఒకనేర్పునన్ =ఒకొక్కక్క మెలపుచేత, వెడలన్ = వెడలిపోఁగా,—చుట్టు రత్నము లందలి గిరిక ప్రతిరూపములు - గిరికకు వయోరూపములందు సాటియైన బోంట్లవలె నుండుటఁజూచి యామె చెలికత్తెలు గిరిక కన్న వయో రూపములం దక్కువవా రగుటచేత, గిరికకు సాటిబోటులు బలసియుండఁగా వారికిఁ దాము తక్కువయగుటకు సిగ్గునొందివెడలిపోయిరో యన్నట్లు ఒకొక్కక్క నెపమునుబన్ని వెడలిపోయిరనుట. వధూటీ...బంధంబునన్ - వధూటీ = గిరికయొక్క, లలిత = చెలువయిన, అంతరంగ = మనస్సునందు, చిర = చాలకాలమునుండిగల, సఖ్య = చెలిమియందలి. అభ్యాసబంధంబునన్ =అలవాటుయొక్క కట్టుచేత నని యర్థము. గిరికయొక్క మనస్సునందు చిర కాలముగా పొత్తుగలిగియున్న యలవాటు కట్టుచేతనని భావము. వ్రీడావయస్య=లజ్జయనెడు చెలి కత్తె, తాన = తానొక్కతియె, నిల్చెన్ = పోకనిలిచియుండెను.

చెలికత్తెలందఱు వెడలిపోయినను సిగ్గనెడు చెలి మాత్రము విడిచిపోకయుండెను. చిరకాల ముగా అంతరంగముయొక్క చెలిమి యలవాటుచేత-(అంతరంగమున చిరకాలముగానుండు నల వాటుచేతనని భావము). ('అన్యదాభూషణం పుంసాం...లజ్జైవ యోషితామ్' అని కులకన్యలకు లజ్జ భూషణము గనుక గిరికకు కులకన్యాత్వ ప్రయుక్తమయి యెడతెగకున్న సహజలజ్జను, వీడనిచెలిగా నిటరూపించినాఁడు. చెలికత్తెలందఱు వెడలిపోయిరనియు గిరిక సిగ్గు గడలుకొన్న నిలుచుండె ననియుఁ దాత్పర్యము.

సీ. అంబుజాంబకుపూన్కి నతినిర్మలస్థాణు, వున మించువామార్ధ తను వనంగ
మోహకాగ్రణియత్న,మునఁదోఁచిమగుడఁగం,బముఁజేరుజంత్రంపుఁ,బ్రతిమయనఁగ
సహకారతరుపరి గ్రహమునఁదగి యుప,ఘ్నావాప్తి యెడలని తీవ యనఁగ
మావంతుప్రార్థనా మహిమ నాలానంబు,దరలి వచ్చు మనోజ దంతి యనఁగ

తే. నట్టిరమణుండు దివియన హార్యతనయ
విధుమణిస్తంభమున నర వెడలి బయలు
పడి వెనంగుచు మరలి కం బమొకకేల
నూని యూఁతయుఁ దక్కి పా న్వోయ్యఁజేరె. 78

అ. అంబుజాంబకు పూన్కిన్ = తామర బాణముగల మన్మథుని ప్రయత్నముచేత, అతి నిర్మలస్థాణువునన్ =మిక్కిలిధవళవర్ణుఁడయిన శివునియందు, మించు, వామార్ధతనువనంగన్ =ఎడమ సగము మేనయిన పార్వతియో యన్నట్లుగానని యర్థము—అంబుజ అంబకుఁడనగా తామరలవంటి కన్నులుగల వసురాజనియు, అతినిర్మలస్థాణువునన్ అనఁగా మిక్కిలి స్వచ్ఛమయిన చంద్రకాంత మణి స్తంభమందనియు, వామ అర్ధతనువనఁగా, వామ=చక్కనిదయిన గిరికయొక్క, సగము దేహ మనియు నర్థాంతరము. ('స్థాణుఃకీలేస్థిరేహరే' విశ్వము.)

మోహకాగ్రణి యత్నమునన్ = సూత్రధారియొక్క ప్రయత్నముచేత, తోఁచి = అగ పడియని యర్థము - సౌందర్యాదులచేత లోకులను మోహింపఁజేయువాఁడయిన వసురాజుయొక్క

యత్నముచేత గనఁబడియని అర్థాంతరము. మగుడక=మరల, కంబముచేరు=స్తంభముచేరుచున్న, జంత్రపుఁ బ్రతిమయునఁగక = కీలుబొమ్మయో యన్నట్లుగాను.

సహకారతరుపరిగ్రహమునక = తియ్యమామిడిచెట్టుయొక్క పట్టుచేత ననియర్థము - సహకారతరు=సహాయశ్రేష్ఠుఁడయిన వసురాజుయొక్క, పరిగ్రహముచేత నని అర్థాంతరము. ఉపఘ్న = సమీపాశ్రయము - దాపటి యూఁత, దానియొక్క, అవాప్తి=పొందును, ఎడలని తీవయనఁగక - 'స్యాదుపఘ్నోన్తికాశ్రయే' అ.

మావంతుప్రార్థనామహిమక =మావటివాని వేఁడికొనుటయొక్క సామర్థ్యముచేత - బుజ్జగింపుపెంపుచేత ననియర్థము—మా అనఁగా లక్ష్మి. మావంతుఁడనఁగా శ్రీమంతుఁడయిన వసురాజుయొక్క ప్రార్థనముచేతనని యర్థాంతరము. ఆలానంబు=కట్టుగంబమును, తరలివచ్చు, మనోజదంతియనఁగక =మన్మథునియేనుఁగో యన్నట్లు ('ఆలానం బంధనస్తంభే' అ.)

అట్టిరమణుండు = అటువంటి పెనిమిటి, ఇక్కడ అట్టియను పదము అంబుజాంబకుఁడును, మోహకాగ్రణియు, సహకారతరుఁడును, మావంతుడయినయట్టి యని యీ విశేషపదముల యర్థాంతరముల నావిష్కరించుచున్నది. తివియక =చేయిపట్టి యీడువఁగా, అహార్యతనయ = పర్వతపుత్రియైన గిరిక, విధుమణిస్తంభమునక =చంద్రకాంతపు కంబమునందుండి, అరవెడలి=సగమువెలువడి, బయలుపడి పెనంగుచుక = స్తంభముపదలియునురాక పెనఁగులాడుచును, మరలి కంబము ఒకకేలనూని = తిరుగ స్తంభమునొకచేతఁ బట్టుకొన్నదై, ఊఁతయుక తక్కి = స్తంభము పట్టుకొనుటయుమాని, ఒయ్యక =మెల్లగా, పాన్పుచేరెను = పానుపుమీఁదికి వచ్చెను.

'అరవెడలి'=శివునియందు విలసిల్లుచున్న సగముదేహముగల పార్వతివలె చంద్రకాంతపు కంబమునుండిసగముతో లఁగినది. 'బయలుపడి పెనంగుచుక' సూత్రధారిప్రయత్నముచేత తోఁచి మరలఁ గంబముచేరు కీలుబొమ్మవలె మాటునుండి వెలువడివచ్చియుఁ గంబమునుబట్టుకొని పెనఁగులాడినది. 'మరలి కంబమొకకేలనూని' మామిడిచెట్టు నవలంబించియు దాపటిపట్టును వదలని తీఁగవలె రాజుచేతఁబట్టువడియు మరల కంబమునొకచేతఁబట్టుకొన్నది. 'ఊఁతయుఁదక్కి పాన్పునొయ్యక చేరె' మావటివాని బుజ్జగింపుచేతఁ గట్టుఁగంబము దరలివచ్చిన యేనుఁగువలె రాజులాలనముచేత కంబముపట్టువదలి వచ్చినది. ఒయ్యక = ఏనుఁగువలె మందగంభీరముగా (సిగ్గుచేత) వచ్చుట. దంతి మనోజునిదనుటచే మన్మథునిరాకకు మేలివాహనమనుట - మన్మథోద్దీపనమునకుఁ బ్రకృష్టసాధనమని యాశయము. ఇట క్రమాలంకారము. ఒకొక్కక్క పెద్దపాదమున ఒక్క ఉత్ప్రేక్ష.

మ. మృదుకర్ణోత్పలసంగతాళిరవభూ కృ ద్విప్రేరణన్బోలెఁ ద
త్సదనాధారము మాని మానిని సదా కృ ధారంబు భూభృజ్జయా
స్పదదోస్తంభము డాయఁ దాదృశభుజా కృ స్తంభోచ్ఛ్రియాసూయన
భ్యుదిత స్తంభములయ్యె నంబకము లా కృ భూమండలస్వామికిక్. 79

అ. మానిని = గిరిక, మృదు...బోలెక —మృదు = మెత్తని, కర్ణోత్పల=చెవియందలి నల్లగలువతోడ, సంగత=కూడికొన్న, అళిరవ=తుమ్మెదయొక్క ఝంకారమనెడు, అళిరవ = చెలికత్తె వాక్యపుధ్వనివలని, భూరిప్రేరణక బోలెక =అధికమయిన ప్రేరేపణముచేతవలె, తత్-సత్-అనాధారము=ఆసత్పురుషులకు అనాధారమయిన దానిని—స్తంభమునను. మాని, అని అర్థము. ఆసదనముయొక్క ఆధారమైనదానినని భావము. సత్ - ఆధారంబు = సజ్జనుల కాధారమయినదని

యర్థము-(శ్రేష్ఠమయిన యాధారమునని యర్థాంతరము. అగుభూభృత్ జయ ఆస్పదదోఃస్తంభముక్-భూభృత్=వసురాజుయొక్క, జయఆస్పద = జయమున కాస్పదమయిన, దోఃస్తంభముక్ = భుజమనెడు స్తంభమును, డాయక్=హత్తుకొనఁగా, తాదృశభుజాస్తంభ-ఉచ్ఛ్రియ-అసూయక్ = అట్టి భుజాస్తంభముయొక్క అతిశయమునంవలి యాసుచేతనని యర్థము-ఉచ్ఛ్రియమనఁగా పొడువునుగనుక భుజముల పొడువనిభావము-ఎగు బుజంబులనుట. అసూయాజననోపయుక్తికై అతిశయమనియు తాత్త్వికస్థితికి ఉన్నతియనియు నర్థము. అంగకములు=అవయవములన్నియు, ఆభూమండలస్వామికిక్=ఆ వసురాజునకు, అభ్యుదితస్తంభములు అయ్యెక్ = అభ్యుదయమును బొందుచున్న స్తంభములాయెనని యర్థము. ('స్తంభస్థాన్యన్నిషిక్ర్తీయూద్గత్వం రాగభీత్యాదిసంభవమ్' అన్నట్లు), అభ్యుదిత = పుట్టినట్టి, స్తంభాఖ్యమగు సాత్త్విక భావముగలవి యాయె నని భావము.

చెవినల్లగలువయందలి అళి(తుమ్మెద) యొక్క బిట్టురవళిని చెవికడమంతనమాడి పురికొలుపు ఆళియొక్క (ప్రేరణోక్తిధ్వనిగాఁ జెప్పినాఁడు. (ప్రేరణమంతయు చెడ్డది విడిచి మంచిదిచేపట్టుమని యేకదా కాన,సత్ +అనాధారము అగు స్తంభమును మాని,సత్ +ఆధారమగు రాజభుజాస్తంభమును డాయుమన్నది. రాజు భుజాస్తంభమునకు అంతటిఅతిశయము కలుగఁగానే రాజుతక్కినయవయవములను స్తంభములయ్యెను-(మానుపడియుండెననుట. అనఁగా గిరికాదేవి చంద్రకాంతమణి స్తంభమును వదలి శయ్యా పయికి వచ్చి వసురాజుయొక్క భుజాస్తంభమును హత్తఁగానే వసురాజునకు స్తంభమనెడు సాత్త్వికభావ ముదయించి, సర్వావయవములును నిశ్చలములై యుండెనని తాత్పర్యము.

క. అగ్నుదితరత్నకటకచ, యగ్నుదితనినాద మయ్యొ గ నయ్యెడఁ జల మే
లమ్మని పతితోఁ దగు మే, లమ్మని సహజానుర క్తి గ లాలించుక్రియన్. 80

అ. అగ్నుదిత...చయగ్నుల్ = ఆగిరికాదేవి రత్నమయములయిన కడియముల సమూహము, అయ్యెడక్=ఆసమయమందు, ఉదితనినాదము=పుట్టినధ్వనిగలది, అయ్యెను. ఏలాగసిన - చలము ఏలమ్మ అని, పతితోక్ మేలమ్ము తగును అని, సహజానురక్తిక్ = తోడఁబుట్టినదానియందలి మక్కువచేత-లేక సహజప్రేమచేత, లాలించుక్రియక్=బుజ్జగించునట్లుగా, ఉదితనినాద మయ్యెనని సంబంధము. అలం. ఉత్ప్రేక్ష.

రత్నములు-కోలాహలునివలనఁగాని శుక్తిమతివలనఁగాని పుట్టినవిగాన యవియును,గిరికయును సహజవస్తువులు కనుకనే సహజానురక్తినిజెప్పుట. కోలాహలమందు పద్మరాగాదిరత్నములును,శుక్తిమతియందు ముత్యములును బుట్టుచున్నవని తెలియునది. రాజు ముఖచుంబన కుచాలింగన నీవీమోక్షణాదులను గిరిక సిగ్గుచుంపుచేఁ దొందరపడి చేతులచే వారించుచుండుటచే ఆబిడ 'రత్నకటకచయ మ్నుదితనినాదమయ్యె'నని యూహించునది. ఆలజ్జాతిశయమునే మీఁద వర్ణించుచున్నాఁడు.

శా.* ఆశాశోధక మావృతాంబర మనూ గ ధాలోక ముచ్చైస్తనో
ద్దేశప్రావరణంబు నై యలఘువ్య గ స్త్ర్ శ్యామమందాక్షము
ప్రాశుంభ త్తిమిరంబు పర్వ మదనా గ ధ్వన్యుండు ఖిన్నాత్మఁడై
యాశించెం గమనీయరాజకరలీ గ లాలంబసంచారమున్. 81

అ. ఇందు 'మందాక్షముప్రాశుంభ త్తిమిరంబు' అనుటచేతఁ గడపటికిను మందాక్షపరముగాను తిమిరపరముగాను అగ్ధద్వ్యయము తెలియునది. ఆశాశోధకము=(మం) ఆశలకు అడ్డు అయినది.

---

* ఆశాశోధక మస్ఫుటాక్షీవలనం బాపాద్యమానాఖిలోద్దేశప్రావరణంబునై' పాఠాంతరము.

(తిమి) దిక్కులకు అడ్డమైనది.('దిశస్తు కకుభః కాష్ఠా ఆశాశ్చ వారితశ్చతాఃఅ.)ఆవృతఅంబరము=(మం) కప్పుకొనఁబడిన పయిపుట్టము-అనఁగా పయిటఁ-గలది - (తిమి) ఆవరింపఁబడిన ఆకాశము గలది, అనూఢాలోకము=(మం) పొందఁబడని చూపుగలది - (తి) పొందఁబడని వెలుతురుగలది. (వహ్రిపాపణే అనెడు ధాతువుమీఁద ఊఢశబ్దము నిష్పన్నమైనది.)ఉచ్చైస్తనోద్దేశప్రావరణంబున్-(మం) ఉచ్చైస్తన-ఉద్దేశ=ఉన్నతమయిన స్తనములమీఁది ప్రదేశముయొక్క,ప్రావరణము=చక్కని ముసుఁగుగలది-(తిమి) ఉచ్చైస్తన=ఉన్నతమయిన, ఉద్దేశ = ప్రదేశములయొక్క, ముసుఁగు - అనఁగా క్రమ్మిట-కలది, ఐ, అలఘుపృథ్వి=అధికమయిన వర్తనముచేత, శ్యామ మందాక్ష ముద్రా శుంభ త్తిమిరంబు—(మందాక్షము శ్యామలమని కవిసమయముగనుక) శ్యామ=నల్లనయిన - లేక - గిరికయొక్క, మందాక్షముద్రా=లజ్జాస్వరూపమనెడు, శుంభ త్తిమిరంబు = విజృంభీఁగుచున్న చీఁకటి, పర్వఁ=వ్యాపింపఁగా, మదన అధ్వన్యుండు-('అధ్వనీనోఽధ్వగో ధ్వన్యః పాన్థః పథిక ఇత్యపి' అ.) మన్మథుఁడనెడు బాటసారి. భిన్నాత్ముఁడై = ఏమియుఁ దోఁపకుండు మనస్సుగల వాఁడై,కమనీయ...చారముఁ -కమనీయ=ఒప్పుచున్న, రాజకరలీలా=వసురాజుచేతి వ్యాపారము అనెడు, రాజకర=చంద్రకిరణముయొక్క, లీలా=విలాసముయొక్క, ఆలంబ = ఊఁతతోఁగూడిన, సంచారముఁ=గమనమును, ఆశించెఁ = ఇచ్చగించెను.

మందాక్షముద్రకు 'అలఘుపృథ్విఁ' అనుటచే ప్రాబల్యమును, 'మదనాధ్వన్యుండు భిన్నాత్ముఁడై' యనుటచే మన్మథునకు దార్ఢ్యరాహిత్యమును జెప్పంబడినది గనుక 'ఉదయదవ్యవనా ముద్గాలజ్జా విజితమన్మథా' అన్నట్లు గిరిక ముగ్ధయని తెలియునది. గిరికను మిక్కుటమయిన లజ్జ క్రమ్మినదనియు కావున మన్మథుఁడు విచ్చలవిడి తనశక్తి గనఁబఱుపఁజాలఁడయ్యెననియు భావము. చీఁకటి గ్రమ్మఁగా ఇచ్చొప్పున నడవలేక బాటసారి 'రాజకర' చంద్రకిరణము వెలుతురును గోరునట్లు, గిరికకు సిగ్గుగ్రమ్మఁగామన్మథుఁడు తనప్రవృత్తి సాఁగక 'రాజకర' రాజహస్తము ఆలంబనీయముగాఁ గోరెను. కన్నుదెలియనివాఁడు మఱొకరిచేయూఁత గోరవలయునే కదా! చీఁకటియందు బాటసారి వెలుతురును గోరును. 'లీలాలంబ' కన్నులు తెలియుమిచేతనే చేయూఁతగోరినను పైకి విలాసార్థముగా కైదండగొన్నట్లు తోఁచుటకై యని-'లీలా'శబ్దముచే ఒక సారస్యము స్ఫురించుచున్నది. రాజు తనహస్తముచేత నాయికకథాస్థానములు మెల్లన నంటుచు మెలఁగఁగా మన్మనోత్థోద్దీపనము పుచ్చుచువచ్చెననియుఁ గావున నా హస్తము మన్మథునకు నూఁతగానుండెననియుఁ దాత్పర్యము.

'ఆశారోధక మస్ఫుటాక్షివలనం బాపాద్యమానాఖిలోద్దేశప్రావరణంబునై' అని పాఠాంతరము. అస్ఫుటాక్షివలనంబు = లేఁతగాని కన్నులుతిరుగుట గలది-నయనవ్యాపారము లేనిదనియు-చూపులు నిగుడ్చుటలేనిదనియును, ఆపాద్య...వరణంబు=కలిగింపఁబడుచున్న అన్ని (యవయవముల) పట్టులందలి ముసుఁగుగలదియు, కలిగింపఁబడుచున్న అన్ని ప్రదేశములందలి క్రమ్మటగలదియు. పూర్వపాఠమున 'ఆవృతాంబర'మునకు 'ఉచ్చై...వరణంబు' అనుట పౌనరుక్త్యప్రాయమనియు ఈపాఠమున ఆ యసంగతిగానిపింపదు గాన మఱింత యంగీకార్యమనియుఁ గొందఱి మతము. చీఁకటి దిక్కులనుగ్రమ్ముచు, ఆకాశమునలముచు, వెలుతురును మాన్పి, పొడవులయిన ప్రదేశములను దుద కాక్రమించుక్రమ మిట చెప్పఁబడినది. అలం. శ్లిష్టరూపకము.

ఉ. మంచు ముసుంగుపూని లవ కై మాత్రము పద్మిని మోముఁదమ్మి దీ
పించమిఁ జన్ను మొగ్గ లవి కై భేద్యతరచ్ఛదగుప్తి నేమియు

న్నించమి *నేఁకటం గడు భ్రఁ మించుచుఁ దత్సమనోవికాసవే
ళాంచితవైభవంబునకు ఁ నాసపడుఁ నృపనేత్రభృంగముల్. 82

అ. ఇట 'పద్మిని' అనుటచే గిరికపరముగాను, తామరతీఁగపరముగాను అర్థద్వయము— పద్మిని = పద్మినీ జాతి గిరికాదేవి యనెడు తామర తీఁగయొక్క, మోముఁదమ్మి = తామరవంటి మొగము - మొగమువంటితామర, మంచుముసుంగు = మంచువంటిముసుఁగు- ముసుఁగువంటి మంచు, పూని, లవమాత్రము = లేశమయినను, దీపించమిఁ =ప్రకాశింపక యున్నందున, చన్ను మొగ్గలు = కుచములనెడు మొగ్గలు, అవి...గుప్తిఁ —అవిభేద్యతర = భేదింపనలవిగాని, ఛద = వస్త్రి మనెడు ఆకులయొక్క, గుప్తిఁ = క్రమ్మికచేత, ఏమియుఁ = ఎంతమాత్రమును, మించమిఁ = అతిశయింపకున్నందుచేతను. ఏఁకటఁ = మిక్కుటమైన యపేక్షచే, కడుఁ భ్రమించుచు = మిక్కిలి చుట్టిచుట్టి తిరుగుచు, నృపనేత్రభృంగముల్ = వసురాజు కన్నులనెడు తుమ్మెదలు, తత్...వైభవంబునకుఁ —తత్ = ఆ గిరికయనెడు తామరతీఁగయొక్క, సుమనోవికాసవేళా = యోగ్యమయిన మనోవికాసమనెడు పుష్పవికాసముయొక్క సమయమందలి, అంచిత వైభవంబునకుఁ = ఒప్పిదమయిన విభవమునకు, ఆసపడుఁ = ఎప్పుడోయని యాసపడుచుండెను.

గిరికాదేవి మిక్కుటమయిన సిగ్గుచేత సన్నపు ముసుం గిదుకొని ముఖము విప్పిచూడక దట్టమయిన వస్త్రిముచేత గుచములు గప్పిపెట్టుకొని యుండఁగా నాపడఁతి మన స్సుల్లసిల్లు సొంపుసెపుడు - అనఁగా మన్మథప్రాబల్యముచే సెపు డాభిముఖ్యమునొందు సొంపును - జూడఁగలుగునని రాజు కన్నులు గోరుచుండెనని తాత్పర్యము.

తామరతీఁగ మంచుగ్రమ్మఁగా పూవువెలయక మొగ్గలేకులు గుత్తముగా విగిసికొనియుండుటచే నెంతమాత్రము విరియకుండఁగా, తుమ్మెదలు దానిని చుట్టిచుట్టి తిరుగుచు దాని పూవు విరియఁ జాలుసొంపు సెపుడు చూడఁ గలుగునోయని యాతురపడుచుండెననియు నర్థము. అలం.రూపకము.

క. నవలానవలాణ్యార్ణవలాలితకాంతిరమకు ఁ నయనద్యుతులఁ
నవనీరాజన మొసఁగుచు, నవనీరాజాగ్రగణ్యుఁ ఁ డనియెం బ్రేమన్. 83

అ. నవలా = గిరికయొక్క [ఇది దేశ్యపదముగనుక 'నచదేశ్యపదే' (నన్నయ) అనుసూత్రము చేత నిచట హ్రస్వమురాదయ్యె], నవ = క్రొత్త, లావణ్య = కళయనెడు, అర్ణవ = సముద్ర మందు, లాలిత = ఒప్పుచున్న, కాంతిరమకుఁ = (రమయనఁగా సమృద్ధియు లక్ష్మియును గనుక) కాంతిసమృద్ధి యనెడు లక్ష్మికి, నయనద్యుతులఁ = తన కన్నులకాంతులచేత, నవనీరాజనము = క్రొత్తహారతి, ఒసఁగుచుఁ, అవనీరాజాగ్రగణ్యుఁడు = భూమియందలి రాజులలో శ్రేష్ఠుఁడు - వసురాజు, ప్రేమఁ, అనియెను.

అపూర్వ సౌందర్యాది గుణసంపత్తికి దృష్టిదోషనివారణమునకై నీరాజనము లిచ్చుట వాడుక. గిరిక లావణ్యము ఇంతింతనరాదు. అది 'అర్ణవము'. దానికాంతిరమకు నీరాజన మావశ్యకము. రాజు నేత్రకాంతులే నీరాజన మొసఁగెను. నీరాజనము చుట్టిచుట్టిరాఁ ద్రిప్పుటగాన గిరిక మిక్కుటమయిన లజ్జచేత మనసియ్యక తెఱపి నిత్తుకుండఁగా, రాజు కనుమెఱుఁగులు పర్వ సాపడఁతి లావణ్యకాంతిపటలిపయి చుట్టిచుట్టి పలుమాఱు చూపులు కలయనిగుడ్చుచుండుటచే, అది కాంతులు పర్వ చుట్టిచుట్టి త్రిప్పఁబడు హారతివలె నుండె ననుట. అది ఆ యపూర్వలావణ్యమునకు

* 'ఒక్కటంగడు' అని పాఠాంతరము.

దోషనివారణార్థము హారతిఁద్రిప్పిన ట్లుండినది. క్రిందికిని మీఁదికిని చుట్టిచుట్టి మెఱుఁగులు పర్వఁజూపులు నిగుడ్చుటను హారతిఁ ద్రిప్పుటగాఁ జెప్పినాఁడు. 'నవ...రమ' పాలసముద్రమం దొప్పు లక్ష్మివలనే లావణ్యపటలియం దొప్పు కాంతి పెంపు. అలం. పర్యాయోక్తము.

సీ. వరపద్మమకరముల్ గ కరగతంబులు నీకు, సతి నీవి చే యింత గ సడలరాదె
బహుశతచ్ఛదరాశి గ భవదక్షియుగళంబు, నేత్రాంచలం బింత గ నెరపరాదె
యనఘదివ్యాహార గ ఖని నీదు కెమ్మోవి, లేమ ముద్దింత పా గ లింపరాదె
తావిగంబూరంపు గ దీవి నీమొగ*మొక్క, పలుకింత నాపైని గ జిలుకరాదె.

తే. చక్రవిజయం బొనర్చె నీ గ చన్నుదోయి, కంచుకం బేల యింకఁబా గ లించరాదె
నిర్మలామూల్యగుణరత్న గ నిధికి నీకు, వనజముఖి త్రాసమిదియేల గ వదలరాదె

అ. సతి = గిరికా, నీకు, వరపద్మమకరముల్ = వరము పద్మము మకరము అను నిధులు, కరంగతంబులు = చేతిలోనివి, నీవి = మూలధనమును, ఇంత చేసడలరాదె = ఇంచుకంత చేయి వదలరాదా యని యర్థము. వర = శ్రేష్ఠములయిన పద్మమకరశేఖలు హస్తమందుఁగలవనియును, నీవియనఁగా పోఁకముడిగాన దానిని కొంచెము చేవదలరాదా యనియును భావము.

భవత్ అక్షియుగళంబు = నీయొక్క కన్నులఁగవ, బహుశతచ్ఛదరాశి = పెక్కువందల వస్త్రీరాసులు గలది గదా, నేత్రాంచలంబు = వస్త్రీముకొంగును, ఇంత నెఱపరాదె = కొంచెమంతఘటింపఁ జేయరాదాయని యర్థము—('స్యాజ్జటాంశుకయో ర్నేత్రమ్' అ. నేత్రమనఁగా వస్త్రీములు శతచ్ఛదమనఁగా శతపత్రము. అనఁగా, తామర) నీకన్నులఁగవ పెక్కుతామరల ప్రోవులయినదనియును, కంటితుదను - (కడఁగంటిని) కొంచెము నాపయి నిగిడింపరాదా యనియును భావము. స్త్రీల కనుచూడ్కులు తామరలచాలువలె నిగుడుటచేతఁ బెక్కు తామరల ప్రోవనుట. లేక పెక్కుతామరల చక్కఁదనములను ప్రోవుచేయఁగా కన్నులగుననియు గ్రాహ్యము. ('శతపత్రం కుశేశయమ్' అ.)

లేమ = గిరికా, నీదుకెమ్మోవి, అనఘదివ్యాహారఖని - అనఘ = నిష్కల్మషములయిన, దివ్య=శ్లాఘ్యములయిన, ఆహార = భోజ్యవస్తువులకు, ఖని = గనియైనది. ముద్దింత (ముద్ద+ఇంత) పాలింపరాదె = ముద్దకొంచెముగా భాగించి యీరాదా యనియర్థము—దివ్యాహారమనఁగా దివ్యులగు దేవతలకు ఆహారము - అనఁగా అమృతము—అట్టి యమృతమునకు గనియైనదనియును, ముద్దింత అనఁగా ముద్దు ఇంత = చుంబనము, అది యించుకంత దయచేయుమనియును భావము.

నీ మొగము, తావిగంబూరంపు దీవి=పరిమళము గల కర్పూరమునకు స్థానమయినది. ఒక్క పలుకింత (లేక అది, పలుకింత) = తునుక కొంచెము, నాపైని, చిలుకరాదె = చిలుకరింపరాదా యని యర్థము. మొగము కర్పూరవాసనగలది యనియును, పలుకనఁగా వాక్యముగాన, కొలఁదిగానైనఁ బలుకరాదా యనియును భావము. (పలుకు అనఁగా తునుకయు మాటయు.)

నీచన్నుదోయి, చక్రవిజయంబు ఒనర్చెక =రాష్ట్రీవిజయమును చేసెను. కంచుకంబేల ఇంక వారింపరాదె=కవచమెంతులకు ఇఁకదానిని విడువరాదా యనియర్థము. చక్రవాకములనుజయించినదనియునూ అవిక విడువరాదాయనియు భావము. (కంచుకమనఁగా కవచమును అవికయు) నిర్మ...నిధికి—నిర్మల=దోషరహితములును, అమూల్య=వెలలేనివియు, గుణ=కాంత్యాదిగుణములతోఁగూడినవియు, అగు, రత్న=పద్మరాగమణులకు, నిధికి=స్థానభూతురాలవగు, నీకు, వనజముఖి=గిరికా,

* దీవి నీ మొగమది పలుకింత - అని పాఠాం.

త్రాసమిది ఏల=త్రాసము నెడిరత్నదోషమిది ఎందులకు, వదలరాదెయనియర్థము-గుణరత్నములనఁగా శ్రేష్ఠములయిన గుణములు, వానికిస్థానమయినదనియు, త్రాసమనఁగా ('తాసో భీషణదోషయోశ్' విశ్వ.)లజ్జవలనిభయముగానయదివిడువరాదాయనియునుభావము. శ్లేషమూలకకావ్యలింగము లాటు.

సీ. లాలింతు నేఁ బాద నాళీకయుగళినా,కటకేశ్వరత్వంబు గణనమీఱఁ
బాలింతునేఁ గటిస్పర్శ వైభవము నా, నేత్రాహ్వాయంబు వస్నియకునెక్కఁ
గీలింతు నేఁ గుచ శ్రీలాభగరిమ నా,నాయకత్వము సార్థ తాయుతముగ
శీలింతు నేఁ గర్ణ సీమాంతికంబు నా,కువలయరాజత్వ మవనిఁ బొసఁగ
తే. నిగనిగనిసంజకెంజాయ*పొగడుదెగడు, మోవిమానిక మాని సంపూర్ణరుచిస
మగ్రత వహింతు నేనింతి కూమకాభి,రామవసునామ ముచితగౌరవముదాల్చ.

అ. ఇంతి=గిరికా, నేను, నాకటకేశ్వరత్వంబు = నాయొక్క పాదవలయశ్రేష్ఠత్వము—మేటియందియ అగుటననుట. గణనమీఱఁ = ఎన్నికకెక్కినట్లుగా, నని యర్థము—కటకమనఁగా (కటకోస్త్రీనితంబోద్రేర్దంతినాం దంతమండలే, సాముద్రలవణే రాజధానీవలయయోరపి' మేదిని) పట్టణాధీశ్వరత్వమని భావము. పాదనాళీకయుగళిన్ = నీయొక్క యడుగుదామరదోయిని, లాలింతున్ = లాలనముచేయుదును - అనఁగా నీ యడుగులను భజింతుననుట, కటకేశ్వరతకు అనఁగా మేటియందియ అగుటకు కాంతయడుగులను భజించుటయే గణనగదా.

నేను, నానేత్ర - ఆహ్వాయంబు = (నేత్రమనఁగా వస్త్రి)ముగనుక) నావస్త్రీధిక్కానము, వస్నియకు నెక్కన్ = వస్త్రెకెక్కినట్లుగానని యర్థము. నేత్ర+ఆహ్వాయము (నేత్రాహ్వాయము)= స్వామి అను నామము నని భావము. కటిస్పర్శవైభవమున్ = నీదునితంబస్పర్శంపు సొంపు పెంపును, పాలింతున్ = పాలనముసేయుదును. వస్త్రిమను పేరునొందుటకు కాంతికటిస్పర్శమునొందుట వస్నియగదా.

నేను, నానాయకత్వము = నాయొక్క హారమధ్యనాయకమణిత్వమని యర్థము—స్వామిత్వమని భావము. ('నాయకో నేతరి శ్రేష్ఠే హారమధ్యమణావపి' మేదిని), సార్థతాయుతముగన్ = సార్థకత్వముతోఁ గూడుకొన్నట్లుగా, కుచశ్రీలాభగరిమన్ = నీచన్నుల శోభయొక్క లాభంపు పెంపును, కీలింతున్ = సంఘటింతును. నాయకవస్తువగుటకు కాంతకుచమధ్యమునఁ గీలించుటయే కదా సార్థకత్వము.

నేను, నాకువలయరాజత్వము = నా ఉత్పలశ్రేష్ఠత్వమును—నల్లగలువపూమిన్నయగుటనని యర్థము. భూవలయరాజత్వమని భావము. అవనిన్ పొసఁగన్ = భూమియందొప్పునట్లుగా, కర్ణసీమాంతికంబు = నీ చెవిపట్టుయొక్కదాపటిని, శీలింతున్ = ఒప్పిదమగునట్లుగాఁ జేయుదును. కువలయవస్తువనుటకు చెవిదాపట శీలించినచే అవనిని పొసఁగునుగదా.

నేను, మామక అభిరామ వసునామము=నాదయిన మనోహరమగు బంగారు అనుపేరు అని యర్థము. వసురాజను నామమని భావము. ఉచితగౌరవముతాల్పన్ = అర[illegible]నట్లుగా, నిగనిగనిసంజకెంజాయపొగడు = నిగనిగసిమెఱయు సంధ్[illegible]తెగడు=తిరస్కరించునట్టి, మోవిమానికము ఆని=నీదు పెదవియనెడు [illegible]రుచిసమగ్రతన్ = అత్యంతకాంతిపరిపూర్ణతను, వహింతునని అర్థం[illegible]పూర్ణతను వహింతుననిభావము. రుచియనఁగా కాంతియు చవియు [illegible]

V.R. NARAYANA REDDY MEMORIAL LIBRARY * V.R. NARAYANA REDDY Acc. No.

---

* పొగరుదెగడు అని పాఠాంతరము.

నెవ్వాఁడు రుచులచే ఫలమోహరుచులచేత' 'పొగడుదెగడు' అనుచో పొగరు అని పాఠాంతరము. పొగరనఁగాఁ గాంత్యతిశయము. ఇది మంచి పొగరుగానున్నదని వాడుటగలదు. 'కురుల పొగరు మగుడక' (మనుచరిత్రము.) 'పొగరువగలు' (రామాభ్యుదయము). కానకెంజాయకాంతిని దెగడునని యర్థము. ఇదియే యుచితమని తోఁచెడిని. బంగారమైనందులకు మానికము నూని రుచిసమగ్రత వహించుటయేకదా యుచితగౌరవము. 'అనర్ఘమపిమాణిక్యంనసుసంయోగమాప్నుతే' యనికదా యున్నది.

తే. అనుచు నరపతి కెంగేల నచలకన్య
కాత్రపాఢ్యురగూఢాంగ కములు దడవె
నొయ్య నాభీకుచాది ని మ్నోన్నతప్ర
దేశముల తిద్విగాహేచ్ఛఁ దెలియుకరణి. 86

అ. అనుచుక్, నరపతి = వసురాజు, కెంగేలక్ = తనయెట్టని హస్తముచేత, అచల... అంగకములు—అచలకన్యకా = కోలాహలపర్వతపుత్రియైన గిరికయనెడు పర్వతమువలనఁ బుట్టిన సెలయేటియొక్క, త్రపాఢ్యుర = లజ్జ అనెడు ప్రవాహముచేత, గూఢ=ఆచ్ఛాదింపఁబడియున్న, అంగకములు = అవయవములను, తడవెను—ఏలాగున ననఁగా - తత్ విగాహేచ్ఛక్ = ఆలజ్జా ప్రవాహమందు చొరఁబాఱఁగలెనన్న కోరిక చేత, ఒయ్యక్ = తిన్నగా, నాభీకుచాదినిమ్నోన్నత ప్రదేశములు = పొక్కిలి చన్నులు మొదలయిన పల్లము మెరకయైన స్థలములను, తెలియుకరణిక్ = తెలిసికొనునట్లుం బలె, తడవెనని యన్వయము.

ఒకఁడొక క్రొత్తప్రవాహమందు అవగాహింపఁగోరినేని ముందుగా నందలి లోతు పట్టులను మెరకలను దడవి తెలిసికొని పిదప విచ్చలవిడి నందు నీఁదులాడును. ఇట గిరిక లజ్జా ప్రవాహము పాఱుచున్నది. అందు ఆమె పొక్కిలి కుచము లాదిగాఁ గలుగునవి మునిఁగియున్నవి. అందు విగాహించుటకై మెరకపల్లములను దడవిచూచునట్లు నిమ్నమగు నాభిని ఉన్నతమగు కుచము లను రాజు దడవిచూచెననుట - అనఁగా లజ్జచేత గిరిక నాభీకుచాదులను గుత్తముగా మాటికొన్న దనియు రాజు అవి కళాస్థానములుగాన వానిని హస్తముతోఁ దడవె ననియుఁ దాత్పర్యము. ప్రవాహమందు మెరక పల్లములను దడవి తెలిసికొన్నచే దానిలోఁతు దెలిసి విచ్చలవిడి నీఁదులాడవచ్చును. లజ్జావ్యాపియందును పొక్కిలిని గుచములను దడవినచో లజ్జకొలఁది దెలిసి దానిని గయివసము చేసికొనవచ్చును. త్రప తనంతట వశముగాక యురవడిచే వెల్లిగొని ముంచినట్టిదిగాన (ఝరము) సెలయే అనుట. క్రొత్తఁగా ఒక్కమ్మడి మునుఁగఁబాతిన వెలువగావునచే యందు మెరకపల్లములు తెలిసికొని యీఁదులాడవలయు. పరిచితమైనదాన నక్కఅలేదుగదా. ఇట లజ్జయుఁ గ్రొత్తదిగావునచే, కుచాదివిమర్శమునచే దానిని హరింపఁదగును. నవోఢగాన లజ్జాక్రాంతి ఝర సామ్యము చెందినదని తెలియునది. అలం. శ్లిష్టరూపకము.

మ. తరళాధార మతిప్రవాళశయగు కృ ప్తం బంచు నభ్యంతర
స్ఫురదూ తంభితకంపలోలపటసం కృ జ్జం బిల్వ బాలాపయో
ధరదుర్గంబు గ్రహించె రాజకర మే కృ తజ్జాతిసంత్రాసవై
ఖరిఁ దెల్సెన్ జమునస్థలీవరణ జా కృ గ్రద్ధంటికా ఘోషముల్. 87

అ. తరళాధారము=(తరళమనఁగా 'తరళం చంచలే స్నిగ్ధే భాస్కరేఽపి త్రిలిఙ్గకమ్, హార మధ్యమణి పుంసి యవాగ్భాసురయో స్త్రీయామ్' మేదిని అన్నట్లు - నాయకమణి. తరళయనఁగా గుఱి. ఇట కుచపరముగాను దుర్గపరముగాను అర్థద్వయముగాన)—(కుచ) నాయకమణి ఆధార

మయినది - (దుర్గ) గంజియాధారముగాఁగలది-అనఁగా దుర్గములోనిజనులకు గంజిమాత్రమేకాని యన్నములేదు గనుకసుఖసాధ్యమని భావము. (యవాగువవఁగా గంజి) అతి...నుష్టంబు (కుచ) అతి ప్రవాళ=చిగురుటాకుల నతిక్రమించిన, శత=హస్తముల చేత, నుష్టంబు=కప్పంబడినది-(దుర్గ) వాల మనఁగా ఖడ్గము-ప్రకృష్టమయినవాలము ప్రవాలము-అతిప్రవాల=అతీతములయిన ప్రకృష్టఖడ్గములు గల, శత=హస్తములుగలవారిచేత-అనఁగాచేతఁ గత్తిలేని నిరాయుధుల చేత, నుష్టంబు=కాపాడఁబడుచున్నది,అంచక్,అభ్యంతరస్మరుఁడు=లోపలనుండెడు మన్మథుఁడనెడి, అభ్యంతరస్మరుఁడు=ఒళవిచ్చెడువాఁడు, ఉష్టంభిత...సంజ్ఞక్-ఉష్టంభిత = పాఁదుకొనియున్న, కంప = సాత్త్విక భావజనితమయిన వడంకుచేత, లోలపట=చలించుచున్న వస్త్రియనెడు విసరఁబడుచున్నవస్త్రియొక్క, సంజ్ఞక్=సైగచేత, పిల్వక్=పిలువఁగా రాజకరము=వసురాజుహస్తము, బాలాపయోధర దుర్గంబుక్=గిరికయొక్క కుచపర్వతదుర్గమును,గహించెక్=స్వాధీనముచేసికొనెను. జఘన... ఘోషములు—జఘనస్థలీ = కటిపుశోభాగముయొక్క, వరణ = వేష్టనరూపమైన మొలనూలనెడు కోటయుందలి, 'జఘనస్థలీవరణ' ఇట మొలనూలిని కోటయనుటకు 'మనకుచాంగజదుర్గ కల్పితాధర ప్రపపరిధి నా నొడ్డాణ మిరవుగొల్పి. (మ. ఆ ౧౨౧) అని యిందే చెప్పియుండుట తెలియునది. జాగత్=హెచ్చరికసేయుచున్న, ఘంటికా = గంటలయొక్క, ఘోషములు=నాదములు, ఏతత్ జాతసంత్రాసవైఖరిక్=రాజుకరము పయోధరదుర్గమును బట్టినందువలనఁబుట్టిన మిక్కుటమయిన భయముయొక్క లక్షణమును, తెల్పెను. అలం. రూపకము శేషానుప్రాణితము.

ఒకరాజు ఒకపర్వతదుర్గమును బట్టుకొనునపుడు వేచియుండి యా దుర్గములోని వాని నొకనిని ఒళవుగొని వాఁడుందుఁగలవారికి ఆనాఁదులులేక వట్టిగంజియొయున్నదనియు, చేతఁ గత్తులును లేవనియును ఆక్రమింపవలసిన తత్పతిని వస్త్రియుల్లాడి తెలుపు ఒళవుచెప్పఁగా, తోడనే యా దుర్గమును స్వాధీనముచేసికొనుటయు, అట్లు పరరాజుస్వాధీనమగుటచే నందలివారు దిగులుగొని కోటయందున్న పెద్దమంటల వాయించి తెల్పుటయు నిట కవి యనుసంధించినాఁడు.

నాయకమణిచే నొప్పుచు లేఁజిగురుటాకులను మీఁదినచేతులచే గప్పికొనంబడి గిరిదుర్గము వలెనున్న గిరికాదేవి కుచములను, ఆచిడ మన్మథోద్దీపనముచే సాత్త్వికజనితమయినవడఁకు వడంకుచుండఁగా రాజు మన్మథుఁ పేరితుఁడై తనచేతులఁబట్టుకొనెనని యు లజ్జవలని భయముచేత గిరిక చలింపఁగానే మొలనూలి చిఱుగంటలు ప్రోసెనని యుఁ దాత్పర్యము.

'లోలపట' గిరికవలువ యల్లలాడుట 'ఉష్టంభితకంప' సాత్త్విక భావముచే నయినమేని వడంకుచేత. అది 'స్మర' మన్మథకృతము. అయినను మరుఁడు చక్కఁగా వెలువడలేదు 'అభ్యంతర' లోపలనేయున్నాఁడు. అది యెట్లు తెలియుట? వస్త్రియు అల్లాడుటచేతను తన్మూలకమగు వడంకు చేతను వాఁడు లోపలనేయున్నాఁడని మాత్రము దెలియుచున్నది. మీఁదు మిక్కిలి మరుఁడు వెలి విరిసెనేని నవోఢకు ముగ్గుగాదు. కాన ముందు ఉచ్చైస్తనోద్దేశప్రావరణంబైన లజ్జ కొంతదీసి మరులుపైకొనియున్నందున సమయు మిది బాలపయోధరములను గహించుటకు. అందులకేల యింత పాటు? అది 'దుర్గము' గిరి సదృశమేకాక గిరిదుర్గమువలె దుర్గ్రహమును. దుర్గమునుబట్టఁగానే దేశమంతయుఁ గయివసమగునట్లు, కుచదుర్గములను గ్రహింపఁగానే గిరిక యంతయు లోనయినట్లె. లోపల స్మరుఁడుండఁగా కంపము. రాజుకరములను బట్టఁగా సంత్రాసము. అట సాత్త్వికభావము చేత పుట్టుమాత్ర మల్లలాడినది. ఇట భయసమ్మోహనముచే జఘనచలనమును గూడినది. రాజు,గిరిక సిగ్గుచేత నెంతమాత్రము తెఱపి యీకుండుటను జూచి రసికుఁడుగాన తొడిఁబడక కళాస్థానమర్దన

ములచే సిగ్గును తగ్గుపఱిచి మరునిమొలపించి తదుదయమును పటుచలన కంపముచేఁ గనుంగొని యిదియొ తఱియని కుచగ్రహణముచేసినాఁడనియు, అందువలన గిరిక మిక్కిలి చలించుటచే మొల నూలిచిఱుగంటలు మొరసెననియుఁ దాత్పర్యము.

ఉ. తొయ్యలి ముగ్ధరాలు కుచ గిద్గము లాత్మశయైకవంచనన్
నెయ్యపుఁజేని పాల్పఱిచి గి నీవియుఁ గోల్పడఁగాఁ దలంచెఁ గా
కయ్యెడ నేలకోయునిచె గి నాత్మశయద్వితయంబు మున్నె లో
నయ్యె సరాగమై నృపక గి ర్పణ కింకఁ బెనంగ నేర్చునే. 88

అ. తొయ్యలి = గిరిక, ముగ్ధరాలు = ఎంతమాత్రము (పొఁదిలేనిదిగదా, ఏమనిన — కుచ దుర్గములు = చన్నులనెడు గిరిదుర్గములు, ఆత్మశయైకవంచనన్ = ఆత్మశయైకవంచన యనెడు ఆత్మ శయైకవంచనచేతననుట. ఆత్మశయమనఁగా తనహృస్థము—ఆత్మశయుఁడనఁగా హృదయము నత్తు కొనియుండెడి మన్మథుఁడును. ఎల్లప్పుడును దనయొద్దఁగాచుకొనియుండెడి బంటును. ఇట కుచపర ముగాను దుర్గపరముగాను అద్వయము—తనయొక్క యేకహృస్థువలనివంచనచేతనని కుచ పరముగా, మన్మథుఁడనెడియొక నమ్మకంపుబంటుయొక్క యొఱవుచేతనని దుర్గపరముగా, నెయ్యపు జేని పాల్పఱిచి=ప్రేమగల వసురాజు పాలుచేసియు, నీవియుఁ గోల్పడఁగాఁ దలంచెఁ కాక (నీవియనఁగా పోఁకముడియు మూలధనమును) పోఁకముడియనెడు మూలధనమును బోఁగొట్టుకొనఁ దలచినదియు కాక = లేనియెడ, అయ్యెడఁ = ఆనీవిస్థానమందు, ఆత్మశయద్వితయంబు = ఆత్మ శయద్వితయమనెడు ఆత్మశయద్వితయమును, ఏలొకో ఊనిచెఁ = ఎందులకుఁగాపుంచెను-అనఁగా వ్యగ్రమనుట, ఆత్మహృస్థద్వితయమని పోఁకముడిపరముగాను వంచకభటద్వితయమని మూలధనపర ముగాను వర్ణములు గ్రహించునది. ఏమనిన — ఆయాత్మశయద్వితయము=అట్టి వంచకభటద్వితయము, సరాగమై=అనురాగముతోఁ గూడుకొన్నదై, నృపకర అర్పణకుఁ=(ఆ మూలధనమును) రాజుచేతి అప్పగించుటకు, మున్నె, లోనయ్యెఁ=ఆయతపడియుండెను. కాఁబట్టి, ఇంకఁ బెనంగ నేర్చునే= ఇఁకమీఁద రాజు హరింపకుండఁ బోరాడఁజాలునా యని యర్థము - ఈయాత్మహృస్తద్వితయము ఎఱుపుతోఁగూడినదై వివాహానంతరమం దప్పగింతసేయునెడల రాజకార్పణకు మున్నే లోపడి యున్నదనియు, అట్టిది పోఁకముడిని రాజుహరింపకుండునట్లు పెనఁగఁ జాలునా యనియు హస్తపర మయిన యర్థము.

గిరికాదేవి రెండుచేతులచేతను చన్నులఁగవను గ్రమ్మికొనియుండఁగా పోఁకముడిసడలుటచే నది జాఱకుండఁ బట్టుకొను నిమిత్త మొకచేయి వదలఁగానే రాజు కుచగ్రహణము చేసెననియును వంతట రెండుహస్తములును పోఁకముడియందే చేర్చుకొనియె ననియుఁ దాత్పర్యము. 'ఇట తలంచెఁ' గాక అనుచో 'కాక' యనునది 'కానిచో' నని పశ్చాంతరమును దెలుపుచున్నది.

'నృపకర అర్పణకుఁ' కరమనఁగా పన్నును గనుక రాజునకు పన్ను చెల్లించుటకనియు నర్థము స్ఫురింపచున్నది. వివాహమందు వధువు చేదోయి వరునకప్పగించుటంబట్టి యిట వానిని మునుపే రాజునకు లోనయినవిగా ననుసంధించినాఁడు. మునుపే పరునకు లోనయిన బంట్లను మరల నమ్మి మూలధనమునకుఁ గాపువెట్టినచో అది పరునిపాలు కాకుండదనుట నిట సంఘటితము. ఇంత మాత్రము తెలియనిది గాన ముగ్ధరాలు=బేల అని యర్థము. ముగ్ధవయస్కురాలని భావము.

క. అతినీతసమయుఁడైన పతి, సతినీవి హరింప లజ్జ గి సనియెఁ దృఢయో
గత నీవిఁ గన్నబోంట్లును, గతనీవికలైనవారి గి కడ నుండుదురే. 89

అ. అతినీతసమయుఁడై = అతిక్రమింపఁబడిన నియమము గలవాఁడై, పతి = వసురాజు, సతి = గిరికయొక్క, నీవి హరింపక = మూలధనమును అపహరింపఁగానే యని యర్థము-ప్రజాధనాది రక్షణముసేయవలసినరాజు ఆ నియమము తప్పి ఒక్క యిల్లాలి మూలధనమును హరింపఁగాననుట—స్త్రీధనాపహరణము రాజునకు నిషిద్ధముగనుక నది విచారింపక అతినీతసమయుఁడైనాఁడనుట.పోఁకముడిని హరింపఁగానే యని భావము. లజ్జసనియెక్ =లజ్జయను చెలికత్తె తొలఁగిపోయెనని యర్థము - సిగ్గు తొలఁగెనని భావము. 'నిల్చెంగాకలజ్జావయస్య' యన్నాఁడుగనుక ఆ యర్థమిచటి కాకర్షించుకొనవలయును. దృఢయోగతక్ =దృఢసాంగత్యముచేత, ఈవిగన్న బోంట్లును = ఈవిని-అనఁగా ధనధాన్యలాభమును-బొందియున్న సఖీజనులును, గతనీవికలైనవారికడక్ ఉండుదురే=పోయిన మూలధనముగలవారి దగ్గఱ నుందురాయని యర్థము. ఒకరికి ధనహీనతకలిగినపిమ్మట వారిప్రో పెంత యనుభవించినవారుగాని వారియొద్ద నుండరుగదాయనుట. (దృఢయోగతక్ నీవిని గన్న బోంట్లు—పోఁకముడినిఁబట్టినపుడే లజ్జ మిక్కిలియు నెరయునుగాన లజ్జపోఁకముడినిగట్టిగాఁ బొందియున్నదనియు గనుక వసురాజు పోఁకముడిని హరించినమీఁదట గిరికకడ నుండక తొలఁగెననియుఁ దాత్పర్యము.) పోఁకముడి హరింపఁగానే లజ్జయుండుటకు వీలులేక తీసెనని ఫలితార్థము. లజ్జను వయస్యగా ననుసంధించునపుడు 'దృఢయోగతక్ ఈవిఁగన్న బోంట్లును'-అనియు కేవలముగా ననుసంధించినపుడు 'దృఢయోగతక్ నీవిగన్న బోంట్లును' అనియు విచ్ఛేదము తెలియునది.

ఉ. చేడియకోమలావయవ కై సీమలఁ * జెల్వునిసోయగంపుఁజే
యూడఁ బ్రభూతనూతనర కై సాకృతిఁ గ్రొంజెమ రొయ్య నొయ్యఁ బై
యాడఁ గరంగి జాఱె నెడ కై నంటిన కస్తురిరేఖ లాకుల
వ్రీడతమంబు లాత్మపద కై విక్ నిలుపోపక పోవు కైవడిన్. 90

అ. చేడియ కోమల అవయవసీమలక్ = గిరికాదేవియొక్క మెత్తని కచకుచాద్యవయవముల పట్టులందు, చెల్వుని = వల్లభుఁడయిన వసురాజుయొక్క, సోయగంపుచే ఆడక్ = విలాసకరమైన హస్తము వ్యాపింపఁగాను, ప్రభూత నూతన రసాకృతిక్ =పుట్టిన క్రొత్తయనురాగరసము వలె, క్రొంజెమరు=సాత్త్వికభావజనితమైన క్రొత్త చెమట, ఒయ్యనొయ్యక్ = మెల్లమెల్లగా, పైయాడక్ = పైని వ్యాపింపఁగా, ఎడనంటిన కస్తురిరేఖలు=హృదయమందంటియున్నకస్తూరికాపత్రరచనలు, కరంగి, జాఱెక్ - ఏలాగనిన, ఆకుల వ్రీడతమంబులు = తొట్రుపడుచున్న లజ్జయను చీఁకట్లు, ఆత్మపదవిక్ = తనమార్గమందు, నిలుపోపక=నిలువలేక, పోవుకైవడిక్=తొలఁగిపోయినట్లుగా, జాఱె నని సంబంధము - చేయి 'సోయగంబుగ ఆడుట'చేత రసాకృతిప్రభూతి. నూతనరాగముతో సాటికి చెమరనక క్రొంజెమరనుట రసము నూతనముగాఁ బుట్టెను, దానిచేఁ జెమరును గ్రొత్తగాఁ బుట్టెను. ఇట కారణమునకు కార్యమం దుపచారము. కస్తురిరేఖలు ఎడనంటినవానినిగా గ్రహించుట ఎడనుండిన వ్రీడతమముగా నుత్ప్రేక్షించుటకు. 'ఆత్మపదవిక్ నిలుపోపక'-రాజుచేయి నిగుడుదారిని నిలువక లజ్జ పర్విడె ననుట. రాజు హస్తస్పర్శముచే కళాస్థానములఁ గరంచి లజ్జానిరాసము లెస్సఁ గావించినాఁడనుట తేలుచున్నది.

సీ. నెలఁతగుత్తపు గుబ్బ కై నెత్తమ్మి మొగడల, నెలకూనసోఁకులు కై నిగుడకుండ
ముదితచందురకావి కై మోవిలేఁదలిరున, కలఘుద్విజాహాతి కై యంటకుండ

---

* 'చెయ్యుని సోయగంపు' పాఠాంతరము.

మగువపెన్నెఱిగుంపు మొగులుజొంపమునఁబ్ర,కంపనాయాసంబుగదురకుండఁ
జెలువకప్రపుఁబూఁత చిన్ని వెన్నెలలకు, ఘనతిరోధానంబు గలుగకుండ
తే. సిరులనలరించెనిద్దంపుజిగిఘటించె,నొయ్యనెఱయించెనొకయింతయొఱపునించె
లలితనవ్యోపభోగలీలాలతాంత, సాయకుండు చేదిమేదినీ నాయకుండు. 91

అ. లలిత...సాయకుఁడు - లలిత = మనోహరమైన, నవ్య ఉపభోగ = క్రొత్త సంభోగ మందు, లీలాలతాంతసాయకుఁడు = లీలామన్మథుఁడయిన, చేదిమేదినీ నాయకుండు=వసురాజు, నెలఁతగుత్తపు గుబ్బనెత్తమ్మి మొగడలక్ =గిరికాదేవి బిగువైనగుబ్బచన్నులనెడు చక్కని తామర మొగ్గలందు, నెలకూనసోఁకులు = (నెలకూన యనఁగా బాలచంద్రుఁడు - బాలచంద్ర సదృశము లయిన) గోళ్లనొక్కుల సోఁకులనెడు బాలచంద్రునియొక్క కిరణప్రసారములు, నిగుడకుండక్ = వ్యాపింపకుండునట్లుగా, తమ్మిమొగడలకు చంద్రకిరణ ప్రసారములు కూడవుగదా.

ముదిత...లేఁదలిరునకుక్ = గిరికయొక్క చంద్రకావిరంగుగల పెదవియనెడు లేఁత చిగురు టాకునకు, అలఘుద్విజ ఆహతి = (ద్విజమనఁగా దంతములును పక్షులును) తక్కువకాని దంతక్షత (పల్లొత్తు) మనెడు పిట్టపోటు (పక్షిఘాత) అంటకయుండునట్లుగాను, లేచిగురుటాకునకు పెనుపక్షి ఘాత మంటరాదుగదా.

మగువ, పెన్నెఱిగుంపు మొగులు జొంపమునక్ = పెను దలవెండ్రుకల సమూహమనెడు మబ్బుల దట్టమునందు, ప్రకంపనాయాసంబు = (ప్రకంపనమనఁగా ప్రకృష్టమయిన చలనమును, 'ప్రకంపన శ్చాతిబలః' అమరే. వాయువును గనుక) ప్రకృష్టమైన చలనాయాసమనెడు పవనాయా సము తగులకుండునట్లుగాను, మబ్బుల గుబురునకు బలీయమయిన గాడ్పు గదురరాదు.

చెలువ, కప్రపుపూఁత చిన్ని వెన్నెలలకుక్ = కర్పూరపుఁబూఁత అనెడు లేఁత వెన్నెలలకు (బాలచంద్రికలకు), ఘనతిరోధానంబు గలుగకుండక్ = ఘనతిరోధానమనెడి ఘనతిరోధానము కలుగనట్లుగాననుట. ఘనమైన మఱుఁగుపడుట యనెడు మబ్బులయొక్క క్రమ్మట కలుగకుండు నట్లుగా, (తిరోధానమనఁగా అదర్శనమును, ఆచ్ఛాదనమును) లేఁతవెన్నెలలకు మబ్బులు క్రమ్మట కలుగరాదుగదా.

సిరులక్ అలరించెక్ = సమృద్ధులచేత ఒప్పునట్లు చేసెను. నిద్దంపుజిగి ఘటించెక్ = నునుఁగాంతిని పొందించెను. ఒయ్యక్ నెఱయించెక్ = మెల్లగా వ్యాపింపఁజేసెను-చక్కఁబఱిచె ననుట. ఒకయింత ఒఱపునించెక్ = మఱికొంత ఒఱపు గలుగఁజేసెను - అని యీ నాలుగును సీసపాదములు నాలుగుతోఁ గ్రమముగా నన్వయించునది. అలం. క్రమాలంకారము.

నెత్తమ్మి మొగడలకు సిరియు, లేఁదలిరునకు నిద్దంపుజిగియు, మొగులు జొంపమునకు నెఱ యించుటయు (పర్వుటయు), చిన్ని వెన్నెలలకు ఒకయింత యొఱపును (మఱింత వికాసంపు చెలు వును) శోభాకరములగు పోషకములు. కాన-యట్లు వసురాజు చేసెను. అది గిరికతోడి నవ్యోపభోగ ముగాన యది 'లలిత'ముగానుండుటకై యట్టి మెలుపులఁ బచరించినాఁడు. ఏలన 'లీలాలతాంత సాయకుఁడు' గదా. చక్కఁదనమునసే కాక సురతశాస్త్రిధౌరంధర్యమునను మఱియొక (మాఱుట) మన్మథుఁడుగదా - అనఁగా గిరికాదేవి ముగ్ధగనుకఁ బ్రథమసంగమమం దెంతమాత్రమును గాసి దగులకుండునట్లుగా వసురాజు క్రీడించెనని తాత్పర్యము.

గుబ్బలు 'గుత్తము'లు గాన నెత్తమ్మి 'మొగడ' లనియు, మోవి 'చందురకావి' గాన 'లే'తలి రనియు, (తలిరాకునకు లేతదనమున మిక్కిలి యెఱుపును, మెత్తదనమును, తెలియునది.) నెఱులు 'పెను' 'గుంపు'ను గాన మొగులు 'జొంప' మనియు, (మొగులు నైల్యద్దైర్ఘ్యములును జొంప మనుటచే నైబిడ్యమును వ్యంజితములు.) కప్రపు 'పూత' గాన 'చిన్నివెన్నెల' లనియు, ఔపమ్య సౌష్ఠవ పుష్టికరములగు విశేషణములు తెలియునది.

ఉ. భూనుతకీర్తి వేడ నుడి కై వోవని తావుల గుబ్బగుత్తులక్
దేనియ లాన నానఁగడ కై తేఱని *వాచవిపండు నిచ్చె భూ
పానివహంబు రాల్చె మృదు కై శాటిక మున్న యొసంగె సింధుసం
తానము గావుసం గడును కై దారత నా లతకూన యొప్పుచున్. 92

అ. భూనుతకీర్తి = భూజనులచేత నుతింపఁబడిన కీర్తిగలవాఁడు - వసురాజు, వేఁడఁగ, ఆ లతకూన = ఆ గిరికాదేవి (ఎలదీఁగయనియు), సింధు సంతానముగావునక్ = సముద్రమందుఁ బుట్టిన (దేవతరు విశేషమైన)ది కాఁబట్టి యని యర్థము - లేఁత కల్పవల్లి యనుట. శుక్తిమతీనది సంతానమని భావము. కడుక్ ఉదారతక్ = మిక్కిలి ఈవితనముతో నని యర్థము - మిక్కిలి గొప్పతనముతో నని భావము. ఒప్పుచుక్ = ప్రకాశించుచు, ఉడివోవని తావులగుబ్బ గుత్తులక్ = ఉడిగిపోని పరిమళములుగల వట్రువపువ్వు గుత్తులను, తేనియలు ఆనక్ ఆనక్ కడతేఱిని వాచవి పండుక్ = తేనెలు ఎంత ఆస్వాదించినను నోటిరుచి తీఱకుండెడు ఫలమును, ఇచ్చె నని యర్థము. గుబ్బలనఁగా వట్రువలెకాక చన్నులనియు, వాచవి అనఁగా నోటికి రుచియైనదనియు నోటియొక్క - అనఁగా పెదవియొక్క - రుచియైనదనియు నర్థములుగాన - స్తనగుచ్ఛములను - అధరబింబమును ఇచ్చినదని భావము. భూషానివహంబురాల్చెక్ = ఆభరణములను వర్షించెనని యర్థము - అలంకారములు సడలి వీడునట్లుగాఁ బెనఁగెనని భావము. మృదుశాటిక మున్నె ఒసంగెక్ = మెత్తని వస్త్రమును ముందుగానే యిచ్చెనని యర్థము - కట్టుఁగొంగు ముందుగానే పతికి వశముచేసెనని భావము.

'ఆ లతకూన' 'సింధుసంతానము' అను పదములచే కల్పవల్లి యగుచున్నది. 'వాసశ్చిత్రం మధు నయనయోర్విభ్రమాదేశదక్షమ్ ... నూతే సకలమబలామండనంకల్పవృక్షః'అన్నట్లు కల్పవల్లి గాన 'కడు నుదారత.' దీనివలన స్వవృక్షత్వాసాధారణములగు గుత్తులును, బండ్లును - స్వకల్పవృక్షత్వప్రయుక్తాదార్యజనితములగు భూషానివహమును, మృదుశాటికలును నిచ్చుట. రాజు మెల్లమెల్లగా బుజ్జగించుచు గిరికాదేవి కుచములను గాఁగిలించి, యధరమును జుంబించి, కరంగింపఁగాఁ జారవశ్యమున బోఁకముడి పతివశము గావించెననియు, భూషలు సడలునట్లు పతితోఁ బెనఁగె ననియుఁ దాత్పర్యము.

ఉ. ముప్పిరిగొన్న వాచవుల కై మోహ మొకింతయుఁ దప్పనీదు కం
తొప్పలు విప్పనీ దొకత కై టిం జెమ రాఁగనీదు మేన నె
ల్లప్పుడుఁ దృష్ణచేఁ దనివి కై నందఁగనీదు నృపాలమౌళి నే
చొప్పునఁ బుల్టెనో భువన కై సుందరి సింధువరామృతంబునన్. 93

---

* 'వాచవిపండు నించు భూషానిచయంబు రాల్చె' ననియుఁ బాఠము.

అ. భువనసుందరి = గిరికాదేవి, సింధువర అమృతంబునక్ =సముద్రములలో శ్రేష్ఠమయిన పాలసముద్రపు సుధయందని యర్థము. సింధు=శుక్తిమతీనదియొక్క, వర=శ్రేష్ఠమయిన, అమృతంబునక్ =('అమృతం యజ్ఞశేషే స్యా త్వీయూషే సలిలే ఘృతే'మేదిని.) నీటియందని భావము. ఏ చొప్పునక్ పుట్టెనో = ఏప్రకారముగా జన్మించినదో, (కాని) నృపాలమౌళిక్ = వసురాజవర్యుని, ముప్పిరిగొన్న వాచవులమోహము ఒకింతయుక్ తప్పనీదు=ముబ్బడిగా పెనఁచుకొన్న నోటి రుచుల యందలి యాసక్తిని కొంచెమయినను వదలనీయదు. కక్ ఱెప్పలు, విప్పనీదు=విప్పిచూడనీయదు. ఒక తఱిక్ చెమరు ఆఱఁగ నీదు = ఒక సమయమందయినను దేహమందు చెమట ఆఱనీయదు. ఎల్లప్పుడుక్, తృష్ణచేక్ = దప్పిచేతనని యర్థము (పేరాసచేత నని భావము). తనివిక్ ఒందఁగ నీదు = తృప్తి పొందనీయదు - అమృతమందు ఏ చొప్పునఁబుట్టెనో యని సంబంధము.

అమృతమందుఁ బుట్టినదానికి అమృతధర్మములు కలుగక అమృతేతరధర్మములు కలిగి యుండుటవలన అమృతమం దేరీతిగాఁబుట్టినదో యని యాశ్చర్యము. అమృతాస్వాదనముచేసిన దేవతలకు, మఱియొక వాచవులయందు మోహము గలుగకుండుటయు, కన్నులకు ఱెప్పపాటు లేకుండుటయు, దేహమందుఁ జెమట పట్టకుండుటయును, దప్పిలేక యుండుటయుఁ బ్రసిద్ధము. అమృతమును ఆస్వాదించిన ఆ దేవతల కట్లు. ఆ యమృతమందే పుట్టిన దీని ననుభవించు రాజునకో కలిగింపరాని పెఱవాచవులందు మోహమును గలిగించుఁ కాక దానిని తప్పనీదు. ఱెప్ప మాయుట కలిగించుఁకాక దాని నించుకయు విప్పనీదు. చెమరు కలిగించుఁ కాక దాని నొక తఱిని ఆఱఁగనీదు. తృష్ణ కలిగించుఁకాక దాని నెల్లప్పుడును దనియనీదు. ఇది వింతలోని వింత! యని యర్థము. ఆగిరిక భువనసుందరి కావునఁ నే రాజున కెంతచుంబించినను మోవిరుచియందలి మోహమించుక తప్పదయ్యెననియు, ఎడతెగని సుఖపారవశ్యమున గన్నుఁగవ విప్పదయ్యెననియు, అవిచ్ఛిన్నమగు సురతశ్రమమున నతనిమేన చెమటాఱదయ్యెననియు, ఎంత క్రీడసలిపినను నతనికిఁ దనివిదీఱదయ్యెననియు భావము. దీనిచే నాయిక లోకోత్తర నిరతిశయ సౌందర్య సౌకుమార్య లావణ్య విభ్రమవిశేషములు వ్యంజితములు.

మ. సతి సాహిత్యరహస్య మీశువలనఁ గ సాధించి తోడ్తోన త
త్పతికిం బ్రత్యుపదేశ మిచ్చె నతుల గ్రౌఢి ధ్వనివ్యక్తిఁ ద
చ్ఛ్రితికిం జొన్పుచు లోచనాంజనరస గ్రాహ్యేషముల్ తన్ముఖో
ద్గతముల్ సేయుచుఁ బ్రత్యలంకరణమా గ ఖర్వంబు దీపింపఁగన్. 94

అ. సతి=గిరికాదేవి యని యర్థము - (సతీ దక్షసుతా సాధ్వ్యోఃనానార్థ.)పార్వతి యని యర్థాంతరము. మోఁదనెల్ల గిరికాపార్వతీపరముగా అర్థద్వయమెఱుఁగునది. సాహిత్యరహస్యము = కలయికయొక్క మర్మమును - అనఁగా సంభోగరహస్యమని యర్థము - సాహిత్యవిద్యా మర్మమని అర్థాంతరము. ఈశువలనక్ - (ఈశశ్శంభౌ ప్రభౌ త్రిషు' నానా.) పతియైన వసురాజువలన-(శివునివలన), సాధించి = అభ్యసించి, తోడ్తోన = వెంబడిగానే, తత్పతికిక్ = ఆ పెనిమిటియగు వసురాజునకు (ఆ పతియైన శివునకు), ప్రత్యలంకరణమాఖర్వంబు దీపింపఁగక్ =కంకణనూపురాదులయిన ప్రత్యాభరణములయొక్కముఖరభావము-అనఁగా ప్రోఁత-ప్రకాశింపఁగా ననియర్థము. (ఉపమ ఉత్ప్రేక్ష మొదలుగా ప్రత్యలంకారముయొక్క వాచాలత్వము ప్రకాశింపఁగానని అర్థాంతరము.) అతుల ప్రౌఢిక్ =అసమానమయిన ప్రౌఢతనముచేత-మూర్ఖత్వమును వీడి ప్రౌఢయై యని యర్థము - (అసమానమయిన ప్రాగల్భ్యముచేత నని అర్థాంతరము). ధ్వని వ్యక్తిక్ తత్ప్రతికిక్

చొన్పుచుక=గళధ్వనియొక్క ప్రాకట్యము నాతని చెవికి వినఁబడునట్లుగా చేయుచుననియర్థము. (ధ్వన్యర్థముయొక్క ప్రాకట్యము నతఁడు వినునట్లుగా చేయుచుననియు) లోచన అంజనరస ప్రోన్మేషముల్=కన్నులయందలి కాటుక గలసిన యానందబాష్పజలముల వికాసములు, తత్ముఖ ఉద్గతముల్ సేయుచుక=ఆ వసురాజు ముఖమునందుఁ బడునట్లుగా చేయుచునని యర్థము.[లోచన= ప్రకాశించుచున్న, అంజన = వ్యంజనావ్యాపారముయొక్కయు, (అంజన మనఁగా వ్యంజన—

'అనేకార్థస్య శబ్దస్య వాచకత్వే నియన్త్రితే,
సంయోగాద్యైరవాచ్యార్థధీకృద్వ్యాపృతిరంజనమ్.') (కావ్యప్రకాశ)

రస = శృంగారాదిరసములయొక్కయు, ప్రోన్మేషముల్ = అతిశయములను, తన్ముఖ ఉద్గతముల్ సేయుచుక=అతని ముఖమునుండి వచ్చునట్లు చేయుచు - అతనిని వల్లించునట్లు చేయుచు ననుట-లేక యతనిచేఁ జెప్పించుచు], ప్రత్యుపదేశ మిచ్చెక = మరల నా సంభోగ రహస్యము నుపదేశించెనని యర్థము. తిరుగ నా సాహిత్య విద్యా రహస్యము నుపదేశించెనని అర్థాంతరము.

గిరిక పతివలన సంభోగరహస్యమును గ్రహించి ప్రౌఢయై, యొక్కొకక యాభరణమును మ్రోయుచుండఁగా, మణితాది గళరవములు రాజునకు వినఁబడుచుండఁగా, ఆనందాతిశయముచేత కన్నుల కాటుకతోఁగూడిన బాష్పజలములు రాజు మొగముపయిఁ బడఁగా పురుషాయితరతి గావించెనని యర్థము.

పార్వతి శివునివలన సాహిత్యవిద్యారహస్యము నెఱింగి, మరలఁ దాను నొక్కొకక యలంకారము తోడనుగూడిన వాక్పటిమ మీఱఁగా ధ్వన్యర్థమును నతనికి వినిపించుచు వ్యంజనరసములు మొదలగువాని విశేషములను నతనిచేఁ జెప్పించుచు నుపదేశమిచ్చెనని యర్థాంతరము.

అంజనశబ్దము పుంనపుంసకము. 'లోచనాంజన రస ప్రోన్మేషముల్' అనుటకు - లోచన మనఁగా కళాస్థానభేదము - దానికి, అంజనము = కనఁబఱుచునది-అనఁగా కళాస్త్రీయు, వానియందలి శృంగారరసవికాసము లతనిని వచించునట్లుగాఁజేయుచు నని అర్థాంతరము పూర్వవ్యాఖ్యానమం దున్నది కాని సాహిత్యవిద్యను ప్రత్యుపదేశమిచ్చినపుడు కళాస్త్రీయు దానిలో నంతగా అంతర్భూతమైనదిగాఁ గొనుటయు, అది పార్వతి శివున కుపదేశించెననుటయు నంతగా సరసముగాదు. సాహిత్యమందలి, అంజనమనఁగా వ్యంజనావ్యాపార మని యర్థము సమంజసము. 'తోడ్తోక' అనుటచే గిరిక సంభోగమర్మగ్రహణప్రౌఢియు, పార్వతి సాహిత్యవిద్యాగ్రహణ ప్రౌఢియు వ్యంజితములు.

శా. భూనాథాగ్రణికిక వధూమణికి సంకీ భోగాంతసౌఖ్యంబు బ్ర
హ్మానందానుభవంబుఁ దెల్పె ననవ కీద్యంబై యవేద్యాంతరం
బై నిర్లేపకలాపమై క్రమ విము కీ క్తానేక బంధానుసం
ధానంబై యపునర్భవప్రభవఖే కీ దంబై విజృంభించుచుక. 95

అ. భూనాథాగ్రణికిక =వసురాజునకును, వధూమణికిక =గిరికాదేవికిని, సంభోగాంతసౌఖ్యం బు=సురతము కడపటి సుఖభావము-అనఁగాఁ గళలువదలెడు సమయమందలి సౌఖ్యము, బ్రహ్మానందానుభవంబుక తెల్పెక = బ్రహ్మవిషయకమైన ఆనందముయొక్క అనుభవమును, తెలియఁజేసెను - ఏలాగున ననఁగా - అనవద్యంబై =అనిందితమై యని సంభోగాంతసౌఖ్యపరమైన యర్థము. నిర్దుష్టమైనదని బ్రహ్మానందానుభవపరమైన యర్థము. అవేద్యఅంతరంబై = తెలియఁదగినదిమఱియొకటి లేనిదై -తన్మాయత్వమునొందియనుట.(ఇది ఉభయత్ర సమానము)నిర్లేపకలాపమై=విడిపోయినమైపూఁత

లను భూషణములు కలవై - (వీడిన సంసర్గసమూహములగలవై యనియును), క్రమ విముక్తఅనేక బంధ అనుసంధానంబై =క్రమక్రమముగా విడువఁబడిన పెక్కులయిన రతిబంధముల అనుష్ఠించుట గలవై యనియర్థము-వరుసగా ఒక్కొక్క బంధమును జేసి తీర్చుటగలదియనుట-(క్రమముగా వీడిన యనేక కర్మబంధముల అనుసంధానములుగలవై యని అర్థాంతరము). అపునర్భవ ప్రభవక్షేనంబై = (పునర్భవ మనఁగా గోరును, పునర్జన్మమును. 'పునర్భవః కరరుహో నఖోస్త్రీనఖరోస్త్రీయామ్'అ.) నఖక్షతములవలనఁ బుట్టెడు బాధ లేనివై యని యర్థము - (పునర్జన్మమువలనఁబుట్టెడు దుఃఖములేని దని యర్థాంతరము). విజృంభించుచుక్, బ్రహ్మానందానుభవంబు దెల్పెనని సంబంధము. 'అనవద్యంబై' యిత్యాది బ్రహ్మలక్షణంబులు గలిగియుండుటచే బ్రహ్మానందానుభవంబై విజృంభించెనని సారస్యము. నిర్లేపమనఁగా మైపూఁతలేనిదనియు, సంగములేనిదనియుఁ జెప్పుటకు అనువాదము—

'నిర్లేపః కుచమండలో మృగదృశాం హారావళీ నిర్గుణా
నేత్రాంభోరుహ మంజనేన రహితమ్ నీరాగ మోష్ఠాధరమ్' (ఆనందచంపువు-వింశతిస్తబక)

క. సుమనోనాళీకార్పిత, సుమనోనాళీకకలనఁ జొక్కుచు వసుధీ
రమణీయు రమణీయు నీక్రియ, రమణీయతఁగాంచి రనవ రతనవరతులన్. 96

అ. సుమనోనాళీక = పువ్వులే బాణములుగాఁగల మన్మథునియందు - ('నాళీకం త్వబ్జే క్లీబం శరే పుమాన్' నానా.)అర్పిత=సమర్పింపఁబడిన,సుమనోనాళీకకలనన్ = మేలయిన మనఃకమలములు కలుగుటచేత, (ఇట నాళీకమనఁగా కమలము.) చొక్కుచున్ = పారవశ్యమును బొందుచు, వసుధీరమణీయున్ =వసువను ధీగ్రశ్రేష్ఠుఁడును, రమణీయున్ =గిరికాదేవియును, ఈక్రియన్ = ఈరీతిని, అనవరత నవరతులన్ =ఎడతెగని క్రొత్త సంభోగక్రీడలచేత, రమణీయతన్ కాంచిరి = ఒప్పిదమును బొందిరి.

సీ. అభిరామనవపల్ల వారామకుంజవా, టికిలఁ గీరముల నా డించికొనుచుఁ
బద్మాలయోదర ప్రౌఢసారసవీథి నంచలవేడుఁబు లరసి కొనుచు
గాంగేయధామశ్యాం గవిటంకముల నీల, కంధరోజ్జ్వలగతుల్ గాంచికొనుచు
విమలసింధుద్వీప వేదిక నరుణాస్త, ఖగవిహారప్రౌఢిఁ బొగడికొనుచు
తే. రతియుఁ జేతోభవుండు భా రతియు నజుఁడు
శచియు నమరాధినాథుఁడు జలధిసుత యు
నబ్జనాభుండు నన మించి యఖిలసమయ
సముచితక్రీడ సలిపిరి సతియుఁ బతియు. 97

అ. సతియున్ పతియున్ =గిరికయు వసురాజును, అభిరామ...వాటికలన్ - అభిరామ= ఒప్పుచున్న, నవపల్లవ=క్రొత్త చిగుళ్లుగల,ఆరామ=ఉద్యానవనములందలి, కుంజవాటికలన్ =పాదరిండ్ల చాలుపులయందు, కీరములన్ ఆడించికొనుచున్ = చిలుక గుట్టుముల నెక్కి త్రిప్పుచు నని యర్థము. చిలుకల నాటలాడించికొనుచునని భావము. దీనివలన రతీమన్మథసామ్యము.

పద్మా...వీథిన్ -పద్మాలయ=తామరకొలఁకులయొక్క, ఉదర=గర్భమందు,ప్రౌఢ=చక్కఁగా పెరిఁగిన, సారస = తామరలయొక్క, వీథిన్ =శ్రేణియందు, అంచలవేడంబులు అరసికొనుచున్ = హంసవాహనముల నెక్కి వేడములను, వాని గతివిశేషములను పరీక్ష సేయుచు నని యర్థము-హంస

విహారములను జూచుచునని భావము. వేడెమనఁగా మండలగతి. 'పద్మరాగమణిమాడంబగు కేడెంబునుం గొని వేడెంబునం దురంగంబు వఱపి' (స్వా-ర-ఆ.) దీనివలన వాణీహిరణ్యగర్భసామ్యము.

గాంగే...విటంకములన్ - గాంగేయధామ = బంగారునకుస్థానమైన మేరుపర్వతముయొక్క, (తపనీయం శాతకుమ్భంగాఙ్గేయం భర్మ కర్బురమ్.) శృంగవిటంకములన్ =శిఖరములయొక్క అంచులందు, నీలకంధరఉజ్జ్వలగతుల్ కాంచికొనుచున్ =(కంధరమనఁగా జలధరము మేఘము. కంధరయనఁగా కంఠము. 'గ్రీవాయాం కంధరా మేఘే పుమాన్' నానా.) నీలకంధర = నీలమేఘములను వాహనములయొక్క, ఉజ్జ్వలగతులు = ప్రకాశమానములయిన గమనములను, కాంచికొనుచున్ = పొందుచు నని యర్థము-బంగారుమయములయిన కోలాహలపర్వతశిఖరముల పార్శ్వములందు, నీలకంధర = నీలకంఠముల (నెమిళ్ల)యొక్క నడకలు చూచుకొంచునని భావము. ఇందువలన శచీదేవేంద్రసామ్యము.

విమలసింధు ద్వీపవేదికన్ = తెల్లనయిన సముద్రమందలి - అనఁగా పాలసముద్రమందలి వేదికవంటి శ్వేతద్వీపమందు, అరుణాప్తఖగవిహారప్రౌఢిన్ - (అరుణుఁడనఁగా సూర్యుఁడును, అనూరుఁడును. 'అరుణోఽర్కతనూజే' నానా.) అరుణాప్తఖగ=అనూరునికాప్తుఁడగు పక్షియైన గరుత్మంతునియందును, విహారప్రౌఢిన్ = సంచారప్రౌఢి, పొగడికొనుచు ననియర్థము— (సింధువనఁగా నదియుఁగనుక)—స్వచ్ఛమయిన ఋక్తిమతీనదియందలి వేదికవంటి యిసుకదిన్నెయందు, అరుణాప్తఖగములనఁగా సూర్యుఁడాప్తుఁడుగాఁగలపక్షులు, అనఁగా చక్రవాకములు గనుక-వాని యొక్క విహారప్రౌఢిని మెచ్చుకొనుచునని భావము. ఇందువలన లక్ష్మీనారాయణసామ్యము.

రతియున్, చేతోభవుండున్ =మన్మథుఁడును, భారతియున్ = సరస్వతియు, అజుఁడు = బ్రహ్మయు, శచియున్, అమరాధినాథుఁడున్ =దేవేంద్రుఁడును, జలధిసుతయున్ = లక్ష్మియు, అబ్జనాభుండున్ = విష్ణువును, అనన్, మించి. క్రమాలంకారము. అఖిలసమయసముచితక్రీడన్ = వసంతము మొదలయిన సమస్తఋతుసమయములయందును దగియుండునట్టి కేళిని, సలిపిరి.

'అఖిలసమయసముచితక్రీడసలిపిరి' ఎట్లు ? నవపల్లవారామము' లనుటచే వసంతర్తువు. ఆ ఋతువునకు మంజుధ్వంజకములుగాన 'కీరములు'. 'పద్మాలయ' మనుట శరదృతువు, తద్వ్యంజకముగా 'అంచలు'. 'గాంగేయధామశృంగము'లు (బంగారు హర్మ్యములు. శృంగారశబ్దసారస్యముచే బంగారపు హర్మ్యగృహములశిఖరములని తెలియునది) అనుటచే వర్షర్తువు. తద్వ్యంజకము 'నీలకంధరములు' (మబ్బులును నెమళ్లును). 'సింధుద్వీపవేదిక' యనుటచే హేమంతము. 'తద్వ్యంజకము''అరుణాప్తఖగములు' 'కావునచే 'అఖిలసమయములు' చెప్పఁబడెను. అందఁదు ఉచితములగు కీరములు మొదలగువానితోడి యాటలును జెప్పుటచే 'సముచితక్రీడ' లయ్యెను. ఏ ఋతువున కా క్రీడ యని సమయసముచితక్రీడోక్తి. ఇట 'హేమశిశిరవసన్తగ్రీష్మవర్షాశరత్సు, స్తనతఘనవనాంభోహార్మ్యగోక్షీరపానైః, సుఖమనుభవ రాజన్' అను శ్లోక మనుసంధింపవలయును.

తే. ఇట్లుతఁడు శైలజకుఁ జొక్కఁ గ నెఱిఁగియొక్కఁ
యలఘుసద్గోత్రనందన గ యయ్యెఁ గీర్తి
యగతసయ యయ్యె జయరమ గ యచలభూతి
మహితమై మించె నపుడు సా గ్రాజ్యలక్ష్మి. 98

అ. ఇట్లు, అతఁడు, శైలజకున్ = పర్వతపుత్రికయైన గిరికకు, చొక్కుట = పఱవడగుట, ఎఱిఁగియొక్కఁ=తెలిసికాఁబోలు, అపుడు, కీర్తి=వసురాజుకీర్తి, కాంత, అలఘుసత్ గోత్రనందన

అయ్యెక్ =అధికమయిన మంచి కులపర్వతముయొక్క కుమార్తె యాయెననియర్థము—సత్కులము వారిని ఆనందింపఁజేయుచున్నదయ్యెనని భావము. (ఇట గోత్రమనఁగా 'గోత్రం నామ్ని కులే క్షేత్రే గోత్రా భువి గవాం గణే, గోత్రః శైలే' నానా. అన్నట్లు, పర్వతమును కులమున. నందన శబ్దము సంతానమందును, సంతోషింపఁజేయువానియందును వర్తించును. 'నన్దనం వాసవోద్యానే నందకే హర్షహేతుకే' మేదిని.) జయరమ = అతనిజయలక్ష్మి, అగతనయఅయ్యెక్ =పర్వతపుత్రిక యయ్యెనని యర్థము. అగత = పోనట్టి, నయ అయ్యెక్ = నీతిగలదాయెనని భావము. ఇక్కడ శబ్ద శ్లేషము. సామ్రాజ్యలక్ష్మి = అతని రాజ్యలక్ష్మి, అచలభూతి మహితత్వై = పర్వతమువలని పుట్టుక చేత ఒప్పినదైయని యర్థము—చలింపని ఐశ్వర్యముచేత ఒప్పినదై యని భావము. అతిశయించెను. ఇట అచలమనఁగా పర్వతమును, చలింపనిదియును. భూతియనఁగా పుట్టువును, ఐశ్వర్యమును. 'భూతి ర్నాశజన్మశృఙ్గారే జన్మసంపత్తిభస్మసు' నానా.

అతనిభార్య శైలజకావునఁ జొక్కనాఁడని యతనికీర్తియు,జయలక్ష్మియు, రాజ్యలక్ష్మియు శైలములకుఁ బుట్టుక నొందినవని యర్థము.

వసురాజు గిరికాదేవియం దాసక్తుఁడై వర్తించుచుండఁగా, ఆతనికీర్తి సత్పురుషులను సంతోషింపఁజేయుచుండెననియు, ఆతని జయలక్ష్మి నీతిసహితయై యుండెననియు, ఆతనిరాజ్యలక్ష్మి సుస్థిరైశ్వర్యముచేత నొప్పుచుండెననియుఁ దాత్పర్యము.

సీ. ఆ రాజు విమల కీ విఖ్యాతిచంద్రిక నిచ్చ, రహికెక్క జాఱె జా కీ రప్రసంగ
మా ఘనుదానధా కీ రాపూర్ణవర్ష ము, ర్వరఁ బర్వ డిగియె న కీ వగ్రహా ర్తి
యా లోకహితు ప్రతా కీపాతపం బవిరతో,దయ రూఢిఁ దగ నింకెకీదస్యుపంక
మా సద్గుణాబ్ధిచ కీ ర్యామృతం బెల్లచో, దయివాఱఁ దెరలె నా కీమయవిభూతి

తే. యమ్మహాశైలదమనురా కీ జ్యమున నిట్లు, ఫలము లీనెడుచెట్లతోఁ కీ బాలవెల్లి
కాన్పుపసితోఁ నఖండభో కీగములతోడఁ, బ్రజలు గాంచిరి భూరివై కీభవసమృద్ధి.

అ. ఆ రాజు=('రాజా నృపే తాలభేదే పత్యౌ క్షత్రియచంద్రయోఃశ' నానా.) ఆ వసురాజనెడు చంద్రునియొక్క, ఇక్కడ శ్లిష్టరూపకము - సర్వత్ర వసురాజుపరమయిన విశేష్యపదముల కన్నిటికిని నిట్లే విచారింపవలయును. విమలవిఖ్యాతచంద్రిక = తెల్లని కీర్తియనెడు వెన్నెల, నిచ్చ = నిరంతరమును, రహికెక్క = వన్నె కెక్కఁగా, జారప్రసంగము = విటులయొక్క ప్రసక్తి, జాఱె =వదలెను. విటులు చీకఁటియందె కాని వెన్నెలలందు వర్తింపరు.

ఆ ఘను = ఘనుఁడైన యా వసురా జనెడు మేఘునియొక్క ('మేఘో ఘుమాక్ ఘనఃశ' నానా.), దానధారా = దాన జలధారలనెడు, పూర్ణవర్షము = నిండు వర్షము, ఉర్వరక్ = ('ఉర్వరా సర్వసస్యాఢ్యా' అ.) సర్వ సస్యములచేత నిండిన భూమియందు, పర్వక్, అవగ్రహార్తి = వఱపువలని పీడ, డిగియెక్ = తగ్గిపోయెను. మంచివానలకు వఱపు దక్కదుగదా.

ఆ లోకహితు = (ఇట లోకహితుఁడనఁగా లోకబాంధవుఁడు - అనఁగా సూర్యుఁడు - 'ప్రద్యోతనో దినమణిఃశ ఖద్యోతో లోకబాంధవఃశ'అ.) జనహితుఁడయిన ఆ వసురాజనెడు సూర్యునియొక్క, ప్రతాప ఆతపంబు = ప్రతాపమనెడు ఎండ, అవిరతోదయరూఢిక్ = ఎడతెగని అభ్యుదయపురూఢిచేత, తగక్ = ఒప్పఁగా, దస్యుపంకము = ('దస్యుఃశ ప్రత్యర్థిచోరయోఃశ' నానా.) శత్రువులును చోరులు ననెడు బురద, ఇంకెను. ఎండలకు బురద యింకును.

ఆ సద్గుణాబ్ధి = సద్గుణ సముద్రుఁడయిన యా వసురాజనెడు సముద్రునియొక్క, చర్యా = ప్రతి స్మృత్యాచార స్థిరవృత్తి యనెడు, అమృతంబు = సుధ, ఎల్లచోట్ = దయివాఱక్ = నిండా రఁగా, ఆమయ విభూతి=రోగసంపత్తి, తెరలెక్ = విచ్చిపోయెను. అమృతమునకు రోగములు నిలువవు.

అమ్నహాశైలదమను = కోలాహల పర్వతశిక్షకుఁడయిన ఆ వసురాజనెడు శైలదమనుని యొక్క-అనఁగా ఇంద్రునియొక్క, రాజ్యమునక్, ఇట్లు, ఫలము లీనెడుచెట్లతోట్ = కోరిన ఫలము లిచ్చెడు మందార పారిజాతాది వృక్షములతోడనని యర్థము-తియ్యనిపండ్లు నిచ్చెడు వృక్షములతో నని భావము. పాలవెల్లికాన్పు పసితోట్ = క్షీరసముద్రమువలనఁ బుట్టిన కామధేనుగణములతోనని యర్థము-పాలు వెల్లువవాఱ నిచ్చునట్టి గోసమూహముతో నని భావము. అఖండభోగములతోడక్ = సంపూర్ణసుఖానుభవములతోనని యర్థము. అష్టభోగములతోనని భావము. భూరివైభవ సమృద్ధిక్ - భూరి=బంగారముయొక్కయు, వైభవ = విభవములయొక్కయు, సమృద్ధిక్ = సంపూర్ణతను, ప్రజలు, కాంచిరి = పొందిరి. 'స్వర్ణేఽపి భూరి' అని అమ. ఇంద్రుని రాజ్యమందే ఫలము లీనెడుచెట్లు, పాలవెల్లికాన్పుపసియు, అఖండభోగములును. ఇంద్రుఁడు భోగములకుఁ బరమావధియు ఉపమాభూతుఁడును. ('మానవేంద్రులు గాని మానవేంద్రులుగారు పోల్కిన యాభోగభోగకళలక్ = అని యిండే కలదు.) 'ఇంద్రభోగములన్న సమిద్ధ సరణి' అవాల్యసంక్రందనీయము. వైభవములును ఇంద్రుని కసాధారణచిహ్నము.

క. అని యిట్లు రోమహర్షణ, తనయుఁడు వసురాట్కథాసుధారస మఖిలం
బును డెలుప విని మహోత్సవ, మునఁ బొదలిరి శౌనకాది ముని కులచంద్రుల్.

అ. అని, ఇట్లు, రోమహర్షణతనయుఁడు=సూతుఁడు, వసురాట్కథాసుధారసము=అమృత రసప్రాయమయిన వసురాజచరిత్రము, అఖిలంబును, తెలుపక్, విని, శౌనకాది,మునికులచంద్రుల్ = మునివంశశ్రేష్ఠులు, మహోత్సవమునక్ పొదలిరి = మహత్తరమయిన వేడుకచే నొప్పిరి.

ఆశ్వాసాంతము

మ. దృఢబాహాబలభీమ భీమసమర ప్రేంఖజ్జయశ్రీపరి
బ్రఢిమాఢ్యాకితభూమ భూమహితతూ ర్యధ్వానదత్తేక్షణా
కఠమత్కారవినామ నామకథన క్లామ్యన్మహాఢిల్లికా
గఢరాడాద్యరిధామ ధామగరిమ ప్రస్తప్రగల్భాధీశ్వరా. 101

అ. దృఢబాహాబలభీమ = గాఢమయిన చేతిబలిమియందు భీమసేనుఁడయిన వాఁడా! భీమ...భూమ - భీమ సమర=భయంకర యుద్ధములందు, ప్రేంఖత్ =నటించుచున్న, జయ శ్రీ = జయలక్ష్మియొక్క, పరిబ్రఢిమా=పరిబృఢత్వముచేత - ఆధిపత్యముచేత ననుట - ('ప్రభుః పరివృఢో ఽధిపః' అ.) వబలకభేదము. ఆఢ్యాకిత=వ్యాప్తమయిన, భూమ = సామర్థ్యము గలవాఁడా! భూమ హిత=భూమియం దొప్పుచున్న, తూర్యధ్వాన=చతుర్విధవాద్యధ్వనులచేత, దత్త=ఈఁబడిన, ఈక్షణా కఠమత్కార=హారునియొక్క ఢక్కా-సంబంధమయిన ఢమఢమధ్వనియొక్క, వినామ= నమ్రభావము గలవాఁడా! అనఁగా హారుని ఢక్కానాదమును దిరస్కరించిన భేరీకాహళాది ధ్వనులు గలవాఁడా యనుట. నామకథన = పేరు చెప్పిన మాత్రముచేతనే, క్లామ్యత్ = వాడి

పోవుచున్న, మహాఢిల్లికా గఢరాట్ ఆది=ఢిల్లీ ఆగ్రా పాదుషాలు మొదలయిన, అరి=శత్రువుల యొక్క, ధామ=ప్రభకలిగినవాఁడా! అనఁగా ఈరాజుపేరు వినఁగానే వారికి ముఖవైవర్ణ్యము సంభవించుచున్నదనుట. ధామగరిమగ్రస్తగ్రహాధీశ్వరా-ధామగరిమ=తేజోగౌరవముచేత, గ్రస్త=కబళింపఁబడిన, గ్రహాధీశ్వరా = సూర్యుఁడు గలవాఁడా - సూర్యతేజస్సునకంటె అధికమయిన తేజస్సుగలవాఁడనుట. ఇది ముక్తపదగ్రస్తము.

క. ధాటీబహుధాటీకన, ఘోటీఘోట్టాణకోటి ఖురకోటిరజ
శ్శాటీవృతహరిదవధివ, ధూటీకుచశైల ప్రబల దోర్బలలీలా. 102

అ. ధాటీ = దాడియందు (ధాటియనఁగా—

'శత్రుసేనావమర్దాయ సద్య స్సుభటఘూటకైః,
విజిగీషా ప్రవృత్తి ర్యా సా ధాటీతి నిగద్యతే.'

అని తల్లక్షణము) బహుధా=అనేక విధములయిన, ఆటీకన = గతివిశేషములుగలిగిన, ఘోటీ=ఆఁడు గుఱ్ఱములయొక్కయు, ఘోట్టాణ = మగగుఱ్ఱములయొక్కయు, కోటి = కోట్ల యొక్క - అనఁగా కోట్లకొలది ఆఁడుగుఱ్ఱములయు మగగుఱ్ఱములయు, ఖుర=గొరిజలయొక్క, కోటి=కొనల పలనఁబుట్టిన, రజః = ధూళియనెడు, శాటీ=వస్త్రముచేత, వృత = కప్పఁబడిన, హరిత్ అవధి ధూటీ = దిక్కులే చివరగాఁ గల భూమి అనెడు స్త్రీయొక్క, కుచశైల = స్తనప్రాయములయిన పర్వతములుగలవాఁడా! - దిగంతముల వఱకు దండయాత్రలు సలిపినవాఁడా! ప్రబలదోర్బలలీలా = బలిష్ఠమయిన చేతిబలిమియొక్క విలాసముగలవాఁడా - దిగంతములకొఱకు జైత్రయాత్ర చేసినవాఁడని తాత్పర్యము.

సుగంధివృత్తము

సారసాహితీసదధ్వ గ చారిభూరిధీరసా
ధీరసాహసోరుదోర గ తిస్ఫురన్మహారసా
హారసానుమత్తటీసు గ రాపగాసుధారసా
ధారసాధుకీర్తిహంస గ ధారిసూరిసారసా. 103

అ. సార...రసా-సార = శ్రేష్ఠమయిన, సాహితీ = సాహిత్యమనెడు, సదధ్వ = మంచి మార్గమందు, చారి=సంచరించుచున్న, భూరి=అధికమయిన, ధీరసా=బుద్ధి గుణముగలవాఁడా. ఇక్కడ రసశబ్దము గుణార్థకము. 'శృంగారాదౌ విషే వీర్యే గుణే రాగే ద్రవే రసః' అని అ. ధీరసాహస=మహత్తరమైన సాహసముగల, ఉరు=నిడుదయైన, దోః=భుజమునందు, అతిస్ఫురత్=మిక్కిలియు వెలుంగుచున్న, మహత్=విస్తీర్ణమయిన, రసా=('రసా విశ్వంభరా స్థిరా' అ.) భూమిగలవాఁడా. హార = హర (శివ) సంబంధమైన, సానుమత్=పర్వతముయొక్క, అనఁగాఁ గైలాసముయొక్క, తటీ = దరులకును, సుర ఆపగా = దేవనదికిని - ఆకాశగంగకును, సుధారస = అమృత రసమునకును, ఆధార = ఆధారమయిన, సాధు = లెస్సయిన, కీర్తి = కీర్తియనెడు, హంస = హంసను, ధారి = ధరించుచున్న, సూరి = విద్వాంసులనెడు, సారసా = కమలములుగలవాఁడా- అని సంబోధనము.

మంచి సాహిత్యమందు బుద్ధి నెలకొల్పినవాఁడనియు, గొప్ప భూరాజ్యభరమును దాల్చిన వాఁడనియు, కైలాసము, గంగ, అమృత మనెడు వీనికి సాటియైన తెల్లని కీర్తిగలవాఁడనియు, ఆ కీర్తిని పండితులు స్తుతించుచుందురనియుఁ దాత్పర్యము.

ఇది ముక్తపదగ్రస్తము. ఈ వృత్తమునకు గణములు——ర, జ, ర, జ, ర—లు. తొమ్మిదవ యక్షరము యతిస్థానము. ఇది పదునేనవ ఛందంబగు అతిశక్వరియందుఁ బుట్టినది. దీనినే శాలినీ ప్రశాంతి చామర వృత్తంబు లని కొంద ఱంద్రు. ఉత్సాహంబని మఱికొందఱు భ్రమింతురు.

గద్యము

ఇది శ్రీరామచంద్రచరణారవిందవందనపవననందనప్రసాదసమాసాదిత
సంస్కృతాంధ్రభాషాసామ్రాజ్యసర్వంకష చతుర్విధకవితా
నిర్వాహక సాహిత్యరసపోషణ రామరాజభూషణ
ప్రణీతంబయిన వసుచరిత్రంబను మహా
ప్రబంధంబునందు సర్వంబును
షష్ఠాశ్వాసము

ఇది సకలవిబుధజనవిధేయ తంజనగర దేవరాజనామధేయ విరచితంబగు
వసుచరిత్రవ్యాఖ్యయందు సర్వంబును
ష ష్ఠా శ్వా స ము

సంపూర్ణము

668

గద్యపద్యానుక్రమణిక

గద్యములు, పద్యములు	పుటలు
అ	
అంచల్లీల	382
అంటిననంగ	481
అంతకుమున్న	525
అంత ననంతవేగ	275
అందగ్రజాండు	51
అందు ఘనసార	468
అంబక పంచకంబుక్	544
అంబుజాంబకు	647
అంబుజినీపురంధ్రి	425
అంబురుహా ప్త	229
అంభోజేక్షణు	559
అకుటిలసౌమ్య	551
అక్కట నీయుదగ్ర	165
అక్కట మిక్కుటం	270
అఖిలభువన	293
అగకూటాగ్రము	344
అగతనయ	522
అగురుక్షోదపటీర	538
అచటిసానులు	162
అచ్చంపుందెలి	448
అచ్చటనున్న	226
అజ్ఞాతగోత్ర	527
అడుగుల కెరఁగినఁ	543
అడుగువెట్టదు	321
అణుమధ్యాతతి	458
అతనికిఁ గర్లె	35
అతని వామాంక	409
అతనుభూతి	260
అతితీవ్రాళుగ	581
అతిధీరుం డతి	94
అతినికటంబు	591
అతినీతసమయుఁడై	656
అతివగురుండు	343
అతివనితంబబింబ	192

గద్యములు, పద్యములు	పుటలు
అతివలుద్రిప్ప	346
అతివ సతీకరో	614
అతులప్రౌఢివచో	235
అతులశైవలవతీ	251
అత్తతి నమ్మహో	615
అత్తఱిఁబి త్తరిన్	368
అత్రాసవృత్తిక్	642
అదిగాదే మన	163
అదె యిదె వింత	468
అద్దిరజీవమాత్ర	458
అధరమాధుర్య	582
అధరీభూత	507
అనఘాత్మీయ	124
అనఘామూల్య	321
అన జనభర్త	325
అన నింద్రుండను	521
అన మునిరాజు	230
అనయము నీ మహా	320
అనయము నీల	202
అనయనిషూదన	419
అన విని కేళికా	174
అన విని గట్టురా	253
అన విని నగరాజు	256
అన విని నవ్వి	161
అన విని రఘునందనుని	489
అనవుఁడు శశికాంత	174
అని కేళీసచివుండు	172
అని చింతించుచుచు	471
అని చెలి విన్నవించుటయు	206
అని చెలులెల్ల	371
అని జవరాలు	308
అని తెలుప నశ్రు	633
అని తెలిపి మతీయు	234
అనిదానాగ్రహ్యుక్	459
అనిన నమ్మందయాన	307

గద్యములు, పద్యములు	పుటలు
అనిన మహేంద్రు	545
అని మనసూర	464
అని మతియుఁబెక్కు	457
అని యఖిలంబుక్	495
అని యనిమిషనది	518
అని యనుపన్ వినోద	175
అని యిట్లు రోమ	665
అని యిష్టదేవతా	20
అని యూహించి	482
అని రాజేంద్రుఁడు	489
అనిలకుమార	381
అని వనకేళి	392
అని వనపాలురు	140
అని వనిత యుపరి	305
అని వనితలు	388
అని వనిత	463
అని వనితాలలామ	222
అని విన్నవించుటయుక్	506
అని విభుఁడింతిక్	480
అని విభుఁడెద	484
అనిశధ్యాతనదీ	349
అని సబహుమానంబుగాక్	32
అనుకూలఖేలనా	239
అనుఁగుఁదమ్ములక్	491
అనుఁగుంగ్రీడల	302
అనుచు దివ్యవంశ	629
అనుచు ననవింటి	460
అనుచు నరపతి	654
అనుచున్వారలు	272
అనుటయుఁబిన్న	492
అనుటయుఁదాత	524
అనుపమకాంతి	311
అనుపమభాగ్యలక్షణ	234
అనుపమభాగ్యలక్షణ	236
అనుపమభాగ్యశాలికి	242
అనుపమరత్న	474
అనుప మహేలతో	635
అన్నగరినాట్య	109
అన్నగశేఖరుండు	304
అపు డద్రీశ్వరుఁ	606

గద్యములు, పద్యములు	పుటలు
అపుడరవింద	497
అపు డా నర్మసఖుండు	223
అపుడు పురంధ్రి	610
అపు డొక బాల	328
అప్పుడపరానుషంగ	422
అప్పుడప్పురందర	145
అప్పుడప్పుణ్య	251
అప్పుడప్పితినవ	228
అప్పుడు ముద్దరాలిక్	464
అబ్బలభిస్నిభుండు	483
అబ్ధిధీర	507
అభినవాలోక	332
అభిరామనవ	662
అభ్యుదయపరం	97
అమరబలావకృష్ట	637
అమరసమాగమా	513
అమరుం దత్పరి	114
అమితానంద	297
అమితోల్లాసి	461
అమృతమూర్తి	525
అమృతాంశుండు	499
అమ్మకచెల్ల	363
అమ్మనుజేంద్ర	466
అమ్మోదితరత్న	649
అయ్యెడ మంజు	235
అయ్యెడ శీతశైల	297
అరవిందోదర	427
అరిగాఁబంచమ	130
అరిజయకీర్తి	62
అరుదగు నీ విమానము	291
అఱిమి రమా	414
అలకారాజకుమారుఁడు	566
అలఘుతరగ్రహాంశు	100
అలఘుశ్రీనిధి	244
అలఘుస్యందన	108
అలచైత్రాంచిత	149
అలరారస్నేల	150
అలరుంగైదువుజోదు	128
అలికులవేణియారు	193
అలికులవేణి యిట్లు	362

గద్యములు, పద్యములు	పుటలు
అలికులవేణి కీలెఱిగి	328
అలినీలాలక	384
అళిఘటమాన	541
అఱులకు	478
అవధరింపుము	160
,,	280
,,	420
,,	509
,,	588
అవని నొక వేల్పు	523
అవనీనాథుఁడు	340
అవనీభర్త	345
అవితోర్వీనవ	158
అవి యాలించుచు	640
అవ్యయనవ్య	568
అసదృశభక్తి	621
అసితాబ్జేక్షణ	385
ఆ	
ఆకరణీఁదరంగిణి	244
ఆకలహంసి వచ్చి	333
ఆకల్పలలామక	578
ఆకులాహార్య	355
ఆకోలాహలశైల	645
ఆగతి నభీమత	125
ఆగిరిజాసక్తు	559
ఆచల్లని తియ్యని	495
ఆచారోద్యిత	542
ఆజగదభినుత	79
ఆజాబిల్లివెలుంగు	463
ఆటకొలంకునక్	407
ఆతనయులు	94
ఆతనితమ్ముఁడు	52
ఆతన్వంగి యనంగ	354
ఆతతి నొక	499
ఆదరణీయరామ	150
ఆనగజాత యా	305
ఆనగరాజభేది	336
ఆనదీనందన	296
ఆనరలోకపాలకు	124
ఆపద్మోదభవు నోల	254

గద్యములు, పద్యములు	పుటలు
ఆపన్నసత్త్వ	295
ఆబుకక్రనృపతి	41
ఆభరతాన్వయం	37
ఆమందాకిని	9
ఆమను జేంద్రు	215
ఆమను జేంద్రునకున్	48
ఆమాట కొంత	475
ఆమాయతపసి	225
ఆయనుజుల్ విశుద్ధ	66
ఆయారమ్మునలక్	138
ఆయెడనొక్క	161
ఆయెడసంభ్రమం	573
ఆరఘునాథప్రభృతి	90
ఆరాజత్రితయంబులో	44
ఆరాజధానికధి	118
ఆరాజవదన	319
ఆరాజు విమల	664
ఆరామక్షితిభర్తకున్	43
ఆరామశౌరి	67
ఆరామామణి	340
ఆరాయమణికి	63
ఆలావణ్యవతీ	205
ఆలీల నమ్మహా	241
ఆలోకాద్భుత	157
ఆలోఁ గాంచన	211
ఆళిహస్తావలంబ	335
ఆవడఁకుమెట్ట	529
ఆవాక్యంబులలో	417
ఆవిభునకు నర్జున	39
ఆవిభునిదేవి	76
ఆవేళం బతి	435
ఆవేళదివిజ	572
ఆవేళ మంజువాణి	372
ఆశారోధక	649
ఆసంతతివైభవ	38
ఆసలఁబెట్టి	493
ఆసుగుణాబ్ధికిం	38
ఇ	
ఇంతికిఁ జేదిభూపతికి	623
ఇంతిమృదూక్తి	199

గద్యములు, పద్యములు	పుటలు
ఇంతియును నంత	227
ఇంతులనేఁచు	451
ఇచ్చటఁ జేదిరాజ	520
ఇచ్చ హితాహితంబు	369
ఇట్లుతఁడుఖైల	663
ఇట్లు శుభలగ్నంబునఁ	640
ఇట్లు జంభారి	292
ఇది తమ్మికంటిపై	465
ఇది సంధింపఁగ	309
ఇన్నగరాజుఁ	307
ఇమ్మనివేఁడ	524
ఇమ్మనిమైమరుహజారమ్మనిమై	139
ఇరువురు దేవ	531
ఇవ్విధంబున నవ్వసుంధరా	592
ఇష్టకృత్యము	269
ఈ	
ఈగతి నా రాజు	484
ఈగద సాకార	628
ఈపండము పర	626
ఈరాజుఁగరమొప్పఁ	552
ఈరీతిఁ బొదల	368
ఈరే యొక శుభ	541
ఈవాలఁబోరాదు	207
ఈవబ్బుండవు	455
ఈశరజాతములకు	569
ఈశుభవార్త మీ	495
ఈశైవాలవతీ	632
ఈహారం బొకమాటు	484
ఉ	
ఉంచినయగ్రహా	77
ఉత్సాహంబున	526
ఉదయోలూఖల	435
ఉద్ధతరిపు	97
ఉన్నతజయ	96
ఉన్నవైజయంత	590
ఉన్నతిసన్నగాగ్ర	157
ఉరగుల కీ సుపర్ణ	571
ఉరమునఁ జేఁగుఁ	83
ఉసురనుఁ గన్ను	477

గద్యములు, పద్యములు	పుటలు
ఎ	
ఎంతకాలము మహా	95
ఎచ్చటనుండి	228
ఎచ్చటివారొ	175
ఎట్టోకాకని	464
ఎదలపైఁబొదలు	57
ఎరువుఁగఁజూడ	355
ఎలమి మనోజ	502
ఏ	
ఏకసపాదలక్ష	65
ఏగతియోగిరూపము	223
ఏతాదృశగుణ	253
ఏపారుపొదరిండ్ల	134
ఏమంద మేమి	416
ఏమని చెప్పవచ్చు	271
ఏమిటికల్గితే	478
ఏమేమీ జగతిం	492
ఏమే హేమలతా	475
ఏంజు భూరి	42
ఏవంవిధవివిధ	96
ఐ	
ఐదువగాణీల	585
ఐదువ లా మహేంద్ర	611
ఒ	
ఒకచాయ నసపాయ	164
ఒకతె చన్నులమీఁది	474
ఒకనాఁడింద్రుని	498
ఒకనాఁడు చూచె	497
ఒకవంకనిర్మలోదక	473
ఒనర హిమావకుంఠ	127
ఒనరుఁబురాధి	110
ఒప్పువనంత	589
ఒలఁగినఁ జూచి	483
ఓ	
ఓచామీకరచారు	506
ఓయతులప్రభావ	230
ఓరగంటిచూపులన	177

గద్యములు, పద్యములు	పుటలు
ఓలంబాలక	405
ఓవలమానమాన	231
ఓ వసుధామహేంద్ర	267
క	
కంకణగోమేధిక	573
కంజనయనా	359
కటకటమన్మా	368
కటకేంద్రుఁ డంపిన	28
కడిమిన్వేంకట	64
కనఁ బద మూనక	386
కనకగంధము	377
కనకవల్లిమతల్లికల	224
కనుఁగవపూర్ణ	212
కనుగలవింటక	317
కనుఁగొని కన్నె	540
కనుఁగొంటి లత	338
కనుంగొని కుఱంగట	394
కనుఁగొని మణి	179
కనుఁగొని యా నృపాలక	477
కన్నెమరునకుఁ	386
కన్నెపాదము లఱుఁ	202
కన్యాలావణ్యరస	349
కప్పువాటింపదు	72
కపురపుఁగమ్మతావి	248
కబంధహారధీరతా	159
కమనీయాకృతి	203
కమనీయకాముదీ	470
కమనీయద్యుతి	485
కమలగర్భహరిణ్య	190
కమలాభర్త	453
కమలించెఁగాక	451
కమలోపమలోచన	637
కమ్మనివింటి	570
కమ్మపసిండిగట్టు	568
కరఘాతంబుల	131
కరముల నుజ్జ్వలా	557
కరముల మూఁపు	402
కలఁ డుల్లోక	237
కలకంఠార్భటి	151

గద్యములు, పద్యములు	పుటలు
కలగుండ్రె నెల	268
కలికి నీచేపట్టు	386
కలికిపెన్నెఱు	479
కలికిముఖేందు	193
కలికి యలికీర	372
కలికియు నా నృపా	336
కళికలు లేఁజిగుళ్లు	338
కళుకు మెఱుంగు	576
కస్తూరిమెకములు	620
కాంచనపత్రికా	549
కాంతపదమొంది	213
కాంతల్ శుక్తిమతీ	584
కాంతికలాపరూప	638
కానఁగడుమాని	383
కామకమలాస్త్రి	410
కామిను లన్నగాత్మ	407
కాఁబోలునివి	337
కాలవశంబునన్	421
కావుకావనువారిక	67
కావున నీ వనజా	236
కావున నుద్యాన	232
కిన్నరవిహంగ	207
కిరికసహాయ	69
కీలియు నీవుఁ గూడి	460
కుంతలస్థలికి	84
కుంభగతదీప	223
కుతుకమున నచల	210
కుముదాధార	505
కులగిరిరాజ	247
కులపతియు వేత్రధరు	148
కుసుమవాసన	393
కేలఁదమ్మిఘటించి	406
కేళివనాళి నీయెడ	136
కేళికమనీయ	418
కేవలకల్పనాకథలు	32
కొంచక యంబుధిం	358
కొండొకసేపు	454
కొండఁట విల్లు	411
కొందఱుమందఁ	404
కొందలమేల	417

గద్యములు, పద్యములు	పుటలు
కొమిరె మనోవ్యథక్	356
కొమ్మవాతెఱతో	193
కొలఁకులపజ్జ	171
కొలన నీరీతి	407
కోలాహలశైలా	328
కౌతుకముపూని	317
క్రీడామంథర	600
క్రీడామందిర	450
క్షణవిలాసమె	195
క్షితిపాలోత్తము	310
క్షోణిబలారికిక్	563
క్షోణీవిశ్రుతనిత్య	45
క్ష్వేళారుతశీలా	96
ఖ	
ఖల్యాభయంకర	586
గ	
గండశైలములకుక్	619
గంధగజయాన	225
గంధర్వానక	545
గరుడసమన్వితా	564
గిరికన్యమేన	347
గిరియును దదంతికో	250
గిరియును గిరిజామాతయు	629
గిరిరాజతనయ	298
గిరివరఘోర	536
గురుతరనవ్య	296
గురుననుమతి	515
గురునిగుణ	479
గురువిద్వేషికి	370
గురుసవిధప్రదేశ	301
గొజ్జెఁగమంచునక్	408
గోత్రవర్గుపాదు	281
గోత్రాజనవిత్రాసద	270
గోలలనావల్లభుఁ	461
గ్రావసుతాకుచాగ్ర	487
ఘ	
ఘనఘనసార	561
ఘనఘనాఘనలక్ష్మి	10

గద్యములు, పద్యములు	పుటలు
ఘనఘోషార్భటియుక్	538
ఘనచాంపేయక	556
ఘనజాంబూనద	165
ఘనతరగాఢ	431
ఘనతరఫలా	148
ఘననాభీగుహ	194
ఘనములు వాహనముల్	518
ఘనమై ఘటించు	626
ఘనలక్ష్మినెసఁగు	217
ఘనశృంగార	579
ఘనశౌర్యుండు	89
ఘనసీధురక్త	75
ఘనుఁడతఁడేగుదెంచి	123
ఘనులఁగొండల	111
చ	
చండతమంబు	628
చందనగంధు	109
చతురాస్యుల్	102
చనివిభుఁగాంచి	183
చనువొప్పన్నగి	155
చరణాగ్రానమితాచలేశ్వరునిఁగా	517
చరణాగ్రానమితాచలేంద్రుఁడు	522
చలదలఘు	462
చలితలతాంత	152
చారణకన్యయో	482
చికిలిపసిండి	645
చిగురుంజిమ్మన్	403
చిగురుఁగెంగేలు	153
చిత్తజాకార	205
చిన్నటనాట	488
చివురుంగైదువు	131
చుట్టఁజుట్టుకొని	93
చెక్కునొక్కదె యంచు	91
చెన్నగునన్నది	116
చెప్పెడిదేమి నాకుక్	256
చెఱఁగుల్ పూఁత	566
చెలితెలిఅప్ప	356
చెలిపులిగూడు	104
చెలులమొఱంగి	486
చెలువలు బాల	584

గద్యపద్యానుక్రమణిక

గద్యములు, పద్యములు	పుటలు
చేడియకోమలా	657
చేతోజాతసమాన	50
చేదిక్ష్మావర	521
చేరక్ రా నదియుక్	250
జ	
జతగూర్చితార	141
జనకక్షేత్రఫలం	33
జనకోత్సంగ	617
జననాథాగ్రణి	122
జననాథోత్తము	213
జనపతియిట్లు	343
జనపతిదారసిల్ల	152
జనరాడ్దివ్య	623
జనలోకస్పృహా	490
జలకములార్చి	298
జలధిక్ దాన	85
జలనిధిసార్వభౌమ	286
జవరాలిసెతివేణి	578
జవరాలి యడుగులక్	416
జాతికిసెల్ల	535
జీవనమెల్ల	238
డ	
డించఁగఁబ్రొద్దు	602
త	
తక్కిమంబున	54
తనకప్పునెటిగొప్ప	181
తనకూటములఁ	245
తనభవ్యధామంబు	40
తనయనంతాది	625
తన యశోవిశద	119
తనయిల్లు దామర	401
తనరాజీవశరం	201
తనుఁగడుపారక్	433
తనుఘనంబుగ	604
తపనుఁదటిమి	430
తమ తమ తమ్ములక్	577
తమినహాల్యాజార	429
తమ్మిపతంగపత్ని	503

గద్యములు, పద్యములు	పుటలు
తమ్ములఁబంపుదున్	633
తమ్ములకెల్లఁబెద్ద	570
తరళాధార మతి	654
తరుణధూర్తశిఖా	638
తరుణార్కకబళనో	13
తరుతటాకాది	31
తరువులపొంతక్	179
తఱులర నిక్కక్	554
తలఁచి భవదీయ	544
తలయెత్తదయ్యెక్	516
తలిరుఁబ్రాయము	309
తల్లియుఁదండ్రియున్	365
తళుకుఁబసిండి	473
తవిలి యర్థ	511
తారాసస్యము	500
తావకశైల	490
తిరుమలరాయ	71
తుంగక్ష్మాధర	86
తుమ్మెదద్రిమ్మరీఁడు	380
తెచ్చిన నసేక	143
తొయ్యలిముద్దరాలు	651
తొలుదొలుత	215
తొలుదొలుతన్	310
తొలుదొల్తఁ బారిజాత	510
తొవకున్ దూరపు	500
త్రిజగతీసుదతీ	201
ద	
దంతాఘట్టిత	12
దశనశంబముల	274
దానాగతరసికాళి	472
దృఢబాహాబల	665
ద్రమిళలాట	587
ద్రవిణాధీశ్వరుఁడు	143
ద్వీపప్రోద్భవ	36
ధ	
ధరసెవ్వానికి వ్రాయుక్	74
ధర యే యపాంశుల	48
ధాటీబహుధాటీ	666
ధాతుపరాగరక్తి	534

గద్యములు, పద్యములు	పుటలు
ధాత్రీశ్వరులుగాని	53
ధీరవివిధారి	97
ధ్యానంబు హృదయ	409
న	
నగరిపుసమాను	346
నటదీశానశిర	426
నటదీశహాస	430
నతచూడాపరికర్మ	613
ననునువ్వొత్తుగక్	166
నను శ్రీరామపదా	30
నమ్మికమీఱి	374
నరనాథోత్తము	607
నరరాజకన్యలును	186
నరలోకంబఁట	471
నరవరుఁడభయుం	274
నలినీబాంధవతేజ	291
నవనవాపర్త	558
నవరత్నప్రతిబింబ	646
నవలా నవ	651
నాకులద్రైవతంబు	515
నాడెందంబున	483
నాతి విను నగేంద్ర	494
నాతి విను మేను	232
నాథ చివురులు	136
నాదం బొక్కటి	173
నానాగాయన	173
నానాజనపద	269
నానాభూషణ	585
నానాసూనవితాన	200
నామదిలోనక్	494
నారంగములు	408
నాళీకముఖికి	294
నాళీకాకరతీర	183
నావల చుట్టి హర్ష	523
నావలనంత్రియం	255
నా విని చతురాస్య	494
నా విని పరమాద్భుత	277
నా విని గట్టు మీఁదు	258
నిండుమనంబునన్	543

గద్యములు, పద్యములు	పుటలు
నిను భాగ్యాక్షర	485
నిన్నటిమాపు	543
నిమ్నప్రపాతాంత	533
నిబిడతమోఽను	462
నిబిడదుస్సహ	375
నిరతంబు దుర్మార్గ	63
నిరతిన్నాభి	214
నిలువెల్ల నీచాతి	257
నిలువెల్లన్ నిరపాయ	262
నీతమ్మూలశుభ	630
నీరజారాతి	455
నునుఁగప్రంపు	384
నృపమౌళిభవ	146
నృపుఁడల వసీపకుల	141
నృపునెదుటక్	156
నెట్టన నా గట్టు	264
నెరునఁ జేయి	333
నెలఁతగుత్తపు	657
నెలఁతలలోక్	307
నెలఁతలు బంతి	403
నేఁడుగా మా కనిందిత	319
ప	
పంకజపాణి	301
పంచశిలీముఖుండు	502
పకపకనవ్వి	481
పగడపుఁజిట్టులక్	118
పగడాలకొణిగల	177
పగలైనఁదెల్వి	102
పటుగాత్ర యీ	288
పటుతారాపట	434
పటుహీరములె	472
పట్టాభిషేకవిపర్య	54
పడఁతియొకర్తు	558
పడఁతు లా రాజ	327
పతయాళుప్రబల	514
పతికృతధర్మ	632
పతిగశార్పిత	469
పతియభిషేకవేళక్	556
పతి వంచనామానిక్	420

గద్యములు, పద్యములు	పుటలు
పదములఁబల్లవింప	216
పదమొత్తంగలహంస	323
పద్మినీనవపాత్ర	539
పన్నిరి మేరువుల్	546
పరబలభంగ	106
పరభూభృత్సంస్థి	107
పరమాణుమధ్య	330
పరమామోదముతో	254
పరిచితకరహాటీ	507
పరిణతదివ్యగంధ	547
పరిమిళితప్రవాళ	378
పవమానమానవ	367
పశ్యత్ఫలవిలో	418
పసిఁడికురుంజులన్	547
పిడుగుకైదువు	529
పుడమి నచలేంద్రు	258
పురములు దుర్గముల్	467
పురిపూఁదోఁటల	112
పురిపరిఖామహాంబు	101
పూటఁపూఁట శరత్కోటి	359
పెనుగట్టుగోట	352
పొడగన వేళ	144
పొన్నపూ వొడి నేల్క	113
పొలఁతి యొకర్తు	602
పోటనబంతి	277
పోవఁబోవఁగఁదోఁచెఁ	467
పౌరపురంధ్రు లిట్లు	606
పౌలోమీప్రభృతుల్	588
ప్రకటితామోద	289
ప్రకటితోష్మ	208
ప్రబలకోలాహలా	122
ప్రబలఫలగోత్ర	285
ప్రబలాకారముతో	510
ప్రబలావలేప	59
ప్రమదాభ్యున్నతిఁ	575
ప్రసవశరాఖ్య	357
ప్రొద్దున వచ్చి	545

ఫ

ఫలభంగములు	369

బ

బంగరుకొమ్మ	404
బందీకృతాన్యా	643
బడివాయ కిల	466
బలరిపుమిత్రుఁడైన	122
బలవన్నేరుశరా	411
బలిచూడామణు	105
బలితపుగుబ్బ	220
బలుకప్రంపుటనంటి	137
బలువాహినుల	79
బహుమహీధర	70
బాలకూర్మవిలాస	243
బాల బాలరసాల	389
బాలాపాణిగ్రహ	344
బిత్తటి యోర్తు	603
బెగడవలదనుచు	634
బొమవిలు చూపు	219

భ

భవదనుజాత్మజన్	421
భాగవతభావనా	478
భామపదద్వయం	169
భావంబెక్కడలేక	18
భువిఁ గవితాకన్య	16
భూనాథాగ్రణికిఁ	661
భూనాథోత్తమ	572
భూనాయక యీ	287
భూనుతకీర్తి	659
భూరి భుజంగికా	57
భ్రమరకంబులచిక్కఁ	554

మ

మంచుముసుంగు	650
మంజులచంద్రకాంత	575
మందయానము నేర్పు	299
మందారముకుళ	393
మందారవర్ష	280
మణికుట్టిమములు	606
మతిఁగ్రీడారతి	260
మది నున్న మరుఁడు	360
మనుజపతి యప్పుడు	608

గద్యములు, పద్యములు	పుటలు
మన్ననీశమూర్తి	517
మన్ననభోటి	495
మరునకుఁజైత్ర	379
మరునినాళీక	248
మఱియు నిక్కులాచల	167
మఱియు నితని	326
మఱియున్వచ్చిరి	532
మసలక యెల్లకాలమును	119
మహనీయమధు	136
మహనీయయోగ	519
మహిముక్తవాగను	17
మహిళామండల	133
మాననీయానంత	290
మానవనాథుఁడు	564
మానవనాథుఁడయ్యమృత	564
మాయామానియు	306
మాయాశీలురు	481
మాఱుమాటాడదు	630
మించినవేడ్కతో	342
మిత్రాధికారంబు	436
మీతినరాజు	120
ముజ్జగమేలువేల్పు	552
మునియటరాఁ	226
మునుపలేఁడాయెనే	459
మునుసుమనోరాగ	129
మున్నగనన్నగా	496
ముప్పిరిగొన్న	659
మృదుకర్ణోత్పల	648
మెఱుఁగొప్పు నెఱి	330
మెలఁతలుచైలరా	576
మేటి జమ్మోటియసట	186
మేలు లతాంగి	225
మొక్కలోయిన	276
మొగము మొగంబుఁ	425
మొదలు మిటారి	634
మొన యుంగనకా	418
మొలకమొఱుంగు	476
మోహోపదేశ	415

యు

యాదోరాశిగభీర	81

గద్యములు, పద్యములు	పుటలు

ర

రతిపతితండ్రి	629
రతిపతిధర్మ	380
రత్నకూటవిహార	543
రత్నభూషితయైన	238
రమణి యిట్టి	306
రమణీయాక్షసరా	8
రమణీయోజ్జ్వల	604
రవికులంబలరిం	54
రాగంబుమూర్తమై	600
రాజకరానుషంగ	612
రాజపురందరుండు	622
రాజీవాక్షుల	450
రామక్ష్మావరు	90
రారమ్మనఁ గోమలి	333
రారాజద్గుణశాలి	78
రిక్కరాయనికళల్	448
రుచిరాజితమణి	250
రేలెల్లనమృత	176
రోహణశైలరాజము	531

ల

లజ్జావతీమనోజ	278
లతికాసంవృత	305
లలనాజనాపాంగ	126
లలనామణు లపుడు	376
లలనా యీ యెలనాఁగ	308
లలనారత్నము	353
లలనాలలామ	229
లలితామోదలతా	181
లలితైణాంకశిలా	155
లాలింతు నేఁ బాద	653
లేజవరాలిపాణి	616
లోకత్రయీరాజయో	413
లోకత్రయాభినంద	522

వ

వచ్చిన సింధు	532
వచ్చి నృపాలశేఖ	646
వచ్చి యభివాదన	282

గద్యములు, పద్యములు	పుటలు
వచ్చి వసురాజ	466
వదనవనజహృతాంశు	188
వనజదళాయతాక్షి	316
వనజముఖీ	486
వనజముఖుల్	394
వనజాలయము	423
వనతరువల్లికా	335
వనితకుచాద్రులక్	221
వనితపాదములు	187
వరగుణజాల	361
వరపద్మమకర	652
వరసుమనోభవ్య	99
వరాహావాపదాత	279
వర్ధిష్ణుప్రతిభా	278
వలదాశుగశిఖి	457
వలదుకొల	414
వలనగు నమ్మోహా	117
వలుదగుబ్బలు	184
వసుధాసుధాంశుక్	316
వసుమతిదానయ్య	77
వసుమతీభార	20
వసురాజన్యకిరీట	562
వసురాజయ్యోడ	276
వసువసుధాసుధాంశు	567
వసుసమ్మార్డ్రికా	589
వాఙ్మనసగోచరే	217
వాతాందోళిత	410
వాసవమాలికా	571
విధివిహితంబుగా	668
విని కలకాకు	332
విని యా అంతు	268
విపులవప్రంబులు	537
విమలమధుర	255
విరియుగువలయంబు	460
విలసితమా క్తికంబులు	197
విలసితరత్నకూట	252
వివిధోర్వీపతులన్	283
విశ్వామిత్రునిగొల్చి	58
విషరాశిన్ జని	452
వీటన్ మీటగు	115

గద్యములు, పద్యములు	పుటలు
వీడుచదివించె	619
వీణావాదనవేళల్	304
వీనులవిందై	172
వెండియు దూఱుచుండె	480
వెండియు నఖండ	437
వెండియు నగేంద్ర	515
వెండియు నాఖండలు	624
వెండియుగ్రచండ	22
వెలగుల్ దానును	311
వెలయించిరభిజాత	618
వెలువెలగాతి	259
వెలిదీవిందెలి	563
వెసవిభీషణరాజ్య	46
వేడుక నిట్లగణ్య	635
వేణిచలింపక్	261
వైణికవల్లకీ	549
వ్రీళవివర్తితా	167
శ	
శంబరనయనా	418
శంబరవైరి వీవు	457
శక్రాపాదితదివ్య	98
శతపత్రేక్షణ	334
శక్తిక్రోడకుటీ	457
శక్తిమతీకుమారి	614
శచివృత్తి నెనాన్నిట్లు	341
శైలకులేంద్రు డిట్లు	249
శ్యామోజజృంభిత	180
శ్రమము నొందింపఁడో	350
శ్రీకర్ణాటేశ్వర	158
శ్రీక్షితిరక్షా	280
శ్రీతిరుమలరాయ	160
శ్రీనిధి భవదభి	324
శ్రీభూపుత్రి	1
శ్రీరంగరాయ	420
శ్రీరంగాధిపుకోన	51
శ్రీరమ్యంబగు	98
శ్రీరామక్షితిపున్	31
శ్రీరామచరణ	588
శ్రీవాణీధరణీ	493

గద్యములు, పద్యములు	పుటలు
శ్రీసతీప్రేమ	287
శ్రీసదృశవేంగ	509
శ్రుతికూపామృతముక్	581
స	
సంధాభార్గవ	586
సకలాగమాంత	373
సకలామర్త్య	512
సకలామోదక	7
సకలలోకాభి	4
సకలాశాంతనిశాంత	622
సకియఁగనుమొఱఁగి	366
సచ్ఛిద్రంబసమగ్ర	627
సతినడిగించు	524
సతియూరుద్యుతిక్	191
సతిసాహిత్య	660
సతిహృదయూల	197
సమదాభంగ	220
సమధికకోల	454
సమధుమహర్షి	504
సయిదోడయిన	364
సరయునఖాపసారిత	284
సరసదరీధురీ	233
సరసపర్జన్య	513
సరసిరుహారి	591
సరిగాదు మద్వ్యథా	636
సర్వసర్వంసహా	271
సారసాహితీసదధ్వ	666
సారసకైరవంబులకుఁ	374
సాలము యంత్ర	469
సింహగతిమీఱు	555
సిరినెత్తామర	501
సిరులుఫలింప	617
సుత్రామప్రియ	565
సుపర్వగణికామణి	551

గద్యములు, పద్యములు	పుటలు
సుమనోధివాస	241
సుమనోనాళీకా	662
సుమనోమార్గణ	351
సుముహూర్తంబని	612
సురభిసంతాన	623
సురభికురంగ	582
సూనశరాస	412
సూర్యాద్రిగహ	541
సేసకొప్పునజాఱు	476
సొలసి తటిల్లతాంగి	329
సోకన్వచ్ఛిలీ	569
సోయగంబునవీణ	366
సోలుచుఁ జెలి	375
స్వామిద్రై నిగమా	456
స్వామీ యేమని	135
స్వారాజ్యంబును	237
స్వైరవిహార	206
హ	
హరికరుణాకటాక్ష	573
హరిదంభోరుహ	432
హరిపదభక్త	82
హరిపరతంత్ర	535
హరిముఖహరి	510
హరిమై సాదిశరంబు	82
హరియనుమతి	550
హరిశౌర్యుండగు	56
హరిహయవాహ	428
హరిహయసాధ	471
హరుఁడా తారక	92
హాసవిలాస	405
హితసుమనో	285
హిమసలిలాభి	548
హేమలతానిభాంగికి	630

మణిపాల్ కాంటినెంటల్ పుస్తకాల పంపకంపట్టిక

పుస్తకం పంక్తి	AOUA105B116
పుస్తకం పేరు	ఆంధ్రుల సాంఘిక చరిత్ర
తారీఖు	31 December 2025
ముందు లెక్క	NO
వెనుక లెక్క	NO
మొత్తం పేజీలు	749
పెద్ద పైజా పేజీలు	NO
కాళీ పేజీలు	NO
లేని పేజీలు	291, 292
తయారు చేసినది	Muthyam
పేజీలు విడదీసినది	Muthyam
స్కాన్ చేసినది	
పరీక్ష చేసినది	BUJJI
పేజీలు సరిచూసినది	
క్లౌడింగు చేసినది	
ప్యాకింగు చేసినది	
పంపినది	9/1/2026